హదీసు కిరణాలు (రియాజుస్సాలెహీన్) - 1

[తెలుగు]

رياض الصالحين - 1

[اللغة التلغو]

రబువ జాలియాత్

الجاليات بالربوة

ఇమాం నవవీ

إمام نووي

అనువాదం : - ఎస్. ఎమ్. రసూల్ షర్ఫీ

ترجمة: - س.م.رسول رفي

పునర్విమర్శ : ముహమ్మద్ కరీముల్లాహ్


مراجعة: محمد كريم الله

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com


بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు

అపార కృపాశీలుడు అయిన

అల్లాహ్ పేరుతో...

హదీసు కిరణాలు

(రియాజుస్సాలిహీన్)

(మొదటి సంపుటం)

సంకలనం

ఇమామ్ అబూ జకరియా యహ్‌యా బిన్ షరఫ్ నవవీ (రహ్మాలై)

ఉర్దూ అనువాదం, వ్యాఖ్యానం

హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్

తెలుగు రూపం

హాఫిజ్ ఎస్.ఎమ్. రసూల్ షర్ఫీ

ప్రకాశకులు

ట్రూత్ పబ్లికేషన్స్

హైదరాబాద్ - 59, ఎ.పి. ఇండియా

Hadeesu Kiranaalu (Part -1)

Riyaz-us-Saaliheen (Telugu)

Compiled by:

Imam Abu Zakaria Yahya Bin Sharaf Navavi (RAH)

Urdu Translation by:

Hafiz Salahuddin Yousuf

Telugu Translation by:

Hafiz S.M. Rasool Sharfi

Edited by:

Mohd. Azeez-ur-Rahman

First Edition	:	November 2005
Copies	:	**2000**
Price	:	**Rs. 250/-**
Printed at	:	**Cosmic Printers** Chatta Bazar, Hyderabad-2 Phone: 24564583
Binding at	:	**Praja Book Binders** Hanuman Takdi, Hyderabad. Ph.24753913
Published by	:	**Truth Publications** Near Ujalesha Masjid, Sayeedabad, Hyderabad - 59. Ph: 24551559, 24557976, 24528950

కృతజ్ఞతాంజలి!

'రియాజుస్సాలిహీన్' అనేది ఓ విశ్వ విఖ్యాత హదీసు సంకలన గ్రంథం. క్రీ.శ. 7వ శతాబ్దంలో ప్రఖ్యాత ఇస్లాం తత్వవేత్త, విద్వాంసులు అబూ జకరియా యహ్‌యా బిన్ షరఫ్ నవవీ (రహ్మతై) గారి చేత సంకలనం చేయబడిన ఈ హదీసు గ్రంథం నేటికి కూడా ముస్లిం సమాజంలో గొప్ప ఆదరణకు నోచుకుంటోంది. ఈ గ్రంథ ప్రామాణికత మీద, దీని ప్రాముఖ్యత మీద యావత్తు ముస్లిం సమాజం ఏకాభిప్రాయాన్ని కలిగి ఉందని చెప్పటంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ గ్రంథం ఇంత గొప్పగా జనాదరణ పొందటానికి కారణం ఇమామ్ నవవీ (రహ్మతై) గారు ఇందులో ముత్యాలు, రతనాల వంటి హదీసులను పొందుపరిచారు.

ఇంత గొప్ప గ్రంథాన్ని "హదీసు కిరణాలు" అనే పేరుతో తెలుగులో ప్రచురించే సౌభాగ్యం మాకు కలగటం నిజంగా దైవానుగ్రహం. అందుకు మేము ఆయనకు ఎంత కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే. ఈ పుస్తకంలోని సుగుణాలన్నీ అల్లాహ్ తరపు నుంచి వచ్చినవి. లోపాలు మా స్వయంకృతాలు.

అల్లాహ్ ఈ సత్కార్యంలో పాలుపంచుకున్న వారందరికీ ఇహపరాల్లోనూ గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక! (ఆమీన్)

- ముహమ్మద్ సైఫుద్దీన్

ప్రెసిడెంట్, ట్రూత్ పబ్లికేషన్స్

ఆశీర్వచనాలు

భాష అన్నది అభిప్రాయాల వెల్లడికి సాధనం. ఆ సాధనాన్ని వినియోగించుకుని ఏ విషయాన్నయినా వెల్లడించవచ్చు, దేన్నయినా ప్రచారం చేయవచ్చు, ఏ దుష్ప్రచారమయినా చేయవచ్చు. ప్రకృతి ప్రసాదించిన సాధనాలను మానవ శ్రేయానికీ, మానవ సౌఖ్యానికీ, మానవ సాఫల్యానికీ వినియోగించిన వ్యక్తి ఎవరయినా సరే మానవుల్లో ఉత్తమ శ్రేణికి చెందిన వాడవడంలో ఎటువంటి సందేహమూ లేదు. మిత్రులు, సత్యపథ సహచరులు ఎస్. ఎమ్. రసూల్‌గారు అటువంటి ఉత్తమ లక్షణాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి అనడం అతిశయోక్తి కాదు.

ఎస్. ఎమ్. రసూల్ పిన్న వయసులోనే ధర్మమార్గాన తాఁ నడవటమే కాక, ధర్మ పథ చిహ్నాలను తోటి మానవ సోదరులకు సయితం పరిచయం చేయాలన్న తపన గలవారు. ఈ భావన, తపన, ఆవేదన ఎంతయినా శ్లాఘనీయం. దైవం వీటిలో మరింత వృద్ధిని అనుగ్రహించుగాక! లోగడ రసూల్ ధార్మిక పుస్తకాలు కొన్నింటిని తెలుగులో అందజేసినా తొలిసారిగా ఈయన 'హదీసు' వచనాలను ఆంధ్రీకరించేందుకు పూనుకుని చాలా మటుకు సఫలీకృతులయ్యారనే నేను చెప్పగలను. దైవం ఈయన కలంలో ఇతోధిక శక్తిని ప్రసాదించుగాక!

'రియాజుస్సాలిహీన్' అనే హదీసు సంకలన గ్రంథాన్ని 'హదీసు కిరణాలు' అనే పేరుతో తెలుగు ప్రజలకు అందజేస్తున్నారు ఎస్.ఎమ్. రసూల్. అన్నివిధాలా ప్రోత్సాహానికీ, ప్రోద్బలానికి అర్హులు. అల్లాహ్ ఈయనకు, శక్తితోపాటు సద్బుద్ధినీ సదా తోడుగా కొనసాగనివ్వాలని ప్రార్థిస్తున్నాము.

హైదరాబాద్
23-11-2005

- ఎస్.ఎమ్. మలిక్
గౌరవ సంపాదకులు, 'గీటురాయి'

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

గ్రంథ పరిచయం

ఇన్నల్ హమ్ద లిల్లాహ్. నహ్మదుహూ వ నస్తయీనుహూ వ నస్తగ్ఫిరుహూ వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి ఆమాలినా మైంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహ్. వమైంయ్యుజ్లిల్ ఫలా హాదియ లహ్. వ అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీకలహూ వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహ్. సల్లల్లాహు అలైహి వ సల్లం. అమ్మాబాద్ :

ఇస్లాం ధర్మం సంపూర్ణ జీవన విధానం. యావత్ ప్రపంచ మానవాళి మార్గ దర్శకత్వం కోసం పరమప్రభువైన అల్లాహ్ తరపు నుంచి అవతరించిన నిజధర్మం. ఈ ధర్మాన్ని అర్థం చేసుకోవటంలో, దాని బోధనల గురించి తెలుసుకోవటంలో రెండు వస్తువులు ప్రధాన భూమికను పోషిస్తాయి. ఒకటి : దివ్య ఖుర్ఆన్. రెండు : దైవప్రవక్త (సల్లం) గారి సున్నత్ అనగా హదీసులు. ఈ రెండింటి మూలం ఒక్కటే. అదే దైవవాణి (వహీ).

> "అతను (అంటే ముహమ్మద్ - సల్లం) తన మనోవాంఛలను అనుసరించి చెప్పటం లేదు. ఇది ఒక వహీ, అతనిపై అవతరింపజేయబడుతుంది."
> *(నజ్మ్ సూరా : 3, 4 సూక్తులు).*

వహీ అనేది అల్లాహ్ తరపు నుంచి ప్రవక్తలపై అవతరిస్తుంది. ప్రపంచంలో మానవాళి మార్గదర్శకత్వం కోసం పంపబడినవారు దైవప్రవక్తలు. వీరి సంఖ్య ఖచ్చితంగా అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. అయితే ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్త పుట్టాడన్నది ఎవరూ తిరస్కరించలేని నిజం.

> "మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము : అల్లాహ్‌ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి." *(నహ్ల్ సూరా : 36)*

ఆ ప్రవక్తల పరంపరలో అందరికంటే చివర్లో ప్రభవించినవారే ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం. ఆయన ప్రపంచమంతటి కోసం కారుణ్యమూర్తిగా, అంతిమ దైవప్రవక్తగా పంపబడ్డారు.

"ముహమ్మద్! ఇలా ప్రకటించు : మానవులారా! నేను మీ అందరి వైపునకు వచ్చిన అల్లాహ్ సందేశహరుణ్ణి." *(ఆరాఫ్ సూరా : 157వ సూక్తి)*

ఆయన తర్వాత ఇక ప్రళయం వరకూ మరే ప్రవక్తా రాడు. కనుక ఆయన ధర్మాన్ని పరిపూర్ణం చేయటం జరిగింది.

"ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేశాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. మీ కొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను." *(మాయిదా సూరా : 3వ సూక్తి)*

ఈ ధర్మంలో ఎలాంటి హెచ్చుతగ్గులు జరగకుండా ఉండటానికి దీనిని కాపాడే బాధ్యత కూడా అల్లాహ్ స్వయంగా తీసుకున్నాడు.

"ఈ జ్ఞాపికను మేము అవతరింపజేశాము. స్వయంగా మేమే దానిని రక్షిస్తాము." *(హిజ్ర్ సూరా : 9వ సూక్తి)*

దీనిద్వారా బోధపడేదేమిటంటే ఇస్లాం ఒక పరిపూర్ణమైన, సురక్షితమైన జీవన సంవిధానం. అది దైవవాణి (వహీయె ఇలాహి) ఆధారంగా రూపొందింది. దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు దైవవాణే. అలాగే దైవప్రవక్త (సల్లం) ఖుర్‌ఆన్‌కు చెప్పిన వివరణలు, ప్రజలకు అనుసరించమని చెప్పిన బోధనలు కూడా వహీ ఆధారంగా చెప్పినవే.

ఇస్లాం ధర్మం ప్రపంచవాసులందరిది. కనుక దీని బోధనల్లో ఒక విధమైన సమతౌల్యం, సమగ్రత కనిపిస్తుంది. బహుశా అందుకేనేమో ప్రపంచంలో నిశితబుద్ధితో ఆలోచించేవాడెవడైనా ఈ ధర్మాన్ని సులభంగా అర్థం చేసుకొని ఆచరించగలడు. ఇది విశ్వ ప్రభువు నిర్ణయించిన ధర్మం కనుక ఇందులో భౌగోళిక, వంశప్రాతిపదికలపై మానవులను విభజించటం జరగలేదు. పైగా ఈ ధర్మంలో విశ్వాసానికి, సిద్ధాంతానికి, నీతి నడవడికలకు అత్యంత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.

"మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుని నుండి, ఒకే స్త్రీ నుండి సృజించాము. తరువాత మీరు ఒకరినొకరు పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞానం కలవాడు, సకల విషయాలూ తెలిసినవాడూను." *(హుజురాత్ : 13)*

ఈ పవిత్ర ధర్మాన్ని ఆచరించటానికి దైవప్రవక్త (సల్లం) ను ఆదర్శమూర్తిగా పరిగణించటం జరిగింది. ఆయనగారి ఉత్తమ ఆదర్శాన్ని ఎల్లప్పుడూ దృష్టిలో పెట్టుకొని మసలుకోవటం, ఆయనగారి నైతికతా నడవడికల అద్దంలో చూసుకొని తమల్ని తాము సంస్కరించుకోవటం ముస్లింలకు పరిపాటి అయింది.

"వాస్తవంగానే అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉంది; అంతిమ దినంపై ఆశలు పెట్టుకొని అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే ప్రతి వ్యక్తికి." *(అహ్‌జాబ్ సూరా : 21)*

దైవప్రవక్త (సల్లం) గారి రేయింబవళ్ల దినచర్యలు, వ్యక్తిగతమైన సామూహికమైన జీవితానికి సంబంధించిన ప్రతి విషయం భద్రపరచబడి ఉంది. ప్రపంచంలోని మరే సంస్కర్త లేక నాయకుని లేక నేత యొక్క జీవితమూ ఈ విధంగా భద్రపరచబడిలేదు. ఎవరూ తిరస్కరించలేని సత్యమిది. దీనికిగల ముఖ్య కారణమేమిటంటే దైవప్రవక్త (సల్లం)ను అనుసరించనిదే ఎవరూ ఇస్లాం పరిధుల్లో ఉండలేరు. ఒక వ్యక్తి ముస్లిం అవటానికి అతను దైవప్రవక్త అడుగుజాడల్లో నడవటం చాలా అవసరం.

"విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు విధేయత చూపండి, ప్రవక్తకు విధేయత చూపండి. మీ పనులను వృధా చేసుకోకండి." *(ముహమ్మద్ : 33)*

"ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు : మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అనన్యంగా కరుణించేవాడూను." *(అలి ఇమ్రాన్ : 31)*

అనుసరణ కోసం విద్యాజ్ఞానాలు చాలా అవసరం. ఫలానా విషయంలో దైవప్రవక్త ఆదేశం ఏమిటీ? ఆయన ఆచరణ ఏమిటి? అన్నది తెలుసుకున్నప్పుడే ఆయన్ని అనుసరించటానికి వీలవుతుంది. అంటే దైవప్రవక్త (సల్లం)ను అనుసరించటానికి హదీసు విద్య, ముస్లిం అవటానికి, పరలోకంలో ముక్తి పొందటానికి దైవప్రవక్త అనుసరణ చాలా ముఖ్యమన్నమాట. కాని మరోవైపు ప్రపంచంలోని ఏ గొప్ప సంస్కర్తకూ ఆ స్థానం లేదు. అతని జీవితంలోని ఒక కోణం గౌరవప్రదంగా ఉంటే మిగతా కోణాలన్నీ చీకటిగా ఉంటాయి. ఒకరి జీవిత చరిత్రలోని కొంతభాగం గుర్తుంటే మిగతా భాగమంతా అనామకంగా ఉంటుంది. ఒకరి జీవితంలోని బయటి జీవితం విజయవంతంగా కనపడినా గృహస్తు జీవితం మాత్రం విఫలమై ఉంటుంది. కనుక అటువంటి నాయకులు ఏ కారణాల చేతనయితే ఖ్యాతి గడించారో కేవలం ఆ కారణాల వైపు మాత్రమే ప్రజలు

తమ దృష్టిని కేంద్రీకరించారు. వాటిని మాత్రమే గుర్తుపెట్టుకున్నారు. మిగతా జీవితం మొత్తాన్ని వదలిపెట్టేశారు. కాని దైవప్రవక్త (సల్లం) జీవితం అన్ని విధాలుగా విజయ వంతమైనది. అత్యున్నత ఆదర్శప్రాయమైనది. కనుక ఆయన జీవితంలోని ప్రతి కోణం సురక్షితంగా ఉంది. అదీగాక ధర్మాన్ని అర్థం చేసుకోవటంలో, దాన్ని ఆచరించటంలో కూడా ఆయన సున్నతు (జీవన విధానం) ప్రధాన భూమికను పోషిస్తుంది. అందుచేత ఆయన జీవితాన్ని భద్రపరచటానికి అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి. ఆయన జీవితంలో జరిగిన చిన్న పెద్ద సంఘటలన్నింటిని, ఆయన ఆజ్ఞల్ని, అనుజ్ఞల్ని మొదలగు వాటి నన్నింటిని ఆయన సహచరులు గుర్తుపెట్టుకున్నారు. తమ జీవితాలను కూడా వాటికి అనుగుణంగా తీర్చిదిద్దుకున్నారు. అంతేగాకుండా వాటిలో ఎలాంటి హెచ్చుతగ్గులు చేయకుండా వాటిని యథాతథంగా తర్వాతి తరాల వారికి అందజేశారు. పైగా దైవప్రవక్త (సల్లం)ను అనుసరించాలన్న వారి విపరీతమైన కోరికే వారిని హదీసులను గుర్తు పెట్టుకునేందుకు దోహదం చేసింది. అందుకే ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మాలై) ఇలా అన్నారు : హదీసులను గుర్తుపెట్టుకోవటానికి అత్యంత మంచి పద్ధతి వాటిని అనుసరించటం. ఆచరణ ఎంత ఎక్కువగా ఉంటే విషయాలు కూడా అన్ని ఎక్కువగా గుర్తుంటాయి. విషయపరిజ్ఞానం కూడా అంత పరిపక్వతనొందుతుంది.

దైవప్రవక్త సహచరులు కొందరు తమ అవసరాన్నిబట్టి దైవప్రవక్త (సల్లం) గారి బోధనల్ని రాసి భద్రపరచుకునేవారు. ఆ కాలంలో అరబ్బు దేశంలో వ్రాతపని అరుదుగా ఉండేది. వారు ఎక్కువగా తమ జ్ఞాపక శక్తిమీదే ఆధారపడేవారు. అరబ్బు చరిత్ర గురించి తెలిసిన వాడెవడైనా వారి ఈ అలవాటుని ధృవీకరిస్తాడు. అదీగాక దైవప్రవక్త (సల్లం) నుంచి హదీసులను నకలు చేసిన ఆయన అనుచరుల సంఖ్య కూడా పరిమితంగా లేదు. దైవప్రవక్త (సల్లం) గారి వార్ధక్యంలోనైతే వారి సంఖ్య వేలకు దాటిపోయింది. వారిలో ఎవరైనా ఏ విషయాల్లోనైనా తప్పు చేస్తే అతన్ని సరిదిద్దటానికి ఎంతోమంది సహచరులు ఉండేవారు. ముఖ్యమైన వ్యవహారాల గురించి చర్చలు జరిపి సరైన నిర్ణయాలు తీసుకోవటం కోసం సమావేశాలు కూడా జరుగుతుండేవి. ముఖ్యంగా హజ్రత్ ఉమర్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలోనయితే ఇలాంటి సమావేశాలు ఎన్నో జరిగాయి. ఎప్పుడైనా ఏ ముఖ్య వ్యవహారంలోనైనా సీనియర్ సహాబీల అవసరం ఏర్పడవచ్చు కనుక హజ్రత్ ఉమర్ (రజి) తాను ఖిలాఫత్ బాధ్యతలు చేపట్టిన ప్రారంభకాలంలో సీనియర్ సహాబీ లెవరూ ప్రభుత్వ అనుమతి లేకుండా, అత్యవసర పరిస్థితుల్లోనే తప్ప ఖిలాఫత్ ముఖ్య పట్టణాన్ని వదలి బయటికి వెళ్ళరాదని ఉత్తర్వులు జారీ చేశారు. తర్వాత ఆ సీనియర్ సహాబీల పర్యవేక్షణలో తాబయీన్లతో కూడిన ఒక పెద్ద, అత్యంత ప్రతిభావ్యుత్పత్తులు గల ఒక శిష్యగణం తయారయింది. వారంతా చాలా క్రమబద్ధతతో

హదీసుల సేకరణ, సంకలన కార్యాల కోసం బాగా కృషిచేశారు. ఆ కాలంలో ముఖ్యమైన హదీసు గ్రంథాలెన్నో సంకలనం చేయబడ్డాయి. ఉదా : సహీఫయె హుమామ్ ఇబ్నె మంబహ్ (హి.శ. 132). దీనిని ప్రముఖ దైవప్రవక్త సహచరులు హజ్రత్ అబూ హురైరా (రజి) గారి శిష్యులు సంకలనం చేశారు. అలాగే సహీఫయె సయీద్ బిన్ అరూబ (హి.శ. 156), సహీఫయె రబీ బిన్ సబీహ్ (హి.శ. 160). తర్వాత ముఅత్తా ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (హి.శ. 179), వీటి తర్వాత సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం, అబూ దావూద్ మొదలగు ఎన్నో హదీసు గ్రంథాలు క్రోడీకరించబడ్డాయి. ఇక్కడ మచ్చుకు ప్రారంభకాలంలో సంకలనం చేయబడిన కొన్ని గ్రంథాల పేర్లు మాత్రమే పేర్కొనబడ్డాయి. హదీసు విద్యకు పునాదులుగా భావించబడే ఈ మూలగ్రంథాల్లో ఆ గ్రంథకర్తల నుంచి దైవప్రవక్త (సల్లం) వరకు ఆయా హదీసులను అందజేసిన వారందరి పేర్లూ నమోదు చేయబడి ఉన్నాయి. ఆ ఆధారాల ప్రాతిపదిక మీదే హదీసు యొక్క ప్రామాణికత, అప్రామాణికతల గురించి చర్చించటానికి వీలయింది. తర్వాత ఆ మూల గ్రంథాల నుంచే కొన్ని ఉపశీర్షికలతో ఇతర అనేక గ్రంథాలు సంకలనం చేయబడ్డాయి. వాటి గ్రంథకర్తలు వాటిలో తమ అభిరుచికి, అవసరాలకు అనుగుణంగా హదీసులను పొందు పరిచారు. బులూగుల్ మరామ్, రియాజుస్సాలిహీన్, మిష్కాత్ మొదలగు గ్రంథాలన్నీ ఆ కోవకు చెందినవే. ఈ గ్రంథాల్లో ప్రతి హదీసు చివర్లో, దాని ఆధారాలు, శాస్త్రపరంగా దాని ప్రామాణికతలు కూడా పేర్కొనబడ్డాయి. ఇటువంటి గ్రంథాల మూలంగా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ జ్ఞానం ఆర్జించటానికి వీలయింది. ధర్మ విషయాలు అర్థం చేసుకోవటం సులభమయింది. ఈ గ్రంథాలను సంకలనం చేసినవారు హదీసు విద్యలో ఆరితేరినవారు. వేలాది హదీసుల్లో నుంచి వారు వీటిని సేకరించారు. కనుక ఒక సామాన్య వ్యక్తి తనకు అవసరమైన విషయాలు హదీసు భాండాగారాల్లో వెతుక్కునే బదులు ఈ సంకలన గ్రంథాల ద్వారా గ్రహించటం అత్యంత సులభమై పోయింది. వీటిలో కొన్ని గ్రంథాలకు విపరీతమైన ఖ్యాతి లభించింది. అలాంటిదే ఈ రియాజుస్సాలిహీన్ గ్రంథం. దీని ద్వారా దైవంతో అనుబంధం, పరలోక చింతనా మార్గాలు సుగమం అయ్యాయి. సామాన్యులు, ప్రముఖులు, పండితులు, విద్యార్థు లందరి నుంచి ఈ గ్రంథానికి గొప్ప ఆదరణ లభించింది.

రియాజుస్సాలిహీన్ : ఎవరైనా దైవప్రవక్త (సల్లం) గారి విధానానికి అనుగుణంగా జీవితం గడపదలచుకుంటే ఆయనగారి దైనందిన కార్యక్రమాల గురించి తెలుసుకోవటం కోసం "రియాజుస్సాలిహీన్" ఎలాంటి హదీసుల సంకలనమంటే దానిద్వారా మనిషి చాలా వరకు తన అవసరాన్ని తీర్చుకోగలడు. హదీసు విజ్ఞాన జగత్తులో హి.శ. 7వ శతాబ్దా నికి చెందిన ప్రముఖ ధర్మపండితులు, హదీసువేత్త ఇమామ్ అబూ జకరియ్యా

యహ్‌యా బిన్ షరఫ్ నవవీ (హి.శ. 631 - 676) ఈ గ్రంథాన్ని సంకలనం చేశారు. ఆ కాలంలోని సుప్రసిద్ధ పండితులు, గొప్ప గొప్ప హదీసువేత్తలు సైతం ఆయన జ్ఞానాన్ని, పరిశోధనను, ఆయనగారి ధర్మపరాయణతను వేనోళ్లా పొగిడారు. ఆయన ఖ్యాతి సిరియా నుంచి మొదలై మొత్తం ఇస్లామీయ జగత్తులో వ్యాపించింది. ఆయన గ్రంథాలకు అన్నిచోట్లా గొప్ప ఆదరణ లభించింది. హదీసు జ్ఞానఖనుల్లో పరివ్యాప్తమై ఉన్న వేలాది హదీసుల నుంచి ఆయన ఈ సంకలనాన్ని తయారుచేశారు. ఇందులో మొత్తం 1894 హదీసులు ఉన్నాయి. అవి విశ్వాసాలు, చిత్తశుద్ధి మొదలుకొని దైవప్రవక్త (సల్లం) గారి విధానానికి అనుగుణంగా జీవితం గడపటం వరకు అన్ని విషయాల్లోనూ మనిషికి మార్గదర్శకత్వం వహిస్తాయి. దేవుని హక్కులు, దాసుల హక్కులు, ఆచరణల మహత్మ్యం, చెడుల పట్ల ఏవగింపు, ఆత్మ నిగ్రహం, ధార్మిక - ప్రాపంచిక కర్తవ్యాల మధ్య సమతౌల్యం మొదలగు విషయాలకు సంబంధించిన హదీసులు వివిధ శీర్షికల క్రింద పొందుపరచ బడ్డాయి. ఇమామ్ నవవీగారు తాను రాసిన ఈ గ్రంథంలో ప్రతి అధ్యాయం క్రింద సదరు శీర్షికకు సంబంధించిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు కొన్ని ప్రస్తావించారు. తర్వాత దానికే సంబంధించిన మరికొన్ని హదీసులు పేర్కొన్నారు. వీటిలో ఎక్కువ హదీసులు సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోనివే. మిగతావి ఇతర హదీసు గ్రంథాల్లోనివి. ఆ హదీసులతో పాటు వాటి ఆధారాలు కూడా ఇవ్వబడ్డాయి. మక్తబా దారుస్సలామ్, రియాద్, సవూదీ అరేబియా వారు హదీసును చదవగానే దాని సారాంశం పూర్తిగా బోధపడాలనీ, ప్రజలకు, విద్యార్థులకు హదీసుల్ని అర్థం చేసుకోవటంలో ఇబ్బందులేమీ కలగకుండా ఉండాలని ఈ పుస్తకం మీద మరింత కృషిచేసి ఇందులో ఆచూకీ గ్రంథాల పేర్లు, ముఖ్యాంశాలు, వివరణలు జోడించారు. ఈ పనిలో సుప్రసిద్ధ ధర్మపండితులు హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ (లాహోర్)గారు ఎంతగానో శ్రమించారు. ఆయనగారు దివ్య ఖుర్‌ఆన్ గ్రంథానికి కూడా "అహ్‌సనుల్ కలామ్" అన్న పేరుతో వ్యాఖ్యానం రాసి వున్నారు. అది ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఖుర్‌ఆన్ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ప్రచురిత మయ్యింది.

తెలుగులో ఈ గ్రంథాన్ని వెలువరించదలచినప్పుడు వివరణలు, సారాంశాలు ప్రామాణికమైనవిగా, సర్వజనామోద యోగ్యంగా ఉండాలని అందులో ఎలాంటి లుకలుకలు, ప్రమాణబద్ధంకాని విషయాలు ఉండకూడదని ఆ దారుస్సలామ్ ద్వారా ప్రచురిత మైన మూలగ్రంథప్రతినే దృష్టిలో పెట్టుకోవటం జరిగింది.

ఇంత ముఖ్యమైన గ్రంథాన్ని తెలుగులో తర్జుమా చేయించి ప్రచురిస్తున్నందుకు మాకు కేవలం ఆనందమే కాదు రెట్టింపు ఆనందం కలుగుతోంది. ఎందుకంటే మా విద్యాలయం "జామిఅతుల్ ఖుర్‌ఆన్" నుంచే పట్టభద్రుడైన ఒక విద్యార్థి ఈ గ్రంథాన్ని

తెలుగులోకి అనువదించాడు. నిజానికి జామియా నుంచి పట్టభద్రులయ్యే విద్యార్థులు షరీఅత్ జ్ఞానంతోపాటు ఆధునిక విద్య అనగా ధార్మిక విద్యతోపాటు ప్రాపంచిక విద్యల్లోనూ ప్రవేశం కలవారై ఉండాలనీ, ప్రాంతీయ భాషల్లో ధర్మసేవ చేయటానికి అర్హత కలవారై ఉండాలన్న ఉద్దేశ్యంతోనే జామిఅతుల్ ఖుర్ఆన్ విద్యాలయం స్థాపించ బడింది. నేడు ఉర్దూలో ధర్మసేవ చేస్తున్న ఉలమాలకు కొదువ లేదు. కాని షరీఅత్ విద్య మీద పట్టును కలిగి ఉండి దాంతోపాటు ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం గల పండితులు మాత్రం చాలా తక్కువ మంది ఉన్నారు. అల్లాహ్ కృపవల్ల ఈ సంస్థ నుంచి ఇంతకు ముందు ఇతర పుస్తకాలు కూడా తెలుగు భాషలో వెలువరించబడి తెలుగు జనావళి మన్ననలు అందుకున్నాయి. ఈ విద్యాలయ సంస్థాపకులు హాఫిజ్ వ ఖారీ ముహమ్మద్ తఖీయుద్దీన్ (అలైహిర్రహ్మా) గారు ఈ విద్యాలయ నిర్మాణం కోసం, దీని అభివృద్ధికోసం శాయశక్తులా కృషి చేశారు. అహర్నిశలూ శ్రమించారు. బహుశా ఇది ఆయన మరియు ఆయన సహాయకుల చిత్తశుద్ధి ఫలితమేనేమో.... అచిర కాలంలోనే ఈ జామియాకు ఎన్ని విజయాలు లభించాయంటే.... అందుకు అల్లాహ్‌కు ఎంత కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే. దాని స్థాపకులు ఇప్పుడు మన మధ్య లేరు కాని దీని పుణ్యంలో మనతోపాటు ఆయనకు కూడా భాగస్వామ్యం ఉంటుందని ఆశిద్దాం. ఎందుకంటే దీనికి అంకురార్పణం చేసింది ఆయనే. ఆ అంకురమే నేడు మహావృక్షంలా తయారైంది. దాని ఫలాలతో, చల్లని నీడలతో జనం ప్రయోజనం పొందుతున్నారు.

ఒక భాషలో ఉన్న పుస్తకాన్ని మరొక భాషలోకి అనువదించటం ఎంతో కష్టంతో కూడుకున్న పని. ఈ విషయం విద్యావంతులకు తెలియని విషయం కాదు. ముఖ్యంగా అది ఏదైనా ప్రత్యేక శాస్త్రానికి సంబంధించినదయితే....?! హదీసు విషయం అంతకంటే ఎక్కువ సున్నితమైనది. సాహిత్య పుస్తకాల్లోలాగా కాకుండా ఇందులో ప్రతి పదానికీ ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఇది ధర్మానికి, షరీఅత్‌కు సంబంధించిన వ్యవహారం. దీనికోసం చాలా సూక్ష్మదృష్టి, నిజాయితి అవసరం. అప్పుడే అందులోని ఏ విషయం కూడా తన వాస్తవపరిధి నుంచి వైదొలగకుండా ఉంటుంది. దీనికోసం షరీఅత్ విద్య మీద పట్టుని కలిగి ఉండటంతోపాటు భాషా నైపుణ్యం కూడా ఉన్న అనువాదకులు అవసరమవుతారు. ఈ సందర్భంగా మా ప్రియ విద్యార్థి మౌల్వీ రసూల్..... ఎంతైనా అభినందనీయుడు. ఈ అబ్బాయి ఈ మహోన్నత కార్యాన్ని ఎంతో కష్టపడి, నిజాయితితో పూర్తిచేశాడు. ప్రముఖ తెలుగు పండితులు, గౌరవనీయ సోదరులగు అజీజుర్రహ్మాన్ గారి పునఃపరిశీలనతో ఈ అనువాదానికి మరింత బలం చేకూరింది. ఆయన ఇంతకు ముందు ఎన్నో పుస్తకాలు, అనేక గ్రంథాలు తెలుగుభాషలోకి విజయవంతంగా అనువాదం

చేసివున్నారు, ఆయనగారు ఈ గ్రంథ ముసాయిదా ఆద్యంతం చదివారు. అవసరమైన చోట్ల సవరణలు చేశారు, తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. జామియా కమిటీ అధ్యక్షులు జనాబ్ సైపుద్దీన్ గారికి ఈ సందర్భంగా మనం ముఖ్యంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆయనగారు ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు పనుల్ని పర్యవేక్షిస్తూ ఉన్నారు. లేకపోతే ఈ పని ఇంత సులభంగా ముగింపుకి చేరుకోగలిగేది కాదు. చివరగా ఈ గ్రంథాన్ని అత్యంత అందంగా, ఆకర్షణీయంగా ప్రచురించటానికి కృషిచేసిన ప్రియ తములు మౌల్వీ రజియుద్దీన్ మస్‌వూద్‌గారి ప్రయత్నాలు బహుధా ప్రశంసనీయం. ఆయనగారు ఈ గ్రంథం యొక్క ఆంతరంగిక సౌందర్యంతోపాటు బాహ్య సొగసుకు, ప్రామాణికతకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. నిజం చెప్పాలంటే ధార్మిక పుస్తకాల ప్రచురణలో సాధారణంగా ఇలాంటి విషయాలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు.

విశ్వప్రభువైన అల్లాహ్ మనందరి కృషిని ఆమోదించుగాక! ఈ బృహత్తర కార్యంలో ఏ విధంగానైనా సహాయ సహకారాలనందించిన వారందరికి గొప్ప ప్రతిఫలం ప్రసాదించుగాక! వారికోసం దీనిని సదఖయె జారియా (శాశ్వత పుణ్యకార్యం)గా మలచుగాక! మనందరికి దైవగ్రంథాన్ని, దైవప్రవక్త (సల్లం) సున్నతును అర్థం చేసుకొని ఆచరించే, ఇతరులకు ఆ సందేశాన్ని అందజేసే సౌభాగ్యాన్ని ప్రసాదించుగాక! ఈ సంకలనం ద్వారా వీలైనంత ఎక్కువమందికి ప్రయోజనం పొందే అదృష్టాన్ని కలిగించుగాక!

వ సల్లల్లాహు వ సల్లమ వ బారక అలా నబియ్యినా ముహమ్మదింవ్వ
ఆలిహీ వ అస్‌హాబిహీ అజ్‌మయీన్. సుబ్‌హానకల్లాహుమ్మ వబిహమ్‌దిక
అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లా అంత అస్తగ్‌ఫిరుక వ అతూబు ఇలైక్.

11, రజబ్ హి.శ. 1426
క్రీ.శ. 2005 ఆగస్టు, 17.

ముహమ్మద్ అబ్దుల్ హాది ఉమరీ మదనీ
మజ్లిసుల్ ఖజాయిల్ ఇస్లామీ అధ్యక్షులు,
బ్రిటన్

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) గారి సంక్షిప్త జీవిత విశేషాలు

- తోఫిఖ్ సలాహుద్దీన్ యూసుఫ్

జననం - జీవిత లక్ష్యం

ఇమామ్ నవవీ గారి పూర్తి పేరు అబూ జకరియ్యా ముహ్‌యుద్దీన్ యహ్‌యా బిన్ షరఫ్ నవవీ, బిన్ మరీ బిన్ హసన్ బిన్ హుసైన్ బిన్ ముహమ్మద్ బిన్ జుమ్‌ఆ బిన్ హిజామ్ - నవవీ అనగా నవాకు చెందినవాడు అని అర్థం. నవా అనేది డెమాస్కస్‌కు సమీపంలో హూరాన్ నగరంలోని ఒక బస్తీ పేరు. ఆయన ముత్తాత హిజామ్ ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు.

ఇమామ్ నవవీ ఈ నవా బస్తీలోనే హి. శ. 631వ యేట జన్మించారు. ఈయన తండ్రి పుణ్యాత్ముడు, సత్పురుషుడు. తన ప్రియ కుమారునిలో తెలివితేటలను, ప్రతిభా వ్యుత్పత్తులను గమనించిన ఆయన ఇమామ్ నవవీకి ఉత్తమ శిక్షణను అందించారు. షైఖ్ యాసీన్ బిన్ యూసుఫ్ మురాకషి ఇలా అంటున్నారు : నేను ఇమామ్ నవవీని నవా ఊరిలో చూశాను. అప్పుడు ఆయనకు పదేళ్లు ఉండి ఉంటాయి. తోటి పిల్లలు ఆయన్ని తమవెంట ఆడమని ఒత్తిడి చేస్తుంటే ఆయన వారి నుంచి తప్పించుకొని పారిపోతున్నారు. పిల్లల ఒత్తిడి మరీ పెరిగిపోవటంతో ఆయన ఏడ్వటం మొదలుపెట్టారు. ఆ సమయంలో కూడా దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు పఠిస్తూ ఉన్నారాయన. ఆయన తెలివి తేటలు చూసి నాకు ఆయన మీద ప్రేమ పుట్టింది. నేను ఆయన గురువుగారి దగ్గరికి వెళ్ళి, "ఈ అబ్బాయి తన కాలంలో ఓ మహా పండితుడు, గొప్ప దైవారాధకుడు, ఐహిక అనాసక్తపరుడు అవుతాడని, ప్రజలకు ఇతని మూలంగా ప్రయోజనం కలుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని ఆయనతో చెప్పాను. అందుకాయన "నువ్వు జ్యోతిషుడివా?" అని అడిగారు. "జ్యోతిషుణ్ణి అయితే కాను గాని నా నోటి ద్వారా ఈ పలుకులు అల్లాహ్ చెప్పించాడు" అన్నాను నేను.

ఆ ఉపాధ్యాయుడు ఆ విషయం ఇమామ్ నవవీ నాన్నతో చెప్పాడు. ఆ మాట వినగానే ఆయన నాన్న తన కుమారుణ్ణి ధర్మసేవ కోసం అంకితం చేద్దామని నిశ్చయించు కున్నారు. కొంతకాలంలోనే నవవీగారు ఖుర్‌ఆన్ చూసి చదవటం పూర్తి చేసుకున్నారు. అప్పుడు ఆయనకు యవ్వన దశ కూడా దగ్గరపడింది. ఆనాడు నవా బస్తీలో ధర్మవిద్యలో నైపుణ్యాన్ని బోధించే పాఠశాలలు లేవు. అందుకని ఇమామ్ నవవీ నాన్న ఆయన్ని డెమాస్కస్ తీసుకొని వెళ్ళారు. ఆ కాలంలో డెమాస్కస్ నగరం నిపుణులకు నిలయం.

పండితులకు ఆయువు పట్టు. ఎక్కడెక్కడినుంచో విద్యార్థులు అక్కడికి చేరుకునేవారు. వివిధ విద్యలు నేర్పించే పాఠశాలలు అక్కడ మూడువందలకు పైచిలుకు ఉండేవి. ఇమామ్ గారు అక్కడ రవాహియా అనే ఓ పాఠశాలలో విద్యాభ్యాసం మొదలుపెట్టారు. ఇది ఉమవీ యూనివర్సిటీ సంబంధిత పాఠశాల. దీనిని స్థాపించినవాడు ఒక వ్యాపారి. అతని పేరు జకియుద్దీన్ అబుల్ ఖాసిమ్ అలియాస్ ఇబ్నె రవాహా. అతని మారుపేరుతోనే ఆ పాఠశాలను 'మద్‌రసయె రవాహియా' అని పిలిచేవారు. ఆనాటి గొప్ప గొప్ప పండితులు ఆ పాఠశాలలో విద్యను బోధించేవారు. ఇమామ్ నవవీ (రహ్మాలై) స్వయంగా ఇలా చెప్పారు : "నేను ఇక్కడ రెండేళ్లు గడిపాను. ఆ కాలంలో నేను ఎన్నడూ విశ్రాంతి కోసం నేలమీద మేను వాల్చలేదు. అలాగే అన్నం కూడా 'బతికితే చాలు' అన్నట్లుగా పుచ్చుకునేవాణ్ణి."

అక్కడ చదివిన పుస్తకాలన్నిటినీ ఆయన ఆ కాలంలోనే పరిశోధించి వాటికి పాద వ్యాఖ్యానాలు రాస్తూపోయారు. ఆయన శ్రమను, యోగ్యతను, విద్యపట్ల గల మక్కువను, అంకితభావాన్ని గమనించిన ఆయన గురువులు సైతం ముక్కున వేలేసుకున్నారు. ఆయన్ని అమితంగా ప్రేమించటం మొదలుపెట్టారు.

అధ్యాపకులు - గురువులు

డెమాస్కస్‌లో ఉన్నప్పుడు ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇరవైకి పైచిలుకు పండితుల దగ్గర విద్యాభ్యాసం చేశారు. ఈ గురువులందరూ మహా పండితులు. వివిధ విద్యల్లో ఆరితేరినవారు. ఒకరు ఫికహ్ శాస్త్రంలో నిపుణుడైతే మరొకరు హదీసు శాస్త్ర పారంగతుడు. ఒకరు 'ఉసూల్' విద్యలో ప్రముఖుడైతే ఇంకొకరు అరబీ విద్యల్లో దిట్ట.

విద్య పట్ల ఆసక్తి, అంకితభావం

ఇమామ్ నవవీ గారికి విద్యపట్ల గల శ్రద్ధాసక్తుల్ని ఆయనకు దానిమీద గల అంకితభావాన్ని చూసి అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజూ ఆయన పన్నెండు పాఠాలు చదివేవారు. పాఠం చదివినప్పుడే దాని వివరణ, పాదవ్యాఖ్యానం రాసేపని కూడా చేసేవారు. రాత్రిపూట చాలా తక్కువగా నిద్రపోయేవారు. నిద్ర ముంచుకువస్తే పుస్తకాల మీదే కాసేపు కునుకు తీసేవారు. తర్వాత మేల్కొని మళ్లీ విద్యా కార్యకలాపాల్లో నిమగ్నులయ్యేవారు. ఇమామ్ జహబీ (రహ్మాలై) ఆయన గురించి ఇలా చెబుతున్నారు : రేయింబవళ్లు విద్యాపనుల్లో నిమగ్నమై ఉండే ఆయన గారి ఈ పద్ధతి ప్రజల్లో ఒక సామెతగా చెప్పుకోబడేది. ఆయన తన సమయమంతా విద్యార్జనకోసమే అంకితం చేసుకున్నారు. కాసేపు తరగతిలో కూర్చొని విద్యాభ్యాసం చేస్తారు. కాసేపు దాన్ని కంఠస్తం చేస్తూ ఉంటారు. మరికాసేపు పాఠంలోని కఠిన సందర్భాలను అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తారు.

ఇంకాసేపు ఇతర పుస్తకాలు చదువుతూ, చదివిన విషయాలు రాసుకుంటూ ఉంటారు. ఆఖరికి దారిలో నడిచినప్పుడు కూడా పాఠం గుర్తుచేసుకునేవారు లేదా ఏదయినా పుస్తకం చదువుతూ ఉండేవారు. అల్లాహ్ ఆయనకు జ్ఞాపకశక్తితో పాటు అవగాహనా సామర్థ్యం కూడా మెండుగా ప్రసాదించాడు. ఇది దేవుని మహదనుగ్రహం. అల్లాహ్ ప్రసాదించిన వరాలను సద్వినియోగం చేసుకునేవారి వృద్ధీవికాసాల విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అలాగే ఇమామ్ నవవీ (రహ్మాలై) కూడా దేవుడు తనకు అనుగ్రహించిన వరాలను బాగా సద్వినియోగం చేసుకొని గొప్ప ఉన్నతిని సాధించారు.

నిరాడంబరత - ఉత్తమ నడవడిక

విద్యలో ఎంత ఉన్నతిని సాధించినా ఆయన స్వభావంలో మాత్రం ఎంతో అణకువ కనిపించేది. ఆయన ఎల్లప్పుడూ చాలా నిరాడంబరమైన దుస్తులు ధరించేవారు. ఆహారం కూడా సామాన్య ఆహారం. పూటగడవటానికన్నట్లు కాస్తంత పుచ్చుకునేవారు. రుచికరమైన ఆహారం తినటం, ఆడంబరంతో కూడిన వస్త్రాలు ధరించటం నిషిద్ధం కాదుగాని విద్యార్థుల విద్యా నిమగ్నతకు మాత్రం అవి ఎంతైనా విరుద్ధమే. అందుకే చాలామంది పండితులు, శాస్త్రవేత్తలు తమ జీవితాల్లో వీటికి అంతగా ప్రాముఖ్యతనివ్వరు. వీరి దృష్టిలో అసలు ప్రాముఖ్యత బోధన అధ్యయనాలు, ధర్మ సందేశ ప్రచార కార్యాలకు, పుస్తక పఠనానికి, రచనా వ్యాసంగానికి ఇతర విద్యావిషయిక కార్యాలకు మాత్రమే ఉంటుంది. వీటిలోనే వారికి ఆనందం, తృప్తి లభిస్తాయి. ఏమైనప్పటికీ ఇమామ్ నవవీ (రహ్మాలై) దైవభీతి, ధర్మపరాయణత, ఐహిక అనాసక్తతలపరంగానూ చాలా గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఉద్దేశ్యాలు చాలా గొప్పవి. కాని కోరికలు మాత్రం చాలా చిన్నవి. షేఖ్ ముహ్యుద్దీన్ గారు ఇమామ్ గారి గురించి ఇలా చెబుతున్నారు :

"ఆయనలో మూడు గొప్ప స్థానాలుండేవి. వాటిలో ప్రతిఒక్కటీ ఎలాంటి స్థానమంటే ఎవరిలోనయినా అదొక్కటి ఉంటే అతన్ని సందర్శించుకోవటానికి ప్రజలు ప్రపంచం నలువైపుల నుంచి తండోపతండాలుగా వస్తారు. మొదటి స్థానం : విద్య మరియు దానికి సంబంధించిన బాధ్యతల నిర్వహణ. రెండవ స్థానం : ప్రపంచం పట్ల సంపూర్ణ నిరాసక్తత. మూడవ స్థానం : మంచి చేయమని ఆజ్ఞాపిస్తూ చెడు చేస్తున్నవారిని ఆపటం. ఇమామ్ నవవీలో ఈ మూడు సుగుణాలూ ఉండేవి. ఆయన ఓ మహా పండితుడు, ఓ నిరుపమాన ఐహిక అనాసక్తిపరుడు. అలాగే నిర్భయుడైన ఓ ధర్మసందేశ ప్రచారకుడు కూడా.

మరణం, విద్యా సేవ

తన 19 యేండ్ల ప్రాయంలో ఇమామ్ డెమాస్కస్‌కు వచ్చారు. అక్కడ ఎందరో అధ్యాపకుల దగ్గర విద్యాభ్యాసం చేశారు. ఆ తర్వాత ఎన్నో విద్యాలయాల్లో బోధనా సేవలందించారు. రచనా వ్యాసంగంలో, గ్రంథసంకలనాల్లో చెప్పుకోదగిన కార్యాలు నిర్వర్తిం చారు. వాటిలో సహీహ్ ముస్లిం వివరణ, తహ్‌జీబుల్ అస్మా వల్లుగాత్, కితాబుల్ అజ్‌కార్, రియాజుస్సాలిహీన్ లాంటి ప్రధాన గ్రంథాలు కూడా ఉన్నాయి. వాటిద్వారా లక్షలాది జనం ప్రయోజనం పొందుతున్నారు. వాటిద్వారా విశ్వప్రభువు ఆమోదించే సన్మార్గం ఏదో తెలుసుకుంటున్నారు. డెమాస్కస్‌లో 28 యేళ్లు గడిపిన తర్వాత ఇమామ్ గారు తన జన్మస్థలానికి చేరుకున్నారు. ఆ సంవత్సరమే హి.శ. 676లో కొంతకాలం అనారోగ్యంపాలై చివరికి కన్నుమూశారు. కాని విజ్ఞానపరమైన తన సేవల ద్వారా మాత్రం ఆయన విజ్ఞాన జగత్తులో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. అల్లాహ్ ఆయన్ని క్షమించి ఆయనమీద దయజూపుగాక!

విషయ సూచిక

గ్రంథకర్త తొలిపలుకులు			xxviii
1వ అధ్యాయం	:	సకల అంతర్బాహ్య వాక్కర్మల్లో, సర్వకాల సర్వావస్థల్లో సంకల్పశుద్ధి అవసరం	1
2వ అధ్యాయం	:	పశ్చాత్తాపం (తౌబా)	21
3వ అధ్యాయం	:	సహనం, ఓర్పు	59
4వ అధ్యాయం	:	సత్యం	105
5వ అధ్యాయం	:	దైవధ్యానం	113
6వ అధ్యాయం	:	దైవభీతి	131
7వ అధ్యాయం	:	దృఢనమ్మకం, దైవాన్నే నమ్ముకోవటం	137
8వ అధ్యాయం	:	నిలకడ, స్థయిర్యం	155
9వ అధ్యాయం	:	దేవుని గొప్ప సృష్టితాలలో యోచన గురించి...	159
10వ అధ్యాయం	:	సత్కార్యాల కోసం తొందరపడటం, సత్కార్యాన్ని ఎలాంటి సంకోచం లేకుండా, చిత్తశుద్ధితో...	161
11వ అధ్యాయం	:	పోరాట పటిమ	171
12వ అధ్యాయం	:	చరమ ఘడియల్లో ఎక్కువగా సత్కార్యాలు చేయాలి	191
13వ అధ్యాయం	:	మంచి పనులకు మార్గాలు అనేకం	199
14వ అధ్యాయం	:	ఆరాధనలో మధ్యేమార్గం	226
15వ అధ్యాయం	:	సత్కార్యాలను నిత్యం పాటిస్తూ ఉండాలి	247
16వ అధ్యాయం	:	ప్రవక్త సంప్రదాయాన్ని, మర్యాదలను కాపాడాలి	251
17వ అధ్యాయం	:	దైవాజ్ఞను పాలించటం అవసరం....	268
18వ అధ్యాయం	:	కొత్త పోకడలు, నూతన ఆచారాలు సృష్టించరాదు	272
19వ అధ్యాయం	:	ఒక మంచి పని లేక చెడు పనిని మొదలుపెట్టినవాడు	276
20వ అధ్యాయం	:	ప్రజల్ని మంచి లేక చెడు వైపుకు పిలవటం గురించి...	281
21వ అధ్యాయం	:	మంచికి, దైవభక్తికి సంబంధించిన విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండటం	287
22వ అధ్యాయం	:	శ్రేయోభిలాష	291
23వ అధ్యాయం	:	మంచిని గురించి ఆదేశించటం, చెడు నుంచి ఆపటం	294

24వ అధ్యాయం	:	బుద్ధి చెప్పి గడ్డితినేవారి పర్యవసానం	313
25వ అధ్యాయం	:	అమానతులు	315
26వ అధ్యాయం	:	దుర్మార్గ నిషేధం, దౌర్జన్యాలను అడ్డుకోవాలి	332
27వ అధ్యాయం	:	ముస్లింల మానమర్యాదలను గౌరవించాలి	353
28వ అధ్యాయం	:	తోటి ముస్లింల లోపాలను కప్పిపుచ్చాలి	370
29వ అధ్యాయం	:	తోటి ముస్లింల అవసరాలను తీర్చటం	375
30వ అధ్యాయం	:	సిఫారసు చేయటం	378
31వ అధ్యాయం	:	ప్రజల మధ్య సయోధ్యకు ప్రయత్నించటం	380
32వ అధ్యాయం	:	దీన, నిరుపేద ముస్లింల విశిష్ఠత	388
33వ అధ్యాయం	:	అనాథలు, బాలికలు, బలహీనుల... పట్ల మృదువుగా మెలగాలి	401
34వ అధ్యాయం	:	స్త్రీల పట్ల సద్వ్యవహారం	416
35వ అధ్యాయం	:	భర్త హక్కులు	427
36వ అధ్యాయం	:	ఆలుబిడ్డలపై ఖర్చుచేయటం	434
37వ అధ్యాయం	:	ప్రీతికరమైన సంపదను ఖర్చు చేయటం	440
38వ అధ్యాయం	:	తన ఇంటివారిని, తన అధీనంలో ఉన్నవారిని దైవానికి విధేయత చూపమని ఆజ్ఞాపించటం...	443
39వ అధ్యాయం	:	ఇరుగుపొరుగువారి హక్కుల్ని నెరవేర్చాలి	449
40వ అధ్యాయం	:	తల్లిదండ్రుల యెడల గౌరవం, బంధువుల హక్కులు	456
41వ అధ్యాయం	:	తల్లిదండ్రులను ఎదిరించటం, బంధుత్వాలను త్రెంచటం నిషిద్ధం	485
42వ అధ్యాయం	:	తల్లిదండ్రుల మిత్రుల పట్ల, ఇల్లాలి స్నేహితురాళ్ల పట్ల మర్యాదగా...	491
43వ అధ్యాయం	:	దైవప్రవక్త (స) పరివారాన్నీ, వారి ఔన్నత్యాన్నీ గౌరవించాలి	498
44వ అధ్యాయం	:	పండితులను, పెద్దలను, పలుకుబడిగల వారిని గౌరవించాలి	504
45వ అధ్యాయం	:	మహాత్ముల దగ్గరికి వెళ్ళాలి...	518
46వ అధ్యాయం	:	దైవం కోసం ప్రేమించమని ప్రోత్సహించటం, తోటి మనిషిని ప్రేమిస్తే అతని ముందు తన ప్రేమను ప్రకటించటం..	538
47వ అధ్యాయం	:	దైవానికి ఇష్టమైన దాసుని లక్షణాల గురించి...	548

48వ అధ్యాయం	:	సజ్జనుల్ని, బలహీనుల్ని, అభాగ్యుల్ని హింసించటం మహాపాపం	555
49వ అధ్యాయం	:	ప్రజలతో వారి బాహ్యాచరణల్ని బట్టి వ్యవహరించాలి	557
50వ అధ్యాయం	:	దైవభీతి	566
51వ అధ్యాయం	:	దైవకారుణ్యం పట్ల ఆశాభావం	585
52వ అధ్యాయం	:	ఆశాభావ విశిష్ఠత	628
53వ అధ్యాయం	:	దైవం పట్ల భీతి, ఆశ రెండూ ఉండాలి	632
54వ అధ్యాయం	:	దైవభీతితో కంటతడిపెట్టటం... దైవాన్ని కలుసుకోవాలని వేగిరపడటం	636
55వ అధ్యాయం	:	ఐహిక అనాసక్తత... నిరుపేద జీవితాన్ని గడపటం	646
56వ అధ్యాయం	:	పస్తులతో, ఆర్థిక ఇబ్బందులతో జీవితం గడపటం, మామూలు సౌకర్యాలతోనే తృప్తిగా బ్రతకటం	676
57వ అధ్యాయం	:	ఆత్మతృప్తితో బ్రతకటం, ఇతరుల ముందు చేయి చాపకుండా ఉండటం	714
58వ అధ్యాయం	:	అర్థింపు, అత్యాశలు లేకుండా లభించే ధనాన్ని స్వీకరించవచ్చు	728
59వ అధ్యాయం	:	చెమటోడ్చి డబ్బు సంపాదించి, తన స్వయాన్ని పోషించుకోవటంతోపాటు ఇతరులకు కూడా సహాయం...	730
60వ అధ్యాయం	:	దాతృత్వం, ఔదార్యం, దైవప్రసన్నతా దృష్టితో మంచిపనుల కోసం ధనం ఖర్చుపెట్టటం	733
61వ అధ్యాయం	:	పిసినారితనానికి, పేరాశకు దూరంగా ఉండాలి	749
62వ అధ్యాయం	:	త్యాగం, సానుభూతి	751
63వ అధ్యాయం	:	పారలౌకిక విషయాల్లో ఒకర్నొకరు మించిపోవటానికి ప్రయత్నించటం	758
64వ అధ్యాయం	:	కృతజ్ఞుడైన ధనవంతుడు	760
65వ అధ్యాయం	:	మరణాన్ని గుర్తుచేసుకుంటూ ఉండటం, కోరికల్ని అదుపులో ఉంచుకోవటం	764
66వ అధ్యాయం	:	పురుషులు సమాధుల్ని సందర్శించటం గురించి	773

67వ అధ్యాయం	:	ఆపదలు వచ్చినప్పుడు చావుని కోరుకోరాదు, ధర్మంలో ఉపద్రవాలు తలెత్తినప్పుడు మాత్రం.....	776
68వ అధ్యాయం	:	సందేహాస్పద విషయాల జోలికి పోరాదు	780
69వ అధ్యాయం	:	కల్లోలం, ఉపద్రవాలు చెలరేగినప్పుడు ఏకాంతాన్ని ఆశ్రయించటం	788
70వ అధ్యాయం	:	సహజీవన శ్రేష్ఠత	792
71వ అధ్యాయం	:	తోటి విశ్వాసుల పట్ల నమ్రతతో...వ్యవహరించాలి	794
72వ అధ్యాయం	:	గర్వాహంకారాలను ప్రదర్శించటం నిషిద్ధం	802
73వ అధ్యాయం	:	ఉత్తమ నడవడిక	808
74వ అధ్యాయం	:	సౌమ్యం, విజ్ఞత, మృదుత్వం	816
75వ అధ్యాయం	:	మన్నింపుల వైఖరి, మూర్ఖుల పట్ల ఉపేక్షాభావం	823
76వ అధ్యాయం	:	కష్టాలు ఎదురైనప్పుడు సహనం వహించటం	828
77వ అధ్యాయం	:	షరీఅత్ ఆదేశాల పట్ల అపచారం జరిగితే ఆగ్రహం వ్యక్తం చేయాలి	830
78వ అధ్యాయం	:	పాలకులు ప్రజల పట్ల మృదువుగా వ్యవహరించాలి....	835
79వ అధ్యాయం	:	న్యాయశీలుడైన పరిపాలకుడు	841
80వ అధ్యాయం	:	ధర్మసమ్మతమైన విషయాల్లో పాలకులకు విధేయత చూపటం విధి, అధర్మ విషయాల్లో వారికి విధేయత చూపటం నిషిద్ధం	845
81వ అధ్యాయం	:	పదవుల్ని కాంక్షించకూడదు, తన అవసరం లేదనుకున్నప్పుడు...	856
82వ అధ్యాయం	:	రాజులు, న్యాయమూర్తులు... తమ కొలువులో సదాచార సంపన్నులైనవారినే ఉద్యోగులుగా నియమించుకోవాలి....	860
83వ అధ్యాయం	:	పాలనాధికారాలను... అడిగేవారికి... ఇవ్వకూడదు	863

1. సంస్కార ప్రకరణం

84వ అధ్యాయం	:	వ్రీడ, దాని మహత్యం....	864
85వ అధ్యాయం	:	రహస్యాలను దాచటం	867
86వ అధ్యాయం	:	వాగ్దాన పాలన	874
87వ అధ్యాయం	:	మంచి అలవాట్లను కొనసాగించాలి	878

88వ అధ్యాయం	:	ఇతరుల్ని కలుసుకునేటప్పుడు వారితో నవ్వుతూ మాట్లాడాలి	880
89వ అధ్యాయం	:	ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేవిధంగా మాట్లాడాలి	882
90వ అధ్యాయం	:	తోటివారి మాటల్ని రహస్యం కాకపోతే వినవచ్చు...	883
91వ అధ్యాయం	:	హితబోధలోనూ మధ్యేమార్గాన్ని అవలంబించాలి	884
92వ అధ్యాయం	:	ప్రశాంతత, హుందాతనం	889
93వ అధ్యాయం	:	నమాజుకు గాని... ఇత్యాది ఆరాధనలకోసం గాని వెళ్ళినప్పుడు ప్రశాంతంగా వెళ్ళాలి	890
94వ అధ్యాయం	:	అతిథులకు మర్యాద చేయటం	893
95వ అధ్యాయం	:	శుభవార్తలు అందజేయటం, శుభాకాంక్షలు తెలుపటం...	896
96వ అధ్యాయం	:	బంధుమిత్రుల్ని సాగనంపినప్పుడు హితవు చెప్పిమరీ సాగనంపాలి	908
97వ అధ్యాయం	:	ఇస్తిఖారా మరియు పరస్పరం సంప్రతింపులు జరుపుకోవటం గురించి	914
98వ అధ్యాయం	:	పండుగ నమాజులకు.... మరే ఆరాధనకయినా వెళ్ళినప్పుడు దారులు మార్చి నడిస్తే పుణ్యంతోపాటు ఎక్కువ ప్రదేశాల్లో దైవారాధన చేసినట్లవుతుంది	917
99వ అధ్యాయం	:	ప్రతి మంచిపనినీ కుడివైపునుంచి ఆరంభించటం అభిలషణీయం	919

2. భోజన నియమాలు

100వ అధ్యాయం	:	భోజనానికి ముందు బిస్మిల్లాహ్ పఠించాలి, చివర్లో అల్‌హమ్దు లిల్లాహ్ అనాలి	924
101వ అధ్యాయం	:	అన్నంలో లోపం ఎత్తిచూపకూడదు, బాగుంటే పొగడాలి	931
102వ అధ్యాయం	:	ఉపవాసి ముందు అన్నం సమర్పించబడితే అతను ఏం చేయాలి?	933
103వ అధ్యాయం	:	అతిథి తనతోపాటు మరెవరినయినా విందుకు తీసుకెళ్ళదలచినప్పుడు	934
104వ అధ్యాయం	:	కంచంలో తమకు దగ్గరున్న పదార్థాలు తీసుకొని తినాలి....	935
105వ అధ్యాయం	:	బంతి భోజనంలో తోటివారి అనుమతి లేకుండా తినుబండారాలు ఒకేసారి రెండేసి చొప్పున తినకూడదు	936
106వ అధ్యాయం	:	ఎంత తిన్నా కడుపునిండకపోతే ఏం చేయాలి?	937

107వ అధ్యాయం :	పళ్లెంలో ఒక ప్రక్క నుండి తినాలి	938
108వ అధ్యాయం :	ఒత్తిగిలి తినటం అవాంఛనీయం	940
109వ అధ్యాయం :	మూడువ్రేళ్లతో తినటం, అన్నం తిన్న తర్వాత వ్రేళ్ళను నాక్కోవటం...	942
110వ అధ్యాయం :	అన్నం తక్కువగా ఉండి తినేవాళ్లు ఎక్కువమంది ఉంటే ఏం చేయాలి?	947
111వ అధ్యాయం :	పానీయం సేవించే పద్ధతి	948
112వ అధ్యాయం :	కూజాల మూతికి నోరు తగిలించి నీళ్లు త్రాగటం అవాంఛనీయం. అయితే....	952
113వ అధ్యాయం :	పానీయాల్లో ఊదటం అవాంఛనీయం	954
114వ అధ్యాయం :	పానీయం కూర్చొని త్రాగటం ఉత్తమం	956
115వ అధ్యాయం :	పానీయ పంపిణీదారుడు అందరికన్నా చివర్లో తాగాలి	959
116వ అధ్యాయం :	వెండి బంగారు పాత్రలు మినహా పరిశుభ్రమైన ఇతర పాత్రలన్నిటిలో పానీయాన్ని సేవించవచ్చు....	960

3. వస్త్రధారణ ప్రకరణం

117వ అధ్యాయం :	తెల్లదుస్తులు ధరించటం అభిలషణీయం. ఎరుపు, ఆకుపచ్చ...	964
118వ అధ్యాయం :	చొక్కా ధరించటం అభిలషణీయం	972
119వ అధ్యాయం :	చొక్కా, చొక్కాచేతులు, లుంగీ, తలపాగా కొనలు ఎంత పొడవు ఉండవచ్చనే విషయం	973
120వ అధ్యాయం :	అణకువకొద్దీ ఖరీదైన దుస్తుల్ని ధరించకుండా ఉండటం	986
121వ అధ్యాయం :	వస్త్రధారణలో మధ్యేమార్గాన్ని అవలంబించటం...	987
122వ అధ్యాయం :	పట్టువస్త్రాలు ధరించటం పురుషులకు నిషిద్ధం....	988
123వ అధ్యాయం :	గజ్జి, దురద ఉన్నవారు పట్టుబట్టలు ధరించవచ్చు	991
124వ అధ్యాయం :	చిరుత తోలుమీద కూర్చోరాదు...దాన్ని వాహనం మీద ఆసనంగా ఉపయోగించరాదు	992
125వ అధ్యాయం :	కొత్తబట్టలు, కొత్తచెప్పులు మొదలగునవి తొడుక్కున్నప్పుడు ఏమని పలకాలి?	994
126వ అధ్యాయం :	దుస్తులు ధరించేటప్పుడు కుడివైపునుండి ఆరంభించాలి	995

నాల్గవ ప్రకరణం

127వ అధ్యాయం :	నిద్రపోయేటప్పుడు చేయవలసిన ప్రార్థనలు	996
128వ అధ్యాయం :	వెల్లకిలా పడుకోవటం, ఒక కాలిమీద మరొక కాలుపెట్టుకొని పడుకోవటం	1001
129వ అధ్యాయం :	సమావేశ నియమాలు	1004
130వ అధ్యాయం :	స్వప్నాలు, వాటికి సంబంధించిన విషయాలు	1013

5. సలాం ప్రకరణం

131వ అధ్యాయం :	సలాం విశిష్ఠత, సలాంను సర్వసామాన్యం చేయాలి	1018
132వ అధ్యాయం :	సలాం చేసే పద్ధతి	1023
133వ అధ్యాయం :	సలాం నియమాలు	1027
134వ అధ్యాయం :	మాటిమాటికీ సలాం చేసుకుంటూ ఉండటం అభిలషణీయం...	1029
135వ అధ్యాయం :	ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు సలాం చేసి ప్రవేశించాలి	1031
136వ అధ్యాయం :	పిల్లలకు సలాం చేయటం	1032
137వ అధ్యాయం :	పురుషుడు స్త్రీలకు, స్త్రీలు పురుషులకు సలాం చేయటం గురించి	1033
138వ అధ్యాయం :	దైవ తిరస్కారులకు ముందుగా సలాం చేయటం నిషిద్ధం	1035
139వ అధ్యాయం :	సమావేశం నుంచి లేదా తనతోపాటు కూర్చొని ఉన్నవారి దగ్గర్నుంచి లేచి వెళ్ళేటప్పుడు వారికి సలాం చేసి వెళ్ళాలి	1037
140వ అధ్యాయం :	అనుమతి కోరటం - దాని పద్ధతి	1038
141వ అధ్యాయం :	అనుమతి కోరినప్పుడు ఎవరని అడిగితే 'నేను' అని అనరాదు...	1041
142వ అధ్యాయం :	తుమ్ముకు సంబంధించిన ఆదేశాలు	1044
143వ అధ్యాయం :	పరస్పరం కలుసుకున్నప్పుడు కరచాలనం చేసుకోవటం.... నగుమోముతో పలకరించటం, మంచి వ్యక్తుల చేతుల్ని ముద్దాడటం	1048

6. రోగుల పరామర్శ ప్రకరణం

144వ అధ్యాయం :	వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించటం, శవం వెంట వెళ్ళటం.....	1054

145వ అధ్యాయం :	వ్యాధిగ్రస్తుని కోసం ఏమని ప్రార్థించాలి?	1059
146వ అధ్యాయం :	రోగి బాపతువారిని రోగి యోగక్షేమాలు అడుగుతూ ఉండటం అభిలషణీయం	1066
147వ అధ్యాయం :	జీవితం మీద ఆశలు వదులుకున్నవాడు ఏమని ప్రార్థించాలి?	1067
148వ అధ్యాయం :	రోగి పట్ల ఉత్తమంగా వ్యవహరించాలని రోగి ఇంటివారికి హితవు చెప్పాలి....	1069
149వ అధ్యాయం :	దైవం పట్ల అప్రసన్నతా భావంతో కాకుండా... రోగి తనకు బాధగా, జ్వరంగా ఉందని చెప్పటంలో తప్పులేదు	1071
150వ అధ్యాయం :	మరణం సమీపించిన వారిని కలిమా పఠించమని ప్రోత్సహించాలి	1073
151వ అధ్యాయం :	మృతుని కనురెప్పలు మూసినాక ఏమని ప్రార్థించాలి?	1075
152వ అధ్యాయం :	మృతుని దగ్గర కూర్చొని ఉన్నవారు, మృతుని కుటుంబీకులు ఏమని ప్రార్థించాలి?	1077
153వ అధ్యాయం :	ఏడ్పులు, పెడబొబ్బలు లేకుండా మృతుని గురించి విలపించటం ధర్మసమ్మతమే	1081
154వ అధ్యాయం :	మరణించినవారి గురించి చెడుగా చెప్పకోరాదు	1084
155వ అధ్యాయం :	జనాజా నమాజ్ చేయటం... జనాజా వెంట నడవటం ... జనాజా వెంట స్త్రీలు వెళ్ళటం...	1085
156వ అధ్యాయం :	జనాజా నమాజ్‌లో ఎక్కువమంది పాల్గొనటం, మూడు లేదా అంతకంటే ఎక్కువ పంక్తులుగా నించోవటం	1088
157వ అధ్యాయం :	జనాజా నమాజ్‌లో పఠించబడే దుఆల వివరణ	1090
158వ అధ్యాయం :	జనాజాను త్వరగా శ్మశానికి తీసుకువెళ్ళాలి	1096
159వ అధ్యాయం :	మృతుని అప్పు తీర్చటంలో, అంత్యక్రియల్లో తొందర చేయాలి	1098
160వ అధ్యాయం :	శ్మశానంలో హితబోధ చేయవచ్చు	1100
161వ అధ్యాయం :	మృతుణ్ణి ఖననం చేసిన తర్వాత అతని శ్రేయస్సు కొరకు ప్రార్థించటం....	1102
162వ అధ్యాయం :	మృతుని తరపు నుండి దానధర్మాలు చేయటం, అతని శ్రేయస్సు కోసం ప్రార్థించటం	1104
163వ అధ్యాయం :	మృతుని మంచితనాన్ని కొనియాడవచ్చు	1107

164వ అధ్యాయం :	సంతాన వియోగం పట్ల సహనం వహించేవారికి లభించే పుణ్యం	1110
165వ అధ్యాయం :	దుర్మార్గుల సమాధుల, అవశేషాల మీదుగా వెళ్ళినప్పుడు భయపడుతూ, విలపిస్తూ వెళ్ళాలి.....	1113

7. ప్రయాణ ప్రకరణం

166వ అధ్యాయం :	గురువారం రోజు ఉదయం ప్రయాణం మొదలు పెట్టటం అభిలషణీయం	1115
167వ అధ్యాయం :	ప్రయాణానికి కలిసి బయలుదేరటం, ప్రయాణంలో తమలో ఒకణ్ణి నాయకునిగా ఎన్నుకోవటం	1117
168వ అధ్యాయం :	ప్రయాణానికి సంబంధించిన ఇతర ఆదేశాలు	1120
169వ అధ్యాయం :	తోటిప్రయాణీకులకు సహాయం చేయటం	1126
170వ అధ్యాయం :	వాహనమెక్కి ప్రయాణానికి బయలుదేరినప్పుడు పఠించవలసిన దుఆలు	1129
171వ అధ్యాయం :	ప్రయాణంలో మెరక ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు "అల్లాహు అక్బర్" అని అనాలి. పల్లపు ప్రాంతాలలో దిగుతున్నప్పుడు "సుబ్‌హానల్లాహ్" అని అనాలి	1134
172వ అధ్యాయం :	ప్రయాణావస్థలో దుఆ చేయటం మంచిది	1139
173వ అధ్యాయం :	ప్రయాణంలో ఎవరైనా కీడు తలపెడతారేమోనన్న భయముంటే ఈ దుఆ చేసుకోవాలి	1140
174వ అధ్యాయం :	ప్రయాణంలో దిగినచోట ఈ వాక్యాలు పఠించాలి	1141
175వ అధ్యాయం :	బాటసారి పని ముగిసిన వెంటనే ఇంటిముఖం పట్టాలి	1143
176వ అధ్యాయం :	ప్రయాణం నుండి పగటిపూట ఇంటికి తిరిగిరావటం అభిలషణీయం. రాత్రివేళ తిరిగి రావటం అవాంఛనీయం	1144
177వ అధ్యాయం :	ప్రయాణం నుంచి తిరిగొచ్చి తమ నగరాన్ని చూడగానే ఏమని ప్రార్థించాలి?	1145
178వ అధ్యాయం :	ప్రయాణం నుంచి తిరిగొచ్చేవారు ముందుగా తమ ఇంటికి దగ్గర్లో ఉన్న మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసుకోవటం అభిలషణీయం	1146
179వ అధ్యాయం :	స్త్రీలు ఒంటరిగా ప్రయాణించటం నిషిద్ధం	1147

بسم الله الرحمن الرحيم

مقدمة المؤلف

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

గ్రంథకర్త (ఇమామ్ నవవీ - రహ్మా.లై)

తొలిపలుకులు

الْحَمْدُ لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ، الْعَزِيزِ الْغَفَّارِ ، مُكَوِّرِ اللَّيْلِ عَلَى النَّهَارِ ، تَذْكِرَةً لأُولِي الْقُلُوبِ وَالأَبْصَارِ ، وَتَبْصِرَةً لِذَوِي الأَلْبَابِ وَالاعْتِبَارِ ، الَّذِي أَيْقَظَ مِنْ خَلْقِهِ مَنِ اصْطَفَاهُ فَزَهَّدَهُمْ فِي هذِهِ الدَّارِ ، وَشَغَلَهُمْ بِمُرَاقَبَتِهِ وَإِدَامَةِ الأَفْكَارِ ، وَمُلازَمَةِ الاتِّعَاظِ والادِّكَارِ ، وَوَفَّقَهُمْ لِلدَّأْبِ فِي طَاعَتِهِ ، وَالتَّأَهُّبِ لِدَارِ الْقَرَارِ ، وَالْحَذَرِ مِمَّا يُسْخِطُهُ وَيوجِبُ دَارَ الْبَوَارِ ، وَالْمُحَافَظَةِ عَلَى ذلِكَ مَعَ تَغَايُرِ الأَحْوَالِ وَالأَطْوَارِ .

పాగడ్తలన్నీ సర్వ శక్తిమంతుడు, ఒక్కడైన అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. ఆయన సర్వాధికుడు, అమితంగా మన్నించేవాడు, రాత్రిని పగటిలోనికి, పగలును రాత్రిలోకి ప్రవేశింపజేసేవాడు (దీనివల్ల వేసవిలో రాత్రులు చిన్నవిగానూ, పగళ్లు దీర్ఘమైనవిగానూ మరియు శీతాకాలంలో రాత్రులు దీర్ఘమైనవిగానూ, పగళ్లు చిన్నవిగానూ అయిపోతుంటాయి లేదా ఆయన రాత్రిని పగటిపైకి కమ్మివేసేవాడు, అంటే పగటి కాలం పూర్తవగానే రాత్రి వచ్చేస్తుంది. అలాగే, రాత్రి నిష్క్రమించగానే పగలు మొదలవుతుంది) రేయింబవళ్ళు ఈ రాక పోకలు అల్లాహ్ పనితనమే. మనోనేత్రం కలవారికి, విజ్ఞతాదృష్టి కలవారికి ఇందులో హితబోధ వుంది. బుద్ధిజీవులు, ఆలోచనా పరుల కొరకు ఇందులో గుణపాఠం ఉంది. సృష్టిలో తన ధర్మం కోసం ఎన్నుకున్న వారికి ఆయన (ఇహలోక వాస్తవికతను గురించి) కనువిప్పు కలిగించాడు. ఈ ప్రపంచంలో వారికి దైవభీతి,

أَحْمَدُهُ أَبْلَغَ حَمْدٍ وَأَزْكَاهُ ، وَأَشْمَلَه وَأَنْمَاه .

وَأَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ الْبَرُّ الْكَرِيمُ ، الرَّؤُوفُ الرَّحِيمُ ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُهُ ، وَحَبِيبُهُ وَخَلِيلُهُ ، الْهَادِي إِلَى صِرَاطٍ مُسْتَقِيمٍ ، وَالدَّاعِي إِلَى دِينٍ قَوِيمٍ . صَلَوَاتُ اللهِ وَسَلَامُهُ عَلَيْهِ ، وَعَلَى سَائِرِ النَّبِيِّينَ ، وَآلِ كُلٍّ ، وَسَائِرِ الصَّالِحِينَ .

ధర్మపరాయణతలు అనుగ్రహించాడు. ఇటువంటి వారు నిత్యం ఆయన ధ్యానంలో, ఆయన చింతనలో నిమగ్నులై వుంటారు. విశ్వంలో వ్యాపించివున్న దేవుని నిదర్శనాల నుండి గుణపాఠాన్ని గ్రహిస్తూ, అనునిత్యం తమ ప్రభువును స్మరిస్తూ ఉంటారు. ఆయనే వారికి ఆజ్ఞల్ని పాలించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. పరలోక శాశ్వత నిలయం కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకునేందుకు, తమ ప్రభువు తమ పట్ల అప్రసన్నుడయ్యే చేష్టల నుంచీ, తమని నరకానికి గొనిపోయే పాపకార్యాల నుండి బయటపడే భాగ్యాన్ని ప్రసాదిస్తాడు. వారిపై ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిపడినా, కాలం ఏ మలుపు తిరిగినా, పరిస్థితుల స్వరూపంలో ఎలాంటి మార్పులు పొడసూపినా సరే వారు (దైవానికి విధేయత చూపే, చెడులకు దూరంగా ఉండే) తమ నడవడికపై స్థిరంగా ఉంటారు.

أَما بعدُ : فقد قال الله تعالى : ﴿ وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝ مَا أُرِيدُ مِنْهُم مِّن رِّزْقٍ وَمَا أُرِيدُ أَن يُطْعِمُونِ ﴾ [الذاريات : ٥٦، ٥٧] وَهذَا تَصْرِيحٌ بِأَنَّهُمْ خُلِقُوا للعِبَادَةِ ، فَحَقَّ عَلَيْهِمُ الاعْتِنَاءُ بِمَا خُلِقُوا لَهُ وَالإِعْرَاضُ عَنْ حُظُوظِ الدُّنْيَا بالزَّهَادَةِ ، فَإِنَّهَا دَارُ نَفَادٍ لا مَحَلُّ إِخْلادٍ ، وَمَرْكَبُ عُبُورٍ لا مَنْزِلُ حُبُورٍ ، ومَشْرَعُ انْفِصَامٍ لا مَوْطِنُ دَوَامٍ . فَلِهذَا كَانَ الأَيْقَاظُ مِنْ أَهْلِهَا هُمُ الْعُبَّادَ ، وَأَعْقَلُ النَّاسِ فِيهَا هُمُ الزُّهَّادَ .

నేను అల్లాహ్‌ను స్తుతిస్తున్నాను. అత్యున్నత మైన, అతి పవిత్రమైన ఆయన కీర్తినీ, సర్వాంగవర్తీయ, సుప్రయోజనకర ఘనతను కొనియాడుతున్నాను. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని, ఆయన సద్వర్తనుడనీ, అత్యంత ఉదాత్తుడనీ, క్షమా శీలి అనీ, కనికరించేవాడనీ నేను సాక్ష్య మిస్తున్నాను. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆయన దాసుడని, సందేశహరుడని, ఆయనకు ప్రియుడు మరియు సఖుడని, సన్మార్గం వైపుకు దర్శకత్వం వహించేవారని, పటిష్ఠమైన ధర్మం వైపునకు ఆహ్వానించేవారని కూడా

قال الله تعالى :

﴿ إِنَّمَا مَثَلُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ ٱلْأَرْضِ مِمَّا يَأْكُلُ ٱلنَّاسُ وَٱلْأَنْعَٰمُ حَتَّىٰٓ إِذَآ أَخَذَتِ ٱلْأَرْضُ زُخْرُفَهَا وَٱزَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَآ أَنَّهُمْ قَٰدِرُونَ عَلَيْهَآ أَتَىٰهَآ أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنَٰهَا حَصِيدًا كَأَن لَّمْ تَغْنَ بِٱلْأَمْسِ كَذَٰلِكَ نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴾ [يونس : ٢٤] والآيات في هذا المعنى كثيرةٌ . ولقد أحسَنَ القائلُ :

إِنَّ للهِ عِبَـــادًا فُطَنَـا
طَلَّقُوا الدُّنْيَا وَخَافُوا الْفِتَنَا

نَظَرُوا فِيهَا فَلَمَّا عَلِمُوا
أَنَّهَا لَيْسَتْ لِحَيٍّ وَطَنَا

నేను సాక్ష్యం పలుకుతున్నాను. ఆయనపై మరియు ప్రవక్తలందరిపై, వారి అనుచరులపై, సకల సద్వర్తనులపై దైవ కారుణ్యం మరియు శాంతి వర్షించుగాక!

దైవప్రశస్తి, ప్రవక్త ప్రశంసల అనంతరం : అల్లాహ్ సెలవిచ్చాడు : "నేను జిన్నాతులను, మానవులను కేవలం వారు నన్ను ఆరాధించాలని మాత్రమే పుట్టించాను. నేను వారినుండి ఎలాంటి ఉపాధినీ ఆశించను; వారు నాకు అన్నం పెట్టాలని కోరను; దీనిద్వారా వెల్లడయ్యేదేమంటే మానవులు, జిన్నాతులు దైవదాస్యం కోసం మాత్రమే పుట్టించబడ్డారు. కాబట్టి వారు తప్పనిసరిగా తమ పుట్టుక పరమార్థం వైపు దృష్టి సారించాలి. లౌకిక అనాసక్తత, దైవ భక్తి భావాలను అలవరచుకోవాలి. ప్రాపంచిక భోగలాలసకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇహలోకం ఏదో ఒకనాడు నశించి పోయేదే. ఇది శాశ్వత నిలయం కాదు. ఇదొక తాత్కాలిక వాహనమేగాని సుఖ సంతోషాల నికేతనం కాదు. ఇది అంత మయ్యే తటాకమే గాని శాశ్వత నివాసం కాదు. కాబట్టి ప్రపంచ వాసుల్లో ఎక్కువగా దాస్యం చేసేవారే అందరికన్నా విజ్ఞులు. ప్రాపంచిక సుఖ భోగాల కోసం పరుగులు తీయకుండా ఉండేవారే అందరిలోకెల్లా బుద్ధిజీవులు. అల్లాహ్ సెలవిస్తున్నాడు : "ఈ ప్రాపంచిక జీవితాన్ని ఇలా పోల్చవచ్చు. మేము ఆకాశం నుండి నీటిని కురిపించగా మనుషులూ పశువులూ అందరూ తినే భూ ఉత్పత్తులు బాగా దట్టంగా తయారయ్యాయి. ఆపై భూమి మంచి స్థితిలో

جَعَلُوْهَا لُجَّةً وَاتَّخَذُوا
صَالِحَ الأَعْمَالِ فِيْهَا سفُنَا

فإذا كان حالُها ما وصفْتُهُ ، وحالُنا ومَا خُلِقْنَا لَهُ مَا قَدَّمْتُهُ ؛ فَحَقٌّ على الْمُكَلَّفِ أَنْ يَذْهَب بنَفْسِهِ مَذْهَب الأَخْيَارِ ، وَيَسْلُكَ مَسْلَكَ أُولِي النُّهَى وَالأَبْصارِ ، وَيَتَأَهَّبَ لِمَا أَشَرْتُ إِلَيْهِ ، وَيَهْتَمَّ بِمَا نَبَّهْتُ عَلَيْهِ . وَأَصْوَبُ طريقٍ له فِي ذلِكَ ، وَأَرْشَدُ مَا يَسْلُكُهُ مِنَ

ఉన్నప్పుడు పొలాలు బాగా పండి శోభిల్లుతూ ఉన్నప్పుడు వాటి యజమానులు "ఇక మేము వీటివల్ల లాభం పొందగలము" అని అనుకుంటున్న సమయంలో, అకస్మాత్తుగా రాత్రి వేళనో, పగటి పూటనో మా ఆజ్ఞ వచ్చేసింది. అప్పుడు మేము అసలు అక్కడ నిన్న ఏమీ లేనట్లు దానిని సర్వనాశనం చేశాము. ఇలా మేము మా సూచనలను స్పష్టంగా వివరిస్తాము." (యూనుస్ - 24). దివ్య ఖుర్ఆన్‌లో ఈ భావాన్నిచ్చే వాక్యాలు అనేకం ఉన్నాయి. ఒకానొక కవి చాలా బాగా చమత్కరించాడు:

"బుద్ధిమంతులైన అల్లాహ్ దాసులు ఇహలోకానికి విడాకులిచ్చేశారు. ప్రాపంచిక పరీక్షలంటే వారు భయంతో కంపిస్తారు."

"వారు ప్రపంచాన్ని బాగా పరికించారు. ఈ ప్రపంచం బతికున్న ఏ మనిషికీ గమ్యం కాజాలదు అన్న వాస్తవాన్ని గ్రహించిన పిదప .....

వారు ప్రపంచాన్ని (నౌక లేనిదే దాటటానికి వీలులేని) ఓ లోతైన సముద్రంగా ఖరారు చేశారు. దానికోసం తమ సత్కర్మలనే నౌకలుగా చేసుకున్నారు."

పైన నేను పేర్కొన్నట్లు, ఇహలోక వాస్తవికత ఇదే అయినప్పుడు, ఇంతకు ముందు నేను అన్నట్లు మన పరిస్థితి, మనందరి పుట్టుక పరమార్థం ఇదే అయినప్పుడు బాధ్యతగల ప్రతి వ్యక్తీ తప్పనిసరిగా సద్వర్తనుల నడవడికనే ఎంచుకోవాలి. బుద్ధిజీవులు, బుధజనుల బాటలోనే

الْمَسَالِكِ : التَّأَدُّبُ بِمَا صَحَّ عَنْ نَبِيِّنَا سَيِّدِ الأَوَّلِينَ وَالآخِرِينَ ، وَأَكْرَمِ السَّابِقِينَ وَاللاَّحِقِينَ . صَلَوَاتُ اللهِ وَسَلاَمُهُ عَلَيْهِ وَعَلَى سَائِرِ النَّبِيِّينَ . وَقَدْ قَالَ اللهُ تَعَالَى : ﴿ وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ ﴾ [المائدة : ٢] وَقَدْ صَحَّ عَنْ رسول اللهِ ﷺ أَنَّهُ قَالَ : « واللهُ فِي عَوْنِ الْعَبْدِ مَا كَانَ الْعَبْدُ فِي عَوْنِ أَخِيهِ » وَأَنَّهُ قَالَ : « مَنْ دَلَّ عَلَى خَيْرٍ فَلَهُ مِثْلُ أَجْرِ فَاعِلِهِ » وَأَنَّهُ قَالَ : « مَنْ دَعَا إِلَى هُدًى كَانَ لَهُ مِنَ الأَجْرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئاً » وَأَنَّهُ قَالَ لِعَلِيٍّ رَضِيَ الله عَنْهُ : « فَوَاللهِ لأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلاً وَاحِداً خَيْرٌ لَكَ مِنْ حُمْرِ النَّعَمِ » .

నడవాలి. నేను సూచించిన దానికోసం సన్నాహాలు చేసుకోవాలి. నేను అప్రమత్తం చేసిన వాటి గురించి ఆలోచిస్తూ ఉండాలి. దీనికోసం అన్నింటికన్నా సవ్యమైనది, గమ్యం వైపుకు అత్యుత్తమ రీతిలో ముందుకు నడిపే రహదారి - మన ప్రవక్త (సఅసం) ద్వారా పటిష్ఠమైన ఆధారాలతో రుజువైన హదీసులను ఎంచుకోవడం. ముందు, వెనకటి తరాల వారందరికీ ఆయన నాయకులు. గతించినవారు, భవిష్యత్తులో రాబోయే వారందరిలోకెల్లా అత్యంత గౌరవనీయులు, ఆదరణీయులు. ఆయనపై, ఇంకా ఇతర ప్రవక్తలందరిపై దేవుని కరుణాకటాక్షాలు కురియుగాక! అల్లాహ్ ఆదేశించాడు : "మంచికి, దైవభక్తికి సంబంధించిన విషయాలలో మీరు పరస్పరం సహకరించుకోండి." (అల్ మాయిద - 2) దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ద్వారా దృఢమైన ఆధారంతో రుజువైన విషయం: ఆయన ఇలా బోధించారు - "ఒక దాసుడు తన సోదరునికి తోడ్పడుతున్నంత కాలం అల్లాహ్ అతనికి తోడ్పడుతూనే ఉంటాడు (245వ హదీసు). ఆయన ఇంకా ఇలా అన్నారు :

ఎవడైతే ఒక మంచిపని వైపుకు జనులను ఆహ్వానించాడో అతనికి ఆ పనిని అవలంబించిన వారందరికీ లభించే పుణ్య ఫలం లభిస్తుంది. అయితే దానివల్ల వారి పుణ్యంలోనూ ఎటువంటి కోత విధించటం జరగదు. (174వ హదీసు, 20వ అధ్యాయం). ఇంకా ఆయన హజ్రత్ అలీ (రజి)ని ఉద్దేశించి ఇలా ఉపదేశించారు :

فَرَأَيْتُ أَنْ أَجْمَعَ مُخْتَصَراً مِنَ الأَحَادِيثِ الصَّحِيحَةِ، مُشْتَمِلاً عَلَى مَا يَكُونُ طَرِيقاً لِصَاحِبِهِ إِلَى الآخِرَةِ ، ومُحَصِّلاً لآدَابِهِ الْبَاطِنَةِ وَالظَّاهِرَةِ ، جَامِعاً لِلتَّرْغِيبِ والتَّرْهِيبِ وَسَائِرِ أَنْوَاعِ آدَابِ السَّالِكِينَ : مِنْ أَحَادِيثِ الزُّهْدِ ، وريَاضَاتِ النُّفُوسِ ، وَتَهْذِيبِ الأَخْلاَقِ ، وطَهَارَاتِ الْقُلُوبِ وَعِلاجِهَا ، وَصِيَانَةِ الْجَوَارِحِ وَإِزَالَةِ اعْوِجَاجِهَا ، وَغَيْرِ ذلِكَ مِنْ مَقَاصِدِ الْعَارِفِينَ .

"అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను. నీ మూలంగా అల్లాహ్ ఏ ఒక్క వ్యక్తికైనా సన్మార్గాన్ని ప్రసాదిస్తే, అది నీ పాలిట ఎరుపు ఒంటెల కన్నా ఎంతో మేలైనది." (175వ హదీసు, 20వ అధ్యాయం)

ఈ హదీసులను దృష్టిలో పెట్టుకొనే నేను కుప్తంగా ప్రామాణిక హదీసులను క్రోడీకరించాలనుకున్నాను. అందులో పాఠకునికి పరలోకంలో సామాగ్రిగా ఉపయోగపడే హదీసులు ఉండాలని, తద్వారా అతనికి అంతర్బాహ్య సంస్కారాలు అలవడాలనీ, ఇంకా అవి సదాచరణవైపు ప్రోత్సాహకరంగా, దురాచరణ పట్ల హెచ్చరికగా ఉండాలని ఆశించాను. ఈ హదీసుల ద్వారా ప్రాపంచిక వ్యామోహం తగ్గటంతో పాటు ఆత్మ తృప్తికి సామాగ్రి సమకూరాలన్నది నా ఆశయం. ఈ హదీసులు నడవడికను తీర్చిదిద్దడంతో పాటు అంతరంగాలను కూడా శుద్ధి చేయాలనీ, మానసిక రుగ్మతలకు చికిత్స కావాలనీ కోరుకుంటున్నాను. మానవ అవయవాల సంరక్షణతో పాటు వాటి వక్రతలను కూడా సరిచేయగలగాలనీ, ఇవేగాకుండా దేవుణ్ణి కనుగొన్న వారి ఉద్దేశాలన్నీ కూడా ఈ హదీసుల ద్వారా నెరవేరాలని నేను కాంక్షిస్తున్నాను.

ఇందులో నేను కేవలం ప్రముఖ ప్రామాణికమైన గ్రంథాలకు సంబంధించిన దృఢమైన, స్పష్టమైన హదీసులను మాత్రమే ప్రస్తావించాలని, ప్రియ గ్రంథమైన ఖుర్ఆన్‌లోని గౌరవప్రదమైన వాక్యాలతో అధ్యాయములను ఆరంభించాలని,

وَأَلْتَزِمُ فِيهِ أَنْ لا أَذْكُرَ إِلَّا حَدِيثاً صَحِيحاً مِنَ الْوَاضِحَاتِ ، مُضَافاً إِلَى الْكُتُبِ الصَّحِيحَةِ الْمَشْهُورَاتِ ، وَأُصَدِّرَ الأَبْوَابَ مِنَ الْقُرْآنِ الْعَزِيزِ بِآيَاتٍ كَرِيمَاتٍ ، وَأُوَشِّحَ مَا يَحْتَاجُ إِلَى ضَبْطٍ أَوْ شَرْحِ مَعْنًى خَفِيٍّ بِنَفَائِسَ مِنَ التَّنْبِيهَاتِ . وَإِذَا قُلْتُ فِي آخِرِ حَدِيثٍ : مُتَّفَقٌ عَلَيْهِ ، فَمَعْنَاهُ : رواه البخاري ومسلم .

ఏదైనా పదానికి సరైన ఉచ్చారణ కావాలన్నా లేక దాని నిగూఢ భావాన్ని విపులీకరించవలసి వచ్చినా అక్కడ విలువైన సూచనలతో విషయాన్ని అలంకరించాలని నేను నిర్ణయించుకున్నాను. ఇంకా ఏ హదీసు చివరలోనైనా నేను "ముత్తఫఖున్ అలైహ్" అనంటే ఆ హదీసు బుఖారీ మరియు ముస్లింలు ఉభయులూ ఉల్లేఖించారని అర్థం చేసుకోవాలి.

وَأَرْجُو إِنْ تَمَّ هذَا الْكِتَابُ أَنْ يَكُونَ سَابِقاً لِلْمُعْتَنِي بِهِ إِلَى الْخَيْرَاتِ ، حَاجِزاً لَهُ عَنْ أَنْوَاعِ الْقَبَائِحِ وَالْمُهْلِكَاتِ . وَأَنَا سَائِلٌ أَخاً انْتَفَعَ بِشَيْءٍ مِنْهُ أَنْ يَدْعُوَ لِي ، وَلِوَالِدَيَّ ، وَمَشَايِخِي ، وَسَائِرِ أَحْبَابِنَا ، والْمُسْلِمِينَ أَجْمَعِينَ ، وَعَلَى اللهِ الْكَرِيمِ اعْتِمَادِي ، وَإِلَيْهِ تَفْوِيضِي وَاسْتِنَادِي ، وَحَسْبِيَ اللهُ وَنِعْمَ الْوَكِيلُ ، وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلَّا بِاللهِ الْعَزِيزِ الْحَكِيمِ .

ఈ గ్రంథమే గనక పూర్తయితే - శ్రద్ధగా అధ్యయనం చేసేవారికి అది సత్కార్యాల వైపు నడిపించగలదని, అనేక చెడులు, వినాశకర పాపాల నుంచి రక్షించగలదని ఆశిస్తున్నాను. ఈ గ్రంథం సహాయంతో ఏ కొంతైనా లబ్ధిపొందిన సోదరుణ్ణి - నా కోసం, నా తల్లిదండ్రుల కోసం, నా గురువుల కోసం, మిత్రులు, మరియు ముస్లిములందరి కోసం దుఆ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. మహోన్నతుడైన అల్లాహ్ పైనే నాకు నమ్మకముంది. నా సమస్త కార్యాలు, ఆయనకే అప్పజెబుతున్నాను, ఆయనపైనే నాకు విశ్వాసం. నాకు అల్లాహ్ చాలు. ఆయనే అత్యుత్తమ కార్య సాధకుడు, పాపాల బారి నుండి రక్షించ బడాలన్నా, మంచి పనులు చేయాలన్నా ఆయన తోడ్పాటు లేకుండా సాధ్యం కాదు. ఆయన సర్వాధికుడు, వివేకవంతుడూను.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

1వ అధ్యాయం

بسم الله الرحمن الرحيم

١ - بَابُ الإِخْلَاصِ وَإِحْضَارِ النِّيَّةِ فِي جَمِيعِ الأَعْمَالِ وَالأَقْوَالِ وَالأَحْوَالِ البَارِزَةِ وَالخَفِيَّةِ

సకల అంతర్బాహ్య వాక్కర్మల్లో, సర్వకాల సర్వావస్థల్లో సంకల్పశుద్ధి అవసరం

قَالَ اللهُ تَعَالَى: ﴿وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعۡبُدُواْ ٱللَّهَ مُخۡلِصِينَ لَهُ ٱلدِّينَ حُنَفَآءَ وَيُقِيمُواْ ٱلصَّلَوٰةَ وَيُؤۡتُواْ ٱلزَّكَوٰةَۚ وَذَٰلِكَ دِينُ ٱلۡقَيِّمَةِ ۝٥﴾ [البينة: ٥]، وَقَالَ تَعَالَى: ﴿لَن يَنَالَ ٱللَّهَ لُحُومُهَا وَلَا دِمَآؤُهَا وَلَٰكِن يَنَالُهُ ٱلتَّقۡوَىٰ مِنكُمۡ﴾ [الحج: ٣٧]، وَقَالَ تَعَالَى: ﴿قُلۡ إِن تُخۡفُواْ مَا فِي صُدُورِكُمۡ أَوۡ تُبۡدُوهُ يَعۡلَمۡهُ ٱللَّهُۗ﴾ [آل عمران: ٢٩].

అల్లాహ్ సెలవిచ్చాడు: "వారు అల్లాహ్‌కు దాస్యం చేయాలని, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని, నమాజ్‌ను స్థాపించాలని, జకాత్ ఇస్తూ ఉండాలని మాత్రమే ఆదేశించడం జరిగింది. ఇదే ఎంతో సరియైన ధర్మం." *(అల్ బయ్యినహ్ : 5)*

మరోచోట అల్లాహ్ సెలవిచ్చాడు : "వాటి మాంసమూ అల్లాహ్‌కు చేరదు, వాటి రక్తమూ చేరదు. కాని మీ భయభక్తులు ఆయనకు చేరుతాయి." *(అల్ హజ్జ్ - 37)*

ఇంకొకచోట ఆయన ఇలా ఆదేశించాడు : "ప్రవక్తా! ప్రజలను ఇలా హెచ్చరించు : "మీరు దాచినా లేక బహిర్గతం చేసినా - మీ మనసుల్లో ఉన్నదంతా అల్లాహ్‌కు తెలుసు."

(ఆలి ఇమ్రాన్ - 29)

١ - وَعَنْ أَمِيرِ المُؤْمِنِينَ أَبِي حَفْصٍ عُمَرَ بْنِ الخَطَّابِ بْنِ نُفَيْلِ بْنِ عَبْدِ العُزَّى بْنِ رِيَاحِ بْنِ عَبْدِ اللهِ بْنِ قُرْطِ بْنِ رَزَاحِ بْنِ عَدِيِّ بْنِ كَعْبِ بْنِ لُؤَيِّ بْنِ غَالِبٍ

1. విశ్వాసుల నాయకులు హజ్రత్ అబూ హఫ్స్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ఉపదేశించారు: ఆచరణలు సంకల్పాలపై ఆధారపడి ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అతని

القُرَشِيُّ العَدَوِيُّ، رَضِيَ اللهُ عَنْهُ، قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّمَا الأَعْمَالُ بِالنِّيَّاتِ، وَإِنَّمَا لِكُلِّ امْرِئٍ مَا نَوَى فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلَى اللهِ وَرَسُولِهِ فَهِجْرَتُهُ إِلَى اللهِ وَرَسُولِهِ، وَمَنْ كَانَتْ هِجْرَتُهُ لِدُنْيَا يُصِيبُهَا أَو امْرَأَةٍ يَنْكِحُهَا فَهِجْرَتُهُ إِلَى مَا هَاجَرَ إِلَيْهِ» مُتَّفَقٌ عَلَى صِحَّتِهِ. رَوَاهُ إِمَامَا المُحَدِّثِينَ أَبُو عَبْدِ اللهِ مُحَمَّدُ بْنُ إِسمَاعِيلَ بْنِ إِبْرَاهِيمَ بْنِ المُغِيْرَةِ بْنِ بَرْدِزْبَهْ الجُعْفِيُّ البُخَارِيُّ، وَأَبُو الحُسَيْنِ مُسْلِمُ بْنُ الحَجَّاجِ بْنِ مُسْلِمٍ القُشَيْرِيُّ النَّيْسَابُورِيُّ رَضِيَ اللهُ عَنهُما فِي صَحِيحَيْهِمَا اللَّذَيْنِ هُمَا أَصَحُّ الكُتُبِ المُصَنَّفَةِ.

మనసులోని ఉద్దేశానికి అనుగుణంగా ప్రతిఫలం దొరుకుతుంది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కోసం వలస పోయిన వ్యక్తి ప్రస్థానం - నిజంగానే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కోసం చేసిన ప్రస్థానంగా పరిగణించబడుతుంది. ఎవడైతే ప్రాపంచిక ప్రయోజనం పొందాలనే ఉద్దేశంతో లేక ఏ స్త్రీనయినా వివాహమాడాలనే సంకల్పంతో వలస పోతాడో అతడు - తాను కోరుకున్న వాటి కోసం వలసపోయినట్లుగా భావించటం జరుగుతుంది."

ఈ హదీసు ప్రామాణికతపై ఏకాభిప్రాయం ఉంది. హదీసు వేత్తల్లో అగ్రగణ్యులైన ఉభయులూ - అనగా అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ ఇస్మాయీల్ బుఖారీ మరియు అబుల్ హుసైన్ ముస్లిం బిన్ హజ్జాజ్‌లు - హదీసు సంకలన గ్రంథాలన్నిటిలోకెల్లా ప్రామాణికమైన తమ తమ గ్రంథాల్లో ఈ హదీసును పొందుపరచారు.

(సహీహ్ బుఖారీలోని దైవవాణి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మరికొన్ని ఉల్లేఖనాలలో ఈ హదీసు నేపథ్యం క్రింది విధంగా వివరించబడింది - ఒక వ్యక్తి ఉమ్మె ఖైస్ అనే స్త్రీకి వివాహ సందేశం పంపాడు. ఆమె ఆ సందేశాన్ని అంగీకరించడానికి అతను మదీనాకు వలస వెళ్ళాలన్న షరతు పెట్టింది. ఆ షరతు మూలంగానే ఆ వ్యక్తి మదీనాకు వలస వెళ్ళాడు. అక్కడ వారిద్దరికీ వివాహం జరిగింది. అప్పటినుంచీ ఆ వ్యక్తి దైవప్రవక్త సహచరుల మధ్య "ఉమ్మె ఖైస్ ప్రస్థానకుడు" గానే పేరుమోశాడు.

ఈ హదీసు ఆధారంగా పండితులు ఆచరణల్లో సంకల్పం ముఖ్యమనీ, సంకల్పానికి

అనుగుణంగానే ప్రతిఫలం లభిస్తుందన్న విషయంపై ఏకీభవిస్తున్నారు. సంకల్పం చేసుకునే చోటు మనస్సు. కనుక మనసులో సంకల్పించుకోవడం అవసరం. అంతేగాని దానిని నోటితో పలకాల్సిన అవసరం లేదు. పైగా అదొక అనాచారం. దీనికి శాస్త్రంలో రుజువు లభించదు. భారత ఉపఖండంలో సాధారణంగా నమాజు చేసేటప్పుడు సంకల్పాన్ని నోటితో పలికే ఆచారాన్ని ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ హదీసు ద్వారా బోధపడే మరో విషయం ఏమిటంటే ప్రతి పనిని సంకల్ప శుద్ధితో నెరవేర్చాలి. అంటే ఏ పని చేసినా దేవుని ప్రసన్నతను దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఎందుకంటే దురుద్దేశంతో కలుషితమయ్యే ఏ పనీ అల్లాహ్ సమక్షంలో స్వీకృతిని పొందజాలదు.

٢ - وَعَنْ أُمِّ الْمُؤْمِنِينَ أُمِّ عَبْدِ اللهِ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «يَغْزُو جَيْشٌ الْكَعْبَةَ فَإِذَا كَانُوا بِبَيْدَاءَ مِنَ الأَرْضِ يُخْسَفُ بِأَوَّلِهِمْ وَآخِرِهِمْ». قَالَتْ: قُلْتُ: يا رسولَ اللهِ كَيْفَ يُخْسَفُ بِأَوَّلِهِمْ وَآخِرِهِمْ وَفِيهِمْ أَسْوَاقُهُمْ وَمَنْ لَيْسَ مِنْهُم!؟ قَالَ: «يُخْسَفُ بِأَوَّلِهِمْ وَآخِرِهِمْ، ثُمَّ يُبْعَثُونَ عَلَى نِيَّاتِهِم». مُتَّفَقٌ عَلَيهِ. هٰذَا لَفْظُ الْبُخَارِيِّ.

2. విశ్వాసుల మాతృమూర్తి ఉమ్మె అబ్దుల్లాహ్ హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: సైనిక పటాలం ఒకటి కాబాపైకి దండెత్తే ఉద్దేశ్యంతో బయలుదేరుతుంది. ఆ సైనిక పటాలం భూమండలంలోని ఒక ప్రదేశానికి చేరుకోగానే అక్కడి వారంతా భూమిలోనికి కూరుకుపోతారు."

హజ్రత్ ఆయిషా (రజి) అంటున్నారు - ఆ మాట విని నేను "ఓ దైవప్రవక్తా! వారంతా భూమిలో ఎందుకు కూర్చి వేయబడతారు? వారిలో బజారున పోయేవారు, వేరితరులు కూడా ఉంటారు కదా!" అని అడిగాను. (అంటే సైనికాధికారులతో పాటు సామాన్య సిపాయిలు లేదా బజారులో తిరిగే మామూలు మనుషులు కూడా ఉంటారని అర్థం.) దానికి ఆయన "మొదటి నుంచి చివరిదాకా వారందరూ నేలలోకి కూర్చివేయబడతారు. అయితే ఆ తరువాత వారంతా కూడా తమ తమ ఉద్దేశాల ఆధారంగా లేపబడతారు. (అంటే ప్రళయం సంభవించాక వారితో

వారి సంకల్పాలనుబట్టి వ్యవహరించడం జరుగుతుంది.) " అని చెప్పారు. (బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీవి).

(సహీహ్ బుఖారీలోని వాణిజ్య ప్రకరణం. సహీహ్ ముస్లింలోని ఉపద్రవాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఉద్దేశ్యం, సంకల్పాన్ని బట్టి అతనిపట్ల మంచిగానో లేదా చెడుగానో వ్యవహరించడం జరుగుతుందని పై హదీసు ద్వారా బోధపడుతోంది. అంతేకాదు అన్యాయం, అక్రమాలకు ఒడిగట్టే దుండగుల సహచర్యంలో, వారి సాన్నిహిత్యంలో ఉండటం ఎంత అపాయకరమో కూడా ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. అయితే అసలు ఈ సైనిక పటాలం ఏది? అది ఎప్పుడు దండెత్తబోతుందన్న విషయం కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఈ భవిష్యవాణి అగోచర విషయాలకు సంబంధించినది. ఇది దైవప్రవక్త గారి ఒకానొక మహిమ. ఇటువంటి భవిష్యవాణులు దేవుని వహీ ద్వారా తెలుపబడినవై ఉంటాయి. కనుక వీటి ఉనికిపై, సత్యసంధతపై విశ్వాసం కలిగి ఉండటం అవసరం.

٣ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ النَّبِيُّ ﷺ: «لا هِجْرَةَ بَعْدَ الفَتْحِ، وَلٰكِنْ جِهَادٌ وَنِيَّةٌ، وَإِذَا اسْتُنْفِرْتُمْ فَانْفِرُوا» مُتَّفَقٌ عَلَيهِ. وَمَعْنَاهُ: لا هِجْرَةَ مِنْ مَكَّةَ لأَنَّهَا صَارَتْ دَارَ إِسْلامٍ.

3. హిజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మక్కా విజయం తరువాత హిజ్రత్ (వలస వెళ్ళవలసిన అవసరం) లేదు. అయితే దైవమార్గంలో పోరాటం మరియు సంకల్పం మాత్రం కొన సాగుతూ ఉంటాయి. దైవమార్గంలో పోరాడటం కోసం మిమ్మల్ని పిలవడం జరిగితే, మీరు (తక్షణమే) బయలు దేరండి. *(బుఖారీ, ముస్లిం)*

దీని భావం ఏమిటంటే, (హిజ్రీ శకం 8వ ఏట) మక్కా నగరం దారుల్ ఇస్లాం (ఇస్లామీయ రాజ్యం) అయిపోయింది. కనుక మక్కా విజయం తరువాత ఇక మక్కా నుండి వలసవెళ్ళాల్సిన అవసరం మిగిలి ఉండలేదు.

(సహీహ్ బుఖారీలోని పోరాట ప్రకరణం. సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం.)

ముఖ్యాంశాలు

ఏదయినా దేశం లేక ప్రాంతం "సంక్షేమ రాజ్యం"గా ఏర్పడిన తరువాత ఇక ప్రజలు అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళవలసిన అవసరం లేదు. అయితే దైవ తిరస్కారుల రాజ్యంలో సత్య ధర్మాన్ని ఆచరించడం, దానిపై నిలకడగా ఉండటం కష్టంగా పరిణమించినపుడు, ఆ ప్రదేశాల నుండి వలస వెళ్ళడం మాత్రం అవసరం. ఒక ఇస్లామీయ రాజ్యం నుండి మరొక ఇస్లామీయ రాజ్యానికి ప్రస్థానం చేయవలసిన అవసరం లేనప్పుడు, ధనరాసులు విరివిగా ఉన్నాయనో లేక నాగరిక సౌకర్యాలు పుష్కలంగా లభ్యమవుతున్నాయనో ఒక ఇస్లామీయ రాజ్యం నుండి దైవ తిరస్కార రాజ్యానికి వలసవెళ్ళి అక్కడ స్థిరపడిపోవడానికి ఇస్లామీయ చట్టం సుతరామూ సమ్మతించదన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతుంది. దురదృష్టవశాత్తూ ఇందులో నేటి ముస్లింలు కూడా చిక్కుకొని వున్నారు. ముఖ్యంగా వారి పెట్టుబడుల తరలింపు, ముస్లిం తత్వవేత్తల వలసలు ఆందోళనకరంగా పరిణమించాయి. వీటివల్ల దైవ తిరస్కార రాజ్యాల ఆర్థిక వ్యవస్థలకు ఊతం లభిస్తోంది. వారి లజ్జావిహీన నాగరికత అభివృద్ధి చెందుతోంది. గమనార్హమైన ఇంకొక విషయం ఏమిటంటే ప్రతి ముస్లిం తన మనసులో దైవమార్గంలో పోరాడాలనే పిపాస, కుతూహలం కలిగి ఉండాలి. దైవమార్గంలో పోరాడటానికి ఏ సందర్భంలో పిలుపు వచ్చినా వెంటనే హాజరు పలికేందుకు అనువుగా వీలైన మేరకు దానికోసం సన్నాహాలు చేసుకొని ఉండాలి.

٤ - وَعَنْ أَبِي عَبْدِ اللهِ جَابِرِ بْنِ عَبْدِ اللهِ الأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كُنَّا مَعَ النَّبِيِّ ﷺ فِي غَزَاةٍ فَقَالَ: «إِنَّ بِالمَدِينَةِ لَرِجَالًا مَا سِرْتُمْ مَسِيراً وَلَا قَطَعْتُمْ وَادِياً إِلَّا كَانُوا مَعَكُمْ، حَبَسَهُمُ المَرَضُ»، وَفِي رِوَايَةٍ: «إِلَّا شَرَكُوكُمْ فِي الأَجْرِ» رَوَاهُ

4. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారీ (రజి) కథనం : మేము ఒకానొక యుద్ధంలో దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాము. అప్పుడు ఆయన ఈ విధంగా ప్రవచించారు : "మదీనాలో కొంతమంది (యుద్ధానికి) రాలేకపోయారు. అయితే మీరు ప్రయాణించిన ప్రతిచోటా, మీరు నడిచిన ప్రతి లోయలోనూ వారు మీతోపాటే ఉన్నారు. అనారోగ్యం వారిని ఆపి ఉంచింది."

వేరొక ఉల్లేఖనంలో "పుణ్యంలో మీతో పాటు వారు కూడా భాగస్వాములయ్యార"ని ఉంది. *(ముస్లిం)*

مُسْلِمٌ. وَرَوَاهُ البُخَارِيُّ عَنْ أَنَس رَضِيَ اللهُ عَنْهُ قَالَ: رَجَعْنَا مِنْ غَزْوَةِ تَبُوكَ مَعَ النَّبِيِّ ﷺ فَقَالَ: «إِنَّ أَقْوَاماً خَلْفَنَا بِالمَدِينَةِ مَا سَلَكْنَا شِعْباً وَلَا وَادِياً إِلَّا وَهُمْ مَعَنَا، حَبَسَهُمُ العُذْرُ».

బుఖారీ ఉల్లేఖనంలో హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉటంకిస్తున్నారు : మేము తబూక్ యుద్ధానంతరం దైవప్రవక్త (సల్లం) వెంట తిరిగి వచ్చాము. అప్పుడు ఆయన ఇలా అన్నారు : కొందరు మన వెనక మదీనాలోనే ఆగిపోయి ఉన్నారు. అయితే మనం నడిచిన ప్రతి కనుమ, ప్రతి లోయలోనూ వారు మనతోపాటే ఉన్నారు. తగిన కారణం వల్ల వారు రాలేకపోయారు."

(సహీహ్ బుఖారీలోని దైవమార్గంలో పోరాట ప్రకరణం. సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనసులో దైవమార్గంలో యుద్ధం చేయాలనే ఆకాంక్ష, సంకల్పం ఉంటే చాలు, ఏదయినా ధర్మబద్ధమైన అనివార్య కారణంచేత యుద్ధంలో పాల్గొనకపోయినా అల్లాహ్ అటువంటి వ్యక్తికి ఇంటిలోనే దైవమార్గంలో పోరాటం సలిపినంత ప్రతిఫలం, పుణ్యం ప్రసాదిస్తాడని పై హదీసు ద్వారా బోధపడుతోంది.

٥ - وَعَنْ أَبِي يَزِيدَ مَعْنِ بْنِ يَزِيْدَ بْنِ الأَخْنَسِ، رَضِيَ اللهُ عَنْهُم، وَهُوَ وَأَبُوهُ وَجَدُّهُ صَحَابِيُّونَ، قَالَ: كَانَ أَبِي يَزِيدُ

5. హజ్రత్ అబూ యజీద్ మాన్ బిన్ యజీద్ బిన్ అఖ్నస్ (రజి) (ఈయన, ఈయన తండ్రీతాతలు ముగ్గురూ దైవప్రవక్త అనుచరులే) కథనం: మా నాన్న యజీద్ ఒకసారి దానధర్మాల నిమిత్తం కొన్ని దీనార్లు బయటికి తీసి వాటిని మస్జిద్‌లో ఒక వ్యక్తి దగ్గర (అవసరమున్న వానికి ఇవ్వమని) ఉంచి వెళ్ళిపోయారు. అదే సమయంలో నేను అక్కడికి వచ్చాను. (అవసరం నిమిత్తం) నేను ఆ వ్యక్తి నుండి దీనార్లు పుచ్చుకొని ఇంటికి తీసుకువచ్చాను. వాటిని చూసి మా నాన్నగారు "అల్లాహ్ సాక్షి! నేను ఇవి

أَخْرَجَ دَنَانِيْرَ يَتَصَدَّقُ بِهَا فَوَضَعَهَا عِنْدَ رَجُلٍ فِي الْمَسْجِدِ فَجِئْتُ فَأَخَذْتُهَا فَأَتَيْتُهُ بِهَا، فَقَالَ: وَاللهِ مَا إِيَّاكَ أَرَدْتُ، فَخَاصَمْتُهُ إِلَى رَسُولِ اللهِ ﷺ فَقَالَ: «لَكَ مَا نَوَيْتَ يَا يَزِيْدُ، وَلَكَ مَا أَخَذْتَ يَا مَعْنُ» رَوَاهُ الْبُخَارِيُّ.

నీకివ్వాలనుకోలేదు" అంటూ నాతో వాదనకు దిగారు. నేను ఆయన్ని దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకువెళ్ళి ఆయనకు మా నాన్న వాదన గురించి వివరించాను. దానికి ఆయన: "ఓ యజీద్! నీకు నీ సంకల్పానికి అనుగుణంగా పుణ్యం లభిస్తుంది. ఓ మాన్! అలాగే నువ్వు తీసుకున్న దీనార్లు కూడా నీకొరకు ధర్మ సమ్మతమే అవుతాయి" అని తీర్పు చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలో అనుకోకుండా కన్నకొడుకుకే దానం చేసిన వాని అధ్యాయంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

తాము చేసిన దానధర్మాలు అనుకోకుండా అవసరాల్లో వున్న తమ కొడుకుల చేతికే అందివస్తే వాటిని వాపసు తీసుకోవాల్సిన అవసరం లేదని ఈ హదీసు ద్వారా రూఢీ అవుతోంది. ఎందుకంటే తండ్రి మాత్రం అవసరాల్లో వున్న వ్యక్తికి ధర్మం చేయాలని అనుకున్నాడు కాబట్టి అతనికి తన ఉద్దేశానికనుగుణంగా చేసిన దానానికి పుణ్యం లభించి తీరుతుంది. అయితే కొందరు పండితుల అభిప్రాయం ప్రకారం ఇది నఫిల్ సదఖాలకు (స్వచ్ఛంద దానధర్మాలకు) మాత్రమే వర్తిస్తుంది. ఎందుకంటే విధిగా ఇవ్వవలసిన దానాలను (జకాత్ లాంటివి) ఖర్చుల నిమిత్తం తమపై హక్కుగల వారికి ఇవ్వకూడదు. మరో విషయం ఏమిటంటే తమ తరపున దానం చేయమని వేరొకరికి పని అప్పజెప్పడం ధర్మ సమ్మతమే. ఇక ఈ హదీసు ద్వారా బోధపడే మూడో విషయం ఏమిటంటే, ధార్మిక విషయాల్లో పరస్పరం వాదప్రతివాదాలు చేసుకోవడం, చర్చించుకోవడం అసభ్యత ఏమీ కాదు. అలాగే ధర్మ సందేహాన్ని నివృత్తి చేసుకునే ఉద్దేశ్యంతో కన్న తండ్రిని సమీప న్యాయనిర్ణేత లేక ధర్మవేత్త వద్దకు తీసుకుపోవటం కూడా తండ్రిపట్ల అవిధేయత అనిపించుకోదు.

(ఫత్‌హుల్ బారీలో ఇది ఈ అధ్యాయంలోనే గాక, "భార్య మరియు తన పోషణలో వున్న అనాథలకు జకాత్ ఇచ్చే అధ్యాయం"లోనూ ఉంది.)

٦ - وَعَنْ أَبِي إِسْحَاقَ سَعْدِ بْنِ أَبِي وَقَّاصٍ مَالِكِ بْنِ أُهَيْبِ بْنِ عَبْدِ مَنَافِ بْنِ

6. ఇహలోకంలోనే స్వర్గ సుఖాల శుభ వార్త పొందిన పదిమందిలో ఒకరైన అబూ ఇస్‌హాఖ్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్

زُهْرَةَ بْنِ كِلَابِ بْنِ مُرَّةَ بْنِ كَعْبِ بْنِ لُؤَيٍّ القُرَشِيِّ الزُّهْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَحَدِ العَشَرَةِ المَشْهُودِ لَهُمْ بِالجَنَّةِ، رَضِيَ اللهُ عَنْهُم، قَالَ: جَاءَنِي رَسُولُ اللهِ ﷺ يَعُودُنِي عَامَ حَجَّةِ الوَدَاعِ مِنْ وَجَعٍ اشْتَدَّ بِي فَقُلْتُ: يَا رَسُولَ اللهِ إِنِّي قَدْ بَلَغَ بِي مِنَ الوَجَعِ مَا تَرَى، وَأَنَا ذُو مَالٍ وَلَا يَرِثُنِي إِلَّا ابْنَةٌ لِي، أَفَأَتَصَدَّقُ بِثُلُثَيْ مَالِي؟ قَالَ: «لَا»، قُلْتُ: فَالشَّطْرُ يَا رَسُولَ اللهِ؟ فَقَالَ: «لَا»، قُلْتُ: فَالثُّلُثُ يَا رَسُولَ اللهِ؟ قَالَ: « الثُّلُثُ والثُّلُثُ كَثِيرٌ - أَوْ كَبِيرٌ - إِنَّكَ أَنْ تَذَرَ وَرَثَتَكَ أَغْنِيَاءَ خَيْرٌ مِنْ أَنْ تَذَرَهُمْ عَالَةً يَتَكَفَّفُونَ النَّاسَ، وَإِنَّكَ لَنْ تُنْفِقَ نَفَقَةً تَبْتَغِي بِهَا وَجْهَ اللهِ إِلَّا أُجِرْتَ عَلَيْهَا حَتَّى مَا تَجْعَلُ فِي فِي امْرَأَتِكَ» قَالَ: فَقُلْتُ: يَا رَسُولَ اللهِ أُخَلَّفُ بَعْدَ أَصْحَابِي؟ قَالَ: «

(రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తాను అంతిమ హజ్ యాత్ర చేసిన యేట వ్యాధిగ్రస్తుణ్ణయిఉన్న నన్ను పరామర్శించే నిమిత్తం నా వద్దకు వచ్చారు. అప్పుడు నేను విపరీతమైన నొప్పితో బాధపడు తున్నాను. నేను ఆయన్ని "దైవప్రవక్తా! నా నొప్పి ఎంత తీవ్రంగా తయా రయిందో తమరు చూస్తూనే ఉన్నారు. నేనా డబ్బు కలవాణ్ణి. నాకు ఒక్కగానొక్క కూతురు తప్ప ఇతర వారసులెవరూ లేరు. నేను నా ధనంలోని మూడింట రెండొంతులను ఎవరికైనా దానం చేయవచ్చా?" అని అడిగాను. దానికి ఆయన "కూడదు" అన్నారు. తిరిగి నేను "సగం ధనం దానం చేయనా" అని అడి గాను. దానికి కూడా ఆయన "కూడదు" అనే అన్నారు. మళ్ళీ నేను "మూడింట ఒక వంతైనా దానం చేయలేనా దైవ ప్రవక్తా!" అని విన్నవించుకోగా అందుకు ఆయన "మూడింట ఒక వంతు అయితే చేయ గలవు. కాని అది కూడా ఎక్కువే (లేక) పెద్దదే అవుతుంది (అని అన్నారు). ఎందుకంటే నువ్వు నీ వారసులను పరుల ముందు చేయి చాపుతూ తిరిగే దరిద్రులుగా వదలి వెళ్ళడంకన్నా స్థితిమంతులుగా వదలి వెళ్ళడమే ఎంతో శ్రేయస్కరం. (గుర్తుం చుకో!) నువ్వు దైవప్రసన్నత కోసం ఏది ఖర్చుపెట్టినా దానికి నువ్వు ప్రతిఫలం పొందుతావు. ఆఖరికి నువ్వు నీ భార్య నోట్లో వేసే ముద్దకు కూడా ప్రతిఫలం

إِنَّكَ لَنْ تُخَلَّفَ فَتَعْمَلَ عَمَلاً تَبْتَغِي بِهِ وَجْهَ اللهِ إِلَّا ازْدَدْتَ بِهِ دَرَجَةً وَرِفْعَةً، وَلَعَلَّكَ أَنْ تُخَلَّفَ حَتَّى يَنْتَفِعَ بِكَ أَقْوَامٌ وَيُضَرَّ بِكَ آخَرُونَ. اللَّهُمَّ أَمْضِ لأَصْحَابِي هِجْرَتَهُمْ، وَلَا تَرُدَّهُمْ عَلَى أَعْقَابِهِمْ، لَكِنِ الْبَائِسُ سَعْدُ بْنُ خَوْلَةَ» يَرْثِي لَهُ رَسُولُ اللهِ ﷺ أَنْ مَاتَ بِمَكَّةَ. مُتَّفَقٌ عَلَيْهِ.

పొందుతావు" అని ఉపదేశించారు. అప్పుడు నేను "ఓ దైవప్రవక్తా! నేను నా సహచరుల వెనుక ఉండిపోతానా? (అంటే నా సహచరులు ముందుగానే చనిపోయి నేను ఈ లోకంలో ఒక్కడినే ఉండిపోతానా?)" అని సందేహపడగా దానికి ఆయన (అయితేనేమి? మంచి దేగా) ఎందుకంటే నీ సహచరుల అనంతరం నువ్వు బ్రతికివుంటే దైవప్రసన్నత కోసం నువ్వు చేసుకునే ప్రతి ఆచరణతో నీ స్థాయి, అంతస్థులు పెరుగుతాయి. బహుశా నీకు ఇంకా జీవితం గడిపే అవకాశం లభిస్తుందేమో! అప్పుడు కొంత మంది (విశ్వాసులకు) నీవల్ల మేలు కలగవచ్చు, ఇంకొంతమంది (దైవ తిరస్కారులకు) నీ వల్ల కీడు కలగవచ్చు. ఓ అల్లాహ్! నా సహచరుల హిజ్రత్‌ని (ప్రస్థానాన్ని) పరిపూర్ణం గావించు. వారిని పరాజయం పాలుచేయకు" అని వేడుకున్నారు. కాని "సాద్ బిన్ ఖౌలా" దయార్హులు. ఎందుకంటే ఆయన మక్కాలో ఉండగానే కన్నుమూశారు. అందుకని ఆయన కనికరించబడాలని దైవప్రవక్త (సల్లం) దుఆ చేసేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అంత్యక్రియల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని వీలునామాల ప్రకరణం).

వివరణ

ప్రవక్త ప్రియ సహచరులు తమకెంతో ఇష్టమయిన మక్కా నగరాన్ని కేవలం అల్లాహ్

ప్రసన్నత కోసం వదలి మదీనాకు వలసవెళ్ళారు. అంతేకాదు, తాము దైవం కోసం వదలిపెట్టిన నగరంలో తిరిగి స్థిరపడటాన్ని కూడా వారు సుతరామూ ఇష్టపడేవారు కాదు. అందుకే హజ్రత్ సాద్ (రజి) తనకు మక్కాలోనే ఎక్కడ మృత్యువు సంభవిస్తుందోనని భయపడేవారు. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆయన హిజ్రత్ పూర్తి కావాలని ప్రార్థన చేశారు. హజ్రత్ సాద్ (రజి) గారి దైన్యస్థితికి ఆయన చాలా దుఃఖించారు. ఎందుకంటే సాద్ (రజి) మక్కాలో ఉండగానే మరణించారు. ఆ విధంగా ఆయన దైవమార్గంలో ప్రస్థానానికి (హిజ్రత్‌కు) లభించవలసిన పూర్తి ప్రతిఫలాన్ని పొందలేకపోయారు.

ముఖ్యాంశాలు

1. మరణం ఆసన్నమయిన తరువాత మనిషి తన ధనంలో మూడింట ఒక వంతుకంటే ఎక్కువ ధనాన్ని దానం చేయడంగాని లేక వీలు రాయించడం గాని చేయలేడన్న దానికి ఈ హదీసు నిదర్శనం.
2. మనిషి సంకల్పం సవ్యంగా వుంటే అతను, తాను భార్యా పిల్లలపై చేసే ఖర్చుకు కూడా పుణ్యఫలం పొందుతాడు.
3. చికిత్స చేయించుకోవటం కోసం లేక పుణ్యాత్ముల చేత ప్రార్థన చేయించుకునే మంచి ఉద్దేశ్యంతో మనిషి తన అనారోగ్యాన్ని, బాధను ఇతరుల ముందు వెల్లడించటంలో తప్పులేదు. ఇది అల్లాహ్ మీద ఫిర్యాదు చేసినట్లు కాదు.
4. దైవమార్గంలో ఖర్చుచేసేటప్పుడు, దానధర్మాలు చేసేటప్పుడు తమ సన్నిహిత బంధువులకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి.

٧ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ عَبْدِ الرَّحْمٰنِ بْنِ صَخْرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلَى أَجْسَامِكُمْ، وَلَا إِلَى صُوَرِكُمْ، وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ» رَوَاهُ مُسْلِم.

7. హజ్రత్ అబూ హురైరా అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: అల్లాహ్ మీ శరీరాలను, మీ ముఖాలను చూడడు. ఆయన మీ అంతరంగాలను, ఆచరణలను మాత్రమే చూస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం.)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా కూడా చిత్తశుద్ధి, సవ్యమైన సంకల్పాల ప్రాముఖ్యత వెల్లడవుతోంది. కనుక ప్రతి సదాచరణలోనూ వీటిని దృష్టిలో పెట్టుకోవటం చాలా అవసరం.

ఆచరణల్ని పాడుచేసే విషయాల నుండి అంతరంగాన్ని కాపాడుకోవాలి. ఉదాహరణకు ప్రదర్శనాబుద్ధి, పరులకు చూపించి సత్కర్మలు చేయాలనే కోరిక, ప్రాపంచిక వ్యామోహం - ఇత్యాది నీచమైన స్వార్థపూరిత భావాల నుంచి మనసును రక్షించుకోవాలి. హృదయాల స్థితి అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. కనుక ఆచరణల నిజ స్వరూపం ఏమిటో ప్రళయదినానే తెలిసి వస్తుంది. అప్పుడు దేవుని దర్బారులో వాటికి మంచి లేదా చెడు ప్రతిఫలం లభిస్తుంది. ప్రపంచంలో మాత్రం వ్యవహారం మనిషి బాహ్య ఆచరణల ఆధారంగానే జరుగుతుంది. అతని అంతరంగ స్థితిని అల్లాహ్‌కు వదలిపెట్టడం జరుగుతుంది.

గమనిక

"రియాజుస్సాలిహీన్" కు చెందిన కొన్ని ప్రతుల్లో ఈ హదీసులోని 'వ ఆమాలికుమ్' (మీ కర్మలను) అనే పదాన్ని మినహాయించి నకలు చేయడం జరిగింది. ఇది సరికాదు. సహీహ్ ముస్లింలో "ఖులూబికుమ్" (అంతరంగాలు) అనే పదంతోపాటు "వ ఆమాలికుమ్" (మీ కర్మలు) అని కూడా ఉంది. ఆ అదనపు పదాన్ని ప్రస్తావించడం అవశ్యం. ఎందుకంటే అది లేకపోతే ప్రజలు ఈ హదీసును అర్థం చేసుకోవడంలో పొరబడవచ్చు. ఎవరికయినా గర్వం పెంచడం తప్పనిసరి అనీ, దైవ తిరస్కారుల విధానాలను అనుకరించడం తగదని ఉపదేశిస్తే లేక పరదా పద్ధతి ప్రాముఖ్యత గురించి చెబితే, ఇతర ధార్మిక నియమాలను గురించి బోధిస్తే వారు వాటిని లక్ష్యపెట్టటం లేదు. "అసలు మనసులో భయం, భక్తి ఉంటే చాలండీ" అంటున్నారు. (అంటే నియమాలను పాటించాల్సిన అవసరం లేదని వారి భావం) పైపెచ్చు "అల్లాహ్ మీ అంతరంగాలను మాత్రమే చూస్తాడు" అన్న ఈ హదీసు వాక్యాన్ని నిదర్శనంగా చూపించి వాదిస్తున్నారు. నిజానికి దానితోపాటు "మరియు మీ కర్మల్ని చూస్తాడు" అన్న వాక్యం కూడా ఉంది. దీంతో ఆచరణ ప్రయోజనం, పైగా దైవప్రవక్త విధానానికి అనుగుణమైన ఆచరణ ప్రాముఖ్యత వెల్లడౌతుంది. వాస్తవానికి ఏక కాలంలో అంతరంగంతో పాటు బాహ్యాచరణల సంస్కరణ తప్పనిసరిగా జరగాలి. ఎందుకంటే రెండూ పరస్పరం విడదీయరానివి. మనసు సవ్యంగా ఉంటే ఆచరణ కూడా సవ్యంగా ఉంటుంది. అలాగే ఆచరణ సవ్యంగా ఉంటే అంతరంగమూ బాగుంటుంది. ఆచరణల సంస్కరణ లేకుండా అంతరంగాలను చక్కదిద్దడం, అంతరంగాల దిద్దుబాటు లేనిదే ఆచరణల్ని సంస్కరించడం సంభవం కాదు. ఈ విషయాన్నే వేరొక హదీసులో ఈ విధంగా వివరించడం జరిగింది: "మానవ శరీరంలో ఒక మాంసపు ముద్ద ఉంది. అది గనక సవ్యంగా ఉంటే మొత్తం శరీరం సవ్యంగా ఉంటుంది. ఒకవేళ అదే చెడిపోతే శరీరమంతా చెడిపోతుంది. ఆ మాంసపు ముద్దే హృదయం." (588 వ హదీసు చూడండి). వేరితర హదీసుల ద్వారా కూడా ఆచరణల ప్రాముఖ్యత తెలియవస్తోంది. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు - "ప్రతి ఒక్కరికీ ఆచరణలకు అనుగుణంగానే

అంతస్థులు ప్రాప్తిస్తాయి." మరోవిధంగా చెప్పాలంటే ఆచరణల ఆధారంగానే స్వర్గవాసుల శ్రేణుల్లో హెచ్చుతగ్గులుంటాయి. వేరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు - "మీరు మీ కర్మల ఆధారంగా స్వర్గంలోకి ప్రవేశించండి." మరి కర్మకు ఇంతటి ప్రాముఖ్యముండగా అల్లాహ్ శరీరాలు, ముఖాల మాదిరిగానే 'కర్మల్ని' కూడా పట్టించుకోడు అని అనటం ఎంతవరకు సమంజసం? వాస్తవానికి ఈమాన్ (విశ్వాసం) తరువాత స్వర్గ ప్రవేశానికి అర్హత కల్పించేది ఈ ఆచరణయే కదా!? *('రియాజుస్సాలిహీన్' పై అల్ బానీ గారి సూచనల సంగ్రహణం)*

٨ - وَعَنْ أَبِي مُوسَى عَبْدِ اللهِ بْنِ قَيْسٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سُئِلَ رَسُولُ اللهِ ﷺ عَنِ الرَّجُلِ يُقَاتِلُ شَجَاعَةً، وَيُقَاتِلُ حَمِيَّةً، وَيُقَاتِلُ رِيَاءً، أَيُّ ذَلِكَ فِي سَبِيلِ اللهِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ قَاتَلَ لِتَكُونَ كَلِمَةُ اللهِ هِيَ الْعُلْيَا فَهُوَ فِي سَبِيلِ اللهِ» مُتَّفَقٌ عَلَيْهِ.

8. హజ్రత్ అబూ మూసా అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ అష్అరీ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) ను "ఒకడు తన శూరత్వాన్ని ప్రకటించుకోవడానికి, మరొకడు తన వంశ ప్రతిష్ఠను చాటుకోవడానికి, ఇంకొకడు పరుల మెప్పు పొందడానికి పోరాడుతున్నారు. అయితే ఈ ముగ్గురిలో ఎవరు దైవ మార్గంలో పోరాడుతున్నట్లు?" అని ప్రశ్నించడం జరిగింది. అందుకాయన "దైవవాక్కు (దైవధర్మం) ఉన్నతి కోసం పోరాడిన వాడు అల్లాహ్ మార్గంలో పోరాడినట్లు పరిగణించడం జరుగుతుంది" అని సమాధానమిచ్చారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం. సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని సన్నిధిలో ఆచరణల్ని సత్సంకల్పాల ఆధారంగా పరికించడం జరుగుతుంది. కనుక ఆయన సన్నిధిలో దైవధర్మ ఔన్నత్యంకోసం పోరాడినవాడే వాస్తవానికి యోధుడనిపించుకోవటానికి అర్హుడు. అయితే ఇది అంతరంగంతో ముడిపడిన విషయం. మనుషులు దీనిని పసికట్టలేరు. కనుక ధర్మయుద్ధ రంగంలో హతుడైన ప్రతి ముస్లింనూ షహీద్ (అమరగతుడు)గానే వ్యవహరించడం జరుగుతుంది. గుండెల్లోని గుట్టును ఎరిగినవాడు అల్లాహ్యే గనక అతని సంకల్ప వ్యవహారం ఆయనకే వదలివేయడం జరిగింది.

٩ ـ وَعَنْ أَبِي بَكْرَةَ نُفَيْعِ بْنِ الحَارِثِ الثَّقَفِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِذَا التَقَى المُسْلِمَانِ بِسَيْفَيْهِمَا فَالقَاتِلُ وَالمَقْتُولُ فِي النَّارِ»، قُلْتُ: يَا رَسُولَ اللهِ، هٰذَا القَاتِلُ فَمَا بَالُ المَقْتُولِ؟ قَالَ: «إِنَّهُ كَانَ حَرِيصاً عَلَى قَتْلِ صَاحِبِهِ» مُتَّفَقٌ عَلَيْهِ.

9. హజ్రత్ అబూబక్రహ్ నుఫైబిన్ హారిస్ సఖఫీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) : "ఇద్దరు ముస్లింలు తమ తమ ఖడ్గాలతో పరస్పరం దాడికి దిగితే, హంతకుడు, హతుడు - ఇద్దరూ నరకానికి వెళతారు" అని చెప్పారు. నేను "దైవప్రవక్తా! హంతకుని మాట సరేగాని హతుడేం పాపం చేశాడని నరకానికి వెళతాడు?" అని సందేహపడ్డాను. అందుకాయన "అతనూ తన ప్రత్యర్థిని చంపాలన్న కసితోనే ఉన్నాడు కదా!" అని బదులిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని ఉపద్రవాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

మనిషి ఏదైనా దుష్కర్మ చేయాలని దృఢంగా నిశ్చయించుకొని దానికి కావలసిన వస్తు సామగ్రినంతటినీ సమకూర్చుకుంటే చాలు, ఏదయినా కారణంచేత అతడు ఆ నిర్ణయంలో సఫలీకృతుడు కాకపోయినప్పటికీ దైవశిక్షకు గురవుతాడని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. అంటే తలంపు వేరు. దుష్ప్రేరణ వేరు. ఇవి రెండూ ఒకటి కావని భావం. చెడు తలంపులు మన్నించదగినవేగాని చెడు ప్రేరణలు మాత్రం క్షమార్హం కావు. అయితే ఈ హదీసులో ప్రస్తావించబడిన హెచ్చరిక కేవలం ఐహిక అహంభావం, మూఢత్వంతో కొట్లాడుకునే ముస్లింలకు మాత్రమే వర్తిస్తుంది. ధార్మిక విషయాలకు ఇది వర్తించదు. ఎందుకంటే ధార్మిక విషయమై కొట్లాడుకున్నప్పుడు వారిలోని ప్రతి ఒక్కరికీ తాను సత్యంపై ఉన్నానన్న దృఢ నమ్మకముండవచ్చు. అలాంటి పరిస్థితిలో వారు దేవుని దృష్టిలో క్షమార్హులవుతారు.

١٠ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «صَلَاةُ الرَّجُلِ

10. దైవప్రవక్త (సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలిపారు: మనిషి సామూహికంగా చేసే నమాజు అతను తన ఇంట్లో లేక బజారులో చేసే నమాజుకన్నా ఇరవై రెట్లకు పైగా

فِي جَمَاعَةٍ تَزِيْدُ عَلَى صَلاَتِهِ فِي سُوقِهِ وَبَيْتِهِ بِضْعاً وَعِشْرِينَ دَرَجَةً، وَذٰلِكَ أَنَّ أَحَدَهُمْ إِذَا تَوَضَّأَ فَأَحْسَنَ الوُضُوءَ، ثُمَّ أَتَى المَسْجِدَ لا يُرِيْدُ إِلا الصَّلاةَ، لا يَنْهَزُهُ إِلا الصَّلاةُ، لَمْ يَخْطُ خُطْوَةً إِلا رُفِعَ لَهُ بِهَا دَرَجَةٌ، وَحُطَّ عَنْهُ بِهَا خَطِيئَةٌ حَتَّى يَدْخُلَ المَسْجِدَ، فَإِذَا دَخَلَ المَسْجِدَ كَانَ فِي الصَّلاةِ مَا كَانَتِ الصَّلاةُ هِيَ تَحْبِسُهُ، وَالمَلاَئِكَةُ يُصَلُّونَ عَلَى أَحَدِكُمْ مَا دَامَ فِي مَجْلِسِهِ الذِي صَلَّى فِيْهِ يَقُولُونَ: «اللَّهُمَّ ارْحَمْهُ، اللَّهُمَّ اغْفِرْ لَهُ، اللَّهُمَّ تُبْ عَلَيْهِ، مَا لَمْ يُؤْذِ فِيْهِ، مَا لَمْ يُحْدِثْ فِيْهِ» مُتَّفَقٌ عَلَيْهِ، وَهٰذَا لَفْظُ مُسْلِمٍ. وَقَوْلُهُ ﷺ: «يَنْهَزُهُ» هُوَ بِفَتْحِ اليَاءِ وَالهَاءِ وَبِالزَّايِ: أَيْ يُخْرِجُهُ وَيُنْهِضُهُ.

ఘనమైనది. ఎందుకంటే ఒక వ్యక్తి చక్కగా వుజూ చేసుకుంటాడు, తరువాత నమాజు కోసం మస్జిద్‌కు వస్తాడు. నమాజు మాత్రమే అతణ్ణి మస్జిద్‌కు తీసుకువస్తే - అలాంటి వ్యక్తి మస్జిద్ చేరుకునేంత వరకూ అతను వేసే ఒక్కో అడుగుకు బదులుగా అతని ఒక్కో అంతస్థు పెరుగుతూ ఉంటుంది. అతని వల్ల జరిగిన ఒక్కో పాపం తొలగించ బడుతూ ఉంటుంది. ఆ తరువాత మస్జిద్‌లో ప్రవేశించిన పిదప నమాజు అతన్ని ఆపివుంచినంతసేపూ అతను నమాజు చేస్తున్నట్లుగానే పరిగణించ బడతాడు. మీలో ఎవడైనా నమాజు చేసిన స్థానంలో కూర్చొని ఉన్నంత వరకూ దైవదూతలు అతనిపై అల్లాహ్ కారుణ్యం కురవాలని వేడుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తి పరులకు హాని కలిగించనంతవరకు, అతని వుజూ భంగం కానంతవరకు దైవదూతలు "ఓ అల్లాహ్! ఈ వ్యక్తిని కరుణించు. ఓ అల్లాహ్! ఇతన్ని మన్నించు. ఓ అల్లాహ్! ఇతన్ని కనిపెట్టుకుని ఉండు" అని విన్నవించుకుంటూ ఉంటారు (బుఖారీ - ముస్లిం). హదీసు వాక్యాలు మాత్రం ముస్లింలోనివి. హదీసులో వచ్చిన పదం "యన్‌హజుహూ" అంటే అతన్ని బయటికి తీసుకు వస్తుంది లేక అతన్ని లేపుతుందని అర్థం.

(సహీహ్ బుఖారీలోని నమాజు ప్రకరణం. సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

అంగళ్ళలో, ఇండ్లల్లో ఒంటరిగా నమాజు చేసుకోవచ్చు గాని దానికంటే సామూహికంగా చేసే నమాజు - ఇతర ఉల్లేఖనాల్లో ప్రస్తావించబడినట్లు - ఇరవై ఐదు నుంచి ఇరవై ఏడు రెట్లు శుభప్రదమైనది, శ్రేష్ఠమైనదనీ ఈ హదీసు ద్వారా విదితమవుతోంది. నమాజ్ ఇతర సత్కార్యాల కన్నా ఎంతో గొప్పదనీ, దైవదూతలు నమాజు చేసే వ్యక్తికి శుభశ్రేయాలు ప్రాప్తించాలని వేడుకుంటారని కూడా ఈ హదీసు ద్వారా తెలుస్తోంది.

١١ - وَعَنْ أَبِي العَبَّاسِ عَبدِ اللهِ بْنِ عَبَّاسِ بْنِ عَبْدِ المُطَّلِبِ رَضِيَ اللهُ عَنْهُمَا، عَنْ رَسُولِ اللهِ ﷺ، فِيمَا يَرْوِي عَنْ رَبِّهِ، تَبَارَكَ وَتَعَالَى قَالَ: «إِنَّ اللهَ كَتَبَ الحَسَنَاتِ وَالسَّيِّئَاتِ ثُمَّ بَيَّنَ ذٰلِكَ: فَمَنْ هَمَّ بِحَسَنَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ تَبَارَكَ وَتَعَالَى عِنْدَهُ حَسَنَةً كَامِلَةً، وَإِنْ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللهُ عَشْرَ حَسَنَاتٍ إِلى سَبْعِمِائَةِ ضِعْفٍ إِلى أَضْعَافٍ كَثِيرَةٍ، وَإِنْ هَمَّ بِسَيِّئَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً، وَإِنْ هَمَّ بِهَا فَعَمِلَهَا كَتَبَهَا اللهُ سَيِّئَةً وَاحِدَةً» مُتَّفَقٌ عَلَيْهِ

11. దైవప్రవక్త (సల్లం) తన ప్రభువు ద్వారా ఉల్లేఖించిన విషయాన్ని హజ్రత్ అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) ఈ విధంగా ఉటంకించారు : అల్లాహ్ సత్కార్యాలను, దుష్కార్యాలను రాసి, పిదప వాటిని గురించి వివరించాడు; ఎవడైనా ఏదైనా మంచి పని చేయాలని సంకల్పించుకొని, (ఏదయినా కారణంచేత) దానిని అమలుపరచలేక పోయినప్పటికీ అల్లాహ్ తన వద్ద అతను ఒక సత్కార్యం పూర్తి చేసినట్లు రాసుకుంటాడు. మరి ఆ వ్యక్తి ఆ మంచి పని చేయాలని ఉద్దేశించుకొన్న పిదప దాన్ని నెరవేరిస్తే దానికి అల్లాహ్ పది నుండి ఏడు వందల రెట్లు - ఇంకా దానికంటే ఎన్నో రెట్లు అధికంగానే సత్కర్మలు చేసినట్లు అతని ఖాతాలో రాస్తాడు. (దీనికి భిన్నంగా) ఎవడైనా ఒక చెడుపని చేయాలనుకుని ఏదయినా కారణంచేత చేయకుండా ఉంటే అప్పటికీ అల్లాహ్ తన వద్ద, ఆ వ్యక్తి పూర్తిగా ఒక మంచి పని చేసినట్లు రాసుకుంటాడు. అయితే అతను ఆ చెడ్డపని చేయాలని సంకల్పించుకున్న పిదప దాన్ని చేసేస్తే మాత్రం

ఒక్క చెడ్డపని చేశాడని పొందుపరుస్తాడు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కారుణ్య ప్రకరణం. సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ ద్వారా ఉల్లేఖించిన పలుకులు "హదీసె ఖుద్సీ" అనబడతాయి. ఈ హదీసులో అల్లాహ్ ఇహపరాలలో తన దాసులపై కురిపించే అనంత అనుగ్రహాలు, విస్తృతమైన ఆయన ఉదాత్త గుణాలు వివరించబడ్డాయి.

١٢ - وَعَنْ أَبِي عَبْدِ الرَّحْمٰنِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ بْنِ الخَطَّابِ، رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «انْطَلَقَ ثَلاثَةُ نَفَرٍ مِمَّنْ كَانَ قَبْلَكُمْ حَتَّى آوَاهُمُ المَبِيتُ إلى غَارٍ فَدَخَلُوهُ، فَانْحَدَرَتْ صَخْرَةٌ مِنَ الجَبَلِ فَسَدَّتْ عَلَيْهِمُ الغَارَ، فَقَالُوا: إِنَّهُ لا يُنْجِيكُمْ مِنْ هٰذِهِ الصَّخْرَةِ إِلَّا أَنْ تَدْعُوا اللهَ بِصَالِحِ أَعْمَالِكُمْ. قَالَ رَجُلٌ مِنْهُمُ: اللَّهُمَّ كَانَ لِي أَبَوَانِ شَيْخَانِ كَبِيرَانِ، وَكُنْتُ لا أَغْبِقُ قَبْلَهُمَا أَهْلاً وَلا مَالاً. فَنَأَى بِي طَلَبُ الشَّجَرِ يَوْماً فَلَمْ أُرِحْ عَلَيْهِمَا حَتَّى نَامَا فَحَلَبْتُ لَهُمَا غَبُوقَهُمَا فَوَجَدْتُهُمَا نَائِمَيْنِ، فَكَرِهْتُ أَنْ أُوقِظَهُمَا وَأَنْ أَغْبِقَ قَبْلَهُمَا أَهْلاً أو مَالاً، فَلَبِثْتُ - والقَدَحُ على يَدي - أَنْتَظِرُ استِيقَاظَهُمَا حَتَّى بَرَقَ الفَجْرُ وَالصِّبْيَةُ يَتَضَاغَونَ عِنْدَ قَدَمي فاستَيْقَظَا فَشَرِبَا غَبُوقَهُما، اللَّهُمَّ إِنْ كُنْتُ فَعَلْتُ

12. దైవప్రవక్త (సల్లం) ప్రవచించగా తాను విన్నానని హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) తెలియజేశారు: "మీ పూర్వీకుల్లోని ముగ్గురు వ్యక్తులు కలిసి ప్రయాణానికి బయలుదేరారు. దారిలో రాత్రయింది. ఆ ముగ్గురూ ఒక గుహలో శరణుతీసుకుందామని అందులోకి వెళ్ళారు. అంతలోనే పర్వతం పైనుంచి ఒక పెద్ద బండరాయి దొర్లిపడింది. దాంతో గుహ ముఖద్వారం మూసుకు పోయింది. దాంతో వారు ఆ ఆపద నుంచి బయటపడే మార్గం గురించి మాట్లాడుకున్నారు. ఆఖరికి తాము అంతకు మునుపు చేసుకున్న సత్కార్యాల ఆధారంగా అల్లాహ్‌ను వేడుకోవడం తప్ప ఆ విపత్తు నుండి బయట పడేందుకు వేరేమార్గం లేదన్న నిర్ణయానికి వచ్చారు. వారిలోని ఒకడు ఇలా వేడుకున్నాడు : "దేవా! నాకు మరీ ముసలివారైన తల్లిదండ్రులుండేవారు. సాయంత్రం పూట అందరికంటే ముందు నేను నా తల్లిదండ్రులకే పాలు

ذٰلكَ ابْتِغَاءَ وَجْهِكَ فَفَرِّجْ عَنَّا ما نَحْنُ فِيْهِ مِنْ هٰذِهِ الصَّخْرَةِ، فَانْفَرَجَت شَيْئاً لا يَسْتَطِيعُونَ الخُرُوجَ مِنْهُ. قَالَ الآخَرُ: اللَّهُمَّ إِنَّهُ كَانَتْ لِي ابْنَةُ عَمٍّ كَانَتْ أَحَبَّ النَّاسِ إِلَيَّ - وَفِي رِوَايَةٍ: كُنْتُ أُحِبُّهَا كَأَشَدِّ مَا يُحِبُّ الرِّجَالُ النِّسَاءَ - فَأَرَدْتُهَا على نَفْسِهَا فَامْتَنَعَتْ مِنِّي حَتَّى أَلَمَّتْ بِهَا سَنَةٌ مِنَ السِّنِينَ فَجَاءَتْنِي فَأَعْطَيْتُهَا عِشْرِينَ وَمِائَةَ دِينَارٍ على أَنْ تُخَلِّيَ بَيْنِي وَبَيْنَ نَفْسِهَا فَفَعَلَتْ، حَتَّى إِذَا قَدَرْتُ عَلَيْهَا - وفي رِوَايَةٍ: فَلَمَّا قَعَدْتُ بَيْنَ رِجْلَيْهَا - قَالَتْ: اتَّقِ اللهَ وَلا تَفُضَّ الخَاتَمَ إِلا بِحَقِّهِ، فَانْصَرَفْتُ عَنْهَا وَهِيَ أَحَبُّ النَّاسِ إِلَيَّ وَتَرَكْتُ الذَّهَبَ الذِي أَعْطَيْتُهَا، اللَّهُمَّ إِنْ كُنْتُ فَعَلْتُ ذٰلكَ

త్రాగించేవాడిని. వారికంటే ముందు నా భార్యాబిడ్డలకు గానీ, నా నౌకర్లకు గాని త్రాపించేవాణ్ణి కాను. ఒకరోజు నేను (పశువులకు) చెట్లమేత కోసం చాలా దూరం వెళ్ళిపోయాను. నేను ఇంటికి తిరిగి వచ్చేసరికి నా తల్లిదండ్రులిద్దరూ నిద్రపోయారు. నేను ఆ పూట పాలు పితికి తీసుకు వచ్చాను. అప్పటికే వారు గాఢ నిద్రలో ఉండడం గమనించాను. వారిని మేల్కొలపడానికి నాకు మనసొప్పలేదు. వారికంటే ముందు నా భార్యాబిడ్డలకు, నౌకర్లకు పాలు త్రాగించడం కూడా నాకిష్టం లేదు. అందుకని నా పిల్లలు నా కాళ్ళ మీద పడి విలవిల్లాడినా కూడా (నేను వారికి త్రాపకుండా) పాలపాత్ర చేతిలో పట్టుకొని తెల్లవారే దాకా వాళ్ళ దగ్గరే నిలబడి, ఏ సమయంలోనైనా వారు మేల్కొంటారేమోనని ఎదురు చూడసాగాను. తెల్లవారిన తరువాత గాని వారు లేవలేదు. నిద్ర మేల్కొని రాత్రి వారికోసం ఉంచబడిన పాలు తాగారు. ఓ అల్లాహ్! కేవలం నీ ప్రసన్నత కోసమే నేనీ పని చేసివుంటే మేము చిక్కుకున్న ఈ గుహ ముఖ ద్వారం నుండి బండ రాయిని తొలగించి మమ్మల్ని రక్షించు."

అతని వేడుకోలు ఫలితంగా ఆ బండ రాయి కొద్దిగా జరిగింది. అయితే (అప్పటికీ) ఆ సందుగుండా వారు బయటికి రాలేకపోయారు.

ابْتِغَاءَ وَجْهِكَ فَافْرُجْ عَنَّا مَا نَحْنُ فِيهِ، فَانْفَرَجَتِ الصَّخْرَةُ غَيْرَ أَنَّهُمْ لا يَسْتَطِيعُونَ الْخُرُوجَ مِنهَا. وَقَالَ الثَّالِثُ: اللَّهُمَّ اسْتَأْجَرْتُ أُجَرَاءَ وَأَعْطَيْتُهُم أَجْرَهُمْ غَيْرَ رَجُلٍ وَاحِدٍ تَرَكَ الذي لَهُ وَذَهَبَ، فَثَمَّرْتُ أَجْرَهُ حَتَّى كَثُرَتْ مِنْهُ الأَمْوَالُ، فَجَاءَنِي بَعْدَ حِينٍ فَقَالَ: يَا عَبْدَ اللهِ أَدِّ إِلَيَّ أَجْرِي، فَقُلْتُ: كُلُّ ما تَرَى مِنْ أَجْرِكَ: مِنَ الإِبِلِ وَالبَقَرِ وَالغَنَمِ وَالرَّقِيقِ. فَقَالَ: يَا عَبْدَ اللهِ لا تَسْتَهْزِىءْ بِي! فَقُلْتُ: لا أَسْتَهْزِىءُ بِكَ، فَأَخَذَهُ كُلَّهُ فَاسْتَاقَهُ فَلَمْ يَتْرُكْ مِنْهُ شَيْئاً، اللَّهُمَّ إِنْ كُنْتُ فَعَلْتُ ذٰلِكَ ابْتِغَاءَ وَجْهِكَ فَافْرُجْ عَنَّا ما نَحْنُ فِيهِ، فَانْفَرَجَتِ الصَّخْرَةُ فَخَرَجُوا يَمْشُونَ» مُتَّفَقٌ عَلَيْهِ.

తరువాత రెండో వ్యక్తి అభ్యర్థించుకో సాగాడు: "ఓ దేవా! నా బాబాయి కూతురు ఒకామె ఉండేది. నేనామెను అమితంగా ఇష్టపడేవాణ్ణి. (వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది): మగవారు ఆడవారిని అమితంగా ప్రేమించినంతగా నేను ఆమెను ప్రేమించే వాడిని. ఒకసారి నేను ఆమె పొందుకోసం పరితపించాను. కాని అందుకామె ఒప్పుకోలేదు. ఆఖరికి దుర్భిక్షం ఆమెను గత్యంతరం లేక నా వద్దకు వచ్చేలా చేసింది. అప్పుడు ఆమె నాతో ఏకాంతంలో గడిపే షరతుపై నేనామెకు నూట ఇరవై దీనార్లు ఇచ్చాను (గత్యంతరం లేక ఆమె అవి తీసుకుంది). నా కోరిక తీర్చేందుకు సిద్ధమయ్యింది. నేనామెను ఆక్రమించుకున్నప్పుడు, (వేరొక ఉల్లేఖనం ప్రకారం) నేను ఆమె రెండు తొడల మధ్య కూర్చున్నప్పుడు ఆమె నాతో; "అల్లాహ్‌కు భయపడు! అక్రమంగా కన్నె పొరను చీల్చకు" అని అంది. ఆ మాటలు విన్న తడవుగా నేను ఆమె దగ్గర్నుండి లేచిపోయాను. నిజానికి ఆమె నాకు ప్రజల్లో అత్యంత ప్రియతమమైనది. నేను ఆమె కిచ్చిన బంగారు దీనార్లను కూడా వదులుకున్నాను. ఓ దేవా! నేను కేవలం నీ ప్రసన్నత కోసమే ఇలా చేసి ఉన్నట్లయితే మాపై వచ్చిపడిన ఈ విపత్తు నుండి మమ్మల్ని రక్షించు."

రెండో వ్యక్తి వేడుకోలు తరువాత ఆ

బండరాయి ఇంకొంచెం తొలగింది. అయినా గాని వారు బయటపడేందుకు మార్గం సుగమం కాలేదు.

ఆ తరువాత మూడో వ్యక్తి వేడుకోవడం ప్రారంభించాడు: "ప్రభూ! నేను కొంత మంది పని మనుషులను జీతానికుంచుకున్నాను. నేను వారందరికీ జీతాలిచ్చేశాను. కాని వారిలో ఒకడు మాత్రం తన జీతం పుచ్చుకోకుండానే వెళ్ళిపోయాడు. నేను అతని జీతాన్ని వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టాను. దాంతో చాలా ధనం పోగయ్యింది. కొంత కాలానికి ఆ వ్యక్తి వచ్చి, "ఓ దైవ దాసుడా! నాకు నా జీతం ఇవ్వు" అనడిగాడు. దానికి నేను, "నువ్వు చూస్తున్నటువంటి ఈ ఒంటెలు, ఆవులు, మేకలు, బానిసలు - అన్నీ నీ జీతం ఫలాలే (వాటిని నువ్వు తీసేసుకో)" అన్నాను. అందుకతను "ఓ దైవదాసుడా! నాతో పరాచికాలు వద్దు" అంటూ చిన్నబోయాడు. నేను "ఇది పరాచికం కాదు (నిజం చెబుతున్నాను)" అన్నాను. అప్పుడు అతను (నా కోసం) ఏమీ వదల కుండా ఆ సంపదనంతా తరలించుకొని వెళ్ళిపోయాడు. ఓ అల్లాహ్! నేను ఈ పని కేవలం నీ ప్రసన్నతను దృష్టిలో పెట్టుకొనే చేసినట్లయితే మేము చిక్కుకున్నటువంటి ఈ ఆపద నుంచి మమ్మల్ని కాపాడు."

దాంతో ఆ బండరాయి పూర్తిగా తొలగి

పోయి గుహద్వారం తెరుచుకో వటంతో
వారు ముగ్గురూ బయటపడ్డారు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని కారుణ్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. సత్కార్యాల ఆధారంగా అల్లాహ్‌ను వేడుకోవడం ధర్మసమ్మతమేననీ, అలాగాకుండా వ్యక్తులను అడ్డం పెట్టుకొని వేడుకోవడం తగదని, పైగా ధర్మంలో ఓ కొత్త పోకడ (బిద్‌అత్) అని పై హదీసు ద్వారా తెలుస్తోంది. ధర్మావలంబనలో ప్రజలు ఇలాంటి కొత్త పుంతలు తొక్కరాదు. ఎందుకంటే అసలు షరీయత్‌లో దీనికి ఎలాంటి ఆధారమూ లేదు. రెండో విషయం ఏమిటంటే ఈ విధానం దైవప్రవక్త మరియు ఆయన అనుచరుల కాలం నాటి విధానానికి భిన్నమైనది.
2. ఆలుబిడ్డల ఆలనాపాలన కన్నా తల్లిదండ్రుల సేవకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి.
3. దైవభీతితో చెడు నడత నుంచి ఆగిపోవటం గొప్ప సదాచరణ.
4. కార్మికుల పట్ల ఉత్తమంగా వ్యవహరించాలి. వారిలో ఎవరి హక్కైనా మిగిలిపోయి ఉన్నట్లయితే దానిని ఉత్తమ రీతిలో నెరవేర్చాలి.
5. చిత్తశుద్ధితో, భక్తిప్రపత్తులతో, దీనాతిదీనంగా చేసే వేడుకోలు తప్పకుండా స్వీకృతిని పొందుతుంది.
6. అల్లాహ్ అప్పుడప్పుడూ తన దాసులకు అసాధారణ రీతిలో కూడా సహాయం చేస్తూ ఉంటాడు. దీనినే "కరామత్" అంటారు. ప్రవక్తల నిదర్శనాల లాగానే అల్లాహ్‌కు ప్రియులైన దాసుల (వలీల) మహిమలు కూడా వాస్తవమే. అయితే ఏ అద్భుతాలయినా మహిమలయినా అల్లాహ్ ఇష్టానుసారమే ఉనికిలోకి వస్తాయి. అంతేగాని ప్రవక్తలు, సజ్జనులు ఎప్పుడంటే అప్పుడు అద్భుతాలను, మహిమలను సృష్టించలేరు.

2వ అధ్యాయం

٢ـ بَابُ التَّوْبَةِ

పశ్చాత్తాపం (తౌబా)

قال العلماءُ: التَّوْبَةُ وَاجِبَةٌ مِنْ كُلِّ ذَنْبٍ، فَإِنْ كَانَتِ المَعْصِيَةُ بَيْنَ العَبْدِ وَبَيْنَ اللهِ تَعَالَى لا تَتَعَلَّقُ بحَقِّ آدَمِيٍّ؛ فَلَهَا ثَلاثَةُ شُرُوطٍ:

أَحَدُهَا: أَنْ يُقْلِعَ عَنِ المَعْصِيَةِ.

وَالثَّانِي: أَنْ يَنْدَمَ عَلَى فِعْلِهَا.

وَالثَّالِثُ: أَنْ يَعْزِمَ أَنْ لا يَعُودَ إِلَيْهَا أَبَداً. فَإِنْ فُقِدَ أَحَدُ الثَّلاثَةِ لَمْ تَصِحَّ تَوْبَتُهُ.

وَإِنْ كَانَتِ المَعْصِيَةُ تَتَعَلَّقُ بِآدَمِيٍّ فَشُرُوطُهَا أَرْبَعَةٌ: هٰذِهِ الثَّلاثَةُ، وَأَنْ يَبْرَأَ مِنْ حَقِّ صَاحِبِهَا؛ فَإِنْ كَانَتْ مَالاً أَو نَحْوَهُ رَدَّهُ إِلَيْهِ، وَإِنْ كَانَتْ حَدَّ قَذْفٍ وَنَحْوَهُ مَكَّنَهُ مِنْهُ أَو طَلَبَ عَفْوَهُ، وَإِنْ كَانَتْ غِيبَةً اسْتَحَلَّهُ مِنْهَا. وَيَجِبُ أَنْ يَتُوبَ مِنْ جَمِيعِ الذُّنُوبِ، فَإِنْ تَابَ مِنْ بَعْضِهَا صَحَّتْ تَوْبَتُهُ عِنْدَ أَهْلِ الحَقِّ مِنْ ذٰلِكَ الذَّنْبِ، وَبَقِيَ عَلَيْهِ البَاقِي. وَقَدْ تَظَاهَرَتْ دَلائِلُ الكِتَابِ، وَالسُّنَّةِ، وَإِجْمَاعُ الأُمَّةِ عَلَى وُجُوبِ التَّوْبَةِ:

విద్వాంసుల స్పష్టీకరణ : జరిగిపోయిన ప్రతి పాపానికి తప్పనిసరిగా పశ్చాత్తాపం చెందాలి. దానుని పాపం అల్లాహ్‌కు మరియు ఆ దానునికే పరిమితమై సాటి మానవుల హక్కుకి దానితో ఎలాంటి సంబంధం లేనట్లయితే అలాంటి వ్యక్తి పశ్చాత్తాపం అంగీకరించబడ టానికి మూడు షరతులు ఉన్నాయి.

ఒకటి : పశ్చాత్తాపం చెందుతున్న పాపానికి తను పూర్తిగా స్వస్తి పలకాలి.

రెండు : జరిగిపోయిన పాపానికి సిగ్గుతో కుమిలిపోవాలి.

మూడు : భవిష్యత్తులో ఇంకెప్పుడూ అలా చేయనని గట్టిగా నిశ్చయించుకోవాలి.

ఈ మూడు నియమాల్లో ఏ ఒక్కటి లోపిం చినా అతని పశ్చాత్తాపం సరైనది కాదు.

ఒకవేళ జరిగిన పాపం తోటి మానవుల హక్కు లకు సంబంధించినదైతే పశ్చాత్తాపం దైవ సన్నిధిలో అంగీకరించబడటానికి నాలుగు నిబంధనలున్నాయి. పై మూడు నిబంధన లతో పాటు నాల్గవ నిబంధన ఏమిటంటే, అతను తోటి మానవుని హక్కుని అతనికి తిరిగి ఇచ్చివేయాలి. పరులనుండి ధనం లేక మరేదైనా వస్తువు అధర్మంగా తీసుకొనివుంటే దాన్ని వాపసుచేయాలి. తోటి వ్యక్తులపై నీలాపనిందలు ఇత్యాదివి మోపి వున్నట్లయితే వారి శిక్షను తాను అనుభవించాలి లేదా క్షమాభిక్ష కోరి వారిని సంతోషపరచాలి. తోటి

قَالَ اللهُ تَعَالَى: ﴿وَتُوبُوٓاْ إِلَى ٱللَّهِ جَمِيعًا أَيُّهَ ٱلْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [النور: ٣١]، وَقَالَ تَعَالَى: ﴿ٱسْتَغْفِرُواْ رَبَّكُمْ ثُمَّ تُوبُوٓاْ إِلَيْهِ﴾ [هود: ٣]، وَقَالَ تَعَالَى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ تُوبُوٓاْ إِلَى ٱللَّهِ تَوْبَةً نَّصُوحًا﴾ [التحريم: ٨].

మనిషి వీపు వెనక చాడీలు చెప్పివుంటే అతణ్ణి నిర్దోషిగా నిలబెట్టాలి. అయితే పాపాలన్నిటిపై పశ్చాత్తాపం చెందటం మాత్రం తప్పనిసరి. ఏవో కొన్ని పాపాలపై మాత్రమే పశ్చాత్తాపపడితే అల్లాహ్‌సున్నత్ వారి దృష్టిలో ఆయా విషయాల్లో అతని పశ్చాత్తాపం సరైనదే గాని ఇతర పాపాలు మాత్రం ఇంకా అతనిపై మిగిలే వుంటాయి. పాపాలపై పశ్చాత్తాపం అవసరమన్న విషయమై ఖుర్‌ఆన్ హదీసుల్లో అనేక ఆధారాలున్నాయి. వాటిపై ముస్లిం సమాజ ఏకాభిప్రాయమూ ఉంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ఓ విశ్వాసులారా! మీరంతా కలసి (పశ్చాత్తాప భావంతో) అల్లాహ్ వైపుకు మరలండి. దీనివల్ల మీకు సాఫల్యం కలగవచ్చు." *(నూర్ - 31)*

మరోచోట అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు : "మీరు క్షమాభిక్ష కోసం మీ ప్రభువును వేడుకోండి. ఆయన వైపుకే మరలండి (పాపాలపై పశ్చాత్తాపపడండి)." *(హూద్ - 3)*

ఇంకొకచోట ఇలా అంటున్నాడు : **"విశ్వసించిన ఓ ప్రజలారా! చిత్తశుద్ధితో కూడిన పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపుకు మరలండి."** *(తహ్రీమ్ - 8)*

١٣ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «وَاللهِ إِنِّي لَأَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْهِ فِي اليَوْمِ أَكْثَرَ مِنْ سَبْعِينَ مَرَّةً» رَوَاهُ البُخَارِيُّ.

13. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలిపారు: దైవసాక్షి! నేను రోజుకు డెబ్భైకన్నా ఎక్కువసార్లు మన్నింపు కోసం వేడుకుంటూ, పాపాలపై పశ్చాత్తాపపడుతూ ఉంటాను." *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం.)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో నిత్యం పాపాలపై పశ్చాత్తాపం చెందుతూ మన్నింపు కోసం వేడుకుంటూ ఉండాలని పురికొల్పడం జరిగింది. దైవప్రవక్త (సల్లం) అత్యంత పునీతులు. అల్లాహ్ ఆయన వెనుకటి పాపాలను, జరగబోయే పాపాలను అన్నింటినీ మన్నించాడు. అసలు ఆయన చేత దొర్లిన పొరపాట్లను పాపాలు అనడం కూడా సబబు కాదు. అయితే సాధారణ వ్యక్తులకు సమ్మతమైనవిగా భావించబడే కొన్ని పనులు మహనీయులకు శోభయమానం కావు. ఆయన గారు తీసుకున్న కొన్ని నిర్ణయాలలో మానవ సహజమైన దౌర్బల్యం వల్ల ఏదో ఒక దశలో స్వల్పమయిన పొరపాట్లు జరగవచ్చు. అలాంటి దైవప్రవక్తే రోజుకు డెబ్భైకన్నా ఎక్కువసార్లు పాపాల మన్నింపు కోసం వేడుకుంటుండగా పీకలదాకా పాపాల్లో మునిగివున్న మనం ఎలా ఉపేక్షించబడతాం!

2. నిరంతరం వీలైనంత ఎక్కువగా పాపాలపై పశ్చాత్తాపపడుతూ ఉండాలి. దీనివల్ల మనకు తెలియకుండానే మనవల్ల దొర్లిపోయే తప్పిదాలు మన్నించబడతాయి. రాబోయే హదీసులో కూడా పశ్చాత్తాప భావన గురించే నొక్కి వక్కాణించబడింది.

١٤ ـ وَعَنِ الأَغَرِّ بْنِ يَسَارٍ المُزَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «يَا أَيُّهَا النَّاسُ تُوبُوا إِلى اللهِ وَاسْتَغْفِرُوهُ فَإِنِّي أَتُوبُ فِي اليَوْمِ مِائَةَ مَرَّةٍ» رَوَاهُ مُسْلِمٌ.

14. హజ్రత్ అగర్ర్ బిన్ యసార్ ముజనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ప్రబోధించారు : "ప్రజలారా! పాపాలపై పశ్చాత్తాపభావంతో అల్లాహ్ వైపుకు మరలండి. మన్నింపు కోసం ఆయన్ను వేడుకోండి. నేను దైవసన్నిధిలో రోజుకు వందసార్లు పశ్చాత్తాప భావంతో కుంగి పోతూ ఉంటాను." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ధ్యాన ప్రకరణం).

١٥ ـ وَعَنْ أَبِي حَمْزَةَ أَنَسِ بْنِ مَالِكٍ الأَنْصَارِيِّ خَادِمِ رَسُولِ اللهِ ﷺ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَلَّهُ أَفْرَحُ

15. దైవప్రవక్త సేవకులు, హజ్రత్ అబూ హమ్జ అనస్ బిన్ మాలిక్ అన్సారీ (రజి) కథనం ప్రకారం ఆయన (స) ఇలా ప్రబోధించారు : "తన దాసుడు పాపాలపై పశ్చాత్తాప పడినందుకు అల్లాహ్, ఎడారి ప్రదేశంలో ఒంటెను పోగొట్టుకొని

بِتَوْبَةِ عَبْدِهِ مِنْ أَحَدِكُمْ سَقَطَ عَلَى بَعِيرِهِ وَقَدْ أَضَلَّهُ فِي أَرْضٍ فَلَاةٍ» مُتَّفَقٌ عَلَيْهِ.

وَفِي رِوَايَةٍ لِمُسْلِمٍ: «لَلَّهُ أَشَدُّ فَرَحاً بِتَوْبَةِ عَبْدِهِ حِينَ يَتُوبُ إِلَيْهِ مِنْ أَحَدِكُمْ كَانَ عَلَى رَاحِلَتِهِ بِأَرْضٍ فَلَاةٍ، فَانْفَلَتَتْ مِنْهُ وَعَلَيْهَا طَعَامُهُ وَشَرَابُهُ فَأَيِسَ مِنْهَا، فَأَتَى شَجَرَةً فَاضْطَجَعَ فِي ظِلِّهَا، وَقَدْ أَيِسَ مِنْ رَاحِلَتِهِ، فَبَيْنَمَا هُوَ كَذَلِكَ إِذْ هُوَ بِهَا قَائِمَةً عِنْدَهُ، فَأَخَذَ بِخِطَامِهَا ثُمَّ قَالَ مِنْ شِدَّةِ الفَرَحِ: اللَّهُمَّ أَنْتَ عَبْدِي وَأَنَا رَبُّكَ، أَخْطَأَ مِنْ شِدَّةِ الفَرَحِ».

తిరిగి పొందిన వ్యక్తి కన్నా ఎక్కువగా సంతోషిస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఒక వ్యక్తి ఎడారి ప్రాంతంలో తన ఒంటెపై ప్రయాణిస్తున్నాడు. దానిపైనే అతని ఆహారసామగ్రి, నీరు ఉన్నాయి. (మార్గమధ్యంలో) ఆ ఒంటె తప్పిపోయింది. అతను ఇక ఆ ఒంటె దొరకదని భావించాడు. (వెతికి వేసారి) నిరాశతో తిరిగి వచ్చి ఓ చెట్టు నీడలో మేనువాల్చాడు. ఇంతలో ఆ ఒంటె వచ్చి అతని ముందు నిలబడింది. వెంటనే అతను దాని ముకుతాడు పట్టుకొని ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైపోయి "ఓ అల్లాహ్! నీవే నా దాసుడివి, నేను నీ ప్రభువును" అన్నాడు. సంతోషం పట్టలేక ఆ వ్యక్తి మాటలు అలా తడబడ్డాయను కుంటే నిశ్చయంగా అల్లాహ్ తన దాసుని పశ్చాత్తాపంపై అంతకన్నా ఎక్కువగానే సంతోషిస్తాడు.

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. పై హదీసులో కూడా పశ్చాత్తాపం ప్రోత్సహించబడింది, దాని ప్రాముఖ్యత గురించి నొక్కి వక్కాణించటం జరిగింది.
2. దాసుల పశ్చాత్తాప భావం చూసి అల్లాహ్ అమితంగా సంతోషిస్తాడు.
3. అసంకల్పితంగా దొర్లిపోయే పొరబాట్లను తప్పుపట్టడం జరగదు.
4. మాటల్లో చేవ తీసుకురావటం కోసం విషయాన్ని ప్రమాణం చేసి మరీ చెప్పటం ధర్మసమ్మతమే.
5. విషయాన్ని బోధపరిచేందుకు ఉదాహరణలు కూడా ఇవ్వవచ్చు.

١٦ ـ وَعَنْ أَبِي مُوسَى عَبْدِ اللهِ بْنِ قَيْسٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ اللهَ تَعَالَى يَبْسُطُ يَدَهُ بِاللَّيْلِ لِيَتُوبَ مُسِيءُ النَّهَارِ، وَيَبْسُطُ يَدَهُ بِالنَّهَارِ لِيَتُوبَ مُسِيءُ اللَّيْلِ، حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا» رَوَاهُ مُسْلِمٌ.

16. హజ్రత్ అబూ మూసా అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు: "పగటిపూట పాపం చేసినవాడు రాత్రికి పశ్చాత్తాపం చెందాలని అల్లాహ్ రాత్రివేళ తన చేయిని చాపుతాడు. అలాగే రాత్రి వేళ పాపం చేసినవాడు పగలు పశ్చాత్తాపం చెందుతాడని అల్లాహ్ పగటిపూట తన చేయిని చాచి ఉంచుతాడు. (ఈ పరంపర) సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించేం తవరకూ (అంటే ప్రళయం వచ్చేంత వరకు) కొనసాగుతూనే ఉంటుంది." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసులో అల్లాహ్‌కు చేయి కూడా ఉంటుందనే గుణం గురించి వివరించడమైనది. అయితే ఆ చెయ్యి ఎలా ఉంటుంది? దాన్ని ఆయన ఎలా చాపుతాడు? అనే విషయం వాస్తవిక స్వరూప స్వభావాల గురించి మనకు తెలియదు. దాన్ని మనం వివరించనూలేము. అయితే దాని వాస్తవిక స్వరూప స్వభావాలు తెలియకపోయినప్పటికీ ఊహాగానాలు, ఉపమానాలు ఇవ్వకుండా దానిపై విశ్వాసముంచటం అవసరం. ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే, రేయింబవళ్ళలో ఎప్పుడైనా ఏదైనా తప్పిదం జరిగిపోతే ఏమాత్రం జాప్యం చేయకుండా మనిషి వెంటనే పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ దైవసన్నిధిలో మోకరిల్లాలి.

١٧ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ تَابَ قَبْلَ أَنْ تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا تَابَ اللهُ عَلَيْهِ» رَوَاهُ مُسْلِمٌ.

17. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "సూర్యుడు పడమటి దిక్కు నుంచి ఉదయించక మునుపే తన పాపాలపై పశ్చాత్తాపం చెందే వాని పశ్చాత్తాపాన్ని అల్లాహ్ సమ్మతించి ఆమోదిస్తాడు." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ధ్యానం, ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

నిఘంటువు ప్రకారం "తౌబా" అంటే మరలటం అని అర్థం. మనిషి పాపం చేసినప్పుడు అల్లాహ్‌కు దూరమవుతాడు. తిరిగి "తౌబా" చేసుకున్నప్పుడు (పశ్చాత్తాప పడినప్పుడు), ఆయన వైపుకి మరలి ఆయన సాన్నిహిత్యం, ఆయన క్షమాభిక్ష కోసం పరితపిస్తాడు. ఈ మార్పును, ఈ మరలింపునే 'తౌబా' (పశ్చాత్తాపం) అంటారు. అల్లాహ్ అతని వైపు దృష్టి సారిస్తాడంటే అతని పశ్చాత్తాపాన్ని ఆమోదిస్తాడని భావం.

١٨ ـ وَعَنْ أَبِي عَبْدِ الرَّحْمٰنِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ بْنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقْبَلُ تَوْبَةَ العَبْدِ مَا لَمْ يُغَرْغِرْ» رَوَاهُ التِّرمذي وَقَالَ: حَدِيثٌ حَسَنٌ.

18. దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తెలియజేశారు: "జీవితంలోని అంతిమ ఘడియలు దాపురించక ముందువరకూ అల్లాహ్ తన దాసుని పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తూనే ఉంటాడు." ఈ హదీసును తిర్మిజీ ఉల్లేఖించి హసన్‌గా ఖరారు చేశారు.

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణంలో చరమ ఘడియలకంటే ముందు పశ్చాత్తాపం ఆమోదించబడుతుందన్న అధ్యాయంలో ఈ హదీసు ప్రస్తావించ బడింది.)

ముఖ్యాంశాలు

పై హదీసులో "గర్‌గరా" అనే పదం వాడబడింది. ఇది ఆత్మ శరీరాన్ని వదలి కంఠానికి చేరుకునేదానికి ధ్వన్యానుకరణం. అంటే జీవితపు చివరి శ్వాసలన్నమాట.

ఈ హదీసును 'హసన్'గా ఖరారు చేయడం జరిగిందంటే ఈ హదీసు పరంపరలో వైవిధ్యాలకు, లొసుగులకు తావులేదు గాని దీని ఉల్లేఖకులు సహీహ్ హదీసుల ఉల్లేఖకుల కంటే తక్కువ స్థాయికి చెందినవారని అర్థం. హదీసువేత్తల దృష్టిలో సహీహ్ హదీసుల మాదిరిగా "హసన్" కోవకు చెందిన హదీసులు కూడా ఆచరించదగినవే.

١٩ ـ وَعَنْ زِرِّ بْنِ حُبَيْشٍ قَالَ: أَتَيْتُ صَفْوَانَ بْنَ عَسَّالٍ رَضِيَ اللهُ عَنْهُ أَسْأَلُهُ عَنِ الْمَسْحِ على الخُفَّيْنِ فَقَالَ:

19. హజ్రత్ జిర్ర్ బిన్ హుబైష్ కథనం: నేను మేజోళ్ళపై మసా (తడి చేత్తో తుడవటం) గురించి అడుగుదామని

مَا جَاءَ بِكَ يَا زِرُّ؟ فَقُلْتُ: ابْتِغَاءُ العِلْمِ، فَقَالَ: إِنَّ المَلاَئِكَةَ تَضَعُ أَجْنِحَتَهَا لِطَالِبِ العِلْمِ رِضًا بِمَا يَطْلُبُ، فَقُلْتُ: إِنَّهُ قَدْ حَكَّ فِي صَدْرِي المَسْحُ على الخُفَّيْنِ بَعْدَ الغَائِطِ وَالبَوْلِ، وَكُنْتَ امْرَءاً من أَصْحَابِ النَّبِيِّ ﷺ، فَجِئْتُ أَسْأَلُكَ: هَلْ سَمِعْتَهُ يَذْكُرُ فِي ذٰلك شَيْئاً؟ قَالَ: نَعَمْ، كَانَ يَأْمُرُنَا إِذَا كُنَّا سَفْراً ـ أو مُسَافِرِينَ ـ أَنْ لا نَنْزِعَ خِفَافَنَا ثَلاثَةَ أَيَّامٍ وَلَيَالِيَهُنَّ إلا مِنْ جَنَابَةٍ، لٰكِنْ مِنْ غَائِطٍ وَبَوْلٍ وَنَوْمٍ. فَقُلْتُ: هَلْ سَمِعْتَهُ يَذْكُرُ فِي الهَوَى شَيْئاً؟ قَالَ: نَعَمْ كُنَّا مَعَ رَسُولِ الله ﷺ فِي سَفَرٍ، فَبَيْنَا نحنُ عِنْدَهُ إِذْ نَادَاهُ أَعْرَابِيٌّ بِصَوْتٍ لَهُ جَهْوَرِيٍّ: يَا مُحَمَّدُ، فَأَجَابَهُ رسولُ الله ﷺ نَحْواً مِنْ صَوْتِهِ: «هَاؤُمْ»،

సఫ్వాన్ బిన్ అస్సాల్ వద్దకు వెళ్ళాను. ఆయన నన్ను "జిర్! ఏమిటి ఇలా వచ్చావ్?" అనడిగారు. అందుకు నేను "జ్ఞానసముపార్జన కోసం మీ దగ్గరి కొచ్చాను" అని జవాబిచ్చాను. అది విని ఆయన "జ్ఞానం ఆర్జించే వ్యక్తి కుతూహలం చూసి దైవదూతలు అతని పట్ల ప్రసన్నులై తమ బాహువుల్ని పరుస్తారు" అని చెప్పారు. నేను ఆయనతో "మల మూత్ర విసర్జన అనంతరం మేజోళ్ళపై మసా చేసే విషయంలో నాకు సందేహముంది. తమరు దైవప్రవక్త సహచరులు కదా! అందుకని దైవప్రవక్త ఈ విషయం గురించి బోధిస్తుండగా మీరేమైనా విన్నారేమో అడుగుదామని వచ్చాను" అని విన్నవించుకున్నాను. దానికి ఆయన "అవును (విన్నాను). మేము ప్రయాణంలో ఉన్నప్పుడు - మూడు పగళ్ళు, మూడు రాత్రుల వరకు లైంగిక అశుద్ధావస్థ ఎదురైతే తప్ప మలమూత్ర విసర్జనలకే మేజోళ్ళు తీయవలసిన అవసరం లేదని దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని ఆజ్ఞాపించేవారు" అని వివరించారు. ఆ తరువాత నేను "మరి తన మీద అభిమానం కలిగి ఉండటం గురించి ఆయన ఏమైనా ప్రబోధిస్తుండగా మీరు విన్నారా?" అనడిగాను. దానికి కూడా ఆయన "అవును, ఒకానొక ప్రయాణంలో మేము దైవప్రవక్త (సల్లం)

فَقُلْتُ لَهُ: وَيْحَكَ اغْضُضْ مِنْ صَوْتِكَ فَإِنَّكَ عِنْدَ النَّبِيِّ ﷺ، وَقَدْ نُهِيتَ عَنْ هٰذَا! فَقَالَ: واللهِ لا أَغْضُضُ. قَالَ الأَعْرَابِيُّ: المَرْءُ يُحِبُّ القَوْمَ وَلَمَّا يَلْحَقْ بِهِمْ؟ قَالَ النَّبِيُّ ﷺ: «المَرْءُ مَعَ مَنْ أَحَبَّ يَوْمَ القِيَامَةِ» فَمَا زَالَ يُحَدِّثُنَا حَتَّى ذَكَرَ بَاباً مِنَ المَغْرِبِ «مَسِيرَةُ عَرْضِهِ أَو يَسِيرُ الرَّاكِبُ فِي عَرْضِهِ أَرْبَعِينَ أَو سَبْعِينَ عَاماً». قَالَ سُفْيَانُ أَحَدُ الرُّوَاةِ: «قِبَلَ الشَّامِ خَلَقَهُ اللهُ تَعَالَى يَوْمَ خَلَقَ السَّمَاوَاتِ وَالأَرْضَ

వెంట ఆయన దగ్గరే ఉన్నాము. అప్పుడు పల్లెటూరి బైతు ఒకడు 'ఓ ముహమ్మద్!' అని బిగ్గరగా అరిచాడు. దైవప్రవక్త (సల్లం) అంతే స్వరంతో "నేను ఇక్కడ వున్నాను" అని బదులు పలికారు. నేను ఆ పల్లెటూరి వ్యక్తికి, "నీ ధోరణి కడు శోచనీయం. కాస్త గొంతు తగ్గించి మాట్లాడు. నువ్వు ఇప్పుడు దైవప్రవక్త సన్నిధిలో ఉన్నావు. ఆయన సమక్షంలో నువ్విలా బిగ్గరగా మాట్లాడటం నిషిద్ధం" అని హితవు పలికాను. కాని అతను "దైవసాక్షి! (నా కంఠమే అంత) నేను నెమ్మదిగా మాట్లాడలేను" అన్నాడు. తర్వాత అతను దైవప్రవక్తతో "మనిషి కొందరిని కలవకుండానే వారిని అభిమానిస్తాడు. (అలాంటి వ్యక్తి గురించి మీ అభిప్రాయమేమిటి?)" అని అడిగాడు. అందుకాయన "మనిషి ప్రళయ దినాన తాను అభిమానించిన వారితోపాటే ఉంటాడు" అని చెప్పారు. తరువాత ఆయన మాతో మాట్లాడుతూ పడమటి దిక్కున ఉన్న ఓ ద్వారాన్ని గురించి ప్రస్తావించారు. దాని వెడల్పు నలభై లేక డెబ్భై సంవత్సరాల వ్యవధికి సమానంగా ఉంటుంది లేక ఆయన "దాని వెడల్పులో ఒక రౌతు నలభై లేక డెబ్భై సంవత్సరాలు ప్రయాణించగలడు" అన్నారు. ఈ హదీసు పరంపరలోని ఒకానొక ఉల్లేఖకులు హజ్రత్ సుఫియాన్

مَفْتُوحاً لِلتَّوْبَةِ لا يُغْلَقُ حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْهُ» رواه الترمذي وغيره وقال: حديث حسن صحيح.

ఇలా అంటున్నారు:- "ఈ ద్వారం సిరియా వైపు ఉంది. అల్లాహ్ భూమ్యాకాశాలను పుట్టించిన నాడే దీనిని తయారు చేశాడు. అప్పటినుంచి అది 'పశ్చాత్తాపం' కోసం తెరుచుకొని ఉంది. సూర్యుడు దాని (అంటే పడమటి) దిశ నుండి ఉదయించేవరకూ అది మూసుకోదు." (దీనిని తిర్మిజీ తదితరులు ఉల్లేఖించి సహీహ్ మరియు హసన్‌గా ఖరారు చేశారు.)

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణం. సునన్ నసాయిలోని శుచీశుభ్రతల ప్రకరణం. ఇంకా సునన్ ఇబ్నె మాజాలోని శుచీ శుభ్రతల ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. వుజూలో మేజోళ్ళపై మసా చేయటం (తడి చేత్తో తుడవటం) ధర్మసమ్మతమేనని పై హదీసు ద్వారా రూఢీ అవుతోంది. ఈ వెసులుబాటు ప్రయాణీకునికి మూడు పగళ్ళు, మూడు రాత్రుల వరకూ ఉంటుంది. స్థానికునికైతే ఒక పగలూ ఒక రేయి వరకూ ఉంటుంది. మేజోళ్ళపై మసా చేయటం ధర్మసమ్మతం కావటానికి అవి పరిశుభ్రంగా ఉండి, సంపూర్ణ శుద్ధి జరిగిన తరువాత (అంటే మొదటిసారి వుజూ చేసుకొన్న పిదప) తొడగబడి ఉండాలి. అంతేగాకుండా అవి కాలి చీలమండలను సైతం కప్పివుంచాలి. చిన్న తరహా అశుద్ధత (హదసె అస్గర్ - అంటే వుజూ భంగపాటు)కు గురైనప్పుడు కాళ్ళు కడుక్కోకుండా, మేజోళ్లపై మసా చేసి వుజూ చేసుకుంటే సరిపోతుంది. నిద్రపోవడం వల్ల, మలమూత్ర విసర్జన లేక అపానవాయువు వెలువడటం వల్ల వుజూ భంగమయిపోతుంది. అయితే పెద్ద అశుద్ధత (హదసె అక్బర్ అంటే - లైంగిక అశుద్ధత, బహిష్టు, పురిటి రక్తస్రావం)కు లోనైనప్పుడు మాత్రం తప్పనిసరిగా మేజోళ్లు తీసి "గుసుల్" (తలంటుస్నానం) చేయాలి. అంటే కాలవ్యవధి పూర్తయిన తరువాత మేజోళ్లపై మసా చేయడం ధర్మసమ్మతం కానట్లే హదసె అక్బర్ వల్ల కూడా మేజోళ్లపై మసా చేయడం సమ్మతం కాదు. అదేవిధంగా వుజూ భంగమైన స్థితిలో మేజోళ్ళను తీసివేస్తే ఇక వాటిపై మసా పనికిరాదు. అయితే వుజూతో వున్నప్పుడు వెసులుబాటు కాలం పూర్తయినా లేక మేజోళ్లను తీసివేసినా సరే; పూర్తిగా వుజూ చేసుకునే బదులు కేవలం కాళ్ల వరకు కడుక్కుంటే సరిపోతుంది.

(ఫిక్‌హుస్సున్నహ్)

ఒ. ఎజాతో ఉన్నప్పుడు మేజోళ్లను తొలగించినా ఫరవా లేదు. ఎందుకంటే కాళ్ళు శుభ్రంగానే ఉన్నాయి. తిరిగి వాటిని తొడుక్కొని నిస్సంకోచంగా మసా చేసుకోవచ్చు.[1]

3. మనిషి సజ్జనులను అభిమానించాలి. అలా చేస్తే ప్రళయదినాన అతను సజ్జన సమూహంలోని వ్యక్తిగా పరిగణించబడతాడు. ఆలోచించి చూస్తే ఈ హదీసు ద్వారా ఇంకా ఎన్నో విషయాలు బోధపడతాయి.

٢٠ ـ وَعَنْ أَبِي سَعِيدٍ سَعْدِ بْنِ مَالِكِ بْنِ سِنَانٍ الخُدرِيِّ رضي الله عنه أَنَّ نَبِيَّ اللهِ ﷺ قَالَ: «كَانَ فِيمَنْ كَانَ قَبْلَكُمْ رَجُلٌ قَتَلَ تِسْعَةً وَتِسْعِينَ نَفْساً، فَسَأَلَ عَنْ أَعْلَمِ أَهْلِ الأَرْضِ، فَدُلَّ عَلَى رَاهِبٍ، فَأَتَاهُ فَقَالَ: إِنَّهُ قَتَلَ تِسْعَةً وتِسْعِينَ نَفْساً، فَهَلْ لَهُ مِنْ تَوبَةٍ؟ فَقَالَ: لا، فَقَتَلَهُ فَكَمَّلَ بِهِ مِائَةً، ثُمَّ سَأَلَ عَن أَعْلَمِ أَهْلِ الأَرْضِ، فَدُلَّ عَلَى رَجُلٍ عَالِمٍ فَقَالَ: إِنَّهُ قَتَلَ مِائَةَ نَفْسٍ فَهَلْ له مِنْ تَوبَةٍ؟ فَقَالَ: نَعَمْ، وَمَنْ يَحُولُ بَيْنَهُ وَبَيْنَ التَّوبَةِ؟ انطَلِقْ إِلى أَرْضِ كَذَا وَكَذَا، فَإِنَّ بِهَا أُنَاساً يَعْبُدُونَ اللهَ تَعَالَى فَاعْبُدِ اللهَ مَعَهُمْ، وَلا تَرْجِعْ إِلى أَرْضِكَ فَإِنَّهَا أَرْضُ سُوْءٍ، فَانْطَلَقَ حَتَّى إِذَا نَصَفَ الطَّرِيقَ أَتَاهُ المَوتُ، فَاخْتَصَمَتْ فِيهِ مَلائِكَةُ الرَّحْمَةِ وَمَلائِكَةُ العَذَابِ. فَقَالَتْ مَلائِكَةُ الرَّحْمَةِ: جَاءَ تَائِباً مُقْبِلاً بِقَلْبِهِ إِلى اللهِ تَعَالَى، وَقَالَتْ مَلائِكَةُ العَذَابِ: إِنَّه لَمْ يَعْمَلْ خَيْراً قَطُّ، فَأَتَاهُمْ مَلَكٌ فِي صُورَةِ

20. హజ్రత్ అబూ సయీద్ సాద్ బిన్ మాలిక్ బిన్ సినాన్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : పూర్వీకుల్లో ఒక వ్యక్తి ఉండేవాడు. అతను తొంభై తొమ్మిది హత్యలు చేశాడు. ఆ తరువాత (తన పాపాల నిష్కృతికి మార్గం తెలుసుకోవటం కోసం) ఈ భూలోకంలో అందరికంటే గొప్ప జ్ఞాని ఎవరని జనాన్ని అడుగుతూ పోయాడు. చివరికి అతనికి ఒక సాధువు గురించి తెలిసింది. ఆ సాధువు వద్దకు వెళ్ళి అతను "నేను తొంభైతొమ్మిది హత్యలు చేశాను. నా పాపానికి ప్రాయశ్చిత్తం ఉందా?" అని అడిగాడు. దానికి ఆ సాధువు "లేద"న్నాడు. (అతనికి కోపం వచ్చి) ఆ సాధువుని కూడా హత మార్చాడు. దాంతో వందమంది పూర్తయ్యారు. తరువాత అతను "అందరికంటే అధికంగా తెలిసిన పండితుడెవరో నాకు చెప్పండి" అని మళ్ళీ జనాన్ని అడుగుతూ తిరగసాగాడు. ఒక పండితుని గురించి తెలుసుకొని అతని దగ్గరికి వెళ్ళి "నేను వందమందిని హత్య

1. (మసహ్ అలల్ జౌరబైన్ లిల్ ఖాసిమి చివర్లో అల్‌బానిగారి శీర్షిక చూడండి.)

آدَمِيٌّ فَجَعَلُوهُ بَيْنَهُمْ ـ أَيْ حَكَماً ـ فَقَالَ: قِيسُوا مَا بَيْنَ الأَرْضَيْنِ فَإِلى أَيَّتِهِمَا كَانَ أَدْنَى فَهُوَ لَهُ، فَقَاسُوا فَوَجَدُوهُ أَدْنَى إِلى الأَرْضِ الَّتِي أَرَادَ، فَقَبَضَتْهُ مَلائِكَةُ الرَّحْمَةِ» متفقٌ عليه. وَفِي رِوَايَةٍ في الصَّحِيحِ: «فَكَانَ إِلى القَرْيَةِ الصَّالِحَةِ أَقْرَبَ بِشِبْرٍ، فَجُعِلَ مِنْ أَهْلِهَا»، وفي

చేశాను. ఇప్పుడు నా పాపానికి ప్రాయశ్చిత్తం ఉంటుందా?" అని అడిగాడు. దానికి ఆ పండితుడు "ఉంద"ని చెప్పి, ఇతనికీ - ఇతని పశ్చాత్తాపానికి మధ్య అడ్డురాగలవాడెవడు? అంటూ "నువ్వు ఫలానా చోటికి వెళ్ళు. అక్కడ కొంత మంది అల్లాహ్‌ను ఆరాధించడంలో నిమగ్నులై ఉన్నారు. నీవు కూడా వారితో కలిసి అల్లాహ్‌ను ఆరాధించు. (అల్లాహ్ నీ పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు) ఇంకెప్పుడూ నీ ఊరికి తిరిగి రాకు. అది పాపిష్టి నేల" అని చెప్పి పంపించాడు.

ఆ వ్యక్తి బయలుదేరాడు. సగం దూరం వెళ్ళేసరికి అతనికి చావు వచ్చింది. (అతని ఆత్మను తీసుకెళ్ళడానికి) కారుణ్య దూతలు, శిక్షించే దూతలు ఇరువురూ వచ్చారు. వారి మధ్య గొడవ జరిగింది. "ఈ వ్యక్తి పశ్చాత్తాపభావంతో పాపాలనుండి మరలిపోయి పూర్తి ఏకాగ్రతతో అల్లాహ్ వైపుకు రాసాగాడ"ని కారుణ్య దూతలు వాదించగా, "ఇతను జీవితంలో ఒక్క మంచిపనైనా చేయలేద"ంటూ శిక్షించే దూతలు మొండిపట్టుపట్టారు. అంతలోనే ఒక దైవదూత మనిషి రూపంలో అక్కడికి వచ్చాడు. ఇరుపక్షాల దూతలు ఆ వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించారు. అప్పుడతను "ఈ రెండు ఊళ్ల మధ్యనున్న దూరాన్ని కొలవండి. (అతను బయలుదేరిన

وَفِي رِوَايَةٍ فِي الصَّحِيحِ: «فَأَوحَى اللهُ تَعَالى إِلى هَذِهِ أَنْ تَبَاعَدِي، وَإِلى هَذِهِ أَنْ تَقَرَّبِي، وَقَالَ: قِيْسُوا ما بينَهُما، فَوَجَدُوهُ إِلى هَذِهِ أَقْرَبَ بِشِبْرٍ فَغُفِرَ لَهُ»، وفي روايةٍ: «فَنَأَى بِصَدْرِهِ نَحْوَهَا».

స్థలానికి) ఏ ఊరు దగ్గరగా ఉందో తదనుగుణంగానే అతనితో వ్యవహరించడం జరుగుతుంది" అని తీర్పు చెప్పాడు. కొలిచి చూస్తే ఆ వ్యక్తి (పాప నిష్కృతి కోసం) పోదలచుకున్న ఊరే దగ్గరగా అనిపించింది వారికి. దాంతో కారుణ్యదూతలు అతణ్ణి తమ అధీనంలోకి తీసుకున్నారు. *(బుఖారీ - ముస్లిం)*

సహీహ్‌లోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: కొలిచిన తర్వాత చూస్తే ఆ వ్యక్తి (భౌతికకాయం) సజ్జనుల ప్రాంతానికి ఒక జానెడు దగ్గరగా ఉన్నట్లు తేలడంతో అతన్ని కూడా ఆ ప్రాంతంలోని మంచి మనుషుల్లో చేర్చడం జరిగింది.

సహీహ్‌లోనే ఇంకొక ఉల్లేఖనంలోని వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి : అల్లాహ్ (అతను బయలుదేరిన) ఊరిని అతనికి దూరంగా జరగమని ఆదేశించాడు. అలాగే (అతను వెళ్ళదలచుకున్న) ఊరిని అతనికి దగ్గరగా జరగమని ఆదేశించాడు. ఆ తరువాత (ఆ వ్యక్తి మృతదేహం నుంచి) ఆ రెండు ఊర్ల మధ్య ఎంత దూరం ఉందో కొలిచి చూడమని ఆజ్ఞాపించాడు. అల్లాహ్ ఆదేశానుసారం కొలిచి చూస్తే, అతని (భౌతికకాయం) సజ్జనుల ప్రాంతానికి ఒక జానెడు దగ్గరగా ఉండటం వారు గమనించారు. అందువల్ల అతన్ని మన్నించడం జరిగింది.

వేరొక ఉల్లేఖనంలో అతను తన రొమ్ము ఆధారంగా (అల్లాహ్ మహిమతో) బయలుదేరిన ప్రాంతానికి దూరం జరిగి రెండవ వైపుకు (కాస్తంత) దగ్గరయ్యాడని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. చిత్త శుద్ధితో పశ్చాత్తాపపడాలేగాని అల్లాహ్ ప్రతి ఒక్కరి పశ్చాత్తాపాన్నీ ఆమోదిస్తాడనీ, పరమ దుర్మార్గుల కోసం కూడా పశ్చాత్తాప ద్వారం తెరిచే వుంటుందని పై హదీసు ద్వారా బోధపడుతోంది. (తౌబా కొరకు అనివార్యమైన నిబంధనలను ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది.)
2. పండితులు ఏదయినా ధర్మ సందేహానికి సమాధానం ఇస్తున్నప్పుడు, అడిగేవాని మనస్తత్వాన్ని, అతని ఇక్కట్లను దృష్టిలో పెట్టుకొని సమాధానం ఇవ్వాలి. అటు దైవాజ్ఞలకూ విరుద్ధంగా పోకుండా, ఇటు పృచ్ఛకుని మనోమయ భావాలకు కూడా గాయం కలగకుండా ఎంతో ఓర్పుతో, నేర్పుతో సమాధానం ఇవ్వాలి. పృచ్ఛకుడు దైవకారుణ్యం పట్ల నిరాశచెంది పాపకార్యాల్లో మరింత నిర్భయుడైపోకుండా జాగ్రత్తపడాలి.
3. సజ్జనుల సహచర్యంలో ఉండటం శ్రేయస్కరం. మూర్ఖుల సాంగత్యం ఎన్నటికైనా ప్రమాదకరమే.
4. అవసరమైనప్పుడు దైవదూతలు అల్లాహ్ ఆదేశానుసారం మానవ రూపంలో కూడా వస్తుంటారు.

٢١ - وَعَنْ عَبْدِ اللهِ بْنِ كَعْبِ بْنِ مَالِكٍ، وَكَانَ قَائِدَ كَعْبٍ رضي الله عنه مِنْ بَنِيهِ حِيْنَ عَمِيَ قَالَ: سَمِعْتُ كَعْبَ بْنَ مَالِكٍ رضي الله عنه يُحَدِّثُ بِحَدِيثِهِ حِيْنَ تَخَلَّفَ عن رسولِ اللهِ ﷺ في غَزْوَةِ تَبُوكَ.

21. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) కాబ్ బిన్ మాలిక్ కుమారుల్లో ఒకరు. తన తండ్రి అంధులైపోయినప్పుడు ఆయనకు తనే దారి చూపించేవారు. కాబ్ బిన్ మాలిక్ (రజి) తబూక్ యుద్ధ సందర్భంగా దైవ ప్రవక్త (సల్లం) వెంట యుద్ధానికి వెళ్ళ కుండా వెనక ఉండిపోయిన సంఘట నను గురించి స్వయంగా **తనే** వివరిస్తుం

قَالَ كَعْبٌ: لَمْ أَتَخَلَّفْ عَنْ رسولِ الله ﷺ، في غَزْوَةٍ غَزَاهَا قَطُّ إِلا فِي غَزوَةِ تَبُوكَ، غَيْرَ أَنِّي قدْ تَخَلَّفْتُ في غَزوةِ بَدْرٍ، وَلَمْ يُعَاتَبْ أَحَدٌ تَخَلَّفَ عَنْهُ، إِنَّمَا خَرَجَ رسولُ الله ﷺ والمُسْلِمُونَ يُرِيدُونَ عيرَ قُرَيْشٍ حَتَّى جَمَعَ اللهُ تَعَالَى بَيْنَهُمْ وَبَيْنَ عَدُوِّهِمْ عَلَى غَيْرِ مِيْعَادٍ. وَلَقَدْ شَهِدْتُ مَعَ رَسُولِ الله ﷺ لَيْلَةَ العَقَبَةِ حِينَ تَوَاثَقْنَا على الإِسْلام، وَمَا أُحِبُّ أَنَّ لِي بِهَا مَشْهَدَ بَدْرٍ، وإِنْ كانَتْ بَدْرٌ أَذْكَرَ فِي النَّاسِ مِنْهَا. وَكَانَ مِن خَبَرِي حِينَ تَخَلَّفْتُ عَنْ رسولِ الله ﷺ، في غَزْوَةِ تَبُوكَ أَنِّي لَمْ أَكُنْ قَطُّ أَقْوَى وَلا أَيْسَرَ مِنِّي حِيْنَ تَخَلَّفْتُ عَنْهُ في تِلْكَ الغَزْوَةِ، وَاللهِ مَا جَمَعْتُ قَبْلَهَا رَاحِلَتَيْنِ قَطُّ حَتَّى جَمَعْتُهُمَا في تِلْكَ الغَزْوَةِ، وَلَمْ يَكُنْ رسولُ الله ﷺ يُرِيدُ غَزْوَةً إِلا وَرَّى بِغَيْرِهَا حَتَّى كَانَتْ تِلْكَ الغَزْوَةُ، فَغَزَاهَا رسولُ الله ﷺ في حَرٍّ شَدِيدٍ، واسْتَقْبَلَ سَفَراً بَعِيداً وَمَفَازاً،

డగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లా (రజి) తెలియజేశారు -

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) ఇలా తెలిపారు : నేను ఒక్క తబూక్ యుద్ధంలో తప్ప మరే యుద్ధంలోనూ దైవప్రవక్త (సల్లం)ను వదలి వెనకుండి పోలేదు. బద్ర్ యుద్ధంలో కూడా నేను (యుద్ధంలో పాల్గొనకుండా) వెనకుండి పోయాను. అయితే బద్ర్ యుద్ధంలో పాల్గొననందుకు ఎవరిపైనా ఆగ్రహం వ్యక్తం కాలేదు. ఎందుకంటే ఈ యుద్ధానికి ముందు దైవప్రవక్త (సల్లం) మరియు ముస్లింలు ఖురైష్ తెగకు చెందిన వర్తక బిడారాలను అడ్డుకోవడానికి బయలుదేరారు. (అంటే మొదట్లో ఆయనకు యుద్ధంచేసే ఉద్దేశం లేదు) కాని అల్లాహ్ ఎలాంటి కాలనిర్ణయం లేకుండా హఠాత్తుగా శత్రువర్గాన్ని ముస్లింల ముందుకు తెచ్చి నిలబెట్టాడు. మేము ఇస్లాం స్వీకరిస్తామని ప్రమాణం చేసిన ఉఖబా ప్రమాణం సందర్భంలో కూడా నేను దైవప్రవక్త (సల్లం) సన్నిధికి హాజరయ్యాను. ప్రజల్లో ఉఖబా ప్రమాణం కన్నా బద్ర్ యుద్ధ సంఘటనే ఎక్కువ చర్చనీయాంశంగా మారిన ప్పటికీ నాకు మాత్రం బద్ర్ యుద్ధం కన్నా ఉఖబా ప్రమాణంలో హాజరుకావడమే ప్రియమైనదిగా తోచేది.

واسْتَقْبَلَ عَدَداً كَثِيراً، فَجَلَّى لِلْمُسلِمِينَ أَمْرَهُمْ لِيَتَأَهَّبُوا أُهْبَةَ غَزْوِهِمْ فَأَخْبَرَهُمْ بِوَجْهِهِمُ الذي يُرِيدُ، وَالمُسلِمُونَ مَعَ رسولِ الله كَثِيرٌ وَلا يَجْمَعُهُم كِتَابٌ حَافِظٌ -يريدُ بذلِكَ الدِّيوانَ- قَالَ كَعْبٌ: فَقَلَّ رَجُلٌ يُرِيدُ أَنْ يَتَغَيَّبَ إلا ظَنَّ أَنَّ ذٰلِكَ سَيَخْفَى بِهِ مَا لَمْ يَنْزِل فِيه وَحْيٌ مِنَ اللهِ، وَغَزَا رسولُ الله ﷺ تِلْكَ الغَزْوَةَ حِيْنَ طَابَتِ الثِّمَارُ وَالظِّلالُ فَأَنَا إِلَيْهَا أَصْعَرُ

నేను తబూక్ యుద్ధంలో పాల్గొనకపోవ డానికి కారణమయిన వృత్తాంతం అసలు ఇది : తబూక్ యుద్ధంలో పాల్గొనకుండా వెనకుండిపోయిన రోజుల్లో నేను మునుపెన్నడూ లేనంతగా ఆరోగ్యవంతునిగా ఉన్నాను. సిరిసంప దలతో తులతూగుతూ ఉన్నాను. దైవం సాక్షి! అంతకు ముందెన్నడూ నా దగ్గర రెండు వాహనాలు ఉండేవి కావు. కాని ఆ యుద్ధ సమయంలో నా దగ్గర రెండు వాహనాలు ఉన్నాయి. సాధారణంగా దైవప్రవక్త (సల్లం) ఏ యుద్ధానికైనా వెళ్ళాలనుకుంటే వెళ్ళబోయే ప్రాంతాన్ని గురించి (తౌరియా) చూచాయగా మాత్రమే వివరించేవారు. (అంటే ఆయన ఏ దారిగుండా వెళుతున్నారో తెలపకుండా ఇతర దారులను ప్రస్తావిం చేవారు. దాంతో శత్రువులు సందిగ్ధంలో పడిపోయేవారు. ఆఖరికి తబూక్ యుద్ధం సమీపించింది. దైవప్రవక్త (సల్లం) తీవ్రమైన ఎండాకాలంలో ఈ యుద్ధం చేశారు. సుదీర్ఘ ప్రయాణం, చుక్క నీరు దొరకని ఎడారి ప్రాంతం గుండా ప్రయాణం చేయాలి. శత్రువులు కూడా చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. యుద్ధ సన్నాహాలు పూర్తి చేసుకోవడానికి వీలుగా ఉంటుందని భావించి, దైవప్రవక్త ముస్లింలకు తాము చేయబోయే యుద్ధతంత్రాన్ని గురించి

فَتَجَهَّزَ رسولُ الله ﷺ والمُسْلِمُونَ مَعَهُ، وَطَفِقْتُ أَغْدُو لِكَي أَتَجَهَّزَ مَعَه، فَأَرْجِعُ وَلَمْ أَقْضِ شَيْئاً، وَأَقُولُ في نَفْسِي: أَنَا قَادِرٌ عَلَى ذٰلِك إِذَا أَرَدْتُ، فَلَمْ يَزَلْ يَتَمَادَى بِي حَتَّى اسْتَمَرَّ بِالنَّاسِ الجِدُّ، فَأَصْبَحَ رسولُ الله ﷺ غَادِياً وَالمُسْلِمُونَ مَعَهُ، وَلَمْ أَقْضِ مِنْ جِهَازِي شَيْئاً، ثُمَّ غَدَوْتُ فَرَجَعْتُ وَلَمْ أَقْضِ شَيْئاً فَلَمْ يَزَلْ

పూర్తిగా విడమరచి చెప్పారు. ప్రయాణ దిశను కూడా సూచించారు.

దైవప్రవక్త (సల్లం) వెంట ముస్లింలు చాలా పెద్ద సంఖ్యలోనే వున్నారు. ముస్లిం యోధుల పేర్లన్నీ ఏదైనా పుస్తకంలో (అంటే రిజిష్టరులో) నమోదు చేయడానికి వీలులేకుండా ఉంది. అందుచేత యుద్ధానికి పోకుండా ఎగవేయాలనుకున్నవాడు తనను గురించి అల్లాహ్ వహీ ద్వారా ప్రవక్తకు తెలియపరిస్తే తప్ప మరెవరూ తెలుసు కోలేరని భావించేవాడు. దైవప్రవక్త (సల్లం) ఈ యుద్ధ నిర్ణయం తీసుకునే టప్పటికి (తోటలలో) కాయలు పండి కోతకొచ్చాయి. చెట్ల నీడలు చల్లగా తయారయ్యాయి. నా మనసు కూడా ఆ (పండ్లు, నీడల) వైపే మొగ్గు చూపింది. అయితే దైవప్రవక్త (సల్లం) మరియు ముస్లింలు యుద్ధ సన్నాహాలు పూర్తిచేసుకున్నారు. నేను కూడా ఆయనతో పాటు యుద్ధసన్నాహాలు చేసుకుందామని ఉదయం బయలు దేరేవాణ్ణి. కాని ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వెనుతిరిగి వెళ్ళిపోయే వాడిని. నా దగ్గర అన్ని వసతులూ ఉన్నాయి. కనుక సన్నాహాలు పూర్తి చేసుకోవడానికి నాకెంతో సమయం పట్టదని భావించేవాణ్ణి. నేను అదే స్థితిలో ఉండగా ప్రజలు మాత్రం యుద్ధ

يَتَمَادَى بِي حَتَّى أَسْرَعُوا وَتَفَارَطَ الغَزْوُ، فَهَمَمْتُ أَنْ أَرْتَحِلَ فَأُدرِكَهُمْ، فَيَا لَيْتَنِي فَعَلْتُ، ثُمَّ لَمْ يُقَدَّرْ ذٰلك لِي، فَطَفِقْتُ إِذَا خَرَجْتُ فِي النَّاسِ بَعْدَ خُرُوجِ رسولِ الله ﷺ يَحْزُنُنِي أَنِّي لا أَرَى لِي أُسْوَةً، إلا رَجُلاً مَغْمُوصاً عَلَيْهِ فِي النِّفَاقِ، أو رَجُلاً مِمَّنْ عَذَرَ اللهُ تعالَى مِنَ الضُّعَفَاءِ، وَلَمْ يَذْكُرْنِي رسولُ الله ﷺ حَتَّى بَلَغَ تَبوكَ، فَقَالَ وَهُوَ جَالِسٌ فِي القَوم بِتَبُوكَ: «مَا فَعَلَ كَعْبُ بْنُ مَالِكٍ؟» فَقَالَ رَجُلٌ مِنْ بَنِي سَلِمَةَ: يَا رسولَ الله حَبَسَهُ بُرْدَاهُ، وَالنَّظَرُ فِي عِطْفَيْهِ. فَقَالَ لَهُ

సన్నాహాలు చేసుకోవడంలో నిమగ్నులై ఉన్నారు. ఒక రోజు ఉదయం దైవప్రవక్త (సల్లం) ఆయన వెంట ముస్లింలు కూడా యుద్ధానికి బయలుదేరారు. అప్పటికీ నేను యుద్ధసన్నాహాల విషయమై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేకపోయాను. సన్నాహాలు చేసుకుందామని ఉదయం బయలుదేరాను. కాని సాయంత్రం తిరిగి వెళ్ళిపోయాను. ఎటూ తేల్చుకోలేకపోయాను. తరువాత కూడా నా పరిస్థితి అలాగే ఉండిపోయింది. అదే సమయంలో అటు ముస్లిం యోధులు సమధికోత్సాహంతో ముందుకు సాగిపోతున్నారు. యుద్ధ తంత్రం కూడా చాలా పకడ్బందీగా సాగింది. నేను అప్పుడు కూడా బయలుదేరి వారిని కలుసుకుందామని భావించాను. కనీసం అప్పుడైనా బయలుదేరివుంటే బాగుండు. కాని నాకా అదృష్టం లేకపోయింది.

దైవప్రవక్త (సల్లం) వెళ్ళిపోయిన తరువాత బయట తిరిగి చూస్తే (మదీనాలో) ఛీత్కరించబడిన కపట విశ్వాసులు, అల్లాహ్ కారణగ్రస్తులుగా ఖరారు చేసిన బలహీనులు తప్ప నాలాంటి స్థితిమంతులెవరూ నాకు కనిపించలేదు. దాంతో నాకు దుఃఖం ముంచుకొచ్చేది. అటు దైవప్రవక్త (సల్లం) కూడా తబూక్ చేరుకునే వరకూ

مُعَاذُ بْن جَبَلٍ رضي الله عنه: بِئْسَ مَا قُلْتَ! وَاللهِ يَا رسولَ الله ما عَلِمْنَا عَلَيْهِ إلا خَيْراً، فَسَكَتَ رسولُ الله ﷺ. فَبَيْنَا هو عَلَى ذٰلِكَ رَأَى رَجُلاً مُبَيِّضاً يَزُولُ بِهِ السَّرَابُ، فَقَالَ رسولُ الله ﷺ: «كُنْ أَبَا خَيْثَمَةَ»، فَإِذَا هُوَ أَبُو خَيْثَمَةَ الأَنْصَارِيُّ وَهُوَ الذي تَصَدَّقَ بِصَاعِ التَّمْرِ حِيْنَ لَمَزَهُ المُنَافِقُونَ، قَالَ كَعْبٌ: فَلَمَّا بَلَغَنِي أَنَّ رسولَ الله ﷺ قَدْ تَوَجَّهَ قَافِلاً من تَبُوكَ حَضَرَنِي بَثِّي، فَطَفِقْتُ أَتَذَكَّرُ الكَذِبَ وَأَقُولُ: بِمَ أَخْرُجُ مِنْ سَخَطِهِ غَداً، وَأَسْتَعِينُ عَلَى ذٰلِكَ بِكُلِّ ذِي رَأْيٍ مِنْ أَهْلِي، فَلَمَّا قِيْلَ: إنَّ رسولَ الله ﷺ قَدْ أَظَلَّ قَادِماً زَاحَ عَنِّي البَاطِلُ حَتَّى عَرَفْتُ أَنِّي لَمْ أَنْجُ مِنْهُ بِشَيءٍ أَبَداً، فَأَجْمَعْتُ صِدْقَهُ، وَأَصْبَحَ رسولُ الله ﷺ قَادِماً، وَكَانَ إذا قَدِمَ مِن سَفَرٍ بَدَأَ بِالمَسْجِدِ فَرَكَعَ فِيهِ رَكْعَتَيْنِ ثُمَّ جَلَسَ للنَّاسِ، فَلَمَّا فَعَلَ ذٰلِكَ جَاءَهُ المُخَلَّفُونَ يَعْتَذِرُونَ إِلَيْهِ وَيَحلِفُونَ لَهُ، وكَانُوا بِضْعاً وَثَمانِينَ رَجُلاً فَقَبِلَ مِنْهُمْ عَلانِيَتَهُمْ وَبَايَعَهُمْ وَاسْتَغْفَرَ لَهُمْ وَوَكَلَ سَرَائِرَهُمْ إلى اللهِ تعالَى حَتَّى جِئْتُ.

నన్ను గుర్తుచేయలేదు. తబూక్ చేరుకున్న తరువాత సహచరుల మధ్య కూర్చొని ఉన్నప్పుడు నన్ను గుర్తుచేసుకొని "కాబ్ బిన్ మాలిక్ ఏడి? (అతను యుద్ధానికి రాలేదా)?" అనడిగారు. వెంటనే బనూ సల్మా తెగకు చెందిన ఒక వ్యక్తి లేచి, "అతణ్ణి అతని రెండు దుప్పట్లు మరియు తన రెండు బాహువుల్ని చూసుకొని మురిసిపోవడాలు రాకుండా చేశాయి. (అంటే అతని సిరిసంపదలు మరియు దేహదారుఢ్యం అతణ్ణి ఆపివుంచాయని అర్థం). ఈ మాట విని హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) అతని మాటను ఖండిస్తూ "నువ్వు పొరబడుతున్నావు. దైవం సాక్షిగా చెబుతున్నాను. దైవప్రవక్తా! మేము కాబ్ బిన్ మాలిక్‌లో మంచితనం తప్ప మరేమీ చూడలేదు" అని అన్నారు. ఈ మాటలు విని దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు.

అంతలోనే ఆయన తెల్లని దుస్తులు ధరించిన ఓ మనిషి ఎడారిగుండా తమ వైపు వస్తున్నట్లు గమనించారు. (దగ్గరికొచ్చిన తర్వాత) అతనితో "నువ్వు అబూ ఖైసమావు కదూ!" అన్నారు. నిజంగానే ఆయన అబూ ఖైసమా అన్నారీయేనని తేలింది. (ఈయన ఎవరో కాదు) ఒకసారి ఈయన ఒక 'సా' ఖర్జూర పండ్లు దానం చేసినందుకు (కొద్దిపాటి

فَلَمَّا سَلَّمْتُ تَبَسَّمَ تَبَسُّمَ الْمُغْضَبِ ثُمَّ قَالَ: تَعَالَ، فَجِئْتُ أَمْشِي حَتَّى جَلَسْتُ بَيْنَ يَدَيْهِ، فَقَالَ لِي: ما خَلَّفَكَ؟ أَلَمْ تَكُنْ قَدِ ابْتَعْتَ ظَهْرَكَ! قَالَ: قُلْتُ: يَا رسولَ الله إِنِّي واللهِ لَو جَلَسْتُ عِنْدَ غَيْرِكَ من أَهْلِ الدُّنْيَا لَرَأَيْتُ أَنِّي سَأَخْرُجُ مِنْ سَخَطِهِ بِعُذْرٍ؛ لَقَدْ أُعْطِيْتُ جَدَلًا، وَلٰكِنِّي وَاللهِ لَقَدْ عَلِمْتُ لَئِنْ حَدَّثْتُكَ اليومَ حَدِيْثَ كَذِبٍ تَرْضَى بِه عَنِّي لَيُوشِكَنَّ اللهُ [أن] يُسْخِطَكَ عَلَيَّ، وَإِنْ حَدَّثْتُكَ حَدِيْثَ صِدْقٍ تَجِدُ عَلَيَّ فِيهِ إِنِّي لأَرْجُو فِيهِ عُقْبَى اللهِ عَزَّ

ఖర్జూరాలు దానం చేశారని) కపటులు ఈయన్ని గేలిచేశారు.

హజ్రత్ కాబ్ (రజి) అంటున్నారు : దైవప్రవక్త (సల్లం) తబూక్ నుండి తిరుగు ప్రయాణమయ్యారని తెలుసుకున్న ప్పుడు నన్ను తీవ్ర దుఃఖం అలుము కుంది. కుంటిసాకులు చెబుదామని ప్రయత్నించసాగాను. దైవప్రవక్త (సల్లం) ఆగ్రహం నుండి తప్పించుకునే మార్గమే దని మనసులో అన్వేషణ మొదల య్యింది. ఈ విషయమై నా కుటుంబం లోని బుద్ధిమంతుల్నందరినీ సంప్రదించ సాగాను. దైవప్రవక్త (సల్లం) ఇంకొంచెం సేపట్లో రానున్నారని తెలుసుకున్న తరువాత నా మనసులోని కల్లబొల్లి ఆలోచనలన్నీ పటాపంచలైపోయాయి. అబద్ధాలు చెప్పి తప్పించుకోలేనని నాకర్థమయి పోయింది. ఏమయినాసరే ఉన్నదు న్నట్లు నిజం చెప్పాలని గట్టిగా నిర్ణయించుకున్నాను.

దైవప్రవక్త (సల్లం) తెల్లవారుజామున (మదీనాకు) తిరిగి వచ్చేశారు. ప్రయాణం నుండి తిరిగొచ్చిన తరువాత ముందుగా మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజు చేయటం ఆయన అలవాటు. ఆ తరువాత ఆయన ప్రజలను కలుసుకుం టారు. ఆనవాయితీ ప్రకారం ఆయన ఈసారి కూడా ప్రయాణం నుండి

وَجَلَّ، واللهِ مَا كَانَ لِي مِنْ عُذْرٍ، وَاللهِ مَا كُنْتُ قَطُّ أَقْوَى وَلا أَيْسَرَ مِنِّي حِيْنَ تَخَلَّفْتُ عَنْكَ. قَالَ: فَقَالَ رسولُ الله ﷺ: «أَمَّا هٰذَا فَقَدْ صَدَقَ، فَقُمْ حَتَّى يَقْضِيَ اللهُ فِيْكَ»، وَسَارَ رِجَالٌ مِنْ بَنِي سَلِمَةَ فَاتَّبَعُونِي، فَقَالُوا لِي: واللهِ مَا عَلِمْنَاكَ

తిరిగొచ్చిన తరువాత అలాగే చేశారు. (యుద్ధానికి వెళ్లకుండా ఉండిపోయిన) కపటులు ఆయన దగ్గరికి వచ్చి కుంటిసాకులు చెప్పడం, ఒట్లువేయడం చేస్తున్నారు. ఈ విధంగా అబద్ధపు సాకులు చెప్పినవారు ఎనభైమందికి పైగానే ఉన్నారు. వారు చెప్పిన సాకుల్ని దైవప్రవక్త (సల్లం) అంగీకరించారు. వారిచేత ప్రమాణాలు చేయించుకొని వారి మన్నింపు కోసం వేడుకున్నారు. వారి అంతరంగాల స్థితిని అల్లాహ్‌కు వదలి వేశారు.

నేను కూడా దైవప్రవక్త (సల్లం) సన్నిధికి హాజరయ్యాను. నేనాయనకు సలాం చేయగానే ఆయన చిరునవ్వు చిందించారు. ఆ నవ్వులో కించిత్ అయిష్టత తొంగిచూసింది. ఆయన దగ్గరికి రమ్మన్నారు. నేను ఇంకాస్త ముందుకు వెళ్ళి ఆయనకెదురుగా కూర్చున్నాను. ఆయన నన్ను "చెప్పు, నువ్వు యుద్ధానికి ఎందుకు రాలేదు? వాహనం కొనుక్కోలేదా?" అనడిగారు. దానికి నేను ఇలా జవాబు చెప్పాను: "ఓ దైవప్రవక్తా! నేను దైవం సాక్షిగా చెబుతున్నాను. మీ బదులు నేను ఇంకెవరి ముందైనా కూర్చొని ఉంటే నిస్సంకోచంగా ఏదో ఒక సాకు చెప్పి అతని ఆగ్రహం నుండి తప్పించుకునేవాణ్ణి. నాకు వాక్చాతుర్యం బాగానే ఉంది. కాని దేవుని తోడు! ఈ

أَذْنَبْتَ ذَنْباً قَبْلَ هٰذَا، لَقَدْ عَجَزْتَ فِي أَنْ لا تَكُونَ اعْتَذَرْتَ إِلى رسولِ الله ﷺ بِمَا اعْتَذَرَ إِلَيْهِ الْمُخَلَّفُونَ فَقَدْ كان كَافِيَكَ ذَنْبَكَ اسْتِغْفَارُ رسولِ الله ﷺ لَكَ. قَالَ: فَوالله مَا زَالُوا يُؤَنِّبُونَنِي حَتَّى أَرَدْتُ أَنْ أَرْجِعَ إِلى رسولِ الله ﷺ فَأُكَذِّبَ نَفْسِي، ثُمَّ قُلْتُ لَهُمْ: هَلْ لَقِيَ هٰذا مَعِي مِنْ أَحَدٍ؟ قَالُوا: نَعَمْ لَقِيَهُ مَعَكَ رَجُلانِ قَالا مِثْلَ مَا قُلْتَ، وَقِيلَ لَهُمَا مِثْلُ ما قِيلَ لَكَ، قَالَ: قُلْتُ: مَن هُمَا؟ قَالُوا: مُرَارَةُ بْنُ الرَّبِيعِ العَمْرِيُّ، وَهِلالُ بْنُ أُمَيَّةَ الوَاقِفِيُّ؟ قَالَ: فَذَكَرُوا لِي رَجُلَيْنِ صَالِحَيْنِ قَدْ شَهِدَا بَدْراً فِيهِمَا أُسْوَةٌ. قَالَ: فَمَضَيْتُ حِيْنَ ذَكَرُوهُمَا لِي. وَنَهَى رسولُ الله ﷺ عَنْ كَلامِنَا أَيُّهَا الثَّلاثَةُ مِنْ بينِ مَنْ تَخَلَّفَ عَنْهُ، قَالَ: فَاجْتَنَبَنَا النَّاسُ ـ أَو قالَ: تَغَيَّرُوا لَنَا ـ حَتَّى تَنَكَّرَتْ لِي فِي نَفْسِي الأَرْضُ،

రోజు నేను మీ ముందు అబద్ధం చెప్పి మీ ఆగ్రహం నుంచి తప్పించుకున్నా త్వరలోనే అల్లాహ్ మీకు వాస్తవం తెలియజేస్తాడు. అప్పుడైనా మీరు నా మీద కోప్పడతారు. దానికి బదులు నేను నిజం చెబితే (ప్రస్తుతానికి) మీరు నన్ను కోపగించుకున్నప్పటికీ దీని ద్వారానే అల్లాహ్ నాకు మేలు చేస్తాడని ఆశిస్తున్నాను. దైవం సాక్షిగా నిజం చెబుతున్నాను - నాకెలాంటి ఆటంకాలూ లేవు. పైగా నేను (యుద్ధానికి పోకుండా వెనక ఉండిపోయిన రోజుల్లో) ఆరోగ్యపరంగా, సిరిసంపదలపరంగా ఇదివరకెన్నడూ లేనంత దృఢంగా, సుఖంగా ఉన్నాను."

నా సంజాయిషీ విని దైవప్రవక్త (సల్లం) "ఇతను నిజం చెబుతున్నాడు" అన్నారు. తరువాత నావైపు తిరిగి "సరే వెళ్ళు. నీ విషయంలో అల్లాహ్ ఏదో ఒక నిర్ణయం అవతరింపజేసేంతవరకూ వేచి ఉండు" అని అన్నారు. (నేను అక్కడినుండి లేచి వెళ్తుండగా) బనూ సల్మా తెగకు చెందిన వారు కొందరు నా వెనకాలే వచ్చి, "దైవం సాక్షిగా చెబుతున్నాము. నువ్వు ఇంత వరకూ ఏ పాపమూ చేసినట్లు మేము చూడలేదు. యుద్ధానికి వెళ్ళకుండా ఉండిపోయిన ఇతర మనుషుల్లాగే నువ్వు కూడా ఏదో ఒక సాకు చెప్పక పోయావా! నువ్వు చేసిన ఈ తప్పకి దైవప్రవక్త (సల్లం) చేసే మన్నింపు ప్రార్థన

فَمَا هيَ بالأرْضِ الَّتي أَعْرِفُ، فَلَبِثْنَا على ذلكَ خَمْسِيْنَ لَيْلَةً. فَأَمَّا صَاحِبَايَ فَاسْتَكَانَا وَقَعَدَا فِي بُيُوتِهِمَا يَبْكِيَانِ، وَأَمَّا أَنَا فَكُنْتُ أَشَبَّ القَوْمِ وَأَجْلَدَهُمْ، فَكُنْتُ أَخْرُجُ فَأَشْهَدُ الصَّلاَةَ مَعَ المُسْلِمِينَ، وَأَطُوفُ فِي الأَسْوَاقِ وَلا يُكَلِّمُنِي أَحَدٌ،

సరిపోయేది కదా!" అని సలహా యిచ్చారు.

"దైవం సాక్షి! నేను నిజం చెప్పినందుకు వారు నన్ను ఎంతగానో నిందించడం, మందలించడం చేశారు. వారి నిందలు భరించలేక నేనొక సందర్భంలో - మళ్ళీ దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి ఇంతకు ముందు నేను ఒప్పుకున్నది అబద్ధమని చెప్పి, ఏదైనా సాకు చూపెడదామని కూడా - మనసులో అనుకున్నాను. తరువాత నేను వారితో "ఇలాంటి పరిస్థితి నాతోపాటు ఇంకెవరికైనా ఎదురయిందా" అని అడిగాను. దానికి వారు "అవును. ఇంకా ఇద్దరున్నారు. వారికీ ఇలాంటి సమస్యే ఎదురయింది. వారూ నీ లాగే నిజం చెప్పారు. దైవప్రవక్త (సల్లం) నుంచి నీకు లభించిన సమాధానమే వాళ్ళకీ లభించింది" అని అన్నారు. "ఎవరు వారు?" అని అడిగాను. "ఒకతను మురారా బిన్ రబీ అమ్రి. రెండవతను హిలాల్ బిన్ ఉమయ్యా వాఖిఫీ." వారు ఈ రెండు పేర్లూ నా ముందు ప్రస్తావించారు. వీరిద్దరూ చాలా మంచివాళ్ళే. బద్ర్ యుద్ధంలో కూడా పాల్గొన్నారు. ఈ వ్యవహారంలో వారూ నాతో పాటు వున్నారు (ఇది నాకు కొంత ఊరటను కలిగించింది). ఈ ఇద్దరి పేర్లు విన్న తరువాత నేను నా తొలి అభిప్రాయంపైనే స్థిరంగా ఉండిపోయాను.

وَآتِي رسولَ الله ﷺ فَأُسَلِّمُ عَلَيْهِ، وَهُوَ فِي مَجْلِسِهِ بَعْدَ الصَّلاةِ، فَأَقُولُ فِي نَفْسِي: هَلْ حَرَّكَ شَفَتَيْهِ بِرَدِّ السَّلامِ أَمْ لا؟ ثُمَّ أُصَلِّي قَرِيباً مِنْهُ وَأُسَارِقُهُ النَّظَرَ، فَإِذَا أَقْبَلْتُ عَلَى صَلاتِي نَظَرَ إِلَيَّ، وَإِذَا الْتَفَتُّ نَحْوَهُ أَعْرَضَ عَنِّي، حَتَّى إذا طَالَ ذٰلِكَ عَلَيَّ مِنْ جَفْوَةِ الْمُسْلِمِينَ مَشَيْتُ حَتَّى تَسَوَّرْتُ جِدَارَ حَائِطِ أَبِي قَتَادَةَ وَهُوَ ابْنُ عَمِّي وَأَحَبُّ النَّاسِ إِلَيَّ، فَسَلَّمْتُ عَلَيْهِ فَوَاللهِ مَا رَدَّ عَلَيَّ السَّلامَ، فَقُلْت لَه: يَا أَبَا قَتَادَةَ أَنْشُدُكَ باللهِ هَلْ تَعْلَمُنِي أُحِبُّ اللهَ

(ప్రజల నిందలు, మందలింపుల వల్ల నాలో ఏర్పడిన సందిగ్ధావస్థ దూరమయి పోయింది) నేను (వాళ్ళ చెరనుండి విడిపించుకొని) ముందుకు సాగాను.

యుద్ధానికి వెళ్ళకుండా వెనుకుండి పోయిన మా ముగ్గురితో ఎవరూ మాట్లాడకూడదని దైవప్రవక్త (సల్లం) ప్రజలను ఆదేశించారు. (ఆ ఆజ్ఞ తరువాత) జనం మాకు దూరంగా మసలుకోసాగారు (లేక) మా ముగ్గురి విషయంలో వారు చాలా మారిపో యారు (అని కాబ్ అన్నారు). ప్రజల ప్రవర్తన వల్ల నాకు - మనసులో - ఈ లోకమే విచిత్రంగా కనిపించింది. "నేను (నా స్వంత ప్రదేశంలో గాకుండా) మరేదైనా కొత్త ప్రదేశంలో ఉన్నానా?!" అనిపించింది నాకు. యాభైరాత్రులు మేము ఇలాగే గడిపాము.

నా సహచరులిద్దరూ (ఈ పరిస్థితిని) భరించలేక బయటికి రాకుండా ఇంట్లోనే కూర్చొని కన్నీరు మున్నీరుగా విలపించ సాగారు. కాని నేను యువకుడ్ని. వారిద్దరి కన్నా బాగా సత్తువ కలవాడిని. కనుక నేను బయటికి వచ్చి తోటి ముస్లింలతో పాటు నమాజులకు హాజరయ్యేవాణ్ణి. బజారుల్లో తిరిగేవాడిని. కాని ఎవరూ నాతో మాట్లాడేవారు కాదు. నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి కూడా వెళ్ళేవాడిని. నమాజు ముగిసిన తరువాత

وَرَسُولُهُ ﷺ؟ فَسَكَتَ، فَعُدْتُ فَنَاشَدْتُه فَسَكَتَ، فَعُدْتُ فَنَاشَدْتُه فَقَالَ: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. فَفَاضَتْ عَيْنَايَ، وَتَوَلَّيْتُ حَتَّى تَسَوَّرْتُ الجدَارَ. فَبَيْنَا أَنَا أَمْشِي في سُوقِ المَدِينَة إِذَا نَبَطِيٌّ منْ نَبَطِ أَهْلِ الشَّام مِمَّنْ قَدِمَ بالطَّعَام يَبِيعُه بِالمَدينةِ يَقُولُ: مَنْ يَدُلُّ عَلَى كَعْبِ بْنِ مَالِكٍ؟ فَطَفِقَ النَّاسُ يُشِيرُونَ لَهُ إِلَيَّ حَتَّى جَاءَنِي فَدَفَعَ إِلَيَّ كِتَاباً مِنْ مَلِكِ غَسَّانَ، وَكُنْتُ كَاتِباً. فَقَرَأْتُهُ فَإِذَا فِيْهِ: أَمَّا بَعْدُ فَإِنَّهُ قَدْ بَلَغَنَا أَنَّ صَاحِبَكَ قَدْ جَفَاكَ، وَلَمْ يَجْعَلْكَ اللهُ بِدَارِ هَوَانٍ ولا مَضْيَعَةٍ، فَالْحَقْ بِنَا نُوَاسِكَ فَقُلْتُ حِيْنَ قَرَأْتُهَا: وَهٰذِهِ أَيْضاً مِنَ البَلاءِ فَتَيَمَّمْتُ بِهَا التَّنُّورَ فَسَجَرْتُهَا، حَتَّى إِذَا

ఆయన సమావేశమై ఉన్నప్పుడు నేనాయనకు సలాం చేసేవాడిని. నా సలాంకు జవాబుగా దైవప్రవక్త గారి శుభప్రదమైన అధరాల్లో కదలిక కన్పిస్తుందేమోనని కుతూహలంతో ఎదురుచూసేవాడిని లేదా ఆయనకు దగ్గరగా నిలబడి నమాజు చేస్తూ క్రీగంటి చూపులతో ఆయన వైపు చూస్తూండే వాడిని. ఆ నమయంలో నేను ఏకాగ్రతతో నమాజు చేస్తున్నప్పుడు ఆయన నా వంక చూడడం, తిరిగి నేను ఆయన వైపు దృష్టి సారించగానే ఆయన తన చూపుల్ని మరల్చుకోవడం గమనించాను.

ఆఖరికి (మా పట్ల) ముస్లింల కఠిన వైఖరి, ఉదాసీనతలు సుదీర్ఘమై పోవడంతో (భరించలేక) ఒకరోజు నేను అబూ ఖతాదా (రజి) తోట ప్రహరీగోడ దూకి లోపలికి వెళ్ళాను. అబూ ఖతాదా (రజి) నా పినతండ్రి కుమారుడు; ప్రజల్లో నాకు అత్యంత ప్రియతముడు కూడాను; నేనాయనకు సలాం చేశాను. దైవం సాక్షిగా చెబుతున్నాను. ఆయన నా సలాంకు బదులు చెప్పలేదు. నేనాయన్ని "అబూ ఖతాదా! నేను దేవునిపై ప్రమాణం చేసి అడుగుతున్నాను. చెప్పు, నేను దైవం మరియు దైవప్రవక్త (సల్లం) పట్ల అభిమానం కల్గి వున్నానన్న సంగతి **నీకు తెలియదా?**" అనడిగాను. ఆయన

مَضَتْ أَرْبَعُونَ مِنَ الخَمْسِينَ واسْتَلْبَثَ الوَحْيُ إِذَا رسُولُ رَسولِ الله ﷺ يَأْتِينِي، فَقَالَ: إِنَّ رسُولَ الله ﷺ يَأمُرُكَ أَنْ تَعْتَزِلَ امْرَأَتَكَ، فَقُلْتُ: أُطَلِّقُهَا، أَمْ مَاذَا أَفعَلُ؟ قَالَ: لا بَلِ اعْتَزِلْهَا فَلَا تَقْرَبَنَّهَا، وَأَرْسَلَ إلى صَاحِبَيَّ بِمِثْلِ ذٰلِكَ. فَقُلْتُ لامْرَأَتِي: الْحَقِي بِأَهْلِكِ فَكُونِي عِنْدَهُمْ حَتَّى يَقْضِيَ اللهُ في هذا الأَمْرِ، فَجَاءَتِ امْرَأَةُ هِلالِ بْن أُمَيَّةَ رسولَ الله ﷺ فَقَالَتْ لَهُ: يا رسولَ الله إِنَّ هِلالَ بْن أُمَيَّةَ شَيْخٌ ضَائِعٌ لَيْسَ لَهُ خَادِمٌ، فَهَلْ تَكْرَهُ أَنْ أَخْدُمَهُ؟ قَالَ:

నా ప్రశ్నకు జవాబు చెప్పకుండా మౌనం వహించారు. నేనాయన్ని మళ్ళీ అదే ప్రశ్న ఒట్టేసి మరీ అడిగాను. అప్పటికీ ఆయన మౌనం వీడలేదు. మూడోసారి అదే ప్రశ్న ప్రమాణం చేసి అడిగాను. అప్పుడు ఆయన "దేవునికి, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు" అని (మాట్లాడటం యిష్టం లేనట్టు) జవాబు చెప్పారు. ఆ మాట విని నా కళ్ళల్లో నీళ్లు ఉబికి వచ్చాయి. చేసేది లేక నేను తిరిగి గోడదూకి బయటికి వచ్చేశాను.

ఓ రోజు నేను మదీనాలో ఓ వీధిగుండా వెళ్తుంటే సిరియా నుండి ధాన్యం అమ్ము కోవడానికొచ్చిన రైతుల్లోని ఒకతను "కాబ్ బిన్ మాలిక్ ఎవరో నాక్కాస్త చూపెట్టగలరా!" అని జనాన్ని అడగడం నేను చూశాను. జనం నావైపు చూపించారు. అతను నా దగ్గరికి వచ్చి గస్సాన్ రాజు పంపిన ఉత్తరమొకటి నా చేతి కందించాడు. నేను చదవటం రాయటం తెలిసిన వ్యక్తిని. కనుక ఆ ఉత్తరం తీసి చదివాను. అందులో ఈ విధంగా రాసి ఉంది -

ముఖ్యముగా వ్రాయునదేమనగా - మీ సహచరుడు (ప్రవక్త) మిమ్మల్ని చాలా వేధించినట్లు మాకు సమాచారమం దింది. మీరిలా పరాభవం పాలయ్యే చోటులో ఉండి, నాశనమైపోవడానికి దేవుడు మిమ్మల్ని పుట్టించలేదు. మేము

«لا، ولٰكِنْ لا يَقْرَبَنَّكِ» فَقَالَتْ: إِنَّهُ واللهِ ما بِهِ مِنْ حَرَكَةٍ إلى شَيءٍ، ووالله مَا زَالَ يَبْكِي مُنْذُ كَانَ مِنْ أَمْرِهِ مَا كَانَ إلى يَومِهِ هٰذَا. فَقَالَ لِي بَعْضُ أَهْلِي: لَو اسْتَأْذَنْتَ رسولَ الله ﷺ في امْرَأَتِكَ، فَقَدْ أَذِنَ لامْرَأَةِ هِلالِ بْنِ أُمَيَّةَ أَنْ تَخْدُمَهُ؟ فَقُلْتُ: لا أَسْتَأْذِنُ فِيهَا رسولَ الله ﷺ، وَمَا يُدْرِينِي مَاذَا يقولُ رسولُ الله ﷺ إِذَا اسْتَأْذَنْتُهُ وَأَنَا رَجُلٌ شَابٌّ! فَلَبِثْتُ بِذلكَ عَشْرَ لَيَالٍ، فَكَمُلَ لَنَا خَمْسونَ لَيْلَةً منْ حينَ نُهيَ عَنْ كَلَامِنَا.

మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీరు మా వద్దకు రండి, మేము మిమ్మల్ని తగు రీతిలో సత్కరిస్తాం."

ఆ ఉత్తరం చదివిన తరువాత నేను "ఇదీ ఓ పరీక్షే" అన్నాను. వెంటనే దాన్ని పొయ్యిలో పెట్టి తగులపెట్టేశాను. యాభైరోజుల్లో నలభై రోజులు గడిచిన తరువాత కూడా (మా విషయంలో) దైవవాణి అవతరించలేదు. అంతలోనే దైవప్రవక్త (సల్లం) దగ్గర్నుంచి ఒక వార్తాహరుడు నా వద్దకు రావడాన్ని నేను గమనించాను. అతను నా దగ్గరికి వచ్చి "నీవు నీ భార్యకు దూరంగా ఉండాలని దైవప్రవక్త (సల్లం) ఆదేశించారు" అన్నాడు. "ఏమిటీ, నానామెకు విడాకులివ్వాలా?" అని అతన్నడిగాను. "విడాకులివ్వనసరం లేదు. నువ్వు ఆమెకు దూరంగా ఉండు. ఆమె దగ్గరికి పోమాకు" అని చెప్పాడతను. నా సహచరులిద్దరికీ దైవప్రవక్త (సల్లం) ఇలాంటి ఆజ్ఞే జారీ చేశారు. నేను నా ఆవిడతో, "నువ్వు నీ పుట్టింటికి వెళ్ళు, నా విషయంలో అల్లాహ్ ఏదైనా తీర్పు అవతరింపజేసేంత వరకూ అక్కడే ఉండు" అని అన్నాను.

అయితే (నా సహచరులిద్దరిలో) హిలాల్ బిన్ ఉమయ్యా (రజి) భార్య మాత్రం దైవప్రవక్త (సల్లం) వద్దకు వెళ్ళి "దైవప్రవక్తా! హిలాల్ బిన్ ఉమయ్యా

ثُـمَّ صَلَّيْـتُ صَـلاةَ الفَجْـرِ صَبَـاحَ خَمْسِينَ لَيْلَةً عَلَى ظَهْرِ بَيْتٍ مِنْ بُيُوتِنَا، فَبَيْنَا أَنَا جَالِسٌ عَلَى الحَالِ الَّتِي ذَكَرَ اللهُ تَعَالَى مِنَّا، قَدْ ضَاقَتْ عَلَيَّ نَفْسِي وَضَاقَتْ عَلَيَّ الأَرْضُ بِمَا رَحُبَتْ، سَمِعْتُ صَوْتَ صَـارِخٍ أَوْفَى عَلَى سَلْـعٍ يَقُـولُ بِـأَعْلَى صَوْتِهِ: يَا كَعْبَ بْنَ مَالِكٍ أَبْشِر، فَخَرَرْتُ سَاجِداً، وَعَرَفْتُ أَنَّهُ قَدْ جَاءَ فَرَجٌ. فَآذَنَ رسولُ الله ﷺ النَّاسَ بِتَوبَةِ اللهِ عَزَّ وَجَلَّ عَلَيْنَا حِيْنَ صَلَّى صَلاةَ الفَجْرِ فَذَهَبَ قِبَلَ صَاحِبَيَّ مُبَشِّرُونَ، وَرَكَضَ رَجُلٌ إِلَيَّ فَرَساً

పండు ముసలివాడయ్యారు. ఆయనకు సేవకులు కూడా ఎవరూ లేరు. నేనా యనకు సేవచేస్తే మీరు అప్రసన్నులు కారుకదా!?" అని విన్నవించుకుంది. దానికి దైవప్రవక్త (సల్లం) "అది కాదు. అతను నీతో కలవకూడదని (సంభోగించ కూడదని) మాత్రమే చెబుతున్నాను" అన్నారు. ఆ మాటకు ఆయన భార్య "దైవసాక్షి! కదలడానిక్కూడా ఆయనలో సత్తువ లేదు. అంతేకాదు, దైవసాక్షిగా చెబుతున్నాను. ఈ సంఘటన జరిగి నప్పట్నుంచీ ఆయన సమయమంతా ఏడుపు పెడబొబ్బల్లోనే గడచిపోతోంది" అని అంది.

ఈ విషయం తెలుసుకొని మా ఇంటి వారలు కొందరు "దైవప్రవక్త (సల్లం) హిలాల్‌కు ఆయన భార్య సేవ చేయ డానికి అనుమతినిచ్చారు కదా! అలాగే నువ్వు కూడా ఆయన దగ్గరికి వెళ్ళి నీ భార్య విషయంలో అనుమతి తీసు కుంటే బాగుంటుంది" అని సలహా ఇచ్చారు. కాని (అందుకు నా మనసంగీక రించక) "దైవసాక్షి! ఎట్టి పరిస్థితిల్లోనూ నేను దైవప్రవక్త (సల్లం)ను అనుమతి కోరను. నేను యువకుడ్ని. (హిలాల్ మాదిరిగా ముసలివాణ్ణి కాను) అనుమతి అడిగితే ఆయనేం సమాధానం చెబుతారో ఏమో!" అని అన్నాను.

وَسَعَى سَاعٍ مِنْ أَسْلَمَ قَبْلِي وَأَوْفَى عَلَى الجَبَلِ، وَكَانَ الصَّوتُ أَسْرَعَ مِنَ الفَرَسِ، فَلَمَّا جَاءَنِي الذي سَمِعْتُ صَوتَهُ يُبَشِّرُنِي نَزَعْتُ لَهُ ثَوْبَيَّ فَكَسَوتُهُمَا إِيَّاهُ بِبِشَارَتِهِ، وَاللهِ مَا أَمْلِكُ غَيْرَهُمَا يَومَئِذٍ، وَاسْتَعَرْتُ ثَوبَيْنِ فَلَبِسْتُهُمَا وانْطَلَقْتُ أَتَأَمَّمُ رسولَ الله ﷺ يَتَلَقَّانِي النَّاسُ فَوجاً فَوجاً يُهَنِّئُونَنِي بالتَّوبَةِ وَيَقُولُونَ لِي: لِتَهْنِكَ توبَةُ اللهِ عليْكَ، حَتَّى دَخَلْتُ المَسْجِدَ فإذا رسولُ الله ﷺ جَالِسٌ حَولَهُ النَّاسُ، فَقَامَ

అలాగే మరో పది రాత్రులు గడిచి పోయాయి. మాతో మాట్లాడవద్దని దైవప్రవక్త (సల్లం) ప్రజల్ని ఆదేశించి పూర్తిగా యాభై రాత్రులు గడిచి పోయాయి. యాభయవ రోజు ఉదయం నేను నా ఇండ్లలోని ఒకానొక ఇంటి పైకప్పుపైనే నమాజు చేసుకొని కూర్చున్నాను. అప్పుడు నా పరిస్థితి అల్లాహ్ (దివ్యఖుర్ఆన్‌లో) ప్రస్తావించినట్లు, నా హృదయం నిర్వేదంతో నిండిపోయి ఉంది. భూమి అంత విశాలంగా ఉన్న ప్పటికీ అది నా పాలిట కుంచించుకు పోయినట్లుగా తయారయ్యింది. అంతలో సలా కొండపై ఎక్కి ఎవరో బిగ్గరగా అరుస్తున్నట్లు నాకు వినిపించింది. "ఓ కాబ్ బిన్ మాలిక్! ఇక సంతోషించు" అన్న కేకలు వినిపించాయి. నేను వెంటనే (సంతోషం పట్టలేక అప్రయత్నంగానే) సాష్టాంగపడ్డాను. అల్లాహ్ తరపునుండి (గడ్డురోజులు తొలగిపోయి) విశాలత (మన్నింపు) అవతరించిందని అర్థం చేసుకున్నాను.

దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ నమాజు చేసిన తరువాత అల్లాహ్ మా (ముగ్గురి) పశ్చాత్తాపాన్ని అంగీకరించాడని ప్రజల సమక్షంలో ప్రకటించారు. ఈ ప్రకటన వినగానే ప్రజలు మాకు శుభాకాంక్షలు తెలియజేయడానికి రావడం మొదలెట్టారు. నా సహచరులిద్దరి వద్దకు కూడా

طَلْحَةُ بْنُ عُبَيْدِ الله رضي الله عنه يُهَرْوِلُ حَتَّى صَافَحَنِي وَهَنَّأَنِي، وَاللهِ مَا قَامَ رَجُلٌ مِنَ الْمُهَاجِرِينَ غَيْرُهُ، فَكَانَ كَعْبٌ لا يَنْسَاهَا لِطَلْحَةَ. قَالَ كَعْبٌ: فَلَمَّا سَلَّمْتُ عَلَى رسولِ الله ﷺ قَالَ وَهُوَ يَبْرُقُ وَجْهُهُ مِنَ السُّرورِ: أَبْشِرْ بِخَيْرِ يَومٍ مَرَّ عَلَيْكَ مُذْ وَلَدَتْكَ أُمُّكَ، فَقُلْتُ: أَمِنْ عِنْدِكَ يا رسولَ الله أَمْ مِنْ عِنْدِ الله؟ قَالَ: لا بَلْ مِنْ عِنْدِ اللهِ عَزَّ وَجَلَّ، وَكَانَ رسولُ الله ﷺ إِذَا سُرَّ اسْتَنَارَ وَجْهُهُ حَتَّى كَأَنَّ وَجْهَهُ قِطْعَةُ قَمَرٍ، وَكُنَّا نَعْرِفُ ذلك

శుభవార్తను అందజేసేవారు వెళ్ళారు. ఒకతను గుర్రాన్ని పరుగెత్తిస్తూ నా వైపు రాసాగాడు. అస్లం తెగకు చెందిన మరొక వ్యక్తి నా వైపు వస్తూ తొందరతొందరగా కొండెక్కాడు. అతని కంఠస్వరం గుర్రం పరుగుకన్నా వేగంగా ఉంది. ఆ వ్యక్తి నా దగ్గరికి వచ్చి (అందరి కన్నా ముందు) నాకు శుభవార్త వినిపించాడు. శుభవార్త పలుకులు విన్నంతనే నేను (బహు మతిగా) నా ఒంటిమీది బట్టలు తీసి అతనికి తొడిగించాను. దైవసాక్షి! ఆ రోజు నా దగ్గర ఆ బట్టలు తప్ప మరే ఆస్తీ లేదు. అందువల్ల నేను మరో జత బట్టలు (ఇతరుల నుండి) వాడుక నిమిత్తం తీసుకొని తొడుక్కున్నాను. ఆ తరువాత నేను దైవప్రవక్తను కలవాలని బయలుదేరాను. (దారిలో) జనం తండోపతండాలుగా వచ్చి పశ్చాత్తాప స్వీకరణపై నాకు శుభాకాంక్షలు తెలియ జేయసాగారు. "శుభం నీకు. అల్లాహ్ నీ పశ్చాత్తాపాన్ని అంగీకరిం చాడు" అని చెబుతూ పోయారు.

నేను మస్జిదె నబవీలోకి ప్రవేశించాను. అక్కడ దైవప్రవక్త (సల్లం) ప్రజల మధ్య ఆసీనులై ఉన్నారు. నన్ను చూడగానే తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి) ఒక్క సారిగా నామీదకు గెంతి కరచాలనం చేస్తూ నాకు శుభాకాంక్షలు తెలియ జేశారు. దైవసాక్షి! ముహాజిర్లలో తల్హా

مِنْهُ، فَلَمَّا جَلَسْتُ بَيْنَ يَدَيهِ قُلْتُ: يا رسولَ الله إنَّ مِنْ تَوبَتِي أنْ أنْخَلِعَ مِنْ مَالِي صَدَقَةً إلى اللهِ وإلى رسولِهِ. فَقَالَ رسولُ الله ﷺ: أَمْسِكْ عَلَيْكَ بَعْضَ مَالِكَ فَهُوَ خَيْرٌ لَكَ، فَقُلْتُ: إنِّي أُمْسِكُ سَهْمِي الذي بِخَيْبَرَ. وَقُلْتُ: يا رسولَ الله إنَّ اللهَ تَعَالَى إنَّمَا أَنْجَانِي بالصِّدْقِ، وإنَّ مِنْ تَوْبَتِي أَنْ لا أُحَدِّثَ إلَّا صِدْقاً مَا بَقِيتُ،

(రజి) తప్ప ఇంకెవరూ ఆ విధంగా లేచి నిలబడలేదు. తల్హా (రజి) గారి ఈ ప్రవర్తనను కాబ్ ఎన్నటికీ మరచిపోలేడు.

హజ్రత్ కాబ్ (రజి) ఇంకా ఇలా అంటున్నారు : నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి సలాం చేశాను. శుభప్రదమైన ఆయన ముఖారవిందం ఆనందంతో వెలిగిపోతోంది. "ఈ రోజు నీకు శుభప్రదం అవుగాక! నీ తల్లి నీకు జన్మనిచ్చినప్పటి నుండి, నీ జీవితంలో, ఈ రోజు నీకోసం ఎంతో శ్రేష్ఠమైన రోజు" అని అన్నారాయన సంతోషం వెలిబుచ్చుతూ. అందుకు నేను "దైవప్రవక్తా! ఈ శుభవార్త మీ తరఫునుండా లేక దేవుని తరఫునుండా?" అనడిగాను. ఆ మాటకు ఆయన "లేదు, లేదు. ఈ శుభవార్త అల్లాహ్ తరఫునుండి వచ్చిందే" అని అన్నారు. దైవప్రవక్త (సల్లం) సంతోషంగా వున్నప్పుడు ఆయన ముఖారవిందం చంద్రబింబంలా ప్రకాశమంతమైపోతుంది. దాన్నిబట్టి మేము ఆయన చాలా సంతోషంగా ఉన్నారని పసిగట్టేవాళ్ళము.

నేను ఆయన ముందు కూర్చొని "దైవప్రవక్తా! నా పశ్చాత్తాపం అంగీకరించబడినందుకు కృతజ్ఞతగా నేను నా ధనాన్నంతటినీ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త మార్గంలో దానం చేయాలనుకుంటున్నాను" అని అన్నాను. అది

فَوَالله مَا عَلِمْتُ أَحَداً مِنَ الْمُسْلِمِينَ أَبْلاهُ الله تعالى، في صِدْقِ الْحَدِيثِ مُنْذُ ذَكَرْتُ ذلِكَ لِرَسُولِ الله ﷺ أَحْسَنَ مِمَّا أَبْلانِي الله تعالى، وَالله مَا تَعَمَّدْتُ كِذْبَةً منذُ قلتُ ذلك لِرسولِ الله ﷺ إِلَى يَوْمِي هٰذا، وإِنِّي لأَرْجُو أَنْ يَحْفَظَنِي اللهُ تعالى فيمَا بَقِيَ، قال: فأَنْزَلَ الله تعالى: ﴿لَّقَد تَّابَ ٱللَّهُ عَلَى ٱلنَّبِيِّ وَٱلْمُهَٰجِرِينَ وَٱلْأَنصَارِ ٱلَّذِينَ ٱتَّبَعُوهُ فِى سَاعَةِ ٱلْعُسْرَةِ﴾ حَتَّى بَلَغَ: ﴿إِنَّهُۥ بِهِمْ رَءُوفٌ رَّحِيمٌ ﴿١١٧﴾ وَعَلَى ٱلثَّلَٰثَةِ ٱلَّذِينَ خُلِّفُوا۟ حَتَّىٰٓ إِذَا ضَاقَتْ عَلَيْهِمُ ٱلْأَرْضُ بِمَا رَحُبَتْ﴾ حَتَّى بَلَغَ: ﴿ٱتَّقُوا۟ ٱللَّهَ وَكُونُوا۟ مَعَ ٱلصَّٰدِقِينَ ﴿١١٩﴾﴾ [التوبة: ١١٧-١١٩]،

విని ఆయన "అంతా వద్దు, కొంత ధనం నీ దగ్గర ఉంచుకో. అది నీకే శ్రేయస్కరం" అని అన్నారు. "సరే! ఖైబర్‌లో నాకు దక్కిన వాటాను నేను నా కోసం వుంచుకుంటున్నాను" అన్నాను. ఇంకా ఇలా కూడా అన్నాను: దైవప్రవక్తా! నిజం చెప్పినందుకు దేవుడు నాకు విముక్తి నొసగాడు. కనుక నేను, నా పశ్చాత్తాపంలో భాగంగా ఇకముందు జీవితకాలమంతా నిజమే చెబుతానని ప్రమాణం చేస్తున్నాను.

దైవసాక్షి! దైవప్రవక్త (సల్లం) ముందు నేను ఈ వాగ్దానం చేసినప్పటినుండి నేటి వరకు కేవలం నిజం చెప్పిన కారణంగా దేవుడు నన్ను కటాక్షించినంతగా మరే ముస్లింనీ కటాక్షించినట్లు నేను చూడలేదు. దైవసాక్షి! దైవప్రవక్త (సల్లం) ముందు వాగ్దానం చేసిన రోజు నుంచి నేటి వరకు నేను ఎప్పుడూ అబద్ధమాడలేదు. ఇకముందు కూడా బ్రతికి వున్నంతకాలం అసత్యాలు పలకకుండా దేవుడు నన్ను రక్షిస్తూ ఉంటాడని ఆశిస్తున్నాను."

హజ్రత్ కాబ్ (రజి) ఇంకా ఇలా అన్నారు: మా గురించి (దివ్య ఖుర్‌ఆన్‌లో) అవతరించిన వాక్యాలు ఇవే:

"అల్లాహ్ తన ప్రవక్తనూ, బహుకష్ట కాలంలో ప్రవక్తకు తోడ్పడిన ముహా

قَالَ كَعْبٌ: واللهِ ما أَنْعَمَ اللهُ عَلَيَّ مِن نِعمَةٍ قَطُّ بَعْدَ إِذْ هَدانِي اللهُ للإسْلام أَعظَمَ في نَفْسي مِنْ صِدْقي رسولَ الله ﷺ أَنْ لا أَكُونَ كَذَبْتُهُ، فَأَهْلِكَ كما هلكَ الَّذينَ كَذَبُوا؛ إِنَّ الله تعالى قال لِلَّذينَ كَذَبُوا حِينَ أَنْزَلَ الْوَحْي شَرَّ مَا قالَ لأَحَدٍ، فقالَ الله تعالى: ﴿ سَيَحْلِفُونَ بِٱللَّهِ لَكُمْ إِذَا ٱنقَلَبْتُمْ إِلَيْهِمْ لِتُعْرِضُوا۟ عَنْهُمْ ۖ فَأَعْرِضُوا۟ عَنْهُمْ ۖ إِنَّهُمْ رِجْسٌ وَمَأْوَىٰهُمْ جَهَنَّمُ جَزَآءًۢ بِمَا كَانُوا۟ يَكْسِبُونَ ﴿٩٥﴾ يَحْلِفُونَ لَكُمْ لِتَرْضَوْا۟ عَنْهُمْ ۖ فَإِن تَرْضَوْا۟ عَنْهُمْ فَإِنَّ ٱللَّهَ لَا يَرْضَىٰ عَنِ ٱلْقَوْمِ ٱلْفَٰسِقِينَ ﴾ [التوبة: ٩٥، ٩٦].

జిర్లనూ, అన్సారులనూ క్షమించాడు. వారిలో కొందరి హృదయాలు వక్రత్వం వైపుకు మొగ్గినప్పటికీ (వారు ఆ వక్రత్వాన్ని అనుసరించకుండా ప్రవక్తకు తోడ్పడినందువల్ల) అల్లాహ్ వారిని క్షమించాడు. నిస్సందేహంగా ఆయన వారిపట్ల వాత్సల్యంతో, కనికరంతో వ్యవహరించాడు. ఇంకా వ్యవహారం వాయిదా వేయబడిన ఆ ముగ్గురిని కూడా క్షమించాడు. ఇంత పెద్ద వైశాల్యం కలిగివుండి కూడా, భూమి వారికి ఇరుకై పోయింది. వారి ప్రాణాలు కూడా వారికి భారమైపోయాయి. అల్లాహ్ నుండి తమను కాపాడుకోవటానికి స్వయంగా అల్లాహ్ కారుణ్యం తప్ప వేరే ఆశ్రయం ఏదీ లేదని వారు తెలుసు కున్నారు. అప్పుడు అల్లాహ్ కనికరంతో వారి వైపుకు మరలాడు, వారు ఆయన వైపుకు మరలి వచ్చేటందుకు. నిశ్చయంగా ఆయన చాలా క్షమించే వాడూ, కరుణించే వాడూను. కనుక విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. సత్యవం తులకు తోడ్పడండి."

(అత్ తౌబా : 117 - 119)

హజ్రత్ కాబ్ (రజి) అంటున్నారు: దైవ సాక్షిగా చెబుతున్నాను - ఇస్లాం స్వీకరణ భాగ్యం ప్రాప్తించిన తరువాత అల్లాహ్ నాకు అనేక వరాలు అనుగ్ర హించాడు.

قالَ كَعْبٌ: كُنَّا خُلِّفْنَا أَيُّهَا الثَّلاثَةُ عَنْ أَمْرِ أُولئِكَ الَّذِينَ قَبِلَ مِنْهُمْ رسُولُ الله ﷺ حِينَ حَلَفُوا لَهُ، فَبَايَعَهُمْ واسْتَغْفَرَ لهم، وأَرجَأَ رسولُ الله ﷺ أمْرَنَا

నా దృష్టిలో వాటిలోకెల్లా గొప్పవరం ఆయన నాకు దైవప్రవక్త (స) ముందు నిజం చెప్పే సద్బుద్ధిని ప్రసాదించడం మరియు అబద్ధం చెప్పకుండా రక్షించడం. ఒకవేళ నేను కూడా అసత్యం పలికివుంటే అబద్ధమాడినవారు నాశనమైపోయినట్లు నేను కూడా సర్వనాశనమైపోయి ఉండేవాడిని. ఎందుకంటే అల్లాహ్ తన వాణిని అవతరింపజేసినప్పుడు అందులో అబద్ధాలు పలికిన వారిని తూలనాడిన విధంగా మరెవరినీ తూలనాడలేదు. అటువంటి (దౌర్భాగ్యుల గురించి) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

"నువ్వు (యుద్ధం నుండి) మరలివచ్చిన తరువాత నువ్వు వారిని ఉపేక్షించాలని వారు నీ ముందు ప్రమాణాలు చేస్తారు, కనుక నీవు వారిని తప్పకుండా ఉపేక్షించు. ఎందుకంటే, వారొక మాలిన్యం వంటివారు. వారి అసలు స్థానం నరకం. అది వారి సంపాదనకు ప్రతిఫలంగా వారికి లభిస్తుంది. నువ్వు వారికి ప్రసన్నుడవు కావాలని వారు నీ సమక్షంలో ప్రమాణాలు చేస్తారు. వాస్తవానికి, ఒకవేళ నువ్వు వారిపట్ల ప్రసన్నత చూపినా అల్లాహ్ మటుకు అలాంటి విద్రోహుల పట్ల ఎన్నటికీ ప్రసన్నుడు కాడు."

(అత్ తౌబా : 95, 96)

حَتَّى قَضَى الله تعالَى فيه بذلِكَ؛ قال الله تعالى: ﴿وَعَلَى ٱلثَّلَٰثَةِ ٱلَّذِينَ خُلِّفُواْ﴾ وَلَيْسَ الَّذي ذكَرَ مِمَّا خُلِّفْنَا تَخَلُّفُنَا عن الغَزْوِ، وإنَّمَا هُوَ تَخْلِيفُهُ إيَّانا وإرْجاؤُهُ أمْرَنَا عَمَّنْ حَلَفَ له واعْتَذَرَ إلَيْهِ فقبِلَ مِنْهُ. متفقٌ عليه. وفي روايةٍ: أنَّ النَّبيَّ ﷺ خَرَجَ في غَزْوَةِ تَبُوكَ يَوْمَ الخميسِ، وكانَ يُحِبُّ أنْ يَخْرُجَ يَوْمَ الخميسِ، وفي رواية: وكانَ لا يَقْدَمُ مِن سَفَرٍ إلَّا نَهَاراً في الضُّحَى، فإذَا قَدِمَ بَدَأَ بالمسْجِدِ فَصَلَّى فيهِ رَكْعَتَيْنِ ثُمَّ جَلَسَ فِيهِ.

హజ్రత్ కాబ్ (రజి) అంటున్నారు : దైవ ప్రవక్త (సల్లం) మా ముగ్గురి వ్యవహారాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, అబద్ధపు ప్రమాణాలతో సాకులు చెప్పిన వారి వ్యవహారాన్ని తెమల్చారు. వారిచేత ప్రమాణాలు చేయించుకొని, వారి పాపాల మన్నింపు కోసం దైవాన్ని వేడు కున్నారు. మా సమస్యను మాత్రం వాయిదావేశారు. ఆఖరికి అల్లాహ్ ఈ వాక్యాల ద్వారా తీర్పును అవతరింప జేశాడు. అల్లాహ్ సెలవిచ్చాడు - "ఇంకా వ్యవహారం వాయిదా వేయబడిన ఆ ముగ్గురిని కూడా అల్లాహ్ క్షమించాడు." ఈ దైవసూక్తిలో 'ఖుల్లిఫూ' అనే పదానికి అర్థం, మేము యుద్ధానికి బయలు దేరకుండా వెనకుండిపోయేలా చేయ బడ్డామని కాదు. మా విషయాన్ని తాత్కా లికంగా వదిలెయ్యడం జరిగిందని, ఒట్లువేసి సాకులు చెప్పిన వారి కార ణాలు అంగీకరించబడి, మా వ్యవహారం మాత్రం వాయిదా వేయబడిందని అర్థం.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) తబూక్ యుద్ధం కోసం గురువారం రోజు బయలుదేరారు. ఆయన గురువారం నాడు ప్రయాణం చేయడాన్ని యిష్టపడేవారు. ఇంకొక

ఉల్లేఖనంలో "ఆయన చాష్త్ నమాజు వేళ ప్రయాణం నుండి తిరిగొచ్చేవారు, ఆ తరువాత ముందుగా మస్జిద్‌లో ప్రవేశించి రెండు రకాతుల నమాజు ముగించుకొని అక్కడే కొంచెం సేపు కూర్చొనేవారు" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసులో గ్రహించదగిన గుణపాఠాలు, హితబోధాంశాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్ని ఇవి:

1. ముస్లిం అయిన వ్యక్తి సర్వకాల సర్వావస్థల్లోనూ సత్యమే పలకాలి - దానివల్ల తాత్కాలికంగా ఇక్కట్లపాలైనా సరే! ఎందుకంటే అంతిమంగా సత్యంలోనే దైవప్రసన్నత దాగి ఉంటుంది.
2. కాపట్య ధోరణిని విడనాడాలి. విధ్వంసం, వినాశకాలే ఎన్నటికైనా దాని పర్యవసానం.
3. మిక్కిలి కఠినమైన, సంకట పరిస్థితుల్లో కూడా అకుంఠిత దీక్షతో దైవమార్గంలో చేయబడే యుద్ధంలో పాల్గొనాలి.
4. ఇతరులు గుణపాఠం నేర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో శ్రేయోభిలాషులైన ముస్లింలను కూడా తప్పుచేస్తే సామాజిక బహిష్కరణ గావించవచ్చు. దీనివల్ల సమాజంలో అవిధేయత, అవలక్షణాల వెన్ను విరిగిపోతుంది.
5. ధర్మపథంలో ఎదురయ్యే కష్టాలను సహనస్థయిర్యాలతో ఎదుర్కోవాలి.
6. ఉన్న ధనాన్నంతా దానధర్మాల్లో ఖర్చు చేయడం అభిలషణీయం కాదు. సొంత అవసరాల కోసం కొంత ధనం ఉంచుకోవడం కూడా అవసరమే.
7. సంతోష సందర్భాల్లో శుభాకాంక్షలు తెలియజేయడం, అలాగే శుభాకాంక్షలు తెలియజేసినవారికి కానుకలు, బహుమానాలతో సత్కరించడం కూడా తప్పు కాదు.
8. పాపాల మన్నింపుకై వేడుకునే భాగ్యం కూడా ఒక దైవానుగ్రహమే. అందుకు తప్పనిసరిగా దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.
9. చేసిన వాగ్దానాలను పాలించాలి.

٢٢ ـ وَعَنْ أبي نُجَيْدٍ ـ بضَمِّ النُّونِ وفتحِ الجيم ـ عِمْرَانَ بْنِ الحُصَيْنِ الْخُزَاعِيِّ رضي الله عنهما أَنَّ امْرَأَةً مِنْ جُهَيْنَةَ أَتَتْ رَسُولَ اللهِ ﷺ وَهِيَ حُبْلَى مِنَ الزِّنَا، فقالَتْ: يا رسولَ اللهِ أَصَبْتُ حَدّاً فَأَقِمْهُ عَلَيَّ، فَدَعا نَبِيُّ اللهِ ﷺ وَلِيَّهَا فقالَ: «أَحْسِنْ إِلَيْهَا، فإِذَا وَضَعَتْ فَأْتِنِي»، فَفَعَلَ فأَمَرَ بِهَا نَبِيُّ الله ﷺ، فَشُدَّتْ عَلَيْهَا ثِيَابُهَا، ؟ ثمَّ امَرَ بِهَا فَرُجِمَتْ، ثُمَّ صَلَّى عَلَيْهَا. فقالَ لَهُ عُمَرُ: تُصَلِّي عَلَيْهَا يا رسولَ الله وقَدْ زَنَتْ؟ قالَ: «لَقَدْ تَابَتْ تَوْبَةً لَو قُسِمَتْ بَيْنَ سَبْعِينَ مِنْ أَهْلِ المدينَةِ لَوَسِعَتْهُم، وَهَلْ وَجَدْتَ أَفضَلَ مَنْ أَنْ جَادَتْ بنَفْسِهَا لله عزَّ وجل؟!» رواه مسلم.

22. హజ్రత్ అబూ నుజైద్ ఇమ్రాన్ బిన్ హుసైన్ ఖుజాయి (రజి) కథనం : జుహైనా తెగకు చెందిన ఒక స్త్రీ దైవ ప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చింది. ఆ సమయంలో ఆమె (ఏదో బలహీన క్షణంలో) కాలు జారిన పాపానికి గర్భం దాల్చి ఉంది. ఆమె దైవప్రవక్త (సల్లం)తో, "ఓ దైవప్రవక్తా! నేను శిక్షార్హమైన తప్పుచేశాను. కనుక నాకు ఆ శిక్ష విధించండి" అని విన్నవించుకుంది. దైవప్రవక్త (సల్లం) ఆమె సంరక్షకుణ్ణి (వారసుడు లేక సన్నిహిత బంధువుని) పిలిపించి, "ఈమె పట్ల మంచిగా మెలగు. ప్రసవానంతరం ఈమెను నా వద్దకు తీసుకురా" అని ఆదేశించారు. (ప్రవక్త ఆదేశాను సారం) ఆ వ్యక్తి అలాగే చేశాడు. (ఆమె ప్రసవించిన తరువాత) దైవప్రవక్త (సల్లం) ఆమెను ఆమె బట్టలతోనే గట్టిగా బంధించమని ఆజ్ఞాపించారు. ఆ తరువాత ఆయన ఆజ్ఞానుసారమే ఆమెమీద రాళ్లు రువ్వి (ఆమెను హతమార్చడం జరిగింది.) అనంతరం దైవప్రవక్త (సల్లం) ఆవిడ జనాజా నమాజు చేయించారు. దీనిపై హజ్రత్ ఉమర్ (రజి) అభ్యంతరం వ్యక్తం చేస్తూ "దైవప్రవక్తా! మీరు ఈ జారిణికి జనాజా నమాజు చేయిస్తారా?" అన్నారు. దానికి జవాబుగా దైవప్రవక్త (సల్లం) (ఉమర్! నీకు తెలియదు) ఈమె పడిన

పశ్చాత్తాపం ఎంత గొప్పదంటే, ఈమె పశ్చాత్తాపాన్ని మదీనాలోని డెభ్భై మందికి పంచినా అది వారి (పాపాల మన్నింపు)కి సరిపోతుంది. దైవప్రసన్నత కోసం ఈమె తన ప్రాణాన్ని సైతం (లెక్క చేయకుండా) త్యాగం చేసిందంటే ఇంతకన్నా ఘనకార్యం ఇంకేముంటుంది?'' అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శిక్షల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా రాళ్లు రువ్వి శిక్షించడం ధర్మబద్ధమేనన్న విషయానికి రుజువు లభిస్తుంది. రెండోది : చిత్తశుద్ధితో చెందే పశ్చాత్తాపం ఎంతో శ్రేష్ఠమైనదని తెలుస్తోంది. ఇక మూడో విషయం ఏమిటంటే, ఈ హదీసు ద్వారా ప్రవక్త సహచరులు, సహచరిణులకు దేవునిపట్ల గల భక్తిభావం, పరలోక భీతి, పరలోక శిక్షకు బదులు ఇహలోక శిక్షను కోరుకోవడం మొదలగు విషయాలు తెలుస్తాయి. ఈ హదీసు ద్వారా రూఢీ అయ్యే నాల్గో విషయం ఏమిటంటే, "గునాహె కబీరా" (ఘోరపాపాని)కి ఒడిగట్టిన వ్యక్తి జనాజా నమాజు కూడా చేయవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆ పాపాన్ని ధర్మసమ్మతంగా భావించి చేసి ఉండకూడదు. ఎందుకంటే ఈ వైఖరి 'కుఫ్ర్'ను (దైవధిక్కారాన్ని) సూచిస్తుంది. ఐదో విషయం ఏమిటంటే, గర్భం దాల్చివున్న స్త్రీ ప్రసవించి శిశువు పాలు విడిచిపెట్టనంతవరకూ ఆమెకు శిలాశిక్ష విధించరాదు.

٢٣ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما أَنَّ رسولَ الله ﷺ قال: «لَوْ أَنَّ لِابْنِ آدَمَ وَادِياً مِنْ ذَهَبٍ أَحَبَّ أَنْ يَكُونَ لَهُ وَادِيَانِ، وَلَنْ يَمْلأَ فَاهُ إِلَّا التُّرَابُ، وَيَتُوبُ اللهُ عَلَى مَنْ تَابَ» متفقٌ عليه.

23. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : మనిషి దగ్గర ఓ లోయనిండా బంగారమున్నప్పటికీ అతను (దాంతో తృప్తి చెందకుండా) రెండో దానికోసం అర్రులు చాస్తాడు. (చివరికి) మన్ను మాత్రమే అతని నోటిని నింపగలదు. తన పాపాల నుండి మరలిపోయేవాని (పశ్చాత్తాపం చెందే వాని) వైపుకు అల్లాహ్ కూడా

మరలుతాడు. (అంటే అతని పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు.)

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కారుణ్య ప్రకరణం. సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసులో మనిషి పేరాశ, ధనం పట్ల అతనికుండే విపరీతమైన వ్యామోహం గురించి తెలుపబడింది. సంపూర్ణ విశ్వాసం కలిగివున్నవారు మాత్రమే వాటికి దూరంగా ఉండగలరు.

٢٤ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أن رسولَ الله ﷺ قال: «يَضْحَكُ اللهُ سُبْحَانَهُ وَتَعَالَى إِلَى رَجُلَيْنِ يَقْتُلُ أَحَدُهُمَا الآخَرَ يَدْخُلانِ الْجَنَّةَ، يُقَاتِلُ هٰذَا في سَبِيلِ اللهِ فَيُقْتَلُ، ثُمَّ يَتُوبُ اللهُ عَلَى الْقَاتِلِ فَيُسْلِمُ فَيُسْتَشْهَدُ» متفقٌ عليه.

24. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ ఇద్దరు వ్యక్తుల్ని చూసి నవ్వుతాడు. వారిరువురిలో ఒకడు మరొకడ్ని చంపివుంటాడు. అయితే (పరలోకంలో) వారిరువురూ స్వర్గంలోకి ప్రవేశిస్తారు. మొదటి వ్యక్తి దైవమార్గంలో పోరాడుతూ (అవిశ్వాసి అయిన రెండో వ్యక్తి చేత) చంపబడ్డాడు. ఆ తరువాత అల్లాహ్ ఆ అవిశ్వాసికి కూడా పశ్చాత్తాప భాగ్యాన్ని ప్రసాదిస్తే దాంతో అతను ముస్లింగా మారి దైవమార్గంలో పోరాడుతూ అమరగతినొందాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

పశ్చాత్తాపంతో మహాపరాధాలు, ఘోరాతిఘోర పాపాలు కూడా మన్నించబడతాయని, ఇస్లాం స్వీకరించడం వల్ల మునుపు జరిగిన తప్పులన్నీ తుడిచిపెట్టుకుపోతాయని ఈ హదీసు ద్వారా వెల్లడౌతోంది. అల్లాహ్ నవ్వుతాడనేది కూడా ఆయన యొక్క ఒకానొక గుణవిశేషమే. దాని నిజస్వరూపం ఎలాగుంటుందో మనకు తెలీదు, తెలుసుకోలేము కూడా. అయినప్పటికీ దాన్ని ప్రతి ముస్లిం విధిగా విశ్వసించాల్సిందే.

3వ అధ్యాయం

٣ - بَابُ الصَّبْرِ

సహనం, ఓర్పు

قال الله تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱصْبِرُواْ وَصَابِرُواْ﴾ [آل عمران: ٢٠٠]، وقال تعالى: ﴿وَلَنَبْلُوَنَّكُم بِشَيْءٍ مِّنَ ٱلْخَوْفِ وَٱلْجُوعِ وَنَقْصٍ مِّنَ ٱلْأَمْوَٰلِ وَٱلْأَنفُسِ وَٱلثَّمَرَٰتِ وَبَشِّرِ ٱلصَّٰبِرِينَ﴾ [البقرة: ١٥٥]، وقال تعالى: ﴿إِنَّمَا يُوَفَّى ٱلصَّٰبِرُونَ أَجْرَهُم بِغَيْرِ حِسَابٍ﴾ [الزمر: ١٠]،

وقال تعالى: ﴿وَلَمَن صَبَرَ وَغَفَرَ إِنَّ ذَٰلِكَ لَمِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴿٤٣﴾﴾ [الشورى: ٤٣]، وقال تعالى: ﴿ٱسْتَعِينُواْ بِٱلصَّبْرِ وَٱلصَّلَوٰةِ إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ﴾ [البقرة: ١٥٣]، وقال تعالى: ﴿وَلَنَبْلُوَنَّكُمْ حَتَّىٰ نَعْلَمَ ٱلْمُجَٰهِدِينَ مِنكُمْ وَٱلصَّٰبِرِينَ﴾ [محمد: ٣١]؛ وَالآياتُ في الأَمْرِ بالصَّبْرِ وَبَيَانِ فَضْلِهِ كَثِيرَةٌ مَعْرُوفَةٌ.

అల్లాహ్ సెలవిచ్చాడు : "విశ్వాసులారా! సహనంతో వ్యవహరించండి. అసత్యవాదుల ముందు పరాక్రమం చూపండి."

(ఆలి ఇమ్రాన్ : 200)

మరోచోట అల్లాహ్ సెలవిచ్చాడు : "మేము మిమ్మల్ని తప్పకుండా భయప్రమాదాలకు, ఆకలి బాధకు, ధన, ప్రాణ, ఆదాయాల నష్టానికి గురిచేసి పరీక్షిస్తాము. ఈ పరిస్థితులలో మనఃస్థయిర్యంతో ఉండేవారు, కష్టకాలం దాపురించినప్పుడు, "మేమంతా అల్లాహ్‌కే చెందినవారము. అల్లాహ్ వైపునకే మరలిపోవలసిన వారము" అని అనేవారికి శుభవార్తలు తెలుపు."

(అల్ బఖర : 155)

ఇంకొకచోట అల్లాహ్ అంటున్నాడు : ఓర్పు వహించేవారికి లెక్కలేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది." (అజ్ జుమర్ - 10)

వేరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "అయితే ఎవరైనా సహనంతో వ్యవహరిస్తే, క్షమించివేస్తే, అది పెద్ద సాహసంతో, దృఢ సంకల్పంతో కూడుకున్న పని."

(అష్ షూరా - 43)

ఇంకొకచోట ప్రభువు ఆదేశించాడు : "విశ్వాసులారా! సహనం ద్వారా, నమాజు ద్వారా సహాయం అర్థించండి. సహనం కలవారికి అల్లాహ్ తోడుగా ఉంటాడు."

(అల్ బఖర : 153)

మరోచోట దేవుడు అంటున్నాడు : "మేము మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తాము. తద్వారా మీ స్థితిని నిర్ణయిస్తాము. మీలో అల్లాహ్ మార్గంలో గట్టిగా కృషిచేసేవారు ఎవరో, స్థిరచిత్తులు ఎవరో చూస్తాము."

(ముహమ్మద్ : 31)

సహనం వహించమని ఆజ్ఞాపించే, దాని ఘనతను వివరించే భావాన్ని కలిగిన సుప్రసిద్ధమైన సూక్తులు ఇంకా అనేకం వున్నాయి.

٢٥ ـ وَعَنْ أبي مَالِكٍ الحَارِثِ بْنِ عَاصِمٍ الأَشْعَرِيِّ رضي الله عنه قَالَ : قَالَ رسول الله ﷺ: «الطُّهُورُ شَطْرُ الإِيمَان، وَالْحَمدُ لله تَمْلأُ الميزَانَ، وَسُبْحَانَ اللهِ وَالْحَمْدُ لله تَمْلآنِ ـ أَوْ تَمْلأُ ـ مَا بَيْنَ السَّمٰوَاتِ وَالأَرضِ، وَالصَّلاةُ نُورٌ، وَالصَّدَقَةُ بُرْهانٌ، وَالصَّبْرُ ضِيَاءٌ، وَالْقُرْآنُ حُجَّةٌ لَكَ أَوْ عَلَيْكَ. كُلُّ النَّاس يَغْدُو، فَبَائِعٌ نَفْسَهُ فَمُعْتِقُها، أَوْ مُوبِقُهَا» رواه مسلم.

25. అబూ మాలిక్ హారిస్ బిన్ ఆసిం అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "శుచీ శుభ్రతలు సగం విశ్వాసం. అల్ హమ్దు లిల్లాహ్ (ప్రశంసలన్నీ అల్లాహ్ కొరకే) అనే పలుకు త్రాసును నింపివేస్తుంది. ఇంకా సుబ్‌హానల్లాహ్ (అల్లాహ్ పవిత్రుడు) మరియు అల్ హమ్దు లిల్లాహ్ అనే పలుకులు భూమ్యాకాశాల మధ్య ఖాళీని (పుణ్యంతో) నింపుతాయి. నమాజు వెలుగు వంటిది. (తద్వారా అతనికి ప్రపంచంలో సన్మార్గ దర్శకత్వం లభిస్తుంది. పరలోకంలో 'పుల్‌సిరాత్'ను దాటుతున్నప్పుడు కూడా ఈ వెలుగు విశ్వాసికి తోడ్పడుతుంది.) దానం (విశ్వాసానికి) నిదర్శనం వంటిది. సహనం తేజస్సు వంటిది. ఖుర్‌ఆన్ (పై అమలు చేస్తే అది) నీ కొరకు ఆధారంగా నిలుస్తుంది. లేకపోతే అదే నీ పాలిట ప్రతివాదనగా పరిణమిస్తుంది. మనుషులంతా ప్రతి రోజూ ఉదయం బయలు

దేరి తమ స్వయాన్ని విక్రయిస్తూ ఉంటారు. కొందరు తమ ఆత్మల్ని (దైవశిక్షనుండి) కాపాడుకుంటే, మరికొందరు వాటిని నాశనం చేసుకుంటూ ఉంటారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. పారిశుద్ధ్యం చాలా ముఖ్యమైనది. అన్నిరకాల పరిశుభ్రతలూ ఇందులోకి వస్తాయి. విశ్వాసం అంటే దాని వాస్తవికత. కొందరి దృష్టిలో ఇక్కడ విశ్వాసం అంటే నమాజు అని అర్థం. నమాజు కోసం పారిశుద్ధ్యం అవసరం కాబట్టి పారిశుద్ధ్యాన్ని సగం నమాజుగా అభివర్ణించటం జరిగిందని వారి అభిప్రాయం.

2. ఈ హదీసు ద్వారా దైవధ్యానం (జిక్ర్) ఘనత వెల్లడౌతోంది.

3. ఈ హదీసులో ఎక్కువగా నమాజులు చేస్తుండమని పురికొల్పడం జరిగింది. ఎందుకంటే నమాజు వెలుగుతో ముస్లింకు అడుగడుగునా మార్గదర్శకత్వం లభిస్తూ ఉంటుంది. సిగ్గుమాలిన పనులు, నీతి బాహ్యతల నుండి అది మనిషిని రక్షిస్తుంది.

4. దానధర్మాలు (సదఖాలు) విశ్వాసి సత్యసంధతకు, అతని సంకల్పశుద్ధికి, శ్రేయోభిలాషలకు నిదర్శనాలు.

5. సహనం మహాత్మ్యం ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. విశ్వాసి చేతిలో అదొక అస్త్రం వంటిది. దానివల్ల అతనికి స్థయిర్యం లభిస్తుంది.

6. దివ్య ఖుర్ఆను మనిషి విముక్తికి సాధనమూ కావచ్చు లేదా (దానిపై ఆచరించడం వదిలేస్తే) అది అతని నాశనానికి కారణభూతమూ కావచ్చు. దాని అవలంబనలో ముక్తి ఉంది. వైముఖ్యం కనబరిస్తే మూడుతుంది.

7. మానవుడు తన ఆత్మను ఊరికే వదిలేయకూడదు. దాన్ని ఆచరణలో పెట్టాలి. సదాచరణలోనే ఉంచాలి. లేకపోతే అది దురాగతాలకు ఒడిగట్టి వినాశాన్ని కొనితెచ్చుకుంటుంది.

8. మానవుడు తన తాత్కాలిక జీవితాన్ని దైవ విధేయతలో వెచ్చించాలి.

٢٦ ـ وَعَنْ أَبِي سَعِيدٍ سَعْدِ بْنِ مَالِكِ بْنِ سِنَانٍ الْخُدْرِيِّ رضي الله عنهما: أَنَّ نَاساً مِنَ الأَنْصارِ سَأَلُوا رسول الله ﷺ فَأَعْطَاهُمْ، ثُمَّ سَأَلُوهُ فَأَعْطَاهُمْ، حَتَّى نَفِدَ مَا عِنْدَهُ، فَقَالَ لَهُمْ حِينَ أَنْفَقَ كُلَّ شَيْءٍ بِيَدِهِ: «مَا يَكُنْ عِنْدِي مِنْ خَيْرٍ فَلَنْ أَدَّخِرَهُ عَنْكُمْ، وَمَنْ يَسْتَعْفِفْ يُعِفَّهُ اللهُ، وَمَنْ يَسْتَغْنِ يُغْنِهِ اللهُ، وَمَنْ يَتَصَبَّرْ يُصَبِّرْهُ اللهُ. وَمَا أُعْطِيَ أَحَدٌ عَطَاءً خَيْراً وَأَوْسَعَ مِنَ الصَّبْرِ» متفقٌ عليه.

26. హజ్రత్ అబూ సయీద్ సాద్ బిన్ సినాన్ ఖుద్రీ (రజి) కథనం : కొంత మంది అన్సారులు దైవప్రవక్త (సల్లం)ను యాచించారు. దైవప్రవక్త (స) వారడిగింది ఇచ్చారు. వాళ్ళు మళ్ళీ యాచించారు. అప్పుడు కూడా ఆయన వారికి (ఎంతోకొంత) ఇచ్చారు. ఆఖరికి దైవప్రవక్త (సల్లం) దగ్గర ఉన్నదంతా అయిపోయింది. తన చేతిలో ఉన్నదంతా అయిపోయిన తరువాత ఆయన వారితో ఇలా అన్నారు: "నా వద్దకు ఏ కొంత ధనమొచ్చినా నేను దాన్ని నిల్వ చేసి ఉంచుకోను. ఎవడైతే యాచించకుండా ఉండటానికి ప్రయత్నిస్తాడో అల్లాహ్ అతన్ని కాపాడుతాడు. నిరపేక్షా భావం అలవరచుకోవాలనుకున్న వ్యక్తిని అల్లాహ్ నిరపేక్షాపరునిగా చేస్తాడు. సహనం కోరే వ్యక్తికి అల్లాహ్ సహనం వహించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. మనిషికి ఇవ్వబడిన కానుకల్లో ఓర్పును మించిన మేలైన, విశాలమైన కానుక మరొకటి లేదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం. సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం)గారి దాతృత్వం, ఉదాత్త గుణం, హృదయ విశాలత మరియు ఉన్నత నైతికపు విలువలను గురించి ప్రస్తావించడం జరిగింది. అంతేగాకుండా సహనం, తృప్తి, నిరపేక్షాభావం మొదలగు సుగుణాలను అలవరచుకొని పరుల ముందు చేయి చాపకుండా ఆత్మ గౌరవంతో బతకాలని కూడా ఈ హదీసులో చెప్పబడింది.

٢٧ ـ وَعَنْ أَبِي يَحْيَى صُهَيْبِ بْنِ سِنَانٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «عَجَباً لأَمْرِ المُؤْمِنِ إِنَّ أَمْرَهُ كُلَّهُ لَهُ خَيْرٌ، وَلَيْسَ ذلِكَ لأَحَدٍ إِلَّا لِلْمُؤْمِنِ: إِنْ أَصَابَتْهُ سَرَّاءُ شَكَرَ فَكَانَ خَيْراً لَهُ، وَإِنْ أَصَابَتْه ضَرَّاءُ صَبَرَ فَكَانَ خَيْراً لَه» رواه مسلم.

27. హజ్రత్ అబూ యహ్‌యా సుహైబ్ బిన్ సినాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: విశ్వాసి వ్యవహారం చాలా విచిత్రంగా ఉంటుంది. అతను చేసే ప్రతి పనిలో అతని కొరకు మేలు ఉంటుంది. విశ్వాసికి తప్ప మరెవరికీ ఈ భాగ్యం ప్రాప్తించలేదు. అతనికి ఆనంద ఘడియలు ఎదురైతే అందుకు అతను దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. ఈ కృతజ్ఞత వల్ల అతనికే మేలు కలుగుతుంది. (అంటే దానిపై పుణ్యం లభిస్తుంది). ఒకవేళ అతనికి కష్టాలు ఎదురైతే అతను సహనం వహిస్తాడు. ఈ సహనం కూడా అతనికి మేలే కలుగజేస్తుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసులో చెప్పబడినట్లు విశ్వాసి వ్యవహారం కష్టసుఖాల్లో, కలిమి లేములో - అన్నివేళలా మేలుతో కూడుకొని ఉంటుంది. అంటే కలిమిలో అల్లాహ్‌ను విస్మరించడం, ఆయన అనుగ్రహాలపై కృతజ్ఞత పాటించడానికి బదులు అవిధేయతకు పాల్పడటం, అదేవిధంగా కష్టాలు, ఆపదల సమయాల్లో సహనానికి బదులు ఆందోళనకు గురికావడం, దేవుని విధిరాతను తూలనాడటం, నిందించడం లాంటి చేష్టలు ఒక విశ్వాసికి ఎంతమాత్రం శోభించవని దీని భావం.

٢٨ ـ وَعَنْ أَنَسٍ رضي الله عنه قال: لَمَّا ثَقُلَ النَّبِيُّ ﷺ جَعَلَ يَتَغَشَّاهُ الْكَرْبُ فَقَالَتْ فَاطِمَةُ رضي الله عنها: وَاكَرْبَ

28. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) వ్యాధి తీవ్రరూపం దాల్చి, ఆరోగ్యం ఆందోళనకరంగా మారినప్పుడు, (ఆయన కుమార్తె) హజ్రత్ ఫాతిమా (రజి.అన్‌హా) "అయ్యో! నా

أَبَتاه. فَقَالَ: «لَيْسَ عَلَى أَبِيكِ كَرْبٌ بَعْدَ الْيَوْمِ» فَلَمَّا مَاتَ قَالَتْ: يا أَبَتَاه أَجَابَ رَبّاً دَعَاهُ، يَا أَبَتَاه جَنَّةُ الْفِرْدَوْسِ مَأْوَاه، يَا أَبَتَاه إِلَى جِبْرِيلَ نَنْعَاه؛ فَلَمَّا دُفِنَ قَالَتْ فَاطِمَةُ رضي الله عنها: أَطَابَتْ أَنْفُسُكُمْ أَنْ تَحْثُوا عَلَى رسولِ الله ﷺ التُّرَابَ؟ رواه البخاري.

తండ్రి బాధను చూడండి" అంటూ వాపోయింది. అది విని దైవప్రవక్త (స) "ఈ రోజు తరువాత నీ తండ్రి ఇంకెన్నడూ బాధకు గురికాడమ్మా!" అన్నారు. ఆయన మరణించిన తరువాత ఆమె "అయ్యో నా తండ్రి! ప్రభువు పిలవగానే హాజరయ్యానంటూ వెళ్ళిపోయారు. అయ్యో నా తండ్రి, (ఇకపై కనిపించరు). ఫిరదౌసు ఉద్యానవనం (స్వర్గం) ఆయన నివాస స్థలం అయిపోయింది. అయ్యో నాన్నా! మేము జిబ్రయీల్ దూతకు మీ మరణవార్త గురించి తెలియజేస్తాము" అంటూ బాధపడ్డారు. ఆయన ఖననం చేయబడిన తరువాత హజ్రత్ ఫాతిమా (ప్రవక్త సహచరుల నుద్దేశించి) "దైవప్రవక్త (సమాధి)పై మన్ను పోయడానికి మీకు మనసెలా వొప్పింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

మృత్యువు ఆసన్నమయిన సమయంలో కలిగే బాధను, ఆందోళనను వ్యక్తం చేయవచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అదేవిధంగా ఎవరైనా చనిపోయినప్పుడు సహజమైన రీతిలో దుఃఖాన్ని, ఖేదాన్ని వెల్లడించడంలోనూ తప్పులేదు. అయితే అతిగా రోదించడం, ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టడం, జుత్తు పీక్కోవడం, బట్టలు చించుకోవడం లాంటి అవాంఛనీయమైన పనులు మాత్రం చేయరాదు. మృతుని గుణప్రశస్తుల్ని గురించి చెప్పడం ధర్మసమ్మతమే. హజ్రత్ ఫాతిమా (రజి) చివరగా పలికిన పలుకులు కూడా ఒక రకంగా ఆవేదనాభరిత వాక్యాలే.

దైవప్రవక్త (సల్లం) ఖననం చేయబడటంలో అభ్యంతరమేముంది? ఎందుకంటే అది షరీఅత్ ఇచ్చే ఆజ్ఞ. దాన్నుంచి ఎవరికీ (ఆఖరికి దైవప్రవక్తకు కూడా) మినహాయింపు ఉండదు.

٢٩ ـ وَعَنْ أَبِي زَيْدٍ أُسَامَةَ بْنِ زَيْدِ بنِ حَارِثَةَ مَوْلَى رسولِ الله ﷺ وَحِبِّهِ وَابْنِ حِبِّهِ، رضي الله عنهما، أَرْسَلَتْ بِنْتُ النَّبِيِّ ﷺ: إِنَّ ابْنِي قَدِ احْتُضِرَ فَاشْهَدْنَا، فَأَرْسَلَ يُقْرِئُ السَّلامَ وَيَقُول: «إِنَّ لله مَا أَخَذَ، وَلَه مَا أَعْطَى، وَكُلُّ شَيْءٍ عِنْدَه بِأَجَلٍ مُسَمًّى، فَلْتَصْبِرْ وَلْتَحْتَسِبْ» فَأَرْسَلَتْ إِلَيْهِ تُقْسِم عَلَيْهِ لَيَأْتِيَنَّهَا. فَقَامَ وَمَعَه سَعْدُ بْنُ عُبَادَةَ، وَمُعَاذُ بْنُ جَبَلٍ، وَأُبَيُّ بْنُ كَعْبٍ، وَزَيْدُ بْنُ ثَابِتٍ، وَرِجَالٌ رضي الله عنهم، فَرُفِعَ إِلَى رسولِ الله ﷺ الصَّبِيُّ، فَأَقْعَدَهُ في حَجْرِهِ وَنَفْسُهُ تَقَعْقَعُ؛ فَفَاضَتْ عَيْنَاهُ، فَقَالَ سَعْدٌ: يا رسولَ الله مَا هٰذَا؟ فَقَالَ: «هٰذِهِ رَحْمَةٌ جَعَلَهَا اللهُ

29. దైవప్రవక్త (సల్లం) చేత విముక్తి నొసగబడిన బానిస, ఆయనకు ప్రియతములు, ఇంకా ఆయన గారి ప్రియశిష్యుని కుమారుడైనటువంటి హాజ్రత్ అబూ జైద్ ఉసామా బిన్ జైద్ బిన్ హారిసా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) కుమార్తె ఒకరు "నా కుమారునికి అంతిమ ఘడియ ఆసన్నమయింది. మీరు వెంటనే మా దగ్గరికి వచ్చేయండి" అంటూ తన తండ్రికి కబురుచేశారు. అయితే దైవప్రవక్త (సల్లం) దానికి సమాధానంగా సలాం చెబుతూ "అల్లాహ్ వెనక్కి తీసుకున్నది ఆయనదే, తాను ఇచ్చినది కూడా ఆయన సొంతమే. ఆయన ప్రతి వస్తువుకూ ఒక గడువుని నిర్ణయించాడు. అందువల్ల సహనం వహించి పుణ్యాన్ని ఆశించమని ఆమెతో చెప్పు" అని వచ్చిన వ్యక్తిని తిప్పి పంపారు దైవప్రవక్త. ఆమె రెండవసారి కూడా ప్రమాణం చేసి మీరు తప్పకుండా రావాలని కబురు చేసింది.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) బయలు దేరారు. ఆయన వెంట సాద్ బిన్ ఉబాదా (రజి), ముఆజ్ బిన్ జబల్ (రజి), ఉబై బిన్ కాబ్, తదితర సహ చరులు కూడా వున్నారు. పిల్లవాడ్ని

تَعَالَى في قُلُوبِ عِبَادِهِ»، وفي روايةٍ: «في قُلُوبِ مَنْ شَاءَ مِنْ عِبَادِهِ وإِنَّمَا يَرْحَمُ اللهُ مِنْ عِبَادِهِ الرُّحَمَاءَ» متفق عليه. ومَعْنَى «تَقَعْقَعُ»: تَتَحَرَّكُ وَتَضْطَرِبُ.

ఆయన వద్దకు తీసుకువచ్చి ఆయన ఒడిలో పెట్టడం జరిగింది. ఆ అబ్బాయి కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్నాడు. ఆ పరిస్థితిని చూసి దైవ ప్రవక్త (సల్లం) కళ్ళవెంబడి అశ్రుధారలు ప్రవహించాయి. అప్పుడు హజ్రత్ సాద్ (రజి) "దైవప్రవక్తా! ఇదేమిటీ (మీరు కూడా దుఃఖిస్తున్నారు?)" అని అడిగారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ఇది దేవుడు తన దాసుల హృదయాల్లో ఉంచిన వాత్సల్యం" అని సమాధాన మిచ్చారు.

వేరొక ఉల్లేఖనంలో "అల్లాహ్ తాను కోరిన దాసుల హృదయాల్లో (ఈ కారుణ్యాన్ని ఉంచాడు). తన దాసుల్లో జాలిగుండెలుగల వారిపైనే అల్లాహ్ జాలిచూపుతాడు" అని ఉంది.

(బుఖారీ - ముస్లిం)

హదీసులోని "తఖాఖవు" అనే పదానికి వణకడం, కొట్టుమిట్టాడటం అనే అర్థాలు ఉన్నాయి.

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. మనిషి మరణశయ్యపై ఉన్నప్పుడు అతని బంధువులంతా హాజరుకావాలన్న నియమం ఏమీ లేదు. అయితే జనాజా (అంత్య క్రియల) నమాజులో అందరూ హాజరు కావడం అభిలషణీయం.
2. మృత్యువుతో పోరాడుతున్న వ్యక్తి దగ్గర పుణ్యపురుషులు కూర్చుంటే, వారి దుఆ చలువతో ఆ వ్యక్తి గడ్డు పరిస్థితి త్వరగా గడిచిపోతుందని కుటుంబ సభ్యులు భావించడంలో తప్పులేదు.

3. విశ్వాసమున్న వ్యక్తికోసం ప్రమాణం చేయడం, ఆ వ్యక్తి ఆ ప్రమాణాన్ని నెరవేర్చడం భావ్యమే. దీనివల్ల పరస్పర విశ్వాసం, ప్రేమానురాగాలు పెంపొందుతాయి.

4. మృతునిపై సహజమైన రీతిలో దుఃఖించడం, మృతుని బంధువులకు ఈ విషాద సంఘటనపై సహనం వహించమని, అల్లాహ్ నుండి పుణ్యాన్ని ఆశించమని బోధించడం ధర్మసమ్మతమే.

5. ప్రేమానురాగాలు దైవానుగ్రహాన్ని, దైవ కారుణ్యాన్ని బడయటానికి ఉపకరించే సాధనాలు. వీటి లేమి మనిషి దౌర్భాగ్యానికి ఆనవాలు.

٣٠ ـ وَعَنْ صُهَيْبٍ رضي الله عنه أن رسولَ الله ﷺ قال: «كَانَ مَلِكٌ فِيمَنْ كَانَ قَبْلَكُمْ، وَكَانَ لَهُ سَاحِرٌ، فَلَمَّا كَبِرَ قَالَ لِلْمَلِكِ: إِنِّي قَدْ كَبِرْتُ فابْعَثْ إِلَيَّ غُلاماً أُعَلِّمْهُ السِّحْرَ فَبَعَثَ إِلَيْهِ غُلاماً يُعَلِّمُهُ، وَكَانَ فِي طَرِيقِهِ إِذَا سَلَكَ رَاهِبٌ فَقَعَدَ إِلَيْهِ وَسَمِعَ كَلامَهُ فَأَعْجَبَهُ، وَكَانَ إِذَا أَتَى السَّاحِرَ مَرَّ بالرَّاهِبِ وَقَعَدَ إِلَيْهِ، فإِذَا أَتَى السَّاحِرَ ضَرَبَهُ، فَشَكَا ذلكَ إِلَى الرَّاهِبِ

30. హజ్రత్ సుహైబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రబోధనం - "పూర్వం ఒక రాజు ఉండేవాడు. అతని దగ్గర ఒక మాంత్రికుడు ఉండేవాడు. ఆ మాంత్రికుడు బాగా ముసలివాడై పోయిన తరువాత (ఒకనాడు) రాజుతో "నేనిక ముసలివాణ్ణయిపోయాను. నాకు ఒక బాలుణ్ణి అప్పగిస్తే నేనతనికి మాంత్రిక విద్యలన్నీ నేర్పిస్తాను" అన్నాడు. దానికి రాజు సరేనని ఒక బాలుణ్ణి అతని వద్దకు పంపాడు. మాంత్రికుడు ఆ బాలునికి మాంత్రికవిద్యను నేర్పేవాడు. అయితే ఆ బాలుడు మాంత్రికుని వద్దకు వెళ్ళే దారిలో ఒక మతగురువు నివాసం ఉండేది. ఆ బాలుడు మాంత్రికుని వద్దకు వెళ్ళినప్పుడల్లా (దారిలో కొంత సేపు) మత గురువు దగ్గర కూడా కూర్చొనేవాడు. ఆ విధంగా అతను ఆ గురువు మాటలకు ప్రభావితుడ య్యాడు. దాంతో అతను మాంత్రికుని వద్దకు వెళ్ళినప్పుడల్లా దారిలో మత

فَقَالَ: إِذَا خَشِيتَ السَّاحِرَ فَقُلْ: حَبَسَنِي أَهْلِي، وإِذَا خَشِيتَ أَهْلَكَ فَقُلْ: حَبَسَنِي السَّاحِرُ. فَبَيْنَمَا هُوَ عَلَى ذلكَ إِذْ أَتَى عَلَى دَابَّةٍ عَظِيمَةٍ قَدْ حَبَسَتِ النَّاسَ فَقَالَ: الْيَوْمَ أَعْلَمُ السَّاحِرُ أَفْضَلُ أَمِ الرَّاهِبُ أَفْضَلُ؟ فَأَخَذَ حَجَراً فَقَالَ: اللَّهُمَّ إِنْ كَانَ أَمْرُ الرَّاهِبِ أَحَبَّ إِلَيْكَ مِنْ أَمرِ السَّاحِرِ فَاقْتُلْ هٰذِهِ الدَّابَّةَ حَتَّى يَمْضِيَ النَّاسُ، فَرَمَاهَا فَقَتَلَهَا وَمَضَى النَّاسُ، فَأَتَى الرَّاهِبَ فَأَخْبَرَهُ. فَقَالَ لَهُ الرَّاهِبُ: أَيْ بُنَيَّ أَنْتَ الْيَوْمَ أَفْضَلُ مِنِّي، قَدْ بَلَغَ مِنْ أَمْرِكَ مَا أَرَى، وَإِنَّكَ سَتُبْتَلَى، فَإِنِ ابْتُلِيتَ فَلا تَدُلَّ عَلَيَّ؛ وَكَانَ الْغُلامُ يُبْرِئُ الأَكْمَهَ

గురువు దగ్గర కూడా కూర్చోవడం ప్రారంభించాడు. (రావడంలో ఆలస్యమవుతున్నందుకు) మాంత్రికుడు బాలుణ్ణి కొట్టేవాడు. అతను ఈ విషయం మతగురువుకి తెలియజేశాడు. అది విని ఆయన, "మాంత్రికుడు నిన్ను కొడతాడని భయం వేస్తే ఇంట్లో (పనుంటే) ఆగమన్నారని చెప్పు. అలాగే ఆలస్యమెందుకయిందని ఇంట్లో నిలదీస్తే మాంత్రికుడు ఆగమన్నాడని చెప్పు" అని అన్నాడు.

అలాగే రోజులు గడుస్తున్నాయి. ఒకరోజు ఆ బాలుడు తను వెళ్ళే దారిలో ఒక పెద్ద మృగాన్ని చూశాడు. అది మనుషుల రాకపోకలకు అడ్డంకిగా నిల్చుంది. అప్పుడా బాలుడు ఈ రోజు మాంత్రికుడు గొప్పవాడో లేక మతగురువు గొప్పవాడో తేలిపోవాలని మనసులో అనుకున్నాడు. అతను చేతిలో ఒక రాయి తీసుకొని "ఓ అల్లాహ్! మతగురువు చేస్తున్న పని నీ దృష్టిలో మాంత్రికుని పనికన్నా ప్రీతికరమైనదైతే (ఈ రాయితో) మృగాన్ని చంపెయ్యి. మనుషులు తమ దారిన తాము వెళ్ళిపోతారు" అని వేడుకొని రాయిని మృగంపైకి విసిరేశాడు. ఆ దెబ్బకు మృగం చచ్చిపోయింది. దాంతో ప్రజలు (నిర్భయంగా) ఆ దారిగుండా రాకపోకలు సాగించారు. ఆ తరువాత

وَالأَبْرَصَ، وَيُدَاوِي النَّاسَ مِنْ سَائِرِ الأَدْوَاءِ. فَسَمِعَ جَلِيسٌ لِلْمَلِكِ كَانَ قَدْ عَمِيَ، فَأَتَاهُ بِهَدَايا كَثِيرَةٍ فَقَالَ: مَا هٰهُنَا لَكَ أَجْمَعُ إِنْ أَنْتَ شَفَيْتَنِي، فَقَالَ: إِنِّي لا أَشْفِي أَحَداً، إِنَّمَا يَشْفِي اللهُ تَعَالَى، فَإِنْ آمَنْتَ بِاللهِ تَعَالَى دَعَوْتُ اللهَ فَشَفَاكَ، فَآمَنَ بِاللهِ تَعَالَى فَشَفَاهُ اللهُ تَعَالَى، فَأَتَى الْمَلِكَ فَجَلَسَ إِلَيْهِ كَما كَانَ يَجْلِسُ فقالَ لَهُ الْمَلِكُ: مَنْ رَدَّ عَلَيْكَ بَصَرَكَ؟ قَالَ:

అతను మతగురువు దగ్గరికి వెళ్ళి జరిగినదంతా వివరించాడు. అది విని మతగురువు "నాయనా! ఈ రోజు నీవు నాకంటే గొప్పవాడివి అయ్యావు. (దైవభక్తి, విద్యాపరంగా) నువ్వు ఏ స్థాయికి చేరుకున్నావో నాకర్థమయ్యింది. త్వరలోనే నీకు పరీక్షలు ఎదురౌతాయి. (అయితే ఒక విషయం మాత్రం గుర్తుంచుకో) ఆ పరీక్షా సమయం ఆసన్నమయినప్పుడు నా గురించి ఎవరికీ చెప్పకు సుమా!" అని హితవు పలికాడు.

ఈ బాలుడు పుట్టు గుడ్డివారిని కుష్టు రోగులను కూడా (దైవ సహాయంతో) నయం చేసేవాడు. అన్ని రకాల రోగాలకూ చికిత్సలు చేసేవాడు. రాజ దర్బారులోని ఒకతనికి కంటిచూపు పోయింది. అతను ఈ బాలుణ్ణి గురించి విని ఎన్నో కానుకలు వెంటబెట్టుకొని వచ్చి ఆ బాలునితో "నువ్వు గనక నాకు నయం చేస్తే నేను తీసుకువచ్చిన ఈ కానుకలన్నీ నీకే" అన్నాడు. దానికి ఆ అబ్బాయి "నేనెవరికీ నయం చేయలేను. నయం చేసేది కేవలం అల్లాహ్ మాత్రమే. నువ్వు కూడా అల్లాహ్‌ను విశ్వసిస్తే, నేను నీ కోసం దుఆ చేస్తాను (నీ వ్యాధి నయమయిపోతుంది)" అని చెప్పాడు. ఆ బాలుని మాటలు విని ఆ వ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించాడు. అల్లాహ్ అతనికి నయం చేశాడు.

رَبِّي. قالَ: وَلَكَ رَبٌّ غَيْرِي؟! قالَ: رَبِّي وَرَبُّكَ اللهُ، فَأَخَذَهُ فَلَمْ يَزَلْ يُعَذِّبُهُ حَتَّى دَلَّ عَلَى الْغُلام، فَجِيْءَ بِالْغُلام فقالَ لَهُ الْمَلِكُ: أَيْ بُنَيَّ قَدْ بَلَغَ مِنْ سِحْرِكَ مَا تُبْرِئُ الأَكْمَهَ وَالأَبْرَصَ وَتَفْعَلُ وَتَفْعَلُ فقالَ: إِنِّي لا أَشْفِي أَحَداً، إِنَّما يَشْفِي اللهُ تعالَى، فَأَخَذَهُ فَلَمْ يَزَلْ يُعَذِّبُهُ حَتَّى دَلَّ عَلَى الرَّاهِبِ؛ فَجِيْءَ بالرَّاهِبِ فَقِيلَ لَهُ: ارْجِعْ عَنْ دِينِكَ، فَأَبَى، فَدَعَا بِالمِنْشَارِ فَوُضِعَ الْمِنْشَارُ في مَفْرِقِ رَأْسِهِ، فَشَقَّهُ حَتَّى وَقَعَ شِقَّاهُ، ثُمَّ جِيءَ بجَلِيسِ الْمَلِكِ فقيلَ لَهُ: ارْجِعْ عنْ دِينِكَ فَأَبَى، فَوُضِعَ المِنْشَارُ في مَفْرِقِ رَأْسِهِ، فَشَقَّهُ بِهِ حَتَّى وَقَعَ شِقَّاهُ، ثُمَّ جِيءَ بالْغُلام فَقِيلَ لَهُ: ارْجِعْ عَنْ دِينِكَ فَأَبَى، فَدَفَعَهُ إِلَى نَفَرٍ مِنْ أَصْحَابِهِ فَقَالَ: اذْهَبُوا بِهِ إِلَى جَبَلِ كَذَا وَكَذا فَاصْعَدُوا بِهِ الجَبَلَ، فَإِذَا بَلَغْتُمْ

ఆ తరువాత అతను రాజు దగ్గరికి వెళ్ళి మునుపటిలాగే అతని ముందు కూర్చున్నాడు. రాజు అతన్ని చూసి "నీకు తిరిగి దృష్టి ఎలా వచ్చింది?" అనడిగాడు. దానికతను "నా ప్రభువు నాకు తిరిగి దృష్టిని ప్రసాదించాడు" అని సమాధానమిచ్చాడు. అందుకు రాజు "ఏమిటి? నేనుగాక నీకు వేరే ప్రభువు ఉన్నాడా?" అని ప్రశ్నించాడు. "నాకూ నీకూ ప్రభువు అల్లాహ్ (మాత్రమే)" అని ఆ వ్యక్తి జవాబిచ్చాడు.

దాంతో రాజు (కోపోద్రిక్తుడై) అతన్ని బంధించి శిక్షించసాగాడు. ఆఖరికి అతను ఆ బాలుని గురించి రాజుకి చెప్పేశాడు. బాలుణ్ణి రాజు దర్బారుకి తీసుకురావడం జరిగింది. "నువ్వు పుట్టుకతో అంధులైనవారిని, కుష్ట రోగుల్ని కూడా నయం చేస్తున్నావట. ఇంకా పెద్ద పెద్ద పనులు చేస్తున్నావట. ఇంద్రజాలంలో అంతటి నైపుణ్యం వచ్చిందా నీకు!" అని రాజు ఆ బాలుణ్ణి ప్రశ్నించాడు. దానికా బాలుడు "నేను ఎవరికీ నయం చేయలేను. నయం చేసేవాడు అల్లాహ్ మాత్రమే" అని సమాధానమిచ్చాడు. బాలుని సమాధానం విని రాజు అతన్ని కూడా బంధించి యాతన పెట్టసాగాడు. చివరికి ఆ బాలుడు మతగురువు గురించి చెప్పేశాడు.

مَتَاعَهُ فَإِنْ رَجَعَ عَنْ دِينِهِ وَإِلَّا فاطْرَحُوهُ، فَذَهَبُوا بِهِ فَصَعِدُوا بِهِ الْجَبَلَ فقالَ: اللَّهُمَّ اكْفِنِيهِمْ بِمَا شِئْتَ، فَرَجَفَ بِهِمُ الْجَبَلُ فَسَقَطُوا، وَجَاءَ يَمْشِي إِلَى الْمَلِكِ، فَقَالَ لَهُ الْمَلِكُ: مَا فُعِلَ بِأَصْحَابِكَ؟ فقالَ: كَفَانِيهِمُ اللهُ تعالى، فَدَفَعَهُ إِلَى نَفَرٍ مِنْ أَصْحَابِه فقالَ: اذْهَبُوا به فاحْمِلُوهُ في قُرْقُورٍ وَتَوَسَّطُوا به الْبَحْرَ، فَإِنْ رَجَعَ عَنْ دِينِهِ وَإِلَّا فاقْذِفُوهُ، فَذَهَبُوا به فقالَ: اللَّهُمَّ اكْفِنِيهِمْ بِمَا شِئْتَ، فانْكَفَأَتْ بِهِمُ السَّفِينَةُ فَغَرِقُوا، وَجَاءَ يَمْشِي إِلَى الْمَلِكِ. فقالَ لَهُ الْمَلِكُ: مَا فُعِلَ بِأَصْحَابِكَ؟ فَقَالَ:

మతగురువుని కూడా (రాజు దర్బారులో) నిలబెట్టడం జరిగింది. తన ధర్మం నుండి మరలిపొమ్మని ఆయనకు చెప్పబడింది. కాని ఆయన అందుకు నిరాకరించాడు.

రాజు ఒక రంపాన్ని తెప్పించాడు. దాన్ని గురువు నడినెత్తిన ఉంచి ఆయన శిరస్సును కోయటం జరిగింది. దాంతో ఆయన తలకాయ రెండు ముక్కలై పోయింది. ఆ తరువాత రాజ దర్బారు లోని వ్యక్తిని తీసుకువచ్చారు. అతన్ని కూడా తన ధర్మం నుండి మరలి పొమ్మని ఆదేశించడం జరిగింది. ఆ వ్యక్తి కూడా నిరాకరించాడు. అతని తల పాపటిలో రంపం పెట్టి కోయడంతో అతని తల కూడా రెండు ముక్కలైంది. ఆ తరువాత బాలుణ్ణి పట్టుకొని తీసుకు వచ్చారు. తన ధర్మం నుండి తిరిగిపో వాలని అతన్ని కూడా ఆదేశించడం జరిగింది. కాని ఆ బాలుడు కూడా ససేమిరా అన్నాడు.

రాజు ఆ పసివాణ్ణి తన ప్రధాన భటులకు అప్పగించి "ఇతణ్ణి ఫలానా పర్వత శిఖరం పైకి తీసుకెళ్ళండి. ఇతను తన ధర్మం విడిచిపెడితే సరి; లేకపోతే అక్కణ్ణుంచి క్రిందికి తోసెయ్యండి" అని ఆజ్ఞాపించాడు. వాళ్ళు ఆ పిల్లవాడ్ని తీసుకొని కొండపైకెక్కారు. అక్కడ ఆ

كَفَانِيهِمُ الله تعالى. فقالَ لِلْمَلِكِ: إِنَّكَ لَسْتَ بِقَاتِلِي حَتَّى تَفْعَلَ مَا آمُرُكَ بِهِ. قالَ: مَا هُوَ؟ قالَ: تَجْمَعُ النَّاسَ في صَعِيد وَاحِدٍ، وَتَصْلُبُنِي عَلَى جِذْعٍ، ثُمَّ خُذْ سهْماً مِنْ كِنَانَتِي، ثُمَّ ضَعِ السَّهْمَ في كَبِدِ الْقَوْسِ ثُمَّ قُلْ: بِسْمِ اللهِ رَبِّ الْغُلامِ، ثُمَّ ارْمِنِي، فإنَّكَ إذَا فَعَلْتَ ذلكَ قَتَلْتَنِي. فَجَمَعَ النَّاسَ

బాలుడు, "దేవా! ఎలాగైనాసరే (నీయిష్ట ప్రకారం) వీళ్లకు వ్యతిరేకంగా నీవు నాకు అండగా ఉండు" అని వేడుకున్నాడు. దాంతో ఆ కొండ కంపించసాగింది. ఆ ప్రకంపనకు వాళ్ళందరూ క్రిందపడి పోయారు. ఆ పిల్లవాడు తిరిగి రాజు దగ్గరికి వచ్చాడు. రాజు అతణ్ణి చూసి (ఆశ్చర్యపోతూ) "నీ వెంటవెళ్ళిన వారు ఏమైపోయారు? (వాళ్లు నిన్ను క్రిందికి తోసెయ్యలేదా?)" అని అడిగాడు. దానికి ఆ బాలుడు "వారికి ప్రతిగా అల్లాహ్ నాకు తోడ్పడ్డాడ"ని సమాధాన మిచ్చాడు.

రాజు (కోపం చల్లారలేదు. ఆ పిల్లవాడ్ని ఇంకొంతమందికి అప్పజెప్పి "ఇతణ్ణి పడవ ఎక్కించుకొని సముద్రంలోకి తీసుకెళ్ళండి. వీడు తన ధర్మం నుండి మరలిపోతే సరి; లేకపోతే నడి సముద్రంలోకి విసరివేయండి" అని ఆజ్ఞాపించాడు. (రాజు ఆజ్ఞానుసారం) భటులు ఆ పిల్లవాడిని తీసుకెళ్ళారు. అతను పడవలో కూర్చొని "దేవా! ఎలాగైనాసరే వీళ్లకు వ్యతిరేకంగా నీవు నాకు రక్షణ కల్పించు" అని వేడుకున్నాడు. దాంతో పడవ తల క్రిందులయింది. తోడవచ్చిన వారంతా మునిగిపోయారు.

తిరిగి ఆ పిల్లవాడు రాజు దగ్గరికి చేరుకున్నాడు. రాజు అతణ్ణి చూసి "వాళ్ళు

ఏమైపోయారు?" అని అడిగాడు. దానికి ఆ పిల్లవాడు "వారికి ప్రతిగా అల్లాహ్ నాకు సహాయపడ్డాడు" అని జవాబిచ్చాడు. ఇంకా ఆ బాలుడు ఇలా అన్నాడు: "నేను చెప్పే పద్ధతి అనుసరించనంతవరకు నువ్వు నన్ను చంపలేవు." ఆ పద్ధతి ఏమిటని రాజు అడిగాడు. అప్పుడు పిల్లవాడు చెప్పాడు : "ప్రజలందరినీ ఒక ఖాళీ ప్రదేశంలో హాజరుపరచు. నన్ను ఉరికంబం ఎక్కించి నా అంబులపొది నుండి ఒక బాణం తీసుకో. ఆ తరువాత బాణాన్ని వింటి తంతువుపై వుంచి ఈ మాటలు (ఈ పిల్లవాని ప్రభువైన అల్లాహ్ నామముతో అని) చెప్పి బాణాన్ని నాపైకి ప్రయోగించు. అలా చేస్తే నువ్వు నన్ను చంపడంలో సఫలీకృతుడవుతావు."

రాజు (పిల్లవాడు చెప్పినట్లే) ప్రజలందరినీ ఒక పెద్ద స్థలంలో సమీకరించాడు. ఉరితీయడం కోసం పిల్లవాడిని ఉరి కొయ్యల మీదకు ఎక్కించాడు. అతని అంబులపొది నుండి ఒక బాణం తీసి, దాన్ని వింటి తంతువుపై ఉంచి "బిస్మిల్లాహి రబ్బిల్ గులామి (ఈ పిల్లవాని ప్రభువైన అల్లాహ్ నామముతో)" అంటూ బాణాన్ని వదలిపెట్టాడు. బాణం వచ్చి ఆ పిల్లవాని కణతకు తగిలింది. ఆ పిల్లవాడు కణతను పట్టుకొని నేలకొరిగాడు.

فِي صَعِيدٍ وَاحِدٍ، وَصَلَبَهُ عَلَى جِذْعٍ، ثُمَّ أَخَذَ سَهْماً مِنْ كِنَانَتِهِ، ثُمَّ وَضَعَ السَّهْمَ فِي كَبِدِ الْقَوْسِ، ثُمَّ قَالَ: بِسْمِ اللهِ رَبِّ الْغُلَامِ، ثُمَّ رَمَاهُ فَوَقَعَ السَّهْمُ فِي صُدْغِهِ، فَوَضَعَ يَدَهُ فِي صُدْغِهِ فَمَاتَ. فَقَالَ النَّاسُ: آمَنَّا بِرَبِّ الْغُلَامِ، فَأُتِيَ الْمَلِكُ فَقِيلَ لَهُ: أَرَأَيْتَ مَا كُنْتَ تَحْذَرُ قَدْ وَاللهِ نَزَلَ بِكَ حَذَرُكَ. قَدْ آمَنَ النَّاسُ. فَأَمَرَ بِالْأُخْدُودِ بِأَفْوَاهِ السِّكَكِ فَخُدَّتْ وَأُضْرِمَ فِيهَا النِّيرَانُ وَقَالَ: مَنْ لَمْ يَرْجِعْ عَنْ دِينِهِ

فَأَقْحِمُوهُ فيها، أَوْ قِيلَ لَهُ: اقْتَحِمْ، فَفَعَلُوا حَتَّى جَاءَتِ امْرَأَةٌ وَمَعَهَا صَبِيٌّ لَهَا، فَتَقَاعَسَتْ أَنْ تَقَعَ فيها، فَقَالَ لَهَا الْغُلامُ: يَا أُمَّاهُ اصْبِرِي فَإِنَّكِ عَلَى الْحَقِّ» رواه مسلم. «ذِرْوَةُ الْجَبَلِ»: أَعْلاهُ، وَهِيَ بِكَسْرِ الذَّالِ الْمُعْجَمَةِ وَضَمِّهَا، وَ«الْقُرْقُورُ» بِضَمِّ الْقَافَيْنِ: نَوْعٌ مِنَ السُّفُنِ، وَ«الصَّعِيدُ» هُنَا: الأَرْضُ الْبَارِزَةُ، وَ«الأُخْدُودُ»: الشُّقُوقُ في الأَرْضِ كَالنَّهْرِ الصَّغِيرِ، وَ«أُضْرِمَ»: أُوقِدَ، وَ«انكَفَأَتْ» أي: انْقَلَبَتْ، و«تَقَاعَسَتْ»: تَوَقَّفَتْ وَجَبُنَتْ.

జరిగినది చూసిన ప్రజలంతా "మేము ఈ బాలుని ప్రభువును విశ్వసించాము" అని నినదించసాగారు. కొంతమంది రాజువద్దకు వెళ్ళి "ప్రభూ! ఇన్నాళ్ళు తమరు జరగకూడదని భీతిల్లినదే జరిగిపోయింది. మీరు భయపడిన విపత్తు వచ్చిపడింది. ప్రజలంతా అల్లాహ్‌ను విశ్వసిస్తున్నారు" అని రాజుకు వార్తనందజేశారు. అది విని రాజు వెంటనే తోవల ప్రక్కల్లో కంద కాలు త్రవ్వమని ఆదేశించాడు. రాజు ఆదేశానుసారం కందకాలు త్రవ్వ బడ్డాయి. వాటిలో మంటలు రగిలిం చారు. తాము విశ్వసించిన ధర్మాన్ని వదలని ప్రజలను అందులోకి విసరి వేయమని లేదా ఆ మంటల్లోకి దూకెయ్యమని వారితో చెప్పండని రాజు (తన భటులను) ఆజ్ఞాపించాడు. వారు (రాజాజ్ఞను శిరసావహించి) అలాగే చేశారు. (ఈ దారుణమారణ హోమం జరుగుతుండగా) ఒక స్త్రీ తన చేతుల్లో ఓ పసివాడిని మోసుకొని అక్కడికి వచ్చింది. అయితే మంటల్లో దూక టానికి తటపటాయిస్తుండగా ఆమె చేతు ల్లోని పసికందు "అమ్మా! సహనం వహించు. నిస్సందేహంగా నువ్వు సత్యంపై ఉన్నావు" అంటూ మంటల్లో దూకేయమని తల్లిని పురికొల్పాడు.

(ముస్లిం)

సదరు హదీసులో వచ్చిన పదం "జర్వ తుల్ జబల్" అంటే పర్వతాగ్రం (శిఖరం). దీని 'జ'ను ఇకారం మరియు ఉకారం రెండు విధాలా చదువవచ్చును. 'ఖుర్ఖూర్' (రెండు 'ఖ' లకూ ఉకారమే) అంటే ఇది పడవల్లోని ఒక రకము. 'సయీద్' అనే పదం ఖాళీ ప్రదేశం అన్న అర్థంలో ఉంది. 'ఉఖ్దూద్' అంటే భూమిపై ఉండే గుంటలు, కందకాలు. చిన్న కాలువ అని అనవచ్చు. 'ఉజ్రిమ' అంటే "రాజేయబడింది" 'ఇన్కఫఅత్' అంటే "తలక్రిందులైంది" ఇంకా 'తఖా అసత్' అంటే "తటపటాయించింది" లేక "పరికితనం చూపింది" అనే అర్థాలు వస్తాయి.

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత, కారుణ్య ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. పై హదీసు ద్వారా కలిగే అతి ముఖ్యమైన గుణపాఠం ఏమిటంటే ధర్మావలంబనలో ఎదురయ్యే కష్టాలు, కడగండ్లను సహన స్థయిర్యాలతో ఎదుర్కోవాలి. అవసరమైతే ధర్మం కోసం ప్రాణాలర్పించడానికి కూడా వెనుకాడరాదు.

2. దేవుని ప్రియదాసుల (వలీల) మహిమలు వాస్తవమే. దేవుడు తన వివేచనతో తన యిష్టప్రకారం వాటి అవసరాన్ని గుర్తిస్తే తన దాసుల ద్వారా వాటిని ఉనికిలోకి తెస్తాడు.

3. ఈ హదీసు ద్వారా ఖుర్ఆన్ యొక్క సత్యబోధనా ప్రశస్తి ఇనుమడిస్తోంది. రేయింబవళ్ళ తెరల మరుగునపడి కాలం చేత విస్మరించబడిన అతి ముఖ్యమైన చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు వివరించే దైవగ్రంథ హితబోధనామృతానికి ఇది అద్దం పడుతోంది.

4. హదీసు లేకుండా ఖురాన్ను వ్యాఖ్యానించడం, విశదీకరించడం సాధ్యం కాదు. హదీసులో కందకం వాళ్ళ గాధ వివరించబడనట్లయితే దివ్య ఖురాన్లో చెప్పబడిన

'అస్‌హాబుల్ ఉఖ్‌దూద్' (కందకాలవాళ్ళ) వృత్తాంత వాస్తవికత ఏమిటో మనకు అర్థం అయ్యేది కాదు. ఖురాన్ సూక్తుల్లోని ఈ సూక్ష్మతను, సమగ్రతను హదీసు విశదపరిచింది.

5. ఇటువంటి గాథలు సత్య సందేశ ప్రదాతలకు స్ఫూర్తినీ, స్థయిర్యాన్నీ అందజేస్తాయి.

٣١ ـ وَعَنْ أَنَسٍ رضي الله عنه قال: مَرَّ النَّبِيُّ ﷺ بامْرَأَةٍ تَبْكِي عِنْدَ قَبْرٍ فَقَالَ: «اِتَّقِي اللهَ وَاصْبِرِي»، فَقَالَتْ: إِلَيْكَ عَنِّي؛ فَإِنَّكَ لَمْ تُصَبْ بِمُصِيبَتِي! وَلَمْ تَعْرِفْهُ، فَقِيلَ لَهَا: إِنَّهُ النَّبِيُّ ﷺ، فَأَتَتْ بَابَ النَّبِيِّ ﷺ، فَلَمْ تَجِدْ عِنْدَهُ بَوَّابِينَ، فقالت: لَمْ أَعْرِفْكَ، فقالَ: «إِنَّما الصَّبْرُ عِنْدَ الصَّدْمَةِ الأُولَى» متفق عليه. وفي رواية لمُسْلِمٍ: تَبْكِي عَلَى صَبِيٍّ لَهَا.

31. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం : ఒక స్త్రీ సమాధి దగ్గర కూర్చొని ఏడుస్తుండగా దైవప్రవక్త (సల్లం) అటుగా రావటం జరిగింది. ఆమెను చూసి ఆయన "దైవానికి భయపడుతూ సహనం వహించు తల్లీ!" అని ఆమెను ఓదార్చారు. అందుకు ఆ స్త్రీ (ముఖం చిట్లించుకొని) "మీకెందుకు? మీరు ఇక్కణ్ణుంచి వెళ్ళిపోండి. నాపై వచ్చిపడిన ఆపద మీకైతే కలగలేదుగా!" అని అన్నది. వాస్తవానికి ఆమె తనతో మాట్లాడిన వ్యక్తి ఎవరో గుర్తుపట్టలేదు.

తరువాత, ఆమెను ఓదార్చినది దైవప్రవక్త అని ఆ స్త్రీకి కొంతమంది తెలియజేశారు. అది తెలుసుకొని ఆమె (పరుగెత్తు కుంటూ) దైవప్రవక్త వాకిలి దగ్గరికి వచ్చింది. అక్కడ ఆమెకు ఒక్క ద్వార పాలకుడయినా కానరాలేదు. ఆ మహిళ (దైవప్రవక్త (సల్లం)ను కలుసుకొని) "(క్షమించండి) నాతో మాట్లాడింది మీరని తెలుసుకోలేకపోయాను" అని విన్నవించుకుంది. కాని దైవప్రవక్త (సల్లం) (అదేమీ పట్టనట్లుగా) "ఆపద వచ్చిపడినప్పుడు వహించే సహనమే అసలు సహనం" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "ఆమె తన కుమారుని సమాధిపై రోదిస్తూ కూర్చుంది" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం. సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసు అసలు ఉద్దేశ్యం ఏమిటో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. అయితే ఇక్కడ చెప్పుకోదగిన మరో ముఖ్య విషయం ఏమిటంటే ఇందులో దైవప్రవక్త (సల్లం) గారి ఉన్నత నైతిక గుణాలు కూడా పొందుపరచబడ్డాయి. సదరు మహిళ దైవప్రవక్త (సల్లం)తో ఆయన స్థాయికి తగని రీతిలో సంభాషణ జరిపింది. అయినప్పటికీ ఆయన ఆ మహిళపై కినుక వహించలేదు. ఆమెను నువ్వు చాలా కరకుగా మాట్లాడావని కూడా అనలేదు. పైగా ఆమె రెండోసారి తన సన్నిధికి వచ్చినప్పుడు హితబోధ వచనాలతో సాగనంపారు. సత్యసందేశ ప్రదాతలకు ఇందులో గొప్ప గుణపాఠం ఉంది. నేటి విద్వాంసులు (ఉలమా), సత్యసందేశ ప్రచారకులు కూడా అలాంటి ఉత్తమ నడవడికను అలవరచుకుంటే ఎంత బాగుంటుంది!

٣٢ ـ وَعَنْ أَبِي هُرَيرَةَ رضي الله عنه أن رسول الله ﷺ قالَ: «يَقُول اللهُ تعالى: مَا لِعَبْدِي المُؤْمِنِ عِنْدِي جَزَاءٌ إِذَا قَبَضْتُ صَفِيَّهُ مِنْ أَهْلِ الدُّنْيَا ثُمَّ احْتَسَبَهُ إِلَّا الجنَّة» رواه البخاري.

32. దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : అల్లాహ్ అంటున్నాడు: విశ్వాసి అయిన నా దాసుని నుంచి తనకు అత్యంత ప్రియమైన వస్తువుని నేను వెనక్కి తీసుకున్నా అతను దానిపై (సహనం వహించి) పుణ్యాన్ని ఆశిస్తాడు - అలాంటివానికోసం నా దగ్గర స్వర్గం తప్ప మరే ప్రతిఫలమూ లేదు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

సాధారణంగా ఆలుబిడ్డలు, తల్లిదండ్రులు మొదలగువారు మనిషికి అత్యంత ప్రియమైనవారై ఉంటారు. అలాంటి వారు మరణిస్తే అది దైవకృతమని భావించి సహనం వహించడం సంపూర్ణ విశ్వాసానికి నిదర్శనం. దీనికి భిన్నంగా అసహనం, అతిగా ఏడ్చి

పెడబొబ్బలు పెట్టడం అనాలోచితంగా మాట్లాడటం లాంటి చేష్టలు విశ్వాస బలహీనతకు ఆనవాళ్లు. మొదటి విధానానికి ప్రతిఫలం స్వర్గం కాగా; రెండో విధానం దైవాగ్రహానికి కారణభూతమవుతుంది.

٣٣ ـ وَعَنْ عَائِشَةَ رضي الله عنها أَنَّهَا سَأَلَتْ رسولَ الله ﷺ عَنِ الطَّاعُونِ، فَأَخْبَرَهَا أَنَّهُ كَانَ عَذَاباً يَبْعَثُهُ اللهُ تعالى عَلَى مَنْ يَشَاءُ، فَجَعَلَهُ اللهُ تعالى رَحْمَةً لِلْمُؤْمِنِينَ، فَلَيْسَ مِنْ عَبْدٍ يَقَعُ فِي الطَّاعُونِ فَيَمْكُثُ فِي بَلَدِهِ صَابِراً مُحْتَسِباً يَعْلَمُ أَنَّهُ لا يُصِيبُهُ إِلَّا مَا كَتَبَ اللهُ لَهُ إِلَّا كَانَ لَهُ مِثْلُ أَجْرِ الشَّهِيدِ» رواه البخاري.

33. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) దైవప్రవక్త (సల్లం)ను ప్లేగువ్యాధి గురించి అడిగారు. దానికి ఆయన ఆమెకు ఈ విధంగా తెలియజేశారు - "ఒకప్పుడు ఇదో శిక్షగా ఉండేది. అల్లాహ్ తాను కోరినవారిని దానికి గురిచేసే వాడు. కాని ఇప్పుడు అల్లాహ్ దాన్ని విశ్వాసులపాలిట కారుణ్య ప్రదమైనదిగా మార్చివేశాడు. అందుచేత ఇక ఏ దాసుడైనా ఈ ప్లేగు వ్యాధికి గురైనప్పటికీ సహనంతో పరలోక పుణ్య ఫలాపేక్షతో తనకు వ్యాధిసోకిన నగరంలోనే ఉంటూ, దైవం తన కోసం రాసిపెట్టినదే జరుగుతుందన్న గట్టి నమ్మకాన్ని కల్గివుంటే అలాంటి వ్యక్తికి దైవమార్గంలో అమరగతినొందిన వ్యక్తికి లభించినంత పుణ్యం ప్రాప్తిస్తుంది." *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వైద్య ప్రకరణం).

ముఖ్యాంశాలు

ప్లేగు లాంటి ప్రాణాంతక అంటువ్యాధులు సోకినప్పుడు దేవుని విధివ్రాతపై విశ్వాసంతో వ్యాధికి గురైన నగరంలోనే ఉంటూ, అలాంటి విపత్కాలంలో కూడా కంగారు పడిపోకుండా, ఆందోళన చెందకుండా నిలకడను ప్రదర్శించిన ఒక విశ్వాసి దైవమార్గంలో అమరగతినొందిన వ్యక్తి స్థాయికి చేరుకుంటాడనడంలో సందేహం లేదు. అదేవిధంగా నీటిలో మునిగి చనిపోయేవాడు, ప్రసవావస్థలో మరణించే స్త్రీలు మొదలైనవారికి కూడా ఇలాంటి పుణ్యమే లభిస్తుంది. ఇకపోతే ప్లేగువ్యాధి సోకినవారు తమ నగరాల్లోనే ఉండాలన్న ఆదేశంలోని మర్మం ఏమిటంటే దీనివల్ల ఆ అంటువ్యాధి ఇతర నగరాలకు, ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా

ఉంటుంది. అంతేకాదు; అంటువ్యాధి వ్యాపించిన నగర దరిదాపులకు కూడా వెళ్ళరాదని ఇతర ప్రాంతాలవారినీ ఆదేశించడం జరిగింది. దీనిద్వారా అర్థమయ్యేదేమిటంటే, ప్రాణరక్షణ, ఆరోగ్య భద్రతల నిమిత్తం చికిత్సా విధానాలను అవలంబించడం, మందులు తదితర ఔషధాలను వాడటం విధివ్రాతపై విశ్వాసానికి విరుద్ధం కాదు. వ్యాధికి గురైనప్పుడు చూపే సహనం దైవ నిర్ణయాల పట్ల దాసుల అంగీకారానికి, వారి విశ్వాస పరిపూర్ణతకు అద్దం పడుతుంది.

٣٤ ـ وَعَنْ أَنَسٍ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «إِنَّ اللهَ عَزَّ وَجَلَّ قَالَ: إِذَا ابْتَلَيْتُ عَبْدِي بِحَبِيبَتَيْهِ فَصَبَرَ عَوَّضْتُهُ مِنْهُمَا الجَنَّةَ» يُرِيدُ عَيْنَيْهِ، رواه البخاري.

34. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఇలా తెలియజేశారు - అల్లాహ్ అంటున్నాడు : "నేను నా దాసుని ప్రియమైన రెండు వస్తువులను (రెండు కళ్ళను) తీసేసుకొని పరీక్షించినప్పుడు అతను గనక సహనం వహిస్తే వాటికి బదులుగా నేనతనికి స్వర్గాన్ని ప్రసాదిస్తాను." *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం).

ముఖ్యాంశాలు

ఈ ప్రపంచంలో అంధత్వాన్ని మించిన దౌర్భాగ్యం మరొకటి లేదు. అయితే అంతపెద్ద అభాగ్యానికి ఓర్చుకున్నందుకు అల్లాహ్ తగిన ప్రతిఫలమే ఇస్తాడన్న విషయాన్ని మాత్రం మరువకూడదు. అంధత్వంపై సహనం వహించడమంటే మాటలు కాదు. అంధులు విశ్వాసభాగ్యాన్ని కల్గివుండాలేగాని అల్లాహ్ అలాంటివారికి గొప్ప ప్రతిఫలం ప్రసాదించడాన్ని తన బాధ్యతగా తీసుకుంటాడు.

٣٥ ـ وَعَنْ عَطَاءِ بْنِ أَبِي رَبَاحٍ قَالَ: قَالَ لِي ابْنُ عَبَّاسٍ رضي الله عنهما: أَلَا أُرِيكَ امْرَأَةً مِنْ أَهْلِ الجَنَّةِ؟ فَقُلْتُ: بَلَى، قَالَ: هٰذِهِ المَرْأَةُ السَّوْدَاءُ أَتَتِ النبيَّ ﷺ فَقَالَتْ: إِنِّي أُصْرَعُ، وَإِنِّي أَتَكَشَّفُ،

35. హజ్రత్ అతా బిన్ అబూ రబాహ్ (రహ్మతుల్లై) కథనం : ఒకసారి హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు "నేను నీకు (ఇహలోకంలోనే) స్వర్గ ప్రవేశానికి అర్హత పొందిన స్త్రీని చూపెట్టనా?" అని నాతో అన్నారు. దానికి నేను "తప్పకుండా చూపెట్టండి" అన్నాను. అప్పుడాయన నాకీ విషయం తెలియజేశారు : ఈ నల్లటి మహిళ (ఒకసారి) దైవప్రవక్త

فَادْعُ الله تعالى لِي قَالَ: «إِنْ شِئْتِ صَبَرْتِ وَلَكِ الْجَنَّةُ، وَإِنْ شِئْتِ دَعَوْتُ الله تعالى أَنْ يُعَافِيَكِ»، فَقَالَتْ: أَصْبِرُ، فَقَالَتْ: إِنِّي أَتَكَشَّفُ، فَادْعُ اللهَ أَلا أَتَكَشَّفَ، فَدَعَا لَهَا. متفق عليه.

(సల్లం) సన్నిధికి వచ్చి, "నాకు మూర్ఛ పోయే రోగముంది. దానివల్ల (ఆ సమయంలో) నా ఒంటిపైన ఆచ్ఛాదనం తొలగిపోతోంది. (ఈ వ్యాధి నయం కావాలని) తమరు నా కోసం దుఆ చేయండి" అని విన్నవించుకుంది. అది విని ఆయన "నువ్వు గనక ఈ బాధపై సహనం వహిస్తే నీకు స్వర్గం లభిస్తుంది లేదా నువ్వు కోరితే, అల్లాహ్ నీకు ఈ వ్యాధి నుండి ఉపశమనం కలిగించాలని నేను నీ కోసం దుఆ చేస్తాను" అన్నారు. అందుకామె "సరే అలాగయితే (బాధ కలిగినా ఫరవాలేదు) ఓర్పు వహిస్తాను. అయితే (మూర్ఛపోయే సమయంలో) నా ఒంటి ఆచ్ఛాదనం తొలగిపోతోంది. (నేనా సందర్భంలో) నగ్నం కాకుండా ఉండాలని మాత్రం మీరు దైవాన్ని ప్రార్థించండి" అని అన్నది. ఆమె కోరిక మేరకు దైవప్రవక్త (సల్లం) ఆవిడ కోసం దుఆ చేశారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం).

ముఖ్యాంశాలు

మనిషికి, తాను నిలకడగా బాధల్ని భరించగలనన్న ధీమా ఉన్నప్పుడు వెసులుబాటుకు బదులు ఎలాగైనా సరే పరీక్షలకు తట్టుకుని నిలబడాలనుకోవటమే ఉత్తమం. దీనిపై అతనికి అపారమైన పుణ్యం, ప్రతిఫలాలు లభిస్తాయి. అదేవిధంగా అనారోగ్యానికి లోనైనప్పుడు వైద్యపరమైన చికిత్సలు పొందుతూనే ఆ రోగం నుంచి ఉపశమనం కోసం దైవాన్ని కూడా ప్రార్థిస్తూ ఉండాలి. ఈ రెండింటిలో దేనినీ వదలకూడదు. ఇవి రెండూ తమ తమ వంతు ప్రయోజనాన్ని మనిషికి చేకూరుస్తాయి.

٣٦ ـ وَعَنْ أَبِي عَبْدِ الرَّحْمنِ عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رضي الله عنه قال: كَأَنِّي أَنْظُرُ إِلَى رسولِ اللهِ ﷺ يَحْكِي نَبِيّاً مِنَ الأَنْبِياءِ، صَلَوَاتُ اللهِ وَسَلامُهُ عَلَيْهِمْ، ضَرَبَهُ قَوْمُهُ فَأَدْمَوْهُ وَهُوَ يَمْسَحُ الدَّمَ عَنْ وَجْهِهِ، يَقُولُ: «اللَّهُمَّ اغْفِرْ لِقَوْمِي فَإِنَّهُمْ لا يَعْلَمُونَ» متفق عليه.

36. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) కథనం: ఇప్పటికీ నాకు - దైవప్రవక్త (సల్లం) ప్రవక్తల్లో ఎవరో ఒకరి సంఘట నను గురించి వివరిస్తుంటే నేనాయన్ని ప్రత్యక్షంగా చూస్తున్నానేమోననిపిస్తోంది. (ఈ విషయంపై నాకు అంత నమ్మక ముంది) ఆ ప్రవక్తను ఆయన జాతి ప్రజలు రక్తసిక్తమయ్యేలా కొట్టారు. అప్పుడు ఆ ప్రవక్త "ఓ దేవా! నా జాతి వారు అమాయకులు. వారికేమీ తెలీదు, నువ్వు వారిని క్షమించు" అని ముఖం నుంచి కారుతున్న రక్తాన్ని తుడుచు కుంటూ దైవాన్ని వేడుకోసాగాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం. ఇంకా సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

పై హదీసులో చెప్పబడిన ప్రవక్త, హజ్రత్ నూహ్ (అలైహి) అయివుండవచ్చని కొంతమంది పండితులు భావించగా, కాదు ఆయన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ సల్లమేనని మరికొంతమంది తలపోశారు. ఏదిఏమైనా ఈ హదీసులో ఒక దైవప్రవక్తలో ఉండే ఉన్నత నైతికత, ఉదాత్తగుణం విశదీకరించబడింది. ధర్మసందేశ ప్రచారకులకు ఇందులో గొప్ప గుణపాఠం ఉంది. ధర్మసందేశ ప్రచార మార్గంలో ఎదురయ్యే కష్టనష్టాలకు ఓర్చుకోవాలని ఈ హదీసు మనకు ప్రబోధిస్తోంది. ధర్మసందేశం అందజేస్తున్నప్పుడు ప్రజలు కరకుగా మాట్లాడినా, దురుసుగా ప్రవర్తించినా చిర్రుబుర్రులాడకుండా, నుదురు చిట్లించకుండా మన్నింపుల వైఖరిని అవలంబించాలి. అంతేకాదు, క్షమాపణ కోసం సన్మార్గ భాగ్య ప్రాప్తికోసం అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండాలి. ఇంకా మూర్ఖుల పట్ల మూర్ఖంగా వ్యవహరించే బదులు మంచితనంతో వారిని చేరదీయాలి. ఈ తరహా ఉన్నత నైతికత, నడవడిక ఒక ధర్మ సందేశ ప్రచారకునికి (దాయీకి) ఎంతైనా అవసరం అని ఈ హదీసు పరోక్షంగా సూచిస్తోంది.

٣٧ ـ وَعَنْ أَبي سَعيدٍ وأَبي هُرَيْرَةَ رضي الله عنهما عن النَّبيِّ ﷺ قَالَ: «مَا يُصِيبُ الْمُسْلِمَ مِنْ نَصَبٍ وَلَاوَصَبٍ وَلَا هَمٍّ وَلا حَزَنٍ وَلا أَذًى وَلا غَمٍّ، حَتَّى الشَّوْكَةُ يُشَاكُهَا إِلَّا كَفَّرَ اللهُ بها مِنْ خَطَايَاهُ» متفق عليه. وَ«الْوَصَبُ»: الْمَرَضُ.

37. హజ్రత్ అబూ సయీద్ మరియు హజ్రత్ అబూ హురైరా (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : "ముస్లింకు అలసట కలిగినా, రోగమొచ్చినా, మనోవ్యథ, దుఃఖం, బాధ కలిగినా - చివరికి అతనికి ముల్లు గుచ్చుకున్నాసరే అల్లాహ్ దాని మూలంగా అతని పాపాలను క్షమిస్తాడు." *(బుఖారీ - ముస్లిం)*

హదీసులో వచ్చిన పదం 'వసబ్' అంటే రోగం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

ఈ హదీసులో విశ్వాసి పట్ల అల్లాహ్ కనబరిచే ప్రత్యేక దయాదాక్షిణ్యాల వైఖరి వివరించబడింది. ప్రాపంచిక జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కడగండ్లు ఆపదలన్నింటినీ అల్లాహ్ విశ్వాసుల కోసం పాపాల పరిహారంగా మార్చివేస్తాడు. అయితే విశ్వాసి వాటిపై సహనం వహించినప్పుడే అది సాధ్యమవుతుంది. దీనికి భిన్నంగా ఆపదలు వచ్చినప్పుడు ఆందోళన పడిపోవడం, విధివ్రాతను నిందించడం లాంటి చేష్టలకు దిగితే అతను ఒకవైపు పుణ్యఫలాన్ని కోల్పోవడమేగాకుండా మరోవైపు మరిన్ని పాపాల భారాన్ని మోయవలసి వస్తుంది.

٣٨ ـ وَعَن ابْنِ مَسْعُودٍ رضي الله عنه قال: دَخَلْتُ عَلَى النبيِّ ﷺ وَهُوَ يُوعَكُ فَقُلْتُ: يَا رَسُولَ الله إِنَّكَ تُوعَكُ

38. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) వద్దకు వెళ్ళాను. అప్పుడు ఆయన జ్వరంతో బాధపడుతున్నారు. నేనాయనతో "దైవప్రవక్తా! మీకు చాలా తీవ్రమైన జ్వరం ఉన్నట్టుంది" అన్నాను. దానికి ఆయన "అవును. మీలోని ఇద్దరు మనుషులకు వచ్చే జ్వరం నాకొక్కనికే

وَعْكاً شَدِيداً قال: «أَجَلْ إِنِّي أُوعَكُ كَمَا يُوعَكُ رَجُلانِ مِنْكُمْ»، قُلْتُ: ذلكَ أَنَّ لَكَ أَجْرَيْنِ؟ قال: «أَجَلْ ذلكَ كَذلكَ مَا مِنْ مُسْلِمٍ يُصِيبُهُ أَذًى؛ شَوْكَةٌ فَمَا فَوْقَهَا إِلَّا كَفَّرَ بِهَا سَيِّئَاتِهِ، وَحُطَّتْ عَنْهُ ذُنُوبُهُ كَمَا تَحُطُّ الشَّجَرَةُ وَرَقَهَا» متفقٌ عليه. و«الْوَعْكُ»: مَغْثُ الْحُمَّى، وَقيلَ: الْحُمَّى.

వస్తుంది" అని చెప్పారు. "మరయితే మీకు పుణ్యం కూడా రెండింతలు లభిస్తుంది" అన్నాను. అందుకు ఆయన "అవును. నీవన్నది నిజమే. ఏ ముస్లిం కయినాసరే, అతనికేదయినా బాధ కలిగినా, ముల్లు గుచ్చుకున్నా లేక అంత కన్నా పెద్ద ఆపద ఏదైనా వచ్చిపడినా అల్లాహ్ దాన్ని అతని పాలిట పాపపరిహారంగా చేస్తాడు. దానివల్ల అతని పాపాలు చెట్ల ఆకుల మాదిరిగా రాలిపోతాయి" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

హదీసులో ప్రస్తావనకు వచ్చిన పదం "అల్ - వాకు" అంటే "జ్వరం వల్ల జీర్ణాశయంలో, ప్రేగుల్లో కలిగే బాధ" అని అర్థం. మరికొంతమంది అభిప్రాయంలో సామాన్య జ్వరాన్నే 'అల్-వాకు' అంటారు.

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

దైవప్రవక్తలకు సామాన్య మానవులకంటే ఎక్కువగా కష్టాలు ఎదురౌతాయని, అందుకు వారికి లభించే పుణ్యం కూడా రెట్టింపు అయి ఉంటుందని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఒక విశ్వాసికి ఎక్కువగా కష్టాలు ఎదురౌతున్నాయంటే అది అతని పరిపూర్ణ విశ్వాసానికి తార్కాణమేగాని అతనిపట్ల దైవాగ్రహానికి నిదర్శనం కాదని గ్రహించాలి.

٣٩ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ يُرِدِ اللهُ بِهِ

39. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: అల్లాహ్ తాను మేలు

خَيْـراً يُصِـبْ منْـهُ»، رواه البخـاري. وضَبَطُوا «يُصِبْ»: بفَتْحِ الصَّادِ وكَسْرِهَا.

చేయాలనుకున్న వ్యక్తిని కష్టాలకు గురిచేస్తాడు. (బుఖారీ)

'యుసిబ్' అన్న పదంలో 'స' అక్షరాన్ని ఇకారంతోను, అకారంతోనూ (యుసబ్) రెండు విధాలుగా చదవడం సరైనదే. ఎలా చదివినా అర్థం మారదు.

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణంలో 'వ్యాధి పాపపరిహారం' అన్న అధ్యాయంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

ప్రాపంచిక కష్టాలు, కడగండ్లు, బాధలు, విపత్తులు, రోగాలు, పేదరికం, ధనప్రాణ నష్టాలన్నింటిలోనూ విశ్వాసికి మేలే ఉంది. ఎందుకంటే ప్రపంచంలో కష్టాలు ఎదురైనప్పుడు అతను దైవం వైపుకు మరలుతాడు. తన అశక్తతను, నిస్సహాయస్థితినీ వ్యక్తపరుస్తూ దీనాతిదీనంగా దైవాన్ని వేడుకుంటాడు. దాంతో అతని పాపాలు మన్నించబడతాయి. కనుక పరలోకం దృష్ట్యా కూడా విశ్వాసికి ఇందులో ఎంతో మేలు ఉంది.

٤٠ ـ وَعَن أَنَسٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لا يَتَمَنَّيَنَّ أَحَدُكُمُ الْمَوْتَ لِضُرٍّ أَصَابَهُ، فَإِنْ كَانَ لا بُدَّ فَاعِلاً فَلْيَقُلِ: اللَّهُمَّ أَحْيِنِي مَا كَانَتِ الْحَيَاةُ خَيْراً لِي وَتَوَفَّنِي إِذَا كَانَتِ الْوَفَاةُ خَيْراً لِي» متفقٌ عليه.

40. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: మీలో ఎవరూ తనకు బాధ కలిగిందని చావుని కోరుకోరాదు. తప్పనిసరి పరిస్థితుల్లోనైతే ఈ విధంగా వేడుకోవాలి: "దేవా! జీవితం నా కొరకు మేలుతో కూడుకొని ఉన్నంతవరకూ నన్ను సజీవంగా ఉంచు. మరణమే నా కొరకు శ్రేయస్కరమైనప్పుడు నాకు మరణాన్ని ప్రసాదించు." (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

మనిషికి భవిష్యత్తు గురించిన జ్ఞానం లేదు. రానున్న కాలం తన కొరకు శ్రేయస్కరమైనదా కాదా అనే విషయం తనకు తెలీదు కాబట్టి జీవితంలో ఎదురైన కష్టాలకు,

బాధలకు కళవళపడిపోయి చావుని కోరుకోరాదు. ఇది చీకట్లో కూర్చొని బాణం విసిరే చందాన ఉంటుంది. ఎందుకంటే మిగిలిన జీవితం అతని కొరకు ప్రాపంచికంగా, పారలౌకికంగా కూడా ఎంతో మేలైనది కావచ్చు. అందుకే మృత్యువును కోరుకోవడాన్ని వారించటం జరిగింది. అయితే దైవమార్గంలో అమరగతి నొందాలని, పుణ్యక్షేత్రాలలో మరణం సంభవించాలని కోరుకోవడంలో తప్పులేదు. ఎందుకంటే అవి పై హదీసులోని 'వారింపు' పరిధిలోకి రావు. ఒకవేళ మరణాన్ని కోరుకోవడం తప్పదనుకుంటే మాత్రం హదీసులో ప్రస్తావించబడిన వాక్యాలతో దైవాన్ని ప్రార్థించాలి.

٤١ ـ وَعَنْ أبي عبدِ اللهِ خَبَّابِ بْن الأَرَتِّ رضي الله عنه قال: شَكَوْنَا إِلَى رسول الله ﷺ وَهُوَ مُتَوَسِّدٌ بُرْدَةً لَهُ في ظلِّ الْكَعْبَةِ، فَقُلْنَا: أَلا تَسْتَنْصرُ لَنَا أَلا تَدْعُو لَنَا؟ فَقَالَ: «قَدْ كَانَ مَنْ قَبْلَكُمْ يُؤْخَذُ الرَّجُلُ فَيُحْفَرُ لَهُ في الأَرْضِ فَيُجْعَلُ فيهَا، ثُمَّ يُؤْتَى بالْمنْشَارِ فَيُوضَعُ عَلَى رَأْسِهِ فَيُجْعَلُ نصْفَيْن، وَيُمْشَطُ بِأمْشَاطِ الْحَديدِ مَا دُونَ لَحْمِهِ وَعَظْمِهِ، مَا يَصُدُّهُ ذلكَ عَنْ دِينِهِ، وَاللهِ لَيُتِمَّنَّ اللهُ هٰذَا الأَمْرَ حَتَّى يَسِيرَ الرَّاكِبُ مِنْ صَنْعَاءَ إِلَى حَضْرَمَوْتَ لا يَخَافُ إِلَّا اللهَ وَالذِّئْبَ عَلَى غَنَمِهِ، وَلٰكِنَّكُمْ تَسْتَعْجِلُونَ» رواه البخاري. وفي رواية: وَهُوَ مُتَوَسِّدٌ بُرْدَةً وَقَدْ لَقِينَا مِنَ الْمُشْرِكِينَ شِدَّةً.

41. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ ఖబ్బాబ్ బిన్ అరత్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి కాబాగృహం నీడలో ఒక దుప్పటిని దిండుగా చేసుకొని ఆసీనులై ఉండగా మేము ఆయనకు ఈ విధంగా ఫిర్యాదు చేసుకున్నాము : "(ఓ దైవ ప్రవక్తా!) మీరు మా కోసం దైవసహాయాన్ని ఎందుకు అర్థించటం లేదు? మా కోసం దుఆ ఎందుకు చేయడం లేదు?" అది విని ఆయన "మీకు పూర్వమయితే (విశ్వసించిన) ఒక వ్యక్తిని పట్టుకొచ్చి, భూమిలో అతనికోసం తవ్విన గుంతలో అతణ్ణి నిలబెట్టేవారు. ఆ తరువాత రంపంతో అతణ్ణి రెండు ముక్కలుగా కోసేవారు. ఇనుప దువ్వెనలతో అతని శరీరాన్ని మాంసం, ఎముకలు బయటపడేదాకా రక్కేవారు. అయినాసరే ఈ కఠిన పరీక్షలన్నీ అతణ్ణి తన ధర్మం నుండి మళ్ళించగలిగేవి కావు. (అందుచేత మీరు ఆందోళన పడవలసిన అవసరం లేదు.) దైవసాక్షి! దేవుడు ఈ పనిని (ధర్మాన్ని పూర్తిచేసి తీరతాడు. అప్పుడు ఒక బాటసారి

(ఒంటరిగా) 'సన్‌ఆ' నుండి హజర్‌మౌత్ నగరం వరకూ నిశ్చింతగా ప్రయాణించ గలడు. దారిలో అతనికి అల్లాహ్ భయం, ఇంకా తోడేలు వచ్చి తన మేకల్ని తినేస్తుందేమోనన్న భయం తప్ప మరే భయమూ ఉండదు. కాని మీరు తొందరపడుతున్నారు'' అంటూ తన సహచరులకు ధైర్యం చెప్పారు.

(బుఖారీ)

వేరొక ఉల్లేఖనంలో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: ఆ సమయంలో ఆయన దుప్పటిని దిండుగా చేసుకొని సేదతీర్చుకుంటుండగా మేము బహుదైవారాధకుల ఆగడాలకు గురై ఉన్నాము.

(సహీహ్ బుఖారీలోని - దైవదౌత్య చిహ్నాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. ధర్మమార్గంలో కష్టాలు ఎదురవడమనేది ఏ ఒక్క కాలానికో, ఏ ఒక్క వర్గానికో పరిమితం కాలేదు. అన్ని కాలాల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ సత్యధర్మాన్ని అవలంబించినవారికి దుర్మార్గుల నుండి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. వారిపై కష్టాల కొండలు విరుచుకుపడ్డాయి. అయినాసరే వారు ఏమాత్రం తొణకలేదు. ఎన్ని ఆపదలు వచ్చినా, ఎటువంటి చిత్రహింసలకు గురైనా తాము నమ్మిన ధర్మంపై కదలని కొండలా స్థిరంగా నిలబడ్డారు. కష్టాల కొలిమిలో ఎంత కాలితే అంతే కుందనంలా మెరిసిపోయారు. కాబట్టి ధర్మపథంలో పరీక్షలు ఎదురైనప్పుడు కళవళ పడిపోవడం, ఆందోళన చెందడం ఒక విశ్వాసికి ఎంతమాత్రం శోభించదు.

2. ప్రపంచంలో ఇస్లాం విజయం సాధిస్తుంది. లోకంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయనే శుభవార్తలు దైవప్రవక్త (సల్లం) మరియు ఆయన సహచరుల కాలంలోనే నిజమయ్యాయి. ప్రజలు తమ కళ్లారా వాటిని వీక్షించారు. నేటికీ (పాక్షికంగా నయినాసరే) ఇస్లామీయ చట్టాలు అమల్లో ఉన్న దేశాల్లో, ప్రాంతాల్లో శాంతి పరిఢవిల్లుతోందన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు.

٤٢ ـ وعن ابن مَسْعُودٍ رضي الله عنه قال: لَمَّا كَانَ يَوْمُ حُنَيْنٍ آثَرَ رسولُ الله ﷺ نَاساً في الْقِسْمَةِ: فَأَعْطَى الأَقْرَعَ بْنَ حَابِسٍ مِائَةً مِنَ الإِبِلِ، وَأَعْطَى عُيَيْنَةَ بْنَ حِصْنٍ مِثْلَ ذٰلِكَ، وَأَعْطَى نَاساً مِنْ أَشْرَافِ الْعَرَبِ وَآثَرَهُمْ يَوْمَئِذٍ في الْقِسْمَةِ. فَقَالَ رَجُلٌ: وَاللهِ إِنَّ هٰذِهِ قِسْمَةٌ مَا عُدِلَ فِيهَا، وَمَا أُرِيدَ فِيهَا وَجْهُ الله، فَقُلْتُ: وَاللهِ لأُخْبِرَنَّ رَسُولَ الله ﷺ فَأَتَيْتُهُ فَأَخْبَرْتُهُ بِمَا قال: فَتَغَيَّرَ وَجْهُهُ حَتَّى كَانَ كَالصَّرْفِ. ثُمَّ قال: «فَمَنْ يَعْدِلُ إِذَا لَمْ يَعْدِلِ اللهُ وَرَسُولُهُ؟» ثُمَّ قال: «يَرْحَمُ اللهُ مُوسَى قَدْ أُوذِيَ بِأَكْثَرَ مِنْ هٰذَا فَصَبَرَ».

42. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం : హునైన్ యుద్ధ దినాన దైవప్రవక్త (సల్లం) యుద్ధప్రాప్తిని పంపిణీ చేసినప్పుడు కొంతమందికి (ఇస్లాంలో వారి హృదయాలు కుదుటపడాలన్న ఉద్దేశ్యంతో) ప్రాధాన్యతనిచ్చారు. అఖ్రా బిన్ హాబిస్‌కు ఆయన నూరు ఒంటెలు ఇచ్చారు. ఉయైనా బిన్ హిస్నుకు కూడా అన్ని ఒంటెలే ఇచ్చారు. అరబ్బు ప్రముఖులయిన కొందరికి ఆయన కానుకలు ఇచ్చారు. ఈ యుద్ధసంప్రాప్తి పంపిణీలో కూడా ఆ రోజు వారికి ప్రాధాన్యత ఇచ్చారు.

ఒక వ్యక్తి (ఇది చూసి) "దైవసాక్షి! ఈ పంపకంలో న్యాయం జరగలేదు. పంపిణీలో దైవప్రసన్నతా ధ్యేయాన్ని దృష్టిలో ఉంచుకోలేదు" అని అన్నాడు. ఇది విని నేను "దైవసాక్షి! తప్పకుండా నేనీవిషయం దైవప్రవక్తకు తెలియ జేస్తాను" అని అన్నాను. నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి జరిగిందంతా వివరించాను. ఈ విషయం విన్న వెంటనే ఆయన వదనంలో మార్పు వచ్చింది. ముఖం ఎర్రబారింది. తరువాత ఆయన "దేవుడు మరియు ఆయన ప్రవక్తే న్యాయం చేయకపోతే ఇంకెవడు న్యాయం చేస్తాడు?" అంటూ ఆవేదన వెలిబుచ్చారు. ఆయన ఇంకా ఇలా అన్నారు : ప్రవక్త మూసాపై అల్లాహ్

فَقُلْتُ: لا جَرَمَ لا أَرْفَعُ إِلَيْهِ بَعْدَهَا حَدِيثاً. متفقٌ عليه. وَقَوْلُهُ: «كَالصِّرْفِ» هُوَ بِكَسْرِ الصَّادِ الْمُهْمَلَةِ: وَهُوَ صِبْغٌ أَحْمَرُ.

దయదలచుగాక! ఆయన (తన జాతి ప్రజలచేత) ఇంతకన్నా ఎక్కువగానే బాధించబడ్డారు. అయినప్పటికీ ఆయన సహనం వహించారు."

ఆ తరువాత ఇంకెప్పుడూ నేను ఆయనకు ఏ విషయమూ తెలియపరచరాదని మనసులో నిశ్చయించుకున్నాను.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని "యుద్ధప్రాప్తిలో ఐదోవంతు ఫర్జ్" అన్న ప్రకరణం. సహీహ్ ముస్లింలో జకాత్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

సమకాలీన పరిస్థితులు, అవసరాల దృష్ట్యా కొత్తగా ఇస్లాం స్వీకరించినవారికి, సమాజంలో పేరు ప్రతిష్ఠలు, పదవీప్రాబల్యాలు కల్గి నూతనంగా ఇస్లాంలో చేరినవారికి ధర్మపరివర్తన అనంతరం వారి హృదయాలు కుదుటపడాలన్న సదుద్దేశ్యంతో వారికి ఇతర ముస్లింలకన్నా కొంచెం ఎక్కువ మోతాదులో సొమ్మును ప్రదానం చేసే విచక్షణాధికారం ఒక ఖలీఫా లేక ముస్లింల చక్రవర్తికి ఉంటుంది. ఇకపోతే పై హదీసులో దైవప్రవక్త (సల్లం) గారి పంపకంపై అభ్యంతరం లేవనెత్తిన వ్యక్తి ఒకానొక కపట విశ్వాసి అని ఇతర ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. నిజమైన విశ్వాసులు ఎన్నడూ దైవప్రవక్త అన్యాయం చేశారని నిందించిన పాపాన పోలేదు. ఇంకొక విషయం ఏమిటంటే, సామాన్య మానవుల్లాగే దైవప్రవక్త (సల్లం) కూడా ఇతరుల మాటలకు ప్రభావితులై అప్రసన్నులవడమో లేక సంతోషం వెలిబుచ్చటమో చేసేవారని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఎందుకంటే ఆయన కూడా మనలాంటి ఒక మానవుడే. మానవాతీత వ్యక్తి కారు. పరిస్థితుల ప్రభావం మనోమస్తిష్కాలపై పడటం మానవ సహజం అని మరువరాదు.

٤٣ ـ وَعَنْ أَنَسٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِذَا أَرَادَ اللهُ بِعَبْدِهِ خَيْراً عَجَّلَ لَهُ الْعُقُوبَةَ في الدُّنْيَا، وَإِذَا أَرَادَ اللهُ بِعَبْدِهِ الشَّرَّ أَمْسَكَ عَنْهُ بِذَنْبِهِ حَتَّى يُوَافِيَ بِهِ يَوْمَ الْقِيَامَةِ». وَقَالَ النَّبِيُّ ﷺ: «إِنَّ

43. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ తన దాసునికి మేలు చేయాలని సంకల్పించుకుంటే (అతని పాపాలకు పర్యవసానంగా) ఇహలోకంలోనే తొందరగా అతణ్ణి శిక్షిస్తాడు. (అంటే

عِظَمَ الْجَزَاءِ مَعَ عِظَمِ الْبَلاءِ، وَإِنَّ اللهَ تعالى إِذَا أَحَبَّ قَوْماً ابْتَلاهُمْ، فَمَنْ رَضِيَ فَلَهُ الرِّضَا، وَمَنْ سَخِطَ فَلَهُ السُّخْطُ» رواه الترمذي وَقَالَ: حَدِيثٌ حَسَنٌ.

కష్టాలు, పరీక్షలకు గురిచేసి అతని పాపాలు సమసిపోయేలా చేస్తాడు.) ఒకవేళ అల్లాహ్ తన దాసునికి కీడు తలపెట్టదలిస్తే అతని పాపాల పర్యవసానాన్ని (ఇహలోకంలో ఇవ్వకుండా) నిలిపి ఉంచుతాడు. చివరికి ప్రళయదినాన అతణ్ణి పూర్తిగా శిక్షిస్తాడు." ఇంకా ఆయన ఇలా అన్నారు : ప్రతిఫలం (పుణ్యం)లో శ్రేష్ఠత పరీక్ష తీవ్రతను బట్టి ఉంటుంది. (అంటే పరీక్ష ఎంత కఠినంగా ఉంటే దానికి లభించే పుణ్యం కూడా అంతగొప్పగా ఉంటుంది.) అల్లాహ్ ఏ జాతివారినయినా ఎక్కువగా అభిమానించినప్పుడు వారిని కష్టాలకు లోనుచేస్తాడు. అయితే వారిలో ఎవడైతే సహనం ప్రదర్శిస్తాడో అతనికి దైవప్రసన్నత లభిస్తుంది. మరెవడైతే (ఆ కష్టాలకు కళవళ పడిపోయి) దైవంపట్ల ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తాడో అతడికి దైవాగ్రహమే దక్కుతుంది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు.)

(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు).

ముఖ్యాంశాలు

ప్రపంచంలో విశ్వాసికి ఎదురయ్యే పరీక్షలు కూడా దైవానుగ్రహంతో సమానమని ఈ హదీసులో చెప్పబడింది. పరీక్షల కాఠిన్యతనుబట్టి అతని పాపాలు సమసిపోయి, దేవుని దగ్గర అతని పుణ్యఫలాలు అధికమవుతూ ఉంటాయి. కాబట్టి ప్రతి కష్టంపై, బాధపై సహనం వహించడం అవసరం. సహనం లేనిదే అలాంటి భాగ్యాన్ని పొందలేము. అంతేకాదు, అసహనం వల్ల పాపాలు మరిన్ని పెరిగిపోతాయి.

٤٤ ـ وَعَنْ أَنَسٍ رضي الله عنه قال: كَانَ ابْنٌ لأَبِي طَلْحَةَ رضي الله عنه يَشْتَكِي، فَخَرَجَ أَبُو طَلْحَةَ، فَقُبِضَ الصَّبِيُّ، فَلَمَّا رَجَعَ أَبو طَلْحَةَ قال: مَا فَعَلَ ابْنِي؟ قَالَتْ أُمُّ سُلَيْم ـ وَهِي أُمُّ الصَّبِيِّ ـ: هُوَ أَسْكَنُ مَا كَانَ، فَقَرَّبَتْ إِلَيْهِ الْعَشَاءَ فَتَعَشَّى، ثُمَّ أَصَابَ مِنْهَا، فَلَمَّا فَرَغَ قَالَتْ: وَارُوا الصَّبِيَّ، فَلَمَّا أَصْبَحَ أَبُو طَلْحَةَ أَتَى رسولَ الله ﷺ فَأَخْبَرَهُ، فَقَالَ: «أَعَرَّسْتُمُ اللَّيْلَةَ»، قال: نَعَمْ، قال: «اللَّهُمَّ بَارِكْ لَهُمَا» فَوَلَدَتْ غُلاماً، فَقَالَ لِي أَبُو طَلْحَةَ: احْمِلْهُ حَتَّى تَأْتِيَ بِهِ النبيَّ ﷺ، وَبَعَثَ مَعَهُ بِتَمَرَاتٍ، فَقَالَ: «أَمَعَهُ شَيْءٌ؟» قال:

44. హజ్రత్ అనస్ (రజి) కథనం : అబూ తల్హా (రజి)గారి పిల్ల వాడొకడు జబ్బు పడ్డాడు. అయితే ఆయన (పని నిమిత్తం) ఎక్కడికో బయటికి వెళ్ళి ఉన్న సమయంలోనే ఆ పసివాడు చని పోయాడు. ఆయన ఇంటికి తిరిగివచ్చిన తరువాత "బాబు ఎలా ఉన్నాడు?" అని ఇంట్లో అడిగారు. దానికి ఆ పసివాడి తల్లి హజ్రత్ ఉమ్మె సులైమ్ "బాబు మునుపుకన్నా ఇప్పుడు చాలా ప్రశాంతంగా ఉన్నాడు" అని భర్తను సముదాయించి, రాత్రి భోజనం వడ్డించారు. ఆయన తృప్తిగా భోజనం చేశారు. తరువాత భార్యతో సంభోగం కూడా జరిపారు. సమాగమం పూర్తయిన తరువాత ఆవిడ తన భర్తకు (ఆయన బయటికి వెళ్ళివున్నప్పుడు పిల్లవాడు చనిపోయిన సంగతి తెలియజేసి), "ఇక అబ్బాయికి ఖనన సంస్కారాలు చేసి రండి" అని చెప్పింది. (ఆ రాత్రి ఖనన సంస్కారాలు జరిగాయి.) తెల్లవారాక అబూ తల్హా (రజి) దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి రాత్రి జరిగిన వృత్తాంతమంతా ఆయనకు వివరించారు. ఆ సంగతి విని ఆయన "గత రాత్రి నువ్వు నీ భార్యతో సమాగమం జరిపావా?" అని ప్రశ్నించారు. దానికాయన అవునని సమాధానమిచ్చారు. ఆ సమాధానం విని దైవప్రవక్త (సల్లం) ఆ దంపతుల కోసం "ఓ దేవా! వీరిద్దరికీ శుభాన్ని కలుగ జేయి" అని ప్రార్థించారు.

نَعَمْ، تَمَرَاتٌ، فَأَخَذَهَا النَّبِيُّ ﷺ فَمَضَغَهَا ثُمَّ أَخَذَهَا مِنْ فِيهِ فَجَعَلَهَا في فِي الصَّبِيِّ، ثُمَّ حَنَّكَهُ وَسَمَّاهُ عَبْدَ الله. متفقٌ عليه. وفي روايةٍ للْبُخَارِيِّ: قال ابْنُ عُيَيْنَةَ: فَقَالَ رَجُلٌ منَ الأنْصَارِ: فَرَأَيْتُ تِسْعَةَ أوْلادٍ كُلُّهُمْ قَدْ قَرَؤُوا الْقُرْآنَ، يَعْنِي مِنْ أوْلادِ عَبْدِ الله الْمَوْلُودِ. وفي روايةٍ لمسلِمٍ: مَاتَ ابْنٌ لأَبِي طَلْحَةَ مِنْ أُمِّ سُلَيْمٍ، فَقَالَتْ لأَهْلِهَا: لا تُحَدِّثُوا أَبَا طَلْحَةَ بِابنِه حَتَّى أَكُونَ أنَا أُحَدِّثُهُ، فَجَاء فَقَرَّبَتْ إِلَيْه عَشَاءً

దైవప్రవక్త ప్రార్థన ఫలితంగా కొంతకాలానికి ఆయన భార్యకు మరో అబ్బాయి పుట్టాడు. (హజ్రత్ అనస్ (రజి) అంటున్నారు): అబూ తల్హా నాకు కొన్ని ఖర్జూర పండ్లు ఇచ్చి "ఈ చంటోణ్ణి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి తీసుకువెళ్ళు" అని ఆదేశించారు. (తండ్రి ఆజ్ఞ ప్రకారం అనస్ (రజి) బాబుని దైవప్రవక్త వద్దకు తీసుకొనివెళ్ళారు.) అప్పుడు ఆయన "బాబుతో పాటు మరేమైనా తెచ్చావా?" అనడిగారు. దానికి హజ్రత్ అనస్ (రజి) "అవును, కొన్ని ఖర్జూరపండ్లు తెచ్చానండీ" అని చెప్పారు. దైవప్రవక్త (సఅసం) ఆ ఖర్జూరాలను నోట్లోవేసుకొని నమిలారు. తరువాత వాటిని తన నోటినుండి తీసి ఆ పసివాడి నోట్లో పెట్టారు. ఈ విధంగా ఆయన ఆ పిల్లవాడికి ఉగ్గుపోసి "అబ్దుల్లాహ్" అని నామకరణం చేశారు.

(బుఖారీ - ముస్లిం)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇబ్నె ఉయైనా అన్సార్లలోని ఒకరు తనకు ఈ విధంగా తెలియజేశారని అన్నారు : నేను (అబ్దుల్లాహ్ గారి) తొమ్మిదిమంది కుమారులను చూశాను. వారంతా ఖురాన్ చదువుకున్నవారే.

ముస్లింలోని ఒకానొక ఉల్లేఖనంలో ఈ విధంగా ఉంది : ఉమ్మె సులైమ్ ద్వారా

فَأَكَلَ وَشَرِبَ، ثُمَّ تَصَنَّعَتْ لَهُ أَحْسَنَ مَا كَانَتْ تَصَنَّعُ قَبْلَ ذٰلِكَ، فَوَقَعَ بِهَا فَلَمَّا أَنْ رَأَتْ أَنَّهُ قَدْ شَبِعَ وَأَصَابَ مِنْهَا قَالَتْ: يَا أَبَا طَلْحَةَ، أَرَأَيْتَ لَوْ أَنَّ قَوْماً أَعَارُوا عَارِيَتَهُمْ أَهْلَ بَيْتٍ فَطَلَبُوا عَارِيَتَهُمْ، أَلَهُمْ أَنْ يَمْنَعُوهُم؟ قَالَ: لا ، فَقَالَتْ: فَاحْتَسِبِ ابْنَكَ. قالَ: فَغَضِبَ، ثُمَّ قال:

పుట్టిన అబూ తల్హా (రజి) పిల్లవాడొకడు చనిపోయాడు. ఉమ్మె సులైమ్ తన ఇంట్లో వాళ్ళని బాబు చనిపోయాడన్న సంగతి మీరెవరూ అబూ తల్హాకు చెప్పవద్దనీ, స్వయంగా నేనే ఆయనకు తెలియపరుస్తానని చెప్పారు. (కొంత సేపటికి) అబూ తల్హా (రజి) ఇంటికి వచ్చారు. ఉమ్మె సులైమ్ (ర.అన్హా) ఆయనకు రాత్రి అన్నం వడ్డించారు. అబూ తల్హా భోజనాదులు ముగించారు. తరువాత ఆమె మునుపటికన్నా బాగా అలంకరించుకొని అందంగా తయారై భర్త దగ్గరికి వచ్చారు. ఆయన ఆమెతో సమాగమం జరిపారు. ఆయన రతిలో పూర్తిగా తృప్తిచెందారని భావించాక ఆమె తన భర్తను "ఓ అబూ తల్హా! మీరే చెప్పండి! కొందరు ఒక ఇంటివారికి ఏదైనా వస్తువు కొంతకాలం పాటు వాడుకోవటానికి ఇచ్చారనుకోండి. ఆ తరువాత వారు తమ వస్తువుని వాపసు చేయమని కోరితే ఆ ఇంటివాళ్ళు ఇవ్వకుండా ఉండటం భావ్యమేనా?" అని చూచాయగా ప్రశ్నించారు. దానికి అబూ తల్హా (రజి) అది సరైన పద్ధతి కాదని సమాధానం చెప్పారు. వెంటనే ఆమె "మరయితే మీరు మీ బాబు విషయంలో అల్లాహ్ నుండి పుణ్యాన్ని ఆశించండి" అన్నారు. (అంటే మీ అబ్బాయి కూడా దేవుడిచ్చిన అప్పగింత

تَرَكْتِنِي حَتَّى إِذَا تَلَطَّخْتُ ثُمَّ أَخْبَرْتِنِي بِابْنِي؛ فَانْطَلَقَ حَتَّى أَتَى رسولَ الله ﷺ فَأَخْبَرَهُ بِمَا كَانَ، فَقَالَ رسولُ الله ﷺ: «بَارَكَ اللهُ لَكُمَا فِي لَيْلَتِكُمَا»، قال: فَحَمَلَتْ، قال: وَكَانَ رسولُ الله ﷺ في سَفَرٍ وَهِيَ مَعَهُ، وَكَانَ رسولُ الله ﷺ إِذَا أَتَى الْمَدِينَةَ مِنْ سَفَرٍ لا يَطْرُقُهَا طُرُوقاً فَدَنَوا مِنَ الْمَدِينَةِ، فَضَرَبَهَا الْمَخَاضُ، فَاحْتَبَسَ عَلَيْهَا أَبُو طَلْحَةَ، وَانْطَلَقَ

లాంటివాడు. తన అప్పగింతను దేవుడు వాపసు తీసేసుకున్నాడు.) ఈ మాట విని ఆయన కోపంతో మండి పడ్డారు. "నాకీ విషయం ముందుగా చెప్పకుండా ఎందుకు వదిలేశావు? నేను నీతో కలిసి మలినమైన తరువాత బాబు చనిపోయాడన్న సంగతి చెబుతావా?" అని రుస రుసలాడారు. (ఆ తరువాత) ఆయన వెళ్ళిపోయారు. దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి జరిగినదంతా వివరించారు. అది విని దైవప్రవక్త (సల్లం) "అల్లాహ్ మీరిద్దరూ కలిసిన ఈ రాత్రిలో శుభాన్ని కలుగజేయుగాక!" అని ప్రార్థించారు. ఆ తరువాత (కొంత కాలానికి) ఉమ్మె సులైమ్ మళ్ళీ గర్భవతి అయ్యారు.

అనస్ (రజి) ఇలా అంటున్నారు : దైవప్రవక్త (సల్లం) ఒకానొక ప్రయాణంలో ఉన్నారు. ఉమ్మె సులైమ్ కూడా (తన భర్తతో పాటు) దైవప్రవక్త పయన బృందంలో ఉన్నారు. దైవప్రవక్త (స) సాధారణంగా ప్రయాణం నుండి మదీనాకు తిరిగొచ్చినప్పుడు రాత్రిపూట వచ్చేవారు కాదు. ప్రయాణీకుల బృందం మదీనా నగర సమీపానికి చేరుకుంటుండగా ఉమ్మె సులైమ్‌కు పురిటినొప్పులు మొదలయ్యాయి. అబూ తల్హా (రజి)

رسولُ الله ﷺ. قَالَ: يَقُولُ أَبُو طَلْحَةَ: إِنَّكَ لَتَعْلَمُ يَا رَبِّ أَنَّهُ يُعْجِبُنِي أَنْ أَخْرُجَ مَعَ رسولِ اللهِ ﷺ إِذَا خَرَجَ، وَأَدْخُلَ مَعَهُ إِذَا دَخَلَ، وَقَد احْتَبَسْتُ بِمَا تَرَى، تَقُولُ أُمُّ سُلَيْمٍ: يَا أَبَا طَلْحَةَ مَا أَجِدُ الذي كُنْتُ أَجِدُ، انْطَلِقْ، فانْطَلَقْنَا وضَرَبَهَا المَخَاضُ حِينَ قَدِمَا فَوَلَدَتْ غُلاماً. فقالَتْ لِي أُمِّي: يَا أَنَسُ لا يُرْضِعُهُ أَحَدٌ حَتَّى تَغْدُوَ بِهِ عَلَى رَسُولِ الله ﷺ، فَلَمَّا أَصْبَحَ احْتَمَلْتُهُ فانْطَلَقْتُ بِهِ إِلَى رسولِ الله ﷺ. وَذَكَرَ تَمَامَ الْحَدِيث.

కూడా ఆమె కోసం ఆగాల్సి వచ్చింది. దైవప్రవక్త (సల్లం) మాత్రం (ఆగకుండా) ప్రయాణం కొనసాగించారు.

అనస్ (రజి) ఉవాచ : అప్పుడు అబూ తల్హా (రజి) ఇలా వేడుకోసాగారు - "ఓ ప్రభూ! దైవప్రవక్త (సల్లం) మదీనా నగరం నుండి బయటికి వెళ్ళినప్పుడు నేను కూడా ఆయనతో పాటు వెళ్ళాలనీ, ఆయన మదీనా నగరంలోకి ప్రవేశించే టప్పుడు ఆయనతో పాటే ప్రవేశించాలని నేను కోరుకుంటానని నీకు తెలుసు. కాని ఇప్పుడు నేను (దైవప్రవక్త వెనుక ఆగిపోవటం నీవు చూస్తూనే ఉన్నావు)."

ఉమ్మె సులైమ్ (ర.అన్హా) (ఆయన మాటలు విని) "అబూ తల్హా! ఇంతకు ముందు నాకు కలిగిన నొప్పి ఇప్పుడు లేదు. పదండి, (మనం కూడా వెళ్ళి పోదాం)" అని అన్నారు.

తరువాత మేమందరం కూడా బయలు దేరాము. ఆ దంపతులు మదీనాకు చేరుకోగానే ఆమెకు మళ్ళీ ప్రసవవేదన మొదలయ్యింది. (కొంతసేపటికి) ఆమెకు ఒక బాబు పుట్టాడు. అప్పుడు మా అమ్మ (ఉమ్మె సులైమ్) నాతో "రేపు ఉదయం నువ్వు వీణ్ణి దైవప్రవక్త (స) సన్నిధికి తీసుకువెళ్ళే వరకూ వీడికి ఏ పాలూ త్రాపించకూడదు" అని చెప్పింది.

తెల్లవారగానే నేను ఆ పసికందును దైవ ప్రవక్త (స) దగ్గరికి తీసుకువెళ్ళాను. (తరువాత ఏం జరిగిందో క్రితం హదీసులో ప్రస్తావించడం జరిగింది.)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం. సహీహ్ ముస్లింలోని సంస్కార ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. సామాజిక జీవనంలో మనిషి ఏవిధంగా మసలుకోవాలో ఈ హదీసు బోధపరుస్తోంది. హదీసులో సహనశీలి, సద్గుణ సంపన్నురాలైన ఓ మహిళ పాత్ర అందుకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. తన కొడుకు చనిపోయినప్పటికీ ఎలాంటి ఏడ్పులు, రోదింపులు లేకుండా దైవం నుండి సత్ఫలితాన్ని ఆశిస్తూ అత్యుత్తమ రీతిలో సహనం ప్రదర్శించిందంటే ఇది ఆమె మనో నిబ్బరానికీ, మొక్కవోని విశ్వాసానికి నిదర్శనం. అంతేకాదు, ఆమె అలసిసొలసి ఇంటికి తిరిగొచ్చిన భర్తను బాబు క్షేమంగా, నిక్షేపంగా ఉన్నాడని సముదాయించింది. ఆయనకు సపర్యలు చేసిన తరువాత గాని అబ్బాయి చనిపోయాడన్న సంగతి చెప్పలేదు. భర్తకు సేవచేయడం, అతనికి మనో ఉల్లాసాన్ని అందించడం ముస్లిం అయిన ప్రతి ఇల్లాలి విధి అన్న సంగతి దీని ద్వారా విదితమవు తోంది.
2. భర్త ఇంట్లో ఉన్నప్పుడు భార్య అలంకరించుకొని, ముస్తాబై భర్త ముందుకు రావడం అభిలషణీయం.
3. శిశువు జన్మించినప్పుడు ఏ సత్పురుషుని వద్దకన్నా తీసుకెళ్ళి శిశువుకు ఉగ్గుపోయించడం ధర్మసమ్మతమే.
4. కష్టాలు ఎదురైనప్పుడు దైవ నిర్ణయాలపట్ల తన ఆమోదాన్ని తెలిపే దాసునికి అల్లాహ్ గొప్ప ప్రతిఫలాన్ని, పుణ్యాన్ని ప్రసాదిస్తాడు.
5. స్త్రీలు కూడా యోధులతోపాటు ధర్మయుద్ధానికి వెళ్ళవచ్చు. అయితే అక్కడ దేవుని హద్దులకు లోబడి ఉండి దైవమార్గంలో పోరాడే యోధుల గాయాలకు కట్టుకట్టడం, రోగుల్ని పరామర్శించడం, అన్నపానీయాలు సమకూర్చడం వంటి సేవలు అందించాలి.
6. దంపతులు ఒండొకరిని ఓదార్చే ఉద్దేశ్యంతో అన్యాపదేశంగా శ్లేషభావాలను స్ఫురించే పదజాలాన్ని వాడవచ్చు. దీనినే అరబీలో 'తౌరియా' అంటారు. అది అబద్ధం క్రిందికి రాదు.

٤٥ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِي الله عنه أن رسولَ الله ﷺ قال: «لَيْسَ الشديدُ بالصُّرَعَةِ، إنَّمَا الشَّديدُ الَّذي يَمْلِكُ نَفْسَهُ عِنْدَ الْغَضَبِ» متفقٌ عليه.

وَ«الصُّرَعَةُ» بِضَمِّ الصَّادِ وَفَتْحِ الرَّاءِ، وَأَصْلُهُ عِنْدَ الْعَرَبِ مَنْ يَصْرَعُ النَّاسَ كَثِيراً.

45. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కుస్తీపట్టి ఇతరులను చిత్తుచేసే వాడు పరాక్రమశాలి కాడు. కోపం వచ్చినప్పుడు తన్ను తాను అదుపులో పెట్టుకోగలిగినవాడే నిజమైన పరాక్రమశాలి (పహిల్వాను).

(బుఖారీ - ముస్లిం)

'సురఆ' 'స'పై ఉకారం, 'ర'కు అకారం. అనేకమందిని చిత్తుచేసినవాడిని అరబ్బులు 'సురఆ' అని పిలిచేవారు.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం. సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

కోపం వచ్చినప్పుడు అహంకారంతో ఇతరులపై ప్రతాపం చూపేబదులు సాధ్యమైనంతవరకు ఆ కోపాన్ని దిగమ్రింగడానికి ప్రయత్నించాలని ఈ హదీసు బోధిస్తోంది. కోపం వచ్చినప్పుడు కయ్యానికి కాలుదువ్వి ఇతరులపై బలప్రదర్శన చేయటం బలవంతుల సామాన్య లక్షణం. అయితే ముంచుకువస్తున్న ఆ క్రోధాన్ని అణచుకొని, ఎదుటి వారిని చిత్తుచేసే బలం ఉండి కూడా క్షమించి వదలివేయడమనేది అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. మనసులో దేవుని భయమున్న ఒక విశ్వాసి మాత్రమే అలాంటి సంయమనం ప్రదర్శించగలడు.

٤٦ ـ وَعَنْ سُلَيْمَانَ بْنِ صُرَدٍ رضي الله عنه قال: كُنْتُ جَالِساً مَعَ النَّبيِّ ﷺ وَرَجُلان يَسْتَبَّانِ، وَأَحَدُهُمَا قَدِ احْمَرَّ وَجْهُهُ، وانْتَفَخَتْ أَوْدَاجُهُ. فقال رسولُ الله ﷺ: «إنِّي لأعْلَمُ كَلِمَةً لَوْ قَالَهَا لَذَهَبَ عَنْهُ مَا يَجِدُ، لَوْ قَالَ: أَعُوذُ بِالله مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ، ذَهَبَ مِنْهُ مَا يَجِدُ».

46. హజ్రత్ సులైమాన్ బిన్ సుర్ద్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) వద్ద కూర్చొని ఉండగా ఇద్దరు వ్యక్తులు పరస్పరం దూషించుకుంటున్నారు. వారిద్దరిలో ఒకతని ముఖం (ఆగ్రహంతో) కందిపోయింది. నరాలు ఉబ్బుకొచ్చాయి. అది చూసి దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : "నాకు ఒక సూక్తి తెలుసు. ఇతను గనక దాన్ని పఠిస్తే

فَقَالُوا لَهُ: إِنَّ النَّبِيَّ ﷺ قَالَ: «تَعَوَّذْ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ» متفق عليه.

ఇతని కోపం దూరమయిపోతుంది. ఈ వ్యక్తి గనక "అవూజుబిల్లాహి మినష్షైతానిర్రజీం" (శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుండి అల్లాహ్ శరణు వేడు తున్నాను) అని అంటే ఇతని కోపోద్రే కాలు చల్లారి పోతాయి."

(ఆ తరువాత) అక్కడివారు ఆ వ్యక్తినుద్దేశించి "దైవప్రవక్త (సల్లం) నిన్ను శాపగ్రస్తుడైన షైతాన్ బారినుండి అల్లాహ్ శరణు వేడుకోమంటున్నార"ని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని 'సృష్టి ఆరంభ' ప్రకరణం. సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

మనిషి కోపావేశంలో ఉన్నప్పుడు, ఈ కోపం షైతాన్ దుష్ప్రేరణ వల్ల వచ్చిందని భావించి, దాన్నుండి అల్లాహ్ శరణు వేడుకోవాలి. ఈ మేల్కొలుపే అతని క్రోధానికి మంచి విరుగుడుగా పనిచేస్తుంది. ఆగ్రహోదగ్రులై అదుపుతప్పి ప్రవర్తించేవారు హదీసులో చెప్పబడిన 'తఅవ్వుజ్' (శరణువేడే) సూక్తిని పఠిస్తే మంచి ఫలితం ఉంటుంది.

٤٧ ـ وَعَنْ مُعَاذ بْنِ أَنَسٍ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ كَظَمَ غَيْظاً، وَهُوَ قَادِرٌ عَلَى أَنْ يُنْفِذَهُ، دَعَاهُ اللهُ سُبْحَانَهُ وتَعَالَى عَلَى رُؤُوسِ الْخَلائِقِ يَوْمَ الْقِيَامَةِ حَتَّى يُخَيِّرَهُ مِنَ الْحُورِ الْعِينِ مَا شَاءَ» رواهُ أَبُو دَاوُدَ، وَالتِّرْمِذي وقال: حديثٌ حسنٌ.

47. హజ్రత్ ముఆజ్ బిన్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : కోపాన్ని ప్రదర్శించే శక్తిసామర్థ్యాలు ఉండి కూడా ఆ కోపాన్ని దిగమ్రింగేవాణ్ణి దేవుడు ప్రళయదినాన సృష్టి రాసులందరి ముందుకు పిలిచి అతనితో (స్వర్గంలోని) విశాలమైన కన్నులుగల సుందరాంగుల్లో నీకు నచ్చిన ఆమెను ఎంపిక చేసుకోవచ్చని అంటాడు. (ఈ హదీసును అబూదావూద్ మరియు తిర్మిజీలు ఉల్లేఖించారు.

ఇంకా తిర్మిజీ దీనిని హసన్‌గా ఖరారు చేశారు.)

(అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం. తిర్మిజీలోని "కల్పాంత అభివర్ణన" ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. 'హూర్' అనేది 'హౌరా' అనే పదానికి బహువచనం. అత్యంత శ్వేత వన్నె చర్మం కలిగిన స్త్రీ అని దీనర్థం. ఇంకా 'ఈన్' అనేది 'ఐనా' అనే పదానికి బహువచనం. అంటే విశాలమైన కన్నులు కలదని భావం. ఈ రెండు పదాలు కూడా స్వర్గంలో విశ్వాసులకు ప్రసాదించబడే అత్యంత సౌందర్యవతులైన స్త్రీలను సూచిస్తున్నాయి.

కసి తీర్చుకునే శక్తిసామర్థ్యాలు, బలాధికారాలు, అనుకూల పరిస్థితులు ఉండి కూడా కేవలం దైవాజ్ఞను శిరసావహిస్తూ కోపాన్ని దిగమ్రింగి, ఆగ్రహావేశాలను అణచుకొని బలప్రదర్శనకు పూనుకోకుండా సహనం వహించే శక్తి మహత్మ్యం, పరలోకంలో అతనికి లభించే పుణ్యఫలాలు కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతున్నాయి.

٤٨ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه، أَنَّ رَجُلاً قَالَ لِلنَّبِيِّ ﷺ: أَوْصِنِي، قَالَ: «لا تَغْضَبْ»، فَرَدَّدَ مِرَاراً، قَالَ: «لا تَغْضَبْ» رواه البخاري.

48. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను "నాకేమైనా ఉపదేశించండి" అని కోరాడు. అందుకు ఆయన "కోపగించుకోకు" అన్నారు. అతను పలుమార్లు అదే ప్రశ్నవేశాడు. ప్రతిసారీ ఆయన "కోపగించుకోకు" అనే తాకీదు చేశారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. ప్రాపంచిక వ్యవహారాల్లో చీటికిమాటికి చిర్రుబుర్రులాడటం తప్పే అయినప్పటికీ, దేవుడు విధించిన హద్దులు అతిక్రమించబడుతున్నప్పుడు మనిషికి కలిగే ఆగ్రహం, ఉక్రోషం మాత్రం ప్రశంసనీయమే. ఎందుకంటే ఇది ధర్మంపట్ల మనిషికున్న అభిమానాన్ని, విశ్వాసాన్ని సూచిస్తుంది.
2. ప్రతి చిన్న విషయానికీ కోపగించుకునే స్వభావమున్న వ్యక్తి తన బలహీనతను తెలుసుకొని దాన్ని దూరం చేసుకునేందుకు ప్రయత్నించుకోవడానికి వీలుగా మాటిమాటికీ అతనికి కోపం వల్ల కలిగే కష్టనష్టాలను గురించి వివరిస్తూ ఉండాలి.

3. కోపం వల్ల షైతాన్ ఉద్దేశ్యాలు నెరవేరుతాయి. కాబట్టి కోపగించుకోవడమనేది చాలా చెడ్డ విషయం. అందుకే అలాంటి సందర్భాల్లో షైతాన్ బారి నుండి అల్లాహ్ శరణు వేడుకోవాలని ఆదేశించడం జరిగింది.

٤٩ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَا يَزَالُ الْبَلاءُ بِالْمُؤْمِنِ وَالْمُؤْمِنَةِ فِي نَفْسِهِ وَوَلَدِهِ وَمَالِهِ حَتَّى يَلْقَى الله تعالى وَمَا عَلَيْهِ خَطِيئَةٌ» رواه التِّرْمِذِيُّ وقال: حديثٌ حسنٌ صحيحٌ.

49. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : విశ్వాసులైన స్త్రీ పురుషుల ప్రాణానికి, సంతానానికి, ఇంకా వారి ధన సంపదలకు కూడా కఠిన పరీక్షలు ఎదురౌతూనే ఉంటాయి. (ఆ విధంగా కష్టాలు ఎదురౌతూ) ఆఖరికి వాళ్ళు (మరణానంతరం) దేవుణ్ణి కలుసుకున్నప్పుడు వారి (కర్మపత్రం)లో ఒక్క పాపం కూడా మిగిలి ఉండదు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్ మరియు సహీహ్‌గా ఖరారు చేశారు.)

(సునన్ తిర్మిజీలోని 'ఐహిక అనాసక్తత' అనే అధ్యాయంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

ఇహలోకంలో ఇతరులకన్నా విశ్వాసులే ఎక్కువగా కష్టాలకు, కఠిన పరీక్షలకు గురవుతూ ఉంటారని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అయితే ఒక విశ్వాసికి ఇందులో కీడుకన్నా మేలే ఎక్కువగా ఉంటుంది. కష్టాలు ఎదురైనప్పుడు సహనం వహిస్తూ విశ్వాసంపై నిలకడను ప్రదర్శిస్తే దాని మూలంగా అతని పాపాలన్నీ తుడిచిపెట్టుకుపోతాయి.

٥٠ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قال: قَدِمَ عُيَيْنَةُ بْنُ حِصْنٍ فَنَزَلَ عَلَى ابْنِ أَخِيهِ الْحُرِّ بْنِ قَيْسٍ، وَكَانَ مِنَ النَّفَرِ الَّذِينَ يُدْنِيهِمْ عُمَرُ رضي الله عنه؛ وَكَانَ الْقُرَّاءُ أَصْحَابَ مَجْلِسِ عُمَرَ

50. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఉయైనా బిన్ హిస్న్ వచ్చి తన సోదర కుమారుడైన హుర్ర్ బిన్ ఖైస్ వద్ద బసచేశారు. ఈ హుర్ర్ బిన్ ఖైస్ హజ్రత్ ఉమర్ (రజి) (ఖలీఫాగా వున్నప్పుడు ఆయన) సన్నిహితుల్లో ఒకరు. (ఆ కాలంలో) హజ్రత్ ఉమర్ గారి సభికులు, సలహాదారులు, ఖుర్రాలై

رضي الله عنه وَمُشَاوَرَتِهِ كُهُولًا كَانُوا أَوْ شُبَّاناً فَقَالَ عُيَيْنَةُ لابْنِ أَخِيهِ: يَا ابْنَ أَخِي لَكَ وَجْهٌ عِنْدَ الأَمِيرِ فَاسْتَأْذِنْ لِي عَلَيْهِ، فَاسْتَأْذَنَ فَأَذِنَ لَهُ عُمَرُ، فَلَمَّا دَخَلَ قَالَ: هِيْ يَا ابْنَ الْخَطَّابِ، فَوَاللهِ مَا تُعْطِينَا الْجَزْلَ وَلا تَحْكُمُ فِينَا بِالْعَدْلِ، فَغَضِبَ عُمَرُ رضي الله عنه حَتَّى هَمَّ أَنْ يُوقِعَ بِه، فَقَالَ لَهُ الْحُرُّ: يَا أَمِيرَ الْمُؤْمِنِينَ إِنَّ اللهَ تعالى قَالَ لِنَبِيِّهِ ﷺ: ﴿ خُذِ ٱلْعَفْوَ وَأْمُرْ بِٱلْعُرْفِ وَأَعْرِضْ عَنِ ٱلْجَٰهِلِينَ ﴾ [الأعراف: ١٩٩]، وَإِنَّ هٰذَا مِنَ الْجَاهِلِينَ، وَاللهِ مَا جَاوَزَهَا عُمَرُ حِينَ تَلاهَا، وَكَانَ وَقَّافاً عِنْدَ كِتَابِ اللهِ تعالى. رواه البخاري.

(విద్యావంతులై) ఉండేవారు - వారు నడి వయస్కులైనా లేక నవ యువకులైనా సరే; అప్పుడు ఉయైనా గారు తన సోదర కుమారునితో ఇలా అన్నారు : "భాతృజా! ఈ ఖలీఫా వద్ద నీకు మంచి పలుకుబడి ఉంది. కనుక నేనాయన్ని కలుసుకునేందుకు నువ్వు ఆయన వద్ద అనుమతి తీసుకో." హుర్ర్ బిన్ ఖైస్ (తన బాబాయికోసం) ఉమర్ (రజి)ని సంప్రతించి అనుమతి కోరగా ఆయన అనుమతినిచ్చారు. లోపలికి ప్రవేశించిన తరువాత ఉయైనా ఖలీఫానుద్దేశించి "ఓ ఇబ్నె ఖత్తాబ్! దైవసాక్షి! నీవు మాకు తగినంతగా (సొమ్ము) ఇవ్వడంగానీ, మా విషయంలో తీర్పులు న్యాయంగా ఇవ్వడంగానీ చేయటం లేదు" అని నిందించారు. ఆయన మాటలు విని ఉమర్ (రజి) ఆగ్రహోదగ్రులయ్యారు. ఆయన్ని (ఆ మాట అన్నందుకు) దండించాలని నిశ్చయించుకున్నారు. అంతలోనే హుర్ర్ బిన్ ఖైస్ కల్పించుకొని, "ఓ విశ్వాసుల నాయకా! అల్లాహ్ తన ప్రవక్తను ఈ విధంగా ఆదేశించాడు: 'ప్రవక్తా! మృదుత్వం, మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని ప్రబోధించు. మూర్ఖులతో వాదానికి దిగకు.' (అల్ ఆరాఫ్ : 199) ఇతను (నా బాబాయి) కూడా మూర్ఖుడే. (కాబట్టి క్షమించి వదలిపెట్టండి)" అని విన్నవించుకున్నారు. దైవసాక్షి! హుర్ర్

ఈ సూక్తిని పఠించగానే ఉమర్ (రజి) అది విని ఒక్క అడుగైనా ముందుకు వేయలేదు. హజ్రత్ ఉమర్ (రజి) దివ్య ఖుర్ఆన్ ముందు (అంటే దాని ఆదేశాల ముందు) కడు వినయంగా లొంగిపోయేవారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. పై హదీసులో 'ఖుర్రా' అనే పదం వాడబడింది. ఇది 'ఖారీ' అనే పదానికి బహువచనం. అసలు 'ఖారీ' అంటే చదువరుడు, పాఠకుడు అని అర్థం. హదీసులో ప్రస్తావనకు వచ్చిన 'ఖారీ' అంటే ఈ రోజుల్లో లాగా కేవలం దివ్య ఖురాన్‌ను శాస్త్రోక్తంగా, లయబద్ధంగా, మధురాతి మధురంగా పారాయణం చేసేవారని భావం ఎంతమాత్రం కాదు. పైగా ఇక్కడ ఖారీ అంటే ఖురాన్ యొక్క భావం అందులోని ఆజ్ఞలు, వారింపులు, ఆదేశాలను గురించి తెలిసిన ధర్మవేత్తలు (ఫుకహా), ఖురాన్‌కు భాష్యం చెప్పగల జ్ఞానఖనులు అని అర్థం. 'ఖులఫాయె రాషిదీన్'గా చరిత్రకెక్కిన నలుగురు ఖలీఫాల దర్బారులలో ఇలాంటి గొప్ప మేధావులు పండితులే సభ్యులుగా, సలహాదారులుగా నియమితులయ్యేవారు. దీనిద్వారా తెలిసేదేమిటంటే నాయకులు తమకు సలహాదార్లుగా ధర్మజ్ఞానం కలిగిన వారినే ఉంచుకోవాలి. సిరిసంపదలన కూడబెట్టుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న అవినీతిపరుల్ని సలహాదారులుగా నియమించుకోవడం తగదు. ప్రపంచ వ్యామోహం గల వ్యక్తుల సలహాలు చిత్తశుద్ధి, శ్రేయోభిలాషకు బదులు స్వార్థప్రయోజనాలతో కూడుకుని ఉంటాయి. కనుక వారి సలహాలను పాటించడం ఎంతమాత్ర శ్రేయస్కరం కాదు.

2. సమావేశాలు, సలహా మండలుల్లో సభ్యులుగా ఉండేందుకు విషయపరిజ్ఞాన దైవభక్తి చాలా అవసరం. అంతేగాని వాటిలో సభ్యత్వానికి ఎక్కువ వయసు ఉండాలన్న నిబంధ లేదు.

3. పరిపాలకుడు అత్యంత సహనశీలి, మృదు స్వభావి అయి ఉండాలి.

4. అలాగే సత్య స్వీకారంలో కూడా అతడు తడబాటుకు, సందిగ్ధానికి లోనుకాకూడద

٥١ ـ وَعَن ابْنِ مَسْعُودٍ رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ قال: «إِنَّهَا سَتَكُونُ بَعْدِي أَثَرَةٌ وَأُمُورٌ تُنْكِرُونَهَا! قَالُوا:

51. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియ జేశారు : "నా అనంతరం (అక్రమ రీతిలో) ప్రాధాన్యతనిచ్చే ధోరణి ప్రబలు

يَا رَسُولَ الله فَمَا تَأمُرُنَا؟ قال: تُؤَدُّونَ الْحَقَّ الَّذي عَلَيْكُمْ، وَتَسْأَلُونَ اللهَ الذي لَكُمْ» متفقٌ عليه. «وَالأثَرَةُ»: الانفرادُ بالشَّيْءِ عَمَّنْ لَهُ فيهِ حَقٌّ.

తుంది. మీరు చెడుగా భావించే దుష్ట కార్యాలు జరుగుతాయి.'' అది విని సహచరులంతా ''దైవప్రవక్తా! మరి అలాంటి పరిస్థితుల్లో మాకు మీరిచ్చే ఆదేశం ఏమిటి?'' అనడిగారు.

దానికి ఆయన ''మీరు మీపై వున్న బాధ్యతలను సజావుగా నిర్వర్తించండి. కాని (మీకు దక్కవలసిన) మీ హక్కులను గురించి మాత్రం మీరు అల్లాహ్‌నే అడగండి'' అని ఉపదేశించారు.

(బుఖారీ - ముస్లిం)

''అల్ అసరా'' (ప్రాధాన్యతనివ్వటం) అంటే ఇతరులు కూడా హక్కుదారులుగా వున్న వస్తువుకు తానొక్కడే హక్కుదారుగా చెలామణి అవడం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం. సహీహ్ ముస్లింలో నాయకత్వ ప్రకరణం).

ముఖ్యాంశాలు

ప్రజా నాయకులు, అధికారులు పరిపాలనా బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకుండా ప్రజల హక్కులను కాజేస్తూ, ప్రజలకు చెందవలసిన ధనాన్ని తమ జేబుల్లో నింపుకుంటూ బంధుప్రీతికి, ఆశ్రిత పక్షపాతానికి తావిస్తున్న పక్షంలో ప్రజలు వారిపై తిరుగుబాటు ధోరణుల్ని అనుసరించకుండా సహనాన్ని ప్రదర్శిస్తూ, దేవుని సన్నిధిలో తమ వల్ల జరిగిన పొరబాట్లపై పశ్చాత్తాపభావంతో కుమిలిపోతూ క్షమాభిక్ష వేడుకోవాలని, అధికార మదాంధుల ఆగడాల నుండి తమను కాపాడమని దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉండాలని ఈ హదీసు బోధపరుస్తోంది. అయితే నాయకుల్లో దైవతిరస్కారం, దైవవ్యతిరేక ధోరణులు ప్రస్ఫుటమయితే మాత్రం ప్రజలు వారిని గద్దె దించి దేవుని నేలపై ధర్మాన్ని, న్యాయాన్ని నెలకొల్పడానికి తప్పకుండా ప్రయత్నించాలి.

٥٢ ـ وَعَنْ أَبي يَحْيَى أُسَيْدِ بْنِ حُضَيْرٍ رضي الله عنه أَنَّ رَجُلاً مِنَ الأَنْصَارِ قَالَ: يا رسولَ الله أَلا تَسْتَعْمِلُني كَمَا

52. హజ్రత్ అబూ యహ్‌యా ఉసైద్ బిన్ హుజైర్ (రజి) కథనం : అన్సార్లలోని ఒకాయన దైవప్రవక్త (సల్లం)ను ''ఓ దైవప్రవక్తా! మీరు ఫలానా వ్యక్తిని ఉద్యో

اسْتَعْمَلْتَ فُلاناً فَقَالَ: «إِنَّكُمْ سَتَلْقَوْنَ بَعْدِي أَثَرَةً، فاصْبِرُوا حَتَّى تَلْقَوني عَلَى الْحَوْضِ» متفقٌ عليه. وَ«أُسَيْدٌ»: بِضَمِّ الْهَمْزَةِ. وَ«حُضَيْرٌ»: بِحَاءٍ مُهْمَلَةٍ مَضْمُومَةٍ وَضَادٍ مُعْجَمَةٍ مَفْتُوحَةٍ، واللهُ أَعْلَمُ.

గిగా నియమించినట్లు నన్ను కూడా (ప్రభుత్వ) ఉద్యోగిగా ఎందుకు నియమించటం లేదు?" అని అడగ్గా ఆయన "మీరు నా అనంతరం (మిమ్మల్ని వదలి పెట్టి ఇతరులకు ప్రాధాన్యతనిచ్చే) పక్షపాత ధోరణులు చూస్తారు. అయితే మీరు మాత్రం (ప్రళయదినాన) నన్ను సరస్సు వద్ద కలుసుకునేంతవరకూ ఓర్పు వహించండి" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణం. సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. దైవ ప్రవక్త పలికిన భవిష్యవాణి నిజమయింది. ఇది ఆయన మహిమోన్నతులకు, సత్యసంధతకు నిదర్శనం.
2. సరస్సు అంటే అల్లాహ్ పునరుత్థానదినాన లేక స్వర్గంలో దైవప్రవక్తకు ప్రసాదించనున్న కౌసర్ సరస్సు. ఆయన తన శుభ కరములతో తన అనుచర సమాజానికి ఆ జలాశయపు పవిత్రమైన పానీయాన్ని త్రాగిస్తారు. ఒకసారి ఆ నీరు తాగితే ఇక దాహం అన్న మాటే ఉండదు.
3. పదవీ వ్యామోహం మంచిది కాదు. పైగా పదవుల కోసం ఆశపడేవారికి పదవులు ఇవ్వరాదని హదీసులో తాకీదు చేయబడింది. అయితే ఎవరైనా తాను ఆ పదవికి అర్హుణ్ణని భావిస్తే, దైవభక్తి, ధర్మపరాయణత, వ్యవహారశైలి, విజ్ఞతా వివేచనల్లో తనకు సమ ఉజ్జీ అయిన వ్యక్తులెవరూ లేనప్పుడు, ఆ బాధ్యతను తాను నిర్వర్తించగలనని పై అధికారులకు దరఖాస్తు చేసుకోవడంలో మాత్రం తప్పు లేదు.

٥٣ - وَعَنْ أَبي إِبْرَاهيم عَبْدِ الله بْنِ أَبي أَوْفَى رضي الله عنهما أَنَّ رسولَ الله ﷺ في بَعْض أَيَّامِهِ الَّتِي لَقِيَ فيهَا الْعَدُوَّ، انْتَظَرَ حَتَّى إِذَا مَالَتِ الشَّمْسُ قَامَ فِيهِمْ فَقَال: «يَا أَيُّهَا النَّاسُ لا تَتَمَنَّوْا لِقَاءَ الْعَدُوِّ،

53. హజ్రత్ అబూ ఇబ్రాహీం అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం : శత్రువులతో తలపడాల్సి వచ్చిన రోజుల్లో దైవ ప్రవక్త (సల్లం) యుద్ధం కోసం నిరీక్షించారు. (అంటే యుద్ధాన్ని కొంతకాలం పాటు దాటవేయటానికి ప్రయత్నించారు.) సూర్యుడు నడినెత్తినుండి

وَاسْأَلُوا اللهَ الْعَافِيَةَ، فَإِذَا لَقِيتُمُوهُمْ فَاصْبِرُوا، وَاعْلَمُوا أَنَّ الْجَنَّةَ تَحْتَ ظِلَالِ السُّيُوفِ»، ثُم قال النَّبِيُّ ﷺ: «اللَّهُمَّ مُنْزِلَ الْكِتَابِ وَمُجْرِيَ السَّحَابِ، وَهَازِمَ الأَحْزَابِ، اهْزِمْهُمْ وَانْصُرْنَا عَلَيْهِمْ» متفقٌ عَلَيه وَبالله التَّوفيقُ.

క్రిందికి వాలిన తరువాత ఆయన జనం మధ్య నిలబడి ఈ విధంగా ప్రసంగించారు: "ప్రజలారా! మీరు ఎన్నడూ శత్రువుతో తలపడాల్సిన పరిస్థితి రావాలని కోరుకోకండి. నిత్యం శాంతినే కోరుకుంటూ అల్లాహ్‌ను ప్రార్థించండి- అయితే శత్రువులతో యుద్ధం చేయవలసిన పరిస్థితి గనక ఎదురైతే మాత్రం సహన స్థైర్యాలతో పోరాడండి. స్వర్గం ఖడ్గచ్ఛాయల క్రింద ఉందన్న సంగతిని తెలుసుకోండి." తరువాత దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రార్థించారు : "దేవా! దివ్య గ్రంథాన్ని అవతరింపజేసినవాడా! మేఘాలను నడిపించేవాడా! శత్రుసేనలను ఓడించిన వాడా! ఈ శత్రువుల్ని కూడా ఓటమికి గురిచేసి వీరికి వ్యతిరేకంగా మాకు సహాయపడు."

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. దైవమార్గంలో పోరాడటం కోసం పూర్తిస్థాయి యుద్ధ సన్నాహాలు చేసుకొని ఉండాలని, ఎట్టి పరిస్థితిలోనైనా యుద్ధానికి సన్నద్ధులై ఉండాలని తాకీదు చేయబడినప్పటికీ సాధ్యమైనంతవరకు యుద్ధాన్ని నివారించటానికే ప్రయత్నించాలనీ, శత్రువుతో తలపడాల్సిన పరిస్థితిని ఉద్దేశపూర్వకంగా కోరుకోరాదని ఈ హదీసు బోధపరుస్తోంది.
2. సహనం విశ్వాసికి గొప్ప ఆయుధం వంటిది. యుద్ధరంగంలో సహనం వహించడమంటే, మృత్యువుకి భయపడి వెన్నుచూపి పారిపోకుండా స్థిరచిత్తంతో ఎదురొడ్డి పోరాడటమని అర్థం.
3. ఆయుధాలు, భౌతిక సాధన సంపత్తి. శక్తిసామర్థ్యాలు, సంఖ్యాబలంపైనే పూర్తి నమ్మకంతో ఉండరాదు. దాంతోపాటు యుద్ధంలో విజయం, సహాయం కోసం దైవాన్ని కూడా ప్రార్థిస్తూ ఉండాలి.

4వ అధ్యాయం

٤ ـ بَابُ الصِّدْقِ
సత్యం

قال الله تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَكُونُواْ مَعَ ٱلصَّٰدِقِينَ ﴿١١٩﴾ ﴾ [التوبة: ١١٩]، وقال تعالى: ﴿ وَٱلصَّٰدِقِينَ وَٱلصَّٰدِقَٰتِ ﴾ [الأحزاب: ٣٥]، وقال تعالى: ﴿ فَلَوْ صَدَقُواْ ٱللَّهَ لَكَانَ خَيْرًا لَّهُمْ ﴿٢١﴾ ﴾ [محمد: ٢١].

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి, సత్యవంతుల్లో చేరిపోండి." (అత్ తౌబా : 119)

మరోచోట అల్లాహ్ సెలవిచ్చాడు : "సత్యం పలికే పురుషులు మరియు సత్యం పలికే స్త్రీలు....." (అల్ అహ్‌జాబ్ : 35)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "వారు తాము అల్లాహ్‌కు చేసిన ప్రమాణాన్ని నెరవేర్చటంలో తమ నిజాయితీని నిరూపించుకుని ఉంటే, అది వారికే శ్రేయస్కరమైనదిగా ఉండేది." (ముహమ్మద్ : 21)

وَأَمَّا الأَحَادِيثُ:

٥٤ ـ فَالأَوَّلُ عَنِ ابْنِ مَسْعُودٍ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «إِنَّ الصِّدْقَ يَهْدِي إِلَى البِرِّ وَإِنَّ البِرَّ يَهْدِي إِلَى الجَنَّةِ، وَإِنَّ الرَّجُلَ لَيَصْدُقُ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ صِدِّيقاً، وَإِنَّ الْكَذِبَ يَهْدِي إِلَى الْفُجُورِ، وَإِنَّ الفُجُورَ يَهْدِي إِلَى النَّارِ، وَإِنَّ الرَّجُلَ لَيَكْذِبُ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ كَذَّاباً» متفق عليه.

54. హజ్రత్ ఇబ్నె మస్‌ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : "నిస్సందేహంగా సత్యం సత్కార్యం వైపుకు నడిపిస్తుంది. సత్కార్యం స్వర్గం వైపుకు మార్గం సుగమం చేస్తుంది. ఎవడైనా (నిత్యం) సత్యం పలుకుతూ ఉంటే, చివరికి అతడు సత్యసంధుడని అల్లాహ్ వద్ద వ్రాసుకోబడతాడు. నిస్సందేహంగా అసత్యం అవిధేయత (పాపకార్యాల) వైపుకు గొనిపోతుంది. అవిధేయత నరకానికి చేర్చుతుంది. ఎవడైనా

(నిత్యం) అసత్యమే పలుకుతూ ఉంటే, అతను అల్లాహ్ వద్ద అసత్యవాదిగా వ్రాసుకోబడతాడు." (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం).

ముఖ్యాంశాలు

హదీసులో వాడబడిన 'సిద్దీఖ్' (నిత్యం సత్యం పలికేవాడు), 'కజ్జాబ్' (నిత్యం అసత్యం పలికేవాడు) రెండు కూడా అతిశయోక్తి పదాలే. ఎల్లప్పుడూ నిజం చెప్పటమే అలవాటుగా చేసుకున్న వ్యక్తిని సిద్దీఖ్‌గానూ, నిత్యం అబద్ధం చెప్పే వైఖరిని అవలంబించిన అబద్ధాల రాయుడిని 'కజ్జాబ్'గానూ వ్యవహరిస్తారు. మనిషి ఇహలోకంలో తాను చేసుకున్న కర్మలవల్ల మంచివాడిగానో లేక చెడ్డవాడిగానో పేరుమోసినట్లే పరలోకంలో అల్లాహ్ వద్ద కూడా అతనికి అదే ముద్రపడుతుంది. అక్కడ సత్యశీలుడు (సిద్దీఖ్)గా వ్రాసుకోబడతాడంటే దానర్థం పరలోకంలో అతని సత్యాలకు ప్రతిఫలంగా పుణ్యం లభిస్తుందని. అక్కడ అబద్ధాలరాయుడు (కజ్జాబ్)గా వ్రాసుకోబడతాడంటే, అబద్ధమాడినందుకు అతను పరలోకంలో శిక్షార్హుడిగా ఖరారు చేయబడతాడని భావం. ఈ సత్యం ఇహపరాల మేళ్ళను పొందటానికి ఉపయోగపడే సాధనమని, అందువల్ల నిత్యం సత్యమే పలుకుతూ ఉండాలని ఈ హదీసులో పురికొల్పడం జరిగింది. అదేవిధంగా అసత్యం అనర్థాలకు దారితీస్తుందని, కనుక ఎల్లప్పుడూ అసత్యానికి దూరంగా ఉండాలని కూడా తాకీదు చేయబడింది.

٥٥ ـ الثَّاني: عَنْ أَبِي مُحَمَّدٍ الحَسَنِ بْنِ عَلِيِّ بْنِ أَبِي طَالِبٍ، رضي الله عَنهما، قال: حَفِظْتُ مِنْ رسولِ الله ﷺ: «دَعْ مَا يَرِيبُكَ إِلَى مَا لا يَرِيبُك؛ فَإِنَّ الصِّدْقَ طُمَأْنِينَةٌ، وَالكَذِبَ رِيبَةٌ» رواه التِّرْمذي وقال: حديثٌ صحيحٌ. قَوْلُهُ: «يُرِيبُكَ» هُوَ بِفَتْحِ اليَاءِ وَضمِّها؛ وَمَعنَاهُ: اتْرُكْ مَا تَشُكُّ فِي حِلِّهِ، وَاعْدِلْ إِلَى مَا لا تَشُكُّ فيهِ.

55. హజ్రత్ అబూ ముహమ్మద్ హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) కథనం: నాకు దైవప్రవక్త (సల్లం) పలికిన ఈ వాక్యాలు గుర్తున్నాయి : "నిన్ను సంశయంలో పడవేసే ఏ పనైనాసరే - దాన్ని వదిలెయ్యి. నిన్ను సందిగ్ధానికి లోనుచెయ్యని పనిని మాత్రమే నెర వేర్చు. నిస్సందేహంగా నిజం చెప్పటం మనసుకు నెమ్మదినిస్తుంది. అబద్ధం మనసులో అలజడిని రేపుతుంది." (ఈ హదీసును తిర్మిజీ ఉల్లేఖించి దృఢ మైనదిగా పేర్కొన్నారు.)

హదీసులో వాడబడిన పదం 'యరీబుక', 'య'అకార సమేతంగా మరియు ఉకారంతో కూడా చదువవచ్చు. ఒక విషయం ధర్మసమ్మతమా కాదా అన్న సందేహం ఏర్పడితే దానిని వదలిపెట్టు, నీ మనసులో ఎలాంటి సందేహం కలగని విషయాన్ని మాత్రమే ఆచరించు అని దీని భావం.

ముఖ్యాంశాలు

దేవుడు నిషేధించిన పనులకు పాల్పడకుండా ఉండేందుకుగాను ధర్మసమ్మతమా కాదా అన్న సంశయాత్మక విషయాలను కూడా వదలిపెట్టడమే మేలని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. సందేహాస్పద విషయాల నుండి బయటపడినవాడు తన ధర్మాన్ని, మానాన్ని కాపాడుకున్నాడని వేరొక హదీసు ద్వారా వెల్లడౌతోంది.

٥٦ ـ الثَّالِثُ: عَنْ أَبِي سُفْيَانَ صَخْرِ بْنِ حَرْبٍ، رضي الله عنه، في حديثه الطَّويلِ في قِصَّةِ هِرَقْلَ، قالَ هِرَقْلُ: فَمَاذَا يَأْمُرُكُمْ؟ - يَعني النَّبيَّ ﷺ - قالَ أبو سُفْيَانَ: قُلْتُ: يقولُ: «اعْبُدُوا اللهَ وَحْدَهُ لا تُشْرِكُوا بِهِ شَيْئاً، واتْرُكُوا مَا يَقُولُ آباؤُكُمْ» وَيَأْمُرُنَا بِالصَّلاةِ، وَالصِّدْقِ، وَالعَفَافِ، وَالصِّلَةِ. متفقٌ عليه.

56. హిరాక్లస్ అబూ సుఫ్యాన్ సఖ్ర్ బిన్ హర్బ్ (రజి) తాను (రోమ్ చక్రవర్తి) హెరిక్లస్‌తో జరిపిన సుదీర్ఘ సంభాషణ గురించి ఈ విధంగా తెలియజేశారు : "అతను (అంటే దైవప్రవక్త ముహమ్మద్ మీకు ఏమని ఆదేశిస్తున్నాడు?" అని హెరిక్లస్ నన్ను అడిగాడు. అందుకు నేను ఇలా జవాబు చెప్పాను: "అతను ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలనీ, ఆయనకు సహవర్తులుగా ఎవరినీ నిలబెట్టకూడదనీ, మీ తాతముత్తాతల మాటల్ని వదలిపెట్టమని ఆదేశిస్తున్నాడు. ఇంకా నమాజు చేయమని, సత్యం పలకమనీ, సచ్ఛీలతను కల్గి ఉండమని, బంధుత్వ హక్కులను నెరవేర్చమని కూడా ఆదేశిస్తున్నాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'దైవవాణి అవతరణ ఆరంభ' ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

శత్రువులు సయితం దైవప్రవక్త (సల్లం)గారి బోధనల్లోని సత్యాన్ని ఒప్పుకునేవారన్న దానికి ఈ హదీసు ప్రబల తార్కాణం. ఎందుకంటే హదీసులోని అబూ సుఫ్యాన్ (రజి) మాటలు ఆయన ఇస్లాం స్వీకరించక మునుపు హెరిక్లస్ చక్రవర్తి దర్బారులో చెప్పినవి. దైవప్రవక్తకు బద్ధశత్రువుగా ఉన్నప్పుడు కూడా ఆయన దైవప్రవక్త (స) సత్యసంధతను కొనియాడటం గమనార్హం. సహీహ్ బుఖారీలో ఈ హదీసు పూర్తి వివరాలతో ఉల్లేఖించబడింది.

٥٧ ـ الرَّابِعُ: عَنْ أَبِي ثَابِتٍ، وَقِيلَ: أَبِي سَعِيدٍ، وَقِيلَ: أَبِي الْوَلِيدِ، سَهْلِ بْنِ حُنَيْفٍ، وَهُوَ بَدْرِيٌّ، رضي الله عنه، أَنَّ النبيَّ ﷺ قال: «مَنْ سَأَلَ اللهَ تعالى، الشَّهَادَةَ بِصِدْقٍ بَلَّغَهُ اللهُ مَنَازِلَ الشُّهَدَاءِ، وَإِنْ مَاتَ عَلَى فِرَاشِهِ» رواه مسلم.

57. హజ్రత్ అబూ సాబిత్ సహ్ల్ బిన్ హునైఫ్ కథనం : (ఈయన మారుపేరు విషయంలో కొంత అభిప్రాయ భేద ముంది. కొంతమంది దృష్టిలో ఈయన పేరు అబూ సాబిత్ కాగా, మరికొంత మంది దృష్టిలో అబూ సయీద్. ఇంకొంతమంది అబుల్ వలీద్ అంటున్నారు. ఏదిఏమైనా ఈయన మాత్రం బద్ర్ యుద్ధంలో పాల్గొన్న సహాబీ.) దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : "నిజ హృదయంతో తాను అమరగతినొందాలని అల్లాహ్‌ను వేడుకున్నవాడిని, అతను తన పడకపై మరణించినప్పటికీ అల్లాహ్ అతణ్ణి అమరగతుల స్థానాలకు చేరుస్తాడు." *(ముస్లిం)*

(ముస్లింలోని నాయకత్వ ప్రకరణంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో చిత్తశుద్ధి యొక్క శ్రేష్ఠత, ప్రాధాన్యతలు వివరించబడ్డాయి. చిత్తశుద్ధితో దైవమార్గంలో పోరాడి అమరగతినొందాలని సంకల్పించుకున్న వ్యక్తి ప్రపంచంలో ఆ భాగ్యానికి నోచుకోలేక పోయినప్పటికీ పరలోకంలో మాత్రం అల్లాహ్ అతనికి అమరవీరులకు ప్రసాదించబడే

ఉన్నత స్థానాలే ప్రసాదిస్తాడు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ సంకల్పబద్ధి లోపించిన కారణంగానే యుద్ధరంగంలో హతులయ్యే వారిని కూడా నరకంలో పడవేయటం జరుగుతుందన్న విషయం గమనార్హం.

٥٨ ـ الخامِسُ: عَنْ أَبي هُرَيْرَةَ، رضي الله عنه، قال: قال رسول الله ﷺ: «غَزَا نَبِيٌّ مِنَ الأَنْبِيَاءِ صَلَواتُ اللهِ وسَلَامُهُ عَلَيْهِمْ فَقَالَ لِقَومِهِ: لَا يَتْبَعْنِي رَجُلٌ مَلَكَ بُضْعَ امْرَأَةٍ، وَهُوَ يُرِيدُ أَنْ يَبْنِيَ بِها وَلَمَّا يَبْنِ بِهَا، وَلا أَحَدٌ بَنَى بُيُوتاً لَمْ يَرْفَعْ سُقُوفَهَا، وَلا أَحَدٌ اشْتَرَى غَنَماً أو خَلِفَاتٍ وَهُوَ يَنْتَظِرُ أولادَهَا. فَغَزَا فَدَنَا مِنَ القَرْيَةِ صَلاةَ العَصْرِ أو قَرِيباً مِنْ ذٰلكَ، فَقَالَ للشَّمْسِ: إِنَّكِ مَأْمُورَةٌ وَأَنَا مَأمُورٌ، اللَّهُمَّ احْبِسْهَا عَلَيْنَا، فَحُبِسَت حَتَّى فَتَحَ اللهُ عَلَيْهِ، فَجَمَعَ الغَنَائِمَ، فَجَاءَت ـ يَعنِي النَّارَ ـ لِتَأْكُلَهَا فَلَمْ تَطْعَمْهَا، فَقَالَ: إِنَّ فِيكُمْ غُلُولاً، فَلْيُبَايِعنِي مِنْ كُلِّ قَبِيلَةٍ رَجُلٌ، فَلَزِقَتْ يَدُ رَجُلٍ بِيَدِهِ فَقَالَ: فِيكُمُ الغُلُولُ، فَلْتُبَايِعْنِي قَبِيلَتُكَ، فَلَزِقَتْ يَدُ رَجُلَينِ أو ثَلاثَةٍ بِيَدِهِ فَقَالَ: فِيكُمُ الغُلُولُ. فَجَاؤُوا بِرَأسٍ مِثْلِ رَأسِ بَقَرَةٍ مِنَ الذَّهَبِ،

58. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా తెలియజేశారు : "ప్రవక్తలలో (వారం దరిపై దేవుని శాంతి కల్గుగాక) ఒకాయన దైవమార్గంలో యుద్ధానికి బయలు దేరుతూ తన జాతివారితో ఇలా అన్నారు: "మీలో (కొత్తగా) పెళ్ళిచేసుకొని - మొదటిసారి భార్యతో గడపాలను కుంటున్న వ్యక్తి, ఇల్లు కట్టుకొని ఇంకా కప్పువేసుకోని వ్యక్తి, సూడి మేకలు, ఒంటెలు కొని అవి త్వరలోనే ఈనుతా యని ఎదురుచూస్తున్న వ్యక్తి నాతోపాటు యుద్ధానికి రానవసరం లేదు."

ఆ తరువాత ఆ ప్రవక్త దైవమార్గంలో యుద్ధం చేయటానికి ప్రయాణమ య్యారు. వారు అస్ర్ వేళకు లేక అంత కన్నా కాస్త ముందే (యుద్ధం చేయవల సిన) ఊరికి చేరుకున్నారు. అప్పుడాయన సూర్యుడ్ని సంబోధిస్తూ "నువ్వు కూడా దైవాజ్ఞల్ని పాలించేవాడివే. నేనూ దైవా జ్ఞల్ని పాలించేవాడినే" అంటూ ఓ దేవా! మా కోసం ఈ సూర్యుడ్ని (అస్తమించ కుండా) ఆపి ఉంచు" అని దైవాన్ని ప్రార్థించారు. (వారికోసం) సూర్యుడు నిలిపి ఉంచబడ్డాడు. అల్లాహ్ వారికి ఆ ఊరిపై విజయం సాధించి పెట్టేదాకా సూర్యుడు అస్తమించలేదు.

فَوَضَعَهَا فَجَاءَتِ النَّارُ فأكلتها، فَلَمْ تَحِلَّ الغَنَائِمُ لأَحَدٍ قَبْلَنَا، ثُمَّ أَحَلَّ اللهُ لَنَا الغَنَائِمَ لَمَّا رَأَى ضَعْفَنَا وَعَجْزَنَا فَأَحَلَّهَا لَنَا» متفقٌ عليه.

«الخَلِفَاتُ» بفتح الخاءِ المعجمةِ وكسرِ اللامِ: جَمْعُ خَلِفَةٍ، وَهِيَ النَّاقَةُ الحَامِلُ.

యుద్ధానంతరం ఆయన యుద్ధప్రాప్తిని ఒకచోట పోగుచేశారు. దాన్ని తినేయ డానికి (ఆకాశం నుండి) అగ్ని వచ్చి తిన కుండానే వెళ్ళిపోయింది. అది చూసి ఆ దైవప్రవక్త (తన సైన్యంలోని వారితో) "మీలో ఎవరో (యుద్ధప్రాప్తిని అప్పగించే విషయంలో) ద్రోహానికి పాల్పడ్డారు. కాబట్టి మీలోని ప్రతి తెగనుండి ఒక్కొక్క వ్యక్తి వచ్చి నా సమక్షంలో ప్రమాణంచేసి చెప్పండి" అని అన్నారు. సైనికులు ప్రవక్త చేతిలో చెయ్యివేసి ప్రమాణం చేస్తుండగా ఒక వ్యక్తి చెయ్యి ప్రవక్త చేతికి అతుక్కుపోయింది. ప్రవక్త ఆ వ్యక్తితో "నీ తెగ వాళ్ళలోనే ఎవరో ఈ ద్రోహానికి పాల్పడి ఉండాలి. కాబట్టి నీ తెగవారంతా నా చేతిమీద ప్రమాణం చేయాలి" అని అన్నారు. ఆ తెగవారు ప్రమాణం చేస్తున్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తుల చేతులు ప్రవక్త చేతులకు అతుక్కుపోయాయి. వారినుద్దేశించి ఆ దైవప్రవక్త "ఈ ద్రోహానికి పాల్పడింది మీరే" అని అన్నారు. అప్పుడు ఆ ముగ్గురు (తాము దాచిన) బంగారంతో తయారుచేసిన ఆవు తలలాంటి సొత్తును (యుద్ధ ప్రాప్తిలో కలిపి) పెట్టేశారు. అంతలోనే అగ్ని (మళ్ళీ) వచ్చి ఆ విజయప్రాప్తినంతా తినేసింది." (అంటే దైవమార్గంలో చేయబడిన పోరాటం దైవసమక్షంలో ఆమోదించబడిందన్న విషయానికి అది తార్కాణం అన్నమాట!)

దైవప్రవక్త (సల్లం) ఇంకా ఇలా తెలియ జేశారు : మనకు పూర్వం ఎవరికీ ఈ యుద్ధప్రాప్తి ధర్మసమ్మతంగా ఉండేది కాదు. అల్లాహ్ గత్యంతరం లేని మన స్థితినీ, బలహీనతల్ని చూసి దాన్ని మన కోసం ధర్మసమ్మతం చేశాడు.

(బుఖారీ - ముస్లిం)

'ఖలిఫాత్' 'ఖ'పై అకారం, 'ల'పై ఇకారం. ఇది 'ఖలిఫతున్'కు బహు వచనం. అంటే 'సూడిది' అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం. సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. ఇమామ్ సుయూతీ (రహ్మాలై) అభిప్రాయం ప్రకారం పై హదీసులో పేర్కొనబడిన ప్రవక్త హజ్రత్ యోషా బిన్ నూన్ (అలైహి). యోధులు పూర్తి ఏకాగ్రతతో, స్థిరచిత్తంతో దైవమార్గంలో పోరాటం చేయాలంటే వారి ప్రాపంచిక అవసరాలను తీర్చడం కూడా చాలా అవసరమని ఈయన వ్యవహార శైలినిబట్టి తెలుస్తోంది.
2. యుద్ధప్రాప్తి ధర్మసమ్మతం చేయబడటం, ముహమ్మద్ (సల్లం)గారి ఉమ్మత్ (సమాజ) ప్రత్యేకతను చాటుతోంది. ఇంతకు మునుపు విజయ ధనాన్ని ఆకాశం నుండి అగ్ని వచ్చి దహించివేసేది. అలా అగ్ని వచ్చి విజయప్రాప్తిని దహించిందంటే దైవమార్గంలో వారు చేసిన పోరాటం సఫలీకృతమైనట్లు లెక్క.
3. ఈ హదీసులో విజయం చేకూరే వరకూ సూర్యుడు అస్తమించకుండా ఆగిపోయాడని చెప్పబడింది. ఇది ఆ దైవప్రవక్త మహిమ. దేవుడు తన ప్రవక్తల ద్వారా అప్పుడప్పుడూ వారి దైవదౌత్యానికి నిదర్శనంగా ఇటువంటి అద్భుతాలను సృష్టిస్తూ ఉంటాడు.

٥٩ ـ السادِسُ: عن أَبي خالدٍ حكيمِ بنِ حزامٍ، رضي الله عنه، قال: قال رسول الله ﷺ: «البَيِّعانِ بالخِيارِ ما لم

59. హజ్రత్ అబూ ఖాలిద్ హకీం బిన్ హిజామ్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు : "అమ్మకందారు కొనుగోలుదారు పరస్పరం వేరుకానంతవరకూ వారిరు

يَتَفَرَّقَا، فإن صَدَقَا وبيَّنَا بُورِكَ لَهُما في بيعِهِمَا، وإن كَتَمَا وكَذَبَا مُحِقَتْ بركَةُ بَيْعِهِما» متفقٌ عليه.

వురికీ (వ్యవహారాన్ని రద్దుపరచే లేక కొనసాగించే) హక్కు ఉంటుంది. వారిద్దరూ నిజంచెప్పి (ఎలాంటి దాపరికం లేకుండా) వస్తువు నాణ్యతను గురించి వివరిస్తే ఆ వ్యవహారంలో వారి రువురికీ శుభం కలుగుతుంది. ఒకవేళ వారు దాపరికం చేసి అబద్ధాలాడితే ఆ వ్యవహారంలో శుభం లేకుండాపోతుంది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వాణిజ్య ప్రకరణం. సహీహ్ ముస్లింలోని వాణిజ్య ప్రకరణం).

ముఖ్యాంశాలు

1. అమ్మకందారు, కొనుగోలుదారులిద్దరూ హక్కుని కల్గివుంటారంటే అర్థం, వారిరువురూ వ్యవహారం చేస్తున్నంత వరకూ వారికి తమ వ్యవహారాన్ని రద్దుపరచుకొనే అధికారముంటుంది. సాధారణంగా ప్రజలు వ్యవహారానికి సంబంధించిన విషయాలు పూర్తిగా మాట్లాడుకున్న తరువాత ఇక వ్యవహారాన్ని రద్దుపరచటానికి వీలుండదని భావిస్తారు. ఈ భావన సరైనది కాదు. పై హదీసు వారి భావనను త్రోసిపుచ్చుతోంది.
2. నిజం చెప్పటం వల్ల వ్యవహారాల్లో శుభం కల్గుతుందనీ, అబద్ధం చెప్పి దాపరికంతో వ్యవహరిస్తే అలాంటి వ్యవహారాల్లో శుభం కొరవడుతుందని ఈ హదీసు బోధిస్తోంది.

5వ అధ్యాయం

٥ ـ بَابُ الْمُرَاقَبَةِ

దైవధ్యానం

قال الله تعالى: ﴿ ٱلَّذِى يَرَىٰكَ حِينَ تَقُومُ ﴿٢١٨﴾ وَتَقَلُّبَكَ فِى ٱلسَّٰجِدِينَ ﴾ [الشعراء: ٢١٨ ـ ٢١٩]، وقال تعالى: ﴿ وَهُوَ مَعَكُمْ أَيْنَ مَا كُنتُمْ ﴾ [الحديد: ٤]، وقال تعالى: ﴿ إِنَّ ٱللَّهَ لَا يَخْفَىٰ عَلَيْهِ شَىْءٌ فِى ٱلْأَرْضِ وَلَا فِى ٱلسَّمَآءِ ﴾ [آل عمران: ٥]، وقال تعالى: ﴿ إِنَّ رَبَّكَ لَبِٱلْمِرْصَادِ ﴾ [الفجر: ١٤]، وقال تعالى: ﴿ يَعْلَمُ خَآئِنَةَ ٱلْأَعْيُنِ وَمَا تُخْفِى ٱلصُّدُورُ ﴿١٩﴾ ﴾ [غافر: ١٩] والآياتُ في الْبَابِ كَثيرَةٌ مَعْلُومَةٌ. وَأَمَّا الأحاديثُ:

అల్లాహ్ సెలవిచ్చాడు : "ఆయన నిన్ను, నీవు లేచినప్పుడు చూస్తాడు, సజ్దా చేసేవారిలో నీ రాకపోకలను గమనిస్తాడు."
(అష్ షుఅరా : 218, 219)

మరోచోట ఆయన సెలవిచ్చాడు : "మీరు ఎక్కడ వున్నా ఆయన మీతో వున్నాడు."
(అల్ హదీద్ : 4)

ఇంకొకచోట ఆయన సెలవిచ్చాడు : "భూమ్యాకాశాలలో ఏ వస్తువూ అల్లాహ్‌కు గోప్యంగా లేదు." (ఆలి ఇమ్రాన్ : 5)

మరోచోట అల్లాహ్ సెలవు ఈ విధంగా ఉంది : "యదార్థమేమిటంటే నీ ప్రభువు మాటువేసి ఉన్నాడు." (అల్ ఫజ్ర్ : 14)

ఇంకొకచోట అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు: "అల్లాహ్ చూపుల చౌర్యాన్ని సైతం ఎరుగును. హృదయాలు దాచి ఉంచిన రహస్యాన్ని సైతం ఎరుగును." (అల్ మూ'మిన్ : 19)

ఈ భావాన్ని కలిగిన ప్రముఖమైన దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు అనేకం ఉన్నాయి.

٦٠ ـ فَالأَوَّل: عَنْ عُمَرَ بْنِ الخطاب، رضي الله عنه، قال: بَيْنَمَا نَحْنُ جُلُوسٌ عِنْدَ رسولِ الله ﷺ ذَاتَ يَوْمٍ إِذْ طَلَعَ عَلَيْنَا رَجُلٌ شَديدُ بَيَاضِ الثِّيَابِ،

60. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం : ఒకరోజు మేము దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో కూర్చొని ఉండగా అకస్మాత్తుగా ఒక వ్యక్తి మా వద్ద ప్రత్యక్ష మయ్యాడు. మిక్కిలి తెల్లని దుస్తులు

شَدِيدُ سَوَادِ الشَّعْرِ، لا يُرَى عَلَيْهِ أَثَرُ السَّفَرِ، ولا يَعْرِفُهُ مِنَّا أَحَدٌ، حَتَّى جَلَسَ إلى النَّبِيِّ ﷺ، فَأَسْنَدَ رُكْبَتَيْهِ إلى رُكْبَتَيْهِ، وَوَضَعَ كَفَّيْهِ عَلَى فَخِذَيهِ وَقَالَ: يا مُحَمَّد أَخْبِرْنِي عَنِ الإِسْلام، فَقَالَ رسولُ الله ﷺ: «الإِسْلامُ أَنْ تَشْهَدَ أَنْ لا إِلٰه إِلَّا اللهُ، وأَنَّ مُحَمَّداً رسولُ اللهِ وَتُقِيمَ الصَّلاةَ، وتُؤْتِيَ الزَّكَاةَ، وَتَصُومَ رَمَضَانَ، وَتَحُجَّ الْبَيْتَ إِنِ اسْتَطَعْتَ إِلَيْهِ سَبِيلاً». قَالَ: صَدَقْتَ. فَعَجِبْنَا لَهُ يَسْأَلُهُ وَيُصَدِّقُهُ!

ధరించి బాగా నల్లని తలవెంట్రుకలు కలిగి ఉన్నాడు. అతనిలో ప్రయాణ బడలిక ఏమీ కనిపించలేదు. (కాబట్టి సమీప గ్రామం నుంచే వచ్చాడేమో అనుకున్నాము). అయితే మాలో ఎవరూ ఆ వ్యక్తిని గుర్తుపట్టలేదు. ఆ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, తన మోకాళ్ళను దైవప్రవక్త (స) మోకాళ్ళకు ఆనిస్తూ, తన అరచేతులను ఆయన తొడలపై పెట్టి (కడు వినమ్రుడై) కూర్చున్నాడు. ఆ తరువాత దైవప్రవక్త (స)ను, "ఓ ముహమ్మద్! నాకు ఇస్లాం గురించి బోధించండి" అని అడిగాడు. దానికి ఆయన "ఇస్లాం అంటే అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (స) దేవుని ప్రవక్త అని నీవు సాక్ష్యం పలకాలి, నమాజును స్థాపించాలి, జకాత్ దానం చెల్లించాలి, రమజాన్ నెలలో ఉపవాసం పాటించాలి. వీలుంటే దైవగృహానికి (కాబాకు) యాత్ర చేయాలి. (ఇదే ఇస్లాం)" అని చెప్పారు. దైవప్రవక్త (స) సమాధానం విని ఆ వ్యక్తి 'నీవు చెప్పింది నిజం' అంటూ ఆయన మాటల్ని ధృవీకరించాడు. ఈ వ్యక్తి తనకు తెలియనట్లే అడుగుతున్నాడు, తిరిగి ప్రవక్త సమాధానాన్ని ధృవీకరించటం కూడా చేస్తున్నాడు. ఆ వింత చూసి మేము ఆశ్చర్యపోయాము.

قالَ: فَأَخبِرْنِي عنِ الإيمَانِ. قالَ: «أنْ تُؤمِنَ بِاللهِ، وَمَلائِكَتِهِ، وَكُتُبِهِ، وَرُسُلِهِ، وَاليَومِ الآخِرِ، وَتُؤمِنَ بِالقَدَرِ خَيرِهِ وَشَرِّهِ». قالَ: صَدَقْتَ. قالَ: فَأَخبِرْنِي عنِ الإحسَانِ. قَالَ: «أنْ تَعبُدَ اللهَ كَأَنَّكَ تَرَاهُ؛ فَإنْ لم تَكُنْ تَرَاهُ فَإنَّهُ يَرَاكَ». قالَ: فأَخبِرنِي عنِ السَّاعَةِ. قالَ: «مَا المَسْؤُولُ عَنْهَا بِأعْلَمَ مِنَ السَّائِلِ». قالَ: فَأخبِرنِي عنْ أَمَارَاتِهَا. قالَ: أنْ تَلِدَ الأَمَةُ رَبَّتَهَا،

"మరి ఈమాన్ అంటే ఏమిటి?" అని ఆ వ్యక్తి మళ్ళీ ప్రశ్నించాడు. "ఈమాన్ అంటే అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన (అవతరింపజేసిన) గ్రంథాలను, ఆయన పంపిన ప్రవక్తలను, పరలోక దినాన్ని, మంచీచెడుల విధివ్రాతను విశ్వసించాలి" అని దైవప్రవక్త (స) ఆ వ్యక్తికి బోధించారు. అతను మళ్ళీ "నిజం చెప్పావ్" అన్నాడు.

ఆ వ్యక్తి తిరిగి "ఇహ్సాన్ అంటే ఏమిటో బోధించ"మని అడిగాడు. దానికి దైవ ప్రవక్త (స), "అల్లాహ్‌ను నీవు నిజంగా చూస్తున్నట్లు (భక్తి ప్రపత్తులతో) ఆరాధించాలి. నీవు ఆయన్ని చూడలేకపోయినా (ఆరాధించేటప్పుడు కనీసం) ఆయనైతే నిన్ను చూస్తూనే ఉన్నాడన్న భావననైనా కలిగి ఉండాలి. ఇదే ఇహ్సాన్" అన్నారు.

తరువాత ఆ అపరిచిత వ్యక్తి "మరి ప్రళయం ఎప్పుడు వస్తుందో చెప్పండి" అని మరో ప్రశ్న వేశాడు. దానికి ఆయన "ఈ విషయం గురించి ప్రశ్నించబడే వాడికి పృచ్ఛకుని కన్నా ఎక్కువేమీ తెలియదు" అని బదులిచ్చారు. అందుకా వ్యక్తి "మరయితే దాని సంభవానికి నూచనలేవైనా ఉంటే తెలియజేయండి" అని విన్నవించుకున్నాడు. దానికి దైవప్రవక్త (సల్లం) ప్రళయ సూచనల గురించి ఈ విధంగా తెలియజేశారు: "అప్పుడు దాసి యజమాను

وأنْ تَرَى الحُفَاةَ العُرَاةَ العَالَةَ رِعَاءَ الشَّاءِ يَتَطَاوَلُونَ في البُنْيَانِ». ثُمَّ انْطَلَقَ، فَلَبِثْتُ مَلِيّاً، ثُمَّ قَالَ: «يا عُمَرُ أَتَدْرِي مَنِ السَّائِلُ؟» قُلْتُ: اللهُ وَرسولُهُ أَعْلَمُ. قالَ: «فَإِنَّهُ جِبْرِيلُ أَتَاكُمْ يُعَلِّمُكُمْ أمرَ دِينِكُمْ» رواه مسلم. وَمَعْنَى: «تَلِد الأَمَةُ رَبَّتَهَا» أَيْ: سَيِّدَتَهَا؛ ومعناهُ أنْ تَكْثُرَ السَّرَارِيُّ حَتَّى تَلِدَ الأَمَةُ السُّرِّيَّةُ بِنْتاً لِسَيِّدِها، وَبِنْتُ السَّيِّدِ في مَعْنَى السَّيِّدِ، وقِيْلَ غَيْرُ ذلكَ. وَ«العَالَةُ»: الفُقَرَاءُ. وَقَوْلُهُ: «مَلِيّاً» أي: زَمَناً طَوِيلاً، وَكَانَ ذلكَ ثَلاثاً.

రాలిని కంటుంది. ఒకప్పుడు ఒంటిమీద సరిగ్గా బట్టలు కూడా లేకుండా బోసి కాళ్ళతో తిరుగుతూ, తిండికి కూడా గతి లేకుండా బతికిన పశువుల కాపర్లు (ఇప్పుడు) భవంతులు నిర్మించటంలో పరస్పరం పోటీపడటాన్ని నీవు కళ్లారా చూస్తావు."

తరువాత ఆ అపరిచిత వ్యక్తి వెళ్ళి పోయాడు. (హదీసు తెలియజేసిన హజ్రత్ ఉమర్ (రజి) ఇలా అంటున్నారు.) తరువాత నేను చాలా సేపు (దైవ ప్రవక్త (సల్లం) సన్నిధిలోనే) ఉండి పోయాను. అప్పుడు ఆయన నన్ను "ఆ పృచ్ఛకుడు ఎవరో తెలుసా?" అని అడిగారు. అందుకు నేను "దేవునికీ, దైవప్రవక్తకే బాగా తెలుసు" అని కడు వినమ్రంగా జవాబిచ్చాను. దానికి ఆయన "వచ్చిన వ్యక్తి (ఎవరోకాదు) దైవదూత జిబ్రయీల్. మీకు మీ ధర్మం నేర్పడం కోసం వచ్చారు" అని చెప్పారు. (ముస్లిం)

"దాసి యజమానురాలిని కంటుంది" అంటే బానిసరాళ్ళ సంఖ్య విపరీతంగా పెరిగిపోతుందని అర్థం. ఫలితంగా సమాగమం నిమిత్తం ప్రత్యేకించబడిన దాసి తన యజమాని బిడ్డను కంటుంది. ఈ యజమాని బిడ్డ 'యజమాని' అనే అర్థంలోనే వాడబడింది. ఇదేకాకుండా ఈ వాక్యానికి (పండితులు) ఇంకా అనేక భాష్యాలు చెప్పారు. 'ఆలతన్' అంటే

అభాగ్యులు అని అర్థం. 'మలియ్యన్' అంటే సుదీర్ఘకాలం. హదీసులో దీనికి మూడు రోజులని భావం.

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం, ఇంకా సునన్ అబూదావూద్, సునన్ తిర్మిజీ, సునన్ నసాయీలో కూడా ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు 'హదీసె జిబ్రయీల్'గా ప్రసిద్ధికెక్కింది. ఇందులో ఇస్లాం ధర్మ మౌలికాంశాలు వివరించబడ్డాయి. ప్రతి ముస్లిం ఈ మౌలిక సూత్రాలను గురించి తెలుసుకోవడం చాలా అవసరం. అనంతకాలం వరకూ జరగబోయే విషయాలన్నింటినీ అల్లాహ్ ముందుగానే రాసిపెట్టాడు. దాని గురించిన జ్ఞానం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ లేదు. ఏది జరిగినా ఆయన (వ్రాసి వుంచిన) జ్ఞానానికనుగుణంగానే జరుగుతుంది. దీనినే 'తఖ్‌దీర్' (విధివ్రాత) అని అంటారు. 'మంచిచెడుల విధివ్రాత' అంటే విధివ్రాతకనుగుణంగా మేలు లేక కీడు జరగడం. ఉదాహరణకు ఆనందైశ్వర్యాలు, సిరిసంపదలు కలగటం, పంటల్లో అధిక దిగుబడులు రావటం లాంటి వాటిని విధివ్రాత వల్ల కలిగిన మేళ్ళుగానూ, దీనికి విరుద్ధంగా సంభవించే కరవుకాటకాలు, ఆపదలు, విపత్తులు వంటి వాటిని విధివ్రాత వల్ల కలిగిన నష్టాలుగానూ ప్రజలు భావిస్తారు. అయితే ఈ మేలు లేక కీడు అనేది మన వ్యావహారికమేగాని అల్లాహ్ ఏది చేసినా అందులో దైవలీల, ఆయన వివేచనాలు దాగి వుంటాయన్న విషయాన్ని మాత్రం మరువకూడదు.

٦١ ـ الثَّاني: عَنْ أَبي ذَرٍّ جُنْدُبِ بْن جُنَادَةَ، وَأَبي عَبْدِ الرَّحْمٰن مُعَاذِ بْن جَبَل، رضي الله عنهما، عَنْ رسولِ الله ﷺ، قال: «اتَّقِ اللهَ حَيْثُمَا كُنْتَ وَأَتْبِعِ السَّيِّئَةَ الحَسَنَةَ تَمْحُهَا، وَخَالِقِ النَّاسَ بِخُلُقٍ حَسَنٍ» رواه التِّرْمذيُّ وقال: حديثٌ حسنٌ.

61. హజ్రత్ అబూ జర్ర్ జుందుబ్ బిన్ జునాదా (రజి) మరియు అబూ అబ్దుర్రహ్మాన్ ముఆజ్ బిన్ జబల్ (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: నీవు ఎక్కడ వున్నా అల్లాహ్‌కు భయపడుతూ ఉండు. పాపకార్యం (జరిగిపోతే) తరువాత వెంటనే పుణ్యకార్యం చెయ్యి. (ఎందుకంటే) పుణ్యం పాపాన్ని తుడిచి పెట్టేస్తుంది. ఇంకా ప్రజల పట్ల మంచిగా మెలుగుతూ ఉండు." (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా ఖరారు చేశారు.)

(తిర్మిజీలోని సత్కార్యాలు, సత్సంబంధాల అధ్యాయాలలోనూ, మున్నదె అహ్మద్‌లోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

పుణ్యకార్యం, పాపకార్యాన్ని తుడిచిపెట్టేస్తుందంటే అర్థం, పుణ్యం పాపానికి పరిహారంగా మారుతుందన్న మాట. అయితే ఇది చిన్న చిన్న పొరబాట్లు, తప్పిదాలకు మాత్రమే వర్తిస్తుంది. మహా పాతకాలు, ఘోరపాపాలు (కబీరా గునాహ్) చిత్తశుద్ధితో చేసిన పశ్చాత్తాపం వల్ల మాత్రమే మన్నించబడతాయి. అదేవిధంగా సాటి మానవుల హక్కులకు నష్టం వాటిల్లజేస్తే వారి నుండి క్షమాపణ వేడుకోవడమో లేక నష్టపరిహారాన్ని చెల్లించడమో చేయనంతవరకూ కేవలం పుణ్యకార్యాలు చేస్తుండటం వల్ల అవి క్షమార్హం కాజాలవు.

٦٢ ـ الثَّالِثُ: عَنِ ابْنِ عَبَّاسٍ، رضي الله عنهما، قال: كُنْتُ خَلْفَ النَّبِيِّ ﷺ، يَوْماً فَقَالَ: «يَا غُلامُ إِنِّي أُعَلِّمُكَ كَلِمَاتٍ: احْفَظِ اللهَ يَحْفَظْكَ، احْفَظِ اللهَ تَجِدْهُ تُجَاهَكَ، إِذَا سَأَلْتَ فَاسْأَلِ اللهَ، وَإِذَا اسْتَعَنْتَ فاسْتَعِنْ بِاللهِ، واعْلَمْ: أَنَّ الأُمَّةَ لو اجْتَمَعَتْ عَلَى أَنْ يَنْفَعُوكَ بِشَيْءٍ، لَمْ يَنْفَعُوكَ إِلا بِشيءٍ قَدْ كَتَبَهُ اللهُ لَكَ، وإِنِ اجْتَمَعُوا عَلَى أَنْ يَضُرُّوكَ بِشَيْءٍ؛ لَمْ يَضُرُّوكَ إِلا بِشيءٍ قَدْ كَتَبَهُ اللهُ عَلَيْكَ؛ رُفِعَتِ الأَقْلامُ، وَجَفَّتِ الصُّحُفُ» رواهُ التِّرمذيُّ وَقَالَ: حديثٌ حسنٌ

62. హాజత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకరోజు నేను (వాహనంపై) దైవప్రవక్త (సల్లం) వెనుక కూర్చొని ఉన్నాను. అప్పుడు ఆయన నన్నుద్దేశ్యించి ఇలా అన్నారు : "అబ్బాయీ! నేను నీకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్తాను. (వాటిని నీవు సదా గుర్తుంచుకో) - నీవు అల్లాహ్‌ను (అంటే ఆయన ఆదేశాలను) కాపాడు; ఆయన నిన్ను కాపాడతాడు. నీవు దేవుని (హక్కులను) గుర్తుంచుకో; ఆయన నీ ముందున్నట్లే గ్రహిస్తావు. (అంటే ఆయన రక్షణ, సహాయ సహకారాలు నీ వెన్నంటే ఉంటాయి.) నీవు అర్థించదలచుకున్నప్పుడు అల్లాహ్‌నే అర్థించు. నీవు సహాయం కోరాలనుకుంటే (సాధనాలు ఉపయోగించటంతోపాటు) అల్లాహ్‌నే సహాయం కోసం అర్థించు. జాగ్రత్త! లోకమంతా ఏకమై నీకు మేలు చేకూర్చాలనుకున్నా అల్లాహ్ నీకోసం వ్రాసిపెట్టిన దానికంటే ఎక్కువేమీ అది నీకు మేలు చేకూర్చజాలదు. ఒకవేళ నీకు కీడు తలపెట్టాలన్న

صحيحٌ. وفي روايةِ غَيْرِ التِّرمذيِّ: «احْفَظِ اللهَ تَجِدْهُ أَمَامَكَ، تَعَرَّفْ إلى اللهِ فِي الرَّخَاءِ يَعْرِفْكَ في الشِّدَّةِ، واعْلَمْ أَنَّ مَا أَخْطَأَكَ لَمْ يَكُنْ لِيُصِيبَكَ، وَمَا أَصَابَكَ لَمْ يَكُنْ لِيُخْطِئَكَ، واعْلَمْ أَنَّ النَّصْرَ مَعَ الصَّبْرِ، وأَنَّ الفَرَجَ مَعَ الْكَرْبِ، وأَنَّ مَعَ العُسْرِ يُسْراً».

ఉద్దేశ్యంతో ఏకమైనా కూడా అల్లాహ్ నీ కోసం వ్రాసి ఉంచిన దానికంటే ఎక్కువ నష్టమేమీ అది కలిగించ జాలదు. ఎందుకంటే కలములు పైకి లేపుకోబడ్డాయి. (అంటే విధివ్రాత రాయటం అయిపోయింది.) పత్రాల సిరా ఆరిపోయింది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' మరియు 'సహీహ్' గా పేర్కొన్నారు.)

తిర్మిజీగాక వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నీవు దేవుని (హక్కులను) గుర్తుంచుకో; నీవు ఆయన్ని నీ ముందు న్నట్లు గ్రహిస్తావు. ఆనంద ఘడియల్లో నువ్వు ఆయన్ని జ్ఞాపకముంచుకో. ఆపద సమయాల్లో ఆయన నిన్ను జ్ఞాపక ముంచుకుంటాడు. (అంటే నిన్ను ఆ కష్టాలనుండి గట్టెక్కిస్తాడు) నీ నుండి తప్పిపోయింది నీకు చేకూరేది కాదనీ, నీకు చేకూరింది నీ నుండి తప్పిపోయేది కాదని తెలుసుకో! ఇంకా ఈ విషయం కూడా తెలుసుకో! (దైవ) సహాయం సహనం వెంటే ఉంటుంది. కలిమితో పాటే లేమి ఉంటుంది. కష్టంతోపాటే సుఖం ఉంటుంది."

(ననె తిర్మిజీలోని "ప్రళయ సూచనలు" అధ్యాయంలోనూ, మున్నదె అహ్మద్‌లోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. దైవ నిర్ణయాన్ని మార్చే శక్తి, అధికారం ఎవరికీ లేదు.
2. ప్రపంచంలో ఎదురయ్యే ఏ ఇబ్బంది కూడా ఎల్లకాలం ఉండేది కాదు, దాని తరువాత సుఖశాంతులు వెల్లివిరుస్తాయి.

3. ఏదైనా వస్తువుని సాధించడం కోసం అల్లాహ్‌ను తప్ప మరొకరిని సహాయం అర్థించడం తగదు. ఒకవేళ అలా చేస్తే అది 'షిర్క్' అవుతుంది.

4. మనిషి గనక దేవుని హక్కులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తే దేవుడు కూడా తన దాసుణ్ణి ప్రత్యేకంగా కనిపెట్టుకొని ఉంటాడు. ఇతోధికంగా తోడ్పడుతూ ఉంటాడు.

٦٣ - الرَّابِعُ: عَنْ أَنَسٍ رضي الله عنه قال: إِنَّكُمْ لَتَعْمَلُونَ أَعْمَالًا هِيَ أَدَقُّ فِي أَعْيُنِكُمْ مِنَ الشَّعْرِ، كُنَّا نَعُدُّهَا عَلَى عَهْدِ رسولِ الله ﷺ مِنَ الْمُوبِقَاتِ» رواه البخاري. وقال: «الْمُوبِقَاتُ»: الْمُهْلِكَاتُ.

63. హజ్రత్ అనస్ (రజి) (తన కాలం నాటి ప్రజలను సంబోధిస్తూ) ఇలా అన్నారు: మీరు చేసే అనేక పనులు మీ కంటికి వెంట్రుక కన్నా సూక్ష్మమై నవిగా కనపడుతున్నాయేమో! (మీరు వాటిని అతి సామాన్యమైనవిగా కొట్టి పారేస్తున్నారు) కాని దైవప్రవక్త (సల్లం) కాలంలో వాటినే మేము అతి వినాశకర మైన పనులుగా భావించే వాళ్ళం. (బుఖారీ దీనిని ఉల్లేఖించి 'మూబిఖాత్' అంటే 'ప్రాణాంతక మైనవ'ని అన్నారు.)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైకవచనాల ప్రకరణంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

మనసులో దైవభీతి ఎక్కువగా ఉంటే మానవుడు దేవుని అవిధేయతకు పాల్పడటానికి జంకుతాడు. ఈ దైవభీతి అతనిలో లోపించిన కొద్దీ అతని మనసు పాపాలు చేయటానికి ధైర్యం పుంజుకుంటుంది. దైవప్రవక్త సహచరుల హృదయాల్లో దైవభక్తి చాలా ఎక్కువగా ఉండటం వల్ల వాళ్లు అతి సామాన్యమైన తప్పులు చేయటానికి కూడా భయపడేవారు. దైవప్రవక్త కాలానంతరం ఈ భయభక్తులు క్రమేపీ తగ్గుముఖం పట్టాయి. చివరికి అత్యంత వినాశకరమైన పాపాలను కూడా ప్రజలు తేలికైన పొరపాట్లుగా భావించడం మొదలు పెట్టారు. కాబట్టి దేవుని ఔన్నత్యాన్ని, ఆయన గొప్పదనాన్ని గురించి ఆలోచిస్తూ ఆయన పట్ల భయభక్తుల్ని మనసులో పెంపొందించుకోవటం ఎంతైనా అవసరం.

٦٤ - الْخَامِسُ: عَنْ أَبِي هُرَيْرَةَ، رضي الله عنه، عن النبيِّ ﷺ، قال: «إِنَّ الله تَعَالَى يَغَارُ، وَغَيْرَةُ الله تَعَالَى أَنْ يَأْتِيَ

64. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : అల్లాహ్‌కు (కూడా) రోషం వస్తుంది. మనిషి కొరకు నిషేధిం

الْمَرْءُ مَا حَرَّمَ اللهُ عَلَيْهِ» متفقٌ عَلَيْهِ وَ«الغَيْرَةُ» بفتح الغين: وَأَصْلُهَا الأَنَفَةُ.

చిన పనికి అతడు ఒడిగట్టినప్పుడు ఆయనకు ఈ రోషం వస్తుంది.

(బుఖారీ - ముస్లిం)

గైరత్ 'గ'కు ఐకారం. అంటే అర్థం ఆత్మగౌరవం, పౌరుషం.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడింది.)

ముఖ్యాంశాలు

దేవుని నిషేధాజ్ఞల్ని, ఆయన విధించిన హద్దుల్ని అతిక్రమించటం ఆయన ఆగ్రహానికి కారణభూతమవుతుంది. కాబట్టి మనిషి దేవుని నిషేధాజ్ఞల్ని పాలిస్తూ, ఆయన విధించిన హద్దులకు కట్టుబడి ఉంటూ జీవితం గడపాలి. ఇందులోనే మనిషి ఇహపర సాఫల్యాలున్నాయి.

٦٥ ـ السَّادِسُ: عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يَقُولُ: «إِنَّ ثَلاثَةً مِنْ بَنِي إِسْرَائِيلَ: أَبْرَصَ، وَأَقْرَعَ، وَأَعْمَى، أَرَادَ اللهُ أَنْ يَبْتَلِيَهُمْ فَبَعَثَ إِلَيْهِمْ مَلَكاً، فَأَتَى الأَبْرَصَ فَقَالَ: أَيُّ شَيْءٍ أَحَبُّ إِلَيْكَ؟ قَالَ: لَوْنٌ حسنٌ، وَجِلْدٌ حَسَنٌ، وَيَذْهَبُ عنِّي الَّذي قَدْ قَذِرَني النَّاسُ؛ فَمَسَحَهُ فَذَهَبَ عَنْهُ قَذَرُهُ وَأُعْطِيَ لَوْناً حَسَناً. قَالَ: فَأَيُّ الْمَالِ أَحَبُّ إِلَيْكَ؟ قَالَ: الإِبِلُ ـ أَوْ قَالَ البَقَرُ؛ شَكَّ الرَّاوي ـ فَأُعْطِيَ نَاقَةً عُشَرَاءَ، فَقَالَ: بَارَكَ اللهُ لَكَ فِيهَا.

65. దైవప్రవక్త (సల్లం) ఈ వృత్తాంతాన్ని వివరిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: పూర్వకాలంలో ఇస్రాయీల్ జాతిలో బొల్లిరోగి, ఒక బట్టతలవాడు, ఒక అంధుడు ఉండేవారు. అల్లాహ్ ఆ ముగ్గురినీ పరీక్షించాలని భావించి వారి దగ్గరికి ఒక దూతను పంపాడు. ఆ దైవదూత (మానవ రూపంలో మొదట) బొల్లిరోగి దగ్గరికి వెళ్ళి "నీకు అన్నింటి కన్నా యిష్టమైనది ఏది?" అని అడిగాడు. దానికి బొల్లిరోగి "మంచి రంగు, అందమైన దేహం అంటే నాకు చాలా యిష్టం. అంతేకాదు నాకున్న ఈ బొల్లి రోగం పోవాలి. దీని మూలంగానే జనం నన్ను అసహ్యించుకుంటున్నారు"

فَأَتَى الأَقْرَعَ فَقَالَ: أَيُّ شَيْءٍ أَحَبُّ إِلَيْكَ؟ قال: شَعْرٌ حَسَنٌ، وَيَذْهَبُ عَنِّي هٰذَا الذي قَذِرَني النَّاسُ؛ فَمَسَحَهُ فَذَهَبَ عَنْهُ، وَأُعْطِيَ شَعْراً حَسَناً. قال: فَأَيُّ المَالِ أَحَبُّ إِلَيْكَ؟ قَالَ: الْبَقَرُ، فَأُعْطِيَ بَقَرَةً حَامِلاً، وقَالَ: بَارَكَ اللهُ لَكَ فِيهَا.

అన్నాడు. ఆ దైవదూత అతని శరీరాన్ని తన చేత్తో స్పృశించాడు.

దైవదూత స్పృశించగానే (దేవుని మహిమతో) అతని అసహ్యకరమైన బొల్లిరోగం పోయి అతనికి అందమైన రంగు వచ్చింది. ఆ తరువాత దైవదూత అతన్ని "నీకు ఎలాంటి సంపదంటే ఎక్కువ యిష్టం?" అని అడిగాడు. దానికా వ్యక్తి "ఒంటెలు (లేక) ఆవులంటే యిష్టమని చెప్పాడు. (ఇక్కడ ఉల్లేఖకునికి సందేహం కలిగింది) అతని కోరిక ప్రకారం అతనికి ఎనిమిది పది నెలల సూడి ఒంటె ప్రసాదించబడింది. దైవదూత అతన్ని "అల్లాహ్ నీకు ఇందులో శుభాన్ని ప్రసాదించుగాక! అని ఆశీర్వదించి వెళ్ళిపోయాడు.

తరువాత ఆ దైవదూత బట్టతల వాడి దగ్గరికి వెళ్ళి "నీకు అన్నింటికన్నా యిష్ట మైంది ఏది?" అని అడిగాడు. దానికి బట్టతలవాడు, "నాకు అందమైన శిరోజా లంటే ఎంతో యిష్టం. అంతేకాదు, నా ఈ బట్టతల పోవాలి. దీన్ని చూసే ప్రజలు నన్ను అసహ్యించుకుం టున్నారు" అన్నాడు. దైవదూత తన చేత్తో అతని తల నిమిరాడు. దాంతో అతని బట్టతలపోయి (దేవుని మహిమతో) అతనికి అందమైన శిరోజాలు వచ్చాయి. "నీవు ఎలాంటి సంపదను బాగా

فَأَتَى الأَعْمَى فَقَالَ: أَيُّ شَيْءٍ أَحَبُّ إِلَيْكَ؟ قال: أَنْ يَرُدَّ اللهُ إِلَيَّ بَصَرِي فَأُبْصِرَ النَّاسَ، فَمَسَحَهُ فَرَدَّ اللهُ إِلَيْه بَصَرَهُ. قال: فَأَيُّ المَالِ أَحَبُّ إِلَيْكَ؟ قال: الغَنَمُ، فَأُعْطِيَ شَاةً وَالِداً. فَأَنْتَجَ هٰذَانِ وَوَلَّدَ هٰذَا، فَكَانَ لهٰذَا وَادٍ مِنَ الإِبِلِ، وَلهٰذَا وَادٍ مِنَ الْبَقَرِ، وَلِهٰذَا وَادٍ مِنَ الْغَنَمِ.

ثُمَّ إِنَّهُ أَتَى الأَبْرَصَ في صُورَتِهِ وَهَيْئَتِهِ، فَقَالَ: رَجُلٌ مِسْكِينٌ قَدِ انْقَطَعَتْ

యిష్టపడతావు?" అని దైవదూత తిరిగి ఆ బట్టతలవాడిని అడిగాడు. "ఆవు లంటే నాకు మహా యిష్టం" అని చెప్పా డతను. అతను కోరినట్లే అతనికి ఒక సూడి ఆవు ప్రసాదించబడింది. "నీకు ఈ ఆవులో శుభం కల్గుగాక!" అంటూ దైవదూత ఆశీర్వదించి వెళ్ళిపోయాడు.

ఆ తరువాత దైవదూత అంధుడి దగ్గరికి వెళ్ళాడు. అతన్ని "నీకు అన్నిటికన్నా బాగా యిష్టమైన వస్తువు ఏది?" అని అడిగాడు. దానికి అంధుడు "అల్లాహ్ నాకు తిరిగి దృష్టిని ప్రసాదించాలి, దాంతో నేను ప్రజల్ని చూడగలగాలి" అంటూ తన కోరికను వ్యక్తపరిచాడు. దైవదూత అతనిపై చేయి తిప్పాడు. దాంతో దేవుడు ఆ అంధునికి తిరిగి దృష్టిని ప్రసాదించాడు. తరువాత దైవదూత అతన్ని, "నువ్వు అన్నింటికన్నా బాగా ఇష్టపడే జీవన సామగ్రి ఏమిటో చెప్పు" అని అడిగాడు. దానికతను "నాకు మేకలంటే మహా యిష్టం" అన్నాడు. అతని కోరిక ప్రకారం అతనికి ఒక సూడి మేకను అనుగ్రహించడం జరిగింది. ముందు పేర్కొనబడిన యిద్దరి (బొల్లిరోగి, బట్టతలవాడి) దగ్గరా రెండు రకాల పశువుల (ఒంటెలు మరియు ఆవుల) సంతతి బాగా పెరిగింది. అంధుడి మేక కూడా పిల్లల్ని

بِيَ الْحِبَالُ في سَفَرِي، فَلا بَلاغَ لِيَ الْيَوْمَ إِلَّا بِاللهِ ثُمَّ بِكَ، أَسْأَلُكَ بِالَّذِي أَعْطَاكَ اللَّوْنَ الْحَسَنَ وَالْجِلْدَ الحَسَنَ وَالْمَالَ، بَعِيراً أَتَبَلَّغُ بِهِ في سَفَرِي، فقالَ: الحُقُوقُ كَثِيرَةٌ. فقالَ: كَأَنِّي أَعْرِفُكَ، أَلَمْ تَكُنْ أَبْرَصَ يَقْذُرُكَ النَّاسُ فَقِيراً فَأَعْطَاكَ اللهُ؟ فقالَ: إِنَّمَا وَرِثْتُ هٰذَا المالَ كَابِراً عَنْ كَابِر، فقالَ: إِنْ كُنْتَ كَاذِباً فَصَيَّرَكَ اللهُ إِلَى ما كُنْتَ.

ఈనింది. దాంతో బొల్లి రోగి వద్ద ఒక లోయనిండా ఒంటెలు, బట్టతలవాడి దగ్గర ఒక లోయనిండా ఆవులు, అంధుడి దగ్గర ఓ లోయనిండా మేకల మంద తయారయ్యాయి.

(కొంత కాలం గడిచింది.) తిరిగి దైవ దూత మునుపటిలాగే మనిషి రూపంలో (ఒకప్పటి) బొల్లిరోగి దగ్గరికి వెళ్ళి "అయ్యా! నేనొక పేదవాణ్ణి, ప్రయాణంలో నా సాధన సామగ్రి అంతా అయిపోయింది. ఈ రోజు దేవుడు, ఆ తరువాత నీవు సహాయం చేస్తే తప్ప నేను నా స్వగ్రామానికి చేరుకోలేను. అందుకే నీకు ఆకర్షణీయమైన రంగునూ, అందమైన శరీరాన్నీ ప్రసాదించిన ఆ దేవుడి పేరుతో అడుగుతున్నాను, నాకొక ఒంటెను దానం చెయ్యి. దానితో నేను నా స్వగ్రామానికి చేరుకుంటాను" అని అడిగాడు. దానికి ఆ బొల్లిరోగి "నాపై బాధ్యతలు (ఖర్చులు) చాలా ఉన్నాయి. (కనుక నేను నీకు ఎలాంటి సహాయం చేయలేను)" అని తెగేసి చెప్పేశాడు. అప్పుడు దైవదూత "నిన్నెక్కడో చూసినట్టు గుర్తుకొస్తోంది. నీవు ఒకప్పుడు ఒంటిపై తెల్లమచ్చలుండే బొల్లిరోగివి కదూ?! అప్పుడు జనం నిన్ను చూసి అసహ్యంతో పారిపోయేవారు. అప్పుడు నీవు నిరుపేదగా ఉంటే దేవుడు

وَأَتَى الأَقْرَعَ في صُورَتِهِ وَهَيْئَتِهِ، فقالَ لَهُ مِثْلَ ما قَالَ لِهٰذَا، وَرَدَّ عَلَيْهِ مِثْلَ مَا رَدَّ هٰذَا، فقالَ: إِنْ كُنْتَ كَاذِباً فَصَيَّرَكَ اللهُ إِلَى مَا كُنْتَ. وَأَتَى الأَعْمَى في صُورَتِهِ وَهَيْئَتِهِ، فقالَ: رَجُلٌ مِسْكِينٌ وابْنُ سَبِيلٍ انْقَطَعَتْ بِيَ الْحِبَالُ في سَفَرِي، فَلا بَلاغَ لِيَ الْيَوْمَ إِلَّا باللهِ ثُمَّ بِكَ، أَسْأَلُكَ بالَّذي رَدَّ عَلَيْكَ بَصَرَكَ شَاةً أَتَبَلَّغُ بِهَا في سَفَرِي؟ فقالَ: قَدْ كُنْتُ أَعْمَى فَرَدَّ اللهُ إِلَيَّ بَصَرِي، فَخُذْ مَا شِئْتَ وَدَعْ مَا شِئْتَ، فَوَاللهِ مَا أَجْهَدُكَ الْيَوْمَ بِشَيْءٍ أَخَذْتَهُ للهِ عَزَّ وَجَلَّ. فقالَ: أَمْسِكْ مالَكَ فإِنَّمَا ابْتُلِيتُمْ، فَقَدْ رضِيَ اللهُ عنكَ، وَسَخِطَ عَلَى صَاحِبَيْكَ» متفقٌ عليه. وَ«النَّاقَةُ العُشَرَاءُ»

(దయతలచి) నీకు ఈ సంపదను ప్రసాదించాడు కదూ!?" అని గుర్తుచేశాడు. దానికి ఆ బొల్లిరోగి "ఈ సంపద అంతా నాకు నా తాతముత్తాతల నుండి వార సత్వంగా లభించింది" అన్నాడు. "నువ్వు అబద్ధం చెబుతున్నట్లయితే దేవుడు నిన్ను నీ పూర్వస్థితికి చేర్చుగాక!" అని దైవదూత అతణ్ణి శపించి వెళ్ళిపోయాడు.

తరువాత ఆ దూత క్రితం లాగే మానవ రూపంలో (ఒకప్పటి) బట్టతలవాడి దగ్గరికి వచ్చి, బొల్లి రోగిని అడిగినట్లే అతన్ని కూడా అడిగాడు. ఆ బట్టతల వాడు కూడా బొల్లిరోగి లాగానే సమాధానం ఇచ్చాడు. అందుకు దైవదూత "నీవు చెప్పేది అబద్ధమయితే అల్లాహ్ నిన్ను నీ పూర్వస్థితికి చేర్చు గాక!" అంటూ ఆ బట్టతలవాణ్ణి కూడా శపించి వెళ్ళిపోయాడు.

ఆ తరువాత దైవదూత క్రితంలాగే మానవాకారంలో (ఒకప్పటి) కళ్ళులేని కబోది దగ్గరికి వెళ్ళాడు. ఆ కబోదితో కూడా "నేనొక అభాగ్యుణ్ణి. బాటసారిని. ప్రయాణంలో నా సామగ్రి అంతా అయిపోయింది. ఈ రోజు నేను అల్లాహ్ తోడ్పాటు మరియు నీ ఆర్థిక సహాయం లేకుండా నా స్వస్థలానికి చేరుకోలేని పరిస్థితి వచ్చింది. అందుకే నేను నీకు

بِضم العينِ وفتح الشينِ وبالمدِّ: هِيَ الحامِلُ. قولُهُ: «أَنْتَجَ»، وفي روايةٍ: «فَنَتَجَ» معْنَاهُ: تَوَلَّى نِتَاجَهَا، وَالنَّاتِجُ لِلنَّاقَةِ كَالقَابِلَةِ للمَرْأَةِ. وقولُهُ: «وَلَّد هذا» هُوَ بِتَشْدِيدِ اللَّام: أَيْ: تَوَلَّى وِلَادَتَهَا، وهُوَ بمَعْنَى نَتَجَ في النَّاقَةِ. فالمُوَلِّدُ،

దృష్టిని ప్రసాదించిన దేవుడి పేరుతో ఒక మేక ఇవ్వమని అర్థిస్తున్నాను, దానివల్ల నేను నా ప్రయాణాన్ని కొనసాగించి గమ్యానికి చేరుకోగలుగుతాను" అని విన్నవించుకున్నాడు.

దానికి ఆ అంధుడు, "నిస్సందేహంగా ఒకప్పుడు నేను గుడ్డివాణ్ణి. అల్లాహ్ నాకు తిరిగి చూపుని ప్రసాదించాడు. (నీ ముందున్న ఈ మేకల మందలో నుంచి) నీకిష్టమైన మేకల్ని తీసుకుని మిగతావి వదలిపెట్టిపో. దైవసాక్షి! ఈ రోజు దేవుడి పేరుతో నీవు (నా సంపదలో) ఏది తీసుకున్నా నాకెలాంటి అభ్యంతరం ఉండద"న్నాడు. అది విని ఆ దైవ దూత"నీ సంపదను నువ్వే ఉంచుకో! వాస్తవానికి మిమ్మల్ని పరీక్షించటం జరిగింది (ఆ పరీక్షలో నీవు నెగ్గావు). కాబట్టి అల్లాహ్ నీ పట్ల ప్రసన్నుడయ్యాడు. (నీ సహచరులిద్దరూ విఫలురైనందువల్ల) అల్లాహ్ వారి పట్ల అప్రసన్నుడయ్యాడు" అని చెప్పి వెళ్ళిపోయాడు. (బుఖారీ - ముస్లిం)

"అన్నాఖతుల్ ఉషరాఅ" ఉత్వ సమేతంగా, 'ష'పై అకారం, 'ర' దీర్ఘంతో ఉచ్చరించబడుతుంది. సూడి ఒంటె అని అర్థం. 'అన్‌తజ' వేరొక ఉల్లేఖనం ప్రకారం 'ఫనతజ' అంటే ఆ వ్యక్తి దాని సంతతికి యజమాని అయ్యాడని అర్థం.

والنـاتِـجُ، والقَـابِلَـةُ بمَعْنًى؛ لٰكِـنْ هٰـذَا لِلْحَيَوَانِ وذاكَ لِغَيْرِهِ. وقولُهُ: «انْقَطَعَتْ بي الحِبالُ» هُوَ بالحاءِ المهملةِ والباءِ المـوحـدةِ: أَي الأَسْبَـابُ. وقـولـهُ: «لا أَجْهَدُكَ» معناه: لا أَشُقُّ عليكَ في رَدِّ شَيْءٍ تَأْخُذُهُ أَوْ تَطْلُبُهُ مِنْ مَالِي. وَفي رِوَايَةِ البُخَارِيِّ: «لا أَحْمَدُكَ» بالحاءِ المهملةِ والميم، ومعناهُ: لا أَحْمَدُكَ بِتَرْكِ شَيْءٍ تَحْتَاجُ إِلَيْه، كما قالُوا: لَيْسَ عَلَى طُولِ الحياةِ نَدَمٌ، أَيْ عَلَى فَوَاتِ طُولِهَا.

'నాతిజ్' అంటే ఒంటెను తన సంరక్షణలో ఈనింపజేసేవాడు. స్త్రీల ప్రసవాన్ని పర్యవేక్షించే (ఖాబిలా) మంత్రసానిలాగా అన్నమాట. 'వల్లద హాజా' (లక్రింద లవత్తు) అంటే మేక ఈనిన మేకపిల్లలకు యజమాని అయ్యాడని అర్థం. ఇంకా ఇది "నతజ ఫిన్నాఖా"కు సమానార్థమైన పదం. ఈ విధంగా 'మువల్లిద్' 'నాతిజ్' మరియు 'ఖాబిలా' లు సమానార్థాలు కలిగిన పదాలయ్యాయి. అయితే మొదటి పదాలు (మువల్లిద్, నాతిజ్) పశువులకు సంబంధించినవి కాగా, 'ఖాబిలా' అనే పదాన్ని మనుషుల కోసం ఉపయోగిస్తారు. 'హిబాల్' అంటే సాధన సామగ్రి (ప్రయాణ ఖర్చులు). 'లా అజ్‌హదుక' అంటే నీవు ఏది తీసుకున్నా, లేక నా సంపదలో ఏది కోరి తీసుకున్నా నేను దాన్ని నీ నుంచి లాక్కుని నిన్ను దుర్భరస్థితిలో పడవేయను అని అర్థం. బుఖారీలోని ఉల్లేఖనంలో 'లా అహ్మదుక' అని ఉంది. అంటే, నీవు నీకు అవసరమైన వస్తువుని నా దగ్గర నుండి తీసుకోకపోతే నేను నిన్ను పొగడను (నాకు నచ్చదు) అని అర్థం. ఇది "దీర్ఘాయుషుపై బాధపడటం లేదు" అన్న అరబ్బీ భాషకు చెందిన ఒక జాతీయాన్ని పోలి ఉంది. ఎందుకంటే దీనికి దీర్ఘాయుషు పొందలేకపోయానని బాధపడటం లేద'ని అసలు అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని 'ఏహిక అనాసక్తత' ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

సిరిసంపదల విస్తృతి కూడా మనిషికి ఒక పరీక్షేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అయితే మనిషి భోగభాగ్యాలు, సిరిసంపదలు కలిగివున్నప్పటికీ ఏమాత్రం మిడిసిపడకుండా దేవుని గొప్పదనాన్ని, తన వాస్తవికతను దృష్టిలో పెట్టుకొని జీవితం కొనసాగిస్తే అతను తప్పకుండా ఈ పరీక్షలో నెగ్గుకురాగలడు. అలాంటి వ్యక్తి దేవుడు తనకు ప్రసాదించిన ధనంలో కొంతభాగాన్ని సమాజంలోని నిరుపేదలు, అభాగ్య జీవుల కోసం ఖర్చుపెట్టి, అందులో ఆనందాన్నీ, మానసిక తృప్తినీ ఆస్వాదిస్తాడు. దైవం అనుగ్రహించిన వరాలకు ఆచరణాత్మకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. దీనికి విరుద్ధంగా సిరిసంపదలు వచ్చిపడినప్పుడు తలబిరుసుతనానికి లోనై అహంకారాన్ని ప్రదర్శించినవాడు ఇహలోకంలో దైవం పెట్టిన పరీక్షలో వైఫల్యాన్ని చవిచూడటమే గాకుండా పరలోకంలోనూ దైవాగ్రహానికి, నరక యాతనకు గురౌతాడు.

٦٦ ـ السَّابِعُ: عَنْ أَبِي يَعْلَى شَدَّادِ بْنِ أَوْسٍ رضي الله عنه، عن النبيِّ ﷺ قال: «اَلْكَيِّسُ مَنْ دَانَ نَفْسَهُ، وَعَمِلَ لِمَا بَعْدَ المَوْتِ، وَالْعَاجِزُ مَنْ أَتْبَعَ نَفْسَهُ هَوَاهَا، وَتَمَنَّى عَلَى اللهِ». رواه التِّرْمِذِيُّ وقال: حديثٌ حَسَنٌ.

قال التِّرْمذيُّ وَغَيْرُهُ مِنَ الْعُلَمَاءِ: مَعْنَى «دَانَ نَفْسَهُ»: حَاسَبَهَا.

66. హజ్రత్ అబూ యాలా షద్దాద్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "(నిత్యం) ఆత్మపరిశీలన చేసుకుంటున్న వాడు (మరోమాటలో చెప్పాలంటే, నిత్యం దైవం ముందు తన నిస్సహా యతను, అశక్తతను ఒప్పుకునేవాడు), ఇంకా మరణానంతర జీవితం కోసం సన్నాహాలు చేసుకునేవాడే వివేక వంతుడు. (దీనికి విరుద్ధంగా) తన మనోవాంఛలకు లొంగిపోయి, అల్లాహ్‌పై (గొప్ప) ఆశలు పెట్టుకొని కూర్చునేవాడు మూర్ఖుడు." (తిర్మిజీ దీనిని ఉల్లేఖించిన తరువాత 'హసన్'గా పేర్కొన్నారు.)

తిర్మిజీ తదితర పండితులు "దాన నఫ్సహూ" అంటే 'తన స్వయాన్ని

గురించి అవలోకనం చేసుకోవటం' అని అన్నారు.

(జామె తిర్మిజీలోని 'ప్రళయ' అధ్యాయములలో ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా ఆత్మ పరిశీలన, ఆచరణల ప్రాముఖ్యత వెల్లడౌతోంది. గాలిలో దీపం పెట్టి, పైవాడి మీదే భారమన్నట్టు, నేరాలపై నేరాలు చేస్తూ క్షమించేవాడు దేవుడున్నాడులే అంటూ బూటకపు విశ్వాసాన్ని ప్రదర్శిస్తే ప్రయోజనం ఉండదు. అల్లాహ్ సదాచరణకు బదులుగా పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. అంతేగాని ఆచరణతో నిమిత్తం లేని ఆశలకు, అభిలాషలకు ఆయన దృష్టిలో విలువ లేదు.

٦٧ ـ الثَّامِنُ: عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مِنْ حُسْنِ إِسْلامِ الْمَرْءِ تَرْكُهُ مَا لا يَعْنِيهِ» حديثٌ حسنٌ رواه التِّرْمذيُّ وَغَيْرُهُ.

67. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: "మనిషి నిష్ప్రయోజనకరమైన విషయాలను విడిచిపెట్టడం, అతని ఉత్తమ విధేయతకు నిదర్శనం." (అంటే అతడు మంచి ముస్లిం అనడానికి ప్రబల తార్కాణం). (తిర్మిజీ తదితరులు దీనిని ఉల్లేఖించారు.)

(సుననె తిర్మిజీలోని 'ఐహిక అనాసక్తత' అధ్యాయములలో ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ఈ హదీసుకు సాక్షిగా ఇతర హదీసులు ఉండటం వల్ల దీనిని దృఢమైనదిగా పేర్కొనడం జరిగింది. (ఫైజుల్ ఖదీర్ లిల్ మనావి, 6:12 మజ్మవుజ్జవాయిద్ 8 : 18)

ముఖ్యాంశాలు

ఎటువంటి ప్రయోజనం లేని వ్యర్థ విషయాలకు, చేష్టలకు దూరంగా ఉండాలనే దైనందిన జీవితానికి సంబంధించిన ఒక ముఖ్య సూత్రం ఈ హదీసులో వివరించబడింది. మనిషి గనక ఈ నియమాన్ని ఖచ్చితంగా, తప్పకుండా పాటిస్తే నిత్య జీవితంలో జరిగే ఎన్నో తప్పిదాల నుంచి, అవాంఛనీయ పరిస్థితుల నుంచి తన్ను తాను రక్షించుకోగలడు. అందుకే విద్వాంసులు ఈ నియమం ఇస్లాం ధర్మంలో నాల్గో భాగమని, మరికొంతమంది సగభాగమని, ఇంకా కొంతమంది ఇదే సంపూర్ణ ఇస్లాం అని ఉద్ఘాటించారు.

٦٨ ـ التَّاسِعُ: عَنْ عُمَرَ رضي الله عنه، عَنِ النَّبِيِّ ﷺ قال: «لا يُسْأَلُ الرَّجُلُ فِيمَ ضَرَبَ امْرَأَتَهُ» رواه أبو داود وغيره.

68. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా తెలియజేశారని హజ్రత్ ఉమర్ (రజి) ఉటంకించారు: "నీవు నీ భార్యను ఎందుకు కొట్టావని మనిషిని నిలదీయటం జరగదు." (అబూదావూద్, తదితరులు దీనిని ఉల్లేఖించారు.)

(సునన్ అబూదావూద్‌లోని 'వివాహ' ప్రకరణంలో ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు 'ఇబ్నెమాజా'లోనూ, 'ముస్నదె అహ్మద్'లోనూ వచ్చింది. ఈ హదీసు పరంపరలో 'దావూద్ బిన్ యజీద్ ఔది' అనే ఉల్లేఖకుడు ఉన్నాడు. హదీసువేత్తలు ఇతణ్ణి బలహీనకోవకు చెందిన హదీసు ఉల్లేఖకుడిగా గుర్తించారు. ఇతని గురువు అబ్దుర్రహ్మాన్ అల్ ముస్లి కూడా హదీసు విజ్ఞాన జగతిలో అపరిచితుడు. అల్లామా షైఖ్ అల్‌బానీ (రహ్మతుల్లై) కూడా 'ఇర్వావుల్ గలీల్' అనే గ్రంథంలో ఈ హదీసు పరంపరను బలహీనమైనదిగా ఖరారు చేశారు. ఈ హదీసు ప్రామాణికమైనది కాకపోవడం చేత ఇందులో వివరించబడిన విషయం కూడా సరైనది కాదు. భర్తలు అకారణంగా తమ భార్యల్ని కొట్టి వేధించడాన్ని, వారిపట్ల అనుచితంగా ప్రవర్తించడాన్ని ఇస్లాం ఎన్నటికీ సహించదు. భర్త తన భార్యను కారణమేదీ లేకుండానే కొట్టి హింసిస్తే ఇహలోకంలోనూ అతణ్ణి నిలదీసి అడగటం జరుగుతుంది. స్త్రీల పట్ల ఉత్తమ రీతిలో మెలగాలని ఇస్లాం నొక్కి వక్కాణిస్తోంది. కాబట్టి భర్త భార్యపై దౌర్జన్యానికి దిగి అధర్మంగా ఆమెను హింసించడం, ఆమె హక్కుల్ని కాలరాయటం చేస్తే దేవుని దృష్టిలో అతను నేరస్థుడిగా పరిగణించబడతాడు. ఆయన అతనిపట్ల పరలోకంలో చాలా కఠినంగా వ్యవహరిస్తాడు.

6వ అధ్యాయం

٦ - بَابٌ فِي التَّقْوَى

దైవభీతి

قال الله تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ﴾ [آل عمران: ١٠٢]، وقال تعالى: ﴿فَٱتَّقُواْ ٱللَّهَ مَا ٱسْتَطَعْتُمْ﴾ [التغابن: ١٦] وهذه الآية مبينة للمراد من الأولى. وقال الله تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوْلًا سَدِيدًا﴾ [الأحزاب: ٧٠] وَالآيَاتُ فِي الأَمْرِ بالتَّقْوَى كَثِيرَةٌ مَعْلُومَةٌ، وقال تعالى: ﴿وَمَن يَتَّقِ ٱللَّهَ يَجْعَل لَّهُۥ مَخْرَجًا ۝٢ وَيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ﴾ [الطلاق: ٢، ٣]، وقال تعالى: ﴿إِن تَتَّقُواْ ٱللَّهَ يَجْعَل لَّكُمْ فُرْقَانًا وَيُكَفِّرْ عَنكُمْ سَيِّـَٔاتِكُمْ وَيَغْفِرْ لَكُمْ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ﴾ [الأنفال: ٢٩] والآيَاتُ في الْبَاب كَثِيرَةٌ مَعْلُومَةٌ.

وَأَمَّا الأَحَادِيثُ:

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్‌కు ఏ విధంగా భయపడాలో, ఆ విధంగా భయపడండి." (ఆలి ఇమ్రాన్ : 102)

మరోచోట అల్లాహ్ సెలవిచ్చాడు : "మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి." (అత్ తగాబున్ : 16)

రెండో సూక్తి మొదటి సూక్తి అర్థాన్ని మరింత విపులీకరిస్తుంది. ఏ విధంగా భయపడాలో ఆ విధంగా అంటే మీకు సాధ్యమైనంతవరకు అని వివరిస్తుంది.

ఇంకొకచోట అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు: "విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. సూటిగా, సమంజసంగా మాట్లాడండి." (అల్ అహ్‌జాబ్ : 70)

దైవానికి భయపడుతూ ఉండాలని ఆదేశిస్తున్న సుప్రసిద్ధ సూక్తులు అనేకం ఉన్నాయి. ఇంకొక చోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "ఎవడు అల్లాహ్‌కు భయపడుతూ పనిచేస్తాడో అతనికి అల్లాహ్ కష్టాల నుండి గట్టెక్కే మార్గం చూపుతాడు. ఇంకా అతని ఊహకు కూడా అందనటువంటి మార్గం ద్వారా, అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు." (అత్ తలాఖ్ : 2,3)

మరోచోట అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు : "మీరు గనక భయభక్తులను అవలంబిస్తే, అల్లాహ్ మీకు (సత్యా సత్యాల మధ్య విచక్షణ పాటించే) గీటురాయిని ప్రసాదిస్తాడు. మీ నుండి మీ చెడులను దూరం చేస్తాడు. మీ తప్పులను మన్నిస్తాడు. అల్లాహ్ అత్యధికంగా అనుగ్రహించే వాడు." (అన్‌ఫాల్ : 29)

ఈ అధ్యాయంలో దివ్యఖుర్‌ఆన్ సూక్తులు చాలా ఉన్నాయి. ఇప్పుడు ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు క్రింద పేర్కొనబడ్డాయి-

٦٩ ـ فَالأَوَّلُ: عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قال: قِيلَ: يا رسولَ اللهِ مَنْ أَكْرَمُ النَّاسِ؟ قال: «أَتْقَاهُمْ». فقَالُوا: لَيْسَ عَنْ هٰذَا نَسْأَلُكَ، قَالَ: «فَيُوسُفُ نَبِيُّ اللهِ ابْنُ نَبِيِّ اللهِ ابْنِ نَبِيِّ اللهِ ابْنِ خَلِيلِ اللهِ» قَالوا: لَيْسَ عَنْ هٰذَا نَسْأَلُكَ، قال: «فَعَنْ مَعَادِنِ العَرَبِ تَسْأَلُونِي؟ خِيَارُهُمْ في الجَاهِلِيَّةِ خِيَارُهُمْ في الإِسْلامِ إِذَا فَقُهُوا» متفقٌ عليه. و«فَقُهُوا» بِضَمِّ الْقَافِ عَلَى الْمَشْهُورِ، وحُكِيَ كَسْرُهَا، أَيْ: عَلِمُوا أَحْكَامَ الشَّرْعِ.

69. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్తను "ప్రజల్లో అందరి కన్నా ఆదరణీయుడు ఎవడు?" అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఆయన "వారిలో అందరికన్నా ఎక్కువగా దైవానికి భయపడుతూ ఉండేవాడు" అని సమాధానమిచ్చారు. అప్పుడు సహచరులు "ఓ దైవప్రవక్తా! మేమడుగుతున్నది దాని గురించి కాదు" అని విన్న వించుకున్నారు. అందుకు ఆయన "అలాగైతే యూసుఫ్ (అలైహి) (అందరికన్నా శ్రేష్ఠులు). ఎందుకంటే ఆయన స్వయంగా ఒక దైవప్రవక్త. ఇంకా ఆయన తండ్రి, తాత కూడా దైవప్రవక్తలే. ముత్తాత కూడా దైవప్రవక్తే. అంతేకాదు ఆయన దేవుని స్నేహితుడు కూడాను" అని అన్నారు. సహచరులు మళ్ళీ "మేమడుగుతున్నది దీని గురించి కూడా కాదు" అన్నారు. అందుకు ఆయన "మరి మీరు నన్ను అరబ్బు వంశాల గురించి అడుగుతున్నారా ఏమిటి?"

(అలాగయితే వినండి!) అజ్ఞాన కాలంలో శ్రేష్ఠులుగా భావించ బడిన వారు ఇస్లాం వచ్చిన తరువాత కూడా శ్రేష్ఠులుగానే ఉంటారు. (అంటే ఇస్లాం వ్యక్తుల ప్రాపంచిక పరువు ప్రతిష్ఠల్లో, అంతస్థుల్లో లోటు రానీయదు). కాకపోతే వారు ధర్మాన్ని అర్థం చేసుకునేవారై ఉండాలి."

(బుఖారీ - ముస్లిం)

'ఫఖుహూ' విస్తృత ప్రచారంలో 'ఖ'కు ఉకారం ఉన్నప్పటికీ ఇకారంతో కూడా చదవటం జరిగింది. ఈ పదానికి "వారు షరీఅత్ ఆదేశాలు తెలుసుకోవాలి" అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని మహిమోన్నతల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడింది.)

ముఖ్యాంశాలు

ఇస్లాం ప్రభవనానికి పూర్వం ప్రాపంచికంగా గౌరవప్రతిష్ఠలు, వంశ విశిష్ఠతలను కలిగివున్న తెగలు, సమాజాల హోదాను, గొప్పదనాన్ని ఇస్లాం తరువాత కూడా ఉపేక్షించలేదన్న దానికి ఈ హదీసు ప్రబల తార్కాణం. ఇస్లాం రాకకు మునుపు కూడా కొన్ని అరబ్బు తెగలు దాతృత్వం, శూరత్వం, సత్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడటం వంటి విషయాల్లో పేరు గడించాయి. అయితే ఇస్లాం వీటితోపాటు ధర్మావగాహన, ధర్మబద్ధమైన ఆచరణ అవసరమన్న నియమం పెట్టి వారి శక్తిసామర్థ్యాలను, ఆత్మగౌరవం, అంకిత భావాలవంటి ఉత్తమ గుణాల దిశను ధర్మం వైపుకు మళ్ళించింది. అంతకు ముందు వారి శక్తి సామర్థ్యాలు దైవ తిరస్కార మార్గంలో వినియోగించబడేవి. కాని ఇస్లాం వచ్చిన తరువాత అవి దైవధర్మ ఔన్నత్యం కోసం అంకితమయ్యాయి.

٧٠ ـ النَّـانِـي: عَـنْ أَبـي سَعِـيدٍ الْخُدْرِيِّ رضي الله عنه، عن النبيِّ ﷺ قال: «إِنَّ الدُّنْيَا حُلْوَةٌ خَضِرَةٌ، وَإِنَّ اللهَ مُسْتَخْلِفُكُمْ فِيهَا فَيَنْظُرَ كَيْفَ تَعْمَلُونَ، فَاتَّقُوا الدُّنْيَا وَاتَّقُوا النِّسَاءَ؛ فَإِنَّ أَوَّلَ فِتْنَةِ

70. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : నిస్సందేహంగా ప్రపంచం రమణీయంగా, మనోహరంగా కనబడుతుంది. అల్లాహ్ మిమ్మల్ని ఈ

بَنِي إِسْرَائِيلَ كَانَتْ فِي النِّسَاءِ» رواه مسلم.

ప్రపంచానికి నాయకులుగా చేసి మీరు బాధ్యతల్ని ఎలా నెరవేరుస్తారో పరీక్షిస్తాడు. కాబట్టి (మీరు ఈ పరీక్షలో నెగ్గాలనుకుంటే) ప్రపంచానికి (మోసపోకుండా) జాగ్రత్తగా ఉండండి. స్త్రీల (వల్ల ఉత్పన్నమయ్యే ఉపద్రవాల)కు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇస్రాయీల్ సంతతివారు మొట్ట మొదటిసారిగా స్త్రీల విషయంలోనే పరీక్షకు గురయ్యారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పండ్లు తినడానికి కమ్మగా మధురంగా ఉండి పైకి మనోహరంగా నిగనిగలాడుతూ కనిపించినట్లే ప్రపంచంలోని ప్రతి వస్తువూ మనిషికి అందంగా, ఆకర్షణీయంగా కనిపించి అతణ్ణి మంత్రముగ్ధుణ్ణి చేస్తుంది. అలాంటి మనోహర వస్తువుల కోవకు చెందినదే స్త్రీ కూడాను. స్త్రీలు సృష్టించే ఉపద్రవాలు, వారి పన్నాగాలు చాలా భయంకరంగా ఉంటాయి. కనుక మానవులు ప్రపంచంలోని అందమైన వస్తువుల పై పై ఆకర్షణకు మోసపోకుండా ఆంతరంగిక సౌందర్యానికి, గుణవిశేషాలకు ప్రాధాన్యతనివ్వాలి. షరీఅత్ ఆదేశాలను లక్ష్యపెట్టకుండా ప్రాపంచిక ఆకర్షణలకు, స్త్రీ వ్యామోహానికి లోనైనవాడు ఇహపరాల్లోనూ పెద్ద నష్టానికి గురవుతాడనీ, ఇందుకు విరుద్ధంగా షరీఅత్ సూచించిన విధానం ప్రకారం ప్రాపంచిక వస్తువుల నుండి తగు రీతిలో ప్రయోజనం పొందేవాడు వాటి ఇంద్రజాలానికి మోసపోకుండా సురక్షితంగా ఉంటాడనీ ఈ హదీసు బోధపరుస్తోంది.

٧١ ـ الثَّالِثُ: عَنِ ابْنِ مَسْعُودٍ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْهُدَى وَالتُّقَى وَالْعَفَافَ وَالْغِنَى» رواه مسلم.

71. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా వేడుకునేవారని హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) తెలియజేశారు : "ఓ దేవా! నేను నీ నుండి సన్మార్గాన్ని, భయభక్తులను, సౌశీల్యాన్ని, (ప్రజలపట్ల) నిరపేక్షతా భావాన్ని అర్థిస్తున్నాను." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని దైవధ్యాన ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో పేర్కొనబడిన దైవప్రవక్త గారి వేడుకోలు వచనాలలో ముందుగా

సన్మార్గాన్ని (హిదాయత్‌ను) ప్రసాదించమని కోరుకోవటం జరిగింది. అంటే జీవితంలో అడుగడుగునా దైవం తనకు సద్బుద్ధిని ప్రసాదించి సన్మార్గంపై ముందుకు నడిపించాలనీ, ఆ సన్మార్గంపైనే నిలకడగా ఉండేటట్లు చేయాలని అర్థం. తఖ్వా అంటే దైవం పట్ల భయభక్తుల్ని కలిగివుండటం. ఏదైనా మంచిపని చేయాలన్నా, ఏదైనా చెడుపనికి దూరంగా ఉండాలన్నా అంతర్గతంగా ప్రేరణవారణ భావాలతో మనిషికి ఈ దైవభీతే మార్గదర్శకత్వం వహిస్తుంది. సౌశీల్యం (ఇఫాఫ్) అంటే అల్లాహ్ నిషేధించిన విషయాల జోలికి పోకుండా ఉండటం. 'గినా' (నిరపేక్షాభావం) 'ఫఖ్ర్' (ఆపేక్ష)కు వ్యతిరేకపదం. అంటే మనసులోని నిరపేక్షాభావం. ప్రజలపట్ల, ప్రజల సొమ్ము పట్ల నిరపేక్షులుగా ఉండటమన్నమాట. అత్యంత సమగ్రమైన, భావగర్భితమైన ఈ వేడుకోలు వచనాలతో దేవుణ్ణి ప్రార్థిస్తే దేవుడు తప్పకుండా మేలుచేస్తాడు.

٧٢ ـ الرَّابِعُ: عَنْ أَبِي طَرِيفٍ عَدِيِّ بْنِ حَاتِمٍ الطَّائِيِّ رضي الله عنه قال: سَمِعْتُ رسول الله ﷺ يَقُولُ: «مَنْ حَلَفَ عَلَى يَمِينٍ ثُمَّ رَأَى أَتْقَى لله مِنْهَا فَلْيَأْتِ التَّقْوَى» رواه مسلم.

72. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ తరీఫ్ అదీ బిన్ హాతిం తాయి (రజి) తెలియజేశారు: 'ఎవరికైనా ఏదైనా విషయమై ప్రమాణం చేసిన తరువాత, దైవభక్తిపరంగా అంతకన్నా మెరుగైన విషయం కనబడితే అప్పుడు ఆ దైవ భక్తితో కూడిన విషయాన్నే అతను ఆచరించాలి." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రమాణాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్థూలంగా ఈ హదీసులో మనిషి ఎల్లప్పుడూ దైవం పట్ల భయభక్తుల్ని కల్గివుండాలని నొక్కి వక్కాణించబడింది. ఆఖరికి ఎవరైనా తాను దైవ అవిధేయతకు పాల్పడతానని ప్రమాణం చేస్తే అటువంటప్పుడు తప్పనిసరిగా ఆ వ్యక్తి తన తప్పుడు ప్రమాణాన్ని భంగం చేసుకొని పరిహారాన్ని చెల్లించాలి. అంతేగాని నిజంగానే దైవ అవిధేయతకు, దైవభీతికి వ్యతిరేకమైన చర్యలకు పాల్పడకూడదు.

٧٣ ـ الْخَامِسُ: عَنْ أَبِي أُمَامَةَ صُدَيِّ بْنِ عَجْلانَ الْبَاهِلِيِّ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ الله ﷺ يَخْطُبُ فِي حَجَّةِ الْوَدَاعِ فَقَالَ: «اتَّقُوا اللهَ، وَصَلُّوا خَمْسَكُمْ، وَصُومُوا شَهْرَكُمْ، وَأَدُّوا زَكَاةَ

73. దైవప్రవక్త (సల్లం) తన అంతిమ కాబా యాత్ర (హజ్జతుల్ విదా) సందర్భంగా ప్రసంగిస్తూ ఇలా అన్నారని హాజ్రత్ అబూ ఉమామ సుద్దై బిన్ అజ్లాన అల్ బాహ్లి (రజి) తెలియజేశారు: "అల్లాహ్‌కు భయపడండి. మీ (పై

أَمْوَالِكُمْ، وَأَطِيعُوا أُمَرَاءَكُمْ، تَدْخُلُوا جَنَّةَ رَبِّكُمْ» رواه التِّرمذيُّ، في آخر كتَابِ الصَّلاة وَقال: حديثٌ حسنٌ صحيح.

విధించబడిన) ఐదు పూటల నమాజులు చేస్తూ ఉండండి. మీ (రమజాన్) నెలలో ఉపవాసాలు పాటించండి. మీ సంపదల లోనుండి జకాత్ దానాన్ని చెల్లించండి. మీ పైఅధికారులకు విధేయత చూపండి. ఇలా చేస్తే మీరు మీ ప్రభువు స్వర్గంలోకి ప్రవేశిస్తారు." (తిర్మిజీ దీనిని నమాజు ప్రకరణం చివర్లో ఉల్లేఖించారు. ఇంకా దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని నమాజు అధ్యాయములలో ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో 'హజ్జతుల్ విదా' (అంతిమ హజ్) అనే పదం వచ్చింది. అసలు 'విదా' అనేది 'తౌదీ' అనే పదం నుండి వచ్చింది. 'తౌదీ' అంటే వీడ్కోలు చెప్పడం. దైవప్రవక్త (సల్లం) తన జీవితంలో ఆఖరిసారిగా చేసిన కాబా యాత్రను 'హజ్జతుల్ విదా'గా వ్యవహరిస్తారు. ఒకవిధంగా దైవప్రవక్త (సల్లం) ఈ యాత్ర సందర్భంగానే ప్రజలందరికీ వీడ్కోలు పలికారు. అందుకే దీనికి 'హజ్జతుల్ విదా' (వీడ్కోలు హజ్) అనే పేరు వచ్చింది.

2. విశ్వాసులు తమ పైఅధికారులకు, నాయకులకు విధేయత చూపాలని కూడా ఈ హదీసులో నొక్కిచెప్పబడింది. అయితే వారు దైవాదేశాలకు విరుద్ధంగా ఆజ్ఞలు జారీ చేస్తూ బాహాటంగా దైవతిరస్కార ధోరణిని అవలంబిస్తున్నపక్షంలో విశ్వాసులు అటువంటి అధికారులకు విధేయత కనబరచాలన్న నియమం లేదు.

7వ అధ్యాయం

٧ - بَابُ فِي الْيَقِينِ وَالتَّوَكُّلِ

దృఢ నమ్మకం, దైవాన్నే నమ్ముకోవటం

قال الله تعالى: ﴿وَلَمَّا رَءَا ٱلْمُؤْمِنُونَ ٱلْأَحْزَابَ قَالُوا۟ هَٰذَا مَا وَعَدَنَا ٱللَّهُ وَرَسُولُهُۥ وَصَدَقَ ٱللَّهُ وَرَسُولُهُۥ ۖ وَمَا زَادَهُمْ إِلَّآ إِيمَٰنًا وَتَسْلِيمًا﴾ [الأحزاب: ٢٢]، وقال تعالى: ﴿ٱلَّذِينَ قَالَ لَهُمُ ٱلنَّاسُ إِنَّ ٱلنَّاسَ قَدْ جَمَعُوا۟ لَكُمْ فَٱخْشَوْهُمْ فَزَادَهُمْ إِيمَٰنًا وَقَالُوا۟ حَسْبُنَا ٱللَّهُ وَنِعْمَ ٱلْوَكِيلُ ﴿١٧٣﴾ فَٱنقَلَبُوا۟ بِنِعْمَةٍ مِّنَ ٱللَّهِ وَفَضْلٍ لَّمْ يَمْسَسْهُمْ سُوٓءٌ ۚ وَٱتَّبَعُوا۟ رِضْوَٰنَ ٱللَّهِ ۗ وَٱللَّهُ ذُو فَضْلٍ عَظِيمٍ﴾ [آل عمران: ١٧٣، ١٧٤]، وقال تعالى: ﴿وَتَوَكَّلْ عَلَى ٱلْحَىِّ ٱلَّذِى لَا يَمُوتُ﴾ [الفرقان: ٥٨]، وقال تعالى: ﴿وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ﴾ [إبراهيم: ١١]، وقال تعالى: ﴿فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى ٱللَّهِ﴾ [آل عمران: ١٥٩]،

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "విశ్వాసులు (దైవతిరస్కారుల) సైన్యాలను చూసినప్పుడు ఇలా పలికారు: "అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త మనకు వాగ్దానం చేసిన విషయం ఇదే. అల్లాహ్, ఆయన ప్రవక్త నిజమే పలికారు." ఈ సంఘటన వారి విశ్వాసాన్ని, వారి ఆత్మ సమర్పణనూ మరింత అధికం చేసింది.

(అల్ అహ్‌జాబ్ : 22)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "ప్రజలు వారితో (అంటే విశ్వాసులతో) "మీకు వ్యతిరేకంగా పెద్ద సైన్యాలు మోహరించి ఉన్నాయి. వాటికి భయపడండి" అని అన్నప్పుడు, దానిని విని వారి విశ్వాసం ద్విగుణీకృతమయింది. వారు ఇలా సమాధానం చెప్పారు : "మాకు అల్లాహ్ చాలు. అయనే శ్రేష్ఠుడైన కార్యసాధకుడు." చివరికి వారు అల్లాహ్ ప్రసాదించిన వరాలతో, అనుగ్రహంతో తిరిగి వచ్చారు. వారికి ఏ విధమైన హానీ కలగలేదు. ఇంకా వారికి అల్లాహ్ అభీష్టం ప్రకారం నడిచే మహాభాగ్యం కూడా లభించింది. అల్లాహ్ అపరిమితంగా అనుగ్రహించేవాడు.

(ఆలి ఇమ్రాన్ : 173)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ప్రవక్తా! సజీవుడూ, ఎన్నడూ మరణించని వాడూ అయిన దేవునిపై నమ్మకం ఉంచు."

(అల్ ఫుర్ఖాన్ : 58)

وَالآيَات في الأمْرِ بالتَّوَكُّلِ كَثِيرةٌ مَعْلُومَةٌ. وقال تعالى: ﴿ وَمَن يَتَوَكَّلْ عَلَى ٱللَّهِ فَهُوَ حَسْبُهُۥٓ ﴾ [الطلاق: ٣] أيْ: كَافِيهِ، وَقال تعالى: ﴿ إِنَّمَا ٱلْمُؤْمِنُونَ ٱلَّذِينَ إِذَا ذُكِرَ ٱللَّهُ وَجِلَتْ قُلُوبُهُمْ وَإِذَا تُلِيَتْ عَلَيْهِمْ ءَايَٰتُهُۥ زَادَتْهُمْ إِيمَٰنًا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴾ [الأنفال: ٢] وَالآيَات في فَضْلِ التَّوَكُّلِ كَثِيرَةٌ مَعْرُوفَةٌ.

వేరొకచోట పరమప్రభువు ఇలా అంటున్నాడు : "విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి." (ఇబ్రాహీం : 11)

మరొకచోట సెలవీయబడింది : "(ఓ ప్రవక్తా!) ఒక నిర్ణయాన్ని తీసుకొని దాన్ని అమలుపరచటానికి సంకల్పించినప్పుడు అల్లాహ్‌పై భారం వెయ్యి." (ఆలి ఇమ్రాన్ : 159)

"అల్లాహ్‌పై భారం మోపాలని ఆదేశించే సుప్రసిద్ధమైన వాక్యాలు (దివ్య ఖుర్‌ఆన్‌లో) అనేకం ఉన్నాయి. ఒకచోట అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు: "అల్లాహ్‌ను నమ్ముకున్నవానికి అల్లాహ్‌యే చాలు." (అత్ తలాఖ్: 3)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు: "నిజమైన విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావన విన్నంతనే భయంతో కంపిస్తాయి. వారి సమక్షంలో అల్లాహ్ ఆయతులు పారాయణం చేయబడినప్పుడు వారి విశ్వాసం పెరుగుతుంది. వారు తమ ప్రభువువట్ల నమ్మకం కలిగి ఉంటారు." (అల్ అన్‌ఫాల్ : 2)

దైవంపై నమ్మకం యొక్క విశిష్టతను తెలియజేసే సూక్తులు ఇంకా అనేకం ఉన్నాయి. ఇక ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు చూడండి -

وَأَمَّا الأَحَادِيثُ:

٧٤ ـ فَالأَوَّلُ: عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قال: قال رسولُ الله صلى الله عليه وعلى آله وسلم: «عُرِضَتْ عَلَيَّ الأُمَمُ، فَرَأَيْتُ النَّبِيَّ وَمَعَهُ الرُّهَيْطُ، وَالنَّبِيَّ وَمَعَهُ الرَّجُلُ والرَّجُلانِ، وَالنَّبِيَّ وَلَيسَ مَعَهُ

74. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా తెలియజేశారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉటంకించారు : నాకు పలు సమాజాలు చూపించబడ్డాయి. నేను వారిలో ఒక ప్రవక్తను చూశాను. ఆయన వెనుక కొంతమంది ఉన్నారు. మరొక ప్రవక్త వెనుక కేవలం ఒకరు లేక ఇద్దరు

أَحَدٌ إِذْ رُفِعَ لِي سَوَادٌ عَظِيمٌ فَظَنَنْتُ أَنَّهُمْ أُمَّتِي، فَقِيلَ لِي: هٰذَا مُوسَى وَقَوْمُهُ وَلٰكِنِ انْظُرْ إِلَى الأُفُقِ، فَنَظَرْتُ فإِذَا سَوَادٌ عَظِيمٌ فَقِيلَ لِي: انْظُرْ إِلَى الأُفُقِ الآخَرِ، فإِذَا سَوَادٌ عَظِيمٌ، فَقِيلَ لِي: هٰذِهِ أُمَّتُكَ، وَمَعَهُمْ سَبْعُونَ أَلْفاً يَدْخُلُونَ الجَنَّةَ بِغَيْرِ حِسَابٍ وَلا عَذَابٍ» ثُمَّ نَهَضَ فَدَخَلَ مَنْزِلَهُ، فَخَاضَ النَّاسُ في أُولٰئِكَ الَّذِينَ يَدْخُلُونَ الجَنَّةَ بِغَيْرِ حِسَابٍ وَلا عَذَابٍ، فَقَالَ بَعْضهُمْ: فَلَعَلَّهُم الَّذِينَ صَحِبُوا رسولَ الله ﷺ، وَقَالَ بَعْضهُمْ: فَلَعَلَّهُمُ الَّذِينَ وُلِدُوا في الإِسْلام، فَلَمْ يُشْرِكُوا بالله شَيْئاً - وَذَكَروا أَشْيَاءَ - فَخَرَجَ عَلَيْهِمْ رسولُ الله ﷺ فَقَالَ: «مَا الَّذي تَخُوضُونَ فِيهِ؟» فَأَخْبَرُوهُ فَقَالَ: «هُمُ الَّذِينَ لا يَرْقُونَ، وَلَا يَسْتَرْقُونَ وَلَا يَتَطَيَّرُونَ، وَعَلَى رَبِّهِمْ يَتَوَكَّلُونَ» فَقَامَ عُكَّاشَةُ بْنُ مِحْصَنٍ فَقَالَ: ادْعُ اللهَ أَنْ يَجْعَلَنِي مِنْهُمْ، فَقَالَ: «أَنْتَ مِنْهُمْ» ثُمَّ قَامَ رَجُلٌ آخَرُ فَقَالَ: ادْعُ اللهَ أَنْ يَجْعَلَنِي مِنْهُمْ، فقال: «سَبَقَكَ بِهَا عُكَّاشَةُ» متفقٌ عليه.

వ్యక్తులు మాత్రమే ఉన్నారు. అసలు ఒక్క మనిషి కూడా తన వెనుకలేని ప్రవక్తను కూడా నేను వారిలో చూశాను. ఇంతలోనే ఒక పెద్ద జనసమూహం నా ముందు కనిపించింది. అది నా అనుచర సమాజం కావచ్చని నేను భావించాను. కాని అది మూసా (అలైహి) మరియు ఆయన అనుచర సమాజమని నాకు తెలియజేయబడింది.

అటువైపు చూడమని నాతో ఎవరో అన్నారు. (నేను అటువైపు చూశాను.) అక్కడ (మరొక) పెద్ద సమూహం కనిపించింది. "ఈ జనసమూహం నీ అనుచర సమాజమే. వీరిలో డెబ్భైవేల మంది ఎలాంటి విచారణ జరగకుండానే, శిక్ష లేకుండానే స్వర్గంలోకి ప్రవేశిస్తారు" అని నాతో చెప్పబడింది.

దైవప్రవక్త (ఈ వృత్తాంతాన్ని వివరించిన తరువాత సమావేశం నుండి) లేచి తన కుటీరానికి వెళ్ళిపోయారు. సహచరులు మాత్రం ఎలాంటి లెక్కా, శిక్షా లేకుండా స్వర్గంలోకి ప్రవేశించే ఆ డెబ్భైవేల మంది ఎవరా! అని పరస్పరం చర్చించుకోసాగారు. కొంతమంది "బహుశా ఆ డెబ్భైవేలమంది దైవప్రవక్త సహచర్యాన్ని పొందినవారు కావచ్చు" అని అన్నారు. మరికొంతమంది "బహుశా వారు ఇస్లాం వచ్చిన తరువాత పుట్టి (ప్రాజ్ఞతలో) దేవునితో పాటు మరెవరినీ భాగస్వాము

«الرُّهَيْطُ» بِضَمِّ الرَّاءِ: تَصْغِيرُ رَهْطٍ، وَهُمْ دُونَ عَشَرَةِ أَنْفُسٍ. «والأُفُقُ»: النَّاحِيَةُ وَالْجَانِبُ. «وَعُكَّاشَةُ» بِضَمِّ الْعَيْنِ وَتَشْدِيدِ الكَافِ وَبِتَخْفِيفِهَا، وَالتَّشْدِيدُ أَفْصَحُ.

లుగా నిలబెట్టని (షిర్క్ చేయని) వారు కావచ్చు" అని అన్నారు.

ఆ విధంగా వాళ్ళు (తమకు తోచిన విధంగా) పలు రకాలుగా మాట్లాడు కున్నారు. అంతలోనే దైవప్రవక్త (సల్లం) మళ్లీ అక్కడికి విచ్చేశారు. ఆయన వారిని "మీరు ఏ విషయం గురించి మాట్లాడు కుంటున్నారు?" అని అడిగారు. సహచరులు (ఆయన పరోక్షంలో) మాట్లాడుకున్నదంతా వివరించారు. అప్పుడు ఆయన ఇలా వివరించారు: "వారు (విచారణ లేకుండా స్వర్గంలోకి ప్రవేశించేవారు) ఎవరంటే, తాము ఎన్నడూ మంత్రాలు చదివి ఊదటం, జాల విద్య చేయటం వంటివి చేయరు. ఇతరుల చేత కూడా చేయించరు, ఇంకా దుశ్శకునాలను పాటించరు. కేవలం తమ ప్రభువుపైనే నమ్మకం కలిగి ఉంటారు."

(ఈ మాటలు వినగానే) ఉక్కాషా (రజి) లేచి, "దైవప్రవక్తా! దేవుడు నన్ను కూడా వారిలో చేర్చాలని మీరు నా కోసం ప్రార్థించండి" అని విన్నవించుకున్నారు. దానికి దైవప్రవక్త (స) "నీవు కూడా వారిలో ఉంటావు" అని చెప్పారు. మరొక వ్యక్తి లేచి అల్లాహ్ నన్ను కూడా వారిలో చేర్చమని ప్రార్థించండని దైవ ప్రవక్తను కోరాడు. దానికి ఆయన "ఉక్కాషా ఈ విషయంలో నిన్ను మించి పోయాడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

'రుహైత్' 'ర'పై ఉకారం - ఇది రహ్తున్ అనే పదానికి న్యూనార్థము. పది కంటే తక్కువ సంఖ్యతోకూడిన నామవాచకాన్ని ఇది సూచిస్తుంది. 'ఉపుఖ్'కు దిగ్మండలం వైపు అనే అర్థాలు వస్తాయి. 'ఉక్కాషా' (ప్రవక్త సహచరుని పేరు) ఉకార సమేతంగా, 'క' క్రింద 'క' వత్తు. అయితే ఒత్తు లేకుండానైనా (ఉకాషా అని) చదవవచ్చు. కాని ఒత్తు పలకటమే ఖచ్చితమైనది.

(సహీహ్ బుఖారీలోని వైద్యప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కేవలం అల్లాహ్‌పైనే నమ్మకం కలిగివుండే విశ్వాసుల ప్రశస్తి వెల్లడౌతోంది. మస్నూన్ (హదీసుల్లో పేర్కొనబడిన) దుఆల ద్వారా ఊదటం, మంత్రించడం ధర్మసమ్మతమే అయినప్పటికీ వీటికి కూడా దూరంగా ఉండి ఒక్క అల్లాహ్‌పైనే మొక్కవోని విశ్వాసాన్ని కనబరిచేవారు, దుశ్శకునాలను, క్షుద్రశక్తులను నమ్మకుండా ఉండేవారి మహత్మ్యం కూడా ఈ హదీసు ద్వారా మనకు బోధపడుతోంది. హదీసులో వివరించబడిన వివిధ ప్రవక్తల అనుచర సమాజాల స్థితిగతులు దైవప్రవక్తకు కలలోగాని లేక మగత ఆవరించిన స్థితిలోగాని చూపబడి ఉంటాయి. లేకపోతే ఆయన దేవుని ఆహ్వానం మేరకు ఊర్ధ్వలోకాల పర్యటన (మేరాజ్) జరిపినప్పుడు వీటిని సందర్శించి ఉండవచ్చు. ఆయన చూసిన అనుచర సమాజాల్లోకెల్లా తన అనుచర సమాజమే అత్యధిక సంఖ్యలో ఉండటం గమనార్హం.

٧٥ ـ الثَّانِي: عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما أَيْضاً أَنَّ رسولَ الله ﷺ كَانَ يَقُولُ: «اللَّهُمَّ لَكَ أَسْلَمْتُ وَبِكَ آمَنْتُ، وَعَلَيْكَ تَوَكَّلْتُ، وإِلَيْكَ أَنَبْتُ، وَبِكَ خَاصَمْتُ. اللَّهُمَّ أَعُوذُ بِعِزَّتِكَ؛

75. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా వేడుకునేవారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు : "ఓ దేవా! నన్ను నేను నీకు సమర్పించుకున్నాను.నిన్నే విశ్వసించాను. నీపైనే భారం మోపాను. నీ వైపుకే మరలుతున్నాను. నీతోనే మొరపెట్టుకుంటున్నాను. దేవా! నీవు నన్ను సన్మార్గం నుండి తప్పించకుండా

لا إلٰهَ إلَّا أنتَ أنْ تُضِلَّنِي، أنْتَ الحَيُّ الَّذي لا يَمُوتُ، والْجِنُّ وَالإنْسُ يَمُوتُونَ» متفقٌ عليه. وَهٰذَا لَفْظُ مُسْلِمٍ وَاخْتَصَرَهُ البُخَارِيُّ.

ఉండేందుకు నీ ఆధిక్యత యొక్క శరణునే వేడుకుంటున్నాను. నీవు తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడు. నీవు మృత్యువంటూ లేని సజీవుడివి. నీవు తప్ప జిన్నాతులూ, మానవులందరూ కూడా మరణించేవారే. (బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం ముస్లింలో నివి. బుఖారీ దీనినే సంక్షిప్తంగా నకలు చేశారు.)

(సహీహ్ బుఖారీలోని, 'ఏకేశ్వరోపాసన' ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని 'దైవధ్యానం, ప్రార్థనల' ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

٧٦ ـ الثَّالِثُ: عَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عنهما أيضاً قال: «حَسْبُنَا اللهُ وَنِعْمَ الْوَكِيلُ، قَالَهَا إبْرَاهِيمُ ﷺ حِينَ أُلْقِيَ فِي النَّارِ، وَقَالَهَا مُحَمَّدٌ ﷺ حِينَ قَالُوا: إنَّ النَّاسَ قَدْ جَمَعُوا لَكُمْ فَاخْشَوْهُمْ فَزَادَهُمْ إيْمَاناً وَقَالُوا: حَسْبُنَا اللهُ وَنِعْمَ الوَكِيلُ» رواه البخاري. وفي روايةٍ له عن ابْنِ عَبَّاسٍ رضي الله عنهما قال: «كَانَ آخِرَ قَوْلِ إبْرَاهِيمَ ﷺ حِينَ أُلْقِيَ في النَّارِ: حَسْبِيَ اللهُ وَنِعْمَ الوَكِيلُ».

76. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ కథనం: "హస్బునల్లాహు వ నీమల్ వకీల్" (మాకు అల్లాహ్ చాలు. ఆయనే అత్యుత్తమ కార్యసాధకుడు). ఈ మాట హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) తనను (శత్రువులు) అగ్నిలో పడవేసినప్పుడు అన్నారు. దైవప్రవక్త (సల్లం)ను దైవ తిరస్కారులు (శత్రు సైన్యాల గురించి) భయపెట్టినప్పుడు ఆయన కూడా ఇదే మాట అన్నారు. (ఈ విషయాన్నే దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధంగా ధృవీకరించాడు): "ప్రజలు వారితో 'మీకు వ్యతిరేకంగా పెద్ద సైన్యాలు మోహరించి ఉన్నాయి, వాటికి భయపడండి' అని అన్నప్పుడు, దానిని విని వారి విశ్వాసం ద్విగుణీకృతమయింది. వారు ఇలా సమాధానమిచ్చారు: 'మాకు అల్లాహ్ చాలు. ఆయనే అత్యుత్తమ కార్యసాధకుడు." *(బుఖారీ)*

బుఖారీలోనే ఇబ్నె అబ్బాస్ గారి వేరొక ఉల్లేఖనం ఇలా ఉంది: ఇబ్రాహీం ప్రవక్తను అగ్నిలో పడవేసినప్పుడు ఆయన చివరగా పలికిన పలుకులు ఇవే.

"హస్బునల్లాహు వ నీమల్ వకీల్" అని.

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలో, ఆలి ఇమ్రాన్ సూరా వ్యాఖ్యానం క్రింద ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఎంతటి కఠోరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ దానునికి కేవలం దైవంపైనే నమ్మకం, విశ్వాసం ఉండాలని ఈ హదీసు బోధపరుస్తోంది. దైవప్రవక్తల విధానం కూడా ఇదే.

٧٧ ـ الرَّابِعُ: عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه، عن النبيِّ ﷺ قال: «يَدْخُلُ الجَنَّةَ أَقْوَامٌ أَفْئِدَتُهُمْ مِثْلُ أَفْئِدَةِ الطَّيرِ» رواه مسلم. قيلَ: مَعْنَاهُ مُتَوَكِّلُونَ، وَقِيلَ: قُلُوبُهُمْ رَقِيقَةٌ.

77. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: "పక్షుల మనసుల్లాంటి మనసు కలవారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు." *(ముస్లిం)*

కొంతమంది అభిప్రాయంలో ఈ మాటకు (పక్షుల మాదిరిగా దేవునిపై) నమ్మకం కలిగివుండేవారని అర్థం. మరి కొంతమంది వీరు మృదువైన మనసు కలవారని అన్నారు.

(సహీహ్ ముస్లింలోని స్వర్గ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా దైవంపై నమ్మకం, మనసులోని మృదుత్వం, మార్దవాల గొప్పదనం తెలుస్తోంది. పైగా ఈ రెండు విషయాలూ మనిషికి స్వర్గ ప్రవేశానికి అర్హతను సంపాదించిపెడతాయని కూడా చెప్పబడింది.
2. ఒక విశ్వాసి మనసులో ఉపాధి, ఆహారాల గురించి ఎక్కువ చింతన ఉండకూడదు. విశ్వాసుల మనసులు పక్షుల మనసుల్లాగా ఎల్లప్పుడూ దేవునిపై నమ్మకంతో నిండి

ఉండాలి. పక్షులు ఎన్నడూ తమ కోసం ఆహారాన్ని నిల్వచేసి ఉంచుకోవు. ప్రతి రోజూ ఉదయం ఆహారాన్ని వెతుక్కుంటూ వెళ్ళి సాయంత్రానికి పొట్టనింపుకొని గూటికి చేరుకుంటాయి. వేరొక హదీసులో ఈ విషయమే ఇంకా విపులంగా చెప్పబడింది. పక్షులు ఉదయం పూట తమ గూళ్ళనుండి బయలుదేరినప్పుడు ఖాళీ కడుపుతో వెళతాయి. కాని సాయంత్రానికి కడుపు నింపుకొని తిరిగి వస్తాయి.

٧٨ ـ الْخَامِسُ: عَنْ جَابِرٍ رضي الله عنه أَنَّهُ غَزَا مَعَ النَّبِيِّ ﷺ قِبَلَ نَجْدٍ، فَلَمَّا قَفَلَ رسولُ الله ﷺ قَفَلَ مَعَهُمْ، فَأَدْرَكَتْهُم الْقَائِلَةُ فِي وَادٍ كَثِيرِ الْعِضَاهِ، فَنَزَلَ رسولُ الله ﷺ، وَتَفَرَّقَ النَّاسُ يَسْتَظِلُّونَ بِالشَّجَرِ، وَنَزَلَ رسولُ الله ﷺ تَحْتَ سَمُرَةٍ، فَعَلَّقَ بِهَا سَيفَهُ، وَنِمْنَا نَوْمَةً، فَإِذَا رسولُ الله ﷺ يَدْعُونَا، وَإِذَا عِنْدَهُ أَعْرَابِيٌّ فَقَالَ: «إِنَّ هَذَا اخْتَرَطَ عَلَيَّ سَيْفِي وَأَنَا نَائِمٌ، فَاسْتَيْقَظْتُ وَهُوَ فِي يَدِهِ صَلْتاً، قَالَ: مَنْ يَمْنَعُكَ مِنِّي؟ قُلتُ: اللهُ ـ ثَلاثاً» وَلَمْ يُعَاقِبْهُ وَجَلَسَ. متفقٌ عليه. وفي روايةٍ: قَالَ جَابِرٌ: كُنَّا مَعَ رسولِ الله ﷺ

78. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం ఒకసారి ఆయన దైవప్రవక్త (సల్లం) వెంట నజ్ద్ ప్రాంతం వైపు దైవమార్గంలో యుద్ధం చేయడానికి వెళ్ళారు. దైవప్రవక్త (స) యుద్ధం నుండి తిరిగి వస్తుండగా ఈయన కూడా వెంట వస్తున్నారు. (దారిలో) ముళ్ళచెట్లతో దట్టంగా ఉన్న ఒక లోయగుండా మధ్యాహ్నం పూట వెళుతున్నప్పుడు ప్రవక్త సహచరులకు నిద్ర ముంచు కొచ్చినట్లు అనిపించింది. అందుచేత దైవప్రవక్త (సల్లం) (విశ్రాంతి తీసుకునేం దుకు) ఆ ప్రాంతంలో దిగారు. (ఆయనతో పాటు సహచరులు కూడా ఆగారు). వాళ్ళంతా చెట్లనీడలు వెతు క్కుంటూ వేర్వేరు చోట్లకు వెళ్ళి పోయారు. దైవప్రవక్త (సల్లం) ఒక తుమ్మ చెట్టు క్రింద దిగి, తన ఖడ్గాన్ని ఆ చెట్టుకు వ్రేలాడదీశారు. తరువాత మేమందరం కాసేపు నిద్రపోయాము. అకస్మాత్తుగా దైవప్రవక్త మమ్మల్ని కేకవేస్తున్నట్లు (వినిపించింది). (మేము అక్కడికి వెళ్ళి) చూస్తే ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గర కనిపిం చాడు. అప్పుడు ఆయన మమ్మల్ని

بِذَاتِ الرُّقَاعِ، فَإِذَا أَتَيْنَا عَلَى شَجَرَةٍ ظَلِيلَةٍ تَرَكْنَاهَا لرسولِ الله ﷺ، فَجَاءَ رَجُلٌ مِنَ الْمُشْرِكِينَ، وَسَيْفُ رسولِ الله ﷺ مُعَلَّقٌ بالشَّجَرَةِ، فَاخْتَرَطَهُ فَقَالَ: تَخَافُنِي؟ قَالَ: «لا»، قَالَ: فَمَنْ يَمْنَعُكَ مِنِّي؟ قَالَ: «الله». وَفي رواية أبي بكرٍ الإسماعِيلي في صحيحِهِ: قال: مَنْ يَمْنَعُكَ مِنِّي؟ قَالَ: «اللهُ»، قال: فَسَقَطَ السَّيْفُ مِنْ يَدِهِ،

ఉద్దేశించి, "ఈ వ్యక్తి నేను పడుకొని ఉండగా నాపై కత్తి దూశాడు. నేను కళ్ళు తెరిచి చూస్తే అతని చేతిలో ఒరనుండి దూసిన ఖడ్గం కనిపించింది. అతనలా ఖడ్గం పట్టుకొని "ఈ రోజు నానుండి నిన్నెవరు కాపాడతారు?" అనడిగాడు. దానికి నేను (ఎంతో ప్రశాంతంగా) "దేవుడు" అని జవాబి చ్చాను. (దైవ ప్రవక్త దేవుడు కాపాడతాడని మూడు సార్లు అన్నారు.) అయినా సరే ఆయన ఆ పల్లెవాసికి ఎలాంటి శిక్షా విధించ కుండా కూర్చున్నారు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : మేము జాతుర్రిఖా యుద్ధంలో దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాము. (ప్రయా ణంలో) దట్టంగా నీడ పరిచిన ఓ చెట్టు దగ్గరికి చేరుకోగానే మేము ఆ చెట్టుని దైవప్రవక్త (విశ్రాంతి) కోసం వదలి పెట్టాము. (ఆయన ఆ చెట్టుక్రింద పడుకొని ఉండగా) బహుదైవారాధకు డొకడు అక్కడికి వచ్చాడు. చెట్టుకు వ్రేలాడదీసివున్న దైవప్రవక్త ఖడ్గాన్ని ఆయనపైకి దూసి, "ఇప్పుడు నీవు నాకు భయపడుతు న్నావా?" అని అడిగాడు. దానికి ఆయన "లేదు" అన్నారు. తిరిగి ఆ వ్యక్తి "నా బారినుండి నిన్నెవరు కాపాడతారు?" అని (ఎకసెక్కంగా) అడిగాడు. అందుకు ఆయన 'అల్లాహ్' అని జవాబిచ్చారు.

فَأَخَذَ رسولُ الله ﷺ السَّيْفَ فَقَالَ: «مَنْ يَمْنَعُكَ مِنِّي؟»، فَقَالَ: كُنْ خَيْرَ آخِذٍ، فَقَالَ: «تَشْهَدُ أَنْ لا إِلٰه إِلَّا اللهُ، وَأَنِّي رسولُ الله؟» قال: لا، وَلٰكِنِّي أُعَاهِدُكَ أَنْ لا أُقَاتِلَكَ، وَلَا أَكُونَ مَعَ قَوم يُقَاتِلُونَكَ، فَخَلَّى سَبِيلَهُ، فَأَتَى أَصْحَابَهُ فَقَالَ: جِئْتُكُمْ مِنْ عِنْدِ خَيْرِ النَّاسِ. قَوْلُهُ: «فَقَلَ» أَيْ: رَجَعَ. وَ«الْعِضَاهُ»: الشَّجَرُ الَّذي لَهُ شَوْكٌ. وَ«السَّمُرَةُ» بفَتْحِ السِّينِ وَضَمِّ الْميم: الشَّجَرَةُ مِنَ الطَّلْحِ، وَهِيَ العِظَامُ مِنْ شَجَرِ الْعِضَاهِ. وَ«اخْتَرَطَ السَّيْفَ» أَيْ: سَلَّهُ وَهُوَ في يَدِهِ. «صَلْتاً» أَيْ: مَسْلُولًا، وَهُوَ بِفَتْحِ الصَّادِ وَضَمِّهَا.

'సహీహ్ అబూబక్ర్ ఇస్మాయీలీ'లో ఇంకా ఇలా ఉంది : ఆ వ్యక్తి, "నా నుంచి నిన్ను కాపాడేదెవరు?" అని ప్రశ్నించాడు. దానికి జవాబుగా ఆయన 'అల్లాహ్' అన్నారు. ఈ జవాబు వినగానే అతని చేతిలోని ఖడ్గం క్రిందపడి పోయింది. అప్పుడు దైవప్రవక్త ఆ కత్తిని తన చేతిలోకి తీసుకుని, "ఇప్పుడు నానుండి నిన్నెవరు కాపాడతారో చెప్పు?" అని ఎదురు ప్రశ్నించారు. దానికి అతడు "మీరు మంచి కోసమే కత్తి పట్టుకుంటారు" అని విన్నవించుకున్నాడు. అప్పుడు దైవప్రవక్త "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, నేను ఆయన ప్రవక్తనని నీవు సాక్ష్యం పలకటానికి సిద్ధంగా ఉన్నావా?" అనడిగారు. దానికి అతడు "లేను. అయితే నేను మీతో యుద్ధం చేయనని, మీతో యుద్ధం చేసేవారికి కూడా సహాయపడనని మాత్రం నేను మాటిస్తున్నాను" అన్నాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) అతడి దారిన అతణ్ణి పోనిచ్చారు. ఆ వ్యక్తి తన మిత్రుల వద్దకు వెళ్ళి "నేను ప్రజలందరిలోకీ ఉత్తముడైన వాని దగ్గర నుండి వస్తున్నాను" అని చెప్పుకున్నాడు.

'ఖఫల' అంటే తిరుగు ప్రయాణ మయ్యాడని అర్థం. 'ఇజాహున్' అంటే ముండ్లచెట్టు. 'సమురా' 'స'కు అకారం, 'మ'కు ఉకారం. అంటే చెట్టు. ఇది ముండ్ల చెట్లలో అన్నిటికన్నా పెద్ద రకము. 'ఇఖ్తరత' అంటే కత్తి

దూయటం. 'సల్‌తన్' 'స'కు అకారం మరియు ఉకారం (రెండు విధాలా చదువవచ్చు.) అంటే ఒరనుండి దూసిన కత్తి అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, యుద్ధాల ప్రకరణల్లోనూ సహీహ్ ముస్లింలోని 'మహిమోన్నతల' ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావించబడింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త (సల్లం)గారి మన్నింపుల వైఖరి, శత్రువులతోకూడా ఆయన సద్వర్తన, దేవునిపై ఆయనకున్న అచంచల విశ్వాసాలు వెల్లడౌతున్నాయి. యదార్థం ఏమిటంటే అల్లాహ్‌పై నమ్మకం కలిగివున్నవారికి ఆయన సహాయం తప్పకుండా అందుతుంది. ఈ హదీసులో దైవప్రవక్తను హతమార్చడానికి విఫలయత్నం చేసిన ఆ పల్లెటూరి వ్యక్తి తరువాత ఇస్లాం స్వీకరించాడు.

జాతుర్రిఖా యుద్ధం హి.శ. 6వ సంవత్సరంలో మండు వేసవికాలంలో జరిగింది. సూర్యుడు నిప్పులు చెరుగుతున్న ఎండల్లో కాళ్ళకు తొడుక్కోవటానికి చెప్పలు కూడా లేని కారణంగా ప్రవక్త సహచరులు కాళ్ళకు గుడ్డ పేలికలు, చింపిరి బట్టలు కట్టుకొని యుద్ధానికి బయలుదేరారు. అందుకే ఆ యుద్ధానికి జాతుర్రిఖా (చింపిరి గుడ్డల) యుద్ధం అనే పేరు వచ్చింది. అయితే మరికొంతమంది ఈ యుద్ధానికి ఆ పేరు రావటానికి ఇతరత్రా కారణాలున్నాయని అన్నారు.

٧٩ ـ السَّادِسُ: عَنْ عُمَرَ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «لَوْ أَنَّكُمْ تَتَوَكَّلُونَ عَلَى اللهِ حَقَّ تَوَكُّلِهِ لَرَزَقَكُمْ كَمَا يَرْزُقُ الطَّيْرَ، تَغْدُو خِمَاصاً وَتَرُوحُ بِطَاناً» رواه الترمذي، وقال: حديثٌ حسنٌ.

79. దైవప్రవక్త (సల్లం) ఉపదేశిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉమర్ (రజి) తెలియజేశారు : మీరు అల్లాహ్‌పై ఏ విధంగా నమ్మకముంచాలో ఆ విధంగా నమ్మకాన్ని కలిగివుంటే ఆయన పక్షులకు ఆహారాన్ని ప్రసాదించినట్లే మీకు కూడా ఉపాధిని ప్రసాదిస్తాడు. పక్షులు ఉదయం పూట ఆకలితో బయలుదేరి సాయంత్రానికి కడుపు నింపుకొని తిరిగి వస్తాయి.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా ఖరారు చేశారు.)

مَعْنَاهُ: تَذْهَبُ أَوَّلَ النَّهَارِ خِمَاصاً، أَيْ: ضَامِرَةَ الْبُطُونِ مِنَ الْجُوعِ، وَتَرْجِعُ آخِرَ النَّهَارِ بِطَاناً، أَيْ: مُمْتَلِئَةَ الْبُطُونِ.

ఉదయం పూట (పక్షులు) ఆకలితో బయలుదేరుతాయంటే అప్పుడు వాటి డొక్కలు లోపలికి పోయివుంటాయి. తిరిగి సాయంత్రానికి (గూటికి) మళ్ళీ నప్పుడు కడుపులు నిండి ఉంటాయి.

(సునన్ తిర్మిజీలో 'ఐహిక అనాసక్తత' అధ్యాయములు)

ముఖ్యాంశాలు

దైవంపై నమ్మకం కలిగి ఉండటమంటే అర్థం వనరులు, సాధన సంపత్తిపైనే పూర్తిగా ఆధారపడకుండా, అల్లాహ్ అభీష్టం ప్రకారమే ఈ పని జరుగుతుందన్న విశ్వాసాన్ని కలిగి ఉండటం. ఎందుకంటే అల్లాహ్ అభీష్టం లేనిదే ఈ సాధనాలేవీ పనిచేయలేవు. కాని అంతా దేవుడి మీదే భారం అని చెప్పి చేతులు ముడుచుకొని కూర్చోవటం కూడా దైవ విశ్వాసానికి విరుద్ధమే. ఎందుకంటే మనిషికి అతని కృషి ఫలితం లభిస్తుందని దేవుడు స్వయంగా ప్రకటించాడు. పక్షులు తమ గూళ్ళలో కూర్చొని ఉంటే వాటికీ ఆహారం దొరకదు. ఆహారం కోసం అన్వేషణ జరిపినప్పుడే వాటికైనా అల్లాహ్ ప్రసాదించేది!

٨٠ ـ السَّابِعُ: عَنْ أَبِي عِمَارَةَ الْبَرَاءِ بْنِ عَازِبٍ رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «يَا فُلانُ إِذَا أَوَيْتَ إِلَى فِرَاشِكَ فَقُلْ: اللَّهُمَّ أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَأَلْجَأْتُ ظَهْرِي إِلَيْكَ، رَغْبَةً وَرَهْبَةً إِلَيْكَ، لا مَلْجَأَ وَلا مَنْجَى مِنْكَ إِلَّا إِلَيْكَ،

80. హజ్రత్ అబూ ఇమారా బరా ఇబ్నె ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "ఓయీ! నీవు పడకపై మేను వాల్చినప్పుడు ఈ దుఆ పఠించు:

"అల్లాహుమ్మ అస్లమ్తు నఫ్సీ ఇలైక, వ వజ్జహ్తు వజ్హీ ఇలైక, వ ఫవ్వత్తు అమ్రీ ఇలైక, వ అల్జాతు జహ్రీ ఇలైక, రగ్బతన్ వ రహ్బతన్ ఇలైక, లా మల్జఅ వలా మన్జా మిన్క ఇల్లా ఇలైక, ఆమన్తు బికితాబికల్లజీ అన్జల్త, వ నబియ్యికల్లజీ అర్సల్త."

(దేవా! నేను నా స్వయాన్ని నీకు సమర్పించుకున్నాను. నా ముఖాన్ని నీ

آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ، وَنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ؛ فَإِنَّكَ إِنْ مِتَّ مِنْ لَيْلَتِكَ مِتَّ عَلَى الفِطْرَةِ، وَإِنْ أَصْبَحْتَ أَصَبْتَ خَيْراً» متفقٌ عليه. وفي روايةٍ في الصَّحيحين عَن الْبَرَاءِ قال: قال لِي رسول الله ﷺ: «إِذَا أَتَيْتَ مَضْجَعَكَ فَتَوَضَّأْ وُضُوءَكَ للصَّلاة، ثُمَّ اضْطَجِعْ عَلَى شِقِّكَ الأَيْمَنِ وَقُلْ ـ وذَكَرَ نَحْوَهُ، ثُمَّ قالَ ـ: وَاجْعَلْهُنَّ آخِرَ مَا تَقُولُ».

వైపుకు తిప్పుకున్నాను. నా వ్యవహారాలన్నీ నీకు అప్పగించాను. నిన్ను కోరుకుంటూ, నీ ఆగ్రహానికి భయపడుతూ నీ శరణుజొచ్చాను. నీవు ఆశ్రయమిస్తే తప్ప మరెక్కడా ఆశ్రయం లేదు. నీవు రక్షణ కల్పిస్తే తప్ప రక్షణ పొందటానికి మరోచోటు లేదు. నేను నీవు అవతరింప జేసిన గ్రంథాన్ని విశ్వసిం చాను. నీవు పంపిన ప్రవక్తను నమ్మాను.)

ఈ దుఆ పఠించి నీవు నిద్రపోయినప్పుడు రాత్రికి రాత్రే మరణం సంభవిస్తే, అప్పుడు నీవు సహజత్వం (ఇస్లాం ధర్మం)పై మరణించినట్లు పరిగణించబడతావు. ఒకవేళ తెల్లవారిన తరువాత బతికివుంటే అప్పుడు కూడా నీకు శుభం కలుగుతుంది.

(బుఖారీ - ముస్లిం)

ఉభయులూ (బుఖారీ - ముస్లిం) ఉల్లేఖించిన వేరొక హదీసులో హజ్రత్ బరా (రజి) గారి కథనం ఇలా ఉంది - దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు: నీవు నిద్రపోదలచినప్పుడు నమాజు కోసం చేసేవిధంగా వుజూ చెయ్యి. ఆ తరువాత (పడకపై) కుడివైపుకు తిరిగి పడుకొని ఈ వేడుకోలు వచనాలు పఠించు. (ఇంతకు ముందు ప్రస్తావించబడిన వాక్యాలు చెప్పారు.) ఆ తరువాత ఆయన "ఈ దుఆ వచనాలు (నీవు పడుకోవటానికి ముందు) ఆఖరి పలుకులు కావాలి. (ఆ తరువాత నీవు

ప్రాపంచికమైన ఏ మాటా మాట్లాడ కూడదు)" అని ఉపదేశించారు.

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

రాత్రిపూట నిద్రకు ఉపక్రమించే ముందు వుజూ చేసి పడుకోవటం ఉత్తమం. అదేవిధంగా హదీసులో చెప్పబడిన వేడుకోలు వచనాలు పఠించి నిద్రపోవటం వల్ల కూడా చాలా ప్రయోజనం ఉంటుంది. దీనివల్ల ఇస్లాం, ఈమాన్ భావాలలో తాజాదనం వస్తుంది. శాంతీశ్రేయాల కోసం దైవసన్నిధిలో పరితపించే దాసుని ప్రార్థన ఇది!

٨١ ـ الثَّامِنُ: عَنْ أَبِي بَكْرٍ الصِّدِّيق رضي الله عنه عبدِ اللهِ بنِ عثمانَ بنِ عامِرِ بنِ عُمَرَ بنِ كَعْبِ بنِ سَعْدِ بنِ تَيْم بنِ مُرَّةَ بنِ كَعْبِ بنِ لُؤَيِّ بنِ غَالِبِ القُرَشِيِّ التَّيمِي رضي الله عنه ـ وَهُوَ وَأَبُوهُ وَأُمُّهُ صَحَابَةٌ، رضي الله عنهم ـ قال: نَظَرْتُ إِلَى أَقْدَامِ المُشْرِكِينَ وَنَحْنُ فِي الغَارِ وَهُمْ عَلَى رُؤُوسِنَا فقلتُ: يَا رسولَ اللهِ لَوْ أَنَّ أَحَدَهُمْ نَظَرَ تَحْتَ قَدَمَيْهِ لأَبْصَرَنَا فقالَ: «مَا ظَنُّكَ يَا أَبَا بَكْرٍ باثْنَيْنِ اللهُ ثَالِثُهُمَا» متفقٌ عليه.

81. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ అబ్దుల్లా బిన్ ఉస్మాన్ ఖురషి, తమీమి (రజి) కథనం (ఈ అబూబక్ర్ మరియు ఆయన తల్లిదండ్రులు ముగ్గురూ కూడా దైవప్రవక్త సహచరులే) : మేము సూర్ గుహలో దాక్కున్నప్పుడు నేను (మా కోసం వెతుకుతున్న) బహుదైవారాధకుల కాళ్ళు చూశాను. అప్పుడు వాళ్ళు మా తలల దగ్గర నించొని ఉన్నారు. అప్పుడు నేను (భయంతో) ఇలా అన్నాను : "దైవప్రవక్తా! వాళ్ళు గనక తమ కాళ్ళ వంక చూసుకుంటే మనం వాళ్ళకి కనబడిపోతాము." దానికి ఆయన "ఓ అబూబక్ర్, ఇద్దరు వ్యక్తులకు తోడు మూడోవానిగా అల్లాహ్ వున్నప్పుడు ఆ ఇద్దరి గురించి నీ అభిప్రాయమేమిటీ? (అంటే ఇక్కడున్నది మనమిద్దరమే కాదు, అల్లాహ్ కూడా మనతో ఉన్నాడు. అల్లాహ్ ఎవరికైనా తోడుగా ఉంటే ఇక వాళ్ళను ఎవరేం చేయగలుగుతారు?)" అంటూ ధైర్యం చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

హదీసులో వచ్చిన సంఘటన దైవప్రవక్త (సల్లం) మక్కా నుండి మదీనాకు వలసపోయిన సందర్భంలోనిది. మక్కా బహుదైవారాధకుల ఆగడాలను, సత్యప్రచార మార్గంలో వారు కల్పిస్తున్న అవరోధాలను భరించలేక దైవప్రవక్త (సల్లం) దేవుని అనుమతితో తన ప్రియ సహచరుడైన హజ్రత్ అబూబక్ర్ (రజి)ని వెంటబెట్టుకొని మదీనాకు బయలుదేరారు. ఆయన్ని పట్టి తెచ్చినవారికి గొప్ప బహుమతి ఇస్తామని మక్కా బహుదైవారాధకులు ప్రకటించారు. ఆ బహుమతులకు కక్కుర్తిపడి అనేకమంది దైవప్రవక్తను పట్టుకునేందుకు వెంటపడ్డారు. అప్పుడు దైవప్రవక్త సూర్ గుహలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఆ దుండగులు గుహదాకా వచ్చారు. కాని 'దేవుడు కానరాడేమిటి?' అని ప్రశ్నించే ఆ దైవతిరస్కారులు దైవప్రవక్త కళ్ళముందు కనబడుతున్నా చూడలేకపోయారు.

ఈ హదీసులో దైవప్రవక్త అబూబక్ర్‌తో అన్న మాటలనుబట్టి ఆయన ధైర్యసాహసాలు, గుండె నిబ్బరం, దైవంపైగల అచంచల విశ్వాసం స్పష్టమవుతున్నాయి. ఇంకా దేవుడు; తన ప్రియతమ దాసులు కష్టాల్లో వున్నప్పుడు తప్పకుండా ఆదుకుంటాడన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అల్లాహ్ స్వయంగా ఇలా సెలవిచ్చాడు. "నిశ్చయంగా మేము మా ప్రవక్తలకూ, విశ్వాసులకూ ఇహలోక జీవితంలో కూడా తప్పకుండా సహాయం చేస్తాము; సాక్షులు నిలబడే రోజున కూడా సహాయం చేస్తాము." (అల్ మూ'మిన్ : 51)

٨٢ ـ التَّاسِعُ: عَنْ أُمِّ المُؤْمِنِينَ أُمِّ سَلَمَةَ، واسْمُهَا هِنْدُ بِنْتُ أَبِي أُمَيَّةَ حُذَيْفَةَ المَخْزُومِيَّةِ، رضي الله عنها، أَنَّ النبيَّ ﷺ كانَ إِذَا خَرَجَ مِنْ بَيْتِهِ قالَ: «بِسْمِ اللهِ، تَوَكَّلْتُ عَلَى اللهِ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ أَنْ أَضِلَّ أَوْ أُضَلَّ، أَوْ أَزِلَّ أَوْ أُزَلَّ، أَوْ أَظْلِمَ أَوْ أُظْلَمَ، أَوْ أَجْهَلَ أَوْ يُجْهَلَ عَلَيَّ» حديثٌ صَحِيحٌ رواه أبو داود والتِّرمذيُّ وَغَيْرُهُمَا بِأَسَانِيدَ

82. విశ్వాసుల మాతృమూర్తి ఉమ్మె సలమా (రజి.అన్‌హా) కథనం: (ఈమె పేరు హింద్ బింతె అబూ ఉమయ్యా హుజైఫా మఖ్‌జూమియ్యా) దైవప్రవక్త (సల్లం) ఇంటినుండి బయలుదేరినప్పుడు ఈ విధంగా ప్రార్థించేవారు:

"బిస్మిల్లాహి, తవక్కల్తు అలల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక అన్ అదిల్ల అవ్ ఉదల్ల అవ్ అజిల్ల అవ్ ఉజల్ల, అవ్ అజ్లిమ అవ్ ఉజ్లమ, అవ్ అజ్‌హల అవ్ యుజ్‌హల అలయ్య."

صَحيحةٍ. قالَ التِّرمذيُّ: حَديثٌ حسنٌ صحيحٌ، وهذا لفظ أبي داود.

(దేవుని పేరుతో, దైవంపైనే నేను నమ్మకం పెట్టుకున్నాను. దేవా! నేను స్వయంగా మార్గం నుండి తప్పిపోవటం నుండి లేక తప్పించబడటం నుండి, జారటం నుండి లేక జారించబడటం నుండి, నేను స్వయంగా ఎవరినైనా బాధించటం నుండి లేక ఎవరిచేతనైనా నేను బాధించబడటాన్నుండి, నేను స్వయంగా మూర్ఖత్వానికి పాల్పడ కుండా, మరియు ఎవరైనా నాపట్ల మూర్ఖంగా ప్రవర్తించకుండా ఉండాలని నేను నీ శరణు కోరుకుంటున్నాను.)

ఈ హదీసు దృఢమైనది. దీనిని అబూ దావూద్, తిర్మిజీ తదితరులు దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని ప్రామాణికమైనదిగా, దృఢమైన దిగా పేర్కొన్నారు. వాక్యాలు మాత్రం అబూదావూద్ లోనివి.

(సుననె తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణంలోనూ, ఇంకా సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

٨٣ ـ العَاشِرُ: عَنْ أَنَسٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ قَالَ - يَعْنِي إِذَا خَرَجَ مِنْ بَيْتِهِ -: بِسْمِ اللهِ

83. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అనస్ (రజి) తెలియజేశారు: ఇంటినుండి బయలుదేరే వ్యక్తి, "బిస్మిల్లాహి, తవక్కల్తు అలల్లాహి, వలా హౌల, వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి" (దేవుని పేరుతో నేను ప్రారంభిస్తున్నాను, నేను ఆయన్నే నమ్ముకున్నాను. పాపాల నుండి మరలి పోవాలన్నా, మంచి పనులు చేయాలన్నా ఆయన శక్తివల్లనే సాధ్యమవుతుంది) అని పఠించి

تَوَكَّلْتُ عَلَى اللهِ، وَلا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، يُقَالُ لَهُ: هُدِيتَ وَكُفِيتَ وَوُقِيتَ، وَتَنَحَّى عَنْهُ الشَّيْطَانُ». رواه أبو داود والترمذي، والنسائي وغيرهم. وقال الترمذي: حديثٌ حسنٌ، زاد أبو داود: «فيقول ـ يَعْنِي الشَّيْطَانَ ـ: لِشَيْطَانٍ آخَرَ: كَيْفَ لَكَ بِرَجُلٍ قَدْ هُدِيَ وَكُفِيَ وَوُقِيَ؟».

బయలు దేరినప్పుడు ఆ వ్యక్తితో "నీవు సన్మార్గం పొందావు, నీకు సహాయం కల్పించ బడింది, నీవు రక్షించబడ్డావు" అని అదృశ్యవాణి ఎవరికీ వినపడని విధంగా పలుకుతుంది. అంతేకాదు, షైతాన్ కూడా అలాంటి వ్యక్తినుండి దూరంగా పారిపోతాడు.

అబూదావూద్, తిర్మిజీ, నసాయి తదితరులు దీనిని ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని 'హసన్'గా పేర్కొన్నారు.

అబూదావూద్‌లో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి : అప్పుడు ఒక షైతాన్ తోటి షైతాన్‌తో "ఈ వ్యక్తికి సన్మార్గం లభించింది, సహాయం అందింది, రక్షణ కల్పించబడింది. ఇక నువ్వు అతనిపై పట్టు ఎలా సాధిస్తావు?" అని అంటాడు.

(సుననె తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణంలోనూ, సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన ప్రార్థనలు మనిషికి దైవంపై ఉండవలసిన నమ్మకం, విశ్వాసాలను విశదపరచాయి. ఇంకా ఈ వేడుకోలు వచనాలలో షైతాన్ యొక్క కుయుక్తులు, కుశంకల నుండి కూడా శరణు కోరుకోబడింది. కనుక విశ్వాసులు ఈ వేడుకోలు వచనాలను పఠించటం అలవాటు చేసుకోవాలి.

٨٤ ـ وعَنْ أَنَسٍ رضي الله عنه قال: كَانَ أَخَوَانِ عَلَى عَهْدِ النَّبِي ﷺ، وَكَانَ أَحَدُهُمَا يَأْتِي النبيَّ ﷺ، والآخَرُ يَحْتَرِفُ، فَشَكَا المُحْتَرِفُ أَخَاهُ للنَّبِيِّ ﷺ فقال:

84. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇద్దరు అన్నదమ్ములుండేవారు. వారిలో ఒకడు తరచూ దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చే వాడు. (ఆయన దగ్గర కూర్చొని

«لَعَلَّكَ تُرْزَقُ بِهِ» رواه التِّرْمذي بإسنادٍ صحيح على شرطِ مسلمٍ. «يَحْتَرِفُ»: يَكْتَسِبُ وَيَتَسَبَّبُ.

ధర్మజ్ఞానాన్ని ఆర్జించేవాడు). రెండోవాడు పనిచేసి డబ్బు సంపాదించేవాడు. ఒకసారి రెండోవాడు తన సోదరుడు పనిచేయకుండా ఖాళీగా కూర్చుంటున్నాడని దైవప్రవక్తకు ఫిర్యాదు చేశాడు. దానికి ఆయన, "బహుశా నీకు అతని మూలంగానే ఉపాధి లభిస్తుందేమో!" అని అన్నారు.

(తిర్మిజీ ఈ హదీసును ముస్లిం నియమానికి కట్టుబడి దృఢమైన ఆధారంతో ఉల్లేఖించారు.)

'యహ్‌తరిపు' అంటే సంపాదించడం, సాధనాలను ఉపయోగించటం అని అర్థం.

(సునన్ తిర్మిజీలోని ఐహిక 'అనాసక్తత' అధ్యాయములలో ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. పై హదీసులో చెప్పబడినట్లు ధార్మిక విద్య నేర్చుకోవడం కోసం తమల్ని తాము అంకితం చేసుకోవటం లేక కొంతమంది విద్యార్థులకు వృత్తి చింతన లేకుండా వారి ఖర్చులను భరిస్తూ వారిని ధర్మజ్ఞాన పరిశోధన కోసం ప్రత్యేకించడం కేవలం ధర్మసమ్మతమే కాదు, అభిలషణీయం కూడాను. ఇలాంటి ధార్మిక విద్యార్థులను ముస్లిం సమాజం భారంగా తలపోయకూడదు. అదేవిధంగా వారికి ఆర్థికంగా సహాయపడటానికి కూడా వెనుకాడరాదు. దేవుడు వారి చలువతో మీ సిరిసంపదల్లో శుభాభివృద్ధులు కలుగజేస్తాడు.
2. నిరాధారులు, నిరాశ్రయులకు సహాయం చేయటంవల్ల కూడా మనిషికి ఉపాధి లభిస్తుందని ఈ హదీసు బోధపరుస్తోంది.

8వ అధ్యాయం

٨ ـ بَابُ الاِسْتِقَامَةِ

నిలకడ, స్థయిర్యము

٨ ـ بَابُ الاِسْتِقَامَةِ

قال الله تعالى: ﴿ فَٱسْتَقِمْ كَمَآ أُمِرْتَ ﴾ [هود: ١١٢]، وقال تعالى: ﴿ إِنَّ ٱلَّذِينَ قَالُوا۟ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسْتَقَٰمُوا۟ تَتَنَزَّلُ عَلَيْهِمُ ٱلْمَلَٰٓئِكَةُ أَلَّا تَخَافُوا۟ وَلَا تَحْزَنُوا۟ وَأَبْشِرُوا۟ بِٱلْجَنَّةِ ٱلَّتِى كُنتُمْ تُوعَدُونَ ﴿٣٠﴾ نَحْنُ أَوْلِيَآؤُكُمْ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْءَاخِرَةِ ۖ وَلَكُمْ فِيهَا مَا تَشْتَهِىٓ أَنفُسُكُمْ وَلَكُمْ فِيهَا مَا تَدَّعُونَ ﴿٣١﴾ نُزُلًا مِّنْ غَفُورٍ رَّحِيمٍ ﴿٣٢﴾ ﴾ [فصلت: ٣٠، ٣٢]، وقال تعالى: ﴿ إِنَّ ٱلَّذِينَ قَالُوا۟ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسْتَقَٰمُوا۟ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٣﴾ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَنَّةِ خَٰلِدِينَ فِيهَا جَزَآءًۢ بِمَا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٤﴾ ﴾ [الأحقاف: ١٣، ١٤].

అల్లాహ్ సెలవిచ్చాడు : "ఓ ప్రవక్తా! నీవూ, (అవిశ్వాసం, తిరుగుబాటుల నుండి విశ్వాసం, విధేయతల వైపుకు) మరలివచ్చిన నీ సహచరులూ నీకు ఆజ్ఞాపించిన విధంగా ఋజు మార్గంపై స్థిరంగా ఉండండి." (హూద్ : 112)

మరొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అల్లాహ్‌యే మా ప్రభువు అని పలికి ఆ మాట మీదనే స్థిరంగా నిలబడే వారి కోసం దైవ దూతలు అవతరించి, "భయపడకండి, బాధ పడకండి, మీకు వాగ్దానం చేయబడిన స్వర్గం అనే శుభవార్తను విని ఆనందించండి. మేము ఈ ప్రాపంచిక జీవితంలో కూడ మీకు సహచరులుగా ఉంటాము, పరలోకంలో కూడ. అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది. మీరు ఆశించే ప్రతివస్తువూ మీదవుతుంది. ఇవీ మీకు లభించే ఆతిథ్యపు ఏర్పాట్లు, క్షమా శీలుడూ, కరుణామయుడూ అయిన దేవుని వైపు నుండి" అని అంటారు.

(హామీమ్ అస్ సజ్‌దహ్ : 30 - 32)

ఇంకొకచోట ఇలా సెలవీయబడింది : "నిశ్చయంగా అల్లాహ్‌యే మా ప్రభువు అని ప్రకటించి, దానిపై స్థిరంగా ఉండిపోయిన వారికి ఏ భయమూ లేదు, వారు దుఃఖించడమూ జరగదు. అలాంటి వారే స్వర్గానికి పోయేవారు. అక్కడనే వారు శాశ్వతంగా ఉంటారు. ప్రపంచంలో తాము చేసిన పనులకు ప్రతిఫలంగా."

(అల్ అహ్‌ఖాఫ్ : 13-14)

٨٥ ـ وَعَنْ أَبِي عَمْرٍو، وقيل: أبي عَمْرَةَ سُفْيَانَ بنِ عبدِ اللهِ رضي الله عنه قال: قُلْتُ: يَا رسول اللهِ قُلْ لِي في الإسْلامِ قَوْلاً لا أَسْأَلُ عَنْه أَحَداً غَيْرَكَ. قال: «قُلْ: آمَنْتُ باللهِ؛ ثُمَّ اسْتَقِمْ» رواه مسلم.

85. హజ్రత్ అబూ అమ్ర్ (కొందరి అభిప్రాయం ప్రకారం అబూ అమ్ర్ సుఫ్యాన్ బిన్ అబ్దుల్లాహ్ - రజి) కథనం: నేను దైవప్రవక్తను "నాకు ఇస్లాం గురించి ఏమైనా బోధించండి. (అయితే) దాని గురించి నేను మిమ్మల్ని తప్ప వేరొకళ్ళని అడగవలసిన అవసరం రాకూడదు" అని అడిగాను. దానికి ఆయన "నేను అల్లాహ్‌ను నమ్ముతున్నాను అని చెప్పు. తరువాత ఆ మాటపైనే నిలకడగా ఉండు" అని ఉపదేశించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్థయిర్యాన్ని, (ఇస్తిఖామత్‌ను) ప్రదర్శించడమంటే ఇస్లాం ధర్మంలోని నిషేధాలను అమలుపరచడంలో నిలకడగా ఉండటం. దైవాజ్ఞల్ని, విధులను, దైవప్రవక్త సంప్రదాయాలను, పుణ్యకార్యాలను నిర్వర్తించడంతో పాటు దేవుని నిషేధాజ్ఞలకు, వారింపులకు దూరంగా ఉండటాన్నే 'ఇస్తిఖామత్' అంటారు. ఒట్టి నోటిమాటలను విశ్వాసం (ఈమాన్)గా పరిగణించడం జరగదు. విశ్వాసంతోపాటు ఆచరణ ఉంటేనే అది నిజమైన విశ్వాసంగా భావించబడుతుంది. ఎందుకంటే ఆచరణే విశ్వాసానికి ఫలితం. పండ్లు కాయని చెట్టు నిష్ప్రయోజనకరమైనట్లే ఆచరణ లేని విశ్వాసం (ఈమాన్) నిరర్థకం అవుతుంది.

٨٦ ـ وَعَنْ أبي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «قَارِبُوا وَسَدِّدُوا، واعْلَمُوا أَنَّهُ لَنْ يَنْجُوَ أَحَدٌ مِنْكُمْ بِعَمَلِهِ»، قَالُوا: ولا أَنْتَ يَا رسولَ الله؟ قَالَ: «ولا أَنَا إِلَّا أَنْ يَتَغَمَّدَنِي اللهُ بِرَحْمَةٍ مِنْهُ وَفَضْلٍ» رواه مسلم.

86. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: మధ్యేమార్గాన్ని అనుసరించండి. (వ్యవహారాల్లో నిలకడగా) ఖచ్చితంగా ఉండండి. మీలో ఎవరూ (కేవలం) తమ ఆచరణ ఆధారంగానే ముక్తిపొందలేరని తెలుసుకోండి!"

وَ«المُقَارَبَةُ»: القَصْدُ الَّذِي لا غُلُوَّ فيهِ وِلا تَقْصيرَ. وَ«السَّدَادُ»: الاسْتقَامَةُ وَالإِصَابَةُ، وَ«يَتَغَمَّدَنِي»: يُلْبِسُني وَيَسْتُرُني.

قالَ العُلَمَاءُ: مَعْنَى الاسْتقَامَةِ: لُزوم طَاعَةِ الله تَعَالَى؛ قَالُوا: وَهِيَ مِنْ جَوَامِعِ الْكَلِمِ، وَهِيَ نِظَامُ الأُمُورِ، وبالله التَّوفيقُ.

అందుకు సహచరులు "దైవప్రవక్తా! మీరు కూడానా?" అని సందేహపడగా, దానికి ఆయన "అవును, నేను కూడా (కేవలం నా ఆచరణ ఆధారంగా ముక్తి పొందలేను) అల్లాహ్ నన్ను తన కరుణా కటాక్షాలతో ముంచివేస్తే తప్ప" అని బదులిచ్చారు. (ముస్లిం)

'ముఖారబ' అంటే మధ్యేమార్గం. అతి వాదానికి, మరీ మితవాదానికి మధ్య ఉండేమార్గం. 'అస్సదాద్' అంటే నిలకడ, సూటిదనం. 'యతగమ్మదనీ' అంటే 'నన్ను తొడుక్కుంటే' లేక 'నన్ను కప్పుకుంటే' అని అర్థం.

విద్వాంసులు ఇలా అభిప్రాయపడ్డారు: స్థయిర్యం (ఇస్తిఖామత్) అంటే సదా దైవవిధేయతకు కట్టుబడి ఉండటం. ఇంకా పండితులు ఇలా అన్నారు : ఈ హదీసు వాక్యాలు 'జవామిఉల్ కలిమ్' (సమగ్రమైన వచనాల)లోనివి. (అంటే పదాలు క్లుప్తంగా, భావగర్భితంగా ఉంటాయి.) అంతేకాదు, ఈ హదీసు వ్యవహార సరళిని సూచిస్తోంది. వబిల్లాహిత్తౌఫీఖ్.

(సహీహ్ ముస్లింలోని 'కపటుల' ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వాసం (ఈమాన్)తో పాటు ఆచరణకు కూడా ఎంతో ప్రాముఖ్యత ఉందన్నమాట వాస్తవమే! కాని కేవలం తాము చేసుకున్న సత్కర్మలు, సదాచరణలతోనే ముక్తి లభిస్తుందనీ,

దాని ఆధారంగానే స్వర్గంలోకి ప్రవేశించగలమని భావించడం కూడా సరికాదు. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో ఆచరణలోని లోపాలవల్ల మన ఆచరణ దైవసన్నిధిలో స్వీకార భాగ్యాన్ని పొందలేకపోవచ్చు. అప్పుడు అలాంటి ఆచరణ వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. కాబట్టి మనిషి ఒక వైపు సదాచరణ చేస్తూనే మరోవైపు దైవ సన్నిధిలో తన ఆచరణ స్వీకృతిని పొందాలని, దేవుడు తన్ను తన కారుణ్య ఛాయల్లోకి తీసుకోవాలని, తను చేసే ప్రతి మంచిపనిలోనూ చిత్తశుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటూ ఉండాలి. అయితే దైవప్రసన్నతను బడయటానికి ఏకైక మార్గం కూడా సదాచరణేనన్న సంగతిని మరువకూడదు సుమా!

9వ అధ్యాయం

٩ - بَابُ فِي التَّفَكُّرِ فِي عَظِيمِ مَخْلُوقَاتِ اللهِ تَعَالَى وَفَنَاءِ الدُّنْيَا وَأَهْوَالِ الآخِرَةِ وَسَائِرِ أُمُورِهِمَا وَتَقْصِيرِ النَّفْسِ وَتَهْذِيبِهَا وَحَمْلِهَا عَلَى الاِسْتِقَامَةِ

దేవుని గొప్ప సృష్టితాలలో యోచన గురించి, ప్రపంచ వినాశం, పరలోక ప్రతాపాలు, ఇహపరాల సమస్త వ్యవహారాలు, మనసు వల్ల జరిగే తప్పులు, దాని సంస్కరణ, మనఃస్థిమితం గురించి.....

قال الله تعالى: ﴿ ۞ قُلْ إِنَّمَآ أَعِظُكُم بِوَٰحِدَةٍ ۖ أَن تَقُومُوا۟ لِلَّهِ مَثْنَىٰ وَفُرَٰدَىٰ ثُمَّ تَتَفَكَّرُوا۟ ﴾ [سبأ: ٤٦]، وقال تعالى: ﴿ إِنَّ فِى خَلْقِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَٱخْتِلَٰفِ ٱلَّيْلِ وَٱلنَّهَارِ لَءَايَٰتٍ لِّأُو۟لِى ٱلْأَلْبَٰبِ ﴿١٩٠﴾ ٱلَّذِينَ يَذْكُرُونَ ٱللَّهَ قِيَٰمًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِهِمْ وَيَتَفَكَّرُونَ فِى خَلْقِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَٰطِلًا سُبْحَٰنَكَ ﴾ الآيات [آل عمران: ١٩٠، ١٩١]، وقال تعالى: ﴿ أَفَلَا يَنظُرُونَ إِلَى ٱلْإِبِلِ كَيْفَ خُلِقَتْ ﴿١٧﴾ وَإِلَى ٱلسَّمَآءِ كَيْفَ رُفِعَتْ ﴿١٨﴾ وَإِلَى ٱلْجِبَالِ كَيْفَ نُصِبَتْ ﴿١٩﴾ وَإِلَى ٱلْأَرْضِ كَيْفَ سُطِحَتْ ﴿٢٠﴾ فَذَكِّرْ إِنَّمَآ أَنتَ مُذَكِّرٌ ﴿٢١﴾ ﴾ [الغاشية: ١٧،

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను మీకు ఒక విషయాన్ని బోధిస్తున్నాను. అల్లాహ్ కోసం, మీరు ఒక్కరొక్కరూ ఇద్దరిద్దరూ కలిసి మీ మేధను ఉపయోగించి ఆలోచించండి." (సబా : 46)

వేరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "భూమీ, ఆకాశాల సృష్టిలో రేయింబవళ్ళు ఒకదాని తరువాత ఒకటి రావడంలో, నిలుచున్నా, కూర్చున్నా, వరుండినా అన్నివేళలా అల్లాహ్‌ను స్మరించే వారున్నూ, భూమీ ఆకాశాల నిర్మాణం గురించి చింతన చేసేవారున్నూ అయిన వివేకవంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి. (వారు అప్రయత్నంగా ఇలా అంటారు) ప్రభూ! ఇదంతా నీవు వ్యర్థంగా, లక్ష్యరహితంగా సృష్టించలేదు. నీవు పరిశుద్ధుడవు....."

(ఆలి ఇమ్రాన్ : 190-191)

٢١]، وقال تعالى: ﴿ أَفَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ فَيَنظُرُوا ﴾ الآية [محمد: ١٠]. والآيات في الباب كثيرةٌ.

وَمِنَ الأَحَادِيث الْحديث السَّابق: «الْكَيِّسُ مَنْ دَانَ نَفْسَهُ».

ఇంకొకచోట ఇలా సెలవీయబడింది: "అయితే వారు ఒంటెలను చూడరా అవి ఎలా సృష్టించ బడ్డాయో? ఆకాశాన్ని చూడరా అది పైకి ఎలా ఎత్తబడిందో? కొండలను చూడరా అవి ఎలా పాతిపెట్టబడ్డాయో? భూమిని చూడరా అది ఎలా పరచబడిందో? సరే అయితే, (ప్రవక్తా!) హితబోధ చేస్తూ ఉండు, నీవు కేవలం హితబోధ చేసేవాడవు మాత్రమే."

(అల్ గాషియహ్ : 17:21)

వేరొకచోట అల్లాహ్ ఇలా ప్రశ్నిస్తున్నాడు: "(వారికి పూర్వం గతించిన ప్రజల పర్యవసానం ఎలా జరిగిందో) చూసేందుకు వారు భూమిపై సంచరించలేదా?" (ముహమ్మద్ : 10)

ఈ అధ్యాయంలో ఇలాంటి సూక్తులు అనేకం ఉన్నాయి. ఇకపోతే హదీసుల్లో ఇంతకు ముందు ప్రస్తావించబడిన "అల్ కయ్యిసు మన్ దాన నఫ్సహూ" అన్న హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. (5వ అధ్యాయంలో 66వ హదీసు చూడండి.)

10వ అధ్యాయం

١٠ ـ بَابُ فِي الْمُبَادَرَةِ إِلَى الْخَيْرَاتِ، وَحَثِّ مَنْ تَوَجَّهَ لِخَيرٍ عَلَى الإِقْبَالِ عَلَيْهِ بِالْجِدِّ مِنْ غَيْرِ تَرَدُّدٍ

సత్కార్యాల కోసం తొందరపడటం గురించి, సత్కార్యాన్ని ఎలాంటి సంకోచం లేకుండా పూర్తి శ్రద్ధతో, చిత్తశుద్ధితో చేయమని సద్వర్తనుని పురికొల్పడం గురించి.

قال الله تعالى: ﴿فَاسْتَبِقُوا الْخَيْرَاتِ﴾ [البقرة: ١٤٨]، وقال تعالى: ﴿وَسَارِعُوا إِلَىٰ مَغْفِرَةٍ مِّن رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا السَّمَاوَاتُ وَالْأَرْضُ أُعِدَّتْ لِلْمُتَّقِينَ ﴿١٣٣﴾﴾ [آل عمران: ١٣٣].

అల్లాహ్ సెలవిచ్చాడు: "మంచి పనుల వైపుకు పరుగులు తీయండి." (అల్ బఖర : 148)

మరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "మీ ప్రభువు క్షమాభిక్ష వైపుకు, స్వర్గం వైపునకు పోయే మార్గంలో పరుగెత్తండి. ఆ స్వర్గం భూమ్యాకాశాల అంత విశాలమయింది. అది భయభక్తులు కలవారి కొరకు తయారు చేయ బడింది." (అల్ బఖర : 133)

ఇక ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు -

وَأَمَّا الأَحَادِيث:

٨٧ ـ فَالأَوَّل: عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ قال: «بَادِروا بالأَعْمَالِ فِتَناً كَقِطَعِ اللَّيْلِ المُظْلِمِ يُصْبِحُ الرَّجُلُ مُؤْمِناً وَيُمْسِي كَافِراً أو يُمْسِي مُؤْمِناً وَيُصْبِح كَافِراً، يَبِيعُ دِينَهُ بِعَرَضٍ مِنَ الدُّنْيَا» رواه مسلم.

87. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు : రేజీకటి తునకల్లాగా కమ్ము కునే ఉపద్రవాలు రాకముందే మీరు మంచిపనులు చేయడానికి త్వరపడండి. (అటువంటి ఉపద్రవ కాలంలో) మనిషి ఉదయంపూట విశ్వాసిగా ఉండి సాయంత్రానికల్లా అవిశ్వాసిగా మారి

పోతాడు. సాయంత్రం వేళ విశ్వాసిగా ఉన్నవాడు ఉదయాని కల్లా అవిశ్వాసిగా మారిపోతాడు. ప్రాపంచిక తుచ్ఛ ప్రయోజనాల కోసం తన ధర్మాన్నే అమ్ముకుంటాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయం వచ్చేముందు ఒకదాని తరువాత ఒకటి ఉపద్రవాలు ఉత్పన్నమవుతూ ఉంటాయని ఈ హదీసులో చెప్పబడింది. అలాంటి ఉపద్రవాల్లో చిక్కుకున్న మనిషి దృష్టిలో ధర్మానికి, విశ్వాసానికి విలువే లేకుండా పోతుంది. అతడు ప్రాపంచిక ప్రయోజనాల కోసం పరుగులు తీస్తుంటాడు. చివరికి ప్రపంచంలో తనకు కలిగే స్వల్ప లాభాల కోసం తన ధర్మాన్ని, విశ్వాసాన్ని అమ్ముకోవటానికి కూడా వెనుకాడడు. తన ధర్మంపై నిలకడగా ఉంటాడో లేక విశ్వాసాన్ని అమ్ముకొని అవిశ్వాసిగా మారతాడో తనకే తెలియదు. నేడు ఇలాంటి మాయ మనుషులకు కొదువలేదు. ఉదయం ఒక రకంగా ఉంటే సాయంత్రానికి మరో రకంగా ఉంటారు. వేళ్ళపై లెక్కపెట్టగల కొందరికి తప్ప ఈ రోజుల్లో చాలామందికి తమ ధర్మంపై నిలకడ లేదు. దీనివల్ల ప్రళయం సంభవానికి ఇంకెంతో కాలం లేదని తెలుస్తోంది. ఇటువంటి ఉపద్రవ పరిస్థితుల్లో విశ్వాసులు సత్యధర్మంపై నిలకడగా ఉండాలని, మంచిపనులు చేయడంలో మిన్నగా ఉండాలని పై హదీసులో తాకీదు చేయబడింది.

٨٨ ـ الثَّاني: عَنْ أبي سَرْوَعَةَ ـ بكسرِ السينِ المهملةِ وفتحها ـ عقْبَةَ بْنِ الْحَارِثِ رضي الله عنه قال: صَلَّيْتُ وَرَاءَ النَّبِيِّ ﷺ بالمَدِينَةِ العَصْرَ، فَسَلَّمَ ثُمَّ قَامَ مُسْرِعاً فَتَخَطَّى رِقَابَ النَّاسِ إِلَى بَعْضِ حُجَرِ نِسَائِهِ، فَفَزِعَ النَّاسُ مِنْ سُرعَتِهِ، فَخَرَجَ عَلَيْهِمْ، فَرَأى أَنَّهُمْ قَدْ عَجِبُوا مِنْ سُرْعَتِه، قَالَ: «ذَكَرْتُ شَيْئاً مِنْ تِبْرٍ عِنْدَنَا، فَكَرِهْتُ أَنْ يَحْبِسَنِي، فَأَمَرْتُ بِقِسْمَتِه»

88. హజ్రత్ అబూ సర్‌వఆ (సిర్‌వఆ అని కూడా చదువవచ్చు) ఉఖబా బిన్ హారిస్ కథనం : నేనొకసారి మదీనా నగరంలో దైవప్రవక్త (సల్లం) వెనుక 'అస్ర్' నమాజు చేశాను. ఆయన సలాం చేసి నమాజు ముగించాక చటుక్కున లేచి నిల బడ్డారు. ఆ తరువాత జనుల మెడల పైనుంచి గెంతుతూ తొందర తొందరగా తన సతీమణుల్లోని ఒకామె ఇంటికి వెళ్ళారు. ఆయన తొందరపాటును చూసి జనం కలవరపడ్డారు. (కొంత

رواه البخاري. وفي رواية له: «كُنتُ خَلَّفتُ في البَيتِ تِبراً مِنَ الصَّدَقَةِ؛ فَكَرِهتُ أن أُبَيِّتَهُ». «التِّبرُ» قطع ذَهَبٍ أو فضَّةٍ.

సేపటికి) తిరిగి వచ్చిన దైవప్రవక్త (సల్లం) జనం తన తొందరపాటుకి ఆశ్చర్య పోవటం చూసి "మా ఇంట్లో (బంగారం లేక వెండి) తునకలో కొంతభాగం మిగిలివున్న సంగతి నాకు గుర్తొచ్చింది. అది నాకు (దైవధ్యానంలో) ఆటంకం కలిగించడం నాకిష్టం లేదు. అందుకే నేను (త్వరగా వెళ్ళి) దాన్ని (అవసర మున్నవారికి) పంచిపెట్టమని ఆదేశించి వచ్చాను" అని చెప్పారు. (బుఖారీ)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఇంట్లో నేను సదఖా సొత్తు అయిన (వెండి లేక బంగారపు) తునక ఒకటి వదలిపెట్టి వచ్చాను. రాత్రికి అది నా ఇంట్లో ఉండటానికి నేనిష్టపడను."

'తిబ్ర్' అంటే బంగారం లేక వెండి ముక్కలు.

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మనిషి దృష్టిని దైవధ్యానం నుండి మరల్చే వ్యామోహపూరిత వస్తువులను అక్కున చేర్చుకోరాదని ఈ హదీసు బోధపరుస్తోంది.
2. సాధారణ పరిస్థితుల్లో జనుల భుజాలపైనుండి దుముకుతూ వెళ్ళటం అవాంఛనీయమే అయినప్పటికీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అవసరమని భావిస్తే అలా చేయడంలో తప్పులేదని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

٨٩ ـ الثَّالِثُ: عَنْ جَابِرٍ رضي الله عنه قال: قال رجلٌ للنبيِّ ﷺ يَوْمَ أُحُدٍ: أَرَأَيتَ إنْ قُتِلْتُ فَأَيْنَ أَنَا؟ قَالَ:

89. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఉహుద్ యుద్ధం జరిగిన రోజు ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను "ఒకవేళ నేను (దైవతిరస్కారుల చేతుల్లో) హతమైతే,

«فِي الجَنَّةِ» فَأَلْقَى تَمَرَاتٍ كُنَّ فِي يَدِهِ، ثُمَّ قَاتَلَ حَتَّى قُتِلَ. متفقٌ عليه.

ఆ తరువాత నేను ఎక్కడికి వెళతానో చెప్పగలరా?" అని ప్రశ్నించాడు. దానికి ఆయన 'స్వర్గానికి' అని సమాధాన మిచ్చారు. అది విన్నదే తడవుగా ఆ వ్యక్తి తన చేతిలోని ఖర్జూర పండ్లను పారేసి (కదనరంగంలో దూకాడు.) అక్కడ (శత్రువులతో వీరోచితంగా) పోరాడుతూ అమరగతినొందాడు. (బుఖారీ -ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త సహచరులు దైవమార్గంలో వీరమరణం పొందటానికి ఎంతగా ఉవ్విళ్ళూరేవారో అర్థమవుతోంది. దైవమార్గంలో అమరగతినొందితే దానికి ప్రతిఫలంగా స్వర్గం లభిస్తుందనీ, ఒక విశ్వాసి నిజ మనస్సుతో వీరమరణాన్ని కోరుకుంటే అల్లాహ్ తప్పకుండా అతనికి ఆ భాగ్యాన్ని ప్రసాదిస్తాడని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతున్నది.

٩٠ ـ الرَّابع: عن أبي هريرة رضي الله عنه قال: جَاءَ رجلٌ إلى النَّبيِّ ﷺ، فقال: يا رسولَ الله! أَيُّ الصَّدَقَةِ أَعْظَمُ أَجْراً؟ قَالَ: «أَنْ تَصَدَّقَ وَأَنْتَ صَحِيحٌ شَحِيحٌ تَخْشَى الفَقْرَ، وَتَأْمَلُ الغِنَى، وَلَا تُمْهِلُ حَتَّى إِذَا بَلَغَتِ الحُلْقُومَ. قُلْتَ: لِفُلَانٍ كَذَا ولفُلَانٍ كَذَا، وَقَدْ كَانَ لِفُلَانٍ» متفقٌ عليه.

90. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గరకు వచ్చి "ఓ దైవప్రవక్తా! ప్రతిఫలం రీత్యా ఎలాంటి దానం గొప్పది?" అనడిగాడు. దానికి ఆయన ఇలా అన్నారు : "నీవు ఆరోగ్యంగా ఉన్నావు, నీకు సంపదపై వ్యామోహం కూడా ఉంది, (ఖర్చుచేస్తే) ఎక్కడ పేదవాణ్ణయిపోతానోనన్న భయంతోపాటు ధనవంతుణ్ణవ్వాలన్న ఆశ కూడా ఉంది, అలాంటి పరిస్థితిలో చేసే దానం (పుణ్యం రీత్యా గొప్పది), కాబట్టి నీవు దానధర్మాలు చేయడంలో ఆలస్యం చేయకు! ఆఖరికి ప్రాణం పీకలమీదకు వచ్చినప్పుడు వాడికి ఇంత

«الحُلقُــومُ»: مَجْــرَى النَّفَــسِ.
و«المَرِيءُ»: مَجْرَى الطَّعامِ وَالشَّرابِ.

ఇవ్వండి, వీడికి ఇంత ఇవ్వండి అని నువ్వు అన్నా లాభముండదు. ఎందుకంటే అప్పటికే అది ఒకడి (వారసుడి) సొంతం అయిపోయి వుంటుంది.
(బుఖారీ - ముస్లిం)

'హుల్ఖూమ్' శ్వాసనాళిక, 'మరీవు' ఆహారనాళిక.

(సహీహ్ బుఖారీలోని వీలునామాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడిఉంది.)

ముఖ్యాంశాలు

మనిషి అన్నివిధాలా ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే దానధర్మాలే నిజమైన దానధర్మాలుగా పరిగణించబడతాయి. జీవిత కాలమంతా పిసినిగొట్టుగా వ్యవహరించి తీరా మృత్యువు దాపురించినప్పుడు చేసే దానాలకు దేవుని దృష్టిలో ఏమంత ప్రాధాన్యత ఉండదు. పైగా ఆ సమయంలో మనిషి తన ధనంలో మూడోవంతుకంటే ఎక్కువ ధనాన్ని దానధర్మాలకోసం వెచ్చించనూ లేడు. తతిమ్మా ధనంపై వారసులకు హక్కు ఏర్పడుతుంది. కనుక దానిని దైవమార్గంలో ఖర్చుపెట్టడానికి వీలులేదు. అందుకే చావుబతుకుల్లో ఉన్నప్పుడు మనిషి తన ధనంలో నుండి దానాలుచేయాలన్నా లేక విరాళాలు ఇవ్వాలన్నా మూడోవంతుకన్నా ఎక్కువ ధనాన్ని ఇవ్వకూడదని ఆదేశించబడింది. ఇంకా ఈ హదీసులో మానవుడు సత్కార్యాల విషయంలో ముఖ్యంగా దానధర్మాలు చేయడంలో ఆలస్యం చేయకుండా ఆతురత కనబరచాలని కూడా చెప్పబడింది.

٩١ ـ الخامس: عن أنسٍ رضي الله عنه، أَنَّ رسولَ الله ﷺ أَخَذَ سَيْفاً يَوْمَ أُحُدٍ فَقَالَ: «مَنْ يَأْخُذُ مِنِّي هٰذَا؟» فَبَسَطُوا أَيْدِيَهُمْ، كُلُّ إِنْسَانٍ مِنْهُمْ يَقُولُ: أَنَا، أَنَا. قَالَ: «فَمَنْ يَأْخُذُهُ بِحَقِّهِ؟»، فَأَحْجَمَ القَومُ، فَقَالَ أبو دُجَانَةَ رضي الله عنه: أَنَا آخُذُهُ بِحَقِّهِ، فَأَخَذَهُ فَفَلَقَ بِهِ هَامَ

91. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఉహుద్ సంగ్రామం జరిగిన రోజు దైవ ప్రవక్త (సల్లం) ఒక ఖడ్గాన్ని చేతిలో పట్టుకొని "ఇది ఎవరు తీసుకుంటారు?" అని ప్రకటించారు. దానికోసం సహచరులందరూ చేతులు చాపారు. నేనంటే నేనని ఎగబడ్డారు. అప్పుడు ఆయన "దీనిని తీసుకొని దీని హక్కును నెరవేర్చగల వాడెవడు?" అని అడిగారు.

المُشرِكِينَ. رواه مسلم. اسمُ أَبِي دُجَانَةَ: سِمَاكُ بْنُ خَرشَةَ. قَوْلُهُ: «أَحْجَمَ القَوْمُ»: أَيْ تَوَقَّفُوا. و«فَلَقَ بِهِ»: أي شَقَّ، «هَامَ المُشرِكِينَ»: أي رُؤُوسَهُم.

అది విని అందరూ వెనక్కి తగ్గారు. వారిలో అబూ దుజానా (రజి) ముందుకు వచ్చి "నేను దానిని తీసుకొని దాని హక్కును నెరవేర్చగలను" అన్నారు. ఆ విధంగా ఆయన దైవప్రవక్త (సల్లం) నుంచి ఖడ్గం తీసుకొని బహుదైవారాధకులను చీల్చిచెండాడారు. *(ముస్లిం)*

"అహ్జమల్ ఖౌమ్" అంటే వారు తటపటాయించారని అర్థం. 'ఫలఖ' అంటే చీల్చడం, చించడం. హామల్ ముష్రికీన్ అంటే బహుదైవారాధకుల తలలు.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల ఘనతా విశిష్ఠతలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా హజ్రత్ అబూ దుజానా (రజి) గారి ధైర్యసాహసాల ప్రశస్తి వెల్లడౌతోంది. అంటే దీనర్థం ఇతర సహచరులు పిరికితనాన్ని ప్రదర్శించారని కాదు. వాస్తవానికి తాము ఆ కరవాలం హక్కు నెరవేర్చలేమన్న భయంతోనే ఇతర సహచరులు దైవప్రవక్త నుండి దాన్ని పుచ్చుకోటానికి తటపటాయించారు. అందుకే మొదటిసారి ఆయన ఎలాంటి షరతు లేకుండా ఖడ్గం ఎవరు తీసుకుంటారని ప్రకటించినప్పుడు అందరూ ఎగబడ్డారు. ఖడ్గం తీసుకునే ఉద్దేశ్యం దానితో దైవమార్గంలో యుద్ధం చేయటమే. ఆ యుద్ధపిపాసలో మాత్రం ఏ సహచరుడూ వెనుకంజవేయలేదు.

٩٢ ـ السَّادس: عن الزُّبَيْرِ بْنِ عديٍّ قال: أَتَيْنَا أَنَسَ بْن مَالِكٍ رضي الله عنه فَشَكَوْنَا إِلَيْهِ مَا نَلْقَى منَ الحَجَّاجِ. فَقَالَ: «اصْبروا فَإِنَّه لا يَأْتِي زَمَانٌ إِلَّا والَّذي بَعْدَهُ شَرٌّ مِنْهُ حَتَّى تَلْقَوا رَبَّكُمْ» سَمِعْتُهُ منْ نَبِيِّكُمْ ﷺ. رواه البخاري.

92. హజ్రత్ జుబైర్ బిన్ అదీ కథనం : మేము అనస్ బిన్ మాలిక్ (రజి) దగ్గరికి వెళ్ళి హజ్జాజ్ ఆగడాల గురించి ఆయనకు ఫిర్యాదు చేశాము. అప్పుడు ఆయన "ఓర్పు వహించండి! ఎందుకంటే, మీరు మీ ప్రభువును కలుసుకునే వరకూ మీపై వచ్చే కాలం అంతకంతకూ దిగజారిపోతూనే ఉంటుంది. ఈ

విషయం నేను మీ ప్రపక్త నోట విన్నాను" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రాను రాను పరిస్థితులు మరింత హీనంగా తయారవుతాయని, అదేవిధంగా ప్రజాధికారులు కూడా నైతికంగా నానాటికీ దిగజారిపోతుంటారని ఈ హదీసులో భవిష్యత్తును గురించి సూచించడం జరిగింది. అలాంటి పరిస్థితిలో అధికారులను వారి మానాన వారిని వదలిపెట్టి ప్రజల్లోని ప్రతి ఒక్కడూ స్వీయ సంస్కరణ గురించి ఆలోచించాలని, పరలోకంలో తనకు ఏ గతి పడుతుందోనని చింతిస్తూ ఉండాలని ఈ హదీసు బోధపరుస్తోంది. అధికారులు హింసాదౌర్జన్యాలకు పాల్పడితే ఓర్చుకోవాలని, సహనం వహించాలని అంటోంది.

٩٣ ـ السَّابع: عن أبي هريرة رضي الله عنه أن رسولَ الله ﷺ قال: «بادِروا بالأعْمَالِ سَبْعاً، هَلْ تَنْتَظِرُونَ إلَّا فَقْراً مُنْسِياً، أو غِنًى مُطْغِياً، أَوْ مَرَضاً مُفْسِداً، أَوْ هَرَماً مُفْنِداً أَوْ مَوْتاً مُجْهِزاً أَوْ الدَّجَّالَ فَشَرُّ غَائِبٍ يُنتَظَرُ، أَوِ السَّاعَةَ فالسَّاعَةُ أَدْهَى وَأَمَرُّ!؟» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

93. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు : ఏడు రకాల అవస్థలు దాపురించకముందే మంచి పనులు చేయడానికి త్వరపడండి. మీరు (ధర్మాన్ని) మరచిపోయేటట్లు చేసే పేదరికం కోసం ఎదురుచూస్తున్నారా? హద్దుమీరి ప్రవర్తించేటట్టు చేసే కలిమిని కోరుకుంటున్నారా? మీ ఆరోగ్యాన్ని పాడుచేసే రోగం కోసం ఎదురు చూస్తున్నారా? లేక బుద్ధిని, వివేకాన్ని చెడ గొట్టే వృద్ధాప్యం కోసం ఎదురు చూస్తున్నారా? లేక తృటిలో ఉసురుతీసే చావుకోసం ఎదురుచూస్తున్నారా? లేక కనిపించని కీడుల్లో అత్యంత హానికరమైన దజ్జాల్ (ఉపద్రవాగ్రేసరుని) రాక కోసం ఎదురు చూస్తున్నారా? లేక ప్రళయం కోసం

ఎదురుచూస్తున్నారా? ప్రళయమైతే కడు భయంకరమైనది, చేదైనది.

ఈ హదీసును తిర్మిజీ ఉల్లేఖించి, 'హసన్'గా పేర్కొన్నారు.

(తిర్మిజీలోని జుహిక అనాసక్తత అధ్యాయము)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన అవరోధాలు ఎదురైతే మనిషి సత్కార్యాలు చేసే భాగ్యాన్ని కోల్పోతాడని; అందుకని అవరోధాలు, ఆటంకాలు ఎదురుకాకముందే మానవుడు సత్కార్యాలు చేసి తన పరలోక జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని ఈ హదీసు చెబుతోంది.

٩٤ ـ الثامن: عنه أن رسولَ الله ﷺ قال يومَ خَيْبَرَ: «لأُعْطِيَنَّ هٰذِهِ الرَّايَةَ رَجُلاً يُحِبُّ اللهَ وَرَسُولَهُ، يَفْتَحُ اللهُ عَلَى يَدَيْهِ»، قال عُمَرُ رضي الله عنه: مَا أَحْبَبْتُ الإِمَارَةَ إِلَّا يَوْمَئِذٍ، فَتَسَاوَرْتُ لَهَا رَجَاءَ أَنْ أُدْعَى لَهَا، فَدَعَا رسولُ الله ﷺ عليَّ بنَ أَبي طَالب، رضي الله عنه، فَأَعْطَاهُ إِيَّاهَا،

94. దైవప్రవక్త (సల్లం) ఖైబర్ యుద్ధం జరిగిన రోజున ఇలా అన్నారని హజ్రత్ అబూహురైరా (రజి)యే ఉల్లేఖించారు: "నేను ఈ జెండాను దైవాన్నీ, ఆయన ప్రవక్తనూ ప్రేమించే వ్యక్తికి ఇస్తాను. దేవుడు అతని చేతుల మీదుగానే విజయాన్ని ప్రసాదిస్తాడు." హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఇలా అన్నారు: నేనెన్నడూ పదవులు కోరుకోలేదు. కాని ఆ రోజు మాత్రం (ఆ భాగ్యం నాకు లభిస్తే బాగుండునని నా మనసు ఉవ్విళ్ళూరింది). అందుకే ఆ పదవి (సారథ్యం) కోసం నన్ను పిలుస్తారేమోనని నేను ఆతురతతో లేచి తొంగి తొంగి చూడసాగాను. (హదీసు ఉల్లేఖకులు అంటున్నారు.) ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) హజ్రత్ అలీని పిలిచి, ఆయనకు జెండాను అందజేస్తూ, "వెళ్ళు, దేవుడు

وَقَالَ: «امْشِ وَلا تَلْتَفِتْ حَتَّى يَفْتَحَ اللهُ عَلَيْكَ» فَسَارَ عَلِيٌّ شَيْئاً ثُمَّ وَقَفَ وَلَمْ يَلْتَفِتْ؛ فَصَرَخَ: يَا رسولَ الله، على ماذَا أُقاتل النَّاسَ؟ قالَ: «قَاتِلْهُمْ حَتَّى يَشْهَدوا أَنْ لَا إِلٰهَ إِلَّا الله، وَأَنَّ مُحَمَّداً رسولُ الله، فَإِذَا فَعَلُوا ذلكَ فَقَدْ مَنَعُوا مِنْكَ دِمَاءهُمْ وَأَمْوَالَهُمْ إِلَّا بِحَقِّهَا، وَحِسَابُهُمْ عَلَى الله» رواه مسلم.

నీ ద్వారా విజయాన్ని ప్రసాదించేదాకా అటూ ఇటూ చూడకు" అని ఉపదేశించారు. హజ్రత్ అలీ (రజి) కొంతదూరం నడిచాక ఒకచోట ఆగిపోయారు. కాని ఎటూ చూడలేదు. "ఓ దైవప్రవక్తా! నేను ఏ ప్రాతిపదికపై ప్రజలతో పోరాడాలి?" అని బిగ్గరగా అడిగారు. "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యదైవం లేడనీ, ముహమ్మద్ దైవప్రవక్త అని వారు సాక్ష్యమిచ్చేదాకా నీవు వారితో పోరాడు. వారు గనక అలా చేస్తే, నిస్సందేహంగా వారు నీ నుండి తమ ప్రాణాలను ధనాన్ని రక్షించుకున్న వారవుతారు. అయితే న్యాయపరంగా వారి ప్రాణాల నుండి, ధనం నుండి (ప్రతీకారం తీర్చుకోవటం జరుగుతుంది. అంటే వారు ఏ ముస్లింనైనా హతమారిస్తే ప్రతీకారంగా అతణ్ణి కూడా హత మార్చడం జరుగుతుంది. ఎవరి ధనాన్నైనా కబళించినా లేక జకాత్ దానం చెల్లించకపోయినా అతణ్ణుండి దానిని వసూలు చేయడం అవసరం. నోటితో ఇస్లాం స్వీకరించామని అంటే చాలు వారి ప్రాణాలకూ, వారి ధన సంపదలకూ ఎలాంటి హాని జరగదు. (ఒకవేళ వారు మనస్ఫూర్తిగా ఇస్లాం స్వీకరించనట్లైతే) వారి లెక్క అల్లాహ్ చూసుకుంటాడు.

«فَتَسَاوَرْت» هُوَ بالسِّين المهملة: أَيْ وَثَبْتُ مُتَطَلِّعاً.

అంటే ప్రళయం రోజు అల్లాహ్ స్వయంగా వారిని లెక్క అడుగుతాడు. (ముస్లిం)

'ఫతసావర్తు' అంటే నేను లేచి దైవప్రవక్త (సఅసం) వైపు తొంగి చూసేవాడిని, అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల ఘనతావిశిష్టతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో హజ్రత్ అలీ (రజి) గారి ప్రత్యేకత, ఆయన విశిష్టతలు పొందు పరచబడ్డాయి.
2. దైవప్రవక్త గారి మహిమ ఇందులో బోధపడుతోంది. ఖైబర్ యుద్ధంలో జయం తమదేనని ఆయన ముందుగానే చెప్పారు. అన్నట్లుగానే ఆ యుద్ధంలో ముస్లింలే జయించారు.
3. బాహ్య పరిస్థితులను బట్టి ఇస్లామీయ ఆదేశాలు వర్తిస్తాయి. కనుక ఎవరైనా నోటితో తను ఇస్లాం స్వీకరించానని అంటే అతణ్ణి ముస్లింగానే భావించటం జరుగుతుంది. అతని అంతరంగాన్ని మాత్రం దైవానికే వదలివేయడం జరుగుతుంది. అయితే అలాంటివారు అన్యాయంగా హత్యకు పాల్పడితే లేక ధర్మం నుండి తిరిగిపోతే మాత్రం అందుకు ప్రాయశ్చిత్తంగా వారిని కూడా హతమార్చడం జరుగుతుంది.

11వ అధ్యాయం

١١ - بَابُ فِي الْمُجَاهَدَةِ

పోరాట పటిమ

قال الله تعالى: ﴿ وَٱلَّذِينَ جَٰهَدُوا۟ فِينَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ۚ وَإِنَّ ٱللَّهَ لَمَعَ ٱلْمُحْسِنِينَ ﴾ [العنكبوت: ٦٩]، وقال تعالى: ﴿ وَٱعْبُدْ رَبَّكَ حَتَّىٰ يَأْتِيَكَ ٱلْيَقِينُ ﴾ [الحجر: ٩٩]، وقال تعالى: ﴿ وَٱذْكُرِ ٱسْمَ رَبِّكَ وَتَبَتَّلْ إِلَيْهِ تَبْتِيلًا ﴾ [المزمل: ٨] أي: انقطع إليه. وقال تعالى: ﴿ فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُۥ ﴾ [الزلزلة: ٧]، وقال تعالى: ﴿ وَمَا تُقَدِّمُوا۟ لِأَنفُسِكُم مِّنْ خَيْرٍ تَجِدُوهُ عِندَ ٱللَّهِ هُوَ خَيْرًا وَأَعْظَمَ أَجْرًا ۚ وَٱسْتَغْفِرُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴾ [المزمل: ٢٠]، وقال تعالى: ﴿ وَمَا تُنفِقُوا۟ مِنْ خَيْرٍ فَإِنَّ ٱللَّهَ بِهِۦ عَلِيمٌ ﴾

అల్లాహ్ సెలవిచ్చాడు : "మా కొరకు తీవ్ర ప్రయత్నం చేసే వారికి మేము మా మార్గాలను చూపుతాము, నిశ్చయంగా అల్లాహ్ సజ్జనులతో పాటే ఉంటాడు." (అల్ అన్ కబూత్ : 69)

మరొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అవశ్యంగా వచ్చే చివరి గడియవరకూ నీ ప్రభువు దాస్యం చేస్తూ ఉండు."

(అల్ హిజ్ర్ : 99)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "నీ ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉండు, అన్నిటినీ వదలి పూర్తిగా ఆయనకే అంకితమైపో. (అంటే అన్నిటినీ త్యజించి ఆయన వైపునకే దృష్టిని మరల్చు). (అల్ ముజ్జమ్మిల్ : 8)

వేరొకచోట సెలవీయబడింది : "ఎవడైనా రవ్వంత సత్కార్యం చేసి ఉన్నా సరే దాన్ని అతను చూసుకుంటాడు."

(అజ్ జిల్ జాల్ : 8)

మరొకచోట పరమప్రభువు ఇలా అంటున్నాడు: "మీరు ఏ సత్కార్యాన్ని మీ కోసం ముందుగా పంపించుకుంటారో, దానిని మీరు అల్లాహ్ వద్ద చూసుకుంటారు. అదే చాలా శ్రేష్ఠమైనది మరియు దాని ప్రతిఫలం చాలా పెద్దది. అల్లాహ్‌ను క్షమాభిక్ష కోసం అర్థిస్తూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ గొప్ప క్షమాశీలుడు, కరుణామయుడూను." (అల్ ముజ్జమ్మిల్ : 20)

[البقرة: ٢٧٣] والآيات في الباب كثيرة معلومة.

وَأما الأحاديث:

ఇంకొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "మీరు ఏమి ఖర్చుచేసినా, అది అల్లాహ్‌కు తెలియకుండా ఉండదు." (అల్ బఖర : 273)

ఈ అధ్యాయం క్రింద ఇంకా అనేక సుప్రసిద్ధ సూక్తులు ఉన్నాయి.

٩٥ ـ فالأول: عن أبي هريرة رضي الله عنه، قال: قال رسول الله ﷺ: «إنَّ الله تعالى قال: مَنْ عَادَى لِي وَلِيّاً فَقَدْ آذَنْتُهُ بالْحَرْب. وَمَا تَقَرَّبَ إِلَيَّ عَبْدِي بِشَيْءٍ أَحَبَّ إِلَيَّ مِمَّا افْتَرَضْتُ عَلَيْهِ. وَمَا يَزَالُ عَبْدِي يَتَقَرَّبُ إِلَيَّ بالنَّوَافِلِ حَتَّى أُحِبَّه، فإذَا أَحْبَبْتُهُ كُنْتُ سَمْعَهُ الَّذي يَسْمَعُ به، وَبَصَرَهُ الَّذي يُبْصِرُ بِهِ، وَيَدَهُ الَّتي يَبْطِشُ بِهَا، وَرِجْلَهُ الَّتي يَمْشي بِهَا، وَإِنْ سَألَنِي أَعْطَيْتُهُ؛ وَلَئِن اسْتَعَاذَنِي لأُعِيذَنَّهُ» رواه البخاري. «آذَنْتُهُ»: أعْلَمْتُهُ بِأَنِّي مُحارِبٌ لَهُ «اسْتَعَاذَنِي» رُوي بالنون وبالباءِ.

95. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు : అల్లాహ్ అన్నాడు: ఎవడైతే నా స్నేహితునితో శత్రుత్వం పెట్టుకుంటాడో నేనతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నేను నా దాసుడిపై విధిగా చేసిన విషయాలను ఆచరించి అతను నాకు దగ్గరయితే అంతకన్నా నాకు ప్రీతికరమైన విషయం మరొకటి లేదు (అంటే విధులను ఆచరించి నా సామీప్యాన్ని పొందటం అంటే నాకు అత్యంత యిష్టం). ఇంకా నా దాసుడు నవాఫిల్ (స్వచ్ఛంద సత్కార్యాల) ద్వారా కూడా నాకు దగ్గరవుతూ ఉంటాడు. క్రమంగా నేనతణ్ణి ప్రేమిస్తాను. నేనతణ్ణి ప్రేమించడం మొదలుపెడితే, (క్రమ క్రమంగా) నేను అతను వినే చెవినై పోతాను, అతను చూసే కంటినైపోతాను, అతను పట్టుకునే చేయినైపోతాను, ఇంకా అతను నడిచే కాలునైపోతాను, అతను నాతో ఏదైనా అడిగితే నేనతనికి తప్పకుండా ఇస్తాను. దేని నుండి అయినా శరణువేడితే నేనతనికి తప్పకుండా శరణు ఇస్తాను. *(బుఖారీ)*

'ఆజన్తుహూ' అంటే నేను నీతో యుద్ధానికి తలపడుతున్నానని అతనికి తెలియజేస్తున్నాను అని అర్థం. హదీసులో ప్రస్తావించబడిన 'ఇస్తఆజనీ' అనే పదం 'ఇస్తఆజబీ'గా కూడా ఉల్లేఖించబడింది.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. వినూత్న పోకడలను అనుసరించేవారు, బహుదైవారాధకులు కొందరు తమ మిథ్యాభావాలకు ఈ హదీసును నిదర్శనంగా చూపెడుతున్నారు. వాస్తవానికి పై హదీసు భావం వారనుకుంటున్నది కాదు. వారు హదీసుకు వక్రభాష్యం చెబుతూ తప్పులపై తప్పులు చేస్తున్నారు. పై హదీసుకు స్పష్టమైన, ఖచ్చితమైన వివరణ ఏమిటంటే, మనిషి దేవుని విధులను నిర్వర్తించడంతోపాటు నఫిల్ (స్వచ్ఛంద) సత్కార్యాలు కూడా చేస్తూ ఉంటే అతను దేవునికి ప్రియతముడైపోతాడు. ఫలితంగా అతనికి దైవసహాయం లభిస్తూ ఉంటుంది, దేవుడు అతణ్ణి తన రక్షణలోకి తీసుకుంటాడు, అతని శరీరావయవాలను పర్యవేక్షిస్తుంటాడు, కాబట్టి అటువంటి వ్యక్తి దైవవిధేయతకు, ఇతర చెడుగులకు దూరంగా ఉంటాడు. ఆ విధంగా ఆ దాసుడు తన చెవులతో ఏది విన్నా, తన కళ్ళతో ఏది చూసినా, తన చేతులతో ఏది పట్టుకున్నా దేవుని అభీష్టం ప్రకారమే చేస్తాడు. అతని కాళ్ళు ఎటు నడిచి వెళ్ళినా అందులో దైవప్రసన్నత దాగి ఉంటుంది. ఈ రకమైన దైవప్రియత్వం, దైవవిధేయతల స్థానానికి దాసుడు చేరుకుంటే దేవుడు అతని ప్రార్థనలను తప్పకుండా స్వీకరిస్తాడు.

2. 'వలీ' అంటే ప్రత్యేకమైన వేషధారణతో సాధువుగా ఉండేవాడనో, సన్యాసి బైరాగిఅనో, ప్రాపంచిక ధ్యాస లేనివాడనో, సగం పిచ్చివాడనో, ఆరాధన విషయంలో తనదైన ఒక ఒరవడిని సృష్టించుకున్నవాడనో అర్థం కాదు. పైగా 'వలీ' అంటే ఇస్లామీయ విధులను ఖచ్చితంగా నిర్వర్తించేవాడనీ, స్వచ్ఛంద ఆరాధనలపట్ల సయితం ఎంతో మక్కువ గలవాడనీ, జీవితపు అన్ని రంగాలలో, సమస్త విభాగాలలో దైవవిధేయతకు కట్టుబడి ఉండేవాడనీ, తన ఉనికి ద్వారా సాటి మనుషులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, హద్దులు అతిక్రమించకుండా ఉండేవాడనీ భావం.

3. అలాంటి దేవుని ప్రియదాసులను ప్రేమించేవారిపట్ల అల్లాహ్ కూడా ప్రసన్నుడౌతాడు. వారితో శత్రుత్వం పెట్టుకునేవారు దైవాగ్రహానికి గురౌతారు.

4. నఫిల్ (స్వచ్ఛంద)సత్కార్యాలను పాటిస్తే దేవుని సామీప్యం పొందుతారన్నమాట నిజమే. అయితే దేవుని విధులు (ఫర్జ్‌లు) ప్రవక్త సున్నతులను ఆచరించడంతోపాటు నఫిల్

సత్కార్యాలు చేస్తే లాభముంటుందిగాని ఫర్జ్‌లను (విధులను), సున్నతులను విడిచిపెట్టి, నఫిల్ కార్యాలు చేస్తే ఒరిగేదేమీ ఉండదు. ఫర్జ్‌లు, సున్నత్‌లతో నిమిత్తం లేకుండా కేవలం నఫిల్ కార్యాలతోనే దైవసామీప్యాన్ని పొందవచ్చునన్నది ఓ అభూతకల్పన, పసలేని వాదన.

٩٦ ـ الثاني: عن أنس رضي الله عنه، عن النَّبِيِّ ﷺ فيمَا يَرْوِيهِ عَنْ رَبِّهِ عَزَّ وَجَلَّ قال: «إِذَا تَقَرَّبَ العَبْدُ إِلَيَّ شِبْراً تَقَرَّبْتُ إِلَيْه ذِرَاعاً، وَإِذَا تَقَرَّبَ إِلَيَّ ذِرَاعاً تَقَرَّبْتُ منهُ بَاعاً، وَإِذَا أَتَانِي يَمْشِي أَتَيْتُهُ هَرْوَلَةً» رواه البخاري.

96. తన ప్రభువు ఇలా అన్నాడంటూ దైవప్రవక్త (సల్లం) ఉల్లేఖించిన విషయాన్ని గురించి హజ్రత్ అనస్ (రజి) ఇలా తెలియజేశారు : "దాసుడు నాకు జానెడు దూరం దగ్గరయితే నేనతనికి మూరెడు దగ్గరవుతాను. అతను మూరెడు దూరం దగ్గరైతే నేను బారెడు దగ్గరవుతాను. అతను నా వైపుకు నడుచుకుంటూ వస్తే నేనతని వైపుకు పరుగెత్తుకుంటూ వస్తాను." *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఏకేశ్వరోపాసన ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దాసులపై దేవుని దయాదాక్షిణ్యాలు, కరుణాకటాక్షాలు వివరించబడ్డాయి. దాసులు చేసే చిన్న చిన్న సత్కార్యాలను దేవుడు ఇంతలంతలు చేసి పుణ్యం ప్రసాదిస్తాడని చెప్పబడింది.

٩٧ ـ الثالث: عن ابن عباس رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «نِعْمَتَانِ مَغْبُونٌ فِيهِمَا كَثِيرٌ مِنَ النَّاسِ: الصِّحَّةُ، والفَرَاغُ» رواه البخاري.

97. దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు : రెండు వరాలున్నాయి. వాటి దుర్వినియోగం వల్ల అనేక మంది నష్టానికి గురవుతారు. అవి : ఆరోగ్యం, తీరిక. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. హదీసులో 'ఘబన్' అనే పదం వచ్చింది. ఘబన్ అంటే నష్టం. తన వస్తువుని అతి తక్కువ ధరకు అమ్మటం లేదా ఇతరుల నుండి ఒక వస్తువును దాని అసలు ధరకంటే రెండు మూడు రెట్లు అధిక ధరకు కొనటాన్ని ఘబన్ అని చెప్పుకోవచ్చు. ఈ రెండు పరిస్థితుల్లోనూ మనిషికి నష్టమే వాటిల్లుతుంది. తనకు నష్టం జరిగినప్పుడు మనిషి చాలా విచారపడ్తాడు.

పై హదీసులో మనిషిని ఒక వ్యాపారిగా మరియు ఆరోగ్యం, తీరికలను పెట్టుబడిగా అభివర్ణించడం జరిగింది. పెట్టుబడిని జాగ్రత్తగా ఉపయోగించుకున్న వ్యాపారి లాభాన్ని పొందుతాడు. దీనికి విరుద్ధంగా పెట్టుబడిని దుర్వినియోగం చేసుకుంటే నష్టాన్ని చవిచూడవలసి వస్తుంది. అదేవిధంగా ఆరోగ్యం, తీరిక లాంటి ప్రకృతి వరాలను సరిగ్గా వినియోగించుకోకపోతే మనిషి ప్రళయదినం నాడు చాలా విచారపడ్తాడనీ, బాధపడతాడని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

2. మనుషుల్లో అనేకమంది ఈ రెండు భాగ్యాల విలువను గుర్తించరు. అందుకే వాళ్ళు తమ సమయాన్ని నిష్ప్రయోజనకరమైన పనుల్లో దుబారాగా వెచ్చిస్తుంటారు. తమ శరీర సత్తువను, దైవ అవిధేయతకు దారితీసే పనుల్లో వినియోగిస్తుంటారు. ప్రళయదినాన దేవుడు ఒక్కో విషయం గురించి లెక్క అడిగినప్పుడు మనిషి తన్ను తాను నిందించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

٩٨ ـ الرابع: عن عائشةَ رضي الله عنها، أَنَّ النَّبيَّ ﷺ كَانَ يَقُومُ مِنَ اللَّيْلِ حَتَّى تَتَفَطَّرَ قَدَمَاهُ، فَقُلْتُ لَهُ: لِمَ تَصْنَعُ هٰذَا يَا رَسُولَ اللهِ، وَقَدْ غَفَرَ اللهُ لَكَ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِكَ وَمَا تَأَخَّرَ؟! قَالَ: «أَفَلَا أُحِبُّ أَنْ أَكُونَ عَبْداً شَكُوراً؟» متفقٌ عليه. هذا لفظ البخاري، ونحوه في الصحيحين من رواية المُغيرة بن شُعْبَةَ.

98. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిళ్ళు తన పాదాలపై వాపు వచ్చేంతవరకూ నమాజులో నిలబడేవారు. అది చూసి నేను "మీకు ఇంత శ్రమ దేనికీ? అల్లాహ్ గతంలో మీవల్ల జరిగిన పాపాలను, జరగబోయే పాపాలను కూడా మన్నిం చేశాడు కదా?!" అని అడిగాను. దానికి ఆయన "నేను దైవానికి కృతజ్ఞుడైన దాసుణ్ణి కాకూడదా?" అని అనేవారు. (బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీలోనివి. బుఖారీ - ముస్లింలలో ఇలాంటిదే ముగీరా బిన్ షోబా (రజి) ఉల్లేఖనం కూడా ఉంది.)

(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని 'కపటుల' ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

1. దైవప్రవక్తలందరూ దురలవాట్ల వల్ల జరిగే ఘోర పాపాల (కబీరా గునాహ్)కు అతీతంగా ఉంటారన్న విషయమై యావత్తు ముస్లిం సమాజం ఏకాభిప్రాయంతో ఉంది. అయితే చిన్న చిన్న తప్పులు - మానవ సహజమైన దౌర్బల్యాల మూలంగా - దైవప్రవక్తల వల్ల కూడా జరగవచ్చని కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడుతున్నారు. కాని దైవప్రవక్తలు ఇలాంటి

చిన్న తప్పుల నుండి కూడా పునీతులని అత్యధిక మంది విద్వాంసులు వాదిస్తున్నారు. మరి దేవుడు దైవప్రవక్తను మన్నించాడన్న దానికి అర్థం ఏమిటన్న ప్రశ్న ఈ సందర్భంగా తలెత్తుతుంది. వాస్తవం ఏమిటంటే సజ్జనులకు ఫర్వాలేదనిపించే పనులే దేవుని ప్రియదాసులకు మహాపాతకాలుగా తోస్తాయి. దైవప్రవక్త (సల్లం) తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఉత్తమంగా లేకపోవటం చేత వాటిని తప్పులుగా, పొరపాట్లుగా అభివర్ణించడం జరిగింది. అయితే దేవుడు వాటిని కూడా క్షమించేశానని ప్రకటించాడు.

2. దేవుడు ఎవరికి ఎంతగా అనుగ్రహిస్తే వారు అంతగానే దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. దానికోసం దేవుని విధులను నిర్వర్తిస్తూ, దైవవిధేయతను పాటించడంతోపాటు వీలైనంత ఎక్కువగా స్వచ్ఛంద సత్కార్యాలు (నవాఫిల్) కూడా చేస్తూ ఉండాలి.

٩٩ ـ الخامس: عن عائشةَ رضي الله عنها أنها قالت: «كان رسولُ الله ﷺ إذَا دَخَلَ الْعَشْرُ أَحْيَا اللَّيْلَ،

99. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) (రమజాన్ నెలలోని చివరి) దశకం ప్రారంభం కాగానే రాత్రిళ్ళు జాగారం చేసేవారు. తన ఇంటివారిని కూడా (రాత్రి ఆఖరి జాములో) మేల్కొలిపేవారు. (దైవారాధనలో) బాగా శ్రమించేవారు. నడుం బిగించేవారు. *(బుఖారీ - ముస్లిం)*

وَأَيْقَظَ أَهْلَهُ، وَجَدَّ وَشَدَّ المِئْزَرَ» متفقٌ عليه. والمراد: الْعَشْرُ الأَوَاخِرُ مِنْ شهر رمضانَ. وَ«الْمِئْزَرُ»: الإِزَارُ، وَهُوَ كِنَايَةٌ عَنِ اعْتِزَالِ النِّسَاءِ، وَقيلَ: المُرَادُ تَشْمِيرُهُ للعِبَادَةِ. يُقالُ: شَدَدْتُ لهَذَا الأَمْرِ مِئْزَرِي، أَيْ: تَشَمَّرْتُ، وَتَفَرَّغْتُ لَهُ.

'అల్ అష్రుల్ అవాఖిర్' అంటే రమజాన్ నెలలోని చివరి దశకం. 'మీజర్' అంటే క్రిందివస్త్రం. ఆయన ఈ కాలంలో భార్యలకు దూరంగా ఉండేవారన్న విషయాన్ని ఈ పదం ద్వారా చూచాయగా చెప్పడం జరిగింది. మరికొంతమంది అభిప్రాయంలో దీనర్థం దైవారాధన కోసం నడుం బిగించడం. సాధారణంగా నేను ఈ పనికోసం నడుం కట్టుకున్నాను అని అంటారు. అంటే ఈ పనికోసం నేను సిద్ధమయ్యానని, తీరిగ్గా ఉన్నానని భావం.

(సహీహ్ బుఖారీలోని 'తరావీహ్ నమాజు' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'ఏతెకాఫ్' ప్రకరణంలోనూ ఈ హదీసును పొందుపరచడం జరిగింది.)

ముఖ్యాంశాలు

శుభప్రదమైన ఘడియలలో వీలైనంత ఎక్కువగా దైవారాధనలో గడపాలి, సత్కార్యాలు చేయాలి. దైవప్రవక్త (సల్లం) విధానం కూడా ఇదే.

١٠٠ ـ السادس: عن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «المُؤْمِنُ القَوِيُّ خَيْرٌ وَأَحَبُّ إِلَى اللهِ مِنَ المُؤْمِنِ الضَّعِيفِ وَفي كُلٌّ خَيْرٌ. احْرِصْ عَلَى مَا يَنْفَعُكَ، واسْتَعِنْ باللهِ وَلَا تَعْجَزْ. وَإِنْ أَصَابَكَ شَيْءٌ فَلا تَقُلْ: لَوْ أَنِّي فَعَلْتُ كَانَ كَذَا وَكَذَا، وَلٰكِنْ قُلْ: قَدَرُ اللهِ، وَمَا شَاءَ فَعَلَ؛ فَإِنَّ (لَوْ) تَفْتَحُ عَمَلَ الشَّيْطَانِ». رواه مسلم.

100. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : బలవంతుడైన విశ్వాసి బలహీనుడైన విశ్వాసికన్నా మెరుగైన వాడు, దేవునికి ప్రీతిపాత్రుడు. అయితే ప్రతి ఒక్కరిలోనూ (బలవంతుడైనా, బలహీనుడైనా) మంచి ఉంటుంది. మీకు ప్రయోజనం చేకూర్చే దానికోసమే ఆశపడండి. దైవ సహాయాన్ని అర్థించండి. లొంగిపోకండి. మీకేదైనా నష్టం కలిగితే ఇలా చేసినట్లైతే ఆ విధంగా జరిగేదే! అని అనకండి. దానికి బదులు దైవ నిర్ణయం ఇదేనేమో! ఆయన తాను కోరినది చేశాడు అని అనండి. ఎందుకంటే 'అయితే గీతే' అన్న పదాలు సైతాన్ పోకడలకు దారితీస్తాయి.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని 'విధివ్రాత' ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. బలవంతుడైన విశ్వాసి, బలహీనుడైన విశ్వాసి - ఇరువురిలోనూ మంచి ఉంటుందని పై హదీసులో చెప్పబడింది. ఈమాన్ (విశ్వాసం) అనేది వారిరువురిలోనూ ఉమ్మడిగా వున్న ధర్మం. అయితే బలవంతుడైన విశ్వాసి బలహీనుడైన విశ్వాసికన్నా యోగ్యుడనీ, అల్లాహ్‌కు ప్రియమైనవాడని చెప్పబడింది. ఎందుకంటే విశ్వాసి బలంగలవాడైతే ఆరాధనలు, విధులు, సున్నతులు చక్కగా నిర్వర్తించగలడు. ఇంకా దైవమార్గంలో పోరాడటానికి కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు.

2. కష్టాల వలయంలో చిక్కుకున్నప్పుడు సహనాన్ని, స్థైర్యాన్ని, దైవ నిర్ణయాల పట్ల తన అంగీకారభావాల్ని ప్రదర్శించాలి. అంతేగాని ఇలా చేసినట్లయితే అలా జరిగేది కాదేమో! అని అనకూడదు. ఎందుకంటే అయితే, గీతే అంటూ కాకిలెక్కలు వేసినప్పుడు షైతాన్‌కు మనిషిని సన్మార్గం నుండి తప్పించడానికి అవకాశం దొరుకుతుంది.

١٠١ ـ السابع: عنه أَنَّ رسولَ الله ﷺ قال: «حُجِبَتِ النَّارُ بالشَّهَواتِ، وحُجِبَتِ الجَنَّةُ بالمَكَارِهِ» متفقٌ عليه. وفي روايةٍ لمسلم: «حُفَّت» بَدَلَ «حُجِبَتْ» وَهُوَ بمَعْنَاهُ؛ أَيْ: بَيْنَهُ وَبَيْنَهَا هٰذا الحِجَابُ؛ فَإِذا فَعَلَهُ دَخَلَهَا.

101. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: నరకం మనోవాంఛలతో ఆవరించబడి ఉన్నది. స్వర్గం అవాంఛనీయమైన పనులతో కప్పబడి ఉన్నది. *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో 'హుజిబత్'కు బదులు 'హుఫ్ఫత్' అన్న పదం ఉంది. రెండింటికీ అర్థం ఒక్కటే. మనిషికీ మరియు స్వర్గనరకాలకు మధ్య ఈ అడ్డుతెర ఉంది. మనిషి ఆయా పనులు చేస్తే స్వర్గంలోనో లేక నరకంలోనో ప్రవేశిస్తాడని భావం అన్నమాట.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, ఇంకా సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల వర్ణన ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసుకు భావం ఏమిటంటే, మనిషికీ - నరకానికి మధ్య మనోవాంఛలు, ప్రాపంచిక సుఖాలు అడ్డంగా ఉన్నాయి. మనిషి తన మనోవాంఛలు, ప్రాపంచిక సుఖాల్లో చిక్కుకుంటే క్రమంగా అతను నరకంలోకి ప్రవేశిస్తాడు. దీనికి విరుద్ధంగా మనిషికీ - స్వర్గానికి మధ్య కష్టాలు, ఆపదలు లేదా ఇస్లాం ధర్మాదేశాలు, విధులు అడ్డంగా ఉన్నాయి. అలాంటి ఆపత్సమయాల్లో సహనాన్ని ప్రదర్శించడం, ఇస్లాం ధర్మ విధులను నిర్వర్తించడం మనిషికి ఒకింత కష్టంగా తోచినప్పటికీ పుణ్యఫలాపేక్షతో ఓర్చుకుంటే అతను స్వర్గప్రవేశానికి అర్హతను సంపాదిస్తాడు.

١٠٢ ـ الثامن: عن أبي عبد الله حُذَيْفَةَ بْنِ اليَمَانِ، رضي الله عنهما، قال: صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ ذَاتَ لَيْلَةٍ، فَافْتَتَحَ الْبَقَرَةَ، فَقُلْتُ يَرْكَعُ عِنْدَ المِائَةِ، ثُمَّ مَضَى؛ فَقُلْتُ يُصَلِّي بِهَا فِي رَكْعَةٍ، فَمَضَى؛ فَقُلْتُ يَرْكَعُ بِهَا، ثُمَّ افْتَتَحَ النِّسَاءَ؛ فَقَرَأَهَا، ثُمَّ افْتَتَحَ آلَ عِمْرَانَ فَقَرَأَهَا، يَقْرَأُ مُتَرَسِّلاً إِذَا مَرَّ بِآيَةٍ فِيها تَسْبِيحٌ سَبَّحَ، وَإِذَا مَرَّ بِسُؤَالٍ سَأَلَ، وَإِذَا مَرَّ بِتَعَوُّذٍ تَعَوَّذَ، ثُمَّ رَكَعَ فَجَعَلَ يَقُولُ: «سُبْحَانَ رَبِّيَ العَظِيمِ» فَكَانَ رُكُوعُه نَحْواً مِنْ قِيَامِهِ ثُمَّ قالَ: «سَمِعَ الله لِمَنْ حَمِدَهُ،

102. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ హుజైఫా బిన్ యమాన్ (రజి) కథనం : ఒకరాత్రి నేను దైవప్రవక్త (సల్లం) వెంట నమాజు చేశాను. నమాజులో ఆయన బఖర సూరా చదవటం ప్రారంభించారు. నేను (మనసులో) ఆయన నూరు వాక్యాల తరువాత రుకూ చేస్తారని అనుకున్నాను. కాని (నూరు వాక్యాలు అయిపోయిన తరువాత కూడా) ఆయన పారాయణాన్ని కొనసాగించారు. నేను (మనసులో) ఒక రకాతులో దీనిని చదువుతారేమో అనుకున్నాను. కాని ఆ తరువాత కూడా ఆయన ఇంకా చదువుతూనే ఉన్నారు. నేను ఈ సూరా పూర్తవగానే రుకూ చేస్తారేమో అనుకున్నాను. కాని (బఖరా సూరా పూర్తవగానే) ఆయన నిసా సూరా మొదలెట్టారు. అది కూడా పూర్తిగా చదివి ఆలి ఇమ్రాన్ సూరా చదవటం ప్రారంభించారు. అదీ పూర్తిగా చదివారు. నిదానంగా చదువుతూనే ఏదైనా వాక్యంలో దేవుని పవిత్రతను గురించిన ప్రస్తావన వస్తే అక్కడ దేవుని పవిత్రతను కొనియాడేవారు. దైవాన్ని అర్థించమనే వాక్యాలు వచ్చినప్పుడు అక్కడ ఆగి దైవాన్ని అర్థించేవారు, దేవుని శరణు వేడే ప్రస్తావన వస్తే దైవాన్ని శరణువేడుకునేవారు. (ఈ విధంగా ఆలి ఇమ్రాన్ సూరా పూర్తయిన తరువాత) ఆయన రుకూ చేశారు. రుకూలో 'సుబ్హాన రబ్బియల్ అజీం' అని పలికారు. ఆయన రుకూ దాదాపు

رَبَّنَا لَكَ الحَمْدُ» ثمَّ قَامَ قِيَاماً طَوِيلاً قَرِيباً مِمَّا رَكَعَ، ثمَّ سَجَدَ فَقَالَ: «سُبْحَانَ رَبِّيَ الأَعْلَى» فَكَانَ سُجُوْدُهُ قَرِيباً مِنْ قِيَامِهِ. رواه مسلم.

ఆయన ఖియామ్ (నిలబడి) నంతసేపు పట్టింది. తరువాత ఆయన 'సమి యల్లాహు లిమన్ హమిదా' అంటూ రుకూ నుంచి లేచి నిలబడ్డారు. అప్పుడు కూడా ఇంచుమించు రుకూ చేసి నంతసేపు నిలబడ్డారు (ఖౌమా చేశారు.) ఆ తరువాత సజ్దా చేశారు. సజ్దాలో 'సుబ్హాన రబ్బియల్ ఆలా' అని చదివారు. ఆయన సజ్దా కూడా ఆయన నిలబడినంతసేపు పట్టింది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని 'ప్రయాణీకుల నమాజు' ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. నఫిల్ నమాజులను సామూహికంగా చేయవచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.
2. నమాజులో ఖుర్ఆన్ పారాయణం చేసినప్పుడు సూరాల వరుస క్రమాన్ని పాటిస్తూ చదవాలన్న నియమం లేదు. కొంతమంది వరుసక్రమాన్ని పాటించడం అవసరమని తలపోస్తున్నారు. కాని హదీసులో దైవప్రవక్త (సల్లం) ముందుగా సూరె నిసాను పఠించి ఆ తరువాత ఆలి ఇమ్రాన్ సూరాను పఠించడం గమనార్హం!
3. నఫిల్ నమాజులను సుదీర్ఘంగా చేయడం అభిలషణీయం.

١٠٣ ـ التاسع: عن ابن مسعود رضي الله عنه قال: صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ لَيْلَةً فَأَطَالَ القِيَامَ حَتَّى هَمَمْتُ بِأَمْرِ سُوءٍ! قِيلَ: وَمَا هَمَمْتَ بِهِ؟ قَالَ: هَمَمْتُ أَنْ أَجْلِسَ وَأَدَعَه. متفقٌ عليه.

103. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం : ఒక రాత్రి నేను దైవప్రవక్త (సల్లం)తో పాటు నమాజ్ చేశాను. ఆ నమాజులో దైవప్రవక్త (సల్లం) చాలా సేపు నిలబడి ఉన్నారు. నేను (ఆయనతో పాటు నిలబడలేక) ఒక చెడుపని చేద్దామని సంకల్పించు కున్నాను.

'అప్పుడు మీరేమి చేయదలచు కున్నారు?' అని ఎవరో అడగ్గా, "నేను

ఆ నమాజులో దైవప్రవక్తను అనుసరించకుండా కూర్చుందామనుకున్నాను" అని ఆయన చెప్పారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. నమాజులో ఇమామ్‌ను అనుసరించకుండా దానికి వ్యతిరేకమైన పనులు చేయటం చెడ్డ పని అని ఈ హదీసు చెబుతోంది. ఎందుకంటే ముఖ్తదీలు (అనుయాయులు) తప్పకుండా ఇమామ్‌ను అనుసరించాలని ఆదేశించబడింది.

2. సందేహాన్ని నివృత్తి చేసుకోవడం కోసం ప్రశ్నించడం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది.

١٠٤ ـ العاشر: عن أنس رضي الله عنه، عن رسول الله ﷺ قال: «يَتْبَعُ الْمَيِّتَ ثَلاثَةٌ: أَهْلُهُ وَمَالُهُ وَعَمَلُهُ؛ فَيَرْجِعُ اثْنَانِ وَيَبْقَى وَاحِدٌ: يَرْجِعُ أَهْلُهُ وَمَالُهُ، وَيَبْقَى عَمَلُهُ» متفقٌ عليه.

104. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అనస్ (రజి) తెలియజేశారు: మృతుని వెంట మూడు వస్తువులు వెళతాయి - అతని పరివారం, అతని సంపత్తి, అతని కర్మలు. వాటిలో రెండు వస్తువులు వెనక్కి తిరిగి వస్తాయి. ఒక్కటి మాత్రం అతనికి తోడుగా ఉంటుంది. అతని పరివారం, అతని ధనసంపదలు తిరిగి వస్తాయి. అతను చేసుకున్న కర్మలు మాత్రం తోడుగా ఉంటాయి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

మనిషి పీలైనంత ఎక్కువగా సత్కర్మలు చేసుకోవాలని ఈ హదీసులో పురికొల్పడం

జరిగింది. మనిషి చనిపోయిన తరువాత అతని బంధుమిత్రులందరూ అతణ్ణి సమాధిలో పూడ్చిపెట్టి అతణ్ణి ఒంటరిగా విడిచి వెళ్ళిపోతారు. అలాంటి భయంకరమైన సమాధి చీకట్లలో అతని సదాచరణ ఒక్కటే తోడుగా ఉండి, అతణ్ణి అక్కడి యాతనల నుంచి కాపాడుతుంది.

١٠٥ ـ الحادي عشر: عن ابن مسعود رضي الله عنه قال: قال النبي ﷺ: «الْجَنَّةُ أَقْرَبُ إلى أَحَدِكُمْ مِنْ شِرَاكِ نَعْلِهِ وَالنَّارُ مِثْلُ ذلِكَ» رواه البخاري.

105. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : స్వర్గం మీ పాదుక పట్టీ కన్నా మీకు దగ్గరలో ఉంది. అదేవిధంగా నరకం కూడా అంతే సమీపంలో ఉంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గమైనా, నరకమైనా మనిషి చేసుకున్న కర్మలకు ప్రతిఫలంగా లభించేదే కాబట్టి ఈ రెండూ మనిషికి అత్యంత సమీపంలో ఉన్నాయని, చేతికందినంత దగ్గరలో ఉన్నాయని హదీసులో అభివర్ణించడం జరిగింది. మనిషి సత్కర్మలు చేస్తే స్వర్గానికి పోతాడు, దుష్కర్మలు చేస్తే నరకాగ్నికి ఆహుతి అవుతాడు. మనిషికీ, స్వర్గ నరకాలకు మధ్య ఒక్క మరణమే అడ్డుగోడగా ఉంది. అది తొలగిపోయిననాడు అతడు స్వర్గ సుఖాలకు అర్హుడవుతాడో లేక నరక జ్వాలలకు ఆహుతి అవుతాడో తేల్చేయడం జరుగుతుంది.

١٠٦ ـ الثاني عشر: عن أبي فِراسٍ رَبيعَةَ بْنِ كَعْبٍ الأَسْلَمِيِّ خَادِمِ رسول الله ﷺ، وَمِنْ أَهْلِ الصفَّةِ رضي الله عنه قال: كُنْتُ أَبِيتُ مَعَ رسول الله ﷺ، فَآتِيهِ بِوَضوئِهِ وحَاجَتِهِ، فَقَالَ: «سَلْنِي»، فَقُلْت: أَسْأَلُكَ مُرَافَقَتَكَ في الجَنَّةِ. فَقَالَ: «أَوَ غَيْرَ ذٰلِكَ؟»، قُلْت: هُوَ ذٰاكَ، قال: «فَأَعِنِّي عَلى نَفْسِكَ بِكَثْرَةِ السُّجُودِ» رواه مسلم.

106. దైవప్రవక్త (సల్లం) సేవకులు మరియు సుప్సా విద్యార్థుల్లో ఒకరైన హజ్రత్ అబూ ఫిరాస్ రబీయా బిన్ కాబ్ అస్లమీ (రజి) కథనం : నేను రాత్రిపూట దైవప్రవక్త (సల్లం) వెంట ఉండేవాడిని. ఆ సమయంలో నేనాయనకు వుజూ చేసుకోవటానికి నీళ్ళు, ఇతర అవసరమైన వస్తువులు అందించేవాణ్ణి. (ఒకరోజు ఆయన నా పట్ల ప్రసన్నులై) "నానుండి నీకేం కావాలో కోరుకో" అన్నారు. అందుకు నేను "స్వర్గంలో మీకు తోడుగా ఉండే భాగ్యాన్ని కోరుకుంటున్నాను" అని విన్నవించు

కున్నాను. తిరిగి ఆయన "ఇంకా ఏమైనా కోరుకుంటున్నావా" అని అడిగారు. దానికి నేను "అది చాలు" అని అన్నాను. అప్పుడు ఆయన "మరయితే దానికోసం ఎక్కువగా సజ్దాలు చేస్తూ నాకు చేదోడుగా ఉండు" అని అన్నారు. (అంటే ఎక్కువగా నఫిల్ నమాజులు చేస్తూ ఉండు. ఈ విధంగా కోరిక సిద్ధించే మార్గంలో నాకు చేదోడుగా ఉండు. ఎందుకంటే నా ప్రార్థనతోపాటు నీ శ్రమ కూడా దానికి మరింత బలం చేకూర్చుతుంది.)

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మస్జిదె నబవీ ప్రాంగణంలో ఒక అరుగు ఉండేది. అరబీ భాషలో అరుగును "సుప్ఫా" అంటారు. ఇస్లాంలో ఇది ప్రప్రథమ విద్యాపీఠం. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గారే ఈ విద్యాపీఠానికి గురువుగా, బోధకునిగా వ్యవహరించేవారు. దైవప్రవక్త దగ్గర ధర్మజ్ఞానాన్ని నేర్చుకోవడానికి వచ్చే నిరుపేదలు, అభాగ్యులైన విద్యార్థులు ఈ అరుగు దగ్గరే కాలం గడిపేవారు.

2. ఈ హదీసు ఆచరణలోని ప్రాముఖ్యతను, దైవప్రవక్త విధానాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను తేటతెల్లం చేసింది. ఈ రెండూ లేకపోతే రేయింబవళ్ళు దైవప్రవక్తతో పాటు గడిపిన ఆయన ప్రియసహచరులకు కూడా స్వర్గంలో ఆయన సాంగత్యం లభించదని హెచ్చరిస్తోంది. మరలాంటప్పుడు ఆచరణకు, దైవప్రవక్త (సల్లం) విధానానికి ఏమాత్రం విలువ ఇవ్వని వారికి ఆ భాగ్యం లభిస్తుందనడం సరైనదేనా?!

١٠٧ ـ الثالث عشر: عن أبي عبد الله ـ وَيُقَال: أَبُو عَبْدِ الرَّحْمٰنِ ـ ثَوْبَانَ مَوْلَى رسولِ الله ﷺ قال: سَمِعْتُ رسولَ الله ﷺ يقول: «عَلَيْكَ بِكَثْرَةِ

107. దైవప్రవక్త (సల్లం) చేత స్వేచ్ఛ నొసగబడిన బానిస, హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ (కొంతమంది అబూ అబ్దుర్రహ్మాన్ అంటారు) సౌబాన్ (రజి), దైవప్రవక్త ఈ విధంగా ఉపదేశిస్తుండగా

السُّجُودِ؛ فَإِنَّكَ لَنْ تَسْجُدَ لله سَجْدَةً إِلَّا رَفَعَكَ اللهُ بِهَا دَرَجَةً، وَحَطَّ عَنْكَ بِهَا خَطِيئَةً». رواه مسلم.

తాను విన్నానని తెలియజేశారు: "సొబాన్! నీవు ఎక్కువగా సజ్దాలు చేస్తూ ఉండు. ఎందుకంటే నీవు చేసే ప్రతి సజ్దాకు బదులుగా అల్లాహ్ నీకు ఒకింత పదోన్నతి కల్పిస్తాడు. మరియు ఒక పాపాన్ని తొలగిస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సజ్దాలు ఎక్కువగా చేయడమంటే నమాజులు పాటించడమని అర్థం. ఫర్జ్ నమాజులే గాకుండా నఫిల్ నమాజులు కూడా చేస్తూ ఉంటే అవి విశ్వాసి స్థానాలను ఉన్నతం చేయటంతోపాటు పాపాలకు పరిహారంగా కూడా దోహదపడతాయి.

١٠٨ ـ الرابع عشر: عن أبي صَفْوَانَ عبدِ الله بنِ بُسْرٍ الأَسْلَمِيِّ، رضي الله عنه، قال: قال رسول الله ﷺ: «خَيْرُ النَّاسِ مَنْ طَالَ عُمُرُه وحَسُنَ عَمَلُه» رواه الترمذي، وقال: حديثٌ حسنٌ. «بُسْر»: بضم الباءِ وبالسين المهملة.

108. హజ్రత్ అబూ సఫ్వాన్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ అస్లమీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : దీర్ఘాయుషుతో పాటు సదాచరణ కలిగిన వ్యక్తి ప్రజలందరిలోకెల్లా ఉత్తముడు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయములు)

ముఖ్యాంశాలు

విశ్వాసం (ఈమాన్), సదాచరణలతోపాటు దీర్ఘాయుషు లభించడం కూడా ఒక వరమే. దీనికి విరుద్ధంగా ఈ రెండింటిలో ఏది లోపించినా ఆయువు పెరిగిన కొద్దీ జీవితం పాపాల పుట్టగా తయారవుతుంది. ఇటువంటి దీర్ఘాయుషు మనిషి పాలిట వినాశకరంగా పరిణమిస్తుంది.

2. ఈ వరం విలువను గుర్తించనివారు చాలా నష్టపోతారు.

١٠٩ ـ الخامس عشر: عن أنسٍ رضي الله عنه، قال: غَابَ عَمِّي أَنَسُ بنُ

109. హజ్రత్ అనస్ (రజి) కథనం : నా బాబాయి అనస్ బిన్ నజర్ బద్ర్ యుద్ధంలో పాల్గొనలేదు. (అందుకు

النَّضرِ رضي الله عنه، عن قتالِ بَدْرٍ، فقال: يا رسولَ الله غِبْتُ عَن أَوَّل قِتَالٍ قَاتَلْتَ المُشْركينَ، لَئِن اللهُ أَشْهَدَنِي قِتَالَ المُشْرِكينَ لَيُرِيَنَّ اللهُ مَا أَصْنَعُ. فَلَمَّا كَانَ يَوْمُ أُحُدٍ انكَشَفَ المُسْلِمُونَ، فَقَالَ؛ اللَّهُمَّ أَعْتَذِرُ إِلَيْكَ مِمَّا صَنَعَ هَـؤُلَاءِ - يَعْنِي أَصْحَابَه - وَأَبْرَأُ إِلَيْكَ مِمَّا صَنَعَ هَؤُلَاءِ - يَعْنِي المُشْرِكِينَ - ثُمَّ تَقَدَّمَ فَاسْتَقْبَلَهُ سَعْدُ بْنُ مُعَاذٍ، فَقَالَ: يَا سَعْدُ بْنَ مُعَاذٍ الجَنَّةُ وَرَبِّ الكَعْبَةِ، إِنِّي أَجِدُ رِيحَهَا مِنْ دُونِ أُحُدٍ. قال سَعْدٌ: فَمَا اسْتَطَعْتُ

ఆయన ఎంతగానో విచారపడేవారు). ఒకసారి ఆయన దైవప్రవక్త (సల్లం)తో ఇలా అన్నారు - "దైవప్రవక్తా! మీరు బహుదైవారాధకులతో చేసిన తొలి యుద్ధంలో నేను పాల్గొనలేదు. ఒకవేళ దేవుడు భవిష్యత్తులో నాకు బహుదైవారాధకులతో యుద్ధం చేసే అవకాశాన్ని కల్పించినట్లయితే అప్పుడు నేనేం చేస్తానో అల్లాహ్ చూస్తాడు (లేక చూపిస్తాడు)."

(కొంతకాలం తరువాత) ఉహుద్ యుద్ధం జరిగిన నాడు (ప్రారంభంలో) ముస్లింలు చెల్లాచెదరై ఓడిపోయారు. అప్పుడు ఆయన (నా బాబాయి) ఇలా అన్నారు - "ఓ దేవా! వీరి (వెనక్కి తగ్గిపోయిన నా స్నేహితుల) చేతకాని తనానికి, ఇంకా ఈ బహుదైవారాధకుల నిర్వాకానికి నేను అతీతుణ్ణి" (ఇలా అన్న తరువాత) ఆయన ముందుకు నడిచారు. అప్పుడు ఆయనకు సాద్ బిన్ ముఆజ్ (రజి) ఎదురయ్యారు. ఆయన సాద్ (రజి) నుద్దేశించి "ఓ సాద్ బిన్ ముఆజ్! కాబాగృహపు ప్రభువుతోడు! ఉహుద్ కొండలకన్నా దగ్గర్లో నుంచి నాకు స్వర్గసువాసన వస్తోంది" అంటూ (శత్రువుల పంక్తుల్లోకి చొచ్చుకుపోయి వీరోచితంగా పోరాడుతూ అమరగతి నొందారు.) అప్పుడు హజ్రత్ సాద్ (రజి) "దైవప్రవక్తా! ఆయన చేసినది నా వల్ల

يا رَسولَ اللهِ مَا صَنَعَ! قال أنسٌ: فَوَجَدْنَا بِهِ بِضْعاً وَثَمَانِينَ ضَرْبَةً بِالسَّيْفِ، أَوْ طَعْنَةً بِرُمْحٍ، أَوْ رَمْيَةً بِسَهْمٍ، وَوَجَدْنَاهُ قَدْ قُتِلَ وَمَثَّلَ بِهِ المُشْرِكُونَ فَمَا عَرَفَهُ أَحَدٌ إلا أُخْتُهُ بِبَنَانِهِ. قال أنسٌ: كُنَّا نَرَى أَوْ نَظُنُّ أَنَّ هَذِهِ الآيَةَ نَزَلَتْ فِيهِ وَفِي أَشْبَاهِهِ: ﴿مِّنَ الْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُوا مَا عَاهَدُوا اللَّهَ عَلَيْهِ﴾ [الأحزاب: ٢٣] إلى آخرها، متفقٌ عليه.

قوله: «لَيُرِيَنَّ اللهُ» رُوي بضم الياء وكسر الراء؛ أيْ: لَيُظْهِرَنَّ اللهُ ذٰلِكَ للنَّاسِ ورُوي بفتحهما، ومعناه ظاهر والله أعلم.

కాలేకపోయింది" అని విచారం వ్యక్తం చేశారు.

హజ్రత్ అనస్ (రజి) అంటున్నారు : మేము ఆయన శరీరంపై ఎనభై కంటే ఎక్కువ ఖడ్గం వేటులు, ఈటె పొడుపులు మరియు బాణాల గాయాలు చూశాము. మేము చూసేటప్పటికే ఆయన హత్యచేయబడి వున్నారు. హత్య చేయబడిన తరువాత బహుదైవారాధకులు ఆయన మృతదేహాన్ని చీల్చి చెండాడారు. (ఆగ్రహావేశాలతో ఆయన శరీరావయవాలను ముక్కలు ముక్కలుగా నరికారు. ముఖాన్ని పాడు చేశారు). అందువల్ల ఎవరూ ఆయన్ని గుర్తుపట్టలేకపోయారు. చివరికి ఆయన చెల్లెలు ఆయన్ని వ్రేళ్ళ చిగుళ్ళ ఆధారంగా గుర్తుపట్టింది. హజ్రత్ అనస్ (రజి) అన్నారు : బహుశా ఈ దివ్య ఖుర్ఆన్ సూక్తి ఈయన మరియు ఈయన లాంటివారి గురించే అవతరించిందని మేమనుకుంటున్నాము- "విశ్వాసులలో కొందరు అల్లాహ్‌కు తాము చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపినవారు ఉన్నారు....." (పూర్తి ఆయతు) (అల్ అహ్‌జాబ్ : 23)

(బుఖారీ - ముస్లిం)

'లయురియన్నల్లాహు' అంటే అల్లాహ్ దానిని ప్రజలముందు బహిరంగ పరుస్తాడు. ఇది 'లయరయన్నల్లాహు' అని కూడా ఉల్లేఖించబడుతోంది.

అప్పుడు దీనికి అల్లాహ్ చూస్తాడు అని అర్థం. (వల్లాహు ఆలము)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం. సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. దైవమార్గంలో అమరగతినొంది స్వర్గంలోకి ప్రవేశించాలని ప్రవక్త సహచరులు ఎంతగా పరితపించిపోయేవారో ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది.
2. మనిషి స్వచ్ఛందంగా మంచిపనులు చేయాలని భావించి దాని కోసం స్వయంగా కట్టుబడి ఉండటం ఎంతో అభిలషణీయమని కూడా ఈ హదీసు బోధపరుస్తోంది.

١١٠ ـ السادس عشر: عن أبي مسعودٍ عُقْبَةَ بنِ عَمْرٍو الأنصاريِّ البدريِّ رضي الله عنه قال: لَمَّا نَزَلَتْ آيَةُ الصَّدَقَةِ كُنَّا نُحَامِلُ على ظُهُورِنَا. فَجَاءَ رَجُلٌ فَتَصَدَّقَ بِشَيْءٍ كَثِيرٍ فَقَالُوا: مُرَاءٍ، وجاءَ رَجُلٌ آخَرُ فَتَصَدَّقَ بصَاعٍ فقالُوا: إنَّ اللهَ لَغَنِيٌّ عَنْ صاعِ هَذَا! فَنَزَلَتْ ﴿ٱلَّذِينَ يَلْمِزُونَ ٱلْمُطَّوِّعِينَ مِنَ ٱلْمُؤْمِنِينَ فِى ٱلصَّدَقَٰتِ وَٱلَّذِينَ لَا يَجِدُونَ إِلَّا جُهْدَهُمْ﴾ [التوبة: ٧٩]. متفقٌ عليه [هذا لفظ البخاري]. و«نُحَامِلُ» بضم النون، وبالحاءِ المهملة: أيْ يَحْمِلُ أَحَدُنَا عَلَى ظَهْرِهِ بالأُجْرَةِ، وَيَتَصَدَّقُ بها.

110. హజ్రత్ అబూ మస్‌వూద్ ఉఖబా బిన్ అమ్ర్ అన్సారీ (రజి) కథనం: సదఖా (దానధర్మాల) సూక్తి అవతరించిన కాలంలో మేము వీపులపై మోపులు మోసేవాళ్ళం (అంటే కాయకష్టం చేసుకొని బ్రతికేవాళ్ళం). అలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా ఒక వ్యక్తి పెద్ద మొత్తంలో దానధర్మాలు చేశాడు. దానికి కపటులు ఇతను పరుల మెప్పుకోసం దానధర్మాలు చేస్తున్నాడని నిరుత్సాహపర చారు. మరో వ్యక్తి ఒక 'సా' (దాదాపు రెండున్నర కిలోల) ధాన్యం దానం చేయగా దేవుడికి ఈ రెండున్నర కిలోల ధాన్యం అక్కర్లేదంటూ కపటులు అతణ్ణి హేళన చేశారు. అప్పుడు ఈ సూక్తి అవతరించింది : "సంతోషంతో, ఇష్టంతో విశ్వాసులు చేసే ధన త్యాగాలను కించపరుస్తూ వారు మాట్లాడతారు. దేవుని మార్గంలో ఇచ్చేందుకు తాము శ్రమకోర్చి ఇచ్చేది తప్ప మరేదీ తమ వద్ద లేనివారిని

వారు హేళన చేస్తారు." (అత్ తౌబా:79)
(బుఖారీ - ముస్లిం)

వాక్యాలు మాత్రం బుఖారీలోనివి.

'నుహామిలు' అంటే మాలోని ఒక వ్యక్తి తన వీపుపై మోపులు మోసి దానివల్ల వచ్చిన కూలిని దానం చేసేవాడని భావం.

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలోనూ, మరియు సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ప్రతి మనిషీ తన శక్తిమేరకు దైవమార్గంలో ఖర్చుపెట్టాలని ఈ హదీసు బోధపరుస్తోంది. ఉంటే ఏదైనా ఇవ్వొచ్చు, లేకుంటే కొంతైనా దైవమార్గంలో ఖర్చుపెట్టవచ్చు. ఎక్కువగా దానధర్మాలు చేసేవారిని పరుల మెప్పుకోసం చేస్తున్నారని నిరుత్సాహపరచటం, తక్కువగా దానధర్మాలు చేసేవారిని హేళన చేయడం కపటుల లక్షణం అని కూడా పై హదీసు ద్వారా తెలుస్తోంది. విశ్వాసులు ఇలాంటి కపటాచారుల హేళనలకు నొచ్చుకోకుండా, తాము కూడా ఇతరులతో ఈ విధమైన దుర్భాషలాడకుండా జాగ్రత్తగా మసలుకోవాలి.

١١١ ـ السابع عشر: عن سعيدِ بنِ عبدِ العزيزِ، عن رَبيعةَ بنِ يزيدَ، عن أبي إدريسَ الخَوْلَاني، عن أبي ذَرٍّ جُنْدُبِ بنِ جُنَادَةَ، رضي الله عنه، عن النَّبيِّ ﷺ فِيمَا يَرْوِي عَنِ الله تبارك وتعالى أنه قال: «يا عِبَادِي إِنِّي حَرَّمْتُ الظُّلْمَ عَلى نَفْسِي وَجَعَلْتُهُ بَيْنَكُمْ مُحَرَّماً فَلَا تَظَالَمُوا،

111. దైవప్రవక్త (సల్లం) అల్లాహ్ నుండి విన్న వృత్తాంతాన్ని సయీద్ బిన్ అబ్దుల్ అజీజ్, రబీయా బిన్ యజీద్ నుండి, ఆయన అబూ ఇద్రీస్ ఖౌలానీ నుండి, మరి ఆయన హజ్రత్ అబూజర్ జుందుబ్ బిన్ జునాదా (రజి) నుండి సేకరించారు : (అల్లాహ్ ఇలా అన్నాడు) "ఓ నా దాసులారా! నేను నాపై అన్యాయాన్ని నిషేధించుకున్నాను. అదే విధంగా మీ మధ్య కూడా దానిని నిషేధించాను. కనుక మీరు పరస్పరం అన్యాయానికి ఒడిగట్టకండి. నా దాసులారా! నేను సన్మార్గం చూపించిన వాడు తప్ప మీరందరూ మార్గభ్రష్టులే.

يا عِبَادِي كُلُّكُمْ ضَالٌّ إِلَّا من هَدَيْتُهُ؛ فَاسْتَهْدُونِي أَهْدِكُمْ، يَا عِبَادِي كُلُّكُمْ جَائِعٌ إِلَّا مَنْ أَطْعَمْتُهُ؛ فَاسْتَطْعِمُونِي أُطْعِمْكُمْ، يا عِبَادِي كُلُّكُمْ عَارٍ إِلَّا مَنْ كَسَوْتُهُ، فاسْتَكْسُونِي أَكْسُكُم، يَا عِبَادِي إِنَّكم تُخطِئُونَ بالليلِ والنَّهَارِ وَأَنَا أَغْفِرُ الذُّنُوبَ جَمِيعاً، فاسْتَغْفِرُونِي أَغْفِرْ لَكُمْ، يَا عِبَادِي إِنَّكُمْ لَنْ تَبْلُغُوا ضَرِّي فَتَضُرُّونِي، وَلَنْ تَبْلُغُوا نَفْعِي فَتَنْفَعُونِي، يَا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ، وَإِنْسَكُمْ وجِنَّكُمْ، كَانُوا عَلى أَتْقَى قَلْبِ رَجُلٍ وَاحِدٍ منكُمْ مَا زَادَ ذٰلكَ في مُلكِي شَيْئاً، يا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوا

కనుక మార్గం చూపెట్టమని నన్ను అడగండి. నేను మీకు సన్మార్గం చూపిస్తాను. దాసులారా! నేను తినిపిం చినవాడు తప్ప మీరందరూ ఆకలిగొన్న వారే. కనుక అన్నం పెట్టమని నన్ను డగండి. నేను మీకు అన్నం తినిపిస్తాను. దాసులారా! నేను బట్టలు తొడిగించిన వాడు తప్ప మీరంతా నగ్నంగా ఉన్నవారే. కనుక బట్టలకోసం నన్ను అర్థించండి, నేను మీకు బట్టలు తొడిగిస్తాను. నా దాసులారా! మీరు రాత్రింబవళ్ళు తప్పులు చేస్తుంటారు. నేను పాపాలన్నిం టినీ తుడిచిపెట్టగలవాడను. కనుక క్షమాభిక్ష కోసం నన్ను మొరపెట్టుకోండి. మిమ్మల్ని నేను మన్నిస్తాను. నా దాసులారా! మీరు నాకు కీడు తలపెట్టే స్థానానికి చేరుకో లేరు. నాకు మేలు చేసే స్థాయికీ ఎదగలేరు.

ఓ నా దాసులారా! మొదటి నుంచి చివరి దాకా మీ మానవులు, జిన్నాతులందరూ కూడా మీలో అత్యంత దైవభక్తిపరా యణుడైన ఒక వ్యక్తిలా మారిపోయినా దానివల్ల నా సామ్రాజ్యానికి ఇసుమంత ప్రయోజనం ఉండదు. (అంతేకాదు) నా దాసులారా! మొదటి నుంచీ చివరిదాకా మీ మానవులు, జిన్నాతులందరూ కూడా మీలో అందరికన్నా పరమ అవిధేయి లాగా మారిపోయినా దానివల్ల నా సామ్రాజ్యానికి ఇసుమంత లోటు ఉండదు. ఓ నా దాసులారా! మొదటి నుంచి చివరిదాకా మీ మానవులు, జిన్నాతులందరూ ఒక స్థలంలో నిలబడి (తమ కోరికలు) నాతో అడిగితే,

عَلى أَفْجَرِ قَلْبِ رَجُلٍ وَاحِدٍ منكُمْ مَا نَقَصَ ذٰلكَ مِنْ مُلكِي شَيْئاً، يَا عِبَادِي لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ قَامُوا فِي صَعِيدٍ وَاحِدٍ، فَسَأَلُونِي فَأَعْطَيْتُ كلَّ إِنْسَانٍ مَسْأَلَتَهُ، مَا نَقَصَ ذٰلك مِمَّا عِنْدِي إِلَّا كَمَا يَنْقُصُ المِخْيَطُ إِذَا أُدْخِلَ البَحْرَ، يَا عِبَادِي إِنَّمَا هِيَ أَعْمَالُكُمْ أُحْصِيهَا لَكُم، ثُمَّ أُوَفِّيكُم إِيَّاهَا، فَمَنْ وَجَدَ خَيْراً فَلْيَحْمَدِ الله، وَمَنَ وَجَدَ غَيْرَ ذٰلكَ فَلا يَلُومَنَّ إِلَّا نَفْسَهُ. قال سعيدٌ: كان أبو إدريسَ إذا حَدَّثَ بهذا الحديثِ جَثَا عَلى رُكبتيه. رواه مسلم. وروينا عن الإمام أحمدَ بنِ حنبلٍ رحمه الله قال: ليس لأهل الشامِ حديثٌ أَشرَفَ من هذا الحديث.

నేను వారందరికీ కోరుకున్నది ఇచ్చినప్పటికీ దానివల్ల నా దగ్గరున్న సంపదలో ఒక సూదిని సముద్రంలో ముంచి తీసినంతైనా లోటు ఏర్పడదు. నా దాసులారా! మీ కర్మలను నేను లెక్కపెట్టి ఉంచుతాను. ఆ తరువాత వాటికి పూర్తి ప్రతిఫలాన్ని ఇస్తాను. కనుక ఎవరికైనా మేలు కలిగితే అందుకు అతను దైవాన్ని స్తుతించాలి. ఎవరికైనా ఇతరత్రా ఏమైనా (కీడు) కలిగితే అందుకతను తన స్వయాన్నే నిందించుకోవాలి.

సయీద్ బిన్ అబ్దుల్ అజీజ్ (రహ్మాలై) ఉవాచ : అబూ ఇద్రీస్ ఖౌలానీ గారు ఎప్పుడు ఈ హదీసును వివరించినా తన మోకాళ్ళ ఆధారంగా పడిపోయేవారు. (దీనిని ముస్లిం ఉల్లేఖించారు. మేము దీనిని ఇమామ్ అహ్మద్ (రహ్మాలై) నుండి ఉల్లేఖించాము. ఆయన "సిరియా వాసుల దృష్టిలో దీనికన్నా విశిష్టత కలిగిన హదీసు మరొకటి లేదు" అని అన్నారు.)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దేవుని శక్తిసామర్థ్యాలు, తిరుగులేని ఆయన ఆధిపత్యం విశదీకరించబడ్డాయి. కాబట్టి దాసులు ఏది అడగదలచుకున్నా ఆయన్నే అడగాలి. సన్మార్గం నుండి ఆహారం వరకు అన్నిరకాల భాండాగారాలు ఆయన దగ్గరే ఉన్నాయి. ఆ భాండాగారాలు కూడా ఏనాటికీ అంతం కానివి. విశ్వమంతా ఏకమై వ్యతిరేకించినా లేక సమర్థించినా ఎలాంటి మార్పులకూ గురికాని పటిష్టమైన రాజ్యాధికారం ఆయనది. అందుకే మనిషి అల్లాహ్ వాడై, క్షమాభిక్ష కోసం ఆయన్నే వేడుకుంటూ, తన అవసరాలు తీర్చమని ఆయన్ని మొరపెట్టుకోవడంలోనే అతని శ్రేయం ఇమిడివుంది.

12వ అధ్యాయం

١٢ - بَابُ الْحَثِّ عَلَى الاِزْدِيَادِ مِنَ الْخَيْرِ فِي أَوَاخِرِ الْعُمُرِ

చరమ ఘడియల్లో వీలైనంత ఎక్కువగా సత్కార్యాలు చేయమని పురికొల్పడం గురించి.....

قال الله تعالى: ﴿أَوَلَمْ نُعَمِّرْكُم مَّا يَتَذَكَّرُ فِيهِ مَن تَذَكَّرَ وَجَاءَكُمُ النَّذِيرُ﴾ [فاطر: ٣٧] قال ابنُ عباسٍ، والمُحَقِّقُونَ: مَعْنَاهُ: أَوَلَمْ نُعَمِّرْكُم سِتِّينَ سَنَةً؟ وَيُؤَيِّدُهُ الحَدِيثُ الَّذي سَنَذْكُرُهُ إِنْ شاءَ الله تعالى، وقيل: معناه: ثمانيَ عَشْرَةَ سَنَةً، وَقِيْلَ: أَرْبَعِينَ سَنَةً. قالهُ الحسن والكلْبي ومَسْرُوقٌ، ونقِلَ عن ابن عباس أَيضاً. ونَقَلوا أَنَّ أَهْلَ المدِينةِ كانوا إذا بلَغَ أَحَدُهُمْ أَرْبَعِينَ سَنَةً تَفَرَّغَ للعِبَادَةِ. وقيل: هو البُلُوغُ.

అల్లాహ్ సెలవిచ్చాడు : "గుణపాఠం నేర్చుకోదలచినవాడు గుణపాఠం నేర్చుకోవడానికి సరిపడిన ఆయుష్షును మేము మీకు ఇవ్వలేదా? మీ వద్దకు హెచ్చరిక చేసేవాడు కూడా వచ్చి ఉన్నాడు కదా!" (ఫాతిర్ : 37)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) మరియు ఇతర పరిశోధకుల అభిప్రాయం ప్రకారం పై సూక్తి భావం : "మేము నీకు అరవై ఏళ్ళ ఆయుష్షు నొసగలేదా?" అని. ఇన్షాఅల్లాహ్ (రానున్న పేజీల్లో) మేము ప్రస్తావించబోతున్న హదీసు కూడా ఈ భావాన్ని సమర్థిస్తుంది. కొంతమంది పండితులు దీనర్థం పద్దెనిమిది సంవత్సరాలని, మరికొంతమంది నలభై సంవత్సరాలని అన్నారు. చివరి సంఖ్య హసన్ బస్రీ (రహ్మతుల్లై) కల్పి, మరియు ఇమామ్ మస్రూఖ్‌లు అన్నది. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) నుంచి కూడా ఈ విధంగానే ఉల్లేఖించబడింది. మదీనా ప్రజలు నలభై ఏళ్ళ వయస్సు రాగానే ఆరాధన నిమిత్తం తీరుబడిగా ఉండేవారని కూడా వారు ఉల్లేఖించారు. అసలు దీనికి అర్థం ప్రాజ్ఞ వయస్సని ఇంకొంతమంది అభిప్రాయపడ్డారు. (చాలామంది ఇమాముల దృష్టిలో ప్రాజ్ఞవయస్సు పదిహేను సంవత్సరాలు. కాగా మరికొంత

وقوله تعالى: ﴿وَجَآءَكُمُ ٱلنَّذِيرُ﴾ قال ابنُ عباسٍ والجمهورُ: هو النبيُّ ﷺ، وقيل: الشَّيْب. قاله عِكْرِمَةُ وابنُ عُيَيْنَةَ وغيرُهما. والله أعلم.

మంది; స్వప్నస్థలనం జరిగినప్పటి నుంచి ప్రాజ్ఞతగా పరిగణించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.)

ఇంకా "మీ వద్దకు హెచ్చరిక చేసేవాడు కూడా వచ్చివున్నాడు కదా!" అన్న సూక్తిపై వ్యాఖ్యానిస్తూ హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) మరియు మెజారిటీ విద్వాంసులు, "ఇక్కడ హెచ్చరిక చేసేవాడంటే దైవప్రవక్త (సల్లం)" అని అన్నారు. అయితే ఇక్రిమా, ఇబ్నె ఉయైనా తదితరులు 'హెచ్చరిక చేసేవాడంటే మనిషి ముసలితనం' అని అభిప్రాయపడ్డారు. - వల్లాహు ఆలము

وَأَمَّا الأحاديث:

١١٢ ـ فالأوَّل: عن أبي هريرةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «أَعْذَرَ اللهُ إلى امْرِىءٍ أَخَّرَ أَجَلَه حتى بَلَغَ سِتِّينَ سَنَةً» رواه البخاري. قال العلماء معناه: لَمْ يَتْرُكْ لَه عُذْراً إذْ أَمْهَلَهُ هٰذِهِ المُدَّةَ. يُقالُ: أَعْذَرَ الرَّجُل إذا بَلَغَ الغَايَةَ في العُذْرِ.

112. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : దేవుడు మనిషి అరవైయేండ్ల దాకా బ్రతికుండేటట్లు అతని మరణాన్ని వాయిదావేస్తే ఇక అతని కోసం ఎలాంటి సాకులు వదలనట్లే. (అంటే ఇక అతను చూపెట్టే ఏ సాకునూ దేవుడు అంగీకరించడని అర్థం). దేవుడు మనిషికి ఇంత గడువు ఇచ్చాడంటే అతని కొరకు ఇక ఎలాంటి సాకులూ వదల్లేదనే దీని భావమని విద్వాంసులు అభిప్రాయపడ్డారు.

మనిషి సాకులు చూపెట్టడంలో పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు 'ఆజరర్రజులు' అని వ్యవహరిస్తారు.

(సహీహ్ బుఖారీలోని పేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఏదైనా కారణాన్ని పూర్తిచేయనంతవరకూ దేవుడు ఏ మనిషినీ, ఏ జాతినీ శిక్షకు గురిచేయడని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా ఒక మనిషికి అరవైయేండ్ల

ఆయుష్షు లభించినప్పటికీ అతను విశ్వాస స్థితిలో చేయవలసిన పనులు చేయకుండా ఏమరుపాటులో జీవితాన్ని గడిపితే ఇక అతడు దైవశిక్ష నుంచి బయటపడటానికి దైవం ముందు ఎలాంటి సాకులూ చూపెట్టలేడని కూడా ఈ హదీసు బోధపరుస్తోంది.

2. మనిషి కనీసం అరవైయేండ్ల ప్రాయంలోనైనా ఏమరుపాటునుంచి తేరుకోవాలి. ఎందుకంటే ఆ తరువాత మరణ సమయం ఆసన్నమవుతుంది. మరణమైతే యవ్వనంలో కూడా వస్తుందనుకోండి. కాని యవ్వనంలో అలాంటి అవకాశాలు చాలా తక్కువ కాబట్టి జీవితంపై ఆశ ఉండవచ్చు. అయితే అరవై సంవత్సరాల తరువాత కూడా ఇంకా జీవితంపై ఆశపెట్టుకొని మునుపటిలాగే పాపాలు చేయటం, దైవ అవిధేయతకు ఒడిగట్టడం ఎంతో శోచనీయం. (అల్లాహ్ మనల్ని రక్షించుగాక!)

١١٣ ـ الثاني: عن ابن عباس، رضي الله عنهما، قال: كانَ عمرُ رضي الله عنه يُدْخِلُني مَعَ أَشْيَاخِ بَدْرٍ، فَكَأَنَّ بَعْضَهُمْ وَجَدَ في نَفْسِهِ فقال: لِمَ يَدْخُلُ هٰذَا معنا وَلَنَا أَبْنَاءٌ مِثْلُه؟! فقال عمرُ: إِنَّه مِنْ حَيْثُ عَلِمتُمْ! فَدَعاني ذَاتَ يَوْمٍ فَأَدْخَلَني مَعَهُمْ، فما رَأَيْتُ أَنَّه دعاني يَوْمَئِذٍ إِلَّا لِيُرِيَهُمْ قال: ما تقولون في قول الله تعالى: ﴿إِذَا جَآءَ نَصْرُ ٱللَّهِ وَٱلْفَتْحُ ۝١﴾ [النصر: ١]، فقال بعضهم: أُمِرْنَا نَحْمَدُ اللهَ وَنَسْتَغْفِرَه إِذَا نَصَرَنَا وَفَتَحَ عَلَيْنَا. وَسَكَتَ بعضهُمْ فلم يَقُلْ شَيْئاً. فقال لي: أَكَذلك تقولُ يا ابنَ عباسٍ؟ فقلت: لا، قال: فما تقول؟ قلت: هُوَ أَجَلُ رسولِ الله ﷺ، أَعْلَمَه له قال: ﴿إِذَا جَآءَ نَصْرُ ٱللَّهِ وَٱلْفَتْحُ ۝١﴾ وذلك علامة أَجَلِك

113. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: హజ్రత్ ఉమర్ (రజి) గారు బద్ర్ యుద్ధంలో పాల్గొన్న పెద్దవాళ్ళతోపాటు నన్ను కూడా తన సమావేశాల్లో కూర్చోబెట్టుకునేవారు. దీనిపై కొందరు అభ్యంతరం వెలిబుచ్చారు. "ఈ అబ్బాయి వయస్సుగల మా పిల్లలు కూడా ఉండగా, మన సమావేశాల్లో ఇతన్నే ఎందుకు కూర్చోబెట్టుకోవాలి?" అని కొందరు అడగనే అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) "ఇబ్నె అబ్బాస్ ప్రతిభ గురించి తెలిసిందేగా!" అని అన్నారు వారితో. ఆ తరువాత ఒకరోజు ఆయన నన్ను పిలిచి బద్ర్ యుద్ధంలో పాల్గొన్న ఆ పెద్ద మనుషులతో పాటు నన్నూ తన సమావేశంలో కూర్చోబెట్టుకున్నారు. బహుశా ఆ రోజు ఆయన వారికి నా గురించి తెలియజేయడానికే నన్ను పిలిచి ఉంటారు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) సమావేశంలోని సభ్యులను "అల్లాహ్ సహాయం వచ్చి, విజయ

﴿فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ إِنَّهُ كَانَ تَوَّابًا ۝٣﴾ [النصر: ٣]، فقال عمر رضي الله عنه: ما أَعْلَم منها إلَّا ما تَقُول. رواه البخاري.

భాగ్యం లభించినప్పుడు.....” అన్న దైవసూక్తి భావం గురించి మీ అభిప్రాయం ఏమిటి?” అని అడిగారు. దానికి ఆ సభలోని కొందరు “ఇందులో అల్లాహ్ సహాయం అవతరించి ఆయన మమ్మల్ని గెలిపించినప్పుడు (అందుకు కృతజ్ఞతగా)మనం ఆయన్ని స్తుతించాలని, పాపాల మన్నింపుకోసం వేడుకోవాలని ఆదేశించబడింది” అని జవాబు చెప్పారు. కొందరయితే అసలేమీ సమాధానం చెప్పకుండా మౌనంగా కూర్చున్నారు. అప్పుడు ఉమర్ (రజి) “ఇబ్నె అబ్బాస్! నువ్వేమంటావ్!” అని ప్రశ్నించారు. అప్పుడు నేను “ఇందులో దైవప్రవక్త మరణ ప్రస్తావన ఉంది. అల్లాహ్ ఆయనకు (ఈ సూరాలో) దాని గురించే సూచించాడు. (దీని తాత్పర్యం ఏమిటంటే) “అల్లాహ్ సహాయం వచ్చి, విజయభాగ్యం లభించినప్పుడు... ఇది నీ మరణానికి సూచన. కనుక ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పవిత్ర నామాన్ని స్మరించు, ఇంకా మన్నింపుకై ఆయన్ని వేడుకో. నిస్సందేహంగా ఆయన అమితంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు” అంటూ ఈ సూరా తాత్పర్యాన్ని వివరించాను. దానికి హజ్రత్ ఉమర్ (రజి) “ఈ సూరాపై నువ్వు వివరించిన అభిప్రాయమే నా అభిప్రాయం కూడాను” అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ, ఇంకా సునన్ తిర్మిజీలోని వ్యాఖ్యానాల అధ్యాయములలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. మనిషికి కేవలం వయసు ఎక్కువగా ఉన్న కారణంగా ప్రాధాన్యత లభించాలన్న నియమం లేదు. పైగా బుద్ధీజ్ఞానాల, విజ్ఞతా వివేచనాల ఆధారంగా అతనికి విలువ, ప్రాధాన్యతలు లభించాలి. ఆ విధంగా ఒక పిన్న వయస్కుడైన బాలుడు కూడా తన అసామాన్య తెలివి తేటలు, ప్రతిభాపాటవాల ద్వారా పెద్దవారిని మించిపోవచ్చు.
2. మరణ ఘడియలు ఆసన్నమయినప్పుడు మనిషి పీలైనంత ఎక్కువగా దేవుణ్ణి కీర్తిస్తూ, ఆయన పవిత్రతను కొనియాడుతూ, గతంలో తనవల్ల జరిగిన పాపాలకు క్షమాభిక్షను వేడుకుంటూ కాలం గడపాలి.

١١٤ ـ الثالث: عن عائشةَ رضي الله عنها قالت: ما صَلَّى رسولُ الله ﷺ صلاةً بَعْدَ أَنْ نَزَلَتْ عَلَيْهِ ﴿إِذَا جَآءَ نَصْرُ ٱللَّهِ وَٱلْفَتْحُ ۝١﴾ إِلَّا يقولُ فيها: «سُبْحَانَكَ رَبَّنَا وَبِحَمْدِكَ، اللَّهُمَّ اغْفِرْ لي» متفق عليه.

وفي رواية في الصحيحين عنها: كان رسولُ الله ﷺ يُكْثِرُ أَنْ يَقُولَ في ركُوعِه وسُجُودِهِ: «سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا

114. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: "అల్లాహ్ సహాయం వచ్చి విజయభాగ్యం లభించినప్పుడు....." అన్న దైవసూక్తి అవతరించిన తరువాత దైవప్రవక్త (సల్లం) తన ప్రతి నమాజు లోనూ "సుబ్‌హానక రబ్బనా వ బిహమ్దిక, అల్లాహుమ్మగ్‌ఫిర్‌లీ - (నీవు పవిత్రుడవు, ఓ మా ప్రభువా! నీ స్తోత్రంతోపాటు, దేవా! నన్ను మన్నించు)" అని వేడుకునే వారు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీ - ముస్లింలలోని ఆయిషా (రజి. అన్‌హా) గారి వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దివ్య ఖుర్‌ఆన్ భావం నుండి స్ఫూర్తిని పొందుతూ దైవప్రవక్త (సల్లం) తన రుకూల్లో, సజ్దాల్లో ఎక్కువగా "సుబ్‌హానక అల్లాహుమ్మ రబ్బనా వ బిహమ్దిక, అల్లా హుమ్మగ్‌ఫిర్‌లీ" అని ప్రార్థించేవారు.

'దివ్య ఖుర్‌ఆన్ భావం నుండి స్ఫూర్తిని పొందుతూ' అంటే "నీ ప్రభువు స్తోత్రం తోపాటు ఆయన పవిత్ర నామాన్ని

وَبحَمْدِكَ، اللَّهُمَّ اغْفِرْ لي» يَتَأَوَّل الْقُرآنَ.

معنى: «يَتَأَوَّلُ الْقُرآنَ» أيْ: يَعْمَلُ مَا أُمِرَ بِهِ في الْقُرآنِ في قولِهِ تعالى: ﴿فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ﴾.

وفي رواية لمسلم: كان رسولُ الله ﷺ يُكثِرُ أَنْ يَقُولَ قَبْلَ أَنْ يَمُوتَ: «سُبْحَانَكَ اللَّهُمَّ وبِحَمْدِكَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ». قالت عائشةُ: قلتُ: يا رسُولَ الله! ماهٰذِهِ الكَلِمَاتُ الَّتي أَرَاكَ أَحْدَثْتَها تَقولها؟ قال: «جُعِلَتْ لي علامةٌ في أُمَّتي إِذَا رَأَيْتُها قُلْتُها ﴿إِذَا جَآءَ نَصْرُ اللَّهِ وَالْفَتْحُ﴾ إلى آخر السورة».

స్మరించు. ఇంకా మన్నింపుకై ఆయన్ని వేడుకో" అన్న దివ్య సూక్తిని పాటిస్తూ అని అర్థం.

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (స) తన మరణానికి ముందు ఎక్కువగా "సుబ్‌హానకల్లాహుమ్మ వబిహమ్దిక అస్తగ్‌ఫిరుక వ అతూబు ఇలైక్" అని ప్రార్థించేవారు. హజ్రత్ ఆయిషా (రజి. అన్‌హా)ఇలా అంటున్నారు: "దైవప్రవక్తా! మీరు కొన్ని వాక్యాలు పఠించడం నేను గమనిస్తున్నాను. ఆ వాక్యాలు ఏమిటి?" అని నేను అడిగాను. దానికి ఆయన "నా కొరకు నా సమాజంలో ఒక సూచన ఉంచబడింది. నేను దానిని చూసినప్పుడు ఆ వాక్యాలు చదువుతాను. (ఆ నిదర్శనం ఇది) "ఇజా జాఅ నస్రుల్లాహి వల్ ఫత్‌హు....." (సూరా ఆఖరి వరకు).

ముస్లింలోనే ఇంకో ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (స) ఎక్కువగా 'సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ అస్తగ్‌ఫిరుల్లాహ వ అతూబు ఇలైహ్" అని పఠించేవారు. (హజ్రత్ ఆయిషా ఇలా అంటున్నారు) : "ఓ దైవప్రవక్తా! మీరు ఎక్కువగా "సుబ్‌హానల్లాహి, వ బిహమ్దిహీ అస్తగ్‌ఫిరుల్లాహ వ అతూబు ఇలైహ్" అని చదువుతున్నారేమిటి?" అని నేనాయన్ని అడగ్గా, "నేను నా సమాజంలో ఒక సూచన చూస్తానని నా ప్రభువు నాకు తెలియజేశాడు. అది

وفي رواية له: كان رسولُ الله ﷺ يُكْثِرُ مِنْ قَوْلِ: «سُبْحَانَ اللهِ وبِحَمْدِهِ. أَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْه». قالت: قلتُ: يا رسولَ الله! أَرَاكَ تُكْثِرُ مِنْ قَوْلِ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ، أَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْهِ؟ فقال: «أَخْبَرَنِي رَبِّي أَنِّي سَأَرَى عَلامَةً في أُمَّتِي فَإِذَا رَأَيْتُها أَكْثَرْتُ مِنْ قَوْلِ: سُبْحَانَ اللهِ وبِحَمْدِهِ، أَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْهِ؛ فَقَدْ رَأَيْتُهَا: ﴿إِذَا جَآءَ نَصْرُ ٱللَّهِ وَٱلْفَتْحُ ۝١﴾ فَتْحُ مَكَّةَ، ﴿وَرَأَيْتَ ٱلنَّاسَ يَدْخُلُونَ فِى دِينِ ٱللَّهِ أَفْوَاجًا ۝٢ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَٱسْتَغْفِرْهُ إِنَّهُۥ كَانَ تَوَّابًا ۝٣﴾».

చూసినప్పుడు నేను ఆ వాక్యాలు చదవాలి. అదిగో! నేను ఆ సూచనను చూశాను" అని ఆయన ఇలా సమాధానమిచ్చారు.

"దైవ సహాయం అవతరించి, విజయం లభించినప్పుడు - అంటే మక్కా విజయ భాగ్యం వరించినప్పుడు - ప్రజలు తండోపతండాలుగా అల్లాహ్ ధర్మంలో ప్రవేశించటాన్ని నీవు చూసినప్పుడు (ప్రవక్తా!) నీవు నీ ప్రభువు స్తోత్రంతో పాటు ఆయన పవిత్ర నామాన్ని స్మరించు, ఇంకా మన్నింపుకై ఆయన్ని వేడుకో! నిస్సందేహంగా ఆయన అమితంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు. *(అన్ నస్ర్ సూరా)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ, అజాన్ ప్రకరణంలోనూ, యుద్ధాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. రుకూ మరియు సజ్దాల్లో 'సుబ్హాన రబ్బియల్ అజీం' మరియు 'సుబ్హాన రబ్బియల్ ఆలా'కు బదులుగా, 'సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ఫిర్లీ' అని పలకటం కూడా అభిలషణీయమే.

2. దేవుని తరఫునుంచి ఏదైనా అనుగ్రహం లభించినప్పుడు అందుకు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

١١٥ ـ الرابع: عن أَنسٍ رضي الله عنه قال: إِنَّ اللهَ عَزَّ وَجَلَّ تَابَعَ الوَحْيَ عَلى رسولِ الله ﷺ قَبْلَ وَفَاتِهِ، حَتَّى تُوُفِّيَ أَكْثَرَ مَا كَانَ الْوَحْيُ. متفقٌ عليه.

115. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మరణానికి (కొంత కాలం) ముందు వరకూ ఆయనపై దేవుడు అప్పుడప్పుడూ తన వాణి (వహీ)ని అవతరింపజేసేవాడు. అయితే

మరణ కాలం సమీపించినప్పుడు మాత్రం మునుపటికన్నా చాలా ఎక్కువగా ఆయనపై దైవవాణి అవతరించింది. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'దివ్య ఖుర్ఆన్ ఘనతా విశిష్ఠతల' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని వ్యాఖ్యానాల ప్రకరణం ఆరంభంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) గారి జీవితంలోని ఆఖరి దినాల్లో ఎక్కువగా వహీ (దైవవాణి) అవతరించడం, త్వరలోనే ఆయన ఇహలోకాన్ని వీడిపోనున్నారన్న దానికి నిదర్శనం.

١١٦ ـ الخامس: عن جابرٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «يُبْعَثُ كُلُّ عَبْدٍ عَلى مَا مَاتَ عَلَيْهِ» رواه مسلم.

116. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (ప్రళయదినాన) ప్రతి దాసుడూ, తాను మరణించిన స్థితిలోనే లేపబడతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని "స్వర్గ" ప్రకరణం)

ముఖ్యాంశాలు

'ఇన్నమల్ ఆమాలు బిల్ ఖవాతీమ్' (ఆచరణలు ముగింపునుబట్టి పరిగణించ బడతాయి) అన్న హదీసు లాంటిదే పై హదీసు భావం కూడాను. మనిషి మంచి పనులు చేస్తూ చనిపోతే అతని పర్యవసానం కూడా బాగానే ఉంటుంది. దీనికి విరుద్ధంగా చెడుపనులు చేస్తున్నప్పుడు మరణం సంభవిస్తే దాని పర్యవసానం కూడా చెడుగానే పరిణమిస్తుంది. కాబట్టి మనిషి ఎల్లప్పుడూ ముఖ్యంగా వృద్ధాప్యంలో లేక వ్యాధిగ్రస్తుడైనప్పుడు దైవ అవిధేయతకు పాల్పడకుండా జాగ్రత్తపడాలి. మృత్యువు ఎప్పుడు ఎవరిని కబళిస్తుందో చెప్పలేం!

13వ అధ్యాయం

١٣ ـ بَابٌ فِي بَيَانِ كَثْرَةِ طُرُقِ الْخَيْرِ

మంచి పనులకు మార్గాలు అనేకం

قال الله تعالى: ﴿ وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿٢١٥﴾ ﴾ [البقرة: ٢١٥]، وقال تعالى: ﴿ وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ يَعْلَمْهُ اللَّهُ ﴾ [البقرة: ١٩٧]، وقال تعالى: ﴿ فَمَنْ يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ ﴿٧﴾ ﴾ [الزلزلة: ٧]، وقال تعالى: ﴿ مَنْ عَمِلَ صَالِحًا فَلِنَفْسِهِ ﴾ [الجاثية: ١٥]

అల్లాహ్ సెలవిచ్చాడు : "మీరు ఏ మేలు చేసినా, దాన్ని అల్లాహ్ తెలుసుకుంటాడు.'

(అల్ బఖర : 215)

మరొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మీరు చేసే ఏ పుణ్యకార్యమైనా అది అల్లాహ్‌కు తెలుస్తుంది." (అల్ బఖర : 197)

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు : "ఎవడైనా రవ్వంత సత్కార్యం చేసి ఉన్నాసరే దాన్ని అతను చూసుకుంటాడు."

(అల్ జిల్‌జాల్ : 7)

వేరొకచోట ఇలా సెలవీయబడింది : "సత్కార్యం చేసేవాడు దానిని తనకోసమే చేసుకుంటాడు."

(అల్ జాసియహ్ : 15)

والآيات في الباب كثيرةٌ.

وأمَّا الأحاديث فكثيرة جداً، وهي غير منحصرة، فنذكر طرفاً منها:

ఈ అధ్యాయం క్రింద ఇటువంటి సూక్తులు అనేకం ఉన్నాయి. ఇకపోతే ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు కూడా లెక్కకు మించి ఉన్నాయి. వాటిలో కొన్నింటిని మేము ప్రస్తావించబోతున్నాం.

١١٧ ـ الأوَّل: عن أبي ذَرٍّ جُنْدُبِ بنِ جُنَادَةَ رضي الله عنه قال: قلتُ: يا رسولَ الله! أَيُّ الأَعْمالِ أَفْضَلُ؟

117. హజ్రత్ అబూజర్ జుందుబ్ బిన్ జునాదా (రజి) కథనం : నేను దైవ ప్రవక్తను, "దైవప్రవక్తా! అన్నిటికన్నా ఉత్తమమైన సత్కార్యం ఏది?" అని అడిగాను. దానికి ఆయన "అల్లాహ్‌ను విశ్వసించడం, ఇంకా ఆయన మార్గంలో

قال: «الإيمانُ بالله، والجهادُ في سبيلِهِ» قلتُ: أيُّ الرِّقابِ أفضَلُ؟ قَالَ: «أَنْفَسُهَا عِنْدَ أَهْلِهَا، وَأَكْثَرُهَا ثَمَناً»، قُلْتُ: فَإِنْ لَمْ أَفْعَلْ. قال: «تُعِينُ صَانِعاً أَوْ تَصْنَعُ لأَخْرَقَ»، قُلْتُ: يا رَسولَ الله! أَرَأَيْتَ إِنْ ضَعُفْتُ عَنْ بَعْضِ الْعَمَلِ؟ قال: تَكُفُّ شَرَّكَ عَنِ النَّاسِ فَإِنَّها صَدَقَةٌ مِنْكَ عَلى نَفْسِكَ». متفقٌ عليه. «الصَّانِعُ» بالصَّاد المهملة هذا هو المشهور، وَرُوِيَ «ضَائِعاً» بالمعجمة: أَيْ ذَا ضَيَاعٍ مِنْ فَقْرٍ أَوْ عِيَالٍ، ونحْو ذلكَ، وَ«الأَخْرَقَ»: الَّذي لا يُتقنُ مَا يُحاوِلُ فِعْلَهُ.

పోరాడటం" అని సమాధానమిచ్చారు. తిరిగి నేను "ఎలాంటి బానిసకు స్వేచ్ఛ ప్రసాదించడం ఉత్తమం?" అని అడిగాను. అందుకు ఆయన "తన యజమాని దృష్టిలో అందరికన్నా యోగ్యుడూ, బాగా ఖరీదైనవాడికి స్వేచ్ఛ నొసగటం" అని అన్నారు. అప్పుడు నేను "అది నావల్ల కాకపోతే ఏం చేయాలి?" అని అడగ్గా, "అయితే ఏ పనివాడికైనా సహాయపడు లేకపోతే ఏ పనిరాని వాడికైనా అతని పనిచేసి పెట్టు" అని ఆయన అన్నారు. "ఓ దైవప్రవక్తా! నేను ఈ మాత్రం పని కూడా చేయలేక పోతేనో?!" అని నేను మళ్ళీ సందేహ పడగా, అందుకు ఆయన "ప్రజలను నీ కీడు నుండి రక్షించు. అదే నీ పాలిట 'సదఖా' (మంచిపని) అవు తుంది" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

'సానీ' అన్న పదానికే బహుళప్రచారం ఉంది. అయితే జాయిఅన్ అని కూడా ఉల్లేఖించబడింది. 'జాయీ' అంటే పేద రికం, సంతానభారం వంటి కష్టాలతో బాధపడుతున్నవాడు. 'అఖ్‌రఖ్' అంటే తన పని తాను సక్రమంగా చేసుకోలేని వాడు.

(సహీహ్ బుఖారీలోని 'బానిస విమోచన' ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా దైవమార్గంలో పోరాడటం, బానిసలకు విముక్తి నొసగి స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదించడం లాంటి ఉత్తమ సత్కార్యాల మహత్మ్యం వెల్లడౌతోంది. అదేవిధంగా

ఇతరుల పట్ల సానుభూతి, సహకార భావంతో మెలగాలని కూడా ఈ హదీసు చెబుతోంది. అంతేకాదు, మన మాటల వల్లగాని, చేతలవల్ల గాని సాటి మానవులకు బాధకలగకుండా జాగ్రత్తపడటం కూడా ఓ మహత్తర పుణ్యకార్యమేనని అంటోంది. సత్కర్మలు స్వీకృతిని పొందాలంటే దైవంపై విశ్వాసం ఉండటం అవసరం. విశ్వాసానికి ఫలితమే సదాచరణ. కనుక ఆ విశ్వాసమే లేకపోతే దైవసమక్షంలో ఏ సత్కార్యమూ స్వీకృతిని పొందజాలదు.

١١٨ ـ الثاني: عن أَبي ذَرٍّ أيضاً رضي الله عنه أَنَّ رَسُولَ الله ﷺ قال: «يُصْبِحُ عَلى كُلِّ سُلَامَى مِنْ أَحَدِكُمْ صَدَقَةٌ، فَكُلُّ تَسْبِيحَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَحْمِيدَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَهْلِيلَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَكْبِيرَةٍ صَدَقَةٌ، وَأَمْرٌ بالمَعْرُوفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنِ المُنْكَرِ صَدَقَةٌ. وَيُجْزِىءُ مِنْ ذٰلِكَ رَكْعَتَانِ يَرْكَعُهُما مِنَ الضُّحَى» رواه مسلم. «السُّلَامَى» بضم السين المهملة وتخفيف اللام وفتح الميم: المَفْصِلُ.

118. హజ్రత్ అబూ జర్ర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలోని ప్రతి ఒక్కరిపై (శరీరంలోని ప్రతి కీలుపై) ఉదయం పూట ఒక సదఖా (సత్కార్యం) చేయటం తప్పనిసరి. అయితే ప్రతి తస్బీహ్ పలుకు (సుబ్‌హా నల్లాహ్ అనడం కూడా) ఒక సత్కార్యమే. ప్రతి తహ్‌మీద్ పలుకు (అల్ హమ్దులిల్లాహ్ అనడమూ) ఒక సత్కార్యమే. ప్రతి తహ్‌లీల్ (లా ఇలాహ ఇల్లల్లాహ్ అనడం కూడా) ఒక సత్కార్యమే. ప్రతి తక్బీర్ (అల్లాహు అక్బర్ అనడమూ) ఒక సత్కార్యమే. మంచిని గురించి ఆజ్ఞాపించడం సత్కార్యం. అలాగే చెడు నుంచి వారించడమూ సత్కార్యమే. అయితే సూర్యోదయం తరువాత మనిషి చేసే రెండు రకతుల నమాజు వీటన్నిటికీ ప్రత్యామ్నాయం కాగలదు. *(ముస్లిం)*

హదీసులో ప్రస్తావించబడిన పదం "సులామా" అంటే కీలు.

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి దేహంలో మూడు వందల అరవై కీళ్ళు ఉంటాయి. ఈ కీళ్ల ఆధారంగానే మనిషి నడవటం, పని చేయటం, అటూ ఇటూ కదలటం మొదలగు చర్యలు చేస్తాడు. ఈ

కీళ్ళే లేకపోతే మనిషి కదల్లేడు, మెదల్లేడు. నించోటం, పడుకోవటం లాంటి కదలికలు కీళ్ళు లేకుండా సాధ్యం కావు. ఈ విధంగా చూస్తే మానవ శరీరంలోని ప్రతి కీలూ దేవుని వరమే. అందుకు ప్రతి మానవుడూ తప్పకుండా దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

ఈ వరాలపై కృతజ్ఞతలు తెలుపుకోవడం కోసం అతి సులువైన మార్గాన్ని సూచించడం - దేవుడు తన దాసులపై అనుగ్రహించిన మరొక వరం. ఒక సామాన్య మానవుడు కూడా ఈ మార్గాన్ని అనుసరించి దైవానికి కృతజ్ఞతలు తెలుపుకొగలడు. సుబ్‌హానల్లాహ్, అల్ హమ్దులిల్లాహ్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలకటం, తోటి మనుషులకు మంచిని గురించి బోధిస్తూ, చెడు పనుల నుండి వారించటం లాంటి పనులు దైవానుగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి అతి సులువైన మార్గాలు. అదీ చేయలేకపోతే సూర్యోదయం అయిన తరువాత నుంచి సూర్యుడు నడినెత్తినుండి వాలక ముందు వరకు - ఈ మధ్య కాలంలో - ఎప్పుడైనా రెండు రకాతుల నమాజు చేసుకున్నా సరిపోతుంది. ఇంకా ఎక్కువ చేయాలనుకుంటే రెండేసి రకాతుల చొప్పున ఎనిమిది రకాతుల వరకూ చేయవచ్చు.

١١٩ ـ الثَّالِثُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «عُرِضَتْ عَلَيَّ أَعْمَالُ أُمَّتِي حَسَنُهَا وَسَيِّئُهَا، فَوَجَدْتُ فِي مَحَاسِنِ أَعْمَالِهَا الأَذَى يُمَاطُ عَنِ الطَّرِيْقِ، وَوَجَدْتُ فِي مَسَاوِيءِ أَعْمَالِهَا النُّخَاعَةَ تَكُونُ فِي الْمَسْجِدِ لا تُدْفَنُ» رواه مسلم.

119. హజ్రత్ అబూ జర్ర్ (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : నా సమాజపు సత్కర్మలూ, దుష్కర్మలూ అన్నీ నాకు చూపబడ్డాయి. ఆ సత్కర్మల (జాబితా)లో (జనులు నడిచే) దారి నుంచి (రాళ్ళు ముళ్ళవంటి) బాధాకర మైన వస్తువులను తొలగించడం కూడా ఉంది. ఇంకా, దాని దుష్కర్మల (జాబితా)లో మస్జిదులో ఉమ్మివేసి దానిపై మట్టిపోయకుండా వదిలేసే అసహ్యకరమైన చేష్ట కూడా ఉంది.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ప్రజలకు మేలు చేకూర్చే పని అది ఎంత చిన్నదైనప్పటికీ అల్లాహ్ దాన్ని సత్కార్యంగా పరిగణిస్తాడు. దీనికి విరుద్ధంగా ప్రజలకు హాని కలిగించే పని అది ఎంత తేలికపాటిదైనప్పటికీ

దాన్ని దుష్కార్యాల్లో జమచేస్తాడు. కనుక మనిషి దైవప్రసన్నతను బడయటం కోసం ఎల్లప్పుడూ మంచిపనులు చేస్తుండాలనీ, ఆయన ఆగ్రహానికి గురికాకుండా ఉండాలంటే చెడు పనులకు బహుదూరంగా ఉండాలని పై హదీసులో పురికొల్పడం జరిగింది.

2. మస్జిదులను శుభ్రంగా ఉంచడం అవసరం. కనుక అక్కడ ఉమ్మివేయడం, ముక్కు చీదడం లాంటి అవాంఛనీయ, అసభ్యకరమైన చేష్టలు కూడా పాపాలుగానే పరిగణించ బడతాయి. పైగా అటువంటిదేదైనా కనబడితే వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించబడింది.

١٢٠ ـ الرابع عنه: أَنَّ ناساً قالوا: يا رسُولَ الله! ذَهَبَ أَهْلُ الدُّثُورِ بِالأُجُورِ، يُصَلُّونَ كَمَا نُصَلِّي، وَيَصُومُونَ كَمَا نَصُومُ، وَيَتَصَدَّقُونَ بِفُضُولِ أَمْوَالِهِمْ قال: أَوَلَيْسَ قَدْ جَعَلَ اللهُ لَكُمْ مَا تَصَدَّقُونَ بِهِ: إِنَّ بِكُلِّ تَسْبِيحَةٍ صَدَقَةً، وَكُلِّ تَكْبِيرَةٍ صَدَقَةً، وَكُلِّ تَحْمِيدَةٍ صَدَقَةٌ وَكُلِّ تَهْلِيلَةٍ صَدَقَةً، وَأَمْرٌ بِالمَعْرُوفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنِ المُنْكَرِ صَدَقَةٌ، وَفي بُضْعِ أَحَدِكُمْ صَدَقَةٌ»، قالوا: يا رسُولَ اللهِ! أَيَأْتي أَحَدُنَا

120. హజ్రత్ అబూజర్ (రజి)గారే చేసిన కథనం ప్రకారం కొంతమంది దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "దైవప్రవక్తా! ధనవంతులు పుణ్యంలో మమ్మల్ని మించిపోయారు. వాళ్ళు కూడా మాలాగే నమాజు చేస్తారు. మాలాగే ఉపవాసాలూ పాటిస్తారు. అయితే వాళ్ళు (మాకంటే ఎక్కువగా) తమ మిగులుధనం నుంచి సదఖాలు (దానధర్మాలు) చేస్తారు. (ఆ విధంగా మాకంటే ఎక్కువగా పుణ్యాన్ని సంపాదించగల్గుతున్నారు. మాకు ఆ అవకాశం లేదు)" అని విన్నవించు కున్నారు. దానికి ఆయన "సదఖాలు చేయటం కోసం అల్లాహ్ మీకు కూడా వేరే మార్గాలను సూచించాడే? నిస్సం దేహంగా సుబ్‌హానల్లాహ్ (అల్లాహ్ పవిత్రుడు) అనడం కూడా ఒక సదఖాయే (పుణ్యకార్యమే). అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరికంటే గొప్ప వాడు) అనడం కూడా ఒక పుణ్య కార్యమే. అల్‌హమ్దులిల్లాహ్ (ప్రశంస లన్నీ అల్లాహ్ కొరకే) అనటం కూడా ఒక పుణ్యకార్యమే. లా ఇలాహ ఇల్లల్లాహ్

شَهْوَتَهُ، وَيَكُونُ لَهُ فِيهَا أَجْرٌ؟! قال: «أَرَأَيْتُم لَوْ وَضَعَهَا فِي حَرَامٍ أَكَانَ عَلَيْهِ وِزْرٌ؟ فَكَذٰلِكَ إِذَا وَضَعَهَا فِي الحَلَالِ كَانَ لَهُ أَجْرٌ». رواه مسلم. «الدُّثُورُ» بالثاء المثلثة: الأموالُ، واحِدُها: دَثْرٌ.

(అల్లాహ్ తప్ప వేరొక దేవుడు లేడు) అని పలకటం కూడా ఒక పుణ్యకార్యమే. మంచిని ఆదేశించటం ఒక సత్కార్యం. అలాగే చెడును నిరోధించడమూ ఒక సత్కార్యమే. ఆఖరికి మీరు (మీ భార్యతో) సంభోగించడం కూడా ఒక పుణ్యకార్యమే!" అని అన్నారు. ఇది విని వారు (ఆశ్చర్యంతో) "ఏమిటి.... మాలో ఎవరైనా తన లైంగిక కోరికను తీర్చుకుంటే దానిపై కూడా అతనికి పుణ్యం లభిస్తుందా దైవప్రవక్తా!" అని సందేహ పడగా, దానికి ఆయన, "మీరే చెప్పండి. ఆ వ్యక్తి తన కోరికను అధర్మమైన మార్గంలో తీర్చుకుంటే అతని పాలిట అది పాపమా కాదా? (పాపమే). అలాగే అతను ధర్మసమ్మతమైన రీతిలో తన వాంఛను తీర్చుకుంటే అతనికి పుణ్యం లభిస్తుంది" అని విడమరచి చెప్పారు. *(ముస్లిం)*

'దుసూర్' అంటే సిరిసంపదలు అని అర్థం. 'దర్' అన్నది ఏకవచనం.

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడే మొదటి విషయం ఏమిటంటే, ప్రవక్త (సల్లం) గారి ప్రియసహచరుల్లో సత్కార్యాల విషయమై ఒండొకరిని మించిపోయే పోటీతత్వం ఉండేది. అదేవిధంగా మంచిపనులు చేసే అవకాశాలు చేజారినప్పుడు వారు విపరీతమైన మనస్తాపానికి గురయ్యేవారు.

ఇకపోతే ఈ హదీసులో వివరించబడిన రెండో విషయం ఏమిటంటే, ఇస్లాం ధర్మంలో 'సత్కార్యం' అనే దానికి చాలా విస్తృతమైన అర్థం ఉంది. దేవుని అవిధేయత పాడుపూపకుండా చిత్తశుద్ధితో, మంచి సంకల్పంతో చేసే ప్రతి పనీ సత్కార్యం క్రిందికే వస్తుంది. ఆఖరికి మనిషి

తన లైంగిక కోరికలు, మనోవాంఛల్ని తీర్చుకోవడమూ పుణ్యకార్యమే. అంతేకాదు; దైవానికి విధేయత చూపాలన్న లక్ష్యంతో చెడుపనులకు దూరంగా ఉంటే అది కూడా సత్కార్యాల పరిధిలోకే వస్తుంది.

١٢١ ـ الخامس: عنه قال: قال لي النبيُّ صلى الله عليه وآله وسلم: «لَا تَحْقِرَنَّ مِنَ المَعْرُوفِ شَيْئاً وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلِيقٍ» رواه مسلم.

121. దైవప్రవక్త (సల్లం) తనతో ఇలా అన్నారని హజ్రత్ అబూజర్ (రజి) గారే తెలియజేశారు : ఏ మంచి పనినీ నీవు చులకనగా చూడకు. ఆఖరికి నీవు నీ సోదరుణ్ణి నగుమోముతో కలవటాన్ని అయినా సరే." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాటి మనిషిని నవ్వుతూ పలకరించడం కూడా ఒక సత్కార్యమేనని పై హదీసు ద్వారా బోధపడుతోంది. అలా పలకరించడం మనిషిలోని మంచినడవడికకు తార్కాణం. పైగా దీనివల్ల ప్రజల మధ్య ప్రేమాభిమానాలు పెంపొందుతాయి. ప్రజలు మానసికంగా దగ్గరై ఒకరినొకరు అర్థం చేసుకోగలుగుతారు. ఫలితంగా వారిలో ఆత్మీయతా భావం జనించి పరస్పర విభేదాలను మరచిపోతారు. ఇస్లాం ధర్మం ఆశించేది కూడా అదే!

١٢٢ ـ السادس: عن أبي هريرة رضي الله عنه قال: قال رسُولُ الله ﷺ: «كُلُّ سُلَامَى مِنَ النَّاسِ عَلَيْه صَدَقَةٌ كُلَّ يَوْمٍ تَطْلُعُ فيه الشَّمْسُ: تَعْدِلُ بَيْنَ الاثْنَيْنِ صَدَقَةٌ، وتُعِينُ الرَّجُلَ في دَابَّتِهِ، فَتَحْمِلُهُ عَلَيْهَا، أَوْ تَرْفَعُ لَهُ عَلَيْهَا مَتَاعَهُ صدقةٌ، والكلِمَة الطَّيِّبَةُ صَدَقَةٌ، وَبِكُلِّ خَطْوَةٍ تَمْشِيها إلى الصَّلَاةِ صَدَقَةٌ، وَتُمِيطُ الأذَى عَنِ الطَّرِيقِ صَدَقَةٌ» متفق عليه. ورواه مسلم أيضاً من روايةِ عائشةَ رضي الله عنها

122. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : సూర్యుడు ఉదయించే ప్రతిరోజూ ప్రజల (దేహంలోని) ప్రతి కీలు తరపునుంచి తప్పకుండా ఒక సదఖా (సత్కార్యం) చేయాలి. (సదఖా అంటే కేవలం డబ్బు దానం చేయట మనే కాదు). పైగా ఇద్దరి వ్యక్తుల మధ్య నువ్వు న్యాయం చేస్తే, అది కూడా సదఖాయే (పుణ్యకార్యమే) అవుతుంది. ఎవరికయినా అతని వాహనంపై కూర్చో బెట్టడంలోగాని లేదా అతని సామానును ఎత్తి దానిపై ఉంచడంలోగాని అతనికి

قالت: قال رسُولُ الله ﷺ: «إِنَّهُ خُلِقَ كُلُّ إِنْسَانٍ مِنْ بَنِي آدَمَ عَلى سِتِّينَ وَثَلاثِمائَةِ مَفْصِلٍ، فَمَنْ كَبَّرَ اللهَ، وَحَمِدَ اللهَ، وَهَلَّلَ اللهَ، وَسَبَّحَ اللهَ، واسْتَغْفَرَ اللهَ، وَعَزَلَ حَجَراً عَنْ طَرِيقِ النَّاسِ أَوْ شَوْكَةً أَوْ عَظْماً عَنْ طَرِيقِ النَّاسِ، أَوْ أَمَرَ بِمَعْرُوفٍ أَوْ نَهَى عَنْ مُنْكَرٍ، عَدَدَ السِّتِّينَ والثَّلاثِمائَةِ، فَإِنَّهُ يُمْسِي يَوْمَئِذٍ وَقَدْ زَحْزَحَ نَفْسَهُ عَنِ النَّارِ».

సహాయపడితే అది కూడా సత్కార్యమే అవుతుంది. ఒక మంచి మాట చెప్పటం కూడా పుణ్యకార్యమే. నువ్వు నమాజు కోసం నడిచివెళ్ళే ప్రతి అడుగులోనూ నీకు పుణ్యం ఉంది. జనులు నడిచే దారినుంచి బాధాకరమైన వస్తువులను తొలగించడం కూడా పుణ్యకార్యమే.

(బుఖారీ - ముస్లిం)

ఇమామ్ ముస్లిం (రహ్మతుల్లై) ఈ హదీసును హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) ఆధారంగా కూడా ఉల్లేఖించారు. అందులో దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ఉపదేశించారని ఉంది: ఆదం సంతతిలోని ప్రతి మనిషీ మూడువందల అరవై కీళ్ళతో పుట్టించ బడ్డాడు. కనుక అల్లాహు అక్బర్ అని దేవుని గొప్పదనాన్ని చాటుతూ, అల్ హమ్దులిల్లాహ్ అని దైవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలుకుతూ, సుబ్హానల్లాహ్ అని దేవుని పవిత్రతను కొనియాడుతూ, అస్తగ్ఫిరుల్లాహ్ అని దైవాన్ని క్షమాభిక్ష కోసం వేడుకుంటూ, జనులు నడిచే దారిలో ఏదైనా రాయి గాని, ముల్లుగాని లేక ఎముకగాని పడి వుంటే దానిని తొలగించినా లేక మంచిని గురించి ఆదేశించినా లేక చెడునుంచి ఇతరుల్ని ఆపినా, ఈ విధంగా మూడు వందల అరవై సంఖ్యకు సమానంగా పైన పేర్కొనబడిన మంచిపనులు చేసుకుంటే అటువంటి వ్యక్తి ఆ రోజు

సాయంత్రానికల్లా తన్ను తాను నరకాగ్ని నుంచి కాపాడుకుంటాడు."

(సహీహ్ బుఖారీలోని ఒడంబడికల ప్రకరణంలోనూ, జిహాద్ ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు:

సదఖాలు, దానధర్మాలు చేసే స్థోమత లేని వారు పైన పేర్కొనబడిన మంచిపనులను ఆచరించి తద్వారా దానధర్మాల వల్ల వచ్చే పుణ్యాన్ని సంపాదించుకోవచ్చనీ, పైగా తమ దేహంలోని మూడు వందల అరవై కీళ్ళపైఉన్న 'సదఖా' బాధ్యతను నెరవేర్చవచ్చనీ పై హదీసు ద్వారా బోధపడుతోంది.

١٢٣ ـ السابع: عنه عن النبيِّ ﷺ قال: «مَنْ غَدَا إلى المَسْجِدِ أَوْ رَاحَ، أَعَدَّ اللهُ لَهُ في الجَنَّةِ نُزُلًا كُلَّمَا غَدَا أَوْ رَاحَ» متفق عليه. «النُّزُلُ»: القُوتُ والرِّزْقُ وَمَا يُهَيَّأُ للضَّيْفِ.

123. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూహురైరా (రజి)గారే తెలియజేశారు : ఉదయం, సాయంత్రం మస్జిద్‌కు వెళ్ళే వ్యక్తికోసం- అతను ఉదయం పూటగాని, సాయంత్రం వేళగాని మస్జిద్‌కు వెళ్ళినప్పుడల్లా దేవుడు స్వర్గంలో అతని ఆతిథ్యానికి ఏర్పాట్లు చేస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

'నుజుల్' అంటే భోజనం, ఆహారం. అతిథికోసం తయారుచేసేది.

(సహీహ్ బుఖారీలోని 'అజాన్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది).

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మస్జిద్‌కు వెళ్ళి సామూహికంగా నమాజు చేయాలని పురికొల్పడం జరిగింది.

١٢٤ ـ الثامن: عنه قال: قال رسولُ الله ﷺ: «يَانِسَاءَ المُسْلِمَاتِ!

124. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : విశ్వాసులైన

لا تَحْقِرَنَّ جَارَةٌ لِجَارَتِهَا وَلَوْ فِرْسِنَ شَاةٍ» متفق عليه. قال الجوهريُّ: الفِرْسِنُ مِنَ الْبَعِيرِ: كالحافِرِ مِنَ الدَّابَّةِ، قال: وربَّما اسْتُعِيرَ في الشَّاةِ.

మహిళల్లారా! ఏ ఇంటి స్త్రీ కూడా తన పొరుగింటి స్త్రీ (ఇచ్చే కానుక)ని అల్ప మైనదిగా భావించరాదు. ఆమె ఇచ్చే కానుక మేక కాలిగిట్ట అయినా సరే. (అంటే ఎంత సామాన్యమైన కానుక ఇచ్చినప్పటికీ దానిపై నొసలు చిట్లించ రాదని భావం). *(బుఖారీ - ముస్లిం)*

ఇతర జంతువుల గిట్టలను 'హాఫిర్' అన్నట్లు వాస్తవానికి 'ఫిర్‌సన్' అనే పదం ఒంటె కాలిగిట్ట కోసం వాడబడుతుంది. అయితే అప్పుడప్పుడూ మేక కాలి గిట్ట కోసం కూడా ఈ పదం ఉపయోగించ బడుతుందని జౌహరి అభిప్రాయ పడ్డారు.

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణంలోనూ, సంస్కార ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఇతరులు ఇచ్చే కానుకలు ఎంత సామాన్యమైనవి అయినప్పటికీ వాటిని తుచ్ఛమైనవిగా భావించకూడదు. ఎందుకంటే చిత్తశుద్ధితో ఇచ్చే చిన్న కానుక కూడా దేవుని దృష్టిలో పెద్దదిగా భావించబడుతుంది. లేదా ఈ హదీసు భావం ఏ స్త్రీ కూడాను తన పొరుగింటి స్త్రీకి ఒక మేక గిట్ట అయినా సరే కానుకగా పంపించడాన్ని అల్పంగా భావించరాదు అని కూడా కావచ్చు.

١٢٥ ـ التاسع: عنه عن النبيِّ ﷺ قال: «الإيمَانُ بِضْعٌ وَسَبْعُونَ، أَوْ بِضْعٌ وَسِتُّونَ شُعْبَةً: فَأَفْضَلُهَا قَوْلُ لَا إِلَهَ إِلَّا اللهُ، وَأَدْنَاهَا إِمَاطَةُ الأَذَى عَنِ الطَّرِيقِ، وَالحَيَاءُ شُعْبَةٌ مِنَ الإِيمَانِ» متفقٌ عليه.

125. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే తెలియజేశారు: విశ్వాసానికి (ఈమాన్‌కు) డెబ్భై లేక అరవైకన్నా ఎక్కువ భాగాలున్నాయి. వాటిలో అత్యున్నత భాగం "లా ఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప వేరొక దేవుడు లేడు) అని పలకటం.

«البِضْعُ» من ثلاثةٍ إلى تسعةٍ، بكسر الباء وقد تُفْتَحُ. وَ«الشُّعْبَةُ»: القِطْعة.

కాగా జనం నడిచే దారిలోనుంచి (రాళ్ళు, ముళ్ళవంటి) బాధాకరమైన వస్తువులను తొలగించడం అట్టడుగున వున్న భాగం. ఇంకా వ్రీడ (లజ్జ) కూడా ఈమాన్ (విశ్వాసం)లో అంతర్భాగమే.

(బుఖారీ - ముస్లిం)

'జిజ్‌వున్' అన్న పదం మూడు నుంచి తొమ్మిది అంకెల వరకు సూచించడం కోసం వాడబడుతోంది. ఈ పదాన్ని 'బ'కు అకారమిచ్చి (బజ్‌వున్)అని కూడా చదువవచ్చు. 'షోబా' అంటే భాగం, శాఖ అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణంలో, ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలో కూడా ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. ఆచరణల పరంగా ఈమాన్ (విశ్వాసం)లో అనేక విభాగాలున్నాయి. ఇంకా విశ్వాసం మరియు ఆచరణ - ఈ రెండూ పరస్పరం విడదీయరానివి. ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి.

2. ఈ హదీసు ద్వారా వ్రీడ (లజ్జ) యొక్క ప్రాముఖ్యత వెల్లడౌతోంది. వ్రీడ వల్లనే మనిషి చెడు పనులకు దూరంగా ఉండి, మంచి పనులు చేయడానికి ప్రేరణ పొందుతాడు.

١٢٦ ـ العاشر: عنه، أنَّ رسولَ الله ﷺ قال: «بَيْنَمَا رَجُلٌ يَمْشِي بِطَرِيقٍ اشْتَدَّ عَلَيْهِ الْعَطَشُ، فَوَجَدَ بِئْراً فَنَزَلَ فيها فَشَرِبَ، ثُمَّ خَرَجَ فَإِذَا كَلْبٌ يَلْهَثُ، يَأْكُلُ الثَّرَى مِنَ الْعَطَشِ، فقال الرَّجُلُ: لَقَدْ بَلَغَ هٰذَا الْكَلْبُ مِنَ الْعَطَشِ مِثْلَ الَّذي كَانَ قَدْ بَلَغَ مِنِّي، فَنَزَلَ الْبِئْرَ

126. దైవప్రవక్త (సల్లం) తెలియజేసిన వృత్తాంతాన్ని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే ఈ విధంగా ఉటంకించారు: ఒకానొక సమయంలో ఒక వ్యక్తి ఓ దారి గుండా నడచివెళుతుండగా అతనికి విపరీతంగా దాహం వేసింది. ఒకచోట బావి కనబడితే అందులోకి దిగి నీళ్ళు త్రాగి తిరిగి బయటికొచ్చాడు. అంతలోనే

فَمَلأَ خُفَّهُ مَاءً ثُمَّ أَمْسَكَهُ بِفِيْهِ، حَتَّى رَقِيَ فَسَقَى الْكَلْبَ، فَشَكَرَ اللهُ لَهُ فَغَفَرَ لَهُ»، قَالُوا: يا رسولَ الله! إنَّ لَنَا في الْبَهَائِمِ أَجْراً؟ فَقَالَ: «في كُلِّ كَبِدٍ رَطْبَةٍ أَجْرٌ» متفقٌ عليه. وفي رواية للبخاري: «فَشَكَرَ اللهُ لَهُ فَغَفَرَ لَهُ، فَأَدْخَلَهُ الْجَنَّةَ». وفي روايةٍ لَهُما: «بَيْنَمَا كَلْبٌ يُطِيفُ بِرَكِيَّةٍ قَدْ كَادَ يَقْتُلُه الْعَطَشُ إذْ رَأَتْه بَغِيٌّ مِنْ بَغَايَا بَنِي إِسْرَائِيلَ، فَنَزَعَتْ مُوقَهَا فَاسْتَقَتْ لَهُ بِهِ، فَسَقَتْهُ فَغُفِرَ لَهَا بِهِ». «الْمُوقُ»: الْخُفُّ. وَ«يُطِيقُ»: يَدُورُ حَوْلَ «رَكِيَّةٍ» وَهِيَ الْبِئْرُ.

అక్కడ అతనికి ఒక కుక్క కనిపించింది. అది దప్పికతో నాలుక వెళ్ళబెట్టి (రొప్పుతూ) బురదమట్టిని నాకసాగింది. అది చూసి ఆ మనిషి "నేను దప్పికతో అల్లాడి పోయినట్లే ఈ కుక్క కూడా బాధపడుతుందేమో!" అనుకొని మళ్ళీ బావిలోకి దిగాడు. తన కాలి జోడును నీటితో నింపి, దాన్ని నోటితో పట్టుకొని పైకి తెచ్చాడు. ఆ నీరు కుక్కకు త్రాపించాడు. అప్పుడు అల్లాహ్ అతను చేసిన పనిని మెచ్చుకొని అతన్ని క్షమించాడు.

ఈ వృత్తాంతం విని అనుచరులు "దైవప్రవక్తా! భూత దయపై కూడా మాకు పుణ్యం లభిస్తుందా!" అని సందేహపడగా "అవును. తడి కాలేయం (ప్రాణం)గల ఏ జీవికి సహాయం చేసినా మీకు పుణ్యం లభిస్తుంది" అన్నారు దైవప్రవక్త (సల్లం). (బుఖారీ - ముస్లిం)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో, అల్లాహ్ అతను చేసిన పనిని స్వీకరించి అతణ్ణి క్షమించేశాడు. ఇంకా అతన్ని స్వర్గంలోకి ప్రవేశింపజేశాడు అని వుంది.

ఉభయులూ (బుఖారీ - ముస్లిం) ఉల్లేఖించిన వేరొక హదీసులో ఇలా ఉంది : ఒక కుక్క ఓ బావి చుట్టూ తారట్లాడుతుంది. దాహంతో దాని ప్రాణం పోయేటట్లుంది. అంతలోనే ఇస్రాయీల్ జాతికి చెందిన ఓ వ్యభిచారిణి ఆ కుక్కను చూసి (జాలిపడింది),

తన కాలి జోడును తీసి దానితో బావి నుండి నీరు చేది, ఆ కుక్కకు త్రాపించింది. ఆమె చేసిన ఈ సత్కార్యం వల్ల ఆమెను క్షమించివేయడం జరిగింది.

'మూఖ్' అంటే కాలిజోడు. యుతీఫు అంటే తారట్లాడటం, చుట్టూ తిరగడం. 'రకియ్యా' అంటే బావి.

(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'సలాం' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. మానవులు భూతదయను కలిగి ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తుంది. భూతదయ కనబరిచే వారి పట్ల అల్లాహ్ అమితంగా సంతోషిస్తాడు.
2. దేవుని కరుణాకటాక్షాలు ఎంతో విస్తృతమైనవి. ఆయన తలచుకుంటే ఓ చిన్న పనిని అంగీకరించి కూడా తన దాసులను క్షమించగలడు.

١٢٧ ـ الْحَادِيَ عَشَرَ: عَنْهُ عن النبيِّ ﷺ قال: «لَقَد رَأَيْتُ رَجُلاً يَتَقَلَّبُ فِي الْجَنَّةِ في شَجَرَةٍ قَطَعَهَا مِنْ ظَهْرِ الطَّرِيقِ كَانَتْ تُؤْذِي الْمُسْلِمِينَ» رواه مسلم. وفي رواية: «مَرَّ رَجُلٌ بِغُصْنِ شَجَرَةٍ عَلَى ظَهْرِ طَرِيقٍ فَقَالَ: وَاللهِ! لأُنَحِّيَنَّ هٰذَا عَنِ الْمُسْلِمِينَ لا يُؤْذِيهِمْ، فَأُدْخِلَ الْجَنَّةَ». وفي رواية لهما: «بَيْنَمَا رَجُلٌ يَمْشِي بِطَرِيقٍ وَجَدَ غُصْنَ شَوْكٍ عَلَى الطَّرِيقِ، فَأَخَّرَهُ فَشَكَرَ اللهُ لَهُ، فَغَفَرَ لَهُ».

127. దైవప్రవక్త (సల్లం) తెలియ జేశారని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే ఉటంకించారు : నేను స్వర్గంలో ఒక వ్యక్తి సంచరిస్తుండటం చూశాను. దారికి అడ్డంగా ఉండి, ముస్లింలకు ఇబ్బంది కరంగా మారిన ఒక చెట్టును అతను నరికివేశాడు (అందుకు దేవుడు ప్రసన్నుడై అతనికి స్వర్గభాగ్యాన్ని ప్రసాదించాడు). *(ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఒక వ్యక్తి దారికి అడ్డంగా ఉన్న ఓ చెట్టుకొమ్మ దగ్గర్నుంచి వెళుతూ, "దైవసాక్షి! ఇది ముస్లింలకు బాధ కలిగించకుండా, నేను దీన్ని ఇక్కడి నుండి దూరం చేస్తాను"

అని అన్నాడు. (అతను చేసిన ఈ చిన్నపనికి) అతణ్ణి స్వర్గంలోకి ప్రవేశింప జేయడం జరిగింది.

ఉభయుల (బుఖారీ - ముస్లింల) ఇంకొక ఉల్లేఖనం ప్రకారం ఒక వ్యక్తి దారిలో నడుస్తుండగా అతనికి ఓ ముండ్ల కంప కనబడింది. అతడు దాన్ని తీసిపారేశాడు. అల్లాహ్ అతడు చేసిన ఈ పనిని ఆమోదించి అతణ్ణి క్షమించాడు.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాల పుస్తకంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ప్రజల్ని బాధల నుండి రక్షిస్తే అల్లాహ్ అమితంగా సంతోషిస్తాడు. ఆఖరికి నలుగురూ నడిచే దారి నుండి రాళ్ళు, ముళ్ళ వంటి బాధాకరమైన వస్తువులను తొలగించడం కూడా అల్లాహ్‌కు ఎంతో ప్రియమైన ఆచరణే. దీనికి భిన్నంగా దారుల్ని ఇరుకుగా చేసి జనాల్ని ఇబ్బందిపెట్టడం లేక నిష్కారణంగా దారులను మూసివేసి ప్రజలను అడ్డుకోవడం మొదలగు చర్యలు దైవాగ్రహానికి గురిచేస్తాయి. ఉదాహరణకు వివాహాది వేడుకల సందర్భంగా కొంతమంది ముష్కరులు మొండి ధైర్యంతో రోడ్లపైనే బైఠాయించి ఎన్నో అవాంఛనీయ చేష్టలకు పాల్పడుతుంటారు. కొంతమంది దుకాణందారులు, గృహస్తులు కాలిబాటల స్థలాలను కబ్జాలు చేస్తుంటారు. వీటివల్ల ప్రజలు ఎంతో అవస్థపడాల్సి వస్తుంది. ప్రజలు నైతికంగా ఎంత దిగజారిపోయారంటే ఇట్లాంటి అఘాయిత్యాలకు ఒడిగడుతూనే తామేదో గొప్ప పని చేస్తున్నట్లు బీరాలు పోతారు. ఒక ప్రక్క ధర్మబోధనలను ఉల్లంఘిస్తూనే, దైవాగ్రహానికి గురిచేసే పనులు చేస్తూనే వాటి గురించి గొప్పగా చెప్పుకుంటారు. ఇంతకన్నా నైతిక దుస్థితి ఇంకేముంటుంది చెప్పండి!

١٢٨ ـ الثَّاني عَشرَ: عَنْهُ قالَ: قال رسولُ الله ﷺ: «مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الوُضُوءَ ثُمَّ أَتَى الْجُمُعَةَ، فَاسْتَمَعَ

128. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవడైనా చక్కగా వుజూ చేసుకొని, జుమా నమాజు కోసం వచ్చి అత్యంత శ్రద్ధతో, నిశ్శబ్దంగా

وَأَنْصَتَ، غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ وَزِيَادَةُ ثَلاثَةِ أَيَّامٍ، وَمَنْ مَسَّ الْحَصَا فَقَدْ لَغَا، رواه مسلم.

ఉండి జుమా ఖుత్బా (ఉపన్యాసం) వింటే వెనకటి జుమా నుంచి ఈ జుమా వరకు (మధ్యకాలంలో) అతని వల్ల జరిగిన (చిన్న చిన్న) పాపాలన్నీ మన్నించ బడతాయి. ఇంకా అదనంగా మూడు రోజుల పాపాలు కూడా మన్నించబడ తాయి. మరెవడైతే కంకరరాళ్ళు ముట్టు కున్నాడో (అంటే ఉపన్యాసం జరుగుతు న్నప్పుడు వాటితో ఆడుకున్నాడో) అతడు వ్యర్థమైన పనిచేశాడు (అంటే తన జుమా పుణ్యాన్ని నాశనం చేసుకున్నాడని అర్థం). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఎన్నో విషయాలు వివరించబడ్డాయి. మొదటిది : ఇందులో పుజూను చక్కగా - అంటే ప్రవక్త పద్ధతిననుసరించి చేయాలని ఉపదేశించబడింది. రెండోది : ఈ హదీసులో జుమా ఆరాధన యొక్క ఘనతను గురించి తెలియజేయడం జరిగింది. ప్రాజ్ఞుడు, వయోజనుడు, స్థానికుడు, ఆరోగ్యవంతుడైన ప్రతి ముస్లిం; అతడు నగరంలో ఉన్నా లేక కుగ్రామంలో ఉన్నా ఈ జుమా నమాజును మాత్రం తప్పకుండా చేయాలి. ఇంకా ఈ జుమా నమాజును మస్జిద్‌లో సామూహికంగానే నెరవేర్చవలసి ఉంటుంది. ఇంట్లో వ్యక్తిగతంగా చేయడానికి వీలు లేదు. మూడోది : ప్రతి సత్కార్యానికి కనీసం పదిరెట్ల పుణ్యం లభిస్తుంది. ఆ విధంగా చూస్తే ఒక జుమా ఆరాధన చేయటం వల్ల పదిరోజుల వరకు జరిగిన దేవుని హక్కులకు సంబంధించిన పాపాలు మన్నించబడతాయన్నమాట. నాల్గోది : జుమా ప్రసంగం జరుగుతున్నప్పుడు నిశ్శబ్దంగా ఉండటం అవసరం. లేకపోతే జుమా పుణ్యం నీరుగారిపోయే ప్రమాదముంది. ఇక ఐదోది : జుమా నమాజు సందర్భంగా చేసే ప్రసంగం కూడా తప్పకుండా వినాలి. ఈ ప్రసంగం రెండు రకాతుల నమాజుకు సమానం. ఖతీబ్ (ఉపన్యాసకుడు) జుమా ప్రసంగం ముక్తసరిగా ఇవ్వడానికి ప్రయత్నించాలి.

١٢٩ ـ الثَّالِثَ عَشَرَ: عَنْهُ، أَنَّ رسولَ الله ﷺ قال: «إِذَا تَوَضَّأَ العَبْدُ مُسْلِمُ، أَوِ الْمُؤْمِنُ فَغَسَلَ وَجْهَهُ خَرَجَ ن وَجْهِهِ كُلُّ خَطِيئَةٍ نَظَرَ إِلَيْها بِعَيْنِهِ مَعَ مَاءِ، أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ، فَإِذَا غَسَلَ يْهِ خَرَجَ مِنْ يَدَيْهِ كُلُّ خَطِيئَةٍ كَانَ بَطَشَتْهَا اهُ مَعَ الْمَاءِ، أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ، فَإِذَا سَلَ رِجْلَيهِ خَرَجَتْ كُلُّ خَطِيئَةٍ مَشَتْهَا جْلاهُ مَعَ الْمَاءِ أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ حَتَّى رُجَ نَقِيّاً مِنَ الذُّنُوبِ» رواه مسلم.

దేహంగా దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారని హజ్రత్ అబూ హురైరా (రజి) ఉటంకించారు :

ముస్లిం లేక విశ్వాసి అయిన దాసుడు వుజూ చేస్తూ ముఖం కడుక్కున్నప్పుడు, ఆ నీళ్ళతోపాటు లేక ఆ నీటి చివరి బొట్టుతోపాటు అతను తన కళ్ళతో చేసిన అతని పాపాలన్నీ కొట్టుకుపోతాయి. తరువాత చేతులు కడుక్కున్నప్పుడు ఆ నీళ్ళతోపాటు లేక నీటి చివరి బొట్టుతో పాటు అతని చేతులు చేసిన పాపాలన్నీ కొట్టుకుపోతాయి. ఇంకా అతను కాళ్ళు కడుక్కున్నప్పుడు నీళ్ళతోపాటు లేక ఆఖరి బొట్టుతో పాటు తన కాళ్ళతో నడిచి చేసిన పాపాలన్నీ కొట్టుకు పోతాయి. ఆ విధంగా అతను పాపాల నుండి పరిశుద్ధుడై పోతాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని 'శుచీశుభ్రతల' ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో వుజూ మహత్యం వివరించబడింది. రోజూ ఐదుపూటలా వుజూ చేసేవ్యక్తి పాపాల మాలిన్యం నుండి ఎలా కడిగివేయబడతాడో చూశారా? వుజూ వల్ల కేవలం శరీర అవయవాలే కాదు, మనసు కూడా పరిశుభ్రంగా ఉంటుంది. వుజూ చేయటం వల్ల చిన్న చిన్న పాపాలన్నీ తుడిచిపెట్టుకుపోతాయి.

١٣٠ ـ الرَّابِعَ عَشَرَ: عنه عن رسولِ الله ﷺ قال: «الصَّلَوَاتُ الْخَمْسُ، وَالْجُمُعَةُ إِلَى الْجُمُعَةِ، وَرَمَضَانُ إِلَى رَمَضَانَ مُكَفِّرَاتٌ لِمَا بَيْنَهُنَّ إِذَا اجْتُنِبَتِ الكَبَائِرُ» رواه مسلم.

130. ఆయన (అబూ హురైరా - రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (మనిషి) ఘోర (కబీరా) పాపాలకు దూరంగా ఉంటే, ఐదు పూటల నమాజులు, ఒక జుమా నుండి మరొక జుమా, ఒక రమజాన్

మాసం నుండి మరొక రమజాన్ మాసం వరకు మధ్య జరిగిన పాపాలకు పరిహార మవుతాయి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక విశ్వాసి ఘోరపాపాలకు పాల్పడకుండా, సాటి మానవుల హక్కులను కొల్లగొట్టకుండా జాగ్రత్తగా మసలుకుంటే పైన పేర్కొనబడిన ఆరాధనలవల్ల అతను పూర్తిగా పాపాల నుండి పవిత్రుడయిపోతాడు.

١٣١ ـ الْخَامِسَ عَشَرَ: عنه قال: قال رسولُ الله ﷺ: «أَلا أَدُلُّكُم عَلَى مَا يَمْحُو اللهُ بِهِ الْخَطَايَا، وَيَرْفَعُ بِهِ الدَّرَجاتِ؟»، قالوا: بَلَى يَا رَسُولَ الله! قال: «إِسْبَاغُ الْوُضُوءِ عَلَى الْمَكَارِهِ وَكَثْرَةُ الْخُطَا إِلَى الْمَسَاجِدِ، وَانْتِظَارُ الصَّلاةِ بَعْدَ الصَّلاةِ، فَذٰلِكُمُ الرِّبَاطُ» رواه مسلم.

131. ఆయన (అబూ హురైరా - రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన సహచరులతో "దైవం (మానవుల) పాపాలను ప్రక్షాళనంచేసి, వారి స్థానాలను ఉన్నతం చేసేందుకు దోహదపడే విషయాలు ఏమిటో నేను మీకు చెప్పనా?" అని అన్నారు. దానికి ఆయన సహచరులు "తప్పకుండా చెప్పండి దైవప్రవక్తా!" అని విన్నవించు కున్నారు. అప్పుడు ఆయన "మనసు ఒప్పకపోయినా పూర్తిగా వుజూ చేయటం, మస్జిద్‌ల వైపు ఎక్కువగా అడుగులు వేయటం (అంటే దూరం నుంచి రావటం), ఒక నమాజు ముగిసిన పిదప తరువాతి నమాజు కోసం ఎదురు చూడటం ఇంకా ఇది (పుణ్యపరంగా) సరిహద్దుపై కాపలా కాయటం (తో సమానం)" అని చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'రిబాత్' అన్న పదం వాడబడింది. రిబాత్ అంటే సరిహద్దుపై కాపలా కాయటం. ఒక దేశ సరిహద్దుల వద్ద కాపలా కాయడమనేది ఎప్పుడూ జరుగుతుండే పని. అందుకే ఎల్లప్పుడూ సత్కార్యాలు చేస్తూ ఉండటాన్ని, నిరంతరం ఆరాధనలు చేస్తూ ఉండటాన్ని సరిహద్దుపై కాపలాతో పోల్చడం జరిగింది. మనసు ఒప్పుకోకపోయినా పూర్తిగా వుజూ చేయడమంటే, విపరీతంగా చలివేస్తున్నప్పుడు గాని లేక అనారోగ్యానికి గురై వున్నప్పుడుగాని నీళ్ళతో వుజూ చేయడం భారంగా తోస్తుంది. అయితే ఒక విశ్వాసి దైవప్రసన్నత కోసం ఆ బాధను సహిస్తూ సరైన రీతిలో ప్రవక్త పద్ధతిననుసరించి వుజూ చేస్తే అతని సహనానికి తగిన పుణ్యం అతనికి లభిస్తుంది.

అదేవిధంగా ఇల్లు మస్జిద్‌కు దగ్గరగా ఉండటం కొన్ని విధాలుగా సౌకర్యంగానూ, ప్రయోజనకరంగానూ ఉన్నప్పటికీ, మస్జిద్‌కు నడిచివెళ్ళినందుకు లభించే పుణ్యాన్ని బట్టి చూస్తే ఇల్లు మస్జిద్‌కు దూరంగా ఉండటమే మంచిది. మనిషి ఆరాధనా సంకల్పంతో మస్జిద్ వైపు ఎన్ని అడుగులు వేస్తాడో అతనికి అంత పుణ్యం లభిస్తుంది. సమీప ఇండ్లవారు ఆ పుణ్యాన్ని పొందలేరు.

١٣٢ ـ السَّادسَ عَشَرَ: عن أبي موسى الأَشْعَرِيِّ رضي اللهُ عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ صَلَّى الْبَرْدَيْنِ دَخَلَ الْجَنَّةَ» متفقٌ عليه. «الْبَرْدَانِ»: الصُّبْحُ وَالْعَصْرُ.

132. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రెండు శీతల నమాజులను చేసేవాడు స్వర్గంలోకి ప్రవేశిస్తాడు." *(బుఖారీ - ముస్లిం)*

'బర్‌దాన్' (రెండు శీతల నమాజులు) అంటే ఫజ్ర్ మరియు అస్ర్ నమాజులని భావం.

(సహీహ్ బుఖారీలోని నమాజు వ్యవధుల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడింది).

ముఖ్యాంశాలు

సాధారణంగా ప్రజలు 'ఫజ్ర్' మరియు 'అస్ర్' నమాజుల పట్ల నిర్లక్ష్యం వహిస్తారు. ఫజ్ర్ వేళకు నిద్రనుండి మేల్కొని నమాజు కోసం మస్జిద్‌కు రావటం మనసుకు భారంగా తోస్తుంది. అదేవిధంగా అస్ర్‌వేళ సాధారణంగా ప్రజలు తమ దైనందిన కార్యకలాపాల్లో తలమునకలై ఉండి, నమాజు పట్ల అశ్రద్ధ వహిస్తారు. అందుకే పై హదీసులో ఆ నమాజుల మహత్యాన్ని వివరిస్తూ, వాటిని క్రమం తప్పకుండా నిర్వర్తిస్తూ ఉండమని తాకీదు చేయటం జరిగింది. ఈ రెండు నమాజులను నిత్యం క్రమం తప్పకుండా చేసేవాడికి మిగిలిన మూడు

నమాజులు చేయడం ఏమంత కష్టం కాదు. మనిషి ఈ రెండు నమాజులను కాపాడుకుంటే అవి అతని స్వర్గప్రవేశానికి దోహదకారి అవుతాయి.

١٣٣ ـ السَّابِعَ عَشَرَ: عنه قال: قال رسولُ الله ﷺ: «إِذَا مَرِضَ الْعَبْدُ أَوْ سَافَرَ كُتِبَ لَهُ مِثْلُ مَا كَانَ يَعْمَلُ مُقِيماً صَحِيحاً» رواه البخاري.

133. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) గారే తెలియజేశారు: దాసుడు అనారోగ్యానికి గురైనప్పుడు లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు అతను స్థానికుడై ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే (సత్) కర్మలు అతని పేర రాయబడతాయి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'సత్కర్మలు' అంటే విధులు (ఫరాయెజ్) కావు. మనిషి నిత్యం చేస్తూ ఉండే అభిలషణీయమైన స్వచ్ఛంద కార్యాలని భావం. షరీఅత్ పరమైన తగు కారణం వల్ల అతను ఆ పనులు చేయలేకపోయినా వాటి పుణ్యం మాత్రం అతని ఖాతాలో జమ అవుతూ ఉంటుంది. అయితే ఈ అవకాశం ఫర్జ్ (విధి) కార్యకలాపాలకు లేదు. ఫర్జ్ కార్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలటానికి వీల్లేదు.

١٣٤ ـ الثَّامِنَ عَشَرَ: عَنْ جَابِرٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «كُلُّ مَعْرُوفٍ صَدَقَةٌ» رواه البخاري، ورواه مسلم من رواية حُذَيْفَةَ رضي الله عنه

134. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "ప్రతి మంచి పనీ పుణ్యమే." (బుఖారీ - ముస్లిం (రహ్మతుల్లై) గారు ఈ హదీసునే హజ్రత్ హుజైఫా (రజి) ఆధారంగా వెలికితీశారు).

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని 'జకాత్' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

విశ్వాసి మంచితో, మేలుతో కూడుకున్న పని ఏదయినా చేస్తే అందుకు అతనికి 'సదఖా' చేసినంత పుణ్యం లభిస్తుందని ఈ హదీసు తెలియపరుస్తోంది. అన్ని రకాల సత్కార్యాలను, మేలుతో కూడుకున్న పనులను 'మారూఫ్' అంటారు. పైగా నేరాలకు, పాపాలకు దూరంగా ఉండటం కూడా 'మారూఫ్' (పుణ్యకార్యం) గానే భావించడం జరుగుతుంది.

١٣٥ ـ التَّاسعَ عَشَرَ: عَنْهُ قال: قال رسولُ الله ﷺ: «مَا مِنْ مُسْلِمٍ يَغْرِسُ غَرْساً إِلَّا كَانَ مَا أُكِلَ مِنْهُ لَهُ صَدَقَةً، وَمَا سُرِقَ مِنْهُ لَهُ صَدَقَةً، ولا يَرْزَؤُه أَحَدٌ إِلَّا كَانَ لَه صَدَقَةً» رواه مسلم. وفي رواية له: «فَلا يَغْرِسُ الْمُسْلِمُ غَرْساً، فَيَأْكُلَ مِنْهُ إِنسَانٌ وَلا دَابَّةٌ وَلا طَيْرٌ إِلَّا كَانَ لَهُ صَدَقَةً إلى يَوْمِ الْقِيَامَةِ».

وفي رواية له: «لا يَغْرِسُ مُسلِمٌ غَرْساً، وَلا يَزْرَعُ زَرْعاً، فَيَأْكُلَ مِنْهُ إِنْسَانٌ وَلا دَابَّةٌ وَلا شَيْءٌ إِلَّا كَانَت لَهُ صَدَقَةً» وَرَوَيَاهُ جَمِيعاً مِنْ رواية أَنَسٍ رضي الله عنه. قولُهُ: «يَرْزَؤُهُ» أي: يَنْقُصُهُ.

135. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవడైనా ముస్లిం ఒక చెట్టు నాటితే (దాని ఫలాలు పక్షులు, పందికొక్కులు, తదితర జంతువులు, కీటకాలవల్ల) తినేయబడినా అది అతని తరపునుండి 'సదఖా' (పుణ్యకార్యం) అవుతుంది. అలాగే అందులోనుంచి దొంగిలించబడినా దాన్ని అతని తరపు నుండి 'సదఖా'గానే భావించడం జరుగు తుంది. ఎవడైనా దానికి నష్టం కలిగిస్తే, అది కూడా సదఖాగానే పరిగణించ బడుతుంది. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ముస్లిం ఏదైనా చెట్టు నాటగా, దాన్ని (అంటే దాని ఆకులను, ఫలా లను) ఏ మానవుడైనా లేక జంతువైనా లేక పక్షి అయినా తినేస్తే, దానిపై అతనికి ప్రళయం వరకూ పుణ్యం లభిస్తూనే ఉంటుంది.

ముస్లింలోని ఇంకొక ఉల్లేఖనం ప్రకారం ముస్లిం ఏదైనా చెట్టునాటగా లేక చేను పండించగా ఏ మానవుడైనా లేక జంతువైనా లేక మరేదైనా దాన్ని తినేస్తే అందులో అతనికి పుణ్యమే లభిస్తుంది.

(బుఖారీ, ముస్లింలిరువురూ ఈ హదీసును హజ్రత్ అనస్ (రజి) ఆధా రంగా కూడా ఉల్లేఖించారు).

'యర్‌జవుహూ' అంటే దాన్ని నష్టపర చటం లేదా దాంట్లో లోటు కల్పించడం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని 'సేద్యం, కౌలు వ్యవసాయాల' ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని పండ్లు, పంటల వాటాల వ్యవహారం (ముసాఖాత్) ప్రకరణంలోనూ ఈ హదీసును పేర్కొనటం జరిగింది).

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా వ్యవసాయం, తోటల పెంపకం యొక్క ప్రాముఖ్యత వెల్లడౌతోంది. పంటలు పండిన తరువాత ప్రకృతి వైపరీత్యాలకు గురై నాశనమవడం గాని, దురాక్రమణకు గురవడం గాని, లేదా దొంగిలించబడడం గాని జరిగినప్పుడు ముస్లిం అయిన వ్యక్తి దానిపై సహనం వహిస్తే దానిపై కూడా అతనికి పుణ్యం లభిస్తుందని చెప్పబడింది.

١٣٦ ـ الْمِشْرُونَ: عَنْهُ قالَ: أَرَادَ بَنُو سَلِمَةَ أَنْ يَنْتَقِلُوا قُرْبَ الْمَسْجِدِ فَبَلَغَ ذلكَ رسولَ الله ﷺ، فَقَالَ لَهُمْ: «إِنَّهُ قَدْ بَلَغَنِي أَنَّكُمْ تُرِيدُونَ أَنْ تَنْتَقِلُوا قُرْبَ الْمَسْجِدِ؟»، فَقَالُوا: نَعَمْ يَا رسولَ الله! قَدْ أَرَدْنَا ذلكَ، فَقَالَ: «بَنِي سَلِمَةَ دِيَارَكُمْ؛ تُكْتَبْ آثَارُكُمْ، دِيَارَكُمْ؛ تُكْتَبْ آثَارُكُمْ» رواه مسلم. وفي روايةٍ: «إِنَّ بِكُلِّ خَطْوَةٍ دَرَجَةً» رواه مسلم. ورواه البخاري أيضاً بِمَعْنَاهُ مِنْ رواية أَنَسٍ رضي الله عنه. و«بَنُو سَلِمَةَ» بكسر اللام: قبيلة معروفة من الأنصار رضي الله عنهم، و«آثَارُهُمْ» خُطَاهُمْ.

136. హజ్రత్ జాబిర్ (రజి) గారే ఇలా తెలిపారు : బనూ సలిమా తెగవారు మస్జిద్ సమీప ప్రాంతానికి తరలివెళదామని నిశ్చయించుకున్నారు. ఈ విషయం దైవప్రవక్త (సల్లం) గారికి తెలిసింది. అప్పుడు ఆయన వారితో "ఏమిటీ, మీరందరూ మస్జిద్ సమీప ప్రాంతానికి తరలివెళదామను కుంటున్నారట?" అని అడిగారు. దానికి వారు "ఔను దైవప్రవక్తా! మేము నిజంగానే వెళదామనుకుంటున్నాము" అని సమాధానమిచ్చారు.

అందుకు ఆయన "బనూ సలిమా తెగవారలారా! మీరు మీ ఇండ్లలోనే ఉండండి. మీ అడుగు ముద్రలు లిఖించబడతాయి. మీరు మీ ఇండ్లలోనే ఉండండి. మీ అడుగుల ముద్రలు లిఖించబడతాయి" అని వారికి ఉపదేశించారు. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "మీరు (మస్జిద్ వైపు) వేసే ప్రతి అడుగుకీ ఒకింత (ఉన్నత) స్థానం లభిస్తుంది"

అని ఉంది. బుఖారీ కూడా హజ్రత్ అనస్ (రజి) ఆధారంగా ఈ భావంలోనే ఉల్లేఖించారు.

'బనూ సలిమా' అనేది అన్సార్‌కు చెందిన ఒక పేరెన్నికగన్న తెగ. 'ఆసారుహుమ్' అంటే అడుగులు (అడుగుల ముద్రలు).

(సహీహ్ బుఖారీలోని 'అజాన్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది).

ముఖ్యాంశాలు

1. సత్కార్యం ఎంత కష్టమైనదయితే దానిపై లభించే పుణ్యం అంతే ఎక్కువగా ఉంటుంది.

2. మస్జిద్ నుండి ఇల్లు ఎంత దూరం ఉన్నప్పటికీ, మస్జిద్‌కు వెళ్ళి సామూహిక నమాజులో పాల్గొనాలి.

١٣٧ ـ الْحَادِي وَالْعِشْرُونَ: عَنْ أَبِي الْمُنْذِرِ أُبَيِّ بْنِ كَعْبٍ رضي الله عنه قال: كَانَ رَجُلٌ لا أَعْلَمُ رَجُلاً أَبْعَدَ مِنَ الْمَسْجِدِ مِنْهُ، وَكَانَ لا تُخْطِئُهُ صَلاةٌ فَقِيلَ لَه، أَوْ فَقُلْتُ لَه: لَوِ اشْتَرَيْتَ حِمَاراً تَرْكَبُهُ فِي الظَّلْمَاءِ، وفي الرَّمْضَاءِ؟ فَقَالَ: مَا يَسُرُّنِي أَنَّ مَنْزِلِي إِلى جَنْبِ الْمَسْجِدِ، إِنِّي أُرِيدُ أَنْ يُكْتَبَ لِي مَمْشَايَ إِلَى الْمَسْجِدِ، وَرُجُوعِي إِذَا رَجَعْتُ إِلَى أَهْلِي، فَقَالَ رسولُ الله ﷺ: «قَدْ جَمَعَ اللهُ لَكَ ذلِكَ كُلَّهُ» رواه مسلم. وفي روايةٍ: «إِنَّ لَكَ مَا احْتَسَبْتَ». «الرَّمْضَاءُ»: الأَرْضُ الَّتِي أَصَابَهَا الْحَرُّ الشَّدِيدُ.

137. హజ్రత్ అబూ ముంజిర్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం : ఒక వ్యక్తి ఉండే వాడు. నాకు తెలిసినంతవరకు మస్జిద్ నుండి అతని ఇల్లుకన్నా దూరంగా ఎవరి ఇల్లూ లేదు. అయినా అతను ఒక్క నమాజును కూడా వదిలేవాడు కాదు. అతనితో ఎవరో అన్నారు లేక నేనే అన్నాననుకుంటా, "ఒక గాడిదను కొనుక్కొని చీకటి పడినప్పుడు, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు దానిపై ఎక్కి రావచ్చుగదా?" అని. దానికి అతను, "నా ఇల్లు మస్జిద్ చెంతనుండటం నాకిష్టం లేదు. నేను (దూరం నుండి) మస్జిద్‌కు నడిచి రావడం, తిరిగి మస్జిద్ నుండి ఇంటికి తిరిగి వెళ్ళడం నా కర్మల

పత్రంలో వ్రాయబడాలని నేను కోరుకుంటున్నాను" అన్నాడు. (అతని మాటలు విని) దైవప్రవక్త (సల్లం) "అల్లాహ్ నీవు కోరుకున్నదంతా (నీ ఖాతాలో) జమ చేశాడు" అని అన్నారు.

వేరొక ఉల్లేఖనంలో "నీకు నీవు ఆశించిన పుణ్యం లభిస్తుంది" అని ఉంది.

'అర్రమ్‌జా' అంటే ఎండకు కాలుతున్న నేల.

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ప్రవక్త (సల్లం) సహచరులు పరలోక పుణ్యాన్ని సంపాదించడం కోసం ఎలా పరితపించిపోయేవారో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

2. మనిషికి లభించే పుణ్యం అతని సంకల్పానికి అనుగుణంగా ఉంటుంది. ఆ విధంగా చూస్తే ఇల్లు మస్జిద్‌కు దూరంలో ఉండటం కూడా శుభకరమే అని తెలుస్తోంది.

١٣٨ ـ الثَّاني وَالعِشْرُونَ: عَنْ أبي محمدٍ عبدِ اللهِ بنِ عمرِو بنِ العاص رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «أَرْبَعُونَ خَصْلَةً أَعْلاهَا مَنِيحَةُ الْعَنْزِ، مَا مِنْ عَامِلٍ يَعْمَلُ بِخَصْلَةٍ مِنْهَا رَجَاءَ ثَوَابِهَا وَتَصْدِيقَ مَوعُودِهَا إِلَّا أَدْخَلَهُ اللهُ بِهَا الْجَنَّةَ» رواه البخاري. «الْمَنِيحَةُ»: أَنْ يُعْطِيَهُ إِيَّاهَا لِيَأْكُلَ لَبَنَهَا ثُمَّ يَرُدُّهَا إِلَيْه.

138. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు : నలభై (సద్) గుణాలున్నాయి. వాటిలో అత్యుత్తమమైన గుణం మేకపాలను (ఇతరులకు కానుకగా) ఇచ్చివేయడం. ఏ సదాచారి అయినా పుణ్యాన్ని ఆశిస్తూ, దేవుని తరపునుండి చేయబడిన వాగ్దానాలను ధృవీకరిస్తూ వాటిలోని ఏ ఒక్క సద్గుణాన్ని ఆచరించినా దేవుడు తప్పకుండా అతనికి స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు. (బుఖారీ)

ఒక వ్యక్తి తన పశువును ఇతరుల కెవరికైనా ఇచ్చి, దాని పాలను కానుకగా సేవించమని చెప్పి, పశువును తిరిగి వాపసు చేయమంటాడు. అలాంటి పశువునే 'మనీహా' అని అంటారు.

(సహీహ్ బుఖారీలోని 'కానుకల' ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో చెప్పబడిన విధంగా ఒక వస్తువుని తమ యాజమాన్యంలో ఉంచుకొని, తాత్కాలిక ప్రయోజనాల నిమిత్తం దాన్ని ఇతరులకు ఇచ్చివేస్తే దానివల్ల కూడా పుణ్యం లభిస్తుంది.

١٣٩ ـ الثَّالِثُ وَالْعِشْرُونَ: عَنْ عَدِيِّ بن حَاتِمٍ رضي الله عنه قال: سَمِعْتُ النَّبِيَّ ﷺ يقول: «اتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ» متفقٌ عليه.

وفي روايةٍ لهما عنه قال: قال رسولُ الله ﷺ: «مَا مِنْكُمْ مِنْ أَحَدٍ إِلَّا سَيُكَلِّمُهُ رَبُّهُ لَيْسَ بَيْنَهُ وَبَيْنَهُ تَرْجُمَانٌ، فَيَنْظُر أَيْمَنَ مِنْهُ فَلا يَرَى إِلَّا مَا قَدَّمَ، وَيَنْظُر أَشْأَمَ مِنْهُ فَلا يَرَى إِلَّا مَا قَدَّمَ، وَيَنْظُر بَيْنَ

139. దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశిస్తుండగా తాను విన్నానని హాజత్ అదీ బిన్ హాతిం (రజి) తెలియజేశారు : మిమ్మల్ని మీరు అగ్ని నుండి కాపాడుకోండి! ఒక్క ఖర్జూరపు ముక్క (దానం) తోనైనా సరే; *(బుఖారీ - ముస్లిం)*

ఉభయులూ (బుఖారీ - ముస్లింలు), అదీ (రజి) ఆధారంగా వెలికితీసిన వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారని ఉంది : మీలోని ప్రతి ఒక్కరితోనూ అతని ప్రభువు (నేరుగా) సంభాషిస్తాడు. అప్పుడు అతనికి - అతని ప్రభువుకు మధ్య ఏ అనువాదకుడూ ఉండడు. (ఆ రోజు) మానవుడు తన కుడివైపు చూస్తాడు. అక్కడ అతనికి తాను అంతకుముందు చేసిన ఆచరణే కనిపిస్తుంది. ఆ తరువాత ముందువైపు చూస్తాడు. అక్కడ నరకాగ్ని మండుతూ

يَدَيْهِ فَلا يَرَى إِلَّا النَّارَ تِلْقَاءَ وَجْهِهِ، فَاتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ، فَمَنْ لَمْ يَجِدْ فَبِكَلِمَةٍ طَيِّبَةٍ».

కనిపిస్తుంది. కనుక ఒక్క ఖర్జూరపు ముక్కతోనైనా సరే మిమ్మల్ని మీరు నరకాగ్ని బారినుండి కాపాడుకోండి; అదీ చేయలేకపోతే ఒక్క మంచిమాట చెప్పి అయినా సరే;

(మొదటి ఉల్లేఖనం సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ, జకాత్ తదితర ప్రకరణాల్లోనూ వచ్చింది. ఇంకా సహీహ్ బుఖారీలోని తౌహీద్ మొదలగు ప్రకరణాల్లోనూ, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ రెండవ ఉల్లేఖనం పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. ప్రళయదినాన మనిషి దైవసన్నిధిలో నిలబడి ఉన్నప్పుడు అతనికి ఇరుప్రక్కలా తాను అంతకుముందు లోకంలో చేసుకున్న కర్మలుంటాయనీ, ఆ సమయంలో అతను పరమప్రభువుతో ప్రత్యక్షంగా మాట్లాడి తాను చేసిన కర్మలకు జవాబుదారీ వహించవలసి ఉంటుందని పై హదీసు తీవ్రంగా హెచ్చరిస్తోంది. రెండో విషయం ఏమిటంటే, ప్రతి వ్యక్తీ తన స్థోమతకు తగ్గట్టుగా దైవమార్గంలో ఖర్చుపెట్టడానికి, దానధర్మాలు చేయడానికి ప్రయత్నించాలి. అదేవిధంగా ఇతరులను నవ్వుతూ పలకరించడం, వారిపట్ల మృదువుగా మెలగడం లాంటి సద్వర్తనాలను అవలంబించడం కూడా ముక్తికి సోపానం కావచ్చు.

2. ప్రళయం రోజు మనిషికి పనికివచ్చేవి అతను చేసుకున్న సత్కర్మలే.

١٤٠ ـ الرَّابِع وَالْعِشْرونَ: عَنْ أَنَسٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِنَّ اللهَ لَيَرْضَى عَنِ الْعَبْدِ أَنْ يَأْكُلَ الأَكْلَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا، أَوْ يَشْرَبَ الشَّرْبَةَ فَيَحْمَدَهُ عَلَيْهَا» رواه مسلم. وَ«الأَكْلَة» بفتح الهمزة: وَهِيَ الْغَدْوَة أَوِ الْعَشْوَة.

140. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : భోజనం చేసి దానిపై దైవానికి కృతజ్ఞతలు తెలుపుకునేవాడి పట్ల, నీళ్ళు త్రాగి దానిపై దైవాన్ని కొని యాడే దానుడి పట్ల అల్లాహ్ అమితంగా ప్రసన్నుడౌతాడు. *(ముస్లిం)*

'అక్‌లా' అంటే ఉదయం లేక రాత్రి భోజనం.

(సహీహ్ ముస్లింలోని దైవధ్యాన ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషికి రుచినీ, తృప్తినీ, ఆహ్లాదాన్ని ఇచ్చే భోజనం తినడం, నీళ్ళు త్రాగడం లాంటి వాటిపై దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటే అందులోనూ పుణ్యం దొరుకుతుందని, ఆ విధంగా తినడం, త్రాగడం కూడా ముక్తికి దోహదపడవచ్చని పై హదీసు ద్వారా తెలుస్తోంది. (సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీం).

١٤١ ـ الْخَامِسُ وَالْعِشْرُونَ: عن أبي موسى رضي الله عنه عن النبيِّ ﷺ قال: «عَلَى كُلِّ مُسْلِمٍ صَدَقَةٌ»، قالَ: أَرَأَيْتَ إِنْ لَمْ يَجِدْ؟ قالَ: «يَعْمَلُ بِيَدَيْهِ فَيَنْفَعُ نَفْسَهُ وَيَتَصَدَّقُ»، قالَ: أَرَأَيْتَ إِنْ لَمْ يَسْتَطِعْ؟ قالَ: «يُعِينُ ذَا الْحَاجَةِ الْمَلْهُوفَ»، قالَ: أَرَأَيْتَ إِنْ لَمْ يَسْتَطِعْ؟ قالَ: «يَأْمُرُ بِالْمَعْرُوفِ أَوِ الْخَيْرِ»، قالَ: أَرَأَيْتَ إِنْ لَمْ يَفْعَلْ؟ قالَ: «يُمْسِكُ عَنِ الشَّرِّ فَإِنَّهَا صَدَقَةٌ» متفقٌ عليه.

141. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త ఇలా అన్నారు: "ప్రతి ముస్లిం తప్పనిసరిగా 'సదఖా' చేయాలి." అందుకు అబూ మూసా అష్‌అరీ (రజి) "అతని దగ్గర అంత స్థోమత లేకపోతేనో?!" అని సందేహపడ్డారు. దానికి దైవప్రవక్త "అతను తన స్వహస్తాలతో (కష్టపడి) పనిచేసి (వచ్చిన జీతాన్ని) తన స్వయం కోసం ఉపయోగించుకోవాలి. ఇంకా సదఖా కూడా చేయాలి" అని చెప్పారు. "అతనిలో ఆ శక్తి కూడా లేకపోతే?" అని అబూమూసా (రజి) మళ్ళీ సందేహ పడగా, దానికి ఆయన (స), "ఎవడైనా అవసరాల్లో ఉన్న వ్యక్తి ఏదైనా ఆపదలో చిక్కుకొని ఉంటే అతణ్ణి ఆదుకోవాలి" అని జవాబు చెప్పారు. అప్పుడు మళ్ళీ ఆయన "అదీ చేయలేకపోతే" అని అడగ్గా, దైవప్రవక్త (స) "అప్పుడు అతను మంచిని లేదా మేలును గురించి ఆదేశిస్తూ ఉండాలి" అని అన్నారు. అబూ మూసా (రజి) గారు "మరి అదీ చేయలేకపోతేనో?" అని మళ్ళీ సందేహపడగా అప్పుడు ఆయన (స), "అటువంటప్పుడు అతను పరులకు కీడు తలపెట్ట

కుండానైనా జాగ్రత్తపడాలి. నిస్సందే హంగా ఇది కూడా సదఖాయే (ఒక రకంగా దానమే)" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలోనూ, సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది).

ముఖ్యాంశాలు

1. మనిషి కష్టపడి, చెమటోడ్చి డబ్బు సంపాదించాలని ఈ హదీసు బోధిస్తోంది. తద్వారా అతను తన అవసరాలను తీర్చుకోవటంతో పాటు దైవమార్గంలో సదఖా (దానం) కూడా చేయగలడు.

2. సదఖా భావం చాలా విస్తృతమైనది. పుణ్యప్రదమైన, మేలుతో కూడిన అనేక రకాల సత్కార్యాలు దీని పరిధిలోకి వస్తాయి. ఆఖరికి చెడు పనులు చేయకుండా ఉండటం కూడా 'సదఖా' క్రిందికే వస్తుంది.

14వ అధ్యాయం

١٤ ـ بَابٌ فِي الاِقْتِصَادِ فِي الْعِبَادَةِ

ఆరాధనలో మధ్యేమార్గం

قال الله تعالى: ﴿طٰهٰ ۝١ مَآ أَنزَلْنَا عَلَيْكَ ٱلْقُرْءَانَ لِتَشْقَىٰٓ ۝٢﴾ [طٰهٰ: ١، ٢]، وقال تعالى: ﴿يُرِيدُ ٱللَّهُ بِكُمُ ٱلْيُسْرَ وَلَا يُرِيدُ بِكُمُ ٱلْعُسْرَ﴾ [البقرة: ١٨٥].

అల్లాహ్ సెలవిచ్చాడు : మేము ఈ ఖుర్‌ఆన్‌ను నీపై అవతరింపజేసింది నిన్ను కష్టానికి గురిచేయడానికి కాదు. (తాహా : 1,2)

మరొకచోట ఆయన ఇలా సెలవిచ్చాడు: "అల్లాహ్ మీకు సౌలభ్యం కలుగజేయాలనే అభిలషిస్తాడు. మిమ్మల్ని కష్టపెట్టాలనే తలంపు ఆయనకు లేదు." (అల్ బఖర : 185)

١٤٢ ـ وعن عائشةَ رضي الله عنها، أَنَّ النبيَّ ﷺ دَخَلَ عَلَيْهَا وَعِنْدَهَا امْرَأَةٌ قال: «مَنْ هٰذِهِ؟» قالت: هٰذِهِ فُلَانَةُ تَذْكُرُ مِنْ صَلَاتِهَا، قَالَ: «مَهْ عَلَيْكُمْ بِمَا تُطِيقُونَ، فَوَاللهِ! لا يَمَلُّ اللهُ حَتَّى تَمَلُّوا» وَكَانَ أَحَبُّ الدِّيْنِ إِلَيْهِ مَا دَاوَمَ صَاحِبُهُ عَلَيْهِ. متفقٌ عليه.

142. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (సల్లం) తన దగ్గరకు వచ్చినప్పుడు అక్కడ ఆమె దగ్గర ఒక స్త్రీ కూర్చొని ఉంది. దైవప్రవక్త (సల్లం) "ఎవరీమె?' అని అడిగారు.

దానికి హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) "ఒక ఆవిడ (నఫిల్) నమాజులు ఎక్కువగా చేస్తుందంటూ జనం చెప్పుకుంటున్నారే! ఈమే ఆవిడ" అని తెలిపారు. అది విని దైవప్రవక్త (స) "ఇక ఆపు (ఈమె పొగడ్తలు)! మీ శక్తిమేరకే పనులు చేయండి. దైవసాక్షి! దేవుడు విసుగు చెందడు. కాని ఆఖరికి మీరే విసుగెత్తి పోవచ్చు (అంటే అతి ఎక్కువగా ఆరాధనలు చేయటం వల్ల మీకు విసుగు రావచ్చేమోగాని దానిపై పుణ్యం

وَ«مَهْ» كَلِمَةُ نَهْيٍ وَزَجْرٍ. وَمَعْنى «لا يَمَلُّ اللهُ» أيْ: لا يَقْطَعُ ثَوَابَهُ عَنْكُمْ وَجَزَاءَ أَعْمَالِكُمْ، وَيُعَامِلُكُمْ مُعَامَلَةَ الْمَالِّ حَتَّى تَمَلُّوا فَتَتْرُكُوا، فَيَنْبَغِي لَكُمْ أَنْ تَأْخُذُوا مَا تُطِيقُونَ الدَّوَامَ عَلَيْهِ لِيَدُومَ ثَوَابُهُ لَكُمْ وَفَضْلُهُ عَلَيْكُمْ.

ప్రసాదించే విషయంలో ఆయన మాత్రం విసుగుచెందడు). (దానికి బదులు) మనిషి చేసే ధర్మకార్యాలలో శాశ్వతంగా పాటించే ఆరాధనే దేవునికి అత్యంత ప్రీతికరమైనది. *(బుఖారీ - ముస్లిం)*

'మహ్' అనేది వారింపు, గద్దింపు కోసం వాడే శబ్దం. 'లా యమల్లుల్లాహు' అంటే దాని పుణ్యం, ప్రతిఫలం అంతం కాదు. దేవుడు మీపట్ల విసుగెత్తిపోయిన వానిలా వ్యవహరించడు. పైగా మీరే విసుగు చెంది చేస్తున్న పనిని వదలిపెట్టవచ్చు. కాబట్టి మీరు శాశ్వతంగా చేస్తూ ఉండ గలిగే పనిని ఎంచుకోవడమే మంచిది. ఇలాచేస్తే దాని పుణ్యం, దాని ఘనత సదా మీకు లభిస్తూ ఉంటాయి అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది).

ముఖ్యాంశాలు

1. శక్తికి మించిన ఆరాధన చేయడాన్ని ఈ హదీసులో వారించటం జరిగింది. ఎందుకంటే ఇలా చేయడం వల్ల మనిషి కొన్ని రోజుల తర్వాత దానిపై విసుగు చెంది, అసలు ఆరాధననే మానేసే ప్రమాదముంది. కనుక, ఆరాధనలు, వినయవిధేయతల్లో మధ్యేమార్గాన్ని అవలంబించడం అవసరం.

2. దాసుడు ఎల్లప్పుడూ క్రమం తప్పకుండా చేసే పనినే అల్లాహ్ ఎక్కువగా యిష్టపడతాడు - ఆ పని ఎంత చిన్నదైనా సరే ఎందుకంటే ఎల్లప్పుడూ చేస్తూ ఉండే ఆచరణకు పుణ్యం కూడా ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. దీనికి విరుద్ధంగా కొన్ని రోజులపాటు చేసి వదలిపెట్టే పనులకు లభించే పుణ్యం కూడా అంతటితో ఆగిపోతుంది.

١٤٣ ـ وعن أنسٍ رضي الله عنه قال: جَاءَ ثَلاثَةُ رَهْطٍ إِلَى بُيُوتِ أَزْوَاجِ

143. హజ్రత్ అనస్ (రజి) కథనం : ముగ్గురు వ్యక్తులు దైవప్రవక్త సతీమణుల ఇండ్లకు వచ్చి, దైవప్రవక్త

النَّبِيِّ ﷺ، يَسْأَلُونَ عَنْ عِبَادَةِ النَّبِيِّ ﷺ، فَلَمَّا أُخبِرُوا كَأَنَّهُمْ تَقَالُّوهَا وَقَالُوا: أَيْنَ نَحْنُ مِنَ النَّبِي ﷺ قَدْ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ وَمَا تَأَخَّرَ. قالَ أَحَدُهُمْ: أَمَّا أَنَا فَأُصَلِّي اللَّيْلَ أبداً، وقال الآخرُ: وأَنَا أَصُومُ الدَّهْرَ وَلا أُفْطِرُ، وقالَ الآخَرُ: وَأَنَا أَعْتَزِلُ النِّسَاءَ فَلا أَتَزَوَّجُ أَبَداً، فَجَاءَ رسولُ الله ﷺ إِلَيهم فقالَ: «أَنْتُمُ الَّذينَ قُلْتُمْ كَذَا وَكَذَا؟! أَمَا واللهِ! إِنِّي لأَخْشَاكُمْ

ఆరాధన విషయమై వారిని ప్రశ్నించ సాగారు. వారికి ఆయన (స) ఆరాధన విధానం బోధించబడింది. వారు దాన్ని తక్కువగా భావించి, "ఆయనెక్కడా? మేమెక్కడా? ఆయన వల్ల గతంలో జరిగిన పాపాలు, జరగబోయే పాపాలన్నీ క్షమించబడ్డాయి. (కనుక మేము ఆయన కంటే ఎక్కువగా ఆరాధన చేయాలి)" అని అనుకున్నారు. వారిలో ఒకడు, "ఇక నుంచి నేను ఎల్లప్పుడూ రాత్రంతా నమాజుల్లో గడుపుతాను" అని అన్నాడు. రెండవవాడు, "నేను ఇకపై ఎల్లప్పుడూ ఉపవాసముంటాను. ఉపవాసాన్ని విరమించను" అని అన్నాడు. మూడో వ్యక్తి, "నేనైతే స్త్రీలకు దూరంగా ఉంటాను. ఎన్నటికీ వివాహం చేసుకోను" అని ప్రతిన బూనాడు.

(వారి మాటల గురించి తెలుసుకొని) దైవప్రవక్త (స) వారివద్దకు వెళ్ళి, "మీరు ఇలా అన్నారా?" అని ప్రశ్నించారు. (వారు అవునని సమాధానమివ్వగా) ఆయన, "జాగ్రత్త! దైవసాక్షి! నేను మీ అందరికంటే ఎక్కువగా దైవానికి భయపడేవాడ్ని, అందరికంటే ఎక్కువగా ఆయనపట్ల భీతిగలవాడ్ని. కాని నేను ఉపవాసాలూ ఉంటాను, (అప్పుడప్పుడూ) వాటిని వదలుతాను కూడా. (రాత్రి పూట) నమాజు చేస్తాను. పడుకుంటాను కూడా. ఇంకా నేను స్త్రీలను వివాహం కూడా చేసుకుంటాను. (కనుక ఈ పనులన్నీ నా సంప్రదాయాలే).

لله وَأَتْقَاكُمْ لَه لٰكِنِّي أَصُومُ وَأُفْطِرُ، وَأُصَلِّي وَأَرْقُدُ، وَأَتَزَوَّجُ النِّسَاءَ، فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي» متفقٌ عليه.

ఎవడైతే నా విధానం పట్ల విముఖత చూపుతాడో అతడు నా వాడు కాదు (అంటే నాకు అతనితో ఎలాంటి సంబంధం లేదు)" అని హెచ్చరించారు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'నికాహ్' ప్రకరణంలో, ఇంకా సహీహ్ ముస్లింలోని 'నికాహ్' ప్రకరణంలో కూడా ఈ హదీసు పొందుపరచబడి ఉంది).

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో ఆరాధనలో మధ్యేమార్గాన్ని అనుసరించాలని బోధించబడింది. మనిషి నికాహ్ (వివాహం) చేసుకోవాలని, దైవప్రవక్త జీవన విధానాన్ని అనుసరించాలని పురికొల్పడం జరిగింది. అంతేకాదు, ఎల్లప్పుడూ ఉపవాసాలుండటం, నిత్యం రాత్రిళ్ళు పడుకోకుండా జాగారం చేసి ఆరాధనలు చేయడం అవాంఛనీయమైనదని కూడా చెప్పబడింది.

2. ధర్మంలో కొత్తపోకడలను సృష్టించుకోవడం వల్ల ఒరిగే మేలు ఏమీ లేదు. దానివల్ల ఎలాంటి పుణ్యమూ లభించదు. పైగా అది వినాశానికి దారితీస్తుంది. వాస్తవానికి శుభశ్రేయాలు, పుణ్య ఫలాలన్నీ కేవలం దైవప్రవక్త (సల్లం) విధానంలోనే ఇమిడి ఉన్నాయి.

١٤٤ ـ وعن ابنِ مسعودٍ رضي الله عنه، أن النبيَّ ﷺ قال: «هَلَكَ الْمُتَنَطِّعُونَ» قالَهَا ثَلاثاً، رواه مسلم. «الْمُتَنَطِّعُونَ»: الْمُتَعَمِّقُونَ الْمُشَدِّدُونَ في غَيرِ مَوْضِعِ التَّشْدِيدِ.

144. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "ధర్మంలో తమకు తాముగా కాఠిన్యతను సృష్టించుకున్న వారు నాశనమయిపోయారు". ఆయన ఇదేమాట మూడుసార్లు అన్నారు.
(ముస్లిం)

'ముతనత్తివూన్' అంటే షరీఅత్‌లో కాఠిన్యత లేనిచోట కాఠిన్యతను ప్రదర్శించటం, అనవసరంగా కూపీలు లాగటం అని భావం.

(సహీహ్ ముస్లింలోని విద్యా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా వేదాంతికులు (అహ్లె తసవ్వుఫ్) తమకు తాముగా సృష్టించుకున్న కఠోరమైన ఆరాధనాభ్యాసాలు, కసరత్తులన్నీ అవాంఛనీయమైనవని తెలుస్తోంది. అలాంటి

ఆరాధనా పద్ధతులన్నీ దైవప్రవక్త విధానానికి భిన్నంగా ఉంటాయి. అదేవిధంగా ఈ హదీసు ధార్మిక విషయాల్లో అనవసరంగా లోతుల్లోకి పోయేవారికి, వెంట్రుక తోలు ఒలవడానికి ప్రయత్నించేవారికి కూడా వర్తిస్తుంది. దైవప్రవక్త సంప్రదాయాన్ని పాటించనివారు, ఆయన పట్ల విధేయత కనబరచని సందేహాల స్వాములే సాధారణంగా ఇలాంటి పనులు చేస్తుంటారు.

١٤٥ ـ عن أبي هريرة رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «إنَّ الدِّينَ يُسْرٌ، وَلَنْ يُشَادَّ الدِّينُ إلَّا غَلَبَه، فَسَدِّدُوا وَقَارِبُوا وَأَبْشِرُوا، وَاسْتَعِينُوا بالْغَدْوَةِ وَالرَّوْحَةِ وَشَيْءٍ مِنَ الدُّلْجَةِ» رواه البخاري.

وفي رواية له: «سَدِّدُوا وَقَارِبُوا وَاغْدُوا وَرُوحُوا، وَشَيْءٌ مِنَ الدُّلْجَةِ، الْقَصْدَ الْقَصْدَ تَبْلُغُوا».

قوله: «الدِّينُ» هُو مَرْفُوعٌ عَلَى مَا لَمْ يُسَمَّ فَاعِلُهُ. وَرُوِيَ مَنْصُوباً، وَرُوِيَ: «لَنْ يُشَادَّ الدِّينَ أَحَدٌ». وقوله ﷺ: «إلَّا غَلَبَه»، أَيْ: غَلَبَه الدِّينُ وَعَجَز ذلكَ الْمُشَادُّ عَنْ مُقَاوَمَةِ الدِّينِ لِكَثْرَةِ طُرُقِهِ. وَ«الْغَدْوَةُ»: سَيْرُ أَوَّلِ النَّهَارِ. وَ«الرَّوْحَةُ»: آخِرُ النَّهَارِ. وَ«الدُّلْجَةُ»: آخِرُ اللَّيْلِ. وَهٰذَا اسْتِعَارَةٌ وَتَمْثِيلٌ، وَمَعْنَاهُ: اسْتَعِينُوا عَلَى طَاعَةِ اللهِ عَزَّ وَجَلَّ بالأَعْمَالِ في وَقْتِ نَشَاطِكُمْ،

145. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : నిస్సందేహంగా ధర్మం సులువైనది. ఎవడైనా ధర్మావలంబనలో అనవసరంగా కాఠిన్యాన్ని కోరితెచ్చుకుంటే ధర్మమే అతనిపై ఆధిక్యతను సాధిస్తుంది (అంటే అలాంటి వ్యక్తి తాను సృష్టించుకున్న కాఠిన్యాన్ని భరించలేక ధర్మాన్ని ఆచరించడమే వదలి పెడతాడు). కనుక మీరు సన్మార్గంపై నడవండి. మధ్యేమార్గాన్ని అనుసరించండి. మీ ప్రభువు తరపునుండి లభించే పుణ్యానికి సంబరపడండి. ఉదయం, సాయంత్రం ఇంకా రాత్రిపూట కొంత సేపు (ఆరాధన చేయటం) ద్వారా సహాయాన్ని అర్థించండి. *(బుఖారీ)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : సన్మార్గంపై నడవండి. మధ్యేమార్గాన్ని అనుసరించండి. ఇంకా ఉదయం, సాయంత్రం మరియు రాత్రిపూట కొంతసేపు (ఆరాధనకై) వెళ్ళండి! మధ్యేమార్గాన్ని అనుసరించండి! మీరు గమ్యానికి చేరుకుంటారు.

"అద్దీను" కర్త పేర్కొనబడని కర్మ అయినందువల్ల ఇక్కడ ఇది ఉకారాంతం.

وَفَرَاغِ قُلُوبِكُمْ بِحَيْثُ تَسْتَلِذُّونَ الْعِبَادَةَ وَلَا تَسْأَمُونَ، وَتَبْلُغُونَ مَقْصُودَكُمْ، كَمَا أَنَّ الْمُسَافِرَ الحَاذِقَ يَسِيرُ فِي هٰذِهِ الأَوْقَاتِ وَيَسْتَرِيحُ هُوَ وَدَابَّتُهُ فِي غَيْرِهَا، فَيَصِلُ المَقْصُودَ بِغَيْرِ تَعَبٍ، واللهُ أَعْلَمُ.

అయితే ఈ పదం అకారాం తంగా కూడా ఉల్లేఖించబడింది. 'ఇల్లా గలబహూ' అంటే ధర్మం అతనిపై ఆధిక్యత వహిస్తుంది. ధర్మంలో పలు విభాగాలు, మార్గాలు ఉన్నందువల్ల అనవసరంగా కఠోరాన్ని ప్రదర్శించేవాడు ధర్మావశ్యమైన పనులను నిర్వర్తించలేక లొంగిపోతాడు. 'ఘద్వా' అంటే తొలి పగటివేళ నడవటం. 'రౌహా' అంటే పగలు చివరి భాగంలో నడవటం. 'దుల్‌జా' అంటే రాత్రి ఆఖరి ఘడియలు. ఇదో ఉపమానం, ఉదాహరణ. దీని భావం ఏమిటంటే, మీరు ఉత్సాహంగా ఉన్నప్పుడు, (ఏ చీకూ చింతా లేకుండా) మీ హృదయాలు నిమ్మళంగా ఉన్నప్పుడే మీరు మంచి పనులు చేసుకొని దైవవిధేయతకు కట్టుబడి ఉండటం కోసం సహాయాన్ని అర్థించండి. అలాచేస్తే మీరు ఆరాధనలో మాధుర్యాన్ని ఆస్వాదిస్తారు. ఆరాధనలో విసుగుచెందరు. లక్ష్యానికి చేరుకుంటారు. అనుభవంగల ఒక బాటసారి చేసినట్లు - అతను పైన పేర్కొనబడిన వేళల్లోనే ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. మిగతా వేళల్లో తనూ విశ్రాంతి తీసుకుంటాడు. ఇంకా తన జంతువు (వాహనాని)కి కూడా విశ్రాంతి తీసుకోనిస్తాడు. ఆ విధంగా అతను అలుపూసొలుపూ లేకుండా (నిక్షేపంగా) గమ్యానికి చేరుకుంటాడు. - వల్లాహు ఆలము -

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణంలోనూ, ఇంకా ప్రేమైక వచనాల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మధ్యేమార్గాన్ని అనుసరించమని చెప్పడంతో పాటు మనిషి ఆరాధనల కోసం తాజాగా, ఉత్సాహంగా ఉండే వేళల్ని ఎంచుకోవాలని చెప్పబడింది. దానివల్ల అతను దైవారాధనలో కమ్మటి అనుభూతిని, హాయిని ఆస్వాదించగలడు. అయితే ఇలా వేళల్ని నిర్ణయించుకోవడం అన్నది ఒక్క నఫిల్ ఆరాధనలకోసమే సుమా! ఫర్జ్ ఆరాధనల్ని షరీఅత్ నిర్ధారించిన వేళల్లోనే చేయాలి.

١٤٦ - وعن أنسٍ رضي الله عنه قال: دَخَلَ النَّبِيُّ ﷺ الْمَسْجِدَ فَإِذَا حَبْلٌ مَمْدُودٌ بَيْنَ السَّارِيَتَيْنِ فقالَ: «مَا هٰذَا الْحَبْلُ؟» قالُوا: هٰذا حَبْلٌ لِزَيْنَبَ، فإذا فَتَرَتْ تَعَلَّقَتْ بِهِ. فقالَ النَّبِيُّ ﷺ: «حُلُّوهُ، لِيُصَلِّ أَحَدُكُمْ نَشَاطَهُ، فَإِذَا فَتَرَ فَلْيَرْقُدْ» متفقٌ عليه.

146. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లోకి ప్రవేశించగా అక్కడ రెండు నిట్టాడుల మధ్య ఒక పొడువాటి త్రాడు కట్టి ఉండటం ఆయనకు కనిపించింది. అది చూసి ఆయన "ఈ త్రాడు ఏమిటీ?" అని అడిగారు. అక్కడున్న వారు "ఈ త్రాడు జైనబ్ (రజి.అన్‌హా) గారిది. ఆమె (నించొని ఆరాధనచేస్తూ) అలసిపోయినప్పుడు (అలసటను) దూరం చేయటానికి దీని ఆధారంగా వ్రేలాడతారు" అని ఆయనకు తెలియ జేశారు. అది విని ఆయన (స), "దాన్ని విప్పదీయండి. మీలో ఎవరైనా సరే, ఉత్సాహంగా ఉన్నప్పుడే నమాజు చేయండి. అలసట అనిపిస్తే పడుకోండి" అని ఆదేశించారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో కూడా ఆరాధన పేరుతో తమ ఆత్మలను ఒత్తిడికి లోనుచేసుకోవటం,

నమాజు చేస్తున్నప్పుడు ఏ వస్తువునైనా ఊతంగా చేసుకొని నిలబడటం లాంటి చేష్టలు చేయరాదని చెప్పబడింది.

2. కళ్లముందు ఏదైనా తప్పు జరుగుతున్నప్పుడు చేత్తో దాన్ని ఆపగలిగే శక్తి గనక ఉంటే, వెంటనే దానిని ఆపటానికి ప్రయత్నించాలి.

3. ఆరాధనల్లో మధ్యేమార్గాన్ని అనుసరించాలి. ఓపిక, ఉత్సాహం ఉన్నప్పుడే ఆరాధన చేయటానికి పూనుకోవాలి.

١٤٧ ـ وعن عائِشَةَ رضي الله عنها، أَنَّ رسولَ الله ﷺ قال: «إِذَا نَعَسَ أَحَدُكُمْ وَهُوَ يُصَلِّي، فَلْيَرْقُدْ حَتَّى يَذْهَبَ عَنْهُ النَّوْمُ، فإِنَّ أَحَدَكم إِذَا صَلَّى وهُوَ نَاعِسٌ لا يَدْرِي لَعَلَّهُ يَذْهَبُ يَسْتَغْفِرُ فَيَسُبُّ نَفْسَهُ» متفقٌ عليه.

147. దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారని హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) తెలియజేశారు : మీలో ఎవరికైనా నమాజు చేస్తున్న సమయంలో కునికిపాటు వస్తే అతను (నమాజును వదిలిపెట్టి) నిద్ర దూరమయ్యేవరకూ పడుకోవాలి. ఎందుకంటే అలా కునికిపాట్లు పడుతూ నమాజు చేస్తున్నప్పుడు అతను మన్నింపు కోసం వేడుకోబోయి తన్ను తానే దూషించుకోవచ్చు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజు ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

కునుకు తీస్తూ నమాజు చేసే వ్యక్తి, "ఓ దేవా! నన్ను క్షమించు" అని అనబోయి నిద్రలో "ఓ దేవా! నన్ను క్షమించకు" అని కూడా నోరుజారే ప్రమాదముంది. అందుకే నిద్ర ముంచుకొస్తున్నప్పుడు నమాజు చేయడం ఆపి ముందు ఆ కునికిపాట్లు దూరమయ్యే వరకు పడుకోవాలని ఆదేశించబడింది. సాధారణంగా ఈ ఆదేశం నఫిల్ నమాజులకే వర్తిస్తుంది. ఎందుకంటే ఫర్జ్ నమాజులలో రకాతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అంతేగాక, ఫర్జ్ నమాజును వీలైనంత తొందరగా ముగించాలని ఇమామ్‌కు తాకీదు చేయబడింది. కనుక ఫర్జ్ నమాజుల్లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం అరుదు. అంటే ఇంతకు ముందు వచ్చిన హదీసుల్లో చెప్పబడినట్లుగా మనసు ఉత్సాహంగా, దైవభక్తిలో లగ్నమై ఉన్నప్పుడే ఆరాధన చేయాలనేదే ఈ హదీసు భావం కూడాను.

١٤٨ ـ وعن أبي عبدِ الله جابرِ بنِ سَمُرَةَ رضي الله عنهما قال: كُنْتُ أُصَلِّي مَعَ النَّبِيِّ ﷺ الصَّلَوَاتِ، فَكَانَتْ صَلاتُهُ قَصْداً وَخُطْبَتُهُ قَصْداً. رواه مسلم.

قولُهُ: «قَصْداً» أَيْ: بَيْنَ الطُّولِ وَالْقِصَرِ.

148. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం : నేను దైవ ప్రవక్త (సల్లం) వెంట (ఆయన సారథ్యంలో) నమాజు చేసేవాడిని. ఆయన నమాజు మధ్యస్థంగా ఉండేది. ఇంకా ఆయన ప్రసంగం కూడా మధ్య స్థంగా ఉండేది. (ముస్లిం)

'ఖస్‌దన్' అంటే సుదీర్ఘానికి, సంక్షిప్తానికి మధ్యస్థమైనదని భావం.

(సహీహ్ ముస్లింలోని 'జుమా' ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా సామూహికంగా చేసే నమాజులో ఇమామ్ సుదీర్ఘ పారాయణం చేయటం, అదేవిధంగా జుమా మరియు పండుగ సందర్భాల్లో సుదీర్ఘ ఉపన్యాసాలివ్వడం ప్రవక్త విధానానికి విరుద్ధమని తెలుస్తోంది.

١٤٩ ـ وعن أبي جُحَيْفَةَ وَهْبِ بْنِ عبدِ الله رضي اللهُ عنه قال: آخَى النَّبِيُّ ﷺ بَيْنَ سَلْمَانَ وأَبي الدَّرْدَاءِ، فَزَارَ سَلْمَانُ أَبَا الدَّرْدَاءِ، فَرَأَى أُمَّ الدَّرْدَاءِ مُتَبَذِّلَةً فقالَ: ما شَأْنُكِ؟ قالَتْ: أَخُوكَ أَبُو الدَّرْدَاءِ لَيْسَ لَه حَاجَةٌ في الدُّنْيَا، فَجاءَ أَبُو الدَّرْدَاءِ فَصَنَعَ لَه طعَاماً، فقالَ لَهُ: كُلْ فَإِنِّي صَائِمٌ، قالَ: ما أَنا بآكِلٍ حَتَّى تَأْكُلَ، فَأَكَلَ، فَلَمَّا كانَ اللَّيْلُ ذَهَبَ أَبُو الدَّرْدَاءِ يَقُوم فقالَ لَهُ: نَمْ فَنَامَ، ثُمَّ ذَهَبَ يَقُومُ فقالَ لَهُ: نَمْ، فَلَمَّا كانَ مِنْ آخِرِ اللَّيْلِ قالَ

149. హజ్రత్ అబూ జుహైఫా వహబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) సల్మాన్ (రజి)కు మరియు అబూ దర్దా (రజి)కు మధ్య (హిజ్రత్ అనంతరం) సోదరత్వాన్ని ఏర్పరచారు. సల్మాన్ (రజి) (ఒక రోజు తన ఇస్లామీయ సోదరుడు) అబూ దర్దాను కలవటం కోసం (ఆయన ఇంటికి వెళ్ళారు. అప్పుడు ఆయన (అబూ దర్దాగారి భార్య) ఉమ్మె దర్దా (ర.అన్హా) మురికిగా ఉన్న బట్టలు తొడుక్కొని ఉండటం గమనించారు. అది చూసి ఆయన కుశల ప్రశ్నలువేస్తూ "ఏమిటి మీరు ఇలాగైపోయారు?" అని అడిగారు. అందుకు ఆమె "మీ సోదరుడు

سَلْمَانُ: قُمِ الآنَ، فَصَلَّيَا جَمِيعاً، فقالَ لَهُ سَلْمَانُ: إِنَّ لِرَبِّكَ عَلَيْكَ حَقًّا، وإِنَّ لِنَفْسِكَ عَلَيْكَ حَقًّا، وَلأَهْلِكَ عَلَيْكَ حَقًّا، فَأَعْطِ كُلَّ ذِي حَقٍّ حَقَّهُ، فَأَتَى النبيَّ ﷺ فَذَكَرَ ذلكَ لَهُ، فقالَ النبيُّ ﷺ: «صَدَقَ سَلْمَانُ» رواه البخاري.

అబూ దర్దాకు ఈ ప్రపంచంలో ఏమీ అక్కర్లేదు'' అని (బాధపడుతూ) అన్నారు. (అంతలోనే) అబూ దర్దా (రజి) కూడా వచ్చేశారు. తన సోదరుడు సల్మాన్ (రజి) కోసం అన్నం వండించారు. (భోజనం వడ్డించిన తరువాత) ఆయనతో ''మీరు తినండి, నేను ఉపవాసమున్నాను'' అన్నారు. దానికి సల్మాన్ (రజి) ''మీరు (నాతోపాటు) తిననంతవరకు నేనూ తినను'' అన్నారు. అప్పుడు ఆయన కూడా (తన నఫిల్ ఉపవాసాన్ని విరమించుకొని ఆయనతోపాటు కూర్చొని) భోజనం చేశారు.

రాత్రి అయిన తరువాత అబూ దర్దా (రజి) నఫిల్ నమాజులు చేయటానికి ఉపక్రమించారు. అప్పుడు సల్మాన్ (రజి) ''(ముందు) పడుకో (తరువాత లేచి నమాజు చేసుకోవచ్చు)'' అని అన్నారు. దాని ప్రకారమే అబూదర్దా (రజి) నిద్రపోయారు. కొంతసేపటికి నిద్రనుండి మేల్కొని తిరిగి నఫిల్ నమాజులు చేయటం ప్రారంభించారు. సల్మాన్ (రజి) (అప్పుడు కూడా ఆయన్ని ఆపి) ''ఇంకాస్సేపు నిద్రపో'' అన్నారు. ఆ తరువాత రాత్రి ఆఖరి సమయం రాగానే సల్మాన్ (రజి) (మేల్కొని) ఆయనతో ''ఇప్పుడు లేచి నమాజు చెయ్యి'' అన్నారు. ఇద్దరూ కలసి

నమాజు చేశారు. (నమాజు ముగించుకున్న తరువాత) ఆయన అబూదర్దా (రజి) తో ఇలా అన్నారు:

నిస్సందేహంగా నీపై నీ ప్రభువు హక్కు ఉంది (నిజమే!). కాని నీపై నీ ప్రాణానికి కూడా హక్కు ఉంది. నీ ఇంటివారికి (భార్యాపిల్లలకు)కూడా హక్కు ఉంది. కనుక ప్రతి హక్కుదారుని హక్కునూ నెరవేర్చు!

తరువాత సల్మాన్ (రజి) దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో హాజరై జరిగినదంతా ఆయనకు వివరించారు. అది విని దైవ ప్రవక్త (సల్లం) "సల్మాన్ నిజం పలికాడు" అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణంలోనూ, ఇంకా సంస్కార ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

1. రాత్రిపూట నిద్రనుండి మేల్కొని నమాజు చేయటం దైవానికి ఎంతో ప్రీతికరమైన ఆచరణే అయినప్పటికీ, దానివల్ల ఇతరుల హక్కులకు భంగం కలిగితే మాత్రం అది అవాంఛనీయమైనదిగా ఖరారు చేయబడుతుంది.
2. రాత్రి నమాజు (అంటే తహజ్జుద్)కు సరైన సమయం రాత్రి చివరి మూడవ భాగం. కనుక రాత్రిపూట తొలి రెండు భాగాల్లో మనిషి నిద్రపోవటం, దాంపత్య హక్కులను నెరవేర్చటం వంటివి చేసుకోవాలి.
3. నఫిల్ ఉపవాసాలను అవసరమనుకుంటే విరమించుకోవచ్చు. వాటికి ఖజా లేదు.
4. ధర్మం ప్రాతిపదికపై పరస్పరం సోదర సంబంధాన్ని ఏర్పరచటం, ఆ తరువాత ఆ ఇస్లామీయ సోదరులు ఒకరినొకరు కలనుకోవటం కోసం ఇండ్లకు వెళ్ళడం ధర్మసమ్మతమే.
5. ప్రతి ఒక్కరూ తోటి వ్యక్తిని సరైన మార్గంలో నడిపించటానికి ప్రయత్నించాలి.
6. అనివార్య పరిస్థితుల్లో అపరిచిత స్త్రీతో మాట్లాడటం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది.

١٥٠ ـ وعن أبي محمدٍ عبدِ اللهِ بنِ عَمْرو بنِ العاصِ رضي الله عنهما قال: أُخْبِرَ النَّبِيُّ ﷺ أَنِّي أَقُول: وَاللهِ لأَصومَنَّ النَّهَارَ، وَلأَقُومَنَّ اللَّيْلَ مَا عِشْتُ، فَقَالَ رسُولُ الله ﷺ: «أَنْتَ الَّذي تَقُولُ ذلكَ؟» فَقُلْتُ لَه: قَدْ قُلْتُهُ بأبي أَنْتَ وَأُمِّي يَارسولَ الله! قَالَ: «فَإنَّك لاتَسْتَطيعُ ذلكَ؛ فَصُمْ وَأَفْطِرْ، وَنَمْ وَقُمْ، وَصُمْ مِنَ الشَّهْرِ ثَلاثَةَ أيَّامٍ فَإنَّ الْحَسَنَةَ بعَشْرِ أمْثَالِهَا، وَذلكَ مِثْلُ صِيَامِ الدَّهْرِ»، قُلْتُ: فَإنِّي أُطِيقُ أَفْضَلَ مِنْ ذلكَ، قَالَ: «فَصُمْ يَوْماً وَأَفْطِرْ يَوْمَيْنِ»، قُلْتُ: فَإنِّي أُطِيقُ أَفْضَلَ من ذلكَ، قالَ: «فَصُمْ يَوْماً وَأَفْطِرْ يَوْماً، فَذلكَ صِيَامُ دَاودَ ﷺ، وهُوَ أَعْدَلُ الصِّيَامِ». وفي رواية: «هوَ أَفْضَلُ الصِّيَامِ»، فَقُلْتُ: فَإنِّي أُطِيقُ أَفْضَلَ مِنْ ذلكَ. فَقَالَ رسولُ الله ﷺ: «لا أَفْضَلَ مِنْ ذلكَ»، وَلأَنْ أَكُونَ قَبِلْتُ الثَّلاثَةَ الأيَّامَ الَّتي قال رسولُ الله ﷺ أَحَبُّ إليَّ مِنْ أَهْلي وَمَالي. وفي رواية: «أَلَمْ أُخْبَرْ أَنَّكَ تَصومُ النَّهَارَ وَتَقُومُ اللَّيْلَ؟»، قلتُ: بَلَى يَا رسولَ الله! قال: «فَلا تَفْعَلْ: صُمْ وَأَفْطِرْ، وَنَمْ وَقُمْ فَإنَّ لجَسَدِكَ عَلَيْكَ حَقًّا، وَإنَّ لعَيْنَيْكَ عَلَيْكَ حَقًّا، وإنَّ

150. హజ్రత్ అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : "దైవసాక్షి! నేను జీవితాంతం పగలంతా ఉపవాసముంటూ రాత్రంతా నమాజులు చేయటంలో గడుపుతూ ఉంటాను" అని నేను శపథం చేసినట్టు దైవప్రవక్త (సల్లం)కు ఎవరో తెలియ జేశారు. అప్పుడు ఆయన (స), "నువ్వీలా శపథం చేశావా?" అని నన్ను అడిగారు. దానికి నేను, "నా తల్లి దండ్రులు మీకోసం అర్పితమవుగాక! నేను ఆ విధంగా శపథం చేసిన మాట నిజమే" అని అన్నాను. దానికి ఆయన "ఈ పని చేసే శక్తి నీలో లేదు. కనుక నీవు కొన్నాళ్ళపాటు ఉపవాసాలు ఉండి, మరికొన్ని రోజులపాటు వాటిని వదిలెయ్యి. అదేవిధంగా (రాత్రిపూట) కొంతసేపు పడుకొని (ఆ తరువాత) నమాజు చెయ్యి. ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసాలు పాటించు (చాలు). ఒక్క సత్కార్యానికి పదిరెట్లు పుణ్యం లభిస్తుంది కాబట్టి (మూడు రోజుల ఉపవాసానికి ముప్పై రోజులు ఉపవాసాలు పాటించినంత పుణ్యం లభిస్తుంది). ఆ లెక్కన నీవు పాటించే (మూడు దినాల ఉపవాస) ఆచరణతో నీవు ఎల్లకాలం ఉపవాసాలు పాటించి నట్లవుతుంది" అని నాకు హితబోధ చేశారు.

لزَوْجكَ عَلَيْكَ حَقًّا، وَإِنَّ لِزَوْرِكَ عَلَيْكَ حَقًّا، وَإِنَّ بِحَسْبِكَ أَنْ تَصُومَ فِي كلِّ شَهْرٍ ثَلاثَةَ أَيَّامٍ، فَإِنَّ لَكَ بِكُلِّ حَسَنَةٍ عَشْرَ أَمْثَالِهَا، فَإِنَّ ذلكَ صِيَامُ الدَّهْرِ»، فَشَدَّدْتُ فَشُدِّدَ عَلَيَّ، قُلْتُ: يارسولَ الله! إِنِّي أَجِدُ قُوَّةً، قال: «صُمْ صِيَامَ نَبِيِّ اللهِ دَاوُدَ وَلا تَزِدْ عَلَيْهِ»، قلتُ: وَمَا كَانَ صِيَامُ دَاوُدَ؟ قال: «نِصْفُ الدَّهْرِ» فَكَان عَبْدُ اللهِ يقولُ بَعْد مَا كبِرَ: يَا لَيْتَنِي قَبِلْتُ رُخْصةَ رسولِ اللهِ ﷺ. وفي رواية: «أَلَمْ أُخْبَرْ

ఈ హితవు విని నేను "నాకు ఇంతకంటే ఎక్కువ శక్తి ఉంది" అన్నాను. దానికి ఆయన (స), "అయితే ఒకరోజు ఉపవాసం ఉండి, ఆ తరువాత రెండు రోజులు మానెయ్యి" అని అన్నారు. "నాకు అంతకంటే కూడా ఎక్కువ శక్తి ఉంది" అని నేను మళ్ళీ అన్నాను. "మరయితే నీవు ఒకరోజు ఉపవాసం పాటించి తరువాత ఒకరోజు మానేస్తూ ఉండు. ఇది హజ్రత్ దావూద్ (అలైహి) పాటించే ఉపవాస విధానం. ఇంకా ఇది ఉపవాసాలు పాటించే పద్ధతుల్లో అన్నిటికన్నా ఉత్తమమైనది మరియు సమంజసమైనదీను" అన్నారు దైవప్రవక్త (సల్లం).

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : "ఉపవాసాలు పాటించే అతి శ్రేష్ఠమైన విధానం ఇదే" అని దైవప్రవక్త (సల్లం) అన్నారు. "నేను ఇంతకన్నా ఎక్కువ శక్తిని కలిగి ఉన్నాను" అని విన్నవించు కోగా ఆయన "దీనికన్నా ఉత్తమమైన పద్ధతి మరొకటి లేనేలేదు" అన్నారు. (హదీసు ఉల్లేఖకులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) ఇలా తెలియజేస్తున్నారు) : "నెలకు మూడు రోజులు ఉపవాసాలుంటే చాలని దైవప్రవక్త (సల్లం) చేసిన సూచనను నేను ఒప్పుకుని ఉంటే అది నాకు నా భార్యా పిల్లలు, సిరిసంపదలకన్నా ప్రీతికరంగా

أَنَّك تَصُومُ الدَّهْرَ، وَتَقْرَأُ القُرْآنَ كُلَّ لَيْلَةٍ؟»، فَقُلْتُ: بَلَى يا رسولَ اللهِ! وَلَمْ أُرِدْ بذلِكَ إِلَّا الْخَيْرَ، قَالَ: «فَصُمْ صَوْمَ نَبِيِّ اللهِ دَاوُدَ، فَإِنَّهُ كَانَ أَعْبَدَ النَّاسِ، وَاقْرَأِ الْقُرْآنَ فِي كُلِّ شَهْرٍ»، قُلْت: يَا نَبِيَّ اللهِ! إِنِّي أُطِيقُ أَفْضَلَ مِنْ ذلكَ؟ قالَ: «فَاقْرَأْهُ في كُلِّ عِشْرِينَ»، قُلْت: يَا نبيَّ اللهِ! إِنِّي أُطِيقُ أَفْضَلَ مِنْ ذلكَ؟ قَالَ: «فَاقْرَأْه في كُلِّ عَشْرٍ»، قُلْت: يَانَبِيَّ اللهِ! إِنِّي أُطِيقُ أَفْضَلَ مِنْ ذلكَ؟ قالَ: «فَاقْرَأْه في كُلِّ سَبْعِ

ఉండేది" (అని వృద్ధాప్యం వచ్చిన తరువాత నాకు అర్థమయింది)."

మరొక ఉల్లేఖనం ప్రకారం : "నీవు (ప్రతిరోజూ) పగలంతా ఉపవాసముండి, రాత్రంతా నఫిల్ నమాజులు చేస్తున్నావట, నిజమేనా?" అని నన్ను దైవప్రవక్త (సల్లం) అడిగారు. దానికి నేను "(మీరు విన్నది) నిజమే దైవప్రవక్తా! కాని అలా చేయటంలో నాకు మంచి ఉద్దేశ్యమే తప్ప మరో (చెడు) ఉద్దేశ్యం లేదు" అని అన్నాను. అందుకు ఆయన (స), "నీవు దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అలైహి) ఉపవాస విధానాన్ని పాటించు (చాలు). ఆయన ప్రజలందరిలోకెల్లా ఎక్కువగా దైవారాధన చేసేవారు. ఇంకా నీవు నెలలో ఒక (సారి) ఖుర్ఆన్ (పూర్తిగా) పఠనం చెయ్యి" అని ఉపదేశించారు. దానికి నేను "నాకు ఇంతకన్నా ఎక్కువ శక్తి ఉంది" అన్నాను. అప్పుడు ఆయన "మరయితే ఇరవై రోజుల్లో దాన్ని పూర్తిగా పఠించు" అని సలహా ఇచ్చారు. "నాకు అంతకన్నా ఎక్కువ శక్తి ఉంది" అని నేను మళ్ళీ అన్నాను. అప్పుడు ఆయన "సరే, అయితే నీవు దానిని ఏడు రోజుల్లో (పూర్తిగా) పఠించు. అంతకన్నా ఎక్కువగా పఠించకు" అని నాకు హితోపదేశం చేశారు. నేను మొండిగా ప్రవర్తించాను కనుక నా పట్ల కఠినంగా వ్యవహరించటం జరిగింది.

وَلا تَزِدْ عَلَى ذلِكَ»، فَشَدَّدْتُ فَشُدِّدَ عَلَيَّ، وَقَالَ لي النَّبيُّ ﷺ: «إنَّكَ لا تَدْري لَعَلَّكَ يَطُول بِكَ عُمُرٌ»، قَالَ: فَصِرْتُ إِلَى الَّذِي قَالَ لي النَّبيُّ ﷺ، فَلَمَّا كَبِرْتُ وَدِدْتُ أَنِّي كُنْتُ قَبِلْتُ رُخْصَةَ نَبِيِّ اللهِ ﷺ. وفي رواية: «وَإِنَّ لِوَلَدِكَ عَلَيْكَ حَقًّا»، وفي روايةٍ: «لا صَامَ مَنْ صَامَ الأَبَدَ» ثَلاثاً. وفي روايةٍ: «أَحَبُّ الصِّيَامِ إِلَى اللهِ تَعَالَى صِيَامُ دَاوُدَ، وَأَحَبُّ الصَّلاةِ إلى اللهِ تَعَالَى صَلاةُ دَاوُدَ: كَانَ يَنَامُ نِصْفَ اللَّيْلِ، وَيَقُومُ ثُلُثَهُ، وَيَنَامُ سُدُسَهُ، وَكَانَ يَصُومُ يَوْماً وَيُفْطِرُ

(తరువాత) ఆయన "నీకు తెలియదు. బహుశా నీవు ఎక్కువ కాలం బ్రతికి ఉండగలుగుతావేమో!" అని నాతో అన్నారు. (హజ్రత్ అబ్దుల్లాహ్ ఇలా అంటున్నారు) ఆఖరికి నేను దైవప్రవక్త (సల్లం) సూచించిన (వయో) స్థితికి చేరుకున్నాను. అప్పుడు "అయ్యో! దైవప్రవక్త (సల్లం) ఇచ్చిన సౌలభ్యాన్ని వినియోగించుకుని ఉంటే ఎంత బాగుండేది!" అని నాకు అనిపించేది.

ఇంకొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "నీపై నీ సంతానానికి కూడా హక్కు ఉంది" అని అన్నారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నిర్విరామంగా ఉపవాసాలను పాటించే వాని ఉపవాసం - అసలు ఉపవాసమే కాదు. దైవప్రవక్త (స) ఈ మాటను మూడుసార్లు అన్నారు.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : అల్లాహ్‌కు అత్యంత ప్రియమైన ఉపవాసం హజ్రత్ దావూద్ (అలైహి) ఉపవాసం. ఇంకా అత్యంత ప్రియతమమయిన నమాజు (కూడా) హజ్రత్ దావూద్ (అలైహి) నమాజే. ఆయన అర్ధరాత్రి వరకు పడుకునేవారు. రాత్రి ఆఖరి భాగంలో నమాజ్ చేసేవారు. ఇంకా దాని ఆరవవంతు సమయం విశ్రమించేవారు. ఆయన ఒకరోజు విడిచిపెట్టి ఒకరోజు ఉపవాసం ఉంటారు. ఇంకా శత్రువుతో తలపడ

يَوْماً، وَلا يَفِرُّ إِذَا لاقَى». وفي رِوايةٍ قَالَ: أَنْكَحَنِي أَبِي امْرَأَةً ذَاتَ حَسَبٍ، وَكَانَ يَتَعَاهَدُ كَنَّتَهُ ـ أَيْ: امْرَأَةَ وَلَدِهِ ـ فَيَسْأَلُهَا عَنْ بَعْلِهَا، فَتَقُولُ لَهُ: نِعْمَ الرَّجُلُ مِنْ رَجُلٍ لَمْ يَطَأْ لَنَا فِرَاشاً وَلَمْ يُفَتِّشْ لَنَا كَنَفاً مُنْذُ أَتَيْنَاهُ. فَلَمَّا طَالَ ذلِكَ عليه ذَكَرَ ذلِكَ لِلنَّبِيِّ ﷺ. فَقَالَ: «الْقَنِي بِه» فَلَقِيتُهُ بَعْد ذلك فَقَالَ: «كَيْفَ تَصُومُ؟»، قُلْتُ: كُلَّ يَوْم،

వలసి వచ్చినప్పుడు ఆయన (వెన్ను చూపి) పారిపోయేవారు కాదు.

మరొక ఉల్లేఖనం ప్రకారం హాజత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) అంటున్నారు : మా నాన్నగారు నా వివాహం ఒక గొప్పింటి స్త్రీతో జరిపించారు. ఆయన తన కోడల్ని చాలా బాగా చూసుకునేవారు. ఆమెను ఆమె భర్త (అంటే నా) గురించి అడిగేవారు. దానికి ఆమె "ఆయన జనులందరిలోకీ చాలా మంచివారు. ఆయన ఎన్నడూ నా పడకను తొక్కలేదు (అంటే నాప్రక్కన పడుకోలేదు) నా మర్మస్థానాన్ని ఏనాడూ అన్వేషించలేదు (నాతో సమాగమం జరుపలేదు)" అని సమాధానం చెప్పేది. చాలా కాలంపాటు పరిస్థితి ఇలాగే ఉండటం చూసి మా నాన్నగారు ఈ విషయం దైవప్రవక్త (సల్లం)కు తెలియ జేశారు. "మీ అబ్బాయిని ఒకసారి నా దగ్గరకు పంపండి" అని ఆయన మా నాన్నగారికి చెప్పారు. ఆ తరువాత నేను దైవప్రవక్త (సల్లం)ను కలవగా, "నీవు ఉపవాసాలు ఏవిధంగా పాటిస్తావు?" అని ఆయన ప్రశ్నించారు. దానికి నేను 'ప్రతిరోజూ ఉపవాసాలుంటాను' అని అన్నాను. తరువాత ఆయన "నీవు ఖుర్ఆన్‌ను ఎలా (పఠించి) పూర్తి చేస్తావు?" అని అడిగారు. "ప్రతిరోజూ రాత్రి ఒక ఖుర్ఆన్ పూర్తిగా పఠిస్తాను"

قالَ: «وَكَيْفَ تَخْتِمُ؟»، قلتُ: كُلَّ لَيْلَةٍ، وَذَكَرَ نَحْوَ ما سَبَقَ، وَكَانَ يَقْرَأُ عَلَى بَعْضِ أَهْلِهِ السُّبُعَ الَّذي يَقْرَؤُهُ، يَعْرِضُهُ مِنَ النَّهارِ لِيَكُونَ أَخَفَّ عَلَيْهِ بِاللَّيْلِ، وَإِذَا أَرَادَ أَنْ يَتَقَوَّى أَفْطَرَ أَيَّاماً وَأَحْصَى وَصَامَ مِثْلَهُنَّ كَرَاهِيَةَ أَنْ يَتْرُكَ شَيْئاً فَارَقَ عَلَيْهِ النَّبِيَّ ﷺ. كُلُّ هٰذِهِ الرِّوَايَاتِ صَحِيحَةٌ مُعْظَمُهَا في الصَّحيحَيْنِ وَقَليلٌ مِنْهَا في أَحَدِهِمَا.

అన్నాను. ఆ తరువాత ఇంతకుముందు ప్రస్తావించబడిన మాటలే అన్నారు.

అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (దివ్య ఖుర్ఆన్‌లో) తాను (రాత్రిపూట నఫిల్ నమాజులో పారాయణం చేసే) ఏడవ వంతు ఖుర్ఆన్‌ను తన ఇంటివారికి చదివి వినిపించేవారు. రాత్రిపూట దానిని అవలీలగా పారాయణం చేయగలిగేందుకు వీలుగా పగటి వేళ దానినే నెమరు వేసుకునేవారు. సత్తువ క్షీణించిందని అనుకున్నప్పుడు కొన్ని రోజులపాటు ఉపవాసాలుండటం మానేస్తారు. మానేసిన దినాలను లెక్కపెట్టుకొని తరువాత పూర్తిచేస్తారు. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) తనను వీడిపోయినప్పుడు తాను చేస్తున్న ఆచరణను వదలిపెట్టటానికి ఆయన యిష్టపడేవారు కాదు.

(పైన పేర్కొనబడిన ఉల్లేఖనాలన్నీ ప్రామాణికమైనవే. వీటిలో చాలా భాగం బుఖారీ-ముస్లిం రెండింటిలోనూ ఉంది. కొంత భాగం మాత్రం ఆ రెండింటిలో ఏదో ఒకదానిలోనే ఉంటుంది.)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని ఉపవాస ప్రకరణాల్లో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో ప్రవక్త ప్రియసహచరుల ఐహిక అనాసక్తత, ఆరాధనా తత్పరత, దైవభక్తి పరాయణతలు పొందుపరచబడి ఉన్నాయి. వాటితో పాటు దైవప్రవక్త (సల్లం) గారు

సూచించిన మార్గదర్శక సూత్రాలు, హితోపదేశాలు కూడా ఉన్నాయి. మానవుడు అన్ని విషయా ల్లోనూ మధ్యేమార్గాన్ని అనుసరించాలని, సంతులన విధానాన్ని అవలంబించాలని, ధర్మ నియమాలను ఆచరించటంతోపాటు, ప్రాపంచిక జీవన కార్యకలాపాలను కూడా నిర్వర్తించాలని అవి ప్రబోధిస్తున్నాయి.

2. ఇంకా దైవప్రవక్త (సల్లం) సహచరిణుల సౌశీల్యం, వ్రీడా భావాల ప్రస్తావన కూడా ఈ హదీసులో ఉంది. తమ భర్తలు తమపట్ల అశ్రద్ధ వహించినా వారు ఎంతో సహనంతో గుట్టుగా సంసారాన్ని నెట్టుకొచ్చేవారు. హదీసులో పేర్కొనబడిన మహిళను ఆమె మామ,భర్తను గురించి అడిగినప్పుడు ఆమె ఎంతో నేర్పుతో సంస్కారవంతంగా చూచాయగా విషయాన్ని ఆయనకు తెలియజేసింది.

١٥١ ـ وعن أبي رِبْعِيٍّ حَنْظَلَةَ بنِ الرَّبِيعِ الأُسَيِّدِيِّ الْكَاتِبِ أَحَدِ كُتَّابِ رسولِ الله ﷺ قال: لَقِيَنِي أَبُو بَكْرٍ رضي الله عنه فقال: كَيْفَ أَنْتَ يا حَنْظَلَةُ؟ قُلْتُ: نَافَقَ حَنْظَلَةُ! قالَ: سُبْحَانَ الله مَا تَقُولُ؟! قُلْتُ: نَكُونُ عِنْدَ رسولِ الله ﷺ يُذَكِّرُنَا بالْجَنَّةِ وَالنَّارِ كأَنَّا رَأْيَ عَيْنٍ، فَإِذَا خَرَجْنَا مِنْ عِنْدِ رسولِ الله ﷺ عَافَسْنَا الأَزْوَاجَ وَالأَوْلادَ وَالضَّيْعَاتِ نَسِينَا كَثِيراً. قالَ أَبُو بَكْرٍ رضي الله عنه: فَوَاللهِ إِنَّا لَنَلْقَى مِثْلَ هٰذَا، فَانْطَلَقْتُ أَنَا وَأَبُو بَكْرٍ حَتَّى دَخَلْنَا عَلَى رسولِ الله ﷺ. فقُلْتُ: نَافَقَ حَنْظَلَةُ

151. దైవప్రవక్త (సల్లం) గారి ఒకానొక లేకరి అయిన హంజలా బిన్ రబీ అల్ ఉసయ్యిది కథనం : ఒకసారి హజ్రత్ అబూబక్ర్ (రజి) నన్ను కలుసుకొని 'బాగున్నావా హంజలా?" అని కుశల ప్రశ్న వేశారు. దానికి నేను "హంజలా కపటి అయి పోయాడు" అని సమాధానమిచ్చాను. అది విని ఆయన ఆశ్చర్యపోతూ "సుబ్‌హానల్లాహ్! ఏమిటి నువ్వనేది?" అని అన్నారు. అందుకు నేను "(ఏం చెప్పమంటారు?) మనం దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో ఉన్నప్పుడు, ఆయన మన ముందు స్వర్గనరకాల గురించి చెబుతూ ఉంటే (నిజంగానే మనం వాటిని మన కళ్ళతో చూస్తున్నట్లని పిస్తుంది. తీరా ఆయన సమావేశం నుంచి బయటికి రాగానే ఆలుబిడ్డల్లో ప్రాపంచిక పనిపాటల్లో మునిగిపోయి చాలా విషయాలు మరచిపోతుంటాము. (అందుకని నేను కూడా కపటినయి పోయాననిపిస్తోంది)" అంటూ నా

يـا رسـولَ الله! فقـالَ رسـولُ الله ﷺ: «وَمَا ذَاكَ؟»، قُلْتُ: يا رسولَ الله! نَكُونُ عِنْدَكَ تُذَكِّرُنَا بالنَّارِ والْجَنَّةِ كَأَنَّا رَأْيَ عَيْنٍ، فَإِذَا خَرَجْنَا مِنْ عِنْدِكَ عَافَسْنَا الأَزْوَاجَ وَالأَوْلادَ وَالضَّيْعَاتِ نَسِينَا كَثِيراً. فقال رسـولُ الله ﷺ: «والَّـذي نَفْسِـي بِيَـدِهِ لَـوْ تَدُومُونَ عَلَى مَا تَكُونُونَ عِنْدِي وَفي الذِّكْرِ لَصَافَحَتْكُمُ الْمَلائِكَةُ عَلَى فُرُشِكُمْ وفي طُرُقِكُمْ، وَلٰكِنْ يا حَنْظَلَةُ! سَاعَةً وَسَاعَةً، ثَلاثَ مَرَّاتٍ، رواه مسلم.

బాధను వ్యక్తం చేశాను. అది విని ఆయన "దైవసాక్షి! మాక్కూడా అలాగే అనిపిస్తోంది (నిజంగా ఇది కాపట్యమే అయితే మేము కూడా ఈ కాపట్యానికి లోనై వున్నాము. కనుక ఇది ఎంతో ఆందోళనకరమైన విషయం)" అని తన మనోగతాన్ని కూడా వెలిబుచ్చారు.

ఆ తరువాత అబూబక్ర్ (రజి) మరియు నేను ఇద్దరం కలిసి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి చేరుకున్నాము. అక్కడికి చేరుకున్నాక నేను "దైవప్రవక్తా! హంజలా కపటి అయిపోయాడు" అని అన్నాను. అందుకు ఆయన "అదెలాగు?" అని ప్రశ్నించారు. "దైవప్రవక్తా! మేము మీ దగ్గరున్నప్పుడు మీరు మా ముందు స్వర్గనరకాల గురించి చెబుతూ ఉంటే నిజంగానే మేము వాటిని మా కళ్ళతో చూస్తున్నట్లనిపిస్తుంది. తీరా మీ సమావేశం నుంచి బయటికి రాగానే భార్యాపిల్లల్లో, పనిపాటల్లో మునిగి పోయి (మీరు చెప్పిన) చాలా విషయాలు మరచిపోతుంటాము" అంటూ నేను కారణం ఏకరువుపెట్టాను. నేను చెప్పినదంతా విని దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: "ఎవరి చేతిలో నయితే నా ప్రాణం ఉందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మీరు నా సమక్షంలో ఉండే స్థితిలోనే ఎల్లప్పుడూ ఉంటే, (నిత్యం) దైవధ్యానంలో నిమ

قَوْلُهُ: «رِبْعِيٌّ» بِكَسْرِ الرَّاءِ. «وَالأُسَيِّدِيُّ» بِضَمِّ الْهَمْزَةِ وَفَتْحِ السِّيْنِ وَبَعْدَهَا يَاءٌ مَكْسُورَةٌ مُشَدَّدَةٌ. وَقَوْلُهُ: «عَافَسْنَا» هُوَ بِالْعَيْنِ وَالسِّيْنِ الْمُهْمَلَتَيْنِ، أَيْ: عَالَجْنَا وَلاَعَبْنَا. «وَالضَّيْعَاتُ»: الْمَعَايِشُ.

గ్నులై ఉంటే దైవదూతలు మీ పడకలపై ఇంకా మీరు (నడిచే) దారుల్లో కూడా మీతో కరచాలనం చేస్తూ ఉంటారు. కాని ఓ హంజలా! కాలమంతా ఒకే విధంగా ఉండదు." ఆయన ఇదే మాట మూడుసార్లు అన్నారు. (అంటే, అను నిత్యం మనిషి ఒకేవిధంగా ఉండడు. సమయం, సందర్భాన్ని బట్టి అతని స్థితిలో మార్పు రావటమనేది సహజం).

'ఆఫస్‌నా' అంటే మేము పనుల్లో, ఆటపాటల్లో మునిగిపోతూ ఉంటాం. 'జైఆత్' అంటే జీవనం కొనసాగించే మార్గాలు. ఉదా: చేతివృత్తులు, వ్యవసాయం, వ్యాపారం, పరిశ్రమలు, సిరిసంపదలు వగైరా.

(సహీహ్ ముస్లింలోని 'పశ్చాత్తాప' ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా ప్రవక్త గారి ప్రియసహచరుల దైవభీతి, ధర్మపరాయణతలు వివరించబడటంతో పాటు మనిషి మానసిక స్థితిగతుల్లో మార్పులు సంభవించటం మానవ సహజ ధర్మమని తెలియజేయడం జరిగింది. అయితే ఇది కాపట్యం కాదు. మనస్సు ఏమరు పాటుకు లోనై ఉన్నప్పుడు ఇలాంటి స్థితి ఆవరిస్తుంది. మనిషి ఈ చిత్తచాంచల్యాన్ని పూర్తిగా నిరోధించలేడు గాని ఎక్కువగా దైవనామస్మరణం చేయటంతో చాలావరకు దీనిని అదుపులో పెట్టుకోగలడు.

١٥٢ - وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: بَيْنَمَا النَّبِيُّ ﷺ يَخْطُبُ إِذَا هُوَ بِرَجُلٍ قَائِمٍ، فَسَأَلَ عَنْهُ فَقَالُوْا:

152. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఖుత్బా (ఉపన్యాసం) ఇస్తుండగా, అకస్మాత్తుగా ఆయన దృష్టి (ఎండలో) నిలబడి ఉన్న ఒక వ్యక్తిపై పడింది.

أَبُوإِسْرَائِيْلَ نَذَرَ أَنْ يَقُوْمَ فِي الشَّمْسِ وَلاَ يَقْعُدَ، وَلاَ يَسْتَظِلَّ وَلاَ يَتَكَلَّمَ، وَيَصُوْمَ فَقَالَ النَّبِيُّ ﷺ: «مُرُوْهُ فَلْيَتَكَلَّمْ وَلْيَسْتَظِلَّ وَلْيَقْعُدْ وَلْيُتِمَّ صَوْمَهُ» رواه البخاري.

ఆయన ఆ వ్యక్తి గురించి అడగ్గా, "ఇతనిపేరు అబూ ఇస్రాయీల్. తను ఎండలో నించుంటాననీ, కూర్చోకుండా, నీడలోకి రాకుండా, ఎవరితోనూ మాట్లాడకుండా ఉంటానని, ఇంకా ఉపవాసం పాటిస్తానని మొక్కుకున్నాడు" అని అక్కడున్న వారు ఆయనకు తెలియజేశారు. అది విని ఆయన "మాట్లాడమని, నీడలోకి వచ్చి కూర్చోమని అతనికి చెప్పండి, అయితే ఉపవాసాన్ని మాత్రం పూర్తిచేయమనండి" అని ఆదేశించారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రమాణాలు, మొక్కుబడుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. తమకు తాముగా సృష్టించుకున్న ఆరాధనా పద్ధతులు, స్వయం కల్పిత పోకడలతో దైవసామీప్యాన్ని పొందలేమని, పైగా ఖుర్ఆన్, హదీసుల ద్వారా రుజువైన మార్గాల ద్వారానే అది సాధ్యమని పై హదీసు బోధపరుస్తోంది.
2. షరీఅత్ ఆదేశించనటువంటి మొక్కుబడులను ఇంకా దైవ అవిధేయతకు దారితీసే మొక్కుబడులను నెరవేర్చకూడదు. హదీసులో పేర్కొనబడిన మొక్కుబడులు కొన్ని ఆ కోవకు చెందినవే.
3. దేవుని అవిధేయతకు దారితీసే మొక్కుబడిని నెరవేర్చకపోయినా దానికి పరిహారం చెల్లించవలసిన అవసరం లేదని వాదించే అత్యధిక విద్వాంసులకు ఈ హదీసు ప్రబల నిదర్శనం. ఎందుకంటే సదరు హదీసులో దైవప్రవక్త (సల్లం) ఆ వ్యక్తికి పరిహారం చెల్లించమని ఆదేశించలేదు.

15వ అధ్యాయం

١٥ ـ بَابٌ فِي الْمُحَافَظَةِ عَلَى الأَعْمَالِ

సత్కార్యాలను నిత్యం పాటిస్తూ ఉండాలి

قال الله تعالى: ﴿ ۞ أَلَمْ يَأْنِ لِلَّذِينَ ءَامَنُوٓا۟ أَن تَخْشَعَ قُلُوبُهُمْ لِذِكْرِ ٱللَّهِ وَمَا نَزَلَ مِنَ ٱلْحَقِّ وَلَا يَكُونُوا۟ كَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ ٱلْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ ﴾ [الحديد: ١٦]، وقال تعالى: ﴿ وَقَفَّيْنَا بِعِيسَى ٱبْنِ مَرْيَمَ وَءَاتَيْنَٰهُ ٱلْإِنجِيلَ وَجَعَلْنَا فِى قُلُوبِ ٱلَّذِينَ ٱتَّبَعُوهُ رَأْفَةً وَرَحْمَةً وَرَهْبَانِيَّةً ٱبْتَدَعُوهَا مَا كَتَبْنَٰهَا عَلَيْهِمْ إِلَّا ٱبْتِغَآءَ رِضْوَٰنِ ٱللَّهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ﴾ [الحديد: ٢٧]، وقال تعالى: ﴿ وَلَا تَكُونُوا۟ كَٱلَّتِى نَقَضَتْ غَزْلَهَا مِنۢ بَعْدِ قُوَّةٍ أَنكَٰثًا ﴾ [النحل: ٩٢]، وقال تعالى: ﴿ وَٱعْبُدْ رَبَّكَ حَتَّىٰ يَأْتِيَكَ ٱلْيَقِينُ ﴾ [الحجر: ٩٩].

وَأَمَّا الأَحَادِيثُ؛ فَمِنْهَا:

అల్లాహ్ సెలవిచ్చాడు: "విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావనతో చలించే సమయం, ఆయన అవతరింపజేసిన సత్యం ముందు వంగిపోయే సమయం ఇంకా రాలేదా? పూర్వం గ్రంథం ఇవ్వ బడిన ప్రజల మాదిరిగా వారు మారిపోకూడదు. ఒక సుదీర్ఘకాలం వారిపై గడచిపోయింది. అప్పుడు వారి హృదయాలు కఠినమయ్యాయి."

(అల్ హదీద్ : 16)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: వారం దరి తరువాత మేము మర్యమ్ కుమారుడగు ఈసాను ప్రభవింపజేశాము, ఆయనకు ఇన్‌జీల్‌ను ప్రసాదించాము. ఆయనను అనుస రించిన వారి హృదయాలలో మేము జాలిని, కరుణను కలిగించాము. వైరాగ్యాన్ని (రుహ్‌బానియత్‌ను) వారు స్వయంగా కని పెట్టారు. మేము దానిని వారిపై విధించలేదు. కాని అల్లాహ్ ప్రసన్నతను పొందటానికి వారే స్వయంగా ఈ దురాచారాన్ని సృష్టించుకున్నారు. కాని తరువాత దానిని పాటించే విషయంలో మాత్రం న్యాయం చేకూర్చలేకపోయారు."

(అల్ హదీద్ : 27)

మరొకచోట ఇలా సెలవిస్తున్నాడు: "స్వయంగా తాను శ్రమలో నూలు వడికి, తరువాత తానే దానిని ముక్కలుముక్కలుగా చేసిన స్త్రీ మాదిరిగా చేయకండి." (అన్ నహ్ల్ : 92)

వేరొక చోట ఇలా అంటున్నాడు : "అవశ్యంగా వచ్చే చివరి గడియ (మరణ ఘడియ) వరకూ నీ ప్రభువు దాస్యం చేస్తూ ఉండు."

(అల్ హిజ్ర్ : 99)

ఇక ఈ విషయానికి సంబంధించిన హదీసులు:

١٥٣- حَدِيثُ عَائِشَةَ: وَكَانَ أَحَبُّ الْ إِلَيْهِ مَا دَاوَمَ صَاحِبُهُ عَلَيْهِ. وَقَدْ سَبَقَ فِي الْبَابِ قَبْلَهُ.

153. ఇంతకు ముందు 14వ అధ్యాయంలో వచ్చిన (హదీసు వరుస సంఖ్య 142 చూడండి) హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) హదీసులోని ఈ క్రింది వాక్యం సదరు అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

(దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు): "(మనిషి చేసే) ధర్మకార్యాలన్నిటిలో అతను నిత్యం చేస్తూ ఉండే కార్యమే దైవానికి అత్యంత ప్రీతికరమైనది."

١٥٤ - وعن عمرَ بنِ الخَطابِ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ نَامَ عَنْ حِزْبِهِ مِنَ اللَّيْلِ، أَوْ عَنْ شَيْءٍ مِنْهُ فَقَرَأَهُ مَا بَيْنَ صَلاةِ الْفَجْرِ وَصَلاةِ الظُّهْرِ، كُتِبَ لَهُ كَأَنَّمَا قَرَأَهُ مِنَ اللَّيْلِ» رواه مسلم.

154. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : "ఏ వ్యక్తి అయినా తాను రోజూ రాత్రిపూట ఆనవాయితీగా చేసే ఆరాధననుగాని, లేక అందులో కొంత భాగంగాని చేయకుండా నిద్ర పోయి, (తెల్లవారాక) ఫజ్ర్ నమాజు నుంచి జుహర్ నమాజు వరకూ - ఈ మధ్యకాలంలో - ఎప్పుడు నెరవేర్చినా అతను దానిని రాత్రిపూట నెరవేర్చినట్లుగానే వ్రాసుకోబడుతుంది.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో "హిజ్బ్" అనే పదం వాడబడింది. అసలు చెరువునుండి నీళ్ళు తీసుకునే 'వంతు'ను హిజ్బ్ అని అంటారు. కాలక్రమంలో మనిషి స్వచ్ఛందంగా నిర్ణయించుకొని పాటించే నఫిల్ ఆరాధనలకోసం ఈ పదాన్ని వాడటం జరిగింది. ఉదాహరణకు ప్రజలు తాము ప్రతిరోజూ ఇన్ని రకాతులు నఫిల్ నమాజులు చేస్తామని, రోజూ ఖుర్ఆన్‌లోని కొంతభాగం పారాయణం చేస్తామని స్వచ్ఛందంగానే నిర్ణయించుకుంటారు. అలాంటి ఆనవాయితీలను క్రమం తప్పకుండా పాటిస్తూ ఉండాలని ఈ హదీసు పురికొల్పుతోంది. ఎప్పుడైనా ఏ కారణం వల్లనయినా సమయానికి ఆ ఆనవాయితీని పాటించలేకపోయినప్పటికీ వీలైనంత తొందరగా దానిని నెరవేరిస్తే పూర్తి పుణ్యం లభిస్తుంది. సమయం తప్పినందువల్ల పుణ్యంలో మాత్రం ఎలాంటి కోత విధించబడదు.

١٥٥ - وعن عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ رضي الله عنهما قال: قال لي رسولُ الله ﷺ: «يَاعَبْدَ اللهِ! لاتَكُنْ مِثْلَ فُلانٍ، كَانَ يَقُومُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ» متفقٌ عليه.

155. దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: "ఓ అబ్దుల్లాహ్! ఫలానా వాడిలా అయిపోకు! అతను (ప్రతిరోజూ) రాత్రిపూట (శక్తికి మించిన) నఫిల్ నమాజులు చేస్తూ ఉండేవాడు. కాని తరువాత (వెగటు కలిగి) అసలు రాత్రి పూట నమాజులు చేయటమే మానేశాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'ఉపవాస' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. ఎవరిలోనైనా ఏదైనా విమర్శించదగిన తప్పు కనిపిస్తే నలుగురిలో అతని పేరు ప్రస్తావించకుండా ఆ తప్పును గురించి ప్రజలకు తెలియజేయాలి. దానివల్ల ప్రజలు ఆ తప్పును తెలుసుకొని దానికి దూరంగా ఉంటారు. ఇతరుల తప్పుల్ని దూరం చేయడానికి అనుసరించదగిన ఉత్తమ నైతిక విధానం ఇదే!
2. మనిషి ఏదైనా మంచి పని మొదలుపెడితే ఇక దానిని నిర్విరామంగా, పాటిస్తూ ఉండటం అభిలషణీయం.
3. నఫిల్ ఆరాధనల్లో, స్వచ్ఛంద సత్కార్యాల్లో శక్తికి మించిన భారాన్ని నెత్తిన వేసుకోకూడదు. అలా చేసే సామాన్యంగా ప్రజలు విసుగుతో ఆరాధనలు చేయటం మానేస్తుంటారు.

١٥٦ ـ وعن عائشةَ رضي الله عنها

قالت: كان رسولُ الله ﷺ إذَا فَاتَتْهُ الصَّلاةُ مِنَ اللَّيْلِ مِنْ وَجَعٍ أَوْ غَيْرِهِ، صَلَّى مِنَ النَّهَارِ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً، رواه مسلم.

156. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) నొప్పి లేక ఏ ఇతర కారణం వల్లనయినా రాత్రి నమాజు (తహజ్జుద్) చేయలేకపోతే పగలు పన్నెండు రకాతులు (చేసి దానిని) పూర్తిచేసేవారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

నఫిల్ నమాజులకు ఖజా పాటించనవసరం లేదుగాని - సదరు హదీసులో దైవప్రవక్త (స) చేసినట్లు - ఒకవేళ వాటిని పూర్తిచేస్తే అభిలషణీయంగా (ముస్తహబ్‌గా)నే పరిగణించ బడుతుంది.

16వ అధ్యాయం

١٦ - بَابٌ فِي الأَمْرِ بِالْمُحَافَظَةِ عَلَى السُّنَّةِ وَآدَابِهَا

ప్రవక్త (స) సంప్రదాయాన్ని, మర్యాదలను కాపాడాలి

قال الله تعالى: ﴿وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟﴾ [الحشر: ٧]، وقال تعالى: ﴿وَمَا يَنطِقُ عَنِ ٱلْهَوَىٰٓ ۝ إِنْ هُوَ إِلَّا وَحْىٌ يُوحَىٰ ۝﴾ [النجم: ٣، ٤]، وقال تعالى: ﴿قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِى يُحْبِبْكُمُ ٱللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ﴾ [آل عمران: ٣١]، وقال تعالى: ﴿لَّقَدْ كَانَ لَكُمْ فِى رَسُولِ ٱللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ يَرْجُوا۟ ٱللَّهَ وَٱلْيَوْمَ ٱلْءَاخِرَ﴾ [الأحزاب: ٢١]، وقال تعالى: ﴿فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا۟ فِىٓ أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا۟ تَسْلِيمًا﴾ [النساء: ٦٥]، وقال تعالى: ﴿فَإِن تَنَٰزَعْتُمْ فِى شَىْءٍ فَرُدُّوهُ إِلَى ٱللَّهِ وَٱلرَّسُولِ﴾ [النساء: ٥٩]، قال الْعُلَمَاءُ: مَعْنَاهُ إِلَى الْكِتَابِ وَالسُّنَّةِ. وقال تعالى: ﴿مَّن يُطِعِ ٱلرَّسُولَ فَقَدْ أَطَاعَ ٱللَّهَ﴾ [النساء: ٨٠]،

అల్లాహ్ సెలవిచ్చాడు : "దైవప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని పుచ్చుకోండి, ఆయన మిమ్మల్ని నిషేధించినదాని జోలికి పోకండి."

(అల్ హష్ర్ : 7)

ఇంకా ఆయన ఇలా సెలవిచ్చాడు : అతను (దైవప్రవక్త) తన మనోవాంఛలను అనుసరించి చెప్పటం లేదు. ఇది ఒక వహీ, అతనిపై అవతరింపజేయబడుతుంది.

(అన్ నజ్మ్ : 3 - 4)

ఇంకా ఈ విధంగా సెలవీయబడింది : "ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు: మీకు నిజంగానే అల్లాహ్‌పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు."

(ఆలి ఇమ్రాన్ : 31)

ఇంకా ఇలా సెలవిచ్చాడు : "వాస్తవంగానే దైవ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉండినది - అల్లాహ్‌పై, అంతిమదినంపై ఆశలు పెట్టుకొని అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే వ్యక్తికి." (అల్ అహ్‌జాబ్ : 21)

మరొకచోట ఇలా సెలవిచ్చాడు : కాదు, ముహమ్మద్! నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను

న్యాయనిర్ణేతగా అంగీకరించనంతవరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించ నంత వరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు."
(అన్ నిసా : 65)

ఇంకా ఇలా సెలవిచ్చాడు : "మీ మధ్య ఏ విషయంలోనైనా వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్‌కు, ప్రవక్తకు నివేదించండి."
(అన్ నిసా : 59)

విద్వాంసుల అభిప్రాయం ప్రకారం ఇక్కడ దీనికి (అల్లాహ్, ప్రవక్త అంటే) దైవగ్రంథము మరియు ప్రవక్త (స) సంప్రదాయము అని అర్థం. వీటి వెలుగులోనే ధర్మాధర్మాలను తర్కించుకోవాలని భావం.

ఇంకొకచోట ఇలా సెలవీయబడింది : "ప్రవక్తకు విధేయత చూపినవాడు వాస్తవంగా అల్లాహ్‌కు విధేయత చూపినట్లే." (అన్ నిసా : 80)

వేరొకచోట అల్లాహ్ ఇలా అన్నాడు : "(ప్రవక్తా!) నిశ్చయంగా నీవు రుజుమార్గం వైపునకు దారి చూపుతున్నావు." (అష్ షూరా : 52)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "దైవప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించే వారు, తాము ఏదైనా ఉపద్రవంలో చిక్కుకుపోతామేమో అనీ, తమపై బాధాకరమైన శిక్ష ఏదైనా అవతరిస్తుందేమో అని భయపడాలి." (అన్ నూర్ : 63)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "మీ ఇండ్లలో వినిపించబడే అల్లాహ్ వాక్యాలనూ, వివేకంతో కూడుకున్న విషయాలనూ జ్ఞాపకముంచుకోండి." (అల్ అహ్‌జాబ్ : 34)

ఈ అధ్యాయం క్రింద ఇలాంటి సూక్తులు ఇంకా ఉన్నాయి.ఇక దీనికి సంబంధించిన హదీసులు:

وقال تعالى: ﴿وَإِنَّكَ لَتَهْدِيٓ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ﴾ [الشورى: ٥٢]، وقال تعالى: ﴿فَلْيَحْذَرِ ٱلَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِۦٓ أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ﴾ [النور: ٦٣]، وقال تعالى: ﴿وَٱذْكُرْنَ مَا يُتْلَىٰ فِى بُيُوتِكُنَّ مِنْ ءَايَٰتِ ٱللَّهِ وَٱلْحِكْمَةِ﴾ [الأحزاب: ٣٤]؛

والآيات في الْبَاب كَثِيرَةٌ. وَأَمَّا الأحاديثُ:

١٥٧ ـ فالأوَّلُ: عَنْ أبي هُرَيْرَةَ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «دَعُونِي ما تَرَكْتُكُمْ إِنَّمَا أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ كَثْرَةُ سُؤَالِهِم، وَاخْتِلافُهُمْ عَلَى أَنْبِيَائِهِمْ، فَإِذَا نَهَيْتُكُمْ عَنْ شَيْءٍ فَاجْتَنِبُوهُ، وَإِذَا أَمَرْتُكُمْ بِأَمْرٍ فَأْتُوا مِنْهُ مَا اسْتَطَعْتُمْ» متفقٌ عليه.

157. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : నేను మీకు తెలపకుండా వదలిపెట్టిన విషయాలను గురించి మీరు నన్ను (మాటిమాటికీ) అడగటం మానేయండి. ఈ పద్ధతే మీ పూర్వీకులను నాశనం చేసింది. వాళ్ళూ (ఇలాగే) చీటికీ మాటికీ ప్రశ్నలు చేసి, తమ ప్రవక్తలతో విభేదించుకునేవారు. కనుక నేను ఏ విషయం నుండి అయినా వారిస్తే మీరు దానికి దూరంగా ఉండండి. నేను మీకేదైనా ఆజ్ఞ ఇస్తే వీలైనంతవరకు దాన్ని పాలించడానికి ప్రయత్నించండి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని 'ఏతిసామ్' ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రవక్త మహిమోన్నతల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

తగిన కారణమేదీ లేకుండా అనవసరంగా ప్రశ్నలు వేసి కూపీలు లాగడం, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశాల్లో విభేదాలు సృష్టించడం, అనుమానాలు రేకెత్తించడం వినాశానికి దారితీస్తుంది. దేవుడు, ఆయన ప్రవక్త ఇచ్చిన ఆదేశాలను మారుమాట్లాడకుండా ఆచరణలో పెట్టాలి. ఇదే సరైన మార్గం. వెంట్రుక తోలు ఒలిచే చందాన ధర్మాదేశాల కూపీలులాగే ఫికహ్ విధానాలు కూడా ఇందులోకి వస్తాయి. వాటివల్ల విభేదాలు, జగడాల ద్వారం తెరచుకుంటుంది. అనైక్యతకు, అసంఘటితత్వానికి మార్గం సుగమం అవుతుంది. నేడు ముస్లిం సమాజం వినాశానికి గొనిపోయే ఇటువంటి అడ్డదారుల్ని వదలిపెట్టి మానవజాతి శాంతిశ్రేయాలకు పూచీవహించిన ఏకైక రుజుమార్గం వైపుకు మరలిరావాలి. ఎప్పటికైనా సత్యమార్గం ఒక్కటే. "ఫమాజా బాదల్ హఖ్ఖి ఇల్లజ్జలాల్" సత్యం తరువాత మార్గభ్రష్టత తప్ప ఇంకేం ఉంటుంది?

١٥٨ ـ الثَّانِي: عَنْ أَبِي نَجِيحٍ الْعِرْبَاضِ بْنِ سَارِيَةَ رضي الله عنه قال: «وَعَظَنَا رسولُ الله ﷺ مَوْعِظَةً بَلِيغَةً وَجِلَتْ مِنْهَا الْقُلُوبُ وَذَرَفَتْ مِنْهَا الْعُيُونُ، فَقُلْنَا: يا رَسولَ الله! كأَنَّهَا مَوْعِظَةُ مُوَدِّعٍ فَأَوْصِنَا. قال: «أُوصِيكُمْ بِتَقْوَى الله، وَالسَّمْعِ وَالطَّاعَةِ وإِنْ تَأَمَّرَ عَلَيْكُمْ عَبْدٌ [حبشي]، وَإِنَّهُ مَنْ يَعِشْ مِنْكُمْ فَسَيَرَى اخْتِلافاً كَثِيراً. فَعَلَيْكُمْ بِسُنَّتِي وَسُنَّةِ الْخُلَفَاءِ الرَّاشِدِينَ الْمَهْدِيِّينَ، عَضُّوا عَلَيْهَا بالنَّوَاجِذِ، وَإِيَّاكُمْ وَمُحْدَثَاتِ الأُمُورِ فَإِنَّ كُلَّ بِدْعَةٍ ضَلالَةٌ» رواه أبو داود،

158. హజ్రత్ అబూ నజీహ్ ఇర్బాజ్ బిన్ సారియా (రజి) కథనం : ఒకసారి దైవ ప్రవక్త (సల్లం) మాకు ఎంతో ప్రభావ వంతమైన హితబోధ చేశారు. అది విని మా హృదయాలు భయంతో కంపించి పోయాయి. కళ్ళవెంబడి అశ్రుధారలు ప్రవహించాయి. అప్పుడు, మేము "ఓ దైవప్రవక్తా! ఇది వీడ్కోలు పలికేవాడు చేసే హితవులాగుంది. కనుక మీరు మాకు ఏమైనా ఉపదేశించండి" అని కోరాము. అప్పుడు ఆయన ఈ విధంగా ఉపదేశించారు -

"నేను మీకు దైవానికి భయపడుతూ ఉండమని, (మీ నాయకుడు చెప్పినట్లు) విని ఆయనకు విధేయత చూపమని ఉపదేశిస్తున్నాను. మీకు నాయకుడిగా నియమించబడేవాడు నీగ్రో జాతికి చెందిన ఒక బానిస అయినాసరే, (మీరు అతనికి విధేయత చూపాలి). (గుర్తుంచుకోండి!) మీలో ఎవరైనా (నా తదనంతరం) బ్రతికి ఉంటే అతి త్వరలోనే అతను ఎన్నో విభేదాలు చూస్తాడు. కనుక (అలాంటి సంక్షోభ పరిస్థితుల్లో) మీరు నా సంప్రదాయాన్ని ఇంకా సన్మార్గం పొందిన, సజ్జనులైన ఖలీఫాల విధానాన్ని అనుసరించాలి. వాటిని మీరు దంతాలతోనైనాసరే (ఆఖరి సమయం వరకు) గట్టిగా పట్టుకోండి. ధర్మంలో కొత్తపోకడలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ప్రతి బిద్అత్

والترمذي وقال: حديث حسن صحيح. «النَّواجِذُ» بالذالِ المعجمةِ: الأنْيَابُ، وقيلَ: الأضْرَاسُ.

(క్రొత్తపోకడ) మార్గభ్రష్టతే. (దీనిని అబూ దావూద్ మరియు తిర్మిజీలు ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా ఖరారు చేశారు.)

"నవాజిజ్" అంటే కొరుకుడు పళ్లు. కొందరి అభిప్రాయం ప్రకారం నవాజిజ్ అంటే దవడలు అని అర్థం.

(సునన్ అబూదావూద్‌లోని 'సున్నత్' ప్రకరణంలోనూ ఇంకా జామె తిర్మిజీలోని విద్యాప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో విశ్వాసులు దైవానికి భయపడుతూ ఉండాలని, తమ నాయకులకు విధేయత చూపాలని ప్రబోధించబడడంతోపాటు నజ్జనులైన ఖలీఫాల విధానాన్ని అనుసరించాలని, ధర్మంలో తలెత్తే కొత్తపోకడలకు దూరంగా ఉండాలని కూడా తాకీదు చేయబడింది. అంతేకాదు, రాబోయే కాలంలో ముస్లిం సమాజంలో విభిన్న వాదాలు తలెత్తుతాయని కూడా దైవప్రవక్త (సల్లం) ముందే భవిష్యవాణి పలికారు. అంతేకాదు, ఆ తరువాత వెంటనే సన్మార్గం ఏదో కూడా సూచించారు. ప్రవక్త సంప్రదాయాన్ని, సజ్జనులైన ఖలీఫాల ఆనవాయితీలను మించిపోకుండా ఉండటమే సరైన మార్గమని అన్నారు. లోకంలో పలువురి నుంచి పలువాదాలు, భేదాభిప్రాయాలు వినపడుతున్నప్పుడు సత్యాన్ని, సహేతుకాన్ని గ్రహించటంకోసం ఈ హదీసు ఒక ప్రమాణంగా దోహదపడుతుంది. దైవప్రవక్త సూచించిన ఈ ప్రామాణికతనే ముస్లింలు ఏకైక ప్రమాణంగా అంగీకరిస్తే ఎంత బాగుంటుంది!!

١٥٩ ـ الثَّالِثُ: عَنْ أَبي هريرةَ رضي الله عنه، أن رسولَ الله ﷺ قال: «كُلُّ أُمَّتِي يَدْخُلُونَ الْجَنَّةَ إِلَّا مَنْ أَبَى». قيلَ: وَمَنْ يَأبَى يا رسولَ الله؟ قالَ: «مَنْ أَطَاعَنِي دَخَلَ الْجَنَّةَ، وَمَنْ عَصَانِي فَقَدْ أَبَى» رواه البخاري.

159. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "స్వర్గం వద్ద నుకున్నవారు తప్ప నా ఉమ్మత్ (సమాజం)లోని ప్రతి ఒక్కరూ స్వర్గంలోకి ప్రవేశిస్తారు" అని అన్నారు. అది విని "దైవప్రవక్తా! స్వర్గం వద్దనేవాడు కూడా ఉంటాడా?" అని ఎవరో సందేహపడగా, అందుకు ఆయన "నాకు విధేయత చూపినవాడు స్వర్గానికి పోతాడు.

నన్ను ధిక్కరించినవాడే స్వర్గం లోకి
ప్రవేశించడానికి నిరాకరించిన వాడు"
అని సమాధానమిచ్చారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని 'ఏతిసామ్' ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ ఉమ్మత్ అంటే ఉమ్మతె ఇజాబత్ అనగా దైవసందేశాన్ని అంగీకరించిన సమాజం అని అర్థం. దైవప్రవక్త పిలుపుకు అనుకూలంగా స్పందించి ఆయన్ని విశ్వసించిన వారన్నమాట. వీరిలో కూడా దైవప్రవక్త విధేయతలో నికార్సయిన విశ్వాసులు మాత్రమే స్వర్గంలోకి ప్రవేశిస్తారు. అవిధేయులకు, ధిక్కారులకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు.

١٦٠ ـ الرَّابِعُ: عَنْ أَبي مسلم، وقِيلَ: أبي إيَاسٍ سَلَمَةَ بْنِ عَمْرو بْنِ الأَكْوَعِ رضي الله عنه، أَنَّ رَجُلاً أَكَلَ عِنْدَ رسولِ الله ﷺ بِشِمَالِهِ فقالَ: «كُلْ بِيَمِينِكَ» قالَ: لا أَسْتَطِيعُ. قالَ: «لا اسْتَطَعْتَ» مَا مَنَعَهُ إِلَّا الْكِبْرُ، فَمَا رَفَعَهَا إِلَى فِيهِ.
رواه مسلم.

160. హజ్రత్ అబూ ముస్లిం - మరి కొందరి అభిప్రాయంలో అబూ ఇయాస్ సలమా బిన్ అమ్ర్ బిన్ అక్వా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (స) సమక్షంలో ఎడమచేత్తో తిన్నాడు. ఆయన ఆ వ్యక్తిని కుడిచేత్తో తినమని ఆదేశించారు. అందుకతను 'నేను (కుడి చేత్తో) తినలేను" అన్నాడు. దానికి ఆయన "నీవు (నిజంగానే కుడిచేత్తో) తినలేకపోదువు గాక!" అని శపిస్తూ "గర్వం ఇతణ్ణి అలా తినకుండా చేస్తుంది" అని అన్నారు. (ఇక ఆ తరువాత నుంచి) ఆ వ్యక్తి తన కుడి చేయిని నోటిదాకా లేపలేకపోయేవాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. తగు కారణమేదీ లేకుండా ఎడమచేత్తో తినటం, త్రాగటం ఎంతో అసభ్యకరమైన చేష్ట. చూసేవారికి కూడా అది చాలా అసహ్యంగా అనిపిస్తుంది. కేవలం తినటం, త్రాగటమే కాదు, ప్రతి మంచి పనినీ దైవప్రవక్త (సల్లం) కుడిచేత్తోనే మొదలుపెట్టేవారు.

2. గర్వంతో, తలబిరుసుతనంతో దైవప్రవక్త (సల్లం) సంప్రదాయాన్ని వదలిపెట్టడం ఎంతో ప్రమాదకరమైన విషయం. అది మనిషి విశ్వాసానికే (ఈమాన్‌కే) చేటు.

١٦١ ـ الْخَامِسُ: عَنْ أَبِي عبدِ اللهِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رضي الله عنهما، قال: سَمِعْتُ رسولَ الله ﷺ يقولُ: «لَتُسَوُّنَّ صُفُوفَكُمْ أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ: كانَ رسولُ الله ﷺ يُسَوِّي صُفُوفَنَا حَتَّى كَأَنَّمَا يُسَوِّي بِهَا الْقِدَاحَ حَتَّى إِذَا رَأَى أَنَّا قَدْ عَقَلْنَا عَنْهُ. ثُمَّ خَرَجَ يَوْماً، فقامَ حَتَّى كَادَ أَنْ يُكَبِّرَ، فَرَأَى رَجُلاً بَادِياً صَدْرُهُ فَقَالَ: «عِبَادَ اللهِ لَتُسَوُّنَّ صُفُوفَكُمْ أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ».

161. దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ నోమాన్ బిన్ బషీర్ (రజి) తెలియజేశారు: మీరు మీ పంక్తుల్ని తిన్నగా ఉంచుకోవాలి. లేకపోతే అల్లాహ్ మీ మధ్య వ్యతిరేకతలను సృష్టిస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (స) మాతో కలిసి బాణాలను సరిచేసినట్లే మా పంక్తులను తిన్నగా చేసేవారు. ఆ విధంగా మేము దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామని గ్రహించాకే ఆయన (ఇఖామత్ అనంతరం 'అల్లాహు అక్బర్' అంటూ) నమాజు మొదలెట్టేవారు. ఒకసారి ఆయన (నమాజు చేయించటం కోసం) వచ్చారు. నమాజు కోసం నిలబడి అల్లాహు అక్బర్ అనబోయేంతలో (వెనుక నించున్న) ఒక వ్యక్తి రొమ్ము భాగం (పంక్తినుండి) బయటికి వచ్చినట్లు ఆయనకు కనిపించింది. అది చూసి ఆయన "దేవుని దాసులారా! (నమాజుకు ఉపక్రమించినప్పుడు) మీరు మీ పంక్తుల్ని తప్పకుండా తిన్నగా ఉంచుకోండి లేకపోతే అల్లాహ్ మీ మధ్య విభేదాలను సృష్టిస్తాడు (లేదా మీ

ముఖాలను వ్యతిరేకంగా మార్చి వేస్తాడు).

(సహీహ్ బుఖారీలోని 'అజాన్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'నమాజ్' ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

హదీసులో వచ్చిన "అవ్ లయుఖాలిఫున్నల్లాహు బైన వుజూహికుమ్" (లేకపోతే అల్లాహ్ మీ ముఖాలను వ్యతిరేకంగా మార్చివేస్తాడు) అన్న వాక్యానికి శాబ్దిక అర్థం తీసుకుంటే, మీరు ఆజ్ఞోల్లంఘనకు పాల్పడుతున్నందుకు శిక్షగా అల్లాహ్ మీ ముఖాలను మెడలవైపుకు తిప్పి వేస్తాడని భావం. సందర్భానుసారం, అల్లాహ్ మీ మధ్య విభేదాలను, అంతరాలను సృష్టిస్తాడనే అర్థం కూడా వస్తుంది. ఏదిఏమైనా నమాజుకోసం నించున్నప్పుడు పంక్తులు సక్రమంగా, తిన్నగా ఉండాలని ఈ హదీసులో నొక్కి వక్కాణించబడింది. నేడు చాలామంది ముస్లింలు ఈ విషయం పట్ల ఏమరుపాటుకులోనై ఉన్నారు. ఈనాడు సాధారణంగా మస్జిదుల్లో దైవప్రవక్త (స) సంప్రదాయాన్ననుసరించి నమాజులో పంక్తుల్ని సక్రమంగా, తిన్నగా ఉంచే ఏర్పాటు చేయలేక పోవడం శోచనీయమైన విషయం.

١٦٢ ـ السَّادِسُ: عن أبي موسىٰ رضي الله عنه قال: احْتَرَقَ بَيْتٌ بِالْمَدِينَةِ عَلَى أَهْلِهِ مِنَ اللَّيْلِ، فَلَمَّا حُدِّثَ رسولُ الله ﷺ بِشَأْنِهِمْ قال: «إِنَّ هَذِهِ النَّارَ عَدُوٌّ لَكُمْ، فَإِذَا نِمْتُمْ فَأَطْفِئُوهَا عَنْكُمْ» متفقٌ عليه.

162. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం : మదీనాలో రాత్రిపూట ఒక ఇల్లు పరివారసమేతంగా కాలిపోయింది. దైవ ప్రవక్త (సల్లం)కు ఈ విషయం తెలియ జేయబడగా, ఆయన "ఈ అగ్ని మీకు శత్రువు. కనుక మీరు పడుకోబోయే ముందు దానిని ఆర్పివేయండి" అని తాకీదు చేశారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అనుమతి తీసుకునే ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

హదీసులోని హెచ్చరిక నూనెవొత్తులు, క్రొవ్వొత్తులతో మండే దీపాలకు సంబంధించినది. వీటివల్ల ఏ క్షణంలోనైనా మంటలంటుకునే ప్రమాదం ఉంటుంది. కనుక వీటిని ఎంతో జాగ్రత్తగా వాడుకోవాలి. ఇతర పనుల్లో నిమగ్నమయ్యేముందు వీటిని ఆర్పివేయాలి. ముఖ్యంగా

రాత్రి పడుకోబోయేముందు ఏ కొంత నిప్పు అయినా దానిని నిర్లక్ష్యంగా వదలిపెట్టి పడుకోకూడదు. దైవప్రవక్త కాలంలో అటువంటి దీపాలే ఉపయోగించేవారు కనుక ఆయన ఈ విషయమై ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఈనాటి విద్యుద్దీపాల వల్ల అటువంటి ప్రమాదమేమీ ఉండదుగాని వాటిపట్ల కూడా అప్రమత్తత అవసరమే. అలాగే వంటింట్లో రాత్రిపూట వంట గ్యాస్‌ను ఆఫ్ చేయటం అవసరం.

١٦٣ ـ السَّابِعُ: عَنْهُ قال: قال رسولُ الله ﷺ: «إِنَّ مَثَلَ مَا بَعَثَنِي الله بِهِ مِنَ الْهُدَى وَالْعِلْمِ كَمَثَلِ غَيْثٍ أَصَابَ أَرْضاً فَكَانَتْ مِنْهَا طَائِفَةٌ طَيِّبَةٌ، قَبِلَتِ الْمَاءَ فَأَنْبَتَتِ الكَلأَ وَالْعُشْبَ الْكَثِيرَ، وَكَانَ مِنْهَا أَجَادِبُ أَمْسَكَتِ الْمَاءَ، فَنَفَعَ اللهُ بها النَّاسَ فَشَرِبُوا مِنْهَا وَسَقَوْا وَزَرَعُوا. وَأَصَابَ طَائِفَةً مِنْهَا أُخْرَى، إِنَّمَا هِيَ قِيْعَانٌ لا تُمْسِكُ مَاءً وَلا تُنْبِتُ كَلأً. فَذلِكَ مَثَل مَنْ فَقُهَ في دِين الله، وَنَفَعَه بِمَا بَعَثَنِي اللهُ بِه، فَعَلِمَ وَعَلَّمَ، وَمَثَلُ مَنْ لَمْ يَرْفَعْ بِذلِكَ رَأساً، وَلَمْ يَقْبَلْ هُدَى الله الَّذي أُرْسِلْتُ بِهِ» متفقٌ عليه. «فَقُهَ» بضم الْقَافِ عَلَى الْمَشْهُورِ، وَقِيلَ: بِكَسْرِهَا، أَيْ: صَارَ فَقِيهاً.

163. హజ్రత్ అబూ మూసా (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : అల్లాహ్ నాకిచ్చి పంపిన మార్గదర్శకత్వం మరియు జ్ఞానాలు నేలపై కురిసే వర్షం లాంటివి. ఆ నేలలోని కొంతభాగం సారవంతమైనది. అది (వర్షపు) నీటిని పీల్చుకొని పచ్చికను, చెట్లుచేమలను మొలకెత్తించింది. ఆ నేలలోని మరి కొంత భాగం బంజరుభూమి. అది (నీటిని పీల్చుకోలేకపోయినా) నిల్వ మాత్రం చేసి ఉంచింది. ఆ నీటితో అల్లాహ్ ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతాడు. వారు ఆ నీటిని త్రాగుతారు (తమ పశువులకు) త్రాపిస్తారు, ఇంకా పంట పొలాలకోసం వినియోగిస్తారు. ఆ వర్షమే మెట్టపల్లాలు లేని చదునైన నేలపై కూడా కురిసింది. కాని ఆ నేల వర్షపు నీటిని నిలిపి ఉంచటంగాని, పచ్చికను మొలకెత్తించటం గాని చేయజాలదు. ఈ (తొలి రెండు) ఉదాహరణలు దైవధర్మాన్ని అర్థం చేసుకున్న వ్యక్తికి వర్తిస్తాయి. దేవుడు నాకిచ్చి పంపిన

జ్ఞానం, సన్మార్గాలతో అతనికి ప్రయోజనం చేకూర్చాడు. అతను (స్వయంగా ధర్మ)జ్ఞానాన్ని ఆర్జించి (ఇతరులక్కూడా) బోధించాడు. ఇక (మూడవ) ఉదాహరణ (ధర్మం) వైపు తలెత్తిఅయినా చూడకుండా, దేవుడు నాకిచ్చి పంపిన సన్మార్గాన్ని తృణీకరించినవానికి వర్తిస్తుంది. *(బుఖారీ - ముస్లిం)*

'ఫఖుహ' అంటే ఆ వ్యక్తి ఫఖీహ్ (ధర్మ వేత్త) అయ్యాడు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రవక్త (స) మహిమోన్నతల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) కు వొసగబడిన దివ్య జ్ఞానం మరియు సన్మార్గాలను ఈ హదీసులో ప్రయోజనం చేకూర్చే వర్షంతో పోల్చడం జరిగింది. ఎందుకంటే వర్షం బంజరుగా పడివున్న మృతభూమిని సస్యశ్యామలంగా మార్చేసినట్లు ఈ జ్ఞానోపదేశాలు కూడా మోడువారిన మానవ హృదయాలలో తిరిగి ప్రాణం పోస్తాయి. ఈ దివ్య జ్ఞానం ద్వారా ప్రయోజనం పొందే వానిని సారవంతమైన నేలతో పోల్చడం జరిగింది. ఇంకా ఈ దివ్య జ్ఞానాన్ని ఆర్జించి ఇతరుక్కూడా బోధించినప్పటికీ తాను మాత్రం దానిని ఆచరించకుండా దాని ఫలాలను పొందలేకపోయిన వాడిని గట్టి నేలతో పోల్చడం జరిగింది. అది వర్షపు నీటిని నిల్వచేసి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. కాని దానివల్ల ఆ నేలపై ఎలాంటి మొక్కలూ మొలకెత్తవు.

దీనికి భిన్నంగా దైవ జ్ఞానానికి అనుగుణంగా అమలుచేయటం కాదుగదా; కనీసం దాని గురించి వినడానికైనా సిద్ధపడని ఆజన్మ బధిరుల్ని మెట్టపల్లాలు లేని చదునైన గట్టినేలతో పోల్చడం జరిగింది. అది నీటినీ పీల్చుకోదు, ఆ ప్రాంతంలో మొక్కలు లాంటివీ మొలకెత్తవు. కనీసం ప్రజలకు ఉపయోగపడేవిధంగా వర్షపునీటిని నిల్వచేసి కూడా ఉంచదు. ఈ మూడో వ్యక్తి అందరికన్నా నీచుడు. తను స్వయంగా దైవజ్ఞానంతో ప్రయోజనం పొందడు సరికదా, ఇతరుక్కూడా ప్రయోజనం చేకూర్చడు. ఇంకా ఈ హదీసులో ప్రజలు ధర్మజ్ఞానాన్ని ఆర్జించి ఇతరులకు కూడా నేర్పాలని పురికొల్పడం జరిగింది. దానిపట్ల నిర్లక్ష్య ధోరణి, ఏమరుపాటు పనికిరాదని బోధించటం జరిగింది.

١٦٤ ـ الثَّامِنُ: عن جابرٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَثَلِي وَمَثَلُكُمْ كَمَثَلِ رَجُلٍ أَوْقَدَ نَاراً فَجَعَلَ الْجَنَادِبُ وَالْفَرَاشُ يَقَعْنَ فِيهَا وَهُوَ يَذُبُّهُنَّ عَنْهَا وَأَنَا آخِذٌ بِحُجَزِكُمْ عَنِ النَّارِ، وَأَنْتُمْ تَفَلَّتُونَ مِنْ يَدَيَّ» رواه مسلم. «الْجَنَادِبُ»: نَحْوُ الْجَرَادِ وَالْفَرَاشِ، هٰذَا هُوَ الْمَعْرُوفُ الَّذي يَقَعُ في النَّارِ. وَ«الْحُجَزُ»: جَمْعُ حُجْزَةٍ، وَهِيَ مَعْقِدُ الإِزَارِ وَالسَّرَاوِيلِ.

164. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నన్నూ, మిమ్మల్నందరినీ ఈ విధంగా పోల్చవచ్చు. ఒక వ్యక్తి అగ్నిని రాజేయగా, అందులోకి దీపపు పురుగులు, కీటకాలు వచ్చి పడిపోసాగాయి. ఆ వ్యక్తి (అవి అగ్నిలో పడిపోకుండా) ఆపడానికి ప్రయత్నిస్తున్నాడు. అలాగే నేను కూడా మిమ్మల్ని మీ నడుం పట్టి మరీ నరకాగ్నిలో పడిపోకుండా కాపాడుతున్నాను. కాని మీరు నా చేతుల్లో నుంచి జారి (విడిపించుకొని నరకాగ్నిలో పడి) పోతున్నారు. (ముస్లిం)

'జనాదిబ' అంటే మిడుత, దీపపు పురుగులాంటి కీటకం. ఈ కీటకం అగ్నిలో పడిపోతుందని ప్రతీతి. 'హుజజ్' అనేది 'హుజ్జతున్' కు బహువచనం. అంటే అంగవస్త్రము, షరాయి లాంటివి కట్టుకునే శరీరభాగం, నడుం అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త మహిమోన్నతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) గారికి తన ఉమ్మత్ (సమాజం) పట్ల ఉన్న ప్రేమా వాత్సల్యాలు, వారి సాఫల్యం కోసం ఆయన పడే ఉబలాటం, ఆతురతలు ఏ స్థాయిలో ఉండేవో తెలుస్తోంది. మానవాళి సన్మార్గం కోసం ఈ ఆర్ధత ఆయన హృదయంలో జీవితకాలమంతా ఉండింది. మరోవైపు ఈ హదీసులో మానవుల దౌర్భాగ్యం కూడా వివరించబడింది. ఉమ్మత్ పట్ల తనకుగల విపరీతమైన ప్రేమానురాగాల మూలంగా దైవప్రవక్త (సల్లం) వారి సన్మార్గం కోసం చిత్తశుద్ధితో, ఎలాంటి ప్రతిఫలాన్నీ ఆశించకుండా సకల సన్నాహాలూ చేస్తుండగా ప్రజలు మాత్రం ఈమాన్ (విశ్వాస) భాగ్యానికి నోచుకోక దీపపు పురుగుల మాదిరిగా తమను నరకాగ్నికి ఆహుతి చేసుకోవడానికే ఇష్టపడుతున్నారు.

١٦٥ ـ التَّاسِعُ: عَنْهُ أَنَّ رسول الله ﷺ، أَمَرَ بِلَعْقِ الأَصَابِعِ وَالصَّحْفَةِ وَقَالَ: «إِنَّكُمْ لا تَدْرُونَ فِي أَيِّهَا الْبَرَكَةُ» رواه مسلم. وفي رواية لَهُ: «إِذَا وَقَعَتْ لُقْمَةُ أَحَدِكُمْ، فَلْيَأْخُذْهَا فَلْيُمِطْ مَا كَانَ بِهَا مِنْ أَذًى، وَلْيَأْكُلْهَا، وَلا يَدَعْهَا لِلشَّيْطَانِ، وَلا يَمْسَحْ يَدَهُ بِالْمِنْدِيلِ حَتَّى يَلْعَقَ أَصَابِعَهُ؛ فَإِنَّهُ لا يَدْرِي فِي أَيِّ طَعَامِهِ الْبَرَكَةُ». وفي رواية له: «إِنَّ الشَّيْطَانَ يَحْضُرُ أَحَدَكُمْ عِنْدَ كُلِّ شَيْءٍ مِنْ شَأْنِهِ حَتَّى يَحْضُرَهُ عِنْدَ طَعَامِهِ، فَإِذَا سَقَطَتْ مِنْ أَحَدِكُمُ اللُّقْمَةُ فَلْيُمِطْ مَا كَانَ بِهَا مِنْ أَذىً، فَلْيَأْكُلْهَا، وَلَا يَدَعْهَا لِلشَّيْطَانِ».

165. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (స) (భోజనానం తరం) వ్రేళ్ళూ, మరియు కంచం నాక్కో వాలని ఆదేశించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు : మీరు తినే ఆహారంలో శుభం ఎక్కడ (దాగి) వుంటుందో మీకు తెలియదు. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో: దైవ ప్రవక్త (స) ఇలా ఉపదేశించారని ఉంది: మీలో ఎవరి (చేతి) నుండి అయినా అన్నం ముద్ద క్రిందపడిపోతే, అతను ఆ ముద్దను ఎత్తి దానికి తగిలిన మట్టిని శుభ్రంచేసుకొని తినేయాలిగాని దానిని షైతాన్ కోసం వదలిపెట్టకూడదు. వ్రేళ్ళను నాక్కోనంతవరకు తిన్న చేతిని గుడ్డతో తుడుచుకోరాదు. ఎందుకంటే, ఏ అన్నం (మెతుకు)లో శుభం ఉందో అతనికి తెలియదు.

ముస్లింలోని ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : షైతాన్ ప్రతి పనిలోనూ మీ దగ్గరకు వస్తుంటాడు. కనుక మీలో ఎవరి చేతి నుంచి అయినా అన్నం ముద్ద క్రిందపడిపోతే, అతను దాన్ని ఎత్తి దానికి తగిలిన మట్టిని శుభ్రంచేసుకొని తినేయాలి గాని దానిని షైతాన్ కోసం వదలిపెట్టకూడదు.

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

భోజనం చేసిన తరువాత ఎంగిలి చేతి వ్రేళ్లను నాక్కోవాలని, కంచాన్ని కూడా శుభ్రం

చేసుకోవాలని ఈ హదీసులో ఉపదేశించడం గమనార్హం. దీనివల్ల అనేక ప్రయోజనాలున్నాయి. మొదటిది : ఎంగిలి చేతిలో లేక కంచంలో మిగిలి వున్న పదార్థంలోనే బహుశా శుభం ఉండవచ్చు. అలాంటప్పుడు భోజనం చేసిన వ్యక్తి వాటిని శుభ్రం చేసి తినకపోతే అతను ఆ శుభాన్ని కోల్పోయే అవకాశముంది. రెండోది; ఇది వినమ్రతను, అణకువను సూచిస్తుంది. ఇలా చేయడం వల్ల అహంకారుల, గర్విష్టుల గర్వం అణుగుతుంది. మూడోది; దైవానికి కృతజ్ఞతలు తెలుపు కున్నట్లవుతుంది. నాల్గోది; ఇలా చేస్తే షైతాన్ పరాభవం పాలౌతాడు. అతని కుయుక్తుల్ని తిప్పికొట్టినట్లవుతుంది. ఈ రోజుల్లో ప్రజలు విందుభోజనాల్లో ఎంతో అన్నాన్ని మట్టిపాలుచేసి రోడ్లపై, చెత్తకుండీల్లో పారవేస్తున్నారు. ప్రజలు దైవప్రసాదితాన్ని ఏ విధంగా నిర్లక్ష్యం చేస్తున్నారో, ఇస్లామీయ ఆదేశాలను ఎలా తుంగలో తొక్కిపెడుతున్నారో దీన్నిబట్టి ఊహించవచ్చు. అల్లాహ్ మనల్ని రక్షించుగాక! (ఆమీన్)

١٦٦ ـ الْعَاشِرُ: عن ابنِ عباسٍ، رضيَ الله عنهما، قال: قَامَ فِينَا رسولُ الله ﷺ بمَوْعِظَةٍ فقال: «يَا أَيُّهَا النَّاسُ إِنَّكُمْ مَحْشُورُونَ إِلَى اللهِ تَعَالَى حُفَاةً عُرَاةً غُرْلًا ﴿كَمَا بَدَأْنَآ أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُۥ وَعْدًا عَلَيْنَآ إِنَّا كُنَّا فَٰعِلِينَ﴾ [الأنبياء: ١٠٤]، أَلَا وَإِنَّ أَوَّلَ الْخَلَائِقِ يُكْسَى يَومَ الْقِيَامَةِ إِبْرَاهِيمُ ﷺ، أَلا وَإِنَّهُ سَيُجَاءُ بِرِجَالٍ مِنْ أُمَّتِي، فَيُؤْخَذُ بِهِمْ ذَاتَ الشِّمَالَ؛ فَأَقُولُ: يَا رَبِّ! أُصَحَابِي؛ فَيُقَالُ: إِنَّكَ لا تَدْرِي مَا أَحْدَثُوا بَعْدَكَ،

166. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మా మధ్య నిలబడి ఇలా హితోపదేశం చేశారు : ప్రజలారా! మీరందరూ బోసి పాదాలతో, నగ్న శరీరాలతో (తల్లి కడుపునుండి పుట్టినప్పటిలాగా) వడుగు (ఖత్నా) చేయ బడని వారిగా దైవం ముందు సమీకరిం చబడతారు. (దేవుడు దివ్య ఖుర్ఆన్‌లో సెలవిచ్చాడు): - మేము మొదట్లో సృష్టిని చేసినట్లే మళ్ళీ దానిని చేస్తాము. ఇది మాపై బాధ్యతగా ఉన్న ఒక వాగ్దానం. మేము ఈ పనిని ఎలాగైనా చేయవలసి ఉన్నది.

(అల్ అంబియా : 104)

"వినండి! ప్రళయదినాన అందరికన్నా ముందు హజ్రత్ ఇబ్రాహీం (అలైహి)కు బట్టలు తొడిగించటం జరుగుతుంది. ఇంకా వినండి! (ఆ రోజు) నా అనుచర సమాజానికి చెందిన కొంతమందిని తీసుకొచ్చి, వారిని పట్టుకొని వామపక్షం వైపు (నించోబెట్టడం) జరుగుతుంది.

فَأَقُولُ كَمَا قَالَ الْعَبْدُ الصَّالِحُ: ﴿ وَكُنتُ عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ ﴾ إلى قوله: ﴿ الْعَزِيزُ الْحَكِيمُ ﴾ [المائدة: ١١٧، ١١٨]، فَيُقَالُ لِي: إِنَّهُمْ لَمْ يَزَالُوا مُرْتَدِّينَ عَلَى أَعْقَابِهِمْ مُنْذُ فَارَقْتَهُمْ» متفقٌ عليه. «غُرْلًا» أَيْ: غَيْرَ مَخْتُونِينَ.

వారిని చూసి నేను, "ప్రభూ! వీళ్ళు నా అనుచరులే" అని అంటాను. అప్పుడు "ఓ దైవప్రవక్తా! నీ తదనంతరం వీళ్ళు (ధర్మంలో) ఎన్ని కొత్త పోకడలను సృష్టించారో నీకు తెలియదు" అని ఆయనకు తెలియజేయడం జరుగుతుంది. అది విని నేను 'సత్పురుషుడైన దాసుడు' (హజ్రత్ ఈసా ప్రవక్త) అన్నట్లుగానే, "నేను వారిమధ్య ఉన్నంత కాలం వరకే నేను వారిని కనిపెట్టి ఉన్నాను. నీవు నన్ను వెనక్కి పిలుచుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టి ఉంటున్నావు. నీవు సర్వ విషయాలను కనిపెట్టి ఉండేవాడవు. ఇప్పుడు ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే వారు నీ దాసులు, ఒకవేళ క్షమించినట్లయితే నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు" అని అంటాను. అప్పుడు నాతో "నీవు వీళ్ళను వదలిపెట్టి వెళ్ళిన తరువాత వీళ్ళు ధర్మభ్రష్టులై (జీవితాంతం అలాగే ఉండి) పోయారు" అని చెప్పబడుతుంది.

(బుఖారీ - ముస్లిం)

'గుజ్‌లన్' అంటే వడుగు (ఖత్నా) చేయబడనివారుగా అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'స్వర్గసుఖాల' ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. ధర్మభ్రష్టతకు శిక్ష నరకమేనని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. ఇది కుఫ్ర్

(దైవతిరస్కారం)లో నీచాతినీచమైన రకం. అందుకే ఇస్లామీయ షరీఅత్ ఇహలోక జీవితంలో దీనికి మరణశిక్షను నిర్ణయించింది.

2. కొంతమంది దైవప్రవక్త గారికి అగోచర విషయాలకు సంబంధించిన జ్ఞానం ఉండేదని, ఆయన సర్వాంతర్యామి అని తలపోస్తున్నారు. వీరి మూఢనమ్మకాలను, అంధవిశ్వాసాలను ఈ హదీసు పటాపంచలు చేస్తోంది. దైవప్రవక్త (సల్లం)కు అగోచర జ్ఞానం ఉన్నట్లయితే లేక ఆయన సర్వాంతర్యామి అన్న సంగతి నిజమయితే పై హదీసులో ధర్మభ్రష్టుల్ని ఆయన తన అనుచరులని ఎందుకు అంటారు? - ఆ తరువాత ధర్మభ్రష్టుల అసలు సంగతి బయటపడినప్పుడు హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) తనను, తన తల్లిని దైవాలుగా చేసుకున్న వారితో తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించినట్లుగానే ఆయన కూడా ఈ ధర్మభ్రష్టులకు తాను ఏవిధంగానూ బాధ్యుణ్ణి కానని ప్రకటిస్తారు కదా!

١٦٧ ـ الْحَادِيَ عَشَرَ: عَن أَبي سعيدٍ عبدِ اللهِ بنِ مُغَفَّلٍ، رضي الله عَنْه، قال: نَهَى رسولُ الله ﷺ عَن الخَذْفِ وقالَ: «إنَّهُ لا يَقْتُلُ الصَّيْدَ، وَلا يَنْكَأُ الْعَدُوَّ، وَإِنَّهُ يَفْقَأُ الْعَيْنَ، وَيَكْسِرُ السِّنَّ» متفقٌ عليه.

167. హజ్రత్ అబూ సయీద్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) గారి కథనం : చూపుడు వ్రేలు లేక బొటన వ్రేలిపై కంకరరాయిని పెట్టి కొట్టడాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. ఆయన ఇంకా ఇలా హెచ్చరించారు: ఈ కంకరరాయి వేట జంతువునూ చంపజాలదు. శత్రువునూ గాయపరచదు. (అటువంటప్పుడు అలా రాయి విసరడం వల్ల లాభమేంటి?) పైగా (అది దారిన పోతున్న వారెవరికైనా తగిలితే) దానివల్ల వారి కన్ను పగలవచ్చు లేదా పన్ను రాలవచ్చు.
(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) గారి స్నేహితుడొకడు వ్రేలిపై కంకర రాయిని ఉంచి విసిరాడు. ఆయన అతణ్ణి ఆపి, "దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా రాళ్ళు విసరడాన్ని వారించారు." ఆయన ఇంకా ఇలా అన్నారు: ఈ

وفي رواية: أنَّ قَريباً لابنِ مُغَفَّلٍ خَذَفَ؛ فَنَهاهُ وقالَ: إنَّ رسولَ الله ﷺ نَهى عنِ الخَذْفِ وَقالَ: «إنَّها لا تَصِيدُ صَيْداً» ثُمَّ عادَ فقالَ: أُحَدِّثُكَ أنَّ رسولَ الله ﷺ نَهى عَنْهُ، ثُمَّ عُدْتَ تَخْذِفُ!؟ لا أُكَلِّمُكَ أبداً.

రాయి వేటజంతువును చంపజాలదు (అటువంటప్పుడు రాయి విసిరి ఏం లాభం?) అంటూ అతడికి హితోపదేశం చేశారు. కాని ఆ వ్యక్తి మళ్ళీ అదే పని చేశాడు. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) "ఒక వైపు నేను నీకు దైవప్రవక్త (సల్లం) కంకరరాళ్ళు విసరడాన్ని వారించారని చెబుతుంటే మళ్ళీ నీవు అదేపని చేస్తావా? ఇక మీదట నేను నీతో మాట్లాడను పో" అని కసురుకున్నారు.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ, వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని జంతువేట ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఇతరులకు నష్టం కలిగించే అపాయకరమైన పనులు చేయరాదని పై హదీసు ద్వారా వెల్లడౌతోంది. అదేవిధంగా దైవప్రవక్త ఆదేశాలను ఉల్లంఘించి మొండివైఖరిని అవలంబించేవారితో మాట్లాడకుండా ఉండటం, వారితో సంబంధాలను తెగ త్రెంపులు చేసుకోవడం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. హదీసులో పేర్కొనబడిన ప్రవక్త అనుచరుల విధానమే ఇందుకు నిదర్శనం.

١٦٨ ـ وعن عابسِ بْنِ ربيعةَ قال: رَأَيْتُ عُمَرَ بنَ الخَطَّابِ، رضي الله عنه، يُقَبِّلُ الْحَجَرَ ـ يَعْنِي الأَسْوَدَ ـ وَيَقُولُ: إنِّي أَعْلَمُ أنَّكَ حَجَرٌ مَا تَنْفَعُ وَلا تَضُرُّ، وَلَوْلا أَنِّي رَأَيْتُ رسولَ الله ﷺ يُقَبِّلُكَ مَا قَبَّلْتُكَ. متفقٌ عليه.

168. హజ్రత్ ఆబిస్ బిన్ రబీఅ (రజి) కథనం : హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారు 'హజ్రె అస్వద్' ను చుంబిస్తూ ఇలా అనడం నేను చూశాను: "నీవు రాయి మాత్రమేనన్న సంగతి నాకు తెలుసు. ఎలాంటి ప్రయోజనాన్ని గాని, నష్టాన్నిగాని చేకూర్చలేవు. నేనేగనక దైవప్రవక్త (సల్లం) గారిని నిన్ను చుంబిస్తుండగా చూసి ఉండకపోయినట్లైతే

నేను (ఎన్నటికీ) నిన్ను చుంబించేవాణ్ణే
కాను (అని ఆయన అన్నారు)."
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని హజ్ ప్రకరణంలో, ఇంకా సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. హజ్ యాత్రలో 'హజ్రె అస్వద్' (నల్లరాయి)ని చుంబించటాన్ని చూస్తే క్రొత్తవారెవరికైనా అజ్ఞాన కాలంలోలాగా ఇస్లాంలో కూడా రాళ్ళను ఆరాధించడం జరుగుతుందేమోనన్న అపార్థం కలగవచ్చు. ఆ అపార్థాన్ని దూరం చేసే ఉద్దేశ్యంతోనే హజ్రత్ ఉమర్ (రజి) నలుగురూ వినేటట్టు ఈ మాటలన్నారు. వాస్తవానికి ఇలా చుంబించడంలోని ఉద్దేశ్యం దైవప్రవక్తను అనుసరించడం తప్ప మరేమీ లేదు.

2. దైవప్రవక్త ఆజ్ఞల్లోని మర్మమేమిటో మనకు తెలిసినా, తెలియకపోయినా ప్రతి విషయంలోనూ ఆయన్ని అనుసరించటం అవసరం. కొంతమంది ఈ హదీసును నిదర్శనంగా చూపెట్టి మహాత్ముల సమాధులను చుంబించడాన్ని, వాటిని ఆరాధించడాన్ని ధర్మసమ్మతంగా తలపోస్తున్నారు. కాని ఈ భావన సరైనది కాదు. ఎందుకంటే 'హజ్రె అస్వద్'ను చుంబించడం స్వయంగా ఒక ఆరాధన. ఇంకా చెప్పాలంటే అది 'హజ్' ఆరాధనలో ఒక భాగం కూడాను. ఆరాధనలన్నీ దేవుడు లేక దైవప్రవక్త (సల్లం) ద్వారా నిర్ణయించబడి ఉన్నాయి. ఇక వాటిలో హెచ్చు తగ్గులు చేయటానికి వీల్లేదు. వాటిని ఆదర్శంగా చేసుకొని ఆరాధనల్లో కొత్తపుంతలు తొక్కడం కూడా సరైనది కాదు.

17వ అధ్యాయం

١٧ - بَابٌ فِي وُجُوبِ الإِنْقِيَادِ لِحُكْمِ اللهِ وَمَا يَقُولُهُ مَنْ دُعِيَ إِلَى ذٰلِكَ، وَأُمِرَ بِمَعْرُوفٍ أَوْ نُهِيَ عَنْ مُنكَرٍ

దైవాజ్ఞను పాలించడం అవసరం, ఎవరినన్నా దైవాజ్ఞల్ని పాలించమని ఆహ్వానించినప్పుడు, మంచిని గురించి ఆదేశించి చెడునుండి వారించినప్పుడు ఎదుటివ్యక్తి ఏం జవాబు చెప్పాలి?

قال الله تعالى: ﴿ فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا ﴿٦٥﴾ ﴾ [النساء: ٦٥]، وقال تعالى: ﴿ إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا ۚ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٥١﴾ ﴾ [النور: ٥١].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "కాదు, ఓ ముహమ్మద్! నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంతవరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో కూడా ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించనంతవరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు." (అన్ నిసా : 65)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "విశ్వసించే వారి పని ఏమిటంటే, తమ వ్యాజ్యాన్ని దైవప్రవక్త పరిష్కరించే విషయంలో వారు అల్లాహ్ వైపుకూ, ప్రవక్త వైపుకూ పిలువబడితే, "మేము విన్నాము. విధేయత చూపాము" అని అనాలి. అలాంటివారే సాఫల్యం పొందుతారు. (అన్ నూర్ : 51)

وَفِيهِ مِنَ الأَحَادِيثِ حَدِيثُ أَبِي هُرَيْرَةَ الْمَذْكُورُ فِي أَوَّلِ الْبَابِ قَبْلَهُ، وَغَيْرُهُ مِنَ الأَحَادِيثِ فِيهِ.

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసుల్లో ఒకటి ఇంతకుముందు అధ్యాయం ప్రారం

భంలో ప్రస్తావించబడింది. అదిగాక ఇంకా అనేక హదీసులు కూడా ఉన్నాయి.

١٦٩ ـ عن أبي هريرة رضي الله عنه، قال: لَمَّا نَزَلَتْ عَلَى رسولِ الله ﷺ ﴿ لِلَّهِ مَا فِي السَّمَوَاتِ وَمَا فِي الْأَرْضِ وَإِن تُبْدُوا مَا فِي أَنفُسِكُمْ أَوْ تُخْفُوهُ يُحَاسِبْكُم بِهِ اللَّهُ ﴾ الآية [البقرة: ٢٨٤]، اشْتَدَّ ذٰلِكَ عَلَى أَصْحَابِ رسول الله ﷺ، فَأَتَوْا رسولَ الله ﷺ، ثُمَّ بَرَكُوا عَلَى الرُّكَبِ فَقَالُوا: أَيْ رسولَ الله! كُلِّفْنَا مِنَ الأَعْمَالِ مَا نُطِيقُ: الصَّلاةَ وَالْجِهَادَ وَالصِّيَامَ وَالصَّدَقَةَ، وَقَدْ أُنْزِلَتْ عَلَيْكَ هٰذِهِ الآيَةُ

169. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : "ఆకాశాలలో, భూమిపై ఉన్న సమస్తమూ అల్లాహ్‌దే. మీరు మీ మనస్సులలో ఉన్న విషయాలను గ్రహించినా లేక దాచినా, వాటి గురించి ఎట్టకేలకు అల్లాహ్ లెక్క తీసుకుంటాడు." (అల్ బఖర : 284) అన్న దివ్య ఖుర్‌ఆన్ సూక్తి అవతరించినప్పుడు దైవప్రవక్త అనుచరులకు అది భారంగా తోచింది. వారు దైవప్రవక్త దగ్గరికి వెళ్ళి మోకాళ్ళ ఆధారంగా కూర్చొని "ఓ దైవప్రవక్తా! (ఇంతకు ముందు) మాలో నిర్వర్తించగల శక్తి ఉన్న ఆచరణలే మాపై మోపబడ్డాయి. (ఉదా) నమాజ్, జిహాద్, ఉపవాసాలు, దానధర్మాలు. కాని ఇప్పుడు మీపై ఈ సూక్తి అవతరించింది. ఈ సూక్తి (లోని విషయం) మా శక్తికి మించినది" అని విన్నవించుకున్నారు. అది విని ఆయన "మీకు పూర్వం గ్రంథవహులు (యూదులు, క్రైస్తవులు) "మేము విన్నాము కాని అంగీకరించట్లేదు" అన్నట్లుగా మీరు కూడా అలాగే జవాబు చెబుదామనుకుంటున్నారా ఏమిటి? జాగ్రత్త! మీరు మాత్రం 'మేము విన్నాము. శిరసావహించాము. స్వామీ! క్షమాభిక్ష పెట్టు అని మేము నిన్ను అర్థిస్తున్నాము. చివరికి మేమంతా

وَلا نُطِيقُهَـــا. قـــال رســـولُ الله ﷺ: «أَتُرِيدُونَ أَنْ تَقُولُوا كَمَا قَالَ أَهْلُ الْكِتَابَيْنِ مِنْ قَبْلِكُمْ: سَمِعْنَا وَعَصَيْنَا؟ بَلْ قُولُوا: سَمِعْنَـا وَأَطَعْنَـا غُفـرَانَـكَ رَبَّنَـا وإِلَيْـكَ الْمَصِيرُ» فَلَمَّا اقْتَرَأَهَا الْقَوْمُ، وَذَلَّتْ بِهَا أَلْسِنَتُهُمْ؛ أَنْزَلَ اللهُ تَعَالَى فِي إِثْرِهَا: ﴿ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِۦ وَٱلْمُؤْمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّن رُّسُلِهِۦۚ وَقَالُواْ سَمِعْنَا وَأَطَعْنَاۖ غُفْرَانَكَ رَبَّنَا وَإِلَيْكَ ٱلْمَصِيرُ﴾ فَلَمَّا فَعَلُوا ذٰلِكَ نَسَخَهَا اللهُ تَعَالَى؛ فَأَنْزَلَ اللهُ عَزَّ وَجَلَّ: ﴿لَا يُكَلِّفُ

నీదెసకే మరలివస్తాము' అనాలి సుమా!" అని హితోపదేశం చేశారు.

ప్రజలు (దైవప్రవక్త సూచించిన) వాక్యాలను పఠించారు. వారి నాలుకలు ఆ వాక్యాలను చదువుతూ పలచబడిన తరువాత అల్లాహ్ "ఆమనర్రసూలు బిమా ఉంజిల ఇలైహి మిర్రబ్బిహీ వల్ మూ'మినూన్...." అన్న సూక్తులను అవతరింపజేశాడు. "ప్రవక్త తనపై తన ప్రభువు నుండి అవతరించిన దాన్ని విశ్వసించాడు. ఈ ప్రవక్తను అనుసరించేవారు కూడా దానిని హృదయపూర్వకంగా స్వీకరించారు. వారంతా అల్లాహ్‌నూ, ఆయన దూతలనూ, ఆయన గ్రంథాలనూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. వారు ఇలా అంటారు: మేము ఆయన ప్రవక్తలలో ఏ ఒక్కరినీ భేదభావంతో చూడము. మేము ఆదేశం విన్నాం. శిరసావహించాం. స్వామీ! క్షమాభిక్ష పెట్టు అని మేము నిన్ను అర్థిస్తున్నాము. చివరకు మేమంతా నీదెసకే మరలి వస్తాము."

వారు (పై ఆయతులో చెప్పినట్లు) చేయగానే వారికి భారంగా తోచిన సూక్తిని అల్లాహ్ రద్దుపరచాడు. (దాని స్థానే) ఈ సూక్తిని అవతరింపజేశాడు. "ఏ ప్రాణిపైనా అల్లాహ్ దాని శక్తిసామర్థ్యాలకు మించిన బరువు బాధ్యతలను

اَللّٰهُ نَفْسًا إِلَّا وُسْعَهَا لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ رَبَّنَا لَا تُؤَاخِذْنَا إِن نَّسِينَا أَوْ أَخْطَأْنَا ﴾، قَالَ: «نَعَمْ ﴿ رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَا إِصْرًا كَمَا حَمَلْتَهُ عَلَى الَّذِينَ مِن قَبْلِنَا ﴾، قَالَ: نَعَمْ ﴿ رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِ ﴾، قَالَ: نَعَمْ ﴿ وَاعْفُ عَنَّا وَاغْفِرْ لَنَا وَارْحَمْنَا أَنتَ مَوْلَانَا فَانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ ﴾، قَالَ: نَعَمْ» رواه مسلم.

మోపడు. తాను సంపాదించిన పుణ్యానికి సత్ఫలితాన్నీ, తాను కూడబెట్టిన పాపానికి దుష్ఫలితాన్నీ ప్రతి వ్యక్తీ అనుభవిస్తాడు. "మా ప్రభూ! పొరపాటువల్ల జరిగే మా తప్పులను పట్టబోకు" దానికి అల్లాహ్ 'సరే' అన్నాడు. "స్వామీ! మాకు పూర్వం వారిపై మోపిన భారాన్ని మాపై మోపకు!" అల్లాహ్ 'సరే'నన్నాడు. "ప్రభూ! ఏ బరువును మోసే శక్తి మాలో లేదో, దానిని మాపై మోపకు." అల్లాహ్ దానికీ 'సరే'నన్నాడు. "మమ్మల్ని మన్నించి వదలిపెట్టు. మమ్మల్ని క్షమించు. మమ్మల్ని కరుణించు. నీవు మాకు రక్షకుడవు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా నీవు మాకు సహాయపడు." అల్లాహ్ అందుకు కూడా అంగీకరించాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం అవతరణ ప్రారంభకాలంలో మనిషి మనసులో జనించే ఆలోచనలు, దుశ్శంకలను గురించి కూడా దేవుడు నిలదీస్తాడన్న సూక్తి అవతరించింది. వాస్తవానికి మనసులో జనించే ఆలోచనల్ని మనిషి పూర్తిగా అదుపులో పెట్టుకోలేడు. అందుకే దైవప్రవక్త సహచరులకు సహజంగానే దానిగురించి భయం పట్టుకుంది. అయితే ప్రవక్త సూచనానుసారం ఆయన అనుచరులు దైవానికి విధేయత కనబరచినందుకు దేవుడు ఆ సూక్తిని రద్దుపరచి, సృష్టిలో ఏ జీవిపై కూడా శక్తికి మించిన బరువు బాధ్యతలు మోపటం జరగదని ప్రకటించాడు. ఇక షరీఅత్‌లో మానవశక్తికి మించిన పని ఏదీ లేదు, కనుక ఇకపై ప్రతి ముస్లిం దేవుడిచ్చిన ఆదేశాలన్నిటినీ తప్పకుండా పాటించాలి.

18వ అధ్యాయం

١٨ - بَابٌ فِي النَّهْيِ عَنِ الْبِدَعِ وَمُحْدَثَاتِ الأُمُورِ

(ధర్మంలో) కొత్తపోకడలు, నూతన ఆచారాలు సృష్టించరాదు

قال الله تعالى: ﴿ فَمَاذَا بَعْدَ الْحَقِّ إِلَّا الضَّلَالُ ﴾ [يونس: ٣٢]، وقال تعالى: ﴿ مَّا فَرَّطْنَا فِي الْكِتَابِ مِن شَيْءٍ ﴾ [الأنعام: ٣٨]، وقال تعالى: ﴿ فَإِن تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللَّهِ وَالرَّسُولِ ﴾ [النساء: ٥٩] أي: الْكِتَابِ وَالسُّنَّةِ. وَقَالَ تَعَالَى: ﴿ وَأَنَّ هَذَا صِرَاطِي مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِ ﴾ [الأنعام: ١٥٣]، وقال تعالى: ﴿ قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ﴾ [آل عمران: ٣١] وَالآيَاتُ فِي الْبَابِ كَثِيرَةٌ مَعْلُومَةٌ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు: "సత్యాన్ని తృణీకరిస్తే మార్గభ్రష్టత్వం తప్ప ఇక మిగిలేదేమిటి?" (యూనుస్ : 32)

మరోచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "విధి వ్రాత ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా చెయ్యలేదు." (అల్ అన్ ఆమ్ : 38)

ఇంకొకచోట ఆయన ఇలా అన్నాడు : "మీ మధ్య ఏ విషయంలోనైనా వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్‌కు, ప్రవక్తకు నివేదించండి." అంటే దైవ గ్రంథం మరియు ప్రవక్త సంప్రదాయం వైపుకు మరలండి. (అన్ నిసా : 59)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "నా ఋజు మార్గం ఇదే. కనుక మీరు దీనిపైనే నడవండి. వేరే మార్గాలపై నడవకండి. ఎందుకంటే అవి మిమ్మల్ని ఆయన మార్గం నుంచి తొలగించి విచ్ఛిన్నపరుస్తాయి." (అల్ అన్ ఆమ్ : 153)

ఇంకా ఇలా సెలవిచ్చాడు : "ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు: మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు, మీ పాపాలను మన్నిస్తాడు." (ఆలి ఇమ్రాన్ : 31)

وَأَمَّا الأَحَادِيثُ فَكَثِيرَةٌ جِدّاً، وَهِيَ مَشْهُورَةٌ، فَنَقْتَصِرُ عَلَى طَرَفٍ مِنْهَا:

ఈ అధ్యాయం క్రింద సుపరిచితమైన సూక్తులు చాలా ఉన్నాయి. హదీసులు కూడా చాలా ఎక్కువగానే ఉన్నాయి. అవి కూడా సుప్రసిద్ధ మైనవే. వాటిలో కొన్నింటిని మాత్రమే మేము ఇక్కడ ప్రస్తావిస్తున్నాం -

١٧٠ ـ عن عائشةَ رضي الله عنها، قالت: قال رسولُ الله ﷺ: «مَنْ أَحْدَثَ في أَمْرِنَا هٰذَا مَا لَيْسَ مِنْهُ فَهُوَ رَدٌّ» متفقٌ عليه.

وفي رواية لمسلم: «مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ أَمْرُنَا فَهُوَ رَدٌّ».

170. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : ఎవరైనా మా ఈ ధర్మంలో లేని కొత్త విషయాన్ని ప్రవేశపెడితే అది త్రోసిపుచ్చదగినది. (బుఖారీ - ముస్లిం)

"ఎవరైనా మేము ఆదేశించని పని ఏదైనా చేస్తే అది త్రోసిపుచ్చదగినది" అని ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఉంది.

(సహీహ్ బుఖారీలోని 'ఒడంబడికల' ప్రకరణంలో ఇంకా సహీహ్ ముస్లింలోని వ్యాజ్యాల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో అతి ముఖ్యమైన సూత్రం ఒకటి వివరించబడింది. దురదృష్టవశాత్తూ ముస్లింలు ఈ హదీసును, ఇందులో బోధింపబడిన విషయాన్ని పట్టించుకోవటం లేదు. ఫలితంగా ధర్మంలో కొత్తపోకడలు, వినూత్న చేష్టలు సర్వసామాన్యమైపోయాయి. ఇంకా చెప్పాలంటే అమాయక జనులు కొత్తపోకడల(బిద్‌ఆత్)ను, ఆచార వ్యవహారాలనే అసలు ధర్మంగా తలపోస్తున్నారు. ఈ నూతన ఆచారాలను విధులు (ఫరాయజ్)గా భావించి ఆచరిస్తున్నారు. దీనికి ధర్మజ్ఞానం లేకపోవడం మొదటి కారణమైతే పై హదీసులో వివరించబడిన నియమాన్ని అర్థం చేసుకోకపోవటం రెండో కారణం. మరి చూడబోతే దైవప్రవక్త (సల్లం) ఆ నియమాన్ని ఈ హదీసులో ఎంతో స్పష్టంగా తేటతెల్లం చేసి మరీ బోధించారు. దాని ప్రకారం ; దైవప్రసన్నతను బడయటానికి చేసే ప్రతి పనీ - ఖుర్‌ఆన్, హదీసుల ద్వారా దానికి రుజువు లభించకపోతే లేక షరీఅత్ సూత్రాలకు ప్రవక్త సహచరులు, వారి అనుచరులు (తాబెయీన్) చేసిన వ్యాఖ్యానాల ద్వారాగాని లేదా వారి ఆచరణ వల్లగాని దానికి ఆధారం లభించకపోతే - అది బిద్‌అత్ (క్రొత్త పోకడ) క్రిందికే వస్తుంది.

١٧١ ـ وعن جابر رضي الله عنه قال: كان رسولُ الله ﷺ، إذا خطَبَ احْمَرَّتْ عَيْنَاهُ، وَعَلا صَوْتُهُ، واشْتَدَّ غَضَبُهُ، حَتَّى كَأَنَّهُ مُنْذِرُ جَيْشٍ يقُولُ: «صَبَّحَكُمْ وَمَسَّاكُمْ» ويقُولُ: «بُعِثْتُ أَنَا وَالسَّاعَةُ كَهَاتَيْنِ» وَيَقْرِنُ بَيْنَ أُصْبُعَيْهِ؛ السَّبَّابَةِ وَالْوُسْطَى وَيَقُولُ: «أَمَّا بَعْدُ؛ فَإِنَّ خَيْرَ الْحَدِيثِ كتَابُ الله، وَخَيْرَ الْهَدْيِ هَدْيُ مُحَمَّدٍ ﷺ وَشَرَّ الأُمُورِ مُحْدَثَاتُهَا، وَكُلَّ بِدْعَةٍ ضَلالَةٌ» ثُمَّ يَقُولُ: «أَنَا أَوْلَى بِكُلِّ مُؤْمِنٍ مِنْ نَفْسِهِ، مَنْ تَرَكَ مَالاً فَلأَهْلِهِ، وَمَنْ تَرَكَ دَيْناً أَوْ ضَيَاعاً فَإِلَيَّ وَعَلَيَّ» رواه مسلم.

171. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఖుత్బా (ఉపన్యాసం) ఇచ్చినప్పుడు ఆయన కళ్ళు ఎర్రబడేవి. గొంతు బిగ్గరగా అయ్యేది. కోపం తీవ్రమయిపోయేది. శత్రుసైన్యం ఉదయంగాని లేక సాయంత్రం గాని మీపై దాడిచేయనుందని ప్రజల్ని అప్రమత్తం చేసేవానిలా ఆయన ఆ సమయంలో కనిపించేవారు. ఇలా అనేవారు: నేనూ మరియు ప్రళయం ఈ రెండు వ్రేళ్ల మాదిరిగా పంపబడ్డాము. ఇలా అన్నప్పుడు ఆయన తన చూపుడు వ్రేలునూ, మధ్యవ్రేలిని కలిపి చూపించే వారు (అంటే తన తరువాత ప్రళయం వరకూ ఇక ఏ ప్రవక్తా రాడని అర్థం.) ఇంకా ఇలా అనేవారు : చెప్పొచ్చేదేమిటంటే, నిస్సందేహంగా అన్నిటికన్నా మంచిపలుకు దైవగ్రంథము. మార్గాలన్నిటిలోకీ మేలైన మార్గం ముహమ్మద్ మార్గం. అన్ని పనుల్లోకెల్లా చెడ్డపనులు (ధర్మంలో) కొత్తగా సృష్టించబడినవి. ప్రతి కొత్తపోకడ (బిద్అత్) మార్గభ్రష్టతే." ఆ తరువాత "ప్రతి విశ్వాసిపై నాకు అతని ప్రాణానికన్నా ఎక్కువ హక్కు ఉంది. ఎవరైనా (తన తదనంతరం) ధనం వదలి వెళితే అది అతని వారసులకే చెందుతుంది.అదే ఎవరైనా రుణం గాని లేక అభాగ్య పరివారాన్నిగాని వదలివెళితే (ఆ

రుణాన్ని తీర్చే) బాధ్యత నాపై ఉంటుంది. ఇంకా (అతని సంతానాన్ని పర్యవేక్షించే) విధి కూడా నాపైనే ఉంటుంది." అని ఆయన అనేవారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) ఉపన్యసించే తీరును గురించి వివరించటం జరిగింది. దైవప్రవక్త ప్రభవనం ప్రళయం రాకకు సూచన అని చెప్పబడింది. ఖుర్ఆన్ మరియు హదీసుల ప్రాధాన్యాన్ని గురించి బోధిస్తూ క్రొత్తపోకడలు (బిద్అత్లు) వినాశానికి గొనిపోతాయని ఈ హదీసు హెచ్చరిస్తోంది. ఇంకా సమాజంలోని అనాథల్ని, అభాగ్య జీవుల్ని ఆదుకోవడం సమకాలీన ప్రభుత్వం యొక్క బాధ్యత అని కూడా అంటోంది. ఎందుకంటే ఖలీఫా (ప్రభుత్వాధినేత) దైవప్రవక్తకు ప్రతినిధి లాంటివాడు. ఆయన తన జీవితకాలంలో చేసిన పనుల్ని ఆయన తదనంతరం ఖలీఫా అయిన వ్యక్తి విధిగా నిర్వర్తించాలి. అయితే ప్రజలు వదలిపెట్టి వెళ్ళిన ఆస్తులకు వాళ్ళ వారసులే హక్కుదారులు అవుతారు గాని ఇతరులెవరికీ వాటిపై హక్కు ఉండదు.

١٧٢- وعن الْعِرْبَاضِ بن سَارِيَةَ، رضي الله عنه، حَدِيثُهُ السَّابِقُ في بَابِ الْمُحَافَظَةِ عَلَى السُّنَّةِ.

172. (ఇంచుమించు పై హదీసును పోలిన) హజ్రత్ ఇర్బాజ్ బిన్ సారియా (రజి) హదీసు ఇంతకు ముందు "ప్రవక్త సంప్రదాయాన్ని కాపాడటం" అన్న అధ్యాయం క్రింద వచ్చింది.

19వ అధ్యాయం

١٩ ـ بَابٌ فِي مَنْ سَنَّ سُنَّةً حَسَنَةً أَوْ سَيِّئَةً

ఒక మంచి పని లేక చెడు పనిని మొదలెట్టినవాడు

قال اللهُ تعالى: ﴿ وَٱلَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَٰجِنَا وَذُرِّيَّٰتِنَا قُرَّةَ أَعْيُنٍ وَٱجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ﴾ [الفرقان: ٧٤]، وقال تعالى: ﴿وَجَعَلْنَٰهُمْ أَئِمَّةً يَهْدُونَ بِأَمْرِنَا ﴾ [الأنبياء: ٧٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : వారు (కరుణామయుని దాసులు) ఇలా ప్రార్థిస్తూ ఉంటారు, "మా ప్రభూ! మాకు మా భార్యల ద్వారా మా సంతానం ద్వారా కన్నుల చల్ల దనాన్ని ప్రసాదించు. మమ్మల్ని భయభక్తులు కలవారికి ఇమాములుగా (ప్రథములుగా) చేయి." (అల్ ఫుర్ఖాన్ : 74)

మరోచోట ఇలా సెలవిచ్చాడు : "మా ఆజ్ఞను సారం మార్గదర్శకత్వం నెరపే వారిని మేము నాయకులుగా చేశాము."

(అల్ అంబియా : 73)

١٧٣ ـ عَنْ أبي عَمْرٍو، جَرِيرِ بن عبدِ الله، رضي الله عنه، قال: كُنَّا في صَدْرِ النَّهَارِ عِنْدَ رسولِ الله ﷺ، فَجَاءَهُ قَوْمٌ عُرَاةٌ مُجْتَابِي النِّمَارِ، أَو الْعَبَاءِ، مُتَقَلِّدِي السُّيُوفِ، عَامَّتُهُمْ مِنْ مُضَرَ، بَلْ كُلُّهُمْ مِنْ مُضَرَ؛ فَتَمَعَّرَ رسولُ الله ﷺ، لِمَا رَأى بِهِمْ مِنَ الْفَاقَةِ؛ فَدَخَلَ ثُمَّ خَرَجَ، فَأَمَرَ بِلالاً فَأَذَّنَ وَأَقَامَ، فَصَلَّى ثُمَّ خَطَبَ؛

173. హజ్రత్ అబూ అమ్ర్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : (ఒకరోజు) ప్రాతఃకాలం మేము దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో ఉండగా కొంతమంది వచ్చారు. వారి ఒంటిమీద సరిగ్గా బట్టలు కూడా లేవు. గళ్ల దుప్పట్లు లేక కంబళ్లు చుట్టుకొని ఉన్నారు. (వారి భుజాలకు) ఖడ్గాలు వ్రేలాడుతున్నాయి. వాళ్ళల్లో చాలామంది, చాలామంది ఏమిటీ దాదాపు అందరూ 'ముజర్' తెగకు చెందినవాళ్ళే. వారి పస్తుల పరిస్థితి చూసి

فَقَالَ: «﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفْسٍ وَٰحِدَةٍ ﴾ إِلَى آخِرِ الآيَة: ﴿ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا ﴾، وَالآيَةَ الأُخْرى الَّتِي في آخِرِ الْحَشْرِ: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَلْتَنظُرْ نَفْسٌ مَّا قَدَّمَتْ لِغَدٍ ﴾ تَصَدَّقَ رَجُلٌ مِنْ دِينَارِهِ مِنْ دِرْهَمِهِ مِنْ ثَوْبِهِ مِنْ صَاعِ بُرِّهِ مِنْ صَاعِ تَمْرِهِ» حَتَّى قَالَ: «وَلَوْ بِشِقِّ تَمْرَةٍ»، فَجَاءَ رَجُلٌ مِنَ الأَنْصَارِ بِصُرَّةٍ كَادَتْ كَفُّهُ تَعْجِزُ عَنْهَا، بَلْ قَدْ عَجَزَتْ، ثُمَّ تَتَابَعَ النَّاسُ حَتَّى رَأَيْتُ كَوْمَيْنِ مِنْ طَعَامٍ وَثِيَابٍ، حَتَّى رَأَيْتُ وَجْهَ رسولِ الله ﷺ، يَتَهَلَّلُ كَأَنَّهُ مُذْهَبَةٌ؛ فقال رسولُ الله ﷺ: «مَنْ سَنَّ في الإِسْلام سُنةً حَسَنَةً فَلَهُ

దైవప్రవక్త ముఖారవిందం మారి పోయింది. ఆయన తన (కుటీరం) లోనికి వెళ్ళి తిరిగి బయటికొచ్చారు. అజాన్ ఇవ్వమని బిలాల్‌ని ఆదేశించారు. బిలాల్ (రజి) అజాన్ ఇచ్చి (ప్రజలు నమాజు కోసం హాజరైన తరువాత) ఇఖామత్ పలికారు. దైవప్రవక్త (స) నమాజు చేయించిన తరువాత ప్రజల ముందు ఉపన్యసించారు. ఆయన (స) ఇలా అన్నారు: ప్రజలారా! మిమ్మల్ని ఒకే ప్రాణినుంచి పుట్టించిన మీ ప్రభువుకు భయపడండి..... (సూక్తి చివరివరకు) అల్లాహ్ మిమ్మల్ని గమనిస్తున్నాడనే విషయాన్ని తెలుసుకోండి. (సూరె నిసా : 1) తరువాత సూరె హష్ర్‌లోని ఈ సూక్తిని పఠించారు: "విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి. ప్రతి వ్యక్తీ తాను రేపటి కొరకు ఏమి సమకూర్చుకున్నాడో చూసుకోవాలి." (ఆ తరువాత ప్రజల్ని దానధర్మాలు చేయమని పురికొల్పారు). "ప్రతివ్యక్తీ తన దీనారునుండి, దిర్హమునుండి, తన బట్టల నుండి, ఇంకా గోధుమల 'సా' (ఒక ప్రమాణం) నుంచి, ఖర్జూరాల 'సా' నుండి దానం చేయాలన్నారు. అంతేకాదు, ఒక్క ఖర్జూరపు ముక్కైనా సరే దానం చేయాలని ప్రకటించారు.

అప్పుడు అన్సార్లలోని ఒకతను ఒక సంచి తీసుకొని వచ్చాడు. (బరువు మూలంగా) అతని చేయి ఆ సంచిని మోయలే

أَجْرُهَا، وَأَجْرُ مَنْ عَمِلَ بِهَا مِنْ بَعْدِهِ مِنْ غَيْرِ أَنْ يَنْقُصَ مِنْ أُجُورِهِمْ شَيْءٌ، وَمَنْ سَنَّ فِي الإِسْلامِ سُنَّةً سَيِّئَةً كَانَ عَلَيْهِ وِزْرُهَا وَوِزْرُ مَنْ عَمِلَ بِهَا مِنْ بَعْدِهِ مِنْ غَيْرِ أَنْ يَنْقُصَ مِنْ أَوْزَارِهِمْ شَيْءٌ» رواه مسلم.

قَوْلُهُ «مُجْتَابِي النِّمَارِ» هُوَ بالجيم وبعد الأَلِفِ باءٌ مُوَحَّدَةٌ. والنِّمَارُ: جَمْعُ نَمِرَةٍ، وَهِيَ: كِسَاءٌ مِنْ صُوفٍ مُخَطَّطٌ. وَمَعْنَى «مُجْتَابِيهَا» أي: لابِسِيهَا قَدْ خَرَقُوهَا في رُؤُوسِهِم. وَ«الْجَوْبُ»: الْقَطْعُ، وَمِنْهُ قَوْلُهُ تَعَالَى: ﴿وَثَمُودَ ٱلَّذِينَ جَابُواْ ٱلصَّخْرَ

నట్టుగా ఉంది. (కొంతదూరం వచ్చాక) అసలు మోయలేకపోయింది. ఆ తరువాత ప్రజలు ఒకణ్ణి చూసి మరొకడు దానాలు చేస్తూపోయారు. నేను చూస్తుండగానే అక్కడ రెండు కుప్పలు పేరుకున్నాయి. వాటిలో ఒకటి తినే వస్తువు లది. రెండోది బట్టలది. అది చూసి దైవప్రవక్త (స) ముఖారవిందం మేలిమి బంగారపు ముక్కలా మెరుస్తుండటం నేను గమనించాను. తరువాత ఆయన ఇలా ఉద్బోధించారు: ఎవడైనా ఇస్లాంలో ఒక మంచిపని మొదలుపెడితే అతనికి తన పుణ్యం లభిస్తుంది, ఇంకా అతని తరువాత దానిని ఆచరించే వారి పుణ్యం కూడా లభిస్తుంది. దానివల్ల వారికి లభించే పుణ్యంలో ఎలాంటి కోత ఉండదు. దీనికి విరుద్ధంగా ఇస్లాంలో ఎవడైనా ఏదైనా చెడ్డపని ప్రారంభిస్తే అతనిపై దాని పాపభారం పడుతుంది, ఇంకా అతని తరువాత దానిని అమలు చేసేవారందరి పాపం కూడా అతని నెత్తి మీదే పడుతుంది. అయితే దీనివల్ల వారిపై పడే పాపభారంలో మాత్రం ఎలాంటి తగ్గింపు ఉండదు. *(ముస్లిం)*

'నిమార్' అనేది 'నమిరతున్' అనే పదానికి బహువచనం. గళ్ళున్న ఉన్ని వస్త్రం. 'ముహ్తాబీహా' అంటే వాటిని తొడుక్కొని ఉన్నవారు. దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చినవాళ్ళు ఆ దుప్పట్లను లేక

بِالْوَاوِ ﴾ أَيْ: نَحَتُوهُ وَقَطَعُوهُ. وَقَولُهُ: «تَمَعَّرَ» هو بالعين المهملة، أَيْ تَغَيَّرَ، وَقَوْلُهُ: «رَأَيْتُ كَوْمَيْنِ» بفتح الكافِ وضمّها؛ أَيْ: صُبْرَتَيْنِ. وَقَوْلُهُ: «كَأَنَّهُ مُذْهَبَةٌ» هو بالذالِ المعجمةِ، وفتح الهاءِ والباءِ الموحدة. قَالَهُ الْقَاضي عِيَاضٌ وَغَيْرُهُ. وَصَحَّفَهُ بَعْضُهُمْ فَقَالَ: «مُدْهُنَةٌ» بِدَالٍ مهملةٍ وضم الهاءِ وبالنونِ، وَكَذَا ضَبَطَهُ الْحُمَيْدِيُّ، وَالصَّحِيحُ الْمَشْهُورُ هُوَ الأَوَّلُ. وَالْمُرَادُ بِهِ عَلَى الْوَجْهَيْنِ: الصَّفَاءُ والاسْتِنَارة.

చర్మాలను మధ్యలో చింపి తలనుండి ఒంటిమీద వేసుకునేవారు. అంటే అవి చొక్కాగా పనికిరావు, వాటిని వాళ్ళు చుట్టుకోనూలేరు. 'జాబ్' అంటే కోయటం, ముక్కలు చేయటం. దివ్య ఖుర్ఆన్‌లో 'సమూదల్లజీన జాబుస్సఖ్‌ర బిల్‌వాద్" (లోయలో కొండరాళ్ళను తొలచిన సమూద్ జాతి) అన్న వాక్యం లోని 'జాబూ' అన్న పదం 'జాబ్' నుండి వచ్చిందే. 'తమ-అ-ర' అంటే మారి పోయింది. "కీమైన్" ('క' కు ఉకారం కూడా సరైనదే) అంటే అర్థం రెండు కుప్పలు. 'ముజ్‌హబతున్' - ఖాజీ అయాజ్ తదితరులు ఈ పదాన్ని ఇలాగే కంఠస్తం చేశారు. కొంతమంది వాస్తవానికి ఈ పదం 'ముద్‌హునహ్' అని అంటున్నారు. ఇమామ్ హుమైదీ కూడా ఇలాగే కంఠస్తం చేశారు. తొలి ఉల్లే ఖనమే ప్రామాణికమైనది, సుప్రసిద్ధమైనదీను. అయితే రెండు పదాలకూ అర్థం మాత్రం ఒక్కటే-ముఖవర్చస్సు, కాంతి అని. (సహీహ్ ముస్లింలోని 'జకాత్' ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొందరు ప్రభృతులు పై హదీసులోని "మన్ సన్న ఫిల్ ఇస్లామి సున్నతన్ హసనతన్" అన్న వాక్యాన్ని ఆధారంగా చేసుకొని "బిద్‌అతె హసనా" (మంచి బిద్‌అత్) ధర్మసమ్మతమేనని వాదిస్తున్నారు. ఆ విధంగా వారు బిద్‌అత్ (కొత్తపోకడ)ను రెండు రకాలుగా వర్గీకరిస్తున్నారు. ఒకటి హసనా (మంచిది), రెండవది సయ్యిఆ (చెడ్డది). కాని ఈ వర్గీకరణ సరైనది కాదు. ధర్మంలో తలెత్తే కొత్తపోకడ ఎన్నటికీ మంచిది కాజాలదు. బిద్‌అత్ ఎప్పుడూ చెడ్డదే అయి ఉంటుంది. ఎందుకంటే బిద్‌అత్‌లను పుట్టించడమంటే వాస్తవానికి ఓ కొత్తధర్మాన్ని, ఓ వినూత్న

షరీఅత్‌ను నిర్మించడమన్నమాట! ఆ హక్కు మానవుడికి లేనేలేదు. షరీఅత్ నిర్మాణ హక్కులన్నీ అల్లాహ్‌కే చెందుతాయి. ఆయనే షరీఅత్ నిర్మాత. ఆయన ఆదేశానుసారమే ప్రవక్తలు మానవులకు షరీఅత్ ఆజ్ఞలను వినిపిస్తారు. దైవప్రవక్తలకు కూడా ఆ హక్కు ఇవ్వబడనప్పుడు పీఠాధిపతులకు, బాబాలకు ఆ హక్కు ఎక్కడ్నుంచి వచ్చింది?

అందుకే పై హదీసుకు సరైన భావం ఏమిటంటే, ఇస్లాంలో 'ధర్మసమ్మతమైన' పనిని అందరికన్నా ముందుగా నిర్వర్తించి, ఇతరులకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తికి - అతను చేసిన దానిపై పుణ్యం లభించడంతో పాటు, ఇంకా ఎవరైనా ఆ మంచిపనిచేస్తే వారికి లభించినంత పుణ్యం అదనంగా అతని ఖాతాలో జమ అవుతూ ఉంటుంది. ధర్మంలో ఋజువు లభించని పనిని ఎంతమంచి పద్ధతిలో చేసినా దానిపై పుణ్యం సుతరామూ లభించదు. పైగా పాపానికి ఒడిగట్టినట్లుగా పరిగణించబడుతుంది. అలాంటి పని ఎన్నటికీ 'హసనా' కాజాలదు.

١٧٤ ـ وعن ابن مسعودٍ رضي الله عنه، أَنَّ النَّبِيَّ ﷺ قال: «ليس مِنْ نَفْسٍ تُقْتَلُ ظُلْماً إِلَّا كَان عَلَى ابْنِ آدم الأَوَّلِ كِفْلٌ مِنْ دَمِهَا لأَنَّهُ كَان أَوَّلَ مَنْ سَنَّ الْقَتْلَ» متفقٌ عليه.

174. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : (ప్రపంచంలో) అన్యాయంగా ఏ ప్రాణి అయినా హత్యచేయబడితే, దాని రక్తం చిందించిన నేరం కొంత హజ్రత్ ఆదం (అలైహి) పెద్ద కుమారుడి (ఖాబీల్)పై కూడా పడుతుంది. ఎందుకంటే (లోకంలో) అందరికన్నా ముందు అన్యాయపు హత్యకు శ్రీకారం చుట్టింది అతనే. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణంలోనూ, 'ఏతెసామ్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలో హతుని వారసులముందు చేసే ప్రమాణ ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

షరీఅత్‌కు విరుద్ధమైన పనుల్ని అందరికన్నా ముందుగా చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవడం ఎంతపెద్ద నేరమో ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది. దురదృష్టవశాత్తూ ఇతరులెవరైనా ఆ బాటలో నడిస్తే ప్రళయం వరకు దాని పాపం అతని నెత్తిన పడటం ఖాయం. కనుక మనిషి ఎల్లప్పుడూ దైవప్రవక్త (సల్లం) అడుగుజాడల్లోనే నడుస్తూ కొత్తపోకడలకు, వినూత్న ఆచారాలకు దూరంగా ఉండాలి. ఇందులోనే అతని శ్రేయం ఇమిడి ఉంది.

20వ అధ్యాయం

٢٠ ـ بَابٌ فِي الدَّلاَلَةِ عَلَى خَيْرٍ وَالدُّعَاءِ إِلَى هُدىً أَوْ ضَلاَلَةٍ

ప్రజల్ని మంచి వైపుకు నడిపించడం, సన్మార్గం లేక మార్గభ్రష్టతల వైపుకు పిలవడం గురించి

قال تعالى: ﴿وَٱدْعُ إِلَىٰ رَبِّكَ﴾ [القصص: ٨٧]، وقال تعالى: ﴿ٱدْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِٱلْحِكْمَةِ وَٱلْمَوْعِظَةِ ٱلْحَسَنَةِ﴾ [النحل: ١٢٥]، وقال تعالى: ﴿وَتَعَاوَنُوا۟ عَلَى ٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ﴾ [المائدة: ٢]، وقال تعالى: ﴿وَلْتَكُن مِّنكُمْ أُمَّةٌ يَدْعُونَ إِلَى ٱلْخَيْرِ﴾ [آل عمران: ١٠٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "నీ ప్రభువు వైపుకు ఆహ్వానించు."

(అల్ ఖసస్ : 87)

మరోచోట ఆయన సెలవిచ్చాడు : "ప్రవక్తా! (ప్రజల్ని) వివేకంతో, చక్కని హితబోధతో నీ ప్రభువు మార్గం వైపుకు ఆహ్వానించు."

(అన్ నహ్ల్ : 125)

ఇంకొకచోట ఆయన ఇలా అన్నాడు : "మంచికి, దైవభక్తికి సంబంధించిన పనులలో అందరితోనూ సహకరించండి."

(అల్ మాయిద : 2)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "మీలో మంచి వైపుకు పిలిచేవారు కొందరు తప్పకుండా ఉండాలి." (ఆలి ఇమ్రాన్ : 104)

١٧٥ ـ وعن أَبي مسعودٍ عُقْبَةَ بْنِ عَمْرٍو الأَنْصَارِيِّ الْبَدْرِيِّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ دَلَّ عَلَى خَيْرٍ فَلَهُ مِثْلُ أَجْرِ فَاعِلِهِ» رواه مسلم.

175. హజ్రత్ అబూ మస్‌ఊద్ ఉఖ్‌బా బిన్ అమ్ర్ అన్సారీ, బద్రి (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : "మంచి వైపుకు దారి చూపించిన వ్యక్తికి, దానిని నిర్వర్తించిన వ్యక్తికి సమానంగా పుణ్యం లభిస్తుంది."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని 'నాయకత్వ' ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ప్రయాణానికి ఒక వాహనం ఇవ్వమని అడిగాడు. అందుకు ఆయన తన దగ్గర ఎలాంటి వాహనమూ లేదన్నారు. అప్పుడు అక్కడున్న వారిలో ఒకతను కల్పించుకొని నేను మీకు ఒకాయన్ని చూపెడతాను, ఆయన ఈ వ్యక్తికోసం వాహనాన్ని సమకూర్చగలడన్నాడు. ఆ సందర్భంగానే దైవప్రవక్త (సల్లం) మంచి వైపుకు దారి చూపించిన వ్యక్తికి - దానిని నిర్వర్తించిన వ్యక్తికి సమానంగా పుణ్యం లభిస్తుందని చెప్పారు. ఈ హదీసు మంచి వైపుకు దారి చూపించే కార్యంపై పురికొల్పుతోంది. ప్రజల్ని మేలైన బాటలో నడిపించడం కూడా పుణ్యప్రదమైనదని చెబుతోంది.

١٧٦ - وعن أبي هريرة رضي الله عنه، أَن رسولَ الله ﷺ قال: «مَنْ دَعَا إِلَى هُدًى كَانَ لَهُ مِنَ الأجرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئاً، وَمَنْ دَعَا إِلَى ضَلالَةٍ كَانَ عَلَيْهِ مِنَ الإِثْمِ مِثْلُ آثَامِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ آثَامِهِمْ شَيْئاً» رواه مسلم.

176. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (ప్రజల్ని) సన్మార్గం వైపుకు పిలిచిన వ్యక్తికి, అతన్ని అనుసరించిన వారందరికీ లభించినంత పుణ్యం లభిస్తుంది. అయితే ఇది వారి పుణ్యంలో మాత్రం ఎలాంటి లోటు రానివ్వదు. (దీనికి విరుద్ధంగా ప్రజల్ని) మార్గభ్రష్టత వైపుకు పిలిచిన వ్యక్తిపై, అతన్ని అనుసరించిన వారందరి పాపం మోపబడుతుంది. దీనివల్ల అతన్ని అనుసరించినవారి పాపాల్లో మాత్రం ఎలాంటి తగ్గింపు ఉండదు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విద్యా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పిలవడం, ఆహ్వానించడమంటే తన వాక్కర్మల చేత ఇతరుల్ని మంచి లేక చెడు కార్యాల వైపుకు ప్రోత్సహించడమని అర్థం. ఈ హదీసు ద్వారా మంచి లేక చెడు కార్యాలకు ప్రేరణగా నిలిచేవాడు పరలోకంలో దేవుని వద్ద పుణ్యాన్ని పొందుతాడు లేదా శిక్షించబడతాడని అవగత మవుతోంది. అంతేకాదు, మంచి పనుల్ని చేయమని ప్రజలను ప్రోత్సహిస్తే దానిపై ఎన్నో రెట్ల ప్రతిఫలం లభిస్తుంది. ఇందుకు విరుద్ధంగా చెడుపనులకై పురికొల్పితే అందరి పాపాలకూ అతణ్నే బాధ్యుడిగా నిలబెట్టడం జరుగుతుంది.

١٧٧ - وعن أبي العباس سَهْلِ بن سعدٍ السَّاعِدِيِّ رضي الله عنه، أنَّ رسولَ الله ﷺ قال يَوْمَ خَيْبَرَ: «لأُعْطِيَنَّ الرَّايَةَ غَداً رَجُلاً يَفْتَحُ اللهُ عَلَى يَدَيْهِ، يُحِبُّ اللهَ وَرَسُولَهُ، وَيُحِبُّهُ اللهُ وَرَسُولُهُ»، فَبَاتَ النَّاسُ يَدُوكُونَ لَيْلَتَهُمْ أَيُّهُمْ يُعْطَاهَا. فَلَمَّا أَصْبَحَ النَّاسُ غَدَوْا عَلَى رسولِ الله ﷺ كُلُّهُمْ يَرْجُو أَنْ يُعْطَاهَا، فقال: «أَيْنَ عَلِيُّ بن أَبي طالبٍ؟»، فَقيلَ: يا رسولَ الله! هُوَ يَشْتَكي عَيْنَيْه، قال: «فَأَرْسِلُوا إِلَيْهِ»، فَأُتِيَ بِهِ، فَبَصَقَ رسولُ الله ﷺ في عَيْنَيْهِ، ودَعَا لَهُ، فَبَرَأَ حَتَّى كَأَنْ لَمْ يَكُنْ بِهِ وَجَعٌ، فَأَعْطَاهُ الرَّايَةَ. فقال عَلِيٌّ رضي الله عنه: يارسولَ الله! أُقَاتِلُهُمْ حَتَّى يَكُونُوا مِثْلَنَا؟ فَقَالَ: «انْفُذْ عَلَى رِسْلِكَ حَتَّى تَنْزِلَ

177. హజ్రత్ అబుల్ అబ్బాస్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : ఖైబర్ యుద్ధం జరిగిననాడు దైవప్రవక్త (స) ఇలా అంటుండగా నేను విన్నాను - "రేపు నేను (యుద్ధ) పతాకం ఎలాంటి వ్యక్తికి ఇస్తానంటే, దేవుడు అతని చేతుల మీదుగా విజయం చేకూరుస్తాడు. అతను దేవుణ్ణి, ఆయన ప్రవక్తను అభిమానించేవాడై ఉంటాడు. దేవుడూ, దైవప్రవక్త కూడా అతణ్ణి ప్రేమిస్తున్నారు" అని అన్నారు. ప్రజలు రేపు తమలో ఏ అదృష్టవంతుడికి పతాకం ఇవ్వబడుతుందోనన్న ఆలోచనతోనే రాత్రంతా గడిపారు. తెల్లవారిన తరువాత వాళ్ళంతా దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చారు. వారిలో ప్రతి ఒక్కడూ యుద్ధపతాకం తనకే ఇస్తారన్న ఆశతో ఉన్నాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) "అలీ బిన్ అబూ తాలిబ్ ఏడి?" అని అడిగారు. ఆయన కళ్ళల్లో నలతగా ఉందని ఆయనకు ఎవరో చెప్పారు. అతన్ని పిలుచుకురమ్మని దైవప్రవక్త (స) ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం హజ్రత్ అలీ (రజి)ని పిలిపించటం జరిగింది. దైవప్రవక్త (స) హజ్రత్ అలీ కళ్ళకు తన లాలాజలం పూసి ఆయన కోసం ప్రార్థించారు. దాంతో అలీ (రజి) తనకసలు బాధే లేనట్లు పూర్తిగా ఉపశమనం పొందారు.

بِسَاحَتِهِمْ، ثُمَّ ادْعُهُمْ إِلَى الإِسْلامِ، وَأَخْبِرْهُمْ بِمَا يَجِبُ عَلَيْهِمْ مِنْ حَقِّ اللهِ تَعَالَى فِيهِ، فَوَاللهِ لأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلاً وَاحِداً خَيْرٌ لَكَ مِنْ حُمْرِ النَّعَمِ» متفقٌ عليه. قوله «يَدُوكُونَ»: أَيْ يَخُوضُونَ وَيَتَحَدَّثُونَ، قَوْلُهُ: «رِسْلِكَ» بكسر الراءِ وَبفَتْحِهَا لُغَتَانِ، والْكَسْرُ أَفْصَحُ.

ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) యుద్ధ పతాకం ఆయనకే ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అలీ (రజి) "వాళ్ళు కూడా మనలాగా (ముస్లింలుగా) మారేదాకా వారితో మనం యుద్ధం చేయాలా?" అని అడిగారు. దానికి ఆయన "నీవు నిదానంగా, నిమ్మళంగా వెళ్ళి వారి స్థావరానికి సమీపంలో దిగు. తరువాత (ముందుగా) వారిని ఇస్లాం వైపుకు ఆహ్వానించు. వారు విధిగా నిర్వర్తించవలసిన దేవుని హక్కులు (బాధ్యతలు) ఏమిటో వారికి తెలియజేయి. దైవసాక్షి! నీ ద్వారా దేవుడు ఏ ఒక్కడికి సన్మార్గాన్ని ప్రసాదించినా అది నీ పాలిట ఎరుపు ఒంటెలకన్నా ఎంతో మేలైనది" అని సమాధానమిచ్చారు. (బుఖారీ - ముస్లిం)

'యదూకూన' అనే పదానికి దీర్ఘంగా ఆలోచించడం, చర్చించడం అనే అర్థాలున్నాయి. 'రిస్‌లిక్' - దీనిని రస్‌లిక్ అని కూడా చదువవచ్చు - అయితే 'రిస్‌లిక్' అన్న పదమే అచ్చమైనది.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త మహిమోన్నతల ప్రకరణంలోనూ, జిహాద్ ప్రకరణంలోనూ ఇంకా తదితర ప్రకరణాల్లోనూ, సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో హజ్రత్ అలీ (రజి) గారి ఘనతా విశిష్ఠతలు, దైవప్రవక్త మహిమలు పొందుపరచబడ్డాయి. దైవమార్గంలో పోరాటం చేసేందుకు అనుసరించాల్సిన నియమావళి కూడా ఇందులో వివరించబడింది. ధర్మ విరోధులను ముందుగా ఇస్లాం వైపుకు ఆహ్వానించాలనీ, వారు దాన్ని తృణీకరిస్తే అప్పుడు వారితో పోరాడాలని ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది.

ఈ పోరాటంలోగాని లేక పోరాటానికి ముందు ధర్మం వైపుకు ఆహ్వానించడం వల్లగాని ఏ కొందరికైనా ఇస్లాం స్వీకార భాగ్యం లభిస్తే, ఇకముందు వారు చేసే మంచి పనులపై ఆ పోరాటంలో పాల్గొన్న యోధులకు కూడా పుణ్యం లభిస్తూ ఉంటుంది.

١٧٨ ـ وعن أنس رضي الله عنه، أَنَّ فَتًى مِنْ أَسْلَمَ قال: يا رسُولَ اللهِ! إِنِّي أُرِيد الْغَزْوَ ولَيْس مَعِي مَا أتجَهَّزُ بِهِ؟ قَالَ: «ائْتِ فُلاناً فإنهُ قَدْ كانَ تَجَهَّزَ فَمَرِضَ» فَأَتَاهُ فقال: إِنَّ رسولَ الله ﷺ يُقْرِئُكَ السَّلامَ ويَقُولُ: أَعْطِنِي الَّذِي تجَهَّزْتَ بِهِ، فقال: يَافُلانَةُ! أَعْطِهِ الَّذِي تجَهزْتُ بِهِ، ولا تحْبِسِي مِنْه شَيْئاً، فَوَاللهِ لا تحْبِسِين مِنْه شَيْئاً فَيُبَارَكَ لَكِ فِيهِ. رواه مسلم.

178. హజ్రత్ అనస్ (రజి) కథనం : అస్లం తెగకు చెందిన ఒక యువకుడు (దైవ ప్రవక్త (స) సన్నిధికి వచ్చి) "దైవప్రవక్తా! నేను దైవమార్గంలో యుద్ధం చేయాలను కుంటున్నాను. కాని యుద్ధ సన్నాహాలు చేసుకోవడానికి నా దగ్గర సామాను ఏమీ లేదు" అని విన్నవించుకున్నాడు. దానికి ఆయన "ఫలానా వ్యక్తి దగ్గరికి వెళ్ళు. అతను యుద్ధ సన్నాహాలు చేసుకున్నాడు కాని (అకస్మాత్తుగా) జబ్బుపడ్డాడు. (నువ్వెళ్ళి) అతని దగ్గరినుంచి యుద్ధ సామగ్రి తీసుకో)" అని అన్నారు. ఆ యువకుడు ఆయన చెప్పిన వ్యక్తి వద్దకు వెళ్ళి, "దైవప్రవక్త (స) మీకు సలాం చెప్పారు. మీరు యుద్ధం నిమిత్తం సమకూర్చుకున్న సామగ్రిని నాకివ్వమంటున్నారు" అని అన్నాడు. అది విని ఆ వ్యక్తి (తన భార్యతో) "ఏమేయ్! నేను యుద్ధం కోసం సమకూర్చుకున్న సామాను తెచ్చి ఇతనికివ్వు. అందులో ఏమీ మిగల్చ మాకు. దైవసాక్షి! నీవు ఏమీ (దాచి) పెట్టుకోకుండా ఇస్తే అందులో నీకు శుభం కలుగుతుంది" అని అన్నాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా బోధపడే మొదటి విషయం ఏమిటంటే మనిషి ఏదైనా సత్కార్యం చేయాలన్న ఉద్దేశ్యంతో అన్ని ఏర్పాట్లూ చేసుకున్న తరువాత అకస్మాత్తుగా అనారోగ్యం పాలవడం వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో తాను తలపెట్టిన కార్యాన్ని పూర్తిచేయలేకపోయినా తన దగ్గరున్న సామగ్రిని ఆ పని చేయాలనుకుంటున్నవారికి ఇస్తే దానిపై తనకు కూడా సమానంగా పుణ్యం లభిస్తుంది.
2. ధనాన్ని దైవమార్గంలో ఖర్చుచేయకుండా దాచి ఉంచితే అందులో శుభం లేకుండా పోతుంది. పైగా అది దైవాగ్రహానికి కారణభూతమవుతుంది.

21వ అధ్యాయం

٢١ - بَابٌ فِي التَّعَاوُنِ عَلَى الْبِرِّ وَالتَّقْوَى

మంచికి, దైవభక్తికి సంబంధించిన విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండటం

قال اللهُ تعالى: ﴿وَتَعَاوَنُوا عَلَى ٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ﴾ [المائدة: ٢]، وقال تعالى: ﴿وَٱلْعَصْرِ ۝١ إِنَّ ٱلْإِنسَٰنَ لَفِى خُسْرٍ ۝٢ إِلَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ وَتَوَاصَوْا۟ بِٱلْحَقِّ وَتَوَاصَوْا۟ بِٱلصَّبْرِ﴾ [العصر: ١-٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "మంచికి, దైవభక్తికి సంబంధించిన పనులలో అందరితోనూ సహకరించండి."

(అల్ మాయిద : 2)

మరోచోట ఆయన ఇలా అంటున్నాడు : "కాలం సాక్షిగా! నిస్సందేహంగా మానవుడు పెద్ద నష్టానికి గురిఅయి ఉన్నాడు. విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉండేవారూ, ఒకరికొకరు సత్యోపదేశం, సహనబోధ చేసుకునేవారూ తప్ప."

(అల్ అస్ర్ : 1 - 3)

قال الإمَامُ الشَّافِعِيُّ رَحِمَه الله كَلَاماً مَعْنَاهُ: إنَّ النَّاسَ أوْ أكْثَرَهُمْ في غَفْلَةٍ عَنْ تَدَبُّرِ هٰذِهِ السُّورَةِ.

ప్రజలందరూ లేక చాలామంది ఈ 'సూరా' మీద యోచన చేసే విషయంలో అశ్రద్ధ వహిస్తున్నారని ఇమామ్ షాఫయి (రహ్మహ్) అభిప్రాయం.

١٧٩ - عن أبي عبدِ الرحمٰنِ زيدِ بنِ خالدٍ الْجُهَنِيِّ رَضيَ الله عنه قالَ: قالَ رَسُولُ الله ﷺ: «مَنْ جَهَّزَ غَازِياً في سَبيلِ الله فَقَدْ غَزَا وَمَنْ خَلَفَ غَازِياً في أَهْلِهِ بِخَيْرٍ فَقَدْ غَزَا» متفقٌ عليه.

179. హాజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ జైద్ బిన్ ఖాలిద్ జుహ్నీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : దైవమార్గంలో పోరాడే యోధుడికి యుద్ధసామగ్రిని సమకూర్చినవాడు కూడా నిస్సందేహంగా దైవమార్గంలో పోరాడినట్లౌతాడు. ఇంకా, దైవమార్గంలో పోరాడటానికి వెళ్ళిన యోధుని ఇంటి

బాగోగులు చూసిన వ్యక్తి (కూడా) దైవ మార్గంలో పోరాడినట్లుగా పరిగణించ బడతాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

పై హదీసును అర్థం చేసుకొని దానిపై అమలు జరిపినట్లయితే ఇస్లామీయ సైనిక వ్యవస్థను అత్యంత శక్తిమంతమైనదిగా, విజయవంతమైనదిగా తీర్చిదిద్దవచ్చు. ఆ విధంగా దైవమార్గంలో సలిపేపోరాటంలో సామాన్య ప్రజానీకం పాల్గొనలేకపోయినా సైనికులకు సహాయసహకారాలు అందించి యోధులతోపాటు పుణ్యంలో భాగస్వాములు కావచ్చు. సమాజంలో బలశాలురు, పరాక్రమవంతులైన యువకులు ఎందరో ఉంటారు. కాని వారిదగ్గర వనరులు లేకపోవటం చేత ధర్మయుద్ధంలో పాల్గొనరు. దాంతో సైనిక వ్యవస్థ ఎంతో ఉపయోగకరమైన విభాగాన్ని కోల్పోయినట్లవుతుంది. కాని రెండోవైపు సమాజంలో మరికొందరివద్ద యుద్ధానికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ యుద్ధానికి తగిన వయోపరిమితి, శారీరక శక్తిసామర్థ్యాలు ఉండవు. కనుక ఈ ఇరు వర్గాలవారు కలిసి చేదోడువాదోడుగా పనిచేస్తే సైనికవ్యవస్థ పటిష్ఠంగా తయారవటంతోపాటు అందరికీ సమానంగా పుణ్యం లభిస్తుంది. దైవప్రవక్త (స) మరియు ఆయన అనుచరుల హయాంలో నేటి సైనిక వ్యవస్థ మాదిరిగా యోధులు జీతాలపై సైన్యంలో చేర్చుకోబడేవారు కాదు. ప్రజలు స్వచ్ఛందంగా తమంతట తాము యుద్ధంలో పాల్గొనేవారని గ్రహించాలి. అయితే వ్యవస్థీకృతమైన సైన్యానికి కూడా ఈ హదీసు వర్తిస్తుంది. ప్రజలు సైనిక వ్యవస్థకు, యోధుల కుటుంబాలకు సహాయసహకారాలు అందించడం ద్వారా పుణ్యాన్ని పొందవచ్చు.

١٨٠ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي اللهُ عَنْهُ أَنَّ رسولَ اللهِ ﷺ، بَعَثَ بَعْثاً إلى بَني لَحْيانَ مِنْ هُذَيْلٍ فقالَ: «لِيَنْبَعِثْ مِنْ كُلِّ رَجُلَيْنِ أَحَدُهُما وَالأَجْرُ بَيْنَهُمَا» رواه مسلم.

180. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (స) హుజైల్ తెగ శాఖ అయిన బనూ లహ్‌యాన్ వైపుకు (వారితో యుద్ధం చేయటానికి) ఒక సైనిక పటాలాన్ని పంపారు. ఆ సందర్భంగా ఆయన "ప్రతి ఇద్దరు వ్యక్తుల్లోనూ ఒకడు తప్పకుండా వెళ్ళాలి. పుణ్యం ఇద్దరికీ లభిస్తుంది (యుద్ధానికి

వెళ్ళినవాడికి మరియు అతని ఇంటి బాగోగులు చూసిన వ్యక్తికి కూడా" అని బోధించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు వచ్చిన హదీసులో ప్రస్తావించబడిన విషయమే ఇందులోనూ వివరించబడింది. ప్రజలందరూ యుద్ధంలో పాల్గొనలేరు. అయితే యుద్ధానికి వెళ్ళలేనివారు సైనికుల కుటుంబాలకు భద్రతను కల్పించడం, వారి అవసరాలను తీర్చడం లాంటి పనులుచేసి, తాము కూడా ఇంటిపట్టునవుండి ధర్మయుద్ధ పుణ్యాన్ని జుర్రుకోవచ్చు.

١٨١ ـ وعن ابن عباس رضي الله عنهما: أَنَّ رَسُولَ الله ﷺ لَقِيَ رَكْباً بالرَّوْحَاءِ فقال: «مَنِ الْقَوْمُ؟»، قَالُوا: المُسْلِمُونَ، فَقَالُوا: مَنْ أَنْتَ؟ قال: «رسولُ الله»، فَرَفَعَتْ إِلَيْهِ امْرَأَةٌ صَبِيّاً فَقَالَتْ: أَلِهٰذَا حَجٌّ؟ قال: «نَعَمْ وَلَكِ أَجْرٌ» رواه مسلم.

181. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)కు 'రౌహా' ప్రాంతంలో ప్రయాణీకుల బృందం ఒకటి ఎదురయ్యింది. ఆయన వారితో "ఎవరు మీరు?" అని అడిగారు. దానికి వారు "మేము ముస్లింలము, మీరెవరు?" అని ప్రశ్నించారు. దానికి ఆయన "నేను దైవప్రవక్తను" అని అన్నారు. అది విని ఒక మహిళ తన పిల్లవాడిని ఎత్తుకొని ఆయనకు చూపిస్తూ "ఇతను హజ్ (యాత్ర) చేయవచ్చా?" అని అడిగింది. "అవును చేయవచ్చు. అయితే దాని పుణ్యం నీకు లభిస్తుంది" అని దైవ ప్రవక్త (స) చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని 'హజ్' ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో దైవప్రవక్త (స) నిరాడంబరత వివరించబడింది. ఆయన ఎంత సాదాసీదాగా ఉండేవారంటే, ఆయన తన అనుచరులతోపాటు ఉన్నప్పుడు వారిలో దైవప్రవక్త ఎవరో ప్రజలు కనుక్కోలేకపోయేవారు.

2. పిల్లవాడు తల్లిదండ్రులతోపాటు హజ్ (యాత్ర) చేస్తే దాని పుణ్యం తల్లిదండ్రులకు లభిస్తుంది. ఎందుకంటే ఆ పసివాడిపై ఇంకా హజ్ విధి కాలేదు. కనుక ప్రాజ్ఞత వచ్చిన తరువాత ఆ పిల్లవాడు స్తోమత కలిగినవాడైతే తిరిగి అతను విధిగా హజ్ చేయవలసి ఉంటుంది. బాల్యంలో చేసిన హజ్‌తో సరిపెట్టుకుంటే చాలదు.

١٨٢ - وعَنْ أَبي موسى الأشْعَرِيِّ رضي الله عنه عن النَّبِيِّ ﷺ أَنَّهُ قال: «الخَازِنُ المُسْلِمُ الأمِينُ الَّذِي يُنْفِذُ ما أُمِرَ بِهِ، فَيُعْطِيهِ كامِلاً مُوَفَّراً، طَيِّبَةً بِهِ نَفْسُهُ فَيَدْفَعُهُ إلى الَّذِي أُمِرَ لَهُ بِهِ أَحَدُ المُتَصَدِّقِينَ» متفقٌ عليه.

وفي رواية: «الَّذي يُعْطِي مَا أُمِرَ بِهِ» وضبطُوا «المُتَصَدِّقَيْنِ» بفتح القاف مع كسر النون على التَّثْنِيَةِ، وَعَكْسُهُ عَلى الجَمْعِ وكِلاهُمَا صَحِيحٌ.

182. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారని హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) తెలియజేశారు : నిజాయితీ పరుడయిన ముస్లిం కోశాధికారి తనకు ఆజ్ఞాపించబడిన దానిని అమలు పరుస్తూ, ఎవరికయినా ఏదయినా ఇవ్వమని తనకు ఆదేశమయినప్పుడు సహృదయంతో, సంతోషంతో, ఏమీ తగ్గించకుండా పూర్తిగా ఇస్తూ ఉంటే - అతను కూడా దానధర్మాలు చేసేవారిలో ఒకడిగా పరిగణించబడతాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఎవరికయినా ఏదయినా బాధ్యత అప్పగించబడితే వారు ఆ బాధ్యతను సహృదయంతో నిర్వర్తించాలి. అంతేగాని తమకన్నా ఉచ్ఛస్థితిలో ఉన్నవారిని చూసి అసూయచెందటం, ఆ కోపాన్ని తమ క్రింద పనిచేసే వారిపై ప్రదర్శించటం, అవసరార్థం తమ దగ్గరికి వచ్చినవారిని కసురుకోవటం లాంటి కుచేష్టలకు పాల్పడకూడదు. తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించే వ్యక్తికి ఆ బాధ్యత అప్పగించినవారికి సమానంగా పుణ్యం లభిస్తుంది. ఒక కోశాధికారి తన విధులను సరిగ్గా నిర్వర్తిస్తే అతనికి తనను నియమించిన పై అధికారికి లభించినంత పుణ్యం లభిస్తుంది.

22వ అధ్యాయం

٢٢ ـ بَابٌ فِي النَّصِيحَةِ

శ్రేయోభిలాష

قال تعالى: ﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ﴾ [الحجرات: ١٠]، وقال تعالى إخباراً عن نُوحٍ ﷺ: ﴿وَأَنصَحُ لَكُمْ﴾ [الأعراف: ٦٢]، وعَنْ هُودٍ ﷺ: ﴿وَأَنَا لَكُمْ نَاصِحٌ أَمِينٌ ﴿٦٨﴾﴾ [الأعراف: ٦٨].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు: "విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు" (అల్ హుజురాత్ : 10)

మరోచోట హజ్రత్ నూహ్ - అలైహి - తన జాతి వారితో అన్నమాటను ఈ విధంగా ప్రస్తావించాడు:

"నేను మీ బాగుకోరేవాడిని." (అల్ ఆరాఫ్ : 62)

ఇంకొకచోట హజ్రత్ హూద్ ప్రవక్త పలుకులు గమనించదగినవి: "నేను మీ యొక్క నమ్మదగిన శ్రేయోభిలాషిని." (అల్ ఆరాఫ్ : 68)

وَأَمَّا الأَحَادِيْث

١٨٣ ـ فَالأَوَّلُ: عن أبي رُقَيَّةَ تميم بن أوْسٍ الدَّارِيِّ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ قال: «الدِّينُ النَّصِيحَةُ»، قُلْنَا: لِمَنْ؟ قَالَ: «لله وَلِكِتَابِهِ وَلِرَسُولِهِ وَلأَئِمَّةِ الْمُسْلِمِينَ وَعَامَّتِهِمْ» رواه مسلم.

183. హజ్రత్ అబూ రుఖయ్యా తమీమ్ బిన్ ఔస్ దారీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ధర్మమంటే మంచిని అభిలషించటం" అని అన్నారు. అప్పుడు మేము "(దైవప్రవక్తా!) ఎవరి మంచిని అభిలషించాలి?" అని సందేహపడగా, "అల్లాహ్ మరియు ఆయన గ్రంథం, ఆయన ప్రవక్త, ముస్లిం నేతలు, ఇంకా సామాన్య ముస్లింలందరి విషయం లోనూ మంచిని అభిలషించటమే ధర్మం" అని ఆయన (స) అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు శ్రేయోభిలాష ప్రాధాన్యతను వివరిస్తోంది. ప్రజలందరి బాగు కోరి పనిచేయాలని అంటోంది. దేవుని బాగు కోరడమంటే ఆయనపై అచంచల విశ్వాసాన్ని ప్రకటించి, మిక్కిలి చిత్తశుద్ధితో, భక్తిప్రపత్తులతో ఆయన్ని ఆరాధించడం అని అర్థం. దైవగ్రంథ హితం కోరడమంటే, మనస్ఫూర్తిగా దానిని ధృవీకరించాలి. దాని పారాయణాన్ని నిత్యకృత్యంగా చేసుకోవాలి. దాంట్లో మార్పులూ, చేర్పులూ చేయకుండా దాని ఆదేశాలను యథాతథంగా పాటించాలన్నమాట! ఆ తరువాత దైవప్రవక్త బాగు కోరడమంటే, ఆయన ప్రవక్త చెప్పిన విషయాన్ని ధృవీకరిస్తూ, ఆయనకు విధేయత చూపాలి. ఆయన సంప్రదాయాలను హెచ్చు తగ్గులు లేకుండా పాటించాలి. ముస్లిం నేతల హితం కోరడమంటే, సత్యం విషయంలో వారిని సమర్థించాలి. షరీఅత్‌కు విరుద్ధమైన ఆదేశాలు ఇవ్వనంతవరకూ వారికి విధేయత కనబరుస్తూ ఉండాలి. వారు పెడదారులు తొక్కినప్పుడు సన్మార్గం గురించి వారికి బోధించాలేగాని వారికి ఎదురు తిరగడం, తిరుగుబాటు ధోరణుల్ని అనుసరించటం మంచిపద్ధతి కాదు. ఒకవేళ వారు బహిరంగంగానే దైవధిక్కారానికి పాల్పడితే అలాంటి సమయంలో వారిని గద్దెదింపడం ముస్లిం ప్రజల కర్తవ్యం అవుతుంది. ఇక సామాన్య ముస్లిం ప్రజానీకం యొక్క బాగుకోరడమంటే, ఇహలోక జీవితంలో వారి ఆచరణల సంస్కరణకోసం, పరలోకంలో వారి సాఫల్యం కోసం పాటుపడటం, ప్రజల్ని సరైన మార్గంలో నడిపించడం, మంచిని గురించి ఆదేశిస్తూ, చెడుపనుల నుంచి వారించటమని అర్థం.

١٨٤ ـ الثَّاني: عَنْ جَرِيرِ بْنِ عبد الله رضي الله عنه قال: بَايَعْتُ رَسولَ الله ﷺ عَلى إِقَامِ الصَّلاةِ، وإِيتَاءِ الزَّكَاةِ، وَالنُّصْحِ لِكُلِّ مُسْلِمٍ. متفقٌ عليه.

184. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : నేను నమాజును స్థాపిస్తానని, జకాత్ (విధిదానం) చెల్లిస్తానని ఇంకా ముస్లింలందరి శ్రేయాన్ని కోరుకుంటానని దైవప్రవక్త (సల్లం) ముందు 'బైత్' (ప్రతిజ్ఞ) చేశాను.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం, ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ప్రజలు ఒండొకరి మంచిని కోరుకోవాలని ఈ హదీసు చెబుతోంది. దైవప్రవక్త (సల్లం) నమాజ్, జకాత్ లాంటి విధులతోపాటు ప్రజాశ్రేయాన్ని కాంక్షించే విషయంలోనూ తన అనుచరుల నుండి 'బైత్' (ప్రమాణం) తీసుకునేవారంటే ఇస్లాంలో శ్రేయోభిలాషకు ఉన్న స్థానం ఏమిటో అర్థమవుతోంది.

١٨٥ ـ الثَّالِثُ: عَن أَنَس رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ» متفق عليه.

185. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు: "తన కోసం యిష్టపడేదే తన సోదరునికోసం కూడా యిష్టపడనంతవరకూ మీలో ఎవరూ (నిజమైన) విశ్వాసి కాజాలరు." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాల్లో ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా ముస్లింలు పరస్పరం మంచిని కోరుకోవాలని నొక్కి వక్కాణిస్తోంది. దీనిపై ప్రజలు నిక్కచ్చిగా అమలుచేస్తే నేడు సమాజంలో పేరుకుపోయిన అవినీతి, లంచగొండితనం, దగా, మోసం, కుట్రల జాడ్యాన్ని దూరం చేయటం ఏమంత కష్టం కాదు. ఇస్లాం ధర్మం ఇలాంటి అమూల్యమైన నైతిక సూత్రాలెన్నో బోధించింది. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే మంచిని పెంచడానికి, చెడులను నిర్మూలించడానికి నియుక్తమైన ముస్లిం సమాజం సైతం నేడు పరిస్థితుల ఇంద్రజాలానికి మోసపోయి విశిష్టమైన, విలక్షణమైన ఇస్లామీయ నైతిక సూత్రాలను విస్మరించి కూర్చుంది. ఫలితంగా ఎన్నో వైఫల్యాలను చవిచూస్తోంది. దారితప్పిన జ్యోతికరునికి వెలుతురు కూడా అరువై పోయినట్లయింది నేటి ముస్లిం సమాజ పరిస్థితి!

23వ అధ్యాయం

٢٣ - بَابٌ فِي الأَمْرِ بِالْمَعْرُوفِ وَالنَّهْيِ عَنِ الْمُنكَرِ

మంచిని గురించి ఆదేశించడం, చెడు నుంచి ఆపడం

قال اللهُ تعالى: ﴿ وَلْتَكُن مِّنكُمْ أُمَّةٌ يَدْعُونَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٠٤﴾ ﴾ [آل عمران: ١٠٤]، وقال تعالى: ﴿ كُنتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنكَرِ ﴾ [آل عمران: ١١٠]، وقال تعالى: ﴿ خُذِ الْعَفْوَ وَأْمُرْ بِالْعُرْفِ وَأَعْرِضْ عَنِ الْجَاهِلِينَ ﴿١٩٩﴾ ﴾ [الأعراف: ١٩٩]، وقال تعالى: ﴿ وَالْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَاتُ بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ يَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنكَرِ ﴾ [التوبة: ٧١]، وقال تعالى: ﴿ لُعِنَ الَّذِينَ كَفَرُوا مِن بَنِي إِسْرَائِيلَ عَلَىٰ لِسَانِ

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "మీలో మంచివైపుకు పిలిచేవారూ, మేలు చెయ్యండి అని ఆజ్ఞాపించేవారూ, చెడునుండి వారించే వారూ కొందరు తప్పకుండా ఉండాలి. ఈ పని చేసేవారే సాఫల్యం పొందుతారు."

(ఆలి ఇమ్రాన్ : 104)

ఇంకొక చోట ఆయన ఇలా సెలవిచ్చాడు : "ఇక నుండి ప్రపంచంలో మానవులకు మార్గం చూపటంకోసం, వారి సంస్కరణకోసం రంగం లోకి తీసుకురాబడిన ఉత్తమ సమాజం మీరే. మీరు మంచిని చెయ్యండి అని ఆజ్ఞాపిస్తారు. చెడునుండి ఆపుతారు."

(ఆలి ఇమ్రాన్ : 110)

మరొకచోట ఇలా సెలవిచ్చాడు : "ప్రవక్తా! మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని ప్రబోధించు, మూర్ఖులతో వాదానికి దిగకు."

(అల్ ఆరాఫ్: 199)

వేరొకచోట ఇలా అన్నాడు: "విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలూ, వారందరూ ఒకరికొకరు సహచరులు, వారు మేలు చెయ్యండి అని ఆజ్ఞాపిస్తారు. చెడునుంచి వారిస్తారు."

(అత్ తౌబా : 71)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : "ఇస్రాయీలు సంతతి వారిలో అవిశ్వాసమార్గం అవలంబించిన వారిని దావూద్ నోట, మర్యమ్ కుమా

دَاوُدَ وَعِيسَى ابْنِ مَرْيَمَ ذَلِكَ بِمَا عَصَوا وَّكَانُوا يَعْتَدُونَ ﴿٧٨﴾ كَانُوا لَا يَتَنَاهَوْنَ عَن مُّنكَرٍ فَعَلُوهُ لَبِئْسَ مَا كَانُوا يَفْعَلُونَ ﴾ [المائدة: ٧٨، ٧٩]، وقال تعالى: ﴿ وَقُلِ الْحَقُّ مِن رَّبِّكُمْ فَمَن شَاءَ فَلْيُؤْمِن وَمَن شَاءَ فَلْيَكْفُرْ ﴾ [الكهف: ٢٩]، وقال تعالى: ﴿ فَاصْدَعْ بِمَا تُؤْمَرُ ﴾ [الحجر: ٩٤]، وقال تعالى: ﴿ أَنجَيْنَا الَّذِينَ يَنْهَوْنَ عَنِ السُّوءِ وَأَخَذْنَا الَّذِينَ ظَلَمُوا بِعَذَابٍ بَئِيسٍ بِمَا كَانُوا يَفْسُقُونَ ﴾ [الأعراف: ١٦٥] وَالآياتُ في الباب كَثِيرَةٌ معلومَةٌ.

రుడైన మసీహ్ నోట శపించటం జరిగింది. ఎందుకంటే వారు అవిధేయులయ్యారు. అత్యాచారాలు చేయసాగారు. చెడుపనులు చెయ్యకుండా ఒకరినొకరు నిరోధించడం మానివేశారు. వారు అవలంబించిన మార్గం చాలా చెడ్డది." (అల్ మాయిద : 78 - 79)

ఆయన ఇంకా ఇలా అన్నాడు : (ప్రవక్తా! స్పష్టంగా ఇలా) ప్రకటించు, "ఇది సత్యం, మీ ప్రభువు నుండి వచ్చింది. ఇష్టమైనవారు దానిని స్వీకరించనూవచ్చు, ఇష్టంలేని వారు దానిని తిరస్కరించనూవచ్చు." (అల్ కహఫ్ : 29)

ఇంకా ఇలా అన్నాడు : "ప్రవక్తా! నీకు ఆజ్ఞాపించబడుతూ ఉండిన విషయాన్ని బహిరంగంగా ఎలుగెత్తి చాటు." (అల్ హిజ్ర్ : 94)

ఇంకా ఇలా అన్నాడు : "చెడునుండి ప్రజలను వారించే వారిని మేము రక్షించాము. దుర్మార్గులైన ఇతరులందరినీ వారి అవిధేయతల కారణంగా కఠినశిక్షకు గురిచేశాము." (అల్ ఆరాఫ్ : 165)

ఈ అధ్యాయం క్రింద సుప్రసిద్ధమైన దివ్య ఖుర్ఆన్ సూక్తులు చాలా ఉన్నాయి. ఇక ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు క్రింద పేర్కొనబడ్డాయి.

وَأَمَّا الأَحاديثُ:

١٨٦ ـ فالأَوَّلُ: عن أبي سعيدٍ الخُدْرِيِّ رضيَ الله عنه قالَ: سَمِعْتُ

186. దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తెలియజేశారు : "మీలో ఎవరైనా చెడు జరుగుతుండటం

رسُولَ الله ﷺ يَقُولُ: «مَنْ رَأَى مُنْكَراً فَلْيُغَيِّرْهُ بِيَدِهِ، فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِلِسَانِهِ، فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِقَلْبِهِ وَذَلِكَ أَضْعَفُ الإِيمانِ» رواه مسلم.

చూస్తే (ముందు) దాన్ని చేత్తో ఆపటానికి ప్రయత్నించాలి. అంతశక్తి లేకపోతే నోటితోనైనా దాన్ని వారించాలి. అదీ చేయలేకపోతే (కనీసం) మనసులోనైనా దానిని చెడుగా భావించాలి. ఇది విశ్వాసపు అతి బలహీన స్థాయి."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో చూడటమంటే తెలునుకోవడమని భావం. సమాజంలో తప్పు జరుగుతుందని తెలిస్తే చాలు దానిని మనం మన కళ్ళతో చూసినా చూడకపోయినా వెంటనే దానిని నిలువరించటానికి ప్రయత్నించాలి. అన్యాయానికి ఆదిలోనే అడ్డుకట్ట వేయాలి. సమాజాన్ని నైతికపు రుగ్మతలనుండి కాపాడాలని ముస్లింలకు ఇందులో తాకీదు చేయబడింది. ముస్లింలు ఈ హదీసును ఆచరిస్తూ, నిర్భయంగా, నిస్వార్థంగా - మంచిని పెంపొందించే, చెడుని నిర్మూలించే బాధ్యతను నిర్వర్తించినంతకాలం ముస్లిం సమాజం ఎన్నో నైతికపు రుగ్మతలు, దురాగతాల నుండి సురక్షితంగా ఉండగలిగింది. కాని ముస్లింలు ఈ బాధ్యతను విస్మరించినప్పుడు వారి సమాజం కూడా దురాగతాల ఊబిలో కూరుకుపోయింది. నేడు సత్య ధర్మ ధ్వజవాహకులు మళ్ళీ మేల్కొని ఈ దురాగతాలకు అడ్డుకట్ట వేయాలి.

١٨٧ ـ الثاني: عنِ ابن مسْعُودٍ رضي الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «مَا مِنْ نَبِيٍّ بَعَثَهُ الله في أُمَّةٍ قَبْلي إلَّا كان لَه مِنْ أُمَّتِهِ حَوارِيُّون وَأصْحابٌ يَأخُذُون بِسُنَّتِهِ ويَقْتَدُون بِأمْرِهِ، ثُمَّ إنها تخْلُفُ مِنْ بَعْدِهِمْ خُلُوفٌ يقُولُون مَا لَا يَفْعَلُونَ، وَيَفْعَلُونَ مَا لا يُؤْمَرُون، فَمَنْ جَاهَدَهُم

187. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నాకు పూర్వం పంప బడిన ప్రతి ప్రవక్తకూ, అతని సమాజంలో అతనికి కొంతమంది అనుచరులూ, సహచరులూ ఉండేవారు. వారు ఆ ప్రవక్త సంప్రదాయాన్ని ఆచరించేవారు. ఆయన ఆజ్ఞానుసారం నడుచుకునే వారు. ఆ తరువాత (కాలక్రమంలో ప్రవక్తల సమాజాల్లో) కొందరు అసమ

بِيَدِهِ فَهُو مُؤْمِنٌ، ومَنْ جَاهَدَهُمْ بِقَلْبِهِ فَهُو مُؤْمِنٌ، ومَنْ جَاهَدَهُمْ بِلِسَانِهِ فَهُو مُؤْمِنٌ، وليس وراء ذلك مِن الإيمانِ حَبَّةُ خَرْدَلٍ» رواه مسلم.

ర్థులు పుడతారు. వీళ్ళు (ఎలాంటి వారంటే) స్వయంగా ఆచరించకుండా (ప్రజలకు నీతులు) బోధిస్తుంటారు. తమకు ఆదేశించబడని పనులు చేస్తూ ఉంటారు. కనుక ఎవడైతే ఇలాంటి వారికి వ్యతిరేకంగా చేత్తో పోరాడతాడో అతను విశ్వాసి. మనసు (నిరసన భావం)తో పోరాడినవాడూ విశ్వాసియే. వాక్ (పటిమ)తో పోరాడినవాడు కూడా విశ్వాసియే. ఇక ఈమాన్ (విశ్వాసం)లో దీనికన్నా ఆవగింజంత కూడా తక్కువ స్థాయి లేదు." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాసప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి ముస్లిం తన శక్తిమేరకు సమాజంలో పాడసూపే చెడులను నిర్మూలించడానికి తప్పనిసరిగా కృషిచేయాలని ఈ హదీసు ఉపదేశిస్తోంది. పైగా దానికోసం అతను చేసే కృషి అతని విశ్వాసానికి ప్రమాణమని కూడా చెబుతోంది. ఒక ముస్లిం సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకుంటున్నాడంటే లేదా కనీసం మనసులోనైనా దాన్ని చెడుగా భావిస్తున్నాడంటే అది అతని విశ్వాసానికి (ఈమాన్‌కు) నిదర్శనం. కాని ఒకవేళ ముస్లిం అయిన వ్యక్తి కనీసం మనసులోనైనా చెడుని చెడుగా భావించట్లేదంటే ఇక అతను విశ్వాసపు అత్యంత బలహీనస్థాయి కంటే కూడా దిగజారిపోయాడని అర్థం చేసుకోవాలి.

١٨٨ - الثالثُ: عن أبي الوليدِ عُبَادَةَ بنِ الصَّامِتِ رضي الله عنه قال: بَايَعْنَا رسولَ الله ﷺ عَلى السَّمْعِ وَالطَّاعَةِ في العُسْرِ وَاليُسْرِ وَالمَنْشَطِ وَالمَكْرَهِ، وَعَلى أثَرَةٍ عَلَيْنَا، وَعَلى أنْ لَا نُنَازِعَ الأمرَ أهْلَهُ إلَّا

188. హజ్రత్ అబుల్ వలీద్ ఉబాదా బిన్ సామిత్ (రజి) కథనం : "కలిమిలోనూ లేమిలోనూ, ఇష్టంవున్నా లేకపోయినా, పరులకు మాపై ప్రాధాన్యత నిచ్చి, ఎట్టిపరిస్థితుల్లోనైనా సరే (పాలకుల) ఆజ్ఞలను శిరసావహిస్తామని, వారికి విధేయత కనబరుస్తామనీ, (పాలకులు) బహిరంగంగా దైవధిక్కారానికి

أَنْ تَرَوْا كُفْراً بَوَاحاً عِنْدَكُمْ مِنَ اللهِ تَعَالَى فِيهِ بُرْهَانٌ، وَعَلَى أَنْ نَقُولَ بِالْحَقِّ أَيْنَمَا كُنَّا لَا نَخَافُ فِي اللهِ لَوْمَةَ لَائِمٍ. متفقٌ عليه.

పాల్పడినప్పుడు మా దగ్గర దేవుని తరపు నుండి దానికి సంబంధించిన స్పష్టమైన నిదర్శనమేదైనా ఉంటే తప్ప పరిపాలనా వ్యవహారాల్లో పాలకులతో తగవులాడ బోమనీ, ఇంకా మేమెక్కడున్నా సత్యమే పలుకుతామని, దేవుని (ధర్మం) విషయంలో ఏ దెప్పిపొడిచేవాడి దెప్పనూ లెక్కచేయబోము అనీ మేము దైవప్రవక్త (సల్లం) చేతిమీద ప్రమాణం చేశాము." *(బుఖారీ - ముస్లిం)*

«المَنْشَط والمَكْره» بِفَتْحِ مِيمِيهما، أَيْ: في السَّهْلِ والصَّعْبِ. و«الأَثَرَة»: الاخْتِصاصُ بالمُشْتَرَكِ وقد سَبَقَ بَيَانُها. «بَوَاحاً»: بِفَتْحِ الْبَاءِ الْمُوَحَّدَة بَعْدَهَا وَاوٌ ثُمَّ أَلِفٌ ثُمَّ حَاءٌ مُهْمَلَةٌ: أي ظاهِراً لَا يَحْتَمِلُ تَأْوِيلاً.

'మన్‌షత్' మరియు మక్రహ్ అంటే కష్టసుఖాలు. 'అల్ అస్‌రహ్' అంటే ఉమ్మడి భాగస్వామ్య వస్తువులకు తానొక్కడే యజమాని అయికూర్చోవటం లేదా కొంతమందికి ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వటం. దీని ప్రస్తావన ఇంతకు ముందు కూడా వచ్చింది. 'బవ్వాహన్' అంటే బహిరంగంగా, స్పష్టంగా, ఎలాంటి వక్రభాష్యాలకూ తావు లేకుండా అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణంలోనూ, అధికారాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ముస్లిం పాలకులు నిరంకుశులు, పాపాత్ములైనా సరే వారు ధర్మ విరుద్ధమైన ఆదేశాలు ఇవ్వనంతవరకూ ప్రజలు వారికి విధేయత చూపాల్సిందే. ధర్మవిరుద్ధమైన విషయాల్లో మాత్రం వారికి విధేయత చూపనవసరం లేదు. అదేవిధంగా పాలకులు బహిరంగంగా దైవధిక్కారానికి, ధర్మ వ్యతిరేక కార్యకలాపాలకు ఒడిగడితే తప్ప వారిపై తిరుగుబాటు చేయకూడదు. ఎందుకంటే చీటికీ మాటికీ తిరుగుబాటు ధోరణుల్ని అవలంబించడం వల్ల రాజ్యం ఆర్థికంగా, సైనికంగా క్షీణించి, రాజ్య సమగ్రతకు, భద్రతకు ముప్పు వాటిల్లుతుంది.

2. ప్రపంచంలో ఎక్కడున్నా, ఏ స్థితిలోవున్నా సరే సత్యాన్నే ప్రకటించాలి. ధర్మాదేశాలను తప్పకుండా పాటించాలి. లోకం ఏమంటుందోనన్న భయం అక్కర్లేదు.

١٨٩ ـ الرَّابع: عن النُّعمانِ بنِ بَشيرٍ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «مَثَلُ القَائمِ في حُدودِ اللهِ، وَالْوَاقعِ فيها كَمَثَلِ قَومٍ اسْتَهَمُوا عَلى سَفِينَةٍ، فَصَارَ بَعْضُهُمْ أَعْلاهَا وبَعْضُهُمْ أَسْفَلَهَا، وَكانَ الَّذِينَ في أَسْفَلِهَا إِذَا اسْتَقَوْا مِنَ الماءِ مَرُّوا عَلى مَنْ فَوْقَهُمْ فَقَالُوا: لَوْ أَنَّا خَرَقْنَا في نَصِيبِنا خَرْقاً وَلَمْ نُؤْذِ مَنْ فَوْقَنَا، فَإِنْ تَرَكُوهُمْ وَمَا أَرَادُوا هَلَكُوا جَمِيعاً، وإِنْ أَخَذُوا عَلى أَيْدِيهِمْ نجَوْا ونجَوْا جَمِيعاً» رواه البخاري. «القَائمُ في حُدُودِ الله تَعالى» مَعْنَاهُ: المُنْكِرُ لَهَا، القَائمُ في دفْعِهَا وإِزالَتِهَا، والمُرادُ بِالحُدُودِ: مَا نَهَى اللهُ عَنْهُ. «اسْتَهَمُوا»: اقْتَرَعُوا.

189. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : దేవుని హద్దులకు లోబడి నడుచుకునేవారు మరియు వాటిని అతిక్రమించేవారి ఉదాహరణ ఎలాగుందంటే, కొంతమంది (ఒక నావలో ప్రయాణించడానికి అందులోని పై మరియు క్రింది భాగాల కోసం) చీటీ వేశారు. దాని ప్రకారం కొంతమంది పైభాగంలో కూర్చున్నారు. మరికొంత మంది క్రింది భాగంలో కూర్చున్నారు. (నావ సముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు) క్రిందివారికి నీళ్ళు అవసరమైతే వాళ్ళు పైకెళ్ళి పైన కూర్చొని ఉన్న వారిగుండా వెళ్ళవలసివచ్చేది. (ఇది పైనున్న వారికి ఇబ్బందికరంగా అనిపించేది). అప్పుడు క్రిందివాళ్ళు "మనం మన క్రింది భాగంలో రంధ్రం చేసుకొని (నీళ్ళు తోడుకుంటే) పైనున్న వాళ్ళకు ఇబ్బంది కల్గకుండా ఉంటుంది కదా!" అని అనుకున్నారు. అలాంటి సమయంలో పైనున్నవాళ్ళు క్రిందివాళ్ళను వారు తలపెట్టిన పని నుంచి వారించక పోతే అందరూ (మునిగి) చనిపోతారు. అదే వారిని అలా చేయకుండా చేత్తో ఆపితే తామూ మరియు వారందరూ కూడా బతికిబయటపడతారు. *(బుఖారీ)*

దేవుని హద్దుల్ని నెలకొల్పేవాడంటే ఆయన వారించిన విషయాలకు దూరంగా మసలుకునేవాడు. వాటిని రూపుమాపటానికి ప్రయత్నించేవాడని భావం. 'ఇస్తహమూ' అంటే వారు చీటీ వేశారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని 'భాగస్వామ్య' ప్రకరణంలోనూ, 'సాక్ష్యాల' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

సమాజంలో ప్రజలు తప్పుచేస్తే దాని దుష్పరిణామాలు కేవలం తప్పు చేసేవారికే పరిమితం కావు, క్రమంగా అవి సమాజాన్నంతటినీ కలుషితం చేస్తాయి. కనుక సమాజాన్ని వినాశం నుండి కాపాడాలంటే తప్పకుండా నేరస్తుల్ని, తప్పు చేసేవారిని చెయ్యిపట్టి ఆపాలి. లేకపోతే యావత్తు సమాజంపై దైవశిక్ష విరుచుకుపడే ఆస్కారముంది.

١٩٠ - الخامِسُ: عَنْ أُمِّ المُؤْمِنِين أُمِّ سَلَمَـة هِنْـدِ بنـتِ أَبـي أُمَيَّـةَ حُـذيفَـةَ رضي الله عنها عن النبيِّ ﷺ أنه قال: «إِنَّهُ يُسْتَعْمَلُ عَلَيْكُمْ أُمَرَاءُ فَتَعْرِفُونَ وَتُنْكِرُونَ فَمَنْ كَرِهَ فَقَدْ بَرِىءَ، وَمَنْ أَنْكَرَ فَقَدْ سَلِمَ، ولٰكِنْ مَنْ رَضِيَ وَتَابَعَ» قالوا: يَا رَسُولَ

190. విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ ఉమ్మె సలమా హింద్ బిన్తె అబూ ఉమయ్యా హుజైఫా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (నా తదనంతరం) త్వరలోనే మీపై కొంతమంది పరిపాలకుల నియామకం జరుగు తుంది. వారి కొన్ని పనుల్ని మీరు పొగుడుతారు మరికొన్నింటిని తెగుడుతారు. అయితే (అప్పుడు మీలో) ఎవరైతే (వారి చెడుపనుల్ని) చెడుగా భావించాడో అతను ముక్తి పొందుతాడు. ఇంకా (వారి దౌష్ట్యాలను) ఖండించిన వాడు కూడా రక్షించబడతాడు. కాని (వారి విధానాలకు) రాజీపడి వారిని అనుసరించినవాడు మాత్రం (నాశనమైపోతాడు).

الله! أَلَا نُقَاتِلُهُمْ؟ قَالَ: «لَا مَا أَقَامُوا فِيكُمُ الصَّلَاةَ» رواه مسلم.

ఇది విని సహచరులు, "దైవప్రవక్తా! మరి మేము అలాంటి నాయకులపై యుద్ధం చేయకూడదా?" అని అడగ్గా, దానికి ఆయన "చేయకూడదు, వారు మీ మధ్య నమాజు స్థాపిస్తున్నవారుగా ఉన్నంతకాలం (మీరు వారిపై యుద్ధం చేయకూడదు)" అని సమాధాన మిచ్చారు. *(ముస్లిం)*

مَعْنَاهُ: مَنْ كَرِهَ بِقَلْبِهِ وَلَمْ يَسْتَطِعْ إِنْكَاراً بِيَدٍ وَلَا لِسَانٍ فَقَدْ بَرِيءَ مِنَ الإِثْمِ، وَأَدَّى وَظِيفَتَهُ، وَمَنْ أَنْكَرَ بِحَسَبِ طَاقَتِهِ فَقَدْ سَلِمَ مِنْ هٰذِهِ المَعْصِيَةِ، وَمَنْ رَضِيَ بِفِعْلِهِمْ وَتَابَعَهُمْ، فَهُوَ العَاصِي.

ఈ హదీసు భావం ఏమిటంటే, చేత్తోగాని లేక నోటితోగాని అధికారుల ఆగడాలను నిలువరించే శక్తిలేకపోవటం చేత మనసులో వాటిని చెడుగా భావించిన వాడు ఆ చెడునుండి బతికిపోయాడు. తనపై వున్న బాధ్యతను నిర్వర్తించాడు. అలాగే శక్తిమేరకు వాటిని ఖండించిన వాడు కూడా ఆ పాపం నుండి బయట పడ్డాడు. కాని వారి పనులకు తన ఆమో దాన్ని తెలుపుతూ, వారిని అనుసరించిన వాడు మాత్రం పాపాత్ముడయిపోయాడు.

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ముస్లిం అధికారులు, ప్రభుత్వాధినేతలు నమాజును స్థాపించినంతకాలం ప్రజలు వారికి విధేయత చూపాలన్న విషయంలోని మర్మం ఏమిటంటే, ఇస్లాంకు - దైవధిక్కారానికి మధ్య నమాజే విచక్షణా రేఖ.

2. శక్తి ఉంటే పరిపాలకుల ఆగడాలను అడ్డుకోవాలి. లేకపోతే కనీసం మనసులోనయినా వాటిని నిరసించాలి. అంతేగాని అన్యాయం, దుర్మార్గం విషయంలో వారితో చేతులు కలపకూడదు. పరిపాలకుల దురాగతాలను సమర్థించడం కూడా ఘోరపాపమే. దీనిప్రకారం చూస్తే ఈ రోజుల్లో నీతిమాలిన రాజకీయ పార్టీల్లో చేరడం ఒకవిధంగా ధర్మవ్యతిరేక కార్యక్రమాల్లో

పాలుపంచుకోవడంతో సమానం. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ అధిష్టానం చేసే ప్రతి మంచిపనికీ, చెడుపనికీ పార్టీ కార్యకర్తలు కూడా తలూపవలసి ఉంటుంది. వారి అడుగులకు మడుగులొత్తాల్సి ఉంటుంది. అందుకు ఇస్లాం ధర్మం ఎన్నటికీ అనుమతించదు.

١٩١ ـ السَّادِسُ: عَن أُمِّ الْمُؤْمِنِينَ أُمِّ الْحَكَمِ زَيْنَبَ بِنْتِ جَحْشٍ رضي الله عنها أَنَّ النَّبِيَّ ﷺ دَخَلَ عَلَيْهَا فَزِعاً يَقُولُ: «لا إِلٰهَ إِلَّا اللهُ، وَيْلٌ لِلْعَرَبِ مِنْ شَرٍّ قَدِ اقْتَرَبَ، فُتِحَ الْيَوْمَ مِن رَدْم يَأْجُوجَ وَمَأْجُوجَ مِثْلُ هٰذِهِ» وَحَلَّقَ بِأُصْبُعَيْهِ الإِبْهَام وَالَّتِي تَلِيهَا. فَقُلْتُ: يَا رسولَ الله! أَنَهْلِكُ وَفِينَا الصَّالِحُونَ؟ قال: «نَعَمْ إِذَا كَثُرَ الْخَبَثُ» متفقٌ عليه.

191. విశ్వాసుల మాతృమూర్తి ఉమ్ముల్ హకమ్ జైనబ్ బిన్తె జహష్ (రజి. అన్హా) కథనం ప్రకారం (ఒకరోజు) దైవప్రవక్త (సల్లం) కంగారుపడుతూ ఆమె ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ఆయన నోట ఈ పలుకులు వెలువడ్డాయి - "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దైవం లేదు. అరబ్బులు నాశనమయిపోయే విపత్తు దగ్గరకొచ్చింది. ఈ రోజు యాజూజ్, మాజూజ్‌ల గోడ ఇంత తెరువబడింది." (ఆయన తన రెండు వ్రేళ్ళను బొటన వ్రేలిని, దానిప్రక్కనున్న వ్రేలితో కలుపుతూ వలయంలా చేసి చూపించారు). దానికి "ఏమిటి దైవప్రవక్తా! మనమంతా నాశనమయిపోతామా? (అప్పుడు) మనలో మంచివారు కూడా ఉంటారుగా!" అని నేను (జైనబ్‌ని) సందేహపడగా, "అవును, చెడు సర్వసామాన్యం అయిపోయినప్పుడు (మంచివాళ్ళు కూడా చెడ్డవాళ్ళతోపాటు దైవ శిక్షకు గురౌతారు)" అని అన్నారు దైవప్రవక్త (స). *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణంలోనూ, ఉపద్రవాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ఉపద్రవాల ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దేవుని అవిధేయత, షరీఅత్ ఆజ్ఞల ఉల్లంఘన వంటి చెడుగుల గురించి చెప్పబడింది. సమాజంలో చెడు సర్వసామాన్యమైపోయినప్పుడు, అందులో కొంతమంది సజ్జనులున్నప్పటికీ యావత్తు సమాజంపై దైవశిక్ష విరుచుకుపడవచ్చు. అయితే ఆ కొద్దిమంది సజ్జనులు మంచిని గురించి ప్రబోధించే, చెడుని నిరోధించే తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి ఉంటే పరలోకంలో వారిని పాపాత్ముల నుండి వేరు చేయటం జరుగుతుంది. ఇంకా ఈ హదీసు చెడును, దేవుని అవిధేయత వంటి పాపాలను ఖండించాలని ప్రబోధిస్తోంది.

١٩٢ ـ السَّابِعُ: عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «إِيَّاكُمْ وَالْجُلُوسَ في الطُّرُقَاتِ» فَقَالُوا: يَا رَسولَ الله! مَا لَنَا مِنْ مَجَالِسِنَا بُدٌّ؛ نَتَحَدَّثُ فِيهَا! فقال رسول الله ﷺ: «فَإِذَا أَبَيْتُمْ إِلَّا الْمَجْلِسَ فَأَعْطُوا الطَّرِيقَ حَقَّهُ» قالوا: وَمَا حَقُّ الطَّرِيقِ يَا رسولَ الله؟! قال: «غَضُّ الْبَصَرِ، وَكَفُّ الأَذَى، وَرَدُّ السَّلام، وَالأَمْرُ بِالْمَعْرُوفِ، وَالنَّهْيُ عَنِ الْمُنْكَرِ» متفقٌ عليه.

192. హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "మీరు (జనులు నడిచే) దారుల్లో కూర్చోకండి" అని ఆదేశించారు. అప్పుడు సహచరులు, "దైవప్రవక్తా! దారుల్లో కూర్చోవటం తప్ప మాకు వేరే దిక్కులేదు. మేము అక్కడ కూర్చొని (చాలా ముఖ్యమైన) మాటలు మాట్లాడుకుంటాము" అని విన్నవించుకోగా, "సరే (దారుల్లో) కూర్చోవటం తప్పదనుకుంటే మరి మీరు దారి హక్కును నెరవేర్చండి" అని అన్నారు. అది విని సహచరులు మళ్ళీ, "ఈ దారి హక్కు ఏమిటి దైవప్రవక్తా!?" అని ప్రశ్నించగా, "చూపులు క్రిందికి వాల్చి ఉంచడం, బాధాకరమైన వస్తువులను దారినుండి తొలగించడం (లేదా ఎవరికీ తమ వల్ల ఇబ్బంది కల్గకుండా జాగ్రత్త పడటం), సలాంకు జవాబు పలకటం, మంచిని గురించి ప్రబోధించడం, చెడు నుంచి వారించడం (ఇదే దాని హక్కు)"

అని ఆయన బదులిచ్చారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'అత్యాచారాల' ప్రకరణంలోనూ, అనుమతి తీసుకునే ప్రకరణంలోనూ; ఇంకా సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

జనులు నడిచే రోడ్లపై, కాలిబాటలపై కూర్చొని మాట్లాడు కోవడం ధర్మసమ్మతం కాదని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. దీనివల్ల వచ్చేపోయే జనులకు, ముఖ్యంగా స్త్రీలకు ఇబ్బంది కలగవచ్చు. రోడ్లపై కూర్చొని మాట్లాడుకోవటమే ధర్మసమ్మతం కానప్పుడు వేలమంది జనాలకు ఇబ్బంది కలిగేవిధంగా నడి రోడ్డుపైనే బహిరంగ సభలు నిర్వహించడం, సమావేశాలు జరపటం, వివాహాది వేడుకల సందర్భంగా రోడ్లను మూసి ట్రాఫిక్ సమస్యలను సృష్టించడం ఎలా ధర్మసమ్మతం అవుతుంది? దురదృష్టవశాత్తు ఈ సమస్య మన దేశంలో మరీ ఎక్కువగా ఉండటం శోచనీయం.

2. అయితే అనివార్య పరిస్థితుల్లో మాత్రం పైన హదీసులో పేర్కొనబడిన నియమనిబంధనల ననుసరించి రోడ్లపై సమావేశాలు జరుపుకోవటం ధర్మసమ్మతం అవుతుంది. దీనికి సంబంధించిన మరికొన్ని నియమాలు ఇతర హదీసుల్లో పేర్కొనబడ్డాయి. ఉదా: మంచిమాటలు మాట్లాడుకోవడం, ఎవరైనా ఎక్కువ బరువును మోసుకెళుతూ కనబడితే అతనికి సాయం చేయడం, ప్రమాదాలకు గురైన బాధితులను ఆదుకోవడం, దారి తెలియనివారికి దారి చూపించటం, బజారులో నడుస్తున్న వ్యక్తి తుమ్మి 'అల్‌హమ్దులిల్లాహ్' అని అంటే దానికి సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' అని పలకడం మొదలగునవి.

١٩٣ ـ الثَّامِنُ: عن ابنِ عباسٍ رضي الله عنهما أن رسولَ الله ﷺ رَأى خَاتَماً مِنْ ذَهَبٍ في يَدِ رَجُلٍ، فَنَزَعَهُ فَطَرَحَهُ وَقَالَ: «يَعْمِدُ أَحَدُكُمْ إِلَى جَمْرَةٍ

193. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒక వ్యక్తి చేతికి బంగారపు ఉంగరం ఉండటం చూశారు. ఆయన దాన్ని (ఆ వ్యక్తి చేతినుండి) లాక్కొని పారేశారు. ఆ తరువాత (ప్రజలను) "మీలో ఎవరికైనా నరకజ్వాల (కు గురి) కావాలనుకుంటే దీనిని చేతికి తొడగవచ్చు" అని హెచ్చ రించి వెళ్ళిపోయారు. ఆయన వెళ్ళిన

مِنْ نَارٍ فَيَجْعَلُها في يَدِهِ!» فَقِيلَ لِلرَّجُلِ بَعْدَ مَا ذَهَبَ رسولُ الله ﷺ خُذْ خَاتَمَكَ؛ انْتَفِعْ بِهِ. قَالَ: لا وَاللهِ! لا آخُذُهُ أَبَداً وَقَدْ طَرَحَهُ رسولُ الله ﷺ. رواه مسلم.

తరువాత అక్కడున్న వారిలో ఎవరో అతనితో "నీ ఉంగరాన్ని తీసుకో. (దాన్ని అమ్మిగాని లేక ఎవరికైనా బహుమానం ఇచ్చిగాని) నీవు దాంతో ప్రయోజనం పొందవచ్చు" అని సలహా ఇవ్వగా "దైవ సాక్షి! దైవప్రవక్త (సల్లం) వద్దని పారేసిన వస్తువుని నేనెన్నటికీ ముట్టుకోను" అని అన్నాడా వ్యక్తి.

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఇస్లాంలో పురుషులు బంగారు ఆభరణాలు తొడగటం నిషిద్ధం. ఆఖరికి మగవారు ఒక బంగారపు ఉంగరం కూడా తొడగరాదు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే, జనులు స్వయంగా కల్పించుకున్న ఆచారం వల్ల పెళ్ళి నిశ్చితార్థ సందర్భాల్లో, కాబోయే వరుడికి బంగారపు ఉంగరం తొడగటం మన సమాజంలో సర్వసాధారణమైపోయింది. మరోవైపు పురుషులు కూడా వాటిని ధరించడాన్ని డాబుగా భావిస్తున్నారు. నేడు మననాట ప్రబలుతున్న ఈ షరీఅత్ ఉల్లంఘన వినాశానికి దారితీస్తుందనడంలో సందేహం లేదు. కాబట్టి దీనిని రూపుమాపటానికి ప్రజలు వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ కృషి చేయాలి. నిశ్చితార్థ సమయాల్లో కానుకలు ఇచ్చిపుచ్చుకోవడం, గొప్పగొప్ప విందు భోజనాల ఏర్పాట్లు చేయడం లేనిపోని భారాన్ని నెత్తిన వేసుకోవటం తప్ప మరేమీ కాదు. అసలు ఇస్లామీయ షరీఅత్‌లో దీనికి అనుమతి ఉందా లేదా అన్నదీ ఆలోచించాల్సిన విషయమే. దానికితోడు 'నిషిద్ధ' (హరాం) వస్తువులు కానుకలుగా ఇవ్వడమంటే తప్ప మీద తప్ప చేస్తున్నట్లే లెక్క. అల్లాహ్ ముస్లింలకు సద్బుద్ధిని ప్రసాదించుగాక!

2. ఈ హదీసు ద్వారా దైవప్రవక్త (సల్లం) పట్ల ఆయన సహచరులు ప్రదర్శించిన నిరుపమాన విధేయతాభావం వెల్లడౌతోంది.

١٩٤ ـ التَّاسِعُ: عَنْ أَبِي سَعِيدٍ الْحَسَنِ الْبَصْرِيِّ أَنَّ عَائِذَ بنَ عَمْرٍو رضي الله عنه دَخَلَ عَلَى عُبَيْدِ اللهِ بن زِيَادٍ فَقَالَ: أَيْ بُنَيَّ، إِنِّي سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «إِنَّ

194. హజ్రత్ అబూ సయీద్ హసన్ బస్రీ (రహ్మతుల్లై) కథనం : ఒకసారి ఆయిజ్ బిన్ అమ్ర్ (రజి), ఉబైదుల్లాహ్ బిన్ జియాద్ దగ్గరికి వెళ్ళి "చూడు నాయనా! ప్రజల పట్ల కఠినంగా వ్యవహరించే పాలకులు అతి నీచులు" అని దైవప్రవక్త (సల్లం)

شَرَّ الرِّعَاءِ الْحُطَمَةُ» فَإِيَّاكَ أَنْ تَكُونَ مِنْهُمْ فَقَالَ لَهُ: اجْلِسْ فَإِنَّمَا أَنْتَ مِنْ نُخَالَةِ أَصْحَابِ مُحَمَّدٍ ﷺ، فقال: وَهَلْ كَانَتْ لَهُمْ نُخَالَةٌ، إِنَّمَا كَانَتِ النُّخَالَةُ بَعْدَهُمْ وَفِي غَيْرِهِمْ! رواه مسلم.

అంటుండగా నేను విన్నాను. కనుక నీవు కూడా వారిలాగా అవకుండా జాగ్రత్త పడు!" అని ఉపదేశించారు. అది విని ఉబైదుల్లా బిన్ జియాద్, "కూర్చో (చెబుతా)! నువ్వు ముహమ్మద్ (సల్లం) అనుచరుల్లోని తప్ప, తాలు వంటివాడివి కదూ!" అని హేళన చేసి మాట్లాడాడు. దానికి ఆయిజ్ (రజి), "ఏమిటి, దైవప్రవక్త అనుచరుల్లో తప్ప, తాలు అనదగ్గవారున్నారా? (అసంభవం). తప్ప, తాలు (లాంటి మనుషులు) వారు కాదు, వారి తరువాత వచ్చిన వాళ్ళు" అని అతనికి సమాధానం చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త సహచరులైన హజ్రత్ ఆయిజ్ (రజి) గారి ధైర్యసాహసాలు, సత్యాన్ని చాటిచెప్పే ఆయన ధీరత్వం వెల్లడౌతున్నాయి. నిరంకుశుడైన బస్రా గవర్నరు ఉబైదుల్లాహ్ బిన్ జియాద్‌కు ఆయన ఏమాత్రం భయపడకుండా దైవప్రవక్త ప్రవచనాన్ని వినిపించారు. తన దురహంకారాన్ని ముఖం మీదే ఖండించినందుకు ఉబైదుల్లాహ్ కోపోద్రిక్తుడై ఆయన్ని దైవప్రవక్త సహచరుల్లో పాట్టులాంటివాడని అవమానించాడు. కాని వెంటనే ఆయన ప్రవక్త సహచరుల మహిమోన్నతలను చాటిచెప్పి, వాళ్ళలో ఎవరూ తప్ప, తాలూ లాంటి వ్యక్తులు లేరని, వారి తరువాత వచ్చిన నీలాంటివారే తప్ప, తాలూ అని నిర్భయంగా దీటైన సమాధానమిచ్చారు.

١٩٥ ـ الْعَاشِرُ: عَنْ حُذَيْفَةَ رضيَ اللهُ عنهُ عَنِ النبيِّ ﷺ قال: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ! لَتَأْمُرُنَّ بِالْمَعْرُوفِ، وَلَتَنْهَوُنَّ

195. హజ్రత్ హుజైఫా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "ఎవరి గుప్పెట్లోనైతే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను! మీరు తప్పకుండా మంచిని గురించి ఆజ్ఞాపించండి, చెడు నుంచి

عَنِ الْمُنْكَرِ، أَوْ لَيُوشِكَنَّ اللهُ أَنْ يَبْعَثَ عَلَيْكُمْ عِقَاباً مِنْهُ، ثُمَّ تَدْعُونَهُ فَلا يُسْتَجَابُ لَكُمْ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

వారించండి. లేకపోతే త్వరలోనే దేవుడు మీపై తన తరపునుండి ఏదైనా శిక్షను అవతరింపజేయవచ్చు. ఇక ఆ తరువాత మీరు ఎంత ప్రార్థించినా మీ ప్రార్థనలు ఆలకించబడవు (జాగ్రత్త!).'' (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(జామె తిర్మిజీలోని ఉపద్రవాల అధ్యాయములు)

ముఖ్యాంశాలు

మంచిని పెంపొందించే, చెడుని నిర్మూలించే బాధ్యతను విస్మరిస్తే దైవశిక్ష విరుచుకుపడటంతోపాటు, దేవుని సన్నిధిలో చేసుకునే ప్రార్థనలు కూడా స్వీకృతిని పొందజాలవని ఈ హదీసు ద్వారా తేటతెల్లమవుతోంది.

١٩٦ ـ الْحَادِيَ عَشَرَ: عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «أَفْضَلُ الْجِهَادِ كَلِمَةُ عَدْلٍ عِنْدَ سُلْطَانٍ جَائِرٍ» رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ.

196. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : నిరంకుశుడైన రాజు ముందు న్యాయం గురించి మాట్లాడటం (దైవమార్గంలో చేసే) అత్యుత్తమ జిహాద్ (పోరాటానికి సమానం). (దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీ ఉల్లేఖించారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్'గా పేర్కొన్నారు.)

(జామె తిర్మిజీలోని ఉపద్రవాల అధ్యాయంలోనూ, ఇంకా సుననె అబూదావూద్‌లోని కితాబుల్ ముల్‌హిమ్‌లోనూ పొందుపరచబడిన హదీసు).

ముఖ్యాంశాలు

వాస్తవానికి 'జిహాద్' అంటే కృషిచేయటం, ప్రయత్నించడం అని అర్థం. దైవధర్మ ఔన్నత్యానికి దోహదపడే ప్రతి కృషినీ, ప్రయత్నాన్నీ మనం 'జిహాద్'గా అభివర్ణించవచ్చు. ఇందులో అనేక దశలున్నాయి. వాటిలో అత్యున్నతస్థాయికి చెందిన జిహాద్ ఏమిటంటే, ప్రజాపాలకులకు దైవసందేశాన్ని వినిపించి, వారు పాల్పడుతున్న ధర్మవిరుద్ధమైన కార్యకలాపాలను, ప్రజావ్యతిరేక

విధానాలను ఎండగట్టడం. అదేవిధంగా సమాజంలో అవినీతి రాజ్యమేలుతూ ఎవరికీ దానిగురించి మాట్లాడే ధైర్యం లేకపోయినప్పుడు దానికి వ్యతిరేకంగా గళం విప్పడం కూడా గొప్ప జిహాద్ అవుతుంది.

١٩٧ ـ الثَّانِيَ عَشَرَ: عَنْ أَبِي عَبْدِ اللهِ طَارِقِ بْنِ شِهَابٍ الْبَجَلِيِّ الأَحْمَسِيِّ رضي الله عنه أَنَّ رَجُلاً سَأَلَ النَّبِيَّ ﷺ، وَقَدْ وَضَعَ رِجْلَه فِي الْغَرْزِ: أَيُّ الْجِهَادِ أَفْضَلُ؟ قَالَ: «كَلِمَةُ حَقٍّ عِنْدَ سُلْطَانٍ جَائِرٍ» رَوَاهُ النَّسَائِيُّ بِإِسْنَادٍ صَحِيحٍ. «الْغَرز» بِغَيْنٍ مُعْجَمَةٍ مَفْتُوحَةٍ ثُمَّ رَاءٍ سَاكِنَةٍ ثُمَّ زَايٍ، وَهُوَ رِكَابُ كَوْرِ الْجَمَلِ إِذَا كَانَ مِنْ جِلْدٍ أَوْ خَشَبٍ، وَقِيلَ: لَا يَخْتَصُّ بِجِلْدٍ وَخَشَبٍ.

197. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ తారిఖ్ బిన్ షిహాబ్ బజలీ అహ్మసీ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రికాబుపై కాలుపెట్టి (తన వాహనమెక్కుతుండగా) అంతలోనే ఒకవ్యక్తి వచ్చి ఆయన్ని "అన్నింటికంటే శ్రేష్ఠమైన జిహాద్ ఏది?" అని అడిగాడు. దానికి ఆయన, "నిరంకుశుడైన రాజుముందు సత్యాన్ని చాటిచెప్పటం" అని సమాధాన మిచ్చారు. (నసాయి దీనిని ప్రామాణిక మైన పరంపర ఆధారంగా ఉల్లేఖించారు).

١٩٨ ـ الثَّالِثَ عَشَرَ: عن ابن مَسْعُودٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِنَّ أَوَّلَ مَا دَخَلَ النَّقْصُ عَلَى بَنِي إِسْرَائِيلَ أَنَّه كَانَ الرَّجُلُ يَلْقَى الرَّجُلَ فَيَقُولُ: يَا هٰذَا! اتَّقِ الله وَدَعْ مَا تَصْنَعُ فَإِنَّهُ لا يَحِلُّ لَكَ، ثُمَّ يَلْقَاهُ مِن الْغَدِ وهُو عَلَى حَالِهِ، فَلا يمْنَعُهُ ذلِكَ أَنْ يَكُونَ أَكِيلَهُ وَشَرِيبَهُ وَقَعِيدَهُ، فَلَمَّا فَعَلُوا

198. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారని హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) తెలియజేశారు : ఇస్రాయీల్ జాతి (ధర్మం)లో అన్నిటికన్నా ముందు ఏర్పడిన లోపం ఏమిటంటే, వారిలో ఒక వ్యక్తి మరొక వ్యక్తితో, "అయ్యా! అల్లాహ్‌కు భయపడు. నీవు చేస్తున్న (చెడు) పనిని వదలిపెట్టు. అది నీకు ధర్మసమ్మతం కాదు" అని అంటాడు. కాని మరుసటి దినం ఆ వ్యక్తి (తన పద్ధతి మార్చుకోకుండా) అదే స్థితిలో ఉన్నప్పటికీ అతను నిస్సంకోచంగా ఆ వ్యక్తితోపాటు తింటాడు, తాగుతాడు, అతని వెంట కూర్చొని (కాలక్షేపం చేస్తాడు). (వాస్తవానికి ఎదుటివ్యక్తి తన

ذٰلِكَ ضَرَبَ اللهُ قُلُوبَ بَعْضِهِمْ بِبَعْضٍ» ثُمَّ قال: ﴿لُعِنَ الَّذِينَ كَفَرُوا مِنْ بَنِي إِسْرَائِيلَ عَلَىٰ لِسَانِ دَاوُودَ وَعِيسَى ابْنِ مَرْيَمَ ذَٰلِكَ بِمَا عَصَوا وَكَانُوا يَعْتَدُونَ ﴿٧٨﴾ كَانُوا لَا يَتَنَاهَوْنَ عَنْ مُنْكَرٍ فَعَلُوهُ لَبِئْسَ مَا كَانُوا يَفْعَلُونَ ﴿٧٩﴾ تَرَىٰ كَثِيرًا مِنْهُمْ يَتَوَلَّوْنَ الَّذِينَ كَفَرُوا لَبِئْسَ مَا قَدَّمَتْ لَهُمْ أَنْفُسُهُمْ﴾ إلى قوله: ﴿فَاسِقُونَ ﴿٨١﴾﴾ [المائدة: ٧٨ـ ٨١] ثُمَّ قَالَ: «كَلَّا، وَاللهِ! لَتَأْمُرُنَّ بِالْمَعْرُوفِ، وَلَتَنْهَوُنَّ عَنِ الْمُنْكَرِ، وَلَتَأْخُذُنَّ عَلَى يَدِ الظَّالِمِ، وَلَتَأْطِرُنَّهُ عَلَى الْحَقِّ أَطْراً، وَلَتَقْصُرُنَّهُ عَلَى الْحَقِّ قَصْراً، أَوْ لَيَضْرِبَنَّ اللهُ بِقُلُوبِ بَعْضِكُمْ عَلَى بَعْضٍ، ثُمَّ لَيَلْعَنَكُمْ كَمَا لَعَنَهُمْ» رواه أبو داود

పద్ధతిని మార్చుకోకుండా ఉన్నప్పుడు అతనికి దూరంగా ఉండాల్సింది. కాని అతను అలా చేయలేదు. ఇస్రాయీల్ జాతి ధోరణి ఇలాగే ఉండేది). వారు అలా చేసినందుకు అల్లాహ్ వారందరి హృదయాలనూ ఒకేలా మార్చివేశాడు.

తరువాత దైవప్రవక్త (సల్లం) దివ్య ఖుర్ఆన్‌లోని ఈ సూక్తిని పఠించారు: "ఇస్రాయీలు సంతతివారిలో అవిశ్వాస మార్గం అవలంబించిన వారిని దావూద్ నోట, మర్యమ్ కుమారుడైన మసీహ్ నోట శపించడం జరిగింది. ఎందుకంటే వారు అవిధేయులయ్యారు. అత్యాచారాలు చేయసాగారు. చెడుపనులు చెయ్యకుండా వారు ఒకరినొకరు నిరోధించడం మానివేశారు. వారు అవలంబించిన మార్గం చాలా చెడ్డది. ఈనాడు నీవు వారిలో చాలా ఎక్కువమందిని (విశ్వాసులకు ప్రతికూలంగా) అవిశ్వాసులను బలపరచేవారుగా, వారితో మైత్రి చేసేవారుగా చూస్తావు. నిశ్చయంగా వారి మనస్సులు వారి కోసం తయారు చేసిపెట్టిన ముగింపు బహుచెడ్డది. ఈ కారణంగా అల్లాహ్ వారిపై ఆగ్రహోదగ్రుడయ్యాడు. వారు శాశ్వత శిక్షకు గురి అవుతారు. వారు నిజంగానే అల్లాహ్‌నూ, ప్రవక్తనూ, ప్రవక్తపై అవతరించిన దానినీ విశ్వసించేవారే అయితే (విశ్వాసులకు ప్రతికూలంగా) అవిశ్వాసులను ఎన్నటికీ మిత్రులుగా చేసుకొని ఉండేవారు కాదు. కాని వారిలో చాలామంది అల్లాహ్ పట్ల విధేయతకు దూరమై

الترمذي وقال: حديث حسن. هذا لفظ بي داود، وَلفظ الترمذي: قال رسول لله ﷺ: «لَمَّا وَقَعَتْ بَنُو إِسْرَائِيلَ فِي لْمَعَاصِي نَهَتْهُمْ عُلَمَاؤُهُمْ فَلَمْ يَنْتَهُوا، فَجَالَسُوهُمْ فِي مَجَالِسِهِمْ وَوَاكَلُوهُمْ وَشَارَبُوهُمْ، فَضَرَبَ الله قُلُوبَ بَعْضِهِمْ بِبَعْضٍ، وَلَعَنَهُمْ عَلَى لِسَانِ دَاوُدَ وَعِيسَى ابنِ مَرْيَمَ ذلِكَ بِمَا عَصَوْا وكَانُوا يَعْتَدُونَ» فَجَلَسَ رسولُ الله ﷺ، وَكَان مُتَّكِئاً فَقَالَ: «لا وَالَّذِي نَفْسِي بِيَدِهِ! حَتَّى تَأْطِرُوْهُمْ عَلَى الحَقِّ أطْراً». قَوْلُهُ: «تَأْطِرُوهم» أَيْ: تَعْطِفُوهُمْ. و«لَتَقْصُرُنَّهُ» أَيْ: لَتَحْبِسُنَّهُ.

పోయారు." *(అల్ మాయిద : 78 - 81)*

ఈ సూక్తి పఠించిన తరువాత ఆయన ఇలా అన్నారు : "లేదు, లేదు, మీరు తప్పకుండా మంచిని గురించి ఆదేశించాల్సిందే. చెడునుంచి వారించాల్సిందే. మీరు తప్పకుండా అన్యాయం చేసే వాడిని చెయ్యిపట్టి ఆపండి. బలవంతంగానైనా సరే అతణ్ణి న్యాయం వైపుకు మరల్చండి. సత్యాన్ని (అంగీకరించమని) అతనిపై ఒత్తిడి తీసుకురండి. లేకపోతే అల్లాహ్ మీ అందరి హృదయాలనూ ఒకేలా మార్చివేస్తాడు. వారిని శపించినట్లుగానే మిమ్మల్నీ శపిస్తాడు. (ఈ హదీసును అబూదావూద్ మరియు తిర్మిజీలు ఉల్లేఖించారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు. హదీసు వాక్యాలు మాత్రం అబూదావూద్‌వి.)

తిర్మిజీలోని వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి : ఇస్రాయీల్ జాతి దురాగతాలకు ఒడిగట్టినప్పుడు వారి మత పండితులు వారిని వారించారు. కాని జాతి వారు మాత్రం పాపాలు చేయటం మానలేదు. ఆ తరువాత మత పండితులు కూడా (నిర్మొహమాటంగా) వారితో పాటు కూర్చోవటం, తినటం, త్రాగటం మొదలుపెట్టారు. దాంతో అల్లాహ్ వారందరి హృదయాలనూ ఒకేలా మార్చేశాడు. ఇంకా దావూద్ - అలైహి - మరియు ఈసా - అలైహి - నోట వారిని శపించాడు. ఎందుకంటే

వారు (అల్లాహ్‌కు) అవిధేయత చూపారు. అత్యాచారాలు చేయడం మొదలెట్టారు.

ఇలా అన్నాక ఆనుకొని కూర్చుని వున్న ఆయన ఒక్కసారిగా లేచి సరిగ్గా కూర్చుని "తప్పదు, ఎవరి గుప్పెట్లోనైతే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మీరు ప్రజల్ని సత్యం వైపుకు మళ్ళించే దాకా (మీకు ముక్తి లభించదు)" అని చెప్పారు.

"త-తిరూహుమ్" అంటే వారిని మళ్ళించండని, "వల తఖ్‌సురున్నహూ" అంటే వారిని ఆపండి, బలవంతం చేయండని అర్థం.

(సుననె అబూదావూద్‌లోని ములాహిమ్ ప్రకరణంలోనూ, సుననె తిర్మిజీలోని వ్యాఖ్యానాల అధ్యాయాల్లోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

మత పండితులు తమ బాధ్యతగా భావించి ప్రజల్ని చెడు కార్యాలనుంచి ఆపాలి. ఒకవేళ ప్రజలు ఆ చెడుపనుల్ని వదలిపెట్టేందుకు సిద్ధం కాకపోతే కనీసం మంచివాళ్ళైనా వాళ్ళతోపాటు కూర్చొని కాలక్షేపం చేయటం, వారితో కలసి తినడం, త్రాగడం లాంటి వాటికి దూరంగా ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. విశ్వాస రోషమున్న ఏ వ్యక్తికీ ఇలా వారితో పాటు కూర్చొని కాలక్షేపం చేయటానికి మనసొప్పదు. పండితులు ఆ మాత్రం రోషం ప్రదర్శించకపోతే వారు కూడా అవిధేయుల్లాగా దైవశాపానికి గురౌతారనడంలో సందేహం లేదు. అల్లాహ్ మనల్నందరినీ రక్షించుగాక!

١٩٩ - الرَّابِعَ عَشَرَ: عن أبي بَكْرٍ الصِّدِّيقِ، رضي الله عنه، قال: يَا أَيُّهَا النَّاسُ إِنَّكُمْ لَتَقْرَؤُونَ هٰذِهِ الآيَةَ: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ عَلَيْكُمْ أَنفُسَكُمْ لَا يَضُرُّكُم مَّن ضَلَّ إِذَا

199. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కథనం : ఒకసారి ఆయన ఇలా అన్నారు: "ప్రజలారా! మీరు ఈ దైవసూక్తిని పఠిస్తూనే ఉంటారు. "విశ్వాసులారా! మిమ్మల్ని గురించి మీరు ఆలోచించుకోండి. మీరు గనక స్వయంగా సన్మా

اهْتَدَيْتُمْ﴾ [المائدة: ١٠٥] وإني سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «إِنَّ النَّاسَ إِذَا رَأَوُا الظَّالِمَ فَلَمْ يَأْخُذُوا عَلَى يَدَيْهِ أَوْشَكَ أَنْ يَعُمَّهُمُ الله بِعِقَابٍ مِنْهُ» رواه أبو داود، والترمذي، والنسائي بأسانيد صحيحة.

ర్గంలో ఉంటే, ఇతరులు మార్గభ్రష్టు లైనప్పటికీ మీకు ఎంతమాత్రం హాని కలగదు." (అల్ మాయిద : 105) కాని దైవప్రవక్త (సల్లం), "ప్రజలు ఒక అత్యా చారిని (అత్యాచారం చేస్తుండగా) చూసి కూడా అతణ్ణి చెయ్యిపట్టి ఆపకపోతే త్వరలోనే దైవశిక్ష వారందరినీ చుట్టు ముడుతుంది" అని చెబుతుండగా నేను విన్నాను. (దీనిని అబూదావూద్, తిర్మిజీ మరియు నసాయీలు ప్రామాణికమైన పరంపరల ఆధారంగా ఉల్లేఖించారు.)

(అబూదావూద్‌లోని ములాహిమ్ ప్రకరణంలోనూ, సునన్ తిర్మిజీలోని ఉపద్రవాల అధ్యాయాల్లోనూ, ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

పై హదీసులో ప్రస్తావించబడిన దైవసూక్తిని మొదటిసారిగా చూస్తే ఎవరికైనా అపార్థం కలగవచ్చు. ఈ ఆయతును చదివి - మనిషి స్వయంగా సన్మార్గంలో ఉన్నప్పుడు అతను ఇక మంచిని పెంపొందించే, చెడుని నిర్మూలించే బాధ్యతను నిర్వర్తించవలసిన అవసరం ఉండదనీ, తాను స్వయంగా చెడులకు దూరంగా ఉంటున్నాడు కాబట్టి, తోటివ్యక్తులు చేసే చెడుల గురించి తనను ప్రశ్నించడం జరగదనీ, ఆ విధంగా అసలు ముస్లిం సమాజంపై ప్రపంచంలో దైవధర్మాన్ని సంస్థాపించే బాధ్యతే లేదనీ, ప్రతి వ్యక్తీ తనను తాను సంస్కరించుకుంటే చాలన్న పెడర్థాన్ని తీసుకోవచ్చు. వాస్తవానికి ఈ ఆయతు ఉద్దేశ్యం అది కాదు. హజ్రత్ అబూబక్ర్ (రజి) చెప్పదలచుకున్నది కూడా అదే! ఆయన దైవప్రవక్త ప్రవచనాన్ని వినిపించి ఆ భావాన్ని ఖండించారు. దీనిద్వారా తెలిసేదేమిటంటే సాధ్యమైనంతవరకు చెడుని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. శక్తి ఉండి కూడా చేత్తో గాని లేక నోటితోనైనా సరే చెడుని నిరోధించడానికి కృషిచేయకపోతే చెడు చేసినవారితోపాటు దాన్ని సహించినవారు కూడా దైవాగ్రహానికి పాత్రులౌతారు.

ఇకపోతే పైన ప్రస్తావించబడిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తికి సరైన భావం ఏమిటంటే, "విశ్వసించిన ప్రజలారా! జాగ్రత్తగా ఉండండి. మార్గభ్రష్టుల భ్రష్టత దుష్ప్రభావం మీపై కూడా పడవచ్చు. మీకు సన్మార్గం లభించిన తరువాత ఇక మార్గభ్రష్టత్వాన్ని కొనితెచ్చుకోకండి. మార్గభ్రష్టులకు నిరంతరం మంచిని గురించి ఆదేశిస్తూ, చెడునుండి నిరోధిస్తూ ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. లేకపోతే వారి ప్రభావానికి లోనై మీరు కూడా భ్రష్టులైపోయే ప్రమాదముంది." హజ్రత్ అబూబక్ర్ (రజి) దైవప్రవక్త (సల్లం) హదీసును వినిపించి దివ్య ఖుర్‌ఆన్ సూక్తి అర్థాన్ని విడమరచి చెప్పారు.

24వ అధ్యాయం

٢٤ ـ بَابُ تَغْلِيظِ عُقُوبَةِ مَنْ أَمَرَ بِمَعْرُوفٍ أَوْ نَهَى عَنْ مُنْكَرٍ وَخَالَفَ قَوْلُهُ فِعْلَهُ

మంచిని గురించి ఆదేశిస్తూ, చెడునుండి వారిస్తూ తాను మాత్రం దానికి విరుద్ధంగా చేసేవాడికి ఎదురయ్యే కఠిన పర్యవసానం గురించి.....

قال الله تعالى: ﴿ أَتَأْمُرُونَ ٱلنَّاسَ بِٱلْبِرِّ وَتَنسَوْنَ أَنفُسَكُمْ وَأَنتُمْ تَتْلُونَ ٱلْكِتَٰبَ أَفَلَا تَعْقِلُونَ ﴿٤٤﴾ ﴾ [البقرة: ٤٤] وقال تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ ﴿٢﴾ كَبُرَ مَقْتًا عِندَ ٱللَّهِ أَن تَقُولُوا۟ مَا لَا تَفْعَلُونَ ﴿٣﴾ ﴾ [الصف: ٢، ٣] وقال تعالى إخباراً عَنْ شُعَيْبَ ﷺ: ﴿ وَمَآ أُرِيدُ أَنْ أُخَالِفَكُمْ إِلَىٰ مَآ أَنْهَىٰكُمْ عَنْهُ ﴾ [هود: ٨٨].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"సన్మార్గాన్ని అవలంబించండి అని మీరు ఇతరులకైతే ఉపదేశిస్తారు - కాని మిమ్మల్ని మీరు మరచిపోతారేమిటి? మరి చూడబోతే మీరు గ్రంథపారాయణం చేస్తారు. అయినా మీరు బుద్ధిని బొత్తిగా ఉపయోగించరేమిటి?" (అల్ బఖర : 44)

మరొకచోట ఇలా అంటున్నాడు :

"విశ్వాసులారా! మీరు చేయని విషయాన్ని చేస్తాము అని చెబుతారెందుకు? మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అప్రియమైన విషయం." (అస్ సఫ్ : 2,3)

ఇంకొకచోట షుఐబ్ - అలైహి - అన్నమాటను ప్రస్తావించాడు:

"(షుఐబ్ ఇలా అన్నాడు) ఏ విషయాల నుండి నేను మిమ్మల్ని వారిస్తున్నానో వాటిని నేనే స్వయంగా చేయటాన్ని నేను సుతరామూ యిష్టపడను." (హూద్ : 88)

٢٠٠ ـ وعن أبي زيدٍ أُسَامَةَ بنِ زيدِ بن حَارِثَةَ، رضي الله عنهما قال:

200. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ జైద్ ఉసామా బిన్ జైద్ బిన్ హారిసా

سَمِعْتُ رسولَ الله ﷺ، يَقُولُ: «يُؤْتَى بالرَّجُلِ يَوْمَ الْقِيَامَةِ فَيُلْقَى في النَّار، فَتَنْدَلِقُ أَقْتَابُ بَطْنِهِ، فَيَدُورُ بِهَا كَمَا يَدُورُ الحِمَارُ في الرَّحَا، فَيَجْتَمِعُ إِلَيْهِ أَهْلُ النَّار فَيَقُولُونَ: يَا فُلانُ! مَالكَ؟ أَلَمْ تَكُ تَأْمُرُ بالمَعْرُوفِ وَتَنْهى عَنِ الْمُنْكَرِ؟ فَيَقُولُ: بَلَى، كُنْتُ آمُرُ بالمَعْروفِ وَلا آتِيه، وَأَنْهَى عَنِ المُنْكَرِ وَآتِيهِ» متفق عليه.

قولُهُ: «تَندلِقُ» هُوَ بالدَّالِ المهملةِ، ومَعْنَاهُ تَخْرُجُ. وَ«الأَقْتَابُ» الأَمْعَاءُ، وَاحِدُهَا قِتْبٌ.

(రజి) తెలియజేశారు: "ప్రళయదినాన ఒక వ్యక్తిని తీసుకొచ్చి అగ్ని (నరకం)లో పడవేయటం జరుగుతుంది. దాంతో అతని పేగులు (కడుపులో నుండి) బయటికి వచ్చి పడతాయి. అతనా ప్రేగుల్ని పట్టుకొని గానుగ గాడిదలా (నరకంలో అటూ ఇటూ) తిరుగుతూ ఉంటాడు. ఇతర నరకవాసులు అతని వద్దకు చేరి, "అయ్యో! మీరేం పాపం చేశారని ఇక్కడున్నారు? మీరైతే మంచి పనులు చేయమని ప్రబోధిస్తూ, చెడు పనులు చేయవద్దని వారిస్తూ ఉండే వారు కదా!" అని అడుగుతారు. దానికి అతను, "నిజమే, నేను మంచిని గురించి ఆజ్ఞాపించిన మాట వాస్తవమే. కాని నేను మాత్రం మంచి పనులు చేసేవాణ్ణి కాదు. ఇతరులను చెడునుండి వారిస్తూ నేను స్వయంగా దానికి పాల్పడేవాణ్ణి" అని చెప్తాడు. (బుఖారీ - ముస్లిం)

'తందలిఖు' అంటే బయటికి వస్తాయి అని అర్థం. 'అఖ్‌తాబ్' అంటే ప్రేగులు. 'ఖిత్‌బున్' ఏకవచనం.

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

వేదికలపై నించొని ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను ఉర్రూతలూగిస్తూ, వ్యక్తిగత జీవితంలో మాత్రం దానికి విరుద్ధమైన పనులుచేసే పండితులకు, సత్య సందేశ ప్రదాతలకూ ఈ హదీసు కనువిప్పు కావాలి. అలాగే ఇతరుల ముందు నీతి సూత్రాలు వల్లిస్తూ తమల్ని తాము మరచిపోయే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఠాధిపతులకు, మత, రాజకీయ నాయకులకు కూడా ఈ హదీసులో హెచ్చరిక ఉంది.

25వ అధ్యాయం

٢٥ ـ بَابُ الأَمْرِ بِأَدَاءِ الأَمَانَةِ

అమానతులు

قال الله تعالى: ﴿إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَن تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَىٰ أَهْلِهَا﴾ [النساء: ٥٨] وقال تعالى: ﴿إِنَّا عَرَضْنَا الْأَمَانَةَ عَلَى السَّمَاوَاتِ وَالْأَرْضِ وَالْجِبَالِ فَأَبَيْنَ أَن يَحْمِلْنَهَا وَأَشْفَقْنَ مِنْهَا وَحَمَلَهَا الْإِنسَانُ ۖ إِنَّهُ كَانَ ظَلُومًا جَهُولًا ﴿٧٢﴾﴾ [الأحزاب: ٧٢].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ముస్లిములారా! ఎవరి అమానతులను వారికి అప్పగించమని అల్లాహ్ మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు." (అన్ నిసా : 58)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు :

"మేము ఈ అమానతును ఆకాశాలముందూ, భూమిముందూ, పర్వతాలముందూ పెట్టాము. అవి దానిని మోయటానికి సిద్ధపడలేదు. దానికి భయపడ్డాయి. కాని మానవుడు దాన్ని తనపై మోపుకున్నాడు. నిస్సందేహంగా, అతడు అన్యాయం చేసుకున్నాడు, మూర్ఖుడు."

(అల్ అహ్‌జాబ్ : 72)

గమనిక : పై సూక్తిలో అమానతు అంటే దేవుని ఆజ్ఞలు, విధులు, నిషేధాలని అర్థం. ఆ విధంగా యావత్తు షరీఅత్ (ధర్మం) ఒక అమానతు (అప్పగింత) లాంటిదే. దేవుడు భూమ్యాకాశాల్లో, పర్వతాల్లో ఒక రకమైన గ్రహణశక్తిని సృజించాడు. అందుకే అవి ఈ అప్పగింతను భరించడానికి వెనుకంజవేశాయి. దైవప్రవక్త (సల్లం) ఆనుకొని నిలబడి ఉపన్యాసం ఇచ్చే చెట్టు కొమ్మ దుఃఖించిందని హదీసుల ద్వారా తెలుస్తోంది. భూమ్యాకాశాల, పర్వతాల గ్రహణశక్తి కూడా అలాంటిదే!

٢٠١ ـ عن أَبي هريرة رضي الله عنه، أَنَّ رسولَ الله ﷺ قالَ: «آيَةُ المُنَافِقِ ثَلاثٌ: إِذَا حَدَّثَ كَذَبَ، وَإِذَا وَعَدَ أَخْلَفَ، وَإِذَا اؤْتُمِنَ خَانَ» متفقٌ عليه.

201. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : మూడు విషయాల ద్వారా కపటిని గుర్తించవచ్చు. అతను మాట్లాడితే అబద్ధం పలుకుతాడు, ఏదైనా వాగ్దానం చేస్తే దాన్ని భంగపరు

స్తాడు, ఇంకా అతని దగ్గర అమానతు (అప్పగింత)ను ఉంచితే అందులో ద్రోహానికి పాల్పడతాడు.

(బుఖారీ - ముస్లిం)

وفي رواية: «وَإِنْ صَامَ وَصَلَّى وَزَعَمَ أَنَّهُ مُسْلِمٌ».

వేరొక ఉల్లేఖనంలో, "ఒకవేళ అతను నమాజ్ చేసినా, ఉపవాసాలు పాటించినా, తన్ను తాను ముస్లింగా భావించినాసరే (అతను కపటిగానే పరిగణించబడతాడు)" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

మనసులో ఇస్లాం మరియు ముస్లింలతో విరోధాన్ని, అక్కసును దాచిపెట్టుకుని పైకి మాత్రం తాను ముస్లింనని చెప్పుకునేవాడిని 'మునాఫిక్' (కపట విశ్వాసి) అని అంటారు. ఈ కపట స్వభావం 'కుఫ్ర్' (దైవతిరస్కారం) కన్నా హేయమైనది. అందుకే దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "బాగా తెలుసుకోండి, కపటులు నరకంలో అట్టడుగు ప్రదేశానికి పోతారు" (అన్ నిసా : 145). దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇలాంటి కపటులు అనేకమంది ఉండేవారు. దేవుడు ఆయనకు వహీ ద్వారా వారందరి పేర్లనూ తెలియజేశాడు. కాని ప్రస్తుత కాలంలో ఇలాంటి కపటులను గుర్తించడం చాలా కష్టం. కనుక ఇప్పుడు ఎవరినీ కపటులని అనడానికి వీల్లేదు. దైవప్రవక్త తదనంతరం వహీ (దైవవాణి) అవతరణ ఆగిపోయింది. ప్రజల మనసులో దాగివున్న కపట స్వభావాన్ని తెలుసుకోవడం ఇక అసాధ్యం. అయితే నేడు ముస్లింలలోనూ ఆచరణపరమైన కాపట్యం సామాన్యమైపోవడం శోచనీయం. హదీసులో సూచించబడిన కపట చేష్టల్ని ముస్లింలు కూడా అవలంబిస్తున్నారు. ఇది ఆచరణపరమైన కాపట్యమే గాని విశ్వాసపరమైన కాపట్యం కాదు. ఇస్లాంపై అపనమ్మకంతో కపట చేష్టలకు పాల్పడితే అది కుఫ్ర్ అవుతుంది. అయితే ఆచరణపరమైన కాపట్యం కూడా చాలా ప్రమాదకరమైనదే. కనుక ముస్లింలు అలాంటి చేష్టలకు దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి. లేకపోతే వారు కూడా క్రమక్రమంగా కాపట్యగోతిలో పడిపోయే అవకాశముంది!

٢٠٢ ـ وعن حُذَيْفَةَ بنِ الْيَمَانِ رضي الله عنه، قال: حدثنا رسولُ الله ﷺ

202. హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మాకు (భవిష్యత్తులో జరగబోయే) రెండు

حَدِيثَيْنِ قَدْ رَأَيْتُ أَحَدَهُمَا، وَأَنَا أَنْتَظِرُ الآخَرَ: حَدَّثَنَا أَنَّ الأَمَانَةَ نَزَلَتْ فِي جَذْرِ قُلُوبِ الرِّجَالِ، ثُمَّ نَزَلَ الْقُرآنُ فَعَلِمُوا مِنَ الْقُرْآنِ، وَعَلِمُوا مِنَ السُّنَّةِ، ثُمَّ حَدَّثَنَا عَنْ رَفْعِ الأَمَانَةِ فَقَالَ: «يَنَامُ الرَّجُلُ النَّوْمَةَ فَتُقْبَضُ الأَمَانَةُ مِنْ قَلْبِهِ، فَيَظَلُّ أَثَرُهَا مِثْلَ الْوَكْتِ، ثُمَّ يَنَامُ النَّوْمَةَ فَتُقْبَضُ الأَمَانَةُ مِنْ قَلْبِهِ، فَيَظَلُّ أَثَرُهَا مِثْلَ أَثَرِ الْمَجْلِ، كَجَمْرٍ دَحْرَجْتَهُ عَلَى رِجْلِكَ، فَنَفِطَ فَتَرَاهُ مُنْتَبِراً

విషయాలు చెప్పారు. అందులో ఒకటి (నిజమయింది. దాన్ని నేను కళ్ళారా) చూశాను. ఇక రెండవ దానికోసం - ఎదురుచూస్తున్నాను. ఆయన మాతో ఇలా చెప్పి ఉన్నారు: "(ముందు) నిజాయితి ప్రజల హృదయాల్లో వ్రేళ్ళూనుకుంది (అంటే నిజాయితి మానవ సహజధర్మం అన్నమాట). ఆ తరువాత దివ్యఖుర్ఆన్ అవతరించింది. అప్పుడు వారు ఖుర్ఆన్ మరియు ప్రవక్త బోధనల ద్వారా దాని గురించి (మరింత వివరంగా) తెలుసుకున్నారు (అంటే మానవ సహజధర్మాన్ని ఖుర్ఆన్, హదీసుల ద్వారా ఇంకా బాగా ఆకళింపు చేసుకున్నారని అర్థం.)

ఆ తరువాత మనిషి హృదయం నుండి నిజాయితీ అడుగంటిపోవడం గురించి వివరిస్తూ ఆయన ఇలా అన్నారు : మనిషి ఒకసారి పడుకున్నప్పుడు అతని హృదయం నుండి నిజాయితీని స్వాధీన పరచుకోవటం జరుగుతుంది. దాంతో (గాయం నయమయిపోయిన తరువాత) మిగిలిన మచ్చ లాగా నిజాయితి తాలూకు ఒక చిన్న మచ్చ మాత్రమే అక్కడ ఉండిపోతుంది.

ఆ తరువాత అతను (రెండవసారి) పడుకున్నప్పుడు (మిగిలిపోయిన) నిజాయితీని కూడా తీసేయడం జరుగు

وَلَيْسَ فِيهِ شَيْءٌ» ثُمَّ أَخَذَ حَصَاةً فَدَحْرَجَ عَلَى رِجْلِهِ «فَيُصْبِحَ النَّاسُ يَتَبَايَعُونَ. فَلا يَكَادُ أَحَدٌ يُؤَدِّي الأَمَانَةَ حَتَّى يُقَالَ: إِ في بَنِي فُلانٍ رَجُلاً أَمِيناً، حَتَّى يُقَا لِلرَّجُلِ: مَا أَجْلَدَهُ، مَا أَظْرَفَهُ، مَا أَعْقَلَهُ وَمَا فِي قَلْبِهِ مِثْقَالُ حَبَّةِ مِنْ خَرْدَلٍ مِ إِيمَانٍ» وَلَقَدْ أَتَى عَلَيَّ زَمَانٌ وَمَا أُبَالِي أَيُّكُمْ بَايَعْتُ؛ لَئِنْ كَانَ مُسْلِماً لَيَرُدَّنَّهُ عَلَ دِينُهُ، وَلَئِنْ كَانَ نَصْرَانِيّاً أَوْ يَهُودِيّاً لَيَرُدَّ عَلَيَّ سَاعِيهِ، وَأَمَّا الْيَوْمَ فَمَا كُنْتُ أُبَا مِنْكُمْ إِلَّا فُلاناً وَفُلاناً. متفقٌ عليه.

తుంది. దాంతో ఒక నిప్పు రవ్వ కాలి మీద దొర్లినప్పుడు బొబ్బవచ్చి ఎలా ఉబ్బెత్తుగా కనిపిస్తుందో నిజాయితి తాలూకు గుర్తుకూడా అలాగే కనిపి స్తుంది. ఆ బొబ్బ లోపల ఏమీ ఉండదు (మనిషి నిజాయితీ పరిస్థితి కూడా అలాగే తయారవుతుంది). ఈ విషయం చెబుతూ ఆయన (ప్రజలకు అర్థం కావటం కోసం) ఒక కంకర రాయిని చేతిలోకి తీసుకొని దానిని తన కాలిపై దొర్లించారు.

(ఆ తరువాత ఇలా అన్నారు:) ప్రజలు అమ్మకాలు, కొనుగోళ్ళయితే చేస్తారు. కాని వారిలో ఎవరికీ ప్రజలు భద్ర పరచమని ఇచ్చిన అమానతులను అప్పగించాలన్న ధ్యాసే ఉండదు. ఆఖరికి ప్రజలు "ఫలానా తెగలో ఎంతో నిజాయితీపరుడైన మనిషి ఉండేవాడు" అని అంటారు. (అంటే నిజాయితీ పరులు అరుదైపోతారన్నమాట. అలాగే ప్రజల విశ్వాసం కూడా క్షీణించి పోతుంది) "(ఫలానా వ్యక్తి విశ్వాసంలో) ఎంత గట్టివాడు! ఎంత వివేకి!! ఎంత బుద్ధిమంతుడు!!!" అని ప్రశంసిస్తారు గాని నిజానికి అతని హృదయంలో ఆవగింజంత విశ్వాసం కూడా ఉండదు.

(హదీసు ఉల్లేఖకులు హజ్రత్ హుజైఫా (రజి) ఇలా అంటున్నారు:) నిస్సందే

హంగా చెబుతున్నాను. ఒకప్పుడు నేను మీలో ఎవరితో క్రయవిక్రయాలు జరుపుతున్నానన్న విషయాన్ని అసలు పట్టించుకునే వాణ్ణే కాదు. ఎందుకంటే (నేను వ్యవహారం జరుపుతున్న) వ్యక్తి ముస్లిం అయితే అతని (ఇస్లాం) ధర్మం నాకు రావలసిన హక్కును నాకు ఇప్పిస్తుందన్న నమ్మకం నాకు ఉండేది. ఒకవేళ ఆ వ్యక్తి క్రైస్తవుడో లేక యూదుడో అయివుంటే అతని పర్యవేక్షకుడు నాకు నా వస్తువుని ఇప్పించేవాడు (ఆ కాలంలో నిజాయితీ, విశ్వాసాలు గాలి, నీరులా సర్వత్రా వ్యాపించి ఉండేవి కనుక నాకు నష్టం కలుగుతుందన్న భయం లేకపోయింది). కాని నేడు (పరిస్థితులు మారిపోయాయి కాబట్టి) నేను మాలో ఫలానా (నమ్మకస్తు లైన) వ్యక్తులతోనే అమ్మకం, కొనుగోళ్ళ వ్యవహారం జరుపుతాను.

(బుఖారీ - ముస్లిం)

'జజ్ర్' అంటే వస్తువులోని తొలి భాగం పేరు. 'పక్త్' అంటే చిన్న మచ్చ. 'మజ్ల్' అంటే పని చేయటం వల్ల చేతులకూ, కాళ్ళకీ బొబ్బలు రావటం. 'ముంతబిరన్' అంటే ఉబ్బినది. 'సాయి' అంటే బాధ్యుడు, పర్యవేక్షకుడు.

قوله: «جَذْر» بفتح الجيم وَإسْكانِ الـذَّالِ الْمُعْجَمَـةِ: وَهُـوَ أَصْـلُ الشـيْءِ. و«الْوَكْتُ» بالتَّاءِ الْمُثَنَّاةِ مِنْ فَوْقُ: الأَثَرُ الْيَسِيْرُ. وَ«الْمَجْلُ» بفتح الميم وإسكانِ الجيم، وَهُوَ تَنَفُّطٌ في الْيَدِ وَنَحْوِها مِنْ أَثَرِ عَمَلٍ وَغَيْرِهِ. قوله: «منتبراً»: مرتفعاً. قوله: «سَاعِيهِ»: الْوَالي عَلَيْهِ.

(నహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణంలోనూ ఉపద్రవాల ప్రకరణంలోనూ ఇంకా నహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

"అమానత్" (నిజాయితి) అన్న పదానికి చాలా విస్తృతమైన భావముంది. ధర్మాదేశాలను పరిరక్షించడం, వ్యవహారాల్లో కచ్చితంగా ఉండటం, హక్కుదారులకు వారి హక్కులను అప్పగించడం ఇవన్నీ కూడా అమానత్ క్రిందికే వస్తాయి. పోను పోను సమాజంలో పాడసూపే నీతిరాహిత్యం వల్ల రోజు రోజుకీ ప్రజల హృదయాల నుంచి ఈ అమానత్ (నిజాయితీ) భావన క్షీణించి పోతుందని పై హదీసు ద్వారా తెలుస్తోంది. ఆఖరికి లోకంలో నిజాయితీ అనేది హదీసులో వివరించబడిన స్థాయికి కొడిగట్టుకుపోతుంది. ప్రస్తుతకాలంలో మన సమాజంలో కూడా నిజాయితి చాలా అరుదైపోయింది. ఇది దైవప్రవక్త పలుకుల్లోని సత్యసంధతకు ప్రబల నిదర్శనం.

٢٠٣ ـ وعن حُذَيْفَةَ، وأَبي هريرة، رضي الله عنهما قالا: قال رسولُ الله ﷺ: «يَجْمَعُ الله، تَبَارَكَ وَتَعَالَى، النَّاسَ فَيَقُومُ الْمُؤْمِنُونَ حَتَّى تُزْلَفَ لَهُمُ الْجَنَّةُ، فَيَأْتُونَ آدَمَ، صَلَوَاتُ الله عَلَيْهِ، فَيَقُولُونَ: يَاأَبَانَا! اسْتَفْتِحْ لَنَا الْجَنَّةَ، فَيَقُولُ: وَهَلْ أَخْرَجَكُمْ مِنَ الْجَنَّةِ إِلَّا خَطِيئَةُ أَبِيكُمْ! لَسْتُ بِصَاحِب ذَلِكَ، اذْهَبُوا إِلَى ابْنِي إِبْرَاهِيمَ خَلِيلِ الله، قال: فَيَأْتُونَ إِبْراهِيمَ، فَيَقُولُ إِبْراهِيمُ: لَسْتُ بِصَاحِب ذلِكَ إِنَّمَا كُنْتُ خَلِيلاً مِنْ

203. హజ్రత్ హుజైఫా మరియు అబూ హురైరా (రజి)ల కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: (ప్రళయదినాన) అల్లాహ్ మానవు లందరినీ (హష్ స్థలంలో) సమీకరి స్తాడు. అప్పుడు విశ్వాసులు లేచి నించుంటారు. స్వర్గం వారికి దగ్గరగా తీసుకురాబడుతుంది. (దాంతో ఎప్పుడు స్వర్గంలోకి ప్రవేశిస్తామా అన్న ఆతుర తతో) వాళ్ళందరూ (కలిసి) హజ్రత్ ఆదం (అలైహి) దగ్గరికి వెళ్ళి, "తండ్రీ! మా కోసం స్వర్గం (ద్వారాల)ను తెరిపిం చండి" అని అంటారు. దానికి ఆయన, "(అయ్యో! మీకు తెలియదా?!) మీ తండ్రి చేసిన పొరపాటే కదా మిమ్మల్ని స్వర్గం నుండి తీయించింది! కనుక నేను (మీ గురించి సిఫారసు చేసేందుకు) తగినవాడ్ని కాను, మీరు దేవుని స్నేహి తుడైన నా కుమారుడు ఇబ్రాహీం దగ్గరికి వెళ్ళండి (ఆయన మీకోసం సిఫారసు చేయగలరు)" అని సమాధానమిస్తారు.

وَرَاءَ وَرَاءَ، اعْمِدُوا إِلَى مُوسَى الَّذِي كَلَّمَهُ الله تَكْلِيماً، فَيَأْتُونَ مُوسَى، فَيَقُولُ: لَسْتُ بِصَاحِبِ ذلكَ؛ اذْهَبُوا إِلَى عِيسَى كَلِمَةِ الله وَرُوحِهِ. فَيَقُولُ عيسَى: لَسْتُ بِصَاحِبِ ذلكَ. فَيَأْتُونَ مُحَمَّداً ﷺ، فَيَقُومُ فَيُؤْذَنُ لَهُ، وَتُرْسَلُ الأَمَانَةُ والرَّحِمُ فَيَقُومَانِ جَنْبَتَي الصِّرَاطِ يَمِيناً وَشِمَالاً، فَيَمُرُّ أَوَّلُكُمْ كَالْبَرْقِ» قُلْتُ: بِأَبِي وَأُمِّي، أَيُّ شَيْءٍ كَمَرِّ الْبَرْقِ؟ قال: «أَلَمْ تَرَوْا كَيْفَ يَمرُّ وَيَرْجِعُ في طَرْفَةِ عَيْنٍ؟ ثُمَّ كَمَرِّ الرِّيحِ، ثُمَّ كَمَرِّ الطَّيْرِ، وشدِّ الرِّجال تَجْرِي بِهِمْ أَعْمَالُهُمْ، وَنَبِيُّكُمْ قَائِمٌ عَلَى الصِّرَاطِ يَقُولُ: رَبِّ سَلِّمْ سَلِّمْ حَتَّى تَعْجزَ أَعْمَالُ الْعِبَادِ، حَتَّى يَجيءَ الرَّجُلُ لا يَسْتَطِيعُ السَّيْرَ إِلَّا زَحْفاً، وَفي حَافَتَي الصِّرَاطِ كَلالِيبُ مُعَلَّقَةٌ مَأْمُورَةٌ بِأَخْذِ مَنْ أُمِرَتْ بِهِ، فَمَخْدُوشٌ نَاجٍ، وَمُكَرْدَسٌ في النَّارِ» والَّذي نَفْسُ أَبي هُرَيْرَةَ بِيَدِهِ إِنَّ قَعْرَ جَهَنَّم لَسَبْعُونَ خَرِيفاً.

رواه مسلم.

హజ్రత్ ఆదం -అలైహి- సమాధానం విని వాళ్ళంతా ఇబ్రాహీం (అలైహి) వద్దకు చేరుకుంటారు. ఆయన కూడా, "నేను అల్లాహ్ మిత్రుణ్ణన్న సంగతి నిజమేగాని నా స్థాయి మీ గురించి సిఫారసు చేసే టంతటిది కాదు. మీరు మూసా వద్దకు వెళ్ళండి (ఆయన మీ కోసం సిఫారసు చేయగలరు). ఆయనతో దేవుడు (ప్రత్యక్షంగా) మాట్లాడాడు" అంటూ తన నిస్సహాయతను వ్యక్తం చేస్తారు.

ఆ తరువాత వాళ్ళు మూసా -అలైహి- దగ్గరికి వెళ్తారు. ఆయన కూడా తాను ఆ పనికి యోగ్యుణ్ణి కానని, మీరు ఈసా -అలైహి- దగ్గరికి వెళ్ళండి, ఆయన దేవుని వచనం మరియు దైవాత్మ (కనుక మీ పని చేసిపెట్టగలరు) అని బదులి స్తారు. (దాంతో వాళ్ళంతా ఈసా -అలైహి- దగ్గరికి వెళ్ళగా) ఆయన కూడా తాను అందుకు తగినవాణ్ణి కానని సున్నితంగా తిరస్కరిస్తారు.

ఆఖరికి వాళ్ళంతా ముహమ్మద్ (అంటే నా) దగ్గరికి వస్తారు. ముహమ్మద్ నించుంటారు. (ప్రజల విషయంలో సిఫారసు చేయడానికి) ఆయనకు అనుమతి ఇవ్వబడుతుంది. నిజాయితి మరియు బంధుత్వాలను విడిచిపెట్టడం జరుగుతుంది. అవి రెండూ వచ్చి 'నరక వంతెన' (పుల్‌సిరాత్)కు ఇరుప్రక్కలా కుడి, ఎడమ దిశల్లో నించుంటాయి. (తరువాత ప్రజలు ఆ వంతెనను

قوله: «وَرَاءَ وَرَاءَ» هُو بالْفَتْحِ فِيهِمَا. وَقِيلَ: بِالضَّمِّ بِلا تَنْوِينٍ، وَمَعْنَاهُ: لَسْتُ بِتِلْكَ الدَّرَجَةِ الرَّفِيعَةِ، وَهِي كَلِمَةٌ تُذْكَرُ عَلَى سَبِيلِ التَّوَاضُعِ. وَقَدْ بَسَطْتُ مَعْنَاهَا في شَرْحِ صحيحِ مسلمٍ، والله أعلم. ـــ

దాటడం ప్రారంభిస్తారు). అయితే మీలోని తొలి సమూహం మెరుపులా ఆ వంతెనను దాటుతుంది. (హదీసు ఉల్లేఖకులు ఇలా అంటున్నారు: ఈ మాట విని) నేను, "దైవప్రవక్తా! నా తల్లిదండ్రులను మీకు అర్పింతును గాక! మెరుపులా దాటటమంటే ఏమిటి? (నాకు అర్థం కాలేదు!)" అని అడిగాను. దానికి ఆయన "మెరుపు రెప్పపాటులో ఎలా మెరిసి వెళ్ళిపోతుందో నీవు చూడలేదా?!" అని అన్నారు.

ఆ తరువాత (రెండవ సమూహం) వాయు వేగంతో వంతెన దాటి వెళ్ళి పోతుంది. ఆ తరువాత (వచ్చే సమూహం) పక్షివేగంతో దాటి వెళ్ళి పోతుంది. ఇంకా కాళ్ళపై పరిగెత్తే అత్యంత గట్టి మనుషుల్ని వారి ఆచరణలు (వంతెనను) దాటిస్తాయి. మీ ప్రవక్త (నేను) ఆ వంతెనపై నించొని, "ప్రభూ! రక్షించు, రక్షించు" అని అంటూ ఉంటాడు. చివరికి కొంతమంది దాసులు చేసుకున్న (మంచి) పనులు (వారిని వంతెన నుండి వేగంగా) తీసుకెళ్ళ లేకపోతాయి. ఒక వ్యక్తి అయితే అసలు నడవలేక కాళ్లు ఈడ్చుకుంటూ వెళతాడు. ఆ నరకవంతెన కిరుప్రక్కలా (కొక్కెముల మాదిరిగా) ముళ్లు వ్రేలాడబడి ఉంటాయి. చెప్పిన వాళ్ళని పట్టుకోమని వాటికి ఆజ్ఞ ఇవ్వబడి

ఉంటుంది. కనుక కొంతమంది (ఆ వంతెన దాటుతూ) గాయపడినప్పటికీ (నరకం నుండి) బయటపడతారు. కాని మరికొంత మందిని నరకంలో బోర్లాపడేయడం జరుగుతుంది. ఎవరి చేతిలోనైతే అబూహురైరా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. నిస్సందేహంగా నరకం డెబ్భై సంవత్సరాల (వ్యవధి అంత) లోతు ఉంటుంది. *(ముస్లిం)*

'వరా' అంటే ఆ మహోన్నత స్థానానికి నేను తగిన వాడిని కాదు అని అర్థం. అణకువను వ్యక్తీకరించడం కోసం ఈ పదాన్ని వాడతారు. ముస్లిం గ్రంథ తాత్పర్యంలో నేను ఈ పదం యొక్క భావాన్ని సవివరంగా తెలియజేశాను. వల్లాహు ఆలము.

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో చెప్పబడిన మొదటి విషయం ఏమిటంటే, హష్ర్ స్థలంలో మానవుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుంది. దైవప్రవక్తలు కూడా దైవసన్నిధిలో హాజరు కావడానికి, దైవం ముందు పల్లెత్తు మాట మాట్లాడటానికి జంకుతూ ఉంటారు. ఆఖరికి ప్రవక్తల నాయకుడైనటువంటి ముహమ్మద్ (సల్లం) కూడా "ప్రభూ! రక్షించు, రక్షించు" అని శరణు వేడుకుంటారంటే ఇక సామాన్య మానవులకు ఆ రోజు ఎంత కఠినంగా గడుస్తుందో ఊహించటం కష్టం కాదు.
2. ఈ హదీసు ద్వారా దైవప్రవక్త ముహమ్మద్ (సల్లం)గారి ప్రశస్తి వెల్లడౌతోంది. పరలోకంలో ఆయన దైవం ముందు భూత, భవిష్యత్, వర్తమాన మానవులందరి కోసం సిఫారసు చేస్తారు.
3. మానవులందరికీ నరక వంతెనను దాటవలసి ఉంటుంది.
4. ఇంకా ఈ హదీసులో నిజాయితీ తత్పరత, బంధుత్వాల విశిష్ఠతలు కూడా వివరించబడ్డాయి.

٢٠٤ ـ وعن أبي خُبَيْبٍ ـ بضم الخاءِ المعجمة ـ عبدِ الله بنِ الزُّبَيْرِ، رضيَ الله عنهما، قال: لَمَّا وَقَفَ الزُّبَيْرُ يَوْمَ الْجَمَلِ دَعَانِي فَقُمْتُ إِلَى جَنْبِهِ، فَقَالَ: يَابُنَيَّ! إِنَّهُ لا يُقْتَلُ الْيَوْمَ إِلَّا ظَالِمٌ أَوْ مَظْلُومٌ، وَإِنِّي لا أُرَانِي إِلّا سَأُقْتَلُ الْيَوْمَ مَظْلُوماً، وَإِنَّ مِنْ أَكْبَرِ هَمِّي لَدَيْنِي، أَفَتَرَى دَيْنَنَا يُبْقِي مِنْ مَالِنَا شَيْئاً؟ ثُمَّ قَالَ: يَابُنَيَّ! بِعْ مَالَنَا وَاقْضِ دَيْنِي، وَأَوْصَى بِالثُّلُثِ، وَثُلُثِهِ لِبَنِيهِ ـ يَعْنِي لِبَنِي عَبْدِ الله بنِ الزُّبيرِ ثُلُثُ الثُّلُثِ ـ قَالَ: فَإِنْ فَضَلَ مِنْ مَالِنَا بَعْدَ

204. హజ్రత్ అబూ ఖుబైబ్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) కథనం : (నా తండ్రి) జుబైర్ (రజి) జమల్ యుద్ధం జరిగిన రోజు (యుద్ధభూమిలో నించున్నప్పుడు నన్ను పిలిచారు. నేను ఆయన పిలుపు విని ఆయన ప్రక్కన నించున్నాను. అప్పుడాయన నాతో, "నాయనా! ఈ రోజు హతులయ్యేవారు బాధించేవాళ్ళయినా అయి ఉంటారు. లేక బాధితులయినా అయి ఉంటారు. నేను మాత్రం ఈ రోజు అన్యాయంగా చంపబడతానని అనుకుంటున్నాను. ఇప్పుడు నా మదిని ఎక్కువగా తొలుస్తున్నది నేను చేసిన అప్పు. మన అప్పు మన ధనంలో ఏమైనా మిగుల్చు తుందంటావా? (అంటే రుణం తీర్చిన తరువాత మన సంపదలో ఏమైనా మిగిలి ఉంటుందా?)" అని అన్నారు. ఆ తరువాత "మన ఆస్తి మొత్తం అమ్మేసి అప్పు తీర్చు నాయనా!" అని చెప్పారు. తన ధనంలో మూడో వంతును వసియ్యత్ (వీలు) చేశారు. ఆ మూడో వంతులోనే మూడో వంతు భాగం (తన కుమారుడైన) అబ్దుల్లాహ్ కుమారులకు చెందాలని ఆదేశించారు. "అప్పు తీర్చిన తరువాత నా సంపదలో ఏమయినా మిగిలితే అందులో మూడో వంతు నీ కుమారులకు చెందాలి" అని అన్నారు.

(హదీసు పరంపరలోని ఒకానొక ఉల్లేఖకులైన) హిషామ్ ఉవాచ : (ఈ

قَضَاءِ الدَّيْنِ شَيْءٌ فَتُلْتُهُ لِبَنِيكَ، قال هِشامٌ: وكانَ بَعْضُ وَلَدِ عَبْدِ الله قَدْ وازَى بَعْضَ بَنِي الزُّبَيْرِ خُبَيْبٍ وَعَبَّادٍ، وَلَهُ يَوْمَئِذٍ تِسْعَةُ بَنِينَ وَتِسْعُ بَنَاتٍ. قَالَ عَبْدُ الله: فَجَعَلَ يُوصِينِي بِدَيْنِهِ وَيَقُولُ: يَا بُنَيَّ! إِنْ عَجَزْتَ عَنْ شَيْءٍ مِنْهُ فَاسْتَعِنْ عَلَيْهِ بِمَوْلايَ. قَالَ: فَوَالله مَا دَرَيْتُ مَا أَرَادَ حَتَّى قُلْتُ: يَاأَبَتِ! مَنْ مَوْلاكَ؟ قَالَ: الله. قَالَ: فَوَالله مَا وَقَعْتُ في كُرْبَةٍ مِنْ دَيْنِهِ إِلَّا قُلْتُ: يَا مَوْلَى الزُّبَيْرِ! اقْضِ عَنْه دَيْنَهُ، فَيَقْضِيه. قَالَ: فَقُتِلَ الزُّبَيْرُ وَلَمْ يَدَعْ دِينَاراً وَلا دِرْهَماً إِلَّا أَرَضِينَ، مِنْهَا الْغَابَةُ وَإِحْدَى عَشْرَةَ دَاراً بِالْمَدِينَة، وَدَارَيْنِ بِالْبَصْرَةِ، وَدَاراً بِالْكُوفَة، وَدَاراً بِمِصْرَ. قال: وَإِنَّمَا كَانَ دَيْنُهُ الَّذي كَانَ عَلَيْهِ أَنَّ الرَّجُلَ كَانَ يَأْتِيهِ بِالمالِ، فَيَسْتَوْدِعُهُ إِيَّاهُ، فَيَقُولُ الزُّبَيْرُ: لَا وَلكنْ هُوَ سَلَفٌ إِنِّي أَخْشَى عَلَيْهِ الضَّيْعَةَ. وَمَا وَلِيَ إِمَارَةً قَطُّ وَلا جِبَايَةً ولا خَراجاً وَلا شَيْئاً إِلَّا أَنْ يَكُونَ في غَزْوٍ مَعَ رسولِ الله ﷺ، أَوْ مَعَ أبي بَكْرٍ وَعُمَرَ وَعُثْمَانَ رضي الله عنهم، قَالَ عَبْدُ الله:

సంఘటన జరిగిన కాలంలోనే) అబ్దుల్లాహ్ కుమారులైన ఖుబైబ్ మరియు అబ్బాద్‌లు, జుబైర్ (రజి) గారి కుమారులకు సమవయస్కులై ఉన్నారు (అంటే మనవళ్ళు కూడా చిన్న కుమారుల వయసుకి ఎదిగారన్న మాట!) అప్పుడు జుబైర్ (రజి) గారికి తొమ్మిదిమంది మగపిల్లలు, తొమ్మిది మంది ఆడపిల్లలు ఉన్నారు.

(హజ్రత్ అబ్దుల్లాహ్ అంటున్నారు): మా నాన్నగారు తన అప్పుని తీర్చమని నన్ను ఆదేశిస్తూ, "నాయనా! ఒకవేళ నీవు ఆ అప్పులో ఏ కొంతైనా తీర్చలేకపోతే అప్పుడు నీవు నా కార్యసాధకుణ్ణి సహాయం కోసం అర్థించు" అని అన్నారు. దానికి నేను, "దైవసాక్షి! కార్య సాధకుడు అంటే మీ ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థం కాలేదు" అని అన్నాను. "నాన్నగారు! మీ కార్యసాధకుడు ఎవరు?" అని కూడా అడిగాను. అందు కాయన "అల్లాహ్!" అని సమాధాన మిచ్చారు. దైవసాక్షిగా చెబుతున్నాను. ఆయన అప్పు తీర్చడం కష్టమనిపించి నప్పుడల్లా నేను, "ఓ జుబైర్ కార్యసాధకా! ఆయన రుణభారాన్ని తొలగించు" అని (దేవుడ్ని) వేడుకుంటూ ఉండేవాణ్ణి. ఆయన కార్యసాధకుడైన దేవుడే ఆయన రుణభారాన్ని తొలగించేవాడు. (నేను నిమిత్త మాత్రుణ్ణే).

فَحَسَبْتُ مَا كَانَ عَلَيْهِ مِنَ الدَّيْنِ فَوَجَدْتُهُ أَلْفَيْ أَلْفٍ وَمِائَتَيْ أَلْفٍ! فَلَقِيَ حَكِيمُ بْنُ حِزَامٍ عَبْدَ اللهِ بْنَ الزُّبَيْرِ فَقَالَ: يَاابْنَ أَخِي! كَمْ عَلَى أَخِي مِنَ الدَّيْنِ؟ فَكَتَمْتُهُ وَقُلْتُ: مِائَةُ أَلْفٍ. فَقَالَ حَكِيمٌ: وَاللهِ! مَا أَرَى أَمْوَالَكُمْ تَسَعُ هٰذِهِ! فَقَالَ عَبْدُ اللهِ: أَرَأَيْتَكَ إِنْ كَانَتْ أَلْفَيْ أَلْفٍ وَمِائَتَيْ أَلْفٍ؟ قَالَ: مَا أَرَاكُمْ تُطِيقُونَ هٰذَا، فَإِنْ عَجِزْتُمْ عَنْ

మా నాన్నగారు (ఈ యుద్ధంలోనే) చంపబడ్డారు. ఆయనకు కొన్ని భూముల ఆస్తి ఉంది. అవి తప్ప (నగదు రూపంలో) దీనార్లుగాని, దిర్హములుగాని ఆయన వదలిపెట్టిపోలేదు. ఆ భూముల్లోనే 'గాబా' భూమి కూడా ఒకటి. ఇంకా మదీనాలో పదకొండు ఇండ్లు, బస్రాలో రెండు ఇండ్లు, కూఫాలో ఒక ఇల్లు, ఈజిప్టులో ఒక ఇల్లు వదలిపెట్టి పోయారు. ఆయనపై ఉన్న రుణం (కూడా వాస్తవానికది రుణం కాదు అది) ఎలాంటిదంటే, ఎవడైనా తన ధనం తీసుకువచ్చి ఆయన దగ్గర భద్రపరచమని అప్పగిస్తే, దానికి ఆయన, "కాదు, ఇది అమానతు (అప్పగింత) కాదు. దీన్ని నేను మీ దగ్గర అప్పు తీసుకున్నానని భావించండి. ఎందుకంటే ఈ ధనం నా దగ్గర పాడయి (ఖర్చయి) పోతుందేమోనని భయంగా ఉంది" అని అనేవారు. (ఇస్లాంలో అమానతు (అప్పగింత)గా పెట్టిన ధనం పాడయిపోతే దానికి మూల్యం చెల్లించాల్సిన అవసరం లేదు. దీనికి భిన్నంగా అప్పుగా తీసుకున్న ధనాన్నయితే ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే వాపసు చేయక తప్పదు!) ఆయన ఎన్నడూ ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. పన్నుల వసూళ్ళుగాని, ఇంకా ఏ ఇతర వసూళ్ళపని గానీ చేయలేదు (ఒకవేళ ఆయన ప్రభుత్వ పదవిలో పనిచేసి వున్నట్లయితే ఆయన దగ్గరున్న ఈ ధనం అక్రమంగా ఆర్జించబడిందనే నింద

شَيْءٍ مِنْهُ فَاسْتَعِينُوا بِي. قَالَ: وَكَانَ الزُّبَيْرُ قَدِ اشْتَرَى الْغَابَةَ بِسَبْعِينَ وِمِائَةَ أَلْفٍ، فَبَاعَهَا عَبْدُ اللهِ بِأَلْفِ أَلْفٍ وَسِتمِائَةِ أَلْفٍ، ثُمَّ قَامَ فقال: مَنْ كَانَ لَهُ عَلَى الزُّبَيْرِ شَيْءٌ فَلْيُوافِنَا بِالْغَابَةِ، فَأَتَاهُ عَبْدُ اللهِ بْنُ جَعْفَرٍ، وَكَانَ لَهُ عَلَى الزُّبَيْرِ أَرْبَعُمِائَةِ أَلْفٍ، فَقَالَ لعَبْدِ اللهِ: إِنْ شِئْتُمْ تَرَكْتُهَا لَكُمْ؟ قَالَ عَبْدُ اللهِ: لا، قال: فَإِنْ شِئْتُمْ جَعَلْتُمُوهَا فِيمَا تُؤَخِّرُونَ إِنْ أَخَّرْتُمْ، فقال عَبْدُ اللهِ: لا،

మోపబడేదేమో!). అయితే ఆయన దైవప్రవక్త (స), అబూబక్ర్ (రజి), ఉమర్ (రజి), ఉస్మాన్ (రజి)లతోపాటు ధర్మ యుద్ధాల్లో పాల్గొనేవాళ్ళు (అంటే ఈ ధనం యుద్ధప్రాప్తిగా లభించిందన్న మాట!)

అబ్దుల్లాహ్ (రజి) ఇంకా ఇలా అంటున్నారు: ఆయన అప్పు మొత్తాన్ని నేనొక సారి లెక్క పెట్టి చూస్తే అది ఇరవై రెండు లక్షలదాకా తేలింది. హకీం బిన్ హిజామ్ (రజి) నన్ను కలిసినప్పుడు నాతో, "భాతృజా! నా సోదరునికి (జుబైర్‌కి) ఎంత అప్పు ఉంది?" అని అడిగారు. నేను నిజాన్ని దాచుతూ "ఒక లక్ష" అని చెప్పాను. దానికి ఆయన, "దైవసాక్షి! మీ నాన్న నీ కోసం విడిచిపెట్టి వెళ్ళిన ధనం ఇంత అప్పుని తీర్చలేదని నా అనుమానం" అని అన్నారు. అందుకు నేను "అప్పు ఇరవై లక్షలుంటే?" అని అడిగాను. దానికి, "నువ్వు (ఇంతపెద్ద) అప్పు తీర్చలేవనే నేను భావిస్తున్నాను. ఒకవేళ నువ్వు నిజంగానే దాన్ని తీర్చలేక పోయినప్పుడు నా సహాయాన్ని అర్థించవచ్చు" అని అన్నారు హకీం బిన్ హిజామ్ (రజి).

"(మా నాన్న) జుబైర్ 'గాబా' భూమిని అప్పట్లో లక్షా డెబ్భైవేలకు కొన్నారు" అని అబ్దుల్లాహ్ (రజి) తెలిపారు. ఆ భూమినే అబ్దుల్లాహ్ (రజి) పదహారు లక్షలకు

قال: فَاقْطَعُوا لي قِطْعَةً، قال عَبْدُ الله: لَكَ مِنْ هٰهُنا إلى هٰهُنَا. فَبَاعَ عبدُ اللهِ مِنْهَا، فَقَضَى عَنْه دَيْنَهُ، وَأَوْفَاهُ وَبَقِيَ مِنْهَا أَرْبَعَةُ أَسْهُمٍ وَنِصْفٌ، فَقَدِمَ عَلَى مُعَاوِيَةَ وَعِنْدَهُ عَمْرُو بْن عُثْمَانَ، وَالْمُنْذِرُ بْنُ الزُّبَيْرِ، وَابْنُ زَمْعَةَ. فقال لَهُ مُعَاوِيَةُ: كَمْ قُوِّمَتِ الْغَابَةُ؟ قالَ: كُلُّ سَهْمٍ بِمِائَةِ أَلْفٍ قال: كَمْ بَقِيَ مِنْهَا؟ قالَ: أَرْبَعَةُ أَسْهُمٍ وَنِصْفٌ، فَقَالَ الْمُنْذِرُ بْنُ الزُّبَيْرِ: قَدْ أَخَذْتُ مِنها سَهْماً بِمِائَةِ أَلْفٍ. قالَ عَمْرُو بْن عُثْمَانَ: قَدْ أَخَذْتُ مِنْهَا سَهْماً بِمِائَةِ أَلْفٍ. وَقَالَ زَمْعَةُ: قَدْ أَخَذْتُ سَهْماً بِمِائَةِ أَلْفٍ، فَقَالَ مُعَاوِيَةُ: كَمْ بَقِيَ مِنْهَا؟ قالَ: سَهْمٌ وَنِصْفُ سَهْمٍ، قالَ: قَدْ أَخَذْتُهُ بِخَمْسِينَ وَمِائَةِ أَلْفٍ. قالَ: وَبَاعَ عَبْدُ الله بْنُ جَعْفَرٍ نَصِيبَهُ مِنْ مُعَاوِيَةَ بِسِتِّمِائَةِ أَلْفٍ. فَلَمَّا فَرَغَ ابْنُ الزُّبَيْرِ مِنْ قَضَاءِ دَيْنِهِ قَالَ بَنُو الزُّبَيْرِ: اقْسِمْ بَيْنَنَا مِيرَاثَنَا. قالَ: وَاللهِ! لا أَقْسِمُ بَيْنَكُمْ حَتَّى أُنَادِيَ بالمَوسِمِ أَرْبَعَ سِنِينَ: أَلا مَنْ كَانَ لَهُ عَلَى الزُّبَيْرِ دَيْنٌ فَلْيَأْتِنَا فَلْنَقْضِهِ.

అమ్మారు. ఆ తరువాత ఆయన నిలబడి, "(మా నాన్న) జుబైర్ (రజి) ఎవరికైనా అప్పు ఇవ్వాల్సి ఉంటే వారు 'గాబా' భూమి దగ్గర మమ్మల్ని కలుసు కొని మా నుండి తమ అప్పుని వసూలు చేసుకోవచ్చు" అని ప్రకటించారు. ఈ ప్రకటన విని అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ (రజి) ఆయన దగ్గరికి వచ్చి "మీరు కోరుకుంటే (మీ నాన్న నుండి నాకు రావలసిన) అప్పును మాఫీ చేయగలను" అని అన్నారు. అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ 'అక్కర్లేద'న్నారు. అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ (రజి) మళ్ళీ, "కావాలనుకుంటే మీరు నా అప్పుని (ఇప్పుడు కాకుండా) తరువాతయినా ఇవ్వొచ్చు" అని అన్నారు. అబ్దుల్లాహ్ దానిక్కూడా ఒప్పుకోలేదు. అప్పుడు ఆయన "(సరే, అయితే) ఈ భూమిలోని ఒక భాగాన్ని నాకిచ్చేయండి" అని అడిగారు. దానికి అబ్దుల్లాహ్ "ఇక్కణ్ణుంచి ఇక్కడిదాకా మీదండి" అని అన్నారు. (ఇంకా) ఆ భూమిలోని కొంతభాగాన్ని అమ్మి దాంతో (తండ్రి) జుబైర్ అప్పుని పూర్తిగా తీర్చే శారు. ఇంకా ఆ భూమిలో నాలుగున్నర భాగాలు మిగిలి ఉన్నాయి.

ఆ తరువాత అబ్దుల్లాహ్ ముఆవియా (రజి) దగ్గరికి వెళ్ళారు. ఆ సమయంలో అమ్ర్ బిన్ ఉస్మాన్, ముంజిర్ బిన్ జుబైర్ మరియు ఇబ్నె జమఆ కూడా

فَجَعَلَ كُلَّ سَنَةٍ يُنَادِي فِي الْمَوسِمِ، فَلَمَّا مَضَى أَرْبَعُ سِنِينَ قَسم بَيْنَهُمْ وَدَفَعَ الثُّلُثَ. وكَان للزُّبَيْرِ أَرْبَعُ نِسْوَةٍ، فَأَصَابَ كُلَّ امْرَأَةٍ أَلْفُ أَلْفٍ وَمِائتَا أَلْفٍ، فَجَمِيعُ مَالِهِ خَمْسُونَ أَلْفِ أَلْفٍ وَمِائتَا أَلْفٍ، رواه البخاري.

అక్కడే కూర్చొని ఉన్నారు. ముఆవియా అబ్దుల్లాహ్‌ను, "గాబా (భూమి) విలువ ఎంత?" అని అడిగారు. దానికి ఆయన, "ఒక్కోభాగం లక్ష" అని జవాబిచ్చారు. "ఇంకా ఎన్ని భాగాలు మిగిలి ఉన్నాయి?" అని మళ్ళీ అడిగారు. నాలుగున్నర భాగాలు ఇంకా మిగిలున్నాయని అబ్దుల్లాహ్ సమాధానమిచ్చారు. అప్పుడు ముంజిర్ బిన్ జుబైర్ కల్పించుకొని, "మిగిలున్నవాటిలో ఒక భాగాన్ని నేను లక్షకు తీసుకుంటున్నాను" అని అన్నారు. ఆ తరువాత అమ్ర్ బిన్ ఉస్మాన్, "లక్షకు నేను (కూడా) ఒక భాగం తీసుకున్నాను" అన్నారు. అలాగే ఇబ్నె జమఅ కూడా ఒక భాగాన్ని లక్షకు కొంటానని ప్రకటించారు.

ఆ తరువాత ముఆవియా (రజి), "ఇప్పుడెన్ని భాగాలు మిగిలున్నాయి?" అని అడిగారు. "ఒకటిన్నర భాగాలు ఇంకా మిగిలి ఉన్నాయని అబ్దుల్లాహ్ చెప్పారు. అప్పుడు ముఆవియా (రజి) "దీన్ని నేను లక్షన్నరకు తీసుకున్నాను" అని అన్నారు. అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ తన భూభాగాన్ని ముఆవియాకు ఆరు లక్షలకు అమ్మారని అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) తెలిపారు. అబ్దుల్లాహ్ అప్పంతా తీర్చేసిన తరువాత జుబైర్ కుమారులు తమ ఆస్తిని తమకు పంచిపెట్టమని కోరారు. దానికి అబ్దుల్లాహ్ (రజి) తన సోదరులతో, "దైవసాక్షి! హజ్

కాలాల్లో (ఎడతెగ కుండా) నాలుగు సంవత్సరాల పాటు "జుబైర్ (రజి) ఎవరికైనా అప్పు ఇవ్వాల్సి వుంటే మా దగ్గరికి రండి. ఆయన అప్పుని మేము తీరుస్తాం" అని ప్రకటించాలి. అంత వరకూ నేను ఆస్తిని మీ మధ్య పంచేది లేదు" అని అన్నారు. అన్నట్లుగానే ఆయన ప్రతి సంవత్సరం హజ్ కాలంలో (జుబైర్ అప్పుకి సంబం ధించిన) ప్రకటన చేసేవారు. నాలుగు సంవత్సరాలు గడిచిన తరువాత (మిగి లిన ఆస్తిని) వారి మధ్య పంచేశారు. వీలు ప్రకారం మూడో వంతు ఆస్తిని సంబంధిత వ్యక్తు లకు ఇచ్చేశారు. జుబైర్ (రజి)కు నలుగురు భార్యలుండేవారు. ఒక్కో భార్యకు పన్నెండు లక్షల చొప్పున (ఆస్తిలో వాటాగా) లభించాయి. హజ్రత్ జుబైర్ (రజి) వదలివెళ్ళిన మొత్తం ఆస్తి ఐదు కోట్ల రెండు లక్షలు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని "ఖుమ్స్ (ఐదో భాగం) విధి" అన్న ప్రకరణంలో ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. మనిషికి తాను ఇంకా ఎక్కువకాలం బతకలేనన్న సందేహం కలిగినప్పుడు వీలైనంత త్వరగా వీలునామా రాసేయటం అభిలషణీయం.
2. ముందుగా ఆస్తిలో నుండి మృతుని రుణాన్ని తీర్చాలి. దాని తరువాతే వీలునామాను అమలుపరచటంగాని, ఆస్తిని వారసుల మధ్య పంచడంగాని చేయాలి.
3. తండ్రులు బ్రతికివున్నప్పుడు అవసరమనుకుంటే మనవళ్ల పేర కూడా వీలునామా రాయవచ్చు.
4. అప్పు తీర్చగల స్థోమత ఉన్నవాడు అప్పు పుచ్చుకోవడం ధర్మసమ్మతమే.
5. భూములు, ఇండ్లు, ఆస్తిపాస్తులు కూడబెట్టుకోవచ్చు. ధర్మసమ్మతమైన మార్గాల ద్వారా సంపాదిస్తున్నప్పుడు ఇస్లాం ధర్మం అలాంటి సంపాదనపై పరిమితులు విధించదు.

6. అల్లాహ్‌పై హజ్రత్ జుబైర్ (రజి) గారికున్న నమ్మకం మరియు విశ్వాసాలు ఆదర్శ ప్రాయమైనవి. ప్రతి విశ్వాసీ అలాంటి నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్గిఉండాలి.

7. ఈ హదీసు ప్రవక్త సహచరుల ఉదాత్త గుణాలను చాటిచెబుతోంది. కొంతమంది అప్పు తీర్చడంలో అబ్దుల్లాహ్ (రజి)కు సహకరించారు. మరికొందరైతే తమకు రావలసిన అప్పుని వాయిదా వేయవచ్చని, అవసరమైతే పూర్తిగా కూడా మాఫీ చేస్తామని కూడా ముందుకు వచ్చారు. కాని అబ్దుల్లాహ్ (రజి) మాత్రం దానికి ఒప్పుకోకుండా తన నిరపేక్షాభావాన్ని వ్యక్తం చేశారు. వారి హక్కుల్ని వారికి ఇచ్చివేసి అందరికన్నా ఉత్తమంగా వ్యవహరించారు.

8. దైవమార్గంలో పోరాడేవాని సంపదలో దైవంపై పూర్తినమ్మకం కలిగివున్న వాని సంపాదనలో శుభం ప్రాప్తమవుతుంది. అందుకే హజ్రత్ జుబైర్ (రజి) గారి భూమి దాని అసలు ఖరీదుకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ ధర పలికింది. అప్పంతా తీర్చిన తరువాత కూడా చాలా ధనం మిగిలిపోయింది.

9. హజ్రత్ జుబైర్ (రజి) గారి ఉత్తమ నైతికత, ప్రజల పట్ల ఆయన శ్రేయోభిలాష భావాలు ఈ హదీసు ద్వారా వెల్లడౌతున్నాయి. ప్రజలు వస్తువులు భద్రపరచమని ఇస్తే ఆయన వాటిని అప్పుగా స్వీకరించేవారు. తనకు నష్టం జరిగినా ఫరవాలేదు గాని ప్రజలకు మాత్రం నష్టం జరగకూడదని ఆయన కోరుకునేవారు.

10. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) గారి కార్యదక్షత ప్రశంసనీయం. ముందుగా ఆయన తన తండ్రి రుణభారాన్ని దించిన తరువాతే ఆస్తిని వారసులకు పంచారు. నీతి, నిజాయితీలతో వ్యవహరించారు.

11. వారసులు కూడా మాటిమాటికీ ఆస్తివాటాల సంగతి ఎత్తకుండా జుబైర్ (రజి) రుణభారం తొలగిపోయేవరకు సహకరించారు.

26వ అధ్యాయం

٢٦ - بَابُ تَحْرِيمِ الظُّلْمِ وَالأَمْرِ بِرَدِّ الْمَظَالِمِ

దుర్మార్గ నిషేధం, దౌర్జన్యాలను అడ్డుకోవాలనే ఆజ్ఞల గురించి.....

قال الله تعالى: ﴿ مَا لِلظَّالِمِينَ مِنْ حَمِيمٍ وَلَا شَفِيعٍ يُطَاعُ﴾ [غافر: ١٨]. وقال تعالى: ﴿وَمَا لِلظَّالِمِينَ مِن نَّصِيرٍ ﴾ [الحج: ٧١].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"దుర్మార్గులకు ఆప్తమిత్రుడుగాని, మాట చెల్లుబడి అయ్యే సిఫారసుదారుగాని ఎవ్వడూ ఉండడు." (అల్ మూమిన్ : 18)

"దుర్మార్గులకు సహాయపడే వాడెవ్వడూ ఉండడు." (అల్ హజ్ : 81)

وأَمَّا الأَحَادِيثُ فَمِنْهَا حَدِيثُ أَبِي ذَرٍّ رضي الله عنه الْمُتَقَدِّمُ في آخِرِ بَابِ الْمُجَاهَدَةِ.

ఇక ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసుల విషయానికొస్తే, ఇంతకుముందు 'పోరాట పటిమ' అనే అధ్యాయం చివర్లో వచ్చిన అబూజర్ (రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. (111వ హదీసు చూడండి)

٢٠٥ - وعن جابرٍ رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ قال: «اتَّقُوا الظُّلْمَ؛ فَإِنَّ الظُّلْمَ ظُلُمَاتٌ يَوْمَ الْقِيَامَةِ، وَاتَّقُوا الشُّحَّ فَإِنَّ الشُّحَّ أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ؛ حَمَلَهُمْ عَلَى أَنْ سَفَكُوا دِمَاءَهُم وَاسْتَحَلُّوا مَحَارِمَهُمْ» رواه مسلم.

205. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "దుర్మార్గానికి దూరంగా ఉండండి. ఎందుకంటే దుర్మార్గం ప్రళయదినాన కటిక చీకట్లవలె ఉంటుంది. ఇంకా పిసినారితనానికి దూరంగా ఉండండి. ఈ పిసినారితనమే మీకు పూర్వం గతించిన సమాజాల్ని సర్వనాశనం చేసింది; అయినవారి రక్తం

చిందించేందుకు, నిషిద్ధ విషయాల్ని ధర్మ సమ్మతం (హలాల్)గా తలపోసేందుకు ప్రేరేపించింది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల పుస్తకం)

ముఖ్యాంశాలు

మితిమీరిన ధనవ్యామోహాన్ని పిసినారితనం అంటారు. మనిషి ప్రాపంచిక సిరిసంపదలు, భోగభాగ్యాల వలలో చిక్కుకున్నప్పుడు ధర్మాధర్మాల సంగతిని మరచిపోతాడు. ఆఖరికి తన స్వార్థం కోసం ఇతరుల ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడడు. ఈ రోజు మన సమాజ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఉన్నవాడు లేని వాడిని దోచుకుంటున్నాడు. ధనవంతుడు ఇంకా ధనవంతుడై కోట్లకు పడగలెత్తుతున్నాడు. దానికోసం ఎన్ని అడ్డదారులు తొక్కవలసి వచ్చినా, ఎంతమంది అమాయకుల ప్రాణాలు పోయినాసరే తమ పబ్బం గడిస్తే చాలనుకుంటున్నారు. ప్రస్తుతం మన సమాజాన్ని ఏలుతున్న అవినీతి ఇలాగే కొనసాగితే మన సమాజం కూడా వినాశానికి లోనవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

٢٠٦ ـ وعن أبي هريرة رضي الله عنه أنَّ رسولَ الله ﷺ قال: «لَتُؤَدُّنَّ الْحُقُوقَ إِلَى أَهْلِهَا يَوْمَ الْقِيَامَةِ حَتَّى يُقَادَ لِلشَّاةِ الْجَلْحَاءِ مِنَ الشَّاةِ الْقَرْنَاءِ» رواه مسلم.

206. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ప్రళయదినాన మీరు హక్కుదారులకు వారి హక్కుల్ని తప్పకుండా ఇవ్వవలసి ఉంటుంది. ఆఖరికి కొమ్ములేని మేకకు కూడా కొమ్ములున్న మేకనుండి పరిహారం ఇప్పించబడుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయదినాన దేవుని దర్బారులో ఎలాంటి పక్షపాతానికి తావు లేకుండా తిరుగులేని న్యాయం జరుగుతుందని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. ఆఖరికి జంతువులు పరస్పరం కొట్లాడుకుంటే వాటిలోని పీడిత జంతువులకు కూడా న్యాయం చేకూరుస్తాడు దేవుడు. పరమ ప్రభువు బుద్ధిజ్ఞానాలు లేని జంతువులనే క్షమించనప్పుడు అన్నీ తెలిసిన మానవులు దుర్మార్గానికి ఒడిగడితే ఎలా క్షమిస్తాడు? అని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

٢٠٧ ـ وعن ابن عمرَ رضي الله عنهما قال: كُنَّا نَتَحَدَّثُ عَنْ حَجَّةِ الْوَدَاعِ وَالنَّبِيُّ ﷺ بَيْنَ أَظْهُرِنَا، وَلا نَدْرِي مَا حَجَّةُ الْوَدَاعِ، حَتَّى حَمِدَ اللهَ رسولُ الله ﷺ وَأَثْنَى عَلَيْهِ، ثُمَّ ذَكَرَ الْمَسِيحَ الدَّجَّالَ فَأَطْنَبَ في ذِكْرِهِ، وقالَ: «مَا بَعَثَ اللهُ مِنْ نَبِيٍّ إِلَّا أَنْذَرَهُ أُمَّتَهُ: أَنْذَرَهُ نُوحٌ وَالنَّبِيُّونَ مِنْ بَعْدِهِ، وَإِنَّهُ إِنْ يَخْرُجْ فِيكُمْ فَمَا خَفِيَ عَلَيْكُمْ مِنْ شَأْنِهِ فَلَيْسَ يَخْفَى عَلَيْكُمْ، إِنَّ رَبَّكُمْ لَيْسَ بِأَعْوَرَ، وَإِنَّهُ أَعْوَرُ عَيْنِ الْيُمْنَى، كَأَنَّ عَيْنَهُ عِنَبَةٌ طَافِيَةٌ. أَلَا إِنَّ اللهَ حَرَّمَ عَلَيْكُمْ دِمَاءَكُمْ وَأَمْوَالَكُمْ، كَحُرْمَةِ يَوْمِكُمْ هٰذَا، فِي بَلَدِكُمْ هٰذَا، فِي شَهْرِكُمْ هٰذَا، أَلا هَلْ بَلَّغْتُ؟» قالُوا: نَعَمْ، قالَ: «اللَّهُمَّ اشْهَدْ ـ ثَلاثاً ـ وَيْلَكُمْ، أَوْ: وَيْحَكُمْ، انْظُرُوا: لا تَرْجِعُوا بَعْدِي كُفَّاراً يَضْرِبُ بَعْضُكُمْ رِقَابَ بَعْضٍ» (رواه البخاري وروى مسلم بعضه)

207. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మా మధ్య ఉన్న ప్పుడే మేము 'హజ్జతుల్ విదా' (అంతిమ హజ్) గురించి మాట్లాడుకునే వాళ్ళం. అప్పటి కింకా మాకు 'హజ్జతుల్ విదా' అంటే ఏమిటో తెలీదు. ఎట్టకేలకు (హజ్జతుల్ విదా రానే వచ్చింది. ఆ సందర్భంగా) ఆయన దేవుని ప్రశంసల్నీ, పొగడ్తల్ని కొని యాడారు. ఆ తరువాత 'మసీహుద్దజ్జాల్' గురించి ప్రస్తావించారు. అతని గురించి వివరంగా తెలియజేస్తూ ఇలా అన్నారు: అల్లాహ్ పంపిన ప్రవక్తలందరూ తమ తమ జాతుల వారిని ఇతన్ని (అంటే దజ్జాల్) గురించి తప్పకుండా అప్రమత్తం చేశారు. నూహ్ - అలైహి - (తన జాతి ప్రజలను) ఇతన్ని గురించి భయ పెట్టారు. ఆయన తరువాత వచ్చిన ప్రవక్తలు కూడా భయపెట్టారు. ఒకవేళ అతను మీ మధ్య వెలిస్తే అతని రూపు రేఖలు మీకు తెలియకుండా ఉండవు (మీరతన్ని చాలా తేలికగా గుర్తుపట్ట వచ్చు). దేవుడు ఒంటికన్ను వాడు కాదన్న సంగతైతే రహస్యంగా లేదు కదా! కాని అతను మాత్రం ఒంటికన్నువాడై ఉంటాడు. అతనికి ఒక్క కుడి కన్ను మాత్రమే ఉంటుంది. అదీ ద్రాక్ష పండులా ఉబ్బినట్లు కనిపిస్తుంది.

జాగ్రత్త! మీ నగరంలో, మీ ప్రదేశంలో ఈనాటి ఈ రోజు మీ కొరకు నిషిద్ధమైనట్లే (పరస్పరం) అల్లాహ్ మీ రక్తాన్ని, మీ ధనాన్ని నిషిద్ధం (హరాం) చేశాడు. నేను

మీకు (దేవుని సందేశాన్ని) అంద జేశానా?''

దానికి ఆయన అనుచరులందరూ (ముక్తకంఠంతో) అవునన్నారు. అప్పుడు ఆయన (ఆకాశం వైపు తలెత్తి) ''అల్లాహ్! (దీనికి) నీవు సాక్షిగా ఉండు'' అని మూడుసార్లు అన్నారు. ఆ తరువాత ''మీరు నాశనమైపోతారు జాగ్రత్త! (లేక) మీ స్థితి కడు శోచనీయం చూడండి! నా తదనంతరం మీరు పరస్పరం మెడలు నరుక్కుంటూ అవిశ్వాసులై పోరాదు'' అని అన్నారు. (దీనిని బుఖారీ ఉల్లేఖించారు. ముస్లిం ఇందులోని కొంతభాగాన్ని మాత్రం ఉల్లేఖించారు.)

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది).

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో మసీహుద్దజ్జాల్ పుట్టుకను ప్రళయం రాకకు సూచనగా చెప్పబడింది. విశ్వాసులు మసీహుద్దజ్జాల్‌ని గుర్తుపట్టి అతని వలలో చిక్కుకోకుండా ఉండేందుకు అతని రూపురేఖల్ని కూడా వర్ణించడం జరిగింది. 'మసీహ్' అంటే ఒంటికన్నువాడు. 'దజ్జాల్' అనేది 'దజ్ల్' అనే పదం నుండి వచ్చిన అతిశయ పదం. దీనికి 'మోసకారి' అని అర్థం. ఇతను ప్రళయానికి ముందు చాలామందిని మోసం చేసి సన్మార్గం నుండి భ్రష్టుపట్టిస్తాడని హదీసుల్లో చెప్పబడింది.
2. ముస్లింల ధనప్రాణాలు పరస్పరం నిషిద్ధం గావించబడ్డాయి. కనుక ప్రతి ముస్లిం తోటి ముస్లిం ధన, మాన ప్రాణాలను పరిరక్షించాలి.
3. ముస్లింలు ఒకరినొకరు చంపుకోవటం మహాపాపం. ఇది 'కుఫ్ర్'కు దారితీస్తుంది.

٢٠٨ ـ وعن عائشةَ رضي الله عنها أنَّ رسولَ الله ﷺ قال: «مَنْ ظَلَمَ قِيدَ شِبْرٍ مِنَ الأرْضِ طُوِّقَهُ مِنْ سَبْعِ أَرَضِينَ» متفقٌ عليه.

208. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : ఎవడైనా ఒక జానెడు భూ భాగాన్ని బలవంతంగా లాక్కొని ఎవరి

పైనయినా దౌర్జన్యం చేస్తే (ప్రళయ దినాన అతని మెడకు) ఏడు భూ (గోళ)ముల కంఠబంధం తొడిగించడం జరుగుతుంది." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని 'అత్యాచారాల' ప్రకరణంలోనూ సహీహ్ ముస్లింలోని 'వాణిజ్య' ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో కొంచెం దౌర్జన్యానికి పాల్పడినా, పరలోకంలో అది పెద్ద శిక్షకు కారణభూతమవుతుందని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

٢٠٩ ـ وعن أبي موسى رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إنَّ اللهَ لَيُمْلِي للظَّالِمِ فَإِذَا أَخَذَهُ لَمْ يُفْلِتْهُ» ثُمَّ قَرَأَ: ﴿وَكَذَٰلِكَ أَخْذُ رَبِّكَ إِذَآ أَخَذَ ٱلْقُرَىٰ وَهِىَ ظَٰلِمَةٌ ۚ إِنَّ أَخْذَهُۥٓ أَلِيمٌ شَدِيدٌ ﴿١٠٢﴾﴾ [هود: ١٠٢] متفقٌ عليه.

209. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : నిశ్చయంగా దేవుడు దౌర్జన్యం చేసేవాడికి అవకాశం ఇస్తాడు. కాని ఆయన అతన్ని పట్టుకున్నాడంటే ఇక (శిక్షించకుండా) వదలిపెట్టడు." ఆ తరువాత ఆయన ఈ సూక్తిని పఠించారు: "నీ ప్రభువు ఒక దుర్మార్గపు నగరాన్ని శిక్షించదలిస్తే ఆయన శిక్ష ఇలాగే ఉంటుంది. నిజంగానే ఆయన శిక్ష బహు కఠినమైనది, బాధాకరమైనది. (హూద్ : 102) *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యాన ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాల పుస్తకంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

దేవుడు దౌర్జన్యాలు చేసేవాడిని కొంతకాలం పాటు శిక్షించకుండా వదలిపెడతాడు. కాని అతని పాపం పండాక అతన్ని పట్టుకున్నాడంటే ఇక ఆయన పట్టునుండి విడిపించుకునే మార్గమేదీ ఉండదు. కనుక దౌర్జన్యాలకు, అత్యాచారాలకు దూరంగా ఉండాలి. దౌర్జన్యం చేసినా శిక్ష పడట్లేదని సంబరపడిపోకూడదు. దైవాగ్రహం ఎప్పుడు విరుచుకుపడుతుందో, దేవుడు వేసిన ఉచ్చు ఎప్పుడు బిగుసుకుంటుందో ఎవరికీ తెలియదు!

٢١٠ ـ وعن مُعَاذٍ رضي الله عنه قال: بَعَثَنِي رسولُ الله ﷺ فقال: «إِنَّكَ تَأْتِي قَوْماً مِنْ أَهْلِ الْكِتَابِ، فَادْعُهُمْ إِلَى شَهَادَةِ أَنْ لا إِلٰهَ إِلَّا الله، وَأَنِّي رسولُ الله، فإنْ هُمْ أَطَاعُوا لذٰلكَ، فَأَعْلِمْهُمْ أَنَّ الله قَدِ افْتَرَضَ عَلَيْهِمْ خَمْسَ صَلَوَاتٍ فِي كُلِّ يَوْمٍ وَلَيْلَةٍ، فَإِنْ هُمْ أَطَاعُوا لذٰلكَ، فَأَعْلِمْهُمْ أَنَّ الله قَدِ افْتَرَضَ عَلَيْهِمْ صَدَقَةً تُؤْخَذُ مِنْ أَغْنِيَائِهِمْ فَتُرَدُّ عَلَى فُقَرَائِهِمْ، فَإِنْ هُمْ أَطَاعُوا لذٰلكَ، فَإِيَّاكَ وَكَرَائِمَ أَمْوَالِهِمْ. وَاتَّقِ دَعْوَةَ الْمَظْلُومِ فَإِنَّهُ لَيْسَ بَيْنَهَا وَبَيْنَ الله حِجَابٌ» متفقٌ عليه.

210. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) నన్ను (యమన్ వైపుకు) పంపినప్పుడు ఇలా హిత బోధ చేశారు: (ఓ ముఆజ్!) నువ్వు గ్రంథ వహులైన ప్రజల దగ్గరికి వెళుతున్నావు. (కనుక ముందుగా) నువ్వు వారిని అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు, ముహమ్మద్ దైవప్రవక్త అని సాక్ష్యం పలకమని ఆహ్వానించు. వారు నీ మాట వింటే అప్పుడు, దేవుడు రేయింబవళ్ళలో వారిపై ఐదు (పూటల) నమాజులు విధిగా చేశాడని వారికి చెప్పు. దానికీ వారు ఒప్పుకుంటే, దేవుడు వారిపై జకాత్ దానాన్ని విధిగా చేశాడని, అది వారి ధనవంతుల నుండి వసూలు చేయబడి వారిలోని బీదవారికి పంచబడుతుందని తెలియజెయ్యి. అందుక్కూడా అంగీకరిస్తే (జకాత్ వసూలు చేసినప్పుడు) నీవు (న్యాయంగా) వారి సంపదలోని నాణ్యమైన వస్తువుల్ని తీసుకోకుండా జాగ్రత్తపడు. (అలా చేస్తే వారిని పీడించినట్లవుతుంది కనుక) పీడితుని ఆర్తనాదం నుండి నిన్ను నీవు రక్షించుకో. ఎందుకంటే, పీడితుని ఆర్తనాదానికి - దేవునికి మధ్య ఎలాంటి అడ్డుతెర లేదు (అతని శాపానికి దేవుడు తప్పకుండా ఆమోద ముద్రవేస్తాడు). *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలోనూ, యుద్ధాల ప్రకరణంలోనూ ఏకేశ్వరోపాసనా సిద్ధాంత ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

1. దైవ తిరస్కారులతో యుద్ధం అనివార్యమైపోతే యుద్ధం చేసే ముందు వారిని ఇస్లాం స్వీకరించమని ఆహ్వానించాలి. ఆ తరువాత వారికి నమాజ్, జకాత్ ఇంకా ఇతర విధుల గురించి బోధించాలి.
2. ఒక ప్రాంతంలోని ధనవంతుల నుండి జకాత్ ధనాన్ని వసూలు చేస్తే దాన్ని ఆ ప్రాంతంలోని బీదవారికే పంచిపెట్టాలి. మిగిలిపోతే ఇతర ప్రాంతాలకు కూడా తరలించవచ్చు.
3. జకాత్ వసూళ్ళపై నియుక్తులైన ఉద్యోగులు జకాత్ వసూలు చేసినప్పుడు ప్రజలపై దౌర్జన్యం చేయకూడదు. దౌర్జన్య పీడితుల శాపం ఊరికేపోదు. అల్లాహ్ దానిని తప్పకుండా అంగీకరిస్తాడు.

٢١١ ـ وعن أبي حُمَيْدٍ عبد الرَّحْمٰنِ بْن سَعْدٍ السَّاعِدِيِّ رضي الله عنه قالَ: اسْتَعْمَلَ النَّبِيُّ ﷺ رَجُلاً مِنَ الأَزْدِ يقالُ لَهُ: ابْنُ اللُّتْبِيَّةِ عَلَى الصَّدَقَةِ، فَلَمَّا قَدِمَ قال: هٰذَا لَكُم، وَهٰذَا أُهْدِيَ إِلَيَّ، فَقَامَ رسولُ الله ﷺ عَلَى الْمِنْبَرِ، فَحَمِدَ اللهَ وَأَثْنَى عَلَيْهِ، ثُمَّ قالَ: «أَمَّا بَعْدُ فَإِنِّي أَسْتَعْمِلُ الرَّجُلَ مِنْكُمْ عَلَى الْعَمَلِ مِمَّا وَلَّانِي اللهُ، فَيَأْتِي فَيَقُولُ: هٰذَا لَكُمْ، وَهٰذَا هَدِيَّةٌ أُهْدِيَتْ إِلَيَّ، أَفَلا جَلَسَ في بَيْتِ أَبِيْهِ أَوْ أُمِّهِ حَتَّى تَأتِيَه هَدِيَّتُهُ إِنْ كَانَ صَادِقاً،

211. హాజత్ అబూ హుమైద్ అబ్దుర్రహ్మాన్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) అజ్ద్ తెగకు చెందిన ఒక వ్యక్తిని జకాత్ వసూళ్ళ కోసం ఉద్యోగిగా నియమించారు. అతణ్ణి ఇబ్నె లుత్‌బియ్యా అని పిలిచే వారు. అతను (జకాత్ వసూళ్ళు అయిపోయిన తరువాత) తిరిగివచ్చి, "ఈ సొమ్ము మీది. ఇది మాత్రం నాకు కానుకగా ఇవ్వబడింది" అని అన్నాడు.

అతను అన్నది విని దైవప్రవక్త (స) (మస్జిదులోని) వేదికపైకెక్కి దైవస్తోత్రం చేసిన తరువాత ఇలా అన్నారు -

"దేవుడు నాకు అప్పగించిన అధికారిక విషయాల్లోని (జకాత్ వసూళ్ళ) పనిపై ఒకర్ని నేను ఉద్యోగిగా నియమిస్తే, అతనేమో (వసూళ్ళు జరిగిన తరువాత) 'ఇది మీది. ఇది నాకు కానుకగా ఇవ్వ

والله لا يَأخُذُ أَحَدٌ مِنكُمْ شَيْئاً بِغَيْرِ حَقِّهِ إِلَّا لَقِيَ اللهَ تَعَالَى، يَحْمِلُهُ يَوْمَ الْقِيَامَةِ، فَلا أَعْرِفَنَّ أَحَداً مِنكُم لَقِيَ اللهَ يَحْمِلُ بَعِيراً لَهُ رِغَاءٌ، أَوْ بَقَرَةً لَهَا خُوَارٌ، أَوْ شَاةً تَيْعَرُ» ثُمَّ رَفَعَ يَدَيْهِ حَتَّى رُؤِيَ بَيَاضُ إِبْطَيْهِ فَقَالَ: «اللَّهُمَّ هَلْ بَلَّغْتُ» ثَلاثاً. متفقٌ عليه.

బడింది' అని అంటున్నాడు. అలా గయితే అతను (జకాత్ పనిమీద వెళ్ళ కుండా) తన తండ్రి ఇంట్లోనో, తల్లి ఇంట్లోనో ఎందుకు కూర్చొని ఉండ లేదు? అతను (కానుకలని) చెబుతున్న సంగతి నిజమే అయితే (ఇంట్లో కూర్చొని ఉన్నా) ఈ కానుకలు అతనికి చేరాల్సిం దిగా! దైవసాక్షిగా చెబుతున్నాను. మీలో ఎవరైనా సరే (జకాత్ వసూళ్ళలో) తన హక్కు (జీతం)కు మించి ఏమైనా తీసు కుంటే ప్రళయ దినాన అతనా వస్తువుని ఎత్తుకొని ఉన్న స్థితిలోనే దైవాన్ని కలుసుకుంటాడు. (అక్రమంగా ఒంటెను తీసుకుంటే) ఒంటెనెత్తుకొని ఉన్న స్థితిలోనే కలుస్తాడు. ఆ ఒంటె (అతని వీపుపై) విలవిల్లాడుతూ ఉంటుంది. (ఆవుని తీసుకుంటే) అరుస్తూ ఉండే ఆవునే ఎత్తుకొని కలుస్తాడు. (ఒకవేళ మేకను తీసుకుంటే) మేకనే ఎత్తుకొని కలుస్తాడు. అది (అతని వీపుపై) 'మేమే' అని అరుస్తూ ఉంటుంది. నేను మీలో ఎవరినీ ఆ స్థితిలో చూడకూడదు సుమా!"

ఇలా అని ఆయన తన రెండు చేతులూ పెకెత్తారు. అలా చేతులెత్తి నప్పుడు ఆయన చంకల్లోని తెల్లదనం కనిపించింది. తరువాత ఆయన "ఓ అల్లాహ్! నేను (నీ సందేశాన్ని ప్రజలకు) అందజేశానా?" అని మూడుసార్లు అన్నారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణంలోనూ, జకాత్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని 'అప్పగింతల' ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు తీవ్రమైన మందలింపు ఉంది. నేడు చాలామంది ప్రభుత్వోద్యోగులు, అధికారులు తమ అధికారాన్ని ఆసరాగా చేసుకొని అక్రమంగా, అన్యాయంగా జేబులు నింపుకుంటున్నారు. ప్రజలు కూడా తమ స్వార్థ ప్రయోజనాల నిమిత్తం అధికారులకు అనేక కానుకలూ, బహుమతులు సమర్పించుకుంటూ ఉంటారు. అలాంటి అవినీతిపరులైన అధికారుల్ని ఈ హదీసు పరలోక శిక్షకోసం నిరీక్షించమని హెచ్చరిస్తోంది. దీనిప్రకారం అధికారం ఆసరాతో సంపాదించిన ధనమంతా లంచంగానే పరిగణించబడుతుంది. లంచం తీసుకోవటం, ఇవ్వటం రెండూ అధర్మకార్యాలే.

٢١٢ - وعن أبي هُرَيْرَةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «مَنْ كَانَتْ عِنْدَهُ مَظْلَمَةٌ لأخِيهِ؛ مِنْ عِرْضِهِ أَوْ مِنْ شَيْءٍ، فَلْيَتَحَلَّلْهُ مِنْهُ الْيَوْمَ قَبْلَ أَنْ لا يَكُونَ دِينَارٌ وَلَا دِرْهَمٌ؛ إِنْ كَانَ لَهُ عَمَلٌ صَالِحٌ أُخِذَ مِنْهُ بِقَدْرِ مَظْلَمَتِهِ، وَإِنْ لَمْ يَكُنْ لَهُ حَسَنَاتٌ أُخِذَ مِنْ سَيِّئَاتِ صَاحِبِهِ فَحُمِلَ عَلَيْهِ» رواه البخاري.

212. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరైనా సాటి సోదరుని మానమర్యాదలకు సంబంధించిన విషయంలోగాని, మరే విషయంలోనైనాగాని అతనిపై దౌర్జన్యానికి పాల్పడితే, (ఆ పాపాన్ని దూరం చేసుకోవటం కోసం) దీనార్లుగాని, దిర్హములు గాని లభించని రోజు దాపురించక ముందు - ఈ రోజే అతను ఆ పాపాన్ని ప్రక్షాళనం చేసుకోవాలి. (లేకపోతే ఆ రోజు పాపాన్ని తొలగించే పద్ధతి ఎలాగుంటుందంటే) దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తి దగ్గర సత్కార్యాలు ఉంటే, అతన్నుండి అతని దౌర్జన్యానికి సమానంగా సత్కార్యాలు తీసుకొని (పీడితులకు పంచడం జరుగుతుంది). ఒకవేళ అతని దగ్గర

సత్కార్యాలు అయిపోతే అతని ప్రత్యర్థి పాపాలను కూడా అతనిపైనే మోపటం జరుగు తుంది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో దౌర్జన్యాలకు, అత్యాచారాలకు పాల్పడి బాధితుల నుండి క్షమాభిక్ష పొందకుండా లేదా దాని పరిహారాన్ని చెల్లించకుండా మరణిస్తే పరలోకంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ఈ హదీసు బోధిస్తోంది. కనుక సాటి మానవులను హింసించడంగాని, వారి హక్కులను కాజేయటంగాని చేస్తే చివరికి వినాశమే గతి అని గ్రహించాలి.

٢١٣ ـ وعن عبدِ الله بنِ عَمْرو بنِ الْعَاص رضي الله عنهما عن النَّبِيِّ ﷺ قال: «الْمُسْلِمُ مَنْ سَلِمَ الْمُسْلِمُونَ مِنْ لِسَانِهِ وَيَدِهِ، وَالْمُهَاجِرُ مَنْ هَجَرَ مَا نَهَى اللهُ عَنْهُ» متفقٌ عليه.

213. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : తన నోటితోగాని, చేత్తోగాని ఇతర ముస్లిం లకు బాధ కలగకుండా మసలుకునే వాడే (నిజమైన) ముస్లిం. దేవుడు వారించిన విషయాలకు దూరంగా ఉండేవాడే (పాస్తవానికి) 'ముహాజిర్' (అంటే దైవమార్గంలో ప్రస్థానం చేసేవాడు).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాసప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

తన మాటలవల్లగాని, చేతల వల్లగాని ఇతరులకు ఎలాంటి హాని జరగకుండా జాగ్రత్తపడేవాడే నిజమైన ముస్లిం అనబడటానికి అర్హుడు. అలాగే దైవ అవిధేయతకు దూరంగా ఉండేవాడే వాస్తవానికి ముహాజిర్. ఒక వ్యక్తి హిజ్రత్ (దైవమార్గంలో వలసపోవటం) చేసినప్పటికీ దైవ అవిధేయతను విడనాడకపోతే ఇక ఆ హిజ్రత్ వల్ల అతనికి ప్రయోజనం ఏముంటుంది? అసలు హిజ్రత్ అంటేనే దైవప్రసన్నత కోసం అన్నింటినీ వదలుకోవడం. మనిషి తన ప్రాంతాన్ని, ఆస్తి అంతస్తుల్ని, బంధుమిత్రులందరినీ వదలుకొని దైవమార్గంలో వలసపోయినప్పటికీ, దేవుడు వారించిన విషయాలను విడిచిపెట్టి ఉండలేకపోతే దైవ సన్నిధిలో అతని 'ప్రస్థానం' ఒక ప్రహసనంగా మాత్రమే మిగిలిపోతుంది.

٢١٤ ـ وعنه رضي الله عنه قال: كَانَ عَلَى ثَقَلِ النَّبِيِّ ﷺ رَجُلٌ يُقَالُ لَهُ كِرْكِرَةُ، فَمَاتَ، فقال رسول الله ﷺ: «هُوَ في النَّارِ» فَذَهَبُوا يَنْظُرُونَ إِلَيْهِ فَوَجَدُوا عَبَاءَةً قَدْ غَلَّهَا. رواه البخاري.

214. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త సామాను పర్యవేక్షణ కోసం ఒక వ్యక్తి నియమితుడై ఉండేవాడు. అతణ్ణి 'కిర్‌కిరా' అని పిలిచేవారు. ఆ వ్యక్తి చనిపోయినప్పుడు దైవప్రవక్త (సల్లం) అతను నరకంలో ఉన్నాడని అన్నారు. (అది విని) ప్రజలు అతణ్ణి (పరిశీలనగా) చూడసాగారు. అప్పుడు ప్రవక్త సహచరులకు ఆ వ్యక్తి దగ్గర అతను (యుద్ధప్రాప్తి నుండి) దొంగిలించిన నల్లని చారలుగల దుప్పటి ఒకటి దొరికింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణంలోనూ, ఇంకా సుననె ఇబ్నె మాజాలోని జిహాద్ ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

అప్పగింతల్లో ద్రోహానికి పాల్పడటం, పరుల సొమ్మును దొంగిలించడం మహా పాతకం. ఈ ద్రోహబుద్ధి మనిషిని నరకానికి గొనిపోతుంది.

٢١٥ ـ وعن أبي بَكْرَةَ نُفَيْعِ بْنِ الحارثِ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «إِنَّ الزَّمَانَ قَدِ اسْتَدَارَ كَهَيْئَتِهِ يَوْمَ خَلَقَ اللهُ السَّمٰوَاتِ وَالأَرضَ: السَّنَةُ اثْنَا عَشَرَ شَهْراً، مِنْهَا أَرْبَعَةٌ حُرُمٌ: ثَلاثٌ مُتَوَالِيَاتٌ: ذُو الْقَعْدَةِ، وَذُو الْحِجَّةِ، وَالْمُحَرَّمُ، وَرَجَبُ مُضَرَ الَّذي بَيْنَ جُمَادَى وَشَعْبَانَ، أَيُّ شَهْرٍ هٰذَا؟» قُلْنَا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ، فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّه سَيُسَمِّيهِ بِغَيْرِ اسْمِهِ، قَالَ: «أَلَيْسَ ذَا الْحِجَّةِ؟» قُلْنَا: بَلَى. قال: «فَأَيُّ بَلَدٍ هٰذَا؟» قُلْنَا: اللهُ وَرَسُولُهُ

215. హజ్రత్ అబూబక్రా నుఫై బిన్ హారిస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉద్బోధించారు : నిస్సందే హంగా దేవుడు భూమ్యాకా శాలను సృష్టించిన నాటికి కాలం పరిభ్రమించింది (అంటే సృష్టి ప్రారంభంలో ఉండిన సంవత్సరాలు, నెలల తీరు పునఃప్రారంభమైనది. అరబ్బు బహు దైవారాధకులు మధ్యలో 'నసీ' అనే పేరుతో కల్పించుకున్న నెలలమార్పిడి విధానం రద్దు చేయబడింది). సంవత్సరానికి పన్నెండు మాసాలు. వాటిలో

أَعْلَمُ، فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّه سَيُسَمِّيهِ بِغَيْرِ اسْمِهِ. قال: «أَلَيْسَ الْبَلْدَةَ؟» قُلْنَا: بَلَى. قال: «فَأَيُّ يَوْمٍ هٰذَا؟» قُلْنَا: اللهُ وَرَسُولُه أَعْلَمُ، فَسَكَتَ حَتَّى ظَنَنَّا أَنَّه سَيُسَمِّيهِ بِغَيْرِ اسْمِهِ. قال: «أَلَيْسَ يَوْمَ النَّحْرِ؟» قُلْنَا: بَلَى. قال: «فَإِنَّ دِمَاءَكُمْ وَأَمْوَالَكُمْ وَأَعْرَاضَكُمْ عَلَيْكُمْ حَرَامٌ، كَحُرْمَةِ يَوْمِكُمْ هٰذَا فِي بَلَدِكُمْ هٰذَا فِي شَهْرِكُمْ هٰذَا، وَسَتَلْقَوْنَ رَبَّكُمْ فَيَسْأَلُكُمْ عَنْ أَعْمَالِكُمْ، أَلَا

నాలుగు నిషిద్ధ మాసాలున్నాయి. మూడు మాసాలు వరుసగా వస్తాయి. అవి జుల్ ఖాదా, జుల్ హిజ్జ్, ముహర్రం, (నాల్గోది) జుమాదివు (స్సానియా)కు - షాబాన్‌కు మధ్య ఉండే 'ముజర్' తెగకు చెందిన రజబ్.

(ఆ తరువాత ఆయన ఇది ఏ నెల? అని ప్రశ్నించారు. దానికి మేము అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు అని అన్నాం. మా జవాబు విని ఆయన మౌనంగా ఉండిపోయారు. మేము ఆయన ఏదైనా కొత్తపేరు పెబుతారేమో అనుకుంటుండగా అంతలోనే ఆయన "ఇది జుల్ హిజ్జా నెలకదూ?!" అని అడిగారు. దానికి మేము 'అవున'న్నాం. తరువాత ఆయన "ఇది ఏ నగరం?" అని అడిగారు. దానికి మేము అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసని అన్నాం. అప్పుడు (కూడా) ఆయన మౌనంగానే ఉండిపోయారు. (ఆయన మౌనంగా ఉండిపోవటం చూసి) మేము ఏదన్నా కొత్త పేరుతో పిలుస్తారేమోనననుకున్నాం. కాని అంత లోనే ఆయన "ఇది (మక్కా) నగరం కదూ?!" అని అడిగారు. దానికి మేము 'అవున'ని జవాబు చెప్పాం. ఆ తరువాత ఆయన "ఇవాళ ఏ రోజు?" అని అడిగారు. దానికి మేము అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసని అన్నాం. అప్పుడు (మళ్ళీ)

فلا تَرْجِعُوا بَعْدِي كُفَّاراً يَضْرِبُ بَعْضُكُمْ رِقَابَ بَعْضٍ، أَلا لِيُبَلِّغِ الشَّاهِدُ الْغَائِبَ، فَلَعَلَّ بَعْضَ مَن يَبْلُغُه أَنْ يَكُونَ أَوْعَى لَه مِنْ بَعْضِ مَنْ سَمِعَهُ» ثُمَّ قال: «أَلا هَلْ بَلَّغْتُ، أَلا هَلْ بَلَّغْتُ؟» قُلْنَا: نَعَمْ. قال: «اللَّهُمَّ اشْهَدْ» متفقٌ عليه.

ఆయన మౌనంగా ఉన్నారు. అది చూసి ఆయన ఏదైనా కొత్త పేరు చెబుతారేమో అనుకున్నాం. అంతలో ఆయనే (స్వయంగా) "ఇవాళ ఖుర్బానీ రోజు కదూ?!" అని అడిగారు. దానికి మేము 'అవున'న్నాం.

అప్పుడు ఆయన ఇలా ఉపదేశించారు: "అయితే (వినండి) ఈ నెలలో, ఈ నగరంలో, ఈ రోజు గౌరవప్రదమైనట్లుగానే (పరస్పరం మీ మధ్య) మీ ధన, మాన ప్రాణాలు కూడా (ఎంతో) గౌరవ ప్రదమైనవి. త్వరలోనే మీరు మీ ప్రభువుని కలుసుకోనున్నారు. అప్పుడు ఆయన మిమ్మల్ని మీ కర్మల గురించి అడుగుతాడు. జాగ్రత్త! నా తదనంతరం మీరు ఒండొకరి మెడలు నరుక్కుంటూ అవిశ్వాసులై పోకండి. ఇక్కడ హాజరైన వారు హాజరుకాని వారికి (ఈ విషయాలు) తెలియజేయాలి సుమా! బహుశా మీరు తెలియజేసే వ్యక్తి, నేను చెప్పిన విషయాన్ని (ప్రత్యక్షంగా) విన్న వానికంటే బాగా గుర్తుపెట్టుకునేవాడు కావచ్చు.

ఆ తరువాత ఆయన, "ఇప్పుడు చెప్పండి! నేను (దైవసందేశాన్ని) మీకు అందజేశానా?" అని అడిగారు. దానికి మేము 'అవున'నన్నాం. అప్పుడు ఆయన "దేవా! నీవు (దీనికి) సాక్షిగా ఉండు" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణంలోనూ, విద్యా ప్రకరణంలోనూ,

హజ్ ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని ఖసామా ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. సృష్టి ప్రారంభం నుండి నెలలో ఇరవై తొమ్మిది లేక ముప్పై దినాలుంటాయని, సంవత్సరానికి పన్నెండు నెలలు ఉంటాయన్న నిర్ణయమే కొనసాగుతూ వచ్చింది. అయితే అరబ్బులు తమ స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా నెలల్లో మార్పులు చేసుకునేవారు. ఆ కాలంలో జుల్‌ఖాదా, జుల్ హిజ్జ్, ముహర్రం, రజబ్ - ఈ నాలుగు నెలలూ గౌరవప్రదమైన మాసాలుగా పరిగణించబడేవి. ఈ నాలుగు మాసాల్లో వారు యుద్ధం, హత్యా ప్రతీకారం లాంటి విధ్వంసక చర్యలకు దూరంగా ఉండాలి. కాని వారు తమ అవసరాని కనుగుణంగా ఒక నిషిద్ధ మాసాన్ని సమ్మతమైన మాసంగా మార్చుకునేవారు. అలాగే ఒక సమ్మతమైన మాసాన్ని నిషిద్ధ మాసంగా చేసుకునేవారు. ఒక్కోసారి చాంద్రమాన సంవత్సరాన్ని సూర్యమాన సంవత్సరంతో సరిపెట్టటానికి చాంద్రమాన సంవత్సరానికి అదనంగా ఓ మాసాన్ని జోడించేవారు. ఈ నెలల మార్పిడీ విధానాన్నే అరబ్బులు 'నసీ' అని పిలిచేవారు. ఈ హదీసు వారు కల్పించుకున్న ఈ 'నసీ' విధానాన్నే ఖండిస్తోంది.
2. ప్రజలు ఒండొకరి ధన, మాన ప్రాణాలను కాపాడాలి. వాటిని గౌరవప్రదమైనవిగా భావించాలి.
3. పరలోకంలో ప్రభువు మానవులందరినీ తమ కర్మల విషయమై నిలదీస్తాడు.
4. ధర్మబోధనలు విని వాటిని తమవరకే పరిమితం చేసుకోకుండా ఇతరులకు కూడా బోధించాలి. మనం ధర్మ విషయాలు బోధించే వ్యక్తి వాటిని మనకన్నా ఉత్తమంగా ఆచరించవచ్చు!

٢١٦ - وعن أبي أُمَامَةَ إِيَاسِ بنِ ثَعْلَبَةَ الحارثيِّ رضي الله عنه أَنَّ رسولَ اللهِ ﷺ قال: «مَنِ اقْتَطَعَ حَقَّ امْرِىءٍ مُسْلِمٍ بِيَمِينِهِ فَقَدْ أَوْجَبَ اللهُ لَه النَّارَ، وَحَرَّمَ عَلَيْهِ الْجَنَّةَ» فقال رَجُلٌ: وَإِنْ كَانَ شَيْئاً يَسِيراً يَا رَسُولَ اللهِ؟! فقال: «وَإِنْ كَانَ قَضِيبًا مِنْ أَرَاكٍ» رواه مسلم.

216. హజ్రత్ అబూ ఉమామా ఇయాస్ బిన్ సాలబా హారిసీ (రజి) కథనం ప్రకారం (ఒకసారి) దైవప్రవక్త (స), "(అసత్య) ప్రమాణం చేసి (తోటి) ముస్లిం హక్కుని లాక్కున్నవాడికి దేవుడు నరకాగ్నిని తప్పనిసరి చేశాడు. ఇంకా స్వర్గాన్ని అతనికొరకు నిషేధించాడు" అని అన్నారు. అది విని ఒక వ్యక్తి, "ఆ హక్కు ఎంత చిన్నదైనా (దేవుడు అలాగే చేస్తాడా)?" అని సందేహపడగా, దానికి

ఆయన "అది పీలూ చెట్టు కొమ్మ అయినా సరే!" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రమాణాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తోటి మానవుల హక్కుల్ని కాలరాస్తే పరలోకంలో ఎదురయ్యే పర్యవసానం ఏమిటో ఈ హదీసు వివరిస్తోంది. అసలు మానవ హక్కులకు ఎంత విలువ ఉంటే దేవుడు వాటిని కొల్లగొట్టేవారికి ఇంత పెద్ద శిక్ష విధించి ఉంటాడన్నది ఆలోచించాల్సిన విషయం. తెలియక అలాంటి పాపం చేస్తే దేవుడు ఏనాటికైనా క్షమిస్తాడేమోగాని బుద్ధిపూర్వకంగా, దానిని ధర్మసమ్మతంగా భావించి చేస్తే మాత్రం శాశ్వతంగా నరక జ్వాలల మధ్య కాలుతూ ఉండాల్సిందే!

٢١٧ - وعن عَدِيِّ بنِ عُمَيْرَةَ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ الله ﷺ يَقُول: «مَن اسْتَعْمَلْنَاهُ مِنْكُمْ عَلَى عَمَلٍ، فَكَتَمَنَا مِخْيَطاً فَمَا فَوْقَهُ، كَانَ غُلُولاً يَأْتِي بِهِ يَوْمَ الْقِيَامَةِ» فَقَامَ إِلَيْهِ رَجُلٌ أَسْوَدُ مِنَ الأنْصَارِ، كَأَنِّي أَنْظُرُ إِلَيْهِ، فقال: يا رسولَ الله! اِقْبَلْ عَنِّي عَمَلَكَ، قال: «وَمَا لَكَ؟» قال: سَمِعْتُكَ تَقُولُ كَذَا وَكَذَا، قال: «وَأَنَا أَقُولُهُ الآنَ: مَنِ اسْتَعْمَلْنَاهُ عَلَى عَمَلٍ فَلْيَجِئْ بِقَلِيلِهِ وَكَثِيرِهِ، فَمَا أُوتِيَ مِنْهُ أَخَذَ، وَمَا نُهِيَ عَنْهُ انْتَهَى» رواه مسلم.

217. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అదీ బిన్ ఉమైరా (రజి) తెలియజేశారు: మేము మీలో ఎవరినయినా ఏదైనా పనికి ఉద్యోగిగా నియమించినప్పుడు అతను ఒక సూదిగాని లేదా అంతకన్నా పెద్ద (లేక చిన్న) వస్తువుని గాని దాచి పెట్టుకుంటే అది ద్రోహం అవుతుంది. ప్రళయదినాన అతను దాన్ని తన వెంట తీసుకొనే (దైవ సన్నిధికి) వస్తాడు."

అది విని అన్సార్లకు చెందిన నల్లటి వ్యక్తి ఒకడు లేచి నిలబడ్డాడు. ఇప్పటికీ ఆ దృశ్యం నా కళ్ళముందు కదలాడుతోంది. అతను దైవప్రవక్తతో "దైవ ప్రవక్తా! మీరు నాకు అప్పగించిన బాధ్యతను తిరిగి తీసేసుకోండి" అని అన్నాడు. దానికి ఆయన "ఏమయింది నీకు?" అని అడిగారు. అందుకతను, "మీరు ఇలా అన్నారుగా! (దాంతో నాకు భయం పట్టుకుంది)" అని విన్నవించు

కున్నాడు. అతని జవాబు విని, "ఇప్పుడు కూడా అదే మాట అంటున్నాను. మేము ఎవరినయినా ఏదైనా పనిపై నియమించగా అతను తనకు లభించిన దానిని - అది తక్కువైనా, ఎక్కువైనా - (మా దగ్గరికి) తీసుకురావాలి. అందులో అతనికి ఇచ్చింది తీసుకోవాలి. ఇవ్వనిది తీసుకోకుండా ఉండాలి" అని అన్నారు దైవప్రవక్త (సల్లం) *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వోద్యోగులు తమ విధులను నిక్కచ్చిగా, నిజాయితీగా నిర్వర్తించాలి. ఉద్యోగ కార్యకలాపాల్లో ఏమాత్రం నమ్మకద్రోహానికి పాల్పడినా, పదవి ఆసరాలో అక్రమంగా డబ్బు సంపాదించినా దేవుని దృష్టిలో వారు నేరస్తులుగా పరిగణించబడతారు.
2. ఉన్నతాధికారులు తమ క్రింది ఉద్యోగుల పనులను ఓ కంట కనిపెడుతూ ఉండాలి. విధి నిర్వహణలో ఉంటూనే దొడ్డిదారులగుండా డబ్బు సంపాదించే ఆస్కారం లేకుండా చేయాలి. లేకపోతే ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కూడా నేరంగానే పరిగణించబడుతుంది. ఇక ఉన్నతాధికారులు సైతం తమ క్రింది ఉద్యోగులతో కుమ్మక్కై ప్రజాధనాన్ని కొల్లగొట్టడంలో పాలుపంచుకుంటే ఇది మరీ దిగజారిన విషయం. నేడు మన సమాజంలో జరుగుతున్నది కూడా ఇదే! అందుకే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి, లంచగొండితనం, కుంభకోణాలు లాంటి నేరాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయి.

٢١٨ ـ وعن عمرَ بنِ الخطَّابِ رضي الله عنه قال: لَمَّا كَانَ يَوْمُ خَيْبَرَ أَقْبَلَ نَفَرٌ مِنْ أَصْحَابِ النَّبِيِّ ﷺ فَقَالُوا: فُلانٌ شَهِيدٌ، وَفُلانٌ شَهِيدٌ، حَتَّى مَرُّوا عَلَى رَجُلٍ فقالوا: فُلانٌ شَهِيدٌ. فقال النَّبِيُّ ﷺ: «كَلَّا إِنِّي رَأَيْتُهُ فِي النَّارِ فِي بُرْدَةٍ غَلَّهَا ـ أَوْ عَبَاءَةٍ ـ» رواه مسلم.

218. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం : ఖైబర్ సంగ్రామం జరిగిన నాడు దైవప్రవక్త సహచరులు కొందరు వచ్చి, ఆ వ్యక్తి అమరుడు (షహీద్), ఈ వ్యక్తి అమరుడు అని అనసాగారు. ఆ విధంగా వాళ్ళు ఒక వ్యక్తి దగ్గర్నుంచి వెళుతూ ఇతను (కూడా) అమరవీరుడని అన్నారు. అది విని దైవప్రవక్త "అసంభవం,

ఇతను ఒక దుప్పటిని దొంగిలించాడు. అందుకతను నరకంలో ఉండటం నేను చూశాను" అని చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవమార్గంలో పోరాడి అమరగతి నొందినప్పటికీ సాటి మానవుల హక్కులను కొల్లగొట్టిన పాపం క్షమించబడదని ఈ హదీసు ద్వారా విదితమవుతోంది. ఇంకా ముస్లింల ఉమ్మడి ఖజానాలో మోసానికి పాల్పడటం మహాపాపమని తెలుస్తోంది.

٢١٩ ـ وعن أبي قَتَادَةَ الْحارثِ بنِ رِبْعِيٍّ رضي الله عنه عن رسولِ الله ﷺ أَنَّهُ قَامَ فِيهِمْ، فَذَكَرَ لَهُمْ أَنَّ الْجِهَادَ في سَبِيلِ الله، وَالإِيمَانَ بِاللهِ أَفْضَلُ الأَعْمَالِ، فَقَامَ رَجُلٌ فقال: يارسولَ الله! أَرَأَيْتَ إِنْ قُتِلْتُ في سَبِيلِ الله، تُكَفِّرُ عَنِّي خَطَايَايَ؟ فَقَالَ لَهُ رسولُ الله ﷺ: «نَعَمْ إِنْ قُتِلْتَ في سَبِيلِ الله وَأَنْتَ صَابِرٌ مُحْتَسِبٌ، مُقْبِلٌ غَيْرُ مُدْبِرٍ» ثُمَّ قال رسولُ الله ﷺ: «كَيْفَ قُلْتَ؟» قال: أَرَأَيْتَ إِنْ قُتِلْتُ في سَبِيلِ الله، أَتُكَفِّرُ عَنِّي خَطَايَايَ؟ فقال رسولُ الله ﷺ: «نَعَمْ وَأَنْتَ صَابِرٌ مُحْتَسِبٌ، مُقْبِلٌ غَيْرُ مُدْبِرٍ، إِلَّا الدَّيْنَ فَإِنَّ جِبْرِيلَ قال لِي ذلِكَ» رواه مسلم.

219. హజ్రత్ అబూ ఖతాదా హారిస్ బిన్ రిబ్‌యీ (రజి) కథనం : ఒకసారి దైవ ప్రవక్త (సల్లం) ప్రజల మధ్య నిలబడి, దైవమార్గంలో పోరాడటం, దైవాన్ని విశ్వసించటం సత్కార్యాలన్నింటిలోకెల్లా శ్రేష్ఠమైన పని అన్నారు. దానికి ఒక వ్యక్తి లేచి, "దైవప్రవక్తా! నేను దైవమార్గంలో (పోరాడుతూ) చంపబడితే నా పాపాలన్నీ మన్నించబడతాయంటారా?" అని అడిగాడు. అందుకాయన, "అవును, నువ్వు సహనాన్ని ప్రదర్శిస్తూ, పుణ్య ఫలాపేక్షతో, (యుద్ధభూమి నుండి) వెన్నుచూపి పారిపోకుండా, శత్రువులతో ఎదురొడ్డి పోరాడుతూ హత్య చేయబడినట్లైతే (నీ పాపాలన్నీ మన్నించబడతాయి)" అని అన్నారు. ఆ తరువాత ఆయనే అతనితో, "నువ్వడిగింది ఏమిటి? (ఇంకోసారి అడుగు)" అని అన్నారు. దానికతను, "నేను దైవమార్గంలో పోరాడుతూ చంపబడితే నా పాపాలన్నీ మన్నించబడతాయంటారా?"

అని మళ్ళీ విన్నవించుకున్నాడు. అప్పుడ తనికి సమాధానంగా, "అవును నువ్వు సహనాన్ని ప్రదర్శిస్తూ, పుణ్యాన్ని ఆశిస్తూ, వెన్ను చూపి పారిపోకుండా, శత్రువులతో ఎదురొడ్డి పోరాడుతూ చంపబడితే ఒక్క అప్పు తప్ప (మిగతా పాపాలన్నీ క్షమించ బడతాయి) అప్పు మాత్రం క్షమించ బడదు. ఎందుకంటే (అప్పు తీర్చకపోతే క్షమించబడదని) జిబ్రయీల్ (దూత) నాతో చెప్పారు" అని ఆయన అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అప్పు అనేది సాటి మానవుల హక్కు. దాన్ని తీర్చకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ అది క్షమించబడదు. కనుక ప్రతి ముస్లిం సాటి మానవుల హక్కుల్ని ఎగవేయకుండా తీసుకున్న అప్పుల్ని తీర్చడంలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తపడాలి.

٢٢٠ ـ وعن أبي هريرةَ رضي الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «أَتَدْرُونَ مَا الْمُفْلِسُ؟» قَالُوا: الْمُفْلِسُ فِينَا مَنْ لَا دِرْهَمَ لَهُ وَلَا مَتَاعَ فقال: «إِنَّ الْمُفْلِسَ مِنْ أُمَّتِي مَنْ يَأْتِي يَوْمَ الْقِيَامَةِ بِصَلَاةٍ وَصِيَامٍ وَزَكَاةٍ، وَيَأْتِي قَدْ شَتَمَ هٰذَا، وَقَذَفَ هٰذَا، وَأَكَلَ مَالَ هٰذَا، وَسَفَكَ دَمَ

220. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) (ఒకసారి తన సహచరులను) "దరిద్రుడంటే ఎవడో మీకు తెలుసా?" అని అడిగారు. "మా దృష్టిలో దిర్హములు (డబ్బు)గాని, (జీవన) సామగ్రిగాని లేనివాడు దరిద్రుడు" అని ఆయన సహచరులు సమాధానం చెప్పారు. అప్పుడు ఆయన ఇలా అన్నారు: "(కాని) నా అనుచర సమాజంలో దరిద్రుడు ఎవడంటే, ప్రళయదినాన ఒక వ్యక్తి నమాజులు, ఉపవాసాలు, జకాత్‌లు తన వెంట తీసుకొని వస్తాడు. (అయితే అతను ప్రపంచంలో) ఒకరిని తిట్టివుంటాడు,

هٰذَا، وَضَرَبَ هٰذَا، فَيُعْطَى هٰذَا مِنْ حَسَنَاتِهِ، وَهٰذَا مِنْ حَسَنَاتِهِ، فَإِنْ فَنِيَتْ حَسَنَاتُهُ قَبْلَ أَنْ يَقْضِيَ مَا عَلَيْهِ، أُخِذَ مِنْ خَطَايَاهُمْ فَطُرِحَتْ عَلَيْهِ، ثُمَّ طُرِحَ فِي النَّارِ» رواه مسلم.

ఒకడిపై అపనింద మోపి ఉంటాడు. ఒకడి సొమ్మును (అక్రమంగా) తిని ఉంటాడు. ఒకణ్ణి హత్య చేసివుంటాడు. ఇంకొకణ్ణి కొట్టివుంటాడు. కనుక అతని పుణ్యకార్యాలన్నీ వారందరికీ పంచి వేయబడతాయి. అతని సత్కార్యాలన్నీ అయిపోయి బాధితులకు రావాల్సిన హక్కులు ఇంకా బాకీ ఉంటే వారి పాపాలు అతని నెత్తిన వేయబడతాయి. ఆ విధంగా (తన సత్కార్యాలేమీ మిగల నందువల్ల) అతను నరకంలో పడవేయ బడతాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లింలు విధిగా నమాజ్, రోజా (ఉపవాసా)లను పాటిస్తూ, జకాత్ చెల్లిస్తూ ఉండాలన్న దాంట్లో సందేహం లేదు. అయితే వీటితో పాటు ముస్లింలు తమ నడవడికను, వ్యవహారాలను కూడా చక్కదిద్దుకోవాలి. ఆరాధనలతో పాటు లావాదేవీలలో కూడా ఉత్తమంగా మసలుకోవాలి. ఈ రెండింటిని సమాంతరంగా అమలుపరిచిన వాడే సాఫల్యం పొందుతాడు. దీనికి భిన్నంగా పై రెండింటిలో దేనిని విస్మరించినా అతనికి ముక్తి లభించకపోవచ్చు.

٢٢١ ـ وعن أُمِّ سَلَمَةَ رضي الله عنها، أَنَّ رسولَ اللهِ ﷺ قال: «إِنَّمَا أَنَا بَشَرٌ، وَإِنَّكُمْ تَخْتَصِمُونَ إِلَيَّ، وَلَعَلَّ بَعْضَكُمْ أَنْ يَكُونَ أَلْحَنَ بِحُجَّتِهِ مِنْ بَعْضٍ، فَأَقْضِيَ لَهُ بِنَحْوِ مَا أَسْمَعُ، فَمَنْ قَضَيْتُ لَهُ بِحَقِّ أَخِيهِ فَإِنَّمَا أَقْطَعُ لَهُ قِطْعَةً مِنَ النَّارِ» متفقٌ عليه. «أَلْحَنَ» أَيْ: أَعْلَمَ.

221. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నిస్సందేహంగా నేను కూడా (మీలాంటి) మనిషినే. (తీర్పుకోసం) మీరు నా దగ్గరికి వివాదాలు తీసుకువస్తుంటారు. (ఆ సందర్భంలో) మీలో కొందరు (తమ పక్షాన ధర్మం లేకపోయినా) వాక్చాతుర్యంతో - తమ ప్రత్యర్థికన్నా బాగా వాదించినప్పుడు వారి మాటలు విని నేను (నిజమే అనుకొని) వారికి

అనుకూలంగా తీర్పు ఇచ్చే అవకాశం ఉంది. అయితే ధర్మం తన సోదరుని (ప్రత్యర్థి) పక్షాన ఉన్నప్పటికీ అతని హక్కు విషయంలో నేను ఏ (రెండవ) వ్యక్తికైనా అనుకూలంగా తీర్పు ఇస్తే, వాస్తవానికి నేనతనికి నిప్పు రవ్వ త్రుంచి ఇస్తున్నానని గ్రహించాలి.

(బుఖారీ - ముస్లిం)

'అల్‌హన్' అంటే బాగా తెలిసినవాడు, చురుకైనవాడు, వాక్చతురుడు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ఆజ్ఞలు - ఆదేశాల ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని వ్యాజ్యాల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) తాను కూడా మానవ మాత్రుణ్ణేనని స్వయంగా అంగీకరించారు. కనుక ఆయన కూడా ఎదుటివ్యక్తి వాక్చాతుర్యానికి, చురుకుదనానికి ప్రభావితులై అబద్ధాన్ని నిజమని భావించే అవకాశం ఉంది. కాని ధర్మం విషయంలో మాత్రం ఆయన వల్ల ఇలాంటి పొరపాట్లు జరగవు. ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత దైవానిదే కనుక అలాంటి సందర్భాల్లో ఆయన తన ప్రవక్తను అప్రమత్తం చేస్తూ ఉంటాడు.

2. న్యాయనిర్ణేత తన ముందుకు వచ్చిన వాదప్రతివాదనల ఆధారంగానే తీర్పు ఇవ్వాలి. అలాగాకుండా కేవలం అనుమానంతోగాని లేదా తనకు నిజం తెలుసనిగాని తన యిష్టప్రకారం తీర్పులు ఇవ్వకూడదు.

٢٢٢ - وعن ابنِ عمرَ رضي الله عنهما، قال: قال رسولُ الله ﷺ: «لَنْ يَزَالَ الْمُؤْمِنُ في فُسْحَةٍ مِنْ دِينِهِ مَا لَمْ يُصِبْ دَماً حَرَاماً» رواه البخاري.

222. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : అన్యాయంగా ఒకడి రక్తాన్ని చిందించకుండా ఉన్నంతకాలం విశ్వాసికి అతని ధర్మం విశాలమనిపిస్తుంది.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని 'రక్తశుల్క' ప్రకరణం ప్రారంభంలో ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

విశ్వాసి అన్యాయంగా హత్యకు ఒడిగట్టకుండా ఉన్నంతకాలం అతనికి ధర్మాన్ని ఆచరించే భాగ్యం లభిస్తూ ఉంటుంది లేదా సువిశాల దైవకారుణ్యం అతణ్ణి ఆవహించి ఉంటుంది. పై హదీసుకు రెండు భావాలూ వర్తించవచ్చు. రెండింటి సారాంశమూ ఒక్కటే. ఆ అన్యాయానికి ఒడిగట్టకుండా ఉన్నంతవరకు అతనిలో దైవకారుణ్యం పట్ల ఆశాజ్యోతి వెలుగుతూ ఉంటుంది. అతను దైవకరుణకు అర్హుడిగా పరిగణించబడతాడు. కాని అతను ఎవరినయినా అన్యాయంగా హత్య చేయగానే ఆ ఆశాజ్యోతి ఆరిపోయి అతను దైవకారుణ్యం పట్ల నిరాశా నిస్పృహలకు లోనయ్యే అవకాశముంటుంది.

٢٢٣ ـ وعن خَوْلَةَ بِنْتِ عَامِرٍ الأَنْصَارِيَّةِ، وَهِيَ امْرَأَةُ حَمْزَةَ رضي الله عنه وعنها، قالت: سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «إِنَّ رِجَالًا يَتَخَوَّضُونَ فِي مَالِ الله بِغَيْرِ حَقٍّ، فَلَهُمُ النَّارُ يَوْمَ الْقِيَامَةِ» رواه البخاري.

223. దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండంగా తాను విన్నానని హజ్రత్ ఖౌలా బిన్తె ఆమిర్ అన్సారియ్యా (రజి.అన్హా) - ఈమె హజ్రత్ హమ్జా గారి సతీమణి - తెలియజేశారు : కొంతమంది దేవుని ఖజానాను (ప్రజాధనాన్ని) అక్రమంగా ఖర్చుపెడుతుంటారు. అలాంటి వారి కోసం ప్రళయ దినాన నరకాగ్ని (సిద్ధంగా ఉంచబడుతుంది.) (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజాధనాన్ని అక్రమంగా యిష్టం వచ్చినట్లు ఖర్చు చేయటం, ప్రజలందరికీ ఉపయోగపడే పనులపై గాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం వినియోగించుకోవడం మహా పాపం, ఇలాంటి అవినీతికి పాల్పడిన వ్యక్తి జీవితంలో పశ్చాత్తాపం చెందకుండా మరణిస్తే పరలోకంలో నరకయాతనకు గురికావలసి ఉంటుంది.

27వ అధ్యాయం

٢٧ ـ بَابُ تَعْظِيمِ حُرُمَاتِ الْمُسْلِمِينَ وَبَيَانِ حُقُوقِهِمْ وَالشَّفَقَةِ عَلَيْهِمْ وَرَحْمَتِهِمْ

ముస్లింల మానమర్యాదలను గౌరవించడం, వారి హక్కులను రక్షించటం, వారిపట్ల ప్రేమావాత్సల్యాలతో వ్యవహరించడం గురించి.....

قال الله تعالى: ﴿وَمَن يُعَظِّمْ حُرُمَٰتِ ٱللَّهِ فَهُوَ خَيْرٌ لَّهُۥ عِندَ رَبِّهِۦ﴾ [الحج: ٣٠] وقال تعالى: ﴿وَمَن يُعَظِّمْ شَعَٰٓئِرَ ٱللَّهِ فَإِنَّهَا مِن تَقْوَى ٱلْقُلُوبِ ﴿٣٢﴾﴾ [الحج: ٣٢] وقال تعالى: ﴿وَٱخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِينَ ﴿٨٨﴾﴾ [الحجر: ٨٨] وقال تعالى: ﴿مَن قَتَلَ نَفْسًۢا بِغَيْرِ نَفْسٍ أَوْ فَسَادٍ فِى ٱلْأَرْضِ فَكَأَنَّمَا قَتَلَ ٱلنَّاسَ جَمِيعًا وَمَنْ أَحْيَاهَا فَكَأَنَّمَآ أَحْيَا ٱلنَّاسَ جَمِيعًا﴾ [المائدة: ٣٢].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"ఎవడైనా అల్లాహ్ విధించిన పవిత్ర నియమాలను గౌరవిస్తే, అది అతని ప్రభువు దృష్టిలో స్వయంగా అతడికే శ్రేయస్కరమైనది." (అల్ హజ్ : 30)

మరొకచోట ఇలా అంటున్నాడు :

"ఎవరైనా అల్లాహ్ నిర్ణయించిన చిహ్నాలను గౌరవిస్తున్నారంటే అది (వారి) హృదయాలలోని దైవభీతి వలననే." (అల్ హజ్ : 32)

ఇంకొకచోట ఇలా సెలవిస్తున్నాడు :

"విశ్వాసుల పట్ల మృదువుగా మెలగు." (అల్ హిజ్ర్ : 88)

ఆయన ఇంకా ఇలా అంటున్నాడు : "హత్యకు బదులుగాగాని లేదా కల్లోలాన్ని వ్యాపింపజేసినందుకుగాని కాక (అన్యాయంగా) ఒక మానవుణ్ణి చంపినవాడు సమస్త మానవులను చంపినట్లే. ఒక మానవుడి ప్రాణాలను కాపాడినవాడు

మొత్తం మానవుల ప్రాణాలను కాపాడినట్లే."
(అల్ మాయిద : 32)

٢٢٤ ـ وعن أبي موسى رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «الْمُؤمنُ لِلْمُؤْمِنِ كَالْبُنْيَانِ يَشُدُّ بَعْضُهُ بَعْضاً» وَشَبَّكَ بَيْنَ أَصَابِعِهِ. متفقٌ عليه.

224. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : విశ్వాసులు పరస్పరం కట్టడం లాంటివారు. అందులోని ఒక భాగం మరో భాగానికి ఊతంగా ఉంటుంది. (అలాగే విశ్వాసులందరూ కూడా పరస్పరం కలసిమెలసి ఉంటారు).

దీని గురించి ఉపదేశిస్తున్నప్పుడు ఆయన తన చేతుల వ్రేళ్ళను ఒక దానిలో ఒకటి జొప్పించి (విశ్వాసులు కూడా ఇలాగే ఐకమత్యంతో ఉంటారని ప్రజలకు) చూపించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది).

ముఖ్యాంశాలు

ముస్లింలందరూ ఐకమత్యంతో ఉండాలని ఈ హదీసు బోధిస్తోంది. ప్రతి ముస్లిం ముస్లిం సమాజానికి ఒక ఇటుక లాంటివాడు. ఇటుకలన్నీ ఒకదానిపై ఒకటి పేర్చబడి పరస్పరం ఆధారాన్నిచ్చుకుంటూ గట్టి గోడలా నిలబడినట్లు ముస్లింలు కూడా పరస్పరం సహాయకారులుగా కలిసిమెలిసి ఉండాలని ఈ హదీసు ఉపదేశిస్తోంది.

٢٢٥ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ مَرَّ في شَيْءٍ مِنْ مَسَاجِدِنَا، أَوْ أَسْوَاقِنَا، وَمَعَهُ نَبْلٌ فَلْيُمْسِكْ، أَوْ لِيَقْبِضْ عَلَى نِصَالِهَا بِكَفِّهِ أَنْ يُصِيبَ أَحَداً مِنَ الْمُسْلِمِينَ مِنْهَا بِشَيْءٍ» متفقٌ عليه.

225. హజ్రత్ అబూ మూసా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : ఎవరైనా మా మస్జిదుల గుండాగాని లేక మా బజారుల గుండాగాని వెళ్తున్నప్పుడు, తమ వెంట బాణం ఉంటే దాన్ని ఆపి ఉంచాలి లేదా దాని మొనను చేత్తో

గట్టిగా పట్టుకొని నడవాలి. లేకపోతే అది ఏ ముస్లింకైనా తగిలి బాధ కలిగించ వచ్చు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నమాజు ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

సత్యధర్మాన్ని స్వీకరించిన వారి రక్షణ కోసం ఇస్లాం ధర్మం ఎలాంటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందో ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే శాంతి, సామనస్యాలను పరిరక్షించే ముస్లింలు సైతం నేడు ఆయుధాల వాడకంలో ఎంతో అజాగ్రత్త వహిస్తున్నారు. పనికిమాలిన సరదాల కోసం, వ్యర్థ వ్యసనాల కోసం ఆయుధాలను ఉపయోగించి భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారు. అకారణంగా ఎంతోమంది అమాయకుల్ని పొట్టనబెట్టుకుంటున్నారు. విధ్వంసకర బాంబులను, మందుపాతరలను పేల్చుతూ ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ముస్లింలు తమ ధర్మాదేశాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా, నిర్భయంగా వ్యవహరిస్తున్నారో వారు అనుసరిస్తున్న వైఖరే చాటుతోంది.

٢٢٦ ـ وعن النُّعْمَانِ بنِ بَشِيرٍ رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «مَثَلُ الْمُؤْمِنِينَ فِي تَوَادِّهِمْ وَتَرَاحُمِهِمْ وَتَعَاطُفِهِمْ، مَثَلُ الْجَسَدِ إِذَا اشْتَكَى مِنْهُ عُضْوٌ تَدَاعَى لَهُ سَائِرُ الْجَسَدِ بِالسَّهَرِ وَالْحُمَّى» متفقٌ عليه.

226. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : విశ్వాసులు పరస్పరం అభిమానించుకోవటంలో, కనికరించుకోవటంలో, ప్రేమావాత్సల్యాలతో మెలగటంలో ఒక దేహం లాంటి వారు. దేహంలో ఒక అవయవానికి బాధకలిగినప్పుడు మొత్తం దేహమంతా బాధతో, జబ్బుతో మూలుగుతుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

ముస్లిం గ్రంథంలో ఇలాంటిదే ఇంకొక హదీసు ఉంది. దాని ప్రకారం విశ్వాసులందరూ ఒకే మనిషిలాంటివారు. అతని కంటికి బాధ కలిగినప్పుడు మొత్తం శరీరం ఆ బాధను అనుభవిస్తుంది. అతనికి తల నొప్పి వచ్చినప్పుడు శరీరమంతా ఆ నొప్పితో బాధపడుతుంది.

٢٢٧ ـ وعن أبي هُرَيْرَةَ رضي الله عنه قال: قَبَّلَ النَّبِيُّ ﷺ الْحَسَنَ بْنَ عَلِيٍّ رضي الله عنهما، وَعِنْدَهُ الأَقْرَعُ بْنُ حَابِسٍ، فقال الأَقْرَعُ: إِنَّ لِي عَشَرَةً مِنَ الْوَلَدِ مَا قَبَّلْتُ مِنْهُمْ أَحَداً. فَنَظَرَ إِلَيْهِ رسولُ الله ﷺ فقال: «مَنْ لا يَرْحَمْ لا يُرْحَمْ» متفقٌ عليه.

227. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) (మనవడు) హసన్ బిన్ అలీని ముద్దాడారు. అప్పుడు అక్రా బిన్ హాబిస్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన ఆ దృశ్యాన్ని చూసి "(దైవప్రవక్తా!) నాకు పదిమంది పిల్లలున్నారు. కాని ఏనాడూ నేను వాళ్ళలో ఏ పిల్లవాడ్నీ ముద్దాడలేదు" అని అన్నారు. దానికి ఆయన అక్రా వైపు చూసి "కనికరించనివాడిపై కనికరం చూపబడదు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

పసిపిల్లలను ప్రేమతో ముద్దాడటం ధర్మసమ్మతమే. పైగా దీనిద్వారా దైవకారుణ్యాన్ని పొందవచ్చు. తల్లిదండ్రులు తమ పిల్లలపై వాత్సల్యం చూపాలి. ఇది పిల్లల హక్కు. ఆ హక్కుని నిర్వర్తించడంలో తల్లిదండ్రులు ఏ లోటూ రానివ్వకూడదు.

٢٢٨ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قَدِمَ نَاسٌ مِنَ الأَعْرَابِ عَلَى رسولِ الله ﷺ، فقالوا: أَتُقَبِّلُونَ صِبْيَانَكُمْ؟ فقال: «نَعَمْ» قالوا: لَكِنَّا والله مَا نُقَبِّلُ! فقال رسولُ الله ﷺ: «أَوَأَمْلِكُ إِنْ كَانَ اللهُ نَزَعَ مِنْ قُلُوبِكُمُ الرَّحْمَةَ!» متفقٌ عليه.

228. హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) కథనం: కొంతమంది పల్లెవాసులు దైవ ప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చి, "మీరు కూడా మీ పిల్లల్ని ముద్దాడుతారా?!" అని అడిగారు. దానికి ఆయన "అవున" న్నారు. అందుకు వారు, "మేము మాత్రం (మా పిల్లల్ని) ముద్దుపెట్టుకోం" అని అన్నారు. ఆ మాట విని, "దేవుడు మీ హృదయాల నుండి మమతానురాగాలు తీసివేస్తే దానికి నేనేం చేయగలను?" అని అన్నారు దైవప్రవక్త (స).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

పిల్లలపై ప్రేమావాత్సల్యాలు కురిపించడంలోనూ ఆనందం ఉంది. ఆ ఆనందాన్ని పొందడానిక్కూడా అదృష్టం ఉండాలి. అందరికీ ఆ భాగ్యం లభించదు. ప్రేమపరిమళాలతో నిండివున్న హృదయాలే అందులోని మాధుర్యాన్ని ఆస్వాదించగలవు.

٢٢٩ ـ وعن جريرِ بنِ عبدِ الله رضي الله عنه قال: قال رسول الله ﷺ: «مَنْ لا يَرْحَمِ النَّاسَ لا يَرْحَمْهُ اللهُ» متفقٌ عليه.

229. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ప్రజలపై దయ జూపనివాడిపై దేవుడు కూడా దయ జూపడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఏకేశ్వరోపాసనా ప్రకరణంలోనూ, సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

సృష్టిలోని జీవరాశుల పట్ల దయాదాక్షిణ్యాలతో వ్యవహరించటం దేవుని దృష్టిలో అత్యంత ప్రియమైన ఆచరణ. ఆఖరికి పశుపక్ష్యాదులపై కనికరించినా కూడా దేవుడు అమితంగా సంతోషిస్తాడు. కనికరం చూపేవ్యక్తి దైవకారుణ్యానికి అర్హుడౌతాడు. ప్రాణికోటిలో మనిషి ప్రత్యేకత నుద్దేశ్యించుకొని పై హదీసు వాక్యాల్లో ప్రజలపై దయచూపాలని ఆదేశించబడింది కాని వాస్తవానికి పశుపక్ష్యాదులపై కూడా తప్పకుండా దయచూపాల్సిందే.

٢٣٠ ـ وعن أبي هُريرة رضي الله عَنْهُ، أنَّ رَسُوْلَ اللهِ ﷺ قال: «إِذَا صَلَّى أَحَدُكُمْ لِلنَّاسِ فَلْيُخَفِّفْ، فَإِنَّ فِيهِمُ الضَّعِيفَ وَالسَّقِيمَ وَالْكَبِيرَ. وَإِذَا صَلَّى أَحَدُكُمْ لِنَفْسِهِ فَلْيُطَوِّلْ مَا شَاءَ» متفقٌ عليه. وفي رواية: «وَذَا الْحَاجَةِ».

230. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉద్బోధించారు : మీలో ఎవరైనా ప్రజలకు నమాజ్ (ఎవరికీ భారమని పించకుండా నమాజును) క్లుప్తంగా చేయించాలి. ఎందుకంటే (నమాజుకు వచ్చే) వారిలో బలహీనులు, వ్యాధి గ్రస్తులు, వృద్ధులు కూడా ఉంటారు. ఒకవేళ ఎవరయినా ఒంటరిగా చేస్తున్న

ప్పుడు కావాలనుకుంటే ఎంత సుదీర్ఘం గానయినా చేసుకోవచ్చు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో "అవసరం నిమిత్తం వెళ్ళవలసిన వారు (కూడా ఉంటారు)" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

నమాజుకు వచ్చేవారిలో పెద్దలు, పిన్నలు, బాటసారులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు కూడా ఉండవచ్చు. కనుక సామూహిక నమాజులో నమాజ్‌కు సారధ్యం వహించే వ్యక్తి (ఇమామ్) అనుయాయుల్ని (ముఖ్తదీలను) దృష్టిలో పెట్టుకొని నమాజును సంక్షిప్తంగా చేయించాలని పై హదీసులో తాకీదు చేయబడింది. నమాజును సంక్షిప్తంగా చేయించడమంటే అందులో క్లుప్తంగా ఖుర్‌ఆన్ పారాయణం చేయడమని అర్థం. అంతేగాని రుకూ, సజ్దా, ఖౌమా వంటి వాటిని సరిగ్గా నిర్వర్తించకుండా నమాజుని త్వరగా ముగించేయాలని భావం కాదు. నమాజులోని ప్రధానాంశాల్ని (తాదీలె అర్కాన్) సరిగ్గా నిర్వర్తించడం దైవప్రవక్త సంప్రదాయం. ఆయన "మీరు నన్ను ఏ విధంగా నమాజు చేస్తున్నట్టు చూశారో అదేవిధంగా మీరూ నమాజు చేయండి" అని ఆదేశించారు. కాబట్టి అందులోని ప్రధానాచరణల్ని తప్పకుండా సరైన రీతిలో నిర్వర్తించాలి. అందులో మాత్రం తొందరపాటు పనికిరాదు.

٢٣١ ـ وعن عَائِشَةَ رضي الله عنها قَالَتْ: إِنْ كَانَ رسولُ الله ﷺ لَيَدَعُ الْعَمَلَ، وَهُوَ يُحِبُّ أَنْ يَعْمَلَ بِهِ، خَشْيَةَ أَنْ يَعْمَلَ بِهِ النَّاسُ فَيُفْرَضَ عَلَيْهِمْ. متفقٌ عليه.

231. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (స) తనకిష్టమైన ప్పటికీ కొన్ని పనుల్ని ఆచరించకుండా వదలిపెట్టేవారు. తనను చూసి ప్రజలు కూడా దానిని ఆచరించడం మొదలు పెడితే, (క్రమంగా) అది వారిపై విధిగా చేయబడుతుందన్న భయంతోనే ఆయన అలా చేసేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని 'తహజ్జుద్' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) తన అనుచర సమాజాన్ని ఎంతగానో ప్రేమించేవారు. ధార్మిక విషయాల్లోనయినా మరే విషయంలోనైనా సరే తన సమాజం ఇబ్బందుల్లో పడిపోవటాన్ని ఆయన ఏమాత్రం వాంఛించేవారు కాదు. అందుకే ప్రజల ముందు ఎక్కువగా నఫిల్ నమాజులు, నఫిల్ ఆరాధనలు చేయడానికి తటపటాయించేవారు. తనను చూసి ప్రజలు కూడా నిర్విరామంగా నఫిల్ నమాజులు చేయడం మొదలుపెడితే క్రమంగా వారు దాన్ని విధి (ఫర్జ్)గా తలపోసే అవకాశం ఉందని లేదా దేవుడే స్వయంగా వారిపై దాన్ని విధిగా చేయవచ్చనీ, దాని వల్ల సమాజం ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉందన్న భయంతో తనకు ప్రియమైన ఆరాధనల్ని కూడా ఆయన త్యాగం చేసేవారు.

٢٣٢ ـ وَعَنْهَا رضي الله عنها قَالَتْ: نَهَاهُمُ النَّبِيُّ ﷺ عَنِ الْوِصَالِ رَحْمَةً لَهُمْ، فقالوا: إِنَّكَ تُوَاصِلُ؟ قال: «إِنِّي لَسْتُ كَهَيْئَتِكُمْ، إِنِّي أَبِيتُ يُطْعِمُنِي رَبِّي وَيَسْقِينِي» متفقٌ عليه. مَعْنَاهُ يَجْعَلُ فِيَّ قُوَّةَ مَنْ أَكَلَ وَشَرِبَ.

232. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం : దైవప్రవక్త (స) తన సహచరులపై జాలితో వారిని నిర్విరామంగా ఉపవాసాలు పాటించవద్దని ఆదేశించారు. దానికి ఆయన సహచరులు, "మరి మీరు స్వయంగా నిర్విరామ ఉపవాసాలు పాటిస్తున్నారుగా?" అని విన్నవించుకోగా, అందుకాయన, "నేను మీలాంటి వాడ్ని కాను. రాత్రి నేను (నా ప్రభువు వద్ద) గడుపుతాను - నా ప్రభువు నాకు తినిపిస్తాడు. త్రాగిస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

అంటే దేవుడు నాకు తినే, త్రాగే, వ్యక్తికి లభించే శక్తిని ప్రసాదిస్తాడని అర్థం.

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని ఉపవాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

'నేను మీలాంటి వాడ్ని కాను' అంటే మీలాంటి మానవుణ్ణి కానని అర్థం ఎంతమాత్రం కాదు. దైవంతో తనకున్న సంబంధం, సామీప్యం మీకు లేవని చెప్పటమే ఆయన అసలు ఉద్దేశ్యం. ఈ సామీప్యం వల్ల దేవుడు ఆయనకు మనోబలాన్ని, ఆధ్యాత్మిక పారవశ్యాన్ని

ప్రసాదిస్తూ ఉంటాడు. ఆయన మనోమస్తిష్కాలను జ్యోతిర్మయం చేస్తుంటాడు. దాంతో ఆయన తినకపోయినా, త్రాగకపోయినా దైవం తరపునుండి ఆయనలో అంత శక్తి ఉత్పన్నమవుతూ ఉంటుంది. దీని ద్వారా నిర్విరామంగా ఉపవాసాలు పాటించడమనేది దైవప్రవక్త (సల్లం) గారి విశిష్ఠత అన్న సంగతి బోధపడుతోంది. దాన్ని సమాజం అనుసరించాల్సిన అవసరం లేదు. పైగా ఆయన ప్రజలు దీన్ని ఆచరించకూడదని ఆదేశించారు. ఇలాంటి సమాజపరమైన లేదా ఆరాధనాపరమైన ప్రత్యేక వ్యవహారాల్లో ఆయన ఆదేశాలే అనుసరణీయం గాని ఆయన ఆచరణలు కావు.

٢٣٣ - وعن أَبِي قَتَادَةَ الْحَارِثِ بنِ رِبْعِيٍّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِنِّي لأَقُومُ إِلَى الصَّلاةِ، وَأُرِيدُ أَنْ أُطَوِّلَ فِيهَا، فَأَسْمَعُ بُكَاءَ الصَّبِيِّ، فَأَتَجَوَّزُ في صَلاتِي كَرَاهِيَةَ أَنْ أَشُقَّ عَلَى أُمِّهِ» رواه البخاري.

233. హజ్రత్ అబూ ఖతాదా హారిస్ బిన్ రిబ్‌యీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: నేను నమాజుకై నించుంటాను. సుదీర్ఘంగా నమాజు చేయాలనుకుంటాను. కాని అంతలోనే నాకు ఎవడో ఒక పిల్లవాడి ఏడుపు వినపడుతుంది. దాంతో నావల్ల ఆ పిల్లవాడి తల్లికి బాధకలగడం యిష్టంలేక నమాజును క్లుప్తంగా ముగిస్తుంటాను. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ కూడా క్లుప్తంగా నమాజు చేయడమంటే సంక్షిప్త పారాయణమనే అర్థం. సహీహ్ ముస్లింలోని ఉల్లేఖనం ఈ విషయాన్ని వివరిస్తుంది. అందులో పిల్లవాడి ఏడుపు వినగానే దైవప్రవక్త (సల్లం) చిన్న సూరాని పారాయణం చేసేవారని ఉంది. దీనిద్వారా ఆయనకు తన అనుచర సమాజం పట్ల ఉన్న ప్రేమానురాగాలు విదితమవుతున్నాయి. ఆరాధనలో ఉన్నప్పుడు కూడా సహచరులెవరైనా కష్టాల్లో ఉంటే వెంటనే ఆయన దానికి ప్రతిస్పందించేవారు.

٢٣٤ - وعن جُنْدُبِ بنِ عبدِ الله رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ صَلَّى صَلاةَ الصُّبْحِ فَهُوَ فِي ذِمَّةِ الله فَلا يَطْلُبَنَّكُمُ اللهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ، فَإِنَّهُ مَنْ يَطْلُبْهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ يُدرِكْهُ، ثُمَّ يَكُبُّهُ عَلَى وَجْهِهِ فِي نَارِ جَهَنَّمَ» رواه مسلم.

234. హజ్రత్ జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఉదయం నమాజు (ఫజ్ర్) చేసిన వ్యక్తి దేవుని రక్షణలో ఉంటాడు. కనుక దేవుడు తాను (ఇచ్చిన) రక్షణ గురించి మిమ్మల్ని ప్రశ్నించకుండా జాగ్రత్తపడండి. ఆయన

ఎవరినయినా (తన దాసునికిచ్చిన) రక్షణ విషయమై నిలదీశాడంటే, ఇక అతణ్ణి పట్టుకొని నరకంలో బోర్లా పడేస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫజ్ర్ నమాజు చేసిన వ్యక్తికి అల్లాహ్ రక్షణ కల్పిస్తాడని ఈ హదీసు చెబుతోంది. అలాంటి వ్యక్తి అల్లాహ్ రక్షణలో ఉంటాడు కనుక ఇతరులెవరూ అతనికి హానికల్గించకుండా జాగ్రత్తపడాలి. అతన్ని వేధించడంగాని, అతని ధన, మాన ప్రాణాలకు కీడు తలపెట్టడం గాని చేయకూడదు. ఎవడైనా దాన్ని లెక్కచేయకుండా ప్రతిరోజూ ఫజ్ర్ నమాజు పాటించే వ్యక్తిని హింసిస్తున్నాడంటే దేవుడు తన దాసుడికిచ్చిన రక్షణ విషయంలో అతను అభ్యంతరం తెలుపుతున్నాడన్నమాట! దేవుడు ప్రళయదినాన తన నిర్ణయాలను ధిక్కరించినవారిని తప్పకుండా నిలదీసి అడుగుతాడు.

2. ఇక్కడ ఉదయపు నమాజు అంటే ఒక్క ఫజ్ర్ నమాజ్ అనేకాదు. ఐదుపూటల నమాజులూ దీని క్రిందికి వస్తాయి. పెందలాడే మేల్కొని నమాజ్ చేయడం మనసుకు కష్టమని పిస్తుంది. అందుకే ప్రత్యేకంగా ఫజ్ర్ నమాజ్‌నే ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఫజ్ర్ నమాజ్ చేసేవాడు తతిమ్మా నమాజులు కూడా సాధారణంగా పాటిస్తాడని దీని భావం.

٢٣٥ ـ وعن ابن عمرَ رضي الله عَنهُما أنَّ رَسُولَ اللهِ ﷺ قال: «الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ، لا يَظْلِمُه، وَلا يُسْلِمُهُ، مَنْ كَانَ في حَاجَةِ أَخِيهِ كَانَ اللهُ في حَاجَتِهِ، وَمَنْ فَرَّجَ عَنْ مُسْلِمٍ كُرْبَةً فَرَّجَ اللهُ عَنْهُ بِهَا كُرْبَةً مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ، وَمَنْ سَتَرَ مُسْلِماً سَتَرَهُ اللهُ يَوْمَ الْقِيَامَةِ» متفقٌ عليه.

235. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉద్బోధించారు : ఒక ముస్లిం తోటి ముస్లింకు సోదరుడు. ఒక సోదరుడు తన సోదరుడిపై దౌర్జన్యం చేయడు, అతన్ని (నిస్సహాయుడిగా చేసి శత్రువుకి) అప్పగించడు. తన సోదరుని అవసరాలను తీర్చే పనుల్లో (తలమునకలై) ఉన్న వ్యక్తి అవసరాలను దేవుడు తీరుస్తాడు. ముస్లింపై వచ్చిపడిన ఒక కష్టాన్ని తొలగిస్తే దేవుడు కూడా ప్రళయదినాన అతనికి ఎదురయ్యే కష్టాలలో ఒక కష్టాన్ని అతన్నుండి తొలగిస్తాడు. ఇంకా తోటి ముస్లిం (పాపాల)ను తెరమరుగు

చేస్తే దేవుడు కూడా ప్రళయదినాన అతని పాపాలను తెరమరుగుచేస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ముస్లింలందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. కుటుంబంలో తండ్రి తన కొడుకుపై, సోదరుడు తన తోటి సోదరుడిపై ఎన్నటికీ దౌర్జన్యం చేయడు. తన కళ్ళముందే తన సోదరుడు శత్రువుచేతికి చిక్కడాన్ని ఎవడూ సహించడు. అతను అవసరాల్లో ఉంటే అతని అవసరాన్ని తీర్చడానికి అన్నివిధాలా కృషిచేస్తాడు. అతను కష్టాల్లో ఉంటే సానుభూతితో చలించిపోతాడు. అతని కష్టాలను దూరం చేయడానికి ప్రయత్నిస్తాడు. తన సోదరుని వల్ల ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని మరుగుపరుస్తాడు. ముస్లింలందరూ కూడా పరస్పరం అలాగే వ్యవహరించాలి. దీనివల్ల దేవుడు ప్రసన్నుడై ఇహపరాల్లో వారికి అమూల్య ప్రతిఫలాలను ప్రసాదిస్తాడు. ముస్లింలు దీనిపై అమలు జరిపితే పరలోక సాఫల్యంతో పాటు ఇహలోకపు ఇల్లుకూడా వారికొరకు స్వర్గధామం కాగలదు.

٢٣٦ ـ وعن أبي هريرة رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «اَلْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ لا يَخُونُهُ وَلا يَكْذِبُهُ وَلا يَخْذُلُهُ، كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ عِرْضُهُ وَمَالُهُ وَدَمُهُ، اَلتَّقْوَى هٰهُنَا، بِحَسْبِ امْرِىءٍ مِنَ الشَّرِّ أَنْ يَحْقِرَ أَخَاهُ الْمُسْلِمَ».

رواه الترمذيُّ وقال: حديث حسن.

236. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : ఒక ముస్లిం తోటి ముస్లింకు సోదరుడు. ఒక ముస్లిం తోటి ముస్లింకు ద్రోహం చేయడు, అతనితో అబద్ధం చెప్పడు (లేదా అతన్ని అబద్ధం చెప్పేవాడిగా జమకట్టడు). అతణ్ణి నిస్సహాయుడిగా వదలిపెట్టడు. ఒక ముస్లిం ధన, మాన ప్రాణాలు తోటి ముస్లిం కొరకు నిషిద్ధం (గౌరవప్రద మైనదిగా) చేయబడ్డాయి. దైవభీతి ఇక్కడ (మనసులో) ఉంటుంది. ఒకడు తన తోటి ముస్లిం సోదరుణ్ణి అల్పుడిగా భావిస్తున్నాడంటే, అతని భావన ఒక్కటి చాలు అతడు చెడ్డవాడని చెప్పడానికి!

(దీనిని తిర్మిజీ ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు).

(జామె తిర్మిజీలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకుముందు వచ్చిన హదీసులోని విషయాన్నే ఇక్కడ ఇంకాస్త విపులంగా, వివరంగా చర్చించడం జరిగింది. ముస్లింలు పరస్పరం తమ సోదరుల ధన మాన ప్రాణాలను రక్షించాలని ఇందులో తాకీదు చేయబడింది. ఈ హదీసులో చెప్పబడిన ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే, మనిషిలో దైవభీతి అనేది ఓ మనోమయస్థితి. ఎవరి మనసులో ఎంత దైవభీతి ఉందో ఎవరూ తొంగి చూడలేరు. మానవుని మనస్థితి దేవుడికే బాగా తెలుసు. కనుక ఎవరూ తాను గొప్ప దైవభక్తుణ్ణనీ, ఇతరులు తనకంటే అధములని ఎన్నడూ భావించరాదు. ఒకరి మనసులోని విశ్వాసం (ఈమాన్), చిత్తశుద్ధి, దైవభీతి గురించిన కచ్చితమైన జ్ఞానం దైవానికి తప్ప మరెవ్వరికీ ఉండదు. అందుకని ఇతరులెవరినీ అల్పులుగా భావించరాదు. అయితే బహిరంగంగా దేవుని అవిధేయతకు పాల్పడేవారి సంగతి వేరు. వారి చేష్టల మూలంగా వారిపట్ల తమ అయిష్టతను వ్యక్తం చేయవచ్చు. పైగా ఈ అయిష్టత నిజమైన విశ్వాసానికి ప్రతీక. కాని వీరిని కూడా అల్పులుగా భావించకుండా ఉండటమే ఉత్తమం. మొత్తానికి అయిష్టాన్ని వ్యక్తం చేయటం వేరు, అధములుగా భావించడం వేరన్నమాట!

٢٣٧ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «لا تَحَاسَدُوا وَلا تَنَاجَشُوا وَلا تَبَاغَضُوا وَلا تَدَابَرُوا ولا يَبِعْ بَعْضُكُمْ عَلَى بَيْعِ بَعْضٍ، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً. الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ: لا يَظْلِمُهُ وَلا يَحْقِرُهُ وَلا يَخْذُلُهُ. التَّقْوَى هٰهُنَا ـ وَيُشِيرُ إِلَى صَدْرِهِ ثَلاثَ مَرَّاتٍ ـ بِحَسْبِ امْرِئٍ مِنَ الشَّرِّ أَنْ يَحْقِرَ أَخَاهُ الْمُسْلِمَ. كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ دَمُهُ وَمَالُهُ وَعِرْضُهُ» رواه مسلم.

237. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : "మీరు పరస్పరం అసూయ చెందకండి. క్రయవిక్రయాల సమయంలో (కొనే ఉద్దేశ్యం లేకుండానే) బేరంమీద బేరం చేస్తూ (వస్తువు) ధరను పెంచి మోసానికి పాల్పడకండి. ఒండొకరిపట్ల అక్కసును పెంచుకోకండి. పరస్పరం విముఖులైపోకండి. ఒకరి బేరం మీద ఇంకొకరు బేరమాడకండి. దేవుని దాసులారా! పరస్పరం అన్న దమ్ములై మెలగండి. ఒక ముస్లిం తోటి ముస్లింకు సోదరుడు. ఒక ముస్లిం తన

«النَّجَشُ»: أَنْ يَزِيدَ فِي ثَمَنِ سِلْعَةٍ يُنَادِيَ عَلَيْهَا فِي السُّوقِ وَنَحْوِهِ، وَلا رَغْبَةَ لَهُ فِي شِرَائِهَا بَلْ يَقْصِدُ أَنْ يَغُرَّ غَيْرَهُ، وَهٰذَا حَرَامٌ. «وَالتَّدَابُرُ»: أَنْ يُعْرِضَ عَنِ الإِنْسَانِ وَيَهْجُرَهُ وَيَجْعَلَهُ كَالشَّيْءِ الَّذِي وَرَاءَ الظَّهْرِ وَالدُّبُرِ.

సోదరుడిపై దౌర్జన్యం చేయడు, అతణ్ణి అల్పునిగా భావించడు, అతన్ని నిస్సహాయుడిగా వదలిపెట్టడు. దైవభీతి ఇక్కడుంటుంది (ఆయన తన ఛాతీవైపు సైగచేస్తూ మూడుసార్లు అన్నారు). ఒకడు తన తోటి ముస్లిం సోదరుణ్ణి అల్పుడిగా భావిస్తున్నాడంటే, ఆ ఒక్క భావన చాలు, అతను చెడ్డవాడని చెప్పటానికి. ఒక ముస్లిం ధన, మాన ప్రాణాలు తోటి ముస్లిం కొరకు 'నిషిద్ధం' (హరాం) చేయబడ్డాయి. *(ముస్లిం)*

'నజష్' అంటే, అంగడిలోనయినా లేక మరే ప్రదేశంలోనయినా అమ్మకానికి సిద్ధంగాఉన్న వస్తువును ఎక్కువ ధరతో బేరం కుదుర్చుకోవటం. నిజానికి అలా చేసే వ్యక్తికి ఆ వస్తువుని కొనాలని ఉండదు. ఆ వస్తువు ధరను పెంచి తొలి కొనుగోలుదారుని మోసగించే ఉద్దేశ్యంతో బేరమాడతాడు. ఇలా చేయడం నిషిద్ధం (హరాం). 'తదాబుర్' అంటే ఎదుటి వ్యక్తిని నిర్లక్ష్యం చేయడం, అతన్ని వదలిపెట్టడం, ఎదుటి వ్యక్తిపట్ల వీపు వెనకాల ఉన్న వస్తువుని పట్టించుకోనట్లుగా వ్యవహరించడం.

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇందులో ముస్లింల పరస్పర శ్రేయోభిలాషను గురించి, సౌభ్రాతృత్వం గురించి మరింత విస్తృతంగా బోధించటం జరిగింది. ముందుగా ముస్లింలు పరస్పరం అసూయ చెందరాదని వారించబడింది. అసూయ అనేది అత్యంత నీచమైన నైతికరుగ్మత. అగ్ని కట్టెలను కాల్చినట్లు

ఇది మనిషి సత్కార్యాలను కాల్చి భస్మం చేసేస్తుంది. మనసులో అసూయాగ్ని రగిలిన వ్యక్తి ఇతరులు బాగుపడుతుంటే చూసి ఓర్చుకోలేడు. ఎల్లప్పుడూ ఇతరులు నాశనమయిపోవాలని కోరుకుంటాడు. ఆ తరువాత పై హదీసులో ముస్లింలు పరస్పరం విరోధాన్ని, అక్కసును పెంచుకోవడాన్నుంచి, పరస్పర వైముఖ్యం నుండి వారించటం జరిగింది. ఎందుకంటే ఇది ఇస్లామీయ సౌభ్రాతృత్వానికే గొడ్డలిపెట్టు.

చివరలో 'నజష్' నుండి వారించటం జరిగింది. నజష్ వ్యవహారం ఒట్టి దగా, మోసాలతో కూడుకున్నది. ఇది పరస్పర శ్రేయోభిలాష భావానికి విరుద్ధం. ప్రజలు పరస్పరం మంచిని అభిలషించాలని ఇస్లాం బోధిస్తోంది. ఒక వ్యక్తి బేరమాడుతున్నప్పుడు అతనికి పోటీగా ఇంకొకవ్యక్తి ఆ వస్తువుని బేరమాడటం వల్ల గొడవలు, తగాదాలు జరగటానికి ఆస్కారముంది. అందుకే దీనిని కూడా నిషేధించడం జరిగింది.

٢٣٨ ـ وعن أنسٍ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ» متفقٌ عليه.

238. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "తన కోసం యిష్టపడేదే తన సోదరుని కోసం కూడా యిష్టపడ నంత వరకూ మీలో ఎవరూ (నిజమైన) విశ్వాసి కాజాలరు." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాల్లో ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ఒక ముస్లిం తన కోసం యిష్టపడేదే తన సోదరుని కోసం కూడా యిష్టపడితే, ఇక ప్రతి వ్యవహారంలోనూ అతను తోటి ముస్లిం మంచినే అభిలషిస్తాడు. అతనికి కీడు జరగాలని ఎన్నటికీ కోరుకోడు. ప్రజలమధ్య ఇలాంటి శ్రేయోభిలాష సర్వవ్యాప్తమైనపుడు సమాజంలో అందరూ పరస్పరం మంచిని కాంక్షించేవారు తప్ప ఒకరికి కీడు జరగాలని కోరుకునేవారెవరూ ఉండరు. పైగా సానుభూతితో, సహకార భావంతో కలిసి జీవిస్తారు. ఒండొకరి శ్రేయాన్ని కాంక్షిస్తారు. ఫలితంగా సమాజంలో శాంతి, సౌమనస్యాలు వర్ధిల్లి సమాజం శ్రేయోరాజ్య రూపకల్పనకు దోహదపడుతుంది.

٢٣٩ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «انْصُرْ أَخَاكَ ظَالِماً أَوْ مَظْلُوماً» فَقَالَ رَجُلٌ: يَا رسولَ الله! أَنْصُرُهُ إذا كَانَ مَظْلُوماً أَرَأَيْتَ إنْ كَانَ ظَالِماً

239. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (సల్లం) "నీ సోదరుడు దౌర్జన్యం చేసే వాడయినా లేక పీడితుడయినా అతనికి

فَكَيْفَ أَنْصُرُهُ؟ قال: «تَحْجُزُهُ ـ أَوْ تَمْنَعُهُ ـ مِنَ الظُّلْمِ فَإِنَّ ذٰلِكَ نَصْرُهُ» رواه البخاري.

సహాయం చెయ్యి" అని అన్నారు. దానికి ఒక వ్యక్తి, "దైవప్రవక్తా! అతను పీడితుడయితే సహాయం చేస్తాను (గాని) అతనే స్వయంగా దౌర్జన్యం చేసేవాడయినప్పుడు నేనతనికి సహాయం ఎలా చేసేది?" అని సందేహపడగా, "నువ్వతన్ని దౌర్జన్యం చేయకుండా ఆపు. అదే అతనికి నువ్వు చేసే సహాయం" అని అన్నారు దైవప్రవక్త (సల్లం). (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సమాజంలోని దౌర్జన్యాన్ని, అత్యాచారాలను రూపుమాపాలని ఈ హదీసు ఆదేశిస్తోంది. దౌర్జన్యానికి గురైన వ్యక్తికి సహాయం చేయటంతోపాటు దౌర్జన్యానికి పాల్పడే వ్యక్తిని కూడా దౌర్జన్యం చేయకుండా ఆపాలి. ఇది సాహసోపేతమైన పని. ఒక అత్యాచారిని అత్యాచారం చేయకుండా ఆపటం కూడా శ్రేయోభిలాష క్రిందికే వస్తుంది. కనుక అత్యాచారిని అత్యాచారం చేయకుండా ఆపితేగాని శ్రేయోభిలాష విధి నెరవేరదు.

٢٤٠ ـ وعن أبي هريرة رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ قال: «حَقُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ خَمْسٌ: رَدُّ السَّلام، وَعِيَادَةُ الْمَرِيضِ، وَاتِّبَاعُ الْجَنَائِزِ وَإِجَابَةُ الدَّعْوَةِ، وَتَشْمِيتُ الْعَاطِسِ» متفقٌ عليه. وفي رواية لمسلم: «حَقُّ الْمُسْلِمِ سِتٌّ: إِذَا لَقِيتَهُ فَسَلِّمْ عَلَيْهِ، وَإِذَا دَعَاكَ فَأَجِبْهُ، وَإِذَا اسْتَنْصَحَكَ فَانْصَحْ لَهُ، وَإِذَا عَطَسَ فَحَمِدَ اللهَ فَشَمِّتْهُ، وَإِذَا مَرِضَ فَعُدْهُ، وَإِذَا مَاتَ فَاتَّبِعْهُ».

240. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స)ఇలా ప్రబోధించారు : ఒక ముస్లింకు తోటి ముస్లింపై ఐదు హక్కులున్నాయి. సలాంకు జవాబు చెప్పటం, వ్యాధి గ్రస్తుణ్ణి పరామర్శించటం, శవం (జనాజా) వెంట వెళ్ళటం, ఆహ్వానాన్ని అంగీకరించటం, తుమ్మినవానికి (అల్ హమ్దులిల్లాహ్ అని అతను అంటే) (యర్‌హముకల్లా అని) జవాబు చెప్పటం. (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా

ఉంది : ఒక ముస్లింకు తోటి ముస్లింపై ఆరు హక్కులున్నాయి. నువ్వతన్ని కలుసుకున్నప్పుడు అతనికి సలాం చెయ్యి. అతను నిన్ను (విందు భోజనానికి) ఆహ్వానిస్తే అతని ఆహ్వానాన్ని అంగీకరించు. అతను నీ నుంచి మంచిని ఆశిస్తే నువ్వు (కూడా) అతని శ్రేయాన్ని అభిలషించు. అతను తుమ్మి అల్ హమ్దులిల్లాహ్ అని అంటే దానికి నువ్వు (యర్హముకల్లాహ్ అని) జవాబు చెప్పు. అతను జబ్బు పడితే అతన్ని పరామర్శించు. అతను చనిపోతే అతని (శవం) వెంట వెళ్లు (అంటే అతని జనాజాకు హాజరుకమ్మని అర్థం.)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణంలోనూ, నికాహ్ ప్రకరణంలోనూ, పానీయాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన హక్కుల్ని ముస్లింల పరస్పర హక్కులని చెప్పి వారి మధ్య సౌభ్రాతృత్వాన్ని, ప్రేమానుబంధాలను మరింత బలోపేతం చేయటం జరిగింది. ఈ విషయాలు పైకి సామాన్యమైనవిగా కనబడతాయి. కాని పరిణామాల రీత్యా ఇవి బృహత్తర కార్యాలు. వీటిని ఆచరిస్తే సమాజం బాగుపడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

٢٤١ - وعن أبي عُمَارَةَ الْبَرَاءِ بنِ عـازِبٍ رضـي الله عنهمـا قـال: أَمَـرَنَـا رسولُ الله ﷺ بسَبْعٍ، وَنَهَانَا عَنْ سَبْعٍ: أَمَرَنَا بِعِيَادَةِ الْمَرِيضِ، وَاتِّبَاعِ الْجَنَازَةِ، وَتَشْمِيتِ الْعَـاطِسِ، وَإِبْـرَارِ الْمُقْسِـمِ، وَنَصْرِ الْمَظْلُومِ، وَإِجَابَةِ الدَّاعِي، وَإِفْشَاءِ

241. హజ్రత్ అబూ ఉమారా బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని ఏడు పనులు చేయమని ఆదేశించారు. ఇంకా ఏడు పనులు చేయవద్దని వారించారు. వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించాలని, శవం (జనాజా) వెంట వెళ్ళాలని, తుమ్మినవాడికి జవాబు పలకాలని, ప్రమాణం చేసేవాడి ప్రమా

السَّلام. وَنَهَانَا عَنْ خَوَاتِيمَ أَوْ تَخَتُّمٍ بِالذَّهَبِ، وَعَنْ شُرْبٍ بِالْفِضَّةِ، وَعَنِ الْمَيَاثِرِ الْحُمْرِ، وَعَنِ الْقَسِّيِّ، وَعَنْ لُبْسِ الْحَرِيرِ وَالإِسْتَبْرَقِ وَالدِّيبَاجِ. متفق عليه.

ణాన్ని నెరవేర్చాలని, బాధితుడికి సహాయం అందించాలని, ఆహ్వానించే వాడి ఆహ్వానాన్ని అంగీకరించాలని, సలాంను వ్యాప్తిచేయాలని ఆదేశించారు. ఇంకా బంగారపు ఉంగరాలు తొడగరాదని, వెండి పాత్రల్లో తినడం, త్రాగడం చేయరాదని, ఎర్రని పట్టు జీను ఉపయోగించరాదని, 'ఖస్' (ప్రాంతంలో తయారైన పట్టు) వస్త్రాలు తొడగరాదని, పట్టు వస్త్రాలు, ఇస్తబ్రఖ్ పట్టు వస్త్రాలు, దీబాజ్ పట్టు వస్త్రాలు ధరించరాదని ఆయన మమ్మల్ని వారించారు.

(బుఖారీ - ముస్లిం)

وفي رواية: وَإِنْشَادِ الضَّالَّةِ فِي السَّبْعِ الأُوَل. «الْمَيَاثِر» بِيَاءٍ مثناة قَبْلَ الأَلِفِ، وَثَاءٍ مُثَلَّثَةٍ بَعْدَهَا، وَهِيَ جَمْعُ مَيْثَرَةٍ، وَهِيَ شَيْءٌ يُتَّخَذُ مِنْ حَرِيرٍ وَيُحْشَى قُطْناً أَوْ غَيْرَهُ، وَيُجْعَلُ فِي السَّرْجِ وَكُورِ الْبَعِيرِ يَجْلِسُ عَلَيْهِ الرَّاكِبُ. «الْقَسِّيُّ» بفتح القاف وكسر السين المهملة المشدّدة: وَهِيَ ثِيَابٌ تُنْسَجُ مِنْ حَرِيرٍ وَكَتَّانٍ مُخْتَلِطَيْنِ. و«إِنْشَادُ الضَّالَّةِ»: تَعْرِيفُهَا.

వేరొక ఉల్లేఖనం ప్రకారం మొదటి ఏడు విషయాల్లో ఆయన దొరికిన వస్తువుల్ని గురించి (అవి వాటి యజమాని దగ్గరికి తిరిగి చేరుకునేందుకు ప్రకటిస్తూ ఉండాలని ఆదేశించారు.

'మయాసిర్' అనేది 'మైసరా'కు బహు వచనం. దీనిని పట్టు వస్త్రంతో తయారు చేసి అందులో నూలు మొదలగునవి కుక్కి దానిని వాహనారోహకుడు కూర్చోవటానికి వీలుగా గుర్రాల వీపులపై, ఒంటెల అంబారీలపై ఉంచుతారు. ఖస్సి అంటే పట్టు మరియు ఉన్ని రెండింటిని కలిపి తయారు చేసే వస్త్రాలు. "ఇన్‌షాదుజ్జాల్లహ్" అంటే దొరికిన వస్తువుల గురించి ప్రకటించటం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణంలోనూ, పానీయాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ప్రమాణం చేసేవాడి ప్రమాణాన్ని నెరవేర్చడమంటే ఎవరైనా మీపై నమ్మకంతో 'దైవంతోడు! మీరు తప్పకుండా ఈ పని చేయాల్సిందే' అని అంటే మీరు అతని నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఆ పనిని పూర్తి చేయాలని అర్థం. అయితే ఆ పని అధర్మమైనది కాకూడదు. ధర్మసమ్మతమైన, నైతికపరమైన పనులైతే తప్పకుండా చేసిపెట్టాలి. బంగారం, పట్టు వస్త్రాలు కేవలం పురుషులకే నిషిద్ధం. స్త్రీలు నిస్సంకోచంగా వాటిని ధరించవచ్చు. ఇస్లాం ధర్మం స్త్రీలమాదిరి సౌకుమార్యం, నాజూకుతనం పురుషుల్లో ఉండటాన్ని గర్హిస్తుంది. అందుకే వారికి పట్టు, బంగారం ధరించటానికి అనుమతి ఇవ్వలేదు.

28వ అధ్యాయం

٢٨ - بَابُ سَتْرِ عَوْرَاتِ الْمُسْلِمِينَ وَالنَّهْيِ عَنْ إِشَاعَتِهَا لِغَيْرِ ضَرُورَةٍ

తోటి ముస్లింల లోపాలను కప్పిపుచ్చాలి, అనవసరంగా వాటిని వ్యాపింపజేయరాదు

قال الله تعالى: ﴿ إِنَّ ٱلَّذِينَ يُحِبُّونَ أَن تَشِيعَ ٱلْفَٰحِشَةُ فِى ٱلَّذِينَ ءَامَنُوا۟ لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِى ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ ﴾ [النور: ١٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"విశ్వాసుల్లో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యధాభరిత మైన శిక్షకు అర్హులు." (అన్ నూర్ : 19)

٢٤٢ - وعن أَبي هريرةَ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «لا يَسْتُرُ عَبْدٌ عَبْداً فِي الدُّنْيَا إِلَّا سَتَرَهُ اللهُ يَوْمَ الْقِيَامَةِ» رواه مسلم.

242. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : ఇహలోకంలో ఒక దాసుడు మరొక దాసుడ్ని (అంటే అతని పాపాలను) తెరమరుగు పరిస్తే ప్రళయ దినాన దేవుడు అతన్ని (అంటే అతని పాపాలను) తెరమరుగు పరుస్తాడు."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజల లోటుపాట్లను అందరి ముందూ ప్రస్తావించి, వారిని అవమానం పాలుచేయ కుండా వీలైనంత వరకు వారి తప్పుల్ని దాచి ఉంచటం ఉత్తమ నైతికతకు తార్కాణం. దేవుడు తన దాసుల పాపాలను కప్పిపుచ్చుతాడు. ఆ విధంగా తోటి మనుషుల పాపాలను దాచి ఉంచితే దైవత్వ గుణాన్ని పుణికిపుచ్చుకున్నట్లవుతుంది. అందుకే ఒకరి తప్పుల్ని రహస్యంగా దాచిపెట్టే వారిని దేవుడు చాలా యిష్టపడతాడు. పరలోకంలో వారి దోషాలను కప్పిపుచ్చి వారు పరాభవం పాలుగాకుండా కాపాడతాడు. వారి పాపాలను మన్నిస్తాడు లేదా తమ పాపాల

గురించి వారిని నిలదీయకుండానైనా ఉంటాడు. ఒకవేళ వారిని నిలదీసినా అందరిముందు కాకుండా ఒంటరిగా వారిని పాపాల గురించి అడుగుతాడు. ఆ తరువాత వారిని క్షమించ నూవచ్చు లేదా అవసరమనుకుంటే శిక్ష నిమిత్తం కొంతకాలం నరకంలో ఉంచనూవచ్చు.

٢٤٣ ـ وعنه قال: سمعتُ رسولَ الله ﷺ يقول: «كُلُّ أُمَّتِي مُعَافًى إِلَّا الْمُجَاهِرِينَ، وَإِنَّ مِنَ الْمُجَاهَرَةِ أَنْ يَعْمَلَ الرَّجُلُ بِاللَّيْلِ عَمَلاً، ثُمَّ يُصْبِحُ وَقَدْ سَتَرَهُ اللهُ عَلَيْهِ فَيَقُولُ: يَا فُلانُ! عَمِلْتُ الْبَارِحَةَ كَذَا وَكَذَا، وَقَدْ بَاتَ يَسْتُرُهُ رَبُّهُ، وَيُصْبِحُ يَكْشِفُ سَتْرَ اللهِ عنه» متفق عليه.

243. దైవప్రవక్త (స) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే తెలియజేశారు : బహిరంగంగా పాపకార్యాలకు పాల్పడే వారు తప్ప నా అనుచర సమాజంలోని ప్రతి ఒక్కడూ క్షమార్హుడే. మనిషి రాత్రి పూట ఏదైనా (తప్పు)చేసి, తెల్లవారిన తరువాత తను చేసిన పాపాన్ని దేవుడు మరుగుపరచి ఉంచినప్పటికీ తాను మాత్రం (సిగ్గులేకుండా), "ఒరేయ్! రాత్రి నేను ఈ పని చేశానా" అంటూ (నలుగురిలో) చెప్పుకోవటం కూడా బహిరంగ పాపమే అవుతుంది. అతని ప్రభువు అతని పాపాన్ని తెరమరుగున ఉంచగా, తెల్లవారాక అతనే స్వయంగా ఆ తెరను తొలగించటానికి ప్రయత్నిస్తున్నాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

మానవ దౌర్బల్యం చేత మనిషివల్ల తప్పులు దొర్లటం సహజమే. తప్పు జరిగినప్పుడు దానిపై పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ, ఎవరికీ ఆ విషయం తెలియకుండా గుట్టుగా ఉంచుకుంటే దైవసన్నిధిలో ఆ తప్పు మన్నించబడుతుందని ఆశించవచ్చు. దైవాన్ని క్షమాభిక్ష వేడుకుంటే దేవుడు దాన్ని తప్పకుండా క్షమిస్తాడు. అందులో సందేహం లేదు. కాని సిగ్గూ ఎగ్గూ లేకుండా బహిరంగంగా అందరిముందు పాపకార్యాలకు పాల్పడేవాడిని, తాను చేసిన పాపాలను గురించి తానేదో ఘనకార్యం చేసినట్లు నలుగురికీ చెప్పుకునేవాణ్ణి మాత్రం దేవుడు

క్షమించడు. ఎందుకంటే, అలాంటి మనిషికి బొత్తిగా దైవభయం ఉండదు. దైవాజ్ఞలకు, ధర్మాదేశాలకు అతను పూచికపుల్లంత విలువ కూడా ఇవ్వడు.

ఇంకో ముఖ్యవిషయం ఏమిటంటే, అలాంటి వ్యక్తికి తాను చేస్తున్న చెడు పనులపై పశ్చాత్తాపం చెందే భాగ్యం కూడా లేకుండా పోతుంది. పైగా చెడుపని చేసి నలుగురిలో గర్వంగా చెప్పుకోవటం దైవశిక్షకు సవాలు విసరడంతో సమానం. మరి అలాంటి వ్యక్తి దైవ సన్నిధిలో క్షమార్హుడు ఎట్లా అవుతాడు?

٢٤٤ ـ وعنه عن النبيِّ ﷺ قال:
«إِذَا زَنَتِ الأَمَةُ فَتَبَيَّنَ زِنَاهَا فَلْيَجْلِدْهَا الْحَدَّ، وَلا يُثَرِّبْ عَلَيْهَا، ثُمَّ إِنْ زَنَتِ الثَّانِيَةَ فَلْيَجْلِدْهَا الْحَدَّ وَلا يُثَرِّبْ عَلَيْهَا، ثُمَّ إِنْ زَنَتِ الثَّالِثَةَ فَلْيَبِعْهَا وَلَوْ بِحَبْلٍ مِنْ شَعَرٍ» متفق عليه.

244. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : బానిస స్త్రీ వ్యభిచారానికి పాల్పడినప్పుడు ఆమె వ్యభిచార నేరం బయటపడితే ఆమెకు కొరడా దెబ్బల శిక్ష విధించాలి. ఆమెను మందలించకూడదు. ఆమె మళ్ళీ వ్యభిచారం చేస్తే అప్పుడు కూడా ఆమెకు కొరడా దెబ్బల శిక్ష విధించాలి. అంతే గాని, ఆమెను మందలించకూడదు. కాని మూడోసారి కూడా ఆమె వ్యభిచారానికి పాల్పడితే వెంట్రుకలతో పేనిన తాడుకు బదులుగానైనా సరే ఆమెను అమ్మి వేయాలి. (ఆమె పీడ వదలించుకోవాలి).

(బుఖారీ - ముస్లిం)

«التَّثْرِيبُ»: التَّوبِيخُ.

'తస్‌రీబ్' అంటే మందలించటం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని బానిసవిమోచన ప్రకరణంలోనూ సహీహ్ ముస్లింలోని శిక్షల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

బానిస స్త్రీ వ్యభిచరిస్తే శిక్షగా ఆమెకు యాభై కొరడా దెబ్బలు కొట్టడం జరుగుతుంది. ఈ శిక్ష స్వయంగా ఆమె యజమాని కూడా విధించవచ్చు. పై హదీసులో యజమానినే సంబోధించటం జరిగింది. మందలించకుండా, ఛీత్కరించుకోకుండా ఉంటే బహుశా ఆమె ఇంకోసారి అలాంటి ఘాతుకానికి పాల్పడకుండా ఉంటుందేమో! అందుకే ఊరికే ఆమెను ఛీత్కరించు

కోవటం తగదని చెప్పబడింది. కొన్నిసార్లు ప్రేమతో చెప్పే మాటలే మనసుపై మంచి ప్రభావాన్ని చూపుతాయి. అందుకే బానిస స్త్రీ వ్యభిచరిస్తే ముందుగా ఆమెకు ప్రేమతో నచ్చజెప్పాలి. వినకపోతే ఆమెను ఎంత తక్కువ ధరకైనా అమ్మి ఆమె పీడ వదిలించుకోవాలి.

٢٤٥ ـ وعنه قال: أُتِيَ النَّبِيُّ ﷺ بِرَجُلٍ قَدْ شَرِبَ خَمْراً قال: «اضْرِبُوهُ» قال أَبُو هُرَيْرَةَ: فَمِنَّا الضَّارِبُ بِيَدِهِ، وَالضَّارِبُ بِنَعْلِهِ، وَالضَّارِبُ بِثَوْبِهِ. فَلَمَّا انْصَرَفَ قَالَ بَعْضُ الْقَوْمِ: أَخْزَاكَ الله قال: «لا تَقُولُوا هٰكَذَا لا تُعِينُوا عَلَيْهِ الشَّيْطَانَ» رواه البخاري.

245. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం : మద్యం తాగివున్న ఒక వ్యక్తిని దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకురావటం జరిగింది. అప్పుడు ఆయన (ఆగ్రహంతో) "ఇతణ్ణి వాయించండి" అన్నారు. ఆయన అలా అనగానే మాలో కొందరు చేతులతో, కొందరు పాదరక్షలతో, కొందరైతే బట్టలతోనే అతణ్ణి (ఎడాపెడా) కొట్టారు. (కాసేపటికి) అతను వెళ్ళిపోయాక కొందరు, "దేవుడు నిన్ను అవమానించు గాక!" అని అతనికి శాపనార్థాలు పెట్టసాగారు. అది విని ఆయన "అలా అనకండి. అతనికి వ్యతిరేకంగా షైతానుకు సహాయపడకండి" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని శిక్షల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక ముస్లింను శపించడమంటే ఒకవిధంగా షైతాన్‌కు సహాయపడటమే. షైతాన్ కర్తవ్యం కూడా ముస్లింలను భ్రష్టపట్టించటం, ఇహపరాలలో వారిని అవమానాలకు గురిచేయటమేకదా!

ఈ హదీసును ఆధారంగా చేసుకొని కొంతమంది మద్యం సేవించినందుకు నిర్ణీత శిక్ష ఏమీ లేదని, మద్యం తాగినవాడికి తగిన రీతిలో బుద్ధి చెబితే చాలని అభిప్రాయపడ్డారు. మరొక వర్గం వారు మద్యం తాగినందుకు నలభై కొరడా దెబ్బల శిక్షపడుతుందని వాదిస్తున్నారు. వాస్తవానికిది మద్యపాన శిక్ష నిర్ణయించబడటానికి పూర్వం జరిగిన సంఘటన. ఆ తరువాతి కాలంలో దైవప్రవక్త (సల్లం) ఒకసారి మద్యం తాగిన వ్యక్తికి నలభై కొరడా దెబ్బల శిక్ష విధించారు. ఇక అదే నిర్ణీత శిక్ష అయింది.

హజ్రత్ అబూబక్ర్ (రజి) తన ఖిలాఫత్ హయాంలో, ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) తాను ఖలీఫా అయిన తొలినాళ్ళలో దీనినే అమలుపరిచారు. ఆ తరువాత ఉమర్ (రజి) అదనంగా మరో నలభై చేర్చి మొత్తం ఎనభై (80) కొరడా దెబ్బల శిక్షను విధించటం మొదలుపెట్టారు. పండితుల అభిప్రాయం ప్రకారం మద్యపాన నేరానికి అసలు శిక్ష నలభై కొరడా దెబ్బలే గాని న్యాయనిర్ణేత ఉచితమని భావిస్తే అదనంగా మరో నలభై కొరడా దెబ్బల దాక విధించవచ్చు. అత్యధిక మంది విద్వాంసులు ఈ రెండవ అభిప్రాయాన్నే సమర్థించారు.

29వ అధ్యాయం

٢٩ - بَابُ قَضَاءِ حَوَائِجِ الْمُسْلِمِينَ

తోటి ముస్లింల అవసరాలను తీర్చటం

قالَ اللهُ تعالى: ﴿وَٱفْعَلُوا۟ ٱلْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ۩﴾ [الحج: ٧٧].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

(విశ్వాసులారా!) మేలు చేయండి. బహుశా దీని ద్వారానే మీరు సాఫల్యం పొందవచ్చు.
(అల్ హజ్ : 77)

٢٤٦ - وعن ابن عمرَ رضي الله عنهما أنَّ رسولَ الله ﷺ قال: «الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ لا يَظْلِمُهُ وَلايُسْلِمهُ. مَنْ كَانَ فِي حَاجَةِ أَخِيهِ كَانَ اللهُ فِي حَاجَتِهِ، وَمَنْ فَرَّجَ عَنْ مُسْلِمٍ كُرْبَةً فَرَّجَ اللهُ عَنْهُ بِهَا كُرْبَةً مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ، وَمَنْ سَتَرَ مُسْلِماً سَتَرَهُ اللهُ يَوْمَ الْقِيَامَةِ» متفق عليه.

246. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (న) ఇలా ఉద్బోధించారు : ముస్లిం ముస్లింకు సోదరుడు. ఒక ముస్లిం తోటి ముస్లింపై (ఎన్నటికీ) దౌర్జన్యం చేయడు, అతన్ని నిస్సహాయుడిగా వదలిపెట్టడు. (ఒక ముస్లిం) తన సోదరుని అవసరాలు తీర్చే పనుల్లో (నిమగ్నుడై) ఉంటే దేవుడు అతని అవసరాలు తీరుస్తూ ఉంటాడు. ఎవరైనా ముస్లింను ఒక కష్టం నుంచి కాపాడితే, ప్రళయదినాన దేవుడు అతనికి ఎదురయ్యే కష్టాల్లోని ఒక కష్టాన్ని దూరం చేస్తాడు. ఎవరైనా ఒక ముస్లిం (వల్ల జరిగిన పొరపాట్ల)పై ఆచ్ఛాదన వేస్తే దేవుడు కూడా ప్రళయ దినాన అతని (తప్పుల్ని) మరుగు పరుస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

ముఖ్యాంశాలు

ఎలాంటి ప్రతిఫలాన్నీ ఆశించకుండా, నిస్వార్థంతో, కేవలం దైవప్రసన్నతను పొందే

ఉద్దేశ్యంతోనే తోటి ముస్లింలకు సహాయం చేసి వారి అవసరాలను తీర్చాలి. తోటి ముస్లింలకు చేసే ఈ నిస్వార్థ సహాయ సహకారాలు దేవుని సన్నిధిలో శ్రేష్ఠమైన పుణ్యకార్యాలుగా లిఖించబడతాయి. ముస్లిం సమాజ అవసరాలను తీర్చేందుకు స్వచ్ఛందంగా పని చేసే వారి అవసరాలను దేవుడు తీరుస్తాడు. పరలోకంలో కూడా వారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుంది.

٢٤٧ ـ وعن أبي هُريرةَ رضي الله عنهُ عن النبيِّ ﷺ قال: «مَن نَفَّسَ عَنْ مُؤْمِنٍ كُرْبَةً مِنْ كُرَبِ الدُّنْيَا، نَفَّسَ اللهُ عَنْهُ كُرْبَةً مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ، وَمَنْ يَسَّرَ عَلَى مُعْسِرٍ يَسَّرَ اللهُ عَلَيْهِ فِي الدُّنْيَا وَالآخِرَةِ، وَمَنْ سَتَرَ مُسْلِماً سَتَرَهُ اللهُ فِي الدُّنْيَا وَالآخِرَةِ، واللهُ فِي عَوْنِ الْعَبْدِ مَا كَانَ الْعَبْدُ فِي عَوْنِ أَخِيهِ، وَمَنْ سَلَكَ طَرِيقاً يَلْتَمِسُ فِيهِ عِلْماً سَهَّلَ اللهُ لَهُ طَرِيقاً إِلَى الْجَنَّةِ. وَمَا اجْتَمَعَ قَوْمٌ فِي بَيْتٍ مِنْ بُيُوتِ اللهِ تَعَالَى، يَتْلُونَ كِتَابَ اللهِ، وَيَتَدَارَسُونَهُ بَيْنَهُمْ إِلَّا نَزَلَتْ عَلَيْهِمُ السَّكِينَةُ، وَغَشِيَتْهُمُ الرَّحْمَةُ، وَحَفَّتْهُمُ الْمَلائِكَةُ، وَذَكَرَهُمُ اللهُ فِيمَنْ عِنْدَهُ. وَمَنْ بَطَّأَ بِهِ عَمَلُهُ لَمْ يُسْرِعْ بِهِ نَسَبُهُ» رواه مسلم.

247. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: విశ్వాసికి ప్రపంచంలో ఎదురయ్యే కష్టాలలోని ఒక కష్టాన్ని గనక ఎవడైనా దూరం చేస్తే, దేవుడు పర లోకంలో అతడికి ఎదురయ్యే కష్టాల లోని ఒక కష్టాన్ని దూరం చేస్తాడు. ఎవరైనా (ఆర్థిక) ఇబ్బందుల్లో ఉన్న ఒక అభాగ్యునికి సౌలభ్యాన్ని చేకూరిస్తే దేవుడు వారికి ఇహపరాల్లోనూ సౌల భ్యాన్ని ప్రసాదిస్తాడు. ఎవరైనా ఒక ముస్లిం (పాపాల)ను కప్పిపుచ్చితే, దేవుడు ఇహలోకంలోనూ, పరలోకం లోనూ అతని (పాపాలను) కప్పిపుచ్చు తాడు. దాసుడు తన సోదరుడికి సహాయం చేస్తున్నంతకాలం దేవుడు దాసునికి సహాయం చేస్తూ ఉంటాడు. ఎవడైనా విద్యాన్వేషణలో ఏదైనా మార్గంలో నడిస్తే తద్వారా దేవుడు అతనికోసం స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. ప్రజలు దైవగృహాలలోని ఏ గృహంలోనయినా సమావేశమయి దైవ గ్రంథాన్ని పఠించటం, దానిని ఇతరు లకు బోధించటం చేసినప్పుడు వారిపై ప్రశాంతత ఆవరిస్తుంది. దైవకారుణ్యం వారిని అలుము కుంటుంది. దైవ

దూతలు వారిని చుట్టుముడతారు. దేవుడు వారి గురించి తన సన్నిధిలో వున్న దూతలకు చెబుతాడు. (వీట న్నిటికి భిన్నంగా) ఆచరణ మందగించిన వాణ్ణి అతని వంశ గౌరవం ముందుకు తీసుకు పోజాలదు. (అంటే దేవుని సన్నిధిలో ఎవరూ వంశం ప్రాతిపదికపై ముక్తి పొందలేరని అర్థం.) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఇబ్బందుల్లో ఉన్న వారికి సౌలభ్యాన్ని చేకూర్చాలని చెప్పబడింది. ధర్మజ్ఞానాన్ని ఆర్జించే నిమిత్తం చేసే ప్రయాణం స్వర్గానికి పూబాట అవుతుందని చెప్పబడింది. ఖుర్ఆన్ పఠించటం, కొంతమంది ఒక చోట చేరి దానిని అభ్యసించడం, ఇతరులకు బోధించటం ఎంతో శుభప్రదమైన కార్యాలు. అయితే చనిపోయిన వారి పేరిట ఖుర్ఆన్‌ను పూర్తిగా పఠించి, ఆ సమయంలో ప్రత్యేకంగా వారి మన్నింపుకోసం ప్రార్థించటం లాంటి పనులు దీనిక్రిందికి రావు. ఏది చేసినా ఖుర్ఆన్ హదీసులకు అనుగుణంగానే చేయాలి. మనిషి సత్కార్యాలు చేయకుండా వంశప్రతిష్ఠల ప్రాతిపదికపై ముక్తి పొందగలనని భావించటం ఒక అపోహ. ఈ హదీసు అలాంటి అపోహల్ని పటాపంచలు చేసి ముక్తికి సదాచరణే శరణ్యమని చాటుతోంది.

30వ అధ్యాయం

٣٠ ـ بَابُ الشَّفَاعَةِ

సిఫారసు చేయటం

قال الله تعالى: ﴿مَّن يَشْفَعْ شَفَٰعَةً حَسَنَةً يَكُن لَّهُۥ نَصِيبٌ مِّنْهَا﴾ [النساء: ٨٥].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మంచి విషయం నిమిత్తం సిఫారసు చేసేవాడికీ అందులో భాగం లభిస్తుంది."

(అన్ నిసా : 85)

٢٤٨ ـ وعن أبي موسى الأشعريِّ رضي الله عنه قال: كان النَّبيُّ ﷺ إذَا أَتَاهُ طَالِبُ حَاجَةٍ أَقْبَلَ عَلَى جُلَسَائِهِ فقال: «اشْفَعُوا تُؤْجَرُوا وَيَقْضِي اللهُ عَلَى لِسَانِ نَبِيِّهِ مَا أَحَبَّ» متفقٌ عليه. وفي رواية: «مَا شَاءَ».

248. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తన దగ్గరికి ఎవరైనా అవసరంలో ఉన్న వ్యక్తి వచ్చి (సహాయం చేయమని కోరితే) ఆయన తనతోపాటు కూర్చొనివున్న వారితో "ఇతని కోసం సిఫారసు చేయండి. దానివల్ల మీకూ పుణ్యం లభిస్తుంది. దేవుడు తాను తలచిన నిర్ణయాన్ని తన ప్రవక్తనోట వెలువరిస్తాడు" అని అనేవారు. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో "మా అహబ్బ"కు బదులు 'మా షాఅ' అని ఉంది. (రెండింటి అర్థం ఒక్కటే).

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

ధర్మసమ్మతమైన విషయాల్లో తోటి సోదరుల కొరకు సిఫారసు చేయటం పుణ్యప్రదమే. కాని నిషిద్ధ విషయాల్లోగాని లేక షరీఅత్ విధించిన శిక్షల్ని రద్దుచేయమని గాని సిఫారసు చేసే అనుమతి, అర్హత ఎవరికీ లేదు.

٢٤٩ - وعن ابن عباس رضي الله عنهما في قِصَّةِ بَرِيرَةَ وَزَوْجِهَا قال: قال لَهَا النَّبِيُّ ﷺ: «لَوْ رَاجَعْتِهِ؟» قَالَتْ: يَا رَسُولَ الله! تَأْمُرُنِي؟ قال: «إِنَّمَا أَشْفَعُ» قَالَتْ: لا حَاجَةَ لِي فِيهِ. رواه البخاري.

249. బరీరా మరియు ఆవిడ భర్తకు సంబంధించిన సంఘటన గురించి హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ఆమెతో, "నీవు నీ భర్త (ముగీస్) దగ్గరికి తిరిగి వెళ్ళిపోతే (బాగుంటుంది)" అని అన్నారు. దానికి ఆమె, "(నేను తిరిగి నా భర్త దగ్గరికి వెళ్ళాలని) ఆజ్ఞాపిస్తున్నారా దైవప్రవక్తా!" అని అడిగింది. అందుకాయన "(లేదు లేదు) నేను కేవలం సిఫారసు చేస్తున్నానంతే" అన్నారు. దానికి ఆమె, "నాకు ఆయన అవసరం లేదు" అని తెగేసి చెప్పింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని విడాకుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హాజ్రత్ బరీరా (రజి.అన్హా) దైవప్రవక్త ప్రియసతీమణి ఆయిషా (రజి.అన్హా) గారి బానిసరాలు. ఈమె ముగీస్ అనే బానిసను వివాహమాడారు. హాజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఈమెకు బానిసత్వం నుండి స్వేచ్ఛ నొసగారు. బానిసత్వం నుండి స్వేచ్ఛపొందిన స్త్రీకి తన బానిస భర్తతో సంసారం చేయటం యిష్టం లేకపోతే తన వివాహ బంధాన్ని త్రెంచుకునే హక్కు ఇచ్చింది ఇస్లాం ధర్మం. దాని ప్రకారం ఈమె కూడా తన హక్కును వినియోగించుకుంటూ తన భర్త ముగీస్ నుండి విడిపోయారు. కాని ముగీస్‌కు మాత్రం బరీరా అంటే వల్లమాలిన ప్రేమ. ఆమె ఎక్కడికి వెళ్ళినా ఇతను ఆమెను అనుసరిస్తూ తిరిగేవాడు. తనతో వివాహబంధాన్ని త్రెంచుకోవద్దని ప్రాధేయపడేవాడు. దైవప్రవక్తకు ఈ విషయం తెలిసింది. ఆయన ముగీస్ దైన్యస్థితికి జాలిపడ్డారు. అతనితో వివాహబంధాన్ని పునర్నిర్మించుకోమని బరీరాకు సిఫారసు చేశారు. కాని లాభం లేకపోయింది. ఇది షరీఅత్ ఆజ్ఞ అయితే కాదు కదా! ఇది కేవలం సలహా మరియు సిఫారసు మాత్రమే. అందుకని హాజ్రత్ బరీరా (రజి.అన్హా)గారు ఈ సలహా తనకు ప్రయోజనకరమైనది కాదని తలపోసి దైవప్రవక్త (స) చేసిన సిఫారసును ఒప్పుకోలేదు. దీనిద్వారా ఇస్లాం ధర్మం వ్యక్తిగత హక్కుల్ని సమ్మతించి ఆమోదించిందని తెలుస్తోంది. ఇస్లాం వ్యక్తుల హక్కుల్ని గౌరవిస్తుంది. అయితే ఆ హక్కుల వినియోగం షరీఅత్ పరిమితులకు లోబడి ఉండాలి. షరీఅత్ ప్రసాదించిన స్వేచ్ఛను హరించడానికి ఎవరికీ అధికారం లేదు.

31వ అధ్యాయం

٣١ ـ بَابُ الإِصْلاَحِ بَيْنَ النَّاسِ

ప్రజల మధ్య సయోధ్యకు ప్రయత్నించటం

قال الله تعالى: ﴿لَّا خَيْرَ فِي كَثِيرٍ مِّن نَّجْوَاهُمْ إِلَّا مَنْ أَمَرَ بِصَدَقَةٍ أَوْ مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ بَيْنَ النَّاسِ﴾ [النساء: ١١٤] وقال تعالى: ﴿وَالصُّلْحُ خَيْرٌ﴾ [النساء: ١٢٨] وقال تعالى: ﴿فَاتَّقُوا اللَّهَ وَأَصْلِحُوا ذَاتَ بَيْنِكُمْ﴾ [الأنفال: ١] وقال تعالى: ﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ﴾[الحجرات: ١٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"ప్రజలు జరిపే రహస్య సమాలోచనల్లో సాధారణంగా ఏ మేలూ ఉండదు. కాని ఎవరైనా రహస్యంగా దానధర్మాలు చెయ్యండి అని బోధిస్తే లేక ఏదైనా సత్కార్యం కొరకు లేదా ప్రజల వ్యవహారాలను చక్కబరిచే ఉద్దేశ్యంతో ఎవరితోనైనా ఏదైనా రహస్యం చెబితే అది మంచి విషయమే." (అన్ నిసా : 114)

వేరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు :

"ఏది ఏమైనా (భార్యాభర్తల మధ్య) సర్దుబాటే అన్ని విధాలా ఉత్తమమైనది."
(అన్ నిసా : 128)

ఇంకొకచోట ఇలా అంటున్నాడు :

"మీ పరస్పర సంబంధాలను సంస్కరించుకోండి." (అల్ అన్‌ఫాల్ : 1)

అయన ఇంకా ఇలా సెలవిస్తున్నాడు :

"విశ్వాసులు పరస్పరం సోదరులు. కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను సంస్కరించండి." (అల్ హుజురాత్ : 10)

٢٥٠ ـ وعن أبي هريرة رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «كُلُّ سُلاَمَى مِنَ النَّاسِ عَلَيْهِ صَدَقَةٌ كُلَّ يَوْمٍ تَطْلُعُ فِيهِ

250. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : ప్రజల (దేహాల్లోని) ప్రతి కీలు తరపున సూర్యుడు ఉదయించే

الشَّمْسُ: تَعْدِلُ بَيْنَ الاثْنَيْنِ صَدَقَةٌ، وَتُعِيْنُ الرَّجُلَ فِي دَابَّتِهِ فَتَحْمِلُهُ عَلَيْهَا، أَوْ تَرْفَعُ لَهُ عَلَيْهَا مَتَاعَهُ صَدَقَةٌ. وَالْكَلِمَةُ الطَّيِّبَةُ صَدَقَةٌ، وَبِكُلِّ خَطْوَةٍ تَمْشِيهَا إِلَى الصَّلاةِ صَدَقَةٌ، وَتُمِيطُ الأَذَى عَنِ الطَّرِيقِ صَدَقَةٌ» متفقٌ عليه.

ప్రతిదినమూ తప్పనిసరిగా సదఖా (సత్కార్యం) చేయాలి. ఇద్దరు వ్యక్తుల మధ్య న్యాయమైన తీర్పుతో రాజీకుదర్చడం కూడా సదఖాయే (సత్కార్యమే) అవుతుంది. నీవు ఎవరినైనా అతని వాహనం మీద కూర్చోబెట్టడం లేదా అతని సామానును అతని వాహనంపై ఎక్కించటంలో సహాయపడటం కూడా సత్కార్యమే. ఒక మంచి మాట పలకటం కూడా సత్కార్యమే. నమాజు కోసం మస్జిద్‌కు వెళుతున్నప్పుడు నీవు వేసే ప్రతి అడుగూ సత్కార్యమే. దారినుండి ప్రజలకు హాని కలిగించే వస్తువుని తొలగించటం కూడా సత్కార్యంగానే పరిగణించబడుతుంది." *(బుఖారీ - ముస్లిం)*

ومعنى «تَعْدِلُ بَيْنَهُمَا»: تُصْلِحُ بَيْنَهُمَا بِالْعَدْلِ.

'తాదిలు బైనహుమా' అంటే వారిరువురి మధ్య న్యాయబద్ధంగా రాజీ కుదర్చటం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

మనిషి దేహంలోని ప్రతి అవయవం కదలటానికి, పని చేయటానికి వీలుగా దేవుడు ఎన్నో కీళ్ళు సృష్టించాడు. ఈ కీళ్ళ ఆధారంగానే మనిషి నడవటం, కూర్చోవటం, పరుగెత్తటం లాంటి పనులు చేసుకోగలుగుతున్నాడు. ఇవే లేకపోతే మనిషి బొమ్మలా ఎక్కడ వేస్తే అక్కడ కదలకుండా పడుండేవాడు. కాని దేవుడు మనిషికి కీళ్ళు ప్రసాదించి మహోపకారం చేశాడు. దానికిగాను అతను తప్పకుండా దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మనిషి దేహంలో మొత్తం మూడువందల అరవై కీళ్ళు ఉంటాయని వేరొక హదీసు ద్వారా తెలుస్తోంది.

దేవుడు చేసిన మరో మహోపకారం ఏమిటంటే, మనిషి ఈ అనుగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు అత్యంత సులువైన మార్గాన్ని సూచించాడు. పైన హదీసులో పేర్కొనబడిన

సత్కార్యాలను ధనిక బీద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చేయగలరు. కొన్ని ఉల్లేఖనాల్లోనయితే సూర్యోదయం అయిన తరువాత రెండు రకాతుల నమాజ్ చేసుకున్నా ఆ విధి నెరవేరుతుందని చెప్పబడింది. అసలు ఏమీ చేయలేకపోతే ఇతరులకు హాని కల్గించకుండా జాగ్రత్తపడినా చాలని మరికొన్ని ఉల్లేఖనాలు ఉద్ఘాటిస్తున్నాయి.

٢٥١ ـ وعن أُمِّ كُلْثُومٍ بِنْتِ عُقْبَةَ بن أَبي مُعَيطٍ رضي الله عنها قالت: سمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «لَيْسَ الْكَذَّابُ الَّذِي يُصْلِحُ بَيْنَ النَّاسِ فَيَنمِي خَيْراً، أَوْ يَقُولُ خَيْراً» متفقٌ عليه.

251. దైవప్రవక్త (సల్లం) ప్రవచిస్తూ ఉండగా తాను విన్నానని ఉఖబా బిన్ అబూ ముఐత్ కుమార్తె ఉమ్మె కుల్సూమ్ (రజి.అన్హా) తెలియజేశారు: ప్రజల మధ్య సంబంధాలను చక్కదిద్దే (ఉద్దేశ్యంతో వాస్తవానికి విరుద్ధంగా మాట్లాడే)వాడు అబద్ధాలకోరు కాజాలడు. అతను (ఒకరి నుండి మరొకరికి) మంచి మాటలే చేరవేస్తాడు. ఏది చెప్పినా మంచి ఉద్దేశ్యంతోనే చెబుతాడు. *(బుఖారీ - ముస్లిం)*

وفي رواية مسلم زيادة، قالت: وَلَمْ أَسْمَعْهُ يُرَخِّصُ في شَيْءٍ مِما يَقُولُهُ النَّاسُ إلَّا في ثَلاثٍ؛ تَعْنِي: الْحَرْبَ، وَالإِصْلاَحَ بَيْنَ النَّاسِ، وَحَدِيثَ الرَّجُلِ امْرَأَتَهُ، وَحَدِيثَ الْمَرْأَةِ زَوْجَهَا.

ముస్లిం ఉల్లేఖనంలో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: ఉమ్మె కుల్సూమ్ అంటున్నారు : దైవప్రవక్త (సల్లం) ప్రజలకు మూడు విషయాల్లో తప్ప మరే విషయంలోనూ వాస్తవానికి విరుద్ధంగా మాట్లాడేందుకు అనుమతి ఇచ్చినట్లు నేను వినలేదు. ఆ మూడు విషయాలు ఇవి : యుద్ధంలో, ప్రజల మధ్య సంబంధాలను చక్కదిద్దే సమయంలో, మనిషి తన భార్యతోగాని, భార్య తన భర్తతోగాని (పరస్పరం సంతోషపెట్టే ఉద్దేశ్యంతో) సంభాషించుకున్నప్పుడు.

(సహీహ్ బుఖారీలోని ఒప్పందాల ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

అబద్ధం చెప్పటం నిషిద్ధమే. కాని సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధాలను చక్కదిద్దే ఉద్దేశ్యంతోగాని, దంపతుల మధ్య సుహృద్భావాన్ని నెలకొల్పేందుకు గాని లేదా ప్రజలందరి ప్రయోజనాల దృష్ట్యాగాని అబద్ధం చెప్పటంలో మాత్రం తప్పలేదు. ఈ మూడు సందర్భాల్లో అబద్ధం చెప్పటానికి అనుమతి ఉంది. (1) ఇద్దరు వ్యక్తుల మధ్య విభేదాలు చోటుచేసుకున్నప్పుడు వారిరువురి మధ్య రాజీ కుదిర్చే ఉద్దేశ్యంతో వాళ్ళు చెప్పకపోయినా ఒకరి తరపునుండి మరొకరికి మంచి మాటలు చెప్పటంలో తప్పలేదు. (2) యుద్ధ సమయంలో అవసరమైతే శత్రు సైన్యాన్ని సందిగ్ధంలో పడవేసేందుకు వాస్తవాలను దాచి వుంచుతూ అబద్ధాన్ని ప్రచారం చేయవచ్చు. (3) అదేవిధంగా సంసార రథం సాఫీగా ముందుకు సాగటంకోసం దాంపత్య జీవితంలోని అన్యోన్యతను కాపాడటం కోసం ఒక్కోసారి భర్త భార్యతోగాని, భార్య భర్తతోగాని అబద్ధం చెప్పాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. అలాంటి సందర్భాల్లో అబద్ధం చెప్పటానికి షరీఅత్ అనుమతిస్తోంది.

٢٥٢ ـ وعن عائشةَ رَضِيَ اللهُ عَنْهَا قالت: سمع رَسُولُ اللهِ ﷺ صَوْتَ خُصُومٍ بِالْبَابِ عَالِيَةً أَصْوَاتُهُما، وإذا أَحَدُهُمَا يَسْتَوضِعُ الآخَرَ وَيَسْتَرْفِقُهُ فِي شَيْءٍ، وَهُوَ يَقُولُ: وَاللهِ! لا أَفْعَلُ، فَخَرَجَ عَلَيْهِمَا رَسُولُ اللهِ ﷺ فقال: «أَيْنَ الْمُتَأَلِّي عَلَى اللهِ لا يَفْعَلُ الْمَعْرُوفَ؟»، فقال: أَنَا يَا رَسُولَ اللهِ! فَلَهُ أَيُّ ذلِكَ أَحَبَّ. متفقٌ عليه.

252. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇంటి ముందు ఎవరో తగాదాపడి గట్టిగా మాట్లాడుకోవటం విన్నారు. వారిలో ఒకడు రెండవవాడితో తన అప్పులో కొంత వదిలెయ్యమని, తన పట్ల కాస్త మృదువుగా వ్యవహరించమని బ్రతిమాలుతున్నాడు. కాని రెండవ వ్యక్తి మాత్రం "దైవసాక్షి! నేను అలా చేయను" అని అంటున్నాడు. అంతలో దైవప్రవక్త (స) బయటకు వచ్చి, "మంచిపని చేయనని దేవుడి మీద ప్రమాణం చేసి మరీ చెబుతున్నాడు! ఎవడతను?" అని అడిగారు. అప్పడతను (ముందుకు వచ్చి) "నేను దైవప్రవక్తా! (కాని ఇప్పుడు చెబుతున్నాను) తను కోరినట్టే ఇవ్వమనండి" అని తన కఠినవైఖరికి పశ్చాత్తాపపడుతూ అన్నాడు.

(బుఖారీ - ముస్లిం)

معنى «يَسْتَوضِعُهُ»: يَسْأَلُهُ أَنْ يَضَعَ عَنْهُ بَعْضَ دَيْنِهِ. وَ«يَسْتَرْفِقُهُ»: يَسْأَلُهُ الرِّفْقَ وَ«الْمُتَأَلِّي»: الْحَالِفُ.

'యస్తౌజివుహూ' అంటే అప్పులో కొంత మాఫీ చేయమని అభ్యర్థించటం. 'యస్తర్ఫిఖుహూ' అంటే మృదువుగా వ్యవహరించమని బ్రతిమాలటం. 'ముతఅల్లి' ప్రమాణం చేసేవాడని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ఒప్పందాల ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని వాణిజ్య ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావించబడి ఉంది.)

ముఖ్యాంశాలు

1. బాకీదారుల పట్ల మృదువైఖరిని అవలంబించాలి. బాకీదారుడు తీసుకున్న అప్పును తీర్చలేడనుకుంటే విశాల హృదయంతో ఆ అప్పులోని కొంతభాగాన్ని మాఫీ చేయాలి లేదా కనీసం అప్పు తీర్చడానికి మరింత గడువు అయినా ఇవ్వాలి. దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్, "మీ బాకీదారుడు ఆర్థిక ఇబ్బందులలో ఉంటే, అతని పరిస్థితి మెరుగుపడేవరకు గడువు ఇవ్వండి, లేక మీరు తెలిసినవారే అయితే, ఆ బాకీని అతనికి దానం చేయండి. అది మీకు ఎక్కువ శ్రేయస్కరం" అని ఉపదేశిస్తున్నాడు.
2. ఎవరైనా పుణ్య కార్యాలు చేయనని నిర్ణయించుకుంటే అతన్ని మందలించి ఆ నిర్ణయాన్ని మార్చుకునేలా చేయాలి. మంచిపనులు చేయమని ప్రేరేపించాలి.
3. మన వీధిలోనే, మన యింటిముందరే, మన కళ్ల ఎదుటే ఎవరైనా తగవులాడుకుంటుంటే చూసి మనకెందుకులే అని ఊరుకోరాదు. వారిని విడిపించటానికి, వారి మధ్య రాజీ కుదర్చటానికి ప్రయత్నించాలి.
4. తగవులాడుకునేవారు కూడా మధ్యవర్తులతో సహకరించాలి. అంతేగాని అడ్డొచ్చిన వాళ్ళపై తిరగబడటం తమ కోపాన్ని వాళ్ళపై వెళ్ళగక్కటం చేయరాదు.

٢٥٣ - وعن أبي العباس سهل بن سعدٍ السَّاعِدِيِّ رضي الله عنه، أَنَّ رَسُولَ الله ﷺ بَلَغَهُ أَنَّ بَنِي عَمْرِو بن عَوْفٍ كَانَ بَيْنَهُمْ شَرٌّ، فَخَرَجَ رسولُ الله ﷺ يُصْلِحُ بَيْنَهُمْ في أُنَاسٍ مَعَهُ، فَحُبِسَ

253. హజ్రత్ అబుల్ అబ్బాస్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : అమ్ర్ బిన్ ఔఫ్ తెగ వారి మధ్య తగాదా జరిగిందని దైవప్రవక్త (సల్లం)కు కబురందింది. ఆయన కొంతమందిని వెంటబెట్టు కొని వారి మధ్య రాజీ కుదిర్చే ఉద్దే శ్యంతో వారి దగ్గరికి వెళ్ళారు. అయితే (కొన్ని కారణాల వల్ల) ఆయన అక్కడే ఆగి పోవలసివచ్చింది. అప్పుడే నమాజు వేళ

رسُولُ الله ﷺ وَحَانَتِ الصَّلاةُ، فَجَاءَ بِلالٌ إِلَى أَبِي بَكْرٍ رضي الله عنهما فقال: يَاأَبَا بَكْرٍ! إِنَّ رسولَ الله ﷺ قَدْ حُبِسَ، وَحَانَتِ الصَّلاةُ، فَهَلْ لَكَ أَنْ تَؤُمَّ النَّاسَ؟ قال: نَعَمْ إِنْ شِئْتَ، فَأَقَامَ بِلالٌ الصَّلاةَ، وَتَقَدَّمَ أَبُو بَكْرٍ فَكَبَّرَ وَكَبَّرَ النَّاسُ، وَجَاءَ رسُولُ الله ﷺ يَمْشِي فِي الصُّفُوفِ حَتَّى قَامَ فِي الصَّفِّ، فَأَخَذَ النَّاسُ فِي التَّصْفِيقِ، وَكَانَ أَبُو بَكْرٍ رضي الله عنه لا يَلْتَفِتُ فِي صَلاتِهِ، فَلَمَّا أَكْثَرَ النَّاسُ التَّصْفِيقَ الْتَفَتَ، فَإِذَا رسُولُ الله ﷺ، فَأَشَارَ إِلَيْهِ رسُولُ الله ﷺ، فَرَفَعَ أَبُو بَكْرٍ رضي الله عنه يَدَهُ فَحَمِدَ اللهَ وَرَجَعَ الْقَهْقَرَى وَرَاءَهُ حَتَّى قَامَ فِي الصَّفِّ، فَتَقَدَّمَ رسُولُ الله ﷺ، فَصَلَّى لِلنَّاسِ، فَلَمَّا فَرَغَ أَقْبَلَ عَلَى النَّاسِ فقال: «أَيُّهَا النَّاسُ مَا لَكُمْ حِينَ نَابَكُمْ شَيْءٌ فِي الصَّلاةِ أَخَذْتُمْ فِي التَّصْفِيقِ؟! إِنَّمَا التَّصْفِيقُ لِلنِّسَاءِ. مَنْ نَابَهُ شَيْءٌ فِي صَلاتِهِ فَلْيَقُلْ: سُبْحَانَ الله، فَإِنَّهُ لا يَسْمَعُهُ أَحَدٌ حِينَ يَقُولُ: سُبْحَانَ

కూడా అయింది. (మరోవైపు ప్రజలు ఆయన కోసం ఎదురుచూడసాగారు. చాలాసేపు ఎదురుచూసిన తరువాత) బిలాల్ (రజి), హజ్రత్ అబూబక్ర్ (రజి) దగ్గరికి వెళ్ళి, "(దైవప్రవక్త ఇంకా రాలేదు) ఆయన (స) అక్కడే ఆగి పోయినట్టుంది. నమాజ్ వేళ అయింది. మరి మీరు నమాజ్ చేయించగలరా?" అని అడిగారు. దానికాయన "సరే, నీ యిష్టం" అని అన్నారు. బిలాల్ (రజి) నమాజ్ కోసం ఇఖామత్ పలికారు. హజ్రత్ అబూబక్ర్ (అందరికన్నా) ముందు నిలబడి 'అల్లాహు అక్బర్' అంటూ నమాజు మొదలెట్టారు. ప్రజలు కూడా 'అల్లాహు అక్బర్' అంటూ ఆయన్ని అనుసరించారు. అంతలోనే దైవప్రవక్త (సల్లం) పంక్తుల గుండా నడుస్తూ వచ్చి పంక్తిలో నించున్నారు. ప్రజలు (దైవప్రవక్త వచ్చేశారని అబూబక్ర్‌కు తెలియపరచటానికి) చప్పట్లతో సైగ చేయసాగారు. (కాని అబూబక్ర్ (రజి) వినిపించుకోలేదు.) ఆయన నమాజ్ చేస్తున్నప్పుడు దేనివైపూ దృష్టి సారించరు. కాని ప్రజలు చప్పట్లు చరచటం అధికం చేసినప్పుడు ఆయన దృష్టి మళ్ళించారు. వెనుక పంక్తిలో దైవప్రవక్త ఉండటం గమనించి (వెనక్కి జరగబోయారు.) అయితే దైవప్రవక్త (సల్లం) ఆయన్ని (తన స్థానంలోనే నిలబడమని) సైగ చేశారు. కాని

الله، إلَّا الْتَفَتَ. يَا أَبَا بَكْرٍ! مَا مَنَعَكَ أَنْ تُصَلِّيَ بِالنَّاسِ حِيْنَ أَشَرْتُ إِلَيْكَ؟»، فقال أَبُو بَكْرٍ: مَا كَانَ يَنْبَغِي لابْنِ أَبِي قُحَافَةَ أَنْ يُصَلِّيَ بِالنَّاسِ بَيْنَ يَدَيْ رَسُولِ اللهِ ﷺ. متفقٌ عليه.

అబూబక్ర్ (రజి) మాత్రం (తనను దైవప్రవక్త (స) తన సమక్షంలో ప్రజలకు సారధ్యం వహించటానికి యోగ్యుడిగా గుర్తించినందుకు కృతజ్ఞతగా) చెయ్యి ఎత్తి దైవాన్ని స్తుతించారు. తరువాత దైవప్రవక్త (స) కన్నా వెనక్కి జరిగి అందరి తోపాటు సమానంగా నించున్నారు.

معنى «حُبِسَ»: أَمْسَكُوهُ لِيُضِيفُوهُ.

తరువాత దైవప్రవక్త (సల్లం) ముందుకు వెళ్ళి నమాజు చేయించారు. నమాజు అనంతరం ప్రజలతో ఇలా అన్నారు : "ప్రజలారా! నమాజులో అనూహ్యమైన పరిణామం సంభవించగానే మీరు చప్పట్లు కొడతారేమిటి? చప్పట్లు కొట్టటం స్త్రీల పద్ధతి (అన్న సంగతి మీకు తెలియదా?) కనుక (ఇకనుంచి) నమాజులో ఊహించని సంగతేదైనా జరిగితే 'సుబ్‌హానల్లాహ్' అనాలి. ఎందు కంటే ఎవరైనా సుబ్‌హానల్లాహ్ అని అంటే తప్పకుండా దృష్టి మళ్ళిస్తారు."

(ఆ తరువాత అబూబక్ర్ (రజి)తో "ఓ అబూబక్ర్! ప్రజలకు నమాజు చేయించమని నేను సైగచేసినప్పటికీ మీరు ఎందుకు ఆగిపోయారు?" అని అడిగారు. దానికి, "దైవప్రవక్త సమక్షంలో అబూ ఖుహాఫా కొడుకు నమాజులో ప్రజలకు సారధ్యం వహించటం సమంజసంగా ఉండదు కదా" అని విన్నవించుకున్నారు హజ్రత్ అబూబక్ర్ (రజి).

(బుఖారీ - ముస్లిం)

'హుబిస' అంటే (ఇక్కడ) ఆయనకు
అతిథి మర్యాదలు చేయటానికి ఆపివుం
చారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని 'నమాజులో దొర్లే పొరపాట్ల ఆదేశాలు' ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

1. బనూ అమ్ర్ బిన్ ఔఫ్ అనేది ఔస్‌కు చెందిన ఓ పెద్ద తెగ. ఈ తెగలో ఎన్నో కుటుంబాలు ఉండేవి. మదీనా వెలుపల ఖుబా ప్రాంతంలో ఈ తెగవారు నివాసముండేవారు. ఒకసారి ఏదో విషయంలో వారి మధ్య తగాదా వచ్చి, పరస్పరం కొట్టుకోవటం, రాళ్ళు విసురుకోవటం దాకా వెళ్ళింది వ్యవహారం. ఈ సంగతి తెలుసుకొని వెంటనే దైవప్రవక్త (స) వారిని విడిపించి, రాజీకుదిర్చే ఉద్దేశ్యంతో కొంతమంది సహచరులను వెంట బెట్టుకొని అక్కడికి చేరుకున్నారు. దీనిద్వారా ముస్లింల మధ్య తగాదాలు జరిగినప్పుడు రాజీ కుదర్చటం చాలా అవసరమని తెలుస్తోంది. ప్రారంభంలోనే రాజీ కుదిర్చితే తగాదా అంతటితో సద్దుమణుగుతుంది. లేకపోతే పరిస్థితి విషమించిన తరువాత ఆ తగాదాను అదుపుచేయటం కష్టతరం కావచ్చు.
2. ఒకే నమాజును ఒకడి తరువాత మరొకడు ఇద్దరు ఇమాముల సారధ్యంలో చేయవచ్చు.
3. నమాజులో ఇమామ్‌ను అప్రమత్తం చేయటానికి ముఖ్తదీలు (అనుయాయులు) సుబ్‌హానల్లాహ్ అనాలి. స్త్రీలయితే చప్పట్లు చరచాలి.
4. అవసరమైనప్పుడు నమాజులో కొద్దిగా మళ్ళటంగాని లేదా క్రీగంట చూపులతో చూడటం గాని చేయవచ్చు. అదేవిధంగా ముందుకు వెళ్ళటం, వెనక్కి జరగటం కూడా ధర్మసమ్మతమే. దీనివల్ల నమాజ్ భంగం కాదు.

32వ అధ్యాయం

٣٢- بَابُ فَضْلِ ضَعَفَةِ الْمُسْلِمِينَ وَالْفُقَرَاءِ وَالْخَامِلِين

దీన, నిరుపేద ముస్లింల విశిష్టత

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"తమ ప్రభువు ప్రసన్నతను అర్థిస్తూ ఎవరు ఉదయం, సాయంత్రం ఆయనను వేడుకుంటారో, వారి సహచర్యం పట్ల నీ హృదయాన్ని సంతృప్తపరచుకో. వారి నుండి నీ దృష్టిని ఏ మాత్రం మరల్చకు." (అల్ కహఫ్ : 28)

قال الله تعالى: ﴿وَاصْبِرْ نَفْسَكَ الَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِالْغَدَوٰةِ وَالْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُ وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ﴾ [الكهف: ٢٨].

٢٥٤ - عن حَارِثَةَ بْنِ وَهْبٍ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «أَلا أُخْبِرُكُمْ بِأَهْلِ الْجَنَّةِ؟ كُلُّ ضَعِيفٍ مُتَضَعَّفٍ، لَوْ أَقْسَمَ عَلَى اللهِ لَأَبَرَّهُ أَلَا أُخْبِرُكُمْ بِأَهْلِ النَّارِ؟ كُلُّ عُتُلٍّ جَوَّاظٍ مُسْتَكْبِرٍ» متفقٌ عليه.

«الْعُتُلُّ»: الْغَلِيظُ الْجَافِي. وَ«الجَوَّاظُ» بفتح الجيم وتشديد الواوِ وبالظاءِ المعجمة: وَهُوَ الْجَمُوعُ الْمَنُوعُ، وَقِيلَ: الضَّخْمُ الْمُخْتَالُ فِي مِشْيَتِهِ، وَقِيلَ: الْقَصِيرُ الْبَطِينُ.

254 దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హారిసా బిన్ వహబ్ (రజి) తెలిపారు. : నేను మీకు స్వర్గవాసుల గురించి చెప్పనా? (సాధారణంగా లోకులు) అల్పుడిగా జమకట్టే ప్రతి బలహీనుడు (స్వర్గవాసి అయివుంటాడు). అతను గనక దేవుని మీద ప్రమాణంచేస్తే దేవుడు అతని ప్రమాణాన్ని నిజం చేస్తాడు. (ఇక) నరకవాసుల గురించి చెప్పనా? పొగరుబోతు, పిసినిగొట్టు, గర్విష్టి అయిన ప్రతివాడూ (నరకవాసియే).

(బుఖారీ - ముస్లిం)

'ఉతుల్ల్' అంటే పొగరుబోతు. 'జవ్వాజ్' అంటే ఎవరికీ ఇవ్వకుండా పోగుచేసి ఉంచేవాడు, పిసినిగొట్టు. కొందరి

అభిప్రాయంలో నిక్కుతూ నడిచే స్థూల కాయుడు. ఇంకా కొందరి అభిప్రాయంలో చిన్న బొజ్జ గలవాడని అర్థం.

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో సమాజంలోని దీనులు, బలహీనులు, నిరుపేదల విశిష్టతను గురించి చెప్పబడింది. లోకులు వారిని అల్పులుగా భావిస్తారు. సమాజంలో వారికి సరైన విలువ ఉండదు. కాని దైవభక్తి, విశ్వాసాల పరంగా వారు ఎంతో ఉన్నత స్థానంలో ఉంటారు. పైకి వారు బలహీనులు, నిస్సహాయులుగా కనపడినప్పటికీ వారు గనక దేవునిపై పూర్తి నమ్మకంతో ప్రమాణం చేస్తే దేవుడు తప్పకుండా వారి ప్రమాణాన్ని నిజం చేస్తాడు. వారిలో అంతటి శక్తి నిగూఢమై ఉంటుంది మరి!

٢٥٥ ـ وعن أبي العباس سهلِ بنِ سعدٍ الساعِدِيِّ رضي الله عنه قال: مَرَّ رَجُلٌ عَلَى النَّبِيِّ ﷺ؛ فقال لرَجُلٍ عِنْدَهُ جَالِسٍ: «مَا رَأْيُكَ في هٰذَا؟»، فقال: رَجُلٌ مِنْ أَشْرَافِ النَّاسِ، هٰذَا وَاللهِ! حَرِيٌّ إِنْ خَطَبَ أَنْ يُنْكَحَ وَإِنْ شَفَعَ أَنْ يُشَفَّعَ. فَسَكَتَ رسولُ الله ﷺ، ثُمَّ مَرَّ رَجُلٌ آخَرُ، فَقَال لَهُ رَسُولُ اللهِ ﷺ: «مَا رَأْيُكَ في

255. హజ్రత్ అబుల్ అబ్బాస్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త ముందు నుంచి వెళ్ళాడు. ఆయన తన దగ్గర కూర్చొనివున్న మరో వ్యక్తితో "ఇతని గురించి నీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగారు. దానికా వ్యక్తి "ఇతను చాలా పెద్ద మనిషి. దైవంతోడు! ఇతను ఎంత గొప్పవాడంటే, ఇతను ఎవరికన్నా వివాహ సందేశం పంపితే (దాన్నెవరూ నిరాకరించలేరు). తప్పకుండా అతని వివాహం జరిగిపోతుంది. ఎవరికోసమైనా సిఫారసు చేస్తే అతని సిఫారసు అంగీకరించబడుతుంది" అని అన్నాడు. అది విని దైవప్రవక్త (సల్లం) మౌనంగా ఉన్నారు. (కాసేపటికి) ఇంకో వ్యక్తి అక్కడి నుండి వెళ్ళాడు. "ఇతని

هٰذَا؟»، فقال: يا رسولَ اللهِ! هٰذَا رَجُلٌ مِنْ فُقَرَاءِ الْمُسْلِمِينَ هٰذَا حَرِيٌّ إِنْ خَطَبَ أَنْ لا يُنْكَحَ، وَإِنْ شَفَعَ أَنْ لا يُشَفَّعَ، وَإِنْ قَالَ أَنْ لا يُسْمَعَ لِقَوْلِهِ. فقال رسولُ اللهِ ﷺ: «هٰذَا خَيْرٌ مِنْ مِلْءِ الأَرْضِ مِثْلَ هٰذَا» متفقٌ عليه.

గురించి నీ అభిప్రాయం ఏమిటని దైవప్రవక్త (సల్లం) మళ్ళీ తన దగ్గరున్న వ్యక్తిని అడిగారు. దానికావ్యక్తి, "దైవ ప్రవక్తా! ఇతనొక నిరుపేద ముస్లిం. ఇతను ఎంత అల్పుడంటే, ఇతను వివాహ సందేశాన్ని పంపితే ఇతన్ని వివాహం చేసుకోవటానికి ఎవరూ ముందుకు రారు. ఇతను సిఫారసు చేస్తే ఎవరూ ఇతని సిఫారసుని లెక్కచేయరు. అసలు ఇతని మాటల్ని కూడా ఎవరూ పట్టించుకోరు" అని అన్నాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) "లోకంలో మొదటి వ్యక్తుల్లాంటివారి కన్నా ఈ నిరుపేద వ్యక్తే మేలైనవాడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

قوله: «حَرِيٌّ» هُوَ بفتح الحاءِ وكسر الراءِ وتشديد الياءِ: أَيْ حَقِيقٌ. وقوله: «شَفَعَ» بفتح الفاءِ.

'హరియ్యున్' అంటే యోగ్యుడు అని అర్థం. 'షఫఅ' అనే పదంలో 'ఫ'కు అకారం.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. సమాజంలో కొందరు ముస్లింలు పేదరికంలో మగ్గుతూ అనామకులుగా జీవితం గడుపుతుంటారు. సమాజంలో వారికి తగినంత గుర్తింపు లభించదు. అసలు వారిని అడిగిచూసే మహానుభావుడే ఉండడు. అయితే అల్లాహ్ దృష్టిలో వీరిలో ఒక్కొక్కడు విశ్వాస భాగ్యం లేని లోకులందరికన్నా ఘనుడు. దేవుని సన్నిధిలో భక్తీ విశ్వాసాలకే విలువ ఉంటుంది. ఇహలోకపు వంశప్రతిష్ఠలు, డాబు, దర్పం ఆయన దగ్గర పనికిరావు.
2. వివాహం కోసం సౌశీల్యవతులైన స్త్రీ, పురుషులను ఎంచుకోవాలి. వారు పేదవారై నప్పటికీ గుణానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. పేదవారైనప్పటికీ వారు ధార్మికంగా ఇతర ముస్లింలకు జోడు కాగలరు. వివాహ సందర్భాల్లో ధర్మానికి, నైతికతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలిగాని ప్రాపంచిక విషయాలను అంతగా పట్టించుకోరాదు.

٢٥٦ ـ وعن أبي سعيد الخدري رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «احْتَجَّتِ الْجَنَّةُ وَالنَّارُ فقالتِ النَّارُ: فِيَّ الْجَبَّارُونَ وَالْمُتَكَبِّرُونَ، وَقَالتِ الْجَنَّةُ: فِيَّ ضُعَفَاءُ النَّاسِ وَمَسَاكِينُهُمْ، فَقَضَى اللهُ بَيْنَهُمَا: إِنَّكِ الْجَنَّةُ رَحْمَتِي أَرْحَمُ بِكِ مَنْ أَشَاءُ، وَإِنَّكِ النَّارُ عَذَابِي أُعَذِّبُ بِكِ مَنْ أَشَاءُ، وَلِكِلَيْكُمَا عَلَيَّ مِلْؤُهَا» رواه مسلم.

256. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : స్వర్గం మరియు నరకం పరస్పరం వాదులాడు కున్నాయి. నాలో తలబిరుసులు, అహం కారులు ఉంటారని నరకం అంటే, నాలో బల హీనులు, నిస్సహాయులు ఉంటారని స్వర్గం అన్నది. అప్పుడు అల్లాహ్ వారిద్దరినీ సముదాయిస్తూ (స్వర్గంతో) "నీవు నా కారుణ్యానివి. నేను నీ ద్వారా నాకిష్టమైన వారిని కరుణిస్తాను. (తరువాత నరకంతో) నీవు నా శిక్షవి. నేను నీ ద్వారా నేను తలచినవారిని శిక్షిస్తాను. మీ ఇద్దరినీ నింపాల్సిన బాధ్యత నాది" అని అన్నాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో బలహీనులు, నిరాధారజీవులు అంటే ప్రపంచంలో పేదరికంతో బాధపడుతున్నప్పటికీ దేవుడు ప్రసాదించిన దాంతోనే తృప్తిచెంది, దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ జీవితం గడిపేవారని అర్థం. వీరు ఇతరులను మోసగించి ధనం సంపాదించేవారు కారు. ఇలాంటివారి కోసం ఈ హదీసులో స్వర్గసుఖాల శుభవార్త వినిపించబడింది. వీరికి భిన్నంగా దైవాజ్ఞలను శిరసావహించకుండా, తలబిరుసుతనానికి ఒడిగట్టే అహంకారులు, పొగరుబోతులు నరకానికి పోతారని హెచ్చరించబడింది. పరిణామం రీత్యా ఈ ఇరువర్గాల్లో ఎవరు ఉత్తములో తెలుస్తూనే ఉంది.

స్వర్గనరకాల మధ్య సంభాషణ జరగడమనేది అసాధ్య విషయమేమీ కాదు. దేవుడు సర్వాధికారి. అన్నీ చేయగల సమర్థుడు. ఆయన నిర్జీవం నుండి సజీవాన్ని తీయగలడు. సజీవం నుండి నిర్జీవాన్ని తీసుకురాగలడు. ఆయన స్వర్గనరకాలకు మాట్లాడే, అర్థం చేసుకునే శక్తిని ప్రసాదిస్తే వాటి మధ్య సంభాషణ జరగటంలో ఆశ్చర్యమేముంది?! ముస్నదె అహ్మద్‌లో ఈ హదీసు ఇంకా వివరంగా వచ్చింది. సహీహ్ బుఖారీ వ్యాఖ్యాన ప్రకరణంలోని అబూ హురైరా (రజి) కథనం అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం కన్నా విపులంగా ఉంది.

٢٥٧ ـ وعن أبي هريرة رضي الله عنه عن رسولِ الله ﷺ قال: «إِنَّهُ لَيَأْتِي الرَّجُلُ السَّمِينُ الْعَظِيمُ يَوْمَ الْقِيَامَةِ لا يَزِنُ عِنْدَ اللهِ جَنَاحَ بَعُوضَةٍ» متفقٌ عليه.

257. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : ప్రళయదినాన ఒక లావుపాటి పెద్ద మనిషి (దేవుని సన్నిధికి) వస్తాడు. కాని దేవుని వద్ద అతని బరువు (విలువ) దోమ రెక్కంత కూడా ఉండదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని కపట విశ్వాసుల ప్రకరణంలోనూ ఈ హదీసు పొందుపరచబడి ఉంది.)

ముఖ్యాంశాలు

దేవుని వద్ద మనిషి దేహబలానికి అతని రూపురేఖలకు ఎలాంటి విలువా ఉండదని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. మనిషిలోని చిత్తశుద్ధి, భక్తివిశ్వాసాలకే అక్కడ విలువ ఉంటుంది. కనుక మనిషి దేహ సౌందర్యానికన్నా ఆంతర్యాన్ని చెడు మాలిన్యాల నుంచి ప్రక్షాళనం చేసుకోవటానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి.

٢٥٨ ـ وعنه أَنَّ امْرَأَةً سَوْدَاءَ كَانَتْ تَقُمُّ الْمَسْجِدَ، أَوْ شَابّاً، فَفَقَدَهَا رسولُ اللهِ ﷺ، فَسَأَلَ عَنْهَا أَوْ عَنْهُ، فقالوا: مَاتَ. قال: «أَفَلاَ كُنْتُمْ آذَنْتُمُونِي» فَكَأَنَّهُمْ صَغَّرُوا أَمْرَهَا، أَوْ أَمْرَهُ فقال: «دُلُّونِي عَلَى قَبْرِهِ» فَدَلُّوهُ فَصَلَّى عَلَيْهَا، ثُمَّ قال: «إِنَّ هٰذِهِ الْقُبُورَ مَمْلُوءَةٌ ظُلْمَةً عَلَى أَهْلِهَا، وَإِنَّ اللهَ تَعَالَى يُنَوِّرُهَا لَهُمْ بِصَلاتِي عَلَيْهِمْ» متفقٌ عليه.

258. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం : ఒక నల్లని స్త్రీయో లేక ఓ యువకుడో - మస్జిద్ ఊడ్చేవారు. ఒకసారి ఆమె కనిపించకపోవటంతో దైవప్రవక్త (సల్లం) ఆమె గురించి అడిగారు. ఆమె చనిపోయిందని సహచరులు చెప్పారు. దానికాయన (చిరుకోపంతో) "మరి ఆ విషయం నాతో ఎందుకు చెప్పలేదు?" అని అడిగారు. సహచరులు (అతడు లేక) ఆమె విషయాన్ని తేలికగా తీసుకున్నారు. అందుకే ఆయనకు తెలియపరచలేదు. అసలు సంగతి తెలుసుకొన్న తరువాత ఆయన "సరే, నాకు ఆమె సమాధి ఎక్కడుందో చూపించండి" అని కోరారు. సహచరులు ఆయనకు సమాధి చూపించగా ఆయన ఆమె సమాధివద్ద (జనాజా)

نమాజు చేశారు. తరువాత ప్రజలతో ఇలా అన్నారు : "నిస్సందేహంగా సమాధులు వాటిలో వున్న వారికొరకు చీకటితో నిండి ఉన్నాయి. నేను వాటి దగ్గర నమాజు చేసినప్పుడు దేవుడు వారికి వెలుతురును ప్రసాదిస్తాడు."

(బుఖారీ - ముస్లిం)

قوله : «تَقُمُّ» هو بفتح التَّاءِ وَضَمِّ الْقَافِ: أَيْ تَكْنُسُ. وَ«الْقُمَامَةُ»: الْكُنَاسَةُ. وَ«آذَنْتُمُونِي» بِمَدِّ الهَمْزَةِ، أَيْ: أَعْلَمْتُمُونِي.

'తఖుమ్ము' అంటే ఊడ్వటం. ఖుమామా అంటే చెత్తాచెదారం. 'ఆజన్‌తుమూనీ' అంటే మీరు నాకు తెలియపరచారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని మస్జిదుల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణంలోనూ ఈ హదీసు పేర్కొనబడింది.)

ముఖ్యాంశాలు

మరికొన్ని ఉల్లేఖనాల ఆధారంగా పండితులు మస్జిద్‌ను శుభ్రం చేసే సేవకురాలు స్త్రీయేనన్న నిర్ణయానికి వచ్చారు. ఏదిఏమైనా ఇందులో దైవప్రవక్త (సల్లం) గారి వినమ్రత, అణకువ భావాలు వెల్లడౌతున్నాయి. ఓ సామాన్య స్త్రీకి సైతం ఆయన దృష్టిలో గౌరవం ఉండేది. ఈ హదీసు బోధించే మరొక విషయం ఏమిటంటే పుణ్యపురుషుల అంత్యక్రియల్లో (జనాజాలో) పాల్గొనాలి. ఏ కారణం చేతనైనా పాల్గొనలేకపోతే సమాధి దగ్గర అయినా నించొని జనాజా నమాజ్ చేసుకోవచ్చు.

٢٥٩ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «رُبَّ أَشْعَثَ مَدْفُوعٍ بِالأَبْوَابِ لَوْ أَقْسَمَ عَلَى اللهِ لأَبَرَّهُ» رواه مسلم.

259. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కొందరు దుమ్ము కొట్టుకొని (చూడటానికి అసహ్యంగా) కనపడతారు. వారిని గుమ్మం వద్దనుంచే కసరి కొట్టడం జరుగుతుంది. కాని వారు గనక దైవంపై ప్రమాణం చేస్తే దేవుడు వారి ప్రమాణాన్ని తప్పకుండా నిజం చేస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

٢٦٠ ـ وعن أُسَامَةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «قُمْتُ عَلَى بَابِ الْجَنَّةِ، فَإِذَا عَامَّةُ مَنْ دَخَلَهَا الْمَسَاكِينُ، وَأَصْحَابُ الجَدِّ مَحْبُوسُونَ، غَيْرَ أَنَّ أَصْحَابَ النَّارِ قَدْ أُمِرَ بِهِمْ إِلَى النَّارِ. وَقُمْتُ عَلَى بَابِ النَّارِ فَإِذَا عَامَّةُ مَنْ دَخَلَهَا النِّسَاءُ» متفقٌ عليه.

وَ«الجَدُّ» بفتح الجيم: الْحَظُّ وَالْغِنَى. وقوله: «مَحْبُوسُونَ» أَيْ: لَمْ يُؤْذَنْ لَهُمْ بَعْدُ فِي دخول الجَنَّةِ.

260. హజ్రత్ ఉసామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : నేను స్వర్గ ద్వారంలో నించొని చూశాను. స్వర్గంలో ప్రవేశించే వారిలో నాకు చాలా మంది అభాగ్యులే కనిపించారు. ధనవంతులు (స్వర్గంలో ప్రవేశించలేక) ఆగిపోతున్నారు. అయితే నరకవాసుల్ని నరకానికి తీసుకెళ్ళమని ఆదేశమయింది. నేను నరక ద్వారంలో (కూడా) నించొని చూశాను. అందులో ప్రవేశించేవారిలో చాలామంది స్త్రీలే ఉన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

'జద్దు' అంటే కలిమి, ఆర్థికంగా మంచి స్థితిలో ఉండటం. 'మహ్‌బూసూన' అంటే వారికి ఇంకా స్వర్గంలో ప్రవేశించ టానికి అనుమతి లభించలేదని భావం.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణంలోనూ, ఇంకా సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

స్వర్గనరకాల స్థితిగతులను గురించి దేవుడు తన వాణి ద్వారా దైవప్రవక్త (సల్లం)కు తెలియపరచి ఉంటాడు లేదా ఆయన మగతలో ఈ సన్నివేశాలను తిలకించి ఉండవచ్చు. ఏదిఏమైనా ఈ హదీసు దీన, బలహీన ముస్లింల ఘనతను చాటి చెబుతోంది. అలాగే ధనవంతులు మిడిసిపాటుకు లోనుకాకుండా దైవానికి కృతజ్ఞులై జీవితం గడపాలని హెచ్చరిస్తోంది. మరికొన్ని ఉల్లేఖనాల్లో స్త్రీలు అధిక సంఖ్యలో నరకంలో ఉండటానికి కారణం; వారు తమ భర్తల పట్ల ఎక్కువగా కృతఘ్నతకు పాల్పడుతుండటమేనని దైవప్రవక్త (సల్లం) చెప్పారు. కనుక ముఖ్యంగా స్త్రీలు ఈ విషయాన్ని గ్రహించి తమ వైఖరిని మార్చుకోవటానికి ప్రయత్నించాలి.

٢٦١ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «لَمْ يَتكَلَّمْ في الْمَهْدِ إلَّا ثَلاثَةٌ عِيسى ابْنُ مَرْيَمَ، وَصَاحِبُ جُرَيْجٍ، وَكَانَ جُرَيجٌ رَجُلاً عَابِداً، فَاتَّخَذَ صَوْمَعَةً فَكَانَ فِيهَا، فَأَتَتْهُ أُمُّهُ وَهُوَ يُصَلِّي فَقَالَت: يَا جُرَيجُ! فقالَ: يَا رَبِّ! أُمِّي وَصَلاتِي. فَأَقْبَلَ عَلَى صَلاتِهِ فَانْصَرَفَتْ. فَلَمَّا كَانَ مِنَ الْغَدِ أَتَتْهُ وَهُوَ يُصَلِّي فقالتْ: يَاجُرَيجُ! فقالَ: أَيْ ربِّ! أُمِّي وَصَلاتِي، فَأَقْبَلَ عَلَى صَلاتِهِ، فَلَمَّا كَانَ مِنَ الْغَدِ أَتَتْهُ وَهُوَ يُصَلِّي فَقَالَتْ: يَا جُرَيجُ! فقال: أَيْ رَبِّ! أُمِّي وَصَلاتِي، فَأَقْبَلَ عَلَى صَلاتِهِ، فقالتْ: اللَّهُمَّ لا تُمِتْهُ حَتَّى يَنْظُرَ إلى وُجُوهِ الْمُومِسَاتِ. فَتَذَاكَرَ بَنُو إسْرَائِيلَ جُرَيجاً وَعِبَادَتَهُ، وَكَانَتِ امْرَأَةٌ بَغِيٌّ يُتَمَثَّلُ بِحُسْنِهَا، فقالتْ: إنْ شِئْتُمْ لأَفْتِنَنَّهُ، فَتَعَرَّضَتْ لَهُ، فَلَمْ يَلْتَفِتْ إلَيْهَا، فَأَتَتْ رَاعِياً كَانَ يَأْوِي إلى صَومَعَتِهِ، فَأَمكَنَتْهُ مِنْ نَفْسِهَا فَوَقَعَ عَلَيْهَا. فَحَمَلَتْ، فَلَمَّا وَلَدَتْ قَالَت: هُوَ مِنْ جُرَيجٍ، فَأَتَوْهُ فَاسْتَنْزَلُوهُ وَهَدَمُوا صَوْمَعَتَهُ، وَجَعَلُوا يَضْرِبُونَهُ، فقالَ: مَا شَأنُكُمْ؟ قَالُوا: زَنَيْتَ بِهٰذِهِ الْبَغِيِّ فَوَلَدَتْ مِنْكَ. قالَ: أَيْنَ الصَّبِيُّ؟ فَجَاؤُوا بِهِ فقالَ: دَعُونِي حَتَّى أُصَلِّيَ،

261. దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియ జేశారని హజ్రత్ అబూ హురైరా (రజి) అన్నారు: ఉయ్యాలలో (పసిపిల్లలుగా) ఉన్నప్పుడు మాట్లాడింది ముగ్గురే. (ఒకాయన) ఈసా (అలైహి), (రెండవ తను) జురైజ్. జురైజ్ అనే ఆయన దైవారాధకుడు. (ఆరాధన నిమిత్తం) ఆయన ఓ కుటీరాన్ని (ఆశ్రమంగా) తయారుచేసుకున్నాడు. (ఒకరోజు) ఆయన తన కుటీరంలో నమాజు చేస్తుండగా ఆయన తల్లి వచ్చి 'జురైజ్!' అని పిలిచింది. తల్లి పిలుపు విని ఆయన 'దేవా! (ఒకవైపు) అమ్మ పిలుస్తోంది. నేనా నమాజులో ఉన్నాను. (ఇప్పుడేం చేయాలి అన్న ఆలోచనలో పడిపోయాడు). చివరికి నమాజు మీదే భక్తిని లగ్నం చేసుకున్నాడు. (ఆయన తల్లి వెళ్ళిపోయింది) ఆమె మరుసటి దినం వచ్చినప్పుడు కూడా ఆయన నమాజులోనే ఉన్నాడు. ఆమె 'జురైజ్!' అని పిలిచింది. అప్పుడు కూడా ఆయన అమ్మ పిలుపుకు సమాధానం ఇవ్వాలా లేక నమాజులోనే కొనసాగాలా అన్న సందిగ్ధంలో పడిపోయాడు. చివరికి ఆయన నమాజునే కొనసాగించాడు. (ఆయన్నుంచి ఎలాంటి సమాధానం రాకపోవటంతో ఆయన తల్లి వెళ్ళి పోయింది.) తిరిగి మూడోరోజు వచ్చినప్పుడు కూడా ఆయన నమాజులోనే ఉన్నాడు. ఆమె 'జురైజ్!' అని పిలిచింది. తల్లి పిలుపు విని ఆయన "దేవా! అటు

فَصَلَّى، فَلَمَّا انْصَرَفَ أَتَى الصَّبِيَّ فَطَعَنَ فِي بَطْنِهِ وقالَ: يَا غُلامُ! مَنْ أَبُوكَ؟ قالَ: فُلانٌ الرَّاعِي، فَأَقْبَلُوا عَلَى جُرَيجٍ يُقَبِّلُونَهُ وَيَتَمَسَّحُونَ بِهِ وَقالُوا: نَبْنِي لَكَ صَوْمَعَتَكَ مِنْ ذَهَبٍ، قالَ: لا، أَعِيدُوهَا مِنْ طِينٍ كَمَا كَانَتْ، فَفَعَلُوا. وَبَيْنَا صَبِيٌّ يَرْضَعُ مِنْ أُمِّهِ، فَمَرَّ رَجُلٌ رَاكِبٌ عَلَى دَابَّةٍ فَارِهَةٍ وَشَارَةٍ حَسَنَةٍ، فَقَالَتْ أُمُّهُ: اللَّهُمَّ! اجْعَل ابْنِي مِثْلَ هٰذَا، فَتَرَكَ الثَّدْيَ وَأَقْبَلَ إِلَيْه فَنَظَرَ إِلَيْهِ فقالَ: اللَّهُمَّ! لا تَجْعَلْنِي مِثْلَهُ، ثُمَّ أَقْبَلَ عَلَى ثَدْيِهِ فَجَعَلَ يَرْتَضِعُ، فَكَأَنِّي أَنْظُرُ إِلَى رسولِ الله ﷺ وَهُوَ يَحْكِي

అమ్మ పిలుస్తోంది. ఇటు నేను నమాజులో ఉన్నాను. (ఇప్పుడు నేనేం చేయాలి?" అన్న ఆలోచనలోనే ఉండిపోయాడు) ఆఖరికి నమాజునే కొనసాగించాలని తేల్చుకున్నాడు. అప్పుడు ఆయన తల్లి ఆయన్ని శపించింది. "దేవా! ఇతనికి వ్యభిచారిణులు ఎదురు పడేదాకా ఇతని ప్రాణం తీయకు" అని చెప్పి వెళ్ళిపోయింది.

(కొంత కాలానికి) ఇస్రాయీల్ జాతిలో జురైజ్ ఆరాధనకు బాగా పేరు వచ్చింది. వారిలో అందగత్తె అయిన ఒక వ్యభిచారిణి ఉండేది. ఆమె (ఇస్రాయీల్ జాతి వారితో) "మీరు సరేనంటే నేను ఈయన్ని నా వలలో వేసుకోగలను" అని అంది. ఆ తరువాత ఆమె ఆయన ముందుకు వచ్చి ఆయన్ని కవ్వించింది. కాని ఆయన మాత్రం తన దృష్టిని మరల్చలేదు. ఆమె (అక్కడ్నుంచి) ఓ పశువుల కాపరి దగ్గరికి వెళ్ళింది. ఆ పశువుల కాపరి జురైజ్ ఆశ్రమానికి వస్తూపోతూ ఉండేవాడు. ఆ స్త్రీ పశువుల కాపరికి తన మీద అధికారమిచ్చింది. అతనామెతో వ్యభిచారం చేశాడు. దాంతో ఆమె గర్భవతి అయింది. (కొంత కాలానికి) ఆమెకు ఓ మగపిల్లవాడు పుట్టాడు. అయితే ఆ పిల్లవాడు తనకు జురైజ్ వల్ల పుట్టాడని ఆ స్త్రీ ప్రజల్లో ప్రచారం చేసింది. అది తెలుసుకొని జనం జురైజ్‌ను కొట్టడానికి పరుగెత్తారు. ఆయన్ని కుటీరం నుంచి ఈడ్చి

ارْتَضَاعَهُ بِأُصْبُعِهِ السَّبَّابَةِ فِي فِيهِ، فَجَعَلَ يَمُصُّهَا، قَالَ: «وَمَرُّوا بِجَارِيَةٍ وَهُمْ يَضْرِبُونَهَا، وَيَقُولُونَ: زَنَيْتِ سَرَقْتِ، وَهِيَ تَقُولُ: حَسْبِيَ اللهُ وَنِعْمَ الْوَكِيلُ. فقالَتْ أُمُّهُ: اللَّهُمَّ! لا تَجْعَل ابْنِي مِثْلَهَا، فَتَرَكَ الرَّضَاعَ وَنَظَرَ إِلَيْهَا فَقَالَ: اللَّهُمَّ! اجْعَلْنِي مِثْلَهَا، فَهُنَالِكَ تَرَاجَعَا الْحَدِيثَ فقالت: مَرَّ رجُلٌ حَسَنُ الْهَيْئَةِ فَقُلْتُ: اللَّهُمَّ! اجْعَل ابْنِي مِثْلَهُ فَقُلْتَ:

కుటీరాన్ని నేలమట్టం చేశారు. తరువాత ఆయన్ని (క్రిందపడేసి) చితకబాద సాగారు. ఆయన (కొంతసేపటి తరువాత తేరుకొని) "అసలు నేనేం పాపం చేశానని మీరు నన్ను కొడుతున్నారు" అని అడిగాడు. దానికి వారు "నీవు ఆ స్త్రీతో వ్యభిచారం చేశావు, నీ వల్ల ఆమెకు ఒక పిల్లవాడు కూడా పుట్టాడు" అని అన్నారు. వారి మాటలు విని ఆయన "ముందు ఆ పిల్లవాడ్ని తీసుకురండి" అని అన్నాడు. వారు ఆ పిల్లవాడ్ని తీసు కొచ్చారు. తరువాత ఆయన "నన్ను కాస్త విడిచిపెడతారా? నమాజ్ చేసుకుం టాను" అని అన్నాడు. (వాళ్ళు ఆయన్ని విడిచిపెట్టారు). ఆయన నమాజ్ చేసుకున్నాడు. నమాజ్ ముగించుకున్న తరువాత పిల్లవాడి దగ్గరికి వచ్చి అతని పొట్టపై గిల్లి, "బాబూ! నీ తండ్రి ఎవరూ?" అని అడిగాడు. (అంతే, మాటలు కూడా రాని ఆ చంటిపిల్ల వాడు) "నా తండ్రి ఫలానా పశువుల కాపరి" అని చెప్పాడు. చంటిపిల్లవాడు మాట్లాడటం చూసి జనం ఆశ్చర్య పోయారు. జురైజ్‌కు ప్రభావితులై అందరూ ఆయన్ని చుంబించసాగారు. భక్తితో తాకసాగారు. వాళ్ళంతా జురైజ్‌తో "మేము తమరి కుటీరాన్ని బంగారంతో కట్టించి ఇస్తాం" అని అన్నారు. దానికి జురైజ్, "అవసరం లేదు, మునుపు ఎలాగుందో అలాగ మట్టితో కట్టించండి చాలు" అని అన్నాడు.

اللّٰهُمَّ! لا تَجْعَلْنِي مِثْلَهُ، وَمَرُّوا بِهٰذِهِ الأَمَةِ وَهُمْ يَضْرِبُونَهَا وَيَقُولُون: زَنَيْتِ سَرَقْتِ، فَقُلْتُ: اللّٰهُمَّ! لاتَجْعَل انِي مِثْلَهَا فَقُلْتَ: اللّٰهُمَّ! اجْعَلْنِي مِثْلَهَا؟! قالَ: إنَّ ذلكَ الـرَّجُـلَ كَـانَ جَبَّـاراً فَقُلْـتُ: اللّٰهُـمَّ! لاتَجْعَلْنِي مِثْلَهُ، وَإنَّ هٰذِهِ يَقُولُونَ لَهَا زَنَيْتِ، وَلَمْ تَزْنِ، وَسَرَقْتِ، وَلَمْ تَسْرِقْ، فَقُلْتُ: اللّٰهُمَّ! اجْعَلْنِي مِثْلَهَا» متفقٌ عليه.

(ఇక శైశవంలోనే మాట్లాడిన మూడవ పిల్లవాడి సంఘటన ఇలా ఉంది.) ఒక స్త్రీ తన చంటిపిల్లవాడికి పాలు త్రాపు తుండగా మంచి (ఖరీదైన) దుస్తులు ధరించివున్న ఒక రౌతు వేగంగా ఆమె ముందునుంచి దూసుకు వెళ్ళాడు. ఆ స్త్రీ అతడ్ని చూసి, "అల్లాహ్! నా పిల్లవాడిని కూడా అంతటి గొప్పవాడిగా చెయ్యి" అని కోరుకుంది. వెంటనే ఆ పిల్లవాడు తల్లి స్తనమును వదలిపెట్టి రౌతు వైపు (పరిశీలనగా) చూసి, "అల్లాహ్! నన్ను ఇతనిలా చేయకు" అని అన్నాడు. ఆ తరువాత తల్లి వైపుకు తిరిగి పాలు త్రాగటం ప్రారంభించాడు.

ఆ పిల్లవాడు పాలు త్రాగిన వైనాన్ని దైవ ప్రవక్త (స) తన చూపుడు వ్రేలుని నోట్లో పెట్టుకొని చప్పరిస్తూ చెప్పిన దృశ్యం ఇప్పటికీ తన కళ్లముందు మెదలు తోందని (ఈ హదీసు ఉల్లేఖ కులు హజ్రత్ అబూ హురైరా (రజి) అన్నారు.)

తరువాత ఆ స్త్రీ ముందునుంచే కొందరు ఒక బానిసరాలిని కొట్టుకుంటూ తీసుకు వెళ్ళారు. వాళ్ళు ఆ బానిసరాలిని (కొడ్తూనే) "నువ్వు వ్యభిచారం చేశావు. దొంగతనం చేశావు" అని తిట్టిపోస్తు న్నారు. ఆమె మాత్రం "హస్బియల్లాహు వనీమల్ వకీల్" (నాకు అల్లాహ్-సహాయం-చాలు. ఆయనే-నన్ను రక్షించ గల - శ్రేష్ఠమైన కార్యసాధకుడు)" అని అంటోంది. పిల్లవాడి తల్లి అది చూసి,

وَ«المُومِسَاتُ»: بضَمِّ الميمِ الأُولَى وإسْكَانِ الوَاوِ وكسرِ الميم الثانيةِ وبالسين المهملَة؛ وَهُنَّ الزَّوَانِي. وَالمُومِسَةُ: الزَّانِيَةُ. وقوله: «دَابَّةٌ فَارِهَةٌ» بالفاءِ: أيْ حَاذِقَةٌ نَفِيسَةٌ. وَ«الشَّارَةُ» بِالشِّين المُعْجَمَةِ وَتَخْفِيفِ الرَّاءِ: وَهِيَ الجَمَالُ الظَّاهِرُ في الهَيْئَةِ وَالمَلْبَسِ. وَمَعْنَى «تَرَاجَعَا الحَدِيثَ» أيْ: حَدَّثَتِ الصَّبِيَّ وَحَدَّثَهَا، والله أعلم.

"దేవా! నా కొడుక్కి ఈ బానిసరాలి గతి పట్ట కూడదు" అని వేడుకుంది. వెంటనే పిల్లవాడు పాలు త్రాగటం వదలిపెట్టి ఆ బానిసరాలివైపు చూసి, "దేవా! నన్ను ఈమె లాగే చెయ్యి" అని అన్నాడు. అప్పుడు ఆ తల్లీకొడుకుల మధ్య ప్రశ్నోత్తరాలు జరిగాయి. తల్లి తన కొడుకుని, "ముందు ఆ సాగసరివాడు వెళ్ళినప్పుడు నేను నా కొడుకుని కూడా అంతటి వాడిని చేయమని దైవాన్ని ప్రార్థిస్తే నువ్వేమో అలా చేయవద్దని ప్రార్థించావు. తరువాత కొంతమంది ఆ బానిసరాలిని 'నువ్వు వ్యభిచారం చేశావు, దొంగతనం చేశావ'ని తిడ్తూ కొట్టుకుంటూ తీసుకెళ్తుంటే నేను నా పిల్లవాడికి ఆ గతి పట్టకూడదని ప్రార్థించాను. కాని నువ్వు మాత్రం ఆమెలాగే అవ్వాలని కోరుకుంటున్నావు (అసలు నువ్విలా ఎందుకు మాట్లాడుతున్నావు?)" అని అడిగింది. దానికా చంటిపిల్లవాడు, "ముందు వెళ్ళిన ఆ సాగసరివాడు పరమ దుర్మార్గుడు. నేనూ అతనిలా కాకూడదని దైవాన్ని ప్రార్థించాను. కాని ఈ బానిస రాలిని వీళ్ళు వ్యభిచారం చేసిందని, దొంగతనం చేసిందని అంటున్నారుగాని నిజానికి ఆమె అలా చేయలేదు. అందుకే దేవుడు ఈమెలా నన్ను కూడా (సౌశీల్యవంతుడిగా), చేయాలని కోరుకున్నాను" అని సమాధానమిచ్చాడు.

(బుఖారీ - ముస్లిం)

'మూమిసాత్' అంటే వ్యభిచారం చేసే స్త్రీలు. 'మూమిసా' ఏకవచనం. 'దాబ్బతున్ ఫారిహా' అంటే వేగంగా పోయే శ్రేష్ఠమైన వాహనం. 'షారహ్' శరీరాకృతిలో, దుస్తుల్లో కనిపించే అందం. 'తరాజఅల్ హదీస్' తల్లీ కొడుకులిద్దరూ మాట్లాడుకున్నారని అర్థం. 'వల్లాహు ఆలమ్'.

(సహీహ్ బుఖారీలోని 'ప్రవక్తల స్థితిగతుల' ప్రకరణంలోనూ సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఇక్కడ ఓ విషయం గమనార్హం. ఈ హదీసులో శైశవ దశలో మాట్లాడిన పిల్లలు ముగ్గురే అని చెప్పబడింది. ఇంతకు ముందు మాంత్రికుడు - మతగురువు కథ (కందకాల వాళ్ళ కథ)లో ఈ ముగ్గురూ కాకుండానే ఇంకో చంటిపిల్లవాడు కూడా తన తల్లితో మాట్లాడాడని వచ్చింది. అసలు విషయం ఏమిటంటే, ఈ హదీసులోని ముగ్గురు పిల్లలంటే ఇస్రాయీల్ జాతికి చెందిన ముగ్గురని అర్థం. వాస్తవానికి పసితనంలో మాట్లాడిన పిల్లలు మొత్తం నలుగురు.

పై హదీసును అధ్యయనం చేస్తే ఈ క్రింది విషయాలు బోధపడతాయి.

1. నఫిల్ నమాజులకన్నా తల్లిదండ్రుల పిలుపుకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. నఫిల్ నమాజు చేస్తున్నప్పుడు తల్లిదండ్రులు పిలిస్తే నమాజును వదలిపెట్టి ముందు తల్లిదండ్రుల మాట వినాలి.
2. మహానుభావుల చేత అద్భుతాలు జరగవచ్చు.
3. కొన్ని సందర్భాల్లో విశ్వాసులకు పెద్ద పెద్ద పరీక్షలు ఎదురుకావచ్చు. విశ్వాసులు అలాంటప్పుడు సహన స్థయిర్యాలతో వాటిని ఎదుర్కోవాలేగాని నిరాశా నిస్పృహలకు లోను కారాదు. దేవుడు విశ్వాసులైన దాసులకు ఏనాటికైనా తప్పకుండా సహాయం చేస్తాడు.
4. ప్రపంచంలో కలవారి అందానికి, ఆడంబరానికి దాసోహమయిపోయి వారిని అనుసరించే ప్రయత్నం చేయకూడదు. ఎల్లప్పుడూ సత్పురుషుల అడుగుజాడల్లోనే నడవాలి. సాఫల్యం ఇందులోనే ఉంది.

33వ అధ్యాయం

٣٣ - بَابُ مُلاَطَفَةِ الْيَتِيمِ وَالْبَنَاتِ وَسَائِرِ الضَّعَفَةِ وَالْمَسَاكِينِ وَالْمُنْكَسِرِينَ وَالإِحْسَانِ إِلَيْهِمْ وَالشَّفَقَةِ عَلَيْهِمْ وَالتَّوَاضُعِ مَعَهُمْ وَخَفْضِ الْجَنَاحِ لَهُمْ

అనాథలు, బాలికలు, బలహీనులు, దీనులు, అగత్యపరుల పట్ల మృదువుగా, ఉత్తమంగా వ్యవహరించాలి. వారిమీద దయచూపాలి. వారిపట్ల వినమ్రంగా మెలగాలి

قال الله تعالى: ﴿وَٱخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِينَ﴾ [الحجر: ٨٨]، وقال تعالى: ﴿وَٱصْبِرْ نَفْسَكَ مَعَ ٱلَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِٱلْغَدَوٰةِ وَٱلْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُۥ وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ تُرِيدُ زِينَةَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا﴾ [الكهف: ٢٨]، وقال تعالى: ﴿فَأَمَّا ٱلْيَتِيمَ فَلَا تَقْهَرْ ۝ وَأَمَّا ٱلسَّآئِلَ فَلَا تَنْهَرْ﴾ [الضحى: ٩ ـ ١٠]، وقال تعالى: ﴿أَرَءَيْتَ ٱلَّذِى يُكَذِّبُ بِٱلدِّينِ ۝ فَذَٰلِكَ ٱلَّذِى يَدُعُّ ٱلْيَتِيمَ ۝ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ ٱلْمِسْكِينِ﴾ [الماعون: ١ ـ ٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"విశ్వాసుల వైపుకు మొగ్గు." (అల్ హిజ్ర్ : 88)

వేరొకచోట ఇలా సెలవిచ్చాడు:

"తమ ప్రభువు ప్రసన్నతను అర్థిస్తూ ఎవరు ఉదయం, సాయంత్రం ఆయనను వేడుకుంటారో, వారి సహచర్యం పట్ల నీ హృదయాన్ని సంతృప్తపరచుకో. వారినుండి నీ దృష్టిని ఏ మాత్రం మరల్చకు. నీవు ఇహలోకపు మెరుగులను కోరుకుంటావా?" (అల్ కహఫ్ : 28)

ఇంకొకచోట ఇలా సెలవిచ్చాడు :

"నీవు అనాథల పట్ల కఠినంగా ప్రవర్తించకు. యాచకుణ్ణి కసురుకోకు." (అల్ జుహా : 9,10)

ఆయన ఇంకా ఇలా అంటున్నాడు :

"పరలోక శిక్షను, బహుమానాన్ని తిరస్కరించే వ్యక్తిని నీవు చూశావా? అతడే అనాథలను కసరికొట్టేవాడు, పేదవాళ్ళకు అన్నం పెట్టు అని ప్రోత్సహించనివాడు." (అల్ మాఊన్ : 1-3)

٢٦٢ - وعن سعدِ بنِ أبي وَقَّاصٍ رضي الله عنه قال: كُنَّا مَعَ النَّبِيِّ ﷺ ستَّةَ نَفَرٍ، فقال المُشْرِكُونَ للنَّبِيِّ ﷺ: اطْرُدْ هَؤلاءِ لا يَجْتَرِئُونَ عَلَيْنَا، وَكُنْتُ أَنَا وَابْنُ مَسْعُودٍ وَرَجُلٌ مِنْ هُذَيْلٍ وَبِلالٌ وَرَجُلانِ لَسْتُ أُسَمِّيهِمَا، فَوَقَعَ في نَفْسِ رسولِ اللهِ ﷺ مَا شَاءَ اللهُ أَنْ يَقَعَ فَحَدَّثَ نَفْسَهُ، فَأَنْزَلَ اللهُ تعالى: ﴿ وَلَا تَطْرُدِ ٱلَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِٱلْغَدَوٰةِ وَٱلْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُۥ ﴾ [الأنعام: ٥٢] رواه مسلم.

262. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ కథనం : మేము ఆరుగురం (పేద వాళ్ళం) దైవప్రవక్త (సల్లం) వెంట ఉండే వాళ్ళం.(మమ్మల్ని అల్పులుగా భావించి) బహుదైవారాధకులు దైవప్రవక్త తో, "(ఓ ముహమ్మద్!) వీళ్ళను దూరంగా తొలగిపొమ్మను. వీళ్ళు మా మీదికి వస్తే మేం సహించం" అని అన్నారు. (ఆ ఆరుగురిలో) నేను, ఇబ్నె మసూద్, హుజైల్ తెగకు చెందిన ఒకతను మరియు బిలాల్, ఇంకా ఇద్దరున్నారు. వారి పేర్లు నాకు తెలియవు. (బహుదైవారాధకుల ప్రతిపాదనపై) దైవప్రవక్త (సల్లం)కు దైవం తలచిన ఆలోచన వచ్చింది. ఆయన (ఆ ప్రతిపాదనకు అనుకూలంగా) మనసులో (మా గురించి) ఏదో అనుకున్నారు. అప్పుడు అల్లాహ్ (ఆయన్ని మందలిస్తూ) ఈ వాక్యాలను అవతరింపజేశాడు. "(ప్రవక్తా!) తమ ప్రభువు ప్రసన్నతను పొందగోరే ప్రయత్నంలో రేయింబవళ్ళూ ఆయన్ని వేడుకునేవారిని నీవు దూరంగా తొలగి పొమ్మనకు."

(అల్ అన్ ఆమ్ : 52) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని దృష్టిలో విశ్వసించి, సత్కార్యాలు చేసేవారికే విలువ ఉంటుంది. అలాంటివారు అభాగ్యులు, నిరుపేదలైనందువల్ల లోకులు వారిని నీచులుగా, అల్పులుగా భావించినా దేవుని సన్నిధిలో మాత్రం వారు గౌరవనీయులుగానే పరిగణించబడతారు. వీరికి భిన్నంగా అవిశ్వాసులు

ప్రాపంచికంగా ఎంత ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ వారి సిరిసంపదలకు, వారి భోగభాగ్యాలకు, ఇహలోకపు పెద్దరికానికి దేవుని దృష్టిలో పూచిక పుల్లంత విలువ కూడా ఉండదు. కనుక విశ్వాసులు కూడా ధర్మాన్నే ప్రమాణంగా తీసుకోవాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది.

٢٦٣ ـ وعن أبي هُبَيْرَةَ عَائِذِ بن عَمْرٍو المُزَنِيّ وَهُوَ مِنْ أَهْلِ بَيْعَةِ الرِّضْوَانِ رضي الله عنه، أَنَّ أَبَا سُفْيَانَ أَتَى عَلَى سَلْمَانَ وَصُهَيْبٍ وَبِلالٍ في نَفَرٍ فَقَالُوا: مَا أَخَذَتْ سُيُوفُ اللهِ مِنْ عَدُوِّ اللهِ مَأْخَذَهَا، فقال أَبُو بَكْرٍ رضي الله عنه: أَتَقُولُونَ هٰذَا لِشَيْخِ قُرَيْشٍ وَسَيِّدِهِمْ؟ فَأَتَى النَّبِيَّ ﷺ، فَأَخْبَرَهُ فقال: «يَا أَبَا بَكْرٍ لَعَلَّكَ أَغْضَبْتَهُمْ؟ لَئِنْ كُنْتَ أَغْضَبْتَهُمْ لَقَدْ أَغْضَبْتَ رَبَّكَ» فَأَتَاهُمْ فقال: يَا إِخْوَتَاهُ! أَغْضَبْتُكُمْ؟ قالوا: لا، يَغْفِرُ اللهُ لَكَ يَا أُخَيَّ.

رواه مسلم.

263. హజ్రత్ అబూ హుబైరా ఆయిజ్ బిన్ అమ్ర్ ముజనీ (రజి) - ఈయన 'బైతుర్రిజ్వాన్'లో పాల్గొన్నారు - చేసిన కథనం : ఒకసారి హజ్రత్ సల్మాన్ (రజి), సుహైబ్ (రజి), బిలాల్ (రజి)ల దగ్గరికి అబూ సుఫ్యాన్ వచ్చారు. అక్కడే ఇంకొంతమంది ముస్లింలు కూడా ఉన్నారు. (అబూ సుఫ్యాన్ అప్పటికింకా ఇస్లాం స్వీకరించలేదు.) అక్కడున్న ముస్లింలు (అబూ సుఫ్యాన్‌ను చూసి) దైవవిరోధిపై దేవుని ఖడ్గాలవేటు సరిగ్గా పడలేదు" అని వెటకారంగా మాట్లాడారు. (ఈ మాటపై అబూబక్ర్ (రజి)కు రోషమొచ్చింది). మీరు ఖురైష్ తెగ పెద్దాయన్ని, నాయకుణ్ణి పట్టుకొని అంతమాట అంటారా?" అని అన్నారు. తరువాత దైవప్రవక్త (సల్లం) వద్దకు వెళ్ళి, వాళ్ళు అబూసుఫ్యాన్‌కు ఇంతమాట అన్నారని చెప్పారు. అది విని ఆయన (స), "అబూబక్ర్! మీరు వారి భావాలను గాయపరచారేమో ననిపిస్తుంది. ఒకవేళ (మీ మాటవల్ల) నిజంగానే ఆ ముస్లింల మనసు నొచ్చుకొని ఉంటే మీరు మీ ప్రభువును అప్రసన్నుణ్ణి చేశారు!" అని అన్నారు. దైవప్రవక్త జవాబు విని అబూబక్ర్ (రజి) వెంటనే (పశ్చాత్తాప పడుతూ) ఆ (నిరుపేద) ముస్లింల వద్దకు వెళ్ళి, "సోదరులారా! నేను

قولُهُ: «مَأْخَذَهَا» أيْ: لَمْ تَسْتَوفِ حَقَّهَا مِنْهُ. وقولُهُ: «يَا أُخَيَّ»: رُوِيَ بفتحِ الهمزةِ وكسر الخاءِ وتخفيفِ الياءِ، وَرُوِيَ بضمِ الهمزة وفتحِ الخاء وتشديد الياءِ.

మిమ్మల్ని కష్టపెట్టానా?" (నా మాటకు మీ మనసు నొచ్చుకుందా?)" అని అడిగారు. దానికి వారు, "లేదు భాయీ! దేవుడు మిమ్ము క్షమిస్తాడు (జరిగి పోయిన దానికి బాధపడకండి)" అని అన్నారు. (ముస్లిం)

'మాఖజహా' అంటే దాన్నుండి తన హక్కును పూర్తిగా పొందలేదని అర్థం. ఈ హదీసులో 'యాఅఖీ' అన్న పదం 'యాఉఖై' అని కూడా ఉచ్చరించ బడింది.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ముస్లింలందరూ పరస్పరం ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని ప్రబోధిస్తోంది. తోటి ముస్లింల గురించి ఎల్లప్పుడూ సదభిప్రాయాన్ని కలిగి ఉండాలి. ఎప్పుడైనా ప్రయత్నంగానో అప్రయత్నంగానో అన్నమాటల వల్ల తోటి ముస్లింకు బాధకలిగితే వెంటనే పశ్చాత్తాపంతో అతనికి క్షమాపణలు చెప్పుకోవాలి. ధనికులనీ, పేదవారనీ, కులీనులనీ, కులహీనులనీ ఎలాంటి తారతమ్యాలు లేవు. ఇస్లాం దృష్టిలో అందరూ సమానులేనన్న విషయాన్ని గ్రహించాలి.

٢٦٤ - وعن سهل بن سعدٍ رضي الله عنه قال: قال رسول الله ﷺ: «أَنَا وَكَافِلُ الْيَتِيمِ في الجَنَّةِ هٰكَذَا» وَأَشَارَ بِالسَّبَّابَةِ وَالْوُسْطَى، وَفَرَّجَ بَيْنَهُمَا. رواه البخاري.

264. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : నేను మరియు అనాథల పోషకుడు స్వర్గంలో ఇలా ఉంటాం. ('ఇలా' అన్నప్పుడు) ఆయన తన చూపుడు వ్రేలు మరియు మధ్య వ్రేలిని కలపకుండా కొంతసందు ఉంచి చూపించారు. (అంటే స్వర్గంలో ఇద్దరూ ఒకేచోట ఉంటారు కాని స్థానాల్లో మాత్రం తారతమ్యం ఉంటుంది.)

(బుఖారీ)

وَ«كَافِلُ الْيَتِيمِ»: الْقَائِمُ بِأُمُورِهِ.

'కాఫిలుల్ యతీమ్' అంటే అనాథుడి వ్యవహారాల్ని చక్కబెట్టేవాడు. అతని బాగోగుల్ని పట్టించుకునేవాడని అర్థం.

(సహీహ్ బుఖారీలోని విడాకుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గంలో దైవప్రవక్త (సల్లం) సమీపంలో, ఆయన సహచర్యంలో చోటు లభించటం గొప్ప అదృష్టం. అనాథల పట్ల ఉత్తమంగా వ్యవహరించేవారు, వారి మంచిచెడ్డలు చూసేవారికి ఆ అదృష్టం లభిస్తుంది. అందుకే దైవప్రవక్త (సల్లం) అనాథల పట్ల మంచిగా వ్యవహరించే వారి ఇల్లు ఉత్తమ ఇల్లనీ, అనాథల్ని కష్టపెట్టేవారిల్లు అతి నీచమైన ఇల్లని అన్నారు.

٢٦٥ ـ وعن أبي هريرة رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «كَافِلُ الْيَتِيمِ لَهُ أَوْ لِغَيْرِهِ أَنَا وَهُو كَهَاتَيْنِ فِي الْجَنَّةِ» وَأَشَارَ الرَّاوِي وَهُو مَالِكُ بْنُ أَنَسٍ بِالسَّبَّابَةِ وَالْوُسْطَى. رواه مسلم.

وقوله ﷺ: «الْيَتِيم لَهُ أَوْ لِغَيْرِهِ» مَعْنَاهُ: قَرِيبُهُ، أَو الأَجْنَبِيُّ مِنْهُ، فَالْقَرِيبُ مِثْلُ أَنْ تَكْفُلَهُ أُمُّهُ أَوْ جَدُّهُ أَوْ أَخُوهُ أَوْ غَيْرُهُمْ مِنْ قَرَابَتِهِ، وَاللهُ أَعْلَمُ.

265. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : అనాథుల పోషకుడు అనాథకు బంధువైనా, కాకపోయినా (సరే) నేను మరియు అతను స్వర్గంలో ఈ రెండు వ్రేళ్ళ మాదిరిగా (కలసి) ఉంటాం."

హదీసు ఉల్లేఖకులు మాలిక్ బిన్ అనస్ చూపుడువ్రేలు మరియు మధ్య వ్రేలితో సైగ చేసి చూపించారు. (ముస్లిం)

'అల్ యతీము లహూ అవ్ లిగైరిహీ' అంటే అనాథుడు పోషకుడికి సన్నిహిత బంధువయినా కానివాడయినాసరే అని అర్థం. ఆ అనాథని అతని తల్లిగాని, తాత గాని, సోదరుడుగాని లేక ఇతర బంధువులు గాని పోషిస్తే వీళ్ళు సన్నిహితులన బడతారు. (వల్లాహు ఆలమ్)

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

సామూహిక అనాథపరిపోషక కార్యాకలాపాలు కేవలం బంధుమిత్రుల అనాథపిల్లలకే

పరిమితం కావు. సమాజంలోని ప్రతి అనాధకు, అవసరాల్లో ఉన్న ప్రతి వ్యక్తికీ ఇవి తమ సేవలనందజేస్తాయి. ముస్లింలు సామూహిక అనాధపరిపోషక వ్యవస్థను స్థాపించుకుంటే వారిలో ఎవరికీ భీమా చేయించుకోవాల్సిన అవసరం ఉండదు. భీమా అనేది వడ్డీ వ్యాపారంలోని ఒక రకం. నిరుపేదల నడ్డివిరిచే ఈ వడ్డీ వ్యాపార విధానాలను ఇస్లాం రూపుమాపాలని ఆదేశిస్తోంది. కనుక ముస్లింలు తమ ధర్మం బోధించే సమున్నత ఆర్థిక విధానాలను అమలుపరచుకుంటే ఇలాంటి అడ్డదారులు తొక్కాల్సిన అవసరం ఉండదు.

٢٦٦ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «لَيْسَ الْمِسْكِينُ الَّذِي تَرُدُّهُ التَّمْرَةُ وَالتَّمْرَتَانِ، وَلا اللُّقْمَةُ وَاللُّقْمَتَانِ، إِنَّمَا الْمِسْكِينُ الَّذِي يَتَعَفَّفُ» متفق عليه.

266. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : (ఇంటింటా తిరిగి) ఒకటి రెండు ఖర్జూరపు పండ్లు లేదా ఒకటి రెండు ముద్దలు అడుక్కునే వాడు నిరుపేద కాదు. (పేదరికంతో బాధపడుతున్నప్పటికీ) ముఖ్తెత్తకుండా (ఆత్మాభిమానంతో) బ్రతికేవాడే సిసలైన నిరుపేద. *(బుఖారీ - ముస్లిం)*

وفي رواية في «الصحيحين»: «لَيْسَ الْمِسْكِينُ الَّذِي يَطُوفُ عَلَى النَّاسِ تَرُدُّهُ اللُّقْمَةُ وَاللُّقْمَتَانِ، وَالتَّمْرَةُ وَالتَّمْرَتَانِ، وَلٰكِنَّ الْمِسْكِينَ الَّذِي لا يَجِدُ غِنًى يُغْنِيهِ، وَلا يُفْطَنُ بِهِ فَيُتَصَدَّقَ عَلَيْهِ، وَلا يَقُومُ فَيَسْأَلَ النَّاسَ».

బుఖారీ - ముస్లింలో వేరొక ఉల్లేఖనం లోని వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి: ప్రజల దగ్గర ఒకటి రెండు ముద్దలు లేదా ఒకటి రెండు ఖర్జూర పండ్లు అడుక్కుంటూ తిరిగేవాడు నిరుపేద కాదు. సిసలైన నిరుపేద ఎవరంటే, అతని దగ్గర ఇతరుల్ని యాచించకుండా ఉండేందుకు తగిన ఆర్థిక స్తోమత ఉండదు. మరోవైపు ప్రజలు అతనికి దానం చేయాలన్నా అతను వారికి పేదవాడిగానూ కనిపించడు. (తాను ఎంత పేదరికంతో బాధపడుతున్నప్పటికీ) ఇతరుల ముందు చేయి చాపటానికి అతను సిద్ధపడడు.

(బుఖారీ - ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

సాధారణంగా వీధుల వెంట తిరుగుతూ భిక్షాటనం చేసేవారు నిరుపేదలై ఉండరు. వాళ్ళు పైసాపైసా జమచేసుకొని దాచిపెట్టుకుంటూ ఉంటారు. కాని కొంతమంది తాము ఎంత పేదరికంతో కునారిల్లుతున్నప్పటికీ తొడుక్కున్న దుస్తులవల్లగాని, బాహ్య అవతారం వల్లగాని తమ పేదరికాన్ని బయటపెట్టుకోరు. వారి ఆత్మాభిమానం వారిని ముష్టెత్తనీయదు. వాస్తవానికి నిరుపేదలు, దానధర్మాలు పుచ్చుకోవటానికి అర్హులు వీరే. కనుక దానధర్మాలు చేసినప్పుడు ఇలాంటి సిసలైన నిరుపేదల్ని వెతికి వారికే దానం చేయాలి. భిక్షాటనను వృత్తిగా చేసుకున్నవారికి దానాలు చేస్తే వారిని భిక్షాటనపై ప్రోత్సహించినట్లవుతుంది. ఇస్లాం భిక్షాటనను గర్హిస్తుంది.

٢٦٧ ـ وعنه، عن النَّبيِّ ﷺ: «السَّاعِي عَلَى الأَرْمَلَةِ وَالمِسْكِينِ كَالمُجَاهِدِ في سَبِيلِ اللهِ» وَأَحْسَبُهُ قال: «وَكَالْقَائِمِ الَّذي لا يَفْتُرُ، وَكَالصَّائِمِ الذي لا يُفْطِرُ» متفقٌ عليه.

267. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : వితంతువులు, నిరుపేదల బాగుకోసం కృషిచేసేవాడు దైవమార్గంలో పోరాడే యోధుడితో సమానం. (హదీసు ఉల్లేఖకులు ఇలా అంటున్నారు:) అతడు అలుపెరగకుండా దైవారాధన చేసేవాడితో, నిరంతరంగా ఉపవాసాలు పాటించేవాడితో సమానమని కూడా దైవప్రవక్త (సల్లం) అన్నారని నా అనుమానం.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యయాల ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఇక్కడ వితంతువుల్ని, నిరుపేదల్ని కేవలం మచ్చుకు మాత్రమే ప్రస్తావించటం జరిగింది. వాస్తవానికి సమాజంలోని ఇతర అభాగ్యజీవులు, నిరాశ్రయులు, నిరాధారజీవులందరి పోషణ, సంరక్షణ కోసం చేసే కృషి దైవమార్గంలో చేయబడే పోరాటంతో సమానంగా పరిగణించబడుతుంది. దీనిద్వారా ఇస్లాంలో సంక్షేమ కార్యకలాపాలకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో తెలుస్తోంది. దురదృష్టవశాత్తూ నేడు ముస్లింలు వీటిని విస్మరిస్తూ పోతున్నారుగాని ఇస్లాం ధర్మం సంక్షేమరాజ్య రూపురేఖల్ని సైద్ధాంతికంగా వివరించి, క్రియాత్మకంగా ఏనాడో దానిని స్థాపించి చూపించింది. ఈ హదీసు బోధించే ఇంకో విషయం ఏమిటంటే కేవలం నమాజ్, రోజాలు పాటించటమే

ఆరాధన కాదు. బలహీనులకు సహాయపడటం, వితంతువులు, నిరుపేదల్ని ఆదుకోవటంలాంటి పనులన్నీ కూడా ఆరాధనల క్రిందికే వస్తాయి.

٢٦٨ ـ وعنه، عن النَّبِيِّ ﷺ قال: «شَرُّ الطَّعَامِ طَعَامُ الوَلِيمَةِ، يُمْنَعُهَا مَنْ يَأْتِيهَا، وَيُدْعَى إِلَيْهَا مَنْ يَأْبَاهَا، وَمَنْ لَمْ يُجِبِ الدَّعْوَةَ فَقَدْ عَصَى اللهَ وَرَسُولَهُ» رواه مسلم.

268. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (అగత్యపరులు) వస్తుంటే వద్దని, రానివారి కోసం వెంపర్లాడే వలీమా విందు అత్యంత నీచమైనది. (వలీమా విందు) ఆహ్వానాన్ని అంగీకరించనివాడు దైవానికి, దైవ ప్రవక్తకు అవిధేయుడయ్యాడు.

(ముస్లిం)

وفي رواية في الصحيحين، عن أبي هريرةَ من قوله: «بِئْسَ الطَّعَامُ طَعَامُ الوَلِيمَةِ يُدْعَى إِلَيْهَا الأَغْنِيَاءُ وَيُتْرَكُ الفُقَرَاءُ».

బుఖారీ - ముస్లింలలోని అబూ హురైరా (రజి) గారి వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: పేదవారిని పిలవకుండా (కేవలం) ధనికులు మాత్రమే ఆహ్వానించబడే వలీమా విందు అత్యంత నీచమైనది.

(బుఖారీ - ముస్లింలలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధనవంతులు తమ హోదాను, గొప్పతనాన్ని చాటేవిధంగా అత్యంత ఆడంబరంగా వలీమా విందు భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ పోకడ ఎన్నో ధార్మిక, నైతిక, సామాజిక రుగ్మతలకు దారితీస్తోంది. ఆడంబరంతో చేసే ఇలాంటి వలీమా విందుల్లో ప్రజలు దుబారాగా డబ్బు ఖర్చు చేస్తుంటారు. ఒక రకంగా ఇది షైతాన్ చేష్ట. దివ్య ఖుర్ఆన్‌లో దుబారాగా డబ్బు ఖర్చు చేసేవారు షైతాన్ సోదరులని చెప్పబడింది. నేడు మన సమాజంలో ఈ రుగ్మత దిన దిన ప్రవర్ధమానమవుతోంది. దీనివల్ల నైతికంగా కలిగే నష్టాలేమిటంటే, మనిషి ఇలాంటి విందులకు తన హోదాకు తగినవారు మాత్రమే రావాలని తాపత్రయపడుతాడు. వారు నిరాకరించినా తప్పకుండా హాజరు కావాల్సిందేనని వారిని ప్రాధేయపడతాడు.

దీనికి భిన్నంగా సమాజంలోని నిరుపేదల్ని, అభాగ్యజీవుల్ని ఆహ్వానించకుండా విస్మరిస్తాడు. వారు తన విందుకు హాజరయితే అది తన కీర్తికే కళంకంగా భావిస్తాడు. వాస్తవానికి ఆ విందుకు హక్కుదారులు ఆకలిగొన్నవారు, అగత్యపరులు, నిరుపేదలే. అలాంటప్పుడు

వారిని విస్మరించి ధనవంతుల్ని మాత్రమే ఆహ్వానించటం నైతికంగా ఎంతో దిగజారిన పని అనిపించుకుంటుంది. దీనివల్ల కలిగే ఇంకో దుష్పరిణామం ఏమిటంటే, ధనవంతులు చేసే ఘనమైన విందు ఏర్పాట్లని చూసి పేదవారు చిన్నబుచ్చుకుంటారు. తమ దగ్గర అంత స్తోమత లేకపోయినందుకు వారి మనసు చివుక్కుమంటుంది. ఈ విధంగా ఒక ముస్లింని మానసికంగా కష్టపెట్టడం కూడా పాపమే. ఇస్లాం ధర్మం అగత్యపరుల్ని ఆదుకోవాలని, వారి మనసును సంతుష్టపరచాలని, సమాజంలోని నిరుపేదల పట్ల ఉత్తమంగా వ్యవహరించాలని ఆదేశిస్తోంది.

ముస్లింలు వలీమా విందుల్లోగాని, మరే ఇతర విందుల్లోగాని రకరకాల వంటకాలు, ఘనమైన ఏర్పాట్లకు బదులు ఒకటి రెండు రకాల వంటకాలతో సరిపెట్టుకొని బంధు మిత్రులతోపాటు నిరుపేదలు, అభాగ్యుల్ని కూడా ఆహ్వానిస్తే పైన చెప్పబడిన మూడు రుగ్మతలూ ఉండవు. తద్వారా సమాజంలో అనతి కాలంలోనే మంచిమార్పులు కనిపిస్తాయి. పరలోకంలో కూడా దైవశిక్ష తప్పుతుంది.

ఇంకో విషయం ఏమిటంటే ఈ హదీసులో వలీమా విందు ఆహ్వానాన్ని అంగీకరించాలని తాకీదు చేయబడింది. అంటే ఇస్లామీయ బోధనలకు కట్టుబడి ఏర్పాటు చేయబడే వలీమా విందులకు తప్పకుండా వెళ్ళాలని భావం. ఇస్లామీయ నైతిక సూత్రాల్ని తుంగలో తొక్కేవారి విందులకు వెళ్ళకుండా ఉండటమే మంచిది. పైగా వాటిని బహిష్కరించాలి. దానివల్ల కనీసం ఆ పాపంలోనయినా పాలు పంచుకోకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.

٢٦٩ ـ وعن أنسٍ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «مَنْ عَالَ جَارِيَتَيْنِ حَتَّى تَبْلُغَا جَاءَ يَوْمَ القِيَامَةِ أَنَا وَهُوَ كَهَاتَيْنِ» وَضَمَّ أَصَابِعَهُ. رواه مسلم. «جَارِيَتَيْنِ» أَيْ: بِنْتَيْنِ.

269. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)ఇలా ప్రవచించారు : ఇద్దరు కూతుళ్ళను వారికి యుక్త వయస్సు వచ్చే వరకూ పోషించినవాడు ప్రళయదినాన వస్తాడు. అప్పుడు నేను మరియు అతను ఇద్దరం ఈ రెండు వ్రేళ్ళ మాదిరిగా ఉంటాం.

ఆ మాట అన్నప్పుడు ఆయన తన చేతివ్రేళ్ళను కలిపి చూపించారు.

(ముస్లిం)

'జారియతైని' అంటే ఇద్దరు కూతుళ్ళు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

అజ్ఞానకాలంలో స్త్రీ పుట్టుకను అవమానకరంగా భావించేవాళ్ళు. తండ్రి తనకు ఆడపిల్ల

పుట్టిందనే వార్త తెలియగానే ముఖం చాటేసేవాడు. లోలోన కుమిలిపోయేవాడు. లోకులకు ముఖం చూపించలేక నక్కి నక్కి తిరిగేవాడు. కొంతమంది కసాయి గుండెల తండ్రులైతే ఆ అవమానాన్ని భరించలేక కన్న కూతుళ్ళను సజీవంగా మట్టిలో పాతిపెట్టడానిక్కూడా వెనుకాడేవారు కాదు. అలాంటి కాలంలో ఇస్లాం అతివలకున్న విలువ ఏమిటో ప్రపంచానికి చాటి చెప్పింది. ఆడపిల్లల్ని కని పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులకు స్వర్గసుఖాల శుభవార్తను అందజేసింది. కేవలం పుత్ర సంతానంపైనే కాదు పుత్రికల సంతానంపై కూడా సంబరాలు జరుపుకునేలా ప్రజల మనోమస్తిష్కాల్లో విప్లవం తీసుకువచ్చింది. మహిళల హక్కుల్ని పరిరక్షించటమేగాకుండా వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్నిచ్చింది. వారి మానమర్యాదలను కాపాడటం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. పరదా పద్ధతిని పాటించి స్త్రీలు సౌశీల్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని బోధించింది. స్త్రీ బలహీనతల దృష్ట్యా బయట పనిచేసి కుటుంబాన్ని పోషించే బాధ్యత ఆమెపై లేకుండా చేసింది. పురుషులతోపాటు స్త్రీలు కూడా కలిసి పనిచేయటం వల్ల జరిగే అనర్థాలేమిటో ఎవరికీ తెలియనివి కావు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు మన సమాజాల్లో స్వేచ్ఛ పేరిట స్త్రీలను బజారుకు లాగి వారి మానమర్యాదలను కాలరాస్తున్నారు. స్త్రీని వ్యాపార వస్తువుగా మారుస్తున్నారు. మరోవైపు స్త్రీలు కూడా అమాయకంగా మోసపోయి దీని వలలో చిక్కుకుపోతున్నారు. నిజం చెప్పాలంటే ఇస్లాం ధర్మమే ప్రప్రథమంగా స్త్రీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించింది. పురుషులతోపాటు న్యాయబద్ధంగా సమానహక్కుల్ని ప్రసాదించింది.

٢٧٠ - وعن عائشةَ رضي الله عنها قالت: دَخَلَتْ عَلَيَّ امْرَأَةٌ وَمَعَهَا ابْنَتَانِ لَهَا تَسْأَلُ، فَلَمْ تَجِدْ عِنْدِي شَيْئاً غَيْرَ تَمْرَةٍ وَاحِدَةٍ، فَأَعْطَيْتُهَا إِيَّاهَا فَقَسَمَتْهَا بَيْنَ ابْنَتَيْهَا وَلَمْ تَأْكُلْ مِنْهَا، ثُمَّ قَامَتْ فَخَرَجَتْ، فَدَخَلَ النَّبِيُّ ﷺ عَلَيْنَا، فَأَخْبَرْتُهُ فقال: «مَنِ ابْتُلِيَ مِنْ هٰذِهِ البَنَاتِ بِشَيْءٍ فَأَحْسَنَ إِلَيْهِنَّ كُنَّ لَهُ سِتْراً مِنَ النَّارِ» متفقٌ عليه.

270. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ఒక స్త్రీ తన ఇద్దరు కూతుళ్ళను వెంటబెట్టుకొని నా దగ్గరికొచ్చి ఏమైనా దానం చేయమని అడిగింది. అప్పుడు నా దగ్గర ఆమెకివ్వటానికి ఒక ఖర్జూర పండు తప్ప మరేమీ లేదు. నేను ఆ ఒక్క ఖర్జూర పండునూ ఆమెకిచ్చేశాను. ఆ స్త్రీ నేనిచ్చిన ఖర్జూరపండును తన ఇద్దరు కూతుళ్ళకు పంచి ఇచ్చింది. తాను మాత్రం తినలేదు. కొంత సేపటికి ఆమె లేచి వెళ్లిపోయింది. ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చినప్పుడు నేనీ విషయాన్ని ఆయనకు తెలియజేయగా, దానికి ఆయన "ఈ ఆడపిల్లల వల్ల ఎవరైనా పరీక్షలకు

గురైనప్పటికీ (సహనం వహిస్తూ) వారి పట్ల ఉత్తమంగా వ్యవహరించిన వ్యక్తి పాలిట ప్రళయదినాన ఆ ఆడ పిల్లలే నరకాగ్నికి అడ్డుగా నిలుస్తారు" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా ఆడపిల్లల పట్ల సద్వర్తన అవసరాన్ని నొక్కి వక్కాణిస్తోంది. ఇహలోకంలో కుమార్తెల పట్ల ఉత్తమంగా వ్యవహరిస్తే పరలోకంలో ఆ కుమార్తెలే తమ తల్లిదండ్రుల్ని నరకాగ్ని బారినుండి రక్షిస్తారని చెబుతోంది. కనుక ఆడ పిల్లల్ని ఈసడించుకోవటం, వారిని భారంగా భావించటం తగదు. ఒక ముస్లింకైతే ఇది అస్సలు శోభించదు.

٢٧١ ـ وعن عائشة رضي الله عنها قالت: جَاءَتْنِي مِسْكِينَةٌ تَحْمِلُ ابْنَتَيْنِ لَهَا، فَأَطْعَمْتُهَا ثَلاثَ تَمَرَاتٍ، فَأَعْطَتْ كُلَّ وَاحِدَةٍ مِنْهُمَا تَمْرَةً وَرَفَعَتْ إِلَى فِيهَا تَمْرَةً لِتَأْكُلَهَا، فَاسْتَطْعَمَتْهَا ابْنَتَاهَا، فَشَقَّتِ التَّمْرَةَ الَّتِي كَانَتْ تُرِيْدُ أَنْ تَأْكُلَهَا بَيْنَهُمَا، فَأَعْجَبَنِي شَأْنُهَا فَذَكَرْتُ الَّذِي صَنَعَتْ لرسولِ اللهِ ﷺ فقال: «إِنَّ اللهَ قَدْ أَوْجَبَ لَهَا بِهَا الجَنَّةَ، أَوْ أَعْتَقَهَا بِهَا مِنَ النَّارِ» رواه مسلم.

271. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : నా దగ్గరికి ఓ అభాగ్యురాలు తన ఇద్దరు కూతుళ్ళను ఎత్తుకొని వచ్చింది. నేనామెకు తినడానికి మూడు ఖర్జూరపండ్లు ఇచ్చాను. ఆమె వాటిలో రెండు ఖర్జూర పండ్లు ఇద్దరు కూతుళ్ళకు తలా ఒకటి ఇచ్చి మిగిలిన ఒక ఖర్జూరపండును తన నోట్లో వేసుకో బోయింది. (ఆ ఇద్దరు పిల్లలు ఆకలితో ఉన్నారు కాబోలు!) అది కూడా ఇచ్చేయమని అడిగారు. వెంటనే ఆమె తాను తినదలచుకున్న ఆ ఖర్జూరాన్ని రెండు ముక్కలు చేసి కూతుళ్ళిద్దరికీ చెరోముక్క ఇచ్చేసింది. అది చూసి నాకు చాలా సంతోషం కలిగింది. నేనీ విషయాన్ని దైవప్రవక్త (సల్లం)కు తెలియజేశాను. దానిపై ఆయన వ్యాఖ్యానిస్తూ, "దేవుడు ఆమె చేసిన పనికి మెచ్చుకొని ఆమెకోసం స్వర్గం తప్పనిసరి చేశాడు.

(లేదా ఆయన) దేవుడు ఆమెకు నరకాగ్ని నుండి విముక్తినొసగాడు" అని అన్నారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా ఆడపిల్లల పోషణ, సంరక్షణల ఘనతను గురించి వివరిస్తోంది. దీనిద్వారా బోధపడుతున్న ఇంకో విషయం ఏమిటంటే, స్త్రీకి తన భర్త అనుమతిస్తాడన్న గట్టి నమ్మకముంటే ఆమె తన భర్త సంపాదనలో నుండి దానధర్మాలు కూడా చేయవచ్చు. దానివల్ల దంపతులిద్దరికీ పుణ్యం లభిస్తుంది. దానం చేసినందుకు భార్య, దానికి సంతోషంగా అనుమతి నిచ్చినందుకు భర్త - ఇద్దరూ ఆ పుణ్యంలో సమాన భాగస్వాములుగా పరిగణించబడతారు.

٢٧٢ - وعن أبي شُرَيْحٍ خُوَيْلِدِ بْنِ عَمْرٍو الخُزَاعِيِّ رضي الله عنه قال: قال النبيُّ ﷺ: «اللَّهُمَّ إِنِّي أُحَرِّجُ حَقَّ الضَّعِيفَيْنِ الْيَتِيمِ وَالمَرْأَةِ» حديث حسن رواه النسائي بإسنادٍ جيدٍ.

272. హజ్రత్ అబూ షురైహ్ ఖువైలిద్ బిన్ అమ్ర్ ఖుజాయి (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అనేవారు :

దేవా! ఇద్దరు అబలల హక్కుల విషయమై నేను ప్రజల్ని పదే పదే భయపెడుతున్నాను. (ఆ ఇద్దరు ఎవరంటే), అనాథ మరియు స్త్రీ. (ఈ హదీసు 'హసన్' కోవకు చెందినది. దీనిని నసాయి మంచి ఆధారాలతో వెలికి తీశారు).

ومعنى «أُحَرِّجُ»: أُلْحِقُ الحَرَجَ، وَهُو الإِثْمُ بِمَنْ ضَيَّعَ حَقَّهُمَا، وَأُحَذِّرُ مِنْ ذلكَ تَحْذِيراً بَلِيغاً، وَأَزْجُرُ عَنْهُ زَجْراً أَكِيداً.

'ఉహర్రిజు' అంటే వారిద్దరి హక్కుల్ని కాలరాసేవాడ్ని నేను పాపాత్ముడిగా భావిస్తున్నాను. (వారి హక్కులను నెరవేర్చటంలో నిర్లక్ష్యం వహించకండని) నేను పదే పదే భయపెడ్తున్నాను. (ఆ పాపానికి పాల్పడేవారిని) కఠినంగా వారిస్తున్నానని అర్థం.

(ముస్నదె అహ్మద్, ఇబ్నె మాజాలలో కూడా ఈ హదీసు ఉంది.)

ముఖ్యాంశాలు

సమాజంలో బలవంతులు బలహీనులపై దౌర్జన్యాలకు పాల్పడటమనేది సాధారణంగా జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా ఈ దౌర్జన్యాలకు గురయ్యేది అబలలైన స్త్రీలు, అనాధలే. ప్రజలు స్త్రీల కోసం, అనాధల కోసం షరీఅత్ కేటాయించిన హక్కులు వారికి దక్కకుండా చేస్తుంటారు. ఒకవైపు వారి హక్కుల్ని కాలరాయటంతోపాటు మరోవైపు వారిని రకరకాలుగా వేధించటం, చిత్రహింసలకు గురిచేయటం చేస్తుంటారు. దైవప్రవక్త (స) ఇలాంటి దౌర్జన్య పరులకు పరలోకంలో వినాశం తప్పదని హెచ్చరించారు. బలవంతులు బలహీనుల హక్కుల్ని దోచుకుతినడాన్ని ఖండించారు.

కాని శోచనీయమైన విషయం ఏమిటంటే సత్యధర్మ ధ్వజవాహకులైన ముస్లింలు సైతం తమ ధర్మాదేశాల అమలుకు స్వస్తి పలికారు. మంచికి మారుపేరు కావాల్సిన ముస్లిం సమాజాల్లోనే ఇలాంటి రుగ్మతలు చోటుచేసుకుంటున్నాయి. బలవంతులు బలహీన వర్గాలపై దౌర్జన్యాలకు ఒడిగడుతున్నారు. పురుషులు స్త్రీలను నానా యాతనలకు గురిచేస్తున్నారు. ఫలితంగా నేడు ప్రపంచంలో ఇస్లాం అపఖ్యాతి పాలౌతోంది. ఇస్లాంలో మహిళల హక్కులకు రక్షణ లేదన్న అపవాదు మొదలయ్యింది. ఇస్లాం విరోధులు రకరకాల అనుమానాలు సృష్టించి దీనికి ఆజ్యం పోస్తున్నారు. కాని వాస్తవానికి ఇస్లాం ధర్మం పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కుల్ని, సముచితమైన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ప్రసాదించింది. నేటి ముస్లింలు వాటిని విస్మరిస్తున్నారంటే ఆ దోషం ఇస్లాంది కాదు. దానికి ఇస్లాంను ఆడిపోసుకోవటం సమంజసం కూడా కాదు.

నేడు ముస్లింలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ నడవడిక ద్వారా గాని, తాము అనుసరిస్తున్న విధానాల ద్వారాగాని ఇస్లాంధర్మం అపఖ్యాతి పాలు గాకుండా విజ్ఞతతో వ్యవహరించాలి. ఇస్లాం బోధించే అభ్యుదయ సుమగంధాల్ని లోకానికి తెలియజేయాలి. లేకపోతే తాము స్వయంగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నందుకు, ఇంకా తమ ధర్మం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు వారు రెండింతల పాపాన్ని మోయవలసి ఉంటుంది.

٢٧٣ ـ وعن مُصْعَبِ بنِ سعدِ بن أبي وَقَّاص رضي الله عنهما قال: رَأَى سَعْدٌ أَنَّ لَهُ فَضْلاً عَلَى مَنْ دُونَهُ، فقال النَّبِيُّ ﷺ: «هَلْ تُنصَرُونَ وَتُرْزَقُونَ إِلَّا بِضُعَفَائِكُمْ» رواه البخاري هكَذَا مُرْسَلاً، فَإِنَّ مُصْعَبَ بْنَ سَعْدٍ تَابِعِيٌّ، ورواه الحافِظُ أبو بكر الْبَرْقَانِي في صحِيحِهِ مُتَّصِلاً عن مُصْعَب عن أبيه رضي الله عنه.

273. హజ్రత్ ముస్అబ్ బిన్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం ప్రకారం (ఆయన తండ్రి) అయిన సాద్ గారికి తాను తన క్రిందివారికన్నా గొప్పవాణ్ణని పించింది. (ఈ విషయం తెలుసుకొని) దైవప్రవక్త "ఈ బలహీనుల చలువతోనే మీకు (దైవం తరపునుంచి) సహాయం లభిస్తుందని, ఉపాధి దొరుకుతుందని గ్రహించండి" అని అన్నారు.

ఈ హదీసును ఇమామ్ బుఖారీ (రహ్మాలై) ఇలాగే 'ముర్సల్'గా (అంటే సహాబీ పేరును ప్రస్తావించకుండా) నకలు చేశారు. ఎందుకంటే పైన పేర్కొనబడిన హదీసు ఉల్లేఖకులు ముస్అబ్ బిన్ సాద్ ఒకానొక తాబయీ మాత్రమే. హాఫిజ్ అబూబక్ర్ బుర్ఖానీ (రహ్మాలై) తన ప్రామాణిక గ్రంథంలో ఈ హదీసును 'ముత్తసిల్'గా (అంటే సహాబీ పేరుతోసహా) నకలు చేశారు. అంటే ముస్అబ్ తన తండ్రి నుంచి ఉల్లేఖించారన్నమాట. (ఆయన తండ్రి సాద్ (రజి) దైవప్రవక్త (స) సహచరుడన్న విషయం గమనార్హం).

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్థితిమంతులు తమల్ని తాము గొప్పవారిగానూ, తమకన్నా తక్కువ స్థాయిలో వున్నవారిని అల్పులుగానూ భావించకూడదు. పైగా బలహీనుల్ని, నిస్సహాయుల్ని గౌరవించాలి. వారు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలి. బహుశా మీపై ఆధారపడి బతుకుతున్న వారిమీద కనికరంతోనే దేవుడు మీ సిరిసంపదల్లో వృద్ధిని ప్రసాదిస్తున్నాడేమో! అలాంటప్పుడు మీరు మిడిసిపడటం దేనికి?!

٢٧٤ ـ وعن أبي الدَّرْدَاءِ عُوَيْمِرٍ رضي الله عنه قال: سمِعْتُ رسولَ الله ﷺ يقول: «ابْغُونِي الضُّعَفَاءَ، فَإِنَّمَا تُنصَرُونَ، وَتُرْزَقُونَ بِضُعَفَائِكُمْ» رواه أبو داود بإسناد جيد.

274. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూదర్దా ఉవైమిర్ (రజి) తెలియజేశారు: మీరు నన్ను బలహీనుల్లో అన్వేషించండి. నిస్సందేహంగా ఈ బలహీనుల వల్లనే మీకు సహాయం అందుతోంది. ఉపాధి లభిస్తోంది.

(దీనిని అబూదావూద్ మంచి ఆధారాలతో వెలికితీశారు.)

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

బలహీనులు, నిస్సహాయుల వల్ల స్థితిమంతులకు సహాయం లభించటంలోని ఆంతర్యం ఏమిటంటే సాధారణంగా నిరుపేదల, బలహీనుల హృదయాలు ఐహిక వ్యామోహానికి అతీతంగా ఉంటాయి. కనుక వారిలో చిత్తశుద్ధి మెండుగా ఉంటుంది. ఇతరుల కన్నా ఎక్కువగా వారు దైవాన్ని స్మరిస్తూ ఉంటారు. అలాంటివారు దైవసన్నిధిలో చేతులెత్తి ప్రార్థిస్తే దేవుడు వారిని ఒట్టి చేతులతో త్రిప్పిపంపడు. తప్పకుండా వారి ప్రార్థనలను ఆమోదిస్తాడు. కాబట్టి అలాంటి బలహీనుల్ని ఆదుకుంటే వారు తమని ఆదుకున్నవారు సుఖంగా ఉండాలని దైవాన్ని వేడుకుంటారు. వారి ప్రార్థనల ఫలితంగా వారికి దైవసహాయం అందుతూ ఉంటుంది. నసాయిలోని వేరొక ఉల్లేఖనం కూడా ఈ అర్థాన్ని సమర్థిస్తోంది. అందులో 'దేవుడు సమాజంలోని బలహీనుల ప్రార్థనలు, నమాజు మరియు వారి చిత్తశుద్ధి వల్ల ఆ సమాజాన్ని కాపాడుతుంటాడు' అని ఉంది. (ఔనుల్ మాబూద్)

'రియాజుస్సాలిహీన్' గ్రంథ ప్రతుల్లో చాలావాటిలో 'ఇబ్‌గూనీ ఫిజ్జుఅఫా' అని ఉంది. దాని ప్రకారమే మేము (నన్ను బలహీనుల్లో అన్వేషించండి) అని అనువదించాము. కాని అబూదావూద్ గ్రంథ ప్రతుల్లో 'ఫీ' అనే పదం లేదు. అయితే ఒక ప్రతిలో మాత్రం 'ఇబ్‌గూ లిజ్జుఅఫా' అని ఉంది. దాని ప్రకారం నా కోసం మీరు బలహీన ముస్లింలని వెతకండి (వారి నిష్కల్మష ప్రార్థనలతో నేను దైవసహాయాన్ని పొందుతాను) అని అర్థం.

34వ అధ్యాయం

٣٤ ـ بَابُ الْوَصِيَّةِ بِالنِّسَاءِ

స్త్రీల పట్ల సద్వ్యవహారం

قال الله تعالى: ﴿وَعَاشِرُوهُنَّ بِٱلْمَعْرُوفِ﴾ [النساء: ١٩] وقال تعالى: ﴿وَلَن تَسْتَطِيعُوٓاْ أَن تَعْدِلُواْ بَيْنَ ٱلنِّسَآءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيلُواْ كُلَّ ٱلْمَيْلِ فَتَذَرُوهَا كَٱلْمُعَلَّقَةِ وَإِن تُصْلِحُواْ وَتَتَّقُواْ فَإِنَّ ٱللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا﴾ [النساء: ١٢٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"వారి (స్త్రీల) పట్ల సద్భావంతో మెలగండి."

(అన్ నిసా : 19)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

భార్యల మధ్య పూర్తి న్యాయం చెయ్యటం మీ శక్తికి మించిన పని. మీరు ఎంత కోరినా దానిని సాధించలేరు. కనుక ఒక భార్యవైపు ఎక్కువగా మొగ్గి మరొకామెను డోలాయమాన స్థితిలో పడ వెయ్యకండి. మీరు మీ ప్రవర్తనను సరిజేసుకొని అల్లాహ్‌కు భయపడుతూ ఉంటే, అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను.

(అన్ నిసా : 129)

సారాంశం

ఒకావిడకు మించి ఎక్కువ భార్యలు కల్గివున్న మనిషి ఎంత కోరుకున్నప్పటికీ భార్యలందరి మధ్య సమానమైన న్యాయం చేయలేడు. పైకి భార్యలందరి దగ్గర ఒక్కొక్క రాత్రి చొప్పున గడిపినప్పటికీ మనసులోని ప్రేమను మాత్రం అందరికీ సమానంగా పంచి ఇవ్వ లేడు. ఒక భార్యను చాలా ఎక్కువగా యిష్టపడవచ్చు. మరో భార్యను అంతగా యిష్టపడక పోవచ్చు. ఇది మనసుకు సంబంధించిన విషయం. ఇందులో సంతులనాన్ని, సమతూకాన్ని పాటించటం కష్టసాధ్యం.

అయితే దాని ప్రభావం బాహ్యపరమైన వ్యవహారాలపై మాత్రం పడకూడదు. మనసుకు నచ్చిన భార్య వైపే పూర్తిగా మొగ్గిపోయి అంతగా యిష్టంలేని భార్యను విస్మరించటం, ఆమె నిత్యావసరాలను తీర్చకపోవటం తగదు. సాధ్యమైనంతవరకు బాహ్య వ్యవహారాల్లో భార్యలందరి మధ్య న్యాయంగా ప్రవర్తించటానికి ప్రయత్నించాలి. ఇక మనసులోని యిష్టాయిష్టాల సంగతిని దైవానికి వదలివేయాలి. మనిషికి వాటిని అదుపుచేసుకునే అధికారం లేదని దేవునికి తెలుసు.

ఆయన అతని దౌర్బల్యాన్ని క్షమించగలడు. అందుకే దైవప్రవక్త (స) తరచూ ఇలా ప్రార్థిస్తూ ఉండేవారు : "అల్లాహుమ్మ హాజా ఖస్మీ ఫీమా అమ్లికు ఫలాతలుమ్‌నీ ఫీమా తమ్లికు వలా అమ్లికు." (దేవా! నా అధీనంలో ఉన్న విషయాల్లో నేను ఇలా వంతులు నిర్ణయించుకున్నాను. ఇక నా ప్రమేయం లేకుండా నీ అధీనంలో ఉన్న విషయాల్లో మాత్రం (నా వల్ల ఏదైనా లోటు జరిగితే దానిపై) నన్ను నిందార్హునిగా చేయకు.)

٢٧٥ - وعن أبي هريرة رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «اسْتَوْصُوا بِالنِّسَاءِ خَيْراً؛ فَإِنَّ المَرْأَةَ خُلِقَتْ مِنْ ضِلَعٍ، وَإِنَّ أَعْوَجَ مَا فِي الضِّلَعِ أَعْلاهُ، فَإِنْ ذَهَبْتَ تُقِيمُهُ كَسَرْتَهُ، وَإِنْ تَرَكْتَهُ، لَمْ يَزَلْ أَعْوَجَ، فَاسْتَوْصُوا بِالنِّسَاءِ» متفقٌ عليه. وفي روايةٍ في الصحيحين: «المَرْأَةُ كَالضِّلَعِ إِنْ أَقَمْتَهَا كَسَرْتَهَا، وَإِنِ اسْتَمْتَعْتَ بِهَا، اسْتَمْتَعْتَ وَفِيهَا عِوَجٌ». وفي رواية لمسلم: «إِنَّ المَرْأَةَ خُلِقَتْ مِنْ ضِلَعٍ، لَنْ تَسْتَقِيمَ لَكَ عَلَى طَرِيقَةٍ، فَإِنِ اسْتَمْتَعْتَ بِهَا، اسْتَمْتَعْتَ بِهَا وَفِيهَا عِوَجٌ، وَإِنْ ذَهَبْتَ تُقِيمُهَا كَسَرْتَهَا، وَكَسْرُهَا طَلاقُهَا».

275. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : స్త్రీల పట్ల మంచిగా మెలగండి. ఎందుకంటే స్త్రీ (మనిషి) ప్రక్కటెముకతో సృజించబడింది. ప్రక్క టెముకలో పైభాగం చాలా వంకరగా ఉంటుంది. మీరు గనక దాన్ని తిన్నగా చేయడానికి ప్రయత్నిస్తే అది విరిగి పోతుంది. దాని మానాన దాన్ని వదలి పెడితే అది అలాగే వంకరగా ఉండి పోతుంది. కనుక మీరు స్త్రీల పట్ల (ఔచితితో) మంచిగా మెలగండి."

(బుఖారీ - ముస్లిం)

బుఖారీ - ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : స్త్రీ ప్రక్కటెముక లాంటిది. నీవు దాన్ని సరిచేయటానికి ప్రయత్నిస్తే అది విరిగిపోతుంది. కనుక నీవు ఆమె నుండి ప్రయోజనం పొంద దలిస్తే అది వంకరగా ఉన్నప్పుడు కూడా ప్రయోజనం పొందగలవు."

ముస్లింలోని ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నిస్సందేహంగా స్త్రీ ప్రక్క టెముకతో సృజించబడింది. అది ఏ విధంగానూ తిన్నగా కాదు. కనుక నీవు ఆమె నుండి ప్రయోజనం పొందాలను

కుంటే వంకరగా ఉన్నప్పుడు కూడా ప్రయోజనం పొందగలవు. నీవు ఆమెను తిన్నగా చేయటానికి ప్రయత్నిస్తే ఆమెను విరగ్గొడతావు. ఆమెను విరవటం అంటే ఆమెకు విడాకులివ్వటమే.

قولُهُ: «عَوَج» هو بفتحِ العينِ والواوِ.

ఈ హదీసులో ప్రస్తావించబడిన పదం 'అవజ్'ను అకారంతో★ ఉచ్చరించాలి.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణంలోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని స్తన్య సంబంధ ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావనకు వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'ఇస్తౌసూ బిన్నిసా' అనే పదం వచ్చింది. అంటే స్త్రీల విషయంలో నా హితవును అంగీకరించండి లేదా మీరు పరస్పరం స్త్రీల విషయమై సద్వ్యవహారం చేయమని తాకీదు చేసుకుంటూ ఉండాలి అని అర్థం. ఎలా చెప్పినా స్త్రీల పట్ల ఉత్తమంగా వ్యవహరించాలన్నదే దాని భావం. పుట్టుక రీత్యా స్త్రీ పురుషునికన్నా బలహీనురాలు. సాధారణంగా స్త్రీలు సంకుచిత మనస్కులై ఉంటారు. కనుక పురుషులు వారిపట్ల ఎంతో సహనంతో వ్యవహరించాలి. ప్రతి చిన్న విషయానికీ వారిని నిలదీయకుండా సాధ్యమైనంతవరకు సడలింపుల వైఖరిని అవలంబించాలి. వారివల్ల జరిగే చిన్న చిన్న పొరపాట్లను విశాల హృదయంతో మన్నించాలి.

దైవప్రవక్త (సల్లం) తన సమాజానికి చేసిన ఈ హితవులో కుటుంబ సుఖజీవన రహస్యం దాగి ఉంది. దానిని ఆచరిస్తే సంసార రథం సాఫీగా ముందుకు సాగుతుంది. దీనికి భిన్నంగా స్త్రీల పట్ల కటువుగా, నిర్దాక్షిణ్యంగా వ్యవహరించే కుటుంబాల్లో సుఖశాంతులు కరువైపోతాయి. సంసార జీవితం దుర్భరమైపోయి సొంత ఇల్లు కూడా నరకంలా అనిపిస్తుంది. తరువాత వ్యవహారం విడాకుల దాకా వెళ్ళిందంటే భార్యాభర్తల జీవితాలు పాడుబడటంతో పాటు పిల్లల భవిష్యత్తు కూడా నాశనమయిపోతుంది.

٢٧٦ ـ وعن عبدِ الله بن زَمْعَةَ رضي الله عنه، أنه سَمِعَ النَّبِيَّ ﷺ يَخْطُبُ، وَذَكَرَ النَّاقَةَ وَالَّذِي عَقَرَهَا، فقال رسولُ الله ﷺ: ﴿إِذِ انْبَعَثَ أَشْقَىٰهَا﴾ [الشمس: ١٢] انْبَعَثَ لَهَا رَجُلٌ عَزِيزٌ، عَارِمٌ مَنِيعٌ فِي

276. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జమ్ఆ కథనం: నేను దైవప్రవక్త (సల్లం) ప్రసంగిస్తుండగా విన్నాను. ఆయన (ముందుగా సాలిహ్ (అలైహి) గారి) ఒంటెను గురించి, దాని గిట్టలను నరికి వేసిన వ్యక్తి గురించి ప్రస్తావిస్తూ "ఇజిం

★ కాని గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) తహ్జీబుల్ అస్మావల్లుగాత్ అనే వేరొక గ్రంథంలో 'ఇవజ్' అని ప్రస్తావించారు. వాస్తవానికి ఇదే సరైనది, బహుళ ప్రచారం పొందినదీను.

رَهْطِهِ»، ثُمَّ ذَكَرَ النِّسَاءَ، فَوَعَظَ فِيهِنَّ، فَقَالَ: «يَعْمِدُ أَحَدُكُمْ فَيَجْلِدُ امْرَأَتَهُ جَلْدَ الْعَبْدِ، فَلَعَلَّهُ يُضَاجِعُهَا مِنْ آخِرِ يَوْمِهِ» ثُمَّ وَعَظَهُمْ فِي ضَحِكِهِمْ مِنَ الضَّرْطَةِ وقال: «لِمَ يَضْحَكُ أَحَدُكُمْ مِمَّا يَفْعَلُ؟» متفقٌ عليه.

బఅస అష్ఖాహ్' అన్న దైవ సూక్తిని పఠించారు. అంటే ఒంటెను చంపటానికి బలాఢ్యుడైన ఆకతాయి వ్యక్తి ఒకడు దిగ్గున లేచాడు. అతనికి తన జాతి వారి సహకారం ఉండింది అని అన్నారు. ఆ తరువాత స్త్రీలను గురించి ప్రస్తావిస్తూ "మీలో కొందరు తమ భార్యల్ని బానిసల్ని బాదినట్లు బాదుతున్నారు. కాని అదే రోజు రాత్రి మళ్ళీ ఆమె ప్రక్కనే పడుకుంటారు. (ఇది అమానుషమైన చర్య)" అని హితబోధ చేశారు. ఆ తరువాత ఆయన అపానవాయువు (శబ్దంతో) వెలువడి నప్పుడు నవ్వరాదని జనానికి బోధిస్తూ, "తానూ చేసే పనికి నవ్వడమెందుకు?" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

وَ«الْعَارِمُ» بالعين المهملةِ والراءِ: هُوَ الشِّرِّيرُ المُفْسِد، وقولُهُ: «انْبَعَثَ» أَيْ: قَامَ بِسُرْعَةٍ.

'ఆరిమ్' అంటే ఆకతాయి, తుంటరి వాడు. 'ఇంబఅస' అంటే దిగ్గున లేచాడని అర్థం.

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం, తదితర ప్రకరణల్లోనూ ఇంకా సహీహ్ ముస్లింలోని స్వర్గ సుఖాల ప్రకరణంలోనూ ఈ హదీసు ప్రస్తావించబడి ఉంది.)

ముఖ్యాంశాలు

తప్పనిసరి పరిస్థితుల్లో భర్త భార్యను స్వల్పంగా దండించటానికి ఇస్లాం అనుమతిస్తోంది. అది కూడా ఇతర ప్రయత్నాలన్నీ విఫలమైనప్పుడే! దివ్య ఖుర్ఆన్ ప్రకారం భార్య భర్తకు విధేయత చూపకపోతే ముందుగా ఆమెకు నచ్చజెప్పాలి. అప్పటికీ భర్త మాట వినకపోతే భర్త ఆమెను తన పడక నుండి వేరుచేయాలి. అర్థం చేసుకునే స్త్రీకయితే అదే పెద్ద చురక. కాని అప్పటికీ ఆమె అతని మాట వినకపోతే అప్పుడు తల, ముఖానికి తగలకుండా భర్త ఆమెను స్వల్పంగా దండించవచ్చు. అది కూడా ఆమె ఇలా చేస్తే దారికి వస్తుందన్న నమ్మకం ఉన్నప్పుడే చేయాలి. లేకపోతే దానిక్కూడా దూరంగా ఉండటం మంచిది. అంతేగాని ఒకేసారి ఆమెతో కటువుగా వ్యవహరించటం, గొడ్డును బాదినట్లు బాదటం చేయకూడదు. ఇస్లాం ఇలా చేయటాన్ని ఎన్నటికీ అనుమతించదు.

దైవప్రవక్త (స) ఈ హదీసులో బోధిస్తున్నది కూడా అదే. సంసార రథానికి భార్యాభర్తలిద్దరూ రెండు చక్రాల్లాంటివారు. ఆడదానికి మగవాడు అవసరమయినట్లే మగవాడికి కూడా ఆడది కావాలి. దాంపత్య జీవితంలో ఇద్దరికీ ప్రాముఖ్యం ఉంది. స్త్రీ లేనిదే పురుషుడికి రాత్రి గడవటం కష్టమైపోతుంది. అలాంటప్పుడు భార్యను బానిసరాలిగా చేసి వేధించటం న్యాయమేనా? ఆమె కూడా మనిషేనన్న సంగతిని భర్త గుర్తించాలి. ఆమె భావాలను గౌరవించాలి. చిన్న చిన్న విభేదాలొచ్చినప్పుడు భార్యాభర్తలిద్దరూ పంతాలకు పోకుండా సాధ్యమైనంతవరకు సర్దుబాటు చేసుకొని కలిసిమెలిసి ఉండటానికి ప్రయత్నించాలి.

ఈ హదీసులో చెప్పబడిన ఇంకో విషయం ఏమిటంటే, అపానవాయువు సహజంగా అందరికీ వెలువడేదే. తాను చేసే పని ఇతరులకు ఎదురైనప్పుడు దానికి నవ్వడమెందుకు? కనుక ఎవరికైనా శబ్దంతో అపానవాయువు వెలువడితే నలుగురిలో నవ్వి అతన్ని నవ్వులపాలు చేయటం ఎంతో అసభ్యకరమైన చేష్ట. ఇస్లాం దీనిని గర్హిస్తుంది.

٢٧٧ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لا يَفْرَكْ مُؤْمِنٌ مُؤْمِنَةً إنْ كَرِهَ مِنْهَا خُلُقاً رَضِيَ مِنْهَا آخَرَ» أَوْ قَالَ: «غَيْرَهُ» رواه مسلم. وقولُهُ: «يَفْرَكْ» هو بفتحِ الياءِ وإسكانِ الفاءِ وفتحِ الراءِ معناه: يُبْغِض، يقالُ: فَرِكَتِ المَرْأَةُ زَوْجَهَا، وَفَرِكَهَا زَوْجُهَا، بكسر الراءِ، يَفْرَكُهَا بفتحِها، أَيْ: أَبْغَضَهَا، والله أعلم.

277. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఏ విశ్వాసీ విశ్వాసురాలిని (భార్యను) అసహ్యించు కోరాదు. అతనికి ఆమెలో ఒక గుణం నచ్చక పోయినప్పటికీ అతనికి నచ్చిన మరో గుణం ఆమెలో ఉండవచ్చు. (ముస్లిం)

ఈ హదీసులో దైవప్రవక్త (స) "ఆఖర్" కు బదులు 'గైర' అనే పదాన్ని వాడి ఉంటారని ఒకానొక ఉల్లేఖకుని సందేహం. 'యఫ్రక్' అంటే (మనసులో) అక్కసును ఉంచుకోవటం. భార్య భర్తను అసహ్యించుకుందని చెప్పటానికి ఫరికతిల్ మర్అతు జౌజహా అనీ, భర్త అసహ్యించుకున్నాడని చెప్పటానికి ఫరికహా జౌజుహా అని అంటారు. అంటే ఆమెపట్ల వైరభావం కలిగి ఉన్నాడని అర్థం. (వల్లాహు ఆలమ్)

(సహీహ్ ముస్లింలోని స్తన్య సంబంధ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి మనిషిలో కొన్ని తప్పుల (లోపా)తో పాటు కొన్ని ఒప్పులు కూడా ఉంటాయి. కనుక సంసార జీవనంలో భర్తకు భార్యలో చిన్నా చితకా ఏవైనా అవగుణాలు కనిపిస్తే వాటికి ప్రాముఖ్యం ఇవ్వకుండా ఆమెలోని మంచిగుణాల వైపు దృష్టి సారించాలి. అదేవిధంగా భార్యకు భర్తలో ఏమైనా లోపాలు కనపడితే పెద్ద మనసుతో వాటిని మన్నించి అతని సుగుణాలకు ప్రాముఖ్యం ఇవ్వాలి. ఇలా భార్యాభర్తలిద్దరూ విశాలహృదయంతో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ మసలుకుంటే వారి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. ఇద్దరూ అన్యోన్యంగా కలిసిమెలిసి ఉంటారు.

٢٧٨ - وعن عَمْرِو بن الأَحْوَص الجُشَمِيِّ رضي الله عنه أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ في حَجَّةِ الوَدَاعِ يَقُولُ بَعْدَ أَنْ حَمِدَ اللهَ تعالى، وَأَثْنَى عَلَيْهِ وذَكَّرَ وَوَعَظَ، ثُمَّ قال: «أَلا وَاسْتَوْصُوا بالنِّسَاءِ خَيْراً، فَإِنَّمَا هُنَّ عَوَانٍ عِنْدَكُمْ لَيْسَ تَمْلِكُونَ مِنْهُنَّ شَيْئاً غَيْرَ ذٰلِكَ إِلَّا أَنْ يَأْتِينَ بِفَاحِشَةٍ مُبَيِّنَةٍ، فَإِنْ فَعَلْنَ فَاهْجُرُوهُنَّ فِي المَضَاجِعِ، وَاضْرِبُوهُنَّ ضَرْباً غَيْرَ مُبَرِّحٍ، فَإِنْ أَطَعْنَكُمْ فَلا تَبْغُوا عَلَيْهِنَّ سَبِيلاً؛ أَلا إِنَّ لَكُمْ عَلَى نِسَائِكُمْ حَقّاً، وَلِنِسَائِكُمْ عَلَيْكُمْ حَقّاً؛ فَحَقُّكُمْ عَلَيْهِنَّ أَنْ لا يُوطِئْنَ فُرُشَكُمْ مَنْ تَكْرَهُونَ، وَلا يَأْذَنَّ فِي بُيُوتِكُمْ لِمَنْ تَكْرَهُونَ، أَلا وَحَقُّهُنَّ عَلَيْكُمْ أَنْ تُحْسِنُوا إِلَيْهِنَّ فِي كِسْوَتِهِنَّ وَطَعَامِهِنَّ» رواه الترمذي وقال: حديث حسن صحيح. قوله ﷺ: «عَوَانٍ» أَيْ: أَسِيرَاتٌ جَمْعُ عَانِيَةٍ، بِالْعَيْنِ المُهْمَلَةِ، وَهِيَ الأَسِيرَةُ، وَالعَانِي: الأَسِيرُ. شَبَّهَ رسولُ الله ﷺ المَرْأَةَ فِي

278. హజ్రత్ అమ్ర్ బిన్ అహ్వస్ జుషమీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) అంతిమ హజ్ సందర్భంగా ఉపన్యసిస్తూ ముందుగా దైవాన్ని స్తుతించారు. ప్రజలకు హితబోధ చేశారు. (ఇస్లాం బోధనలు) గుర్తు చేశారు. ఆ తరువాత ఇలా అన్నారు : "వినండి, భార్యల పట్ల మంచిగా మెలగండి. వారు మీ దగ్గర బందీలుగా ఉన్నారు. మీరు వారితో సంభోగించవచ్చు. వారు తమ శీలాన్ని కాపాడుకుంటూ మీ సంపదను కాపాడుతూ ఉంటారు. అంతేగాని దానికి మించి మీకు వారిపై ఎలాంటి అధికారం లేదు. అయితే వారు బహిరంగంగా నీతి బాహ్యతకు పాల్పడితే (అప్పుడు మీరు వారిని దండించవచ్చు.) ఒకవేళ వారు (అలాంటి తప్పేదయినా చేస్తే) మీరు వారిని పడకల నుండి వేరుగా ఉంచండి. (అప్పటికీ తప్పు మానుకోకపోతే) వారిని

دُخُولِهَا تَحْتَ حُكْمِ الزَّوْجِ بِالأَسِيرِ وَ«الضَّرْبُ الْمُبَرِّحُ»: هُوَ الشَّاقُّ الشَّدِيدُ. وَقوله ﷺ: «فَلا تَبْغُوا عَلَيْهِنَّ سَبِيلاً» أَيْ: لا تَطْلُبُوا طَرِيقاً تَحْتَجُّونَ بِهِ عَلَيْهِنَّ وَتُؤْذُونَهُنَّ بِهِ، والله أعلم.

హింసించకుండా కొట్టండి. వారు గనక మీకు విధేయత చూపితే ఇక (మీరు దురుద్దేశ్యంతో వారిని వదిలించుకునే) మార్గాలు అన్వేషించకండి. జాగ్రత్త! మీకు మీ భార్యలపై హక్కులు ఉన్నట్లే, మీ భార్యలకు కూడా మీపై హక్కులున్నాయి. వారిపై మీకున్న హక్కు ఏమిటంటే, వారు మీ పడకలను మీకిష్టం లేనివారిచే తొక్కినీయకూడదు. మీకిష్టం లేని వారిని ఇంట్లోకి రావటానికి అనుమతించకూడదు.

ఇక వారికి మీపై ఉన్న హక్కు ఏమిటో వినండి! మీరు వారికి (వీలైనంతవరకు) మంచి అన్న వస్త్రాలను సమకూర్చాలి.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)

'అవానిన్' ఆనియతున్‌కు బహువచనం. అంటే బందీలు. 'ఆని' అనేది పులింగం. తన భర్త వద్ద ఉండే స్త్రీని దైవప్రవక్త (స) ఖైదీతో పోల్చిచెప్పారు. 'జర్బెముబర్రహ్' అంటే నొప్పి కలిగేలా కొట్టడం. 'వారి కోసం మార్గాలు అన్వేషించకండి' అంటే వారికి పైచేయి అయి వారిని హింసించటానికి ప్రయత్నాలు చేయకండి అని అర్థం. (లేదా విడాకులు ఇవ్వడానికి సాకులు వెతకటమనే భావం కావచ్చు.)

(జామె తిర్మిజీ నికాహ్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో కూడా ప్రయత్నాలన్నీ విఫలమైపోయినప్పుడు స్త్రీని దైవప్రవక్త (స) చెప్పినట్లు స్వల్పంగా మాత్రమే దండించాలని చెప్పబడింది. కొట్టడం వల్ల ఆమెలో మొండితనం మరింత పెరుగుతుందనే భయముంటే అసలు కొట్టకుండా ఉండటమే మంచిది.

2. భర్త బయటికి వెళ్ళినప్పుడు భార్య తన శీలంతోపాటు, భర్త సొమ్మును, సంపదను కనిపెట్టుకొని ఉండాలి. భర్తకు యిష్టంలేని వారిని - వారు అతని సన్నిహితులు, సమీప బంధువులైనా సరే - ఇంట్లో అడుగుపెట్ట నివ్వకూడదు.

3. భార్యకు మంచి ఆహారాన్ని, దుస్తుల్ని, నిత్యావసరాలను సమకూర్చటం భర్త కనీస బాధ్యత అనిపించుకుంటుంది.

٢٧٩ ـ وعن مُعَاوِيَةَ بنِ حَيْدَةَ رضي الله عنه قال: قلتُ: يا رسولَ الله! ما حَقُّ زَوْجَةِ أَحَدِنَا عَلَيْهِ؟ قال: «أَنْ تُطْعِمَهَا إِذَا طَعِمْتَ، وَتَكْسُوَهَا إِذَا اكْتَسَيْتَ ولا تَضْرِبِ الْوَجْهَ، وَلا تُقَبِّحْ، وَلا تَهْجُرْ إِلَّا في الْبَيْتِ» حديثٌ حسنٌ رواه أبو داودَ وقال: معنى «لا تُقَبِّحْ» أَيْ: لا تَقُلْ: قَبَّحَكِ الله.

279. హజ్రత్ ముఆవియా బిన్ హైదా (రజి) కథనం : నేను దైవప్రవక్త (సల్లం) ను, "మా భార్యలకు సంబంధించి మాపై ఉన్న బాధ్యతలేమిటి?" అని అడగ్గా, "నువ్వు అన్నం తిన్నప్పుడు ఆమెకు కూడా తినిపించు. నువ్వు బట్టలు తొడుక్కోవాలనుకున్నప్పుడు ఆమెకు కూడా తొడిగించు. ముఖం మీద మాత్రం కొట్టకు. (అదేపనిగా) ఆమె లోపాలు ఎంచకు.(సంస్కరణ నిమిత్తం) ఆమెను వేరుగా ఉంచాలనుకుంటే ఇంట్లోనే (వేరుగా) ఉంచు" అని ఆయన అన్నారు. (ఈ హదీసు హసన్ కోవకు చెందినది. దీనిని అబూదావూద్ వెలికితీశారు.) ఇంకా 'లా తుఖబ్బిహ్' అనే పదానికి భర్త భార్యను 'దేవుడు నిన్ను అందవికారిగా చేయాలని' శపించ కూడదనే అర్థం చెప్పారు.

(సునన్ అబూదావూద్‌లోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

భర్త మాట వినని స్త్రీకి బుద్ధి చెప్పే ఉద్దేశ్యంతో ఆమెను వేరుపరచాల్సిన పరిస్థితి ఎదురయినప్పుడు ఆమెను ఇంట్లోనే ఉంచి, ఆమెతో కలవకుండా ఉండాలి. అంతేగాని ఇంటినుండి గెంటేయకూడదు. స్త్రీని ఇంట్లో వేరుపరచి ఉంచినప్పటికీ, ఆమెతో మాట్లాడకుండా ఉండటం మంచిది కాదని, దానివల్ల భార్యాభర్తల యెడబాటు మరింత పెరిగిపోయే అవకాశ ముందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. అయితే అంతగా అవసరమనుకుంటే భార్యను ఇంటిబయట కూడా వేరుగా ఉంచవచ్చు. అంతేగాని నోటికొచ్చినట్లు తిట్టడం, రోజూ కొడుతూ ఉండటం, విడాకులిస్తానని, ఇంటి నుండి బయటికి గెంటేస్తానని బెదిరించటం, నిత్యావసరాలు సమకూర్చకపోవటం, అనుచితంగా అసభ్యకరంగా ప్రవర్తించటం, చిత్రహింసలు పెట్టడం, ముఖంపై కొట్టడం లాంటివి చేయకూడదు. చీటికీమాటికి భార్యను కసురుకోవటం, పిల్లల ముందు, బంధువుల ముందు అవమానపరచటం ఇవన్నీ అనాగరిక చేష్టలు. గృహిణి గృహరాణి లాంటిది. కనుక భర్త ఆమెకు తగిన గౌరవం ఇవ్వాలి. ఒకవేళ స్త్రీ హద్దుమీరి ప్రవర్తిస్తే అప్పుడు ఖుర్‌ఆన్, హదీసుల వెలుగులో సమస్యను పరిష్కరించాలే తప్ప ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించరాదు. లేకపోతే ఇహపరాల్లోనూ భర్త నష్టానికి గురికావలసి వస్తుంది.

٢٨٠ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «أَكْمَلُ المُؤْمِنِينَ إِيْمَاناً أَحْسَنُهُمْ خُلُقاً، وَخِيَارُكُمْ خِيَارُكُمْ لِنِسَائِهِمْ» رواه التِّرمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

280. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : ఉత్తమ నడవడిక గల వారే పరిపూర్ణ విశ్వాసులు. మీలో తమ భార్యల పట్ల మంచిగా మెలిగేవారే అందరికన్నా శ్రేష్ఠులు." (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(జామె తిర్మిజీలోని నికాహ్ ప్రకరణం)

٢٨١ ـ وعن إياسِ بنِ عبدِ اللهِ بنِ ـي ذُبـابٍ رضـي الله عنـه قـال: قـال سولُ الله ﷺ: «لا تَضْرِبُوا إِمَاءَ اللهِ» فَجَاءَ نَمَرُ رضي الله عنه إلى رسولِ الله ﷺ، قَـالَ: ذَئِـرْنَ النِّسَـاءُ عَلَـى أَزْوَاجِهِـنَّ، نَرَخَّـصَ فـي ضَـرْبِهِـنَّ، فَـأَطَـافَ بِـآلِ

281. హజ్రత్ ఇయాస్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబూ జుబాబ్ (రజి) కథనం : దైవ ప్రవక్త (స) "దేవుని దాసీలను (అంటే స్త్రీలను) కొట్టకండని (ప్రజలకు) హితబోధ చేశారు. ఆయన ఈ హితోప దేశం చేసిన కొంతకాలానికి ఉమర్ (రజి) ఆయన దగ్గరికి వచ్చి "స్త్రీలు

رسولِ اللهِ ﷺ نِسَاءٌ كَثِيرٌ يَشْكُونَ أَزْوَاجَهُنَّ، فقال رسولُ اللهِ ﷺ: «لَقَدْ أَطَافَ بِآلِ بَيْتِ مُحَمَّدٍ نِسَاءٌ كَثِيرٌ يَشْكُونَ أَزْوَاجَهُنَّ لَيْسَ أُولٰئِكَ بِخِيَارِكُمْ» رواه أبو داود بإسنادٍ صحيح.

తమ భర్తలకు ఎదురుతిరుగుతున్నారని ఫిర్యాదు చేశారు. అప్పుడు దైవప్రవక్త (స) (అవసరమైతే) భార్యల్ని కొట్టేందుకు అనుమతి ఇచ్చారు. (ఆ తరువాత కొంత కాలానికి) ఎంతోమంది స్త్రీలు దైవప్రవక్త (స) సతీమణుల దగ్గరికి వచ్చి తమ భర్తలు తమల్ని కొడుతున్నారని ఫిర్యాదులు చేయసాగారు. ఆ సమయంలో దైవప్రవక్త (స) ప్రజలతో, "చాలా మంది స్త్రీలు ముహమ్మద్ ఇంటిదగ్గర గుమిగూడి తమ భర్తల గురించి ఫిర్యాదు చేస్తున్నారు. మీలో తమ భార్యల్ని వేధించేవారు మంచివారు కారు జాగ్రత్త!" అని అన్నారు.

(దీనిని అబూదావూద్ దృఢమైన ఆధారంతో వెలికితీశారు.)

قوله: «ذَئِرْنَ» هُوَ بِذَالٍ مُعْجَمَةٍ مَفْتُوحَةٍ ثُمَّ هَمْزَةٍ مَكْسُورَةٍ ثُمَّ رَاءٍ سَاكِنَةٍ ثُمَّ نُونٍ، أَيْ: اجْتَرَأْنَ، قوله: «أَطَافَ» أَيْ: أَحَاطَ.

'జయిర్‌న' అంటే 'ఎదురు తిరగటం' అని అర్థం. 'అతాఫ' అంటే చుట్టు ముట్టడం అని అర్థం.

(సునన్ అబూదావూద్‌లోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చీటికిమాటికి భార్యల్ని కొట్టి హింసించటం నైతిక అధోగతికి తార్కాణమని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. కనుక భర్తలు తమ భార్యల పట్ల ఉత్తమ రీతిలో వ్యవహరించాలి. అందుకు దైవప్రవక్త (స) జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఏనాడూ ఏ భార్యనూ కొట్టలేదు. ఆఖరికి సేవకురాలిని కూడా కొట్టలేదు. అయితే ధర్మపోరాటంలో మాత్రం ఆయన దైవధిక్కారుల్ని తన చేతులతో శిక్షించారు. అలాగే దేవుని నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించిన వారిని కూడా ఆయన దండించారు. (సునన్ నసాయి)

٢٨٢ ـ وعن عبدِ الله بنِ عمرِو بنِ العاص رضي الله عنهما، أَن رسولَ الله ﷺ قال: «الدُّنْيَا مَتَاعٌ، وَخَيْرُ مَتَاعِهَا المَرْأَةُ الصَّالِحَةُ» رواه مسلم.

282. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "ప్రపంచ మంతా సామగ్రియే. అందులో సదాచార సంపన్నురాలైన భార్య అత్యుత్తమ సామగ్రి (లాంటిది). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్తన్యసంబంధ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అబూదావూద్ మరియు నసాయిలలోని వేరొక హదీసులో సదాచార సంపన్నురాలైన భార్య ఈ లక్షణాలను కలిగి ఉంటుందని చెప్పబడింది: భర్త తన వంక చూసినప్పుడు అతన్ని పులకింపజేస్తుంది. భర్త ఆజ్ఞల్ని శిరసావహిస్తుంది. అతను ఇంట్లో లేనప్పుడు తన శీలాన్ని, అతని సొమ్మును కాపాడుతూ ఉంటుంది. కనుక మనిషి ఇహపరాల సాఫల్యం కావాలనుకుంటే, ధర్మపరాయణురాలైన స్త్రీనే వివాహమాడాలి. స్త్రీని ఎంపిక చేసేటప్పుడు ఆమె అందచందాలు, సిరిసంపదలు, వంశప్రతిష్ఠలకన్నా ధర్మానికే ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. అలాంటి స్త్రీ ఇహలోకంలో ఉత్తమ గృహిణిగా భర్తకు సహకరించటంతోపాటు అతని పరలోక సాఫల్యానికి కూడా తోడ్పడుతుంది.

35వ అధ్యాయం

٣٥ ـ بَابُ حَقِّ الزَّوْجِ عَلَى الْمَرْأَةِ

భర్త హక్కులు

قال الله تعالى: ﴿ٱلرِّجَالُ قَوَّٰمُونَ عَلَى ٱلنِّسَآءِ بِمَا فَضَّلَ ٱللَّهُ بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ وَبِمَآ أَنفَقُوا۟ مِنْ أَمْوَٰلِهِمْ ۚ فَٱلصَّٰلِحَٰتُ قَٰنِتَٰتٌ حَٰفِظَٰتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ ٱللَّهُ﴾ [النساء: ٣٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"అల్లాహ్ స్త్రీ పురుషుల్లో ఒకరికి మరొకరిపై అధిక్యతను ప్రసాదించినందువల్ల, ఇంకా పురుషులు తమ సంపదను స్త్రీల కొరకు ఖర్చు చేస్తున్నందువల్ల పురుషులు స్త్రీలకు అధికారులు. కనుక సుగుణవతులైన స్త్రీలు విధేయత కలిగి ఉంటారు. పురుషులు లేనప్పుడు అల్లాహ్ రక్షణలో ఉంటూ వారి (భర్తల) హక్కులను కాపాడతారు.

(అన్ నిసా : 35)

وأَمَّا الأَحَادِيثُ فَمِنْهَا حَدِيثُ عَمْرِو بنِ الأَحْوَصِ السَّابق في الْبَاب قَبْلَهُ.

ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చిన అమ్ర్ బిన్ అహ్వస్ (రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

٢٨٣ ـ وعن أَبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِذَا دَعَا الرَّجُلُ امْرَأَتَهُ إِلَى فِرَاشِهِ فَلَمْ تَأْتِهِ فَبَاتَ غَضْبَانَ عَلَيْهَا لَعَنَتْهَا المَلائِكَةُ حَتَّى تُصْبِحَ» متفقٌ عليه. وفي روايةٍ لهما: «إِذا بَاتَتِ المَرْأَةُ هَاجِرَةً فِرَاشَ زَوْجِهَا لَعَنَتْهَا

283. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : భర్త తన భార్యను పడక మీదికి పిలిచినప్పుడు ఆమె (అకారణంగా) రాకపోతే, దానికిగాను భర్త ఆమెమీద అసంతృప్తితో ఉంటే తెల్లారే దాకా దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు. (బుఖారీ - ముస్లిం)

ఉభయులూ (బుఖారీ, ముస్లింలు) చేసిన వేరొక ఉల్లేఖనంలో "స్త్రీ తన భర్త (మీద కోపంతో) పడకనుంచి వేరయి

المَلائِكَةُ حَتَّى تُصْبِحَ». وفي رواية قال رسولُ الله ﷺ: «وَالَّذي نَفْسي بِيَدِهِ! مَا مِنْ رَجُلٍ يَدْعُو امْرَأَتَهُ إِلَى فِرَاشِهِ فَتَأْبَى عَلَيْهِ إِلَّا كَانَ الَّذي فِي السَّمَاءِ سَاخِطاً عَلَيْهَا حَتَّى يَرْضَى عَنْهَا».

రాత్రి గడిపితే, తెల్లారేవరకూ (అంటే ఆమె తిరిగి అతని దగ్గరికి రానంత వరకు) దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు" అని ఉంది.

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : నా ప్రాణాన్ని తన గుప్పెట్లో వుంచుకున్న వాని (ప్రభువు) సాక్షిగా చెబుతున్నాను! ఏ మగాడైనా తన భార్యను పడకమీదికి పిలిచినప్పుడు ఆమె నిరాకరిస్తే, తిరిగి భర్త ఆమె పట్ల ప్రసన్నుడు కానంతవరకూ నింగినున్న వాడు (అల్లాహ్) ఆ స్త్రీ పట్ల అప్రసన్నుడై ఉంటాడు.

(బుఖారీ - ముస్లింలలోని నికాహ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

స్త్రీకి తన భర్త ఆజ్ఞల్ని శిరసావహించటం విధి. కనుక తగిన కారణమేదీ లేకుండా భర్త ఆజ్ఞల్ని పాలించకపోతే ఆమె దైవాగ్రహానికి పాత్రురాలవుతుంది. భర్త తిరిగి ఆమె పట్ల ప్రసన్నుడు కానంతవరకూ దేవుడు కూడా ఆమె పట్ల ప్రసన్నుడు కాడు. తిరిగి తన భర్త దగ్గరికి వెళ్ళి క్షమాపణలు చెప్పుకోనంతవరకూ దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు. తమ మంకుతనం, మొండివైఖరితో భర్తల్ని సతాయించే స్త్రీలకు ఈ హదీసు కనువిప్పు కావాలి.

ఈ హదీసు ద్వారా దేవుడు ఆకాశాల్లో ఉన్నాడని తెలుస్తోంది. కాని కొందరు దేవుడు సర్వాంతర్యామి, ప్రతిచోటా ఉన్నాడు అని అంటుంటారు. నిజమే! విశ్వంలో దేవుడు లేని చోటంటూ లేదు. అయితే ఆయన తన అస్తిత్వపరంగా అన్నిచోట్లా ఉన్నాడా? అంటే కాదు, అస్తిత్వపరంగా ఆయన సప్తాకాశాలపైనే ఉన్నాడు. జ్ఞానపరంగా, అధికారపరంగా మాత్రం ఆయన విశ్వమంతా వ్యాపించి ఉన్నాడు. సృష్టిలోని ప్రతి వస్తువుపై ఆయనకు తిరుగులేని అధికారముంది. విశ్వంలోని అణువణువునూ ఆయన జ్ఞానం పెనవేసుకుని ఉంది. సర్వాంతర్యామి అంటే అసలు అర్థం ఇది!

٢٨٤ ـ وعن أَبي هريرة رضي الله عنه أَيضاً أَن رسولَ اللهِ ﷺ قال: «لا يَحِلُّ

284. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : భర్త (ఇంట్లో) ఉన్న

لِامْرَأَةٍ أَنْ تَصُومَ وَزَوْجُهَا شَاهِدٌ إِلَّا بِإِذْنِهِ، وَلا تَأْذَنَ فِي بَيْتِهِ إِلَّا بِإِذْنِهِ» متفقٌ عليه وهذا لفظ البخاري.

ప్పుడు అతని అనుమతి లేనిదే భార్య (నఫిల్) ఉపవాసాలు పాటించ రాదు. అలాగే, భర్త అంగీకారం లేకుండా ఆమె ఇతరులెవరినీ ఇంట్లో రావటానికి అనుమతించరాదు. (బుఖారీ- ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీవి)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా బోధపడుతున్న ఒక ముఖ్య విషయం ఏమిటంటే, నఫిల్ (స్వచ్ఛంద) ఆరాధనవల్ల తోటి మనిషి హక్కుకు భంగం వాటిల్లే ప్రమాదముంటే అప్పుడు నఫిల్ ఆరాధనకన్నా మనిషి హక్కుకే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి. అంటే నఫిల్ ఆరాధనను వదలిపెట్టి తోటి మానవుని హక్కుని రక్షించాలి.

٢٨٥ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «كُلُّكُمْ رَاعٍ، وَكُلُّكُمْ مَسْؤولٌ عَنْ رَعِيَّتِهِ، وَالأَمِيرُ رَاعٍ، وَالرَّجُلُ رَاعٍ عَلَى أَهْلِ بَيْتِهِ؛ وَالمَرْأَةُ رَاعِيَةٌ عَلَى بَيْتِ زَوْجِهَا وَوَلَدِهِ، فَكُلُّكُمْ رَاعٍ، وَكُلُّكُمْ مَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ» متفقٌ عليه.

285. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : మీలో ప్రతివాడూ బాధ్యతగల వ్యక్తే. మిమ్మల్నందరినీ తమ తమ బాధ్యతల నిర్వహణ గురించి (దేవుని సన్నిధిలో) ప్రశ్నించటం జరుగుతుంది. పాలకుడు (ప్రజా సంక్షేమానికి) బాధ్యుడు. మనిషి తన ఇంటివారి (సంరక్షణకు) బాధ్యుడు. అలాగే స్త్రీ (కూడా) తన భర్త ఇంటికి, అతని పిల్లల (ఆలనాపాలన)కు బాధ్యురాలు. కనుక మీలో ప్రతి ఒక్కరూ బాధ్యతల గల మనిషే. మిమ్మల్నందరినీ తమ తమ బాధ్యతల గురించి ప్రశ్నించటం జరుగుతుంది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలయినా, పాలకులయినా భర్త అయినా, భార్యఅయినా - సమాజంలోని ప్రతి

ఒక్కరూ తమ తమ కార్యరంగాలకు బాధ్యులని ఈ హదీసు చెబుతోంది. కనుక ప్రతివ్యక్తీ తన విధుల్ని, బాధ్యతల్ని సజావుగా నిర్వర్తించాలి. తన అధీనంలో ఉన్న వారి హక్కుల్ని నెరవేర్చాలి. ఈ బాధ్యతా నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యానికి పాల్పడినా పరలోకంలో దేవునికి జవాబు చెప్పుకోవలసి ఉంటుంది.

٢٨٦ ـ وعن أَبي عَلِيٍّ طلق بن عليٍّ رضي الله عنه، أَنَّ رسولَ اللهِ ﷺ قال: «إِذَا دَعَا الرَّجُلُ زَوْجَتَهُ لِحَاجَتِهِ فَلْتَأْتِهِ وَإِنْ كَانَتْ عَلَى التَّنُّورِ» رواه الترمذي والنسائي وقال الترمذي: حديث حسن صحيح.

286. హజ్రత్ అబూ అలీ తలఖ్ బిన్ అలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స), "భర్త తన అవసరం నిమిత్తం భార్యను పిలిస్తే ఆ సమయంలో ఆమె పొయ్యి దగ్గర వంట చేసుకుంటున్నా కూడా వెంటనే అతని దగ్గరికి వచ్చేయాలి" అని చెప్పారు. దీనిని తిర్మిజీ మరియు నసాయి వెలికితీశారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్' గా పేర్కొన్నారు.

(సునన్ తిర్మిజీలోని స్తన్య సంబంధ అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇందులో భార్య తన భర్త ఆజ్ఞల్ని శిరసావహించాలని నొక్కి వక్కాణించటం జరిగింది. షరీఅత్‌లో భర్తలకు గొప్ప స్థానమున్న నంగతి నిజమే కాని స్త్రీలు తమ భర్తలను గౌరవించినట్లుగానే భర్తలు కూడా తమ భార్యల హక్కుల్ని తప్పకుండా గుర్తించాలి. షరీఅత్ స్త్రీలకు కూడా హక్కుల్ని ప్రసాదించిందన్న విషయాన్ని మరువరాదు.

٢٨٧ ـ وعن أَبي هريرة رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لَوْ كُنْتُ آمِراً أَحَداً أَنْ يَسْجُدَ لأَحَدٍ لأَمَرْتُ المَرْأَةَ أَنْ تَسْجُدَ لِزَوْجِهَا» رواه الترمذي وقال: حديث حسن صحيح.

287. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "నేనెవరికైనా ఇతరులకు సజ్దా (పాదాభివందనం) చేయమని ఆజ్ఞాపించే టట్లయితే తన భర్త ముందు సజ్దా చేయమని స్త్రీకి ఆదేశించి ఉండేవాణ్ణి" అని అన్నారు. తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు.

(సునన్ తిర్మిజీలోని స్తన్య సంబంధ అధ్యాయం)

ముఖ్యాంశాలు

'సజ్దా' 'చేయమని ఆదేశించి ఉండేవాణ్ణి' అంటే ఎవరికీ ఆ అనుమతి ఇవ్వలేదనే కదా అర్థం. ఎందుకు ఇవ్వలేదంటే కారణం అందరికీ తెలిసిందే. మానవుడు ఒక్క దేవుడి ముందు తప్ప మరెవరి ముందూ సాష్టాంగపడకూడదు. సజ్దా (సాష్టాంగపడటం) అనేది దాస్యానికి ప్రతీక. మనిషి దైవానికి తప్ప మరెవరికీ దాసుడు కాజాలడు. అలాంటప్పుడు సామాన్య మానవుల ముందు, చెట్టు పుట్టలు, రాళ్ళు రప్పల ముందు సృష్టిశ్రేష్ఠుడైన మనిషి తలవంచటం ఎంతవరకు సమంజసం!

ఏది ఏమైనా ఈ హదీసు ద్వారా దాంపత్య జీవితంలో భర్తకు ఎంతటి గౌరవప్రదమైన స్థానముందో తెలుస్తోంది. అయితే భర్తలు భార్యల హక్కుల్ని గుర్తించినప్పుడే తమకా గౌరవం లభిస్తుందన్న సంగతిని గ్రహించాలి.

٢٨٨ ـ وعن أُمِّ سَلَمَةَ رضي الله عنها قالت: قال رسولُ الله ﷺ: «أَيُّمَا امْرَأَةٍ مَاتَتْ، وَزَوْجُهَا عَنْهَا رَاضٍ دَخَلَتِ الجَنَّةَ» رواه الترمذي وقال: حديث حسن.

288. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (స), "భర్త తన పట్ల ప్రసన్నుడిగా ఉన్న స్థితిలో మరణించే స్త్రీ స్వర్గానికి వెళుతుంద"ని చెప్పారు.
(తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్‌గా పేర్కొన్నారు)

(సునన్ తిర్మిజీలోని స్తన్య సంబంధ అధ్యాయం)

ముఖ్యాంశాలు

ధర్మాదేశాల్ని, ధర్మవిధుల్ని పాటిస్తూ మరోవైపు భర్తను కూడా సంతోషపెట్టే స్త్రీలకే ఆ భాగ్యం లభిస్తుంది. దేవుడు వారి చిన్న చిన్న పాపాలను మన్నించి ప్రారంభంలోనే వారిని స్వర్గానికి పంపుతాడు. సమాజంలో వక్రబుద్ధిగల గయ్యాళులు, ఘటికురాళ్ళతోపాటు సౌశీల్యవతులు, సదాచార సంపన్నులైన స్త్రీలూ ఉంటారు. అలాంటి సత్ప్రవర్తనగల మహిళలకే ఈ హదీసులోని శుభవార్త.

٢٨٩ ـ وعن مُعاذِ بنِ جبلٍ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «لا تُؤْذِي امْرَأَةٌ زَوْجَهَا فِي الدُّنْيَا إِلَّا قَالَتْ زَوْجَتُهُ مِنَ الحُورِ الْعِينِ: لا تُؤْذِيهِ قَاتَلَكِ الله! فَإِنَّما هُوَ عِنْدَكِ دَخِيلٌ يُوشِكُ أَنْ يُفَارِقَكِ إِلَيْنَا» رواه الترمذيُّ وقال: حديث حسن.

289. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : స్త్రీ తన భర్తకు బాధ కలిగించినప్పుడు (స్వర్గంలోని) అప్సరసల్లో అతనికి కాబోయే భార్య (ఇహలోకపు సవతి మీద మండి పడుతూ) "ఆయన్ని బాధపెట్టకు.

దేవుడు నిన్ను నాశనం చేస్తాడు. ఆయన నీ దగ్గర (కొన్నాళ్ళపాటు) అతిథిగా ఉన్నారంతే; త్వరలోనే ఆయన నిన్ను విడిచిపెట్టి నా దగ్గరికి రాబోతున్నారు" అని అంటుంది.

తిర్మిజీ దీనిని వెలికితీసి 'హసన్'గా పేర్కొన్నారు.

(సునన్ తిర్మిజీలోని స్తన్యసంబంధ అధ్యాయం, ఇబ్నె మాజాలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లామీయ షరీఅత్ స్త్రీల పట్ల ఉత్తమంగా మెలగాలని పురుషులను ఆజ్ఞాపించినట్లుగానే తమ భర్తల పట్ల అనుచితంగా, అసభ్యకరంగా ప్రవర్తించరాదని స్త్రీలను కూడా ఆదేశిస్తోంది. భర్తలతో కరకుగా మాట్లాడటం, వారి పట్ల దురుసుగా ప్రవర్తించటం, వారి స్తోమతకు మించి కోరికలు కోరటం ఇవన్నీ భర్తలను బాధపెట్టే చేష్టలుగానే పరిగణించబడతాయి. కాని నేడు సమాజంలోని చాలా మంది స్త్రీలలో ఈ అనుచిత వైఖరి రోజురోజుకీ పెరిగిపోతోంది. భర్తల పట్ల గౌరవం సన్నగిల్లుతోంది. ఇది విపరీతమే. భార్యాభర్తలిద్దరూ ఒండొకరి హక్కుల్ని గుర్తించి, పరస్పరం స్నేహ, సుహృద్భావాలతో కలిసిమెలసి ఉండాలి.

٢٩٠ ـ وعن أسامة بن زيد رضي الله عنهما عن النَّبِيِّ ﷺ قال: «مَا تَرَكْتُ بَعْدِي فِتْنَةً هِيَ أَضَرُّ عَلَى الرِّجَالِ مِنَ النِّسَاءِ» متفقٌ عليه.

290. హజ్రత్ ఉసామా బిన్ జైద్ కథనం ప్రకారం దైవప్రవక్త (స) "నా తదనంతరం పురుషులపాలిట స్త్రీలకన్నా దారుణమైన ఉపద్రవం మరొకటి లేదు" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) స్త్రీ ఉనికి ఉపద్రవాలకు మూలమని చెప్పారు. చెడు నడతగల స్త్రీలవల్ల ఉపద్రవాలు మొదలవుతాయన్న విషయంలో సందేహం లేదు. సమాజంలోని అనేక చెడుల్లో ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా స్త్రీ ప్రమేయం ఎంతో కొంత తప్పకుండా ఉంటుంది. సాధారణంగా భార్యల గొంతెమ్మ కోర్కెలను తీర్చటం కోసమే భర్తలు

అక్రమార్జనకు పాల్పడుతుంటారు. అలాంటి స్త్రీలే గనక నిరాడంబరత్వాన్ని అలవరచుకుంటే, వారి భర్తలకు డబ్బుకోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం ఉండదు. వివాహ వేడుకల సందర్భాల్లో కూడా స్త్రీలే ఎక్కువగా ఆచారాలు, సంప్రదాయాల పేరిట తమ భర్తలతో ఎన్నో ధర్మవిరుద్ధమైన పనులు చేయిస్తారు. దుబారాగా డబ్బు ఖర్చు చేయిస్తుంటారు. నేడు వివాహాలు కష్టతరమై పోతున్నాయంటే దానికి స్త్రీలే కారణం. సాధారణంగా పురుషులకన్నా స్త్రీలే ఎక్కువగా పురాతన ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తారు. కనుక వైవాహిక వ్యవస్థ బాగుపడాలంటే ముందుగా స్త్రీల ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి.

36వ అధ్యాయం

٣٦ ـ بَابُ النَّفَقَةِ عَلَى العِيَالِ

ఆలుబిడ్డలపై ఖర్చు చేయడం

قال الله تعالى: ﴿وَعَلَى ٱلْمَوْلُودِ لَهُۥ رِزْقُهُنَّ وَكِسْوَتُهُنَّ بِٱلْمَعْرُوفِ﴾ [البقرة: ٢٣٣]، وقال تعالى: ﴿لِيُنفِقْ ذُو سَعَةٍ مِّن سَعَتِهِۦ وَمَن قُدِرَ عَلَيْهِ رِزْقُهُۥ فَلْيُنفِقْ مِمَّآ ءَاتَىٰهُ ٱللَّهُ لَا يُكَلِّفُ ٱللَّهُ نَفْسًا إِلَّا مَآ ءَاتَىٰهَا﴾ [الطلاق: ٧]، وقال تعالى: ﴿وَمَآ أَنفَقْتُم مِّن شَىْءٍ فَهُوَ يُخْلِفُهُۥ﴾ [سبأ: ٣٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"పిల్లల తండ్రి వారి తల్లులను తగురీతిలో భోజన వస్త్రాలను సమకూర్చి పోషించవలసి ఉంటుంది." (అల్ బఖర : 233)

మరోచోట ఇలా సెలవిచ్చాడు :

"సంపన్నుడైన వ్యక్తి తన ఆర్థిక స్తోమతను బట్టి ఖర్చు పెట్టాలి. తక్కువ ఉపాధి ఇవ్వబడిన వ్యక్తి, అల్లాహ్ తనకు ఇచ్చిన ధనం నుంచే ఖర్చుపెట్టాలి. అల్లాహ్ తాను ప్రసాదించిన దానికి మించి ఎవరిపైనా భారం మోపడు." (అత్ తలాఖ్ : 7)

ఇంకొకచోట ఇలా అన్నాడు :

"మీరు దేనిని ఖర్చు చేసినప్పటికీ దాని స్థానంలో ఆయనే మీకు మరింత ఇస్తాడు." (సబా : 39)

٢٩١ ـ وعن أَبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «دِينَارٌ أَنْفَقْتَهُ فِي سَبِيلِ اللهِ، وَدِينَارٌ أَنْفَقْتَهُ فِي رَقَبَةٍ، وَدِينَارٌ تَصَدَّقْتَ بِهِ عَلَى مِسْكِينٍ،

291. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : ఒక దీనారుని నువ్వు దేవుని మార్గం (అంటే ధర్మోన్నతి కోసం చేసే కృషి)లో ఖర్చు చేస్తావు. ఒక దీనారుని నువ్వు బానిసకు స్వేచ్ఛ ప్రసాదించటం కోసం ఖర్చు చేస్తావు. మరో దీనారు ఓ అభాగ్యుడికి దానంగా ఇస్తావు. ఇంకో దీనారుని నువ్వు నీ ఆలుబిడ్డలకోసం ఖర్చు పెడతావు.

وَدِينَارٌ أَنْفَقْتَهُ عَلَى أَهْلِكَ، أَعْظَمُهَا أَجْراً الَّذِي أَنْفَقْتَهُ عَلَى أَهْلِكَ» رواه مسلم.

అయితే వీటన్నింటిలో నువ్వు నీ ఆలుబిడ్డల కోసం ఖర్చుపెట్టే దీనారే అత్యంత పుణ్యప్రదమైనది." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు జకాత్ ఇచ్చే స్తోమతలేని తక్కువ ఆదాయంగల వారికి ఉద్దేశించబడినది. అలాంటివారు తమ దగ్గరున్న డబ్బుతో ముందుగా తమ ఆలుబిడ్డల అవసరాలను తీర్చాలి. వారి భోజన వస్త్రాల కోసం డబ్బు ఖర్చుపెట్టాలి. అందులోనే వారికి ఎంతో పుణ్యం లభిస్తుంది. మనిషి ఆలుబిడ్డలపై ఖర్చుపెట్టడం అతని విధి. దీనికి భిన్నంగా దానధర్మాలు చేయటం నఫిల్ (స్వచ్ఛంద) ఆరాధన మాత్రమే. అలాంటప్పుడు విధిని (ఫర్జ్‌ను) విస్మరించి స్వచ్ఛంద (నఫిల్) ఆరాధనల్ని పాటిస్తే లాభమేంటి? అయితే జకాత్ ఇచ్చే స్థోమత కలిగిన ధనవంతులకు ఈ నిబంధన వర్తించదు. వారి వ్యవహారం ఇందుకు భిన్నంగా ఉంటుంది. స్థోమత కలిగివున్న ధనవంతులు తమ జకాత్ సొమ్మును తమ ఆలుబిడ్డలపై ఖర్చు పెట్టకూడదు. దానిని జకాత్ సొమ్ము పుచ్చుకోవటానికి అర్హులైనవారికే ఇవ్వాలి.

٢٩٢ ـ وعن أَبي عبدِ الله وَيُقَالُ له: أَبي عبد الرَّحمٰن ثَوْبَانَ بْن بُجْدُدَ مَوْلَى رسول الله ﷺ قال: قال رسولُ الله ﷺ: «أَفْضَلُ دِينَارٍ يُنْفِقُهُ الرَّجُلُ دِينارٌ يُنْفِقُهُ عَلَى عِيَالِهِ، وَدِينَارٌ يُنْفِقُهُ عَلَى دَابَّتِهِ فِي سَبِيلِ اللهِ، وَدِينَارٌ يُنْفِقُهُ عَلَى أَصْحَابِهِ فِي سَبِيلِ اللهِ» رواه مسلم.

292. దైవప్రవక్త (స)చే స్వేచ్ఛనొసగ బడిన బానిస హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ సౌబాన్ బిన్ బుజ్‌దుద్ - ఈయన్ని అబూ అబ్దుర్రహ్మాన్ అని కూడా పిలుస్తారు - చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : "మనిషి తన ఆలుబిడ్డల కోసం ఖర్చుపెట్టే దీనారు (పుణ్యం రీత్యా) అత్యుత్తమ దీనారు. తరువాత దైవమార్గంలో (ఉపయోగించే) తన వాహనం కోసం ఖర్చుపెట్టేది. ఆ తరువాత దైవమార్గంలో తన సహచరుల కోసం ఖర్చుపెట్టే దీనారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా తక్కువ ఆదాయం గలవారికే వర్తిస్తుంది. చాలీచాలని జీతాలతో బతికేవారు అతిగా దానాలు చేసి ఆలుబిడ్డల్ని ఇబ్బందులకు లోనుచేయటం కూడా మంచిపద్ధతి

కాదు. అలాంటి వారు తమ ఆలుబిడ్డల్ని సుఖపెడితే అదే వారి పాలిట గొప్ప దానంగా పరిగణించబడుతుంది. ఆ తరువాత కూడా ఏమైనా మిగిలివుంటే అప్పుడు హదీసులో వివరించబడిన క్రమంలో ఖర్చుపెట్టాలి.

٢٩٣ـ وعن أُمِّ سَلَمَةَ رضي الله عنها قَالَتْ: قلتُ: يا رسولَ الله! هَلْ لِي أَجْرٌ فِي بَنِي أَبِي سَلَمَةَ أنْ أُنفِقَ عَلَيْهِمْ، وَلَسْتُ بِتَارِكَتِهِمْ هٰكَذَا وَهٰكَذَا إِنَّمَا هُمْ بَنِيَّ؟ فقال: «نَعَمْ لَكِ أَجْرُ مَا أَنْفَقْتِ عَلَيْهِمْ» متفقٌ عليه.

293. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం : నేనొకసారి దైవ ప్రవక్తతో, "దైవప్రవక్తా! నేను (నా భర్త) అబూ సలమా పిల్లల కోసం డబ్బు ఖర్చు పెడితే అందులో నాకు పుణ్యం లభిస్తుందా? వాళ్ళు అటూ ఇటూ అడుక్కుంటూ తిరుగుతూ ఉంటే నేను చూడలేకపోతున్నాను. వాళ్ళు కూడా నా పిల్లలే కదా!" అని అడిగాను. దానికి ఆయన "అవును, నువ్వు వారికోసం ఖర్చు చేస్తున్నదానికి నీకు (తప్పకుండా) పుణ్యం లభిస్తుంది" అని సమాధాన మిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(బుఖారీ - ముస్లింలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

తల్లిదండ్రులు కడుపుతీపితోనే తమ సంతానంపై డబ్బు ఖర్చుపెడతారు. అయినప్పటికీ దేవుడు దానిపై కూడా తల్లిదండ్రులకు ఎంతో పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. కొన్ని సందర్భాల్లోనయితే ఈ పుణ్యం ఇతర దానధర్మాలకన్నా రెట్టింపు అయిపోతుంది. ఇది దేవుని మహదానుగ్రహం.

٢٩٤ ـ وعن سعدِ بنِ أَبي وَقَّاصٍ رضي الله عنه في حديثِهِ الطَّويلِ الَّذي قَدَّمْنَاهُ فِي أَوَّلِ الْكِتَابِ في بَابِ النِّيَّةِ أَنَّ رسولَ اللهِ ﷺ قال له: «وَإِنَّكَ لَنْ تُنْفِقَ نَفَقَةً تَبْتَغِي بِهَا وَجْهَ اللهِ إِلَّا أُجِرْتَ بِهَا حَتَّى مَا تَجْعَلُ فِي فِي امْرَأَتِكَ» متفقٌ عليه.

294. గ్రంథ ప్రారంభంలో సంకల్పానికి సంబంధించిన అధ్యాయం క్రింద మేము పేర్కొన్న సుదీర్ఘ హదీసులో సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) దైవప్రవక్త (స) తనతో "నీవు దైవ ప్రసన్నతను బడయటం కోసం ఖర్చుచేసేదానికి నీకు తప్పకుండా పుణ్యం లభిస్తుంది. ఆఖరికి నీవు నీభార్య నోటికందించే దానిపై (ముద్ద) కూడా నీకు పుణ్యం దొరుకు

తుంది" అని అన్నారని తెలియజేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం; సహీహ్ ముస్లింలోని వీలునామా ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషికి సహజంగానే తన ఆలుబిడ్డలపై ప్రేమ ఉంటుంది. ఈ ప్రేమానురాగాల మూలంగానే అతను వారిని పోషించటానికి కష్టపడతాడు. వారి అవసరాలన్నీ తీరుస్తాడు. వారు సుఖంగా ఉంటే తానూ సంతోషిస్తాడు. అయితే మనిషి ఇదంతా తాను దైవాజ్ఞమేరకే చేస్తున్నానని సంకల్పించుకుంటే చాలు అతని సంతోషం కూడా 'ఆరాధన' అయిపోతుంది. దానిపై అతనికి పుణ్యమూ లభిస్తుంది.

٢٩٥ ـ وعن أَبي مَسْعُودٍ الْبَدْرِيِّ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «إِذَا أَنْفَقَ الرَّجُلُ عَلَى أَهْلِهِ نَفَقَةً يَحْتَسِبُهَا فَهِيَ لَهُ صَدَقَةٌ» متفقٌ عليه.

295. హజ్రత్ అబూ మస్‌వూద్ బద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) "మనిషి గనక పుణ్యాన్ని ఆశిస్తూ తన భార్యాబిడ్డలపై డబ్బు ఖర్చుపెడితే అది అతని తరపున దానంగా పరిగణించబడుతుంది" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'పుణ్యాన్ని ఆశించడమంటే' దేవుడు తనపై మోపిన ఆలుబిడ్డల పోషణా బాధ్యతను నిర్వహిస్తున్నాననీ, బంధువుల హక్కుల్ని నెరవేర్చాలన్న దైవాజ్ఞను పాటిస్తున్నాననీ, దీనివల్ల దేవుడు తన పట్ల ప్రసన్నుడౌతాడని భావించటం. ఇలా భావించి ఆలుబిడ్డల కోసం డబ్బు ఖర్చుపెడితే దానిపై కూడా పుణ్యం లభిస్తుంది.

٢٩٦ ـ وعن عبد الله بن عمرو بن العاص رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «كَفَى بِالْمَرْءِ إِثْماً أَنْ يُضَيِّعَ مَنْ يَقُوتُ» حديثٌ صحيحٌ رواه أبو

296. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "మనిషి ఒకరి తిండి తిప్పలకు బాధ్యుడై తన (బాధ్యతను) నిర్లక్ష్యం చేయటం చాలు అతను పాపిష్టి మనిషి అని చెప్పటానికి!" (ఈ హదీసు దృఢమైనది. దీనిని అబూదావూద్ వెలికితీశారు.)

داودَ وغيرُه. ورواه مسلم في صحيحه بِمَعْنَاهُ قال: «كَفَى بِالمَرْءِ إِثْماً أَنْ يَحْبِسَ عَمَّنْ يَمْلِكُ قُوتَهُ».

ఇమామ్ ముస్లిం కూడా దీనిని "మనిషి ఒకరి తిండికి యజమాని అయి అతనికి తిండి పెట్టకుండా ఉండటం చాలు అతను పాపిష్టి మనిషి అని చెప్పటానికి!" అని దైవప్రవక్త (స) చెప్పారన్న అర్థంలో ఉల్లేఖించారు.

(సునన్ అబూదావూద్ మరియు సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఆలుబిడ్డల పోషణలో నిర్లక్ష్యం వహించటం మహాపాపం. మనిషి కర్మల జాబితాలో ఇతర పాపాలేమీ లేకుండా ఈ ఒక్క పాపం ఉన్నా దానిపై దేవుడు ప్రళయదినాన అతన్ని పట్టుకొని శిక్షిస్తాడు.

ఈ హదీసు భావం ఎంతో విస్తృతమైనది. ఒక్క ఆలుబిడ్డలే గాకుండా పోషణాపరంగా తనపై ఆధారపడివున్న వారందరూ దీనిక్రిందికి వస్తారు. తన అధీనంలో పనిచేసే ఉద్యోగులు, నౌకర్లు, సేవకుల హక్కుల్ని నెరవేర్చే బాధ్యత గనక తనపై ఉంటే యజమాని తప్పకుండా ఆ బాధ్యతను నిర్వర్తించాలి. బాధ్యతా నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యానికి పాల్పడినా దేవుని దృష్టిలో అతను నేరస్థుడిగా పరిగణించబడతాడు.

٢٩٧ ـ وعن أَبي هريرةَ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ قال: «مَا مِنْ يَوْمٍ يُصْبِحُ العِبَادُ فِيهِ إِلَّا مَلَكَانِ يَنْزِلانِ، فَيَقُولُ أَحَدُهُمَا: اللَّهُمَّ أَعْطِ مُنْفِقاً خَلَفاً، وَيَقُولُ الآخَرُ: اللَّهُمَّ أَعْطِ مُمْسِكاً تَلَفاً» متفقٌ عليه.

297. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ప్రతి రోజూ ఇద్దరు దైవదూతలు దిగివస్తారు. వారిలో ఒక దూత, "దేవా! ఖర్చుపెట్టేవాడికి ప్రతి ఫలాన్ని ప్రసాదించు!" అని ప్రార్థిస్తే, రెండవ దూత, "దేవా! కూడబెట్టుకునే వాడి సంపదను నాశనం చెయ్యి" అని అంటాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా మంచివారికి మేలు జరగాలని ప్రార్థించటంతోపాటు చెడ్డవారిని శపించటం కూడా ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. ఇంకా దీనిద్వారా బోధపడే మరో ముఖ్య విషయం ఏమిటంటే, ఇతరుల కోసం డబ్బు ఖర్చు పెట్టటం పుణ్యప్రదమైనట్లుగానే, అసలు ఖర్చు చేయకుండా పిసినారితనానికి పాల్పడటం కూడా పాపమే. పిసినారితనం మనిషిని దైవశిక్షకు

గురిచేస్తుంది. ఇతరులకు ఇవ్వకుండా, తామూ అనుభవించకుండా సంపదను వృధాగా నాశనం చేసుకునే పిసినిగొట్టుల్ని మనుషులేకాదు, దైవదూతలు కూడా అసహ్యించుకుంటారు. పిసినారులకు ఎక్కడా విలువ ఉండదు.

٢٩٨ ـ وعنه، عن النَّبِيِّ ﷺ قال: «اَلْيَدُ الْعُلْيَا خَيْرٌ مِنَ الْيَدِ السُّفْلَى وَابْدَأْ بِمَنْ تَعُولُ، وَخَيْرُ الصَّدَقَةِ مَا كَانَ عَنْ ظَهْرِ غِنًى، وَمَنْ يَسْتَعْفِفْ، يُعِفَّهُ اللهُ، وَمَنْ يَسْتَغْنِ، يُغْنِهِ اللهُ» رواه البخاري.

298. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : "పై (ఇచ్చే) చెయ్యి, క్రింది (పుచ్చుకునే) చెయ్యికన్నా శ్రేష్ఠమైనది. డబ్బు ఖర్చుపెట్టేటప్పుడు ముందు నీపై ఆధారపడి ఉన్న వారితో మొదలుపెట్టు. అవసరాలన్నీ తీరి పోయాక చేసే దానమే అత్యుత్తమ దానం. ఎవరైనా ఇతరుల ముందు చేయి చాపకుండా ఉండాలనుకుంటే దేవుడు (తప్పకుండా) వారికా భాగ్యాన్ని ప్రసాదిస్తాడు. ఇంకా ఎవరైనా నిరపేక్షా భావాన్ని కోరుకుంటే దేవుడు అతన్ని నిరపేక్షాపరునిగా మారుస్తాడు."

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవమార్గంలో ఖర్చుపెట్టడం గొప్ప పుణ్య కార్యమే. అయితే తనపై ఆధారపడివున్న వారి అవసరాలను తీర్చకుండా దానధర్మాల్లో డబ్బు ఖర్చుపెట్టడం సముచితం కాదు. ముందు ఆలుబిడ్డలు, మరియు తన అధీనంలో ఉన్నవారి అవసరాలను తీర్చాలి. దేవుని సన్నిధిలో ఇది కూడా దానంగానే పరిగణించబడుతుంది.

మనిషి తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి. ఇతరుల ముందు చేయి చాపి అడుక్కోవటం మర్యాదస్తులకు శోభించదు. కనుక నిరపేక్షాభావాన్ని అలవరచుకోవాలి. లేనిదానికోసం వెంపర్లాడకుండా ఉన్నదాంట్లోనే తృప్తిగా బ్రతకాలి. ఆత్మతృప్తిని, నిరపేక్షా భావాన్ని ప్రసాదించమని దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉండాలి. దేవుడు తప్పకుండా అనుగ్రహిస్తాడు.

37వ అధ్యాయం

٣٧ - بَابُ الإِنْفَاقِ مِمَّا يُحِبُّ وَمِنَ الْجَيِّدِ

ప్రీతికరమైన సంపదను ఖర్చు చేయటం

قال الله تعالى: ﴿لَن تَنَالُوا الْبِرَّ حَتَّىٰ تُنفِقُوا مِمَّا تُحِبُّونَ﴾ [آل عمران: ٩٢]، وقال تعالى: ﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَنفِقُوا مِن طَيِّبَاتِ مَا كَسَبْتُمْ وَمِمَّا أَخْرَجْنَا لَكُم مِّنَ الْأَرْضِ ۖ وَلَا تَيَمَّمُوا الْخَبِيثَ مِنْهُ تُنفِقُونَ﴾ [البقرة: ٢٦٧].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"అత్యంత ప్రీతికరమైన వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంతవరకు మీరు సత్కార్యస్థాయికి చేరుకోలేరు."

(ఆలి ఇమ్రాన్ : 92)

ఇంకోచోట ఆయన ఇలా అంటున్నాడు:

"విశ్వసించిన ప్రజలారా! మీరు సంపాదించిన ధనంలోని, మేము మీ కొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలోని మేలైన భాగాన్ని దైవమార్గంలో ఖర్చుపెట్టండి. ఆయన మార్గంలో ఇవ్వటానికి పనికిరాని వస్తువులను ఏరితీసే ప్రయత్నం చేయకండి." (అల్ బఖర : 267)

٢٩٩ - عن أنس رضي الله عنه قال: كَانَ أَبُو طَلْحَةَ رضي الله عنه أَكْثَرَ الأَنْصَارِ بِالْمَدِينَةِ مَالًا مِنْ نَخْلٍ، وَكَانَ أَحَبُّ أَمْوَالِهِ إِلَيْهِ بَيْرَحَاءَ، وَكَانَتْ مُسْتَقْبِلَةَ الْمَسْجِدِ وَكَانَ رسولُ الله ﷺ يَدْخُلُهَا وَيَشْرَبُ مِنْ مَاءٍ فِيهَا طَيِّبٍ قَالَ أَنَسٌ: فَلَمَّا نَزَلَتْ هٰذِهِ

299. హజ్రత్ అనస్ (రజి) కథనం : మదీనాలోని అన్సార్ ముస్లింలలో హజ్రత్ అబూ తల్హా (రజి) గొప్ప ధనవంతులు. ఆయనకు ఎన్నో ఖర్జూరపు తోటలుండేవి. తన సంపదలో ఆయనకు 'బైరహా' అనే తోటంటే చాలా యిష్టం. అది మస్జిదె నబవీ ముందు భాగంలో ఉండేది. దైవప్రవక్త (సల్లం) (కూడా తరచూ) ఆ తోటలోకి వెళ్తుండేవారు. అక్కడ లభించే మంచినీళ్ళు త్రాగేవారు. (కొంత కాలానికి) "మీకు అత్యంత

الآيَةُ: ﴿لَن تَنَالُوا الْبِرَّ حَتَّىٰ تُنفِقُوا مِمَّا تُحِبُّونَ﴾، قام أَبُو طَلْحَةَ إلى رسولِ الله ﷺ فقال: يارسولَ الله! إنَّ الله تَعَالَى أَنْزَلَ عَلَيْكَ: ﴿لَن تَنَالُوا الْبِرَّ حَتَّىٰ تُنفِقُوا مِمَّا تُحِبُّونَ﴾ وَإِنَّ أَحَبَّ مَالِي إِلَيَّ بَيْرَحَاءُ، وَإِنَّهَا صَدَقَةٌ لله تَعَالَى أَرْجُو بِرَّهَا، وَذُخْرَهَا عِنْدَ الله

ప్రీతికరమైన దానిని (దైవమార్గంలో) ఖర్చు చేయనంతవరకు మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు" అనే దైవసూక్తి అవతరించినప్పుడు అబూ తల్హా లేచి, "దైవప్రవక్తా! మీకు అత్యంత ప్రీతికర మైన వస్తువుని ఖర్చుచేయనంత వరకూ మీరు పుణ్యస్థాయికి చేరుకో లేరని అంటున్నాడు దేవుడు. నా సంపద మొత్తంలో బైరహా తోట నాకు అత్యంత ప్రీతికరమైనది. అందుచేత నేను దానిని అల్లాహ్ కోసం దానం చేస్తూ దానిపై నాకు పుణ్యం లభిస్తుందని, ఇంకా (పర లోకంలో కూడా) దేవునివద్ద దాని పుణ్యం నిలువచేసి ఉంచబడుతుందని ఆశిస్తున్నాను. కనుక దైవప్రవక్తా! మీరు దీనిని దేవుడు ఎక్కడ వినియోగించ మంటే అక్కడ వినియోగించండి" అని అన్నారు.

تَعَالَى، فَضَعْها يارسولَ الله! حَيْثُ أَرَاكَ اللهُ، فَقَالَ رسولُ اللهِ ﷺ: «بَخٍ! ذلِكَ مَالٌ رَابِحٌ، ذلِكَ مَالٌ رَابِحٌ، وَقَدْ سَمِعْتُ مَا قُلْتَ، وَإِنِّي أَرَى أَنْ تَجْعَلَهَا فِي الأَقْرَبِينَ»، فقال أَبُو طَلْحَةَ: أَفْعَلُ يَا رسولَ الله! فَقَسَّمَهَا أَبُو طَلْحَةَ فِي أَقَارِبِهِ، وَبَنِي عَمِّهِ. متفقٌ عليه.

ఆయన మాటలు విని దైవప్రవక్త (స) "ఓహో! ఇదెంతో లాభదాయకమైన సంపద. నిజంగా ఇది ఎంతో లాభ దాయకమైన సంపద. ఇప్పుడు నువ్వన్న మాటలన్నీ నేను విన్నాను. అయితే నువ్వు ఈ తోటను నీ బంధువుల్లో పంచిపెడితే సముచితంగా ఉంటుందని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

దానికి అబూ తల్హా (రజి) "(అలాగే) చేస్తాను దైవప్రవక్తా!" అని అన్నారు. అన్న

ప్రకారమే ఆ తోటను ఆయన తన బంధువులకు, పెద్దనాన్న, చిన్నాన్న పిల్లలకు పంచిపెట్టారు.''

(బుఖారీ - ముస్లిం)

قوله ﷺ: «مَالٌ رَابِحٌ» رُوِيَ في الصحيح «رَابِحٌ» و «رَايِحٌ» بالباءِ الموحدةِ وبالياءِ المثناة، أَيْ: رَابِحٌ عَلَيْكَ نَفْعُهُ، وَ «بَيْرَحَاءُ»: حَدِيقَةُ نَخْلٍ، وَرُوِيَ بكسرِ الباءِ وَفتحِها.

'మాలున్ రాబిహున్'. ఈ పదం సహీహ్ లో 'రాబిహున్' మరియు 'రాయివున్' రెండు విధాలా ఉల్లేఖించబడింది. 'రాయివున్' అంటే దీని లాభం తిరిగి నీకే చేరుతుంది అని అర్థం. 'బైరహా' ఒకానొక ఖర్జూరపు తోట. ఈ పదం బీరహా అని కూడా ఉచ్చరించబడింది.

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో దైవప్రవక్త సహచరులు ప్రదర్శించిన నిరుపమాన త్యాగభావం ప్రకటితమవుతోంది. ఆయన సహచరులు దైవ సంకేతంపై ప్రాణాలర్పించటానికైనా సిద్ధంగా ఉండేవారు.
2. 'మీరు పుణ్యస్థాయికి చేరుకోలేరంటే' పరిపూర్ణ విశ్వాస స్థాయికి చేరుకోలేరని అర్థం. అత్యంత ప్రీతికరమైన వస్తువుని త్యాగం చేయటం పరిపూర్ణ విశ్వాసానికి తార్కాణం.
3. బంధువులు నిరుపేదలు, అభాగ్యులై ఉంటే దానధర్మాలు చేసేటప్పుడు వారికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. లేని పరిస్థితుల్లో ఎవరికయినా ఇవ్వొచ్చు.

38వ అధ్యాయం

٣٨ ـ بَابُ وُجُوبِ أَمْرِهِ أَهْلَهُ وَأَوْلَادَهُ الْمُمَيِّزِينَ وَسَائِرَ مَنْ فِي رَعِيَّتِهِ بِطَاعَةِ اللهِ تَعَالَى وَنَهْيِهِمْ عَنِ الْمُخَالَفَةِ وَتَأْدِيبِهِمْ وَمَنْعِهِمْ عَنِ ارْتِكَابِ مَنْهِيٍّ عَنْهُ

తన ఇంటివారిని, ప్రాజ్ఞులైన సంతానాన్ని ఇంకా తన అధీనంలో ఉన్నవారందరినీ దైవానికి విధేయత చూపమని ఆజ్ఞాపించటం, వైముఖ్యం నుండి వారిని నిరోధించటం, అవసరమైతే శిక్షించటం, నిషిద్ధ విషయాల జోలికి పోకుండా వారిని ఆపటం విధి.

قال الله تعالى: ﴿وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَوٰةِ وَاصْطَبِرْ عَلَيْهَا﴾ [طه: ١٣٢]، وقال تعالى ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قُوٓا۟ أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا﴾ [التحريم: ٦].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు:

"నీ కుటుంబ సభ్యులను నమాజు చెయ్యమని ఆజ్ఞాపించు. స్వయంగా నీవు కూడా దానిని పాటించు." (తాహా : 132)

మరోచోట ఇలా అంటున్నాడు :

"విశ్వాసులారా! మిమ్మల్నీ, మీ పరివారాన్నీ నరకాగ్ని నుండి కాపాడుకోండి."

(అత్ తహ్రీమ్ : 6)

٣٠٠ ـ عن أبي هريرةَ رضي الله عنه قال: أخذ الحسنُ بنُ عليٍّ رضي الله عَنْهُمَا تَمْرَةً مِنْ تَمْرِ الصَّدَقَةِ فَجَعَلَهَا فِي فِيهِ فقال رسولُ الله ﷺ: «كِخْ كِخْ، اِرْمِ بِهَا، أَمَا عَلِمْتَ أَنَّا لا نَأْكُلُ الصَّدَقَةَ!؟» متفقٌ عليه.

300. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒకసారి (దైవప్రవక్త ముద్దుల మనవడు) హజ్రత్ హసన్ (రజి) సదఖా చేయబడిన ఖర్జూరాన్ని తీసుకొని (ఆడుకుంటూ దాన్ని) నోట్లో వేసుకున్నాడు. అది చూసి వెంటనే దైవప్రవక్త (స) "అయ్యో! దాన్ని ఊసెయ్యి, మనం

وفي رواية: «أَنَّا لا تَحِلُّ لَنَا الصَّدَقَةُ»، وقوله: «كَخْ كَخْ» يُقَالُ بِإِسْكَانِ الخَاءِ، وَيُقَالُ بِكَسْرِهَا مَعَ التَّنوينِ وَهِيَ كَلِمَةُ زَجْرٍ للصَّبِيِّ عَنِ المُسْتَقْذَرَاتِ، وَكَانَ الحَسَنُ رضي الله عنه صبياً.

సదఖా చేయబడింది తినమని నీకు తెలియదా!" అని అన్నారు. (బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో "మనకు సదఖా (వస్తువుని అనుభవించటం) ధర్మ సమ్మతం కాదు" అని ఉంది.

'కఖ్, కఖ్' - దీన్ని 'కఖిన్, కఖిన్' అని కూడా చదవవచ్చు. చిన్నపిల్లల్ని చెడుల జోలికి పోకుండా మందలించటానికి ఈ పదాన్ని వాడుతారు. హజ్రత్ హసన్ (రజి) ఆ సమయంలో పసిపిల్లవాడు.

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా దైవప్రవక్త కుటుంబీకులకు, ఆయన వంశస్థులకు దానధర్మాలు పుచ్చుకోవటం ధర్మసమ్మతం కాదని తెలుస్తోంది. ఆయన వంశస్థులంటే హాషిమ్ మరియు ముత్తలిబ్ సంతతి.
2. పిల్లలకు పసితనం నుంచే సరైన శిక్షణను ఇవ్వాలి. తల్లిదండ్రులు తమ పిల్లలు చేసే పనుల్ని ఓ కంట గమనిస్తూ ఉండాలి. వారివల్ల ఏదైనా పొరపాటు జరిగితే వెంటనే వారిని సరిదిద్దాలి. వారికి చిన్నప్పటినుంచే ధర్మాధర్మాలను గురించి బోధిస్తూ ఉండాలి.
3. దానధర్మాల వల్ల వచ్చే ధనం ప్రజాధనం అవుతుంది. ఏ ఇంట్లోనయినా లేక సంస్థలోనయినా సొమ్ము సమీకరించబడితే దాని భద్రతకు బాధ్యులైన యజమానులు దానిని అన్ని విధాలా కాపాడుతూ నిజమైన హక్కుదారులకు చేరేటట్లు చూడాలి. తమ బంధుమిత్రులెవరూ దానిని ఉపయోగించుకోకుండా కాపాడాలి.

٣٠١ ـ وعن أَبي حَفْصٍ عُمَرَ بن أبي سَلَمَةَ عبدِ الله ابنِ عبدِ الأسدِ رَبيبِ رسول الله ﷺ قال: كُنْتُ غُلاماً فِي حَجْرِ رسولِ الله ﷺ وَكَانَتْ يَدِي تَطِيشُ فِي الصَّحْفَةِ، فقال لي رسولُ اللهِ ﷺ: «يَا غُلامُ! سَمِّ اللهَ

301. దైవప్రవక్త సంరక్షణలో పెరిగిన హజ్రత్ అబూ హఫ్స్ ఉమర్ బిన్ అబూ సలమా అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్దుల్ అసద్ (రజి) కథనం : నేను దైవప్రవక్త (స) సంరక్షణలో పెరుగుతుండేవాడ్ని. నేను అన్నం తినేటప్పుడు కంచంలో (ని ఆహారాన్ని అన్ని వైపుల నుంచి తీసుకొని

تعالى، وَكُلْ بِيَمِينِكَ، وَكُلْ مِمَّا يَلِيكَ» فَمَا زَالَتْ تِلْكَ طِعْمَتِي بَعْدُ. متفقٌ عليهِ.

తింటూ) చెయ్యిని అటూ ఇటూ కదిలిస్తూ ఉండేవాడ్ని. దైవప్రవక్త (స) అది చూసి, "అబ్బాయీ! (అన్నం తినేముందు) 'బిస్మిల్లా' పఠించు. కుడి చేత్తో తిను. (కంచంలో) నీ ముందు భాగంలో ఉన్నది తీసుకొని తిను" అని ఉపదేశించారు. ఆ రోజు నుండి నేను దైవప్రవక్త చెప్పిన ప్రకారమే తింటూ వస్తున్నాను. (బుఖారీ - ముస్లిం)

وَ«تَطِيشُ»: تَدُورُ فِي نَوَاحِي الصَّحْفَةِ.

'తతీషు' అంటే చెయ్యి కంచం అంచుల దగ్గర కదలాడుతూ ఉండేదని అర్థం.

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు కూడా పిల్లలకు సభ్యతా సంస్కారాలు నేర్పాలని ప్రబోధిస్తోంది.
2. అన్నం తినేముందు 'బిస్మిల్లాహ్' పఠించి మరీ తినటం ప్రారంభించాలి. పలువురు ఒకే పళ్ళెంలో తింటున్నప్పుడు ప్రతి ఒక్కరూ తమ ముందు భాగంలో ఉన్న ఆహారాన్నే తీసుకుని తినాలి. అయితే పళ్లెంలో రకరకాల పండ్లు, ఫలాలు ఉన్నప్పుడు మాత్రం ఎటువైపు నుంచైనా తీసుకొని తినవచ్చు.
3. పిల్లలు తప్పుచేస్తే -అప్పటికప్పుడే- వారిని సరిదిద్దాలి. సరైన విధానం గురించి బోధించాలి. అలా చేస్తే పిల్లలు తమ తప్పుని తెలుసుకొని ఇంకెప్పుడూ అలాంటి తప్పు చేయకుండా ఉంటారు.

٣٠٢ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «كُلُّكُمْ رَاعٍ، وَكُلُّكُم مَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ، الإِمَامُ رَاعٍ، وَمَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ، وَالرَّجُلُ رَاعٍ فِي أَهْلِهِ وَمَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ، وَالمَرْأَةُ رَاعِيَةٌ فِي بَيْتِ زَوْجِهَا وَمَسْؤُولَةٌ عَنْ رَعِيَّتِهَا، وَالخَادِمُ رَاعٍ فِي مَالِ سَيِّدِهِ،

302. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : మీలో ప్రతి మనిషీ ఓ బాధ్యత గల వ్యక్తి. మిమ్మల్నందరినీ తమ తమ బాధ్యతల గురించి (దేవుని సన్నిధిలో) ప్రశ్నించటం జరుగుతుంది. పాలకుడు (ప్రజా సంక్షేమానికి) బాధ్యుడు. అతన్ని తన బాధ్యత విషయమై ప్రశ్నించటం

وَمَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ، فَكُلُّكُمْ رَاعٍ وَمَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ» متفقٌ عليه.

జరుగుతుంది. (సాధారణ) మనిషి తన పరివారానికి బాధ్యుడు. అతన్ని తన బాధ్యత (పరివారాన్ని) గురించి ప్రశ్నించటం జరుగుతుంది. అలాగే స్త్రీ కూడా తన భర్త ఇంటికి బాధ్యత వహిస్తుంది. ఆమె (కూడా) తన బాధ్యత విషయమై ప్రశ్నించబడుతుంది. సేవకుడు తన యజమాని సొమ్ముకు బాధ్యుడు. అతడు తన బాధ్యత గురించి ప్రశ్నించ బడతాడు. కనుక మీలో ప్రతి ఒక్కడూ (తమ కార్యక్షేత్రంలో) బాధ్యతగల వ్యక్తే. మీలో ప్రతి ఒక్కడూ తన బాధ్యత విషయమై ప్రశ్నించబడతాడు.

(బుఖారీ - ముస్లిం)

٣٠٣ ـ وعن عمرِو بنِ شُعَيْبٍ، عن أبيه، عن جَدِّهِ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مُرُوا أَوْلادَكُمْ بِالصَّلاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِينَ، وَاضْرِبُوهُمْ عَلَيْهَا، وَهُمْ أَبْنَاءُ عَشْرٍ، وَفَرِّقُوا بَيْنَهُمْ فِي المَضَاجِعِ» حديثٌ حسنٌ رواه أبو داود بإسنادٍ حسنٍ.

303. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి, ఆయన తన తాత నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : మీ పిల్లల్ని ఏడు సంవత్సరాల ప్రాయం నుండే నమాజు చెయ్యండని ప్రోత్సహిస్తూ ఉండండి. పది సంవత్సరాల తరువాత (కూడా వారు నమాజు పట్ల నిర్లక్ష్యం వహిస్తే) వారిని కొట్టండి. వారి పడకల్ని వేరుపర చండి. (ఈ హదీసు 'హసన్' కోవకు చెందినది. అబూదావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారంతో వెలికి తీశారు.)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా నమాజుకు ఉన్న ప్రాముఖ్యత వెల్లడౌతోంది. శిక్షణ నిమిత్తం పిల్లల్ని స్వల్పంగా దండించవచ్చని కూడా తెలుస్తోంది. దండించడమంటే పశువుని బాదినట్లు చితక బాదమని కాదు. పిల్లవాడి తప్పుని సరిదిద్దటం కోసం మరీ చిత్రహింసలు పెట్టకుండా మెల్లగా కొట్టాలి. అంతేగాని పిల్లల్ని కొట్టడం ఉద్దేశ్యం కాకూడదు. మరోవైపు కొంతమంది అసలు పిల్లల్ని కొట్టడం కాదు కదా, వారిని మందలించటం కూడా తగదని అంటారు. కాని ఈ భావన సరైనది కాదు. పిల్లలకు సభ్యతా సంస్కారాలు నేర్పటం కోసం అప్పుడప్పుడూ స్వల్పంగా దండించటం కూడా అవసరమే. పసిపిల్లల్ని ఎంతగానో ప్రేమించిన దైవప్రవక్త (స) స్వయంగా కొట్టమని ఆదేశిస్తున్నారంటే - ఇన్షాఅల్లాహ్ - దానివల్ల మంచిఫలితాలే ముందుకు వస్తాయి.
2. పిల్లలకు నమాజు మాదిరిగానే ఇతర షరీఅత్ ఆజ్ఞలు కూడా బోధిస్తూ ఉండాలని పండితులు అంటున్నారు. వీలైతే వారిచేత ఆచరణాత్మకంగా కూడా అభ్యాసం చేయించాలి. ఉదాహరణకు రమజాన్ మానంలో పిల్లల్ని వారి శక్తి సామర్థ్యాలకనుగుణంగా కొన్ని రోజులు ఉపవాసాలు పాటించమని ప్రోత్సహిస్తూ ఉండాలి. దీనివల్ల పసితనంలోనే వారికి ఉపవాసాల ప్రాముఖ్యత బోధపడుతుంది. ఆ విధంగా రోజుకి ఐదుపూటల నమాజుతోపాటు రమజాన్ నెలలో ఉపవాసాలు పాటించటం కూడా ఒక ముస్లింకు తప్పనిసరి అన్న సంగతి పెద్దవారయిన తరువాత వారికి తెలిసివస్తుంది. అదేవిధంగా పిల్లలకు వారి అవగాహనాశక్తిని బట్టి ఇతర ధర్మ నియమాలను కూడా బోధించవచ్చు.
3. పదేళ్ళ ప్రాయంలో పిల్లలు లైంగికంగా ప్రాజ్ఞులవ్వక పోయినప్పటికీ ఆ వయసులోనే వారిలో లైంగిక స్పందనలు మొదలౌతాయి. కనుక ఆ వయస్సులో ఉన్న పిల్లల్ని వేర్వేరుగా పడుకోబెట్టడం ఎందుకైనా మంచిది. ముఖ్యంగా ఆడ, మగ పిల్లల మధ్య ఈ జాగ్రత్త తప్పనిసరి.

٣٠٤ ـ وعن أبي ثُرَيَّةَ سبْرَةَ بنِ مَعْبَدِ الجُهَنِيِّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «عَلِّمُوا الصَّبِيَّ الصَّلاةَ

304. హాజ్రత్ అబూ సురయ్యా సబ్రా బిన్ మాబద్ జుహనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధించారు : ఏడేళ్ళప్రాయంలో పిల్లవాడికి నమాజు నేర్పించండి. పదేళ్ళ ప్రాయంలో (అతను నమాజు పట్ల అశ్రద్ధ

لِسَبْعِ سِنِينَ، وَاضْرِبُوهُ عَلَيْهَا ابْنَ عَشْرِ سِنِينَ» حديث حسنٌ رواه أبو داود، والترمذي وقال: حديث حسن. وَلَفْظُ أبي دَاوُدَ: «مُرُوا الصَّبِيَّ بِالصَّلاةِ إِذَا بَلَغَ سَبْعَ سِنِينَ».

వహిస్తే) అతన్ని కొట్టండి." (ఈ హదీసు హసన్ కోవకు చెందినది. దీనిని అబూ దావూద్ మరియు తిర్మిజీలు వెలికితీశారు.)

అబూ దావూద్ వాక్యాలు ఇలా ఉన్నాయి: "పిల్లవాడు ఏడేళ్ళ ప్రాయానికి చేరుకోగానే అతన్ని నమాజు చేయమని ఆదేశించండి."

(సుననె అబూదావూద్ మరియు సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

తల్లిదండ్రుల్లో, గురువుల్లో ఎవరయితే నమాజ్ చేస్తారో వారు మాత్రమే పిల్లలకు నమాజ్ చేయమని బోధించగలరు. పెద్దలే నమాజ్ చేయకుండా పిల్లల్ని చేయమంటే చేస్తారా? పెద్దలు చిన్నపిల్లలకు ఆదర్శం కావాలి. అప్పుడే పిల్లలు వారి మాట వింటారు. ప్రవక్త సహచరుల కాలంలో ఒక వ్యక్తి ముస్లిం అయి కూడా నమాజును వదలిపెట్టే ప్రసక్తే ఉండేది కాదు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే, నేడు ముస్లిం సమాజాల్లోనే ఎంతోమంది పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నమాజును నిర్లక్ష్యం చేస్తున్నారు. అలాంటప్పుడు వారి సంరక్షణలో పెరుగుతున్న పిల్లలకు నమాజును గురించి, ఇతర ధర్మ విషయాల గురించి బోధించేదెవరు? నేటి స్కూళ్ళలో కూడా పిల్లలకు నమాజ్ చేసుకునే సౌకర్యం, అవకాశం లేకపోవటం ఇంకా ఆందోళనకరమైన విషయం. ప్రతి వ్యక్తీ తన అధీనంలో ఉన్న వారికి బాధ్యుడు. పరలోకంలో దేవుని సన్నిధిలో తన బాధ్యత విషయమై అతణ్ణి నిలదీయటం జరుగుతుంది.

39వ అధ్యాయం

٣٩ - بَابُ حَقِّ الْجَارِ وَالْوَصِيَّةِ بِهِ

ఇరుగుపొరుగువారి హక్కుల్ని నెరవేర్చాలి, వారిపట్ల సద్భావంతో మెలగాలి

قال الله تعالى: ﴿ ۞ وَٱعْبُدُوا۟ ٱللَّهَ وَلَا تُشْرِكُوا۟ بِهِۦ شَيْـًٔا ۖ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَٰنًا وَبِذِى ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ وَٱلْمَسَٰكِينِ وَٱلْجَارِ ذِى ٱلْقُرْبَىٰ وَٱلْجَارِ ٱلْجُنُبِ وَٱلصَّاحِبِ بِٱلْجَنۢبِ وَٱبْنِ ٱلسَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَٰنُكُمْ ﴾[النساء: ٣٦].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మీరంతా అల్లాహ్‌కు దాస్యం చేయండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా చేయకండి. తల్లిదండ్రుల ఎడల సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథలూ, నిరుపేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న దాసదాసీ జనం పట్ల ఉదార బుద్ధితో వ్యహరించండి." (అన్ నిసా : 36)

٣٠٥ - وعن ابنِ عمرَ وعائشةَ رضي الله عنهما قالا: قال رسولُ الله ﷺ: «مَا زَالَ جِبْرِيلُ يُوصِينِي بِالْجَارِ حَتَّى ظَنَنْتُ أَنَّهُ سَيُوَرِّثُهُ» متفق عليه.

305. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) మరియు హజ్రత్ ఆయిషా (రజి. అన్‌హా)ల కథనాల ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు: జిబ్రయీల్ నాకు మాటిమాటికీ పొరుగువాని (హక్కుల) గురించి ఎంతగా తాకీదు చేశారంటే, అది చూసి నాకు ఆస్తిలో (కూడా) ఆయన పొరుగువాణ్ణి వాటా దారుడిగా ఖరారు చేస్తారేమోనని పించింది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఇస్లాంలో ఇరుగుపొరుగువారి హక్కులకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో తెలుస్తోంది.

٣٠٦ ـ وعن أبي ذرٍّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «يَا أَبَا ذَرٍّ إذا طَبَخْتَ مَرَقَةً، فَأَكْثِرْ مَاءَهَا، وَتَعَاهَدْ جيرَانَكَ» رواه مسلم.

وفي رواية له عن أَبي ذرٍّ قال: إن خليلي ﷺ أَوْصَاني: «إِذَا طَبَخْتَ مَرَقاً فَأَكْثِرْ مَاءَهُ، ثُمَّ انْظُرْ أَهْلَ بَيْتٍ مِنْ جِيرَانِكَ، فَأَصِبْهُمْ مِنْهَا بِمَعْرُوفٍ».

306. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనకు ఇలా ఉపదేశించారు : "అబూజర్! నువ్వు చారు వండితే అందులో నీళ్ళు (కొంచెం) ఎక్కువ పోయి. ఇరుగు పొరుగు వారిని గుర్తుంచుకో. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో హజ్రత్ అబూజర్ (రజి) కథనం ఇలా ఉంది : "నీవు చారు వండితే అందులో నీళ్ళు ఎక్కువగా పొయ్యి. తరువాత ఇరుగు పొరుగువారి ఇండ్లలో ఎంతమంది సభ్యులున్నారో అంచనా వేసుకొని తగురీతిలో వారికి కూడా దాంట్లో నుండి కొంత (కానుకగా) ఇవ్వు" అని నా మిత్రులు (దైవప్రవక్త -స) నాకు తాకీదు చేశారు.

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇరుగుపొరుగు వారు ఆకలితో అలమటిస్తుంటే తాను మాత్రం రుచికరమైన వంటకాలతో సుష్టుగా భోంచేయటం ఎంతో అవాంఛనీయమైన చేష్ట అనిపించుకుంటుంది. మనిషి తన ఇంటి సుఖంతోపాటు నిరుపేదలు, అభాగ్యులైన తన ఇరుగుపొరుగువారి కష్టసుఖాలను గురించి కూడా ఆలోచించాలి. స్థోమత ఉన్నవారు తమ ఇరుగుపొరుగువారికి చేతనయినంత సహాయం చెయ్యాలి. ఏమీ లేనివారైతే కనీసం కూరలు లాంటివి వండుకున్నప్పుడు నీళ్ళు ఎక్కువ పోసి వండవలసి వచ్చినాసరే అందులో కొంత ఇరుగుపొరుగువారికి కూడా పంపాలి.

٣٠٧ ـ وعن أبي هريرة رضي الله عنه أَن النبـي ﷺ قـال: «واللهِ لا يُـؤْمِـنُ، واللهِ

307. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒకసారి,

لا يُـؤْمِـنُ، واللهِ لا يُـؤْمِـنُ!» قِيـلَ: مَـنْ يَا رسولَ اللهِ؟! قال: «الَّذي لا يَأْمَنُ جَارُهُ بَوَائِقَهُ!» متفق عليه.

"దైవసాక్షి! అతను విశ్వాసి కాజాలడు, దైవసాక్షి! అతను విశ్వాసి కాడు. దైవసాక్షి అతను విశ్వాసి కానేకాడు" అని అన్నారు. "ఎవరు దైవప్రవక్తా!?" అని అడగ్గా, "తన తుంటరి చేష్టలతో ఇరుగుపొరుగు వారికి మనశ్శాంతి లేకుండా చేస్తున్న వాడు" అని ఆయన సమాధాన మిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

وفي روايةٍ لمسلمٍ: «لا يَدْخُلُ الجَنَّةَ مَنْ لا يَأْمَنُ جَارُهُ بَوَائِقَهُ».

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో తన తుంటరి చేష్టలతో ఇరుగుపొరుగు వారికి మనశ్శాంతి లేకుండా చేసేవాడు స్వర్గంలోకి ప్రవేశించలేడు" అని ఉంది.

«الْبَوَائِقُ»: الْغَوَائِلُ وَالشُّرُورُ.

'బవాయిఖ్' అంటే మోసాలు, తుంటరి చేష్టలు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇరుగుపొరుగు వారిని కష్టపెట్టడం ఎంతటి ఘోరమైన పాపమంటే దానివల్ల మనిషి పరలోకంలో స్వర్గానికి నోచుకోలేకపోతాడు.

٣٠٨ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «يَا نِسَاءَ الْمُسْلِمَاتِ! لا تَحْقِرَنَّ جَارَةٌ لِجَارَتِهَا وَلَوْ فِرْسِنَ شَاةٍ» متفقٌ عليه.

308. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) మహిళలతో ఇలా అన్నారు : ముస్లిం మహిళల్లారా! ఏ ఇరుగింటి స్త్రీ తన పొరుగింటావిడ (ఇచ్చిన కానుక)ను అల్పమైనదిగా భావించకూడదు సుమా! అది మేక కాలి గిట్ట అయినా సరే! *(బుఖారీ - ముస్లిం)*

ముఖ్యాంశాలు

ఒకేచోట నివసించేవారు ఒండొకరికి కానుకలు ఇచ్చిపుచ్చుకుంటూ ఉండాలి. దీనివల్ల

పరస్పరం ప్రేమాభిమానాలు పెంపొందుతాయి. ధనికులు తమ స్థోమతకు తగ్గట్టుగా, అదేవిధంగా పేదవారు తమకు ఉన్నంతలోనే ఇరుగుపొరుగువారికి కానుకలు ఇచ్చిపుచ్చుకుంటూ ఉండాలి. పేదవారు "ఇంత మామూలు వస్తువు కానుకగా ఎలా ఇవ్వాలా?" అని ఎప్పుడూ అనుకోకూడదు. చిత్తశుద్ధితో ఇస్తే అది ఎంత మామూలు వస్తువైనప్పటికీ దేవుని సన్నిధిలో స్వీకృతిని పొందుతుంది.

అలాగే ధనవంతులు కూడా పేదవారిచ్చే కానుకలను స్వీకరించి వారిని ఆదరించాలి. అయితే ధనికులు మాత్రం పేదవారికయినా తమ స్థోమతకు తగిన కానుకలే ఇవ్వాలి. తమకిష్టం లేని వస్తువుల్ని, పాడయిపోయిన ఆహారపదార్థాల్ని తమ ఇరుగుపొరుగున ఉంటున్న పేదవారికి ఇవ్వటం భావ్యం కాదు. ఇలా చేయటం వల్ల ఇరుగుపొరుగు పేదవారిని అధములుగా భావించినట్లవుతుంది. కానుకలు ఇచ్చేది ఎదుటివారి పట్ల తమకున్న గౌరవాన్ని, ప్రేమను తెలియజేయటం కోసమే. అలాంటప్పుడు పొరుగున ఉంటున్న పేదవారిని అల్పులుగా భావిస్తూ వారికేదైనా ఇస్తే అది కానుక ఎలా అవుతుంది? దానికి దేవుని దృష్టిలో ఎలాంటి విలువా లేదు. ఒకవేళ ఎదుటివ్యక్తిని అల్పునిగా భావించకుండా తన దగ్గరున్న మామూలు వస్తువేదైనా వినియోగంలో లేకపోతే దాన్ని ఏ పేదవాడికైనా ఇచ్చివేయడంలో తప్పులేదు. అయితే ఇచ్చే వస్తువు ఉపయోగకరమైనదయి ఉండాలి.

٣٠٩ ـ وعنه، أن رسولَ الله ﷺ **قال:** «لا يَمْنَعْ جَارٌ جَارَهُ أَنْ يَغْرِزَ خَشَبَةً في جدَارِهِ»، ثُمَّ يَقُولُ أَبو هريرةَ: مَا لي أَرَاكُمْ عَنْهَا مُعْرِضِينَ! وَاللهِ! لأَرْمِيَنَّ بِهَا بَيْنَ أَكْتَافِكُمْ. متفقٌ عليه. رُوِيَ «خَشَبَهُ» بِالإِضَافَةِ وَالجَمْعِ. وَرُوِيَ «خَشَبَةً» بالتَّنوينِ عَلى الإِفْرَادِ. وقوله: ما لي أَرَاكُمْ عَنْهَا مُعْرِضِينَ: يَعْني عَنْ هذِهِ السُّنَّةِ.

309. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : తన గోడకు తన పొరుగు వాడు గూటం కొట్టుకుంటా నంటే దానికి ఎవడూ అభ్యంతరం పెట్టకూడదు.

ఈ హదీసు వినిపించిన తరువాత అబూ హురైరా, (ప్రజలతో) "మరి మీరు ఈ హదీసును నిర్లక్ష్యం చేస్తున్నారెందుకు? దైవసాక్షి! (మీరు ఎంత వినిపించుకోక పోయినా) నేనీ హదీసును మీ మధ్య ప్రవేశపెట్టితీరుతాను" అని అనేవారు.

'ఖషబహు' మరియు 'ఖషబతన్'. ఈ పదం రెండు విధాలుగానూ ఉల్లేఖించబడింది. 'ఖషబహు' అన్నది సంయోగ పదం. ఇందులో 'ఖషబ' బహువచనం.

'మీరు వైముఖ్యం చూపటం నేను గమనిస్తున్నాను. అంటే దైవప్రవక్త వారి ఈ ఆదేశం పట్ల వైముఖ్యం చూపుతున్నారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వాణిజ్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

రెండు ఇరుగుపొరుగు ఇండ్లకు ఒకే గోడ ఉన్నప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. ఇద్దరికీ ఒకే గోడ ఉన్నప్పుడు దానికి మేకులుగాని, గూటం గాని కొట్టే అవసరం వారిలో ఎవరికైనా ఏర్పడవచ్చు. ఉమ్మడి గోడను ఉపయోగించుకోవటంలో ఆ ఇద్దరికీ సమాన హక్కు ఉంటుంది. అలాంటప్పుడు పొరుగువాని హక్కును కాదనటం సమంజసం కాదు. పొరుగువాడు తన గోడలో మేకు కొట్టుకోవటానికి కూడా అనుమతించకపోవటం మనిషి సంకుచిత స్వభావాన్ని సూచిస్తుంది. కొన్ని సందర్భాలలో ప్రజలు పొరుగింటి నుంచి ఏ కాస్త శబ్దం వచ్చినా ఏదో కొంప మునిగిపోయినట్లు అతిగా ఆవేశపడిపోతుంటారు. ప్రతి చిన్న ఇబ్బందికీ పోట్లాటకు దిగుతుంటారు. ఇవి నైతికంగా ఎంతో దిగజారిన చేష్టలు. ఒక విశ్వాసికి ఇవి ఎంతమాత్రం శోభించవు. పైగా ఇరుగుపొరుగువారి పట్ల ఉత్తమంగా వ్యవహరించాలి. సానుభూతి, సహకార భావాలతో కలిసిమెలసి ఉండాలి.

٣١٠ ـ وعنه، أن رسولَ اللهِ ﷺ قال: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلا يُؤْذِ جَارَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيُكْرِمْ ضَيْفَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيَقُلْ خَيْراً أَوْ لِيَسْكُتْ» متفق عليه.

310. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించే వ్యక్తి తన పొరుగువాడిని కష్టపెట్టకూడదు. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించే వాడు అతిథికి మర్యాద చెయ్యాలి. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించే వాడు పలికితే మంచిమాట పలకాలి లేదా ఊరుకోవాలి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఈమాన్ (విశ్వాస) శుభాలను గురించి వివరించటం జరిగింది. పై హదీసులో పేర్కొనబడిన సద్గుణాలు ఒక విశ్వాసిలో గనక లేకపోతే అతని విశ్వాసం శుభరహితమని గ్రహించాలి. ఆచరణలేని విశ్వాసం నిష్ఫల వృక్షంతో సమానం.

٣١١ ـ وعن أَبي شُرَيح الخُزَاعِيِّ رضي الله عنه، أَنَّ النَّبِيَّ ﷺ قال: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيُحْسِنْ إِلَى جَارِهِ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيُكْرِمْ ضَيْفَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيَقُلْ خَيْراً أَوْ لِيَسْكُتْ» رواه مسلم بهذا اللفظ، وروى البخاري بعضه.

311. హజ్రత్ అబూ షురైహ్ ఖుజాయీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించేవాడు తన ఇరుగుపొరుగువారి పట్ల ఉత్తమంగా వ్యవహరించాలి. అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించేవాడు తన (ఇంటికి వచ్చిన) అతిథికి గౌరవం ఇవ్వాలి. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించే వాడు పలికితే మంచిమాట పలకాలి లేదా మౌనంగా ఉండాలి. (ఈ హదీసును ఈ వాక్యాలతో ఇమామ్ ముస్లిం ఉల్లేఖించారు. ఇమామ్ బుఖారీ ఇందులోని కొంతభాగాన్ని మాత్రమే ఉల్లేఖించారు.)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٣١٢ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قُلْتُ: يا رسولَ اللهِ! إِنَّ لِي جَارَيْنِ، فَإِلَىٰ أَيِّهِمَا أُهْدِي؟ قال: «إِلَىٰ أَقْرَبِهِمَا مِنْكِ بَاباً» رواه البخاري.

312. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : నేను దైవప్రవక్తతో (మాట్లాడుతూ) "దైవప్రవక్తా! నాకు ఇద్దరు పొరుగువాళ్ళున్నారు. నేను వారిలో కానుకను ఎవరికి ఇవ్వాలి?" అని అడిగాను. దానికి ఆయన "వారిలో ఎవరి గడప నీకు దగ్గరగా ఉంటే వారికి ఇవ్వు" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇరుగుపొరుగు వారందరికీ కానుకలు పంపే తాహతు లేని పరిస్థితిలో వారిలో ఏ ఒక్కరికో కానుక ఇవ్వదలచుకుంటే తమకు అత్యంత సమీపంలో ఉన్న పొరుగువారికి ఆ కానుక ఇవ్వాలి.

٣١٣ - وعن عبد الله بن عُمر رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «خَيْرُ الأصْحَابِ عِنْدَ الله تعالى خَيْرُهُمْ لِصَاحِبِهِ، وَخَيْرُ الجِيرَانِ عِنْدَ الله تعالى خَيْرُهُمْ لِجَارِهِ» رواه الترمذي وقال: حديث حسن.

313. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : తన సహచరుల పట్ల ఉత్తమంగా మెలిగేవాడే దేవుని దృష్టిలో అత్యుత్తమ సహచరుడు. తమ ఇరుగుపొరుగువారి పట్ల ఉత్తమంగా మెలగేవాడే దేవుని దృష్టిలోనూ అత్యుత్తమ పొరుగువాడు. (దీనిని తిర్మిజీ ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు.)

(జామె తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

'సహచరుడు' అన్న పదం విస్తృతార్థంలో వాడబడింది. తమ నివాస ప్రాంతంలోని సహచరులు, ప్రయాణంలో పరిచితులైన సహచరులందరూ దీని క్రిందికి వస్తారు. జీవితంలో తారసపడే ప్రతి వ్యక్తి పట్ల మంచిగా మెలగాలి. అలాగే ఇరుగుపొరుగువారితో కూడా సత్సంబంధాలు కలిగి ఉండాలి. దైవసామీప్యాన్ని, ఆయన ప్రసన్నతను పొందటానికి ఇదెంతో మేలైన మార్గం.

40వ అధ్యాయం

٤٠ ـ بَابُ بِرِّ الْوَالِدَيْنِ وَصِلَةِ الأَرْحَامِ

తల్లిదండ్రుల యెడల గౌరవాన్ని కలిగి ఉండాలి. బంధువుల హక్కులను నెరవేర్చాలి.

قال الله تعالى: ﴿ ۞ وَٱعْبُدُوا۟ ٱللَّهَ وَلَا تُشْرِكُوا۟ بِهِۦ شَيْـًٔا ۖ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَٰنًا وَبِذِى ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ وَٱلْمَسَٰكِينِ وَٱلْجَارِ ذِى ٱلْقُرْبَىٰ وَٱلْجَارِ ٱلْجُنُبِ وَٱلصَّاحِبِ بِٱلْجَنۢبِ وَٱبْنِ ٱلسَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَٰنُكُمْ ﴾ [النساء: ٣٦]، وقال تعالى: ﴿ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِى تَسَآءَلُونَ بِهِۦ وَٱلْأَرْحَامَ ﴾ [النساء: ١]، وقال تعالى: ﴿ وَٱلَّذِينَ يَصِلُونَ مَآ أَمَرَ ٱللَّهُ بِهِۦٓ أَن يُوصَلَ ﴾ الآيـــــة [الرعد: ٢١]،

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మీరంతా అల్లాహ్‌కు దాస్యం చెయ్యండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా నిలబెట్ట కండి. తల్లిదండ్రుల యెడల సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథలూ, నిరు పేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాట సారులు, మీ అధీనంలో ఉన్న దాసదాసీజనం పట్ల ఉదార బుద్ధితో వ్యవహరించండి."

(అన్ నిసా : 36)

వేరొకచోట ఇలా సెలవిస్తున్నాడు :

"ఏ దేవుని పేరు చెప్పుకొని మీరు పరస్పరం మీ మీ హక్కులను కోరుకుంటారో, ఆ దేవునికి భయపడండి." (అన్ నిసా : 1)

ఇంకొకచోట ఇలా అంటున్నాడు :

"వారి (విశ్వాసుల) వైఖరి ఎలా ఉంటుందంటే, స్థిరపరచండి అని అల్లాహ్ ఆదేశించిన సంబంధాలను స్థిరపరుస్తారు." (అర్రాద్ : 21)

మరొకచోట ఆయన ఇలా అన్నాడు :

"తన తల్లిదండ్రుల పట్ల సద్భావంతో మెలగమని

وقال تعالى: ﴿ وَوَصَّيْنَا ٱلْإِنسَٰنَ بِوَٰلِدَيْهِ حُسْنًا ﴾ [العنكبوت: ٨]، وقال تعالى: ﴿ وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوٓا۟ إِلَّآ إِيَّاهُ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَٰنًا إِمَّا يَبْلُغَنَّ عِندَكَ ٱلْكِبَرَ أَحَدُهُمَآ أَوْ كِلَاهُمَا فَلَا تَقُل لَّهُمَآ أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُل لَّهُمَا قَوْلًا كَرِيمًا ﴿٢٣﴾ وَٱخْفِضْ لَهُمَا جَنَاحَ ٱلذُّلِّ مِنَ ٱلرَّحْمَةِ وَقُل رَّبِّ ٱرْحَمْهُمَا كَمَا رَبَّيَانِى صَغِيرًا ﴾ [الإسراء: ٢٣، ٢٤]،

మేము మానవునికి ఉపదేశించాము." (అల్ అన్‌కబూత్ : 8)

ఆయన ఇంకా ఇలా అన్నాడు :

"నీ ప్రభువు ఇలా నిర్ణయం చేశాడు: మీరు కేవలం ఆయనను తప్ప మరెవరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించండి. ఒకవేళ మీ వద్ద వారిలో ఒకరుగాని ఇద్దరుగాని ముసలివారై ఉంటే, వారి ముందు విసుగ్గా 'ఛీ' అని కూడా అనకండి. వారిని కసురుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగా మాట్లాడండి. మృదుత్వమూ, దయాభావమూ కలిగి వారిముందు నిన్రములై ఉండండి. ఇంకా, "ప్రభూ! బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పోషించినట్లు, నీవు వారిపై కరుణ జూపు" అంటూ ప్రార్థిస్తూ ఉండండి." (అల్ ఇస్రా : 33, 34)

وقال تعالى: ﴿ وَوَصَّيْنَا ٱلْإِنسَٰنَ بِوَٰلِدَيْهِ حَمَلَتْهُ أُمُّهُۥ وَهْنًا عَلَىٰ وَهْنٍ وَفِصَٰلُهُۥ فِى عَامَيْنِ أَنِ ٱشْكُرْ لِى وَلِوَٰلِدَيْكَ ﴾ [لقمان: ١٤].

ఇంకొకచోట ఇలా అన్నాడు :

"మానవుడు తన తల్లిదండ్రుల హక్కును గుర్తించాలని న్యాయంగా మేమే అతనికి నిర్దేశించాము. అతని తల్లి బలహీనతపై బలహీనతను సహించి అతనిని తన కడుపున మోసింది. అతను పాలు విడిచిపెట్టటానికి రెండు సంవత్సరాలు పట్టింది. (ఇందుకే మేము అతనికి) "నాకు కృతజ్ఞుడవై ఉండు, నీ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపు (అని ఉపదేశించాము.)" (లుఖ్మాన్ : 14)

٣١٤ ـ عن أبي عبد الرحمٰن عبد الله بن مسعود رضي الله عنه قال: سَأَلْتُ النبيَّ ﷺ: أَيُّ الْعَمَلِ أَحَبُّ إلى اللهِ تَعَالى؟ قال: «الصَّلاةُ عَلَى وَقْتِهَا»،

314. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (స)ను "దైవానికి ప్రీతికరమైన ఆచరణ ఏది?" అనడిగాను. దానికి ఆయన "వేళకు

نమాజు చేయడం" అని సమాధాన మిచ్చారు. నేను "ఆ తరువాత ఏది?" అని అడిగాను. ఆయన (స) "తల్లి దండ్రుల పట్ల మంచిగా మెలగటం" అని అన్నారు. "ఆ తరువాత ఏది?" అని అడిగాను. అందుకాయన "దైవ మార్గంలో పోరాడటం" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قال: «بِرُّ الْوَالِدَيْنِ»، قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قال: «الْجِهَادُ فِي سَبِيلِ اللهِ» متفقٌ عليه.

(సహీహ్ బుఖారీలోని నమాజు వ్యవధుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేళకు నమాజు పాటించటమంటే నమాజుకు సమయం కాగానే తొందరగా నమాజు చేసుకోవటం లేదా క్రమం తప్పకుండా పాటించటమని భావం. ప్రాపంచిక కార్యకలాపాల్లో నిమగ్నులై నమాజును నిర్లక్ష్యం చేయటం తగదు. నమాజు మరియు దైవమార్గంలో పోరాటం-ఈ రెండూ ధర్మంలో అత్యంత శ్రేష్ఠమైన ఆచరణలు. వీటితోపాటు తల్లిదండ్రుల పట్ల మంచిగా మెలగటాన్ని ప్రస్తావించటం వల్ల దాని ప్రాముఖ్యత వెల్లడౌతోంది.

315. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: బానిసత్వంలో మగ్గు తున్న తండ్రిని కొని ఆయనకు విముక్తి ప్రసాదిస్తేనే తప్ప సంతానం ఆయన రుణం తీర్చుకోలేదు. *(ముస్లిం)*

٣١٥ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لا يَجْزِي وَلَدٌ وَالِداً إِلَّا أَنْ يَجِدَهُ مَمْلُوكاً، فَيَشْتَرِيَهُ، فَيُعْتِقَهُ» رواه مسلم.

(సహీహ్ బుఖారీలోని బానిస విముక్తి ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక బానిసకు స్వేచ్ఛ ఇవ్వడమంటే అతనికి ఓ కొత్త జీవితాన్ని ప్రసాదించటంతో సమానం. అదేవిధంగా సంతానం ఇహలోకంలోకి అడుగుపెట్టడానికి తండ్రే మూలకారకుడు గనక ఆయనకు ఎన్ని సేవలు చేసినప్పటికీ సంతానం ఆయన రుణాన్ని తీర్చుకోలేదు. తల్లిదండ్రుల స్థానం అంత గొప్పది మరి!

316. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్‌ను,

٣١٦ ـ وعنه أيضاً رضي الله عنه، أن رسولَ اللهِ ﷺ قال: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيُكْرِمْ ضَيْفَهُ، وَمَنْ كَانَ

فَلْيُؤْمِنْ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيَصِلْ رَحِمَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَصْمُتْ» متفقٌ عليه.

అంతిమదినాన్ని విశ్వసించే వ్యక్తి తన (ఇంటికొచ్చిన) అతిథిని గౌరవించాలి. అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించే వ్యక్తి తన బంధువులతో సత్సంబంధాలు పెట్టుకోవాలి. అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించే వ్యక్తి పలికితే మంచి మాటే పలకాలి లేదా మౌనం వహించాలి." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

'సిలారహ్మ్' (బంధుప్రేమ) అంటే బంధువులతో ఉత్తమంగా వ్యవహరించటం, ఎల్లప్పుడూ వారితో సత్సంబంధాలను కొనసాగించటం. కనుక బంధువులెవరయినా అనుచితంగా ప్రవర్తిస్తూ బంధుత్వాల తెగత్రెంపులకు పాల్పడినప్పటికీ బంధుత్వ హక్కులను నిర్వర్తించటంలోగాని, వారితో సత్సంబంధాలు పెట్టుకోవటంలోగాని తమ తరపునుంచి ఎలాంటి లోటూ రానివ్వకూడదు. 'బంధుప్రేమ' అంటే ఇదే. ఇస్లామీయ షరీఅత్‌లో బంధుప్రేమకు ఎంతో ప్రాముఖ్యముంది. బంధువుల పట్ల మంచిగా మెలగాలని ఇస్లాం తాకీదు చేస్తోంది. తండ్రి తరపు బంధువులు, తల్లి తరపు బంధువులు ఇరువర్గాలవారూ బంధువుల క్రిందికే వస్తారు. వారందరితోనూ సద్భావంతో మెలగటం చాలా అవసరం.

٣١٧ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «إنَّ الله تَعالى خَلَقَ الخَلْقَ حَتَّى إذَا فَرَغَ مِنْهُمْ قَامَتِ الرَّحِمُ، فَقَالَتْ: هٰذَا مَقَامُ الْعَائِذِ بِكَ مِنَ الْقَطِيعَةِ، قال: نَعَمْ أمَا تَرْضَيْنَ أَنْ أَصِلَ مَنْ وَصَلَكِ، وَأَقْطَعَ مَنْ قَطَعَكِ؟ قالت: بَلَى، قال: فَذٰلِكَ لَكِ»، ثم قال رسولُ الله ﷺ: «اقْرَؤُوا إِنْ شِئْتُمْ: ﴿فَهَلْ عَسَيْتُمْ إِن تَوَلَّيْتُمْ أَن تُفْسِدُوا فِي الْأَرْضِ وَتُقَطِّعُوا أَرْحَامَكُمْ ۝ أُولَٰئِكَ الَّذِينَ لَعَنَهُمُ اللَّهُ فَأَصَمَّهُمْ وَأَعْمَىٰ

317. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : దేవుడు సమస్త సృష్టిరాసుల్ని సృష్టించిన తరువాత 'బంధుత్వం' లేచి నిలబడి "(దేవా!) నేను బంధుత్వాల తెగత్రెంపుల బారినుండి నీ శరణు కోరుకుంటున్నాను" అని అంది. దానికి "అయితే నీతో సత్సంబంధాలు పెట్టుకున్న వాడితో నేనూ సత్సంబంధాలు పెట్టుకుంటాను. నీతో తెగత్రెంపులు చేసుకున్నవాడితో నేనూ తెగత్రెంపులు చేసుకుంటాను, ఇది

أبصارهم ﴾ [محمد: ٢٢، ٢٣]» متفقٌ عليه.

నీకిష్టమే కదా!" అని అడిగాడు దేవుడు. దానికి బంధుత్వం "ఇష్టమే ప్రభూ!" అని అంది. అప్పుడు దేవుడు "సరే ఆ భాగ్యం నీకు దక్కుతుంది" అని అన్నాడు.

ఈ విషయం గురించి మీకు ప్రమాణం కావాలనుకుంటే దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ వాక్యాలు చదువుకోండి.

وفي رواية للبخاري: «فقال الله تعالى: مَنْ وَصَلَكِ، وَصَلْتُهُ، وَمَنْ قَطَعَكِ، قَطَعْتُهُ».

"ఒకవేళ మీరు విముఖులైపోతే భూమిపై మళ్ళీ కల్లోలాన్ని రేకెత్తిస్తారు. పరస్పరం బంధుత్వాల తెగత్రెంపులు చేసుకుంటారు. అల్లాహ్ శపించింది, అంధులుగానూ, బధిరులుగానూ చేసింది ఇలాంటి వారినే." (ముహమ్మద్ : 22, 23) *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో "దేవుడు ఇలా అన్నాడు : నీతో సత్సంబంధాలు పెట్టుకున్నవాడితో నేనూ సత్సంబంధాలు పెట్టుకున్నాను. నీతో తెగత్రెంపులు చేసుకున్నవాడితో నేనూ తెగత్రెంపులు చేసుకున్నాను" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంధువుల పట్ల మంచిగా మెలిగితే దేవుడు కూడా సంతోషిస్తాడు. దీనికి భిన్నంగా బంధువుల హక్కుల్ని నెరవేర్చకుండా వారితో సత్సంబంధాలు కొనసాగించటానికి నిరాకరించటం దైవాగ్రహానికి కారణభూతమవుతుంది. ఈ హదీసు కూడా బంధుప్రేమను గురించి తాకీదు చేస్తోంది.

٣١٨ ـ وعنه رضي الله عنه قال:

جَاءَ رَجُلٌ إلى رسولِ الله ﷺ فقال: يارسولَ الله! مَنْ أَحَقُّ النَّاسِ بِحُسْنِ صَحَابَتِي؟ قال: «أُمُّكَ»، قال: ثُمَّ مَنْ؟ قال: «أُمُّكَ»، قال: ثُمَّ مَنْ؟ قال: «أُمُّكَ»، قال: ثُمَّ مَنْ؟ قال: «أَبُوكَ» متفقٌ عليه.

وفي روايةٍ: يا رسولَ الله! مَنْ أَحَقُّ بِحُسْنِ الصُّحْبَةِ؟ قال: «أُمُّكَ، ثُمَّ أُمُّكَ، ثُمَّ أُمُّكَ، ثُمَّ أَبَاكَ، ثُمَّ أَدْنَاكَ أَدْنَاكَ». وَ«الصَّحَابَةُ» بِمَعْنَى: الصُّحْبَةِ. وقوله: «ثُمَّ أَبَاكَ» هَكَذَا هو منصوب بفعلٍ محذوفٍ، أي: ثم بِرَّ أباك. وفي رواية: «ثُمَّ أَبُوكَ»، وهذا واضِح.

318. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నా సత్ప్రవర్తనకు అందరికన్నా ఎక్కువ హక్కుదారులెవరు?" అని అడిగాడు. దానికి ఆయన "నీ తల్లి" అని చెప్పారు. "ఆ తరువాత ఎవరు?" అని అడిగాడా వ్యక్తి. దానికి ఆయన 'నీ తల్లి' అనే చెప్పారు. ఆ వ్యక్తి మళ్ళీ, "ఆ తరువాత ఎవరు?" అని అడిగాడు. అప్పుడు కూడా "నీ తల్లి" అనే చెప్పారు దైవప్రవక్త (స). ఆ వ్యక్తి మళ్ళీ అడిగాడు "ఆ తరువాత ఎవరు?" అని. అప్పుడు ఆయన 'నీ తండ్రి' అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "దైవ ప్రవక్తా! నా సత్ప్రవర్తనకు ఎవరెక్కువ హక్కుదారులు?" అని ఆ వ్యక్తి అడగ్గా "నీ తల్లి. ఆ తరువాత నీ తల్లే. ఆ తరువాత కూడా నీ తల్లే. ఆ తరువాత నీ తండ్రి. తరువాత నీకు ఎవరెంత దగ్గరి వారయితే వారు" అని ఆయన చెప్పారు.

'సహాబా' అంటే సహచర్యం, సత్ప్రవర్తన అన్న అర్థంలో వాడబడింది. 'సుమ్మ అబాక' అంటే ఆ తరువాత నీవు నీ తండ్రిపట్ల మెలగు అని అర్థం. 'అబాక' అనుకుంటే వాక్యంలో ఓ క్రియ అంతర్థానంగా ఉందని భావించాల్సి వస్తుంది. కాని వేరొక ఉల్లేఖనంలో స్పష్టంగా

'సుమ్మ అబూక' అని ఉంది. (ఈ సందర్భంలో క్రియ అంతర్థానంగా ఉందని భావించాల్సిన అవసరం ఉండదు.)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా కుమారులు లేక కుమార్తెలు చూపే సత్ప్రవర్తనకు తండ్రికన్నా తల్లి మూడు రెట్లు ఎక్కువ హక్కుదారు అవుతుందని తెలుస్తోంది. దీనికి స్త్రీ శారీరక బలహీనత ఒక కారణం కావచ్చు. ఈ శారీరక బలహీనత కారణంగా తల్లి తన సంతానంపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది. రెండో విషయం ఏమిటంటే తల్లి తన సంతానం కోసం మూడు దుర్భరమైన కష్టాలను భరిస్తుంది. ఈ కష్టాల్లో తండ్రి ఏ విధంగానూ పాలుపంచుకోడు. 1. తొమ్మిది మాసాలపాటు తల్లి బిడ్డను తన కడుపున మోస్తుంది. 2. జీవన్మరణాల సమస్య వంటి ప్రసవవేదనను భరిస్తుంది. 3. ప్రసవించిన తరువాత రెండు సంవత్సరాల పాటు బిడ్డకు పాలిస్తుంది. ఈ కష్టాలవల్ల రాత్రిళ్ళు ఆమె నిద్రపాడవుతుంది. ఆమె సౌందర్యం కళావిహీనమై పోయి ఆరోగ్యం దెబ్బతింటుంది. బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడటం కోసం ఒక్కోసారి ఆమెకు ఆహార విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ఎడతెరిపి లేకుండా ఇన్ని కష్టాలు, బాధలు భరించాల్సి వస్తుంది. కనుకనే ఇస్లాం ధర్మం తల్లికి ఎంతో ఉన్నత స్థానాన్ని ప్రసాదించింది.

٣١٩ ـ وعنه، عن النَّبِيِّ ﷺ قال: «رَغِمَ أَنْفُ، ثُمَّ رَغِمَ أَنْفُ، ثُمَّ رَغِمَ أَنْفُ مَنْ أَدْرَكَ أَبَوَيهِ عِنْدَ الْكِبَرِ، أَحَدَهُمَا أَوْ كِلَيْهِمَا، فَلَمْ يَدْخُلِ الجَنَّةَ» رواه مسلم.

319. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం): "ముసలి వారై పోయిన తల్లి దండ్రులు - వారిరువురిలో ఒక్కరుగాని లేక ఇద్దరుగాని బ్రతికుండగా (వారికి సేవ చేసుకొని) స్వర్గంలోకి ప్రవేశించ లేకపోయినవాడి ముక్కుకి మన్ను తగల! వాడి ముక్కుకి మన్ను తగల! వాడి ముక్కుకి మన్ను తగల!" అని మూడు సార్లు శపించారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముక్కుకి మన్ను తగలడమంటే పరాభవం పాలవటమని అర్థం. తల్లిదండ్రుల యెడల మంచిగా మెలిగి, వారికి సేవ చేసి దైవప్రసన్నతను పొందనివాడు నిజంగా దురదృష్టవంతుడే. దీనికి భిన్నంగా తల్లిదండ్రులకు సేవచేసినవాడికి పరలోకంలో స్వర్గసుఖాలు లభిస్తాయి. తల్లిదండ్రులు ముసలివారయినా, కాకపోయినా ఎల్లప్పుడూ వారికి సేవ చేస్తుండాలి. సాధారణంగా వృద్ధాప్యంలో తల్లిదండ్రులు తమ సంతానంపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది. అందుకే హదీసులో ప్రత్యేకంగా వృద్ధాప్య ప్రస్తావన తేబడింది. ఇలాంటి దైన్యస్థితిలో తల్లిదండ్రుల్ని నిస్సహాయులుగా వదలిపెట్టడం మనిషి కసాయితనాన్ని సూచిస్తుంది. తాము చేసిన ఈ పాపానికి శిక్షగా సంతానం పరలోకంలో స్వర్గభాగ్యాన్ని కోల్పోతుంది.

٣٢٠ ـ وعنه رضي الله عنه أن رجلاً قال: يا رسولَ الله! إنَّ لِي قَرَابَةً أَصِلُهُمْ وَيَقْطَعُونِي، وَأُحْسِنُ إِلَيْهِمْ وَيُسِيئُونَ إِلَيَّ، وَأَحْلُمُ عَنْهُمْ وَيَجْهَلُونَ عَلَيَّ، فقال: «لَئِنْ كُنْتَ كَمَا قُلْتَ، فَكَأَنَّمَا تُسِفُّهُمُ المَلَّ، وَلا يَزَالُ مَعَكَ مِنَ اللهِ ظَهِيرٌ عَلَيْهِمْ مَا دُمْتَ عَلَى ذٰلِكَ» رواه مسلم.

وَ«تُسِفُّهُم» بضم التاءِ وكسرِ السين المهملةِ

320. హజ్రత్ అబూ హురైరా (రజి)గారే చేసిన కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (స) వద్దకు వచ్చి, "దైవప్రవక్తా! నా బంధువులు కొందరున్నారు. నేను వారితో సత్సంబంధాలు కొనసాగించాలని ప్రయత్నిస్తున్నప్పటికీ వారు మాత్రం నాతో తెగత్రెంపులు చేసుకోవాలని చూస్తున్నారు. నేను వారిపట్ల మంచిగా మెలగుతుంటే వారేమో నాకు కీడు తలపెడుతున్నారు. నేను వారిపట్ల ఉదారవైఖరిని అనుసరిస్తుంటే వారు మాత్రం నాపట్ల మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారు" అని దైవప్రవక్తకు తన గోడు వినిపించుకున్నాడు. అతని మాటలు విని ఆయన, 'నువ్వు చెప్పింది నిజమే అయితే నువ్వు వారి నోళ్ళల్లో వేడిబూడిదను పోస్తున్నావనుకో. నువ్వు మాత్రం వారిపట్ల ఇలాగే సత్ప్రవర్తనతో మెలగుతున్నంతకాలం దేవుని తరపు నుండి వారికి వ్యతిరేకంగా ఒక సహాయకుడు నీ వెంట ఉంటాడు" అని అన్నారు. *(ముస్లిం)*

وتشديد الفاءِ، وَ«المَلُّ» بفتح الميم، وَتشديد اللام وهو الرَّمَادُ الحَارُّ: أَيْ كَأَنَّمَا تُطْعِمُهُمُ الرَّمَادَ الحَارَّ، وَهُوَ تَشْبِيهٌ لِمَا يَلْحَقُهُمْ مِنَ الإِثْمِ بِمَا يَلْحَقُ آكِلَ الرَّمَادِ الحَارِّ مِنَ الأَلَمِ، وَلا شَيْءَ عَلَى هَذَا المُحْسِنِ إِلَيْهِمْ، لَكِنْ يَنَالُهُمْ إِثْمٌ عَظِيمٌ بِتَقْصِيرِهِمْ فِي حَقِّهِ، وَإِدْخَالِهِمُ الأَذَى عَلَيْهِ، وَالله أعلم.

'తుసిప్పుహుముల్ మల్ల' అంటే నువ్వు వారికి వేడిబూడిద తినిపిస్తున్నావని అర్థం. దైవప్రవక్త (సల్లం) ఇచ్చిన ఈ ఉదాహరణలోని ఆంతర్యం ఏమిటంటే, కాలుతున్న బూడిద తింటున్నవాడికి నోరు కాలినట్లే బంధుత్వాల తెగ త్రెంపులకు పాల్పడుతున్నవాడి పాపం కూడా పండుతూ ఉంటుంది. అయితే వారిపట్ల మంచిగా మెలగుతున్న వ్యక్తి మాత్రం నిందార్హుడు కాడు. అతని హక్కుల్ని కాలరాసి, అతణ్ణి బాధపెడు తున్నందుకు బంధువిచ్ఛిత్తికి పాల్పడిన వారే మహాపరాధులుగా పరిగణించ బడతారు. (వల్లాహు ఆలము)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతర బంధువులు తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారన్న నెపంతో తాము కూడా వారితో బంధుత్వాన్ని త్రెంచుకోవటం భావ్యం కాదు. ఎందుకంటే ఇస్లాంలో ఇతర బంధువులు తమకు అపకారం తలపెట్టినప్పటికీ తాము మాత్రం వారితో ఉపకార భావంతోనే మెలగాలని తాకీదు చేయబడింది. బంధువులతో ఎల్లప్పుడూ మంచిగా మెలిగేవాడు దేవుని దృష్టిలో అత్యంత గౌరవనీయుడిగా, ఆదరణీయుడిగా పరిగణించబడతాడు. అలాంటి వ్యక్తి కోసం దైవం ఆకాశాల నుండి ప్రత్యేక సహాయకులను పంపుతాడు. దీనికి భిన్నంగా బంధుత్వ తెగత్రెంపులకు పాల్పడేవాడు దేవుని దృష్టిలో అత్యంత నీచుడిగా పరిగణించబడతాడు. అతని పర్యవసానం కూడా కాలుతున్న బూడిద తింటున్న వాడి మాదిరిగా అత్యంత హీనంగా ఉంటుంది.

٣٢١ ـ وعن أَنسٍ رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ قال: «مَنْ أَحَبَّ أَنْ يُبْسَطَ له في رِزْقِهِ، وَيُنْسَأَ لَهُ في أَثَرِهِ، فَلْيَصِلْ

321. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : తన ఉపాధిలో సమృద్ధిని, ఆయుష్షులో పెరుగుదలను

رَحِمَهُ» متفقٌ عليه. ومَعْنى «يُنْسَأَ لَهُ في أَثَرِهِ»، أيْ: يُؤَخَّرَ له في أجَلِهِ وَعُمُرِهِ.

కోరుకుంటున్నవాడు తన బంధువులతో సత్సంబంధాలు పెట్టుకోవాలి.

(బుఖారీ - ముస్లిం)

'యున్‌సఅ లహూ ఫీ అసరిహీ' అంటే 'తనకు దీర్ఘాయుష్షువు వొసగబడాలని' అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంధువులతో మంచిగా మెలిగే వ్యక్తికి పరలోకంలో ఎలాగూ పుణ్యం లభిస్తుంది. దాంతోపాటు ఇహలోకంలోనూ అతనికి పై హదీసులో పేర్కొనబడిన రెండు రకాల ప్రయోజనాలు కలుగుతాయి. ఉపాధిలో వృద్ధినొసగబడటమంటే దైవం తరపునుండి నిజంగానే అతని ఉపాధిలో అభివృద్ధి కనిపించవచ్చు లేదా అతని ఉపాధిలో శుభం కలుగుతుందన్న అర్థమైనా కావచ్చు. అదేవిధంగా ఆయుష్షులో పెరుగుదల అంటే నిజంగానే అల్లాహ్ అతని ఆయుష్షుని పొడిగించవచ్చు లేదా అతని ఆయుష్షులో శుభాన్ని ప్రసాదించవచ్చు. ఆయుష్షులో శుభం కలిగితే జీవితంలో మనిషి సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తాడు.

٣٢٢ - وعنه قال: كَانَ أَبُو طَلْحَةَ أَكْثَرَ الأنْصَارِ بِالمَدِينَةِ مَالًا مِنْ نَخْلٍ، وَكَانَ أَحَبُّ أَمْوَالِهِ إِلَيْهِ بَيْرَحَاءَ، وَكَانَتْ مُسْتَقْبِلَةَ المَسْجِدِ، وَكَانَ رسولُ الله ﷺ يَدْخُلُهَا، وَيَشْرَبُ مِنْ مَاءٍ فِيهَا طَيِّبٍ، فَلَمَّا نَزَلَتْ هذه الآيةُ: ﴿لَن تَنَالُواْ ٱلْبِرَّ حَتَّىٰ تُنفِقُواْ مِمَّا تُحِبُّونَ﴾ [آل عمران: ٩٢] قَامَ أَبُو طَلْحَةَ إلى رسول الله ﷺ فقال: يا رسولَ الله! إنَّ اللهَ تَبَارَكَ وَتَعَالى يقول: ﴿لَن تَنَالُواْ ٱلْبِرَّ حَتَّىٰ تُنفِقُواْ مِمَّا تُحِبُّونَ﴾ وإنَّ أَحَبَّ مَالِي إِلَيَّ بَيْرَحَاءُ، وَإِنَّهَا صَدَقَةٌ لله تَعَالَى، أَرْجُو بِرَّهَا وَذُخْرَهَا عِنْدَ الله

322. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం : మదీనా నగరంలోని అన్సార్ ముస్లింలందరిలో హజ్రత్ అబూ తల్హా (రజి) గొప్ప ధనికులు. ఆయనకు అనేక ఖర్జూర తోటలుండేవి. ఆ తోటల్లో ఆయనకు 'బైరహా' తోట అంటే ఎంతో యిష్టం. అది మస్జిదె నబవీకి ముందు భాగంలో ఉండేది. దైవప్రవక్త (స) తరచూ ఆ తోటలోకి వెళుతుండేవారు. అక్కడ దొరికే మంచినీళ్ళు త్రాగేవారు. ఆ కాలంలోనే "మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టనంతవరకు మీరు సత్కార్యస్థాయికి చేరుకోలేరు" అనే దైవసూక్తి (ఆలి ఇమ్రాన్ : 92) అవతరిం

تعالى، فَضَعْهَا يارسولَ اللهِ! حَيْثُ أَرَاكَ اللهُ. فقال رسولُ اللهِ ﷺ: «بَخٍ! ذلِكَ مَالٌ رَابِحٌ، ذلِكَ مَالٌ رَابِحٌ! وَقَدْ سَمِعْتُ مَا قُلْتَ، وَإِنِّي أَرَى أَنْ تَجْعَلَهَا فِي الأَقْرَبِينَ»، فقال أَبُو طَلْحَةَ: أَفْعَلُ يا رسولَ الله! فَقَسَمَهَا أَبُو طَلْحَةَ في أَقَارِبِهِ وبَنِي عَمِّهِ. متفقٌ عليه. وَسَبَقَ بَيَانُ أَلْفَاظِهِ في بَابِ الإِنْفَاقِ مِمَّا يُحِبُّ.

చింది. ఈ సూక్తి అవతరించినప్పుడు హజ్రత్ అబూ తల్హా (రజి) దైవప్రవక్త ముందు ఇలా ప్రకటించారు:

"దైవప్రవక్తా! 'మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (తన మార్గంలో) ఖర్చుపెట్టనంతవరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరని దేవుడంటున్నాడు. అలాగైతే నాకున్న సంపద మొత్తంలో బైరహా తోట నాకు అత్యంత ప్రీతికర మైనది. దాన్ని నేను దైవమార్గంలో దానం చేస్తున్నాను. దానివల్ల నాకు పుణ్యం లభిస్తుందని, ఇంకా పరలోకంలోనూ దాని పుణ్యం నాకోసం నిల్వచేసి ఉంచ బడుతుందని ఆశిస్తున్నాను. దేవుడు ఎలా ఆజ్ఞాపిస్తే అలా మీరు దీనిని వినియోగించండి."

ఆయన మాటలు విని దైవప్రవక్త (స) "ఓహో! ఇదెంతో లాభదాయకమైన సంపదే. నిజంగా ఇదెంతో లాభదాయక మైన సంపద. నువ్వు చెప్పిన మాటలన్నీ నేను విన్నాను. అయితే నువ్వు ఈ సంపదను (అభాగ్యులైన) నీ బంధువు లకు పంచిపెడితే సముచితంగా ఉంటుందని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

దానికి హజ్రత్ అబూ తల్హా (రజి) "మీరు చెప్పినట్లే చేస్తాను దైవప్రవక్తా!" అని అన్నారు. (ఆ తరువాత దైవప్రవక్త సలహాననుసరించి) ఆయన ఆ తోటను

తన బంధువులకు, చిన్నాన్న, పెద్దనాన్న కుమారులకు పంచివేశారు."

(బుఖారీ - ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు ప్రీతికరమైన వస్తువుల త్యాగానికి సంబంధించిన అధ్యాయంలో కూడా వచ్చింది. ఈ హదీసు చివరి భాగంలో బంధుప్రేమ గురించి చెప్పబడింది కాబట్టి సదరు అధ్యాయం క్రింద కూడా దీనిని ప్రస్తావించటం జరిగింది. దీని ద్వారా బోధపడే విషయమేమిటంటే, దానధర్మాలు చేసినప్పుడు ముందుగా తమ సన్నిహిత బంధువులను దృష్టిలో పెట్టుకోవాలి. వారు అవసరాల్లో ఉన్నారనుకుంటే వారికే ఇవ్వాలి. ఆ తరువాత కూడా సదఖా సొమ్ము మిగిలి ఉంటే దానిని ఇతరులకు కూడా దానం చేయవచ్చు. దీనికి భిన్నంగా ఇతరులను సుఖపెట్టి సొంత బంధువులనే విస్మరించటం ఎంతమాత్రం వాంఛనీయం కాదు.

٣٢٣ ـ وعن عبدِ الله بنِ عمرِو بنِ العاص رضي الله عنهما قال: أَقْبَلَ رَجُلٌ إلى نَبِيِّ اللهِ ﷺ، فقال: أُبَايِعُكَ عَلى الهِجْرَةِ وَالجِهَادِ أَبْتَغِي الأَجْرَ مِنَ الله تعالى. قال: «فَهَلْ لَكَ مِنْ وَالِدَيْكَ أَحَدٌ حَيٌّ؟» قال: نَعَمْ بَلْ كِلاهُمَا قال: «فَتَبْتَغِي الأَجْرَ مِنَ اللهِ تعالى؟»، قال: نَعَمْ. قال: «فَارْجِعْ إِلَى وَالِدَيْكَ، فَأَحْسِنْ صُحْبَتَهُمَا» متفقٌ عليه. وهذا لَفْظُ مسلِمٍ.

323. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) వద్దకు వచ్చి, "నేను (ధర్మం కోసం) ప్రస్థానం (హిజ్రత్) చేస్తాననీ, జిహాద్ (ధర్మయుద్ధం)లో పాల్గొంటానని మీతో ప్రమాణం చేసి చెబుతున్నాను. (దీనివల్ల) నాకు దైవం తరపునుండి పుణ్యం లభించాలని కోరుకుంటున్నాను" అని అన్నాడు. అది విని దైవప్రవక్త, ఆ వ్యక్తితో 'నీ తల్లిదండ్రుల్లో ఒకరైనా బ్రతికి ఉన్నారా?' అనడిగారు. దానికావ్యక్తి, 'అవును, ఇద్దరూ బ్రతికి ఉన్నారు' అని సమాధానమిచ్చాడు. అందుకాయన 'నువ్వు నిజంగానే దేవుడు నీకు పుణ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నావా?' అని అడిగారు. అతను 'అవును' అన్నాడు. అప్పుడాయన 'అలాగయితే నువ్వు నీ తల్లిదండ్రుల దగ్గరికి తిరిగి వెళ్ళిపో.

وفي روايةٍ لَهُمَا: جَاءَ رَجُلٌ فَاسْتَأْذَنَهُ في الجِهَادِ فقال: «أَحَيٌّ وَالِدَاكَ؟» قال: نَعَمْ، قال: «فَفِيهِمَا فَجَاهِدْ».

వారిద్దరికీ బాగా సేవ చెయ్యి (అందులోనే నీకు ఆ పుణ్యం లభిస్తుంది)' అని చెప్పి పంపించారు. (బుఖారీ - ముస్లిం) వాక్యాలు మాత్రం ముస్లింవి.

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి తనను ధర్మయుద్ధంలో పాల్గొనడానికి అనుమతించమని కోరాడు. దానికి ఆయన "నీ తల్లిదండ్రులు బ్రతికి ఉన్నారా?" అని అడిగారు. ఆ వ్యక్తి 'ఉన్నార'న్నాడు. అతని జవాబు విని ఆయన "అయితే వారిద్దరి సేవలోనే పోరాడుతూ ఉండు" అని చెప్పి పంపించారు.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణ పరిస్థితుల్లో జిహాద్ సామాజిక బాధ్యత(ఫర్జె కిఫాయా)గా పరిగణించబడుతుంది. అలాంటప్పుడు ముస్లింలందరూ కాకుండా పరిస్థితుల స్వరూపానికి అనుగుణంగా కొంతమంది సైన్యంలో చేరితే అందరి తరపున ఆ బాధ్యత నెరవేరుతుంది. ఇలాంటి సాధారణ పరిస్థితుల్లో సైన్యంలో చేరాలన్నా లేక యుద్ధంలో పాల్గొనాలన్నా తల్లిదండ్రుల అనుమతిని పొందటం అవసరం. ఎందుకంటే తల్లిదండ్రుల సేవ వైయక్తిక విధి (ఫర్జె ఐన్). అంటే ప్రతి ఒక్కరూ దాన్ని నిర్వర్తించి తీరాలి. 'ఫర్జె కిఫాయా' కోసం 'ఫర్జె ఐన్'ను వదలిపెట్టడం ధర్మసమ్మతం కాదు. పై హదీసులో చెప్పబడిన విషయం ఈ సందర్భానికి సంబంధించినదే. అయితే కొన్ని పరిస్థితుల్లో జిహాద్ కూడా వైయక్తిక విధి (ఫర్జె ఐన్)గా మారిపోతుంది. అలాంటి సందర్భాల్లో జిహాద్‌లో పాల్గొనటానికి తల్లిదండ్రుల అనుమతి అవసరం లేదు. ఎందుకంటే ఆ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ వైయక్తికంగా జిహాద్‌లో పాల్గొనటం అనివార్యమయిపోతుంది. ముఖ్యంగా శత్రుసైన్యాలు ఇస్లామీయ రాజ్యంపైకి దండెత్తివచ్చినప్పుడు ఇలాంటి పరిస్థితి ఆసన్నమవుతుంది.

٣٢٤ ـ وعنه، عن النَّبيِّ ﷺ قال: «لَيْسَ الوَاصِلُ بِالمُكافِىء وَلَكِنَّ الوَاصِلَ الَّذي إذَا قَطَعَتْ رَحِمُهُ وَصَلَهَا» رواه البخاري.

وَ«قَطَعَتْ» بفتحِ القَافِ وَالطَّاءِ.

و«رَحِمُهُ» مَرْفُوعٌ.

324. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఒక బంధువు ఉపకారం చేస్తే దానికి బదులుగా ఉపకారం చేసేవాడు (నిజమైన) బంధుప్రియుడు కాడు. తన బంధువులు తనతో తెగత్రెంపులు చేసుకున్నప్పటికీ వారితో సత్సంబంధాలు కొనసాగించేవాడే (సిసలైన) బంధుప్రియుడు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంధుప్రేమ (సిలారహ్మీ) బంధువుల మధ్య ఎలాంటి సద్భావనను, సదభిప్రాయాన్ని కోరుకుంటుందో ఈ హదీసు వివరిస్తోంది. తమకు ఉపకారం చేసే బంధువులకు ఉపకారం చేయడంలో గొప్పేముంది? అది బంధుప్రేమ కాదు. ఒక ఉపకారికి ఉపకారం చేసినట్లవుతుంది అంతే! తోటి బంధువులెవరైనా తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ, తమతో బంధుత్వాన్ని త్రెంచుకోవటానికి ప్రయత్నిస్తున్నప్పటికీ తాము మాత్రం విశాల హృదయంతో వారిని మన్నిస్తూ, వారి కీడుకు బదులుగా మేలు చేసి తమ ఉదారత్వాన్ని ప్రదర్శించాలి. వారితో బంధుత్వ సంబంధాలను కొనసాగించడానికి ముందుకు రావాలి. అసలు సిసలైన బంధుప్రేమ అంటే ఇది! ఇస్లాం కోరేది కూడా ఇలాంటి బంధుప్రేమనే! ఇతరులు మనల్ని నీచంగా చూసినప్పుడు మనం వారిపట్ల సద్భావంతో మెలగటానికి అహం అడ్డొస్తుంది. కాని ఆ అహంభావాన్ని అణచుకొని షరీఅత్ ఆదేశాల్ని పాటించాలి. అయితే అది అందరికీ సాధ్యమయ్యే పని కాదు. మరోవైపు పరిపూర్ణ విశ్వాసాన్ని పొందాలంటే మనసులోని అహంభావాన్ని అణచుకోక తప్పదు.

٣٢٥ ـ وعن عائشةَ قالت: قال رسولُ الله ﷺ: «الرَّحِمُ مُعَلَّقَةٌ بِالعَرْشِ تَقُولُ: مَنْ وَصَلَنِي وَصَلَهُ الله، وَمَنْ قَطَعَنِي قَطَعَهُ الله» متفقٌ عليه.

325. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : ''బంధుత్వం దైవపీఠానికి వ్రేలాడబడి ''నాతో సత్సంబంధాలు పెట్టుకున్నవాడితో దేవుడు కూడా సత్సంబంధాలు పెట్టుకొనుగాక! నన్ను విచ్ఛిన్నం చేసినవాడిని దేవుడు కూడా

విచ్ఛిన్నం చేయుగాక!' అని ప్రార్థిస్తూ ఉంటుంది." (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంధుత్వం మాట్లాడటం, దేవునితో సంభాషించటం అసంభవమేమీ కాదు. దేవుడు తలచుకుంటే ఏమైనా చేయగలడు. సృష్టిలోని ప్రతి వస్తువుకీ గ్రహణ శక్తినీ, మాట్లాడే సామర్థ్యాన్నీ ప్రసాదించగలడు.

٣٢٦ - وعن أُمِّ المُؤمِنِينَ مَيْمُونَةَ بِنْتِ الحَارِثِ رضي الله عنها أَنَّهَا أَعْتَقَتْ وَلِيدَةً وَلَمْ تَسْتَأْذِنِ النَّبِيَّ ﷺ، فَلَمَّا كَانَ يَوْمُهَا الَّذِي يَدُورُ عَلَيْهَا فِيهِ، قالت: أَشَعَرْتَ يا رسولَ الله! أَنِّي أَعْتَقْتُ وَلِيدَتِي؟ قال: «أَوَ فَعَلْتِ؟»، قالت: نَعَمْ. قال: «أَمَا إِنَّكِ لَوْ أَعْطَيْتِهَا أَخْوَالَكِ كان أَعْظَمَ لِأَجْرِكِ» متفقٌ عليه.

326. విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ మైమూనా బిన్తె హారిస్ (రజి.అన్హా) కథనం ప్రకారం ఆమె ఒకసారి ఒక దాసికి బానిసత్వం నుంచి స్వేచ్ఛను ప్రసాదించారు. ఈ విషయంలో ఆమె దైవప్రవక్త (స) నుండి అనుమతి తీసుకోలేదు. ఆమె దాంపత్య వంతు వచ్చిన రోజు దైవప్రవక్త (సల్లం) ఆమె వద్దకు వెళ్ళారు. అప్పుడు ఆమె "దైవ ప్రవక్తా! మీరీ విషయం గమనించారా? నేను నా దాసికి విముక్తి ప్రసాదించాను" అని అన్నారు. దానికి ఆయన "నిజంగా అలా చేశావా?" అని అడిగారు. అందు కామె 'అవున'ని సమాధానమిచ్చారు. అప్పుడు, "నీవా దాసిని నీ మేనమామ లలో ఎవరికైనా ఇచ్చివుంటే (దాంతో పాటు బంధుప్రేమ కనబరచినందుకు) నీకు మరింత పుణ్యం లభించి ఉండేది కదా!' అని అన్నారు దైవప్రవక్త (సల్లం)

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక స్త్రీ తన సొంత సొమ్మును తనకు యిష్టమైన రీతిలో వినియోగించుకోగలదు. దానికోసం భర్తనుండి అనుమతి పొందాల్సిన అవసరం లేదు. అయితే భర్త సొమ్మును ఆ విధంగా వినియోగించే హక్కు ఆమెకు లేదు.

ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే, అభాగ్యులైన బంధువులకు దానం ఇవ్వడం ఒక బానిసకు స్వేచ్ఛ కల్పించటం కన్నా ఎక్కువ శ్రేష్ఠమైన పుణ్యకార్యం అనిపించుకుంటుంది. ఎందుకంటే బానిసకు విముక్తి కలిగించడమంటే ఒక విధంగా దానం చేయటంతో సమానం. కాని అభాగ్యులైన బంధువులకు దానం చేయటం వల్ల ఒక వైపు దానం చేసినందుకు పుణ్యం లభించటంతోపాటు మరోవైపు బంధుప్రేమ వెల్లడించినందుకు కూడా పుణ్యం లభిస్తుంది.

٣٢٧ ـ وعن أَسْمَاءَ بِنْتِ أَبِي بَكْرٍ الصِّدِّيقِ رضي الله عنهما قالت: قَدِمَتْ عَلَيَّ أُمِّي وَهِيَ مُشْرِكَةٌ فِي عَهْدِ رسولِ الله ﷺ، فَاسْتَفْتَيْتُ رسولَ الله ﷺ قُلتُ: قَدِمَتْ عَلَيَّ أُمِّي وَهِيَ رَاغِبَةٌ، أَفَأَصِلُ أُمِّي؟ قال: «نَعَمْ صِلِي أُمَّكِ» متفقٌ عليه.

327. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కుమార్తె అస్మా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త(కు మరియు మక్కా బహుదైవారాధకులకు మధ్య జరిగిన హుదైబియా ఒప్పంద) కాలంలో ఒకసారి మా అమ్మ నా దగ్గరికి వచ్చింది. అప్పటికి ఆమె ఇంకా బహుదైవారాధకురాలిగానే ఉంది. నేను ఆమె వచ్చిన సంగతి దైవప్రవక్త (సల్లం) ముందు ప్రస్తావిస్తూ "దైవప్రవక్తా! మా అమ్మ నా దగ్గరికి వచ్చి ఉంది. ఆమె నా నుండి సద్వర్తనను ఆశిస్తోంది. మరి నేను (బహుదైవారాధ కురాలైన) మా అమ్మ పట్ల మంచిగా మెలగవచ్చా?" అని అడిగాను. అందుకాయన "అవును, నువ్వు మీ అమ్మ పట్ల (తప్పకుండా) సత్ప్రవర్తనతో మెలగాలి" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

وقولُهَا: «رَاغِبَةٌ»، أَيْ: طَامِعَةٌ عِنْدِي تَسْأَلُنِي شَيْئاً؛ قِيلَ: كَانَتْ أُمُّهَا مِنَ النَّسَبِ، وقيلَ: مِنَ الرَّضَاعَةِ، وَالصَّحِيحُ الأَوَّلُ.

'రాఘిబా' అంటే నా నుంచి ఏదో

ఆశిస్తుందని అర్థం. కొంతమంది 'ఆ వచ్చినావిడ ఆమె సొంత తల్లేన'ని అన్నారు. మరికొంతమంది ఆమెకు పాలుపట్టిన తల్లి అని అన్నారు. ఈ రెండింటిలో మొదటి అభిప్రాయమే సరైనది.

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో పేర్కొనబడిన స్త్రీ మక్కా నుండి మదీనాకు వచ్చింది. ఈవిడపేరు ఖుతైలా బిన్తె అబ్దుల్ ఉజ్జా అని కొంతమంది అంటే 'ఖీలా' అని మరికొంతమంది అభిప్రాయపడ్డారు. ఏదిఏమైనా ఈ హదీసు ద్వారా బోధపడేదేమిటంటే, తల్లిదండ్రులు బహుదైవారాధకులైనా లేక దైవ తిరస్కారులైనా వారికి తప్పకుండా సేవ చేయాలి. వారిపట్ల ఉత్తమంగా మెలగాలి. ఇహలోకంలో వారిపట్ల మంచిగా మెలగాలని దివ్య ఖుర్ఆన్ ఆదేశిస్తోంది.

٣٢٨ ـ وعن زَيْنَبَ الثَّقَفِيَّةِ امْرَأَةِ عبدِ الله بنِ مسعودٍ رضي الله عنه وعنها قالت: قال رسولُ الله ﷺ: «تَصَدَّقْنَ يَا مَعْشَرَ النِّسَاءِ! وَلَوْ مِنْ حُلِيِّكُنَّ»، قالت: فَرَجَعتُ إلى عبدِ اللهِ بن مسعودٍ فقلتُ له: إنَّكَ رَجُلٌ خَفِيفُ ذَاتِ الْيَدِ وَإِنَّ رسولَ اللهِ ﷺ قَدْ أَمَرَنَا بِالصَّدَقَةِ فَأْتِهِ، فَاسْأَلْهُ، فَإِنْ كَانَ ذلِكَ يُجْزِىءُ عَنِّي وَإِلَّا صَرَفْتُهَا إلى غَيْرِكُمْ. فقال عبدُ الله: بَلِ ائْتِيهِ

328. అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) భార్య హజ్రత్ జైనబ్ సఖఫియ్యా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) (స్త్రీలకు) ఇలా ఉపదేశించారు : "మహిళల్లారా! దానం చేయండి. మీ నగల్లో నుంచైనా సరే; (తప్పకుండా) దానం చేయండి."

జైనబ్ (రజి.అన్హా) ఇలా తెలియజేస్తున్నారు: (దైవప్రవక్త ఉపదేశం విన్న తరువాత) నేను (నా భర్త) అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ దగ్గరికి తిరిగి వచ్చిన తరువాత ఆయనతో మాట్లాడుతూ, "మీ ఆదాయం కూడా చాలా తక్కువే కదండి! దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని దానాలు చేయాలని బోధించారు. అందుకే నేను నా సదఖా (దానం) మీకిస్తే అది

أَنْتِ، فَانْطَلَقْتُ، فَإِذَا امْرَأَةٌ مِنَ الأَنْصَارِ بِبَابِ رسولِ الله ﷺ، حَاجَتِي حَاجَتُهَا، وَكَانَ رسولُ الله ﷺ قَدْ أُلْقِيَتْ عَلَيْهِ المَهابَةُ، فَخَرَجَ عَلَيْنَا بِلالٌ، فَقُلْنَا لَهُ: ائْتِ رسولَ الله ﷺ، فَأَخْبِرْهُ أَنَّ امْرَأَتَيْنِ بِالبَابِ تَسْأَلانِكَ: أَتُجْزِئُ الصَّدَقَةُ عَنْهُمَا على أَزْوَاجِهِمَا وَعَلى أَيْتَامٍ فِي حُجُورِهِمَا؟، ولا تُخْبِرْهُ مَنْ نَحْنُ، فَدَخَلَ بِلالٌ عَلى رسولِ الله ﷺ، فَسَأَلَهُ، فقال لَهُ رسولُ الله ﷺ: «مَنْ هُمَا؟»، قال: امْرَأَةٌ مِنَ الأَنْصَارِ وَزَيْنَبُ. فقال رسولُ الله ﷺ: «أَيُّ الزَّيَانِبِ هِيَ؟»، قال: امْرَأَةُ عَبدِ الله، فقال رسولُ الله ﷺ: «لَهُمَا أَجْرَانِ: أَجْرُ القَرَابَةِ وَأَجْرُ الصَّدَقَةِ» متفقٌ عليه.

దానంగా పరిగణించబడుతుందో లేదో కాస్త మీరు దైవప్రవక్త (సల్లం) దగ్గరికెళ్ళి అడిగి తెలుసుకోండి! ఆయన కాదంటే ఆ దానాన్ని ఇంకెవరికైనా ఇచ్చేస్తాను" అని అన్నాను. దానికి అబ్దుల్లా "లేదు, నువ్వే వెళ్ళి అడిగి తెలుసుకొని రా" అని అన్నారు.

అప్పుడు నేను స్వయంగా దైవప్రవక్తను అడిగి తెలుసుకుందామని వెళ్ళాను. నేను వెళ్ళేసరికి దైవప్రవక్త గుమ్మం దగ్గర ఒక అన్సారీ మహిళ కలిసింది. నేను అడగదలచుకున్న విషయమే ఆవిడ కూడా అడగాలని వచ్చింది. దైవ ప్రవక్తది మహా గంభీర వ్యక్తిత్వం (ఆయనకు భయపడి మేము లోనికి ప్రవేశించే ధైర్యం చేయలేకపోయాము).

అదే సమయంలో హజ్రత్ బిలాల్ (రజి) బయటికి వచ్చారు. మేమాయన్ని ఆపి "మీరు దైవప్రవక్త దగ్గరికి వెళ్ళి గుమ్మం దగ్గర ఇద్దరు స్త్రీలున్నారని చెప్పండి. వాళ్ళు తమ భర్తలకు, తమ పోషణలో పెరుగుతున్న అనాథపిల్లలకు దానం చేస్తే అది (షరీఅత్ దృష్టిలో) దానంగా పరిగణించబడుతుందో లేదో అడుగు తున్నారని చెప్పండి. అయితే (దయచేసి) మేమెవరమో ఆయన (స)కు తెలియ జేయకండి" అని కోరాము.

హజ్రత్ బిలాల్ దైవప్రవక్త (స) దగ్గరికి వెళ్ళి ఈ విషయం గురించి ఆయనకు

చెప్పారు. విషయం తెలుసుకొని ఆయన "ఎవరా ఇద్దరు స్త్రీలు?" అని అడిగారు. "ఒకామె అన్సార్‌కు చెందిన స్త్రీ. మరో ఆమె జైనబ్" అని బిలాల్ సమాధాన మిచ్చారు. దైవప్రవక్త "ఏ జైనబ్?" అని మళ్ళీ అడిగారు. అందుకు బిలాల్ (రజి) "అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ భార్య" అని చెప్పారు. అప్పుడాయన, "వాళ్ళకు రెట్టింపు పుణ్యం లభిస్తుందని చెప్పు. ఒకటి : బంధుప్రేమతో మసలు కున్నందుకు లభించే పుణ్యం. రెండు : దానం చేసినందుకు లభించే పుణ్యం" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1. దీని ప్రకారం ఒక స్త్రీ నిరుపేద అయిన తన భర్తకు సదఖా సొమ్ము ఇవ్వగలదు. కాని భర్త మాత్రం తన భార్యకు దానం చేయటానికి వీల్లేదు. ఎందుకంటే ఖర్చులరీత్యా తమపై ఆధారపడివున్న వారికి దానం చేస్తే అది షరీఅత్ దృష్టిలో దానం క్రిందికి రాదు. భార్య ఖర్చుల్ని భరించటం భర్త బాధ్యత కాబట్టి అతను ఆమెకు దానంగా ఏదైనా ఇచ్చినా వాస్తవానికి అది దానంగా పరిగణించబడదు. అదేవిధంగా తన సంతానంపై, తల్లిదండ్రులపై సదఖా మరియు జకాత్ సొమ్మును ఖర్చుచేయటం తగదు.

2. అవసరమొచ్చినప్పుడు స్త్రీ పరదా పాటిస్తూ ఇంటినుండి బయటికి రావచ్చు.

3. పురుషుల మాదిరిగానే స్త్రీలు కూడా ధర్మ సందేహాలను నివృత్తి చేసుకోవటంలో, కొత్త విషయాలు తెలుసుకోవటంలో ఆసక్తి కనబరచాలి. ఇందులో సిగ్గుపడాల్సిన అవసరం ఏమీ లేదు. విద్య నేర్చుకోవటానికి పరదా అడ్డురాదు.

٣٢٩ ـ وعن أَبي سُفْيَانَ صَخْرِ بن حَرْبٍ رضي الله عنه في حَدِيثِهِ الطَّوِيلِ في قِصَّةِ هِرَقْلَ أَنَّ هِرَقْلَ قالَ لأَبِي سُفْيَانَ:

329. (రోము చక్రవర్తి అగు) హెరక్లియస్ కథకు సంబంధించి తాను వివరించిన సుదీర్ఘ హదీసులో హాఫిజ్ అబూ సుఫ్యాన్ సఖ్ర్ బిన్ హర్బ్ (రజి) కథనం ప్రకారం హెరక్లియస్ అబూ సుఫ్యాన్‌ను

فَمَاذَا يَأْمُرُكُمْ بِهِ؟ يَعْنِي النَّبِيَّ ﷺ، قال: قُلْتُ: يَقُولُ: «اعْبُدُوا اللهَ وَحْدَهُ، وَلا تُشْرِكُوا بِهِ شَيْئاً، وَاتْرُكُوا مَا يَقُولُ آبَاؤُكُمْ» وَيَأْمُرُنَا بِالصَّلاةِ، وَالصِّدْقِ، وَالعَفَافِ، وَالصِّلَةِ. متفقٌ عليه.

"ఆయన (అంటే దైవప్రవక్త) మిమ్మల్ని ఏ విషయాల గురించి ఆదేశిస్తున్నాడు?" అని అడిగాడు.

దానికి అబూ సుఫ్యాన్, "మీరంతా ఒకే దేవుణ్ణి ఆరాధించండి. ఆ దేవునికి ఎవరినీ భాగస్వాములుగా నిలబెట్టకండి. మీ పూర్వీకుల మాటల్ని వదలిపెట్టండి" అని ఆయన అంటున్నాడు. ఇంకా మమ్మల్ని నమాజు చెయ్యమనీ, సత్యం పలకమనీ, సౌశీల్యవంతమైన జీవితాన్ని గడపమనీ, బంధువులను ప్రేమించమని ఆదేశిస్తున్నాడు" అతని సమాధాన మిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వహీ ప్రారంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఏకదైవారాధనా ప్రస్తావనతోపాటు ఉత్తమ గుణగణాలు కూడా పొందుపరచపడ్డాయి. ఆరాధనలన్నిటిలో సామూహికంగా నమాజు చేయటమనేది చాలా ముఖ్యమైన ఆరాధన. అదేవిధంగా సత్యం పలకటమనేది మనిషి నైతికతకు, ఉత్తమ నడవడికకు నిదర్శనం. ఒక ముస్లిం దేవునిపై, దైవప్రవక్తలపై విశ్వాసం ప్రకటించిన తరువాత ఆరాధనలన్నిటినీ తు.చ. తప్పకుండా పాటిస్తూ తన్ను తాను ఉత్తమ నడవడికకు నిదర్శనంగా మలచుకోవాలి.

٣٣٠ ـ وعن أبي ذرٍّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إِنَّكُمْ سَتَفْتَحُونَ أَرْضاً يُذْكَرُ فِيها القِيرَاطُ». وفي رواية: «سَتَفْتَحُونَ مِصْرَ وهِيَ أَرْضٌ يُسَمَّى فِيها القِيرَاطُ، فَاسْتَوْصُوا بِأَهْلِهَا خَيْراً، فَإِنَّ

330. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉద్బోధించారు: "త్వరలోనే మీరు ఒక ప్రాంతాన్ని జయించనున్నారు. అక్కడ ఖీరాత్ (అనే పదం) వాడబడుతుంది. వేరొక ఉల్లేఖనం ప్రకారం, "త్వరలోనే మీరు ఈజిప్ట్‌ను జయిస్తారు. అది ఖీరాత్ (అనే పదం) వ్యవహరించబడే ప్రాంతం. మీరు (ఆ ప్రాంతాన్ని స్వాధీనపరచుకున్న

لَهُمْ ذِمَّةً وَرَحِماً». وَفي روايةٍ: «فإذا افْتَتَحْتُمُوهَا فَأَحْسِنُوا إلى أَهْلِهَا، فَإِنَّ لَهُمْ ذِمَّةً وَرَحِماً»، أَو قال: «ذِمَّةً وَصِهراً» رواه مسلم.

తరువాత) అక్కడి ప్రజలపట్ల మంచిగా వ్యవహరించండి. ఎందుకంటే వారికి మనపై హక్కు ఉంది. (ఇంకా) వారికి మనకూ బంధుత్వమూ ఉంది." వేరొక ఉల్లేఖనం ప్రకారం, "మీరు ఆ ప్రాంతాన్ని జయించినప్పుడు అక్కడి ప్రజల పట్ల ఉత్తమంగా వ్యవహరించండి. ఎందుకంటే వారికి మనపై హక్కు ఉంది. (ఇంకా) వారికీ - మనకూ బంధుత్వం ఉంది లేదా ఆయన "వారికి మనపై హక్కు ఉంది. (అలాగే) అత్తవారి బంధుత్వమూ ఉంది" అని అన్నారు.

(ముస్లిం)

قال العُلَمَاءُ: الرَّحِمُ الَّتِي لَهُمْ: كَوْنُ هَاجَرَ أُمَّ إِسْمَاعِيلَ ﷺ مِنْهُمْ وَ«الصِّهْرُ»: كَوْنُ مَارِيَةَ أُمَّ إِبْرَاهِيمَ ابنِ رسولِ الله ﷺ مِنهم.

దైవప్రవక్త హజ్రత్ ఇస్మాయీల్ (అలైహి) తల్లి హాజిరా (అలైహి) ఆ ప్రాంతానికి చెందినవారు కావటం చేత వారితో బంధుత్వమేర్పడింది, అదేవిధంగా దైవప్రవక్త కుమారులు ఇబ్రాహీంకు తల్లి అయిన మారియా (రజి.అన్‌హా) కూడా ఆ ప్రాంతానికే చెందినవారు కావటం చేత వారితో అత్తవారి బంధుత్వమూ ఉందని విద్వాంసులు అభిప్రాయపడ్డారు.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దీనారు, దిర్హముల మాదిరిగానే 'ఖీరాత్' కూడా ఒక రకమైన నాణెం. ఇది దీనారు, దిర్హములలో ఒక భాగం. దిర్హంలో, ఓ చిన్న భాగాన్ని 'దానిఖ్' అంటారు. దానిఖ్‌లో సగమే ఈ ఖీరాత్. ఆ కాలంలో ఈజిప్టులో ఇది చాలా వాడుకలో ఉండేది. ఈ హదీసులో ముస్లింలకు ఈజిప్ట్ ప్రజలతో రెండు విధాలుగానూ బంధుత్వం ఉన్నందువల్ల వారిపట్ల ఉత్తమంగా

వ్యవహరించాలని తాకీదు చేయబడింది. అందుకే ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటం జరిగింది. దైవప్రవక్త (స) చెప్పినట్లుగా ఆయన తదనంతరం అనతికాలంలోనే ముస్లింలు ఈజిప్ట్‌ను జయించారు. ఇది ఆయన భవిష్యత్ ప్రకటనల్లోని సత్యసంధతకు ప్రబల నిదర్శనం.

٣٣١ - وعن أبي هريرة رضي الله عنه قال: لما نَزَلَتْ هذِهِ الآيَةُ: ﴿وَأَنذِرْ عَشِيرَتَكَ ٱلْأَقْرَبِينَ﴾ [الشعراء: ٢١٤] دَعَا رسولُ الله ﷺ قُرَيْشاً، فَاجْتَمَعُوا، فَعَمَّ وَخَصَّ وقال: «يَا بَني عَبْدِ شَمْسٍ! يَا بَنِي كَعْبِ بْنِ لُؤَيٍّ! أَنْقِذُوا أَنْفُسَكُمْ مِنَ النَّارِ، يَا بَني مُرَّةَ بنِ كَعْبٍ! أَنْقِذُوا أَنْفُسَكُمْ مِنَ النَّارِ، يَا بَني عَبْدِ مَنَافٍ! أَنْقِذُوا أَنْفُسَكُمْ مِنَ النَّارِ، يَا بَنِي هَاشِمٍ! أَنْقِذُوا أَنْفُسَكُمْ مِنَ النَّارِ، يَا بَني عَبْدِ المُطَّلِبِ! أَنْقِذُوا أَنْفُسَكُمْ مِنَ النَّارِ، يَافَاطِمَةُ! أَنْقِذِي نَفْسَكِ مِنَ النَّارِ، فَإِنِّي لا أَمْلِكُ لَكُمْ مِنَ الله شَيْئاً، غَيْرَ أَنَّ لَكُمْ رَحِماً سَأَبُلُّهَا بِبِلالِهَا» رواه مسلم. قوله ﷺ: «بِبِلالِهَا» هو بفتح الباءِ الثَّانيةِ وَكَسْرِهَا، وَ«البِلالُ»: المَاءُ. وَمَعْنَى الحَدِيثِ: سَأَصِلُهَا، شَبَّهَ قَطِيعَتَهَا بِالحَرَارَةِ تُطْفَأُ بِالمَاءِ وَهذِهِ تُبَرَّدُ بِالصِّلَةِ.

331. హాజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : "(ప్రవక్తా!) నీ దగ్గరి బంధువులను భయపెట్టు" అన్న దివ్య ఖుర్‌ఆన్ సూక్తి (అష్ షూరా : 214) అవతరించినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఖురైషులందరినీ పిలిచారు. దాంతో (ఖురైష్ తెగకు చెందిన) సామాన్యులు, ప్రముఖులందరూ ఒకచోట సమావేశమయ్యారు. అప్పుడు ఆయన తన తెగవారికి దైవసందేశాన్ని అందజేస్తూ ఇలా అన్నారు :

"ఓ అబ్దె షమ్స్ వంశీయులారా! ఓ కాబ్ బిన్ లుఅయ్యి వంశీయులారా! మిమ్మల్ని మీరు నరకాగ్ని బారినుండి కాపాడుకోండి. హాషిం వంశీయులారా! మిమ్మల్ని మీరు నరకాగ్ని బారినుండి కాపాడుకోండి. అబ్దుల్ ముత్తలిబ్ వంశీయులారా! మిమ్మల్ని మీరు నరకాగ్ని బారినుండి రక్షించుకోండి. ఓ ఫాతిమా! నిన్ను నీవు నరకజ్వాలల నుంచి కాపాడుకో. ఎందుకంటే దైవశిక్ష నుండి మిమ్మల్ని కాపాడటానికి నాకు ఎలాంటి అధికారం లేదు. అయితే మీకు నాతో బంధుత్వం ఉంది కనుక (ఇహలోకంలో ఉన్నంతకాలం) బంధుత్వ సంబంధాలను మాత్రం కొనసాగిస్తాను." (ముస్లిం)

'బిలాల్' అంటే 'నీళ్ళు'అని అర్థం. 'సఅబుల్లుహా బిబిలాలిహా' అంటే నేను బంధుత్వ సత్సంబంధాలను కొనసాగిస్తా నని అర్థం. ఈ హదీసులో దైవప్రవక్త (స) బంధుత్వ తెగత్రెంపుల్ని మంటతో పోల్చారు. మంటల్ని నీటితో చల్లారు స్తారు. అదేవిధంగా బంధుత్వ తెగత్రెంపుల మంటల్ని బంధుప్రేమతో చల్లార్చవచ్చు.

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. పరలోకంలో దేవుని సన్నిధిలో వంశగౌరవాలకు, పరువుప్రతిష్ఠలకు ఎలాంటి విలువా ఉండదు. ఆఖరికి మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) బంధువులకు కూడా దీని నుండి మినహాయింపు లేదు. అక్కడ కేవలం విశ్వాసం మరియు సదాచరణల ప్రాతిపదికపైనే ఎవరికైనా విముక్తి లభిస్తుంది. దైవప్రవక్త మరియు ఇతర పుణ్యాత్ములు సిఫారసు చేస్తారు. కాని వారు ఎవరికోసం సిఫారసు చేస్తారు? దేవుడు ఎవరి కోసం అనుమతిస్తే వారికోసం మాత్రమే చేస్తారు. ఈ అనుమతి కూడా విశ్వాసులైన పాపాత్ములకే లభిస్తుందని గ్రహించాలి. బహుదైవారాధకులకు, దైవతిరస్కారులకు విముక్తి లభించదు. వారు పుణ్యాత్ములు చేసే సిఫారసు భాగ్యానికీ నోచుకోలేరు.

2. సత్య సందేశ ప్రచార కార్యక్రమాన్ని సన్నిహిత బంధువులతోనే మొదలుపెట్టాలి. వారికి ధర్మ సందేశాన్ని, దేవుని ఆదేశాలను గురించి బోధించాలి.

3. బంధువులు బహుదైవారాధకులైనా, దైవతిరస్కారులైనా సరే వారితో సత్సంబంధాలు కొనసాగించటంలో మాత్రం ఎలాంటి లోటు రానీయకూడదు. వారి హక్కుల్ని నిర్వర్తిస్తూ ఉండాలి. వారికున్న ప్రప్రథమ హక్కు ఏమిటంటే వారికి విశ్వాసాన్ని, సదాచరణను బోధించి పరలోకంలో వారిని నరకాగ్ని బారినుంచి కాపాడాలి.

٣٣٢ ـ وعن أبي عبدِ الله عمرِو بنِ العاصِ رضي الله عنهما قال: سمعتُ رسول الله ﷺ جهاراً غَيْرَ سِرٍّ يَقولُ: «إنَّ آلَ بَنِي فُلانٍ لَيْسُوا بِأَوْلِيَائِي، إنَّمَا وَلِيِّيَ اللهُ وَصَالِحُ المُؤْمِنِين، وَلَكِنْ لَهُمْ رَحِمٌ أَبُلُّهَا بِبِلالِهَا»، متفق عليه. واللَّفْظُ للبخاري.

332. దైవప్రవక్త (స) మెల్లిగా కాకుండా బిగ్గరగా, "ఫలానా తెగవారు నా మిత్రులు కాజాలరు. దేవుడు మరియు సదాచార సంపన్నులైన విశ్వాసులే నా మిత్రులు. అయితే ఆ తెగవారితో నాకు బంధుత్వముంది. కనుక నేను బంధుత్వ

సత్సంబంధాలను మాత్రం తప్పకుండా కొనసాగిస్తాను'' అని ప్రకటిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు. (బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీలోనివి)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో ఫలానా తెగవారంటే దైవప్రవక్త గారి అవిశ్వాసులైన సన్నిహిత బంధువులని అర్థం. తనకు వారితో బంధుత్వమున్నప్పటికీ తాను వారిని మనస్ఫూర్తిగా ప్రేమించటం లేదని, అలాంటి దైవతిరస్కారులు తనకు మిత్రులు కాజాలరని ఆయన స్పష్టంగా చెప్పేశారు. విశ్వాసికి - దైవతిరస్కారికి మధ్య మైత్రి అసంభవం. నిజమైన విశ్వాసి అయిన వ్యక్తి అల్లాహ్‌ను, ఆ తరువాత అల్లాహ్‌ను విశ్వసించిన సదాచార సంపన్నులనే ప్రేమిస్తాడు. వారినే తన మిత్రులుగా చేసుకుంటాడు. అయితే బంధువులెవరయినా అవిశ్వాసులుగా, దైవతిరస్కారులుగా ఉన్నట్లయితే వారితో బంధుత్వ సంబంధాలను కొనసాగిస్తూ వారిపట్ల ఉత్తమంగా వ్యవహరించటం మాత్రం తప్పదు.

٣٣٣ ـ وعن أبي أَيُّوبَ خالدِ بن زيدٍ الأنصاري رضي الله عنه أن رجلاً قال: يارسولَ الله! أَخبِرْني بِعَمَلٍ يُدْخِلُني الجَنَّةَ، وَيُبَاعِدُني مِنَ النَّارِ. فقال النبيُّ ﷺ: «تَعْبُدُ الله، وَلا تُشْرِكُ بِهِ شَيْئاً، وَتُقِيمُ الصَّلاةَ، وَتُؤْتِي الزَّكَاةَ، وَتَصِلُ الرَّحِمَ» متفقٌ عليه.

333. హజ్రత్ అబూ అయ్యూబ్ ఖాలిద్ బిన్ జైద్ అన్సారీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్తను, "నాకు నరకం నుండి దూరం చేసి స్వర్గానికి గొనిపోయే ఆచరణ గురించి తెలియజెయ్యండ'ని అడిగాడు. దానికాయన, "అల్లాహ్‌ను (మాత్రమే) ఆరాధించు. ఆయనకు సహవర్తులుగా ఎవరినీ నిలబెట్టకు. నమాజును స్థాపించు. జకాత్ (విధి దానం) చెల్లించు. బంధువులతో సత్సంబంధాలు పెట్టుకో" అని ఆ వ్యక్తికి ఉపదేశించారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలు పరలోకంలో తమల్ని తాము నరకాగ్ని బారినుంచి రక్షించుకొని స్వర్గంలోకి ప్రవేశించే అర్హత పొందటానికి చేయవలసిన పనులేమిటో ఈ హదీసు ప్రబోధిస్తోంది. స్వర్గంలోకి ప్రవేశించటానికి ఈ పనులు చేయటం చాలా అవసరం. అందువల్ల విశ్వసించకుండా, సత్కార్యాలు చేయకుండా ఒకరి సిఫారసుతో స్వర్గం లభిస్తుందని కనే కలలు పరలోకంలో కల్లలౌతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

٣٣٤ ـ وعن سَلْمَانَ بن عامرٍ رضي الله عنه عن النَّبِيِّ ﷺ قال: «إِذَا أَفْطَرَ أَحَدُكُمْ، فَلْيُفْطِرْ عَلَى تَمْرٍ، فَإِنَّهُ بَرَكَةٌ، فَإِنْ لَمْ يَجِدْ تَمْراً، فَالمَاءُ، فَإِنَّهُ طَهُورٌ»، وقال: «الصَّدَقَةُ عَلى المِسْكِينِ صَدَقَةٌ، وَعَلى ذِي الرَّحِمِ ثِنْتَانِ: صَدَقَةٌ وَصِلَةٌ». رواه الترمذي وقال: حديث حسن.

334. హజ్రత్ సల్మాన్ బిన్ ఆమిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరైనా (ఇఫ్తార్ సమయంలో) ఉపవాసాన్ని విరమిస్తున్నప్పుడు ఖర్జూర పండుతో విరమించాలి. ఎందుకంటే ఖర్జూర పండులో శుభం ఉంది. ఖర్జూర పండు దొరక్కపోతే నీళ్ళతో ఉపవాసాన్ని విరమించుకోవాలి. ఎందుకంటే నీరు పరిశుభ్రం చేసే వస్తువు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : ఒక అభాగ్యుడికి చేసే దానం (సామాన్య) దానంగా పరిగణించబడుతుంది. కాని (అభాగ్యుడైన) బంధువుకు చేసే దానం రెండు విధాలుగా ప్రయోజనకరమైనది. ఒకటి : అది దానంగా పరిగణించబడుతుంది. రెండు : బంధుప్రేమతో ఇచ్చినట్లుగా కూడా ఉంటుంది. (దీనిని తిర్మిజీ ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు)

(జామె తిర్మిజీలోని జకాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

1. ఖర్జూర పండుతోగాని, నీళ్ళతోగాని ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుంది.

2. నిరుపేదలు, అభాగ్యులైన బంధువులకు దానాలు చేయటం వల్ల రెట్టింపు పుణ్యం దొరుకుతుంది. సాధారణంగా ప్రజలు తమ సన్నిహిత బంధువుల్ని విస్మరించి ఇతరులకు దానధర్మాలు చేస్తుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. దానధర్మాలు చేసినప్పుడు సన్నిహిత బంధువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

٣٣٥ ـ وعن ابن عمرَ رضي الله عنهما قال: كَانَتْ تَحْتِي امْرَأَةٌ، وَكُنْتُ أُحِبُّهَا، وَكَانَ عُمَرُ يَكْرَهُهَا، فقال لي: طَلِّقْهَا، فَأَبَيْتُ، فَأَتَى عُمَرُ رضي الله عنه النَّبِيَّ ﷺ، فَذَكَرَ ذلِكَ لَهُ، فقال النبيُّ ﷺ: «طَلِّقْهَا» رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

335. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఒక స్త్రీ నా దాంపత్యంలో ఉండేది. ఆమె అంటే నాకు (చాలా) ఇష్టం. కాని ఆమె నా భార్యగా ఉండటం ఉమర్ (అంటే మా నాన్న)కు యిష్టముండేది కాదు. ఆయన నన్ను "ఆమెకు విడాకు లివ్వు"అని ఆదేశించారు. కాని నేను ఆమెకు విడాకులివ్వటానికి నిరాకరించాను. అప్పుడు ఉమర్ దైవప్రవక్త (స) దగ్గరికి వెళ్ళి, ఆయనకు ఈ విషయం తెలియజేశారు. తరువాత దైవప్రవక్త నన్ను (పిలిచి) "ఆమెకు విడాకు లిచ్చెయ్యి" అని ఆజ్ఞాపించారు. (దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీలు ఉల్లేఖించారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు).

(జామె తిర్మిజీలోని విడాకుల ప్రకరణం, మననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధార్మిక, నైతిక ప్రయోజనాల దృష్ట్యా తల్లిదండ్రులు తమ కుమారుడ్ని భార్యకు విడాకులిచ్చెయ్యమని ఆదేశిస్తే వారి ఆదేశాన్ని పాటించటం తప్పనిసరి అవుతుంది. ఇతర ఉద్దేశ్యాలతో ఇలాంటి ఆదేశమిస్తే దాన్ని పాటించాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రులకు నచ్చ జెప్పి వారిని ఒప్పించాలి. ప్రతి చిన్న విషయానికీ భార్యకు విడాకులిచ్చి అన్యాయానికి పాల్పడటం ఎంతమాత్రం తగదు.

٣٣٦ ـ وعن أبي الدَّرْدَاءِ رضي الله عنه أن رَجُلاً أَتَاهُ فقال: إِنَّ لِي امْرَأَةً وَإِنَّ أُمِّي تَأْمُرُنِي بِطَلاقِهَا؟ فقال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «الوَالِدُ أَوْسَطُ أَبْوَابِ الجَنَّةِ، فَإِنْ شِئْتَ فَأَضِعْ ذٰلِكَ الْبَابَ، أَوِ احْفَظْهُ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ صحيح.

336. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి ఆయన దగ్గరికి వచ్చి, "నాకో భార్య ఉంది. నా తల్లి ఆమెకు విడాకులిచ్చెయ్యమని ఆదేశిస్తోంది (ఇప్పుడు నేనేం చేయాలి)?" అని అడిగాడు.

దానికి జవాబుగా అబూ దర్దా (రజి) దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని తెలియజేశారు : తండ్రి స్వర్గ ద్వారాలన్నింటిలో మధ్య ద్వారం లాంటివాడు. నీ కిష్టమయితే ఆ ద్వారాన్ని నాశనం చేసుకో లేదా కాపాడుకో." (దీనిని తిర్మిజీ ఉల్లేఖించి హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు.)

(జామె తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

పై హదీసులో వచ్చిన వ్యక్తి తల్లి గురించి అడిగితే హజ్రత్ అబూ దర్దా (రజి) తండ్రి గురించి సమాధానమిచ్చినట్లు అనిపిస్తుంది. హదీసులో ఆయన 'వాలిద్' అన్న పదాన్ని వాడారు. వాలిద్ అంటే జన్మనిచ్చినవాడు, జన్మనిచ్చినవారంటే తల్లి అయినా కావచ్చు లేదా తండ్రి అయినా కావచ్చు. ఈ హదీసులో కూడా కన్నవారి విధేయతకు ప్రాధాన్యతనివ్వాలని చెప్పబడింది.

٣٣٧ ـ وعن البَرَاءِ بن عازِبٍ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «الخَالَةُ بِمَنْزِلَةِ الأُمِّ» رواه الترمذي وقال: حديثٌ حسن صحيح. وفي الباب أَحاديثُ كثيرةٌ في الصحيح مشهورةٌ؛ منها حديثُ أصحابِ الغارِ، وحديثُ جُرَيْجٍ وَقَدْ سَبَقَا، وأَحادِيثُ مشهورةٌ في الصحيح

337. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "పినతల్లికి తల్లి స్థానముంది" అని ప్రవచించారు. దీనిని తిర్మిజీ ఉల్లేఖించి హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు.

(ఇమామ్ నవవీ రహ్మాలై ఇలా అంటున్నారు) 'సహీహ్'లో ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధమైన హదీసు

حَذَفْتُهَا اخْتِصَاراً، وَمِنْ أَهَمِّهَا حَدِيثُ عَمْرِو بنِ عَبسَةَ رضي الله عنه الطَّوِيلُ المُشْتَمِلُ عَلَى جُمَلٍ كَثِيرَةٍ مِنْ قَوَاعِدِ الإِسْلامِ وَآدَابِهِ، وَسَأَذْكُرُهُ بِتَمَامِهِ إِنْ شَاءَ الله تعالى في بابِ الرَّجَاءِ، قال فيه: دَخَلْتُ عَلَى النَّبِيِّ ﷺ بِمَكَّةَ، يَعْنِي فِي أَوَّلِ النُّبُوَّةِ، فَقُلْتُ لَهُ: مَا أَنْتَ؟ قال: «نَبِيٌّ»، فقلتُ: وَمَا نَبِيٌّ؟ قال: «أَرْسَلَنِي اللهُ تعالى»، فقلتُ: بِأَيِّ شَيْءٍ أَرْسَلَكَ؟ قال: «أَرْسَلَنِي بِصِلَةِ الأَرْحَامِ، وَكَسْرِ الأَوْثَانِ، وَأَنْ يُوَحَّدَ اللهُ لايُشْرَكُ بِهِ شَيْءٌ» وَذَكَرَ تَمَامَ الحديث. والله أعلم.

లెన్నో ఉన్నాయి. వాటిలో ఇంతకు ముందు వచ్చిన గుహ వారి కథ, జురైజ్ కథలున్న హదీసులు కూడా పేర్కొన దగినవి.

ఇవేగాకుండా ప్రసిద్ధమైన హదీసులు ఇంకా చాలా ఉన్నాయి గాని (అధ్యాయాన్ని) సంక్షిప్తం చేసే ఉద్దేశ్యంతో నేను వాటిని ప్రస్తావించకుండా వదలి వేస్తున్నాను. వాటిలో అత్యంత ముఖ్యమైనది హజ్రత్ అమ్ర్ బిన్ అబసా హదీసు. అది చాలా సుదీర్ఘమైన హదీసు. అందులో ఇస్లామీయ నియమావళి, సభ్యతా సంస్కారాల గురించిన అనేక వాక్యాలున్నాయి. ఇన్షా అల్లాహ్ ఆ హదీసు మొత్తం నేను 'బాబుర్రజా'లో ప్రస్తావిస్తాను. ఆ హదీసులో హజ్రత్ అమ్ర్ బిన్ అబసా (రజి) ఇలా తెలియజేశారు :

దైవప్రవక్త (సల్లం)కు ప్రవక్త పదవి లభించిన తొలినాళ్ళలో నేనొకసారి మక్కా వెళ్ళాను. అప్పుడు నేనాయనతో మాట్లాడుతూ, "మీరెవరు?" అని అడిగాను. ఆయన "దైవప్రవక్తను" అని అన్నారు. తిరిగి నేను "దైవప్రవక్త అంటే ఏమిటి?" అని అడిగాను. దానికాయన "(ప్రజలను సన్మార్గం చూపటం కోసం దైవం తరపునుండి పంపబడేవానిని దైవప్రవక్త

అని అంటారు) దేవుడు నన్ను ప్రవక్తగా నియమించి పంపాడు" అని అన్నారు. "దేవుడు మిమ్మల్ని ఏ లక్ష్యం కోసం పంపించాడు" అని నేను మళ్ళీ అడిగాను. "బంధువుల మధ్య సత్సంబంధాలను నెలకొల్పటం కోసం, విగ్రహాలను పడగొట్టడం కోసం, ఇంకా ఒకే దేవుడు పూజింపబడటం కోసం, (ప్రజలు) ఆయనకు సహవర్తులుగా ఎవరినీ నిలబెట్టకుండా ఉండటం కోసం దేవుడు నన్ను పంపించాడు" అని అన్నారు దైవ ప్రవక్త (సల్లం).

(సుననె తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పినతల్లికి తల్లి స్థానముందంటే అర్థం తల్లిని గౌరవించినట్లుగానే పినతల్లినీ గౌరవించాలి. ఆమె పట్ల కూడా ఉత్తమంగా వ్యవహరించాలి.

41వ అధ్యాయం

٤١ - بَابُ تَحْرِيمِ الْعُقُوقِ وَقَطِيعَةِ الرَّحِمِ

తల్లిదండ్రులను ఎదిరించటం, బంధుత్వాలను త్రెంచటం నిషిద్ధం

قال الله تعالى: ﴿ فَهَلْ عَسَيْتُمْ إِن تَوَلَّيْتُمْ أَن تُفْسِدُوا فِي الْأَرْضِ وَتُقَطِّعُوا أَرْحَامَكُمْ ﴿٢٢﴾ أُولَٰئِكَ الَّذِينَ لَعَنَهُمُ اللَّهُ فَأَصَمَّهُمْ وَأَعْمَىٰ أَبْصَارَهُمْ ﴾ [محمد: ٢٢ـ ٢٣]، وقال تعالى: ﴿ وَالَّذِينَ يَنقُضُونَ عَهْدَ اللَّهِ مِن بَعْدِ مِيثَاقِهِ وَيَقْطَعُونَ مَا أَمَرَ اللَّهُ بِهِ أَن يُوصَلَ وَيُفْسِدُونَ فِي الْأَرْضِ أُولَٰئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوءُ الدَّارِ ﴾ [الرعد: ٢٥]، وقال تعالى: ﴿ ۞ وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا إِمَّا يَبْلُغَنَّ عِندَكَ الْكِبَرَ أَحَدُهُمَا أَوْ كِلَاهُمَا فَلَا تَقُل لَّهُمَا أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُل لَّهُمَا قَوْلًا كَرِيمًا ﴿٢٣﴾ وَاخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ الرَّحْمَةِ وَقُل رَّبِّ ارْحَمْهُمَا كَمَا رَبَّيَانِي صَغِيرًا ﴾ [الإسراء: ٢٣ـ ٢٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"ఒకవేళ మీరు విముఖులైపోతే, భూమిపై మళ్ళీ కల్లోలాన్ని రేకెత్తిస్తారు, పరస్పరం బంధుత్వాల తెగత్రెంపులకు ఒడిగడతారు. ఇక మీ నుండి ఇంతకంటే ఏమి ఆశించవచ్చు? అల్లాహ్ శపించింది, అంధులుగానూ, బధిరులుగానూ చేసింది ఇలాంటి వారినే!"

(ముహమ్మద్ : 22,23)

మరోచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు :

"అల్లాహ్‌తో చేసుకున్న ఒడంబడికను దృఢపరచిన తరువాత భంగపరిచేవారు, అల్లాహ్ కలపండి అని ఆదేశించిన సంబంధాలను త్రెంచేవారూ, ధరణిపై కల్లోలాన్ని వ్యాపింపజేసే వారూ, శాపానికి అర్హులు. వారి కొరకు పర లోకంలో బహుచెడ్డ నివాసం ఉన్నది."

(అర్రాద్: 25)

ఇంకొకచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు :

"నీ ప్రభువు ఇలా నిర్ణయం చేశాడు : మీరు కేవలం ఆయనను తప్ప మరెవరినీ ఆరాధించ కండి. తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించండి. ఒకవేళ మీ వద్ద వారిలో ఒకరుగాని, ఇద్దరుగాని ముసలివారై ఉంటే, వారి ముందు

వినుగ్గా "ఛీ" అని కూడా అనకండి. వారిని కసరుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగా మాట్లాడండి. మృదుత్వమూ, దయా భావమూ కలిగి వారి ముందు వినమ్రులై ఉండండి. "ప్రభూ! బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పోషించినట్లు వారిపై (కూడా) కరుణ జూపు" అని ప్రార్థిస్తూ ఉండండి. **(అల్ ఇస్రా : 23, 24)**

٣٣٨ ـ وعن أَبي بكْرَةَ نُفَيْع بن الحارثِ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «أَلا أُنَبِّئُكُمْ بِأَكْبَرِ الكَبَائِرِ؟» ـ ثلاثاً ـ قُلْنَا: بَلَى يا رسولَ الله! قال: «الإشْرَاكُ بالله، وَعُقُوقُ الْوَالِدَيْنِ»، وَكَانَ مُتَّكِئاً فَجَلَسَ، فقال: «أَلا وَقَوْلُ الزُّورِ وَشَهَادَةُ الزُّورِ» فَمَا زَالَ يُكَرِّرُهَا حَتَّى قُلْنَا: لَيْتَهُ سَكَتَ. متفقٌ عليه.

338. హజ్రత్ అబూ బక్రా నుఫై బిన్ హారిస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ఘోరాతిఘోర పాపాలు ఏవో నేను మీకు తెలుపనా?" అని మమ్మల్ని అడిగారు. ఆయన ఇదే ప్రశ్న మూడు సార్లు అడిగారు. దానికి మేము "తప్పకుండా తెలుపండి దైవప్రవక్తా!" అని అన్నాం. అప్పుడాయన "ఇతరుల్ని దైవానికి సమానంగా నిలబెట్టడం, తల్లి దండ్రుల పట్ల అవిధేయతకు పాల్పడటం" అని తెలిపారు. ఆ సమయంలో ఆనుకొని కూర్చొనివున్న ఆయన ఒక్కసారిగా సరిగ్గా కూర్చొని "జాగ్రత్తగా వినండి! అబద్ధమాడటం, అబద్ధపు సాక్ష్యాలు చెప్పడం కూడా (ఘోరాతి ఘోరమైన పాపాలే)" అని అన్నారు. ఇలా మాటిమాటికీ అదే మాట చెబుతూ పోతుంటే, చివరికి మాకు ఈయన ఇక ఈ మాటలు ఆపి మౌనం వహిస్తే బాగుండుననిపించింది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సాక్ష్యాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కొన్ని ముఖ్యమైన ఘోరాతిఘోర పాపాలను గురించి చెప్పటం జరిగింది. ఖుర్‌ఆన్ హదీసుల్లో కఠినంగా హెచ్చరించబడిన పాపాలే ఘోర పాపాలనబడతాయి. తల్లిదండ్రుల మాట వినకపోవటాన్ని బహుదైవారాధనతోపాటు ప్రస్తావించటం ద్వారా బహుదైవారాధనలాగే తల్లిదండ్రుల అవిధేయత కూడా మహాపరాధమని తెలుస్తోంది. అదేవిధంగా అబద్ధమాడటం గురించి చెప్పినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఆనుకొని కూర్చున్నవారల్లా ఒక్కసారిగా లేచి కూర్చున్నారు. దీనిద్వారా ఆయన దృష్టిలో అబద్ధమాడటం, అబద్ధపు సాక్ష్యాలు చెప్పటం ఎంతటి ఘోరపాతకాలో అవగతమవుతోంది.

٣٣٩ ـ وعن عبدِ الله بْنِ عمرِو بنِ العاصِ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «الكَبَائِرُ: الإِشْرَاكُ بِاللهِ، وَعُقُوقُ الوَالِدَيْنِ، وَقَتْلُ النَّفْسِ، وَالْيَمِينُ الْغَمُوسُ» رواه البخاري. «الْيَمِينُ الْغَمُوسُ» الَّتي يَحْلِفُهَا كَاذِباً عَامِداً، سُمِّيَتْ غَمُوساً، لأَنَّهَا تَغْمِسُ الحَالِفَ في الإِثْمِ.

339. హాజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలిపారు : ఇతరుల్ని దైవానికి సాటి కల్పించటం, తల్లిదండ్రుల మాట వినకపోవటం, (అన్యాయంగా) ఒకర్ని హత్య చేయటం (లేదా ఆత్మ హత్య చేసుకోవటం) అసత్య ప్రమాణం చేయటం (మొదలగునవి) ఘోర పాపాలు. *(బుఖారీ)*

'యమీనె గుమూస్' అంటే బుద్ధిపూర్వకంగా అబద్ధపు ఒట్టు వేయటం. గుమూస్ అంటే ముంచటం అని అర్థం. ఈ ప్రమాణం మనిషిని పాపంలో ముంచుతుంది కనుక దీనిని యమీనె గుమూస్ (ముంచే ప్రమాణం) అని అంటారు.

(సహీహ్ బుఖారీలోని ప్రమాణాలు, మొక్కుబడుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఘోరపాపాలు ఇవేగాకుండా ఇంకా చాలా ఉన్నాయి. సందర్భానుసారం దైవప్రవక్త (సల్లం) ఇక్కడ కొన్నింటిని మాత్రమే పేర్కొన్నారు. లేక ఇవి పాపాలన్నిటిలో ఘోరాతిఘోరమైన పాపాలని చెప్పటం ఆయన ఉద్దేశ్యం అయి ఉండవచ్చు.

٣٤٠ ـ وعنه، أن رسولَ الله ﷺ قال: «مِنَ الْكَبَائِرِ شَتْمُ الرَّجُلِ وَالِدَيْهِ!»، قالوا: يا رسولَ الله! وَهَلْ يَشْتُمُ الرَّجُلُ وَالِدَيْهِ؟! قال: «نَعَمْ؛ يَسُبُّ أَبَا الرَّجُلِ، فَيَسُبُّ أَبَاهُ، وَيَسُبُّ أُمَّهُ، فَيَسُبُّ أُمَّهُ» متفقٌ عليه. وفي روايةٍ: «إِنَّ مِنْ أَكْبَرِ الكَبَائِرِ أَنْ

340. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన సహచరులతో, "ఘోర పాపాల్లో ఒకటి మనిషి తన తల్లి దండ్రులను దూషించటం" అని చెప్పారు. అది విని సహచరులు "దైవ ప్రవక్తా! ఎవడైనా తన కన్న తల్లిదండ్రుల్ని దూషిస్తాడా?" అని ఆశ్చర్యంగా అడిగారు. దానికి ఆయన "అవును, ఇతను ఇంకొకడి తండ్రిని దూషిస్తే ఆ వ్యక్తి ఇతని తండ్రిని దూషి స్తాడు. ఇతను ఇంకొకడి తల్లిని దూషిస్తే ఆ వ్యక్తి ఇతని తల్లిని దూషిస్తాడు. (అప్పుడు ఇతను తన సొంత తల్లిదండ్రుల్ని దూషించినట్లు కాదా?!)" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

يَلْعَنَ الرَّجُلُ وَالِدَيْهِ!» قِيلَ: يارسولَ الله! كَيْفَ يَلْعَنُ الرَّجُلُ وَالِدَيْهِ؟! قال: «يَسُبُّ أَبَا الرَّجُلِ، فَيَسُبُّ أَبَاهُ، وَيَسُبُّ أُمَّهُ، فَيَسُبُّ أُمَّهُ».

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : "ఘోర పాపాల్లో ఒకటి మనిషి తన తల్లి దండ్రుల్ని శపించటం" అని దైవప్రవక్త (స) అన్నారు. దానికి "దైవ ప్రవక్తా! ఎవడైనా తన కన్న తల్లిదండ్రుల్ని ఎలా శపిస్తాడు?" అని ఎవరో సందేహం వెలి బుచ్చగా, "ఇతను ఇంకొకడి తండ్రిని దూషిస్తే అతను ఇతని తండ్రిని దూషి స్తాడు. ఇతను ఇంకొకని తల్లిని దూషిస్తే అతను ఇతని తల్లిని దూషిస్తాడు" అని ఆయన అన్నారు.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏ మనిషీ ఇతరుల తల్లిదండ్రుల్ని దూషించటంగాని, వారిని కించపరుస్తూ మాట్లాడటం గాని చేయరాదు. అలా చేయటం వల్ల సమాధానంగా ఇతరులు కూడా తన తల్లిదండ్రుల్ని దూషించే అవకాశం ఉంది. ఆ విధంగా మనిషి తన తల్లిదండ్రుల్ని తానే స్వయంగా పరాభవించిన వాడవుతాడు.

٣٤١ ـ وعن أبي محمد جُبَيْرِ بنِ مُطْعِمٍ رضي الله عنه أَنَّ رسولَ اللهِ ﷺ قال: «لا يَدْخُلُ الجَنَّةَ قَاطِعٌ»، قال سفيانُ في روايتِهِ: يَعْنِي: قَاطِعُ رَحِمٍ. متفق عليه.

341. హజ్రత్ అబూ ముహమ్మద్ జుబైర్ బిన్ ముత్‌యిమ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "తెగత్రెంపులు చేసేవాడు స్వర్గంలోకి ప్రవేశించడు."

వేరొక ఉల్లేఖనంలో "బంధుత్వాలను త్రెంచేవాడు" అని ఉందని సుఫ్యాన్ (రహ్మాలై) తెలియజేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంధువులతో తెగత్రెంపులు చేసుకోవటం లేదా బంధువులను విడదీయటం ఎంతటి ఘోరమైన పాపమో ఈ హదీసు చూస్తే తెలుస్తుంది. బంధువిచ్ఛిత్తికి పాల్పడిన పాపి స్వర్గ సుఖాలను అనుభవించటానికి అనర్హుడిని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

٣٤٢ ـ وعن أَبي عِيسى المُغِيرَةِ بن شُعْبَةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «إِنَّ اللهَ تَعَالَى حَرَّمَ عَلَيْكُمْ عُقُوقَ الأُمَّهَاتِ، وَمَنْعاً وهاتِ، وَوَأْدَ البَنَاتِ، وَكَرِهَ لَكُمْ قِيلَ وقالَ، وَكَثْرَةَ السُّؤَالِ، وَإِضَاعَةَ المَالِ» متفقٌ عليه.

342. హజ్రత్ అబూ ఈసా ముగీరా బిన్ షోబా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మాతృ మూర్తులకు అవిధేయత చూపటాన్ని, తనపై ఉన్న బాధ్యతలను నెరవేర్చ కుండా తనకు లేని హక్కుల కోసం ఇతరులపై ఒత్తిడి తేవటాన్ని, ఆడపిల్లల్ని సజీవ సమాధి చేయటాన్ని దేవుడు నిషేధించాడు. అలాగే వ్యర్థప్రేలాపనల్ని,

قولُهُ: «مَنْعاً»
مَعْنَاهُ: مَنْعُ مَا وَجَبَ عَلَيْهِ، وَ«هَاتِ»: طَلَبُ مَا لَيْسَ لَهُ. وَ«وَأْدَ البَنَاتِ» مَعْنَاهُ: دَفْنُهُنَّ في الحَيَاةِ، وَ«قِيلَ وَقَالَ» مَعْنَاهُ:

అనవసరమైన ప్రశ్నలు వేయటాన్ని, ధనాన్ని నాశనం చేసుకోవ టాన్ని ఆయన అసహ్యించుకున్నాడు.

(బుఖారీ - ముస్లిం)

'మన్‌అన్' అంటే తనపై ఉన్న బాధ్యతల్ని నిర్వర్తించకుండా ఉండటం, 'హాతి' అంటే తనకు లేని హక్కుని గురించి అడగటం. 'వాదుల్ బనాత్' అంటే ఆడ పిల్లల్ని సజీవంగా సమాధి చేయటం. 'ఖీల వ ఖాల' అంటే ఒకరి నోటిమాటల్ని నిజానిజాలు తెలుసుకోకుండానే ఇత రుల ముందు ప్రస్తావించటం. అలా ప్రస్తావించేవాడికి కనీసం అలా జరిగి ఉంటుందన్న అనుమానం కూడా ఉండదు. ఒక వ్యక్తి తాను విన్న మాటల్ని (నిజానిజాలు తెలుసుకోకుండా) ఈ విధంగా ఇతరుల ముందు చెప్పు కుంటూ తిరగటం చాలు- అతను అబద్ధాల రాయుడని చెప్పటానికి!

الحَدِيثُ بِكُلِّ مَا يَسْمَعُهُ، فَيَقُولُ: قِيلَ كَذَا، وَقَالَ فُلانٌ كَذَا، مِمَّا لا يَعْلَمُ صِحَّتَهُ، وَلا يَظُنُّهَا، وَكَفَى بِالمَرْءِ كَذِباً أَنْ يُحَدِّثَ بِكُلِّ مَا سَمِعَ. وَ«إِضَاعَةُ المَالِ»: تَبْذِيرُهُ وَصَرْفُهُ فِي غَيْرِ الوُجُوهِ المَأْذُونِ فِيهَا مِنْ مَقَاصِدِ الآخِرَةِ وَالدُّنْيَا، وَتَرْكُ حِفْظِهِ مَعَ إِمْكَانِ الحِفْظِ. وَ«كَثْرَةُ السُّؤَالِ»: الإِلْحَاحُ فِيمَا لا حَاجَةَ إِلَيْهِ.

'ఇజాఅతుల్ మాల్' అంటే డబ్బు దుబారాగా ఖర్చు చేయటం, షరీఅత్ దృష్ట్యా ఇహపరాల ప్రయోజనమేదీ లేని చోట్ల ధనాన్ని వినియోగించటం,ధనాన్ని కాపాడుకునే అవకాశాలున్నప్పటికీ దానికోసం ప్రయత్నించకపోవటం. 'కస్రతుస్సువాల్' అంటే అనవసరంగా అధిక ప్రశ్నలు వేయటం.

وفي البابِ أَحَادِيثُ سَبَقَتْ في البَابِ قَبْلَهُ كَحَدِيثِ: «وَأَقْطَعُ مَنْ قَطَعَكِ»، وحديث: «مَنْ قَطَعَنِي قَطَعَهُ اللهُ».

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు ఇంకా ఉన్నాయి. అవి ఇంతకుముందు అధ్యాయంలో కూడా వచ్చాయి.

42వ అధ్యాయం

٤٢ - بَابُ فَضْلِ بِرِّ أَصْدِقَاءِ الأَبِ وَالأُمِّ وَالأَقَارِبِ وَالزَّوْجَةِ وَسَائِرِ مَنْ يُنْدَبُ إِكْرَامُهُ

తల్లిదండ్రుల బంధుమిత్రుల పట్ల, ఆదరణీయులగు పెద్దల పట్ల, ఇల్లాలి స్నేహితురాళ్ళ పట్ల మర్యాదగా మసలుకోవటం

٣٤٣ - عن ابنِ عمرَ رضي الله عنهما أَنَّ النبيَّ ﷺ قال: «إن أبرَّ البرِّ أَنْ يَصِلَ الرَّجُلُ وُدَّ أَبِيهِ».

343. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు :

"మనిషి తన తండ్రి స్నేహితులతో సత్సంబంధాలు పెట్టుకోవటం అత్యుత్తమ సత్కార్యం.

وعن عبدِ اللهِ بنِ دينارٍ عن عبدِ اللهِ بنِ عمرَ رضي الله عنهما أَنَّ رَجُلاً مِنَ الأَعْرَابِ لَقِيَهُ بِطَرِيقِ مَكَّةَ، فَسَلَّمَ عَلَيْهِ عَبْدُ اللهِ بْنُ عُمَرَ، وَحَمَلَهُ عَلى حِمَارٍ كَانَ يَرْكَبُهُ، وَأَعْطَاهُ عِمَامَةً كَانَتْ عَلى رَأْسِهِ،

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ దీనార్ (రహ్మతుల్లై) అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) నుండి చేసిన కథనం : మక్కా వెళ్ళేదారిలో ఆయనకు ఒక పల్లెటూరి వ్యక్తి కలిశాడు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఆ వ్యక్తికి సలాం చేసి తాను ఎక్కి వెళుతున్న గాడిదపై ఆ వ్యక్తిని కూడా కూర్చోపెట్టుకున్నారు. ఇంకా తల పాగాను కూడా ఆ వ్యక్తికే తొడిగించారు.

హదీసు ఉల్లేఖకులు అబ్దుల్లాహ్ బిన్ దీనార్ ఇలా తెలియజేస్తున్నారు : అది చూసి మేము అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌తో

قال ابنُ دِينَارٍ: أَصْلَحَكَ اللهُ إِنَّهُمُ الأَعْرَابُ وَهُمْ يَرْضَوْنَ بِالْيَسِيرِ، فقال عبدُ اللهِ بنُ عمرَ: إِنَّ أَبَا هذا كَانَ وُدّاً لِعُمَرَ بنِ الخطاب رضي الله عنه وإِنِّي سَمِعْتُ رسولَ الله ﷺ يقول: «إِنَّ أَبَرَّ البِرِّ صِلَةُ الرَّجُلِ أَهْلَ وُدِّ أَبِيهِ». وفي رواية عن ابن دينار عن ابن عُمَرَ أَنَّهُ كَانَ إِذَا خَرَجَ إِلَى مَكَّةَ كَانَ لَهُ حِمَارٌ يَتَرَوَّحُ عَلَيْهِ إِذَا مَلَّ رُكُوبَ الرَّاحِلَةِ، وَعِمَامَةٌ يَشُدُّ بِهَا رَأْسَهُ، فَبَيْنَا هُوَ يَوْماً عَلَى ذٰلِكَ الحِمَارِ إِذْ مَرَّ بِهِ أَعْرَابِيٌّ، فقال: أَلَسْتَ ابنَ فُلانِ بْنِ فُلانٍ؟ قَالَ: بَلَى. فَأَعْطَاهُ الحِمَارَ، فقال: ارْكَبْ هٰذَا، وَأَعْطَاهُ العِمَامَةَ وقال: اشْدُدْ بِهَا رَأْسَكَ، فقال لَهُ بَعْضُ أَصْحَابِهِ: غَفَرَ اللهُ لَكَ أَعْطَيْتَ هٰذَا الأَعْرَابِيَّ حِمَاراً كُنْتَ تَرَوَّحُ عَلَيْهِ، وَعِمَامَةً كُنْتَ تَشُدُّ بِهَا رَأْسَكَ؟ فقالَ: إِنِّي سَمِعْتُ رسولَ الله ﷺ يَقُولُ: «إِنَّ مِنْ أَبَرِّ البِرِّ أَنْ يَصِلَ الرَّجُلُ أَهْلَ وُدِّ أَبِيهِ بَعْدَ أَنْ يُوَلِّيَ» وَإِنَّ أَبَاهُ كَانَ صَدِيقاً لِعُمَرَ رضي الله عنه، روى هٰذِهِ الرِّوَايَاتِ كُلَّهَا مسلم.

"దేవుడు మీకు మేలు చేయుగాక! వీళ్ళు పల్లెటూరి మనుషులు. అతి సామాన్య వస్తువులకే ఎంతగానో సంబరపడిపోయే రకాలు. (అలాంటి వ్యక్తికి మీరు ఇంత మర్యాద చెయ్యాల్సిన అవసరం ఏమొచ్చింది?!)" అని అడిగాము. అందుకాయన "ఇతని తండ్రి (మా నాన్న) ఉమర్ బిన్ ఖత్తాబ్‌కు స్నేహితుడు. 'మనిషి తన తండ్రి మిత్రులతో సత్సంబంధాలు పెట్టుకోవటం ఎంతో గొప్ప పుణ్యకార్యమ'ని దైవప్రవక్త (సల్లం) చెబుతుండగా నేను విన్నాను. (అందుకే నేను ఈ వ్యక్తిని గౌరవిస్తున్నాను)" అని చెప్పారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) మక్కా వెళ్ళినప్పుడు ఆయన దగ్గర ఓ గాడిద ఉండేది. ఒంటెపై ప్రయాణించి విసుగెత్తి పోయినప్పుడు ఆయన గాడిదపై ప్రయాణించి కాస్త విశ్రాంతి తీసుకునేవారు. ఇంకా ఆయన దగ్గర ఓ తలపాగా కూడా ఉండేది. దాన్ని ఆయన తలకు కట్టుకునేవారు. ఒకరోజు ఆయన తన గాడిదపై ప్రయాణిస్తుండగా ఆయనకు ఒక వ్యక్తి ఎదురయ్యాడు. ఆయన అతన్ని, "నువ్వు ఫలానావాని కొడుకువి కదూ!?" అని అడిగారు. దానికతను, "అవును, ఆయన కొడుకునే" అని సమాధానమిచ్చాడు. ఆయన ఆ వ్యక్తికి తన గాడిద ఇచ్చి "నువ్వు దీనిపై ఎక్కి వెళ్ళు" అని అన్నారు. ఆ తరువాత తలపాగా కూడా

ఇస్తూ, "దీన్ని నీ తలకు కట్టుకో" అని అన్నారు.

అది చూసి ఆయన స్నేహితులు కొందరు ఆశ్చర్యచకితులయి, "దేవుడు మిమ్మల్ని మన్నించుగాక! మీరు విశ్రాంతి కోసం ఉపయోగించే గాడిదను, ఆఖరికి మీరు ధరించివున్న తల పాగాను కూడా ఈ పల్లెటూరి వ్యక్తికి ఇచ్చేశారేమిటి?" అని అడిగారు. అప్పుడు ఇబ్నె ఉమర్ (రజి) ఇలా సమాధానమిచ్చారు :

'మనిషి తన తండ్రి మరణానంతరం అతని మిత్రులతో సత్సంబంధాలు పెట్టుకోవటం ఎంతో గొప్ప పుణ్యకార్యమ'ని దైవప్రవక్త (సల్లం) చెబుతుండగా నేను విన్నాను. ఇతని తండ్రి (మా నాన్న) ఉమర్‌కు స్నేహితుడు. (అందుకే నేనితనికి మర్యాద ఇస్తున్నాను)."

(ఈ ఉల్లేఖనాలన్నీ ముస్లింవి)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తల్లిదండ్రుల మరణానంతరం వారి మిత్రులతో సత్సంబంధాలను కొనసాగించటం, వారి పట్ల మంచిగా మెలగటం అవసరం. ఇలా చేయటం గొప్ప పుణ్యకార్యంగా పరిగణించబడుతుంది. దీనికి విరుద్ధంగా తల్లిదండ్రులు మరణించిన తరువాత వారి బంధుమిత్రుల్ని విస్మరించటం, వారితో సంబంధాలు కొనసాగించకపోవటం షరీఅత్ దృష్టిలో ఎంతో అవాంఛనీయమైన చేష్ట అనిపించుకుంటుంది.

٣٤٤ ـ وعن أبي أُسَيْدٍ ـ بضم الهمزة وفتح السين ـ مالك بن رَبِيعَةَ السَّاعِدِيِّ رضي الله عنه قال: بَيْنَا نَحْنُ

344. హజ్రత్ అబూ ఉసైద్ మాలిక్ బిన్ రబీయా సాయిదీ (రజి) కథనం : ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో కూర్చొని ఉన్నాం. ఆ సమ

جُلُوسٌ عِنْدَ رسول الله ﷺ إِذْ جَاءَهُ رَجُلٌ مِنْ بَنِي سَلَمَةَ فقالَ: يا رسولَ الله! هَلْ بقي مِنْ بِرِّ أَبَوَيَّ شَيْءٌ أَبَرُّهُمَا بِهِ بعْدَ مَوْتِهِمَا؟ فقال: «نَعَم، الصَّلاةُ عَلَيْهِمَا، وَالاسْتِغْفَارُ لَهُمَا، وَإِنْفَاذُ عَهْدِهِمَا مِنْ بَعْدِهِمَا، وَصِلَةُ الرَّحِمِ الَّتِي لا تُوصَلُ إِلَّا بِهِمَا، وَإِكْرَامُ صَدِيقِهِمَا» رواه أبو داود.

యంలో బనూ సలమా తెగకు చెందిన ఒక వ్యక్తి ఆయన దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నా తల్లిదండ్రులు మరణించిన తరువాత కూడా నేను వారికి చేయగల సేవ ఏదైనా మిగిలి ఉంటుందా?" అని అడిగాడు. దానికి, "అవును, ఉంటుంది. వారి కోసం ప్రార్థిస్తూ ఉండటం, వారి మన్నింపు కోసం వేడుకోవటం, వారి తదనంతరం వారి ప్రమాణాలను పూర్తి చేయటం, కేవలం వారి ద్వారానే కలిసే బంధుత్వాలను కలపటం, వారి స్నేహితులను గౌరవించటం" అని ఆయన సమాధానమిచ్చారు. *(అబూ దావూద్)*

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

తల్లిదండ్రులకు సేవ చేసుకోవటానికి వారి జీవితాలను మనపాలిట భాగ్యంగా గుర్తించాలి. వారు మరణించిన తరువాత కూడా వారికి సేవ చేయాలనుకుంటే పై హదీసులో చెప్పబడిన పద్ధతుల ద్వారా వారికి తమ సేవలు అందజేయవచ్చు. మరణించిన తల్లిదండ్రులకు పుణ్యం ప్రాప్తం కావాలంటే హదీసులో వివరించబడిన పద్ధతులనే అనుసరించాలి. వీటికి బదులు ఖురాన్ ఖానీలద్వారా, దశదిన కర్మలు, నలభై దినాల కర్మ (చహ్లుమ్)ల ద్వారా మరణించినవారికి పుణ్యం లభిస్తుందని భావించటం కేవలం అపోహ మాత్రమే. ఇవి బిద్‌అత్ (కొత్తపుంత)లు. వీటికి ఖుర్‌ఆన్ హదీసుల ద్వారా ఎలాంటి రుజువు లభించదు.

మరణించిన వారికి పుణ్యప్రాప్తి జరగాలంటే దైవప్రవక్త చెప్పినట్లు మృతుల కోసం ప్రార్థిస్తూ ఉండాలి. వారి మన్నింపు కోసం దైవాన్ని వేడుకుంటూ ఉండాలి. ఇలాంటి ప్రార్థనల వల్ల మరణించిన వారికే గాకుండా బ్రతికున్న వారికి కూడా ప్రయోజనం ఉంటుంది. సంతానం మరణించిన తమ తల్లిదండ్రుల కోసం ప్రార్థిస్తే దేవుడు వారి తల్లిదండ్రుల్ని మన్నించి పరలోకంలో వారికి గౌరవప్రదమైన స్థానాలను ప్రసాదించటంతో పాటు తమ తల్లిదండ్రులకోసం ప్రార్థించినందుకు సంతానానికి కూడా పుణ్యం నొసగుతాడు. వేరొక హదీసు ప్రకారం మనిషి మరణంతో అతని ఆచరణల పరంపర ఆగిపోతుంది. కాని ఆ తరువాత కూడా మూడు విధాలుగా

అతనికి పుణ్యం లభిస్తూనే ఉంటుంది. అతను చేసిన మంచి పని అతని మరణం తరువాత కూడా ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటే అతనికి ఎడతెగకుండా ఆ పుణ్యం లభిస్తూ ఉంటుంది. అదేవిధంగా తాను వదలివెళ్ళిన ప్రజోపయోగ జ్ఞానం వల్ల, సదాచార సంపన్నులైన సంతానం చేసే ప్రార్థనల వల్ల కూడా తనకు పుణ్యం లభిస్తూ ఉంటుంది.

٣٤٥ ـ وعن عائشةَ رضي الله عنها قالت: مَاغِرْتُ عَلى أَحَدٍ مِنْ نِسَاءِ النَّبي ﷺ مَا غِرْتُ عَلى خديجةَ رضي الله عنها، وَمَا رَأَيْتُهَا قَطُّ، وَلٰكِنْ كَانَ يُكْثِرُ ذِكْرَهَا، وَرُبَّمَا ذَبَحَ الشَّاةَ، ثُمَّ يُقَطِّعُهَا أَعْضَاءً، ثُمَّ يَبْعَثُهَا فِي صَدَائِقِ خَدِيجةَ، فَرُبَّمَا قُلْتُ لَهُ: كَأَنْ لَمْ يَكُنْ في الدُّنْيَا إلَّا خَدِيجَةُ! فيقولُ: «إنَّهَا كَانَتْ وَكَانَتْ وَكَانَ لِي مِنْهَا وَلَدٌ» متفقٌ عليه.

345. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : నేను దైవప్రవక్త భార్యలలో ఖదీజా గారి పట్ల ఈర్ష్య చెందినంతగా మరెవరి పట్లా చెందలేదు. అసలు నేనామెను చూడనైనా చూడలేదు. కాని దైవప్రవక్త (స) ఆమె గురించే ఎక్కువగా చెబుతూ ఉండేవారు. మేకను కోసినప్పుడు ఆయన దాని మాంసాన్ని ముక్కలు ముక్కలుగా చేసి తరచూ ఆమె స్నేహితురాండ్రకు (ఆ మాంసాన్ని కానుకగా) పంపుతుండేవారు. ఒక్కోసారి నేను (ఉండబట్టలేక) "మీకు ఈ లోకంలో ఒక్క ఖదీజాయే ఉంది కాబోలు" అని అనేదాన్ని. ఆ మాటకు ఆయన ఖదీజా గారి గుణగణాలు ఏకరువు పెడుతూ, "ఆమె ఎంతో మంచి మహిళ, ఆమె ద్వారానే నాకు సంతానం కలిగింది" అని అంటుండేవారు.

(బుఖారీ - ముస్లిం)

وفي روايةٍ وإنْ كَانَ لَيَذْبَحُ الشَّاةَ ، فَيُهْدِي فِي خَلَائِلِهَا مِنْهَا مَا يَسَعُهُنَّ. وفي روايةٍ كَانَ إذَا ذَبَحَ الشَّاةَ يقولُ: «أَرْسِلُوا بِهَا إلى أَصْدِقَاءِ خَدِيجَةَ».

మరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (స) మేకను కోసినప్పుడు హజ్రత్ ఖదీజా స్నేహితురాండ్రకు వారికి సరిపోయేటంత మాంసం కానుకగా ఇచ్చేవారు. ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఆయన మేకను కోసినప్పుడు "ఇది

ఖదీజా స్నేహితురాండ్రకు పంపించండి" అని ఆదేశించేవారు.

وفي رواية قالت: اسْتَأْذَنَتْ هَالَةُ بِنْتُ خُوَيْلِدٍ أُخْتُ خَدِيجَةَ عَلَى رسولِ الله ﷺ، فَعَرَفَ اسْتِئْذَانَ خَدِيجَةَ، فَارْتَاحَ لِذٰلِكَ فقال: «اللَّهُمَّ هَالَةُ بِنْتُ خُوَيْلِدٍ». قولُهَا: «فَارْتَاحَ» هو بِالحاءِ، وفي الجَمْعِ بَيْنَ الصحيحين لِلْحُمَيْدِي: «فَارْتَاعَ» بِالعينِ ومعناه: اهْتَمَّ بِهِ.

వేరొక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఇలా తెలిపారు: ఒకసారి ఖదీజా గారి సోదరి హాలా బిన్తె ఖువైలిద్ దైవప్రవక్తను (ఇంట్లోకి రావటానికి) అనుమతి కోరింది. అప్పుడు ఆయనకు ఖదీజా (ర.అన్హా) అనుమతి కోరుతున్నట్లు అనిపించింది (అంటే ఆయనకు ఖదీజా (రజి.అన్హా) అనుమతి కోరే తీరు గుర్తుకొచ్చింది). దాంతో ఆయనకు ఎంతో సంతోషం కలిగింది. ఆ సంతోషంలోనే ఆయన (అప్రయత్నంగా) "అల్లాహ్! హాలా బిన్తె ఖువైలిద్" అని అన్నారు.

ఇమామ్ హుమైదీగారి గ్రంథం "అల్ జమా బైనస్సహీహైన్" లో 'ఫర్తాహ'కు బదులు 'ఫర్తాఅ' అని ఉంది. అంటే ఆయన ఆ గొంతు విని కించిత్ విచారానికి లోనయ్యారని అర్థం.

(సహీహ్ బుఖారీ - సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో దైవప్రవక్త సతీమణి హజ్రత్ ఖదీజా (రజి.అన్హా) గుణగణాలు పొందుపరచబడి ఉన్నాయి.
2. హజ్రత్ ఖదీజా (రజి.అన్హా) సద్గుణసంపన్నురాలైన స్త్రీ అయిన కారణంగా దైవప్రవక్త ఆమెను ఎంతగానో ప్రేమించేవారు.
3. తన సతీమణి మరణానంతరం కూడా ఆయన (స) ఆమె స్నేహితురాళ్ళకు కానుకలు పంపుతూ ఉండేవారు. వారిని గౌరవించేవారు.
4. ఒక్క ఇబ్రాహీం తప్ప ఆయన సంతానమంతా హజ్రత్ ఖదీజా (రజి.అన్హా) ద్వారానే కలిగింది. ఇబ్రాహీం మాత్రం హజ్రత్ మరియా (రజి.అన్హా) కడుపున పుట్టారు.
5. తాను గాఢంగా ప్రేమించిన వ్యక్తి గుర్తుకొచ్చినప్పుడు మనిషి సహజంగానే భావోద్వేగాలకు

లోనవుతాడు. దైవప్రవక్త (స) కూడా మనలాంటి మానవులే. కనుక మరణించిన తన సతీమణి గుర్తుకొచ్చినప్పుడు ఆయన తన గతాన్ని నెమరువేసుకోవటంలో ఆశ్చర్యమేముంది?!

٣٤٦ ـ وعن أَنسِ بنِ مالكٍ رضي الله عنه قال: خَرَجْتُ مَعَ جَرِيرِ بنِ عبدِ الله الْبَجَلِيِّ رضي الله عنه في سَفَرٍ، فَكَانَ يَخْدُمُني فقلتُ لَهُ: لا تَفْعَلْ، فقال: إِنِّي قَدْ رَأَيْتُ الأَنْصَارَ تَصْنَعُ بِرَسُولِ الله ﷺ شَيْئاً آلَيْتُ عَلى نَفْسِي أَنْ لا أَصْحَبَ أَحَداً مِنْهُمْ إِلَّا خَدَمْتُهُ. متَّفقٌ عليه.

346. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం : నేను జరీర్ బిన్ అబ్దుల్లాహ్ బజలీతో పాటు ఒకానొక ప్రయాణంలో బయలుదేరాను. ప్రయాణంలో ఆయన నాకు సేవ చేయటానికి ప్రయత్నించే వారు (చూడబోతే నేనాయనకంటే చాలా చిన్నవాణ్ణి). అందుకని నేనాయనకు "(దయచేసి) మీరిలా చెయ్యకండి" అని విన్నవించుకున్నాను. దానికి ఆయన "అన్సారీ ముస్లింలు దైవప్రవక్త (సఅసం)కు ఇలాగే (సేవలు) చేస్తుండటం నేను చూశాను. అప్పటినుండి నేను కూడా ఏ అన్సారీతో కలిసి ఉన్నా సరే, వారికి సేవ చేయాలని ప్రతిన బూనాను" అని చెప్పారు. (హజ్రత్ అనస్ (రజి) అన్సార్‌కు చెందిన వ్యక్తి అన్న సంగతి గమనార్హం).

(బుఖారీ - ముస్లిం)

ముఖ్యాంశాలు

1. దైవప్రవక్త సహచరులు ఆయనను ఎంతగా అభిమానించేవారంటే ఆ అభిమానం మూలంగా వారు ఆయన సేవకులకు - వాళ్ళు వయసులో తమకన్నా చిన్నవారైనప్పటికీ - వారికి సేవ చేయటానికి ఏమాత్రం తటపటాయించేవారు కాదు. ఇది దైవప్రవక్త సహచరుల అణకువకు, వినమ్రతా భావానికి ప్రబల తార్కాణం.
2. ఆయన సహచరులందరూ పరస్పరం స్నేహ, సౌభ్రాతృత్వ భావాలతో కలిసిమెలిసి ఉండేవారు. ఒండొకరి శ్రేయాన్ని కోరుకునేవారు. దైవప్రవక్త పట్ల వారికున్న అసామాన్య ప్రేమాభిమానాలే ఇందుకు కారణం.

43వ అధ్యాయం

٤٣ ـ بَابُ إِكْرَامِ أَهْلِ بَيْتِ رَسُولِ اللهِ ﷺ وَبَيَانِ فَضْلِهِمْ

దైవప్రవక్త (స) పరివారాన్నీ, వారి ఔన్నత్యాన్నీ గౌరవించాలి

قال الله تعالى: ﴿ إِنَّمَا يُرِيدُ ٱللَّهُ لِيُذْهِبَ عَنكُمُ ٱلرِّجْسَ أَهْلَ ٱلْبَيْتِ وَيُطَهِّرَكُمْ تَطْهِيرًا ﴾ [الأحزاب: ٣٣] وقال تعالى: ﴿ وَمَن يُعَظِّمْ شَعَـٰٓئِرَ ٱللَّهِ فَإِنَّهَا مِن تَقْوَى ٱلْقُلُوبِ ﴾ [الحج: ٣٢].

దివ్య ఖుర్‌ఆన్‌లో దైవప్రవక్త కుటుంబీకులను సంబోధిస్తూ అల్లాహ్ ఇలా అన్నాడు:

"దైవప్రవక్త కుటుంబీకులైన మీ నుండి కల్మషాన్ని తొలగించాలని, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలని అల్లాహ్ కోరుతున్నాడు." (అల్ అహ్‌జాబ్ : 33)

మరోచోట ఆయన ఇలా సెలవిచ్చాడు :

"ఎవరైనా అల్లాహ్ నిర్ణయించిన చిహ్నాలను గౌరవిస్తున్నారంటే అది హృదయాలలోని దైవభీతి మూలంగానే." (అల్ హజ్ : 32)

٣٤٧ ـ وعن يزيدَ بنِ حَيَّانَ قال: انْطَلَقْتُ أَنَا وَحُصَيْنُ بْنُ سَبْرَةَ، وَعَمْرُو بْن مُسْلِمٍ إِلى زَيْدِ بْن أَرْقَمَ رضي الله عنهم، فَلَمَّا جَلَسْنَا إِلَيْهِ قَالَ له حُصَيْنٌ: لَقَدْ لَقِيتَ يَا زَيْدُ خَيْراً كَثِيراً، رَأَيْتَ رسولَ الله ﷺ، وَسَمِعْتَ حَدِيثَهُ، وَغَزَوْتَ مَعَهُ، وَصَلَّيْتَ خَلْفَهُ، لَقَدْ لَقِيتَ يَازَيْدُ! خَيْراً كَثِيراً، حَدِّثْنَا يَا زَيْدُ! مَا سَمِعْتَ مِنْ رسولِ الله ﷺ قال: يَاابْنَ أَخِي! وَاللهِ! لَقَدْ كَبِرَتْ

347. హజ్రత్ యజీద్ బిన్ హయ్యాన్ కథనం : నేను, హుసైన్ బిన్ సబ్రా, అమ్ర్ బిన్ ముస్లిం - మేము ముగ్గురం హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ దగ్గరికి వెళ్ళాం. అప్పుడు హుసైన్ బిన్ సబ్రా జైద్ బిన్ అర్ఖమ్‌తో మాట్లాడుతూ,

"మీరెన్నో శుభాలను పొందారు. దైవప్రవక్త (సల్లం)ను చూశారు. ఆయన మాటలు విన్నారు. ఆయనతో పాటు యుద్ధాల్లోనూ పాల్గొన్నారు. ఆయన

سِنِّي، وَقَدُمَ عَهْدِي، وَنَسِيتُ بَعْضَ الَّذِي كُنْتُ أَعِي مِنْ رسولِ الله ﷺ، فَمَا حَدَّثْتُكُمْ، فَاقْبَلُوا، وَمَا لا فَلا تكَلِّفُونِيهِ. ثُمَّ قال: قَامَ رسولُ الله ﷺ يَوْماً فِينَا خَطِيباً بِمَاءٍ يُدْعَى خُمّاً بَيْنَ مَكَّةَ وَالمَدِينَةِ، فَحَمِدَ اللهَ، وَأَثْنَى عَلَيْهِ، وَوَعَظَ، وَذَكَّرَ، ثُمَّ قال: «أَمَّا بَعْدُ: ألا أَيُّهَا النَّاسُ، فَإِنَّمَا أَنَا بَشَرٌ يُوشِكُ أَنْ يَأْتِيَ رسولُ رَبِّي فَأُجِيبَ، وَأَنَا تَارِكٌ فِيكُمْ ثَقَلَيْنِ: أَوَّلُهُمَا كِتَابُ الله، فِيهِ الهُدَى وَالنُّورُ، فَخُذُوا بِكِتَابِ اللهِ، وَاسْتَمْسِكُوا بِهِ». فَحَثَّ عَلَى كِتَابِ الله، وَرَغَّبَ فِيهِ ثُمَّ قال: «وَأَهْلُ بَيْتِي أُذَكِّرُكُمُ اللهَ فِي أَهْلِ بَيْتِي، أُذَكِّرُكُمُ اللهَ فِي أَهْلِ بَيْتِي» فَقَالَ لَهُ حُصَيْنٌ: وَمَنْ أَهْلُ بَيْتِهِ

సారధ్యంలో నమాజులు కూడా చేశారు. జైద్‌గారూ! నిజంగా మీరు ఎన్నో శుభాలను పొందినవారు. కాబట్టి మీరు దైవప్రవక్త నుంచి విన్న మాటలు కాస్త మాక్కూడా బోధించండి" అని కోరారు.

దానికి హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) ఇలా అన్నారు : "చూడు నాయనా! నేను ముసలివాణ్ణయిపోయాను. దైవప్రవక్త (సల్లం)తో పాటు నా సహచర్యం గతించి చాలా కాలమయింది. దైవప్రవక్త నుంచి నేర్చుకున్న కొన్ని విషయాలు నేను మరిచిపోయాను కూడా. కనుక (ఇప్పుడు) నేను మీకు చెప్పబోయే విషయాలు విని తెలుసుకోండిగాని నాకు గుర్తులేని విషయాల గురించి మాత్రం ఇబ్బంది పెట్టకండి.

"ఒకరోజు మక్కా మదీనా నగరాల మధ్య 'ఖమ్' అని పిలువబడే నీటి గుంట దగ్గర దైవప్రవక్త (సల్లం) మాకు ఉపన్యాసమిచ్చారు. ముందుగా ఆయన దేవుని ప్రశంసల్ని, ఆయన పొగడ్తల్ని స్తుతించారు. ప్రజలకు హితోపదేశం చేశారు. ఆ తరువాత ఇలా అన్నారు :

"ప్రజలారా! జాగ్రత్తగా వినండి! నేనూ ఒక మానవుడినే. నా ప్రభువు దగ్గరినుండి దూత వస్తే, ప్రభువు పిలుపుకు హాజరు పలికి (అందరిలాగే నేను కూడా) వెళ్ళిపోతాను. నేను మీ మధ్య రెండు బరువైన వస్తువులు వదలి వెళుతున్నాను. వాటిలో మొదటిది : దైవగ్రంథము.

يَا زَيْدُ! أَلَيْسَ نِسَاؤُهُ مِنْ أَهْلِ بَيْتِهِ؟ قَالَ: نِسَاؤُهُ مِنْ أَهْلِ بَيْتِهِ، وَلٰكِنْ أَهْلُ بَيْتِهِ مَنْ حُرِمَ الصَّدَقَةَ بَعْدَهُ، قَالَ: وَمَنْ هُمْ؟ قَالَ: هُمْ آلُ عَلِيٍّ، وَآلُ عَقِيلٍ، وَآلُ جَعْفَرٍ، وَآلُ عَبَّاسٍ قال: كُلُّ هٰؤُلَاءِ حُرِمَ الصَّدَقَةَ؟ قَالَ: نَعَمْ. رواه مسلم.

అందులో (మనిషి జీవన) సంవిధాన ముంది. (సన్మార్గంపై నడిపించే) వెలుగు ఉంది. కనుక మీరు దైవగ్రంథాన్ని అనుసరిస్తూ దాన్ని గట్టిగా పట్టుకోండి."

ఆ విధంగా అప్పుడు దైవప్రవక్త (స) దైవగ్రంథాన్ని ఆచరించమని ప్రజలను ప్రోత్సహించారు. దానిని అనుసరించ మని పురికొల్పారు. తరువాత ఇలా అన్నారు :

ఇక (రెండో విషయం) నా కుటుంబీ కులకు సంబంధించినది. నా కుటుంబీ కుల విషయంలో నేను మీకు దేవుణ్ణి గుర్తు చేస్తున్నాను.

హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) ఈ సంఘటన వివరించిన తరువాత మా ముగ్గురిలో ఒకరైన) హుసైన్ ఆయనతో "జైద్‌గారూ! దైవప్రవక్త కుటుంబీకు లంటే ఎవరు? ఆయన సతీమణులు ఆయన కుటుంబీ కులు కారా?" అని సందేహం వెలి బుచ్చారు. దానికి జైద్ "(ఎందుకుకారు?) ఆయన సతీ మణులు ఆయన కుటుంబీకులే. కాని (ఇక్కడ) ఆయన కుటుంబీకు లంటే ఆయన తదనంతరం దాన ధర్మాల సొమ్ము అనుభవించడానికి నిషేధిం చబడిన వారని అర్థం" అని చెప్పారు. "మరి ఈ దానధర్మాలు నిషేధించబడిన వాళ్ళు ఎవరెవరు?" అని హుసైన్ మళ్ళీ

ప్రశ్నించారు. అందుకాయన "అలీ, ఉఖైల్, జాఫర్, అబ్బాస్‌ల సంతతివారే వాళ్ళు" అని సమాధానమిచ్చారు. "వీళ్ళందరికీ దానధర్మాల సొమ్ము అనుభవించటం నిషిద్ధమేనా?" అని హుసైన్ మళ్ళీ అడిగారు. ఆ మాటకు "అవును" అని అన్నారు హాజత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి). *(ముస్లిం)*

وفي رواية: «أَلا وَإِنِّي تَارِكٌ فِيكُمْ ثَقَلَيْنِ: أَحَدُهُمَا كِتَابُ اللهِ وَهُوَ حَبْلُ اللهِ، مَنِ اتَّبَعَهُ كَانَ عَلَى الهُدَى، وَمَنْ تَرَكَهُ كَانَ عَلَى ضَلالَةٍ»

వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : జాగ్రత్తగా వినండి! నేను మీ మధ్య రెండు బరువైన వస్తువులు వదలి వెళుతున్నాను. వాటిలో ఒకటి దైవగ్రంథము. ఇది (దేవుని దగ్గరికి చేరుకోవటానికి) దేవునిత్రాడు (లాంటిది). ఈ గ్రంథాన్ని అనుసరించిన వాడు సన్మార్గంపై ఉంటాడు. దీనిని వదలిపెట్టిన వాడు భ్రష్టుపట్టి పోతాడు.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. దైవప్రవక్త (సల్లం) కూడా మానవమాత్రులేనని, మానవులందరిలాగే ఆయనకు కూడా మరణం సంభవిస్తుందన్న విషయం ఈ హదీసు ద్వారానే రూఢీ అవుతోంది.
2. దైవగ్రంథాన్ని గట్టిగా పట్టుకోవాలనీ, దైవప్రవక్త కుటుంబీకులను గౌరవించాలని ఈ హదీసు తాకీదు చేస్తోంది.
3. రెండు వర్గాల వారు దైవప్రవక్త కుటుంబీకులనబడతారు. వారిలో ఒకరు దైవప్రవక్త సతీమణులు. వీరు దైవప్రవక్త కుటుంబీకులన్న విషయాన్ని దివ్య ఖుర్‌ఆన్ సయితం ధృవీకరించింది. రెండవ వర్గం ఆయన వంశస్థులైన హాషిం మరియు ముత్తలిబ్ తెగలవారు. వీరిలోని అలీ, ఉఖైల్, జాఫర్, అబ్బాస్, హారిస్‌ల సంతానమంతా దైవప్రవక్త కుటుంబీకులు (అహ్లెబైత్)గానే పరిగణించబడతారు. దానధర్మాల ద్వారా వచ్చే సొమ్ము నిషేధించబడింది ఈ రెండవ వర్గం వారిపైనే.

దైవప్రవక్త వంశస్థులపై జకాత్ లాంటి విధిగా ఇవ్వబడే దానాలు మాత్రమే నిషేధించబడ్డాయని కొంతమంది అభిప్రాయపడ్డారు. వీరి దృష్టిలో ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చే దానాల్ని దైవప్రవక్త వంశస్థులు కూడా స్వీకరించవచ్చు. కాని మెజారిటీ విద్వాంసుల అభిప్రాయం ప్రకారం ప్రవక్త వంశీయుల కొరకు అన్నిరకాల దానాలూ నిషిద్ధమే. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) తన వంశీయులు సదఖా (దానం) స్వీకరించటం హరాం (నిషిద్ధం) అని అన్నారు. విధిగా ఇచ్చే దానమైనా, స్వచ్ఛందంగా ఇచ్చే దానమైనా రెండూ దానం (సదఖా) క్రిందికే వస్తాయి కదా!

4. మరికొన్ని సందర్భాల్లో దైవప్రవక్త (సల్లం) "నేను మీ మధ్య దైవగ్రంథాన్ని మరియు నా సంప్రదాయాన్ని వదలివెళుతున్నాను" అని అన్నారు. ఈ హదీసులో దైవగ్రంథంతోపాటు దైవప్రవక్త కుటుంబీకుల ప్రస్తావన కూడా ఉంది. ఈ రెండు ప్రవచనాల్లో ఎలాంటి వైరుధ్యం లేదు. స్థూలంగా దీని భావం ఏమిటంటే, దైవగ్రంథాన్ని అనుసరించటంతో పాటు ప్రవక్త ఆదేశాలను కూడా పాటించాలి. అదే విధంగా ఆయన వంశస్థుల్ని గౌరవించాలి. వారి హక్కుల్ని పరిరక్షించాలి.

٣٤٨ ـ وعَن ابن عُمَرَ رضي الله عنهما، عَنْ أبي بَكْرٍ الصِّدِّيق رضي الله عنه مَوْقُوفاً عَلَيْهِ أَنَّهُ قَالَ: ارْقُبُوا مُحَمَّداً ﷺ فِي أَهْلِ بَيْتِهِ. رواه البخاري. مَعْنى «ارْقُبُوا» رَاعُوهُ وَاحْتَرِمُوهُ وَأَكْرِمُوهُ، والله أعلم.

348. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) ఇలా అన్నారని ఇబ్నె ఉమర్ (రజి) తెలియజేశారు - ఇది అబూబక్ర్ (రజి) మాటే. దైవప్రవక్త (స) ఇలా అన్నారో లేదో తెలీదు - : ముహమ్మద్ (సల్లం)ను దృష్టిలో పెట్టుకొని మీరు ఆయన కుటుంబీకుల్ని గౌరవించండి."

(బుఖారీ)

'ఉర్ఖుబూ' అంటే ఆయన్ని దృష్టిలో పెట్టుకోండి. ఆయన్ని గౌరవించండి. ఆదరించండి అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త కుటుంబీకుల్ని గౌరవించటం స్వయంగా దైవప్రవక్తను గౌరవించటంతో సమానమని ఈ హదీసులో చెప్పబడింది. ప్రవక్త కుటుంబీకులను గౌరవించేవాడు వాస్తవానికి ప్రవక్తను గౌరవిస్తున్నవాడుగా పరిగణించబడతాడు. దీనికి భిన్నంగా ప్రవక్త కుటుంబీకులను అభిమానించని మనిషి హృదయంలో ప్రవక్త అభిమానానికి కూడా చోటు ఉండదని అర్థం.

కాని ఇక్కడ తెలుసుకోవలసిన విషయం ఒకటుంది. ప్రవక్త కుటుంబీకుల్ని అభిమానించడమంటే, వారి గౌరవంలో అతిశయిల్లి వారు మానవాతీతులని, వారివల్ల అసలు తప్పులే జరగవని భావించటం కాదు. ఈ భావన ధర్మంలో వైపరీత్యానికి దారితీసింది. కొంతమంది దైవప్రవక్త (సల్లం) వంశం వారిని గౌరవించే విషయంలో హద్దులు దాటిపోయారు. ఫలితంగా మార్గభ్రష్టతకు లోనయ్యారు. వాస్తవానికి ప్రవక్త కుటుంబీకులను అభిమానించటమంటే, మహోన్నతమైన వారి జీవితాలను ఆదర్శంగా చేసుకోవటం అన్నమాట! వారి ఉత్తమ నడవడికను అలవరచుకోవటం, వారి దైవభీతిని, ధర్మపరాయణతను ప్రేమించి, తాము కూడా వారి అడుగు జాడల్లో నడవటానికి ప్రయత్నించటం. అంతేగాని ప్రత్యేకంగా ఒక కుటుంబానికి లేనిపోని పవిత్రతను అంటగట్టి వారిని గౌరవించే విషయంలో అతిశయిల్లటం ధర్మభ్రష్టత తప్ప మరేమీ కాదు!

44వ అధ్యాయం

٤٤ - بَابُ تَوْقِيرِ الْعُلَمَاءِ وَالْكِبَارِ وَأَهْلِ الْفَضْلِ وَتَقْدِيمِهِمْ عَلَى غَيْرِهِمْ وَرَفْعِ مَجَالِسِهِمْ وَإِظْهَارِ مَرْتَبَتِهِمْ

పండితులను, పెద్దలను, పలుకుబడిగల వారిని గౌరవించాలి, వారికి ఇతరులపై ప్రాధాన్యతనివ్వాలి, సమున్నత స్థానాన్ని ప్రసాదించాలి. వారి స్థాయిని ఇనుమడింపజేయాలి

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ప్రవక్తా! వారిని అడుగు, తెలిసినవారూ, తెలియనివారూ ఇద్దరూ సమానులు కాగలరా? బుద్ధిమంతులు మాత్రమే హితబోధను స్వీకరిస్తారు." *(అజ్ జుమర్ : 9)*

قال الله تعالى: ﴿قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ إِنَّمَا يَتَذَكَّرُ أُولُوا الْأَلْبَابِ﴾ [الزمر: ٩].

٣٤٩ - وعن أبي مسعودٍ عُقْبَةَ بنِ عمرٍو البدريِّ الأنصاريِّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «يَؤُمُّ القَوْمَ أَقْرَؤُهُمْ لِكِتَابِ اللهِ، فَإِنْ كَانُوا فِي القِرَاءَةِ سَوَاءً، فَأَعْلَمُهُمْ بِالسُّنَّةِ، فَإِنْ كَانُوا فِي السُّنَّةِ سَوَاءً، فَأَقْدَمُهُمْ هِجْرَةً، فَإِنْ كَانُوا فِي الهِجْرَةِ سَوَاءً، فَأَقْدَمُهُمْ سِنًّا، وَلا يَؤُمَّنَّ الرَّجُلُ الرَّجُلَ فِي سُلْطَانِهِ، وَلا يَقْعُدْ فِي بَيْتِهِ عَلَى تَكْرِمَتِهِ إِلَّا بِإِذْنِهِ» رواه مسلم.

349. హజ్రత్ అబూ మస్‌వూద్ ఉఖబా బిన్ అమ్ర్ బద్రీ అన్సారీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : దైవగ్రంథాన్ని బాగా పారాయణం చేసేవ్యక్తి (నమాజులో) ప్రజలకు సారథ్యం వహించాలి. ఒకవేళ ప్రజలందరూ గ్రంథపారాయణం బాగా చేసేవారే అయినప్పుడు వారిలో దైవ ప్రవక్త విధానం (సున్నత్) గురించి అందరికన్నా బాగా తెలిసిన వ్యక్తి సారథ్యం వహించాలి. ఒకవేళ సున్నత్

وفي روايةٍ لَهُ: «فَأَقْدَمُهُمْ سِلْماً» بَدَلَ «سِنّاً»، أَيْ: إِسْلاماً. وفي روايةٍ: «يَؤُمُّ القَوْمَ أَقْرَؤُهُمْ لِكِتَابِ اللهِ، وَأَقْدَمُهُمْ قِرَاءَةً، فَإِنْ كَانَتْ قِرَاءَتُهُمْ سَوَاءً فَيَؤُمُّهُمْ أَقْدَمُهُمْ هِجْرَةً، فَإِنْ كَانُوا فِي الهِجْرَةِ سَوَاءً، فَلْيَؤُمَّهُمْ أَكْبَرُهُمْ سِنّاً». وَالمُرَادُ بِـ«سُلْطَانِهِ» مَحَلُّ وِلايَتِهِ، أَوِ المَوْضِعُ الَّذِي يَخْتَصُّ بِهِ وَ«تَكْرِمَتُهُ» بفتح التاءِ وكسر الراءِ: وَهِيَ مَا يَنْفَرِدُ بِهِ مِنْ فِرَاشٍ وَسَرِيرٍ وَنَحْوِهِمَا.

జ్ఞానంలో కూడా ప్రజలందరూ సమానులే అయినప్పుడు వారిలో ప్రప్రథమంగా దైవమార్గంలో హిజ్రత్ (ప్రస్థానం) చేసినవారు సారథ్యం వహించాలి. ఒకవేళ హిజ్రత్‌లో కూడా అందరూ సమానులుగా ఉంటే అప్పుడు వయసులో అందరికన్నా పెద్దవాడు వారికి సారథ్యం వహించాలి. మనిషి ఇంకొకరి ఆధిక్యతగల ప్రాంతంలో ఉంటూ వారికి సారథ్యం వహించ కూడదు. అతని ఇంట్లో అతని అనుమతి లేనిదే అతని గౌరవాసనంపై కూర్చో కూడదు. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో వయసులో అందరికన్నా పెద్దవాడు అనేచోట 'అందరికన్నా ముందు ఇస్లాం స్వీకరించినవాడు' అని ఉంది.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవ గ్రంథాన్ని చాలా బాగా పారాయణం చేసే వాడు, దాని పారాయణంలో ప్రావీణ్యత గల వ్యక్తి ప్రజలకు సారథ్యం వహించాలి. ఒకవేళ అందరి పారాయణం ఒకేలాగుంటే అప్పుడు అందరి కన్నా ముందు దైవమార్గంలో హిజ్రత్ (ప్రస్థానం) చేసిన వ్యక్తి సారథ్యం వహించాలి. ఒకవేళ హిజ్రత్‌లో కూడా అందరూ సమానులుగా ఉంటే అప్పుడు వయసులో అందరికన్నా పెద్దవాడు సారథ్యం వహించాలి.

'సుల్తానుహూ' అంటే తన అధీనంలో

ఉన్న ప్రాంతం లేదా తనకు ప్రత్యేకించ బడిన ప్రాంతం. 'తక్రిమతుహూ' అంటే ఒక వ్యక్తికి ప్రత్యేకించబడిన పడక, మంచం మొదలగునవి.

(సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. నమాజు సారథ్యానికి (ఇమామత్‌కు) ఎవరు ఎక్కువ అర్హులో ఈ హదీసులో ఒక క్రమం ప్రకారం వివరించటం జరిగింది. ఖుర్‌ఆన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేసేవారు నమాజులో ప్రజలకు సారథ్యం వహించటానికి అందరికన్నా ఎక్కువ అర్హులుగా పరిగణించబడతారు. ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారిలో (ఖారీల్లో) కూడా దైవభీతిగల ఖారీలను ఎంచుకోవటం మంచిది. మరికొన్ని హదీసుల్లో తమలో అందరి కన్నా మంచివాణ్ణి ఇమామ్‌గా ఎన్నుకోవాలని ఆదేశించటం జరిగింది. ఇంకో విషయం ఏమిటంటే ఖుర్‌ఆన్ పారాయణంలో సహజత్వం ఉండాలి. అందులో కృత్రిమత తొంగిచూడకూడదు. దివ్య ఖుర్‌ఆన్‌ను ఇంపైన స్వరంతో లయబద్ధంగా మెల్లగా ఆగి ఆగి పఠించాలి.
2. ఒక నిర్ణీత ప్రాంతానికి చెందిన రాజులు, అధినేతలు, ఉన్నతాధికారులు తమ తమ ప్రాంతాలలో నమాజుకు సారథ్యం వహించటానికి అందరికన్నా ఎక్కువ హక్కుదారులుగా పరిగణించబడతారు. దైవప్రవక్త (స) మరియు ఆయన సహచరుల కాలంలో ఆనాటి గవర్నర్లు, ఉన్నతాధికారులే మస్జిదుల్లో ప్రజలకు ఇమామత్ చేసేవారు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే, నేడు ముస్లిం దేశాల ఏలికల్లోనే దురాచరణ సర్వసామాన్యమైపోతోంది. ఉన్నతాధికారులు, వారి క్రింద పనిచేసేవారందరూ నమాజులాంటి బృహత్తర విధి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.
3. ఇతరుల ఇళ్ళకు, కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అక్కడ వారి కోసం ప్రత్యేకించబడిన కుర్చీలపై కూర్చోకూడదు. ఒకవేళ వారు అందుకు అనుమతి ఇస్తే అప్పుడు కూర్చోవటంలో తప్పలేదు. అదేవిధంగా ఇతర పండితుల మింబర్ల (వేదికల)పై, ఇమాముల ముసల్లాలపై తాము ముందుగా వెళ్ళి నించోటం కూడా మంచిది కాదు.

٣٥٠ ـ وعنه قال: كان رسولُ الله ﷺ يَمْسَحُ مَنَاكِبَنَا فِي الصَّلاةِ وَيَقُولُ: «اسْتَوُوا وَلا تَخْتَلِفُوا، فَتَخْتَلِفَ قُلُوبُكُمْ، لِيَلِنِي مِنْكُمْ أُولُو الأَحْلَامِ وَالنُّهَى، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ ثُمَّ الَّذِينَ

350. హజ్రత్ ఉఖబా బిన్ అమ్ర్ (రజి) గారే చేసిన కథనం : (మేము నమాజు కోసం నించున్నప్పుడు) దైవప్రవక్త (సల్లం) మా భుజాలను తాకుతూ "తిన్నగా నిలబడండి, మీరు విభేదించు కోకండి, లేదా మీ హృదయాలు కూడా

يَلُونَهُمْ» رواه مسلم. وقوله ﷺ: «لِيَلِنِي» هو بتخفيفِ النُّون وَلَيْسَ قَبْلَهَا يَاءٌ، وَرُوِيَ بِتَشْدِيدِ النُّونِ مَعَ يَاءٍ قَبْلَهَا. وَ «النُّهَى»: العُقُولُ. وَ «أُولُو الأَحْلامِ» هُمُ البَالِغُونَ، وَقِيلَ: أَهْلُ الحِلْمِ وَالْفَضْلِ.

పరస్పరం విభేదించుకుంటాయి (నేను నమాజు చేయిస్తున్నప్పుడు) మీలోని బుద్ధిమంతులు, తెలివిగలవారు నాకు దగ్గరగా నిలబడాలి. వారి వెనుక వారి కన్నా తక్కువ ప్రతిభావంతులు నిలబడాలి. ఆ తరువాత వారికన్నా తక్కువ ప్రతిభావంతులు నిలబడాలి" అని చెప్పేవారు. *(ముస్లిం)*

'లియలినీ' అనే పదం 'లియలీన్నీ' అని కూడా ఉల్లేఖించబడింది. (రెండింటికీ ఒకే అర్థం). 'నుహా' అంటే తెలివిగల వారు. 'ఉలుల్ అహ్లామ్' అంటే ప్రాజ్ఞులు. మరికొంతమంది అభిప్రాయంలో ఉలుల్ అహ్లామ్ అంటే నెమ్మదస్తులు, గొప్పవారని అర్థం.

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. నమాజులో పంక్తులు తిన్నగా ఉండటానికి దైవప్రవక్త (సల్లం) ఎంత ప్రాముఖ్యం ఇచ్చేవారంటే, తన సహచరుల భుజాలు పట్టుకొని మరీ వారి పంక్తులను తిన్నగా చేసేవారు. అంతేకాదు నమాజులో పంక్తుల వక్రత్వం మనసుల వక్రతకు దారితీస్తుందని ఆయన హెచ్చరించేవారు.
2. నమాజులో ఇమామ్‌కు వెనుక మొదటి పంక్తిలో ప్రాజ్ఞులు, సమయస్ఫూర్తి గలవారు నించోవాలి. దీనివల్ల నమాజులో ఇమామ్ వల్ల ఏదైనా పొరపాటు జరిగినప్పుడు ఇమామ్‌కు సూచించటానికి, అవసరమైతే మరో వ్యక్తి ఇమామ్ స్థానంలో నిలబడి నమాజు కొనసాగించటానికి ఈ పద్ధతి చాలా ఉపయోగపడుతుంది.

٣٥١ ـ وعن عبدِ اللهِ بنِ مسعودٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لِيَلِنِي مِنْكُمْ أُولُو الأَحْلامِ وَالنُّهَى، ثُمَّ

351. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (నమాజులో) నెమ్మదస్తులు, తెలివిగలవారు నాకు

الَّذِينَ يَلُونَهُمْ» ثَلاثاً «وَإِيَّاكُمْ وَهَيْشَاتِ الأَسْوَاقِ» رواه مسلم.

దగ్గరగా నిలబడాలి. వారి వెనుక వారి కన్నా తక్కువ సమయస్ఫూర్తి గలవారు నిలబడాలి - ఇలా క్రమంగా నిలబడాలని దైవప్రవక్త (సల్లం) మూడుసార్లు అన్నారు. ఆ తరువాత బజారుల్లోలాగా (మస్జిదుల్లో) గోల చేయకండి" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

٣٥٢ ـ وعن أَبي يَحْيَى وَقِيلَ: أَبي مُحَمَّدٍ سَهْلِ بنِ أبي حَثْمَة ـ بفتح الحاءِ المهملة وإسكانِ الثاءِ المثلثة ـ الأنصاري رضي الله عنه قال: انْطَلَقَ عَبْدُ اللهِ بْنُ سَهْلٍ وَمُحَيِّصَةُ بْنُ مَسْعُودٍ إِلَى خَيْبَرَ وَهِيَ يَوْمَئِذٍ صُلْحٌ، فَتَفَرَّقَا، فَأَتَى مُحَيِّصَةُ إِلَى عَبْدِ اللهِ بْنِ سَهْلٍ وَهُوَ يَتَشَحَّطُ في دَمِهِ قَتِيلاً، فَدَفَنَهُ، ثُمَّ قَدِمَ المَدِينَةَ فَانْطَلَقَ عَبْدُ الرَّحْمٰنِ بْنُ سَهْلٍ وَمُحَيِّصَةُ وَحُوَيِّصَةُ ابْنَا مَسْعُودٍ إِلَى النَّبِيِّ ﷺ، فَذَهَبَ عَبْدُ الرَّحْمٰنِ يَتَكَلَّمُ فَقَالَ: «كَبِّرْ كَبِّرْ» وَهُوَ أَحْدَثُ القَوْمِ، فَسَكَتَ، فتَكَلَّمَا فقال: «أَتَحْلِفُونَ وَتَسْتَحِقُّونَ قَاتِلَكُمْ؟» وَذَكَرَ تَمَامَ الحَدِيثِ. متفقٌ عليه.

352. హాజ్రత్ అబూ యహ్యా - కొంత మంది అభిప్రాయం ప్రకారం అబూ ముహమ్మద్ సహ్ల్ బిన్ అబూ హస్మా అన్సారీ (రజి) కథనం : అబ్దుల్లాహ్ బిన్ సహ్ల్ (రజి) మరియు ముహయ్యిసా బిన్ మసూద్ (రజి) ఒకసారి ఖైబర్ ప్రాంతానికి వెళ్ళారు. అప్పుడు ఖైబర్ యూదులకు మరియు ముస్లింలకు మధ్య ఒప్పందం జరిగివుంది. అక్కడికి వెళ్ళిన తరువాత వారిద్దరూ తమ తమ పనుల నిమిత్తం వేరయిపోయారు. (పని ముగిసిన తరువాత) ముహయ్యిసా (రజి) అబ్దుల్లాహ్ బిన్ సహ్ల్ దగ్గరికి వచ్చి చూస్తే ఆయన హత్యచేయబడి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్నారు. (ప్రాణం పోయిన తరువాత) ముహయ్యిసా ఆయనకు ఖనన సంస్కారాలు చేసి తిరిగి మదీనాకు వచ్చారు. (బంధుమిత్రులందరికీ ఈ విషయం తెలిసింది). అప్పుడు అబ్దుర్రహ్మాన్ బిన్

సహ్ల్ ఇంకా మసూద్ (రజి) గారి ఇద్దరు కుమారులు ముహయ్యిసా మరియు హువయ్యిసా అంతా కలిసి (ఈ విషయం గురించి ఫిర్యాదు చేయటానికి) దైవప్రవక్త దగ్గరికి వెళ్ళారు. అక్కడికి వెళ్ళిన తరువాత అబ్దుర్రహ్మాన్ ఈ విషయం గురించి మాట్లాడబోయారు. కాని దైవప్రవక్త (స) ఆయన్ని ఆపి, "పెద్దవారు, పెద్దవారు మాట్లాడాలి" అని అన్నారు. అబ్దుర్రహ్మాన్ ఆ ముగ్గురిలో అందరికంటే చిన్నవారు. అందుకని ఆయన మౌనం వహించారు. అప్పుడు మస్'వూద్ గారి ఇద్దరు కొడుకులు మాట్లాడారు. (వీళ్ళు హతుని బాబాయి కుమారులు). వాళ్ళు చెప్పిందంతా విని దైవప్రవక్త (స) "మీరు (ఈ విషయమై) ప్రమాణం చేయటానికి సిద్ధంగా ఉన్నారా? మీ సోదరుని హంతకుడి నుండి పరిహారాన్ని కోరుకుంటున్నారా?" అని వారిని అడిగారు.

(హదీసు ఉల్లేఖకులు మిగిలిన సంఘటన అంతా వివరించారు.)

(బుఖారీ - ముస్లిం)

وقوله ﷺ: «كَبِّرْ كَبِّرْ» معناه: يَتَكَلَّمُ الأَكْبَرُ.

"కబ్బిర్, కబ్బిర్" అంటే పెద్దాయన మాట్లాడాలని అర్థం.

(సహీహ్ బుఖారీలోని రక్తశుల్కాల ప్రకరణం, సహీహ్ ముస్లింలో - హతుని వారసులనుండి తీసుకునే ప్రమాణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

(1). గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసు భాగాన్నే

ఇక్కడ ప్రస్తావించారు. హదీసు మూలగ్రంథాల్లో ఈ హదీసు పూర్తిగా వివరించబడి ఉంది. ఇక్కడ ఈ హదీసును ప్రస్తావించడంలోని ఔచిత్యం ఏమిటంటే, ఒక సమావేశంలో మాట్లాడటానికి అక్కడున్న వారిలో వయసురీత్యా అందరికన్నా పెద్దవారికి హక్కు ఉంటుంది. అయితే సమావేశంలో ఉన్న వారందరూ ప్రాజ్ఞులు, ప్రతిభావంతులైనప్పుడు మాత్రమే వయస్సు రీత్యా పెద్దవారికి ఆ హక్కు ఉంటుంది. ఒకవేళ విజ్ఞతలో అందరూ సమానులు కాకపోతే అలాంటి పరిస్థితుల్లో అందరికన్నా విజ్ఞుడే ఆ సమావేశంలో మాట్లాడటానికి ఎక్కువ హక్కుదారుగా పరిగణించబడతాడు.

2. ఈ హదీసులో 'ఖసామత్' ప్రస్తావన కూడా వచ్చింది. ఏ ప్రాంతంలోనైనా ఒక వ్యక్తి హత్యచేయబడి హంతకుడెవరో తెలియనప్పుడు హతుని వారసుల్లోని యాభైమంది లేదా అంతకన్నా తక్కువ మంది యాభైసార్లు ప్రమాణం చేసి ఈ ప్రాంతానికి చెందినవాడే ఇతణ్ణి హత్యచేసి ఉంటాడని చెప్పాలి. వారు గనక ఆ విధంగా యాభైసార్లు ప్రమాణం చేసి చెబితే ఆ ప్రాంతంలోని వారంతా కలిసి హతుని వారసులకు రక్తపరిహారం చెల్లించవలసి ఉంటుంది. అయితే ప్రత్యర్థులు కూడా తమ ప్రాంతం వారెవరూ ఈ హత్య చేయలేదని ప్రమాణం చేసి చెబితే వారికి రక్త పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉండదు. అప్పుడు హతుని వారసులకు ముస్లింల సంఘటిత నిధి (బైతుల్ మాల్) నుండి రక్తపరిహారం ఇవ్వబడుతుంది. ఈ పద్ధతిలో హతుని వారసులు మరియు ప్రత్యర్థుల నుండి ప్రమాణం తీసుకోవటాన్నే 'ఖసామా' అంటారు. ఇస్లాంకు పూర్వం అజ్ఞానకాలంలో ఈ పద్ధతి అమల్లో ఉండేది. ఇస్లాం దీని ప్రాముఖ్యతను గుర్తించి ఆ తరువాత కూడా దీనిని కొనసాగించింది.

హదీసులోని సంఘటనలో దైవప్రవక్త (స) హతుని వారసులను ఖసామా చేయటానికి సిద్ధంగా ఉన్నారా? అని అడిగారు. కాని అబ్దుల్లాహ్ బిన్ సహ్లును ఆ ప్రాంతం వారే హత్యచేశారన్న సంగతి తమకు ఇతమిత్థంగా తెలియనందుకు వారు ఖసామా చేయటానికి యిష్టపడలేదు. అందుకని దైవప్రవక్త (స) యూదుల చేత కూడా ప్రమాణం చేయించలేదు. అయితే దైవప్రవక్త (స) హతుని వారసులకు 'బైతుల్ మాల్' నుండి పరిహారం చెల్లించారు.

٣٥٣ - وعن جابرٍ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَجْمَعُ بَيْنَ الرَّجُلَيْنِ مِنْ قَتْلَى أُحُدٍ يَعْنِي فِي القَبْرِ، ثُمَّ يَقُولُ: «أَيُّهُمَا أَكْثَرُ أَخْذاً للقُرْآنِ؟» فَإِذَا أُشِيرَ لَهُ إِلَى أَحَدِهِمَا قَدَّمَهُ فِي اللَّحْدِ. رواه البخاري.

353. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఉహుద్ యుద్ధంలో అమరగతినొందిన వారిని దైవప్రవక్త (సల్లం) ఒక్కో సమాధిలో ఇద్దరేసి చొప్పున ఖననం చేశారు. ఆ సమయంలో ఆయన "వీరిద్దరిలో ఎవరికి ఎక్కువ ఖుర్ఆన్

గుర్తుంది'' అని అడిగేవారు. అక్కడున్న వారు వారిద్దరిలో ఎవరివైపు చూపెడితే వారిని ముందుగా సమాధిలోకిదించే వారు (అంటే అతన్ని ఖిబ్లావైపు ఉంచేవారు). *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని 'జనాయెజ్' ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. సమాధుల్లో రెండు రకాలున్నాయి. సాధారణంగా నలువైపుల నుంచి నిలువుగా త్రవ్వబడే సమాధిని 'షఖ్' అని అంటారు. మరికొన్ని సమాధుల్ని ఒక ప్రక్కకు తవ్వి లోపల డొల్లగా చేస్తారు. ఇలాంటి సమాధిని 'లిహ్ద్' అని అంటారు.
2. ఈ హదీసు ద్వారా ఖుర్ఆన్ సంస్మర్త (హాఫిజ్)ల మహత్యం వెల్లడౌతోంది.

٣٥٤ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما أنَّ النبي ﷺ قال: «أَرَاني في المَنَامِ أَتَسَوَّكُ بِسِوَاكٍ، فَجَاءَنِي رَجُلانِ، أَحَدُهُمَا أَكْبَرُ مِنَ الآخَرِ، فَنَاوَلْتُ السِّوَاكَ الأَصْغَرَ، فَقِيلَ لِي: كَبِّرْ، فَدَفَعْتُهُ إِلَى الأَكْبَرِ مِنْهُمَا» رواه مسلم مُسْنَداً والبخاري تعليقاً.

354. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: కలలో నేను మిస్వాక్ చేస్తుండగా నా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిలో ఒకడు రెండవవాని కన్నా (కాస్త) పెద్దవాడు. నేను నా మిస్వాక్ (పనుదోము పుల్ల)ను వారిద్దరిలో చిన్న వాడికిచ్చాను. అంతలో ఎవరో నాతో, 'పెద్దాయనకివ్వు' అని అన్నారు. అప్పుడు నేను ఆ మిస్వాక్‌ను పెద్దవాని (చేతి)కిచ్చాను.''

ఈ హదీసును ముస్లిం (రహ్మాలై) ముస్నద్‌గా, మరియు బుఖారీ (రహ్మాలై) ముఅల్లఖ్‌గా ఉల్లేఖించారు.

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వప్నాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక హదీసు పరంపరలోని ఉల్లేఖకులందరినీ పేర్కొంటే ఆ హదీసు 'ముస్నద్'

అనబడుతుంది. ఒకవేళ పరంపరలో మొదటినుంచి ఒకర్ని గాని, ఇద్దర్నిగాని లేదా అసలు ఉల్లేఖకులందరినీ పేర్కొనకుండా ఒట్టి హదీసును మాత్రమే ప్రస్తావిస్తే అలాంటి హదీసును 'ముఅల్లఖ్' అని అంటారు. ఇమామ్ బుఖారీ (రహ్మహుల్లాహి) తన గ్రంథంలో పై హదీసును పరంపర లేకుండా ప్రస్తావించారు.

ఈ హదీసు ద్వారా ఒకరి మిస్వాక్‌ను అతని అనుమతితో ఇంకొకరు ఉపయోగించవచ్చని తెలుస్తోంది. ఇంకో విషయం ఏమిటంటే, వ్యవహారాలన్నిటిలోనూ పెద్దవారికే ప్రాముఖ్యత నివ్వాలి. ఒకవేళ చిన్నవారిలో అలాంటి నేర్పు, నైపుణ్యాలు కనిపిస్తే వారిని ప్రోత్సహించడంలోనూ తప్పు లేదు.

٣٥٥ ـ وعن أبي موسى رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إِنَّ مِنْ إِجْلالِ اللهِ تَعَالَى إِكْرَامَ ذِي الشَّيْبَةِ الْمُسْلِمِ، وَحَامِلِ الْقُرْآنِ غَيْرِ الْغَالِي فِيهِ وَالْجَافِي عَنْهُ، وَإِكْرَامَ ذِي السُّلْطَانِ الْمُقْسِطِ». حديثٌ حسنٌ رواه أبو داود.

355. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : జుత్తు నెరసి (ముసలి వాడయిపోయి)న ముస్లింని గౌరవించటం, ఖుర్‌ఆన్‌కు బాధ్యత వహించిన (హాఫిజ్, ఖారీ, ఆలిం మొదలగు) వారిని గౌరవించటం - అయితే వారు ఖుర్‌ఆన్ విషయంలో హద్దుమీరి ప్రవర్తించేవారు, దానిపట్ల వైముఖ్యం చూపేవారు అయి ఉండకూడదు - అదేవిధంగా న్యాయంగా పరిపాలించే రాజుని గౌరవించటం - దేవుణ్ణి గౌరవించటంతో సమానం.

ఈ హదీసు హసన్ కోవకు చెందినది. దీనిని అబూదావూద్ ఉల్లేఖించారు.

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

సదాచార సంపన్నులయిన పెద్దల్ని, పండితుల్ని, పరిపాలకుల్ని గౌరవించాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. పవిత్రమైన జీవితం గడుపుతూ వృద్ధాప్య దశకు చేరుకున్న ముసలివారినీ, దివ్య ఖుర్‌ఆన్ సేవను తమ నిత్యకృత్యంగా చేసుకున్న పండితుల్నీ, ప్రజలకు న్యాయవంతమైన పరిపాలనను అందజేసే పాలకుల్నీ గౌరవించటం దైవాన్ని గౌరవించటంతో సమానమని చెబుతోంది. దివ్య ఖుర్‌ఆన్‌ను ఆసాంతం కంఠస్థం చేసుకున్న హాఫిజ్‌లనూ, దానిని మధురాతి

మధురంగా పారాయణం చేసే ఖారీలనూ, ఖుర్ఆన్ పండితులందరినీ గౌరవించాలి. అయితే ఖుర్ఆన్ విషయంలో హద్దు మీరి ప్రవర్తించే వారు, దేవుడు అందులో అస్పష్టంగా ఉంచిన వాక్యాలకు వక్ర భాష్యం చెప్పే కుహనా పండితులు మాత్రం ఖుర్ఆన్‌కు బాధ్యత వహించేవారి క్రిందికి రారు. కనుక అలాంటి వారిని గౌరవించాల్సిన అవసరం లేదు.

٣٥٦ ـ وعن عَمْرِو بنِ شُعَيْبٍ، عن أبيهِ، عَنْ جَدِّهِ رضي الله عنهم قال: قال رسولُ الله ﷺ: «لَيْسَ مِنَّا مَنْ لَمْ يَرْحَمْ صَغِيرَنَا، وَيَعْرِفْ شَرَفَ كَبِيرِنَا» حديثٌ صحيحٌ رواه أبو داود والترمذي، وقال الترمذي: حديثٌ حسنٌ صحيحٌ. وفي رواية أبي داود «حَقَّ كَبِيرِنَا».

356. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాత నుండి గ్రహించిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : మన చిన్న వారిపై దయజూపనివాడితో, మన పెద్దల గౌరవోన్నతుల్ని లెక్కచేయని వాడితో మనకెలాంటి సంబంధం లేదు.

(అబూదావూద్ మరియు తిర్మిజీలు దీనిని వెలికితీశారు. ఈ హదీసు దృఢమైనది. తిర్మిజీ దీనిని ప్రామాణిక మైనదిగా పేర్కొన్నారు.)

అబూదావూద్‌లోని వేరొక ఉల్లేఖనంలో "మన పెద్దల హక్కుని" అని ఉంది.

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'మనకెలాంటి సంబంధం లేదు' లేదా 'మనలోని వాడు కాడు' అంటే అతను ముస్లింల విధానాన్ని అనుసరించటం లేదని భావం. పెద్దలు తమ పిన్నలపట్ల వాత్సల్యం కనబరచాలి. వారిపట్ల దయాదాక్షిణ్యాలతో మెలగాలి. అదేవిధంగా చిన్నవారు కూడా తమకంటే వయసులో పెద్దవారిని, పండితులను గౌరవించాలి.

٣٥٧ ـ وعن مَيْمُونِ بنِ أَبي شَبِيبٍ رحمه الله أَنَّ عَائِشَةَ رضي الله عنها مَرَّ بِهَا سَائِلٌ، فَأَعْطَتْهُ كِسْرَةً، وَمَرَّ بِهَا رَجُلٌ عَلَيْهِ ثِيَابٌ وَهَيْئَةٌ، فَأَقْعَدَتْهُ، فَأَكَلَ، فَقِيلَ لَهَا

357. హజ్రత్ మైమూన్ బిన్ అబీ షబీబ్ (రహ్మలై) కథనం : హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) సమీపం నుండి ఒక అడుక్కునేవాడు వెళ్ళాడు. ఆమె అతనికి ఓ రొట్టెముక్క ఇచ్చారు. ఇంకొక వ్యక్తి

في ذلكَ، فقالت: قال رسولُ الله ﷺ: «أَنْزِلُوا النَّاسَ مَنَازِلَهُمْ» رواه أبو داود. لكِنْ قال: مَيْمُون لَمْ يُدْرِكْ عَائِشَةَ. وَقَدْ ذَكَرَهُ مُسْلِمٌ في أَوَّل صَحِيحِهِ تَعْلِيقاً فقال: وَذُكِرَ عَنْ عَائِشَةَ رضي الله عنها قالت: أمرنا رسولُ الله ﷺ أَنْ نُنْزِلَ النَّاسَ مَنَازِلَهُمْ، وَذَكَرَهُ الحَاكِمُ أَبُو عبدِ اللهِ في كِتابِهِ «مَعْرِفَة عُلُومِ الحَدِيثِ» وقال: هو حديثٌ صحيح.

వచ్చాడు. అతని ఒంటిపై మంచి దుస్తులున్నాయి. ఆ వ్యక్తి స్థితిమంతుడిలా కనిపిస్తున్నాడు. ఆమె అతణ్ణి కూర్చోబెట్టి (అన్నం తినిపించారు). అతను అన్నం తిని వెళ్ళిపోయాడు. మీరు ఎందుకిలా చేశారని ఆమెను ఎవరో అడిగితే ఆమె దైవప్రవక్త (స) "ప్రజల స్థాయిని బట్టి వారితో వ్యవహరించమని చెప్పారు (అందుకే నేనలా చేశాను)" అని అన్నారు.

ఈ హదీసును అబూదావూద్ వెలికితీసి మైమూన్ (రహ్మాలై) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) నుండి హదీసులు వినలేదని విమర్శించారు. ఇదే హదీసును ఇమామ్ ముస్లిం (రహ్మాలై) తన గ్రంథ పీఠికలో పరంపర లేకుండా ప్రస్తావించారు. "ప్రజలతో వారి స్థాయిని బట్టి వ్యవహరించాలని దైవప్రవక్త (సల్లం) తమల్ని ఆదేశించారని" హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనే కాదు ఇమాం హాకిమ్ అబూ అబ్దుల్లాహ్ (రహ్మాలై) కూడా ఈ హదీసుని తన గ్రంథం "మారిఫతు ఉలూమిల్ హదీస్"లో ప్రస్తావించి 'ఇది దృఢమైన హదీసు' అని చెప్పారు.

ముఖ్యాంశాలు

వ్యక్తుల పరువు ప్రతిష్ఠలు, సమాజంలో వారికున్న గౌరవోన్నతులను బట్టి వారితో వ్యవహరించాలి. ఉత్తముల పట్ల ఉత్తమంగానే ప్రవర్తించాలి. ఒక గౌరవనీయుణ్ణి అతని స్థాయికంటె దిగజార్చటంగాని, ఒక అల్పుణ్ణి గౌరవస్థానాలపై ఎక్కించటం గాని చేయకూడదు. ప్రతి వ్యక్తికీ సముచితమైన స్థానం ఇవ్వాలి. లేకపోతే సమాజంలో అపసవ్యత చోటుచేసుకుంటుంది.

٣٥٨ ـ وعن ابن عباس رضي الله عنهما قال: قَدِمَ عُيَيْنَةُ بْنُ حِصْنٍ، فَنَزَلَ عَلى ابْن أخيهِ الحُرِّ بْن قَيْسٍ، وَكَانَ مِنَ النَّفَرِ الَّذينَ يُدْنِيهِمْ عُمَرُ رضي الله عنه، وَكَـانَ القُـرَّاءُ أَصْحَـابَ مَجْلِـسِ عُمَـرَ وَمُشَاوَرَتِهِ، كُهُولًا كَانُوا أَوْ شُبَّاناً، فَقَالَ عُيَيْنَةُ لابْنِ أَخِيهِ: يَاابْنَ أَخِي! لَكَ وَجْهٌ عِنْدَ هٰذَا الأَمِيرِ، فَاسْتَأْذِنْ لِي عَلَيْهِ، فَاسْتَأْذَنَ لَهُ، فَأَذِنَ لَهُ عُمَرُ رضي الله عنه، فَلَمَّا دَخَلَ قَالَ: هِي يَا ابْنَ الخَطَّابِ! فَوَاللهِ! مَا تُعْطِينَا الجَزْلَ، وَلا تَحْكُمُ فِينَا بِالعَدْلِ، فَغَضِبَ عُمَرُ رضي الله عنه حَتَّى هَمَّ أَنْ يُوقِعَ بِهِ، فقالَ لَهُ الحُرُّ: يَا أَمِيرَ المُؤمِنِينَ! إِنَّ اللهَ تَعَالَى قَالَ لِنَبِيِّهِ ﷺ: ﴿ خُذِ ٱلْعَفْوَ وَأْمُرْ بِٱلْعُرْفِ وَأَعْرِضْ عَنِ ٱلْجَٰهِلِينَ ﴾ وَإِن هـذا مِـنَ الجَـاهِلِيـنَ.

358. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఉయైనా బిన్ హిస్న్ (మదీనాకు) వచ్చి తన భాతృజుడైన హుర్ బిన్ ఖైస్ దగ్గర బస చేశారు. ఈ హుర్ బిన్ ఖైస్ హజ్రత్ ఉమర్ (రజి) (ఖలీఫాగా ఉన్న ప్పుడు ఆయన) సన్నిహితుల్లో ఒకరు. ఆ కాలంలో హజ్రత్ ఉమర్ సభికులు, సలహాదారులందరూ విద్యావంతులై (ఖుర్రాలై) ఉండేవారు - వారిలో నడి వయస్కులూ ఉండే వారు, అలాగే నవయువకులూ ఉండేవారు. అప్పుడు ఉయైనా తన సోదర కుమారునితో "భాతృజా! ఈ ఖలీఫా దర్బారులో నీకు పలుకుబడి ఉంది. కనుక నేనాయన్ని కలుసుకునేందుకు నీవు ఆయన దగ్గర అనుమతి తీసుకో' అని కోరారు. హుర్ బిన్ ఖైస్ ఆయన కోసం ఉమర్‌ని సంప్రతించి అనుమతి కోరగా ఆయన అనుమతి ఇచ్చారు. లోనికి వెళ్ళిన తర్వాత ఉయైనా ఖలీఫాను పట్టుకొని, "ఓ ఇబ్నె ఖత్తాబ్! దైవసాక్షి! నీవు మాకు తగినంతగా (సొమ్ము) ఇవ్వడంగానీ, మాకు న్యాయంగా తీర్పు ఇవ్వటం గానీ చేయటం లేదు" అని నిందించారు. ఆయన మాటలు విని హజ్రత్ ఉమర్ (రజి) ఆగ్రహోదగ్రులయ్యారు. ఆయన్ని శిక్షించాలని నిశ్చయించుకున్నారు. అంతలోనే హుర్ బిన్ ఖైస్ కల్పించు కొని, "ఓ విశ్వాసుల నాయకా! అల్లాహ్ తన ప్రవక్త నుద్దేశించి 'ప్రవక్తా! మృదుత్వం, మన్నింపుల వైఖరిని

وَاللهِ! مَاجَاوَزَهَا عُمَرُ حِينَ تَلاهَا عَلَيْهِ، وَكَانَ وَقَّافاً عِنْدَ كِتَابِ الله تعالى. رواه البخاري.

అవలంబించు. మంచిని ప్రబోధించు. మూర్ఖులతో వాదానికి దిగకు' అని ఆదేశించాడు. ఇతను (నా బాబాయి) కూడా మూర్ఖుడే. (కాబట్టి ఇతన్ని క్షమించి వదలిపెట్టండి)" అని విన్నవించుకున్నారు. దైవసాక్షి! హుర్ ఈ సూక్తి పఠించగానే ఉమర్ (రజి) ఆ సూక్తిని ఉల్లంఘించలేకపోయారు. ఆయన దివ్య ఖుర్ఆన్ ముందు (అంటే దాని ఆదేశాల ముందు) కడు వినయంగా లొంగిపోయేవారు. *(బుఖారీ)*

ముఖ్యాంశాలు

ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించడంలోని ఉద్దేశ్యం పండితుల, దైవగ్రంథ విద్వాంసుల విశిష్ఠతను విశదపరచటమే. అలాంటి మేధావుల్నే హజ్రత్ ఉమర్ (రజి) తన సలహా మండలిలో సభ్యులుగా నియమించుకునేవారు. సమాజంలోని విద్యావంతులకు తగిన గౌరవోన్నతులను ప్రసాదించి పరిపాలనలో వారి సేవలు పొందేవారు.

٣٥٩ ـ وعن أبي سعيدٍ سَمُرَةَ بنِ جُنْدُبٍ رضي الله عنه قال: لَقَدْ كُنْتُ عَلى عَهْدِ رسولِ الله ﷺ غُلاماً، فَكُنْتُ أَحْفَظُ عَنْهُ، فَمَا يَمْنَعُنِي مِنَ القَوْلِ إِلَّا أَنَّ هَهُنَا رِجَالًا هُمْ أَسَنُّ مِنِّي. متفقٌ عليه.

359. హజ్రత్ అబూ సయీద్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) కాలంలో నేను చాలా చిన్న పిల్లాడిని. దైవప్రవక్త (సల్లం) చెప్పే మాటలు, చేసే పనులు నేను గుర్తు పెట్టుకునేవాణ్ణి. కాని నా కంటే వయసులో పెద్దవారు ఉండగా వారి సమక్షంలో నేనావిషయాలు చెప్పలేక పోయేవాణ్ణి." (సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక నగరంలోగాని లేదా ఒక ప్రాంతంలోగాని ఒక గొప్ప హదీసు పండితుడు ఉండగా

సామాన్యులు హదీసు బోధన చేయటం వాంఛనీయం కాదని హదీసువేత్తలు అంటున్నారు. అయితే ఆ గొప్ప పండితుని అనుమతితో సామాన్య పండితుడుగాని అదేవిధంగా గురువు అనుమతితో శిష్యుడుగాని హదీసు బోధించటంలో తప్పు లేదు. ముఖ్యంగా ఒక సభలో హదీసు జ్ఞానం గురించి అందరికన్నా బాగా తెలిసిన హదీసువేత్త ఉండగా ఇతరులెవరూ హదీసు బోధన చేయటానికి సాహసించకుండా ఉండటమే సంస్కారమనిపించుకుంటుంది. అయితే ఒక పట్టణంలో అనేకమంది హదీసువేత్తలు ఉన్నప్పుడు వారిలో ధర్మపరాయణుడయిన హదీసువేత్త ఎవరయినాసరే హదీసు బోధ చేయటంలో తప్పులేదు.

٣٦٠ - وعن أنس رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَا أَكْرَمَ شَابٌّ شَيْخاً لِسِنِّهِ إِلَّا قَيَّضَ اللهُ لَهُ مَنْ يُكْرِمُهُ عِنْدَ سِنِّهِ»

360. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఏ యువకుడైనా ఒక ముసలి వాణ్ణి అతని ముసలితనం చూసి గౌరవిస్తే దేవుడు అతని ముసలితనంలో అతన్ని గౌరవించేవారిని పుట్టిస్తాడు."

(ఈ హదీసును ఇమామ్ తిర్మిజీ వెలికితీసి అరుదైనదిగా ఖరారు చేశారు).

45వ అధ్యాయం

٤٥ ـ بَابُ زِيَارَةِ أَهْلِ الْخَيْرِ وَمُجَالَسَتِهِمْ وَصُحْبَتِهِمْ وَمَحَبَّتِهِمْ وَطَلَبِ زِيَارَتِهِمْ وَالدُّعَاءِ مِنْهُمْ وَزِيَارَةِ الْمَوَاضِعِ الْفَاضِلَةِ

మహాత్ముల దగ్గరికి వెళ్ళాలి, వారి సమావేశాల్లో కూర్చోవాలి, వారి సాహచర్యాన్ని పొందాలి. వారిని అభిమానించాలి, తమ కోసం దేవుణ్ణి ప్రార్థించమని వారిని కోరాలి, పుణ్యక్షేత్రాలను సందర్శించాలి

قال الله تعالى: ﴿ وَإِذْ قَالَ مُوسَىٰ لِفَتَىٰهُ لَآ أَبْرَحُ حَتَّىٰٓ أَبْلُغَ مَجْمَعَ ٱلْبَحْرَيْنِ أَوْ أَمْضِيَ حُقُبًا ﴿٦٠﴾ إلى قوله تعالى: ﴿ قَالَ لَهُۥ مُوسَىٰ هَلْ أَتَّبِعُكَ عَلَىٰٓ أَن تُعَلِّمَنِ مِمَّا عُلِّمْتَ رُشْدًا ﴾ [الكهف: ٦٠ـ٦٦] وقال تعالى: ﴿ وَٱصْبِرْ نَفْسَكَ مَعَ ٱلَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِٱلْغَدَوٰةِ وَٱلْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُۥ ﴾ [الكهف: ٢٨].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

(మూసాకు సంబంధించిన గాథను వారికి వినిపించండి) అప్పుడు మూసా తన సేవకునితో "రెండు నదుల సంగమ స్థలానికి చేరనంత వరకు, నేను నా ప్రయాణాన్ని ఆపను. లేకపోతే నేను సుదీర్ఘ కాలం నడుస్తూనే ఉంటా" అని అన్నాడు. తరువాత వారు వాటి సంగమ ప్రదేశానికి చేరినప్పుడు, తమ దగ్గరున్న చేప విషయంలో అశ్రద్ధ వహించారు. అది నదిలోకి, సొరంగం గుండా పోయినట్లు దూసుకు పోయింది. ముందుకుపోయిన తరువాత మూసా తన సేవకునితో, "మా ఉదయపు ఆహారం తీసుకురా. ఈనాటి ప్రయాణంలో మేము బాగా అలసిపోయాము" అని అన్నాడు. దానికి సేవకుడు "చూశారా ఏమయిందో! మనం ఆ రాయి దగ్గర విశ్రాంతి కోసం ఆగినప్పుడు నాకు చేప విషయమే జ్ఞాపకం లేకుండా పోయింది.

షైతాన్ నన్ను ఏమరుపాటుకు గురిచేశాడు. నేను దాని గురించి మీకు చెప్పటం మరిచి పోయాను. చేప విచిత్రమైన రీతిలో బయటపడి నదిలోకి వెళ్ళిపోయింది" అని అన్నాడు. అది విని మూసా "మనం అన్వేషిస్తూ వచ్చినది ఆ ప్రాంతం కొరకే కదా!" అని అన్నాడు. కనుక వారిద్దరూ తమ అడుగు జాడలలో వెనక్కి తిరిగి వెళ్ళారు. అక్కడ వారు మా దాసులలోని ఒక దాసుణ్ణి కనుగొన్నారు. మేము అతనికి మా కారుణ్యాన్ని ప్రసాదించాము. మా తరపునుండి ఒక ప్రత్యేక జ్ఞానాన్ని ప్రసాదించాము.

మూసా అతనితో "మీరు నేర్చుకున్న వివేకాన్ని మీరు నాకు కూడా బోధించేందుకు నేను మీ వెంట ఉండవచ్చా?" అని అడిగాడు.

(అల్ కహఫ్ : 60 - 66)

ఇంకొకచోట అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు,

"తమ ప్రభువు ప్రసన్నతను అర్థిస్తూ ఉదయం సాయంత్రం ఆయన్ను వేడుకుంటూ ఉండేవారి సాహచర్యం పట్ల నీ హృదయాన్ని సంతృప్త పరచుకో." (అల్ కహఫ్ : 28)

٣٦١ ـ وعن أنسٍ رضي الله عنه قال: قال أبو بكر لِعمر رضي الله عنهما بَعْدَ وَفَاةِ رسولِ اللهِ ﷺ: انْطَلِقْ بِنَا إِلَى أُمِّ أَيْمَنَ رضي الله عنها نَزُورُهَا كَمَا كَانَ رسولُ اللهِ ﷺ يَزُورُهَا، فَلَمَّا انْتَهَيَا إِلَيْهَا بَكَتْ، فَقَالا لَهَا: مَا يُبْكِيكِ أَمَا تَعْلَمِينَ أَنَّ

361. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త తదనంతరం ఒకసారి హజ్రత్ అబూబక్ర్ (రజి) ఉమర్ (రజి)తో, "ఉమ్మె ఐమన్ (రజి.అన్హా) దగ్గరికి పోదాం పదండి. దైవప్రవక్త (స) ఆమెను పరామర్శించటానికి వెళ్ళినట్లు మనం కూడా వెళదాం" అని అన్నారు. ఆ తరువాత వాళ్ళిద్దరూ కలిసి ఆమె దగ్గరికి వెళ్ళగానే ఆమె బావురుమన్నది. "ఏడ్వడమెందుకు? దైవప్రవక్తకు దేవుని

مَا عِنْدَ اللهِ خَيْرٌ لِرَسُولِ اللهِ ﷺ؟ فقالت: إِنِّي لا أَبْكِي أَنِّي لا أَعْلَمُ أَنَّ مَا عِنْدَ اللهِ تَعَالَى خَيْرٌ لِرسولِ اللهِ ﷺ، وَلٰكِنْ أَبْكِي أَنَّ الوَحْيَ قَدِ انْقَطَعَ مِنَ السَّمَاءِ، فَهَيَّجَتْهُمَا عَلَى البُكَاءِ، فَجَعَلا يَبْكِيَانِ مَعَهَا. رواه مسلم.

దగ్గర (ఇహలోకంలో కంటే) ఎంతో శ్రేష్ఠమైన స్థానం లభిస్తుందని నీకు తెలియదా?" అంటూ వాళ్ళిద్దరూ ఆమెను ఓదార్చారు. అప్పుడు ఆమె, "దైవప్రవక్తకు దేవుని దగ్గర గొప్ప స్థానముందని తెలియక నేను ఏడ్వటం లేదు. ఆకాశం నుండి వహీ (దైవవాణి) అవతరణ ఆగిపోయినందుకు ఏడుస్తున్నాను" అని అన్నారు. ఆమె మాటలు వాళ్ళిద్దరిని కూడా ఏడ్చేలా చేశాయి. ఆమెతోపాటు వాళ్ళూ ఏడ్వటం మొదలు పెట్టారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ ఉమ్మె ఐమన్ (రజి.అన్హా) అబిసీనియా దేశానికి చెందిన బానిస స్త్రీ. దైవప్రవక్త తండ్రి అబ్దుల్లాహ్ గారి దగ్గర సేవకురాలిగా పనిచేసేది. అబ్దుల్లాహ్ మరణించిన తరువాత దైవప్రవక్త పుట్టారు. ఆయనను పెంచటంలో ఆయన తల్లి ఆమినాకు ఉమ్మె ఐమన్ ఎంతగానో తోడ్పడ్డారు. ఆ తరువాత కాలంలో దైవప్రవక్త (స) ఆమెకు బానిసత్వం నుండి స్వేచ్ఛను ప్రసాదించి జైద్ బిన్ హారిసాకిచ్చి వివాహం చేశారు.

ఈ హదీసు ద్వారా మహాత్ములు దూరమైపోయినప్పుడు విలపించటంలో తప్పులేదని తెలుస్తోంది. అదేవిధంగా తమ బంధుమిత్రులు తరచూ సందర్శిస్తూ ఉండేవారిని తాము కూడా సందర్శించడానికి వెళ్ళడం పుణ్యప్రదమని కూడా బోధపడుతోంది.

٣٦٢ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن النبيِّ ﷺ: «أَنَّ رَجُلاً زَارَ أَخاً لَهُ فِي قَرْيَةٍ أُخرَى، فَأَرْصَدَ اللهُ عَلَى مَدْرَجَتِهِ مَلَكاً، فَلَمَّا أَتَى عَلَيْهِ قَالَ: أَيْنَ تُرِيدُ؟

362. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఒకడు వేరొక ప్రాంతంలో ఉంటున్న తన సోదరుణ్ణి కలవటానికి బయలుదేరాడు. దేవుడు అతను వెళ్ళే దారిలో ఒక దూతను కూర్చోబెట్టాడు. ఆ వ్యక్తి అక్కడికి రాగానే దైవదూత అతన్ని "ఎక్కడికి వెళ్తున్నావ్?" అని

قال: أُرِيدُ أَخاً لِي فِي هٰذِهِ القَرْيَةِ. قَالَ: هَلْ لَكَ عَلَيْهِ مِنْ نِعْمَةٍ تَرُبُّهَا عَلَيْهِ؟ قالَ: لا، غَيْرَ أَنِّي أَحْبَبْتُهُ فِي اللهِ تعالى، قَالَ: فَإِنِّي رسولُ اللهِ إِلَيْكَ بِأَنَّ اللهَ قَدْ أَحَبَّكَ كَمَا أَحْبَبْتَهُ فِيهِ» رواه مسلم.

అడిగాడు. "ఈ ఊర్లో నా సోదరుడున్నాడు. అతన్ని కలవటానికి వెళ్తున్నాను" అని ఆ వ్యక్తి సమాధానమిచ్చాడు. "అతను నీకేదైనా ఉపకారం చేసి ఉంటాడు. నువ్విప్పుడు అతని ఉపకారాన్ని తీర్చడానికి వెళ్తున్నావు, అవునా?" అని అడిగాడు దూత. "అలాంటిదేం లేదు. నేను దైవం కోసం అతన్ని ప్రేమిస్తున్నాను. ఆ ప్రేమతోనే నేను అతని దగ్గరికి వెళ్తున్నాను" అని చెప్పాడా వ్యక్తి. అప్పుడు దైవదూత, "నేను దేవుని తరపునుండి నీ వద్దకు పంపబడిన దూతను. నీవు నీ సోదరుణ్ణి దైవం కోసం ప్రేమించినట్లే దేవుడు కూడా నిన్ను ప్రేమిస్తున్నాడని (తెలియపరచటానికి వచ్చాను)" అని చెప్పాడు. (ముస్లిం)

يقال: «أَرْصَدَهُ» لِكَذَا: إِذَا وَكَّلَهُ بِحِفْظِهِ، وَ«المَدْرَجَةُ» بفتح الميم وَالراءِ: الطَّرِيقُ، وَمَعْنَى «تَرُبُّهَا»: تَقُومُ بِهَا، وَتَسْعَى فِي صَلاحِهَا.

అతణ్ణి రక్షించటం కోసం ఎవరినన్నా నియమించాడని చెప్పటానికి 'అర్సదహూ లికజా' అని వ్యవహరిస్తారు. 'మద్రజతు' అంటే 'దారి'. 'తరుబ్బుహా' అంటే నీవు దాన్ని కాపాడుతున్నావు, దాన్ని చక్కదిద్దటం కోసం కృషి చేస్తున్నావని భావం.

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎవర్ని ప్రేమించినా దైవం కోసమే ప్రేమించాలి. ఎవరిని కలవటానికి వెళ్ళినా దైవప్రసన్నతను బడసే ఉద్దేశ్యంతోనే వెళ్ళాలి. కాని సాధారణంగా ప్రజలు ప్రాపంచిక ప్రయోజనాల కోసమే పరస్పరం కలుస్తూ ఉంటారు. ప్రాపంచిక ఉద్దేశ్యంతో కలవటంలోనూ తప్పులేదు గాని హదీసులో ప్రస్తావించబడిన విశిష్ఠత మాత్రం దైవం కోసం కలిసేవారికే దక్కుతుంది.

٣٦٣ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ عَادَ مَرِيضاً أَوْ زَارَ أَخاً لَهُ فِي اللهِ، نَادَاهُ مُنَادٍ بِأَنْ طِبْتَ، وَطَابَ مَمْشَاكَ، وَتَبَوَّأْتَ مِنَ الجَنَّةِ مَنْزِلاً» رواه الترمذي وقال: حديثٌ حسنٌ، وفي بعض النسخ: غريبٌ.

363. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఎవడైనా రోగగ్రస్తుణ్ణి పరామర్శించటంగాని లేదా దైవం కోసం తన సోదరుణ్ణి కలవటం గాని చేసినప్పుడు (దేవుని తరపు నుండి) ఒక ప్రకటన చేసేవాడు, "నీకు అభినందనలు. నీ నడక సార్థకమవుగాక! నీకు స్వర్గంలో స్థానం లభించుగాక!" అని ఎలుగెత్తి ప్రార్థిస్తాడు.

తిర్మిజీ దీనిని వెలికితీసి 'హసన్'గా పేర్కొన్నారు. కాని మరికొన్ని ప్రతుల్లో ఈ హదీసు 'గరీబ్' (అంటే అరుదైనది) అని ఉంది.

(జామె తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటం, కేవలం దైవప్రసన్నతను బడసే ఉద్దేశ్యంతో తోటి ముస్లిం సోదరుల్ని కలవటం అత్యంత శ్రేష్ఠమైన ఆచరణలు. సత్పురుషులను కలవటానికి వెళ్ళటం కూడా సదాచరణే. మనిషి మంచివారిని కలవటానికి వెళ్ళినప్పుడు అతను వేసే ప్రతి అడుగుకు బదులుగా అతని కర్మల జాబితాలో పుణ్యకార్యాలు లిఖించబడతాయి.

٣٦٤ ـ وعن أبي موسى الأشعَرِيِّ رضيَ اللهُ عنه أَن النَّبيَّ ﷺ قال: «إِنَّمَا مَثَلُ الجَلِيسِ الصَّالِحِ وَجَلِيسِ السُّوءِ، كَحَامِلِ المِسْكِ، وَنَافِخِ الْكِيرِ، فَحَامِلُ المِسْكِ، إِمَّا أَنْ يُحْذِيَكَ، وَإِمَّا أَنْ تَبْتَاعَ مِنْهُ وَإِمَّا أَنْ

364. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : మంచి స్నేహితుడు కస్తూరి అమ్మేవాడితో సమానం. చెడ్డ స్నేహితుడు కొలిమి ఊదేవాడితో సమానం. కస్తూరి అమ్మేవాడి దగ్గర కూర్చుంటే అతను నీకు కానుకగా కస్తూరి ఇస్తాడు లేదా దాన్ని నువ్వు కొనయినా కొంటావు. ఈ రెండూ

تَجِدَ مِنْهُ رِيحاً طَيِّبَةً، وَنَافِخُ الْكِيرِ، إِمَّا أَنْ يُحْرِقَ ثِيَابَكَ، وَإِمَّا أَنْ تَجِدَ مِنْهُ رِيحاً مُنْتِنَةً» متفقٌ عليه. «يُحْذِيَكَ»: يُعْطِيَكَ.

కాకపోయినా కనీసం నీకు అతని దగ్గర్నుంచి సువాసనయినా వస్తుంది. అదే నువ్వు కొలిమి ఊదే వాడి దగ్గర కూర్చుంటే (అతను నీ మీదకు నిప్పు రవ్వలు ఎగరేసి) నీ బట్టల్ని కాలుస్తాడు లేదా అతని దగ్గర్నుంచి నీకు దుర్వాసనయినా అంటుతుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎల్లప్పుడూ సజ్జనుల సాహచర్యాన్ని మాత్రమే ఎంచుకోవాలి. దుర్జనుల సాహచర్యాన్ని, స్నేహాన్ని విసర్జించాలి. ఎందుకంటే కస్తూరి అమ్మేవాడి దగ్గర కూర్చుంటే ఎన్నో విధాలుగా ఉపయోగమున్నట్లే సజ్జనులతో సావాసం చేస్తే అన్నీ ప్రయోజనాలే కలుగుతాయి. వారితో కలిసి ఉండటం వల్ల మనిషి వారిలోని సద్గుణాలను గ్రహించి క్రమక్రమంగా తను కూడా వారిలాగే మంచి మనిషిగా మారతాడు. దీనికి భిన్నంగా చెడు సావాసాల వల్ల చెడులకు అలవాటు పడి ఆఖరికి తను కూడా చెడుల చెట్టుగా మారిపోతాడు.

٣٦٥ ـ وعن أَبي هريرة رضي الله عنه عَنِ النَّبِيِّ ﷺ قال: «تُنْكَحُ المَرْأَةُ لأَرْبَعٍ: لِمَالِهَا، وَلِحَسَبِهَا، وَلِجَمَالِهَا، وَلِدِينِهَا، فَاظْفَرْ بِذَاتِ الدِّينِ تَرِبَتْ يَدَاكَ» متفقٌ عليه.

365. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : సాధారణంగా నాలుగు విషయాలను చూసి స్త్రీని వివాహం చేసుకుంటారు. ఆమె సిరిసంపదలను చూసి, ఆమె కుటుంబం, వంశాలను చూసి, ఆమె అందాన్ని చూసి, (మరి కొంతమంది) ఆమె ధర్మపరాయణ తను చూసి వివాహమాడతారు. కాని నీవు మాత్రం ధర్మపరాయణురాలైన స్త్రీని వివాహమాడి సాఫల్యం పొందు. నీ చేతులకు మన్ను తగల!

(బుఖారీ - ముస్లిం)

ومعناه: أَنَّ النَّاسَ يَقْصِدُونَ فِي العَادَةِ مِنَ المَرْأَةِ هٰذِهِ الخِصَالَ الأَرْبَعَ، فَاخْرِصْ أَنْتَ عَلَى ذَاتِ الدِّينِ، وَاظْفَرْ بِهَا، وَاخْرِصْ عَلَى صُحْبَتِهَا.

ఈ హదీసు భావం ఏమిటంటే, సాధారణంగా ప్రజలు వివాహ సందర్భంలో ఈ నాలుగు విషయాలను దృష్టిలో పెట్టుకొని వివాహమాడతారు. నువ్వు మాత్రం ధర్మపరాయణురాలైన స్త్రీనే కోరుకోవాలి. అలాంటి స్త్రీని వివాహ మాడటానికే కృషిచేయాలి. ఆమె సాహచర్యాన్నే అభిలషించాలి.

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలలోని నికాహ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ధర్మపరాయణురాలైన స్త్రీని వివాహమాడితేనే మనిషి వైవాహిక జీవితం సార్థకమవుతుంది. ధర్మపరాయణురాలైన స్త్రీకి భర్త స్థానం ఏమిటో తెలిసి ఉంటుంది కనుక ఆమె తన భర్త పట్ల విధేయతా భావంతో మసలుకుంటుంది. దాంతో జీవితంలో ఎన్ని కష్టాలెదురైనప్పటికీ మనిషి దాంపత్య జీవితంలో సుఖాన్ని అనుభవిస్తాడు. అదీగాక ఆమె అతని సంతానాన్ని సదాచార సంపన్నులుగా తీర్చిదిద్దుతుంది.

ఇకపోతే పై హదీసులో పేర్కొనబడిన మిగతా మూడు రకాల స్త్రీల వల్ల కుటుంబ జీవనం ఎన్నో ఒడిదుడుకులకు లోనవుతుంది. మనిషికి బయటి కష్టాలతో పాటు ఇంట్లో ఆలుబిడ్డల వల్ల కూడా ఎన్నో ఇబ్బందులు ఎదురౌతాయి. దాని దుష్ప్రభావం వల్ల సంతానం తల్లిదండ్రులకు అవిధేయులుగా మారే అవకాశమూ ఉంది. కనుక వైవాహిక జీవితం కోసం స్త్రీని ఎన్నుకున్నప్పుడు ధర్మపరాయణతకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

٣٦٦ ـ وعنِ ابنِ عباسٍ رضي الله عنهما قال: قال النبيُّ ﷺ لِجبْرِيلَ: «مَا يَمْنَعُكَ أَنْ تَزُورَنَا أَكْثَرَ مِمَّا تَزُورُنَا؟» فَنَزَلَتْ ﴿ وَمَا نَتَنَزَّلُ إِلَّا بِأَمْرِ رَبِّكَ لَهُ مَا بَيْنَ أَيْدِينَا وَمَا خَلْفَنَا وَمَا بَيْنَ ذَٰلِكَ ﴾ رواه البخاري.

366. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) జిబ్రయీల్ (అలైహి)తో మాట్లాడుతూ, "ఇప్పుడు మీరు మమ్మల్ని కలవటానికి ఇన్నిసార్లు వస్తున్నారు కదా! ఇంతకన్నా ఎక్కువ సార్లు మమ్మల్ని కలవటానికి రాకూడదా?!" అని అడిగారు. అప్పుడు దివ్య ఖుర్ఆన్‌లోని ఈ సూక్తులు అవతరించాయి.

"ప్రవక్తా! మేము నీ ప్రభువు ఆజ్ఞ లేకుండా క్రిందికి దిగిరాము. మా ముందు ఉన్నదీ, మా వెనుక ఉన్నది, ఆ రెండింటి మధ్య ఉన్నది, ప్రతిదీ ఆయనదే." (మర్యమ్ : 64)

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ జిబ్రయీల్ (అలైహి) 'వహీ' (దైవవాణి)ని తీసుకొని దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చేవారు. దైవప్రవక్తకు జిబ్రయీల్ ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవాలన్న ఆతురత ఉండేది. అందుకే జిబ్రయీల్‌ను ఇంకా ఎక్కువగా తన దగ్గరికి వస్తూ ఉండమని ఆహ్వానించారు. కాని ఆయన మాత్రం దైవప్రవక్త ఆహ్వానాన్ని మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తనలాంటి దైవదూతలందరూ భూమిపైకి రావాలన్నా తిరిగి దేవుని దగ్గరికి వెళ్ళాలన్నా అందుకు దేవుని అనుమతి అవసరమని, ఈ విషయంలో తమకెలాంటి నిర్ణయాధికారం లేదని చెప్పారు.

٣٦٧ - وعنْ أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لا تُصَاحِبْ إلَّا مُؤْمِناً، وَلا يَأْكُلْ طَعَامَكَ إلَّا تَقِيٌّ». رواه أبو داود، والترمذي بإسْنَادٍ لا بأس بِهِ.

367. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) "విశ్వాసి అయిన వ్యక్తిని మాత్రమే మీ స్నేహితుడిగా చేసుకోండి. ఇంకా మీ అన్నం దైవభక్తిగలవారే తినాలి సుమా!" అని ఉపదేశించారు.

(అబూదావూద్, తిర్మిజీ - తిర్మిజీ దీనిని అంగీకరించదగిన ఆధారాలతో వెలికి తీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవ తిరస్కారులతో సావాసం చేయటం వల్ల విశ్వాసులు కూడా వారికి ప్రభావితులయ్యే అవకాశం ఉంది. అందుకే అలాంటి వారితో స్నేహం, సాహచర్యం మంచిది కాదని చెప్పబడింది. దీనికి భిన్నంగా విశ్వాసులతో స్నేహం చేస్తే వారు ఒండొకరికి ఆలంబనగా ఉంటారు. వారి

విశ్వాసం మరింత తేజోమయమవుతుంది. ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే విందు భోజనాలకు ఆహ్వానించేటప్పుడు సజ్జనుల్ని, దైవభక్తిగలవారినే ఆహ్వానించాలి. అదేవిధంగా దానధర్మాలు చేసినప్పుడు కూడా ధర్మచింతన గల ముస్లింలను వెతికి వారికే దానాలు చెయ్యాలి.

٣٦٨ - وعن أبي هريرة رضي الله عنه أَنَّ النبيَّ ﷺ قال: «الرَّجُلُ عَلَى دِينِ خَلِيلِهِ، فَلْيَنْظُرْ أَحَدُكُمْ مَنْ يُخَالِلُ». رواه أبو داود، والترمذي بإسنادٍ صحيح، وقال الترمذي: حديثٌ حسنٌ.

368. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : మనిషి తన స్నేహితుడి ధర్మానికి (అతి ఎక్కువగా) ప్రభావితుడవుతాడు. కాబట్టి మీలో ప్రతి ఒక్కడూ తాను ఎవరితో స్నేహం చేస్తున్నాడో చూసుకోవాలి.

(అబూ దావూద్ మరియు తిర్మిజీలు దీన్ని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు. ఇంకా తిర్మిజీ దీని ఆధారాన్ని ప్రామాణికమైనదిగా పేర్కొన్నారు.)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా ధర్మపరాయణులైన వ్యక్తులతోనే స్నేహం చెయ్యాలని, దైవతిరస్కారులతో స్నేహానికి దూరంగా ఉండాలని తాకీదు చేయబడింది. ధర్మానికి ఏమాత్రం ప్రాముఖ్యం ఇవ్వకుండా ప్రపంచాన్నే సర్వస్వంగా భావించేవారితో స్నేహం చేస్తే క్రమంగా విశ్వాసులు కూడా వారికి ప్రభావితులై ప్రాపంచిక వ్యామోహంలో చిక్కుకునే ప్రమాదముంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తాము ఎవరితో ఎలాంటి స్నేహసంబంధాలను కలిగి ఉన్నారో ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉండాలి.

٣٦٩ - وعن أبي موسى الأشعريِّ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ قال: «المَرْءُ مَعَ مَنْ أَحَبَّ» متفقٌ عليه. وفي رواية قال: قِيلَ لِلنَّبِيِّ ﷺ: الرَّجُلُ يُحِبُّ الْقَوْمَ وَلَمَّا يَلْحَقْ بِهِمْ؟ قال: «الْمَرْءُ مَعَ مَنْ أَحَبَّ».

369. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : మనిషి తాను అభిమానించిన వారితో పాటే ఉంటాడు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఒక వ్యక్తి కొంతమందిని అభిమానించి

నప్పటికీ వారి స్థాయికి చేరుకోలేక పోతేనో?!" అని ఎవరో సందేహపడగా, "మనిషి తాను అభిమానించినవారి వెంటే ఉంటాడు" అని అన్నారు దైవప్రవక్త (సల్లం).

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధర్మపరాయణులు, సదాచార సంపన్నులను అభిమానిస్తే పరంలోకంలో కూడా వారి సాహచర్య భాగ్యం లభిస్తుంది. ప్రజలు తాము అభిమానించేవారంతటి గొప్పవారు కాలేకపోయినప్పటికీ దేవుడు తన కరుణా కటాక్షాలతో సామాన్య ప్రజానీకానికి కూడా అంతటి గౌరవాన్ని కల్పిస్తాడు. దీనికి విరుద్ధంగా చెడ్డవారిని, అవినీతిపరుల్ని అభిమానిస్తే పరలోకంలో భయంకరమైన పరిణామాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. దేవుడు ఆ నీచులతో పాటు వారిని అభిమానించిన వారిని కూడా నేరస్తులుగా నిలబెడతాడు.

٣٧٠ ـ وعن أنس رضي الله عنه أنَّ أعرابياً قال لِرسولِ اللهِ ﷺ: مَتَى السَّاعَةُ؟ قال رسولُ اللهِ ﷺ: «مَا أَعْدَدْتَ لَهَا؟» قال: حُبُّ اللهِ ورسولِهِ، قال: «أَنْتَ مَعَ مَنْ أَحْبَبْتَ». متفقٌ عليه، وهذا لفظ مسلمٍ.

370. హజ్రత్ అనస్ కథనం ప్రకారం ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్తను, "ప్రళయం ఎప్పుడొస్తుంద"ని అడిగాడు. "దానికోసం నువ్వేం ఏర్పాట్లు చేసుకున్నావు?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). దానికావ్యక్తి, "దైవాన్ని, దైవ ప్రవక్తను ప్రేమించటం" అని అన్నాడు. అతని సమాధానం విని దైవ ప్రవక్త "మరయితే నీవు ఎవరిని ప్రేమిస్తున్నావో వారితోనే ఉంటావు" అని అన్నారు.

(బుఖారీ, ముస్లిం వాక్యాలు మాత్రం ముస్లింవి)

وفي روايةٍ لهما: مَا أَعْدَدْتُ لَهَا مِنْ كَثِيرِ صَوْمٍ، وَلَا صَلَاةٍ، وَلَا صَدَقَةٍ، وَلٰكِنِّي أُحِبُّ اللهَ وَرَسُولَهُ.

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆ వ్యక్తి ఇలా అన్నాడు: "నేను దానికోసం ఎక్కువగా ఉపవాసా

లేమీ పాటించలేదు. అధికంగా నమాజులుగాని, దానధర్మాలుగాని చెయ్యలేదు. అయితే నేను దేవుణ్ణి, దైవప్రవక్తను మాత్రం ప్రేమిస్తున్నాను."

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త సహచరుల్లో ఎవరైనా తాను దేవుణ్ణి, దైవప్రవక్తను ప్రేమిస్తున్నానని అంటే అవి ఒట్టి నోటిమాటలే కావు. వారి దృష్టిలో దేవుణ్ణి, దైవప్రవక్తను ప్రేమించడమంటే జీవితంలోని అన్ని విషయాల్లోనూ వారికి విధేయత చూపటం, వారి ఆజ్ఞల్ని శిరసావహించడమన్నమాట. పై హదీసులో ఆ పల్లెటూరి వ్యక్తి తాను ప్రళయానంతరం పరలోక జీవితం కోసం అంత ఎక్కువగా నమాజులు, ఉపవాసాలు, దానధర్మాలు చేయలేదనీ, అయితే దేవుణ్ణి, దైవప్రవక్తను మాత్రం మనస్ఫూర్తిగా అభిమానిస్తున్నానని చెప్పాడు. ఇక్కడ నమాజులు, ఉపవాసాలంటే స్వచ్ఛంద (నఫిల్) ఆరాధనలన్నమాట. ఫర్జ్ ఆరాధనలు (విధులు) మాత్రం ఎవరైనాసరే తప్పకుండా నిర్వర్తించాల్సిందే. ఫర్జ్ ఆరాధనలు పాటించకుండా ఎవరైనా తాను దేవుణ్ణి, దైవప్రవక్తను ప్రేమిస్తున్నానని అంటే అవి ఒట్టి బూటకపు మాటలే. మనిషి నిజంగా దేవుణ్ణి, దైవప్రవక్తను అభిమానించేవాడైతే అతని అభిమానం ఫర్జ్ ఆరాధనలు పాటించడంలోనే కనపడుతుంది. అలాంటి వ్యక్తి అతి ఎక్కువగా స్వచ్ఛంద (నఫిల్) ఆరాధనలు చేసి ఉండకపోయినప్పటికీ తన నిష్కల్మషమైన అభిమానం వల్ల దేవుని సన్నిధిలో కృతార్థుడవుతాడు. ఫర్జ్‌లను విస్మరించి నఫిల్ ఆరాధనల్ని పట్టుకొని వ్రేలాడితే దానివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. దేవుని సన్నిధిలో అలాంటి నఫిల్ ఆరాధనలకు ఎలాంటి విలువా ఉండదు.

٣٧١ ـ وعن ابنِ مسعودٍ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إِلَى رسولِ اللهِ ﷺ فَقَالَ: يَارَسولَ اللهِ! كَيْفَ تَقُولُ فِي رَجُلٍ أَحَبَّ قَوْماً وَلَمْ يَلْحَقْ بِهِمْ؟ فَقَالَ رسولُ الله ﷺ: «الْمَرْءُ مَعَ مَنْ أَحَبَّ» متفقٌ عليه.

371. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! ఒక మనిషి కొందరిని అభిమానిస్తున్నాడు గాని తాను మాత్రం వారి స్థాయికి చేరుకోలేకపోతున్నాడు. అలాంటి వ్యక్తి గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాడు. దానికి ఆయన "మనిషి తాను అభిమానించినవారితో పాటే ఉంటాడు" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

వారి స్థాయికి చేరుకోలేకపోతున్నారంటే ఇహలోకంలో సత్కార్యాలు చేయటంలో తమ అభిమాన పాత్రుల స్థాయికి చేరుకోలేక పోతున్నారని అర్థం. కాని పరలోకంలో మాత్రం వారు దైవభక్తి గలవారిని అభిమానించినందుకు దేవుడు తన కరుణాకటాక్షాలతో వారిని కూడా వారి అభిమానపాత్రుల స్థాయికి చేర్చి వారితోపాటు ఉంచుతాడు. పై హదీసులో ఈ విషయం గురించి దైవప్రవక్తను అడుగుతున్నది ఆయన (స) సహచరుడే. ఎవరి గురించి అడుగుతున్నాడో వారూ సహచరులే - అయినప్పటికీ భావం రీత్యా ఈ హదీసు అందరికీ వర్తిస్తుంది. ప్రళయం వచ్చేవరకు పుణ్యాత్ములని అభిమానించేవారందరికీ పరలోకంలో పుణ్యగతులే ప్రాప్తమవుతాయి. అయితే దానికోసం దైవగ్రంథానికి, దైవప్రవక్త సంప్రదాయానికి కట్టుబడి ఆచరిస్తూ, వీలైనంతవరకు ధర్మాదేశాల్ని పాటిస్తూ ఉండాలి.

٣٧٢ ـ وعن أبي هُريرة رضي الله عنه عن النبيِّ ﷺ قال: «النَّاسُ مَعَادِنُ كَمَعَادِنِ الذَّهَبِ وَالفِضَّةِ، خِيَارُهُمْ فِي الجَاهِلِيَّةِ خِيَارُهُمْ فِي الإِسْلام إِذَا فَقُهُوا، وَالأَرْوَاحُ جُنُودٌ مُجَنَّدَةٌ، فَمَا تَعَارَفَ مِنْهَا ائْتَلَفَ، وَمَا تَنَاكَرَ مِنْهَا اخْتَلَفَ» رواه مسلم. وروى البخاري قوله: «الأَرْوَاحُ» إلخ من روايةِ عائشةَ رضي الله عنها.

372. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : బంగారం, వెండి గనుల్లాగా ప్రజలు (కూడా వేర్వేరు) గనుల్లాంటి వారు. అజ్ఞాన కాలంలో మంచి వాళ్ళుగా ఉండినవారు ఇస్లాం స్వీకరించిన తరువాత కూడా మంచివాళ్ళుగానే ఉంటారు. అయితే వారు ధర్మం పట్ల సరయిన అవగాహన కలిగి ఉండాలి.

అదేవిధంగా ఆత్మలు కూడా అనేక సైన్యాల మాదిరిగా ఉంటాయి. (ఆత్మావస్థలో) ఒక ఆత్మకు మరో ఆత్మతో పరిచయముంటే (ప్రపంచంలోనూ) వారి మధ్య మైత్రి ఏర్పడుతుంది. అదేవిధంగా (ఆత్మావస్థలో) పరిచయంలేని ఆత్మలు (ప్రపంచంలోనూ) అపరిచితులుగానే ఉండిపోతాయి. *(ముస్లిం)*

ఇమామ్ బుఖారీ ఈ హదీసులో వచ్చిన ఆత్మల ప్రస్తావనను మాత్రం హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఆధారంగా ఉల్లేఖించారు.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

గనుల్లో అనేక రకాలుంటాయి. కొన్ని గనుల నుంచి స్వచ్ఛమైన ఖనిజాలు వెలువడితే మరికొన్ని గనుల నుంచి నాసిరకపు ఖనిజాలు వెలువడతాయి. అదేవిధంగా మనుషుల్లో కూడా మంచి, చెడు - రెండు రకాల వారుంటారు. సమాజంలో గౌరవోన్నతులు, పేరు ప్రతిష్ఠలు గలవారెవరైనా ఇస్లాం స్వీకరిస్తే వారి గౌరవానికి, పేరు ప్రతిష్ఠలకు ఎలాంటి భంగం వాటిల్లదు. ఆ తరువాత కూడా వారు గౌరవంగా ప్రతిష్ఠాత్మక జీవితాన్ని గడపవచ్చు. అయితే వారు ధార్మిక స్పృహ, ధర్మం గురించి సరయిన అవగాహన కలిగి ఉండాలి. ధర్మాదేశాల్ని పాటించేవారయి ఉండాలి.

ఆత్మలు అనేక సైన్యాల మాదిరిగా ఉంటాయంటే, వాటి మనస్తత్వాలకనుగుణంగా వేర్వేలు సమూహాలుగా ఉంటాయని అర్థం. మంచిని కోరే ఆత్మలకు ఆ ఆత్మావస్థలోనే ఇతర మంచి ఆత్మలతో పరిచయమేర్పడుతుంది. అదేవిధంగా చెడుని ప్రేమించే మనస్తత్వం గల ఆత్మలకు ఇతర చెడ్డ ఆత్మలతో పరిచయమేర్పడుతుంది. ప్రపంచంలోకి వచ్చిన తరువాత ఆ పరిచయాలే స్నేహ సంబంధాలుగా మార్పు చెందుతాయి.

٣٧٣ ـ وعن أُسَيْر بن عَمْرٍو وَيُقَالُ: ابْنُ جابِرٍ ـ وهو بضم الهمزة، وفتح السين المهملة ـ قال: كَانَ عُمَرُ بْنُ الخَطَّابِ رضي الله عنه إذا أَتَى عَلَيْهِ أَمْدَادُ أَهْلِ الْيَمَنِ سَأَلَهُمْ: أَفِيكُمْ أُوَيْسُ بْنُ

373. హజ్రత్ ఉసైర్ బిన్ అమ్ర్ - మరికొంతమంది అభిప్రాయం ప్రకారం ఉసైర్ బిన్ జాబిర్ కథనం :

"యమన్ దేశం నుండి ముస్లిం యుద్ధ వీరులకు సహాయపడేవారెవరైనా వస్తే హజ్రత్ ఉమర్ (రజి) వారిని "మీలో ఉవైస్ బిన్ ఆమిర్ అనే పేరుగల వ్యక్తి ఎవరైనా ఉన్నారా?" అని అడుగుతుండే వారు. ఒకనాడు ఓ బృందంతోపాటు నిజంగానే ఉవైస్ వచ్చారు. మీరు 'ఉవైస్ బిన్ ఆమిర్ గారేనా?' అని ఉమర్

عَامِرٍ؟ حَتَّى أتى عَلى أُوَيْسٍ رضي الله عنه، فقال له: أَنْتَ أُوَيْسُ بْنُ عامِرٍ؟ قال: نَعَمْ، قال: مِنْ مُرَادٍ ثُمَّ مِنْ قَرَنٍ؟ قال: نَعَمْ، قال: فَكَانَ بِكَ بَرَصٌ، فَبَرَأتَ مِنْهُ إِلَّا مَوْضِعَ دِرْهَمٍ؟ قال: نَعَمْ قال: لَكَ وَالِدَةٌ؟ قال: نَعَمْ، قال: سمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «يَأْتِي عَلَيْكُمْ أُوَيْسُ بْنُ عَامِرٍ مَعَ أَمْدَادِ أَهْلِ الْيَمَنِ، مِنْ مُرَادٍ ثُمَّ مِنْ قَرَنٍ، كَانَ بِهِ بَرَصٌ، فَبَرَأَ مِنْهُ إِلَّا مَوْضِعَ دِرْهَمٍ، لَهُ وَالِدَةٌ هُوَ بِهَا بَرٌّ، لَوْ أَقْسَمَ عَلى الله لأَبَرَّهُ، فَإِنِ اسْتَطَعْتَ أَنْ يَسْتَغْفِرَ لَكَ فَافْعَلْ» فَاسْتَغْفِرْ لي، فَاسْتَغْفَرَ لَهُ، فقال له عُمَرُ: أَيْنَ تُرِيدُ؟ قال: الْكُوفَةَ، قال: أَلا أَكْتُبُ لَكَ إِلى عَامِلِهَا؟ قال: أَكُونُ في غَبْرَاءِ النَّاسِ أَحَبُّ إِلَيَّ، فَلَمَّا كَانَ مِنَ الْعَامِ الْمُقْبِلِ حَجَّ رَجُلٌ مِنْ أَشْرَافِهِمْ، فَوَافَى عُمَرَ، فَسَأَلَهُ عَنْ أُوَيْسٍ،

అడిగారు. ఆయన అవునన్నారు. "మీకు మురాద్ కుటుంబంతోనూ, ఖర్న్ తెగతోనూ సంబంధముందా?" అని అడిగారు. ఆయన 'ఉంద'ని చెప్పారు. ఆ తరువాత ఉమర్ (రజి) "మీ శరీరంపై తెల్లమచ్చలుండేవి. ఇప్పుడు అవన్నీ నయమయిపోయి దిర్హం నాణెమంత మచ్చమాత్రమే మిగిలి ఉంది కదూ!?" అని అడిగారు. ఆయన అవునన్నారు. ఆ తరువాత "మీ తల్లి బ్రతికి ఉందా?" అని అడిగారు. "అవును, బ్రతికే ఉంది" అని ఆయన సమాధానమిచ్చారు. (ఆయన తాననుకుంటున్న ఉవైసే అన్న నమ్మకం కుదిరాక) హజ్రత్ ఉమర్ దైవప్రవక్త (స) ఇలా చెబుతుండగా తాను విన్నానని తెలియజేశారు:

యమన్ దేశం నుండి ముస్లిం సైన్యాలకు జిహాద్‌లో సహకరించేవారితో పాటు మురాద్ కుటుంబానికి, ఖర్న్ తెగకు చెందిన ఉవైస్ బిన్ ఆమిర్ అనే అతను మీ దగ్గరికి వస్తాడు. ఒకప్పుడు అతని శరీరంపై ఉండిన తెల్లమచ్చలన్నీ నయమయిపోయి కేవలం ఒక దిర్హం నాణెమంత మచ్చ మాత్రమే మిగిలి ఉంటుంది. అతను తన తల్లి పట్ల చాలా ఉత్తమంగా ప్రవర్తిస్తాడు. అతను గనక దేవునిపై ఏదైనా ప్రమాణం చేస్తే దేవుడు తప్పకుండా అతని ప్రమాణాన్ని పూర్తి చేస్తాడు. కాబట్టి (ఓ ఉమర్!) నీకు నీ పాపాల మన్నింపు కోసం అతని చేత

فقال: تَرَكْتُهُ رَثَّ الْبَيْتِ قَلِيلَ المتَاعِ، قال: سَمِعْتُ رسولَ الله ﷺ يقول: «يَأْتِي عَلَيْكُمْ أُوَيْسُ بْنُ عَامِرٍ مَعَ أَمْدَادٍ مِنْ أَهْلِ الْيَمَنِ، مِنْ مُرادٍ ثُمَّ مِنْ قَرَنٍ، كَانَ بِهِ بَرَصٌ فَبَرَأَ مِنْهُ إِلَّا مَوْضِعَ دِرْهَمٍ، لَهُ وَالِدَةٌ هُوَ بِهَا بَرٌّ، لَوْ أَقْسَمَ عَلَى الله لأَبَرَّهُ، فَإِنِ اسْتَطَعْتَ أَنْ يَسْتَغْفِرَ لَكَ، فَافْعَلْ» فَأَتَى أُوَيْساً، فقال: اسْتَغْفِرْ لي، قال: أَنْتَ أَحْدَثُ عَهْداً بِسَفَرٍ

ప్రార్థన చేయించుకునే అవకాశం లభిస్తే తప్పకుండా చేయించుకో."

తరువాత హజ్రత్ ఉమర్ (రజి), "అందుకే అడుగుతున్నాను. మీరు నా పాపాల మన్నింపు కోసం దేవుణ్ణి ప్రార్థించండి" అని కోరారు. ఉమర్ (రజి) కోరినట్లుగానే ఉవైస్ ఖర్ని ఆయన మన్నింపు కోసం దేవుణ్ణి ప్రార్థించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) "ఇప్పుడు మీరెక్కడికి వెళ్ళాలనుకుంటున్నారు?" అని అడిగారు. కూఫాకు వెళ్ళాలనుకుంటున్నానని చెప్పారాయన. "అలాగయితే నేను కూఫా గవర్నర్‌కు మీ గురించి లేఖ రాసివ్వమంటారా?" అని అడిగారు. దానికాయన, "(అవసరం లేదు). నేను ఎవరికీ తెలియకుండా ఎవరూ పట్టించుకోకుండా ఉండే నిరుపేదలు, అభాగ్యులతో పాటు ఉండాలనుకుంటున్నాను" అని అన్నారు.

మరు సంవత్సరం యమన్ దేశానికి చెందిన గొప్ప మనుషుల్లో ఒకాయన కాబా యాత్ర (హజ్) కోసం వచ్చాడు. (ఆ యాత్రలోనే) అతను హజ్రత్ ఉమర్ (రజి)ని కలవటం జరిగింది. ఆయన ఆ వ్యక్తిని ఉవైస్ (రహ్మతుల్లై) గురించి అడిగారు. దానికావ్యక్తి, "నేను వచ్చినప్పుడు ఆయన ఎంతో నిరాడంబర జీవితం గడుపుతున్నారు. ఆయన దగ్గర జీవన సామగ్రి చాలా తక్కువగా ఉంది" అని అన్నాడు. అప్పుడు హజ్రత్ ఉమర్

صَالِحٍ، فَاسْتَغْفِرْ لِي. قال: لَقِيتَ عُمَرَ؟ قال: نَعَمْ، فَاسْتَغْفَرَ لَهُ، فَفَطِنَ لَهُ النَّاسُ، فَانْطَلَقَ عَلَى وَجهِهِ. رواه مسلم. وفي روايةٍ لمسلمٍ أَيْضاً عن أُسَيْرِ بنِ جابرٍ رضيَ الله عنه أَنَّ أَهلَ الكُوفَةِ وَفَدُوا عَلى عُمَرَ رضيَ اللهُ عنهُ، وَفِيهِم رَجُلٌ مِمَّنْ كَانَ يَسْخَرُ بِأُوَيْسٍ، فقال عُمَرُ: هَلْ هَاهُنا أَحَدٌ مِنَ القَرَنِيِّينَ؟ فَجَاءَ ذٰلِكَ الرَّجُلُ، فقالَ عُمَرُ: إِنَّ رَسُولَ اللهِ ﷺ قد قال: «إِنَّ رَجُلاً يَأْتِيكُمْ

తాను దైవప్రవక్త (స) ద్వారా విన్న విషయం అతనికి ఈ విధంగా చెప్పారు:

"యమన్ దేశం నుండి ముస్లిం యోధులకు సహాయం చేసేవారితో పాటు మురాద్ కుటుంబానికి, ఖర్న్ తెగకు చెందిన ఉవైస్ బిన్ ఆమిర్ అనే ఆయన మీ దగ్గరికి వస్తాడు. ఒకప్పుడు ఆయనకు తెల్లమచ్చల రోగం ఉండి ఉంటుంది. ఆ రోగమంతా నయమయిపోయి దిర్హము నాణెమంత మచ్చ మాత్రమే మిగిలి పోతుంది. ఆయన తల్లి (బ్రతికి) ఉంటుంది. ఆయన తన తల్లి పట్ల ఎంతో ఉత్తమంగా మెలగుతాడు. ఆయన గనక దేవునిపై ప్రమాణం చేస్తే దేవుడు (తప్పకుండా) ఆయన ప్రమాణాన్ని పూర్తిచేస్తాడు. కనుక నీకు ఆయన చేత నీ పాపాల మన్నింపుకోసం ప్రార్థన చేయించుకునే అవకాశం లభిస్తే తప్పకుండా చేయించుకో!"

హజ్రత్ ఉమర్ (రజి) చెప్పింది విని ఆ యమన్ దేశస్థుడు హజ్ పూర్తి చేసుకున్న తరువాత ఉవైస్ (రహ్మతై) దగ్గరికి వెళ్ళి తన కోసం మన్నింపు ప్రార్థన చేయమని కోరాడు. దానికి ఉవైస్ (రహ్మతై) "మీరు ఇప్పుడే ఓ పుణ్యప్రదమైన ప్రయాణాన్ని ముగించుకొని వచ్చారు. కాబట్టి మీరే నా మన్నింపు కోసం ప్రార్థించాల"న్నారు. తరువాత "మీరు ఉమర్ గారిని కలిశారా?" అని అడిగారు. దానికావ్యక్తి కలిశానన్నాడు. ఉవైస్ హజ్రత్ ఉమర్

مِنَ اليَمَن يُقالُ لَهُ: أُوَيْسٌ، لَا يَدَعُ بِاليَمَنِ غَيْرَ أُمٍّ لَهُ، قَدْ كَانَ بِهِ بَيَاضٌ فَدَعَا اللهَ تعالى، فَأَذْهَبَهُ إِلَّا مَوضِعَ الدِّينارِ أَوِ الدِّرْهَمِ، فَمَنْ لَقِيَهُ مِنْكُمْ، فَلْيَسْتَغْفِرْ لَكُمْ». وفي روايةٍ له عَن عمرَ رضي الله عنه قال: إِنِّي سَمِعْتُ رسولَ الله ﷺ يقول: «إِنَّ خَيْرَ التَّابِعِينَ رَجُلٌ يُقَال لَه: أُوَيْسٌ، وَلَه وَالِدَةٌ، وَكَانَ بِهِ بَيَاضٌ، فَمُروه، فَلْيَسْتَغْفِرْ لَكُمْ». قوله: «غُبَراءِ النَّاسِ» بفتح الغين المعجمة، وإسكان الباءِ وبالمد، وهم فُقَرَاؤهمْ وَضَعَالِيكُهُمْ وَمَنْ لَا يُعْرَف عَيْنُه مِن أَخلاطِهِمْ. وَ«الأَمْداد» جَمْع مَدَدٍ وَهُم الأَعْوَان وَالنَّاصِرُونَ الَّذِينَ كَانُوا يُمِدُّونَ المُسْلِمِينَ في الجِهَاد.

(రజి) మన్నింపు కోసం ప్రార్థించారు. అప్పుడు ప్రజలు ఆయన గొప్పదనాన్ని గుర్తించారు. ఉవైస్ (రహ్మాలై) ముందుకు నడిచారు. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో హాజ్రత్ ఉసైర్ బిన్ జాబిర్ (రజి) కథనం ఇలా ఉంది : కూఫా ప్రాంతానికి చెందిన కొందరు హాజ్రత్ ఉమర్ (రజి) దగ్గరికి వచ్చారు. వారిలో ఒకడు ఉవైస్ (రహ్మాలై)ని ఎగతాళి చేసేవాడు. (అతనికి ఉవైస్ (రహ్మాలై) గొప్పదనం ఏమిటో తెలియదు) ఇక్కడ ఖర్న్ తెగకు చెందినవారు ఎవరైనా ఉన్నారా?" అని ఉమర్ (రజి) అడిగారు. అప్పుడు ఆ వ్యక్తి ముందుకు వచ్చాడు. ఉమర్ (రజి) అతనికి, దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని తెలియజేశారు:

"మీ దగ్గరికి యమన్ నుండి ఉవైస్ అనే ఆయన వస్తాడు. ఆయన మీ దగ్గరికి వచ్చినప్పుడు యమన్‌లో తన తల్లి ఒక్కతినే వదలివస్తాడు. ఒకప్పుడు అతనికి బొల్లి రోగం ఉంటుంది. అతను దేవుణ్ణి ప్రార్థిస్తే దేవుడు అతని రోగాన్ని నయం చేస్తాడు. అతని శరీరంపై దీనారు లేక దిర్హం నాణెమంత మచ్చ మాత్రమే మిగిలిపోతుంది. కనుక మీలో ఎవరైనా అతన్ని కలిస్తే (తప్పకుండా) అతని చేత మన్నింపుకోసం ప్రార్థన చేయించుకోండి."

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో హజ్రత్ ఉమర్ (రజి) దైవప్రవక్త (స) ఇలా అంటుండగా తాను విన్నానని తెలియ జేశారు : తాబయీన్లలో (అంటే ప్రవక్త సహచరుల అనుచరుల్లో) ఉవైస్ అనే ఆయన అందరికన్నా గొప్పవాడు. ఆయన తల్లి బ్రతికి ఉంటుంది. ఆయన శరీరంపై తెల్లమచ్చలుంటాయి. మీరు ఆయన్ని మీ మన్నింపు కోసం ప్రార్థించ మని కోరండి."

'గబ్రావున్నాస్' అంటే గుట్టుగా ఉండే ఆ ప్రాంతపు నిరుపేదలు, అగత్య పరులు. 'అమ్‌దాద్' మదద్‌కు బహు వచనం. వారు యుద్ధంలో ముస్లిం యోధులకు సహకరించేవారని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు దైవప్రవక్త (సల్లం) గారి స్పష్టమైన మహిమను గురించి తెలియజేస్తోంది. ఉవైస్ ఖర్నీ వస్తారని ఆయన తన జీవిత కాలంలోనే చెప్పారు. ఉవైస్ ఖర్నీ (రహ్మలై) వచ్చిన తరువాత చూస్తే ఆయన గురించి దైవప్రవక్త (స) ఇచ్చిన సూచనలన్నీ నిజమని తేలాయి.
2. ప్రాపంచిక పటాటోపాలకు దూరంగా, నిరాడంబరంగా, గుట్టుగా జీవనం సాగించటం ఉత్తమం.
3. తల్లిదండ్రుల పట్ల మంచిగా మెలగాలి.
4. ఈ హదీసు ద్వారా ఉవైస్ ఖర్నీ (రహ్మలై) తాబయీన్లందరిలోకెల్లా గొప్పవారని తెలుస్తోంది. కొంతమంది హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ (రహ్మలై) తాబయీన్లలో గొప్పవారని అన్నారంటే వారు వేరే ఉద్దేశ్యంతో అని ఉంటారు. ఎందుకంటే, ఖుర్‌ఆన్ హదీసుల జ్ఞానంలో, ధర్మావగాహనలో ఇతర తాబయీన్లందరికన్నా సయీద్ బిన్ ముసయ్యిబ్ (రహ్మలై) ప్రవీణులన్న విషయంలో ఏకాభిప్రాయముంది. కాని హదీసుపరంగా చూస్తే దేవుని దృష్టిలో ఉవైస్ (రహ్మలై) అందరికన్నా గొప్పవారని తెలుస్తోంది. (నవవీ)

٣٧٤ - وعن عمر بن الخطاب رضي الله عنه قال: اسْتَأْذَنْتُ النَّبِيَّ ﷺ في العُمْرَةِ، فَأَذِنَ لي، وقال: «لا تَنْسَنَا يَا أُخَيَّ مِنْ دُعَائِكَ» فقال كَلِمَةً مَا يَسُرُّني أَنَّ لي بها الدُّنْيَا. وفي روايةٍ قال: «أَشْرِكْنَا يَا أُخَيَّ في دُعائِكَ». حديثٌ صحيحٌ رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

374. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం: నేను ఉమ్రాకు వెళ్ళటానికి దైవప్రవక్త (సల్లం) అనుమతి కోరాను. అప్పుడు ఆయన అనుమతి ఇస్తూ, "సోదరా! (ఉమ్రాలో) నువ్వు దేవుణ్ణి ప్రార్థించేటప్పుడు మమ్మల్ని మరచిపోకు సుమా!" అని అన్నారు. ఆయన అన్న ఆ మాటకు నేనెంతగా పొంగిపోయానంటే, మొత్తం ప్రపంచం నా సొంత మయినా నాకు అంత ఆనందం కలిగేది కాదు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : "సోదరా! నీ ప్రార్థనలో మమ్మల్ని కూడా చేర్చుకో." (ఈ హదీసు ప్రామాణికమైనది. దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీలు వెలికితీశారు. తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రయాణానికి బయలుదేరుతున్న వారిని తమ కోసం ప్రార్థించమని కోరటం ఉత్తమం, ముఖ్యంగా హజ్ (కాబాయాత్ర) కోసం వెళుతున్నవారిని; కాబా గృహాన్ని సందర్శించినప్పుడు తమకోసం కూడా ప్రార్థించమని కోరాలి. దీనివల్ల రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి: ఒక ముస్లిం పరోక్షంగా ఉన్న తన సోదరుని కోసం ప్రార్థిస్తే దేవుడు అతని ప్రార్థనను తప్పకుండా ఆమోదిస్తాడు. ఎందుకంటే పరోక్షంగా చేసే ప్రార్థనలో చిత్తశుద్ధి ఉంటుంది. ఇక రెండో ప్రయోజనం ఏమిటంటే, పుణ్యక్షేత్రంలో చేసే ప్రార్థనలకు త్వరగా స్వీకృతి లభిస్తుంది. అదేవిధంగా హజ్, ఉమ్రాల కోసం వెళ్ళేవారు అక్కడికి వెళ్ళిన తరువాత కేవలం తమ కోసమే ప్రార్థించుకోకుండా బంధుమిత్రుల కోసం కూడా ప్రార్థించాలి.

దైవప్రవక్త (స) తన అనుచర సమాజానికి తండ్రి లాంటివారని అందరికీ తెలుసు. గౌరవోన్నతుల రీత్యా సృష్టిలో ఆయన అందరికన్నా శ్రేష్ఠులు. అందులో సందేహానికి ఏమాత్రం తావులేదు. అదేవిధంగా ఆయన ధార్మికంగా ప్రతి వ్యక్తికీ ఒక సోదరుని లాంటివారని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

٣٧٥ ـ وعن ابن عُمَرَ رضي الله عنهما قال: كَانَ النَّبِيُّ ﷺ يَزُورُ قُبَاءَ رَاكِباً وَمَاشِياً، فَيُصَلِّي فِيهِ رَكْعَتَيْنِ. متفقٌ عليه. وفي روايةٍ: كان النَّبِيُّ ﷺ يَأتي مَسْجِدَ قُبَاءَ كُلَّ سَبْتٍ رَاكِباً وَمَاشِياً، وَكَانَ ابْنُ عُمَرَ يَفْعَلُهُ.

375. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) వాహనంపైగాని లేదా నడిచిగాని 'ఖుబా'కు వెళ్ళి అక్కడ రెండు రకాతుల నమాజు చేసి వచ్చే వారు. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (స) ప్రతి శనివారం వాహనంపైగాని నడిచిగాని ఖుబా మస్జిద్‌కు వెళ్ళేవారనీ, ఇబ్నె ఉమర్ (రజి) కూడా (దైవప్రవక్తను అనుసరిస్తూ) అలాగే చేసేవారని ఉంది.

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మదీనా నగరానికి రెండు మైళ్ళ దూరంలో 'ఖుబా' అనే చిన్న ఊరు ఉండేది. ప్రస్తుతం అది మదీనాలో ఒక పేటగా మారిపోయింది. ఒక హదీసులో దైవప్రవక్త (స) ఖుబా మస్జిద్‌లో నమాజ్ చేస్తే ఉమ్రా చేసినంత పుణ్యం లభిస్తుందని చెప్పారు. (తిర్మిజీ)
2. దైవప్రవక్త ఆచరణల్ని అనుసరించటంలో హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కు మంచి పేరుంది. ఇది ఆయన ప్రత్యేకతగా చెప్పబడుతుంది.

46వ అధ్యాయం

٤٦ ـ بَابُ فَضْلِ الْحُبِّ فِي اللهِ وَالْحَثِّ عَلَيْهِ وَإِعْلَامِ الرَّجُلِ مَنْ يُحِبُّهُ أَنَّهُ يُحِبُّهُ، وَمَاذَا يَقُولُ لَهُ إِذَا أَعْلَمَهُ

దైవం కోసం ప్రేమించమని ప్రోత్సహించటం గురించి, తోటి మనిషిని ప్రేమిస్తే అతని ముందు తన ప్రేమను ప్రకటించటం గురించి, దానికి ఎదుటి వ్యక్తి ఇచ్చే సమాధానం గురించి.....

قال الله تعالى: ﴿مُّحَمَّدٌ رَّسُولُ اللَّهِ وَالَّذِينَ مَعَهُ أَشِدَّاءُ عَلَى الْكُفَّارِ رُحَمَاءُ بَيْنَهُمْ﴾ [الفتح: ٢٩] إلى آخر السورة. وقال تعالى: ﴿وَالَّذِينَ تَبَوَّءُو الدَّارَ وَالْإِيمَانَ مِن قَبْلِهِمْ يُحِبُّونَ مَنْ هَاجَرَ إِلَيْهِمْ﴾ [الحشر: ٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ, పరస్పరం దయార్ద్ర హృదయులుగానూ ఉంటారు. (సూరా చివరి వరకు).

(అల్ ఫతహ్ : 29)

వేరొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

"శరణార్థుల రాకకు పూర్వమే, విశ్వసించి వలస కేంద్రంలో స్థిరపడినవారు తమ దగ్గరికి వలస వచ్చిన వారిని ప్రేమిస్తారు."

(అల్ హష్ర్ : 9)

పైన పేర్కొనబడిన రెండు సూక్తులు విశ్వాసుల మధ్య స్నేహపూర్వక సంబంధాలుండాలనీ, వారు పరస్పరం ప్రేమభావంతో మెలగాలని ప్రబోధిస్తున్నాయి. ప్రవక్త సహచరులు కేవలం దైవప్రసన్నత కోసమే పరస్పరం ప్రేమించు కునేవారు. స్నేహ భావంతో కలిసిమెలిసి ఉండే వారు. వారి స్నేహంలో ప్రాపంచిక ఉద్దేశ్యాలు ఉండేవి కావు. విశ్వాసుల మధ్య ప్రేమ, సఖ్యతలు స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా ఉంటాయి.

٣٧٦ ـ وعن أنسٍ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «ثَلاثٌ مَنْ كُنَّ فِيهِ وَجَدَ بِهِنَّ حَلاَوَةَ الإيمانِ: أَنْ يَكُونَ اللهُ وَرَسُولُهُ أَحَبَّ إِلَيْهِ مِمَّا سِواهُما، وَأَنْ يُحِبَّ المَرْءَ لاَ يُحِبُّهُ إِلاَّ لِلهِ، وَأَنْ يَكْرَهَ أَنْ يَعُودَ في الكُفْرِ بَعْدَ أَنْ أَنْقَذَهُ اللهُ مِنْهُ، كَمَا يَكْرَهُ أَنْ يُقْذَفَ في النَّارِ». متفقٌ عليه.

376. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఈ మూడు లక్షణా లున్న వ్యక్తి విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదిస్తాడు. (ఒకటి) దేవుడు మరియు దైవప్రవక్త (స) తనకు అందరికన్నా ప్రియతములై ఉండాలి. (రెండు) కేవలం దైవప్రసన్నత కోసమే తోటి వ్యక్తిని ప్రేమించాలి. (మూడు) దేవుడు తనను అవిశ్వాస స్థితినుండి రక్షించిన తరువాత తిరిగి దాని వైపుకు మరలిపోవటాన్ని తను అగ్నిలో పడటాన్ని ఎంతగా అసహ్యించుకుంటాడో అంతగా అసహ్యించుకోవాలి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1. విశ్వాసికి ఉండవలసిన ముఖ్య లక్షణాలలో ఒకటి, కేవలం దైవం కోసం ఇతరుల్ని ప్రేమించటం. దైవం కోసం ఇతరుల్ని ప్రేమించేవాడే వాస్తవానికి విశ్వాసమాధుర్యాన్ని ఆస్వాదించగలడు. అతని ప్రేమ, అతని స్నేహం ప్రాపంచిక ప్రయోజనాలకు అతీతంగా, నిస్వార్థంగా ఉంటుంది. అప్పుడు ఎన్ని కష్టాలెదురైనప్పటికీ ఆ స్నేహం చెక్కుచెదరకుండా స్థిరంగా ఉంటుంది.

2. విశ్వంలోని ప్రతి వస్తువుకన్నా దేవుణ్ణి, దైవప్రవక్తనే ఎక్కువగా అభిమానించాలి. వారి ఆజ్ఞల్ని, ఆదేశాల్ని పాలించాలి. ఆలుబిడ్డలు, తల్లిదండ్రుల ప్రేమకన్నా, ప్రాపంచిక వ్యామోహం కన్నా దేవుడు, దైవప్రవక్త ప్రసన్నతకే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి.

3. ఒకసారి ఇస్లాం స్వీకరించిన తరువాత ఇక దాని పట్ల వైముఖ్యం చూపకూడదు. తన అవిశ్వాసం మూలంగా నరకాగ్నిలో పడబోతున్న మనిషిని దేవుడు రక్షించి విశ్వాస

భాగ్యాన్ని ప్రసాదించాడు. ఆ వ్యక్తి తిరిగి అవిశ్వాసం వైపుకు మరలితే నరకంలో పడక తప్పదు. కావాలని ఎవరూ అగ్నిగుండంలో దూకరు. మరలాంటప్పుడు దైవ అవిధేయతకు పాల్పడకుండా ఉండాలి కదా!

٣٧٧ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «سَبْعَةٌ يُظِلُّهُمُ الله في ظِلِّهِ يَوْمَ لا ظِلَّ إِلَّا ظِلُّهُ: إِمَامٌ عَادِلٌ، وَشَابٌّ نَشَأَ في عِبَادَةِ الله عَزَّ وَجَلَّ، وَرَجُلٌ قَلْبُهُ مُعَلَّقٌ بِالمَسَاجِدِ، وَرَجُلانِ تَحَابَّا في الله اجْتَمَعَا عَلَيْهِ وَتَفَرَّقَا عَلَيْهِ، وَرَجُلٌ دَعَتْهُ امْرَأَةٌ ذَاتُ حُسْنٍ وَجَمَالٍ، فقال: إِنِّي أَخافُ اللهَ، وَرَجُلٌ تَصَدَّقَ بِصَدَقَةٍ، فَأَخْفَاهَا حَتَّى لَا تَعْلَمَ شِمَالُهُ ما تُنْفِقُ يَمِينُهُ، وَرَجُلٌ ذَكَرَ اللهَ خَالِياً فَفَاضَتْ عَيْنَاهُ» متفقٌ عليه.

377. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : దేవుని నీడ తప్ప మరెలాంటి నీడ కనబడని (ప్రళయ) దినాన దేవుడు ఏడుగురిని తన (కారుణ్య) నీడలో ఉంచుతాడు. ఆ ఏడుగురు : (1) న్యాయంగా పాలించిన పరిపాలకుడు. (2) తన యవ్వనాన్ని దైవారాధనలో గడిపిన యువకుడు. (3) మనసు ధ్యాస అంతా మస్జిద్‌లోనే ఉండే వ్యక్తి. (4) కేవలం దైవప్రసన్నత కోసం పరస్పరం ప్రేమించుకునే ఇద్దరు వ్యక్తులు. (అలాగే), దైవప్రసన్నత ప్రాతిపదికగా పరస్పరం విడిపోయేవారు. (5) సౌందర్యం, సౌకుమార్యం కలిగి వున్న స్త్రీ చెడు కార్యానికి పిలిస్తే తాను దేవునికి భయపడుతున్నానంటూ ఆమె కోరికను నిరాకరించిన వ్యక్తి. (6). కుడి చేత్తో చేసింది ఎడమ చేతికి కూడా తెలియనంత గోప్యంగా దానాలు చేసిన వ్యక్తి. (7) ఏకాంతంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకొని (ఆయన భీతితో) కన్నీరు కార్చిన వ్యక్తి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దేవుడు ప్రళయదినాన ముఖ్యంగా ఏడుగురికి తన కారుణ్య ఛాయలో ఆశ్రయం కల్పిస్తాడని చెప్పబడింది. మరికొన్ని హదీసుల్లో ఈ ఆచరణలుగాక ఇతర ఆచరణల

వల్ల కూడా ప్రళయదినాన ఆ సౌభాగ్యం లభిస్తుందని చెప్పబడింది. ఇలాంటి ఆచరణల సంఖ్య డెబ్భై వరకు ఉండవచ్చని పండితులు అభిప్రాయపడుతున్నారు. దైవప్రవక్త (స) ఈ హదీసుల్ని వేర్వేరు సమయాలలో సందర్భోచితంగా చెప్పి ఉంటారు కాబట్టి వీటిమధ్య ఎలాంటి వైరుధ్యం లేదు.

٣٧٨ - وعنه قال: قال رسولُ الله ﷺ: «إن الله تعالى يقولُ يَوْمَ الْقِيَامَةِ: أَيْنَ الْمُتَحابُّونَ بِجَلالِي؟ الْيَوْمَ أُظِلُّهُمْ في ظِلِّي يَوْمَ لا ظِلَّ إِلَّا ظِلِّي» رواه مسلم.

378. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ప్రళయదినాన దేవుడు, "నా ఔన్నత్యం ప్రాతిపదికపై పరస్పరం అభిమానించుకున్న వారు ఎక్కడున్నారు? నా (కారుణ్య) నీడ తప్ప మరే నీడా లభించని ఈ రోజు నేను వారికి నా నీడ పట్టున ఆశ్రయం కల్పిస్తాను" అని అంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

٣٧٩ - وعنه قال: قال رسولُ الله ﷺ: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ! لَا تَدْخُلُوا الجَنَّةَ حَتَّى تُؤْمِنُوا وَلَا تُؤْمِنُوا حَتَّى تَحَابُّوا، أَوَ لا أَدُلُّكُمْ عَلى شَيْءٍ إِذَا فَعَلْتُمُوهُ تَحَابَبْتُمْ؟ أَفْشُوا السَّلامَ بينكم» رواه مسلم.

379. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరి చేతిలో నయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను! మీరు విశ్వసించనంతవరకు స్వర్గంలోకి ప్రవేశించలేరు. అలాగే మీరందరూ (కేవలం దైవం కోసం) పరస్పరం అభిమానించుకోనంత వరకూ (నిజమైన) విశ్వాసులు కాజాలరు. మీ మధ్య అభిమానం పెంపొందాలంటే మీరు ఏం చెయ్యాలో చెప్పనా? 'సలాంను మీ మధ్య సర్వసామాన్యం చేసుకోండి.' (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

'సలాం' (అస్సలాము అలైకుమ్ అని అనటం) పరస్పర ప్రేమ భావాన్ని

పెంపొందింపజేస్తుంది. అందుకే పరిచితులైనా, అపరిచితులైనా ప్రతి ఒక్కరికీ సలాం చెయ్యాలని తాకీదు చేయబడింది. కేవలం సలాం చేయటం మూలంగానే విశ్వాసులు అయిపోతారని, స్వర్గంలోకి ప్రవేశిస్తారని దీనర్థం ఎంతమాత్రం కాదు. ఆచరణ లేని విశ్వాసం వల్ల ప్రయోజనం ఉండదని చెప్పటమే ఈ హదీసు ఉద్దేశ్యం. విశ్వాసం మరియు ఆచరణ రెండూ తోడయితేనే మనిషికి స్వర్గభాగ్యం లభించేది!

٣٨٠ ـ وعنه عن النَّبِيِّ ﷺ: «أَنَّ رَجُلاً زَارَ أَخاً لَهُ في قَرْيَةٍ أُخْرَى، فَأَرْصَدَ اللهُ لَهُ عَلَى مَدْرَجَتِهِ مَلَكاً» وذكر الحديث إلى قوله: «إِنَّ اللهَ قَدْ أَحَبَّكَ كَمَا أَحْبَبْتَهُ فِيهِ» رواه مسلم. وقد سبق بالباب قبله.

380. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం : ఒక వ్యక్తి వేరొక ఊరిలో ఉంటున్న తన సోదరుణ్ణి కలవటానికని బయలుదేరాడు. అది గమనించి దేవుడు అతను వెళ్ళేదారిలో అతని రక్షణ నిమిత్తం ఒక దూతను కూర్చో బెట్టాడు.... (ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది. అందులో చివరిలో ఈ వాక్యం ఉంది:) నీవు నీ సోదరుణ్ణి దైవప్రసన్నత కోసం ప్రేమించినట్లే దేవుడు కూడా నిన్ను ప్రేమిస్తున్నాడు." *(ముస్లిం)*

٣٨١ ـ وعن البَرَاءِ بن عَازِبٍ رضي الله عنهما عن النَّبِيِّ ﷺ أنه قال في الأَنْصَارِ: «لَا يُحِبُّهُمْ إِلَّا مُؤْمِنٌ، وَلَا يُبْغِضُهُمْ إِلَّا مُنَافِقٌ، مَنْ أَحَبَّهُمْ أَحَبَّهُ اللهُ، وَمَنْ أَبْغَضَهُمْ أَبْغَضَهُ اللهُ» متفقٌ عليه.

381. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : అన్సార్ ముస్లింలను (నిజమైన) విశ్వాసులు అభిమానిస్తారు. కపటులు మాత్రమే వారిని ద్వేషించ గలరు. (తెలుసుకోండి!) అన్సార్‌లను అభిమానించిన వారిని దేవుడు అభిమానిస్తాడు. వారిని ద్వేషించినవారిని దేవుడు (కూడా) ద్వేషిస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

మదీనాలో ఔస్ మరియు ఖజ్‌రజ్ అనే రెండు తెగలుండేవి. ఇస్లాంకు పూర్వం ఈ రెండు తెగల మధ్య ఎల్లప్పుడూ చీటికిమాటికి తగాదాలు, కొట్లాటలు జరుగుతుండేవి. ఇస్లాం

స్వీకరించిన తరువాత ఈ రెండు తెగలవారు ఐకమత్యంతో మెలగటమేగాక ఇతర ప్రాంతాలనుండి మదీనాకు వలస వచ్చిన విశ్వాసుల పట్ల నిరుపమాన ఔదార్యాన్ని ప్రదర్శించారు. అన్సార్‌లు ఇస్లాంకు, ముస్లింలకు, స్వయాన దైవప్రవక్తకు చేసిన సేవలు ఇస్లామీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి. వారు అడుగడుగునా దైవప్రవక్తకు సహకరించారు. ఇస్లాం ధర్మ ఔన్నత్యం కోసం తమ సర్వస్వాన్ని ధారపోశారు. వారు ఇస్లాంకు చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా దేవుడు వారికి 'అన్సార్' (సహాయకులు) అనే కితాబు ఇచ్చాడు. వారి పట్ల అభిమానం కల్గి వుండటం విశ్వాసానికి చిహ్నంగా చేశాడు. వారిని ప్రేమించేవారు, వారిని తమ అభిమానులుగా భావించినవారే నిజమైన విశ్వాసులని, వారిని ద్వేషించేవారు, వారిపట్ల విరోధాన్ని పెంచుకునేవారు కపటులని ప్రకటించాడు.

٣٨٢ ـ وعن مُعاذٍ رضي الله عنه قال: سمِعتُ رسولَ اللهِ ﷺ يقول: «قَالَ اللهُ عَزَّ وَجَلَّ: المُتَحَابُّونَ في جَلَالِي، لَهُمْ مَنَابِرُ مِنْ نُورٍ يَغْبِطُهُمُ النَّبِيُّونَ وَالشُّهَدَاءُ». رواه الترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

382. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించగా తాను విన్నానని హజ్రత్ ముఆజ్ (రజి) తెలియజేశారు : దేవుడు ప్రళయదినాన, "నా ఔన్నత్యం ప్రాతిపదికపై పరస్పరం అభిమానించుకున్నవారు ఎక్కడున్నారు? వారికోసం ప్రవక్తలు, అమరవీరులు సయితం అసూయ చెందేటటువంటి జ్యోతిర్మయ వేదికలు (సిద్ధంగా) ఉన్నాయి" అని అంటాడు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రసన్నత కోసం, దైవధర్మ ఔన్నత్యం కోసం పరస్పరం అభిమానించుకునేవారికి ప్రళయదినాన దేవుని సన్నిధిలో ఎంతో గౌరవప్రదమైన స్థానం లభిస్తుందని చెప్పబడింది. ఇక్కడ దైవప్రవక్తలు వారి గౌరవస్థానాన్ని చూసి ఈర్ష్య చెందుతారంటే వారికి ప్రవక్తల కంటే గొప్ప స్థానం లభిస్తుందని భావం ఎంతమాత్రం కాదు. స్వర్గంలో అందరికంటే గొప్ప స్థానాన్ని పొందేవారు దైవప్రవక్తలే. అందులో ఎలాంటి సందేహం లేదు. అయితే ధర్మం ప్రాతిపదికపై పరస్పరం అభిమానించుకునేవారికి కూడా ఎంతో ఉన్నతస్థానం లభిస్తుంది. దాన్ని చూసి ప్రవక్తలు, అమరవీరులు కూడా అబ్బురపోతారు.

383. హజ్రత్ అబూ ఇద్రీస్ ఖౌలానీ (రహ్మతుల్లై) కథనం : నేనొకసారి డెమాస్కస్ లోని మస్జిద్‌కు వెళ్ళాను. అక్కడ నాకు ఓ యువకుడు కనిపించాడు. అతని ముందరి రెండు పళ్ళు మిలమిల మెరిసి పోతున్నాయి. ప్రజలు అతని దగ్గర కూర్చొని తమ మధ్య ఏర్పడే విభేదాలను అతనికి నివేదించుకుంటున్నారు. వాటి విషయంలో ఆయన అభిప్రాయాలను అంగీకరిస్తున్నారు. ఈయన ఎవరని నేను అక్కడున్న వారిని అడిగాను. వారు "ఈయన (దైవప్రవక్త అనుచరులు) ముఆజ్ బిన్ జబల్" అని చెప్పారు.

మరుసటి రోజు నేను పెందలాడే మస్జిద్‌కు చేరుకున్నాను. కాని ఆయన నాకంటే ముందుగానే వచ్చి నమాజ్ చేసుకుంటున్నారు. నేను ఆయన నమాజు ముగించుకునేవరకు ఆగి, తరువాత ఆయనకు ఎదురుగా వెళ్ళి సలాం చేసి, "దైవసాక్షి! దైవం కోసం నేను మిమ్మల్ని అభిమానిస్తున్నాను" అని అన్నాను. దానికి ఆయన "నిజంగా దైవం కోసమే అభిమానిస్తున్నారా?" అని అడిగారు. "దైవసాక్షి! నిజంగా దైవం కోసమే అభిమానిస్తున్నాను" అని అన్నాను నేను. ఆయన మళ్ళీ "నిజంగా నేనా?" అని అడిగారు. నేను "నిజం. దైవసాక్షి!" అని విన్నవించుకున్నాను. అప్పుడు ఆయన నా దుప్పటి కొన పట్టుకొని నన్ను తన వైపుకు లాక్కుని

٣٨٣ ـ وعن أبي إدريسَ الخَوْلانيِّ رَحِمَهُ الله قال: دَخَلْتُ مَسْجِدَ دِمَشْقَ، فَإِذَا فَتًى بَرَّاقُ الثَّنَايَا وَإِذَا النَّاسُ مَعَهُ، فَإِذَا اخْتَلَفُوا في شَيْءٍ، أَسْنَدُوهُ إِلَيْهِ، وَصَدَرُوا عَنْ رَأْيِهِ، فَسَأَلْتُ عَنْهُ، فَقِيلَ: هٰذَا مُعَاذُ بْنُ جَبَلٍ رضي الله عنه، فَلَمَّا كَانَ مِنَ الْغَدِ هَجَّرْتُ، فَوَجَدْتُهُ قَدْ سَبَقَنِي بِالتَّهْجِيرِ، وَوَجَدْتُهُ يُصَلِّي، فَانْتَظَرْتُهُ حَتَّى قَضَى صَلَاتَهُ، ثُمَّ جِئْتُهُ مِنْ قِبَلِ وَجْهِهِ، فَسَلَّمْتُ عَلَيْهِ، ثُمَّ قُلْتُ: وَاللهِ إِنِّي لَأُحِبُّكَ لِلهِ، فَقَالَ: آللهِ؟ فَقُلْتُ: آللهِ، فقال: آللهِ؟ فَقُلْتُ: آللهِ، فَأَخَذَنِي بِحَبْوَةِ رِدَائِي، فَجَبَذَنِي إِلَيْهِ، فَقَالَ: أَبْشِرْ، فَإِنِّي سَمِعْتُ

رسولَ اللهِ ﷺ يقول: «قال الله تعالى: وَجَبَتْ مَحَبَّتِي للمُتَحَابِّينَ فِيَّ، وَالمُتَجَالِسِينَ فِيَّ، وَالمُتَزَاوِرِينَ فِيَّ، وَالمُتَبَاذِلِينَ فِيَّ» حديث صحيح رواه مالك في المُوَطَّأ بإسنادِهِ الصَّحيحِ. قَوْلُهُ: «هَجَّرْتُ» أَيْ: بَكَّرْتُ، وَهُوَ بتشديد الجيم. قوله: «آللهِ، فَقُلْتُ: أَللهِ» الأَوَّلُ بهمزةٍ ممدودةٍ لِلْاِسْتِفهامِ، والثاني بِلا مدٍّ.

"మరయితే ఈ శుభవార్త విని సంతోషించు. దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా నేను విన్నాను -

"దేవుడు - తన కోసం పరస్పరం అభిమానించుకునేవారిని, తనకోసం ఒకచోట సమావేశమయ్యేవారిని, తన కోసం ఒండొకరిని సందర్శించు కునేవారిని, తన కోసం ఒండొకరిపై ఖర్చుచేసేవారిని తాను తప్పకుండా ప్రేమిస్తానని అంటున్నాడు."

(ఈ హదీసు దృఢమైనది. దీనిని ఇమామ్ మాలిక్ తన గ్రంథం 'మువత్తా'లో పేర్కొన్నారు.)

'హజ్జర్‌తు' అంటే పెందలాడే వెళ్ళటం. 'ఆల్లాహి ఫ ఖుల్‌తు అల్లాహి" ఇందులో మొదటి అల్లాహ్ పదాన్ని దీర్ఘంగా, రెండవ పదాన్ని హ్రస్వంగా పలకాలి. దీర్ఘంగా 'ఆల్లాహి' అని పలికితే అది ప్రశ్నార్థకాన్ని సూచిస్తుంది.

(ముఅత్తా ఇమామ్ మాలిక్‌లోని కవితా ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఏ పనిచేసినా దైవప్రసన్నతను దృష్టిలో పెట్టుకొని చేసేవారు దేవుని అభిమానానికి పాత్రులవుతారు.
2. మనిషికి ఎవరిపట్లనయినా ప్రేమాభిమానాలుంటే ఆ విషయం అతనికి తెలియజేయాలి.
3. ఇతరులు ప్రార్థనలో నిమగ్నులై ఉన్నప్పుడు వారిని కలుసుకోవాలనుకునేవారు, వారు ప్రార్థన ముగించుకునేంతవరకు వేచి ఉండాలి. ప్రార్థన సమయంలో వారికి ఎదురుగా కూర్చోకూడదు. దీనివల్ల వారి ఏకాగ్రతకు భంగం కలిగే అవకాశం ఉంది.

٣٨٤ ـ عن أبي كَرِيمَةَ المِقْدَادِ بْن مَعْدِيكَرِبَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «إذا أَحَبَّ الرَّجُلُ أَخَاهُ، فَلْيُخْبِرْهُ أَنَّهُ يُحِبُّهُ» رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ.

384. హజ్రత్ అబూ కరీమా మిఖ్దాద్ బిన్ మాదీకరిబ్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: మనిషికి తన (తోటి) సోదరుని పట్ల అభిమానముంటే, తాను అతన్ని అభిమానిస్తున్నట్లు అతనికి తెలియజెయ్యాలి.

(దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీలు ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం, సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎదుటివ్యక్తికి తాను అతన్ని అభిమానిస్తున్నట్లు తెలియజేయటంలోని మర్మం ఏమిటంటే, ఈ సంగతి ఎదుటి వ్యక్తికి కూడా తెలిసిపోతుంది. అప్పుడు అతను కూడా మొదటి వ్యక్తిని అభిమానించటం మొదలుపెడతాడు. ఫలితంగా వారి మధ్య స్నేహం ఏర్పడుతుంది. దైవం కోసం చేసే ఈ స్నేహం ధర్మానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

٣٨٥ ـ وعن مُعَاذٍ رضي الله عنه، أَنَّ رسولَ الله ﷺ أَخَذَ بيَدِهِ وقال: «يَا مُعَاذُ! واللهِ! إِنِّي لأُحِبُّكَ، ثُمَّ أُوصِيكَ يَا مُعَاذُ لَا تَدَعَنَّ في دُبُرِ كُلِّ صلاةٍ تَقُولُ: اللَّهُمَّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وشُكْرِكَ، وَحُسْنِ عِبَادَتِكَ». حديث صحيحٌ، رواه أبو داود والنسائي بإسناد صحيح.

385. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఒకసారి తన చెయ్యి పట్టుకొని ఇలా అన్నారు : ఓ ముఆజ్! దైవసాక్షిగా చెబుతున్నాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఇంకా ఓ ముఆజ్! ప్రతి నమాజు తరువాత "అల్లాహుమ్మ అయిన్నీ అలా జిక్రిక, వ షుక్రిక, వ హుస్ని ఇబాదతిక్" (దేవా! నేను నీ ధ్యానం చేయటానికి, నీకు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి, తగు రీతిలో నిన్ను ఆరాధించటానికి నాకు సహాయం చెయ్యి) అని చెప్పటం మాత్రం వదలిపెట్టవద్దని నేను నీకు ఉపదేశిస్తున్నాను.) (ఈ హదీసు దృఢమైనది. దృఢమైన ఆధారాలతో

అబూదావూద్ మరియు నసాయీలు
దీనిని ఉల్లేఖించారు.)

(సునన్ అబూదావూద్‌లోని విత్ర్ ప్రకరణం, సునన్ నసాయీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (స) తాను ముఆజ్ (రజి)ని అభిమానిస్తున్నానన్న సంగతి ఆయనకు తెలియజేసిన తరువాత ఆయనకు ఓ ధర్మాదేశాన్ని బోధించారు. దీనిద్వారా తెలిసేదేమిటంటే దైవం కోసం పరస్పరం అభిమానించుకునేవారు, స్నేహం చేసేవారు ధార్మిక విషయాల్లో ఒండొకరికి సహాయపడుతూ ఉండాలి. పరస్పరం ధర్మాదేశాలను గురించి బోధించుకుంటూ ఉండాలి.

٣٨٦ ـ وعن أنسٍ رضي الله عنه، أنَّ رَجُلاً كَانَ عِنْدَ النَّبيِّ ﷺ فَمَرَّ رَجُلٌ بِهِ، فَقَالَ: يَا رَسولَ الله! إنِّي لأُحِبُّ هٰذا، فقال لهُ النَّبيُّ ﷺ: «أَأَعْلَمْتَهُ؟» قَالَ: لا ، قَالَ: «أَعْلِمْهُ»، فَلَحِقَهُ، فَقَالَ: إنِّي أُحِبُّكَ في الله، فَقَالَ: أَحَبَّكَ الَّذِي أَحْبَبْتَنِي لَهُ. رواه أبو داود بإسنادٍ صحيح

386. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గర కూర్చొని ఉండగా ఇంకో వ్యక్తి అతని సమీపం నుండి వెళ్ళాడు. అప్పుడు దైవప్రవక్త దగ్గర కూర్చున్న వ్యక్తి, వెళుతున్న వ్యక్తి వైపు చూపిస్తూ) "దైవప్రవక్తా! నేను ఇతన్ని ప్రేమిస్తున్నాను" అని అన్నాడు. "మరి ఈ విషయం అతనితో చెప్పావా?" అని అడిగారు దైవప్రవక్త (స). అందుకా వ్యక్తి 'చెప్పలేద'న్నాడు. అప్పుడు ఆయన "నువ్వీ సంగతి అతనికి తెలియజెయ్యి" అని ఆదేశించారు. దైవప్రవక్త (స) ఆదేశం విని (తక్షణమే) ఆ వ్యక్తి అతన్ని కలుసుకొని "దైవం కోసం నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్పాడు. అందుకతను "ఎవరికోసం నువ్వు నన్ను ప్రేమిస్తున్నావో ఆయన కూడా నిన్ను ప్రేమించుగాక!" అని దీవించాడు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

47వ అధ్యాయం

الْعَبْدَ وَالْحَثُّ عَلَى التَّخَلُّقِ بِهَا وَالسَّعْيِ فِي تَحْصِيلِهَا

దైవానికిష్టమయిన దాసుని లక్షణాల గురించి, అటువంటి లక్షణాలను అలవరచుకోవటానికి ప్రయత్నించటం గురించి....

قال الله تعالى: ﴿ قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴾ [آل عمران: ٣١]، وقال تعالى: ﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا مَن يَرْتَدَّ مِنكُمْ عَن دِينِهِ فَسَوْفَ يَأْتِي اللَّهُ بِقَوْمٍ يُحِبُّهُمْ وَيُحِبُّونَهُ أَذِلَّةٍ عَلَى الْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى الْكَافِرِينَ يُجَاهِدُونَ فِي سَبِيلِ اللَّهِ وَلَا يَخَافُونَ لَوْمَةَ لَائِمٍ ذَٰلِكَ فَضْلُ اللَّهِ يُؤْتِيهِ مَن يَشَاءُ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴾ [المائدة: ٥٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు : మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడూ అనన్యంగా కరుణించేవాడూను." (అలి ఇమ్రాన్ : 31)

ఇంకొకచోట ప్రభువు ఇలా సెలవిస్తున్నాడు:

"విశ్వాసులారా! మీలో ఎవరైనా తమ ధర్మంనుండి వైదొలగిపోతే (పోవచ్చు), అల్లాహ్ ఇంకా ఎంతోమందిని సృష్టిస్తాడు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు. వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు. వారు విశ్వాసుల పట్ల మృదువుగానూ, అవిశ్వాసుల పట్ల కఠినంగానూ ప్రవర్తిస్తారు. అల్లాహ్ మార్గంలో అవిశ్రాంత కృషి చేస్తారు. నిందించే వారి నిందలకు వారు భయపడరు. ఇది అల్లాహ్ అనుగ్రహం. ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. ఆయన అపారమైన సాధన సంపత్తికి యజమాని, సర్వమూ తెలిసినవాడు."
(అల్ మాయిదా : 54)

వివరణ

దేవుడిని అభిమానించేవారు దైవప్రవక్తకు విధేయత చూపుతారు. దైవప్రవక్త చూపిన సంప్రదాయాన్ని అనుసరిస్తారు. ఆయన్ని అనుసరించకుండా, ఆయన విధానానికి విలువ ఇవ్వకుండా దేవుడిని ప్రేమిస్తున్నామని చెప్పుకుంటే అది ఒట్టి బూటకమే అవుతుంది. దేవుడు కూడా తన ప్రవక్తను అనుసరించేవారినే యిష్టపడతాడు. కనుక దైవప్రసన్నతను చూరగొనాలంటే దైవప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించటమే ఏకైక మార్గమని గ్రహించాలి.

ఇకపోతే దైవాన్ని అభిమానించేవారు పై రెండవ సూక్తిలో పేర్కొనబడిన గుణగణాలను అలవరచుకోవాలి. విశ్వాసుల పట్ల మృదువుగానూ, అవిశ్వాసుల పట్ల కఠినంగానూ వ్యవహరించాలి. దేవుని మార్గంలో ఎదురయ్యే కష్టాలను, కడగండ్లను సహనస్థయిర్యాలతో ఎదుర్కోవాలి. ఇలాంటి సద్గుణాలను అలవరచుకోకుండా ఎవరూ దైవ సామీప్యాన్ని, ఆయన ప్రసన్నతను పొందలేరు.

٣٨٧ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ تعالى قال: مَنْ عَادَى لِيْ وَلِيّاً فَقَدْ آذَنْتُهُ بِالحَرْبِ، وَمَا تَقَرَّبَ إليَّ عَبْدِي بِشَيْءٍ أَحَبَّ إِلَيَّ مِمَّا افْتَرَضْتُ عَلَيْهِ، وَمَا يَزَالُ عَبْدِي يَتَقَرَّبُ إِلَيَّ بِالنَّوَافِلِ حَتَّى أُحِبَّهُ، فَإِذَا أَحْبَبْتُهُ، كُنْتُ سَمْعَهُ الَّذِي يَسْمَعُ بِهِ، وَبَصَرَهُ الَّذِي يُبْصِرُ بِهِ، وَيَدَهُ الَّتِي يَبْطِشُ بِها، وَرِجْلَهُ الَّتِي يَمْشِي بِها، وإنْ سَأَلَنِي أَعْطَيْتُهُ، وَلَئِن اسْتَعَاذَنِي لأُعِيذَنَّهُ» رواه البخاري. معنى «آذَنْتُهُ»: أَعْلَمْتُهُ بِأَنِّي مُحَارِبٌ له. وقوله: «اسْتَعَاذَنِي» روي بالباءِ وروي بالنون.

387. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) దేవుడు ఇలా అంటున్నాడని తెలియజేశారు :

"ఎవరైనా నా మిత్రుణ్ణి ద్వేషిస్తే నేనతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నా దాసుడు నేను విధించిన పనుల్ని (ఫర్జ్‌లను) నిర్వర్తించి నా సామీప్యం పొందాలనుకుంటే, దాన్ని నేను అన్నింటికన్నా ఎక్కువగా యిష్టపడతాను. (వాటితోపాటు) నా దాసుడు స్వచ్ఛంద ఆరాధనల (నవాఫిల్) ద్వారా కూడా నా సామీప్యాన్ని పొందటానికి కృషి చేస్తూ ఉంటాడు. అది చూసి నేనతన్ని ప్రేమించటం మొదలుపెడతాను. నేను గనక అతన్ని ప్రేమించానంటే నేనతను వినే చెవినై పోతాను, అతను చూసే కన్ను నయిపోతాను, అతను పట్టుకునే చేయినై పోతాను, అతను నడిచే కాలునైపోతాను.

అతను నన్నేదయినా అడిగితే తప్పకుండా ఇస్తాను. అతను శరణు కోరితే తప్పకుండా నేనతనికి శరణు ఇస్తాను.

(బుఖారీ)

'ఆజంతుహూ' అంటే నేనతనితో యుద్ధం ప్రకటిస్తున్నానన్న సంగతి అతనికి తెలియజేస్తాను అని అర్థం. 'ఇస్తఆజనీ' అన్న పదం 'ఇస్తఆజబీ' అని కూడా ఉల్లేఖించబడింది. రెండింటికీ ఒకే అర్థం వస్తుంది.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని మిత్రులు (ఔలియా అల్లాహ్) అనదగిన వారిలో ఉండవలసిన లక్షణాలు ఈ హదీసులో పొందుపరచబడ్డాయి. పరిపూర్ణ భక్తీ విశ్వాసాలు కలిగివున్న వ్యక్తి మాత్రమే దేవుని మిత్రుడు (వలీ) అని పిలువబడటానికి అర్హుడు. దివ్య ఖుర్ఆన్‌లో దేవుని మిత్రుల లక్షణాలను గురించి వివరిస్తూ వారు విశ్వాసులు, దైవభక్తిపరులు, ధర్మపరాయణులై ఉంటారని చెప్పబడింది. దాని ప్రకారం చూస్తే దైవభీతిపరుడైన ప్రతి విశ్వాసి దేవుని మిత్రుడే అవుతాడు. దేవుని మిత్రులంటే ఆకాశం నుండి దిగివచ్చిన వారేమీ కారు. వాళ్ళూ అందరిలాంటి మనుషులే. భక్తీ విశ్వాసాలు తప్ప వారిలో మానవాతీత లక్షణాలేమీ ఉండవు.

కొంతమంది అమాయకులు దేవుని మిత్రులంటే మానవాతీత వ్యక్తులనీ, వారిలో అసామాన్య శక్తులుంటాయనీ, వారు అద్భుతాలు, మహిమలు సృష్టించగలవారయి ఉంటారని తలపోస్తుంటారు. ధర్మంతో ఏమాత్రం సంబంధం లేకుండా, కనీసం తమ శరీర శుభ్రత గురించయినా పట్టించుకోకుండా బజారుల వెంబడి తిరిగే పిచ్చివాళ్ళని పట్టుకొని దేవుని మిత్రులని అంటుంటారు. ఇది ప్రజల మూర్ఖత్వం కాకపోతే ఏమిటి?! మతి స్థిమితం లేని పిచ్చివాళ్లు, ధర్మాదేశాల్ని పట్టించుకోని వాళ్ళు 'ఔలియా అల్లాహ్' ఎలా కాగలగుతారు? వాస్తవానికి దేవుని మిత్రులనదగినవారు దైవాదేశాల్ని, దైవప్రవక్త సంప్రదాయాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తారు. దైవభీతి, ధర్మపరాయణతలు మూర్తీభవించిన వ్యక్తిత్వం గలవారయి ఉంటారు. అలాంటి దేవుని ప్రియదాసుల్ని ద్వేషించటం, వారితో వైరాన్ని పెంచుకోవటం దేవునితో శత్రుత్వాన్ని కొని తెచ్చుకోవటంతో సమానం. పరిపూర్ణ విశ్వాసం గలవారు దేవుని దృష్టిలో కూడా ఆదరణీయులుగా పరిగణించబడతారు.

విశ్వాసి దేవుని విధుల్ని పాటిస్తూ, స్వయంగా తన తరపునుండి కూడా (నఫిల్) ఆరాధనలు చేస్తూ దైవసామీప్యాన్ని పొందటానికి కృషి చేస్తూ ఉంటాడు. ఆ విధంగా కృషిచేసి అతను చివరకు దైవప్రసన్నతను చూరగొంటాడు. దేవుడు అతన్ని తన ప్రియదాసుడిగా చేసుకుంటాడు. అతనికి ప్రత్యేక రక్షణ కల్పిస్తాడు. వారి అవయవాల ద్వారా చెడుపనులు జరగకుండా కాపాడతాడు. ఇక ఆ దాసుడు ఏది విన్నా, ఏది చూసినా, ఏది చేసినా దైవాభీష్టాన్ని దృష్టిలో పెట్టుకునే చేస్తాడు. దేవుడు అసహ్యించుకునే విషయాల జోలికి పోకుండా తన్ను తాను కాపాడుకోగల్గుతాడు. దేవుడు దాసుని కన్ను, చెవి, చెయ్యి, కాలు అయిపోవడమంటే భావం ఇదే!

కాని బహుదైవారాధకులు కొందరు దేవుడు నిజంగానే వలీల చెవులుగా, కళ్ళుగా, కాళ్ళుగా రూపుచెందుతాడని, వారిలో అంతర్లీనమైపోతాడని ఆఖరికి ఈ వలీలే భగవదవతారం ఎత్తుతారని ఈ హదీసుకు వక్రభాష్యం చెబుతుంటారు. ఇలాంటివారు దేవునితోపాటు ఎవరినయినా ప్రార్థించవచ్చని అంటారు. సహాయం అవసరమైనప్పుడు, యా అల్లాహ్ అనే బదులు యా ముహమ్మద్!, యా అలీ! యా హుసైన్! యా అబ్దుల్ ఖాదిర్! అని కూడా అర్థిస్తారు. నిజానికి ఇదంతా మార్గభ్రష్టతే. ఇంకా చెప్పాలంటే ఇది 'షిర్క్' (అంటే దైవానికి ఇతరుల్ని సాటి కల్పించటం)తో సమానం.

ఆరాధనలన్నిటిలో విధులకు (ఫర్జ్‌లకు) ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. దేవుని విధులను పాటిస్తూ, దైవ సామీప్యాన్ని పొందే మార్గం ఇతర మార్గాలన్నిటికన్నా దేవునికి అత్యంత ప్రియమైనది. ఎందుకంటే ఫర్జ్ ఆరాధనలు ధర్మానికి పునాదుల్లాంటివి. పునాది గట్టిగా లేకపోతే కట్టడం కూడా బలహీనంగానే ఉంటుంది. అదేవిధంగా విధుల్ని నిర్వర్తించకుండా కేవలం నఫిల్ ఆరాధనలు చేస్తే దానివల్ల ఒనగూడే ప్రయోజనం ఏమీ ఉండదు. ఫర్జ్‌లను నిర్వర్తించని వాడు అసలు ముస్లిం అని చెప్పటానికి అనర్హుడు. ఫర్జ్ ఆరాధనల్ని వదలిపెట్టేవారికి ఖుర్‌ఆన్ హదీసుల్లో ఎన్నో హెచ్చరికలు చేయబడ్డాయి. కాని నఫిల్ ఆరాధనల్ని వదలిపెట్టిన వారిని తప్పపట్టడం జరగదు. అయితే ఫర్జ్‌లతో పాటు నఫిల్ కార్యాలు కూడా పాటిస్తే దాని ప్రయోజనం మరింత ఎక్కువవుతుంది. దైవ సన్నిధిలో గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది, అలాంటి వారే దేవుని మిత్రులవుతారు.

దేవుడు తన ప్రియదాసుల ప్రార్థనల్ని తప్పకుండా అంగీకరిస్తాడు. వారు కోరింది ఇవ్వటానికి సదా సిద్ధంగా ఉంటాడు. అయితే ప్రార్థన స్వీకరించబడుతుందంటే తక్షణమే వారు అనుకున్నది జరిగిపోతుందని అర్థం ఎంతమాత్రం కాదు. దేవుడు పరిస్థితుల ఉచితానుచితాలను బట్టి త్వరగాగాని లేదా కొంచెం ఆలస్యంగాగాని వారి ప్రార్థనల్ని స్వీకరిస్తాడన్నదే దాని భావం!

٣٨٨ ـ وعنه عن النَّبِيِّ ﷺ قال: «إذا أَحَبَّ اللهُ تعالى العَبْدَ، نَادَى جِبْرِيلَ: إنَّ اللهَ تعالى يُحِبُّ فُلاناً، فَأَحِبَّهُ، فَيُحِبُّهُ جِبْرِيلُ، فَيُنَادِي فِي أَهْلِ السَّمَاءِ: إنَّ اللهَ

388. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: దేవుడు తన దాసుడ్ని ప్రేమించినప్పుడు, "దేవుడు ఫలానా దాసుడ్ని ప్రేమిస్తున్నాడు కాబట్టి

يُحِبُّ فُلاناً، فَأَحِبُّوهُ، فَيُحِبُّهُ أَهْلُ السَّمَاءِ، ثُمَّ يُوْضَعُ لَه القَبُولُ في الأَرْضِ» متفقٌ عليه. وفي رواية لمسلم: قال رَسولُ الله ﷺ: «إنَّ اللهَ تعالى إذا أَحَبَّ عَبْداً دَعَا جِبْريلَ، فقال: إنِّي أُحِبُّ فُلاناً فَأَحِبَّهُ، فَيُحِبُّهُ جِبْريلُ، ثُمَّ يُنَادِي في السَّمَاءِ،

నువ్వు కూడా అతన్ని ప్రేమించు" అని జిబ్రయీల్ దూతకు చెబుతాడు. దైవాదేశం మేరకు జిబ్రయీల్ కూడా ఆ దాసుడ్ని ప్రేమించటం మొదలుపెడతారు. ఆ తరువాత ఆయన నింగినున్న వారి ముందు, "దేవుడు ఫలానా దాసుణ్ణి ప్రేమిస్తున్నాడు. కాబట్టి మీరు కూడా అతడిని ప్రేమించండి" అని అంటారు. దాంతో ఆ దాసుడ్ని నింగినున్న వారు కూడా ప్రేమించడం మొదలుపెడతారు. తరువాత నేలనున్న వారిలోనూ అతనికి ఆదరణ లభిస్తుంది. (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దేవుడు ఏ దాసుడినయినా ప్రేమించినప్పుడు జిబ్రయీల్ దూతను పిలిచి, "నేను ఫలానా దాసుడ్ని ప్రేమిస్తున్నాను. కనుక నువ్వు కూడా అతన్ని ప్రేమించాలి" అని అంటాడు. దేవుని ఆదేశం విని జిబ్రయీల్ కూడా ఆ వ్యక్తిని ప్రేమించటం మొదలుపెడతారు. ఆ తరువాత నింగినున్న వారితో, "దేవుడు ఫలానా వ్యక్తిని ప్రేమిస్తున్నాడు కనుక మీరు కూడా అతన్ని ప్రేమించండి" అని జిబ్రయీల్ చెబుతారు. దాంతో నింగినున్నవారూ అతన్ని ప్రేమిస్తారు. తరువాత అతనికి నేలనున్నవారిలోనూ ఆదరణ లభిస్తుంది.

అదేవిధంగా దేవుడు ఏ దాసుడినయినా ద్వేషించినప్పుడు జిబ్రయీల్ దూతను పిలిచి "నేను ఫలానా వ్యక్తిని ద్వేషిస్తు

فَيَقُولُ: إِنَّ اللهَ يُحِبُّ فُلاناً، فَأَحِبُّوهُ فَيُحِبُّهُ أَهْلُ السَّمَاءِ، ثُمَّ يُوضَعُ لَه القَبُولُ في الأَرْضِ، وإذا أَبْغَضَ عَبْداً دَعَا جِبْرِيلَ، فَيَقُولُ: إِنِّي أُبْغِضُ فُلاناً، فَأَبْغِضْهُ، فَيُبْغِضُهُ جِبْرِيلُ، ثُمَّ يُنَادِي في أَهْلِ السَّمَاءِ: إِنَّ اللهَ يُبْغِضُ فُلاناً، فَأَبْغِضُوهُ، فَيُبْغِضُهُ أَهْلُ السَّمَاءِ ثُمَّ تُوضَعُ له البَغْضَاءُ في الأَرْضِ».

న్నాను. కాబట్టి నువ్వు కూడా అతణ్ణి ద్వేషించు" అని అంటాడు. దేవుని ఆజ్ఞ మేరకు జిబ్రయీల్ కూడా అతన్ని ద్వేషిస్తారు. తరువాత ఆయన నింగినున్న వారి ముందు, "దేవుడు ఫలానా వ్యక్తిని ద్వేషిస్తున్నాడు. కాబట్టి మీరు కూడా అతన్ని ద్వేషించండి" అని ప్రకటిస్తారు. దాంతో నింగినున్న వారు కూడా అతన్ని ద్వేషిస్తారు. ఆ తరువాత నేలనున్న వారిలో కూడా అతని పట్ల ద్వేషభావం పుడుతుంది."

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని ప్రియదాసులకు లభించే ప్రతిఫలం ఏమిటో ఈ హదీసులో వివరించబడింది. దేవుని అభిమానానికి పాత్రుడైన వాడు నింగినున్న వారిలోనూ, నేలనున్న వారిలోనూ ఆదరణీయుడిగా పరిగణించబడతాడు. దీనికి విరుద్ధంగా దేవుని ఆగ్రహానికి గురయినవాడికి రెండు లోకాల్లోనూ పరాభవమే మిగులుతుంది. ప్రాపంచిక జీవితంలో ఎవరయినా ప్రేమాభిమానాలకు పాత్రులు కాగలిగారంటే వారి నైజంలో ఉన్న మంచితనం, సాధుస్వభావం మూలంగానే వారు ఆ స్థితికి ఎదిగారని గమనించాలి. అంటే వారు మంచిని మంచిగా, చెడును చెడుగానే తలపోస్తారు. అయితే మనిషి నిరంతరం పాపాలకు పాల్పడుతూపోతే క్రమక్రమంగా అతని నైజం (గుణం, స్వభావం) కూడా మారిపోతుంది. అదేగనక జరిగితే అతడు మంచిని చెడుగా, చెడును మంచిగా నమ్మే నికృష్ట స్థితికి దిగజారుతాడు. అట్టి పరిస్థితిలో లోకంలో అతని నిర్ణయాలకు, అభిప్రాయాలకు విలువ లేకుండా పోతుంది. ఎందుకంటే ఇలాంటి పాపాత్ములు సాధారణంగా సజ్జనులను యిష్టపడరు. దుర్మార్గుడు ఎల్లప్పుడూ దుర్మార్గుల స్నేహాన్నే కోరుకుంటాడు.

٣٨٩ ـ وعن عائشةَ رضي الله عنها، أنَّ رسولَ الله ﷺ بَعَثَ رَجُلاً عَلى سَرِيَّةٍ، فَكَانَ يَقْرَأُ لأَصْحَابِهِ في صَلاتِهِمْ، فَيَخْتِمُ بـ ﴿قُلْ هُوَ اللَّهُ أَحَدٌ﴾ فَلَمَّا رَجَعُوا،

398. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (స) ఒకాయన్ని ఒకానొక సైనికపటాలానికి నాయకునిగా నియమించి పంపారు. ఆయన తన

ذَكَرُوا ذٰلِكَ لرسولِ الله ﷺ فقال: «سَلُوهُ لأيِّ شَيْءٍ يَصْنَعُ ذٰلِكَ؟» فَسَأَلُوه، فَقَالَ: لأَنَّها صِفَةُ الرَّحْمٰنِ، فأنَا أُحِبُّ أَنْ أَقْرَأَ بها، فقال رسولُ اللهِ ﷺ: «أَخْبِرُوهُ أَنَّ اللهَ تعالى يُحِبُّهُ» متفقٌ عليه.

తోటి సైనికులకు నమాజు చేయించి నప్పుడల్లా ఖుర్ఆన్ పారాయణం చేసి నప్పుడు చివరగా "ఖుల్హువల్లాహు అహద్" (సూరా తప్పకుండా) చదివే వారు. సైనికదళం తిరిగి వచ్చిన తరు వాత అందులోని సైనికులు దైవప్రవక్తకు ఈ విషయం చెప్పారు. అందుకాయన "ఆ వ్యక్తి అలా ఎందుకు చేస్తాడో అడ గండి" అని అన్నారు. వాళ్ళు ఆయన్ని ఈ విషయం గురించి అడగ్గా, "ఇందులో కరుణామయుని గుణాలు పొందుపరచబడ్డాయి. అందుకే దాన్ని (ఎక్కువగా) చదవటాన్ని నేను యిష్టపడ తాను" అని ఆ వ్యక్తి చెప్పాడు. అప్పుడు ఆయన "మరయితే దేవుడు కూడా అతన్ని యిష్టపడుతున్నాడని అతనికి తెలియజేయండి" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని గుణగణాలతో నిండివున్న దివ్య ఖుర్ఆన్ సూక్తుల్ని, సూరాల్ని యిష్టపడటం, వాటిని మాటిమాటికీ పఠిస్తూ ఉండటం ద్వారా కూడా దైవాభిమానాన్ని చూరగొనవచ్చు. ఈ హదీసు ద్వారా బోధపడుతున్న మరొక ముఖ్య విషయం ఏమిటంటే, నమాజులోని ప్రతి రకాత్‌లో ఖిరాత్ (దివ్య ఖుర్ఆన్ పారాయణం) చేసినప్పుడు చివరగా "ఖుల్హువల్లాహు అహద్" సూరా పఠించటం ధర్మసమ్మతమే. ఇందులో షరీఅత్‌పరమైన ఆంక్షలేమీ లేవు.

48వ అధ్యాయం

٤٨ - بَابُ التَّحْذِيرِ مِنْ إِيذَاءِ الصَّالِحِينَ وَالضَّعَفَةِ وَالْمَسَاكِينِ

సజ్జనుల్ని, బలహీనుల్ని, అభాగ్యుల్ని హింసించటం మహా పాపం

قال اللهُ تعالى: ﴿ وَٱلَّذِينَ يُؤْذُونَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ بِغَيْرِ مَا ٱكْتَسَبُوا۟ فَقَدِ ٱحْتَمَلُوا۟ بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ﴾ [الأحزاب: ٥٨] وقال تعالى: ﴿ فَأَمَّا ٱلْيَتِيمَ فَلَا تَقْهَرْ ۝٩ وَأَمَّا ٱلسَّآئِلَ فَلَا تَنْهَرْ ﴾ [الضحى: ٩ - ١٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

ఏ తప్పూ చేయకపోయినప్పటికీ విశ్వాసులైన స్త్రీ పురుషుల్ని కష్టపెట్టేవారు, ఒక పెద్ద అభాండ భారాన్ని, ఒక బహిరంగ నేరాన్ని తమ నెత్తిన మోపుకున్నట్లే. (అల్ అహ్‌జాబ్ : 57)

ఇంకొకచోట ఆయన ఇలా అన్నాడు :

"నీవు అనాథల పట్ల దురుసుగా ప్రవర్తించకు. యాచకుణ్ణి కసురుకోకు." (అజ్ జుహా : 9,10)

وأما الأحاديث، فكثيرة منها:

حديثُ أبي هريرةَ رضي الله عنه في الباب قبل هذا: «مَنْ عَادَى لِي وَلِيًّا فَقَدْ آذَنْتُهُ بِالحَرْبِ». ومنها حديثُ سعدِ بنِ أبي وقاصٍ رضي الله عنه السابق في «باب ملاطفة اليَتيم» وقوله ﷺ: «يَا أَبَا! بَكْرٍ لَئِنْ كُنْتَ أَغْضَبْتَهُم، لَقَدْ أَغْضَبْتَ رَبَّكَ».

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు చాలా ఉన్నాయి. వాటిలో ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చిన, "ఎవరైనా నా దాసుడ్ని ద్వేషిస్తే నేనతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తాను" అన్న హదీసు, ఇంకా 'అనాథుల పట్ల మృదువుగా వ్యవహరించాలి' అన్న అధ్యాయంలో "ఓ అబూబక్ర్! నీవు గనక వారి మనసును నొప్పించినట్లయితే దేవుడు కూడా నిన్ను కోపగించుకుంటాడు" అన్న ప్రస్తావన గల సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ హదీసులు ఈ అధ్యాయానికీ వర్తిస్తాయి.

٣٩٠ ـ وعن جُنْدُبِ بنِ عبدِ الله رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَنْ صَلَّى صَلاةَ الصُّبْحِ، فَهُوَ فِي ذِمَّةِ الله، فَلاَ يَطْلُبَنَّكُمُ الله مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ، فَإِنَّهُ مَنْ يَطْلُبْهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ يُدْرِكْهُ، ثُمَّ يَكُبَّهُ عَلى وَجْهِهِ في نَارِ جَهَنَّمَ» رواه مسلم.

390. హజ్రత్ జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ఉద్బోధించారు : ఉదయం (ఫజ్ర్) నమాజు చేసిన వ్యక్తి దేవుని రక్షణలో ఉంటాడు. తన రక్షణ విషయంలో (జోక్యం కల్పించుకున్నారని) దేవుడు మిమ్మల్ని నిలదీసే స్థితి రాకూడదు సుమా! ఎందుకంటే ఆయన ఎవరి నయినా ఏదయినా విషయంలో నిలదీశాడంటే, ఇక అతన్ని పట్టుకొని నరకాగ్నిలో బోర్లాపడేస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'జిమ్మతుల్లాహ్' అనే పదం వాడబడింది. దీనికి 'దేవుని రక్షణ' లేదా 'దేవుని ఒప్పందం' అనే రెండు అర్థాలున్నాయి. కాబట్టి ఈ హదీసుని మనం రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు. దేవుని రక్షణ అనే అర్థాన్ని తీసుకుంటే దాని ప్రకారం, ఫజ్ర్ (ఉదయం) నమాజు చేసిన వ్యక్తికి దేవుని రక్షణ ఏర్పడుతుంది. అతన్ని రక్షించే బాధ్యత దేవుడు తనపై వేసుకుంటాడు. అలాంటప్పుడు ఆ సత్పురుషుణ్ణి బాధిస్తే దేవుడి రక్షణలో జోక్యం కల్పించుకున్నట్లవుతుంది. ఆ పాపానికి ఒడిగట్టిన వారిని దేవుడు పట్టుకొని శిక్షిస్తాడు.

ఇకపోతే జిమ్మతుల్లాహ్ అనే పదానికి దేవుని రక్షణకు బదులు దైవ ఒప్పందం అనే అర్థాన్ని తీసుకుంటే, అప్పుడు హదీసు భావం ఈ విధంగా ఉంటుంది : ఫజ్ర్ నమాజు చేసిన వ్యక్తి తాను ఇక ఆ రోజల్లా మంచిపనులే చేస్తానని, చెడులకు దూరంగా ఉంటానని దేవునితో ఒప్పందం చేసుకున్నట్లు లెక్క. ఇక ఆ తరువాత అతను తన వాగ్దానాన్ని భంగపరచి చెడు కార్యాలకు పాల్పడితే పరలోకంలో దేవుడు అతన్ని తన ఒప్పందం గురించి నిలదీస్తాడన్నమాట. మొదటి భావాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటం జరిగింది.

49వ అధ్యాయం

٤٩ - بَابُ إِجْرَاءِ أَحْكَامِ النَّاسِ عَلَى الظَّاهِرِ وَسَرَائِرُهُمْ إِلَى اللهِ تَعَالَى

ప్రజలతో వారి బాహ్యచరణల్ని బట్టి వ్యవహరించాలి, వారి ఆంతరంగిక వ్యవహారాలు దేవుడు చూసుకుంటాడు

قال الله تعالى: ﴿فَإِن تَابُوا وَأَقَامُوا الصَّلَاةَ وَآتَوُا الزَّكَاةَ فَخَلُّوا سَبِيلَهُمْ﴾ [التوبة: ٥].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిస్తున్నాడు:

"ఒకవేళ వారు (దైవతిరస్కారులు, బహుదైవారాధకులు) పశ్చాత్తాపపడితే, నమాజు స్థాపిస్తే, జకాత్ ఇస్తే ఇక వారి మానాన వారిని వదలి పెట్టండి." *(అత్ తౌబా : 5)*

వివరణ

అవిశ్వాసులెవరైనా తాము గతంలో చేసిన దైవతిరస్కారానికి, బహుదైవారాధనకు పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ ఇస్లాం స్వీకరించి, నమాజ్, జకాత్, ఉపవాసాలు మొదలగు ఇస్లామీయ ఆదేశాల్ని ఆచరించటం మొదలుపెడితే ఇక వారి ధనమాన ప్రాణాలను కాపాడటం తోటి ముస్లింల బాధ్యతగా పరిగణించబడుతుంది. ఒకవేళ వారి విశ్వాసంలో కాపట్యమున్నా లేదా స్వార్థ ప్రయోజనాల కోసం ఇస్లాం స్వీకరించినా పైకి వారు నమాజ్, జకాత్ లాంటి విధులు నిర్వర్తిస్తూ ఉన్నంత కాలం వారిని ముస్లింలుగానే పరిగణించాలి. ఇతర ముస్లింల మాదిరిగా వారి ధనప్రాణాలకూ ఇస్లామీయ రాజ్యంలో రక్షణ కల్పించాలి. ఇస్లాం ధర్మం ప్రజలతో వారి బాహ్య ఆచరణల్ని బట్టి వ్యవహరించమని ఆదేశిస్తోంది. కనుక ఒక వ్యక్తిలో కాపట్యం, అవిశ్వాసం స్పష్టంగా బహిర్గతం కానంతవరకూ అతన్ని కపటిగా, అవిశ్వాసిగా ఖరారు చేయటం తగదు. ఎవరి మనసులో ఏముందో ఎవరు తొంగిచూడగలరు? కనుక వారి అంతర్గత వ్యవహారాన్ని దైవానికి వదలిపెట్టాలి. ఆ విషయాన్ని దేవుడు చూసుకుంటాడు.

అయితే ఎవరైనా నోటితో తాము ఇస్లాం స్వీకరించామని చెప్పి, ధర్మంలోని మౌలిక విషయాలను విశ్వసించటానికి నిరాకరిస్తే మాత్రం వారు ముస్లింలుగా పరిగణించబడటానికి అర్హులు కారు. ఉదాహరణకు దైవప్రవక్త (స) అంతిమ ప్రవక్త అనీ, ఆయనతో ప్రవక్తల

పరంపర సమాప్తమయిపోయిందన్నది ఇస్లాం ధర్మంలోని ప్రధానాంశం. దీనిని అంగీకరించకపోతే మొత్తం ధర్మాన్నే తిరస్కరించినట్లవుతుంది. ఇలాంటి వారికి ఇస్లాంలో ఎలాంటి స్థానం లేదు. ఇంకా చెప్పాలంటే వీరిని ధర్మభ్రష్టులుగా, మార్గవిహీనులుగా పరిగణించాలి.

٣٩١ ـ وعن ابن عمرَ رضي الله عنهما، أن رسولَ الله ﷺ قال: «أُمِرْتُ أَنْ أُقَاتِلَ النَّاسَ حَتَّى يَشْهَدُوا أَنْ لا إِلٰهَ إِلَّا الله، وَأَنَّ مُحَمَّداً رسولُ الله، وَيُقِيمُوا الصَّلاةَ، وَيُؤْتُوا الزَّكاةَ فَإِذَا فَعَلُوا ذٰلِكَ، عَصَمُوا مِنِّي دِمَاءَهُمْ وَأَمْوَالَهُمْ إِلَّا بِحَقِّ الإِسْلامِ، وَحِسابُهُمْ عَلى الله تعالى» متفقٌ عليه.

391. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (స) దైవప్రవక్త అనీ ప్రజలు సాక్ష్యం ఇవ్వ నంతవరకూ, (ఆ తరువాత) నమాజ్ స్థాపించి, జకాత్ దానం చెల్లించనంత వరకూ వారితో యుద్ధం చేస్తూ ఉండా లని నాకు ఆదేశ మయింది. వారు ఈ విధులు నెరవేరిస్తే ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా వారి ధనప్రాణాలకు నా నుండి రక్షణ ఉంటుంది. (ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా అంటే వారు ఎవరినన్నా అన్యాయంగా హత్య చేస్తే దానికి ప్రతిగా వారికి కూడా మరణ దండన ఉంటుంది). ఆ తరువాత వారి (అంతర్గత వ్యవహారాల) లెక్కను దేవుడు చూసుకుంటాడు."

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఇస్లాంలో జిహాద్ లక్ష్యం - ఈ ధరిత్రిని దైవతిరస్కార మాలిన్యం నుంచి, బహుదైవత్వ పోకడల నుంచి ప్రక్షాళనం చేయటం. లోకం నుండి అన్యాయాన్ని, అక్రమాలను, దౌర్జన్యాలను పారద్రోలటం. ఈ ఆశయ సిద్ధికోసం ఇస్లాం ధర్మం సదా కృషి చేస్తూ ఉంటుంది. ఈ సమున్నత లక్ష్యం పూర్తిగా నెరవేరనంతవరకు లోకంలో జిహాద్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. అందుకే ఒక హదీసులో జిహాద్ ప్రళయం వరకు కొనసాగుతుందని చెప్పబడింది. పై హదీసులో 'ప్రజలు' అంటే బహుదైవారాధకులు, విగ్రహ పూజారులని అర్థం చేసుకోవాలి.

ఇస్లాం స్వీకరించే ప్రజల ధనప్రాణాలకు ఇస్లామీయ రాజ్యం రక్షణ కల్పిస్తుంది. వారి సిరిసంపదలకు, ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా కాపాడుతుంది. అయితే ఇతర ముస్లింలలాగానే క్రొత్తగా విశ్వసించిన వారు కూడా తమ ధనంలో నుండి జకాత్ దానం చెల్లించవలసి ఉంటుంది. వాళ్ళలో ఎవరైనా హత్యకు పాల్పడితే ఇస్లామీయ రాజ్యం హంతకులకు మరణశిక్ష విధిస్తుంది. ఇస్లామీయ చట్టాలు వీరందరికీ సమానంగా వర్తిస్తాయి.

ఇకపోతే ఈ హదీసులో వివరించబడిన ఆఖరి విషయం - క్రొత్తగా ఇస్లాం స్వీకరించే ప్రజలతో, వారి బాహ్య ఆచరణలకు అనుగుణంగానే వ్యవహరించాలి. వారి ఆంతరంగిక విషయాలను త్రవ్వి చూడాల్సిన అవసరం లేదు. వారి అవిశ్వాసం స్పష్టంగా బహిర్గతం కానంతవరకు వారికి ఎలాంటి హాని తలపెట్టరాదు. వారి మనోమయ వ్యవహారాలను గురించి దైవానికి నివేదించుకోవాలి. దైవానికి నివేదించుకోవటమంటే, ప్రళయదినాన దేవుడు వారి విషయంలో సరైన తీర్పు ఇస్తాడు. వారి రహస్య వ్యవహారాల గురించి ఇతర ముస్లింలను ప్రశ్నించటం జరగదు. ఈ ఆఖరి విషయాన్ని బోధించటం కోసమే గ్రంథకర్త ఈ హదీసును సదరు అధ్యాయం క్రింద ప్రస్తావించారు. దీని ప్రకారం ఒకే దేవుణ్ణి ఆరాధిస్తూ ధర్మంలో అనాచారాలకు పాల్పడే ముస్లింలను అవిశ్వాసులనటం భావ్యం కాదని పండితులు అంటున్నారు.

٣٩٢ ـ وعن أَبي عَبْدِ الله طَارِقِ بنِ أَشْيَمَ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «مَن قال: لا إلهَ إلَّا الله، وَكَفَرَ بِمَا يُعْبَدُ مِنْ دُونِ الله، حَرُمَ مَالُهُ وَدَمُهُ، وَحِسابُهُ عَلى الله تعالى» رواه مسلم.

392. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ అబ్దుల్లాహ్ తారిఖ్ బిన్ అష్‌యమ్ (రజి) తెలియజేశారు : అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడులేడని ప్రకటించి, అల్లాహ్‌ను త్రోసిరాజని పూజించబడే ఇతర ఆరాధ్య వస్తువులను తిరస్కరించిన వ్యక్తి ధన ప్రాణాలు (ఇతరుల కోసం) నిషిద్ధం అయిపోతాయి. అతని (లోపలి) వ్యవహారాన్ని దేవుడు చూసుకుంటాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٣٩٣ ـ وعن أَبي مَعْبَدِ المِقْدَادِ بن الأَسْوَدِ رضي الله عنه، قال: قلتُ لِرسُولِ اللهِ ﷺ: أَرَأَيْتَ إنْ لَقيتُ رَجُلاً مِنَ

393. హాజ్రత్ అబూ మాబద్ మిఖ్‌దాద్ బిన్ అస్వద్ (రజి) కథనం : ఒకసారి నేను దైవప్రవక్తతో మాట్లాడుతూ, "యుద్ధరంగంలో నాకు ఏ అవిశ్వాసి

الكُفَّارِ، فَاقْتَتَلْنَا، فَضَرَبَ إِحْدَى يَدَيَّ بِالسَّيْفِ، فَقَطَعَهَا، ثُمَّ لاذَ مِنِّي بِشَجَرَةٍ، فقال: أَسْلَمْتُ لله، أَأَقْتُلُهُ يارسولَ الله! بَعْدَ أَنْ قَالها؟ فَقَالَ: «لاتَقْتُلْهُ»، فَقُلْتُ: يارَسُولَ الله! قَطَعَ إِحْدَى يَدَيَّ، ثُمَّ قال ذلكَ بَعْدَ مَا قَطَعَهَا؟! فقال: «لا تَقْتُلْهُ، فَإِنْ قَتَلْتَهُ فَإِنَّهُ بِمَنْزِلَتِكَ قَبْلَ أَنْ تَقْتُلَهُ، وَإِنَّكَ بِمَنْزِلَتِهِ قَبْلَ أَنْ يَقُولَ كَلِمَتَهُ الَّتِي قال» متفقٌ عليه. ومعنى «إِنَّهُ بِمَنْزِلَتِكَ» أَيْ: مَعْصُومُ الدَّمِ مَحْكُومٌ بِإِسْلَامِهِ، ومعنى «إِنَّكَ بِمَنْزِلَتِهِ» أَيْ: مُبَاحُ الدَّمِ بِالْقِصَاصِ لِوَرَثَتِهِ، لا أَنَّهُ بِمَنْزِلَتِهِ فِي الْكُفْرِ، والله أعلم.

అయినా ఎదురై మేమిద్దరం పరస్పరం తలపడి పోరాడుకుంటున్నప్పుడు, అతను తన ఖడ్గంతో నా చేయినొకదాన్ని నరికి ఆ తరువాత వెంటనే ఏదో ఒక చెట్టుచాటుకెళ్ళి 'నేను దేవుణ్ణి విశ్వసించాను' అని అన్నాడనుకోండి. అలాంటి వ్యక్తిని నేను హతమార్చవచ్చా?" అని అడిగాను. అందుకాయన (స), "అలాంటి వ్యక్తిని హతమార్చకూడదు" అని అన్నారు. "దైవప్రవక్తా! అతను నా చేయి ఒకటి నరికిన తరువాత కదా అతను ఈ మాట అన్నది!" అని నేను సందేహపడగా, "లేదు, నువ్వతన్ని హత మార్చకూడదు. నువ్వు గనక అతన్ని హతమారిస్తే దానికి పూర్వం నువ్వున్న స్థానంలో అతనుంటాడు. అలాగే ఆ మాట అనకముందు అతనున్న స్థానంలో నువ్వుంటావు" అని హెచ్చరించారు దైవప్రవక్త (స).

(బుఖారీ - ముస్లిం)

అతను నువ్వున్న స్థానంలో ఉంటాడంటే, అతని ప్రాణానికి రక్షణ ఏర్పడుతుంది. అతను ముస్లింగా పరిగణించబడతాడని అర్థం. అలాగే నువ్వు అతని స్థానంలో ఉంటావంటే, నీ హత్యకు ప్రతిహత్యగా అతని వారసులు నిన్ను హతమార్చవచ్చని అర్థం. అంతేగాని నువ్వు అవిశ్వాసివి అవుతావని అర్థం మాత్రం కాదు.

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٣٩٤ ـ وعن أُسَامَةَ بنِ زَيْدٍ رضي الله عنهما، قال: بَعَثَنَا رسولُ الله ﷺ، إلى الحُرَقَةِ مِنْ جُهَيْنَةَ، فَصَبَّحْنا الْقَوْمَ عَلَى مِياهِهِمْ، وَلحِقْتُ أنَا وَرَجُلٌ مِنَ الأَنْصَارِ رَجُلاً مِنْهُمْ، فَلَمَّا غَشِيْناهُ قال: لا إلهَ إلَّا اللهُ، نَكَفَّ عَنْهُ الأَنْصَارِيُّ، وَطَعَنْتُهُ بِرُمْحِي حَتَّى قَتَلْتُهُ، فَلَمَّا قَدِمْنا المَدِينَةَ، بَلَغَ ذلِكَ النَّبِيَّ ﷺ فقال لي: «يا أُسَامَةُ! أَقَتَلْتَهُ بَعْدَ ما قَالَ: لا إلهَ إلَّا اللهُ؟» قلتُ: يا رسولَ الله! إنَّمَا كَانَ مُتَعَوِّذاً، فَقَالَ: «أَقَتَلْتَهُ بَعْدَ مَا قَالَ: لا إلهَ إلَّا اللهُ؟!» فَمَا زَالَ يُكَرِّرُها عَلَيَّ حَتَّى تَمَنَّيْتُ أَنِّي لَمْ أَكُنْ أَسْلَمْتُ قَبْلَ ذٰلِكَ الْيَوْمِ. متفقٌ عليه. وفي روايةٍ: فَقَالَ رسولُ الله ﷺ: «أَقَالَ: لا إلهَ إلَّا اللهُ، وَقَتَلْتَهُ؟!» قلتُ: يا رسولَ الله! إنَّمَا قَالَهَا خَوْفاً مِنَ السِّلاحِ، قال: «أَفَلاَ شَقَقْتَ عَنْ قَلْبِهِ حَتَّى تَعْلَمَ أَقَالَهَا أَمْ لا؟!» فَمَا زَالَ يُكَرِّرُهَا حَتَّى تَمَنَّيْتُ أَنِّي أَسْلَمْتُ يَوْمَئِذٍ.

394. హజ్రత్ ఒసామా బిన్ జైద్ కథనం: దైవప్రవక్త (సల్లం) ఓసారి మమ్మల్ని జుహైనా తెగకు ఉప తెగ అయిన హుర్ఖా వారి వైపు (యుద్ధానికి) పంపించారు. (మరునాడు) ఉదయాన్నే మేము వారి నీటి కొలనులపై దాడిచేశాము. యుద్ధం జరుగుతున్నప్పుడు నేను మరియు ఒక అన్సార్ వ్యక్తి ఇద్దరం కలిసి ఒక అవిశ్వాసితో పోరాడుతూ అతన్ని చుట్టుముట్టాము. అదే సమయంలో అతను "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడు" అని అన్నాడు. ఆ మాట వినగానే (నా సహచరుడైన) అన్సార్ వ్యక్తి అతన్ని వదిలేశాడు. కాని నేను మాత్రం నా (చేతిలో వున్న) ఈటెను విసిరి అతన్ని హతమార్చాను.

మేము మదీనాకు తిరిగి వచ్చిన తరువాత దైవప్రవక్త(స)కు ఈ విషయం తెలిసిపోయింది. "ఒసామా! అతను అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని పలికిన తరువాత కూడా నువ్వతడ్ని వధించావా?" అని ఆయన నన్ను అడిగారు. అందుకు నేను "అతను ప్రాణం కాపాడుకోవటానికే అలా అన్నాడు దైవప్రవక్తా!" అని సంజాయిషీ చెప్పుకున్నాను. కాని ఆయన మళ్ళీ అదే విషయాన్ని ప్రస్తావిస్తూ, "ఒసామా! అతడు అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు

«الحُرَقَةُ» بضم الحاء المهملة وفتح الراءِ: بَطْنٌ مِنْ جُهَيْنَةَ الْقَبِيلَةِ الْمَعْرُوفَةِ. وقوله: «مُتَعَوِّذاً»، أَيْ: مُعْتَصِماً بِهَا مِنَ الْقَتْلِ، لا مُعْتَقِداً لَهَا.

లేడని అన్న తరువాత కూడా నువ్వతడ్ని వధించావా?" అని నిలదీశారు. ఆ తరువాత కూడా ఆయన మాటిమాటికీ అదే ప్రశ్న వేయటం మొదలెట్టారు. దాంతో (నాకు భయం పుట్టుకొచ్చి) నేను ఆ రోజు వరకు అసలు ముస్లిం అయి ఉండకపోతే బావుండేది కదా! (నా వల్ల ఈ తప్పు జరగకుండా ఉండేది) అని అనుకున్నాను. (బుఖారీ - ముస్లిం)

హుర్ఖా అరబ్బులో ప్రసిద్ధిచెందిన తెగ. ఇది జుహైనా తెగలో ఒక శాఖ. 'ముఅవ్విజన్' అంటే దైవంపై విశ్వాసంతో కాదు, చంపకుండా ఉండటానికి మాత్రమే అతనలా అన్నాడని అర్థం.

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

తోటి ముస్లింల పట్ల వారి బాహ్యాచరణల ఆధారంగానే వ్యవహరించాలని ఈ హదీసు కూడా నొక్కి వక్కాణిస్తోంది. బాహ్య ఆచరణల ఆధారంగా వ్యవహరించే విధానం ముస్లిం సమాజానికి అన్ని విధాలా మేలైనది. ఇది ప్రజల ప్రతీకార చర్యలకు అడ్డుకట్ట వేస్తుంది. లేకపోతే ప్రతి వ్యక్తీ ప్రత్యర్థిని ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశ్యంతో హత్యచేసి ఆనక 'ప్రాణరక్షణ కోసమే అతను ఇస్లాం స్వీకరించాడ'ని చెప్పే ప్రమాదముంది. అందుకే ఇలాంటి ప్రతీకార చర్యలకు ఆస్కారం లేకుండా ఆదిలోనే అడ్డుకట్ట వేయటం జరిగింది. తోటి ముస్లింల లోపలి వ్యవహారాల్ని త్రవ్వి చూడటం, కూపీలు లాగడం వ్యర్థమైన పని కాకపోతే మరేమిటి?

ఇకపోతే హజ్రత్ ఒసామా (రజి) చేసిన హత్యా నేరానికి ఆయన్నుండి ప్రతీకారం తీర్చుకోకపోవటానికి కారణం ఏమిటంటే ఆయన ఉద్దేశ్యపూర్వకంగా ఆ వ్యక్తిని చంపలేదు. ప్రాణరక్షణ కోసం నోటిమాటల ద్వారా విశ్వాసం ప్రకటించేవారిని వధించవచ్చని ఆయన అనుకున్నారు. ఆ విధంగా పొరపాటుగా ఆయన వల్ల ఈ హత్య జరిగింది. అయితే ఇలాంటి సందర్భంలోనూ హంతకుడు హతుని వారసులకు రక్తపరిహారం (దియత్) చెల్లించవలసి ఉంటుంది.

٣٩٥ ـ وعن جُنْدُبِ بنِ عبد الله رضي الله عنه، أنَّ رسولَ اللهِ ﷺ، بَعَثَ بَعْثاً مِنَ المُسْلِمِينَ إلى قَوْمٍ مِنَ المُشْرِكِينَ، وأنَّهُمُ الْتَقَوْا، فَكانَ رَجُلٌ مِنَ المُشْرِكِينَ إذا شاءَ أنْ يَقْصِدَ إلى رَجُلٍ مِنَ المُسْلِمِينَ قَصَدَ لَهُ فَقَتَلَهُ، وَأنَّ رَجُلاً مِنَ المُسْلِمِينَ قَصَدَ غَفْلَتَهُ، وكُنَّا نَتَحَدَّثُ أنَّهُ أُسَامَةُ بْنُ زَيْدٍ، فَلَمَّا رَفَعَ السَّيْفَ، قال: لا إلهَ إلَّا اللهُ، فَقَتَلَهُ فَجاءَ الْبَشِيرُ إلى رسولِ اللهِ ﷺ فَسَأَلَهُ، وَأَخْبَرَهُ، حَتَّى أَخْبَرَهُ خَبَرَ الرَّجُلِ كَيْفَ صَنَعَ، فَدَعَاهُ فَسَأَلَهُ، فقال: «لِمَ

395. హెజ్రత్ జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : దైవప్రవక్త (స) ఒక ముస్లిం సైనిక పటాలాన్ని కొంతమంది బహుదైవారాధకుల వైపు పంపారు. ఇరుపక్షాల మధ్య పోరు మొదలయింది. ఆ సమయంలో బహుదైవారాధ కుడొకడు గురిపెట్టి మరీ ఒక్కొక్క ముస్లింను వధించసాగాడు. అది చూసి ఒక ముస్లిం యోధుడు అదను దొరికితే అతణ్ణి కూడా అలాగే వధించాలని కాచుకొని ఉన్నాడు. ఆ ముస్లిం వ్యక్తి ఒసామా బిన్ జైదే అని మేము చెప్పుకుంటుండగా ఒసామా (రజి) ఆ బహుదైవారాధకుణ్ణి అదుపులోకి తీసుకొని ఒక్క వేటు వేద్దామని ఖడ్గం పైకెత్తేసరికి ఆ బహుదైవోపాసి "అల్లాహ్ తప్ప వేరొక దేవుడు లేడు" అని అన్నాడు. కాని ఆయన (అతని మాటలేవీ పట్టించుకోకుండా) అతన్ని వధించారు. (ఈ యుద్ధంలో ముస్లింలకు విజయం వరించింది.)

ముస్లింలకు విజయం లభించిందన్న శుభవార్తను అందజేయటానికి ఒక వ్యక్తి దైవప్రవక్త (స) సన్నిధికి వెళ్ళాడు. దైవప్రవక్త (స) ఆ వ్యక్తిని యుద్ధ సంగతుల గురించి అడిగారు. ఆ వ్యక్తి అన్ని విషయాలు, ఆఖరికి ఒసామా (రజి) సంఘటన కూడా ఆయనకు వివరించాడు. ఆయన ఒసామా బిన్ జైద్ (రజి)ని పిలిపించి "ఆ వ్యక్తిని హత మార్చావెందుకు?" అని అడిగారు.

فَتَلْتَهُ؟» فَقَالَ: يا رسولَ الله! أَوْجَعَ في المُسْلِمِينَ، وَقَتَلَ فُلاناً وفُلاناً ـ وسَمَّى له نَفراً ـ وَإِنِّي حَمَلْتُ عَلَيْهِ، فَلَمَّا رَأى السَّيْفَ قال: لا إلهَ إلَّا اللهُ. قال رسولُ الله ﷺ: «أَقَتَلْتَهُ؟» قالَ: نَعَمْ، قال: «فَكَيْفَ تَصْنَعُ بلا إلهَ إلَّا اللهُ إذا جاءَتْ يَوْمَ القِيامَةِ؟» قالَ: يا رسولَ الله! اسْتَغْفِرْ لي. قال: «وكَيْفَ تَصْنَعُ بلا إلهَ إلَّا الله إذا جَاءتْ يَوْمَ القِيامَةِ» فَجَعَلَ لا يَزِيدُ عَلى أَنْ يَقُولَ: «كَيْفَ تَصْنَعُ بِلا إلهَ إلَّا اللهُ إذا جَاءَتْ يَوْمَ القِيامَةِ؟» رواه مسلم.

అందుకాయన, "దైవప్రవక్తా! అతను ముస్లింలకు చాలా తిప్పలు పెట్టాడు. ఫలానా, ఫలానా ముస్లింలను వధించాడు. అందుకే అతనిపై ఎగబడ్డాను. కాని నా ఖడ్గం పైకి లేవగానే (ప్రాణ భయంతో) అతను "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు" అన్నాడు. అయినా నేనతన్ని వదలకుండా కడ తేర్చాను" అని సంజాయిషీ చెప్పుకుంటూ ఆ వ్యక్తి ఎవరెవరిని హత్య చేశాడో పేర్లతో సహా చెప్పారు. కాని దైవప్రవక్త (స) మళ్ళీ అదే మాటను ప్రస్తావిస్తూ "అందుకని నువ్వతన్ని వధించావా?" అని నిలదీశారు. ఒసామా (రజి) 'అవున'న్నారు. "మరి అతనన్న అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనే మాట ప్రళయదినాన దైవసన్నిధికి వస్తే అప్పుడు నువ్వేం జవాబు చెబుతావు?" అని మందలించారు దైవప్రవక్త (స).

అప్పుడు ఒసామా (రజి) పశ్చాత్తాపంతో, "దైవప్రవక్తా! దేవుడు నాకు క్షమాభిక్ష పెట్టాలని ప్రార్థించండి" అన్నారు. "(అది సరే) ప్రళయదినాన అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడన్న మాట దైవసన్నిధికి వస్తే ఏం చేస్తావ్?" మళ్ళీ మందలింపు ధోరణిలో అడిగారు దైవప్రవక్త (స). ఆయన మాటిమాటికీ ఇదే ప్రశ్న వేస్తూ పోయారుగాని ఇంకేమీ మాట్లాడలేదు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٣٩٦ ـ وعن عبدِ الله بنِ عُتْبَةَ بنِ مسعودٍ قال: سَمِعْتُ عُمَرَ بْنَ الخَطَّابِ، رضي الله عنه، يقولُ: «إنَّ ناساً كَانُوا يُؤْخَذُونَ بِالْوَحْيِ فِي عَهْدِ رسولِ الله ﷺ، وإنَّ الوَحْيَ قَدِ انْقَطَعَ، وإنَّما نَأْخُذُكُمُ الآنَ بما ظَهَرَ لَنَا مِنْ أَعْمَالِكُمْ، فَمَنْ أَظْهَرَ لَنَا خَيْراً، أَمَّنَّاهُ وَقَرَّبْنَاهُ، ولَيْسَ لَنَا مِنْ سَرِيرَتِهِ شَيْءٌ، اللهُ يُحاسِبُهُ في سَرِيرَتِهِ، ومَنْ أَظْهَرَ لَنَا سُوءاً، لَمْ نَأْمَنْهُ، ولَمْ نُصَدِّقْهُ وإنْ قالَ: إنَّ سَرِيرَتَهُ حَسَنَةٌ» رواه البخاري.

396. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా బిన్ మస్ఊద్ (రజి) తెలియజేశారు: "దైవప్రవక్త కాలంలో కొంతమంది (తప్పుచేసిన వారి)ని వహీ (దైవవాణి) ద్వారా నిలదీయటం జరిగేది. కాని ఇప్పుడు వహీ అవతరణ ఆగిపోయింది. (కనుక ఒకరి అంతరంగ స్థితిగతులను గురించి తప్పుపట్టడం ఇప్పుడిక సాధ్యం కాదు). కనుక ఇప్పుడు మీ బాహ్య ఆచరణల ఆధారంగానే మిమ్మల్ని నిలదీస్తాం. ఎవరైతే పైకి మంచిపనులు చేస్తాడో మేమతనికి రక్షణ కల్పిస్తాం. అతణ్ణి చేరదీస్తాం. అతని లోపలి వ్యవహారం గురించి పట్టించుకోవాల్సిన అవసరం మాకు లేదు. దానిని దేవుడు చూసుకుంటాడు. మరెవరైనా పైకి చెడ్డపనులు చేసి మా ఉద్దేశం మంచిదే అన్నాసరే; అతనికి మా రక్షణ ఉండదు. మేమతని మంచితనాన్ని ధృవీక రించము."

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని సాక్ష్యాధారాల ప్రకరణం)

50వ అధ్యాయం

٥٠ ـ بَابُ الْخَوْفِ

దైవభీతి

قال الله تعالى: ﴿ وَإِيَّـٰىَ فَٱرْهَبُونِ ﴾ [البقرة: ٤٠] وقال تعالى: ﴿ إِنَّ بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ ﴾ [البروج: ١٢] وقال تعالى: ﴿ وَكَذَٰلِكَ أَخْذُ رَبِّكَ إِذَآ أَخَذَ ٱلْقُرَىٰ وَهِىَ ظَـٰلِمَةٌ ۚ إِنَّ أَخْذَهُۥٓ أَلِيمٌ شَدِيدٌ ﴿١٠٢﴾ إِنَّ فِى ذَٰلِكَ لَـَٔايَةً لِّمَنْ خَافَ عَذَابَ ٱلْـَٔاخِرَةِ ۚ ذَٰلِكَ يَوْمٌ مَّجْمُوعٌ لَّهُ ٱلنَّاسُ وَذَٰلِكَ يَوْمٌ مَّشْهُودٌ ﴿١٠٣﴾ وَمَا نُؤَخِّرُهُۥٓ إِلَّا لِأَجَلٍ مَّعْدُودٍ ﴿١٠٤﴾ يَوْمَ يَأْتِ لَا تَكَلَّمُ نَفْسٌ إِلَّا بِإِذْنِهِۦ ۚ فَمِنْهُمْ شَقِىٌّ وَسَعِيدٌ ﴿١٠٥﴾ فَأَمَّا ٱلَّذِينَ شَقُوا۟ فَفِى ٱلنَّارِ لَهُمْ فِيهَا زَفِيرٌ وَشَهِيقٌ ﴾ [هود: ١٠٢ - ١٠٦] وقال تعالى: ﴿ وَيُحَذِّرُكُمُ ٱللَّهُ

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

కేవలం నాకు మాత్రమే భయపడండి.
(అల్ బఖర : 40)

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

నిస్సందేహంగా నీ ప్రభువు పట్టు బహాగట్టిది.
(అల్ బురూజ్ : 12)

మరొకచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు :

నీ ప్రభువు ఒక దుర్మార్గపు నగరాన్ని శిక్షించదలిస్తే ఆయన శిక్ష ఇలాగే ఉంటుంది. నిజంగానే ఆయన శిక్ష బహా కఠినమైనది. బహుబాధాకరమైనది. వాస్తవానికి పరలోక శిక్షకు భయపడే ప్రతి మనిషికీ ఇందులో ఒక సూచన ఉంది. అది మానవులందరూ సమావేశమయ్యే రోజు. ఆ రోజు జరిగేదంతా అందరి కళ్ళముందే జరుగుతుంది. మేము ఆ రోజుని తీసుకు రావటంలో ఎక్కువ ఆలస్యమేమీ చెయ్యటం లేదు. దానికోసం ఒక గడువు నిర్ణయించబడి ఉంది. అది వచ్చినప్పుడు దేవుని అనుమతితో ఏమైనా మనవి చేసుకోవటం తప్ప ఆ రోజు నోరెత్తటానికి కూడా ఎవరికీ ధైర్యం ఉండదు. ఆ రోజున దురదృష్టవంతులు కొందరుంటారు. అదృష్టవంతులు కొందరుంటారు. దురదృష్ట వంతులైన వారు నరకానికి పోతారు. (అక్కడి తీవ్రమైన వేడి, దప్పికల వల్ల) వారు అరుస్తూ రొప్పుతూ ఉంటారు. (హూద్ : 102 - 105)

ఆయన ఇంకా ఇలా సెలవిస్తున్నాడు :

"దేవుడు తనను గురించి (అంటే తన అప్ర సన్నత గురించి) మిమ్మల్ని భయపెడు తున్నాడు." (ఆలి ఇమ్రాన్ : 28)

వేరొకచోట ఆయన ఇలా అన్నాడు:

"ఆ రోజు మనిషి తన సోదరునికీ, తన తల్లికీ, తన తండ్రికీ, తన భార్యకూ, తన సంతానానికీ దూరంగా పరుగెత్తుతాడు. ఆ రోజున వారిలో ప్రతి ఒక్కరికీ తమను గురించి తప్ప ఇతరుల్ని గురించి పట్టించుకోలేని ఆపత్సమయం వస్తుంది." (అబస్ : 34-37)

ఇంకొకచోట ఆయన ఇంకా ఇలా అన్నాడు :

మానవులారా! మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. నిస్సందేహంగా ప్రళయం నాటి భూకంపం మహాభయంకరంగా ఉంటుంది. దానిని మీరు చూసినప్పుడు దాని పరిస్థితి ఎలా ఉంటుందంటే, పాలుపట్టే స్త్రీ పాలు త్రాగుతున్న తన బిడ్డను మరచిపోతుంది, గర్భిణీ గర్భం పడిపోతుంది, ప్రజలు మీకు మత్తులో ఉన్నట్లు కనిపిస్తారు. కాని వాస్తవానికి వారు తాగిన మైకంలో ఉండరు. అల్లాహ్ శిక్ష అంత తీవ్రంగా ఉంటుంది. (అల్ హజ్ : 1,2)

ఆయన ఇంకా ఇలా అన్నాడు :

తన ప్రభువు సన్నిధిలో హాజరుకావలసి ఉంటుందనే భయం కలిగి ఉండే ప్రతి వ్యక్తికి రెండు స్వర్గాలు (తోటలు) లభిస్తాయి. (అర్ రహ్మాన్ : 46)

ఆయన ఇంకా ఇలా అన్నాడు :

స్వర్గవాసులు స్వర్గంలో పరస్పరం (ప్రాపంచిక జీవితంలో జరిగిన) విషయాలను గురించి అడిగి తెలుసుకుంటారు. వారు, "మేము మొదట మా కుటుంబీకుల మధ్య ఉన్నప్పటికీ దైవానికి భయపడేవాళ్ళం. చివరికి దేవుడు

نَفْسَهُۥ ﴾ [آل عمران: ٢٨] وقال تعالى: ﴿يَوْمَ يَفِرُّ ٱلْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِۦ وَأَبِيهِ ﴿٣٥﴾ وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ﴾ [عبس: ٣٤ ـ ٣٧] وقال تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمْ ۚ إِنَّ زَلْزَلَةَ ٱلسَّاعَةِ شَىْءٌ عَظِيمٌ ﴿١﴾ يَوْمَ تَرَوْنَهَا تَذْهَلُ كُلُّ مُرْضِعَةٍ عَمَّآ أَرْضَعَتْ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمْلٍ حَمْلَهَا وَتَرَى ٱلنَّاسَ سُكَٰرَىٰ وَمَا هُم بِسُكَٰرَىٰ وَلَٰكِنَّ عَذَابَ ٱللَّهِ شَدِيدٌ﴾ [الحج: ١، ٢]، وقال تعالى: ﴿وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِۦ جَنَّتَانِ﴾ [الرحمن: ٤٦] الآيات. وقال تعالى: ﴿وَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَآءَلُونَ ﴿٢٥﴾ قَالُوٓا۟ إِنَّا كُنَّا قَبْلُ فِىٓ أَهْلِنَا مُشْفِقِينَ ﴿٢٦﴾ فَمَنَّ ٱللَّهُ عَلَيْنَا وَوَقَىٰنَا عَذَابَ ٱلسَّمُومِ ﴿٢٧﴾ إِنَّا كُنَّا مِن قَبْلُ نَدْعُوهُ ۖ إِنَّهُۥ هُوَ ٱلْبَرُّ ٱلرَّحِيمُ﴾ [الطور: ٢٥ ـ ٢٨] والآيات

మాపై కనికరం చూపాడు. మమ్మల్ని తీవ్రమైన వడగాలి శిక్ష నుండి రక్షించాడు. మేము గత జీవితంలో ఆయన్నే వేడుకుంటూ ఉండేవాళ్ళం. ఆయన నిజంగానే మహోపకారి మరియు అనంత కరుణామయుడు."

(అత్ తూర్ : 25 - 28)

في الباب كثيرة جداً معلوماتٌ، والغرضُ الإشارةُ إلى بعضها وقد حَصَلَ. وأما الأحاديث فكثيرةٌ جداً، فنذكرُ مِنها طَرَفاً وباللهِ التَّوفيقُ:

ఈ అధ్యాయం క్రింద సుప్రసిద్ధమైన సూక్తులు ఇంకా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్నింటిని మాత్రమే ఇక్కడ ప్రస్తావించాం. ఇకపోతే ఈ అధ్యాయానికి సంబంధించి హదీసులు కూడా చాలా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ఇక్కడ పేర్కొంటున్నాం. ఆ సద్బుద్ధిని ప్రసాదించేవాడు కూడా దేవుడే.

٣٩٧ - عن ابن مسعودٍ رضي الله عنه قال: حدثنا رسولُ الله ﷺ، وهو الصَّادِقُ المصدوقُ: «إنَّ أَحَدَكُمْ يُجْمَعُ خَلْقُهُ في بَطْنِ أُمِّهِ أَرْبَعينَ يَوْماً نُطْفَةً، ثُمَّ يَكُونُ عَلَقَةً مِثْلَ ذٰلِكَ، ثُمَّ يَكُونُ مُضْغَةً مِثْلَ ذٰلِكَ، ثُمَّ يُرْسَلُ المَلَكُ، فَيَنْفُخُ فِيهِ الرُّوحَ، وَيُؤْمَرُ بِأَرْبَعِ كَلِماتٍ: بِكَتْبِ رِزْقِهِ، وَأَجَلِهِ، وَعَمَلِهِ، وَشَقِيٌّ أَوْ سَعِيدٌ.

397. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం : దైవప్రవక్త సత్యమూర్తి. దేవుని సృష్టిచేత తనను సత్యమూర్తి అని పిలిపించుకున్నవారాయన. ఆయన ఇలా ప్రబోధించారు :

"మీలో ప్రతి ఒక్కడూ తన మాతృ గర్భంలో (మొదట) నలభై రోజులదాకా వీర్యపు బిందువు రూపంలో ఉంటాడు. ఆ తరువాత మరో నలభై రోజులపాటు పేరుకుపోయిన రక్తపు ముద్ద ఆకారంలో ఉంటాడు. ఆ తరువాత ఇంకో నలభై రోజులపాటు మాంసపు ముద్దలా ఉంటాడు. ఆ తరువాత దాని దగ్గరికి ఒక దైవదూతను పంపటం జరుగుతుంది. అతను ఆ పిండంలో ప్రాణాన్ని పోస్తాడు. అప్పుడు దాని ఉపాధిని, మరణాన్ని, అతని ఆచరణను, అతను దురదృష్టవం తుడవుతాడా లేక అదృష్ట

فَوَالَّذِي لا إِلهَ غَيْرُهُ إِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الجَنَّةِ حَتَّى مَا يَكُونُ بَيْنَهُ وَبَيْنَهَا إِلَّا ذِرَاعٌ، فَيَسْبِقُ عَلَيْهِ الْكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ فَيَدْخُلُهَا، وإِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ حَتَّى مَا يكونُ بَيْنَهُ وَبَيْنَهَا إِلَّا ذِرَاعٌ، فَيَسْبِقُ عَلَيْهِ الكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الجَنَّةِ فَيَدْخُلُهَا» متفقٌ عليه.

వంతుడవుతాడా అనే విషయాలను వ్రాసి పెట్టమని ఆ దైవదూతకు ఆజ్ఞ అవుతుంది.

ఏకైక ఆరాధ్యదైవం సాక్షిగా చెబుతున్నాను. నిస్సందేహంగా మీలో ఒకడు స్వర్గానికి గొనిపోయే మంచిపనులు చేస్తూ ఉంటాడు. అతను స్వర్గానికి పోవటానికి ఇంకా ఒక అడుగు దూరమే మిగిలి ఉంటుంది. అంతలో విధివ్రాత అతన్ని మించిపోతుంది. దాంతో అతను నరకానికి గొనిపోయే చెడ్డపనులు చేసి నరకంలో ప్రవేశిస్తాడు. దీనికి భిన్నంగా మీలో ఒకడు నరకానికి గొనిపోయే పనులు చేస్తుంటాడు. ఆఖరికి అతనికీ నరకానికి మధ్య ఒక అడుగు దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అంతలో విధి అతన్ని మించిపోతుంది. ఫలితంగా అతను స్వర్గానికి గొనిపోయే మంచి పనులు చేసి స్వర్గంలోకి ప్రవేశిస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విధివ్రాత ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక మనిషి పెరిగి పెద్దయిన తర్వాత మంచివాడవుతాడా లేక చెడ్డవాడవుతాడా, స్వర్గానికి పోతాడా లేక నరకానికి పోతాడా అన్న విషయం దేవుడికి మనిషి పుట్టకముందు నుంచే తెలుసు. దేవుడు తన జ్ఞానంతో ఈ విషయాలన్నిటినీ వ్రాసిపెట్టాడు. దేవుడు విధివ్రాతను ముందుగానే వ్రాసిపెట్టాడంటే ఇక మనిషి గత్యంతరం లేనివాడుగా పుట్టించబడతాడని అర్థం ఎంతమాత్రం కాదు. దేవుడు మనిషికి మంచిచెడుల, ధర్మాధర్మాల విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించాడు. సన్మార్గమేదో, దుర్మార్గమేదో సుస్పష్టంగా విశదపరచాడు. స్వర్గానికి గొనిపోయే మార్గాన్ని, నరకానికి గొనిపోయే మార్గాన్ని చూపించి మనిషి తన బుద్ధిని, విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించుకొని

వాటిలో ఏదో ఒకటి ఎన్నుకునే 'ఎంపిక అధికారాన్ని' కూడా దేవుడు ప్రసాదించాడు. అందుకే దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా అంటున్నాడు : మేము అతనికి మార్గం చూపాం. ఇక అతను కృతజ్ఞతలు తెలిపేవాడయినా కావచ్చు లేదా సత్యాన్ని తిరస్కరించేవాడయినా కావచ్చు. (దహ్ర్ : 3) మరొకచోట అల్ కహఫ్ సూరాలో, "ఇష్టమైనవారు సత్యాన్ని స్వీకరించనూ వచ్చు. యిష్టం లేనివారు దానిని తిరస్కరించనూవచ్చు' అని అంటున్నాడు. దీని ద్వారా విధివ్రాత విషయంలో మనిషి అశక్తుడిగా, గత్యంతరం లేనివాడుగా పుట్టించబడలేదని తెలుస్తోంది.

ఇకపోతే గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మతై) విధివ్రాతకు సంబంధించిన హదీసును 'దైవభీతి' అన్న అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఆంతర్యం ఏమిటంటే, మనిషి ఎల్లప్పుడూ దైవానికి భయపడుతూ తనకు విశ్వాస స్థితిలోనే మరణం సంభవించాలని కోరుకుంటూ ఉండాలి. దానికోసం అనువైన పద్ధతుల్ని అవలంబించాలి. వీలైనంతవరకు విశ్వాసాన్ని (ఈమాన్‌ను), దైవభీతిని అంటిపెట్టుకొని ఉండాలి. మనిషి మంచిపని చేయాలనుకుంటే మంచికి మార్గం సుగమం అవుతుందని, అలాగే చెడుపని చేయాలనుకున్నప్పుడు దానికోసం కూడా అనేక మార్గాలు తెరుచుకుంటాయన్న వాస్తవాన్ని గ్రహించి మసలుకోవాలి. అంతేకాదు; ఎట్టి పరిస్థితుల్లోనూ చెడును దరిచేరనీయకూడదు. ఎందుకంటే ఆ స్థితిలోనే అతనికి మరణం సంభవిస్తే జీవితాంతం చేసుకున్న పుణ్యకార్యాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయిపోతాయి.

٣٩٨ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «يُؤْتَى بِجَهَنَّمَ يَوْمَئِذٍ لَهَا سَبْعُونَ أَلْفَ زِمَامٍ، مَعَ كُلِّ زِمَامٍ سَبْعُونَ أَلْفَ مَلَكٍ يَجُرُّونَهَا» رواه مسلم.

398. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : ఆ రోజు (అంటే ప్రళయదినాన) నరకాన్ని (అందరి ముందుకు) తీసుకొచ్చినప్పుడు దానికి డెబ్భైవేల కళ్లాలుంటాయి. ప్రతి కళ్లాన్ని డెబ్భైవేలమంది దైవదూతలు పట్టుకొని లాగుతూ ఉంటారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయదినాన నరక దృశ్యం ఎంత భయంకరంగా ఉంటుందో ఈ హదీసులో వర్ణించటం జరిగింది. ఈ స్థితి అగోచర విషయాలకు సంబంధించినది. మానవులెవరూ ఆ భయంకర దృశ్యాన్ని ఊహించనయినా ఊహించలేరు. అయినప్పటికీ దానిని విశ్వసించటం మాత్రం ప్రతి ముస్లిం విధి.

٣٩٩ ـ وعن النُّعْمَانِ بن بَشِيرٍ، رضي الله عنهما، قال: سمعتُ رسولَ الله ﷺ يقول: «إِنَّ أَهْوَنَ أَهْلِ النَّارِ عَذَاباً يَوْمَ الْقِيَامَةِ لَرَجُلٌ يُوضَعُ فِي أَخْمَصِ قَدَمَيْهِ جَمْرَتَانِ يَغْلِي مِنْهُمَا دِمَاغُهُ مَا يَرَى أَنَّ أَحَداً أَشَدُّ مِنْهُ عَذَاباً، وَإِنَّهُ لأَهْوَنُهُمْ عَذَاباً» متفق عليه.

399. దైవప్రవక్త (స) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) తెలియజేశారు : ప్రళయ దినాన నరకవాసుల్లో అతి తేలికపాటి శిక్షననుభవించేవాడి పరిస్థితి ఎలా ఉంటుందంటే, అతని పాదాల క్రింద రెండు నిప్పు రవ్వలు ఉంచబడతాయి. వాటి మంటకు అతని మెదడు కుత కుత ఉడికిపోతూ ఉంటుంది. ఆ శిక్ష అనుభవిస్తున్నవాడు అందరికంటే కఠినమైన శిక్ష తనకే విధించబడుతోందని అనుకుంటాడు. కాని వాస్తవానికి అందరి కన్నా తేలికైన శిక్షననుభవించేది అతనే. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో అలాంటి వ్యక్తికి నిప్పుతో తయారుచేయబడిన చెప్పులు తొడిగించటం జరుగుతుందనీ, దాంతో పాయ్యి మీదున్న కుండ ఉడికినట్లు అతని మెదడు కుత కుత ఉడికిపోతూ ఉంటుందని చెప్పబడింది. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా ఆ వ్యక్తి ఎవరోకాదు, స్వయాన దైవప్రవక్త గారి సొంత బాబాయి అబూ తాలిబ్ అని తెలుస్తోంది. ఈయన దైవప్రవక్త (స)ను బాల్యంలో పెంచిపోషించారు. ప్రవక్త పదవి లభించిన తరువాత కూడా అడుగడుగునా ఆయనకు సహాయపడ్డారు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా జీవితాంతం ఆయనకు సహకరించి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. కాని తాను మాత్రం విశ్వాస భాగ్యానికి నోచుకోలేకపోయారు. అందుకే కడకు ఆయన నరకాగ్నికి ఆహుతి కావలసి వచ్చింది.

٤٠٠ ـ وعن سَمُرَةَ بن جُنْدُبٍ، رضي الله عنه، أَنَّ نبيَّ الله ﷺ قال: «مِنْهُمْ

400. హజ్రత్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : నరకవాసుల్లో కొందరు తమ కాళ్ళ చీలమండల దాకా, మరికొందరు మోకాళ్ళదాకా, ఇంకొందరు

مَنْ تَأْخُذُهُ النَّارُ إِلَى كَعْبَيْهِ، وَمِنْهُمْ مَنْ تَأْخُذُهُ إِلَى رُكْبَتَيْهِ، وَمِنْهُمْ مَنْ تَأْخُذُهُ إِلَى حُجْزَتِهِ، وَمِنْهُمْ مَنْ تَأْخُذُهُ إِلَى تَرْقُوَتِهِ» رواه مسلم. «الحُجْزَةُ»: مَعْقِدُ الإِزَارِ تَحْتَ السُّرَّةِ. وَ «التَّرْقُوَةُ» بفتح التاءِ وضمِّ القاف: هِيَ العَظْمُ الَّذِي عِنْدَ ثُغْرَةِ النَّحْرِ، وَلِلإِنْسَانِ تَرْقُوَتَانِ فِي جَانِبَيِ النَّحْرِ.

నడుందాకా, ఇంకా కొందరైతే రొమ్ము పైభాగందాకా అగ్నిలో చిక్కుకొని ఉంటారు. (ముస్లిం)

'హజ్జతున్' అంటే బొడ్డుక్రింద షరాయి తదితర వస్త్రాలు కట్టుకునే మొలభాగం. 'తర్ఖూతున్' అంటే కుత్తుక దగ్గరుండే ఎముక. మనిషి రొమ్ముకు ఇరువైపులా రెండు ఎముకలు ఉంటాయి.

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గంలో వివిధ అంతస్తులు ఉన్నట్లే నరక శిక్షలో కూడా హెచ్చు తగ్గులుంటాయని ఈ హదీసు తెలుపుతోంది.

٤٠١ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما أنَّ رسولَ الله ﷺ قال: «يَقُومُ النَّاسُ لِرَبِّ العَالَمِينَ حَتَّى يَغِيبَ أَحَدُهُمْ فِي رَشْحِهِ إِلَى أَنْصَافِ أُذُنَيْهِ» متفقٌ عليه.

وَ «الرَّشْحُ»: العَرَقُ.

401. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : (ప్రళయదినాన) మానవులు సకల లోకాల ప్రభువు ముందు నిలబడినప్పుడు (భయాందోళనలతో వారికి చెమట ధారలు కారుతూ ఉంటాయి.) కొంతమంది తమ చెవుల సగభాగందాకా చెమటలో మునిగిపోయి ఉంటారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వర్గ సుఖాల ప్రకరణం)

٤٠٢ ـ وعن أنس رضي الله عنه، قال: خَطَبَنَا رسولُ الله ﷺ، خُطْبَةً ما سَمِعْتُ مِثْلَهَا قَطُّ، فقال: «لَوْ تَعْلَمُونَ مَا أَعْلَمُ لَضَحِكْتُمْ قَلِيلاً وَلَبَكَيْتُمْ كَثِيراً»، فَغَطَّى أَصْحَابُ رسولِ الله ﷺ وجُوهَهُمْ،

402. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (స) ఒకసారి మాకో ఉపన్యాసం ఇచ్చారు. అలాంటి ఉపన్యాసం నేనెప్పుడూ వినలేదు. ఆ సందర్భంగా ఆయన ఇలా అన్నారు : నాకు తెలిసిన విషయాలు మీకు గనక తెలిస్తే మీరు

وَلَهُمْ خَنِينٌ. متفقٌ عليه. وفي رواية: بَلَغَ رسولَ اللهِ ﷺ عَنْ أَصْحَابِهِ شَيْءٌ فَخَطَبَ، فقال: «عُرِضَتْ عَلَيَّ الجَنَّةُ وَالنَّارُ، فَلَمْ أَرَ كَالْيَوْمِ فِي الخَيْرِ وَالشَّرِّ، وَلَوْ تَعْلَمُونَ مَا أَعْلَمُ لَضَحِكْتُمْ قَلِيلاً، وَلَبَكَيْتُمْ كَثِيراً» فَمَا أَتَى عَلَى أَصْحَابِ رسولِ اللهِ ﷺ يَوْمٌ أَشَدُّ مِنْهُ غَطَّوا رُؤُوسَهُمْ وَلَهُمْ خَنِينٌ. «الخَنِينُ» بالخاءِ المعجمة: هُوَ البُكَاءُ مَعَ غُنَّةٍ وَانْتِشَاقِ الصَّوْتِ مِنَ الأَنْفِ.

చాలా తక్కువగా నవ్వుతారు. ఎక్కువగా విలపిస్తారు. ఆ మాట వినగానే ఆయన అనుచరులు ముఖాలమీద గుడ్డలు కప్పుకున్నారు. కాసేపటికి (లోపలి నుంచి)వారి శోకాలు వినిపించసాగాయి. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్తకు తన అనుచరుల గురించి ఒక ఫిర్యాదు అందింది. అప్పుడాయన తమ అనుచరుల్ని ఉద్దేశ్యించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు : స్వర్గం మరియు నరకం నాకు కనిపించాయి. నేను ఈ రోజు చూసినంతటి మంచినీ, చెడునూ ఇదివరకెన్నడూ చూడలేదు. ఒకవేళ నాకు తెలిసిన విషయాలు గనక మీకు తెలిస్తే మీరు తక్కువగా నవ్వుతారు, ఎక్కువగా ఏడుస్తారు.

దైవప్రవక్త నుంచి ఆ మాట విన్న తర్వాత అనుచరులకు ఆ రోజు అత్యంత కఠినంగా గడిచింది. వాళ్ళు తలల మీద (గుడ్డలు) కప్పుకొని విలపించటం మొదలుపెట్టారు.

'ఖనీన్' అంటే ఏడుస్తూ ముక్కునుండి శోకాలు తీయటం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా స్వర్గం మరియు నరకం ఎప్పుడో ఉనికిలోకి వచ్చివున్నాయని తెలుస్తోంది. దైవప్రవక్తకు వాటి దర్శనం కూడా చేయించటం జరిగింది.
2. అతిగా నవ్వటం మంచిది కాదు. పరలోకం పట్ల ఏమరుపాటులో ఉన్నవారే, ఎక్కువగా

నవ్వుతారు. కనుక ముస్లిం అయిన వ్యక్తి ఎల్లప్పుడూ సావధానంగా ఉంటూ, పరలోక చింతనలో జీవితం గడపాలి. ఎక్కువగా నవ్వటం వల్ల మనిషి హృదయం నిర్జీవమైపోతుందని మరికొన్ని హదీసులు హెచ్చరిస్తున్నాయి.

3. ఒక విశ్వాసి హృదయం ఎల్లప్పుడూ దైవభీతితో, పరలోక చింతనతో నిండి ఉండాలి.

٤٠٣ ـ وعن المِقْدَادِ رضي الله عنه، قال: سمعتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «تُدْنَى الشَّمْسُ يَوْمَ القِيامَةِ مِنَ الخَلْقِ حَتَّى تَكُونَ مِنْهُمْ كَمِقْدَارِ مِيل» قَالَ سُلَيْمُ بْنُ عَامِرٍ الرَّاوِي عَنِ المِقْدَادِ: فَوَاللهِ! مَا أَدْرِي مَا يَعْنِي بِالْمِيلِ، أَمَسَافَةَ الأَرْضِ أَمِ الْمِيلَ الَّذِي تُكْتَحَلُ بِهِ العَيْنُ، «فَيَكُونُ النَّاسُ عَلَى قَدْرِ أَعْمَالِهِمْ فِي العَرَقِ، فَمِنْهُمْ مَنْ يَكُونُ إِلَى كَعْبَيْهِ، وَمِنْهُمْ مَنْ يَكُونُ إِلَى رُكْبَتَيْهِ، وَمِنْهُمْ مَنْ يَكُونُ إِلَى حِقْوَيْهِ، وَمِنْهُمْ مَنْ يُلْجِمُهُ العَرَقُ إِلْجَاماً» وَأَشَارَ رسولُ اللهِ ﷺ بِيَدِهِ إِلَى فِيهِ. رواه مسلم.

403. దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ మిఖ్దాద్ (రజి) తెలియజేశారు : ప్రళయ దినాన సూర్యుడు సృష్టికి దగ్గర చేయబడతాడు. ఆఖరికి సూర్యునికీ - వారికీ మధ్య ఒక మైలు దూరమే మిగిలి పోతుంది.

మిఖ్దాద్ (రజి) నుండి ఈ హదీసును గ్రహించిన ఉల్లేఖకుడు సులైమ్ బిన్ ఆమిర్ (రజి) ఇలా అంటున్నారు: దైవప్రవక్త (స) ఈ సందర్భంగా 'మీల్' అనే పదాన్ని వాడారు. అయితే మీల్ అంటే మైలు దూరమా లేక కళ్ళకు సుర్మా పెట్టుకోవటానికి ఉపయోగించే పుల్లమాదిరి వస్తువా? దైవసాక్షి! ఆయన ఏ ఉద్దేశ్యంతో 'మీల్' అని అన్నారో నాకు మాత్రం ఖచ్చితంగా తెలియదు. (ఎందుకంటే అరబీలో మీల్ అనే పదానికి రెండో అర్థం కూడా ఉంది.)

"సూర్యుడు అంత సమీపంలో మండుతున్నప్పుడు మానవులు తాము చేసుకున్న కర్మలకనుగుణంగా చెమటలో మునిగిపోయి ఉంటారు. కొంతమంది కాలి చీలమండల దాకా, మరికొందరు మోకాళ్ళదాకా, మరికొందరు నడుందాకా మునిగిపోయి ఉంటారు. మరికొందరికి

చెమట కళ్ళెం వేసినట్లుంటుంది. ఆ సందర్భంగా ఆయన తన నోటివైపు సైగ చేసి చూపించారు. (అంటే నోటి దాకా చెమటలో మునిగిపోయి ఉంటారని భావం). *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'మీల్' అనే పదానికి సరైన అర్థమేమిటో ఉల్లేఖకునికి తెలియలేదు. ఒక మైలు దూరం అనే అర్థం తీసుకున్నప్పటికీ ఆ స్థితిలో మానవులపై సూర్యప్రతాపం ఎంత తీవ్రంగా ఉంటుందో కాస్త ఆలోచించండి! నేటి శాస్త్రవేత్తల అంచనా ప్రకారం సూర్యుడు భూమికి 9 కోట్ల మైళ్ళ దూరంలో ఉన్నాడు. అంతదూరాన ఉన్నప్పటికీ ఎండాకాలంలో ప్రజలు దాని వేడికి మలమల మాడిపోతారు. చెమటపట్టి బట్టలు కూడా తడిసిపోతాయి. మరి అదే సూర్యుడు భూమికి ఒక మైలంత సమీపానికి వచ్చేస్తే ఇక అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి!

٤٠٤ ـ وعن أبي هريرةَ رضيَ الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «يَعْرَقُ النَّاسُ يَوْمَ القِيَامَةِ حَتَّى يَذْهَبَ عَرَقُهُمْ في الأَرْضِ سَبْعِينَ ذِرَاعاً، وَيُلْجِمُهُمْ حَتَّى يَبْلُغَ آذَانَهُمْ» متفقٌ عليه. ومعنى «يَذْهَبُ في الأَرْضِ»: ينزل ويغوص.

404. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ప్రళయదినాన మానవులు చెమటలో మునిగిపోయి ఉంటారు. వారి చెమట భూమిలోపల డెబ్భై గజాల దాకా ఇంకిపోయి ఉంటుంది. అది వారికి కళ్ళెం వేస్తుంది (అంటే నోటిదాకా వస్తుంది). ఆ తరువాత చెవుల దాకా వస్తుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

٤٠٥ ـ وعنه قال: كُنَّا مع رسولِ الله ﷺ إذ سَمِعَ وَجْبَةً فقال: «هَلْ تَدْرُونَ مَا هٰذَا؟» قُلْنَا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قال: «هٰذَا حَجَرٌ رُمِيَ في النَّارِ مُنْذُ سَبْعِينَ

405. హజ్రత్ అబూ హురైరా (రజి)గారే చేసిన కథనం : ఒకసారి మేము దైవప్రవక్త (స) వెంట ఉండగా ఏదో వస్తువు క్రింద పడ్డట్టు పెద్ద శబ్దం వినిపించింది. అప్పు

خَرِيفاً فَهُوَ يَهْوِي فِي النَّارِ الآنَ حَتَّى انْتَهَى إِلى قَعْرِهَا، فَسَمِعْتُمْ وَجْبَتَهَا» رواه مسلم.

డాయన మమ్మల్ని ఉద్దేశించి, "ఇప్పుడు వినపడిన శబ్దం ఏమిటో మీకు తెలుసా?" అని అడిగారు. మేము, "దేవునికి, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు" అని అన్నాం. "డెబ్భై యేళ్ళ క్రితం ఒక రాయిని నరకంలో పడవేయటం జరిగింది. ఇప్పటివరకూ అది నరకం (కూపం)లో పడుతూనే ఉంది. ఇప్పుడే దాని అడుగు భాగానికి చేరుకుంది. ఇప్పుడు వినపడిన పెద్ద శబ్దం అదే!" అని అన్నారు దైవప్రవక్త (సల్లం).

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గ సుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. నరక కూపమే డెబ్భై సంవత్సరాల లోతు ఉందంటే, అక్కడి శిక్ష ఇంకెంత భయంకరంగా ఉంటుందో ఊహించండి.
2. ఈ హదీసు ద్వారా ప్రవక్త సహచరుల మహిమ వెల్లడౌతోంది. దైవప్రవక్తతో పాటు వాళ్ళు కూడా నరకంలో రాయి పడిన శబ్దం విన్నారు.
3. మానవులు అత్యంత బాధాకరమైన నరక శిక్షకు భయపడి చెడు ఆలోచనలకు, చెడు చేష్టలకు దూరంగా ఉండాలన్నదే ఈ హదీసు ఉద్దేశ్యం.

٤٠٦ - وعن عَدِيِّ بنِ حَاتِمٍ رضي الله عنه، قال: قال رسولُ اللهِ ﷺ: «مَا مِنْكُمْ مِنْ أَحَدٍ إِلَّا سَيُكَلِّمُهُ رَبُّهُ لَيْسَ بَيْنَهُ وَبَيْنَهُ تَرْجُمَانٌ، فَيَنْظُرُ أَيْمَنَ مِنْهُ، فَلا يَرَى إِلَّا مَا قَدَّمَ وَيَنْظُرُ أَشْأَمَ مِنْهُ، فَلا يَرَى إِلَّا مَا قَدَّمَ، وَيَنْظُرُ بَيْنَ يَدَيْهِ، فَلا يَرَى إِلَّا النَّارَ تِلْقَاءَ وَجْهِهِ، فَاتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ» متفقٌ عليه.

406. హాజత్ అదీ బిన్ హాతిం (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : మీలోని ప్రతి ఒక్కరితోనూ అతని ప్రభువు త్వరలోనే (నేరుగా) సంభాషించనున్నాడు. ఆ సమయంలో అతనికి అతని ప్రభువుకు మధ్య ఏ అనువాదకుడూ ఉండడు. అప్పుడు మానవుడు తన కుడివైపు చూస్తాడు. అక్కడ అతనికి తాను అంతకుముందు చేసిన కర్మలే

కనిపిస్తాయి. ఎడమవైపు చూసినా తాను అంతకుముందు చేసిన ఆచరణే కనిపిస్తుంది. ఆ తరువాత అతను ముందువైపు చూస్తాడు. తన ముఖం ముందు నరకాగ్ని (భగభగ) మండుతూ కనిపిస్తుంది. అందుకే (చెబుతున్నాను), ఒక్క ఖర్జూరపు ముక్క (దానం) చేసి అయినా సరే మిమ్మల్ని మీరు నరకాగ్ని బారినుండి కాపాడుకోండి.

(బుఖారీ - ముస్లిం)

(ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది)

٤٠٧ ـ وعن أبي ذرٍّ رضي الله عنه، قال: قال رسولُ اللهِ ﷺ: «إِنِّي أَرَى مَا لا تَرَوْنَ، أَطَّتِ السَّمَاءُ وَحُقَّ لَهَا أَنْ تَئِطَّ، مَا فِيهَا مَوْضِعُ أَرْبَعِ أَصَابِعَ إِلَّا وَمَلَكٌ وَاضِعٌ جَبْهَتَهُ سَاجِداً للهِ تَعَالى، واللهِ! لَوْ تَعْلَمُونَ مَا أَعْلَمُ، لَضَحِكْتُمْ قَلِيلاً، وَلَبَكَيْتُمْ كَثِيراً، وَمَا تَلَذَّذْتُمْ بِالنِّسَاءِ عَلَى الْفُرُشِ، وَلَخَرَجْتُمْ إِلى الصُّعُدَاتِ تَجْأَرُونَ إِلى اللهِ تَعَالى» رواه الترمذي وقال: حديثٌ حسن. وَ «أَطَّتْ» بفتح الهمزة وتشديد الطاءِ، وَ «تَئِطُّ» بفتح التاءِ وبعدها همزة مكسورة، وَالأَطِيطُ: صَوْتُ الرَّحْلِ وَالْقَتَبِ وَشِبْهِهِمَا، وَمَعْنَاهُ: أَنَّ كَثْرَةَ مَنْ فِي السَّمَاءِ مِنَ الْمَلائِكَةِ الْعَابِدِينَ قَدْ أَثْقَلَتْهَا حَتَّى أَطَّتْ.

407. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు చూడలేని విషయాలు నేను చూస్తున్నాను. ఆకాశం కిక్కిరిసి పోతోంది. కిక్కిరిసిపోక తప్పదు కూడాను! (ఎందుకంటే) అక్కడ నాలుగు అంగుళాల ఖాళీ స్థలమయినా లేకుండా ప్రతిచోటా దైవదూతలు తమ నుదుటితో దైవానికి సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నారు. దైవసాక్షి! నాకు తెలిసిన విషయాలు మీకు గనక తెలిస్తే మీరు తక్కువగా నవ్వుతారు. ఎక్కువగా ఏడుస్తారు. (అంతేకాదు) మీరు మీ భార్యల ద్వారా పొందే పడక సుఖాన్ని కూడా విడిచిపెడతారు. దేవుణ్ణి వేడుకుంటూ (కొండల, అడవుల) మార్గాల్లో బయలుదేరుతారు.

(దీనిని తిర్మిజీ ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు)

وَ «الصُّعُـدَاتُ» بضـم الصـاد والعين: الطُّرُقَاتُ، ومعنى «تَجْأَرُونَ»: تَسْتَغِيثُونَ.

'అత్తత్' (భూత క్రియాపదం) 'తయిత్తు' (వర్తమాన క్రియాపదం) దానినుంచే అతీత్ అనే పదం వస్తుంది. అంబారీ, చవుడోలు లాంటి వస్తువుల శబ్దం అని అర్థం. ఆకాశాన అత్యధిక సంఖ్యలో దూతలు దేవుణ్ణి ఆరాధిస్తూ ఉండటం చేత ఆకాశం కిక్కిరిసినట్లు శబ్దం వస్తోందని దీని భావం. 'సువుదాత్' అంటే దారులు, 'తజ్అరూన్' అంటే శరణును, సహాయాన్ని అర్థిస్తూ అని అర్థం.

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మానవులు దైవానికి భయపడుతూ జీవితం గడపాలని ఈ హదీసు నొక్కి వక్కాణించింది. ఒక విశ్వాసి దేవుని గొప్పదనాన్ని ఎంత ఎక్కువగా శ్లాఘిస్తే అంత ఎక్కువగా అతని హృదయంలో దైవభీతి, ధర్మపరాయణతా భావాలు పెంపొందుతాయి. మనిషి దేవుని కారుణ్యం పట్ల ఆశాభావంతో పాటు దైవశిక్ష పట్ల భయంతో జీవితం గడుపుతాడు. ఫలితంగా మంచిపనులు చేస్తూ చెడులకు దూరంగా మసలుకోగల్గుతాడు.
2. ఆకాశాన అత్యధిక సంఖ్యలో దైవదూతలు క్షణం తీరికలేకుండా ఎల్లప్పుడూ దైవం ముందు సాష్టాంగపడి దైవారాధన చేస్తూ ఉంటారు. దైవదూతలు దైవాజ్ఞల్ని ఉల్లంఘించటమనే ప్రసక్తే ఉండదు. అలాంటి దైవదూతలే అంతటి అకుంఠిత దీక్షతో దైవారాధన చేస్తున్నారంటే, ఇక అనునిత్యం దేవుని ఆదేశాలను అతిక్రమించే మానవులు దైవారాధన చేయటం ఎంత అవసరమో ఆలోచించండి! కనుక మనిషి అవిధేయతకు పాల్పడకుండా సత్కార్యాలు చేయటానికి దేవుని సహాయాన్ని అర్థిస్తూ, దుష్కార్యాల బారినుండి అయన శరణు వేడుకుంటూ ఉండటం చాలా అవసరం.

٤٠٨ - وعن أَبي بَرْزَةَ - بِرَاءٍ ثُم زَايٍ - نَضْلَةَ بنِ عُبَيْدٍ الأَسْلَمِيِّ رضي الله عنه، قال: قال رسولُ الله ﷺ: «لا تَزُولُ قَدَمَا عَبْدٍ حَتَّى يُسْأَلَ عَنْ عُمُرِهِ فِيمَ أَفْنَاهُ، وَعَنْ عِلْمِهِ فِيمَ فَعَلَ فِيهِ، وَعَنْ مَالِهِ مِنْ أَيْنَ اكْتَسَبَهُ، وَفِيمَ أَنْفَقَهُ، وَعَنْ جِسْمِهِ فِيمَ

408. హజ్రత్ అబూ బర్జా నజ్లా బిన్ ఉబైద్ అస్లమీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రళయదినాన ఈ ఐదు విషయాల గురించి దర్యాప్తు జరగనిదే దాసుడు దైవసన్నిధి నుంచి కదల్లేడు.

أبلاه رواه الترمذي وقال: حديث حسن صحيح.

1. అతను తన జీవితాయుష్షును ఏ పనుల్లో గడిపాడు? 2. తన జ్ఞానాన్ని దేనికోసం ఉపయోగించాడు? 3. ధనాన్ని ఏ విధంగా సంపాదించాడు? 4. సంపాదించిన ధనాన్ని ఏ పనుల కోసం ఖర్చు పెట్టాడు? 5. (దేవుడు ప్రసాదించిన) శరీరాన్ని ఏ పనుల్లో వినియోగించాడు?

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు)

(సునన్ తిర్మిజీలోని ప్రళయ వర్ణన ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. జీవితమనేది మనిషికి దేవుడు ప్రసాదించిన అమూల్య వరం. జీవితంలోని ప్రతి క్షణం ఎంతో విలువైనది. ప్రళయదినాన దేవుడు తాను అనుగ్రహించిన వరాల గురించి లెక్క తీసుకుంటాడు. కనుక మనిషి అమూల్యమైన తన జీవితాన్ని అవిధేయతా మార్గంలో వెచ్చించకూడదు.
2. మనిషి తాను నేర్చుకున్న విద్యకు అనుగుణంగా ఆచరించాడా లేదా అనే విషయం గురించి దేవుని దర్బారులో ప్రశ్నించటం జరుగుతుంది. విద్యార్థి అనేవాడు తాను ఆర్జిస్తున్న జ్ఞానం ద్వారా సృష్టికర్తను గ్రహించగలగాలి. విద్య ద్వారా అతనిలో మంచిని ప్రేమించి, చెడుని విడనాడే విచక్షణా జ్ఞానం పెంపొందాలి. తన విద్య సాటి మానవులకు ప్రయోజనం చేకూర్చాలి. వారిని సన్మార్గంపై నడిపించాలి. అలాంటి జ్ఞానమే ప్రయోజనకరమైన జ్ఞానంగా పరిగణించబడుతుంది. ఇంకా పరలోకంలోనూ అదే ముక్తికి సోపానంగా కూడా పరిణమిస్తుంది.
3. మనిషి ధర్మసమ్మతమైన మార్గాల ద్వారానే డబ్బు సంపాదించాలి. సంపాదించిన ధనాన్ని తిరిగి షరీఅత్ అనుమతించే పనుల్లోనే ఖర్చుపెట్టాలి. అక్రమంగా ఆర్జించటంగాని, దైవాజ్ఞల్ని ఉల్లంఘిస్తూ దుబారాగా డబ్బు ఖర్చుపెట్టడంగాని చేస్తే పరలోకంలో అలాంటి వ్యక్తి నేరస్తుడిగా పరిగణించబడతాడు. దేవుని సన్నిధిలో అతను తన పనులకు జవాబుదారీ వహించవలసి ఉంటుంది. అదేవిధంగా మనిషి శరీరం కూడా దేవుడు ప్రసాదించిందే! కాబట్టి దానిని చెడుపనుల నుండి కాపాడుకోవాలి. తమ శారీరక శక్తిని, సామర్థ్యాన్ని దేవుని ఆదేశాల్ని నిర్వర్తించటం కోసం ఉపయోగించాలి. అందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా దేవుడు ప్రళయదినాన నిలదీస్తాడన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

మొత్తానికి ఈ హదీసు మానవుడు దైవానికి భయపడుతూ, పరలోకంలో తన కర్మలకు లెక్క చూపవలసి ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా జీవితం గడపాలని ప్రబోధిస్తోంది.

٤٠٩ ـ وعن أبي هريرة رضي الله عنه، قال: قَرَأَ رسولُ اللهِ ﷺ: ﴿ يَوْمَئِذٍ تُحَدِّثُ أَخْبَارَهَا ۝ ﴾ ثم قال: «أَتَدْرُونَ مَا أَخْبَارُهَا؟» قالوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قال: «فَإِنَّ أَخْبَارَهَا أَنْ تَشْهَدَ عَلَى كُلِّ عَبْدٍ أَوْ أَمَةٍ بِمَا عَمِلَ عَلَى ظَهْرِهَا تَقُولُ: عَمِلْتَ كَذَا وَكَذَا فِي يَوْمِ كَذَا وَكَذَا» فَهٰذِهِ أَخْبَارُهَا» رواه التِّرْمِذي وقال: حديثٌ حسنٌ.

409. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : దైవప్రవక్త (స) ఈ సూక్తిని పఠించారు : "ఆ రోజున భూమి తన (పైన సంభవించిన) విశేషాలను వివరిస్తుంది." (జిల్‌జాల్ సూరా)

ఆ తరువాత ఆయన తన సహచరులను, "భూమి వివరించే విశేషాలేమిటో మీకు తెలుసా?" అని అడిగారు. అందుకు సహచరులు "దేవుడు, దైవ ప్రవక్తకే బాగా తెలుసు" అని విన్నవించుకున్నారు. అప్పుడాయన ఈ విధంగా తెలియజేశారు: దేవుని దాసదాసీలు (అంటే మానవులు) తన వీపుపై చేసిన పనుల గురించి భూమి (ఆ రోజున) సాక్ష్యం చెబుతుంది. నువ్వు ఫలానా రోజు, ఫలానా పని చేశావు కదూ! అని అంటుంది. భూమి విశేషాలను వివరించటమంటే ఇదే! (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ప్రళయ వర్ణన ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు ప్రళయదినాన భూమికి కూడా మాట్లాడే శక్తిని ప్రసాదిస్తాడు. అప్పుడు అది మానవులు చేసిన పనుల్ని పూసగ్రుచ్చినట్లు వివరిస్తుంది. ప్రతి మనిషికి అతను చేసిన పనుల్ని సమయం, స్థలంతో సహా గుర్తు చేస్తుంది. తను చేసిన మంచిపనులకు లేదా చెడు పనులకు ఆ స్థలమే సాక్షిగా నిలబడుతుంది. కనుక మానవుడికి దాన్ని తిరస్కరించే అవకాశమే లేకుండాపోతుంది. మనిషి ఎంత రహస్యంగా పాపం చేసివున్నా సరే అతను దేవుని లెక్కనుండి మాత్రం తప్పించుకోలేడు.

٤١٠ - وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه، قال: قال رسولُ الله ﷺ: «كَيْفَ أَنْعَمُ وَصَاحِبُ الْقَرْنِ قَدِ الْتَقَمَ الْقَرْنَ، وَاسْتَمَعَ الإِذْنَ مَتَى يُؤْمَرُ بِالنَّفْخِ فَيَنْفُخُ» فَكَأَنَّ ذٰلِكَ ثَقُلَ عَلَى أَصْحَابِ رسولِ الله ﷺ، فقال لَهُمْ: «قُولُوا: حَسْبُنَا الله ونِعْمَ الْوَكِيلُ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ. «الْقَرْنُ»: هُوَ الصُّورُ الَّذِي قال الله تعالى: ﴿وَنُفِخَ فِي ٱلصُّورِ﴾ كَذَا فَسَّرَهُ رسولُ الله ﷺ.

410. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) తన సహచరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు: ప్రళయ శంఖం పూరించేవాడు (దైవదూత) శంఖాన్ని నోటి దగ్గర పెట్టుకొని (పూరించటానికి సిద్ధంగా) ఉన్నాడు. శంఖం పూరించటానికి దేవుని అనుమతి ఎప్పుడు లభిస్తుందా అని చెవులు రిక్కించి మరీ ఎదురు చూస్తున్నాడు. మరి అలాంటప్పుడు నేను నవ్వుతూ, త్రుళ్ళుతూ ఎలా ఉండగలను?!" ఆ మాట వినగానే సహచరులు భయంతో వణికిపోయారు. అది గమనించి దైవప్రవక్త "(భయపడకండి) హస్బునల్లాహు వనీమల్ వకీల్ (మాకు దేవుడున్నాడు. ఆయన శ్రేష్ఠుడైన కార్యసాధకుడు) అని అనండి" అంటూ వారికి ధైర్యం చెప్పారు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు)

దివ్య ఖుర్ఆన్‌లో "ప్రళయదినాన శంఖం పూరించబడుతుందని" చెప్పబడిన శంఖమే ఈ హదీసులోని శంఖం కూడాను. శంఖం గురించి దైవప్రవక్త (స) కూడా ఇలాగే వివరించారు.

(సుననె తిర్మిజీలోని వ్యాఖ్యానాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (స) మరియు ఆయన సహచరుల వల్ల సాధారణంగా తప్పులు జరిగేవి కావు. ఆ మహానుభావులు పాపాలకు పాల్పడకుండా ఉండటానికి శాయశక్తులా

ప్రయత్నించేవారు. మానవ సహజమైన దౌర్బల్యం వల్ల ఏదైనా తప్పు జరిగిపోతే వెంటనే పాపభీతితో నిలువెల్లా కంపించిపోయేవారు. అంతేకాదు, తమవల్ల జరిగిన వెనుకటి పాపాలన్నిటినీ మన్నించేశానని దేవుడు ప్రకటించినప్పటికీ, తమ ముందు ఎప్పుడైనా పరలోక ప్రస్తావన వస్తే, భయంతో వణికిపోయేవారు. కాని నేడు మనం పీకల దాకా పాపాల్లో కూరుకుపోయి ఉన్నాం. రేయింబవళ్ళలో ఎన్నో దైవాజ్ఞల్ని, దైవవిధులను నిర్లక్ష్యం చేస్తుంటాం. అయినా గాని మన హృదయాలలో దైవభీతి, పరలోక చింతన మచ్చుకైనా కానరాదు. మనలో రోజురోజుకీ పాపభీతి నశించిపోతోంది. మనం దీని గురించి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

٤١١ ـ وعن أبي هريرة رضي الله عنه، قال: قال رسولُ الله ﷺ: «مَنْ خَافَ أَدْلَجَ، وَمَنْ أَدْلَجَ بَلَغَ المَنْزِلَ. أَلا إِنَّ سِلْعَةَ اللهِ غَالِيَةٌ، أَلا إِنَّ سِلْعَةَ اللهِ الجَنَّةُ» رواه الترْمذي وقال: حديثٌ حسنٌ.

وَ «أَدْلَجَ» بإسْكان الدَّال، ومعناه: سَارَ مِنْ أَوَّلِ اللَّيْلِ، وَالمُرَادُ: التَّشْمِيرُ في الطَّاعَة. والله أعلم.

411. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: భయపడినవాడు తెల్లవారక ముందే బయలుదేరుతాడు. తెల్లవారక ముందే బయలుదేరినవాడు గమ్యానికి చేరుకుంటాడు. జాగ్రత్తగా వినండి! అల్లాహ్ బేరం ఎంతో విలువైనది. ఇంకా జాగ్రత్తగా వినండి! అల్లాహ్ బేరమంటే స్వర్గమే సుమా!

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు)

'అద్‌లజ' అంటే వేకువ జామున బయలుదేరటం. దైవాజ్ఞల్ని శిరసావహించటంలో త్వరపడటమని ఇక్కడ దాని భావం.

(సునన్ తిర్మిజీలోని ప్రళయ వర్ణన ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (స) పరలోక చింతనతో జీవితం గడిపే ఒక విశ్వాసిని, శత్రువు దాడి నుండి కాపాడుకోవటానికి తెల్లవారకముందే బయలుదేరే బాటసారితో పోల్చారని ఇమామ్ తీబి (రహ్మలై) అభిప్రాయపడ్డారు. షైతాన్ విశ్వాసిని భ్రష్టుపట్టించటానికి అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటాడు. మరోవైపు మనిషి మనసులోని చాంచల్యం, అతని మనోవాంఛలు కూడా షైతాన్‌కు దోహదం చేస్తాయి. మనిషి గనక ఈ పరలోక ప్రయాణంలో కడు జాగరూకతతో

వ్యవహరిస్తూ, తన ఆచరణల్లో చిత్తశుద్ధిని కాపాడుకుంటే అతను షైతాన్ వలలో చిక్కుకోకుండా నిక్షేపంగా గమ్యానికి చేరుకుంటాడు.

ఈ పరలోక ప్రయాణం ఏమంత సులభమైన పని కాదు. ఈ మార్గంలో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకోవలసి ఉంటుంది. దేవుడు విశ్వాసులకు ప్రసాదించే స్వర్గం ఓ అమూల్య వరం. మనిషి తన ధనప్రాణాలను దైవం కోసం త్యాగం చేయనంతవరకు ఆ అమూల్య వరాన్ని పొందలేడు.

"విశ్వాసుల నుండి అల్లాహ్ వారి ప్రాణాలనూ, వారి సంపదలను స్వర్గానికి బదులుగా కొన్నాడు." (అత్ తౌబా : 111వ సూక్తి)

٤١٢ ـ وعن عائشةَ رضي الله عنها، قالت: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «يُحْشَرُ النَّاسُ يَوْمَ القِيَامَةِ حُفَاةً عُرَاةً غُرْلًا» قُلْتُ: يا رسولَ الله! الرِّجَالُ وَالنِّسَاءُ جَمِيعاً يَنْظُرُ بَعْضُهُمْ إلى بَعضٍ!؟ قال: «يَا عَائِشَةُ! الأمرُ أَشَدُّ مِنْ أَنْ يُهِمَّهُمْ ذلكَ». وفي روايةٍ: «الأمرُ أَهَمُّ مِنْ أَنْ يَنْظُرَ بَعْضُهُمْ إلى بَعْضٍ» متفقٌ عليه. «غُرْلًا» بضَمِّ الغَيْنِ المُعْجَمَةِ، أَي: غَيْرَ مَخْتُونِينَ.

412. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) "ప్రళయదినాన మానవులు (హష్ర్ ప్రదేశంలో) బోసి పాదాలతో, నగ్న శరీరాలతో, వడుగులు చేయ బడనివారుగా సమీకరించబడతారు" అని చెప్పారు. అది విని నేను ఆశ్చర్యపోతూ "దైవ ప్రవక్తా! ఆ స్థితిలో స్త్రీ పురుషులు ఒకర్నొకరు చూసుకుంటారా?" అని అడిగాను. దానికాయన "ఆయిషా! ఆ స్థితి మహా ఆందోళనకరంగా ఉంటుంది. కనుక ఆ సమయంలో వారికి ఒకర్నొకరు చూసుకోవాలనే ఆలోచనే ఉండదు" అని అన్నారు. వేరొక ఉల్లేఖనం ప్రకారం "ఆ పరిస్థితి ఒకర్నొకరు చూసుకోలేనంత తీవ్రంగా ఉంటుంది" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

'గుర్లన్' అంటే వడుగులు చేయబడని వారుగా అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వర్గ సుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయదినాన హష్ర్ స్థలంలో మానవులు భయాందోళనకరమైన పరిస్థితుల్ని ఎదుర్కోవలసి ఉంటుందని ఈ హదీసు హెచ్చరిస్తోంది. కనుక విశ్వాసులు పరలోకంలో దైవం ముందు తాము చేసివచ్చిన పనులకు జవాబుదారీ వహించవలసి ఉంటుందని గ్రహించాలి. దైవసన్నిధిలో హాజరుకాకముందే తమ ఆచరణలకు జవాబు చెప్పుకోవటానికి అన్నివిధాలా సిద్ధంగా ఉండాలి. ఒక్క క్షణమైనా పరలోకం పట్ల ఏమరుపాటు తగదు. ఆ రోజు ఎదురయ్యే పరాభవం, అవమానాల నుండి కాపాడుకోవటానికి ఇహలోకంలో భక్తీ విశ్వాసాలతో కూడిన జీవితం గడపాలి. దీనికి భిన్నంగా దైవం పట్ల, పరలోకం పట్ల ఏమాత్రం భయం లేకుండా, నిర్లజ్జగా బ్రతికేవారు ఎలాంటి ఘాతుకాలకయినా ఒడిగడతారు. దేవుడు విధించిన హద్దుల్ని చాలా సులువుగా అతిక్రమిస్తారు. అయితే అలాంటి వారు తమ కోసం దైవశిక్ష ఎల్లప్పుడూ మాటేసి ఉంటుందని గ్రహించాలి.

51వ అధ్యాయం

٥١ ـ بَابُ الرَّجَاءِ

దైవ కారుణ్యం పట్ల ఆశాభావం

قال الله تعالى: ﴿ قُلْ يَٰعِبَادِيَ ٱلَّذِينَ أَسْرَفُوا۟ عَلَىٰٓ أَنفُسِهِمْ لَا تَقْنَطُوا۟ مِن رَّحْمَةِ ٱللَّهِ إِنَّ ٱللَّهَ يَغْفِرُ ٱلذُّنُوبَ جَمِيعًا إِنَّهُۥ هُوَ ٱلْغَفُورُ ٱلرَّحِيمُ ﴾ [الزمر: ٥٣] وقال تعالى: ﴿ وَهَلْ نُجَٰزِىٓ إِلَّا ٱلْكَفُورَ ﴾ [سبأ: ١٧] وقال تعالى: ﴿ إِنَّا قَدْ أُوحِىَ إِلَيْنَآ أَنَّ ٱلْعَذَابَ عَلَىٰ مَن كَذَّبَ وَتَوَلَّىٰ ﴾ [طه: ٤٨] وقال تعالى: ﴿ وَرَحْمَتِى وَسِعَتْ كُلَّ شَىْءٍ ﴾ [الأعراف: ١٥٦].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

(ప్రవక్తా) దేవుడు ఇలా అంటున్నాడని చెప్పు :

తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న ఓ నా దాసులారా! అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ పాపాలన్నింటినీ క్షమిస్తాడు. నిశ్చయంగా ఆయన క్షమించే వాడు, కరుణించే వాడూను.

(అజ్ జుమర్ : 53)

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

"కృతఘ్నుడైన మానవునికి తప్ప ఇటువంటి (చెడు) ప్రతిఫలాన్ని మేము మరెవ్వరికీ ఇవ్వము." (సబా : 17)

మరోచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు :

"తిరస్కరించి విముఖుడయ్యే వానికి శిక్ష ఉంది' అని మాకు వహీ ద్వారా తెలుపబడింది" అంటూ మూసా మరియు హారూన్ (అలైహిమున్సలాం) ఫిరౌన్‌కు తెలియజేశారు. (తాహా : 48)

వేరొకచోట ఆయన ఇలా అన్నాడు :

నా కారుణ్యం ప్రతి వస్తువుని ఆవరించి ఉంది. (అంటే ఇహలోకంలో నేను అందరినీ కరుణిస్తాను. పరలోకంలో మాత్రం ఈ కారుణ్యం నా పట్ల భయభక్తులు గలవారికే ప్రత్యేకం).

(అరాఫ్ : 156)

వివరణ

పైన పేర్కొనబడిన దివ్యఖుర్‌ఆన్ సూక్తుల్లో ఒక వైపు ప్రజల్ని పరలోక శిక్ష గురించి భయపెట్టడంతోపాటు మరో వైపు దైవ కారుణ్యం పట్ల వారికి ఆశాభావమూ కలిగించటం

జరిగింది. జీవితమంతా పాపాలపై పాపాలకు ఒడిగడుతూ చివరికి అవిశ్వాస స్థితిలోనే తనువు చాలించే దురదృష్టవంతులకు పరలోకంలో నరకయాతన ఎటూ తప్పదు. కాని గతంలో ఎన్ని పాపాలు చేసినప్పటికీ కనీసం జీవితపు చివరి దశలోనయినా తమ పాపాలపై పశ్చాత్తాప భావంతో కృంగిపోతూ దైవాన్ని విశ్వసించి, ఇకపైనయినా సదాచరణ చేయటానికి పూనుకుంటే, అలాంటి వారిని దేవుడు క్షమించకపోడు. జీవితమంతా పాపాల్లోనే గడిచిపోయింది కదా! చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు విశ్వసించినా ప్రయోజనం ఏముంటుంది? అని అనుకోవటం ఎంతమాత్రం సరికాదు. దైవకారుణ్యం పట్ల ఏ దశలోనయినా నిరాశా నిస్పృహలకు లోను కారాదు. దేవుడు అనంత కరుణామయుడు. అమితంగా మన్నించేవాడు. తన దాసులు జీవితపు అంతిమ దశలోనయినా చిత్తశుద్ధితో పశ్చాత్తాపపడితే ఆయన వారి పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. వారు నిష్కల్మష హృదయంతో విశ్వసించి, సత్కార్యాలు చేయటానికి ఉపక్రమిస్తే, వారి పాపాలు సముద్రంలోని నురుగుకు సమానంగా ఉన్నాసరే వాటినన్నిటినీ క్షమించేస్తాడు.

ఒక్కోసారి మనిషి గత జీవితానికి స్వస్తి పలికి, ఇకపైనయినా పరిశుద్ధమయిన జీవితం గడపాలనుకుంటాడు. కాని అదే సమయంలో సైతాన్ అతనిలో రకరకాల దుష్ట ఆలోచనలు రేకెత్తిస్తుంటాడు. "నీ పాపాలు హద్దు దాటిపోయాయి. ఇన్ని పాపాలకు దేవుని సన్నిధిలో కూడా క్షమాభిక్ష లభించదు. అలాంటప్పుడు నువ్వు విశ్వసించినా, పశ్చాత్తాపపడినా లాభమేంటి?" అని రకరకాల ఆలోచనలు మనిషికి అడ్డు తగులుతూ ఉంటాయి. వాస్తవానికి ఇవన్నీ సైతాన్ దుష్టప్రేరేపణలు తప్ప మరేమీ కావు. ఎంతపెద్ద పాపాత్ముడయినా సరే అతను దైవసన్నిధికి వస్తే దైవకారుణ్యం అతన్ని తన ఒడిలోకి తీసుకుంటుంది. దేవుడు పశ్చాత్తాపపడే దాసుని పాపాలను క్షమించటానికి సదా సిద్ధంగా ఉంటాడు. అయితే దేవుడు క్షమిస్తాడంటే అర్థం దాసుడు ఒక వైపు పశ్చాత్తాపం చెందుతూనే మరోవైపు మాటిమాటికీ దేవుని హద్దుల్ని అతిక్రమిస్తూ పోవచ్చని ఎంతమాత్రం కాదు. క్షమించేవాడు, కరుణించేవాడు దేవుడున్నాడులే అన్న దురుద్దేశ్యంతో పాపం చేస్తే అది మరీ ఘోరమైన పాపంగా పరిగణించబడుతుంది. దేవుడు అలాంటి పాపాత్ములకు మరింత తీవ్రమైన శిక్ష విధిస్తాడు.

దైవ కారుణ్యం పట్ల ఆశాభావం ఉండాలన్న మాట వాస్తవమే. దాని పట్ల నిరాశానిస్పృహలకు లోనుకావటం దైవతిరస్కారంతో సమానమే. అందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అయితే ఆ ఆశాభావం కూడా సకారాత్మకంగా ఉండాలి. ఎవడైనా ముళ్ళచెట్లు నాటి వాటికి తియ్యటి పళ్లు కాస్తాయని ఎదురుచూస్తూ కూర్చుంటే..... అది ఆశాభావం కాదు, మూర్ఖత్వం అనిపించుకుంటుంది. ఒక వ్యక్తి చదువుకోకుండా, ఏమాత్రం కష్టపడకుండా తను డాక్టర్‌ని, ఇంజనీర్‌ని కావాలని అనుకుంటే అది సాధ్యమేనా? అలాగే దాసుడు ఒకవైపు తలబిరుసుతనంతో వ్యవహరిస్తూ మరోవైపు నన్ను నీ కారుణ్య కడలిలో ముంచెత్తమని దైవాన్ని కోరుకుంటూ కూర్చుంటే అది దాసుని అవివేకం కాకపోతే మరేమిటి? దైవకారుణ్యానికి సంబంధించిన ఈ భావన చాలా సున్నితమైనది. దీన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోతే ఆచరణల్లో అపసవ్యత చోటు చేసుకుంటుంది.

٤١٣ ـ وعن عُبَادةَ بنِ الصامتِ رضي الله عنه، قال: قال رسولُ الله ﷺ: «مَنْ شَهِدَ أَنْ لا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُهُ، وَأَنَّ عِيسَى عَبْدُ اللهِ وَرَسُولُهُ، وَكَلِمَتُهُ أَلْقاها إِلى مَرْيَمَ وَرُوحٌ مِنْهُ، والجَنَّةَ حَقٌّ وَالنَّارَ حَقٌّ، أَدْخَلَهُ اللهُ الجَنَّةَ عَلى ما كانَ مِنَ العَمَلِ» متفقٌ عليه.

413. హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ఆయన ఒక్కడేననీ, ఆయనకు ఇతర భాగస్వాములెవరూ లేరనీ, ముహమ్మద్ (స) ఆయన దాసుడు మరియు ప్రవక్త అనీ, అలాగే ఈసా కూడా దేవుని దాసుడు, ఆయన ప్రవక్త మాత్రమే అనీ, కాకపోతే ఆయన (తన తల్లి) మర్యమ్ వైపుకు చేరవేయ బడిన దైవాజ్ఞ అనీ, దేవుని తరపునుంచి వచ్చి (మర్యమ్ గర్భంలో శిశువు రూపు దాల్చి)న ఒక ఆత్మ మాత్రమేననీ, స్వర్గ నరకాల ఉనికి యదార్థమనీ ధృవీకరించిన వ్యక్తిని దేవుడు స్వర్గంలో ప్రవేశింప జేస్తాడు - అతని ఆచరణ ఎలాగున్నా సరే. *(బుఖారీ - ముస్లిం)*

وفي روايةٍ لمسلم: «مَنْ شَهِدَ أَنْ لا إِلٰهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّداً رَسُولُ اللهِ، حَرَّمَ اللهُ عَلَيْهِ النَّارَ».

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడనీ, ముహమ్మద్ (స) దైవప్రవక్త అని ధృవీకరించిన వ్యక్తి కోసం దేవుడు నరకాన్ని నిషిద్ధం చేస్తాడని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా దైవప్రవక్తలు కూడా మానవమాత్రులేనన్న విషయం బోధపడుతోంది. దైవప్రవక్తలు భగదవతారాలన్న భావనను ఈ హదీసు త్రోసిపుచ్చుతోంది. క్రైస్తవులు యేసుక్రీస్తును దేవుని కుమారుడన్నారు. యూదులు ఉజైర్‌ను దేవుని కుమారుడన్నారు. సహవాస దోషం వల్ల ఈ వ్యాధి ముస్లింలకు కూడా అంటుకుంది. ముస్లింలలోని ఒక వర్గం మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) సాక్షాత్తు దేవుని వెలుగు అని అనటం మొదలుపెట్టారు. ఆయన్ని ఓ

మానవాతీత శక్తిగా తలపోస్తున్నారు. ఇవన్నీ పెడ భావాలు తప్ప మరేమీ కావు. వెలుగు (నూర్) అనేది దేవుని గుణం. దేవుని పేర్లలోగాని, ఆయన గుణగణాల్లో గాని వేరొకరిని సాటి కల్పిస్తే 'షిర్క్' (బహుదైవారాధన) చేసినట్లవుతుంది. దైవప్రవక్తలు మానవమాత్రులని సాక్ష్యం చెప్పటం కూడా విశ్వాసం (ఈమాన్)లో అంతర్భాగమే. దాన్ని నిరాకరిస్తే మొత్తం ఏకేశ్వరోపాసన సిద్ధాంతాన్ని నిరాకరించినట్లవుతుంది.

హజ్రత్ ఈసా - అలైహి - దేవుని వచనం (కలిమతుల్లాహ్), దేవుని ఆజ్ఞ. అంటే ఆయన పుట్టుక సృష్టి నిబంధనలకు భిన్నంగా దైవాజ్ఞ మేరకు జరిగిందని అర్థం. 'రూహుల్లాహ్' (దైవాత్మ) అనేది దేవుని తరపునుండి ఆయనకు నొసగబడిన గౌరవాత్మకమైన బిరుదు. అంతేగాని దైవాత్మ అంటే నిజంగానే దేవుని ఆత్మ అని అర్థం ఎంతమాత్రం కాదు. దివ్య ఖుర్‌ఆన్‌లో సమూద్ జాతి వైపు పంపబడిన ఒంటెను 'నాఖతుల్లాహ్' (దేవుని ఒంటె) అని పిలవటం జరిగింది. అలాగే పవిత్ర కాబాగృహాన్ని 'బైతుల్లాహ్' (దేవుని గృహం) అని వ్యవహరిస్తుంటాం. అంతమాత్రాన అది దేవుడు నివసించే ఇల్లని అర్థం చేసుకుంటామా? దేవుడు సప్తాకాశాలపై మహోన్నత అధికార పీఠంపై అధిష్ఠించి ఉన్నాడన్న సంగతి అందరికీ తెలిసిందే కదా!

ఇకపోతే పై హదీసు ద్వారా బోధపడే మరో ముఖ్య విషయం ఏమిటంటే, ఘోరపాపానికి (కబీరా గునాహ్‌కు) ఒడిగట్టినంతమాత్రాన మనిషి విశ్వాస పరిధుల్ని అతిక్రమించినట్లు కాదు. మానవ సహజమైన దౌర్బల్యం వల్ల ఒక విశ్వాసి ఘోరపాపానికి ఒడిగట్టినప్పటికీ అతను విశ్వాసిగానే ఉంటాడు. అతణ్ణి స్వర్గప్రవేశానికి అర్హుడిగానే పరిగణించటం జరుగుతుంది. అయితే అతని స్వర్గప్రవేశం మాత్రం దేవుని యిష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. ఆయన తలచుకుంటే మొదట్లోనే అతని పాపాలన్నీ క్షమించేసి అతనికి స్వర్గప్రవేశాన్ని కల్పించవచ్చు. లేదా కొంతకాలం పాటు నరకంలో అతని పాపాలకు శిక్ష విధించి తరువాత స్వర్గానికి పంపవచ్చు. కాని విశ్వాసికి శాశ్వత నరకశిక్ష మాత్రం ఉండదు. పాపాలకు శిక్ష అనుభవించిన తరువాత అతనికి స్వర్గంలో ప్రవేశించే వీలు ఉంటుంది.

٤١٤ ـ وعن أبي ذرٍّ رضي الله عنه، قال: قال النَّبِيُّ ﷺ: «يقولُ اللهُ عزَّ وَجَلَّ: مَنْ جَاءَ بِالحَسَنَةِ، فَلَهُ عَشْرُ أَمْثَالِهَا أَوْ أَزِيدُ، وَمَنْ جَاءَ بِالسَّيِّئَةِ، فَجَزَاءُ سَيِّئَةٍ مِثْلُهَا أَوْ أَغْفِرُ. وَمَنْ تَقَرَّبَ مِنِّي شِبْراً، تَقَرَّبْتُ مِنْهُ ذِرَاعاً، وَمَنْ تَقَرَّبَ مِنِّي ذِرَاعاً، تَقَرَّبْتُ مِنْهُ بَاعاً، وَمَنْ أَتَانِي يَمْشِي، أَتَيْتُهُ هَرْوَلَةً، وَمَنْ لَقِيَنِي بِقُرَابِ الأَرْضِ خَطِيئَةً

414. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) దేవుడు ఇలా అంటున్నాడని తెలియజేశారు :

ఒక సత్కార్యం చేసిన వ్యక్తికి నేను పది లేదా అంతకన్నా ఎక్కువ రెట్ల పుణ్యాన్ని ప్రసాదిస్తాను. కాని ఒక దుష్కార్యం చేసిన వ్యక్తికి, దానికి సమానమైన ప్రతిఫల మయినా ఇస్తాను లేదా దాన్ని కూడా క్షమించేస్తాను. ఎవరైనా నా వైపు జానెడు దూరం జరిగితే, నేనతని వైపు మూరెడు

దూరం జరుగుతాను. ఎవరైనా నా వైపు మూరెడు దూరం జరిగితే నేన తనివైపు బారెడు దూరం జరుగుతాను. ఎవరైనా నా వైపు నడిచివస్తే, నేనతని వైపుకు పరుగెత్తుకొస్తాను. నా దగ్గరికి ఎవరైనా ఒక్క బహుదైవారాధనా పాపం మినహా భూమండలం నిండా పాపాలు తీసుకొని వస్తే నేనతని దగ్గరికి దానికి సమానంగా మన్నింపును తీసుకొని వస్తాను. (ముస్లిం)

لا يُشْرِكُ بِي شَيْئاً، لَقِيتُهُ بِمِثْلِهَا مَغْفِرَةً». رواه مسلم.

معنى الحديث: «مَنْ تَقَرَّبَ إِلَيَّ بِطاعَتِي «تَقَرَّبْتُ» إِلَيْهِ بِرَحْمَتِي، وَإِنْ زَادَ زِدْتُ، «فَإِنْ أَتَانِي يَمْشِي» وَأَسْرَعَ فِي طاعَتِي «أَتَيْتُهُ هَرْوَلَةً» أَيْ: صَبَبْتُ عَلَيْهِ الرَّحْمَةَ، وَسَبَقْتُهُ بِها، وَلَمْ أُخَوِّجْهُ إِلى الْمَشْيِ الْكَثِيرِ فِي الْوُصُولِ إِلى الْمَقْصُودِ،

ఈ హదీసు భావం ఏమిటంటే, ఎవరైనా నాకు విధేయత చూపి నా సామీప్యాన్ని పొందాలనుకుంటే నేను నా కారుణ్యాన్ని వెంటబెట్టుకొని అతని దగ్గరికొస్తాను. నాకు విధేయత చూపే విషయంలో అతను చురుకుదనాన్ని కనబరిస్తే నేనతని దగ్గరికి పరుగెత్తుకొస్తాను. అంటే అతని వైపు నా కారుణ్య కడలి కదలి వస్తుంది. ఈ విషయంలో నేను అతని కంటే ముందుంటాను. అతనికి నా దగ్గరికి వచ్చే ఇబ్బంది లేకుండా నేనే అతని దగ్గరికి వస్తాను. 'ఖురాబుల్ అర్ద్'. దీనిని కొంతమంది ఖిరాబుల్ అర్ద్ అని కూడా ఉచ్చరించారు. కాని ఖురాబుల్ అర్ద్ అనటమే సరైనది. 'దాదాపు భూ మండలం నిండా' అని ఈ పదానికి అర్థం.

وَ«قُرَابُ الأَرْضِ» بضمِّ القافِ ويُقال: بكسرِها، والضمّ أصح، وأشهر، ومعناه: ما يُقارِبُ مِلأَها، واللهُ أعلم.

(సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు తన ప్రియదాసులకు అపారంగా అనుగ్రహిస్తాడని చెప్పటానికి ఈ హదీసు ప్రబల తార్కాణం. విశ్వాసులు చేసే ఒక్కొక్క సత్కార్యానికి లెక్కలేనంత పుణ్యఫలాన్ని

అనుగ్రహిస్తాడు దేవుడు. కనుక మానవులు దేవుని కారుణ్యం పట్ల, ఆయన క్షమాభిక్ష పట్ల ఎన్నటికీ నిరాశా నిస్పృహలకు లోనుకారాదు.

٤١٥ ـ وعن جابر رضيَ الله عنه، قالَ: جاءَ أَعْرابيٌّ إلى النَّبيِّ ﷺ، فقال: يا رَسُولَ الله! ما المُوجِبَتَانِ؟ فَقالَ: «مَنْ مَاتَ لا يُشْرِكُ بِالله شَيْئاً دَخَلَ الجَنَّةَ، وَمَنْ مَاتَ يُشْرِكُ بِهِ شَيْئاً، دَخَلَ النَّارَ» رواهُ مُسلم.

415. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చి "దైవప్రవక్తా! (స్వర్గాన్ని గాని, నరకాన్ని గాని) అనివార్యం చేసే రెండు స్థితులేవి?" అని అడిగాడు. దానికి సమాధానమిస్తూ ఆయన "మనిషి బహుదైవారాధనకు ఒడిగట్టని స్థితిలో మరణిస్తే స్వర్గంలోకి ప్రవేశిస్తాడు, అదే బహుదైవారాధన చేస్తూ మరణిస్తే నరకాగ్నికి ఆహుతి అవుతాడు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٤١٦ ـ وَعَن أَنَسٍ رضي الله عنه، أَنَّ النَّبيَّ ﷺ، وَمُعَاذٌ رَدِيفُهُ عَلَى الرَّحْلِ قالَ: «يا مُعاذُ»، قال: لَبَّيْكَ يا رَسُولَ الله! وَسَعْدَيْكَ، قَالَ: «يا مُعَاذُ»، قالَ: لَبَّيْكَ يَا رَسُولَ الله! وَسَعْدَيْكَ، قَالَ: «يَا مُعَاذُ»، قَالَ: لَبَّيْكَ يَا رَسُولَ الله! وَسَعْدَيْكَ، ثَلاثاً، قالَ: «ما مِنْ عَبْدٍ يَشْهَدُ أَنْ لا إِلَـهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّداً عَبْدُهُ

416. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి ముఆజ్ (రజి) దైవప్రవక్త వెనుక ఆయన వాహనం మీద ప్రయాణిస్తుండగా ఆయన "ముఆజ్!" అని పిలిచారు. "చిత్తం, సెలవీయండి దైవప్రవక్తా!" అని అన్నారు ముఆజ్ (రజి). ఆయన మళ్ళీ "ముఆజ్!" అని పిలిచారు. అందుకాయన "చిత్తం, సెలవీయండి దైవప్రవక్తా! తమరి సేవకోసం సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. దైవప్రవక్త (స) "ముఆజ్!" అని మళ్ళీ పిలిచారు. అప్పుడు కూడా "చిత్తం, దైవప్రవక్తా! సెలవీయండి. మీ సేవకోసం సిద్ధంగా ఉన్నాను" అని విన్నవించుకున్నారు. ఇలా మూడుసార్లు జరిగింది.

وَرَسُولُهُ صِدْقاً مِنْ قَلْبِهِ إِلَّا حَرَّمَهُ اللهُ عَلى النَّارِ»، قالَ: يَا رَسُولَ اللهِ! أَفَلا أُخْبِرُ بِها النَّاسَ فَيَسْتَبْشِرُوا؟ قال: «إِذاً يَتَّكِلُوا» فَأَخْبَرَ بِها مُعَاذٌ عِنْدَ مَوْتِهِ تَأَثُّماً. متفقٌ عليه. وقوله: «تَأَثُّماً» أي: خَوْفاً مِنَ الإِثْمِ في كَتْمِ هذا العِلْمِ.

ఆ తరువాత ఆయన "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ దేవుని దాసుడు, ఆయన ప్రవక్త అని హృదయపూర్వకంగా సాక్ష్యం చెప్పేవాడికి దేవుడు నరకాగ్నిని నిషిద్ధం చేస్తాడు" అని చెప్పారు. ఆ మాట వినగానే హజ్రత్ ముఆజ్ (రజి) "దైవప్రవక్తా! ఈ విషయం ప్రజలకు తెలియజేయనా, వారూ విని సంతోషిస్తారు?" అని అడిగారు. దానికి సమాధానంగా ఆయన "(వద్దు) ఈ విషయం వారికి చెబితే (వారు ఆచరణలు మానుకొని) దీన్నే నమ్ముకొని కూర్చుంటారు" అని అన్నారు. అందుకని హజ్రత్ ముఆజ్ (రజి) (చాలారోజుల వరకు ఈ విషయాన్ని రహస్యంగానే ఉంచారు. అయితే ఈ హదీసుని అసలు వెల్లడించకపోతే జ్ఞానాన్ని దాచిపెట్టుకున్న కారణంగా) తాను పాపినయిపోతానేమో నన్న భయంతో మరణించే ముందు ఈ విషయం ప్రజలకు తెలియజేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులోని బాహ్యార్థం ప్రకారం దేవుడు ఒక్కడేననీ, ముహమ్మద్ (స) దైవప్రవక్త అని సాక్ష్యమిచ్చే వ్యక్తికి నరకం నిషిద్ధం చేయబడుతుందని తెలుస్తోంది. ఇంతకు ముందు మనం విశ్వాసుల్లో ఎవరయినా తప్పు చేస్తే దేవుడు వారిని కొంతకాలం పాటు నరకంలో ఉంచే అవకాశముందని చెప్పుకున్నాం. ఈ రెండు విషయాల్లో పరస్పర వైరుధ్యమున్నట్లు కనపడవచ్చు. వాస్తవం ఏమిటంటే, ఈ హదీసులో 'సాక్ష్య'మంటే ఒట్టి నోటిమాటలనే కాదు; దానితోపాటు దైవాజ్ఞల్ని, దేవుని విధుల్ని కూడా తప్పకుండా పాటించాలి. భక్తి విశ్వాసాలకు అనుగుణంగా జీవితం గడపాలి. సదరు హదీసులోని 'హృదయ పూర్వకంగా' అనే పదం ఈ విషయాన్నే సూచిస్తోందని ఇమామ్ తీబీ (రహ్మతై) అభిప్రాయపడ్డారు.

కొందరు గతంలో తమవల్ల జరిగిన బహుదైవారాధనకు, దైవ తిరస్కారానికి పశ్చాత్తాప పడుతూ క్రొత్తగా ఇస్లాం స్వీకరిస్తారు. దేవుడు ఒక్కడేననీ, ముహమ్మద్ (స) దైవప్రవక్త అని హృదయపూర్వకంగా విశ్వసించినప్పటికీ సదాచరణ చేసే భాగ్యం లేకుండా మరణిస్తారు. పై హదీసులో సాక్ష్యం చెప్పేవారంటే ఇలాంటి వారేనని మరికొంతమంది పండితులు అభిప్రాయ పడుతున్నారు. ఇంకా కొంతమంది ఈ హదీసును విశ్వాసులకు శాశ్వత నరకయాతన ఉండదన్న అర్థంలో తీసుకున్నారు. ఎందుకంటే దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించినవారు కూడా ఒకవేళ తప్పు చేసి వుంటే దైవాజ్ఞ మేరకు కొంతకాలంపాటు నరకంలో శిక్ష అనుభవించవలసి ఉంటుంది. ఆ తరువాత దేవుడు వారికి నరకం నుండి విముక్తి కల్పిస్తాడు.

ఈ హదీసు ద్వారా బోధపడే ఇంకో విషయం ఏమిటంటే, ప్రజలు సరిగ్గా అర్థం చేసుకోలేని ధర్మ విషయాలను వారికి బోధించకూడదు. ఎందుకంటే తమ అవగాహనా లోపం వల్ల వారు వాటిని అర్థం చేసుకోవటంలో పొరబడి పెడదోవపట్టే ప్రమాదముంది.

٤١٧ ـ وعَنْ أبي هريرةَ ـ أَوْ أبي سَعِيدٍ الخُدْرِيِّ، رضي الله عنهما، شَكَّ الـرَّاوِي، وَلَا يَضُـرُّ الشَّـكُّ فـي عَيـنِ الصَّحابِيِّ؛ لأنهُم كُلَّهُمْ عُدُولٌ ـ قال: لَمَّا كانَ غَزْوَةُ تَبُوكَ، أصابَ الناسَ مَجَاعَةٌ، فَقالُوا: يا رَسُولَ الله! لَوْ أَذِنْتَ لنَا فَنَحَرْنَا نَـوَاضِحَنـا، فَـأَكَلْنـا وادَّهَنَّـا؟ فَقَـالَ رَسُـولُ اللهِ ﷺ: «افْعَلُـوا»، فَجَـاءَ عُمَـرُ رَضِيَ اللهُ عَنْهُ، فقالَ: يا رَسُولَ اللهِ! إنْ فَعَلْتَ قَلَّ الظهْرُ، وَلٰكِنِ ادْعُهُمْ بِفَضْلِ أَزْوَادِهِمْ، ثُمَّ ادْعُ اللهَ لَهُمْ عَلَيْهَا بِالبَرَكَةِ لَعَلَّ اللهَ أَنْ يَجْعَلَ فِي ذٰلِكَ البَرَكَةَ. فَقَالَ

417. హజ్రత్ అబూ హురైరా (రజి) లేదా అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : (ఇక్కడ హదీసు ఉల్లేఖకునికి సందేహం కలిగింది. అయితే ప్రవక్త సహచరుల విషయంలో సందేహమున్నా నష్టం ఏమీ ఉండదు. ప్రవక్త సహచరులందరూ విశ్వసనీయులే).

"తబూక్ దండయాత్ర జరిగినప్పుడు ప్రజల అన్నవసతులకు కరువు వచ్చింది. వారు దైవప్రవక్త (స) దగ్గరికి వెళ్ళి, "దైవ ప్రవక్తా! మీరు అనుమతి ఇస్తే మా ఒంటెల్ని కోసుకొని తింటాం. వాటి క్రొవ్వుని కూడా ఉపయోగించు కుంటాం" అని విన్నవించుకున్నారు. దానికి ఆయన సరే అలాగే కానీయండి అన్నారు. అంతలో హజ్రత్ ఉమర్ (రజి) అక్కడికి వచ్చారు. (ఆ మాట విని) ఆయన "దైవప్రవక్తా! తమరీ విధంగా అనుమతినిస్తే వాహనాల కొరత

رَسُولُ اللهِ ﷺ: «نَعَمْ»، فَدَعَا بِنِطَعٍ فَبَسَطَهُ، ثُمَّ دَعَا بِفَضْلِ أَزْوَادِهِمْ، فَجَعَلَ الرَّجُلُ يَجِيءُ بِكَفِّ ذُرَةٍ، وَيَجِيءُ الآخَرُ بِكَفِّ تَمْرٍ، وَيَجِيءُ الآخَرُ بِكِسْرَةٍ حَتَّى اجْتَمَعَ عَلَى النِّطَعِ مِنْ ذٰلِكَ شَيْءٌ يَسِيرٌ، فَدَعَا رَسُولُ اللهِ ﷺ بِالبَرَكَةِ، ثُمَّ قَالَ: «خُذُوا فِي أَوْعِيَتِكُمْ، فَأَخَذُوا فِي أَوْعِيَتِهِمْ حَتَّى مَا تَرَكُوا فِي العَسْكَرِ وِعَاءً إِلَّا مَلَؤُوهُ، وَأَكَلُوا حَتَّى شَبِعُوا وَفَضَلَ فَضْلَةٌ، فقالَ رَسُولُ اللهِ ﷺ: «أَشْهَدُ أَنْ لا إِلٰهَ إِلَّا اللهُ، وَأَنِّي رَسُولُ اللهِ، لا يَلْقَى اللهَ بِهِمَا عَبْدٌ غَيْرُ شَاكٍّ، فَيُحْجَبَ عَنِ الجَنَّةِ» رواهُ مسلم.

ఏర్పడుతుంది. దానికి బదులు ఒక పని చేస్తే బాగుంటుంది. వీళ్ళ దగ్గర మిగిలివున్న ఆహారపదార్థాలు తెప్పించండి. ఆ తరువాత మీరు వీరికి ఇందులో శుభం కలగాలని దేవుణ్ణి ప్రార్థించండి. బహుశా దేవుడు ఈ మిగిలిన ఆహార పదార్థాల్లోనే సమృద్ధిని ప్రసాదించవచ్చుకదా!" అని అన్నారు. 'సరే అలాగే చేద్దాం' అని అన్నారు దైవ ప్రవక్త (స).

తరువాత ఆయన ఒక తోలు వస్త్రం తెప్పించి దాన్ని క్రింద పరచారు. ఆ తరువాత తమ దగ్గర మిగిలివున్న ఆహార పదార్థాలు తీసుకురమ్మని తన అనుచరుల్ని ఆదేశించారు. అప్పుడు ఒకడు గుప్పెడు జొన్న విత్తులు, మరొకడు గుప్పెడు ఖర్జూరపండ్లు, ఇంకొకడు రొట్టె ముక్కలు - ఇలా తెచ్చి ఆ వస్త్రంపై ఉంచుతూ పోయారు. దాంతో ఆ వస్త్రంపై కొన్ని ఆహార పదార్థాలు పోగయ్యాయి. అప్పుడాయన అందులో శుభం కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆ తరువాత అందులో నుంచి ఆహార పదార్థాలు తీసుకొని తమ పాత్రల్లో నింపుకోమని ప్రజల్ని ఆదేశించారు.

అనుచరులు ఆ ఆహారపదార్థాలతో తమ పాత్రలు నింపుకోసాగారు. సైన్యం దగ్గర ఒక్క పాత్ర కూడా ఖాళీగా లేకుండా అన్నింటినీ ఆహారపదార్థాలతో

నింపారు. అందరూ కడుపునిండా తిన్న తరువాత కూడా ఇంకా ఎంతో అన్నం మిగిలిపోయింది.

ఆ సందర్భంగా ఆయన (స) ఇలా ప్రవచించారు : అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, నేను దైవప్రవక్తనని (స్వయంగా నేనే) సాక్ష్యం చెబుతున్నాను. ప్రజల్లో ఎవరైనా ఈ రెండు విషయాలను ఎలాంటి సంకోచం లేకుండా ధృవీకరిస్తే ఇక వారిని స్వర్గంలో ప్రవేశించకుండా అడ్డుకునేదెవరు?!" *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త (స) మహత్యం వెల్లడౌతోంది. ఆయన ప్రార్థనతో అతికొద్ది ఆహారం సైన్యంలోని వారందరికీ సరిపోయింది. అందరూ కడుపునిండా తిన్న తరువాత కూడా ఇంకా మిగిలిపోయింది. అయితే తబూక్ యుద్ధంలో ఎంతమంది సైనికులు పాల్గొన్నా రన్నది ఇతమిత్థంగా తెలియటం లేదు. కొన్ని ఉల్లేఖనాల ద్వారా ముప్పై నుండి నలభైమంది సైనికులు ఆ యుద్ధంలో పాల్గొన్నారని తెలుస్తోంది. కాని ఆ ఉల్లేఖనాలు ఏమంత ప్రామాణికమైనవి కావు. సహీహ్ బుఖారీలోని ఉల్లేఖనం ఆ యుద్ధంలో చాలా ఎక్కువ మంది పాల్గొన్నారని మాత్రం సూచిస్తోంది.

సహీహ్ బుఖారీలోని వాక్యాలు ఇలా ఉన్నాయి : "ఈ యుద్ధంలో దైవప్రవక్తతో పాటు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరిపేర్లూ ఒక పుస్తకంలో నమోదు చేయటం కష్టమయిపోయింది. వహీ ద్వారా దైవప్రవక్తకు తెలియవస్తే తప్ప యుద్ధానికి ఎగనామం పెట్టేవారిని కనుక్కోలేని పరిస్థితి ఏర్పడింది." దీనిద్వారా ఆ యుద్ధంలో పాల్గొన్నవారు చాలా ఎక్కువ సంఖ్యలోనే ఉండి ఉంటారని తెలుస్తోంది. అయినప్పటికీ దైవప్రవక్త ప్రార్థన మహిమతో కొద్ది అన్నం వారందరికీ సరిపోయింది.

ఈ హదీసు ద్వారా బోధపడే ఇంకో విషయం ఏమిటంటే, చిన్నవారు సందర్భ ఔచిత్యాన్ని దృష్టిలో పెట్టుకొని తమకన్నా పెద్దవారికి సలహాలు ఇవ్వటంలో తప్పులేదు. అలాగే పెద్దవారు కూడా చిన్నవారి సలహాలను గౌరవించాలి. వాటిని తేలిగ్గా కొట్టిపారేయరాదు. సముచితమైన సలహాలను స్వీకరించటాన్ని తమ కీర్తికి కళంకంగా తలపోయకూడదు.

٤١٨ ـ وَعَنْ عِتْبَانَ بن مالك رضي الله عنه، وهو مِمَّنْ شَهِدَ بَدْراً، قالَ: كُنْتُ أُصَلِّي لِقَومِي بَني سالم، وَكَانَ يَحُولُ بَيْنِي وَبَيْنَهُمْ وَادٍ إذَا جَاءَتِ الأَمْطَارُ، فَيَشُقُّ عَلَيَّ اجْتِيَازُهُ قِبَلَ مَسْجِدِهِمْ، فَجِئْتُ رَسُولَ الله ﷺ، فقلتُ له: إنِّي أَنْكَرْتُ بَصَري، وَإنَّ الوَادِيَ الَّذِي بَيْنِي وَبَيْنَ قَوْمِي يَسِيلُ إذَا جَاءَتِ الأَمطارُ، فَيَشُقُّ عَلَيَّ اجْتِيَازُهُ، فَوَدِدْتُ أَنَّكَ تَأْتِي، فَتُصَلِّي في بَيْتِي مَكَاناً أَتَّخِذُهُ مُصَلًّى، فقال رسُولُ الله ﷺ: «سَأَفْعَلُ»، فَغَدا عليَّ رَسُولُ الله، وأَبُو بَكْرٍ رَضِيَ اللهُ عنه، بَعْدَ ما اشْتَدَّ النَّهارُ، وَاسْتَأْذَنَ رَسُولُ الله ﷺ، فَأَذِنْتُ لَهُ، فَلَمْ يَجْلِسْ حَتَّى قالَ: «أَيْنَ تُحِبُّ أَنْ أُصَلِّيَ مِنْ بَيْتِكَ؟» فَأَشَرْتُ لَهُ إلى المَكَانِ الَّذِي أُحِبُّ أَنْ يُصَلِّيَ فيه، فَقَامَ رَسُولُ الله ﷺ، فَكَبَّرَ وَصَفَفْنَا وَرَاءَهُ، فَصَلَّى رَكْعَتَيْنِ، ثُمَّ سَلَّمَ وَسَلَّمْنَا حِينَ سَلَّمَ، فَحَبَسْتُهُ عَلَى خَزِيرَةٍ تُصْنَعُ لَهُ، فَسَمِعَ أَهْلُ الدَّارِ أَنَّ رَسُولَ الله ﷺ

418. హజ్రత్ ఇత్‌బాన్ బిన్ మాలిక్ (రజి) కథనం : ఈయన బద్ర్ యుద్ధంలో పాల్గొన్నవారిలో ఒకరు -

నేను మా బనూ సాలిమ్ తెగవారికి నమాజ్ చేయించేవాణ్ణి. నేనుండే చోటుకి మా తెగవారుండే ప్రాంతానికి మధ్య ఒక కాలువ అడ్డంగా ప్రవహిస్తూ ఉండేది. భారీ వర్షం కురిసినప్పుడు ఆ కాలువ దాటి వెళ్ళడం నాకు కష్టంగా ఉండేది. అందుచేత నేను దైవప్రవక్త (స) సన్నిధికి వెళ్ళి ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "దైవ ప్రవక్తా! నా చూపు తగ్గిపోయింది. నేనుండే చోటుకి, మా తెగవారుండే చోటుకి మధ్య కాలువ అడ్డంగా ఉంది. వర్షం కురిసినప్పుడు అది (నిండుగా) ప్రవహిస్తూ ఉంటుంది. దాన్ని దాటి ఆవల మా తెగవారుండే చోటుకి వెళ్ళడం నాకు కష్టంగా ఉంది. కనుక మీరు మా ఇంటికి వచ్చి ఏదో ఒకచోట నమాజ్ చేయిస్తే నేను ఆ చోటుని నా నమాజ్ స్థలంగా చేసుకుంటాను" అని విన్నవించుకున్నాను. దానికాయన "సరే త్వరలోనే ఆ పని చేస్తాను" అని అన్నారు.

మరునాడు ఉదయం బాగా ప్రొద్దెక్కిన తరువాత దైవప్రవక్త (స) మరియు అబూబక్ర్ (రజి)లు మా ఇంటికి వచ్చారు. దైవప్రవక్త (స) లోపలికి రావటానికి అనుమతి కోరారు. నేను రావచ్చు

فِي بَيْتِي، فَثَابَ رِجَالٌ مِنْهُم حَتَّى كَثُرَ الرِّجَالُ فِي البَيْتِ، فَقَالَ رَجُلٌ: مَا فَعَلَ مَالِكٌ لا أَرَاهُ! فَقَالَ رَجُلٌ: ذلِكَ مُنَافِقٌ لا يُحِبُّ اللهَ وَرَسُولَهُ، فقالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَقُلْ ذٰلِكَ، أَلا تَرَاهُ قالَ: لا إِلٰهَ إِلَّا اللهُ: يَبْتَغِي بِذٰلِكَ وَجْهَ اللهِ تَعالى؟!». فَقالَ: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ، أَمَّا نَحْنُ فَوَاللهِ! مَا نَرَى وُدَّهُ، وَلا حَدِيثَهُ إِلَّا إِلى المُنَافِقِينَ! فقالَ رسولُ اللهِ ﷺ: «فَإِنَّ اللهَ قَدْ حَرَّمَ على النَّارِ مَنْ قَالَ: لا إِلٰهَ إِلَّا اللهُ، يَبْتَغِي بِذٰلِكَ وَجْهَ اللهِ» متفقٌ عليه.

న్నాను. ఆయన లోపలికి దయచేశారు. కూర్చోకముందే ఆయన నన్ను, "ఈ ఇంట్లో నేను ఎక్కడ నమాజ్ చేయటం నీకిష్టమో చెప్పు" అని అడిగారు. నేనాయనకు నాకిష్టమైన చోటు చూపించాను. ఆయన ఆ చోట్లో నిలబడి అల్లాహు అక్బర్ అని నమాజ్ మొదలెట్టారు. మేము కూడా వెనుక ఒక వరుసలో నిలబడి ఆయన్ని అనుసరించాం. ఆయన రెండు రకాతుల నమాజ్ చేయించిన తరువాత సలాం చేసి నమాజ్ ముగించారు. మేము కూడా ఆయన్ని అనుసరిస్తూ సలాం చేసి నమాజ్ ముగించుకున్నాం.

దైవప్రవక్తకు ఆతిథ్యమివ్వాలని (మా ఇంట్లో) ఖజీరా (ఒక రకమైన వంటకం) తయారు చేశారు. నేను దైవప్రవక్తతో అది తిని వెళుదురుగాని, కాసేపు ఉండమని చెప్పాను. అంతలో దైవప్రవక్త (స) మా ఇంటికొచ్చారన్న సంగతి తెలుసుకొని ఇరుగుపొరుగు జనమంతా మా ఇంటికి రావటం మొదలుపెట్టారు. ఆ విధంగా ఇంట్లో చాలామంది జనం గుమిగూడారు. వారిలో ఒకడు "ఇంటి యజమాని కనపడటం లేదేమిటి?" అని అన్నాడు. మరోవ్యక్తి అందుకొని, "ఎందుకు కనబడతాడు, అతను కపట విశ్వాసి, దేవుడన్నా, దైవప్రవక్త అన్నా అతనికి అసలు అభిమానమే లేదు" అని అన్నాడు వెటకారంగా.

و «عِتبَان» بكسر العين المهملة، وإسكان التاء المُثَنَّاة فَوْقُ وبَعْدَها باءٌ مُوَحَّدَةٌ. وَ «الخَزِيرَةُ» بالخاءِ المُعْجَمَةِ، وَالزَّايِ: هي دَقِيقٌ يُطْبَخُ بِشَحْمٍ. وقوله: «ثَابَ رِجَالٌ» بالثَّاءِ المُثَلَّثَةِ، أَيْ: جَاؤُوا وَاجْتَمَعُوا.

అది విని దైవప్రవక్త (స) (చిరుకోపంతో) "అలా అనకండి. ఈ వ్యక్తి దైవప్రసన్నత కోసం అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడని అనటం మీరు చూడ లేదా?" అని మందలించారు. "నిజం ఏమిటో దేవుడికి, దైవప్రవక్తకే బాగా తెలుసు. మాకు మాత్రం ఇతని అభిమానం, ఇతని మాటలు చూస్తుంటే కపట విశ్వాసిలాగే కనిపిస్తాడు" అని అన్నాడా వ్యక్తి. అప్పుడు ఆయన (అతణ్ణి అలా అనకూడదని వారిస్తూ, "దైవ ప్రసన్నత కోసం లా యిలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు) అని పలికిన వ్యక్తికి దేవుడు నరకం నిషిద్ధం చేస్తాడు" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

'ఖజీరా' అంటే మెత్తటి పిండి మరియు కొవ్వు కలిపి తయారుచేసే ఒక రకమైన వంటకం. 'సాబ రిజాలున్' అంటే జనం గుమిగూడారు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. షరీఅత్ పరమైన కారణమేదయినా ఉంటే మనిషి ఇంట్లో కూడా నమాజ్ చేసుకోవచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.
2. అలాంటి అనివార్య పరిస్థితుల్లో ఇంట్లో నమాజ్ చేసుకోవటానికి కొంత స్థలాన్ని ప్రత్యేకించుకోవటం మంచిది.
3. తోటి విశ్వాసుల పట్ల దురభిప్రాయాన్ని కల్గి వుండటం తగదు.
4. విశ్వాసికి అంతిమంగానయినా స్వర్గం లభించి తీరుతుంది.

٤١٩ ـ وعن عمر بن الخطاب رضيَ اللهُ عنه، قال: قَدِمَ رَسُولُ اللهِ ﷺ بِسَبْيٍ، فَإِذَا امْرَأَةٌ مِنَ السَّبْيِ تَسْعَى، إِذْ وَجَدَتْ صَبِيّاً في السَّبْيِ أَخَذَتْهُ، فَأَلْزَقَتْهُ بِبَطْنِهَا، فَأَرْضَعَتْهُ، فقالَ رَسُولُ اللهِ ﷺ: «أَتَرَوْنَ هٰذِهِ المَرْأَةَ طَارِحَةً وَلَدَهَا في النَّارِ؟» قُلْنَا: لَا وَاللهِ! فَقَالَ: «لَلَّهُ أَرْحَمُ بِعِبَادِهِ مِنْ هٰذِهِ بِوَلَدِهَا» متَّفقٌ عليه.

419. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం : దైవప్రవక్త (స) సన్నిధికి కొందరు ఖైదీలు వచ్చారు. వారిలో ఒక స్త్రీ (కూడా) ఉంది. ఆమె తన చంటిపిల్ల వాడ్ని వెతుక్కుంటూ తిరుగుతోంది. ఖైదీల దగ్గర చంటి పిల్లవాడెవడయినా కనబడితే వెంటనే అతన్ని ఒళ్ళోకి తీసుకొని హృదయానికి హత్తుకొని పాలు త్రాపించేది. అది గమనించిన దైవప్రవక్త (స) మమ్మల్ని "ఈ స్త్రీ తన బిడ్డను అగ్నిలో పడవేయగలదంటారా?" అని అడిగారు. మేము "దైవసాక్షి! అది అసంభవం" అని అన్నాం. అందుకాయన "నిస్సందేహంగా ఈ తల్లికి తన బిడ్డపై ఎంతగా మమకారముందో, దేవునికి తన దాసులపై అంతకన్నా ఎక్కువగానే మమకారముంది" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు పూర్వాపరాలు పరిశీలిస్తే తెలిసేదేమిటంటే, ఆ మహిళా ఖైదీ పిల్లవాడు తప్పిపోయాడు. మరోవైపు పాలు పట్టని కారణంగా ఆమె పాలిండ్లలో పాలు నిండిపోయి ఎదలో నొప్పి మొదలయ్యింది. ఆ ఎద బాధను తగ్గించుకోవటానికి ఆమె ఏ చంటి పిల్లవాడు కనబడినా హృదయానికి హత్తుకొని పాలు పట్టేది. ఆఖరికి తన పిల్లవాడు దొరికిన తరువాత అతన్ని తన గుండెలకు హత్తుకొని పాలు త్రాపించటం మొదలు పెట్టింది.
2. హదీసులో పేర్కొనబడిన మహిళా ఖైదీ కనబడిన పిల్లవాడినల్లా ఎత్తుకొని పాలు పట్టింది. దాని మూలంగా ఆమె పాలు త్రాగిన పిల్లలమధ్య స్తన్య సంబంధ బంధుత్వమేర్పడే అవకాశముంది. ఫలితంగా భవిష్యత్తులో వారి మధ్య వివాహ సంబంధాలూ నిషిద్ధమయి పోతాయి. ఒక విధంగా చెప్పాలంటే, ఆమె చేసిన పని ముమ్మందు అనేక ప్రమాదాలకు

దారితీయవచ్చు. కాని దైవప్రవక్త (స) అది గమనించి కూడా ఊరుకున్నారు. పిల్లలకు పాలుపట్టకుండా ఆమెను ఆపలేదు. ఎందుకంటే ఆమె తనకు ఛాతీలో విపరీతమైన నొప్పి కలిగినందువల్లే అలా చేసింది. ఆ విధంగా ఆమె పిల్లలకు పాలు పట్టి ఉండకపోతే ఆమె ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడేది. అందుకే దైవప్రవక్త (స) ఆమెను వారించలేదు. దీనిద్వారా అనివార్య పరిస్థితుల్లో పెద్ద ప్రమాదాల నుంచి తప్పించుకోవటానికి చిన్నపాటి తప్పులు చేయవచ్చని తెలుస్తోంది.

3. ఈ హదీసులో 'దాసుడు' అనే పదం విస్తృత అర్థంలో వాడబడింది. అది ముస్లిములతో పాటు ముస్లిమేతరులకూ వర్తిస్తుంది. అంటే దేవుడు ఇహలోకంలో మానవులందరినీ సమానంగా ప్రేమిస్తున్నాడని అర్థం. అయితే పరలోకంలో మాత్రం దేవుని ఈ ప్రేమ విశ్వాసులకు ప్రత్యేకమయిపోతుంది. అవిశ్వాసులకు పరలోకంలో దైవకారుణ్యాన్ని పొందే అవకాశం ఉండదు. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"(ఇహలోకంలో) నా కారుణ్యం ప్రతి వస్తువునూ ఆవరించి ఉంది. నా పట్ల అవిధేయతకు దూరంగా ఉండేవారి కొరకూ, జకాత్ దానం చెల్లించేవారి కొరకూ, నా సూక్తులను విశ్వసించేవారి కొరకూ నేను దానిని (పరలోకం కోసం) వ్రాసి ఉంచుతాను."
(అల్ ఆరాఫ్ : 156)

٤٢٠ ـ وعن أبي هريرة رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «لَمَّا خَلَقَ اللهُ الخَلْقَ، كَتَبَ في كِتَابٍ، فَهُوَ عِنْدَهُ فَوْقَ العَرْشِ: إنَّ رَحْمَتِي تَغْلِبُ غَضَبِي».

وفي روايةٍ: «غَلَبَتْ غَضَبِي». وفي روايةٍ: «سَبَقَتْ غَضَبِي» متفقٌ عليه.

420. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు: దేవుడు విశ్వాన్ని సృష్టించినప్పుడు తన దగ్గర, సింహాసనం మీద ఉన్న ప్రత్యేక గ్రంథంలో "(నిశ్చయంగా) నా ఆగ్రహం కన్నా నా అనుగ్రహమే ఎక్కువగా ఉంటుంది" అని రాశాడు.

వేరొక ఉల్లేఖనంలో "నా ఆగ్రహంపై పైచేయిగా ఉంటుంది" అని పేర్కొన బడింది. ఇంకొక ఉల్లేఖనంలో "(నా అనుగ్రహం) నా ఆగ్రహాన్ని మించి పోయింది" అని ఉంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ కితాబ్ (గ్రంథం) అంటే బహుశా దేవుని నిర్ణయమై ఉండవచ్చని ఇమామ్ ఖత్తాబీ (రహ్మతై) అభిప్రాయపడుతున్నారు. దివ్యఖుర్‌ఆన్‌లో ఒకచోట "అంతిమంగా నేనూ, నా ప్రవక్తలు ఆధిక్యం వహించి తీరుతామని దేవుడు రాసిపెట్టాడు" అన్న వాక్యం ఉంది. ఇక్కడ రాసిపెట్టడమంటే నిర్ణయం గైకొనటమని అర్థం. అలాగే ఈ హదీసులో కూడా గ్రంథంలో వ్రాసిపెట్టడమంటే నిర్ణయించుకోవటమని అర్థం కావచ్చు. లేదా గ్రంథమంటే దేవుడు యావత్తు సృష్టి విధివ్రాతను రాసి ఉంచిన 'లౌహె మహ్‌ఫూజ్' (సురక్షిత ఫలకం) అయినా కావచ్చు. దేవుడు సప్తాకాశాలపై మహోన్నతమైన పీఠాన్ని అధీష్టించి ఉన్నాడు. ఆయన దగ్గరే ఈ గ్రంథం ఉంది. అయితే దేవుడు పీఠంపై అధీష్టించి ఉన్న స్థితి, దేవుడు రాసే తీరు మానవ ఊహకందని అగోచర విషయాలు. అయినప్పటికీ వాటిని విశ్వసించటం విధి. ఈమాన్ బిల్‌గైబ్ (అగోచరాన్ని విశ్వసించటం) అంటే అదే! (ఫత్‌హుల్ బారీ)

٤٢١ ـ وعنه قال: سَمِعْتُ رسُولَ اللهِ ﷺ يقول: «جَعَلَ اللهُ الرَّحْمَةَ مِائَةَ جُزْءٍ، فَأَمْسَكَ عِنْدَهُ تِسْعَةً وَتِسْعِينَ، وَأَنْزَلَ في الأرْضِ جُزْءاً وَاحِداً، فَمِنْ ذٰلِكَ الجُزْءِ يَتَرَاحَمُ الخَلائِقُ حَتَّى تَرْفَعَ الدَّابَّةُ حَافِرَهَا عَنْ وَلَدِهَا خَشْيَةَ أَنْ تُصِيبَهُ». وفي روايةٍ: «إنَّ لِلهِ تَعَالى مِائَةَ رَحْمَةٍ أَنْزَلَ مِنْهَا رَحْمَةً وَاحِدَةً بَيْنَ الجِنِّ والإنْسِ وَالبَهَائِمِ وَالهَوامِّ، فَبِهَا يَتَعَاطَفُونَ، وَبِهَا يَتَرَاحَمُونَ، وَبِهَا تَعْطِفُ الوَحْشُ عَلَى وَلَدِهَا، وَأَخَّرَ اللهُ تَعَالى تِسْعاً وتِسْعِينَ رَحْمَةً يَرْحَمُ بِهَا عِبَادَهُ يَوْمَ القِيَامَةِ» متفقٌ عليه.

421. దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే తెలియజేశారు: దేవుడు కారుణ్యాన్ని వంద భాగాలుగా విభజించాడు. వాటిలో తొంభైతొమ్మిది భాగాలు తన దగ్గర ఉంచుకొని తతిమ్మా ఒక భాగం మాత్రం భూమిపై అవతరింపజేశాడు. ఆ ఒక్క భాగం వల్లనే దేవుని సృష్టిరాసులు పరస్పరం కారుణ్య భావంతో మసలుకుంటున్నాయి. ఆఖరికి ఈ కారుణ్యం మూలంగానే జంతువు తన పిల్లకు ఎక్కడ బాధ కలుగుతుందోనన్న భయంతో తన కాలిగిట్టను జాగ్రత్తగా పైకి ఎత్తుకుంటుంది.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దేవుని దగ్గర వంద కారుణ్యాలున్నాయి. ఆయన వాటిలో ఒక కారుణ్య భాగాన్ని జిన్నాతులు, మానవులు, పశువులు, కీటకాల మధ్య అవతరింపజేశాడు. ఆ

ورواهُ مسلم أيضاً من رواية سَلْمَانَ الفَارِسيِّ رضي اللهُ عنه قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «إنَّ لِلهِ تَعَالى مِائَةَ رَحْمَةٍ فَمِنْهَا رَحْمَةٌ يَتَرَاحَمُ بِهَا الخَلْقُ بَيْنَهُمْ، وَتِسْعٌ وَتِسْعُونَ لِيَوْمِ القِيَامَةِ». وفي روايةٍ: «إنَّ اللهَ تَعَالَى خَلَقَ يَوْمَ خَلَقَ السَّمٰواتِ وَالأَرْضَ مِائَةَ رَحْمَةٍ كُلُّ رَحْمَةٍ طِبَاقُ مَا بَيْنَ السَّماءِ إلى الأَرْضِ، فَجَعَلَ مِنها في الأَرْضِ رَحْمَةً، فَبِها تَعْطِفُ الوَالِدَةُ عَلى وَلَدِهَا، وَالْوَحْشُ وَالطَّيْرُ بَعْضُهَا عَلَى بَعْضٍ، فَإِذَا كَانَ يَوْمُ القِيَامَةِ، أَكْمَلَهَا بِهٰذِهِ الرَّحْمَةِ».

ఒక్క కారుణ్య భాగం మూలంగానే వారు ఒకరిపట్ల మరొకరు దయాదాక్షిణ్యాలతో మసలుకుంటున్నారు. దాని మూలం గానే ఒక పశువు తన పిల్లపై ప్రేమ కనబరుస్తుంది. మిగిలిన తొంభైతొమ్మిది కారుణ్యాలను దేవుడు తన దగ్గర ఉంచుకున్నాడు. వాటిని ఆయన ప్రళయ దినాన తన దాసుల్ని కరుణించ టానికి ఉపయోగిస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

ఈ హదీసును ఇమామ్ ముస్లిం (రహ్మతుల్లై) సల్మాన్ ఫార్సీ (రజి) ద్వారా కూడా ఉల్లేఖించారు. దాని ప్రకారం దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రవచించారు : నిస్సందేహంగా దేవుని దగ్గర వంద కారుణ్యాలున్నాయి. వాటిలో ఒక కారుణ్యం మూలంగానే సృష్టిలోని జీవరాసులు పరస్పరం కనికార భావంతో మసలుకుంటున్నాయి. మిగతా తొంభై తొమ్మిది కారుణ్యాలూ ప్రళయదినం కోసం (భద్రంగా) ఉంచబడ్డాయి.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దేవుడు ఆకాశాలనూ భూమినీ సృష్టించిననాడు వంద కారుణ్యాలను కూడా సృష్టించాడు. ఒక్కొక్క కారుణ్యం భూమ్యాకాశాల మధ్య నున్న ఖాళీ స్థలం నిండా ఉంటుంది. ఆ తరువాత దేవుడు వాటిలో ఒక కారుణ్యాన్ని భూమిపై అవతరింపజేశాడు. ఆ ఒక్క కారుణ్యం మూలంగానే తల్లి తన బిడ్డపై వాత్సల్యం చూపుతుంది. పశుపక్ష్యాదులు పరస్పరం

కనికారభావంతో మసలుకుంటున్నాయి. ప్రళయదినాన దేవుడు తన దగ్గరున్న తొంభైతొమ్మిది కారుణ్యాలతో ఈ ఒక్క కారుణ్యాన్ని కూడా కలిపి పరిపూర్ణం చేస్తాడు. (ఆ పరిపూర్ణ కారుణ్యంతో తన దాసుల్ని కరుణిస్తాడు.)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మానవులు తమ తోటి మానవుల పట్ల, తమ చుట్టూ ఉన్న జీవరాసుల పట్ల దయాదాక్షిణ్యాలతో మెలగటం కూడా దైవానుగ్రహమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. సృష్టిలోని జీవరాసులన్నీ ఒండొకరి పట్ల కారుణ్యం, కనికారాలతో మసలుకోవాలన్న ఉద్దేశ్యంతోనే దేవుడు తన కారుణ్యంలోని ఒక భాగాన్ని భూమిపై అవతరింపజేశాడు. ఇకపోతే మానవుల్లో రాతి గుండె కల వాడెవడయినా ఏమాత్రం దయలేకుండా ప్రవర్తిస్తున్నాడంటే అది అతని దౌర్భాగ్యం అనుకోవాలి. దైవప్రవక్త (స) ఒకానొక సందర్భంగా మృదుస్వభావి కాని వ్యక్తి ఎన్నో మేళ్ళను కోల్పోతాడని చెప్పారు.
2. ప్రళయదినాన దేవుడు తన దాసులపట్ల పరిపూర్ణ కారుణ్యంతో వ్యవహరిస్తాడంటే మానవులకు ఇందులో గొప్ప శుభవార్త ఉందన్నమాట వాస్తవమే! కాని దీన్ని ఆసరాగా చేసుకొని దైవాజ్ఞల్ని ఉల్లంఘిస్తూ, దేవుని హద్దుల్ని అతిక్రమిస్తూ పోయేవారు ప్రళయదినాన ఆయన ఆగ్రహం కూడా చాలా తీవ్రంగా ఉంటుందని తెలుసుకోవాలి. ఒకవైపు విధుల్ని నిర్వర్తించకుండా, వైముఖ్య ధోరణిని, అహంకార భావాన్ని ప్రదర్శిస్తూ మరోవైపు దైవకారుణ్యం తమకోసం దిగివస్తుందని అనుకుంటే ముండ్లకంపను నాటి మధురాతిమధురమైన పండ్లు కాస్తాయని ఆశించినట్లుంటుంది!

٤٢٢ ـ وعنه عن النَّبِيِّ ﷺ، فِيما يَحكِي عَنْ رَبِّهِ تَبَارَكَ وَتَعَالَى، قال: «أَذْنَبَ عَبْدٌ ذَنْباً، فقالَ: اللَّهُمَّ اغفِرْ لي ذَنبي، فقالَ

422. దైవప్రవక్త (స) దేవుని పలుకులను ఈ విధంగా ఉల్లేఖించారని హజ్రత్ అబూ హురైరా (రజి) గారు తెలియ జేశారు:

దాసుడు తప్పు చేసిన తరువాత "ప్రభూ! నా పాపాన్ని క్షమించు అని వేడుకుంటే దానికి సమాధానంగా దేవుడు, "నా దాసుడు తప్పు చేసినప్పటికీ తనను క్షమించే ప్రభువు ఒకడు ఉన్నాడనీ,

اللهُ تَبَارَكَ وَتَعَالَى: أَذْنَبَ عَبْدِي ذَنْباً، فَعَلِمَ أَنَّ لَهُ رَبّاً يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بِالذَّنْبِ، ثُمَّ عَادَ فَأَذْنَبَ، فقالَ: أَيْ رَبِّ! اغْفِرْ لِي ذَنْبِي، فقالَ تَبَارَكَ وَتَعَالَى: أَذْنَبَ عَبْدِي ذَنْباً، فَعَلِمَ أَنَّ لَهُ رَبّاً يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بالذَّنْبِ، ثُمَّ عَادَ فَأَذْنَبَ، فقالَ: أَيْ رَبِّ! اغْفِرْ لِي ذَنْبِي، فقالَ تَبَارَكَ وَتَعَالَى: أَذْنَبَ عَبْدِي ذَنْباً، فَعَلِمَ أَنَّ لَهُ رَبّاً يَغْفِرُ الذَّنْبَ، وَيَأْخُذُ بِالذَّنْبِ، قَدْ غَفَرْتُ لِعَبْدِي فَلْيَفْعَلْ مَا شَاءَ» متفقٌ عليه. وقوله تعالى: «فَلْيَفْعَلْ مَا شَاءَ» أي: مَا دَامَ يَفْعَلُ هكَذَا، يُذْنِبُ وَيَتُوبُ أَغْفِرُ لَهُ، فَإِنَّ التَّوبَةَ تَهْدِمُ مَا قَبْلَها.

ఆయన తనను ఆ పాపం విషయమై నిలదీయగలడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు" అని అంటాడు. తరువాత ఆ దాసుడు మళ్ళీ తప్పుచేసి, "ప్రభూ! నా పాపాన్ని క్షమించు" అని వేడుకున్నప్పుడు దానికి సమాధానంగా దేవుడు, "నా దాసుడు తప్పయితే చేశాడు గాని తనను క్షమించే ప్రభువు ఉన్నాడనీ, ఆయన తనను ఆ పాపం విషయమై నిలదీయగలడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు" అని అంటాడు. దాసుడు మళ్ళీ ఏదో ఒక పాపానికి ఒడిగట్టి తరువాత "ప్రభూ! నా పాపాన్ని క్షమించు" అని వేడుకుంటే అప్పుడు దానికి సమాధానంగా, "నా దాసుడు పాపమయితే చేశాడుగాని తనను క్షమించే దేవుడున్నాడని, ఆ పాపం విషయమై ఆయన తనను వట్టుకుంటాడన్న విషయాన్ని మాత్రం మర్చిపోలేదు, కనుక నేను నా దాసుడ్ని క్షమించేశాను. అతను ఇక తన యిష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు" అని అంటాడు. *(బుఖారీ - ముస్లిం)*

తనకు యిష్టం వచ్చినట్లు చేసుకోవచ్చంటే అర్థం అతను తప్పులు చేస్తూ తిరిగి పశ్చాత్తాపపడుతూ ఉన్నంతకాలం నేను అతన్ని క్షమిస్తూనే ఉంటాను. ఎందుకంటే పశ్చాత్తాపం (తౌబా) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది.

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వాసి అయిన దాసుడు దేవుని ఆదేశాలకు కట్టుబడి జీవితం గడుపుతున్నప్పటికీ మానవ సహజమైన దౌర్బల్యం వల్ల మాటిమాటికీ తప్పులు జరిగిపోతుంటే, తప్పు జరిగిన ప్రతిసారీ దేవుని సన్నిధిలో హాజరై, పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ తన తప్పుకు క్షమాభిక్ష పెట్టమని ప్రాధేయపడితే దేవుడు అలాంటి దాసుణ్ణి తప్పకుండా క్షమిస్తాడు. ఎందుకంటే ఆ విశ్వాసి కావాలని తప్పు చేయలేదు. తప్పుచేసి పశ్చాత్తాపపడకుండా ఊరుకోనూ లేదు. పైగా ఆ తప్పు గురించి దేవుడు తనను ప్రశ్నిస్తాడన్న భయంతో వణకిపోయాడు. ఇది అతని నిష్కల్మష పాపభీతికి అద్దం పడుతుంది. ఆ సద్గుణాన్ని చూసి దేవుడు అతణ్ణి క్షమించడానికి అంగీకరిస్తున్నాడు. అంతేకాదు, దాసుడు నా సన్నిధిలో తన నిస్సహాయతను, అశక్తతను వెల్లడిస్తూ పశ్చాత్తాప పడుతూ ఉన్నంతకాలం నేనతణ్ణి క్షమిస్తూనే ఉంటానని ప్రకటిస్తున్నాడు.

దీనికి భిన్నంగా కొందరు మాటిమాటికీ పాపాలు చేస్తున్నప్పటికీ వారిలో పశ్చాత్తాపభావం మచ్చుకైనా కానరాదు. తమ పాపాలను క్షమించమని వారు దైవాన్ని వేడుకోనయినా వేడుకోరు. కనీసం ఈ పాపాల గురించి దేవుడు తమల్ని ప్రశ్నిస్తాడన్న భయం కూడా వారిలో ఉండదు. పైపెచ్చు తప్పుచేసిన తరువాత తలబిరుసుతనాన్ని, అహంకారాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. ఇలాంటి వారిని మాత్రం దేవుడు సుతరామూ క్షమించడు.

٤٢٣ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «وَالَّذي نَفْسي بِيَدِهِ! لَوْ لَمْ تُذْنِبُوا، لَذَهَبَ اللهُ بِكُمْ، وَلَجَاءَ بِقَوْمٍ يُذْنِبُونَ، فَيَسْتَغْفِرُونَ اللهَ تَعَالَى، فَيَغْفِرُ لَهُمْ» رواه مسلم.

423. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: ఎవరి గుప్పెట్లో నయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. ఒకవేళ మీరు పాపాలు చేయకపోతే దేవుడు మిమ్మల్ని తొలగించి (మీ స్థానంలో) ఇతరుల్ని తీసుకొచ్చి పెడతాడు. వారు పాపాలు చేసి తమకు క్షమాభిక్షపెట్టమని దైవాన్ని వేడుకుంటారు. దేవుడు కూడా వారిని క్షమిస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మానవుల సహజ లక్షణాన్ని గురించి వివరించటం జరిగింది. మానవ సహజమైన దౌర్బల్యం వల్ల మనుషులు పాపాలు చేయటమనేది మామూలే! తప్పులు, పొరపాట్లు

చేయనివాడు అసలు మానవుడే కాడు. మానవులే గనక తప్పు చేసేవారు అయిఉండకపోతే దేవుడు మానవజాతిని తొలగించి ఈ భూమిమీద తప్పులు చేసే వేరొక జాతిని పుట్టించి ఉండేవాడు. అంటే దేవుడు పాపాలు చేయటాన్ని ప్రేమిస్తాడని దీని అర్థం ఎంతమాత్రం కాదు. తప్పుచేసిన తరువాత మానవుడు పశ్చాత్తాపభావంతో తన ప్రభువు వైపునకు మరలుతాడే... ఆ మలుపునే ఆయన ఎంతగానో యిష్టపడతాడు.

٤٢٤ ـ عن أبي أيُّوبَ خَالدِ بنِ زيد رضـي الله عنـه، قـال: سمعـتُ رسولَ اللهِ ﷺ يقول: «لَوْلا أَنَّكُمْ تُذْنِبُونَ، لَخَلَقَ اللهُ خَلْقاً يُذْنِبُونَ، فَيَسْتَغْفِرُونَ، فَيَغْفِرُ لَهُمْ» رواه مسلم.

424. దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) తెలియ జేశారు: మీరు గనక పాపాలు చేయక పోతే దేవుడు (మీ స్థానంలో) ఇంకొకర్ని సృష్టించి ఉండేవాడు. వారు తప్పుచేసి మన్నింపుకోసం వేడుకుంటూ ఉంటే దేవుడు వారిని మన్నించేవాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

٤٢٥ ـ وعن أبي هريرة رضي الله عنه، قال: كُنَّا قُعُوداً مَعَ رسولِ اللهِ ﷺ، مَعَنَا أَبو بكْرٍ وَعُمَرُ، رضي الله عنهما، في نَفَرٍ، فَقَامَ رسولُ اللهِ ﷺ، مِنْ بَيْنِ أَظْهُرِنَا، فَأَبْطَأَ عَلَيْنَا، فَخَشِينَا أَنْ يُقْتَطَعَ دُونَنَا، فَفَزِعْنَا، فَقُمْنَا، فَكُنْتُ أَوَّلَ مَنْ فَزِعَ، فَخَرَجْتُ أَبْتَغِي رسولَ اللهِ ﷺ، حَتَّى أَتَيْتُ حَائِطاً لِلأَنْصَارِ ـ وَذَكَرَ الحَديثَ بطُوله إلى قوله: ـ فقال رسولُ اللهِ ﷺ: «اذْهَبْ فَمَنْ لَقِيتَ وَرَاءَ هٰذَا الحَائِطِ يَشْهَدُ أَنْ لا إِلٰهَ إِلَّا

425. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : మేమొకసారి దైవప్రవక్త (స)తో పాటు కూర్చొని ఉన్నాం. ఆ సమ యంలో అబూబక్ర్ (రజి) మరియు ఉమర్ (రజి)లు కూడా కొంతమందితో పాటు అక్కడే ఉన్నారు. అంతలో దైవప్రవక్త (స) మా మధ్యనుంచి లేచి ఎక్కడికో వెళ్ళి పోయారు. వెళ్ళి చాలా సేపయినా తిరిగిరాలేదు. ఆయన ఒంటరిగా ఉండటం చూసి శత్రువులు ఆయనకేదయినా నష్టం తలపెట్టా రేమోనన్న భయం మమ్మల్ని పీడించ సాగింది. మేము కంగారుపడి (ఆయన్ని వెతుకుదామని) లేచి నిలబడ్డాం. దైవ

الله، مُسْتَيْقِناً بِهَا قَلْبُهُ فَبَشِّرْهُ بِالجَنَّةِ» رواه مسلم.

ప్రవక్త (స) గురించి అందరికంటే ముందు తల్లడిల్లింది నేనే. కనుక నేను దైవప్రవక్త (స)ను వెతుక్కుంటూ అన్సార్లకు చెందిన ఒక తోట దగ్గరికి చేరుకున్నాను. (ఆ తరువాత హజ్రత్ అబూహురైరా (రజి) జరిగిన కథంతా వివరించారు. అందులో ఆఖరికి దైవ ప్రవక్త (స) తనతో ఇలా అన్నారని తెలియజేశారు:) "వెళ్ళు. ఈ తోట బయట నీకు గట్టి నమ్మకంతో దేవుడు తప్ప నిజమైన ఆరాధ్యదేవుడు మరెవ్వడూ లేడని సాక్ష్యం చెప్పేవాళ్ళు ఎవరు కానవచ్చినా వారికి స్వర్గ శుభ వార్తను వినిపించు." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. విశ్వాసులయిన వారు చివరికి స్వర్గానికి వెళతారన్నదే ఈ హదీసు భావం కూడాను. వారు ప్రారంభంలోనయినా స్వర్గంలో ప్రవేశించవచ్చు లేదా కొంతకాలం నరకంలో శిక్ష అనుభవించిన తరువాత అయినా స్వర్గానికి వెళ్ళవచ్చు. అది దేవుని యిష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. అయితే విశ్వాసులకు శాశ్వత నరక శిక్ష మాత్రం ఉండదు.
2. ప్రస్తుత కాలంలో దైవప్రవక్త (స) 'సర్వాంతర్యామి' అనే మూఢ నమ్మకం మొదలయ్యింది. కొందరు అమాయకులు తమ అజ్ఞానం వల్ల దైవప్రవక్త (స) అన్నిచోట్లా ఉంటారని, మరణించిన తరువాత కూడా ఆయన విశ్వమంతా వ్యాపించి ఉన్నారని గుడ్డిగా నమ్ముతున్నారు. ఈ హదీసు వారి మూఢ నమ్మకాలను త్రోసిపుచ్చుతోంది. దైవప్రవక్త (స) సర్వాంతర్యామి అన్నమాట నిజమయితే ఆయన గైర్హాజరులో సహచరులు ఆయన గురించి కంగారుపడాల్సిన అవసరం ఏముంది?!
3. దైవప్రవక్త సహచరులు ఆయన్ను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకునేవారు. ఆయన ఎక్కడికయినా వెళ్ళి రావటంలో ఏ కాస్త ఆలస్యమయినా సహచరులు ఆయన క్షేమం గురించి కంగారు పడిపోయేవారు. ఈ ధోరణి దైవప్రవక్త పట్ల వారికిగల విపరీతమైన ప్రేమాభిమానాలకు అద్దం పడుతోంది.

426. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం ఒకానొక సందర్భంగా దైవప్రవక్త (స) దివ్య ఖుర్ఆన్‌లో హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) గురించి అల్లాహ్ ప్రస్తావించిన సూక్తిని పఠించారు : ఆయన దైవాన్ని వేడుకుంటూ, "ప్రభూ! ఈ విగ్రహాలు ఎంతోమంది ప్రజల్ని మార్గభ్రష్టత్వానికి గురిచేశాయి. కనుక వారిలో నా విధానాన్ని అనుసరించిన వాడే నా ధర్మంపై ఉన్నాడు (అతనికే నేను బాధ్యుణ్ణి) అని అన్నారు. (ఇబ్రాహీం : 36) తరువాత ఆయన దివ్య ఖుర్ఆన్‌లో ఈసా (అలైహి) పలుకుల్ని గురించి ప్రస్తావించే సూక్తిని పఠించారు: ఆయన ప్రళయ దినాన దేవునితో మాట్లాడుతూ, "నీవు వీరిని శిక్షించదలిస్తే (శిక్షించవచ్చు. ఎందుకంటే) వీరు నీ దాసులు. ఒకవేళ నీవు వీరిని క్షమించి వదలిపెట్టదలచుకుంటే (నీకు ఆ అధికారం కూడా ఉంది.) నిస్సందే హంగా నీవు గొప్ప శక్తి సంపన్నుడవు, తిరుగులేని వివేచనా పరుడవు" అని అంటారు.

(అల్ మాయిదా : 118)

ఈ వాక్యాలు పఠించిన తరువాత దైవప్రవక్త (స) చేతులెత్తి "దేవా! నా అనుచర సమాజం! నా అనుచర సమాజం" అని అంటుండగానే ఆయనకు దుఃఖం ముంచుకువచ్చింది. అది చూసి దేవుడు జిబ్రయీల్ దూతను

٤٢٦ - وعن عبدِ الله بنِ عَمْرِو بنِ العاصِ رضي الله عنهما، أنَّ النبيَّ ﷺ تلا قَوْلَ اللهِ عَزَّ وَجَلَّ في إبراهيم ﷺ: ﴿رَبِّ إِنَّهُنَّ أَضْلَلْنَ كَثِيرًا مِّنَ ٱلنَّاسِ ۖ فَمَن تَبِعَنِى فَإِنَّهُۥ مِنِّى﴾ [إبراهيم: ٣٦]، وَقَوْلَ عيسى ﷺ: ﴿إِن تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ ۖ وَإِن تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنتَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ﴾ [المائدة: ١١٨]، فَرَفَعَ يَدَيْه وقال: «اللَّهُمَّ! أُمَّتِي أُمَّتِي» وَبَكَى، «فقال الله عَزَّ وَجَلَّ: يَا جبريلُ! اذْهَبْ إلى مُحَمَّدٍ وَرَبُّكَ أَعْلَمُ، فَسَلْهُ مَا يُبْكِيهِ؟» فَأَتَاهُ

جِبْرِيلُ، فَأَخْبَرَهُ رسولُ اللهِ ﷺ بِمَا قال وَهُوَ أَعْلَمُ، «فقال اللهُ تعالى: يَا جبريلُ! اذْهَبْ إلى مُحَمَّدٍ فَقُلْ: إِنَّا سَنُرْضِيكَ في أُمَّتِكَ وَلا نَسُوؤُكَ» رواه مسلم.

"జిబ్రయీల్! నీ ప్రభువుకు అంతా తెలుసు (అయితే నామమాత్రానికి) నువ్వు ముహమ్మద్ దగ్గరికి వెళ్లి ఆయన విలపించటానికి కారణమేమిటో అడుగు" అని ఆదేశించాడు. జిబ్రయీల్ (అలైహి) ఆయన దగ్గరికి వచ్చారు. ఆయన తాను (తన అనుచర సమాజం కోసం) ఏమని ప్రార్థించారో జిబ్రయీల్‌కు చెప్పారు. వాస్తవానికి దేవునికి అంతా తెలుసు. అప్పుడు దేవుడు జిబ్రయీల్ దూతతో మళ్ళీ ఇలా అన్నాడు : "జిబ్రయీల్! ముహమ్మద్ దగ్గరికి వెళ్ళి, దేవుడు మిమ్మల్ని మీ అనుచర సమాజం విషయంలో సంతుష్ట పరుస్తాననీ, మిమ్మల్ని అయిష్టానికి గురిచేయనని మాటిస్తున్నాడని చెప్పు." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్తకు తన అనుచర సమాజం పట్ల ఎనలేని ప్రేమాభిమానాలుండేవి. తన అనుచర సమాజంలోని ప్రతి ఒక్కరికీ ప్రళయదినాన విముక్తి లభించాలని ఆయన పరితపించేవారు. మరోవైపు దేవునికి కూడా ముహమ్మద్ (సల్లం) పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంది. ప్రళయదినాన దేవుని కారుణ్యం, దైవప్రవక్త ప్రేమాభిమానాలు తోడయినప్పుడు ముహమ్మద్ (సల్లం) అనుచర సమాజానికి ఎంతో మేలు కలుగుతుంది. ఎంతోమంది విశ్వాసుల విముక్తికి, స్వర్గప్రవేశానికి అది దోహదం చేస్తుంది.

٤٢٧ ـ وعن مُعَاذِ بنِ جَبَلٍ رضي الله عنه، قال: كُنْتُ رِدْفَ النبيِّ ﷺ على حِمارٍ فقال: «يا مُعَاذُ! هَل تَدري مَا حَقُّ اللهِ عَلى

427. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం : ఒకసారి నేను దైవప్రవక్త గాడిదపై ఆయన వెనుక కూర్చొని ఉండగా ఆయన నన్ను పిలిచి, "ముఆజ్! దేవునికి తన దాసులపై, దాసులకు దేవునిపై

عِبَادِهِ، وَمَا حَقُّ الْعِبَادِ عَلَى اللهِ؟» قلت: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قال: «فَإِنَّ حَقَّ اللهِ عَلَى العِبَادِ أَن يَعْبُدُوهُ، وَلَا يُشْرِكُوا بِهِ شَيئاً، وَحَقَّ العِبَادِ عَلَى اللهِ أَنْ لا يُعَذِّبَ مَنْ لا يُشرِكُ بِهِ شَيئاً»، فقلتُ: يا رسولَ اللهِ! أَفَلا أُبَشِّرُ النَّاسَ؟ قال: «لا تُبَشِّرْهُمْ فَيَتَّكِلُوا» متفقٌ عليه.

ఉన్న హక్కులేమిటో నీకేమయినా తెలుసా?" అని అడిగారు. "దేవునికి, దైవప్రవక్తకే బాగా తెలుసు" అని అన్నాను నేను. అప్పుడాయన, "దైవానికి దాసులపై వున్న హక్కు ఏమిటంటే, దాసులు ఆయన్ని మాత్రమే ఆరాధించాలి. ఆయనకు మరెవరినీ సాటి కల్పించకూడదు. అలాగే దేవుడు కూడా తనకు ఇతరుల్ని సాటి కల్పించని దాసుల్ని శిక్షించకుండా ఉండాలి. ఇది దాసుల హక్కు" అని వివరించారు.

అప్పుడు నేను, "దైవప్రవక్తా! నేనీ శుభ వార్త ప్రజలకు తెలియజేయనా?" అని అడిగాను. అందుకాయన "వద్దు, నువ్వీ శుభవార్తను వారికి తెలియజేస్తే, ఇక వారు (ఆచరణలు మానుకొని) దీనిమీదే ఆధారపడి పోతారు" అని హెచ్చరించారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలో తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

సామాన్య ప్రజలు ఈ హదీసును చూసి ఒక్క 'షిర్క్' (బహుదైవారాధన) మినహా ఇతర ఏ పాపాలు చేసినా దేవుడు శిక్షించడని అపార్థం చేసుకునే అవకాశముంది. అందుకే దైవప్రవక్త ఈ విషయం సామాన్య ప్రజలకు తెలియజేయవద్దని ముఆజ్ (రజి)ని వారించారు. లేకపోతే ప్రజలు ఈ హదీసుమీదే ఆధారపడిపోయి ఆచరణకు దూరమయిపోయే ప్రమాదముంది. మనిషి దేవుడు తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం పలికి బహుదైవారాధనకు ఒడిగట్టకుండా ఉంటే అతనికి శాశ్వత నరకయాతన శిక్ష తప్పుతుందన్న మాట వాస్తవమే! అంతిమంగా అతనికి తప్పకుండా స్వర్గం లభిస్తుంది. కాని కొందరు అజ్ఞానులు విశ్వాసి ఎన్ని పాపాలు చేసినా అసలు అతన్ని శిక్షించడమే జరగదనీ, నికార్సయిన విశ్వాసులతో పాటు ప్రారంభంలోనే అతను కూడా స్వర్గంలో ప్రవేశిస్తాడని తలపోస్తుంటారు. ఇతర ఆధారాల ద్వారా ఈ భావన సరైనది కాదని తెలుస్తోంది. మొత్తానికి ఈ హదీసులో విశ్వాసికి నరకశిక్ష ఉండదంటే అర్థం, శాశ్వతనరక శిక్ష తప్పుతుందనేగాని అసలు శిక్షే ఉండదని మాత్రం కాదు.

٤٢٨ ـ وعن البَرَاءِ بن عازبٍ رضي الله عنهما عن النبيِّ ﷺ، قال: «المُسْلِمُ إذَا سُئِلَ في القَبْرِ يَشْهَدُ أَنْ لا إلٰهَ إلَّا الله، وَأَنَّ مُحَمَّداً رسولُ الله، فذلك قولُه تعالى: ﴿ يُثَبِّتُ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ بِٱلْقَوْلِ ٱلثَّابِتِ فِي ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِي ٱلْآخِرَةِ ﴾ [إبراهيم: ٢٧]» متفقٌ عليه.

428. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : సమాధిలో ముస్లింను (అతని విశ్వాసం గురించి) ప్రశ్నించినప్పుడు అతను అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యదేవుడు మరెవ్వడూ లేడనీ, ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం పలుకుతాడు. దివ్య ఖుర్ఆన్ లోని "విశ్వాసులకు దేవుడు ఒక స్థిరమైన వాక్కు ద్వారా ఇహపరాల్లోనూ నిలకడను ప్రసాదిస్తాడు" (ఇబ్రాహీం : 27) అనే దైవసూక్తి చెప్పేది కూడా ఇదే!

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇబ్రాహీం సూరా వ్యాఖ్యానం, సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన దివ్య ఖుర్ఆన్ సూక్తికి ఈ హదీసు ఒక వివరణ లాంటిది. మరణించిన వ్యక్తిని సమాధిలో పూడ్చిపెట్టిన తరువాత అతని దగ్గరకు ఇద్దరు దైవదూతలు వచ్చి అతని విశ్వాసం గురించి ప్రశ్నిస్తారు. మానవుల్లో ప్రతి ఒక్కరినీ ఈ విధంగా ప్రశ్నించటం జరుగుతుంది. అలాంటి సందర్భంలో విశ్వాసులకు దేవుడు ప్రత్యేకమైన బలిమిని ప్రసాదిస్తాడు. దాని ఆధారంగా వారు సరైన జవాబు చెప్పగల్గుతారు.

٤٢٩ ـ وعن أنسٍ رضي الله عنه عن رسولِ اللهِ ﷺ قال: «إنَّ الكَافِرَ إذَا عَمِلَ حَسَنَةً، أُطعِمَ بِهَا طُعمَةً مِنَ الدُّنْيَا، وَأَمَّا المُؤْمِنُ، فَإنَّ اللهَ تَعَالَى يَدَّخِرُ لَهُ حَسَنَاتِهِ فِي الآخِرَةِ، وَيُعْقِبُهُ رِزْقاً في الدُّنْيَا عَلى طَاعَتِهِ». وفي روايةٍ: «إنَّ الله لا يَظْلِمُ مُؤْمِناً حَسَنَةً يُعْطَى بِهَا في الدُّنْيَا، وَيُجْزَى

429. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అవిశ్వాసి ఏదయినా సత్కార్యం చేస్తే ఇహలోకంలోనే అతనికి ఏదో ఒకవిధంగా దాని ప్రతిఫలాన్ని తినిపించటం జరుగుతుంది. (పరలోకంలో దానికి ఎలాంటి ప్రతిఫలం మిగిలి ఉండదు). కాని అదే విశ్వాసి (ఏదయినా సత్కార్యం చేస్తే) దేవుడు అతని సత్కా

بِهَا فِي الآخِرَةِ، وَأَمَّا الكَافِرُ، فَيُطْعَمُ بِحَسَنَاتِ مَا عَمِلَ لِلهِ تعالى فِي الدُّنْيَا حَتَّى إِذَا أَفْضَى إِلى الآخِرَةِ، لَمْ يَكُنْ لَهُ حَسَنَةٌ يُجْزَى بِهَا» رواه مسلم.

ర్యాలను పరలోకం కోసం నిక్షేపంగా ఉంచుతాడు. (అంతేకాదు) అతని విధేయత మూలంగా ఇహలోకంలోనూ అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దేవుడు ఏ విశ్వాసికీ అతని సత్కార్యాల విషయంలో అన్యాయం చెయ్యడు. ఇహలోకంలోనూ, పరలోకంలోనూ అతనికి అతను చేసిన సత్కార్యానికి బదులుగా ప్రతిఫలం లభిస్తుంది. కాని అవిశ్వాసి మాత్రం దేవుని కోసం చేసే సత్కార్యాల ప్రతిఫలాన్ని ఇహలోకంలోనే పొందుతాడు. ఆఖరికి పరలోకానికి వచ్చినప్పుడు ప్రతిఫలం పొందగలిగే సత్కార్య మేదీ అతని దగ్గర మిగిలుండదు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రళయ వర్ణన ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో అవిశ్వాసులు కూడా ఎన్నో ప్రజోపయోగ కార్యాలు చేస్తుంటారు. కాని సిరిసంపదల రూపేణాగాని, గౌరవమర్యాదల రూపేణాగాని ఇహలోకంలోనే దేవుడు వారికి దాని ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. పరలోకంలో వారికోసం ఎలాంటి పుణ్యాన్ని మిగిల్చి ఉంచడు. ఎందుకంటే పరలోకంలో పుణ్యం పొందటానికి మనిషి తప్పకుండా దేవుణ్ణి, సత్యధర్మాన్ని విశ్వసించే వాడయి ఉండాలి. ఆ విశ్వాసం లేనివారు పరలోక పుణ్యానికి నోచుకోలేరు. ఆచరణ దైవసన్నిధిలో స్వీకృతిని పొందాలంటే దానికి విశ్వాస బలం తోడు కావాలి.

٤٣٠ ـ وعن جابرٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَثَلُ الصَّلَوَاتِ الخَمْسِ كَمَثَلِ نَهْرٍ جَارٍ غَمْرٍ عَلى بَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ مِنْهُ كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ» رواه مسلم. «الْغَمْرُ»: الْكَثِيرُ.

430. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఐదు పూటలా నమాజ్ (చేయటం) మీ వాకిలిముందు నుంచి నిండుగా ప్రవహిస్తున్న కాలువలో రోజుకి ఐదుసార్లు స్నానం చేయటంతో సమానం. *(ముస్లిం)*

అల్ గమ్ర్ అంటే నిండుగా, అధికంగా
అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతిరోజూ ఐదుపూటల నమాజ్ చేస్తే, దానివల్ల కలిగే ప్రయోజనం ఏమిటో ఈ హదీసులో వివరించటం జరిగింది. రోజూ ఐదుసార్లు స్నానం చేసే మనిషి శరీరంపై మురికి మాలిన్యాలు ఉండనట్లే ఐదుపూటల నమాజ్ చేస్తే చిన్నాచితకా పాపాలన్నీ సమసిపోతాయి. దేవుణ్ణి క్షమాభిక్ష కోరుకుంటే పెద్ద పాపాలు కూడా క్షమించబడతాయి. సాధారణంగా ఐదు పూటలా నమాజ్ చేసే వ్యక్తి ఘోరపాపాలకు పాల్పడడు. ఎప్పుడైనా పొరపాటున తన వల్ల పెద్ద పాపమేదయినా జరిగిపోయినా వెంటనే పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ దైవాన్ని క్షమాభిక్షపెట్టమని ప్రార్థిస్తాడు. ఆ విధంగా ఐదుపూటలా నమాజ్ పాటించేవ్యక్తి పాపాల నుండి ప్రక్షాళనం పొందుతాడు.

٤٣١ ـ وعن ابنِ عباسٍ رضي الله عنهما، قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «مَا مِنْ رَجُلٍ مُسْلِمٍ يَمُوتُ فَيَقُومُ عَلى جَنَازَتِهِ أَرْبَعُونَ رَجُلاً لا يُشْرِكُونَ بِاللهِ شَيئاً إِلَّا شَفَّعَهُمُ اللهُ فيهِ» رواه مسلم.

431. దైవప్రవక్త (స) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు : మరణించిన ఒక ముస్లిం వ్యక్తి జనాజా నమాజ్‌లో అల్లాహ్‌కు ఇతర దేవుళ్ళను సాటికల్పించకుండా ఉండే నలభైమంది జనం గనక పాల్గొంటే దేవుడు అతని విషయంలో వారు చేసే సిఫారసును తప్పకుండా అంగీకరిస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జానాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఎవరి జనాజా నమాజ్‌లోనయినా నలభైమంది ఏకేశ్వరోపాసకులు హాజరై మరణించిన వ్యక్తి మన్నింపు కోసం ప్రార్థిస్తే దేవుడు తప్పకుండా వారి ప్రార్థనను స్వీకరిస్తాడు. ఇక్కడ సిఫారసును అంగీకరించటమంటే భావం ఇదే! మరోవైపు మృతుడు కూడా సిఫారసు అంగీకరించబడటానికి అర్హుడయి ఉండాలన్న విషయాన్ని మాత్రం మరువరాదు.
2. జనాజా నమాజ్‌లో ఏకేశ్వరోపాసకులు ఎంత ఎక్కువమంది హాజరైతే మరణించిన వ్యక్తికి అంత మంచిదని పై హదీసుద్వారా బోధపడుతోంది.

٤٣٢ ـ وعن ابنِ مسعودٍ رضي الله عنه قال: كُنَّا مَعَ رسولِ اللهِ ﷺ في قُبَّةٍ نَحواً مِنْ أَرْبَعينَ، فقال: «أَتَرضَوْنَ أَنْ تَكُونُوا رُبُعَ أَهْلِ الجَنَّةِ؟» قُلْنَا: نَعَمْ، قال: «أَتَرْضَوْنَ أَنْ تَكُونُوا ثُلُثَ أَهْلِ الجَنَّةِ؟» قُلْنَا: نَعَم، قال: «وَالَّذي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ! إِنِّي لأَرْجُو أَنْ تَكُونُوا نِصْفَ أَهْلِ الجَنَّةِ، وَذَلِكَ أَنَّ الجَنَّةَ لا يَدْخُلُهَا إِلَّا نَفْسٌ مُسْلِمَةٌ، وَمَا أَنْتُمْ في أَهْلِ الشِّرْكِ إِلَّا كَالشَّعْرَةِ البَيْضَاءِ في جِلْدِ الثَّوْرِ الأَسْوَدِ، أَوْ كَالشَّعْرَةِ السَّوْدَاءِ في جِلْدِ الثَّوْرِ الأَحْمَرِ» متفقٌ عليه.

432. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం : ఒకసారి మేము దాదాపు నలభై మంది (సహచరులం) దైవప్రవక్తతో పాటు ఓ గుడారంలో ఉన్నాము. ఆ సందర్భంలో దైవప్రవక్త (స) మాతో మాట్లాడుతూ, "మొత్తం స్వర్గవాసుల్లో మీరు నాల్గోవంతు సంఖ్యలో ఉంటారంటే అది మీకు సంతోషకరమేనా?" అని అడిగారు. దానికి మేము 'సంతోషకరమే' అని సమాధానమిచ్చాం. తిరిగి ఆయన "మరి మీరు స్వర్గవాసుల్లో మూడోవంతు సంఖ్యలో ఉంటారంటే అది మీకు సంతోషకరమేనా?" అని అడిగారు. దానికి 'సంతోషకరమే' అని అన్నాం. ఆ తరువాత ఆయన, "మరి స్వర్గంలో సగం మంది మీరే ఉంటారంటే అది మీకు సంతోషకరమేనా" అని మళ్ళీ అడిగారు. మేము 'సంతోషకరమే!' అని అన్నాం.

అప్పుడాయన ఇలా తెలియజేశారు : ఎవరి గుప్పెట్లోనయితే ముహమ్మద్ ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మొత్తం స్వర్గవాసుల్లో సగం మంది మీరే ఉంటారని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే (దైవాజ్ఞల్ని) శిరసావహించినవాడే స్వర్గంలో ప్రవేశిస్తాడు. బహుదైవారాధకులతో పోల్చుకుంటే మీ సంఖ్య నల్లెద్దు చర్మంపై తెల్లవెంట్రుకలా లేదా ఎర్రెద్దు చర్మంపై నల్ల వెంట్రుకలా ఉంటుంది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. బహుదైవారాధకులకు భిన్నంగా విశ్వాసులు అత్యల్ప సంఖ్యలో ఉంటారని ఈ హదీసు ద్వారా అవగతమవుతోంది. దివ్య ఖుర్‌ఆన్ కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది.
2. రెండో విషయం ఏమిటంటే స్వర్గంలో ముహమ్మద్ అనుచర సమాజంలోని విశ్వాసులు అత్యధిక సంఖ్యలో దాదాపు సగం మంది ఉంటారు. ఇది ముహమ్మద్ (స) అనుచర సమాజానికి ఎంతో గొప్ప శుభవార్త!

٤٣٣ ـ وعن أبي موسى الأشعري رضي الله عنه، قال: قال رسولُ الله ﷺ: «إذَا كَانَ يَوْمُ الْقِيَامَةِ دَفَعَ اللهُ إلى كُلِّ مُسْلِمٍ يَهُودِيّاً أَوْ نَصرَانِيّاً فَيَقُولُ: هٰذَا فِكَاكُكَ مِنَ النَّارِ». وفي روايةٍ عنهُ عنِ النبيِّ ﷺ قال: «يَجِيءُ يَوْمَ القِيَامَةِ نَاسٌ مِنَ المُسْلِمِينَ بِذُنُوبٍ أَمْثَالِ الجِبَالِ يَغْفِرُهَا اللهُ لَهُم» رواه مسلم.. قوله: «دَفَعَ إلى كُلِّ مُسْلِمٍ يَهُودِيّاً أَوْ نَصْرَانِيّاً فَيَقُولُ: هٰذَا فِكَاكُكَ مِنَ النَّارِ» مَعْنَاهُ مَا جَاءَ في حديث أبي هريرة رضي اللهُ عنهُ: «لِكُلِّ أَحَدٍ مَنْزِلٌ فِي الجَنَّةِ، وَمَنْزِلٌ في النَّارِ، فَالمُؤْمِنُ إذَا دَخَلَ الجَنَّةَ خَلَفَهُ الكَافِرُ في النَّارِ، لأَنَّهُ

433. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రళయ దినాన దేవుడు ప్రతి ముస్లింకు ఒక యూదుణ్ణిగానీ, క్రైస్తవుణ్ణిగాని ఇచ్చి, "ఇతను నీ నరక శిక్షకు పరిహారంగా పనికొస్తాడు' అని అంటాడు.

వేరొక ఉల్లేఖనంలో అబూ మూసా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు: ప్రళయ దినాన కొంతమంది ముస్లింలు కొండల మాదిరి పాపాలను వెంటబెట్టుకొని వస్తారు. దేవుడు వారిని (కూడా) క్షమిస్తాడు. *(ముస్లిం)*

'దేవుడు ప్రతి ముస్లింకు ఒక యూదుణ్ణిగాని, క్రైస్తవుణ్ణిగాని అప్పగిస్తాడ'న్న మాటను అబూ హురైరా (రజి) ఉల్లేఖించిన వేరొక హదీసులోని విషయం విపులీకరిస్తోంది. ప్రతి మనిషికీ స్వర్గంలో ఒక స్థానం, నరకంలో ఒక స్థానం ఉంటుంది. ఒక విశ్వాసి స్వర్గానికి పోయినప్పుడు నరకంలో అతని స్థానాన్ని ఎవడో ఒక అవిశ్వాసి పూరించుకుంటాడు. అతని అవిశ్వాసం మూలంగానే అతనికా గతి పడుతుంది.

مُسْتَحِقٌّ لِذٰلِكَ بِكُفْرِهِ». وَمَعْنَى «فِكَاكُكَ»: أَنَّكَ كُنْتَ مُعَرَّضاً لِدُخُولِ النَّارِ، وَهٰذَا فِكَاكُكَ؛ لِأَنَّ اللهَ تعالى قَدَّرَ لِلنَّارِ عَدَداً يَمْلَؤُهَا، فَإِذَا دَخَلَهَا الكُفَّارُ بِذُنُوبِهِمْ وَكُفْرِهِمْ، صَارُوا فِي مَعْنَى الفِكَاكِ لِلْمُسْلِمِينَ، والله أعلم.

'ఇతను నీ నరకశిక్షకు పరిహారమంటే' వాస్తవానికి నీవు నరకానికి పోవలసిన వాడివి. కాని ఈ అవిశ్వాసి నీ నరక శిక్షకు పరిహారమయ్యాడని అర్థం. దేవుడు నరకాన్ని ఓ నిర్ణీత సంఖ్యలో (అవిశ్వాసులతో) నింపాలని నిర్ణయించాడు. కాబట్టి అవిశ్వాసులు తమ అవిశ్వాస వైఖరి, తాము చేసుకున్న పాపాల మూలంగా నరకంలో ప్రవేశించినప్పటికీ వారు ముస్లింల పాలిట పరిహారంగా పరిగణించ బడతారు. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

٤٣٤ ـ وعن ابنِ عمرَ رضيَ الله عنهما قال: سمِعْتُ رسولَ الله ﷺ يقول: «يُدْنَى المُؤْمِنُ يَوْمَ القِيَامَةِ مِنْ رَبِّهِ حَتَّى يَضَعَ كَنَفَهُ عَلَيْهِ، فَيُقَرِّرُهُ بِذُنُوبِهِ، فيقولُ: أَتعرِفُ ذَنْبَ كَذَا؟ أَتعرِفُ ذَنْبَ كَذَا؟ فيقول: رَبِّ أَعْرِفُ، قال: فَإِنِّي قَد سَتَرْتُهَا عَلَيْكَ في الدُّنْيَا، وَأَنَا أَغْفِرُهَا لَكَ اليَومَ،

434. దైవప్రవక్త (స) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) తెలియజేశారు : విశ్వాసి ప్రళయదినాన తన ప్రభువుకు దగ్గరవుతాడు. ఆయన అతన్ని తన కారుణ్య ఛాయల్లోకి తీసుకుంటాడు. ఆ తరువాత అతను తన పాపాలను ఒప్పుకునేలా చేస్తాడు. "ఫలానా నేరంతో నీకు సంబంధముంది కదూ! నువ్వు ఫలానా పాపం చేశావు కదూ!" అని అడుగుతాడు. దానికి విశ్వాసి "చేశాను ప్రభూ!" అని ఒప్పుకుంటాడు. అప్పుడు దేవుడు, "ప్రపంచంలో నీ పాపాలను (ప్రజల ముందు బహిర్గతం కాకుండా) దాచి ఉంచాను. మళ్ళీ ఈ రోజు వాటిని (కూడా) క్షమిస్తున్నాను" అని అంటాడు. ఆ తరువాత (దుష్కర్మలు క్షమించ

فَيُعطَى صَحِيفَةَ حَسَنَاتِهِ» متفقٌ عليه. బడగా మిగిలిన) సత్కర్మల పత్రం అతనికి ఇవ్వబడుతుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని హూద్ సూరా వ్యాఖ్యానం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయదినాన దేవుడు తానుకోరిన విశ్వాసుల పట్ల ప్రత్యేక వ్యవహారం చేస్తాడనీ, వారి పాపాలను ముందుగానే క్షమించి స్వర్గంలో ప్రవేశింపజేస్తాడనటానికి ఈ హదీసు ప్రబల తార్కాణం.

٤٣٥ ـ وعن ابن مسعودٍ، رضي الله عنه، أنَّ رَجُلاً أَصَابَ مِن امْرَأَةٍ قُبْلَةً، فَأَتَى النَّبيَّ ﷺ، فأخبرَه، فأنزل الله تعالى: ﴿ وَأَقِمِ الصَّلَوٰةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ ٱلَّيْلِ ۚ إِنَّ ٱلْحَسَنَٰتِ يُذْهِبْنَ ٱلسَّيِّـَٔاتِ ﴾ [هود: ١١٤] فقال الرجل: ألي هذا يا رسولَ الله ؟! قال: «لِجَمِيعِ أُمَّتي كُلِّهِمْ» متفقٌ عليه.

435. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం : ఒక వ్యక్తి ఓ స్త్రీని ముద్దాడాడు. కాని తరువాత (పాపభీతితో) దైవప్రవక్త దగ్గరికి వచ్చి, తన తప్పుని ఒప్పుకున్నాడు. ఆ సందర్భంగా దేవుడు (దివ్య ఖుర్‌ఆన్‌లోని) ఈ సూక్తిని అవతరింపజేశాడు. "నమాజును స్థాపించు - పగలు రెండు సంధ్యావేళల్లోనూ, కొంత రాత్రి గడిచిన తరువాతనూ. నిస్సందేహంగా సత్కర్మలు, దుష్కర్మల్ని దూరం చేస్తాయి." (హూద్ : 114) "ఈ ఆదేశం నాకొక్కడికేనా దైవప్రవక్తా!" అని అడిగాడా వ్యక్తి. దానికి సమాధానంగా "(లేదు). నా అనుచర సమాజంలోని వారందరికీ" అని అన్నారు దైవప్రవక్త (సల్లం). *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నమాజ్ వ్యవధుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. నమాజ్ చేయటం వల్ల చిన్న చిన్న పాపాలన్నీ క్షమించబడతాయి.
2. దివ్య ఖుర్‌ఆన్‌లోని సూక్తులు ఓ ప్రత్యేక సందర్భానికి సంబంధించి అవతరించినవే అయినప్పటికీ అవి అన్ని కాలాల్లోనూ, అందరికీ వర్తిస్తాయి.

٤٣٦ ـ وعن أنَسٍ، رضي الله عنه، قال: جَاءَ رَجُلٌ إلى النبيِّ ﷺ فقال: يا رسولَ اللهِ! أَصَبْتُ حدّاً، فَأَقِمْهُ عَلَيَّ، وَحَضَرتِ الصَّلاةُ، فَصَلَّى مَعَ رسولِ اللهِ ﷺ، فَلَمَّا قَضَى الصَّلاةَ قال: يا رسولَ اللهِ! إنِّي أَصَبْتُ حدّاً، فأَقِمْ فيَّ كتَابَ اللهِ. قال: «هَلْ حضَرْتَ مَعَنَا الصَّلاةَ» قال: نَعم. قال: «قد غُفِرَ لَكَ» متفقٌ عليه. وقوله: «أَصَبْتُ حَدّاً» معناه: مَعْصِيَةً تُوجِبُ التَّعْزِير، وَلَيْسَ الْمُرَادُ الحَدَّ الشَّرْعِيَّ الحَقِيقِيَّ كَحَدِّ الزِّنَا والخمر وَغَيْرِهِمَا، فإنَّ هٰذِهِ الحُدودَ لا تَسْقُطُ بِالصلاةِ، ولا يجوز لِلإمامِ تَرْكُهَا.

436. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నేను శిక్షార్హమైన తప్పు చేశాను. కాబట్టి నాకు శిక్ష విధించండి" అని విన్నవించుకున్నాడు. అంతలోనే నమాజ్‌కు వేళ అయింది. ఆ వ్యక్తి (కూడా) దైవప్రవక్తతో పాటు నమాజ్ చేశాడు. నమాజ్ ముగించుకున్న తరువాత "దైవప్రవక్తా! నేను శిక్షార్హమైన తప్పు చేశాను. కాబట్టి నాకు శిక్ష విధించండి" అని మళ్ళీ విన్నవించుకున్నాడా వ్యక్తి. దానికి ఆయన "నువ్వు మాతో పాటు నమాజ్ చేశావు కదూ!" అని అడిగారు. ఆ వ్యక్తి చేశానన్నాడు. "మరయితే నీ తప్పు క్షమించబడింది" అని అన్నారు దైవప్రవక్త (సల్లం).

(బుఖారీ - ముస్లిం)

హదీసులోని 'అసబ్‌తు హద్దన్' అనే పదానికి నా వల్ల శిక్షార్హమైన పాపం జరిగి పోయిందని అర్థం. అయితే ఇక్కడ దాని భావం వ్యభిచారం, మద్యపానం లాంటి నేరాలకు విధించే షరీఅత్ పరమైన శిక్ష అని ఎంతమాత్రం కాదు. ఎందుకంటే అటువంటి పెద్ద నేరాలకు విధించే శిక్షలు నమాజ్ చేసినంత మాత్రాన తప్పవు. ఆఖరికి రాజ్యాధి నేతకు కూడా ఆ శిక్షను తొలగించే అధికారం లేదు.

(సహీహ్ బుఖారీలోని 'పోరాటకుల' ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

٤٣٧ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «إنَّ الله لَيَرْضَى عن الْعَبْدِ أَنْ يَأْكُلَ الأَكْلَةَ، فَيَحْمَدُهُ عَلَيها، أَوْ يَشْرَبَ الشَّرْبَةَ، فَيَحْمَدُهُ عَلَيها» رواه مسلم. «الأَكْلَةُ»: بفتح الهمزة وهي المرةُ الواحدةُ مِنَ الأكلِ كَالْغَدوَةِ والْعَشْوَةِ، والله أعلم.

437. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : దాసుడు అన్నం తిని లేదా నీళ్లు త్రాగి దేవునికి కృతజ్ఞతలు చెప్పుకుంటే దేవుడు ఎంతగానో సంతోషిస్తాడు.

ఒకసారి అన్నం తినటాన్ని 'అక్లా' అని అంటారు. ఉదా : ఉదయంగాని, సాయంత్రంగాని తీసుకునే ఆహారం.

(సహీహ్ ముస్లింలోని, దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

భోజనాదులు సేవించిన తరువాత 'అల్‌హమ్దు లిల్లాహ్' అంటూ దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. సంప్రదాయ బద్ధమైన ప్రార్థన ఏదయినా చేసుకుంటే ఇంకా మంచిది. ఉదాహరణకు ఈ ప్రార్థన:

"అల్‌హమ్దు లిల్లాహిల్లజీ అత్‌అమ వ సఖా వ సవ్వగహూ వ జఅల లహూ మఖ్‌రజా."

(అల్లాహ్‌కు కృతజ్ఞతలు. ఆయన తినిపించాడు, త్రాపించాడు. తిన్న ఆహారం సయించేలా చేశాడు. దాని విసర్జనకు ఒక మార్గాన్ని కూడా ఏర్పాటు చేశాడు.) (అబూ దావూద్)

ఇదిగాక ఇంకా ఎన్నో ప్రార్థనలు ఉన్నాయి. వాటిలో ఏదయినా చదువుకోవచ్చు.

ఇకపోతే 'దైవకారుణ్యం పట్ల ఆశాభావం' అనే అధ్యాయం క్రింద అన్నపానీయాలకు సంబంధించిన హదీసుని ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటంటే మనిషి తిన్నప్పుడు, త్రాగినప్పుడు, లేచినప్పుడు, పడుకున్నప్పుడు సర్వావస్థల్లోనూ దైవాన్ని స్మరిస్తూ ఉండాలి. అప్పుడే దైవకారుణ్యం పట్ల ఆశాభావాన్ని కల్గివుండటానికి అర్థం ఉంటుంది. అలాగే; దైవం గనక తలచుకుంటే ఈ అనుగ్రహాలన్నింటినీ తిరిగి లాక్కోగలడనీ లేదా అనుగ్రహాలు పుష్కలంగా ఉన్నా మనిషికి వాటిని అనుభవించే భాగ్యం దక్కకుండా చేయవచ్చన్న సంగతిని మరువరాదు. దైవం ఈ దుస్థితి నుండి మనల్ని రక్షించుగాక!

٤٣٨ ـ وعن أبي موسى، رضي الله عنه عن النبيِّ ﷺ، قال: «إنَّ الله تعالى،

438. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: పగలు తప్పు చేసేవాడు పశ్చాత్తాపం చెందితే అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించటానికి దేవుడు రాత్రి తన

يَبْسُطُ يَدَهُ بِاللَّيْلِ لِيَتُوبَ مُسِيءُ النَّهَارِ، وَيَبْسُطُ يَدَهُ بِالنهارِ لِيَتُوبَ مُسِيءُ اللَّيْلِ حتى تَطْلُعَ الشمسُ مِنْ مَغْرِبِها» رواه مسلم.

చేయిని చాస్తాడు. రాత్రి తప్పు చేసిన వాడు పశ్చాత్తాపం చెందితే అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించటానికి పగలు తన చేయిని చాస్తాడు. ఈ పరంపర సూర్యుడు పశ్చిమం నుండి ఉదయించే వరకు (అంటే ప్రళయం వరకు) కొనసాగుతూనే ఉంటుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణంగా మనం ఏదైనా వస్తువు తీసుకోవాలనుకున్నప్పుడు చేతులు చాస్తాము, వద్దనుకుంటే చేతులు ముడుచుకుంటాము. ఇక్కడ కూడా దేవుడు చేయి చాపుతాడంటే ఆయన దాసుల పశ్చాత్తాపాల్ని స్వీకరిస్తాడనే అర్థం.

ఇకపోతే దేవుడు చేయి చాపే తీరుని మనం ఊహించలేము. ఆ స్థితిని మనం విశ్వంలోని ఇతర వస్తువులతో కూడా పోల్చలేము. అయితే దేవుని ఇతర గుణగణాల మాదిరిగానే దీనిని కూడా విశ్వసించటం విధి. మరో విషయం ఏమిటంటే దేవుడు తన దాసుల పశ్చాత్తాపాన్ని ప్రళయం రానంతవరకూ స్వీకరిస్తూనే ఉంటాడు. ప్రళయానికి ముందు సూర్యుడు పడమటి నుంచి ఉదయించగానే ఈ పరంపర ఆగిపోతుంది. ఇక ఆ తరువాత విశ్వసించినా, పశ్చాత్తాపపడినా ప్రయోజనం ఉండదు. కనుక పాపాలపై పశ్చాత్తాప పడటంలో ఆలస్యం చేయకూడదు. సమయం మించిపోకమునుపే బాధాతప్త హృదయంతో పశ్చాత్తాపం చెందాలి.

٤٣٩ ـ وعن أبي نَجِيحٍ عَمرِو بنِ بَسَةَ ـ بفتح العين والباء ـ السُّلَمِيِّ، رضيَ اللهُ عنه، قال: كنتُ وَأَنَا في الجَاهِلِيَّةِ أَظُنُّ أَنَّ النَّاسَ عَلى ضَلالَةٍ، أَنَّهُمْ لَيْسُوا على شيءٍ، وَهُمْ يَعْبُدُونَ الأَوْثَانَ، فَسَمِعْتُ بِرَجُلٍ بِمَكَّةَ يُخْبِرُ أَخْبَاراً، فَقَعَدْتُ عَلى رَاحِلَتِي، فَقَدِمْتُ عَلَيْهِ، فإذا رسولُ اللهِ ﷺ، مُسْتَخْفِياً جُرَآءُ عليهِ قَوْمُهُ، فَتَلَطَّفْتُ حَتَّى دَخَلْتُ عَلَيْهِ

439. హజ్రత్ అబూ నజీహ్ అమ్ర్ బిన్ అబసా సులమీ (రజి) కథనం : (ఇస్లాంకు మునుపు) అజ్ఞాన కాలంలో నేను, ప్రజలు భ్రష్ట మార్గంలో నడుస్తున్నారని, వారు ఆచరిస్తున్నది (నిజ) ధర్మం కాదని అనుకుంటూ ఉండేవాణ్ణి. ఆ కాలంలో ప్రజలు విగ్రహాలను ఆరాధించేవారు. ఇది ఇలా ఉండగా ఒకసారి నేను మక్కాలో ఎవరో వ్యక్తి (విగ్రహారాధనకు వ్యతిరేకంగా) మాట్లాడుతున్నాడని విన్నాను. ఆ వార్త

بِمَكَّةَ، فقلتُ له: ما أنتَ؟ قال: «أنَا نَبيٌّ» قلتُ: وما نبيٌّ؟ قال: «أرْسَلَني اللهُ» قلتُ: وبأيِّ شَيْءٍ أرْسَلَكَ؟ قال: «أرْسَلَني بِصِلَةِ الأرْحام، وكَسْرِ الأوْثانِ، وَأنْ يُوَحَّدَ اللهُ لا يُشْرَكُ بِهِ شَيْءٌ» قلتُ: فمَن مَعَكَ عَلَى هَذا؟ قال: «حُرٌّ وَعَبْدٌ» ومعهُ يَوْمَئِذٍ أبو بكرٍ وبِلالٌ، رضي الله عنهما، قلت: إنِّي مُتَّبِعُكَ، قال: «إنَّكَ لَنْ تَسْتَطِيعَ ذلكَ يَوْمَكَ هٰذا؛ ألا تَرَى حَالي وحالَ النَّاسِ؟ ولٰكِنِ ارْجِعْ إلى أهْلِكَ فَإذا سَمِعْتَ بي قد ظَهَرْتُ فَأْتِني» قال: فَذَهَبْتُ إلى أهْلي، وَقَدِمَ رسولُ اللهِ ﷺ المَدِينَةَ، وكنتُ في أهْلي، فَجَعَلْتُ أتَخَبَّرُ الأخْبارَ، وَأسْألُ النَّاسَ حينَ قَدِمَ المدينةَ، حَتَّى قَدِمَ نَفَرٌ مِنْ أهْلِ المدينةَ، فقلتُ: مَا فَعَلَ هذا الرَّجُلُ

విని నేను నా వాహనంపై కూర్చొని ఆయన దగ్గరికి వెళ్ళాను. అక్కడికి వెళ్ళిన తర్వాత దైవప్రవక్త (స) తన ఉద్యమాన్ని రహస్యంగా నడుపుతున్నారని, ఆయన జాతివారు ఆయన్ని అణగద్రొక్కటానికి ప్రయత్నిస్తున్నారని తెలిసింది. అందుకని నేను కూడా రహస్యంగానే మక్కాలో దైవప్రవక్త (స) దగ్గరికి చేరుకున్నాను. (ఆ సందర్భంగా నేనాయన్ని కొన్ని ప్రశ్నలడిగాను.)

(ముందుగా) నేను "మీరెవరు?" అని అడిగాను. "దైవప్రవక్తను" అని ఆయన సమాధానమిచ్చారు. తరువాత నేను "దైవప్రవక్త అని ఎవరిని అంటారు" అని అడిగాను. "(దేవుని తరపునుండి పంప బడేవాడు) నన్ను దేవుడు పంపాడు" అని సమాధాన మిచ్చారాయన. "దేవుడు మిమ్మల్ని దేనికోసం పంపాడు" నేను మళ్ళీ అడిగాను. దానికి సమాధానంగా ఆయన "బంధువుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పటానికి, విగ్రహాలను పగలగొట్టటానికి, ఒక్క అల్లాహ్‌యే పూజించబడటానికీ, (ప్రజలు) ఇతరుల్ని ఆయనకు సాటి కల్పించకుండా ఉండటానికి నేను పంపబడ్డాను" అని అన్నారు. "ఈ పనిలో మీకు తోడుగా ఎవరున్నారు?" అని అడిగాను. "ఒక స్వేచ్ఛాపరుడు, ఒక బానిస" అని అన్నారాయన. ఆ సమయంలో ఆయన

الذي قدم المدينة؟ فقالوا: النَّاسُ إليهِ سِرَاعٌ وَقَدْ أَرَادَ قَوْمُه قَتْلَهُ، فَلَمْ يَسْتَطِيعُوا ذلِكَ، فَقَدِمتُ المدينَةَ، فَدَخَلتُ عليهِ، فقلتُ: يا رسولَ الله! أتَعرِفُني؟ قال: «نَعم أنتَ الَّذي لَقيتَني بِمكةَ» قال: فقلتُ: يا رسولَ الله! أَخبِرْني عمَّا عَلَّمَكَ اللهُ وَأَجْهَلُهُ، أخبِرْني عَنِ الصَّلاةِ؟ قال: «صَلِّ صَلاةَ الصُّبحِ، ثُمَّ اقْصُرْ عَنِ الصَّلاةِ حَتَّى تَرْتَفِعَ الشَّمْسُ قِيدَ رُمحٍ، فَإنَّها تَطْلُعُ حِينَ تَطْلُعُ بَيْنَ قَرْنَي شَيْطَانٍ، وَحِينَئِذٍ يَسْجُد لها الكُفَّارُ، ثُمَّ صَلِّ، فَإنَّ الصَّلاةَ مشهودةٌ مَحضورَةٌ حتى يستَقِلَّ الظِّلُّ بالرُّمحِ، ثُمَّ اقْصُر عن الصَّلاةِ، فإنه حينئذٍ تُسْجَرُ جَهَنَّمُ، فإذا أقبل الفَيءُ فصَلِّ، فإنَّ الصَّلاةَ مَشهودةٌ مَحضورةٌ حتى

వెంట హజ్రత్ అబూబక్ర్ (రజి) మరియు బిలాల్ (రజి) ఉన్నారు.

ఆ తరువాత 'నేను కూడా తమరి బాటలో నడవాలనుకుంటున్నాను' అని అన్నాను. ప్రస్తుతం నువ్వు ఆ పని చేయలేవు. నాకూ - ప్రజలకూ మధ్య ఏర్పడిన ఘర్షణాత్మకమైన పరిస్థితుల్ని నువ్వు చూస్తున్నావుగా? కనుక ప్రస్తుతం నీవు ఇంటికి వెళ్ళిపో. నేను (అవిశ్వాసులపై) విజయం సాధించానని తెలుసుకున్నప్పుడు తిరిగి నా దగ్గరికి రా" అని చెప్పి పంపించారు దైవప్రవక్త (స).

నేను ఇంటికి తిరిగొచ్చేశాను. కొంత కాలానికి దైవప్రవక్త (మక్కా వదలిపెట్టి) మదీనాకు వెళ్ళిపోయారు. ఆ సమయంలో నేను ఇంటిదగ్గరే ఉన్నాను. దైవప్రవక్త (స) గురించి సమాచారం తెలునుకోవటం ప్రారంభించాను. ఆయన మదీనా వెళ్ళిపోయిన తరువాత నేనాయన్ని గురించి ప్రజలను అడిగి తెలుసుకునేవాణ్ణి. ఆ కాలంలోనే మదీనావాసుల బృందం ఒకటి ఇటు రావటం జరిగింది. నేను వాళ్ళను "మక్కా నుండి మదీనాకు వచ్చినాయన ఎలాగున్నారు?" అని అడిగాను. దానికి వారు, "ఆయన్ని విశ్వసించేవారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. ఆయన తెగవారే ఆయన్ని హతమార్చటానికి

تُصَلِّيَ العصرَ، ثم اقْصُرْ عن الصلاةِ حتى تَغرُبَ الشمسُ، فإنها تَغرُبُ بين قَرنَي شيطانٍ، وحينئذٍ يسجدُ لها الكُفَّارُ» قال: فقلتُ: يا نَبِيَّ الله! فالوضوءُ حدِّثني عنه؟ فقال: «ما مِنْكُمْ رجُلٌ يُقَرِّبُ وَضُوءَهُ، فَيَتَمَضْمَضُ ويَسْتَنْشِقُ فَيَنْتَثِرُ، إلَّا خَرَّتْ خطايَا وجهه وفيهِ وخياشِيمِهِ، ثم إذا غَسَلَ وجهَهُ كما أَمَرَهُ اللهُ، إلَّا خرّت خطايا وجهِهِ مِنْ أَطرافِ لحْيَتِهِ مع الماءِ، ثم يغسِل يديه إلى المِرفَقَيْنِ، إلَّا خرّت خطايا يديه من أنامِلِه مع الماءِ، ثم يَمسحُ رَأسَهُ، إلَّا خَرّتْ خَطَايَا رَأسِهِ من أطرافِ شَعْرِهِ مع الماء، ثُمَّ

ప్రయత్నించారు కానీ హతమార్చలేక పోయారు" అని చెప్పారు.

ఈ వార్త విని నేను మదీనాకు ప్రయాణ మయ్యాను. ఆయన దగ్గరికి వెళ్ళి "దైవప్రవక్తా! నన్ను గుర్తుపట్టారా?" అని అడిగాను. అందుకాయన, "గుర్తు పట్టాను, నువ్వు నన్ను మక్కాలో కలుసు కున్నావు కదూ!" అని అన్నారు. అప్పుడు నేనాయనతో "దైవప్రవక్తా! నాకు తెలియని విషయాలేవయినా దేవుడు మీకు నేర్పి ఉంటే అవి నాక్కూడా నేర్పిం చండి. నాకు నమాజ్ గురించి బోధిం చండి" అని విన్నవించుకున్నాను. ఆ సందర్భంగా ఆయన నాకు ఈ విధంగా బోధించారు:

"నువ్వు ఉదయం (ఫజ్ర్) నమాజ్ చెయ్యి. ఆ తరువాత సూర్యుడు ఒక ఈటె అంత పైకి ఎక్కేదాకా నమాజ్ చేయకుండా ఉండు. ఎందుకంటే సూర్యుడు ఉదయించేటప్పుడు షైతాన్ యొక్క రెండు కొమ్ముల మధ్యనుండి ఉదయిస్తాడు. ఆ సమయంలో అవి శ్వాసులు సూర్యునికి సాష్టాంగప్రణామం చేస్తారు. దాని తరువాత నుంచి నువ్వు వస్తువు నీడ (తగ్గుతూ) ఈటె అంత అయిపోయే వరకూ నమాజ్ చెయ్యి (ఈ సమయంలో సూర్యుడు నడినెత్తిమీది నుంచి క్రిందికి దిగుతుంటాడు. నమాజ్ చేస్తున్నప్పుడు దైవదూతలు సాక్ష్యం

يَغْسِلُ قَدَمَيْهِ إلى الكَعْبَيْنِ، إلا خَرَّتْ خطايا رِجْلَيه من أنامِلِهِ مع الماءِ، فإن هو قامَ فصلَّى، فحمِدَ الله تعالى، وأثنَى عليه وَمَجَّدَهُ بالذي هو له أهلٌ، وفَرَّغَ قلبه لله تعالى، إلَّا انصَرَفَ من خطيئَتِهِ كَهَيْئَتِهِ يومَ وَلَدَتْهُ أُمُّهُ. فحدّثَ عَمرُو بن عَبَسَةَ بهذا الحديثِ أَبَا أُمَامَة صاحِبَ رسولِ الله ﷺ فقال له أبو أُمَامَة: يا عَمْرُو بنَ عَبَسَةَ! انظُر ما تقولُ! في مقامٍ وَاحِدٍ يعطى هذا الرَّجُلُ؟

فَقال عَمْرٌو: يا أَبَا أُمامة! لقد كبِرَتْ سِنِّي، ورَقَّ عَظمِي، وَاقْتَرَبَ أَجَلي، وما بِيْ حَاجَةٌ أنْ أكذِبَ على اللهِ تعالى، ولا على رسولِ اللهِ ﷺ، لو لم أَسْمَعْهُ من رسولِ الله ﷺ إلَّا مَرَّةً أَوْ مَرَّتَيْنِ أو ثلاثاً ـ حتَّى عَدَّ سبعَ مَرَّاتٍ ـ ما حَدَّثتُ أبداً بهِ، ولكنِّي سمِعتُهُ أكثر من ذلك. رواه مسلم. قوله:

పలకటానికి, పుణ్యాలను నమోదు చేసుకోవటానికి హాజరవుతుంటారు. సూర్యుడు నడినెత్తి నుండి వాలుతున్నప్పుడు నమాజ్ చెయ్యకు. ఆ సమయంలో నరకాగ్నిని రగిలించటం జరుగుతుంది. ఆ తరువాత నీడ పెరుగుతున్నప్పుడు (జుహ్ర్ వేళ మొదలవుతుంది. అప్పుడు) నువ్వు నమాజ్ చెయ్యి, నమాజ్‌కు సాక్ష్యం పలకటానికి (పుణ్యాలు నమోదు చేయటానికి) దైవదూతలు హాజరవుతూ ఉంటారు. ఆ తరువాత అస్ర్ నమాజ్ చెయ్యి. అస్ర్ నమాజ్ అనంతరం సూర్యుడు అస్తమించేవరకూ (ఎలాంటి) నమాజ్ చేయరాదు. ఎందుకంటే సూర్యుడు షైతాన్ యొక్క రెండు కొమ్ముల మధ్య నుంచి అస్తమిస్తూ ఉంటాడు. ఆ సమయంలో అవిశ్వాసులు సూర్యునికి సాష్టాంగ ప్రణామం చేస్తుంటారు."

తరువాత నేను "దైవప్రవక్తా! నాకు వుజూ గురించి బోధించండి" అని అడిగాను. అప్పుడాయన వుజూ గురించి ఈ విధంగా బోధించారు. "మీలో ఎవరైనా వుజూ చేస్తున్నప్పుడు (చేతులు కడుక్కున్న తరువాత) పుక్కిలించాలి. ఆ తరువాత ముక్కులోకి నీళ్లు ఎక్కించి ముక్కుని శుభ్రంగా కడుక్కోవాలి. అలా చేసినప్పుడు అతని ముఖం, నోరు, ముక్కు వల్ల జరిగిన తప్పులన్నీ రాలి

«جُرَآءُ عليهِ قومُه»: هو بجيمٍ مضمومة وبالمدّ على وزنِ عُلماءَ، أي: جاسِرُون مُستطِيلونَ غيرُ هائِبِينَ. هذه الرواية المشهورةُ، ورواه الحُمَيْدِيُّ وغيرهُ: «حِراءٌ» بكسر الحاء المهملة، وقال: معناه: غِضابٌ ذَوُو غَمٍّ وهمٍّ، قد عِيْلَ صبرُهُمْ به، حتّى أَثَرَ في أجسامِهِمْ، من قولِهم: حَرَى جِسمُهُ يَحْرِي، إذا نَقَصَ مِنْ أَلمٍ أَوْ غمٍّ ونحوِهِ، والصَّحيحُ أَنَّهُ بالجيم. قوله ﷺ: «بين قَرنَي شيطانٍ» أَيْ: ناحيتي

పోతాయి. ఆ తరువాత దైవాదేశం ప్రకారం అతను తన ముఖం కడుక్కున్నప్పుడు ముఖం వల్ల జరిగిన పాపాలు నీటితోపాటు గడ్డం అంచులమీది నుండి రాలిపోతాయి. తరువాత రెండు చేతులు కడుక్కున్నప్పుడు వాటివల్ల జరిగిన తప్పులు నీళ్ళతోపాటు వ్రేళ్ళవైపునుండి రాలిపోతాయి. తరువాత తలకు మసహ్ చేసినప్పుడు అతని వల్ల జరిగిన తప్పులు నీళ్ళతో పాటు వెంట్రుకల చివరి భాగాల నుండి రాలిపోతాయి. ఆ తరువాత రెండు కాళ్ళను చీలమండల వరకు కడుక్కున్నప్పుడు కాళ్ళవల్ల జరిగిన తప్పులు నీళ్ళతోపాటు వ్రేళ్ళ ద్వారా క్రిందికి రాలిపోతాయి. ఇక ఆ తరువాత అతను నమాజ్‌కు ఉపక్రమించి తగినవిధంగా దేవుణ్ణి స్తుతించి ఆయన ఔన్నత్యాన్ని కొనియాడుతూ తన మనసును ఆయన భక్తియందే లగ్నం చేసుకుంటే అతని పాపాలన్నీ సమసి పోయి అప్పుడే తన తల్లి కడుపున పుట్టినట్లు పునీతుడయిపోతాడు."

హజ్రత్ అమ్ర్ బిన్ అబసా (రజి) ఈ హదీసును దైవప్రవక్త సహచరుడైన అబూ ఉమామా (రజి)కు చెప్పారు. అది విని అబూ ఉమామా (రజి) ఆయనతో "ఓ అమ్ర్ బిన్ అబసా! నువ్వేం చెబుతున్నావో బాగా అర్థం చేసుకొని చెప్పు. మనిషి ఒకేచోట కూర్చొని ఉండి ఇంత

رأسه، والمرادُ التَّمثيلُ، معناهُ: أنه حينئذٍ يَتَحَرَّكُ الشَّيطانُ وشِيعتُهُ، وَيَتَسَلَّطُونَ. وقوله: «يُقَرِّبُ وَضُوءَهُ» معناه: يُحْضِرُ الماءَ الذي يَتَوَضَّأُ به. وقوله: «إلَّا خَرَّتْ خَطايا» هو بالخاء المعجمة: أَيْ سقطَت، ورواه بعضُهُم «جرَتْ» بالجيم، والصحيح بالخاءِ وهو رواية الجُمهور. وقوله: «فَيَنْثِرُ» أَيْ: يَستَخرجُ ما في أَنفِهِ مِنْ أذًى والنَّثرَةُ: طَرَفُ الأنفِ.

పెద్ద భాగ్యాన్ని పొందగలగటం సాధ్యమేనా?" (ఒక్క వుజూతోనే పాపాలన్నీ క్షమించబడతాయా?)" అని హెచ్చరిస్తూ మాట్లాడారు. దానికి ఆయన "అబూ ఉమామా! నా వయస్సు చాలా పెరిగి పోయింది. నా ఎముకలు బలహీన మయ్యాయి. నాకు చావు సమీపించింది. ఇలాంటి సమయంలో దేవునిపైగాని, దైవప్రవక్తపైగాని అబద్ధాన్ని ఆపాదించాల్సిన అవసరం నాకు లేదు. దైవప్రవక్త నోట ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు కాదు, ఏడుకన్నా తక్కువసార్లు నేను ఈ హదీసు విని ఉంటే నేను మీకు ఈ హదీసు వినిపించి ఉండేవాణ్ణి కాను. నిజానికి నేను ఈ హదీసును దానికన్నా ఎక్కువసార్లు ఆయన నోట విని ఉన్నాను. *(ముస్లిం)*

ఈ హదీసులో 'బైన ఖర్నయిషయితాని' సూర్యుడు షైతాన్ యొక్క రెండు కొమ్ముల మధ్యనుంచి ఉదయిస్తాడంటే షైతాన్ మరియు అతని అనుచరగణం ఈ సమయంలో కార్యోన్ముఖులవు తారనీ, ప్రజల్ని లొంగదీసుకొని వారిని భ్రష్టుపట్టిస్తారని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ధర్మసందేశ ప్రదాతలు తమ కర్తవ్య నిర్వహణలో విజ్ఞతావివేచనలతో వ్యవహరించాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. సందేశప్రదాత తక్కువ శక్తి కలవాడయి ప్రత్యర్థులు

విపరీతమైన శక్తి సామర్థ్యాలను కలిగివున్నప్పుడు సందేశ ప్రదాత (దాయీ) విజ్ఞతతో వ్యవహరిస్తూ కనీసం తన దగ్గరున్న శక్తినయినా కాపాడుకోవటానికి ప్రయత్నించాలి. అందుకే దైవప్రవక్త (స) ఇస్లాం ఆవిర్భవించిన తొలినాళ్ళలో అమ్ర్ బిన్ అబసా.(రజి)కు ప్రస్తుతానికి నువ్వు ముస్లిం అయ్యావన్న సంగతిని రహస్యంగానే ఉంచి ఇంటికి వెళ్ళిపొమ్మని, తరువాత పరిస్థితులు అనుకూలించినప్పుడు తిరిగి తన వద్దకు రమ్మని తాకీదు చేశారు.

2. పరిస్థితులు ఎంత విషమించినా, ఎన్ని ప్రతికూల పవనాలు వీచినా సత్యసందేశ ప్రదాత దైవసహాయంపై ఆశలు మాత్రం వదులుకోకూడదు. ఏనాటికైనా దేవుడు తనకు సహాయం చేయకపోడనీ, సత్యధర్మం విజయాన్ని సాధించి తీరుతుందని గొప్ప ఆశాభావంతో ఉండాలి.

3. నమాజ్ వేళల్లో దైవదూతలు హాజరవుతారు. ప్రజలు చేసే పనుల గురించి రాసుకొని ఆ సమాచారాన్ని దైవానికి అందజేస్తారు. కనుక నమాజ్‌ను ప్రశాంతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించాలి.

4. సంధ్యావేళల్లో నమాజ్ చేయకూడదు. ఆ సమయాల్లో చేసే నమాజ్ అయిష్టకరమైనదిగా పరిగణించబడుతుంది. నమాజ్ చేయకూడని వేళలు ఇవి:

(అ) ఫజ్ర్ నమాజ్ తరువాత నుంచి సూర్యుడు ఉదయించేవరకు.

(ఆ) సూర్యుడు నడినెత్తినుండి వాలినప్పుడు (మిట్టమధ్యాహ్నం వేళ)

(ఇ) అస్ర్ నమాజ్ తరువాత నుండి సూర్యుడు అస్తమించేవరకు.

(ఈ) అదేవిధంగా సరిగ్గా సూర్యుడు ఉదయించినప్పుడుగాని లేదా అస్తమించినప్పుడుగాని నమాజ్ చేయరాదు.

5. వుజూ మరియు నమాజ్‌లు చిన్న చిన్న పాపాలకు పరిహారంగా ఉపయోగపడతాయి. వీటివల్ల చిన్నా చితకా తప్పులన్నీ మన్నించబడతాయి.

6. ఆ రోజుల్లో అరబ్బులు అనాగరికులు కావటం వల్ల సాధారణంగా కాలాన్ని నిర్ధారించటానికి, సమయాన్ని కొలవటానికి మొరటు కొలమానాలను వాడేవారు. అందుకే వారికి విషయం అర్థమయ్యేందుకు సూర్యోదయం, సూర్యాస్తమయం, మిట్టమధ్యాహ్నం గురించి చెప్పినప్పుడు 'ఈటె'ను ఉదాహరించి చెప్పారు. ప్రస్తుత కాలంలో ప్రపంచంలో ఖగోళశాస్త్రం అభివృద్ధి చెందటం వల్ల గ్రహగమనాలను, వాటి వేగాల్ని సరిగ్గా అంచనా వేసి సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్ని కచ్చితంగా నిర్ధారించటం జరుగుతోంది. అయితే ఇప్పటికీ కొన్ని మారుమూల గ్రామాల్లో ప్రజలు సమయాన్ని తెలుసుకోవటానికి మొరటు విధానాలనే అనుసరిస్తున్నారని అంటే అందులో ఆశ్చర్యపోవలసిన విషయమేమీ లేదు!

7. ఇస్లాం రాకకు పూర్వం - అజ్ఞానకాలంలో - కూడా ఎంతోమంది బుద్ధిజీవులు విగ్రహారాధనను భ్రష్టత్వంగా తలపోసేవారు.

٤٤٠ ـ وعن أبي موسى الأشعَريِّ، رضي الله عنه، عن النَّبيِّ ﷺ، قال: «إذا أرادَ اللهُ تعالى رحمةَ أُمَّةٍ، قَبضَ نبيَّهَا قبلَها، فجعَلَهُ لها فَرطاً وسلَفاً بين يَدَيها، وإذا أَراد هَلَكَةَ أُمَّةٍ، عذَّبها ونبيُّهَا حَيٌّ، فَأَهْلَكَهَا وهوَ حَيٌّ ينظُرُ، فأقَرَّ عينَهُ بِهَلاكِها حين كذَّبوهُ وعَصَوا أَمْرَهُ» رواه مسلم.

440. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: దేవుడు ఏదయినా సమాజాన్ని కరుణించదలచుకున్నప్పుడు ముందుగా ఆ సమాజ ప్రవక్తను లేపుకొని ఆయన్ని ఆ సమాజం పాలిట సారథిగా, సౌకర్య కర్తగా చేస్తాడు. (దీనికి భిన్నంగా) ఆయన ఏదయినా సమాజాన్ని నాశనం చేయదలచుకుంటే ఆ సమాజ ప్రవక్త బ్రతికి వున్నప్పుడే వారిపై శిక్షను అవతరింప జేస్తాడు. వారు నాశనమయిపోవటాన్ని ప్రవక్త తన కళ్ళారా చూస్తాడు. సమాజం తన ప్రవక్తను ధిక్కరించి, ఆయన ఆజ్ఞలకు అవిధేయత చూపినప్పుడు దేవుడు వారిని నాశనం చేసి ఆ ప్రవక్త కళ్లు చల్లబడేలా చేస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రవక్త (స) ఘనతావిశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమ ప్రవక్తలను ధిక్కరించే సమాజాల పట్ల దేవుడు ఏవిధంగా వ్యవహరిస్తాడో ఈ హదీసు వివరిస్తోంది. ఇందులోని అంశం ప్రజలను దైవప్రవక్త పట్ల అవిధేయతకు దూరంగా ఉండమని, లేకపోతే వినాశాన్ని కొనితెచ్చుకోవలసి ఉంటుందని హెచ్చరిస్తోంది. దైవప్రవక్తను తమ సారథిగా తలపోసి ఆయనకు విధేయత చూపితే ప్రళయదినాన ఆయన సిఫారసు భాగ్యాన్ని పొందే అవకాశముంటుందని ప్రేరేపిస్తోంది.

52వ అధ్యాయం

٥٢ ـ بَابُ فَضْلِ الرَّجَاءِ

ఆశాభావ విశిష్టత

قال الله تعالى إخباراً عن العبدِ الصَّالحِ: ﴿وَأُفَوِّضُ أَمْرِيٓ إِلَى ٱللَّهِ إِنَّ ٱللَّهَ بَصِيرٌۢ بِٱلْعِبَادِ ۝٤٤ فَوَقَىٰهُ ٱللَّهُ سَيِّـَٔاتِ مَا مَكَرُوا۟﴾ [غافر: ٤٤ ـ ٤٥].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తన ప్రియదాసుడైన ఒకనొక విశ్వాసి గురించి చెబుతూ అతను ఇలా అన్నాడని ప్రస్తావించాడు:

"నేను నా వ్యవహారాన్ని అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. ఆయన తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు. చివరకు ఆ విశ్వాసికి వ్యతిరేకంగా వారు పన్నిన అన్ని కుయుక్తుల నుంచి అల్లాహ్ అతనిని రక్షించాడు."

(అల్ మూమిన్ : 44 - 45)

వివరణ

పై సూక్తిలో పేర్కొనబడిన విశ్వాసి మూసా (అలైహి) కాలానికి చెందిన వ్యక్తి. అతను ఫిరౌన్ జాతీయుడు అయి వుండి కూడా మూసా-అలైహి-ను విశ్వసించాడు. అతను తన జాతి వారికి చేసిన సుదీర్ఘమైన హితబోధను దివ్య ఖుర్‌ఆన్ సవివరంగా ప్రస్తావించింది. మూసాకు కీడు తలపెట్టే ప్రయత్నాలు మానుకోండని ఇతను తన జాతివారిని హెచ్చరించాడు. తాను మూసా - అలైహి - ధర్మాన్ని విశ్వసిస్తున్నానని చెప్పాడు. దాంతో ఫిరౌన్ తరపునుండి అతని ప్రాణానికి అపాయం ఏర్పడింది. అంచేత అతను తన హితబోధ చివరిలో తన వ్యవహారాన్ని దేవునికి అప్పగిస్తున్నానని చెప్పాడు. దేవుడు తనకు మేలు చేస్తాడన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. కనుక దేవుడు అతని ఆశను వమ్ము చేయకుండా ఫిరౌన్ పన్నిన కుట్రల నుంచి అతణ్ణి రక్షించాడు.

٤٤١ ـ وعن أبي هريرة، رضيَ الله عنه عن رسولِ الله ﷺ، أنَّهُ قال: «قال اللهُ، عَزَّ وجلَّ: أَنَا عِنْدَ ظَنِّ عَبْدِي

441. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) దేవుడు ఇలా అంటున్నాడని తెలియ జేశారు:

بي، وأنا مَعَهُ حَيْثُ يَذْكُرُني، وَاللهِ! لَلهُ أَفْرَحُ بتَوْبَةِ عَبْدِهِ مِنْ أَحَدِكُمْ يَجِدُ ضَالَّتَهُ بالْفَلاةِ، وَمَنْ تَقَرَّبَ إِلَيَّ شِبْراً، تَقَرَّبْتُ إِلَيْهِ ذِرَاعاً، وَمَنْ تَقَرَّبَ إِلَيَّ ذِراعاً، تَقَرَّبْتُ إليه بَاعاً، وإذا أَقْبَلَ إِلَيَّ يَمْشي، أَقبَلتُ إِلَيه أُهَرْوِلُ» متفقٌ عليه

"నేను నా దాసునితో అతను నా గురించి ఊహించినట్టుగానే వ్యవహరిస్తాను. అతను నన్ను ఎక్కడ గుర్తుచేసుకున్నా నేను అతని తోడుంటాను." దైవసాక్షి! మీలో ఎవరికైనా తన వస్తువు అడవిలో తప్పిపోయి తిరిగి దొరికితే అతను ఎంతగా సంతోషిస్తాడో, దాసుడు పశ్చాత్తాపపడినప్పుడు దేవుడు అంతకన్నా ఎక్కువగా సంతోషిస్తాడు. ఎవరైనా నా వైపు ఒక జానెడు దూరం జరిగితే నేను అతనివైపు మూరెడు దూరం జరుగుతాను. ఎవరైనా నా వైపు మూరెడు దూరం జరిగితే నేనతని వైపు బారెడు దూరం జరుగుతాను. అతను నా వైపునకు నడిచి వస్తే నేనతని వైపునకు పరుగెత్తుకొస్తాను. *(బుఖారీ - ముస్లిం)*

وهذا لفظ إحدى روايات مسلم. وتقدَّم شرحُهُ في الباب قبله. وروي في الصحيحين: «وأنا معه حينَ يذكُرُني» بالنون، وفي هذه الرواية «حَيْثُ» بالثاء وكلاهما صحيح.

ఇవి ముస్లింలోని ఒకానొక ఉల్లేఖనం లోని వాక్యాలు. ఈ హదీసు వివరణ ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చింది.

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ప్రజలు దైవం పట్ల సదభిప్రాయాన్ని, దేవుడు తమకు మేలు చేస్తాడనే ఆశాభావాన్ని కలిగి ఉండాలని బోధిస్తోంది. అయితే ఎలాంటి కృషిచేయకుండా ఫలితం దక్కాలని కోరుకోవటం ఎంత మూర్ఖత్వమో, సదాచరణ చేయకుండా దేవుడు తమకు మంచి చేస్తాడని అనుకోవటం కూడా అంతే మూర్ఖత్వం అవుతుంది. అంటే ఒకవిధంగా ఈ హదీసు పరోక్షంగా మనిషిని ఆచరణ వైపునకు ప్రోత్సహిస్తోందన్నమాట! సాధారణంగా మంచిపనులు చేసేవారు దైవం పట్ల సదభిప్రాయాన్ని కలిగి ఉంటారు. చెడు పనులు చేసేవారు దైవం పట్ల దురభిప్రాయాన్నే కలిగి ఉంటారు. అలాంటప్పుడు దేవుడు కూడా వారితో వారి అభిప్రాయాలకు అనుగుణంగానే వ్యవహరిస్తాడు. మంచి అభిప్రాయం కలిగివున్న వారికి మంచి చేస్తాడు. చెడు అభిప్రాయం

కలిగి ఉండేవారికి చెడు చేస్తాడు. వారి ఆశాభావాలకు మూలం వారి ఆచరణలే కాబట్టి దేవుడు వారి ఆచరణలకు అనుగుణంగా వారికి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

٤٤٢ ـ وعن جابرِ بنِ عبدِ اللهِ، رضيَ اللهُ عنهما، أنّهُ سمعَ النبيَّ ﷺ، قبلَ مَوْتِهِ بثلاثَةِ أيّامٍ يقولُ: «لَا يَمُوتَنَّ أَحَدُكُم إِلَّا وَهُوَ يُحْسِنُ الظَّنَّ باللهِ عَزَّ وجلَّ» رواه مسلم.

442. దైవప్రవక్త (సల్లం) తన మరణానికి మూడు రోజుల ముందు ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) తెలియజేశారు:

"మీలో ప్రతి ఒక్కరూ దైవం పట్ల సదభిప్రాయాన్ని (మంచి ఆశాభావాన్ని) కలిగివున్న స్థితిలోనే మరణించాలి సుమా!" (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గ సుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎవరు ఎప్పుడు మరణిస్తారో ఎవరికీ తెలియదు. మరణ సమయంలో మనిషికి దైవకారుణ్యం పట్ల ఆశాభావం ఉండాలి. మనిషి విశ్వసించి, సత్కార్యాలు చేసినప్పుడే అది సాధ్యమవుతుంది. కనుక మనిషి ఎల్లప్పుడూ సత్కార్యాలు చేస్తూ ఉంటే దైవకారుణ్యం పట్ల ఆశాభావాన్ని కలిగివున్న స్థితిలో అతనికి మరణం సంభవించే అవకాశాలున్నాయి. దివ్య ఖుర్ఆన్‌లోని "మీరు ముస్లింలుగానే మరణించండి" అనే సూక్తికి భావం కూడా ఇదే!

٤٤٣ ـ وعن أنسٍ، رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ، يقول: «قال الله تعالى: يَا ابْنَ آدَمَ! إِنَّكَ مَا دَعَوْتَنِي وَرَجَوْتَنِي غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ مِنْكَ وَلَا أُبَالِي، يَا ابْنَ آدَمَ! لَوْ بَلَغَتْ ذُنُوبُكَ عَنَانَ السماءِ، ثم اسْتَغْفَرْتَنِي غَفَرْتُ لَكَ، يَا ابْنَ آدَمَ! إِنَّكَ لَو أَتَيْتَنِي بِقُرابِ الأَرْضِ خطايا، ثُمَّ لَقِيْتَنِي لا تُشْرِ

443. దేవుడు ఇలా అంటున్నాడని దైవప్రవక్త (స) చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అనస్ (రజి) తెలియజేశారు:

"ఓ ఆదం పుత్రుడా! నువ్వు నన్ను అర్థిస్తూ, నా నుండి మంచిని ఆశించినంతకాలం నేను నిన్ను క్షమిస్తూ ఉంటాను. నీ ఆచరణలు ఎలా వున్నా సరే నేను వాటిని పట్టించుకోను. ఓ ఆదం పుత్రుడా! నీ పాపాలు అంబరాలను చుంబిస్తున్నా సరే నువ్వు గనక

بي شَيْئاً، لأَتَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً» رواه الترمذي. وقال: حديث حسن. «عَنَانُ السماءِ» بفتح العين، قيل: هو مَا عَنَّ لَكَ منهـا، أَي: ظَهَـرَ إِذَا رَفَعْـتَ رَأْسَـكَ، وقيلَ: هو السَّحَابُ. و«قُرَابُ الأرض» بضم القاف، وقيلَ: بكسرِها، والضم أصح وأشهـر، وهـو: مـا يُقَـارِبُ مِـلأَهَـا، والله أعلم.

నన్ను మన్నింపు కోసం అర్థిస్తే నేను నిన్ను మన్నించేస్తాను. ఓ ఆదం పుత్రుడా! నాకు ఇతరుల్ని సాటికల్పించే (షిర్క్) పాపం చేయకుండా ఇతర పాపాలు నువ్వు భూమండలం నిండా తీసుకొని నా దగ్గరి కొస్తే నేను భూమండలం నిండా మన్నింపుతో వచ్చి నిన్ను కలుసుకుంటాను.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, దీన్ని హసన్ కోవకు చెందినదిగా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ఉద్దేశ్యం మనిషి తన జీవితాన్ని పాపమయం చేసుకోవాలన్నది కాదు. వాస్తవానికి ఈ హదీసు భావం ఏమిటంటే, ఏమరుపాటులో మనిషి వల్ల ఎన్ని పాపాలు జరిగిపోయినా సరే చివరికి అతని పాపాలతో భూమండలం నిండిపోయినాసరే అతను దైవకారుణ్యం పట్ల నిరాశ చెందనవసరం లేదు. మనస్ఫూర్తిగా పశ్చాత్తాపపడి దైవాన్ని క్షమాభిక్ష పెట్టమని వేడుకుంటే దేవుడు తప్పకుండా అతన్ని తన కారుణ్య ఛాయల్లోకి తీసుకుంటాడు.
2. బహుదైవారాధన క్షమార్హం కాని పాపం. మానవులు ఇతర పాపాలు ఎన్ని చేసినా దేవుడు క్షమిస్తాడు గాని తనకు ఇతరుల్ని సాటికల్పిస్తే మాత్రం ఆయన దానిని ఎన్నటికీ సహించడు. విశ్వాసులు బహుదైవారాధన మినహా ఇతర పాపాలేవయినా చేసివుంటే దేవుడు ప్రారంభంలోనే ఆ పాపాలను మన్నించి వారికి స్వర్గప్రవేశాన్ని కల్పిస్తాడు లేదా తాను తలచుకుంటే కొంతకాలం పాటు వారిని నరకంలోనే ఉంచి వారి పాపాలకు అనుగుణంగా వారికి శిక్ష విధించనూవచ్చు. కాని బహుదైవారాధకులకు మాత్రం శాశ్వత నరకయాతన తప్పదు.

53వ అధ్యాయం

٥٣ ـ بَابُ الْجَمْعِ بَيْنَ الْخَوْفِ وَالرَّجَاءِ

దైవంపట్ల భీతి, ఆశ రెండూ ఉండాలి

اعْلَمْ أَنَّ الْمُخْتَارَ لِلعَبْدِ في حَالِ صحَّتِه أَن يَكُونَ خائفاً راجياً، ويَكونَ خَوْفُهُ ورجاؤُه سواءً، وفي حالِ المَرَضِ يُمَحِّضُ الرَّجَاءَ. وقواعِدُ الشَّرْعِ مِن نُصُوصِ الكِتَابِ وَالسُّنَّةِ وَغَيْرِ ذَلكَ مُتظاهِرَةٌ على ذلك.

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మహ్) ఇలా అంటున్నారు:

తెలుసుకోండి; ఆరోగ్యంగా ఉన్నప్పుడు మనిషి దైవశిక్ష పట్ల భీతిభావంతో పాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావాన్ని కూడా కలిగి ఉండటం ఉత్తమం. ఈ రెండు భావాలూ అతనిలో సమపాళ్ళలో ఉండాలి. అయితే అనారోగ్య స్థితిలో మాత్రం ఆశాభావమే ఎక్కువగా ఉండాలి (ఈ స్థితిలో మరీ అంత ఎక్కువగా దైవశిక్షకు భయపడాల్సిన అవసరం లేదు). షరీఅత్ సూత్రాలు, అంటే దైవగ్రంథం, దైవ ప్రవక్త విధానం ఇతర ఆధారాలు ఈ విషయాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.

قال الله تعالى: ﴿فَلَا يَأْمَنُ مَكْرَ اللَّهِ إِلَّا الْقَوْمُ الْخَاسِرُونَ﴾ [الأعراف: ٩٩]

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"వాస్తవానికి వినాశాన్ని కోరుకుంటున్న జాతి మాత్రమే అల్లాహ్ ఎత్తుగడ పట్ల నిర్భయంగా ఉండగలదు." *(అల్ ఆరాఫ్ : 99)*

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు:

"దేవుని కారుణ్యంపట్ల నిరాశచెందేది అవిశ్వాసులే." *(యూసుఫ్ : 87)*

మరొకచోట ఆయన ఇలా సెలవిస్తున్నాడు:

"ఆ రోజున కొందరి ముఖాలు (సంతోషంతో) ప్రకాశిస్తూ ఉంటాయి. మరికొందరి ముఖాలు నల్లబడిపోయి ఉంటాయి."

(ఆలి ఇమ్రాన్ : 106)

وقال تعالى: ﴿ إِنَّهُۥ لَا يَاْيْـَٔسُ مِن رَّوْحِ ٱللَّهِ إِلَّا ٱلْقَوْمُ ٱلْكَٰفِرُونَ ﴾ [يوسف: ٨٧] وقال تعالى: ﴿ يَوْمَ تَبْيَضُّ وُجُوهٌ وَتَسْوَدُّ وُجُوهٌ ﴾ [آل عمران: ١٠٦] وقال تعالى: ﴿ إِنَّ رَبَّكَ لَسَرِيعُ ٱلْعِقَابِ وَإِنَّهُۥ لَغَفُورٌ رَّحِيمٌ ﴾ [الأعراف: ١٦٧] وقال تعالى: ﴿ إِنَّ ٱلْأَبْرَارَ لَفِى نَعِيمٍ ﴿١٣﴾ وَإِنَّ ٱلْفُجَّارَ لَفِى جَحِيمٍ ﴾ [الانفطار: ١٣، ١٤] وقال تعالى: ﴿ فَأَمَّا مَن ثَقُلَتْ مَوَٰزِينُهُۥ ﴿٦﴾ فَهُوَ فِى عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٧﴾ وَأَمَّا مَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ ﴿٨﴾ فَأُمُّهُۥ هَاوِيَةٌ ﴾ [القارعة: ٦ ـ ٩] والآيات في هذا المعنى كثيرة. فَيَجْتَمِعُ الخَوْفُ والرجاءُ في آيَتَيْنِ مُقْتَرِنَتَيْنِ أو آياتٍ أو آية.

వేరొకచోట ఆయన ఇలా అంటున్నాడు:

నిశ్చయంగా నీ ప్రభువు వడిగా (త్వరగా) శిక్షించే వాడు. ఇంకా ఆయన మన్నింపుతో, కరుణతో వ్యవహరించేవాడు కూడాను."

(అల్ ఆరాఫ్ : 167)

ఆయన ఇంకా ఇలా అన్నాడు :

"నిస్సందేహంగా సజ్జనులు సుఖసంతోషాలలో తేలియాడుతూ ఉంటారు. దుర్జనులు నరకానికి పోతారు." (అల్ ఇన్‌ఫితార్ : 13, 14)

ఆయన ఇంకా ఇలా కూడా సెలవిచ్చాడు :

"ఆ తరువాత త్రాసు పళ్ళాలు బరువుగా ఉన్న వారు తమకు ఇష్టమైన భోగభాగ్యాల్లో ఓలలాడుతారు. (దీనికి భిన్నంగా) త్రాసు పళ్ళాలు తేలికగా ఉండేవారి నివాస స్థలం లోతైన గొయ్యి అవుతుంది." (అల్ ఖారిఅహ్ : 6 - 9)

ఈ అర్థాన్నిచ్చే వాక్యాలు ఇంకా చాలా ఉన్నాయి. దివ్య ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల రెండు లేక అంతకంటే ఎక్కువ వరుస వాక్యాల్లోగాని లేదా ఒకే వాక్యంలోగాని ఈ రెండు భావాలను కలిపి వివరించటం జరిగింది.

వివరణ:

దైవభీతి, ఆశాభావం - ఈ రెండింటినీ దివ్య ఖుర్‌ఆన్ పలు సందర్భాల్లో ఒకేచోట ప్రస్తావించి వివరించింది. సంపూర్ణ విశ్వాసంలో ఈ రెండూ ప్రధాన పాత్ర వహిస్తాయి. దైవశిక్ష పట్ల భయం లేకపోతే మనిషి సునాయాసంగా దైవ అవిధేయతకు పాల్పడగలడు. అదేవిధంగా దైవకారుణ్యం పట్ల నిరాశానిస్పృహలకు లోనయితే అసలు సదాచరణ చేయటమే మానుకుంటాడు. కనుక మనిషికి దైవశిక్ష పట్ల భీతిభావంతోపాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావం కూడా ఉండాలి. దివ్య ఖుర్‌ఆన్‌లో ఒకచోట విశ్వాసుల లక్షణాల గురించి వివరిస్తూ, వారు తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ వేడుకుంటారని చెప్పబడింది. అందుకే 'విశ్వాసం అనేది భయానికి, ఆశకు మధ్య ఉండే స్థితి' అని అంటారు.

٤٤٤ ـ وعن أبي هريرة، رضي الله عنه، أنَّ رسُولَ الله ﷺ، قال: «لَوْ يَعْلَمُ المُؤْمِنُ ما عِنْدَ اللهِ مِنَ العُقُوبَةِ، ما طَمِعَ بِجَنَّتِهِ أَحَدٌ، وَلَوْ يَعْلَمُ الكافِرُ مَا عِنْدَ اللهِ مِنَ الرَّحْمَةِ، مَا قَنِطَ مِنْ جَنَّتِهِ أَحَدٌ» رواهُ مسلم.

444. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుని వద్ద ఎలాంటి శిక్ష వుందో విశ్వాసికి తెలిసిపోతే అతను తనకు స్వర్గం లభిస్తుందని ఎన్నటికీ అనుకోడు. అవిశ్వాసి గనక దేవుని వద్ద ఉన్న కారుణ్యం గురించి తెలుసుకుంటే అతను ఎన్నటికీ స్వర్గం పట్ల నిరాశ చెందడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పశ్చాత్తాప ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు, మనిషిని దైవశిక్ష గురించి హెచ్చరించటంతోపాటు ఆయన కారుణ్యం పట్ల ఆశాభావాన్ని కల్గివుండాలని కూడా ప్రబోధిస్తోంది. కనుక మనిషి దైవశిక్ష నుండి తన్ను తాను కాపాడుకుంటూ మరోవైపు దేవుని మన్నింపును, ఆయన ప్రసన్నతను ఆశిస్తూ జీవితం గడపాలి. దైవానికి విధేయత చూపిన వారిపై దైవకారుణ్యం తప్పక అవతరిస్తుంది. అలాగే దైవ అవిధేయతకు పాల్పడిన వారిపై ఆయన శిక్ష కూడా తప్పక విరుచుకుపడుతుంది.

٤٤٥ ـ وعن أبي سَعيدٍ الخدريِّ، رضيَ اللهُ عنه، أنَّ رسُولَ الله ﷺ، قال: «إذا وُضِعَتِ الجَنَازَةُ واحْتَمَلَهَا النَّاسُ أَوِ الرجالُ عَلى أَعْنَاقِهِمْ، فَإِنْ كَانَتْ صالِحَةً قالَتْ: قَدِّمُوني قَدِّمُوني، وَإِنْ كانَتْ غَيرَ صَالحَةٍ، قالَتْ: يا وَيْلَها! أَيْنَ تَذْهَبُونَ بها؟ يَسْمَعُ صَوْتَها كُلُّ شَيْءٍ إلَّا الإنسانَ، وَلَوْ سَمِعَهُ صَعِقَ» رواهُ البخاري.

445. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : జనాజాను సిద్ధం చేసి ఉంచిన తరువాత ప్రజలు లేదా పురుషులు దాన్ని తమ భుజాలపై మోసుకెళుతున్నప్పుడు అది మంచి మనిషి శవమైతే "నన్ను త్వరగా తీసుకెళ్ళండి, నన్ను త్వరగా తీసుకెళ్ళండి" అని అంటుంది. అదే చెడ్డవాని శవమైతే "అయ్యో నా పాడుగాను! నన్ను ఎక్కడికి తీసుకెళుతున్నారు?" అని అంటుంది. ఆ మాటల శబ్దాన్ని ఒక్క మానవుడు తప్ప ప్రతి వస్తువూ వింటుంది. మాన

వుడు గనక ఆ స్వరం వింటే సొమ్మ సిల్లిపోతాడు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

٤٤٦ - وعن ابن مسعود، رضيَ اللهُ عنه قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «الجَنَّةُ أَقْرَبُ إلى أَحَدِكُمْ مِنْ شِرَاكِ نَعْلِهِ وَالنَّارُ مِثْلُ ذلك» رواه البخاري.

446. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: స్వర్గం మీ పాదుక పిరికన్నా సమీపంలో ఉంది. నరకం కూడా అదేవిధంగా (దగ్గర్లో) ఉంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సన్మార్గంపై నడిచేవాడు చాలా సులువుగా స్వర్గాన్ని పొందగలడు. అలాగే దుర్మార్గాన్ని ఎంచుకున్నవాడు అతి తేలికగా నరకంలో పడిపోతాడు. స్వర్గనరకాలు మనిషికి అత్యంత సమీపంలో ఉంటాయంటే దాని భావం ఇదే! ఈ హదీసు సత్కార్యాలు చేయమని పురికొల్పటంతో పాటు దుష్కార్యాలు చేయవద్దని కూడా హెచ్చరిస్తోంది.

54వ అధ్యాయం

٥٤ ـ بَابُ فَضْلِ الْبُكَاءِ مِنْ خَشْيَةِ اللهِ تَعَالَى وَشَوْقاً إِلَيْهِ

దైవభీతితో కంటతడిపెట్టటం, దైవాన్ని కలుసుకోవాలని వేగిరపడటం గురించి....

قالَ اللهُ تعالى: ﴿ وَيَخِرُّونَ لِلْأَذْقَانِ يَبْكُونَ وَيَزِيدُهُمْ خُشُوعًا ﴿١٠٩﴾ ﴾ [الإسراء: ١٠٩] وقال تعالى: ﴿ أَفَمِنْ هَٰذَا الْحَدِيثِ تَعْجَبُونَ ﴿٥٩﴾ وَتَضْحَكُونَ وَلَا تَبْكُونَ ﴾ [النجم: ٥٩، ٦٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

(విశ్వాసులు) తమ గడ్డాలను నేలకు ఆనించి విలపిస్తూ పడిపోతారు. దానిని (అంటే ఖుర్‌ఆన్‌ను) విన్న తరువాత వారి అణకువ మరింత పెరిగిపోతుంది.

(బనీ ఇస్రాయీల్ : 109)

మరోచోట ఆయన ఇలా అన్నాడు :

"మీరు ఖుర్‌ఆన్ గురించి ఆశ్చర్యపోతున్నారా? ఏడ్వాల్సింది పోయి నవ్వుతున్నారా?"

(అన్ నజ్మ్ : 59, 60)

వివరణ

విశ్వాసుల ముందు ఖుర్‌ఆన్ పారాయణం జరిగినప్పుడు వారు దైవభీతితో కంపించిపోతారు. దైవశిక్ష ప్రస్తావన వినగానే విలపించటం మొదలుపెడతారు. కాని అవిశ్వాసులకు ఖుర్‌ఆన్ వినిపించినా వారిలో ఎలాంటి ప్రతిస్పందన ఉండదు. పైగా వారు ఖుర్‌ఆన్ పారాయణాన్ని అపహాస్యం చేస్తారు. ఆటపాటలతో దానిని నిర్లక్ష్యం చేస్తారు. దైవప్రస్తావన వినగానే భయంతో విలపించటం, ఆయన్ని కలుసుకోవాలని తాపత్రయ పడటం విశ్వాసుల లక్షణం.

٤٤٧ ـ وعَن ابن مَسعودٍ، رضيَ اللهُ عنه، قالَ: قال لي النبيُّ ﷺ: «اقْرأ عليَّ القُرآنَ» قلتُ: يا رسُولَ اللهِ! أَقْرأُ عَلَيْكَ، وَعَلَيْكَ أُنْزِلَ؟! قالَ: «إني أُحِبُّ أَنْ أَسْمَعَهُ

447. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) తన ముందు ఖుర్‌ఆన్ చదివి వినిపించవల సిందిగా నన్ను కోరారు. నేను ఆశ్చర్య పోతూ, "దైవప్రవక్తా! ఖుర్‌ఆన్ మీపైనే అవతరించింది కదా! అలాంటప్పుడు

مِنْ غَيْرِي» فقرَأتُ عليه سورَةَ النِّسَاءِ، حتى جِئْتُ إلى هذِهِ الآية: ﴿ فَكَيْفَ إِذَا جِئْنَا مِن كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ وَجِئْنَا بِكَ عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴾ [النساء: ٤١] قال: «حَسْبُكَ الآنَ» فالْتَفَتُّ إِلَيْهِ، فَإِذا عَيْناهُ تَذْرِفانِ. متفق عليه.

మీకు నేను ఖురాన్ చదివి వినిపించట మేమిటి?" అని అన్నాను. "నాకు ఇతరుల ద్వారా ఖుర్ఆన్ పారాయణం వినాలనిపిస్తోంది" అని అన్నారు దైవప్రవక్త. అప్పుడు నేను 'నిసా' సూరా పారాయణం మొదలుపెట్టాను. ఆ విధంగా నేను పారాయణం చేస్తూ, "మేము ప్రతి సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి, నిన్ను (అంటే ముహమ్మద్‌ను) వారందరిపై సాక్షిగా నిలబెట్టినప్పుడు వీరి పరిస్థితి ఏమిటి?" అనే వాక్యం దగ్గరికి చేరుకోగానే ఆయన "ఇక చాలు" అన్నారు. నేను తలపైకెత్తి చూస్తే ఆయన కళ్ళు అశ్రుధారలై ప్రవహిస్తున్నాయి." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దివ్య ఖుర్ఆన్‌ను పూర్తి ఏకాగ్రతతో, అర్థం చేసుకుంటూ పారాయణం చేసినప్పుడు లేదా విన్నప్పుడు భక్తి పారవశ్యంతో హృదయం తాదాత్మ్యం చెందుతుంది. సహజంగానే మనిషి కంటతడిపెడతాడు. ఈ లక్షణాలు మనిషిలోని విశ్వాసాన్ని, దైవం పట్ల అతనిలోవున్న భీతిభావాన్ని సూచిస్తాయి. తాము స్వయంగా ఖుర్ఆన్ పారాయణం చేయటంతో పాటు ఇతరుల ద్వారా కూడా వినటం పుణ్యప్రదమన్న సంగతి ఈ హదీసు ద్వారా రూఢీఅవుతోంది.

٤٤٨ ـ وعن أنسٍ، رضيَ اللهُ عنه، قالَ: خَطَبَ رَسُولُ اللهِ ﷺ، خُطْبَةً ما سَمِعْتُ مِثْلَها قَطُّ، فقالَ: «لَوْ تَعْلَمُونَ مَا أَعْلَمُ لَضَحِكْتُمْ قَلِيلاً وَلَبَكَيْتُمْ كثيراً»

448. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) మాకు ఒక ఉపన్యాసమిచ్చారు. అలాంటి ఉపన్యాసం నేనెప్పుడూ వినలేదు. ఆయన (స) ఇలా అన్నారు : (ప్రజలారా!) నాకు తెలిసిన విషయాలు గనక మీకు తెలిస్తే మీరు తక్కువగా నవ్వుతారు. ఎక్కువగా ఏడుస్తారు.

قال: فَغَطَّى أَصْحَابُ رَسُولِ اللهِ ﷺ، وُجُوهَهُمْ، ولهُمْ خَنِينٌ، متفقٌ عليه، وَسَبَقَ بَيَانُهُ في بَابِ الخَوْفِ.

ఈ మాట విని ఆయన సహచరులు తమ ముఖాలు కప్పుకున్నారు. ఆ సమయంలో వారు ఏడుస్తున్న శబ్దం వినిపించింది. *(బుఖారీ - ముస్లిం)*

ఈ హదీసు ఇంతకుముందు 'దైవభీతి' అధ్యాయంలో కూడా వచ్చింది.

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (స) తన అనుచరులకు హితబోధ చేసినప్పుడు వారు దైవభీతితో విలపించేవారు. దుష్కర్మలు చేస్తే దేవుడు శిక్షిస్తాడని వింటే చాలు భయంతో వణకిపోయేవారు. ఇది దైవం పట్ల వారికున్న భయభక్తులకు అద్దం పడుతోంది.

٤٤٩ ـ وعن أبي هريرةَ، رضي اللهُ عنه، قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «لَا يلِجُ النَّارَ رَجُلٌ بَكَى مِنْ خَشْيَةِ اللهِ حَتَّى يَعُودَ اللَّبَنُ في الضَّرْعِ، وَلَا يَجْتَمِعُ غُبَارٌ في سَبِيلِ اللهِ وَدُخانُ جَهَنَّمَ» رواهُ الترمذي قال: حديثٌ حسنٌ صحيحٌ.

449. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : (పితకబడిన) పాలు తిరిగి పొదుగులోకి వెళ్ళిపోయే వరకూ దైవభీతితో కంటతడిపెట్టినవాడు నరకానికి పోడు. అదేవిధంగా దైవ మార్గంలో లేపబడిన దుమ్ముధూళి, నరకధూమంతో కలవదు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు)

(సునన్ తిర్మిజీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కంట తడిపెట్టేంత దైవభీతి ఉన్న వ్యక్తి ఘోరపాపాలకు ఒడిగట్టటాన్ని ఊహించగలమా? సాధారణంగా అలాంటి వ్యక్తి దేవుని ఆదేశాలను పాటిస్తూ పాపాలకు దూరంగా మసలుకుంటూనే జీవితం గడుపుతాడు. అందుకే పితికినపాలు తిరిగి పొదుగులోకి వెళ్ళిపోవటం ఎంత అసంభవమో అలాంటి మంచివ్యక్తి నరకానికి పోవటం కూడా అంతే అసంభవమని అంటే అది అతిశయోక్తి కాదు.

అదేవిధంగా దైవమార్గంలో పోరాడే యోధునికి కూడా దేవుడు నరకాన్ని నిషిద్ధం చేశాడు. దైవమార్గంలో పోరాడటం వల్ల దుమ్ముధూళి కొట్టుకున్న యోధుని శరీరాన్ని నరకాగ్ని కూడా కాల్చలేదు.

٤٥٠ ـ وعنه قال: قال رسُولُ اللهِ ﷺ: «سَبْعَةٌ يُظِلُّهُمُ اللهُ في ظِلِّهِ يَوْمَ لَا ظِلَّ إِلَّا ظِلُّهُ: إمامٌ عادِلٌ، وشَابٌّ نَشَأَ في عِبَادَةِ اللهِ تَعالى، وَرَجُلٌ قَلْبُهُ مُعَلَّقٌ في المَسَاجِدِ، وَرَجُلانِ تَحَابَّا في اللهِ، اجْتَمَعَا عَلَيْهِ، وَتَفَرَّقَا عَلَيْهِ، وَرَجُلٌ دَعَتْهُ امْرَأَةٌ ذاتُ مَنْصِبٍ وَجَمالٍ، فَقَالَ: إِنِّي أَخافُ اللهَ، ورَجُلٌ تَصَدَّقَ بِصَدَقَةٍ فَأَخْفاها حتَّى لَا تَعْلَمَ شِمالُهُ ما تُنْفِقُ يَمِينه، ورَجُلٌ ذَكَرَ اللهَ خالِياً فَفَاضَتْ عَيْنَاهُ» متفقٌ عليهِ.

450. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : దేవుని నీడ తప్ప మరెలాంటి నీడ కనబడని (ప్రళయ) దినాన దేవుడు ఏడుగురిని తన (కారుణ్య) ఛాయలో ఉంచుతాడు. ఆ ఏడుగురు : (1) న్యాయంగా పరిపాలించిన పాలకుడు. (2) తన యవ్వనాన్ని దైవారాధనలో గడిపిన యువకుడు. (3) మనసంతా మస్జిద్‌లోనే ఉండే వ్యక్తి. (4) కేవలం దైవ ప్రసన్నత కోసం పరస్పరం ప్రేమించుకునే ఇద్దరు వ్యక్తులు (అలాగే), దైవ ప్రసన్నత ప్రాతిపదికగా పరస్పరం విడిపోయేవారు. (5) అందం, అంతస్థూ కలిగి వున్న స్త్రీ చెడు కార్యానికి పిలిస్తే తాను దేవునికి భయపడుతున్నానంటూ ఆమె కోరికను నిరాకరించిన వ్యక్తి. (6) కుడి చేత్తో చేసింది ఎడమచేతికి కూడా తెలియనంత గోప్యంగా దానాలు చేసిన వ్యక్తి. (7) ఏకాంతంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకొని (ఆయన భీతితో) కన్నీరు కార్చిన వ్యక్తి. *(బుఖారీ - ముస్లిం)*

٤٥١ ـ وعَن عبدِ اللهِ بنِ الشِّخِّيرِ، رضيَ اللهُ عنه، قال: أَتَيْتُ رسُولَ اللهِ ﷺ، وهُوَ يُصَلِّي ولجَوْفِهِ أَزِيزٌ كَأَزِيزِ المِرْجَلِ مِنَ البُكاءِ. حديث صحيح رواه أبو داود والتِّرْمذي في الشَّمائلِ بإسنادٍ صحيحٍ.

451. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షిఖ్ఖీర్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాను. ఆ సమయంలో ఆయన నమాజ్ చేస్తున్నారు. (నమాజ్‌లో) ఆయన ఏడుస్తుంటే పొయ్యిపై ఉంచిన కుండ శబ్దం చేసినట్టు ఆయన రొమ్ము నుండి శబ్దం రాసాగింది.

(ఈ హదీసు ప్రామాణికమైనది, అబూ దావూద్ దీనిని ఉల్లేఖించారు. దీన్నే ఇమామ్ తిర్మిజీ 'షమాయిల్'లో ప్రామాణికమైన ఆధారంతో ఉల్లేఖించారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని "షమాయిలె ముహమ్మదియ్యహ్" ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త (స) నమాజ్ చేస్తున్నప్పుడు దైవభీతితో ఎంతగానో విలపించేవారని తెలుస్తోంది. దైవసన్నిధిలో బాధాతప్త హృదయంతో దేవుణ్ణి వేడుకుంటూ కంటతడిపెట్టడం కూడా మహాభాగ్యమే. ఆ భాగ్యం నికార్సయిన విశ్వాసులకే లభిస్తుంది.

٤٥٢ ـ وعن أنسٍ، رضي اللهُ عنه قال: قالَ رسُولُ الله ﷺ، لأُبَيٍّ بن كَعْبٍ، رضيَ اللهُ عنه: «إنَّ اللهَ، عَزَّ وَجَلَّ، أَمَرَنِي أَنْ أَقْرَأَ عَلَيْكَ: ﴿لَمْ يَكُنِ ٱلَّذِينَ كَفَرُوا﴾ [البينة: ١]» قَالَ: وَسَمَّانِي؟ قالَ: «نَعَمْ» فَبَكى أُبَيٌّ، متفقٌ عليه. وفي روايةٍ: فَجَعَلَ أُبَيٌّ يَبكي.

452. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఓసారి దైవప్రవక్త (సల్లం) ఉబై బిన్ కాబ్ (రజి)తో, "నేను నీ ముందు 'లమ్‌యకు నిల్లజీ' సూరా చదివి వినిపించాలని దేవుడు ఆదేశించాడు" అని అన్నారు. 'దేవుడు నా పేరు తీసుకొని మరీ ఆదేశించాడా?' అడిగారు ఉబై బిన్ కాబ్ (ఆశ్చర్యపోతూ). దైవప్రవక్త (స) 'ఔను' అని అనగానే ఉబై బిన్ కాబ్ (పట్టరాని సంతోషంతో) ఒక్కసారిగా బావురుమన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో రోదించటం మొదలుపెట్టారు అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా ఉబై బిన్ కాబ్ (రజి) ఘనత, గొప్పదనాలు వెల్లడౌతున్నాయి. ఆయన స్వయంగా ఖుర్‌ఆన్ సంస్మర్త. ఖుర్‌ఆన్‌ను మధురాతిమధురంగా పారాయణం

చేసేవారు. ఖుర్‌ఆన్ విద్యలో అసామాన్య నైపుణ్యం మూలంగానే దేవుడు ఆయనకు అంత గొప్ప స్థానాన్ని ప్రసాదించాడు.

2. ఇతరులకు ఖుర్‌ఆన్ పఠించి వినిపించటం కూడా సున్నత్ (సంప్రదాయం).

3. 'జ్ఞానం' విషయంలో వినమ్రత వాంఛనీయమే కాదు, అత్యంత అవసరం కూడా. మహాప్రవక్త (సల్లం) ద్వారా (ఈ సందర్భంగా) ఈ వినమ్రతే ఉట్టిపడింది. అన్యథా జ్ఞానాహంకారం మహామహులనే నాశనం చేసేస్తుంది.

4. సంతోషాతిశయంతో ఆనందభాష్పాలు రాలటం, ఎక్కిఎక్కి ఏడ్వటం సహజ విషయమే. ఆ సంతోషంలో అణకువ, అశక్తత కూడా వెల్లడైతే సుబ్‌హానల్లాహ్! అంతకన్నా కావలసిందేముంటుందీ?!

٤٥٣ ـ وعنهُ قالَ: قال: أبو بَكْرٍ لعمرَ، رضيَ اللهُ عنهما، بعدَ وفاةِ رسُولِ اللهِ ﷺ: انْطَلِقْ بِنا إلى أُمِّ أَيْمَنَ، رضيَ اللهُ عنها، نَزُورُها كما كانَ رسُولُ اللهِ ﷺ، يَزُورُها، فَلَمَّا انتَهَيْنَا إلَيْها بَكَتْ، فَقالا لها: ما يُبْكِيكِ؟ أَمَا تَعْلَمِينَ أَنَّ ما عِنْدَ اللهِ تَعالى خَيْرٌ لِرَسُولِ اللهِ ﷺ! قالَتْ: إني لَا أَبْكِي أَنِّي لا أَعْلَمُ أَنَّ ما عِنْدَ اللهِ خَيْرٌ لِرَسُولِ اللهِ ﷺ، ولكِنِّي أَبْكِي أَنَّ الوَحْيَ قَدِ انْقَطَعَ مِنَ السَّماءِ؛ فَهَيَّجَتْهُما عَلى البُكاءِ، فَجَعَلَا يَبْكِيانِ مَعَهَا. رواهُ مسلم وقد سبق في باب زيارة أهل الخير.

453. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (స) తదనంతరం ఒకసారి హజ్రత్ అబూబక్ర్ (రజి) ఉమర్ (రజి)తో "ఉమ్మె ఐమన్ (రజి.అన్‌హా) దగ్గరికి పోయి వద్దాం పదండి. దైవప్రవక్త (స) ఆమెను పరామర్శించటానికి వెళ్ళినట్లు మనం కూడా వెళదాం" అని అన్నారు. ఆ తరువాత వాళ్ళిద్దరూ కలిసి ఆమె దగ్గరికి వెళ్ళగానే ఆమె ఒక్కసారిగా బావురుమన్నది. "ఏడుస్తావెందుకు? దైవప్రవక్తకు దేవుని దగ్గర (ఇహలోకంలో కంటే) ఎంతో శ్రేష్ఠమైన స్థానం లభిస్తుందని నీకు తెలియదా?"అని వాళ్ళిద్దరూ ఆమెను ఓదార్చారు. అప్పుడు ఆమె, "దైవప్రవక్తకు దేవుని దగ్గర గొప్ప స్థానముందని తెలియక నేను ఏడ్వటం లేదు. ఆకాశం నుండి వహీ (దైవవాణి) అవతరణ ఆగిపోయినందుకు ఏడుస్తున్నాను" అని అన్నారు. ఆ మాట వినగానే వాళ్ళిద్దరికి కూడా ఏడ్పు ఆగలేదు.

ఆమెతోపాటు వాళ్ళూ రోదించటం మొదలుపెట్టారు. (ముస్లిం)

(ఈ హదీసు ఇంతకుముందు సజ్జనుల్ని సందర్శించే అధ్యాయంలో కూడా వచ్చింది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా శుభాలు తొలగిపోయినప్పుడు విలపించటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. సజ్జనుల ఉనికి ఎంతోమందికి ప్రయోజనకరంగా ఉంటుంది. అటువంటి మహానుభావులు లోకం వదలివెళ్ళిపోయినప్పుడు ప్రజలు సహజంగానే దుఃఖిస్తారు.

٤٥٤ ـ وعن ابنِ عمَر، رضيَ اللهُ عنهما، قال: لمَّا اشْتَدَّ بِرَسُولِ اللهِ ﷺ وَجَعُهُ، قيلَ لَهُ في الصَّلاةِ، فقال: «مُرُوا أَبا بَكْرٍ فَلْيُصَلِّ بالنَّاسِ» فقالتْ عائشةُ، رضيَ اللهُ عنها: إنَّ أَبَا بَكْرٍ رَجُلٌ رَقيقٌ إذا قَرَأَ القُرآنَ غَلَبَهُ البُكاءُ، فقالَ: «مُرُوهُ فَلْيُصَلِّ».

454. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (స) వ్యాధి తీవ్ర రూపం దాల్చినప్పుడు (ప్రజలు సామూహిక) నమాజ్ విషయమై ఆయన్ని ప్రశ్నించారు. అప్పుడు ఆయన "ప్రజలకు సారథ్యం వహించి నమాజ్ చేయించమని అబూబక్రకు చెప్పండి" అని ఆదేశించారు. అందుకు ఆయిషా (రజి.అన్హా) "(దైవప్రవక్తా!) అబూబక్ర్ (రజి) సున్నిత మనస్కులు. (నమాజ్‌లో) ఖుర్ఆన్ పఠించినప్పుడు ఆయన తీవ్రంగా విలపిస్తారు. (కాబట్టి ఈ విషయంలో ఆయన్ని క్షమించండి)" అని విన్నవించుకున్నారు. కాని దైవప్రవక్త (స) (ఆమె మాటను నిరాకరిస్తూ) "ఆయనకు నమాజ్ చేయించమని చెప్పండి" అని అన్నారు.

وفي روايةٍ عن عائشَةَ، رضيَ اللهُ عنها، قالَتْ: قلتُ: إنَّ أبا بَكْرٍ إذا قامَ مَقَامَكَ لَمْ يُسْمِعِ النَّاسَ مِنَ البُكاءِ. متفقٌ عليه.

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఉల్లేఖనంలో ఇలా ఉంది: నేను దైవప్రవక్తకు "అబూబక్ర్ మీ స్థానంలో నిలబడితే తీవ్ర దుఃఖానికి లోనయి ప్రజలకు ఖుర్ఆన్ చదివి వినిపించలేరు" అని విన్నవించుకున్నాను. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా హజ్రత్ అబూబక్ర్ (రజి) వైశిష్ట్యం వెల్లడౌతోంది. ఈ వైశిష్ట్యం మూలంగానే దైవప్రవక్త సహచరులు ఆయన్ని దైవప్రవక్త (స) తదనంతరం తమ 'ఖలీఫా' (నాయకుడి)గా ఎన్నుకున్నారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) మాట్లాడుతూ, "దైవప్రవక్త (స) మన ధర్మం కోసం ఎంపిక చేసిన వ్యక్తినే మనం మన ప్రాపంచిక వ్యవహారాల నాయకుడిగా ఎన్నుకుందాం" అంటూ ప్రజల్లో ఎలుగెత్తి చాటారు.
2. దీనిద్వారా దివ్య ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు విలపించటం ధర్మసమ్మతమేని తెలుస్తోంది. హజ్రత్ అబూబక్ర్ (రజి) కూడా దివ్య ఖుర్ఆన్‌ను పారాయణం చేసినప్పుడు తీవ్రమైన భావోద్వేగానికి లోనయి దుఃఖించేవారు. ఈ లక్షణం ఆయన సంపూర్ణ విశ్వాసానికి ప్రతిబింబం.

٤٥٥ ـ وعن إبراهيمَ بنِ عبدِ الرَّحمٰنِ بْنِ عَوْفٍ أَنَّ عبدَ الرَّحمٰنِ بنَ عَوْفٍ، رَضيَ اللهُ عنهُ، أُتيَ بطَعامٍ وكانَ صائماً، فقالَ: قُتِلَ مُصْعَبُ بنُ عُمَيرٍ، رضيَ اللهُ عنه، وَهُوَ خَيْرٌ مِنِّي، فَلَمْ يُوجَدْ لَهُ ما يُكَفَّنُ فيهِ إلَّا بُرْدَةٌ إنْ غُطِّيَ بها رَأسُهُ بَدَتْ رِجْلاهُ، وإنْ غُطِّيَ بها رِجْلاهُ بَدَا رأسُهُ، ثمَّ بُسِطَ لَنَا مِنَ الدُّنْيا ما بُسِطَ ـ أَوْ قالَ: أُعْطِينا مِنَ الدُّنْيا مَا أُعْطِينَا ـ قَدْ خَشِينَا أنْ تَكُونَ

455. హజ్రత్ ఇబ్రాహీం బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రహ్మాలై) కథనం: ఓసారి అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఉపవాసంలో ఉన్నప్పుడు (ఇఫ్తార్ వేళ) ఆయనకు అన్నం వడ్డించబడింది. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ముస్‌అబ్ బిన్ ఉమైర్" అమరగతు లయ్యారు. ఆయన నాకన్నా గొప్ప వారు. ఆయన అంత్యక్రియలు జరిపి నప్పుడు (తన దగ్గర) ఒక దుప్పటి మాత్రమే ఉంది. (అది కూడా ఎంత చిన్నదంటే) దాంతో ఆయన ముఖాన్ని కప్పితే ఆయన కాళ్లు బయటికి కనిపిం చేవి. కాళ్లను కప్పితే ముఖంపై ఆచ్ఛా దనం ఉండేది కాదు. ఆ తరువాత మాకు ఎంత సమృద్ధిగా ప్రాపంచిక సిరి సంపదలు వొసగబడ్డాయో మీరు చూస్తు న్నారుగా! (లేక) దేవుడు ఎంత ఎక్కువగా సిరిసంపదలు ప్రసాదించాడో కనబడు

حَسَنَاتُنا عُجِّلَتْ لَنَا. ثُمَّ جَعَلَ يَبْكِي حَتَّى تَرَكَ الطَّعامَ. رواهُ البخاري.

తూనే ఉంది. కాని ఈ సిరిసంపదలు చూస్తుంటే మనం చేసుకున్న పుణ్య కార్యాలకు ప్రతిఫలం ప్రపంచంలోనే ఇవ్వబడుతుందేమోనని పిస్తోంది" అని చెప్పి అన్నం కూడా తినకుండా రోదించటం మొదలు పెట్టారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త సహచరులు ఒండొకరి గొప్పదనాన్ని గుర్తించి గౌరవించేవారు. ఇహలోకంలోనే స్వర్గసుఖాల శుభవార్త వినిపించబడిన పదిమందిలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) కూడా ఉన్నారు. ఆ విధంగా చూస్తే ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి)కన్నా అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గొప్పవారు. కానీ ఆయన ముస్అబ్ (రజి) వీర మరణాన్నీ, ఆయన గడిపిన నిరుపేద జీవితాన్ని తలచుకొని తనకంటే ముస్అబ్ బిన్ ఉమైరే గొప్పవారని చెప్పేవారు.

రెండో విషయం ఏమిటంటే, దైవప్రవక్త సహచరులు ప్రాపంచిక సిరిసంపదలకు దూరంగా ఉండేవారు. అవిశ్వాసులకు ఇచ్చినట్లు దేవుడు తమ సత్కార్యాలకు కూడా ఇహలోకంలోనే ప్రతిఫలాన్ని ప్రసాదిస్తున్నాడేమోనని తల్లడిల్లేవారు. మరి చూడబోతే వారు తాము సంపాదించిన ధనాన్నంతటినీ తిరిగి దైవమార్గంలోనే ఖర్చుపెట్టేవారు. అయినప్పటికీ ప్రాపంచిక ఐశ్వర్యాలు తమల్ని వినాశానికి గురి చేస్తాయేమోనని ఆందోళన చెందేవారు.

٤٥٦ ـ وعن أبي أُمامةَ صُدَيِّ بنِ عجلانَ الباهليِّ، رضيَ الله عنه عن النبيِّ ﷺ قال: «لَيْسَ شيءٌ أَحَبَّ إلى اللهِ تعالى من قَطْرَتَيْنِ وَأَثَرَيْنِ: قَطْرَةُ دُمُوعٍ من خَشْيَةِ اللهِ، وَقَطْرَةُ دَمٍ تُهْرَاقُ في سَبِيلِ اللهِ. وَأَمَّا الأَثَرَانِ: فَأَثَرٌ في سَبِيلِ اللهِ تعالى، وَأَثَرٌ في فَرِيضَةٍ منْ فَرَائِضِ اللهِ تعالى» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

456. హజ్రత్ అబూ ఉమామా సుదై బిన్ అజ్లాన్ బాహిలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు: దేవునికి రెండు బొట్లు, రెండు మచ్చల కన్నా ఎక్కువ ప్రియమైన వస్తువు మరేదీ లేదు. ఒకటి దైవభీతి మూలంగా రాలిన కన్నీటి బొట్టు, రెండు దైవమార్గంలో (పోరాడినప్పుడు) చిందే రక్తపు బొట్టు. ఇకపోతే రెండు మచ్చల్లో ఒకటి దైవమార్గంలో పోరాడినప్పుడు

(కలిగిన గాయం వల్ల) ఏర్పడిన మచ్చ. రెండోది: ఏదయినా దైవవిధిని నిర్వర్తించినప్పుడు కలిగిన మచ్చ.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని జిహాద్ ప్రకరణం)

وفي الباب أحاديثُ كثيرةٌ، منها: حديث العِرْباضِ بنِ ساريةَ، رضي الله عنه، قال: وَعَظَنَا رسولُ الله ﷺ، مَوْعِظَةً وَجِلَتْ منها القُلُوبُ، وَذَرَفَت منْهَا العُيُونُ.

ఈ అధ్యాయం క్రింద ఇంకా అనేక హదీసులున్నాయి. వాటిలో ఇర్‌బాజ్ బిన్ సారియా (రజి) హదీసు కూడా ఒకటి. అందులో ఆయన ఇలా తెలియజేశారు : దైవప్రవక్త (స) ఓసారి మాకు హితబోధ చేశారు. దాంతో మా హృదయాలు కంపించాయి. కళ్ళవెంబడి అశ్రుధారలు ప్రవహించాయి.

55వ అధ్యాయం

٥٥ - بَابُ فَضْلِ الزُّهْدِ فِي الدُّنْيَا وَالْحَثِّ عَلَى التَّقَلُّلِ مِنْهَا وَفَضْلِ الْفَقْرِ

ఐహిక అనాసక్తత, ప్రాపంచిక ఐశ్వర్యాలను స్వల్పంగా అనుభవించటం, నిరుపేద జీవితాన్ని గడపటం గురించి...

قالَ اللهُ تعالى: ﴿إِنَّمَا مَثَلُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ ٱلْأَرْضِ مِمَّا يَأْكُلُ ٱلنَّاسُ وَٱلْأَنْعَٰمُ حَتَّىٰٓ إِذَآ أَخَذَتِ ٱلْأَرْضُ زُخْرُفَهَا وَٱزَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَآ أَنَّهُمْ قَٰدِرُونَ عَلَيْهَآ أَتَىٰهَآ أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنَٰهَا حَصِيدًا كَأَن لَّمْ تَغْنَ بِٱلْأَمْسِ كَذَٰلِكَ نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴿٢٤﴾﴾ [يونس: ٢٤] وقال تعالى: ﴿وَٱضْرِبْ لَهُم مَّثَلَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ ٱلْأَرْضِ فَأَصْبَحَ هَشِيمًا تَذْرُوهُ ٱلرِّيَٰحُ وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ مُّقْتَدِرًا ﴿٤٥﴾ ٱلْمَالُ وَٱلْبَنُونَ زِينَةُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ وَٱلْبَٰقِيَٰتُ ٱلصَّٰلِحَٰتُ خَيْرٌ عِندَ رَبِّكَ ثَوَابًا وَخَيْرٌ أَمَلًا ﴿٤٦﴾﴾

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఈ ప్రాపంచిక జీవితాన్ని ఈ విధంగా పోల్చి చెప్పవచ్చు. మేము ఆకాశం నుండి నీటిని కురిపించగా మనుషులూ, పశువులూ అందరూ తినే భూ ఉత్పత్తులు బాగా దట్టంగా తయారవు తాయి. ఆపై భూమి మంచి స్థితిలో ఉండి, పొలాలు బాగా పండి శోభిల్లుతూ ఉన్నప్పుడు వాటి యజమానులు "ఇక మేము వాటి వల్ల లాభం పొందగలము' అని అనుకుంటున్న సమయంలో, అకస్మాత్తుగా రాత్రి వేళనో, పగటి పూటనో మా ఆజ్ఞ వచ్చేస్తుంది. అప్పుడు మేము అసలు అక్కడ నిన్న ఏమీ లేనట్లు దానిని సర్వ నాశనం చేస్తాము. యోచన చేసి అర్థం చేసుకునే వారికొరకు మేము మా వాక్యాలను ఇలాగే (ఉదాహరణలతో సహా) స్పష్టంగా వివరించి చెబుతాము. (యూనుస్ : 24)

ఇంకొకచోట అయన ఇలా అంటున్నాడు :

"ప్రవక్తా! ఇహలోక జీవిత వాస్తవాన్ని వారికి ఈ ఉపమానం ద్వారా బోధించు : మేము ఆకాశం నుండి వర్షాన్ని కురిపిస్తే నేలపై పచ్చిక బాగా దట్టంగా పెరుగుతుంది. మరునాడు అదే పచ్చిక పొట్టుగా మారిపోతుంది. దానిని గాలులు లేపుకు పోయి తిరుగుతూ ఉంటాయి. అల్లాహ్ 'ప్రతి దానిపై అధికారం కలవాడు. ఈ సంపద,

[الكهف: ٤٥، ٤٦] وقال تعالى: ﴿ اعْلَمُوا أَنَّمَا الْحَيَوٰةُ الدُّنْيَا لَعِبٌ وَلَهْوٌ وَزِينَةٌ وَتَفَاخُرٌ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِي الْأَمْوَٰلِ وَالْأَوْلَٰدِ كَمَثَلِ غَيْثٍ أَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهُ ثُمَّ يَهِيجُ فَتَرَىٰهُ مُصْفَرًّا ثُمَّ يَكُونُ حُطَٰمًا وَفِي الْآخِرَةِ عَذَابٌ شَدِيدٌ وَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرِضْوَٰنٌ وَمَا الْحَيَوٰةُ الدُّنْيَآ إِلَّا مَتَٰعُ الْغُرُورِ ﴾ [الحديد: ٢٠] وقال تعالى: ﴿ زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوَٰتِ مِنَ النِّسَآءِ وَالْبَنِينَ وَالْقَنَٰطِيرِ الْمُقَنطَرَةِ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَالْأَنْعَٰمِ وَالْحَرْثِ ذَٰلِكَ مَتَٰعُ الْحَيَوٰةِ الدُّنْيَا وَاللَّهُ عِندَهُۥ حُسْنُ الْمَـَٔابِ ﴾ [آل عمران: ١٤]

وقال تعالى: ﴿ يَٰٓأَيُّهَا النَّاسُ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ فَلَا تَغُرَّنَّكُمُ الْحَيَوٰةُ الدُّنْيَا وَلَا يَغُرَّنَّكُم بِاللَّهِ الْغَرُورُ ﴾ [فاطر: ٥] وقال تعالى: ﴿ أَلْهَىٰكُمُ التَّكَاثُرُ ۝١ حَتَّىٰ زُرْتُمُ الْمَقَابِرَ ۝٢ كَلَّا سَوْفَ

సంతాన సౌభాగ్యాలు కేవలం ఐహిక జీవితపు తాత్కాలిక అలంకారాలు మాత్రమే. అసలు, శాశ్వతంగా ఉండిపోయే పుణ్యకార్యాలే నీ ప్రభువు దృష్టిలో ఉత్తమమైనవి. కాబట్టి వాటిని నమ్ముకోవటమే మంచిది."

(అల్ కహఫ్ : 45, 46)

మరొకచోట ఆయన సెలవిస్తున్నాడు :

"బాగా తెలుసుకోండి, ఇహలోక జీవితం ఒక ఆట, ఒక వినోదం, బాహ్య పటాటోపం, పరస్పరం ప్రగల్భాలు చెప్పుకోవటం, సంపద, సంతానాల విషయంలో ఒకరిపై ఒకరు ఆధిక్యం పొందటానికి ప్రయత్నించటం తప్ప మరేమీ కాదు. దాని దృష్టాంతం ఇలా ఉంది : ఒకసారి వర్షం కురిసినప్పుడు దాని వల్ల మొలకెత్తి పెరిగిన చెట్టు చేమలను చూచి, రైతులు సంబరపడతారు. తరువాత అవి పండుతాయి. ఆ తరువాత అవి పసుపు పచ్చగా, ఆపై ఎండిపోయిన పొట్టుగా మారిపోవటాన్ని మీరు గమనిస్తూనే ఉంటారు. దీనికి భిన్నంగా పరలోకంలో తీవ్రమైన శిక్ష ఉంటుంది. అల్లాహ్ పెట్టే క్షమాభిక్ష, ఆయన ప్రసన్నతలు ఉంటాయి. (కనుక) ప్రాపంచిక జీవితం ఒక మాయతడిక తప్ప మరేమీ కాదు. (అల్ హదీద్ : 20)

మరొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

స్త్రీలూ, సంతానమూ, వెండి బంగారు రాసులూ, మేలుజాతి గుర్రాలూ, పశువులూ, సేద్యపు భూములు వంటి వాటిపై వ్యామోహాన్ని ప్రజల కొరకు ఆకర్షణీయంగా చేయబడింది. కాని ఇవన్నీ అశాశ్వతమైన ఐహిక జీవన సంపదలు మాత్రమే. అసలైన ఉత్తమ నివాసం అల్లాహ్ వద్ద ఉన్నదే. (ఆలి ఇమ్రాన్ : 14)

ఆయన ఇంకా ఇలా అంటున్నాడు :

"మానవులారా! అల్లాహ్ వాగ్దానం నిస్సందేహంగా

تَعْلَمُونَ ﴿٣﴾ ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ﴿٤﴾ كَلَّا لَوْ تَعْلَمُونَ عِلْمَ الْيَقِينِ ﴾ [التكاثر: ١ ـ ٥]

وقال تعالى: ﴿ وَمَا هَٰذِهِ الْحَيَاةُ الدُّنْيَا إِلَّا لَهْوٌ وَلَعِبٌ وَإِنَّ الدَّارَ الْآخِرَةَ لَهِيَ الْحَيَوَانُ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴾ [العنكبوت: ٦٤]

والآيات في الباب كثيرة مشهورة.

وأمَّا الأحاديثُ فأكثرُ مِنْ أَنْ تُحْصَرَ فَنَنبِّهُ بطَرَفٍ مِنها على ما سواه.

సత్యమైనది. కనుక ఇహలోక జీవితం మిమ్మల్ని మోసంలో పడవేయకూడదు." (ఫాతిర్ : 5)

ఇంకొకచోట ఇలా సెలవిచ్చాడు :

"ఒకరిని మించి ఒకరు ఎక్కువగా ప్రపంచాన్ని పొందాలనే ధ్యాస మిమ్మల్ని ఏమరుపాటులో పడవేసింది. చివరకు మీరు ఈ వ్యామోహంలోనే శ్మశానికి చేరుకుంటారు. మీరనుకునేది ఎంతమాత్రం కాదు, త్వరలోనే మీకా విషయం తెలిసిపోతుంది. మరొకసారి వినండి, మీరనుకునేది ఎంతమాత్రం నిజం కాదు, అతి త్వరలోనే మీకు తెలిసిపోతుంది. ఎంతమాత్రం కాదు, మీరు గనక నిశ్చయజ్ఞానంతో తమ చివరి పర్యవసానాన్ని తెలుసుకుంటే (మీ నడవడిక ఇలా ఉండేది కాదు). (అత్ తకాసుర్ : 1 - 5)

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

ఈ ప్రాపంచిక జీవితం ఒక క్రీడ, ఒక వినోదం తప్ప మరేమీ కాదు, అసలు జీవన గృహం పరలోక గృహమే. ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకుంటే ఎంత బాగుంటుంది.
(అల్ అన్‌కబూత్ : 64)

ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధమైన సూక్తులు ఇంకా ఎన్నో ఉన్నాయి.

ఇకపోతే హదీసులు కూడా లెక్కలేనన్ని ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ఇక్కడ ప్రస్తావిస్తున్నాం.

٤٥٧ ـ عن عَمْرِو بنِ عوفٍ الأنصاريِّ، رضيَ اللهُ عنه، أنَّ رسولَ اللهِ، ﷺ، بَعَثَ أبا عُبيدةَ بنَ الجرَّاحِ، رَضِيَ الله عنه، إلى البَحْرَيْنِ يَأْتِي بِجِزْيَتِهَا، فَقَدِمَ بِمَالٍ مِنَ البَحْرَيْنِ،

457. హజ్రత్ అమ్ర్ బిన్ ఔఫ్ అన్సారీ (రజి) కథనం : దైవప్రవక్త (స) అబూ ఉబైదా బిన్ జర్రాహ్ (రజి) ను బహ్రైన్ ప్రాంతం నుంచి జిజ్‌యా సొమ్మును వసూలు చేసుకొని రమ్మని పంపించారు. ఆయన బహ్రైన్ వెళ్ళి జిజ్‌యా సొమ్ము తీసుకొని (మదీనాకు) తిరిగొచ్చారు. ఆయన వచ్చిన సంగతి అన్సార్లందరికీ

فَسَمِعَتِ الأنصَارُ بقُدوم أبي عُبَيْدَةَ، فَوافَوْا صَلاةَ الفَجْرِ مَعَ رسولِ الله ﷺ، فَلَمَّا صَلَّى رسولُ الله ﷺ، انْصَرَفَ، فَتَعَرَّضُوا لَهُ، فَتَبَسَّمَ رسولُ الله ﷺ حِينَ رَآهُمْ، ثُمَّ قال: «أَظُنُّكُمْ سَمِعتُم أَنَّ أَبَا عُبَيْدَةَ قَدِمَ بشَيءٍ مِنَ الْبَحْرَيْنِ؟» فقالوا: أَجَل يا رسولَ الله! فقال: «أَبْشِرُوا وَأَمِّلُوا ما يَسُرُّكُمْ، فوالله! ما الفَقْرَ أَخْشَى عَلَيْكُمْ، وَلكنِّي أَخْشَى أَنْ تُبْسَطَ الدُّنْيَا عَلَيْكُمْ كما بُسِطَتْ عَلَى مَنْ كَانَ قَبْلَكُمْ، فَتَنَافَسُوهَا كَمَا تَنَافَسُوهَا؛ فَتُهْلِكَكُمْ كَمَا أَهْلَكَتْهُمْ» متفقٌ عَلَيْهِ.

తెలిసిపోయింది. మరునాడు వాళ్ళం దరూ దైవప్రవక్త వెంట ఫజ్ర్ నమాజ్‌లో పాల్గొన్నారు. ఆయన నమాజ్ చేయించారు. ఆ తరువాత వెళ్ళిపోతుండగా వాళ్ళు ఆయన చుట్టూ గుమిగూడారు. దైవప్రవక్త (స) వారిని చూసి చిరునవ్వు నవ్వుతూ "అబూ ఉబైదా బహ్రైన్ నుంచి ఎంతోకొంత సొమ్ము తీసుకు వచ్చాడని మీకు తెలిసిపోయిందను కుంటా" అని అన్నారు. "ఔను, అది తెలుసుకునే వచ్చాం. దైవప్రవక్తా!" అని విన్నవించుకున్నారు అనుచరులు. అందుకు ఆయన "మీకు శుభవార్తే! (నిజంగానే బహ్రైన్ నుంచి సొమ్ము వచ్చింది). మీరు ఇష్టపడే సంపద దొరుకుతుందని ఆశించండి. (కాని ఒక విషయం మాత్రం గుర్తుపెట్టుకోండి). దైవసాక్షిగా చెబుతున్నాను. మీరు ఆర్థిక ఇబ్బందులకు గురవుతారన్న భయం నాకు లేదు. కాని గత సమాజాల్లో మాదిరిగా మీక్కూడా పుష్కలంగా ప్రాపంచిక సిరిసంపదలు లభిస్తే మీరూ వారిలాగే ప్రాపంచిక వ్యామోహంలో పోటీ పడతారేమోనని నాకు భయంగా ఉంది. అలా చేస్తే ఈ ప్రాపంచిక వ్యామోహం గత సమాజాలను నాశనం చేసినట్లుగా మిమ్మల్ని కూడా నాశనం చేయవచ్చు" అని వారిని హెచ్చరించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫర్జుల్ ఖుమ్స్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక జాతి దారిద్ర్యావస్థలో కునారిల్లటంకన్నా అంతులేని ఐశ్వర్యాలతో తులతూగుతూ ఉండటమే ధార్మికంగా ఎంతో ప్రమాదకరమని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. అందుకే దైవప్రవక్త తన అనుచర సమాజాన్ని ప్రాపంచిక సిరిసంపదల సమృద్ధిని గురించి అప్రమత్తం చేశారు. ఇహలోకపు భోగభాగ్యాల వలలో చిక్కుకోకుండా తమల్ని తాము కాపాడుకోమని హెచ్చరించారు. పధ్నాలుగు వందల సంవత్సరాలకు పూర్వం దైవప్రవక్త (స) ఊహించిన పరిణామాలు నేడు నిజమవుతున్నట్లు అనిపిస్తున్నాయి. అనేకమంది ధనవంతులు ప్రాపంచిక భోగలాలస మైకంలో పడి విశ్వాసాన్ని, సదాచరణను విస్మరిస్తున్నారు. ధర్మం విషయంలో ఏమరుపాటుకు లోనై ఉన్నారు. ప్రజలు ఇలాంటి ఉపద్రవాలకు లోనవుతారనే దైవప్రవక్త (స) హెచ్చరించింది!

٤٥٨ ـ وعن أبي سعيدٍ الخدريِّ، رَضِيَ اللهُ عنه، قالَ: جَلَسَ رسولُ الله ﷺ، عَلى المِنْبَرِ، وَجَلَسْنَا حَوْلَهُ، فقال: «إنَّ مِمَّا أَخَافُ عَلَيْكُمْ مِنْ بَعْدِي مَا يُفْتَحُ عَلَيْكُمْ مِن زَهْرَةِ الدُّنْيَا وَزِينَتِهَا». متفقٌ عليه.

458. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : ఓసారి దైవప్రవక్త (స) (మస్జిదె నబవీలోని) వేదికపై కూర్చొని ఉండగా మేము కూడా ఆయన చుట్టూ కూర్చున్నాం. ఆ సందర్భంగా ఆయన మాకు హితబోధ చేస్తూ, "నా తదనంతరం ప్రాపంచిక సౌందర్యం, దాని పటాటోపం మీపై (వెల్లువలా) వచ్చిపడుతుందేమోనని నాకు భయంగా ఉంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٤٥٩ ـ وعنه أنَّ رسولَ الله ﷺ قال: «إنَّ الدُّنْيَا حُلْوَةٌ خَضِرَةٌ، وَإنَّ اللهَ تعالى مُسْتَخْلِفُكُم فِيهَا، فَيَنْظُرُ كَيْفَ تَعْمَلُونَ، فَاتَّقُوا الدُّنْيَا وَاتَّقُوا النِّسَاءَ» رواه مسلم.

459. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : నిశ్చయంగా ఈ ప్రపంచం తియ్యనైనది, సస్యశ్యామలమైనది. వాస్తవా నికి దేవుడు మిమ్మల్ని ఈ ప్రపంచంలో ప్రతినిధులుగా పుట్టించి, మీరు ఎలా పనిచేస్తారో నని పరీక్షిస్తున్నాడు. కనుక మీరు ప్రాపంచిక (మాయల) విషయంలో, స్త్రీల

(ద్వారా ఎదురయ్యే పరీక్షల) విష
యంలో అప్రమత్తంగా ఉండండి.
(ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ప్రాపంచిక సిరిసంపదలు, స్త్రీల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పబడింది. ముఖ్యంగా స్త్రీల మూలంగా తలెత్తే ఉపద్రవాలకు దూరంగా ఉండాలని తాకీదు చేయబడింది. దానికోసం ప్రజలు ఇస్లామీయ షరీఅత్ సూచించే జాగ్రత్తల్ని పాటించాలి. స్త్రీలు పరదా పద్ధతిని అవలంబించాలి. బజారుల్లో నడుస్తున్నప్పుడు చూపులు క్రిందికి వాల్చి నడవాలి. పరాయి పురుషులూ, స్త్రీల కలయిక జరగకుండా నిరోధించాలి. ఏ స్త్రీ కూడా పరాయి పురుషుడితో ఏకాంతంలో ఉండకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అలా చేసినప్పుడే సమాజం అసభ్య కార్యాలకు దూరంగా, లజ్జారహిత చేష్టల నుండి పరిశుద్ధంగా ఉంటుంది. షరీఅత్ నిబంధనల్ని తేలిగ్గా కొట్టిపారేసే ప్రభృతులే సాధారణంగా స్త్రీల వలలో చిక్కుకొని, వారి చంచల మైన చూపుల బాణాలకు క్షతగాత్రులై, వారి అందచందాలకు ఆహుతి అయిపోతుంటారు.

٤٦٠ ـ وعن أنسٍ، رضيَ الله عنه، أنَّ النبيَّ ﷺ، قال: «اللَّهُمَّ لا عَيْشَ إلَّا عَيْشُ الآخِرَهْ». متفقٌ عليه.

460. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "దైవమా! అసలు జీవితమంటే పరలోక జీవితమే" అని అన్నారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (స) రెండు సందర్భాల్లో ఈ మాట చెప్పారు. వాస్తవానికి ఇదో చిన్న కవిత. కందక యుద్ధం జరిగిన రోజుల్లో ఆయన అనుచరులు కందకాలు తవ్వి మట్టిమోస్తున్నప్పుడు వారిలో ఉత్సాహాన్ని కలిగించటానికి వారి ముందు ఈ కవిత చదివారు. "దేవా! జీవితమంటే అసలు పరలోక జీవితమే" అంటూ ముహాజిర్, అన్సార్ ముస్లింలను క్షమించమని దైవాన్ని వేడుకున్నారు. కందక యుద్ధం జరిగినప్పుడు ముస్లింలు ఎంతో గడ్డు పరిస్థితుల్లో జీవితం గడుపుతున్నారు. వారి దగ్గర తినడానికి సరిగ్గా తిండి కూడా లేని కాలం అది. నకనకలాడుతున్న కడుపులతో శత్రువులనుంచి ఆత్మ రక్షణ కోసం కందకాలు తవ్వుతున్న అనుచరులను ఓదార్చుతూ ఆయన ఈ కవిత చదివారు. ఇహలోకంలో కొద్దిరోజులపాటు కష్టాలను, బాధల్ని దైవం కోసం సహిస్తే, పరలోకంలో సుఖశాంతులతో కూడిన శాశ్వత జీవితం లభిస్తుందని ఈ కవిత ద్వారా తన అనుచరులకు బోధించారాయన.

రెండవసారి దైవప్రవక్త (స) తన వీడ్కోలు హజ్ సందర్భంగా అసంఖ్యాక ముస్లిం జనవాహినిని చూసినప్పుడు కూడా ఆయన ఇదేమాట అన్నారు. తమ సంఖ్యాబలాన్ని, శక్తి సామర్థ్యాలను, ఆధిపత్యాన్ని చూసుకొని ఆనందంతో మిడిసిపాటుకు లోను కారాదనీ, ఇహ లోకపు శక్తిసామర్థ్యాలు, ప్రాపంచిక పటాటోపాలు ఏదో ఒకనాడు నశించిపోగలవని హెచ్చరించారు. పరలోక జీవితమే అసలు శాశ్వత జీవితమనీ, దానికోసం కృషి చేయమని ఉపదేశించారు.

٤٦١ ـ وعنهُ عن رسولِ الله ﷺ قال: «يَتْبَعُ الْمَيِّتَ ثَلَاثَةٌ: أَهْلُهُ وَمَالُهُ وَعَمَلُهُ: فَيَرْجِعُ اثْنَانِ، وَيَبْقَى وَاحِدٌ: يَرْجِعُ أَهْلُهُ وَمَالُهُ وَيَبْقَى عَمَلُهُ». متفقٌ عليه.

461. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : మృతుని వెంట మూడు వస్తువులు (సమాధి దగ్గరికి) వెళతాయి. (1) అతని కుటుంబీకులు. (2) అతని సంపద (3) అతని కర్మలు. రెండు వస్తువులు వెనక్కి తిరిగివస్తాయి. ఒకటి మాత్రం అక్కడే ఉండిపోతుంది. కుటుంబీకులు, సంపద తిరిగివస్తాయి. కాని కర్మలు మాత్రం అతని వెంటే ఉంటాయి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

మనిషి మరణించినప్పటి నుంచి పరలోకంలో దైవసన్నిధిలో తన లెక్క తెమలేదాకా తాను గత జీవితంలో చేసుకున్న కర్మలే అతనికి తోడుగా ఉంటాయి. ఆ కర్మల ఆధారంగానే పరలోకంలో అతన్ని సౌభాగ్యుడిగానో, దౌర్భాగ్యుడిగానో తేల్చటం జరుగుతుంది. ఒకవేళ అతను ప్రపంచంలో మంచిపనులు చేసి వుంటే మరణానంతరం సుఖవంతమైన శాశ్వత జీవితం అతనికి స్వాగతం పలుకుతుంది. దురాచరణకు ఒడిగట్టిన దౌర్భాగ్యుడికి ప్రపంచంలో ఎనలేని సంపదలున్నా మరణానంతరం అవేమీ అతనికి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. పైగా అతను చేసిన పాపాలకు పర్యవసానంగా సమాధినుంచే అతనికి శిక్ష మొదలౌతుంది.

٤٦٢ ـ وعنه قال: قالَ رسولُ الله ﷺ: «يُؤْتَى بِأَنْعَمِ أَهْلِ الدُّنْيَا مِنْ أَهْلِ النَّارِ يَوْمَ الْقِيَامَةِ، فَيُصْبَغُ فِي النَّارِ صَبْغَةً، ثُمَّ يُقَالُ: يا ابْنَ آدَمَ! هَلْ رَأَيْتَ

462. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : ప్రళయదినాన ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా సౌఖ్యం అనుభవించిన నరకవాసి ప్రవేశపెట్ట బడతాడు. ఒకసారి నరకంలో ముంచి

خَيْراً قَطُّ؟ هَلْ مَرَّ بِكَ نَعِيمٌ قَطُّ؟ فَيَقُولُ: لا والله! يا رَبِّ. وَيُؤْتَى بِأَشَدِّ النَّاسِ بُؤْساً في الدُّنْيَا مِنْ أَهْلِ الجَنَّةِ، فَيُصْبَغُ صَبْغَةً في الجَنَّةِ، فَيُقَالُ لَهُ: يَاابْنَ آدَمَ! هَلْ رَأَيْتَ بُؤْساً قَطُّ؟ هَلْ مَرَّ بِكَ شِدَّةٌ قَطُّ؟ فيقولُ: لا وَالله! مَا مَرَّ بِي بُؤْسٌ قَطُّ، وَلَا رَأَيْتُ شِدَّةً قَطُّ» رواه مسلم.

తీసిన పిదప అతనితో, "ఆదం పుత్రుడా! గతంలో నీవెప్పుడయినా సౌఖ్యాన్ని చవి చూశావా? నీకు ఇంతకు ముందు సౌఖ్యాన్ని అనుభవించినట్లు గుర్తుందా?" అని అడగటం జరుగుతుంది. దానికావ్యక్తి, "(అమ్మో) లేదు. దైవసాక్షి! ప్రభూ! గతంలో నేనెప్పుడూ సౌఖ్యాన్ని అనుభవించలేదు" అని అంటాడు. ఆ తరువాత ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా కష్టాలు అనుభవించిన స్వర్గవాసి హాజరుపరచబడతాడు. అతన్ని ఒకసారి స్వర్గంలో ఉంచి తీసిన తరువాత అతనితో "ఓ ఆదం పుత్రుడా! గతంలో నువ్వెప్పుడైనా కష్టాలు ఎదుర్కొన్నావా? నీకు ఇంతకు ముందు కష్టాలు వచ్చినట్లు గుర్తుందా?" అని అడగటం జరుగుతుంది. దానికి సమాధానంగా ఆ స్వర్గవాసి "దైవసాక్షి! నేనెన్నడూ కష్టాలు చూడలేదు. గతంలో నేను బాధపడినట్లు నాకు గుర్తే లేదు" అని అంటాడు. *(ముస్లిం)*

ముఖ్యాంశాలు

మనిషి ఇహలోకపు భోగభాగ్యాల కోసం, ఇక్కడి విలాసాల కోసం ధర్మాధర్మాలను కూడా లెక్కచేయడు. ఇహలోకాన్నే సర్వస్వంగా తలపోసి, ప్రాపంచిక మజాలు జుర్రుకోవటమే జీవిత పరమార్థంగా భావించి అధర్మంగా ప్రవర్తిస్తాడు. ప్రపంచంలో ఎదురయ్యే కష్టాలను, బాధలను భరించటానికి వెనుకాడతాడు. వాస్తవానికి నరకంలో విధించే శిక్షతో పోల్చుకుంటే ప్రాపంచిక కష్టాలు అసలు కష్టాలే కావు. అదేవిధంగా స్వర్గవాసులకు లభించే సుఖాల ముందు, ఇహలోకపు భోగభాగ్యాలకు, సుఖశాంతులకు పూచిక పుల్లంత విలువ కూడా లేదు. ఒక్కసారి నరకంలో ముంచితీస్తే ఇహలోకపు భోగభాగ్యాలు, విలాసాలు అన్నీ మర్చిపోతాడు మనిషి!

٤٦٣ ـ وعن المُسْتَوْرِدِ بنِ شدَّادٍ رَضِيَ الله عنه، قال: قالَ رسولُ الله ﷺ: «مَا الدُّنْيَا في الآخِرَةِ إلَّا مِثْلُ مَا يَجْعَلُ أَحَدُكُمْ أُصْبُعَهُ في اليَمِّ، فَلْيَنْظُرْ بِمَ يَرْجِعُ؟» رواه مسلم.

463. హజ్రత్ ముస్తౌరిద్ బిన్ షద్దాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు సముద్రంలో వ్రేలు ముంచి తీస్తే దానికి ఎంత నీరు అంటుకుంటుందో పరలోక జీవితం ముందు ఇహలోక జీవితం (విలువ) కూడా అంతే సుమా!"

(ముస్లిం)

ముఖ్యాంశాలు

ఇహలోకంలో ఎదురయ్యే కష్టసుఖాలు పరలోకంలో లభించే శిక్షలు, అనుగ్రహాల ముందు సముద్రంలోని నీటి బొట్టుతో సమానం. పరలోక శిక్షలతో పోల్చుకుంటే ఇహలోకంలోని కష్టాలు, బాధలను అనుభవించటమే తేలిక. అదేవిధంగా పరలోకంలోని దైవానుగ్రహాలు, స్వర్గసుఖాల ముందు ఇహలోకపు భోగలాలసకు, విలాసవంతమైన జీవితానికి పూచికపుల్లంత విలువ కూడా ఉండదు. అసలు స్వర్గసుఖాల గురించి మనిషి ఊహించనయినా ఊహించలేడు.

٤٦٤ ـ وعن جابرٍ، رَضِيَ اللهُ عنهُ أنَّ رسولَ الله ﷺ مَرَّ بالسُّوقِ وَالنَّاسُ كَنَفَتَيْهِ، فَمَرَّ بِجَدْيٍ أَسَكَّ مَيِّتٍ، فَتَنَاوَلَهُ، فَأَخَذَ بِأُذُنِهِ، ثُمَّ قال: «أيُّكُمْ يُحِبُّ أَنْ يَكُونَ هٰذَا لَهُ بِدِرْهمٍ»؟ فَقالوا: مَا نُحِبُّ أَنَّهُ لَنَا بِشَيْءٍ

464. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) ఓ బజారుగుండా వెళుతున్నారు. ఆయన ఇరుప్రక్కలా జనం ఉన్నారు. అలా వెళుతూ ఉండగా ఆయన పొట్టి చెవులుగల ఒక చచ్చిన మేక పిల్లను చూశారు. దాని చెవి పట్టుకొని ఆయన అక్కడున్న వారితో, "మీలో ఎవరైనా దీన్ని ఒక్క దిర్హముకైనా కొనటానికి యిష్టపడతారా?" అని అడిగారు. అక్కడున్నవారు, "(ఒక్క దిర్హం కాదు కదా) దానికన్నా తక్కువ ఖరీదుకు కూడా మేము దాన్ని తీసుకోము. ఒకవేళ తీసుకున్నా దాన్ని మేమేం చేసుకుంటాం" అని అన్నారు. ఆయన, "ఒకవేళ ఉచితంగా లభించినా

وَمَا نَصْنَعُ بِهِ؟ ثم قال: «أَتُحِبُّونَ أَنَّهُ لَكُمْ؟» قَالُوا: وَاللهِ! لَوْ كَانَ حَيّاً كَانَ عَيباً، أَنَّهُ أَسَكُّ. فَكَيْفَ وَهو مَيِّتٌ! فقال: «فَوَاللهِ! لَلدُّنْيَا أَهْوَنُ عَلَى اللهِ مِنْ هذا عَلَيْكُمْ» رواه مسلم. قوله: «كَنَفَتَيْهِ» أَيْ: عن جانبيه. و«الأسكّ» الصغير الأُذُن.

తీసుకోవటానికి యిష్టపడతారా?" అని మళ్ళీ అడిగారు. దానికి వారు, "దైవం తోడు, ఇది బ్రతికున్నా (మేము దీన్ని తీసుకోవటానికి యిష్టపడేవాళ్ళం కాము) దీనిలో లోపం ఉంది. దీని చెవులు పొట్టిగా ఉన్నాయి. ఇక చచ్చిపోయిన తరువాత ఏం తీసుకుంటాం?" అని అన్నారు. అప్పుడు ఆయన "దైవసాక్షి! మీరు ఈ మేకపిల్లను ఎంత తుచ్ఛమైనదిగా భావిస్తున్నారో దేవుని దృష్టిలో ఈ లోకం అంతకన్నా తుచ్ఛమైనది" అని చెప్పారు. (ముస్లిం)

'అసక్కు' అంటే పొట్టిచెవులు గలది అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా కూడా ఈ లోకం నిజస్థితి ఏమిటో అవగతమవుతోంది. కాని దీనికోసం ఈ మనిషి ఎన్ని పిల్లిమొగ్గలు వేస్తాడో?!

٤٦٥ ـ وعن أبي ذرٍّ رَضِيَ الله عنه، قال: كُنْتُ أَمْشِي مَعَ النبيِّ ﷺ، في حَرَّةٍ بالمدينةِ، فَاسْتَقْبَلَنَا أُحُدٌ فقال: «يا أَبَا ذَرٍّ». قلتُ: لَبَّيْكَ يا رسولَ الله! فقال: «مَا يَسُرُّنِي أَنَّ عِنْدِي مِثْلَ أُحُدٍ هذا ذَهباً تَمْضِي عَلَيَّ ثَلَاثَةُ أَيَّامٍ وَعِنْدِي مِنْهُ دِينَارٌ، إِلَّا شَيْءٌ أُرْصِدُهُ لِدَيْنٍ، إِلَّا أَنْ أَقُولَ بِهِ في عِبَادِ الله هٰكَذَا وَهٰكَذَا وَهٰكَذَا» عن يَمِينِه

465. హజ్రత్ అబూజర్ (రజి) కథనం: ఒకరోజు నేను దైవప్రవక్త (స) వెంట మదీనా నగరం వెలుపల కంకర నేలపై నడుస్తుండగా మా ఎదురుగా ఉహుద్ పర్వతం వచ్చింది. అప్పుడు ఆయన 'అబూజర్' అని పిలిచారు. నేను "సెల వియ్యండి దైవప్రవక్తా!' అని అన్నాను. ఆ సందర్భంగా ఆయన (ఉహుద్ పర్వతంవైపు చూపుతూ) నాతో ఇలా అన్నారు: "నా దగ్గర ఉహుద్ పర్వత మంత బంగారం ఉంటే నేను అందులో అప్పు తీరిపోయేంత బంగారాన్ని మాత్రం

وعن شماله وعَنْ خلفه، ثم سار فقال: «إنَّ الأكثرِينَ هُمُ الأقَلُّونَ يَوْمَ القيامةِ إلَّا مَنْ قَالَ بالمَالِ هٰكذا وهٰكذا وهٰكذا» عن يمينه، وعن شماله، ومِنْ خَلْفه «وَقَليلٌ مَا هُمْ». ثم قال لي: «مَكَانَكَ لا تَبْرَحْ حَتَّى آتيَكَ». ثم انْطَلَقَ في سَوَادِ اللَّيْلِ حتى تَوَارَى، فَسَمِعْتُ صَوْتاً قَدِ ارْتَفَعَ، فَتَخَوَّفْتُ أَنْ يَكُونَ أَحَدٌ عَرَضَ للنَّبيِّ ﷺ فَأَرَدْتُ أَنْ آتِيَهُ فَذَكَرْتُ قولَه: «لا تَبْرَحْ حَتَّى آتيَكَ» فلم أَبْرَحْ حَتَّى أَتَاني، فَقُلْتُ: لقد سَمِعْتُ صَوْتاً تَخَوَّفْتُ منه، فَذَكَرْتُ له،

సంభాళించు కోగలను. ఆ తర్వాత మూడు రాత్రులు గడిచినంత కాలంలో అందులో ఒక్క దీనారు కూడా నా దగ్గర మిగిలి ఉండటాన్ని నేను యిష్టపడను. నేనా ధనాన్నంతా ప్రజలకు 'అలా ఇలా' పంచిపెట్టేస్తాను. ఈ మాట అన్నప్పుడు ఆయన తన కుడివైపు నుంచి, ఎడమ వైపు నుంచి, వెనుక నుంచి ఖర్చుపెడ తానని చేతిని అటూ ఇటూ త్రిప్పి చూపించారు.

ఇంకాస్త దూరం వెళ్ళిన తరువాత ఆయన "ఎక్కువ సిరిసంపదలు కలిగి వున్నవారే (ప్రళయదినాన) తక్కువ పుణ్యం పొందుతారు. ధనాన్ని అలా ఇలా కుడి నుంచి, ఎడమవైపు నుంచి, వెనుక నుంచి (ప్రజల కోసం) ఖర్చుపెట్టే వారు తప్ప. కాని అలాంటి వారు చాలా తక్కువ మంది ఉంటారు" అని అన్నారు. ఆ తరువాత నాతో, "నువ్వి క్కడే ఉండు. నేను తిరిగొచ్చేదాకా ఇక్కడి నుంచి కదలకు" అని చెప్పి ఆయన చీకట్లో నాకు కనపడకుండా ముందుకు వెళ్ళిపోయారు. అంతలో ఏదో శబ్దం విని పించింది. ఎవడైనా (శత్రువు) ఆయన మీద దాడి చేశాడేమోనని నాకు భయం వేసింది. ఆయన వెళ్ళినవైపు నేను కూడా పోదామనుకున్నాను. కాని నేనొచ్చేదాకా ఇక్కడ్నుంచి కదలకు అన్న ఆజ్ఞ గుర్తొచ్చి అక్కడే ఆగిపోయాను. కాస్సే పటికి ఆయనే వచ్చారు. నాకు శబ్దం విని

فقال: «وَهَلْ سَمِعْتَهُ؟ قلت: نَعَم، قال: «ذَاكَ جبريلُ أتاني فقال: مَن مات مِنْ أُمَّتِكَ لا يُشرِكُ باللهِ شَيئاً دَخَلَ الجَنَّةَ، قلتُ: وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ؟ قال: وَإِن زَنَى وَإِن سَرَقَ» متفقٌ عليه، وهذا لفظ البخاري.

పించిన సంగతి, దానికి నేను భయపడిన సంగతి అంతా ఆయనకు తెలియ జేశాను. ఆయన "నీకా శబ్దం వినిపిం చిందా?" అని అడిగారు. నేను వినిపిం చిందన్నాను. అప్పుడు ఆయన ఆ శబ్దం గురించి చెబుతూ ఇలా అన్నారు: "అది జిబ్రయీల్ (దూత) నా దగ్గరికి వచ్చి నప్పుడు అయిన శబ్దం. 'మీ అనుచర సమాజంలో దైవానికి ఇతరుల్ని ఏ మాత్రం సాటికల్పించకుండా మరణిం చిన వ్యక్తి స్వర్గానికి వెళ్తాడు" అని ఆయన నాతో చెప్పారు. నేనామాటలు విని "అతను వ్యభిచారం చేసివున్నా, దొంగతనాలకు పాల్పడివున్నా (స్వర్గానికి వెళతాడా?)"అని అడిగాను. దానికి జిబ్రయీల్ "ఔను, వ్యభిచారం చేసి వున్నా, దొంగతనాలకు పాల్పడి వున్నా సరే" అని అన్నారు. (బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీవి).

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులోని చివరి వాక్యాలకు భావం ఒకే దేవుణ్ణి నమ్మి, ఆయన్ని మాత్రమే ఆరాధిస్తూ ఉండే విశ్వాసి వల్ల ఘోరపాపాలు జరిగివున్నా కూడా అంతిమంగా అతను స్వర్గవాసియే అవుతాడని. అల్లాహ్ తలచుకుంటే తన కరుణాకటాక్షాలతో అతన్ని క్షమించి నరకానికి పంపించ వచ్చు లేదా అతను కొంతకాలం శిక్ష అనుభవించిన తరువాత స్వర్గానికి వెళ్ళవచ్చు లేదా కొంతమంది పండితుల అభిప్రాయం ప్రకారం ఈ హదీసులో ప్రస్తావించబడిన వ్యక్తి తన మరణానికి ముందు చిత్తశుద్ధితో స్వచ్ఛమైన 'తౌబా' చేసుకున్నప్పటికీ ఆ తర్వాత మంచిపనులు చేసే వ్యవధి లభించనివాడు కావచ్చు. ఇలాంటి వారి వల్ల జరిగిన ఘోరపాపాలను కూడా అల్లాహ్ క్షమించేస్తాడు.

ఈ హదీసులోని తొలిభాగం సదరు అధ్యాయానికి సంబంధించినది. ఇందులోని వాక్యాలు ప్రజలు తమ దగ్గర ప్రాపంచిక సిరిసంపదలు చాలా తక్కువగా ఉంచుకోవాలని ప్రబోధిస్తున్నాయి. ఎందుకంటే ఇహలోకంలో ఎక్కువ సిరిసంపదలున్నవారు పరలోకంలో చాలా తక్కువ పుణ్యాన్ని పొందే అవకాశాలున్నాయి. ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే, అప్పు తీర్చటం కోసం ధనాన్ని కూడబెట్టడం కేవలం ధర్మ సమ్మతమే కాదు, పైగా విధి కూడాను. స్వచ్ఛంద (నఫిల్) దానధర్మాలు చేయటంకన్నా అప్పు తీర్చటం చాలా అవసరం. వీటన్నింటిని మించి ఈ హదీసు దైవప్రవక్త దాతృత్వాన్ని, ఆయన ఉదార స్వభావాన్ని వెల్లడిస్తోంది.

٤٦٦ ـ وعن أبي هريرةَ، رضي الله عنه عنْ رسولِ الله ﷺ قال: «لو كان لي مِثْلُ أُحُدٍ ذَهَباً، لَسَرَّني أَنْ لَا تَمُرَّ عَلَيَّ ثَلاثُ لَيَالٍ وَعِندي منه شَيءٌ إلَّا شَيءٌ أُرْصِدُهُ لِدَينٍ» متفقٌ عليه.

466. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు: నా దగ్గర ఉహుద్ పర్వత మంత బంగారం ఉంటే అందులో నా అప్పు తీరిపోయేటంత (ధనం) తప్ప మూడు రాత్రులు గడిచేలోగా అందులో ఒక్క చిల్లిగవ్వ కూడా మిగలకుండా ఉండటాన్నే నేను యిష్టపడతాను.

(బుఖారీ - ముస్లిం)

ముఖ్యాంశాలు

అంటే మూడు రాత్రులు గడిచేలోగా నేనా ధనాన్నంతటినీ దైవమార్గంలో ఖర్చుపెట్టి చేతులు దులుపుకుంటానని అర్థం. దీనిద్వారా ఆయన ఇహలోక సిరిసంపదల పట్ల ఎంత అనాసక్తత కనబరిచేవారో తెలుస్తోంది. తన దగ్గర ధనం నిల్వ ఉండటాన్ని ఆయన సుతరామూ యిష్టపడేవారు కాదు.

٤٦٧ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «انْظُرُوا إلى مَنْ هُوَ أَسْفَلَ مِنْكُم وَلا تَنْظُرُوا إلى مَنْ هُوَ فَوقَكُم فَهُوَ أَجْدَرُ أَن لا تَزْدَرُوا نعمَةَ اللهِ عَلَيْكُمْ» متفق عليه وهذا لفظ مسلمٍ.

467. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: మీరు (ప్రాపంచిక సిరిసంపదల రీత్యా) మీకన్నా తక్కువ స్థితిలో ఉన్నవారి వైపు చూడండి. అంతే గాని మీకన్నా ఉచ్ఛస్థితిలో ఉన్నవారి వైపు చూడకండి. దేవుడు మీకు ప్రసాదించిన అనుగ్రహాల పట్ల మీరు కృతజ్ఞతా భావంతో ఉండటానికి ఇదెంతో అనువైన పద్ధతి.

(బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం ముస్లింవి.)

وفي رواية البخاري: «إذا نَظَرَ أَحَدُكُمْ إلى مَنْ فُضِّلَ عليه في المالِ وَالخَلْقِ، فَلْيَنْظُرْ إلى مَنْ هو أَسْفَلَ مِنْهُ».

బుఖారీ వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి: మీలో ఎవరైనా సిరిసంపదల రీత్యా, అందం రీత్యా తనకన్నా మంచి స్థితిలో ఉన్నవారిని చూస్తే, అతను (ఆయా విషయాల్లో) తనకన్నా హీన స్థితిలో ఉన్నవారివైపు కూడా దృష్టి సారించాలి."

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోలలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రాపంచిక సిరిసంపదల్లో, అందచందాల్లో తనకన్నా మంచి స్థితిలో ఉన్నవారిని చూసినప్పుడు సహజంగానే మనిషి ఈర్ష్యాసూయలకు లోనవుతాడు. దైవానుగ్రహాల పట్ల అతనిలో ఒకింత కృతఘ్నతా భావం జనిస్తుంది. ఇలాంటి దుష్టభావాలు జనించకుండా ఉండాలంటే మనిషి తనకన్నా హీనస్థితిలో ఉన్నవారివైపు కూడా దృష్టి సారిస్తూ ఉండాలి. ఈ రోగానికి ఇదే సరైన చికిత్స. మనం ఒక మామూలు ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాయిగా జీవితం గడుపుతున్నప్పుడు మనకన్నా ఉచ్చస్థితిలో ఉన్న ధనవంతుల సుందర హర్మ్యాలను, ఎత్తైన బంగ్లాలను చూసి న్యూనతాభావానికి లోనుకాకూడదు. పైగా మన పరిసరాల్లో మనకన్నా హీనమైన స్థితిని అనుభవిస్తున్న వారిని చూసి దేవుడు మనల్ని వారికన్నా మంచిస్థితిలో ఉంచినందుకు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఎండల్లో మాడిపోతూ, వానల్లో తడిసిపోతూ చెట్లక్రింద, రోడ్లప్రక్కన బ్రతుకులు వెళ్ళదీస్తున్న వారిని చూసి మనకు ఆ గతి పట్టనందుకు సంతోషించాలి. అంతేగాని ప్రాపంచిక సిరిసంపదల తళుకుబెళుకులను చూసి అసంతృప్తికి లోనుకారాదు. అయితే దైవభీతి, ధర్మపరాయణత లాంటి విషయాల్లో మాత్రం ఎల్లప్పుడూ మనకన్నా గొప్పవారినే ఆదర్శంగా తీసుకోవాలి. దానివల్ల మనలో కూడా ధార్మిక చింతన, దైవారాధనా భావాలు పెంపొందుతాయి.

٤٦٨ ـ وعنه عن النَّبِيِّ ﷺ، قال: «تَعِسَ عَبْدُ الدِّينَارِ وَالدِّرْهَمِ وَالقَطِيفَةِ وَالخَمِيصَةِ، إنْ أُعْطِيَ رضِي، وَإنْ لَمْ يُعْطَ لَمْ يَرْضَ» رواه البخاري.

468. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : దిర్హములు, దీనార్ల పూజారి ఒకటి రెండు ఉన్ని దుప్పట్ల పూజారి, నాశనమయిపోవునుగాక! అతను ఈ వస్తువులు దొరికితే సంబర పడతాడు. లేకపోతే అలుగుతాడు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దిర్హములు, దీనార్ల పూజారి అంటే దైవాదేశాలకన్నా ప్రాపంచిక సిరిసంపదలను ఎక్కువగా ఆరాధించేవాడని అర్థం. ఇలాంటి వ్యక్తి రేయింబవళ్లు ధనసంపాదనలోనే తలమునకలై ఉండి దైవాన్ని మరిచిపోతాడు. దేవుణ్ణి పూజించటానికి బదులు ధనాన్నే పూజించటం మొదలుపెడతాడు. ఆఖరికి ఈ ధనపూజే అతణ్ణి వినాశ కూపంలోకి నెట్టివేస్తుంది.

٤٦٩ ـ وعنه، رضي الله عنه قال: لَقَدْ رَأَيْتُ سَبْعِينَ مِنْ أَهْلِ الصُّفَّةِ، مَا مِنْهُمْ رَجُلٌ عليه رداءٌ، إِمَّا إِزَارٌ وَإِمَّا كِسَاءٌ، قَدْ رَبَطُوا فِي أَعْنَاقِهِمْ، فَمِنْهَا مَا يَبْلُغُ نِصْفَ السَّاقَيْنِ، وَمِنْهَا مَا يَبْلُغُ الكَعْبَيْنِ، فَيَجْمَعُهُ بِيَدِهِ كَرَاهِيَةَ أَنْ تُرَى عَوْرَتُهُ» رواه البخاري.

469. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం : నేను డెబ్భైమంది సుఫ్ఫా మనుషుల్ని (విద్యార్థుల్ని) చూశాను. వారిలో ఎవరిదగ్గరా శరీరానికి చాలినంత వస్త్రం ఉండేది కాదు. ఉంటే లుంగీ ఉండేది లేకపోతే (పాడువాటి) దుప్పటి ఉండేది. దాన్ని వాళ్ళు భుజాల మీది నుంచి చుట్టుకునేవారు. అది కూడా (చాలీచాలనట్టుగా) పిక్కల వరకు లేదా గిలకల వరకు (వ్రేలాడుతూ) ఉండేది. ఆచ్ఛాదనం తొలగిపోతుం దేమోనని భయంతో వాళ్ళు ఆ వస్త్రాన్ని ముడుచుకొని పట్టుకునేవారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సుఫ్ఫా అంటే అరుగు అని అర్థం. మస్జిదె నబవీ ముందు ఓ అరుగు ఉండేది. ఆ అరుగు దగ్గర దైవప్రవక్త వద్ద ధార్మిక జ్ఞానాన్ని ఆర్జించే విద్యార్థులు, సైనిక శిక్షణ పొందే యోధులు ఉండేవారు. వీరిని అహ్లెసుఫ్ఫా (సుఫ్ఫా విద్యార్థులు) అని పిలిచేవారు. సుఫ్ఫా విద్యార్థుల సంఖ్య ఎంతో ఇతమిత్థంగా తెలియదు. ఇస్లాంలో ఇది తొలి పాఠశాలగా, తొలి సైనిక శిబిరంగా విరాజిల్లింది. నేడు ధర్మజ్ఞానాన్ని ఆర్జించే విద్యార్థులకు ఈ సుఫ్ఫా పాఠశాలలో ఎంతో గుణపాఠం ఉంది. ప్రవక్త అనుచరులు అన్నపానీయాలకు ప్రాముఖ్యత ఇవ్వకుండా రేయింబవళ్లు ఆ అరుగు దగ్గరే ఉంటూ కష్టపడి ధర్మజ్ఞానాన్ని ఆర్జించటంతోపాటు సైనిక శిక్షణ కూడా పొందేవారు.

٤٧٠ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «الدُّنْيَا سِجْنُ المُؤْمِنِ وَجَنَّةُ الكَافِرِ» رواه مسلم.

470. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : విశ్వాసికి ప్రపంచం చెరసాల వంటిది. అవిశ్వాసికి ఇది స్వర్గం లాంటిది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వాసికి ఇహలోకంలో తన మనోవాంఛల్ని, కోరికల్ని అదుపులో పెట్టుకొని భక్తీవిశ్వాసాలతో కూడిన జీవితాన్ని గడపవలసి ఉంటుంది. దైవాదేశాలకు, షరీఅత్ నిబంధనలకు లోబడి వ్యవహరించవలసి ఉంటుంది. ఆ విధంగా చూస్తే ఒక విశ్వాసి పాలిట ఈ ప్రపంచం చెరసాలతో సమానం. కాని అవిశ్వాసికి అలాంటి నియమనిబంధనలేవీ ఉండవు. అతను షరీఅత్ ఆదేశాలకు కట్టుబడి జీవితం గడపడు. పైగా తన మనోవాంఛలకు అనుగుణంగా ప్రవర్తిస్తాడు. ఎల్లప్పుడూ ఇహలోకపు భోగభాగ్యాల మజాలు జుర్రుకోవటంలో మునిగి ఉంటాడు. ఆ విధంగా అవిశ్వాసులకు ఇహలోకమే స్వర్గంలా కనిపిస్తుంది. కాని యదార్థానికి ఇహలోకపు భోగభాగ్యాలు అశాశ్వతమైనవి. ప్రాపంచిక సిరిసంపదలు ఒక మాయతడిక తప్ప మరేమీ కావు. ప్రపంచంలో కొద్దిపాటి కష్టాన్ని దైవం కోసం సంతోషంగా అనుభవించిన వారికి పరలోకంలో ఎన్నటికీ తరగని సుఖాలు లభిస్తాయి. వారు అక్కడ అలాగే శాశ్వతంగా ఉంటారు. దీనికి విరుద్ధంగా ఇహలోకపు భోగభాగ్యాల వలలో చిక్కుకొని దైవాన్ని విస్మరించినవారి భోగలాలస వారి మరణంతోనే మూన్నాళ్ల ముచ్చటగా తీరిపోతుంది. ఆ తరువాత పరలోకంలో వారు భగభగమండే నరకాగ్నికి ఆహుతి అవుతారు. అక్కడ వారు చావనూ లేరు. అందులోనుంచి తప్పించుకోనూ లేరు.

٤٧١ ـ وعن ابن عمرَ رضي الله عنهما، قال: أخذ رسولُ الله ﷺ بِمَنْكِبَيَّ، فقال: «كُنْ فِي الدُّنْيَا كَأَنَّكَ غَرِيبٌ، أَوْ عَابِرُ سَبِيلٍ». وَكَانَ ابنُ عُمَرَ رضي الله عنهما، يقول: إِذَا أَمْسَيْتَ فَلا تَنْتَظِرِ الصَّبَاحَ، وَإِذَا أَصْبَحْتَ فَلا تَنْتَظِرِ المَسَاءَ، وَخُذْ مِنْ صِحَّتِكَ لِمَرَضِكَ وَمِنْ حَيَاتِكَ لِمَوْتِكَ. رواه البخاري.

471. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (స) నా భుజాలు పట్టుకొని, "ప్రపంచంలో ఓ అపరిచిత వ్యక్తిలా, ఓ బాటసారిలా జీవితం గడుపు" అని అన్నారు.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇలా అనేవారు : మీరు సాయంత్రం పూట (ఏదైనా మంచిపని చేయదలచుకుంటే) ఉదయం కోసం ఎదురుచూడకండి. ఉదయమైతే సాయంత్రం కోసం

ఎదురుచూడకండి. ఆరోగ్యంగా ఉన్నప్పుడు అనారోగ్యావస్థ కోసం, జీవించి ఉన్నప్పుడు చావుకోసం ఏమైనా (మంచి పనులు) చేసుకోండి." *(బుఖారీ)*

قالوا في شرح هذا الحديث: معناه لا تَرْكَنْ إلى الدُّنْيَا وَلا تَتَّخِذْهَا وَطَناً، وَلا تُحَدِّثْ نَفْسَكَ بِطُولِ البَقَاءِ فِيهَا، وَلا بِالاعْتِنَاءِ بِهَا، وَلا تَتَعَلَّقْ مِنهَا إِلَّا بِمَا يَتَعَلَّقُ بِهِ الْغَرِيبُ فِي غَيْرِ وَطَنِهِ، وَلا تَشْتَغِلْ فِيهَا بِمَا لا يَشْتَغِلُ بِهِ الْغَرِيبُ الَّذِي يُرِيدُ الذَّهَابَ إلى أَهْلِهِ. وَبِاللهِ التَّوْفِيقُ.

ఈ హదీసుని వివరిస్తూ పండితులు ఇలా అన్నారు : దీని భావం ఏమిటంటే, నీవు ఈ ప్రపంచాన్ని అతిగా పట్టించుకోకు. దాన్ని శాశ్వత నిలయంగా భావించకు. ఎక్కువ కాలం వరకు ప్రపంచంలో ఉండాలని, దాన్ని చూడాలని మాత్రం కోరుకోకు. ఒక అపరిచిత బాటసారి తన దేశం కాని దేశంలో ఎలా ఉంటాడో ప్రపంచంలో అలా ఉండు. తన ఇంటికి బయలుదేరిన బాటసారి పరదేశాన్ని (సుఖాల్ని) పట్టించుకోడు. అలాగే నీవు కూడా ఇహలోకంపై అంతగా మోజు పడకు.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇహలోకపు భోగభాగ్యాలు మూన్నాళ్ళముచ్చట అని తెలుసుకున్నవాడు ప్రపంచంలో తనకు బంగారపు కొండలు కావాలని ఎన్నటికీ కోరుకోడు. మరణానంతర శాశ్వత జీవితం గురించి ఆలోచిస్తాడు. కాని మానవుడు ఎంత మూర్ఖుడు! క్షణక్షణం అనిశ్చింతగా నడిచే ఈ ఇహలోక జీవితపు ఆనందాల కోసం అంతులేని సిరిసంపదలు కూడబెట్టుకుంటున్నాడు. ఇహలోకంలోనే శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాడేమో!

٤٧٢ ـ وعن أبي الْعَبَّاسِ سَهْلِ بنِ سَعْدٍ السَّاعديِّ رضي اللهُ عنهُ، قالَ: جاءَ رَجُلٌ إلى النبيِّ ﷺ، فقالَ: يا رسولَ اللهِ

472. హజ్రత్ అబుల్ అబ్బాస్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! దేవుడు, ప్రజలు నన్ను అభిమానించాలంటే ఏం చెయ్యాలో చెప్పండి" అని అడిగాడు. "లోకంపట్ల అనాసక్తత చూపు.

دُلَّنِي عَلى عَمَلٍ إِذَا عَمِلْتُهُ أَحَبَّنِيَ اللهُ، وَأَحَبَّنِيَ النَّاسُ، فقال: «ازْهَدْ في الدُّنْيَا يُحِبَّكَ اللهُ، وَازْهَدْ فِيمَا عِنْدَ النَّاسِ يُحِبَّكَ النَّاسُ» حديثٌ حسنٌ رواه ابن مَاجَه وغيره بأسانيد حسنةٍ.

దేవుడు నిన్ను ప్రేమిస్తాడు. ఆ తర్వాత ప్రజల దగ్గర ఉన్నవాటి పట్ల అనాసక్తత కనబరచు. అప్పుడు ప్రజలు నిన్ను అభిమానిస్తారు'' అని సమాధాన మిచ్చారు దైవప్రవక్త (స).

(ఈ హదీసు హసన్ కోవకు చెందినది. ఇబ్నెమాజా తదితరులు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు.)

(సుననె ఇబ్నెమాజాలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

'ఐహిక అనాసక్తత' అంటే ప్రాపంచిక జీవన సామగ్రిని పూర్తిగా కాలదన్ని భిక్షాటన చేసుకొని లేదా పస్తులుండి జీవితం గడపమని అర్థం ఎంతమాత్రం కాదు. వాస్తవానికి ఐహిక అనాసక్తత అంటే ధర్మసమ్మతమైన మార్గాల ద్వారా వచ్చే సంపదపై సంతృప్తి చెందటం, దొడ్డిదోవల్లో డబ్బు సంపాదించకుండా ఉండటం అని అర్థం. మనిషి బ్రతుకుతెరువు కోసం మార్గాలు అన్వేషించకుండా ఉండటాన్ని, ఇహలోకపు సంబంధ బాంధవ్యాలన్నింటిని త్రెంచుకొని ఒంటరి జీవితం గడుపుతూ దేహాన్ని శుష్కించుకోవటాన్ని ఇస్లాం ధర్మం సుతరామూ ఇష్టపడదు. కనుక అవసరం మేరకు ప్రాపంచిక సంబంధాలు కలిగి ఉండటం, జీవనోపాధి కోసం కృషిచేయటం 'ఐహిక అనాసక్తత' కు విరుద్ధం కాదు. పైగా ధర్మసమ్మతమైన మార్గాల ద్వారా డబ్బు సంపాదించటాన్ని, దాంతో సంతృప్తి చెందటాన్ని ఇస్లాం ఒక 'ఆరాధన'గా పరిగణిస్తుంది.

అయితే మనిషి పరులవద్ద ఉన్న సిరిసంపదల కోసం అర్రులు చాచకూడదు. ఎల్లప్పుడూ వాటి పట్ల నిరపేక్షాభావంతో ఉండాలి. ప్రజల ధనం పట్ల అనాసక్తత కనబరిచేవాడిని ప్రజలు అభిమానిస్తారు. అలాంటి మనిషికి ప్రజల దృష్టిలో గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది. దీనికి భిన్నంగా పరుల ధనం కోసం వెంపర్లాడేవాడిని, ఏ కష్టం చేయకుండా భిక్షాటన చేసేవాడిని ప్రజలు నీచుడిగా చూస్తారు. అలాంటి వ్యక్తి సమాజంలో అప్రతిష్ఠ పాలౌతాడు.

٤٧٣ ـ وعن النُّعْمَانِ بن بَشِيرٍ رضيَ الله عنهما، قالَ: ذَكَرَ عُمَرُ بْنُ الخَطَّاب، رضي الله عنه، مَا أَصَابَ النَّاسُ مِنَ الدُّنْيَا، فقال: لَقَدْ رَأَيْتُ رسولَ اللهِ ﷺ،

473. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం : హజ్రత్ ఉమర్ (రజి) గతంలో ప్రజల ప్రాపంచిక స్థితిని గుర్తుచేస్తూ ఇలా అన్నారు : ''దైవప్రవక్త (స) ఒక్కో సారి రోజంతా (తినటానికి తిండిలేక) ఆకలి బాధతో పొట్టను వంచి ఉంచటం

يَظَلُّ الْيَوْمَ يَلْتَوِي مَا يَجِدُ مِنَ الدَّقَلِ مَا يَمْلأُ بِهِ بَطْنَهُ. رواه مسلم. «الدَّقَلُ» بفتح الدال المهملة والقاف: رَدِيءُ التَّمْرِ.

నేను కళ్ళారా చూశాను. ఆయనకు కడుపునింపుకోవటానికి తాలు ఖర్జూరాలు కూడా దొరికేవి కావు." (ముస్లిం) 'దఖల్' అంటే తప్ప, తాలు అయిన ఖర్జూరాలు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో ముస్లింలు ఎన్నో విజయాలు సాధించారు. ముస్లింల ధాన్యాగారం అపారమైన సిరిసంపదలతో నిండిపోయింది. ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగుతున్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ప్రజల్లో కృతజ్ఞతాభావం పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో వారికి ఇస్లాం ఆరంభ దినాలను గుర్తుచేశారు. ఆ కాలంలో దైవప్రవక్త అనుచరులు చాలా కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నారు. కొన్ని కొన్ని రోజుల వరకూ పస్తులు గడపాల్సి వచ్చేది. చివరికి దైవప్రవక్తకు కూడా తినడానికి ఏమీ దొరికేది కాదు. అలాంటి గడ్డు పరిస్థితుల్లోనే వారు ఇస్లాం ధర్మ ఔన్నత్యం కోసం కృషిచేశారు. హజ్రత్ ఉమర్ (రజి) ఆనాటి పరిస్థితుల్ని గుర్తుచేసి నేడు మీరు ప్రాపంచిక సిరిసంపదలు, భోగభాగ్యాల ప్రవాహంలో కొట్టుకుపోరాదని, ఇహలోక ఐశ్వర్యాల్లో మునిగిపోయి దైవాన్ని విస్మరించకూడదని హెచ్చరించారు.

٤٧٤ ـ وعن عائشةَ رضي الله عنها، قالتْ: تُوُفِّيَ رسولُ الله ﷺ، وَمَا في بَيْتِي مِنْ شَيْءٍ يَأْكُلُهُ ذُو كَبِدٍ إِلَّا شَطْرُ شَعِيرٍ في رَفٍّ لِي، فَأَكَلْتُ مِنْهُ حَتَّى طَالَ عَلَيَّ، فَكِلْتُهُ فَفَنِيَ. متفقٌ عليه. «شَطْرُ شَعِيرٍ» أَيْ: شَيْءٌ مِنْ شَعِيرٍ، كَذَا فَسَّرَهُ التِّرمذيُّ.

474. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) చనిపోయినప్పుడు మా ఇంట్లో ప్రాణమున్న జీవి తినగలిగే వస్తువేదీ లేదు. నా గూడులో ఉండిపోయిన కొన్ని బార్లీ బియ్యం తప్ప. నేను చాలాకాలం వరకు ఆ కాస్త ధాన్యమే తింటుండేదాన్ని ఆ తరువాత ఒకరోజు నేను దాన్ని కొలిచిచూశాను. దాంతో అది (కూడా) నిండుకుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (స) మరణించేకాలం నాటికి ముస్లింలు యుద్ధాల ద్వారా వచ్చిన ధనంతో మునుపటికన్నా కాస్త మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారు. కాని స్వయంగా దైవప్రవక్త (స)

మాత్రం జీవితాంతం నిరుపేదగా బ్రతకటాన్నే యిష్టపడ్డారు. ఆయన యుద్ధప్రాప్తి ద్వారా వచ్చిన ధనంలో కొంతైనా తన దగ్గర ఉంచుకునేవారు కాదు. మరోవిషయం ఏమిటంటే ఈ హదీసును ఆయనగారి ప్రియాతి ప్రియమైన సతీమణి హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) వివరించారు. ఆవిడ ఇంటి పరిస్థితే ఇలా ఉందంటే ఆయన ఇహలోక సిరిసంపదల పట్ల ఎంత అనాసక్తతా భావంతో ఉండేవారో ఊహించవచ్చు.

٤٧٥ ـ وعن عمرو بن الحارثِ أخي جُوَيْرِيَةَ بنْتِ الحَارِثِ أُمِّ المُؤْمِنينَ رضي الله عنهما، قال: مَا تَرَكَ رسولُ اللهِ ﷺ عِنْدَ مَوْتِهِ دِينَاراً، وَلا دِرْهَماً، وَلا عَبْداً، وَلا أَمَةً، وَلا شَيْئاً إِلَّا بَغْلَتَهُ البَيْضَاءَ الَّتِي كَانَ يَرْكَبُهَا، وَسِلاحَهُ، وَأَرْضاً جَعَلَهَا لابْنِ السَّبِيلِ صَدَقَةً. رواه البخاري.

475. విశ్వాసుల మాతృమూర్తి జువైరియా (రజి.అన్‌హా) సోదరులు అమ్ర్ బిన్ హారిస్ (రజి) కథనం : దైవప్రవక్త (స) మరణించినప్పుడు తాను ప్రయాణం కోసం ఉపయోగించే తెల్లని కంచరగాడిదను, తన ఆయుధాలను, ఇంకా బాటసారులకు విరాళంగా ఇచ్చిన కొంత భూమిని మాత్రం వదలివెళ్ళారు. ఇవి తప్ప ఆయన ఒక్క దీనారుగాని దిర్హ్‌ముగాని, బానిసగాని, బానిసరాలిని గాని వదలివెళ్ళలేదు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వీలునామాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హిజ్రీ శకం ఐదో ఏట బనూ ముస్తలిఖ్ యుద్ధం జరిగినప్పుడు చాలామంది అవిశ్వాస స్త్రీలు, పురుషులు ఖైదీలుగా పట్టుబడ్డారు. వారిలో జువైరియా (రజి.అన్‌హా) కూడా ఉన్నారు. ఈమె దైవప్రవక్త (స) వాటాలోకి వచ్చారు. ఆయన ఈవిడకు స్వేచ్ఛనొసగి తన ధర్మపత్నిగా చేసుకున్నారు. ఈ విషయం ఆయన అనుచరులకు తెలియగానే వారు తమ మాతృమూర్తి గౌరవార్థం ఆమె తెగకు చెందిన ఖైదీలందరినీ విడుదల చేసేశారు. అలా విడుదలైన వారు సుమారు వందమంది వరకూ ఉన్నారు. ఈ విధంగా హజ్రత్ జువైరియా (రజి.అన్‌హా) తన తెగ ఖైదీలందరికీ స్వేచ్ఛకల్పించిన సౌభాగ్యవతిగా పేరుమోశారు.

దైవప్రవక్తకు తన జీవితకాలంలో ఫిదక్ మరియు ఖైబర్ ప్రాంతాల మధ్య కొంతభూమి లభించింది. అయితే ఆయన దాన్ని కూడా ప్రజలకు దానంగా ఇచ్చివేశారు. ఒకానొక సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ, "మా ప్రవక్తల వర్గంలో ఎవరైనా చనిపోతే వారి ధనం వారసులకు చెందదు. మేము వదలిపెట్టిపోయేదంతా విరాళంగానే పరిగణించబడుతుంది" అని అన్నారు. తాను చనిపోయే ముందు ఆయన తన దాసదాసీలందరికీ స్వేచ్ఛను ప్రసాదించారు.

٤٧٦ ـ وعن خَبَّابِ بن الأَرَتِّ رضي الله عنه، قال: هَاجَرْنَا مَعَ رسولِ اللهِ ﷺ نَلْتَمِسُ وَجْهَ اللهِ تعالى، فَوَقَعَ أَجْرُنَا عَلى اللهِ، فَمِنَّا مَنْ مَاتَ وَلَمْ يَأْكُلْ مِنْ أَجْرِهِ شَيْئاً، مِنْهُمْ مُصْعَبُ بن عُمَيْرٍ رضي الله عنه، قُتِلَ يَوْمَ أُحُدٍ، وَتَرَكَ نَمِرَةً، فَكُنَّا إِذَا غَطَّيْنَا بِهَا رَأْسَهُ، بَدَتْ رِجْلاهُ، وَإِذَا غَطَّيْنَا بِهَا رِجْلَيْهِ، بَدَا رَأْسُهُ، فَأَمَرَنَا رسولُ اللهِ ﷺ أَنْ نُغَطِّيَ رَأْسَهُ، وَنَجْعَلَ عَلى رِجْلَيْهِ شَيْئاً مِنَ الإِذْخِرِ، وَمِنَّا مَنْ أَيْنَعَتْ لَهُ ثَمَرَتُهُ، فَهُوَ يَهْدِبُهَا. متفقٌ عليه.

476. హాజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ (రజి) కథనం : మేము దైవప్రసన్నత కోసం దైవప్రవక్త (స) వెంట (మక్కా నుండి మదీనాకు) వలసవెళ్ళాం. కాబట్టి మాకు దాని ప్రతిఫలం ప్రసాదించటం దేవుని బాధ్యత అయిపోయింది. మాలో కొందరు ఇహలోకంలో తమ ప్రతి ఫలంలో ఏమీ అనుభవించ కుండానే చనిపోయారు. వారిలో ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) ఒకరు. ఆయన ఉహుద్ యుద్ధంలో అమరగతి నొందినప్పుడు ఒక గొంగళి మాత్రం వదలివెళ్ళారు. దాంతో (ఆయన శవాన్ని) తలవైపు నుంచి కప్పితే కాళ్లు బయట ఉండేవి. కాళ్లవైపు నుంచి కప్పితే తల బయట ఉండేది. అందుచేత దైవప్రవక్త "ఆ దుప్పటిని తలవైపు నుంచి కప్పి కాళ్ళను ఇజ్ఖిర్ గడ్డితో కప్పమ"ని మాకు ఆజ్ఞా పించారు.

«النَّمِرَةُ»: كِسَاءٌ مُلَوَّنٌ مِنْ صُوفٍ. وقوله: «أَيْنَعَتْ» أَيْ: نَضِجَتْ وَأَدْرَكَتْ. وقوله: «يَهْدِبُهَا» هُوَ بفتح الياءِ وضم الدال وكسرها، لُغَتَانِ، أَيْ: يَقْطِفُهَا وَيَجْتَنِيهَا، وَهذِهِ اسْتِعَارَةٌ لِمَا فَتَحَ اللهُ تَعَالَى عَلَيْهِمْ مِنَ الدُّنْيَا وَتَمَكَّنُوا فيهَا.

మాలో ఇంకొందరి పుణ్యఫలాలు పండి నాయి. వారు ఇప్పుడు వాటిని ఏరు కుంటున్నారు. (అంటే ప్రయోజనం పొందుతున్నారని అర్థం.)

(బుఖారీ - ముస్లిం)

దేవుడు వారికోసం ప్రాపంచిక సిరిసంప దల ద్వారాలను తెరిచాడని, వాటిపై వారికి ఆధిక్యతను ప్రసాదించాడన్న విషయాన్ని ఇక్కడ ఈ విధంగా పోల్చి చెప్పటం జరిగింది.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవమార్గంలో చేయబడే పోరాటం, ప్రస్థానాల గొప్పదనం వెల్లడౌతోంది. ఇస్లామీయ యోధులకు ఇహలోకంలో యుద్ధప్రాప్తి రూపంలో వాటి ప్రతిఫలం లభిస్తుంది. అలాగే పరలోకంలోనూ వాటి పుణ్యం లభిస్తుంది. అయితే యుద్ధరంగంలోనే అమరగతినొందే వీరులు ఇహలోకంలో విజయప్రాప్తికి నోచుకోలేకపోయినప్పటికీ పరలోకంలో వారికోసం ఆ పుణ్యం నిక్షిప్తం చేయబడి ఉంటుంది.

٤٧٧ ـ وعن سَهْلِ بن سَعْدٍ الساعديِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «لَوْ كَانَتِ الدُّنْيَا تَعدِلُ عِنْدَ اللهِ جَنَاحَ بَعُوضَةٍ، مَا سَقَى كَافراً مِنْهَا شَرْبَةَ مَاءٍ». رواه الترمذي وقال: حديث حسن صحيح.

477. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ సాయిదీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : దేవుని దృష్టిలో ఈ లోకానికి దోమ రెక్కపాటి విలువ అయినా ఉండి ఉంటే ఆయన అవిశ్వాసులకు ఈ లోకంలో గ్రుక్కెడు మంచినీళ్ళు కూడా త్రాగించేవాడు కాడు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్ మరియు సహీహ్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

దీనిద్వారా ఇహలోక సిరిసంపదలకు, ఇక్కడి భోగభాగ్యాలకు దేవుని దృష్టిలో ఎలాంటి ప్రాముఖ్యం లేదని తెలుస్తోంది. కనుక విశ్వాసులు కూడా వీటికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వకూడదు. పరలోక జీవితాన్ని మెరుగుపరచుకోవటానికి వీటిని సాధన సామగ్రిగా మాత్రమే ఉపయోగించుకోవాలి.

٤٧٨ ـ وعن أَبي هُرَيْرَةَ رضي الله عنه قال: سمعتُ رسولَ الله ﷺ يقول: «أَلا إِنَّ الدُّنْيَا مَلْعُونَةٌ، مَلْعُونٌ مَا فيها، إِلَّا ذِكْرَ اللهِ تَعَالَى، وَمَا وَالاهُ، وَعَالِماً وَمُتَعَلِّماً». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

478. దైవప్రవక్త (స) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : ప్రజలారా జాగ్రత్త! ఈ లోకం ముదనష్టపుది. ఇందులో వున్నవన్నీ ముదనష్టపు వస్తువులే. దైవధ్యానం, దానితో సంబంధమున్న ఇతర విషయాలు, ధర్మజ్ఞానం

కలవారు. ఇంకా దానిని అభ్యసించేవారు తప్ప. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుని చూసి నిజంగానే లోకంలోని వస్తువులన్నీ ముదనష్టపు వస్తువులని అర్థం చేసుకోకూడదు. మనిషిని దైవధ్యానం నుండి దూరంచేసే వస్తువులే వాస్తవానికి ముదనష్టపు వస్తువులు. ఆ విధంగా లోకంలో ఒక వస్తువు ముదనష్టపుదయినా కావచ్చు లేదా ప్రశంసించదగినదయినా కావచ్చు. అది ఆ వస్తువు ఉపయోగంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ధనాన్ని ధర్మసమ్మతమయిన మార్గాల ద్వారా సంపాదించి ఖర్చుపెడితే అది అభినందించదగిన విషయమే. కాని అదే ధనాన్ని దొడ్డిదోవలగుండా ఆర్జిస్తే ఆ ధనమే ధూర్త వస్తువు అయిపోతుంది. అలాగే దైవసామీప్యానికి దోహదపడి, దాసులకు మార్గదర్శకత్వం వహించే జ్ఞానం ప్రశంసించదగినది, ఆర్జించదగినదీను. అన్యథా అది తూలనాడదగినదే. మనిషి విద్యా విషయికంగా ఎన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించినా, ఎన్ని డిగ్రీలు సంపాదించినా సృష్టికర్తను గ్రహించలేని డిగ్రీలన్నీ వ్యర్థమే! ఈ హదీసు ద్వారా ధర్మజ్ఞానుల, విద్యార్థుల ప్రశస్తి వెల్లడవుతోంది.

٤٧٩ ـ وعن عَبْدِ اللهِ بنِ مَسعودٍ رضيَ الله عنه، قال: قال رسولُ الله ﷺ: «لا تَتَّخِذُوا الضَّيعَةَ فَتَرْغَبُوا في الدُّنْيَا». رواه التِرْمِذي وقال: حديثٌ حسنٌ.

479. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : సంపదను కూడ బెట్టుకోకండి. దానివల్ల మీలో ఇహలోక జీవితం పట్ల ఆసక్తి పెరిగే ప్రమాద ముంది.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'సంపద' అంటే సేద్యపుభూములు, ధనం మొదలగు ఉత్పత్తి సాధనాలని అర్థం. మనిషి దైవప్రసన్నతను విస్మరించి రేయింబవళ్ళు ధనసంపదలు కూడబెట్టుకోవటమే తన జీవిత లక్ష్యంగా చేసుకోకూడదని ఈ హదీసు భావం. అయితే మనిషి తన దగ్గర అవసరానికి సరిపడ సేద్యపు భూములను, యంత్రాలను, ధనాన్ని ఉంచుకోవటం మాత్రం ఆక్షేపణీయం కాదు.

٤٨٠ ـ وعن عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ رضيَ اللهُ عنهما قال: مَرَّ عَلَيْنَا رسولُ اللهِ ﷺ، وَنَحنُ نُعالِجُ خُصّاً لَنَا فقال: «ما هذا؟» فَقُلْنَا: قَدْ وَهَى، فَنَحْنُ نُصْلِحُهُ، فقال: «ما أَرَى الأمْرَ إلَّا أَعْجَلَ مِنْ ذَلِكَ». رواه أبو داود، والترمذي بإسناد البخاري ومسلم، وقال الترمذي: حديثٌ حسنٌ صحيحٌ.

480. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : ఒకసారి మేము మా ఇంటికప్పు మరమ్మత్తు చేసుకుంటుండగా దైవప్రవక్త (సల్లం) అటుగా వెళుతున్నారు. ఆయన మమ్మల్ని చూసి "ఏమిటి మీరు చేస్తున్నది?" అని అడిగారు. వేము "ఈ గుడిసె కూలిపోయేలా ఉంది. అందుకని మేము దీనికి మరమ్మత్తు చేస్తున్నాము"ని చెప్పాం. అప్పుడు ఆయన, "నేను దానికన్నా ముందే వ్యవహారం (మరణం) సంభవిస్తుందే మోననుకుంటున్నాను" అని అన్నారు.

అబూదావూద్, తిర్మిజీలు దీనిని బుఖారీ,ముస్లింల ఆధారంతో ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని 'హసన్, సహీహ్' గా పేర్కొన్నారు.

(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం, అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇండ్లకు మరమ్మత్తులు చేసుకోరాదన్నది దైవప్రవక్త ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు. మనిషి నిత్యం మరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఉండాలని, ఏ క్షణంలోనూ చావుపట్ల ఏమరుపాటుకు లోనుకాకూడదని ఈ హదీసు భావం.

٤٨١ ـ وعن كَعْبِ بنِ عِيَاضٍ رضي الله عنه، قالَ: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «إنَّ لِكُلِّ أُمَّةٍ فِتْنَةً، وَفِتْنَةُ أُمَّتِي المَالُ» رواه الترمذي قال: حديثٌ حسنٌ صحيحٌ.

481. దైవప్రవక్త (స) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ కాబ్ బిన్ ఇయాజ్ (రజి) తెలిపారు : ప్రతి సమాజంలోనూ ఓ ఉపద్రవం తలెత్తుతుంది. నా అనుచర సమాజానికి పొంచివున్న ఉపద్రవం ధనవ్యామోహం. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు.)

(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'ఫిత్నా' అనే పదం ఉపయోగించబడింది. అరబ్బీ భాషలో ఈ పదానికి ఉపద్రవం, పరీక్షావస్తువు అనే అర్థాలున్నాయి. దివ్య ఖుర్ఆన్‌లో సిరిసంపదలు, సంతానం మానవుల పాలిట పరీక్షా వస్తువులని చెప్పబడింది. మరి చూడబోతే ఈ రెండూ దేవుడు ప్రసాదించే వరాలే. కాకపోతే ఈ వరాల ద్వారా ఇహలోకంలో మానవులను పరీక్షించటం జరుగుతుంది. అంచేతనే వాటిని 'ఫిత్నా'గా అభివర్ణించటం జరిగింది. ఈ హదీసు ముహమ్మదీయ అనుచర సమాజాన్ని ధన సంపదల విషయంలో మధ్యేమార్గాన్ని అనుసరించాలని లేకపోతే దేవుడు ప్రసాదించిన వరాలే తమ పాలిట తలవంపుగా మారే అవకాశముందని హెచ్చరిస్తోంది.

٤٨٢ ـ وعن أبي عَمْرٍو، ويقالُ: أبو عبدِ اللهِ، ويقال: أَبُو لَيْلى عُثْمَانَ بن عَفَّانَ رضي الله عنه، أَنَّ النبيَّ ﷺ قال: «لَيْسَ لابْنِ آدَمَ حَقٌّ فِي سِوى هٰذِهِ الخِصَالِ: بَيْتٌ يَسْكُنُهُ، وَثَوْبٌ يُوَارِي عَوْرَتَهُ، وَجِلْفُ الخُبْزِ، وَالمَاءُ» رواه الترمذي وقال: حديث صحيح.

482. హజ్రత్ అబూ అమ్ర్ - ఈయన్ని అబూ అబ్దుల్లాహ్, అబూ లైలా ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ అని కూడా అంటారు - కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రవచించారు : మనిషికి ఈ (క్రింది) వస్తువుల్లో తప్ప ఇతర వస్తువుల్లో ఎలాంటి హక్కులేదు.

1. అతను నివసించే ఇల్లు. 2. తొడుక్కునే బట్టలు. 3. కూరలేని రొట్టె. 4. నీళ్లు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి ప్రామాణిక మైనదిగా ఖరారు చేశారు.)

قال الترمذي: سَمِعتُ أَبَا داوُدَ سُلَيْمَانَ بنَ سَالمٍ البَلخيَّ يقولُ: سَمِعْتُ لنَضْرَ بْنَ شُمَيْلٍ يقولُ: الجِلفُ: الخُبزُ لَيْسَ مَعَهُ إِدَامٌ. وَقَالَ غَيْرُهُ: هُوَ غَلِيظُ الخُبزِ. وقَالَ الهَرَوِيُّ: المُرَادُ بِهِ هُنَا وِعَاءُ الخُبزِ، كالجَوَالقِ وَالخُرْجِ، والله أعلم.

ఇమామ్ తిర్మిజీ ఇలా అంటున్నారు : జిల్ఫ్ అంటే కూరలేని రొట్టె. మరికొంత మంది జిల్ఫ్ అంటే మందంగా ఉండే రొట్టె అని అన్నారు. ఇమామ్ హర్వీ (రహ్మతుల్లై) ఇక్కడ జిల్ఫ్ అంటే రొట్టెలు ఉంచే వస్తువనీ, ఉదాహరణకు గోనె సంచి, గంప లాంటిదని అభిప్రాయ పడ్డారు. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٤٨٣ ـ وعنْ عبدِ اللهِ بنِ الشِّخِّيرِ ـ بكسر الشين والخاء المشددة المعجمتين ـ رضيَ الله عنه أنَّهُ قالَ: أَتَيْتُ النَّبِيَّ ﷺ وَهُوَ يَقْرَأُ: ﴿أَلْهَىٰكُمُ ٱلتَّكَاثُرُ ۝١﴾ قال: «يَقُولُ ابنُ آدَمَ: مَالِي، مَالِي، وَهَلْ لَكَ يَا ابْنَ آدَمَ! مِنْ مَالِكَ إِلَّا مَا أَكَلْتَ، فَأَفْنَيْتَ، أَوْ لَبِسْتَ فَأَبْلَيْتَ، أَوْ تَصَدَّقْتَ، فَأَمْضَيْتَ؟!» رواه مسلم.

483. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షిఖ్ఖీర్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (స) దగ్గరికి వెళ్ళాను. ఆ సమయంలో ఆయన "వీలైనంత ఎక్కువగా ప్రాపంచిక సిరిసంపదలు పొందాలన్న ధ్యాస మిమ్మల్ని ఏమరుపాటులో పడవేసింది" అనే దైవసూక్తిని పఠిస్తున్నారు. తరువాత ఆయన (స) ఇలా అన్నారు : మనిషి నా ధనం, నా సంపద అని అంటాడు. ఓ మనిషీ! వాస్తవానికి నువ్వు (ఈ లోకంలో) తిని అవజేసింది, తొడుక్కొని వాడుకున్నది, ఇంకా దాన ధర్మాలు చేసి (పరలోక జీవితం కోసం) పంపుకున్నదే నీ ధనం! (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత, ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు మనిషికి ఇహలోకంలో సమృద్ధిగా సిరిసంపదలు ప్రసాదించి ఉంటే అతను వాటిని వీలైనంత ఎక్కువగా దానధర్మాలు చేసి ఖర్చుపెట్టాలి. ఈ దానధర్మాల పుణ్యం అతనికి పరలోకంలో ఉపయోగపడుతుంది. ఇకపోతే అతను తన అన్నవస్త్రాల కోసం ఇతర అవసరాల కోసం ఖర్చుపెట్టుకొనే ధనం ఇహలోకంలోనే అంతమయిపోతుంది. పరలోకంలో దానికి ఎలాంటి ప్రతిఫలం మిగిలి ఉండదు.

٤٨٤ ـ وعن عبدِ اللهِ بنِ مُغَفَّلٍ رضي الله عنه، قال: قال رَجُلٌ لِلنَّبِيِّ ﷺ: يا رسولَ الله! واللهِ! إِنِّي لأُحِبُّكَ، فقال: «انْظُرْ ماذا تَقُولُ؟» قال: وَاللهِ! إِنِّي لأُحِبُّكَ، ثلاثَ مَرَّاتٍ، فقال: «إِنْ كُنْتَ

484. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్తతో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! దైవసాక్షిగా చెబుతున్నాను. నేను మిమ్మల్ని అభిమానిస్తున్నాను" అని అన్నాడు. దానికాయన "నువ్వేం మాట్లాడుతున్నావో బాగా ఆలోచించుకొని మాట్లాడు" అని

تُحِبُّنِي فَأَعِدَّ لِلفَقْرِ تِجفَافاً، فإنَّ الفَقرَ أَسْرَعُ إلى من يُحِبُّني مِنَ السَّيْلِ إلى مُنتَهَاهُ» رواه الترمذي وقال: حديث حسن.

«التِّجْفَافُ» بكسرِ التاءِ المثناةِ فوقُ وإسكانِ الجيم وبالفاءِ المكررة، وَهُوَ شَيْءٌ يُلْبَسُهُ الفَرَسُ، لِيُتَّقَى بِهِ الأَذَى، وَقَدْ يَلبَسُهُ الإِنْسَانُ.

అన్నారు. ఆ వ్యక్తి మళ్ళీ, "నిజం, దైవ సాక్షిగా చెబుతున్నాను. నేను మిమ్మల్ని అభిమానిస్తున్నాను" అని అన్నాడు. మూడుసార్లు ఇదేమాట అన్నాడావ్యక్తి. అప్పుడు దైవప్రవక్త (స), "మరయితే పేదరికం కోసం చాపను సిద్ధంగా ఉంచుకో, ఎందుకంటే నన్ను అభిమానించేవాడి వైపునకు పేదరికం వరదలా ముంచుకు వస్తుంది" అని అన్నారు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనదేగాకుండా దీని మూలం కూడా ప్రామాణిక హదీసులకు విరుద్ధంగా ఉందని పండితులు తేల్చిచెప్పారు. ఎందుకంటే ప్రామాణికమైన హదీసుల్లో పేదరికం ప్రియమైనదని, ధనం అసహ్యకరమైన వస్తువని ఎక్కడా లేదు. పైగా సజ్జనులు ధనం సంపాదించటం అభిలషణీయమని చెప్పబడింది. సజ్జనులు ధర్మసమ్మతమైన మార్గాల ద్వారా ధనాన్ని ఆర్జిస్తారు. ఖర్చుపెట్టేటప్పుడు కూడా దైవప్రసన్నతను దృష్టిలో పెట్టుకునే ఖర్చు చేస్తారు. ఆ విధంగా వారు ధనం మూలంగా ఇతరులకన్నా ఎక్కువ పుణ్యాలను సంపాదిస్తారు. అలాంటప్పుడు ధనం అయిష్టకరమైనది ఎలా అవుతుంది?!

٤٨٥ ـ وعن كَعبِ بنِ مالكٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَا ذِئْبَانِ جَائِعَانِ أُرْسِلا فِي غَنَمٍ بِأَفْسَدَ لَهَا مِنْ حِرْصِ المَرْءِ عَلَى المَالِ وَالشَّرَفِ، لِدِينِهِ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

485. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా ప్రబోధించారు : ఆకలితో ఉన్న రెండు తోడేళ్ళను మేకల మందలోకి వదలితే అవి మేకలకు కలిగించే నష్టం మనిషిలోని ఆస్తి అంతస్తుల వ్యామోహం ధర్మానికి కలిగించే నష్టంకన్నా ఎక్కువేమీ కాదు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఆస్తీఅంతస్తుల వ్యామోహం ఎంతటి వినాశాన్ని సృష్టిస్తుందో నేడు మనం మన పరిసరాల్లోనే చూడవచ్చు. ఆఖరికి ధార్మిక పండితులు, తమల్ని తాము ధర్మపరాయణులుగా చెప్పుకునే వారు సైతం నేడు మన సమాజంలో ఈ రుగ్మతకు గురై ఉన్నారు. అనేక ధార్మిక సంస్థల్లో ధన,పదవీ వ్యామోహాల ప్రాతిపదికమీదే విభేదాలు తలెత్తుతున్నాయి. ఎంతోమంది ధార్మిక పండితులు కూడా ఈ రొంపిలో దిగబడి ఉండటం ఎంతో శోచనీయమైన విషయం.

٤٨٦ ـ وعن عبدِ اللهِ بنِ مَسْعُودٍ رضي الله عنه، قال: نَامَ رسولُ اللهِ ﷺ على حَصِيرٍ، فَقَامَ وَقَدْ أَثَّرَ فِي جَنْبِهِ. قُلْنَا: يَا رَسُولَ الله! لو اتَّخَذْنَا لَكَ وِطَاءً! فقال: «مَا لي وَلِلدُّنْيَا؟ مَا أَنَا في الدُّنْيَا إِلَّا كَرَاكِبٍ اسْتَظَلَّ تَحْتَ شَجَرَةٍ ثُمَّ رَاحَ وَتَرَكَهَا». رواه الترمذي وقال: حديث حسن صحيح.

486. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) ఓ చాపపై పడుకొని లేచారు. దాంతో ఆయన ఒంటిపై చాప తాలూకు చారలు ఏర్పడ్డాయి. అది చూసి మేము "దైవ ప్రవక్తా! మీరు గనక అనుమతిస్తే మేము మీ కోసం మెత్తటి పరుపు ఒకటి తయారుచేసి ఇస్తాం" అని విన్నవించుకున్నాము. దానికి ఆయన "అలాంటివి ఎందుకు నాకు? ఓ చెట్టుక్రింద కాసేపు సేదతీర్చుకొని తిరిగి చెట్టుని వదలి వెళ్ళిపోయే బాటసారి లాంటిది నా ఇహలోక జీవితం" అని అన్నారు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

٤٨٧ ـ وعن أَبي هريرةَ رضي الله عنه، قال: قال رسولُ اللهِ ﷺ: «يَدْخُلُ الفُقَراءُ الجَنَّةَ قَبْلَ الأَغْنِيَاءِ بِخَمْسِمِائَةِ عَامٍ» رواه الترمذي وقال: حديث صحيح.

487. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : నిరుపేదలు ధన వంతులకన్నా ఐదొందల సంవత్సరాల ముందే స్వర్గంలోకి ప్రవేశిస్తారు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు.)

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇక్కడ నిరుపేదలంటే లోకంలో విశ్వసించి, సత్కార్యాలు చేసిన సదాచార సంపన్నులయిన పేదవారని అర్థం. వీళ్ళు ధనవంతుల కన్నా ముందుగా స్వర్గానికి పోతారు. దేవుడు ధనవంతుల నుండి వారి సంపాదన ఖర్చుల గురించి లెక్క తీసుకుంటాడు. నిరుపేదలకు అలాంటి ఆటంకాలేవీ ఉండవు.

٤٨٨ ـ وعن ابن عَبَّاسٍ، وَعِمْرَانَ بنِ الحُصَيْنِ، رضيَ الله عنهم عن النبيِّ ﷺ قال: «اطَّلَعْتُ في الجَنَّةِ فَرَأَيْتُ أَكْثَرَ أَهلِهَا الفُقَرَاءَ، وَاطَّلَعْتُ في النَّارِ فَرَأَيْتُ أَكْثَرَ أَهْلِهَا النِّسَاءَ» متفقٌ عليه من رواية ابن عباسٍ. ورواه البخاري أيضاً من روايةِ عِمْرَانَ بن الحُصَيْنِ.

488. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి), ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : నేను స్వర్గంలోకి తొంగి చూశాను. స్వర్గవాసుల్లో అధికంగా నాకు నిరుపేదలే కనిపించారు. ఆ తరువాత నేను నరకంలోకి తొంగిచూశాను. నరకవాసుల్లో ఎక్కువగా నాకు స్త్రీలే కనిపించారు. (బుఖారీ - ముస్లింలు ఇరువురూ ఈ హదీసును ఇబ్నె అబ్బాస్ నుండి సేకరించారు. అంతేకాక బుఖారీ దీనిని ఇమ్రాన్ బిన్ హుసైన్ నుండి కూడా ఉల్లేఖించారు.)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

٤٨٩ ـ وعن أُسَامةَ بنِ زَيْدٍ رضيَ الله عنهما عنِ النَّبيِّ ﷺ قال: «قُمْتُ عَلى بَابِ الجَنَّةِ، فَكَانَ عَامَّةُ مَنْ دَخَلَهَا المَسَاكِينَ، وَأَصْحَابُ الجَدِّ مَحْبُوسُونَ، غَيْرَ أَنَّ أَصْحَابَ النَّارِ قَدْ أُمِرَ بِهِمْ إلى النَّارِ» متفقٌ عليه.

489. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా తెలియజేశారు : నేను స్వర్గ ద్వారంలో నించొని చూశాను. స్వర్గంలో ప్రవేశించే వారిలో నాకు చాలామంది అభాగ్యులే కనిపించారు. ధనవంతులు (స్వర్గంలో ప్రవేశించలేక) ఆగిపోతున్నారు. (అంతలో) నరకవాసుల్ని నరకానికి తీసుకెళ్ళమని ఆదేశమయింది.

(బుఖారీ - ముస్లిం)

ఈ హదీసు ఇంతకుముందు 'బలహీన ముస్లింల విశిష్టత' అధ్యాయంలో కూడా వచ్చింది.

٤٩٠ ـ وعن أبي هريرة رضي الله عنه عن النبيِّ ﷺ قال: «أَصْدَقُ كَلِمَةٍ قَالَهَا شَاعِرٌ كَلِمَةُ لَبِيدٍ:

490. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా అన్నారు : కవుల కవితలలో "దేవుడు తప్ప ప్రతిదీ నశించిపోయేదే" అంటూ లబీద్ చెప్పిన కవిత అత్యంత సత్య వంతమైనది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని కవితా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా మంచి కవితలు చెప్పటం, వినటం సందర్భానుసారం వాటిని ఉపయోగించటం కూడా ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. ఇకపోతే గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని మర్మం ఏమిటంటే, ప్రజలు ఇహలోకం అశాశ్వతమైనదనీ, పరాత్పరుడైన దేవుడు తప్ప ప్రపంచంలోని ప్రతి వస్తువూ ఏదో ఒకనాడు నశించిపోయేదేనన్న కఠోర సత్యాన్ని గ్రహించాలి. తద్వారా పరలోక జీవితాన్ని మెరుగుపరచుకోవటం కోసం కృషిచెయ్యాలి.

56వ అధ్యాయం

٥٦ - بَابُ فَضْلِ الْجُوعِ وَخُشُونَةِ الْعَيْشِ وَالاِقْتِصَارِ
عَلَى الْقَلِيلِ مِنَ الْمَأْكُولِ وَالْمَشْرُوبِ
وَالْمَلْبُوسِ وَغَيْرِهَا مِنْ حُظُوظِ النَّفْسِ وَتَرْكِ الشَّهَوَاتِ

పస్తులతో, ఆర్థిక ఇబ్బందులతో జీవితం గడపటం, మామూలు అన్నపానీయాలు, వస్త్ర సౌకర్యాలతోనే తృప్తిగా బతకటం, మనోవాంఛలకు దూరంగా ఉండటం గురించి.....

قال الله تعالى: ﴿ فَخَلَفَ مِنۢ بَعۡدِهِمۡ خَلۡفٌ أَضَاعُواْ ٱلصَّلَوٰةَ وَٱتَّبَعُواْ ٱلشَّهَوَٰتِ فَسَوۡفَ يَلۡقَوۡنَ غَيّٗا ۝٥٩ إِلَّا مَن تَابَ وَءَامَنَ وَعَمِلَ صَٰلِحٗا فَأُوْلَٰٓئِكَ يَدۡخُلُونَ ٱلۡجَنَّةَ وَلَا يُظۡلَمُونَ شَيۡـٔٗا ﴾ [مريم: ٥٩، ٦٠] وقال تعالى: ﴿ فَخَرَجَ عَلَىٰ قَوۡمِهِۦ فِي زِينَتِهِۦۖ قَالَ ٱلَّذِينَ يُرِيدُونَ ٱلۡحَيَوٰةَ ٱلدُّنۡيَا يَٰلَيۡتَ لَنَا مِثۡلَ مَآ أُوتِيَ قَٰرُونُ إِنَّهُۥ لَذُو حَظٍّ عَظِيمٖ ۝٧٩ وَقَالَ ٱلَّذِينَ أُوتُواْ ٱلۡعِلۡمَ وَيۡلَكُمۡ ثَوَابُ ٱللَّهِ خَيۡرٞ لِّمَنۡ ءَامَنَ وَعَمِلَ صَٰلِحٗاۚ ﴾ [القصص: ٧٩ - ٨٠] وقال تعالى: ﴿ ثُمَّ لَتُسۡـَٔلُنَّ يَوۡمَئِذٍ عَنِ ٱلنَّعِيمِ ﴾ [التكاثر: ٨] وقال تعالى: ﴿ مَّن كَانَ يُرِيدُ

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"వారి తదనంతరం వారి స్థానంలో కొందరు అయోగ్యులు వచ్చారు. వారు నమాజును త్యజించారు, మనోవాంఛలను అనుసరించారు. కనుక వారు త్వరలోనే మార్గం తప్పిన దానికి ఫలితం అనుభవిస్తారు. అయితే పశ్చాత్తాపపడి మరలే వారూ, విశ్వసించి సత్కార్యాలు చేసే వారూ స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి రవ్వంత అన్యాయం కూడా జరగదు.

(మర్‌యమ్ : 59, 60)

"ఒకరోజు ఖారూన్ తన జాతి ముందు తన పూర్తి వైభవంతో ప్రత్యక్షమయ్యాడు. ఐహిక జీవితం పట్ల వ్యామోహం కలవారు అతణ్ణి చూసి, "ఖారూన్‌కు ఇవ్వబడింది మాకూ లభిస్తే ఎంత బాగుండేది. అతను చాలా అదృష్టవంతుడు" అని అన్నారు. కాని జ్ఞాన సంపన్నులు మాత్రం, "అయ్యో దౌర్భాగ్యులారా! విశ్వసించి మంచి పనులు చేసే వ్యక్తికి అల్లాహ్ ఇచ్చే ప్రతిఫలమే శ్రేష్ఠమైనది. ఈ మహాభాగ్యం సహనం చూపే వారికి తప్ప మరెవరికీ దొరకదు" అని అన్నారు.

(అల్ ఖసస్ : 79, 80)

"ఆ రోజున (ప్రళయదినాన) మీరు తప్పనిసరిగా

(ఇహలోక) సౌఖ్యాలను గురించి ప్రశ్నించ బడతారు. *(అత్ తకాసుర్ : 8)*

"ఇహలోక ప్రయోజనాలను కోరుకునేవాడికి మేము ఇక్కడే వాటిని ఇచ్చివేస్తాము. ఎవరికి ఎంత ఇవ్వదలచుకుంటామో అంతమేరకు. తరువాత అతని జాతకంలో నరకం వ్రాసేస్తాము. అందులో అతడు దూషింపబడినవాడై, కారుణ్యానికి దూరమైనవాడై దహింపబడతాడు. *(అల్ ఇస్రా : 18)*

ఈ అధ్యాయం క్రింద సుప్రసిద్ధమైన సూక్తులు ఇంకా చాలా ఉన్నాయి.

﴿ عَاجِلَةَ عَجَّلْنَا لَهُ فِيهَا مَا نَشَاءُ لِمَن نُّرِيدُ ثُمَّ جَعَلْنَا لَهُ جَهَنَّمَ يَصْلَىٰهَا مَذْمُومًا مَّدْحُورًا ﴾ [الإسراء: ١٨].

والآياتُ في الباب كثيرةٌ مَعْلُومَةٌ.

మనిషి ఇహలోక సౌఖ్యాల్ని పొందటం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా దేవుడు అతని అదృష్టంలో వ్రాసివుంచినంతమేరకే అతనికి సౌఖ్యాలు లభిస్తాయి. మరి అలాంటప్పుడు దేవుణ్ణి మరచిపోయి ప్రాపంచిక ఆనందాల కోసం వెంపర్లాడటమెందుకు? దానికి బదులు సహనాన్ని, సంతృప్తభావాన్ని అలవరచుకుంటే ఇహపరాల్లోనూ ఆనందమయమైన జీవితాన్ని గడపవచ్చుకదా! అందుకని మనిషి ఎల్లప్పుడూ పరలోక జీవితాన్ని మెరుగుపరచుకోవటం కోసమే కృషిచేస్తూ ఉండాలని పై సూక్తులు బోధిస్తున్నాయి.

491. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ముహమ్మద్ (సల్లం) ఇంటి వారు ఎన్నడూ వరుసగా రెండురోజులయినా బార్లీ రొట్టెలు కడుపునిండా తిని ఎరుగరు. ఆయన మరణించేవరకూ పరిస్థితి అలాగే ఉండింది.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ముహమ్మద్ (సల్లం) ఇంటివారు మదీనా వచ్చినప్పటినుంచి ఎన్నడూ వరుసగా మూడురోజుల పాటుకూడా గోధుమ రొట్టెలు కడుపునిండా తినలేదు. ఆయన మరణించేదాకా అదే పరిస్థితి.

٤٩١ ـ وعن عائشةَ رضي الله عنها قالت: مَا شَبِعَ آلُ مُحَمَّدٍ ﷺ مِنْ خُبْزِ شَعِيرٍ يَوْمَيْنِ مُتَتَابِعَيْنِ حَتَّى قُبِضَ. متفقٌ عليه. وفي رواية: مَا شَبِعَ آلُ مُحمَّدٍ ﷺ، مُنْذُ قَدِمَ المَدِينَةَ مِنْ طَعَامِ البُرِّ ثَلاثَ لَيَالٍ تِبَاعاً حَتَّى قُبِضَ.

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత, ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (స) తన జీవితపు ఆఖరి దశలో కుటుంబ ఖర్చుల నిమిత్తం ఒక ఏడాదికి సరిపోయేధనాన్ని నిల్వచేసి ఉంచుకోవాలనుకున్నారు. కాని తన దాతృస్వభావం మూలంగా అలా చేయలేకపోయారు. సంపాదించిన ధనాన్నంతటిని ఆయన నిరుపేదలు, అభాగ్యుల కోసమే ఖర్చుపెట్టేవారు. చివరకు ఆయన నిర్యాణం చెందేటప్పటికి ఇంట్లో చిల్లిగవ్వ కూడా మిగలలేదు. ఒకరోజు కడుపునిండా తింటే రెండోరోజు తినడానికి ఒక్క రొట్టెముక్క కూడా లభించేదికాదు. కొన్ని కొన్ని వారాలపాటు ఒక్కపొద్దులు గడపవలసివచ్చేది. ప్రవక్త గారి నిరుపమాన ఐహిక అనాసక్తతకు, అసామాన్యమైన నిరపేక్షాభావానికి ఈ హదీసు ఒక మచ్చుతునక మాత్రమే.

٤٩٢ ـ وعن عُرْوَةَ عَنْ عائشةَ رضي الله عنها، أَنَّهَا كَانَتْ تَقُولُ: وَاللهِ يَا ابْنَ أُخْتِي! إِنْ كُنَّا لَنَنْظُرُ إِلى الهلالِ، ثُمَّ الهلالِ، ثُمَّ الهلالِ: ثَلاثَةَ أَهِلَّةٍ فِي شَهْرَيْنِ، وَمَا أُوقِدَ فِي أَبْيَاتِ رسولِ الله ﷺ نَارٌ. قُلْتُ: يَاخَالَةُ! فَمَا كَانَ يُعِيشُكُمْ؟ قالت: الأَسْوَدَانِ: التَّمْرُ وَالمَاءُ، إِلَّا أَنَّهُ قَدْ كَانَ لِرسول الله ﷺ جِيرانٌ مِنَ الأَنْصَارِ، وَكَانَتْ لَهُمْ مَنَائِحُ وَكَانُوا يُرْسِلُونَ إِلى رسولِ الله ﷺ مِنْ أَلْبَانِهَا فَيَسْقِينَا. متفق عليه.

492. విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) తనతో ఇలా అనే వారని హజ్రత్ ఉర్వా (రజి) తెలియ జేశారు: "బాబూ! దైవసాక్షిగా చెబుతున్నాను. మేము ఒక నెలవంకను చూసేవాళ్ళం; రెండు నెలవంకలు చూసే వాళ్ళం. ఆ విధంగా రెండు మాసాల్లో మాకు మూడు నెలవంకలు కనిపించేవి. కాని ఆ రెండు మాసాలవరకు దైవప్రవక్త ఇండ్లలో పొయ్యి రాజేయబడేది కాదు. ఆ మాట విని ఉర్వా (రజి) ఆయిషా (రజి.అన్‌హా)ను "పిన్నీ! మరి మీరప్పుడు ఏం తిని ఉండేవారు?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా), "రెండు నల్లని వస్తువులు. అంటే ఖర్జూరపండ్లు, నీళ్ళతో కడుపు నింపుకునేవాళ్ళం. అయితే దైవప్రవక్తకు ఇరుగుపొరుగున కొందరు అన్సార్ ముస్లింలు నివసించేవారు. వారిదగ్గర పాలిచ్చే పశువులుండేవి. అప్పుడప్పుడూ వారు దైవప్రవక్తకు పాలు (కానుకగా)

పంపితే ఆయన మాక్కూడా ఆ పాలు త్రాగటానికి ఇచ్చేవారు" అని చెప్పారు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٤٩٣ ـ وَعَنْ أَبِي سَعِيْدٍ المَقْبُرِيِّ عَنْ أَبِيْ هُرَيْرَةَ رضي الله عنه، أنه مَرَّ بِقَوْمٍ بَيْنَ أَيْدِيهِمْ شَاةٌ مَصْلِيَّةٌ، فَدَعَوْهُ فَأَبَى أَنْ يَأْكُلَ، وقال: خَرج رسولُ اللهِ ﷺ مِنَ الدُّنيَا وَلَمْ يَشْبَعْ مِنْ خُبْزِ الشَّعِيرِ. رواه البخاري.
«مَصْلِيَّةٌ» بفتحِ الميم، أَيْ: مَشْوِيَّةٌ.

493. హజ్రత్ అబూ సయీద్ మఖ్‌బురి (రజి) కథనం : కొంతమంది (ఓ విందు భోజనంలో) వేయించిన మేకను తమ ముందు పెట్టుకొని ఉన్నారు. అంతలో అబూ హురైరా (రజి) అటుగా వెళుతుండటం చూసి వారు ఆయన్ని కూడా (విందుకు) ఆహ్వానించారు. కాని అబూ హురైరా (రజి) "దైవప్రవక్త (స) తాను ఇహలోకం వదలి వెళ్ళినప్పుడు బార్లీ రొట్టెలతోనయినా కడుపునిండా అన్నం తినలేకపోయారు" అని చెప్పి ఆ భోజనం తినకుండా వెళ్ళిపోయారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. దైవప్రవక్త సహచరులు ఆయన్ని అనుసరించటానికి ఎంతగా తాపత్రయపడేవారో ఈ హదీసు ద్వారా విదితమవుతోంది. చివరికి దైవప్రవక్తను అనుసరించటం విధికానటువంటి విషయాల్లో కూడా వారు ఆయన్ని అనుసరించటానికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారు. దైవప్రవక్త (సల్లం) పట్ల వారికి గల ఎనలేని ప్రేమాభిమానాలకు ఇది దర్పణం పడుతోంది. ప్రస్తుత కాలంలో తాము దైవప్రవక్త ప్రేమికులం అంటూ నోటిమాటలతో కపటప్రేమను ప్రదర్శించే వారిలాంటి వారు కారు దైవప్రవక్త సహచరులు. వారు నిజమైన ప్రేమికులు. ఆ ప్రేమకు ప్రతిరూపమే దైవప్రవక్త అనుసరణ పట్ల వారికి ఇంత తపన, తాపత్రయం!

2. దుబారాతో కూడిన విందు భోజనాలను నిరుత్సాహపరిచే ఉద్దేశ్యంతో వాటిని బహిష్కరించటం, అలాంటి విందులకు హాజరుకాకపోవటం షరీఅత్‌కు విరుద్ధం కాదు. పైగా ఇలా చేస్తే షరీఅత్ సూత్రాలను, దాని ప్రమాణాలను రక్షించినట్లు అవుతుంది. కాని నేడు చాలావరకు విందుభోజనాల్లో ఈ దుబారా ఖర్చు సర్వసామాన్యమైపోయింది. చివరికి తమను తాము ధార్మిక వ్యక్తులుగా చెప్పుకునే పెద్ద మనుషుల విందు భోజనాలు కూడా అందుకు తీసిపోనట్టుగా ఉండటం మరింత ఆందోళనకరమైన విషయం.

٤٩٤ ـ وعن أنسٍ رضي الله عنه، قال: لَمْ يَأْكُلِ النَّبِيُّ ﷺ عَلى خِوَانٍ حَتَّى مَاتَ، وَمَا أَكَلَ خُبْزاً مرَقَّقاً حَتَّى مَاتَ. رواه البخاري. وفي روايةٍ له: وَلَا رَأى شَاةً سَمِيطاً بِعَيْنِهِ قَطُّ.

494. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (స) తన జీవితంలో ఎన్నడూ బల్ల (టేబుల్)పై భోజనం చేయలేదు. అలాగే జీవితాంతం వరకు మెత్తటి పిండితో చేసిన రొట్టెలు (కూడా) తిన లేదు. *(బుఖారీ)*

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఆయన వేయించిన మేక మొహం కూడా చూడలేదు.

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం)

٤٩٥ ـ وعن النُّعمانِ بن بشيرٍ رضي الله عنهما قال: لَقَدْ رَأَيْتُ نَبِيَّكُمْ ﷺ، وَمَا يَجِدُ مِنَ الدَّقَلِ مَا يَمْلأُ بِهِ بَطْنَهُ. رواه مسلم. الدَّقَلُ: تَمْرٌ رَدِيءٌ.

495. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) ఇలా అంటున్నారు : నేను మీ ప్రవక్తను చూశాను. ఆయన దగ్గర కడుపునింపు కోవటానికి తాలు ఖర్జూరాలు కూడా ఉండేవి కావు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٤٩٦ ـ وعن سهلِ بن سعدٍ رضي اللهُ عنه قال: مَا رَأى رَسُولُ اللهِ ﷺ النَّقِيَّ مِنْ حِينَ ابْتَعَثَهُ اللهُ تعالى حتَّى قَبَضَهُ اللهُ تعالى، فَقيلَ لَهُ: هَلْ كَانَ لَكُمْ في عَهْدِ رسولِ اللهِ ﷺ مَنَاخِلُ؟ قالَ: مَا رَأى رسولُ اللهِ ﷺ مُنْخلاً مِنْ حِينَ ابْتَعَثَهُ اللهُ تعالى حتَّى قَبَضَهُ اللهُ تعالى، فَقِيلَ لَهُ: كَيْفَ كُنْتُمْ تَأْكُلُونَ الشَّعِيرَ غَيْرَ مَنْخُولٍ؟ قالَ: كُنَّا نَطْحَنُهُ وَنَنْفُخُهُ، فَيَطِيرُ مَا طَارَ،

496. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : దైవప్రవక్త (స) తాను దైవ ప్రవక్తగా ఎన్నికయినప్పటి నుంచి మరణించేవరకు మెత్తటి పిండితో తయారుచేసిన రొట్టెల మొహం కూడా చూడలేదు.

కొంతమంది సహ్ల్ (రజి)తో మాట్లా డుతూ, "దైవప్రవక్త కాలంలో మీ దగ్గర జల్లెడలు ఉండేవా?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ ఆయన "దైవ ప్రవక్త (స) తాను ప్రవక్తగా ఎన్నికయి నప్పటి నుంచి మరణించే వరకు ఒక్క జల్లెడ కూడా చూడలేదు" అని అన్నారు.

وما بَقِيَ ثَرَّيْنَاهُ. رواهُ البخاري. قوله: «النَّقِيَّ» هو: بفتح النون وكسر القاف وتشديد الياء، وَهُوَ الخُبْزُ الحُوَّارَى، وَهُوَ: الدَّرْمَكُ. قوله: «ثَرَّيْنَاهُ» هُوَ بثاءٍ مُثَلَّثَةٍ، ثُمَّ رَاءٍ مُشَدَّدَةٍ، ثُمَّ ياءٍ مُثَنَّاةٍ مِنْ تحت ثُمَّ نون، أَيْ: بَلَلْنَاهُ وَعَجَنَّاهُ.

"మరి మీరు జల్లెడపట్టని యవలు (రొట్టెలు) ఎలా తినేవార"ని ప్రజలు సందేహపడగా, దానికి ఆయన "మేము యవలు గింజల్ని దంచిన తరువాత పిండిని ఊదేవాళ్ళం. దాంతో పొట్టంతా ఎగిరిపోయేది. మిగతా పిండిని మేము (రొట్టెలకోసం) నానబెట్టుకునేవాళ్ళం" అని చెప్పారు. *(బుఖారీ)*

'నఖీ' అంటే మైదా పిండి. 'సరైనా' అంటే 'మేమా పిండిని నానబెట్టుకునేవాళ్ళం' అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం)

٤٩٧ ـ وعن أبي هُريرة رضي الله عنه قال: خَرَجَ رسُولُ الله ﷺ ذاتَ يَوْمٍ أَوْ لَيْلَةٍ، فَإِذَا هُوَ بِأَبِي بَكْرٍ وَعُمَرَ رضي الله عنهما، فَقَالَ: «مَا أَخْرَجَكُمَا مِنْ بُيُوتِكُمَا هَذِهِ السَّاعَةَ»؟ قَالا: الجُوعُ يَا رسولَ الله! قالَ: «وَأَنَا، وَالَّذي نَفْسي بِيَدِهِ! لأَخْرَجَنِي الَّذِي أَخْرَجَكُمَا. قُومَا» فَقَامَا مَعَهُ، فَأَتَى رَجُلاً مِنَ الأَنْصَارِ، فَإِذَا هُوَ لَيْسَ في بَيْتِهِ، فَلَمَّا رَأَتْهُ المَرْأَةُ قَالَتْ: مَرْحَباً وَأَهْلاً. فَقَالَ لَهَا رسولُ الله ﷺ: «أَيْنَ فُلانٌ؟» قَالَت: ذَهَبَ يَسْتَعْذِبُ

497. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒకరోజు పగలో లేక రాత్రో దైవప్రవక్త ఇంటినుంచి బయలుదేరారు. దారిలో ఆయనకు అబూబక్ర్, ఉమర్ (రజి)లు కలిశారు. దైవప్రవక్త (స) వారిని చూసి, "ఈ వేళప్పుడు బయలుదేరా రేమిటి?" అని అడిగారు. "ఆకలి (భరించలేక బయటికొచ్చాం) దైవప్రవక్తా!" అని విన్నవించుకున్నారు ఆ ఇద్దరు అనుచరులు. "ఎవరి గుప్పెట్లోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మీరిద్దరు ఎందుకు బయలుదేరారో నేనూ అందుకే బయలుదేరాను. పదండి" అని అన్నారు దైవప్రవక్త (స). ఇద్దరూ ఆయన వెంట నడిచారు. దైవప్రవక్త ఓ అన్సార్ ముస్లిం ఇంటిదగ్గర ఆగారు. ఆ సమయంలో అతను ఇంట్లో లేడు. అతని ఇల్లాలు దైవప్రవక్తను చూసి

لَنَا الْمَاءَ، إِذْ جَاءَ الأَنْصَارِيُّ، فَنَظَرَ إِلَى رَسُولِ اللهِ ﷺ وَصَاحِبَيْهِ، ثُمَّ قَالَ: الْحَمْدُ لله، مَا أَحَدٌ الْيَوْمَ أَكْرَمَ أَضْيَافاً مِنِّي. فَانْطَلَقَ فَجَاءَهُمْ بِعِذْقٍ فِيهِ بُسْرٌ وَتَمْرٌ وَرُطَبٌ، فَقَالَ: كُلُوا، وَأَخَذَ الْمُدْيَةَ ، فَقَالَ لَهُ رسولُ اللهِ ﷺ: «إِيَّاكَ وَالْحَلُوبَ» فَذَبَحَ لَهُمْ، فَأَكَلُوا مِنَ الشَّاةِ وَمِنْ ذٰلِكَ الْعِذْقِ وَشَرِبُوا، فَلَمَّا أَنْ شَبِعُوا وَرَوُوا قَالَ رسولُ اللهِ ﷺ لأبي بَكْرٍ وَعُمَرَ رضيَ الله عنهما: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَتُسْأَلُنَّ عَنْ هٰذَا النَّعِيمِ يَوْمَ الْقِيَامَةِ، أُخْرِجَكُمْ مِنْ بُيُوتِكُمُ الْجُوعُ، ثُمَّ لَمْ تَرْجِعُوا حَتَّى أَصَابَكُمْ هٰذَا النَّعِيمُ» رواه مسلم. قَوْلُهَا: «يَسْتَعْذِبُ» أَيْ: يَطْلُبُ الْمَاءَ الْعَذْبَ، وَهُوَ الطَّيِّبُ. وَ «الْعِذْقُ» بكسر العين وإسكان الذال المعجمة: وَهُوَ الْكِبَاسَةُ، وَهِيَ الْغُصْنُ. وَ «الْمُدْيَةُ» بضم الميم وكسرها: هي السِّكِّينُ. وَ «الْحَلُوبُ» ذَاتُ اللَّبَنِ. وَالسؤالُ عَنْ هذا النعيمِ سُؤالُ تَعْدِيدِ النِّعَمِ

'స్వాగతం, సుస్వాగతం' అంటూ ఆయన్ని లోపలికి ఆహ్వానించింది. "మీ ఆయన ఏడి?" అని అడిగారు దైవప్రవక్త (స). "మంచినీళ్ళు తీసుకురావటానికి వెళ్ళారు" అని చెప్పిందామె. అంతలో ఆ అన్సార్ వ్యక్తి కూడా వచ్చాడు. దైవ ప్రవక్తను, ఆయన వెంట ఉన్న ఇద్దరు అనుచరుల్ని చూసి అతను "అల్‌హమ్దు లిల్లాహ్. ఈ రోజు ఆతిథ్య మిచ్చేవారిలో నాకన్నా అదృష్టవంతుడు ఉండడు" అని అన్నాడు సంతోషాన్ని వ్యక్తంచేస్తూ. ఆ తరువాత అతనెళ్ళి ఖర్జూరపు గెల ఒకటి పట్టుకొచ్చాడు. అందులో దోరమాగిన, ఎండిన, పచ్చిగా ఉన్న ఖర్జూరాలు ఉన్నాయి. అతను "మీరు ఇవి తింటూ ఉండండి" అని (గెలవారికిచ్చి) తను కత్తి చేతిలోకి తీసుకున్నాడు.

దైవప్రవక్త (అతని ఉద్దేశ్యాన్ని పసిగట్టి) "పాలిచ్చే మేకను మాత్రం కోయకు సుమా!" అని అన్నారు. అతను ఒక మేకను కోసి వారికి (వండి) పెట్టాడు. వారు ఆ మేకమాంసం, ఖర్జూర పండ్లు తిని కడుపునింపుకున్నారు. ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) అబూబక్ర్, ఉమర్ లను ఉద్దేశ్యించి "ఎవరి గుప్పెట్లో నయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. ప్రళయదినాన మిమ్మల్ని ఈ అనుగ్రహాలను గురించి తప్పకుండా ప్రశ్నించటం జరుగుతుంది. మీరు ఆకలితో (కడుపు చేతపట్టుకొని) ఇండ్లనుంచి బయలుదేరారు. కాని

ఇప్పుడు ఈ అనుగ్రహాలను అనుభవించి తిరిగివెళుతున్నారు" అని అన్నారు.
(ముస్లిం)

لا سُؤالُ تَوْبِيخٍ وَتَعْذِيبٍ. واللهُ أَعْلَمُ. وهذا الأَنصارِيُّ الَّذِي أَتَوْهُ هُوَ أَبُو الهَيْثَمِ بنُ التَّيِّهان رضي الله عنه، كَذَا جَاءَ مُبَيَّناً في روايةِ الترمذي وغيره.

"ఈ అనుగ్రహాలను గురించి మిమ్మల్ని ప్రశ్నించటం జరుగుతుందం"టే దేవుడు మీకు తన అనుగ్రహాలు గుర్తుచేస్తాడని అర్థం. అంతేగాని మిమ్మల్ని దండించటం కోసమో లేక మందలించటం కోసమో ప్రశ్నించటం జరుగు తుందని అర్థం ఎంతమాత్రం కాదు. వాస్తవం దేవునికే బాగా తెలుసు. ఇకపోతే ఈ హదీసులో దైవప్రవక్తకు ఆతిథ్యమిచ్చిన అన్సార్ వ్యక్తి అబుల్ హైసమ్ బిన్ తీహాన్ (రజి) అని తిర్మిజీ, తదితరుల ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది.

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం ఆవిర్భవించిన తొలినాళ్ళలో, మదీనాకు వలసవచ్చిన తరువాత కూడా దైవప్రవక్త, ఆయన అనుచరులు దుర్భర దారిద్ర్యాన్ని ఎదుర్కొన్నారు. వారాలు గడిచిపోయినా ఒక్కపూట కూడా కడుపునిండా భోజనం దొరికేది కాదు. నకనకలాడే కడుపులతో దైవప్రవక్త అనుచరులు ఆహారాన్వేషణలో బయలుదేరేవారు. ఎక్కడయినా తినడానికి ఏమయినా దొరికితే దాంతోనే తృప్తి చెందేవారు. ఒకవైపు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూనే మరోవైపు తాము తిన్న ఆహారానికి ప్రళయదినాన లెక్కచూపవలసి ఉంటుందని భయంతో బ్రతికేవారు.

٤٩٨ ـ وعن خالدِ بنِ عُمَيْرٍ العَدَوِيِّ قال: خَطَبَنَا عُتْبَةُ بنُ غَزْوَانَ، وكانَ أَمِيراً عَلى البَصْرَةِ، فَحَمِدَ اللهَ وَأَثْنى عَلَيْهِ، ثُمَّ قال: أَمَّا بَعْدُ؛ فَإِنَّ الدُّنْيَا قَدْ آذَنَتْ بِصُرْمٍ، وَوَلَّتْ حَذَّاءَ، وَلَمْ يَبْقَ مِنْهَا إِلَّا صُبَابَةٌ

498. హజ్రత్ ఖాలిద్ బిన్ ఉమైర్ అదవీ (రజి) కథనం : ఒకసారి ఉత్బా బిన్ గజ్‌వాన్ మాముందు ప్రసంగించారు. ఆయన బస్రా ప్రాంతానికి గవర్నర్‌గా ఉండేవారు. తన ప్రసంగానికి ముందు దేవుణ్ణి స్తుతించి ఆ తరువాత ఇలా అన్నారు :

كَصُبَابَةِ الإِنَاءِ يَتَصَابُّها صَاحِبُها، وَإِنَّكُمْ مُنْتَقِلُونَ مِنْهَا إِلى دَارٍ لا زَوَالَ لَهَا، فَانْتَقِلُوا بِخَيْرِ مَا بِحَضْرَتِكُمْ، فَإِنَّهُ قَدْ ذُكِرَ لَنَا أَنَّ الحَجَرَ يُلْقَى مِنْ شَفِيرِ جَهَنَّمَ فَيَهْوِي فِيهَا سَبْعِينَ عَاماً، لا يُدْرِكُ لَهَا قَعْراً، واللهِ لَتُمْلأَنَّ. . . أَفَعَجِبْتُمْ!؟ وَلَقَدْ ذُكِرَ لَنَا أَنَّ مَا بَيْنَ مِصْرَاعَيْنِ مِنْ مَصَارِيعِ الجَنَّةِ مَسِيرَةُ أَرْبَعِينَ عَاماً، وَلَيَأْتِيَنَّ عَلَيْهِ يَوْمٌ وَهُوَ كَظِيظٌ مِنَ الزِّحامِ، وَلَقَدْ رَأَيْتُنِي سابِعَ سَبْعَةٍ مَعَ رسولِ اللهِ ﷺ، مَا لَنَا طَعَامٌ إِلَّا وَرَقُ الشَّجَرِ، حَتَّى قَرِحَتْ أَشْدَاقُنَا، فَالْتَقَطْتُ بُرْدَةً فَشَقَقْتُهَا بَيْنِي وَبَيْنَ سَعْدِ بنِ مَالِكٍ، فَائْتَزَرْتُ بِنِصْفِهَا، وَائْتَزَرَ سَعْدٌ بِنِصْفِهَا، فَمَا أَصْبَحَ اليَوْمَ مِنَّا أَحَدٌ إِلَّا أَصْبَحَ أَمِيراً عَلى مِصْرٍ مِنَ الأَمْصَارِ. وَإِنِّي أَعُوذُ بِاللهِ أَنْ أَكُونَ فِي نَفْسِي عَظِيماً، وَعِنْدَ اللهِ صَغِيراً. رواهُ مسلم. قوله: «آذَنَتْ» هُوَ بِمَدِّ الأَلِفِ، أَيْ: أَعْلَمَتْ. وقوله: «بِصُرْمٍ» هُوَ بضم الصاد، أي: بِانْقِطَاعِهَا وَفَنَائِهَا. وقوله: «وَوَلَّتْ حَذَّاءَ» هو بحاءٍ مهملةٍ مفتوحَةٍ، ثمَّ

"నిస్సందేహంగా ప్రపంచం తన ముగింపుని ప్రకటించుకున్నది. బహువేగంతో వెనుదిరిగింది. పాత్రలో మిగిలిపోయిన పానీయంలా ఉంది ఇప్పుడు దాని పరిస్థితి. త్రాగేవాడు మిగిలిపోయింది (కూడా) తాగేస్తాడు. మీరు (ఇహలోకాన్ని వీడి) శాశ్వతమైన (పర)లోకానికి చనిపోనున్నారు. కనుక మీరక్కడికి మీ దగ్గరున్న మంచి వస్తువుల్ని వట్టుకెళ్ళండి. ఎందుకంటే నరకం అంచునుండి ఒక రాయిని అందులో పడవేస్తే డెబ్భై ఏళ్ళ దాకా అది నరకంలో పడుతూ ఉంటుందని, అప్పటికీ అడుగుభాగానికి చేరుకోలేదని మనకు తెలియజేయబడింది. దైవసాక్షి! ఆ నరకం మానవులతోనే నింపబడు తుంది. ఆశ్చర్యంగా ఉందా?! అంతేకాదు, స్వర్గద్వారం వెడల్పు ఒక తలుపు నుంచి ఇంకో తలుపుకి మధ్య నలభైయేండ్ల వ్యవధి అంత దూరం ఉంటుందని కూడా మనకు తెలియజేయబడింది. ఏదో ఒకరోజు అలాంటి స్వర్గం కూడా జనంతో కిక్కిరిసిపోతూ ఉంటుంది.

నిజం చెప్పాలంటే (ఇస్లాం ఆవిర్భవించిన తొలినాళ్ళలో) దైవప్రవక్తకు తోడయిన ఏడుగురిలో నేను ఏడో వ్యక్తిని. ఆ కాలంలో మా దగ్గర తినడానికి చెట్ల ఆకులు తప్ప మరేమీ ఉండేవికావు. అవి తినటం వల్ల మా పెదాల చివర్లు

ذال معجمة مشدَّدة، ثمَّ ألف ممدودَة، أَيْ: سَرِيعَةً وَ «الصُّبَابَةُ» بضم الصاد المهملة: وَهِيَ البَقِيَّةُ اليَسِيرَةُ. وقوله: «يَتَصَابُّها» هو بتشديد الباءِ قبل الهاءِ، أَيْ: يَجْمَعُهَا. وَ «الكَظِيظُ»: الكَثِيرُ المُمْتَلِئُ. وقوله: «فَرِحَتْ» هُوَ بفتح القاف وكسر الراءِ، أي: صارَتْ فِيهِ قُرُوحٌ.

కందిపోయేవి. ఆ రోజుల్లోనే నాకు ఓ దుప్పటి దొరికింది. నేను దాన్ని రెండు భాగాలుగా చించి ఒకటి నేనుంచుకొని రెండోది సాద్ బిన్ అబూ వఖ్ఖాస్‌కు ఇచ్చాను. మేమిద్దరం వాటిని లుంగీలుగా కట్టుకునేవాళ్ళం. కాని ఈ రోజు మనలోని ప్రతి ఒక్కరూ ఏదో ఒక నగరానికి అధికారులుగా ఉన్నారు. కనుక ఇప్పుడు నేను దేవుని దృష్టిలో చిన్నవాణ్ణయినప్పటికీ మనసులో మాత్రం గొప్పవాడిగా ఊహించుకోవటం నుంచి కాపాడమని దైవాన్ని వేడుకుంటున్నాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త సహచరుల నిరుపేద జీవనంతో పాటు ఈ క్రింది ముఖ్య విషయాలు వివరించబడ్డాయి.

1. ఈ హదీసులో పరలోకాన్ని గుర్తుచేసి నరకశిక్ష గురించి హెచ్చరించటం జరిగింది.
2. ప్రపంచం క్షీణత, వినాశం వైపు అత్యంత వేగంగా పరుగిడుతోందని చెప్పబడింది.
3. స్వర్గనరకాల వైశాల్యం, వాటి ఔన్నత్యాలు వివరించబడ్డాయి.
4. తర్వాతి కాలంలో దైవప్రవక్త సహచరులకు కలిగిన సిరిసంపదల విస్తృతి గురించి ప్రస్తావించబడింది. దీనిద్వారా దేవుడు వారికి ప్రపంచంలో అధికారాన్ని, ఆధిక్యతను ప్రసాదిస్తాడన్న వాగ్దానం నెరవేరిందని చెప్పబడింది.
5. తర్వాత దైవప్రవక్త సహచరుల గుణవిశేషాలు ఈ హదీసులో పొందుపరచబడ్డాయి. ప్రపంచంలో అధికారం లభించిన తర్వాత కూడా వారిలో ఎలాంటి గర్వం పొడసూపలేదు. ఎప్పటిలాగే వారిలో వినమ్రత, అణకువ భావాలే కనిపించాయి. తమల్ని తాము గర్వం నుంచి కాపాడుకోవటానికి వారు ఎల్లప్పుడూ దైవసహాయం కోరుతూ ఉండేవారు.
6. ప్రజల దృష్టిలో గొప్పవాడు కావాలని కోరుకోరాదు. అల్లాహ్ సన్నిధిలో గొప్పవాడుగా అవ్వాలని కోరుకోవాలి.

٤٩٩ ـ وعن أبي موسى الأشعَرِيِّ رضي اللهُ عنه قال: أَخْرَجَتْ لَنَا عَائِشَةُ رضي اللهُ عنها كِسَاءً وَإِزَاراً غَلِيظاً قَالَتْ: قُبِضَ رسولُ اللهِ ﷺ فِي هٰذَيْنِ. متفقٌ عليه.

499. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం : ఒకసారి ఆయిషా (రజి. అన్హా) పైన వేసుకునే దుప్పటిని, క్రింద (లుంగీలాగా) కట్టుకునే మందంగా ఉన్న ఇంకో దుప్పటిని తీసి చూపిస్తూ, "దైవప్రవక్త (సల్లం) ఈ రెండు దుప్పట్ల లోనే తనువు చాలించార"ని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

٥٠٠ ـ وعنْ سَعد بنِ أبي وَقَّاصٍ رضي اللهُ عنه، قال: إِنِّي لأَوَّلُ العَرَبِ رَمَى بِسَهْمٍ فِي سَبِيلِ اللهِ، وَلَقَدْ كُنَّا نَغْزُو مَعَ رَسُولِ اللهِ ﷺ مَا لَنَا طَعَامٌ إِلَّا وَرَقُ الحُبْلَةِ، وَهذا السَّمُرُ، حَتَّى إِنْ كَانَ أَحَدُنَا لَيَضَعُ كَمَا تَضَعُ الشَّاةُ مَا لَهُ خَلْطٌ. متفقٌ عليه. «الحُبْلَةُ» بضم الحاء المهملة وإسكانِ الباءِ الموحدةِ: وهيَ والسَّمُرُ نَوْعانِ مَعْرُوفانِ مِنْ شَجَرِ البَادِيَة.

500. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం : మొట్టమొదటిసారిగా దైవమార్గంలో (శత్రువులపై) బాణాలు విసిరిన అరబ్బు వ్యక్తిని నేను. మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు యుద్ధాలు చేసినప్పుడు మా దగ్గర తినడానికి హుబ్లా, తుమ్మ చెట్ల ఆకులు తప్ప మరేమీ ఉండేవి కావు. అవి తినటం వల్ల మాలో కొందరికి మేకపెంటికల్లాంటి మల విసర్జన జరిగేది. (పొడిగా ఉండటం చేత) మలం విడివిడిగా ఉండేది.

(బుఖారీ - ముస్లిం)

హుబ్లా, సమర్ అనేవి పేరుగాంచిన అడవివృక్షాలు.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٥٠١ ـ وعن أبي هُرَيْرَةَ رضي الله عنه، قال: قال رسولُ اللهِ ﷺ: «اللَّهُمَّ اجْعَلْ رِزْقَ آلِ مُحَمَّدٍ قُوتاً» متفقٌ عليه.

501. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రార్థించారు : "దేవా! ముహమ్మద్ కుటుంబానికి పూటకు

قال أهْلُ اللُّغَةِ وَالْغَرِيبِ: مَعْنَى «قُوتاً» أَيْ: مَا يَسُدُّ الرَّمَقَ.

సరిపోయేటంత ఉపాధిని ప్రసాదించు చాలు." *(బుఖారీ - ముస్లిం)*

భాషావేత్తలు, పదకోవిదులు 'ఖూత్' అనే పదానికి అర్థం ప్రాణాన్ని నిలిపి ఉంచే టంత ఆహారమని చెప్పారు.

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్తలు ఎందుకు పుడతారు? ఆర్భాటం, యాంత్రిక జీవనం నుంచి సుఖమయమైన జీవితం వైపు, ప్రాపంచిక పటాటోపాల నుంచి పరలోక జీవిత వాస్తవాల వైపు ప్రజల దృష్టిని మళ్ళించటానికే కదా! అందుకని దైవప్రవక్తలు ముందు తాము స్వయంగా విలాసాలకు, భోగభాగ్యాలకు దూరంగా ఉండటానికి ఇష్టపడతారు. తమ జీవితం మీద మచ్చరాకుండా, తద్వారా తమ లక్ష్యం ప్రభావితం కాకుండా జాగ్రత్తపడతారు. ఆ కారణంగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పై విధంగా దుఆ చేశారు. ఇందులో పండితులకు, ధర్మసందేశ ప్రదాతలకూ హితబోధ ఉంది. వారి జీవితాలు కూడా నిరాడంబరంగా, ప్రాపంచిక పటాటోపాల నుంచి స్వచ్ఛంగా ఉండాలి లేదా 'బుద్ధిచెప్పి గడ్డి తినేవార'ని ప్రజలు వారిని నిందిస్తారు. ఒకవేళ దేవుడు వారికి సిరిసంపదలు ప్రసాదించి ఉంటే వారు దైవప్రవక్తగారి ధనిక సహచరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి. ధనరాశులను కూడబెట్టుకోవటం, వాటికోసం శక్తియుక్తు లన్నింటిని ధారపోయటం వారి జీవిత లక్ష్యం కాకూడదు.

٥٠٢ ـ وعن أبي هُرَيْرَةَ رضي الله عنه قال: وَاللهِ الذي لا إلَهَ إلَّا هُوَ، إنْ كُنْتُ لأَعْتَمِدُ بِكَبِدِي عَلى الأَرْضِ مِنَ الجُوعِ، وَإنْ كُنْتُ لأَشُدُّ الحَجَرَ عَلى بَطْنِي مِنَ الجُوعِ. وَلَقَدْ قَعَدْتُ يَوْماً عَلى طَرِيقِهِمُ الَّذِي يَخْرُجُونَ مِنْهُ، فَمَرَّ بِيَ النَّبِيُّ ﷺ، فَتَبَسَّمَ حِينَ رَآنِي، وَعَرَفَ مَا فِي وَجْهِي وَمَا فِي نَفْسِي، ثُمَّ قَالَ: «أَبَا هِرٍّ» قُلْتُ: لَبَّيْكَ

502. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : తాను తప్ప వేరొక ఆరాధ్యుడు లేని దేవుని సాక్షిగా చెబుతున్నాను. ఒకప్పుడు నేను ఆకలి బాధకు (తట్టుకోలేక) నేలమీద బోర్లా పడుకునేవాణ్ణి. (అలాగే కొన్నిసార్లు) తీవ్రమైన ఆకలితో కడుపుకి రాళ్ళు కట్టుకునేవాణ్ణి. ఒకరోజు నేను జనం నడిచేదారిలో కూర్చొని ఉండగా దైవప్రవక్త (స) నా సమీపం నుంచి వెళ్తున్నారు. నన్ను చూసి ఆయన చిరునవ్వు నవ్వారు. నా ముఖ కవళికల్ని,

يَا رَسُولَ اللهِ! قَالَ: «الْحَقْ» وَمَضَى فَاتَّبَعْتُهُ، فَدَخَلَ فَاسْتَأْذَنَ، فَأَذِنَ لِي فَدَخَلْتُ، فَوَجَدَ لَبَناً فِي قَدَحٍ فَقَالَ: «مِنْ أَيْنَ هٰذَا اللَّبَنُ؟» قَالُوا: أَهْدَاهُ لَكَ فُلانٌ ـ أَوْ فُلانَةٌ ـ قَالَ: «أَبَا هِرٍّ» قُلْتُ: لَبَّيْكَ يَا رسولَ اللهِ! قَالَ: «الْحَقْ إِلَى أَهْلِ الصُّفَّةِ فَادْعُهُمْ لِي» قال: وَأَهْلُ الصُّفَّةِ أَضْيَافُ الإِسْلامِ، لا يَأْوُونَ عَلَى أَهْلٍ، وَلا مَالٍ، وَلا عَلَى أَحَدٍ، وَكَانَ إِذَا أَتَتْهُ صَدَقَةٌ بَعَثَ بِهَا إِلَيْهِمْ، وَلَمْ يَتَنَاوَلْ مِنْهَا شَيئاً، وَإِذَا أَتَتْهُ هَدِيَّةٌ أَرْسَلَ إِلَيْهِمْ، وَأَصَابَ مِنهَا وَأَشْرَكَهُمْ فِيهَا، فَسَاءَنِي ذٰلِكَ فَقُلْتُ: وَمَا هٰذَا اللَّبَنُ فِي أَهْلِ الصُّفَّةِ! كُنْتُ أَحَقَّ أَنْ أُصِيبَ مِنْ هٰذَا اللَّبَنِ شَرْبَةً أَتَقَوَّى بِهَا، فَإِذَا جَاؤُوا وَأَمَرَنِي فَكُنْتُ أَنَا أُعْطِيهِمْ، وَمَا عَسَى أَنْ يَبْلُغَنِي مِنْ هٰذَا اللَّبَنِ، وَلَمْ يَكُنْ مِنْ طَاعَةِ اللهِ وَطَاعَةِ رَسُولِهِ ﷺ بُدٌّ، فَأَتَيْتُهُمْ فَدَعَوْتُهُمْ، فَأَقْبَلُوا

మనసులో ఉన్న బాధను అర్థం చేసుకొని 'అబూ హుర్రైరా!' అని పిలిచారు. నేను 'సెలవియ్యండి దైవప్రవక్తా!' అన్నాను. 'నాతోరా' అని చెప్పి ఆయన బయలు దేరారు. నేను కూడా ఆయన వెంట నడిచాను. (అలా నడుస్తూ ఉండగా ఆయన ఇల్లు వచ్చింది.)

ఆయన ఇంట్లోకి ప్రవేశించారు. ఆయన అనుమతితో నేను కూడా లోపలికి వెళ్ళాను. ఇంట్లో ఆయనకు పాలతో నిండివున్న గిన్నె కనిపించింది. "ఈ పాలెక్కడివి?" అని ఇంట్లోవాళ్ళని అడిగారు. ఫలానా అతను లేదా ఫలానా ఆమె మీకు కానుకగా పంపించారని ఇంట్లో వాళ్ళు చెప్పారు. అప్పుడు ఆయన 'అబూహుర్రైరా!' అని పిలిచారు. 'సెలవియ్యండి దైవప్రవక్తా!' అన్నాను నేను. "నువ్వెళ్ళి అరుగు దగ్గర ఉన్న వాళ్ళందరినీ నా దగ్గరికి తీసుకురా" అని ఆదేశించారాయన.

(దైవప్రవక్త (స) దగ్గర ధార్మిక జ్ఞానం నేర్చుకుంటూ మస్జిదె నబవీ) అరుగు దగ్గర ఉండేవాళ్ళు ఇస్లాం ధర్మ అతిథులుగా భావించబడేవాళ్ళు. వారు నిరాశ్రయులు. 'నా' అన్నవారెవరూ లేకుండా, సిరిసంపదలతో నిమిత్తం లేకుండా నిరాధారులుగా బ్రతికేవారు. దైవప్రవక్త (స) తన దగ్గరికి దానం చేయబడిన వస్తు వేదయినా వస్తే ఆయన దాన్ని సుఫ్ఫా వాళ్ళకే పంపించేవారు. తాను మాత్రం

وَاسْتَأْذَنُوا، فَأَذِنَ لَهُمْ وَأَخَذُوا مَجَالِسَهُمْ مِنَ الْبَيْتِ قال: «يَا أَبَا هِرٍّ» قُلْتُ: لَبَّيْكَ يَا رسولَ اللهِ! قال: «خُذْ فَأَعْطِهِمْ» قال: فَأَخَذْتُ الْقَدَحَ، فَجَعَلْتُ أُعْطِيهِ الرَّجُلَ فَيَشْرَبُ حَتَّى يَرْوَى، ثُمَّ يَرُدُّ عَلَيَّ الْقَدَحَ، فَأُعْطِيهِ الرَّجُلَ فَيَشْرَبُ حَتَّى يَرْوَى، ثُمَّ يَرُدُّ

దానిని అనుభవించేవారు కారు. కాని కానుకలు వచ్చినప్పుడు మాత్రం ఆయన సుఫ్ఫా(అరుగు)వాళ్ళను పిలిపించి ఆ కానుకను తానూ అనుభవించేవారు, వారికి కూడా పంచి ఇచ్చేవారు.

కాని ఇప్పుడు నేనున్న పరిస్థితిలో ఆయన అరుగు దగ్గరున్న వారిని కూడా పిలవ మన్నమాట నేను సహించలేకపోయాను. ఆ తర్వాత మనసులోనే ఇలా అనుకున్నాను: "అరుగు దగ్గరవున్న వాళ్ళం దరికీ ఈ కాసిన్నిపాలు ఏం సరి పోతాయి? నేనొక్కణ్ణి తాగేసినా నాక్కాస్త బలం వచ్చినట్లుంటుంది. వాళ్ళందరూ వచ్చిన తరువాత దైవప్రవక్త (స) వాళ్ళకు పాలు త్రాపించమని నన్నే ఆదేశిస్తారు. నా వంతు వచ్చేటప్పటికి పాలు మిగిలుంటాయన్న నమ్మకం లేదు. కాని దేవునికి దైవప్రవక్తకు విధేయత చూపక తప్పదు కదా!"

నేను అరుగువాళ్ళ దగ్గరికి వెళ్ళి వాళ్ళని, పిలుచుకొని వచ్చాను. వాళ్ళు దైవప్రవక్త (సల్లం) అనుమతితో ఇంట్లోకి వచ్చి కూర్చున్నారు. ఆయన 'అబూహుర్రైరా!' అని పిలిచారు. నేను 'సెలవియ్యండి దైవప్రవక్తా!' అన్నాను. 'ఈ పాల గిన్నె పట్టుకొని వీళ్ళందరికి పాలు త్రాపించు' అని ఆదేశించారాయన. నేనా గిన్నెను చేత్తో పట్టుకొని ఒక్కొక్కరికి ఇస్తూ పోయాను. ఒకతనికిస్తే అతను కడుపు నిండా త్రాగి ఇచ్చేవాడు. నేనా గిన్నెను

عَلَيَّ القَدَحَ، فَيَشْرَبُ حَتَّى يَرْوَى ثُمَّ يَرُدُّ عَلَيَّ القَدَحَ حَتَّى انْتَهَيْتُ إلى النَّبيِّ ﷺ، وَقَدْ رَوِيَ القَوْمُ كُلُّهُمْ، فَأَخَذَ القَدَحَ فَوَضَعَهُ عَلى يَدِهِ، فَنَظَرَ إِلَيَّ فَتَبَسَّمَ، فَقَالَ: «أَبَا هِرٍّ» قُلْتُ: لَبَّيْكَ يَا رسولَ اللهِ! قالَ: «بَقِيتُ أَنَا وَأَنْتَ» قُلْتُ: صَدَقْتَ يَا رسولَ اللهِ! قالَ: «اقْعُدْ فَاشْرَبْ» فَقَعَدْتُ فَشَرِبْتُ، فَقَالَ: «اشْرَبْ» فَشَرِبْتُ، فَمَا زَالَ يَقُولُ: «اشْرَبْ» حَتَّى قُلْتُ: لا وَالَّذِي بَعَثَكَ بالحَقِّ مَا أَجِدُ لَهُ مَسْلَكاً! قال: «فَأَرِنِي» فَأَعْطَيْتُهُ القَدَحَ، فَحَمِدَ اللهَ تعالى، وَسَمَّى وَشَرِبَ الْفَضْلَةَ. رواه البخاري.

ఇంకొకడి చేతికిచ్చేవాణ్ణి. ఆ విధంగా అందరూ కడుపునిండా త్రాగిన తరువాత దైవప్రవక్త వంతు వచ్చింది. ఆయన గిన్నె చేతిలోకి తీసుకొని నా వైపు చూసి చిరునవ్వు నవ్వుతూ "అబూహుర్రైరా!" అన్నారు. నేను "సెలవియ్యండి దైవ ప్రవక్తా!" అన్నాను. "ఇక నువ్వూ, నేనూ మాత్రమే మిగిలిపోయాం" అన్నా రాయన. "ఔను దైవప్రవక్తా!" అన్నాను నేను. "కూర్చో, కూర్చొని పాలు త్రాగు" అంటూ (గిన్నె నా చేతికిచ్చారు). నేను కూర్చొని త్రాగాను. ఆయన ఇంకా త్రాగమన్నారు. నేను మళ్ళీ త్రాగటం మొదలుపెట్టాను. ఆయన (సల్లం) ఇంకా త్రాగు; ఇంకా త్రాగు; అని అంటు న్నారు. (నేను త్రాగుతూ పోయాను) ఆఖరికి ఇక త్రాగలేక, "మీకు సత్య ధర్మం ఇచ్చిపంపిన దేవుని సాక్షిగా చెబుతున్నాను. నా కడుపులో ఇక దీనికి ఏమాత్రం చోటు లేదు" అని అన్నాను. అప్పుడు ఆయన "ఏది, ఆ గిన్నె ఇటివ్వు" అన్నారు. నేను పాలగిన్నె ఆయన చేతికందించాను. ఆయన దేవుణ్ణి స్తుతించి, ఆయన పేరుతో మిగిలివున్న పాలు త్రాగారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో దైవప్రవక్త మహిమతోపాటు అరుగువాసుల పట్ల ఆయనకు గల ప్రేమావాత్సల్యాలు కూడా వివరించబడ్డాయి.
2. దైవప్రవక్త (సల్లం) సదఖా సొమ్ము తినేవారు కాదు. కానుకలు మాత్రం స్వీకరించేవారు.

3. కానుకగా లభించిన తినుబండారాలను కూడా ఆయన ఇతరులతో కలిసి భుజించేవారు.

4. ఒక ముస్లిం వదలిపెట్టిన ఎంగిలి ఆహారపదార్థాలు తినవచ్చు, త్రాగవచ్చు.

5. అతిథికి మరింత తినమని, త్రాగమని చెప్పటం అభిలషణీయం.

6. దేవుడు పుష్కలంగా ప్రసాదించినప్పుడు కడుపునిండా తినేయటంలో తప్పలేదు. ముఖ్యంగా పేదవాడికి, ఆకలిగొన్నవాడికి కడుపునిండా అన్నం పెట్టడం అభిలషణీయం.

٥٠٣ ـ وعن مُحَمَّدِ بن سِيرينَ عن أبي هريرة رضي الله عنه، قال: لَقَدْ رَأَيْتُني وَإِنِّي لأَخِرُّ فِيمَا بَيْنَ مِنْبَرِ رسولِ اللهِ ﷺ، إلى حُجْرَةِ عَائِشَةَ رضي الله عنها مَغْشِيّاً عَلَيَّ، فَيَجِيءُ الجَائي، فَيَضَعُ رِجْلَهُ عَلَى عُنُقي، وَيَرى أَنِّي مَجْنُونٌ وَمَا بِي مِنْ جُنُونٍ، مَا بي إلَّا الجُوعُ. رواه البخاري.

503. హజ్రత్ అబూ హురైరా (రజి) తనతో ఇలా చెప్పారని ముహమ్మద్ బిన్ సీరీన్ తెలియజేశారు: ఒకప్పుడు నేను ప్రవక్త (స) వేదికకు - ఆయిషా (రజి. అన్హా) కుటీరానికి మధ్య స్పృహ తప్పి పడివుండేవాణ్ణి. వచ్చేపోయేవాళ్లు నాకు పిచ్చి పట్టిందేమోననుకొని నా మెడ మీద కాలుపెట్టి చూసేవారు. నిజానికి నాకెలాంటి పిచ్చితనం ఉండేది కాదు. ఆకలికి తట్టుకోలేక నేను అలా పడి పోయేవాణ్ణి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఏతెసామ్ ప్రకరణం)

٥٠٤ ـ وعن عائشةَ رضي الله عنها، قَالَتْ: تُوُفِّيَ رسولُ اللهِ ﷺ، وَدِرْعُهُ مَرْهُونَةٌ عِنْدَ يَهُودِيٍّ في ثَلاثِينَ صَاعاً مِنْ شَعِيرٍ. متفقٌ عليه.

504. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) మరణించిన కాలం నాటికి ఆయన కవచం ముప్పై 'సా'ల బార్లీ ధాన్యానికి బదులుగా ఓ యూదుడి దగ్గర తాకట్టుపెట్టబడి ఉంది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వాణిజ్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త గారి నిరాడంబర జీవితానికి, ఐహిక నిరపేక్షా భావానికి ఈ హదీసు ఓ మచ్చుతునక మాత్రమే. ఆయన త్యాగమయ జీవితంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఆయన అనుంగు అనుచరుల్లో అనేకమంది ధనవంతులున్నప్పటికీ ఆయన

వారినుండి ధనం అప్పు తీసుకోవటానికి కూడా మనస్కరించేవారు కారు. అనుచరులు తనకు ఇచ్చిన అప్పుని తిరిగి వాపసుతీసుకోరని ఆయనకు తెలుసు. ఇది ఆయనకు నచ్చేదికాదు. అందుకే ఆయన ముస్లిమేతరుల నుండి అప్పు తీసుకునేవారు.

٥٠٥ ـ وعن أنَسٍ رضي الله عنه قال: رَهَنَ النَّبيُّ ﷺ دِرْعَهُ بِشَعِيرٍ، وَمَشَيْتُ إلى النَّبيِّ ﷺ بِخُبْزِ شَعِيرٍ، وَإِهَالَةٍ سَنِخَةٍ، وَلَقَدْ سَمِعْتُهُ يَقُولُ: «مَا أَصْبَحَ لآلِ مُحَمَّدٍ صَاعٌ وَلا أَمْسَى» وَإِنَّهُمْ لَتِسْعَةُ أَبْيَاتٍ. رواه البخاري. «الإِهَالَةُ» بكسر الهمزة: الشَّحْمُ الذَّائِبُ. وَ «السَّنِخَةُ» بالنون والخاءِ المعجمة؛ وَهِيَ: المُتَغَيِّرَةُ.

505. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవ ప్రవక్త (స) బార్లీ ధాన్యానికి బదులుగా తన కవచాన్ని తాకట్టుపెట్టారు. నేనాయన దగ్గరికి బార్లీ రొట్టె, కరగబెట్టిన కొవ్వు తీసుకొని వెళ్ళాను. ఆ కొవ్వు కూడా కాస్తంత పాడయిపోయినట్లే ఉంది. ఆయన తరచూ ఇలా అంటుండేవారు, "ముహమ్మద్ కుటుంబంలో ఉదయం, సాయంత్రం కలిపి మొత్తం ఒక 'సా' ధాన్యమైనా ఉడకవు." మరి చూడబోతే ఆయన కుటుంబంలో మొత్తం తొమ్మిది ఇళ్ళు ఉండేవి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వాణిజ్య ప్రకరణం)

٥٠٦ ـ وعن أبي هُرَيْرَةَ رضي الله عنه، قال: لَقَدْ رَأَيْتُ سَبْعِينَ مِنْ أَهْلِ الصُّفَّةِ، مَا مِنْهُمْ رَجُلٌ عَلَيْهِ رِدَاءٌ، إِمَّا إِزَارٌ وَإِمَّا كِسَاءٌ، قَدْ رَبَطُوا فِي أَعْنَاقِهِمْ مِنْهَا مَا يَبْلُغُ نِصْفَ السَّاقَيْنِ، وَمِنْهَا مَا يَبْلُغُ الكَعْبَيْنِ، فَيَجْمَعُهُ بِيَدِهِ كَرَاهِيَةَ أَنْ تُرَى عَوْرَتُهُ. رواه البخاري.

506. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : నేను డెబ్భై మంది సుప్సా విద్యార్థుల్ని చూశాను. వారిలో ఎవరి దగ్గరా ఒంటికి చాలినంత బట్టకూడా ఉండేది కాదు. కొందరి దగ్గర ఒక లుంగీ మాత్రమే ఉండేది. మరికొందరి దగ్గర ఒక దుప్పటి ఉండేది. దాన్ని వాళ్ళు భుజాల మీద కట్టుకునేవారు. అది కూడా పిక్కల దాకా లేదా గిలకల దాకా వచ్చేది. ఆచ్ఛాదనం తొలగిపోతుందే మోనన్న భయంతో వాళ్ళు ఆ దుప్పటిని చేత్తో ముడుచుకొని పట్టుకునేవారు.

(బుఖారీ)

٥٠٧ ـ وعن عائشةَ رضي الله عنها قالت: كَانَ فِرَاشُ رسولِ اللهِ ﷺ مِنْ أُدمٍ حَشْوُهُ لِيفٌ. رواه البخاري.

507. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (స) పరుపు తోలుతో తయారుచేయబడింది. అందులో పలుచటి ఖర్జూర చెట్ల బెరడు నింపబడి ఉండేది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

٥٠٨ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما قال: كُنَّا جُلُوساً مَعَ رسولِ اللهِ ﷺ، إذْ جَاءَ رَجُلٌ مِنَ الأنصَارِ، فَسَلَّمَ عَلَيْهِ، ثُمَّ أَدْبَرَ الأنصَارِيُّ، فقال رسولُ اللهِ ﷺ: «يَا أَخَا الأنصَارِ؛ كَيْفَ أَخِي سَعْدُ بنُ عُبَادَةَ؟» فقال: صَالِحٌ، فقال رسولُ اللهِ ﷺ: «مَنْ يَعُودُهُ مِنكُمْ؟» فَقَامَ وَقُمْنَا مَعَهُ، وَنَحْنُ بِضْعَةَ عَشَرَ مَا عَلَيْنَا نِعَالٌ، وَلا خِفَافٌ، وَلا قَلانِسُ، وَلا قُمُصٌ، نَمْشِي فِي تِلْكَ السِّبَاخِ، حَتَّى جِئْنَاهُ، فَاسْتَأْخَرَ قَوْمُهُ مِنْ حَوْلِهِ حَتَّى دَنَا رسولُ اللهِ ﷺ وَأَصْحَابُهُ الَّذِينَ مَعَهُ. رواه مسلم.

508. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) తోపాటు కూర్చొని ఉండగా ఒక అన్సార్ వ్యక్తి వచ్చాడు. అతను దైవప్రవక్త (స)కు సలాంచేసి తిరిగి వెళుతుండగా ఆయన అతన్నుద్దేశించి, "ఓ అన్సారీ సోదరా! నా సోదరుడు సాద్ బిన్ ఉబాదా ఎలా ఉన్నాడ"ని అడిగారు. క్షేమంగానే ఉన్నారని చెప్పాడా వ్యక్తి. అప్పుడు దైవప్రవక్త (స) "ఆయన్ని పరామర్శించటానికి (నాతోపాటు) ఎవరొస్తారు?" అంటూ లేచి నించున్నారు. మేము కూడా ఆయనతోపాటు లేచి నించున్నాం. అప్పుడు మేము పదిమందికి పైనే ఉన్నాం. మా దగ్గర చెప్పులుగాని, మేజోళ్లుగాని, టోపీలుగాని ఏమీ లేవు. (ఆఖరికి ఒంటిమీద) చొక్కాలు కూడా లేవు. ఆ కంకర నేలమీద అలాగే నడుస్తూ ఆయన దగ్గరికి చేరుకున్నాం. (మమ్మల్ని చూసి) ఆయన ఇంటివాళ్ళు ప్రక్కకు తప్పుకున్నారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం), ఆయన వెంట వెళ్ళిన సహచరులు సాద్ బిన్ ఉబాదాను దగ్గరికెళ్ళి పరామర్శించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

٥٠٩ - وعن عِمْرَانَ بنِ الحُصَيْنِ رضي الله عنهما عن النَّبِيِّ ﷺ أنه قال: «خَيْرُكُمْ قَرني، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ» قال عِمْرَانُ: فَمَا أَدري قال النَّبِيُّ ﷺ مَرَّتَيْنِ أَوْ ثَلاثاً «ثُمَّ يَكُونُ بَعْدَهُمْ قَوْمٌ يَشْهَدُونَ وَلا يُسْتَشْهَدُونَ، وَيَخُونُونَ وَلا يُؤْتَمَنُونَ، وَيَنْذِرُونَ وَلا يُوفُونَ، وَيَظْهَرُ فِيهِمُ السِّمَنُ» متفقٌ عليه.

509. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : మీలో నా జీవిత కాలంలో ఉన్నవారే అందరికన్నా శ్రేష్ఠులు. ఆ తరువాత మీ కాలానికి సమీపంలో ఉండేవారు శ్రేష్ఠులు. ఆ తరువాత వారికి సమీపంలో ఉండేవారు (తరువాతి తరాల వారందరికన్నా) శ్రేష్ఠులు - దైవప్రవక్త (సల్లం) తన జీవిత కాలం తరువాత రెండు కాలాలను ప్రస్తావించారా లేక మూడు కాలాలను ప్రస్తావించారా అన్న విషయం నాకు గుర్తులేదు - ఆ తరువాతి కాలంలో ఇతరులు అడగకముందే తమంతట తాము సాక్ష్యాలు చెప్పేవారు పుడతారు. వారు నమ్మకద్రోహులై ఉంటారు. వారిలో నిజాయితి అన్న మాటే ఉండదు. వారు మొక్కుబడులు చేసుకుంటారు కాని వాటిని నెరవేర్చరు. (ప్రాపంచిక భోగలాలసకు అలవాటు పడి) బాగా బలిసి లావుగా కనిపిస్తారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సాక్ష్యాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మూడు కాలాలను అత్యంత శ్రేష్ఠమైన కాలాలుగా అభివర్ణించటం జరిగింది. మొదటిది : దైవప్రవక్త (స) జీవిత కాలం. రెండోది : ప్రవక్త సహచరుల అనుయాయుల (తాబయీన్ల) కాలం. మూడోది : తాబయీన్ల అనుయాయుల కాలం. మొత్తానికి ఈ మూడు

కాలాల్లోనూ ఇస్లాం ధర్మం మూడుపువ్వులు, ఆరుకాయలుగా విరాజిల్లింది. ప్రజల్లో దైవభీతి, ధర్మపరాయణతా భావాలు మెండుగా ఉండేవి. ధర్మవిరోధులు వ్యాపింపజేసే దురాచారాల (బిద్‌అత్‌ల)కు నిలువ నీడ లేకుండేది. కాని దైవప్రవక్త (సఅసం) చెప్పినట్లుగానే ఆ తరువాతి కాలాల్లో క్రమంగా ప్రజల భక్తీవిశ్వాసాలు క్షీణిస్తూపోయాయి. వారిలో ఆచరణా భావం సన్నగిల్లింది.

٥١٠ ـ وعن أبي أُمامة رضي الله عنه قالَ: قالَ رسولُ الله ﷺ: «يَا ابْنَ آدَمَ! إِنَّكَ أَنْ تَبْذُلَ الفَضْلَ خَيْرٌ لَكَ، وَأَنْ تُمْسِكَهُ شَرٌّ لَكَ، وَلا تُلامُ عَلَى كَفَافٍ، وَابْدَأْ بِمَنْ تَعُولُ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

510. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "ఓ మనిషీ! మిగిలిపోయిన ధనాన్ని దైవమార్గంలో ఖర్చు పెడితే దానివల్ల నీకు ప్రయోజనం కలుగుతుంది. ఒకవేళ నువ్వు దాన్ని నిల్వచేసి ఉంచుకుంటే దానివల్ల నీకే నష్టం. నీకు చాలినంత ధనాన్ని ఉంచుకుంటే మాత్రం నువ్వు నిందార్హుడివి కావు. (అయితే) ఖర్చుపెట్టేటప్పుడు నీపై ఆధారపడివున్న వారితోనే మొదలు పెట్టాలిసుమా!

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు.)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు).

ముఖ్యాంశాలు

మనిషి తన దగ్గర తన ఆలుబిడ్డల ఖర్చులకు సరిపోయేటంతటి ధనాన్ని నిల్వ ఉంచుకోవటంలో తప్పలేదు. పైగా ఇది చాలా అవసరం కూడా. అయితే అవసరానికి మించి ధనం కూడబెట్టటం మాత్రం ఖండించదగిన విషయం. ఎందుకంటే ఇది ప్రాపంచికంగా, పారలౌకికంగా రెండు విధాలుగానూ మానవులకు నష్టకరమే. ప్రపంచంలో ధనం కూడబెట్టటం వల్ల సంపద ప్రవాహం నిలిచిపోయి ఆర్థిక వ్యవస్థలో అనేక వైపరీత్యాలు చోటుచేసుకుంటాయి. ఇది ఎన్నో సామాజిక దుష్పరిణామాలకు దారితీయవచ్చు. ఇకపోతే ప్రపంచంలో జకాత్ చెల్లించకుండా ధనం కూడబెట్టే పిసినారి పుంగవులకు పరలోకంలో బాధాకరమైన శిక్షల రుచిచూడక తప్పదు.

٥١١ ـ وعن عُبَيْدِ الله بنِ مِحْصَنٍ الأَنْصَارِيِّ الخُطميِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَنْ أَصْبَحَ مِنْكُمْ آمِناً في سِرْبِهِ، مُعَافًى فِي جَسَدِهِ، عِنْدَهُ قُوتُ يَوْمِهِ، فَكَأَنَّمَا حِيزَتْ لَهُ الدُّنْيَا بِحَذَافِيرِها» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

511. హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ మిహ్‌సన్ అన్సారీ ఖుతమీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు మీ ఇంట్లో (మానసిక) ప్రశాంతతతో, శారీరకమైన ఆరోగ్యంతో ఉండి, మీ దగ్గర ఆ రోజుకి సరిపోయే ఆహారం ఉంటే చాలు మీకు ప్రాపంచిక వస్తు సరంజామా అంతా దొరికి పోయినట్లే."

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు.)

(సుననె తిర్మిజీలోని ఎహిక అనాసక్తత అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

శరీరారోగ్యం, మానసిక ప్రశాంతతలతోపాటు ఓ పూట కడుపునిండా అన్నం దొరకటం నిజంగా మహా అదృష్టం. ఆరోగ్యం, మనశ్శాంతే కరువయిపోయినప్పుడు మనిషి దగ్గర ఎనలేని సంపదలున్నా ఏం ప్రయోజనం? ధనం మానసిక అశాంతిని దూరం చేయలేదు. మనిషి ఆయుష్షునూ పెంచలేదు. కనుక మనిషి ప్రాపంచిక సిరిసంపదల కోసం అర్రులు చాచేబదులు సహనాన్నీ, తృప్తినీ అలవరచుకోవాలి. అందులోనే అతనికి సుఖశాంతులు లభిస్తాయి.

٥١٢ ـ وعن عبدِ الله بن عمرو بن العاص رضي الله عنهما، أَنَّ رسولَ اللهِ ﷺ قال: «قَدْ أَفْلَحَ مَنْ أَسْلَمَ، وَكَانَ رِزْقُهُ كَفَافاً، وَقَنَّعَهُ اللهُ بِمَا آتَاهُ» رواه مسلم.

512. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఇస్లాం స్వీకరించి, తగినంత ఉపాధిని పొంది, దేవుడు ప్రసాదించిన దానితోనే తృప్తి చెందినవాడు ముక్తి పొందాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

విజయమంటే పరలోకంలో దేవుని కరుణాకటాక్షాలు పొందటం. దేవుని కారుణ్యం పొందటానికి ఇస్లాం మాత్రమే ఏకైక మార్గం. దురదృష్టవశాత్తు మనిషికి గనక ఇస్లాం భాగ్యం లభించకపోతే ఇక భూమండలం నిండా సిరిసంపదలు కూడా పరలోకంలో మనిషికి విజయాన్ని సాధించి పెట్టలేవు. పైగా ప్రపంచంలో కళ్లు మూయటంతోనే దైవశిక్ష అతన్ని తన అదుపులోకి

తీసుకుంటుంది. అతన్ని నరక సంకెళ్ళతో బంధించటం జరుగుతుంది. ఆ విధంగా అతను ఘోర పరాజయం పాలౌతాడు.

మరొక విషయం, దైనందిన జీవితావసరాలు తీరిపోయేటంతటి ధనంతోనే తృప్తి చెందటం జీవితంలో సుఖసౌఖ్యాలకు ఆయువుపట్టు. ప్రాపంచికమైన దురాశ, అత్యంత ఎక్కువగా ధనం సంపాదించాలన్న కోరిక మనిషికి మనశ్శాంతి లేకుండా చేస్తాయి. అందుకే ఒక హదీసులో "సిరిసంపదల విస్తృతి కలిమి కాదు. మనసులోని నిరపేక్షాభావమే అసలు కలిమి" అని చెప్పబడింది. (ఈ హదీసు ముందు రాబోతోంది. 522వ హదీసు చూడండి).

٥١٣ ـ وعن أبي مُحَمَّدٍ فَضَالَةَ بنِ عُبَيْدٍ الأَنْصَارِيِّ رَضِيَ الله عنه، أَنَّهُ سَمِعَ رسولَ اللهِ ﷺ يَقُولُ: «طُوبَى لِمَنْ هُدِيَ إلى الإسْلامِ، وَكَانَ عَيْشُهُ كَفَافاً، وَقَنِعَ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

513. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ముహమ్మద్ ఫజాలా బిన్ ఉబైద్ అన్సారీ (రజి) తెలియజేశారు: ఇస్లాం భాగ్యం లభించి, జీవితం గడిచిపోయేటంత ఉపాధిని పొంది, దాంతో తృప్తి చెందిన వాడికోసం శుభవార్త ఉంది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' 'సహీహ్'గా పేర్కొన్నారు).

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'తూబా' అనే పదం వచ్చింది. నిఘంటువుపరంగా దీనికి శుభవార్త అని అర్థం. అయితే స్వర్గాన్ని కూడా తూబా అని పిలుస్తారు. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా స్వర్గంలో ఒకానొక చెట్టుపేరు తూబా అని తెలుస్తోంది. ఏది ఏమైనా ఇస్లాం ధర్మాన్ని నిక్కచ్చిగా ఆచరించి, దేవుడు ప్రసాదించిన ఉపాధితో తృప్తిపడి, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ జీవితం గడిపేవాడికి స్వర్గసుఖాల శుభవార్త ఉందన్నమాట మాత్రం వాస్తవం.

٥١٤ ـ وعن ابنِ عباسٍ رضيَ الله عنهما قال: كانَ رسولُ اللهِ ﷺ يَبِيتُ اللَّيَالِيَ المُتَتَابِعَةَ طَاوِياً، وَأَهْلُهُ لا يَجِدُونَ عَشَاءً، وَكَانَ أَكْثَرُ خُبْزِهِمْ خُبْزَ الشَّعِيرِ. رواه الترمذي وقال: حديثٌ حسنٌ صحيح.

514. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) వరుసగా కొన్ని రేత్రులపాటు పస్తులు గడిపేవారు. ఆయన కుటుంబీకులకు కూడా రాత్రి భోజనం లభించేది కాదు. వారు రొట్టెల్లో ఎక్కువగా యవల రొట్టెలు తినేవారు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

٥١٥ - وعن فَضَالَةَ بن عُبَيْدٍ رضي الله عنه، أنَّ رسولَ اللهِ ﷺ كَانَ إذَا صَلَّى بِالنَّاسِ، يَخِرُّ رِجَالٌ مِنْ قَامَتِهِمْ في الصَّلاةِ مِنَ الخَصَاصَةِ - وَهُمْ أَصْحَابُ الصُّفَّةِ - حَتَّى يَقُولَ الأَعْرَابُ: هؤُلاءِ مَجَانِينُ، فَإذَا صلى رسولُ اللهِ ﷺ انْصَرَفَ إلَيْهِمْ، فقال: «لَوْ تَعْلَمُونَ مَا لَكُمْ عِنْدَ اللهِ تعالى، لأَحْبَبْتُمْ أَنْ تَزْدَادُوا فَاقَةً وَحَاجَةً» رواه الترمذي وقال: حديثٌ صحيحٌ. «الخَصَاصَةُ»: الْفَاقَةُ وَالجُوعُ الشَّدِيدُ.

515. హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి) కథనం : దైవప్రవక్త (స) ప్రజలకు నమాజ్ చేయించినప్పుడు (వెనుక) పంక్తుల్లో నించున్న వారిలో కొంతమంది ఆకలితో (సొమ్మసిల్లి) పడిపోయేవారు - సుప్ఫా వాళ్ళే వారు - పల్లెటూరి బైతులు వాళ్ళను అలా పడిపోవటం చూసి పిచ్చోళ్ళనేవారు. దైవప్రవక్త (సల్లం) నమాజ్ ముగించిన తరువాత వారి వైపునకు తిరిగి, "దేవుని దగ్గర మీకు ఎంత పుణ్యం లభిస్తుందో తెలిస్తే మీరు ఇంతకన్నా ఎక్కువ అగత్యాన్ని, ఆకలిని తట్టుకోవటానికి ఇష్టపడతారు" అని చెప్పేవారు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి దృఢమైనదిగా పేర్కొన్నారు)
(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ధార్మిక విద్యనభ్యసించే విద్యార్థులకు ఇందులో గొప్ప గుణపాఠం ఉంది. వారు పాఠశాలలను ఎంచుకునేటప్పుడు సౌకర్యాలు, సదుపాయాలు, స్కాలర్‌షిప్పులు పుష్కలంగా దొరికే పాఠశాలలను ఎంచుకోరాదు. భోజన సదుపాయాలు, ఇతరత్రా సౌకర్యాలు లేకున్నా ఉన్నత విద్యా ప్రమాణాలతో ఉత్తమ శిక్షణను అందించే పాఠశాలలను మాత్రమే ఎంచుకోవాలి. ధార్మిక విద్యార్థులకు ఈ హదీసు బోధించే మరొక విషయం ఏమిటంటే, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు పస్తులతోనయినా కాలం గడపాలికాని ప్రజలముందు చేయి చాపకూడదు. సుప్ఫా విద్యార్థుల నడవడికను అందుకు ఆదర్శంగా తీసుకోవాలి. విద్యార్థి దశలోని నిరపేక్షాభావం మనిషిని జీవితాంతం నిరపేక్షాపరునిగా, సహనశీలునిగా ఉంచుతుంది. ఈ దశలో అడుక్కునే అలవాటు జీవితాంతం అదే నీచమైన అలవాటుకి గురిచేస్తుంది. సహనం, తృప్తి, నిరపేక్షాభావంలోనే పండితుల గౌరవమర్యాదలు ఇమిడి ఉన్నాయి. అంతేగాని ప్రజల జేబులవంక ఆబగా చూడటంలో, వారి ముందు ముష్టెత్తుకోవటంలో లేదు.

٥١٦ ـ وعن أبي كَريمَةَ المِقْدَام بن مَعْدِيكَرِبَ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «مَا مَلأَ آدَمِيٌّ وِعَاءً شَرّاً مِنْ بَطْنٍ، بِحَسْبِ ابنِ آدَمَ أُكُلاتٌ يُقِمْنَ صُلْبَهُ، فَإِنْ كَانَ لا مَحَالَةَ، فَثُلُثٌ لِطَعَامِهِ، وَثُلُثٌ لِشَرَابِهِ، وَثُلُثٌ لِنَفَسِهِ». رواه الترمذي وقال: حديث حسن.

516. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ కరీమా మిఖ్‌దామ్ బిన్ మాదీ కరిబ్ (రజి) తెలియజేశారు : మనిషి నింపుకునే పొట్టకన్నా నికృష్టమయిన కంచం మరొకటి లేదు. మనిషి వెన్నెముకను నిలిపి ఉంచటానికి కొన్ని ముద్దల తిండి చాలు. ఇంకా ఎక్కువ తినటం తప్పదనుకుంటే మొత్తం కడుపులో మూడో వంతును అన్నం కోసం మరో మూడో వంతును నీళ్ళకోసం, ఇంకో మూడో వంతును శ్వాసకోసం కేటాయించుకోవాలి. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్' కోవకు చెందినదిగా పేర్కొన్నారు.)

(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

٥١٧ ـ وعن أَبي أُمَامَةَ إِيَاسِ بنِ ثَعْلَبَةَ الأَنْصَارِيِّ الحَارِثي رضي الله عنه قال: ذَكَرَ أَصْحَابُ رَسولِ اللهِ ﷺ يَوْماً عِنْدَهُ الدُّنْيَا، فقال رسولُ اللهِ ﷺ: «أَلا تَسْمَعُونَ؟ أَلا تَسْمَعُونَ؟ إِنَّ الْبَذَاذَةَ مِنَ الإِيمَانِ، إِنَّ الْبَذَاذَةَ مِنَ الإِيمَانِ» يَعْني: التَّقَحُّلَ. رواه أبو داود.

517. హాజ్రత్ అబూ ఉమామా ఇయాస్ బిన్ సాలబా అన్సారీ హారిసీ (రజి) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) ముందు ఆయన అనుచరులు ప్రాపంచిక భోగభాగ్యాల గురించి ప్రస్తావించారు. అప్పుడు ఆయన తన సహచరుల నుద్దేశ్యించి, "మీరు వినటం లేదా? మీరు వినటం లేదా? నిరాడంబరత విశ్వాసంలో అంతర్భాగం. నిస్సందేహంగా నిరాడంబరత విశ్వాసంలో అంతర్భాగం" అని అన్నారు. అంటే ఆడంబరాలతో కూడుకున్న వస్తువులకు దూరంగా ఉండటం అని ఆయన ఉద్దేశ్యం. *(అబూ దావూద్)*

«الْبَذَاذَةُ»: بِالْبَاءِ الْمُوَحَّدَةِ وَالذَّالَيْنِ الْمُعْجَمَتَيْنِ، وَهِيَ رَثَاثَةُ الْهَيْئَةِ، وَتَرْكُ فَاخِرِ اللِّبَاسِ، وَأَمَّا «التَّقَحُّلُ» فَبِالْقَافِ وَالْحَاءِ؛ قَالَ أَهْلُ اللُّغَةِ: الْمُتَقَحِّلُ: هُوَ الرَّجُلُ الْيَابِسُ الْجِلْدِ مِنْ خُشُونَةِ الْعَيْشِ، وَتَرْكِ التَّرَفُّهِ.

'బజాజా' అంటే మనిషి బాహ్య అవతారం బాగా ఉండకపోవటం, ఖరీదైన వస్త్రాలు వాడకుండా ఉండటం అని అర్థం. భాషావేత్తల దృష్టిలో 'ముత ఖహ్హల్' అంటే పొడి ఆహారం తింటూ సౌఖ్యాలకు దూరంగా ఉండటం వలన చర్మం ముడుతలు పడినవాడని అర్థం.

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషికి ఐహిక సౌఖ్యాల పట్ల ఆసక్తి పెరిగిన కొద్దీ అతనిలో పరలోక చింతన సన్నగిల్లి, క్రమంగా ప్రాపంచిక వ్యామోహం అతన్ని ఆవహిస్తుంది. దీనికి భిన్నంగా ఆడంబరాలకు దూరంగా ఉండే వ్యక్తి సదా తన పరలోక జీవితాన్ని మెరుగుపరచుకునే ప్రయత్నంలోనే తలమునకలై ఉంటాడు. అందుకే ఈ హదీసు - మనిషి వీలైనంతవరకు నిరాడంబర జీవితాన్ని గడపటానికి కృషిచేయాలని ఉపదేశిస్తోంది. ఇక్కడ గమనించదగిన విషయం మరొకటుంది. నిరాడంబరంగా బ్రతకటమంటే అపరిశుభ్రంగా ఉండటమని అర్థం ఎంతమాత్రం కాదు. నిజానికి ఇస్లాం ధర్మం పరిశుభ్రత సగం విశ్వాసమని చెబుతోంది. మరలాంటప్పుడు పరిశుభ్రత ప్రాముఖ్యతను ఒక విశ్వాసి ఎలా కాదనగలడు?

٥١٨ ـ وعن أبي عبد الله جابر بن عبد الله رضي الله عنهما قال: بَعَثَنَا رسولُ الله ﷺ، وَأَمَّرَ عَلَيْنَا أَبَا عُبَيْدَةَ رضي الله عنه، نَتَلَقَّى عِيراً لِقُرَيْشٍ، وَزَوَّدَنَا جِرَاباً مِنْ تَمْرٍ لَمْ يَجِدْ لَنَا غَيْرَهُ، فَكَانَ أَبُو عُبَيْدَةَ يُعْطِينَا تَمْرَةً تَمْرَةً، فَقِيلَ: كَيْفَ كُنْتُمْ تَصْنَعُونَ بِهَا؟ قال: نَمَصُّهَا كَمَا يَمَصُّ الصَّبِيُّ، ثُمَّ نَشْرَبُ عَلَيْهَا مِنَ الْمَاءِ، فَتَكْفِينَا يَوْمَنَا إِلَى اللَّيْلِ، وَكُنَّا نَضْرِبُ بِعِصِيِّنَا الْخَبَطَ، ثُمَّ نَبُلُّهُ بِالْمَاءِ فَنَأْكُلُهُ. قال:

518. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) అబూ ఉబైదా (రజి)ను మాకు నాయకునిగా నియమించి, మమ్మల్ని ఖురైష్ తెగకు చెందిన ఒక బిడారు కోసం మాటేసి ఉండమని చెప్పి పంపించారు. ఆ సంద ర్భంగా ఆయన మాకు ప్రయాణంలో తినటం కోసమని ఖర్జూర పండ్ల బస్తా ఒకటి ఇచ్చారు. మాకివ్వటానికి ఆయన దగ్గర ఇంకేమీ లేదు. అబూ ఉబైదా (రజి) మాకు ఒక్కొక్క ఖర్జూర పండు మాత్రమే ఇచ్చేవారు.

وَانْطَلَقْنَا عَلى سَاحِلِ الْبَحْرِ، فَرُفِعَ لَنَا عَلى سَاحِلِ الْبَحْرِ كَهَيْئَةِ الْكَثِيبِ الضَّخْمِ، فَأَتَيْنَاهُ فَإِذا هِيَ دَابَّةٌ تُدْعَى الْعَنْبَرَ، فقال أَبُو عُبَيْدَةَ: مَيْتَةٌ، ثُمَّ قال: لا، بَلْ نَحْنُ رُسُلُ رَسُولِ اللهِ ﷺ، وفي سبيلِ اللهِ، وَقَدِ اضْطُرِرْتُمْ فَكُلُوا، فأَقَمْنَا عَلَيْهِ شَهْراً، وَنَحْنُ ثَلاثُمِائَةٍ، حَتَّى سَمِنَّا، وَلَقَدْ رَأَيْتُنَا نَغْتَرِفُ مِنْ وَقْبِ عَيْنِهِ بِالْقِلالِ الدُّهْنَ وَنَقْطَعُ مِنْهُ الْفِدَرَ كالثَّوْرِ أَوْ كَقَدْرِ الثَّوْرِ، وَلَقَدْ أَخَذَ مِنَّا أَبُو عُبَيْدَةَ ثَلاثَةَ عَشَرَ رَجُلاً فَأَقْعَدَهُمْ في وَقْبِ عَيْنِهِ وَأَخَذَ ضِلَعاً مِنْ أَضْلاعِهِ فَأَقَامَهَا ثُمَّ رَحَلَ أَعْظَمَ بَعِيرٍ مَعَنَا فَمَرَّ مِنْ تَحْتِهَا وَتَزَوَّدْنَا مِنْ لَحْمِهِ وَشَائِقَ، فَلَمَّا قَدِمْنَا الْمَدِينَةَ أَتَيْنَا

'మరి మీరు ఆ ఒక్క ఖర్జూర పండుతో ఎలా గడిపేవార'ని ఎవరో అడిగితే, దానికి సమాధానమిస్తూ ఆయన ఇలా అన్నారు : మేము దాన్ని చిన్నపిల్లలు చూషించినట్లు చూషించేవాళ్ళం. ఆ తరువాత నీళ్ళు త్రాగి కడుపునింపు కునేవాళ్ళం. అది ఆ రోజు రాత్రి వరకు సరిపోయేది. ఇంకా మేము మా దగ్గరున్న కర్రలతో చెట్ల ఆకులు రాల్చి వాటిని నీటిలో నానబెట్టి తినేవాళ్ళం.

హదీసు ఉల్లేఖకులు ఇలా అంటు న్నారు: మేము సముద్ర తీరం వెంబడి ప్రయాణిస్తుండగా అక్కడ మాకు ఒక పెద్ద ఇసుక దిబ్బ మాదిరిగా ఉన్న వస్తువేదో కనిపించింది. దగ్గరికి వెళ్ళి చూస్తే అదో పెద్ద (సముద్ర) జంతువు. దాన్ని 'అంబర్' అని పిలుస్తారు. (మా నాయకుడు) అబూ ఉబైదా (రజి) దాన్ని చూసి ముందు "ఇది మృత జంతువు (అంచేత తినడానికి పనికిరాదు)" అని అన్నారు. మరికాసేపటికి ఆయనే, "అయినా ఫర్వాలేదు, మనం దైవప్రవక్త తరపున పంపబడిన వాళ్ళం. దైవ మార్గంలో బయలుదేరాం. ఇప్పుడు (దీని మాంసం తినడం తప్ప మనకు గత్యం తరం లేదు. కాబట్టి తినండి" అని అన్నారు.

ఆ తరువాత నెల రోజులపాటు మేము ఆ మాంసంతోనే గడిపాం. ఆ సమ

رسولَ الله ﷺ فَذَكَرْنَا ذلكَ له، فقال: «هُوَ رِزْقٌ أَخْرَجَهُ اللهُ لَكُمْ، فَهَلْ مَعَكُمْ مِنْ لحمِهِ شَيْءٌ فتطعِمُونَا؟» فَأَرْسَلْنَا إلى رسولِ الله ﷺ مِنْهُ فَأَكَلَهُ. رواه مسلم. «الجِرَابُ»: وِعَاءٌ مِنْ جِلْدٍ مَعْرُوفٍ، وَهُوَ بكسر الجيم وفتحها، والكسرُ أَفْصَحُ. قوله: «نَمَصُّهَا» بفتح الميم. و«الخَبَطُ» وَرَقُ شَجَرٍ مَعْرُوفٍ تَأْكُلُهُ الإِبِلُ. وَ«الكَثِيْبُ»: التَّلُّ مِنَ الرَّمْلِ، و«الوَقْبُ»: بفتح الواوِ وإسكان القافِ وبعدها باءٌ موحدةٌ، وَهُوَ نُقْرَةُ الْعَيْنِ. و«القِلالُ» الجِرارُ. و«الفِدَرُ» بكسرِ الفَاء وَفَتْح الدال: القِطَعُ. «رَحَلَ الْبَعِيْرَ» بتخفيف الحاءِ: أَى جَعَلَ عَلَيْهِ الرَّحْلَ. «الوَشَائِقُ» بالشين المعجمة وَالقَاف: اللَّحْمُ الَّذي اقْتُطِعَ لِيُقَدَّدَ مِنْهُ. والله أعلم.

యంలో మేము మూడొందలమందిమి ఉన్నాం. ఆ మాంసం తిని మా శరీరాలు లావెక్కాయి. మేమా జంతువు కను గుంతల నుండి కొన్ని బుంగల నూనె తోడాము. ఇంకా దాని శరీరం నుండి ఎద్దులాంటి లేదా ఎద్దంతటి మాంసపు ముక్కలు కోశాము. అబూ ఉబైదా (రజి) మాలో పదమూడు మందిని దాని కనుగుంతలో కూర్చోబెట్టారు. ఇంకా దాని ప్రక్కటెముకల్లోనుంచి ఒక ఎముకను నిలబెట్టారు. మా దగ్గరున్న అతి ఎత్తైన ఒంటెపై అంబారి ఉంచి దాన్ని ఆ ఎముక సందుగుండా పోని చ్చారు. మేము దాని మాంసాన్ని ముక్కలు ముక్కలుగా కోసి ప్రయా ణంలో తినటానికి ఉంచుకున్నాం.

మదీనా చేరుకున్న తరువాత మేము దైవప్రవక్త (స) సన్నిధికి వెళ్ళి ఆయన (సల్లం)కు ఆ (వింత) జంతువు గురించి తెలియజేశాం. అంతా విన్న తరువాత ఆయన "అది దేవుడు మీ కోసం (సముద్రం నుండి) వెలికి తీసిన ఆహారం. మీ దగ్గర దాని మాంసం మిగిలివుంటే కాస్త మాక్కూడా తినిపిం చండి" అని కోరారు. అప్పుడు మేమా మాంసంలో కొంతభాగం దైవప్రవక్తకు పంపించగా ఆయన దాన్ని తిన్నారు."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జంతువేట ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం ఆవిర్భవించిన తొలినాళ్ళలో ముస్లింలకు దుర్భర దారిద్ర్యాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. రోజులు గడవటమే కష్టంగా ఉండేది. కొన్నిసార్లు ఒక ఖర్జూర పండు, గ్రుక్కెడు నీళ్ళుతాగి రోజంతా దాంతోనే గడపవలసి వచ్చేది. అయినప్పటికీ ప్రవక్త సహచరులు దైవప్రసన్నత కోసం దాన్ని సంతోషంతో భరించేవారు.

ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే, ఈ హదీసు ద్వారా సముద్రపు మృతజంతువులను తినడం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. సముద్రపు నీరు, సముద్రపు మృతజంతువులు రెండూ ధర్మసమ్మతమేనని మరికొన్ని హదీసులు స్పష్టంగా పేర్కొంటున్నాయి.

٥١٩ ـ وَعن أَسْمَاءَ بِنْتِ يَزِيْدَ رضى الله عنها قالت: كَانَ كُمُّ قَمِيْصِ رَسُوْلِ الله ﷺ إِلى الرُّصْغِ. رواه أبوداود، والترمذي وقال: حديث حسن. «الرُّصْغ» بالصادِ وَالرُّسْغُ بالسين أَيْضًا: هُوَ المَفْصِلُ بَيْنَ الكَفِّ وَالسَّاعِدِ.

519. హజ్రత్ అస్మా బిన్తె యజీద్ (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) చొక్కా చేతులు మణికట్ల వరకు ఉండేవి. (అబూదావూద్, తిర్మిజీలు దీనిని ఉల్లేఖించారు. ఇంకా తిర్మిజీ దీనిని హసన్‌గా పేర్కొన్నారు.)

ముఖ్యాంశాలు

అవసరానికి మించి పొడవైన దుస్తులు ధరించటం సాధారణంగా గర్వానికి చిహ్నంగా భావించబడుతుంది. అంతేకాదు, అటూ ఇటూ కదలటానికి, పనులు చేసుకోవటానికి కూడా ఇటువంటి వస్త్రధారణ ఇబ్బందికరంగా ఉంటుంది. మరోవైపు అవసరానికి మించి పొట్టి దుస్తులు వేసవి తాపం నుంచి, చలి తీవ్రతల నుంచి రక్షించలేవు. కనుక మధ్యేమార్గమే అత్యుత్తమ మార్గం. దైవప్రవక్త మార్గమూను.

٥٢٠ ـ وَعَن جابر رضى الله عنه قَالَ: إِنَّا كُنَّا يَوْمَ الْخَنْدَقِ نَحْفِرُ، فَعَرَضَتْ كُدْيَةٌ شَدِيْدَةٌ، فَجَاؤُوا إِلى النبيِّ ﷺ فقالوا: هٰذِهِ كُدْيَةٌ عَرَضَتْ فى الخَنْدَقِ. فقال: «أَنَا نَازِلٌ» ثُمَّ قَامَ، وَبَطْنُهُ مَعْصُوْبٌ بِحَجَرٍ، وَلَبِثْنَا ثَلَاثَةَ أَيَّامٍ لاَ نَذُوقُ ذَوَاقًا فَأَخَذَ النَّبِيُّ ﷺ المِعْوَلَ، فَضَرَبَ، فَعَادَ كَثِيْبًا أَهْيَلَ، أَوْ أَهْيَمَ، فَقلتُ: يَارسولَ اللهِ! ائْذَن لى إلى

520. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : కందక యుద్ధం జరిగిన రోజుల్లో మేము కందకాలు త్రవ్వుతుంటే గట్టి చట్టుబండ ఒకటి అడ్డం వచ్చింది (ప్రవక్త సహచరులు దాన్ని పగులగొట్టలేకపోయారు). వాళ్ళంతా దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "కందకంలో ఈ చట్టుబండ అడ్డం వచ్చింది (ఎంత ప్రయత్నించినా పగలటం లేదు)" అని విన్నవించుకున్నారు. దానికి ఆయన "సరే, నేనే

البَيْتِ، فقلتُ لامْرَأَتِي: رَأَيتُ بِالنَّبِيِّ ﷺ شَيْئًا مَا فِي ذَلِكَ صَبْرٌ فَعِنْدَكِ شَيءٌ؟ فقالتْ: عِنْدِي شَعِيْرٌ وَعَنَاقٌ فَذَبحَتُ العَنَاقَ، وَطَحَنْتُ الشَّعِيْرَ حَتَّى جَعَلْنَا اللحمَ فِي البُرْمَةِ، ثُمَّ جِئْتُ النبيَّ ﷺ، وَالعَجِيْنُ قَدِ انكَسَرَ وَالبُرْمَةُ بَيْنَ الأَثَافِيِّ قَد كَادَتْ تَنضَجُ، فقلتُ: طُعَيِّمٌ لِي فَقُمْ أَنْتَ يارسولَ اللهِ! وَرَجُلٌ أَوْ رَجُلَانِ، قال: «كَمْ هُوَ؟ فَذَكَرْتُ لَه فقال: «كثِيْرٌ طَيِّبٌ، قُل لَهَا لا تَنْزِعِ البُرْمَةَ، وَلاَ الخُبْزَ مِنَ التَّنُّورِ حَتَّى آتِيَ» فقال: «قُوْمُوا» فقام المُهَاجِرُوْنَ وَالأَنْصَارُ، فَدَخَلْتُ عَلَيْهَا فقلتُ: وَيْحَكِ جَاءَ النبيُّ

స్వయంగా కందకంలో దిగి ప్రయత్నిస్తాను" అన్నారు.

ఆ తరువాత ఆయన లేచి నిలబడ్డారు. ఆ సమయంలో ఆయన (తీవ్రమైన ఆకలివల్ల) కడుపుకు రాయి కట్టుకొని ఉన్నారు. మూడ్రోజుల నుంచి మేము దేని రుచీ చూడలేదు. అలాంటి పరిస్థితిలోనే దైవప్రవక్త (సల్లం) సుత్తెతో ఆ చట్టుబండమీద గట్టిగా మోదారు. దాంతో అది ఇసుక దిబ్బలా మారిపోయింది. అంటే ఇసుక మాదిరిగా నుజ్జునుజ్జయి పోయింది.

నేను దైవప్రవక్త (సల్లం)ను, "నేను ఇంటికి వెళ్ళటానికి అనుమతించండి" అని కోరాను. (ఆయన అనుమతి ఇచ్చిన తరువాత ఇంటికి వెళ్ళి) భార్యతో, "దైవప్రవక్త (సల్లం) (తీవ్రమైన ఆకలితో) ఉన్నారు. నేనాయన పరిస్థితిని చూసి సహించలేకుండా ఉన్నాను. నీ దగ్గర తినే పదార్థాలు ఏమైనా ఉన్నాయా?" అని అడిగాను. "మనింట్లో కాసిన్ని బార్లీ గింజలు, ఒక మేకపిల్ల మాత్రం ఉన్నాయండీ" అని చెప్పింది నా భార్య. నేనా మేకపిల్లను కోశాను. బార్లీ గింజల్ని దంచాను. ఆ తరువాత మాంసాన్ని కుండలో వేసి (పొయ్యి మీద) పెట్టాను. కాసేపటికి (రొట్టెల కోసం) పిండి తయారయింది, పొయ్యిమీద ఉన్న కుండలు కూడా ఉడకటానికి సిద్ధంగా ఉన్నాయి.

అప్పుడు నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి

ﷺ وَالْمُهَاجِرُوْنَ وَالأَنْصَارُ وَمَن مَعَهُم! قالتْ: هل سَأَلَكَ؟ قلتُ: نَعَمْ، قال: «ادْخُلُوا وَلاَ تَضَاغَطُوا» فَجَعَلَ يَكْسِرُ الخُبْزَ، وَيَجْعَلُ عَلَيْهِ اللحْمَ، وَيُخَمِّرُ البُرْمَةَ وَالتَّنُّوْرَ إِذَا أَخَذَ مِنْهُ، وَيُقَرِّبُ إِلى أَصْحَابِهِ ثُمَّ يَنْزِعُ، فَلَمْ يَزَل يَكْسِرُ وَيَغْرِفُ حَتَّى شَبِعُوا، وَبَقِيَ مُنْهُ، فقال: «كُلِيْ هٰذَا وَأَهْدِيْ، فَإِنَّ النَّاسَ أَصَابَتْهُمْ مَجَاعَةٌ» متفقٌ عليه. وفي روايةٍ: قال جابرٌ: لمَّا حُفِرَ الخَنْدَقُ رَأَيتُ بِالنَّبِيِّ ﷺ خَمَصًا، فَانكَفَأْتُ إِلى امْرَأَتِي فقلتُ: هل عِنْدَكِ شَيْءٌ؟ فإِنِّي رَأَيتُ بِرسولِ اللهِ ﷺ خَمَصًا شَدِيْدًا فَأَخْرَجَتْ

వెళ్ళి ఆయనతో, "దైవప్రవక్తా! నేను కొంచెం భోజనం తయారుచేశాను. కనుక మీరు (మా ఇంటికి) దయచేయండి, ఒకరిద్దర్ని తమ వెంట తీసుకురావచ్చు" అని అన్నాను. "ఆ అన్నం ఎంతుంది?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). నేనాయనకు దాని గురించి వివరంగా తెలియజేశాను. అందుకాయన 'చాలా ఎక్కువే ఉంది, బ్రహ్మాండమైన అన్నం తయారు చేశావ్. నేనొచ్చేదాకా పొయ్యి మీద నుంచి కుండలు దించవద్దు, కాగు గంపనుండి రొట్టెలు కూడా తీయవద్దు, ఈ విషయం నీ భార్యతో చెప్పు" అని అన్నారు. ఆ తరువాత ఆయన (తన సహచరులందరితో) "పదండి" అని అన్నారు. ఆయన పిలుపు విని ముహాజిర్లు, అన్సార్లందరూ బయలుదేరారు.

నేను తొందరతొందరగా ఇంటికి వెళ్ళి మా ఆవిడతో "దేవుడే మమ్మల్ని కాపాడాలి. దైవప్రవక్త (స), ఆయన వెంట ముహాజిర్లు, అన్సార్లు అందరూ బయలుదేరి వస్తున్నారు" అని చెప్పాను. అప్పుడు మా ఆవిడ నాతో "దైవప్రవక్త (సల్లం) అన్నం ఎంతుందని అడిగారా?" అని అంది. నేను అడిగారని చెప్పాను.

దైవప్రవక్త (సల్లం) తన సహచరులందరితో, "లోపలికి వచ్చేయండి, ఇరుకు ఇరుకుగా కూర్చోకండి" అని అన్నారు. ఆ తరువాత ఆయన రొట్టెల్ని ముక్కలు ముక్కలుగా చేసి వాటి మీద మాంసాన్ని ఉంచుతూ పోయారు.

إِلَيَّ جِرَابًا فِيهِ صَاعٌ مِنْ شَعِيرٍ، وَلَنَا بُهَيْمَةٌ داجنٌ فَذَبَحْتُهَا، وَطَحَنَتِ الشَّعِيرَ، فَفَرَغَتْ إِلَى فَرَاغِي، وَقَطَّعْتُهَا فِي بُرْمَتِهَا، ثُمَّ وَلَّيْتُ إِلَى رسولِ اللهِ ﷺ، فَقَالَتْ: لاَ تَفْضَحْنِي برسولِ اللهِ ﷺ وَمَنْ مَعَهُ، فَجِئْتُهُ فَسَارَرْتُهُ فَقُلْتُ: يا رسولَ اللهِ! ذَبَحْنَا بُهَيْمَةً لَنَا، وَطَحَنَتْ صَاعًا مِنْ شَعِيرٍ، فَتَعَالَ أَنْتَ وَنَفَرٌ مَعَكَ، فَصَاحَ رسولُ اللهِ ﷺ فقال: «يَا أَهْلَ الخَنْدَقِ! إِنَّ جابرًا قَدْ صَنَعَ سُؤْرًا فَحَيَّهلاً بِكُمْ» فقال النبيُّ: «لاَ تُنْزِلُنَّ بُرْمَتَكُمْ وَلاَ تَخْبِزُنَّ عَجِينَكُمْ حَتَّى آجِيءَ» فَجِئْتُ، وَجَاءَ النَّبِيُّ ﷺ يَقْدُمُ النَّاسَ، حَتَّى جِئْتُ امْرَأَتِي فَقَالَتْ: بِكَ وَبِكَ! فقلتُ: قَدْ فَعَلْتُ الَّذِي قُلْتِ. فَأَخْرَجَتْ عَجِينًا، فَبَسَقَ فِيهِ وَبَارَكَ، ثُمَّ عَمَدَ إِلَى بُرْمَتِنَا فَبَصَقَ وَبَارَكَ، ثُمَّ قال: «ادْعِي خَابِزَةً فَلْتَخْبِزْ مَعَكِ، وَاقْدَحِي مِنْ بُرْمَتِكُمْ وَلاَ تُنْزِلُوهَا» وَهُمْ أَلْفٌ، فَأُقْسِمُ

కుండలోనుండి మాంసాన్ని, కాగుగంప నుండి రొట్టెల్ని తీసిన తరువాత (వెంటనే) వాటిని మూసేవారు. ఆ రొట్టెలు, మాంసాన్ని సహచరులకు పంచిపెట్టే వారు. ఆ తరువాత మళ్ళీ తీసి (మిగిలిన వారికి) ఇచ్చేవారు. ఆ విధంగా ఆయన రొట్టెల్ని ముక్కలు ముక్కలుగా చేసి వాటిమీద మాంసాన్ని ఉంచి అందరికీ ఇస్తూ పోయారు. సహచరులందరూ కడుపునిండా తిన్న తరువాత కూడా ఆహారపదార్థాలు మిగిలిపోయాయి. చివర్లో ఆయన మా ఆవిడతో "ఈ అన్నం తిను, ఇతరులకు కూడా కానుకగా ఇవ్వు. ప్రజలు ఆకలితో ఉన్నారు" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ జాబిర్ (రజి) ఇలా అంటున్నారు : కందకాలు త్రవ్వుతున్న రోజుల్లో దైవప్రవక్త (సల్లం) విపరీతమైన ఆకలితో ఉండటం గమనించి నేను మా ఆవిడ దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్త (స) విపరీతమైన ఆకలితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. నీ దగ్గర (తినే వస్తువులు) ఏమైనా ఉన్నాయా?" అని అడిగాను. ఆమె నాకు ఒక సంచి తీసి చూపించింది. అందులో ఒక 'సా' బార్లీ ధాన్యం ఉన్నాయి. మా ఇంట్లో ఒక పెంపుడు మేకపిల్ల కూడా ఉంది. నేను దాన్ని జిబహ్ చేశాను. మా ఆవిడ బార్లీ గింజలు విసరి పిండి తయారు చేసింది. నేను మాంసం కోసినంతసేపట్లో నా భార్య బార్లీ విసరి పిండి తయారుచేసి ఉంచింది. అప్పుడు నేను మాంసాన్ని

بالله لَأكلُوا حَتَّى تَرَكُوهُ وَانحَرَفُوا، وَإِنَّ بُرْمَتَنَا لَتَغِطُّ كَمَا هِيَ، وَإِنَّ عَجِينَنَا لَيُخْبَزُ كَمَا هُوَ. قَوْلُه: «عَرَضَتْ كُدَيَّةٌ»: بضم الكافِ وإسكانِ الدال وبالياءِ المثناة تحت، وهي قِطعَةٌ غَليظَةٌ صُلْبَةٌ مِنَ الأرضِ لا يعمل فيها الفَأْسُ. وَ«الْكَثِيبُ» أَصْلُهُ تَلُّ الرَّمْلِ، وَالْمُرَادُ هُنَا: صَارَتْ تُرَابًا نَاعِمًا، وَهُوَ مَعْنَى «أَهْيَلَ». وَ«الأَثَافِيُّ»: الأَحْجَارُ الَّتِي يَكُونُ عَلَيْهَا القِدرُ. وَ«تَضَاغَطُوا»: تَزَاحَمُوا. وَ«المَجَاعَةُ»: الجُوعُ، وهو

ముక్కలు ముక్కలుగా కోసి కుండల్లో పెట్టి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి బయలు దేరుతుండగా మా ఆవిడ నాతో, "(ఇంట్లో అన్నం చాలా తక్కువగా ఉంది. ఎక్కువ మందిని పిలుచుకొని వచ్చి) దైవప్రవక్త (సల్లం), ఆయన సహచరుల ముందు నన్ను అవమాన పరచకండి" అని అన్నది.

నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి మెల్లిగా ఆయనతో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మేము మా దగ్గరున్న మేక పిల్లను కోశాము. ఒక 'సా' బార్లీ గింజలు విసరి పిండి తయారు చేశాము. కనుక మీరు, మీతోపాటు మరికొంతమంది మా ఇంటికి దయచేయండి" అని అన్నాను. నేను చెప్పింది విన్న తరువాత దైవప్రవక్త (సల్లం) బిగ్గరగా కేకవేసి పిలుస్తూ, "కందకం (త్రవ్వుతున్న) ప్రజలారా! జాబిర్ భోజనం తయారుచేశాడు. కనుక మీరందరూ వచ్చేయండి" అని అన్నారు. ఆ తరువాత ఆయన నాతో, "నేనొచ్చేంతవరకు (పొయ్యిమీద నుంచి) కుండలు దించకండి. ఆ పిండితో రొట్టెలు కూడా తయారుచేయకండి" అని అన్నారు.

నేను ఇంటికి తిరిగొచ్చాను. దైవప్రవక్త (సల్లం) కూడా ప్రజల్ని వెంటబెట్టుకొని బయలుదేరి వస్తున్నారు. నేను మా ఆవిడ దగ్గరికి వెళ్ళాను (ఆయన అనుచరులందరూ వస్తున్నారని చెప్పాను). మా ఆవిడ నా మీద రుసరుసలాడటం మొదలుపెట్టింది. "(ఇందులో

بفتح الميم. وَ«الخَمَصُ» بفتح الخاءِ المعجمة والميم: الجُوعُ. وَ«انكفأتُ»: انْقَلَبْتُ وَرَجَعْتُ. وَ«البُهَيْمَةُ» بضم البَاءِ: تَصغير بَهْمَة، وَهِيَ الْعَنَاقُ ـ بفتح العين ـ. وَ«الدَّاجِنُ»: هِيَ الَّتِي أَلِفَتِ الْبَيْتَ. وَ«السُّؤر»: الطَّعَام الَّذِي يُدْعَى النَّاسُ إِلَيْهِ، وَهُوَ بِالْفَارِسِيَّةِ، وَ«حَيَّهَلًا» أَي: تَعَالَوا. وَقَوْلُهَا: «بِكَ وَبِكَ» أي: خَاصَمَتْهُ وَسَبَّتْهُ، لأَنَّهَا اعْتَقَدَتْ أَنَّ الَّذِي

నా తప్పేముంది) నేను నువ్వు చెప్పినట్లే చేశాను'' అని అన్నాను నేను. అంతలో దైవప్రవక్త (సల్లం) వచ్చేశారు. మా ఆవిడ ఆ పిండి తీసుకొచ్చి ఆయన ముందు పెట్టింది. ఆయన అందులో తన లాలాజలాన్ని కలిపి శుభప్రాప్తి కోసం ప్రార్థించారు. ఆ తరువాత ఆయన మా కుండల దగ్గరికి వచ్చారు. వాటిల్లో కూడా తన లాలాజలాన్ని కలిపి శుభప్రాప్తి కోసం ప్రార్థించారు. తరువాత మా ఆవిడతో ''రొట్టెలు చేసే ఆమెను పిలిచి నీతోపాటు రొట్టెలు తయారుచెయ్యమని చెప్పు నువ్వు కుండల్లో నుంచి (కూర) తీసి కంచాల్లో పెడ్తూపో, దాన్ని పొయ్యిమీద నుంచి మాత్రం దించమాకు'' అని అన్నారు.

అప్పుడు భోజనానికి వచ్చిన వాళ్ళు మొత్తం వెయ్యిమంది ఉన్నారు. దైవ సాక్షిగా చెబుతున్నాను. వాళ్ళందరూ (కడుపు నిండా) భోజనం చేశారు. ఇంకా మిగిల్చారు కూడా. వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత చూస్తే మా కుండలు ఇంతకు ముందులాగే నిండుగా ఉడుకు తున్నాయి. పిండితో రొట్టెలు ఇంకా తయారవుతూనే ఉన్నాయి.

'కుద్‌యతున్' అనగా గొడ్డలి కూడా పని చేయని గట్టినేల. ''కసీబున్''కు అసలు అర్థం 'ఇసుక తిన్నె.' రాయి ఇసుకలాగా మెత్తబడిపోయిందని ఇక్కడ దాని భావం. ''అహ్‌యల''కు కూడా అదే అర్థం. ''అసాఫియ్యు'' అనగా పాత్ర

عندَهَا لا يَكْفِيهم، فَاسْتَحْيَتْ وَخَفِيَ عَلَيْهَا مَا أَكرَمَ اللهُ سُبْحَانَهُ وتعالى بِهِ نَبِيَّهُ ﷺ مِنْ هذِهِ المُعْجزَةِ الظَّاهِرَةِ وَالآيَةِ البَاهِرَةِ. «بَسَقَ» أَى: بَصَقَ، وَيُقَالُ أَيضًا: بَزَقَ - ثَلاثُ لُغَاتٍ -. وَ«عَمَدَ» بفتح الميم، أى: قَصَدَ. وَ«اقْدَحِي» أى: اغْرِفِي؛ وَالمِقْدَحَةُ: المِغْرَفَةُ. وَ«تَغِطُّ» أى: لِغَلَيَانِهَا صَوْتٌ، والله أعلم.

ఉంచబడే రాయి (పాయ్యికి ఉపయోగించే మూడు రాళ్లు అని భావం). 'తజాగతూ' అంటే 'గుంపుగా రండి' అని అర్థం. 'మజాఅతు' అనగా ఆకలి. 'ఇంక ఫాతు' అనగా 'నేను వెనక్కి తిరిగాను' అని అర్థం. 'బుహైమా' అనేది బహీమకు న్యూనపదం. మేకపిల్ల (అనాఖ్)ని ఈ విధంగా పిలుస్తారు. 'దాజిన్' అనగా పెంపుడు జంతువు. 'సూర్' అనగా విందులో ఆహ్వానితులకు సమర్పింప బడే అన్నం. ఇది పారశీక పదం. 'హయ్య హలా' అనగా రండి అని అర్థం. 'బిక వ బిక' అనగా ఆమె తన భర్తతో పోట్లాడింది. అతని మీద రుసరుసలాడింది. ఎందుకంటే తన దగ్గరవున్న ఆహారపదార్థాలు ఆ అతిథులందరికీ సరిపోవని భావించి తను చిన్నబుచ్చుకుంది. అల్లాహ్ తన ప్రవక్తకు ప్రసాదించిన బహిరంగ మహిమ, స్పష్టమైన నిదర్శనం ఆమెకు తెలియదు. 'బసఖ' దీన్ని మూడు విధాలుగా చదవవచ్చు. మూడింటికీ ఒకే అర్థం. అతను ఉమ్మాడు అని. 'అమద' అనగా అతను సంకల్పించుకున్నాడని అర్థం. 'ఇఖ్దహీ' అనగా 'గరిటతో తీసిఇస్తూ పో' అని అర్థం. 'మిఖ్దహతున్' అనగా గరిట లేక చెమ్చా. 'తగిత్తు' అనగా పొంగినప్పుడు వచ్చే శబ్దం. వల్లాహు ఆలము.

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో కూడా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో పాటు ఆయన సహచరుల పేదరికం, వారు పస్తులతో గడిపిన జీవితాలు వివరించబడ్డాయి. దైవప్రవక్త మహిమతో అతికొద్ది అన్నం ఎంతోమంది ప్రజలకు సరిపోయింది. ఇంకా ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) గారి అణకువభావం కూడా వివరించబడింది. ఆయన తన సహచరులతో కలిసి ఎంతో కష్టమైన పనులు కూడా చేసేవారు. మన నేతలు, నాయకులు కూడా ఈ గొప్ప ఆదర్శాన్ని అవలంబిస్తే ఎంత బాగుంటుంది!

2. కానుకలు ఇవ్వటం అభిలషణీయం. ముఖ్యంగా ఎదుటివారు ఆకలిగా ఉన్నప్పుడు, అవసరాల్లో ఉన్నప్పుడు దీని ప్రాముఖ్యత మరింత పెరిగిపోతుంది.

٥٢١ ـ وعن أنس رضى الله عنه قال: أبوطَلحَةَ لأُمِّ سُلَيْمٍ: قَد سَمِعتُ صَوتَ رسولِ اللهِ ﷺ ضَعِيفًا أَعرِفُ فِيهِ الجُوعَ، فَهَل عِندَكِ مِن شَيءٍ؟ فقالتْ: نَعَمْ، فَأَخرَجَتْ أَقرَاصًا مِن شَعِيرٍ، ثُمَّ أَخَذَتْ خِمَارًا لَهَا، فَلَفَّتِ الخُبزَ بِبَعضِهِ، ثُمَّ دَسَّتْهُ تَحتَ ثَوبِي وَرَدَّتْنِي بِبَعضِهِ، ثُمَّ أَرسَلَتْنِي إلى رسولِ اللهِ ﷺ، فَذَهَبْتُ بِهِ، فَوَجَدتُ رسولَ اللهِ ﷺ جَالِسًا فِي المَسجِدِ، وَمَعَهُ النَّاسُ، فَقُمتُ عَلَيهِمْ، فقالَ لِي رسولُ اللهِ ﷺ: «أَرسَلَكَ أَبُوطَلحَةَ»؟ فقلتُ: نَعَمْ، فقال «أَلِطَعَامٍ؟» فقلت نَعَم، فقال رسولُ الله ﷺ: «قُومُوا» فَانطَلَقُوا وَانطَلَقْتُ بَيْنَ

521. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి హజ్రత్ అబూ తల్హా (రజి) (తన సతీమణి) ఉమ్మె సులైమ్ (రజి. అన్‌హా)తో మాట్లాడుతూ, "దైవప్రవక్త (సల్లం) గొంతు బలహీనంగా వినబడుతోంది. బహుశా ఆకలివల్లనేనేమో! నీ దగ్గర (ఆయన తినడానికి) ఏదయినా ఉందా?" అని అడిగారు. ఆమె ఉందంటూ బార్లీ పిండితో చేసిన కొన్ని రొట్టెలు తీసి చూపించారు. వాటిని తన వోణీలో ఒక మూలన కట్టి దాన్ని నా బట్టల క్రింద దాచిపెట్టారు. వోణీ మిగతా భాగాన్ని నా ఒంటికి చుట్టి నన్ను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి పంపించారు. నేనా రొట్టెలు తీసుకొని వెళ్ళాను. ఆ సమయంలో దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో కూర్చొని ఉన్నారు. ఆయనతోపాటు సహచరులు కూడా కూర్చొని ఉన్నారు. నేను వారి దగ్గరికి వెళ్ళి నిలబడ్డాను. దైవప్రవక్త (సల్లం) నన్ను చూసి "నిన్ను అబూ తల్హా పంపించారా?" అని అడిగారు. నేను ఔనన్నాను. ఆయన "భోజనానికా?" అని మళ్ళీ అడిగారు. 'ఔనండీ' అని నేను జవాబు చెప్పాను.

أَيدِيهم حَتَّى جِئتُ أَبَاطَلْحَةَ فَأَخبَرتُهُ، فقال أَبُوطَلحَةَ: يَاأُمَّ سَلَيم! قَد جَاءَ رسولُ اللهِ ﷺ بِالنَّاسِ وَلَيسَ عِندَنَا مَا نُطْعِمُهُمْ! فقالتْ: اللهُ وَرَسُولُهُ أعلم. فَانْطَلَقَ أَبُوطَلْحَةَ حَتَّى لَقِيَ رسولَ اللهِ ﷺ، فَأَقبَلَ رسولُ اللهِ ﷺ مَعَه حَتَّى دَخَلا، فقال رسولُ اللهِ ﷺ: «هَلُمِّيْ ما

అప్పుడు దైవప్రవక్త (సల్లం) (తన సహచరులందరితో) "పదండి" అంటూ లేచారు. దాంతో వాళ్ళందరూ బయలు దేరారు. నేను వాళ్ళకు ముందు నడుస్తూ అబూ తల్హా (రజి) దగ్గరికి వెళ్ళి ఈ విషయం ఆయనకు తెలియజేశాను.

అబూ తల్హా (రజి) ఉమ్మె సులైమ్ (రజి. అన్‌హా) తో "ఉమ్మె సులైమ్! దైవప్రవక్త (సల్లం) తన సహచరులందరినీ వెంట బెట్టుకొని వస్తున్నారు. మనదగ్గరేమో వాళ్ళందరికి సరిపోయేటంత ఆహారం లేదు (ఇప్పుడేం చేద్దాం?)" అని (కంగారు పడిపోతూ)అన్నారు. "దేవునికి, దైవప్రవక్తకు అంతా తెలుసు" అని అన్నారామె. ఆ తరువాత అబూతల్హా (రజి) కూడా ఇంటినుంచి బయలు దేరారు. దారిలో దైవప్రవక్త (సల్లం)ను కలుసుకున్నారు. దైవప్రవక్త (స) అబూ తల్హాతో పాటు ఆయన ఇంటిముఖం పట్టారు. ఇంటికి చేరుకున్నాక ఇద్దరూ ఇంట్లోకి ప్రవేశించారు. దైవప్రవక్త (సల్లం) ఉమ్మె సులైమ్‌తో "మీ ఇంట్లో ఏముందో తీసుకురండి" అని అన్నారు. అప్పుడామె ఆ రొట్టెల్ని దైవప్రవక్త (స) ముందు ఉంచారు.

దైవప్రవక్త (సల్లం) ఆదేశంతో ఆ రొట్టెల్ని ముక్కలు ముక్కలుగా చేయటం జరిగింది. ఉమ్మె సులైమ్ (రజి.అన్‌హా) అందులో నెయ్యి కుప్పెనుండి నెయ్యిని తుడిచిపోశారు. అది ఆ రొట్టెల్లోకి కూర లాగా పనికొచ్చింది. తరువాత దైవప్రవక్త (సల్లం) దానిపై దేవుడు తలచినది

عِنْدَكِ يَا أُمَّ سُلَيْمٍ!» فَأَتَتْ بِذَلِكَ الخُبْزِ، فَأَمَرَ بِهِ رسولُ اللهِ ﷺ فَفُتَّ، وَعَصَرَتْ عَلَيْهِ أُمُّ سُلَيْمٍ عُكَّةً فَأَدَمَتْهُ، ثُمَّ قال فيهِ رسولُ اللهِ ﷺ ما شَاءَ اللهُ أَن يَقُولَ، ثُمَّ قال: «ائْذَنْ لِعَشَرَةٍ» فَأَذِنَ لهم، فَأَكَلُوا حَتَّى شَبِعُوا، ثم خَرَجُوا، ثُمَّ قَالَ: «ائْذَنْ لِعَشَرَةٍ» فَأَذِنَ لَهم فَأَكَلُوا حَتَّى شَبِعُوا ثُمَّ خَرَجوا، ثُمَّ قَالَ: «ائْذَنْ لِعَشَرَةٍ» فَأَذِنَ لَهم حتَّى أَكَل القَوْمُ كُلُّهُمْ وَشَبِعُوا، ثُمَّ قَالَ: وَالْقَوْمُ سَبعُونَ رَجُلًا أَوْ ثَمَانُونَ. متفقٌ عليه. وفي رواية: فما زال يَدْخُلُ عَشَرَةٌ وَيَخْرُجُ عَشَرَةٌ، حتى لم يَبْقَ مِنهم أَحَدٌ إِلاَّ دَخَلَ، فَأَكَلَ حتَّى شَبِعَ، ثم هَيَّأَهَا فَإِذَا هِيَ مِثْلُهَا حِينَ أَكَلُوا مِنْهَا. وفي رواية: فَأَكَلُوا عَشَرَةً عَشَرَةً، حتَّى فَعَلَ ذلكَ بِثَمانِينَ رَجُلًا، ثُمَّ أَكَلَ النبيُّ ﷺ بعد ذلكَ وَأَهْلُ البَيت، وَتَرَكُوا سُؤرًا. وفي رواية: ثُمَّ أَفضَلُوا مَا بَلَّغُوا جِيرَانَهُم. وفي روايةٍ عن أنسٍ قال: جِئْتُ رسولَ اللهِ ﷺ يَوْمًا، فَوَجَدْتُهُ جَالِسًا مَعَ أصحابِهِ، وَقَد

పఠించి "పదిమందిని భోజనానికి పిలవండి" అని అన్నారు. అబూ తల్హా (రజి) పదిమందిని పిలవగా వారు కడుపునిండా తిని వెళ్ళిపోయారు. తరువాత దైవప్రవక్త (స) "మరో పదిమందిని రానివ్వండి" అన్నారు. అబూ తల్హా మరో పదిమందిని పిలిచారు. వారు కూడా కడుపునిండా తిని వెళ్ళిపోయారు. ఇంకో పదిమందిని రానివ్వండి అన్నారు దైవప్రవక్త (స). ఆయన ఇంకో పదిమందికి అనుమతినిచ్చారు. ఆ విధంగా అందరూ కడుపునిండా తిని వెళ్ళిపోయారు. వాళ్ళు మొత్తం డెబ్భై, ఎనభై మంది ఉన్నారు. (బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: సహచరులు పదిమంది చొప్పున లోపలికి వెళ్ళి వచ్చేవారు. లోపలికి వెళ్ళి కడుపునిండా తినకుండా వచ్చినవాడు బహుశా వారిలో ఒక్కడూ ఉండడు. చివరికి అందరూ తిన్న తర్వాత అన్నాన్ని ఒకచోట సమీకరించి చూస్తే అది ప్రజలు తినకముందు ఎలా ఉందో అలాగే ఉంది.

మరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ప్రజలు పదిమంది చొప్పున అన్నం తిన్నారు. ఆ విధంగా ఎనభైమంది తిన్నారు. ఆ తరువాత దైవప్రవక్త (సల్లం), ఆ ఇంటివారు తిన్నారు. ఆ తరువాత మిగిలిన అన్నాన్ని వారు వదలిపెట్టారు.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : వారు తిన్న తరువాత కూడా ఎంతో

عَصَبَ بَطْنَهُ بِعِصَابَةٍ، فقلتُ لِبَعضِ أَصحَابِهِ: لِمَ عَصَبَ رسولُ اللهِ ﷺ بَطْنَهُ؟ فقالوا: مِنَ الجُوعِ، فَذَهَبْتُ إلى أبي طَلحَةَ، وَهُوَ زَوْجُ أُمِّ سُلَيْمٍ بنتِ مِلحَانَ، فقلتُ: يَا أَبَتَاهُ! قَد رَأيتُ رسولَ اللهِ ﷺ عَصَبَ بَطنَهُ بِعِصَابَةٍ، فَسَأَلتُ بَعضَ أَصحَابِهِ، فقالوا مِنَ الجُوعِ. فَدَخَلَ أَبُوطَلحَةَ على أُمِّي فقال: هَل مِن شَيءٍ؟ قلت: نعم عِندِي كِسَرٌ مِن خُبزٍ وَتَمَرَاتٌ، فإنْ جَاءَنَا رسولُ اللهِ ﷺ وَحدَهُ أَشْبَعْنَاهُ، وَإن جَاءَ آخَرُ معه قَلَّ عَنهم، وَذَكَرَ تَمَامَ الحَدِيث.

అన్నం మిగిలిపోయింది. దాన్ని వారు ఇరుగుపొరుగు వారికి పంపించుకున్నారు.

హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన వేరొక ఉల్లేఖనం ఇలా ఉంది : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళాను. అప్పుడు ఆయన తన సహచరులతో పాటు కూర్చొని ఉన్నారు. తన కడుపుకు ఏదో కట్టు కట్టుకొని ఉన్నారు. నేను ఆయన సహచరుల్ని, "దైవప్రవక్త (సల్లం) కడుపుకు కట్టు ఎందుకు కట్టుకున్నార"ని అడిగాను. 'ఆకలి వల్ల' అని వారు సమాధానమిచ్చారు.

ఆ మాట విని నేను ఉమ్మె సులైమ్ బిన్తె మిల్‌హాన్ భర్త అబూ తల్హా (రజి) దగ్గరికి వెళ్ళి "నాన్నా! దైవప్రవక్త (స) తన కడుపుకు కట్టుకట్టుకొని ఉన్నారు. అలా ఎందుకు చేశారని నేనాయన సహచరుల్ని అడిగితే, వారు తీవ్రమైన ఆకలివల్ల అలా చేశారని చెప్పారు" అని అన్నాను. అప్పుడు అబూ తల్హా (రజి) మా అమ్మ దగ్గరికి వెళ్ళి, "తినటానికి ఏమైనా ఉందా?" అని అడిగారు. "అవును. మనింట్లో కొన్ని రొట్టె ముక్కలు, కొన్ని ఖర్జూర పండ్లు ఉన్నాయండీ. దైవప్రవక్త (సల్లం) ఒక్కరే వస్తే మనం ఆయనకు కడుపునిండా తినిపించగలం. ఆయనతోపాటు ఇతరులు కూడా వస్తే ఇవి సరిపోవు" అని చెప్పింది మా అమ్మ.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

57వ అధ్యాయం

٥٧ـ بَابُ الْقَنَاعَةِ وَالْعَفَافِ وَالاقْتِصَادِ فِي الْمَعِيشَةِ وَالإِنْفَاقِ وَذَمِّ السُّؤَالِ مِنْ غَيْرِ ضَرُورَةٍ

ఆత్మ తృప్తితో బ్రతకటం, ఇతరుల ముందు చెయ్యి చాపకుండా ఉండటం, ఖర్చుచేయటంలో మధ్యేమార్గాన్ని అవలంబించటం గురించి.....

قال الله تعالى: ﴿وَمَا مِن دَآبَّةٍ فِي ٱلْأَرْضِ إِلَّا عَلَى ٱللَّهِ رِزْقُهَا﴾[هود: ٦] وقال تعالى: ﴿لِلْفُقَرَآءِ ٱلَّذِينَ أُحْصِرُوا۟ فِى سَبِيلِ ٱللَّهِ لَا يَسْتَطِيعُونَ ضَرْبًا فِى ٱلْأَرْضِ يَحْسَبُهُمُ ٱلْجَاهِلُ أَغْنِيَآءَ مِنَ ٱلتَّعَفُّفِ تَعْرِفُهُم بِسِيمَٰهُمْ لَا يَسْـَٔلُونَ ٱلنَّاسَ إِلْحَافًا﴾[البقرة: ٢٧٣] وقال تعالى: ﴿وَٱلَّذِينَ إِذَآ أَنفَقُوا۟ لَمْ يُسْرِفُوا۟ وَلَمْ يَقْتُرُوا۟ وَكَانَ بَيْنَ ذَٰلِكَ قَوَامًا﴾[الفرقان: ٦٧] وقال تعالى:

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ధరణిపై సంచరించే ప్రతి ప్రాణి ఉపాధి బాధ్యత అల్లాహ్‌పైనే ఉంది." *(హూద్ : 6)*

ఇంకొకచోట ఆయన ఇలా అంటున్నాడు :

"అల్లాహ్ కార్యంలో నిమగ్నులైన కారణంగా, తమ జీవనోపాధి కోసం భూమిపై తిరిగే అవకాశం లేనందువల్ల లేమికి గురిఅయిన వారు ప్రత్యేకంగా ధన సహాయానికి అర్హులు. వారిని ఎరుగని మనిషి వారి ఆత్మాభిమానం చూసి వారు భాగ్యవంతులని భావిస్తాడు. వారి ముఖాలను చూసి మీరు వారి నిజస్థితిని గ్రహించగలరు. లోకుల వెంటపడి సహాయం చెయ్యండి అని బ్రతిమాలే మనుషులు కారు వారు." *(అల్ బఖర : 273)*

వేరొకచోట ఇలా సెలవిచ్చాడు :

"(కరుణామయుని దాసులు ఎవరంటే), ఖర్చుపెడితే దుబారాగానూ ఖర్చుపెట్టకుండా, లోభత్వాన్నీ ప్రదర్శించకుండా - ఈ రెండు తీవ్రవైఖరుల మధ్య సమతూకాన్ని పాటించే వారు." *(అల్ ఫుర్ఖాన్ : 67)*

﴿وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝ مَا أُرِيدُ مِنْهُم مِّن رِّزْقٍ وَمَا أُرِيدُ أَن يُطْعِمُونِ﴾[الذاريات: ٥٦، ٥٧]

ఆయన ఇంకా ఇలా అంటున్నాడు :

"నేను జిన్నాతులనూ, మానవులనూ కేవలం నా ఆరాధన కోసమే పుట్టించాను. నేను వారి నుండి ఎలాంటి ఉపాధినీ కోరను; వారు నాకు అన్నం పెట్టాలనీ కోరను."

(అజ్ జారియాత్ : 56, 57)

وأما الأحاديث، فَتَقَدَّمَ مُعْظَمُهَا فِي البَابَيْنِ السَّابِقَيْنِ، وَمِمَّا لَمْ يَتَقَدَّمْ:

ఈ అధ్యాయానికి సంబంధించిన అనేక హదీసులు గత రెండు అధ్యాయాల్లోనూ వచ్చాయి. తతిమ్మా హదీసులను ఇక్కడ పొందుపరుస్తున్నాం.

٥٢٢ ـ عن أبي هُرَيرَةَ رضيَ اللهُ عنه عن النبيِّ ﷺ قال: «لَيسَ الغِنَى عَن كَثْرةِ العَرَضِ، وَلَكِنَّ الغِنَى غِنَى النَّفْسِ» متفق عليه. «العَرَضُ» بفتح العين والراء: هُوَ المَالُ.

522. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : సిరిసంపదల విస్తృతి కలిమి కాదు. మనసులోని నిరపేక్షా భావమే అసలు కలిమి.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి తన దగ్గరున్న ధనంతో తృప్తిగా జీవించడమే నిరపేక్షాభావం. నిరపేక్షాభావాన్ని అలవరచుకున్న వ్యక్తి ఇతరుల ముందు చేయి చాపకుండా, దురాశలకు పోకుండా ఆత్మ సంతృప్తితో బ్రతుకుతాడు.

٥٢٣ ـ وعن عبدِالله بن عمرٍو رضي الله عنهما أَنَّ رسولَ الله ﷺ قال: «قَدْ أَفْلَحَ مَنْ أَسلَمَ، وَرُزِقَ كَفَافًا، وَقَنَّعهُ اللهُ بما آتَاهُ» رواه مسلم.

523. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : "ఇస్లాం స్వీకరించి, చాలినంత ఉపాధిని పొంది, దైవప్రసాదితాలపై తృప్తినొసగబడిన వ్యక్తి ముక్తి పొందాడు." *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٢٤ ـ وعن حكيم بن حزام رضى الله عنه قال: سَأَلْتُ رسولَ اللهِ ﷺ فَأَعطَانى، ثم سَأَلْتُهُ فَأَعطَانى، ثُمَّ سَأَلْتُهُ فَأَعطَانِى، ثُمَّ قال: «ياحَكيمُ! إنَّ هذا المَالَ خَضِرٌ حُلوٌ، فَمَن أَخَذَهُ بِسَخَاوَةِ نَفْسٍ بُورِكَ فيهِ، وَمِنَ أَخَذَهُ بِإِشْرَافِ نَفْسٍ لَم يُبَارَكْ لَهُ فيهِ، وَكَانَ كَالَّذِى يَأْكُلُ وَلاَ يَشْبَعُ؛ وَاليَدُ العُلْيَا خَيرٌ مِنَ اليَدِ السُّفْلَى» قال حكيمٌ فقلتُ: يارسولَ الله! وَالَّذى بَعَثَكَ بالحقِّ لاَ أَرْزَأُ أَحَدًا بَعدَكَ شَيئًا حتَّى أُفَارِقَ الدُّنيَا. فَكَانَ أَبُوبكرٍ رضى الله عنه يَدْعُو حَكيمًا لِيُعطيَهُ، فَيَأْبَى أَنْ يَقْبَلَ مِنهُ شَيْئًا، ثُمَّ إِنَّ عمرَ رضى الله عنه، دعاهُ لِيُعْطِيَهُ فأَبَى أَن يَقبَلَهُ. فقال: يامَعْشَرَ المُسْلِمينَ! أُشْهِدُكُم عَلى حَكيمٍ أَنِّى أَعْرِضُ عَلَيه حَقَّهُ الَّذى قَسَمَهُ اللهُ لَهُ فى هذا الْفَيءِ، فَيَأْبَى أَنْ يَأْخُذَهُ. فَلَمْ يَرْزَأْ حَكيمٌ أَحَدًا مِنَ النَّاسِ بَعْدَ النَّبىِّ ﷺ حتَّى تُوُفِّىَ. متفقٌ عليه.

524. హజ్రత్ హకీమ్ బిన్ హిజామ్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం)ను (ధనం) ఇవ్వమని అడిగితే ఆయన ఇచ్చారు. నేను మళ్ళీ అడిగాను. ఆయన నాకు (మరికొంత ధనం) ఇచ్చారు. నేను ఇంకా ఇవ్వమని అడిగాను. అప్పుడు ఆయన నాకు (ఇంకాస్త ధనం) ఇస్తూ, "హకీమ్! ఈ ధనం (పైకి) పచ్చగా, తియ్యగా కనిపిస్తుంది. కాని దాన్ని నిరపేక్షా భావంతో తీసుకున్న వ్యక్తికి అందులో శుభం కలుగుతుంది. అత్యాశతో తీసుకున్న వ్యక్తికి అందులో శుభం కలగదు. అతను ఎంత తిన్నా కడుపునిండని (రోగి) లాంటివాడు. పైచేయి (ఇచ్చే చెయ్యి) క్రింది చెయ్యి (పుచ్చుకునే చెయ్యి) కన్నా ఎంతో శ్రేష్ఠమైనది" అని ఉపదేశించారు.

అప్పుడు నేనాయనతో, "దైవప్రవక్తా! మిమ్మల్ని సత్య సందేశాన్నిచ్చి పంపిన దేవుని సాక్షిగా చెబుతున్నాను. ఇకపై నేను ఇహలోకాన్ని వదలివెళ్ళేవరకు ఎవరినీ ఏమీ చేయిచాపి అడగను" అని అన్నాను.

హజ్రత్ అబూబక్ర్ (రజి) (తన పాలనా కాలంలో) (ధనం ఇవ్వటానికి) హకీమ్ (రజి)ని ఎన్నిసార్లు పిలిచినప్పటికీ ఆయన దాన్ని స్వీకరించటానికి నిరాకరించారు. ఆ తరువాత ఉమర్ (రజి) (తన హయాంలో) ఆయనకు కానుకలు ఇవ్వటానికి అనేకసార్లు పిలిపించారు.

«يَرْزَأُ» بِرَاءٍ ثُمَّ زَايٍ ثُمَّ همزَةٍ، أَي: لَم يَأْخُذْ مِن أَحَدٍ شَيْئًا، وَأَصلُ الرُّزْءِ: النُّقصَانُ، أي لَمْ يَنْقُصْ أَحَدًا شَيْئًا بالأَخذِ مِنهُ. وَ«إِشْرَافُ النَّفسِ»: تَطَلُّعُهَا وَطَمَعُهَا بِالشَّيءِ. وَ«سَخَاوَةُ النَّفْسِ»: هِيَ عَدَمُ الإِشرَاف إِلى الشَّيءِ، وَالطَّمَعِ فيه، وَالمُبَالاةِ بِهِ وَالشَّرَهِ.

కాని అప్పుడు కూడా ఆయన వాటిని స్వీకరించటానికి నిరాకరించారు. ఆ సందర్భంగా హజ్రత్ ఉమర్ (రజి), ప్రజలతో మాట్లాడుతూ ఇలా అన్నారు: ముస్లింలారా! నేను హకీమ్‌కు విజయ ప్రాప్తి నుండి రావలసిన వాటాను తీసి ఆయనకు ఇస్తున్నాను. కాని ఆయన దాన్ని స్వీకరించటానికి నిరాకరిస్తున్నారు. దీనికి మీరు సాక్షులుగా ఉండాలి."

ఆ విధంగా హజ్రత్ హకీమ్ (రజి) దైవ ప్రవక్త (సల్లం) నుండి దానం స్వీకరించిన నాటి నుంచి చనిపోయేవరకు ఎవరి నుండీ, ఎలాంటి వస్తువూ తీసుకోలేదు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వీలునామాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఎంత డబ్బు కూడబెట్టుకున్నా అతని ధనదాహం మాత్రం తీరదు. పైగా ధనం పెరిగినకొద్దీ అతని ధనాశ కూడా విచ్చలవిడిగా పెరుగుతూ పోతుంది. ఒక లోయనిండా బంగారం లభిస్తే మనిషి రెండవదానికోసం అర్రులు చాస్తాడు. ఆఖరికి నోట్లో (సమాధి) మన్నుపడితే గాని అతని ఆత్రం చల్లారదు.

అర్థింపు, అత్యాశలు లేకుండా ధనం లభించినప్పుడు దాన్ని స్వీకరించడంలో తప్పలేదు. కాని అలాంటి ధనాన్ని కూడా తృణీకరించటం గొప్పవారి లక్షణం. అది వారిలోని ఐహిక అనాసక్తతను, నిరపేక్షాభావాన్ని సూచిస్తుంది. హకీమ్ (రజి) అలాంటి నిరపేక్షతనే ప్రదర్శించారు.

٥٢٥ ـ وعن أَبى بُردَةَ عن أبى موسى الأشعَرِىِّ رضى الله عنه قال: خَرَجْنَا مَعَ رسُولِ الله ﷺ فى غَزَاةٍ،

525. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) నుండి అబూ బుర్దా చేసిన కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒకానొక యుద్ధానికి బయలుదేరాము. అప్పుడు మేము ఆరుగురం ఉన్నాం. మా దగ్గర ఒకే ఒక ఒంటె ఉంది. దానిమీద మేము

وَنَحْنُ سِتَّةُ نَفَرٍ بَيْنَنَا بَعِيرٌ نَعْتَقِبُهُ، فَنَقِبَتْ أَقْدَامُنَا وَنَقِبَتْ قَدَمِي، وَسَقَطَتْ أَظْفَارِي، فَكُنَّا نَلُفُّ عَلَى أَرْجُلِنَا الخِرَقَ، فَسُمِّيَتْ غَزْوَةَ ذَاتِ الرِّقَاعِ لِمَا كُنَّا نَعْصِبُ عَلَى أَرْجُلِنَا من الخِرَقِ. قال أَبُوبُرْدَةَ: فَحَدَّثَ أَبُومُوسَى بِهٰذا الحَدِيث، ثُمَّ كَرِهَ ذَلِكَ، وقال: مَا كُنْتُ أَصْنَعُ بِأَنْ أَذْكُرَهُ! قالَ: كَأَنَّهُ كَرِهَ أَنْ يَكُونَ شَيْئًا مِنْ عَمَلِهِ أَفْشاهُ. متفقٌ عليه.

వంతులవారీగా ప్రయాణించసాగాము. (చాలాదూరం నడిచిన కారణంగా) మా కాళ్లు పగిలిపోయాయి. నా కాళ్ళు కూడా పగిలి గోళ్ళు ఊడిపోయాయి. (ఆ బాధను భరించలేక మేము) కాళ్ళకు చింపిరిగుడ్డలు కట్టుకున్నాం. మేము మా కాళ్ళకు చింపిరిగుడ్డలు కట్టుకున్న కారణంగానే ఆ యుద్ధానికి జాతుర్రిఖా (చింపిరిగుడ్డల) యుద్ధమనే పేరు పడింది.

అబూ మూసా అష్‌అరీ (రజి) ఈ హదీసును ఉల్లేఖించిన తరువాత దీని గురించి చెప్పినందుకు అయిష్టత వ్యక్తం చేశారు. "నేనసలు దీన్ని ప్రస్తావించ కుండా ఉందామనుకున్నాను" అన్నారు. తను చేసిన సత్కార్యాలను గురించి ఇతరులకు చెప్పుకోవటం ఆయనకు ఇష్టం లేదన్నమాట. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో కూడా దైవప్రవక్త సహచరుల ఐహిక అనాసక్తత, నిరాడంబరమైన వారి జీవితం, దైవనిర్ణయాల పట్ల వారి అంగీకారభావాలు పొందుపరచబడ్డాయి.
2. ప్రదర్శనాబుద్ధికి దూరంగా ఉండటం కోసం చేసిన మంచి పనుల గురించి ఇతరులకు చెప్పకుండా ఉండటమే ఉత్తమం.

٥٢٦ ـ وعن عمرو بن تَغْلِبَ ـ بفتح التاء المثناة فوق وإسكانِ الغينِ المعجمةِ وكسر اللاَّمِ ـ رضى اللهُ عنه، أن رسولَ اللهِ ﷺ أُتِيَ بمَالٍ أَوْ سَبْيٍ فَقَسَّمَهُ، فَأَعْطَى رجالاً، وَتَرَكَ رِجَالاً،

526. హజ్రత్ అమ్ర్ బిన్ తగ్‌లిబ్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) దగ్గరికి (విజయసొత్తుగా) కొంత ధనమో లేక కొంతమంది ఖైదీలో వచ్చారు. ఆయన (సల్లం) దాన్ని ప్రజలకు పంచిపెట్టారు.

فَبَلَغَهُ أَنَّ الَّذِيْنَ تَرَكَ عَتَبُوا، فَحَمِدَ اللهَ، ثُمَّ أَثْنَى عَلَيْهِ، ثُمَّ قالَ: «أَمَّا بَعْدُ؛ فَوَاللهِ! إِنِّي لأُعْطِي الرَّجُلَ وَأَدَعُ الرَّجُلَ، وَالَّذِي أَدَعُ أَحَبُّ إِلَيَّ مِنَ الَّذِي أُعْطِي، وَلٰكِنِّي إِنَّمَا أُعْطِي أَقْوَامًا لِمَا أَرَى فِي قُلُوْبِهِمْ مِنَ الجَزَعِ وَالهَلَعِ، وَأَكِلُ أَقْوَامًا إِلَى مَا جَعَلَ اللهُ فِي قُلُوْبِهِمْ مِنَ الغِنَى وَالخَيْرِ، مِنْهُمْ عَمْرُو بْنُ تَغْلِبَ» قال عمرُو بنُ تَغْلِبَ: فَوَاللهِ! مَا أُحِبُّ أَنَّ لِي بِكَلِمَةِ رَسُولِ اللهِ ﷺ حُمْرَ النَّعَمِ. رواه البخاري. «الهَلَعُ»: هُوَ أَشَدُّ الجَزَعِ، وَقِيْلَ الضَّجَرُ.

అయితే ఆ ధనం కొంతమందికిచ్చి మరికొంతమందికి ఇవ్వనందున ధనం లభించని వారు అలిగారు. ఈ విషయం దైవప్రవక్త (సల్లం)కు తెలిసింది. ఆయన (వేదికపైకెక్కి) దైవస్తోత్రం చేసిన తరువాత ఇలా అన్నారు : దైవసాక్షి! నేను కొందరికి ఇస్తాను. మరికొందరికి ఇవ్వకుండా ఉంటాను. కాని నిజానికి నేనిచ్చే వారికన్నా ఇవ్వకుండా ఉండేవారే నాకు అత్యంత ప్రియతములు. నేను వారి హృదయాల్లో అశాంతి, ఆందోళనా భావాల్ని గమనిస్తున్నాను. అందుకే ఆ ధనం వారికిచ్చాను. ఇక మిగతావారి హృదయాల్లో దేవుడు మంచితనాన్ని, నిరపేక్షాభావాన్ని ఉంచాడు. నాకు వారి మీద నమ్మకముంది. అమ్ర్ బిన్ తగ్లిబ్ కూడా అలాంటివాడే.

అమ్ర్ బిన్ తగ్లిబ్ ఇలా అంటున్నారు: దైవసాక్షి! దైవప్రవక్త (సల్లం) చెప్పిన ఆ మాటకు బదులుగా నాకు ఎరుపు ఒంటెలిచ్చినా నేను వాటిని తీసుకోవటానికి ఇష్టపడను. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తన దగ్గరికి వచ్చే ధనాన్నంతా పేదలకు పంచిపెట్టేవారు. ధనం పంచిపెట్టేటప్పుడు ఆయన అనేక విషయాలను దృష్టిలో పెట్టుకునేవారు. అవసరాల్లో ఉన్నవారికి ఇచ్చేవారు. ఎవరికయినా ఆ ధనం మీద హక్కు ఉంటే వారికి పంచిపెట్టే వారు. అలాగే ధనం ఇవ్వకపోతే అసహనంతో మూతి ముడుచుకుంటారనే భయమున్నవారికి కూడా ఆయన ఎంతోకొంత ఇచ్చిపంపేవారు. ఈ సందర్భంగా ఆత్మతృప్తితో బ్రతికే నిరపేక్షా పరులైన ముస్లింలను ఆయన ఉద్దేశ్యపూర్వకంగానే ఉపేక్షించేవారు. ఈ హదీసులో అమ్ర్

బిన్ తగ్లిబ్‌ను ఆయన అలాంటి వ్యక్తిగానే పరిగణించారు. దీనిద్వారా అమ్ర్ బిన్ తగ్లిబ్ ప్రశస్తి వెల్లడౌతోంది.

٥٢٧ ـ وعن حكيم بن حِزام رضي الله عنه أنَّ النَّبيَّ ﷺ قالَ: «اليَدُ العُلْيَا خَيْرٌ مِنَ اليَدِ السُّفْلَى، وَابْدَأْ بِمَنْ تَعُولُ، وَخَيْرُ الصَّدَقَةِ عَنْ ظَهْرِ غِنًى، وَمَنْ يَسْتَعْفِفْ يُعِفَّهُ اللهُ، وَمَنْ يَسْتَغْنِ يُغْنِهِ اللهُ» متفق عليه.

527. హజ్రత్ హకీమ్ బిన్ హిజామ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఇచ్చే చెయ్యి పుచ్చుకునే చెయ్యికన్నా ఎంతో గొప్పది. నువ్వు ధనం ఖర్చుపెట్టేటప్పుడు నీపై ఆధారపడివున్న వారితోనే మొదలుపెట్టు. అవసరాలు తీరిన తరువాత చేసే దానమే అత్యుత్తమ దానం. ఇతరుల ముందు చేయి చాపకుండా ఉండాలనుకున్న వాడ్ని దేవుడు దాన్నుండి కాపాడతాడు. అలాగే నిరపేక్షా భావాన్ని అవలంబించాలనుకున్న వ్యక్తిని దేవుడు నిరపేక్షాపరునిగా చేసేస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

وهذا لفظ البخاري، ولفظ مسلم أخصر.

ఇవి బుఖారీ వాక్యాలు. ముస్లిం వాక్యాలు మరింత క్లుప్తంగా ఉన్నాయి.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఇతరుల ముందు చెయ్యిచాపి అడుక్కోకుండా, ప్రజల సిరిసంపదల పట్ల నిరపేక్షా భావాన్ని కనబరిచేవారు దైవానికి ప్రియమైనదాసులుగా పరిగణించబడతారు. దేవుడు అలాంటి వారికి సహాయం చేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడతాడు. వారికి ఆత్మ సంతృప్తిని, సహన సౌభాగ్యాలను ప్రసాదిస్తాడు.

٥٢٨ ـ وعن أبي سُفْيَانَ صَخْرِ بن حَرْبٍ رضيَ اللهُ عنه قال: قال رسولُ اللهِ ﷺ: «لاَ تُلحِفُوا في المسألَةِ، فَوَاللهِ!

528. హజ్రత్ అబూ సుఫ్యాన్ సఖర్ బిన్ హర్బ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : లోకుల వెంటపడి బ్రతిమాలి అడుక్కోకండి. దైవసాక్షి! మీరు నన్ను ఏదైనా వస్తువు అడిగి, నేను అన్యమనస్కంగా మీకు ఆ

لاَ يَسْأَلَنِي أَحَدٌ مِنْكُمْ شَيْئًا، فَتُخْرِجَ لَهُ مَسْأَلَتُهُ مِنِّي شَيْئًا وَأَنَا لَهُ كَارِهٌ، فَيُبَارَكَ لَهُ فِيمَا أَعْطَيْتُهُ» رواه مسلم.

వస్తువు ఇవ్వాల్సివస్తే, అలాంటప్పుడు నేను మీకిచ్చే వస్తువులో శుభం ప్రాప్తించదు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٢٩ ـ وعن أبي عبدالرحمٰن عَوْفِ ابن مالكِ الأَشْجَعِيِّ رضيَ اللهُ عنه قالَ: كُنَّا عِنْدَ رَسُولِ اللهِ ﷺ تِسْعَةً أَوْ ثَمانِيَةً أَوْ سَبْعَةً، فَقَالَ: «أَلاَ تُبَايِعُوْنَ رَسُولَ اللهِ ﷺ» وَكُنَّا حَدِيْثِي عهدٍ بِبَيْعَة، فَقُلْنَا: قَدْ بَايَعْنَاكَ يارسُولَ اللهِ! ثم قال: «أَلاَ تُبَايِعُوْنَ رَسولَ اللهِ» فَبَسَطْنَا أَيْدِيَنَا وقلنا: قَدْ بَايَعْنَاكَ يارسولَ اللهِ! فَعَلاَمَ نُبَايِعُكَ؟ قَالَ: «على أَنْ تَعْبُدُوْا اللهَ وَلاَ تُشْرِكُوا بِهِ شَيْئًا، وَالصَّلَوَاتِ الخَمْسِ وَتُطِيْعُوا» وَأَسَرَّ كَلِمَةً خَفِيَّةً: «وَلاَ تَسْأَلُوا النَّاسَ شَيْئًا» فَلَقَدْ رَأَيْتُ بَعْضَ أُولئِكَ النَّفَرِ يَسْقُطُ سَوْطُ أَحَدِهِمْ فَمَا يَسْأَلُ أَحَدًا يُنَاوِلُهُ إِيَّاهُ. وراه مسلم.

529. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ ఔఫ్ బిన్ మాలిక్ అష్‌జయీ (రజి) కథనం : మేము తొమ్మిది లేక ఎనిమిది లేక ఏడు మందిమి దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉండగా ఆయన మమ్మల్ని, "మీరు దైవప్రవక్తకు ప్రమాణం చెయ్యరా?" అని అడిగారు. మేము కొంతకాలం ముందే ఆయనకు ప్రమాణం చేసివున్నాం. అందుచేత, "దైవప్రవక్తా! మేము (ఇంతకు ముందే) మీకు ప్రమాణం చేశాం" అని విన్నవించుకున్నాం. ఆయన మళ్ళీ, "మీరు దైవప్రవక్తకు ప్రమాణం చెయ్యరా?" అని అడిగారు. అప్పుడు మేము (ప్రమాణం చేయటానికి) చేతులు చాపుతూ, "దైవప్రవక్తా! మేము మీకు ప్రమాణం చేసి ఉన్నాం కదా! ఇక ఇప్పుడు దేని గురించి మీకు ప్రమాణం చెయ్యాలి?" అని అడిగాం. దానికి ఆయన (సల్లం) "ఒకే దేవుణ్ణి ఆరాధిస్తామని, ఆయనకు ఎవరినీ సాటి కల్పించమని, ఐదు పూటలా నమాజ్ చేస్తామని, దైవానికి విధేయత చూపుతామని" - తరువాత మెల్లిగా అన్నారు: "ప్రజలనుండి ఏమీ అడుక్కోమని ప్రమాణం చెయ్యండి."

ఆ విధంగా ప్రమాణం చేసిన వారిలో కొందరిని, నేను గమనించిన విషయం చెబుతున్నాను. వారు (వాహనం మీద ఉన్నప్పుడు) కొరడా క్రిందజారిపోతే దాన్ని అందివ్వమని కూడా ఎవరినీ అడిగేవారు కారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٣٠ ـ وعن ابنِ عمرَ رضيَ اللهُ عنهما أنَّ النَّبيَّ ﷺ قال: «لاَ تَزَالُ المَسألَةُ بِأَحَدِكُمْ حَتَّى يَلْقَى اللهَ تعالى وَلَيْسَ فى وَجْهِهِ مُزْعَةُ لَحْمٍ» متفقٌ عليه. «المُزْعَةُ» بضم الميمِ وإسكانِ

530. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియ జేశారు : నిత్యం ప్రజల దగ్గర అడుక్కుంటూ తిరిగేవాడు ముఖంపై ఒక్క మాంసపు తునకయినా లేని స్థితిలో దైవాన్ని కలుసుకుంటాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ముఖం మీద మాంసం ఉండదంటే బహుశా పరలోకంలో అతనికి ఘోర అవమానం ఎదురౌతుందని అర్థం కావచ్చు లేదా అందుకు శిక్షగానో, చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగానో నిజంగా అలా జరగవచ్చు. పూర్వాపరాల దృష్ట్యా రెండవ మాటే సరైనదనిపిస్తోంది. ఈ హదీసులో ముష్టెత్తుకోవటాన్ని ధిక్కరించుకోవటం జరిగింది. దానికి ఫలితంగా ఇహపరాల్లోనూ ఘోర అవమానాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించటం జరిగింది.

٥٣١ ـ وعنه أنَّ رسُولَ اللهِ ﷺ قال وهو على المِنْبَرِ، وَذَكَرَ الصَّدَقَةَ وَالتَّعَفُّفَ عَنِ المَسألَةِ: «اليَدُ العُلْيَا خَيْرٌ مِنَ اليَدِ السُّفْلَى. وَاليَدُ العُلْيَا هِيَ المُنْفِقَةُ، وَالسُّفْلَى هِيَ السَّائِلَةُ» متفقٌ عليه.

531. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒకసారి వేదికపై నించొని దానధర్మాల గురించి, ఇతరుల ముందు చేయి చాపకుండా ఉండటం గురించి ప్రస్తావించారు. ఆ సందర్భంగానే ఆయన ఇలా అన్నారు: పైచేయి క్రిందిచేయికన్నా ఎంతో శ్రేష్ఠమైనది.

పైచెయ్యి ఖర్చుపెట్టే చెయ్యి. క్రింది చెయ్యి అర్థించే చెయ్యి.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

٥٣٢ ـ وعن أبي هُريرة رضيَ الله عنه قَال: قَال رسُولُ الله ﷺ: «مَنْ سَأَلَ النَّاسَ تَكَثُّرًا فَإِنَّمَا يَسْأَلُ جَمْرًا، فَلْيَسْتَقِلَّ أَوْ لِيَسْتَكْثِرْ» وراه مسلم.

532. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ధనాన్ని కూడబెట్టే ఉద్దేశ్యంతో అడుక్కునేవాడు వాస్తవానికి అగ్నిజ్వాలల్ని కోరుకుంటున్నాడు. కనుక అతను ఎక్కువ అడుక్కోవచ్చు లేదా తక్కువ అడుక్కోవచ్చు. (అది అతని యిష్టం). *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అవసరం లేకపోయినా ఇతరుల ముందు చేయి చాపి అడుక్కోవటం ఎంత పెద్ద పాపమంటే ఆ విధంగా మనిషి తన్ను తాను నరకజ్వాలలకు గురిచేసుకుంటాడు. కాని శోచనీయ మైన విషయం ఏమిటంటే ఏ మతంలోనయితే ముష్టెత్తుకోవటాన్ని ఇంత ఘోరమైన పాపంగా పరిగణిం చబడిందో ఆ మతావలంబీకుల్లోనే ఈ రుగ్మత సర్వసామాన్యంగా ఉంది. ఇస్లామీయ బోధనల పట్ల ముస్లింల ఈ ఏమరుపాటుతనం, ఈ నిర్లక్ష్యవైఖరి ఎంతైనా తూలనాడదగినదే.

٥٣٣ ـ وعن سَمُرَةَ بن جُنْدبٍ رضيَ اللهُ عنه قَال: قَال رسُولُ الله ﷺ: «إِنَّ المَسْأَلَةَ كَدٌّ يَكُدُّ بها الرَّجُلُ وَجْهَهُ، إِلاَّ أَنْ يَسْأَلَ الرَّجُلُ سُلْطَانًا أَوْ فِي أَمْرٍ لاَبُدَّ مِنْهُ» رواه الترمذي وقال: حديث حسن صحيح. «الكَدُّ»: الخَدشُ ونحوه.

533. హజ్రత్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : భిక్షాటన ఒక గాయం లాంటిది. మనిషి భిక్షాటన చేసి తన ముఖాన్ని గాయపరచుకొంటాడు. అయితే (తన హక్కు ఇవ్వమని) అధికారిని అడగటం లేదా గత్యంతరం లేని పరిస్థితిలో అడుక్కోవటం మాత్రం (గాయపరచుకునే భిక్షాటనల క్రిందికి రావు).

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు.)

٥٣٤ ـ وعن ابن مسعودٍ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «مَنْ أصابَتْهُ فاقَةٌ فَأنْزَلَها بالنَّاسِ لَمْ تُسَدَّ فاقَتُهُ، وَمَنْ أنْزَلَها باللهِ، فَيُوشِكُ اللهُ لَهُ بِرِزقٍ عاجِلٍ أوْ آجِلٍ» رواه أبوداود، والترمذي وقال: حديث حسن. «يُوشِكُ» بكسر الشين: أي يُسْرِعُ.

534. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరికయినా పస్తులు ఎదురయినప్పుడు తన పస్తుల గురించి ప్రజల ముందు వెళ్ళబుచ్చుకుంటే అతని పస్తులు తీరవు. దానికి బదులు దేవుని ముందు వెళ్ళబుచ్చుకుంటే దేవుడు త్వరగాగాని లేదా ఆలస్యంగా గాని అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు. (దీనిని అబూదావూద్, తిర్మిజీలు ఉల్లేఖించారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్'గా పేర్కొన్నారు).

(సునన్ అబూదావూద్‌లోని జకాత్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

1. అందరి అవసరాలనూ తీర్చేవాడు అల్లాహ్ ఒక్కడే. కనుక ఆపదలు, అవసరాలు ఎదురైనప్పుడు ఆయనవైపుకే మరలాలి.
2. అయితే భౌతిక కారణాల దృష్ట్యా, అవసరం మేరకు మనుషుల్ని కూడా అర్థించవచ్చు. కాని అప్పుడు కూడా మనసులో 'దేవుడు తలచుకుంటేనే ఈ మనిషి ఇస్తాడు, లేకపోతే ఇవ్వలేడు' అని గట్టి నమ్మకముండాలి.

٥٣٥ ـ وعَنْ ثَوْبانَ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «مَنْ تَكَفَّلَ لي أنْ لَا يَسْأَلَ النَّاسَ شَيْئاً، وأتَكَفَّلُ له بالجَنَّةِ؟» فقلتُ: أنا؛ فَكانَ لَا يَسْأَلُ أحَداً شَيْئاً. رواه أبو داود بإسنادٍ صحيحٍ.

535. హజ్రత్ సౌబాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి ప్రజలతో మాట్లాడుతూ "ప్రజల దగ్గర అడుక్కోనని ఎవరయినా నాకు పూచీ ఇస్తే నేనతనికి స్వర్గం ప్రాప్తించే విషయంలో పూచీ వహిస్తాను" అని అన్నారు. అప్పుడు నేను దైవప్రవక్తతో "నేను పూచీ ఇస్తున్నాను" అని చెప్పాను.

ఆ తరువాత నుంచి సౌబాన్ (రజి) ప్రజల దగ్గర నుండి ఏ వస్తువూ అడిగేవారు కాదు.

(అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారంతో వెలికి తీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజల దగ్గర అడుక్కోకూడదంటే అనవసరంగా అడగకూడదని అని అర్థం. అవసరం వచ్చినప్పుడు అడగటంలో తప్పులేదు. కాని అలాంటి పరిస్థితుల్లో కూడా ఎవరి ముందూ చేయి చాపకుండా ఉండటం ఉత్తమ గుణం. హదీసులో సౌబాన్ (రజి) తర్వాతి కాలంలో ఈ గుణాన్నే అలవరచుకున్నారు. ఆయన గురించి ఇబ్నెమాజా గ్రంథంలో చెప్పబడింది. గుర్రం మీద ఎక్కి ఉన్నప్పుడు తన చేతిలో నుంచి కొరడా గనక జారిపోతే దాన్ని అందివ్వమని కూడా ఆయన అడిగేవారు కారట. తను స్వయంగా గుర్రం దిగి కొరడా ఎత్తుకునేవారట.

٥٣٦ - وعن أبي بِشْرٍ قَبِيصَةَ بنِ المُخَارِقِ رضيَ اللهُ عنه قال: تَحَمَّلْتُ حَمَالَةً فَأَتَيْتُ رَسُولَ اللهِ ﷺ أَسْأَلُهُ فيها، فقال: «أَقِمْ حَتى تَأتِينَا الصَّدَقَةُ فَنَأمُرَ لكَ بها» ثُمَّ قالَ: «يا قَبِيصَةُ! إنَّ المَسألَةَ لاَ تَحِلُّ إلاَّ لأَحَدِ ثَلاَثَةٍ: رَجُلٍ تَحَمَّلَ حَمالَةً، فَحَلَّتْ لَهُ المَسْأَلَةُ حتَّى يُصيبَها، ثُمَّ يُمْسِكُ. وَرَجُلٍ أَصابَتْهُ جَائِحَةٌ اجْتَاحَتْ مَالَهُ، فَحَلَّتْ لَهُ المَسألَةُ حتَّى

536. హజ్రత్ అబూ బిష్ర్ ఖబీసా బిన్ ముఖారిఖ్ (రజి) కథనం : నేను (ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవను సద్దు మణచటం కోసం ధనం చెల్లించే) పూచీ వహించాను. ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఈ విషయంలో నాకు సహాయం చెయ్యమని అర్థించాను. దానికి ఆయన, "కాస్సేపాగు, దానధర్మాలేమైనా వస్తే ఇప్పిస్తాను" అన్నారు.

ఆ తరువాత కాసేపటికి ఆయన నాతో ఇలా అన్నారు : "ఖబీసా! ముగ్గురికి తప్ప మరెవరికీ ఇతరుల దగ్గర ధనం అర్థించటం ధర్మసమ్మతం కాదు. వారిలో ఒకడు; (నీలాగా) పూచీ వహించిన వాడు. ఇలాంటి వ్యక్తి తన అవసరం మేరకు అర్థించవచ్చు. అవసరం తీరిన

يُصِيبَ قَوامًا مِنْ عَيْشٍ، أَوْ قَال: سِدادًا مِنْ عَيْشٍ، وَرَجُلٌ أَصَابَتْهُ فَاقَةٌ، حَتَّى يَقُولَ ثَلاَثَةٌ مِنْ ذَوِي الحِجَى مِنْ قَوْمِهِ: لَقَدْ أَصَابَتْ فُلاَنًا فَاقَةٌ، فَحَلَّتْ لَهُ الْمَسْأَلَةُ حَتَّى يُصِيبَ قِوامًا مِنْ عَيْشٍ، أَوْ قَالَ: سِدادًا مِنْ عَيْشٍ. فَمَا سِواهُنَّ مِنَ الْمَسْأَلَةِ يا قَبِيصَةُ! سُحْتٌ، يَأْكُلُهَا صاحِبُها سُحْتًا» رواهُ مسلم. «الحَمَالَةُ» بفتح الحاءِ: أَنْ يَقَعَ قِتَالٌ وَنَحْوُهُ بَيْنَ فَرِيْقَيْنِ، فَيُصلحُ إِنسانٌ بَيْنَهُمْ عَلى مالٍ يَتَحَمَّلُهُ وَيَلتَزِمُهُ عَلى نفسه. وَ«الجائِحَةُ» الآفَةُ تُصِيْبُ مَالَ الإِنسانِ وَ«القِوَامُ» بكسر القاف وفتحها: هُوَ مَا يقومُ بِهِ أَمْرُ الإِنسانِ مِنْ مَالٍ ونحوِهِ. وَ«السِّدادُ» بكسر السين: مَا يَسُدُّ حاجَةَ المُعْوِزِ وَيَكْفِيْهِ. وَ«الفَاقَةُ»: الفَقْرُ. و«الحِجَى» العقلُ.

తరువాత అర్థించటం మానుకోవాలి. రెండోవ్యక్తి; ఏదైనా ఆపదలో చిక్కుకొని ధనాన్ని పోగొట్టుకున్నవాడు. ఇలాంటి వ్యక్తి తనకు జరుగుబాటు అయ్యేంత (లేదా) తన అవసరాలు తీరేటంత ధనాన్ని మాత్రమే అర్థించాలి. మూడో వ్యక్తి; పస్తులుండాల్సిన గతి పట్టినవాడు. అతన్ని ఎరిగినవాళ్ళలో ఎవరైనా ముగ్గురు ప్రాజ్ఞులు అతని పస్తు పరిస్థితిని గురించి ధృవీకరిస్తే అప్పుడు అతను కూడా తనకు జరుగుబాటు అయ్యేంత (లేదా) తన అవసరాలు తీరేటంత ధనం మాత్రమే అర్థించాలి. ఓ ఖబీసా! ఈ ముగ్గురు మినహా ఇతరులు ధనం అర్థించటం నిషిద్ధం. ఒకవేళ ఎవరైనా అలా అర్థిస్తే అతను నిషిద్ధవస్తువు తింటున్నాడని తెలుసుకోవాలి. *(ముస్లిం)*

ఇద్దరు వ్యక్తులు లేదా రెండు పక్షాల మధ్య ఏదైనా వ్యవహారంలో వివాదం జరిగినప్పుడు మూడోవ్యక్తి ఎవరైనా - వారి మధ్య ఒప్పందాన్ని కుదిర్చి, వారిలో ఒకరికి రెండోవ్యక్తి నుండి పైకం రావలసి ఉంటే, ఆ పైకం చెల్లించే విషయంలో తాను పూచీ వహించి -ఆ తరువాత రుణ గ్రహీత రుణం చెల్లించలేకపోయినప్పుడు మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి తన పూచీని నిర్వర్తించటానికి ఇతరుల దగ్గర ధనం అర్థించవచ్చు. దీనినే 'హమాలా' అంటారు.

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٣٧ ـ وَعن أبي هريرة رضيَ الله عنهُ أنَّ رسُولَ الله ﷺ قال: «لَيْسَ المِسْكينُ الَّذي يَطُوفُ عَلى النَّاسِ تَرُدُّهُ اللُّقْمَةُ وَاللُّقْمَتَانِ، وَالتَّمْرَةُ وَالتَّمْرَتَانِ، وَلكِنَّ المِسْكِيْنَ الَّذي لاَ يَجِدُ غِنًى يُغْنِيهِ، وَلاَ يُفْطَنُ لَهُ فَيُتَصَدَّقَ عَلَيْهِ، وَلاَ يَقُوْمُ فَيَسْأَلَ النَّاسَ» متفقٌ عليه.

537. హాజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ప్రజల దగ్గర ఒకటి రెండు ముద్దలు లేదా ఒకటి రెండు ఖర్జూర పండ్లు అడుక్కుంటూ తిరిగేవాడు నిరుపేద కాడు. సిసలైన నిరుపేద ఎవరంటే, అతని దగ్గర ఇతరుల్ని యాచించకుండా ఉండేందుకు తగిన ఆర్థిక స్తోమత ఉండదు. మరోవైపు ప్రజలు అతనికి దానం చేయాలన్నా అతను పేదవాడిగా కనిపించడు. (తాను ఎంత పేదరికంతో బాధపడుతున్న ప్పటికీ) ఇతరుల ముందు చేయి చాపటానికి సిద్ధపడడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

58వ అధ్యాయం

٥٨ - بَابُ جَوَازِ الأَخْذِ مِنْ غَيْرِ مَسْأَلَةٍ وَلاَ تَطَلُّعٍ إِلَيْهِ

అర్థింపు, అత్యాశలు లేకుండా లభించే ధనాన్ని స్వీకరించటం ధర్మసమ్మతమే

٥٣٨ - عَنْ سالمِ بنِ عبدِ اللهِ بن عُمَرَ، عَنْ أبيهِ عبدِ اللهِ بنِ عُمَرَ، عَنْ عُمَرَ رضي اللهُ عنهم قال: كانَ رسولُ اللهِ ﷺ يُعْطِيني العَطَاءَ، فَأَقُولُ: أَعطِهِ مَن هُوَ أَفقَرُ إِلَيهِ مِنِّي، فقال: «خُذهُ؛ إِذَا جاءَكَ مِن هذا المَالِ شَيْءٌ، وَأَنتَ غَيرُ مُشْرِفٍ ولا سَائِلٍ، فَخُذْهُ فَتَمَوَّلْهُ فَإِن شِئتَ كُلْهُ، وإِن شِئْتَ تَصَدَّقْ بِهِ، وَمَا لا، فَلا تُتبِعْهُ نَفْسَكَ» قال سَالمٌ: فَكَانَ عَبدُ اللهِ لا يَسأَلُ أَحَداً شَيئاً، وَلا يَرُدُّ شَيئاً أُعْطِيَهُ. متفقٌ عليه.

538. హజ్రత్ సాలిమ్ తన తండ్రి అబ్దుల్లాహ్ నుండి ఆయన తన తండ్రి ఉమర్ (రజి) నుండి చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) నాకేదయినా ఇచ్చినప్పుడు నేను, "దీన్ని మీరు నాకంటే ఎక్కువ అవసరాల్లో ఉన్న వ్యక్తికి ఇవ్వండి" అనేవాడ్ని. దానికాయన, "ఫర్వాలేదు తీసుకో. నువ్వు అత్యాశకు పోకుండా, అర్థించకుండా ఉన్నప్పుడు నీకు ఈ ధనం గనక లభిస్తే దాన్ని తీసుకొని నీ సంపదలో కలుపుకో. ఇక ఆ తరువాత దాన్ని అనుభవించనయినా అనుభవించు, లేదా ఇతరులకు దానంగానయినా ఇవ్వు. అది నీ యిష్టం. అయితే ఆ విధంగా లభించని ధనం వెంట మాత్రం పడకు" అని ఉపదేశించేవారు.

సాలిమ్ అంటున్నారు : అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఎవరి దగ్గరా ఏ వస్తువూ అడిగే వారు కారు. అయితే (అర్థించకుండానే) ఎవరైనా ఏదైనా ఇస్తే దాన్ని నిరాకరించే వారు కూడా కారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పై హదీసులో మొదటగా దైవప్రవక్త సహచరుల త్యాగభావం వివరించబడింది. వారు ఎల్లప్పుడూ తమకంటే ఎక్కువ అవసరాల్లో ఉన్నవారికి సహాయపడుతూ ఉండేవారు. రెండో విషయం, కానుకలు స్వీకరించవచ్చు. అయితే దానికి సంబంధించి మనసులో ముందుగానే ఆశ ఉండకూడదు. మూడో విషయం, తన అవసరాల కోసం, తన ఆలుబిడ్డల అవసరాలను తీర్చటం కోసం, ఇతర అవసరార్థుల అవసరాలు తీర్చి దేవుడు ఇష్టపడే మార్గాల్లో ఖర్చుపెట్టి దైవప్రసన్నతను బడసే ఉద్దేశ్యంతో ధనం కూడబెట్టుకోవచ్చు.

59వ అధ్యాయం

٥٩ ـ بَابُ الْحَثِّ عَلَى الأَكْلِ مِنْ عَمَلِ يَدِهِ وَالتَّعَفُّفِ بِهِ عَنِ السُّؤَالِ وَالتَّعَرُّضِ لِلإِعْطَاءِ

చెమటోడ్చి డబ్బు సంపాదించి, తన స్వయాన్ని పోషించుకోవటంతోపాటు ఇతరులకు కూడా సహాయం చేయటం ఉత్తమ కార్యం

قال الله تعالى: ﴿فَإِذَا قُضِيَتِ الصَّلَوٰةُ فَٱنتَشِرُوا۟ فِى ٱلْأَرْضِ وَٱبْتَغُوا۟ مِن فَضْلِ ٱللَّهِ﴾ [الجمعة: ١٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు: "విశ్వాసులారా! నమాజు ముగిసిన తరువాత భూమిపై వ్యాపించండి, అల్లాహ్ అనుగ్రహాన్ని అన్వేషించండి." *(అల్ జుముఅహ్ : 10)*

వివరణ :

ఇక్కడ అల్లాహ్ అనుగ్రహమంటే ఉపాధి అని అర్థం. అంటే నమాజు ముగిసిన తరువాత వెంటనే తిరిగి బ్రతుకుతెరువుకు మార్గాలను అన్వేషించమని పై సూక్తికి భావం. ఈ వాక్యం మనిషి కష్టపడి పని చేయాలని ప్రబోధిస్తోంది. మనిషి ఏదైనా వ్యాపారంగాని, ఉద్యోగంగాని చేసి కష్టపడి డబ్బు సంపాదించుకుంటే అతనికి ఇతరుల ముందు చేయిచాపి అడుక్కోవాల్సిన అగత్యం ఉండదు. పైగా తనే నలుగురికి సహాయం చేయగల స్థాయికి ఎదుగుతాడు.

٥٣٩ ـ عن أبي عبدِ الله الزُّبَيْرِ بن العَوَّام رضي الله عنه قالَ: قالَ رسولُ الله ﷺ: «لأَنْ يَأْخُذَ أَحَدُكُمْ أَحبُلَهُ

539. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ బిన్ అవ్వామ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ప్రజల ముందు ముష్టెత్తడంకన్నా తాడు తీసుకొని కొండపైకెళ్ళి వీపుమీద కట్టెలమోపు తీసుకొచ్చి అమ్ముకొని డబ్బు సంపాదించుకోవటం మేలు. పైగా అలా చేస్తే

ثُمَّ يَأْتِيَ الجَبَلَ، فيَأْتِيَ بحُزْمَةٍ مِنْ حَطَبٍ عَلى ظَهرِهِ فَيَبِيعَهَا، فَيَكُفَّ اللهُ بهَا وَجْهَهُ، خَيْرٌ لَهُ مِنْ أَن يَسألَ النَّاسَ، أَعطَوْهُ أَوْ مَنَعُوهُ» رواه البخاري.

దేవుడు అతని ఆత్మాభిమానాన్ని కాపాడ తాడు. అదే (ప్రజల దగ్గర అడుక్కుంటే) వారు ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముష్టెత్తుకోవటం కంటే కష్టపడి డబ్బు సంపాదించటం అన్నివిధాలా మేలైనదని ఈ హదీసులో చెప్పబడింది. ఒక వృత్తి ప్రజల దృష్టిలో ఎంతటి నీచమైనదైనా సరే ఇంకొకరి ముందు చేయిచాపటం కన్నా అది ఎంతో గౌరవప్రదమైనది. అందులోనే మనిషి ఆత్మగౌరవం దెబ్బతినకుండా ఉంటుంది. అలాగాకుండా ఇతరులను అడుక్కుంటూ తిరిగితే ఎన్నో అవమానాలు ఎదుర్కోవలసివస్తుంది. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే ఇస్లాం ధర్మం మనిషిని అవమానకర జీవితం నుంచి వెలికితీసి గౌరవప్రదమైన జీవితపు బాటలో నడిపిస్తుంది.

٥٤٠ ـ وعن أبي هُريرةَ رضي الله عنه قالَ: قالَ رسولُ الله ﷺ: «لأَنْ يَحتَطِبَ أَحَدُكُم حُزمَةً عَلى ظهره، خَيْرٌ لَهُ من أَنْ يَسألَ أَحداً، فَيُعْطِيَهُ أَو يَمْنَعَهُ» متفقٌ عليه.

540. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు ఇంకొకడి దగ్గర అడుక్కోవటం కన్నా వీపుమీద ఓ కట్టెల మోపు ఎత్తుకొని వచ్చి దాన్ని అమ్మగా వచ్చిన డబ్బుతో అవసరాలు తీర్చుకోవటం మేలు. ఎందుకంటే ఇంకొకడ్ని అడిగితే అతను ఇవ్వొచ్చు. ఇవ్వకపోవచ్చు (ఇవ్వని పక్షంలో మీరు అవమానం పాలౌతారు).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

٥٤١ ـ وعنه عنِ النَّبِيِّ ﷺ قال: «كانَ دَاوُدُ عليهِ السَّلامُ لا يَأْكُل إِلَّا مِن عَمَلِ يَدِهِ» رواه البخاري.

541. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : హజ్రత్ దావూద్ అలైహిస్సలాం చేతి కష్టార్జితం తినేవారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వాణిజ్య ప్రకరణం)

٥٤٢ ـ وعنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «كانَ زَكَرِيَّا عليه السلامُ نجَّاراً» رواه مسلم.

542. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : జకరియ్యా అలైహిస్సలాం వడ్రంగి పని చేసేవారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలో ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

٥٤٣ ـ وعن المِقدَام بنِ مَعْدِيكَرِبَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «مَا أَكَلَ أَحَدٌ طَعَاماً قَطُّ خَيْراً مِن أَن يَأْكُلَ مِن عَمَلِ يَدِهِ، وَإِنَّ نبيَّ اللهِ دَاوُدَ ﷺ كان يَأكُلُ مِن عَمَلِ يَدِهِ» رواه البخاري.

543. హజ్రత్ మిఖ్దాద్ బిన్ మాదీకరిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : స్వహస్తాలతో సంపాదించే సంపాదన కన్నా పవిత్రమైన సంపాదన తినేవాడు మరెవడూ లేడు. దేవుని ప్రవక్త అయిన దావూద్ (అలైహి) స్వహస్తాలతో సంపాదించి తినేవారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీ వాణిజ్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన అన్ని హదీసుల సారాంశం ఒక్కటే. మనిషి ఇతరులపై ఆధారపడ కుండా తన కష్టార్జితంతో జీవితం గడపాలి. ప్రజల ముందు దేబిరిస్తూ తిరగటం వల్ల, ముష్టెత్తి అడుక్కోవటం వల్ల, అతని ఆత్మాభిమానం దెబ్బతింటుంది. నలుగురిలో అవమానానికి గురికావల్సి వస్తుంది. అంచేత ప్రతి మనిషీ కష్టపడి పనిచేసి డబ్బు సంపాదించాలి. పూర్వకాలంలో దైవప్రవక్తలు కూడా కాయకష్టం చేసి డబ్బు సంపాదించేవారు. కష్టార్జితంగా వచ్చిన ధనాన్ని పవిత్రమైనదిగా భావించేవారు. బ్రతుకు తెరువు కోసం భౌతిక వనరులపై ఆధారపడటం దైవ విశ్వాసానికి విరుద్ధం కాదని దీనిద్వారా తెలుస్తోంది. ముందు జీవనోపాధి కోసం మార్గాలు అన్వేషించాలి. ఆపై దాని ఫలితం విషయంలో మాత్రం దేవుణ్ణే నమ్ముకోవాలి. అదే నిజమైన విశ్వాసం, నమ్మకం.

పై హదీసుల ద్వారా బోధపడే మరో ముఖ్య విషయం ఏమిటంటే ఏ వృత్తినీ, ఉపాధినీ అల్పమైనదిగా భావించకూడదు. స్వభావపరంగా సమాజంలోని ఏ వృత్తీ నీచమైనది, అంటరానిది కాదు. అలాంటప్పుడు వృత్తుల ప్రాతిపదికపై మానవ సమాజాన్ని వర్గాలుగా, వర్ణాలుగా విభజించి కొందరిని జన్మతా అల్పులుగా, అధములుగా జమకట్టడం, మరికొందరికి లేనిపోని పవిత్రతను అంటగట్టటం అమానుషమైన వైఖరి అనిపించుకుంటుంది. కాయకష్టం చేసేవారు వాస్తవానికి దైవప్రవక్తల వృత్తుల్ని, విధానాల్ని అనుసరిస్తున్నారు. కాబట్టి సమాజంలో అందరిలాగే వారికి కూడా సముచితమైన స్థాయి, గౌరవమర్యాదలు లభించాలి.

60వ అధ్యాయం

٦٠ ـ بَابُ الْكَرَمِ وَالْجُودِ وَالإِنْفَاقِ فِي وُجُوهِ الْخَيْرِ ثِقَةً بِاللهِ تَعَالَى

దాతృత్వం, ఔదార్యం, దైవప్రసన్నతా దృష్టితో మంచిపనుల కోసం ధనం ఖర్చుపెట్టటం

قال الله تعالى: ﴿وَمَآ أَنفَقْتُم مِّن شَيْءٍ فَهُوَ يُخْلِفُهُۥ﴾ [سبأ: ٣٩] وقال تعالى: ﴿وَمَا تُنفِقُوا۟ مِنْ خَيْرٍ فَلِأَنفُسِكُمْ ۚ وَمَا تُنفِقُونَ إِلَّا ٱبْتِغَآءَ وَجْهِ ٱللَّهِ ۚ وَمَا تُنفِقُوا۟ مِنْ خَيْرٍ يُوَفَّ إِلَيْكُمْ وَأَنتُمْ لَا تُظْلَمُونَ﴾ [البقرة: ٢٧٢] وقال تعالى: ﴿وَمَا تُنفِقُوا۟ مِنْ خَيْرٍ فَإِنَّ ٱللَّهَ بِهِۦ عَلِيمٌ﴾ [البقرة: ٢٧٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "మీరు దేనిని ఖర్చుపెట్టినప్పటికీ దాని స్థానంలో ఆయనే మీకు మరింత ఇస్తాడు." *(సబా : 39)*

మరోచోట ఆయన ఇలా అంటున్నాడు : "మంచి మార్గంలో మీరు ఖర్చుచేసే ధనం మీకే మేలు చేకూరుస్తుంది. అసలు మీరు ఖర్చుచేసేది అల్లాహ్ నంతోషం పొందటానికేగా! కనుక మంచిమార్గంలో మీరు ఏమి ఖర్చు చేసినా, దాని ప్రతిఫలం మీకు పూర్తిగా లభిస్తుంది. మీకు అన్యాయం ఎంతమాత్రం జరగదు." *(అల్ బఖరా : 272)*

"మీరు మంచికోసం ఏమి ఖర్చుచేసినా అది అల్లాహ్‌కు తెలియకుండా ఉండదు." *(అల్ బఖర : 273)*

వివరణ

పై సూక్తుల్లో ఖర్చుపెట్టడమంటే మంచిపనుల కోసం, ధర్మసమ్మతమైన మార్గాల్లో ఖర్చుపెట్టడమని అర్థం. ఆ విధంగా ఖర్చుచేసిన ధనం వృధా పోదు. పైగా ఇహపరాల్లోనూ దేవుడు దానికి మంచిప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. అయితే ఇతరుల్ని చూపించటం కోసమో లేక సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవచ్చన్న ఉద్దేశ్యంతోనో ధనం ఖర్చుచేస్తే దానివల్ల ఎలాంటి ప్రయోజం ఉండదు. పైగా అది దైవాగ్రహానికి, దైవశిక్షకు కారణభూతం కావచ్చు. కనుక దానధర్మాలు చేసినప్పుడు కేవలం దైవప్రసన్నతనే దృష్టిలో పెట్టుకొని చెయ్యాలి. మంచి ఉద్దేశ్యంతో చేసేదానం ఎంత తక్కువ పరిమాణంలో ఉన్నాసరే దేవుడు దానిని స్వీకరించి దానికి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

٥٤٤ ـ وعَنِ ابن مسعودٍ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لا حَسَدَ إلَّا في اثنتَينِ: رَجُلٌ آتاهُ اللهُ مَالًا، فَسَلَّطَهُ عَلى هَلَكَتِهِ في الحَقِّ، وَرَجُلٌ آتاه اللهُ حِكْمَةً، فَهُوَ يَقْضِي بِهَا وَيُعَلِّمُهَا» متفقٌ عليه.

معناه: يَنبَغِي أَن لا يُغبَطَ أَحَدٌ إلَّا على إحدَى هَاتَينِ الخَصْلَتَينِ.

544. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ఇద్దరు వ్యక్తుల పట్ల తప్ప మరెవరి పట్లా అసూయ చెందటం ధర్మ సమ్మతం కాదు. వారిలో ఒకడు, దేవుడు సిరిసంపదలు ప్రసాదించటంతోపాటు వాటిని మంచిమార్గంలో ఖర్చుపెట్టే సద్బుద్ధిని ప్రసాదించినవాడు. రెండో వాడు, దేవుడు విజ్ఞతను ప్రసాదిస్తే దాని ద్వారా నిర్ణయాలు తీసుకుంటూ, ఆ విజ్ఞ తను ఇతరులకు కూడా బోధించేవాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అసూయ అనేది ఓ ప్రాణాంతక మానసిక రుగ్మత. అది మనిషి మనశ్శాంతిని హరించివేసి హృదయంలో అలజడిని రేపుతుంది. దేవుడు ఎవరికయినా ఏదైనా వరాన్ని ప్రసాదిస్తే అసూయాపరుడు దాన్ని చూసి లోలోనే ఉడికిపోతాడు, ఇతరుల నుండి ఆ వస్తువు తొలగిపోవాలని, నాశనమయిపోవాలని కోరుకుంటాడు. ఈ అసూయలోనే 'గిబ్‌తా' అనే ఇంకో రకమైన అసూయ ఉంది. దాన్ని మనం తెలుగులో 'మాత్సర్యం' అని చెప్పవచ్చు. దేవుడు ఇతరులకేదయినా అనుగ్రహిస్తే దాన్ని చూసి సంతోషించి, దేవుడు తనకు కూడా ఆ భాగ్యాన్ని ప్రసాదించాలని కోరుకోవటాన్ని 'మాత్సర్యం' అంటారు. మాత్సర్యం ధర్మసమ్మతమేగాని మొదటిరకమైన అసూయ మాత్రం ధర్మసమ్మతం కాదు.

٥٤٥ ـ وعنه قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «أَيُّكُم مَالُ وَارِثِهِ أَحَبُّ إليه مِن مَالِه؟» قالُوا: يا رَسولَ اللهِ! مَا مِنَّا أَحَدٌ إلَّا مَالُه أَحَبُّ إليه. قال: «فَإن مَالَه ما قدَّمَ وَمَالَ وَارِثِهِ ما أَخَّرَ» رواه البخاري.

545. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి తన సహచరులతో, మాట్లా డుతూ, "మీలో తన ధనం కన్నా తన వారసుని ధనాన్ని ఎక్కువగా యిష్టపడే వాళ్ళెవరైనా ఉన్నారా?" అని అడిగారు. "మాలో ప్రతి ఒక్కడికీ తన ధనమంటేనే ఎక్కువ యిష్టం దైవప్రవక్తా!" అని విన్న

వించుకున్నారు సహచరులు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) "మనిషి (దాన ధర్మాలు చేసి) ముందుకి పంపించు కున్నదే అతని ధనం. ఆ తరువాత అతను వదలిపెట్టిపోయే ధనమంతా అతని వారసులదే!" అని అన్నారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి తాను ఎక్కువగా యిష్టపడే ధనాన్ని దైవాజ్ఞలకు అనుగుణంగా, ఆయన యిష్టపడే పనుల కోసం ఖర్చుపెట్టినప్పుడే అది అతని ధనం అనిపించుకుంటుంది. ఆ ధనమే పరలోకంలో అతనికి లాభం చేకూర్చగలుగుతుంది. మిగతా ధనంలో తాను ప్రపంచంలో తిని అనుభవించిన ధనం ప్రపంచంలోనే వృధా అయిపోతుంది. చనిపోయినప్పుడు వదలిపెట్టిపోయే ధనం వారసుల పరం అయిపోతుంది. దానివల్ల అతనికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. అంచేత మనిషి తన దగ్గరున్న ధనాన్ని వీలైనంత ఎక్కువగా దానధర్మాలు చేసి తన స్వంత ధనంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తూ ఉండాలి.

٥٤٦ ـ وعَن عَدِيِّ بنِ حاتم رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «اتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ» متفقٌ عليه.

546. హజ్రత్ అదీ బిన్ హాతిం (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు: "ఒక ఖర్జూరపండు ముక్కను దానం చేసైనా సరే మిమ్మల్ని మీరు నరకాగ్ని బారి నుండి కాపాడు కోండి." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٤٧ ـ وعن جابرٍ رضي الله عنه قال: ما سُئِلَ رسولُ اللهِ ﷺ شَيْئاً قَطُّ فقالَ: لا. متفقٌ عليه.

547. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను ఏదైనా వస్తువు అడిగినప్పుడు ఆయన 'లేదు' అని ఎన్నడూ అనలేదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు దైవప్రవక్త(సల్లం)గారి అసామాన్య దాతృగుణానికి అద్దం పడుతోంది. ఆయన ఏనాడూ అడిగిన వారికి లేదని జవాబు చెప్పలేదు. తన దగ్గరుంటే ఇచ్చేసేవారు. లేకపోతే అప్పు తీసుకొని అయినా ఇచ్చేవారు. అదీ కానప్పుడు ఇస్తానని వాగ్దానం చేసేవారు. కాని లేదని మాత్రం చెప్పేవారు కాదు.

٥٤٨ ـ وعن أبي هُريرةَ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «مَا مِن يَوْم يُصْبِحُ العِبَادُ فِيْهِ إلَّا مَلَكَانِ يَنْزِلانِ، فَيَقُولُ أَحَدُهُمَا: اللَّهُمَّ أَعْطِ مُنْفِقاً خَلَفاً، وَيَقُولُ الآخَرُ: اللَّهُمَّ أَعْطِ مُمْسِكاً تَلَفاً» متفقٌ عليه.

548. హజ్రత్ అబూహురైరా (రజి) చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ప్రతిరోజూ ఇద్దరు దైవ దూతలు దిగివస్తారు. వారిలో ఒకదూత, "దేవా! ఖర్చుపెట్టేవాడికి ప్రతిఫలాన్ని ప్రసాదించు" అని ప్రార్థిస్తే, రెండో దూత, "దేవా! కూడబెట్టుకునే వాడి సంపదను నాశనం చెయ్యి" అని ప్రార్థిస్తూ ఉంటాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٤٩ ـ وعنه أنَّ رسولَ الله ﷺ قال: «قالَ اللهُ تعالى: أَنفِقْ يَا ابْنَ آدَمَ يُنْفَقْ عَلَيْكَ» متفقٌ عليه.

549. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దేవుడు ఇలా అంటున్నాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు : "ఆదం పుత్రుడా! ఖర్చు పెట్టు, నీపై కూడా ఖర్చుపెట్టడం జరుగుతుంది." *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٥٠ ـ وعنْ عبد الله بن عَمْرِو بن العَاص رضي الله عنهُما أَنَّ رَجُلاً سَأَلَ رسولَ الله ﷺ: أَيُّ الإسْلام خَيْرٌ؟ قال: «تُطْعِمُ الطَّعَامَ، وَتَقْرَأُ السَّلامَ عَلى مَنْ عَرَفْتَ وَمَنْ لَمْ تَعْرِفْ» متفقٌ عليه.

550. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను, "ఇస్లాంలో అన్నిటికన్నా శ్రేష్ఠమైన ఆచరణ ఏది?" అని అడిగాడు. దానికి ఆయన "ప్రజలకు అన్నం తినిపించు, పరిచయమున్నా లేకపోయినా,

ప్రతి వ్యక్తికీ సలాం చెయ్యి. (ఇవే ఇస్లాంలో అన్నిటికన్నా శ్రేష్ఠమైన ఆచరణలు)" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

బీదసాదలకు అన్నదానం చేయటం, అతిథి అభ్యాగతులకు భోజన సదుపాయాలు సమకూర్చటం మొదలగునవన్నీ ప్రజలకు అన్నం తినిపించటం క్రిందికే వస్తాయి. అలాగే అవసరాల్లో ఉన్న వ్యక్తి అవసరం తీర్చడం, ఆకలిగొన్న వాడికి అన్నంపెట్టడం, బట్టలు లేనివారికి బట్టలు తొడిగించటం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్సనందించటం, రుణగ్రస్తుని రుణభారాన్ని తగ్గించటం మొదలైన ప్రజోపయోగ కార్యకలాపాలన్నీ ఈ హదీసు భావపరిధిలోకి వస్తాయి.

٥٥١ ـ وعنه قال: قالَ رسولُ الله ﷺ: «أَرْبَعُونَ خَصْلَةً أَعلاهَا مَنِيحَةُ العَنْزِ ما مِن عَامِلٍ يَعْمَلُ بِخَصْلَةٍ مِنْهَا رَجَاءَ ثَوَابِها وَتَصْدِيقَ مَوْعُودِهَا إِلَّا أَدْخَلَهُ اللهُ تعالى بِهَا الجَنَّةَ» رواه البخاري.

551. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: నలభై (సత్) గుణాలున్నాయి. వాటిలో అత్యుత్తమమైన గుణం మేకపాలను ఇతరులకు కానుకగా ఇచ్చివేయటం. ఏ సదాచార సంపన్నుడయినా పుణ్యఫలాపేక్షతో, దేవుని వాగ్దానాన్ని ధృవీకరిస్తూ వాటిలోని ఏ ఒక్క సద్గుణాన్ని ఆచరించినా దేవుడు తప్పకుండా అతనికి స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని కానుకల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'మనీహా' అనే పదం వాడబడింది. మనీహా అంటే కానుకగా ఇవ్వబడిన పశువు. ఒకవ్యక్తి తన పశువును ఇతరులకెవరికైనా ఇచ్చి, దాని పాలను కానుకగా సేవించమని చెబుతాడు. కొంతకాలం తరువాత తిరిగి ఆ పశువును దాని యజమానికి వాపసు చేయవలసి ఉంటుంది. ఇది కూడా కానుకగానే పరిగణించబడుతుంది. ప్రజలు ఈ విధంగా

పరోపకారభావంతో పరస్పరం కానుకలు ఇచ్చిపుచ్చుకుంటూ ఉండాలి. దానివల్ల మనుషుల మధ్య ప్రేమానురాగాలు పెంపొందుతాయి.

٥٥٢ ـ وعن أبي أُمَامَةَ صُدَيِّ بنِ عَجْلانَ رضي الله عنه قال: قالَ رسولُ الله ﷺ: «يَا ابْنَ آدَمَ! إنَّكَ أَن تَبْذُلَ الفَضْلَ خَيْرٌ لَكَ، وَأَنْ تُمْسِكَهُ شَرٌّ لَكَ، وَلا تُلامُ عَلى كَفَافٍ، وَابْدَأْ بِمَنْ تَعُولُ، وَاليَدُ العُلْيَا خَيْرٌ مِنَ اليَدِ السُّفْلَى» رواه مسلم.

552. హజ్రత్ అబూ ఉమామా సుదయ్ బిన్ అజ్‌లాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఓ మనిషీ! నీ దగ్గర మిగిలిపోయిన ధనాన్ని నువ్వు ఖర్చుపెడితే అది నీకే మంచిది. దాన్ని నీ దగ్గర ఆపుకుంటే దానివల్ల నీకే నష్టం. అవసరాలకు సరిపోయేటంత ధనాన్ని కూడబెట్టుకున్న పక్షంలో నీవు నిందార్హుడివి కావు. ఖర్చు పెట్టేటప్పుడు నీపై ఆధారపడివున్న వారితోనే మొదలుపెట్టు. పైచేయి క్రింది చేయి కన్నా ఎంతో గొప్పది. (ముస్లిం)

٥٥٣ ـ وعن أنسٍ رضي الله عنه قال: مَا سُئِلَ رسولُ الله ﷺ عَلى الإسْلامِ شَيْئاً إلَّا أَعطاه، وَلَقَد جَاءَهُ رَجُلٌ، فَأَعْطَاهُ غَنَماً بَيْنَ جَبَلَيْنِ، فَرَجَعَ إلى قَوْمِهِ فَقَالَ: يَا قَوْمِ! أَسْلِمُوا؛ فَإنَّ مُحَمَّداً يُعْطِي عَطَاءَ مَنْ لَا يَخْشَى الفَقْرَ، وَإنْ كَانَ الرَّجُلُ لَيُسْلِمُ مَا يُرِيدُ إلَّا الدُّنْيَا، فَمَا يَلْبَثُ إلَّا يَسِيراً حَتَّى يَكُونَ الإسْلامُ أَحَبَّ إلَيْهِ مِنَ الدُّنْيَا وَمَا عَلَيْهَا. رواه مسلم.

553. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవ ప్రవక్త (సల్లం)ను ఇస్లాం పేరుతో ఏదడిగినా ఆయన తప్పకుండా ఇచ్చే వారు. ఒక వ్యక్తి ఆయన దగ్గరికి వచ్చి (తనకు ధనం ఇవ్వమని) కోరగా ఆయన అతనికి రెండు కొండల మధ్య ఉన్న మేకలన్నీ ఇచ్చేశారు. ఆ వ్యక్తి తన జాతి వారి దగ్గరికి వెళ్ళి, "ఓ నా జాతి ప్రజలారా! ఇస్లాం స్వీకరించండి ముహమ్మద్ (సల్లం) పేదరికం గురించి భయపడని వానిలా ధనం ఇస్తారు" అని అన్నాడు.

నిజంగానే ఆ కాలంలో ప్రజలు ప్రాపంచిక సిరిసంపదల కోసం ఇస్లాం స్వీకరించేవారు. కాని అనతికాలంలోనే ఇస్లాం ధర్మం వారికి ప్రపంచంలోని ఇతర

వస్తువులన్నిటికన్నా ప్రీతికరమైనదిగా మారిపోయేది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

క్రొత్తగా ఇస్లాం స్వీకరించేవారిలో ఇస్లాం పట్ల అభిమానాన్ని పెంపొందించటానికి, వారిని ధర్మంపై నిలకడగా ఉంచే ఉద్దేశ్యంతో వారికి ధనం ఇవ్వటం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. దీని ఫలితంగా ప్రారంభంలో ప్రజలు ధనానికాశపడి ఇస్లాం స్వీకరించినా ఆ తరువాత క్రమక్రమంగా వారిలో ఇస్లాం పట్ల అభిమానం పెంపొందుతుంది. అనతికాలంలోనే వారు నిజమైన, నికార్సయిన ముస్లింలుగా మారిపోతారు. బహుశా ఈ ఉద్దేశ్యంతోనే దివ్య ఖుర్ఆన్‌లో క్రొత్తగా ఇస్లాం స్వీకరించేవారికి జకాత్ సొమ్ము ఇవ్వవచ్చని చెప్పబడింది. హనఫీ ఫికహ్ పండితులు క్రొత్తగా ఇస్లాం స్వీకరించేవారికి జకాత్ ధనం ఇవ్వవచ్చనే ఆదేశం రద్దుచేయబడిందని అభిప్రాయపడుతున్నారు. కాని నిజం చెప్పాలంటే ఈ పద్ధుక్రింద జకాత్ సొమ్ము ఖర్చుపెట్టడం ప్రళయం వరకూ ధర్మసమ్మతమే. నేడు కూడా దాని అవసరం ఉంది. క్రొత్తగా ఇస్లాం స్వీకరించేవారికి ధనసహాయం అందిస్తే ఈ రోజు కూడా మనం దాని సత్ఫరిణామాలను చూడగలం.

٥٥٤ ـ وعن عُمَرَ رضي الله عنه قال: قَسَمَ رسولُ اللهِ ﷺ قَسْماً، فَقُلْتُ: يا رسولَ اللهِ! لَغَيْرُ هؤُلاءِ كَانُوا أَحَقَّ بِهِ مِنْهُم؟ قال: «إِنَّهُمْ خَيَّرُونِي أَنْ يَسْأَلُونِي بالْفُحْشِ، أَوْ يُبَخِّلُونِي، وَلَسْتُ بِبَاخِلٍ» رواه مسلم.

554. హజ్రత్ ఉమర్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) కొంత ధనం (ప్రజలకు) పంచిపెట్టారు. అప్పుడు నేను, "దైవప్రవక్తా! ఈ ధనం తీసుకోవటానికి వీళ్ళకన్నా ఎక్కువ హక్కుదారులున్నారు కదా! (మీరు వీళ్ళకే ఎందుకిస్తున్నారు?)" అని అన్నాను. దానికాయన (సల్లం) "వీళ్ళు రెండు విధాలుగా నాపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ధనం ఇవ్వాల్సిందేనని గట్టిగా అడుగుతారు (అంచేత ఇవ్వాల్సివస్తోంది). లేదా నన్ను పిసినారి అంటారు. నిజానికి నేను ఎలాంటి పిసినారితనం చూపటం లేదు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అజ్ఞానులు, సంస్కారహీనులైన పల్లెటూరి మనుషులు క్రొత్తగా ఇస్లాం స్వీకరించినప్పుడు ప్రారంభంలో దైవప్రవక్త (సల్లం) పట్ల అనుచితంగా ప్రవర్తించేవారు. తమ మాటలతో, చేతలతో ఆయన మనసుకు బాధ కలిగించేవారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) వారిలో మార్పు వస్తుందన్న ఆశతో, వారు ఇస్లాం ధర్మంపై నిలకడగా ఉండి సభ్యతా సంస్కారాలు నేర్చుకుంటారన్న ఉద్దేశ్యంతో వారికి ఎంతోకొంత ధనమిచ్చి వారి హృదయాలను జయించటానికి ప్రయత్నించేవారు.

٥٥٥ ـ وعن جُبَيْرِ بن مُطْعِمٍ رضيَ الله عنه أنه قال: بَيْنَمَا هُوَ يَسِيرُ مَعَ النَّبِيِّ ﷺ مَقْفَلَهُ مِن حُنَيْنٍ، فَعَلِقَهُ الأَعْرَابُ يَسْأَلُونَهُ، حَتَّى اضْطَرُّوهُ إلى سَمُرَةٍ، فَخَطِفَتْ رِدَاءَهُ، فَوَقَفَ النَّبِيُّ ﷺ فقال: «أَعْطُونِي رِدَائِي، فَلَوْ كَانَ لي عَدَدُ هذِهِ العِضَاهِ نَعَماً، لَقَسَمْتُهُ بَيْنَكُمْ، ثُمَّ لا تَجِدُونِي بَخِيلاً وَلا كَذَّاباً وَلا جَبَاناً» رواه البخاري. «مَقْفَلَهُ» أَيْ: حَالَ رُجُوعِهِ. وَ «السَّمُرَةُ»: شَجَرَةٌ. وَ «العِضَاهُ»: شَجَرٌ لَهُ شَوْكٌ.

555. హజ్రత్ జుబైర్ బిన్ ముత్‌యిమ్ (రజి) కథనం ప్రకారం ఆయన దైవప్రవక్త (సల్లం)తో పాటు హునైన్ యుద్ధం నుండి తిరిగి వస్తుండగా (మధ్యలో ఒక చోట) కొంతమంది పల్లెటూరి మనుషులు దైవప్రవక్త (సల్లం)ను (ధనం ఇవ్వమని) వెంటబడి అడగసాగారు. ఆఖరికి వాళ్ళు ఆయన్ని బలవంతాన ఒక తుమ్మచెట్టు దగ్గరికి తీసుకొని వెళ్ళారు. అంతలో ఆయన దుప్పటి ముళ్ళల్లో చిక్కుకుంది. అప్పుడు ఆయన అక్కడే ఆగి, "దుప్పటన్నా ఇస్తారా? నా దగ్గర ఈ ముండ్ల చెట్లన్ని ఒంటెలుండి నట్లయితే నేను వాటన్నిటినీ మీకు పంచేసేవాణ్ణి, అప్పుడు నేను పిసినారిని, అబద్ధాలు చెప్పేవాడిని, పిరికివాడిని కానని మీరు తెలుసుకుంటారు" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఒకటేమో క్రొత్తగా ఇస్లాం స్వీకరించినవారి మనసులను ఇస్లాం పట్ల సంతుష్టపరచటానికి ధనం ఖర్చుపెట్టవచ్చని తెలుస్తోంది. రెండోది ఇందులో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి ఉత్తమ నడవడిక కూడా వివరించబడింది. పల్లెటూరి మనుషుల కరకు మాటలను, వారి దురుసు చేష్టలను ఎంతగానో సహించేవారు. ఈ హదీసు ద్వారా బోధపడే మూడో విషయం ఏమిటంటే - ప్రజలకు నాయకుడైన వాడిలో అబద్ధం, పిరికితనం, పిసినారి

తనం లాంటి అవలక్షణాలు ఉండకూడదు. అంతేకాదు, మూర్ఖుల అపార్థాలను దూరం చేయటం కోసం అవసరమైతే తమ ఉత్తమ వ్యవహారాన్ని, తమలోని మంచి గుణాలను వారి ముందు ప్రస్తావించవచ్చని కూడా ఈ హదీసు మనకు బోధపరుస్తోంది. ఆ విధంగా ప్రస్తావించటం గర్వం, ఆత్మస్తుతి క్రిందికి రాదు.

٥٥٦ ـ وعن أبي هُريرةَ رضيَ اللهُ عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «مَا نَقَصَتْ صَدَقَةٌ مِنْ مَالٍ، وَمَا زَادَ اللهُ عَبْداً بِعَفْوٍ إِلَّا عِزّاً، وَمَا تَوَاضَعَ أَحَدٌ لله إِلَّا رَفَعَهُ اللهُ عَزَّ وَجَلَّ» رواه مسلم.

556. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : దానధర్మాలు సంపదలో లోటును ఏర్పరచవు. దేవుడు మన్నింపుల వైఖరిని అవలంబించే దాసుని గౌరవాన్ని మరింత పెంచుతాడు. ఎవరైనా దైవం కోసం అణకువను ప్రదర్శిస్తే దేవుడు అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదిస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. పై హదీసు దానధర్మాల వల్ల సంపదలో వెలితి రాదని చెబుతోంది. నిజమే.....! మనిషి దానం చేస్తే దేవుడు తతిమ్మా ధనంలో శుభాన్ని అవతరింపజేస్తాడు. కొన్నిసార్లు ఇహలోకంలోనే దానికి రెట్టింపు ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. ఇక పరలోకంలో ఆ దానానికి ఎలాగూ పుణ్యం లభిస్తుంది. కనుక ఏ విధంగా చూసినా దానధర్మాల వల్ల మనిషి సంపదకు నష్టం లేదు.
2. తను మన్నింపుల వైఖరిని అవలంబిస్తే ప్రజలు తనను తక్కువగా అంచనా వేస్తారనీ, తనను బలహీనుడిగా తలపోస్తారని అనుకుంటాడు మనిషి. కాని దానికి భిన్నంగా ఈ హదీసులో దేవుడు అలాంటి వారికి ప్రజల్లో మరింత గౌరవ మర్యాదలను ప్రసాదిస్తాడని చెప్పబడింది. క్షమాగుణంతో వ్యవహరించేవారిని సాధారణంగా జనం గౌరవిస్తారు. అంతేకాదు పరలోకంలో కూడా అలాంటి వారికి గొప్ప పుణ్యఫలం లభిస్తుంది. ఆ విధంగా మనిషి అటు దైవం దృష్టిలోనూ, ఇటు జనం దృష్టిలోనూ గౌరవవంతునిగా భావించబడతాడు.

٥٥٧ ـ وعن أبي كَبْشَةَ عَمْرَو بْنِ سَعدٍ الأَنمَاريِّ رضي الله عنه أنه سمعَ رسولَ اللهِ ﷺ يَقُولُ: «ثَلاثَةٌ أُقْسِمُ عَلَيْهِنَّ وَأُحَدِّثُكُمْ حَدِيثاً فَاحْفَظُوهُ: مَا نَقَصَ مَالُ

557. దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూ కబ్‌షా అమ్ర్ బిన్ సాద్ అన్సారీ (రజి) తెలియజేశారు : నేను మూడు విషయాల గురించి ప్రమాణం చేస్తున్నాను.

عَبْدٍ مِنْ صَدَقَةٍ، وَلا ظُلِمَ عَبْدٌ مَظْلَمَةً صَبَرَ عَلَيْهَا إِلَّا زَادَهُ اللهُ عِزًّا، وَلا فَتَحَ عَبْدٌ بَابَ مَسأَلَةٍ إِلَّا فَتَحَ اللهُ عَلَيهِ بَابَ فَقْرٍ ـ أَوْ كَلِمَةً نَحْوَهَا ـ وَأُحَدِّثُكُمْ حَدِيثاً فَاحْفَظُوهُ. قال: إِنَّمَا الدُّنْيَا لأَرْبَعَةِ نَفَرٍ: عَبدٍ رَزَقَهُ اللهُ مَالاً وَعِلْماً، فَهُوَ يَتَّقِي فِيهِ رَبَّهُ، وَيَصِلُ فِيهِ رَحِمَهُ، وَيَعْلَمُ لِلَّهِ فِيهِ حَقّاً، فَهٰذَا بِأَفْضَلِ المَنَازِلِ. وَعَبدٍ رَزَقَهُ اللهُ عِلْماً، وَلَمْ يَرْزُقْهُ مَالاً، فَهُوَ صَادِقُ النِّيَّةِ يَقُولُ: لَوْ أَنَّ لِي مَالاً لَعَمِلْتُ بِعَمَلِ فُلانٍ، فَهُوَ بِنِيَّتِهِ، فَأَجْرُهُمَا سَوَاءٌ. وَعَبْدٍ رَزَقَهُ اللهُ مَالاً، وَلَمْ يَرْزُقْهُ عِلْماً، فَهُوَ يَخْبِطُ فِي مَالِهِ بِغَيْرِ عِلْمٍ، لا يَتَّقِي فِيهِ رَبَّهُ، وَلا يَصِلُ فِيهِ

ఒక విషయం మీతో చెబుతున్నాను. దాన్ని మీరు గుర్తుంచుకోండి. దాన ధర్మాలు చేయటం వల్ల దాసుని సంపదలో లోటు ఏర్పడదు. దౌర్జన్యపీడి తుడు సహనం వహిస్తే దేవుడు తప్ప కుండా అతని గౌరవాన్ని ఇనుమడింప జేస్తాడు. భిక్షాటన మొదలెట్టే దాసుని కోసం దేవుడు దారిద్ర్య ద్వారాన్ని తెరుస్తాడు. (ఆయన దారిద్ర్యమో లేక ఇంకేదో అన్నారు). ఇంకో విషయం చెబుతున్నాను అది (కూడా) గుర్తుంచు కోండి. ప్రపంచంలో నాలుగు రకాల మనుషులున్నారు. మొదటిరకం మనుషులు : దేవుడు వీరికి సంపద, జ్ఞానాలు ప్రసాదిస్తే వీరు వాటి విష యంలో దైవానికి భయపడుతూ ఉంటారు. బంధువుల పట్ల ఉత్తమంగా వ్యవహరిస్తారు. ఇంకా తమ దగ్గరున్న సంపదలో దేవుని హక్కుని గుర్తిస్తారు. ఇలాంటి వారు స్వర్గంలో అత్యుత్తమ స్థానాల్లో ఉంటారు. రెండవ రకం మను షులు : దేవుడు వీరికి జ్ఞానమైతే ఇచ్చాడు గాని సంపద ఇవ్వలేదు. ఉంటాడు. ఇలాంటివారు సత్సం కల్పంతో "మా దగ్గర గనక ధనముంటే మేము కూడా ఫలానా మనిషిలా దాన్ని (మంచిపనుల్లో) ఖర్చుపెట్టేవాళ్ళం" అని అంటారు. వాళ్ళకు ఈ సత్సంకల్పం మూలంగా మొదటి రకం మనుషులకు సమానంగా ప్రతిఫలం లభిస్తుంది. మూడో రకం మనుషులు : దేవుడు వీరికి ధనం ఇస్తాడు కాని జ్ఞానం ఇవ్వడు. ఇలాంటి వారు మంచీ చెడులను

رَحِمَهُ، وَلا يَعْلَمُ لله فِيهِ حَقّاً، فَهٰذَا بِأَخْبَثِ المَنَازِلِ. وَعَبدٍ لَمْ يَرْزُقْهُ اللهُ مَالاً وَلا عِلْماً، فَهُوَ يَقُولُ: لَوْ أَنَّ لِي مَالاً لَعَمِلْتُ فِيهِ بِعَمَلِ فُلانٍ، فَهُوَ نِيَّتُهُ، فَوِزْرُهُمَا سَوَاءٌ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

గురించి ఏమాత్రం తెలుసుకోకుండా (ఎడాపెడా) డబ్బు ఖర్చుపెడుతుంటారు. ధనం విషయంలో దైవానికి భయపడరు. బంధువుల హక్కుల్ని నిర్వర్తించరు. తమ దగ్గరున్న ధనంలో దేవుని హక్కుల్ని గుర్తించరు. ఇలాంటి వారు అందరికన్నా అధములు. నాల్గో రకం మనుషులు : దేవుడు వీరికి ధనం, జ్ఞానం (రెండూ) ఇవ్వడు. "అయినప్పటికీ వారు మా దగ్గర గనక ధనముంటే మేము కూడా ఫలానా మనిషిలా (విలాసాల కోసం ఎడాపెడా) ఖర్చుపెడతాం" అని అంటారు. వారి సంకల్పం ఇలా (చెడుగా) ఉండటం మూలంగా వారు మూడోరకం మనుషు లకు సమానమైన పాపాత్ములుగా పరిగణించబడతారు."

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయం)

ముఖ్యాంశాలు

పై హదీసులో మంచి లేక చెడు సంకల్పం అంటే దృఢ నిశ్చయమని భావం. దృఢ నిశ్చయం లేని పక్షంలో పుణ్యఫలం, పాపఫలం అనేవి ఉండవు. సంపదను గనక షరీఅత్ సూచించిన విధంగా ఖర్చుపెడితే అది ఎంతో గొప్పది. విచ్చలవిడిగా ఖర్చుపెడితే దానికన్నా చెడ్డది మరొకటి లేదు. అదేవిధంగా విద్యను కూడా అభ్యసించి ఆచరిస్తే అది మహా గొప్పదిగా భావింపబడుతుంది. ఆచరణ లేని విద్య, అజ్ఞానం మనిషికి శుభాలు ప్రాప్తం గాకుండా చేస్తాయి.

٥٥٨ ـ وعن عائشةَ رضي الله عنها أَنَّهُمْ ذَبَحُوا شَاةً، فقالَ النبيُّ ﷺ: «مَا بَقِيَ مِنْهَا؟»، قالت: ما بقِيَ مِنها إلَّا كَتِفُهَا، قال: «بَقِيَ كُلُّهَا غَيْرَ كَتِفِهَا» رواه الترمذي

558. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం కొంతమంది ఒక మేకను కోశారు. (దాని మాంసంలో చాలా భాగం ప్రజలకు పంచిపెట్టారు). ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) ఆయిషా

وقال: حديث صحيح. معناه: تَصَدَّقُوا بها إلَّا كَتِفَهَا، فقال: بَقِيَتْ لَنَا في الآخِرَةِ إلَّا كَتِفَهَا.

(రజి.అన్‌హా)తో మాట్లాడుతూ, "ఆ మాంసంలో ఇంకా ఎంత మిగిలి ఉంది?" అని అడిగారు. "అంతా అయి పోయింది, ఒక్క భుజం మాత్రమే మిగిలి ఉంది" అని చెప్పారామె. దానికాయన "(కాదు, కాదు) ఆ భుజం తప్ప తతిమ్మా మాంసమంతా మిగిలే ఉంది" అని అన్నారు. *(తిర్మిజీ, హసన్ సహీహ్)*

ఈ హదీసు భావం ఏమిటంటే, మేకను కోసిన వాళ్ళు ఒక భుజాన్ని మాత్రం ఉంచుకొని మిగతా మాంసమంతా దానం చేసేశారు. దానం చేసిన మాంసానికి పరలోకంలో ప్రతిఫలం లభిస్తుంది కాబట్టి అది మిగిలే ఉంది. ఇక మాంసంలో మిగిలిపోయిన భుజాన్ని ఎలాగూ కోసినవాళ్ళు తింటారు కాబట్టి పరలోకంలో దానికి ప్రతిఫలం లభించదు. ఆ విధంగా అది అయిపోయిన దాంతో సమానమన్నది దైవప్రవక్త ప్రవచనంలోని ఉద్దేశ్యం.

٥٥٩ ـ وعن أسماءَ بنتِ أبي بكرٍ الصديق رضي الله عنهما قالت: قال لي رسولُ اللهِ ﷺ: «لا تُوكِي فَيُوكَى عَلَيْكِ». وفي روايةٍ: «أَنْفِقِي أَوِ انْفَحِي، أَوِ انْضَحِي، وَلا تُحْصِي، فَيُحْصِيَ اللهُ عَلَيْكِ، وَلا تُوعِي فَيُوعِيَ اللهُ عَلَيْكِ» متفقٌ عليه. وَ «انْفَحِي» بالحاءِ المهملة: وهو بمعنى أَنْفِقِي، وكذلك: «انْضَحِي».

559. హజ్రత్ అస్మా బిన్తె అబూ బక్ర్ సిద్దీఖ్ (రజి.అన్‌హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో మాట్లాడుతూ, "ధనం మూటగట్టి ఉంచుకోకు. అలా చేస్తే దేవుడు కూడా (నీకివ్వకుండా) మూటగట్టి ఉంచుతాడు" అన్నారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : "ఖర్చుపెట్టు, పదే పదే లెక్కపెట్టకు. అలా చేస్తే దేవుడు కూడా లెక్కపెట్టి మరీ

ఇస్తాడు. అలాగే మాటిమాటికి సర్దిపెట్ట మాకు. అలాచేస్తే దేవుడు నీ పట్ల కూడా అలాగే వ్యవహరిస్తాడు.''

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

٥٦٠ ـ وعن أبي هريرة رضي الله عنه أنه سمع رسولَ اللهِ ﷺ يَقولُ: «مَثَلُ البَخِيلِ وَالمُنْفِقِ، كَمَثَلِ رَجُلَيْنِ عَلَيْهِمَا جُنَّتَانِ مِنْ حَدِيدٍ مِنْ ثُدِيِّهِمَا إلى تَرَاقِيهِمَا، فَأَمَّا المُنْفِقُ فَلا يُنْفِقُ إلَّا سَبَغَتْ، أَوْ وَفَرَتْ على جِلدِهِ حَتَّى تُخْفِيَ بَنَانَهُ، وَتَعْفُوَ أَثَرَهُ، وَأَمَّا البَخِيلُ فَلا يُرِيدُ أَنْ يُنْفِقَ شَيْئاً إلَّا لَزِقَتْ كُلُّ حَلْقَةٍ مَكَانَهَا، فَهُوَ يُوَسِّعُهَا فَلا تَتَّسِعُ» متفقٌ عليه. وَ «الجُنَّةُ»: الدِّرْعُ. وَمَعنَاهُ: أَن المُنْفِقَ كُلَّمَا أَنْفَقَ سَبَغَتْ، وَطَالَتْ حَتَّى تجُرَّ وَرَاءَهُ، وَتُخْفِيَ رِجْلَيهِ وأَثَرَ مَشْيِه وَخُطُوَاتِهِ.

560. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పిసినారిని, ఖర్చుపెట్టేవాడిని కవచాలు ధరించివున్న ఇద్దరు వ్యక్తులతో ఈ విధంగా పోల్చి చెబుతుండగా నేను విన్నాను. ఆ ఇరువురి శరీరాలూ రొమ్ము నుండి కంఠం వరకు కవచాలతో కప్పబడి ఉన్నాయి. వారిరువురిలో ఖర్చుపెట్టే వాడు ఖర్చుపెట్టాలని ప్రయత్నించినప్పుడు, అతని కవచం పూర్తిగా వదులయిపోయి అతని మునివ్రేళ్ళు సయితం కప్పబడే విధంగా క్రిందికి జారిపోతుంది. అతని కాలిముద్రలను కూడా కనపడనీయకుండా చేస్తుంది. దీనికి భిన్నంగా పిసినారి అసలు ఏమీ ఖర్చు పెట్టాలని అనుకోడు కాబట్టి కవచంలోని ప్రతికొండీ ఎక్కడికక్కడ బిగుసుకు పోతుంది. అతను దాన్ని వదులుచేసుకో వాలని ప్రయత్నిస్తాడు, కాని అది వదులు కాదు. *(బుఖారీ - ముస్లిం)*

దీని భావం ఏమిటంటే, దానశీలుడు దానం చేయాలని ప్రయత్నించినప్పుడు (అతని చేతులకు కలిపివేయబడివున్న కవచం) పూర్తిగా వదులయిపోయి

వెనుకనుండి క్రిందికి జారిపడుతూ ఉంటుంది. అతని పాదాలను కప్పి వేయటమే గాకుండా అతని కాలి ముద్ర లను కూడా చెరిపివేస్తుంది.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

దానధర్మాలు మనిషికి కవచాల్లాంటివని ఈ హదీసు భావం. దానధర్మాలు చేయటం వల్ల భవిష్యత్తులో రాబోయే ఆపదలు తొలగిపోతాయి. పైగా అతని సంపదకు దేవుని తరపునుండి రక్షణ ఏర్పడుతుంది. దానశీలి దానం చేయాలనుకున్నప్పుడు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తాడు. సంతోషంగా డబ్బు ఖర్చుపెడతాడు. కాని పిసినారికి అసలు దానం చెయ్యాలనే తలంపే రాదు. ఒకవేళ వచ్చినా డబ్బు ఖర్చుపెట్టటానికి అతనికి చేతులు రావు.

٥٦١ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَنْ تَصَدَّقَ بِعِدْلِ تَمْرَةٍ مِنْ كَسْبٍ طَيِّبٍ، وَلا يَقْبَلُ اللهُ إِلَّا الطَّيِّبَ، فَإِنَّ اللهَ يَقْبَلُهَا بِيَمِينِهِ، ثُمَّ يُرَبِّيهَا لِصَاحِبِهَا، كَمَا يُرَبِّي أَحَدُكُمْ فَلُوَّهُ حَتَّى تَكُونَ مِثْلَ الجَبَلِ» متفقٌ عليه.

561. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుడు పవిత్ర సంపాదన (నుండి ఇచ్చే దానాల్ని) మాత్రమే స్వీకరిస్తాడు. అంచేత ఎవరైనా తమ పవిత్ర సంపాదనలో నుండి ఒక ఖర్జూరపుటంత ధనం దానం చేసినా దేవుడు దాన్ని తన కుడిచేత్తో అందు కుంటాడు. ఆ తరువాత దాన్ని మీరు గుర్రపు పిల్లను పెంచి పెద్దచేసినట్లుగా దానం చేసినవాడికోసం పెంచుతాడు. అలా పెరుగుతూ చివరకు అది పర్వత మంత పెద్దదిగా అయిపోతుంది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జకాత్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1. అక్రమంగా సంపాదించి చేసే దానధర్మాలకు అల్లాహ్ దృష్టిలో ఎలాంటి విలువ

ఉండదు. దీనికి భిన్నంగా హలాల్ సంపాదనలో నుంచి ఒక ఖర్జూర పండు దానం చేసినా అది కొండంత పుణ్యాన్ని తెచ్చిపెడ్తుంది.

2. ఈ హదీసులో అల్లాహ్‌కు చెయ్యి ఉందనే ప్రస్తావన వచ్చింది. అల్లాహ్‌కు చేతులు ఉన్నాయని నమ్మటం విధి. అయితే అల్లాహ్ చేతులను వేటితోనూ పోల్చరాదు. వాటి ఆకారాన్ని వివరించటం కూడా ధర్మసమ్మతం కాదు. ఆఖరికి 'ఇక్కడ చెయ్యి అంటే తీసుకోవటం, అంగీకరించటం' అని భావాలు తీయటం కూడా సరికాదు.

٥٦٢ ـ وعنه عن النبيِّ ﷺ قال: «بَيْنَما رَجُلٌ يَمْشِي بِفَلاةٍ مِنَ الأَرْضِ، فَسَمِعَ صَوْتاً فِي سَحَابَةٍ: اسْقِ حَدِيقَةَ فُلانٍ، فَتَنَحَّى ذٰلِكَ السَّحَابُ فَأَفْرَغَ مَاءَهُ فِي حَرَّةٍ، فَإِذا شَرْجَةٌ مِنْ تِلْكَ الشِّرَاجِ قَدِ اسْتَوْعَبَتْ ذٰلِكَ المَاءَ كُلَّهُ، فَتَتَبَّعَ المَاءَ، فَإِذَا رَجُلٌ قَائِمٌ فِي حَدِيقَتِهِ يُحَوِّلُ المَاءَ

562. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ఒకాయన ఓ మైదానంగుండా వెళుతుండగా మేఘాల్లో నుంచి, "ఫలానా వ్యక్తి తోటలో వర్షం కురిపించు" అని (ఎవరో ఆజ్ఞాపిస్తున్నట్టు) వినపడింది. అంతలో ఆ మేఘాల్లో నుండి ఒక మబ్బుతునక విడి పోయి ఓ నల్లని రాతినేలపై వర్షం కురిపించింది. (దాంతో చిన్న చిన్న కాలువలు ఏర్పడ్డాయి). చివరకు ఒక (పెద్ద) కాలువ మిగతా కాలువలన్నిటిని తనలో కలుపుకొని ప్రవహించసాగింది. అది చూసి ఆయన కూడా ఆ ప్రవాహం వెంట నడవసాగాడు. (కొంతదూరం వెళ్ళాక) ఆయనకు ఎవరో ఒక వ్యక్తి తన తోటలో నిలబడి తన దగ్గరున్న పని ముట్టుతో తోటకు నీళ్ళు పెడుతున్నట్టు కనిపించాడు. ఆయన అతని దగ్గరికెళ్ళి "ఓ దేవుని దాసుడా! నీ పేరేమిటి?" అని అడిగాడు. తాను ఇంతకు ముందు మేఘాల్లో విన్న పేరే చెప్పాడా వ్యక్తి. అతను "ఎందుకు అడుగుతున్నారు?" అన్నాడు. అందుకాయన "కురిపించిన

بِمِسْحَاتِهِ، فقال له: يَا عَبْدَ اللهِ! ما اسْمُكَ؟ قال: فُلانٌ، لِلاسْمِ الَّذي سَمِعَ في السَّحَابَةِ، فقال له: يا عَبْدَ اللهِ! لِمَ تَسْأَلُني عَنِ اسْمِي؟ فَقَال: إِنِّي سَمِعْتُ صَوْتاً في السَّحَابِ الَّذي هذَا مَاؤُهُ يَقُولُ: اسْقِ حَدِيقَةَ فُلانٍ، لِاسْمِكَ، فما تَصْنَعُ فِيهَا؟ فقالَ: أَمَّا إِذْ قُلْتَ هٰذَا، فَإِنِّي أَنْظُرُ إِلى مَا يَخْرُجُ مِنْهَا، فَأَتَصَدَّقُ بِثُلُثِهِ، وَآكُلُ أَنَا وَعِيَالِي ثُلُثاً، وَأَرُدُّ فِيهَا ثُلُثَهُ» رواه مسلم. «الحَرَّةُ»: الأَرضُ المُلْبَسَةُ حِجَارَةً سَوْدَاءَ. وَ«الشَّرجَةُ» بفتح الشين المعجمة وإسكان الراءِ وبالجيم: هِيَ مَسِيلُ الماءِ.

మేఘంలో నుండి, 'ఫలానా వ్యక్తి తోట లపై వర్షం కురిపించు' అని (ఎవరో ఆజ్ఞాపిస్తున్నట్టు) విన్నాను. నువ్వు చెప్పిన పేరూ నేను విన్న పేరు ఒక్కటే. అది సరేకాని (దేవుడు ప్రత్యేకంగా నీ తోట లోనే వర్షం కురిపించమని మేఘాల్ని ఆదేశించటానికి) అసలు నువ్వు చేస్తున్న పనేంటి?" అని అడిగాడు. దానికా వ్యక్తి "మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. ముందుగా నేను ఈ తోటలో పండే పంటను అంచనా వేసు కుంటాను. మొత్తం పంటలో మూడో వంతు దానం చేస్తాను. మరో మూడో వంతు నాకూ, నా ఆలుబిడ్డల ఆహా రానికి సరిపోతుంది. మిగతా మూడో వంతును నేను వచ్చే పంటకోసం ఉపయోగిస్తాను" అని చెప్పాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దానధర్మాల గొప్పదనంతో పాటు మహిమలు, అద్భుతాల గురించి కూడా వివరించటం జరిగింది. ఒక మనిషి మేఘాల నుంచి మాటలు విన్నాడు. అసలు సాధారణంగా ఇలా జరగదు కాని దేవుడు తలచుకుంటే అది అసంభవం కూడా కాదు. అయితే మానవుల్లో ఎవరూ కూడా తాను తలచినప్పుడు మహిమలు ప్రదర్శించగలననీ, విశ్వసూత్రాలకు విరుద్ధమైన పని చేసి చూపించగలనని బొంకలేడు. దేవుడు తలచినప్పుడే అలాంటి అద్భుతాలు జరుగుతాయి. ఈ రోజుల్లో చాలామంది మహిమలు, అద్భుతాల పేరుతో జనాన్ని మోసం చేస్తున్నారు. జనం వారిపట్ల జాగ్రత్తగా ఉండాలి.

61వ అధ్యాయం

٦١ ـ بَابُ النَّهْيِ عَنِ الْبُخْلِ وَالشُّحِّ

పిసినారితనానికి ,పేరాశకు దూరంగా ఉండాలి

٦١ ـ بَابُ النَّهْيِ عَنِ الْبُخْلِ وَالشُّحِّ

قال الله تعالى: ﴿وَأَمَّا مَنْ بَخِلَ وَاسْتَغْنَىٰ ۝٨ وَكَذَّبَ بِالْحُسْنَىٰ ۝٩ فَسَنُيَسِّرُهُ لِلْعُسْرَىٰ ۝١٠ وَمَا يُغْنِي عَنْهُ مَالُهُ إِذَا تَرَدَّىٰ﴾ [الليل: ٨ ـ ١١] وقال تعالى: ﴿وَمَن يُوقَ شُحَّ نَفْسِهِ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ﴾ [التغابن: ١٦].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఎవరు పిసినారితనం వహించాడో, (దేవుని పట్ల) నిర్లక్ష్య వైఖరి అవలంబించాడో, పైగా మంచిని తృణీకరించాడో అతనికి మేము కఠినమార్గంలో నడిచేందుకు సౌకర్యాన్ని కలుగజేస్తాము. అతను నశిస్తే ఇక అతని ధనం అతనికి ఎలా ఉపయోగపడుతుంది?"

(అల్ లైల్ : 8 - 11)

ఇంకోచోట ఇలా అంటున్నాడు :

"తమ హృదయలోభత్వం నుండి రక్షణ పొందినవారే సాఫల్యం పొందేవారు."

(అత్ తగాబున్ : 16)

వివరణ :

అరబీ భాషలో పిసినారితనానికి 'బుఖ్ల్' మరియు 'షుహ్' అనే రెండు పదాలు వస్తాయి. రెండింటికి దాదాపు అర్థం ఒక్కటే. అయితే కొంతమంది పండితులు ఈ రెండు పదాల మధ్య భేదాన్ని గుర్తిస్తున్నారు. మనిషి దైవమార్గంలో డబ్బు ఖర్చుపెట్టకపోవటం 'బుఖ్ల్' అవుతుందనీ, అదే ఇతరుల ధనాన్ని అక్రమంగా కబళిస్తే దాన్ని 'షుహ్' అంటారని అభిప్రాయపడుతున్నారు. ఆ విధంగా చూస్తే బుఖ్ల్ కన్నా షుహ్ ఇంకా ఘోరమైన నేరమని తెలుస్తోంది. పై సూక్తుల ప్రకారం మానవుల్లో తమ ధనంలో నుండి జకాత్ పన్నును చెల్లిస్తూ, అవసరమైనప్పుడు దానధర్మాలు చేస్తూ, అక్రమ ఆర్జనకు దూరంగా ఉండేవారు పరలోకంలో ముక్తిపొందుతారు. దీనికి భిన్నంగా పేరాశకు, పిసినారితనానికి గురైన వారు ఇహపరాల్లో వినాశాన్ని చవిచూస్తారు.

٥٦٣ ـ وعن جابر رضي الله عنه أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «اتَّقُوا الظُّلْمَ، فَإِنَّ

563. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : అన్యాయానికి దూరంగా ఉండండి. ఎందుకంటే అన్యాయం

الظُّلْمَ ظُلُمَاتٌ يَوْمَ القِيَامَةِ، وَاتَّقُوا الشُّحَّ، فَإِنَّ الشُّحَّ أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ، حَمَلَهُمْ على أَن سَفَكُوا دِمَاءَهُمْ وَاسْتَحَلُّوا مَحَارِمَهُم» رواه مسلم.

ప్రళయదినాన కటిక చీకట్ల రూపంలో ఉంటుంది. ఇంకా పేరాశకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఈ పేరాశే మీకు పూర్వం గతించిన సమాజాల్ని నాశనం చేసింది, ప్రజలు ఒండొకరి రక్తం చిందించేందుకు, నిషిద్ధ వస్తువుల్ని ధర్మ సమ్మతం (హలాల్)గా చేసుకునేందుకు ప్రేరేపించింది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

62వ అధ్యాయం

٦٢ - بَابُ الإِيثَارِ وَالْمُوَاسَاةِ

త్యాగం, సానుభూతి

قال الله تعالى: ﴿ وَيُؤْثِرُونَ عَلَىٰٓ أَنفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ ﴾ [الحشر: ٩] وقال تعالى: ﴿ وَيُطْعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ حُبِّهِۦ مِسْكِينًا وَيَتِيمًا وَأَسِيرًا ﴾ [الإنسان: ٨] إلى آخر الآيات.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా అంటున్నాడు:

"వారు (విశ్వాసులు) స్వయంగా అగత్యం కలవారైనప్పటికీ, తమకంటే ఇతరులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు."

(అల్ హష్ర్ : 9)

మరోచోట ఇలా అంటున్నాడు :

"వారు (అంటే విశ్వాసులు ఎలాంటివారంటే) అల్లాహ్ మీది ప్రేమతో పేదలకూ, అనాథలకూ, ఖైదీలకూ అన్నం పెట్టేవారు."

(అద్ దహ్ర్ - 8)

٥٦٤ - وَعَنْ أبي هُريرةَ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إلى النَّبيِّ ﷺ فقال: إنِّي مَجْهُودٌ، فَأَرْسَلَ إلى بَعْضِ نِسَائِهِ، فَقَالت: وَالَّذي بَعَثَكَ بالحَقِّ مَا عِندِي إلَّا مَاءٌ، ثم أَرْسَلَ إلى أُخْرَى، فَقَالَتْ مِثْلَ ذٰلِكَ، حَتَّى قُلْنَ كُلُّهُنَّ مِثْلَ ذٰلِكَ: لا والَّذي بَعَثَكَ بالحَقِّ! مَا عِندِي إلَّا مَاءٌ. فقال النبيُّ ﷺ: «مَنْ يُضِيفُ هٰذا اللَّيْلَةَ؟» فقال رَجُلٌ مِن الأنصَارِ: أنَا يَا رسُولَ الله!

564. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "నేను (బాగా ఆకలితో) నీరసించిపోయాను. (నాక్కాస్త అన్నం పెట్టండి)" అని (దీనంగా) వేడుకున్నాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి భోజనం ఏర్పాటు చేయమని ఒక భార్యకు చెప్పి పంపించారు. ఆమె "మిమ్మల్ని సత్యధర్మం ఇచ్చిపంపిన దేవుని సాక్షిగా చెబుతున్నాను. నా దగ్గర నీళ్ళు తప్ప మరేమీ లేదు" అని చెప్పింది. తరువాత ఇంకో భార్య దగ్గరికి పంపారు. ఆమె కూడా అలాగే జవాబు చెప్పింది. చివరకు ఆయన భార్యలందరూ అదే

فَانْطَلَقَ بِهِ إِلَى رَحْلِهِ، فَقَالَ لِامْرَأَتِهِ: أَكْرِمِي ضَيْفَ رسولِ اللهِ ﷺ. وفي روايةٍ قال لِامْرَأَتِهِ: هَلْ عِنْدَكِ شَيْءٌ؟ فَقَالَتْ: لا، إِلَّا قُوتَ صِبْيَانِي. قال: عَلِّلِيهِمْ بِشَيْءٍ، وَإِذَا أَرَادُوا العَشَاءَ فَنَوِّمِيهِم، وَإِذَا دَخَلَ ضَيْفُنَا، فَأَطْفِي السِّرَاجَ، وَأَرِيهِ أَنَّا

సమాధానమిచ్చారు: 'మిమ్మల్ని సత్య ధర్మం ఇచ్చి పంపిన దేవుని సాక్షిగా చెబుతున్నాను. నా దగ్గర మంచినీళ్ళు తప్ప మరేమీ లేదు' అని. అప్పుడు దైవప్రవక్త (స) తన సహచరులను, "మీలో ఈ రోజు రాత్రి (ఈ వ్యక్తికి) ఆతిథ్యమిచ్చేవారెవరయినా ఉన్నారా?" అని అడిగారు. ఒక అన్సార్ వ్యక్తి లేచి, "నేను ఇస్తాను దైవప్రవక్తా!" అన్నారు. ఆ తరువాత అన్సారీ సహచరుడు ఆ వ్యక్తిని తన ఇంటికి తీసుకొని వెళ్ళి, "ఇతను దైవప్రవక్త గారి అతిథి. ఇతనికి ఆతిథ్యమివ్వాలి" అన్నారు తన భార్యతో.

వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆయన తన భార్యను "మన దగ్గర (భోజనానికి) ఏమైనా ఉందా?" అని అడిగారు. "పిల్లల అన్నం మాత్రం ఉందండీ" అని చెప్పిందావె. అప్పుడాయన తన భార్యతో, "ఈ రాత్రి పిల్లలు అన్నం అడిగితే వాళ్ళకు ఏదో ఒకటి ఇచ్చి నిద్రపుచ్చు. అతిథి ఇంట్లోకి రాగానే దీపం ఆర్పెయ్యి. ఆయన ముందు మనం కూడా అన్నం తిన్నట్టు నటిద్దాం" అన్నారు.

ఆ తరువాత అందరూ భోజనానికి కూర్చున్నారు. (ఆమె దీపం ఆర్పేసింది). వచ్చిన అతిథి (కడుపునిండా) భోజనం చేశాడు. కాని ఆ దంపతులు మాత్రం పస్తుండిపోయారు. మరునాడు ఉదయం ఆ అన్సారీ సహచరుడు

نَأْكُل؛ فَقَعَدُوا وَأَكَلَ الضَّيْفُ وبَاتَا طَاوِيَيْنِ، فَلَمَّا أَصْبَحَ غَدَا عَلى النَّبيِّ ﷺ فقَال: «لَقَد عَجِبَ الله مِنْ صَنِيعِكُمَا بِضَيْفِكُمَا اللَّيْلَةَ» متفقٌ عليه.

దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళగానే ఆయన, "రాత్రి మీరు మీ అతిథికి చేసిన సేవ చూసి దేవుడు సంతోషించాడు" అంటూ ఆ పుణ్యదంపతుల్ని కొనియాడారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంటికి వచ్చిన అతిథికి కడుపునిండా అన్నంపెట్టి తాము పస్తులు గడిపిన ఓ ఆదర్శ దంపతుల గాథ ఈ హదీసులో వివరించబడింది. చరిత్రలో ఇలాంటి ఉదాహరణలు చాలా అరుదుగా కనిపిస్తాయి. ఈ హదీసు మనకు సహనాన్ని, త్యాగభావాన్ని బోధిస్తోంది. ఏ సమాజ ప్రజల్లోనయితే త్యాగభావం సర్వసామాన్యం అవుతుందో అక్కడ లూటీలు, దోపిడీలు జరగవు. సానుభూతి, కరుణా భావాలతో ఆ ప్రదేశం స్వర్గాన్ని తలపిస్తుంది.

٥٦٥ ـ وعنه قالَ: قالَ رسولُ الله ﷺ: «طَعَامُ الاثْنَيْنِ كَافي الثَّلاثَةِ، وَطَعَامُ الثَّلاثَةِ كَافِي الأَرْبَعَةِ» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ عن جابرٍ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «طَعَامُ الوَاحِدِ يَكفِي الاثْنَيْنِ، وَطَعَامُ الاثْنَيْنِ يَكْفِي الأَرْبَعَةَ، وَطَعَامُ الأَرْبَعَةِ يَكْفِي الثَّمَانِيَةَ».

565. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: (కలిసి తింటే) ఇద్దరి భోజనం ముగ్గురికి సరిపోతుంది. ముగ్గురి భోజనం నలుగురికి సరిపోతుంది." *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో హజ్రత్ జాబిర్ (రజి) గారి కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఒక వ్యక్తి భోజనం ఇద్దరికి సరిపోతుంది. ఇద్దరి భోజనం నలుగురికి సరిపోతుంది. నలుగురి భోజనం ఎనిమిదిమందికి సరిపోతుంది.

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

٥٦٦ - وعن أبي سعيدٍ الخُدريِّ رضي الله عنه قال: بينَمَا نَحْنُ في سَفَرٍ مَعَ النَّبيِّ ﷺ إذ جاءَ رَجُلٌ عَلى رَاحِلَةٍ لَهُ، فَجَعَلَ يَصرِفُ بَصَرَهُ يَميناً وَشِمَالاً، فَقالَ رسولُ اللهِ ﷺ: «مَنْ كَانَ مَعَهُ فَضْلُ ظَهْرٍ فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا ظَهْرَ لَهُ، وَمَنْ كَانَ لَهُ فَضْلٌ مِنْ زَادٍ فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا زَادَ لَهُ» فَذَكَرَ مِنْ أَصْنَافِ المَالِ مَا ذَكَرَ حَتَّى رَأَيْنَا أَنَّهُ لا حَقَّ لأَحَدٍ مِنَّا في فَضْلٍ. رواه مسلم.

566. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : మేమొకసారి దైవప్రవక్త (సల్లం) వెంట ప్రయాణంలో ఉండగా ఒక వ్యక్తి తన వాహనంపై (దైవప్రవక్త -సల్లం- దగ్గరికి) వచ్చి అటూ ఇటూ చూడసాగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు "ఎవరి దగ్గరయినా అదనంగా వాహనాలుంటే అతను ఆ వాహనాన్ని అసలు వాహనం లేనివాడికి ఇవ్వాలి. ఎవరి దగ్గరయినా అదనంగా ప్రయాణసామగ్రి (అన్నం మొదలగునవి) ఉంటే దాన్ని అసలు ప్రయాణసామగ్రి లేనివారికి ఇవ్వాలి."

ఆ విధంగా ఆయన ఎన్నో రకాల సామ్మూలను ప్రస్తావించారు. ఆయన అలా చెప్పుకుంటూ పోతుంటే మన అదనపు సామ్మూలో అసలు మనకు హక్కే లేదేమోననిపించింది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సంప్రాప్త వస్తువుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సామూహిక జనజీవనంలో ముస్లింలు పరస్పరం సానుభూతి, త్యాగభావాలతో వ్యవహరించాలి. ముఖ్యంగా కష్టకాలాల్లో ఒండొకరికి సహాయపడాలి. తమ దగ్గర అదనంగా, ఉపయోగంలో లేని ధనాన్ని, వస్తువులను అభాగ్యులైన ఇతర ముస్లింలకు ఇవ్వాలి. ఇలా ఇవ్వడం విధి ఏమీ కాదుగాని ప్రజలు నైతికంగా ఆలోచించి ఉదారంగా వ్యవహరిస్తే దానికి దైవసన్నిధిలో వారు గొప్ప ప్రతిఫలాన్ని పొందుతారు. సమాజంలో నైతిక ప్రమాణాలు ఉన్నతంగా ఉంటే ప్రజలు ఇలాంటి పుణ్యప్రదమైన కార్యాలను కూడా తమ కర్తవ్యంగా భావించి నిర్వర్తిస్తారు. కాని సమాజంలో ఆ నైతికపు విలువలే దిగజారిపోయినప్పుడు ప్రజల్లో పరస్పర సానుభూతి,

త్యాగభావాలకు బదులు బలహీనుల్ని పీడించటం, తోటివారి సొమ్ము కోసం అర్రులు చాచటం లాంటి చేష్టలు పెచ్చరిల్లుతాయి.

٥٦٧ ـ وعن سَهلِ بنِ سعدٍ رضي الله عنه أَنَّ امْرَأَةً جَاءَت إلى رسولِ اللهِ ﷺ بِبُرْدَةٍ مَنْسُوجَةٍ، فقالت: نَسَجتُها بِيَدَيَّ لأَكْسُوَكَها، فَأَخَذَها النَّبيُّ ﷺ مُحْتَاجاً إِلَيْهَا، فَخَرَجَ إِلَيْنَا وَإِنَّهَا لإِزَارُهُ، فقال فُلانٌ: اكْسُنِيهَا مَا أَحْسَنَهَا! فَقَالَ: «نَعَمْ» فَجَلَسَ النَّبيُّ ﷺ في المَجْلِسِ، ثُمَّ رَجَعَ فَطَوَاهَا، ثُمَّ أَرْسَلَ بِهَا

567. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : ఒక మహిళ ఓ దుప్పటి నేసుకొని తీసుకు వచ్చి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "(దైవప్రవక్తా!) మీకు తొడిగించాలని దీన్ని నేను నా స్వహస్తాలతో నేశాను" అని అన్నది. దైవప్రవక్త (సల్లం)కు దాని అవసరం ఉండటంతో ఆయన దాన్ని స్వీకరించారు. ఆ తరువాత ఆయన దాన్ని లుంగీలాగా కట్టుకొని మా దగ్గరి కొచ్చారు. అప్పుడు ఒక వ్యక్తి ఆయనతో, "అబ్బ! ఈ దుప్పటి ఎంత బాగుంది. (దైవప్రవక్తా!) దాన్ని నాకు తొడిగించరూ?" అన్నాడు. ఆయన సరేనన్నారు. సహచరుల సమావేశంలో (కాసేపు) కూర్చున్న తరువాత ఆయన ఇంటికి వెళ్ళి ఆ దుప్పటిని మడతపెట్టి ఆ వ్యక్తికి ఇవ్వమని పంపించారు.

ఆ తరువాత జనం అతన్ని పట్టుకొని, "దైవప్రవక్త (సల్లం) అవసరం ఉండి తొడుక్కున్నారు. కాని నువ్వు (ఆయన అవసరాన్ని పట్టించుకోకుండా) దుప్పటి ఇవ్వమని అడిగావు. దైవప్రవక్త అడిగిన వారిని ఒట్టి చేతులతో త్రిప్పిపంపరని నీకు తెలుసుకదా! (అయినా ఎందుకు అడిగావు). నీ ధోరణి ఏం బాగా లేదు"

إِلَيْهِ، فَقَالَ لَهُ القَوْمُ: مَا أَحْسَنْتَ، لَبِسَهَا النَّبِيُّ ﷺ مُحْتَاجاً إِلَيها، ثُمَّ سَأَلْتَهُ، وَعَلِمْتَ أَنَّهُ لا يَرُدُّ سَائِلاً! فقال: إِنِّي وَاللهِ! مَا سَأَلْتُهُ لأَلْبَسَهَا، إِنَّمَا سَأَلْتُهُ لِتَكُونَ كَفَنِي. قال سَهْلٌ: فكانت كَفَنَهُ. رواه البخاري.

అని మందలించసాగారు. దానికి అతను "దైవసాక్షి! ఈ దుప్పటిని నేను తొడుక్కోవ టానికి అడగలేదు. (నేను మరణించిన తరువాత) అది నా శవానికి వస్త్రం కావాలని మాత్రమే అడిగాను" అని అన్నాడు.

ఉల్లేఖకుని ఉవాచ: అతను చని పోయిన తరువాత ఆ దుప్పటి అతని శవానికి వస్త్రంగానే ఉపయోగించ బడింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ద్వారా కానుకలు స్వీకరించటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. కానుకలు ఇచ్చిపుచ్చుకోవటం వల్ల పరస్పరం ప్రేమ పెరుగుతుంది. స్వయంగా దైవప్రవక్త (సల్లం) కూడా ఒకానొక సందర్భంగా "మీరు పరస్పరం కానుకలు ఇచ్చిపుచ్చుకుంటూ ఉండండి. దానివల్ల మీ మధ్య ప్రేమ పెంపొందుతుంది" అని ఉపదేశించారు.

ఈ హదీసు ద్వారా బోధపడే ఇంకో విషయం ఏమిటంటే, దైవప్రవక్త కడుక్కున్న నీళ్ళను, ఆయన చెమటను, వెంట్రుకలు మొదలగువాటిని ఆయన సహచరులు శుభప్రదమైనవిగా భావించేవారు. వాటివల్ల శుభప్రాప్తి జరుగుతుందని తలపోసేవారు. అయితే ఈ పద్ధతి దైవప్రవక్త (సల్లం) వ్యక్తిత్వానికే పరిమితం. ఇతరులు ఉపయోగించిన వస్తువుల్ని అలా పుణ్యప్రదమైనవిగా భావించటం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే సహచరులు కూడా ఒక్క దైవప్రవక్త (సల్లం) నుండి తప్ప ఖలీఫాల నుండిగాని, ఏ ఇతర గొప్ప సహాబీల నుండిగాని శుభం ఒనగూడుతుందని భావించలేదు. అలాంటప్పుడు సాధారణ వలీలు, మహాత్ముల వస్తువుల నుండి శుభప్రాప్తిని ఆశించటం ఎంతవరకు సమంజసం? అదీగాక సహచరులు దైవప్రవక్త శరీరంతో సంబంధమున్న వస్తువుల్ని మాత్రమే శుభప్రదమైనవిగా భావించేవారు గాని ఆయన ఇంటి గోడల్ని, కిటికీలను, తలుపుల్ని అంటిపెట్టుకొని కూర్చోలేదు. కాని నేడు చాలామంది అమాయకులు తమ అజ్ఞానం వల్ల దైవప్రవక్త (సల్లం) సమాధిని, సమాధి కడుగును కూడా శుభప్రదమైనవిగా భావిస్తున్నారు. అంతేకాదు ప్రముఖ వలీల, మహాత్ముల సమాధులను, వారి నివాసాలను దైవిక శక్తి స్వరూపాలుగా భావిస్తున్నారు. ఇవన్నీ మూఢనమ్మకాలే తప్ప వాస్తవానికి షరీఅత్‌లో వీటికి ఎలాంటి విలువ లేదు.

٥٦٨ ـ وعن أبي موسى رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إنَّ الأشْعَرِيِّينَ إذَا أرْمَلُوا فِي الغَزْوِ، أَوْ قَلَّ طَعَامُ عِيَالِهِمْ بِالمَدِينَةِ، جَمَعُوا مَا كَانَ عِنْدَهُمْ في ثَوبٍ وَاحِدٍ، ثُمَّ اقْتَسَمُوهُ بَيْنَهُمْ في إنَاءٍ وَاحِدٍ بِالسَّوِيَّةِ فَهُمْ مِنِّي وَأَنَا مِنْهُمْ» متفقٌ عليه. «أَرْمَلُوا»: فَرَغَ زَادُهُم، أَوْ قَارَبَ الفَرَاغَ.

568. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : అష్అరీ తెగవాళ్ళు యుద్ధ రంగంలో ఉన్నప్పుడు వారి ఆహార పదార్థాలు అయిపోవస్తే, లేక (స్వస్థలం) మదీనాలో ఉన్నప్పుడు తమ ఆలుబిడ్డల ఆహారానికి కొరత ఏర్పడితే అప్పుడు వారందరూ తమ దగ్గరున్న ఆహారపదార్థాలన్నిటిని ఒక వస్త్రంలో పోగుచేసి ఒక పాత్రతో వాటిని అందరూ సమానంగా పంచుకుంటారు. అందుచేత వారు నాతోపాటు ఉన్నారు, నేను వారితో పాటు ఉన్నాను. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని భాగస్వామ్య ప్రకరణం, సహీహ్ ముస్లింలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

"వారు నాతో పాటు ఉన్నారు. నేను వారితో పాటు ఉన్నాను" అంటే సత్కార్యాలు, సుగుణాల్లో మేము పరస్పరం చాలా సన్నిహితంగా, ఒకే లాగున్నామని అర్థం. ఈ హదీసు అష్అరీ తెగవారి మహిమోన్నతులను వెల్లడించడంతోపాటు ప్రజలు పరస్పరం సానుభూతి త్యాగభావాలతో వ్యవహరించాలని, ముఖ్యంగా కరువు పరిస్థితుల్లో ఒకరికొకరు సహకరించుకుంటూ వనరుల్ని సక్రమంగా, సజావుగా అందరికి ఆమోదయోగ్యమైన రీతిలో వినియోగించుకోవాలని ప్రబోధిస్తోంది.

63వ అధ్యాయం

٦٣ - بَابُ التَّنَافُسِ فِي أُمُورِ الآخِرَةِ وَالاِسْتِكْثَارِ مِمَّا يُتَبَرَّكُ بِهِ

పారలౌకిక విషయాల్లో ఒకర్నొకరు మించిపోవటానికి ప్రయత్నించటం, శుభప్రదమైన వస్తువుల పట్ల ఆసక్తిని కనబరచటం.....

قال الله تعالى: ﴿وَفِي ذَٰلِكَ فَلْيَتَنَافَسِ ٱلْمُتَنَافِسُونَ﴾ [المطففين: ٢٦].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "ఇతరుల్ని మించిపోవాలని కోరుకునేవారు దీన్ని (స్వర్గాన్ని) పొందే విషయంలో మించి పోవటానికి కృషిచేయాలి."

(అల్ ముతఫ్ఫిఫీన్ : 26)

٥٦٩ - وعن سهلِ بنِ سعدٍ رضي الله عنه أن رسولَ الله ﷺ أُتِيَ بِشَرَابٍ، فَشَرِبَ مِنْهُ، وَعَنْ يَمِينِهِ غُلامٌ، وَعَن يَسَارِهِ الأَشْيَاخُ، فقال لِلْغُلام: «أَتَأْذَنُ لي أَن أُعْطِيَ هؤُلاءِ؟» فَقَالَ الغُلامُ: لا وَاللهِ يَا رسُولَ اللهِ لا أُوثِرُ بِنَصِيبِي مِنكَ أَحداً، فَتَلَّهُ رسولُ الله ﷺ في يَدِهِ. متفقٌ عليه. «تَلَّهُ» بالتاءِ المثناةِ فوق، أَيْ: وَضَعَهُ، وهٰذا الغُلامُ هُوَ ابنُ عَبَّاسٍ رضي الله عنهما.

569. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం)కు ఎవరో ఏదో పానీయం (కానుకగా) సమర్పించుకున్నారు. ఆయన అందులో కొంత తాగారు. ఆ సమయంలో ఆయనకు కుడి ప్రక్కన ఒక బాలుడు ఉన్నాడు. ఎడమ ప్రక్కన పెద్దవాళ్ళున్నారు. దైవప్రవక్త (సల్లం) ఆ పిల్లవాడితో, "నువ్వు అనుమతిస్తే నేనీ పానీయాన్ని పెద్దలకు ఇస్తాను" అన్నారు. దానికా బాలుడు, "దైవసాక్షి! నేను ఒప్పుకోను. మీరిచ్చే వస్తువుని నేను ఇతరులకు త్యాగం చెయ్యలేను దైవప్రవక్తా!" అని అన్నాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) పానీయ గిన్నెను ఆ బాలునికే ఇచ్చేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సమావేశంలో కూర్చొని ఉన్నవారికి ఏదైనా పంచిపెట్టాలనుకున్నప్పుడు కుడివైపు నుండి మొదలుపెట్టాలి. హదీసులో ప్రస్తావనకు వచ్చిన సంఘటనలో దైవప్రవక్త (సల్లం)కు కుడివైపున అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఉన్నారు. ఆయన ఆ సమావేశంలోని వారందరికన్నా చాలా చిన్నవారు. పెద్దలంతా దైవప్రవక్త (సల్లం)కు ఎడమవైపు కూర్చొని ఉన్నారు. సాధారణ పరిస్థితుల్లో ఏదయినా వస్తువు పంచిపెట్టాలన్నప్పుడు పెద్దలనుండి మొదలుపెడతారు. కాని మరోవైపు సమావేశాల్లో ఉన్నప్పుడు కుడివైపు నుండి మొదలుపెట్టాలన్న నియమం కూడా ఉంది. అంచేత దైవప్రవక్త (సల్లం) ఇబ్నె అబ్బాస్ చిన్న పిల్లవాడని చూడకుండా ఆయన హక్కుని గుర్తించి, ఆయన అనుమతితో ఆ పానీయాన్ని పెద్దలికివ్వాలని నిశ్చయించుకున్నారు.

ఇబ్నె అబ్బాస్ (రజి) ఆ సమావేశంలో అందరికన్నా చిన్నవారు. నైతికంగా చూస్తే పెద్దల గౌరవార్థం ఆయన తన హక్కుని త్యాగం చేసి ఆ పానీయం పెద్దలకే ఇవ్వమని చెప్పాలి. కాని ఆయన తన హక్కుని త్యాగం చేయటంకన్నా దైవప్రవక్త శుభ అధరాలు తాకిన పానీయాన్ని ముందుగా తాను సేవించటానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

٥٧٠ ـ وعن أبي هريرة رضي الله عنه عنِ النَّبي ﷺ قالَ: «بَيْنَا أَيُّوبُ عليه السلام يَغتَسِلُ عُرياناً، فَخَرَّ عَلَيْهِ جَرَادٌ مِنْ ذَهَبٍ، فَجَعَلَ أَيُّوبُ يَحثي في ثَوبِهِ، فَنَادَاهُ رَبُّهُ عَزَّ وَجَلَّ: يَا أَيُّوبُ! أَلَم أَكُنْ أَغْنَيْتُكَ عَمَّا تَرَى؟! قال: بَلَى وَعِزَّتِكَ، وَلٰكِن لا غِنَى بي عَن بَرَكَتِكَ» رواه البخاري.

570. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ఒకసారి అయ్యూబ్ (అలైహి) దిగంబరులై స్నానం చేస్తుండగా ఆయనపై బంగారు మిడుతలు వచ్చి పడసాగాయి. అయ్యూబ్ వాటిని దోసిళ్ళతో పట్టుకొని వస్త్రంలో సమీకరించుకోసాగారు. అప్పుడు ఆకాశం నుండి దేవుడు ఆయన్ని పిలుస్తూ, "ఓ అయ్యూబ్! నేను (నీకు విపరీతమైన సిరిసంపదలను ప్రసాదించి) నువ్వు ప్రోగుచేసుకుంటున్నవాటి నుంచి నిన్ను నిరపేక్షాపరునిగా చెయ్యలేదా?" అని అడిగాడు. దానికి అయ్యూబ్ "నీ ఔన్నత్యం సాక్షి! నిస్సందేహంగా చేశావు. కాని నాపై అవతరించే శుభం విషయంలోనయితే నిరపేక్షాపరునిగా చెయ్యలేదు కదా!" అన్నారు అయ్యూబ్ (అలైహిస్సలాం) *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణం)

64వ అధ్యాయం

٦٤ ـ بَابُ فَضْلِ الْغَنِيِّ الشَّاكِرِ وَهُوَ مَنْ أَخَذَ الْمَالَ مِنْ وَجْهِهِ وَصَرَفَهُ فِي وُجُوهِهِ الْمَأْمُورِ بِهَا

కృతజ్ఞుడైన ధనవంతుడు

قال الله تعالى: ﴿فَأَمَّا مَنْ أَعْطَىٰ وَاتَّقَىٰ ۝٥ وَصَدَّقَ بِالْحُسْنَىٰ ۝٦ فَسَنُيَسِّرُهُ لِلْيُسْرَىٰ﴾ [الليل: ٥ ـ ٧] وقال تعالى: ﴿وَسَيُجَنَّبُهَا الْأَتْقَى ۝١٧ الَّذِي يُؤْتِي مَالَهُ يَتَزَكَّىٰ ۝١٨ وَمَا لِأَحَدٍ عِندَهُ مِن نِّعْمَةٍ تُجْزَىٰ ۝١٩ إِلَّا ابْتِغَاءَ وَجْهِ رَبِّهِ الْأَعْلَىٰ ۝٢٠ وَلَسَوْفَ يَرْضَىٰ﴾ [الليل: ١٧ ـ ٢١] وقال تعالى: ﴿إِن تُبْدُوا الصَّدَقَاتِ فَنِعِمَّا هِيَ وَإِن تُخْفُوهَا وَتُؤْتُوهَا الْفُقَرَاءَ فَهُوَ خَيْرٌ لَّكُمْ وَيُكَفِّرُ عَنكُم مِّن سَيِّئَاتِكُمْ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ﴾ [البقرة: ٢٧١] وقال تعالى: ﴿لَن تَنَالُوا الْبِرَّ حَتَّىٰ تُنفِقُوا مِمَّا تُحِبُّونَ وَمَا تُنفِقُوا مِن شَيْءٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ﴾ [آل عمران: ٩٢] والآيات في فضل الإنفاقِ في الطاعات كثيرةٌ مَعْلُومَةٌ.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

ఎవరు (దైవమార్గంలో) ధనాన్ని వినియోగించాడో, (దైవ అవిధేయతకు) భయపడ్డాడో, మంచిని సత్యమని అంగీకరించాడో అతనికి మేము సన్మార్గంలో నడిచేందుకు సౌకర్యాన్ని కలుగజేస్తాము. *(అల్ లైల్ : 5 - 7)*

పరిశుద్ధుడు కావటానికి తన సంపదను ఖర్చు చేసే పరమ దైవభీతిపరుడు దానికి (నరకానికి) దూరంగా ఉంచబడతాడు. అతనికి ఎవ్వరూ ఏ విధమైన ఉపకారం చెయ్యలేదు, దానికి అతను బదులు తీర్చేందుకు. అతను కేవలం మహోన్నతుడైన తన ప్రభువు ప్రసన్నతను పొందటానికి మాత్రమే ఈ పని చేస్తున్నాడు. ఆ ప్రభువు తప్పకుండా అతడంటే సంతోషిస్తాడు. *(అల్ లైల్ : 17 - 21)*

"మీరు మీ దానధర్మాలను బహిరంగంగా చేసినా మంచిదే. కాని రహస్యంగా నిరుపేదలకు దానమివ్వటం మీకు ఎక్కువ మేలు చేకూరుస్తుంది. మీ వల్ల జరిగిన దుష్కార్యాలెన్నో దానివల్ల సమసిపోతాయి. మీరు ఏమి చేసినా అది అల్లాహ్‌కు తెలుస్తుంది. *(అల్ బఖర : 271)*

"మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవమార్గంలో) ఖర్చుపెట్టనంతవరకు మీరు సత్కార్యస్థాయికి చేరుకోలేరు. మీరు ఖర్చు

చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు."

(ఆలి ఇమ్రాన్ : 92)

٥٧١ ـ وعن عبدِ الله بن مسعودٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لا حَسَدَ إلَّا في اثْنَتَيْنِ: رَجُلٌ آتَاهُ الله مَالًا، فَسَلَّطَهُ على هَلَكَتِهِ في الحَقِّ، وَرَجُلٌ آتَاهُ الله حِكْمَةً فَهُو يَقْضِي بِهَا وَيُعَلِّمُهَا» متفقٌ عليه وتقدم شرحه قريباً.

571. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఇద్దరు వ్యక్తుల పట్ల తప్ప మరెవ్వరి పట్లా అసూయ చెందటం ధర్మసమ్మతం కాదు. వారిలో ఒకడు : దేవుడు సిరిసంపదలను ప్రసాదించి, వాటిని సత్యమార్గంలో ఖర్చుపెట్టే సద్బుద్ధిని ప్రసాదించినవాడు. రెండో వ్యక్తి: దేవుడు విజ్ఞతా వివేచనాలను ప్రసాదిస్తే వాటి ప్రకారం నిర్ణయాలు తీసుకుంటూ, ఆ వివేచనను ఇతరులకు కూడా బోధించేవాడు.

(బుఖారీ - ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు వచ్చినప్పటికీ ఇందులోని విషయం సదరు అధ్యాయానికి కూడా వర్తిస్తుండటంతో దీనిని మళ్లీ ఇక్కడ ప్రస్తావించటం జరిగింది. అల్లాహ్ ఎవరికైనా ధనం ఇస్తే వారు అందుకు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. అల్లాహ్ ఆదేశించిన మార్గంలో ఆ ధనాన్ని ఖర్చుపెడితే ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నట్లవుతుంది. అదేవిధంగా విద్యను అభ్యసించిన తర్వాత దాన్ని ఆచరణలో పెట్టడమే ఆ దైవానుగ్రహానికి కృతజ్ఞతలు! మరో విషయం, ఇతరులకు మంచి చేసే ఉద్దేశ్యంతో విద్యనభ్యసించాలనీ, ధనం సంపాదించాలని ఆశపడటంలో తప్పులేదు.

٥٧٢ ـ وعن ابْنِ عمرَ رضي الله عنهما عن النَّبِي ﷺ قال: «لا حَسَد إلَّا في اثْنَتَين: رَجُلٌ آتَاهُ الله القُرآنَ، فَهُوَ يَقُومُ بِهِ آنَاءَ اللَّيْلِ وَآنَاءَ النَّهَارِ، وَرَجُلٌ آتَاهُ الله مَالًا، فَهُوَ يُنْفِقُهُ آنَاء اللَّيْلِ وَآنَاءَ النَّهارِ» متفقٌ عليه. «الآنَاءُ»: السَّاعَاتُ.

572. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఇద్దరు వ్యక్తుల పట్ల తప్ప మరెవ్వరిపట్లా అసూయ చెందరాదు. ఒకరు; దేవుడు ఖుర్‌ఆన్ జ్ఞానాన్ని ప్రసాదించగా రేయింబవళ్ళు దాన్ని ఆచరించే వ్యక్తి. రెండోవాడు: దేవుడు సిరిసంపదలు

అనుగ్రహించగా వాటిని రేయింబవళ్ళు
(దైవమార్గంలో) ఖర్చుపెట్టే వ్యక్తి.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు హదీసులో ఇక్కడ 'ఖుర్ఆన్' అని చెప్పినచోట 'వివేచనం' అన్న పదం వాడబడింది. 'వివేచనం' అన్నా 'ఖుర్ఆన్' అన్నా అర్థం ఒక్కటే! ఖుర్ఆన్‌ను ఆచరించటం అనే మాటలో దాన్ని పారాయణం చేయటం, దాన్ని ఇతరులకు బోధించటం, దాని ఆధారంగా తీర్పులు ఇవ్వటం, దానికి అనుగుణంగా ఉత్తర్వులు జారీచేయటం అన్నీ వచ్చేస్తాయి. ఈ విధంగా పై రెండు హదీసులకూ భావం ఒక్కటే.

٥٧٣ - وَعن أبي هُريرة رضيَ الله عنه أَنَّ فُقَرَاءَ المُهَاجِرِينَ أَتَوْا رسولَ اللهِ ﷺ، فقالوا: ذَهَبَ أَهْلُ الدُّثُورِ بِالدَّرَجَاتِ العُلَا، وَالنَّعِيمِ المُقِيمِ، فَقَالَ: «وَمَا ذَاكَ؟» فَقَالُوا: يُصَلُّونَ كَمَا نُصَلِّي، وَيَصُومُونَ كَمَا نَصُومُ، وَيَتَصَدَّقُونَ ولا نَتَصَدَّقُ، وَيَعْتِقُونَ وَلا نَعْتِقُ، فقال رسولُ اللهِ ﷺ: «أَفَلا أُعَلِّمُكُمْ شَيْئاً تُدْرِكُونَ بِهِ مَنْ سبَقَكُمْ، وَتَسْبِقُونَ مَنْ بَعْدَكُمْ، وَلا يَكُونُ أَحَدٌ أَفْضَلَ مِنكُمْ إِلَّا مَنْ صَنَعَ مِثْلَ مَا صَنَعْتُمْ؟» قَالُوا: بَلَى يَا رسولَ اللهِ! قَالَ: «تُسَبِّحُونَ، وَتَحمَدُونَ، وَتُكَبِّرُونَ، دُبُرَ كُلِّ صَلاةٍ ثَلاثاً وَثَلاثِينَ مَرَّةً» فَرَجَعَ فُقَرَاءُ المُهَاجِرِينَ إلى

573. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ముహాజిర్లలో పేద ప్రజలైన కొంతమంది ఓ రోజు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "(దైవప్రవక్తా!) ధనికులు (మాకన్నా) గొప్ప స్థానాలను, శాశ్వత సుఖాలను పొదుతారు" అని అన్నారు. "అదెలాగూ?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). దానికి వారు సమాధానమిస్తూ, "వారూ మాలాగే నమాజులు చేస్తున్నారు. ఉపవాసాలు పాటిస్తున్నారు. అయితే వారు దానధర్మాలు కూడా చేస్తున్నారు. కాని (స్తోమత లేనికారణంగా) మేము (దానధర్మాలు) చేయటం లేదు. వారు బానిసల్ని కూడా విడిపిస్తున్నారు. మేమా పని చేయలేకపోతున్నాం" అని అన్నారు.

అది విని దైవప్రవక్త (సల్లం), అయితే నేను మీకో విషయం తెలియజేయనా? దాన్ని గనక మీరు పాటిస్తే, మిమ్మల్ని మించిపోయినవారి స్థాయికి మీరూ

رسولِ اللهِ ﷺ، فَقَالُوا: سَمِعَ إِخْوَانُنَا أَهْلُ الأَمْوَالِ بِمَا فَعَلْنَا، فَفَعَلُوا مِثْلَهُ؟ فَقَالَ رسولُ اللهِ ﷺ: «ذلكَ فَضْلُ اللهِ يُؤْتِيهِ مَنْ يَشَاءُ» متفقٌ عليه وهذا لفظ روايةِ مسلم.
«الدُّثُورُ»: الأَمْوَالُ الكَثِيرَةُ، وَاللهُ أعلمُ.

చేరుకుంటారు. మీ తరువాత వచ్చిన వారికంటే కూడా మీరు మించిపోతారు. మీ పద్ధతిని పాటించేవారు తప్ప మీకన్నా శ్రేష్ఠులు మరెవ్వరూ ఉండబోరు" అని అన్నారు.

"తప్పకుండా తెలియజేయండి దైవ ప్రవక్తా!" అని విన్నవించుకున్నారు సహచరులు. అప్పుడాయన "ప్రతి నమాజు తరువాత 'సుబ్‌హానల్లాహ్', 'అల్‌హమ్దులిల్లాహ్', 'అల్లాహుఅక్బర్' అని (ప్రతి ఒక్కటి) ముప్ఫైమూడుమార్లు చొప్పున పఠించండి" అని అన్నారు.

(పేద ప్రజలు దాన్ని ఆచరించటం మొదలుపెట్టారు. కొంతకాలానికి ధనికులకు కూడా ఆ విషయం తెలిసిపోయింది. వాళ్ళు కూడా దాన్ని పాటించసాగారు). అప్పుడు ముహాజిర్ నిరుపేదలు మళ్ళీ దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి, "మేము చేస్తున్నది ధనిక సోదరులకు కూడా తెలిసిపోయింది. వాళ్ళూ మాలాగే దాన్ని ఆచరించటం మొదలుపెట్టారు" అని ఫిర్యాదు చేసుకున్నారు. దానికాయన "అది దేవుని అనుగ్రహం. దేవుడు తాను కోరినవారికి తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(వాక్యాలు మాత్రం ముస్లింవి).

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

65వ అధ్యాయం

٦٥ - بَابُ ذِكْرِ الْمَوْتِ وَقِصَرِ الأَمَلِ

మరణాన్ని గుర్తుచేసుకుంటూ ఉండటం, కోరికల్ని అదుపులో ఉంచుకోవటం.....

قال الله تعالى: ﴿ كُلُّ نَفْسٍ ذَآئِقَةُ ٱلْمَوْتِ ۗ وَإِنَّمَا تُوَفَّوْنَ أُجُورَكُمْ يَوْمَ ٱلْقِيَـٰمَةِ ۖ فَمَن زُحْزِحَ عَنِ ٱلنَّارِ وَأُدْخِلَ ٱلْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَآ إِلَّا مَتَـٰعُ ٱلْغُرُورِ ﴾ [آل عمران: ١٨٥] وقال تعالى: ﴿ وَمَا تَدْرِى نَفْسٌ مَّاذَا تَكْسِبُ غَدًا ۖ وَمَا تَدْرِى نَفْسٌۢ بِأَىِّ أَرْضٍ تَمُوتُ ﴾ [لقمان: ٣٤] وقال تعالى: ﴿ فَإِذَا جَآءَ أَجَلُهُمْ لَا يَسْتَـْٔخِرُونَ سَاعَةً وَلَا يَسْتَقْدِمُونَ ﴾ [النحل: ٦١] وقال تعالى: ﴿ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُلْهِكُمْ أَمْوَٰلُكُمْ وَلَآ أَوْلَـٰدُكُمْ عَن ذِكْرِ ٱللَّهِ ۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ فَأُو۟لَـٰٓئِكَ هُمُ ٱلْخَـٰسِرُونَ ۝٩ وَأَنفِقُوا۟ مِن مَّا رَزَقْنَـٰكُم مِّن قَبْلِ أَن يَأْتِىَ أَحَدَكُمُ ٱلْمَوْتُ فَيَقُولَ رَبِّ لَوْلَآ أَخَّرْتَنِىٓ إِلَىٰٓ أَجَلٍ قَرِيبٍ فَأَصَّدَّقَ وَأَكُن مِّنَ ٱلصَّـٰلِحِينَ ۝١٠ وَلَن يُؤَخِّرَ ٱللَّهُ نَفْسًا إِذَا جَآءَ أَجَلُهَا ۚ وَٱللَّهُ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴾ [المنافقون: ٩ - ١١] وقال

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"చివరకు ప్రతి జీవీ మరణిస్తుంది. మీరంతా మీ పూర్తి ప్రతిఫలాన్ని ప్రళయంనాడు పొందుతారు. అక్కడ నరకాగ్ని నుండి కాపాడబడి, స్వర్గంలో ప్రవేశపెట్టబడేవాడు మాత్రమే యదార్థానికి సఫలీకృతుడు. ఇక ఈ ప్రపంచం, అది కేవలం మాయావస్తువు మాత్రమే."

(ఆలి ఇమ్రాన్ : 185)

"తాను రేపటి రోజున ఏమి సంపాదించనున్నదో ఏ ప్రాణీ ఎరుగదు. ఏ భూభాగంపై తనకు మృత్యువు రానున్నదో ఏ వ్యక్తీ ఎరుగడు." *(లుఖ్మాన్ : 34)*

"ఆ కాలం వచ్చేసినప్పుడు, అది ఒక్క గడియ కూడా వెనుకా ముందూ కాజాలదు."

(అన్ నహ్ల్ : 61)

"విశ్వాసులారా! మీ సిరిసంపదలూ, మీ సంతానమూ, మిమ్మల్ని అల్లాహ్ సంస్మరణ నుండి మరల్చరాదు. ఎవరైతే ఇలా మరల్చబడతారో వారే నష్టానికి గురి అయ్యేవారు. మీలో ఎవరికైనా మరణ సమయం సమీపించి, అతను, 'ఓ నా ప్రభూ! నీవు నాకు మరికొంత వ్యవధి ఎందుకివ్వలేదు, నేను దానధర్మాలు చేసి సజ్జనులలో కలిసిపోయే వాణ్ణికదా?' అని వాపోయే పరిస్థితి రాకముందే మేము మీకు ఇచ్చిన ఉపాధినుండి

ఖర్చుపెట్టండి. కాని ఎవరి ఆచరణ వ్యవధి అయినా ముగిసిపోయే సమయం ఆసన్నమై నప్పుడు, అల్లాహ్ ఇక అతనికి ఎంతమాత్రం అదనపు వ్యవధి ఇవ్వడు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు."

(అల్ మునాఫిఖూన్ : 9 - 11)

"చివరకు వారిలో ఎవడికైనా మరణం వస్తే వాడు, "ప్రభూ! నేను వదలిపెట్టివచ్చిన లోకానికే నన్ను తిరిగి పంపెయ్యి, ఇక నేను మంచిపనులు చేస్తానని ఆశిస్తున్నాను" అని అనటం మొదలుపెడతాడు. ఇది ఎంత మాత్రం జరిగే పనికాదు, అతను పలికేది కేవలం ఒక మాట మాత్రమే. ఇప్పుడు ఈ (మరణించేవారి) అందరివెనుక ఒక గోడ అడ్డంగా ఉన్నది. అది మరొక జీవితం వచ్చే రోజు వరకు ఉంటుంది. తరువాత శంఖం ఊదబడినంతనే వారి మధ్య ఏ బంధుత్వమూ ఉండదు. వారు ఒకరినొకరు పరామర్శించుకోరు. అప్పుడు ఎవరి (త్రాసు) పళ్ళెములు బరువుగా ఉంటాయో వారే సాఫల్యం పొందుతారు. ఎవరి (త్రాసు) పళ్లెములు తేలికగా ఉంటాయో, వారే తమను తాము నష్టానికి గురిచేసుకునేవారు. వారు నరకంలో శాశ్వతంగా ఉంటారు, అగ్ని వారి ముఖాల చర్మాన్ని తినివేస్తుంది, వారి దవడలు బయటపడతాయి -

(దేవుడు అడుగుతాడు), "నా వాక్యాలు మీకు వినిపించబడేటప్పుడు వాటిని నిరాకరించిన వారు మీరేకదా?"దానికి వారు "ఓ మా ప్రభూ! మా దౌర్భాగ్యం మమ్మల్ని కప్పేసింది. నిజంగానే మేము మార్గం తప్పినవారము. ఓ స్వామీ! ఇక మమ్మల్ని ఇక్కణ్ణుంచి బయటకు తీయి. తరువాత మేము అలాంటి పాపాలు చేస్తే దుర్మార్గులవుతాము" అని అంటారు.

تعالى: ﴿ حَتَّىٰٓ إِذَا جَآءَ أَحَدَهُمُ ٱلْمَوْتُ قَالَ رَبِّ ٱرْجِعُونِ ﴿٩٩﴾ لَعَلِّيٓ أَعْمَلُ صَٰلِحًا فِيمَا تَرَكْتُ كَلَّآ ۚ إِنَّهَا كَلِمَةٌ هُوَ قَآئِلُهَا ۖ وَمِن وَرَآئِهِم بَرْزَخٌ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٠٠﴾ فَإِذَا نُفِخَ فِى ٱلصُّورِ فَلَآ أَنسَابَ بَيْنَهُمْ يَوْمَئِذٍ وَلَا يَتَسَآءَلُونَ ﴿١٠١﴾ فَمَن ثَقُلَتْ مَوَٰزِينُهُۥ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿١٠٢﴾ وَمَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ فَأُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ خَسِرُوٓا۟ أَنفُسَهُمْ فِى جَهَنَّمَ خَٰلِدُونَ ﴿١٠٣﴾ تَلْفَحُ وُجُوهَهُمُ ٱلنَّارُ وَهُمْ فِيهَا كَٰلِحُونَ ﴿١٠٤﴾ أَلَمْ تَكُنْ ءَايَٰتِى تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُم بِهَا تُكَذِّبُونَ ﴿١٠٥﴾ ﴾ إلى قوله تعالى: ﴿ كَمْ لَبِثْتُمْ فِى ٱلْأَرْضِ عَدَدَ سِنِينَ ﴿١١٢﴾ قَالُوا۟ لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ فَسْـَٔلِ ٱلْعَآدِّينَ ﴿١١٣﴾ قَٰلَ إِن لَّبِثْتُمْ إِلَّا قَلِيلًا لَّوْ أَنَّكُمْ كُنتُمْ تَعْلَمُونَ ﴿١١٤﴾ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴾

[المؤمنون: ٩٩ ـ ١١٥] وقال تعالى:

﴿ ۞ أَلَمْ يَأْنِ لِلَّذِينَ ءَامَنُوٓا۟ أَن تَخْشَعَ قُلُوبُهُمْ لِذِكْرِ ٱللَّهِ وَمَا نَزَلَ مِنَ ٱلْحَقِّ وَلَا يَكُونُوا۟ كَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ ٱلْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ فَٰسِقُونَ ﴿١٦﴾ ﴾ [الحديد: ١٦] والآيات في الباب كثيرة معلومة.

అల్లాహ్ దానికి సమాధానం పలుకుతూ "నా ముందు నుంచి వెళ్ళిపోండి, ఇందులోనే పడి ఉండండి, నాతో మాట్లాడకండి" అంటాడు.

"నా దాసులు కొందరు, మా ప్రభూ! మేము విశ్వసించాము, మమ్మల్ని క్షమించు. మాపై దయచూపు, నీవు కరుణామయులలోకెల్లా ఉత్తమ కరుణామయుడవు" అని అన్నప్పుడు, వారిని పరిహసించింది మీరేకదా! చివరకు వారిపట్ల మీ మంకువైఖరి మిమ్మల్ని, "నేనూ ఒకణ్ణి ఉన్నాను" అనే విషయాన్ని కూడా మరచిపోయేలా చేసింది. మీరు వారిని పరిహసిస్తూనేపోయారు. ఈనాడు నేను వారి సహనానికి ఈ ప్రతిఫలం ఇచ్చాను. వారే సఫలురు. తరువాత అల్లాహ్ వారిని ఇలా అడుగుతాడు, "చెప్పండి, భూలోకంలో మీరు ఎన్ని సంవత్సరాలు ఉన్నారు?" దానికి వారు 'ఒకరోజో లేక రోజులో కొంత భాగమో అక్కడ ఉన్నాము. లెక్కపెట్టేవారిని అడగండి" అంటారు. అప్పుడు ఇలా సెలవీయబడుతుంది :

"కొంతకాలమే ఉన్నారు కదా! అయ్యో మీరు ఈ విషయాన్ని అప్పుడు తెలుసుకొని ఉంటే ఎంత బాగుండేది. మేము మిమ్మల్ని వృధాగానే పుట్టించామని, మా వైపుకు మీరు ఎన్నడూ మరలిరావటమనేది జరగదని భావించారా?"

(అల్ మూమినూన్ : 99 - 115)

"విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావనతో చలించే సమయం, ఆయన అవతరింపజేసిన సత్యం ముందు వంగిపోయే సమయం ఇంకా రాలేదా? పూర్వం గ్రంథం ఇవ్వబడిన ప్రజల మాదిరిగా వారు మారిపోకూడదు. ఒక సుదీర్ఘ కాలం వారిపై గడచిపోయింది. అప్పుడు వారి హృదయాలు కఠినమయ్యాయి. ఈనాడు వారిలో అనేకులు పరమ దుర్మార్గులు.

(అల్ హదీద్ : 16)

వివరణ :

ఇహలోకం అశాశ్వతం. ఇక్కడి సుఖాలు, ఆనందైశ్వర్యాలన్నీ ఓ మాయతడిక మాత్రమే. ఆ తర్వాత ఎన్నటికీ అంతంకాని పరలోక జీవితం మొదలవుతుంది. అక్కడి సౌఖ్యాలు, భోగ భాగ్యాలు అనంతమైనవి, శాశ్వతమైనవి. అయితే ఆ శాశ్వత సుఖమయ పరలోక జీవితానికి అర్హులు కేవలం విశ్వాసులు మాత్రమే అవుతారు. దైవ అవిధేయులకు, దైవధిక్కారులకు అక్కడ బాధాకరమైన శిక్ష ఉంటుంది. మనిషి జీవించి ఉన్నంతకాలం ఈ విషయాలేవీ పట్టించుకోడు. ఎందుకంటే ప్రాపంచిక సుఖాలు అతని కళ్ళపై ఏమరుపాటు తెరలు వేసి ఉంచుతాయి. కాని మరణించిన తరువాత వాస్తవాలు కళ్ళముందు వచ్చినప్పుడు మనిషి ఇంకోసారి ప్రపంచానికి వెళ్ళి మంచిపనులు చేసుకునే అవకాశం కోసం దేవుణ్ణి ప్రార్థిస్తాడు. కాని అది అసంభవమని తెలుసుకొని పరిపరి విధాలా చింతిస్తాడు.

మరణం ఎప్పుడొస్తుందో ఎవరికీ తెలియదు. కనుక మనిషి నిత్యం మరణాన్ని గుర్తుచేసుకుంటూ ఉండాలి. పరలోక జీవితం కోసం సన్నాహాలు చేసుకోవటంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదు.

٥٧٤ ـ وعن ابن عمرَ رضي الله عنهما قال: أَخَذَ رسولُ اللهِ ﷺ بِمَنكِبي فَقَالَ: «كُنْ في الدُّنْيَا كَأَنَّكَ غَرِيبٌ أَوْ عَابِرُ سَبِيلٍ». وَكَانَ ابْنُ عُمَرَ رضي الله عنهما يقول: إِذَا أَمْسَيْتَ فَلا تَنْتَظِرِ الصَّبَاحَ، وَإِذَا أَصْبَحْتَ فَلا تَنْتَظِرِ المَسَاءَ، وَخُذ مِن صِحَّتِكَ لِمَرَضِكَ، وَمِنْ حَيَاتِكَ لِمَوْتِكَ. رواه البخاري.

574. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఓసారి నా భుజం మీద చెయ్యేసి, "ప్రపంచంలో ఓ పరదేశీయుడిలాగా లేదా ఓ బాటసారిలాగా జీవించు" అని ఉపదేశించారు.

ఇబ్నె ఉమర్ (రజి) ప్రజలతో ఇలా అనేవారు : సాయంత్రమయితే తెల్లారేదాకా వేచిచూడకు. తెల్లారితే సాయంత్రం వరకు వేచిచూడకు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు అనారోగ్య పరిస్థితుల కోసం, బ్రతికుండగానే మరణానంతర జీవితం కోసం ఏర్పాట్లు చేసుకో. (బుఖారీ)

٥٧٥ ـ وعنه أَنَّ رسولَ اللهِ ﷺ قال: «مَا حَقُّ امْرِىءٍ مُسلِمٍ، لَهُ شَيْءٌ يُوصِي فِيهِ يَبِيتُ لَيْلَتَيْنِ إِلَّا وَوَصِيَّتُهُ مَكْتُوبَةٌ عِنْدَهُ» متفقٌ عليه، هذا لفظ البخاري. وفي

575. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ఒక ముస్లిం దగ్గర వీలునామా వ్రాయవలసిన వస్తువేదయినా ఉండి రెండు రాత్రులు

رواية لمسلم «يَبِيتُ ثَلاثَ لَيَالٍ». قال ابن عمر: مَا مَرَّتْ عَلَيَّ لَيْلَةٌ مُنْذُ سَمِعْتُ رسولَ اللهِ ﷺ قَالَ ذٰلِكَ إلَّا وَعِنْدِي وَصِيَّتِي.

గడిచిపోయినా కూడా అతను వీలునామా వ్రాయకుండా ఉంటే అది అతనికి ఎంతమాత్రం సమ్మతం కాదు. (బుఖారీ - ముస్లిం. పై వాక్యాలు బుఖారీవి.)

ముస్లింలోని వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి. మూడు రాత్రులు గడిచి పోయినా వీలునామా వ్రాయకుండా ఉండటం (సమ్మతం కాదు).

హజ్రత్ ఇబ్నె ఉమర్ ఉవాచ : దైవప్రవక్త (సల్లం) ఈ మాట అన్న తరువాత నేను ఒక్క రాత్రయినా నా దగ్గర వీలునామా వ్రాసిపెట్టుకోకుండా గడపలేదు.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వీలునామాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎవరి మరణం ఎప్పుడొస్తుందో ఎవరికీ తెలియదు. కాబట్టి ధనవంతులైన వాళ్ళు ముందుగానే తమ ఆస్తికి సంబంధించిన వీలునామాలు వ్రాసిపెట్టుకోవాలి. దాంతో వారి మరణానంతరం ఆస్తి పంపిణీ వ్యవహారాల్లో వారి బాధ్యత తీరిపోయినట్లవుతుంది. వారసుల మధ్య తగాదాలు చెలరేగకుండా ఉంటాయి. అందుకే దైవప్రవక్త (సల్లం) ముస్లింలు వీలైనంత త్వరగా వీలునామాలు వ్రాసి ఉంచుకోవాలని తాకీదు చేశారు.

٥٧٦ ـ وعن أنس رضي الله عنه قال: خَطَّ النَّبِيُّ ﷺ خُطُوطاً فقال: «هذا الإنسَانُ، وَهذا أَجَلُهُ، فَبَيْنَمَا هُوَ كَذٰلِكَ إذ جَاءَ الخَطُّ الأَقْرَبُ» رواه البخاري.


576. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) అనేక గీతలు గీసి చూపిస్తూ, "ఈ (గీత) మానవుడు (అంటే అతని కోరికలు). ఇది అతని చావు. మానవుడు తన కోరికల్లో నిమగ్నుడై ఉన్నంతలోనే అతని దగ్గరికి సమీప గీత (చావు) వచ్చేస్తుంది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

٥٧٧ ـ وعن ابن مسعود رضي الله عنه قال: خَطَّ النَّبيُّ ﷺ خَطًّا مُرَبَّعاً، وَخَطَّ خَطًّا في الوَسَطِ خَارِجاً مِنْهُ، وَخَطَّ خُطَطاً صِغَاراً إلى هٰذَا الَّذِي في الوَسَطِ مِنْ جَانِبِهِ الَّذِي في الوَسَطِ، فَقَالَ: «هٰذَا الإِنسَانُ، وَهٰذَا أَجَلُهُ مُحِيطاً بِهِ ـ أَوْ قَدْ أَحَاطَ بِهِ ـ وَهٰذَا الَّذِي هُوَ خَارِجٌ أَمَلُهُ، وَهٰذِهِ الخُطَطُ الصِّغَارُ الأَعْرَاضُ، فَإِنْ أَخْطَأَهُ هٰذَا نَهَشَهُ هٰذَا، وَإِنْ أَخْطَأَهُ هٰذَا نَهَشَهُ هٰذَا» رواه البخاري. وَهٰذِهِ صُورَتُهُ:

577. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) చతురస్రాకారపు గీతలు గీశారు. దాని మధ్యలో నుండి బయటికి వచ్చేలా మరో (పెద్ద) గీత గీశారు. దాని ప్రక్కన ఇంకొన్ని చిన్న చిన్న గీతలు గీశారు. ఆ తరువాత వాటి వైపు చూపిస్తూ, ఇది మానవుడు. అతని చుట్టూవున్న ఈ (చతురస్రాకారపు) గీతలు అతని చావు. ఈ బయటికి వెళ్తున్న గీత అతని కోరికలు. ఈ చిన్న చిన్న గీతలు మనిషికి ఎదురయ్యే విపత్తులు. ఒక విపత్తు తప్పిపోయినా మరో విపత్తు అతనిపై వచ్చిపడుతుంది. ఒకదాని నుండి బయటపడినా మరో విపత్తులో చిక్కుకుంటాడు. (బుఖారీ)

దాని రేఖాచిత్రం ఇలా ఉంటుంది :



(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మానవ జీవితం విపత్తుల వలయం. మనిషికి ఎప్పుడూ ఏదో ఒక రకమైన ఆపదలు వస్తూనే ఉంటాయి. ఆ ఆపదల్లోనే అతని జీవితం కడతేరుతుంది. అలాంటి అనిశ్చిత జీవితంలోనే మనిషి అంతులేని కోరికలు కోరుకుంటాడు. వాటిని తీర్చుకోవటానికి దైవాన్ని, ధర్మాన్ని విస్మరించి ఎడారుల్లో ఎండమావుల కోసం పరుగెత్తినట్లు తన మనోవాంఛల వెంట పరుగెత్తుతాడు. చివరికి మిగిలేది శూన్యం. అతని కోరికలు ఎన్నటికీ తీరవు. తీరిన ప్రతికోరిక మరో కోరికను వెంటేసుకొని వస్తుంది. అతని కోరికలు నెరవేరకముందే అతనిపైకి మృత్యువు పంజా విసురుతుంది.

మనిషి చావు ఎల్లప్పుడూ అతని తలమీదే వ్రేలాడుతూ ఉంటుంది. అంచేత మనిషి ఎన్నడూ చావుపట్ల ఏమరుపాటుకు లోనుకారాదు. ఎన్నటికీ నెరవేరని కోరికల వెంటపడి చావుని విస్మరించడం వివేకం అనిపించుకోదు సుమా!

٥٧٨ ـ وعن أبي هريرة رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ قال: «بَادِرُوا بِالأعْمَالِ سَبْعاً، هَلْ تَنْتَظِرُونَ إلَّا فَقْراً مُنْسِياً، أَوْ غِنًى مُطغِياً، أَوْ مَرَضاً مُفْسِداً، أَوْ هَرَماً مُفَنِّداً، أَوْ مَوْتاً مُجْهِزاً، أَوِ الدَّجَّالَ، فَشَرُّ غَائِبٍ يُنْتَظَرُ، أَوِ السَّاعَةَ وَالسَّاعَةُ أَدْهَى وَأَمَرُّ؟!» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

578. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఏడు రకాల పరిస్థితులు దాపురించకమునుపే త్వరగా మంచి పనులు చేసుకోండి. మిమ్మల్ని (ధర్మం) మరచిపోయేటట్లు చేసే పేదరికం కోసం నిరీక్షిస్తున్నారా? లేక హద్దు మీరి ప్రవర్తించేటట్టు చేసే కలిమిని కోరుకుంటున్నారా? లేక మీ ఆరోగ్యాన్ని పాడుచేసే రోగం కోసం ఎదురుచూస్తున్నారా? లేక బుద్ధిని, వివేకాన్ని చెడగొట్టే వృద్ధాప్యం కోసం ఎదురుచూస్తున్నారా? లేక తృటిలో ప్రాణాలు తీసే మరణం కోసం ఎదురుచూస్తున్నారా? లేక దజ్జాల్ రాక కోసం ఎదురుచూస్తున్నారా? అతను అగోచరాల్లో అత్యంత హానికరమైన వాడు. ప్రళయం కోసం ఎదురుచూస్తున్నారా? ప్రళయం అతి భయంకరమైనది, అత్యంత చేదైనది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

٥٧٩ ـ وعنه قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «أَكْثِرُوا ذِكْرَ هَاذِمِ اللَّذَّاتِ» يَعني المَوْتَ، رواه التِّرمذيُّ وقالَ: حديثٌ حسنٌ.

579. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మజాలను హరించేదాన్ని అంటే చావుని అతి ఎక్కువగా గుర్తుచేసుకుంటూ ఉండండి. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత అధ్యాయాలు)

٥٨٠ ـ وعن أُبيِّ بن كعب رَضيَ اللهُ عنه: كَانَ رَسولُ اللهِ ﷺ إذا ذَهَبَ ثُلثُ اللَّيلِ، قامَ فقالَ: «يا أَيها النَّاسُ! اذْكُرُوا اللهَ جَاءَتِ الراجِفَةُ تَتبَعُها الرَّادِفَةُ، جاءَ المَوْتُ بما فِيهِ، جاءَ المَوْتُ بِمَا فِيهِ» قلتُ: يَارَسُولَ اللهِ! إنِّي أُكْثِرُ الصَّلاةَ عَلَيْكَ، فَكَمْ أَجْعَلُ لكَ مِنْ صَلاتِي؟ قالَ: «مَا شِئْتَ» قُلْتُ: الرُّبُعَ؟ قالَ: «مَا شِئْتَ، فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ» قلتُ: فَالنِّصْفَ؟ قالَ: «مَا شِئْتَ، فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ» قلتُ: فَالثُّلُثَيْنِ؟ قالَ: «مَا شِئْتَ، فَإِنْ

580. హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మూడో వంతు రాత్రి గడిచిన తరువాత లేచి ఇలా అనేవారు : ప్రజలారా! దైవాన్ని స్మరించండి. శరీరంలో దడ పుట్టించేది (తొలి శంఖారావం) వచ్చేసింది. దాని తరువాత వచ్చేది కూడా (రెండో శంఖారావం) సమీపించింది. మృత్యువు తన భీతావహరూపంతో వచ్చేసింది, మృత్యువు తన భీతావహ రూపంతో వచ్చేసింది.

నేను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! నేను చాలా ఎక్కువగా మీకోసం దరూద్ పంపుతూ ఉంటాను. అయితే నేను మీ దరూద్ కోసం ఎంత సమయం కేటాయించనూ?" అని అడిగాను. దానికాయన 'నీకిష్టమైనంతసేపు కేటాయించుకో' అని అన్నారు. నేను, "నాల్గోవంతు సమయం కేటాయించుకోనా?" అని అడిగాను. "నీ యిష్టం. ఇంకా ఎక్కువ కేటాయించుకుంటే నీకే లాభం" అని అన్నారాయన. "అయితే సగం సమయం దానికోసమే కేటాయించుకోమంటారా?" అని అడిగాను. "నీ యిష్టం. ఇంకా ఎక్కువ కేటాయించుకుంటే నీకే లాభం" అని అన్నారాయన. నేను మళ్ళీ "అయితే మూడింట రెండొంతుల సమయం మీ దరూద్ కోసమే కేటాయించుకుంటాను" అని అన్నాను. అప్పుడు కూడా ఆయన, "నీ యిష్టం. ఇంకా ఎక్కువ కేటాయించు

زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ» قلتُ: أَجْعَلُ لَكَ صَلاتِي كُلَّهَا؟ قالَ: «إذاً تُكْفى هَمَّكَ، وَيُغْفَرُ لَكَ ذَنْبُكَ» رواهُ الترمذي وقال: حديث حسن.

కుంటే నీకే మంచిది" అనే అన్నారు. ఆఖరికి నేను, "దైవప్రవక్తా! నేను నా సమయమంతా మీ దరూద్ కోసమే అంకితం చేసుకుంటున్నాను" అని అన్నాను. అందుకాయన, "అలాగయితే నువ్వు చేసే ఈ ఆచరణ నీ దుఃఖాలకు (విరుగుడుగా) పనికొస్తుంది. ఇంకా దీనివల్ల నీ పాపాలు కూడా క్షమించబడతాయి" అని చెప్పారు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ప్రళయ వర్ణన అధ్యాయం)

ముఖ్యాంశాలు

'రాజిఫహ్' అంటే దడ పుట్టించేదని అర్థం. ప్రళయం సంభవించే కాలంలో ఇస్రాఫీల్ దూత మొదటిసారి శంఖం పూరించినప్పుడు భూమి, పర్వతాలు మొదలగు సృష్టిరాసులన్నీ నుజ్జునుజ్జయిపోతాయి. అందుకే ప్రళయాన్ని తొలిశంఖారావం పేరుతో 'రాజిఫహ్' అని కూడా పిలుస్తారు. ఆ తరువాత రెండోసారి శంఖం పూరించబడుతుంది. దాన్ని 'రాదిఫహ్' అని అంటారు. మొత్తానికి దైవప్రవక్త (సల్లం) ఈ హదీసులో మనిషికి మరణ సమయంలో ఎదురయ్యే భీతావహ పరిస్థితుల్ని గురించి వివరించారు.

66వ అధ్యాయం

٦٦ـ بَابُ اسْتِحْبَابِ زِيَارَةِ الْقُبُورِ لِلرِّجَالِ وَمَا يَقُولُهُ الزَّائِرُ

పురుషులు సమాధుల్ని సందర్శించటం గురించి.....

٥٨١ ـ عن بُرَيْدَةَ، رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «كُنْتُ نَهَيْتُكُمْ عَنْ زِيَارَةِ الْقُبُورِ فَزُورُوهَا» رواهُ مسلم.

581. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఓసారి ప్రజలతో ఇలా అన్నారు : ఇంతకు ముందు నేను మిమ్మల్ని సమాధులను సందర్శించవద్దని వారించేవాణ్ణి. కాని ఇప్పుడు చెబుతున్నాను. మీరు సమాధులను సందర్శించండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం ఆవిర్భవించిన తొలినాళ్ళలో దైవప్రవక్త (సల్లం) తన అనుచరులను సమాధుల్ని సందర్శించవద్దని వారించారు. అనుచరులు క్రొత్తగా ఇస్లాం స్వీకరించిన వారవటంచేత సమాధులను సందర్శించినప్పుడు అజ్ఞానకాలపు భావోద్రేకాలకు లోనయి షరీఅత్‌కు విరుద్ధమయిన పనులు చేస్తారేమోనని ఆయన తల్లడిల్లేవారు. అయితే ఆ తరువాతి కాలంలో వారు ఇస్లామీయ సూత్రాల్ని బాగా ఆకళింపు చేసుకొని నికార్సయిన ముస్లింలుగా పరిణతిచెందిన తరువాత ఆయనకు ఆ భయం వీడిపోయింది. అప్పుడాయన తన అనుచరులు సమాధుల్ని సందర్శించేందుకు అనుమతినిచ్చారు. పైగా తరచూ సందర్శిస్తూ ఉండాలని తాకీదు చేశారు. తామూ ఏదో ఒకనాడు మరణించేవారమేనన్న భావన ప్రజల మనోమస్తిష్కాలలో మెదులుతూ ఉండాలన్నదే ఆయన ప్రవచనంలోని ఉద్దేశ్యం.

ఇకపోతే స్త్రీలు సమాధుల్ని సందర్శించవచ్చా లేదా? అన్న విషయంలో పండితులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వాటిలో అన్నిటికన్నా సహేతుకమైన విషయం ఏమిటంటే, స్త్రీలు కూడా సమాధుల్ని సందర్శించవచ్చు. అయితే వారు అక్కడికి వెళ్ళి షరీఅత్‌కు విరుద్ధమైన అవాంఛనీయ చేష్టలకు పాల్పడకుండా జాగ్రత్తపడాలి.

٥٨٢ ـ وعن عائشَةَ رضيَ اللهُ عنها قالت: كان رسُولُ اللهِ ﷺ، كُلَّمَا كانَ

582. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం)తో నా దాంపత్య వంతు వచ్చిన ప్రతి రాత్రి ఆఖరి జాములో ఆయన 'బఖీ'

لَيْلَتَها مِنْ رسولِ اللهِ ﷺ يَخْرُجُ مِنْ آخِرِ اللَّيْلِ إلَى البَقِيعِ، فَيَقُولُ: «السَّلامُ عَلَيْكُمْ دَارَ قَوْمٍ مُؤْمِنِينَ، وَأَتَاكُمْ مَا تُوعَدُونَ، غَداً مُؤَجَّلُونَ، وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لاحِقُونَ، اللَّهُمَّ اغْفِرْ لأَهْلِ بَقِيعِ الغَرْقَدِ» رواهُ مسلم.

శ్మశానానికి వెళ్ళి ఇలా ప్రార్థించేవారు : "అస్సలాము అలైకుమ్ దార ఖౌమిన్ మూమినీన్ వ ఆతాకుమ్ మా తూఅదూన, గదన్ ముఅజ్జలూన వ ఇన్నా ఇన్‌షా అల్లాహు బికుమ్ లాహిఖూన, అల్లాహుమ్మగ్‌ఫిర్ లి అహ్లి బఖీయిల్ గర్‌ఖద్."

ఓ ముస్లిం వాడ ప్రజలారా! మీకు శాంతి కల్గుగాక! మీతో వాగ్దానం చేయబడిన రేపటి దినం వచ్చేసింది. దైవం తలిస్తే మేము కూడా మిమ్మల్ని కలుసుకుంటాం. దేవా! బఖీవాసులను క్షమించు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా రాత్రివేళ కూడా సమాధుల్ని సందర్శించటానికి వెళ్ళవచ్చునని తెలుస్తోంది. సందర్శకులు శ్మశానానికి వెళ్ళినప్పుడు హదీసులో పేర్కొనబడిన విధంగా ప్రార్థించాలి. సమాధుల్లో ఉన్నవారి మన్నింపుకోసం దైవాన్ని వేడుకోవాలి. అయితే ఒక విషయం గమనార్హం. ఇక్కడ 'అస్సలాము అలైకుం' అనేది ఒక ప్రార్థన మాత్రమే. ఎందుకంటే సమాధుల్లో ఉన్నవారు సందర్శకుల సలాంను విని వారికి జవాబుగా ప్రతి సలాం చేస్తారని ఎక్కడా లేదు. ఒకవేళ దైవం కోరితే ప్రజల మాటల్ని సమాధుల్లో ఉన్న మృతులకు వినిపించగలడు. అంతేకాని వారు తప్పకుండా విని సలాంకు ప్రతి సలాం చేస్తారన్న భావన సరైనది కాదు. నిజమేమిటో దైవానికే బాగా తెలుసు. కాబట్టి మనవరకు మనం దైవప్రవక్త (సల్లం) సంప్రదాయాన్ని పాటిస్తున్నామనే భావనతోనే సమాధుల్లో ఉన్నవారికి సలాం చెయ్యాలి.

٥٨٣ ـ وعن بُرَيْدَةَ رضيَ اللهُ عنهُ قال: كَانَ النَّبِيُّ ﷺ يُعَلِّمُهُمْ إِذَا خَرَجُوا إلى المَقَابِرِ أَنْ يَقُولَ قَائِلُهُمْ: «السَّلامُ عَلَيْكُمْ أَهْلَ الدِّيَارِ مِنَ المُؤْمِنِينَ وَالمُسْلِمِينَ وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لَلاَحِقُونَ، أَسْأَلُ اللهَ لَنَا وَلَكُمُ العَافِيَةَ» رواهُ مسلم.

583. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం ప్రజలు శ్మశానానికి వెళ్ళినప్పుడు దైవప్రవక్త (సల్లం) వారికి ఈవిధంగా ప్రార్థించమని బోధించేవారు :

"అస్సలాము అలైకుం అహ్లద్దియారి మినల్ మూమినీన వల్ ముస్లిమీన వ ఇన్నా ఇన్షాఅల్లాహు బికుమ్ లలాహిఖూన, అస్‌అలుల్లాహ లనా వలకుముల్ ఆఫియహ్."

విశ్వాసుల, ముస్లింల వాడ ప్రజలారా! మీకు శాంతి కల్గుగాక! దైవం తలచుకుంటే తప్పకుండా మేము కూడా మిమ్మల్ని కలుసుకుంటాం. నాకూ, మీకూ క్షేమాన్ని ప్రసాదించమని నేను దైవాన్ని కోరుకుంటున్నాను. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లిం - జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ప్రజలు శ్మశానాలకు వెళ్ళి చనిపోయిన తమ బంధుమిత్రుల మన్నింపుకోసం ప్రార్థించుకోవచ్చని తెలుస్తోంది. బ్రతికున్నవారి ప్రార్థనవల్ల చనిపోయినవారికి ప్రయోజనం కలుగుతుంది. అంతేగాని సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచటం వల్ల, వాటిపై దుప్పట్లు కప్పటం వల్ల మృతులకు ఎలాంటి ప్రయోజనం కలగదు. అదో వ్యర్థ ప్రయాస మాత్రమే.

٥٨٤- وعن ابنِ عَبَّاسٍ، رَضِيَ اللهُ عنهما، قال: مَرَّ رسُولُ اللهِ ﷺ بِقُبُورٍ بِالمَدِينَةِ فَأَقْبَلَ عَلَيْهِمْ بِوَجْهِهِ فقالَ: «السَّلامُ عَلَيْكُمْ يَا أَهْلَ القُبُورِ، يَغْفِرُ اللهُ لَنَا وَلَكُمْ، أَنْتُمْ سَلَفُنَا وَنَحْنُ بِالأَثَرِ» رواهُ الترمذي وقال: حديث حسن.

584. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఓసారి దైవప్రవక్త (సల్లం) మదీనాలో కొందరి సమాధుల సమీపం నుండి వెళ్తూ వాటి వైపునకు తిరిగి ఇలా అన్నారు :

"అస్సలాము అలైకుం యా అహ్లల్ ఖుబూర్ యగ్‌ఫిరుల్లాహు లనా వలకుమ్ అంతుమ్ సలపునా వ నహ్‌ను బిల్ అస్రి."

"ఓ సమాధి వాసులారా! మీకు శాంతి కల్గుగాక! దేవుడు మమ్మల్ని, మిమ్మల్నందరినీ క్షమించాలి, మీరు మాకంటే ముందే వెళ్ళిపోయారు. మేము మీ వెనకే రాబోతున్నాం."(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయం)

67వ అధ్యాయం

٦٧ ـ بَابُ كَرَاهِيَةِ تَمَنِّي الْمَوْتِ بِسَبَبِ ضُرٍّ نَزَلَ بِهِ وَلاَ بَأْسَ بِهِ لِخَوْفِ الْفِتْنَةِ فِي الدِّينِ

ఆపదలు వచ్చిపడినప్పుడు చావుని కోరుకోవటం అవాంఛనీయం, ధర్మంలో ఉపద్రవాలు తలెత్తినప్పుడు మాత్రం అలా కోరుకోవడంలో తప్పులేదు

٥٨٥ ـ عَنْ أبي هُريرة رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ قال: «لا يَتَمَنَّى أَحَدُكُمُ المَوْتَ إمَّا مُحْسِناً، فَلَعَلَّهُ يَزْدَادُ، وَإمَّا مُسِيئاً فَلَعَلَّهُ يَسْتَعْتِبُ» متفقٌ عليه، وهذا لفظ البخاري. وفي روايةٍ لمسلم عن أبي هُرَيْرَةَ رضيَ اللهُ عنه عن رسُولِ اللهِ ﷺ قال: «لا يَتَمَنَّيَنَّ أَحَدُكُمُ المَوْتَ، وَلا يَدْعُ بِهِ مِنْ قَبْلِ أَنْ يَأْتِيَهُ؛ إنَّهُ إذَا ماتَ انْقَطَعَ عَمَلُهُ، وَإنَّهُ لا يَزِيدُ المُؤْمِنَ عُمُرُهُ إلَّا خَيراً».

585. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరూ (కావాలని) చావుని కోరుకోరాదు. ఎందుకంటే ఒకవేళ అతను మంచివాడైతే (బ్రతికుంటే) మరిన్ని మంచిపనులు చేసుకోగల్గుతాడు! లేదా అతను చెడ్డవాడయినా (మున్ముందు) పశ్చాత్తాపం చెందగలడు! (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో అబూ హురైరా (రజి) గారి కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరూ చావుని కోరుకోరాదు. అది రాకమునుపే దానికోసం ప్రార్థించరాదు. ఎందుకంటే చావుతోటే అతని కర్మల పరంపర ఆగిపోతుంది. ఒక విశ్వాసి ఆయుష్షు పెరిగితే దాని వల్ల అతనికి లాభమే (గాని నష్టం లేదు).

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రార్థనల ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసులు మనిషి చావుని కోరుకోరాదని చెబుతున్నాయి. విశ్వాసులైన వారికి ఎక్కువ ఆయుష్షు లభిస్తే అది వారికి అన్నివిధాలా ప్రయోజనకరమే. విశ్వాసులు ఎంత ఎక్కువ కాలం బ్రతికితే అన్ని ఎక్కువ పుణ్యకార్యాలు చేసుకుంటారు. ఒకవేళ పొరపాటున ఏదైనా తప్పు జరిగిపోయినా తిరిగి పశ్చాత్తాపం చెందుతారు. కనుక విశ్వాసులు తమకు లభించిన ఆయుష్షును సువర్ణావకాశంగా భావించి వీలైనంత ఎక్కువగా పుణ్యాలు చేసుకోవటానికి ప్రయత్నించాలి.

٥٨٦ـ وعن أنسٍ رضيَ الله عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «لا يَتَمَنَّيَنَّ أَحَدُكُمُ المَوْتَ لِضُرٍّ أَصَابَهُ، فَإِنْ كَانَ لا بُدَّ فَاعِلاً، فَلْيَقُلِ: اللَّهُمَّ أَحْيِنِي مَا كَانَتِ الحَيَاةُ خَيْراً لِي، وَتَوَفَّنِي إِذَا كَانَتِ الوَفَاةُ خَيْراً لِي» متفقٌ عليه.

586. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా తనకేదయినా నష్టం కలిగినప్పుడు చావుని కోరుకోరాదు. గత్యంతరం లేదనుకుంటే ఇలా వేడుకోవాలి:

"అల్లాహుమ్మ అహ్‌యినీ మాకానతిల్ హయాతు ఖైరన్ లీ, వ తవప్ఫనీ ఇజా కానతిల్ వఫాతు ఖైరన్ లీ." "దేవా! జీవితం నా పాలిట ప్రయోజనకరమై నంతవరకూ నన్ను సజీవంగా ఉంచు, ఒకవేళ మరణమే నాకోసం మేలయితే అప్పుడు నాకు మరణాన్ని ప్రసాదించు."

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రార్థనల ప్రకరణం)

٥٨٧ـ وعَنْ قَيسِ بنِ أبي حازمٍ قالَ: دَخَلْنا عَلى خَبَّابِ بنِ الأَرَتِّ رضيَ اللهُ عنهُ نَعُودُهُ وَقَد اكْتَوَى سَبْعَ كَيَّاتٍ

587. హజ్రత్ ఖైస్ బిన్ అబూ హాజిం (రహ్మ.లై) కథనం: మేము ఖబ్బాబ్ బిన్ అరత్ (రజి)ని పరామర్శించేందుకు ఆయన ఇంటికి వెళ్ళాం. ఆ సమయంలో ఆయన (ఏదో వ్యాధికి

فقال: إِنَّ أَصْحَابَنَا الَّذِينَ سَلَفُوا مَضَوْا، وَلَمْ تَنْقُصْهُمُ الدُّنْيَا، وَإِنَّا أَصَبْنَا مَا لا نَجِدُ لَهُ مَوْضِعاً إِلَّا التُّرَابَ وَلَوْلا أَنَّ النَّبِيَّ ﷺ نَهَانَا أَنْ نَدْعُوَ بِالمَوْتِ لَدَعَوْتُ بِهِ، ثُمَّ أَتَيْنَاهُ مَرَّةً أُخْرَى وَهُوَ يَبْنِي حَائِطاً لَهُ، فقال: إِنَّ المُسْلِمَ لَيُؤْجَرُ فِي كُلِّ شَيْءٍ يُنْفِقُهُ إِلا فِي شَيْءٍ يَجْعَلُهُ فِي هٰذَا التُّرَابِ. متفقٌ عليه، وهذا لفظ رواية البخاري.

చికిత్సగా) ఏడు వాతలు పెట్టించుకొని వున్నారు. అప్పుడాయన మాతో మాట్లాడుతూ ఇలా అన్నారు :

"మన పూర్వీకులైన సహచరులు గతించి పోయారు. వారు ప్రపంచంలో జీవించినా వారి పుణ్యంలో మాత్రం ఎలాంటి లోటు ఏర్పడలేదు. (కారణం వారు ఇహలోకపు భాగ్యాల్ని అనుభవించ లేదు). కాని ఇప్పుడు మనకు ఎన్నో సిరిసంపదలు కలిగాయి. వాటిని భవన నిర్మాణాల్లో ఉపయోగించటం తప్ప ఖర్చుపెట్టటానికి మనకు వేరే మార్గం కనిపించటం లేదు. దైవప్రవక్త (సల్లం) చావును కోరుకోవద్దని మనకు తాకీదు చేశారు. లేకపోతే నేను తప్పకుండా చావుని కోరుకునేవాణ్ణి."

రెండోసారి మేమాయన్ని పరామర్శించ టానికి వెళ్ళినప్పుడు ఆయన ఏదో గోడ కట్టే పనిలో ఉన్నారు. మమ్మల్ని చూసి ఆయన, "విశ్వాసి దేనికోసం డబ్బు ఖర్చుపెట్టినా అతనికి పుణ్యం లభిస్తుంది. కాని ఈ మట్టి (నిర్మాణాల) కోసం ఖర్చుపెడితే మాత్రం అతనికి పుణ్యం లభించదు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం, వాక్యాలు బుఖారీవి).

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం).

ముఖ్యాంశాలు

పూర్వ కాలంలో కొన్ని రోగాలకు చికిత్స నిమిత్తం శరీరంమీద వాతలు పెట్టించుకునేవారు. సదరు హదీసులో దైవప్రవక్త అనుచరులు ఖబ్బాబ్ (రజి) కూడా తన శరీరం మీద ఏడుచోట్ల వాతలు పెట్టించుకున్నారని తెలుస్తోంది. అయితే చికిత్స నిమిత్తమయినా ఈ విధంగా శరీరం మీద వాతలు పెట్టటం ఎంతవరకు సమంజసం? దీనిగురించి దైవప్రవక్త(సల్లం) బోధనలు చెప్పేదేమిటంటే ఇతర చికిత్సావిధానాలు, మందులు ఉన్నప్పుడు ఈ విధంగా శరీరం మీద వాతలుపెట్టే చికిత్సను ఆశ్రయించకుండా ఉండటమే మంచిది.

"ఈ మట్టికోసం ఖర్చుపెడితే పుణ్యం లభించదు" అంటే అవసరానికి మించి భవన నిర్మాణపు పనుల్లో డబ్బు ఖర్చుపెడితే దానివల్ల పుణ్యం లభించదని భావం. మనిషికి తలదాచుకోవటానికి, ఎండకు వానకు చలికి తట్టుకోవటానికి, క్రూరమృగాల నుంచి సురక్షితంగా ఉండటానికి ఒక ఇల్లు ఎంతైనా అవసరం. అది మనిషి జీవితపు కనీస అవసరం. కనుక పై హదీసులో వచ్చిన హెచ్చరిక కేవలం అవసరానికి మించిన భవన నిర్మాణాలపై అవసరానికి మించి ఖర్చు చేయటానికి మాత్రమే సంబంధించినది. శోచనీయమైన విషయం ఏమిటంటే ఈ రోజుల్లో ముస్లింల సంపద మొత్తం వివాహ వేడుకల సందర్భంగా అనవసరమైన ఆచారాల పేరిట దుబారాగా ఖర్చవుతోంది లేదా పెద్ద పెద్ద భవంతులు, ఎత్తయిన మేడలు కట్టడంలో ఖర్చవుతోంది!

68వ అధ్యాయం

٦٨- بَابُ الْوَرَعِ وَتَرْكِ الشُّبُهَاتِ

సందేహాస్పద విషయాల జోలికి పోరాదు

قال الله تعالى: ﴿وَتَحْسَبُونَهُ هَيِّنًا وَهُوَ عِندَ اللَّهِ عَظِيمٌ ﴿١٥﴾﴾ [النور: ١٥] وقال تعالى: ﴿إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ﴾ [الفجر: ١٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"మీరు దానిని మామూలు విషయంగా భావించారు. వాస్తవానికి అల్లాహ్ దృష్టిలో అది చాలా పెద్ద విషయం." *(అన్ నూర్ : 15)*

"నిస్సందేహంగా నీ ప్రభువు మాటేసి ఉన్నాడు. (అంటే మీ ఆచరణల్ని పరీక్షిస్తున్నాడు)." *(అల్ ఫజ్ర్ : 14)*

వివరణ :

పైన పేర్కొనబడిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తుల్లో మొదటి సూక్తి దైవప్రవక్త సతీమణి హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) పై కపటులు, అవిశ్వాసులు కలిసి అభాండాన్ని సృష్టించినప్పుడు ఆమె సౌశీల్యాన్ని, పాతివ్రత్యాన్ని చాటుతూ అవతరించినది. దురదృష్టవశాత్తు కొంతమంది ముస్లింలు కూడా కపటులకు వంతపాడి ఆ పాపంలో పాలుపంచుకున్నారు. కారణం వారు దాన్ని మామూలు విషయంగా భావించడమే. కాని ఆ తర్వాత దైవప్రవక్త సతీమణిపై అభాండాలు వేయటం మామూలు విషయం కాదని, అది ఘోరాతిఘోరమైన నేరమని దేవుడు ముస్లింలను హెచ్చరించాడు.

ఇకపోతే గ్రంథకర్త ఈ సూక్తిని సదరు అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటంటే సాధారణంగా మనిషి మామూలు విషయాలుగా భావించి ఎన్నో తప్పులు, పాపాలకు ఒడిగడుతుంటాడు. నిజానికి ఎంత చిన్నదయినప్పటికీ పాపం పాపమే.

٥٨٨- وعن النُّعمَانِ بنِ بَشِيرٍ رضيَ اللهُ عنهما قال: سَمِعْتُ رسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ الحَلالَ بَيِّنٌ، وَإِنَّ الحَرَامَ بَيِّنٌ، وَبَيْنَهُمَا مُشْتَبِهَاتٌ لا يَعْلَمُهُنَّ كَثِيرٌ مِنَ النَّاسِ، فَمَنِ اتَّقَى الشُّبُهَاتِ، اسْتَبْرَأَ لِدِينِهِ وَعِرْضِهِ، وَمَنْ

588. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) తెలియజేశారు: హలాల్ (ధర్మసమ్మతమైన) విషయాలేవో స్పష్టంగా తెలియజేయబడ్డాయి. హరామ్ (నిషిద్ధ) విషయాలు కూడా స్పష్టంగా తెలియజేయబడ్డాయి. అయితే ఆ రెండింటిమధ్య అనుమానాస్పద

وَقَعَ فِي الشُّبُهَاتِ ، وَقَعَ فِي الحَرَامِ، كَالرَّاعِي يَرْعَى حَوْلَ الحِمَى يُوشِكُ أَنْ يَرْتَعَ فِيهِ، أَلَا وَإِنَّ لِكُلِّ مَلِكٍ حِمًى، أَلا وَإِنَّ حِمَى اللهِ مَحَارِمُهُ، أَلا وَإِنَّ فِي الجَسَدِ مُضغَةً إِذَا صَلَحَت صَلَحَ الجَسَدُ كُلُّهُ، وَإِذَا فَسَدَتْ فَسَدَ الجَسَدُ كُلُّهُ، أَلا وَهِيَ القَلْبُ، متفقٌ عليه. وَرَوَياهُ مِنْ طُرُقٍ بِأَلْفاظٍ مُتَقارِبَةٍ.

విషయాలు కొన్ని ఉన్నాయి. వాటి గురించి చాలామందికి తెలియదు. కాబట్టి అనుమానాస్పద విషయాలకు దూరంగా ఉన్నవాడు తన ధర్మాన్ని, గౌరవాన్ని కాపాడుకున్నవాడవుతాడు. దీనికి భిన్నంగా అనుమానాస్పద విషయాల జోలికి పోయినవాడు నిషిద్ధ విషయాల్లో పడిపోయే ప్రమాదముంది. అతడు గరిక గట్టుపై పశువుల్ని మేపుకుంటున్న కాపరి లాంటివాడని చెప్పవచ్చు. అతని పశువులు (ఏ క్షణంలోనయినా) గట్టుదాటి ప్రక్కనున్న పొలంలోకి వెళ్ళి మేసే ప్రమాదముంటుంది.

వినండి! ప్రతి రాజుకీ నిర్ణీత సరిహద్దులుంటాయి.అలాగే అల్లాహ్ (సామ్రాజ్య) సరిహద్దులంటే ఆయన నిషేధించిన విషయాలే.

వినండి! మానవ శరీరంలో ఒక మాంసపు ముద్ద ఉంది. అది బాగుంటే మొత్తం శరీరం బాగుంటుంది. ఒకవేళ అది పాడయితే మొత్తం మానవ శరీరమే పాడయిపోతుంది. బాగా గుర్తుంచుకోండి! ఆ మాంసపు ముద్దే మానవ హృదయం. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం, సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

అనుమానాస్పదమైనవి అంటే అత్యధికమంది ప్రజలకు అవి ధర్మసమ్మతమైనవో కావో తెలియవని అర్థం. అలాంటి విషయాలకు దూరంగా ఉండటమే మంచిది. ధర్మాధర్మాలను లెక్కచేయకుండా మనిషి అనుమానాస్పద విషయాల వెంటపడితే త్వరలోనే అతను నిషిద్ధ విషయాల్లోనూ చిక్కుకునే ప్రమాదముంది.

٥٨٩ ـ وعن أنسٍ رضيَ اللهُ عنه أنَّ النَّبيَّ ﷺ، وَجَدَ تَمْرَةً في الطَّريقِ، فقالَ: «لَوْلا أَنِّي أَخافُ أَنْ تَكُونَ مِنَ الصَّدَقَةِ لأَكَلْتُهَا» متفقٌ عليه.

589. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం)కు దారిలో ఒక ఖర్జూర పండు కనిపించింది. దాన్ని చూసి ఆయన, "ఇది దానం చేయబడిన ఖర్జూర పండేమోనన్న భయం గనక నాకు లేకపోతే నేను దీన్ని నిస్సంకోచంగా తిని ఉండేవాణ్ణి" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని లావాదేవీల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٥٩٠ ـ وعن النَّوَّاسِ بنِ سَمعانَ رضيَ الله عنه عن النَّبيِّ ﷺ قال: «البرُّ حُسنُ الخُلُقِ، وَالإِثْمُ مَا حاكَ في نَفْسِكَ، وَكَرِهْتَ أَنْ يَطَّلِعَ عَلَيْهِ النَّاسُ» رواهُ مسلم. «حَاكَ» بالحاءِ المهملةِ والكافِ، أَيْ: تَرَدَّدَ فيهِ.

590. హజ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ఉత్తమ నైతికతకు మారుపేరే సత్కార్యం. నీ మదిని తొలిచేది, ప్రజలకు తెలిస్తే బాగుండదని నువ్వు భావించేదే పాపకార్యం. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాంలో ఉత్తమ నీతినడవడికలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఉత్తమ నీతినడవడికలంటే ఇతరుల్ని నగుమోముతో పలకరించటం, ప్రజలకు కష్టపెట్టకుండా ఉండటం, వీలైనంతవరకు వారికి సౌలభ్యం కలుగజేయటానికి కృషిచేయటం, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవటం, మంచిపనుల్లో ఇతరులకు తమవంతు సహాయం అందించటం, అవసరమైన చోట విశాల హృదయంతో డబ్బు ఖర్చుపెట్టటం, తమకోసం ఇష్టపడేదే ఇతరుల కోసం కూడా ఇష్టపడటం మొదలగునవి. ఇవన్నీ నైతిక విలువలు. ఇస్లాం దృష్టిలో ఇవే సత్కార్యాలు కూడాను. వీటికి భిన్నంగా నీచమైన, చెడ్డదైన ప్రతి పనీ పాపకార్యమే అవుతుంది. పై హదీసులో పాపకార్యానికి రెండు గుర్తులు తెలియజేయబడ్డాయి. ఒకటి: ఆ పని చేయాలా వద్దా అని మనసులో సందేహం వస్తూ ఉంటుంది. రెండు: ఆ పని గురించి ప్రజలకు తెలియటం తనకిష్టం ఉండదు. ఏదయినా పనికి ముందు ఈ రెండు ఆలోచనలు గనక మనసులో పుట్టినట్లయితే అది తప్పకుండా పాపకార్యమే అయి ఉండాలి.

٥٩١ ـ وعن وابصةَ بنِ معبدٍ رضيَ اللهُ عنه قال: أَتَيْتُ رسُولَ اللهِ ﷺ فقال: «جِئْتَ تَسْأَلُ عَنِ البِرِّ؟» قلتُ: نعم، فقال: «اسْتَفْتِ قَلْبَكَ، البِرُّ: مَا اطْمَأَنَّتْ إِلَيْهِ النَّفْسُ، وَاطْمَأَنَّ إِلَيْهِ القَلْبُ، وَالإِثْمُ مَا حَاكَ في النَّفْسِ وَتَرَدَّدَ في الصَّدْرِ، وَإِنْ أَفْتَاكَ النَّاسُ وَأَفْتَوكَ» حديثٌ حسن، رواهُ أحمدُ، وَالدَّارِمِيُّ في «مُسْنَدَيْهِمَا».

591. హజ్రత్ వాబిసా బిన్ మాబద్ (రజి) కథనం : నేనోసారి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళాను. అప్పుడు (నేనేమీ చెప్పకముందే) ఆయన, "నువ్వు సత్కార్యం గురించి అడగటానికొచ్చావు కదూ!?" అన్నారు. నేను ఔనన్నాను. దానికాయన, "నీ మనసునడుగు (చెబుతుంది). నువ్వు చేస్తున్న పనిపట్ల మనస్సు నిమ్మళంగా ఉండి, హృదయంలో ఎలాంటి అలజడి లేకపోతే అదే సత్కార్యం. కాని నీ మదిని తొలిచేది, నీ హృదయంలో సంశయాలు సృష్టించేదే పాపకార్యం. ప్రజలు నీతో ఆ పని సమ్మతమేనని చెప్పినాసరే; సమ్మతమేనని చెప్పినాసరే.

(ఈ హదీసు హసన్ కోవకు చెందినది, దీనిని అహ్మద్, దారిమీలు ఉల్లేఖించారు).

(సునన్ దారిమి - వాణిజ్య ప్రకరణం)

٥٩٢ ـ وعن أبي سَرْوَعَةَ ـ بكسر السين المهملة ونصبها ـ عُقْبَةَ بنِ الحارثِ رضيَ اللهُ عنهُ أَنَّهُ تَزَوَّجَ ابْنَةً لأبي إهابِ بنِ عَزِيزٍ، فَأَتَتْهُ امْرَأَةٌ فقالت: إِنِّي قَدْ أَرْضَعْتُ عُقْبَةَ والَّتِي قَدْ تَزَوَّجَ بها، فقالَ لَها عُقْبَةُ: ما أَعْلَمُ أَنَّكِ أَرْضَعْتِنِي وَلا أَخْبَرتِني، فَرَكِبَ إلى رَسُولِ اللهِ ﷺ بِالمَدِينَةِ، فَسَأَلَهُ، فقال رسُولُ الله ﷺ: «كَيْفَ، وَقَدْ

592. హజ్రత్ అబూ సిర్వఆ ఉఖబా బిన్ హారిస్ (రజి) గారే స్వయంగా చేసిన కథనం ప్రకారం ఆయన అబూ ఇహాబ్ బిన్ అజీజ్ కూతుర్ని వివాహమాడారు. అప్పుడు ఆయన దగ్గరికి ఒక స్త్రీ వచ్చి, "నేను ఉఖబాకూ, అతను పెళ్ళాడిన అమ్మాయికి - ఇద్దరికి (వారి చిన్న తనంలో) పాలు పట్టాను" అని చెప్పింది. ఆ మాటకు ఉఖబా, "నువ్వు నాకు పాలు పట్టావన్న సంగతి నాకసలు తెలి

قِيلَ ؟!» فَفَارَقَها عُقْبَةُ وَنكَحَتْ زَوْجاً غَيرَهُ. رواهُ البخاري. «إهَابٌ» بكسرِ الهمزة، وَ«عَزِيزٌ» بفتح العين وبزاي مكرّرة.

యదు. నువ్వు (పెళ్ళికి ముందైనా) ఆ విషయం నాతో చెప్పలేదు" అని అన్నారు.

ఆ తరువాత ఆయన దైవప్రవక్త (సల్లం) దగ్గరికి ప్రయాణమయ్యారు. ఆయన దగ్గరికి వెళ్ళి (పరిస్థితిని వివరించి) ఇప్పుడు తానేం చేయాలో చెప్పమని అడిగారు. దానికి ఆయన "ఈ సంగతి తెలిసిన తరువాత ఇక నీ వివాహబంధం ఎలా నిలిచి ఉంటుంది?" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని విద్య, లావాదేవీలు, నికాహ్, సందేహాస్పద విషయాల ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ప్రసవం, పిల్లలకు పాలు త్రాపించటం, స్త్రీల లోవిషయాల్లాంటి పురుషులకు తెలియకుండా ఉండే సమస్యల్లో ఒకే ఒక స్త్రీ సాక్ష్యం కూడా చెల్లుతుందని చెప్పటానికి ఈ హదీసు ప్రబల తార్కాణం. ఇందులో ఒక స్త్రీ తాను ఉఖబా దంపతులిరువురికీ చిన్నప్పుడు పాలు త్రాపించాననీ, ఆ విధంగా వారిద్దరూ పాలవరస అన్నాచెల్లెళ్ళు అయ్యారని చెప్పగానే ఆ దంపతులు విడిపోయారు. దైవప్రవక్త (సల్లం) కూడా పాలవరుస సంబంధం ఉందని తెలిసిన తర్వాత వారి దాంపత్యం ధర్మసమ్మతం కాదని ఖరారు చేశారు.

٥٩٣ ـ وعنِ الحَسَنِ بنِ عليٍّ رضيَ اللهُ عنهما قال: حَفِظْتُ مِنْ رسُولِ اللهِ ﷺ: «دَعْ مَا يَرِيبُكَ إلى مَا لا يَرِيبُكَ» رواهُ الترمذي وقال: حديثٌ حسن صحيح. مَعناهُ: اتْرُكْ مَا تَشُكُّ فِيهِ، وَخُذْ مَا لا تَشُكُّ فِيهِ.

593. హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా నేను విని గుర్తుపెట్టుకున్నాను. "నిన్ను సంశయంలో పడవేసే విషయాన్ని వదలిపెట్టు. నిస్సందేహమైన పనులు మాత్రమే చెయ్యి." (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని జహిక అనాసక్తత అధ్యాయం)

٥٩٤ ـ وعن عائشةَ رضيَ اللهُ عنها قالت: كانَ لأبي بَكْرٍ الصِّدِّيقِ رضيَ اللهُ عنه، غُلامٌ يُخْرِجُ لَهُ الخَراجَ وَكانَ أَبُو بَكْرٍ يَأكُلُ مِنْ خَرَاجِهِ، فَجَاءَ يَوْماً بِشَيْءٍ، فَأَكَلَ مِنْهُ أَبُو بَكْرٍ، فَقَالَ لَهُ الغُلامُ: تَدْرِي مَا هٰذَا؟ فَقَالَ أَبُو بَكْرٍ: وَمَا هُوَ؟ قَالَ: كُنْتُ تَكَهَّنْتُ لإِنْسَانٍ في الجَاهِلِيَّةِ وَمَا أُحْسِنُ الكَهَانَةَ إِلَّا أَنِّي خَدَعْتُهُ، فَلَقِيَنِي، فَأَعْطَانِي بِذٰلِكَ هٰذَا الَّذِي أَكَلْتَ مِنْهُ، فَأَدْخَلَ أَبُو بَكْرٍ يَدَهُ فَقَاءَ كُلَّ شَيْءٍ فِي بَطْنِهِ. رواهُ البخاري. «الخَراجُ» شَيْءٌ يَجْعَلُهُ السَّيِّدُ عَلَى عَبْدِهِ يُؤَدِّيهِ إِلى السيِّد كُلَّ يَوْمٍ، وَبَاقي كَسبِهِ يَكُونُ للعَبْدِ.

594. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) గారి దగ్గర ఒక బానిస ఉండేవాడు. అతను డబ్బు సంపాదించి తెస్తే అబూ బక్ర్ దాన్ని వినియోగించుకునే వారు. ఒకరోజు బానిస ఏదో తెచ్చిస్తే అబూబక్ర్ (రజి) దాన్ని తీసుకొని తిన్నారు. కాసేప యిన తరువాత బానిస ఆయనతో, "మీరు తిన్నదేమిటో తెలుసా?" అని అడిగాడు. "ఏమిటో చెప్ప" అన్నారు అబూబక్ర్ (రజి). దానికతను, "అజ్ఞానకాలంలో నేను ఒకతనికి జోస్యం చెప్పాను. అసలు జోతిష్యం అంటే ఏమిటో సరిగ్గా నాక్కూడా తెలియదు. నేను అతనికి ఏదో చెప్పి మోసపుచ్చాను. ఇవ్వాళ అతను నన్ను కలుసుకొని ఈ వస్తువు ఇచ్చాడు. అందులో కొంత మీకిస్తే మీరు దాన్ని తిన్నారు" అని చెప్పాడు.

ఆ మాట వినగానే అబూబక్ర్ (రజి) చేతిని నోట్లోకి దోపుకొని కడుపులోకి దిగి పోయిన దాన్ని కూడా బయటికి కక్కే శారు. *(బుఖారీ)*

బానిస తాను సంపాదించిన ధనంలో కొంతభాగం (పన్నురూపంలో) యజమా నికి ఇచ్చుకోవలసి ఉంటుంది. దానినే 'ఖరాజ్' అంటారు. 'ఖరాజ్' పోగా మిగిలి నదంతా బానిసకే చెందుతుంది.

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాంకు పూర్వం అజ్ఞాన కాలంలో జోతిష్య వ్యాపారం చాలా జోరుగా సాగుతుండేది. ఇస్లాం ధర్మం వచ్చిన తరువాత జ్యోతిష్యాన్ని, జ్యోతిష్యం ద్వారా ధనం ఆర్జించటాన్ని నిషిద్ధపరచటం జరిగింది. అందుకే బానిస తనకు ఇచ్చిన ఆహార పదార్థం జోస్యం చెప్పి ఆర్జించినదని తెలియగానే అబూబక్ర్ (రజి) తిన్నది కూడా బయటికి కక్కేశారు.

٥٩٥ ـ وعن نافع أنَّ عُمَرَ بْنَ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ، كَانَ فَرَضَ لِلْمُهَاجِرِينَ الأَوَّلِينَ أَرْبَعَةَ آلافٍ، وَفَرَضَ لابْنِهِ ثَلاثَةَ آلافٍ وَخَمْسَمِائَةٍ، فَقِيلَ لَهُ: هُوَ مِنَ المُهَاجِرِينَ فَلِمَ نَقَصَهُ؟ فقال: إنَّما هَاجَرَ بِهِ أَبُوهُ. يَقُولُ: لَيْسَ هُوَ كَمَنْ هَاجَرَ بِنَفْسِهِ. رواهُ البخاري.

595. హజ్రత్ నాఫే (రహ్మతుల్లై) కథనం : హజ్రత్ ఉమర్ (రజి) అగ్ర ముహాజిర్లకు (సంవత్సరానికి) నాల్గువేల దిర్హంల వేతనం నిర్ణయించారు. తన కుమారునికి మాత్రం మూడున్నర వేలే నిర్ణయించారు. ఎవరో దీని గురించి ఆయనతో మాట్లాడుతూ, "మీ కుమారుడు కూడా ముహాజిరే కదా! ఆయన వేతనం ఎందుకని తగ్గించారు?" అని అడగ్గా, అందుకాయన "అతణ్ణి అతని తండ్రి హిజ్రత్ చేయించాడు" అని అన్నారు. అతను స్వయంగా హిజ్రత్ చేసిన వారిలాంటి వాడు కాడని ఆయన అభిప్రాయం.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో హజ్రత్ ఉమర్ (రజి) గారి నీతినిజాయితీలు, ఇహలోకపు సిరిసంపదల పట్ల ఆయన అనాసక్తతా భావం వివరించబడ్డాయి. ఆయన తన కుమారునికి ఇతర ముహాజిర్ల కంటే ఐదువందల దిర్హమ్‌లు తక్కువ వేతనం నిర్ణయించారు. ముహాజిర్లు అంటే ఇతర దేశాల నుంచి ఇస్లామీయ రాజ్యానికి వలస వచ్చినవారు. స్వయాన ఉమర్ మరియు ఆయన కుమారుడు అబ్దుల్లాహ్ కూడా ఆ విధంగా వలస వచ్చినవారే. ఆ కాలంలో ముహాజిర్లకు ప్రభుత్వ ధనాగారం నుంచి ఉపకార వేతనాలు ఇవ్వబడేవి. ఆ ఉపకార వేతనాలను ఖలీఫా నిర్ణయిస్తాడు. హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాగా ఎన్నికైనప్పుడు ఆయన తన కుమారునికి ఇతర ముహాజిర్ల కంటే తక్కువ వేతనం నిర్ణయించారు. అలా ఎందుకు చేశారని ప్రజలు అడగ్గా "నా కొడుకు ఒంటరిగా హిజ్రత్ చేసి ఇక్కడికి రాలేదు. అతను నా వెంట వచ్చాడు" అని చెప్పారు.

కాని ఈ రోజుల్లో ముస్లిం దేశాలమీద పడి భక్షిస్తున్న పాలక మహాశయుల జీవితాల వైపు ఒకసారి చూడండి. తమ బంధుమిత్రులకే హోదాలు, తమ పార్టీవారికే పదవులు, తమ అడుగులకు మడుగులొత్తేవారి కోసం, తమ అవినీతికి కొమ్ముకాసేవారి కోసమే జాతీయ వనరులన్నీ వెచ్చిస్తారు. సామాన్య ప్రజల సమస్యలు, పేదోళ్ల కష్టాలు వారికి అస్సలు పట్టవు. ప్రతి పనిలోనూ సొంతలాభాలు అంచనా వేసుకునే స్వార్థపరులయ్యారు నేటి మన నాయకులు!

٥٩٦ ـ وعن عَطِيَّةَ بن عُرْوَةَ السَّعْدِيِّ الصَّحَابِي رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «لَا يَبْلُغُ العَبْدُ أَنْ يَكُونَ مِنَ المُتَّقِينَ حَتَّى يَدَعَ مَا لا بَأْسَ بِهِ، حَذَراً لِمَا بِهِ بَأْسٌ». رواهُ الترمذي وقال: حديث حسن.

596. హజ్రత్ అతియ్యా బిన్ ఉర్వా సాదీ సహాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: దోషపూరిత విషయాలనుండి తన్ను తాను కాపాడుకునేందుకు (కొన్ని) దోషరహిత విషయాలకు కూడా దూరంగా ఉండనంత వరకూ మనిషి దైవభీతిపరుల స్థాయికి చేరుకో లేడు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ తిర్మిజీలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

షేఖ్ అల్‌బానీ గారు ఈ హదీసుని బలహీనమైనదిగా ఖరారు చేశారు. వివరాల కోసం ఖర్‌జావీ గారి "అల్ హలాల్ వల్ హరామ్" పుస్తకం 178వ పేజీ చూడండి.

ముఖ్యాంశాలు

సందేహాస్పద విషయాలకు దూరంగా ఉండటం దైవభీతిపరులకు చాలా అవసరమనీ, అది వారి లక్షణమని ఈ హదీసులో నొక్కిచెప్పబడింది. ఆధారాల రీత్యా ఈ హదీసు బలహీనమైనది అయినప్పటికీ ఇందులోని విషయం ఇతర ప్రామాణిక హదీసుల్లో వివరించబడిన విషయమే కనుక దానిని అంగీకరించవచ్చు.

69వ అధ్యాయం

٦٩ ـ بَابُ اسْتِحْبَابِ الْعُزْلَةِ عِنْدَ فَسَادِ الزَّمَانِ أَوِ الْخَوْفِ مِنْ فِتْنَةٍ فِي الدِّينِ أَوْ وُقُوعٍ فِي حَرَامٍ وَشُبُهَاتٍ وَنَحْوِهَا

కల్లోలం, ఉపద్రవాలు చెలరేగినప్పుడు ఏకాంతాన్ని ఆశ్రయించటం

قال الله تعالى: ﴿فَفِرُّوٓاْ إِلَى ٱللَّهِۖ إِنِّي لَكُم مِّنْهُ نَذِيرٞ مُّبِينٞ ۝٥٠﴾ [الذاريات: ٥٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "అల్లాహ్ వైపునకు పరుగెత్తండి. నేను ఆయన తరఫున మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడుగా వచ్చాను."

(అజ్ జారియాత్ : 50)

వివరణ :

అల్లాహ్ వైపునకు పరుగెత్తడమంటే, ఆయన్ని విశ్వసించి, ఆయన విధేయతను పాటించడమని అర్థం. గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ సూక్తిని ఇక్కడ పొందుపరచటంలోని ఔచిత్యం ఏమిటంటే, సామూహిక జనజీవనంలో కల్లోలాలు చెలరేగి, ధర్మంలో ఉపద్రవాలు తలెత్తి ధర్మాన్ని ఆచరించడమే దుర్భరమైపోయినప్పుడు మనిషి ఆ కల్లోలభరిత వాతావరణాన్ని వదలిపెట్టి కొండలు, అడవుల్లోకెళ్ళి దైవారాధన చేసుకుంటూ ప్రశాంతంగా జీవితం గడుపుకోవటం మేలు. దానివల్ల మనిషి కనీసం తన ధర్మాన్నయినా రక్షించుకోగల్గుతాడు.

٥٩٧ ـ وعن سعد بن أبي وقَّاص رضي الله عنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُول: «إِنَّ اللهَ يُحِبُّ العَبْدَ التَّقِيَّ الغَنِيَّ الخَفِيَّ» رواه مسلم. المُرَاد بـ «الغَنِيِّ»: غِنِيُّ النَّفْسِ، كما سَبَقَ في الحديث الصحيح.

597. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) తెలియజేశారు : దైవానికి భయపడుతూ, (ఇహలోకం పట్ల) నిరపేక్షాభావంతో, గుట్టుగా జీవితం గడిపే మనిషిని దేవుడు ప్రేమిస్తాడు. (ముస్లిం)

ఇంతకు ముందు చెప్పినట్లు ఇక్కడ 'గనీ' అంటే ఆత్మ సంతృప్తితో, నిరపేక్షా భావంతో ఉండేవాడని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٥٩٨ - وعن أبي سعيد الخُدري رضي الله عنه قال: قَالَ رجُلٌ: أَيُّ النَّاسِ أَفْضَلُ يَا رَسولَ الله! قال: «مُؤْمِنٌ مُجَاهِدٌ بِنَفْسِهِ وَمَالِهِ في سَبِيلِ الله» قال: ثم من؟ قال: «ثم رَجُلٌ مُعْتَزِلٌ في شِعْبٍ مِنَ الشِّعَابِ يَعْبُدُ رَبَّه». وفي رواية: «يَتَّقِي الله، وَيَدَعُ النَّاسَ مِنْ شَرِّه» متفقٌ عليه.

598. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠమైన వాడెవడు?" అని అడిగాడు. "తన ధనప్రాణాలను దైవమార్గంలో అర్పించే విశ్వాసి" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). అతని తరువాత ఎవడు శ్రేష్ఠుడు?" అని అడిగాడా వ్యక్తి. అందుకాయన "ఏదో ఒక పర్వత కనుమలో వెళ్ళి ఒంటరిగా తన ప్రభువును ఆరాధించుకునేవాడు" అని చెప్పారు.

వేరొక ఉల్లేఖనంలో, "దైవానికి భయపడుతూ, ప్రజలకు కీడు తలపెట్టకుండా జాగ్రత్తపడేవాడు" అని ఉంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దైవమార్గంలో పోరాటం తర్వాత రెండో స్థానంలో కేవలం దైవారాధన చేయటం కోసం, తన మూలంగా ప్రజలకు హాని కలగకూడదనే ఉద్దేశ్యంతో ఏకాంతాన్ని ఆశ్రయించేవాడి గొప్పదనం వివరించబడింది. ఇంకా ధర్మ సందేహాలను గురించి పండితులను అడిగి తెలుసుకోవటం అభిలషణీయమనే విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

٥٩٩ - وعنه قال: قال رسولُ الله ﷺ: «يُوشِكُ أَنْ يَكُونَ خَيْرَ مَالِ المُسْلِمِ غَنَمٌ يَتْبَعُ بِهَا شَعَفَ الجِبَالِ، وَمَوَاقِعَ القَطْرِ يَفِرُّ بِدِينِهِ مِنَ الفِتَنِ» رواه البخاري. وَ«شَعَف الجِبَالِ»: أَعْلَاهَا.

599. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అతి త్వరలోనే ఒక కాలం రానున్నది. అప్పుడు ముస్లిం యొక్క శ్రేష్ఠమైన సంపద మేకలు అయి ఉంటాయి. వాటిని తోలుకొని అతను పర్వత శిఖరాలపైకి, వర్షం కురిసే (అడవి) ప్రాంతాలకు పోతాడు. వాస్తవానికి అతను తన ధర్మాన్ని ఉపద్రవాల నుండి

కాపాడుకోవటానికే అలా ఊరు విడిచి వెళ్ళిపోతాడు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

రానున్న కాలంలో ప్రజల నీతి నడవడికలు ఎంతగా దిగజారిపోతాయంటే మనుషుల మధ్య ఉండి ధర్మాన్ని ఆచరించటం కష్టసాధ్యమైపోతుంది. అలాంటి సమయంలో ధర్మాన్ని కాపాడుకోవటం కోసం జనారణ్యాలను వదలివెళ్ళటం తప్ప గత్యంతరం ఉండదు.

٦٠٠ ـ وعَنْ أبي هُريرة رضي الله عَنْه عَنِ النَّبيِّ ﷺ قال: «مَا بَعَثَ اللهُ نَبِيّاً إلَّا رَعَى الْغَنَمَ» فَقَالَ أَصْحَابُه: وَأَنْتَ؟ قَالَ: «نَعَمْ، كُنْتُ أَرْعَاهَا عَلَى قَرَارِيطَ لأَهْلِ مَكَّةَ» رواه البخاري.

600. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) "దేవుడు పంపిన ప్రతి ప్రవక్త మేకల్ని కాసాడు" అని అన్నారు. ఆ మాట విని సహచరులు ఆశ్చర్యంగా "మీరు కూడా కాసారా?" అని అడిగారు. దానికాయన, "అవును, నేను కొన్ని ఖీరాతుల జీతంపై మక్కావాసుల మేకల్ని కాసేవాణ్ణి" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని బాడుగల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మేకల్ని కాయటానికి చాలా ఓర్పు, శ్రద్ధ అవసరం. ఒకవిధంగా ఇది సహనానికి అభ్యాసం లాంటిది. ఈ అభ్యాసం దైవప్రవక్తల లక్ష్యసాధనలో ఉపయోగపడుతుంది. తాము దైవ సందేశం అందజేయబోయే ప్రజలపట్ల తమ వ్యవహార శైలి ఎలా ఉండాలి, ప్రజల నుండి ఎదురయ్యే కష్టాలను ఎలా భరించాలి అన్న విషయం దైవప్రవక్తలకు బోధపడుతుంది.

٦٠١ ـ وعنه عَنْ رسولِ الله ﷺ أنه قال: «مِنْ خَيْرِ مَعَاشِ النَّاسِ لَهُمْ رَجُلٌ مُمْسِكٌ عِنَانَ فَرَسِهِ في سَبِيلِ اللهِ، يَطِيرُ عَلَى مَتْنِهِ، كُلَّمَا سَمِعَ هَيْعَةً أَوْ فَزْعَةً، طَارَ عَلَيْهِ يَبْتَغِي الْقَتْلَ أَوِ الْمَوْتَ مَظَانَّه، أَوْ رَجُلٌ في غُنَيْمَةٍ في رَأْسِ شَعَفَةٍ مِنْ هٰذِهِ الشَّعَفِ، أَوْ

601. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ప్రజలందరిలోకెల్లా అత్యుత్తమ జీవి దైవమార్గంలో తన గుర్రపు కళ్ళెం చేతబట్టుకొని దానిపై స్వారీ చేసి మెరుపు వేగంతో (అటూ ఇటూ) వెళుతుంటాడు. ఎక్కడినుంచి యినా ప్రేలుళ్ళు, ఆందోళన కలిగించే

بَطنِ وَادٍ مِنْ هٰذِهِ الأَوْدِيَةِ، يُقِيمُ الصَّلاةَ، وَيُؤْتِي الزَّكَاةَ، وَيَعْبُدُ رَبَّهُ حَتَّى يَأْتِيَهُ اليَقِينُ لَيْسَ مِنَ النَّاسِ إِلَّا فِي خَيْرٍ» رواه مسلم.

శబ్దాలేవయినా వినపడితే మెరుపులా అక్కడికి చేరుకుంటాడు. తాను హత మయ్యే, మరణాన్ని పొందే స్థలాల్ని వెతుక్కుంటూ ఉంటాడు.

లేక (అత్యుత్తమ జీవి ఎవరంటే) ఏదయినా పర్వత శిఖరంపైకిగాని లేదా ఏదయినా లోయకుగాని కొన్ని మేకల్ని తోలుకొని వెళ్ళి స్థిరపడతాడు. అక్కడే నమాజును స్థాపిస్తాడు. జకాత్ దానం చెల్లిస్తాడు. తన ప్రభువును ఆరాధిస్తూ ఉంటాడు. ఆఖరికి అతనికి మరణం వచ్చినప్పుడు అతను ప్రజల మధ్య మంచి స్థితిలో ఉంటాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

«يَطِيرُ» أَيْ: يُسْرِعُ. وَ«مَتْنُهُ»: ظَهْرُهُ. وَ«الهَيْعَةُ»: الصَّوْتُ للحَرْبِ وَ«الفَزْعَةُ»: نَحْوُهُ. وَ«مَظَانُّ الشَّيْءِ»: المَوَاضِعُ الَّتِي يُظَنُّ وُجُودُهُ فِيهَا. وَ«الغُنَيْمَةُ» - بضم الغين - تصغير الغنم. وَ«الشَّعَفَةُ» بفتح الشين والعين: هي أعلى الجَبَلِ.

'యతీరు' అనగా తొందర చేస్తున్నాడని భావం. 'మత్నుహూ' అనగా అతని వీపు. 'హైఅతున్' అనగా యుద్ధ శబ్దం (పేలుళ్లు, పైరింగులు మొదలగునవి). 'ఫజ్అతు' అర్థం కూడా అలాంటిదే. 'మజానుస్సై' అనగా ఒక వస్తువు ఉండ గలదన్న నమ్మకం ఉన్నచోట. గునైమా అనగా కొన్ని మేకలు. 'షఅఫా' అంటే పర్వతపు అగ్రభాగం(శిఖరం) అని అర్థం.

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఇద్దరు వ్యక్తుల్ని ప్రజలందరిలోకెల్లా గొప్ప వ్యక్తులుగా అభివర్ణించటం జరిగింది. ఒకతను : జిహాద్ (ధర్మయుద్ధ) సన్నాహాల్లో తలమునకలై ఉండి దైవమార్గంలో పోరాటానికి సదా సిద్ధంగా ఉండే వ్యక్తి. రెండవతను : తన ధర్మాన్ని కాపాడుకోవటానికి, దానిని ఆచరించటానికి సామూహిక జనజీవనానికి దూరంగా కొండల్లో, అడవుల్లో స్థిరపడేవాడు.

70వ అధ్యాయం

٧٠ - بَابُ فَضْلِ الاِخْتِلاَطِ بِالنَّاسِ

సహజీవన శ్రేష్ఠత

وَحُضُورِ جَمْعِهِمْ وَجَمَاعَاتِهِمْ وَمَشَاهِدِ الْخَيْرِ، وَمَجَالِسِ الذِّكْرِ مَعَهُمْ، وَعِيَادَةِ مَرِيضِهِمْ، وَحُضُورِ جَنَائِزِهِمْ، وَمُوَاسَاةِ مُحْتَاجِهِمْ، وَإِرْشَادِ جَاهِلِهِمْ، وَغَيْرِ ذٰلِكَ مِنْ مَصَالِحِهِمْ لِمَنْ قَدِرَ عَلَى الأَمْرِ بِالْمَعْرُوفِ، وَالنَّهْيِ عَنِ الْمُنْكَرِ وَقَمَعَ نَفْسَهُ عَنِ الإِيذَاءِ، وَصَبَرَ عَلَى الأَذَى

సహజీవనం అంటే తోటివారితోపాటు ప్రజా సముదాయాలకు, సంఘాలకు, పుణ్యక్షేత్రాలకు, దైవధ్యాన సమావేశాలకు హాజరుకావటం. వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటం, జనాజా నమాజుల్లో పాల్గొనటం, అభాగ్యులకు చేయూత నివ్వటం, అమాయకుల్ని సన్మార్గంపై నడిపించటం తదితర పుణ్యకార్యాల నిమిత్తం ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకోవడం అని అర్థం. దానికోసం తాము మంచిని ఆదేశించి చెడులను నిర్మూలించగలిగేవారయి ఉండాలి. ప్రజలకు హాని తలపెట్టకుండా జాగ్రత్త పడాలి. ఇతరుల నుండి ఎదురయ్యే కష్టాలపై సహనం వహించాలి.

اعْلَم أَنَّ الاخْتِلاط بالنَّاس على الوَجْهِ الَّذي ذَكَرْتُهُ هُو المختار الذي كان عليه رسولُ اللهِ ﷺ وسائرُ الأنبياءِ صلواتُ اللهِ وسلامُه عليهم، وكذلك الخُلفاءُ الرَّاشدونَ، ومَنْ بعدَهُم مِنَ الصَّحَابةِ وَالتَّابعينَ، وَمَنْ بَعدَهُم مِنْ عُلَماءِ المُسْلِمينَ وَأَخيَارِهِم، وَهُوَ مَذْهَبُ أَكْثَرِ التَّابعينَ وَمَنْ بَعدَهُمْ، وَبِهِ قَالَ

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు :

ఒక విషయం తెలుసుకోండి, ప్రజలతో కలిసిమెలిసి ఉండటం గురించి నేను చెప్పిన పద్ధతే అభిలషణీయమైనది. దైవప్రవక్త (సల్లం), ఇంకా ఇతర దైవ ప్రవక్తలు, సన్మార్గాములైన ఖలీఫాలు, ఆ తర్వాత ప్రవక్త సహచరులు వారి అనుచరులు, ఆ తర్వాతి కాలంలో వచ్చిన ముస్లిం సమాజంలోని పండితులు పుణ్యాత్ములు - అందరి

الشَّافِعِيُّ وأَحْمَدُ، وَأَكْثَرُ الفُقَهَاءِ رضي الله عنهم أجمعينَ، قال الله تعالى: ﴿وَتَعَاوَنُوا۟ عَلَى ٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ﴾ [المائدة: ٢] والآيات في معنى ما ذكرتُه كثيرة معلومة.

విధానం కూడా ఇదే! అత్యధిక మంది తాబయీన్లు, ఆ తరువాత వచ్చినవారి విధానం కూడా ఇదే. ఇమామ్ షాఫయీ, ఇమామ్ అహ్మద్ ఇంకా చాలామంది ధర్మవేత్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉంది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"మంచికి, దైవభక్తికి సంబంధించిన పనుల్లో పరస్పరం సహకరించుకోండి."
(అల్ మాయిదా : 2)

నేను పేర్కొన్న భావానికి సంబంధించిన సుప్రసిద్ధమైన దివ్య ఖుర్ఆన్ సూక్తులు చాలా ఉన్నాయి.

వివరణ

గ్రంథకర్త ఈ అధ్యాయాన్ని ఎంతో క్లుప్తంగా వివరించినప్పటికీ ఇది ఎంతో సమగ్రమైనది. ఇస్లామీయ ప్రబోధనల సారాంశమంతా ఇందులోకి వచ్చేసింది. ఇస్లాం ధర్మం వైరాగ్యాన్ని (రహ్బానియ్యత్‌ను) బోధించదు. మనిషి మనశ్శాంతి కోసం సామూహిక జనజీవనం నుండి పారిపోయి కొండల్ని, అడవుల్ని ఆశ్రయించాలని చెప్పదు. పైగా మనిషి సంఘంలోనే జీవిస్తూ దేవుని హక్కులతో పాటు తోటి మానవుల హక్కుల్ని కూడా నిర్వర్తించడమే గొప్పతనమని అంటుంది. ధర్మాధర్మాల సంఘర్షణలో ధర్మ ఔన్నత్యం కోసం కృషిచేస్తూ, అధర్మాన్ని సంఘం నుండి పారద్రోలటానికి ప్రయత్నించాలి. దానికోసం జీవితంలో ఎదురయ్యే కష్టాలను, కడగండ్లను ఓర్పుతో, నేర్పుతో మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. అందుకే ఒక హదీసులో చెప్పబడింది- ప్రజలతో సంబంధాలు పెట్టుకోకుండా వారినుండి ఎదురయ్యే ఇబ్బందుల్ని ఓర్చుకోలేని విశ్వాసికన్నా ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ వారివల్ల కలిగే ఇబ్బందుల్ని ఓర్చుకునేవాడే శ్రేష్ఠుడు అని.

71వ అధ్యాయం

٧١ ـ بَابُ التَّوَاضُعِ وَخَفْضِ الْجَنَاحِ لِلْمُؤْمِنِينَ

తోటి విశ్వాసుల పట్ల నమ్రతతో, అణకువతో వ్యవహరించాలి

قال الله تعالى: ﴿ وَٱخْفِضْ جَنَاحَكَ لِمَنِ ٱتَّبَعَكَ مِنَ ٱلْمُؤْمِنِينَ ﴾ [الشعراء: ٢١٥] وقال تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ مَن يَرْتَدَّ مِنكُمْ عَن دِينِهِۦ فَسَوْفَ يَأْتِى ٱللَّهُ بِقَوْمٍ يُحِبُّهُمْ وَيُحِبُّونَهُۥٓ أَذِلَّةٍ عَلَى ٱلْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى ٱلْكَٰفِرِينَ ﴾ [المائدة: ٥٤] وقال تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّا خَلَقْنَٰكُم مِّن ذَكَرٍ وَأُنثَىٰ وَجَعَلْنَٰكُمْ شُعُوبًا وَقَبَآئِلَ لِتَعَارَفُوٓا۟ ۚ إِنَّ أَكْرَمَكُمْ عِندَ ٱللَّهِ أَتْقَىٰكُمْ ﴾ [الحجرات: ١٣] وقال تعالى: ﴿ فَلَا

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ప్రవక్తా! విశ్వాసులలో నిన్ను అనుసరించే వారిపట్ల మృదువుగా మెలగు."

(అష్ షుఅరా : 215)

"విశ్వాసులారా! మీలో ఎవరైనా తమ ధర్మం నుండి వైదొలగిపోతే (పోవచ్చు). అల్లాహ్ ఇంకా ఎంతోమందిని సృష్టిస్తాడు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు. వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు. వారు విశ్వాసుల పట్ల మృదువుగానూ, అవిశ్వాసుల పట్ల కఠినంగానూ ప్రవర్తిస్తారు."

(అల్ మాయిదా : 54)

"మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుని నుండి, ఒకే స్త్రీ నుండి సృజించాము. తరువాత మీరు ఒకరినొకరు పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు."

(అల్ హుజురాత్ : 13)

"మీరు మీ పవిత్రతను గురించి గొప్పలు చెప్పుకోకండి. నిజమైన భయభక్తులు గలవాడెవడో ఆయనకు బాగా తెలుసు."

(అన్ నజ్మ్ : 32)

"ఆరాఫ్ జనులు ప్రతి ఒక్కణ్ణీ అతని ముఖాకృ

تُزَكُّوا أَنفُسَكُمْ هُوَ أَعْلَمُ بِمَنِ اتَّقَىٰ ﴾ [النجم: ٣٢] وقال تعالى: ﴿ وَنَادَىٰ أَصْحَابُ الْأَعْرَافِ رِجَالًا يَعْرِفُونَهُم بِسِيمَاهُمْ قَالُوا مَا أَغْنَىٰ عَنكُمْ جَمْعُكُمْ وَمَا كُنتُمْ تَسْتَكْبِرُونَ ﴿٤٨﴾ أَهَٰؤُلَاءِ الَّذِينَ أَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ اللَّهُ بِرَحْمَةٍ ادْخُلُوا الْجَنَّةَ لَا خَوْفٌ عَلَيْكُمْ وَلَا أَنتُمْ تَحْزَنُونَ ﴾ [الأعراف: ٤٨ ـ ٤٩].

తిని బట్టి గుర్తుపడతారు. స్వర్గవాసులను పిలిచి, 'మీకు శాంతి కలుగుగాక!' అని అంటారు. వారు స్వర్గంలోకి ప్రవేశించనేలేదు. కాని దానిని ఆశిస్తున్నారు. వారి దృష్టి నరకవాసుల వైపునకు మళ్ళినప్పుడు ఇలా అంటారు, "ప్రభూ! మమ్మల్ని మటుకు ఈ దుర్మార్గులలో చేర్చకు."

తరువాత ఎత్తైన ప్రదేశాలలో ఉన్న ఈ (ఆరాఫ్) ప్రజలు నరకంలో ఉన్న కొందరు పెద్ద మనుషులను వారి ఆనవాళ్ళ ద్వారా గుర్తుపట్టి ఇలా అంటారు: "చూశారా మీరూ, మీ అనుచర వర్గాలుగానీ, మీరు గొప్పగా భావించిన ఆస్తిపాస్తులుగానీ, ఈ రోజు మీకు ఏ విధంగానూ పనికిరాలేదుగదా! మీరు "వీరికి అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏమాత్రం ప్రసాదించడు" అని ప్రమాణాలు చేసి అంటూ ఉండిన వారే కదా ఈ స్వర్గవాసులు. ఈ రోజు వారితోనే "స్వర్గంలోకి ప్రవేశించండి. మీకు భయంగాని, దుఃఖంగాని లేదు" అని అనటం జరిగింది."

(అల్ ఆరాఫ్ : 48 - 49)

వివరణ

మొదటి రెండు సూక్తుల్లో విశ్వాసుల పట్ల మృదువుగా వ్యవహరించాలని ఆదేశించ బడింది. మూడో సూక్తిలో - మీ అందరి మూలం ఒక్కటే. మీరంతా ఆది దంపతులైన ఆదం హవ్వాల సంతానమే. కనుక కులగోత్రాలు, వంశప్రాతిపదికలపై మీలో ఎవరికీ ఎవరి మీదా ఎలాంటి విశిష్ఠత లేదు. ఈ తెగలు, వంశాలు పరస్పర పరిచయాల కోసం పుట్టుకొచ్చినవేగాని ఒకరిమీద ఒకరు గర్వాన్ని, పొగరుమోతుతనాన్ని ప్రదర్శించటానికి, బీరాలు పోవటానికి ఏర్పడినవి కావు. అల్లాహ్ దృష్టిలో వంశాలకు, తెగలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఆయన దృష్టిలో విశ్వాసం, ధర్మపరాయణతలు మాత్రమే విలువైనవి. ఎవరిలో ఎంత విశ్వాసం, మరెంత దైవభీతి అయితే ఉంటాయో వారు అంత గౌరవవంతులుగా భావింపబడతారు. ఈ సుగుణాలు లేని వ్యక్తిని అతని కులగోత్రాలు, వంశప్రతిష్ఠలు దేవుని సమక్షంలో అతణ్ణి గౌరవవంతునిగా నిలబెట్టలేవు - అని (మూడో సూక్తిలో) చెప్పబడింది.

చివరి సూక్తిలో ఆరాఫ్ వాసుల ప్రస్తావన వచ్చింది. స్వర్గానికి - నరకానికి మధ్యలో ఒక గోడ లేక ఒక ప్రత్యేకమైన చోటు ఉంది. దాన్నే **ఆరాఫ్** అని అంటారు. ఎవరి సత్కర్మలు,

దుష్కర్మలు సమానంగా ఉంటాయో వారు ఈ ప్రదేశంలో తాత్కాలికంగా ఉంటారు. అక్కణ్ణుంచి నరకవాసుల కష్టాలను, స్వర్గవాసుల సుఖాలను తిలకిస్తూ ఉంటారు. ప్రపంచంలో తమ అండదండల్ని చూసుకొని గర్వం ప్రదర్శిస్తూ ముస్లింల పేదరికాన్ని, వెనకబాటుతనాన్ని హేళనచేస్తూ, "వీరికి దైవకారుణ్యం లభించదు" అని పగలబడి నవ్వుకున్న పాగరుమోతుల్ని కూడా వీరు అక్కడ చూస్తారు. వారి ముఖకవళికల్ని చూసి ఆరాఫ్ వాసులు వారిని గుర్తుపడతారు. ఆ పాగరుమోతుల కళ్ళముందే నిరుపేదలు, బలహీనులైన విశ్వాసులను స్వర్గంలోకి వెళ్ళమని ఆదేశించటం జరుగుతుంది. వారు స్వర్గానికి వెళ్తారు.

దీనిద్వారా చెప్పదలచుకున్నదేమిటంటే, ప్రాపంచిక అండదండలు, అధికారం అంగబలాలు, ఐహిక సిరిసంపదలు అల్లాహ్ దగ్గర పనికిరావు. అక్కడ కేవలం విశ్వాసం మాత్రమే పనికివస్తుంది. ఆ విశ్వాసికి ప్రాపంచిక అండదండలు, ఐహిక సిరిసంపదలు లేకున్నాసరే. ఇప్పుడు దీనికి సంబంధించిన హదీసులు చూడండి :

٦٠٢ - وعن عِيَاضِ بن حِمَارٍ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ أَوحَى إِلَيَّ أَنْ تَوَاضَعُوا حَتَّى لا يَفْخَرَ أَحَدٌ عَلى أَحَدٍ، وَلا يَبْغِي أَحَدٌ عَلى أَحَدٍ» رواه مسلم.

602. హజ్రత్ ఇయాజ్ బిన్ హిమార్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : పరస్పరం అణకువతో వ్యవహరించమని, ఎవరూ ఎవరిమీదా గొప్పలు చెప్పుకోకూడదని, ఎవరూ ఎవరి మీదా అత్యాచారానికి పాల్పడకూడదని దేవుడు నన్ను వహీద్వారా ఆదేశించాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కులగోత్రాలు, సిరిసంపదల ప్రాతిపదికపై ఒకర్ని నీచంగా భావించటం, ఒకరిపై అన్యాయానికి ఒడిగట్టడం సమంజసమైన విషయం కాదు. దేవుడు సమాజంలో ఎవరికయినా ఏదయినా గొప్ప స్థానాన్ని ప్రసాదిస్తే దానికి అతను కృతజ్ఞతలు తెలుపుకోవాలిగాని సాటి మానవులను అల్పులుగా భావించటం, వారిమీద అత్యాచారాలకు పాల్పడటం చేయరాదు.

٦٠٣ - وَعَنْ أبي هُرَيرة رضي الله عنه، أنَّ رسولَ اللهِ ﷺ قال: «مَا نَقَصَتْ

603. హజ్రత్ అబూ హురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : దానధర్మాలు సంపదలో లోటు ఏర్పరచవు. దాసుడు మన్నింపుల వైఖరిని అవలంబిస్తే దేవుడు

صَدَقَةٌ مِن مالٍ، وَما زادَ اللهُ عَبْداً بِعَفْوٍ إِلَّا عِزًّا، وما تَوَاضَعَ أَحَدٌ لله إِلَّا رَفَعَهُ اللهُ» رواه مسلم.

అతని గౌరవాన్ని ఇతోధికం చేస్తాడు. ఎవరయినా దైవం కోసం అణకువను ప్రదర్శిస్తే దేవుడు అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదిస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దానధర్మాల వల్ల సంపద పైకి తరిగిపోతున్నట్లు కనిపిస్తుంది. కాని కొన్ని సందర్భాల్లో అల్లాహ్ దానికి ప్రతిఫలంగా మరింత సంపదను ప్రసాదిస్తాడు. ఒకవేళ సంపదలో వృద్ధి జరిగినా జరగకపోయినా పరలోకంలో మాత్రం అందుకు గొప్ప ప్రతిఫలాన్ని తప్పకుండా అనుగ్రహిస్తాడు. అలా జరిగితే ఆ సంపదలో ఏర్పడిన లోటు పూర్తయినట్లే కదా!

లేదా ఈ హదీసుకు భావం, మిగతా సంపదలో అల్లాహ్ శుభాన్ని ప్రసాదించి సంపద తరిగినట్లు కనిపించకుండా చేస్తాడని కావచ్చు.

మృదుత్వాన్ని, మన్నింపుల వైఖరిని అవలంబిస్తే జనం తమను తక్కువగా అంచనా వేస్తారనీ, తాము వారికి లోకువ అయిపోతామని భావిస్తారు సాధారణంగా మనుషులు. కాని దైవప్రవక్త (సల్లం) చెబుతున్నారు - ఈ వైఖరిని గనక అవలంబిస్తే అంతిమంగా గౌరవమర్యాదలే లభిస్తాయి. జనం తమను మునుపుకంటే ఎక్కువగా గౌరవించటం మొదలుపెడతారు. ఇకపోతే పరలోకంలో ఉన్నత స్థానాలు ఎలాగూ దక్కుతాయి.

٦٠٤ ـ وعن أنس رضي الله عنه أَنَّهُ مَرَّ عَلى صِبيانٍ فَسَلَّمَ عَلَيْهِمْ وقال: كان النَّبِيُّ ﷺ يَفْعَلُهُ. متفقٌ عليه.

604. హజ్రత్ అనస్ (రజి) ఓసారి కొంత మంది పిల్లల సమీపం నుంచి వెళ్తూ వారికి సలాం చేసి, దైవప్రవక్త (సల్లం) కూడా ఇలాగే (చిన్నపిల్లలకు) సలాం చేసేవారని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

చిన్న పిల్లలకు సలాం చెయ్యటమనేది మనిషిలోని నమ్రతా భావాన్ని సూచిస్తుంది. దైవప్రవక్త (సల్లం) ఎప్పుడయినా చిన్నపిల్లలు ఎదురయితే తానే ముందుగా వారికి సలాం చేసేవారు. ఇస్లాం ధర్మం మనిషి తన ఇంటికి వెళ్ళినప్పుడు తన ఆలుబిడ్డలకు కూడా సలాం చెయ్యాలని ఆదేశిస్తోంది. అంతేకాదు తన అధీనంలో ఉన్నవారికి, నౌకర్లకు, సేవకులకు కూడా సలాం చెయ్యాలి. ఇతరులకు సలాం చెయ్యనివారు గర్వానికి లోనయి ఉన్నారని గ్రహించాలి.

٦٠٥ ـ وعنه قال: إنْ كانَتِ الأَمَةُ مِنْ إِمَاءِ المَدِينَةِ لَتَأْخُذُ بِيَدِ النبيِّ ﷺ، فَتَنْطَلِقُ بِهِ حَيْثُ شَاءَتْ. رواه البخاري.

605. హజ్రత్ అనస్ (రజి) కథనం : మదీనాలోని దాసీలలో ఎవరయినా దైవ ప్రవక్త (సల్లం)ను ఆయన చెయ్యిపట్టు కొని తాము కోరిన చోటుకి తీసుకెళ్ళ గలిగేవారు. (అంతటి మృదు స్వభావి ఆయన). (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

٦٠٦ ـ وعن الأَسوَدِ بن يَزيدَ قال: سُئِلَتْ عَائِشَةُ رضيَ الله عنها: مَا كَانَ النَّبيُّ ﷺ يَصنَعُ في بَيْتِهِ؟ قالت: كان يَكُون في مِهْنَةِ أَهْلِهِ ـ يَعني: خِدمَةَ أهلِه ـ فإذا حَضَرَتِ الصَّلاةُ، خَرَجَ إلى الصَّلاَةِ. رواه البخاري.

606. హజ్రత్ అస్వద్ బిన్ యజీద్ (రహ్మతుల్లై) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇంట్లో ఏం చేసేవారని ఆయిషా (రజి. అన్హా)ను అడగ్గా, "ఆయన ఇంట్లో ఉన్నప్పుడు ఇంటి పనుల్లో నిమగ్నులై ఉండేవారు, కాని నమాజ్‌కు వేళ అవ గానే లేచి నమాజ్‌కు వెళ్ళిపోయే వారు" అని చెప్పారామె. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దైవప్రవక్త (సల్లం) గారి పరిపూర్ణ అణకువ భావం వివరించబడింది. చాలామంది పురుషులు ఇంటిపనుల్లో తమ భార్యలకు లేక ఇంటి ఆడవాళ్ళకు సహాయం చేయటాన్ని అవమానకరంగా, తమ కీర్తికి కళంకంగా భావిస్తారు. ఈ వైఖరి దైవప్రవక్త విధానానికి పూర్తిగా విరుద్ధం. ఇంటిపనుల్లో స్త్రీకి సహాయం చేయటం కూడా దైవప్రవక్త గారి ఆదర్శ సంప్రదాయమే. ఇందులో అవమానాన్ని ఊహించుకోవాల్సిన అవసరం లేదు. అలాగే ఇంటి పనుల్లోనే పూర్తిగా మునిగిపోయి నమాజును సైతం మర్చిపోవటం కూడా మంచిపద్ధతి కాదు. నమాజ్ వేళ అవగానే పురుషులు నమాజ్ కోసం మస్జిద్‌కు వెళ్ళిపోవాలి. స్త్రీలు కూడా తమకు ఎక్కడ వీలయితే అక్కడ తప్పకుండా నమాజ్ చేసుకోవాలి.

٦٠٧ ـ وعن أبي رِفَاعَةَ تَميمِ بن أُسَيدٍ رضي الله عنه قال: انْتَهَيْتُ إلى رسولِ اللهِ ﷺ وهو يَخْطُبُ، فقلتُ:

607. హజ్రత్ అబూ రిఫాఅ తమీమ్ బిన్ ఉసైద్ (రజి) కథనం : ఓసారి దైవప్రవక్త (సల్లం) ప్రసంగిస్తుండగా నేనాయన దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్తా! ఓ బాటసారి

يا رسولَ اللهِ! رَجُلٌ غَرِيبٌ جَاءَ يَسْأَلُ عَنْ دِينِهِ لا يَدْرِي مَا دِينُهُ؟ فَأَقْبَلَ عَلَيَّ رَسُولُ اللهِ ﷺ، وَتَرَكَ خُطْبَتَهُ حَتَّى انْتَهَى إِلَيَّ، فأُتِيَ بِكُرسِيٍّ، فَقَعَدَ عَلَيهِ، وَجَعَلَ يُعَلِّمُنِي مِمَّا عَلَّمَهُ اللهُ، ثم أَتَى خُطْبَتَهُ، فَأَتَمَّ آخِرَهَا. رواه مسلم.

ధర్మం గురించి తెలుసుకోవాలని వచ్చాడు. అతనికి తన ధర్మమేమిటో తనకే తెలియదు" అని అన్నాను. ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) నావైపు దృష్టి మళ్ళించారు. ప్రసంగం ఆపి నా దగ్గరికొచ్చారు. ఆయన కోసం ఓ కుర్చీ హాజరుపరచబడింది. ఆయన దానిపై కూర్చొని దేవుడు తనకు నేర్పిన విషయాలను నాకు బోధించటం మొదలు పెట్టారు. (కాసేపయిన తరువాత) మళ్ళీ ప్రసంగం చెయ్యటానికి వెళ్ళి (తాను చెప్పదలచుకున్న) మాటను పూర్తిచేశారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

٦٠٨ ـ وعن أنسٍ رضيَ الله عنه أنَّ رَسُولَ اللهِ ﷺ كان إذا أكَلَ طَعَاماً لَعِقَ أَصَابِعَهُ الثَّلاثَ. قال: وقال: «إِذَا سَقَطَتْ لُقْمَةُ أَحَدِكُمْ، فَلْيُمِطْ عَنْهَا الأَذَى، وَلْيَأْكُلْهَا، وَلا يَدَعْهَا لِلشَّيْطَانِ» وَأَمَرَ أَنْ تُسْلَتَ القَصْعَةُ. قال: «فَإِنَّكُمْ لاتَدْرُونَ فِي أَيِّ طَعَامِكُمُ البَرَكَةُ». رواه مسلم.

608. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం)అన్నం తిన్న తరువాత తన మూడువ్రేళ్ళనూ నాక్కునేవారు. తరచూ ఇలా అంటుండేవారు: మీలో ఎవరి (చేతిలో నుంచైనా అన్నం) ముద్ద క్రిందపడిపోతే వారు దాన్ని ఎత్తుకొని శుభ్రంచేసుకొని తినాలి. అంతేగాని దాన్ని షైతాన్‌కోసం వదిలేయకూడదు."

ఇంకా దైవప్రవక్త (సల్లం) కంచాన్ని నాకి శుభ్రం చేసుకోవాలని ఆదేశించేవారు. "మీరు తినే భోజనంలోని ఏ భాగంలో శుభం ఉందో మీకు తెలియదు" అని అనేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అన్నపానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

భోజనం చేసిన తరువాత కంచాన్ని, వ్రేళ్ళను నాకి శుభ్రం చేసుకోవటంలో మనిషిలోని అణకువభావం ఉట్టిపడుతుంది. అన్నం తింటున్నప్పుడు చేతిలోనుండి క్రిందపడిపోయిన ముద్దను ఎత్తుకోకపోవటం, వ్రేళ్ళను నాకి శుభ్రం చేసుకోకపోవటం, కంచంలో సగం అన్నం మెతుకులు అలాగే వదిలేయటం లాంటివి అహంకారుల చేష్టలు. అలాచేస్తే దేవుడు ప్రసాదించిన ఆహారాన్ని అగౌరవపరచినట్లవుతుంది.

٦٠٩ ـ وعن أبي هُريرةَ رضي الله عنه عن النَّبيِّ ﷺ قال: «مَا بَعَثَ اللهُ نَبِيّاً إلَّا رَعَى الغَنَمَ» فَقَالَ أصحابُه: وَأَنْتَ؟ فقال: «نَعَمْ كُنْتُ أَرْعَاهَا عَلى قَرَارِيطَ لأَهْلِ مَكَّةَ» رواهُ البخاري.

609. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఓసారి తన అనుచరులతో మాట్లాడుతూ, "దేవుడు పంపిన ప్రతి ప్రవక్త మేకల్ని కాసాడు" అన్నారు. ఆ మాట విని, "మీరు కూడా కాసారా?" అని అడిగారు అనుచరులు. "ఔను, నేను కూడా కొన్ని ఖీరాతుల జీతంపై మక్కా వాసుల మేకల్ని కాసేవాణ్ణి" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). *(బుఖారీ)*

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'ఏకాంతాన్ని ఆశ్రయించటం' అనే అధ్యాయంలో వచ్చింది. ఇది సదరు అధ్యాయానికి సంబంధించినది కాబట్టి దీన్ని ఇక్కడ కూడా ప్రస్తావించటం జరిగింది. ఈ హదీసు మనిషి తన కష్టార్జితాన్ని మాత్రమే అనుభవించాలనీ, ఏదో ఒక వృత్తిని చేపట్టి అందులో కష్టపడి పనిచేయటం వినమ్రుల లక్షణమని ప్రబోధిస్తోంది.

٦١٠ ـ وعنهُ عن النبيِّ ﷺ قال: لَوْ دُعِيتُ إلى كُرَاعٍ أَوْ ذِرَاعٍ لأَجَبْتُ، وَلَوْ أُهْدِيَ إِلَيَّ ذِرَاعٌ أَوْ كُرَاعٌ لَقَبِلْتُ» رواهُ البخاري.

610. హజ్రత్ అబూ హురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ఎవరయినా నన్ను (మేక మొదలగు జంతువుల) కాళ్ళు, భుజాలు (వండి) విందుకు ఆహ్వానించినా నేను వారి ఆహ్వానాన్ని అంగీకరిస్తాను. ఎవరయినా నాకు (ఆ) భుజాలు, కాళ్ళే గనక కానుకగా ఇస్తే వాటిని నేను (సంతోషంగా) స్వీకరిస్తాను. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సమర్పణల ప్రకరణం)

٦١١ - وعن أنس رضي الله عنه قال: كَانَتْ نَاقَةُ رَسُولِ اللهِ ﷺ الْعَضْبَاءُ لَا تُسْبَقُ، أَوْ لا تَكَادُ تُسْبَقُ، فَجَاءَ أَعْرَابِيٌّ عَلى قَعُودٍ لَهُ، فَسَبَقَهَا، فَشَقَّ ذلِكَ عَلى الْمُسْلِمِينَ حَتَّى عَرَفَهُ، فَقَالَ: «حَقٌّ عَلى اللهِ أَنْ لا يَرْتَفِعَ شَيءٌ مِنَ الدُّنْيَا إِلَّا وَضَعَهُ» رواهُ البخاري.

611. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) దగ్గర 'అజ్‌బా' అనే పేరుగల ఒక ఆడ ఒంటె ఉండేది. ఇతర ఒంటెలేవీ దాన్ని మించిపోగలిగేవి కావు. ఒకసారి ఓ పల్లెటూరి వ్యక్తి తన ఒంటెపై ప్రయాణిస్తూ వచ్చి దైవప్రవక్త ఒంటెను మించిపోయాడు. అది చూసి ముస్లింలు నిర్ఘాంతపోయారు. దైవప్రవక్త (సల్లం) వారి నిర్ఘాంతాన్ని చూసి, "ప్రపంచంలో ఏదయినా వస్తువు వర్ధిల్లుతుంటే దేవుడు దాన్ని (ఎప్పుడో ఒకప్పుడు) నొక్కిపెడతాడు. ఇలా చేయటం దేవుని విధి" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రపంచంలో ఏ వస్తువూ ఎల్లకాలం ఉచ్ఛస్థితిలో ఉండలేదు. సృష్టిలోని చరాచరాలకు నిమ్నోన్నతలు, ఉచ్ఛనీచ స్థితులు, ప్రగతి అధోగతులు కాలక్రమంలో సహజంగానే సంక్రమిస్తూ వస్తున్నాయి. ఈ సృష్టిలోని ప్రతి వస్తువు - అది ఎంత గొప్పదయినాసరే; ఏదో ఒకనాడు వినాశాన్ని చవిచూడాల్సిందే. కనుక అహంకారాన్ని ప్రదర్శించటానికి, గర్వాన్ని ఒలకబోయటానికి ఈ సృష్టిలో దేనికీ అర్హత లేదు.

72వ అధ్యాయం

٧٢ - بَابُ تَحْرِيمِ الْكِبْرِ وَالإِعْجَابِ

గర్వాహంకారాలను ప్రదర్శించటం నిషిద్ధం

قالَ اللهُ تعالى: ﴿ تِلْكَ ٱلدَّارُ ٱلْآخِرَةُ نَجْعَلُهَا لِلَّذِينَ لَا يُرِيدُونَ عُلُوًّا فِى ٱلْأَرْضِ وَلَا فَسَادًا ۚ وَٱلْعَٰقِبَةُ لِلْمُتَّقِينَ ﴾ [القصص: ٨٣] وقال تعالى: ﴿ وَلَا تَمْشِ فِى ٱلْأَرْضِ مَرَحًا ۖ ﴾ [الإسراء: ٣٧] وقال تعالى: ﴿ وَلَا تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِى ٱلْأَرْضِ مَرَحًا ۖ إِنَّ ٱللَّهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ ﴿١٨﴾ ﴾ [لقمان: ١٨]. ومعنى «تُصَعِّر خَدَّكَ للنَّاس» أَيْ: تميلُه وَتُعْرِضُ بِهِ عَنِ النَّاسِ تَكَبُّراً عَلَيْهِمْ. وَ«المَرَح»: التَّبَخْتُر. وقال تعالى: ﴿ ۞ إِنَّ قَٰرُونَ كَانَ مِن قَوْمِ مُوسَىٰ فَبَغَىٰ عَلَيْهِمْ ۖ وَءَاتَيْنَٰهُ مِنَ ٱلْكُنُوزِ مَآ إِنَّ مَفَاتِحَهُۥ لَتَنُوٓأُ بِٱلْعُصْبَةِ أُو۟لِى ٱلْقُوَّةِ إِذْ قَالَ لَهُۥ قَوْمُهُۥ لَا تَفْرَحْ ۖ إِنَّ ٱللَّهَ لَا يُحِبُّ ٱلْفَرِحِينَ ﴿٧٦﴾ ﴾ [القصص: ٧٦] إلى قوله تعالى: ﴿ فَخَسَفْنَا بِهِۦ وَبِدَارِهِ ٱلْأَرْضَ ﴾ الآيات.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఇక, పరలోకంలోని గృహాన్ని మేము భూమిపై తమ పెద్దరికాన్ని కోరుకోనివారికీ, కల్లోలాన్ని సృష్టించగోరని వారికీ ప్రత్యేకించి ఉంచుతాము. మేలైన పరిణామం మాత్రం భయభక్తులు కలవారికే. *(అల్ ఖసస్ : 83)*

"నేలమీద నిక్కుతూ నడవకండి."
(అల్ ఇస్రా : 37)

"ప్రజలతో ముఖం ప్రక్కకు త్రిప్పి మాట్లాడకు, భూమిపై నిక్కుతూ నడవకు. అహంభావి, బడాయికోరు అయిన ఏ వ్యక్తినీ అల్లాహ్ ప్రేమించడు." *(లుఖ్మాన్ : 18)*

ముఖం త్రిప్పి మాట్లాడటమంటే, అహంభావంతో విముఖత చూపుతూ మాట్లాడటమని అర్థం. నిక్కుతూ అంటే గర్వాన్ని ప్రదర్శిస్తూ అని భావం.

ఇంకొకచోట దేవుడు ఇలా అంటున్నాడు :
"ఇదొక యదార్థం; ఖారూన్ మూసా జాతికి చెందిన ఒక వ్యక్తి. అతను తన జాతికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. మేము అతనికి ఎన్నో నిధులను ఇచ్చాము. వాటి తాళపు చెవులను బలాఢ్యులైన వ్యక్తుల ఒక సమూహం కూడా చాలా కష్టంగా ఎత్తగలదు. ఒకసారి అతని జాతి ప్రజలు అతనితో, "విర్రవీగకు. విర్రవీగే వారిని అల్లాహ్ ప్రేమించడు" అన్నారు..... చివరకు మేము అతన్నీ, అతని గృహాన్నీ భూమిలోనికి అణగద్రొక్కాము.
(అల్ ఖసస్ : 76 - 81)

٦١٢ ـ وعن عبدِ اللهِ بن مسعُودٍ رضيَ اللهُ عنه عن النَّبيِّ ﷺ قال: «لا يَدْخُلُ الجَنَّةَ مَنْ كَانَ في قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ كِبْرٍ» فقالَ رَجُلٌ: إنَّ الرَّجُلَ يُحِبُّ أَنْ يَكُونَ ثَوْبُهُ حَسَناً، وَنَعْلُهُ حَسَنَةً؟ قال: «إنَّ اللهَ جَمِيلٌ يُحِبُّ الجَمَالَ؛ الكِبْرُ بَطَرُ الحَقِّ وَغَمْطُ النَّاسِ» رواه مسلم. بَطَرُ الحَقِّ: دَفْعُهُ وَرَدُّهُ عَلى قَائِلِهِ، وَغَمْطُ النَّاسِ: احْتِقَارُهُمْ.

612. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం ఓసారి దైవప్రవక్త (సల్లం) (ప్రజలకు) ఉపదేశం చేస్తూ, "మనసులో లేశమాత్రమయినా గర్వ ముంటే అతను స్వర్గంలోకి ప్రవేశించ లేడు" అన్నారు. అది విని ఒక వ్యక్తి సందేహపడుతూ, "(దైవప్రవక్తా!) మనిషి తన బట్టలూ, తన చెప్పులు నీటుగా ఉండాలని కోరుకుంటాడు (మరి ఇది కూడా గర్వమేనా?)" అని అడిగాడు. అందుకాయన "దేవుడు సుందర స్వరూపుడు, సౌందర్యాన్ని యిష్టపడ తాడు. వాస్తవానికి గర్వమంటే సత్యాన్ని త్రోసిపుచ్చటం, ప్రజల్ని నీచులుగా భావించటం" అని సమాధానమిచ్చారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి మనసులో లేశమాత్రం గర్వమున్నా దేవుడు అతణ్ణి యిష్టపడడు. గర్వాహంకారాలకు లోనయి దైవాన్ని, ఆయన ధర్మాన్ని విశ్వసించటానికి నిరాకరించేవారు నరకాగ్నికి ఆహుతి అవుతారనటంలో సందేహం లేదు. కాని ఎవరయినా తమ సిరిసంపదలను, అందచందాలను, పేరుప్రతిష్ఠల్ని, హోదా అంతస్థులను చూసుకొని మిడిసిపాటుకు లోనయి సత్యాన్ని తృణీకరిస్తే, లేదా తోటివారిని నీచులుగా లెక్కగడితే - అలాంటి మిడిసిపాటు కూడా గర్హనీయమే కాని - వీరికి శాశ్వత నరకయాతన మాత్రం ఉండదు. కొంతకాలంపాటు నరకంలో శిక్షననుభవించిన తరువాత వీరు కూడా స్వర్గభోగాలకు నోచుకోగల్గుతారు.

٦١٣ ـ وعنْ سلمةَ بنِ الأكْوعِ رضيَ اللهُ عنه أنَّ رَجُلاً أَكَلَ عِنْدَ رسولِ اللهِ ﷺ بِشِمَالِهِ، فقالَ: «كُلْ بِيَمِينِكَ». قال: لَا أَسْتَطِيعُ! قالَ:

613. హజ్రత్ సలమా బిన్ అక్వా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) సమక్షంలో ఎడమచేత్తో తిన్నాడు. ఆయన ఆ వ్యక్తిని కుడిచేత్తో తినమని ఆదేశించారు. అతను "నేను (కుడిచేత్తో)

«لا اسْتَطَعْتَ» مَا مَنَعَهُ إِلَّا الكِبْرُ، قال: فما رَفَعَها إلى فِيهِ. رواهُ مسلم.

తినలేను" అన్నాడు. దానికి ఆయన "నువ్వు (నిజంగానే కుడిచేత్తో) తినలేక పోదువుగాక!" అని శపించారు. అతని గర్వం అతణ్ణి దైవప్రవక్త (సల్లం) మాట వినకుండా చేసింది.

(ఇక ఆ తరువాత నుంచి) ఆ వ్యక్తి తన కుడిచేతిని నోటిదాకా లేపలేకపోయే వాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అన్నపానీయాల ప్రకరణం)

٦١٤ ـ وعنْ حَارِثَةَ بنِ وَهْبٍ رضيَ اللهُ عنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقولُ: «أَلَا أُخْبِرُكُمْ بِأَهْلِ النَّارِ؟ كُلُّ عُتُلٍّ جَوَّاظٍ مُسْتَكْبِرٍ» متفقٌ عليه. وتقدَّمَ شرحُه في بابِ ضَعَفَةِ المسلمين.

614. దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హారిసా బిన్ వహబ్ (రజి) తెలిపారు: నరకవాసులెవరో నేను మీకు తెలియజేయనా? పొగరుబోతు, పిసినిగొట్టు, గర్విష్టిఅయిన ప్రతివాడూ (నరకవాసియే).

(బుఖారీ - ముస్లిం)

٦١٥ ـ وعن أبي سعيدٍ الخُدريِّ رضيَ اللهُ عنه عنِ النبيِّ ﷺ قال: «احْتَجَّتِ الجَنَّةُ وَالنَّارُ، فَقَالَتِ النَّارُ: فِيَّ الجَبَّارُونَ وَالمُتَكَبِّرُونَ، وَقَالَتِ الجَنَّةُ: فِيَّ ضُعَفَاءُ النَّاسِ وَمَسَاكِينُهُمْ. فَقَضَى اللهُ بَيْنَهُمَا: إِنَّكِ الجَنَّةُ رَحْمَتِي، أَرْحَمُ بِكِ مَنْ أَشَاءُ، وَإِنَّكِ النَّارُ عَذَابِي، أُعَذِّبُ بِكِ مَنْ أَشَاءُ، وَلِكِلَيْكُمَا عَلَيَّ مِلْؤُهَا» رواهُ مسلم.

615. హాజత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: స్వర్గం మరియు నరకం పరస్పరం వాదులాడుకున్నాయి. నాలో తలబిరుసులు, అహంకారులు ఉంటారని నరకం అంటే, నాలో బలహీనులు, నిస్సహాయులు ఉంటారని స్వర్గం అన్నది. అప్పుడు అల్లాహ్ వారిద్దరినీ సముదాయిస్తూ, (స్వర్గంతో) "నువ్వు నా కారుణ్యానివి. నేను నీ ద్వారా నాకిష్టమైన వారిని కరుణిస్తాను. (తరువాత నరకంతో) నువ్వు నా శిక్షవి. నేను నీ ద్వారా నేను తలచిన వారిని

శిక్షిస్తాను. (ఇకపోతే) మీ ఇద్దరినీ నింపాల్సిన బాధ్యత నాది" అని అన్నాడు.
(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

٦١٦ ـ وعن أبي هُريرةَ رضي اللهُ عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «لا يَنْظُرُ اللهُ يَوْمَ القِيَامَةِ إلى مَنْ جَرَّ إزارَهُ بَطَراً» متفقٌ عليه.

616. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : అహంకారంతో తన ధోవతీని (లుంగీ, షరాయిని) నేలమీద ఈడుస్తూ నడిచేవాని వైపు ప్రళయదినాన దేవుడు కన్నెత్తి అయినా చూడడు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'కన్నెత్తి చూడడు' అంటే కారుణ్యదృష్టితో చూడడని అర్థం. ప్రళయదినాన దేవుడు అహంకారులు, పొగరుబోతుల వైపు కారుణ్యదృష్టితో చూడడు. పైగా ఆగ్రహంతో చూస్తాడు. ఈ హదీసులో 'ఇజార్' అనే పదం ఉపయోగించబడింది. ఇజార్ అంటే శరీరంలోని క్రింది సగభాగానికి తొడుక్కునే వస్త్రం. అది షరాయి, ప్యాంటు, లుంగీ, ధోవతి ఏదయినా కావచ్చు. వేరొక హదీసులో దైవప్రవక్త (సల్లం) పురుషులు క్రింది అంగవస్త్రాన్ని చీలమండలకు పైన ఉండేవిధంగా ధరించాలని తాకీదు చేశారు. అంగవస్త్రాన్ని నేలపై ఈడిస్తూ నడవటం అహంకారుల లక్షణం. ప్రళయదినాన అలాంటివారు గొప్ప అవమానాన్ని ఎదుర్కొంటారు.

٦١٧ ـ وعنه قال: قالَ رَسُولُ اللهِ ﷺ: «ثَلاثَةٌ لا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ القِيَامَةِ، وَلا يُزَكِّيهِمْ، وَلا يَنْظُرُ إِلَيْهِمْ، وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ: شَيْخٌ زَانٍ، وَمَلِكٌ كَذَّابٌ، وَعَائِلٌ مُسْتَكْبِرٌ» رواهُ مسلم.
«العَائِلُ»: الفَقِير.

617. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ముగ్గురు వ్యక్తుల్ని ప్రళయదినాన దేవుడు పలకరించడు. వారిని ప్రక్షాళనం చేయడు. అసలు వారివైపు చూడనయినా చూడడు. పైగా అక్కడ వారి కోసం బాధాకరమైన శిక్ష ఉంటుంది. వారు; వృద్ధ వ్యభిచారి, అబద్ధాలకోరు అయిన రాజు, పొగరుబోతు నిరుపేద. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ కూడా దేవుడు ముగ్గురు వ్యక్తులను పలకరించడంటే వారిపట్ల ప్రేమతో, సంతోషంగా గాకుండా క్రోధంతో, ఆగ్రహంతో మాట్లాడతాడని అర్థం. ఇకపోతే హదీసులో పేర్కొనబడిన ఆ ముగ్గురు వ్యక్తులు చేసే నేరాలు సాధారణంగా చాలామంది చేస్తుంటారు, మరి దేవుడు ఆ ముగ్గురినే పలకరించకుండా ఉండటానికి కారణమేమిటి అనే సందేహం రావచ్చు. దానికి సమాధానం ఏమిటంటే వారు తామున్న స్థితిలో ఆ నేరాలు చేస్తే అవి ఇంకా ఘోర నేరాలుగా పరిగణించబడతాయి. యువకులకయినా, వృద్ధులకయినా వ్యభిచారం అనేది పాపమే. కాని ఒక వృద్ధుడు ఆ పని చేస్తే అది ఘోరాతిఘోర నేరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే వృద్ధాప్యంలో వ్యభిచరించటమనేది మనిషిలోని చిత్తచాంచల్యాన్ని, దైవం పట్ల నిర్భీతిని సూచిస్తుంది. అదేవిధంగా అబద్ధం చెప్పటమనేది ప్రతి ఒక్కరికీ నిషిద్ధమే. కాని సత్యాన్ని, న్యాయాన్ని కాపాడవలసిన రాజే ధర్మాసనంపై కూర్చొని అబద్ధం చెబితే అది మరింత లజ్జావిహీనమైన విషయం అనిపించుకుంటుంది. రాజుకు సర్వాధికారాలూ ఉంటాయి. అతను ఎవరికైనా భయపడి అబద్ధం చెప్పాల్సిన అవసరం ఉండదు. అయినా కూడా అతను అబద్ధం చెబుతున్నాడంటే అది అతని నీతి మాలినతనానికి అద్దం పడుతుంది.

అదేవిధంగా గర్వాహంకారాలనేవి మానవుల్లో ఎవరికీ శోభించవు. కాని అదే పూటకు కూడా గతిలేని ఓ కటిక దరిద్రుడు అహంకారాన్ని ప్రదర్శిస్తే అది ఇంకా దారుణం. వాస్తవానికి అతను దైవం విషయంలోనే నిరపేక్షాభావాన్ని కనబరుస్తున్నాడు. అది చాలా ప్రమాదకరమైన విషయం.

٦١٨ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «قَالَ الله عَزَّ وَجَلَّ: العِزُّ إِزَاري، وَالكِبْرِيَاءُ رِدَائِي، فَمَنْ يُنَازِعُنِي عَذَّبْتُهُ». رواه مسلم.

618. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) దేవుడు ఇలా అంటున్నాడని తెలియ జేశారు : గౌరవం నా అంగవస్త్రం. అహంకారం నా దుప్పటి. ఎవరయినా వాటిని లాక్కోవాలని ప్రయత్నిస్తే నేనతణ్ణి శిక్షిస్తాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం, సుననె ఇబ్నె మాజాలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'లాక్కోవట'మంటే అలాంటి దైవిక గుణాల్ని తాము అవలంబించటానికి ప్రయత్నించటం అని అర్థం. అధికారం, ఆధిక్యతలు, గర్వాహంకారాలు సకల లోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. మానవుల్లో ఎవరికయినా కొద్దో గొప్పో అధికారం, ఆధిక్యతలు లభించాయంటే అవి దైవప్రసాదితాలే. అందుకు వారు దైవానికి కృతజ్ఞతలు

తెలుపుకోవాలిగాని తలబిరుసుతనానికి పాల్పడకూడదు. పరలోకంలో తలబిరుసులకు నరకమే నివాస స్థలం!

٦١٩ ـ وعَنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «بَيْنَمَا رَجُلٌ يَمْشِي في حُلَّةٍ تُعْجِبُه نَفْسُهُ، مُرَجِّلٌ رَأْسَهُ، يَخْتَالُ في مِشْيَتِهِ، إذْ خَسَفَ اللهُ بِهِ، فَهو يَتَجَلْجَلُ في الأرْضِ إلى يَوْمِ القِيَامَةِ» متفقٌ عليه. «مُرَجِّلٌ رَأْسَهُ»، أي: مُمَشِّطُهُ، «يَتَجَلْجَلُ» بالجيمين، أيْ: يَغُوصُ وَيَنْزِلُ.

619. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం: పూర్వం ఒకడు ఖరీదైన బట్టలు ధరించి అహంకారంతో, చక్కగా తల దువ్వుకొని నిక్కుతూ నడవసాగాడు. అంతలో దేవుడు అతణ్ణి భూమిలోకి దిగదోశాడు. ఇక అతను ప్రళయదినం వరకూ అలా భూమిలోకి దిగబడి పోతూనే ఉంటాడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు మనిషి తన రీవిని, సౌందర్యాన్ని చూసుకొని మిడిసిపాటుకు లోనుకాకూడ దని, పైగా దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ మసలుకోవాలని ప్రబోధిస్తోంది.

٦٢٠ ـ وعن سَلَمَةَ بن الأكْوَعِ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «لَا يَزَالُ الرَّجُلُ يَذْهَبُ بِنَفْسِهِ حَتَّى يُكْتَبَ في الجَبَّارِينَ، فَيُصِيبُهُ مَا أَصَابَهُمْ» رواهُ الترمذي وقالَ: حديثٌ حسنٌ. «يَذْهَبُ بِنَفْسِهِ» أيْ: يَرْتَفِعُ وَيَتَكَبَّرُ.

620. హజ్రత్ సలమా బిన్ అక్వా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : మనిషి ఎల్లప్పుడూ అహంకారాన్ని ప్రదర్శిస్తూపోతే చివరికి అతను తలబిరుసుల జాబితాలో నమోదుచేయబడతాడు. ఆ తరువాత ఇతనికి కూడా వారికి పట్టిన గతే పడుతుంది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు).

(సుననె తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మంచివారి అలవాట్లను, సద్గుణాలను అవలంబించటం అభిలషమైనట్లే చెడ్డవారి చెడు విధానాలను, వారి దుర్గుణాలను అవలంబించటం కూడా అత్యంత అసహ్యకరం. మనిషి ఎలాంటి వారి పోకడలను అనుసరిస్తాడో అంతిమంగా అతను వారి వర్గంలోనే చేరతాడు.

73వ అధ్యాయం

٧٣ ـ بَابُ حُسنِ الْخُلُقِ

ఉత్తమ నడవడిక

قالَ الله تعالى: ﴿ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ۝ ﴾ [القلم: ٤] وقال تعالى: ﴿ وَٱلْكَٰظِمِينَ ٱلْغَيْظَ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ﴾ الآية [آل عمران: ١٣٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ప్రవక్తా! నిస్సందేహంగా నువ్వు నైతికంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నావు." *(అల్ ఖలమ్ : 4)*

"(భయభక్తులు కలవారైన విశ్వాసులు) కోపాన్ని దిగమ్రింగుతారు. ఇతరుల తప్పుల్ని క్షమిస్తారు. ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో యిష్టం." *(ఆలి ఇమ్రాన్ : 134)*

٦٢١ ـ وعن أنسٍ رضيَ الله عنه قال: كانَ رسُولُ الله ﷺ أَحْسَنَ النَّاسِ خُلُقاً. متفقٌ عليه.

621. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మానవులందరిలోకెల్లా సుగుణవంతులు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

٦٢٢ ـ وعنه قال: مَا مَسِسْتُ دِيبَاجاً وَلَا حَرِيراً أَلْيَنَ مِنْ كَفِّ رَسُولِ الله ﷺ، وَلَا شَمَمْتُ رائحَةً قَطُّ أَطْيَبَ مِنْ رَائِحَةِ رَسُولِ الله ﷺ، وَلَقَدْ خَدَمْتُ رَسُولَ الله ﷺ عَشْرَ سِنِينَ، فَمَا قَالَ لِي قَطُّ: أُفٍّ، وَلَا قالَ لِشَيْءٍ فَعَلْتُهُ: لِمَ فَعَلْتَهُ؟ وَلَا لِشَيْءٍ لَمْ أَفْعَلْهُ: أَلَا فَعَلْتَ كَذَا؟. متفقٌ عليه.

622. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) హస్తం కన్నా సుకుమారమైన పట్టువస్తువేదీ నేను ముట్టుకోలేదు. దైవప్రవక్త (సల్లం) శరీర సువాసన కన్నా పవిత్రమైన పరిమళం నేనెన్నడూ ఆఘ్రాణించలేదు. నేను పదేళ్ళపాటు దైవప్రవక్త (సల్లం)కు సేవ చేశాను. కాని నేను చేసిన పని విషయంలో ఆయన నన్ను ఎన్నడూ ఇలా ఎందుకు చేశావని అనలేదు. అలాగే నేను చేయని పని విషయంలో ఇలా

ఎందుకు చేయలేదు అని కూడా అనలేదు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తన దగ్గర పదేండ్లు పనిచేసిన ఓ నౌకరుని యజమాని అంత సుదీర్ఘ కాలంలో ఏనాడైనా కసురుకోకుండా ఉండటం, కనీసం ఫలానా పని ఎందుకు చేయలేదు అని కూడా అడగకుండా ఉండటం ఉత్తమోత్తమ నైతికతకు నిలువెత్తు నిదర్శనం. దివిటీ పెట్టి వెతికినా లోకంలో ఇలాంటివారు కానరారు. ప్రపంచ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి ఉదాహరణ మరొకటి లేదు. దైవప్రవక్త అనుచర సమాజం కూడా ఆయనగారి ఈ ఉత్తమ నడవడికను ఆదర్శంగా తీసుకుంటే ఎంతబాగుండు!

٦٢٣ ـ وعن الصَّعب بن جَثَّامَةَ رضيَ اللهُ عنه قال: أَهْدَيْتُ رسُولَ اللهِ ﷺ حِمَاراً وَحْشِيّاً، فَرَدَّهُ عَلَيَّ، فلمَّا رأى ما في وَجْهي قالَ: «إِنَّا لَمْ نَرُدَّهُ عَلَيْكَ إِلاَّ لِأَنَّا حُرُمٌ» متفق عليه.

623. హజ్రత్ సాబ్ బిన్ జస్సామా (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం)కు ఓ అడవి గాడిదను కానుకగా సమర్పించుకున్నాను. కాని ఆయన దాన్ని నాకు వాపసు చేసేశారు. అప్పుడు నా ముఖ కవళికల్లో వచ్చిన మార్పును చూసి ఆయన నాతో, "మేము 'ఇహ్రాం' దీక్ష బూని ఉన్నాం. అందుకే దాన్ని వాపసు చేసేశాం" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని హజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

హజ్, లేక ఉమ్రా యాత్ర కోసం దీక్షబూనటాన్ని 'ఇహ్రాం' అని అంటారు. ఇహ్రాం దీక్షబూనిన వానిని 'ముహ్రిం' అని పిలుస్తారు. ఒక ముహ్రిం ఇహ్రాం స్థితిలో ఉన్నప్పుడు తాను స్వయంగా జంతువుల్ని వేటాడటం గాని లేదా వేటాడటంలో ఇతరులకు సహకరించటం గాని చేయకూడదు. బహుశా ఆ కారణంవల్లనే దైవప్రవక్త (సల్లం) సాబ్ బిన్ జస్సామా కానుకను నిరాకరించి ఉంటారు.

ఈ సందర్భంగా గమనార్హమైన విషయం మరొకటుంది. ఇతరులచేత వేటాడబడిన జంతువుల మాంసాన్ని 'ముహ్రిం' కూడా తినవచ్చని మరికొన్ని హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి. కాని మరోవైపు పై హదీసు ద్వారా అలా వేటాడబడిన జంతువుల మాంసాన్ని ముహ్రిం తిన కూడదని తెలుస్తోంది. చాలామంది విద్వాంసులు ఈ రెండురకాల హదీసుల మధ్య భావ సారూప్యతను సూచించారు. దాని ప్రకారం ముహ్రిం కానివారు తమ స్వయం కోసం జంతువుల్ని వేటాడి అందులో కొంతమాంసాన్ని ముహ్రింకు కానుకగా ఇస్తే ముహ్రిం దాన్ని నిస్సంకోచంగా స్వీకరించవచ్చు. మొదటిరకం హదీసుల్లో ప్రస్తావించబడిన విషయం అదే.

ఇకపోతే రెండో రకం హదీసుల్లో చెప్పబడిన విషయం ఏమిటంటే ఇతరులెవరయినా ప్రత్యేకంగా ముహ్రిం కోసమే జంతువుని వేటాడి దాని మాంసాన్ని ముహ్రింకు కానుకగా ఇస్తే దాన్ని స్వీకరించడం ధర్మసమ్మతం కాదు (ఫత్‌హుల్ బారీ). అదేవిధంగా జంతువు ఎవరికోసం వేటాడబడినప్పటికీ ఒకవేళ అది ప్రాణాలతో ఉంటే ముహ్రిం దాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించకూడదు. ఇమామ్ బుఖారీ అభిప్రాయం కూడా ఇదే. ఆయన ఈ హదీసును, "ముహ్రిం సజీవంగా ఉన్న వేట జంతువుల కానుకను స్వీకరించకూడద"నే శీర్షిక క్రింద ప్రస్తావించారు.

٦٢٤ ـ وعن النَّوَّاسِ بنِ سمعانَ رضيَ اللهُ عنه قال: سألتُ رَسُولَ اللهِ ﷺ عن البِرِّ والإثْمِ فقالَ: «البِرُّ حُسْنُ الخُلُقِ، والإثْمُ: مَا حَاكَ في نَفْسِكَ، وكَرِهْتَ أَنْ يَطَّلِعَ عَلَيْهِ النَّاسُ» رواهُ مسلم.

624. హజ్రత్ నవ్వాస్ బిన్ సమ్‌ఆన్ (రజి) కథనం : నేను దైవప్రవక్త (సల్లం)ను సత్కార్యం, దుష్కార్యాల గురించి అడిగాను. దానికి ఆయన, "సత్కార్యమంటే ఉత్తమ నడవడిక. దుష్కార్యమంటే మదిని తొలిచేది, దాని గురించి ప్రజలు తెలుసుకుంటే బాగుండదని నువ్వు తలచేది" అని చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మంచి నడవడికను కలిగివుండటం కూడా సత్కర్మలు చేయటంతో సమానమని ఈ హదీసులో చెప్పబడింది. ఎందుకంటే మంచినడవడిక గల వ్యక్తి మంచిపనులు మాత్రమే చేస్తాడు. చెడు పనులకు దూరంగా మసలుకుంటాడు.

పై హదీసులో పాపం గురించి కూడా అందరికీ అర్థమయ్యే విధంగా ఒక ప్రధాన సూత్రం వివరించబడింది. అదేమిటంటే- ప్రతి చెడుపనినీ మనిషి అంతరంగం అసహ్యించుకుంటుంది. తాను ఆ చెడుపని చేస్తే ప్రజలు తనను నిందిస్తారేమోనని కూడా మనిషి లోలోపల భయపడతాడు. అలాంటి ప్రతిపనీ చెడ్డదే అవుతుంది. అయితే ఈ అంతరాత్మ ప్రబోధనం కూడా మనిషి హృదయం పూర్తిగా మలినం కాకుండా ఉన్నంతవరకు మాత్రమే జరుగుతుంది.

ఎప్పుడైతే మనిషి హృదయం పూర్తిగా మలినమైపోయి తన సహజత్వాన్ని కోల్పోతుందో అప్పుడు పెద్ద పెద్ద నేరాలు కూడా ఆ హృదయాన్ని కదిలించలేవు. ఆ హృదయం మనుషులెవరికీ భయపడదు. మనిషిలో వాసనశక్తి సరిగ్గా ఉంటే అతను దుర్వాసనను పసిగట్టగలుగుతాడు. కాని ఎల్లప్పుడూ దుర్వాసన మధ్య ఉండేవాడి వాసనశక్తి ఎంతగా పాడయిపోతుందంటే పెంటకుప్పలపై కూర్చున్నా కూడా అతనికి దుర్వాసన రాదు. మలినమయిపోయిన హృదయం సంగతి కూడా అంతే.

٦٢٥ ـ وعن عبدِ الله بنِ عمرِو بنِ العاص رضي الله عنهما قال: لم يكن رسولُ اللهِ ﷺ فَاحِشاً ولا مُتَفَحِّشاً. وكان يَقُولُ: «إنَّ مِن خِيارِكُم أَحْسَنَكُم أَخلاقاً» متفقٌ عليه.

625. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) అప్రయత్నంగాగాని, ప్రయత్నపూర్వకంగా గాని అశ్లీల మాటలు మాట్లాడేవారు కారు. పైగా తరచూ (మమ్మల్ని ఉపదేశిస్తూ), "నైతికత రీత్యా మీలో ఉత్తముడైనవాడే అందరికంటే శ్రేష్ఠుడు" అని అనేవారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)

٦٢٦ ـ وعن أبي الدرداءِ رضي الله عنه: أنَّ النبيَّ ﷺ قالَ: «مَا من شَيءٍ أَثْقَلُ في ميزَانِ الْمُؤْمِنِ يَومَ القِيَامَةِ من حُسْنِ الخُلُقِ، وإنَّ الله يُبغِضُ الفَاحِشَ البَذِيَّ» رواه الترمذي وقال: حديث حسن صحيح. «البَذِيُّ»: هو الَّذي يَتَكَلَّم بالفُحشِ، ورَدِيءِ الكلام

626. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ప్రళయదినాన విశ్వాసి త్రాసులో ఉత్తమ నడవడిక కన్నా బరువైన వస్తువు మరొకటి ఉండదు. నిస్సందేహంగా దేవుడు దుర్భాషలాడే వాణ్ణి బూతు మాటలు మాట్లాడేవాణ్ణి అసహ్యించుకుంటాడు. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు)

(సునన్ తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

ప్రళయదినాన దైవసన్నిధిలో మనిషికి ఇహలోకంలో తాను చేసుకున్న పుణ్యకర్మలే ఉపయోగపడతాయి. ఈ పుణ్యకర్మలు ఇతర కర్మలన్నింటికన్నా ఎక్కువ బరువుని కలిగి ఉంటాయి. అయితే ఈ అదృష్టం మాత్రం ఒక్క విశ్వాసులకే ప్రత్యేకం. దైవంపై విశ్వాసం లేనివారు ఎన్ని పుణ్యకార్యాలు చేసినా వాటికి దైవసన్నిధిలో విలువ ఉండదు. అదేవిధంగా

చెడునడత కలవారిని, బూతు మాటలు మాట్లాడేవారిని దేవుడు అసహ్యించుకుంటాడంటే వారు పరలోకంలో వైఫల్యాన్ని చవిచూస్తారని అర్థం.

٦٢٧ ـ وعن أبي هُريرة رضيَ الله عنه قال: سُئِلَ رسولُ الله ﷺ عَنْ أكثرِ مَا يُدْخِلُ النَّاسَ الجَنَّةَ. قال: «تَقْوَى اللهِ وَحُسنُ الخُلُقِ» وَسُئِلَ عَنْ أَكثرِ مَا يُدْخِلُ النَّاسَ النَّارَ، فَقَالَ: «الْفَمُ وَالفَرْجُ». رواه الترمذي وقال: حديث حسن صحيح.

627. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ప్రజల్ని అతి ఎక్కువగా స్వర్గానికి గొనిపోయే కర్మలు ఏవని దైవప్రవక్త (సల్లం)ను ప్రశ్నించటం జరిగింది. దానికి ఆయన, "దైవభీతి, ఉత్తమ నడవడికలు" అని సమాధానమిచ్చారు. మరి ప్రజల్ని అతి ఎక్కువగా నరకానికి గొనిపోయే కర్మలు ఏవని అడగ్గా, దానికి సమాధానమిస్తూ ఆయన, "నోరు మరియు మర్మాంగం" అని చెప్పారు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఎంతో భావగర్భితమైనది. దైవభీతి మూలంగా మనిషికి- దైవంతో సరైన అనుబంధం ఏర్పడుతుంది. తనలో ఉత్తమ నడవడిక గనక ఉంటే మనిషి ప్రజల హక్కుల్ని నెరవేర్చటంలో నిర్లక్ష్యం చేయడు. కనుక ఈ రెండు ఆచరణలు ఎలాంటివంటే వీటిమూలంగా ప్రజలు అత్యధికంగా స్వర్గానికి వెళ్తారు.

అదేవిధంగా నోరు ; నోటితో మనిషి ధర్మధిక్కారపు మాటలు మాట్లాడతాడు. చాడీలు చెబుతాడు. ఇతరుల మీద నిందలు మోపుతాడు. తిట్లు శాపనార్థాలు పెడ్తాడు. ఇవన్నీ నోటికర్మలు. మర్మాంగం వ్యభిచారానికి కారణభూతమవుతుంది. ఈ విధంగా ఈ రెండు అవయవాల వల్ల అత్యధికంగా ప్రజలు నరకానికి వెళ్తారు. కనుక ప్రతి వ్యక్తి దైవభీతితో, ఉత్తమ నడవడికతో జీవితం గడుపుతూ నోరు, మర్మాంగాల మూలంగా జరిగే అనర్థాలకు దూరంగా ఉండటం చాలా అవసరం. లేకపోతే అతని పరలోక జీవితం నాశనమయిపోతుంది.

٦٢٨ ـ وعنه قال: قال رسولُ الله ﷺ: «أكْمَلُ المُؤمِنينَ إيمَاناً أَحسَنُهُم خُلُقاً، وَخِيَارُكُم خِيَارُكُم لِنِسَائِهِمْ». رواه الترمذي وقال: حديث حسن صحيح.

628. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : విశ్వాసుల్లో ఉత్తమ నడవడిక గలవారే పరిపూర్ణ విశ్వాసులు. మీలో మీ భార్యల పట్ల ఉత్తమంగా వ్యవహరించేవారే ఉత్తములు. (తిర్మిజీ

దీనిని ఉల్లేఖించి 'హసన్' సహీహ్‌గా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని విశ్వాసాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నైతికతకు, విశ్వాసానికి అవినాభావ సంబంధముందని చెప్పబడింది. మనిషి నడవడిక ఎంత ఉన్నతంగా ఉంటుందో అతని విశ్వాసం కూడా అంత పరిపక్వత చెందివుంటుంది. విశ్వాసంలో పరిణతి రావాలంటే ముందుగా నైతికతలో పరిపూర్ణత రావాలి.

٦٢٩ ـ وعن عائشةَ رضيَ اللهُ عنها قالت: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «إنَّ المُؤْمِنَ لَيُدْرِكُ بِحُسْنِ خُلُقِه دَرَجَةَ الصَّائِمِ القَائِمِ» رواه أبو داود.

629. దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) తెలియజేశారు : విశ్వాసి తన ఉత్తమ నడవడిక మూలంగా ఒక ఉపవాసి స్థాయికి, రాత్రంతా మేల్కొని ఆరాధన చేసే ఆరాధకుని స్థాయికి చేరుకుంటాడు.

(అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'ఉపవాసి' అంటే తరచూ నఫిల్ ఉపవాసాలు పాటించేవాడని అర్థం. అలాగే పై హదీసులో 'ఖాయిమ్' అనే పదం కూడా వాడబడింది. ఖాయిమ్ అంటే రాత్రిళ్ళు జాగారం చేసి దైవారాధనలో గడిపేవాడని భావం. ఈ రెండూ చాలా కష్టమైన ఆచరణలు. కాని ఆచరించే వారికి మాత్రం లెక్కలేనంత పుణ్యం లభిస్తుంది. అదే సమయంలో పైన పేర్కొనబడిన నఫిల్ ఆరాధనలు పాటించలేకపోయినప్పటికీ, కేవలం విధుల్ని మాత్రమే నిర్వర్తిస్తూ ఉత్తమ నడవడికను కలిగివున్న వ్యక్తికి కూడా ఉపవాసుల, నఫిల్ ఆరాధకుల మాదిరి పుణ్యం లభిస్తుంది. దేవుని దృష్టిలో ఉత్తమ నడవడికకు అంతటి ప్రాముఖ్యం ఉంది మరి!

٦٣٠ ـ وعن أبي أُمَامَةَ الباهِلِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «أَنَا زَعِيمٌ ببَيتٍ في رَبَضِ الجنَّةِ لِمَنْ تَرَكَ

630. హజ్రత్ అబూ ఉమామా బాహిలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ధర్మం తన పక్షాన ఉన్నప్పటికీ వివాదాన్ని ఉపసంహరించుకునే వ్యక్తికి స్వర్గ పరిసరాల్లో ఒక గృహాన్ని

المِرَاءَ وَإن كَانَ مُحِقًّا، وببَيْتٍ في وَسَطِ الجنَّةِ لِمَن تَرَكَ الكَذِبَ، وَإن كَانَ مَازِحاً، وَبِبَيتٍ في أَعلى الجَنَّةِ لمَنْ حَسُنَ خُلُقُهُ» حديث صحيح، رواه أبو داود بإسناد صحيح. «الزَّعِيمُ»: الضَّامِنُ.

ఇప్పించేందుకు నేను పూచీ వహిస్తున్నాను. అలాగే పరాచికానికయినా అబద్ధాలు పలకనివానికి నడి స్వర్గంలో ఒక గృహాన్ని ఇప్పించేందుకు, ఉత్తమ నడవడికను కలిగివున్న వ్యక్తికి స్వర్గంలో ఎత్తయిన ప్రదేశంలో ఒక గృహాన్ని ఇప్పించేందుకు నేను పూచీ వహిస్తున్నాను. (ఈ హదీసు దృఢమైనది. అబూదావూద్ దీనిని ఉల్లేఖించారు)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధర్మం తమ పక్షాన ఉన్నప్పటికీ వివాదాన్ని రూపుమాపే ఉద్దేశ్యంతో తమ హక్కుల్ని వదలుకోవటం ఉత్తముల లక్షణం. అదేవిధంగా ఒక వ్యక్తి ఎగతాళికయినా అబద్ధం చెప్పటం లేదంటే అతను షరీఅత్‌కు, దేవుడు, దైవప్రవక్త (సల్లం) ఆదేశాల అమలుకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తున్నాడని అర్థం. అందుకే అతను అబద్ధం చెబితే ప్రజలు చెడుగా భావించని సందర్భాల్లో కూడా అబద్ధానికి దూరంగా ఉంటాడు. ఎట్టి పరిస్థితుల్లోనయినా అబద్ధం పలకకుండా ఉండటాన్ని దేవుడు అమితంగా ఇష్టపడతాడు. ఇలాంటి ఉత్తమ లక్షణాలు నీతిమంతులకే చెల్లుతాయి.

٦٣١ ـ وعن جابر رضي الله عنه أنَّ رسولَ الله ﷺ قال: «إنَّ مِنْ أَحَبِّكُم إليَّ، وَأَقربكُم مِنِّي مَجلساً يَومَ القِيَامَةِ، أَحَاسِنَكُمْ أَخلاقاً. وَإنَّ أَبْغَضَكُمْ إليَّ، وَأَبْعَدَكُم مِنِّي يَوْمَ القِيَامَةِ الثَّرْثَارُونَ وَالمُتَشَدِّقُونَ وَالمُتَفَيْهِقُونَ» قالوا: يا رسولَ الله! قَدْ عَلِمْنَا الثَّرْثَارُونَ وَالمُتَشَدِّقُونَ، فَمَا المُتَفَيْهِقُون؟ قال: «المُتَكَبِّرُون» رواه الترمذي وقال: حديث حسن. «الثَّرْثَارُ»: هُوَ كَثِيرُ الكَلامِ تَكَلُّفاً.

631. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : మీలో అందరికన్నా ఎక్కువ నీతిమంతులు ప్రళయదినాన నాకు అత్యంత ప్రియతములుగా, నాకు అందరికన్నా సమీపంలో కూర్చొని ఉంటారు. వదరుబోతులు, డాబుసరిగా మాట్లాడేవారు, వికటంగా నవ్వుతూ మాట్లాడేవారు ప్రళయదినాన నాకు అత్యంత అయిష్టులుగా, అందరికన్నా దూరంగా ఉంటారు.

అది విని సహచరులు సందేహపడుతూ, "దైవప్రవక్తా! వదరుబోతులు,

డాబుసరిగా మాట్లాడేవారంటే అర్థ మయింది. కాని ఈ వికటంగా మాట్లాడే వారంటే ఎవరు?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ దైవప్రవక్త (సల్లం) "వారు అహంకారులు" అని చెప్పారు.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు)

وَ«المُتَشَدِّقُ»: المُتَطاوِلُ عَلى النَّاسِ بِكَلامِهِ، وَيَتَكَلَّمُ بِمِلءِ فيه تَفَاصُحاً وَتَعْظِيماً لِكَلامِهِ وَ«المُتَفَيْهِقُ»: أَصلُهُ مِنَ الفَهْقِ، وَهُوَ الامْتِلاءُ، وَهُوَ الَّذي يَمْلأُ فَمَهُ بِالْكَلَامِ، وَيَتَوَسَّعُ فيه، وَيُغْرِبُ بِهِ تَكَبُّراً وَارتِفَاعاً، وَإِظْهَاراً للفَضِيلَةِ عَلى غَيرِهِ. وروى التِّرمذيُّ عن عبدِ اللهِ بنِ المباركِ رحمه الله في تَفْسِيرِ حُسْنِ الخُلُقِ قال: هُوَ طَلاقَةُ الوَجه، وَبَذْلُ المَعرُوف، وَكَفُّ الأَذَى.

అసలు అరబీ మూలంలో 'ముతఫై హిఖ్' అనే పదం వాడబడింది. ఈ పదం 'ఫహఖ్' నుండి వచ్చింది. ఫహఖ్ అంటే నోరు తెరవటం. ఇలాంటి వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు నోరు తెరిచి (మాటల్ని సాగదీస్తూ) గర్వం ఉట్టిపడేలా విచిత్రంగా మాట్లాడుతుంటాడు. ఇమామ్ తిర్మిజీ (రహ్మాలై) తన గ్రంథంలో ఉత్తమ నైతికతను గురించి వివరిస్తూ హాజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముబారక్ (రహ్మాలై) చెప్పిన మాటను నకలుచేశారు. దాని ప్రకారం ఉత్తమ నైతికత అంటే నగుమోముతో పలకరించటం, దానధర్మాలు చేయటం, ఇతరుల్ని కష్టపెట్టకుండా ఉండటం.

(సునన్ తిర్మిజీలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా ఉత్తమ నైతికతను ప్రబోధిస్తోంది. అనవసరంగా, అనాలోచితంగా మాట్లాడి ప్రజల ముందు డాంబికాలను ప్రదర్శించకూడదని తాకీదు చేస్తోంది. మితంగా, సౌమ్యంగా మాట్లాడటం మంచివారి లక్షణాలు. దీనికి విరుద్ధంగా అతిగా మాట్లాడటం, ప్రజల్ని భయపెట్టేలా ప్రగల్భాలు పలకటం ధూర్తుల లక్షణం.

74వ అధ్యాయం

٧٤ ـ بَابُ الْحِلْمِ وَالأَنَاةِ وَالرِّفْقِ

సౌమ్యం, విజ్ఞత, మృదుత్వం

قال الله تعالى: ﴿ وَٱلْكَٰظِمِينَ ٱلْغَيْظَ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ۗ وَٱللَّهُ يُحِبُّ ٱلْمُحْسِنِينَ ﴾ [آل عمران: ١٣٤]. وقال تعالى: ﴿ خُذِ ٱلْعَفْوَ وَأْمُرْ بِٱلْعُرْفِ وَأَعْرِضْ عَنِ ٱلْجَٰهِلِينَ ﴾ [الأعراف: ١٩٩]. وقال تعالى: ﴿ وَلَا تَسْتَوِى ٱلْحَسَنَةُ وَلَا ٱلسَّيِّئَةُ ۚ ٱدْفَعْ بِٱلَّتِى هِىَ أَحْسَنُ فَإِذَا ٱلَّذِى بَيْنَكَ وَبَيْنَهُۥ عَدَٰوَةٌ كَأَنَّهُۥ وَلِىٌّ حَمِيمٌ ﴿٣٤﴾ وَمَا يُلَقَّىٰهَآ إِلَّا ٱلَّذِينَ صَبَرُوا۟ وَمَا يُلَقَّىٰهَآ إِلَّا ذُو حَظٍّ عَظِيمٍ ﴾ [فصلت: ٣٤، ٣٥]. وقال تعالى: ﴿ وَلَمَن صَبَرَ وَغَفَرَ إِنَّ ذَٰلِكَ لَمِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴾ [الشورى: ٤٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"వారు (అంటే విశ్వాసులు) కోపాన్ని దిగమ్రింగే వారు. ఇతరుల తప్పులను క్షమించేవారు - ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో యిష్టం." *(ఆలి ఇమ్రాన్ : 134)*

"ప్రవక్తా! మృదుత్వం, మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని ప్రబోధించు. మూర్ఖులతో వాదానికి దిగకు." *(అల్ ఆరాఫ్ : 199)*

"ప్రవక్తా! మంచీ, చెడూ ఒకటి కావు. నీవు చెడును శ్రేష్ఠమైన మంచిద్వారా తొలగించు. అప్పుడు నీ పట్ల శత్రుభావం కలవాడు నీకు ప్రాణస్నేహితుడై పోవటాన్ని నీవు గమనిస్తావు. ఈ సుగుణయోగం సహనశీలురకు తప్ప మరెవరికీ లభ్యం కాదు. ఈ స్థానం మహా అదృష్టవంతులకు తప్ప మరెవరికీ దక్కదు." *(ఫుస్సిలత్ : 34, 35)*

"ఎవరయినా సహనంతో వ్యవహరిస్తే, క్షమించివేస్తే, అది పెద్ద సాహసంతో, దృఢ సంకల్పంతో కూడుకున్న పని." *(అష్ షూరా : 43)*

٦٣٢ ـ وَعن ابنِ عَبَّاس رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ الله ﷺ لأَشَجِّ عَبْدِ الْقَيْس: «إِنَّ فِيكَ خَصْلَتَيْنِ يُحِبُّهُمَا اللهُ: الحِلْمُ وَالأَنَاةُ». رَوَاهُ مُسْلم.

632. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) అషజ్జ్ అబ్దుల్ ఖైస్‌ను ఉద్దేశ్యించి, "నీలో దేవుడు యిష్టపడే రెండు సుగుణాలున్నాయి. అవి సౌమ్యం, నిదానం" అని అన్నారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

'అషజ్జ్ అబ్దుల్ ఖైస్' ఈయన అసలు పేరు ముంజిర్ బిన్ ఆయిజ్ లేదా ముంఖజ్ బిన్ ఆయిజ్. దైవప్రవక్త (సల్లం) అనుచరులు.

ఈ హదీసు ఏ పని చేసినా సౌమ్యంగా, నిదానంగా చేయాలని, ఈ రెండు సుగుణాలు దేవునికి ప్రియమైన గుణాలని ప్రబోధిస్తోంది. తొందరపాటులో చేసే పనులు అసంపూర్తిగా, అస్తవ్యస్తంగా ఉంటాయి.

٦٣٣ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قال رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ رفيقٌ يُحِبُّ الرِّفْقَ فِي الأَمْرِ كُلِّهِ» متفقٌ عليه.

633. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు మృదు స్వభావి. అన్ని విషయాల్లోనూ ఆయన మృదుత్వాన్ని ఇష్టపడతాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

٦٣٤ ـ وعنها أن النبيَّ ﷺ قال: «إنَّ اللهَ رَفِيقٌ يُحِبُّ الرِّفقَ، وَيُعْطِي عَلى الرِّفقِ ما لا يُعْطي عَلى العُنفِ وَمَا لَا يُعْطِي عَلى مَا سِوَاهُ» رواه مسلم.

634. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: దేవుడు మృదు స్వభావి. ఆయన మృదుత్వాన్ని ఇష్టపడతాడు. కాఠిన్యం వల్లగాని, మరే ఇతర విషయం వల్లగాని ప్రసాదించనిది దేవుడు మృదుత్వం మూలంగా ప్రసాదిస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలు తమ పరస్పర వ్యవహారాల్లో మృదుత్వం, మార్దవాలతో మెలగాలి. పరస్పరం మార్దవంతో వ్యవహరించుకునే దాసుల్ని దేవుడు అమితంగా యిష్టపడతాడు. దానిపై వారికి పుణ్యాన్ని కూడా ప్రసాదిస్తాడు. అయితే ధార్మిక విషయాల్లో, దేవుని హద్దుల విషయాల్లో మాత్రం ఎలాంటి మృదుత్వానికి, రాజీతత్వానికి తావివ్వకూడదు సుమా!

٦٣٥ ـ وعنها أن النبيَّ ﷺ قال: «إنَّ الرِّفقَ لا يَكُونُ فِي شَيءٍ إلَّا زَانَهُ، وَلَا يُنْزَعُ مِنْ شَيءٍ إلَّا شَانَهُ» رواه مسلم.

635. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఏ వస్తువులోనయినా మృదుత్వముంటే అది ఆ వస్తువును హృద్యంగా మలుస్తుంది. ఆ మృదుత్వాన్నే తీసివేస్తే అది లోపభూయిష్టంగా కనిపిస్తుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మృదుత్వం మనిషికి పెట్టని ఆభరణం. మృదు స్వభావం గల మనిషిని అందరూ యిష్టపడతారు, గౌరవిస్తారు. అంతేకాదు, మృదుత్వాన్ని, మన్నింపుల వైఖరిని అవలంబించేవారిని దేవుడు కూడా ప్రేమిస్తాడు. దీనికి భిన్నంగా కఠినాత్ములు ఇటు ప్రజల దృష్టిలోనూ, అటు దేవుని దృష్టిలోనూ నీచులుగా పరిగణించబడతారు.

٦٣٦ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: بَالَ أَعْرَابِيٌّ فِي المسجدِ، فَقَامَ النَّاسُ إِلَيْهِ لِيَقَعُوا فِيهِ، فقال النَّبِيُّ ﷺ: «دَعُوهُ وَأَرِيقُوا عَلى بَوْلِهِ سَجْلاً مِنْ مَاءٍ، أَوْ ذَنُوباً مِن ماءٍ، فَإِنَّمَا بُعِثْتُم مُيَسِّرِينَ وَلَمْ تُبْعَثُوا مُعَسِّرِينَ» رواه البخاري. «السَّجْلُ» بفتح السين المهملة وإسكان الجيم: وَهِيَ الدَّلْوُ المُمْتَلِئَةُ ماءً، وَكَذٰلِكَ الذَّنُوبُ.

636. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒక పల్లెటూరి వ్యక్తి మస్జిద్‌లో మూత్రం పోశాడు. అది చూసి ప్రజలు అతన్ని కొట్టబోయారు. అంతలో దైవ ప్రవక్త (సల్లం) వారిని అడ్డుకొని, "అతన్ని వదలిపెట్టండి. ఆ మూత్రంపై ఒక బిందె నీళ్లు పారబోయండి. మీరు సౌలభ్యం కోసం ప్రభవింపజేయబడ్డారు, కాఠిన్యం కోసం కాదు" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని శుచీ శుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలకు నీతిని, నడవడికను బోధించేటప్పుడు వారి పట్ల వీలైనంతవరకు మృదుత్వం, మన్నింపుల వైఖరిని అవలంబించాలి. ముఖ్యంగా పల్లెటూరి వ్యక్తులు, ఏమీ తెలియని అమాయకుల పట్ల మృదువుగా వ్యవహరించాలి. కాఠిన్యాన్ని ప్రదర్శిస్తే వారు బెదిరిపోయి నకారాత్మకంగా స్పందించే ప్రమాదముంది. అంచేత వారికి నడవడికను బోధించాలనుకున్నప్పుడు ముందుగా వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలి. కొన్నిసార్లు వారు మూర్ఖంగా ప్రవర్తించినా మన్నింపుల ధోరణితో వారిని సరిదిద్దే ప్రయత్నం చేయాలి.

٦٣٧ ـ وعن أنس رضي الله عنه عن النبيِّ ﷺ قال: «يَسِّرُوا وَلَا تُعَسِّرُوا، وَبَشِّرُوا وَلَا تُنَفِّرُوا» متفقٌ عليه.

637. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "సౌలభ్యాన్ని కలగజేయండి. ప్రజలను కాఠిన్యానికి గురిచేయకండి. శుభవార్తలు అందించండి, ద్వేషం కలిగించే మాటలు చెప్పకండి."
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

٦٣٨ ـ وعن جريرِ بنِ عبدِ اللهِ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ يُحْرَمِ الرِّفْقَ يُحْرَمِ الخَيْرَ كُلَّهُ» رواه مسلم.

638. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: మృదుత్వం లేని వాడు సకల ప్రాప్తాలనూ కోల్పోతాడు.
(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

٦٣٩ ـ وعن أبي هريرةَ رضي الله عنه أَنَّ رَجُلاً قال لِلنبيِّ ﷺ: أَوْصِني. قال: «لا تَغْضَبْ» فَرَدَّدَ مِرَاراً؛ قال: «لَا تَغْضَبْ». رواه البخاري.

639. హజ్రత్ అబూబక్ర్ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను తనకు ఏమైనా ఉపదేశించమని కోరాడు. దానికి ఆయన, "నువ్వు కోపగించుకోకు" అన్నారు. ఆ వ్యక్తి పలుమార్లు అదే ప్రశ్న అడిగాడు. ప్రతిసారీ ఆయన 'కోపగించుకోకు' అనే అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం)ను ఉపదేశించమని కోరిన వ్యక్తి బహుకోపిష్టి అని ఇతర ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆ వ్యక్తి స్వభావాన్ని గమనించి ప్రతిసారీ అతనికి కోపగించుకోవద్దనే ఉపదేశించారు. మనిషికి కోపం రావటం సహజమే. కాని ఆ కోపాన్ని దిగమ్రింగటం ఉత్తముల లక్షణం.

٦٤٠ - وعن أبي يَعلَى شدَّادِ بنِ أوسٍ رضي الله عنه عن رسولِ الله ﷺ قال: «إنَّ الله كَتَبَ الإحسَانَ عَلى كُلِّ شَيءٍ، فإذا قَتَلتُم فَأَحسِنُوا القِتْلَةَ، وَإذَا ذَبَحْتُم فَأَحْسِنُوا الذِّبْحَةَ، وَلْيُحِدَّ أَحَدُكُم شَفْرَتَه، وَلْيُرِحْ ذَبِيحَتَه» رواه مسلم.

640. హజ్రత్ అబూ యాలా షద్దాద్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : నిస్సం దేహంగా దేవుడు ప్రతి పనిని ఉత్తమంగా నిర్వర్తించటం విధిగా చేశాడు. కనుక మీరు (ఒక ప్రాణిని) చంపినప్పుడు ఉత్తమమైన రీతిలో చంపండి. (జంతువుల్ని) జిబహ్ చేసినప్పుడు ఉత్తమమైన రీతిలో జిబహ్ చేయండి. మీలో ప్రతి ఒక్కరూ కత్తికి సానపట్టి జిబహ్ చేయబడే జంతువుకి సుఖాన్ని కలగజేయాలి సుమా! (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జంతువేట ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ ప్రాణిని చంపటమంటే హాని తలపెట్టే విష జంతువుని చంపటం లేదా హత్యచేసిన నేరస్థుణ్ణిగాని యుద్ధరంగంలో శత్రువుని గాని చంపటం అని అర్థం. ఇలాంటి సందర్భాల్లో జీవహింస సమ్మతమేగాని ఆ జీవిని చిత్రహింసలు పెట్టిమరీ చంపటం ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మతం కాదు. ఇస్లాం ధర్మం ఒక నేరస్థునికి మరణశిక్ష విధించినా చిత్రహింసలు పెట్టి చంపకూడదని తాకీదు చేస్తోంది. ఇస్లాంకు పూర్వం అజ్ఞాన కాలంలో ప్రజలు ఒక మనిషిని చంపాలనుకున్నప్పుడు అతనికి చిత్రహింసలు పెట్టిన తరువాతగాని చంపేవారు కారు. ముందు చెవి, ఆ తరువాత ముక్కు, ఆ తర్వాత కాళ్లుచేతులు ఇలా ఒక్కొక్క అవయవమే వేరుచేసి చివరికి ప్రాణాలు తీసేవారు. ఇస్లాం ధర్మం ఈ పద్ధతిని తీవ్రంగా ఖండించింది. మనిషిని ఆ విధంగా చావుబతుకుల మధ్య ఇరికించి, చిత్రహింసలు పెట్టి చంపటం పాశవిక చర్యగా పేర్కొంది.

అదేవిధంగా జంతువుల్ని కోసినప్పుడు కత్తికి సానబట్టుకోవాలని, మెడవైపునుండి కోయకూడదని తాకీదు చేయబడింది. ఎందుకంటే కత్తి మొండిగా ఉన్నా లేదా మెడవైపు నుండి కోసినా దానివల్ల జంతువుకి విపరీతమైన నొప్పి కలుగుతుంది. జంతువుని ఆ విధంగా హింసిస్తూ చంపటం కూడా ఇస్లాం దృష్టిలో గర్హించదగిన విషయమే. నేడు యూరపు దేశాల్లో జంతువుల్ని యంత్రాల ద్వారా కోసే పద్ధతిని అవలంబిస్తున్నారు. దానివల్ల జంతువయితే అవలీలగా చావగలుగుతుందిగాని అధిక రక్తస్రావం జరగకపోవటంతో చాలా వరకు రక్తం

జంతువు మాంసంలోనే ఉండిపోతుంది. అటువంటి మాంసం ఆరోగ్యానికి హానికరంగా పరిణమించవచ్చు. జంతువు మాంసం ధర్మసమ్మతం కావాలంటే అధికస్రావం జరగాలని ఇస్లాం ఆదేశిస్తోంది. అందుకని జంతువుల్ని కోయటానికి ఇస్లాం ధర్మం సూచించిన పద్ధతే అన్నివిధాలా శ్రేయస్కరం.

٦٤١ ـ وعن عائشةَ رضي الله عنها قالت: مَا خُيِّرَ رسولُ اللهِ ﷺ بَينَ أَمْرَينِ قَطُّ إلَّا أَخَذَ أَيسَرَهُما، مَا لَم يَكن إثماً، فَإن كَانَ إثماً، كَانَ أَبعَدَ النَّاسِ مِنْهُ. وَمَا انتَقَمَ رسولُ اللهِ ﷺ لِنَفْسِهِ في شَيءٍ قَطُّ، إلَّا أَن تُنتَهَكَ حُرْمَةُ اللهِ، فَيَنتَقِمَ لِلهِ تعالى. متفقٌ عليه.

641. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం)కు ఏవయినా రెండు విషయాల్లో ఒకదాన్ని అవలంబించే ఎంపిక స్వేచ్ఛ ఇస్తే ఆయన ఆ రెండింటిలో సులభమైన విషయాన్నే ఎంచుకునేవారు. అయితే ఆ విషయం పాపకార్యమయి ఉండకూడదు. ఆ విషయం పాపకార్యమయిన పక్షంలో అందరికన్నా ఎక్కువగా ఆయనే దానికి దూరంగా ఉంటారు. దైవప్రవక్త (సల్లం) ఎన్నడూ తన సొంత వ్యవహారంలో ఇతరులకు ప్రతీకారం చేయలేదు. కాని దేవుని నిషిద్ధ విషయాల్లో జోక్యం చేసుకుంటే మాత్రం ఆయన దైవం కోసం ప్రతీకారం చేసేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రవక్త తన అనుచర సమాజానికి ఆదర్శకర్తగా వ్యవహరిస్తాడు. ప్రవక్త వాక్కర్మల్ని ఆయన అనుచర సమాజం తమ పాలిట ఆదర్శప్రాయంగా భావిస్తుంది. అలాంటప్పుడు ప్రవక్తే స్వయంగా ఆచరణయోగ్యం కాని క్లిష్టమైన పద్ధతులు, విధానాలను అవలంబిస్తే తన అనుచర సమాజం కాఠిన్యానికి గురికావలసి వస్తుంది. అందుకే దైవప్రవక్త (సల్లం) ఎల్లప్పుడూ వీలైనంతవరకు సులభమైన విధానాలనే పాటించేవారు. శిక్షలు, ఆరాధనలు, విధులు ప్రతి విషయంలోనూ అనుచర సమాజ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించేవారు.

٦٤٢ - وعن ابنِ مسعودٍ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «أَلا أُخبِرُكُمْ بِمَنْ يَحْرُمُ عَلى النَّارِ - أَوْ بِمَنْ تَحْرُمُ عَلَيْهِ النَّارُ -؟ تَحْرُمُ عَلى كُلِّ قَرِيبٍ هَيِّنٍ لَيِّنٍ سَهْلٍ». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

642. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : నరకానికి ఎవరు (లేక) నరకం ఎవరిపై నిషిద్ధమో నేను మీకు తెల్పనా? ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సౌకర్యాన్ని కలగజేస్తూ, మృదుత్వం మార్దవాలతో వ్యవహరించే ప్రతి వ్యక్తిపై నరకం నిషిద్ధమే. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్'గా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని ప్రళయ వర్ణనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సన్నిహితంగా ఉండటమంటే తమ నడవడికతో, మంచి ప్రవర్తనతో ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకోవటమని అర్థం. అదేవిధంగా సౌకర్యాన్ని కలుగజేస్తూ మృదువుగా వ్యవహరించటమంటే ప్రాపంచిక వ్యవహారాల్లో వారిపట్ల అణకువతో, ప్రేమతో వ్యవహరించటమని భావం. ఈ హదీసులో కూడా ఉత్తమ నడవడికకు గల గొప్పదనం వివరించబడింది. దీనికి విశ్వాసంతో ప్రగాఢమైన సంబంధముంది. మనిషిని నరకాగ్ని నుంచి కాపాడేది ఆ విశ్వాసమే!

75వ అధ్యాయం

٧٥ ـ بَابُ الْعَفْوِ وَالإِعْرَاضِ عَنِ الْجَاهِلِينَ

మన్నింపుల వైఖరి, మూర్ఖుల పట్ల ఉపేక్షాభావం

قال الله تعالى: ﴿ خُذِ ٱلْعَفْوَ وَأْمُرْ بِٱلْعُرْفِ وَأَعْرِضْ عَنِ ٱلْجَٰهِلِينَ ﴾ [الأعراف: ١٩٩]. وقال تعالى: ﴿فَٱصْفَحِ ٱلصَّفْحَ ٱلْجَمِيلَ﴾ [الحجر: ٨٥]. وقال تعالى: ﴿ وَلْيَعْفُوا۟ وَلْيَصْفَحُوٓا۟ أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ ٱللَّهُ لَكُمْ ﴾ [النور: ٢٢]. وقال تعالى: ﴿ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ۗ وَٱللَّهُ يُحِبُّ ٱلْمُحْسِنِينَ﴾ [آل عمران: ١٣٤]. وقال تعالى: ﴿ وَلَمَن صَبَرَ وَغَفَرَ إِنَّ ذَٰلِكَ لَمِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴾ [الشورى: ٤٣]. والآيات في الباب كثيرة معلومة.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ప్రవక్తా! మృదుత్వం, మన్నింపుల వైఖరిని అవలంబించు, మంచిని ప్రబోధించు. మూర్ఖులతో వాదానికి దిగకు." *(అల్ ఆరాఫ్ : 199)*

"ప్రవక్తా! నీవు (వారి కుచేష్టలను) పెద్దమనిషి తరహాలో మన్నించు." *(అల్ హిజ్ర్ : 85)*

"వారిని క్షమించాలి, వారి (తప్పుల్ని) ఉపేక్షించాలి. మిమ్మల్ని అల్లాహ్ క్షమించాలని మీరు కోరుకోరా?" *(అన్ నూర్ : 22)*

"వారు (అంటే విశ్వాసులు) ఇతరుల తప్పుల్ని క్షమించేవారు - ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో యిష్టం." *(ఆలి ఇమ్రాన్ : 134)*

"ఎవరయినా సహనంతో వ్యవహరిస్తే, క్షమించివేస్తే అది పెద్ద సాహసంతో, దృఢ సంకల్పంతో కూడుకున్న పని." *(అష్ షూరా : 43)*

٦٤٣ ـ وعن عائشةَ رضي الله عنها أَنَّها قالت لِلنبيِّ ﷺ: هل أَتَى عَلَيْكَ يَوْمٌ كَانَ أَشَدَّ مِنْ يَوْمِ أُحُدٍ؟ قال: «لَقَدْ لَقِيتُ مِنْ قَوْمِكِ، وَكَانَ أَشَدُّ مَا لَقِيتُ مِنْهُمْ يَوْمَ

643. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం ఆమె ఒకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "మీకు ఉహుద్ యుద్ధం కంటే కఠినమైన రోజు ఎప్పుడయినా ఎదురయిందా?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ దైవ ప్రవక్త (సల్లం) ఇలా అన్నారు :

العَقَبَةِ، إِذْ عَرَضْتُ نَفسِي عَلى ابْن عَبْدِ يَالِيلَ بنِ عَبْدِ كُلالٍ، فَلَمْ يُجِبْنِي إلى ما أَرَدْتُ، فَانْطَلَقْتُ وَأَنَا مَهْمُومٌ عَلى وَجْهِي، فَلَمْ أَسْتَفِقْ إِلَّا وَأَنَا بِقَرنِ الثَّعَالِبِ، فَرَفَعْتُ رَأْسِي، فَإِذا أَنَا بِسَحَابَةٍ قَدْ أَظَلَّتني، فَنَظَرْتُ فَإِذا فِيها جِبرِيلُ عليه السلام، فَنَادَاني فقال: إِنَّ الله تعالى قَد سَمِعَ قَولَ قَومِكَ لَكَ، وَمَا رَدُّوا عَلَيكَ، وَقَد بَعَثَ إِلَيكَ مَلَكَ الجِبَالِ لِتَأمُرَهُ بِمَا شِئْتَ فِيهم، فَنَاداني مَلَكُ الجِبَالِ، فَسَلَّمَ عَلَيَّ ثُمَّ قَالَ: يَا مُحَمَّدُ! إِنَّ اللهَ قَدْ سَمِعَ قَولَ قَومِكَ لَكَ، وَأَنَا مَلَكُ الجِبَالِ، وَقَدْ بَعَثَني رَبِّي إِلَيكَ لِتَأمُرَني بِأَمرِكَ، فَمَا شِئتَ؟ إِنْ شِئْتَ أَطْبَقْتُ عَلَيهِمُ الأَخْشَبَينِ»

"నేను నీ జాతి ప్రజల చేతిలో అనేక బాధలు భరించాను. ఆ బాధల్లో ఉఖబా దినం నాకు అత్యంత వ్యధాభరితంగా గడిచింది. ఆ రోజు నేను (తాయెఫ్ నాయకుడయిన) అలీ బిన్ అబ్దె యాలీల్ బిన్ అబ్దె కులాల్‌ను కలిసి మాట్లాడాను. అతను నేను ఆశించి నట్లుగా నా సందేశాన్ని అంగీకరించ లేదు. నేను అక్కడినుండి తీవ్ర మన స్తాపంతో వెనుదిరిగాను. ఖర్నె సఆలిబ్ ప్రాంతం చేరుకున్న తరువాతగాని నేను ఆ బాధ నుండి కోలుకోలేకపోయాను. అప్పుడు నేను తలపైకెత్తి చూస్తే ఒక మబ్బు తునక నా మీద నీడ పట్టి ఉన్నట్లు కనిపించింది. కాస్త జాగ్రత్తగా పరిశీలించి చూస్తే ఆ మబ్బు తునక మధ్య జిబ్రయీల్ దూత కనిపించారు. ఆయన నన్ను పిలిచి, "మీ జాతి ప్రజలు మిమ్మల్ని అన్నమాటలు, మీకిచ్చిన సమాధానాలు దేవుడు విన్నాడు. ఆయన మీ దగ్గరికి పర్వత (సంచాలక) దూతను పంపాడు. ఈ జాతి ప్రజల విషయంలో మీరు ఏం ఆజ్ఞాపించదలచుకున్నారో ఈ దైవదూతను ఆజ్ఞాపించండి" అన్నారు. ఆ తరువాత పర్వత నిర్వహణ దూత నన్ను పలకరించాడు. "ముహమ్మద్! మీ జాతి ప్రజలు మిమ్మల్ని అన్నమాటలు దేవుడు విన్నాడు. నేను పర్వత (వ్యవ హారాల) దూతను. మీరు ఆజ్ఞాపించి నట్లు చేయమని దేవుడు నన్ను మీ దగ్గరికి పంపించాడు. మీరు ఏ ఆజ్ఞ

فقال النبيُّ ﷺ: «بَلْ أَرْجُو أَنْ يُخْرِجَ اللهُ مِنْ أَصْلَابِهِمْ مَنْ يَعْبُدُ اللهَ وَحْدَهُ لَا يُشْرِكُ بِهِ شَيْئاً» متفقٌ عليه. «الأَخْشَبَان»: الجَبَلان المُحِيطَان بمكَّة. والأَخْشَبُ: هو الجبل الغليظ.

ఇవ్వదలచుకున్నారో ఇవ్వండి. మీరు ఆజ్ఞాపించాలేగాని నేను ఈ జాతి ప్రజలను (రెండు వైపులా ఉన్న) కొండల్ని కలిపేసి నుజ్జునుజ్జు చేసేస్తాను" అన్నాడు.

అందుకు నేను, "వద్దు, (తొందరపడి అంత పని చేయకు) వీళ్ళు కాకపోయినా వీళ్ళ సంతానంలోనయినా ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, ఆయనకు మరెవ్వరినీ సాటి కల్పించకుండా ఉండేవారు పుడతారని నాకు నమ్మకం ఉంది" అని అన్నాను.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని యుద్ధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మదీనా నగరానికి సమీపంలో 'ఉహుద్' అనే కొండ ఉంది. అక్కడే ఉహుద్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో దైవప్రవక్త (సల్లం)గారి ముఖారవిందానికి స్వల్పంగా గాయాలయ్యాయి. బాణం దెబ్బతగిలి రెండు పళ్ళు కూడా ఊడిపోయాయి. ముష్కరమూకలు ఆయనమీద దాడి చేయటంతో ఆయన ఓ గుంతలో పడిపోయారు. అంతేకాదు ఆయనగారి సొంత బాబాయి హజ్రత్ హమ్జా (రజి) కూడా ఈ యుద్ధంలోనే అమరగతినొందారు. శత్రువులు ఆయన శవాన్ని ముక్కలు ముక్కలుగా నరికి చాలా దారుణంగా ప్రవర్తించారు. ఒకవిధంగా ఉహుద్ సంగ్రామ దినం దైవప్రవక్త (సల్లం) పాలిట అత్యంత కఠినమైన దినం. కాని అవన్నీ తన వ్యక్తిగతమైన బాధలు కాబట్టి ఆయన వాటిని ఉపేక్షించారు. ఇందుకు భిన్నంగా తాయెఫ్ వాసులు తన సందేశాన్ని నిరాకరించినప్పుడు మాత్రం ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన అనుచర సమాజం తన కళ్ళముందే నరకానికి గొనిపోయే కుచేష్టలకు పాల్పడుతుంటే ఆయన హృదయం పరి పరి విధాలా చింతించేది.

ఈ హదీసు ధార్మిక వ్యవహారాల్లో కష్టాలు, బాధలు ఎదురయినప్పుడు వాటిని ఓర్చుకొని సహన స్థయిర్యాలను ప్రదర్శించాలని ప్రబోధిస్తోంది. ధర్మప్రచార కార్యక్రమమంటే నల్లేరుపై నడకలా సాగేదికాదు. ధర్మ ప్రచార కార్యక్రమానికి పూనుకున్న తరువాత ఎన్నో కష్టాల్ని ఎదుర్కొనవలసి వస్తుంది. వ్యయప్రయాసలకు ఓర్చుకోవాల్సి వస్తుంది. ప్రజల నుండి తిట్లు, శాపనార్థాలు వినాల్సివస్తుంది. వాటికి అదరక, బెదరక మొక్కవోని గుండెబలంతో సహనస్థయిర్యాలను ప్రదర్శిస్తూ పనిచేసినప్పుడే ధర్మప్రచార కార్యం నెరవేరుతుంది.

٦٤٤ ـ وعنها قالت: ما ضَرَبَ رسولُ اللهِ ﷺ شَيْئاً قَطُّ بِيَدِهِ، وَلَا امْرَأَةً وَلَا خَادِماً، إِلَّا أَن يُجَاهِدَ في سَبِيلِ اللهِ، وما نِيلَ مِنْهُ شَيءٌ قَطُّ فَيَنتَقِمَ مِنْ صَاحِبِهِ، إِلَّا أَنْ يُنتَهَكَ شَيءٌ مِنْ مَحَارِمِ اللهِ تعالى، فَيَنْتَقِمَ لِلهِ تعالى. رواه مسلم.

644. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) తన చేత్తో ఎవర్నీ దండించలేదు. ఏ స్త్రీని గాని, బానిసనుగాని కొట్టలేదు. అయితే ఆయన దైవమార్గంలో యుద్ధం మాత్రం చేసేవారు. ఆయనకు ఎవరివల్లనయినా బాధకలిగితే దానికాయన ప్రతీకారం చేసేవారు కారు. కాని ఎవరైనా దేవుడు నిషేధించిన విషయంలో జోక్యం చేసుకుంటే మాత్రం ఆయన దైవం కోసం ప్రతీకారం చేసేవారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

٦٤٥ ـ وعن أَنس رضي الله عنه قال: كُنتُ أَمْشِي مَعَ رسولِ اللهِ ﷺ، وعليهِ بُردٌ نَجْرَانِيٌّ غَلِيظُ الحَاشِيَةِ، فأَدرَكَهُ أَعْرَابِيٌّ، فَجَبَذَهُ بِرِدَائِهِ جَبْذَةً شَدِيدَةً، فَنَظَرتُ إلى صَفحَةِ عَاتِقِ النَّبِيِّ ﷺ، وَقَدْ أَثَّرَت بِهَا حَاشِيَةُ الرِّدَاءِ مِنْ شِدَّةِ جَبذَتِهِ، ثُمَّ قال: يَا مُحَمَّدُ! مُرْ لي مِن مَالِ اللهِ الَّذِي عِندَكَ. فَالتَفَتَ إِلَيهِ، فَضَحِكَ، ثُمَّ أَمَرَ لَهُ بِعَطَاءٍ. متفقٌ عليه.

645. హజ్రత్ అనస్ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) వెంట నడుస్తున్నాను. ఆ సమయంలో ఆయన దళసరి అంచులుగల నజ్రాన్ దుప్పటి కప్పుకొని ఉన్నారు. దారిలో ఓ పల్లెటూరి వ్యక్తి కలిసి ఆయన దుప్పటి పట్టుకొని గట్టిగా లాగాడు. నేను దైవప్రవక్త (సల్లం) భుజం వంక చూస్తే, అలా గట్టిగా లాగటం వల్ల దుప్పటి అంచులు గీసుకు పోయి ఆయన భుజం కందిపోయి ఉంది. ఆ పల్లెటూరి వ్యక్తి అంతటితో ఊరుకోక, "దేవుడు మీకిచ్చిన సొమ్ములో నుంచి నాక్కొంచెం ఇప్పించరూ!" అని అడిగాడు. దానికి దైవప్రవక్త (సల్లం) అతని వైపు తిరిగి చూసి నవ్వుతూ ఇతనికి కొంతధనం ఇవ్వండి" అని (తన సహచరుల్ని) ఆజ్ఞాపించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٦٤٦ ـ وعن ابن مسعودٍ رضي الله عنه قال: كأنِّي أَنظُرُ إلى رسولِ اللهِ ﷺ يَحكِي نَبِيّاً مِنَ الأنبياءِ، صَلَواتُ اللهِ وَسَلَامُه عَلَيهم، ضَرَبَهُ قَومُهُ فَأَدمَوْهُ، وَهُوَ يَمسَحُ الدَّمَ عَنْ وَجهِهِ، وَيَقول: «اللَّهُمَّ اغفِر لِقَومي فَإنَّهُم لَا يَعْلَمُونَ» متفقٌ عليه.

646. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకానొక ప్రవక్తకు సంబంధించిన సంఘటనను వివరిస్తున్నప్పుడు నేను చూశాను. ఇప్పటికీ నాకు దైవప్రవక్త (సల్లం) నా కళ్లెదుట ఆ సంఘటన వివరిస్తున్న అనుభూతి కలుగుతోంది. ఆ ప్రవక్తను ఆయన జాతి ప్రజలు రక్తం కారేలా కొట్టారు. అయినా కూడా ఆ ప్రవక్త తన మొహం మీది రక్తాన్ని తుడుచుకుంటూ, "దేవా! నా జాతి ప్రజలను క్షమించు, వీళ్ళు తెలీక ఇలా చేస్తున్నారు" అని ప్రార్థించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన ప్రవక్త ఎవరో కాదు, స్వయానా ముహమ్మద్ ప్రవక్తేనని పండితులు రాశారు. ఇది కూడా ఆయనలోని గొప్ప నైతికతకు అపూర్వ నిదర్శనం. తనకు తన జాతివారి నుంచి ఎదురైన అనుభవాన్ని ఆయన అన్యాపదేశంగా చెప్పారేగాని వారిపేరు ప్రస్తావించలేదు. తాయిఫ్ నగరంలో ధర్మప్రచార కార్యం నిర్వహించినప్పుడు ఆయనకు ఈ అనుభవం ఎదురైందని మనందరికీ తెలుసు!

٦٤٧ ـ وعن أَبي هريرةَ رضي الله عنه أَن رسولَ اللهِ ﷺ قال: «لَيسَ الشَّديدُ بِالصُّرَعَةِ، إنَّمَا الشَّديدُ الَّذي يَملِكُ نَفْسَهُ عِندَ الغَضَبِ» متفقٌ عليه.

647. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కుస్తీపట్టి ఇతరులను చిత్తుచేసేవాడు పరాక్రమశాలి (పహిల్వాను) కాడు. కోపం వచ్చినప్పుడు తన్ను తాను అదుపులో పెట్టుకోగలిగినవాడే నిజమైన పరాక్రమశాలి.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

76వ అధ్యాయం

٧٦ ـ بَابُ احْتِمَالِ الأَذَى

కష్టాలు ఎదురైనప్పుడు సహనం వహించటం

قال الله تعالى: ﴿ وَٱلْكَٰظِمِينَ ٱلْغَيْظَ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ۗ وَٱللَّهُ يُحِبُّ ٱلْمُحْسِنِينَ ﴾ [آل عمران: ١٣٤]، وقال تعالى: ﴿ وَلَمَن صَبَرَ وَغَفَرَ إِنَّ ذَٰلِكَ لَمِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴾ [الشورى: ٤٣]. وفي الباب: الأحاديث السابقة في الباب قبله.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

వారు (విశ్వాసులు) కోపాన్ని దిగ మ్రింగేవారు, ఇతరుల తప్పులను క్షమిం చేవారు - ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో యిష్టం."

(ఆలి ఇమ్రాన్ : 134)

ఎవరయినా సహనంతో వ్యవహరిస్తే, క్షమించివేస్తే అది పెద్ద సాహసంతో, దృఢ సంకల్పంతో కూడుకున్న పని."

(అష్ షూరా : 43)

٦٤٨ ـ وعن أبي هريرةَ رضي الله عنه أن رجلاً قال: يارسولَ اللهِ! إنَّ لي قَرَابَةً أَصِلُهُمْ وَيَقْطَعوني، وَأُحسنُ إليهم وَيُسِيئُونَ إليَّ، وأحلُمُ عَنهم وَيَجْهَلُونَ عَلَيَّ! فقال: «لَئِنْ كُنْتَ كَمَا قُلْتَ فَكَأَنَّمَا تُسِفُّهُمُ المَلَّ

648. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నా బంధు వులు కొందరున్నారు. నేను వారితో సత్సంబంధాలు పెట్టుకోవాలని ప్రయత్నిస్తుంటే వారేమో నాతో తెగతెంపులు చేసుకోవాలని చూస్తున్నారు. నేను వారి పట్ల మంచిగా మెలగుతుంటే వారేమో నాకు కీడు తలపెడుతున్నారు. నేను వారిపట్ల ఉదార వైఖరిని అనుసరిస్తుంటే వారుమాత్రం నా పట్ల మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారు" అని మొరపెట్టు

وَلا يَزَالُ مَعَكَ مِنَ اللهِ تَعَالَى ظَهِيرٌ عَلَيهِم مَا دُمْتَ عَلَى ذٰلِكَ» رواه مسلم. وَقَد سَبَقَ شَرْحُهُ فِي (بَابِ صلة الأرحام).

కున్నాడు. అతని మాటలు విని దైవ ప్రవక్త (సల్లం) "నువ్వు చెప్పింది నిజమే అయితే (వాస్తవానికి) నువ్వు వారి నోళ్ళల్లో వేడి బూడిదను పోస్తున్నావనుకో. నువ్వు వారిపట్ల ఇలాగే సత్ప్రవర్తనతో మెలగుతున్నంత కాలం దేవుని తరపు నుండి వారికి వ్యతిరేకంగా ఒక సహాయకుడు నీ వెంట ఉంటాడు" అని చెప్పి పంపించారు. (ముస్లిం)

77వ అధ్యాయం

٧٧ - بَابُ الْغَضَبِ إِذَا انْتُهِكَتْ حُرُمَاتُ الشَّرْعِ وَالِانْتِصَارِ لِدِينِ اللهِ تَعَالَى

షరీఅత్ ఆదేశాల పట్ల అపచారం జరిగితే ఆగ్రహం వ్యక్తం చేయాలి, దైవధర్మానికి తోడ్పడాలి

قال الله تعالى: ﴿وَمَن يُعَظِّمْ حُرُمَٰتِ ٱللَّهِ فَهُوَ خَيْرٌ لَّهُۥ عِندَ رَبِّهِۦ﴾ [الحج: ٣٠]. وقال تعالى: ﴿إِن تَنصُرُوا۟ ٱللَّهَ يَنصُرْكُمْ وَيُثَبِّتْ أَقْدَامَكُمْ﴾ [محمد: ٧]

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఎవడైనా అల్లాహ్ విధించిన పవిత్ర నియమాలను గౌరవిస్తే, అది అతని ప్రభువు దృష్టిలో స్వయంగా అతడికి శ్రేష్ఠమైనది."

(అల్ హజ్ : 30)

"విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు సహాయం చేస్తే, ఆయన మీకు సహాయం చేస్తాడు, మీ పాదాలను స్థిరంగా ఉంచుతాడు"

(ముహమ్మద్ - 7)

٦٤٩ - وعن أبي مسعودٍ عقبةَ بنِ عمرو البدريِّ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إلى النبيِّ ﷺ، فقال: إنِّي لأتَأَخَّرُ عَن صَلاةِ الصُّبْحِ مِن أجْلِ فلانٍ ممَّا يُطِيل

649. హజ్రత్ అబూ మస్‌వూద్ ఉఖ్బా బిన్ అమ్ర్ బద్రీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఫలానా అతను నమాజ్ సుదీర్ఘంగా చేయిస్తుండటం వల్ల తను ఫజ్ర్ వేళ సామూహిక నమాజ్‌లో పాల్గొనలేక పోతున్నానని ఫిర్యాదు చేశాడు. ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) (ప్రజలకు ఉపన్యాసమిస్తూ) విపరీతమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు ఏ ఉపన్యాసంలోనూ ఆయన అంతగా కోపగించుకోవటం నేను చూడలేదు.

بِنَا! فَمَا رَأَيتُ النَّبيَّ ﷺ غَضِبَ في مَوعِظَةٍ قَطُّ أَشَدَّ مِمَّا غَضِبَ يَومئِذٍ؛ فقال: «يَا أَيُّهَا النَّاسُ! إِنَّ مِنكم مُنَفِّرين. فأَيُّكم أَمَّ النَّاسَ فَليُوجِز؛ فإِنَّ مِنْ ورائِهِ الكَبيرَ والصَّغِيرَ وذا الحَاجَةِ» متفقٌ عليه.

అప్పుడాయన ప్రజలకు హితబోధచేస్తూ, "జనులారా! మీలో కొందరు ప్రజలకు ధర్మం పట్ల విరక్తిపుట్టించేవారున్నారు. బాగా గుర్తుంచుకోండి! మీలో ప్రజలకు నమాజ్ చేయించేవారు క్లుప్తంగా చేయించాలి. ఎందుకంటే మీ వెనుక నమాజ్ చేసేవారిలో వృద్ధులు, చిన్నపిల్లలు, పని మీద వెళ్ళాల్సినవారు కూడా ఉంటారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా నాలుగు విషయాలు బోధపడుతున్నాయి. ఒకటి : ప్రజలను ఇబ్బందుల్లో పడవేసే సమస్య గురించి ప్రజానాయకునికి ఫిర్యాదు చేయవచ్చు. రెండు : ధర్మాదేశాలు ఉల్లంఘించబడుతున్నప్పుడు కోపాన్ని వ్యక్తం చేయవచ్చు. మూడు : ముక్తదీలను దృష్టిలో పెట్టుకొని ఇమాము నమాజును మరీ సుదీర్ఘంగా కాకుండా సంక్షిప్తంగా చేయించాలి. నమాజు లేక ఖుర్ఆన్ పారాయణం సంక్షిప్తంగా చేయటమంటే దైవప్రవక్త విధానాన్ని, నమాజులో పాటించవలసిన కనీస స్థిమితాన్ని కూడా లెక్కచేయకుండా కాకి పొడిచినట్టు నేలమీద త్వరత్వరగా సజ్దాలు కొట్టి నమాజు ముగించేయటం కాదు. పైగా ఇమాము అయినవాడు ఇటు నమాజు విధులను చక్కగా నిర్వర్తిస్తూ అటు ముక్తదీలకు కూడా భారం అనిపించకుండా మధ్యరకమైన నమాజు చేయించాలి. ఇకపోతే నాల్గవ విషయం : ఇమాము అయినవాడు ప్రజలకు ఆరాధన మీద విసుగు పుట్టించే పద్ధతులను అవలంబించరాదు.

٦٥٠ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قَدِمَ رسولُ اللهِ ﷺ مِنْ سَفَرٍ، وقَدْ سَتَرْتُ سَهْوَةً لي بقِرامٍ فِيهِ تَمَاثِيلُ، فَلَمَّا رآهُ رسولُ اللهِ ﷺ هتكَهُ وَتَلَوَّنَ وجهُهُ وَقَالَ: «يَا عَائِشَةُ! أَشَدُّ النَّاسِ عَذَاباً عِندَ اللهِ يَوْمَ القِيَامَةِ الَّذينَ يُضَاهُونَ بِخَلقِ اللهِ» متفقٌ عليه. «السَّهْوَةُ»: كالصُّفَّةِ تَكُونُ بين يدي البيت. و«القِرام» بكسر القاف: سِتر رقيق، و«هتكه»: أفسد الصورة التي فيه.

650. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : నేను మా ఇంటి గుమ్మానికి ఒక తెర వ్రేలాడదీసి ఉంచాను. దాని మీద బొమ్మలు వేసి ఉన్నాయి. దైవప్రవక్త (సల్లం) ప్రయాణం నుంచి తిరిగొచ్చినప్పుడు దాన్ని చూసి (వెంటనే) ఆ బొమ్మల రూపాల్ని మార్చేశారు. ఆగ్రహంతో ఆయన ముఖవర్ణం మారిపోయింది. తర్వాత ఆయన నాతో, "ఆయిషా! దేవుని సృష్టిని పోలిన వాటిని

సృష్టించేవారికి ప్రళయదినాన అందరి కన్నా తీవ్రమైన శిక్ష విధించబడుతుంది" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణాలు)

٦٥١ ـ وعنها أنَّ قُرَيشاً أَهَمَّهُم شَأْنُ المَرأَةِ المَخزُومِيَّةِ التي سَرَقَتْ فقالوا: من يَكلِّمُ فِيها رسولَ اللهِ ﷺ؟ فقالوا: مَنْ يَجتَرِىءُ عليهِ إلا أُسَامَةُ بنُ زيدٍ حِبُّ رسولِ اللهِ ﷺ؟ فَكَلَّمَهُ أُسَامَةُ؛ فقال رسولُ اللهِ ﷺ: «أَتَشْفَعُ في حَدٍّ مِن حُدُودِ اللهِ تعالى؟!» ثم قامَ فَاخْتَطَبَ ثم قال: «إنما أَهْلَكَ مَنْ قَبْلَكُم أَنَّهُم كَانُوا إذَا سَرَقَ

651. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం : ఓసారి మఖ్‌జూమ్ కుటుంబానికి చెందిన ఒక స్త్రీ దొంగ తనం చేసింది. (ఆమెకు హస్తఖండన శిక్ష విధించబడుతుంద నటంతో) ఖురైషులు ఆందోళన చెందారు.

అప్పుడు వారు పరస్పరం సంప్రతించుకొని 'ఈ విషయమై దైవప్రవక్త (సల్లం)తో ఎవరు మాట్లాడతారు?' అని అన్నారు. వారిలో కొందరు సలహా ఇస్తూ ఒక్క ఉసామా బిన్ జైద్ తప్ప దైవప్రవక్త (సల్లం) దగ్గర ఎవరూ ఈ విషయం గురించి మాట్లాడలేరని, దైవప్రవక్త (సల్లం) ఆయన్ని అమితంగా అభిమానిస్తారని చెప్పారు. (చివరికి వారంతా ఉసామాను దైవప్రవక్త దగ్గర సిఫారసు చేయటం కోసం ఒప్పించారు). అలాగే ఉసామా వెళ్ళి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడారు.

అది విని దైవప్రవక్త (సల్లం) ఉసామాను మందలిస్తూ "ఏమిటీ...నువ్వు దేవుడు నిర్ణయించిన శిక్షలలో ఒక శిక్ష గురించి సిఫారసు చేయటానికి వచ్చావా?" అని అన్నారు.

فِيهِمُ الشَّرِيفُ تَرَكُوهُ، وإذا سَرَقَ فِيهِم الضَّعِيفُ أَقَامُوا عَلَيهِ الحَدَّ! وَايْمُ اللهِ، لو أَنَّ فَاطِمَةَ بنتَ محمدٍ سَرَقَتْ لَقَطَعْتُ يَدَهَا» متفقٌ عليه.

ఆ తర్వాత లేచి ప్రజల ముందు ఉపన్యసిస్తూ, "మీకు పూర్వం గతించిన జాతులను ఈ విషయమే నాశనం చేసింది. వారు తమలో పలుకుబడి గల వ్యక్తి ఎవరైనా దొంగతనం చేస్తే అతడ్ని శిక్షించకుండా వదలిపెట్టేవారు. అదే బలహీనుడైన వ్యక్తి ఎవరయినా దొంగతనం చేస్తే అతడికి శిక్ష విధించేవారు. దైవసాక్షి! ముహమ్మద్ కూతురు ఫాతిమా అయినా సరే దొంగతనం చేస్తే నేనామె చేతిని నరికి తీరుతాను" అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని శిక్షల ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

షరీఅత్ విధించిన శిక్షల్ని తగ్గించటానికిగాని, లేదా శిక్షాపద్ధతిని మార్చటానికిగాని మానవుల్లో ఎవరికీ హక్కులేదు. ఈ విషయంలో ఒకరు మరొకరి కోసం సిఫారసు చేయటం, ఒకరి సిఫారసును అంగీకరించటం అన్నీ అధర్మ కార్యకలాపాలుగానే పరిగణించబడతాయి. ఇస్లాం ధర్మమే మొట్టమొదటిసారిగా ప్రపంచానికి 'చట్టం దృష్టిలో సమానత'ను అందించింది. ప్రజలైనా, పాలకులైనా, కులీనులైనా, కులహీనులైనా, ధనికులైనా, నిరుపేదలైనా చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, పేరు ప్రతిష్ఠలు, కులగోత్రాల ప్రాతిపదికపై శిక్షాస్మృతిలో ఎలాంటి భేదభావం ఉండకూడదని ప్రబోధించింది.

٦٥٢ - وعن أنس رضي الله عنه أنَّ النَّبِيَّ ﷺ رَأَى نُخَامَةً في القِبلةِ، فَشَقَّ ذٰلِكَ عَلَيهِ حَتَّى رُؤِيَ في وَجهِهِ، فَقَامَ فَحَكَّهُ بِيَدِهِ فقال: «إن أَحَدكم إذا قَامَ في صَلاتِهِ فَإِنَّهُ يُنَاجِي رَبَّه، وإنَّ رَبَّهُ بَينَهُ وبَينَ القِبلَةِ، فَلَا يَبْزُقَنَّ أَحَدُكُم قِبَلَ القِبلَةِ،

652. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) (మస్జిదులో) ఖిబ్లావైపు (గోడమీద) కఫం పడి ఉండటం చూశారు. ఆ దృశ్యం చూసి ఆయన గగుర్పాటుకు లోనయ్యారు. ఆయన ముఖకవళికల్లోనూ దాని ప్రభావం కనిపించింది. వెంటనే లేచి తనే స్వయంగా దాన్ని గీకి శుభ్రపరిచారు. ఆ తరువాత ఇలా అన్నారు :

وَلكِن عَنْ يَسَارِهِ، أَوْ تَحْتَ قَدَمِهِ» ثُمَّ أَخَذَ طَرَفَ رِدائِهِ فَبَصَقَ فِيهِ، ثُمَّ رَدَّ بَعْضَهُ على بَعْضٍ فقال: «أَو يَفْعَلُ هٰكَذَا» متفقٌ عليه.

وَالأَمرُ بالبُصَاقِ عَنْ يَسَارِهِ أو تَحْتَ قَدَمِهِ هُوَ فِيما إذا كَانَ في غَيْرِ المَسجِدِ، فَأَمَّا في المَسجِدِ فَلاَ يَبصُقُ إلَّا في ثَوبِهِ.

మీలో ఎవరైనా నమాజ్ చేస్తున్నప్పుడు అతను తన ప్రభువుతో గుసగుస లాడుతుంటాడు. అతనికి ఖిబ్లా వైపునకు మధ్య అతని ప్రభువు ఉంటాడు. అందువల్ల మీలో ఎవరూ ముందు వైపు ఉమ్మివేయకూడదు. ఒకవేళ వేయ దలచుకుంటే ఎడమ వైపుగాని లేదా తన కాలిక్రిందగాని ఉమ్మివేసుకోవాలి.

ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) తన అంగవస్త్రంలోని ఒక మూలను ఎత్తి పట్టుకొని అందులో ఉమ్మివేసి వస్త్రాన్ని రెండు వైపులతో రుద్దివేస్తూ, "లేదా ఇలా చెయ్యాలి" అని అన్నారు. (బుఖారీ - ముస్లిం)

ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) ఇలా అంటున్నారు : ఎడమ వైపుగాని, కాలిక్రిందగాని ఉమ్మివేయాలనే ఆజ్ఞ మస్జిద్ వెలుపల నమాజ్ చేసే సందర్భానికి సంబంధించినది. అదే మస్జిద్‌లో ఉన్నప్పుడయితే ఒక్క అంగవస్త్రంలో తప్ప మరెక్కడా ఉమ్మి వేయకూడదు.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని నమాజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

మస్జిద్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, మలిన వస్తువులు కనిపిస్తే వాటిని వెంటనే మస్జిద్‌నుండి తొలగించాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. మస్జిద్‌లో అసలు ఉమ్మివేయరాదు. మస్జిద్ వెలుపల నమాజ్ చేస్తున్నప్పుడు ఖిబ్లావైపు మాత్రం ఉమ్మివేయకూడదు. ఒకవేళ అనివార్యమనుకుంటే ఎడమవైపుగాని లేదా కాలిక్రిందగాని ఉమ్మివేసుకోవాలి. మస్జిద్‌లోపల నమాజ్ చేస్తున్నప్పుడు ఉమ్మివస్తే రుమాలులోగాని, చేతిగుడ్డలోగాని ఉమ్మివేసి ఆ తర్వాత ఆ గుడ్డను రుద్దివేయాలి.

78వ అధ్యాయం

٧٨ ـ بَابُ أَمْرِ وُلاَةِ الأُمُورِ بِالرِّفْقِ بِرَعَايَاهُمْ وَنَصِيحَتِهِمْ وَالشَّفَقَةِ عَلَيْهِمْ وَالنَّهْيِ عَنْ غِشِّهِمْ، وَالتَّشْدِيدِ عَلَيْهِمْ، وَإِهْمَالِ مَصَالِحِهِمْ، وَالْغَفْلَةِ عَنْهُمْ وَعَنْ حَوَائِجِهِمْ

పాలకులు ప్రజలపట్ల మృదువుగా వ్యవహరించాలి. వారి శ్రేయాన్ని అభిలషించాలి, వారిని కరుణించాలి, వారిని మోసగించటం, వారిపట్ల కటువుగా వ్యవహరించటం, వారి ప్రయోజనాలను నిర్లక్ష్యం చేయటం, వారిని ఉపేక్షించటం చేయకూడదు

قال الله تعالى: ﴿ وَٱخْفِضْ جَنَاحَكَ لِمَنِ ٱتَّبَعَكَ مِنَ ٱلْمُؤْمِنِينَ ﴾ [الشعراء: ٢١٥]. وقال تعالى: ﴿ ۞ إِنَّ ٱللَّهَ يَأْمُرُ بِٱلْعَدْلِ وَٱلْإِحْسَٰنِ وَإِيتَآئِ ذِى ٱلْقُرْبَىٰ وَيَنْهَىٰ عَنِ ٱلْفَحْشَآءِ وَٱلْمُنكَرِ وَٱلْبَغْىِ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴾ [النحل: ٩٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"విశ్వాసులలో నిన్ను అనుసరించేవారిపట్ల మృదువుగా మెలగు." *(అష్ షుఅరా : 215)*

న్యాయం చెయ్యండి అనీ, ఉపకారం చెయ్యండి అనీ, బంధువుల హక్కులు నెర వేర్చండి అనీ అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు. చెడునూ, అశ్లీలతనూ, అన్యాయాన్నీ, మితిమీరి ప్రవర్తించటాన్నీ నిషేధిస్తున్నాడు. ఆయన మీకు హితబోధ చేస్తున్నాడు, మీరు గుణపాఠం నేర్చుకోవాలని. *(అన్ నహ్ల్ : 90)*

٦٥٣ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «كُلُّكم رَاعٍ، وكُلُّكم مَسؤُولٌ عَنْ رَعِيَّتِهِ: الإمامُ رَاعٍ وَمَسْؤُولٌ عَنْ رَعِيَّتِهِ، وَالرَّجُلُ رَاعٍ في أَهْلِهِ وَمَسؤُولٌ عَنْ رَعِيَّتِهِ، وَالمَرأَةُ رَاعِيَةٌ في بَيتِ زَوجِها وَمَسؤُولَةٌ عَنْ

653. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ప్రతి మనిషీ ఓ బాధ్యతగల వ్యక్తి. మిమ్మల్నందరినీ తమ తమ బాధ్యతల గురించి (దేవుని సన్నిధిలో) ప్రశ్నించటం జరుగుతుంది. పాలకుడు (ప్రజా సంక్షేమానికి) బాధ్యుడు. అతన్ని తన బాధ్యత విష

رَعِيَّتِهَا، وَالخَادِمُ رَاعٍ فِي مَالِ سَيِّدِهِ وَمَسؤُولٌ عَنْ رَعِيَّتِهِ، وَكُلُّكُم رَاعٍ وَمَسؤُول عَنْ رَعِيَّتِهِ» متفقٌ عليه.

యమై ప్రశ్నించటం జరుగుతుంది. (సాధారణ) మనిషి తన పరివారానికి బాధ్యుడు. అతన్ని తన బాధ్యత (పరివారాన్ని) గురించి ప్రశ్నించటం జరుగుతుంది. అలాగే స్త్రీ కూడా తన భర్త ఇంటికి బాధ్యత వహిస్తుంది. ఆమె (కూడా) తన బాధ్యత విషయమై ప్రశ్నించబడుతుంది. సేవకుడు తన యజమాని సొమ్ముకు బాధ్యుడు. అతడూ తన బాధ్యత గురించి ప్రశ్నించ బడతాడు. కనుక మీలో ప్రతి ఒక్కడూ (తన కార్యక్షేత్రంలో) బాధ్యతగల వ్యక్తే. మీలో ప్రతి ఒక్కడూ తన బాధ్యత విషయమై ప్రశ్నించబడతాడు.

(బుఖారీ - ముస్లిం)

٦٥٤ ـ وعن أَبي يَعْلىٰ مَعْقِل بن يَسَارٍ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «ما مِنْ عَبدٍ يَسترعِيهِ اللهُ رَعِيَّةً، يَمُوتُ يَومَ يَمُوتُ وَهُوَ غَاشٌّ لِرَعِيَّتِهِ، إلا حَرَّمَ اللهُ عَلَيهِ الجَنَّةَ» متفقٌ عليه. وفي روايةٍ: «فَلَمْ يَحُطْهَا بِنُصحِهِ لَمْ يَجِدْ رَائِحَةَ الجَنَّةِ». وفي روايةٍ لمسلم: «مَا مِن أَمِيرٍ يَلِي أُمورَ المُسلِمينَ، ثُمَّ لَا يجهَدُ لَهُم، وَيَنصَحُ لَهُم، إلَّا لَمْ يَدْخُلْ مَعَهُمُ الجَنَّةَ».

654. దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ యాలా మాఖిల్ బిన్ యసార్ (రజి) తెలియజేశారు: దేవుడు ఏ దాసుని కయినా ఒకరి తాలూకు పాలనా బాధ్యతలు అప్పగించగా అతను తన పాలితులను మోసపుచ్చుతూ మరణిస్తే దేవుడు అతనికి స్వర్గాన్ని నిషేధిస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో, "అతను వారి సంక్షేమాన్ని కోరుకుంటూ వారి హక్కుల్ని కాపాడకపోతే అతనికి స్వర్గ పరిమళం కూడా దక్కదు" అని ఉంది.

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ముస్లింల వ్యవహారాలకు

బాధ్యతవహించే పాలకుడు వారి సమస్యల పరిష్కారం కోసం తగిన విధంగా శ్రమించకపోతే, వారి బాగును కోరుకోకపోతే అతను వారితోపాటు స్వర్గంలోకి ప్రవేశించలేడు."

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లింల పాలనా వ్యవహారాలకు బాధ్యత వహించటమంటే మాటలు కాదు. ముస్లిం సమాజమన్న తర్వాత వారికి సవాలక్ష సమస్యలుండవచ్చు. ముస్లింలకు బాధ్యుడైన వ్యక్తి వాటి పరిష్కార మార్గాలను తెలుసుకోవటం కోసం కృషి చేయవలసి ఉంటుంది. అతను గనక ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ, పూర్తి ఏకాగ్రతతో పనిచేయకపోతే దేవుని సన్నిధిలో నేరస్థుడిగా పరిగణించబడతాడు. తన పాలితులయిన ప్రజలు విశ్వాసం, సదాచరణల మూలంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు కాని తాను మాత్రం (బాధ్యతను మరచిన కారణంగా) ఆ భాగ్యానికి నోచుకోలేకపోతాడు. అందువల్ల ప్రజావ్యవహారాలకు బాధ్యత వహించే రాజులు, అధికారులు రాజ్య మదాంధకారంతో వ్యవహరించకుండా రేపు దైవసన్నిధిలో ఈ బాధ్యత నిర్వహణ గురించి ప్రశ్నించబడుతుందనే భీతిభావంతో మసలుకోవాలి. ప్రజలకు సంపూర్ణ న్యాయాన్ని, సుఖశాంతులను అందజేయటానికి అన్నివిధాలా కృషిచేయాలి.

٦٥٥ ـ وعن عائشةَ رضي الله عنها قالت: سمعتُ رسولَ اللهِ ﷺ يقول في بَيتي هذا: «اللَّهُمَّ مَنْ وَلِيَ مِنْ أَمرِ أُمَّتي شَيْئاً، فَشَقَّ عَلَيهم، فَاشقُق عليه، وَمَن وَلِيَ مِنْ أمر أُمَّتي شَيْئاً، فَرَفَقَ بِهم، فَارفُق بِهِ» رواه مسلم.

655. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఈ నా ఇంట్లో ఈ విధంగా ప్రార్థిస్తుండగా నేను విన్నాను : దేవా! ఎవరైనా నా అనుచర సమాజ వ్యవహారాలకు బాధ్యత వహించి, వారిని కష్టాల పాల్జేస్తే, నువ్వు కూడా అతన్ని కష్టాలపాల్జెయ్యి. మరెవరయినా నా అనుచర సమాజ వ్యవహారాలకు బాధ్యతవహించి, వారిపట్ల మృదువుగా మెలిగితే నువ్వు కూడా వారిపట్ల మృదువుగా వ్యవహరించు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

٦٥٦ ـ وعن أبي هريرة رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «كَانَتْ بَنُو إسرَائِيلَ تَسُوسُهُمُ الأَنْبِيَاءُ، كُلَّمَا هَلَكَ نَبِيٌّ خَلَفَهُ نَبِيٌّ، وَإِنَّهُ لَا نَبِيَّ بَعْدِي، وَسَيَكُونُ بعدي خُلَفَاءُ فَيَكْثُرُونَ» قالوا: يَا رسولَ الله! فَمَا تَأْمُرُنَا؟ قال: «أَوفُوا بِبَيعَةِ الأَوَّلِ فالأَوَّلِ، ثُمَّ أَعْطُوْهُمْ حَقَّهُم، وَاسأَلُوا اللهَ الَّذي لَكُم، فَإِنَّ اللهَ سَائِلُهُم عَمَّا استَرعَاهُم» متفقٌ عليه.

656. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ఇస్రాయీల్ జాతి రాజ్య వ్యవహారాలను దైవప్రవక్తలు నడిపే వారు. ఒక ప్రవక్త చనిపోగానే ఆయన స్థానంలో మరొక ప్రవక్త ఆయనకు వారసుడు అయ్యేవాడు. కాని నా తదనంతరం మాత్రం మరే దైవప్రవక్తా రాడు. కాకపోతే ఖలీఫాలు ఉంటారు, చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటారు.

ఈ మాట విని అనుచరులు, "దైవ ప్రవక్తా! ఈ సందర్భంగా తమరు మాకిచ్చే ఆజ్ఞ ఏమిటి?" అని అడిగారు. దానికి ఆయన, "మొదటగా ప్రమాణం చేసినవారి ప్రమాణాన్ని పూర్తిచేయండి. ఆ తర్వాతగాని వేరొకరితో ప్రమాణం చేయండి. వారి హక్కుల్ని నెరవేర్చండి. మీ హక్కుల గురించి దేవుణ్ణి ప్రార్థించండి. (వారు గనక బాధ్యతా నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే) దేవుడు ఏయే వ్యవహారాలకు వారిని బాధ్యులుగా చేశాడో ఆయా వ్యవహారాలను గురించి స్వయంగా దేవుడే వారిని నిలదీస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వతహాగా రాజకీయాలు చెడ్డవేమీ కావు. అవి చెడ్డవయితే దైవప్రవక్తలు వాటిని నిర్వహించేవారే కాదు. దైవప్రవక్తలు రాజ్య వ్యవహారాలు నడిపేవారంటే అర్థం ప్రభుత్వ నిర్వహణ, ప్రజా సంక్షేమం మొదలగు రాజకీయ బాధ్యతలన్నీ దైవప్రవక్తలే చూసుకునేవారు. పూర్వకాలంలో

ధార్మిక, ప్రాపంచిక వ్యవహారాలన్నీ మిళితమయి ఉండేవి. రెండింటినీ దైవప్రవక్తలే నిర్వహించేవారు. మన ప్రవక్త (సల్లం) తదనంతరం ఖ్యాతిగాంచిన నలుగురు ఖలీఫాల కాలంలో, ఆ తర్వాత కూడా చాలాకాలం వరకూ ఈ విధానమే అమల్లో ఉండంది. రాచరికపు వ్యవస్థలో ఒక రాజు తర్వాత అతని వారసులు రాజులుగా చెలామణి అయినట్లు ఇస్రాయీల్ జాతి ఆరంభకాలంలో ప్రభుత్వాన్ని నిర్వహించే ఒక దైవప్రవక్త చనిపోగానే ఆయన స్థానంలో మరొక దైవప్రవక్త ఆయనకు వారసుడిగా పరిపాలనా బాధ్యతలు చేపట్టేవారు.

కాని అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సల్లం)తో దైవప్రవక్తల పరంపర నిలిచిపోయింది. ఆయన తర్వాత ఇక మరే దైవప్రవక్తా ప్రభవించడు. కాకపోతే ఖలీఫాలు పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తారు. ఏకకాలంలో అనేకమంది అభ్యర్థులు ఖలీఫా పదవి కోసం ప్రాకులాడుతూ దేశంలో రాజకీయ సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రజలు మొట్టమొదటిసారిగా బైత్ (ప్రమాణం) ద్వారా ఎన్నుకున్న ఖలీఫాకే విధేయత చూపాలి, అతను అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాల్లో వేరొకరి అడుగులకు మడుగులు ఒత్తడం అధర్మం అని దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు.

ప్రభుత్వాధినేతల వల్ల జరిగే ప్రతి చిన్న లోపాన్నీ గోరంతను కొండంత చేసి ప్రచారం చేయటం, రాజ్యంలో అరాచకాన్ని సృష్టించి తిరుగుబాటు ధోరణులను అవలంబించటాన్ని ఇస్లామీయ షరీఅత్ విపరీతంగా గర్హిస్తుంది. అధికారులు పాలనా వ్యవహారాల్లో షరీఅత్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నంతకాలం ప్రజలు వారికి విధేయత చూపుతూ ఉండాలి. అంతేగాని ప్రతి చిన్న తప్పుకీ ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తే ఒకవైపు ఇస్లామీయ రాజ్యవ్యవస్థ దెబ్బతినటంతోపాటు మరోవైపు ఈ వైఖరి ప్రజల విశ్వాసానికే గొడ్డలిపెట్టు అవుతుంది.

٦٥٧ ـ وعن عائذ بن عمرو رضي الله عنه أَنَّهُ دَخَلَ عَلى عُبَيْدِ اللهِ بن زِيَادٍ، فقال له: أَيْ بُنَيَّ! إِنِّي سَمِعتُ رسولَ اللهِ ﷺ يقول: «إِنَّ شَرَّ الرُّعَاءِ الحُطَمَةُ» فإيَّاكَ أَن تَكُونَ مِنهُم. متفقٌ عليه.

657. ఒకసారి హజ్రత్ ఆయిజ్ బిన్ అమ్ర్ (రజి) ఉబైదుల్లాహ్ బిన్ జియాద్ దగ్గరికి వెళ్ళి, "చూడు నాయనా! 'ప్రజల పట్ల కఠినంగా వ్యవహరించే పాలకులు అతి నీచులు' అని దైవప్రవక్త (సల్లం) ప్రవచిస్తుండగా నేను విన్నాను. కనుక నువ్వూ వారిలాగా అవకుండా జాగ్రత్త పడు!" అని ఉపదేశించారు. *(ముస్లిం)*

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'హుతమా' అనే పదం వాడబడింది. హుతమా అంటే పశువుల్ని విపరీతంగా కొట్టిబాధించే కాపరులు అని అర్థం. ప్రజల హక్కులను కాలరాస్తూ, నిర్దాక్షిణ్యంగా హింసిస్తూ,

వారిమీద దారుణంగా అన్యాయానికి ఒడిగట్టే పాలకులను ఇక్కడ పశువుల పట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించే కాపరులతో పోల్చటం జరిగింది.

٦٥٨ ـ وعن أبي مَريَمَ الأَزدِيِّ رضي الله عنه، أنه قال لِمُعاوِيَةَ رضي الله عنه: سَمِعتُ رسولَ الله ﷺ يقول: «مَنْ وَلَّاهُ اللهُ شَيئاً مِن أُمورِ المُسلِمِينَ، فَاحتَجَبَ دُونَ حَاجَتِهِم وخَلَّتِهِم وفَقرِهِم، احتَجَبَ الله دُونَ حَاجَتِه وخَلَّتِهِ وفَقرِهِ يَوْمَ القِيامَةِ» فَجَعَلَ مُعَاوِيةُ رَجُلاً على حَوَائِجِ الناسِ. رواه أبو داود، والترمذي.

658. ఒకసారి హజ్రత్ అబూ మర్యమ్ అజ్దీ (రజి) దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని ముఆవియా (రజి)కు ఉపదేశిస్తూ చెప్పారు : దేవుడు ఎవరినయినా ముస్లింల కొన్ని వ్యవహారాలకు అధికారిగా నియమించినప్పుడు అతను వారి అవసరాలకు, అక్కరలకు, పేదరికానికి మధ్య అడ్డుగా నిలిస్తే (వారి అవసరాలను తీర్చకపోతే) ప్రళయదినాన దేవుడు కూడా అతని అవసరాలకు అక్కరలకు, పేదరికానికి అడ్డుగా ఉంటాడు.

హజ్రత్ ముఆవియా (రజి) (ఈ హదీసు విన్న తరువాత) ప్రజల అవసరాల గురించి తెలుసుకోవటానికి ఒక వ్యక్తిని నియమించారు.

(అబూ దావూద్, తిర్మిజీ)

(సుననె అబూదావూద్‌లోని పన్నుల ప్రకరణం, సుననె తిర్మిజీలోని ఆదేశాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఆటంకంగా పరిణమించటమంటే బాధిత ప్రజల్ని తమ దగ్గరికి రానీయకుండా అడ్డుకోవటమని అర్థం. ప్రజల కష్టనష్టాలను గురించి తెలుసుకోకుండా, తెలియపరిచేవారినీ దరిచేరనీయకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేసే నిరంకుశ ప్రభువులను ప్రళయదినాన దేవుడు తన కారుణ్యఛాయలకు బహుదూరంలో ఉంచుతాడు. వారిని అస్సలు పట్టించుకోడు. ఆ రోజు వారు కరుణామయుని సన్నిధికి వెళ్ళి తమ గోడుని వినిపించుకోవాలని ఎంతగానో అభిలషిస్తారు కాని వారికా భాగ్యం లభించదు.

79వ అధ్యాయం

٧٩ ـ بَابُ الْوَالِي الْعَادِلِ

న్యాయశీలుడైన పరిపాలకుడు

قال الله تعالى: ﴿ ۞ إِنَّ اللَّهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْإِحْسَانِ ﴾ [النحل: ٩٠]. وقال تعالى: ﴿ وَأَقْسِطُوا إِنَّ اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ ﴾ [الحجرات: ٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "న్యాయం చెయ్యండి అనీ, ఉపకారం చెయ్యండి అనీ, బంధువుల హక్కులు నెర వేర్చండి అనీ అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు."
(అన్ నహ్ల్ : 90)
"న్యాయం చేయండి, ఎందుకంటే అల్లాహ్ న్యాయం చేసేవారిని ప్రేమిస్తాడు."
(అల్ హుజురాత్ : 9)

٦٥٩ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «سَبْعَةٌ يُظِلُّهُمُ اللهُ في ظِلِّه يومَ لا ظِلَّ إلَّا ظِلُّهُ: إمَامٌ عَادِلٌ، وشَابٌّ نَشَأَ في عِبَادَةِ اللهِ تعالى، وَرَجُلٌ قَلبُهُ مُعَلَّقٌ في المَسَاجِدِ، وَرَجُلَانِ تَحَابَّا في اللهِ، اجتَمَعَا عليه، وَتَفَرَّقَا عَلَيه، ورجُلٌ دَعَتْهُ امرَأَةٌ ذَاتُ مَنصِبٍ وَجَمالٍ، فَقَال: إنِّي أَخَافُ اللهَ، وَرَجُلٌ تَصَدَّقَ بِصَدَقَةٍ، فَأَخْفَاهَا حَتَّى لَا تَعْلَمَ شِمَالُهُ ما تُنفِقُ يَمِينُهُ، ورَجُلٌ ذَكَرَ اللهَ خَالِياً فَفَاضَتْ عَينَاهُ» متفقٌ عليه.

659. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : దేవుని నీడ తప్ప మరె లాంటి నీడ కనిపించని (ప్రళయ) దినాన దేవుడు ఏడుగురు వ్యక్తుల్ని తన (కారుణ్య) నీడలో ఉంచుతాడు. ఆ ఏడుగురు : (1) న్యాయంగా పాలించిన పరిపాలకుడు (2) తన యవ్వనాన్ని దైవారాధనలో గడిపిన యువకుడు (3) మనసంతా మస్జిద్‌లోనే ఉండే వ్యక్తి (4) కేవలం దైవప్రసన్నత కోసం పరస్పరం ప్రేమించుకునే ఇద్దరు వ్యక్తులు (అలాగే), దైవప్రసన్నత ప్రాతిపదికగా పరస్పరం విడిపోయేవారు (5) అందం, అంతస్థూ కలిగివున్న స్త్రీ చెడుకార్యానికి పిలిస్తే తాను దేవునికి భయపడుతున్నానంటూ ఆమె కోరికను నిరాకరించిన వ్యక్తి (6) కుడిచేత్తో చేసింది ఎడమచేతికి

కూడా తెలియనంత గోప్యంగా దానాలు చేసిన వ్యక్తి (7) ఏకాంతంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకొని (ఆయన భీతితో) కన్నీరు కార్చిన వ్యక్తి. *(బుఖారీ - ముస్లిం)*

٦٦٠ - وعن عبدِ الله بنِ عمرو بنِ العاص رضي اللهُ عنهما قال: قال رسولُ اللهِ ﷺ: «إنَّ المُقْسِطِينَ عِنْدَ اللهِ عَلى مَنَابِرَ مِنْ نُورٍ: الَّذِينَ يَعْدِلُونَ في حُكْمِهِمْ وَأَهْلِيهِمْ وَمَا وَلُوا» رواهُ مسلم.

660. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : (ఇహ లోకంలో) న్యాయానికి కట్టుబడి ఉండే వారు దేవుని సన్నిధిలో వెలుగుతో నిండిన వేదికలపై ఉంటారు. న్యాయా నికి కట్టుబడి ఉండేవారంటే తమ స్వంత విషయాల్లో, కుటుంబం, ఇతర బాధ్య తల విషయంలో న్యాయంగా వ్యవహ రించేవారని అర్థం. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

٦٦١ - وعَن عَوفِ بنِ مَالِكٍ رَضِيَ اللهُ عنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقولُ: «خِيَارُ أَئِمَّتِكُمُ الَّذِينَ تُحِبُّونَهُمْ وَيُحِبُّونَكُمْ، وَتُصَلُّونَ عَلَيْهِمْ وَيُصَلُّونَ عَلَيْكُمْ، وَشِرَارُ أَئِمَّتِكُمُ الَّذِينَ تُبْغِضُونَهُم وَيُبْغِضُونَكُمْ، وَتَلْعَنُونَهُمْ وَيَلْعَنُونَكُمْ!» قَالَ: قُلْنا: يَا رَسُولَ اللهِ! أَفَلَا نُنَابِذُهُمْ؟ قَالَ: «لَا ، مَا أَقَامُوا فِيكُمُ الصَّلاةَ، لَا ،

661. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ (రజి) తెలియజేశారు: మీ పాలకుల్లో మీరు అభిమానించేవారు, మిమ్మల్ని అభిమానించేవారు, మీరు శ్రేయం కోరి ప్రార్థించేవారు, మీ శ్రేయం కోరి ప్రార్థించేవారు అత్యుత్తమ పాల కులు. ఇంకా మీ పాలకుల్లో మీరు అసహ్యించుకునేవారు, మిమ్మల్ని అసహ్యించుకునేవారు, మీరు ఛీత్కరిం చుకునేవారు, మిమ్మల్ని ఛీత్కరించు కునేవారే అత్యంత హీనులైన పాలకులు.

مَا أَقَامُوا فِيكُمُ الصَّلاةَ» رواهُ مسلم.
قوله: «تُصَلُّونَ عَلَيْهِمْ»: تَدْعُونَ لَهُمْ.

హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ ఇలా అంటున్నారు : రెండో మాట విని మేము సందేహపడుతూ, "దైవప్రవక్తా! మరి మేము అలాంటి పాలకులతో ప్రమాణాన్ని భగ్నం చేసి వారిపై తిరుగుబాటు చేయకూడదా?" అని అడిగాం. దానికాయన "లేదు, వారు మీ మధ్య నమాజ్ స్థాపించేవారుగా ఉన్నంతవరకూ (అలా చేయకండి), వారు మీమధ్య నమాజ్ స్థాపించేవారుగా ఉన్నంత వరకూ" అని అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మంచి, చెడు - రెండు రకాల పరిపాలకుల గురించీ చెప్పటం జరిగింది. కొందరు పరిపాలకులు ప్రజల సంక్షేమాన్ని, శ్రేయాన్ని కోరుకుంటూ వారికి న్యాయవంతమైన పరిపాలనను అందజేయటానికి కృషిచేస్తారు. అలాంటి పరిపాలకులు అత్యుత్తమ పరిపాలకులుగా ఖ్యాతిగడిస్తారు. ప్రజలు తమ అభిమాన ప్రభువులు, పాలకుల క్షేమం, శ్రేయాల కోసం దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు. ఆ సచ్ఛీలురైన పాలకులు కూడా తమ ప్రజల బాగుకోసం ప్రార్థిస్తూ ఉంటారు. ఆ విధంగా వారి రాజ్యం మూడు పూవులు ఆరుకాయలుగా సుఖసంతోషాలతో, శాంతి సౌమనస్యాలతో వర్ధిల్లుతూ ఉంటుంది.

మరోవైపు పాలకుల్లో కొందరు నీచులు, స్వార్థపరులు కూడా ఉంటారు. వారు నిత్యం తమ అధికారాన్ని, తమ వ్యక్తిగత ప్రయోజనాలను కాపాడుకోవటానికి మాత్రమే కృషి చేస్తుంటారు. ప్రజలకు న్యాయవంతమైన పరిపాలనను అందజేయాలనిగాని, వారి సమస్యలను పరిష్కరించాలనిగాని వారికి ఏమాత్రం ఆసక్తి ఉండదు. తత్కారణంగా ప్రజలు వారిని బహిరంగంగా కాకపోయినా లోలోన అయినా దూషిస్తారు. చరిత్రలో వారికి దుష్ట పరిపాలకులనే ముద్ర పడిపోతుంది.

ఈ హదీసు ద్వారా బోధపడే మరో ముఖ్య విషయం ఏమిటంటే పరిపాలకులు బహిరంగంగా దైవతిరస్కారానికి పాల్పడుతూ, ఇస్లామీయ గౌరవ చిహ్నాలను అవమాన పరచనంతవరకూ, నమాజ్‌ను స్థాపిస్తూ ఉన్నంతవరకూ - వారు దౌర్జన్యానికి పాల్పడేవారయినా సరే - ప్రజలు వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయరాదు. ఎందుకంటే చీటికి మాటికీ తిరుగుబాట్లు చేయటం వల్ల లాభంకన్నా నష్టమే ఎక్కువ జరుగుతుంది.

٦٦٢ ـ وعنْ عِيَاضِ بنِ حِمارٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقولُ: «أَهْلُ الجَنَّةِ ثَلاثَةٌ: ذُو سُلْطَانٍ مُقْسِطٌ مُوَفَّقٌ، وَرَجُلٌ رَحِيمٌ رَقِيقُ القَلْبِ لِكُلِّ ذِي قُرْبى وَمُسْلِمٍ، وعَفِيفٌ مُتَعَفِّفٌ ذُو عِيالٍ» رواهُ مسلم.

662. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇయాజ్ బిన్ హిమార్ (రజి) తెలియ జేశారు: "ముగ్గురు స్వర్గవాసులవుతారు. (ఒకడు:) న్యాయంగా పరిపాలించే, సదాచరణచేసే భాగ్యం కలిగివున్న రాజు (రెండోవాడు:) బంధువులు, ముస్లింల విషయంలో దయామయుడు, జాలి గుండె కలిగిన మనిషి. (మూడోవాడు:) అవసరాల్లో ఉండికూడా అడుక్కోని ఆత్మాభిమాని. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

80వ అధ్యాయం

٨٠ - بَابُ وُجُوبِ طَاعَةِ وُلَاةِ الأُمُورِ فِي غَيْرِ مَعْصِيَةٍ وَتَحْرِيمِ طَاعَتِهِمْ فِي الْمَعْصِيَةِ.

ధర్మసమ్మతమైన విషయాల్లో పాలకులకు విధేయత చూపటం విధి, అధర్మ విషయాల్లో వారికి విధేయత చూపటం నిషిద్ధం

قال الله تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَأُو۟لِى ٱلْأَمْرِ مِنكُمْ﴾ [النساء: ٥٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"విశ్వసించిన ప్రజలారా! విధేయత చూపండి అల్లాహ్‌కు, విధేయత చూపండి ప్రవక్తకు, మీలో అధికారం అప్పగించబడిన పెద్దలకు."

(అన్ నిసా : 59)

వివరణ :

పై దివ్య ఖుర్‌ఆన్ సూక్తిని నిశితంగా పరిశీలిస్తే మనకు ఒక విషయం బోధపడుతుంది. అల్లాహ్‌కు, ప్రవక్తకు అనే ముందు విధేయత చూపండి అనే పదం వాడబడిందిగాని అధికారం అప్పగించబడిన పెద్దలకు అనేమాట ముందు మాత్రం ఆ పదం వాడబడలేదు. ఇందులోని మర్మం ఏమిటంటే దేవునికి, దైవప్రవక్తకు - మరో మాటలో చెప్పాలంటే దైవగ్రంథానికి, దైవప్రవక్త దివ్య వచనాలకు ఎట్టిపరిస్థితుల్లోనయినా తప్పనిసరిగా విధేయత చూపవలసి ఉంటుంది. కాని పరిపాలకులకు చూపవలసిన విధేయత అలాంటిది కాదు. ఖుర్‌ఆన్, హదీసుల బోధనలకు అనుగుణంగా ఉండే పరిపాలకుల ఆదేశాలను తప్పకుండా పాటించాలి. కాని అందుకు విరుద్ధంగా ఉండే ఆదేశాల్ని మాత్రం తప్పకుండా త్రోసిపుచ్చాలి.

٦٦٣ - وعن ابنِ عمرَ رضيَ اللهُ عنهما عَنِ النَّبِيِّ ﷺ قال: «عَلى المَرْءِ المُسْلِمِ السَّمْعُ وَالطَّاعَةُ فِيما أَحَبَّ وَكَرِهَ،

663. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ముస్లిం అయిన ప్రతి వ్యక్తి తనకు ఇష్టమున్నా లేకపోయినాసరే (తమ నాయకుడు) చెప్పే మాటను వినాలి. (అతని ఆజ్ఞను)

إِلَّا أَنْ يُؤْمَرَ بِمَعْصِيَةٍ، فَإِذَا أُمِرَ بِمَعْصِيَةٍ فَلَا سَمْعَ وَلَا طَاعَةَ» متفقٌ عليه.

శిరసావహించాలి - పాపకార్యానికి పాల్పడమని అతడు ఆజ్ఞాపిస్తే తప్ప. ఒకవేళ (నాయకుడు స్వయంగా) పాప కార్యానికి పాల్పడమని ఆజ్ఞాపిస్తే మాత్రం దాన్ని శిరసావహించకూడదు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లింలు తమ నాయకులకు ఎంతవరకు విధేయత చూపాలో, ఏ విషయాల్లో వారిని అనుసరించాలో మరే విషయాల్లో వారితో విభేదించాలో నిర్ణయించటం జరిగింది. కనుక ముస్లిం పాలకులు దేవుడు, దైవప్రవక్త బోధనలు, ఇస్లామీయ షరీఅత్ ఆదేశాల పరిధిలో మసలుకోవటంలోనే తమ గౌరవం ఇమిడి ఉందని గ్రహించాలి. అలాగాకుండా హద్దుమీరి ప్రవర్తిస్తే పరలోక శిక్షతోపాటు ఇహలోకంలోనూ ఎన్నో అవమానాలకు గురికావలసి వస్తుంది.

٦٦٤ ـ وعنه قال: كُنَّا إِذا بَايَعْنَا رَسُولَ اللهِ ﷺ عَلى السَّمْعِ وَالطَّاعَةِ يَقُولُ لَنَا: «فِيما اسْتَطَعْتُمْ» متفقٌ عليه.

664. హజ్రత్ ఇబ్నె ఉమర్‌గారే చేసిన కథనం : మేము దైవప్రవక్త (సల్లం)తో 'వింటాము, శిరసావహిస్తాము' అని ప్రమాణం చేసినప్పుడు ఆయన మాతో "మీ శక్తిమేరకే" అని చెప్పేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లిం పాలకులు జారీచేసే ఆజ్ఞలు ఇస్లామీయ షరీఅత్‌కు అనుగుణంగా ఉండటంతోపాటు ప్రజల శక్తిసామర్థ్యాలకు మించనివిగా ఉండటం కూడా చాలా అవసరం. అలా కాని పరిస్థితుల్లో ప్రజలు వాటిని శిరసావహించకపోయినా తప్పులేదు. పాలకులు ప్రజలు మోయలేని భారాన్ని వారిపై మోపి వారి సహనాన్ని పరీక్షించే చర్యలకు పాల్పడకూడదు.

٦٦٥ - وعنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقول: «مَنْ خَلَعَ يَداً مِنْ طَاعَةٍ لَقِيَ اللهَ يَوْمَ القِيَامَةِ وَلا حُجَّةَ لَهُ، وَمَنْ مَاتَ وَلَيْسَ في عُنُقِهِ بَيْعَةٌ مَاتَ مِيتَةً جَاهِلِيَّةً» رواهُ مسلم. وفي روايةٍ له: «وَمَنْ مَاتَ وَهُوَ مُفَارِقٌ لِلْجَمَاعَةِ، فَإِنَّهُ يَمُوتُ مِيتَةً جَاهِلِيَّةً». «المِيتَةُ» بكسر الميم.

665. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) తెలియజేశారు: (ధర్మసమ్మతమైన విషయాల్లో తమ నాయకుని) విధేయత నుండి మడమ త్రిప్పుకునే వ్యక్తి ప్రళయదినాన దేవుణ్ణి కలుసుకున్నప్పుడు అతని దగ్గర ఎలాంటి ఆధారమూ ఉండదు. తన మెడలో ఎవరి ప్రమాణమూ లేని స్థితిలో మరణించేవ్యక్తి అజ్ఞానకాలపు చావు చస్తాడు. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : (ముస్లింల) సామూహిక వ్యవస్థ నుండి వైదొలగి మరణించేవ్యక్తి అజ్ఞాన కాలపు చావు చస్తాడు. (సహీహ్ ముస్లిం లోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లింలు తమ పాలకులకు తప్పనిసరిగా విధేయత చూపాలని, వారి విధేయతను ధిక్కరిస్తే మొత్తం ధర్మాన్నే ధిక్కరించినట్లవుతుందని ఈ హదీసుద్వారా కూడా బోధపడుతోంది. పాలకులకు అవిధేయులుగా ఉండి మరణించటాన్ని అజ్ఞానకాలపు చావు అని ఎందుకు అనబడిందంటే - ఇస్లాంకు పూర్వం అజ్ఞానకాలంలో ఒకే నాయకుణ్ణి అనుసరించాలనే నియమం ఉండేది కాదు. పైగా దాన్ని వారు ఎంతో అవమానకరంగా భావించేవారు. ఇస్లాం ధర్మం ఆ అస్తవ్యస్త వ్యవస్థను నిర్మూలించి నియమబద్ధమైన ఓ వినూత్న సమాజాన్ని స్థాపించింది. ప్రజలు తమ నాయకులకు తప్పకుండా విధేయత చూపాలని నొక్కివక్కాణించింది.

పై హదీసులో పరిపాలకుడు అంటే ముస్లింల సామూహిక వ్యవస్థకు అధికారికంగా ఎన్నికయిన నాయకుడని అర్థం. అంతేగాని ముస్లిం సమాజంలోని చిట్టిపొట్టి సంస్థలు, సంఘాల నాయకులని దాని అర్థం ఎంతమాత్రం కాదు. ఎందుకంటే వారు అధికారికంగా ఎన్నుకోబడినవారు కారు. వారికి అవిధేయత కనబరిస్తే దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని గాని, ముస్లింల సామూహిక వ్యవస్థకు విఘాతం కలుగుతుందని గాని భయం ఉండదు. అంచేత వారిపట్ల అవిధేయతను కనబరచటాన్ని దైవతిరస్కారం, ధర్మభ్రష్టతల అంతటి నేరంగా పరిగణించలేము. హదీసులో నాయకుని పట్ల అవిధేయత కనబరచటాన్ని దైవతిరస్కారంతో

సమానంగా చెప్పబడింది. దీనిద్వారా నాయకుడంటే ముస్లింల సామూహిక వ్యవస్థకు అధికారి కంగా ఎన్నుకోబడిన నాయకుడని అవగతమవుతుంది. అయితే ఇతర చిన్న చిన్న సంస్థల, సంఘాల నాయకుల్ని ఆయా సంస్థల సభ్యులు, కార్యకర్తలు గౌరవించాలి. షరీఅత్‌కు అనుగుణమైన విషయాల్లో తప్పనిసరిగా వారికి విధేయత చూపాలి. లేకపోతే సమాజంలోని ఏ సంస్థా, ఏ సంఘమూ నిలకడగా ఉండజాలదు. అయితే ఇలాంటి సంఘాల నుండి వైదొలగి పోవటం లేదా వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం దైవధిక్కారమంతటి ఘోరమైన నేరం మాత్రం కాదు.

٦٦٦ - وَعَنْ أَنَسٍ رضيَ الله عنه قال: قالَ رَسُولُ اللهِ ﷺ: «اسْمَعُوا وَأَطِيعُوا، وَإِنِ اسْتُعْمِلَ عَلَيْكُمْ عَبْدٌ حَبَشِيٌّ، كَأَنَّ رَأْسَهُ زَبِيبَةٌ» رواه البخاري.

666. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : (నాయకుల మాట) వినండి, వారికి విధేయత చూపండి. నేరేడు పండులాంటి తల గల ఒక నీగ్రోజాతి బానిస మీకు నాయకునిగా నియమించ బడినా సరే! (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నేరేడుపండు లాంటి తలగల వాడంటే చిన్న తలకాయతో వికృతంగా కనిపించే మనిషి అని అర్థం. చిన్న తలకాయ, నల్లని శరీర వర్ణం, దానికితోడు బానిసత్వం - ఇన్ని అవలక్షణాలున్న మనిషిని సాధారణంగా ఎవరూ గౌరవదృష్టితో చూడరు. కాని అలాంటి వ్యక్తి అయినాసరే; తన దైవభక్తి, ధర్మపరాయణత, బుద్ధికుశలతల ప్రాతిపదికపై నాయకునిగా నియమించబడితే ముస్లింలు అతనికి కూడా విధేయత చూపాలని పై హదీసు నొక్కివక్కాణిస్తోంది.

٦٦٧ - وعن أبي هريرةَ رضيَ اللهُ عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «عَلَيْكَ السَّمْعُ وَالطَّاعَةُ فِي عُسْرِكَ وَيُسْرِكَ وَمَنْشَطِكَ وَمَكْرَهِكَ وَأَثَرَةٍ عَلَيْكَ» رواهُ مسلم.

667. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు:కలిమిలోనూ, లేమిలోనూ, సంతోష సమయాల్లోనూ విచార వేళల్లోనూ (పాలకులు) నీకన్నా ఇతరులకు ప్రాధాన్యతనిచ్చినప్పుడు కూడా (వారి మాట) వినటం, శిరసా వహించటం నీ విధి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జాతీయ ప్రయోజనాల నిమిత్తం పరిపాలకుల ఆజ్ఞల్ని శిరసావహించటం చాలా అవసరం. అందుకే ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలకు బదులు జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సర్వకాల, సర్వావస్థల్లో నాయకులకు విధేయత చూపుతూ ఉండాలి. వారు షరీఅత్ హద్దులకు లోబడి ఉన్నంతవరకూ వారి ఆజ్ఞల్ని శిరసావహిస్తూనే ఉండాలి.

٦٦٨ ـ وعن عبدِ اللهِ بنِ عَمرٍو رضيَ اللهُ عنهما قال: كُنَّا مَعَ رسولِ اللهِ ﷺ في سَفَرٍ، فَنَزَلْنَا مَنْزِلًا، فَمِنَّا مَنْ يُصْلِحُ خِبَاءَهُ، وَمِنَّا مَنْ يَنْتَضِلُ، وَمِنَّا مَنْ هُوَ فِي جَشَرِهِ، إِذْ نَادَى مُنَادِي رسولِ اللهِ ﷺ: الصَّلاةَ جَامِعَةً. فَاجْتَمَعْنَا إلى رَسُولِ اللهِ ﷺ فقال: «إِنَّهُ لَمْ يَكُنْ نَبِيٌّ قَبْلِي إِلَّا كَانَ حَقّاً عَلَيْهِ أَنْ يَدُلَّ أُمَّتَهُ عَلَى خَيْرِ مَا يَعْلَمُهُ لَهُمْ، وَيُنْذِرَهُمْ شَرَّ مَا يَعْلَمُهُ لَهُمْ، وَإِنَّ أُمَّتَكُمْ هٰذِهِ جُعِلَ عَافِيَتُهَا فِي أَوَّلِهَا، وَسَيُصِيبُ آخِرَهَا بَلاءٌ وَأُمُورٌ تُنْكِرُونَهَا، وَتَجِيءُ فِتَنٌ يُرَقِّقُ بَعْضُهَا بَعْضاً، وَتَجِيءُ الفِتْنَةُ فَيَقُولُ المُؤْمِنُ: هٰذِهِ مُهْلِكَتِي، ثُمَّ تَنْكَشِفُ، وَتَجِيءُ الفِتْنَةُ فَيَقُولُ المُؤْمِنُ: هٰذِهِ هٰذِهِ، فَمَنْ أَحَبَّ أَنْ يُزْحْزَحَ عَنِ النَّارِ، وَيُدْخَلَ الجَنَّةَ، فَلْتَأْتِهِ مَنِيَّتُهُ وَهُوَ يُؤْمِنُ بِاللهِ وَاليَوْمِ الآخِرِ، وَلْيَأْتِ إِلَى النَّاسِ

668. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం : ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) వెంట ప్రయాణిస్తూ ఒకచోట మజిలీ చేశాము. అప్పుడు మాలో కొంత మంది తమ గుడారాలు చక్కబెట్టుకో సాగారు. మరికొంతమంది విలువిద్యల ప్రదర్శనలు జరుపుకోసాగారు. ఇంకొంత మంది పశువుల బాగోగులు చూడ టంలో నిమగ్నులై ఉన్నారు. అంతలో దైవప్రవక్త (సల్లం) గారి ప్రకటనకర్త 'నమాజ్ మొదలుకాబోతోంది' అని ప్రకటించాడు.

ఆ ప్రకటన విని మేమంతా దైవప్రవక్త (సల్లం) దగ్గరికి చేరుకున్నాం. అప్పు డాయన మమ్మల్ని ఉద్దేశ్యించి ఇలా బోధించారు : "నాకు పూర్వం వచ్చిన ప్రతి ప్రవక్తపై తన అనుచర సమాజాన్ని తాను వారికోసం శ్రేయోదాయకమైన ఆచరణలుగా భావించేవాటి వైపునకు నడిపించటం, తాను వారి పాలిట హాని కరమయిన ఆచరణలుగా భావించేవాటి నుండి హెచ్చరించటం విధిగా ఉండేది. ఇకపోతే మీ ఈ సమాజ శ్రేయం దాని తొల్దొలి (కాలం)లో ఉంది. దాని ఆఖరిలో పరీక్షలుంటాయి. మీరు అసహ్యించుకునే పనులు జరుగు

الَّذِي يُحِبُّ أَنْ يُؤْتَى إِلَيْهِ. وَمَنْ بَايَعَ إِمَاماً فَأَعْطَاهُ صَفْقَةَ يَدِهِ، وَثَمَرَةَ قَلْبِهِ، فَلْيُطِعْهُ إِنِ اسْتَطَاعَ؛ فَإِنْ جَاءَ آخَرُ يُنَازِعُهُ، فَاضْرِبُوا عُنُقَ الآخَرِ» رواهُ مسلم. قَوْلُهُ: «يَنْتَضِلُ» أَيْ: يُسَابِقُ بِالرَّمْيِ بِالنَّبْلِ وَالنُّشَّابِ. وَ«الجَشَرُ» بفتح الجيم والشين المعجمةِ وبالراء: وهيَ الدَّوابُّ الَّتِي تَرْعى وَتَبِيتُ مَكَانَهَا. وقوله: «يُرَقِّقُ بَعْضُهَا بَعْضاً» أي: يُصَيِّرُ بَعْضَهَا رَقِيقاً، أي: خَفِيفاً لِعِظَمِ مَا بَعْدَهُ، فالثَّانِي يُرَقِّقُ الأَوَّلَ. وقيلَ: مَعْنَاهُ: يَسُوقُ بَعْضُهَا إلى بَعْضٍ بِتَحْسِينِهَا وَتَسْوِيلِهَا، وقِيلَ: يُشْبِهُ بَعْضُها بَعْضاً.

తాయి. ఎన్నో ఉపద్రవాలు తలెత్తు తాయి. ఒక ఉపద్రవం మరో ఉప ద్రవాన్ని చిన్నదిగా చేసేస్తుంది. (తలెత్తే ప్రతి ఉపద్రవం తనకంటే ముందు వచ్చిన ఉపద్రవం కన్నా భయంకరంగా ఉంటుంది). ఒక ఉపద్రవం ఎదుర వటం చూసి విశ్వాసి, తనను నాశనం చేసే ఉపద్రవం అదేననుకుంటాడు. కాని అంతలో అది దూరమయిపోయి మరో ఉపద్రవం తలెత్తుతుంది. దాన్ని చూసి విశ్వాసి అన్నిటికన్నా పెద్ద ఉపద్రవం అదేననుకుంటాడు.

"ఎవరయితే నరకాగ్ని నుండి రక్షించబడి స్వర్గానికి పంపబడాలనుకుంటున్నాడో అతనికి తాను దేవుణ్ణి, అంతిమదినాన్ని విశ్వసిస్తూ ఉన్న తరుణంలో మరణం సంభవించాలి. ఇంకా అతను తన పట్ల, ఉత్తమ వ్యవహారం జరగాలని కోరుకుం టున్నట్లుగానే ప్రజలపట్ల కూడా ఉత్త మంగా వ్యవహరిస్తూ ఉండాలి. ఎవ రయినా ఏ నాయకునితోనయినా ప్రమాణం చేసి అతనికి తన హస్తం, హృదయాల ఫలాన్ని అందజేస్తే (అంటే మనసులో ఆ ప్రమాణాన్ని నెరవేర్చాలని గట్టిగా నిశ్చయించుకుంటే) అతను తన నాయకునికి వీలైనంతగా విధేయత చూపాలి. ఆ తర్వాత వేరే వ్యక్తి ఎవ రయినా అతన్ని లోబరుచుకోవాలనే ఉద్దేశ్యంతో అతనితో కొట్లాడితే ఆ వ్యక్తి తలను నరికివేయండి." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తొల్దొలి కాలమంటే దైవప్రవక్త సహచరులు, వారి అనుచరులైన తాబయీన్లు, వారి అనుచరులైన తబేతాబయీన్ల జీవిత కాలమన్నమాట. అదే వేరొక హదీసులో 'ఖైరుల్ ఖురూన్' (అత్యుత్తమకాలం)గా చెప్పబడింది. ఆ కాలం, దాని తర్వాత వచ్చిన కాలాలన్నిటికన్నా శ్రేష్ఠమయి నదిగా, శుభకరమైనదిగా వర్ణిల్లింది. ఆ తర్వాత కాలగమనంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఎన్నో ఉపద్రవాలు తలెత్తాయి. ఆ విధంగా ముస్లిం సమాజం సయితం చెడులకు, నీతి బాహ్యతలకు ఆలవాలమయిపోయింది.

ఉపద్రవాలు తలెత్తుతాయని ముందే చెప్పటంలోని ఉద్దేశ్యం సమాజాన్ని జాగరూక పరచటం, చెడుల నుండి హెచ్చరించటం, ప్రజల్ని ఉపద్రవాల పట్ల అప్రమత్తం చేయటం. అందుకే ఆ ఉపద్రవాల నుండి మనుషులు తమల్ని తాము కాపాడుకునే మార్గాన్ని కూడా సూచించటం జరిగింది. దేవునిపై, అంతిమ దినంపై మొక్కవోని విశ్వాసంతో ప్రజల పట్ల ఉత్తమంగా వ్యవహరిస్తూ,మంచి నడవడికను కలిగివుంటే ఆ ఉపద్రవాల వల్ల మనిషికి ఎలాంటి హాని జరగదని చెప్పబడింది.

ప్రళయ సమీపకాలంలో నాయకుల్లో పదవీ వ్యామోహం పెచ్చరిల్లుతుందని కూడా ఈ హదీసు సూచిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ మొట్టమొదటి నాయకునికే విధేయత చూపాలి. అతనితో కలిసి తిరుగుబాటుదారుల పీచమణచివేయాలి. వ్యతిరేకవాదుల కుంపట్లను కూల్చివేయాలి. అప్పుడే ఇస్లామీయ రాజ్యవ్యవస్థ పటిష్టంగా ఉండగల్గుతుంది.

٦٦٩ - وعن أبي هُنَيْدَةَ وائِلِ بن حُجْرٍ رضيَ اللهُ عنه قالَ: سَأَلَ سَلَمَةُ بنُ يَزِيدَ الجُعْفِيُّ رَسُولَ اللهِ ﷺ، فقالَ: يَا نَبِيَّ اللهِ! أَرَأَيْتَ إنْ قَامَتْ عَلَيْنَا أُمَرَاءُ يَسْأَلُونَا حَقَّهُمْ، ويمْنَعُونَا حَقَّنَا، فَمَا تَأْمُرُنَا؟ فَأَعْرَضَ عنه، ثمَّ سَأَلَهُ، فَقَالَ رَسُولُ

669. హజ్రత్ అబూ హునైదా వాయిల్ బిన్ హుజ్ర్ (రజి) కథనం : ఒకసారి సలమా బిన్ యజీద్ జూఫీ (రజి) దైవ ప్రవక్త (సల్లం)ను అడిగారు: "దైవప్రవక్తా! ఒకవేళ కొంతమంది (చెడ్డ) పరిపాలకులు మాపై నియమింపబడి కేవలం తమ హక్కుల గురించి మమ్మల్ని డిమాండ్ చేస్తూ, మా హక్కుల్ని కాలరాస్తుంటే అప్పుడు మేము ఏం చేయాలో చెబుతారా?" అని. దానికి దైవప్రవక్త (సల్లం) మొదటిసారి తలత్రిప్పుకున్నారు. (ఏ సమాధానం చెప్పలేదు). సలమా

اللهِ ﷺ: «اسْمَعُوا وَأَطِيعُوا؛ فَإِنَّما عَلَيْهِمْ مَا حُمِّلُوا، وَعَلَيْكُمْ مَا حُمِّلْتُمْ» رواهُ مسلم.

మళ్ళీ అదేమాట అడిగారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) సమాధానమిస్తూ, "(నాయకుల మాట) వినండి, వారికి విధేయత చూపండి. వారి బాధ్యతల భారాన్ని వారు మోస్తారు. మీ బాధ్యతల భారాన్ని మీరు మోయాలి" అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పాలకులు, పాలితులు - ఇరువురునూ తమ తమ కార్యక్షేత్రాల్లో బాధ్యతాయుతులేనని ఈ హదీసు చెబుతోంది. ఆ బాధ్యతా నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఆ పాపభారాన్ని తామే మోయవలసి ఉంటుంది. దానికి వారు ప్రళయదినాన శిక్షను అనుభవిస్తారు. అయితే పరిపాలకులు తమ విధులు సరిగ్గా నిర్వర్తించటం లేదని ప్రజలు కూడా అవిధేయతకు పాల్పడటానికి ఇస్లాం ధర్మం ఎంతమాత్రం అనుమతించదు. ఎందుకంటే ఒక తప్పును మరో తప్పుతో ప్రక్షాళించటం సాధ్యం కాదు. పైగా దానివల్ల రాజ్యంలో మరింత కల్లోలం చెలరేగుతుంది. అంతేకాదు, దేశప్రయోజనాల దృష్ట్యా పరిపాలకుల పట్ల అవిధేయతకు పాల్పడటంకన్నా వారి ఆగడాలను, అన్యాయాన్ని సహించటమే అన్ని విధాలా మంచిది. అయితే షరీఅత్ అనుమతి మేరకు, సంఘసంస్కరణకోసం కృషిచేయటం, పరిపాలకుల అన్యాయాన్ని ఎండగట్టటం, నాయకుల దౌర్జన్యాన్ని నిరసించటం, అదేవిధంగా మంచిని గురించి ఆజ్ఞాపించే, చెడుని నిర్మూలించే విధిని నిర్వర్తించటంలాంటి చర్యలు తిరుగుబాటు ధోరణుల క్రిందికి రావు. పైగా ప్రజలందరూ తమ శక్తిమేరకు వ్యక్తిగతంగా, సామూహికంగా ఇలాంటి చర్యలు చేపట్టటం చాలా అవసరం.

٦٧٠ ـ وَعَنْ عَبْدِ اللهِ بنِ مَسْعُودٍ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «إِنَّهَا سَتَكُونُ بَعْدِي أَثَرَةٌ، وَأُمُورٌ تُنْكِرُونَهَا!» قالوا: يا رَسُولَ اللهِ! كَيْفَ

670. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి తన అనుచరుల్ని ఉద్దేశ్యించి మాట్లాడుతూ, "నా తదనంతరం స్వార్థం రాజ్యమేలుతుంది. ఇంకా మీరు అసహ్యించుకునే ఎన్నో చెడు పనులు జరుగుతాయి" అన్నారు.

تَأْمُرُ مَنْ أَدْرَكَ مِنَّا ذٰلِكَ؟ قال: «تُؤَدُّونَ الحَقَّ الَّذي عَلَيْكُمْ، وَتَسْأَلُونَ اللهَ الَّذِي لَكُمْ» متفقٌ عليهِ.

అది విని సహచరలు, "దైవప్రవక్తా! మాలో ఎవరైనా ఆ కాలంలో గనక బ్రతికి ఉంటే అప్పుడు మమ్మల్ని ఏం చేయమంటారు?" అని అడిగారు. దానికి దైవప్రవక్త (సల్లం), "మీరు మీ బాధ్యతల్ని నిర్వర్తించాలి. మీకు రావలసిన హక్కుల్ని గురించి మాత్రం దేవుణ్ణి ప్రార్థించాలి" అని బదులిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

٦٧١ - وعن أبي هريرةَ رضي اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «مَنْ أَطَاعَنِي فَقَدْ أَطَاعَ اللهَ، وَمَنْ عَصَانِي فَقَدْ عَصَى اللهَ، وَمَنْ يُطِعِ الأَمِيرَ فَقَدْ أَطَاعَنِي، وَمَنْ يَعْصِ الأَمِيرَ فَقَدْ عَصَانِي» متفقٌ عليهِ.

671. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : నాకు విధేయత చూపితే దేవునికి విధేయత చూపినట్లవుతుంది. నా పట్ల అవిధేయత కనబరిస్తే దేవుని పట్ల అవిధేయత కనబరచినట్లవుతుంది. తమ నాయకునికి విధేయత చూపితే నాకు విధేయత చూపినట్లవుతుంది. తమ నాయకునిపట్ల అవిధేయత కనబరిస్తే నా పట్ల అవిధేయత కనబరచినట్లవుతుంది. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'నాయకుడు' అంటే అధికారంలో ఉన్న ముస్లిం పరిపాలకుడు, ఏదైనా ప్రాంతపు గవర్నరు, ముఖ్యమంత్రి, ప్రధానాధికారి మొదలగువారని అర్థం. వీరు అల్లాహ్ పట్ల అవిధేయతకు పాల్పడనంతవరకు ముస్లింలు వీరికి తప్పకుండా విధేయత చూపాలి. వీరికి విధేయత చూపకపోవటం చాలా పెద్ద పాపం. రాజ్యంలో శాంతిభద్రతలతోపాటు క్రమబద్ధత కూడా చాలా అవసరం. ప్రజలు తమ పరిపాలకులకు విధేయత పాటించినప్పుడే అది సాధ్యమవుతుంది.

٦٧٢ ـ وعن ابن عباس رضي الله عنهما أنَّ رسولَ اللهِ ﷺ قال: «مَنْ كَرِهَ مِنْ أَمِيرِهِ شَيئاً فَلْيَصبِر، فَإِنَّهُ مَنْ خَرَجَ مِنَ السُّلْطَانِ شِبْراً مَاتَ مِيتَةً جَاهِلِيَّةً» متفقٌ عليه.

672. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఎవరికయినా తమ నాయకునిలో ఏదయినా విషయం నచ్చకపోతే అతను సహనం వహించాలి. ఎవరయినా తమ పరిపాలకుని విధేయతా పరిధినుండి జానెడు దూరం మించిపోయినా సరే అతను అజ్ఞానపు చావును కొనితెచ్చుకుంటాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపద్రవాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

٦٧٣ ـ وعن أبي بكرةَ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «مَنْ أَهَانَ السُّلطَانَ أَهَانَهُ اللهُ» رواه الترمذي وقال: حديث حسن. وفي الباب أحاديث كثيرة في الصحيحِ، وقد سبق بعضها في أبواب.

673. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూబక్ర్ (రజి) తెలియజేశారు పరిపాలకుణ్ణి పరాభవించినవాణ్ణి దేవుడు అవమానానికి గురిచేస్తాడు.

తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు.

ఈ అధ్యాయానికి సంబంధించిన ప్రామాణికమైన హదీసులు ఇంకా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని వివిధ అధ్యాయాల క్రింద ఇంతకుముందే ప్రస్తావనకు వచ్చాయి.

(సుననె తిర్మిజీలోని ఉపద్రవాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

నాయకుణ్ణి పరాభవించటమంటే అతని ఆజ్ఞల్ని నిర్లక్ష్యం చేయటం, అతనికి విధేయత చూపకపోవటం అని అర్థం. దానిమూలంగా నాయకుని పరువుప్రతిష్ఠలు దెబ్బతింటాయి. రాజ్యంలో శాంతిసామనస్యాలు వర్ధిల్లాలంటే, నేరప్రవృత్తి ప్రబలకుండా ఉండాలంటే నాయకుల

పట్ల ప్రజల్లో భయభక్తులు ఉండటం చాలా అవసరం. మొత్తానికి నాయకులు బహిరంగంగా దైవధిక్కారానికి పాల్పడకుండా ఉండేంతవరకూ, నమాజ్ లాంటి ఇస్లామీయ విధుల్ని నెరవేరుస్తూ ఉన్నంతవరకూ న్యాయవంతమైన పరిపాలనను అందించటంలో వారివల్ల లోపాలు జరిగినా దేశప్రయోజనాల దృష్ట్యా, విజ్ఞతా వివేచనాల దృష్ట్యా ముస్లిం ప్రజానీకం తమ నాయకులకు విధేయత చూపటాన్ని మానుకోకూడదని ఇస్లాం ధర్మం నొక్కివక్కాణిస్తోంది.

ఇస్లాం ధర్మంలోని ఈ ఆదేశం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థకు పూర్తిగా భిన్నమైనది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పక్షంతోపాటు ప్రతిపక్షం కూడా తప్పనిసరిగా ఉంటుంది. అది ఎల్లప్పుడూ అధికారపక్షంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ఉంటుంది. సామాన్య ప్రజానీకాన్ని పాలకవర్గానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని పురికొల్పి అధికారాన్ని తమ హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటుంది. ఇస్లామీయ రాజ్యవ్యవస్థలో పాలకవర్గం, ప్రతిపక్ష వర్గమన్న ప్రసక్తే ఉండదు. అందరూ ఒకే సమాజంలోని సభ్యులు. ఒకే నావలో పయనిస్తున్న ప్రయాణీకుల్లాంటివారు. ఇందులో వ్యక్తిగత ప్రయోజనాలు, లక్ష్యాలకు బదులు ప్రజలందరి ఉమ్మడి ప్రయోజనాలు, లక్ష్యాలకు ప్రాధాన్యత ఉంటుంది. అంచేత పాలకుల వల్ల స్వల్పమైన తప్పులు జరిగినప్పుడు వారికి విధేయత చూపకపోవటం, వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం నేరంగా పరిగణించబడుతుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. ఈ తరహా వ్యవస్థలో తరచూ ఎన్నికలు జరుగుతుండటం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎన్నో కోట్ల, బిలియన్ రూపాయాల నష్టం వస్తుంది. అంతేకాదు, ఎన్నికల కాలంలో వివిధ పార్టీల కార్యకర్తలు ప్రచారాల పేరిట వీధుల్లో తిరిగి ప్రజలమధ్య విద్వేషాన్ని రగుల్గొల్పుతారు. ఈ చేష్టలు ఇస్లామీయ శాంతిదాయక బోధనలతో ఏమాత్రం పొసగవు. ఇస్లాంలో నాయకులు ఓ నిర్ణీత కాలంలోనే పరిపాలించాలన్న నియమం లేదు. చీటికి మాటికి నాయకుల్ని గద్దె దింపి క్రొత్తవారికి పట్టం కట్టటాన్ని కూడా ఇస్లాం ధర్మం గర్హిస్తుంది. ప్రజలు తమ నాయకుల తప్పుల్ని ఉపేక్షించాలని చెప్పటంలోని ఉద్దేశ్యం అదే. నాయకులకు వీలైనంత ఎక్కువ పరిపాలనా వ్యవధి లభించాలి. దానివల్ల దేశసమగ్రత దెబ్బతినకుండా ఉంటుంది. ప్రజల శ్రేయం కూడా అందులోనే ఇమిడి ఉంది.

81వ అధ్యాయం

٨١ ـ بَابُ النَّهْيِ عَنْ سُؤَالِ الإِمَارَةِ وَاخْتِيَارِ تَرْكِ الْوِلاَيَاتِ إِذَا لَمْ يَتَعَيَّنْ عَلَيْهِ أَوْ تَدْعُ حَاجَةٌ إِلَيْهِ

పదవుల్ని కాంక్షించకూడదు, తన అవసరం లేదనుకున్నప్పుడు ప్రభుత్వ పదవుల్ని వదిలేయటమే మంచిది

قال الله تعالى: ﴿تِلْكَ ٱلدَّارُ ٱلْآخِرَةُ نَجْعَلُهَا لِلَّذِينَ لَا يُرِيدُونَ عُلُوًّا فِى ٱلْأَرْضِ وَلَا فَسَادًا ۚ وَٱلْعَٰقِبَةُ لِلْمُتَّقِينَ﴾ [القصص: ٨٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"పరలోకంలోని గృహాన్ని మేము భూమిపై తమ పెద్దరికాన్ని కోరుకోనివారికీ, కల్లోలాన్ని సృష్టించగోరని వారికీ ప్రత్యేకించి ఉంచుతాము. మేలైన పరిణామం మాత్రం భయభక్తులు కలవారికే." *(అల్ ఖసస్ : 83)*

వివరణ :

పదవీవ్యామోహం గల వ్యక్తి ప్రపంచంలో పెద్దరికాన్ని కోరుకుంటాడు. ఇలాంటి పెద్ద మనుషుల మూలంగానే ప్రపంచంలో కల్లోలం చెలరేగుతుంది. పదవుల్ని కాంక్షించటం, వాటిని పొందటం కోసం కృషిచేయటం పరిణామం రీత్యా సాధారణంగా చెడుపనులుగానే పరిగణించబడతాయి. మనిషి ఎల్లప్పుడూ పదవులకు, ప్రాపంచిక పటాటోపాలకు దూరంగా ఉండటమే అన్ని విధాలా శ్రేయస్కరం.

٦٧٤ ـ وعن أبي سعيدٍ عبدِ الرحمٰنِ بنِ سَمُرَةَ رضي الله عنه قال: قال لي رسولُ الله ﷺ: «يَا عَبدَ الرَّحْمٰنِ بْنَ سَمُرَةَ، لا تَسأَلِ الإِمَارَةَ فَإِنَّكَ إِنْ أُعْطِيتَهَا عَنْ

674. హజ్రత్ అబూ సయీద్ అబ్దుర్రహ్మాన్ బిన్ సమురా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా హితోపదేశం చేశారు : "అబ్దుర్రహ్మాన్ బిన్ సమురా! నువ్వు ఎన్నటికీ పదవిని కోరుకోకు. ఎందుకంటే నువ్వు కోరుకోకుండానే నీకు పాలనాధికారాలు లభిస్తే ఆ బాధ్యతా నిర్వహణలో నీకు

غَيْرِ مَسْأَلَةٍ أُعِنْتَ عَلَيْهَا، وَإِنْ أُعْطِيتَهَا عَنْ مَسْأَلَةٍ وُكِلْتَ إِلَيْهَا، وَإِذَا حَلَفْتَ عَلَى يَمِينٍ، فَرَأَيْتَ غَيْرَهَا خَيْراً مِنْهَا فَأْتِ الَّذِي هُوَ خَيْرٌ، وَكَفِّرْ عَنْ يَمِينِكَ» متفقٌ عليه.

దైవసహాయం అందుతుంది. కాని ఒకవేళ నీ కోరిక మేరకు పాలనాధికారాలు లభిస్తే ఆ బాధ్యత అంతా నీదే అవుతుంది. (అందులో నీకు దైవ సహాయం లభించదు). అదేవిధంగా నువ్వు ఏదయినా పనిచేస్తానని మొక్కుకున్నప్పుడు ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా మరో పని చేయటం ఉత్తమమని భావిస్తే మొక్కుబడిని భంగం చేసుకొని ఆ ఉత్తమమైన పనే చెయ్యి. అయితే మొక్కుబడిని భంగం చేసినందుకు పరిహారం ఇచ్చుకోవాలి సుమా!"

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రమాణాలు మొక్కుబడుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'ఇమారత్' అంటే ప్రభుత్వం (అధికారం) లేదా దానికే సంబంధించిన ఏదైనా పదవి అని అర్థం. దానికోసం వెంపర్లాడటం, దాన్ని పొందటానికి కృషిచేయటాన్ని ఇస్లామీయ షరీఅత్ గర్హిస్తుంది. ఎందుకంటే ఇది చాలా పెద్ద బాధ్యత. దాన్ని నిర్వహించటమంటే మాటలుకాదు. అయితే ఎవరికయినా ఈ హోదా కోరుకోకుండానే లభిస్తే దాన్ని స్వీకరించటం తప్పు కూడా కాదు. ఎందుకంటే కార్యదక్షులు, యోగ్యులకే పదవులు కోరుకోకుండా లభిస్తాయి. అంతేకాదు, అలాంటివారికి బాధ్యతా నిర్వహణలో దైవసహాయం కూడా తోడుంటుంది. దీనికి భిన్నంగా వ్యామోహంతో పదవుల్ని చేజిక్కించుకునేవారు సాధారణంగా చవటలు, చేతకాని దద్దమ్మలై ఉంటారు. అలాంటి వారికి దైవసహాయం కూడా లభించదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాయకులు ధర్మాధర్మాలను లెక్కచేయకుండా రకరకాల కుత్సితాలు, కుతంత్రాలకు పాల్పడి అధికారాన్ని చేజిక్కించుకుంటున్నారు. ఫలితంగా ఎవరూ సమర్థవంతమైన పరిపాలనను అందజేయలేకపోతున్నారు. దానికి ఇంకో కారణం, వారిలో ఎవరికీ పరిపాలనా నిర్వహణలో దైవసహాయం లభించక పోవటమే.

ఈ హదీసులో చెప్పబడిన ఇంకో విషయం ఏమిటంటే ఎవరయినా ఏదయినా పని చేస్తానని ప్రమాణం చేసి, ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా మరో పని చేస్తే ఎక్కువ లాభం కలుగుతుందనుకుంటే అలాంటి పరిస్థితిలో ప్రమాణాన్ని భంగంచేసి ఉత్తమమైన పనే చేయాలి. అయితే ప్రమాణ భంగానికి పరిహారాన్ని మాత్రం చెల్లించాలి. పరిహారంగా ఒక బానిసకు విముక్తిని

ప్రసాదించాలి. లేదా పదిమంది నిరుపేదలకు మధ్యరకమైన భోజనం పెట్టాలి లేదా బట్టలు తొడిగించాలి. ఇవేవీ చేయలేమనుకుంటే మూడు రోజులు ఉపవాసవ్రతం పాటించాలి.

٦٧٥ ـ وعن أبي ذرٍّ رضي الله عنه قال: قال لي رسولُ اللهِ ﷺ: «يَا أَبَا ذَرٍّ! إِنِّي أَرَاكَ ضَعِيفاً، وَإِنِّي أُحِبُّ لَكَ مَا أُحِبُّ لِنَفْسِي، لَا تَأَمَّرَنَّ عَلى اثْنَيْنِ وَلَا تَوَلَّيَنَّ مَالَ يَتِيمٍ» رواه مسلم.

675. హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా ఉపదేశించారు : అబూ జర్ర్! నువ్వు నాకు బలహీనుడిలా కనిపిస్తున్నావు. కనుక నేను నా స్వయంకోసం యిష్టపడేదే నీ కోసం కూడా ఇష్టపడుతున్నాను. నువ్వు ఇద్దరు వ్యక్తులకు కూడా నాయకత్వం వహించకు. ఏ అనాధుని సొమ్ముకూ బాధ్యత వహించకు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ అబూజర్ర్ (రజి) సాత్వికులు, నిరాడంబర జీవి. ప్రాపంచిక వ్యవహారాల్లో ఆయన ఎక్కువగా ఆసక్తి కనబరచేవారు కారు. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆయనకు ఆ విధంగా హితోపదేశం చేశారు. పదవులు, బాధ్యతల విషయంలో ఆయన్ని బలహీనుడిగా ఖరారు చేశారు. ప్రాపంచిక విషయాల్లో ఆసక్తి కనబరిచేవారు మాత్రమే పదవులు, పరిపాలనా బాధ్యతల్ని నిర్వహించగలరు. ప్రపంచాన్ని అనహ్యించుకునేవారు, బాధ్యతల నుండి పారిపోయేవారు పరిపాలనా వ్యవహారాల్ని నిర్వహించలేరు.

٦٧٦ ـ وعنه قال: قلتُ: يا رسولَ اللهِ! أَلا تَسْتَعمِلُنِي؟ فَضَرَبَ بِيَدِهِ عَلى مَنْكِبِي ثُمَّ قَالَ: «يَا أَبَا ذَرٍّ! إِنَّكَ ضَعِيفٌ، وَإِنَّهَا أَمَانَةٌ، وَإِنَّهَا يَوْمَ القِيَامَةِ خِزْيٌ وَنَدَامَةٌ، إِلَّا مَنْ أَخَذَهَا بِحَقِّهَا، وَأَدَّى الَّذِي عَلَيهِ فِيها» رواه مسلم.

676. హజ్రత్ అబూజర్ర్ (రజి) గారే చేసిన కథనం : ఒకసారి నేను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మీరు నన్ను ఎక్కడైనా ప్రభుత్వాధికారిగా నియమించరెందుకు?" అని అడిగాను. అప్పుడు ఆయన (చిరుకోపంగా) తన చేత్తో నా భుజాన్ని తట్టి, "అబూజర్ర్! నువ్వు బలహీనుడివి. ఉద్యోగమనేది ఒక అమానతు (అప్పగింత). న్యాయంగా దాన్ని పొంది, దాని విధుల్ని

నిర్వర్తించేవారిని తప్ప (అసమర్థుల్ని) అది ప్రళయదినాన పరాభవానికి, పశ్చాత్తాపానికి గురిచేస్తుంది" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రభుత్వ, పాలనా వ్యవహారాలకు సంబంధించిన పదవుల్ని పొందటం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అయితే ఆయా పదవుల్ని పొందేవారిలో ముఖ్యంగా రెండు లక్షణాలుండాలి. ఒకటి : సమర్థత. రెండోది: కార్యదక్షత. ఈ రెండు లక్షణాలూ లేనివారు పదవుల్ని నిర్వహించటానికి అనర్హులు. ఉదాహరణకు ప్రజానాయకునిగా నియమించబడే వ్యక్తి ప్రజలకు న్యాయవంతమైన పరిపాలనను అందించే కార్యదక్షతతోపాటు తన విధుల్ని నిర్వర్తించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాలి. అలాగే ఏ పదవిని, ఏ ఉద్యోగాన్ని పొందాలన్నా తనలో ఆ రెండు లక్షణాలు ఉన్నాయో లేవో ముందుగానే చూసుకోవాలి.

٦٧٧ ـ وعن أبي هُريرةَ رضِيَ الله عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «إنَّكُمْ ستَحرِصونَ عَلى الإمَارَةِ، وَستَكُونُ نَدَامَةً يَوْمَ القِيَامَةِ» رواه البخاري.

677. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకానొక సందర్భంగా ఇలా అన్నారు : మీరు తప్పకుండా పదవుల కోసం వెంపర్లాడతారు. (కాని గుర్తుంచుకోండి!) ఈ విషయమే ప్రళయదినాన మిమ్మల్ని పశ్చాత్తాపానికి గురిచేస్తుంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం)

82వ అధ్యాయం

٨٢ - بَابُ حَثِّ السُّلْطَانِ وَالْقَاضِي وَغَيْرِهِمَا مِنْ وُلَاةِ الْأُمُورِ عَلَى اتِّخَاذِ وَزِيرِ صَالِحٍ وَتَحْذِيرِهِمْ مِنْ قُرَنَاءِ السُّوءِ وَالْقَبُولِ مِنْهُمْ

రాజులు, న్యాయమూర్తులు ఇంకా ఇతర ఉన్నతాధికారులు తమ కొలువులో సదాచార సంపన్నులైనవారినే ఉద్యోగులుగా నియమించుకోవాలి, వారిని చెడు సావాసాలకు దూరంగా ఉండాలని, వారి కానుకల్ని స్వీకరించకూడదని హెచ్చరిస్తూ ఉండాలి

قَالَ الله تعالى: ﴿ الْأَخِلَّاءُ يَوْمَئِذٍ بَعْضُهُمْ لِبَعْضٍ عَدُوٌّ إِلَّا الْمُتَّقِينَ ﴾ [الزخرف: ٦٧].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "ఆ రోజు భయభక్తులు కలవారు తప్ప (ప్రపంచంలోని మిగతా) స్నేహితులందరూ ఒకరి కొకరు శత్రువులై పోతారు."

(అజ్ జుఖ్‌రుఫ్ : 67)

వివరణ :

ప్రపంచంలో మంచి వ్యక్తుల మధ్య స్నేహం, ధర్మం, న్యాయం పరస్పర శ్రేయోభిలాషల ప్రాతిపదికగా జరుగుతుంది. అంచేత ఈ స్నేహాలు, ఈ భవబంధాలు ప్రళయదినాన కూడా వారిమధ్య నిలిచి ఉంటాయి. ఇమామ్ నవవీ (రహ్మాలై) పైన పేర్కొనబడిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తిని నిదర్శనంగా చేసుకొని ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాలనావ్యవహారాలు నిర్వహించటానికి సదాచార సంపన్నులైన వారినే తమ సహోద్యోగులుగా నియమించుకోవాలని అంటున్నారు. మంత్రులు, సలహాదార్లు ఇతర అధికారుల నియామకంలో దైవభక్తికి, ధర్మపరాయణతకు ప్రాధాన్యతనివ్వాలి. ఆ విధంగా నియమితులయ్యే అధికారులు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ, ఉన్నతాధికార్లకు మంచి సలహాలు ఇస్తూ దేశాన్ని ప్రగతిపథంలో నడిపించటానికి కృషిచేస్తారు. దీనికి భిన్నంగా అవినీతిపరుల్ని, స్వార్థప్రియుల్ని తమ సహోద్యోగులుగా నియమించుకుంటే అలాంటి వారు పై అధికారులను తమ చేతుల్లో కీలుబొమ్మలుగా చేసుకుంటారు. తాము

స్వయంగా పెడదోవల్లో నడవడంతోపాటు ప్రభుత్వాన్ని కూడా పెడదోవ పట్టిస్తారు. ఆ తర్వాత ప్రళయదినాన వారందరూ దైవనన్నిధిలో ఒండొకరిపై నిందారోపణలు చేసుకోవటం మొదలుపెడతారు.

٦٧٨ ـ عن أبي سعيدٍ وأبي هريرةَ رضي الله عنهما أن رسولَ اللهِ ﷺ قال: «مَا بَعَثَ اللهُ مِن نَبِيٍّ، وَلا اسْتَخْلَفَ مِنْ خَلِيفَةٍ إِلَّا كَانَتْ لَهُ بِطَانَتَانِ بِطَانَةٌ تَأْمُرُهُ بِالمَعْرُوفِ وَتَحُضُّهُ عليهِ، وَبِطَانَةٌ تَأْمُرُهُ بالشَّرِّ وَتَحُضُّهُ عليهِ، وَالمَعصُومُ من عَصَمَ اللهُ» رواه البخاري.

678. హజ్రత్ అబూ సయీద్ మరియు అబూ హురైరా (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: దేవుడు పంపిన ప్రతి ప్రవక్తకు, ఆయన తర్వాత ఎన్నికయిన ప్రతి ఖలీఫాకు ఇద్దరు ఆంతరంగికులుండేవారు. వారిలో ఒక ఆంతరంగికుడు మంచిని గురించి ఆదేశిస్తూ, దాన్ని ఆచరించమని ప్రేరేపించేవాడు. మరో ఆంతరంగికుడు చెడుని గురించి ఆదేశిస్తూ, దాన్ని ఆచరించమని ప్రేరేపించేవాడు. అయితే అలాంటి పరిస్థితుల్లో ఎవర్నయితే దేవుడు కాపాడుతాడో వారే సురక్షితంగా ఉండగలరు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని విధివ్రాత ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. దైవభీతి కలవారిని, నీతి నిజాయితీలు కలవారినే తమ ఆంతరంగికులుగా, సలహాదార్లుగా నియమించుకోవాలని ఈ హదీసు అన్యాపదేశంగా పరిపాలకులను ఆదేశిస్తోంది. అలాంటివారు పరిపాలకులకు మంచి సలహాలు ఇచ్చి అల్లకల్లోలం సృష్టించేవారి నుంచి రాజ్యాన్ని కాపాడుతారు. 2. పరిపాలకుడు దైవం మరియు దైవప్రవక్త ఆదేశాలకు కట్టుబడి పరిపాలన చేయాలి. అతని పరువు మర్యాదలు అందులోనే ఉన్నాయి. అంతేకాదు, దైవానికి దైవప్రవక్తకు విధేయత చూపే పరిపాలకుడు దుర్జనుల నుంచి, వారి కీడు నుంచి కూడా సురక్షితంగా ఉండగల్గుతాడు.

٦٧٩ ـ وعن عائشةَ رضيَ الله عنها قالتْ: قال رسولُ اللهِ ﷺ: «إذا أَرَادَ اللهُ

679. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : దేవుడు ఏ ప్రజానాయకునికయినా మంచి చేయాలని తలపెట్టి

بالأمير خيراً، جعَلَ له وزيرَ صدقٍ، إن نَسِيَ ذَكَّرَهُ، وَإن ذَكَرَ أعَانَهُ، وَإذَا أرَادَ بِهِ غَيْرَ ذٰلِكَ جعَلَ له وزيرَ سُوءٍ، إنْ نَسِيَ لَمْ يُذَكِّرْهُ، وَإنْ ذَكَرَ لَمْ يُعِنْهُ» رواه أبو داود بإسنادٍ جيدٍ على شرط مسلم.

నప్పుడు అతనికి సత్యబద్ధుడైన మంత్రిని అనుగ్రహిస్తాడు. అతను (పాలనా వ్యవహారాలకు సంబంధించిన విషయమే దయినా) మర్చిపోతే అతని మంత్రి అతనికి గుర్తుచేస్తాడు. తనకు గుర్తున్నప్పుడు కూడా అతను సహాయపడతాడు. ఒకవేళ దేవుడు ఆ నాయకునికి మరే దయినా (హాని) చేయాలని తలపెట్టినప్పుడు అతనికి ఏ దుష్టమంత్రినయినా అంటగడతాడు. తను (పాలనా వ్యవహారాల్లో) ఏదయినా మర్చిపోతే అతను గుర్తుచేయడు. తనకు గుర్తున్నప్పుడయినా అతను తనకు సహాయపడడు. (అబూదావూద్ దీనిని ముస్లిం షరతులకు అనుగుణంగా మంచి ఆధారాలతో నకలు చేశారు).

(సునన్ అబూదావూద్‌లోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏ నాయకునికయినా దైవభీతిపరులు, సదాచార సంపన్నులయిన మంత్రులు, సలహాదార్లు లభించి, నిత్యం ప్రయోజనకరమైన సలహాలు, సేవలను అందజేస్తూ, చెడుకార్యాల నుండి హెచ్చరిస్తూ ఉంటే దాన్ని దైవప్రసన్నతకు నిదర్శనంగా భావించాలి. అందుకు భిన్నంగా ఏ నాయకునికయినా ప్రభుత్వాన్ని తప్పుదోవపట్టించే స్వార్థపరులు, అవకాశవాదులయిన మంత్రులు, సలహాదార్లు లభిస్తే ఇహపరాల దృష్ట్యా ఆ రాజ్యం పతనావస్థకు చేరుకోబోతుందని గ్రహించాలి.

83వ అధ్యాయం

٨٣ - بَابُ النَّهْيِ عَنْ تَوْلِيَةِ الإِمَارَةِ وَالْقَضَاءِ وَغَيْرِهِمَا مِنَ الْوِلاَيَاتِ لِمَنْ سَأَلَهَا أَوْ حَرَصَ عَلَيْهَا فَعَرَّضَ بِهَا

పాలనాధికారాలను, న్యాయమూర్తి పదవిని అడిగేవారికి లేదా కాంక్షించేవారికి అలాగే వాటికోసం పైరవీలు చేసుకునేవారికి ఆ హోదాలు ఇవ్వకూడదు

٦٨٠ - عن أبي موسى الأشعري رضي الله عنه قال: دَخَلتُ على النَّبِيِّ ﷺ أَنَا وَرَجُلاَنِ مِن بَنِي عَمِّي، فقالَ أَحَدُهُمَا: يا رسولَ اللهِ! أَمِّرنَا عَلى بَعضِ مَا وَلَّاكَ اللهُ، عَزَّ وَجَلَّ، وَقال الآخَرُ مِثْلَ ذٰلِكَ، فقال: «إِنَّا وَاللهِ! لا نُوَلِّي هذا العَمَلَ أَحَداً سَأَلَه، أَو أَحَداً حَرَصَ عليهِ» متفقٌ عليه.

680. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం: ఓ రోజు నేను మా బాబాయి కుమారులిద్దరితో కలిసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాను. వారిద్దరిలో ఒకతను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! దేవుడు మిమ్మల్ని రాజ్యాధినేతగా చేసిన ప్రాంతాలలో కొన్నింటికి మమ్మల్ని గవర్నర్లుగా నియమించండి" అని కోరాడు. రెండొవ తను కూడా అదే కోరిక కోరాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) (చిరుకోపంతో), "దైవ సాక్షి! పదవులకోసం అప్పీలు చేసుకునే వారికి, పదవీ వ్యామోహపరులకు మేము ఈ పదవీ బాధ్యతల్ని అప్పగించం" అని ఖరాఖండీగా చెప్పేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఆదేశాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పదవీ కాంక్షాపరులు సాధారణంగా తమ స్వార్థప్రయోజనాల కోసమే ప్రభుత్వ పదవుల్ని చేజిక్కించుకోవటానికి ప్రయత్నిస్తారు. దానివల్ల దేశప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయి. ప్రభుత్వం ఏర్పడేది సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడటం కోసమేగాని కొద్దిమంది బడావ్యక్తుల పబ్బం గడవటం కోసం కాదు. ప్రజల కోసం ఏర్పడే ప్రభుత్వం ఆ ప్రజల ప్రయోజనాలనే కాపాడలేకపోయినప్పుడు ఇక ఆ ప్రభుత్వం ఉండి లాభమేంటి?

١ ـ كِتَابُ الآدَابِ
సంస్కార ప్రకరణం

84వ అధ్యాయం

٨٤ ـ بَابُ الْحَيَاءِ وَفَضْلِهِ وَالْحَثِّ عَلَى التَّخَلُّقِ بِهِ
వ్రీడ, దాని మహత్యం, దాన్ని అలవరచుకోవాలనే ఉపదేశం

٦٨١ ـ عن ابن عُمَرَ رضي الله عنهما أنَّ رسولَ اللهِ ﷺ مَرَّ عَلى رَجُلٍ مِنَ الأنْصَارِ وَهُوَ يَعِظُ أَخَاهُ في الحَيَاءِ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «دَعْهُ فَإنَّ الحَيَاءَ مِنَ الإيْمَانِ» متفقٌ عليه.

681. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఒకతని సమీపం నుండి వెళ్ళారు. ఆ సమయంలో అతను తన సోదరునికి "మరీ అంత ఎక్కువగా సిగ్గుపడకూడద"ని ఉపదేశిస్తున్నాడు. అది విని దైవప్రవక్త (సల్లం), "అతన్ని వదిలెయ్యి. నిస్సందేహంగా సిగ్గు కూడా విశ్వాసంలో అంతర్భాగమే" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో చెప్పబడిన వ్యక్తి చాలా ఎక్కువగా సిగ్గుపడేవాడని తెలుస్తోంది. అలాంటివారు ప్రాపంచిక వ్యవహారాల్లో యథేచ్ఛగా పనిచేయలేరు. సిగ్గు మనిషిని పాపకార్యాల నుండి, దగా, మోసం, కాపట్యాల నుండి కాపాడుతుంది. అందుకే అది విశ్వాసంలో అంతర్భాగమని చెప్పటం జరిగింది. ఈ లక్షణం మనిషికి పుట్టుకతో అలవడేదే. కాని మనిషి దాన్ని ధార్మికంగా ప్రయోజనకరమైనదిగా మలచుకోవాలి.

٦٨٢ ـ وعن عِمْرَانَ بنِ حُصَيْنٍ، رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «الحَياءُ لا يَأْتي إلَّا بِخَيْرٍ» متفقٌ عليه. وفي روايةٍ لمسلم: «الحَيَاءُ خَيْرٌ كُلُّه» أوْ قَالَ: «الحَيَاءُ كُلُّهُ خَيْرٌ».

682. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "సిగ్గు వల్ల మేలే జరుగుతుంది." (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : సిగ్గు పూర్తిగా ప్రయోజన దాయకమే. అంటే దాని పరిణామం మేలుతో కూడుకొని ఉంటుంది.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

సిగ్గు మనిషిని దైవం పట్ల అవిధేయతకు పాల్పడటం నుంచి, దుర్మడత నుంచి, ఇంకా ఎన్నో పాపకార్యాల నుంచి కాపాడుతుంది. ఫలితంగా దానివల్ల సమాజానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అంతేకాదు పాపకార్యాలకు దూరంగా మసలుకోవటం వల్ల దేవుని దృష్టిలో కూడా అతను సచ్ఛీలుడైన దాసుడిగా పరిగణించబడతాడు. కనుక ఏ విధంగానయినా సిగ్గు వల్ల మేలే జరుగుతుంది.

٦٨٣ ـ وعن أَبي هُريرةَ رضيَ الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «الإيْمَانُ بِضْعٌ وَسَبْعُونَ، أَوْ بِضْعٌ وَسِتُّونَ شُعْبَةً، فَأَفْضَلُهَا قولُ لا إلٰهَ إلا الله، وَأَدْنَاهَا إمَاطَةُ الأذَى عَنِ الطَّرِيقِ، وَالحَيَاءُ شُعْبَةٌ مِنَ الإيْمَانِ» متفقٌ عليه. «البِضْعُ» : بكسر الباءِ، ويجوز فتحها، وَهُوَ مِنَ الثَّلاثَةِ إلى العَشَرَةِ. وَ«الشُّعْبَةُ»: القِطْعَةُ وَالخَصْلَةُ. وَ«الإمَـاطَـةُ»: الإزَالَـةُ. وَ«الأذَى»: مَا يُؤْذِي كَحَجَرٍ وَشَوْكٍ وَطِينٍ وَرَمَادٍ وَقَذَرٍ وَنَحْوِ ذلكَ.

683. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : విశ్వాసానికి (ఈమాన్‌కు) డెబ్భై లేక అరవైకన్నా ఎక్కువ భాగాలున్నాయి. వాటిలో అత్యున్నత భాగం "లా ఇలాహ ఇల్లల్లాహ్" అని పలకటం. అయితే జనులు నడిచేదారిలో నుండి (రాళ్ళు, ముళ్ళవంటి) బాధాకరమైన వస్తువులను తొలగించటం అట్టడుగున ఉన్న భాగం. ఇంకా వ్రీడ (సిగ్గు) కూడా విశ్వాసానికి సంబంధించిన ఒక విభాగమే. (బుఖారీ - ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'సత్కార్యాలు అనేక రకాలు' అనే అధ్యాయంలో కూడా

వచ్చింది. ఇక్కడ మళ్లీ దీనిని ప్రస్తావించటంలోని ఉద్దేశ్యం ఏమిటంటే, విశ్వాసంలో ఎన్నో స్థాయిలు, అంతస్తులు ఉన్నాయనీ, వాటిలో సిగ్గుకు కూడా ఒక స్థానం ఉందనీ, పైగా సిగ్గు మానవ అంతరంగాన్ని తీర్చిదిద్దటంలో ఎంతో ప్రభావవంతమైన పాత్రను పోషిస్తుంది కనుక దానికి విశ్వాసంలో అత్యంత ముఖ్యస్థానం ఉందని తెలియజెప్పటం.

٦٨٤ - وعن أَبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه، قال: كان رسولُ الله ﷺ أَشَدَّ حَيَاءً مِنَ العَذْرَاءِ في خِدْرِهَا، فَإِذَا رَأَى شَيْئاً يَكْرَهُهُ عَرَفْنَاهُ في وَجْهِهِ. متفقٌ عليه. قال العلماءُ: حَقِيقَةُ الحَيَاءِ خُلُقٌ يَبْعَثُ عَلى تَرْكِ القَبِيحِ، وَيَمْنَعُ مِنَ التَّقْصِيرِ في حَقِّ ذِي الحَقِّ. وَرَوَيْنَا عَنْ أَبي القَاسِمِ الجُنَيْدِ رَحِمَهُ اللهُ قَالَ: الحَيَاءُ رُؤْيَةُ الآلاءِ - أَي النِّعَمِ - وَرُؤْيَةُ التَّقْصِيرِ، فَيَتَوَلَّدُ بَيْنَهُمَا حَالَةٌ تُسَمَّى حَيَاءً.

684. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇంటి మూలన పరదాలో ఉండే కన్నెపిల్ల కన్నా ఎక్కువ బిడియస్తులు. ఏదయినా అయిష్టకరమైన వస్తువుని చూసినప్పుడు ఆయనకు కలిగే అయిష్టతను మేమాయన మొహాన్ని చూసే గుర్తుపట్ట గలిగేవాళ్ళం. *(బుఖారీ - ముస్లిం)*

వాస్తవానికి వ్రీడ అనేది అసహ్యకరమైన విషయాలను వదలిపెట్టమని ప్రేరేపించే గుణమనీ, హక్కుదారునికి హక్కు ఇవ్వకుండా వెలితి చేయటాన్నుంచి ఆపే గుణమనీ పండితులు అభిప్రాయపడుతున్నారు. మేము నకలుచేసిన అబుల్ ఖాసిం జునైద్ (రహ్మతుల్లై) గారి అభిప్రాయం ప్రకారం వ్రీడ అంటే దేవుడు ప్రసాదించిన అనుగ్రహాల్ని, తమ వల్ల జరుగుతున్న తప్పుల్ని అవలోకనం చేసుకోవటం. ఆ రెండింటి మధ్య నుంచే వ్రీడ పుడుతుంది.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)

85వ అధ్యాయం

٨٥ ـ بَابُ حِفْظِ السِّرِّ

రహస్యాలను దాచటం

قال الله تعالى: ﴿ وَأَوْفُوا بِالْعَهْدِ إِنَّ الْعَهْدَ كَانَ مَسْئُولًا ﴿٣٤﴾ ﴾ [الإسراء: ٣٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. నిస్సందే హంగా వాగ్దానం విషయంలో మీరు నమా ధానం చెప్పవలసి ఉంటుంది."

(అల్ ఇస్రా : 34)

వివరణ :

ఒక వ్యక్తి మరొక వ్యక్తితో తనకు సంబంధిం చిన రహస్య విషయమేదయినా చెప్పినప్పుడు ఆ రహస్యాన్ని మూడోవ్యక్తికి తెలియకుండా దాచాలని కోరుకుంటాడు. ఆ విధంగా రహస్యం కూడా ఒక వాగ్దానమే. అలాంటి వాగ్దానాలను కూడా తప్పనిసరిగా నెరవేర్చాలి. పై సూక్తిలో వాగ్దానాన్ని నెరవేర్చటమంటే రహస్యాన్ని దాచటమని అర్థం.

٦٨٥ ـ عن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إِنَّ مِنْ أَشَرِّ النَّاسِ عِنْدَ اللهِ مَنْزِلَةً يَوْمَ القِيَامَةِ الرَّجُلَ يُفْضِي إِلى المَرْأَةِ وَتُفْضِي إِلَيْهِ ثُمَّ يَنْشُرُ سِرَّهَا» رواه مسلم.

685. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ప్రళయదినాన దేవుని దృష్టిలో స్థాయి రీత్యా అత్యంత నీచమయినవాడు ఎవడూ అంటే - ఆలుమగలు పరస్పరం సంభోగించు కున్న తరువాత ఆ రహస్యాలను ఇతరు లతో చెప్పుకునేవాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో 'యుఫ్‌జీ' అనే పదం వాడబడింది. యుఫ్‌జీ అంటే కలవటమని అర్థం. ఇక్కడ దాని భావం సంభోగించటం. సాధారణంగా నూతన వధూవరులకు శోభనం జరిగినప్పుడు తెల్లారిన తరువాత భర్త తన స్నేహితులతో, భార్య తన స్నేహితురాండ్రతో శోభన గదిలో జరిగిన

రహస్య విషయాలను గురించి చెప్పుకుంటారు. పై హదీసు ద్వారా అలా చెప్పుకోవటం ఘోర పాపమని తెలుస్తోంది. అలాంటి విషయాలకు దూరంగా ఉండటం చాలా అవసరం. సంభోగ మనేది ఒక రహస్య విషయం. అది ఆలుమగలవరకే పరిమితమై ఉండాలి. దాని గురించి ఇతరులతో చెప్పుకోవటం అవివేకం అనిపించుకుంటుంది.

٦٨٦ ـ وعن عبدِ اللهِ بن عمرَ رضي الله عنهما أنَّ عمرَ رضي الله عنه حينَ تَأَيَّمَتْ بِنْتُهُ حَفْصَةُ قال: لَقِيْتُ عُثْمَانَ بن عَفَّان رضيَ الله عنه، فَعَرَضْتُ عَلَيْهِ حَفْصَةَ فَقلتُ: إنْ شِئْتَ أَنْكَحْتُكَ حَفْصَةَ بِنْتَ عُمَرَ؟ قال: سَأَنْظُرُ في أَمْرِي. فَلَبِثْتُ لَيَالِيَ، ثُمَّ لَقِيَنِي، فقال: قَدْ بَدَا لِي أنْ لا أَتَزَوَّجَ يَومِي هٰذَا. فَلَقِيتُ أَبَا بَكْرٍ الصِّدِّيْقَ رضي الله عنه، فَقُلتُ: إنْ شِئْتَ أَنْكَحْتُكَ حَفْصَةَ بِنْتَ عُمَرَ، فَصَمَتَ أَبُو

686. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం : హజ్రత్ ఉమర్ (రజి) తన కూతురు హజ్రత్ హఫ్సా విధవరాల యినప్పటి సంగతిని గురించి ఈ విధంగా తెలియజేస్తున్నారు :

"నేను ముందుగా ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్‌ను కలిసి హఫ్సా గురించి ఆయనతో మాట్లాడాను. తను కోరుకుంటే నా కూతురు హఫ్సాను తనకిచ్చి వివాహం చేస్తానని చెప్పాను. దానికాయన ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. నేను చాలా రోజుల వరకు ఆయన నిర్ణయం కోసం వేచి చూశాను. ఓ రోజు ఆయన నన్ను కలుసుకొని ప్రస్తుతం తనకు వివాహం చేసుకొనే ఉద్దేశ్యం లేదని చెప్పారు.

ఆ తర్వాత నేను అబూబక్ర్ (రజి) ని కలుసుకొని తను కోరుకుంటే నా కూతురు హఫ్సాను తనకిచ్చి వివాహం చేస్తానని చెప్పాను. దానికి అబూబక్ర్ మౌనం వహించారు. ఏ సమాధానం చెప్పలేదు. ఆయన వల్ల నాకు ఉస్మాన్ వల్ల కన్నా ఎక్కువ బాధ కలిగింది. నేను మళ్ళీ చాలా రోజుల వరకు (సంబంధం కోసం) ఎదురుచూస్తూ ఉన్నాను. ఒకరోజు దైవప్రవక్త (సల్లం) తను

بَكْرٍ رضي الله عنه، فَلَمْ يَرْجِعْ إِلَيَّ شَيْئاً! فَكُنْتُ عَلَيْهِ أَوْجَدَ مِنِّي عَلَى عُثْمَانَ، فَلَبِثْتُ لَيَالِيَ، ثُمَّ خَطَبَهَا النَّبِيُّ ﷺ، فَأَنْكَحْتُهَا إِيَّاهُ. فَلَقِيَنِي أَبُو بَكْرٍ فَقَالَ: لَعَلَّكَ وَجَدْتَ عَلَيَّ حِينَ عَرَضْتَ عَلَيَّ حَفْصَةَ فَلَمْ أَرْجِعْ إِلَيْكَ شَيْئاً؟ فَقُلْتُ: نَعَمْ، قال: فَإِنَّهُ لَمْ يَمْنَعْنِي أَنْ أَرْجِعَ إِلَيْكَ فِيمَا عَرَضْتَ عَلَيَّ إِلَّا أَنِّي كُنْتُ عَلِمْتُ أَنَّ النَّبِيَّ ﷺ ذَكَرَهَا، فَلَمْ أَكُنْ لأُفْشِيَ سِرَّ رسولِ اللهِ ﷺ، وَلَوْ تَرَكَهَا النَّبِيُّ ﷺ لَقَبِلْتُهَا. رواه البخاري. قوله: «تَأَيَّمَتْ» أَيْ: صَارَتْ بِلا زَوْجٍ، وَكَانَ زَوْجُهَا تُوُفِّيَ رضي الله عنه. «وَجَدْتَ»: غَضِبْتَ.

హఫ్సాను వివాహమాడతానని సందేశం పంపారు. అప్పుడు నేను హఫ్సాను దైవప్రవక్తకిచ్చి వివాహం చేశాను.

ఆ తర్వాత ఒకరోజు అబూబక్ర్ కలిసి, "ఉమర్! నా మూలంగా మీరు చాలా బాధపడి ఉంటారు. మీరు హఫ్సాను నాకిచ్చి వివాహం చేస్తానని ముందు కొచ్చినా నేను మీకు ఏ సమాధానం చెప్పలేదు. (అందుకు నన్ను క్షమించండి)" అన్నారు. దానికి నేను "ఔనండీ!" అని ముక్తసరిగా సమాధానం చెప్పాను.

అప్పుడు హజ్రత్ అబూబక్ర్ (రజి) నాతో ఇలా అన్నారు : దైవప్రవక్త (సల్లం) ఒకానొక సందర్భంగా తాను హఫ్సాను వివాహం చేసుకుంటానని అన్నారు. అందుకే మీరడిగినప్పుడు నేను ఏ సమాధానం చెప్పలేకపోయాను. దైవప్రవక్త (సల్లం) గారికి సంబంధించిన రహస్యాన్ని నేను బయటపెట్టదలచుకోలేదు. ఒకవేళ తన నిర్ణయాన్ని మార్చుకొని ఉన్నట్లయితే నేను హఫ్సా వివాహ సందేశాన్ని అంగీకరించేవాణ్ణి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు ఇక్కడ బోధించే ప్రధాన విషయం - ఇతరుల రహస్యాలను దాచాలి. వాటిని ఇంకొకరి ముందు బయటపెట్టరాదు. ఇది గాకుండా ఈ హదీసులో ఇంకా ఎన్నో ముఖ్య విషయాలు బోధించబడ్డాయి. ఉదా॥ ఉత్తములను, సంస్కారవంతులను తమ కూతురిని పెళ్లిచేసుకోమని కోరవచ్చు. మగపెళ్ళివారు తమంతట తాము పెళ్ళి ఉద్దేశ్యం బయట

పెట్టనంతవరకూ ఆడపిల్లను ఇంట్లో కూర్చోబెట్టి ఉంచాలన్న ఆచారం సరైనది కాదు. మనదేశంలో ఇలాగే జరుగుతోంది. ఈ ఆచారం దైవప్రవక్త ప్రబోధనలకు విరుద్ధం. దీనిని మార్చాలి.

2. ఎవడైనా వ్యక్తి లేక ఏదయినా కుటుంబంవారు ఒక అమ్మాయిని వివాహమాడాలన్న కోరికను వ్యక్తం చేసి దానికోసం ప్రయత్నాలు జరుపుతున్నప్పుడు ఆ ఇరు కుటుంబాల మధ్య పెళ్లిమాటలు సాగుతున్నంతకాలం మధ్యలో ఇంకొకరు ఆ అమ్మాయికి లేక ఆమె కుటుంబంవారికి వివాహ సందేశం పంపటం ధర్మసమ్మతం కాదు.

٦٨٧ ـ وعن عائشةَ رضي الله عنها قالتْ: كُنَّ أَزْوَاجُ النَّبيِّ ﷺ عِنْدَهُ، فَأَقْبَلَتْ فَاطِمَةُ رضي الله عنها تَمْشِي، مَا تُخْطِىءُ مِشْيَتُهَا مِنْ مِشْيَةِ رسولِ اللهِ ﷺ شَيْئاً، فَلَمَّا رَآهَا رَحَّبَ بِهَا وقال: «مَرْحَباً بِابْنَتِي» ثُمَّ أَجْلَسَهَا عَنْ يَمِينِهِ أَوْ عَنْ شِمَالِهِ، ثُمَّ سَارَّهَا فَبَكَتْ بُكَاءً شَدِيداً، فَلَمَّا رَأَى جَزَعَهَا، سَارَّهَا الثَّانِيَةَ فَضَحِكَتْ، فقلتُ لَهَا: خَصَّكِ رسولُ اللهِ ﷺ مِنْ بَيْنِ نِسَائِهِ بِالسِّرَارِ، ثُمَّ أَنْتِ تَبْكِينَ؟ فَلَمَّا قَامَ رَسولُ اللهِ ﷺ سَأَلْتُهَا: مَا قَالَ لَكِ رسولُ الله ﷺ؟ قالت: مَا كُنْتُ لأُفْشِيَ عَلى رسولِ اللهِ ﷺ سِرَّهُ. فَلَمَّا تُوُفِّيَ رسولُ اللهِ ﷺ قلتُ: عَزَمْتُ عَلَيكِ بِمَا لي عَلَيكِ مِنَ الحَقِّ، لَمَا حدَّثْتِني ما قال لكِ رسولُ اللهِ ﷺ. فقالتْ: أَمَّا الآنَ فَنَعَمْ، أَمَّا

687. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) సతీమణులందరూ ఆయన దగ్గర కూర్చొని ఉండగా హజ్రత్ ఫాతిమా (రజి. అన్‌హా) అక్కడికి వచ్చారు. ఆమె నడక అచ్చం (ఆమె తండ్రి) నడకలాగే ఉంది. ఆమెను చూడగానే దైవప్రవక్త (సల్లం) "నా కూతురికి స్వాగతం" అంటూ ఆమెను సాదరంగా ఆహ్వానించారు. ఆమెను తన కుడి ప్రక్కన లేక ఎడమ ప్రక్కన కూర్చోబెట్టుకొని రహస్యంగా (ఆమె చెవిలో) ఏదో మాట చెప్పారు. దాంతో ఆమె విపరీతంగా విలపించటం మొదలుపెట్టారు. దైవప్రవక్త (సల్లం) ఆమె కళవళపాటుని చూసి మళ్లీ ఏదో ఆమె చెవిలో రహస్యంగా చెప్పారు. ఆ మాట వినగానే ఆమె సంతోషంగా నవ్వారు. అప్పుడు నేనామెను "దైవప్రవక్త (సల్లం) తన సతీమణులందర్నీ వదలి ప్రత్యేకంగా నీకొక్కదానికే రహస్య విషయం వినే అదృష్టాన్ని కల్పించారు. (దానికి నువ్వు సంతోషించటానికి బదులు) ఎందుకో కంటతడిపెట్టావు!" అని అన్నాను.

حِينَ سَارَّنِي فِي المَرَّةِ الأُولَى فَأَخْبَرَنِي «أَنَّ جِبْرِيلَ كَانَ يُعَارِضُهُ القُرْآنَ فِي كُلِّ سَنَةٍ مَرَّةً أَوْ مَرَّتَيْنِ، وَأَنَّهُ عَارَضَهُ الآنَ مَرَّتَيْنِ، وَإِنِّي لا أُرَى الأَجَلَ إِلَّا قَدِ اقْتَرَبَ، فَاتَّقِي اللهَ وَاصْبِرِي، فَإِنَّهُ نِعْمَ السَّلَفُ أَنَا لَكِ» فَبَكَيْتُ بُكَائِي الَّذِي رَأَيْتِ. فَلَمَّا رَأَى جَزَعِي سَارَّنِي الثَّانِيَةَ، فَقَالَ: «يَا فَاطِمَةُ! أَمَا تَرْضَيْنَ أَنْ تَكُونِي سَيِّدَةَ نِسَاءِ المُؤْمِنِينَ، أَوْ سَيِّدَةَ نِسَاءِ هٰذِهِ الأُمَّةِ؟» فَضَحِكْتُ ضَحِكِي الَّذِي رَأَيْتِ. متفقٌ عليه، وهذا لفظ مسلم.

కాసేపటికి దైవప్రవక్త (సల్లం) అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోయిన తరువాత నేను ఫాతిమాతో మాట్లాడుతూ, "దైవప్రవక్త (సల్లం) నీతో రహస్యంగా చెప్పిందేమిటి?" అని అడిగాను. ఫాతిమా ఆ విషయం చెప్పటానికి నిరాకరిస్తూ, "దైవప్రవక్త (సల్లం) చెప్పిన రహస్యాన్ని నేను బయటపెట్టలేను" అని అన్నారు. చివరికి దైవప్రవక్త (సల్లం) చనిపోయిన తరువాత నేను తిరిగి ఫాతిమాను కదిలించి, "నీ మీద నాకున్న (మాతృత్వపు) హక్కు సాక్షిగా అడుగుతున్నాను. దైవప్రవక్త (సల్లం) అప్పుడు నీతో చెప్పిన రహస్యం ఏమిటి?" అని అన్నాను. దానికి ఫాతిమా "ఇప్పుడయితే చెప్పగలను" అంటూ ఈ విధంగా తెలియజేశారు :

"మొదటిసారి దైవప్రవక్త (సల్లం) నాతో రహస్యంగా ఈ సంగతి చెప్పారు : 'ప్రతియేట జిబ్రయీల్ (అలైహి) నా దగ్గర ఒకసారి మాత్రమే ఖుర్ఆన్ (మొత్తం) పారాయణం చేసేవారు. కాని ఈ ఏడు ఆయన ఖుర్ఆన్ (మొత్తం) రెండుసార్లు పారాయణం చేశారు. దాన్నిబట్టి నా (మరణ) కాలం ఎంతో దూరంలో లేదని నాకనిపిస్తోంది. కనుక నువ్వు దైవానికి భయపడుతూ సహనంతో వ్యవహరించాలి. గతించేవారిలో నీకు అత్యంత మేలైనవాణ్ణి నేనే.' ఈ మాట విని నేనెంత

ఏడ్చానో మీరూ చూశారు. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) నా కళవళపాటుని చూసి మళ్ళీ రహస్యంగా, 'ఫాతిమా! నువ్వు ముస్లిం మహిళలందరికీ నాయకురాలివి అవుతావు. లేక ముస్లిం అనుచర సమాజంలోని మహిళలందరికీ నాయకురాలివి అవుతావు. ఈ విషయం నీకు సంతోషం కలిగించదా?' అని అన్నారు. అప్పుడు నేను నవ్వాను. అది కూడా చూశారు మీరు."

(బుఖారీ - ముస్లిం, వాక్యాలు మాత్రం ముస్లింవి)

٦٨٨ ـ وعن ثابتٍ عن أنسٍ رضي الله عنه قال: أَتَى عَلَيَّ رسولُ اللهِ ﷺ وَأَنَا أَلْعَبُ مَعَ الْغِلْمَانِ، فَسَلَّمَ عَلَيْنَا، فَبَعَثَنِي فِي حَاجَةٍ، فَأَبْطَأْتُ عَلى أُمِّي. فَلَمَّا جِئْتُ قَالَتْ: مَا حَبَسَكَ؟ فقلتُ: بَعَثَنِي رسولُ اللهِ ﷺ لِحَاجَةٍ، قالت: مَا حَاجَتُهُ؟ قلتُ: إِنَّها سِرٌّ. قالت: لا تُخْبِرَنَّ بِسِرِّ رَسُولِ اللهِ ﷺ أَحَداً. قال أَنَسٌ: وَاللهِ! لَوْ حَدَّثْتُ بِهِ أَحَداً لَحَدَّثْتُكَ بِهِ يا ثَابِتُ! رواه مسلم، وروى البخاري بَعْضَهُ مُخْتَصَراً.

688. హజ్రత్ సాబిత్, అనస్ (రజి) నుండి చేసిన కథనం : ఒకరోజు నేను (నా స్నేహితులయిన) పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా దైవప్రవక్త (సల్లం) నా దగ్గరికి వచ్చారు. ముందుగా ఆయన మాకు సలాం చేసిన తర్వాత నన్ను ఒక పనిమీద పంపించారు. దాంతో నేను ఇంటికి వెళ్ళేసరికి ఆలస్యమయింది. ఇంటికి వెళ్ళగానే మా అమ్మ ఆలస్యం ఎందుకయిందని అడిగింది. "దైవప్రవక్త (సల్లం) నన్ను ఒక పనిమీద పంపించారమ్మా!" అన్నాను నేను. "ఏమిటా పని?" అని అడిగింది మా అమ్మ. నేను అదొక రహస్య విషయమని చెప్పాను. అప్పుడు మా అమ్మ "దైవప్రవక్త (సల్లం) రహస్యాన్ని ఎవరితోనూ చెప్పకు సుమా!" అంటూ నాకు హితోపదేశం చేసింది.

హజ్రత్ అనస్ (రజి) (ఈ హదీసు వివరించిన తరువాత) "ఓ సాబిత్! నేనా రహస్యం ఎవరితోనయినా చెప్పాలనుకుంటే నీకే చెప్పేవాణ్ణి" అని అన్నారు. (ముస్లిం-బుఖారీ ఈ హదీసులోని కొంత భాగాన్ని సంక్షిప్తంగా వివరించారు)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా తోటి వ్యక్తుల రహస్య విషయాలను బయటపెట్టకూడదని తాకీదు చేస్తోంది. హజ్రత్ అనస్ దైవప్రవక్త (సల్లం) తనకు చెప్పిన పని రహస్యమైనదని అనగానే ఆయన తల్లి ఇక దాని గురించి అడగటం మానుకుంది. అంతేకాదు, దైవప్రవక్త రహస్యాన్ని రహస్యంగానే ఉంచాలని కొడుక్కి హితోపదేశం చేసింది. కనుక మిత్రులు, స్నేహితుల రహస్య విషయాలను ఎవరిముందూ బయటపెట్టకూడదు. ఒకవేళ వారి అనుమతి లభిస్తే అప్పుడు ఆ విషయాలు ఇతరులతో చెప్పటంలో తప్పు లేదు.

86వ అధ్యాయం

٨٦ ـ بَابُ الْوَفَاءِ بِالْعَهْدِ وَإِنْجَازِ الْوَعْدِ

వాగ్దాన పాలన

قال الله تعالى: ﴿وَأَوْفُوا بِالْعَهْدِ إِنَّ الْعَهْدَ كَانَ مَسْئُولًا﴾ [الإسراء: ٣٤]. وقال تعالى: ﴿وَأَوْفُوا بِعَهْدِ اللَّهِ إِذَا عَاهَدتُّمْ﴾ [النحل: ٩١]. وقال تعالى: ﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَوْفُوا بِالْعُقُودِ﴾ [المائدة: ١]. وقال تعالى: ﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ ۝٢ كَبُرَ مَقْتًا عِندَ اللَّهِ أَن تَقُولُوا مَا لَا تَفْعَلُونَ﴾ [الصف: ٢ـ٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. నిస్సందే హంగా వాగ్దానం విషయంలో మీరు సమా ధానం చెప్పవలసి ఉంటుంది." *(అల్ ఇస్రా : 34)*

"మీరు అల్లాహ్‌తో ఏదయినా వాగ్దానం చేసి వుంటే ఆ వాగ్దానాన్ని నెరవేర్చండి." *(అన్ నహ్ల్ : 91)*

"విశ్వాసులారా! మీరు చేయని విషయాన్ని చేస్తాము అని చెబుతారెందుకు? మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అప్రియమైన విషయం." *(అన్ నఫ్ : 2, 3)*

వివరణ :

ప్రమాణాలు లేక వాగ్దానాల్లో రెండు రకా లున్నాయి. అందులో ఒకటి, మనుషులు పరస్పరం చేసుకునే వాగ్దానాలు, ప్రమాణాలు. దైనందిన జీవితంలో మానవుల మధ్య జరిగే లావాదేవీలు, వ్యవహారాలన్నీ కూడా దాని క్రిందికే వస్తాయి. ఇకపోతే రెండవ రకమైన వాగ్దానం, మనిషి తాను పుట్టకముందు తను ఒక్క దేవుణ్ణి మాత్రమే పూజిస్తానని అల్లాహ్‌తో చేసిన వాగ్దానం. దాన్నే "అలస్తు వాగ్దానం" అని అంటారు. అదేవిధంగా మనిషి విశ్వసించి నప్పుడు కూడా తను దైవాదేశాలకు అను గుణంగా నడుచుకుంటానని వాగ్దానం చేస్తాడు. మనిషి ఈ రెండు రకాల ప్రమాణాల్ని, వాగ్దానాలను నెరవేర్చాలని షరీఅత్ ఆదేశి స్తోంది.

٦٨٩ ـ عن أبي هريرةَ رضي الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «آيَةُ الْمُنَافِقِ

689. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కపట విశ్వాసికి మూడు లక్షణాలుంటాయి.

ثَـلاثٌ: إذَا حَـدَّثَ كَـذَبَ، وَإذا وَعَـدَ أَخْلَفَ، وَإذَا اؤْتُمِنَ خَانَ» متفقٌ عليه. زَادَ في روايةٍ لمسلم: «وَإنْ صَـامَ وَصَلَّى وَزَعَمَ أَنَّهُ مُسْلِمٌ».

- అతను మాట్లాడితే అబద్ధం చెబుతాడు.
- ఏదయినా వాగ్దానం చేస్తే దాన్ని భంగపరుస్తాడు.
- అతని దగ్గర ఏదయినా వస్తువు అప్పగింత (అమానతు)గా పెడితే అందులో నమ్మకద్రోహానికి పాల్పడతాడు. *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో, "అతను ఉపవాసాలు పాటిస్తూ, నమాజులు చేస్తూ తాను ముస్లింనని ప్రకటించుకున్నా సరే!" అన్న వాక్యం అదనంగా ఉంది.

٦٩٠ ـ وعن عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ رضي الله عنهما، أنَّ رَسُولَ اللهِ ﷺ قال: «أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ كَانَ مُنَافِقاً خَالِصاً. وَمَنْ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنْهُنَّ كَانَتْ فيه خَصْلَةٌ مِنَ النِّفَاقِ حَتَّى يَدَعَهَا: إذَا اؤْتُمِنَ خَانَ، وَإذا حَدَّثَ كَذَبَ، وَإذا عَاهَدَ غَدَرَ، وَإذَا خَاصَمَ فَجَرَ» متفقٌ عليه.

690. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ఈ (క్రింద పేర్కొనబడే) నాలుగు లక్షణాలు ఎవరి లోనయినా ఉంటే అతను పచ్చి కపటి అని అనుకోవాలి. (అన్నీ లేక పోయినా) వాటిలో ఏ ఒక్క లక్షణమున్నా దాన్ని విడనాడనంతవరకూ అతనిలో ఒక కపట లక్షణమున్నట్లు భావించాలి.

- అప్పగింతలో ద్రోహానికి పాల్పడటం.
- మాట్లాడితే అబద్ధం చెప్పటం.
- వాగ్దానం చేసి మోసానికి పాల్పడటం.
- కొట్లాడినప్పుడు తిట్లపురాణం మొదలెట్టడం. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రమాణాలు, మొక్కుబడుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనసులో ఇస్లాం పట్ల వైరాన్ని, అక్కసును దాచిపెట్టుకొని పైకి మాత్రం తాము ముస్లింల మని చెప్పుకునే కుటిల స్వభావాన్ని 'కపట విశ్వాసం' అని అంటారు. దైవప్రవక్త (సల్లం) హయాంలో ఇలాంటి కపటులు చాలామంది ఉండేవారు. వారిలో పై హదీసులో సూచించబడిన లక్షణాలు కొట్టొచ్చినట్లు కనిపించేవి. కాని వారి మనసుల్లో ఉన్న కుళ్ళును ముస్లింలెవరూ తెలుసుకోలేకపోయేవారు. ఆఖరికి దైవప్రవక్త (సల్లం)కు కూడా తన సాహచర్యంలో ఉంటున్నవారిలో కపట విశ్వాసుల్ని కనిపెట్టడం కష్టంగా ఉండేది. అయితే దేవుడు తన ప్రవక్తకు 'వహీ' వాణి ద్వారా నికార్సయిన ముస్లింలెవరో, కపట ముస్లింలెవరో తెలియజేశాడు. కాని ఈ రోజుల్లో కపట విశ్వాసుల్ని కనిపెట్టే విశ్వసనీయమైన మార్గాలేవీ లేవు. అయినప్పటికీ వారి నడవడికలో కాపట్య లక్షణాలు ప్రస్ఫుటమవుతుంటాయని, దానిద్వారా కపటుల్ని గుర్తించవచ్చని హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి.

పండితుల అభిప్రాయం ప్రకారం కాపట్యం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, విశ్వాసంలో కాపట్యం. రెండోది, ఆచరణాత్మకమైన కాపట్యం. విశ్వాసంలో కాపట్యమంటే, మనసులో దైవతిరస్కార భావాన్ని దాచిపెట్టుకొని పైకి దైవంపై విశ్వాసాన్ని ప్రకటించటం. నేడు ముఖ్యంగా కమ్యూనిస్ట్, సెక్యులర్ భావాలుగల ముస్లిం ఇళ్ళల్లో పుట్టేవారు ఇలాంటి విశ్వాసులే అయి ఉంటారు. ఇకపోతే రెండవ రకమైన కాపట్యం ఏమిటంటే, మనసులో స్వచ్ఛమైన విశ్వాసమున్నప్పటికీ ఆచరణలో కపటచేష్టలు జరిగిపోతుంటాయి. దురదృష్టవశాత్తూ నేడు ముస్లింలలో చాలా మంది ఈ ఆచరణాత్మకమైన కపటరోగానికే గురై ఉన్నారు. అల్లాహ్ అన్ని రకాల కాపట్య స్వభావాల నుండి మన మనసుల్ని ప్రక్షాళనం చేయుగాక!

٦٩١ ـ وعن جابرٍ رضي الله عنه قال: قال لِي النبيُّ ﷺ: «لَوْ قَدْ جَاءَ مَالُ الْبَحْرَيْنِ أَعْطَيْتُكَ هٰكَذَا وَهٰكَذَا وَهٰكَذَا» فَلَمْ يَجِىءْ مَالُ الْبَحْرَيْنِ حَتَّى قُبِضَ النَّبِيُّ ﷺ، فَلَمَّا جَاءَ مَالُ الْبَحْرَيْنِ أَمَرَ أَبُو

691. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో, "బహరైన్ నుండి ధనం గనక వస్తే నేను నీకు ఇంతింత ఇస్తాను" అని అన్నారు. కాని ఆయన జీవించి ఉన్నంతవరకూ బహరైన్ నుండి ధనం రాలేదు. ఆఖరికి ఆయన ఇహలోకం వీడిపోయారు. ఆ తర్వాత బహైరైన్ నుండి ధనం వచ్చింది. అప్పుడు (ఖలీఫాగా ఉన్న) హజ్రత్ అబూబక్ర్ (రజి), "దైవప్రవక్త (సల్లం) ఎవరికయినా ఏదయినా ఇస్తానని వాగ్దానం చేసి ఉంటే లేదా ఆయన

بكرٍ رضي الله عنه فنَادَى: مَنْ كَانَ لَهُ عِنْدَ رسولِ الله ﷺ عِدَةٌ أَوْ دَيْنٌ فَلْيَأْتِنَا. فَأَتَيْتُهُ وَقلتُ لَهُ: إِنَّ النَّبِيَّ ﷺ قالَ لِي كَذَا وَكَذَا، فَحَثَى لِي حَثْيَةً، فَعَدَدْتُهَا، فَإِذَا هِيَ خَمْسُمِائَةٍ، فقال لي: خُذْ مِثْلَيْهَا. متفقٌ عليه.

ఎవరికైనా ఋణపడి ఉంటే వాళ్లంతా నా దగ్గరికి వచ్చి (తమ హక్కుల్ని) వసూలు చేసుకోవచ్చు" అంటూ అధికారికంగా ఒక ప్రకటన గావించారు. ఆ ప్రకటన విని నేను అబూబక్ర్ (రజి) దగ్గరికెళ్ళి, "దైవప్రవక్త (సల్లం) నాతో ఈ ఈ మాటలు చెప్పారు"ని అన్నాను. అప్పుడాయన దోసిలి నిండా నాణాలు తీసి నాకిచ్చారు. నేను వాటిని లెక్కపెట్టి చూస్తే అవి అయిదొందలు తేలాయి. ఆ తర్వాత ఆయన నాతో, "ఇంకా కావాలంటే వాటికి రెట్టింపు తీసుకో" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సాక్ష్యాధారాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) 'హాకజా, హాకజా, హాకజా' (ఇంతింత) అని మూడుసార్లు అన్నారు. ఆ సమయంలో ఆయన మూడుసార్లు దోసిళ్ళు ఎత్తి చూపారని బుఖారీలోని వేరొక ఉల్లేఖనం చెబుతోంది. అంటే మూడు దోసిళ్ళ నిండా ధనం ఇస్తానన్నారన్నమాట. దాని ప్రకారం హజ్రత్ అబూబక్ర్ (రజి) దైవప్రవక్త (సల్లం) వాగ్దానాన్ని నెరవేరుస్తూ జాబిర్ (రజి)కు మూడు దోసిళ్ళనిండా నాణాలు ఇచ్చారు.

మనిషి తన మరణం తర్వాత అయినా తన వాగ్దానాల్ని, ప్రమాణాల్ని పూర్తిచేయించాలని ఈ హదీసు తాకీదు చేస్తోంది. చావుతో వాగ్దాన బాధ్యత తీరినట్లు కాదు. మనిషి చనిపోయేముందే తన వాగ్దానాలను నెరవేర్చమని తన వారసుల్ని ఆదేశించి వెళ్ళాలి లేదా కనీసం వారసులయినా నైతికవిధిగా భావించి తమ పెద్దల వాగ్దానాలను, ప్రమాణాలను నెరవేర్చాలి. రాజ్యస్థాయిలో చేయబడే వాగ్దానాలను ఆ తరువాత వచ్చే రాజ్యాధికారులు నెరవేర్చవలసి ఉంటుంది. అందుకు హజ్రత్ అబూబక్ర్ (రజి) చేసిన పనిని ఆదర్శంగా తీసుకోవచ్చు.

87వ అధ్యాయం

٨٧ - بَابُ الأَمْرِ بِالْمُحَافَظَةِ عَلَى مَا اعْتَادَهُ مِنَ الْخَيْرِ

మంచి అలవాట్లను కొనసాగించాలి

قال الله تعالى: ﴿إِنَّ اللَّهَ لَا يُغَيِّرُ مَا بِقَوْمٍ حَتَّىٰ يُغَيِّرُوا مَا بِأَنفُسِهِمْ﴾ [الرعد: ١١]. وقال تعالى: ﴿وَلَا تَكُونُوا كَالَّتِي نَقَضَتْ غَزْلَهَا مِن بَعْدِ قُوَّةٍ أَنكَاثًا﴾ [النحل: ٩٢]. «وَالأَنْكَاثُ» جَمْعُ نِكْثٍ، وَهُوَ الْغَزْلُ الْمَنْقُوضُ. وقال تعالى: ﴿وَلَا يَكُونُوا كَالَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ الْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ﴾ [الحديد: ١٦]. وقال تعالى: ﴿فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا﴾ [الحديد: ٢٧].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"యదార్థం ఏమిటంటే, ఒక జాతి స్వయంగా తన లక్షణాలను మార్చుకోనంతవరకు అల్లాహ్ దాని స్థితిని మార్చడు." *(అర్రాద్ : 11)*

"స్వయంగా తాను శ్రమతో నూలు వడికి, తరువాత తానే దానిని ముక్కలు ముక్కలుగా చేసిన స్త్రీ స్థితిలాగా మీ పరిస్థితి కాకూడదు." *(అన్ నహ్ల్ : 92)*

"పూర్వం గ్రంథం ఇవ్వబడిన ప్రజల మాదిరిగా విశ్వాసులు మారిపోకూడదు. ఒక సుదీర్ఘ కాలం వారిపై గడిచిపోయింది. అప్పుడు వారి హృదయాలు కఠినమయ్యాయి." *(అల్ హదీద్ : 16)*

"వారు దానిని పాటించే విషయంలో న్యాయం చేకూర్చలేకపోయారు." *(అల్ హదీద్ : 27)*

వివరణ

అల్లాహ్ మానవులకు రాజ్యం, అధికారం, సిరిసంపదలు, గౌరవమర్యాదలు లాంటి అనుగ్రహాలు ప్రసాదించి పరీక్షిస్తాడు. అందుకు వారు కృతజ్ఞతలు తెలుపుకుంటే వారికి మరిన్ని అనుగ్రహాలు ప్రసాదిస్తాడు. అదే కృతఘ్నతా వైఖరికి పాల్పడితే ఇచ్చిన వరాలను కూడా లాక్కుంటాడు - ఇది మొదటి సూక్తికి భావం. రెండవ సూక్తిలో మంచిమార్గాన్ని వదలి చెడు మార్గాన్ని అవలంబించటాన్ని ఎంతో శ్రమతో నూలువడికి తర్వాత స్వయంగా దానిని ముక్కలు ముక్కలుగా చేసే ఉదాహరణతో పోల్చిచెప్పటం జరిగింది. మూడో సూక్తిలో ప్రత్యేకంగా విశ్వాసులను గ్రంథవహుల పోకడలకు దూరంగా ఉండమని హితబోధచేయటం జరిగింది. గ్రంథవహులంటే యూదులు, క్రైస్తవులు, దైవగ్రంథం అవతరింపజేయబడినవారు. వీరు ముందు దైవాదేశాలను పాటించారు. కాని కొంతకాలం తర్వాత ప్రాపంచిక సుఖాలకు దాసులయిపోయి దైవాదేశా

లను నిర్లక్ష్యం చేశారు. ఫలితంగా వారి హృదయాలు కఠినమైపోయాయి. వారిలో చాలామంది అవిధేయులయ్యారు. నాల్గవ సూక్తిలో కూడా వీరి గురించే చెప్పబడింది. వీరు ధర్మంలో లేని వేదాంతమార్గాన్ని స్వయంగా సృష్టించుకున్నారు. తర్వాత దాన్ని పాటించనూ లేకపోయారు.

మొత్తానికి పై సూక్తుల ద్వారా చెప్పొచ్చేదేమిటంటే మనిషి పుణ్యప్రదమైన మార్గాన్ని ఎల్లప్పుడూ అంటిపెట్టుకొని ఉండాలి. మధ్యలో దాన్ని వదలిపెట్టడం చాలా ప్రమాదకరం.

٦٩٢ - وعن عبدِ اللهِ بن عمرِو بن العاص رضي الله عنهما قال: قال لي رسولُ اللهِ ﷺ: «يَا عَبْدَ اللهِ! لا تَكُنْ مِثْلَ فُلانٍ، كَانَ يَقُومُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ» متفقٌ عليه.

692. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నన్ను సంబోధిస్తూ, "ఓ అబ్దుల్లాహ్! ఫలానా వానిలా అయిపోమాకు. అతను రాత్రిళ్ళు నిద్రలేచి ఆరాధన చేసే వాడు. ఆ తర్వాత అతను నిద్రలేవటం మానుకున్నాడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఏదయినా మంచిపని చేయటం ప్రారంభిస్తే దాన్ని అలాగే కొనసాగిస్తూ ఉండాలి. మధ్యలో ఆ పనిని మానుకోకూడదు. మంచి పనుల్ని మధ్యలోనే విరమించుకునే మనిషి తనకు తెలియకుండానే చెడు వైపునకు మొగ్గే ప్రమాదముంది. ఆరంభించిన మంచి పనిని స్థయిర్యంతో, నిలకడగా కొనసాగించటంలోనే మనిషి విజయం, క్షేమం దాగి ఉంది.

88వ అధ్యాయం

٨٨ - بَابُ اسْتِحْبَابِ طَيِّبِ الْكَلَامِ وَطَلَاقَةِ الْوَجْهِ عِنْدَ اللِّقَاءِ

ఇతరుల్ని కలుసుకున్నప్పుడు వారితో నవ్వుతూ మాట్లాడాలి

قال الله تعالى: ﴿وَٱخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِينَ ﴿٨٨﴾﴾ [الحجر: ٨٨]. وقال تعالى: ﴿وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ ٱلْقَلْبِ لَٱنفَضُّوا۟ مِنْ حَوْلِكَ﴾ [آل عمران: ١٥٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"విశ్వాసుల పట్ల మృదువుగా మెలగు." *(అల్ హిజ్ర్ : 88)*

"ప్రవక్తా! నీవేగనక కర్కశుడవు, కఠిన హృదయుడవు అయినట్లయితే వారందరూ (నీ సహచరులు) నీ చుట్టుప్రక్కల నుండి దూరంగా పోయేవారు." *(ఆలి ఇమ్రాన్ : 159)*

వివరణ

మొదటి సూక్తిలో దైవప్రవక్త (సల్లం)ను మృదుత్వం, నమ్రతా వైఖరిని అవలంబించమని ఆదేశించబడింది. రెండవ సూక్తిలో - ధర్మప్రచార కార్యానికి మృదుత్వం, ప్రేమ, అణకువ ఇలాంటి ఇతర నైతిక విలువలు చాలా అవసరం. ఇవి లేకుంటే ప్రజలు దగ్గరికి రారు. దూరంగా పారిపోతారు. అభిమానించటానికి బదులు అసహ్యించుకుంటారని చెప్పబడింది.

٦٩٣ - عَنْ عَدِيِّ بن حَاتِمٍ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «اتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ فَمَنْ لَمْ يَجِدْ فَبِكَلِمَةٍ طَيِّبَةٍ» متفقٌ عليه.

693. హజ్రత్ అదీ బిన్ హాతిమ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఖర్జూరపు ముక్కతో నయినా సరే నరకాగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అదీ లభించకపోతే కనీసం ఓ మంచి మాట మాట్లాడి అయినాసరే. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٦٩٤ - وعن أَبي هريرةَ رضي الله عنه أَن النَّبيَّ ﷺ قال: «وَالكَلِمَةُ الطَّيِّبَةُ

694. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "ఒక మంచిమాట కూడా

صَدَقَةٌ» متفقٌ عليه. وهو بعض حديث تقدم بطولِهِ.

సదఖాయే (దానం చేయటంతో సమానమే). (బుఖారీ - ముస్లిం)

٦٩٥ ـ وعن أَبي ذَرٍّ رضي الله عنه قال: قال لي رسولُ اللهِ ﷺ: «لا تَحْقِرَنَّ مِنَ المَعْرُوفِ شَيْئاً، وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلِيقٍ» رواه مسلم.

695. హజ్రత్ అబూజర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒకసారి నాకు హితోపదేశం చేస్తూ, "ఏ మంచి పనినీ అల్పంగా భావించకు. నీ సోదరుణ్ణి నవ్వుతూ పలకరించటాన్నయినా సరే." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

షరీఅత్ దృష్టిలో అభిలషణీయమైన ప్రతి పనినీ 'మారూఫ్'గానే భావించాలి. అలాంటి మంచి పనుల్లో దేన్నీ అల్పమయినదిగా భావించకూడదు. ఆఖరికి ఇతరులతో నవ్వుతూ మాట్లాడటాన్ని కూడా చులకనగా చూడకూడదు. సాధారణంగా ప్రజలు దానికి అంతగా ప్రాధా న్యత ఇవ్వకపోవచ్చు. కాని నైతికంగా అది చాలా గొప్ప గుణం. ఎదుటివ్యక్తి పట్ల తమకున్న ప్రేమాభి మానాలను వ్యక్తం చేసుకునే విధానం. అందుకే ఇస్లాం ధర్మం దానికి అంతగా ప్రాధాన్యతనిస్తోంది.

89వ అధ్యాయం

٨٩ ـ بَابُ اسْتِحْبَابِ بَيَانِ الْكَلَامِ وَإِيضَاحِهِ لِلْمُخَاطَبِ وَتَكْرِيرِهِ لِيُفْهَمَ إِذَا لَمْ يُفْهَمْ إِلاَّ بِذٰلِكَ

ఎదుటి వ్యక్తికి అర్థమయ్యే విధంగా మాట్లాడాలి

٦٩٦ ـ عن أنسٍ رضي الله عنه أن النبيَّ ﷺ كانَ إذا تَكَلَّمَ بِكَلِمَةٍ أَعَادَهَا ثَلاثاً حَتَّى تُفْهَمَ عَنْهُ، وَإذا أَتَى عَلى قَوْمٍ فَسَلَّمَ عَلَيْهِمْ سَلَّمَ عَلَيْهِمْ ثَلاثاً. رواه البخاري.

696. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏదయినా విషయం చెప్పినప్పుడు అందరికీ అర్థమయ్యేలా మూడుసార్లు చెప్పేవారు. ఎవరిదగ్గరి కయినా వెళ్ళి సలాం చేసినప్పుడు కూడా మూడుసార్లు సలాం చేసేవారు

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం)

٦٩٧ ـ وعن عائشةَ رضي الله عنها قالت: كَانَ كَلامُ رسولِ اللهِ كَلاماً فَصْلاً يَفْهَمُهُ كُلُّ مَنْ يَسْمَعُهُ. رواه أبو داود.

697. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏదయినా మాట్లాడినప్పుడు ఆగి ఆగి మాట్లాడే వారు. ఆయన మాటలు వినే ప్రతి వ్యక్తి (చాలా సులభంగా) వాటిని అర్థం చేసుకోగలిగేవాడు. *(అబూదావూద్)*

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'ఫస్‌లన్' అనే పదం వాడబడింది. ఫస్‌లన్ అంటే స్పష్టంగా, సుబోధకంగా అని హదీసు వ్యాఖ్యానకర్తలు రాశారు. అయితే అందులోనే దైవప్రవక్త (సల్లం) ఆగి ఆగి మాట్లాడేవారన్న అర్థం కూడా వస్తుంది. ఆయన నోటినుండి వెలువడే ప్రతిమాట స్పష్టంగా ఉండేది. సంబోధకుల స్థాయిని బట్టి ఆయన వారితో అచ్చమైన అరబీ భాషలో మాట్లాడేవారు.

90వ అధ్యాయం

٩٠ - بَابُ إِصْغَاءِ الْجَلِيسِ لِحَدِيثِ جَلِيسِهِ الَّذِي لَيْسَ بِحَرَامٍ وَاسْتِنْصَاتِ الْعَالِمِ وَالْوَاعِظِ حَاضِرِي مَجْلِسِهِ

తోటివారి మాటల్ని రహస్యం కాకపోతే వినవచ్చు, పండితుడుగాని, బోధకుడుగాని తన సమావేశంలో ఉన్నవారితో నిశ్శబ్దంగా ఉండమని చెప్పవచ్చు

٦٩٨ - عن جَرِيرِ بنِ عبدِ اللهِ رضي الله عنه قال: قال لي رسولُ الله ﷺ في حَجَّةِ الْوَدَاعِ: «اسْتَنْصِتِ النَّاسَ» ثُمَّ قال: «لَا تَرْجِعُوا بَعْدِي كُفَّاراً يَضْرِبُ بَعْضُكُمْ رِقَابَ بَعْضٍ» متفقٌ عليه.

698. హాజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : అంతిమ కాబా యాత్ర (హజ్జతుల్ విదా) సమయంలో దైవ ప్రవక్త (సల్లం) ప్రజలను నిశ్శబ్దంగా ఉండమని చెప్పు అని నన్నాదేశించారు. (కాసేపటికి నిశ్శబ్దం ఏర్పడిన) తరువాత ఆయన ఉపన్యసిస్తూ, "ప్రజలారా! నా తదనంతరం మీరు పరస్పరం మెడలు నరుక్కుంటూ అవిశ్వాసులయిపోకండి" అని హితోపదేశం చేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో వచ్చిన "నిశ్శబ్దంగా ఉండమని చెప్పు" అనే మాట ద్వారా గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాహ్) రెండు విషయాలు బోధించదలచారు. ఒకటి: తోటివారి రహస్యంగాని మాటలు వినటం ధర్మసమ్మతమేనన్న విషయం. ఇది గూఢచర్యం అంటే ప్రజల రహస్యాలను దేవులాడటం క్రిందికి రాదు. అది కూడా ప్రజల మధ్య నిశ్శబ్దం ఏర్పడినప్పుడే ప్రజలు ఒకరి విషయాలను మరొకరు వినగల్గుతారు. ఇకపోతే రెండో విషయం ఏమిటంటే, సభలు, సమావేశాలు జరుగుతున్నప్పుడు ఉపన్యాసకులుగాని, సభానిర్వాహకులు గాని ప్రజల్ని నిశ్శబ్దంగా ఉండమని ఆదేశించవచ్చు. అలా ఆదేశించటం సభానియమాల క్రిందికే వస్తుంది.

91వ అధ్యాయం

٩١ - بَابُ الْوَعْظِ وَالاِقْتِصَادِ فِيهِ
హితబోధలోనూ మధ్యేమార్గాన్ని అవలంబించాలి

قال الله تعالى: ﴿ ٱدْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِٱلْحِكْمَةِ وَٱلْمَوْعِظَةِ ٱلْحَسَنَةِ ﴾ [النحل: ١٢٥].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ప్రవక్తా! నీ ప్రభువు మార్గం వైపునకు ఆహ్వానించు, వివేకంతో చక్కని హితబోధతో."

(అన్ నహ్ల్ : 125)

٦٩٩ - عن أَبي وَائِلٍ شَقِيقِ بنِ سَلَمَةَ قال: كَانَ ابْنُ مَسْعُودٍ رضي الله عنه يُذَكِّرُنَا في كُلِّ خَمِيسٍ، فَقَالَ لَهُ رَجُلٌ: يا أَبَا عَبْدِ الرَّحْمٰنِ! لَوَدِدْتُ أَنَّكَ ذَكَّرْتَنَا كُلَّ يَوْمٍ، فقال: أَما إِنَّهُ يَمْنَعُنِي مِنْ ذٰلِكَ أَنِّي أَكْرَهُ أَنْ أُمِلَّكُمْ وَإِنِّي أَتَخَوَّلُكُمْ بِالمَوْعِظَةِ، كَمَا كَانَ رسولُ الله ﷺ يَتَخَوَّلُنَا بِهَا مَخَافَةَ السَّآمَةِ عَلَيْنَا. متفقٌ عليه. «يَتَخَوَّلُنَا»: يَتَعَهَّدُنَا.

699. హాజత్ అబూ వాయిల్ షఖీఖ్ బిన్ సలమా (రజి) కథనం : ఇబ్నె మస్‌వూద్ (రజి) ప్రతి గురువారం మాకు హితబోధ చేస్తుండేవారు. ఓ రోజు ఒక వ్యక్తి ఆయనతో, "అబూ అబ్దుర్రహ్మాన్! మీరు మాకు ప్రతి రోజూ హితబోధ చేస్తుండాలని నా కోరిక" అని అన్నాడు. దాని కాయన "ప్రతి రోజూ హితబోధ చేసి మిమ్మల్ని విసుగెత్తించటం నాకిష్టం లేదు. అందుకే నేను ప్రతి రోజూ హిత బోధ చేయటం లేదు. దైవప్రవక్త (సల్లం) కూడా మేమెక్కడ విసుగెత్తిపోతా మోనన్న భయంతో మాకు హితబోధ చేయటానికి ఒక దినాన్ని నిర్ణయించారు. అలాగే నేను కూడా మీకు హితబోధ చేయటానికి ఒక దినాన్ని నిర్ణయించాను" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని కపటవిశ్వాసుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలకు ధర్మబోధ చేయటంలోనూ మధ్యేమార్గాన్ని అవలంబించాలి. లేకపోతే ప్రజలు ధర్మబోధనల పట్ల విసుగెత్తిపోయి అసలు ధార్మిక సమావేశాలకు హాజరుకావటమే మానుకుంటారు. అదేపనిగా హితబోధ చేస్తూపోతే చివరికి ప్రజలు విసుగెత్తిపోతారు. అదేవిధంగా విద్యాశిక్షణల కోసం వేళల్ని నిర్ణయించినప్పుడు కూడా ప్రజలు తమంతటతాము సంతోషంగా ధార్మిక సమావేశాలకు హాజరయ్యే విధంగా సరియైన వేళల్ని గుర్తించి నిర్ణయించాలి. అంతేగాని ప్రజల్ని భయపెట్టిగాని, ఆశ చూపించిగాని ధార్మిక సమావేశాలకు హాజరుపరచటం సమంజసమైన విషయం కాదు.

٧٠٠ - وعن أبي اليَقْظَانِ عَمَّارِ بنِ يَاسرٍ رضي الله عنهما قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «إنَّ طُولَ صَلاَةِ الرَّجُلِ، وَقِصَرَ خُطْبَتِهِ، مَئِنَّةٌ مِنْ فِقْهِهِ، فَأَطِيلوا الصَّلاةَ وَأَقْصِروا الخُطْبَةَ» رواه مسلم. «مَئِنَّةٌ» بميم مفتوحة، ثم همزة مكسورة، ثم نون مشدّدة، أيْ: عَلاَمَةٌ دَالَّةٌ عَلى فِقْهِهِ.

700. దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబుల్ యఖ్‌జాన్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) తెలియజేశారు : సుదీర్ఘమైన నమాజ్ చేయటం, ముక్తసరిగా ఉపన్యసించటం అనేది మనిషి వివేకానికి ఆనవాలు. కనుక మీరు నమాజ్‌ను సుదీర్ఘంగా చేయండి, ఉపన్యాసం ముక్తసరిగా ఇవ్వండి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

సుదీర్ఘంగా నమాజ్ చేయటమంటే ఇమామ్ అయిన వ్యక్తి తన వెనక నమాజ్ చేస్తున్నవారి (ముఖ్తదీల) ఇబ్బందుల్ని ఏమాత్రం పట్టించుకోకుండా చాలా సుదీర్ఘంగా నమాజ్ చేయించటమని అర్థం ఎంతమాత్రం కాదు. ఎందుకంటే అలా చేయటాన్ని హదీసుల్లో గర్హించటం జరిగింది. వెనక నమాజ్ చేసేవారిలో వృద్ధులు, బలహీనులు, పిల్లలు మొదలైనవారు ఉంటారు. కనుక నమాజ్‌కు సారథ్యం వహించే వ్యక్తి (ఇమామ్) వారందరినీ దృష్టిలో పెట్టుకొని ఎవరికీ భారం అనిపించని విధంగా నమాజ్ చేయించాలి.

రెండో విషయం ఏమిటంటే, శుక్రవారం పూట చేసే ఆరాధనలో నమాజ్‌కన్నా ఉపన్యాసం (ఖుత్బా) ముక్తసరిగా ఉండాలి. అంతేగాని సుదీర్ఘంగా ఉపన్యాసం దంచి ఆ తరువాత నమాజ్ దగ్గరికి వచ్చేసరికి తొందరచేయటం మంచిదికాదు. నమాజ్‌ను పూర్తి ఏకాగ్రతతో, అత్యంత భక్తిశ్రద్ధలతో, సక్రమంగా, ప్రశాంతంగా చేయాలి. అవసరమైతే దానికోసం ప్రసంగాన్ని (ఖుత్బాను) ముక్తసరు చేసుకోవాలి.

٧٠١ ـ وعن مُعَاوِيَةَ بن الحَكَم السُّلَمِيِّ رضي الله عنه قال: بَيْنَا أَنَا أُصَلِّي مَعَ رَسولِ اللهِ ﷺ، إذْ عَطَسَ رَجُلٌ مِنَ القَوْمِ فَقُلْتُ: يَرْحَمُكَ اللهُ، فَرَمَاني القَوْمُ بِأَبْصَارِهِمْ! فَقُلْتُ: وَاثُكْلَ أُمِّيَاه! مَا شَأْنُكُمْ تَنْظُرونَ إليَّ؟ فَجَعَلُوا يَضْرِبُونَ بِأَيْدِيهِمْ عَلى أَفْخَاذِهِمْ! فَلَمَّا رَأَيْتُهُمْ يُصَمِّتُونَني لكِنِّي سَكَتُّ. فَلَمَّا صلّى رسولُ اللهِ ﷺ، فَبِأَبي هُوَ وَأُمِّي، مَا رَأَيْتُ مُعَلِّماً قَبْلَه وَلَا بَعْدَه أَحْسَنَ تَعْلِيماً مِنْه، فَوَاللهِ! مَاكَهَرَني وَلَاضَرَبَني ولَا شَتَمَني، قال: «إنَّ هذِهِ الصَّلَاةَ لَا يَصْلُحُ فِيها شَيءٌ مِنْ كَلامِ النَّاسِ، إنَّمَا هِيَ التَّسْبِيحُ والتَّكْبِيرُ، وَقِراءَةُ القُرْآنِ» أو كما قال

701. హజ్రత్ ముఆవియా బిన్ హకమ్ సులమీ (రజి) కథనం : నేనొకసారి దైవ ప్రవక్త (సల్లం)తో పాటు నమాజ్ చేస్తుండగా అక్కడున్న వారిలో ఎవరో తుమ్మారు. దానికి నేను 'యర్‌హము కల్లాహ్' అని అన్నాను. దాంతో ప్రజలంతా నావైపే చూడసాగారు. నాక్కాస్త ఇబ్బందిగా అనిపించి, "మీ అమ్మ కడుపులు కాల! ఏమయింది మీకు నా వంక అలా చూస్తున్నారు?" అని అన్నాను. దానికి వారు తమ చేతులను తమ తొడలపై చరచి సైగచేయసాగారు. అప్పుడు వారు నన్ను నిశ్శబ్దంగా ఉండమని చెబుతున్నారని అర్థం చేసుకొని నేను నిశ్శబ్దంగా ఉండిపోయాను. కాసేపటికి దైవప్రవక్త (సల్లం) నమాజు ముగించుకున్నారు.

నా తల్లిదండ్రుల్ని ఆయనకోసం అర్పింతును! ఆయనకన్నా ఉత్తమంగా బోధించే గురువుని నేను అంతకు ముందుగాని, ఆ తరువాతగాని ఎన్నడూ చూడలేదు. దైవసాక్షి! ఆయన నన్ను మందలించలేదు. నన్ను కొట్టలేదు. దూషించనూ లేదు. పైగా (ఎంతో ప్రేమగా) ఇలా అన్నారు : "ఇది నమాజ్. ఇందులో ప్రజలు మాట్లాడుకునే (ఇతరత్రా) మాటలు మాట్లాడుకోరాదు. దేవుని పవిత్రతను కొనియాడటం, దేవుని గొప్పదనాన్ని చాటడం, ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయటం - వీటి సమాహారమే నమాజ్" అని అన్నారు.

رسولُ اللهِ ﷺ. قلتُ: يا رسولَ اللهِ! إني حَدِيثُ عَهْدٍ بِجَاهِلِيَّةٍ، وَقَدْ جَاءَ اللهُ بِالإِسْلَامِ، وَإِنَّ مِنَّا رِجالًا يَأْتُونَ الْكُهَّانَ، قال: «فَلَا تَأْتِهِمْ»، قلتُ: وَمِنَّا رِجَالٌ يَتَطَيَّرُونَ؟ قال: «ذَاكَ شَيْءٌ يَجِدونَه في صُدورِهِمْ، فَلَا يَصُدَّنَّهُم» رواه مسلم. «النُّكْل» بضم الثاءِ المُثلثة: المُصِيبَةُ وَالفَجِيعَة. «مَا كَهَرَني» أَيْ: مَا نَهَرَني.

లేదా దైవప్రవక్త (సల్లం) ఇలాంటి మాటలే అని ఉంటారు.

అప్పుడు నేనాయనతో, "దైవప్రవక్తా! నేను నిన్నమొన్నటి వరకూ అజ్ఞాన జీవితమే గడిపాను. (ఇప్పుడే) దేవుడు (మా దగ్గరికి) ఇస్లాం ధర్మం తీసుకొచ్చాడు. (అజ్ఞానకాలంలో) మాలో కొందరు జ్యోతిషుల్ని సంప్రదించేవారు. (అలా సంప్రతించటం ధర్మసమ్మత మేనా?)" అని అడిగాను. దానికాయన, "నువ్వు జ్యోతిషుల దగ్గరికి వెళ్ళకు" అని అన్నారు. "మరి మాలో కొంతమంది దుశ్శకునాలు కూడా చూస్తారు?" అన్నాను నేను. అందుకాయన, "అవన్నీ మనసుకు నచ్చచెప్పకునే మాటలే. నిజానికి అవేవీ ప్రజల పనుల్ని పాడు చేయవు" అని చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని మస్టిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా నాలుగు విషయాలు బోధపడుతున్నాయి. ఒకటి : నమాజులో మాట్లాడటం నిషిద్ధమైనట్లే ఇతరుల తుమ్ముకు జవాబు చెప్పటం కూడా నిషిద్ధం. అయితే తుమ్మినవాడు స్వయంగా నమాజులో అల్‌హమ్దులిల్లాహ్ అని అంటే అందులో తప్పులేదు. అల్‌హమ్దులిల్లాహ్ అన్న వచనంలో అల్లాహ్ ప్రశంస ఉంది. కనుక నమాజులో ఇది సమ్మతమే. రెండు : ఇందులో దైవప్రవక్త (సల్లం) ప్రజలకు ధర్మవిషయాలు ఏ విధంగా బోధించేవారో వివరించబడింది. ఏమీ తెలియనివారికి ఆయన ఎంతో ఉత్తమమైన పద్ధతిలో ధర్మ విషయాలు బోధించేవారు. అజ్ఞానం వల్ల వారు చేసే తప్పులపై ఎలాంటి కినుక, కోపం వ్యక్తపరిచేవారు కాదు. ఇస్లాం ధర్మప్రచారకులకు ఇందులో గొప్ప హితబోధ ఉంది. మూడు : భవిష్యత్తులో జరగబోయే సంఘటనల గురించి తెలుసుకోవటానికి జ్యోతిషుల దగ్గరికి వెళ్ళటం నిషిద్ధం. నాలుగు : దుశ్శకునాలు చూడటాన్ని కూడా దైవప్రవక్త (సల్లం) వారించారు. అజ్ఞానకాలంలో జోస్యం, దుశ్శకునాలు చాలా ఎక్కువగా ఉండేవి. ఇస్లాం వచ్చి వాటిని అంతమొందించింది. కాని అజ్ఞానులైన ముస్లింలలో నేడు ఈ రుగ్మతలు మళ్ళీ పురుడుపోసుకున్నాయి. అల్లాహ్ అలాంటి ముస్లింలకు సన్మార్గం చూపుగాక!

٧٠٢ ـ وعن العِرْبَاضِ بنِ سارِيَةَ رضي الله عنه قال: وَعَظَنَا رسولُ اللهِ ﷺ مَوْعِظَةً وَجِلَتْ مِنها القُلُوبُ، وَذَرَفَتْ مِنها الْعُيونُ. وَذَكَرَ الحَدِيثَ وَقَدْ سَبَقَ بِكَمَالِهِ في باب الأَمْر بالمُحَافَظَةِ عَلى السُّنَّة، وَذَكَرْنا أَنَّ التِّرْمِذِيَّ قال: إِنَّهُ حديث حسنٌ صحيحٌ.

702. హజ్రత్ ఇర్‌బాజ్ బిన్ సారియా (రజి) కథనం : ఓసారి దైవప్రవక్త (సల్లం) మాకు ఎంతో ప్రభావవంతమైన హిత బోధ చేశారు. అది విని మా హృదయాలు భయంతో కంపించిపోయాయి. కళ్ళవెంట అశ్రుధారలు ప్రవహించాయి... (హదీసు చివరిదాకా). ఈ హదీసు పూర్తిగా ఇంతకుముందు 'ప్రవక్త (స) సంప్రదాయాన్ని కాపాడాలి' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. అక్కడ మేము ఇమామ్ తిర్మిజీ ఈ హదీసుని హసన్, సహీహ్‌గా నిర్ధారించారని కూడా పేర్కొన్నాం.

(సునన్ తిర్మిజీలోని విద్యా విషయక అధ్యాయం)

పై హదీసుని పూర్తిగా చదివితే ప్రసంగం అనేది ముక్తసరిగా, సమగ్రంగా, ప్రభావవంతంగా, ప్రయోజనకరంగా ఉండాలనే విషయం బోధపడుతుంది.

92వ అధ్యాయం

٩٢ ـ بَابُ الْوَقَارِ وَالسَّكِينَةِ

ప్రశాంతత, హుందాతనం

قال الله تعالى: ﴿وَعِبَادُ ٱلرَّحْمَٰنِ ٱلَّذِينَ يَمْشُونَ عَلَى ٱلْأَرْضِ هَوْنًا وَإِذَا خَاطَبَهُمُ ٱلْجَٰهِلُونَ قَالُوا۟ سَلَٰمًا﴾ [الفرقان: ٦٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"కరుణామయుని (అసలు) దాసులు ఎవరంటే, వారు నేలపై వినమ్రులై నడుస్తారు, మూర్ఖులు వారిని పలకరించినప్పుడు 'మీకో సలామ్' అని చెప్పి అక్కణ్ణుంచి వెళ్ళి పోతారు." *(అల్ ఫుర్ఖాన్ : 63)*

వివరణ :

నేలపై నిక్కుతూ నడవటమనేది మూర్ఖత్వానికి నిదర్శనం. దీనికి భిన్నంగా అణకువతో వినయవినమ్రతలు ఉట్టిపడేలా నడవటం హుందాతనానికి తార్కాణం. అదేవిధంగా మూర్ఖులతో వాదులాటకు దిగటం కూడా హుందాతనానికి విరుద్ధమే. విశ్వాసులైన దాసులు తమకు ఎప్పుడైనా మూర్ఖులు తారసిల్లితే ఉత్తమోత్తమ రీతిలో అక్కణ్ణుంచి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తారు.

٧٠٣ ـ عن عائشةَ رضي الله عنها قالتْ: مَا رَأَيْتُ رسولَ اللهِ ﷺ مُسْتَجْمِعاً قَطُّ ضَاحِكاً حَتَّى تُرَى مِنْه لَهَوَاتُه، إِنَّمَا كانَ يَتَبَسَّمُ. متفقٌ عليه. «اللَّهَوَات» جَمْع لَهَاةٍ: وَهِيَ اللَّحْمَة الَّتي في أَقْصَى سَقْفِ الْفَمِ.

703. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) తన గొంతుక తిత్తులు కనబడేవిధంగా విరగబడి నవ్వటం నేనెన్నడూ చూడలేదు. ఆయన కేవలం చిరునవ్వు చిందించేవారు. *(బుఖారీ - ముస్లిం)*

లహవాత్ అనేది 'లహాతున్' అనే పదానికి బహువచనం. గొంతుకలో నోటి చివర పైభాగంలో ఉండే మాంసపు తిత్తిని లహాతున్ అని అంటారు.

ముఖ్యాంశాలు

విపరీతమైన నవ్వు మనిషిని దేవుని విషయంలో ఏమరుపాటుకు గురి చేస్తుంది. అందుకే దివ్య ఖుర్‌ఆన్‌లో ఒకచోట, "వారు నవ్వటం తగ్గించాలి, ఏడ్వటం హెచ్చించాలి" అని చెప్ప బడింది. అదీగాక బిగ్గరగా, పగలబడి నవ్వటం మూలంగా మనిషి తన గాంభీర్యాన్ని, హుందా తనాన్ని కోల్పోతాడు. సౌమ్యులు, పరువుప్రతిష్ఠలు కలిగివున్న వారెవరూ పగలబడి నవ్వరు. వారి పెదవులపై ఎల్లప్పుడూ చిరునవ్వే తొణికిసలాడుతూ ఉంటుంది.

93వ అధ్యాయం

٩٣ ـ بَابُ النَّدْبِ إِلَى إِتْيَانِ الصَّلاَةِ وَالْعِلْمِ وَنَحْوِهِمَا مِنَ الْعِبَادَاتِ بِالسَّكِينَةِ وَالْوَقَارِ

నమాజుకుగాని, విద్యాభ్యాసం కోసంగాని లేదా ఇత్యాది ఆరాధనలకోసం గాని వెళ్ళినప్పుడు ప్రశాంతంగా, హుందాగా వెళ్ళాలి

قال الله تعالى: ﴿ وَمَن يُعَظِّمْ شَعَٰٓئِرَ ٱللَّهِ فَإِنَّهَا مِن تَقْوَى ٱلْقُلُوبِ﴾ [الحج: ٣٢].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఎవరైనా అల్లాహ్ నిర్ణయించిన చిహ్నాలను గౌరవిస్తున్నారంటే అది హృదయాలలోని దైవభీతి వలననే." *(అల్ హజ్ : 32)*

వివరణ :

ఇక్కడ చిహ్నాలు అంటే దేవుని ఆదేశాలు అని అర్థం. వాటిని పాటించటం చాలా అవసరం. కేవలం పాటించటమే కాదు, వాటిని పాటించే తీరులోనూ గౌరవభావం ద్యోతకమవ్వాలి. దైవారాధన చేసినప్పుడు, ఆయన ఆజ్ఞల్ని పాటించేటప్పుడు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, హుందాతనంతో ప్రవర్తించాలి.

٧٠٤ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «إذا أُقيمَتِ الصَّلاةُ، فلا تَأْتُوهَا وَأَنْتُمْ تَسْعَوْنَ، وَأْتُوهَا وَأَنْتُمْ تَمْشُونَ، وَعَلَيْكُمُ السَّكِينَةَ، فَمَا أَدْرَكْتُمْ فَصَلُّوا، وَمَا فَاتَكُمْ

704. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : నమాజు చేయటానికి (జన సమూహం) నిలబడినప్పుడు అందులో చేరటానికి పరుగెత్తుకుంటూ పోకూడదు. అలా గాకుండా ప్రశాంతంగా నడచివెళ్ళాలి. సామూహిక నమాజును మీరు ఏమేరకు పొందారో ఆ మేరకు చేయండి. మిగతా

فَأَتِمُّوا» متفقٌ عليه. زاد مسلم في روايةٍ له: «فإنَّ أَحَدَكُمْ إذا كَانَ يَعْمِدُ إلى الصَّلاةِ فَهُوَ في صَلاةٍ».

నమాజును (వ్యక్తిగతంగా చేసి) పూర్తి చేసుకోండి." (బుఖారీ - ముస్లిం)

ముస్లిం తన ఉల్లేఖనంలో, "మీలో ఎవరైనా నమాజ్ కోసం వెళితే అతనా సమయంలో నమాజ్‌లోనే ఉన్నట్లు పరిగణించబడతాడు" అనే వాక్యాన్ని అదనంగా పేర్కొన్నారు.

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. సామూహిక నమాజ్‌లో పాల్గొనేందుకు పరుగెత్తుకుంటూ వెళ్ళటాన్ని ఈ హదీసులో వారించటం జరిగింది. ఆరాధనల్లో ప్రశాంతత, హుందాతనం అవసరం.
2. మనిషి ఇంట్లో వుజూ చేసి నమాజుకై బయలుదేరితే అప్పటి నుంచే అతను నమాజులో ఉన్నట్లుగా పరిగణించబడతాడు.
3. వెనుకవచ్చే వారు ఇమాముతో కలిసి చేసే రకాతును మొదటి రకాతుగా భావించాలి. ఆ తర్వాత ఒంటరిగా చేసుకునే రకాతులు వారికి చివరి రకాతులు అవుతాయి.

٧٠٥ ـ وعن ابن عباسٍ رضي الله عنهما أَنَّهُ دَفَعَ مَعَ النَّبيِّ ﷺ يَوْمَ عَرَفَةَ فَسَمِعَ النَّبيُّ ﷺ وَرَاءَهُ زَجْراً شَديداً وَضَرْباً وَصَوْتاً للإبِلِ، فَأَشَارَ بِسَوْطِهِ إلَيْهِمْ وقال: «أَيُّهَا النَّاسُ عَلَيْكُمْ بِالسَّكِينَةِ فَإنَّ الْبِرَّ لَيْسَ بِالإيضَاعِ» رواه البخاري، وروى مسلم بعضَه. «الْبِرُّ»: الطَّاعَةُ. وَ«الإيضَاعُ» بِضادٍ معجمةٍ قبلها ياءٌ وهمزةٌ مكسورةٌ، وَهُوَ الإسْرَاعُ.

705. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ఆయన అరఫా రోజు దైవప్రవక్త (సల్లం)తో పాటు (అరఫా స్థలం నుండి) తిరిగి వెళుతుండగా దైవప్రవక్తకు తన వెనుక ఎవరో గట్టిగా మందలించినట్లు, కొట్టినట్లు ఒంటె అరుపు వినపడింది. ఆయన (వెనక్కి తిరిగి) కొరడా పట్టుకొని వున్న చేత్తోనే సైగ చేస్తూ, "ప్రజలారా! ప్రశాంతంగా నడవండి. ఎందుకంటే వేగంగా నడవటం పుణ్య కార్యం కాదు" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని హజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పై హదీసులో ప్రస్తావించబడిన సంఘటన కాబా యాత్ర (హజ్) సందర్భంగా జరిగినది. ఇస్లాం ధర్మం ఆరాధనలన్నిటిలోనూ ప్రశాంతత, నింపాదితనం ఉండాలని ఆదేశిస్తోంది. ముఖ్యంగా హజ్ విషయంలో ఈ ఆదేశం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఎందుకంటే కాబా యాత్ర జరిగినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాదిమంది దేవుని భక్తులు అక్కడ గుమిగూడతారు. కాబా గృహ ప్రాంగణంలో జన సందోహం ఇసుకేస్తే రాలనంత దట్టంగా ఉంటుంది. అలాంటప్పుడు భక్తులు ఏమాత్రం తొందరపాటు ప్రదర్శించినా జనం మధ్య తోపులాటలు, తొక్కిసలాటలు జరిగి ప్రాణాపాయకరమైన పరిస్థితి నెలకొనే అవకాశాలున్నాయి. అంచేత ముఖ్యంగా హజ్ సమయంలో మాత్రం భక్తులు చాలా నెమ్మదిగా, నిదానంగా మసలుకోవాలి.

94వ అధ్యాయం

٩٤ ـ بَابُ إِكْرَامِ الضَّيْفِ

అతిథులకు మర్యాద చేయటం గురించి

قال الله تعالى: ﴿هَلْ أَتَىٰكَ حَدِيثُ ضَيْفِ إِبْرَٰهِيمَ ٱلْمُكْرَمِينَ ﴿٢٤﴾ إِذْ دَخَلُوا۟ عَلَيْهِ فَقَالُوا۟ سَلَٰمًا ۖ قَالَ سَلَٰمٌ قَوْمٌ مُّنكَرُونَ ﴿٢٥﴾ فَرَاغَ إِلَىٰٓ أَهْلِهِۦ فَجَآءَ بِعِجْلٍ سَمِينٍ ﴿٢٦﴾ فَقَرَّبَهُۥٓ إِلَيْهِمْ قَالَ أَلَا تَأْكُلُونَ﴾ [الذاريات: ٢٤ ـ ٢٧]. وقال تعالى: ﴿وَجَآءَهُۥ قَوْمُهُۥ يُهْرَعُونَ إِلَيْهِ وَمِن قَبْلُ كَانُوا۟ يَعْمَلُونَ ٱلسَّيِّـَٔاتِ ۚ قَالَ يَٰقَوْمِ هَٰٓؤُلَآءِ بَنَاتِى هُنَّ أَطْهَرُ لَكُمْ ۖ فَٱتَّقُوا۟ ٱللَّهَ وَلَا تُخْزُونِ فِى ضَيْفِىٓ ۖ أَلَيْسَ مِنكُمْ رَجُلٌ رَّشِيدٌ﴾ [هود: ٧٨].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఓ ప్రవక్తా! ఇబ్రాహీమ్ యొక్క గౌరవనీయులైన అతిథులగాధ నీకు చేరిందా? వారు అతని వద్దకు వచ్చి 'మీకు సలామ్' అని అన్నారు. అతను, 'మీకు కూడా సలామ్ - ఎవరో కొత్తవారులాగా ఉన్నారు' అని అన్నాడు. తరువాత అతను తన ఇంటికి వెళ్ళి, ఒక (వేపబడిన) బలిసిన మంచి ఆవు దూడను తెచ్చి అతిథుల ముందుపెట్టాడు. (కాని వారు దాన్ని తినకపోవటంతో ఆశ్చర్యపోయి) మీరు ఎందుకని తినటం లేదు?" అని అడిగాడు. *(అజ్ జారియాత్ : 24 - 27)*

"(లూత్ ఇంటికి అతిథులు రాగానే) అతని జాతి ప్రజలు అప్రయత్నంగానే అతని ఇంటి వైపునకు పరుగెత్తారు. మొదటినుండీ వారు ఇలాంటి నీచపు పనులకే అలవాటు పడ్డ వారు. లూత్ వారితో ఇలా అన్నాడు : "సోదరులారా! ఇదిగో, నా కూతుళ్ళు ఉన్నారు. వీరు మీకు ఎక్కువ పరిశుద్ధులు అయినవారు. కొంచెమన్నా దేవునికి భయపడండి. నా అతిథుల విషయంలో నన్ను అవమానంపాలు చెయ్యకండి. మీలో ఒక్కడైనా మంచివాడు లేడా?" *(హూద్ : 78)*

٧٠٦ ـ عن أبي هريرةَ رضي الله عنه أنَّ النبيَّ ﷺ قال: «مَنْ كَانَ يُؤْمِنُ بِالله وَاليَومِ الآخِرِ فَلْيُكْرِمْ ضَيفَهُ، وَمَنْ كَانَ

706. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : దేవుణ్ణి, అంతిమదినాన్ని విశ్వసించేవారు తమ అతిథులకు మర్యాద చేయాలి. దేవుణ్ణి, అంతిమ

يُؤمِنُ بِاللهِ وَاليَوم الآخِرِ فليَصِلْ رَحِمَهُ وَمَنْ كَانَ يؤمِنُ بِاللهِ وَالْيَومِ الآخِرِ فَلْيَقُلْ خَيْراً أَوْ لِيَصْمُتْ» متفقٌ عليه.

దినాన్ని విశ్వసించేవారు తమ బంధువులతో మంచిసంబంధాలు పెట్టుకోవాలి. దేవుణ్ణి, అంతిమదినాన్ని విశ్వసించేవారు పలికితే మంచిమాటే పలకాలి లేదా మౌనం వహించాలి."

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٧٠٧ ـ وعن أبي شُرَيْحٍ خُوَيلدِ بنِ عمرٍو الخُزَاعِيِّ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «مَنْ كان يُؤمِنُ باللهِ وَاليَوْمِ الآخِرِ فَلْيُكرِمْ ضَيفَهُ جَائِزَتَهُ» قالوا: وما جَائِزَتُهُ يا رسولَ اللهِ؟ قال: «يَومُه وليْلَتُهُ، والضِّيَافَةُ ثَلاثَةُ أيَّام، فما كان وَرَاءَ ذلكَ فهو صَدَقَةٌ عليه» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ: «لا يَحِلُّ لِمُسلمٍ أن يُقِيمَ عِند

707. దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ షురైహ్ ఖువైలిద్ బిన్ అమ్ర్ ఖుజాయీ (రజి) తెలియజేశారు: దేవుడ్ని, అంతిమదినాన్ని విశ్వసించేవారు తమ అతిథుల్ని గౌరవిస్తూ వారి హక్కుని నెరవేర్చాలి.

అప్పుడు కొంతమంది సహచరులు, "దైవప్రవక్తా! అతని హక్కు ఏమిటి?" అని అడిగారు. అందుకాయన, "ఒక పగలు, ఒక రాత్రి (ఆతిథ్యం పుచ్చుకోవటం) అతని హక్కు. మూడు రోజులు అతనికి సాధారణ ఆతిథ్యమివ్వాలి. అంతకంటే ఎక్కువ రోజులు ఆతిథ్యమిస్తే అది (అతిథికి) దానం ఇచ్చినట్లుగా భావించబడుతుంది.

(బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "తన సోదరుని దగ్గర ఎక్కువ కాలం (అతిథిగా) ఉండి అతన్ని పాపంలో పడవేయటం ఏ ముస్లింకూ సమ్మతం కాదు" అని దైవప్రవక్త (సల్లం) అన్నారు.

أَخِيهِ حتى يُؤْثِمَهُ؟ قالوا: يا رسولَ الله! وكَيْفَ يُؤْثِمُهُ؟ قال: «يُقِيمُ عِنْدَهُ وَلا شَيْءَ لَهُ يَقْرِيهِ بِهِ».

అది విని ఆయన అనుచరులు కొంత మంది, "దైవప్రవక్తా! అతిథి అతన్ని పాపంలో ఎలా పడవేస్తాడు?" అని అడిగారు. దానికాయన, "ఆతిథ్యకర్త దగ్గర సత్కరించటానికి ఏమీ లేనప్పుడు అతిథి తిష్ఠవేసి కూర్చుంటే (ఆతిథ్యకర్త ఏం చేస్తాడు?)" అని అన్నారు.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సంప్రాప్త వస్తువుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో అతిథికి - ఆతిథ్యకర్తకు మధ్య ఉండాల్సిన నైతిక సంబంధాలు, నియమ నిబంధనల గురించి వివరించటం జరిగింది. ఇంటికి వచ్చిన అతిథికి తొలిరోజు రేయింబవళ్ళు తమకు ఉన్నంతలోనే అత్యుత్తమంగా మర్యాదలు చేయాలి. తరువాత రెండ్రోజుల వరకు సాధారణ రీతిలోనే ఆతిథ్యమివ్వాలి. మూడు రోజులు అయిన తరువాత అతిథి స్వయంగా తన నైతికవిధిగా భావించి అక్కణ్ణుంచి వెళ్ళిపోవాలి. అలా వెళ్ళిపోకుండా అక్కడే తిష్ఠవేసి కూర్చుంటే తను ఆతిథ్యకర్త దగ్గర దానం పుచ్చుకుంటున్నట్లుగా పరిగణించటం జరుగుతుంది.

95వ అధ్యాయం

٩٥ - بَابُ اسْتِحْبَابِ التَّبْشِيرِ وَالتَّهْنِئَةِ بِالْخَيْرِ

శుభవార్తలు అందజేయటం, శుభాకాంక్షలు తెలపటం అభిలషణీయం

قال الله تعالى: ﴿فَبَشِّرْ عِبَادِ ۝١٧ الَّذِينَ يَسْتَمِعُونَ الْقَوْلَ فَيَتَّبِعُونَ أَحْسَنَهُ﴾ [الزمر: ١٧ ـ ١٨]. وقال تعالى: ﴿يُبَشِّرُهُمْ رَبُّهُم بِرَحْمَةٍ مِّنْهُ وَرِضْوَانٍ وَجَنَّاتٍ لَّهُمْ فِيهَا نَعِيمٌ مُّقِيمٌ﴾ [التوبة: ٢١] وقال تعالى: ﴿وَأَبْشِرُوا بِالْجَنَّةِ الَّتِي كُنتُمْ تُوعَدُونَ﴾ [فصلت: ٣٠]. وقال تعالى: ﴿فَبَشَّرْنَاهُ بِغُلَامٍ حَلِيمٍ﴾ [الصافات: ١٠١]. وقال تعالى: ﴿وَلَقَدْ جَاءَتْ رُسُلُنَا إِبْرَاهِيمَ بِالْبُشْرَىٰ﴾ [هود: ٦٩]. وقال تعالى: ﴿وَامْرَأَتُهُ قَائِمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنَاهَا بِإِسْحَاقَ وَمِن وَرَاءِ إِسْحَاقَ يَعْقُوبَ﴾ [هود: ٧١]. وقال تعالى: ﴿فَنَادَتْهُ الْمَلَائِكَةُ وَهُوَ قَائِمٌ يُصَلِّي فِي الْمِحْرَابِ أَنَّ اللَّهَ يُبَشِّرُكَ بِيَحْيَىٰ﴾ [آل عمران: ٣٩]. وقال تعالى: ﴿إِذْ قَالَتِ الْمَلَائِكَةُ يَا مَرْيَمُ إِنَّ اللَّهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ اسْمُهُ الْمَسِيحُ﴾ الآية [آل عمران: ٤٥]، والآيات في الباب كثيرة معلومة.

దివ్య ఖురాన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఓ ప్రవక్తా! మాటను శ్రద్ధగా విని, అందులోని మంచి మంచి విషయాలను అనుసరించే నా దాసులకు శుభవార్త అందజెయ్యి."
(అజ్ జుమర్ : 17, 18)

"వారి ప్రభువు వారికి తన కారుణ్యం, తన సంతోషాల శుభవార్తనూ, శాశ్వత భోగాల సామగ్రిగల స్వర్గవనాల శుభవార్తనూ ఇస్తున్నాడు." *(అత్ తౌబా : 21)*

"మీకు వాగ్దానం చేయబడిన స్వర్గం అనే శుభవార్తను విని ఆనందించండి." *(ఫుస్సిలత్ : 30)*

"మేము అతనికి ఒక సహనశీలుడైన కుమారుడు కలుగుతాడనే శుభవార్తను అందజేశాము." *(అస్ సాఫ్ఫాత్ : 101)*

"ఇబ్రాహీమ్ వద్దకు మా దూతలు శుభవార్తను తీసుకొని చేరారు." *(హూద్ : 69)*

"ఇబ్రాహీమ్ భార్య కూడా అక్కడ నిలబడి ఉన్నది. ఆమె ఆ శుభవార్త విని నవ్వింది. అప్పుడు మేము ఆమెకు ఇస్‌హాఖ్ శుభవార్తనూ, ఇస్‌హాఖ్ తరువాత యాఖూబ్ శుభవార్తను అందజేశాము." *(హూద్ : 71)*

"జకరియ్యా తన గదిలో నిలబడి నమాజ్ చేస్తూ ఉన్నప్పుడు, దైవదూతలు సమాధానంగా ఇలా ప్రకటించారు: "అల్లాహ్ నీకు

وأما الأحاديث فكثيرة جدًّا، وهي مشهورة في الصحيح، منها:

యహ్‌యా (ను గురించిన) శుభవార్త ఇస్తున్నాడు." *(ఆలి ఇమ్రాన్ : 39)*

"దైవదూతలు ఇలా అన్నారు : 'మర్యమ్! అల్లాహ్ తన ఒక 'ఆజ్ఞ'కు సంబంధించిన శుభ వార్తను నీకు పంపుతున్నాడు. అతని పేరు ఈసా మసీహ్." *(ఆలి ఇమ్రాన్ : 45)*

٧٠٨ - عن أبي إبراهيمَ وَيُقَالُ: أبو محمدٍ، ويقالُ أبو مُعَاوِيَةَ - عَبْدِ اللهِ بنِ أبي أَوْفَى رضي الله عنه أَنَّ رسولَ اللهِ ﷺ بَشَّرَ خَدِيجَةَ رَضي الله عنها، بِبَيْتٍ في الجَنَّةِ مِنْ قَصَبٍ، لا صَخَبَ فِيهِ ولا نَصَبَ. متفقٌ عليه. «الْقَصَبُ» هُنَا: اللُّؤْلُؤُ المُجَوَّفُ. وَ«الصَّخَبُ»: الصِّيَاحُ وَاللَّغَطُ. وَ«النَّصَبُ»: التَّعَبُ.

708. హజ్రత్ అబూ ఇబ్రాహీమ్ లేక అబూ ముహమ్మద్ లేక అబూ ముఆవియా అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) హజ్రత్ ఖదీజా (రజి)కు స్వర్గంలో ఆమె కోసం ప్రత్యేక మణులతో నిర్మించబడిన గృహం ఉందని శుభవార్త తెలియజేశారు. ఆ నిలయంలో ఎలాంటి అల్లరిగాని, అలుపుగాని ఉండదు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణాలు)

٧٠٩ - وعن أبي موسى الأَشْعَرِيِّ رضي الله عنه، أَنَّهُ تَوَضَّأَ في بَيْتِهِ، ثُمَّ خَرَجَ فقال: لَأَلْزَمَنَّ رسولَ اللهِ ﷺ، وَلَأَكُونَنَّ مَعَهُ يَوْمِي هذا، فَجَاءَ المَسْجِدَ، فَسَأَلَ عَنِ النَّبِيِّ ﷺ فَقَالُوا: وَجَّهَ هٰهُنَا، قال: فَخَرَجْتُ عَلى أَثَرِهِ أَسْأَلُ عَنْهُ، حَتَّى دَخَلَ بِئْرَ أَرِيسٍ، فَجَلَسْتُ عِنْدَ الْبَابِ حَتَّى قَضَى رسولُ اللهِ ﷺ حَاجَتَهُ وَتَوَضَّأَ، فَقُمْتُ إِلَيْهِ، فَإِذا هُوَ قَدْ جَلَسَ عَلى بِئْرِ أَرِيسٍ، وَتَوَسَّطَ قُفَّهَا، وَكَشَفَ عَنْ سَاقَيْهِ وَدَلَّاهُمَا في البِئْرِ،

709. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం ఓ రోజు ఆయన ఇంట్లో వుజూ చేసుకొని బయలుదేరారు. ఆ రోజు దైవప్రవక్త (సల్లం)కు తోడుండి, పగలంతా ఆయన సేవలో గడపాలని మనసులో నిశ్చయించుకొని మస్జిద్‌కు వెళ్ళారు. అక్కడికెళ్ళి దైవప్రవక్త (సల్లం) ఎక్కడున్నారని విచారిస్తే, ఆయన సహచరులు కొందరు ఆయన అటు వైపు వెళ్ళారని చెప్పారు.

(అబూ మూసా ఇలా తెలియజేస్తున్నారు:) అక్కణ్ణుంచి నేను ఆయన

فَسَلَّمْتُ عَلَيْهِ ثُمَّ انْصَرَفْتُ، فَجَلَسْتُ عِنْدَ البَابِ فَقُلْتُ: لَأَكُونَنَّ بَوَّابَ رَسُولِ اللهِ ﷺ اليَوْمَ، فَجَاءَ أَبُو بَكْرٍ رَضِيَ اللهُ عنه فَدَفَعَ البَابَ فَقُلْتُ: مَنْ هذَا؟فقال: أَبُو بَكْرٍ، فَقُلْتُ: عَلى رِسْلِكَ، ثُمَّ ذَهَبْتُ فَقُلْتُ: يَا رَسُولَ اللهِ! هٰذَا أَبُو بَكْرٍ يَسْتَأْذِنُ، فَقَالَ: «ائْذَنْ لَهُ وَبَشِّرْهُ بالجَنَّةِ» فَأَقْبَلْتُ حَتَّى قُلْتُ لِأَبِي بَكْرٍ: ادْخُلْ وَرَسُولُ اللهِ يُبَشِّرُكَ بِالجَنَّةِ، فَدَخَلَ أَبُو بَكْرٍ حَتَّى جَلَسَ عَنْ يَمِينِ النَّبِيِّ ﷺ مَعَهُ في القُفِّ، وَدَلَّى رِجْلَيْهِ في البِئْرِ كَمَا صَنَعَ رَسُولُ اللهِ ﷺ وَكَشَفَ عَنْ سَاقَيْهِ، ثُمَّ رَجَعْتُ وَجَلَسْتُ، وقَد تَرَكْتُ أَخِي يَتَوَضَّأُ وَيَلْحَقُنِي، فَقُلْتُ: إِنْ يُرِدِ اللهُ بِفُلَانٍ -يُرِيدُ أَخَاهُ- خَيْرًا يَأْتِ بِهِ، فَإِذَا

వెళ్ళిన దారిగుండా నడుచుకుంటూ జనాన్ని విచారించుకుంటూ అటు వైపు వెళ్ళాను. (చివరికి దైవప్రవక్త (సల్లం) కనిపించారు). ఆయన అరీస్ తోటలోకి ప్రవేశించారు. నేను మాత్రం దాని తలుపు దగ్గరే కూర్చున్నాను. దైవప్రవక్త (సల్లం) తమ అవసరాలు తీర్చుకొని వుజూ చేసుకున్న తర్వాత నేనాయన దగ్గరికి వెళ్ళాను. ఆ సమయంలో ఆయన అరీస్ బావి గట్టు మీద కాళ్ళు బావిలోకి వ్రేలాడదీసుకొని కూర్చొని వున్నారు. కాళ్ళమీది ఆచ్ఛాదనం తొలగించుకున్నారు. నేనాయనకు సలాం చేసి తిరిగి తలుపు దగ్గరికొచ్చి కూర్చున్నాను. మనసులో ఆ రోజంతా దైవప్రవక్త (సల్లం)కు ద్వారపాలకునిగా ఉండాలనుకున్నాను.

కాస్సేపటికి అబూబక్ర్ (రజి) వచ్చి తలుపు కొట్టారు. నేను "ఎవరూ?" అన్నాను. "అబూబక్ర్" అని సమాధానమిచ్చారాయన. "కాస్త ఉండండి" అని చెప్పి నేను దైవప్రవక్త దగ్గరికెళ్ళి, "దైవప్రవక్తా! అబూబక్ర్ వచ్చారు. లోనికి రావటానికి అనుమతి అడుగుతున్నారు" అని చెప్పాను. అందుకు దైవప్రవక్త (సల్లం), "ఆయన్ని రానివ్వు. ఇంకా ఆయనకు స్వర్గ శుభవార్త వినిపించు" అని అన్నారు. నేనెళ్ళి (తలుపు తెరిచి), "రండి, దైవప్రవక్త (సల్లం) మీకు స్వర్గ శుభవార్త తెలియజేస్తున్నారు" అంటూ

إِنْسَانٌ يُحَرِّكُ البَابَ، فَقُلْتُ: مَنْ هٰذَا؟ فَقَالَ: عُمَرُ بنُ الخَطَّابِ، فَقُلْتُ: عَلَى رِسْلِكَ. ثُمَّ جِئْتُ إِلَى رَسُولِ اللهِ ﷺ، فَسَلَّمْتُ عَلَيْهِ وَقُلْتُ: هٰذَا عُمَرُ يَسْتَأْذِنُ؟ فَقَالَ: «ائْذَنْ لَهُ وَبَشِّرْهُ بِالْجَنَّةِ» فَجِئْتُ عُمَرَ، فَقُلْتُ: أَذِنَ وَيُبَشِّرُكَ رَسُولُ اللهِ ﷺ بالجَنَّةِ، فَدَخَلَ فَجَلَسَ مَعَ رَسُولِ اللهِ ﷺ في القُفِّ عَنْ يَسَارِهِ، وَدَلَّى رِجْلَيْهِ في البِئْرِ

ఆయన్ని లోనికి ఆహ్వానించాను. అబూబక్ర్ లోపలికి వచ్చి దైవప్రవక్త (సల్లం)కు కుడిప్రక్కన బావిగట్టు మీద కూర్చున్నారు. ఆయన కూడా దైవప్రవక్త (సల్లం) లాగే పిక్కల మీదనుంచి అచ్ఛాదనను తొలగించుకొని కాళ్ళు బావిలోకి జారవిడిచి కూర్చున్నారు. నేను తిరిగి తలుపు దగ్గరికెళ్ళి కూర్చున్నాను.

నేను (ఇంటి నుండి) వచ్చేటప్పుడు మా సోదరుడు వుజూ చేసుకుంటున్నాడు. నేనతన్ని వెంట తీసుకొని రాకుండా అక్కడే వదలిపెట్టి వచ్చాను. తను వెనక వస్తాడనుకున్నాను. దేవుడు అతని శ్రేయస్సు గురించి సంకల్పిస్తే ఆయనే అతడ్ని ఇక్కడికి పంపిస్తాడని అనుకున్నాను మనసులో.

అంతలో మరో వ్యక్తి వచ్చి తలుపు నెట్ట సాగాడు. నేను 'ఎవరూ?' అనడిగాను. "ఉమర్ బిన్ ఖత్తాబ్" అవతలనుంచి ఆయన సమాధానమిచ్చారు. "కాస్త ఆగండి" అంటూ నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికెళ్ళి సలాంచేసి "ఉమర్ (రజి) వచ్చారు. లోపలికి అనుమతించమని అడుగుతున్నారు" అన్నాను. దానికాయన, "సరే, రమ్మను. ఆయన క్కూడా స్వర్గ శుభవార్త తెలియజేయి" అన్నారు. నేను తలుపు దగ్గరికెళ్ళి, "రండి, దయచేయండి. దైవప్రవక్త (సల్లం) మీకు స్వర్గ శుభవార్త తెలియజేస్తున్నారు" అంటూ ఆయన్ని కూడా

ثُـمَّ رَجَعْـتُ فَجَلَسْـتُ فَقُلْـتُ: إِنْ يُـرِدِ اللهُ بِفُلانٍ خَيْراً - يَعْنِي أَخَاهُ - يَأْتِ بِهِ، فَجَاءَ إِنْسَـانٌ فَحَـرَّكَ البَـابَ. فَقُلْـتُ: مَـنْ هَـذَا؟ فَقَـالَ: عُثْمَـانُ بـنُ عَفَّـانَ. فَقُلْـتُ: عَلى رِسْلِكَ. وجِئْتُ النَّبِيَّ ﷺ فَأَخْبَرْتُهُ فَقالَ: «ائْذَنْ لَهُ وَبَشِّرْهُ بِالجَنَّةِ مَعَ بَلْوى تُصيبُهُ» فَجِئْتُ فَقُلْتُ: ادْخُلْ وَيُبَشِّرُكَ رَسُولُ اللهِ بِالجَنَّةِ مَعَ بَلْوَى تُصيبُكَ، فَدَخَلَ فَوَجَدَ القُفَّ قَدْ مُلِيءَ، فَجَلَسَ وِجَاهَهُمْ مِنَ الشِّقِّ الآخَرِ. قَالَ سَعِيدُ بنُ المُسَيَّبِ: فَأَوَّلْتُهَا قُبُورَهُمْ. متفقٌ عليه. وزادَ في روايةٍ: وَأَمَرَني رسولُ اللهِ بِحِفْظِ البَابِ. وَفِيها: أَنَّ عُثْمَانَ حِينَ بَشَّرَهُ حَمِدَ اللهَ تَعالى، ثُمَّ قَالَ: اللهُ المُسْتَعَانُ. قوله: «وَجَّه» بفتح

లోనికి ఆహ్వానించాను. హజ్రత్ ఉమర్ (రజి) లోపలికి వెళ్ళి దైవప్రవక్త (సల్లం)కు ఎడమ ప్రక్కన బావి గట్టు మీద కూర్చున్నారు. ఆయన కూడా కాళ్ళను బావిలో జారవిడిచారు. నేను తిరిగొచ్చి మళ్ళీ తలుపు దగ్గరే కూర్చున్నాను.

నా మనసులో ఒకే ఆలోచన (సుడులు) తిరుగుతోంది. "దేవుడు అతని (నా సోదరుని) శ్రేయస్సు గురించి సంకల్పిస్తే అతడ్ని ఇక్కడికి రప్పిస్తాడు" అని. అంతలోనే ఇంకో వ్యక్తి వచ్చి తలుపు తట్టాడు. నేను "ఎవరండీ!" అన్నారు. "ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్" అని సమాధాన మిచ్చారాయన. "కాస్త ఉండండి" అంటూ నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఈ సంగతి తెలియజేశాను. అందుకాయన "రమ్మను, ఆయనపై ఒక ఆపద వచ్చివడుతుందని, తత్ఫలితంగా ఆయన స్వర్గానికి వెళ్తాడని శుభవార్తను కూడా అందజేయి" అని అన్నారు. నేను తలుపు దగ్గరికెళ్ళి, "దయచేయండి. మీరొక ఆపదకు గురవుతారని, తత్ఫలితంగా స్వర్గానికి వెళ్తారని దైవప్రవక్త (సల్లం) మీకు శుభ వార్త తెలియజేయమన్నారు" అంటూ ఆయన్ని లోనికి ఆహ్వానించాను. హజ్రత్ ఉస్మాన్ (రజి) లోపలికి వెళ్ళారు. చూస్తే బావి గట్టు (మీద దైవప్రవక్తకు ఇరు ప్రక్కల ఉన్న) స్థలం నిండిపోయి ఉంది. అందువల్ల ఆయన ఆవలివైపు ఉన్న

الواوِ وتشديدِ الجيمِ، أَيْ: تَوَجَّهَ. وقوله: «بِئْرِ أَرِيسٍ»: هو بفتحِ الهمزةِ وكسرِ الراءِ، وبعْدَهَا ياءٌ مثنَّاةٌ مِن تحتُ ساكِنَةٌ، ثُمَّ سِينٌ مُهْمِلَةٌ، وهو مصروفٌ، ومنهم مَنْ مَنَعَ صَرْفَهُ. و«القُفُّ» بضمِ القافِ وتشديدِ الفاءِ: هُوَ الْمَبْنِيُّ حَوْلَ البِئْرِ. قوله: «عَلى رِسْلِكَ» بكسرِ الراءِ على المشهورِ، وقيل بفتحها، أَي: ارْفُقْ.

గట్టుమీద దైవప్రవక్త (సల్లం)కు ఎదురుగా కూర్చున్నారు.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యబ్ (రహ్మాలై) ఈ హదీసు గురించి వ్యాఖ్యానిస్తూ, "ఈ హదీసు వారి సమాధులు కూడా అలాగే ఏర్పాటవుతాయనే విషయాన్ని సూచిస్తోందని నా అభిప్రాయం" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: దైవప్రవక్త (సల్లం)నన్ను ద్వారపాలకునిగా ఉండమని ఆదేశించారు. ఆ ఉల్లేఖనంలో ఇలా కూడా ఉంది : హజ్రత్ ఉస్మాన్ (రజి)కు శుభవార్త తెలియజేయగానే ఆయన దైవానికి కృతజ్ఞతలు అర్పించుకున్నారు. తరువాత, "సహాయం కోసం దేవుణ్ణే అర్థించాలి" అని అన్నారు.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసును సదరు అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటో తెలుస్తూనే ఉంది. దీనిద్వారా ప్రజలకు శుభవార్తలు చెప్పవచ్చని నిరూపించబడింది. ఈ హదీసులో అబూబక్ర్, ఉమర్, ఉస్మాన్ - ముగ్గురు ఖలీఫాలకూ స్వర్గశుభవార్తలు ఇవ్వబడ్డాయి. ఇంత స్పష్టమైన నిదర్శనాల తర్వాత కూడా ఆ ముగ్గురు ఖలీఫాల నిజాయితీని, విశ్వాసాన్ని శంకించటం ఒట్టి మూర్ఖత్వం.
2. ఉస్మాన్ (రజి) గారి మీద ఆపద వచ్చిపడుతుందని దైవప్రవక్త (సల్లం) చెప్పిన భవిష్యత్ వాణి ఆయన ఖిలాఫత్ చివరికాలంలో నెరవేరింది. అబ్దుల్లాహ్ బిన్ సబా అనే ఓ యూదుడి దుష్ప్రచారానికి ప్రభావితులైన ఒక వర్గం ఉస్మాన్ (రజి) ఇంటిని ముట్టడించి చివరకు ఆయన్ని ఇంట్లోనే హతమార్చారు. దీనిద్వారా దైవప్రవక్త (సల్లం) గారి సత్యసంధత వెల్లడౌతోంది.

٧١٠ ـ وعنْ أبي هريرةَ رضيَ الله عنهُ قال: كُنَّا قُعُوداً حَوْلَ رسولِ الله ﷺ، وَمَعَنَا أَبُو بَكْرٍ وعُمَرُ رضيَ عنهما في نَفَرٍ، فَقَامَ رَسُولُ اللهِ مِنْ بينِ أَظْهُرِنَا فَأَبْطَأَ عَلَيْنَا، وَخَشِينا أَنْ يُقْتَطَعَ دُونَنَا وَفَزِعْنَا فَقُمْنَا، فَكُنْتُ أَوَّلَ مَنْ فَزِعَ، فَخَرَجْتُ أَبْتَغِي رسُولَ الله ﷺ، حتى أَتَيْتُ حَائِطاً لِلأَنْصَارِ لِبَنِي النَّجَّارِ، فَدُرْتُ بِهِ هَلْ أَجِدُ لَهُ بَاباً؟ فَلَمْ أَجِدْ، فَإِذَا رَبِيعٌ يَدْخُلُ في جَوْفِ حَائِطٍ مِنْ بِئرٍ خَارِجَهُ ـ وَالرَّبِيعُ: الجَدْوَلُ الصَّغِيرُ ـ فَاحْتَفَزْتُ، فَدَخَلْتُ عَلى رسُولِ اللهِ فَقال: «أَبُو هُرَيْرَةَ؟» فَقُلْتُ: نَعَمْ يَا رَسُولَ اللهِ،

710. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఓ రోజు మేము దైవప్రవక్త (సల్లం) చుట్టూ కూర్చొని ఉన్నాం. అప్పుడు ఆ సమావేశంలో అబూబక్ర్ మరియు ఉమర్ (రజి)లు కూడా మా మధ్య ఉన్నారు. హఠాత్తుగా దైవప్రవక్త (సల్లం) అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోయారు. ఎంతసేపయినా తిరిగి రాలేదు. దాంతో మాకు భయం పుట్టింది. మేము తోడుగా లేకపోవటం చూసి ఎవరయినా ఆయన్ని చంపారేమోనని ఆందోళనపడుతూ లేచి (ఆయన్ని వెతకటానికి) బయలుదేరాం. అందరికంటే ముందు నేను భయ పడ్డాను.

నేను దైవప్రవక్త (సల్లం)ను వెతుక్కుంటూ అన్సార్లకు చెందిన బనూ నజ్జార్ తెగవారి తోట ప్రహరీ గోడ దగ్గరికి చేరుకున్నాను. తోట లోపలికి వెళ్ళటానికి ఏదయినా ద్వారం కనిపిస్తుందేమోనని ప్రాకారం చుట్టూ తిరిగి చూశాను. కాని నాకెక్కడా ద్వారం ఉన్నట్లు కనిపించ లేదు. అంతలో ఓ చిన్న కాలువపై నా దృష్టి పడింది. అది తోట వెలుపల ఉన్న బావి దగ్గర్నుంచి తోటలోపలికి ప్రవహిస్తోంది. నేను ఎలాగో (నా దేహాన్ని) ముకుళించుకొని ఆ కాలువదారి గుండా లోపలికి ప్రవేశించి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి చేరుకున్నాను. ఆయన (నన్ను చూసి ఆశ్చర్యంతో) "అబూహురైరా?"

قَالَ: «مَا شَأْنُكَ؟» قلتُ: كُنْتَ بَيْنَ ظَهْرَيْنَا فَقُمْتَ فَأَبْطَأْتَ عَلَيْنَا، فَخَشِينَا أَنْ تُقْتَطَعَ دُونَنَا، فَفَزِعْنَا، فَكُنْتُ أَوَّلَ مَنْ فَزِعَ، فَأَتَيْتُ هٰذَا الحائِطَ، فَاحْتَفَزْتُ كَمَا يَحْتَفِزُ الثَّعْلَبُ، وَهؤلاءِ النَّاسُ وَرَائِي. فَقَالَ: «يَا أَبَا هُرَيْرَةَ» وَأَعْطَانِي نَعْلَيْهِ فَقَالَ: «اذْهَبْ بِنَعْلَيَّ هَاتَيْنِ، فَمَنْ لَقِيتَ مِنْ وَرَاءِ هٰذَا الحائِطِ يَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ مُسْتَيْقِناً بِها قَلْبُهُ، فَبَشِّرْهُ بِالجَنَّةِ» وَذَكَرَ الحَدِيثَ بِطُولِهِ، رواهُ مسلم. «الرَّبِيعُ» النَّهْرُ الصَّغِيرُ، وَهُوَ الجَدْوَلُ - بفتح الجيم - كَمَا فَسَّرَهُ في الحَدِيثِ. وقولُه: «احْتَفَزْتُ» رويَ بِالرَّاءِ وبِالزَّايِ وَمَعْنَاهُ بِالزَّايِ: تَضَامَمْتُ وَتَصَاغَرْتُ حَتَّى أَمْكَنَنِي الدُّخُولُ.

అని అన్నారు. "అవును దైవప్రవక్తా! నేనే" అన్నాను నేను. "ఏమయింది?" అని అడిగారాయన. "(దైవప్రవక్తా!) మీరు మా మధ్యలో ఉండి, హఠాత్తుగా లేచి వెళ్ళిపోయారు. ఎంతసేపయినా తిరిగి రాకపోవటంతో మాకు భయం వేసింది. మేము తోడుగా లేకపోవటం చూసి ఎవరయినా మిమ్మల్ని చంపి ఉంటారే మోనని తల్లడిల్లాము. అందరికంటే ముందు నేను తల్లడిల్లాను. నేను మిమ్మల్ని వెతుక్కుంటూ ఈ తోట దగ్గరికి చేరుకున్నాను. (లోనికి రావటానికి ఎటూ ద్వారం కనిపించకపోవటంతో ఈ కాలువదారి గుండా) తోడేలు ముకుళించుకున్నట్లు నన్ను నేను ముకుళించుకొని లోపలికి వచ్చాను. నా వెనక ప్రజలు కూడా బయలుదేరారు" అని చెప్పుకుంటూ పోయాను.

దైవప్రవక్త (సల్లం) నన్ను సంబోధించి, "అబూ హురైరా!" అంటూ తన పాద రక్షలు నాకిచ్చి, "నా పాదరక్షలు వెంట తీసుకొని వెళ్ళు. ఈ తోట ప్రహరీ వెలుపల అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడని దృఢచిత్తంతో పలికేవారు ఎవరు కనిపించినా వారికి స్వర్గ శుభ వార్తను అందించు" అని అన్నారు (.....హదీసు చివరిదాకా). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

٧١١ - وعَن ابنِ شُمَاسَةَ قَالَ: حَضَرْنَا عَمْرَو بنَ العَاصِ رضيَ الله عنه، وَهُوَ في سِيَاقَةِ المَوْتِ فَبَكى طَويلاً، وَحَوَّلَ وَجْهَهُ إلى الجِدَارِ، فَجَعَلَ ابْنُهُ يَقُولُ: يَا أَبَتَاه، أَمَا بَشَّرَكَ رَسُولُ اللهِ ﷺ بِكَذَا؟ أَمَا بَشَّرَكَ رَسُولُ اللهِ ﷺ بِكَذَا؟ فَأَقْبَلَ بِوَجْهِهِ فَقَالَ: إنَّ أَفْضَلَ مَا نُعِدُّ شَهَادَةُ أَنْ لَا إلهَ إلَّا الله، وَأَنَّ مُحَمَّداً رَسُولُ الله، إنِّي قَدْ كُنْتُ عَلى أَطْبَاقِ ثَلاثٍ: لَقَدْ رَأَيْتُنِي وَمَا أَحَدٌ أَشَدَّ بُغْضاً لِرَسُولِ اللهِ ﷺ مِنِّي، وَلَا أَحَبَّ إليَّ مِن أَنْ أَكُونَ قَدِ اسْتَمْكَنْتُ مِنْهُ فَقَتَلْتُهُ، فَلَوْ مُتُّ عَلى تِلْكَ الحالِ لَكُنْتُ مِنْ أَهْلِ النَّارِ، فَلَمَّا جَعَلَ اللهُ الإِسْلامَ في قَلْبِي أَتَيْتُ

711. హజ్రత్ ఇబ్నె షుమాసా (రజి) కథనం : హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) మరణశయ్యపై ఉన్నప్పుడు మేము ఓ రోజు ఆయన దగ్గరికి వెళ్ళాం. అప్పుడు ఆయన చాలా సేపటిదాకా ఏడుస్తూ ఉన్నారు. గోడ వైపు మొహం చాటేసుకున్నారు. ఆయన కుమారుడు, "నాన్న గారూ! దైవప్రవక్త మీకు ఫలానా శుభ వార్త తెలుపలేదా? దైవప్రవక్త మీకు ఫలానా శుభవార్త తెలుపలేదా?" అంటూ ఆయనకు ధైర్యం చెప్పబోయారు. అప్పుడాయన అతని వైపు తిరిగి చూస్తూ ఇలా అన్నారు :

"నిశ్చయంగా పరలోకం కోసం మనం సమకూర్చుకునే సామగ్రిలో అత్యంత విలువైనది దేవుని ఏకత్వాన్నీ ఆయన దౌత్యాన్ని ధృవీకరించటం - అంటే అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్య దేవుడు మరొకడు లేడని, ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం చెప్పటం.

"(బాబూ!) నా అనుభవంలో మూడు రకాల కాలాలు గడిచాయి. నాకు బాగా జ్ఞాపకం ఉంది. ఒకప్పుడు దైవప్రవక్త (సల్లం) పట్ల వైరభావం కలిగి ఉండటంలో నన్ను మించినవాడు లేడు. అదను దొరికితే ఆయన్ని హతమార్చాలి అన్న విషయమే నాకు ఆనాడు అత్యంత ప్రియమైనది. ఆ కాలంలో గనక నాకు చావు వచ్చి ఉంటే, నిశ్చయంగా నేను

النَّبيَّ ﷺ فَقُلْتُ: ابْسُطْ يَمينَكَ فَلأُبَايِعْكَ، فَبَسَطَ يمِينَهُ فَقَبَضْتُ يَدِي، فَقَالَ: «ما لكَ يا عَمرٌو؟» قلت: أَرَدْتُ أَنْ أَشْتَرِطَ قَالَ: «تَشْتَرِطُ مَاذَا؟» قُلْتُ: أَنْ يُغْفَرَ لي، قَالَ: «أَمَا عَلِمْتَ أَنَّ الإِسْلاَمَ يَهْدِمُ ما كَانَ قَبلَهُ، وَأَن الهجرَة تَهدِمُ ما كان قَبْلَهَا، وَأَنَّ الحَجَّ يَهدِمُ ما كَانَ قَبلَهُ؟» وما كان أَحَدٌ أَحَبَّ إِليَّ مِنْ رسولِ اللهِ ﷺ، وَلَا أَجَلَّ في عَيني مِنْهُ، وما كُنتُ أُطِيقُ أَن أملأَ عَيني منه إِجْلالًا لَهُ، ولَوْ سُئِلْتُ أَنْ أَصِفَهُ ما أَطَقْتُ لِأَني لم أَكُنْ أَملأُ عيني منهُ، ولو مُتُّ على تِلكَ الحَالِ لَرَجَوتُ أن أَكُونَ مِنْ أَهْلِ الجَنَّةِ، ثم وُلِّينَا أَشيَاءَ ما أَدري ما حَالي فِيها؟ فَإذا أَنا مُتُّ

నరకవాసుల్లో కలిసిఉండేవాణ్ణి. కాని ఆ తర్వాత దేవుడు నా హృదయంలో ఇస్లాం పట్ల అభిమానం జనించేలా చేశాడు. అప్పుడు నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "మీ కుడిచేయి చాపండి, (ఇస్లాం స్వీకరిస్తానని) మీతో ప్రమాణం చేస్తాను" అని అన్నాను. ఆయన చేయి చాపగానే నా చేయి వెనక్కి తీసుకున్నాను. ఆయన (ఆశ్చర్యపోయి), "ఏమయింది అమ్ర్?" అని అడిగారు. "నేను ఒక షరతు పెట్టాలనుకుంటున్నాను" అన్నాను. "ఏం షరతు పెట్టాలనుకుంటున్నావు?" అని అడిగారాయన. "నా పాపాలన్నీ క్షమించబడాలి" అని చెప్పాను.

దానికి దైవప్రవక్త (సల్లం) (చిరునవ్వు నవ్వి), "నీకు తెలియదా అమ్ర్?! ఇస్లాం (స్వీకరణ) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది. హిజ్రత్ (దైవమార్గంలో చేసే ప్రస్థానం) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది. అలాగే హజ్ (కాబా యాత్ర) కూడా గతంలో జరిగిన పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది" అని అన్నారు. (నేను ఇస్లాం స్వీకరించి ఆయన చేతిమీద ప్రమాణం చేశాను. అప్పట్నుంచి) నాకు దైవప్రవక్త కంటే ఎక్కువ ప్రియతములు, నా దృష్టిలో ఆయనకంటే గొప్పవారు మరెవరూలేరు. ఆయన ఔన్నత్యపు గాంభీర్యత మూలంగా నేనాయన్ని పూర్తిగా చూడగలిగేవాణ్ణి

فلا تصحبني نائحة ولا نار، فإذا دفنتموني، فشنوا عليَّ التراب شناً، ثم أقيموا حول قبري قدر ما تنحر جزور، ويقسم لحمها، حتى أستأنس بكم، وأنظر ما أراجع به رسل ربي. رواه مسلم.

قوله: «شنوا» روي بالشين المعجمة وبالمهملة، أي: صبوه قليلاً قليلاً والله سبحانه أعلم.

కూడా కాను. ఎవరయినా ఆయన రూపు రేఖల్ని వర్ణించమని నాతో అంటే నేను వర్ణించలేను. అసలు నేనాయన్ని పూర్తిగా ఎన్నడూ చూడనేలేదు. నేను ఆ కాలం లోనే చనిపోయి ఉంటే నిశ్చయంగా స్వర్గవాసుల్లో చేరిపోయేవాణ్ణి.

ఆ తర్వాతి కాలంలో మేము ఎన్నో విషయాలకు బాధ్యత వహించాము. (ప్రభుత్వ పదవులు పొందాము). (ప్రళయదినాన) వాటిగురించి ప్రశ్నించినప్పుడు నా పరిస్థితి ఏమవుతుందోనని భయంగా ఉంది. (బాబూ!) నేను చనిపోయిన తరువాత నా జనాజా వెంట ఏడ్చిపెడబొబ్బలు పెట్టే స్త్రీలుగాని, అగ్నిగాని ఉండకూడదు. నన్ను ఖననం చేసినప్పుడు నా మీద కొద్దికొద్దిగా మన్ను పోయండి. తరువాత మీరు నా సమాధి దగ్గర నేను ఓ ఒంటెను కోసి దాని మాంసాన్ని పంచిపెట్టినంతసేపు నించోండి. దానివల్ల నాక్కాస్త ధైర్యం లభిస్తుంది. నా ప్రభువు పంపే దూతలకు నేనేం జవాబు చెబుతానో చూస్తాను.!"

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తన జీవితంలోని మూడు దశలను గురించి ఇక్కడ వివరించారు. ఇస్లాం స్వీకరించక ముందు మొదటి దశ, స్వీకరించిన తరువాత రెండోదశ, ఆఖరి కాలంలో ప్రభుత్వ పదవుల్ని నిర్వహించటం మూడో దశ. మూడో దశలో తను ఎన్నో పదవులకు బాధ్యత వహించారు. ఆ బాధ్యతల నిర్వహణలో తన వల్ల ఏమైనా లోటుపాట్లు

జరిగివుంటే, దేవుని దగ్గర తను పట్టుబడిపోతానని ఆయన విపరీతంగా భయపడిపోయేవారు. పై హదీసు ద్వారా ఈ క్రింది విషయాలు బోధపడుతున్నాయి:

1. ఇస్లాం స్వీకరించకముందు ప్రజలకు దానిపట్ల ఉండిన విపరీతమైన ద్వేషం ఇస్లాం స్వీకరించిన తరువాత అది విపరీతమైన ప్రేమగా మారిపోయింది.
2. మరణం ఆసన్నమయినప్పుడు గత జీవితంలో జరిగిన లోపాలను గుర్తు చేసుకుంటూ, దైవకారుణ్యాన్ని ఆశిస్తూ విలపించటం ధర్మసమ్మతమే.
3. మరణం సమీపించినవారికి దైవకారుణ్య శుభవార్తలు వినిపించి పరలోక జీవితం గురించి ధైర్యం చెప్పాలి.
4. ఇస్లాం స్వీకరించటం వల్ల అంతకుముందు జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. అయితే దానికోసం ఇస్లాం ధర్మం ఆశించే విధంగా ఆచరణ చేయవలసి ఉంటుంది. అదేవిధంగా హజ్, నమాజులు కూడా మనిషి వల్ల జరిగే చిన్న చిన్న తప్పుల్ని తుడిచిపెట్టేస్తాయి. ఘోరపాపాలు ఏవయినా జరిగివుంటే వాటి పరిష్కృతి కోసం మనిషి పశ్చాత్తాపం చెందవలసి ఉంటుంది.
6. ఎవరయినా చనిపోతే ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం తగదు.
7. ఖనన సంస్కారాలు అయిపోయిన తరువాత కాసేపు సమాధి దగ్గర నిలబడి మృతునికి స్థయిర్యం లభించాలని ప్రార్థించాలి. ఇతర హదీసుల్లో దైవప్రవక్త (సల్లం) కూడా అలా చేయమని ఆజ్ఞాపించారు.
8. ఖనన సంస్కారాలు అయిపోయిన తరువాత కొంతమంది సజ్జనులు సమాధి దగ్గర నిలబడితే దానివల్ల సమాధిలోవున్న వ్యక్తికి ప్రశాంతత లభిస్తుంది. దైవదూతలు వేసే ప్రశ్నలకు సునాయాసంగా జవాబు చెప్పగల్గుతాడు. అందుకే ఈ హదీసులో సమాధి దగ్గర నిలబడి మృతునికి స్థయిర్యం లభించాలని కోరుకుంటూ ప్రార్థన చేయాలని తాకీదు చేయబడింది.

96వ అధ్యాయం

٩٦ - بَابُ وَدَاعِ الصَّاحِبِ وَوَصِيَّتِهِ عِنْدَ فِرَاقِهِ لِسَفَرٍ وَغَيْرِهِ وَالدُّعَاءِ لَهُ وَطَلَبِ الدُّعَاءِ مِنْهُ

బంధుమిత్రుల్ని సాగనంపినప్పుడు హితవు చెప్పి మరీ సాగనంపాలి, వారి శ్రేయస్సు కోసం ప్రార్థించాలి. తమకోసం కూడా ప్రార్థించమని వారిని కోరాలి

قال الله تعالى: ﴿ وَوَصَّىٰ بِهَآ إِبْرَٰهِـۧمُ بَنِيهِ وَيَعْقُوبُ يَٰبَنِىَّ إِنَّ ٱللَّهَ ٱصْطَفَىٰ لَكُمُ ٱلدِّينَ فَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ﴿١٣٢﴾ أَمْ كُنتُمْ شُهَدَآءَ إِذْ حَضَرَ يَعْقُوبَ ٱلْمَوْتُ إِذْ قَالَ لِبَنِيهِ مَا تَعْبُدُونَ مِنۢ بَعْدِى قَالُوا۟ نَعْبُدُ إِلَٰهَكَ وَإِلَٰهَ ءَابَآئِكَ إِبْرَٰهِـۧمَ وَإِسْمَٰعِيلَ وَإِسْحَٰقَ إِلَٰهًا وَٰحِدًا وَنَحْنُ لَهُۥ مُسْلِمُونَ ﴾ [البقرة: ١٣٢ - ١٣٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెల విచ్చాడు:

"ఇదే (ఇస్లాం) మార్గంలో నడవండి అని ఇబ్రాహీమ్ తన సంతానానికి హితోపదేశం చేశాడు. ఈ ఉపదేశాన్నే యాఖూబ్ కూడా తన సంతానానికి చేశాడు: "నా బిడ్డలారా! ఈ ధర్మాన్నే అల్లాహ్ మీ కొరకు ఎన్నిక చేశాడు. కనుక మీరు మరణించే వరకూ ముస్లిములు గానే ఉండండి." యాఖూబు మృత్యు దశలో ఉన్నప్పుడు మీరు అక్కడ ఉన్నారా? మర ణించే ముందు అతను తన కుమారులను ఇలా అడిగాడు: "బిడ్డలారా! నా తరువాత మీరు ఎవరిని ఆరాధిస్తారు?" వారంతా ఇలా సమాధానం చెప్పారు: "మీరూ, మీ పెద్దలైన ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్ దేవుడుగా భావించిన ఆ ఏకైక దేవుణ్ణే మేమూ ఆరా ధిస్తాం. మేము ఆయనకే ముస్లిం (విధేయు) లయి ఉంటాం."

(అల్ బఖర : 132, 133)

وأما الأحاديث:

పై దివ్య ఖుర్‌ఆన్ సూక్తుల్లో హజ్రత్ యాఖూబ్ (అలైహి) చరమ దశలో తన సంతానానికి హితోపదేశం చేశారు. ఈ సూక్తు లను ఆధారంగా చేసుకొని గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ప్రయాణ సమయాల్లో కూడా వెళ్ళేవారికి హితోపదేశం చేయవచ్చని అంటు న్నారు. అదీగాకుండా మృత్యు దశను గుర్తించటం చాలా కష్టం. మరో వైపు స్థాని కంగా ఉండేటప్పటికన్నా ప్రయాణాల్లో ఉన్న ప్పుడు మనిషి మృత్యు వాతనపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంచేత ప్రయాణానికి బయలుదేరేవారికి హితోపదేశం చేసి సాగ నంపటం అన్ని విధాలా ఉత్తమం.

٧١٢ ـ فمنها حَديثُ زيدِ بنِ أَرْقَمَ رضي الله عنه ـ الذي سبق في باب إكرام أَهْلِ بَيْتِ رسولِ الله ﷺ ـ قال: قامَ رسولُ اللهِ ﷺ فِينَا خَطِيباً ، فَحَمِدَ اللهَ ، وَأَثْنى عَلَيْهِ، وَوَعَظَ وَذَكَّرَ، ثُمَّ قال: «أَمَّا بَعْدُ، أَلا أَيُّهَا النَّاسُ إِنَّمَا أَنا بَشَرٌ يُوشِكُ أَنْ يَأْتِيَ رَسُولُ رَبِّي فأُجِيبَ، وَأَنَا تَارِكٌ فِيكُمْ ثَقَلَيْنِ: أَوَّلُهُمَا: كِتَابُ اللهِ، فِيهِ الهُدَى وَالنُّورُ، فَخُذُوا بِكِتَابِ اللهِ، وَاسْتَمْسِكُوا بِهِ» فَحَثَّ عَلى كِتَابِ اللهِ، وَرَغَّبَ فِيهِ، ثُمَّ قال: «وَأَهْلُ بَيْتِي، أُذَكِّرُكُمُ اللهَ في أَهْلِ بَيْتِي» رواه مسلم. وَقَدْ سَبَقَ بطُولِهِ.

712. హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం :

"ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా మధ్య నిలబడి ఉపన్యాసం ఇచ్చారు. ముందుగా ఆయన దేవుని ప్రశంసల్ని, ఆయన పొగడ్తల్ని స్తుతించారు. ప్రజలకు హితోపదేశం చేశారు. ఆ తరువాత ఇలా అన్నారు :

"ప్రజలారా! జాగ్రత్తగా వినండి! నేనూ ఒక మానవుణ్ణే. నా ప్రభువు దగ్గరి నుండి దూత వస్తే, (అందరిలాగే నేను కూడా) ప్రభువు పిలుపుకు హాజరు పలికి వెళ్ళి పోతాను. నేను మీ మధ్య రెండు బరు వైన వస్తువులు వదలివెళ్తున్నాను. వాటిలో మొదటిది : దైవగ్రంథము. అందులో (మనిషి జీవన) సంవిధాన ముంది. (సన్మార్గంపై నడిపించే) వెలుగు ఉంది. కనుక మీరు దైవగ్రంథాన్ని అనుసరిస్తూ దాన్ని గట్టిగా పట్టుకోండి."

ఆ విధంగా అప్పుడు దైవప్రవక్త (సల్లం) దైవగ్రంథాన్ని ఆచరించమని ప్రజలను

ప్రోత్సహించారు. దానిని అనుసరించ మని పురికొల్పారు. తరువాత ఇలా అన్నారు :

ఇక (రెండో విషయం) నా కుటుంబీకు లకు సంబంధించినది. నా కుటుంబీ కుల విషయంలో నేను మీకు దేవుణ్ణి గుర్తుచేస్తున్నాను. (ముస్లిం)

٧١٣ ـ وعن أبي سُلَيْمَانَ مَالِكِ بْنِ الحُوَيْرِثِ رضي الله عنه قال: أَتَيْنَا رسولَ اللهِ ﷺ وَنحنُ شَبَبَةٌ مُتَقَارِبُونَ، فَأَقَمْنَا عِنْدَهُ عِشْرِينَ لَيْلَةً، وكانَ رسولُ اللهِ ﷺ رَحِيماً رَفِيقاً، فَظَنَّ أَنَّا قَدِ اشْتَقْنَا أَهْلَنَا، فَسَأَلَنَا عَمَّنْ تَرَكْنَا مِنْ أَهْلِنَا، فَأَخْبَرْنَاهُ، فقال: «ارْجِعُوا إلى أَهْلِيكم، فَأَقِيمُوا فِيهِمْ، وَعلِّمُوهُم وَمُرُوهُمْ، وَصَلُّوا صَلاةَ كَذَا في حِينِ كَذَا، وَصَلُّوا كَذَا في حِينِ كَذَا، فَإِذَا حَضَرَتِ الصَّلاةُ فَلْيُؤَذِّنْ لَكُمْ أَحَدُكُمْ، وَلْيَؤُمَّكُمْ أَكبَرُكُم»

713. హజ్రత్ అబూ సులైమాన్ మాలిక్ బిన్ హువైరిస్ (రజి) కథనం : ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాం. అక్కడికి వెళ్ళిన మేమంతా దాదాపు సమవయస్కులైన నవయువకులం. ఆయన దగ్గర మేము ఇరవై రాత్రులు గడిపాం. ఆయన చాలా దయా మయులు, మృదు మనస్కులు. మాకు మా వాళ్ళు గుర్తొస్తున్నారని గ్రహించి ఆయన మమ్మల్ని మా ఇండ్ల విషయాల గురించి అడిగారు. మేమాయనకు మా వివరాలన్నీ తెలియజేశాం.

అంతా విన్న తరువాత ఆయన మమ్మల్ని (మా స్వస్థలానికి సాగనంపుతూ) "మీరు మీ వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోండి. మీ వాళ్ళ లోనే ఉండి వారికి (ధర్మం గురించి) బోధించండి. (మంచిని గురించి) ఆదే శించండి. ఫలానా వేళకు ఫలానా నమాజు చేయండి, ఫలానా వేళకు ఫలానా నమాజ్ చేయండి. నమాజ్ వేళ

متفقٌ عليه. زَاد البخاري في رِوايةٍ له: «وَصَلُّوا كَمَا رَأَيْتُمُوني أُصَلِّي». قوله: «رَحِيماً رَفيقاً» رُوِيَ بفاءٍ وقافٍ، ورُوِيَ بقافينِ.

అయినప్పుడు మీలో ఒకరు అజాన్ ఇవ్వాలి. అందరిలోకెల్లా ఎక్కువ వయస్సున్న వ్యక్తి నమాజ్ చేయించాలి" అని హితోపదేశం చేశారు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఈ వాక్యం అదనంగా ఉంది: "మీరు నన్ను ఏవిధంగా నమాజ్ చేస్తున్నట్లు చూశారో ఆ విధంగా నమాజ్ చేయండి."

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసు యువకుల్లో ధార్మిక విద్య నేర్చుకోవాలనే ఆకాంక్ష ఉండాలని ప్రబోధిస్తోంది. హదీసులో చెప్పబడినట్లు ఒకానొక తెగకు చెందిన కొందరు యువకులు ధార్మిక విద్యను అభ్యసించాలనే పట్టుదలతో తమ ఆప్తుల్ని, ఆత్మీయులందర్నీ వదలి ఎంతో దూరం ప్రయాణంచేసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళారు. దీనిద్వారా విద్యాభ్యాసం కోసం అవసరమైతే దూరప్రాంతాలకు, విదేశాలకు కూడా వెళ్ళాలన్న విషయం బోధపడుతోంది.
2. ధార్మిక విద్యను అభ్యసించిన తరువాత తెలియని వారికి దాన్ని బోధించాలి.
3. నమాజ్ చేయటం కోసం ముందుగా అజాన్ ఇవ్వాలి.
4. అందరిలోకీ ఎక్కువ వయస్సున్న వ్యక్తి సామూహిక నమాజ్‌కు సారథ్యం వహించాలి. అందరూ సమవయస్కులై ఉన్నప్పుడు అందరికన్నా బాగా ఖుర్‌ఆన్ పారాయణం చేయగలిగే వ్యక్తి నమాజ్‌కు నేతృత్వం వహించాలి. ఆ తర్వాత ఖుర్‌ఆన్ హదీసుల జ్ఞానంలో అందరికన్నా నిష్ణాతుడైన వ్యక్తి నమాజ్ చేయించటానికి అర్హుడిగా పరిగణించబడతాడు.
5. అజాన్, ఇమామత్‌ల గురించి దైవప్రవక్త (సల్లం) చేసిన బోధనల సారం ఏమిటంటే, ఎక్కడయినా, ఏ సమయంలోనయినా అజాన్ ఇచ్చి సామూహికంగా నమాజ్ చేయటానికి కృషిచేయాలి.

٧١٤ - وعن عُمَرَ بنِ الخطَّاب رضيَ اللهُ عنه قال: اسْتَأْذَنْتُ النبيَّ ﷺ في الْعُمْرَةِ، فَأَذِنَ، وقال: «لا تَنْسَنَا يَا أُخَيَّ مِنْ دُعَائِكَ»، فقالَ كَلِمَةً مَا يَسُرُّني أَنَّ لي بهَا الدُّنْيَا. وفي رواية قال: «أَشْرِكْنَا

714. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం : ఒకసారి నేను ఉమ్రాకు వెళ్ళటానికి దైవప్రవక్త (సల్లం) అనుమతి కోరాను. అప్పుడు ఆయన అనుమతి ఇస్తూ, "సోదరా! (ఉమ్రాలో) నువ్వు దేవుణ్ణి ప్రార్థించేటప్పుడు మమ్మల్ని

يَا أُخَيَّ فِي دُعَائِكَ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

మరచిపోకు" అని అన్నారు. ఆయన అన్న ఆ మాటకు నేనెంత పొంగిపోయానంటే, మొత్తం ప్రపంచం నా సొంతమయినా నాకు అంత ఆనందం కలిగేది కాదు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "సోదరా! నీ ప్రార్థనలో మమ్మల్ని కూడా చేర్చుకో."

(దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీలు వెలికితీశారు. తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)

٧١٥ ـ وعن سالم بن عَبْدِ اللهِ بن عُمَرَ أَنَّ عَبْدَ اللهِ بْنَ عُمَرَ رضي الله عنهما كَانَ يَقُولُ لِلرَّجُلِ إِذَا أَرَادَ سَفَراً: أُدْنُ مِنِّي حَتَّى أُوَدِّعَكَ كَمَا كَانَ رسولُ اللهِ ﷺ يُوَدِّعُنَا، فيقُولُ: «أَسْتَوْدِعُ اللهَ دِينَكَ، وَأَمَانَتَكَ، وَخَوَاتِيمَ عَمَلِكَ». رواه الترمذي، وقال: حديث حسن صحيح.

715. హజ్రత్ సాలిమ్ (రజి) కథనం : హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ప్రయాణానికి నిశ్చయించుకున్న వ్యక్తిని ఉద్దేశ్యించి ఇలా అనేవారు: "దగ్గరకు రా. దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని సాగనంపిన విధంగా నేను నిన్ను సాగనంపుతాను. ఆయన మమ్మల్ని ఈ విధంగా ఆశీర్వదించి సాగనంపేవారు:

"అస్తొదివుల్లాహ దీనక, వ అమానతక, వ ఖవాతీమ అమలిక."

"నేను నీ ధర్మాన్ని, నీ నిజాయితీని, నీ ఆచరణల ముగింపుని దేవునికి అప్పజెబుతున్నాను."

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్', 'సహీహ్'గా పేర్కొన్నారు.)

٧١٦ ـ وعن عبدِ اللهِ بن يَزِيدَ الخَطْمِيِّ الصَّحَابِيِّ رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إِذا أَرَادَ أَنْ يُوَدِّعَ

716. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ యజీద్ ఖత్మీ సహాబీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏదయినా సైనిక దళాన్ని సాగనంపినప్పుడు ఈవిధంగా ఆశీర్వదించి మరీ సాగనంపేవారు: "నేను మీ

الجَيْشَ قالَ: «أَسْتَوْدِعُ اللهَ دِينَكُمْ، وَأَمَانَتَكُمْ، وَخَوَاتِيمَ أَعمَالِكُمْ». حديث صحيح، رواه أبو داود وغيره بإسناد صحيح.

ధర్మాన్ని, మీ నిజాయితీని, మీ ఆచరణల ముగింపుని దేవునికి అప్పజెబుతున్నాను."
(అబూదావూద్, దీని ఆధారాలు ప్రామాణికమైనవి.)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

٧١٧ - وعن أنسٍ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إلى النَّبِيِّ ﷺ فقال: يا رَسُولَ اللهِ! إني أُرِيدُ سَفَراً، فَزَوِّدْني، فَقَالَ: «زَوَّدَكَ اللهُ التَّقْوَى» قال: زِدْني، قال: «وَغَفَرَ ذَنْبَكَ»، قال: زِدْني، قال: «وَيَسَّرَ لكَ الخيْرَ حَيْثُمَا كُنْتَ» رواه الترمذي وقال: حديث حسن.

717. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నేను (ఓ చోటుకి) ప్రయాణం చేయాలనుకుంటున్నాను. కనుక నాకు ప్రయాణ సామగ్రిని ప్రసాదించండి (అంటే నన్ను ఆశీర్వదించండి)" అని అడిగాడు. "దేవుడు నీకు భక్తి సామగ్రిని ప్రసాదించుగాక!" అని ఆశీర్వదించారు. దైవప్రవక్త (సల్లం). ఇంకా ఆశీర్వదించమని అడిగాడా వ్యక్తి. దైవప్రవక్త, "దేవుడు నీ పాపాలను క్షమించుగాక!" అని ఆశీర్వదించారు. ఆ వ్యక్తి మరింత సామగ్రి కావాలన్నాడు. అప్పుడు, "నువ్వెక్కడున్నా దేవుడు నీ కోసం మంచిని సులభం చేయుగాక!" అని ఆశీర్వదించారు ఆయన.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, 'హసన్' కోవకు చెందినదిగా పేర్కొన్నారు.)

97వ అధ్యాయం

٩٧ ـ بَابُ الاِسْتِخَارَةِ وَالْمُشَاوَرَةِ
ఇస్తిఖారా మరియు పరస్పరం సంప్రతింపులు జరుపుకోవటం గురించి....

قال الله تعالى: ﴿وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ﴾ [آل عمران: ١٥٩]، وقال تعالى: ﴿وَأَمْرُهُمْ شُورَىٰ﴾ [الشورى: ٣٨] أي: يَتَشَاوَرُونَ بَيْنَهُم فِيهِ.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెల విచ్చాడు:

"(ప్రవక్తా!) ముఖ్య వ్యవహారాల్లో వారిని (నీ అనుచరుల్ని) కూడా సంప్రదించు." *(ఆలి ఇమ్రాన్ : 159)*

"వారు (అంటే విశ్వాసులు) తమ వ్యవహారాలను పరస్పర సంప్రదింపుల ద్వారా నడుపుకుంటారు." *(అష్ షూరా : 38)*

٧١٨ ـ عن جابرٍ رضي الله عنه قال: كَانَ رسولُ اللهِ ﷺ يُعَلِّمُنَا الاسْتِخَارَةَ في الأُمُورِ كُلِّهَا كالسُّورَةِ مِنَ القُرْآنِ، يَقُولُ: «إذا هَمَّ أَحَدُكُمْ بالأمرِ، فَلْيَرْكَعْ رَكعَتَيْنِ مِنْ غَيْرِ الفَرِيضَةِ» ثم ليقُلْ: اللَّهُمَّ! إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ، وأَسْتَقدِرُكَ بِقُدْرَتِكَ، وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ العَظِيمِ؛ فَإِنَّكَ تَقْدِرُ وَلَا أَقْدِرُ، وَتَعْلَمُ وَلَا أَعْلَمُ، وَأَنتَ عَلَّامُ الغُيُوبِ. اللَّهُمَّ! إِنْ كُنتَ تَعْلَمُ

718. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మాకు అన్ని పనుల కోసం ఇస్తిఖారా ప్రార్థనను దివ్యఖుర్‌ఆన్‌లోని సూరా నేర్పించినట్లు నేర్పించే వారు. "మీరు ఏదయినా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు రెండు రకాతుల నఫిల్ నమాజ్ చేసి ఆ తరువాత ఈ విధంగా ప్రార్థించాలి" అని ఉపదేశించేవారు:

"అల్లాహుమ్మ ఇన్నీ అస్తఖీరుక బిఇల్మిక వ అస్తక్‌దిరుక బి ఖుద్‌రతిక వ అస్‌అలుక మిన్ ఫజ్లికల్ అజీమి. ఫ ఇన్నక తక్‌దిరు వలా అక్‌దిరు వ తాలము వలా ఆలము వ అంత అల్లాముల్ గుయూబ్. అల్లాహుమ్మ ఇన్ కుంత తాలము అన్న హాజల్‌అమ్ర

أَنَّ هٰذَا الأمرَ خَيْرٌ لي في دِيني وَمَعاشي وَعَاقِبَةِ أَمْرِي ـ أَوْ قالَ: عَاجِلِ أَمْرِي وَآجِله ـ فاقْدُرْهُ لي وَيَسِّرْهُ لي، ثمَّ بَارِكْ لي فِيهِ، وَإن كُنْتَ تَعْلمُ أَنَّ هٰذَا الأمْرَ شرٌّ لي في دِيني وَمَعَاشِي وَعَاقِبَةِ أَمري ـ أَو قال: عَاجِلِ أَمري وَآجِلِهِ ـ فاصْرِفهُ عَنِّي،

ఖైరున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ అవ్ఖాల ఫీ ఆజిలి అమ్రీ వ ఆజిలిహీ ఫఖ్దుర్హు లీ వ ఇన్కుంత తాలము అన్న హాజల్ అమ్ర షర్రున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ అవ్ ఖాల ఫీ ఆజిలి అమ్రీ వ ఆజిలిహీ ఫస్రిఫ్హు అన్నీ వస్రిఫ్నీ అన్హు వఖ్దుర్లియల్ ఖైర హైసు కాన సుమ్మ రజ్జినీ బిహీ."

దేవా! నేను నీ జ్ఞాన భాగ్యంతో సాఫల్యాన్ని ప్రసాదించమని అడుగుతున్నాను. నీ అధికార సాయంతో (నా దశ దిశలను మలచుకునే) శక్తిని ప్రసాదించమని కోరుతున్నాను. మహోన్నతమైన నీ అనుగ్రహాన్ని ప్రసాదించమని అభ్యర్థించుకుంటున్నాను. నిశ్చయంగా నువ్వే అధికారం కలవాడివి. నాకు ఎలాంటి అధికారమూ లేదు. నీకు అన్నీ తెలుసు. నాకు ఏమీ తెలియదు. అగోచర జ్ఞానివి నీవే. దేవా! నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా, పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా లేక ఆలస్యంగా నాకు ప్రయోజనకరమైతే దాన్ని నా అదృష్టంలో ఉంచు. దాని సాధనను నా కొరకు సులభతరం చెయ్యి. దాన్ని నా కొరకు శుభప్రదమైనదిగా చెయ్యి. కాని ఒకవేళ నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా గానీ, ఆలస్యంగా గానీ నాకు నష్టం కలిగించేదయితే దాన్ని

وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِي الخيْرَ حَيْثُ كَانَ، ثُمَّ رَضِّنِي بِهِ» قال: «ويسمِّي حاجته». رواه البخاري.

నా నుండి దూరంగా ఉంచు. దాని బారి నుండి నన్ను కాపాడు. సాఫల్యం ఎక్కడున్నాసరే దాన్ని నా అదృష్టంగా మలచు. ఆ తరువాత నా మనసు దానిపై కుదుట పడేలా చెయ్యి."

(హాజల్ అమ్ర అనేచోట) తమ అవసరాన్ని పేర్కొనాలి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నిఘంటువులో 'ఇస్తిఖారా' అంటే శ్రేయాన్ని ఆశించటం అని అర్థం. మనిషి ఇస్తిఖారా ప్రార్థన ద్వారా దేవుడు తనకు శ్రేయస్కరమైన మార్గాన్ని చూపుతాడని ఆశిస్తాడు. ఇకపోతే ఆ ప్రార్థన స్వీకృతిని పొందిందా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవటం అసాధ్యం. ఇస్తిఖారా ప్రార్థన చేసిన వ్యక్తికి కలలో తనకు ఎదురైన సమస్యకు సంబంధించి పరిష్కార మార్గం కనిపిస్తుందని లేదా మనసు సరైన నిర్ణయం వైపు మొగ్గుతుందని సాధారణంగా కొంతమంది చెబుతుంటారు. కాని అలా జరుగుతుందని హదీసుల్లో ఎక్కడా చెప్పబడలేదు. దైవం కోరితే ఎవరికయినా స్వప్నావస్థలో పరిష్కార మార్గాలు కనిపించవచ్చు లేదా దేవుని తరపునుండి మనసులో సరైన నిర్ణయాలూ జనించవచ్చు. అయితే అందరి విషయంలోనూ అలా జరుగుతుందని మాత్రం ఇతమిత్థంగా చెప్పలేము. కనుక ఇస్తిఖారా చేసిన తరువాత దైవిక సంకేతాల కోసం ఎదురుచూడకుండా బాగా ఆలోచించి తమ దృష్టికి ప్రయోజనకరంగా తోచిన నిర్ణయాలే తీసుకోవాలి. దైవం తలిస్తే దానివల్ల తప్పకుండా మేలు కలుగుతుంది.

ఇస్తిఖారా ప్రార్థనకు ముందు రెండు రకాతుల నఫిల్ నమాజ్ చేయవలసి ఉంటుంది. కనుక నమాజ్ చేయకూడని వేళలు మినహా ఇతర సమయాల్లో ఎప్పుడయినా ఈ ప్రార్థన చేయవచ్చు. చాలామంది ఇస్తిఖారా ప్రార్థనను రాత్రి పడుకోబోయేముందు చేయాలని అనుకుంటుంటారు. అవన్నీ ఒట్టి మాటలే. ఇస్తిఖారా ప్రార్థన ఎప్పుడయినా రెండు రకాతుల నఫిల్ నమాజ్ తరువాత లేదా నమాజులోనే తషహ్హుద్, దరూదె షరీఫ్‌ల తరువాత సలాంకు ముందయినా చేయవచ్చు. అలాగే సజ్దాలో ఉన్న స్థితిలోనయినా చేయవచ్చు. ప్రార్థన కంఠస్థం లేకపోతే నమాజ్ చేసుకున్న తరువాత పుస్తకంలో చూసి కూడా చదువుకోవచ్చు.

98వ అధ్యాయం

٩٨ ـ بَابُ اسْتِحْبَابِ الذَّهَابِ إِلَى الْعِيدِ، وَعِيَادَةِ الْمَرِيضِ وَالْحَجِّ وَالْغَزْوِ وَالْجَنَازَةِ وَنَحْوِهَا مِنْ طَرِيقٍ وَالرُّجُوعِ مِنْ طَرِيقٍ آخَرَ، لِتَكْثِيرِ مَوَاضِعِ الْعِبَادَةِ

పండుగ నమాజులకు, రోగగ్రస్తుల్ని పరామర్శించటానికి, హజ్, జిహాద్, జనాజా నమాజ్‌కు లేక మరే ఆరాధనకయినా వెళ్ళినప్పుడు దారులు మార్చి నడిస్తే పుణ్యం లభించటంతోపాటు ఎక్కువ ప్రదేశాల్లో దైవారాధన చేసినట్లవుతుంది

٧١٩ ـ عن جابرٍ رضيَ اللهُ عنه قال: كَانَ النَّبِيُّ ﷺ إذا كَانَ يَوْمُ عِيدٍ خَالَفَ الطَّرِيقَ. رواه البخاري. قوله: «خَالَفَ الطَّرِيقَ» يعني: ذَهَبَ في طَرِيقٍ، وَرَجَعَ في طريقٍ آخَرَ.

719. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పండుగ రోజు (నమాజ్‌కు వెళ్ళినప్పుడు) దారులు మార్చి నడిచేవారు. *(బుఖారీ)*

అంటే వెళ్ళినప్పుడు ఒక దారిగుండా వెళ్ళి, తిరిగొచ్చినప్పుడు వేరొక దారి గుండా వచ్చేవారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని పండుగల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ప్రార్థనా స్థలాలకు ఒక దారిగుండా వెళ్ళి మరోదారిగుండా తిరిగి రావటంలోని ఆంతర్యం ఏమిటి? దీని గురించి పండితులు అనేక అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజలు ప్రార్థనా స్థలాలకు వెళ్ళివచ్చినప్పుడు దారిలో దేవుని ఏకత్వాన్నీ, ఆయన పవిత్రతను కొనియాడతారు. ఆయన ఔన్నత్యాన్ని స్తుతిస్తారు. దానివల్ల ఎక్కువ ప్రదేశాల్లో దైవారాధన చేసినట్లవుతుందని గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) అభిప్రాయపడుతున్నారు. కొంతమంది పండితులు ప్రళయదినాన ఆ దారులు తమగుండా దైవాన్ని స్తుతిస్తూ నడచిన దాసుల గురించి దైవసన్నిధిలో సాక్ష్యం చెబుతాయని అభిప్రాయపడ్డారు. సాధారణంగా పండుగరోజు ప్రజలు ఇతర రోజుల్లోకన్నా ఎక్కువగా దానధర్మాలు చేస్తారు. కనుక దారులు మార్చి నడవటం వల్ల

ఎక్కువమంది అవసరార్థుల అవసరాలు తీరే అవకాశాలున్నాయని మరికొంతమంది పండితులు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా ప్రార్థనా స్థలాలకు ఒకదారి గుండా వెళ్ళి మరోదారి గుండా తిరిగి రావటం దైవప్రవక్త సంప్రదాయం అనే విషయం మాత్రం సత్యం.

٧٢٠ - وعن ابن عُمَرَ رضيَ الله عنهما أنَّ رسولَ اللهِ ﷺ كانَ يَخْرُجُ مِنْ طَرِيقِ الشَّجَرَةِ، وَيَدْخُلُ مِنْ طَرِيقِ المُعَرَّسِ، وإذا دَخَلَ مَكَّةَ دَخَلَ مِنَ الثَّنِيَّةِ العُلْيَا وَيَخْرُجُ مِنَ الثَّنِيَّةِ السُّفْلى. متفقٌ عليه.

720. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) (మదీనా నగరం నుండి) బయటికి వెళ్ళదలచుకున్న ప్పుడు షజరా మార్గం గుండా బయటికి వెళ్ళేవారు. తిరిగి నగరంలోకి ప్రవేశించే టప్పుడు ముఅర్రస్ దారిగుండా ప్రవేశిం చేవారు.

మక్కా నగరంలోకి ప్రవేశించినప్పుడు 'సనియ్యా ఉల్యా' (ఎత్తైన గుట్టల) మార్గం గుండా ప్రవేశించేవారు. అక్క ణ్ణుంచి 'సనియ్యా సుఫ్లా' (పల్లపు గుట్టల) దారి గుండా వెడలేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'సనియ్యా' అంటే కనుమ అని అర్థం. మదీనా నుండి మక్కాకు వెళ్ళినప్పుడు దైవప్రవక్త (సల్లం) మెరక ప్రాంతం గుండా వెళ్ళి తిరిగొచ్చినప్పుడు పల్లపు ప్రాంతం గుండా తిరిగొచ్చేవారు. షజరా అనేది ఓ ప్రముఖ ప్రాంతం. దైవప్రవక్త (సల్లం) ఆ ప్రాంతం గుండా జుల్ హులైఫా అనే ప్రదేశానికి వెళ్ళి, అక్కడ ఒక రాత్రి గడిపేవారు. తిరుగు ప్రయాణంలో ముఅర్రస్ దారిగుండా మదీనా నగరంలోకి ప్రవేశించేవారు. జుల్ హులైఫా ప్రదేశంలో ఉన్న మస్జిదునే ముఅర్రస్ అని అంటారు. అది మదీనా నగరానికి ఆరు మైళ్ళ దూరంలో ఉంటుంది. ఈ హదీసు కూడా దైవ ప్రవక్త (సల్లం) ప్రార్థనా స్థలాలకు ఒక దారిగుండా వెళ్ళి మరొక దారిగుండా తిరిగొచ్చేవారని తెలుపుతోంది.

99వ అధ్యాయం

٩٩ - بَابُ اسْتِحْبَابِ تَقْدِيمِ الْيَمِينِ فِي كُلِّ مَا هُوَ مِنْ بَابِ التَّكْرِيمِ

ప్రతి మంచి పనినీ కుడివైపునుండి ఆరంభించటం అభిలషణీయం

كَالْوُضُوءِ وَالْغُسْلِ وَالتَّيَمُّمِ، وَلُبْسِ الثَّوْبِ وَالنَّعْلِ وَالْخُفِّ وَالسَّرَاوِيلِ وَدُخُولِ الْمَسْجِدِ، وَالسِّوَاكِ، وَالاكْتِحَالِ، وَتَقْلِيمِ الأَظْفَارِ، وَقَصِّ الشَّارِبِ وَنَتْفِ الإِبْطِ وَحَلْقِ الرَّأْسِ، وَالسَّلاَمِ مِنَ الصَّلاَةِ وَالأَكْلِ وَالشُّرْبِ، وَالمُصَافَحَةِ وَاسْتِلاَمِ الْحَجَرِ الأَسْوَدِ، وَالْخُرُوجِ مِنَ الْخَلاَءِ، وَالأَخْذِ وَالْعَطَاءِ، وَغَيْرِ ذٰلِكَ مِمَّا هُوَ فِي مَعْنَاهُ. وَيُسْتَحَبُّ تَقْدِيمُ الْيَسَارِ فِي ضِدِّ ذٰلِكَ، كَالاِمْتِخَاطِ وَالبُصَاقِ عَنِ الْيَسَارِ، وَدُخُولِ الْخَلاَءِ، وَالْخُرُوجِ مِنَ الْمَسْجِدِ، وَخَلْعِ الْخُفِّ وَالنَّعْلِ وَالسَّرَاوِيلِ وَالثَّوْبِ، وَالاِسْتِنْجَاءِ وَفِعْلِ المُسْتَقْذَرَاتِ وَأَشْبَاهِ ذٰلِكَ

قال الله تعالى: ﴿فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ

ఉదాహరణకు వుజూ చేయటం, గుసుల్ చేయటం, తయమ్ముమ్ చేయటం, దుస్తులు, పాదరక్షలు, మేజోళ్ళు, షరాయి ఇత్యాదివి ధరించటం, మస్జిద్‌లోకి ప్రవేశించటం, మిస్వాక్ చేయటం, సుర్మా పూసుకోవటం, గోళ్ళు మీసాలు కత్తిరించుకోవటం, చంకలోని వెండ్రుకలు పెరికివేయటం, శిరోజాలు గొరిగించుకోవటం, నమాజును సలాంతో ముగించటం, తినటం, త్రాగటం, కరచాలనం చేయటం, హజ్రె అస్వద్‌ను (నల్లరాయిని) చుంబించటం, మరుగుదొడ్డి నుండి వెడలటం, ఏదయినా ఇవ్వటం తీసుకోవటం లాంటి పనులన్నీ కుడి వైపు నుండి ప్రారంభించాలి.

వీటికి భిన్నమైన పనులను ఎడమవైపునుండి ప్రారంభించటం అభిలషణీయం. ఉదాహరణకు ముక్కు శుభ్రం చేసుకోవటం, ఎడమవైపు ఉమ్మివేయటం, మరుగుదొడ్డిలోకి ప్రవేశించటం, మస్జిద్‌నుండి బయటికి రావటం, మేజోళ్ళు, పాదరక్షలు, దుస్తులు ఇత్యాదివి ధరించిన తరువాత వాటిని విడవటం, మూత్రశుద్ధి చేసుకోవటం, అపరిశుభ్రమైన పనులు చేయటం మొదలగునవి.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

﴿فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ

తన కర్మల పత్రం తన కుడి చేతికివ్వబడిన

بِيَمِينِهِ فَيَقُولُ هَاؤُمُ اقْرَءُوا كِتَابِيَهْ ﴾ الآيات [الحاقة: ١٩]، وقال تعالى: ﴿ فَأَصْحَٰبُ ٱلْمَيْمَنَةِ مَآ أَصْحَٰبُ ٱلْمَيْمَنَةِ ۝٨ وَأَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ مَآ أَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ﴾ [الواقعة: ٨، ٩].

వ్యక్తి, "చూడండి, నా కర్మల పత్రాన్ని తీసుకొని చదవండి" అని అంటాడు.

(అల్ హాఖ్ఖహ్ : 19)

"కుడి పక్షంవారు; కుడి పక్షంవారి (అదృష్టాన్ని) గురించి ఏమనాలి. ఎడమ వక్షంవారు; ఎడమపక్షంవారి (దురదృష్టాన్ని) గురించి ఏమనాలి." *(అల్ వాఖిఅహ్ : 8,9)*

వివరణ

ప్రళయదినాన దేవుని కరుణాకటాక్షాలకు అర్హులయ్యే దాసులకు వారి కర్మల పత్రాలు కుడిచేతిలో ఇవ్వబడతాయి. ఇది వారి అదృష్టానికి, సౌభాగ్యానికి ప్రతీకగా భావించబడుతుంది. వీరు దైవ సింహాసనానికి కుడిప్రక్కన ఉంటారు కనుక వీరిని "అస్‌హాబుల్ యమీన్" అని అంటారని మరికొంతమంది పండితులు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికీ గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) పైన పేర్కొనబడిన సూక్తుల ద్వారా మంచిపనుల కోసం కుడివైపు అవయవాలను ఉపయోగించటం మరియు అవాంఛనీయ పనుల కోసం ఎడమ చెయ్యి, ఎడమ కాలు ఉపయోగించటం పుణ్యప్రదమన్న విషయాన్ని నిరూపించారు. హదీసుల్లో కూడా దీని గురించి విశదంగా బోధించటం జరిగింది. మచ్చుకు కొన్ని హదీసులు గమనించండి:

٧٢١ ـ عن عائشةَ رضيَ الله عنها قالَتْ: كَانَ رسولُ اللهِ ﷺ يُعْجِبُهُ التَّيَمُّنُ في شَأْنِهِ كُلِّه: في طُهُورِهِ، وَتَرَجُّلِهِ، وتَنَعُّلِهِ. متفقٌ عليه.

721. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రతి పనినీ కుడివైపు నుండి ప్రారంభించటాన్ని ఎక్కువగా యిష్టపడేవారు. చివరికి వుజూ చేసుకోవటం, తల దువ్వుకోవటం, పాద రక్షలు ధరించటమయినా సరే.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని శుచి, శుభ్రతల ప్రకరణం)

٧٢٢ ـ وعنها قالتْ: كانَتْ يَدُ رسولِ اللهِ ﷺ اليُمنى لِطَهُورِهِ وَطَعَامِهِ، كَانَتِ اليُسْرَى لِخَلائِهِ وَمَا كَانَ مِنْ أَذًى.

722. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) గారి కుడిచేయి వుజూ చేసుకోవటం కోసం, భోజనం చేయటం కోసం ఉప

حديث صحيح، رواه أبو داود وغيره بإسناد صحيح.

యోగపడేది. ఎడమచేయి మలమూత్ర శుద్ధికోసం, ఇతర అపరిశుభ్రమైన పనుల కోసం ఉపయోగపడేది.

(ఈ హదీసు దృఢమైనది, అబూదావూద్ తదితరులు దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)

(సుననె అబూదావూద్‌లోని శుచి, శుభ్రతల ప్రకరణం)

٧٢٣ ـ وعن أُم عَطِيَّةَ رضيَ الله عنها أنَّ النبيَّ ﷺ قالَ لَهُنَّ في غَسْلِ ابْنَتِهِ زَيْنَبَ رضي الله عنها: «ابْدَأْنَ بِمَيَامِنِهَا وَمَوَاضِعِ الوُضُوءِ مِنْهَا» متفقٌ عليه.

723. హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి. అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) తన కూతురు జైనబ్ (రజి.అన్‌హా)కు (ఆమె భౌతిక కాయానికి) స్నానం చేయించే విషయమై మమ్మల్ని ఉద్దేశ్యించి, "స్నానం కుడివైపునుండి మొదలు పెట్టండి; ముందుగా వుజూలో కడగవలసిన అవయవాలు కడగండి" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. మనిషి బ్రతికుండగా తన పనుల్ని కుడివైపునుండి మొదలుపెట్టినట్లుగానే చనిపోయిన తరువాత అతని శవస్నానాన్ని కూడా కుడివైపునుండే మొదలుపెట్టాలి.
2. హజ్రత్ జైనబ్ (రజి.అన్‌హా) భౌతికకాయానికి స్నానం చేయించిన స్త్రీలలో ఉమ్మె అతియ్యా కూడా ఉన్నారు. శవ స్నానానికి సంబంధించి దైవప్రవక్త (స) వారందరికీ సూచనలిచ్చారు. దీనిద్వారా స్త్రీ భౌతిక కాయానికి అత్యంత దగ్గరి మహ్రమ్ బంధువు అయిన భర్తగాని లేక ఇతర స్త్రీలు గాని స్నానం చేయించాలని బోధపడుతోంది.

٧٢٤ ـ وعن أبي هُريرةَ رضيَ الله عنه أن رسولَ الله ﷺ قال: «إذا انْتَعَلَ أَحَدُكُمْ فَلْيَبْدَأْ بِاليُمْنى، وَإِذَا نَزَعَ فَلْيَبْدَأْ بِالشِّمَالِ. لِتَكُنِ اليُمْنى أَوَّلَهُمَا تُنْعَلُ، وَآخِرَهُمَا تُنْزَعُ» متفقٌ عليه.

724. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు : మీలో ఎవరయినా చెప్పులు తొడుక్కున్నప్పుడు మొదట కుడి కాలికి తొడుక్కోవాలి. విడిచేటప్పుడు మొదట ఎడమ కాలి

చెప్పు విడవాలి. ఇలా తొడుక్కోవటంలో కుడికాలు ఎప్పుడూ ముందుండాలి, వదలడంలో ఎప్పుడూ చివర ఉండాలి. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్ర ధారణ ప్రకరణం)

٧٢٥ ـ وعن حَفْصَةَ رضيَ الله عنها أنَّ رسولَ الله ﷺ، كان يَجْعَلُ يَمِينَه لِطَعَامِهِ وَشَرَابِهِ وَثِيَابِهِ، وَيَجْعَلُ يَسَارَهُ لِمَا سِوَى ذلكَ. رواه أبو داود والترمذي وغيره.

725. హఫ్సా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) తన కుడి చేతిని తినటం, త్రాగటం కోసం, బట్టలు ధరించటం కోసం ఉపయోగించేవారు. ఎడమ చేతిని వేరే పనుల కోసం ఉపయోగించేవారు.

(అబూదావూద్, తిర్మిజీ తదితరులు దీనిని ఉల్లేఖించారు)

(సునన్ అబూ దావూద్‌లోని శుచి, శుభ్రతల ప్రకరణం)

٧٢٦ ـ وعن أبي هُريرةَ رضي الله عنه أنَّ رسولَ الله ﷺ قال: «إذا لَبِسْتُمْ، وَإذا تَوَضَّأْتُمْ، فَابْدَؤُوا بِأَيَامِنِكُمْ» حديث صحيح، رواه أبو داود والترمذي بإسناد صحيح.

726. హుర్రైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు బట్టలు ధరించే టప్పుడు, వుజూ చేసినప్పుడు కుడివైపు నుండి మొదలుపెట్టండి."

(అబూ దావూద్, తిర్మిజీ, దీని ఆధారాలు దృఢమైనవి)

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని వస్త్రధారణ అధ్యాయం)

٧٢٧ ـ وعن أنسٍ رضي الله عنه أنَّ رسولَ الله ﷺ أتى مِنًى، فَأَتَى الجَمْرَةَ فَرَمَاهَا، ثُمَّ أَتَى مَنْزِلَهُ بِمِنًى، وَنَحَرَ، ثُمَّ قال لِلحلاَّقِ: «خُذْ» وَأَشَارَ إلى جَانِبِهِ الأَيْمَنِ، ثُمَّ الأَيْسَرِ، ثُمَّ جَعَلَ يُعْطِيهِ

727. అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) (తన వీడ్కోలు హజ్‌లో) మినా ప్రదేశానికి చేరుకున్నాక 'జమ్రా' దగ్గరికెళ్ళి దానికి కంకర్రాళ్ళు రువ్వారు. ఆ తరువాత మినాలోని తన విడిది గృహానికి చేరుకొని పశుబలి ఇచ్చారు. తరువాత వెంట్రుకలు గొరిగే మనిషిని పిలిచి ఇటుప్రక్క వెంట్రుకలు గొరగమని చెబుతూ కుడివైపు చూపిం

النَّاسَ. متفقٌ عليه. وفي روايةٍ: لمَّا رَمَى الجَمْرَةَ، وَنَحَرَ نُسُكَهُ وَحَلَقَ، نَاوَلَ الحَلاَّقَ شِقَّهُ الأَيْمَنَ فَحَلَقَهُ، ثم دَعَا أَبَا طَلْحَةَ الأنصَارِيَّ رضي الله عنه، فَأَعطَاهُ إِيَّاهُ، ثمَّ نَاوَلَهُ الشِّقَّ الأَيْسَرَ فقال: «احْلِقْ» فَحَلَقَهُ فَأَعْطَاهُ أَبَا طَلحَةَ فقال: «اقسِمْهُ بَيْنَ النَّاسِ».

చారు. తరువాత ఎడమప్రక్క వెంట్రుకలు గొరిగించుకొని ఆ వెంట్రుకలన్నీ ప్రజలకు ఇవ్వసాగారు.

(బుఖారీ - ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) జమ్రాకు కంకర్రాళ్ళు రువ్వి, పశుబలి ఇచ్చిన తరువాత తల గొరిగించుకోదలచి వెంట్రుకలు గొరిగే మనిషికి తన కుడివైపు శిరోజాలు అందించారు. అతను వాటిని గొరిగేశాడు. అప్పుడాయన అబూ తల్హా (రజి)ని పిలిచి ఆ వెంట్రుకలు ఆయనకిచ్చారు. తరువాత ఎడమ వైపు శిరోజాలు అందిస్తూ "ఇప్పుడు వీటిని గొరుగు" అని అన్నారు. అతను వాటిని కూడా గొరిగేశాడు. దైవప్రవక్త (సల్లం) ఆ వెంట్రుకలు కూడా అబూ తల్హా (రజి)కు ఇచ్చి, వాటిని ప్రజలకు పంచిపెట్టమని ఆదేశించారు.

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. కాబా యాత్రికులు జిల్ హిజ్జా మాసపు పదో తేదీన అరఫాత్ స్థలం నుండి తిరిగొచ్చి 'జమ్రా అఖబా'కు కంకర్రాళ్ళు కొట్టవలసి ఉంటుంది. ఆ తరువాత పశుబలి ఇచ్చి, శిరోజాలు గొరిగించుకోవటంగానీ, కత్తిరించుకోవటం గాని చేస్తారు. చివరగా కాబా గృహం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తారు. ఈ ప్రదక్షిణాలనే 'తవాఫె ఇఫాజా' లేక 'తవాఫె జియారత్' అని అంటారు.
2. తల వెంట్రుకలు గొరిగించుకున్నప్పుడుగాని, కత్తిరించుకున్నప్పుడుగాని కుడివైపు నుండి ప్రారంభించాలి.
3. దైవప్రవక్త గుర్తులను శుభప్రదమైనవిగా భావించటం ధర్మసమ్మతమే. అయితే ఈ పద్ధతి ఒక్క దైవప్రవక్త గుర్తులకు మాత్రమే పరిమితం.

٢ ـ كِتَابُ أَدَبِ الطَّعَامِ

2. భోజన నియమాలు

100వ అధ్యాయం

١٠٠ ـ بَابُ التَّسْمِيَةِ فِي أَوَّلِهِ وَالْحَمْدِ فِي آخِرِهِ

భోజనానికి ముందు బిస్మిల్లాహ్ పఠించాలి, చివర్లో అల్‌హమ్దు లిల్లాహ్ అనాలి

٧٢٨ ـ عن عُمَرَ بنِ أبي سَلَمَةَ رضي الله عنهما قال: قال لي رسولُ الله ﷺ: «سَمِّ اللهَ وكُلْ بِيَمِينِكَ، وكُلْ مِمَّا يَلِيكَ» متفقٌ عليه.

728. హజ్రత్ ఉమర్ బిన్ అబూ సలమా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఓసారి నాకు హితోపదేశం చేస్తూ, "(భోజనానికి ముందు) అల్లాహ్ పేరు చెప్పు. కుడిచేత్తో తిను. నీకు దగ్గరగా ఉన్న వాటిని తీసుకొని తిను" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భోజనం చేసినప్పుడు పాటించవలసిన కనీస నియమాలను బోధిస్తోంది. భోజనానికి ముందు 'బిస్మిల్లాహ్' అని పఠించి తినడం ప్రారంభించాలి. తమకు దగ్గరలో ఉన్న వస్తువుల్ని తీసుకొని తినాలి. అంటే ఒక పెద్ద కంచంలో ఒకే రకమైన ఆహార పదార్థం ఉండి, ఒకరికంటే ఎక్కువ మంది అందులో తింటున్నప్పుడు ప్రతి ఒక్కరూ తమకు ముందున్న పదార్థమే తీసుకొని తినాలి. అలాకాకుండా ఇతరుల ముందునుంచి ఏరుకొని తినటం సభ్యత అనిపించుకోదు. ఒకవేళ పళ్ళెంలో అనేక రకాల తినుబండారాలు, పండ్లు ఫలాలు ఉంటే మాత్రం అప్పుడు తమకు నచ్చిన వస్తువులు ఇతరుల ముందు నుంచి తీసుకొని తినటంలోనూ తప్పులేదు.

٧٢٩ ـ وعن عَائشةَ رضيَ الله عنها قالَتْ: قالَ رسولُ الله ﷺ: «إذا أكلَ أَحَدُكُمْ فَليَذْكُرِ اسْمَ اللهِ تعَالَى، فإنْ نَسِيَ أَنْ يَذْكُرَ اسْمَ اللهِ تعالى في أَوَّلِهِ، فَلْيَقُلْ: بِسْمِ اللهِ أَوَّلَهُ وَآخِرَهُ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

729. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా అన్నం తినదలచుకున్నప్పుడు మొదట్లో దైవనామాన్ని గుర్తుచేసుకోవాలి. మొదట్లో గుర్తు చేసుకోవటం మరచిపోతే ఆ తరువాత గుర్తొచ్చినప్పుడు 'బిస్మిల్లాహి అవ్వలహూ వ ఆఖిరహూ' (మొదట్లో నయినా, చివర్లోనయినా అల్లాహ్ పేరుతోనే తింటున్నాను)" అని అనాలి. (అబూ దావూద్, తిర్మిజీ, తిర్మిజీ దీనిని 'హసన్', 'సహీహ్' గా పేర్కొన్నారు.)

(సునన్ అబూ దావూద్, సునన్ నసాయీలోని భోజనాల ప్రకరణం)

٧٣٠ ـ وعن جابرٍ رضيَ الله عنه قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقولُ: «إذا دَخَلَ الرَّجُل بَيْتَهُ، فَذَكَرَ اللهَ تعالى عِنْد دُخُولِهِ وعِنْدَ طَعامِهِ، قال الشَّيْطانُ لأَصْحَابِهِ: لا مَبِيت لَكُم ولا عَشَاءَ، وإذا دخَل، فَلَمْ يَذْكُرِ اللهَ تَعَالى عِنْد دخُولِهِ، قال الشَّيْطَانُ: أَدْرَكْتُمُ المَبِيتَ؛ وإذا لَمْ يَذْكُرِ اللهَ تَعَالى عِنْدَ طَعَامِهِ قال: أَدْرَكْتُمُ المَبِيتَ وَالعَشَاءَ» رواه مسلم.

730. దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు : మనిషి తన ఇంట్లోకి వెళ్తాడు కదా! ఇంట్లోకి వెళ్ళినప్పుడు, ఆ తర్వాత భోజనం చేసినప్పుడు దేవుణ్ణి గుర్తుచేసుకుంటే (అది తెలుసుకొని) షైతాన్ తన అనుచరులతో, "ఈ రాత్రి మీరిక్కడ ఆగడానికి తావు లేదు, మీకిక్కడ భోజనం కూడా లభించదు" అని అంటాడు. మనిషి ఇంట్లోకి ప్రవేశించినప్పుడు దేవుణ్ణి గుర్తు చేసుకోకపోతే, "షైతాన్ (తన అనుచరులతో), "ఈ రాత్రి మీకిక్కడ స్థానం దొరికింది" అంటాడు. భోజనం చేసినప్పుడు కూడా దేవుణ్ణి గుర్తుచేసుకోకపోతే, "ఈ రాత్రి మీకిక్కడ ఉండటానికి స్థలం ఉంది. అలాగే

భోజనం కూడా ఉంది" అని అంటాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సర్వకాల, సర్వావస్థల్లోనూ షైతాన్ దుష్టప్రేరణల నుండి, వాడి కుయుక్తుల నుండి సురక్షితంగా ఉండాలంటే అనునిత్యం అల్లాహ్‌ను స్మరిస్తూ ఉండాలి. పై హదీసులో దేవుణ్ణి గుర్తు చేసుకోవడమంటే ఆయా వేళలకు సంబంధించిన సంప్రదాయబద్ధమైన (మస్నూన్) దుఆలు పఠించటం అని అర్థం. ఉదాహరణకు భోజనానికి ముందు 'బిస్మిల్లాహ్' అని పఠించాలి. అదేవిధంగా ఇంట్లోకి ప్రవేశించినప్పుడు, "అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక ఖైరల్ మౌలిజి వ ఖైరల్ మఖ్‌రజి, బిస్మిల్లాహి వలజ్‌నా వ అలల్లాహి రబ్బినా తవక్కల్‌నా" అనే దుఆ పఠించాలి.

٧٣١ ـ وعن حُذَيْفَة رضيَ اللهُ عنه قال: كُنَّا إِذَا حَضَرْنَا مَعَ رَسولِ اللهِ ﷺ طَعَاماً، لَمْ نَضَعْ أَيدِيَنَا حَتَّى يَبْدَأَ رسولُ اللهِ ﷺ فَيَضَعَ يَدَه. وَإِنَّا حَضَرْنَا مَعَهُ مَرَّةً طَعَاماً، فَجَاءَتْ جَارِيَةٌ كأَنَّهَا تُدْفَعُ، فَذَهَبَتْ لِتَضَعَ يَدَهَا في الطَّعَامِ، فَأَخَذَ

731. హుజైఫా (రజి) కథనం : మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు కలిసి భోజనానికి కూర్చున్నప్పుడు ఆయన తన చేత్తో మొదలుపెట్టనంతవరకూ మేము ఆ భోజనాన్ని ముట్టుకునేవాళ్ళం కాము. ఓసారి మేమాయనతో పాటు భోజనానికి కూర్చున్నాం. అంతలో ఓ అమ్మాయి వెనుకనుంచి ఎవరో నెట్టినట్టు వేగంగా వచ్చి అన్నంలో చెయ్యి పెట్టబోయింది. అంతలో దైవప్రవక్త (సల్లం) ఆ అమ్మాయి చెయ్యిపట్టుకొని ఆపారు. ఆ తర్వాత మరో పల్లెటూరి వ్యక్తి కూడా అలాగే వెనుక నుంచి ఎవరో నెట్టినట్టు వేగంగా వచ్చి అన్నంలో చెయ్యి పెట్ట బోయాడు. ఆయన అతని చెయ్యి కూడా పట్టుకున్నారు. తరువాత ఇలా అన్నారు :

"భోజనం తినేముందు దైవనామాన్ని గుర్తుచేసుకోకపోతే షైతాన్ కూడా ఆ

رسولُ اللهِ ﷺ بيَدِهَا، ثمَّ جَاءَ أَعْرَابيٌّ كأنَّمَا يُدْفَعُ، فَأَخَذَ بيَدِهِ، فقال رسولُ اللهِ ﷺ: «إنَّ الشَّيْطَانَ يَسْتَحِلُّ الطَّعَامَ أنْ لا يُذْكَرُ اسمُ اللهِ تعالى عليه، وَإنَّهُ جَاءَ بهذِهِ الجَارِيَةِ لِيَسْتَحِلَّ بهَا، فَأَخَذْتُ بيَدِهَا، فَجَاءَ بهذا الأَعْرَابيُّ لِيَسْتَحِلَّ بِهِ، فَأَخَذْتُ بيَدِهِ، وَالَّذي نَفسي بيَدِه! إنَّ يَدَه في يَدي مع يَدَيْهِمَا» ثمَّ ذَكَرَ اسمَ اللهِ تَعَالى وَأكلَ.

رواه مسلم.

భోజనాన్ని తనకోసం సమ్మతం చేసుకుంటాడు. వాడు ఈ పిల్ల ద్వారా భోజనం తిందామని వచ్చాడు. కాని నేను ఈమెను చెయ్యి పట్టుకొని ఆపాను. ఆ తర్వాత వాడు ఈ పల్లెటూరి వ్యక్తి ద్వారా అన్నం తిందామని వచ్చాడు. కాని నేను ఇతన్ని కూడా ఆపాను. ఏ అల్లాహ్ చేతిలో నయితే నా ప్రాణముందో ఆయన సాక్షి! నిశ్చయంగా వీళ్ళిద్దరి చేతులతోపాటు ఆ షైతాన్ చెయ్యి కూడా నా చేతిలో ఉంది."

ఆ తర్వాత ఆయన (సల్లం) అల్లాహ్ పేరు తీసుకొని భోజనం మొదలు పెట్టారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

భోజనానికి ముందు అల్లాహ్ పేరు స్మరించుకోకపోతే షైతాన్ మరియు వాడి అనుచరులు కూడా ఆ భోజనం తింటారని ఈ హదీసు ద్వారా కూడా నిరూపించబడింది. కాబట్టి భోజనానికి ముందు తప్పకుండా బిస్మిల్లాహ్ పఠించాలి. పై హదీసులో దైవప్రవక్త (సల్లం) షైతాన్ చెయ్యి పట్టుకున్నారని చెప్పబడింది. నిజంగానే అలా జరిగి ఉండవచ్చు. దైవ సూచనతో ఆయన వాడి చెయ్యిపట్టుకొని వాడిని ఆ అన్నం తినకుండా ఆపి ఉంటారు. ఒక దైవప్రవక్త దగ్గర ఉండే దివ్యజ్ఞానం మనకు లేదు. కనుక మనం దాని వాస్తవిక స్థితిని అర్థం చేసుకోలేము. అందుకని మనవరకు మనం షైతాన్ యొక్క దుష్టయత్నాల నుంచి సురక్షితంగా ఉండాలంటే ఒక్కటే మార్గం. అలాంటి సందర్భాల్లో అల్లాహ్ నామం స్మరించుకోవాలి.

ఈ హదీసులో మరో భోజన నియమం వివరించబడింది. అదేమిటంటే, ఎక్కువ మంది కలిసి భోజనం చేస్తున్నప్పుడు వారిలో అందరికంటే పెద్దవాడు, గొప్పవాడైన వ్యక్తి ముందు భోజనం మొదలెట్టాలి. అంతేగాని కుక్కలు విస్తరాకుల కోసం కలబడినట్లు అందరూ ఒకేసారి అన్నాలమీద పడిపోరాదు. ఈ రోజుల్లో విందు భోజనాల దగ్గర అలాగే జరుగుతోంది. ఇది ఇస్లామీయ బోధనలకు పూర్తిగా విరుద్ధం. మన సమాజంలోని నామకా ముస్లింలకు సరిగ్గా అన్నం తినటం కూడా రాదు. భోజనాల దగ్గర వారు తాము ఎన్నడూ భోజనం మొహమే చూడలేదన్నట్లు ప్రవర్తిస్తారు. అల్లాహ్ వారికి సద్బుద్ధిని ప్రసాదించుగాక!

٧٣٢ ـ وعن أُمَيَّةَ بنِ مخشيٍّ الصَّحابيِّ رضيَ الله عنه قال: كانَ رسُولُ اللهِ ﷺ جَالِساً، وَرَجُلٌ يأكُلُ، فَلَمْ يُسمِّ اللهَ حَتَّى لَمْ يَبْقَ مِنْ طَعَامِهِ لُقْمَةٌ، فَلَمَّا رَفَعَهَا إلى فِيهِ، قالَ: بِسمِ اللهِ أوَّلَهُ وَآخِرَهُ، فَضَحِكَ النبيُّ ﷺ، ثمَّ قال: «مَا زَالَ الشَّيْطَانُ يَأْكُلُ مَعَهُ، فَلمَّا ذَكَر اسمَ اللهِ اسْتَقَاءَ مَا في بَطنِهِ». رواه أبو داود، والنسائي.

732. హజ్రత్ ఉమయ్యా బిన్ మఖ్షీ సహాబీ (రజి) కథనం : ఒక వ్యక్తి అల్లాహ్ పేరు తీసుకోకుండానే అన్నం తిన సాగాడు. ఆ సమయంలో దైవప్రవక్త (సల్లం) అక్కడే కూర్చొని అతన్ని గమనిస్తున్నారు. అతని కంచంలో ఒక్క ముద్ద మాత్రమే మిగిలిపోయింది. దాన్ని కూడా తిందామని నోటిదగ్గరికి ఎత్తుకోగానే (తాను బిస్మిల్లాహ్ పఠించలేదన్న విషయం గుర్తొచ్చి) అతను, "బిస్మిల్లాహి అవ్వలహూ వ ఆఖిరహూ" అని అన్నాడు. అదంతా గమనిస్తూ ఉన్న దైవప్రవక్త (సల్లం) అప్పుడు చిరునవ్వు నవ్వి, "ఇప్పటివరకు అతనితోపాటు సైతాన్ కూడా తింటూ ఉన్నాడు. కాని ఇతనిప్పుడు బిస్మిల్లాహ్ అని అనగానే ఆ సైతాన్ తన కడుపులో ఉన్నదంతా కక్కేశాడు" అని అన్నారు.

(అబూ దావూద్, నసాయి)

(సుననె అబూ దావూద్‌లోని భోజనాల ప్రకరణం)

గమనిక : ఇమామ్ ముంజిరీ (రహ్మాలై) ఈ హదీసు నసాయీ గారి 'సుననె కుబ్రా' గ్రంథంలో ఉందని చెప్పారు. షేఖ్ అల్ బానీ (రహ్మాలై) ఈ హదీసును బలహీనమైనదిగా ఖరారు చేశారు.

٧٣٣ ـ وعن عائشةَ رضيَ الله عنها قالَتْ: كَانَ رسولُ الله ﷺ يَأكُلُ طَعَاماً في ستَّةٍ مِنْ أصحَابِهِ، فَجَاءَ أعْرَابيٌّ، فَأكَلَهُ

733. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ఓసారి దైవప్రవక్త (సల్లం) తన ఆరుగురు సహచరులతోపాటు కలిసి భోజనం చేస్తుండగా అంతలో ఓ పల్లెటూరి వ్యక్తి వచ్చి (ఆవురావురు మంటూ) రెండు ముద్దల్లోనే ఆ అన్నమంతా తినేశాడు.

بِلُقْمَتَيْنِ، فقال رسولُ الله ﷺ: «أما إنَّهُ لَوْ سَمَّى لَكَفَاكُمْ»، رواه الترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) తన సహచరుల్ని సంబోధిస్తూ, "వినండి! ఇతను గనక (భోజనానికి ముందు) అల్లాహ్ పేరు తీసుకొని ఉంటే ఈ అన్నం మీ అందరికీ సరిపోయేది!" అని అన్నారు.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని భోజనాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

భోజనానికి ముందు బిస్మిల్లాహ్ పఠిస్తే, ఆ అన్నంలో శుభం ప్రాప్తిస్తుందనీ, బిస్మిల్లాహ్ పఠించకపోతే అందులో శుభం అంతరిస్తుందని ఈ హదీసు సారాంశం.

٧٣٤ ـ وعن أبي أُمامة رضيَ الله عنه أنَّ النبيَّ ﷺ كانَ إذا رَفَعَ مَائِدَتَهُ قال: «الحَمْدُ لله كَثِيراً طَيِّباً مُبَارَكاً فِيه، غَيْرَ مَكْفِيٍّ وَلَا مُوَدَّعٍ، وَلا مُسْتَغْنًى عَنْهُ رَبُّنَا» رواه البخاري.

734. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) (భోజనం చేశాక) తన ముందు నుంచి పాత్రలు ఎత్తినప్పుడు ఈ విధంగా పలికేవారు : "అల్‌హమ్దు లిల్లాహి కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్. గైర ముక్‌ఫియ్యిన్ వలా మువద్దయిన్ వలా ముస్తగ్‌నన్ అన్‌హు రబ్బునా."

"విస్తారమైన, శుద్ధమైన, శుభప్రదమైన స్తోత్రాలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి. ఈ అనుగ్రహం మాకు ఇంతటితో చాలినట్లు కాదు. ఇది మా ఆఖరి భోజనం కూడా కాదు. మా ప్రభూ! మేము దీనిపట్ల నిరపేక్షులుగా కూడా ఉండలేము." (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం)

٧٣٥ - وعن مُعَاذِ بن أنسٍ رضيَ اللهُ عنه قالَ: قَالَ رسُولُ اللهِ ﷺ: «مَنْ أَكَلَ طَعَاماً فقال: الحَمْدُ لِلهِ الَّذي أَطْعَمَني هذا، وَرَزَقَنِيهِ مِنْ غيْرِ حَوْلٍ مِنِّي وَلا قُوَّةٍ، غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ.

735. హజ్రత్ ముఆజ్ బిన్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : అన్నం తిన్న తరువాత, "అల్‌హమ్దు లిల్లాహిల్లజీ అత్‌అమనీ హాజా వ రజఖనీహి మిన్ గైరి హౌలిన్ మిన్నీ వలా ఖువ్వతిన్" (అల్లాహ్‌కు కృతజ్ఞతలు. ఆయన నాకు ఈ భోజనం తినిపించాడు. ఇంకా నా శక్తిసామర్థ్యాల ప్రమేయం లేకుండానే నాకు ఈ ఉపాధి నొసగాడు)" అని పలికే వ్యక్తి వల్ల అప్పటివరకు జరిగిపోయిన (చిన్న చిన్న) పాపాలన్నీ మన్నించబడతాయి.

(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(సుననె అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సుననె తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయం)

101 వ అధ్యాయం

١٠١ - بَابُ لاَ يَعِيبُ الطَّعَامَ وَاسْتِحْبَابُ مَدْحِهِ

అన్నంలో లోపం ఎత్తిచూపకూడదు, పైగా అన్నం బాగుంటే పొగడాలి

٧٣٦ - عن أبي هُريرة رضيَ اللهُ عنهُ قالَ: مَا عَابَ رسُولُ اللهِ ﷺ طَعَاماً قَطُّ، إن اشْتَهَاهُ أَكَلَهُ، وَإنْ كَرِهَهُ تَرَكَهُ. متفقٌ عليه.

736. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఎన్నడూ ఏ అన్నంలోనూ లోపం ఎత్తిచూపలేదు. ఆయనకు అది ఇష్టమయితే తినేవారు, ఇష్టం లేకపోతే మానుకునేవారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దైవప్రవక్త (సల్లం) గారి ఉత్తమ నడవడిక బోధించబడింది. అందులో మనందరికి మంచి ఆదర్శం ఉంది. మన విధానం దైవప్రవక్త (సల్లం) విధానానికి పూర్తిగా విరుద్ధమైనది. భోజన రుచుల్లో ఒక్కపూట ఏ చిన్న తేడావచ్చినా మనం పెద్ద గలాటా చేస్తాం. దిక్కులు పిక్కటిల్లేలా కేకలు పెడతాం. దైవప్రవక్త ఆదర్శ విధానానికి అనుగుణంగా నేడు మన జీవితాల్లో మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

٧٣٧ - وعن جابرٍ رضيَ الله عنه أنَّ النبيَّ ﷺ سَألَ أَهْلَهُ الأُدمَ فقالُوا: ما عِنْدَنَا إلَّا خَلٌّ، فَدَعَا بِهِ، فَجَعَلَ يَأْكُلُ ويقول: «نِعْمَ الأُدمُ الخَلُّ، نِعْمَ الأُدمُ الخَلُّ» رواه مسلم.

737. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఓసారి తమ ఇంటి వారిని కూరపెట్టమని అడిగారు. ఒక్క సిర్కా తప్ప ఇంట్లో మరే కూరా లేదని చెప్పారు ఇంటివాళ్ళు. అప్పుడాయన అదే తెప్పించుకొని తినడం మొదలుపెట్టారు. తింటూ తింటూ, "ఆహా... సిర్కా కూర ఎంత రుచిగా ఉంది! ఆహా.... సిర్కా

కూర ఎంత రుచిగా ఉంది!!" అని అనసాగారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా అన్నపానీయాల విషయంలో దైవప్రవక్త (సల్లం) ఎంతటి నిరాడంబరులో, ఎంతటి సాధుప్రియులో వివరించబడింది. ఏ విధంగానైతే వస్త్రధారణ మొదలగు విషయాల్లో ఆయన రాచరికపు ఠీవిని, డాబు దర్పాన్ని ప్రదర్శించలేదో అదేవిధంగా భోజనాది విషయాల్లోనూ ఆయన పరమాన్నాలు తినడానికి మోజుపడలేదు. పైగా తనకు ఏది వడ్డిస్తే అది ఆరగించి సంతృప్తి చెందేవారు. దైవప్రవక్త జీవితంలోని ప్రతి సందర్భం మనకు ఆదర్శప్రాయమేనని చెప్పటానికి ఈ ఒక్క నిదర్శనం చాలు!

102 వ అధ్యాయం

١٠٢ ـ بَابُ مَا يَقُولُهُ مَنْ حَضَرَ الطَّعَامَ وَهُوَ صَائِمٌ إِذَا لَمْ يُفْطِرْ

ఉపవాసి ముందు అన్నం సమర్పించబడితే అతను ఏం చేయాలి?

٧٣٨ ـ عن أبي هُريرة رضيَ اللهُ عنه قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «إذا دُعِيَ أَحَدُكُمْ، فَلْيُجِبْ؛ فَإِنْ كَانَ صَائِماً فَلْيُصَلِّ، وَإِنْ كَانَ مُفْطِراً فَلْيَطْعَمْ» رواه مسلم. قال العُلَمَاءُ: مَعْنى «فَلْيُصَلِّ»: فَلْيَدْعُ، ومعنى «فَلْيَطْعَمْ»: فَلْيَأْكُلْ.

738. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరినయినా విందుకు ఆహ్వానిస్తే ఆ ఆహ్వానాన్ని వారు (తప్పకుండా) అంగీకరించాలి. ఒకవేళ పిలువబడే వ్యక్తి ఉపవాసి అయితే అతను పిలిచేవారి కోసం దేవుణ్ణి ప్రార్థించాలి. కాని పిలువబడే వ్యక్తి ఉపవాసి కాకపోతే (లేదా నఫిల్ ఉపవాసముండి ఆ ఉపవాసాన్ని విరమించుకుంటే మాత్రం) ఆ విందుని ఆరగించాలి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నఫిల్ ఉపవాసాలు విరమించుకోవటానికి షరీఅత్ అనుమతినిస్తోంది. వాటిని తిరిగి నెరవేర్చవలసిన బాధ్యత కూడా ఉండదు. అనేక హదీసుల్లో వివరించబడిన దైవప్రవక్త (సల్లం) విధానం ద్వారా ఈ విషయం బోధపడుతోంది. కనుక ఎవరయినా విందుకు ఆహ్వానించినప్పుడు నఫిల్ ఉపవాసాన్ని విరమించుకొని విందు ఆరగించటం ధర్మసమ్మతమే కాని ఎవరికయినా నఫిల్ ఉపవాసం విరమించుకోవటం ఇష్టం లేకపోతే కనీసం విందుకు ఆహ్వానించిన వ్యక్తికి శుభం ప్రాప్తించాలని ప్రార్థన అయినా చేయాలి.

103వ అధ్యాయం

١٠٣ - بَابُ مَا يَقُولُهُ مَنْ دُعِيَ إِلَى طَعَامٍ فَتَبِعَهُ غَيْرُهُ

అతిథి తనతోపాటు మరెవరినయినా విందుకు తీసుకెళ్ళదలచినప్పుడు ఆతిథ్యకర్త నుండి అనుమతి తీసుకోవాలి

٧٣٩ - عن أبي مسعودٍ البَدْرِيِّ رضيَ الله عنه قال: دَعَا رَجُلٌ النَّبِيَّ ﷺ لِطَعَامٍ صَنَعَهُ لَهُ خَامِسَ خَمْسَةٍ، فَتَبِعَهُمْ رَجُلٌ، فَلَمَّا بَلَغَ البابَ، قال النبيُّ ﷺ: «إِنَّ هذا تَبِعَنَا؛ فَإِنْ شِئْتَ أَنْ تَأْذَنَ لَهُ، وَإِنْ شِئْتَ رَجَعَ» قال: بل آذَنُ لهُ يا رسولَ اللهِ!

متفق عليه.

739. హజ్రత్ అబూ మస్‌వూద్ బద్రీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) కోసం భోజనం తయారుచేసి ఆయనతో పాటు మరో నలుగురిని విందుకు ఆహ్వానించాడు. విందుకు ఆహ్వానించబడినవారు మొత్తం ఐదుగురు. ఆ ఐదుగురితో పాటు ఇంకో వ్యక్తి కూడా బయలుదేరాడు. అందరూ కలిసి ఆతిథ్య కర్త ఇంటి గుమ్మం దగ్గరికి చేరుకున్న తరువాత దైవప్రవక్త (సల్లం) ఆతిథ్యకర్తతో మాట్లాడుతూ, "ఈ వ్యక్తి మాతోపాటు అదనంగా వచ్చేశాడు. మీకిష్టమయితే అతన్ని అనుమతించండి. లేదంటే తిరిగి వెళ్ళిపోతాడు" అని అన్నారు.

అందుకు ఆతిథ్యకర్త, "(ఫర్వాలేదు), దైవప్రవక్తా! నేను ఇతన్ని కూడా అనుమతిస్తున్నాను" అని అన్నాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమకు ఆహ్వానం లేని విందుకు వెళ్ళటం సభ్యత కాదు. ఒకవేళ భోజనానికి ముందు విందుచేస్తున్న వ్యక్తి అనుమతి తీసుకుంటే అప్పుడు ఆ విందుకు హాజరు కావటంలోనూ తప్పు లేదు. అందుకే దైవప్రవక్త (సల్లం) తన వెంటవచ్చిన వ్యక్తి కోసం ఆతిథ్యకర్త దగ్గర అనుమతి తీసుకున్నారు.

104వ అధ్యాయం

١٠٤ ـ بَابُ الأَكْلِ مِمَّا يَلِيهِ وَوَعْظِهِ وَتَأْدِيبِهِ مَنْ يُسِيءُ أَكْلَهُ

కంచంలో తమకు దగ్గరున్న పదార్థాలు తీసుకొని తినాలి, అనుచిత పద్ధతిలో తినేవారికి హితోపదేశం చేయాలి, అవసరమైతే మందలించాలి

٧٤٠ ـ عن عمر بن أبي سَلَمَةَ رضي الله عنهما قال: كُنْتُ غلاماً في حِجْرِ رسولِ اللهِ ﷺ، وَكَانَتْ يَدِي تَطِيشُ في الصَّحْفَةِ، فقال لِي رسولُ اللهِ ﷺ: «يَا غُلامُ! سَمِّ اللهَ تَعَالى، وَكُلْ بِيَمِينِكَ، وكُلْ مِمَّا يَلِيكَ» متفقٌ عليه. قوله: «تَطِيشُ» بكسر الطاء وبعدها ياءٌ مثناة من تحت، معناه: تتحرّك وتمتدّ إلى نواحي الصَّحْفَةِ.

740. హజ్రత్ ఉమర్ బిన్ అబూ సలమా (రజి) కథనం : నేను బాల్యంలో దైవ ప్రవక్త (సల్లం) పోషణలో ఉండేవాణ్ణి. ఆ రోజుల్లో నేను అన్నం తిన్నప్పుడు నా చేయి పళ్లెంలో అటూ ఇటూ తిరుగాడుతూ ఉండేది. అది చూసి దైవప్రవక్త (సల్లం), "అబ్బాయీ! (అన్నం తినే ముందు) దైవనామాన్ని పఠించు. కుడిచేత్తో తిను. నీకు దగ్గరలో ఉన్న వాటిని తీసుకొని తిను" అని నాకు హితోపదేశం చేశారు. *(బుఖారీ - ముస్లిం)*

٧٤١ ـ وعن سَلَمَةَ بنِ الأكوَعِ رضيَ اللهُ عنه أن رَجُلاً أكلَ عِنْدَ رسولِ الله ﷺ بشِماله، فقال: «كُلْ بِيَمِينِكَ» قال: لا أَسْتَطِيعُ، قالَ: «لا اسْتَطَعْتَ» ما مَنَعَهُ إلَّا الكِبْرُ! فَمَا رَفَعَهَا إلى فِيهِ. رواه مسلم.

741. హజ్రత్ సలమా బిన్ అక్వా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గర ఎడమ చేత్తో తింటున్నాడు. దైవ ప్రవక్త (సల్లం) అది చూసి కుడిచేత్తో తిన మని అతనికి ఉపదేశించారు. అందుకా వ్యక్తి తాను కుడిచేత్తో తినలేనని బదులిచ్చాడు. దానికి ఆయన "నువ్వు (నిజంగానే కుడిచేత్తో) తినలేకపోదువు గాక!" అని శపించారు. "అతని గర్వం అతణ్ణి మాట వినకుండా చేస్తోంది" అని అన్నారు. (ఇక ఆ తరువాత నుంచి) ఆ వ్యక్తి తన కుడిచేతిని నోటిదాకా లేపలేక పోయేవాడు. *(ముస్లిం)*

105వ అధ్యాయం

١٠٥ - بَابُ النَّهْيِ عَنِ الْقِرَانِ بَيْنَ تَمْرَتَيْنِ وَنَحْوِهِمَا إِذَا أَكَلَ جَمَاعَةٌ إِلاَّ بِإِذْنِ رِفْقَتِهِ

బంతి భోజనంలో తోటివారి అనుమతి లేకుండా ఖర్జూరాలు, ఇతర తినుబండారాలు ఒకేసారి రెండేసి చొప్పున తినకూడదు

٧٤٢ - عن جَبَلَةَ بن سُحَيْمٍ قال: أَصَابَنَا عامُ سَنَةٍ مَعَ ابْنِ الزُّبَيْرِ، فَرُزِقْنَا تَمْراً، وَكَانَ عَبْدُ الله بن عمر رضي الله عنهما يَمُرُّ بِنَا وَنَحْنُ نَأْكُلُ فيقولُ: لا تُقَارِنُوا، فإن النبي ﷺ نَهى عن الإقرانِ، ثم يقولُ: إلَّا أَنْ يَسْتَأْذِنَ الرَّجُلُ أَخَاهُ. متفقٌ عليه.

742. హజ్రత్ జబలా బిన్ సుహైమ్ (రజి) కథనం : అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) ఖిలాఫత్ కాలంలో ఒకసారి కరువు వచ్చింది. ఆ కాలంలో మాకు కొన్ని ఖర్జూర పండ్లు ఇవ్వబడ్డాయి. మేమా ఖర్జూర పండ్లు తింటుండగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) మా సమీపం నుండి వెళ్తూ, "ఒకేసారి రెండేసి ఖర్జూరాలు తినకండి. దైవప్రవక్త (సల్లం) మాకు ఒకేసారి రెండేసి తినుబండారాలు తినకూడదని చెప్పారు. అయితే బంతి లోని సహచరుల అనుమతితో అలా తినవచ్చని చెప్పారు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సభ్యతా సంస్కారాలకు స్వస్తిపలికిన నేటి ముస్లింలకు ఈ హదీసులో గొప్ప గుణపాఠముంది. బంతి భోజనాల్లో మనం సాధారణంగా చూస్తూ ఉంటాం. ఒక్కో వ్యక్తి ప్రక్కన ఉన్నవారందరినీ మర్చిపోయి వడ్డించబడిన మంచి మంచి ఆహార పదార్థాలన్నీ తన పళ్లెంలో కుమ్మరించుకుంటుంటాడు. తిండి విషయంలో ఈ ఆత్రం దైవప్రవక్త హితోపదేశాలకు పూర్తిగా విరుద్ధమైనది. ఆయన బోధనలు చెప్పేదేమిటంటే మనం అన్నం తినేటప్పుడు కేవలం మన కడుపు నింపుకోవడంలోనే ఉండిపోకూడదు. ప్రక్కనున్నవారి గురించి కూడా ఆలోచించాలి.

106వ అధ్యాయం

١٠٦ ـ بَابُ مَا يَقُولُهُ وَيَفْعَلُهُ مَنْ يَأْكُلُ وَلاَ يَشْبَعُ

ఎంత తిన్నా కడుపు నిండకపోతే ఏం చేయాలి?

٧٤٣ ـ عن وَحْشِيِّ بنِ حربٍ رضيَ الله عنه أن أَصحابَ رسولِ الله ﷺ قالُوا: يا رسولَ الله! إنَّا نَأْكُلُ وَلَا نَشْبَعُ؟ قال: «فَلَعَلَّكُمْ تَفْتَرِقُون» قالُوا: نَعَمْ. قال: «فَاجْتَمِعُوا عَلى طَعَامِكُمْ، وَاذْكُرُوا اسْمَ اللهِ، يُبَارَكْ لَكُمْ فيه» رواه أبو داود.

743. హజ్రత్ వహ్‌షీ బిన్ హర్బ్ (రజి) కథనం : దైవప్రవక్త సహచరులు ఒకసారి ఆయనతో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మేము తినడానికి తింటున్నాము గాని, మా కడుపులు నిండటంలేదు" అని అన్నారు. "బహుశా మీరు విడివిడిగా తింటున్నారేమో!" అన్నారు దైవప్రవక్త (సల్లం). దానికి సహచరులు 'అవున' న్నారు. అప్పుడాయన "మీరందరూ కలిసి అన్నం తినండి. తినే ముందు బిస్మిల్లాహ్ పఠించండి. దానివల్ల మీకు అందులో శుభం ప్రాప్తిస్తుంది" అని వారికి హితోపదేశం చేశారు. (అబూ దావూద్)

(సుననె అబూదావూద్‌లోని భోజనాల ప్రకరణం)

107వ అధ్యాయం

١٠٧ - بَابُ الأَمْرِ بِالأَكْلِ مِنْ جَانِبِ الْقَصْعَةِ وَالنَّهْيِ عَنِ الأَكْلِ مِنْ وَسَطِهَا

పళ్లెంలో ఒక ప్రక్కనుండి తినాలి, మధ్యలో నుండి తీసుకొని తినకూడదు

فيه: قوله ﷺ: «وَكُلْ مِمَّا يَلِيكَ» متفقٌ عليه كما سبق.

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : మీకు దగ్గరలో ఉన్నవాటిని తినండి. (బుఖారీ - ముస్లిం) ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది.

٧٤٤ - وعن ابن عباس رضيَ اللهُ عنهما عن النبيِّ ﷺ قال: «الْبَرَكَةُ تَنْزِلُ وَسَطَ الطَّعَامِ، فَكُلُوا مِنْ حَافَتَيْهِ وَلا تَأْكُلُوا مِنْ وَسَطِهِ» رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

744. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : శుభం అన్నం మధ్యలో అవతరిస్తుంది. కనుక మీరు దాని ఇరు ప్రక్కల నుంచి తినండి. మధ్యలో నుండి తినకండి. *(అబూదావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సుననె అబూ దావూద్‌లోని భోజనాల ప్రకరణం, సుననె తిర్మిజీలోని భోజనాల అధ్యాయాలు)

٧٤٥ - وعن عبدِ اللهِ بنِ بُسْرٍ رضيَ الله عنه قال: كان لِلنَّبيِّ ﷺ قَصْعَةٌ يُقَالُ لها: الْغَرَّاءُ، يَحْمِلُهَا أَرْبَعَةُ رِجالٍ، فَلَمَّا أَضْحَوْا وَسَجَدُوا الضُّحَى أُتِيَ بِتِلْكَ الْقَصْعَةِ، يعني وقد ثُرِدَ فيها، فَالْتَفُّوا عليها، فَلَمَّا كَثُرُوا جَثَا رسولُ اللهِ ﷺ.

745. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) దగ్గర ఒక పళ్లెం ఉండేది. దాన్ని 'గర్రా' అనే వారు. దాన్ని నలుగురు (నాలుగు వైపుల నుండి) పట్టుకొని తీసుకెళ్ళేవారు.

సాధారణంగా బాగా ప్రొద్దెక్కి, దైవప్రవక్త అనుచరులు 'చాష్త్' నమాజ్ చేసుకున్న తర్వాత ఆ పళ్లాన్ని తీసుకొచ్చేవారు. అందులో సరీద్ (పలుచటి కూరలో రొట్టె

فقالَ أعرابيٌّ: ما هذه الجِلْسَةُ؟ قال رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ جَعَلَني عَبْداً كَرِيماً، وَلَمْ يَجْعَلْني جَبَّاراً عَنِيداً»، ثمَّ قالَ رسولُ اللهِ ﷺ: «كُلُوا مِنْ حَوَالَيْهَا، وَدَعُوا ذِرْوَتَهَا يُبَارَكْ فيها» رواه أبو داود بإسناد جيد. «ذِرْوَتَهَا»: أَعْلاها؛ بكسر الذال وضمها.

ముక్కలు నానబెట్టి తయారుచేసే ఒక రకమైన వంటకం) తయారుచేయబడి ఉండేది. ప్రజలు ఆ పళ్లెం చుట్టూ కూర్చొనేవారు. ఎక్కువ మంది జనం రావటం వల్ల (స్థలం చాలకపోతే) దైవ ప్రవక్త (సల్లం) మోకాళ్ళు మడచి కూర్చొనేవారు.

అది చూసి ఒక పల్లెటూరి వ్యక్తి, "అదేంటి, అలా కూర్చున్నారు?" అని అడిగాడు. దానికాయన "నిశ్చయంగా దేవుడు నన్ను దయామయుడైన దానునిగా పుట్టించాడు. ఆయన నన్ను అహంకారిగా, తలబిరుసువానిగా పుట్టించలేదు" అని అన్నారు.

తరువాత ఇలా ఉపదేశించారు : పళ్లెం పై (అంటే మధ్య) భాగాన్ని వదలిపెట్టి ప్రక్కల నుండి తినండి. ఎందుకంటే మధ్యలో శుభం అవతరిస్తుంది.

(అబూ దావూద్ దీన్ని మంచి ఆధారాలతో ఉల్లేఖించారు)

ముఖ్యాంశాలు

కలిసి భుజించటం, కంచంలో ఒక ప్రక్క నుంచి ఆహారం తీసుకొని తినటం శుభప్రదమని ఈ హదీసులో చెప్పబడింది. మోకాళ్ల ఆధారంగా కూర్చొని తినటం పుణ్యప్రదమని కూడా ఇందులో వివరించబడింది. ఇంకా ఇందులో దైవప్రవక్త (సల్లం) మహిమోన్నతులు, ఆయన వినమ్రత, అణకువ భావాలు కూడా పొందుపరచబడ్డాయి.

108వ అధ్యాయం

١٠٨ ـ بَابُ كَرَاهِيَةِ الأَكْلِ مُتَّكِئاً

ఒత్తిగిలి తినటం అవాంఛనీయం

٧٤٦ ـ عن أَبي جُحَيْفَةَ وَهْبِ بنِ عبدِ الله رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «لا آكُلُ مُتَّكِئاً» رواه البخاري. قال الخَطَّابيُّ: المُتَّكِئُ هُنَا: هو الجالِسُ مُعْتَمِداً على وِطاءٍ تحته، قال: وَأَرَادَ أَنَّهُ لا يَقْعُدُ عَلى الْوِطَاءِ وَالْوَسَائِدِ كَفِعْلِ مَنْ يُرِيدُ الإِكْثَارَ مِنَ الطَّعَامِ، بل يَقْعُدُ مُسْتَوْفِزاً لا مُسْتَوْطِئاً، وَيَأْكُلُ بُلْغَةً. هذا كلامُ الخَطَّابي، وَأَشَار غَيْرُهُ إلى أَنَّ المُتَّكِئَ هو المائلُ عَلى جَنْبِه، والله أعلم.

746. హజ్రత్ అబూ జుహైఫా వహబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం), "నేను (ఎన్నడూ) ఒత్తిగిలి తినను" అని అన్నారు. (బుఖారీ)

ఇమామ్ ఖత్తాబీ (రహ్మాలై) ఇలా అంటున్నారు : ఒత్తిగిలి అంటే క్రింద పరువబడి ఉన్న పరుపుకు ఆనుకొని కూర్చోవటం అని అర్థం. విపరీతంగా అన్నం బొక్కేయాలని పరుపులపై, దిండ్లపై కూర్చొని తినేవారిలాగా తాను కూర్చోనని దైవప్రవక్త ఉద్దేశ్యం. ఆయన అన్నం తినటానికి తేరకుదేరి కూర్చునే వారు కారు. అలాకాకుండా అప్రశాంతంగా కూర్చొని పూట గడిచేటంత మాత్రమే తినేవారు.

ఇది ఇమామ్ ఖత్తాబీ అభిప్రాయం. ఆయనగాక ఇతర పండితులందరూ ఒత్తిగిలి అంటే ఓ ప్రక్కకు ఒరిగి తినడం అని సూచించారు. - వాస్తవం అల్లాహ్‌కు తెలుసు.

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

అసలు ఒత్తిగిలి తినటం అంటే ఏమిటి? దీని గురించి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమంది ఒత్తిగిలి అంటే ఏదో ఒక ప్రక్కకు వంగి తినటమని అభిప్రాయపడ్డారు.

ఉదాహరణకు కుడిచేయిగాని, ఎడమ చేయిగాని నేలకు ఆనించి కూర్చోవటం, గోడకు ఆనుకొని కూర్చోవటం మొదలగు పద్ధతులు ఒత్తిగిలి కూర్చోవటం క్రిందికి వస్తాయి.

ఇమామ్ ఖత్తాబీ (రహ్మాలై) అభిప్రాయంలో ఒత్తిగిలి అంటే మెత్తగా ఉండే పరుపు మీద తీరిగ్గా, ప్రశాంతంగా కూర్చోవటం. అలాగే ఎక్కువ తినాలనే ఉద్దేశ్యంతో బాసికపట్టు వేసుకొని కూర్చోవటం. కాని ఈ పద్ధతి వత్తిగిలి కూర్చోవటం క్రిందికి వస్తుందని చెప్పలేం. కనుక ఒత్తిగిలి అనే పదానికి మొదట్లో చెప్పిన భావమే సరయినదిగా తోస్తోంది. హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మాలై) ఇలా అంటున్నారు : అన్నం తినటానికి కూర్చొనే పద్ధతుల్లో అభిలషణీయమైన పద్ధతి ఏమిటంటే, కాళ్ళు మోకాళ్ళ వరకు మడచి అరికాళ్ళ మీద కూర్చోవాలి. లేదా కుడికాలు ఎత్తి ఎడమకాలి ఆధారంగా కూర్చోవాలి. (ఫత్‌హుల్ బారీ).

٧٤٧ ـ وعن أنسٍ رضيَ الله عنه قال: رَأَيْتُ رسولَ اللهِ ﷺ جَالساً مُقْعِياً يَأْكُلُ تَمْراً. رواه مسلم. «المُقْعِي»: هو الذي يُلْصِقُ أَلْيَتَيْهِ بالأرضِ، ويَنْصِبُ سَاقَيْهِ.

747. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తొడలు నిలబెట్టి కూర్చొని ఖర్జూర పండ్లు తింటుండగా చూశాను. (ముస్లిం)

'ముఖ్‌యీ' అంటే పిరుదులు నేలకు ఆనించి ముంగాళ్ళ ఆధారంగా కూర్చున్న వాడు అని అర్థం.

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) భోజనం చేస్తున్నప్పుడు కూర్చున్న తీరుని గురించి వివరించటం జరిగింది. ఈ విధంగా కూర్చోవటంలో మనిషి మిక్కిలి అప్రశాంతంగా ఉంటాడు. వాస్తవానికి దైవప్రవక్త (సల్లం) తొందరగా ఏదయినా పనిమీద వెళ్లాల్సి ఉన్నప్పుడు ఆ విధంగా కూర్చొని కొన్ని ఖర్జూర పండ్లు మాత్రమే తిని వెళ్ళిపోయేవారు. ఈ విషయాన్ని హజ్రత్ అనస్ (రజి) గారి వేరొక ఉల్లేఖనం సమర్థిస్తోంది. ఆ ఉల్లేఖనం కూడా ముస్లిం గ్రంథంలోనే ఉంది.

109వ అధ్యాయం

١٠٩ ـ بَابُ اسْتِحْبَابِ الأَكْلِ بِثَلَاثِ أَصَابِعٍ، وَاسْتِحْبَابِ لَعْقِ الأَصَابِعِ، وَكَرَاهَةِ مَسْحِهَا قَبْلَ لَعْقِهَا وَاسْتِحْبَابِ لَعْقِ الْقَصْعَةِ وَأَخْذِ اللُّقْمَةِ الَّتِي تَسْقُط مِنْهُ وَأَكْلِهَا وَجَوَازِ مَسْحِهَا بَعْدَ اللَّعْقِ بِالسَّاعِدِ وَالْقَدَمِ وَغَيْرِهِمَا

మూడు వ్రేళ్ళతో తినడం, అన్నం తిన్న తరువాత వ్రేళ్ళను నాక్కోవటం అభిలషణీయం, వ్రేళ్ళను నాక్కోకుండానే శుభ్రం చేసుకోవటం అవాంఛనీయం, క్రిందపడిపోయిన అన్నం మెతుకుల్ని ఎత్తుకొని తినటం అభిలషణీయం, వ్రేళ్ళను నాక్కున్న తరువాత వాటిని మణికట్టువద్ద, అరికాలి వద్ద రుద్దుకొని శుభ్రం చేసుకోవచ్చు.

٧٤٨ ـ عن ابن عباس رضيَ الله عنهما قال: قالَ رسولُ اللهِ ﷺ: «إذا أَكَلَ أَحَدُكُمْ طَعَاماً، فَلَا يَمسَحْ أَصَابِعَهُ حتى يَلعَقَهَا أَوْ يُلْعِقَها» متفقٌ عليه.

748. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా అన్నం తిన్న తరువాత తమ చేతివ్రేళ్ళను తాము స్వయంగా నాక్కోనంతవరకు లేదా ఇతరులచేత నాకించనంతవరకు వాటిని తుడుచుకోరాదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

అన్నం తిన్న తరువాత చెయ్యి కడుక్కునే ముందు లేక తుడిచి శుభ్రం చేసుకునే ముందు వాటిని స్వయంగా నాక్కోవాలి. లేదా దాన్ని అసహ్యంగా తలపోయనివారి చేత నాకించాలి. ఉదాహరణకు భార్య, పిల్లలు తన అభిమానులు మొదలగువారు. వీరిచేత వ్రేళ్ళు నాకించటంలో తప్పలేదు. కాని అసలు ఇలా వ్రేళ్ళు నాక్కోవటంలోని ఆంతర్యమేమిటో రాబోయే హదీసుల్లో వివరించబడింది.

٧٤٩ ـ وعن كعب بن مالك رضيَ اللهُ عنه قال: رَأَيْتُ رسولَ اللهِ ﷺ يَأْكُلُ بِثلاثِ أَصَابِعَ، فإذا فَرَغَ لَعِقَها. رواه مسلم.

749. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మూడు వ్రేళ్ళతో తినటం నేను చూశాను. తిన్న తరువాత ఆయన ఆ వ్రేళ్ళు నాక్కున్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణంగా పాగరుబోతులు రెండు వ్రేళ్ళతో, కొన్ని సందర్భాల్లోనయితే ఒక వేలితోనే తింటారు. దీనికి విరుద్ధంగా పీకలదాకా బొక్కేయాలని ఉవ్విళ్ళూరే అత్రగాళ్ళు మూడు కంటే ఎక్కువ వ్రేళ్ళతో తింటారు. కాని అన్నిటికంటే శ్రేష్ఠమైన పద్ధతి దైవప్రవక్త (సల్లం) గారి భోజన పద్ధతి. అయితే అవసరాన్ని బట్టి ఎక్కువవ్రేళ్ళతో తినడంలోనూ తప్పులేదు.

٧٥٠ ـ وعن جابرٍ رضيَ الله عنه أَنَّ رسولَ اللهِ ﷺ أَمَرَ بِلَعْقِ الأَصَابِعِ وَالصَّحْفَةِ، وقال: «إِنَّكُمْ لا تَدرُون في أَيِّ طَعَامِكم البَرَكَةُ» رواه مسلم.

750. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : (భోజనం చేశాక) వ్రేళ్ళనూ, పళ్ళాన్నీ నాక్కోవాలని దైవప్రవక్త (సల్లం) ఆదేశించారు. ఇంకా ఆయన, "అన్నంలోని ఏ భాగంలో శుభం ఉందో మీకు తెలియదు" అని కూడా అనేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

భోజనం తిన్న తర్వాత వ్రేళ్ళను నాక్కోవటంలోని ఆంతర్యమేమిటో ఈ హదీసులో వివరించబడింది. శుభం అనేది తినేసిన అన్నంలో ఉందో లేక వ్రేళ్ళకు, పళ్ళానికి అంటుకొని ఉన్న అన్నంలో ఉందో తెలియదు. కనుక ఆ అన్నాన్ని కూడా వృధాకానివ్వకుండా శుభ్రంగా నాక్కోవాలి. బహుశా అందులోనే శుభం ఉండవచ్చు లేదా మనిషి ఆరోగ్యానికి, శక్తికి ఆ భాగం ఎక్కువ ఉపయోగకరమైనది కావచ్చు. అంతేకాదు, అలా వ్రేళ్ళను నాక్కోవటంలో దైవానుగ్రహం పట్ల కృతజ్ఞతా భావం ఉట్టిపడుతుంది.

٧٥١ ـ وعنه أَنَّ رسولَ اللهِ ﷺ قال: «إذا وَقَعَت لُقمَةُ أَحَدِكُمْ، فَلْيَأْخُذْهَا فَلْيُمِطْ ما كان بها مِن أذًى ولْيَأْكُلْهَا، ولا يَدَعْهَا

751. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరిచేతిలో నుంచయినా అన్నం ముద్ద క్రింద

للشَّيْطَانِ، ولا يَمسَحْ يَدَهُ بِالْمِنديلِ حتَّى يَلعَقَ أَصَابِعَهُ فإنه لا يَدري في أيِّ طعامِهِ البَرَكَةُ» رواه مسلم.

పడిపోతే, దాన్ని ఎత్తుకొని, దానికి అంటు కున్న మట్టిని శుభ్రం చేసుకొని తినాలి. అంతేగాని, దాన్ని షైతాన్‌కు వదలేయ కూడదు. అన్నంలోని ఏ భాగంలో శుభం ఉందో తెలియదు. కనుక అన్నం తిన్నాక వ్రేళ్ళను నాక్కోనంతవరకు చేతిని రుమాలుతో తుడుచుకోరాదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

అన్నం తినేటప్పుడు మెతుకులు క్రిందపడిపోతే వాటిని ఎత్తుకొని శుభ్రం చేసుకొని తినాలి. క్రిందపడిపోయిన మెతుకుల్ని అలాగే వదిలేయటం గర్విష్టుల లక్షణం. కృతజ్ఞులు, వినమ్రులయిన దాసులు దైవప్రసాదాన్ని మట్టిపాలు కానివ్వరు. క్రిందపడిపోయిన మెతుకుల్ని ఎత్తుకొని తినటాన్ని తమ కీర్తికి కళంకంగా భావించరు.

٧٥٢ ـ وعنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «إن الشَّيْطَانَ يحضُرُ أحدَكم عِندَ كُلِّ شَيءٍ مِنْ شَأْنِهِ، حتى يَحضُرَهُ عِندَ طَعَامِهِ؛ فَإذا سَقَطَتْ لُقْمَةُ أَحَدِكم فَلْيَأْخُذْهَا فَلْيُمِط ما كانَ بها مِن أذى، ثُمَّ لِيَأْكُلْهَا ولا يَدعْهَا لِلشَّيْطَانِ، فإذا فَرَغَ فَلْيَلْعَقْ أَصَابِعَهُ؛ فإنه لا يَدري في أيِّ طعامِهِ البَرَكَةُ» رواه مسلم.

752. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : నిశ్చయంగా మీరు చేసే అన్ని పనుల్లోనూ షైతాన్ మీతోపాటు ఉంటాడు. చివరికి మీరు అన్నం తినే టప్పుడు కూడా షైతాన్ మీ దగ్గరికొస్తాడు. కనుక మీలో ఎవరి చేతిలోనుంచయినా అన్నం ముద్ద క్రిందపడిపోతే దాన్ని ఎత్తుకొని, దానికి అంటుకున్న మట్టిని శుభ్రం చేసుకొని తినాలి. అంతేగాని, దాన్ని షైతాన్ కోసం వదలిపెట్టకూడదు. ఇంకా అన్నంలోని ఏ భాగంలో శుభం ఉందో తెలియదు. కనుక భోజనం పూర్త య్యాక వ్రేళ్ళను (శుభ్రంగా) నాక్కోవాలి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

٧٥٣ ـ وعن أنسٍ رضي الله عنه قال: كان رسولُ اللهِ ﷺ إذا أكَلَ طَعَاماً، لعِقَ أصَابعَهُ الثَّلاثَ، وقالَ: «إذا سَقَطَتْ لُقمَةُ أحَدِكم فَلْيَأْخُذْهَا، وليُمِطْ عنها الأذَى، وليَأْكُلْهَا، ولا يَدَعْها لِلشَّيطَانِ» وَأمَرَنَا أن نَسلُتَ القَصعَةَ وقال: «إنَّكم لا تَدْرُونَ في أيِّ طَعَامِكم البَرَكَةُ» رواه مسلم.

753. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) అన్నం తిన్న తర్వాత తన మూడు వ్రేళ్ళనూ నాక్కొనేవారు. ఇలా అనేవారు : "మీలో ఎవరి చేతిలో నుంచయినా అన్నం ముద్ద క్రిందపడి పోతే దాన్ని ఎత్తుకొని, దానికి అంటిన మట్టిని శుభ్రం చేసుకొని తినాలి. అంతే గాని, దాన్ని షైతాన్‌కు వదిలేయ కూడదు."

కూరల పాత్రల్ని కూడా నాక్కొని శుభ్రం చేసుకోవాలని ఆయన మమ్మల్ని ఆదేశిం చేవారు. "అన్నంలోని ఏ భాగంలో శుభం వుందో మీకు తెలియదు" అని అనే వారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

٧٥٤ ـ وعن سعيد بنِ الحارثِ أنه سأل جابراً رضيَ الله عنه عنِ الوضوءِ ممَّا مَسَّتِ النَّارُ، فقال: لا، قد كُنَّا زَمَنَ النبيِّ ﷺ لا نَجِدُ مِثلَ ذلك الطعامِ إلَّا قليلاً، فإذا نَحنُ وَجَدْنَاهُ، لَم يَكُنْ لَنَا

754. హజ్రత్ సయీద్ బిన్ హారిస్ (రహ్మతుల్లై) కథనం ప్రకారం ఆయన హజ్రత్ జాబిర్ (రజి)తో మాట్లాడుతూ, "మంటమీద పెట్టి వండిన పదార్థాలు తింటే వుజూ భంగమవుతుందా?" అని అడిగారు. అందుకాయన దానివల్ల వుజూ భంగం కాదంటూ ఇలా వివరిం చారు : దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇలాంటి (వండిన) ఆహారపదార్థాలు మాకు చాలా అరుదుగా లభించేవి. ఒకవేళ ఎప్పుడయినా మేము అలాంటి పదార్థాలు తిన్నా, తర్వాత చేతులు తుడుచుకోవటానికి మా దగ్గర చేతి గుడ్డలు ఉండేవి కావు. అంచేత అవి తిన్న తర్వాత మేము చేతుల్ని అరచేతు

مَنَادِيلُ إِلَّا أَكُفَّنَا وسَوَاعِدَنَا وأَقْدَامَنَا، ثُمَّ نُصَلِّي وَلا نَتَوَضَّأُ. رواه البخاري.

లకు, మణికట్లకు, అరికాళ్ళకు రుద్దుకొని శుభ్రం చేసుకునేవాళ్ళం. ఆ తర్వాత సరిక్రొత్తగా వుజూ చేసుకోకుండానే నమాజ్ చేసేవాళ్ళం. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని భోజనాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఇందులో దైవప్రవక్త సహచరుల నిరాడంబర జీవనం వివరించబడింది. వారు తమకు లభించిన దాంతోనే కడుపునింపుకొని సంతృప్తితో జీవితం గడిపేవారు. సుఖసౌఖ్యాలు ఎలా ఉంటాయో రుచికరమైన భోజనాలు అంటే ఏమిటో కూడా తెలియని సాధు మనుషులు వారు.
2. ఉడికిన వస్తువులు తినటం వల్ల వుజూ భంగమవదు. ఇస్లాం ప్రారంభంలో ఉడికిన వస్తువులు తింటే వుజూ భంగమవుతుందన్న ఆదేశం ఉండేది. తర్వాత ఆ ఆదేశం రద్దయింది.

110వ అధ్యాయం

١١٠ - بَابُ تَكْثِيرِ الأَيْدِي عَلَى الطَّعَامِ

అన్నం తక్కువగా ఉండి తినేవాళ్ళు ఎక్కువమంది ఉంటే ఏం చేయాలి?

٧٥٥ - عن أبي هريرةَ رضيَ اللهُ تعالى عنه قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «طَعَامُ الاثنَينِ كافي الثَّلاثَةِ، وَطَعَامُ الثَّلاثَةِ كافي الأربَعَةِ» متفقٌ عليه.

755. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : (కలిసి తింటే) ఇద్దరి అన్నం ముగ్గురికి సరిపోతుంది. ముగ్గురి అన్నం నలుగురికి సరిపోతుంది.

(బుఖారీ - ముస్లిం)

٧٥٦ - وعن جابرٍ رضيَ الله عنهُ قالَ: سمعتُ رسولَ اللهِ ﷺ يَقُولُ: «طَعَامُ الوَاحِدِ يَكْفِي الاثنَينِ، وَطَعَامُ الاثنَينِ يَكْفِي الأربَعَةَ، وطعامُ الأربَعَةِ، يَكْفِي الثَّمَانِيَةَ» رواه مسلم.

756. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు : (కలిసి తింటే) ఒక్కరి అన్నం ఇద్దరికి సరిపోతుంది. ఇద్దరి అన్నం నలుగురికి సరిపోతుంది. నలుగురి అన్నం ఎనిమిది మందికి సరిపోతుంది. (ముస్లిం)

(ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై ప్రవచనాలు బంతి భోజనాల్లో శుభం అవతరిస్తుందని బోధిస్తున్నాయి. పైగా ఈ విధంగా కలిసి తినటం వల్ల పరస్పరం ప్రేమానురాగాలు పెంపొందుతాయి.

111వ అధ్యాయం

١١١ - بَابُ أَدَبِ الشُّرْبِ وَاسْتِحْبَابِ التَّنَفُّسِ ثَلاَثاً خَارِجَ الإِنَاءِ، وَكَرَاهِيَةِ التَّنَفُّسِ فِي الإِنَاءِ، وَاسْتِحْبَابِ إِدَارَةِ الإِنَاءِ عَلَى الأَيْمَنِ فَالأَيْمَنِ بَعْدَ الْمُبْتَدِىءِ

పానీయం సేవించే పద్ధతి : పానీయం సేవించేటప్పుడు చెంబు బయట మూడుసార్లు శ్వాస తీసుకోవటం అభిలషణీయం, చెంబులో శ్వాస వదలటం అవాంఛనీయం, పానీయాల పంపిణీ జరుగుతున్నప్పుడు పంపిణీదారుని తరువాత కుడి వైపు నుంచి ఆరంభించాలి

٧٥٧ - عن أنسٍ رضي الله عنه أَنَّ رسولَ الله ﷺ كانَ يتَنَفَّسُ في الشَّرَابِ ثَلاثاً. متفقٌ عليه. يعني: يَتَنَفَّسُ خَارِجَ الإِناءِ.

757. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పానీయాన్ని మూడు శ్వాసల్లో తాగేవారు. (బుఖారీ - ముస్లిం) అంటే చెంబు వెలుపల శ్వాసతీసుకునే వారని అర్థం.

(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పానీయాన్ని మూడు శ్వాసల్లో త్రాగటం అభిలషణీయం. మూడు శ్వాసల్లో అంటే ముందు కొద్దిగా తాగి చెంబు ప్రక్కకు తీసి శ్వాస తీసుకోవాలి. మళ్ళీ కొద్దిగా తాగి చెంబు వెలుపల శ్వాస తీసుకోవాలి. అలాగే మూడవసారి కూడా చేయాలి. ఈ పద్ధతి వల్ల జీర్ణాశయంపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. ఇంకా నీళ్ళు తదితర పానీయాలు త్రాగినప్పుడు జంతువుల్లా త్రాగే చెంబుల్లోనే శ్వాస వదలకూడదు. దానివల్ల మనిషి ఆరోగ్యం మీద ఎన్నో దుష్ప్రభావాలు పడవచ్చు.

٧٥٨ ـ وعن ابنِ عباسٍ رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «لا تَشْرَبُوا وَاحِداً كَشُرْبِ البَعِيرِ، وَلكِنِ اشْرَبُوا مَثْنى وَثُلاثَ، وَسَمُّوا إذا أَنْتُمْ شَرِبْتُمْ، وَاحْمَدوا إذا أَنْتُمْ رَفَعْتُمْ» رواه الترمذي وقال: حديث حسن.

758. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు పానీయాన్ని ఒంటె లాగా ఒకే శ్వాసలో త్రాగకండి. అలా గాకుండా రెండు లేక మూడు శ్వాసల్లో త్రాగండి. త్రాగేముందు దేవుని పేరు తీసుకోండి (బిస్మిల్లాహ్ పఠించండి). త్రాగినాక దైవాన్ని స్తుతించండి (అల్‌హమ్దు లిల్లాహ్ అని అనండి).

(తిర్మిజీ - హసన్)

(సుననె తిర్మిజీలోని పానీయాల ప్రకరణం)

ఈ హదీసు ఆధారాలు బలహీనంగా ఉన్నాయి. వివరాల కోసం అల్‌బానీ (రహ్మాలై) గారి "తఖ్‌రీజుల్ మిష్కాత్" గ్రంథం చూడండి.

٧٥٩ ـ وعن أبي قَتَادَةَ رضي الله عنه أن النبيَّ ﷺ نَهى أن يُتَنَفَّس في الإناء. متفقٌ عليه. يعني: يَتَنَفَّسُ في نَفْسِ الإناءِ.

759. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) (పానీయం త్రాగేటప్పుడు) చెంబులో శ్వాస తీసుకోవటాన్ని వారించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)

٧٦٠ ـ وعن أنسٍ رضي الله عنه أنَّ رسولَ الله ﷺ أُتِيَ بِلَبَنٍ قد شِيبَ بماءٍ، وعَنْ يَمِينِهِ أَعْرَابيٌّ، وعَنْ يَسَارِهِ أبو بكرٍ رضي الله عنه، فَشَرِبَ، ثُمَّ أَعْطَى الأَعْرَابيَّ وقال: «الأَيمَنَ فالأَيمَنَ» متفقٌ عليه. قوله: «شِيبَ» أي: خُلِط.

760. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి నీళ్ళు కలపబడిన పాలు (కానుకగా) వచ్చాయి. ఆ సమయంలో ఆయనకు కుడిప్రక్కన ఓ పల్లెవాసి ఉన్నాడు. ఎడమ ప్రక్కన హజ్రత్ అబూబక్ర్ (రజి) ఉన్నారు. దైవప్రవక్త (సల్లం) ఆ పాలలో కొంత త్రాగి మిగిలింది పల్లెవాసికి ఇచ్చారు. ఆ సందర్భంగా ఆయన, "ముందు కుడివైపున

ఉన్నవారికి ఇవ్వాలి. ముందు కుడివైపున ఉన్నవారికి ఇవ్వాలి" అని (రెండుసార్లు) అన్నారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)

٧٦١ - وعن سهل بن سعدٍ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ أُتِيَ بشرابٍ، فَشَرِبَ مِنْهُ وعَنْ يَمِينِهِ غُلامٌ، وعن يَسَارِهِ أَشْيَاخٌ، فقال لِلغُلام: «أَتَأْذَنُ لي أنْ أُعْطِيَ هؤُلاءِ»؟ فقال الغلامُ: لا واللهِ! لا أُوثِرُ بِنَصِيبي مِنكَ أَحداً، فَتَلَّهُ رسولُ اللهِ ﷺ في يدِهِ. متفقٌ عليه. قوله: «تَلَّهُ»، أَيْ: وَضَعَهُ، وهذا الغُلامُ هو ابْنُ عباس رضي الله عنهما.

761. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం)కు ఎవరో ఏదో పానీయం (కానుకగా) సమర్పించుకున్నారు. ఆయన అందులో కొంత త్రాగి వదలిపెట్టారు. ఆ సమయంలో ఆయనకు కుడి ప్రక్కన ఒక బాలుడు కూర్చొని ఉన్నాడు. పెద్ద వాళ్ళంతా ఎడమప్రక్కన ఉన్నారు. దైవప్రవక్త (సల్లం) ఆ పిల్లవాడితో, "(బాబూ!) నువ్వు అనుమతిస్తే నేనీ పానీయాన్ని పెద్దలకు ఇస్తాను" అన్నారు. అందుకా బాలుడు, "దైవసాక్షి! దానికి నేను ఒప్పుకోను. మీరిచ్చే ప్రసాదాన్ని నేను ఇతరులకి త్యాగం చేయలేను దైవప్రవక్తా!" అని అన్నాడు. అప్పుడు ఆయన ఆ పానీయ గిన్నెను ఆ బాలుని చేతికే ఇచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

ఆ బాలుడు హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి).

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ సందర్భంగా షైఖ్ అల్ బానీ (రహ్మాలై) ఇలా రాస్తున్నారు : పూర్వపు ముస్లింలు పానీయ పంపణీ జరుగుతున్నప్పుడు సమావేశంలోని పెద్దల నుండి ఆరంభించటం సంప్రదాయం (సున్నత్) అని భావించేవారు. అయితే వారి ఈ భావన సరయినది కాదు. అదేవిధంగా పంపిణీదారు తాను ముందుగా సేవించిన తర్వాత తన కుడివైపు నుండి ఆరంభించాలన్న ఇమామ్ నవవీ (రహ్మాలై) అభిప్రాయం కూడా సరయినది కాదు. 'మరి దైవప్రవక్త (సల్లం)

తాను ముందుగా త్రాగిన తర్వాతే పంపిణీ చేశారు కదా!" అన్న సందేహం కలగవచ్చు. వాస్తవం ఏమిటంటే, ఆ పానీయం దైవప్రవక్త (సల్లం) తనకోసం తెప్పించుకున్నారు. కనుక ఆ పానీయాన్ని ముందుగా దైవప్రవక్తే సేవించారు. మిగిలింది అనుచరులకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా పాఠకులు ఈ గ్రంథంలోనే ఇంతకుముందు వచ్చిన హదీసును గుర్తుచేసుకోవాలి. అందులో దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు పాలు పంపిణీ చేయించినప్పుడు హజ్రత్ అబూ హురైరా (రజి) పంపిణీదారుగా వ్యవహరించారు. అబూ హురైరా (రజి) అప్పుడు తాను పంపిణీదారు అయినందువల్ల అందరికీ పంచిపెట్టిన తరువాత త్రాగారు. ఆయన తర్వాత అందరికన్నా చివర్లో దైవప్రవక్త (సల్లం) మిగిలిన పాలు త్రాగారు. దీనిద్వారా తెలిసేదేమిటంటే సాధారణ పరిస్థితుల్లో ఏదయినా ఆహార పదార్థం పంపిణీ జరిగినప్పుడు కుడివైపునుండి ఆరంభించాలి. పంపిణీదారు ముందుగానే తినేయకూడదు. అలాగే కుడివైపు నుండి మొదలుపెట్టకుండా సమావేశంలోని పెద్దలనుండి మొదలుపెట్టడం కూడా సమంజసం కాదు.

112వ అధ్యాయం

١١٢ - بَابُ كَرَاهَةِ الشُّرْبِ مِنْ فَمِ الْقِرْبَةِ وَنَحْوِهَا وَبَيَانِ أَنَّهُ كَرَاهَةُ تَنْزِيهٍ لاَ تَحْرِيمٍ

కూజాలు, నీళ్ళ తిత్తుల మూతికి నోరు తగిలించి నీళ్లు త్రాగటం అవాంఛనీయం, అయితే అలా త్రాగటం హరామ్ మాత్రం కాదు

٧٦٢ - عن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه قال: نَهَى رسولُ اللهِ ﷺ عن اخْتِنَاثِ الأَسْقِيَةِ. يعني: أَنْ تُكسَرَ أَفْوَاهُها، وَيُشْرَبَ منها. متفقٌ عليه.

762. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : నీటి తిత్తిని వంచి, దాని మూతికి నోరు తగిలించి నీళ్ళు త్రాగ టాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. *(బుఖారీ - ముస్లిం)*

అంటే నీటి తిత్తి మూతిని విప్పదీసి, దానికి నోరు తగిలించి త్రాగటమని అర్థం.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ఆ విధంగా నీళ్ళ తిత్తిని, తలక్రిందులుగా వంచి దాని మూతికి నోరు తగిలించి నీళ్ళు త్రాగవద్దని వారించటంలోని ఆంతర్యం ఏమిటంటే, కొన్నిసార్లు వాటిలో పురుగులు లాంటివి ఉండవచ్చు. నోరు తగిలించి త్రాగటం వల్ల అవి నీళ్ళతోపాటు కడుపులోకి వెళ్ళిపోయే ప్రమాదముంది. అందుకే అలాంటి నీటి తిత్తులు, కూజాల్లోని నీటిని ఏదయినా గ్లాసులోకి వంచుకొని ఆ తరువాత తాగాలి. అలా త్రాగితే ఏ ప్రమాదం లేకుండా ఉంటుంది.

٧٦٣ - وعن أبي هريرةَ رضي الله عنه قال: نَهَى رسولُ الله ﷺ أَن يُشْرَبَ مِنْ فِي السِّقاءِ أو القِرْبَةِ. متفقٌ عليه.

763. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: నీటి తిత్తి లేక అలాంటి వస్తువుల మూతికి నోరు తగిలించి నీళ్ళు త్రాగటాన్ని దైవప్రవక్త (సల్లం) వారిం చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణం)

ఈ హదీసు ముస్లిం గ్రంథంలో కనిపించలేదు.

٧٦٤ ـ وعن أُمِّ ثابتٍ كَبْشَةَ بِنْتِ ثَابِتٍ أُخْتِ حَسَّانَ بْنِ ثابتٍ رضي الله عنه وعنها قالت: دخل عَلَيَّ رسولُ الله ﷺ، فَشَرِبَ مِن فِي قِرْبَةٍ مُعَلَّقَةٍ قَائماً، فَقُمْتُ إلى فِيهَا فَقَطَعْتُهُ. رواه الترمذي وقال: حديث حسن صحيح. وإنَّمَا قَطَعَتْهَا لِتَحْفَظَ مَوْضِعَ فَمِ رسولِ الله ﷺ، وَتَتَبَرَّكَ بِهِ، وَتَصُونَهُ عَنِ الابْتِذَالِ. وهٰذا الحَدِيثُ مَحْمُولٌ علَى بَيَانِ الجَوَازِ، والحديثانِ السابقان لبيانِ الأفضلِ والأكملِ والله أعلم.

764. హస్సాన్ బిన్ సాబిత్ (రజి) సోదరి ఉమ్మె సాబిత్ కబ్‌షా బిన్తె సాబిత్ (రజి.అన్‌హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నా దగ్గరికొచ్చారు. అప్పుడాయన నించొని వ్రేలాడదీయబడివున్న నీటి తిత్తిని వంచి, దాని మూతికి నోరు తగిలించి నీళ్ళు త్రాగారు. నేనెళ్ళి ఆ నీళ్ళ తిత్తి మూతిని కోసుకొని భద్రపరచుకున్నాను. *(తిర్మిజీ - హసన్, సహీహ్)*

దైవప్రవక్త (సల్లం) నోరు తగిలిన ఆ భాగాన్ని భద్రపరచటానికి, దాన్నుండి శుభాన్ని పొందటానికి, ఇంకా సామాన్య జనులు దాన్ని వాడకుండా కాపాడటానికి ఉమ్మె సాబిత్ (రజి.అన్‌హా) దాన్ని కోసుకొని ఉంచుకున్నారు. నీటితిత్తి మూతికి నోరు తగిలించి త్రాగటం ధర్మ సమ్మతమేనన్నది ఈ హదీసు ఉద్దేశ్యం. ఇంతకు ముందు రెండు హదీసుల్లోనూ అలా త్రాగకుండా ఉండటం ఉత్తమం అన్న విషయం బోధించబడింది.

(సునన్ తిర్మిజీలోని పానీయాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు వచ్చిన రెండు హదీసుల్లో నీళ్ళతిత్తులు, కూజాల్లాంటి వాటి మూతికి నోరు తగిలించి నీరు త్రాగటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారని చెప్పబడింది. మరి ఈ హదీసులోనేమో దైవప్రవక్త (సల్లం) స్వయంగా ఆ విధంగా నోరు తగిలించి నీళ్ళు త్రాగారు. పరస్పరం విరుద్ధంగా కనిపిస్తున్న ఈ హదీసుల్లోని భావ సారూప్యం ఏమిటంటే, ఆవిధంగా మూతికి నోరు తగిలించి త్రాగకుండా ఉండటం ఉత్తమం. కాని ఏదైనా అనివార్య కారణం వల్ల అలా త్రాగటంలోనూ తప్పులేదు. అందుకే ఇమామ్ నవవీ (రహ్మాలై) శీర్షికలో ఆ విధంగా త్రాగటం అవాంఛనీయమనీ, నిషిద్ధం మాత్రం కాదని చెప్పారు.

113వ అధ్యాయం

١١٣ ـ بَابُ كَرَاهَةِ النَّفْخِ فِي الشَّرَابِ

పానీయాల్లో ఊదటం అవాంఛనీయం

٧٦٥ ـ عن أبي سعيدٍ الخدريِّ رضيَ الله عنه أنَّ النبيَّ ﷺ نَهَى عَنِ النَّفخِ في الشَّرَابِ، فقال رَجُلٌ: القَذَاةُ أراها في الإناءِ؟ فقال: «أهْرِقْهَا»، قال: إنِّي لا أَرْوَى مِنْ نَفَسٍ وَاحِدٍ؟ قال: «فَأَبِنِ القَدَحَ إذاً عَنْ فِيكَ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

765. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) పానీయంలో ఊదటాన్ని వారించారు.

అది విని ఒక వ్యక్తి సందేహపడుతూ "మరి పానీయంలో నలకలు కనబడితేనో?" అని అడిగాడు. దాని కాయన, "ఆ పానీయాన్ని (కొద్దిగా) పారబొయ్యి" అని చెప్పారు. "ఒక్క శ్వాసలో త్రాగితే నాకు దప్పిక తీరదు" మళ్ళీ అన్నాడా వ్యక్తి. "అయితే శ్వాస తీసుకునేటప్పుడు చెంబుని నోటిదగ్గర్నుంచి ప్రక్కకు తీసుకో" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). *(తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సుననె తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

పానీయంలో నలకల్లాంటి మలినాలేవయినా పడిపోతే ఆ పానీయంలో ఊదటానికి బదులు అందులోని కొంత పానీయాన్ని పారబోయాలి. అంతకంటే హానికరమైన వస్తువేదయినా పడిపోతే మొత్తం పానీయాన్నే పారబోయాలి. అంతేగాని అందులో ఊదకూడదు. పానీయంలో ఊదటం వల్ల ఎన్నో నష్టాలున్నాయి. ఖరీదైన పానీయాల్లో నలకలు పడిపోతే వాటిని చెమ్చాతో కూడా తీసిపారేయవచ్చు. ఒక నలుసు కోసం మొత్తం పానీయాన్ని పారబోయటం మంచిది కాదు కదా!

ఒక శ్వాసలో తాగితే దాహం తీరదనుకున్నప్పుడు పానీయమున్న చెంబును నోటికి దూరంగా జరిపి మళ్ళీ శ్వాస తీసుకొని త్రాగాలి. ఆ విధంగా మూడు శ్వాసల్లో పానీయం త్రాగటం అభిలషణీయమే కాకుండా దానివల్ల దాహం కూడా తీరుతుంది. అయితే టీ, పాలు

లాంటి వేడిగా ఉండే పానీయాలను గుటకలుగా త్రాగవలసి ఉంటుంది. కాబట్టి వాటిని ఎన్ని శ్వాసల్లోనయినా త్రాగవచ్చు.

٧٦٦ ـ وعن ابنِ عباسٍ رضي الله عنهما أنَّ النبيَّ ﷺ نهى أن يُتَنَفَّسَ في الإِنَاءِ، أَوْ يُنْفَخَ فيهِ. رواه الترمذي وقال: حديث حسن صحيح.

766. హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పానీయమున్న చెంబులో శ్వాస తీసుకోవటాన్ని లేక అందులో ఊదటాన్ని వారించారు.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)

114వ అధ్యాయం

١١٤ - بَابُ بَيَانِ جَوَازِ الشُّرْبِ قَائِماً وَبَيَانِ أَنَّ الأَكْمَلَ والأَفْضَلَ الشُّرْبُ قَاعِداً

పానీయం నించొని త్రాగటం ధర్మసమ్మతమే కాని కూర్చొని త్రాగటం ఉత్తమం

فيه حديث كبشة السابق.

ఇంతకు ముందు వచ్చిన కబ్షా (రజి.అన్హా) హదీసును కూడా ఇందుకు నిదర్శనంగా తీసుకోవచ్చు.

٧٦٧ - وعن ابن عباس رضي الله عنهما قال: سَقَيْتُ النَّبِيَّ ﷺ مِنْ زَمْزَمَ، فَشَرِبَ وَهُوَ قَائِمٌ. متفقٌ عليه.

767. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)కు జమ్ జమ్ నీరు త్రాపించాను. ఆయన దాన్ని నించొని సేవించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని పానీయాల ప్రకరణం)

٧٦٨ - وعن النَّزَّالِ بن سَبْرَةَ رَضِيَ اللهُ عنه قالَ: أَتَى عَلِيٌّ رضيَ اللهُ عنهُ بَابَ الرَّحْبَةِ فَشَرِبَ قَائماً، وقالَ: إِنِّي رَأَيْتُ رَسولَ اللهِ ﷺ فَعَلَ كما رَأَيْتُمُوني فَعَلْتُ. رواهُ البخاري.

768. హజ్రత్ నజ్జాల్ బిన్ సబ్రా (రజి) కథనం : ఒకసారి హజ్రత్ అలీ (రజి) బాబుర్రహ్బా లోకి (అంటే బహుశా మస్జిద్ ప్రాంగణంలోకి) వచ్చి నించొని నీళ్ళు త్రాగారు. ఆ సందర్భంగా ఆయన "ఇప్పుడు మీరు నేను ఏవిధంగా చేస్తుండగా చూశారో ఆ విధంగా దైవప్రవక్త (సల్లం) చేస్తుండగా నేను చూశాను" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని పానీయాల అధ్యాయాలు)

٧٦٩ ـ وعن ابنِ عُمَرَ رضيَ اللهُ عنهما قال: كُنَّا نَأكُلُ عَلى عَهْدِ رسُولِ اللهِ ﷺ وَنَحْنُ نَمْشي، ونَشْرَبُ وَنَحْنُ قِيَامٌ. رواهُ الترمذي وقال: حديث حسن صحيح.

769. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాలంలో మేము నడుస్తూ తినేవాళ్ళం. నించొని నీళ్ళు త్రాగేవాళ్ళం. *(తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సుననె తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త అనుచరులు ఎల్లప్పుడూ అలాగే చేసేవారని దీనర్థం కాదు. అనివార్య పరిస్థితుల్లో అప్పుడప్పుడూ ఆ విధంగా చేసేవారని తెలియజెప్పడమే పై హదీసు ఉద్దేశ్యం. ఎందుకంటే రాబోయే హదీసుల్లో నించొని తినటం, త్రాగటం నికృష్టమైన చేష్టలు అని చెప్పబడింది. కొంతమంది పండితులు ఈ హదీసుల్లోని వారింపును దృష్టిలో పెట్టుకొని నించొని తినడాన్ని, త్రాగటాన్ని అసహ్యకరమైన పద్ధతిగా పేర్కొన్నారు. ఇబ్నె హజర్ (రహ్మాలై) ఈ అభిప్రాయాన్నే ఇష్టపడ్డారు. (ఫత్‌హుల్ బారీ)

٧٧٠ ـ وعن عمرِو بنِ شعيبٍ عن أبيهِ عن جدِّه رضيَ اللهُ عنه قال: رَأَيْتُ رسُولَ اللهِ ﷺ يَشْرَبُ قَائماً وقَاعِداً. رواه الترمذي وقال: حديث حسن صحيح.

770. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) నించొని మరియు కూర్చొని (రెండు విధాలుగానూ) త్రాగటం నేను చూశాను. (తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని పానీయాల అధ్యాయాలు)

٧٧١ ـ وعن أَنَسٍ رضيَ اللهُ عنه عن النبيِّ ﷺ أَنَّهُ نَهَى أَنْ يَشرَبَ الرَّجُلُ قَائماً. قال قتادة: فَقُلْنَا لأنَسٍ: فالأكْلُ؟ قالَ: ذلكَ أَشَرُّ ـ أَو أَخْبَثُ ـ. رواهُ مسلم. وفي رواية له: أنَّ النبيَّ ﷺ زَجَرَ عَنِ الشُّرْبِ قَائماً.

771. హజ్రత్ అనస్ (రజి) కథనం : మనిషి నించొని నీళ్ళు త్రాగటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు.

ఖతాదా (రహ్మాలై) ఇలా తెలిపారు : మేము అనస్ (రజి)ని నించొని తినడం గురించి అడిగాం. అందుకాయన, "అది ఇంకా నీచమైన (లేక) నికృష్టమైన పని" అని అన్నారు. (ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) నించొని త్రాగటాన్ని కఠినంగా వారించారని ఉంది.

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

٧٧٢ ـ وعن أبي هريرةَ رضيَ اللهُ عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «لَا يَشْرَبَنَّ أَحَدٌ مِنْكُمْ قَائِماً، فَمَنْ نَسِيَ فَلْيَسْتَقِىء» رواهُ مسلم.

772. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరూ కూడా సుతరామూ నించొని పానీయం త్రాగరాదు. ఎవరయినా మర్చిపోయి ఆ విధంగా త్రాగితే (త్రాగినదంతా) కక్కేయాలి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మొదట్లో పేర్కొనబడిన హదీసుల్లో నించొని తినటం, త్రాగటం ధర్మసమ్మతమని చెప్పబడింది. అయితే అనివార్య పరిస్థితుల్లో మాత్రమే అలా చెయ్యాలి. సాధ్యమైనంతవరకు కూర్చొనే తినాలి, త్రాగాలి. అదే సరయిన పద్ధతి. ఈ రోజుల్లో కొన్ని కొన్ని చోట్ల విందు భోజనాల్లో నించొని తినే పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇలా చేయటం వల్ల జనమంతా ఒకేసారి భోజనం ముగించుకోగలుగుతారని చెబుతారు. కాని దీనివల్ల ఎన్ని నష్టాలున్నాయో, ఈ పద్ధతిని పాటించటంవల్ల ఎన్ని హదీసుల్ని తుంగలో తొక్కినట్లవుతుందో కాస్త ఆలోచించాలి. ఏది ఏమైనా ఈ తరహా భోజన ఏర్పాట్లను నిర్వహించటం ముస్లిం సముదాయానికి మాత్రం శోభాయమానం కాదు.

115వ అధ్యాయం

١١٥ - بابُ اسْتِحْبَابِ كَوْنِ سَاقِي الْقَوْمِ آخِرَهُمْ شُرْباً

పానీయ పంపిణీదారుడు అందరికన్నా చివర్లో తాగాలి

٧٧٣ - عن أَبي قتادة رضيَ اللهُ عنه عن النبيِّ ﷺ قال: «سَاقي القَوْمِ آخِرُهُمْ» يعني: شُرْباً. رواهُ الترمذي وقالَ: حديث حسن صحيح.

773. హాజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ప్రజలకు త్రాపించేవాడు అందరికన్నా చివర్లో ఉంటాడు. అంటే అందరికీ త్రాపించి తాను చివర్లో త్రాగు తాడని భావం.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని పానీయాల ప్రకరణం)

116వ అధ్యాయం

١١٦ ـ بَابُ جَوَازِ الشُّرْبِ مِنْ جَمِيعِ الأَوَانِي الطَّاهِرَةِ غَيْرِ الذَّهَبِ وَالْفِضَّةِ، وَجَوَازِ الْكَرْعِ ـ وَهُوَ الشُّرْبُ بِالْفَمِ مِنَ النَّهْرِ وَغَيْرِهِ بِغَيْرِ إِنَاءٍ وَلاَ يَدٍ ـ وَتَحْرِيمِ اسْتِعْمَالِ إِنَاءِ الذَّهَبِ وَالْفِضَّةِ فِي الشُّرْبِ وَالأَكْلِ وَالطَّهَارَةِ وَسَائِرِ وُجُوهِ الاِسْتِعْمَالِ

వెండి, బంగారు పాత్రలు మినహా పరిశుభ్రమైన ఇతర పాత్రలన్నిటిలో పానీయాన్ని సేవించవచ్చు. పాత్రలుగాని చేతులుగాని ఉపయోగించకుండా నేరుగా నోటితోనే సెలయేరు మొదలగు వాటినుండి నీళ్ళు త్రాగవచ్చు. తినటానికి, త్రాగటానికి, మలమూత్ర విసర్జన శుభ్రతకు, ఇతర వినియోగాలకు వెండి, బంగారు పాత్రలు ఉపయోగించడం నిషిద్ధం.

٧٧٤ ـ عَنْ أَنَسٍ رضيَ اللهُ عنه قال: حَضَرَتِ الصَّلاةُ، فَقَامَ مَنْ كانَ قَرِيبَ الدَّارِ إلى أَهْلِهِ، وَبَقِيَ قَوْمٌ فَأُتِيَ رَسُولُ اللهِ ﷺ بِمِخْضَبٍ مِنْ حِجَارَةٍ، فَصَغُرَ المِخْضَبُ أَنْ يَبْسُطَ فِيهِ كَفَّهُ، فَتَوَضَّأَ القَوْمُ كُلُّهُمْ. قَالُوا: كَمْ كُنْتُمْ؟ قَالَ: ثَمَانِينَ وَزِيَادَةً. متَّفقٌ عليه،

774. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) కాలంలో ఒకసారి నమాజ్ వేళ అయింది. ఇళ్ళు దగ్గరున్న వారు (వుజూ చేసుకొని రావటానికి) తమ ఇళ్ళకు వెళ్ళేందుకు లేచి నిలబడ్డారు. కొందరు (తమ ఇళ్ళకు వెళ్ళలేక) అక్కడే ఉండిపోయారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో (నీళ్ళు నింపివున్న) ఒక రాతి తొట్టె సమర్పించబడింది. అది అరచేయి ముంచి చాపలేనంత చిన్నదిగా ఉంది. అయినప్పటికీ ఆ (కొంచెం) నీటితో అక్కడున్నవారంతా వుజూ చేసుకున్నారు.

ఈ హదీసు వినిపించినప్పుడు ప్రజలు అనస్ (రజి) గారిని "ఆ సమయంలో

మీరెంతమంది ఉన్నారు?" అని అడిగారు. దానికాయన "ఎనభైమందికన్నా ఎక్కువే ఉండి ఉంటాం" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

هذه رواية البخاري. وفي روايةٍ له ولمسلم: انَّ النبيَّ ﷺ دَعَا بإنَاءٍ مِنْ ماءٍ، فَأُتِيَ بِقَدَحٍ رَحْرَاحٍ فِيهِ شَيءٌ مِنْ مَاءٍ، فَوَضَعَ أَصَابِعَهُ فِيهِ. قَالَ أَنسٌ: فَجَعَلْتُ أَنْظُرُ إلى الْمَاءِ يَنْبُعُ مِنْ بَيْنِ أَصَابِعِهِ، فَحَزَرْتُ مَنْ تَوَضَّأَ مَا بَيْنَ السَّبْعِينَ إلى الثَّمَانِينَ.

ఇది బుఖారీ ఉల్లేఖనం. బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) ఒక నీళ్ళ పాత్ర తీసుకొని రమ్మని ఆదేశించారు. ఆయన ఆదేశం ప్రకారం ఆయన దగ్గరికి మూతి తెరువబడి వున్న ఒక పాత్ర తీసుకురావటం జరిగింది. అది లోతు తక్కువగా ఉన్న పాత్ర. అందులో నీళ్ళు కొద్దిగా ఉన్నాయి. దైవప్రవక్త (సల్లం) ఆ పాత్రలో తన వ్రేళ్ళు ముంచారు.

అనస్ (రజి) ఇలా అంటున్నారు : ఆ సమయంలో దైవప్రవక్త (సల్లం) వ్రేళ్ళ మధ్య నుండి (ఊటలాగా) నీళ్ళు వెలువడటం నేను కళ్ళారా చూశాను. ఆ నీటితో వుజూ చేసుకున్న వారిని నేను లెక్కపెట్టాను. వారు డెబ్భై నుంచి ఎనభై మందిదాకా ఉంటారు.

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

٧٧٥ ـ وعن عبدِ اللهِ بنِ زيدٍ رضيَ اللهُ عنه قال: أَتَانَا النَّبيُّ ﷺ، فَأَخْرَجْنَا لَهُ مَاءً في تَوْرٍ مِنْ صُفْرٍ فَتَوَضَّأَ. رواه البُخاري. «الصُّفْر» بضم الصاد، ويجوز كسرها؛ وهو النحاسُ. و«التَّوْر»: كالقدح، وهو بالتاء المثناة من فوق.

775. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి మా దగ్గరికి వచ్చినప్పుడు మేము ఆయనకు ఒక ఇత్తడి పాత్రలో నీళ్ళు ఇస్తే, ఆయన దాంతో వుజూ చేసుకున్నారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వుజూ నీళ్ళ కోసం ఇత్తడి పాత్రల్ని ఉపయోగించవచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

٧٧٦ ـ وعن جابرٍ رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ دَخَلَ عَلى رَجُلٍ مِنَ الأنصارِ، وَمَعَهُ صاحِبٌ لَهُ، فَقالَ رسُولُ اللهِ ﷺ: «إنْ كَانَ عِنْدَكَ مَاءٌ بَاتَ هذِهِ اللَّيْلَةَ في شَنَّةٍ وَإلَّا كَرَعْنَا» رواهُ البخاري. «الشَّنُّ»: القِرْبَة.

776. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒక అన్సార్ వ్యక్తి దగ్గరికి వెళ్ళారు. ఆ సమయంలో తనతోపాటు ఒక మిత్రుడు కూడా ఉన్నాడు. ఆయన ఆ అన్సార్ వ్యక్తితో మాట్లాడుతూ, "నీ దగ్గర నీటి తిత్తిలో నిన్నటి నీళ్ళుంటే ఇవ్వు. లేదంటే మేము సెలయేరు మొదలగు వాటి నుండి నేరుగా నోటితోనే నీళ్ళు త్రాగుతాం" అని అన్నారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎలాంటి పాత్రగాని, చేతులుగాని ఉపయోగించకుండానే సెలయేరు నుండి నేరుగా నోటితో నీళ్ళు త్రాగటం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఇందులో దైవప్రవక్త (సల్లం) తమ అన్సార్ అనుచరుణ్ణి నిన్నటి నీళ్ళుంటే ఇవ్వమని కోరారు. వేసవి కాలంలో గడచిన రాత్రి నీళ్ళు తాగటానికి కమ్మగా ఉంటాయి. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆ నీళ్లు అడిగారు. ఇతర ఆహార పదార్థాలు పాచిపట్టినట్లుగా నీరు పాచిపట్టదనే విషయాన్ని గ్రహించాలి.

٧٧٧ ـ وعن حذيفةَ رضيَ اللهُ عنه قالَ: إنَّ النَّبيَّ ﷺ نَهانَا عَنِ الحَريرِ والدِّيباجِ والشُّربِ في آنِيَةِ الذَّهَبِ والفِضَّةِ، وقالَ: «هِيَ لَهُمْ في الدُّنْيَا، وهيَ لَكُمْ في الآخِرَةِ» متَّفقٌ عليهِ.

777. హజ్రత్ హుజైఫా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని పట్టు వస్త్రాలు, ముతక పట్టు వస్త్రాలు ధరించటం నుంచి, వెండి, బంగారు పాత్రలలో పానీయం త్రాగటం నుంచి వారించారు. "ఈ వస్తువులు ఇహలోకంలో అవిశ్వాసులు వాడుతారు. పరలోకంలో ఇవి మనకు లభి

స్తాయి" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పురుషులకు పట్టువస్త్రాలు నిషిద్ధం. స్త్రీలకయితే అవి సమ్మతమే. అదేవిధంగా స్త్రీపురుషులిరువురికీ వెండి, బంగారు పాత్రల వాడకం నిషేధించబడింది. స్త్రీలు మాత్రం బంగారు, వెండి ఆభరణాలు ధరించవచ్చని అత్యధికమంది పండితులు అభిప్రాయపడుతున్నారు.

٧٧٨ ـ وعن أمِّ سلمةَ رضيَ اللهُ عنها أنَّ رسُولَ اللهِ ﷺ قال: «الَّذِي يَشْرَبُ في آنِيَةِ الفِضَّةِ إنَّما يُجرْجِرُ في بَطْنِهِ نَارَ جَهَنَّمَ» متفقٌ عليهِ. وفي روايةٍ لمسلم: «إنَّ الَّذِي يَأكُلُ أَوْ يَشْرَبُ في آنِيَةِ الفِضَّةِ والذَّهَبِ». وفي روايةٍ لَه: «مَنْ شَرِبَ في إنَاءٍ مِنْ ذَهَبٍ أَوْ فِضَّةٍ فَإنَّما يُجَرْجِرُ في بَطْنِهِ نَاراً مِنْ جَهَنَّمَ».

778. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఎవరయితే వెండి పాత్రతో నీళ్ళు త్రాగుతాడో అతను నిజానికి తన పొట్టను నరకాగ్నితో నింపుకున్నట్లే. (బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "ఎవరయితే వెండి, బంగారు పాత్రల్లో తింటాడో లేక త్రాగుతాడో" అని ఉంది.

ఇంకొక ఉల్లేఖనంలో, "ఎవరయితే బంగారు, వెండి పాత్రలతో నీళ్ళు త్రాగుతాడో అతను నిజానికి తన కడుపులో నరకాగ్ని నింపుకున్నట్లే" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని పానీయాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

బంగారు, వెండి పాత్రల వినియోగం దుబారా ఖర్చుతో కూడుకున్న పని. పైగా వాటి వాడకం గర్వాన్ని, పొగరుమోతుతనాన్ని సూచిస్తుంది. ఇవి రెండూ అల్లాహ్‌కు అత్యంత అయిష్టకరమైన విషయాలు. అంచేత వెండి, బంగారు పాత్రల్ని ఉపయోగించటం మహా పాపం. నరకమే దానికి శిక్ష.

٣ ـ كِتَابُ اللِّبَاسِ

3. వస్త్రధారణ ప్రకరణం

117వ అధ్యాయం

١١٧ ـ بَـابُ اسْتِحْبَـابِ الثَّـوْبِ الأَبْيَضِ، وَجَوَازِ الأَحْمَرِ وَالأَخْضَرِ وَالأَصْفَرِ وَالأَسْوَدِ وَجَوَازِهِ مِنْ قُطْنٍ وَكَتَّانٍ وَشَعْرٍ وَصُوفٍ وَغَيْرِهَا إِلاَّ الْحَرِيرَ

తెల్ల దుస్తులు ధరించటం అభిలషణీయం, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ, నలుపు రంగుల దుస్తులు, అలాగే పట్టువి మినహా నూలు, వెంట్రుకలు, ఉన్ని మొదలగువాటితో నేయబడిన దుస్తులు ధరించటం ధర్మసమ్మతమే

قالَ اللهُ تعالى: ﴿ يَٰبَنِيٓ ءَادَمَ قَدۡ أَنزَلۡنَا عَلَيۡكُمۡ لِبَاسٗا يُوَٰرِي سَوۡءَٰتِكُمۡ وَرِيشٗاۖ وَلِبَاسُ ٱلتَّقۡوَىٰ ذَٰلِكَ خَيۡرٞۚ ﴾ [الأعراف: ٢٦] وقال تعالى: ﴿ وَجَعَلَ لَكُمۡ سَرَٰبِيلَ تَقِيكُمُ ٱلۡحَرَّ وَسَرَٰبِيلَ تَقِيكُم بَأۡسَكُمۡۚ ﴾ [النحل: ٨١].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"ఆదం సంతానమా! మేము మీపై దుస్తులను అవతరింపజేశాము. అవి మీకు సిగ్గుపడే మీ శరీర భాగాలను కప్పుతాయి. మీ శరీర శోభకు సాధనంగా ఉంటాయి. భయభక్తులు ఉట్టిపడే దుస్తులే మంచి దుస్తులు."

(అల్ ఆరాఫ్ : 26)

"మిమ్మల్ని వేడిమి నుండి కాపాడే దుస్తులనూ, యుద్ధ రంగాలలో మిమ్మల్ని రక్షించే కవచాలనూ మీకు ప్రసాదించాడు."

(అన్ నహ్ల్ : 81)

వివరణ :

పైన పేర్కొనబడిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తుల్లో దేవుడు మానవాళిపై దుస్తుల రూపంలో అవతరింపజేసిన అనుగ్రహాలను, వాటి ఉపయోగాలను గురించి వివరించాడు. ఈ దుస్తులు మనుషులను వేసవి, శీతాకాలాల్లోని ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షిస్తాయి. యుద్ధ సమయాల్లో శత్రువుల తరపునుండి జరిగే కత్తిపోట్ల నుండి, ఖడ్గపు వేట్ల నుండి కాపాడతాయి. అన్నిటికీ

మించి దుస్తులు శరీర శోభను, సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తాయి. దేహానికి రక్షణ కల్పిస్తాయి. గ్రంథకర్త ఈ సూక్తుల్ని ఇక్కడ ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటంటే మనిషి దుస్తుల్ని ఉపయోగిస్తే అతనికి పైన పేర్కొనబడిన లాభాలన్నీ చేకూరుతాయి. దీనిద్వారా అన్ని రకాల దుస్తుల్ని ధరించటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. అయితే పట్టు వస్త్రాలను ధరించటం పురుషులకు నిషేధించబడింది కనుక వారు ఆ వస్త్రాలు ధరించటం సమ్మతం కాదు.

హదీసుల్లో తెల్ల దుస్తులు ధరించటం అభిలషణీయమని చెప్పబడింది. కనుక తెల్లదుస్తులు ధరించటం ఉత్తమం. ఇతర రంగుల దుస్తులు ధరించటం కూడా ధర్మసమ్మతమే. అయితే వస్త్ర ధారణలో ఫ్యాషన్ల పేరిట పురుషులు స్త్రీలను అనుకరిస్తూ, స్త్రీలు పురుషులను అనుకరిస్తూ దుస్తులు ధరించటాన్ని మాత్రం ఇస్లాం ధర్మం గర్హిస్తుంది.

٧٧٩ ـ وعن ابنِ عبَّاسٍ رضيَ اللهُ عنهما أنَّ رسولَ اللهِ ﷺ قال: «الْبَسُوا مِنْ ثِيَابِكُمُ البَيَاضَ، فَإِنَّهَا مِنْ خَيْرِ ثِيَابِكُمْ، وَكَفِّنُوا فِيهَا مَوْتَاكُمْ» رواهُ أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

779. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : తెల్లని దుస్తులు ధరించండి. ఇవి మీ దుస్తుల్లో అన్నిటికంటే శ్రేష్ఠమైనవి. మీలో మరణించిన వారి శవాలకు వాటితోనే వస్త్రసంస్కారం చేయండి. *(అబూదావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయాలు)

٧٨٠ ـ وعنْ سَمُرَةَ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «الْبَسُوا البَيَاضَ، فَإِنَّهَا أَطْهَرُ وَأَطْيَبُ، وكَفِّنُوا فِيها مَوْتَاكُمْ» رواهُ النسائي، والحاكم وقال: حديث صحيح.

780. హజ్రత్ సముర (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : తెల్లదుస్తులు ధరించండి. అవి ఎంతో పరిశుద్ధంగా, పరిశుభ్రంగా ఉంటాయి. మీలో మరణించేవారి శవాలకు వాటితోనే వస్త్రసంస్కారాలు చేయండి. *(నసాయి, హాకిమ్ - సహీహ్)*

(సునన్ నసాయిలోని జనాయెజ్ ప్రకరణం)

٧٨١ ـ وعن البراءِ رضيَ اللهُ عنه قال: كانَ رسُولُ اللهِ ﷺ مَرْبُوعاً وَلَقَدْ

781. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మరీ అంత పొడవరి కాదు, మరీ అంత పొట్టివారూ

رَأَيْتُهُ فِي حُلَّةٍ حَمْرَاءَ مَا رَأَيْتُ شَيْئاً قَطُّ أَحْسَنَ مِنْهُ. متفقٌ عليه.

కాదు, మధ్యస్థంగా ఉంటారు. నేనొక సారి ఆయన్ని ఎరుపురంగు దుస్తులు ధరించి ఉండగా చూశాను. అప్పుడు ఆయనలో ఉన్నటువంటి సౌందర్యం నేను మరే వస్తువులోనూ చూడలేదు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుని ప్రాతిపదికగా చేసుకొని కొందరు పండితులు ఎరుపురంగు దుస్తులు ధరించటం ధర్మసమ్మతమేనని చెప్పారు. ఇమామ్ నవవీ (రహ్మాలై) అభిప్రాయం కూడా ఇదేననిపిస్తోంది. పై శీర్షికలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. అయితే దైవప్రవక్త (సల్లం) ధరించిన అరుణ వస్త్రాలు పూర్తిగా ఎరుపు రంగువికావనీ, అందులో ఎరుపురంగు గళ్లుండేవని మరికొంతమంది పండితులు వ్యాఖ్యానించారు. అలాంటి దుస్తులు ధరించటం ధర్మసమ్మతమేనన్న విషయంలో ఎలాంటి భేదాభిప్రాయం లేదు. ఎందుకంటే అవి నిండు ఎరుపురంగు దుస్తులక్రిందికి రావు. అరుణ వస్త్రాలకు సంబంధించిన ఆదేశాలు దేశకాల పరిస్థితులను బట్టి మారుతూ ఉంటాయని ఇంకొంతమంది విద్వాంసులు వాదించారు. వారి అభిప్రాయం ప్రకారం ఏదయినా ప్రాంతంలో ఈ రంగు గనక అవిశ్వాసులకు ధార్మిక చిహ్నంగా ఉంటే, లేక అరుణ వస్త్రాలు ధరించటం స్త్రీలకు ప్రత్యేకమయితే అలాంటి ప్రాంతాల్లో ముస్లిం పురుషులు అరుణ వస్త్రాలు ధరించటం సమ్మతం కాదు. మరికొంత మంది పండితులు అరుణ వస్త్రాల గురించి వ్యాఖ్యానిస్తూ పురుషులు ఇళ్ళల్లోనయితే ఇలాంటి వస్త్రాలు ధరించవచ్చుగానీ, బయటికి వెళ్ళినప్పుడు, సభలు సమావేశాలకు హాజరైనప్పుడు అరుణ వస్త్రాలు ధరించటం పురుషులకు శోభాయమానం కాదని సూచించారు.

చెప్పొచ్చేదేమిటంటే ఎరుపు రంగు దుస్తులు ధరించటం అధర్మ విషయమేమీ కాదుగాని దేశ కాల పరిస్థితులనుబట్టి వాటి ఆదేశాలు మారుతూ ఉంటాయి.

٧٨٢ ـ وعن أبي جُحَيْفَةَ وَهْبِ بنِ عبدِ اللهِ رَضِيَ اللهُ عنهُ قال: رَأَيْتُ النَّبِيَّ ﷺ بمَكَّةَ وَهُوَ بِالأَبْطَحِ في قُبَّةٍ لَهُ حَمْرَاءَ مِنْ أَدَمٍ، فَخَرَجَ بِلالٌ بِوَضُوئِهِ،

782. హాజ్రత్ అబూ జుహైఫా వహబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం : నేనొక సారి మక్కాలో దైవప్రవక్త (సల్లం) అబ్‌తహ్ అనే చోట చర్మంతో తయారు చేయబడిన ఓ ఎర్రని గుడారంలో కూర్చొని ఉండటం చూశాను. అప్పుడు

فَمِنْ نَاضِحٍ ونَائِلٍ، فَخَرَجَ النبيُّ ﷺ وَعَلَيْهِ حُلَّةٌ حَمْرَاءُ، كَأَنِّي أَنْظُرُ إلى بَيَاضِ سَاقَيْهِ، فَتَوَضَّأَ وَأَذَّنَ بِلالٌ، فَجَعَلْتُ أَتَتَبَّعُ فَاهُ هَهُنَا وَهَهُنَا، يقولُ يَمِيناً وشِمَالًا: حَيَّ عَلى الصَّلاةِ، حَيَّ عَلى الفَلَاحِ، ثُمَّ رُكِزَتْ لَهُ عَنَزَةٌ، فَتَقَدَّمَ فَصَلَّى يَمُرُّ بَيْنَ يَدَيْهِ الكَلْبُ وَالحِمَارُ لَا يُمْنَعُ. متَّفقٌ عليه. «العَنَزَةُ» بفتح النونِ: نحوُ العُكازَةِ.

దైవప్రవక్త (సల్లం) వుజూ చేయగా మిగిలి పోయిన నీటిని హజ్రత్ బిలాల్ (రజి) బయటికి తీసుకువచ్చారు. (జనం ఆ నీటికోసం ఎగబడ్డారు). కొంతమందికి ఆ నీళ్ళు దొరికాయి. నీళ్ళు దొరికిన వారు దొరకనివారిపై తమ తడి చేతులు విదిల్చారు.

కొంతసేపటికి దైవప్రవక్త (సల్లం) కూడా బయటికి విచ్చేశారు. అప్పుడాయన ఒంటిపై ఎరుపు రంగు దుస్తులున్నాయి. నాకు ఇప్పటికీ ఆయన మడమల తెలుపుదనం స్పష్టంగా గోచరిస్తున్నట్లే ఉంది.

ఆయన వుజూ చేసుకున్నారు. బిలాల్ (రజి) అజాన్ పలికారు. ఆయన అజాన్ ఇస్తూ ముఖం అటూ ఇటూ త్రిప్పటాన్ని గమనిస్తూ ఉన్నాను నేను. ఆయన 'హయ్య అలస్సలాహ్' అంటూ కుడివైపునకు, 'హయ్య అలల్ ఫలాహ్' అంటూ ఎడమ వైపునకు ముఖం త్రిప్పసాగారు. తర్వాత అక్కడ ఒక ఈటెను పాతటం జరిగింది. దైవప్రవక్త (సల్లం) దాని ముందు నించొని నమాజ్ చేయించారు. ఆయన ముందు పాతిన ఆసరాకు అవతలివైపు నుంచి కుక్కలు, గాడిదలు నడిచిపోయేవి. వాటిని ఎవరూ ఆపే వారు కారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని నమాజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

'అబ్‌తహ్' అనేది ఒక ప్రాంతం పేరు. దాన్నే 'వాదియె మిహ్‌సబ్' అని కూడా అంటారు. నిఘంటువులో అబ్‌తహ్ అంటే పల్లం అని అర్థం. ఆ ప్రాంతం పల్లంగా ఉండి, వర్షాకాలంలో వర్షపు నీరు అటువైపు ప్రవహిస్తుండటంతో దానికా పేరు వచ్చింది. ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) అరుణవ్రస్తాలు ధరించారని చెప్పబడింది. దీనిద్వారా ఎరుపు రంగు వస్త్రాలు ధరించటం పురుషులకూ ధర్మసమ్మతమేనని తెలుస్తోంది.

ఇందులో సుత్రా (ఆసరా) గురించి కూడా వివరించబడింది. నమాజ్ చేసే వ్యక్తి ముందు గోడలాంటిదేమయినా అడ్డంగా ఉండాలి. లేని పరిస్థితుల్లో ఏదయినా వస్తువుని సుత్రా (ఆసరా)గా ముందుంచుకొని నమాజ్ చేయాలి. ఆ విధంగా నమాజ్ చేసిన పక్షంలో సుత్రాకు ఆవలివైపు నుంచి ప్రజలు, పశువులు ఎవరు నడిచివెళ్ళినా నమాజ్‌కు అంతరాయం కలగదు.

٧٨٣ ـ وعن أبي رِمْثَةَ رِفَاعَةَ التَّيْمِيِّ رضيَ الله عنه قال: رَأَيْتُ رسُولَ اللهِ ﷺ وعلَيْه ثوبانِ أَخْضَرانِ. رواهُ أَبُو داود، والترمذي بِإِسْنَادٍ صحيح.

783. హజ్రత్ అబూ రిమ్సా రిఫాఆ తైమీ (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం) ఒంటిపై రెండు ఆకుపచ్చ రంగు వస్త్రాలు చూశాను. *(అబూదావూద్, తిర్మిజీ - ప్రామాణికమైన ఆధారాలతో)*

(సునన్ అబూదావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని సంస్కార అధ్యాయం)

٧٨٤ ـ وعن جابرٍ رضيَ اللهُ عنه، أَنَّ رسُولَ اللهِ ﷺ دَخَلَ يَوْمَ فَتْحِ مَكَّةَ وَعَلَيْهِ عِمَامَةٌ سَوْدَاءُ. رواهُ مسلم.

784. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : మక్కా విజయం నాడు దైవప్రవక్త (సల్లం) మక్కాలో ప్రవేశించినప్పుడు, ఆయన నలుపురంగు తలపాగా ధరించి వున్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నలుపు రంగు వస్త్రాలు, నలుపు తలపాగా ధరించవచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కాని మనదేశంలో ఒక ప్రత్యేక వర్గం నలుపురంగు వస్త్రాలను తమ సంతాప చిహ్నాలుగా, తమ మత ప్రతీకలుగా భావిస్తోంది. అందుకని వారి అనుకరణకు దూరంగా ఉండటానికి ముదురు నలుపు రంగు వస్త్రాలు ధరించకుండా ఉండటమే మంచిది. లేత నలుపు దుస్తులు ధరించటంలో ఎలాంటి ఆక్షేపణలేదు.

٧٨٥ ـ وعن أبي سعيدٍ عمرو بنِ حُرَيْثٍ رضي الله عنه قال: كَأَنِّي أنظُرُ إلى رسولِ اللهِ ﷺ وعَلَيْهِ عِمَامَةٌ سَوْدَاءُ، قَدْ أَرْخَى طَرَفيها بَيْنَ كتفَيْهِ. رواه مسلم. وفي روايةٍ له: أن رسولَ اللهِ ﷺ خَطَبَ النَّاسَ، وَعَلَيْهِ عِمَامَة سَوْدَاءُ.

785. హజ్రత్ అబూ సయీద్ అమ్ర్ బిన్ హురైస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) నలుపురంగు తలపాగా ధరించి వున్నారు. దాని రెండు చివరలనూ తన భుజాల మధ్య వ్రేలాడదీశారు. ఆ దృశ్యం ఇప్పటికీ నా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) ఒకసారి నలుపు రంగు తలపాగా ధరించి ప్రజలకు ఉపన్యాసమిచ్చారు.

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

٧٨٦ ـ وعن عائشةَ رضي الله عنها قالت: كُفِّنَ رسولُ اللهِ ﷺ في ثلاثةِ أثْوَابٍ بيضٍ سَحُوليَّةٍ مِنْ كُرْسُفٍ، لَيْسَ فيهَا قَمِيصٌ وَلا عِمَامَةٌ. متفقٌ عليه. «السَّحُوليَّةُ» بفتحِ السين وضمها وضم الحاء المهملتين: ثيابٌ تُنْسَب إلى سَحُولَ: قَرْيَةٍ باليَمَنِ. «وَالكُرْسُف»: القُطْن.

786. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) (భౌతిక కాయం)ను మూడు తెల్లని నూలు వస్త్రాలలో చుట్టడం జరిగింది. ఆ వస్త్రాలు ఎమన్ దేశంలోని సహూల్ ప్రాంతంలో తయారుచేయబడినవి. ఆయన (భౌతికకాయం)కు చుట్టిన వస్త్రాలలో చొక్కాగాని తలపాగా గాని లేవు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పురుషుని శవాన్ని మూడు వస్త్రాలతో చుట్టాలి. వాటిలో చొక్కాగాని, తలపాగా గాని ఉండకూడదు. ఇంకో విషయం ఏమిటంటే శవానికి తెల్లని వస్త్రాలు చుట్టడం ఉత్తమం. తెల్ల వస్త్రాలు లభ్యంగాని పక్షంలో ఇతర రంగుల వస్త్రాలతోనయినా చుట్టవచ్చు.

٧٨٧ ـ وعنها قالت: خَرَجَ رسولُ اللهِ ﷺ ذاتَ غَدَاةٍ، وَعَلَيْهِ مِرْطٌ مُرَحَّلٌ مِنْ شَعَرٍ أَسْوَد. رواه مسلم. «المِرْط» بكسر الميم: وهو كساءٌ. و«المُرَحَّل» بالحاء المهملة: هُو الذي فيه صورةُ رِحال الإبِلِ، وَهِيَ الأَكْوَارُ.

787. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఇంటినుండి బయలుదేరి నప్పుడు ఆయన ఒంటిపై వెంట్రుకలతో నేయబడిన ఓ నల్లని వస్త్రముంది. దాని మీద పటాలు చిత్రించబడి ఉన్నాయి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

٧٨٨ ـ وعن المُغِيرةِ بنِ شُعْبَةَ رضي الله عنه قال: كنتُ مع رسولِ اللهِ ﷺ ذاتَ ليلَةٍ في مسيرٍ، فقال لي: «أَمَعَكَ مَاءٌ»؟ قلتُ: نَعَمْ، فَنَزَلَ عن راحِلَتِهِ فَمَشى حتى تَوَارَى في سَوادِ اللَّيْلِ ثم جاءَ فَأَفرَغْتُ عَلَيْهِ مِنَ الإِدَاوَةِ، فَغَسَلَ وَجْهَهُ وَعَلَيْهِ جُبَّةٌ مِنْ صُوفٍ، فلم يَسْتَطِعْ أَنْ يُخْرِجَ ذِرَاعَيْهِ منها حتى أَخْرَجَهُمَا مِنْ أَسْفَلِ الجُبَّةِ،

788. హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) కథనం : ఓ ప్రయాణంలో నేను రాత్రి వేళ దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాను. ఆ సమయంలో ఆయన నన్ను పిలిచి, "నీ దగ్గర నీళ్ళేమయినా ఉన్నాయా?" అని అడిగారు. నేను ఉన్నాయన్నాను. అప్పుడాయన వాహనం నుంచి క్రిందికి దిగి ఓ ప్రక్కకు నడిచి వెళ్ళిపోసాగారు. అలా చీకటిలో ఎవరికీ కనపడనంత దూరం వెళ్ళిపోయారు. కాసేపటికి తిరిగొచ్చిన తరువాత నేను ఒక పాత్రతో ఆయన చేతులపై నీళ్ళు పోశారు. ఆయన ముఖం కడుక్కున్నారు. ఆ సమయంలో ఆయన ఓ ఉన్ని జుబ్బా తొడుక్కొని ఉన్నారు. (చేతులు పూర్తిగా కడుక్కోవటానికి) ఆయన తన చొక్కా చేతులు పైకి జరపాలని ప్రయత్నించారు. కాని అవి బిగుతుగా ఉండి పైకి పోలేదు. అంచేత జుబ్బా లోపలి నుంచి చేతులు బయటికి తీసి కడుక్కున్నారు. తర్వాత తలకు 'మసా' చేసుకున్నారు (అంటే తడిచేత్తో తుడుచుకున్నారు).

فَغَسَلَ ذِرَاعَيْهِ وَمَسَحَ برَأْسِه، ثمَّ أَهْوَيْتُ لِأَنزِعَ خُفَّيْهِ فقال: «دَعْهُمَا فَإِنِّي أَدْخَلْتُهُمَا طَاهِرَتَيْنِ» وَمَسَحَ عَلَيْهِمَا. متفق عليه. وفي روايةٍ: وعَلَيْهِ جُبَّةٌ شَامِيَّةٌ ضَيِّقَةُ الْكُمَّيْنِ. وفي روايةٍ أَنَّ هذِهِ الْقَضِيَّةَ كانت في غَزْوَةِ تَبُوكَ.

ఆ తర్వాత నేను ఆయన కాళ్ళనుండి మేజోళ్ళు తీద్దామని క్రిందికి వంగాను. కాని ఆయన నన్ను వారిస్తూ, "ఫర్వాలేదు ఉండనివ్వు. నేను కాళ్ళు పరిశుభ్రంగా ఉన్న స్థితిలో మేజోళ్ళు తొడుక్కున్నాను" అని చెప్పి వాటిని తడిచేతుల్తో తుడుచుకున్నారు (మసా చేశారు). *(బుఖారీ - ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఆ సమయంలో ఆయన సిరియన్ జుబ్బా ధరించి ఉన్నారు. దాని చేతులు బిగుతుగా ఉన్నాయి.

ఇంకొ ఉల్లేఖనంలో, "ఇది తబూక్ యుద్ధం నాటి సంఘటన" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

118వ అధ్యాయం

١١٨ ـ بَابُ اسْتِحْبَابِ الْقَمِيصِ

చొక్కా ధరించటం అభిలషణీయం

٧٨٩ ـ عن أُمِّ سَلمةَ رضي الله عنها قالت: كان أَحَبَّ الثِّيابِ إلى رسولِ الله ﷺ القَمِيصُ. رواه أبو داود،

789. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) దుస్తులన్నిటిలో చొక్కాను అత్యంత ఎక్కువగా యిష్టపడేవారు.

(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(అబూ దావూద్, తిర్మిజీలోని వస్త్రధారణ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) కాలంలో సాధారణంగా అరబ్బులు రెండు అంగ వస్త్రాలు ధరించేవారు. ఒక అంగ వస్త్రాన్ని క్రింద లుంగీలాగా చుట్టుకునేవారు. మరో దుప్పటిని ఒంటిమీద కప్పుకునేవారు. అక్కడక్కడా కొంతమంది చొక్కాలు కూడా ధరించేవారు. కాని చొక్కాల వాడకం చాలా తక్కువగా ఉండేది. అంగవస్త్రాల కంటే చొక్కాయే ఒంటికి ఎక్కువగా ఆచ్ఛాదనాన్ని కల్పించేది, హాయినిచ్చేది. అంచేత దైవప్రవక్త (సల్లం) చొక్కాను అతి ఎక్కువగా యిష్టపడేవారు. ఈ రోజుల్లో కూడా పాశ్చాత్య దుస్తులైన కోట్లు, ప్యాంట్లు, కురచదుస్తులు, నిక్కర్లకన్నా చొక్కా (లాల్చీ) షరాయిలే నయం. అవి శరీర అవయవాలను కప్పి ఉంచుతాయి. శరీరానికి శోభనూ, రక్షణనూ కల్పిస్తాయి.

119వ అధ్యాయం

١١٩ ـ بَابُ صِفَةِ طُولِ الْقَمِيصِ وَالْكُمِّ وَالإِزَارِ وَطَرَفِ الْعِمَامَةِ وَتَحرِيمِ إِسْبَالِ شَيءٍ مِنْ ذٰلِكَ عَلَى سَبِيلِ الْخُيلاَءِ وَكَرَاهَتِهِ مِنْ غَيْرِ خُيلاَءَ

చొక్కా, చొక్కా చేతులు, లుంగీ, తలపాగా కొనలు ఎంత పొడవు ఉండవచ్చనే విషయం, గర్వం కొద్దీ వాటిని వ్రేలాడదీయటం నిషిద్ధం, నిగర్వంగా వ్రేలాడదీయటం అవాంఛనీయం

٧٩٠ ـ عن أسماءَ بنتِ يزيدَ الأنصاريَّةِ رضي الله عنها قالت: كان كُمُّ قميصِ رسولِ اللهِ ﷺ إلى الرُّسْغِ. رواه أبو داود، والترمذي وقال: حديث حسن.

790. హజ్రత్ అస్మా బిన్తె యజీద్ అన్సారియ్యా (రజి.అన్హా) కథనం : దైవ ప్రవక్త (సల్లం) చొక్కా చేతులు మణికట్ల దాకా ఉండేవి. *(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)*

(అబూ దావూద్, తిర్మిజీలలోని వస్త్రధారణ ప్రకరణాలు)

٧٩١ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما أنّ النبيَّ ﷺ قال: «مَنْ جَرَّ ثَوْبَهُ خُيَلاَءَ لَمْ يَنْظُرِ اللهُ إليهِ يَوْمَ القِيَامَةِ» فقال أبو بكرٍ: يا رسولَ اللهِ! إن إزاري يَسْتَرْخي إلاَّ أنْ أتَعاهَدَهُ، فقال له رسولُ اللهِ ﷺ: «إنَّكَ لَسْتَ مِمَّنْ يَفْعَلُهُ خُيَلاَءَ». رواه البخاري، وروى مسلم بعضه.

791. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవ చించారు : గర్వాతిశయంతో తన నడుం వస్త్రాన్ని నేలమీద ఈడుస్తూ నడిచేవాణ్ణి దేవుడు ప్రళయదినాన (కారుణ్య) దృష్టితో చూడడు.

ఈ మాట విని అబూబక్ర్ (రజి) స్వయం గురించి తల్లడిల్లుతూ, "దైవప్రవక్తా! నేనెంత జాగ్రత్త వహిస్తున్నా నా నడుంవస్త్రం క్రిందికి జారిపోతుంది" అని విన్నవించుకున్నారు. దానికి దైవప్రవక్త (సల్లం) ఆయనతో, "మీరు గర్వం కొద్దీ ఈడుస్తూ నడిచేవారు కారు" అని

అన్నారు. (బుఖారీ. ఇందులోని కొంత భాగాన్ని ముస్లిం కూడా ఉల్లేఖించారు)

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

٧٩٢ ـ وعن أبي هريرةَ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «لا يَنْظُرُ اللهُ يَوْمَ الْقِيَامَةِ إلى مَنْ جَرَّ إزَارَهُ بَطَراً» متفق عليه.

792. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : గర్వంతో విర్రవీగుతూ తన ధోవతీని నేలమీద ఈడుస్తూ నడిచే వాడ్ని దేవుడు ప్రళయదినాన కన్నెత్తి (కటాక్ష వీక్షణలతో) చూడడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణం)

٧٩٣ ـ وعنه عن النَّبِيِّ ﷺ قال: «مَا أسْفَلَ مِنَ الْكَعْبَيْنِ مِنَ الإزارِ ففِي النَّارِ» رواه البخاري.

793. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కాలి గిలకలకన్నా క్రిందికి వ్రేలాడే ధోవతీ (లుంగీ, షరాయి) భాగం నరకాగ్నికి ఆహుతి అవుతుంది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుని చూస్తే నరకాగ్నికి ఆహుతి అయ్యేవి కేవలం గిలకల క్రింద వ్రేలాడే వస్త్రాలేననిపిస్తోంది. వాస్తవానికి వాటితో పాటు ఆ విధంగా వ్రేలాడదీసే మనుషులు కూడా నరకానికి వెళతారు. అందుకే హజ్రత్ నాఫే (రహ్మతుల్లై) గారిని ఈ హదీసు ఔచిత్యం గురించి అడిగినప్పుడు ఆయన, దానికి సమాధానమిస్తూ, "దుస్తులదేం పాపం?! వాటిని ధరించిన వారి కాళ్ళు నరకాగ్నికి ఆహుతి అవుతాయి" అని చెప్పారు.

٧٩٤ ـ وعن أبي ذرٍّ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «ثلاثةٌ لا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ القِيامَةِ، ولا يَنْظُرُ إلَيهم، وَلَا يُزَكِّيهِمْ، وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ» قال: فقرَأها رسولُ

794. హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ప్రళయదినాన దేవుడు ముగ్గురు వ్యక్తుల్ని పలకరించడు. వారిని

الله ﷺ ثلاث مرار. قال أبو ذرّ: خابوا وخسروا! من هم يا رسول الله! قال: «المُسْبِلُ، والمنَّانُ، وَالمُنْفِقُ سِلْعَتَهُ بالحَلفِ الكاذِبِ» رواه مسلم. وفي روايةٍ له: «المُسْبِلُ إزَارَهُ».

(కారుణ్య దృష్టితో) చూడడు. వారిని శుభ్రపరచడు కూడా. పైగా వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

దైవప్రవక్త (సల్లం) ఈ మాటలే మూడు సార్లు అన్నారు. అది విని అబూ జర్ (రజి), "అలాంటి వారు ఓటమిని చవి చూస్తారు. నాశనమయిపోతారు. దైవ ప్రవక్తా! అసలు ఎవరు వారు?" అని అడిగారు. దానికాయన "నడుంవస్త్రాన్ని మడమలకన్నా క్రిందికి వ్రేలాడదీసే వాడు, ఉపకారం చేసి దెప్పిపొడిచేవాడు, అబద్ధపు ప్రమాణాలు చేసి తన సరుకును అమ్ముకునేవాడు" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

٧٩٥ - وعن ابنِ عمرَ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «الإِسْبَالُ في الإزار، وَالقَميص، وَالعِمَامَةِ؛ منْ جَرَّ شَيئاً خُيَلاءَ لم يَنظُرِ الله إليهِ يَومَ القِيامَةِ» رواه أبو داود والنسائي بإسنادٍ صحيح.

795. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ధోవతీని, చొక్కాను, తలపాగాను ఎక్కువగా వ్రేలాడదీసి ధరిస్తారు (ఇది మహాపాపం). కనుక అహంకారంతో విర్రవీగుతూ వస్త్రాన్ని వ్రేలాడదీసి (ఈడుస్తూ) నడిచేవాడ్ని దేవుడు ప్రళయదినాన కన్నెత్తి కూడా చూడడు. (అబూదావూద్, నసాయి - ప్రామాణికమైన ఆధారాలతో)

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సునన్ నసాయీలోని అలంకరణల ప్రకరణం)

ముఖ్యాంశాలు

లుంగీ, ధోవతీ, పైజామా, షరాయి లాంటి నడుం వస్త్రాలను గిలకల క్రిందికి

వేలాడదీయటం ఘోరపాపమైనట్లే అహంకారం కొద్ది అవసరానికి మించి పొడవైన చొక్కాలు. తలపాగాలు ధరించటం కూడా మహాపాపమేనని పై హదీసు ద్వారా బోధపడుతోంది.

٧٩٦ - وعن أبي جُرَيٍّ جَابِرِ بن سُلَيمٍ رضي الله عنه قال: رَأَيْتُ رَجلاً يصْدُرُ النَّاسُ عَنْ رَأْيِهِ؛ لا يَقُولُ شَيئاً إلَّا صَدَرُوا عنه؛ قلتُ: من هذا؟ قالوا: رسولُ اللهِ ﷺ. قلتُ: عَليكَ السَّلامُ يا رسولَ الله! - مَرَّتَيْنِ - قال: «لا تَقُل عَلَيكَ السَّلامُ، عَلَيكَ السَّلامُ تَحِيَّةُ المَوْتَى. قُل: السَّلامُ عَلَيكَ» قال: قلتُ: أنتَ رسولُ الله؟ قال: «أَنَا رسولُ اللهِ الذي إذا أَصَابَكَ ضُرٌّ فَدَعَوْتَهُ كَشَفَهُ عَنْكَ، وَإذا أَصَابَكَ عَامُ سَنَةٍ فَدَعَوْتَهُ أَنْبَتَهَا لكَ، وإذا كُنتَ بِأَرْضٍ قَفْرٍ أَوْ فَلاةٍ، فَضَلَّتْ رَاحِلَتُكَ، فَدَعَوْتَه رَدَّهَا عَلَيكَ»

796. హజ్రత్ అబూ జుర్రై జాబిర్ బిన్ సులైమ్ (రజి) కథనం : నేనొక వ్యక్తిని చూశాను. ప్రజలు ఆయన సలహాలను పాటిస్తున్నారు. ఆయన ఏది చెప్తే దాన్ని ఒప్పుకుంటున్నారు. నేను "ఆయన ఎవరు?" అని ప్రజల్ని అడిగాను. "ఆయన దైవప్రవక్త" అని చెప్పారు ప్రజలు.

నేనాయన దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్తా! అలైకస్సలాం" అని రెండుసార్లు అన్నాను. దానికాయన (నా వైపు తిరిగి), "అలైకస్సలాం" అని అనకు. అలైక స్సలాం అనేది చనిపోయిన వారికి చేసే సలాం. దానికి బదులు 'అస్సలాము అలైక' అని చెప్పు అన్నారు. తర్వాత నేను ఆయన్ని "మీరు దైవప్రవక్తా!?" అని అడిగాను. అందుకాయన "(అవును). నేను దేవుని ప్రవక్తను. నీకేదయినా ఆపద వచ్చినప్పుడు నువ్వాయన్ని (దేవుణ్ణి) మొరపెట్టుకుంటే ఆయన నీ ఆపదను దూరం చేస్తాడు. నువ్వు కరువు కాటకా లకు గురై ఆయన్ని ప్రార్థిస్తే ఆయన (ఆ దేవుడు) నీ కోసం భూమి నుండి పంటను పండిస్తాడు. నువ్వు ఏదయినా అడవిలోగాని, ఎడారిలోగాని ఉండి, నీ వాహనం తప్పిపోయినప్పుడు నువ్వా యన్ని సహాయమర్థిస్తే, ఆయన నీ వాహనాన్ని తిరిగి నీ దగ్గరకు చేరు స్తాడు" అని చెప్పారు. అప్పుడు నేనాయన్ని

قال: قلتُ: اعْهَدْ إليَّ. قال: «لا تَسُبَّنَّ أحَداً» قال: فَمَا سَبَبْتُ بَعْدَهُ حُرًّا، وَلَا عَبْداً، وَلَا بَعِيراً، وَلَا شَاةً «وَلا تحقِرَنَّ مِنَ المَعرُوفِ شَيْئاً؛ وأَنْ تُكَلِّمَ أَخَاكَ وَأَنْتَ مُنْبَسِطٌ إليهِ وجهُكَ؛ إنَّ ذلكَ مِنَ المَعرُوفِ. وارفَعْ إزَارَكَ إلى نِصْفِ السَّاقِ، فَإن أَبيتَ فَإلى الكَعبَينِ، وإيَّاكَ وإسْبالَ الإزَارِ فَإنَّها مِن المَخِيلَةِ وإنَّ الله لا يُحِبُّ المَخِيلَةَ، وإنِ امْرُؤٌ شَتَمَكَ وَعَيَّرَكَ بمَا يَعْلَمُ فيكَ فَلا تُعَيِّرْهُ بما تَعلَمُ فيهِ، فإنَّمَا وبَالُ ذلكَ عليهِ» رواه أبو داود والترمذي بإسنادٍ صحيحٍ، وقال الترمذي: حديث حسن صحيح.

"నాకు హితోపదేశం చేయండి" అని కోరాను. దానికాయన "ఎవరినీ తిట్ట మాకు" అని చెప్పారు. అప్పట్నుంచి నేను ఏ స్వేచ్ఛాపరుణ్ణిగాని, బానిసను గాని తిట్టలేదు. (ఆఖరికి) ఏ ఒంటెనీ, ఏ మేకనీ పల్లెత్తు మాట అనలేదు.

దైవప్రవక్త (సల్లం) నాకు చేసిన రెండో ఉపదేశం ఇది : "ఏ మంచి పననీ అల్పంగా భావించకు. నీ సోదరుణ్ణి నగు మోముతో పలకరించటం కూడా మంచి పనే. ఇంకా నీ ధోవతీ (షరాయి, పైజామా)ని నగం పిక్కల వరకు ఎత్తికట్టుకో. కుదరదనుకుంటే కనీసం మడమల వరకైనా తప్పకుండా ఎత్తి ఉంచాలి. జాగ్రత్త సుమా! ధోవతీని మడమలకన్నా క్రిందికి వ్రేలాడదీయకు. ఎందుకంటే అది అహంకారానికి ఆనవాలు. దేవుడు అహంకారాన్ని యిష్టపడడు. ఎవరయినా నిన్ను తిట్టినా లేక తనకు తెలిసిన నీ లోపం గురించి దెప్పిపొడిచినా నువ్వు మాత్రం - అతని లోపం గురించి నీకు తెలిసివున్నా - అతన్ని దెప్పిపొడవకు. అతను తన పాపాన్ని తనే మోస్తాడు. *(అబూదావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

ధోవతీ, లుంగీ, షరాయి, పైజామా మొదలగు వాటిని సగం పిక్కల వరకు ఎత్తి కట్టుకోవటం ఉత్తమం. ఈ విధమైన వస్త్రధారణలో వినమ్రతా అణకువలు ఉట్టిపడతాయి.

అలాగే గిలకలు బయటికి కనిపించేలా కట్టుకోవడంలోనూ తప్పులేదు. కాని గిలకల క్రిందికి వ్రేలాడదీసి నడుంవస్త్రాన్ని నేలమీద ఈడుస్తూ నడవటం ఘోరమయిన పాపం. దానికి శిక్షగా ప్రజలు నరకాగ్నికి ఆహుతి అవుతారని హెచ్చరించటం జరిగింది.

٧٩٧ - وعن أبي هريرة رضي الله عنه قال: بينما رجُل يُصَلِّي مُسْبِلٌ إزَارَه، قال له رسولُ اللهِ ﷺ: «اذهَب فَتَوَضَّأْ» فَذَهَبَ فَتَوَضَّأَ، ثم جَاءَ، فقال: «اذهَبْ فَتَوَضَّأْ» فقال له رجُلٌ: يا رسولَ اللهِ! ما لكَ أَمَرْتَهُ أَن يَتَوَضَّأَ ثم سَكَتَّ عنه؟ قال: «إنه كانَ يُصَلِّي وهو مُسبِلٌ إزَارَهُ، وإن الله لا يَقْبَلُ صَلاةَ رَجُلٍ مُسبِلٍ». رواه أبو داودَ بإسنادٍ صحيحٍ على شرط مسلم.

797. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒక వ్యక్తి తన నడుంవస్త్రాన్ని (గిలకల క్రిందికి) వ్రేలాడదీసి నమాజ్ చేస్తుండగా దైవప్రవక్త (సల్లం) అతన్ని చూసి, "వెళ్ళి, వుజూ చేసుకొని రా" అని అతన్ని ఆదేశించారు. అతనెళ్ళి వుజూ చేసుకొని వచ్చాడు. దైవప్రవక్త (సల్లం) మళ్ళీ అతన్ని "వెళ్ళి వుజూ చేసుకొని రా" అని ఆదేశించారు.

అది చూసి ఇంకో వ్యక్తి, "దైవప్రవక్తా! మీరతన్ని వుజూ చేసుకోమని ఆదేశించి (కారణం తెలుపకుండా) మౌనం వహిస్తున్నారేమిటి?" అని సందేహపడుతూ అడిగాడు. దానికాయన, "ఇందాక ఈ వ్యక్తి తన నడుంవస్త్రాన్ని (మడమల క్రిందికి) వ్రేలాడదీసి నమాజ్ చేస్తున్నాడు. ఆ విధంగా నడుంవస్త్రాన్ని వ్రేలాడదీసే వాని నమాజును దేవుడు ఆమోదించడు" అని చెప్పారు.

(అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ముస్లిం షరతులననుసరించి తన గ్రంథంలో పేర్కొన్నారు).

(సుననె అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుని ఆధారంగా చేసుకొని కొంతమంది నడుంవస్త్రాన్ని గిలకలకన్నా క్రిందికి వ్రేలాడదీస్తే వుజూ భంగమవుతుందని వాదించారు. కాని ఈ వాదన సరయిసది కాదు. షేఖ్ అల్ బానీ (రహ్మతుల్లై)గారు ఈ హదీసును ప్రామాణికమైనదిగా ఖరారు చేసినవారు అపోహకు

లోనయ్యారని చెప్పారు. ఎందుకంటే ఈ హదీసుకు ముఖ్య ఆధారమయిన అబూ జాఫర్ మదనీ అనే ఉల్లేఖకుని గురించి పూర్తి వివరాలు లభ్యం కాలేదు. అంచేత ఈ హదీసు ప్రామాణికమైనది కాదు. షేఖ్ అల్ బానీ గారు ఈ హదీసుని 'జయీఫ్ అబూ దావూద్' క్రింద పొందుపరచారు.

ఏది ఎలా ఉన్నా నడుంవస్త్రాన్ని గిలకల కన్నా క్రిందికి వ్రేలాడదీసే విషయానికి సంబంధించినంత వరకు, ఇతర ప్రామాణిక హదీసుల్లో దీని గురించి తీవ్రంగా హెచ్చరించటం జరిగింది. ఇది నిషిద్ధమన్న విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదు. అంచేత నమాజులోగాని, బయటగాని ధోవతీ, పైజామా, షరాయి, లుంగీ మొదలగునవి గిలకల కన్నా క్రిందికి వ్రేలాడకుండా జాగ్రత్తపడాలి.

٧٩٨ - وعن قَيسِ بنِ بشرٍ التَّغْلِبيِّ قال: أَخْبَرَني أبي - وكان جَلِيساً لأبي الدَّرْداءِ - قال: كان بِدِمشقَ رَجُلٌ من أَصحَابِ النبيِّ ﷺ يقال له: سهلُ بنُ الحَنْظَلِيَّة، وكان رجُلاً مُتَوَحِّداً قَلَّمَا يُجَالسُ النَّاسَ، إنَّمَا هو صَلاةٌ فَإذا فَرَغَ فَإنَّمَا هو تَسبيحٌ وتَكبيرٌ حتى يَأْتيَ أَهْلَهُ، فَمَرَّ بِنَا ونَحنُ عِند أبي الدَّرْدَاءِ، فقال له أبو الدَّرْدَاءِ: كَلِمَةٌ تَنْفَعُنَا ولا تَضُرُّكَ. قال: بَعَثَ رسولُ اللهِ ﷺ سَرِيَّةً فَقَدِمَتْ، فَجَاءَ رَجُلٌ مِنهم فَجَلَسَ في المَجْلِسِ الذي يَجلِسُ فيهِ رسولُ اللهِ ﷺ، فقال لِرجُلٍ إلى جَنْبِهِ: لَوْ رَأَيتَنَا حِينَ التَقَيْنَا نَحنُ وَالعَدُوّ، فَحَمَلَ فُلانٌ وَطَعَنَ، فقال: خُذْهَا مِنِّي، وَأَنَا الغُلامُ

798. హజ్రత్ ఖైస్ బిన్ బిష్ర్ తగ్లిబి (రజి) కథనం : మా నాన్నగారు ఇలా తెలిపారు : ఆయన తరచూ అబూదర్దా (రజి)తోపాటు కూర్చొని మాట్లాడుతుండేవారు:

"డెమాస్కస్‌లో సహ్ల్ బిన్ హంజలియా అనబడే దైవప్రవక్త అనుచరుడు ఒకాయన ఉండేవారు. ఆయన ఎల్లప్పుడూ ఏకాంతాన్ని యిష్టపడేవారు. ఆయన ప్రజలతోపాటు కలిసి కూర్చోవటం చాలా అరుదు. పొద్దస్తమానం ఆయన ధ్యానంతా నమాజ్ మీదే ఉండేది. నమాజ్ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్ళేవరకు తస్బీహ్‌లు, తక్బీర్లు పలకటంలోనే నిమగ్నులై ఉండేవారు.

ఒకసారి మేము అబూదర్దా (రజి) దగ్గర కూర్చొని ఉండగా ఆయన మా దగ్గర్నుంచి వెళుతున్నారు. అప్పుడు అబూదర్దా (రజి) ఆయన్ని పిలిచి, "మాకేదయినా విషయం చెప్పండి. దానివల్ల మాకు ప్రయోజనం కలగాలి. అలాగే

الغِفَارِيُّ، كَيْفَ تَرَى فِي قَوْلِهِ؟ قال: مَا أُرَاهُ إِلَّا قَدْ بَطَلَ أَجْرُهُ. فَسَمِعَ بِذلكَ آخَرُ فقال: مَا أَرَى بِذلكَ بَأْساً، فَتَنَازَعَا حَتى سَمِعَ رسولُ اللهِ ﷺ فقال: «سُبْحَانَ اللهِ؟ لا بَأْسَ أَنْ يُؤْجَرَ وَيُحْمَدَ» فَرَأَيْتُ أَبَا الدَّرْدَاءِ سُرَّ بِذلكَ، وَجَعَلَ يَرْفَعُ رَأْسَهُ إِلَيْهِ وَيَقُولُ: أَنْتَ سَمِعْتَ ذلكَ مِنْ رسولِ اللهِ ﷺ!؟ فيقول: نَعَمْ. فما زَالَ يُعِيدُ عَلَيْهِ حَتى إِنِّي لأقولُ لَيَبْرُكَنَّ عَلى رُكْبَتَيْهِ. قال: فَمَرَّ بِنَا يَوماً آخَرَ، فقال له أَبُو الدَّرْدَاءِ: كَلِمَةٌ تَنْفَعُنَا

మీకు నష్టం కూడా జరగకూడదు" అని కోరారు. అప్పుడాయన ఇలా చెప్పారు: "ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఓ సైనిక పటాలాన్ని (జిహాద్ నిమిత్తం) పంపారు. ఆ సైనిక పటాలం తిరిగొచ్చిన తర్వాత వారిలోని ఒకడు దైవప్రవక్త (సల్లం) ఆసీనులై ఉన్న సమావేశంలోకి వచ్చి కూర్చున్నాడు. తర్వాత అతను తన ప్రక్కనున్న మనిషితో ముచ్చటిస్తూ, "మేము, మరియు శత్రువులు పరస్పరం తలపడినప్పుడు (జరిగిన భీకరపోరును) నువ్వు చూస్తే బాగుండేది! మాలోని ఒకడు ఒక శత్రువుని ఈటెతో కొడ్తూ, "అదుగో నా తడాఖా చూడు. నేను గిఫార్ తెగకు చెందిన కుర్రోణ్ణి" అన్నాడు. ఇలా అనటం గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాడు. దానికావ్యక్తి "అతని పుణ్యం వృధా అవుతుందని నా అభిప్రాయం" అని సమాధానమిచ్చాడు. అది విని ఇంకో వ్యక్తి లేచి, "నా అభిప్రాయం ప్రకారం అలా చేయటంలో తప్పులేదు (ఎందుకంటే అతను అహంకారంతో అనలేదు. పైగా శత్రువుని భయపెట్టే ఉద్దేశ్యంతోనే అలా అని ఉంటాడు)" అని చెప్పుకొచ్చాడు. ఆ విధంగా వీరిద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. ఇద్దరూ వాదులాడుకోసాగారు. వారి గొడవ విని దైవప్రవక్త (సల్లం) "సుబ్‌హానల్లాహ్! ఆ వ్యక్తికి పుణ్యం దొరికినా, అతణ్ణి ప్రశంసించినా జరిగే నష్టమేమీ లేదు" అని అన్నారు.

وَلا تَضُرُّكَ، قال: قال لَنا رسولُ اللهِ ﷺ: «المُنْفِقُ عَلى الخَيْلِ كالبَاسِطِ يَدَه بالصَّدَقَةِ لا يَقْبِضُها». ثم مَرَّ بِنا يَوماً آخَرَ، فقال له أَبُو الدَّرْدَاءِ: كَلِمَةً تَنْفَعُنَا وَلا تَضُرُّكَ، قال: قال رسولُ اللهِ ﷺ: «نِعْمَ الرَّجُلُ خُرَيْمٌ الأَسَدِيُّ! لَولا طُولُ جُمَّتِهِ وَإِسْبَالُ إِزَارِهِ!» فَبَلَغَ خُرَيماً، فَعَجَّلَ، فَأَخَذَ شَفْرَةً فَقَطَعَ بها جُمَّتَهُ إلى أُذنَيْهِ، ورَفَعَ إِزَارَهُ إلى أَنْصَافِ سَاقَيْهِ. ثُمَّ مَرَّ بِنَا يَوْماً آخَرَ فقالَ: لَهُ أَبُو الدَّرْدَاءِ: كَلِمَةً تَنْفَعُنَا وَلَا تَضُرُّكَ، قَالَ: سَمِعْتُ رسُولَ اللهِ ﷺ يقُولُ: «إِنَّكُمْ

ఈ విషయం విని అబూ దర్దా (రజి) సంతోషించటం నేను చూశాను. ఆయన ఇబ్నె హంజలియా వైపు తలెత్తి, "నిజంగానే మీరు దైవప్రవక్త (సల్లం) ఈ మాట చెబుతుండగా విన్నారా?" అని అడిగారు. ఇబ్నె హంజలియా 'అవున' న్నారు. ఆయన మాటిమాటికీ అదే ప్రశ్నవేస్తూ పోయారు. ఆయన్ని చూస్తే (ఇబ్నె హంజలియా పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరచటానికి) ఆయన మోకాళ్ళ మీదే కూర్చుంటారేమోనని పించింది నాకు!

మరో రోజు ఆయన (ఇబ్నె హంజలియా) మా దగ్గర్నుంచి వెళుతున్నారు. అబూదర్దా (రజి) ఆయనతో, "మాకు ఏదయినా విషయం తెలపండి. దానివల్ల మాకు ప్రయోజనం కలగాలి. అలాగని మీక్కూడా నష్టం జరగకూడదు" అన్నారు మళ్ళీ. దానికాయన, "(జిహాద్ కోసం ఉపయోగించే) గుర్రాలపై డబ్బు ఖర్చు పెట్టేవాడు తన చేతిని ముడుచుకోకుండా, ఎల్లప్పుడూ దానం చేయటం కోసం తెరిచిఉంచేవానితో సమానమని దైవప్రవక్త (సల్లం) మాతో చెప్పారు" అని అన్నారు.

ఇంకో రోజు ఆయన మా దగ్గర్నుంచి వెళ్ళారు. అబూ దర్దా (రజి) ఆయనతో, "మాకో విషయం చెప్పండి. దానివల్ల మాకు ప్రయోజనం కలగాలి. అలాగని మీకూ నష్టం జరగకూడదు" అన్నారు.

قَادِمُونَ عَلى إِخْوَانِكُمْ، فَأَصْلِحُوا رِحَالَكُمْ، وَأَصْلِحُوا لِبَاسَكُمْ حتى تَكُونُوا كَأَنَّكُمْ شَامَةٌ في النَّاسِ؛ فَإِنَّ اللهَ لَا يُحِبُّ الفُحْشَ وَلَا التَّفَحُّشَ». رواهُ أبو داود بإسنادٍ حسنٍ، إِلَّا قَيْسَ بنَ بشرٍ، فاخْتَلَفُوا في تَوثِيقِهِ وتَضْعِيفِهِ، وقد روى له مسلم.

అప్పుడాయన ఇలా చెప్పారు: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఖుర్రైమ్ అసదీ (రజి) శిరోజాలు పొడుగ్గా, నడుంవస్త్రం గిలకల క్రిందికి వ్రేలాడుతూ ఉండకపోతే, అతను చాలా మంచివాడు అనిపించు కుంటాడని అన్నారు. ఈ విషయం తనకు తెలియగానే ఖుర్రైమ్ ఒక కత్తెర తీసుకొని, దాంతో పెరిగిపోయిన తన శిరోజాల్ని చెవులదాకా కత్తిరించు కున్నారు. అలాగే తన నడుంవస్త్రాన్ని కూడా సగం పిక్కల వరకు ఎత్తికట్టు కున్నారు.

ఇబ్నె హంజలియా మరో రోజు మా సమీపం నుంచి వెళ్ళారు. అప్పుడు కూడా అబూదర్దా (రజి) ఆయనతో, "మాకే దయినా విషయం తెలపండి. దానివల్ల మాకు ప్రయోజనం కలగాలి. అలాగని మీకూ నష్టం జరగకూడదు" అని అన్నారు. ఆ సందర్భంగా ఆయన దైవ ప్రవక్త (సల్లం) తన అనుచరులకు ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని చెప్పారు:

"మీరు మీ సోదరుల దగ్గరికి వెళ్ళ నున్నారు. కనుక మీరు మీ అంబారీలను, దుస్తుల్ని చక్కబెట్టుకోండి. మొహం మీద పుట్టుమచ్చలున్న వ్యక్తి ఎంతమంది గుంపులోనయినా అవలీలగా గుర్తుపట్టగలిగేవిధంగా, అందంగా ఉంటాడు. మీరూ ఆ విధంగా తయారుకావాలి. అప్రయత్నం

గాగానీ, బుద్ధిపూర్వకంగా గాని తమ శరీరాకృతిని వికారంగా మలచుకునే వారిని నిశ్చయంగా దేవుడు యిష్ట పడడు."

అబూదావూద్ ఈ హదీసును ప్రామాణిక మైన ఆధారాలతో ఉల్లేఖించారు. కాని దీని పరంపరలోని ఒకానొక ఉల్లేఖకుడు ఖైస్ బిన్ బిష్ర్ విశ్వసనీయులా కారా అన్న విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే ఇమామ్ ముస్లిం (రహ్మతుల్లాహి) ఈయన ఉల్లేఖించిన హదీసుని గ్రహించారన్న విషయం గమనార్హం.

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. యుద్ధంలో శత్రువుని భయపెట్టటానికి, అతన్ని మానసికంగా కృంగదీయటానికి మనిషి తన ధైర్యసాహసాల గురించి గొప్పలు చెప్పుకోవటం తప్పుకాదు. పైగా ఉద్దేశ్యం మంచిదవటం వల్ల అందుకు పరలోకంలో పుణ్యం కూడా లభిస్తుంది. ప్రపంచంలో ప్రజల నీరాజనాలు కూడా అందుతాయి.
2. శిరోజాల పొడవును బట్టి వాటిని మూడు రకాలుగా విభజించవచ్చు. భుజాల వరకు పెరిగిన శిరోజాలను 'జుమ్మా' అని, చెవి తమ్మెలకు - భుజాలకు మధ్య వరకు పెరిగిన శిరోజాలను 'లిమ్మా' అని, చెవితమ్మెల దాకా పెరిగిన శిరోజాలను 'వఫ్‌రా' అని అంటారు. దైవప్రవక్త శిరోజాలు లిమ్మా కంటే చిన్నవిగా వఫ్‌రా కంటే పొడవుగా ఉండేవి. మొత్తానికి దైవప్రవక్త శిరోజాలు కూడా పొడవుగా ఉండేవి కాని అవి జుమ్మా అంత పొడవుగా ఉండేవి కావు. పైగా అంత పొడవు శిరోజాలను ఆయన అసహ్యించుకునేవారు.
3. ప్రయాణం నుంచి తిరిగిరాగానే ముందు శుభ్రంగా స్నానం చేసి మంచి బట్టలు తొడుక్కోవటం అభిలషణీయం. అంతేగాని ప్రయాణం నుంచి తిరిగొచ్చి అవే మురికి బట్టలతో, మాసిన శరీరంతో ఉండటం మంచిది కాదు. కావాలని చేసినా, పొరపాటున చేసినా ఆ స్థితి అటు అల్లాహ్‌కూ అయిష్టకరం, ఇటు చూసేవారికీ అసహ్యకరం.
4. ఒక వ్యక్తిని చక్కదిద్దే ఉద్దేశ్యంతో అతని పరోక్షంలో అతని బలహీనతలు వెలిబుచ్చటం తప్పు కాదు. దైవప్రవక్త (సల్లం) చేసింది అదే. అది చాడీ క్రిందికి రాదు.

٧٩٩ ـ وعن أبي سعيدٍ الخدْرِيِّ رضيَ اللهُ عنه قال: قال رسُولُ اللهِ ﷺ: «إزرَةُ المُسلِمِ إلى نِصْفِ السَّاقِ، وَلَا حَرَجَ ـ أو لا جُنَاحَ ـ فِيمَا بَيْنَهُ وَبَيْنَ الكَعْبَيْنِ، فما كانَ أَسْفَلَ مِنَ الكَعْبَيْنِ فَهُوَ فِي النَّارِ، وَمَنْ جَرَّ إزَارَهُ بَطَراً لَمْ يَنْظُرِ اللهُ إلَيْهِ». رواهُ أبو داود بإسنادٍ صحيح.

799. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ముస్లిం ధరించే అంగవస్త్రం సగం పిక్కల వరకు మాత్రమే ఉండాలి. పిక్కలకు-గిలకలకు మధ్య ఉన్నా ఫర్వా (లేక తప్పు) లేదు. కాని గిలకలకన్నా క్రిందికి వ్రేలాడే వస్త్రం అగ్నికి ఆహుతి అవుతుంది. ఎవరయితే అహంకారంతో విర్రవీగుతూ తన ధోవతీ (షరాయి, లుంగీ)ని ఈడుస్తూ నడుస్తాడో, అతని వైపు దేవుడు కన్నెత్తి కూడా చూడడు. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు)

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం)

٨٠٠ ـ وعن ابنِ عمر رضيَ اللهُ عنهما قال: مَرَرْتُ عَلَى رَسُولِ اللهِ ﷺ وَفي إزَاري اسْتِرْخَاءٌ، فَقَالَ: «يَا عَبْدَ اللهِ! ارْفَعْ إزَارَكَ» فَرَفَعْتُهُ ثُمَّ قَالَ: «زِدْ»، فَزِدْتُ، فَمَا زِلْتُ أَتَحَرَّاهَا بَعْدُ. فَقَالَ بَعْضُ القَوْمِ: إلى أَيْنَ؟ فَقَالَ: «إلى أَنْصَافِ السَّاقَيْنِ». رواهُ مسلم.

800. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఒకసారి నేను దైవప్రవక్త (సల్లం) సమీపం నుండి వెళ్ళాను. ఆ సమయంలో నా నడుంవస్త్రం (గిలకలకన్నా) క్రిందికి వ్రేలాడుతూ ఉంది. అదిచూసి దైవప్రవక్త (సల్లం) "అబ్దుల్లాహ్! నీ నడుంవస్త్రాన్ని పైకెత్తుకో" అన్నారు. నేను దాన్ని పైకెత్తుకున్నాను. ఆయన ఇంకా పైకెత్తమన్నారు. నేను ఇంకాస్త పెకెత్తుకొని కట్టుకున్నాను. ఇక అప్పట్నుంచి దాని విషయంలో నేను జాగ్రత్త వహించేవాణ్ణి.

కొంతమంది ఇబ్నె ఉమర్ (రజి) గారిని అడిగారు, "నడుంవస్త్రం ఎక్కడి వరకు ఉండాలి?" అని. దానికాయన, "సగం పిక్కల వరకు ఉండవచ్చని" చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

٨٠١ ـ وعنه قال: قال رسول الله ﷺ: «مَنْ جَرَّ ثَوْبَهُ خُيَلاءَ لَمْ يَنْظُرِ اللهُ إِلَيْهِ يَوْمَ القِيَامَةِ» فقالَتْ أُمُّ سَلَمَةَ: فَكَيْفَ تَصْنَعُ النِّسَاءُ بِذُيُولِهِنَّ، قالَ: «يُرْخِينَ شِبْراً». قالَتْ: إِذاً تَنْكَشِفُ أَقْدَامُهُنَّ. قال: «فَيُرْخِينَهُ ذِراعاً لَا يَزِدْنَ». رواهُ أبو داود والترمذي وقال: حديثٌ حسن صحيح.

801. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : అహంకారంతో విర్ర వీగుతూ తన నడుంవస్త్రాన్ని ఈడుస్తూ నడిచేవాని వైపు దేవుడు ప్రళయదినాన కన్నెత్తి కూడా చూడడు."

అది విని హజ్రత్ ఉమ్మె సలమా (రజి.అన్హా), "మరి స్త్రీలు తమ వస్త్రాలను ఎంతవరకు వదులుకోవచ్చు?" అని సందేహపడగా, దానికి దైవప్రవక్త (సల్లం), "నడిపిక్కల నుండి ఒక జానెడు క్రిందికి వదులుకోవచ్చు" అని అన్నారు. "స్త్రీలు అలా ధరిస్తే, వారి కాళ్ళు నగ్నంగా ఉంటాయి" అన్నారు ఉమ్మె సలమా (రజి.అన్హా). అప్పుడు దైవప్రవక్త (సల్లం) "అయితే ఒక మూరక్రిందికి వదులుకోవాలి. దానికి మించి వదులుకోకూడదు" అని అన్నారు. *(అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సుననె అబూ దావూద్, సుననె తిర్మిజీలోని వస్త్రధారణ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

నడుంవస్త్రం నడిపిక్కల వరకు ఉండాలన్న నియమం కేవలం పురుషులకు మాత్రమే. స్త్రీ పిక్కలు సతర్ (మర్మావయవాల) క్రిందికి వస్తాయి. వాటిని కప్పి ఉంచటం అవసరం. కనుక స్త్రీలు తమ అంగవస్త్రం దానికన్నా ఒక మూర క్రిందికి ఉండేవిధంగా కట్టుకోవాలి. పాదాలు సయితం మునిగిపోయేలా దుస్తులు ధరించినా ఫర్వాలేదు.

120వ అధ్యాయం

١٢٠ ـ بَابُ اسْتِحْبَابِ تَرْكِ التَّرَفُّعِ فِي اللِّبَاسِ تَوَاضُعاً

అణకువకొద్ది ఖరీదైన దుస్తుల్ని ధరించకుండా ఉండటం అభిలషణీయం

قَدْ سَبَقَ في باب فضل الجُوعِ وَخُشُونَةِ العَيْشِ جُمَلٌ تَتَعلَّقُ بهذا البَابِ.

٨٠٢ ـ وعن معاذِ بنِ أنسٍ رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ قال: «مَنْ تَرَكَ اللِّبَاسَ تَوَاضُعاً للهِ، وَهُوَ يَقْدِرُ عَلَيْهِ، دَعَاهُ اللهُ يَوْمَ القِيَامَةِ عَلى رُؤُوسِ الخَلائِقِ حَتَّى يُخَيِّرَهُ مِنْ أَيِّ حُلَلِ الإيمانِ شَاءَ يَلْبَسُهَا». رواهُ الترمذي وقال: حديث حسن.

802. హజ్రత్ ముఆజ్ బిన్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఖరీదైన దుస్తులు ధరించే స్తోమత ఉన్నప్పటికీ అల్లాహ్ ప్రసన్నత కోసం వాటిని ధరించకుండా ఉండేవాణ్ణి ప్రళయదినాన దేవుడు సృష్టిరాశులందరి ముందుకు పిలిచి విశ్వాసపు దుస్తుల్లో తనకిష్టమైన దుస్తుల్ని ఎంపిక చేసుకునే అధికారాన్ని ప్రసాదిస్తాడు. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని ప్రళయవర్ణన ప్రకరణం)

121వ అధ్యాయం

١٢١ ـ بَابُ اسْتِحْبَابِ التَّوَسُّطِ فِي اللِّبَاسِ وَلاَ يَقْتَصِرُ عَلَى مَا يُزْرِي بِهِ لِغَيْرِ حَاجَةٍ وَلاَ مَقْصُودٍ شَرْعِي

వస్త్రధారణలో మధ్యేమార్గాన్ని అవలంబించటం అభిలషణీయం, అనవసరంగా వ్యక్తిత్వ న్యూనతకు దారితీసే నీచమైన వస్త్రాల్ని ధరించటం అవాంఛనీయం

٨٠٣ ـ عن عمرو بن شُعَيْبٍ عَن أَبِيهِ عَنْ جَدِّهِ رضيَ اللهُ عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ يُحِبُّ أَنْ يَرَى أَثَرَ نِعْمَتِهِ عَلَى عَبْدِهِ». رواهُ الترمذي وقال: حديثٌ حسن.

803. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి, ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : దేవుడు తన దాసులమీద తన అనుగ్రహాల ప్రభావం కనబడాలని కోరుకుంటాడు. (తిర్మిజీ - హసన్)

(సుననె తిర్మిజీలోని సంస్కార అధ్యాయం)

ముఖ్యాంశాలు

దైవప్రసన్నతా దృష్టితో నిరాడంబరమైన వస్త్రాలు ధరించటం అభిలషణీయమైనట్లే, దేవుని వరాలను, అనుగ్రహాలను బహిర్గతం చేసే ఉద్దేశ్యంతో మంచి వస్త్రాలు ధరించటం, దానధర్మాలు చేయటంలో ఒకర్నొకరు మించిపోవటానికి ప్రయత్నించటం, అవసరార్థులను ఆదుకోవటం, బంధుమిత్రులతో ఉత్తమంగా వ్యవహరించటం కూడా అభిలషణీయమైన ఆచరణలే.

122వ అధ్యాయం

١٢٢ - بَابُ تَحْرِيمِ لِبَاسِ الْحَرِيرِ عَلَى الرِّجَالِ وَتَحْرِيمِ جُلُوسِهِمْ عَلَيْهِ وَاسْتِنَادِهِمْ إِلَيْهِ وَجَوَازِ لُبْسِهِ لِلنِّسَاءِ

పట్టువస్త్రాలు ధరించటం పురుషులకు నిషిద్ధం, వాటి మీద కూర్చోవటం, దిండుగా చేసుకోవటం కూడా నిషిద్ధం, అయితే పట్టు వస్త్రాలు ధరించటం స్త్రీలకు సమ్మతమే

٨٠٤ - عن عمرَ بنِ الخطَّابِ رضيَ اللهُ عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «لَا تَلْبَسُوا الحَرِيرَ؛ فَإِنَّ مَنْ لَبِسَهُ في الدُّنْيَا لَمْ يَلْبَسْهُ في الآخِرَةِ» متفقٌ عليه.

804. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : పట్టు వస్త్రాలు ధరించ కండి. వాటిని ఇహలోకంలో ధరించిన వారు పరలోకంలో ధరించలేరు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

పై హదీసులోని వారింపు ముస్లిం పురుషులకు మాత్రమే. స్త్రీలు పట్టువస్త్రాలు ధరించవచ్చు. పురుషులు పట్టువస్త్రాలు ధరించకూడదనటానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. పట్టువస్త్రాలు కేవలం అలంకారప్రాయమైనవి. అది స్త్రీల ప్రత్యేక లక్షణం. అదీగాక పట్టువస్త్రాలు పురుషుల్లో సహజంగా ఉండే ధైర్యం, సాహసం, మొరటుతనం లాంటి పురుషలక్షణాలను ప్రభావితం చేయటమే గాకుండా వారిలో సౌకుమార్యాన్ని పెంపొందింపజేస్తాయి. పట్టువస్త్రాలు ధరించేవారిలో సహజంగానే గర్వం పుడుతుంది. ఇస్లాం దాన్ని సుతరామూ సహించదు. పురుషులకు పట్టు వస్త్రాలు అనుమతించకపోవటానికి ఇంకో ముఖ్య కారణం ఏమిటంటే, ఈ వస్త్రధారణ ఇస్లాం ధర్మం మానవునిలో తీసుకురాదలచిన నిరాడంబరతకు విరుద్ధం. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : నిరాడంబరత ఇస్లాంలో అంతర్భాగం (ఇమామ్ అహ్మద్, ఇబ్నె మాజా, హాకిమ్ తదితరులు ఈ హదీసును వెలికితీశారు). పై కారణాల వల్ల పురుషులు పట్టువస్త్రాలు ధరించటానికి అనుమతించబడలేదు.

٨٠٥ ـ وعنه قال: سَمِعْتُ رسُولَ اللهِ ﷺ يقولُ: «إنَّمَا يَلْبَسُ الحَرِيرَ مَنْ لَا خَلَاقَ لَهُ» متفقٌ عليه. وفي روايةٍ لِلبُخاري: «مَنْ لَا خَلَاقَ لَهُ فِي الآخِرَةِ». قولُه: «مَنْ لَا خَلَاقَ لَهُ»، أَيْ: لَا نَصِيبَ لَهُ.

805. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎలాంటి (ప్రతిఫల) భాగ్యానికి నోచుకోనివాడే పట్టువస్త్రాలు ధరిస్తాడు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో "పర లోకంలో ఎలాంటి (ప్రతిఫల) భాగ్యానికి నోచుకోనివాడు" అని ఉంది.

(సహీహ్ బుఖారీ - సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణల ప్రకరణం)

٨٠٦ ـ وعن أنسٍ رضيَ اللهُ عنه قال: قالَ رسُولُ اللهِ ﷺ: «مَنْ لَبِسَ الحَرِيرَ في الدُّنْيَا لَمْ يَلْبَسْهُ في الآخِرَةِ» متفقٌ عليه.

806. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఇహలోకంలో పట్టుబట్టలు ధరించినవాడు పరలోకంలో వాటిని ధరించలేడు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణం)

٨٠٧ ـ وعن عليٍّ رضيَ اللهُ عنه قال: رَأَيْتُ رسُولَ اللهِ ﷺ أَخَذَ حَرِيراً، فَجَعَلَهُ في يَمِينِهِ، وَذَهَباً فَجَعَلَهُ في شِمَالِهِ، ثُمَّ قال: «إنَّ هٰذَيْنِ حَرَامٌ عَلى ذُكُورِ أُمَّتِي». رواهُ أبو داود بإسنادٍ حسن.

807. హజ్రత్ అలీ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) పట్టు (వస్త్రాన్ని) పట్టుకుంటుండగా నేను చూశాను. ఆయన దాన్ని కుడిచేతిలోకి తీసుకున్నారు. ఆ తర్వాత బంగారాన్ని ఎడమచేతిలోకి తీసుకొని ఇలా అన్నారు: ఈ రెండూ నా అనుచర సమాజంలోని పురుషులకొరకు నిషేధించబడినవి. (అబూదావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం)

٨٠٨ ـ وعن أبي مُوسى الأشْعَرِيِّ رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ قال: «حُرِّمَ لِبَاسُ الحَرِيرِ وَالذَّهَبِ عَلى ذُكُورِ أُمَّتِي، وَأُحِلَّ لإِنَاثِهِمْ». رواهُ الترمذي وقال: حديثٌ حسن صحيحٌ.

808. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : పట్టు వస్త్రాలు, బంగారం నా అనుచర సమాజంలోని పురుషులకు నిషేధించబడ్డాయి. స్త్రీలకు సమ్మతించబడ్డాయి. (తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని వస్త్రధారణ ప్రకరణం)

٨٠٩ ـ وعن حُذَيْفَةَ رَضيَ اللهُ عنه قال: نَهَانَا النَّبيُّ ﷺ أنْ نَشْرَبَ في آنِيَةِ الذَّهَبِ وَالفِضَّةِ وَأنْ نَأكُلَ فِيهَا، وعَنْ لُبْسِ الحَرِيرِ وَالدِّيبَاجِ، وَأنْ نَجْلِسَ عَلَيْهِ. رواهُ البخاري.

809. హజ్రత్ హుజైఫా (రజి) కథనం : బంగారు, వెండి పాత్రల్లో త్రాగకూడదనీ, తినకూడదనీ, పట్టువస్త్రాలు ధరించ కూడదనీ, వాటిమీద కూర్చోకూడదనీ దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని వారించారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పట్టు వస్త్రాల్లో అనేక రకాలున్నై. పల్చటి పట్టువస్త్రాల్ని 'ఇస్తబ్రక్' అని అంటారు. ముతక పట్టువస్త్రాల్ని 'దీబాజ్' అంటారు. అసలు పట్టు వస్త్రాలంటే సహజంగా పట్టుపురుగుల నుండి తయారుచేయబడినవే. కాని ఈ రోజుల్లో పట్టులాంటి వస్త్రాలు కూడా మార్కెట్‌లోకి వచ్చాయి. చూడటానికి అవి కూడా పట్టువస్త్రాల మాదిరిగానే కనిపిస్తాయి కాని వాస్తవానికి అవి పట్టువి అయివుండవు. అలాంటి కృత్రిమ వస్త్రాలు ధరించటం పురుషులకు నిషిద్ధం కాదు. కాని ఏదయినా ప్రాంతంలో ప్రత్యేకంగా స్త్రీలే అలాంటి బట్టలు ధరిస్తున్నట్లయితే ఆ ప్రాంతంలో పురుషులు కృత్రిమ వస్త్రాలు కూడా ధరించకుండా ఉండటం మంచిది.

అదేవిధంగా పట్టువస్త్రాల మీద కూర్చోవద్దని కూడా దైవప్రవక్త (సల్లం) వారించారు. అంచేత పట్టువస్త్రాలను దుప్పట్లుగా వాడటం, పరుపులకు, దిండ్లకు ఉపయోగించటం కూడా ధర్మసమ్మతం కాదు.

123వ అధ్యాయం

١٢٣ - بَابُ جَوَازِ لُبْسِ الْحَرِيرِ لِمَنْ بِهِ حِكَّةٌ

గజ్జి, దురద ఉన్నవారు పట్టు బట్టలు ధరించవచ్చు

٨١٠ - عن أنسٍ رضيَ اللهُ عنه قال: رَخَّصَ رسُولُ اللهِ ﷺ، للزُّبَيْرِ وَعَبْدِ الرَّحْمٰنِ بنِ عَوْفٍ رضيَ الله عنهما في لُبْسِ الحَرِيرِ لِحِكَّةٍ بِهِمَا. متفقٌ عليه.

810. హజ్రత్ అనస్ (రజి) కథనం : హజ్రత్ జుబైర్ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి)లకు గజ్జి ఉండటం వల్ల దైవప్రవక్త (సల్లం) వారి రువురికీ పట్టు బట్టలు ధరించటానికి అనుమతినిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అత్యవసర పరిస్థితుల్లో పట్టువస్త్రాలు ధరించేందుకు పురుషులకు కూడా అనుమతి ఉందని పై హదీసు ద్వారా బోధపడుతోంది. ఉదా : గజ్జి ఉన్నప్పుడు. అలాగే మరే రోగానికయినా అవసరమని భావిస్తే పట్టువస్త్రాలు ధరించవచ్చు. అదేవిధంగా విపరీతమైన ఎండకు, చలికి తట్టుకోవటానికి తమ దగ్గర పట్టువస్త్రాలు తప్ప మరేమీ లేనప్పుడు కూడా వాటిని ఉపయోగించుకోవచ్చు.

124వ అధ్యాయం

١٢٤ ـ بَابُ النَّهْيِ عَنِ افْتِرَاشِ جُلُودِ النُّمُورِ وَالرُّكُوبِ عَلَيْهَا

చిరుత తోలుమీద కూర్చోరాదు, దాన్ని వాహనంమీద ఆసనంగా కూడా ఉపయోగించరాదు

٨١١ ـ عن مُعَاوِيَةَ رضيَ اللهُ عنه قَالَ: قال رسُولُ اللهِ ﷺ: «لا تَرْكَبُوا الخَزَّ وَلَا النِّمَارَ». حديث حسن، رواهُ أبو داود وغيره بإسنادٍ حسنٍ.

811. హజ్రత్ ముఆవియా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీ వాహన ఆసనాల మీద పట్టువస్త్రాలు, చిరుత తోళ్లు ఉపయోగించకండి. (అబూ దావూద్, తదితరులు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'ఖజ్' అనే పదం వాడబడింది. ఖజ్ అంటే ఉన్ని మరియు పట్టు కలిపి తయారు చేయబడిన వస్త్రమని కొందరు పండితులు అంటున్నారు. ఇలా అనేవారు ఖజ్ అనే వస్త్రాన్ని వాడుకోవటం ధర్మసమ్మతమేనని చెబుతారు. వీరి అభిప్రాయం ప్రకారం ఆ కాలంలో ముస్లిమేతర శ్రీమంతులు, పరలోక విస్మయకారులు తమ దర్పాన్ని ప్రదర్శించటానికి అలాంటి వస్త్రాలే ధరించేవారు. అలాంటి సమయంలో ముస్లింలు వారిని అనుకరించకుండా ఉండాలన్నదే ఈ వారింపు ఉద్దేశ్యం. పై హదీసుని ఈ అర్థంలో తీసుకుంటే, ఖజ్ వస్త్రాలు ధరించటం అవాంఛనీయమైనవిగా మాత్రమే పరిగణించబడుతుంది. కాని ఒకవేళ ఖజ్‌ను అసలైన పట్టువస్త్రమనుకుంటే, అలాంటప్పుడు ఖజ్ వస్త్రాలు ధరించటం నిషిద్ధంగా పరిగణించ బడుతుంది. చాలా మంది పండితులు ఖజ్ అంటే స్వచ్ఛమైన పట్టు అనే భావిస్తున్నారు.

ఏది ఏమైనా పట్టుతో నేయబడిన జీను ఉపయోగించటం, పట్టు అంబారీల మీద కూర్చోవటం ధర్మసమ్మతం కాదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అదేవిధంగా చిరుతపులి తోలుతో చేయబడిన జాకెట్లు, ఇతర వస్త్రాలు ధరించటం కూడా ధర్మసమ్మతం కాదు.

٨١٢ ـ وعن أبي المَلِيح عن أبيهِ، رضيَ اللهُ عنه، أَنَّ رسُولَ اللهِ ﷺ نَهى عَنْ جُلُودِ السِّبَاعِ. رواهُ أبو داود، والترمذيُّ، والنسائيُّ بأَسَانيدَ صحاحٍ. وفي روايةِ الترمذي: نهى عَنْ جُلُودِ السِّبَاعِ أَنْ تُفْتَرَشَ.

812. హజ్రత్ అబుల్ మలీహ్ తన తండ్రి నుండి చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) క్రూర మృగాల తోళ్ళను ఉపయోగించ రాదని వారించారు.

(అబూ దావూద్, తిర్మిజీ, నసాయీలు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

తిర్మిజీలోని వేరొక ఉల్లేఖనంలో, "క్రూర మృగాల తోళ్ళపై కూర్చోవద్దని వారించారు" అని ఉంది.

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావం ఇంతకు ముందు వివరించబడిన హదీసు భావం కన్నా విస్తృతంగా ఉంది. ఇందులో అన్నిరకాల క్రూరమృగాల తోళ్ళ వాడకాన్ని, వాటితో ప్రయోజనం పొందటాన్ని నిషేధించటం జరిగింది. క్రూరమృగాల తోళ్ళను ఎంత పరిశుభ్రం చేసినా వాటి వెంట్రుకలు అశుద్ధంగానే ఉంటాయనీ, అందుకే వాటి వాడకం నిషేధించబడిందనీ కొంతమంది పండితులు అభిప్రాయపడ్డారు. మరికొంతమంది ఈ నిషేధం పరిశుభ్రం చేయబడని తోళ్ళకు సంబంధించినదని అన్నారు. ఇంకొంతమంది పండితులు ఈ హదీసు గురించి వ్యాఖ్యానిస్తూ, "గర్విష్టులు, అహంకారులు క్రూర మృగాల తోళ్ళతో చేయబడిన బట్టలు ధరిస్తారు. కనుక ముస్లింలను వారిని అనుకరించకుండా ఉంచాలన్నదే ఈ నిషేధం ఉద్దేశ్యం" అని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా అల్లామా షౌకానీ (రహ్మతుల్లై) చెప్పిన మాటలు గమనార్హమైనవి. ఆయన ఇలా అన్నారు :

"ఈ హదీసులోని వారింపు విస్తృతార్థంలో ఉంది. అంటే క్రూరమృగాల తోళ్ళు - అవి పరిశుభ్రం చేయబడినవయినా, చేయబడనివయినా వాటి వాడకం నిషిద్ధం. ఈ హదీసు "పరిశుభ్రం చేస్తే ఏ చర్మమయినా పరిశుభ్రమయిపోతుంది" అన్న హదీసు పరిధిలోకి రాదు. ఇందులోని నిషేధాజ్ఞే ఓ ప్రత్యేకమైన ఆదేశం. కనుక క్రూరమృగాల చర్మాలు ఎట్టి పరిస్థితుల్లోనయినా అశుద్ధంగానే ఉంటాయి. వాటిని ఉపయోగించటం ధర్మసమ్మతం కాదు.

125వ అధ్యాయం

١٢٥ ـ بَابُ مَا يَقُولُ إِذَا لَبِسَ ثَوْباً جَدِيداً أَوْ نَعْلاً أَوْ نَحْوَهُ

కొత్త బట్టలు, కొత్త చెప్పులు మొదలగునవి తొడుక్కున్నప్పుడు ఏమని పలకాలి?

٨١٣ ـ عن أبي سعيد الخُدْرِيِّ رضيَ اللهُ عنه قال: كانَ رسُولُ اللهِ ﷺ إِذَا اسْتَجَدَّ ثَوْباً سَمَّاهُ بِاسْمِهِ ـ عِمَامَةً، أَوْ قَمِيصاً، أَوْ رِدَاءً ـ يَقُولُ: «اللَّهُمَّ! لَكَ الحَمْدُ أَنْتَ كَسَوْتَنِيهِ، أَسْأَلُكَ خَيْرَهُ وَخَيْرَ مَا صُنِعَ لَهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهِ وَشَرِّ مَا صُنِعَ لَهُ». رواهُ أبو داود والترمذي وقال: حديث حسن.

813. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) క్రొత్త బట్టలు ధరించినప్పుడు - తలపాగాగాని, చొక్కాగాని, దుప్పటిగాని - అది ఏదయినా సరే దాని పేరు తీసుకొని ఈ విధంగా ప్రార్థించేవారు :

అల్లాహుమ్మ లకల్‌హమ్దు అంత కసౌతనీహి, అస్‌అలుక ఖైరహూ. వ ఖైర మా సునిఅ లహూ, వ అవూజు బిక మిన్ షర్రిహీ వ షర్రి మా సునిఅ లహూ."

"దేవా! స్తోత్రాలన్నీ నీకే చెల్లుతాయి. నీవే నాకు ఈ వస్త్రాన్ని తొడిగించావు. నాకు దీని ప్రయోజనాన్ని, దేనికోసం ఇది తయారు చేయబడిందో దాని ప్రయోజనాన్ని ప్రసాదించమని కోరుకుంటున్నాను. ఇంకా దీని కీడు నుండి, దేని కోసం ఇది తయారుచేయబడిందో దాని కీడు నుండి నీ శరణు వేడుతున్నాను."

(అబూ దావూద్, తిర్మిజీ -హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని వస్త్రధారణ అధ్యాయాలు)

126వ అధ్యాయం

١٢٦ - بَابُ اسْتِحْبَابِ الابْتِدَاءِ بِالْيَمِينِ فِي اللِّبَاسِ

దుస్తులు ధరించేటప్పుడు కుడివైపు నుండి ఆరంభించాలి

هذا الباب قد تقدم مقصوده وذكرنا الأحاديث الصحيحة فيه.

ఈ అధ్యాయానికి సంబంధించిన అనేక ప్రామాణికమైన హదీసుల్ని ఇంతకు ముందే పేర్కొన్నాం.

٤ ـ كِتَابُ آدَابِ النَّوْمِ وَالإِضْطِجَاعِ وَالْقُعُوْدِ وَالْمَجْلِسِ وَالْجَلِيْسِ وَالرُّؤْيَا

నాల్గవ ప్రకరణం
నిద్రపోవటం, పడుకోవటం, కూర్చోవటం, సమావేశం, ఇతరులతోపాటు కలిసి కూర్చోవటం స్వప్నాలకు సంబంధించిన ఆదేశాలు

127వ అధ్యాయం

١٤٧ ـ بَابُ مَا يَقُوْلُهُ عِنْدَ النَّوْمِ

నిద్రపోయేటప్పుడు చేయవలసిన ప్రార్థనలు

٨١٤ ـ عن الْبَرَاءِ بن عَازِبٍ رضي الله عنهما قال: كَانَ رسولُ اللهِ ﷺ إذا أَوَى إلى فِرَاشِهِ نَامَ عَلَى شِقِّهِ الأَيْمَنِ، ثُمَّ قال: «اللَّهُمَّ! أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَأَلْجَأْتُ ظَهْرِي إِلَيْكَ، رَغْبَةً وَرَهْبَةً إِلَيْكَ، لَا مَلْجَأَ وَلا مَنْجَى مِنْكَ إِلَّا إِلَيْكَ،

814. హజ్రత్ బరా ఇబ్నె ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) పడక మీద మేను వాల్చినప్పుడు కుడివైపు తిరిగిపడుకొని ఈ విధంగా ప్రార్థించే వారు:

"అల్లాహుమ్మ అస్లమ్‌తు నఫ్‌సీ ఇలైక, వ వజ్జహ్‌తు వజ్‌హీ ఇలైక, వ ఫవ్వజ్‌తు అమ్రీ ఇలైక, వ అల్‌జాతు జహ్‌రీ ఇలైక రగ్‌బతన్ వ రహ్‌మతన్ ఇలైక, లా మల్జఅ వలా మన్‌జా మిన్‌క ఇల్లా ఇలైక ఆమన్‌తు బికితాబికల్లజీ అన్‌జల్‌త వ నబియ్యికల్లజీ అర్‌సల్‌త."

(దేవా! నేను నా స్వయాన్ని నీకు సమర్పించుకుంటున్నాను. నా ముఖాన్ని నీ వైపుకు తిప్పుకున్నాను. నా వ్యవహా

آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ، وَنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ». رواه البخاري بهذا اللفظ في كتاب الأدب من صحيحه.

రాలన్నీ నీకు అప్పగించాను. నిన్ను కోరుకుంటూ, నీ ఆగ్రహానికి భయపడుతూ నీ శరణుజొచ్చాను. నీవు ఆశ్రయమిస్తే తప్ప మరెక్కడా ఆశ్రయం లేదు. నీవు రక్షణ కల్పిస్తే తప్ప రక్షణ పొందటానికి మరో చోటులేదు. నేను నీవు అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసించాను. నీవు పంపిన ప్రవక్తను నమ్మాను).

(ఇమామ్ బుఖారీ (రహ్మాలై) ఈ హదీసును ఈ వాక్యాలతో తన సహీహ్ గ్రంథంలోని సంస్కార ప్రకరణంలో పేర్కొన్నారు).

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి రోజు రాత్రి పడుకోబోయేముందు తమ విశ్వాసాన్ని, తమ ఇస్లాం ధర్మాన్ని, తాము అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని గురించి ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉండాలని ఈ హదీసులో బోధించబడింది. ప్రతి ముస్లిం ఈ విధంగా రాత్రి పూట ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉంటే పగటిపూట పనివేళల్లో కూడా అతనికి దైవాదేశాలు తప్పకుండా గుర్తుంటాయి. దీనిగురించి మరిన్ని వివరాల కొరకు 7వ అధ్యాయంలోని 80వ హదీసు చూడండి.

٨١٥ ـ وعنه قال: قال لي رسولُ اللهِ ﷺ: «إذا أَتَيْتَ مَضْجَعَكَ فَتَوَضَّأْ وُضُوءَكَ للصَّلاةِ، ثُمَّ اضْطَجِعْ عَلى شِقِّكَ الأيْمَنِ، وَقُلْ..» وَذَكَرَ نَحْوَهُ، وفيه: «وَاجْعَلْهُنَّ آخِرَ مَا تَقُولُ» متفق عليه.

815. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) నాకు ఇలా ఉపదేశించారు:

"నువ్వు పడకమీదకు వెళ్ళదలచుకున్నప్పుడు నమాజ్ కోసం వుజూ చేసుకునే విధంగా వుజూ చేసుకో. ఆ తర్వాత కుడి వైపుకు తిరిగి పడుకొని ఈ విధంగా ప్రార్థించు... (ఇంతకు ముందు హదీసులో పేర్కొన్న ప్రార్థన).

ఈ హదీసులో ఈ వాక్యం అదనంగా ఉంది: ఈ ప్రార్థనా వాక్యాలు నీ తుది పలుకులు కావాలి (అంటే. ఈ ప్రార్థన తరువాత నీ నోటి నుంచి ఎలాంటి ప్రాపంచిక విషయాలూ వెలువడరాదు).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని దైవధ్యాన ప్రకరణం)

٨١٦ - وعن عائشةَ رضيَ الله عنها قالت: كَانَ النَّبِيُّ ﷺ يُصَلِّي مِنَ اللَّيْلِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً، فَإِذَا طَلَعَ الْفَجْرُ صَلَّى رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ، ثُمَّ اضْطَجَعَ عَلَى شِقِّهِ الأَيْمَنِ حَتَّى يَجِيءَ المُؤَذِّنُ فَيُؤْذِنَهُ. متفقٌ عليه.

816. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట పదకొండు రకాతుల (తహజ్జుద్) నమాజ్ చేసేవారు. ఉషోదయం కాగానే సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజ్ చేసేవారు. ఆ తర్వాత కుడి వైపుకు తిరిగి పడుకునేవారు. ఆఖరికి ముఅజ్జిన్ వచ్చి ఫజ్ర్ నమాజ్‌కు వేళ అయిందని ఆయనకు తెలియపరిచేవాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట చేసే (ఖియాముల్లైల్ లేక తహజ్జుద్) నమాజు గురించి వివరించబడింది. విత్ర్‌తో కలిపి ఆ నమాజు మొత్తం పదకొండు రకాతులతో కూడి ఉండేదని ఆయనగారి సతీమణి హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) తెలిపారు. ఈ ఉల్లేఖనం సహీహ్ బుఖారీ గ్రంథంలో ఉంది. దాని ప్రకారం ఆయన రమజాన్ మాసంలోనయినా, ఇతర మాసాల్లోనయినా రాత్రిపూట చేసే నమాజు పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేయలేదు. ఎనిమిది రకాతులు ఖియాముల్లైల్ (దీనినే రమజానేతర మాసాల్లో తరావీహ్ అంటారు) మరియు మూడు రకాతులు విత్ర్. మొత్తం కలిపి పదకొండు రకాతులు.

ఫజ్ర్‌పూట రెండు రకాతుల సున్నత్ నమాజ్ చేసి కుడి ప్రక్కకు తిరిగి కాసేపు పడుకోవటం సున్నత్ అని కూడా పై హదీసు ద్వారా బోధపడుతోంది.

٨١٧ ـ وعن حُذَيْفَةَ رضي الله عنه قال: كان النبيُّ ﷺ إذا أَخَذَ مَضْجَعَهُ مِنَ اللَّيْلِ وَضَعَ يَدَهُ تَحْتَ خَدِّهِ، ثُمَّ يَقُولُ: «اللَّهُمَّ! بِاسْمِكَ أَمُوتُ وَأَحْيَا» وَإذا اسْتَيْقَظَ قالَ: «الحَمْدُ للهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإِلَيْهِ النُّشُورُ» رواه البخاري.

817. హజ్రత్ హుజైఫా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట తన పడకమీదకు చేరుకున్నాక తన (కుడి) చెంపక్రింద చెయ్యి పెట్టుకొని, "అల్లా హుమ్మ బిస్మిక అమూతు వ అహ్యా" (దేవా! నేను నీ పేరుతోనే మరణిస్తున్నాను. తిరిగి నీ పేరుతోనే బ్రతుకుతాను) అని ప్రార్థించేవారు. తర్వాత నిద్ర మేల్కొన్నప్పుడు, "అల్‌హమ్దు లిల్లా హిల్లజీ అహ్యానా బాదమా అమాతనా వ ఇలైహిన్నుషూర్" (స్తోత్రాలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి. ఆయన మమ్మల్ని మరణింపజేసిన తర్వాత తిరిగి బ్రతికించాడు. ఏదో ఒకరోజు మేమంతా ఆయన వైపుకే మరలిపోవలసి ఉన్నది)" అని పలికేవారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం)

٨١٨ ـ وعن يَعِيشَ بنِ طِخْفَةَ الْغِفَارِيِّ رضي الله عنه قال: قال أبي: بَيْنَمَا أَنَا مُضْطَجِعٌ في المَسْجِدِ عَلى بَطْني إذا رَجُلٌ يُحَرِّكُنِي بِرِجْلِهِ فقال: «إِنَّ هٰذِهِ ضِجْعَةٌ يُبْغِضُهَا اللهُ» قال: فَنَظَرْتُ، فَإِذا رسولُ اللهِ ﷺ. رواه أبو داود بإسنادٍ صحيحٍ.

818. తన తండ్రి తనకు ఈ విధంగా చెప్పారని హజ్రత్ యయీష్ బిన్ తిఖ్ఫా గిఫారీ (రజి) తెలియజేశారు : నేనొకసారి మస్జిద్‌లో బోర్లాపడుకొని ఉండగా ఎవరో తన కాలుతో నన్ను కదుపుతూ, "ఇలా పడుకుంటే దేవుడు ఆగ్రహిస్తాడు" అని అంటున్నారు. లేచి చూస్తే నా ప్రక్కన దైవప్రవక్త (సల్లం) ఉన్నారు. (అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సుననె అబూ దావూద్‌లోని నిద్ర ప్రకరణం)

ముఖ్యాంశాలు

బోర్లా పడుకోవటం అత్యంత అసహ్యకరమైన చేష్ట. సభ్యత సంస్కారాలకు విరుద్ధం. అంతేకాదు, నైతికంగా, వైద్యపరంగా కూడా దానివల్ల ఎన్నో నష్టాలున్నాయి.

٨١٩ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن رسولِ اللهِ ﷺ قال: «مَنْ قَعَدَ مَقْعَداً لَمْ يَذْكُرِ اللهَ تعالى فِيهِ، كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تعالى تِرَةٌ، وَمَنِ اضْطَجَعَ مَضْجَعاً لا يَذْكُرُ اللهَ تعالى فِيهِ، كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ» رواه أبو داود بإسنادٍ حسن. «التِّرَةُ» بكسر التاءِ المثناة من فوق، وهي: النَّقْصُ، وَقِيلَ: التَّبِعَةُ.

819. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒకచోట కూర్చొని అక్కడ దేవుణ్ణి స్మరించకపోతే దేవుని తరపునుండి ఆ చోటు అతని పాలిట తలవంపుగా పరిణమిస్తుంది. ఎవరయినా ఒకచోట పడుకొని అక్కడ దేవుణ్ణి స్మరించకపోతే దేవుని తరపు నుండి ఆ చోటు అతని పాలిట తల వంపుగా పరిణమిస్తుంది. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

128వ అధ్యాయం

١٢٨ - بَابُ جَوَازِ الاِسْتِلْقَاءِ عَلَى الْقَفَا وَوَضْعِ إِحْدَى الرِّجْلَيْنِ عَلَى الأُخْرَى إِذَا لَمْ يَخَفِ انْكِشَافَ الْعَوْرَةِ وَجَوَازِ الْقُعُودِ مُتَرَبِّعاً وَمُحْتَبِياً

వెల్లకిలా పడుకోవటం, ఆచ్ఛాదనం తొలగిపోదన్న నమ్మకముంటే, ఒక కాలిమీద మరొక కాలు పెట్టుకొని పడుకోవటం

٨٢٠ - عن عبدِ الله بنِ زيدٍ رضي الله عنهما أَنَّهُ رأى رسولَ اللهِ ﷺ مُسْتَلْقِياً في المَسْجِدِ، وَاضِعاً إِحْدَى رِجْلَيْهِ عَلى الأُخرَى. متفقٌ عليه.

820. తాను దైవప్రవక్త (సల్లం)ను మస్జిద్‌లో ఒక కాలి మీద మరొక కాలు పెట్టుకొని వెల్లకిలా పడుకొని ఉండగా చూశానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) తెలియజేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని మస్జిదుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

٨٢١ - وعن جابرِ بنِ سَمُرَةَ رضي الله عنه قال: كان النبيُّ ﷺ إِذَا صَلَّى الفَجْرَ تَرَبَّعَ في مَجْلِسِهِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ حَسْنَاءَ. حديث صحيح، رواه أبو داود وغيره بأسانيد صحيحة.

821. హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ నమాజ్ ముగించుకున్నాక సూర్యుడు బాగా వెలుతురుతో ఉదయించేదాకా ఆ చోట్లోనే బాసికపట్టు వేసుకొని కూర్చొనే వారు. (అబూదావూద్ తదితరులు ఈ హదీసును దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు).

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం, సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం).

ముఖ్యాంశాలు

బాసికపట్టు వేసుకొని కూర్చోవటం, ఫజ్ర్ నమాజ్ తర్వాత సూర్యోదయం వరకు మస్జిద్‌లోనే ఉండటం పుణ్యప్రదమని పై హదీసు ద్వారా బోధపడుతోంది. అంటే అలా చేయటం తప్పనిసరి కాదు, చేస్తే పుణ్యం లభిస్తుంది.

٨٢٢ ـ وعن ابن عمرَ رضي الله عنهما قال: رأيتُ رسولَ اللهِ ﷺ بِفِنَاءِ الكَعْبَةِ مُحْتَبِياً بِيَدَيْهِ هكَذا. وَوَصَفَ بِيَدَيْهِ الاحْتِبَاءَ، وَهُوَ القُرْفُصَاءُ. رواه البخاري.

822. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాబా గృహ ప్రాంగణంలో ఈ విధంగా చేతులు కట్టుకొని ఇహ్తిబా పద్ధతిలో కూర్చొని ఉండగా నేను చూశాను.

ఇబ్నె ఉమర్ (రజి) ఇహ్తిబా పద్ధతి ఎలా ఉంటుందో చూపించారు. అది ఖుర్‌ఫుసా పద్ధతిలాగుంది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పిరుదుల ఆధారంగా కూర్చొని తొడల్ని నిలబెట్టి చేతులు కాళ్ళకు చుట్టుకోవటాన్ని ఇహ్తిబా లేక ఖుర్‌ఫుసా పద్ధతి అని అంటారు.

٨٢٣ ـ وعن قَيْلَةَ بنتِ مَخْرَمَةَ رضي الله عنها قالت: رَأَيْتُ النبيَّ ﷺ وَهُوَ قَاعِدٌ القُرْفُصَاءَ، فَلَمَّا رَأَيْتُ رسولَ اللهِ ﷺ المُتَخَشِّعَ في الجِلْسَةِ أُرعِدْتُ مِنَ الفَرَقِ. رواه أبو داود، والترمذي.

823. హజ్రత్ ఖైలా బిన్తె మఖ్‌రమా (రజి.అన్‌హా) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం)ను ఖుర్‌ఫుసా పద్ధతిలో ఒదిగికూర్చొని ఉండగా చూశాను. ఆయన అణకువను చూసి నేను ఆ సమయంలో భయంతో వణికిపోయాను. *(అబూ దావూద్, తిర్మిజీ)*

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

٨٢٤ ـ وعنِ الشَّرِيدِ بنِ سُوَيدٍ رضي الله عنه قال: مَرَّ بي رسولُ اللهِ ﷺ وَأَنَا جَالِسٌ هٰكَذا، وَقَدْ وَضَعْتُ يَدِيَ اليُسْرَى خَلْفَ ظَهْرِي، وَاتَّكَأْتُ عَلى أَلْيَةِ

824. హజ్రత్ షరీద్ బిన్ సులైద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నా సమీపం నుంచి వెళ్ళారు. ఆ సమయంలో నేను ఈ విధంగా అనగా

يَدِي فقال: «أتَقْعُدُ قِعْدَةَ المَغْضُوبِ عَلَيْهِمْ؟!» رواه أبو داود بإسنادٍ صحيح.

ఎడమచేతిని వీపు వెనకాల పెట్టుకొని బొటనవ్రేలి క్రింది భాగం ఆధారంగా కూర్చొని ఉన్నాను.

దైవప్రవక్త (సల్లం) ఆ పద్ధతిలో కూర్చోవటం చూసి, "దైవాగ్రహానికి గురయిన వారి మాదిరిగా కూర్చుంటున్నావా?" అని నన్ను మందలించారు. (అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవాగ్రహానికి గురయినవారంటే యూదులు, క్రైస్తవులు అని అర్థం. కూర్చునే ప్రత్యేక పద్ధతుల్లో వారిని అనుకరించకూడదని ఈ హదీసు ఉద్దేశ్యం. ప్రతిజాతికీ తన అస్తిత్వాన్ని కాపాడుకోవటానికి, తమ ఆత్మగౌరవాన్ని రక్షించుకోవటానికి అన్య జాతులను అనుకరించకుండా ఉండటం చాలా అవసరం. అందుకనే ముస్లింలు దైనందిన అలవాట్లు, వేషభూషణ మొదలగు విషయాల్లో పీలైనంతవరకు అవిశ్వాసుల్ని వ్యతిరేకించాలని ఈ హదీసు మనకు తెలియజేస్తోంది.

129వ అధ్యాయం

١٢٩ - بَابٌ فِي آدَابِ الْمَجْلِسِ وَالْجَلِيس

సమావేశ నియమాలు

٨٢٥ - عن ابن عُمَرَ رضي الله عنهما قال: قال رسولُ الله ﷺ: «لا يُقِيمَنَّ أَحَدُكُمْ رَجُلاً مِنْ مَجْلِسِهِ ثُمَّ يَجْلِسُ فِيهِ، وَلٰكِنْ تَوَسَّعُوا وَتَفَسَّحُوا» وَكَانَ ابنُ عُمَرَ إذا قامَ له رَجُل مِنْ مَجْلِسِهِ لَمْ يَجْلِسْ فِيهِ. متفقٌ عليه.

825. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరూ (సమావేశంలో) ఇతరుల్ని లేపి వారి చోట్లో కూర్చోరాదు. అంతగా అవసరమయితే ఇతరులకు కూడా చోటు దొరికేలా, సర్దుకొని కూర్చోండని చెప్పండి.

ఇబ్నె ఉమర్ (రజి)ని చూసి సమావేశంలో ఎవరయినా ఆయనకు చోటు కల్పించటానికి లేచి నించుంటే, ఆయన ఆ చోట్లో కూర్చునేవారు కారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

సభలు, సమావేశాలు జరిగినప్పుడు ఒక వ్యక్తి ముందుగా వచ్చి ఒకచోట కూర్చుంటే ఆ తర్వాత వచ్చినవారు అతడ్ని లేపి ఆ చోట్లో కూర్చోవటం సమ్మతం కాదని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా ఎవరయినా తమ సరుకు అమ్ముకోవటానికి లేక మరేదయినా పనిచేయటానికి బజారులు, సంతలు తదితర ప్రదేశాలకు ముందుగా వెళ్ళి ఒక చోటును నిర్ణయించుకుంటే, ఆ చోట్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవటానికి వారే ఎక్కువ అర్హులుగా పరిగణించబడతారు. ఇతరులెవరయినా వచ్చి ఆ చోట్లో కూర్చోవటానికి ప్రయత్నిస్తే మొదటగా వచ్చినవారికి వారిని ఆపే హక్కు ఉంటుంది. అయితే ప్రభుత్వ స్థలాల దురాక్రమణను నియంత్రించే విషయంలో ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి అధికారం ఉంటుంది.

٨٢٦ - وعن أبي هُريرةَ رضيَ الله

826. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒకచోట

عنه أنَّ رسولَ الله ﷺ قال: «إذا قامَ أَحَدُكُمْ مِنْ مَجْلِسٍ، ثُمَّ رَجَعَ إِلَيْهِ، فَهُوَ أَحَقُّ بِهِ» رواه مسلم.

కూర్చొని లేస్తే, తిరిగొచ్చిన తర్వాత ఆ చోట్లో కూర్చోవటానికి అందరికన్నా అతనే ఎక్కువ అర్హుడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

٨٢٧ - وعن جابرِ بنِ سَمُرَةَ رضيَ اللهُ عنهما قال: كُنَّا إِذَا أَتَيْنَا النَّبيَّ ﷺ، جَلَسَ أَحَدُنَا حَيْثُ يَنْتَهي. رواه أبو داود، والترمذي وقال: حديث حسن.

827. హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం : మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళినప్పుడు మాలో ప్రతి ఒక్కడు (సమావేశంలో) ఎక్కడివరకు వెళ్ళగలుగుతాడో (ఎక్కడ స్థలం దొరుకుతుందో) అక్కడే కూర్చునేవాడు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

٨٢٨ - وعن أبي عبدِ الله سَلمَان الفارسيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «لا يَغْتَسِلُ رَجُلٌ يَوْمَ الجُمُعَةِ وَيَتَطَهَّرُ مَا اسْتَطَاعَ مِنْ طُهْرٍ، وَيَدَّهِنُ مِنْ دُهْنِهِ أَوْ يَمَسُّ مِنْ طِيبِ بَيْتِهِ، ثُمَّ يَخْرُجُ فَلا يُفَرِّقُ بَيْنَ اثْنَيْنِ، ثُمَّ يُصَلِّي مَا كُتِبَ لَهُ، ثُمَّ يُنْصِتُ إِذَا تَكَلَّمَ الإِمَامُ، إِلَّا غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الجُمُعَةِ الأُخْرَى» رواه البخاري.

828. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ సల్మాన్ ఫార్సీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఏ వ్యక్తి అయినా జుమా రోజు గుసుల్ (స్నానం) చేసి, వీలైనంత వరకు శుచీశుభ్రతలు పాటించి, ఇంట్లో ఉన్న నూనె రాసుకొని లేక పరిమళం పూసుకొని, ఆ తర్వాత (జుమా ఆరాధన కోసం) ఇంటి నుండి వెళ్ళి (మస్జిద్‌లోకి ప్రవేశించిన తర్వాత) అక్కడ ఏ ఇద్దరి మధ్యలోనూ జొర బడకుండా, తనకోసం రాసిపెట్టబడిన నమాజ్ చేసి, ఇమామ్ ఖుత్బా (ఉపన్యాసం) ఇచ్చినప్పుడు మౌనం వహిస్తే, ఆ జుమా నుండి మరో జుమా వరకు అతని వల్ల జరిగే (చిన్న చిన్న) పాపాలన్నీ క్షమించబడతాయి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడే ముఖ్య విషయాలు ఇవి :

1. జుమా రోజు చేసే తలంటు స్నానానికి ఎంతో విశిష్ఠత ఉంది. అందుకే కొంతమంది పండితులు దానిని 'ముస్తహబ్' (అభిలషణీయమైనది)గా భావిస్తే, మరికొంతమంది దాన్ని 'వాజిబ్' (తప్పనిసరి)గా తలపోశారు.
2. ఈ తలంటు పోసుకునే సమయం జుమా రోజు ఉషోదయం నుండి సూర్యుడు నడినెత్తి నుండి వాలేవరకు ఉంటుంది. అంటే జుమా నమాజుకు ముందు ఎప్పుడైనా గుసుల్ (స్నానం) చేయవచ్చు.
3. జుమా రోజు నువానన గల నూనెలు, అత్తరు లాంటి సుగంధ ద్రవ్యాలు ఉపయోగించటం అభిలషణీయం.
4. మస్జిద్‌లో ఎక్కడ చోటు దొరికితే అక్కడ కూర్చోవాలి. అంతేగాని ప్రజల భుజాల మీద నుంచి గెంతుతూ ముందుకు వెళ్ళకూడదు. జనం మధ్యలో జొరబడి కూర్చోరాదు.
5. జుమా రోజు మస్జిద్‌లోకి ప్రవేశించిన తర్వాత అన్నిటికన్నా ముందు రెండు రకాతుల నమాజ్ చేయాలి. ఆఖరికి ఖతీబ్ ఖుత్బా (ఉపన్యాసం) ఇస్తున్నప్పుడయినా సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజ్ చేసుకున్న తర్వాతే కూర్చోవాలి.
6. పై నియమాలన్నీ పాటించి జుమా నమాజ్ చేస్తే ఆ జుమా నుండి మరో జుమా వరకు మనిషి వల్ల జరిగే చిన్న చిన్న పాపాలన్నీ మన్నించబడతాయి.

٨٢٩ - وعن عَمْرِو بنِ شُعَيْبٍ عن أَبِيهِ عن جَدِّهِ رضي الله عنه أن رَسولَ الله ﷺ قال: «لا يَحِلُّ لِرَجُلٍ أَنْ يُفَرِّقَ بَيْنَ اثْنَيْنِ إِلَّا بِإِذْنِهِمَا» رواه أبو داود، والترمذي وقال: حديث حسن. وفي روايةٍ لأبي داود: «لَا يُجْلَسُ بَيْنَ رَجُلَيْنِ إلا بِإِذْنِهِمَا».

829. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : కలిసి కూర్చున్న ఇద్దరు వ్యక్తులను వారి అనుమతి లేకుండా విడదీయటం ఏ మనిషికీ సమ్మతం కాదు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

అబూ దావూద్‌లోని వేరొక ఉల్లేఖనంలో, "ఇద్దరు వ్యక్తుల మధ్య వారి అనుమతి లేకుండా కూర్చోకూడదు" అని ఉంది.

(సుననె అబూ దావూద్, సుననె తిర్మిజీలలోని సంస్కార ప్రకరణాలు)

٨٣٠ ـ وعن حُذَيفَةَ بنِ اليَمَانِ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ لَعَنَ مَنْ جَلَسَ وَسَطَ الحَلْقَةِ. رواه أبو داودَ بإسنادٍ حسن. وروى الترمذي عن أبي مِجْلَزٍ: أَنَّ رَجُلاً قَعَدَ وَسَطَ حَلْقَةٍ، فقال حُذَيْفَةُ: مَلْعُونٌ عَلى لِسَانِ مُحَمَّدٍ ﷺ ـ أَوْ: لَعَنَ اللهُ عَلى لِسَانِ مُحَمَّدٍ ﷺ ـ مَنْ جَلَسَ وَسَطَ الحَلْقَةِ. قال الترمذي: حديث حسن صحيح.

830. హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (రజి) కథనం ప్రకారం వలయాకాలంలో ఉండే సమావేశం మధ్యలో కూర్చొనే వాణ్ణి దైవప్రవక్త (సల్లం) శపించారు.

(అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు)

తిర్మిజీ అబూ మిజ్‌లజ్ నుండి చేసిన కథనం ఇలా ఉంది : వలయాకారంలో ఉన్న సమావేశం మధ్యలో కూర్చొని ఉన్న ఒక వ్యక్తిని చూసి హుజైఫా (రజి) ఇలా అన్నారు:

"వలయాకారంలో ఉండే సమావేశం మధ్యలో కూర్చునేవాడు ముహమ్మద్ (సల్లం) నోట శాపగ్రస్తుడవుతాడు లేదా దేవుడు అతడ్ని ముహమ్మద్ (సల్లం) నోట శపిస్తాడు." (తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలలోని సంస్కార అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

సమావేశంలో కూర్చొని ఉన్న జనం మధ్య జొరబడకూడదనే ఈ హదీసు భావం కూడాను. అలా చేయటం సభ్యత అనిపించుకోదు. పైగా సభా నియమాలను ఉల్లంఘించినట్లవుతుంది.

ఈ సందర్భంగా గమనార్హమైన విషయం ఏమిటంటే ఈ హదీసుని వివరించిన ఉల్లేఖకుల పరంపరలో ఒకచోట లింకు తెగి వుందని షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) అన్నారు. ఎందుకంటే అబూ మిజ్‌లజ్ (ఈయన అసలు పేరు లాహిఖ్ బిన్ హుమైద్) హజ్రత్ హుజైఫా (రజి) నుండి ఈ హదీసు వినలేదని చారిత్రక ఆధారాల ద్వారా నిరూపితమయింది. అయినప్పటికీ ఇందులోని భావాన్ని ప్రామాణికమైన హదీసులు బలపరుస్తున్నాయి.

٨٣١ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «خَيْرُ المَجَالِسِ أَوْسَعُهَا». رواه أبو داود بإسناد صحيح على شرطِ البخاري.

831. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తెలియ జేశారు : విశాలంగా ఉండే సమావేశాలే అత్యుత్తమ సమావేశాలు.

(అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారా లతో, బుఖారీ నియమాలననుసరించి ఉల్లేఖించారు)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

సమావేశం జరిగే స్థలం గనక ఇరుకుగా ఉంటే ఆ సమావేశానికి హాజరయ్యే జనం నానా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అదే సమావేశపు స్థలం విశాలంగా ఉంటే జనం ప్రశాంతంగా కూర్చొని అక్కడ బోధింపబడే విషయాలు వింటారు. బయటినుంచి వచ్చేవారికి కూడా కూర్చోవటానికి తగినంత చోటు లభిస్తుంది. అన్నిటినీ మించి సభకు అంతరాయం కలగకుండా ఉంటుంది.

٨٣٢ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَنْ جَلَسَ في مَجْلِسٍ، فَكَثُرَ فِيهِ لَغَطُهُ فقال قَبْلَ أَنْ يَقُومَ مِنْ مَجْلِسِهِ ذلكَ: سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ، أَشْهَدُ أَنْ لا إِلَهَ إِلَّا أَنْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ؛ إِلَّا غُفِرَ لَهُ مَا كان في مَجْلِسِهِ ذلكَ». رواه الترمذي وقال: حديث حسن صحيح.

832. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒక సమావేశంలో కూర్చొని ఎన్నో వ్యర్థమైన మాటలు మాట్లాడి, తిరిగి ఆ సమావేశం నుండి లేచేముందు, "సుబ్‌హానకల్లా హుమ్మ వ బిహమ్దిక, అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లా అన్‌త, అస్తగ్‌ఫిరుక వ అతూబు ఇలైక్ (దేవా! నీవు నీ స్తోత్ర సమేతంగా పరిశుద్ధుడవు. నీవు తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నేను నిన్ను క్షమాభిక్ష పెట్టమని వేడుకుంటున్నాను. నా వల్ల జరిగిన పాపాలపై పశ్చాత్తాపపడుతూ నీ వైపుకు మరలుతున్నాను)" అని అంటే

ఆ సమావేశంలో అతని వల్ల జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణం)

٨٣٣ ـ وعن أبي بَـرْزَةَ رضي الله عنه قال: كَانَ رسولُ اللهِ ﷺ يقولُ بِأَخَرَةٍ إذا أَرَادَ أَنْ يَقُومَ مِنَ المَجْلِسِ: «سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ، أَشْهَدُ أَنْ لا إِلٰهَ إِلَّا أَنْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ» فقال رجلٌ: يا رسولَ الله! إِنَّكَ لَتَقُولُ قَوْلًا مَا كُنْتَ تَقُولُهُ فِيمَا مَضَى؟ قال: «ذلكَ كَفَّارَةٌ لِمَا يَكُونُ في المَجْلِسِ» رواه أبو داودَ. ورواه الحاكم أبو عبدِ اللهِ في «المستدرك» من رواية عائشةَ رضي الله عنها وقال: صحيح الإسناد.

833. హాజ్రత్ అబూ బర్జా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఏదయినా సమావేశం నుండి లేవదలచుకున్నప్పుడు చివర్లో ఈ విధంగా ప్రార్థించేవారు:

"దేవా! నీవు నీ స్తోత్రసమేతంగా పరిశుద్ధుడవు. నీవు తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. క్షమాభిక్ష పెట్టమని నిన్ను వేడుకుంటున్నాను. నా వల్ల జరిగిన పాపాలపై పశ్చాత్తాప పడుతూ నీ వైపుకు మరలుతున్నాను."

ఒకసారి ఓ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) ఈ ప్రార్థనా వాక్యాలు పఠిస్తుండగా విని, "దైవప్రవక్తా! మీరు ఇవ్వాళ మునుపు ఎన్నడూ పఠించని వాక్యాలు పఠించారేమిటి?" అని అడిగాడు. అందుకాయన "ఈ వాక్యాలు సమావేశంలో జరిగే తప్పులకు పరిహారమవుతాయి" అని చెప్పారు.

(అబూ దావూద్, ముస్తద్రక్ హాకిమ్ - హాకిమ్ దీని పరంపరను దృఢమైనదిగా ఖరారు చేశారు).

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) నోటి నుండి వ్యర్థమైన మాటలు ఎన్నడూ వెలువడలేదు. అయినప్పటికీ ఆయన సమావేశం పూర్తి కాగానే పశ్చాత్తాపంతో కూడిన వేడుకోలు వచనాలు పఠించేవారు. దైవాన్ని స్తుతించటానికి, ఆయన పవిత్రతను, ఔన్నత్యాన్ని కొనియాడటానికి,

ముఖ్యంగా తన అనుచర సమాజానికి బోధించే ఉద్దేశ్యంతోనే ఆయన అలా చేసేవారు. కనుక మనం ఆయన సంప్రదాయాన్ని తప్పకుండా పాటించాలి.

٨٣٤ ـ وعن ابن عمرَ رضي الله عنهما قال: قلَّما كان رسولُ الله ﷺ يَقُومُ مِن مَجْلِسٍ حَتَّى يَدْعُوَ بهؤلاء الدَّعَوَاتِ: «اللَّهُمَّ! اقْسِمْ لَنَا مِنْ خَشْيَتِكَ مَا تَحُولُ بِهِ بَيْنَنَا وَبَيْنَ مَعَاصِيكَ وَمِنْ طَاعَتِكَ مَا تُبَلِّغُنَا بِهِ جَنَّتَكَ وَمِنَ اليَقِينِ مَا تُهَوِّنُ عَلَيْنَا مَصَائِبَ الدُّنْيَا. اللَّهُمَّ! مَتِّعْنَا بِأَسْمَاعِنَا، وَأَبْصَارِنَا، وَقُوَّتِنَا مَا أَحْيَيْتَنَا، وَاجْعَلْهُ الوَارِثَ مِنَّا، وَاجْعَلْ ثَأْرَنَا عَلى مَنْ ظَلَمَنَا وَانْصُرْنَا عَلى مَنْ عَادَانَا، وَلا تَجْعَلْ مُصِيبَتَنَا في دِينِنَا، وَلا تَجْعَلِ الدُّنْيَا أَكْبَرَ هَمِّنَا، وَلا مَبْلَغَ عِلمِنَا، وَلا تُسَلِّطْ عَلَيْنَا مَنْ لا يَرْحَمُنَا» رواه الترمذي وقال: حديث حسن.

834. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఏదయినా సమావేశం ముగిసిన తర్వాత ఈ విధంగా ప్రార్థించకుండా లేచి వెళ్ళిపోవ టమనేది బహు అరుదు.

"దేవా! పాపాలకు ఒడిగట్టకుండా మమ్మల్ని అడ్డుకునేటంతటి పాపభీతిని మా కు ప్రసాదించు. మమ్మల్ని నీ స్వర్గంలోకి ప్రవేశింపజేసేటంతటి విధేయతా భావాన్ని మాలో కలిగించు. ఇహలోకంలో ఎదురయ్యే కష్టాలను అవలీలగా భరించగలిగే విధంగా మాలో (ధర్మం పట్ల) నమ్మకాన్ని పెంపొందించు. దేవా! నీవు మాకు బ్రతుకనిచ్చినంత కాలం మా చెవులద్వారా, కళ్ళద్వారా ఇతర శక్తుల ద్వారా మాకు ప్రయోజ నాన్ని చేకూర్చు. ఇంకా ఆ ప్రయోజనానికి మమ్మల్ని వారసులుగా చెయ్యి (అంటే జీవితాంతం మా శరీరా వయవాలు ఆరోగ్యంగా ఉండేటట్లు చెయ్యి). మాపై దౌర్జన్యం జరిపే వ్యక్తికి నీవు ప్రతీకారం చెయ్యి. శత్రువులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు. ధార్మిక వ్యవహారాల్లో మమ్మల్ని కష్టాల పాల్జేయకు. ప్రాపంచిక సౌఖ్యాన్ని మా జీవితాల ఉన్నతాశ యంగా, మా విద్యార్జనకు గమ్యంగా చేయకు. మాపై దయజూపని వ్యక్తికి మాపై అధికారం ఇవ్వకు.

(తిర్మిజీ - హసన్)

(సుననె తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయాలు)

٨٣٥ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَا مِن قَوْمٍ يَقُومُونَ مِنْ مَجْلِسٍ لا يَذْكُرُونَ اللهَ تعالى فِيهِ، إلَّا قَامُوا عَنْ مِثْلِ جِيفَةِ حِمَارٍ، وَكانَ لَهُمْ حَسرَةً». رواه أبو داود بإسنادٍ صحيح.

835. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ఎవరయినా ఒక సమావేశంలో కూర్చొని దేవుణ్ణి స్మరించకుండా లేచి వెళ్ళిపోతే, వారు చనిపోయిన గాడిద శవం దగ్గరినుండి లేచి వెళ్ళిపోయారను కోవాలి. ఇంకా ఆ సమావేశం వారి పాలిట దుఃఖదాయకంగానూ పరిణమిస్తుంది.

(అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)

(సునన్ అబూ దావూద్ - సంస్కార ప్రకరణం)

٨٣٦ ـ وعنه عن النبيِّ ﷺ قال: «مَا جَلَسَ قَوْمٌ مَجْلِساً لَمْ يَذْكُرُوا اللهَ تعالى فِيهِ وَلَمْ يُصَلُّوا عَلى نَبِيِّهِمْ فِيهِ، إلَّا كَانَ عَلَيْهِمْ تِرَةً، فَإنْ شَاءَ عَذَّبَهُمْ، وَإنْ شَاءَ غَفَرَ لَهُم» رواه الترمذي وقال: حديث حسن.

836. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒక సమావేశంలో కూర్చొని దేవుణ్ణి స్మరించకుండా, తమ ప్రవక్త కోసం ప్రార్థించకుండా లేచి వెళ్ళిపోతే, ఆ సమావేశం వారి పాలిట దుఃఖ దాయకంగా పరిణమిస్తుంది. దేవుడు వారిని శిక్షించవచ్చు లేదా మన్నించనూవచ్చు. అది ఆయనిష్టం. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'తిరతున్' అనే పదం వాడబడింది. తిరతున్ అంటే దుఃఖదాయకం అని అర్థం. కొంతమంది దాన్ని నరకానికి గొనిపోయేది అని కూడా అనువదించారు. అంటే సమావేశంలో కూర్చొని దేవుణ్ణి స్మరించకపోతే, దైవప్రవక్త (సల్లం) కోసం ప్రార్థించకపోతే, ఆ సమావేశం వల్ల పుణ్యం లభించకపోగా, సమావేశంలో పాల్గొన్నవారిని అది నరకానికి గొనిపోతుంది. అందుకే కొంతమంది పండితులు సమావేశాల్లో కూర్చున్నప్పుడు తప్పనిసరిగా దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపాలని అభిప్రాయపడ్డారు.

٨٣٧ ـ وعنه عن رسولِ اللهِ ﷺ قال: «مَنْ قَعَدَ مَقعَداً لَمْ يَذْكُرِ اللهَ تعالى فِيهِ كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ وَمَنِ اضْطَجَعَ مَضْجَعاً لا يَذْكُرُ اللهَ تعالى فِيهِ كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ» رواه أبو داود . وقد سبق قريباً، وشرحنا «التِّرَةَ» فِيهِ.

837. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒకచోట కూర్చొని అక్కడ (ఒక్క సారయినా) దేవుణ్ణి స్మరించకపోతే, దేవుని తరఫునుండి ఆ కూర్చోవటం అతని పాలిట సిగ్గుచేటుగా పరిణమిస్తుంది. అలాగే ఎవరయినా ఒకచోట పడుకొని అక్కడ దేవుణ్ణి స్మరించకపోతే, దేవుని తరఫునుండి ఆ పడుకోవటం అతని పాలిట సిగ్గుచేటుగా పరిణమిస్తుంది. *(అబూ దావూద్)*

(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి సర్వకాల సర్వావస్థల్లోనూ దైవం పట్ల ఏమరుపాటుకు లోనుకాకుండా అనునిత్యం ఆయన్ని స్మరిస్తూ ఉండాలన్నదే పై హదీసులన్నిటి సారాంశం. దాసుడు తనకు మంచి జరిగినా, చెడు జరిగినా, కష్టాలొచ్చినా సుఖాలు స్వాగతించినా, పస్తులుండవలసి వచ్చినా పరమాన్నాలు తినే అదృష్టం కలిగినా అన్నివేళల్లోనూ దైవాన్ని తలచుకుంటూ ఉండాలి. ఒక్క క్షణమైనా దైవాన్ని విస్మరించకూడదు. క్షణిక విస్మరణమే ఒక్కోసారి మనిషిని దైవాజ్ఞల్ని ఉల్లంఘించేలా, దేవుని హద్దుల్ని అతిక్రమించేలా చేస్తుంది సుమా!

ఇంకో విషయం ఏమిటంటే సాధారణంగా ప్రజలు ఒకచోట సమావేశమై కూర్చున్నప్పుడు అక్కడ లేని వారి గురించి చాడీలు చెప్పుకోవటం, దురనుమానాలు రేకెత్తించటం, నీలాపనిందలు మోపటం లాంటి చేష్టలకు పాల్పడుతూ ఉంటారు. దానివల్ల ప్రజల మధ్య విద్వేషం, వైషమ్యాలు చెలరేగి సమాజంలో సమైక్యతా భావం నశించే ప్రమాదముంది. అదే దైవనామ స్మరణ జరిగే సమావేశాల్లోనయితే సభ్యులు అలాంటి కుచేష్టలకు పాల్పడరని ఆశించవచ్చు. అందుకే సభలు, సమావేశాలు ఆఖరికి ఒంటరిగా కూర్చున్నప్పుడు కూడా దైవాన్ని స్మరించాలని తాకీదు చేయబడింది.

130వ అధ్యాయం

١٣٠ ـ بَابُ الرُّؤْيَا وَمَا يَتَعَلَّقُ بِهَا

స్వప్నాలు, వాటికి సంబంధించిన విషయాలు

قال الله تعالى: ﴿ وَمِنْ ءَايَٰتِهِۦ مَنَامُكُم بِٱلَّيْلِ وَٱلنَّهَارِ ﴾ [الروم: ٢٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "దేవుని సూచనలలో మీరు రాత్రి, పగలు నిద్ర పోవటం కూడా ఒకటి." *(అర్ రూమ్ : 23)*

٨٣٨ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «لَمْ يَبْقَ مِنَ النُّبُوَّةِ إِلَّا المُبَشِّرَاتُ» قالوا: وَمَا المُبَشِّرَاتُ؟ قال: «الرُّؤْيَا الصَّالِحَةُ» رواه البخاري.

838. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు హితబోధ చేస్తూ, "ప్రవక్త పదవి (నబువ్వత్) భాగాలలో ఇక శుభవార్తాహరులు మాత్రమే మిగిలున్నారు" అని చెప్పారు.

అది విని అనుచరులు సందేహపడుతూ, "శుభవార్తాహరులంటే ఎవరు?" అని అడిగారు. దానికాయన "శుభ వార్తా హరులంటే మంచి కలలు" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కలలో మనిషి భయంకరమైన, బాధాకరమైన, సంతోషకరమైన, ఉత్సాహకరమైన దృశ్యాలెన్నో చూస్తుంటాడు. కొన్నిసార్లు భవిష్యత్తులో జరగబోయే సంఘటనలు ముందుగానే కలలోకి రావటంలోనూ ఆశ్చర్యం లేదు. పూర్వకాలంలో ప్రవక్తలకు వచ్చే కలలు నిజమయ్యేవి. అయితే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లం)తో ప్రవక్తల పరంపర ముగిసిపోయింది. ఇక ఆయన తర్వాత ప్రపంచంలో మరో ప్రవక్త ప్రభవించే అవకాశాలు లేవు. కనుక వహీ (దైవవాణి) అవతరణ కూడా జరగదు. కాని ప్రవక్త పదవికి సంబంధించిన ఒక విషయం ప్రళయం వరకూ

కొనసాగుతూనే ఉంటుంది. అదే మంచి కలలు రావటం. సత్యవంతులయిన విశ్వాసులకు స్వప్నావస్థలో భవిష్యత్తులో జరగబోయే సంఘటనలు చూపించబడతాయి.

٨٣٩ ـ وعنه أن النَّبِيَّ ﷺ قال: «إِذَا اقْتَرَبَ الزَّمَانُ لَمْ تَكَدْ رُؤْيَا الْمُؤْمِنِ تَكْذِبُ، وَرُؤْيَا الْمُؤْمِنِ جُزْءٌ مِنْ سِتَّةٍ وَأَرْبَعِينَ جُزْءاً مِنَ النُّبُوَّةِ» متفقٌ عليه. وفي روايةٍ: «أَصْدَقُكُم رُؤْيَا أَصْدَقُكُم حَدِيثاً».

839. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ప్రళయం సమీపించే కాలంలో విశ్వాసికి వచ్చే కలలు సాధారణంగా అసత్యమైనవి కాజాలవు. ప్రవక్త పదవి (నబువ్వత్)లోని నలభై ఆరు భాగాలలో విశ్వాసికి వచ్చే కల కూడా ఒకటి. *(బుఖారీ - ముస్లిం)*

వేరొక హదీసులో ఇలా ఉంది : మీలో కలల విషయంలో అందరికన్నా సత్యవంతుడయినవాడే మాటల్లోనూ అందరికన్నా సత్యవంతుడయి ఉంటాడు.

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వప్న ప్రకరణం)

٨٤٠ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَنْ رَآني في المَنَامِ فَسَيَرَاني في اليَقَظَةِ ـ أَوْ كَأَنَّمَا رَآني في اليَقَظَةِ ـ لا يَتَمَثَّلُ الشَّيْطَانُ بي». متفقٌ عليه.

840. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు హితబోధ చేస్తూ, "నన్ను స్వప్నావస్థలో చూసినవాడు త్వరలోనే (అంటే ప్రళయదినాన) జాగృదావస్థలో కూడా నన్ను చూస్తాడు (లేక ఆయన) అతను నన్ను జాగృదావస్థలో చూసినట్లే. ఎందుకంటే షైతాన్ నా రూపంలో (కలలోకి) రాలేడు" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వప్న ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో రెండు విషయాలు బోధించబడ్డాయి. వాటిలో ఏది దైవప్రవక్త (సల్లం) చెప్పినదో ఉల్లేఖకునికి గుర్తులేదు. మొదటిమాట చెప్పిఉన్నట్లయితే - కలలో దైవప్రవక్తను

చూసిన వ్యక్తికి ప్రళయదినాన కూడా ఆయన దర్శన భాగ్యం లభిస్తుంది అని భావం. మరోమాటలో చెప్పాలంటే ఆ కల ఆ వ్యక్తి విశ్వాసాన్ని ధృవీకరిస్తుందన్నమాట!

ఒకవేళ దైవప్రవక్త (సల్లం) చెప్పినది రెండోమాట అయితే దాని భావం తెలుస్తూనే ఉంది. కలలో దైవప్రవక్త (సల్లం) ను చూస్తే నిజంగానే ఆయన్ని చూసినట్లుగా భావింపబడుతుంది. ఎందుకంటే ఇతరులెవరూ దైవప్రవక్త రూపంలో కనిపించరు. షైతాన్ దైవప్రవక్త (సల్లం) రూపంలో మనుషుల కలల్లోకి రాలేడు. అయితే యిక్కడ ఒక విషయం గమనార్హం. షైతాన్ దైవప్రవక్త రూపంలో మానవుల కలల్లోకి రాలేడు కాని మరెవరినో చూపించి ఈయనే దైవప్రవక్త అని భ్రమ మాత్రం కలిగించగలడు. అందుకని ముస్లిం అయిన ప్రతి వ్యక్తికీ హదీసుల్లో చెప్పబడిన విధంగా దైవప్రవక్తగారి రూపురేఖలు గుర్తుండాలి.

٨٤١ ـ وعن أبي سعيدٍ الخدْري رضي الله عنه أنهُ سَمِعَ النبيَّ ﷺ يقول: «إذَا رَأَى أَحَدُكُمْ رُؤْيَا يُحِبُّهَا، فَإِنَّمَا هِيَ مِنَ اللهِ تعالى، فَلْيَحْمَدِ اللهَ عَلَيْهَا، وَلْيُحَدِّثْ بِهَا- وفي روايةٍ: فَلا يُحَدِّثْ بِهَا إِلَّا مَنْ يُحِبُّ ـ وَإِذا رَأَى غَيْرَ ذٰلكَ مِمَّا يَكْرَهُ، فَإِنَّمَا هِيَ مِنَ الشَّيْطَانِ، فَلْيَسْتَعِذْ مِنْ شَرِّهَا، وَلا يَذْكُرْهَا لأَحَدٍ، فإنها لا تضُرُّهُ» متفقٌ عليه.

841. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తెలియజేశారు: మీకు సంతోషకరమైన కలలు దేవుని తరపు నుండి వస్తాయి. కనుక అలాంటి కలలు వచ్చినప్పుడు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆ కల గురించి ఇతరులకు చెప్పుకోవాలి. వేరొక ఉల్లేఖనంలో 'తను యిష్టపడేవారికి మాత్రమే చెప్పుకోవాలి' అని ఉంది.

కాని మీలో ఎవరయినా కలలో అవాంఛనీయమయిన విషయమేద యినా చూస్తే, అది షైతాన్ తరపు నుండి వచ్చిందని గ్రహించాలి. కనుక అతను వాటి కీడు నుండి శరణు వేడుకోవాలి. దాని గురించి ఎవరితోనూ చెప్పుకోకూడదు. ఆ కల వల్ల అతనికి ఎలాంటి నష్టం జరగదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వప్న ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మంచి మరియు చెడు- రెండు రకాల కలలగురించీ కొన్ని సూచనలు ఇవ్వబడ్డాయి. మంచి కలలు దేవుని తరపునుంచి శుభవార్తల్లాంటివి. వాటి గురించి ఇతరులకు

తెలియజేయదలచుకుంటే కేవలం మీ సన్నిహితులు, మీ శ్రేయం కోరే ఆత్మీయులకు మాత్రమే తెలియజేయాలి. కనిపించినవారికల్లా ఆ కలల గురించి తెలియజేయకుండా ఉండటమే మంచిది. ఎందుకంటే మీ పట్ల అసూయ ఉన్నవారిలో ఆ శుభవార్తలు మరింత అసూయను రగిలించవచ్చు.

ఇకపోతే చెడు కలలు : వీటిగురించి ఎవరితోనూ చెప్పకుండా ఉండటమే మంచిది. ఎందుకంటే సాధారణంగా ఇవి షైతాన్ దుష్టప్రేరణల వల్ల వస్తాయి. ప్రజలకు ఆ కలలు చెబితే వారు దుశ్శకునాలు చెప్పి మిమ్మల్ని మరింతగా భయపెడ్తారు. అలాంటి కలలు వచ్చినప్పుడు దైవాన్ని శరణువేడుకోవాలి. దైవం మీద గట్టి నమ్మకంతో, విశ్వాసంతో ఉండాలి. ఇన్షాఅల్లాహ్ వాటివల్ల ఎలాంటి నష్టం జరుగదు.

٨٤٢ ـ وعن أبي قَتَادَةَ رضي الله عنه قال: قال النبيُّ ﷺ: «الرُّؤْيَا الصَّالِحَةُ ـ وفي رواية: الرُّؤْيَا الحَسَنَةُ ـ مِنَ اللهِ، وَالحُلُمُ مِنَ الشَّيْطَانِ فَمَنْ رَأَى شَيئاً يَكْرَهُهُ فَلْيَنْفُثْ عَن شِمَالِهِ ثَلاثاً، وَلْيَتَعَوَّذْ مِنَ الشَّيْطَانِ؛ فَإِنَّهَا لا تَضُرُّهُ» متفقٌ عليه. «النَّفْثُ»: نَفخٌ لطِيفٌ لا رِيقَ مَعَهُ.

842. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మంచి కలలు దేవుని తరపు నుండి వస్తాయి. చెడ్డ కలలు షైతాన్ తరపు నుండి వస్తాయి. కనుక ఎవరికయినా కలలో ఏదయినా చెడు విషయం కన్పిస్తే ఎడమవైపున మూడు సార్లు థూ... థూ అని చెప్పి షైతాన్ బారినుండి శరణు వేడుకోవాలి. అలా చేస్తే ఆ కల వల్ల అతనికి ఎలాంటి నష్టం జరగదు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వప్న ప్రకరణం)

٨٤٣ ـ وعن جابرٍ رضي الله عنه عن رسولِ اللهِ ﷺ قال: «إِذَا رَأَى أَحَدُكُمُ الرُّؤْيَا يَكْرَهُهَا، فَلْيَبْصُقْ عَن يَسَارِهِ ثَلاثاً، وَلْيَستَعِذْ بِاللهِ مِنَ الشَّيطانِ ثَلاثاً، وَلْيَتَحَوَّلْ عَن جَنبِهِ الذي كان عليه». رواه مسلم.

843. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరికయినా చెడ్డ కల వస్తే మేల్కొన్న వెంటనే అతను ఎడమ వైపున మూడుసార్లు థూథూ అని మెల్లిగా ఉమ్మివేసి షైతాన్ బారినుండి మూడుసార్లు దేవుడ్ని శరణువేడుకోవాలి. ఆ తర్వాత మరో వైపుకు తిరిగి పడుకోవాలి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని తాబీర్ ప్రకరణం)

٨٤٤ - وعن أبي الأسْقَعِ وَاثِلَةَ بنِ الأَسقـعِ رضـي الله عنـه قـال: قـال رسولُ اللهِ ﷺ: «إنَّ مِن أعظَمِ الفِرَى أن يَدَّعِيَ الرَّجُلُ إلى غَيْرِ أَبِيهِ، أَوْ يُرِيَ عَينَهُ مَا لَم تَرَ، أَوْ يَقُولَ على رسولِ اللهِ ﷺ مَا لم يَقُلْ» رواه البخاري.

844. హజ్రత్ అబుల్ అస్ఖా వాసిలా బిన్ అస్ఖా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: కన్న తండ్రిని వదలి వేరే వ్యక్తిని తన కన్న తండ్రిగా నూచించుకోవటం, (కలలో) చూడని దాన్ని చూశానని చెప్పటం, దైవప్రవక్త (సల్లం) చెప్పని విషయాన్ని చెప్పినట్లు ఆయనకు అబద్ధం ఆపాదించటం ఘోరమైన అపనిందలు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కన్న తండ్రిని వదలి వేరే వ్యక్తిని కన్న తండ్రిగా సూచించుకోవటం ఘోరపాపం. అది ఎన్నో దుష్పరిణామాలకు దారితీస్తుంది. రక్త సంబంధాన్ని వక్రీకరించుకొని చెప్పుకోవటం వల్ల మానవ సంబంధ బాంధవ్యాల్లో తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుంది. ఆఖరికి వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా తయారయ్యే ప్రమాదముంది. అందుకే రక్త సంబంధాన్ని వక్రీకరించుకొని చెప్పేవారికి దేవుడు స్వర్గాన్ని నిషేధిస్తాడని దైవప్రవక్త (సల్లం) హెచ్చరించారు.

హదీసులో చెప్పబడిన రెండో విషయం తమకు వచ్చే కలలను గురించి అబద్ధం చెప్పటం. మనిషి ఇతరులు తనను గౌరవిస్తారనో లేక తన కల గురించి విన్నవారు తనను పొగుడుతారనో తన కల గురించి అబద్ధం చెబుతాడు. ఉన్నవీ, లేనివి కల్పించి వివరిస్తాడు. వాస్తవానికి కలలో చూడని విషయాన్ని చూశానని చెప్పటం దేవునికి అబద్ధం ఆపాదించటంతో సమానం. దేవుడు తనకు చూపించని విషయాన్ని చూపించాడని చెప్పటం ఎంత నేరం?! తనకే అబద్ధం ఆపాదించే సాహసానికి ఒడిగట్టిన వారికి దేవుడు ఎంతటి కఠినమైన శిక్ష విధిస్తాడో వేరే చెప్పనక్కర్లేదు.

ఇకపోతే చివరి విషయం, దైవప్రవక్త (సల్లం)కు అబద్ధాలు ఆపాదించటం. ఇది కూడా మహాపాపం. దైవప్రవక్త (సల్లం) చెప్పని విషయాన్ని చెప్పినట్లు ప్రకటిస్తే ఆయన అనుచర సమాజాన్ని అపమార్గానికి లోనుచేయటానికి ప్రయత్నించినట్లవుతుంది. అందుకే తన మీద అబద్ధం కల్పించి చెప్పేవారు తప్పకుండా నరకానికి పోతారని దైవప్రవక్త (సల్లం) హెచ్చరించారు.

٥ ـ كِتَابُ السَّلَامِ

5. సలాం ప్రకరణం

131వ అధ్యాయం

١٣١ ـ بَابُ فَضْلِ السَّلَامِ وَالأَمْرِ بِإِفْشَائِهِ

సలాం విశిష్టత, దాన్ని సర్వసామాన్యం చేయాలన్న ఆదేశం గురించి

قال الله تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَدۡخُلُواْ بُيُوتًا غَيۡرَ بُيُوتِكُمۡ حَتَّىٰ تَسۡتَأۡنِسُواْ وَتُسَلِّمُواْ عَلَىٰٓ أَهۡلِهَا ﴾ [النور: ٢٧]. وقال تعالى: ﴿ فَإِذَا دَخَلۡتُم بُيُوتٗا فَسَلِّمُواْ عَلَىٰٓ أَنفُسِكُمۡ تَحِيَّةٗ مِّنۡ عِندِ ٱللَّهِ مُبَٰرَكَةٗ طَيِّبَةٗ ﴾ [النور: ٦١]. وقال تعالى: ﴿ وَإِذَا حُيِّيتُم بِتَحِيَّةٖ فَحَيُّواْ بِأَحۡسَنَ مِنۡهَآ أَوۡ رُدُّوهَآ ﴾ [النساء: ٨٦]. وقال تعالى: ﴿ هَلۡ أَتَىٰكَ حَدِيثُ ضَيۡفِ إِبۡرَٰهِيمَ ٱلۡمُكۡرَمِينَ ۝٢٤ إِذۡ دَخَلُواْ عَلَيۡهِ فَقَالُواْ سَلَٰمٗاۖ قَالَ سَلَٰمٞ ﴾ [الذاريات: ٢٤، ٢٥].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"విశ్వసించిన ప్రజలారా! మీ ఇళ్ళల్లోకి తప్ప ఇతరుల ఇళ్ళల్లోకి ఇంటివారి అంగీకారం పొందనంతవరకు, ఇంటివారికి సలామ్ చేయనంత వరకు (లోనికి) ప్రవేశించకండి." *(అన్ నూర్ : 27)*

"ఇళ్ళల్లోకి ప్రవేశించినప్పుడు మీరు మీ వాళ్ళకు సలామ్ చేయండి. ఇది మేలు కొరకు చేయబడే ప్రార్థన. అల్లాహ్ తరపునుండి నిర్ణయించబడింది." *(అన్ నూర్ : 61)*

"మీకు ఎవరయినా గౌరవభావంతో సలామ్ చేస్తే వారికి మీరు అంతకంటే ఉత్తమమైన పద్ధతిలో ప్రతి సలామ్ చెయ్యండి లేదా కనీసం అదే విధంగానయినా చెయ్యండి." *(అన్ నిసా : 86)*

"ఓ ప్రవక్తా! ఇబ్రాహీమ్ యొక్క గౌరవనీయులైన అతిథుల గాథ కూడా నీకు చేరిందా? వారు అతని వద్దకు వచ్చి, 'మీకు సలామ్' అని అన్నారు. అతను, 'మీకు కూడా సలామ్' అని అన్నాడు."

٨٤٥ ـ وعن عبد الله بن عمرو بن العاص رضي الله عنهما أن رجلاً سَأَلَ رسولَ الله ﷺ: أَيُّ الإسْلام خَيْرٌ؟ قالَ: «تُطْعِمُ الطَّعَامَ، وَتَقْرَأُ السَّلَامَ عَلى مَنْ عَرَفْتَ وَمَنْ لَمْ تَعْرِف» متفقٌ عليه.

845. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను, "ఇస్లాంలో అన్నిటికన్నా శ్రేష్ఠమైన ఆచరణ ఏది?" అని అడిగాడు. దానికి దైవప్రవక్త (సల్లం), "నువ్వు (ఆకలి గొన్నవారికి) అన్నం పెట్టు. పరిచయ మున్నా లేకపోయినా ప్రతివ్యక్తికీ సలాం చెయ్యి. (అన్నిటికంటే శ్రేష్ఠమైన ఆచరణ ఇదే)" అని బోధించారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

నిరుపేదలకు, ఆకలిగొన్నవారికి అన్నం తినిపించటం చాలా గొప్ప పని. ఇందులో అవసరాల్లో ఉన్నవారి అవసరాలు తీర్చటం అనే అర్థం కూడా ఉంది. అదేవిధంగా పరిచయ మున్నా లేకపోయినా ప్రతి ఒక్కరికీ సలాం చేయటం కూడా చాలా గొప్ప లక్షణం. ఈ రెండు పనులూ ఎలాంటివంటే - వీటివల్ల పరస్పరం ప్రేమాభిమానాలు పెంపొందుతాయి. హృదయాల్లో ఉండే అక్కసు, అసూయ, ద్వేషభావాలు నశిస్తాయి. ఇంకో విషయం ; సలాం అంటే 'అస్సలాము అలైకుమ్' అని చెప్పటమేగాని నమస్తే, ఆదాబ్ అర్జ్, గుడ్‌మార్నింగ్ మొదలగు పరిచయవాక్యాలు కావు. ఇవి సలాం క్రిందికి రావు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త బోధించిన పద్ధతి ఉండగా పరుల, పాశ్చాత్యుల పోకడలను అనుసరించటం తప్పు. అంతేకాదు, ధర్మనిర్లక్ష్యం కూడాను.

٨٤٦ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «لمَّا خَلَقَ الله تعالى آدَمَ ﷺ قال: اذْهَبْ فَسَلِّمْ عَلى أُولئكَ ـ نَفَرٍ مِنَ المَلائِكَةِ جُلُوسٍ ـ فاسْتَمِعْ ما يُحَيُّونَكَ، فإنَّها تَحِيَّتُكَ وَتَحِيَّةُ ذُرِّيَّتِكَ. فقال: السَّلامُ عَلَيْكُمْ، فقالوا: السَّلامُ عَلَيْكَ وَرَحْمَةُ الله، فَزَادُوهُ: وَرَحْمَةُ الله» متفقٌ عليه.

846. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : దేవుడు ఆదంను సృష్టించిన తర్వాత ఆయనతో, "వెళ్ళు, వెళ్ళి ఆ కూర్చొని వున్న దైవదూతలకు సలాం చెయ్యి. దానికి వారు ఏం సమాధానమిస్తారో జాగ్రత్తగా విను. వారు పలికిన సలామే నీకూ, నీ సంతానానికి సలాం (చేసే పద్ధతి) అవుతుంది" అని అన్నాడు. అప్పుడు ఆదం (అలైహి) వెళ్ళి వారికి 'అస్సలాము అలైకుం' అని

సలాం చేశారు. దానికి వారు 'అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహ్' అని ప్రతి సలాం చేశారు. వారు 'రహ్మతుల్లాహ్' అనే పదాన్ని అదనంగా పలికారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని స్వర్గ ప్రకరణం)

٨٤٧ ـ وعن أبي عُمارةَ البَرَاءِ بنِ عـازِب رضي الله عنهما قـال: أمرنـا رسولُ اللهِ ﷺ بِسَبْعٍ: بِعِيَادَةِ المَرِيض، وَاتِّبَاعِ الجَنَائِزِ، وَتَشْمِيتِ العَاطِسِ، وَنَصْرِ الضَّعيفِ، وَعَوْنِ المَظْلُومِ، وَإفْشَاءِ السَّلامِ، وَإبرارِ المُقْسِمِ. متفقٌ عليه، هذا لفظ إحدى روايات البُخَاري.

847. హజ్రత్ అబూ ఉమారా బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మాకు ఏడు విషయాలను గురించి ఆజ్ఞాపించారు : 1. వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించటం. 2. శవం వెంట వెళ్ళటం. 3. తుమ్మిన వ్యక్తి (అల్‌హమ్దు లిల్లాహ్ అంటే అతని)కి సమాధానమివ్వటం. 4. బలహీనుడికి సహాయం చేయటం. 5. బాధితునికి సాయపడటం. 6. సలాంను సర్వసామాన్యం చేయటం. 7. ప్రమాణం చేసేవాని ప్రమాణాన్ని నెరవేర్చటం. *(బుఖారీ - ముస్లిం)*

(ఈ వాక్యాలు బుఖారీగారి ఒక ఉల్లేఖనంలోనివి)

٨٤٨ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «لَاتَدْخُلُوا الجَنَّةَ حَتَّى تُؤْمِنُوا، وَلَا تُؤْمِنُوا حَتَّى تَحَابُّوا، أَوَلا أَدُلُّكُمْ عَلى شَيْءٍ إذا فَعَلْتُمُوهُ تَحَابَبْتُمْ؟ أَفْشُوا السَّلامَ بَيْنَكُمْ» رواه مسلم.

848. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు విశ్వసించనంతవరకూ స్వర్గంలోకి ప్రవేశించలేరు. అలాగే మీరు పరస్పరం ప్రేమించుకోనంత వరకూ (పూర్తిగా) విశ్వసించలేరు. మీరు ఒండొకర్ని ప్రేమించుకోవాలంటే ఏం చేయాలో నేను మీకు తెల్పనా? మీ మధ్య సలాంను సర్వసామాన్యం చేసుకోండి (ఒండొకరికి ఎక్కువగా సలాములు చేస్తూ ఉండండి.) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٨٤٩ ـ وعن أبي يوسفَ عبدِ الله بن سلام رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «يَا أَيُّهَا النَّاسُ! أَفْشُوا السَّلامَ، وَأَطْعِمُوا الطَّعَامَ، وَصِلُوا الأَرْحَامَ، وَصَلُّوا والنَّاسُ نِيامٌ، تَدْخُلُوا الجَنَّةَ بِسَلامٍ» رواه الترمذيُّ وقال: حديثٌ حسنٌ صحيحٌ.

849. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని అబూ యూసుఫ్ అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజి) తెలియజేశారు : ప్రజలారా! సలాంను సర్వ సామాన్యం చెయ్యండి. (ఆకలిగొన్నవారికి) అన్నం పెట్టండి. బంధువుల యెడల ఉత్తమంగా మెలగండి. జనులు నిద్రపోయి ఉన్నప్పుడు (తహజ్జుద్) నమాజ్ చేయండి. వీటిని పాటిస్తే మీరు ప్రశాంతంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు. *(తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సునన్ తిర్మిజీలోని అన్నపానీయాల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఇద్దరు ముస్లింలు పరస్పరం కలుసుకున్నప్పుడు వారి మధ్య సంభాషణ మొదలవటానికి లేక పరస్పరం ప్రేమాభిమానాలను వ్యక్తం చేసుకోవటానికి ఇస్లాం ధర్మం ఒక చక్కని పరిచయ వాక్యాన్ని సూచించింది. అదే 'అస్సలాము అలైకుమ్' అని అనటం. పరిచితులయినా, అపరిచితులయినా ప్రతి ఒక్కరికీ సలాం చేయమంటోంది ఇస్లాం. "అస్సలాము అలైకుం" అంటే మీకు శాంతి కలుగుగాక! అని అర్థం. సలాం చేసేవ్యక్తి ఎదుటివ్యక్తి శ్రేయోశాంతుల కోసం దేవుణ్ణి ప్రార్థిస్తాడన్నమాట! పరస్పరం సలాం చేసుకునే ఈ ఆచారం ఈ నాటిది కాదు. ఆది మానవుడైన ఆదం ప్రవక్త కాలం నుంచే మానవుల మధ్య ఈ ఆచారం నడుస్తూ వస్తోంది. పైన పేర్కొనబడిన హదీసుల్లోని ఒక హదీసులో ఆదం (అలైహి) 'అస్సలాము అలైకుం' అని అంటే దానికి జవాబుగా దైవదూతలు "వ అలైకుముస్సలామ్ వ రహ్మతుల్లాహ్" అని ప్రతి సలాం చేశారు. అయితే మొదటగా సలాం చేసే వ్యక్తి స్వయంగా "అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ" అని అనటం అభిలషణీయమనీ, దానివల్ల పుణ్యం కూడా ఎక్కువ లభిస్తుందని మరికొన్ని హదీసుల ద్వారా బోధపడుతోంది.

సలాం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. దానివల్ల ఇద్దరి మధ్య ప్రేమ పెరుగుతుంది. పరస్పర భయభ్రాంతులు తొలగిపోతాయి. ఎదుటి వ్యక్తి శ్రేయాన్ని కాంక్షించినందుకు పుణ్యం కూడా లభిస్తుంది. దైవప్రవక్త సహచరులు కేవలం సలాం చేయటం కోసమే బజారుకు వెళ్ళేవారని రాబోయే హదీసులో చెప్పబడింది. దీనిద్వారా ఇస్లాం ధర్మంలో సలాంకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో బోధపడుతోంది.

٨٥٠ ـ وعن الطُّفَيل بن أُبيٍّ بن كَعْب أَنَّهُ كانَ يَأتي عبدَ الله بنَ عُمَرَ، فَيَغْدُو مَعَهُ إلى السُّوقِ، قال: فإذا غَدَوْنَا إلى السُّوقِ، لَمْ يَمُرَّ عبدُ اللهِ عَلى سَقَّاطٍ وَلا صاحِبِ بِيْعَةٍ، وَلَا مِسْكِينٍ، وَلَا أَحَدٍ إلَّا سَلَّمَ عَلَيْهِ، قال الطُّفَيلُ: فَجِئْتُ عبدَ الله بنَ عُمَرَ يَوْماً، فَاسْتَتْبَعَني إلى السُّوقِ، فَقُلْتُ لهُ: ما تَصْنَعُ بِالسُّوقِ، وَأَنْتَ لا تَقِفُ عَلى البَيْعِ وَلَا تَسْأَلُ عَنِ السِّلَعِ، وَلَا تَسُومُ بِهَا، وَلَا تَجْلِسُ في مَجَالِسِ السُّوقِ؟ وَأَقُولُ: اجْلِسْ بِنا ههُنا نَتَحَدَّثْ، فقال: يَا أَبَا بَطْنٍ! ـ وَكَانَ الطُّفَيلُ ذا بَطْنٍ ـ إنَّمَا نَغْدُو مِنْ أَجْلِ السَّلام، فَنُسَلِّمُ عَلى مَنْ لَقِيناهُ. رواه مالك في الموطأ بإسنادٍ صحيحٍ.

850. హజ్రత్ తుఫైల్ బిన్ ఉబై బిన్ కాబ్ తరచూ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) దగ్గరికి వెళ్తుండేవారు. అలా వెళ్ళినప్పుడల్లా అబ్దుల్లాహ్ (రజి)తో పాటు సంతకు పోయేవారు. ఆయన ఇలా తెలియజేస్తున్నారు:

మేమిద్దరం సంతకు వెళ్ళినప్పుడు సంతలో పాత సామాన్లు అమ్మేవారు, వ్యాపారులు, అభాగ్యులు ఎవరు తారసిల్లితే వారికి అబ్దుల్లాహ్ (రజి) సలాం చేసేవారు. ఒకరోజు నేను ఆయన దగ్గరికి వెళ్ళాను. అప్పుడాయన తనతోపాటు నన్ను కూడా సంతకు రమ్మని పిలిచారు. అందుకు నేనాయనతో, "ఏమండీ, ఎందుకండి సంతకు? సంతలో ఏం చేస్తారు మీరు? మీరు ఏ వ్యాపారి దగ్గరా కూర్చోరు. ఏ సామాను గురించీ అడగరు. ఏ వస్తువునీ బేర మాడరు, ఆఖరికి సంతలో జరిగే సమావేశాల్లోనూ కూర్చోరు. అందుకని నా మాట విని ఇక్కడే కూర్చోండి. మనం ఇక్కడే మాట్లాడుకుందాం" అని అన్నాను.

అందుకాయన "ఓయి బొజ్జవాడా! (తుఫైల్ కడుపు పెద్దగా ఉండేది) మనం కేవలం సలాం చేసే ఉద్దేశ్యంతో సంతకు వెళ్తున్నాం. సంతలో ఎవరు కానొస్తే వారికి సలాం చేస్తాం" అని అన్నారు. (ముఅత్తా. దీని ఆధారాలు దృఢమైనవి)

(ముఅత్తా ఇమామ్ మాలిక్‌లోని సలాం ప్రకరణం)

132వ అధ్యాయం

١٣٢ ـ بَاب كَيْفِيَةِ السَّلاَمِ

సలాంచేసే పద్ధతి

يُسْتَحَبُّ أَنْ يَقُولَ الْمُبْتَدِىءُ بِالسَّلام: السَّلامُ عَلَيْكُمْ وَرَحْمَةُ الله وَبَرَكَاتُهُ؛ فَيَأْتِي بِضَمِيرِ الجَمْعِ، وَإِنْ كَانَ الْمُسَلَّمُ عَلَيْهِ واحِداً، وَيَقُولُ الْمُجِيبُ: وَعَلَيْكُمُ السَّلامُ وَرَحْمَةُ الله وَبَرَكَاتُهُ؛ فَيَأْتِي بِواو العَطفِ في قوله: وَعَلَيْكُمْ.

సలాం చేయటంలో అభిలషణీయమైన పద్ధతి ఏమిటంటే, ఎదుటి వ్యక్తి ఒక్కడయినా సరే సలాం చేసే వ్యక్తి బహువచనాన్ని ఉపయోగిస్తూ, "అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వ బరకాతుహ్" అని అనాలి. దానికి సమాధానంగా ఎదుటి వ్యక్తి కూడా "వ అలైకుముస్సలాం వ రహ్మతుల్లాహి వ బరకాతుహ్" అని చెప్పాలి. ప్రతి సలాం చెప్పినప్పుడు అలైకుంకు ముందు 'వ' అని చెప్పాలి. (అంటే మీపై కూడా అని అర్థం).

٨٥١ ـ عن عِمْرَانَ بنِ الحُصَيْنِ رضي الله عنهما قال: جاءَ رَجُلٌ إلى النبيِّ ﷺ فقال: السَّلامُ عَلَيْكُمْ، فَرَدَّ عَلَيْهِ ثم جَلَسَ، فقال النبيُّ ﷺ: «عَشْرٌ» ثم جَاءَ آخَرُ فقال: السَّلامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ، فَرَدَّ عليهِ فَجَلَسَ، فقال: «عِشْرُون» ثم جَاءَ آخَرُ، فقال: السَّلامُ عَلَيْكُم وَرَحْمَةُ الله وَبَرَكَاتُهُ، فَرَدَّ عَلَيْهِ فَجَلَسَ، فقال: «ثَلاثُونَ» رواه أبو داود والترمذي وقال: حديث حسن.

851. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, 'అస్సలాము అలైకుం' అని అన్నాడు. ఆయన అతనికి ప్రతి సలాం చేశారు. అతను కూర్చున్నాడు. అప్పుడాయన 'ఇతనికి పది పుణ్యాలు లభించాయి' అని అన్నారు. మరో వ్యక్తి వచ్చి, 'అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహ్' అన్నాడు. ఆయన అతనికి ప్రతి సలాం చేశారు. ఆ వ్యక్తి కూర్చున్నాడు. ఆయన 'ఇరవై పుణ్యాలు' అన్నారు. కాసేపటికి ఇంకో వ్యక్తి వచ్చి, 'అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ' అని అన్నాడు. ఆయన అతనికి సలాం చేయగా అతను కూడా కూర్చున్నాడు. అప్పుడాయన 'ముప్పై

పుణ్యాలు' అని అన్నారు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

'అస్సలాము అలైకుం' అని అంటే పది పుణ్యాలు, అదనంగా 'వ రహ్మతుల్లాహ్' అనంటే ఇరవై పుణ్యాలు, 'వ బరకాతుహ్' అనంటే ముప్పై పుణ్యాలు లభిస్తాయని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. వాటికన్నా ఎక్కువ పదాలు వాడటానికి హదీసుల్లో ఎక్కడా ఆధారాల్లేవు. కనుక అంతటితో ఆగిపోవటం ఉత్తమం.

٨٥٢ ـ وعن عائشةَ رضي الله عنها قالتْ: قال لي رسولُ اللهِ ﷺ: «هذا جبريلُ يَقرَأُ عَلَيْكِ السَّلَامَ» قالَتْ: قُلتُ: «وَعَلَيْهِ السَّلامُ ورحْمَةُ الله وَبَرَكَاتُهُ» متفقٌ عليه. وهكذا وقع في بعض روايات الصحيحين: «وَبَرَكَاتُه» وَفي بَعْضِها بحَذْفِهَا، وَزِيَادَةُ الثِّقَةِ مَقْبُولَةٌ.

852. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో మాట్లాడుతూ, "అదిగో, జిబ్రయీల్ దూత నీకు సలాం చెబుతున్నారు" అని అన్నారు. దానికి నేను, "వ అలైహిస్సలాం వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ" అని ఆయనకు ప్రతి సలాం చేశాను. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరోక్షంగా ఉన్నవారికి ప్రతి సలాం చేసేటప్పుడు 'వ అలైహిస్సలాం వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ' అని చెప్పాలి. అదే పరోక్ష వ్యక్తి స్త్రీ అయితే 'వ అలైహస్సలాం వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ' అని చెప్పాలి.

٨٥٣ ـ وعن أنسٍ رضي الله عنه أنَّ النبيَّ ﷺ، كانَ إذا تكلَّمَ بِكَلِمَةٍ أَعَادَهَا ثلاثاً حَتى تُفهَمَ عنه، وَإذا أَتَى عَلى قَوْمٍ فَسَلَّمَ عَلَيهِم سَلَّم عَلَيْهِم ثَلاثاً. رواه

853. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) దేనిగురించయినా చెప్పేటప్పుడు అందరికీ అర్థమయ్యే విధంగా ఒకేమాట మూడుసార్లు చెప్పేవారు. ఎవరి దగ్గరికయినా వెళ్ళినప్పుడు వారికి మూడుసార్లు సలాం చేసేవారు. *(బుఖారీ)*

البخاري. وهٰذا مَحْمُولٌ علَى مَا إذا كان الجَمْعُ كَثِيراً.

ఎదుటివారు అనేకమంది ఉన్నప్పుడు అలా చేసేవారని భావం.

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ప్రజల మనోభావాలను ఎంతగానో గౌరవించేవారు. తన ప్రవర్తన వల్ల ఎవరి మనసూ నొచ్చుకోకుండా జాగ్రత్తపడేవారు. మనం కలవబోయే మనుషులు ఎంతమంది ఉన్నా అందరికీ సలాములు చెప్పి, అందరి సలాములకూ జవాబు పలకాల్సిన అవసరం లేదు. సమూహంలో ఉన్నవారందరికీ ఒకసారి సలాం చెబితే చాలు. అలాగే సమూహంలో ఉన్నవారందరూ సలాం చేసినా వారందరికీ ఒక సలాం చేసినా సరిపోతుంది. కాని దైవప్రవక్త (సల్లం) ఎవరి మనసూ నొచ్చుకోకూడదని ఒకటికి మూడుసార్లు సలాం చెప్పేవారు.

٨٥٤ ـ وعن المِقْدَادِ رضي الله عنه في حديثِهِ الطويل قال: كُنَّا نَرفَعُ للنَّبيِّ ﷺ نَصِيبَهُ مِنَ اللَّبَنِ، فَيَجِيءُ مِنَ اللَّيْلِ، فَيُسَلِّمُ تَسلِيماً لا يُوقِظُ نَائماً، وَيُسْمِعُ اليَقظَانَ، فَجاءَ النبيُّ ﷺ فَسَلَّمَ كما كان يُسَلِّمُ. رواه مسلم.

854. హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఓ సుదీర్ఘమైన హదీసుని వివరిస్తూ ఇలా అన్నారు : దైవప్రవక్త (సల్లం) వంతు పాలను మేము వేరుగా ఎత్తిపెట్టేవాళ్ళం. ఆయన కొంతరాత్రి గడిచిన తర్వాత వచ్చి నిద్ర పోయినవారు మేల్కొనకుండా ఉండే విధంగా, మేల్కొని ఉన్న వారికి విన పడేలా సలాం చేసేవారు. ఆ రోజు కూడా దైవప్రవక్త (సల్లం) వచ్చి అలాగే సలాం చేశారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది నిద్రపోతూ మరికొంతమంది మేల్కొని ఉన్నప్పుడు వారికి సలాం ఎలా చెయ్యాలో ఈ హదీసులో వివరించబడింది. అటువంటి సందర్భాల్లో నిద్రపోతున్నవారి నిద్రకు భంగం కలిగించకుండా మేల్కొని ఉన్నవారు వినగలిగేంత మెల్లిగా సలాం చెబితే చాలు.

٨٥٥ ـ وعن أَسْمَاءَ بِنتِ يزيدَ رضي الله عنها أن رسولَ الله ﷺ مَرَّ في المَسْجِدِ يَوماً، وَعُصبةٌ مِنَ النِّسَاءِ قُعودٌ،

855. హజ్రత్ అస్మా బిన్తె యజీద్ (రజి.అన్హా) కథనం : ఒకసారి మస్జిద్ దగ్గర ఓ మహిళా సమూహం కూర్చొని ఉండగా దైవప్రవక్త (సల్లం) అటుగా

వెళ్తూ చేతి సంజ్ఞతో వారికి సలాం చేశారు.
(తిర్మిజీ - హసన్)

فَأَلْوى بِيَدِهِ بِالتَّسْلِيمِ. رواه الترمذي وقال: حديث حسن. وهٰذا مَحْمُولٌ عَلى أنه ﷺ جَمَعَ بَيْنَ اللَّفظ والإِشَارَة، ويُؤَيِّدُهُ أن في رِوايةِ أَبي داود: «فَسَلَّمَ عَلَيْنَا».

ఆయన చేతి సంజ్ఞతోపాటు నోటితో అస్సలాము అలైకుం కూడా చెప్పారని దీని భావం. అబూ దావూద్‌లోని వేరొక హదీసు ఈ విషయాన్ని ధృవీకరిస్తోంది. అందులో 'ఆయన మాకు సలాం చెప్పారు' అని ఉంది.

(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

1. దూరంలో ఉన్నవారికి సలాం చేసే ఉద్దేశ్యంతో చేత్తో సైగ చేయటం ముస్లిమేతరుల పద్ధతి. కనుక దూరంలో ఉన్నవారికి సలాం చేసేటప్పుడు చేత్తో సంజ్ఞ చేయటంతో పాటు నోటితో 'అస్సలాము అలైకుం' అని కూడా చెప్పాలి.
2. స్త్రీలకు సలాం చేయటంలో ఎంతైనా జాగ్రత్త పాటించటం అవసరం. వృద్ధ మహిళలకు సలాం చేయవచ్చు. కాని పరస్త్రీలకు, ముఖ్యంగా యువతులకు సలాం చేసే విధానం ఎన్నో అలజడులకు, ఉపద్రవాలకు దారితీయవచ్చు. అందుకని వయసులో ఉన్న ఆడవాళ్ళకు, యువతులకు సలాం చేయటం నిషిద్ధంగా ఖరారు చేయబడింది.

٨٥٦ - وعن أبي جُرَيّ الهُجَيْمِيِّ رضي الله عنه قال: أَتَيْتُ رسولَ اللهِ ﷺ فَقُلْتُ: عَلَيْكَ السَّلامُ يا رسولَ اللهِ! قَالَ: «لا تَقُل: عَلَيْكَ السَّلامُ، فإنَّ عَلَيْكَ السَّلامُ تَحِيَّةُ المَوْتىٰ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح. وقد سبق بطوله.

856. హజ్రత్ అబూ జురై హుజైమీ (రజి) కథనం : నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్తా! అలైకస్సలాం' అని అన్నాను. అందుకాయన, 'అలైకస్సలాం' అనకు, అలైకస్సలాం అనేది చనిపోయిన వారికి చెప్పే సలాం' అని బోధించారు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)

133వ అధ్యాయం

١٣٣ ـ بَابُ آدَابِ السَّلاَمِ

సలాం నియమాలు

٨٥٧ ـ عن أبي هريرةَ رضيَ الله عنه أن رسولَ اللهِ ﷺ قال: «يُسَلِّمُ الرَّاكبُ عَلى المَاشي، والمَاشي عَلى القَاعِدِ، وَالقَلِيلُ عَلى الكَثِيرِ» متفقٌ عليه. وفي روايَةٍ للبخاري: «وَالصَّغِيرُ عَلى الكبِيرِ».

857. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : వాహనం మీద వెళ్తున్న వ్యక్తి కాలి నడకన వెళ్ళేవ్యక్తికి సలాం చెయ్యాలి. అలాగే నడిచి వెళ్ళేవాడు కూర్చున్న వ్యక్తికి, తక్కువ మంది ఎక్కువ మందికి సలాం చెయ్యాలి.

(బుఖారీ - ముస్లిం)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో అదనంగా "పిల్లలు పెద్దలకు సలాం చేయాలి" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

٨٥٨ ـ وعن أبي أُمَامَةَ صُدَيِّ بنِ عَجْلانَ البَاهِلِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إنَّ أَوْلى النَّاسِ باللهِ مَنْ بَدَأَهم بالسَّلامِ». رواه أبو داود بإسنادٍ جيدٍ.

858. హజ్రత్ అబూ ఉమామా సుదై బిన్ అజ్‌లాన్ బాహిలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ముందుగా సలాం చేసేవారు దేవుని దృష్టిలో ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠులు.

(అబూ దావూద్ దీనిని మంచి ఆధారాలతో వెలికితీశారు)

ఇమామ్ తిర్మిజీ కూడా ఈ హదీసుని అబూ ఉమామా (రజి) ఆధారంగా వెలికితీశారు. అందులో ఇలా ఉంది: "దైవప్రవక్తా! ఇద్దరు మనుషులు కలుసు

ورواه الترمذي عن أبي أُمَامَةَ رضي الله عنه: قِيلَ: يا رسولَ الله! الرَّجُلانِ يَلْتَقِيَانِ، أَيُّهُما يَبْدَأُ بِالسَّلَامِ؟ قال: «أَوْلاهُمَا بِالله تعالى». قال الترمذي: هذا حديثٌ حسنٌ.

కున్నప్పుడు వారిలో ఎవరు ముందుగా సలాం చేయాలి?" అని దైవప్రవక్త (సల్లం)ను ఎవరో అడిగారు. దాని కాయన "వారిరువురిలో దైవానికి అత్యంత సన్నిహితులు సలాం చెయ్యాలి" అని చెప్పారు. (తిర్మిజీ - హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

134వ అధ్యాయం

١٣٤ ـ بَابُ اسْتِحْبَابِ إِعَادَةِ السَّلَامِ عَلَى مَنْ تَكَرَّرَ لِقَاؤُهُ عَلَى قُرْبٍ بِأَنْ دَخَلَ ثُمَّ خَرَجَ، ثُمَّ دَخَلَ فِي الْحَالِ، أَوْ حَالَ بَيْنَهُمَا شَجَرَةٌ وَنَحْوُهَا

మాటిమాటికీ సలాం చేసుకుంటూ ఉండటం అభిలషణీయం. ఒకసారి సలాం చేసుకున్నాక లోపలికి వెళ్ళివచ్చినా లేక ఇరువురి మధ్య ఏదయినా వస్తువు అడ్డం వచ్చినా మళ్ళీ సలాం చేసుకుంటే మంచిది

٨٥٩ ـ عن أبي هُريرةَ رضيَ الله عنه في حَدِيثِ المُسِيءِ صَلَاتَهُ أَنهُ جاءَ فصلى، ثُمَّ جاءَ إلى النبيِّ ﷺ، فَسَلَّمَ عَلَيْهِ، فَرَدَّ عَلَيْهِ السَّلامَ، فقال: «ارْجِع فَصَلِّ، فَإِنَّكَ لَمْ تُصَلِّ» فَرَجَعَ فَصَلَّى، ثُمَّ جاءَ فَسَلَّمَ عَلى النَّبيِّ ﷺ، حَتى فَعَلَ ذلكَ ثَلاثَ مَرَّاتٍ. متفقٌ عليه.

859. హజ్రత్ అబూ హురైరా (రజి) అధ్వాన్నంగా నమాజ్ చేసిన ఒక వ్యక్తి గురించి తెలియజేస్తూ ఇలా అన్నారు : ఆ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఆయనకు సలాం చేశాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి ప్రతి సలాం చేసి, "వెళ్ళి ఇంకోసారి నమాజ్ చెయ్యి. నువ్వసలు నమాజ్ చెయ్యలేదు" అన్నారు. ఆ వ్యక్తి వెళ్ళి తిరిగి నమాజ్ చేశాడు. నమాజ్ చేసుకొని వచ్చి దైవప్రవక్త (సల్లం)కు మళ్ళీ సలాం చేశాడు. (దైవప్రవక్త (సల్లం) అతనికి ప్రతి సలాం చేసి మళ్లీ నమాజ్ చేయమని ఆదేశించారు). ఆ వ్యక్తి ఆ విధంగా మూడుసార్లు చేశాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొద్ది కొద్ది సేపటికి సలాం చేసుకుంటూ ఉండాలని పై హదీసు ద్వారా నిరూపించ బడింది. ఈ విషయాన్నే గ్రంథకర్త సదరు అధ్యాయానికి శీర్షికగా పెట్టారు.

٨٦٠ ـ وعنه عَنْ رسولِ اللهِ ﷺ قال: «إذا لقِيَ أَحَدُكُمْ أَخاه، فَلْيُسَلِّمْ عَلَيْهِ، فَإِنْ حَالَتْ بَيْنَهُمَا شَجَرَةٌ، أَوْ جِدَارٌ، أَوْ حَجَرٌ، ثُمَّ لَقِيَهُ، فَلْيُسَلِّمْ عَلَيْهِ» رواه أبو داود.

860. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా తమ సోదరుణ్ణి కలుసు కున్నప్పుడు అతనికి సలాం చేయాలి. ఆ తర్వాత తమ మధ్య చెట్టు, గోడ, రాయి (లాంటిది) అడ్డు వచ్చి తిరిగి కలుసుకుంటే మళ్ళీ (ఇంకోసారి) సలాం చేసుకోవాలి. (అబూ దావూద్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

135వ అధ్యాయం

١٣٥ ـ بَابُ اسْتِحْبَابِ السَّلَامِ إِذَا دَخَلَ بَيْتَهُ

మీ ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు సలాం చేసి ప్రవేశించాలి

قال الله تعالى: ﴿فَإِذَا دَخَلْتُم بُيُوتًا فَسَلِّمُوا عَلَىٰ أَنفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِندِ اللَّهِ مُبَارَكَةً طَيِّبَةً﴾ [النور: ٦١].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "మీరు ఇళ్ళల్లోకి ప్రవేశించేటప్పుడు మీ వాళ్ళకు సలాం చేయండి. ఇది మేలు కొరకు చేయబడే ప్రార్థన. అల్లాహ్ తరపు నుండి నిర్ణయించబడింది. *(అన్ నూర్ : 61)*

٨٦١ ـ وعن أنسٍ رضيَ الله عنه قالَ: قالَ لي رسولُ الله ﷺ: «يَا بُنَيَّ! إذا دَخَلْتَ عَلى أَهْلِكَ، فَسَلِّمْ، يَكُنْ بَرَكَةً عَلَيْكَ، وَعَلَى أَهْلِ بَيْتِكَ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

861. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవ ప్రవక్త (సల్లం) నాకు హితబోధ చేస్తూ, "అబ్బాయీ! నువ్వు నీ ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు సలాం చెయ్యి. దానివల్ల నీకూ, నీ ఇంటివారికి శుభం ప్రాప్తిస్తుంది" అని అన్నారు.

(తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

136వ అధ్యాయం

١٣٦ ـ بَابُ السَّلاَمِ عَلَى الصِّبْيَانِ

పిల్లలకు సలాం చేయటం

٨٦٢ ـ عن أنسٍ رضي الله عنه أَنَّهُ مَرَّ عَلَى صِبْيَانٍ، فَسَلَّمَ عَلَيْهِمْ، وقال: كانَ رسولُ اللهِ ﷺ يَفْعَلُهُ. متفق عليه.

862. హజ్రత్ అనస్ (రజి) ఓసారి పిల్లల దగ్గర్నుంచి వెళ్తూ వారికి సలాం చేశారు. ఆ తర్వాత వారితో, "దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చేసేవారు" అని చెప్పారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

అసలు నియమం ప్రకారం చూస్తే పిల్లలే పెద్దలకు సలాం చేయాలి. కాని అప్పుడప్పుడూ పెద్దలే తొందరపడి పిల్లలకు సలాం చేస్తూ ఉండాలి. దానివల్ల పిల్లలకు ముందుగా సలాం చేసే సదాచారం అలవడుతుంది. పిల్లలు ప్రతి విషయంలోనూ తమ పెద్దల్ని అనుకరిస్తారనే విషయాన్ని మర్చిపోకూడదు.

137వ అధ్యాయం

١٣٧ - بَابُ سَلَامِ الرَّجُلِ عَلَى زَوْجَتِهِ وَالْمَرْأَةِ مِنْ مَحَارِمِهِ وَعَلَى أَجْنَبِيَّةٍ وَأَجْنَبِيَّاتٍ لَا يَخَافُ الْفِتْنَةَ بِهِنَّ، وَسَلَامِهِنَّ بِهٰذَا الشَّرْطِ

పురుషుడు తన భార్యకు, మహ్రమ్ స్త్రీలకు, చెడుకు తావు లేని పక్షంలో పర స్త్రీలకు, అలాగే స్త్రీలు పురుషులకు సలాం చేయటం ధర్మసమ్మతమే

٨٦٣ - عن سَهْلِ بن سَعْدٍ رضيَ الله عَنْهُ قالَ: كانَتْ فِينا امْرَأَةٌ - وفي روايةٍ: كانَتْ لَنا عَجُوزٌ - تَأْخُذُ مِنْ أُصُولِ السِّلْقِ فَتَطْرَحُهُ في القِدْرِ، وَتُكَرْكِرُ حَبَّاتٍ مِنْ شَعِيرٍ، فَإِذا صَلَّيْنَا الجُمُعَةَ، وَانْصَرَفْنَا، نُسَلِّمُ عَلَيْها، فَتُقَدِّمُهُ إِلَيْنَا. رواه البخاري.
قوله: «تُكَرْكِرُ» أَيْ: تَطْحَنُ.

863. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం : మా వీధిలో ఒకావిడ ఉండేది. (వేరొక ఉల్లేఖనంలో ఒక వృద్ధురాలు ఉండేది అని ఉంది). ఆమె కుండలో బీట్‌రూట్ మూలికలను వేసి ఉడక బెట్టేది. ఇంకా కొన్ని బార్లీ గింజలు నూరి పెట్టేది. మేము జుమా నమాజ్ చేసుకొని తిరిగొచ్చేటప్పుడు ఆమెకు సలాం చేసేవాళ్ళం. ఆమె (మమ్మల్ని పిలిచి) మాకు ఆ అన్నం వడ్డించేది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం)

٨٦٤ - وعَنْ أُمِّ هَانِئٍ فَاخِتَةَ بِنتِ أَبي طالب رضيَ اللهُ عَنْها قالَتْ: أَتَيْتُ النبيَّ ﷺ يَوْمَ الفَتْحِ وَهُوَ يَغْتَسِلُ، وَفَاطِمَةُ تَسْتُرُهُ بِثَوْبٍ، فَسَلَّمْتُ، وذكرتِ الحديث. رواه مسلم.

864. అబూ తాలిబ్ కుమార్తె ఉమ్మె హానీ ఫాఖ్తా (రజి.అన్‌హా) కథనం : మక్కా విజయం నాడు నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాను. అప్పుడాయన స్నానం చేస్తున్నారు. ఫాతిమా (రజి.అన్‌హా) ఆయనకు ఓ గుడ్డ అడ్డం ఉంచారు. ఆ సందర్భంగా నేనాయనకు సలాం

చేశాను. (తర్వాత ఆమె మిగతా హదీసు వివరించారు). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

٨٦٥ ـ وعن أسماءَ بنتِ يزيدَ رضي الله عنها قالت: مَرَّ عَلَيْنَا النبيُّ ﷺ في نِسْوَةٍ فَسَلَّمَ عَلَيْنَا. رواه أبو داود والترمذي وقال: حديث حسنٌ، وهذا لفظ أبي داود، ولفظ الترمذي: أَنَّ رسولَ الله ﷺ مَرَّ في المَسْجِدِ يَوْماً، وَعُصْبَةٌ مِنَ النِّسَاءِ قُعُودٌ، فَأَلْوَى بِيَدِهِ بِالتَّسْلِيمِ.

865. హజ్రత్ అస్మా బిన్తె యజీద్ (రజి.అన్హా) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఓ మహిళా సమూహం దగ్గర్నుంచి వెళ్ళారు. (ఆ సమూహంలో నేను కూడా ఉన్నాను). అప్పుడాయన మాకు సలాం చేశారు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

పై వాక్యాలు అబూ దావూద్‌వి. తిర్మిజీ వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి : ఒక రోజు మస్జిద్ దగ్గర ఓ మహిళా సమూహం కూర్చొని ఉండగా దైవప్రవక్త (సల్లం) అటువైపు నుంచి వెళ్తూ వారికి చేతి సంజ్ఞతో సలాం చేశారు.

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

138వ అధ్యాయం

١٣٨ - بَابُ تَحْرِيمِ ابْتِدَائِنَا الْكُفَّارَ بِالسَّلَامِ وَكَيْفِيَّةِ الرَّدِّ عَلَيْهِمْ وَاسْتِحْبَابِ السَّلَامِ عَلَى أَهْلِ مَجْلِسٍ فِيهِمْ مُسْلِمُونَ وَكُفَّارٌ

ధైవ తిరస్కారులకు ముందుగా సలాం చేయటం నిషిద్ధం. వారికి సలాం చేసే పద్ధతి. ధైవతిరస్కారుల, ముస్లింల ఉమ్మడి సమావేశాల్లోనున్న వారికి సలాం చేయటం అభిలషణీయం

٨٦٦ - عن أبي هُرَيْرَةَ رضي الله عنه أنّ رسولَ اللهِ ﷺ قال: «لا تَبدَؤوا اليَهُودَ ولا النَّصَارى بِالسَّلام، فإذا لَقِيتُم أَحَدَهُم في طَرِيق فَاضطَرُّوهُ إلى أَضْيَقِهِ» رواه مسلم.

866. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : యూదులకు, క్రైస్తవులకు మీరు ముందుగా సలాం చేయకండి. వారిలో ఎవరయినా మీకు దారిలో కనబడితే వారిని ఇరుకైన దారిగుండా నడిచేలా చేయండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

٨٦٧ - وعن أنسٍ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إذا سَلَّمَ عَلَيْكُم أهلُ الكِتَابِ فَقُولُوا: وَعَلَيكُم» متفقٌ عليه.

867. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : గ్రంథవహులు (యూదులు, క్రైస్తవులు) మీకు సలాం చేస్తే, దానికి మీరు "వ అలైకుమ్" అని (మాత్రమే) అనండి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

٨٦٨ ـ وعن أُسَامَةَ رضي الله عنه أنَّ النبيَّ ﷺ مَرَّ عَلى مَجلِسٍ فِيهِ أخلاطٌ مِنَ المُسْلِمِينَ والمُشْرِكِينَ ـ عَبَدَةِ الأوثَانِ واليَهُودِ ـ فَسَلَّمَ عَلَيْهِم النبيُّ ﷺ. متفقٌ عليه.

868. హజ్రత్ ఒసామా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ముస్లింలు, ముష్రిక్‌లు - అంటే విగ్రహారాధకులు, యూదులు - కలిసి కూర్చున్న సమావేశం దగ్గర్నుంచి వెళ్తూ వారికి సలాం చేశారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

139వ అధ్యాయం

١٣٩ ـ بابُ اسْتِحْبَابِ السَّلاَمِ إِذَا قَامَ مِنَ الْمَجْلِسِ وَفَارَقَ جُلَسَاءَهُ أَوْ جَلِيسَهُ

సమావేశం నుంచి లేదా తనతోపాటు కూర్చొని ఉన్నవారి దగ్గర్నుంచి లేచి వెళ్ళేటప్పుడు వారికి సలాం చేసి వెళ్ళాలి

٨٦٩ ـ عن أبي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إذا انتهى أَحَدُكُم إلى المَجْلِسِ فَلْيُسَلِّم، فَإذا أَرَادَ أَنْ يَقُومَ فَلْيُسَلِّمْ، فَلَيْسَتِ الأولى بِأَحَقَّ مِنَ الآخِرَةِ» رواه أبو داود والترمذي وقال: حديث حسن.

869. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు సమావేశంలోకి అడుగుపెట్టగానే అక్కడున్న వారికి సలాం చేయాలి. తిరిగి అక్కణ్ణుంచి లేచి వెళ్లిపోయేటప్పుడు కూడా సలాం చేయాలి. ఎందుకంటే తొలి సలాం తుది సలాం కన్నా గొప్పదేమీ కాదు. *(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)*

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

140వ అధ్యాయం

١٤٠ - بَابُ الاِسْتِئْذَانِ وَآدَابِهِ

అనుమతి కోరటం - దాని పద్ధతి

قال الله تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَدۡخُلُواْ بُيُوتًا غَيۡرَ بُيُوتِكُمۡ حَتَّىٰ تَسۡتَأۡنِسُواْ وَتُسَلِّمُواْ عَلَىٰٓ أَهۡلِهَا ﴾ [النور: ٢٧]. وقال تعالى: ﴿وَإِذَا بَلَغَ ٱلۡأَطۡفَٰلُ مِنكُمُ ٱلۡحُلُمَ فَلۡيَسۡتَـٔۡذِنُواْ كَمَا ٱسۡتَـٔۡذَنَ ٱلَّذِينَ مِن قَبۡلِهِمۡ ﴾ [النور: ٥٩].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"విశ్వసించిన ప్రజలారా! మీ ఇళ్ళల్లోకి తప్ప ఇతరుల ఇళ్ళల్లోకి, ఇంటివారి అంగీకారం పొందనంతవరకు, ఇంట్లోవారికి సలాం చేయనంత వరకు (లోనికి) ప్రవేశించకండి." *(అన్ నూర్ : 27)*

"మీ పిల్లలు యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు, తమ పెద్దలు అనుమతి తీసుకునే విధంగా తాము కూడా అనుమతి తీసుకొని మరీ లోనికి రావాలి." *(అన్ నూర్ : 59)*

٨٧٠ - وعن أبي موسى الأشعريِّ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «الاسْتِئْذَانُ ثَلاثٌ، فَإن أُذِنَ لَكَ وَإلَّا فَارْجِع» متفقٌ عليه.

870. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మూడుసార్లు అనుమతి కోరాలి. అనుమతి లభిస్తే సరి; లేకపోతే తిరిగి వెళ్ళిపోవాలి.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఇస్తీజాన్ ప్రకరణం)

٨٧١ - وعن سهلِ بن سعدٍ رضي الله عنه قال: قال رسولُ الله ﷺ: «إنَّمَا جُعِلَ الاستئذَانُ مِنْ أَجْلِ البَصَرِ» متفق عليه.

871. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఇతరుల ఇండ్లలోని స్త్రీల మీద దృష్టి పడరాదన్న ఉద్దేశ్యంతోనే అనుమతి తీసుకోవాలని ఆదేశించటం జరిగింది.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఇస్తీజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతరుల "ఏకాంతపు హక్కు"ని హరించటం కూడా పాపమే అవుతుంది. ఏకాంతంలో ఉన్నప్పుడు సాధారణంగా మనిషి తన వ్యక్తిగతమైన పనుల్లో నిమగ్నుడై ఉంటాడు. ఆ సమయంలో అతని ఏకాంతానికి భంగం కలగజేస్తే అతను చాలా మనస్తాపానికి గురౌతాడు. అనుమతి తీసుకోకుండా హఠాత్తుగా ఇతరుల ఇళ్ళల్లోకి ప్రవేశించటం వల్ల అక్కడ చూడరాని దృశ్యమేదయినా కంటపడవచ్చు లేక ఆ ఇంట్లో ఉన్న స్త్రీల మీద దృష్టి పడవచ్చు. దానివల్ల ఆ ఇంటివారు తీవ్రమైన ఇబ్బందికి గురవుతారు. ఒక నాగరిక సమాజంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండటానికి, సమాజంలో చెడు ప్రబలటానికి దోహదపడే కారణాలను నిర్మూలించటానికి అనుమతి తీసుకునే ఆజ్ఞ జారీ చేయబడింది.

٨٧٢ ـ وعن رِبْعِيِّ بنِ حِرَاشٍ قال: حدَّثَنا رَجُلٌ من بَني عَامِرٍ اسْتَأْذَنَ على النَّبيِّ ﷺ وَهُوَ في بيتٍ، فقال: أَأَلِجُ؟ فقال رسولُ اللهِ ﷺ لخَادِمِهِ: «اخرج إلى هذا فَعَلِّمهُ الاستِئذَانَ، فَقُل لَهُ: قُل: السَّلامُ عَلَيكُم، أَأَدخُلُ؟» فَسَمِعَهُ الرَّجُلُ فقال: السَّلامُ عَلَيكُم، أَأَدخُلُ؟ فَأَذِنَ له النَّبيُّ ﷺ، فدخلَ. رواه أبو داود بإسناد صحيح.

872. బనూ ఆమిర్‌కు చెందిన ఒకాయన తన సొంత సంఘటన గురించి వివరించారని రిబ్‌యీ బిన్ హిరాష్ తెలియజేశారు : దైవప్రవక్త (సల్లం) ఒక గృహంలో ఉండగా ఆయన వెళ్ళి, "నేను లోనికి జొరబడవచ్చా?" అంటూ లోపలికి రావటానికి దైవప్రవక్త (సల్లం)ను అనుమతి కోరాడు. దైవప్రవక్త (సల్లం) అది విని తన సేవకునితో, "నువ్వెళ్ళి ఆ వ్యక్తికి అనుమతి ఎలా కోరాలో చెప్పు. 'అస్సలాము అలైకుం. లోపలికి రావచ్చా?' అని అడగాలని చెప్పు" అన్నారు. ఆ మాటలు విని ఆయన, "అస్సలాము అలైకుం, లోపలికి రావచ్చా?" అని అడిగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఆయనకు అనుమతినివ్వగా, ఆయన లోపలికి వచ్చాడు. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికి తీశారు.

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతరుల ఇండ్లల్లోకి వెళ్ళదలచుకున్నప్పుడు ముందు వారి గుమ్మం దగ్గర నిలబడి సలాం చేయాలి. సలాంకు జవాబురాగానే లోపలికి వెళ్ళటానికి అనుమతి కోరాలి. ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే షరీఅత్ ఆదేశించే విషయాల గురించి తెలియనివారికి కూడా వాటిని బోధించాలి. దానివల్ల వారు కూడా షరీఅత్‌కు అనుగుణంగా ఆచరిస్తారు.

٨٧٣ ـ وعن كِلْدَةَ بنِ الحنبل رضي الله عنه قال: أَتَيْتُ النَّبيَّ ﷺ، فَدَخَلْتُ عَليهِ ولم أُسَلِّم، فقال النبيُّ ﷺ: «ارْجِع فقل: السَّلامُ عَلَيْكُم أَأَدْخُلُ؟» رواه أبو داود والترمذي وقال: حديث حسن.

873. హాజత్ కిల్‌దా బిన్ హంబల్ (రజి) కథనం : ఒకసారి నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఆయనకు సలాం చేయ కుండానే ఆయనింట్లోకి ప్రవేశించాను. అప్పుడాయన (చిరుకోపంతో), "బయ టికి వెళ్ళు. బయటికి వెళ్ళి 'అస్సలాము అలైకుం' నేను లోపలికి రావచ్చా?' అని అడిగిరా" అన్నారు.

(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

141వ అధ్యాయం

١٤١ ـ بَابُ بَيَانِ أَنَّ السُّنَّةَ إِذَا قِيلَ لِلْمُسْتَأْذِنِ: مَنْ أَنْتَ؟ أَنْ يَقُولَ: فُلَانٌ، فَيُسَمِّيَ نَفْسَهُ بِمَا يُعْرَفُ بِهِ مِنِ اسْمٍ أَوْ كُنْيَةٍ، وَكَرَاهَةِ قَوْلِهِ: «أَنَا» وَنَحْوِهَا

అనుమతి కోరినప్పుడు ఎవరని అడిగితే 'నేను' అని అనరాదు, తమ పేరు తెలియజేయాలి

٨٧٤ ـ عن أنسٍ رضي الله عنه في حديثه المشهور في الإسراءِ قال: قال رسولُ الله ﷺ: «ثُمَّ صَعِدَ بي جبْرِيلُ إلى السَّماءِ الدُّنيا فاسْتَفْتَحَ، فقِيلَ: مَنْ هٰذا؟ قال: جبْرِيلُ، قِيلَ: ومَنْ مَعَكَ؟ قال: مُحَمَّدٌ. ثُمَّ صَعِدَ إلى السَّماءِ الثَّانِيَةِ وَالثَّالِثَةِ وَالرَّابِعَةِ وَسائِرِهِنَّ، وَيُقَالُ في بَابِ كُلِّ سَماءٍ: مَن هذا؟ فَيَقُولُ: جبْرِيلُ» متفقٌ عليه.

874. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) మేరాజ్ సంఘటనను వివరిస్తూ ఇలా అన్నారు: జిబ్రయీల్ (అలైహి) నన్ను వెంటబెట్టుకొని పైకి వెళ్తూ మొదటి ఆకాశం దగ్గరికి చేరుకున్నారు. అక్కడున్న ద్వారపాలకుణ్ణి ద్వారం తెరువమని కోరారు. లోపలి నుంచి 'ఎవరూ?' అని అడిగారు. దానికాయన, 'నేను (దైవదూత) జిబ్రయీల్‌ని' అని సమాధానమిచ్చారు. 'మీ వెంట మరెవరైనా ఉన్నారా?' అని మళ్ళీ ప్రశ్నించటం జరిగింది. 'నా వెంట ముహమ్మద్ (సల్లం) ఉన్నారు' అని చెప్పారు జిబ్రయీల్. ఆ తర్వాత ఆయన నన్ను రెండవ, మూడవ, నాల్గవ, ఇంకా మిగిలిన ఆకాశాల మీదికి తీసుకొని వెళ్ళారు. ప్రతి ఆకాశపు ద్వారం దగ్గర 'ఎవరు మీరు?' అని అడగటం జరిగింది. దాని

కాయన, 'జిబ్రయీల్‌ని' అని సమాధాన మిస్తూ వెళ్ళారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

٨٧٥ ـ وعن أبي ذَرٍّ رضي الله عنه قال: خَرَجْتُ لَيْلَةً مِن اللَّيَالي، فَإذا رسولُ اللهِ ﷺ يَمْشي وَحْدَهُ، فَجَعَلْتُ أَمْشِي في ظِلِّ القَمَرِ، فَالْتَفَتَ فَرَآني فقال: «مَنْ هذا؟»، فقلتُ: أَبو ذَرٍّ. متفقٌ عليه.

875. హజ్రత్ అబూ జర్ (రజి) కథనం: ఒకానొక రోజు రాత్రి నేను ఇంటి నుండి బయలుదేరాను. దారిలో నాకు దైవ ప్రవక్త (సల్లం) కనిపించారు. ఆయన ఒంటరిగా ఎక్కడికో వెళ్తున్నారు. నేను (ఆయనకు కనపడకుండా ఆయన వెనకే) వెన్నెల ఛాయల్లో నడవసాగాను. కాని ఆయన వెనక్కి తిరిగి నన్ను చూసి 'ఎవరూ?' అన్నారు. 'నేనండీ! అబూ జర్‌ని' అన్నాను నేను. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

٨٧٦ ـ وعن أُمِّ هَانِىءٍ رضي الله عنها قالتْ: أَتَيْتُ النبيَّ ﷺ وَهُوَ يَغْتَسِلُ وَفَاطِمَةُ تَسْتُرُهُ، فقال: «مَنْ هذِهِ؟» فقلتُ: أَنَا أُمُّ هَانِىءٍ. متفقٌ عليه.

876. హజ్రత్ ఉమ్మె హానీ (రజి.అన్‌హా) కథనం : ఒకసారి నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాను. ఆ సమయంలో ఆయన స్నానం చేస్తున్నారు. ఫాతిమా (రజి.అన్‌హా) ఆయనకు ఓ గుడ్డ అడ్డం ఉంచారు. (ఎవరో వచ్చినట్టు అలికిడి విని) ఆయన 'ఎవరూ?' అన్నారు. 'నేనండీ ఉమ్మె హానీని' అన్నాను నేను. *(బుఖారీ - ముస్లిం)*

٨٧٧ ـ وعن جابرٍ رضي الله عنه قال: أَتَيْتُ النبيَّ ﷺ فَدَقَقْتُ البَابَ،

877. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : నేను దైవప్రవక్త (సల్లం) ఇంటికి వెళ్ళి తలుపు తట్టాను. లోపలినుంచి ఆయన,

قال: «مَنْ ذا؟» فقلتُ: أَنَا، فقال: «أَنَا أَنَا؟!» كَأَنَّهُ كَرِهَهَا. متفقٌ عليه.

'ఎవరూ?' అని అడిగారు. నేను 'నేనండీ!' అన్నాను. దానికాయన, "నేను, నేనేంటి?" అన్నారు నేను పేరు చెప్పక పోవటం తనకు నచ్చలేదన్నట్లుగా.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఇస్తీజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'నేను నేను' అనంటే ఇంట్లో ఉన్నవారికి అనుమతి అడుగుతున్నదెవరో ఎలా అర్థమవుతుంది? అందుకని అనుమతి కోరినప్పుడు ఎవరని అడిగితే తమ పేరు తెలియజేయాలి. 'నేను' అని అనకూడదు. ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే, తలుపు తట్టడం, కాలింగ్ బెల్ నొక్కటం కూడా అనుమతి తీసుకోవటం క్రిందికే వస్తుంది. ఆ శబ్దం విని ఇంట్లోవున్న వారు తలుపు దగ్గరికి రాగానే ముందుగా వారికి సలాం చేసి ఆ తర్వాత సంభాషణ మొదలెట్టాలి.

142వ అధ్యాయం

١٤٢ بَابُ اسْتِحْبَابِ تَشْمِيتِ الْعَاطِسِ إِذَا حَمِدَ اللهَ تَعَالَى وَكَرَاهَةِ تَشْمِيتِهِ إِذَا لَمْ يَحْمَدِ اللهَ تَعَالَى، وَبَيَانِ آدَابِ التَّشْمِيتِ وَالْعُطَاسِ وَالتَّثَاؤُبِ

తుమ్మినవ్యక్తి 'అల్‌హమ్దులిల్లాహ్' అంటే దానికి సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' అనాలి, 'అల్‌హమ్దులిల్లాహ్' చెప్పకపోతే సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' చెప్పటం అవాంఛనీయం. తుమ్ము, దానికి సమాధానం, ఆవులింతలకు సంబంధించిన ఆదేశాలు

٨٧٨ ـ عن أبي هُرَيرةَ رضيَ اللهُ عنهُ أن النبيَّ ﷺ قال: «إن الله يُحِبُّ العُطَاسَ، وَيَكْرَهُ التَّثَاؤُبَ، فَإِذَا عَطَسَ أَحَدُكُمْ وَحَمِدَ الله تَعالى كَانَ حَقّاً عَلى كُلِّ مُسْلِمٍ سَمِعَهُ أَنْ يَقُولَ لَهُ: يَرْحَمُكَ اللهُ، وَأَمَّا التَّثَاؤُبُ فَإِنَّمَا هُوَ مِنَ الشَّيْطَانِ، فَإِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فَلْيَرُدَّهُ مَا اسْتَطَاعَ؛ فَإِنَّ أَحَدَكُمْ إِذَا تَثَاءَبَ ضَحِكَ مِنْهُ الشَّيْطَانُ» رواه البخاري.

878. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : నిశ్చయంగా దేవుడు తుమ్మును యిష్టపడతాడు. ఆవులింతను ఆయన యిష్టపడడు. కనుక మీలో ఎవరయినా తుమ్మి 'అల్‌హమ్దులిల్లాహ్' అన్నప్పుడు, అది విన్న ప్రతి ముస్లిం దానికి సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' అనాలి. ఇకపోతే ఆవులింత షైతాన్ మూలంగా వస్తుంది. కనుక మీలో ఎవరికయినా ఆవులింత వస్తే వీలైనంతవరకు దాన్ని ఆపటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే మీరు ఆవులించినప్పుడు షైతాన్ మిమ్మల్ని చూసి నవ్వుతాడు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి తుమ్మినప్పుడు అతని మెదడు తేలికపడుతుంది. ఒళ్ళు నెమ్మదిస్తుంది. కనుక ఇది ఉత్సాహకర విషయమే. అందుకని తుమ్ము వచ్చినప్పుడు, 'అల్‌హమ్దు లిల్లాహ్' అంటూ దైవాన్ని స్తుతించాలని చెప్పబడింది. దీనికి భిన్నంగా ఆవులింత సోమరితనానికి, అలసత్వానికి ఆనవాలు. అందుకే దాన్ని అవాంఛనీయమైన పనిగా చెప్పబడింది. వీలైనంతవరకు దాన్ని ఆపుకోవటానికి ప్రయత్నించాలని తాకీదు చేయబడింది.

٨٧٩ ـ وعنه عن النبيِّ ﷺ قال: «إذا عَطَسَ أَحَدُكُمْ فَلْيَقُلِ: الحَمْدُ للهِ؛ وَلْيَقُلْ لَهُ أَخُوهُ أَوْ صَاحِبُهُ: يَرْحَمُكَ اللهُ. فَإِذَا قَالَ لَهُ: يَرْحَمُكَ اللهُ، فَلْيَقُلْ: يَهْدِيكُمُ اللهُ وَيُصْلِحُ بَالَكُمْ». رواه البخاري.

879. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా తుమ్మినప్పుడు 'అల్‌హమ్దు లిల్లాహ్' అనాలి. అది విన్న అతని సోదరుడు లేక మిత్రుడు అతనికోసం 'యర్‌హముకల్లాహ్' (అల్లాహ్ నీపై దయజూపుగాక!) అని ప్రార్థించాలి. ఎదుటి వ్యక్తి 'యర్‌హముకల్లాహ్' అనగానే, తుమ్మినవ్యక్తి అతణ్ణి, 'యహ్‌దీకుముల్లాహు వ యుస్‌లిహు బాలకుమ్' (అల్లాహ్ నీకు సన్మార్గం చూపుగాక! నీ స్థితిని చక్కదిద్దుగాక!!) అని దీవించాలి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలు ఒకర్నొకరు ఏవిధంగా దీవించుకోవాలో, ఉపకారానికి బదులుగా ఏవిధంగా ఉపకారం తలపెట్టాలో ఈ హదీసులో వివరించబడింది. చూడటానికి ఇవి చాలా చిన్న విషయాలే అయినా ఆచరణలో మాత్రం ఇవి కొండంత ప్రభావాన్ని చూపిస్తాయి. వీటిని ఆచరించేవారి మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. పరస్పరం ప్రేమాభిమానాలు పెంపొందుతాయి. ముస్లింలు ఈ పసిడిపలుకులకు ప్రతిరూపాలుగా మారితే ఎంతబావుండు!

٨٨٠ ـ وعن أبي موسى رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ:

880. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ మూసా (రజి) తెలియజేశారు : మీలో

«إذا عَطَسَ أَحَدُكُمْ فَحَمِدَ اللهَ فَشَمِّتُوهُ، فَإِنْ لَمْ يَحْمَدِ اللهَ فَلا تُشَمِّتُوهُ» رواه مسلم.

ఎవరయినా తుమ్మి, 'అల్‌హమ్దు లిల్లాహ్' అని అంటే దానికి మీరు అతని శ్రేయస్సుకోసం ప్రార్థిస్తూ, 'యర్‌హము కల్లాహ్' అని అనండి. ఒకవేళ తుమ్మిన వ్యక్తి, 'అల్‌హమ్దు లిల్లాహ్' అనకపోతే మీరు కూడా 'యర్‌హముకల్లాహ్' చెప్పకండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٨٨١ ـ وعن أنس رضي الله عنه قال: عَطَسَ رَجُلانِ عِنْدَ النبيِّ ﷺ فَشَمَّتَ أَحَدَهُمَا وَلَمْ يُشَمِّتِ الآخَرَ، فَقَالَ الَّذي لَمْ يُشَمِّتْهُ: عَطَسَ فُلانٌ فَشَمَّتَّهُ، وَعَطَسْتُ فَلَمْ تُشَمِّتْنِي! فَقَالَ: «هٰذَا حَمِدَ اللهَ، وَإِنَّكَ لَمْ تَحْمَدِ اللهَ». متفق عليه.

881. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) సమక్షంలో ఇద్దరు వ్యక్తులు తుమ్మారు. ఆయన వారిలో ఒకరి కోసం ప్రార్థిస్తూ, 'యర్‌హము కల్లాహ్' అన్నారు. రెండో వ్యక్తి కోసం ప్రార్థించలేదు. అప్పుడు రెండో వ్యక్తి, "అతను తుమ్మితే తమరు అతని కోసం ప్రార్థించారు. మరి నేను తుమ్మినప్పుడు నా కోసం ఎందుకు ప్రార్థించలేదు?" అని దైవప్రవక్త (సల్లం)ను ప్రశ్నించాడు. అందుకాయన, 'ఆ వ్యక్తి అల్‌హమ్దు లిల్లాహ్ అంటూ దైవాన్ని స్తుతించాడు. కాని నువ్వు దైవాన్ని స్తుతించలేదుగా!' అని బదులిచ్చారు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

٨٨٢ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: كان رسولُ اللهِ ﷺ إذا عَطَسَ وَضَعَ يَدَهُ أَوْ ثَوْبَهُ عَلى فِيهِ، وَخَفَضَ ـ أَوْ غَضَّ ـ بِهَا صَوْتَهُ. شَكَّ الراوي. رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

882. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తుమ్మినప్పుడు ఎక్కువ శబ్దం రాకుండా నోటికి చెయ్యి అడ్డం పెట్టుకునేవారు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో బోధించబడినది మామూలు విషయం కాదు. చాలా ముఖ్యమైన విషయం. నలుగురిలో ఉన్నప్పుడయితే దీని ప్రాముఖ్యం మరింత పెరిగిపోతుంది. తుమ్ము వచ్చినప్పుడు నోటికి, ముక్కుకి చెయ్యిగాని గుడ్డగాని అడ్డం పెట్టుకోవాలి. దానివల్ల తుమ్ము మూలంగా వచ్చే శబ్దం తగ్గిపోతుంది. అంతేకాదు ఆ సమయంలో నోరు, ముక్కు నుంచి వచ్చే తుంపరలు జనం మీద పడకుండా ఉంటాయి. అదే గుడ్డ అడ్డం లేకుండా తుమ్మితే తుంపరలు మీదపడితే జనం అసహ్యించుకుంటారు. ఆ సమయంలో వెలువడే భయంకర శబ్దానికి ప్రక్కనున్నవారు వింతగా చూస్తారు. అలాంటి అవాంఛనీయ పరిస్థితి ఏర్పడకుండా ఉండాలంటే పై హదీసుని ఆచరించటం తప్పనిసరి.

٨٨٣ ـ وعن أبي موسى رضي الله عنه قال: كان اليَهودُ يَتَعَاطَسُونَ عِنْدَ رسولِ اللهِ ﷺ، يَرْجُونَ أَنْ يَقولَ لهم: يَرْحَمُكُمُ اللهُ، فيقولُ: «يَهْدِيكمُ اللهُ وَيُصْلِحُ بَالكمْ». رواه أبو داودَ، والترمذي وقال: حديث حسن صحيح.

883. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం : యూదులు దైవప్రవక్త (సల్లం) చేత 'యర్‌హముకల్లాహ్' అని చెప్పించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఆయన సమక్షంలో తుమ్మేవారు. కాని దైవప్రవక్త (సల్లం) మాత్రం 'యహ్‌దీకుముల్లాహు వ యుస్లిహు బాలకుమ్' (అల్లాహ్ మీకు సన్మార్గాన్ని ప్రసాదించుగాక! మీ పరిస్థితుల్ని చక్కదిద్దుగాక!) అని ప్రార్థించేవారు. *(అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సునన్ తిర్మిజీలోని సంస్కార అధ్యాయం)

٨٨٤ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إذا تَثَاءَبَ أَحَدُكُمْ فَلْيُمْسِكْ بِيَدِهِ عَلى فِيهِ، فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ» رواه مسلم.

884. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా ఆవులించేటప్పుడు షైతాన్ వారి నోట్లోకి జొరబడతాడు. కనుక మీకు ఆవులింత వస్తే నోటికి చెయ్యి అడ్డం పెట్టుకోండి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

143వ అధ్యాయం

١٤٣ ـ بَابُ اسْتِحْبَابِ الْمُصَافَحَةِ عِنْدَ اللِّقَاءِ وبِشَاشَةِ الْوَجْهِ وَتَقْبِيلِ يَدِ الرَّجُلِ الصَّالِحِ، وَتَقْبِيلِ وَلَدِهِ شَفَقَةً، وَمُعَانَقَةِ الْقَادِمِ مِنْ سَفَرٍ، وَكَرَاهِيَةِ الإِنْحِنَاءِ

పరస్పరం కలుసుకున్నప్పుడు కరచాలనం చేసుకోవటం, నగుమోముతో పలకరించటం, మంచి వ్యక్తుల చేతుల్ని ముద్దాడటం, తమ పిల్లల్ని ఆప్యాయంగా ముద్దాడటం, ప్రయాణం నుండి తిరిగొచ్చిన వారిని ఆలింగనం చేసుకోవటం లాంటి పనులు అభిలషణీయమైనవి, ఇతరుల్ని కలుసుకున్నప్పుడు వారి ముందు ఒంగటం అవాంఛనీయం

٨٨٥ ـ عن أبي الخَطَّابِ قَتَادَةَ قال: قلتُ لأَنَسٍ: أَكَانَتِ الْمُصَافَحَةُ في أَصْحَابِ رسولِ الله ﷺ؟ قال: نَعَمْ. رواه البخاري.

885. హజ్రత్ అబుల్ ఖత్తాబ్ ఖతాదా (రహ్మలై) కథనం : నేను అనస్ (రజి)ని 'దైవప్రవక్త సహచరుల్లో కరచాలనం చేసుకునే ఆచారం ఉండేదా?' అని అడిగాను. దానికాయన ఉండేదని సమాధానమిచ్చారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కరచాలనాన్ని అరబీ భాషలో 'ముసాఫహా' అంటారు. ఈ పదం 'ముఫాఅలా'కు సమతుల్య పదం. కనుక దాని ప్రకారం ముసాఫహా అంటే ఒకని అరచేతిని మరొకతని అరచేత్తో కలపటం. ముసాఫహా ఒకే చేత్తో చేయాలని ఆ పదమే చెబుతోంది. దైవప్రవక్త (సల్లం) విధానం కూడా అదే.

٨٨٦ ـ وعن أنسٍ رضي الله عنه قال: لمَّا جَاءَ أَهْلُ الْيَمَنِ قال رسولُ اللهِ ﷺ: «قَدْ جَاءَكُمْ أَهْلُ الْيَمَنِ، وَهُمْ أَوَّلُ مَنْ جَاءَ بِالْمُصَافَحَةِ» رواه أبو داود بإسنادٍ صحيح.

886. హజ్రత్ అనస్ (రజి) కథనం : యమన్‌వాసులు వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో, "మీ దగ్గరకు యమన్ వాసులు వచ్చారు. మొట్టమొదటగా కరచాలనం చేసే పద్ధతిని మీ దగ్గరకు తీసుకువచ్చింది వీరే!" అని అన్నారు.

(అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు)

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

యమన్‌లో కరచాలనం చేసుకునే ఆచారం ఉండేది. అక్కణ్ణుంచి కొంతమంది మదీనాకు వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) సమక్షంలో తమ ఆనవాయితీ ప్రకారం పరస్పరం కరచాలనం చేసుకోసాగారు. దైవప్రవక్త (సల్లం)కు వారి ఆచారం నచ్చింది. ఆయన ముస్లింలు కూడా దాన్ని ఆచరించాలని ఆదేశించారు. ప్రపంచంలో మంచి అనేది ఎక్కడున్నా ఇస్లాం ధర్మం దాన్ని గ్రహిస్తుందని, దానికి విరుద్ధంగా రవ్వంత చెడుని కూడా తీవ్రంగా ఖండిస్తుందని ఈ హదీసు చాటిచెబుతోంది.

٨٨٧ ـ وعن البَرَاءِ رضي الله عنه قال: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ مُسْلِمَيْنِ يَلْتَقِيَانِ فَيَتَصَافَحَانِ إِلَّا غُفِرَ لَهُمَا قَبْلَ أَنْ يَفْتَرِقَا» رواه أبو داود.

887. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఏ ఇద్దరు ముస్లింలయినా కలుసుకొని కరచాలనం చేసుకుంటే, వారు పరస్పరం విడిపోక ముందే వారిరువురిని మన్నించటం జరుగుతుంది. *(అబూ దావూద్)*

(సునన్ అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

٨٨٨ ـ وعن أنسٍ رضي الله عنه قال: قالَ رَجُلٌ: يا رسولَ اللهِ! الرَّجُلُ مِنَّا يَلْقَى أَخَاهُ أَوْ صَدِيقَهُ، أَيَنْحَنِي لَهُ؟ قال:

888. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మాలో ఎవరయినా తమ సోదరుణ్ణిగాని, మిత్రుణ్ణిగాని కలుసు

«لا» قال: أَفَيَلْتَزِمُهُ وَيُقَبِّلُهُ؟ قال: «لا» قال: فَيَأْخُذُ بِيَدِهِ وَيُصَافِحُهُ؟ قال: «نَعَمْ».
رواه الترمذي وقال: حديث حسن.

కున్నప్పుడు అతని ముందు ఒంగ వచ్చా?" అని అడిగాడు. దానికి దైవ ప్రవక్త (సల్లం) ఒంగకూడదని సమాధాన మిచ్చారు. "మరి అతన్ని కౌగిలించు కోవటంగాని, చుంబించటం గాని చేయ వచ్చా?" అని అడిగాడా వ్యక్తి. 'అది కూడా చేయకూడదు' అని సమాధాన మిచ్చారు దైవప్రవక్త (సల్లం). "అతని చేయిపట్టుకొని కరచాలనమయినా చేయవచ్చా?" ఆ వ్యక్తి మళ్ళీ అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ "అది చేయవచ్చు" అన్నారు. *(తిర్మిజీ - హసన్)*

(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఇతరుల్ని కలుసుకున్నప్పుడు వారికి ఒంగి మరీ సలాములు చెప్పటం, వారి ముందు మోకరిల్లటం, పాదాభివందనం చేయటం ధర్మవిరుద్ధమైన చేష్టలని పై హదీసు ద్వారా బోధపడుతోంది. కొంతమంది ఈ హదీసు భావం రుకూ లాగా వంగకూడదని, ఎదుటి వ్యక్తి గౌరవార్థం కాస్తంత వంగటంలో తప్పులేదని అంటారు. కానీ ఇవన్నీ నిరాధారమైన మాటలు. హదీసులో అసలు ఒంగటమే వారించబడిందన్న విషయం గమనార్హం.

రెండో విషయం : కరచాలనం ఒంటి చేత్తో చేయాలన్న దానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ఇందులో చూచాయగా కరచాలనం చేసే పద్ధతి వివరించబడింది. పృచ్ఛకుడు చేయిపట్టుకొని కరచాలనం చేయవచ్చా? అని అడిగాడు గాని చేతులు పట్టుకొని చేయవచ్చా? అని అడగలేదు. దైవప్రవక్త (సల్లం) కూడా అతను చెప్పిన ప్రకారం కరచాలనం చేసుకోవటానికి అనుమతినిచ్చారు. దీన్నిబట్టి ఒంటి చేత్తో కరచాలనం చేయటం మస్నూన్ పద్ధతి అని తేటతెల్లమవుతోంది.

٨٨٩ ـ وعن صَفْوَانَ بن عَسَّالٍ رضي الله عنه قال: قال يَهُودِيٌّ لِصَاحِبِهِ: اذْهَبْ بِنَا إلى هذا النَّبِيِّ، فَأَتَيَا

889. హజ్రత్ సఫ్వాన్ బిన్ అస్సాల్ (రజి) కథనం : ఒకసారి ఓ యూదుడు తన యూద మిత్రునితో మాట్లాడుతూ, "మనిద్దరం ఆ ప్రవక్త దగ్గరికి వెళదాం పద" అన్నాడు. ఆ తర్వాత వారిరువురూ

رسولَ اللهِ ﷺ، فَسَأَلاهُ عَنْ تِسْعِ آيَاتٍ بَيِّنَاتٍ؛ فَذَكَرَ الحَدِيث إلى قوله: فَقَبَّلا يَدَهُ وَرِجْلَهُ، وقالا: نَشْهَدُ أَنَّكَ نَبِيٌّ. رواه الترمذي وغيره بأسانيد صحيحة.

బయలుదేరి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, ఆయన్ని తొమ్మిది స్పష్టమైన సూచనల గురించి అడిగారు. (ఉల్లేఖకుడు మొత్తం హదీసుని వివరించాడు. దాని చివర్లో ఇలా ఉంది:) వారిరువురూ దైవప్రవక్త చేతిని, కాలిని ముద్దాడి, "తమరు నిజంగా దైవప్రవక్త అని మేము ధృవీకరిస్తున్నాం" అన్నారు.

(తిర్మిజీ తదితరులు దీన్ని ప్రామాణిక మైన ఆధారాలతో వెలికితీశారు)

(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు - సుననె నసాయిలోని విహార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా మూడు గ్రంథాల్లోనూ పొందుపరచబడి ఉంది. అయితే మూడింటి ఆధారాలూ ఒక్కటేనన్న విషయం కూడా గమనార్హం. ఈ హదీసుకు సంబంధించిన ఆధారాల్లో అబ్దుల్లాహ్ బిన్ సలమా మురాదీ అనే వ్యక్తి ఉన్నాడు. హదీసు పరిశోధకులు ఇతన్ని బలహీన ఉల్లేఖకునిగా ఖరారు చేశారు. అందుకే ప్రముఖ ఆధునిక హదీసువేత్త షేఖ్ అల్‌బానీ (రహ్మాహ్) ఈ హదీసుని బలహీనమైన హదీసుల జాబితాలో పొందుపరిచారు.

٨٩٠ ـ وعن ابنِ عمرَ رضي الله عنهما قصةٌ قال فيها: فَدَنَوْنَا مِنَ النَّبِيِّ ﷺ فقَبَّلْنَا يَدَهُ. رواه أبو داود.

890. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఒక వృత్తాంతాన్ని వివరిస్తూ ఇలా అన్నారు : మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఆయన చేతిని ముద్దాడాము.

(అబూ దావూద్)

(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుకు సంబంధించిన ఆధారాల్లో యజీద్ బిన్ అబూ జియాద్ హాషీమ్ అనే వ్యక్తి ఉన్నాడు. ఈయన కూడా బలహీనమైన ఉల్లేఖకుడే. అందుకే షేఖ్ అల్‌బానీ (రహ్మాహ్) ఈ హదీసుని కూడా బలహీనమైన హదీసుల జాబితాలో పొందుపరచారు. అయితే ఈ అధ్యాయానికి సంబంధించిన ఇతర అనేక హదీసులు దైవప్రవక్త సహచరులు కొన్ని సందర్భాల్లో

ఆయన చేతిని ముద్దాడారన్న విషయాన్ని సమర్థిస్తున్నాయి. కనుక మహాత్ముల, దైవభక్తి పరాయణులైన పండితుల చేతుల్ని అప్పుడప్పుడూ ముద్దాడుతూ ఉండటంలో తప్పులేదు. అయితే దాన్ని ఆచారంగా చేసుకోకూడదు.

٨٩١ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قَدِمَ زَيْدُ بنُ حَارِثَةَ المَدِينَةَ ورسولُ اللهِ ﷺ في بَيْتي، فأتَاهُ فَقَرَعَ البَابَ، فَقَامَ إلَيْهِ النبيُّ ﷺ يَجُرُّ ثَوبَهُ، فَاعْتَنَقَهُ وَقَبَّلَه. رواه الترمذي وقال: حديث حسن.

891. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : హజ్రత్ జైద్ బిన్ హారిసా (రజి) మదీనా నగరానికి వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) నా ఇంట్లోనే ఉన్నారు. జైద్ మా ఇంటికొచ్చి తలుపు తట్టారు. (వచ్చింది జైద్ బిన్ హారిసా అని తెలియగానే) దైవప్రవక్త (సల్లం) పట్టరాని సంతోషంతో తన అంగవస్త్రాన్ని ఈడ్చుకుంటూ ఎదురెళ్ళి ఆయన్ని ఆలింగనం చేసుకొని చుంబించారు. *(తిర్మిజీ - హసన్)*

(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

షేఖ్ అల్ బానీ గారు ఈ హదీసుని బలహీనకోవకు చెందిన హదీసుగా నిర్ధారించారు. ఈ హదీసు పరంపరలో ముహమ్మద్ బిన్ ఇస్హాఖ్ అనే ఒకతనున్నాడు. ఇతను తద్లీస్ చేస్తాడని ప్రతీతి. ఇతనే గాకుండా బలహీనకోవకు చెందిన ఉల్లేఖకులు ఇంకా ఇద్దరు ఈ హదీసు ఆధారాల్లో ఉన్నారు.

ఏమైనప్పటికీ 'చుంబనా'నికి సంబంధించిన ఉల్లేఖనాలన్నీ కూడా హదీసు పరిశోధకులు, హదీసువేత్తల దృష్టిలో బలహీనమైనవిగా భావింపబడుతున్నాయి. కనుక పరస్పరం కలుసుకున్నప్పుడు కేవలం ఒంటిచేత్తో కరచాలనం చేసుకుంటే చాలు. వీలైతే ఆలింగనం కూడా చేసుకోవచ్చు. కొంతమంది పండితులు ఆలింగనాన్ని అభిలషణీయమైన ఆచరణగా భావిస్తారు.

٨٩٢ ـ وعن أبي ذرٍّ رضي الله عنه قال: قال لي رسولُ اللهِ ﷺ: «لَا تَحقِرَنَّ مِنَ المَعْرُوفِ شَيْئاً، وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلِيقٍ» رواه مسلم.

892. దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారని హజ్రత్ అబూ జర్ర్ (రజి) తెలియజేశారు : "ఏ మంచి పనినీ అల్పమైనదిగా తలపోయకు. ఆఖరికి నీ సోదరుణ్ణి నగుమోముతో పలకరించటాన్నయినా సరే. *(ముస్లిం)*

٨٩٣ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قبَّلَ النبيُّ ﷺ الحسنَ بْنَ عَلِيٍّ رضي الله عنهما، فقال الأَقْرَعُ بنُ حَابِسٍ: إنَّ لي عَشَرَةً مِنَ الْوَلَدِ مَا قَبَّلْتُ مِنهُمْ أَحَداً. فقالَ رسولُ الله ﷺ: «مَنْ لا يَرْحَمْ لا يُرْحَمْ!» متفقٌ عليه.

893. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) (తన మనుమడయిన) హసన్‌ను ముద్దాడు తుండగా, అఖ్రా బిన్ హాబిస్ అనే వ్యక్తి అది చూసి ఆశ్చర్యపోతూ, "నాకు పదిమంది పిల్లలున్నారు. కాని నేను ఇప్పటివరకు వారిలో ఎవర్నీ ముద్దాడి ఎరుగను" అన్నాడు. అందుకాయన, "ఇతరుల మీద దయజూపని వ్యక్తి దయాదాక్షిణ్యాలకు పాత్రుడు కాజాలడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

٦ ـ كِتَابُ عِيَادَةِ الْمَرِيضِ

6. రోగుల పరామర్శ ప్రకరణం

144వ అధ్యాయం

١٤٤ ـ بَابُ عِيَادَةِ الْمَرِيضِ، وَتَشْيِيعِ الْمَيِّتِ وَالصَّلَاةِ عَلَيْهِ، وَحُضُورِ دَفْنِهِ وَالْمُكْثِ عِنْدَ قَبْرِهِ بَعْدَ دَفْنِهِ

వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించటం, శవం వెంట వెళ్ళటం, జనాజా నమాజ్ చేయటం, ఖనన సంస్కారాల్లో పాల్గొనటం, ఖననం పూర్తయిన తర్వాత సమాధి దగ్గర కాసేపు ఉండటం

٨٩٤ ـ عن البَرَاءِ بنِ عازِبٍ رضي الله عنهما قال: أَمَرَنَا رسولُ اللهِ ﷺ بِعِيَادَةِ المَرِيضِ، وَاتِّبَاعِ الجَنَازَةِ، وَتَشْمِيتِ العَاطِسِ، وَإِبْرَارِ المُقْسِمِ، وَنَصْرِ المَظْلُومِ، وَإِجَابَةِ الدَّاعِي، وَإِفْشَاءِ السَّلام. متفقٌ عليه.

894. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) వ్యాధిగ్రస్తులను పరామర్శించమనీ, శవం వెంట వెళ్ళమనీ, తుమ్మిన వ్యక్తి తుమ్ముకు సమాధానం పలకాలనీ, ప్రమాణం చేసిన వారి ప్రమాణాన్ని నెరవేర్చాలనీ, బాధితునికి సహాయం చేయాలనీ, ఆహ్వానించేవాని ఆహ్వానాన్ని అంగీకరించమనీ, సలాంను సర్వ సామాన్యం చేయమనీ మమ్మల్ని ఆజ్ఞాపించారు. *(బుఖారీ - ముస్లిం)*

٨٩٥ ـ وعن أبي هريرةَ رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «حَقُّ المُسْلِمِ عَلَى المُسْلِمِ خَمْسٌ: رَدُّ السَّلام،

895. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : ప్రతి ముస్లింపై సాటి ముస్లింకు ఐదు హక్కులున్నాయి: 1. అతని సలాంకు ప్రతి సలాం చేయటం.

وَعِيَادَةُ الْمَرِيضِ، وَاتِّبَاعُ الْجَنَائِزِ، وَإِجَابَةُ الدَّعْوَةِ، وَتَشْمِيتُ الْعَاطِسِ» متفقٌ عليه.

2. అతను వ్యాధిగ్రస్తుడయితే అతన్ని పరామర్శించటం. 3. అతను చనిపోతే అతని శవం వెంట (శ్మశానానికి) వెళ్ళటం. 4. అతని ఆహ్వానాన్ని అంగీకరించటం. 5. అతను తుమ్మి అల్‌హమ్దు లిల్లాహ్ అని అంటే దానికి జవాబు పలకటం. *(బుఖారీ - ముస్లిం)*

٨٩٦ ـ وعنه قال: قالَ رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُولُ يَوْمَ القِيَامَةِ: يَا ابْنَ آدَمَ! مَرِضْتُ فَلَمْ تَعُدْنِي! قال: يَارَبِّ! كَيْفَ أَعُودُكَ وَأَنْتَ رَبُّ العَالَمِينَ؟! قال: أَمَا عَلِمْتَ أَنَّ عَبْدِي فُلاناً مَرِضَ فَلَمْ تَعُدْهُ؟ أَمَا عَلِمْتَ أَنَّكَ لَوْ عُدْتَهُ لَوَجَدْتَنِي عِنْدَهُ؟ يَا ابْنَ آدَمَ! اسْتَطْعَمْتُكَ فَلَمْ تُطْعِمْنِي! قال: يَا رَبِّ!

896. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ప్రళయదినాన దేవుడు మానవునితో "ఓ ఆదం పుత్రుడా! నేను వ్యాధికి గురయినప్పుడు నువ్వు నన్ను పరామర్శించలేదు" అని అంటాడు. దానికి మానవుడు ఆశ్చర్యపోతూ, "ప్రభూ! నీవు సర్వలోకాలకూ ప్రభువువి. అలాంటప్పుడు నేను నిన్ను పరామర్శించటమేమిటి?" అని అడుగుతాడు. అప్పుడు దేవుడు అతనితో, "అది కాదు, ఫలానా నా దాసుడు వ్యాధిగ్రస్తుడయ్యాడని తెలిసి కూడా నువ్వతన్ని పరామర్శించటానికి వెళ్ళలేదు. అతణ్ణి పరామర్శిస్తే నువ్వు అక్కడ నన్ను పొంది ఉండేవాడివన్న విషయం నీకు తెలియదా?" అంతేకాదు, "ఆదం పుత్రుడా! నేను అన్నం పెట్టమని అడిగితే నువ్వు నాకు అన్నం పెట్టలేదు" అని అంటాడు. దానికి మానవుడు "ప్రభూ! నకల లోకాలకూ ప్రభువువి నీవు. నీకు నేను అన్నం పెట్టటమేంటి?" అని విన్నవించుకుంటాడు మానవుడు. దానికి దేవుడు, "అది కాదు, ఫలానా నా దాసుడు నిన్ను

كَيْفَ أُطْعِمُكَ وَأَنْتَ رَبُّ العَالَمِينَ؟! قال: أَمَا عَلِمْتَ أَنَّهُ اسْتَطْعَمَكَ عَبْدِي فُلانٌ فَلَمْ تُطْعِمْهُ، أَمَا عَلِمْتَ أَنَّكَ لَوْ أَطْعَمْتَهُ لَوَجَدْتَ ذٰلِكَ عِنْدِي؟ يَاابْنَ آدَمَ! اسْتَسْقَيْتُكَ فَلَمْ تَسْقِنِي! قال: يَا رَبِّ! كَيْفَ أَسْقِيكَ وَأَنْتَ رَبُّ العَالَمِينَ؟! قال: اسْتَسْقَاكَ عَبْدِي فُلانٌ فَلَمْ تَسْقِهِ! أَمَا عَلِمْتَ أَنَّكَ لَوْ سَقَيْتَهُ لَوَجَدْتَ ذٰلِكَ عِنْدِي؟» رواه مسلم.

అన్నం పెట్టమని యాచించాడు. కాని నువ్వతనికి అన్నం పెట్టలేదు. అతనికి అన్నం పెడితే నువ్వు నన్ను పొందేవాడివన్న విషయం నీకు తెలియదా?'' అంటాడు. ''ఆదం పుత్రుడా! నేను నిన్ను మంచినీళ్ళు అడిగాను. కాని నువ్వు నాకు మంచినీళ్ళు కూడా ఇవ్వలేదు'' అంటాడు.

దానికి, ''ప్రభూ! నీవు సకల లోక ప్రభువువి. నీకు నేను మంచినీళ్ళు త్రాపించటమేంటి?'' అని విస్తుపోతాడు మానవుడు. అప్పుడు దేవుడు అతనితో, ''ఫలానా నా దాసుడు నిన్ను మంచినీళ్ళు అడిగితే నువ్వతనికి మంచి నీళ్ళు ఇవ్వలేదు. నువ్వతనికి మంచినీళ్ళు ఇచ్చివుంటే అక్కడ నువ్వు నన్ను పొందేవాడివన్న విషయం తెలియదా నీకు?'' అని అంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు-సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వంలోని దేవుని జీవరాశులు (మానవులయినా, పశుపక్ష్యాదులైనా ఏవయినా సరే) ఆపదలో ఉంటే వాటిని ఆదుకోవటం, వాటికి చేతనయినంత సహాయం చేయటం, వాటిపట్ల మంచిగా మెలగటం దైవం దృష్టిలో అత్యంత ప్రీతికరమైన ఆచరణ. అందుకు ఆయన గొప్ప పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. మొత్తానికి ఈ హదీసులో అవసరాల్లో ఉన్న వారిని ఆదుకోవటాన్ని ఎంతో ప్రభావవంతమైన పద్ధతిలో, మరెంతో విలక్షణమైన రీతిలో బోధించటం జరిగింది.

٨٩٧ ـ وعن أبي موسى رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «عُودُوا المَرِيضَ، وَأَطْعِمُوا الجَائِعَ، وَفُكُّوا

897. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు : వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించండి, ఆకలిగొన్న వానికి

العَانِيَ»رواه البخاري «العَانِي»: الأَسِيْر.

అన్నం పెట్టండి. ఖైదీలను విడుదల చేయించండి. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ ఖైదీలంటే యుద్ధంలో లేక ఇతర కారణాల వల్ల ఖైదీలుగా పట్టుబడిన ముస్లింలని భావం. అలాంటి ఖైదీలను ముస్లిమేతరుల కారాగారాల నుండి రక్షించటం ముస్లిం సమాజ సామూహిక విధిగా పరిగణించబడుతుంది. అదేవిధంగా నిష్కారణంగా జైలుపాలైన ముస్లింలు, రుణభారం క్రింద నలిగిపోతున్నవారు, ఆర్థిక అవసరాల్లో ఉన్న పూచీదారులు కూడా ఈ హదీసు భావపరిధిలోకి వస్తారు. అలాంటి వారిని కష్టాల నుండి గట్టెక్కించటం కూడా ముస్లింలందరి విధి.

٨٩٨ ـ وعن ثَوْبَانَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «إنَّ المُسْلِمَ إذا عَادَ أَخَاهُ المُسْلِمَ لَمْ يَزَلْ في خُرْفَةِ الجَنَّةِ حَتَّى يَرْجِعَ» قِيلَ: يَا رسولَ الله! وَمَا خُرْفَةُ الجَنَّةِ؟ قال: «جَنَاها». رواه مسلم.

898. హజ్రత్ సౌబాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఒక ముస్లిం తన సోదర ముస్లింను పరామర్శించటానికి వెళ్ళి తిరిగివచ్చేంతవరకూ స్వర్గంలో ఖుర్ఫా పనిలో ఉండటంతో సమానం.

అది విని సహచరులు, "దైవప్రవక్తా! స్వర్గంలో ఖుర్ఫా పని అంటే ఏమిటి?" అని సందేహపడగా, "స్వర్గవనంలో తాజా పండ్లు ఏరటం" అని చెప్పారాయన (సల్లం).

(సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు-సత్సంబంధాల ప్రకరణం)

٨٩٩ ـ وعن عَلِيٍّ رضي الله عنه قال: سَمِعْتُ رسولَ الله ﷺ يقولُ: «مَا مِنْ مُسْلِمٍ يَعُودُ مُسْلِماً غُدْوَةً إلَّا صَلَّى عَلَيْهِ سَبْعُونَ أَلْفَ مَلَكٍ حَتَّى يُمْسِيَ، وَإنْ عَادَهُ عَشِيَّةً إلَّا صَلَّى عَلَيْهِ سَبْعُونَ أَلْفَ مَلَكٍ حَتَّى يُصْبِحَ، وَكَانَ لَهُ

899. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అలీ (రజి) తెలియజేశారు: ఒక ముస్లిం తోటి ముస్లింను ఉదయం పూట పరామర్శిస్తే, డెబ్భైవేల దైవదూతలు సాయంత్రం వరకూ అతని శ్రేయస్సు కోసం దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు. అదే సాయంత్రవేళ పరామర్శిస్తే ఉదయం

خَرِيفٌ فِي الجَنَّةِ». رواه الترمذي وقال: حديث حسن. «الخَرِيفُ»: الثَّمَرُ المَخْرُوفُ، أي: المُجْتَنَى.

వరకు డెబ్భైవేల దైవదూతలు అతని శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ ఉంటారు. ఇంకా అతని కోసం స్వర్గఫలాలు ఏరి ఉంచబడతాయి. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయం)

٩٠٠ ـ وعن أنسٍ رضي الله عنه قال: كَانَ غُلامٌ يَهُودِيٌّ يَخْدُمُ النَّبِيَّ ﷺ فَمَرِضَ، فَأَتَاهُ النَّبِيُّ ﷺ يَعُودُهُ، فَقَعَدَ عِنْدَ رَأْسِهِ فقالَ لَهُ: «أَسْلِمْ» فَنَظَرَ إلى أَبِيهِ وَهُوَ عِنْدَهُ؟ فقال: أَطِعْ أَبَا الْقَاسِمِ، فَأَسْلَمَ، فَخَرَجَ النَّبِيُّ ﷺ وَهُوَ يقولُ: «الحَمْدُ للهِ الَّذِي أَنْقَذَهُ مِنَ النَّارِ» رواه البخاري.

900. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక యూద బాలుడు దైవప్రవక్త (సల్లం)కు సేవలు చేస్తుండేవాడు. ఒకసారి అతను వ్యాధిగ్రస్తుడయితే, దైవప్రవక్త (సల్లం) అతన్ని పరామర్శించటానికి వెళ్ళారు. అక్కడికి వెళ్ళి అతని తల దగ్గర కూర్చొని, "ఇస్లాం స్వీకరించు బాబూ!" అన్నారు. ఆ బాలుడు ఏం చేయాలో అర్థంకాక తండ్రివైపు చూడసాగాడు. తండ్రి కూడా, "అబుల్ ఖాసిం (దైవప్రవక్త - సల్లం) మాట విను" అంటూ కొడుక్కి హితవు చెప్పాడు. దాంతో ఆ బాలుడు ఇస్లాం స్వీకరించి ముస్లిం అయిపోయాడు. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) "ఈ బాలుణ్ణి నరకాగ్ని నుండి కాపాడిన దైవానికి కృతజ్ఞతలు" అని అంటూ అక్కణ్ణుంచి బయలుదేరారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడుతోన్న విషయాలు ఇవి - ఒకటి : ముస్లింలు, ముస్లిమేతరులు అని చూడకుండా రోగులందరినీ పరామర్శించాలి. పైగా ముస్లిమేతరులను మన సద్వ్యవహారానికి ఎక్కువ అర్హులుగా భావించాలి. వారిని ఇస్లాం ధర్మం వైపు ఆహ్వానించాలి. రెండు : సజ్జనుల సాంగత్యంలో ఉంటే సత్యాన్ని గ్రహించే, మంచిపనులు చేసే అవకాశాలు లభిస్తాయి. మూడు : ఇస్లాంను ధిక్కరించేవారు ఇక సత్యాన్ని గ్రహించలేరని నిరాశకు లోనవరాదు. నాలుగు : తల్లిదండ్రులు తాము సన్మార్గం మీద నడవకున్నా కనీసం తమ పిల్లలనయినా సన్మార్గాన్ని అవలంబించమని హితోపదేశం చేయాలి.

145వ అధ్యాయం

١٤٥ - بَابُ مَا يُدْعَى بِهِ لِلْمَرِيضِ

వ్యాధిగ్రస్తుని కోసం ఏమని ప్రార్థించాలి?

٩٠١ - عن عائشةَ رضي الله عنها، أنّ النبيَّ ﷺ كَانَ إذا اشْتَكَى الإِنْسَانُ الشَّيْءَ مِنْهُ، أَوْ كَانَتْ بِهِ قَرْحَةٌ أَوْ جُرْحٌ، قال النَّبِيُّ ﷺ بِأُصْبُعِهِ هكذا، وَوَضَعَ سُفْيَانُ بْنُ عُيَيْنَةَ الرَّاوي سَبَّابَتَهُ بِالأَرْضِ ثُمَّ رَفَعَهَا وقال: «بِسْمِ اللهِ، تُرْبَةُ أَرْضِنَا، بِرِيقَةِ بَعْضِنَا، يُشْفَى بِهِ سَقِيمُنَا، بِإِذْنِ رَبِّنَا» متفقٌ عليه.

901. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) దగ్గరికి ఏ మనిషయినా తనకు ఒంట్లో నలతగా ఉందని వస్తే లేదా అతనికి పుండుగాని, గాయంగాని ఉంటే దైవప్రవక్త (సల్లం) తన చూపుడు వ్రేలితో ఇలా చేసేవారు.

హదీసు ఉల్లేఖకులు సుఫ్యాన్ బిన్ ఉయైనా (దైవప్రవక్త ఇలా చేసే వారంటూ) తన చూపుడు వ్రేలిని నేలకు ఆనించి పైకి ఎత్తారు.

ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు:

"బిస్మిల్లాహి తుర్బతు అర్జినా బిరీఖతి బాజినా, యుష్ఫాబిహీ సఖీమునా బియిజ్ని రబ్బినా"

(అల్లాహ్ పేరుతో, మా నేలమీది మట్టి మాలో కొందరి లాలాజలంతో కలిసి తద్వారా మా ప్రభువు ఆజ్ఞతో మా రోగికి స్వస్థత చేకూరుతుంది.)

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వైద్య ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వైద్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. దైవప్రవక్త (సల్లం) తన చూపుడు వ్రేలిని నేలకు తగిలించి దానికి అంటిన మట్టిలో

లాలాజలాన్ని కలిపి రోగికి బాధగా ఉన్న చోట, పుండ్లు, గాయాల మీద పూసేవారు. తర్వాత పై దుఆ పఠించేవారు. దాంతో దైవ కృపవల్ల ఆ రోగికి ఉపశమనం కలిగేది. ఈ పద్ధతిని ఎవరయినా పాటించవచ్చు. ఈ పద్ధతిని పాటిస్తే మంచి ఫలితం ఉంటుందని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

٩٠٢ - وعنها أنَّ النبيَّ ﷺ كَانَ يَعُودُ بَعْضَ أَهْلِهِ يَمْسَحُ بِيَدِهِ اليُمْنى ويقولُ: «اللَّهُمَّ! رَبَّ النَّاسِ، أَذْهِبِ البَأْسَ، وَاشْفِ، أَنْتَ الشَّافِي لا شِفَاءَ إِلَّا شِفَاؤُكَ، شِفاءً لا يُغَادِرُ سَقَماً» متفقٌ عليه.

902. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) తమ ఇంట్లో ఎవరయినా వ్యాధిగ్రస్తులైతే వారిని పరామర్శించి, రోగికి నొప్పిగా ఉన్నచోట తన కుడి చేత్తో నిమురుతూ ఈ విధంగా ప్రార్థించేవారు :

"అల్లాహుమ్మ రబ్బన్నాసి, అజ్‌హిబిల్ బాస, వష్‌ఫి అంతష్షాఫి లా షిఫాఅ ఇల్లా షిఫావుక షిఫాఅన్ లా యుగాదిరు సఖమా"

(దేవా! మానవుల ప్రభువా! ఇతని బాధను దూరం చెయ్యి. ఇతనికి స్వస్థత చే కూర్చేవాడవు నీవే. నీవు తప్ప మరెవ్వరూ స్వస్థత చేకూర్చలేరు. వ్యాధి ఏమాత్రం మిగలకుండా పూర్తి స్వస్థత చేకూర్చు.) *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వైద్య ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వైద్య ప్రకరణం)

٩٠٣ - وعن أنسٍ رضي الله عنه، أنه قال لِثَابِتٍ رحمه الله: أَلا أَرْقِيكَ بِرُقْيَةِ رسولِ اللهِ ﷺ؟ قال: بَلى، قال: اللَّهُمَّ!

903. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం తను సాబిత్ (రహ్మ)తో మాట్లాడుతూ, "దైవప్రవక్త (సల్లం) ఏమని చెప్పి మంత్రించేవారో నేను మీకు తెల్పనా?" అన్నారు. 'తప్పకుండా తెల్పండి' అన్నారు సాబిత్ (రహ్మ). అప్పుడు అనస్ (రజి) దైవప్రవక్త (సల్లం) వ్యాధిగ్రస్తుల మీద ఈ విధంగా మంత్రించి ఊదేవారని తెలిపారు:

رَبَّ النَّاسِ، مُذْهِبَ الْبَأْسِ، اشْفِ أَنْتَ الشَّافِي، لا شَافِيَ إِلَّا أَنْتَ، شِفَاءً لا يُغَادِرُ سَقَماً. رواه البخاري.

"అల్లాహుమ్మ! రబ్బన్నాసి ముజ్‌హిబల్ బాసి, ఇష్ఫి అంతష్షాఫీ లా షాఫియ ఇల్లా అంత, షిఫాఅన్ లా యుగాదిరు సఖమా."

(దేవా! మానవుల ప్రభువా! బాధల నుండి విముక్తిని ప్రసాదించేవాడా! ఇతనికి స్వస్థత చేకూర్చు. స్వస్థత చేకూర్చేవాడవు నీవే. నీవు తప్ప స్వస్థత మరెవరూ చేకూర్చలేరు. వ్యాధి ఏ మాత్రం మిగలకుండా పూర్తి స్వస్థత నొసగు.)

ముఖ్యాంశాలు

పై హదీసుల ద్వారా దైవప్రవక్త (సల్లం) ఆయన అనుచరులు రోగగ్రస్తుల మీద దుఆలు మంత్రించి ఊదేవారని తెలుస్తోంది. కనుక రోగగ్రస్తుల మీద మంత్రించి ఊదే విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదు. అయితే దానికోసం దైవప్రవక్త (సల్లం) ద్వారా నిరూపితమైన దుఆలు, దేవుని గుణగణాలతో కూడిన వాక్యాలు మాత్రమే మంత్రించాలన్నది నియమం. షిర్కు, దైవతిరస్కారానికి సంబంధించిన వాక్యాలు మంత్రించటం నిషిద్ధం. అదేవిధంగా ముఅవ్వజాత్ సూరాలు, ఫాతిహా సూరా, ఇంకా ఇతర దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు పఠించి ఊదటం కూడా ధర్మసమ్మతమే.

٩٠٤ - وعن سعدِ بنِ أبي وَقَّاصٍ رضي الله عنه قال: عَادَني رسولُ اللهِ ﷺ فقال: «اللَّهُمَّ اشْفِ سَعْداً، اللَّهُمَّ اشْفِ سَعْداً، اللَّهُمَّ اشْفِ سَعْداً» رواه مسلم.

904. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం : నేను వ్యాధికి గురయినప్పుడు దైవప్రవక్త (సల్లం) నన్ను పరామర్శించి, "దేవా! సాద్‌కు స్వస్థత చేకూర్చు. దేవా! సాద్‌కు స్వస్థత చేకూర్చు. దేవా! సాద్‌కు స్వస్థత చేకూర్చు" అని (మూడుసార్లు) ప్రార్థించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని వసియ్యత్ ప్రకరణం)

٩٠٥ - وعن أبي عبدِ اللهِ عثمانَ بنِ أبي العاصِ رضي الله عنه، أَنهُ شَكا إلى

905. హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ (రజి) కథనం ప్రకారం ఆయన ఒకసారి తనకు ఒంట్లో నొప్పిగా

رسولِ اللهِ ﷺ وَجَعاً يَجِدُهُ في جَسَدِهِ، فقال له رسولُ اللهِ ﷺ: «ضَعْ يَدَكَ عَلى الذي يَأْلَمُ مِنْ جَسَدِكَ وَقُلْ: بِسمِ اللهِ، ثَلاثاً، وَقُلْ سَبْعَ مَرَّاتٍ: أَعُوذُ بِعِزَّةِ اللهِ وَقُدْرَتِهِ مِنْ شَرِّ مَا أَجِدُ وَأُحَاذِرُ» رواه مسلم.

ఉందని దైవప్రవక్త (సల్లం)కు చెప్పారు. దానికి దైవప్రవక్త (సల్లం), "నొప్పిగా ఉన్నచోట చెయ్యిపెట్టి మూడుసార్లు 'బిస్మిల్లాహ్' అని పలికి, ఏడుసార్లు "అవూజు బి యిజ్జతిల్లాహి వ ఖుద్‌రతిహీ మిన్ షర్రి మా అజిదు వ ఉహాజిరు" అని పఠించమని ఉపదేశించారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఇతరుల చేత కాకుండా తను స్వయంగా కూడా మస్నూన్ దుఆలు పఠించి ఊదుకోవచ్చని పై హదీసు ద్వారా బోధపడుతోంది.

٩٠٦ ـ وعن ابنِ عباسٍ رضي الله عنهما عن النبيِّ ﷺ قال: «مَنْ عَادَ مَرِيضاً لَمْ يَحْضُرْهُ أَجَلُهُ، فقالَ عِنْدَهُ سَبْعَ مَرَّاتٍ: أَسْأَلُ اللهَ الْعَظِيمَ رَبَّ الْعَرْشِ العَظِيمِ أَنْ يَشْفِيَكَ؛ إِلَّا عَافَاهُ اللهُ مِنْ ذلكَ المَرَضِ» رواه أبو داودَ والترمذي وقال: حديث حسن، وقال الحاكِم: حديث صحيح على شرطِ البخاري.

906. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించి అతని దగ్గర ఏడుసార్లు, "అస్ అలు ల్లాహల్ అజీమ రబ్బల్ అర్షిల్ అజీమి అంయ్యష్‌ఫియక" అని ప్రార్థిస్తే ఆ రోగి మరణం సమీపించని పక్షంలో దేవుడు అతనికి ఆ వ్యాధి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాడు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్. హాకిమ్ ఈ హదీసు బుఖారీ షరతులను అనుసరించి ఉల్లేఖించ బడిందని పేర్కొన్నారు.)

(సునన్ అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని శుచీశుభ్రతల అధ్యాయాలు)

٩٠٧ ـ وعنه أَنَّ النَّبيَّ ﷺ دَخَلَ عَلى أَعْرَابيٍّ يَعُودُهُ، وكانَ إذا دَخَلَ عَلى مَنْ

907. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ఓ పల్లెవాసిని పరామర్శించటానికి వెళ్ళారు. ఆయన ఎవరిని పరామర్శించినా

يَعُودُهُ قال: «لَا بَأْسَ، طَهُورٌ إِنْ شَاءَ اللهُ» رواه البخاري.

వారితో, "మీరేమీ చింతించకండి. దైవం తలిస్తే ఈ వ్యాధి మిమ్మల్ని పాపాల నుండి ప్రక్షాళనం చేస్తుంది" అని వారికి ధైర్యం చెప్పేవారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో దైవప్రవక్త (సల్లం) రోగిని 'తహూరున్' అని దీవించారు. తహూరున్ అంటే ఈ రోగం నీ మనసును పాపాల నుంచి ప్రక్షాళనం చేస్తుందని భావం. రోగి దగ్గర కూర్చొని ఈ విధంగా ఉత్సాహపరిచే, ధైర్యాన్ని కలిగించే మాటలు మాట్లాడటం సున్నత్ (దైవప్రవక్త సంప్రదాయం).

٩٠٨ - وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه أن جِبْرِيلَ أَتَى النَّبِيَّ ﷺ، فقال: «يَامُحَمَّدُ! اشْتَكَيْتَ؟ قال: نَعَمْ، قال: بِسْمِ اللهِ أَرْقِيكَ، مِنْ كُلِّ شَيْءٍ يُؤْذِيكَ، مِنْ شَرِّ كُلِّ نَفْسٍ أَوْ عَيْنِ حَاسِدٍ، اللهُ يَشْفِيكَ، بِسْمِ اللهِ أَرْقِيكَ» رواه مسلم.

908. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : జిబ్రయీల్ దూత దైవ ప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "ఓ ముహమ్మద్ (సల్లం)! మీరు అనారోగ్యంగా ఉన్నారా?" అని పరామర్శించారు. దానికి దైవప్రవక్త (సల్లం) అవునన్నారు. అప్పుడు జిబ్రయీల్ (అలైహి) ఆయన కోసం ఈ విధంగా ప్రార్థించారు : "బిస్మిల్లాహి అర్ఖీక, మిన్ కుల్లి షైయిన్ యూజీక, మిన్ షరి కుల్లి నఫ్సిన్ అవ్ ఐనిన్ హాసిదిన్ అల్లాహు యష్ఫీక, బిస్మిల్లాహి అర్ఖీక."

(అల్లాహ్ పేరుతో మీపై ఊదుతున్నాను. అన్ని రకాల బాధల నుండి, ప్రతి ప్రాణి కీడు నుండి, అసూయాపరుని దిష్టి నుండి, దేవుడు మీకు ఉపశమనాన్ని ప్రసాదించుగాక! అల్లాహ్ పేరుతోనే మీపై ఊదుతున్నాను) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) కూడా మానవ మాత్రులే. ఇతర మానవుల్లాగానే ఆయన కూడా అనారోగ్యం పాలవుతుండేవారు. సాధారణంగా మానవులకొచ్చే వ్యాధులు, రోగాలు ఆయనక్కూడా వచ్చేవి. అందుకే ఈ హదీసులో వాటి బారి నుండి ఆయన రక్షణ కోసం ప్రార్థించటం జరిగింది.

٩٠٩ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ وأبي هريرةَ، رضيَ اللهُ عنهما، أَنَّهُمَا شَهِدَا عَلى رسولِ اللهِ ﷺ أنه قال: «مَنْ قالَ: لا إلهَ إلَّا اللهُ وَاللهُ أَكْبَرُ، صَدَّقَهُ رَبُّهُ، فقال: لا إلهَ إلَّا أَنَا وَأَنَا أَكْبَرُ. وإذا قال: لا إلهَ إلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، قال: يقولُ: لا إلهَ إلَّا أَنَا وَحْدِي لا شَرِيكَ لِي. وإذا قال: لا إلهَ إلَّا اللهُ لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، قال: لا إلهَ إلَّا أَنَا لِيَ المُلْكُ وَلِيَ الحَمْدُ. وإذا قال: لا إلهَ إلَّا اللهُ وَلا حَوْلَ

909. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారని హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ, అబూ హురైరా (రజి)లు సాక్ష్యం చెప్పారు : ఎవరయినా "లా యిలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్" అని అంటే, దాన్ని ధృవీకరిస్తూ అతని ప్రభువు, "ఔను, నేను తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడు, నేను అందరికన్నా గొప్పవాణ్ణి" అనంటాడు. మనిషి 'లా యిలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక లహూ' అని అంటే, దానికి దేవుడు, 'నేను తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. నేను ఒక్కణ్ణే. నాకు భాగస్వాములెవరూ లేరు' అని అంటాడు. మనిషి 'లా యిలాహ ఇల్లల్లాహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు' అని అంటే, దానికి దేవుడు, 'ఔను, నేను తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. విశ్వ సార్వభౌమాధికారం నాదే. సకల స్తోత్రాలూ నాకే చెల్లుతాయి' అని జవాబు పలుకుతాడు. మనిషి, 'లా ఇలాహ ఇల్లల్లాహు వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్' అని అంటే దానికి సమాధానంగా దేవుడు, 'ఔను,

وَلا قُوَّةَ إِلَّا بِاللهِ، قال: لا إِلهَ إِلَّا أَنَا وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلَّا بِي» وَكَانَ يقولُ: «مَنْ قالهَا في مَرَضِهِ ثُمَّ مَاتَ لَمْ تَطْعَمْهُ النَّارُ» رواه الترمذي وقال: حديث حسن.

నేను తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. పాపాల నుండి రక్షించటం, సత్కార్యాల కొరకు ప్రోత్సహించటం నా వల్లే జరుగుతుంది' అని అంటాడు.

దైవప్రవక్త (సల్లం) ఇలా అనేవారు : ఎవరయినా వ్యాధికి గురయి ఈ వాక్యాలు పఠిస్తూ మరణిస్తే, నరకాగ్ని అతన్ని దహించజాలదు. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయాలు)

146వ అధ్యాయం

١٤٦ ـ بَابُ اسْتِحْبَابِ سُؤَالِ أَهْلِ الْمَرِيضِ عَنْ حَالِهِ

రోగి బాపతువారిని రోగి యోగక్షేమాలు అడుగుతూ ఉండటం అభిలషణీయం

٩١٠ ـ عن ابن عباس رضي الله عنهما، أَنَّ عليَّ بنَ أبي طالب رضيَ اللهُ عنهُ خرجَ مِنْ عِنْدِ رسولِ اللهِ ﷺ في وَجَعِهِ الَّذي تُوُفِّيَ فِيهِ، فقالَ النَّاسُ: يَا أَبَا الحَسَنِ! كَيفَ أَصْبَحَ رسولُ اللهِ ﷺ؟ قال: أَصْبَحَ بِحَمْدِ اللهِ بَارِئاً. رواه البخاري.

910. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తమ నిర్యాణానికి కారణమైన వ్యాధికి గురైఉన్నప్పుడు హజ్రత్ అలీ (రజి) ఆయన దగ్గరి నుండి బయటికి వచ్చారు. ఆయన బయటకు రాగానే ప్రజలు (ఆయన్ని చుట్టుముట్టి), "అబుల్ హసన్! దైవప్రవక్త (సల్లం) ఉదయం మేల్కొన్నప్పుడు ఎలా ఉన్నారు?" అని అడగటం ప్రారంభించారు. దానికి సమాధానమిస్తూ అలీ (రజి), "దైవకృప వల్ల ఆయన బాగానే ఉన్నారు" అని అన్నారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వ్యాధిగ్రస్తులను పరామర్శించటం పుణ్యప్రదమైన కార్యమే కాని వ్యాధి తీవ్రరూపం దాల్చి వ్యాధిగ్రస్తుడు నున్నితమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఒకేసారి ఎక్కువమంది పరామర్శించటానికి వెళితే రోగికి ఇబ్బంది కలగవచ్చు. అలాంటప్పుడు ఇద్దరు, ముగ్గురు చొప్పున వెళ్ళి రోగిని పరామర్శించి రావాలి. రోగి ఆరోగ్య పరిస్థితిని గురించి అతని ఇంటివారిని అడిగి తెలుసుకుంటూ ఉంటే మరీ మంచిది. రోగుల్ని పరామర్శించటానికి వెళ్ళేవారు ఈ విషయంలో వైద్యులతో సహకరించాలి.

147వ అధ్యాయం

١٤٧ - بَابُ مَا يَقُولُهُ مَنْ أَيِسَ مِنْ حَيَاتِهِ

జీవితం మీద ఆశలు వదులుకున్నవాడు ఏమని ప్రార్థించాలి?

٩١١ - عن عائشةَ رضيَ اللهُ عنها قالت: سَمِعْتُ النبيَّ ﷺ وَهُوَ مُسْتَنِدٌ إِلَيَّ يَقُولُ: «اللَّهُمَّ! اغْفِرْ لي وَارْحَمْنِي، وَأَلْحِقْنِي بالرَّفِيقِ الأَعْلَى» متفق عليه.

911. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) నిర్యాణ సమయంలో నా దేహానికి తన వీపుని ఆనించి కూర్చున్నారు. ఆ సమయంలో తను ఈ విధంగా ప్రార్థిస్తుండగా నేను విన్నాను : "దేవా! నన్ను క్షమించు. నాపై దయజూపు. నన్ను సర్వోన్నత మిత్రునితో కలుపు." (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

సర్వోన్నత మిత్రుడంటే దేవుడేనని అత్యధికమంది పండితులు భావిస్తున్నారు. మరికొందరి అభిప్రాయం ప్రకారం దైవదూతలు, దైవప్రవక్తలు, అమరవీరులు, సదాచార సంపన్నులు కూడా సర్వోన్నత మిత్రులు కావచ్చు. హజ్రత్ యూసుఫ్ (అలైహి) దేవుడు తనను సదాచార సంపన్నులలో కలపాలని ప్రార్థించారు. దైవప్రవక్త (సల్లం) కూడా ఆ విధంగానే ప్రార్థించి ఉంటారని వారి అభిప్రాయం. ఏది ఏమైనా జీవితపు చివరి ఘడియల్లో మనిషి ఐహిక భవబంధాలన్నిటితో తెగతెంపులు చేసుకొని పరలోక జీవితం కోసం శ్రమిస్తూ ఉండాలి.

٩١٢ - وعنها قالت: رَأَيْتُ رسولَ اللهِ ﷺ وَهُوَ بِالمَوْتِ، عِنْدَهُ قَدَحٌ فِيهِ مَاءٌ، وَهُوَ يُدْخِلُ يَدَهُ في القَدَحِ، ثُمَّ يَمسَحُ وَجْهَهُ بالماءِ، ثم يقول: «اللَّهُمَّ!

912. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) మరణ వ్యాధికి గురయి ఉన్నప్పుడు నేనాయన్ని చూశాను. ఆ సమయంలో ఆయన దగ్గర నీళ్ళతో నిండి ఉన్న ఓ పాత్ర ఉండేది. ఆయన ఆ పాత్రలో చేతిని

أَعِنِّي عَلى غَمَرَاتِ المَوْتِ وَسَكَرَاتِ المَوْتِ». رواه الترمذي.

ముంచి తీసి, తడి చేత్తో ముఖాన్ని తుడుచుకుంటూ, "దేవా! మరణ కాలపు కాఠిన్యంలో, అపస్మారక ఘడియల్లో నాకు సహాయపడు" అని ప్రార్థించేవారు. *(తిర్మిజీ)*

(సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) మానవమాత్రులేనని పై హదీసు ద్వారా బోధపడుతోంది. సాధారణంగా మానవులకు వచ్చేవిధంగా ఆయనకు కూడా తీవ్రమైన వ్యాధివచ్చింది. ఆ వ్యాధి తాలూకు బాధను కూడా ఆయన అనుభవించారు. జీవితపు చివరి రోజుల్లో ఆయనకు విపరీతమైన జ్వరం వచ్చింది. తీవ్రమైన ఆ జ్వరం వేడి కారణంగానే ఆయన మాటిమాటికీ చేతులు నీటిలో ముంచి తడిచేతులతో ముఖం తుడుచుకునేవారు. అదేవిధంగా ప్రాణం పోతున్నప్పుడు సాధారణంగా మనుషులకు ఎలాంటి బాధ అయితే కలుగుతుందో దాన్ని కూడా ఆయన అనుభవించారు. మరణ బాధను తగ్గించమని కూడా ఆయన అల్లాహ్‌ను వేడుకున్నారు.

షేఖ్ అల్ బానీ ఈ హదీసును బలహీనకోవకు చెందిన హదీసుగా నిర్ధారించి 'జయీఫ్ సునన్ తిర్మిజీ' క్రింద పేర్కొన్నారు. అయితే దైవప్రవక్తకు మరణావస్థలో అపస్మారక స్థితి ఆవరించిందని ప్రామాణికమైన హదీసుల ద్వారా కూడా రుజువు అవుతోంది (బుఖారీ గ్రంథంలోని మగాజీ ప్రకరణం చూడండి).

పైన పేర్కొనబడిన రెండు హదీసుల ద్వారానూ మనిషి, ముఖ్యంగా జీవితపు అంతిమ దశలో దైవసహాయాన్ని కోరుకుంటూ ఉండాలని బోధించబడింది.

148వ అధ్యాయం

١٤٨ ـ بَابُ اسْتِحْبَابِ وَصِيَّةِ أَهْلِ
الْمَرِيضِ وَمَنْ يَخْدُمُهُ بِالإِحْسَانِ إِلَيْهِ
وَاحْتِمَالِهِ وَالصَّبْرِ عَلَى مَا يَشُقُّ مِنْ أَمْرِهِ
وَكَذَا الْوَصِيَّةِ بِمَنْ قَرُبَ سَبَبُ مَوْتِهِ
بِحَدٍّ أَوْ قِصَاصٍ وَنَحْوِهِمَا

రోగి పట్ల ఉత్తమంగా వ్యవహరించాలని, అతని మూలంగా కలిగే ఇబ్బందులపై సహనం వహించాలని రోగి ఇంటివారికి, అతని సేవకులకు హితవు చెప్పాలి. అలాగే మరణ దండన విధించబడిన వారిపట్ల కూడా ఉత్తమంగా వ్యవహరించాలని తాకీదు చేయాలి

٩١٣ ـ عن عِمْرَانَ بنِ الحُصَيْنِ رضي الله عنهما أَنَّ امْرَأَةً مِنْ جُهَيْنَةَ أَتَتِ النَّبِيَّ ﷺ وَهِي حُبْلَىٰ مِن الزِّنَا، فقالت: يا رسولَ اللهِ! أَصَبتُ حَدّاً فَأَقِمهُ عَلَيَّ، فَدَعَا رسولُ اللهِ ﷺ وليَّهَا، فقال: «أَحْسِنْ

913. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం : వ్యభిచారం మూలంగా గర్భవతి అయిన జుహైనా తెగకు చెందిన ఒక స్త్రీ స్వయంగా దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వెళ్ళి, "దైవప్రవక్తా! నేను (వ్యభిచార పాపం చేసి) శిక్షార్హురాలిని అయ్యాను. కనుక నాకు శిక్ష విధించండి" అని విన్నవించుకున్నది. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఆమె సంరక్షకుణ్ణి పిలిపించి, "(ఈమెను నీ వెంట తీసుకువెళ్ళు). ఈమె పట్ల ఉత్తమంగా మెలగు. ప్రసవానంతరం ఈమెను తిరిగి నా దగ్గరికి తీసుకురా" అని చెప్పి పంపించారు.

إِلَيْهَا، فَإِذَا وَضَعَتْ فَأْتِنِي بِهَا، فَفَعَلَ، فَأَمَرَ بها النبيُّ ﷺ فشُدَّتْ عَلَيها ثِيَابُهَا، ثُمَّ أَمَرَ بِها فرُجِمَتْ، ثُمَّ صَلَّى عَلَيها. رواه مسلم.

ప్రసవానంతరం ఆ వ్యక్తి ఆమెను తిరిగి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకు వచ్చాడు. అప్పుడామె శరీరాన్ని బట్టలతో గట్టిగా చుట్టి దైవప్రవక్త ఆజ్ఞ మేరకు ఆమెకు శిలాశిక్ష విధించటం జరిగింది. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) ఆమె భౌతికకాయానికి జనాజా నమాజ్ కూడా చేయించారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శిక్షల ప్రకరణం)

ముఖ్యాంశాలు

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ అధ్యాయానికి పెట్టిన పేరును పై హదీసు రుజువు చేస్తోంది. దీనిద్వారా బోధపడుతున్న మరొక విషయం ఏమిటంటే, వ్యభిచారం మూలంగా గర్భం దాల్చిన స్త్రీని వెంటనే శిక్షించరాదు. ఆమెను ప్రసవానంతరం శిక్షించాలి. ఎందుకంటే అందులో పిల్లవాడి తప్పు ఏమీ లేదు. అదేవిధంగా అటువంటి స్త్రీకి విధించబడే శిక్ష ఆమె చేసిన పాపానికి పరిహారం అవుతుంది. కనుక ఆమె జనాజా నమాజు కూడా చేయాలి.

149వ అధ్యాయం

١٤٩ - بَابُ جَوَازِ قَوْلِ المَرِيْضِ: وَجِعٌ، أَوْ شَدِيْدُ الوَجَعِ، أَوْ مَوْعُوْكٌ، أَوْ وَا رَأْسَاهْ، وَنَحْوَ ذَلِكَ، وَبَيَانِ أَنَّهُ لاَ كَرَاهَةَ فِي ذٰلِكَ إِذَا لَمْ يَكُنْ عَلى سَبِيلِ التَّسَخُّطِ وَإِظْهَارِ الجَزَعِ

దైవం పట్ల అప్రసన్నతా భావంతో కాకుండా, కళవళపాటుకు లోనుకాకుండా రోగి తనకు బాధగా ఉందని లేక జ్వరంగా ఉందని లేక విపరీతమైన తలనొప్పి ఉందని చెప్పటంలో తప్పులేదు.

٩١٤ - عن ابنِ مسعودٍ رضيَ الله عنه قال: دَخَلتُ عَلى النَّبيِّ ﷺ وَهُوَ يُوعَكُ، فَمَسِسْتُهُ، فقُلْتُ: إِنَّكَ لَتُوعَكُ وَعْكاً شَدِيداً، فقال: «أَجَلْ إِنِّي أُوعَكُ كما يُوعَكُ رَجُلانِ مِنْكُمْ» متفقٌ عليه.

914. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం : నేనొక రోజు దైవప్రవక్త (సల్లం) ఇంటికి వెళ్ళగా ఆయన జ్వరంతో బాధ పడుతున్నారు. నేనాయన శరీరం మీద చెయ్యిపెట్టి, "మీకు జ్వరం చాలా తీవ్రంగా ఉన్నట్లుంది" అన్నాను. అందు కాయన "ఔను, నాకు వచ్చే జ్వరం మీలో ఇద్దరికి వచ్చే జ్వరమంత ఉంటుంది" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

٩١٥ - وعن سعدِ بنِ أبي وَقَّاصٍ رضيَ الله عنه قال: جَاءَني رسولُ الله ﷺ

915. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం : నేను తీవ్రమయిన వ్యాధితో బాధపడుతున్నప్పుడు దైవప్రవక్త

يَعُودُني مِنْ وَجَعٍ اشْتَدَّ بِي، فَقُلْتُ: بَلَغَ بي ما تَرَى، وَأَنَا ذُو مَالٍ، وَلَا يَرِثُنِي إِلَّا ابْنَتِي، وذكر الحديث. متفقٌ عليه.

(సల్లం) నన్ను పరామర్శించటానికి వచ్చారు. అప్పుడు నేనాయనతో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! నా అనారోగ్యం ఏ స్థితికి చేరుకుందో మీరు చూస్తూనే ఉన్నారు. నేనా ధనవంతుణ్ణి. నాకు ఒక్క కూతురు తప్ప ఇతర వారసులెవరూ లేరు" అని చెప్పాను. (సశేషం).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వీలునామాల ప్రకరణం)

٩١٦ - وعن القاسم بن محمدٍ قال: قالَتْ عَائِشَةُ رضيَ اللهُ عنها: وَا رَأْساهُ، فقال النَّبِيُّ ﷺ: «بَلْ أَنَا وَا رَأْسَاهُ»، وَذَكَرَ الْحَدِيثَ. رواه البخاري.

916. హజ్రత్ ఖాసిం బిన్ ముహమ్మద్ (రహ్మతుల్లై) కథనం : ఒక రోజు ఆయిషా (రజి.అన్‌హా) (తలనొప్పితో బాధ పడుతూ), "వామ్మో! నా తల పగిలిపోతున్నట్లుంది" అన్నారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "వామ్మో! నా తల కూడా పగిలి పోతున్నట్లుంది" అని అన్నారు. (సశేషం).

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) సతీమణి హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) తనకు తీవ్రమైన తలనొప్పి ఉందంటూ ఆ బాధను వ్యక్తం చేయసాగారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) తనకు కూడా తీవ్రమైన తలనొప్పి ఉందంటూ ఆమె తన బాధను వ్యక్తం చేసినట్లు తనూ చేశారు. తీవ్రమైన వ్యాధికి గురయినప్పుడు ఆ బాధను మాటల ద్వారా వ్యక్తం చేయవచ్చన్నది ఆయన ఉద్దేశ్యం. అయితే దైవం పట్ల అప్రసన్నతతో బాధను వ్యక్తం చేయరాదు. కళవళపాటుకి లోనయి షరీఅత్‌కు విరుద్ధమైన కూతలు కూయరాదు.

ఈ హదీసు ఉల్లేఖకులయిన ఖాసిం (రహ్మతుల్లై) ముహమ్మద్ బిన్ అబూ బకర్ (రజి) గారి కుమారుడు. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా)కు భాతృజుడు (సోదర కుమారుడు) అవుతారు. మదీనా నగరంలో ప్రఖ్యాతిగాంచిన ఏడుగురు ధర్మవేత్తల్లో ఈయన ఒకరు.

150వ అధ్యాయం

١٥٠ - بَابُ تَلْقِينِ الْمُحْتَضَرِ: لاَ إِلٰهَ إِلاَّ اللهُ

మరణం సమీపించిన వారిని లా యిలాహ ఇల్లల్లాహ్ కలిమా పఠించమని ప్రోత్సహించాలి

٩١٧ - عن معاذٍ رضيَ الله عنه قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «من كانَ آخِرَ كَلامِهِ لا إلهَ إلَّا الله دَخَلَ الجَنَّةَ». رواه أبو داود والحاكم وقال: صحيح الإسناد.

917. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : తన జీవితపు తుది పలుకు 'లా యిలాహ ఇల్లల్లాహు' అయిన వ్యక్తి స్వర్గానికి వెళ్తాడు. (అబూ దావూద్, హాకిమ్ - హాకిమ్ ఈ హదీసు ప్రామాణికమైన ఆధారం కలదని పేర్కొన్నారు).

(సుననె అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మృత్యువు దాపురించినప్పుడు నోటినుంచి 'లా ఇలాహ ఇల్లల్లాహ్' (అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడు) అనే పలుకులు వెలువడటం మృతుని విశ్వాసానికి చిహ్నం. విశ్వాసి అయినవాడు తప్పకుండా స్వర్గానికి వెళ్తాడు. అయితే అలాంటి వ్యక్తి కూడా తొలిదశలోనే స్వర్గానికి వెళ్తాడో లేక కొంతకాలం చేసిన తప్పలకు శిక్ష అనుభవించి ఆ తర్వాత స్వర్గానికి వెళ్తాడో మనం చెప్పలేము. అది దేవుని అభీష్టం మీద, ఆ తర్వాత వారి ఆచరణ మీద ఆధారపడి ఉంటుంది. అదేవిధంగా అతను తౌహీద్ కర్తవ్యాలను అర్థం చేసుకొని వాటిని ఆచరిస్తూ 'షిర్క్' (బహుదైవారాధన)కు దూరంగా జీవితం గడిపినవాడై ఉండాలి సుమా! అప్పుడే అతను స్వర్గానికి వెళ్ళగల్గుతాడు. ఒట్టి పేరుకు మాత్రమే ముస్లింలుగా ఉండి బహుదైవారాధనకు ఒడిగట్టేవారు స్వర్గానికి ఎలా వెళ్ళగల్గుతారు?!

٩١٨ - وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «لَقِّنُوا مَوْتَاكُمْ لا إلهَ إلَّا اللهُ» رواه مسلم.

918. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : మీలో మృత్యువు దాపురించిన వారికి 'లా

యిలాహ ఇల్లల్లాహ్' (కలిమా పఠించ
మని) బోధించండి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో "మీ మృతులకు బోధించండి" అని చెప్పబడింది. ఇక్కడ మృతులంటే మృత్యువు దాపురించిన వారని భావం. జీవితపు చరమ ఘడియల్లో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారి దగ్గర జనం కూర్చొని 'లా యిలాహ ఇల్లల్లాహు' అని పఠిస్తూ ఉండాలి గాని, చదవమని రోగికి బోధించరాదనీ, దానివల్ల రోగి కళవళపాటుతో కలిమా పఠించడానికి నిరాకరిస్తే దైవతిరస్కారానికి ఒడిగట్టినట్లవుతుందని కొంతమంది పండితులు అభిప్రాయపడుతున్నారు. కాని షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) గారు ఈ భావనను ఖండించారు. పై హదీసు ప్రకారం మృత్యువు దాపురించిన వారికి కలిమా గురించి బోధించడమంటే 'లా యిలాహ ఇల్లల్లాహ్' అని పలకమంటూ వారిని ప్రోత్సహించటమేనని ఆయన నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పారు.

151వ అధ్యాయం

١٥١ - بَابُ مَا يَقُولُهُ بَعْدَ تَغْمِيضِ الْمَيِّتِ

మృతుని కనురెప్పలు మూసినాక ఏమని ప్రార్థించాలి?

٩١٩ - عن أُمِّ سَلَمَةَ رضيَ اللهُ عنها قالت: دَخَلَ رسُولُ اللهِ ﷺ عَلى أبي سَلَمَةَ وَقَدْ شَقَّ بَصَرُهُ، فَأَغْمَضَهُ، ثُمَّ قَالَ: «إِنَّ الرُّوحَ إِذَا قُبِضَ، تَبِعَهُ الْبَصَرُ» فَضَجَّ نَاسٌ مِنْ أَهْلِهِ، فقال: «لَا تَدْعُوا عَلى أَنْفُسِكُمْ إِلَّا بِخَيْرٍ، فَإِنَّ المَلائِكَةَ يُؤَمِّنُونَ عَلى مَا تَقُولونَ» ثُمَّ قَالَ: «اللَّهُمَّ! اغْفِرْ لأَبِي سَلَمَةَ، وَارْفَعْ دَرَجَتَهُ في المَهْدِيِّينَ، وَاخْلُفْهُ في عَقِبِهِ في الغَابِرِينَ، وَاغْفِرْ لَنَا وَلَهُ يَا رَبَّ الْعَالَمِينَ! وَافْسَحْ لَهُ في قَبْرِهِ، وَنَوِّرْ لَهُ فيه» رواه مسلم.

919. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) అబూ సలమా (మరణవార్త విని ఆయన) ఇంటికి వచ్చారు. అప్పటికి అబూ సలమా కళ్ళు బిగుసుకు పోయాయి. దైవప్రవక్త (సల్లం) ఆయన కనురెప్పలు మూస్తూ, "ప్రాణం (దేహాన్ని) వీడుతున్నప్పుడు కళ్ళు దాన్ని వెంబడిస్తాయి" అన్నారు. ఆ మాట వినగానే అబూ సలమా ఇంటివాళ్ళు గొల్లుమన్నారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) (వారిని సముదాయిస్తూ) "మీరు చెప్పే మాటలకు దైవదూతలు 'ఆమీన్' అని అంటుంటారు. కనుక మీ మృతుల విషయంలో మంచి మాటలే పలకండి" అని అన్నారు. తర్వాత ఆయన అబూ సలమా (రజి) కొరకు ఈ విధంగా ప్రార్థించారు:

దేవా! అబూ సలమాను క్షమించు. సన్మార్గం పొందినవారిలో ఇతనికి పదోన్నతి కల్పించు. ఇతని సంబంధీకుల సంతానంలో నుంచి ఇతనికి తగిన వారసుణ్ణి నిలబెట్టు. ఓ సకలలోక ప్రభువా! మమ్మల్నీ ఇంకా మరణించే వారందర్నీ క్షమించు. ఇతని సమాధిని విశాలపరచు. అందులో అతని కొరకు వెలుగుని ప్రసాదించు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చనిపోయినవారి శ్రేయస్సును కాంక్షిస్తూ దుఆ చేస్తే, దానివల్ల మృతులకు ప్రయోజనం కలుగుతుందని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఇతర అనేక హదీసులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. కనుక మరణించినవారి పట్ల సంతాపాన్ని ప్రకటించటం, వారి బంధుమిత్రుల్ని, ఆత్మీయుల్ని ఓదార్చటం, మృతుల శ్రేయస్సు కొరకు ప్రార్థించటం ధర్మసమ్మతమే. అంతేకాదు, అది మస్నూన్ పద్ధతి కూడా. దైవప్రవక్త (సల్లం) స్వయంగా అలా చేసేవారని హదీసుల ద్వారా తెలుస్తోంది.

దీనికి భిన్నంగా చనిపోయినవారి ఇంటి ముంగిట మూడ్రోజుల వరకు జనం బారులు తీరి కూర్చోవటం, ఫాతిహా ఖానీలు చేయటం లాంటి చేష్టలన్నీ అధర్మమైనవి. ధర్మంలో తలెత్తే ఇలాంటి కొత్త పోకడలకు దూరంగా ఉండటం చాలా అవసరం.

152వ అధ్యాయం

١٥٢ ـ بَابُ مَا يُقَالُ عِنْدَ الْمَيِّتِ وَمَا يَقُولُهُ مَنْ مَاتَ لَهُ مَيِّتٌ

మృతుని దగ్గర కూర్చొని ఉన్నవారు, మృతుని కుటుంబీకులు ఏమని ప్రార్థించాలి?

٩٢٠ ـ عن أُمِّ سَلَمَةَ رضيَ الله عنها قالت: قالَ رَسُولُ اللهِ ﷺ: «إذا حَضَرْتُمُ الْمَرِيضَ ـ أَوِ الْمَيِّتَ ـ فَقُولُوا خَيْراً؛ فَإِنَّ الْمَلائِكَةَ يُؤَمِّنُونَ عَلى مَا تَقُولُونَ»، قالَتْ: فَلَمَّا مَاتَ أَبُو سَلَمَةَ، أَتَيْتُ النَّبِيَّ ﷺ فَقُلْتُ: يا رسُولَ الله! إنَّ أَبَا سَلَمَةَ قَدْ مَاتَ، قالَ: «قُولي: اللَّهُمَّ! اغْفِرْ لِي وَلَهُ، وَأَعْقِبْنِي مِنْه عُقْبَى حَسَنَةً» فقلتُ، فَأَعْقَبَنِي اللهُ مَنْ هُوَ خَيْرٌ لي مِنْهُ: مُحَمَّداً ﷺ. رواه مسلم هكذا: «إذا حَضَرتُمُ الْمَرِيضَ» أَوِ «الْمَيِّتَ» عَلى الشَّكِّ، ورواه أبو داود وغيره: «الْمَيِّتَ» بلا شَكّ.

920. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు వ్యాధిగ్రస్తుని దగ్గర గాని లేదా మృతుని దగ్గర గాని కూర్చొని ఉన్నప్పుడు (వారి గురించి) పలికితే మంచిమాటలే పలకండి. ఎందు కంటే మీరు చెప్పే మాటలకు దైవ దూతలు 'ఆమీన్' అని అంటుంటారు.

ఉమ్మె సలమా (రజి.అన్‌హా) ఇలా తెలియజేస్తున్నారు: "నా భర్త అబూ సలమా మరణించినప్పుడు నేను దైవ ప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి 'దైవప్రవక్తా! అబూ సలమా చనిపోయారు. (ఇక నా గతేం కాను?)' అని (బాధతో విలపిస్తూ) అడిగాను. అందుకాయన ఈ విధంగా ప్రార్థిస్తూ ఉండమని చెప్పారు: 'దేవా! నన్నూ, మా ఆయన్నీ క్షమించు. ఆయన తర్వాత నాకు మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించు'.

నేనావిధంగా దుఆ చేస్తే నిజంగా దేవుడు ఆయన కంటే మంచి వ్యక్తి - ముహమ్మద్ (సల్లం)ను నాకు ప్రసాదించాడు."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమ సంబంధీకులు ఎవరైనా చనిపోతే వారు లేని లోటుని పూరించటానికి పై విధంగా ప్రార్థించటం దైవప్రవక్త సంప్రదాయం. అలా ప్రార్థిస్తే అల్లాహ్ తప్పకుండా మంచి ప్రత్యామ్నాయాన్ని ప్రసాదిస్తాడు. అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. ఆయన శక్తికి మించిన పని ఏదీ లేదు.

٩٢١ ـ وعنها قالت: سمعتُ رسولَ اللهِ ﷺ يقول: «مَا مِنْ عَبْدٍ تُصِيبُهُ مُصِيبَةٌ، فيقولُ: إِنَّا لله وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ، اللَّهُمَّ اؤْجُرْنِي فِي مُصِيبَتِي، وَاَخْلِفْ لِي خَيْراً مِنْهَا، إِلَّا أَجَرَهُ اللهُ تَعَالى فِي مُصِيبَتِهِ وَاَخْلَفَ لَهُ خَيْراً مِنْهَا». قالت: فَلَمَّا تُوُفِّيَ أَبُو سَلَمَة، قلتُ كَمَا أَمَرَنِي رسولُ اللهِ ﷺ، فَأَخْلَفَ اللهُ لِي خَيْراً مِنْهُ رسولَ اللهِ ﷺ. رواه مسلم.

921. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉమ్మె సలమా (రజి.అన్హా) తెలియ జేశారు: ఏ దాసుడయినా తనకు ఆపద కలిగినప్పుడు, "మేమంతా అల్లాహ్‌కే చెందినవారము. మేము తిరిగి ఆయన వద్దకే మరలిపోవలసిన వారము. దేవా! నాకు ఈ ఆపదలో పుణ్యాన్ని ప్రసాదించు. నేను పోగొట్టుకున్న దానికంటే మంచి ప్రతిఫలాన్ని నాకు అనుగ్రహించు" అని ప్రార్థిస్తే దేవుడు అతనికి ఆ ఆపద తర్వాత మంచి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

ఉమ్మె సలమా (రజి.అన్హా) ఇలా అంటున్నారు : నా భర్త అబూ సలమా చనిపోయినప్పుడు నేను దైవప్రవక్త (సల్లం) నాకు ఆదేశించినట్లుగానే ప్రార్థించాను. ఫలితంగా దేవుడు నాకు ఆయన కన్నా మంచి వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను నాకు ప్రసాదించాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

٩٢٢ ـ وعن أبي موسى رضي الله عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «إذا مَاتَ وَلَدُ

922. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దాసుని బిడ్డ చనిపోయినప్పుడు దేవుడు తన దూతలతో,

العَبْدِ، قال اللهُ تعالى لمَلائِكَتِهِ: قَبَضْتُمْ وَلَدَ عَبْدِي؟ فَيَقُولُونَ: نَعَمْ، فَيَقُولُ: قَبَضْتُمْ ثَمَرَةَ فُؤَادِهِ؟ فَيَقولونَ: نَعَمْ، فَيَقُولُ: فَمَاذا قال عَبْدِي؟ فيقولُونَ: حَمِدَكَ واسْتَرْجَعَ، فَيَقُولُ اللهُ تعالى: ابْنُوا لِعَبْدِي بَيْتاً في الجَنَّةِ، وَسَمُّوهُ بَيْتَ الحَمْدِ» رواه الترمذي وقال: حديث حسن.

"మీరు నా దాసుని బిడ్డ ప్రాణాలు తీశారా?" అని అడుగుతాడు. దానికి దూతలు 'అవున'ంటారు. "మీరు నా దాసుని గారాలపట్టిని చంపారా?" అని మళ్ళీ అడుగుతారు దేవుడు. దైవ దూతలు అవునంటారు. అప్పుడు దేవుడు, "మరి దానికి నా దాసుడు ఏమన్నాడు?" అని అడుగుతాడు. "(దేవా! అంతటి కఠోర పరిస్థితిలో కూడా) అతను నిన్ను స్తుతించి, 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్' అని పఠించాడు" అని చెబుతారు దైవదూతలు. అది వినగానే దేవుడు ప్రసన్నుడై, "అయితే నా దాసుని కొరకు స్వర్గంలో ఒక గృహాన్ని నిర్మించండి. దానికి 'స్తోత్ర నిలయం' అని పేరు పెట్టండి" అని తన దూతల్ని ఆజ్ఞాస్తాడు. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయాలు)

٩٢٣ ـ وعن أبي هُريرةَ رضي اللهُ عنه أنَّ رسولَ اللهِ ﷺ قال: «يقُولُ اللهُ تعالى: ما لِعَبْدِي المُؤمِنِ عِنْدي جَزَاءٌ إذا قَبَضْتُ صَفِيَّهُ مِنْ أَهْلِ الدُّنْيَا ثُمَّ احْتَسَبَهُ إلَّا الجَنَّةَ» رواه البخاري.

923. దేవుడు ఇలా సెలవిచ్చాడంటూ దైవప్రవక్త (సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: విశ్వాసి దగ్గరి నుంచి నేను తను గాఢంగా ప్రేమించే ప్రాపంచిక వస్తువుని లాక్కున్నప్పుడు అతను పుణ్యఫలాపేక్షతో సహనం వహిస్తే, నా దగ్గర స్వర్గమే అతనికి బహుమానం. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ప్రేమైక వచనాల ప్రకరణం)

٩٢٤ ـ وعن أسامة بن زيدٍ رضي الله عنهما قال: أَرْسَلَتْ إحْدى بَناتِ النبيِّ ﷺ إلَيْهِ تَدْعُوهُ وَتُخْبِرُهُ أنَّ صَبِيّاً لَهَا ـ أَوِ ابْناً ـ

924. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కుమార్తెలలో ఒకామె తన బిడ్డ చావుబ్రతుకుల్లో

في المَوْتِ فقال لِلرَّسولِ: «ارْجِعْ إِلَيْها، فَأَخْبِرْهَا أَنَّ لِلّٰهِ تَعَالى مَا أَخَذَ وَلَهُ مَا أَعْطَى، وَكُلُّ شَيْءٍ عِنْدَهُ بِأَجَلٍ مُسَمًّى، فَمُرْهَا، فَلْتَصْبِرْ وَلْتَحْتَسِبْ» وذكر تمام الحديث. متفقٌ عليه.

ఉన్నాడనీ, తమరు వెంటనే రావాలని (ఒక వ్యక్తి ద్వారా) దైవప్రవక్త (సల్లం)కు కబురంపారు. దానికి దైవప్రవక్త (సల్లం) కబురు తెచ్చిన వ్యక్తితో, "నువ్వు తిరిగి ఆమె వద్దకు వెళ్ళు. దేవుడు వెనక్కి తీసుకుంది ఆయనదేననీ, తాను ప్రసాదించినది కూడా ఆయనదేననీ, ప్రతి వస్తువుకూ ఆయన ఒక గడువు నిర్ణయించి ఉంచాడని ఆమెతో చెప్పు. ఇంకా ఆమెను సహనం వహించమనీ, పుణ్యాన్ని ఆశిస్తూ ఉండమని ఆజ్ఞాపించు" అని చెప్పి పంపించారు. (సశేషం) *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)

153వ అధ్యాయం

١٥٣ ـ بَابُ جَوَازِ الْبُكَاءِ عَلَى الْمَيِّتِ بِغَيْرِ نَدْبٍ وَلاَ نِيَاحَةٍ

ఏడ్పులు, పెడబొబ్బలు లేకుండా మృతుని గురించి విలపించటం ధర్మసమ్మతమే

أَمَّا النِّيَاحَةُ فَحَرَامٌ وَسَيَأْتِي فِيهَا بَابٌ فِي كِتَابِ النَّهْيِ؛ إِنْ شَاءَ الله تعالى. وَأَمَّا الْبُكَاءُ فَجَاءَتْ أَحَادِيثُ كَثِيرَةٌ بِالنَّهْيِ عَنْهُ، وَأَنَّ الْمَيِّتَ يُعَذَّبُ بِبُكَاءِ أَهْلِهِ، وَهِيَ مُتَأَوَّلَةٌ وَمَحْمُولَةٌ عَلَى مَنْ أَوْصَى بِهِ، وَالنَّهْيُ إِنَّمَا هُوَ عَنِ الْبُكَاءِ الَّذِي فِيهِ نَدْبٌ، أَوْ نِيَاحَةٌ، وَالدَّلِيلُ عَلَى جَوَازِ الْبُكَاءِ بِغَيْرِ نَدْبٍ وَلا نِيَاحَةٍ أَحَادِيثُ كَثِيرَةٌ، مِنْهَا:

మనిషి మరణించినప్పుడు అతని గురించి పెడబొబ్బలు పెట్టటం నిషిద్ధం. దానిపై (ప్రత్యేకంగా) 'కితాబున్నహీ'లో ఇన్షాఅల్లాహ్ ఒక అధ్యాయం రాబోతోంది. మనిషి మరణం పట్ల రోదించటాన్ని వారించే హదీసులు కూడా అనేకం ఉన్నాయి. "మృతునికి అతని కుటుంబ సభ్యులు ఏడ్వటం వల్ల సమాధిలో యాతన కలుగుతుంది" అన్న హదీసు భావం ఏమిటంటే, మృతుడు చనిపోయేముందు తన మృతిపట్ల ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టమని చెప్పిపోతే అప్పుడు అతను సమాధిలో యాతనకు గురవుతాడు. రోదిస్తూ, పెడబొబ్బలు పెడ్తూ ఏడ్వకూడదు. రోదించకుండా, పెడబొబ్బలు పెట్టకుండా విలపించటం ధర్మ సమ్మతమేనన్న విషయాన్ని ఎన్నో హదీసులు ధృవీకరిస్తున్నాయి.

٩٢٥ ـ عَنِ ابْنِ عُمَرَ رضي الله عنهما أَنَّ رَسُولَ اللهِ ﷺ عَادَ سَعْدَ بْنَ عُبَادَةَ، وَمَعَهُ عَبْدُ الرَّحْمٰنِ بْنُ عَوْفٍ، وَسَعْدُ بْنُ أَبِي وَقَّاصٍ، وَعَبْدُ اللهِ بْنُ مَسْعُودٍ رضي الله عنهم، فَبَكَى رَسُولُ اللهِ ﷺ، فَلَمَّا رَأَى الْقَوْمُ بُكَاءَ

925. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: సాద్ బిన్ ఉబాదా (రజి) రోగగ్రస్తులయితే దైవప్రవక్త (సల్లం) ఆయన్ని పరామర్శించటానికి వెళ్ళారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) వెంట అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సాద్ బిన్ అబూ వఖ్ఖాస్, అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజిలు) కూడా ఉన్నారు. అక్కడికి చేరుకున్న తర్వాత దైవప్రవక్త (సల్లం) (సాద్ అనారోగ్య పరిస్థితి చూసి అప్రయత్నంగానే) కంట తడిపెట్టారు. ఆయన్ని చూసి మిగతా

رسولِ اللهِ ﷺ ، بكَوْا؛ فقال: «أَلا تَسْمَعُونَ؟ إنَّ اللهَ لا يُعَذِّبُ بدمعِ العَيْنِ، وَلا بِحُزْنِ القَلْبِ، وَلكِنْ يُعَذِّبُ بِهذَا أَوْ يَرْحَمُ» وَأَشَارَ إلى لِسَانِهِ. متفقٌ عليه.

వారందరూ కూడా దుఃఖించటం మొదలుపెట్టారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "చూడండి! కన్నీళ్ళ వల్లగాని, హృద యావేదన వల్లగాని దేవుడు మనిషిని శిక్షించడు. అయితే దీనివల్ల (దైవప్రవక్త తన నాలుక వైపు చూపిస్తూ అన్నారు) (మనిషి పెడబొబ్బలు పెడితే మాత్రం) దేవుడు తప్పకుండా శిక్షిస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తీవ్రమైన దుఃఖం మూలంగా బాధపడటం, ఆ బాధను కన్నీళ్ల ద్వారా వ్యక్తం చేయటం మానవ సహజమైన విషయం. మనిషి దాన్ని ఎంత ఆపుకోవాలన్నా ఆపుకోలేడు. కాని ఆ బాధను వ్యక్తీకరించటంలో హద్దుమీరి ప్రవర్తించటం, ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం మాత్రం ధర్మసమ్మతం కాదు.

٩٢٦ ـ وعن أُسَامَةَ بنِ زَيْدٍ رضي الله عنهما أنَّ رسولَ اللهِ ﷺ رُفِعَ إليْهِ ابْنُ ابْنَتِهِ وَهُوَ في المَوْتِ، فَفاضَتْ عَيْنا رسولِ اللهِ ﷺ، فقال له سعدٌ: مَا هٰذا يا رسولَ اللهِ؟! قال: «هٰذِهِ رحمةٌ جَعَلَهَا اللهُ تَعَالى في قُلوبِ عِبَادِهِ، وَإنَمَا يَرْحَمُ اللهُ مِنْ عِبَادِهِ الرُّحَمَاءَ» متفقٌ عليه.

926. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం : దైవప్రవక్త కూతురి కొడుకు చావుబతుకుల్లో ఉన్నప్పుడు, అతణ్ణి దైవ ప్రవక్త దగ్గరకు తీసుకురావటం జరిగింది. (ఆ పసివాడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు). అతని పరిస్థితి చూసి దైవప్రవక్త (సల్లం) కంట తడి పెట్టారు. అప్పుడు సాద్ బిన్ ఉబాదా (రజి), "ఇదేమిటి దైవప్రవక్తా! (మీరు దుఃఖిస్తున్నారు)?" అని అడిగారు. దానికి దైవప్రవక్త (సల్లం) "ఇది దేవుడు తన దాసుల గుండెల్లో ఉంచిన కారుణ్యం. తోటివారిని కరుణించే దాసుల్నే దేవుడు కరుణిస్తాడు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)

٩٢٧ ـ وعن أنسٍ رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ دَخَلَ عَلى ابْنِهِ إبْرَاهِيمَ رضي الله عنه وَهُوَ يَجُودُ بِنَفْسِه فَجَعَلَتْ عَيْنا رسولِ اللهِ ﷺ تَذْرِفَانِ. فقال له عبدُ الرَّحمٰن بنُ عوْفٍ: وأنتَ يا رسولَ اللهِ؟! فقال: «يَا ابْنَ عَوْفٍ! إنَّها رَحْمَةٌ» ثُمَّ أتْبَعَها بأُخْرَى، فقال: «إنَّ الْعَيْنَ تَدْمَعُ وَالقَلْبَ يَحْزَنُ، وَلَا نَقولُ إلَّا ما يُرْضِي رَبَّنا، وَإنَّا بِفِرَاقِكَ يَا إبْرَاهيمُ! لَمَحْزُونُونَ». رواه البخاري، وروى مسلم بعضه. والأحاديث في الباب كثيرة في الصحيح مشهورة. والله أعلم.

927. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) తన కొడుకు ఇబ్రాహీం దగ్గరికి వెళ్ళారు. అప్పుడతను కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. కొడుకు పరిస్థితి చూసి దైవప్రవక్త (సల్లం) కంట తడిపెట్టారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ఆశ్చర్యపోయి చూస్తూ) "దైవ ప్రవక్తా! మీరు కూడా దుఃఖి స్తున్నారా?" అని అడిగారు. దైవప్రవక్త (సల్లం), "ఇబ్నె ఔఫ్! ఇది వాత్సల్యం" అంటూ మళ్ళీ విలపించసాగారు. ఆ తర్వాత, ఆయన తన అనుచరులతో, "నిశ్చయంగా కళ్ళు కన్నీరు కారుస్తాయి. హృదయం ఆవేదనకు గురవుతుంది. అయితే మా నోటి నుండి మా ప్రభువుకు ప్రీతికరమైన పలుకులే వెలువడుతాయి. ఇబ్రాహీమా! నీ యెడబాటు వల్ల మేము తీవ్రమైన దుఃఖానికి గురయ్యాముర!" అని అన్నారు.

(బుఖారీ. ఈ హదీసులోని కొంతభాగాన్ని ముస్లిం కూడా వెలికితీశారు. ఈ అధ్యాయానికి సంబంధించిన ప్రామాణికమైన సుప్రసిద్ధ హదీసులు ఇంకా ఎన్నో ఉన్నాయి).

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్ఠతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)కు హజ్రత్ మారియా ఖిబ్తియా (రజి.అన్హా) ద్వారా ఇబ్రాహీమ్ అనే పిల్లవాడు కలిగాడు. అబూ యూసుఫ్ అనే ఒక కమ్మరి భార్య ఆ పిల్లవాడికి పాలు పట్టేది. అయితే పుట్టిన కొన్నాళ్ళకే హి.శ. 10వ సంవత్సరంలో ఆ పిల్లవాడు అసువులు బాసాడు. దైవప్రవక్త (సల్లం) గారి మగ సంతానమంతా బాల్యంలోనే చనిపోయారన్న విషయం గమనార్హం.

154వ అధ్యాయం

١٥٤ ـ بَابُ الْكَفِّ عَمَّا يُرَى فِي الْمَيِّتِ مِنْ مَكْرُوهٍ

మరణించిన వారి గురించి చెడుగా చెప్పకోరాదు

٩٢٨ ـ عن أَبي رافع أَسْلَمَ مولى رسولِ اللهِ ﷺ أَنَّ رسولَ اللهِ ﷺ قال: «مَنْ غَسَّلَ مَيِّتاً فَكَتَمَ عَلَيْه، غَفَرَ اللهُ لَهُ أَرْبَعِيْنَ مَرَّةً» رواه الحاكم وقال: صحيح على شرط مسلم.

928. హజ్రత్ అబూ రాఫే అస్లమ్ - దైవ ప్రవక్త ద్వారా స్వేచ్ఛ నొసగబడిన బానిస - కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : మృతుని (శవాని)కి స్నానం చేయించేవారు అతని లోపాలను బయటపెట్టకుండా ఉంటే, దేవుడు వారిని నలభైసార్లు క్షమిస్తాడు. (హాకిమ్ దీనిని ఉల్లేఖించి ఇది ముస్లిం షరతులను అనుసరించి వెలికితీయ బడిందని పేర్కొన్నారు).

ముఖ్యాంశాలు

మృతుని భౌతిక కాయానికి స్నానం చేయించేవారికి అతనిలో శారీరక లోపాలేవయినా కనబడితే లేదా మరణం వల్ల అతని రూపురేఖల్లో ఏమయినా మార్పులు పొడసూపితే వాటిని ఇతరుల ముందు బయటపెట్టరాదు. అలా చేస్తే మరణించినవారిని అవమానించినట్లవుతుంది. అయితే ఇతరులకు గుణపాఠం బోధించే ఉద్దేశ్యంతో దైవశిక్షకు గురయినవారి శవాల స్థితిగతుల గురించి వివరించవచ్చని కొంతమంది పండితులు చెబుతున్నారు. అయితే హదీసు ఉద్దేశ్యాన్ని బట్టి చూస్తే దానికి కూడా దూరంగా ఉండటమే మంచిదనిపిస్తోంది.

155వ అధ్యాయం

١٥٥ - بَابُ الصَّلاَةِ عَلَى الْمَيِّتِ وَتَشْيِيعِهِ وَحُضُورِ دَفْنِهِ وَكَرَاهَةِ اتِّبَاعِ النِّسَاءِ الْجَنَائِزَ

జనాజా నమాజ్ చేయటం, జనాజా వెంట నడవటం, మృతుని ఖనన సంస్కారాల్లో పాల్గొనటం గురించి, ఇంకా జనాజా వెంట స్త్రీలు వెళ్ళటం అవాంఛనీయం అనే విషయం గురించి.....

وَقَدْ سَبَقَ فَضْلُ التَّشْيِيعِ

జనాజా వెంట నడవటానికున్న ఔన్నత్యం గురించి ఇంతకు ముందే వివరించటం జరిగింది.

٩٢٩ - عن أبي هُرَيرةَ رَضيَ اللهُ عنه قال: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ شَهِدَ الجنَازَةَ حَتَّى يُصَلَّى عَلَيها، فَلَهُ قِيرَاطٌ، وَمَنْ شَهِدَهَا حَتَّى تُدْفَنَ، فَلَهُ قِيرَاطانِ» قِيلَ: وَمَا القِيراطَانِ؟ قال: «مِثْلُ الجَبَلَيْنِ العَظِيمَيْنِ». متفقٌ عليه.

929. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా మృతుని అంత్యక్రియల్లో పాల్గొని నమాజ్ ముగిసేవరకు జనాజా వెంట ఉంటే అతనికి ఒక ఖీరాతు పుణ్యం లభిస్తుంది. ఎవరయినా ఖనన సంస్కారాలు ముగిసేవరకూ జనాజా వెంట ఉంటే అతనికి రెండు ఖీరాతుల పుణ్యం లభిస్తుంది. "రెండు ఖీరాతు లంటే ఎంత?" అని ఎవరో అడగ్గా, దానికి దైవప్రవక్త (సల్లం) "రెండు పెద్ద పర్వతాల అంత" అని సమాధాన మిచ్చారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)

٩٣٠ ـ وعنه أنَّ رسولَ الله ﷺ قال: «مَنِ اتَّبعَ جَنَازَةَ مُسْلِمٍ إيمَاناً وَاحْتِسَاباً، وكانَ مَعَهُ حَتَّى يُصَلَّى عَلَيها وَيُفْرَغَ مِنْ دَفنِها، فَإنَّهُ يَرْجِعُ مِنَ الأَجْرِ بِقِيرَاطَيْنِ كُلُّ قِيرَاطٍ مِثلُ أُحُدٍ، وَمَنْ صَلَّى عَلَيهَا، ثم رَجَعَ قَبْلَ أَن تُدْفَنَ، فَإنَّهُ يَرجِعُ بِقِيرَاطٍ» رواه البخاري.

930. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : సంపూర్ణ విశ్వాసంతో, పుణ్యాన్ని ఆశిస్తూ ఒక ముస్లిం జనాజా వెంట నడిచి జనాజా నమాజు చేసి, ఆ తర్వాత ఖనన సంస్కారాలు ముగిసేవరకు శవం వెంట ఉండే వ్యక్తి తిరిగి వెళ్ళేటప్పుడు రెండు ఖీరాతుల పుణ్యం వెంట తీసుకొని వెళ్తాడు. అందులో ఒక్కొక్క ఖీరాతు ఉహుద్ పర్వతమంత ఉంటుంది. అయితే మృతుణ్ణి ఖననం చేయక ముందే కేవలం జనాజా నమాజ్ మటుకు చేసి తిరిగి వెళ్ళే వ్యక్తి ఒక ఖీరాతు పుణ్యం వెంట తీసుకొని వెళ్తాడు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని మీద విశ్వాసంతో, ఆయన ప్రసన్నతను బడసే ఉద్దేశ్యంతో జనాజాలో (అంత్య క్రియల్లో) పాల్గొన్నవారికి మాత్రమే పైన పేర్కొనబడిన పుణ్యం లభిస్తుంది. అలాగాకుండా చనిపోయినవాడు కేవలం తమ పొరుగువాడు అనో లేక పెద్ద ఆఫీసరు అనో లేక తమ బంధువు అనో తలచి అతని జనాజాలో పాల్గొంటే అప్పుడు దేవుడు తమకు పుణ్యం ప్రసాదిస్తాడని ఆశించనక్కర్లేదు.

٩٣١ ـ وعن أُمِّ عَطِيَّةَ رَضِيَ الله عنها قالَتْ: نُهِينَا عَنِ اتِّبَاعِ الجَنَائِزِ، وَلم يُعْزَمْ عَلَيْنَا» متفقٌ عليه. ومعناه: ولَمْ يُشَدَّد في النَّهيِ كما يُشَدَّدُ في المُحَرَّمَاتِ.

931. హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి. అన్హా) కథనం : మమ్మల్ని జనాజాల వెంట వెళ్ళకుండా వారించటం జరిగేది. అయితే మరీ అంత తీవ్రంగా వారించటం జరిగేది కాదు.

(బుఖారీ - ముస్లిం)

'మరీ అంత తీవ్రంగా వారించటం జరిగేది కాద'ంటే, నిషిద్ధ విషయాల్లో తీవ్ర వైఖరి అవలంబించినట్లు ఈ విషయంలో తీవ్రంగా వ్యవహరించటం జరిగేది కాదని అర్థం.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

జనాజా వెంట స్త్రీలు కూడా బయలుదేరితే స్త్రీ పురుషుల కలయిక వల్ల ఎన్నో అనర్థాలు జరిగే ప్రమాదముంటుందన్న భయంతో స్త్రీలను జనాజా వెంట వెళ్ళకుండా వారించటం జరిగింది. ఇంకో విషయమేమిటంటే స్త్రీలు సాధారణంగా సున్నిత మనస్కులై ఉంటారు. శ్మశానాలు, శవాల్లాంటి భయంకరమైన దృశ్యాల్ని చూసి వారు తట్టుకోలేరు. స్త్రీలను శ్మశానానికి వెళ్ళకుండా వారించటానికి అది కూడా ఒక కారణం కావచ్చు. అయితే అలాంటి అనర్థాలు జరగవన్న నమ్మకముంటే జనాజా వెంట స్త్రీలు కూడా వెళ్ళవచ్చు. దైవప్రవక్త (సల్లం) కాలంలో ఈ విషయంలో తీవ్రవైఖరి అవలంబించబడలేదంటే సమాజ పరిస్థితులను బట్టి కాలానుగుణంగా షరీఅత్ నిర్దేశించిన నియమాలను ఆచరిస్తూ స్త్రీలు కూడా జనాజా వెంట వెళ్ళవచ్చని భావం. అందుకే అత్యధికమంది విద్వాంసులు ఈ వారింపును 'నహీయె తన్‌జీహి'గా పేర్కొంటూ జనాజాల వెంట స్త్రీలు వెళ్ళకుండా ఉండటమే అన్ని విధాలా ఉత్తమమని అభిప్రాయపడ్డారు.

(ఫత్‌హుల్ బారీ)

156వ అధ్యాయం

١٥٦ ـ بَابُ اسْتِحْبَابِ تَكْثِيرِ الْمُصَلِّينَ عَلَى الْجَنَازَةِ وَجَعْلِ صُفُوفِهِمْ ثَلَاثَةً فَأَكْثَرَ

జనాజా నమాజ్‌లో ఎక్కువ మంది పాల్గొనటం, మూడు లేదా అంతకంటే ఎక్కువ పంక్తులుగా నించోవటం అభిలషణీయం

٩٣٢ ـ عَنْ عَائِشَةَ رَضِيَ الله عنها قَالَتْ: قَالَ رسولُ الله ﷺ: «مَا مِنْ مَيِّتٍ يُصَلِّي عَلَيهِ أُمَّةٌ مِنَ الْمُسْلِمِينَ يَبْلُغُونَ مائَةً كُلُّهُم يَشْفَعُونَ له إلا شُفِّعُوا فِيهِ» رواه مسلم.

932. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఏ మృతుని జనాజా నమాజులోనయినా వందమంది ముస్లింలు పాల్గొని, వారందరూ మృతుని మన్నింపు కొరకు ప్రార్థిస్తే, అతని విషయంలో వారి సిఫారసు ఆమోదించబడుతుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయిజ్ ప్రకరణం)

٩٣٣ ـ وعن ابنِ عباسٍ رضيَ الله عنهما قال: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُول: «مَا مِنْ رَجُلٍ مُسْلِمٍ يَمُوتُ، فَيَقُومُ عَلى جَنَازَتِهِ أَرْبَعُونَ رَجُلًا لَا يُشْرِكُونَ بِالله شَيئاً إِلَّا شَفَّعَهُمُ الله فِيهِ» رواه مسلم.

933. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు : ఏ ముస్లిం వ్యక్తి అయినా చనిపోయినప్పుడు దైవంతోపాటు ఇతరుల్ని భాగస్వాములుగా నిలబెట్టని (షిర్క్ చేయని) నలభైమంది గనక అతని జనాజా నమాజ్‌లో పాల్గొంటే దేవుడు అతని విషయంలో వారందరి సిఫారసునూ ఆమోదిస్తాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయిజ్ ప్రకరణం)

٩٣٤ ـ وعن مَرْثَدِ بن عبدِ الله اليَزَنِيِّ قال: كانَ مَالِكُ بنُ هُبَيْرَة رضي الله عنه إذا صَلَّى عَلى الجَنَازَةِ، فَتَقَالَّ النَّاسَ عَلَيها، جَزَّأَهُمْ عَلَيها ثَلاثَة أَجْزَاءٍ، ثم قال: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيهِ ثَلاثَةُ صُفُوفٍ، فَقَدْ أَوْجَبَ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن.

934. హజ్రత్ మర్సద్ బిన్ అబ్దుల్లాహ్ యజనీ కథనం : హజ్రత్ మాలిక్ బిన్ హుబైరా (రజి) తను జనాజా నమాజ్ చేసినప్పుడు నమాజ్‌లో పాల్గొనేవారు తక్కువగా ఉన్నారని తనకు అనిపిస్తే, ఆయన వారిని మూడు పంక్తుల్లో నిలబెట్టేవారు. ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారని ఆయన ప్రజలకు తెలియపరిచేవారు: ఏ మృతుని కొరకయినా మూడు పంక్తుల జనం జనాజా నమాజ్ చేస్తే, ఆ మృతుడు తన కొరకు స్వర్గాన్ని అనివార్యం చేసుకుంటాడు.

(అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

(సునన్ అబూ దావూద్, సునన్ తిర్మిజీలోని జనాయెజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1. జనాజా నమాజ్‌లో ఎంత ఎక్కువ మంది పాల్గొంటే మృతుని కొరకు అది అంత మంచిదని పై హదీసుల ద్వారా బోధపడుతోంది. అయితే దానికోసం నమాజ్‌లో పాల్గొనేవారు ఏకదైవారాధకులు, సదాచార సంపన్నులు అయి ఉండటం అవసరం. బహుదైవారాధకులు, ధర్మభ్రష్టులు ఎంతమంది జనాజా నమాజ్‌లో పాల్గొన్నా దానివల్ల మృతునికి ప్రయోజనం ఉండదు.
2. జనాజా నమాజ్ చేసేవారు తక్కువమంది ఉన్నప్పుడు మూడు పంక్తులుగా నిలబడటం ఉత్తమం.

157వ అధ్యాయం

١٥٧ ـ بَابُ مَا يُقْرَأُ فِي صَلاَةِ الْجَنَازَةِ

జనాజా నమాజ్‌లో పఠించబడే దుఆల వివరణ

يُكَبِّرُ أَرْبَعَ تَكبيرَاتٍ: يَتَعَوَّذُ بَعْدَ الأُولى، ثمَّ يَقْرَأُ فَاتِحَةَ الكِتَابِ، ثمَّ يُكَبِّرُ الثَّانِيَةَ، ثمَّ يُصَلِّي عَلى النبيِّ ﷺ، فيقول: اللَّهُمَّ صَلِّ عَلى مُحَمَّدٍ، وَعَلى آلِ مُحَمَّدٍ. وَالأَفضَلُ أن يُتِمَّهُ بقوله: كما صَلَّيْتَ عَلى إبراهِيمَ. . إلى قولِهِ: إنَّكَ حَمِيدٌ مَجِيدٌ. وَلا يَفْعَلُ مَا يَفعَلُهُ كثيرٌ مِنَ العَوَامِّ مِنْ قِراءَتِهِم ﴿إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ﴾ الآية [الأحزاب: ٥٦] فَإِنَّهُ لَا تَصِحُّ صَلاتُهُ إذا اقتَصَرَ عليهِ. ثُم يُكَبِّرُ الثَّالِثَة، ويَدعُو لِلمَيِّتِ ولِلمُسْلِمِينَ بِمَا سَنَذْكُرُهُ من الأحاديثِ إن شَاءَ اللهُ تعالى، ثم يُكَبِّرُ الرَّابِعَةَ ويَدعُو، ومِنْ أَحْسَنِهِ: اللَّهُمَّ لَا تحرِمْنَا أَجْرَهُ، ولا تَفتِنَّا بَعدَهُ، واغْفِرْ لَنَا وَلَهُ. والمُخْتَارُ أَنه يُطَوِّلُ الدُّعاءَ في الرَّابعة خِلاَفَ ما يَعْتَادُهُ أَكْثَرُ النَّاس؛ لحديث ابن أبي أَوْفى الذي سَنَذْكُرُهُ إن شاءَ الله تعالى. فَأَمَّا الأَدْعِيَةُ المأْثُورَةُ بَعْدَ التَّكْبِيرَةِ الثالثة، فمنها:

జనాజా నమాజ్‌లో నాలుగు తక్బీర్లు పలకాలి. మొదటి తక్బీర్ తర్వాత 'అవూజు బిల్లాహి...' చదివి, ఫాతిహా సూరా, (ఇంకొక సూరా) పఠించి రెండవ తక్బీర్ పలకాలి. రెండవ తక్బీర్ తర్వాత దైవప్రవక్తపై దరూద్ పఠించాలి. అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మద్ వ అలా ఆలి ముహమ్మద్ నుండి కమా సల్లైత అలా ఇబ్రాహీమ అంటూ ఇన్నక హమీదుం మ్మజీద్' వరకు పూర్తి దరూద్ పఠించడమే శ్రేష్ఠమైన పద్ధతి. ఈ సందర్భంగా చాలా మంది ఇన్నల్లాహ వ మలాయికతహూ యుసల్లూన అలన్నబియ్యి' అనే సూక్తి మాత్రమే పఠిస్తుంటారు. అలా చేయకూడదు. ఆ సూక్తి పఠించటం సరయిన పద్ధతి కాదు. కేవలం ఆ సూక్తి పఠిస్తే నమాజ్ నెరవేరదు. దరూద్ షరీఫ్ పఠించాక మూడో తక్బీర్ పలికి మృతుని కొరకు, ముస్లింలందరి కొరకు దుఆలు చేయాలి. ఆ దుఆలను మేము ఇన్షాఅల్లాహ్ రాబోయే హదీసుల్లో పొందుపరుస్తాం. దుఆలు చేశాక నాల్గో తక్బీర్ పలికి ఆ తర్వాత ప్రార్థన చేయాలి. ప్రార్థనలన్నిటిలో అత్యుత్తమమైనది, అత్యంత ప్రియమైనది "అల్లాహుమ్మ లా తహ్‌రిమ్‌నా అజ్‌రహూ వలా తఫ్‌తిన్నా బాదహూ" అనే ప్రార్థన. నేడు చాలామంది సంక్షిప్త దుఆలకు అలవాటు పడిపోయారు. వారి పద్ధతికి విరుద్ధంగా ఇబ్నె అబూ ఔఫా హదీసులో పేర్కొనబడినట్లు నాల్గో తక్బీర్ తర్వాత సుదీర్ఘమైన దుఆలు చేయాలి. ఆ హదీసును మేము ఇన్షాఅల్లాహ్ త్వరలోనే

ప్రస్తావిస్తాం. ఇకపోతే మూడో తక్బీర్ తర్వాత పఠించబడే సంప్రదాయబద్ధమైన దుఆలు ఇవి:

٩٣٥ - عن أبي عبد الرحمٰن عَوْفِ بن مالكٍ رضي الله عنه قال: صلَّى رسولُ اللهِ ﷺ عَلَى جَنَازَةٍ، فَحَفِظْتُ مِنْ دُعَائِهِ وَهُوَ: يَقُولُ: «اللَّهُمَّ! اغْفِرْ لَهُ، وَارْحَمْهُ، وَعَافِهِ، وَاعْفُ عَنْهُ، وَأَكْرِمْ نُزُلَهُ، وَوَسِّعْ مُدْخَلَهُ وَاغْسِلْهُ بِالمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ، وَنَقِّهِ مِنَ الخَطَايَا، كما نَقَّيْتَ الثَّوْبَ الأَبْيَضَ مِنَ الدَّنَسِ، وَأَبْدِلْهُ دَاراً خَيْراً مِنْ دَارِهِ، وَأَهْلاً خَيْراً مِنْ أَهْلِهِ، وَزَوْجاً خَيْراً مِنْ زَوْجِهِ، وَأَدْخِلْهُ الجَنَّةَ، وَأَعِذْهُ مِنْ عَذَابِ القَبْرِ، وَمِنْ عَذَابِ النَّارِ» حَتَّى تَمَنَّيْتُ أَنْ أَكُونَ أَنَا ذلكَ المَيِّتَ. رواه مسلم.

935. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ ఔఫ్ బిన్ మాలిక్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒకరి జనాజా నమాజ్‌లో చేసిన దుఆను నేను కంఠస్తం చేసుకున్నాను. అందులో ఆయన ఇలా ప్రార్థించారు: (అల్లాహుమ్మగ్‌ఫిర్ లహూ వర్‌హమ్‌హు....” అనువాదం:) దేవా! ఇతన్ని క్షమించు. ఇతని మీద దయ జూపు. ఇతన్ని శిక్ష నుండి కాపాడు. ఇతన్ని క్షమించు. ఇతన్ని ఆదరించి మర్యాద చెయ్యి. ఇతని సమాధిని విశాలపరచు. ఇతన్ని నీళ్ళతో, మంచుతో, వడగళ్ళతో కడిగి, తెల్లని వస్త్రాన్ని మురికి లేకుండా శుభ్రం చేసి నట్లు పాపాలనుండి ఇతన్ని పరిశుభ్రం చెయ్యి. ఇతనికి ఇహలోకపు ఇల్లుకన్నా మంచి ఇల్లునీ, ఇహలోకపు పరివారం కన్నా ఉత్తమ పరివారాన్నీ, ఇహలోకపు ఇల్లాలికన్నా మంచి ఇల్లాలిని ఇవ్వు. ఇతన్ని స్వర్గంలోకి ప్రవేశింపజెయ్యి. సమాధి శిక్ష నుండి, అగ్ని శిక్ష నుండి కాపాడు.

ఔఫ్ బిన్ మాలిక్ ఉవాచ: అప్పుడు దైవప్రవక్త (సల్లం) నోట ఆ ప్రార్థన వింటుంటే మరణించిన వ్యక్తి నేనయి వుంటే ఎంత బాగుండేదనిపించింది నాకు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

٩٣٦ ـ وعن أبي هُريرة وأبي قَتَادَةَ، وأبي إبْـرَاهِيـمَ الأَشْهَلِيِّ عَنْ أَبِيـه ـ وَأَبُـوه صَحَابِيٌّ ـ رضي الله عنهم عن النبيِّ ﷺ أَنَّه صَلَّى عَلى جَنَازَةٍ فقال: «اللَّهُمَّ! اغْفِرْ لَحَيِّنَا وَمَيِّتِنَا، وَصَغِيرِنَا وَكَبِيرِنَا، وَذَكَرِنَا وَأُنْثَانَا، وَشَاهِدِنا وَغائِبِنَا. اللَّهُمَّ مَنْ أَحْيَيْتَه مِنَّا، فَأَحْيِهِ عَلى الإِسلام، وَمَنْ تَوَفَّيْتَه مِنَّا، فَتَوَفَّهُ عَلـى الإِيمـانِ؛ اللَّهُـمَّ لَا تَحْـرِمْنـا أَجْـرَهُ، وَلا تَفْتِنَّا بَعْدَهُ» رواه الترمذي من رواية أبي هُرَيْـرَةَ وَالأشهَلِيِّ، ورواه أبو داود من رواية أبي هريرة وأبي قَتَادَةَ. قال الحاكم: حديث أبي هـريـرة صَحيـحٌ على شَـرْطِ البُخـاريِّ ومُسْلِـم، قـال التـرْمِـذيُّ: قـال البخـاريُّ: أصحُّ رواياتِ هذا الحديث روايةُ الأَشْهَلِيِّ. قال البخاري: وَأَصَحُّ شيءٍ في الباب حديث عَوْفِ بن مالكٍ.

936. అబూ హురైరా (రజి), అబూ ఖతాదా (రజి) ఇంకా అబూ ఇబ్రాహీం అష్‌హలీ తన తండ్రి నుండి - ఆయన తండ్రి దైవప్రవక్త సహచరుడు - చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకరి జనాజా నమాజ్‌లో ఈ విధంగా దుఆ చేశారు: (అల్లాహుమ్మగ్‌ఫిర్లి హయ్యినా, వ మయ్యితినా.... అనువాదం:) దేవా! మాలో బ్రతికున్నవారిని, చనిపోయిన వారిని, పిన్నలను, పెద్దలను, పురుషుల్నీ, స్త్రీలనూ అందరినీ క్షమించు.

దేవా! మాలో ఎవరిని బ్రతకనిచ్చినా ఇస్లాం ధర్మంపై బ్రతకనివ్వు. మాలో ఎవరికి మరణాన్ని ప్రసాదించినా విశ్వాస స్థితిలోనే మరణాన్ని ప్రసాదించు. దేవా! ఈ మరణించిన వ్యక్తి (విషయంలో సహనం వహించటం వల్ల లభించే) పుణ్యానికి మమ్మల్ని దూరం చేయకు. ఇతని తర్వాత మమ్మల్ని పరీక్షలకు గురిచేయకు.

ఈ హదీసును తిర్మిజీగారు, అబూ హురైరా, అష్‌హలీల ఆధారంగా వెలికి తీశారు. అబూ దావూద్ దీనిని అబూ ఖతాదా (రజి) ఆధారంగా ఉల్లేఖించారు. ఇమామ్ హాకిమ్ అబూ హురైరా గారి హదీసు బుఖారీ - ముస్లిం షరతులను అనుసరించి వెలికితీయబడిందని పేర్కొన్నారు. ఇమామ్ తిర్మిజీ కథనం ప్రకారం ఈ హదీసుకు సంబంధించిన ఉల్లేఖనాలన్నిటిలో అష్‌హలీ గారి ఉల్లేఖనం

అన్నిటికన్నా ప్రామాణికమైనదనీ, ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసు లన్నిటిలో ఔఫ్ బిన్ మాలిక్ హదీసు ప్రామాణికమైనదని ఇమామ్ బుఖారీ (రహ్మతై) పేర్కొన్నారు.

(సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయాలు, సునన్ అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

٩٣٧ ـ وعن أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقول: «إذا صَلَّيْتُمْ عَلى الميِّت، فَأَخْلِصُوا لهُ الدُّعَاءَ» رواه أبو داود.

937. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : మీరు మృతుని జనాజా నమాజ్ చేసేటప్పుడు అతని కొరకు చిత్తశుద్ధితో ప్రార్థించండి. *(అబూ దావూద్)*

(సునన్ అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

٩٣٨ ـ وعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ في الصَّلاةِ عَلى الجنَازَةِ: «اللَّهُمَّ أَنْتَ رَبُّهَا، وَأَنْتَ خَلَقْتَهَا، وَأَنْتَ هَدَيْتَهَا لِلإِسْلامِ، وَأَنْتَ قَبَضْتَ رُوحَهَا، وَأَنْتَ أَعْلَمُ بِسِرِّهَا وَعَلانِيَتِهَا، جِئْنَاكَ شُفَعَاءَ لَهُ، فاغفِرْ لَهُ» رواه أبو داود.

938. దైవప్రవక్త (సల్లం) ఒకరి జనాజా నమాజులో ఈ దుఆ పఠించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : (అల్లాహుమ్మ అంత రబ్బుహా వ అంత.... అనువాదం:) దేవా! నీవే ఇతని ప్రభువువి. ఇతన్ని నీవే పుట్టించావు. ఇతన్ని ఇస్లాం మార్గం వైపునకు నడిపించిందీ నీవే. ఆఖరికి ఇతని ప్రాణాన్ని తీసింది కూడా నీవే. ఇతని బాహ్య, అంతర్గత స్థితిగతుల గురించి నీకే బాగా తెలుసు. మేము ఇతని కొరకు సిఫారసు చేయటానికి వచ్చాము. నీవు ఇతన్ని మన్నించు." *(అబూ దావూద్)*

(సునన్ అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

٩٣٩ ـ وعن وَاثِلَةَ بن الأسْقَع رضيَ اللهُ عنه قال: صَلَّى بِنَا رسولُ اللهِ ﷺ عَلى رَجُلٍ مِنَ المُسْلمينَ، فَسَمِعْتُهُ يقولُ: «اللَّهُمَّ! إنَّ فُلانَ ابْنَ فُلانٍ في ذِمَّتِكَ وَحَبْلِ جوَارِكَ، فَقِهِ فِتْنَةَ القَبْرِ؛ وَعَذَابَ النَّارِ، وَأَنْتَ أَهْلُ الوَفاءِ والحَمْدِ؛ اللَّهُمَّ! فاغفِرْ لَهُ وَارْحَمْهُ، إنكَ أَنْتَ الغَفُور الرَّحيمُ» رواه أبو داود.

939. హజ్రత్ వాసిలా బిన్ అస్ఖా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మాకు ఒక ముస్లిం వ్యక్తి జనాజా నమాజ్ చేయించారు. ఆ సందర్భంగా ఆయన ఈ విధంగా ప్రార్థిస్తుండగా నేను విన్నాను: (అల్లాహుమ్మ ఇన్న ఫులానబ్న ఫులానిన్ ... అనువాదం:) "దేవా! ఫలానా వ్యక్తి కుమారుడు నీ రక్షణలో, నీ చెంత ఉన్నాడు. నీవు అతన్ని సమాధి యాతన నుండి, అగ్ని శిక్ష నుండి కాపాడు. నీవు వాగ్దానాన్ని నెరవేర్చేవాడవు. స్తుతి పాత్రుడవు. దేవా! ఇతన్ని మన్నించు. ఇతని మీద దయజూపు. నిస్సందేహంగా నీవు అమితంగా మన్నించేవాడవు. అత్యధికంగా కరుణించేవాడవు.

(అబూ దావూద్)

(సుననె అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

٩٤٠ ـ وعن عبدِ اللهِ بن أبي أَوْفى رضي الله عنهما أَنَّهُ كَبَّرَ عَلى جَنَازَةِ ابْنَةٍ لَهُ أَرْبَعَ تَكْبِيرَاتٍ، فَقَامَ بَعْدَ الرَّابِعَةِ كَقَدْرِ مَا بَيْنَ التَّكْبِيرَتَيْنِ يَسْتَغْفِرُ لَهَا وَيَدْعُو، ثُمَّ قال: كَانَ رَسُولُ اللهِ ﷺ يَصْنَعُ هٰكَذَا. وفي رواية: كَبَّرَ أَرْبَعاً، فَمَكَثَ سَاعَةً حَتَّى

940. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) స్వయంగా చేసిన కథనం ప్రకారం ఆయన తన కూతురి జనాజా నమాజ్‌లో నాలుగు తక్బీర్లు పలికారు. నాల్గో తక్బీర్ తర్వాత కూడా రెండు తక్బీర్ల మధ్య ఉండేంతసేపు అలాగే నిలబడ్డారు. ఆ సమయంలో ఆయన తన కూతురి మన్నింపు కోసం, ఆమె శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ ఉన్నారు. నమాజ్ ముగిసిన తర్వాత ఆయన (ప్రజలతో మాట్లాడుతూ) దైవప్రవక్త (సల్లం) ఆ విధంగా చేసేవారని చెప్పారు.

ظَنَنْتُ أَنَّهُ سَيُكَبِّرُ خَمْساً، ثُمَّ سَلَّمَ عَنْ يَمِينِهِ وَعَنْ شِمالِهِ. فَلَمَّا انْصَرَفَ قُلْنَا لَهُ: مَا هذا؟ فقال: إِنِّي لا أَزِيدُكُمْ عَلى مَا رَأَيْتُ رَسُولَ اللهِ ﷺ يَصْنَعُ، أَوْ: هكذا صَنَعَ رسولُ اللهِ ﷺ. رواه الحاكم وقال: حديث صحيح.

వేరొక హదీసులో ఆయన్నుండి హదీసు గ్రహించిన ఉల్లేఖకుడు ఇలా అంటున్నాడు : ఆయన నాలుగు తక్బీర్లు పలికిన తర్వాత కూడా అలాగే నించున్నారు. అప్పుడు ఆయన ఐదో తక్బీర్ కూడా పలుకుతారేమో ననిపించింది నాకు. కాసేపటి తర్వాత ఆయన కుడి ఎడమలకు (మెడ త్రిప్పుతూ) సలాం చేశారు. నమాజ్ ముగించాక మేము ఆయన్ని "(మీరు నాల్గో తక్బీర్ తర్వాత అలాగే నించున్నారు) ఏమిటి విశేషం?" అని అడిగాం.

దానికి అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) సమాధానమిస్తూ, "నేను దైవప్రవక్త (సల్లం) చేస్తుండగా చూసినదానికంటే ఎక్కువ ఏమీ మీ ముందు ప్రదర్శించను" (లేదా ఆయన) "దైవప్రవక్త (సల్లం) ఆ విధంగా చేసేవారు" అని చెప్పారు. *(హాకిమ్ - సహీహ్)*

ముఖ్యాంశాలు

ఇప్పటి వరకు పేర్కొనబడిన దుఆలన్నీ దైవప్రవక్త (సల్లం) తరచూ జనాజా నమాజుల్లో పఠించినవే. కనుక జనాజా నమాజ్ చేసేటప్పుడు వాటన్నిటినీ కలిపి చదువుకోవచ్చు. అదీగాక ఇస్లాంలో మృతుని కొరకు చిత్తశుద్ధితో ప్రార్థించమని ఆదేశించబడింది కాబట్టి జనాజా నమాజ్‌లో వాటన్నిటినీ కలిపి చదువుకోవటాన్ని ఉత్తమంగా భావించవచ్చు.

రెండో విషయమేమిటంటే, జనాజా నమాజ్‌లో దుఆలు, సూరాలు బిగ్గరగా పఠించటం ధర్మసమ్మతమే. పైన పేర్కొనబడిన హదీసులు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దైవప్రవక్త (సల్లం) గనక జనాజా నమాజ్‌లో దుఆలను బిగ్గరగా పఠించి ఉండకపోతే ఆయన అనుచరులకు అవి తెలిసి ఉండేవి కావన్న విషయం గమనార్హమైనది. అయితే జనాజా నమాజ్‌లో ఇమామ్ వెనక ముక్తదీలు బిగ్గరగా 'ఆమీన్' అని పలకరాదు. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం)గాని, ఆయన అనుచరులుగాని జనాజా నమాజ్‌లో బిగ్గరగా 'ఆమీన్' అని పలికినట్లు దాఖలాలు లేవు. అంచేత ముఖ్యంగా జనాజా నమాజ్‌లో ఆమీన్ బిగ్గరగా పలకరాదు.

158వ అధ్యాయం

١٥٨ - بَابُ الإِسْرَاعِ بِالْجَنَازَةِ

జనాజాను త్వరగా శ్మశానానికి తీసుకువెళ్ళాలి

٩٤١ - عن أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عنْهُ عَنِ النَّبيِّ ﷺ قال: «أَسْرِعُوا بالجَنَازَةِ، فإنْ تَكُ صَالِحَةً، فَخَيْرٌ تُقَدِّمُونَهَا إِلَيْهِ، وَإِنْ تَكُ سِوَى ذٰلِكَ، فَشَرٌّ تَضَعُونَهُ عَنْ رِقَابِكُمْ». متفقٌ عليه. وفي روايةٍ لمُسْلِمٍ: «فَخَيْرٌ تُقَدِّمُونَهَا عَلَيْه».

941. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మృతుని అంత్యక్రియల విషయంలో తొందర చేయండి. ఎందుకంటే మరణించిన వ్యక్తి పుణ్యాత్ముడయి ఉంటే అతడ్ని మీరు సాఫల్యం వైపుకు తీసుకెళ్తున్నారన్నమాట. ఒకవేళ అతను పాపాత్ముడయి ఉంటే అతనొక చెడు పదార్థం. దాన్ని మీరు మీ భుజాల నుండి దించి వేయటానికి వెళ్తున్నారన్నమాట. (అందు చేత మృతుని భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా శ్మశానానికి చేర్చండి).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

٩٤٢ - وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي اللهُ عنه قَالَ: كَانَ النَّبيُّ ﷺ يَقُولُ: «إذا وُضِعَتِ الجَنَازَةُ، فَاحْتَمَلَهَا الرِّجَالُ عَلى أَعْنَاقِهِمْ، فَإِنْ كَانَتْ صَالحةً، قالتْ:

942. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించేవారు : ప్రజలు మృతుని భౌతికకాయాన్ని శ్మశానానికి సిద్ధం చేసుకొని భుజాలమీద మోసుకొని వెళ్ళేటప్పుడు అది మంచివాని శవమయితే, "నన్ను త్వరగా తీసుకెళ్ళండి" అని అంటుంది. మంచివాని శవం

قَدِّمُوني، وَإِنْ كانَتْ غَيْرَ صَالحَةٍ، قَالَتْ لأَهْلِهَا: يَا وَيْلَهَا! أَيْنَ تَذْهَبُونَ بِها؟ يَسْمَعُ صَوْتَهَا كُلُّ شَيْءٍ إِلَّا الإِنْسَانَ، وَلَوْ سَمِعَ الإِنْسَانُ لَصَعِقَ» رواه البخاري.

కాకపోతే అది తన్ను మోసుకెళ్తున్న వారితో, "అయ్యో! నన్నెక్కడికి తీసుకెళ్తున్నారు" అని మొత్తుకుంటుంది. దాని అరుపుల్ని మానవుడు తప్ప మిగతా సృష్టిరాశులన్నీ వింటాయి. మానవుడు గనక ఆ అరుపుల్ని వింటే (అక్కడికక్కడే) సొమ్మసిల్లి పోతాడు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

159వ అధ్యాయం

١٥٩ - بَابُ تَعْجِيلِ قَضَاءِ الدَّيْنِ عَنِ الْمَيِّتِ وَالْمُبَادَرَةِ إِلَى تَجْهِيزِهِ إِلاَّ أَنْ يَمُوتَ فَجْأَةً فَيُتْرَكَ حَتَّى يُتَيَقَّنَ مَوْتُهُ

మృతుని అప్పు తీర్చడంలో, అంత్యక్రియల్లో తొందరచేయాలి, మనిషి హఠాత్తుగా చనిపోతే మరణం నిర్ధారితమయ్యేవరకు వేచివుండవచ్చు

٩٤٣ - عن أبي هريرةَ رضي الله عنه عن النبيِّ ﷺ قال: «نَفْسُ الْمُؤْمِنِ مُعَلَّقَةٌ بِدَيْنِهِ حَتَّى يُقْضَى عَنْهُ». رواه الترمذي وقال: حديث حسنٌ.

943. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : విశ్వాసి (చనిపోతే) అతను తీసుకున్న అప్పులు తీర్చబడనంతవరకు అతని ప్రాణం అనిశ్చితంగా ఉంటుంది. *(తిర్మిజీ - హసన్)*

(సునన్ తిర్మిజీలోని జనాయెజ్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ప్రాణం అనిశ్చితంగా ఉండటమంటే ప్రపంచంలో అతను తీసుకున్న అప్పులు తీర్చబడేవరకు అతనికి ముక్తిని ప్రసాదించాలా లేక శిక్ష విధించాలా అన్న విషయం తెమలకుండా ఉంటుందని భావం. అతను తీసుకున్న అప్పులు దాసుల హక్కుల క్రిందికి వస్తాయి. మనిషి దేవుని హక్కుల్ని నెరవేర్చటంలో నిర్లక్ష్యం వహిస్తే దేవుడు క్షమిస్తాడేమోగాని తోటి మానవుల హక్కుల్ని కాజేస్తే మాత్రం, వాటిని తిరిగి నెరవేర్చనంతవరకు లేదా హక్కుదారులు క్షమాభిక్ష పెట్టనంతవరకు దేవుడు అతణ్ణి క్షమించడు. కనుక మనిషి చనిపోయినప్పుడు అతనెవరి దగ్గరయినా అప్పు తీసుకొని ఉంటే అతని వారసులు ముందుగా అతని అప్పు తీర్చటానికి ప్రయత్నించాలి.

٩٤٤ - وعن حُصَيْنِ بنِ وَحْوَحٍ رضيَ اللهُ عَنْهُ أَنَّ طَلْحَةَ بنَ الْبَراءِ رَضِيَ اللهُ

944. హజ్రత్ హుసైన్ బిన్ వహ్‌వహ్ (రజి) కథనం : తల్హా బిన్ బరా (రజి) వ్యాధిగ్రస్తుడయినప్పుడు దైవప్రవక్త

عَنْهُ مَرَضَ، فَأَتَاهُ النَّبِيُّ ﷺ يَعُودُهُ فَقَالَ: إِنِّي لا أَرَى طَلْحَةَ إِلَّا قَدْ حَدَثَ فِيهِ المَوْتُ فَآذِنُونِي بِهِ وَعَجِّلُوا بِهِ، فَإِنَّهُ لَا يَنْبَغِي لِجِيفَةِ مُسْلِمٍ أَنْ تُحْبَسَ بَيْنَ ظَهْرَانَيْ أَهْلِهِ». رواه أبو داود.

(సల్లం) ఆయన్ని పరామర్శించటానికి వచ్చి (అక్కడున్న వారితో) ఇలా అన్నారు: తల్హాలో మరణ సూచనలు కన్పిస్తున్నట్లున్నాయి. (ఒకవేళ ఈయన చనిపోతే) వెంటనే నాకు తెలియజేయండి. ఈయన భౌతికకాయాన్ని ఖననం చేయటంలో తొందర చేయండి. ఎందుకంటే ఒక ముస్లిం వ్యక్తి శవాన్ని అతని ఇంటి వారి మధ్య (ఎక్కువ సేపు) ఉంచటం మంచిది కాదు. *(అబూ దావూద్)*

(సుననె అబూ దావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

160వ అధ్యాయం

١٦٠ ـ بَابُ الْمَوْعِظَةِ عِنْدَ الْقَبْرِ

శ్మశానంలో హితబోధ చేయవచ్చు

٩٤٥ ـ عن عليٍّ رَضِيَ اللهُ عنه قال: كُنَّا في جَنَازَةٍ في بَقِيعِ الْغَرْقَدِ فَأَتَانَا رَسُولُ اللهِ ﷺ فَقَعَدَ وَقَعَدْنَا حَوْلَهُ وَمَعَهُ مِخْصَرَةٌ فَنَكَسَ وَجَعَلَ يَنْكُتُ بِمِخْصَرَتِهِ، ثم قال: «ما مِنْكُمْ مِنْ أَحَدٍ إِلَّا وَقَدْ كُتِبَ مَقْعَدُهُ مِنَ النَّارِ وَمَقْعَدُهُ مِنَ الجَنَّةِ» فقالوا: يَا رَسُولَ اللهِ! أَفَلَا نَتَّكِلُ عَلى كِتَابِنَا؟ فقال: «اعْمَلُوا، فَكُلٌّ مُيَسَّرٌ لِمَا خُلِقَ لَهُ» وَذَكَرَ تَمَامَ الحديث. متفقٌ عليه.

945. హజ్రత్ అలీ (రజి) కథనం : మేమొక జనాజా వెంట బఖీవుల్ గర్ఖద్ శ్మశానానికి వెళ్ళాం. అంతలో దైవప్రవక్త (సల్లం) కూడా అక్కడికి వచ్చి ఒకచోట కూర్చున్నారు. కాసేపటికి మేము కూడా ఆయన చుట్టూ గుమిగూడి కూర్చున్నాం. అప్పుడు ఆయన చేతిలో ఒక బెత్తం ఉంది. ఆయన తలక్రిందికి దించుకొని బెత్తంతో నేలమీద గీకసాగారు. కాసేపటికి (తల పైకెత్తి), "మీలో ప్రతి ఒక్కరి స్థానం స్వర్గం లేక నరకంలో ఉంటుందనే విషయం (ముందుగానే) వ్రాసిపెట్టబడింది" అని అన్నారు. ఆ మాట విని ఆయన సహచరులు, "దైవప్రవక్తా! అలా గయితే మేము ఆచరణను వదలిపెట్టి విధివ్రాతను నమ్ముకుంటే చాలుకదా!" అని విన్నవించుకున్నారు. అందుకాయన "(లేదు) మీరు కర్మలు ఆచరించండి. ప్రతి మనిషికీ అతని అదృష్టం మేరకే కర్మలు ఆచరించే భాగ్యం లభిస్తుంది" అని అన్నారు. (సశేషం)

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని విధివ్రాత ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా శ్మశానంలో ప్రజలకు హితబోధ చేయవచ్చనే విషయం వెల్లడౌతోంది. గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) పెట్టిన శీర్షిక ఉద్దేశ్యం కూడా అదే. శ్మశానంలో శవాల్ని, సమాధుల్ని చూసినప్పుడు మనిషి హృదయం సహజంగానే వైరాగ్యం వైపుకు మొగ్గుతుంది. ఐహిక అనాసక్తత పెరిగి ప్రపంచం అశాశ్వతమన్న విషయం గుర్తొస్తుంది. మనస్సులు మెత్తబడతాయి. అలాంటి సందర్భాల్లో వారికి హితబోధ చేస్తే అతి త్వరగా వారిలో పరివర్తన వచ్చే అవకాశాలున్నాయి.

ఈ హదీసులో విధివ్రాత గురించి కూడా వివరించటం జరిగింది. స్థూలంగా దాని భావం ఏమిటంటే మంచి పనులు చేసేవారు స్వర్గానికి వెళ్తారు. చెడు పనులు చేసేవారు నరకానికి వెళ్తారు. ఈ విషయం సృష్టి ఆరంభంలోనే వ్రాసిపెట్టబడింది. దాన్నే 'విధివ్రాత' అని అంటారు. ప్రపంచంలో ఏది జరిగినా విధి నిర్ణయం ప్రకారమే జరుగుతుంది. అయితే విధివ్రాతలో వ్రాసిపెట్టబడినంత మాత్రాన మానవులు తమ కర్మలకు బాధ్యులు కారని చెప్పలేం. ఎందుకంటే విధివ్రాత గురించిన జ్ఞానం ఎవరికీ లేదు కనుక.

161వ అధ్యాయం

١٦١ - بَابُ الدُّعَاءِ لِلْمَيِّتِ بَعْدَ دَفْنِهِ وَالْقُعُودِ عِنْدَ قَبْرِهِ سَاعَةً لِلدُّعَاءِ لَهُ وَالاِسْتِغْفَارِ وَالْقِرَاءَةِ

మృతుణ్ణి ఖననం చేసిన తర్వాత అతని శ్రేయస్సు కొరకు ప్రార్థించటం, కాసేపు అతని సమాధి దగ్గర కూర్చొని అతని మన్నింపు కోసం ప్రార్థించటం, ఖుర్‌ఆన్ పారాయణం చేయటం గురించి....

٩٤٦ - عن أبي عَمْرو - وقيل: أبو عبدِ الله، وقيل: أبو لَيْلى - عُثْمَانَ بنِ عَفَّانَ رضي الله عنه قال: كَانَ النَّبِيُّ ﷺ إذا فَرَغَ مِنْ دَفنِ المَيِّتِ وَقَفَ عَلَيهِ، وقال: «استَغفِرُوا لأَخِيكُم وسَلُوا لَهُ التَّثبِيتَ، فَإِنَّهُ الآن يُسأَلُ» رواه أبو داود.

946. హాజత్ అబూ అమ్ర్ లేక అబూ అబ్దుల్లాహ్ లేక అబూ లైలా ఉస్మాన్ బిన్ అప్ఫాన్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మృతుని ఖనన సంస్కారాలు ముగిశాక అతని సమాధి దగ్గర నిలబడి (తన సహచరుల్ని ఉద్దేశ్యించి) "మీ సోదరుని మన్నింపు కోసం ప్రార్థించండి. ఇప్పుడతన్ని విచారించటం జరుగుతుంది. కనుక మీరు అతనికి స్థిరత్వం లభించాలని కోరుకోండి" అని ఆదేశించే వారు. *(అబూ దావూద్)*

(సునన్ అబూ దావూద్‌లోని జనాయిజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మృతుణ్ణి సమాధిలో పూడ్చిపెట్టిన తర్వాత దైవదూతలు వచ్చి అతన్ని సంక్షిప్తంగా విచారిస్తారు. అలాంటప్పుడు దేవుడు విశ్వాసులైన దాసులకు దైవదూతలు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పే సామర్థ్యాన్ని ప్రసాదిస్తాడు. దాంతో వారు ఏమాత్రం భయపడకుండా తమ ప్రభువు అల్లాహ్ అనీ, తమ ధర్మం ఇస్లాం అనీ, తమ ప్రవక్త ముహమ్మద్ (సల్లం) అని చెబుతారు. కాని అవిశ్వాసులు సమాధిలో తమను విచారించినప్పుడు దైవదూతలు అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పలేక నెత్తీనోరు బాదుకుంటారు. పశ్చాత్తాపంతో కుమిలిపోతారు. అందుకే మృతుణ్ణి ఖననం చేసిన తర్వాత కాసేపు సమాధి దగ్గర నిలబడి అతని శ్రేయస్సు కోసం, మన్నింపు కోసం, స్థిరత్వం కోసం ప్రార్థించాలని హదీసుల్లో తాకీదు చేయబడింది.

٩٤٧ ـ وعن عمرو بن العاص رضي الله عنه قال: إذا دفنتموني، فأقيموا حول قبري قدر ما تنحر جزور، ويقسم لحمها حتى أستأنس بكم، وأعلم ماذا أراجع به رسل ربي. رواه مسلم. وقد سبق بطوله. قال الشافعيُّ رحمه الله: ويستحبُّ أن يقرأ عنده شيءٌ من القرآن، وإن ختموا القرآن عنده كان حسناً.

947. హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) (తన వారసుణ్ణి) ఇలా కోరారు : (నా మరణానంతరం) నన్ను ఖననం చేసినప్పుడు మీరు ఒక ఒంటెను కోసి దాని మాంసాన్ని పంచిపెట్టినంతసేపు నా సమాధి చుట్టూ నించోండి. దానివల్ల నాక్కాస్త ధైర్యం లభిస్తుంది. నా ప్రభువు పంపే దూతలకు నేనేం జవాబు చెబుతానో తెలుసుకుంటాను." (ముస్లిం)

ఈ ఉల్లేఖనం ఇంతకుముందు వివరంగా వచ్చింది.

ఇమామ్ షాఫయీ (రహ్మాలై) ఇలా అన్నారు: సమాధి దగ్గర కాసేపు ఖుర్ఆన్ పారాయణం చేయటం అభిలషణీయం. ఖుర్ఆన్ మొత్తం పారాయణం చేస్తే ఇంకా మంచిది.

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

మృతుణ్ణి ఖననం చేసిన తర్వాత సమాధి దగ్గర నిలబడి మృతుని మన్నింపు కోసం, మనస్థయిర్యం కోసం ప్రార్థించాలని దైవప్రవక్త (సల్లం) విధానం ద్వారా తెలుస్తోంది. సదరు హదీసులో దైవప్రవక్త అనుచరుడు అమ్ర్ బిన్ ఆస్ (రజి) కూడా దాని గురించే ఆదేశించారు.

ఇకపోతే ఇమామ్ షాఫయి (రహ్మాలై) చెప్పినట్లు సమాధి దగ్గర ఖుర్ఆన్ పారాయణం చేయటం మాత్రం సరయిన పద్ధతి కాదు. దైవప్రవక్త (సల్లం)గాని, ఆయన అనుచరులు గాని ఆ విధంగా చేసినట్లు ఆధారాలు లేవు. సమాధి దగ్గర కేవలం దుఆ చేయటమే మస్నూన్ పద్ధతి. దానికి మించి ప్రవర్తిస్తే ప్రవక్త విధానాన్ని ఉల్లంఘించినట్లవుతుంది. ఇంకో విషయం ఏమిటంటే, అసలు ఇమామ్ షాఫయి (రహ్మాలై) ఆ మాట అన్నారని కూడా పూర్తి నమ్మకంగా చెప్పలేం. ఎందుకంటే, ఫత్‌హుల్ బారీ, తఫ్సీర్ ఇబ్నె కసీర్ ఇంకా ఇతర గ్రంథాల ద్వారా ఇమామ్ షాఫయీ (రహ్మాలై) ఖుర్ఆన్ పారాయణం చేసి మృతులకు పుణ్యసమర్పణ (ఈసాలె సవాబ్) చేసే పద్ధతికి సుముఖంగా లేరని తెలుస్తోంది.

162వ అధ్యాయం

١٦٢ - بَابُ الصَّدَقَةِ عَنِ الْمَيِّتِ وَالدُّعَاءِ لَهُ

మృతుని తరపు నుండి దానధర్మాలు చేయటం, అతని శ్రేయస్సు కొరకు ప్రార్థించటం

قال الله تعالى: ﴿وَالَّذِينَ جَاءُو مِنْ بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ سَبَقُونَا بِالْإِيمَانِ﴾ [الحشر: ١٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"వారి తర్వాత వచ్చిన వారు ఇలా ప్రార్థిస్తారు: ఓ ప్రభూ! మమ్మల్నీ, మాకు పూర్వం విశ్వసించిన మా సోదరులందరినీ క్షమించు."

(అల్ హష్ర్ : 10)

వివరణ :

పైన పేర్కొన్న సూక్తిలో "వారి తర్వాత వచ్చినవారు" అంటే తాబయీన్లు, వారి తర్వాత ప్రళయం వరకు వస్తూ ఉండే ముస్లింలని అర్థం. అసలు "వారు" అంటే దైవప్రవక్త అనుచరులని భావం. ఈ సూక్తిలో తమ తర్వాతి తరాల మన్నింపు కొరకు, తమ సమకాలికుల మన్నింపు కొరకు ప్రార్థన ఉంది. పై సూక్తిని నిదర్శనంగా తీసుకొని ఇమామ్ నవవీ (రహ్మాలై) మృతుని శ్రేయస్సు కోసం ప్రార్థించవచ్చని అంటున్నారు. అలాగే మృతుని తరపు నుండి దానధర్మాలు కూడా చేయవచ్చని ఇతర హదీసుల ద్వారా బోధపడుతోంది. కనుక ఈ రెండు మార్గాల ద్వారా మృతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు.

٩٤٨ - وعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَجُلاً قال لِلنَّبِيِّ ﷺ: إِنَّ أُمِّي افْتُلِتَتْ نَفْسَهَا وَأُرَاهَا لو تَكَلَّمَتْ، تَصَدَّقَتْ، فَهَل لَهَا أَجْرٌ إن تصدَّقْتُ عَنْهَا؟ قال: «نَعَمْ». متفقٌ عليه.

948. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "నా తల్లి అకస్మాత్తుగా చనిపోయింది. ఆమెకు ఆ సమయంలో మాట్లాడే అవకాశం లభించి ఉంటే ఆమె తన తరపున దానధర్మాలు చేయమని ఆదేశించి ఉండేదని నా అనుమానం. ఇప్పుడు ఆమె తరపు నుండి నేను దానధర్మాలు చేస్తే దానివల్ల ఆమెకు పుణ్యం లభిస్తుందా?" అని

అడిగాడు. అందుకాయన లభిస్తుందని సమాధానం చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మృతుల కొరకు చేయబడే 'దుఆలు' స్వీకరించబడినట్లుగానే వారి తరపు నుండి చేయబడే దానధర్మాల వల్ల కూడా వారికి పుణ్యం లభిస్తుంది. దుఆలు మరియు దానధర్మాలు- మృతులకు పుణ్యం అందజేయటానికి ఉన్నవి ఈ రెండు మార్గాలే. ఇవి తప్పించి మన నాట బహుళ ప్రచారంలో ఉన్న సాప్తదిన కర్మలు, దశదిన కర్మలు, నలభై దినాల కర్మలు మొదలగు ఆచారాలన్నీ ధర్మవిరుద్ధమైన పోకడలు. ఒక విధంగా ఇవన్నీ సహవాస దోషం వల్ల ముస్లిం ప్రజానీకానికి అబ్బిన దురాచారాలని చెప్పవచ్చు. అదేవిధంగా మృతులకు పుణ్య సమర్పణ కోసం 'ఖురాన్ ఖానీలు' నిర్వహించటం కూడా అనాచారమే. ఇవన్నీ నిష్ప్రయోజనకరమైన పనులు. వీటిద్వారా చనిపోయిన వారికి పుణ్యప్రాప్తి జరుగుతుందని భావించటం అవివేకం!

٩٤٩ - وعن أَبي هُرَيْرَةَ رَضِيَ الله عَنْهُ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: «إذا مَاتَ الإِنسَانُ انقَطَعَ عَمَلُهُ إِلَّا مِنْ ثَلاثٍ: صَدَقَةٍ جارِيَةٍ، أَوْ عِلْمٍ يُنْتَفَعُ بِهِ، أَوْ وَلَدٍ صَالِحٍ يَدعُو له» رواه مسلم.

949. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి చని పోగానే అతని ఆచరణల పరంపర తెగి పోతుంది. అయితే మూడు మార్గాల ద్వారా (మాత్రం అతనికి పుణ్యప్రాప్తి జరుగుతూనే ఉంటుంది). అవి: సదఖయె జారియా (ఎడతెగని దానం), ప్రయోజనకరమయిన విద్య, మృతుని శ్రేయస్సు కొరకు ప్రార్థించే సదాచార సంపన్నులయిన అతని సంతానం.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని వీలునామా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన మూడు మార్గాల ద్వారా మనిషికి మరణించిన మీదట కూడా పుణ్యం లభిస్తూ ఉంటుంది. వీటిని "సదఖాతె జారియా" (శాశ్వత పుణ్యకార్యాలు) అని

అంటారు. ఉదాహరణకు మృతుడు గనక తన జీవితంలో మస్జిద్‌లు, సత్రాలు, వైద్యశాలలు, పాఠశాలలు లాంటివి నిర్మించి ఉంటే అవి నడుస్తున్నంతకాలం, ప్రజలు వాటిద్వారా ప్రయోజనం పొందుతూ ఉన్నంత కాలం మృతునికి దానివల్ల పుణ్యం లభిస్తూనే ఉంటుంది. కనుక మనిషికి మరణానంతరం పుణ్యప్రాప్తి జరగటానికి ఇదొక మార్గం.

రెండో మార్గం, ప్రజలకు ఉపయోగకరమైన విద్యను బోధించి చనిపోవటం, ఉదాహరణకు ఖుర్‌ఆన్ హదీసుల గ్రంథాలను క్రోడీకరించటం, మంచి పుస్తకాలు రచించటం, ధర్మజ్ఞానాన్ని ప్రచారం చేయటం, ప్రజలకు ధర్మబోధ చేయటం మొదలగునవి. వీటివల్ల కూడా మనిషికి మరణానంతరం పుణ్యం లభిస్తూ ఉంటుంది. ఇకపోతే కన్నవారి శ్రేయస్సు కోసం ప్రార్థించే సంతానం మరణానంతరం మృతునికి లభించే పుణ్యానికి మూడో మార్గం. ఈ మూడు మార్గాలు తప్ప మరేమార్గం ద్వారానూ మృతులకు పుణ్యప్రాప్తి జరగదు.

163వ అధ్యాయం

١٦٣ ـ بَابُ ثَنَاءِ النَّاسِ عَلَى الْمَيِّتِ

మృతుని మంచితనాన్ని కొనియాడవచ్చు

٩٥٠ ـ عن أنسٍ رضي الله عنه قال: مَرُّوا بجَنَازَةٍ، فأَثْنَوْا عَلَيْهَا خَيْراً، فقال النبيُّ ﷺ: «وَجَبَتْ»، ثم مَرُّوا بأُخْرَى، فَأَثْنَوْا عَلَيها شَرّاً، فَقَالَ النَّبيُّ ﷺ: «وَجَبَتْ» فَقَالَ عُمَرُ بنُ الخَطَّابِ رَضِيَ الله عَنْهُ: مَا وَجَبَتْ؟ قَالَ: «هـذا أَثْنَيْتُمْ عَلَيْهِ خَيراً، فَوَجَبَتْ لَهُ الجَنَّةُ، وهذا أَثْنَيتُم عليه شَرًّا، فَوَجَبَتْ لَهُ النَّارُ، أَنتُم شُهَدَاءُ اللهِ في الأرضِ» متفقٌ عليه.

950. హజ్రత్ అనస్ (రజి) కథనం : కొంతమంది ఒక జనాజా సమీపం నుండి వెళ్తూ చనిపోయిన వ్యక్తి మంచి తనాన్ని కొనియాడసాగారు. అది విని దైవప్రవక్త (సల్లం) "వాజిబ్ (అనివార్యం) అయ్యింద"ని అన్నారు. ఆ తర్వాత మరొక శవం దగ్గర్నుండి వెళ్తూ చని పోయిన వ్యక్తి గురించి చెడుగా చెప్పుకో సాగారు. వారి మాటలు విని దైవప్రవక్త (సల్లం) మళ్ళీ, "వాజిబ్ (అనివార్యం) అయ్యింద"ని అన్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) విషయం ఏమిటో తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో "ఏం వాజిబ్ అయ్యింది?" అని అడిగారు. దానికాయన, "మీరు కొనియాడిన ఆ మంచి వ్యక్తికి స్వర్గ ప్రవేశం వాజిబ్ (అనివార్యం) అయ్యింది. మీరు చెడుగా చెప్పుకున్న ఆ రెండవ వ్యక్తికి నరకం వాజిబ్ (అనివార్యం) అయ్యింది. ఎందు కంటే మీరు భువిలో దేవుని సాక్షులుగా వ్యవహరిస్తున్నారు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరిపూర్ణ విశ్వాసుల మాట నీతినిజాయితీ, భక్తీ పరాయణతల మీద ఆధారపడి ఉంటుంది. వారి మాటల్లో స్వార్థం గాని అసూయ, ద్వేషం లాంటి ప్రతీకార భావాలు గాని ఉండవు. అలాంటివారు ఎవరి ఆంతర్యాన్నయినా కొనియాడితే వారు స్వర్గస్తులవవచ్చు. మరెవరి ఆంతర్యాన్నయినా తూలనాడితే వారు నరకవాసులవవచ్చు. అయితే విశ్వాసులు కాని పాపాత్ములు, దుర్మార్గులు ఇతరుల గురించి చెప్పే అభిప్రాయాలకు మాత్రం ఎలాంటి విలువలేదు.

మరో విషయం ఏమిటంటే కొన్ని హదీసుల్లో మరణించిన వారి గురించి చెడుగా చెప్పకోరాదని తెలుస్తోంది. మరి ఈ హదీసులోనేమో మరణించినవారి గురించి చెడుగా చెప్పవచ్చని తెలుస్తోంది. ఈ రెండు రకాల హదీసుల మధ్య సారూప్యం ఏమిటంటే భక్తీపరాయణతలతో కూడిన విశ్వాసుల జీవితాన్ని విస్మరించి కేవలం వారి లోపాలనే ఎత్తి చూపించటం, వారి వల్ల జరిగిన గోరంతల తప్పుల్ని కొండంతలు చేసి చూపించటం సమంజసం కాదు. ఇలా చేయటాన్ని షరీఅత్ తీవ్రంగా గర్హిస్తుంది. పోతే పరుల జాగ్రత్తకోసం, దైవాన్ని ధిక్కరిస్తూ, బహిరంగంగా పాపాలకు పాల్పడి చనిపోయినవారి గురించి ఇతరులకు తెలియ పరచటం, వారి దుష్ట వ్యక్తిత్వం గురించి ప్రజల్లో ప్రచారం చేయటంలో మాత్రం తప్పలేదు.

٩٥١ ـ وعن أبي الأسود قال: قَدِمْتُ المَدِينَةَ، فَجَلَسْتُ إلى عُمَرَ بنِ الخَطَّابِ رَضِيَ الله عَنْهُ فَمَرَّتْ بِهِمْ جَنَازَةٌ، فَأُثْنِيَ عَلى صَاحِبِها خَيْراً فقال عُمَرُ: وَجَبَت، ثم مُرَّ بِأُخْرَى، فَأُثْنِيَ على صَاحِبِها خَيراً، فَقَالَ عُمَرُ: وَجَبَت، ثم مُرَّ بِالثَّالِثَةِ، فَأُثْنِيَ عَلى صَاحِبِها شَرًّا، فَقَالَ عُمَرُ: وَجَبَتْ؛ قَالَ أَبُو الأَسْوَدِ: فَقُلْتُ:

951. హజ్రత్ అబుల్ అస్వద్ (రహ్మలై) కథనం : ఒకసారి నేను మదీనాకు వచ్చి ఉమర్ (రజి) దగ్గర కూర్చున్నారు. ఆ సమయంలో మాకు దగ్గర్లో కొంతమంది జనం ఒక జనాజా (శవపేటిక)ను మోసుకెళ్తుంటే అక్కడున్న వారు ఆ చనిపోయిన వ్యక్తి మంచితనాన్ని మెచ్చుకుంటూ మాట్లాడుకోసాగారు. వారి మాటలు విని ఉమర్ (రజి) "వాజిబ్ (తప్పనిసరి) అయ్యింది" అని అన్నారు. కాసేపటికి మా సమీపం నుంచి మరో జనాజా వెళ్ళింది. అప్పుడు కూడా ప్రజలు మృతుని గురించి మంచి మాటలే చెప్పకున్నారు. ఉమర్ (రజి) వారి మాటలు విని "వాజిబ్ (తప్పనిసరి) అయ్యింది" అని అన్నారు. మరికొంత

وما وَجَبَتْ يَا أَمِيرَ المُؤمِنِينَ؟ قال: قُلْتُ كما قَالَ النَّبيُّ ﷺ: «أَيُّمَا مُسلِمٍ شَهِدَ لَهُ أَربعَةٌ بِخَيرٍ، أَدخَلَهُ اللهُ الجَنَّةَ» فَقُلْنَا: وثَلاثَةٌ؟ قال: «وثَلاثَةٌ» فقلنا: واثنَانِ؟ قال: «واثنَانِ» ثُمَّ لَم نَسأَلهُ عَنِ الواحِدِ. رواه البخاري.

సేపటికి జనం ఇంకో శవపేటికను మోసుకెళ్తూ కనిపించారు. మా సమీపంలో కూర్చొని ఉన్నవారు చనిపోయిన వ్యక్తి గురించి చెడుగా చెప్పుకోసాగారు. వారి మాటలు విని ఉమర్ (రజి) "వాజిబ్ అయ్యింది" అని అన్నారు.

అప్పుడు నేను విషయం ఏమిటో తెలుసుకుందామని ఆయన్ని "విశ్వాసుల నాయకా! ఏం వాజిబ్ అయ్యింది?" అని అడిగాను. అందుకాయన "నేను దైవప్రవక్త (సల్లం) అన్నమాటే అన్నాను. ఆయన ఒకసారి మాకు హితోపదేశం చేస్తూ, "ఒక ముస్లిం మంచితనాన్ని గురించి నలుగురు వ్యక్తులు సాక్ష్యం ఇస్తే దేవుడు అతణ్ణి స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు" అని చెప్పారు. అది విని మేము "ముగ్గురు వ్యక్తులు సాక్ష్యం ఇస్తేనో?" అని అడిగాం. అందుకాయన "ముగ్గురు సాక్ష్యం ఇచ్చినా సరే" అన్నారు. మేము మళ్ళీ "ఇద్దరు సాక్ష్యం ఇస్తేనో?" అని అడిగాం. "ఇద్దరు ఇచ్చినా సరే" అన్నారాయన. ఆ తర్వాత మేము ఒక వ్యక్తి సాక్ష్యం గురించి అడగలేదు" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

164వ అధ్యాయం

١٦٤ ـ بَابُ فَضْلِ مَنْ مَاتَ لَهُ أَوْلاَدٌ صِغَارٌ

సంతాన వియోగం పట్ల సహనం వహించేవారికి లభించే పుణ్యం

٩٥٢ ـ عن أنسٍ رضي اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ: «مَا مِنْ مُسلِمٍ يَمُوتُ لَهُ ثَلاَثَةٌ لم يَبلُغُوا الحِنْثَ إلَّا أَدخَلَهُ اللهُ الجَنَّةَ بفَضْلِ رَحْمَتِهِ إيَّاهُمْ» متفقٌ عليه.

952. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా యుక్తవయసుకు రాని ముగ్గురు పిల్లల్ని కోల్పోతే దేవుడు ఆ పిల్లలపై తనకున్న మమకారం చలువతో అలాంటివారిని స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

٩٥٣ ـ وعن أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قال رَسُولُ اللهِ ﷺ: «لا يَمُوتُ لأَحَدٍ مِنَ المُسْلِمِينَ ثَلاَثَةٌ مِنَ الوَلَدِ لا تَمَسُّهُ النَّارُ إلَّا تَحِلَّةَ القَسَمِ» متفقٌ عليه.

953. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ముగ్గురు పిల్లల్ని కోల్పోయిన (అంటే వారి మరణం పట్ల సహనం వహించిన) ఏ ముస్లింనూ నరకాగ్ని ముట్టుకోజాలదు. అయితే ప్రమాణం నెరవేరటానికి అతను నరకం మీదుగా పోవలసి ఉంటుంది.

(బుఖారీ - ముస్లిం)

وَ«تَحِلَّةُ القَسَمِ» قولُ اللهِ تعالى: ﴿وَإِن مِّنكُمْ إِلَّا وَارِدُهَا﴾ [مريم: ٧١] وَالوُرُودُ:

ఎందుకంటే దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు : "మీలో నరకం మీదుగా పోనివారంటూ ఉండరు."

هُوَ العُبُورُ عَلى الصِّرَاطِ، وَهُوَ جِسْرٌ مَنْصُوبٌ عَلى ظَهْرِ جَهَنَّمَ. عَافَانَا اللهُ مِنْهَا.

(మర్యమ్ : 81) 'వురూద్' అంటే 'వంతెన దాటడం' అని అర్థం. నరకం పైన ఒక వంతెన కట్టబడి ఉంది. అల్లాహ్ మనల్నందరినీ క్షేమంగా ఆ వంతెన దాటేలా చేయుగాక!

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

నరకం మధ్యన ఓ వంతెన ఉంది. ప్రళయదినాన విశ్వాసులు, అవిశ్వాసులు అందరూ ఆ వంతెన దాటి వెళ్ళవలసి ఉంటుంది. అయితే విశ్వాసులు తమ ఆచరణలకు అనుగుణంగా కొందరు రెప్పపాటులో వంతెన దాటితే మరికొందరు మెరుపువేగంతో, వాయువేగంతో ఆ వంతెన దాటుతారు. కొందరు పక్షుల్లాగా, ఇంకొందరు అశ్వవేగంతో వంతెన దాటి వెళ్ళిపోతారు. మొత్తానికి చాలామంది విశ్వాసులు సురక్షితంగా వంతెన దాటుతారు. కొంతమంది బలహీన విశ్వాసులు మాత్రం ఆ వంతెన పూర్తిగా దాటలేక నరకంలో పడిపోతారు. ఆ తర్వాత కొంతకాలానికి ఎవరో ఒకరి సిఫారసుతో వారిని కూడా నరకం నుంచి రక్షించటం జరుగుతుంది. కాని అవిశ్వాసులు మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ వంతెన దాటలేరు. వారిలోని ప్రతి ఒక్కరూ నరకాగ్నికి ఆహుతి అవుతారు. ముగ్గురు పిల్లల్ని కోల్పోయిన ముస్లిం నరకానికి పోడు. కాని దివ్య ఖుర్ఆన్‌లోని దైవనిర్ణయం నెరవేరటానికన్నట్లు అతను నామమాత్రానికి ఆ నరక వంతెన దాటి తన అసలు నివాసమైన స్వర్గానికి వెళ్ళిపోతాడు.

٩٥٤ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَتِ امرأَةٌ إلى رَسُولِ اللهِ ﷺ، فَقَالَتْ: يَا رَسُولَ اللهِ! ذَهَبَ الرِّجالُ بِحَدِيثِكَ، فاجْعَلْ لَنَا مِنْ نَفْسِكَ يَوْماً نَأْتِيكَ فِيهِ تُعَلِّمُنَا مِمَّا عَلَّمَكَ اللهُ، قَالَ: «اجْتَمِعْنَ يَوْمَ كَذَا وَكَذَا»

954. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : ఒక మహిళ దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చి, "దైవప్రవక్తా! మీ మాటలు వినే అవకాశం పురుషులకు మాత్రమే లభిస్తుంది. అందుకని మీరు మా కోసం కూడా ఒక దినం నిర్ణయిస్తే, ఆ రోజు మేమూ మీ సన్నిధికి వస్తాం. అప్పుడు దేవుడు మీకు నేర్పిన విషయాలు మాకూ బోధించవచ్చు" అని విన్నవించుకుంది. దానికాయన, "అయితే మీ స్త్రీలంతా ఫలానా రోజున

فَاجْتَمَعْنَ، فَأَتَاهُنَّ النبيُّ ﷺ فَعَلَّمَهُنَّ مِمَّا عَلَّمَهُ اللهُ، ثُمَّ قَالَ: «ما مِنْكُنَّ مِنِ امْرَأَةٍ تُقَدِّمُ ثَلاثَةً مِنَ الْوَلَدِ إِلَّا كانُوا لَها حِجَاباً مِنَ النَّارِ» فَقَالَتِ امْرَأَةٌ: وَاثْنَيْنِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «وَاثْنَيْنِ» متفقٌ عليه.

ఒకచోట సమావేశమవుతూ ఉండండి" అని అన్నారు. దైవప్రవక్త (సల్లం) ఆదేశానుసారం ఆ రోజు స్త్రీలందరూ సమావేశమయ్యారు. దైవప్రవక్త (సల్లం) వారి వద్దకు వెళ్ళి, దేవుడు తనకు నేర్పిన విషయాలు వారికి బోధిస్తూ "ముగ్గురు పిల్లల్ని కోల్పోయిన (అంటే వారి మరణం పట్ల సహనం వహించిన) స్త్రీ నరకానికి వెళ్ళకుండా ఆ పిల్లలు అడ్డు పడతారు" అని చెప్పారు. ఒక స్త్రీ ఈ మాట విని, "మరి ఇద్దరు పిల్లల్ని కోల్పోయి ఉంటేనో?" అని అడిగింది. అందుకాయన, "ఆ... ఇద్దరయినా" అని సమాధానమిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని సత్కార్యాలు - సత్సంబంధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధార్మిక సమావేశాలకు స్త్రీలు కూడా పాల్గొనవచ్చనీ, ధర్మజ్ఞాన సముపార్జనకు స్త్రీలకు కూడా అవకాశాలు కల్పించాలని పై హదీసు ద్వారా బోధపడుతోంది. స్వయంగా స్త్రీలలోనే ధర్మజ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తి ఉండాలి. అప్పుడే వారు ధార్మిక విద్యను ఆర్జించి తమల్ని తాము సంస్కరించుకోవటంతో పాటు తమ కుటుంబాలను కూడా చక్కదిద్దుకోగల్గుతారు. తమ పిల్లలకు సరైన శిక్షణను అందించగల్గుతారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగుతో సమానం. ఒక స్త్రీ చదువుకొని సరైన శిక్షణతో ధర్మజ్ఞానాన్ని ఆర్జిస్తే, ఆమె ఓ మంచి ఇల్లాలిగా, ఉత్తమ గృహిణిగా, ఉత్తమ మహిళగా సమాజానికి తన వంతు సేవను అందజేయగలదు. తన కుటుంబంలోని వారందరినీ సరైన బాటలో నడిపించగలదు.

165వ అధ్యాయం

١٦٥ ـ بَابُ الْبُكَاءِ وَالْخَوْفِ عِنْدَ الْمُرُورِ بِقُبُورِ الظَّالِمِين وَمَصَارِعِهِمْ وَإِظْهَارِ الافْتِقَارِ إِلَى اللهِ تَعَالَى وَالتَّحْذِيرِ مِنَ الْغَفْلَةِ عَنْ ذٰلِكَ

దుర్మార్గుల సమాధుల, అవశేషాల మీదుగా వెళ్ళినప్పుడు భయపడుతూ, విలపిస్తూ వెళ్ళాలి, దైవం ముందు తమ అభాగ్యాన్ని చాటుకోవాలి. ఈ విషయంలో ఏమరుపాటుకు లోనుకారాదు.

٩٥٥ ـ عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ لأَصْحَابِهِ ـ يَعْنِي لَمَّا وَصَلُوا الحِجْرَ: دِيَارَ ثَمُود ـ: «لَا تَدْخُلُوا عَلَى هٰؤُلاءِ المُعَذَّبِينَ إِلَّا أَنْ تَكُونُوا بَاكِينَ، فَإِنْ لَمْ تَكُونُوا باكِينَ، فَلا تَدْخُلُوا عَلَيْهِمْ؛ لَا يُصِيبُكُمْ مَا أَصَابَهُمْ» متفقٌ عليه.

955. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో పాటు హిజ్ర్ ప్రాంతానికి (అంటే సమూద్ జాతి నివసించిన ప్రాంతానికి) చేరుకున్నప్పుడు, ఆయన తన సహచరులతో, "ఈ దైవశిక్షకు గురయినవారి (ఇండ్ల) సమీపం నుండి వెళ్ళకండి. అటుగా వెళ్ళవలసి వస్తే రోదిస్తూ వెళ్ళండి. రోదించలేని పక్షంలో అసలు అక్కడికి వెళ్ళకండి. వారిపై విరుచుకుపడిన ఆపద మీపై కూడా విరుచుకుపడవచ్చు" అని ఉపదేశించారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవ ప్రవక్త (సల్లం) హిజ్ర్ ప్రాంతంగుండా వెళ్తున్నప్పుడు తన సహచరుతో ఇలా అన్నారు : "తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నవారి ప్రాంతాల గుండా వెళ్ళి

وفي رواية قال: لَمَّا مَرَّ رَسُولُ اللهِ بِالحِجْرِ قال: «لَا تَدْخُلُوا مَسَاكِنَ الَّذِينَ ظَلَمُوا أَنْفُسَهُمْ أَنْ يُصِيبَكُمْ مَا أَصَابَهُمْ إِلَّا أَنْ تَكُونُوا بَاكِينَ» ثُمَّ قَنَّعَ رَسُولُ اللهِ ﷺ رَأْسَهُ وَأَسْرَعَ السَّيْرَ حَتى أَجَازَ الوَادِيَ.

నప్పుడు రోదిస్తూనే వెళ్ళండి. వారి మీద విరుచుకుపడిన ఆపదే మీపై కూడా విరుచుకుపడవచ్చు."

అలా అని దైవప్రవక్త (సల్లం) తలమీద గుడ్డ కప్పుకొని వడివడిగా అడుగులు ముందుకువేస్తూ ఆ లోయను దాటి వెళ్ళిపోయారు.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)

ముఖ్యాంశాలు

పూర్వం దైవధిక్కారానికి పాల్పడటం మూలంగా దైవశిక్షకు గురయిన జాతుల్లో సమూద్ జాతి ఒకటి. హజ్రత్ సాలిహ్ (అలైహి) ఈ జాతిని సన్మార్గంపై నడిపించటానికి పంపబడిన దైవప్రవక్త. మదీనా మరియు సిరియాకు మధ్య నున్న ఒకానొక లోయప్రాంతంలో ఈ జాతి నివసిస్తూ ఉండేది. సాలిహ్ (అలైహి) తమ జాతిని ఏకదైవారాధన వైపుకు, విశ్వాసం సదాచరణల వైపుకు పిలిచారు. కాని జాతివారు ఆయన్ని ధిక్కరించారు. తత్ఫలితంగా వారు దైవశిక్షకు గురయ్యారు. వారిపై ఒక పెద్ద ప్రేలుడు విరుచుకుపడింది. దాంతో వారు తమ గృహాలలో ఎలాంటి చలనం, చైతన్యం లేకుండా పడిపోయారు. అసలు వారు ఎప్పుడూ అక్కడ నివసించనే లేదన్నట్లుగా.

హి.శ. పదవ ఏట దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో తబూక్ దండయాత్రకు బయలుదేరినప్పుడు సిరియా సరిహద్దుల్లో ఉన్న 'హిజ్ర్' ప్రాంతంగుండా వెళ్ళారు. ఆ సందర్భంగా ఆయన తన అనుచరులతో అన్న మాటలివి. దీనిద్వారా తెలిసేదేమిటంటే, దైవశిక్షకు గురయిన ప్రాంతాల గుండా వెళ్తున్నప్పుడు అక్కడి అవశేషాలను కేవలం చారిత్రక దృష్టితోనే చూడకుండా వాటి ద్వారా గుణపాఠం కూడా నేర్చుకోవాలి. వాటిని చూసి తమలో దైవభీతిని, సదాచరణ చేసే సద్బుద్ధిని పెంపొందించుకోవాలి. అలాంటి భయంకరమైన శిక్షకు తాము గురికాకుండా ఉండటానికి గతంలో తమవల్ల జరిగిన పాపాలకు పశ్చాత్తాపపడుతూ క్షమాభిక్ష పెట్టమని దైవాన్ని వేడుకోవాలి.

٧ ـ كِتَابُ السَّفَرِ

7. ప్రయాణ ప్రకరణం

166వ అధ్యాయం

١٦٦ ـ بَابُ اسْتِحْبَابِ الْخُرُوجِ يَوْمَ الْخَمِيسِ أَوَّلَ النَّهَارِ

గురువారం రోజు ఉదయం ప్రయాణం మొదలు పెట్టడం అభిలషణీయం

٩٥٦ ـ عن كعب بن مالك رَضِيَ اللهُ عنهُ، أَنَّ النبيَّ ﷺ خَرَجَ في غَزْوَةِ تَبُوكَ يَوْمَ الخَمِيسِ وَكَانَ يُحِبُّ أَنْ يَخْرُجَ يَوْمَ الخَمِيسِ. متفقٌ عليه. وفي رواية في «الصحيحين»: لَقَلَّمَا كَانَ رَسُولُ اللهِ ﷺ يَخْرُجُ إِلَّا في يَوْمِ الخَمِيسِ.

956. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తబూక్ దండయాత్ర కొరకు గురువారం రోజు బయలుదేరారు. ఆయన గురువారం రోజు ప్రయాణం చేయటాన్ని ఇష్టపడే వారు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) గురువారానికి బదులు వేరేదినాల్లో ప్రయాణించటం బహు అరుదుగా జరిగేది.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

٩٥٧ ـ وعن صَخْرِ بنِ وَدَاعَةَ الغامِدِيِّ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ قَالَ: «اللَّهُمَّ! بَارِكْ لأُمَّتِي في بُكُورِها» وَكَانَ إِذا بَعَثَ سَرِيَّةً أَوْ جَيشاً

957. హజ్రత్ సఖ్ర్ బిన్ వదాఆ గామిదీ సహాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "దేవా! నా అనుచర సమాజం వేకువజాములో (చేసే ప్రయాణంలో) శుభాన్ని అవతరింపజేయి" అని ప్రార్థించారు. ఆయన ఏదయినా సైనిక

بَعَثَهُم مِنْ أَوَّلِ النَّهَارِ. وَكَانَ صَخْرٌ تَاجِراً، فَكَانَ يَبْعَثُ تِجَارَتَهُ أَوَّلَ النَّهَارِ، فَأَثْرَى وَكَثُرَ مَالُهُ. رواه أبو داود والترمذيُّ وقال: حديثٌ حسن.

పటాలాన్ని గాని లేదా సైనిక దళాన్ని గాని పంపినప్పుడు దాన్ని వేకువజామునే పంపేవారు.

ఈ హదీసును తెలియజేసిన సఖ్ర్ (రజి) స్వయంగా ఓ వ్యాపారి. ఈయన కూడా తన వ్యాపార సామగ్రిని వేకువ జాములోనే రవాణా చేసేవారు. (దైవప్రవక్త (సల్లం) ప్రార్థన) ఫలితంగా ఆయన గొప్ప ధనికులయ్యారు. ఆయన సంపద వృద్ధిచెందింది.

(అబూ దావూద్, తిర్మిజీ, హసన్)

(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం, సుననె తిర్మిజీలోని వాణిజ్య అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ప్రయాణంగాని, వస్తు రవాణాగాని వేకువ జాములో మొదలయితే, అది లాభదాయకంగానూ, శుభకరంగానూ ఉంటుందని పై హదీసుద్వారా బోధపడుతోంది. ఆ సమయంలో మనుషులు తాజాగా, హుషారుగా ఉంటారు. పనిచేసే శక్తి, ఓపిక వారిలో పుష్కలంగా ఉంటాయి. అందుకనే ఆ సమయంలో చేసేపనులు చాలా తొందరగా పూర్తవుతాయి.

167వ అధ్యాయం

١٦٧ - بَابُ اسْتِحْبَابِ طَلَبِ الرِّفْقَةِ وَتَأْمِيرِهِمْ عَلَى أَنْفُسِهِمْ وَاحِداً يُطِيعُونَهُ

ప్రయాణానికి కలిసి బయలుదేరటం, ఎవర్నయినా ఒకర్ని తమ నాయకునిగా ఎన్నుకోవటం గురించి...

٩٥٨ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قال رَسُولُ اللهِ ﷺ: «لَوْ أَنَّ النَّاسَ يَعْلَمُونَ مِنَ الوَحْدَةِ مَا أَعلَمُ مَا سَارَ رَاكِبٌ بِلَيْلٍ وَحْدَهُ» رواه البخاري.

958. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒంటరిగా ప్రయాణం చేయటం వల్ల కలిగే నష్టమేమిటో నాకు తెలిసినట్టుగా ప్రజలకు తెలిస్తే వారిలో ఏ రౌతూ రాత్రిపూట ఒంటరిగా ప్రయాణానికి సిద్ధపడడు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

٩٥٩ - وعن عمرو بن شُعَيْبٍ، عن أبيه، عن جدّه رضي اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «الرَّاكِبُ شَيْطَانٌ، وَالرَّاكِبَانِ شَيْطَانَانِ، وَالثَّلاثَةُ رَكْبٌ». رواه أبو داود، والترمذي، والنسائي بأسانيد صحيحة، وقال الترمذي: حديثٌ حسن.

959. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుంచి, ఆయన తన తాతగారి నుంచి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక రౌతు షైతాను. ఇద్దరు రౌతులు కూడా షైతానులే. ముగ్గురు రౌతులుంటే ఒక ప్రయాణబృందం ఏర్పడగలదు.

అబూ దావూద్, తిర్మిజీ, నసాయీ తదితరులు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు. తిర్మిజీ దీనిని హసన్‌గా పేర్కొన్నారు.

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

٩٦٠ - وعن أبي سعيدٍ وأبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُما قَالا: قَالَ رَسُولُ اللهِ ﷺ:

960. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ మరియు అబూ హురైరా (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

«إذا خَرَجَ ثَلاثَةٌ في سَفَرٍ فَلْيُؤَمِّرُوا أَحَدَهُمْ» حديث حسن، رواه أبو داود بإسنادٍ حسن.

ప్రవచించారు: ముగ్గురు వ్యక్తులు (ఒక బృందంగా ఏర్పడి) ప్రయాణం చేసినప్పుడు వారు తమలో ఒకర్ని తమ నాయకునిగా ఎన్నుకోవాలి.

(ఈ హదీసు ప్రామాణికమైనది. అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు)

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

٩٦١ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «خَيْرُ الصَّحَابَةِ أَرْبَعَةٌ، وَخَيْرُ السَّرَايَا أَرْبَعُمائَةٍ، وَخَيْرُ الجُيُوشِ أَرْبَعَةُ آلافٍ، وَلَنْ يُغْلَبَ اثْنَا عَشَرَ أَلفاً عَنْ قِلَّةٍ». رواه أبو داود والترمذي وقال: حديث حسن.

961. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నలుగురు మిత్రులతో కూడిన (ప్రయాణ) బృందం అత్యుత్తమ ప్రయాణబృందం. నాలుగొందల మందితో కూడిన సైనిక పటాలం అత్యుత్తమ సైనిక పటాలం. నాలుగు వేల మందితో కూడిన సైనిక దళం అత్యుత్తమ సైనిక దళం. పన్నెండువేల మందితో కూడిన సైనిక దళం తక్కువ సంఖ్య నెపంతో ఎన్నడూ ఓడిపోదు.

(అబూ దావూద్, తిర్మిజీలు దీన్ని ఉల్లేఖించారు. తిర్మిజీ దీన్ని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు)

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని యుద్ధాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

కాలినడకన గాని, వాహనంపైగాని రేయింబవళ్ళలో ఎప్పుడయినా ఒంటరిగా ప్రయాణం చేయటం ఎంతయినా ప్రమాదకరమే. ఒంటరిగా ప్రయాణించటం వల్ల మనిషి ఎన్నో భౌతిక, మానసిక కష్టాలకు గురయ్యే ప్రమాదముంది. ఒంటరిగా ప్రయాణించేవారి వెంట సైతాన్ ఉంటాడు. ఒంటరి వ్యక్తి చాలా సులభంగా పైశాచిక దుష్టప్రభావాలకు లోనవుతాడు.

ఇద్దరు వ్యక్తుల్ని కూడా షైతాన్ తన జిత్తులతో లొంగదీసుకోగలడు. అందుకే ప్రయాణం చేసేటప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులయినా కలిసి ప్రయాణించాలనీ, ప్రయాణం చేసేటప్పుడు తమలో ఒకర్ని నాయకునిగా ఎన్నుకోవాలని దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు.

కొందరు ఒక బృందంగా ఏర్పడి ప్రయాణం చేస్తున్నప్పుడు వారందరూ తమ నాయకునికి విధేయత చూపాలి. ప్రయాణావస్థలో తమ నాయకుని ఆదేశాలకు అనుగుణంగా మసలుకోవాలి. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. బహుశా ఆ లాభాలను దృష్టిలో పెట్టుకునేనేమో కొంతమంది పండితులు ప్రయాణస్థితిలో నాయకుణ్ణి ఎన్నుకోవటం 'వాజిబ్' (తప్పనిసరి) అని అభిప్రాయపడ్డారు. అయితే అత్యధికమంది విద్వాంసులు మాత్రం ప్రయాణంలో నాయకుని (అమీర్) ఎన్నికను అభిలషణీయమైన అంశంగానే పరిగణించారు. గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) అభిప్రాయం కూడా అదే!

ప్రయాణం చేసేటప్పుడు ఎంత ఎక్కువమంది కలిసి ప్రయాణిస్తే అంత మంచిది. అందుకే చివరి హదీసులో నలుగురు వ్యక్తులతో కూడిన ప్రయాణ బృందాన్ని అత్యుత్తమ ప్రయాణ బృందంగా చెప్పటం జరిగింది. ఈ హదీసు ద్వారా బోధపడే ఇంకో విషయం ఏమిటంటే, పన్నెండు వేల మందితో కూడిన సైనికదళం దృఢచిత్తంతో, ధర్మంపై సంపూర్ణ విశ్వాసంతో పోరాడితే ప్రపంచంలోని ఏ శక్తీ దాన్ని ఓడించజాలదు. ఒకవేళ అది ఓడిపోతే శత్రుసైన్యం కన్నా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల ఓడిపోయిందని చెప్పకూడదు. దాని ఓటమికి వేరే కారణాలేవయినా ఉండి ఉండవచ్చు.

168వ అధ్యాయం

١٦٨ ـ بَـابُ آدَابِ السَّيْـرِ وَالنُّزُوْلِ وَالْمَبِيْتِ وَالنَّوْمِ فِى السَّفَرِ، وَاسْتِحْبَابِ السُّرَى، وَالرِّفْقِ بِالدَّوَابِّ وَمُرَاعَاةِ مَصْلَحَتِهَا، وَأَمْرِ مَنْ قَصَّرَ فِـى حَقِّهَـا بِـالْقِيَـامِ بِحَقِّهَـا وَجَوَازِ الإِرْدَافِ عَلَى الدَّابَّةِ إِذَا كَانَتْ تُطِيْقُ ذٰلِكَ

ప్రయాణావస్థలో నడచివెళ్ళటం, సేదతీర్చుకోవటం, మజిలీలు చేయటం, నిద్రపోవటం మొదలగు విషయాలకు సంబంధించిన నియమాల గురించి, రాత్రిపూట నడవటం అభిలషణీయం అనే విషయం గురించి, వాహన పశువుల పట్ల మృదువుగా వ్యవహరించటం, వాటికి తగినంతసేపు విశ్రాంతినివ్వటం గురించి, వాహన పశువు హక్కుని నెరవేర్చటంలో నిర్లక్ష్యం వహించేవారి పర్యవసానం గురించి, పశువులో సత్తువ ఉంటే దానిమీద ఇంకొకర్ని కూర్చోబెట్టుకోవటం సమ్మతమేనన్న విషయం గురించి...

٩٦٢ ـ عن أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا سَافَرْتُمْ في الخِصْبِ فَأَعْطُوا الإِبِلَ حَظَّهَا مِنَ الأَرْضِ، وَإِذَا سَافَرْتُمْ في الجَدْبِ، فَأَسْرِعُوا عَلَيْهَا السَّيْرَ، وَبَادِرُوا بِهَا نِقْيَهَا، وَإِذا عَرَّسْتُم، فَاجْتَنِبُوا الطَّرِيقَ، فَإِنَّهَا طُرُقُ الدَّوَابِّ، وَمَأْوَى الهَوَامِّ بِاللَّيْلِ» رواه مسلم. معنى: «أعطُوا الإِبِلَ حَظَّهَا مِنَ الأَرْضِ» أَيْ: ارفقُوا بِهَا في السَّيْرِ لِتَرْعَى في حَالِ سَيرِها وقوله:

962. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీరు పచ్చిక బయళ్ళగుండా ప్రయాణం చేసినప్పుడు, మీ ఒంటెకు అక్కడ మేతమేసే అవకాశం ఇవ్వండి. నెర్రలు విచ్చిన నేలగుండా ప్రయాణం చేసినప్పుడు దాన్ని వేగంగా పరుగెత్తించండి. దాని సత్తువ నశించక ముందే త్వరగా గమ్యానికి చేరిపోండి. మీరెక్కడయినా రాత్రిపూట మజిలీ

«نِقْيَهَا» هو بكسر النون، وإسكان القاف، وبالياء المثناة من تحتُ وهو: المُخُّ، مَعْنَاهُ: أَسْرِعُوا بِهَا حَتَّى تَصِلُوا المَقصِدَ قَبْلَ أَنْ يَـذْهَـبَ مُخُّهَـا مِـنْ ضَنْـكِ السَّيْـرِ. و«التَّعْرِيسُ»: النُّزُولُ في اللَّيْلِ.

చేయదలచుకుంటే దారుల్లో మజిలీ చేయకండి. ఎందుకంటే రాత్రిపూట వాటిగుండా జంతువులు వస్తూపోతూ ఉంటాయి. అదీగాక రాత్రిపూట అవి పురుగులకు స్థావరాలయి ఉంటాయి. (ముస్లిం)

(సహీహ్ బుఖారీ - నాయకత్వ ప్రకరణం)

٩٦٣ ـ وعن أبي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إذا كَانَ في سَفَرٍ، فَعَـرَّسَ بِلَيْـلٍ اضْطَجَـعَ عَلـى يَمِينِـهِ وَإذا عَرَّسَ قُبَيْلَ الصُّبْحِ نَصَبَ ذِرَاعَهُ، وَوَضَعَ رَأْسَـهُ عَلـى كَفِّـهِ. رواه مسلـم. قـال العلماءُ: إنَّمَا نَصَبَ ذِرَاعَهُ لِئَلَّا يَسْتَغْرِقَ في الـنَّوْمِ، فَتَفُوتَ صَلاةُ الصُّبْحِ عَنْ وَقْتِهَا أَوْ عَنْ أَوَّلِ وَقْتِهَا.

963. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణంలో ఉన్నప్పుడు రాత్రిపూట ఎక్కడయినా మజిలీ చేస్తే కుడివైపుకు తిరిగి పడుకునేవారు. అదే ఉషోదయానికి కాస్త ముందు ఎక్కడయినా ఆగితే కుడిచేతిని ఎత్తిపెట్టి అరచేతిమీద తల ఉంచుకొని పడుకునేవారు. (ముస్లిం)

గాఢ నిద్రలోకి జారిపోతే ఉదయం నమాజ్ వేళ తప్పించిగాని లేదా తొలివేళ తప్పించిగాని చేయవలసి వస్తుందన్న భయంతో దైవప్రవక్త (సల్లం) ఆ సమయంలో ఆ విధంగా చేతిని ఎత్తిపెట్టుకొని నిద్రపోయే వారని విద్వాంసులు అభిప్రాయపడ్డారు.

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

٩٦٤ ـ وعن أنسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «عَلَيْكُمْ بِالدُّلْجَةِ، فَإِنَّ الأَرْضَ تُطْوَى بِاللَّيْلِ». رواه أبو داود بإسنادٍ حسن. «الدُّلْجَةُ»: السَّيْرُ في اللَّيْلِ.

964. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రాత్రిపూట ప్రయాణం చేయండి. ఎందుకంటే రాత్రిపూట భూమి చుట్టివేయబడుతుంది.

(అబూ దావూద్ - హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

٩٦٥ ـ وعن أبي ثَعْلَبَةَ الخُشَنِيِّ رَضِيَ اللهُ عنهُ قَالَ: كَانَ النَّاسُ إذَا نَزَلُوا مَنْزِلاً تَفَرَّقُوا في الشِّعَابِ وَالأَوْدِيَةِ. فَقَالَ رسولُ اللهِ ﷺ: «إنَّ تَفَرُّقَكُمْ فِي هٰذِهِ الشِّعَابِ وَالأَوْدِيَةِ إنَّمَا ذٰلِكُمْ مِنَ الشَّيْطَانِ» فَلَمْ يَنْزِلُوا بَعْدَ ذٰلِكَ مَنْزِلاً إلَّا انْضَمَّ بَعْضُهُمْ إلى بَعْضٍ. رواه أبو داود بإسنادٍ حسن.

965. హజ్రత్ అబూ సాలబా ఖుషనీ (రజి) కథనం : ప్రయాణంలో ఎక్కడ యినా మజిలీ చేసినప్పుడు ప్రయాణీకుల బృందంలోని వారందరూ విడిపోయి వేర్వేరు లోయల్లోకి, కనుమల్లోకి వెళ్ళిపోయేవారు. ఒకసారి దైవప్రవక్త (సల్లం) ప్రయాణీకులు అలా విడిపోవటం చూసి, "ఈ విధంగా మీరు తలా ఓ కనుమలోకి, లోయలోకి వెళ్ళటం షైతాన్ చేష్ట" అని అన్నారు.

అప్పట్నుంచి ఆయన అనుచరులు ఎక్కడ మజిలీ చేసినా అందరూ ఒకేచోట కలిసి ఉండేవారు.

(అబూ దావూద్-హసన్)

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రయాణంలో వీలైనంతవరకు తోటిప్రయాణీకులంతా కలిసి ఉండటం, మార్గమధ్యంలో ఎక్కడైనా మజిలీ చేయదలిస్తే అందరూ ఒకేచోట ఆగటం ఉత్తమం. ఎందుకంటే మధ్యలో ఎవరికైనా ఏదయినా ప్రమాదం జరిగితే వెంటనున్నవారు అతన్ని రక్షించగల్గుతారు. అలాగాకుండా చెట్టుకొకరు, పుట్టకొకరు అయిపోతే వారిలో ఎవరైనా ప్రమాదం బారిన పడవచ్చు. అందుకే దైవప్రవక్త (సల్లం) ప్రయాణీకులు విడివిడిగా ఉండటాన్ని అసహ్యించుకున్నారు.

٩٦٦ ـ وعَنْ سَهْلِ بنِ عمرو ـ وَقِيلَ: سَهْلِ بنِ الرَّبِيعِ بنِ عَمْرٍو الأَنْصَارِيِّ المَعْرُوفِ بِابْنِ الحَنْظَلِيَّةِ، وَهُوَ مِنْ أَهْلِ بَيْعَةِ الرِّضْوَانِ ـ رَضِيَ الله عنه، قالَ: مَرَّ رسولُ اللهِ ﷺ بِبَعِيرٍ فَدْ لَحِقَ ظَهْرُهُ بِبَطْنِهِ؛ فقال: «اتَّقُوا اللهَ في هٰذه

966. హజ్రత్ సహ్ల్ బిన్ అమర్ లేదా సహ్ల్ బిన్ రబీ బిన్ అమ్ర్ అన్సారీ ఉరఫ్ ఇబ్నె హంజలియ్యా - రిజ్వాన్ ప్రమాణంలో పాల్గొన్నవారిలో ఈయన ఒకరు- చేసిన కథనం : పొట్ట వీపుకు అతుక్కు పోయినట్లుగా బాగా బక్కచిక్కి ఉన్న ఒక ఒంటె సమీపం నుండి దైవప్రవక్త (సల్లం) వెళ్తూ దాని పరిస్థితి చూసి, "నోరులేని ఈ జంతువుల విషయంలో అల్లాహ్‌కు

البَهائِمِ الْمُعَجَمةِ، فَارْكَبُوهَا صَالِحَةً، وَكُلُوهَا صَالِحَةً» رواه أبو داود بإسناد صحيح.

భయపడండి. అవి ఆరోగ్యంగా ఉన్నప్పుడే వాటిమీద స్వారీ చేయండి. ఇంకా అవి ఆరోగ్యంగా ఉన్నప్పుడే వాటి మాంసాన్ని భుజించండి" అని చెప్పారు. (అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నోరులేని జంతువుల పట్ల దయతో వ్యవహరించాలని ఈ హదీసులో తాకీదు చేయబడింది. నోరులేని జంతువులు తమకు ఆకలి వున్నా, తమమీద శక్తికి మించిన బరువు మోపబడినా ఆ బాధను భరించటం తప్ప వాటికి గత్యంతరం లేదు. అవి తమ బాధను చెప్పుకోలేవు. అంచేత మనుషులే వాటి బాధను అర్థం చేసుకొని దయతో వ్యవహరించాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, ప్రళయదినాన దేవుని సన్నిధిలో జంతువుల పట్ల తమ వ్యవహారం గురించి సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది.

٩٦٧ - وَعَنْ أَبي جعفرٍ عبدِ اللهِ بن جعفرٍ رَضِيَ الله عنهما قال: أَرْدَفَنِي رسولُ اللهِ ﷺ ذَاتَ يَوْمٍ خَلْفَهُ، وَأَسَرَّ إِلَيَّ حَدِيثاً لا أُحَدِّثُ بِهِ أَحَداً مِنَ النَّاسِ، وَكَانَ أَحَبَّ مَا اسْتَتَرَ بِهِ رَسولُ اللهِ ﷺ لِحَاجَتِهِ هَدَفٌ أَوْ حَائِشُ نَخلٍ. يَعْني: حَائِطَ نَخلٍ. رواه مسلم هكذا مختصراً.

967. హజ్రత్ అబూ జాఫర్ అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ (రజి) కథనం : ఓ రోజు దైవప్రవక్త (సల్లం) నన్ను తన వెనక వాహనం మీద కూర్చోబెట్టుకున్నారు. ఆ సమయంలో ఆయన నాతో రహస్యంగా ఓ విషయం చెప్పారు. ఆ విషయం నేను ఎవరికీ చెప్పను. దైవప్రవక్త (సల్లం) మలమూత్ర విసర్జన సమయంలో ఏదయినా ఎత్తయిన వస్తువు (గోడ, దిబ్బలాంటి) లేక ఖర్జూర చెట్ల పొదలు తనకు అడ్డు ఉండటాన్ని ఆయన ఎక్కువగా ఇష్టపడేవారు.

(ఇమామ్ ముస్లిం (రహ్మతుల్లై) ఈ హదీసును ఇలాగే సంక్షిప్తంగా వివరించారు)

وزاد فِيهِ البَرْقاني بإسناد مسلم بعد قوله: حَائِشُ نَخْلٍ: فَدَخَلَ حَائِطاً لِرَجُلٍ مِنَ الأنْصَارِ، فإذا فِيهِ جَمَلٌ، فَلَمَّا رَأَى رسولَ اللهِ ﷺ، جَرْجَرَ وَذَرَفَتْ عَيْنَاهُ، فَأَتَاهُ النَّبِيُّ ﷺ، فَمَسَحَ سَرَاتَهُ - أَيْ: سَنَامَهُ - وَذِفْرَاهُ فَسَكَنَ؛ فقال: «مَنْ رَبُّ هذا الجَمَلِ، لِمَنْ هٰذَا الجَمَلُ؟» فَجَاءَ فَتًى مِنَ الأنْصَارِ فقالَ: هذا لي يا رسولَ الله! فقالَ: «أَفَلا تَتَّقِي اللهَ في هذه البَهِيمَةِ الَّتي مَلَّكَكَ اللهُ إيَّاهَا؟ فَإِنَّهُ يَشْكُو إِلَيَّ أَنَّكَ تُجِيعُهُ وَتُدْئِبُهُ». ورواه أبو داود كرواية البَرْقَاني. قولهُ: «ذِفْرَاهُ» هو بكسر الذال المعجمة وإسكان الفاءِ، وهو لفظٌ مفردٌ مؤنثٌ. قالَ أَهْلُ اللُّغَةِ: الذِّفْرَى: المَوْضِعُ الَّذي يَعْرَقُ مِنَ البَعِيرِ خَلْفَ الأُذُنِ، وقوله: «تُدْئِبُهُ» أَيْ: تُتْعِبُهُ.

బుర్ఖానీ గారు ముస్లిం పరంపర ఆధారంగానే ఈ హదీసును వెలికితీశారు. అందులో అదనంగా ఈ వాక్యాలు ఉన్నాయి : దైవప్రవక్త (సల్లం) ఓ అన్సారీ వ్యక్తికి చెందిన తోటలోకి ప్రవేశించారు. అక్కడ ఆయనకు ఒక ఒంటె కనిపించింది. దైవప్రవక్త (సల్లం)ను చూడగానే ఆ ఒంటె ఒక్కసారిగా అరవటం మొదలుపెట్టింది. దాని కళ్ళవెంబడి నీళ్ళు కారసాగాయి. ఆయన ఆ ఒంటె దగ్గరికి వెళ్ళి దాని మూపురాన్ని, చెవి వెనుక భాగాన్ని నిమిరారు. దాంతో ఆ ఒంటె కుదుటపడింది.

ఆ తర్వాత ఆయన (అక్కడున్న వారిని), "దీని యజమాని ఎవరు?" అని అడిగారు. ఓ అన్సారీ యువకుడు ముందుకు వచ్చి, "దైవప్రవక్తా! ఈ ఒంటె నాదే" అని అన్నాడు. అప్పుడాయన (ఆ యువకుని మీద చిరుకోపం వ్యక్తం చేస్తూ), "నీవు దీని విషయంలో - దీన్ని నీకు వశపరచిన దైవానికి భయపడ ట్లేదా? నువ్వు తనను ఆకలితో మాడ్చుతున్నావనీ, (శక్తికి మించిన పని తీసుకొని) తనకు అలసట కలిగిస్తున్నావని ఇది నాకు ఫిర్యాదు చేస్తోంది" అని అన్నారు.

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన హదీసుకు సదరు అధ్యాయంతో ఉన్న సంబంధమేమిటో హదీసు ప్రారంభంలోనే ప్రస్తావించబడింది. వాహనంగా ఉపయోగిస్తున్న పశువులో గనక పత్తువ ఉంటే

స్వారీ చేసేవ్యక్తి మరో వ్యక్తిని తనవెనక కూర్చోబెట్టుకోవచ్చని చెప్పడమే ఈ హదీసును సదరు అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఉద్దేశ్యం. దీనిద్వారా బోధపడే మరో విషయం ఏమిటంటే, వాహన పశువుకు మేత తక్కువ పెట్టి, ఎక్కువ పని చేయించకూడదు. అలా చేయటం అత్యాచారం క్రిందికి వస్తుంది. పశువుకు కడుపునిండా మేతపెట్టి సముచితరీతిలో దానిపై భారం వేయాలి. నోరులేని మూగజీవాల పట్ల దయతో వ్యవహరించాలి.

٩٦٨ - وعن أنسٍ رَضيَ اللهُ عَنْهُ قال: كُنَّا إذا نَزَلْنَا مَنْزِلًا، لا نُسَبِّحُ حَتَّى نَحُلَّ الرِّحَالَ. رواه أبو داود بإسناد على شرط مسلم. وقوله: «لا نُسَبِّحُ» أَيْ: لا نُصَلِّي النَّافِلَةَ، وَمعناه: أَنَّا - مَعَ حِرْصِنَا عَلى الصَّلاةِ - لا نُقَدِّمُهَا عَلى حَطِّ الرِّحَالِ وَإِرَاحَةِ الدَّوابِّ.

968. హజ్రత్ అనస్ (రజి) కథనం : మేము ప్రయాణంలో ఎక్కడయినా మజిలీ చేయదలచుకున్నప్పుడు వాహనాలపై నుంచి ఆసనాలను దించేదాకా నఫిల్ నమాజులు చేసే వాళ్ళం కాము. (అబూ దావూద్ దీన్ని ముస్లిం షరతుల ననుసరించి వెలికి తీశారు).

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త అనుచరులు ఎక్కడయినా మజిలీ చేసినప్పుడు అన్నిటికన్నా ముందు వాహనాలపై మోపబడిన బరువును క్రిందికి దించేవారు. ఆ తర్వాతే నమాజులు చేసేవారు. దాంతో ఆ వాహన పశువులు కాసేపు సేద తీర్చుకోగలిగేవి. నోరులేని జంతువులు ఒక వైపు బరువు క్రింద నలిగిపోతూ ఉంటే వాటిని పట్టించుకోకుండా నఫిల్ ఆరాధనలు చేస్తే దేవుడు ప్రసన్నుడు కాడని తెలియపరచటమే ఈ హదీసు ఉద్దేశ్యం. ప్రయాణంలో ఉన్నప్పుడు నఫిల్ నమాజులు చేయటం అభిలషణీయమన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

169వ అధ్యాయం

١٦٩ - بَابُ إِعَانَةِ الرَّفِيقِ

తోటి ప్రయాణీకులకు సహాయం చేయటం

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు కొన్ని ఇంతకు ముందు కూడా వచ్చాయి. ఉదాహరణకు : దానుడు తోటి దానునికి సహాయం చేస్తున్నంతకాలం దేవుడు అతనికి సహాయం చేస్తుంటాడు" అనే హదీసు (247వ హదీసు) "ప్రతి మంచి పని పుణ్యమే" నన్న హదీసు (134వ హదీసు) మొదలగునవి. మరికొన్ని హదీసుల్ని ఇక్కడ పేర్కొనడం జరుగుతోంది.

في البابِ أحاديثَ كثيرة تقدّمتْ كحديثِ: «وَاللهُ في عَوْنِ العَبْدِ مَا كانَ العَبْدُ في عَوْنِ أَخِيهِ». وحديث: «كلُّ مَعْرُوفٍ صَدَقَةٌ» وَأَشْبَاهِهِمَا.

969. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(రజి) కథనం : మేమొక ప్రయాణంలో ఉండగా ఒక వ్యక్తి మా దగ్గరికి తన వాహనం మీద వచ్చాడు. వచ్చీరాగానే అతను కుడి ఎడమల వైపు చూడ సాగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : ఎవరి దగ్గర యినా అదనంగా మరో వాహనం ఉంటే, వారు దాన్ని అసలు వాహనమే లేనివారికి పరోపకార భావంతో ఇచ్చి వేయాలి. ఎవరి దగ్గరయినా అవసరానికి మించి ప్రయాణసామగ్రి ఉంటే, వారు అసలు ప్రయాణసామగ్రి లేనివారికి దాన్ని పరోపకార భావంతో ఇచ్చి వేయాలి."

٩٦٩ - وعن أبي سعيد الخُدْرِيِّ رَضيَ اللهُ عنهُ قال: بَيْنَما نَحْنُ في سَفَرٍ إذ جَاءَ رَجُلٌ عَلى رَاحِلةٍ لهُ، فَجَعَلَ يَصْرِفُ بَصَرَه يَميناً وَشِمَالاً، فقالَ رسولُ اللهِ ﷺ: «مَنْ كانَ مَعَهُ فَضْلُ ظَهْرٍ؛ فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا ظَهْرَ لهُ، وَمَنْ كَانَ لَهُ فَضْلٌ زَادٍ؛

ఆ సందర్భంలో ఆయన ఇంకా ఎన్నో రకాల సామ్మును గురించి ప్రస్తావించి,

فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا زَادَ لَهُ، فَذَكَرَ مِنْ أَصْنافِ المالِ ما ذَكَرَهُ، حَتى رَأَيْنا أَنَّهُ لا حَقَّ لأَحَدٍ منا في فَضْلٍ. رواه مسلم.

అలాగే చెప్పారు. ఆ మాటలు వింటుంటే మా అదనపు సామ్ము మీద మాకు అసలు హక్కు లేదేమోనని పించింది మాకు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సంప్రాప్త వస్తువుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ రోజుల్లో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలే స్వయంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తామని వెంటపడుతున్నాయి. ఇన్సూరెన్స్, హౌస్ బిల్డింగ్, ఫైనాన్స్ మొదలగు వాటికి సంబంధించిన ఆర్థిక సంస్థల రుణమేళాలు సర్వత్రా మార్మోగిపోతున్నాయి. కానీ ఇవన్నీ పేరుకు మాత్రమే సహాయ సంస్థలు. వాస్తవానికి వీటి ఆర్థిక విధానాలు పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పిచేసి, ధనికుల జేబులు నింపే విధంగా ఉంటాయి. దీనికి విరుద్ధంగా ఇస్లాం ధర్మం చిత్తశుద్ధితో కూడిన పరస్పర సహకారభావాన్ని పెంపొందిస్తోంది. ఎవరి దగ్గరయినా అవసరానికి మించిన వస్తువేదయినా ఉంటే దాన్ని సమాజంలోని నిరుపేదలకు, అభాగ్యజీవులకు కేవలం పరోపకార భావంతో, ప్రతిఫలాన్ని ఆశించకుండా ఇచ్చివేయాలని ఆదేశిస్తోంది. చట్టరీత్యా ఇదో నైతిక ఆదేశమే. కాని ముస్లింలు గనక తామందరూ ఒకే శరీర భాగాల్లాంటి వారమన్న ఐక్యతా భావాన్ని పుణికిపుచ్చుకున్నప్పుడు ఈ నైతిక ఆదేశం కూడా ఎన్నో అనూహ్యమైన సామాజిక సత్ఫరిణామాలకు దారితీస్తుంది. అంతేకాదు, ఈ నైతిక ఆదేశాన్ని నిర్వర్తించినప్పుడే మానవుల విశ్వాసం పరిపూర్ణమవుతుంది. అంచేత నైతిక పరిపూర్ణతను కోరుకోనివారు ఈ నైతిక ఆదేశం పట్ల అశ్రద్ధ వహించినా, విశ్వాస పరిపూర్ణత కోసం తాపత్రయపడే సజ్జనులు మాత్రం దీన్ని ఏ దశలోనయినా నిర్లక్ష్యం చేయలేరు.

٩٧٠ ـ وعَنْ جابرٍ رضيَ اللهُ عنهُ، عَنْ رسولِ اللهِ ﷺ، أَنَّهُ أَرَادَ أَنْ يَغْزُوَ، فقال: يَا مَعْشَرَ المُهَاجِرِينَ وَالأَنْصَارِ! إِنَّ مِنْ إِخْوَانِكُمْ قَوْماً، لَيْسَ لَهُمْ مَالٌ، وَلا عَشِيرَةٌ، فَلْيَضُمَّ أَحَدُكُمْ إِلَيْهِ الرَّجُلَيْنِ، أَوِ الثَّلاثَةَ، فَمَا لأَحَدِنَا مِنْ ظَهْرٍ يَحْمِلُهُ إِلا

970. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి యుద్ధం చేయాలనుకున్నప్పుడు (ప్రజల మధ్య) ఈ విధంగా ప్రకటించారు : ముహాజిర్లారా! అన్సార్లారా! మీ సోదరుల్లో కొంతమంది దగ్గర ధనం లేదు. వారికి 'నా' అన్నవారెవరూ లేరు. కనుక మీలోని ప్రతి ఒక్కరూ తమ వెంట ఇద్దర్నిగాని, ముగ్గుర్నిగాని, (తమ వాహనాల మీద ఎక్కించుకొని) బయలుదేరండి.

ఆ ప్రకటన విన్న తర్వాత (యుద్ధానికి బయలుదేరినప్పుడు) మాలోని వాహన

عُقبَةٌ كَعُقْبَةِ، يَعْنِي: أَحَدهُمْ. قال: فَضَمَمْتُ إِلَيَّ اثْنَيْنِ أَوْ ثَلاثَةً مَا لِي إِلَّا عُقبَةٌ كَعُقْبَةِ أَحَدهِمْ مِنْ جَملِي. رواه أبو داودَ.

దారులందరూ తమ వాహనాలపై ఒకరి తర్వాత మరొకరు ఎక్కి ప్రయాణించ సాగారు. (అంటే ప్రతి వాహనందారుడు తన వెంట ఇద్దర్నిగాని ముగ్గుర్నిగాని తీసుకొని బయలుదేరాడు. వాళ్ళందరూ ఒకరి తర్వాత మరొకరు వంతుల వారీగా వాహనం మీద ఎక్కిపోయేవారు).

ఆ సమయంలో నేను కూడా ఇద్దర్నో లేక ముగ్గుర్నో నా వాహనం మీద తీసు కెళ్ళాను. ప్రయాణంలో నా ఒంటెమీద నా వంతు కూడా వారిద్దరి వంతులాగే గడిచేది. *(అబూ దావూద్)*

(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

٩٧١ ـ وعنه قال: كانَ رسولُ اللهِ ﷺ يَتَخَلَّفُ في المَسيرِ، فَيُزْجِي الضَّعِيفَ وَيُرْدِفُ وَيَدعُو له. رواه أبو داود بإسناد حسن.

971. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయా ణంలో నడిచినప్పుడు అందరికన్నా వెనుక ఉండి బలహీనులకు ఊతమిచ్చి నడిపించేవారు. లేదా వారిని వాహనం మీద తన వెనుక కూర్చోబెట్టుకునేవారు. వారికోసం (దైవాన్ని) ప్రార్థించేవారు.

(అబూ దావూద్ - హసన్)

(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సైనికాధికారి లేక ఒక బృందానికి నాయకుడైనవాడు అందరికంటే ముందు కాకుండా అందరికంటే వెనుక బయలుదేరాలని పై హదీసు ద్వారా బోధపడుతోంది. నాయకుడు వెనుక ఉంటే బలహీనులకు దన్నుగా ఉంటాడు. వనరులు, ఆయుధాలు లేనివారికి వనరులు, ఆయుధాలు సమకూర్చగల్గుతాడు. లేదా కనీసం వారికోసం ప్రార్థన అయినా చేయగల్గుతాడు. ఎందుకంటే నాయకుని ప్రార్థన ఫలితంగా అనుచరుల అవసరాలు తీరటంలోనూ ఆశ్చర్యం లేదు. అయితే పరిస్థితుల అవసరాన్ని బట్టి ఈ పద్ధతిని మార్చుకోనూవచ్చు. కొన్ని సందర్భాల్లో నాయకుడు ముందు ఉండటం సమంజసంగా ఉంటుంది. మరికొన్ని సందర్భాల్లో వెనుక ఉండటం సముచితంగా ఉంటుంది. నాయకుడు ఈ విషయంలో విజ్ఞతతో వ్యవహరించాలి.

170వ అధ్యాయం

١٧٠ - بَابُ مَا يَقُولُ إِذَا رَكِبَ دَابَّتَهُ لِلسَّفَرِ

వాహనమెక్కి ప్రయాణానికి బయలుదేరినప్పుడు పఠించవలసిన దుఆలు

قال الله تعالى: ﴿وَجَعَلَ لَكُم مِّنَ الْفُلْكِ وَالْأَنْعَامِ مَا تَرْكَبُونَ ﴿١٢﴾ لِتَسْتَوُوا عَلَىٰ ظُهُورِهِ ثُمَّ تَذْكُرُوا نِعْمَةَ رَبِّكُمْ إِذَا اسْتَوَيْتُمْ عَلَيْهِ وَتَقُولُوا سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ ﴿١٣﴾ وَإِنَّا إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ﴾ [الزخرف: ١٢-١٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీ కొరకు పడవలనూ, పశువులనూ వాహనాలుగా చేసినవాడు ఆయనే కదా! మీరు వాటి వీపులపై ఎక్కడానికి; కనుక మీరు వాటి మీద కూర్చున్నప్పుడు మీ ప్రభువు ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకొని ఇలా అనండి, "వీటిని మాకు వశపరచినవాడు పరిశుద్ధుడు. లేకపోతే, వాటిని వశపరచుకునే శక్తి మాకు లేదు. నిశ్చయంగా ఏదో ఒకరోజున మేము (కూడా) మా ప్రభువు వైపుకు మరలిపోవలసి ఉన్నది."

(అజ్ జుఖ్‌రుఫ్ : 12 - 14)

٩٧٢ - وعن ابن عمر رضي الله عنهما، أَنَّ رسولَ الله ﷺ، كانَ إذا اسْتَوَى عَلى بَعِيرِه خَارِجاً إلى سَفَرٍ؛ كَبَّرَ ثَلاثاً، ثُمَّ قالَ: «سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هٰذَا وَمَا كُنَّا لَهُ مُقرِنِينَ، وَإِنَّا إلى رَبِّنَا لَمُنْقَلِبُونَ. اللَّهُمَّ! إنَّا نَسْأَلُكَ في سَفَرِنَا هٰذَا البِرَّ وَالتَّقْوَى، وَمِنَ العَمَلِ مَا تَرْضَى. اللَّهُمَّ! هَوِّنْ عَلَيْنَا سَفَرَنَا هٰذَا وَاطْوِ عَنَّا

972. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తన ఒంటెపై కూర్చొని ప్రయాణానికి బయలుదేరినప్పుడు మూడుసార్లు "అల్లాహు అక్బర్" అని చెప్పి ఈ విధంగా ప్రార్థించేవారు -

సుబ్‌హానల్లజీ సఖ్ఖరలనా హాజా వమా కున్నా లహూ ముఖ్రినీన్ వ ఇన్నా ఇలా రబ్బినా లమున్‌ఖలిబూన్. అల్లాహుమ్మ ఇన్నా నస్‌అలుక ఫీ సఫరినా హాజల్ బిర్ర వత్తఖ్‌వా వమినల్ అమలి మా తర్‌జా అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాజా వ అత్వి అన్నా బుదహూ.

بُعْدَهُ. اللَّهُمَّ! أَنْتَ الصَّاحِبُ فِي السَّفَرِ، وَالخَلِيفَةُ فِي الأَهْلِ. اللَّهُمَّ! إِنِّي أَعُوذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ، وَكَآبَةِ المَنْظَرِ، وَسُوءِ المُنْقَلَبِ فِي المَالِ وَالأَهْلِ وَالوَلَدِ» وَإِذا رَجَعَ قَالَهُنَّ وَزَادَ فِيهِنَّ: «آيِبونَ تَائِبونَ عَابِدُونَ لِرَبِّنَا حَامِدُونَ» رواه مسلم. معنى «مُقْرِنِينَ» مُطِيقِينَ. «والوَعْثاءُ» بفتح الواوِ وإسكانِ العين المهملة وبالثاءِ المثلثة وبالمد، وَهِيَ: الشِّدَّة. و«الكَآبَة» بالمَدِّ، وَهِيَ: تَغَيُّرُ النَّفْسِ مِنْ حُزنٍ وَنحوه. «وَالمُنْقَلَبُ»: المَرْجِعُ.

అల్లాహుమ్మ అంతస్సాహిబు ఫిస్సఫరి వల్ ఖలీఫతు ఫిల్ అహ్లి. అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ వాసాయిస్సఫరి వకఆబతిల్ మంజరి వ సూయిల్ ముంఖలబి ఫిల్‌మాలి వల్ అహ్లి."

(అనువాదం : ఈ వాహనాన్ని మాకు వశ పరచినవాడు పరిశుద్ధుడు. ఆయన వశ పరచి ఉండకపోతే, దీన్ని మేము వశ పరచుకునే అంతటి వాళ్ళం కాము. ఏదో ఒకనాడు మేము మా ప్రభువు వైపుకే మరలిపోవలసినవారమే. దేవా! ఈ ప్రయాణంలో మాకు మంచిని, భక్తిని, ఇంకా నీవు ఇష్టపడే పనుల్ని చేసే సద్బుద్ధిని ప్రసాదించమని నిన్ను కోరుతున్నాం. దేవా! మా ప్రయాణాన్ని సులభతరం చెయ్యి. దీని దూరాన్ని కుదించు. స్వామీ! నీవే మాకు రక్షకుడవు, మేము వదలి వెళ్తున్న మా ఇంటివారలకు సంరక్షకుడవూ నీవే. దేవా! నేను ప్రయాణ ప్రయాసల నుంచి, చెడు దృశ్యాల నుంచి, ప్రయాణం నుండి తిరిగి వచ్చినప్పటికి నా ఇంట్లో, నా ధనంలో, నా సంతానంలో చెడు పరిణామాలు చోటు చేసుకోవటం నుంచి నీ శరణు వేడుతున్నాను).

తిరుగు ప్రయాణంలోనూ దైవప్రవక్త (సల్లం) ఈ ప్రార్థనే చేసేవారు. అయితే అందులో అదనంగా ఈ వాక్యాలు పలికేవారు:

'ఆయిబూన, తాయిబూన, ఆబిదూన లిరబ్బినా హామిదూన"

(మేము ప్రయాణం నుంచి తిరిగొస్తున్న వాళ్ళం. దైవం వైపు మరలేవాళ్ళం. ఆయన్ని ఆరాధించేవాళ్ళం. మా ప్రభువుని స్తుతించేవాళ్ళం). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో పేర్కొనబడిన 'దుఆ' ఎంతో భావగర్భితమైనది. ప్రయాణంలో మనిషికి రెండు రకాల భయాలుంటాయి. ఒకవైపు తనకు ప్రయాణ విపత్తులు పొంచివుంటాయి. మరోవైపు తన పరోక్షంలో తన కుటుంబీకుల రక్షణ సమస్య కూడా అతన్ని దారిపొడుగునా పీడిస్తూ ఉంటుంది. పైన పేర్కొనబడిన దుఆలో ఆ రెండు సమస్యల పరిష్కారం కోసం ఎంతో సుందరమైన వాక్యాలతో దైవసన్నిధిలో రక్షణ ప్రార్థన చేయటం జరిగింది. తనకు, తన ఇంటివారికి అల్లాహ్ రక్షకుడిగా ఉంటే ఇక వారికి ఎవరు ఏం హాని తలపెట్టగలరు? అందుకని ప్రయాణానికి బయలుదేరినప్పుడు, ప్రయాణం నుంచి తిరిగొచ్చినప్పుడు - రెండు సందర్భాల్లోనూ ఈ దుఆ చేసుకోవాలి. తిరుగు ప్రయాణంలో "ఆయిబూన, తాయిబూన....." వాక్యాలు అదనంగా పలకాలి.

٩٧٣ ـ وعن عبد الله بن سَرْجِسَ رَضِيَ اللهُ عنهُ قالَ: كانَ رسولُ اللهِ ﷺ إذا سَافَرَ يَتَعَوَّذ مِنْ وَعْثاءِ السفَر، وَكَآبَةِ المُنْقَلَب، وَالحَوْر بَعْدَ الكَوْنِ، وَدَعْوَةِ المَظْلُـوم، وَسُـوءِ المَنْظَـرِ فـي الأَهْـلِ وَالمَـال. رواه مسلِـم.

973. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సర్‌జిస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణానికి బయలుదేరినప్పుడు ప్రయాణంలో ఎదురయ్యే ప్రయాసల నుంచి, చెడు స్థితిలో తిరిగిరావటం నుంచి, స్థయిర్యం సడలి చాంచల్యం వైపుకు మరలించబడటం నుంచి, బాధితుని శాపానికి గురవటం నుంచి, ఆలు బిడ్డలు, సిరిసంపదల దయనీయ దృశ్యాలు చూడటం నుంచి దైవాన్ని శరణువేడేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం, సుననె అబూ దావూద్‌లోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'హౌర్ - కౌన్' అనే రెండు పదాలు వాడబడ్డాయి. హౌర్ అంటే తలపాగా

మడత విప్పటం. కౌన్ అంటే తలపాగాకు మడతవేయటం అని అర్థం. ఏదయినా వస్తువుని బాగుచేసిన తర్వాత అది పాడయిపోయిందని చెప్పటానికి అరబీ భాషలో తలపాగా మడత విప్పిన తర్వాత తిరిగి మడతపడిందనే సామెత వాడతారు. ఈ సామెత అభివృద్ధి నుండి పతనం వైపుకు, స్థిరత్వం నుండి అస్థిరత్వం వైపుకు మరలించబడటం అనే అర్థాన్నిస్తుంది. పై హదీసులో సందర్భాన్నిబట్టి మేము దాన్ని, "స్థయిర్యం సడలి చాంచల్యం వైపుకు మరలించ బడటం" అని అనువదించాము. ప్రయాణావస్థలో మనిషికి అతని విశ్వాస స్థయిర్యాన్ని దెబ్బతీసే పరిస్థితులు ఎదురుకావచ్చు. అందుకే దైవప్రవక్త (సల్లం) వాటినుండి శరణువేడుకునేవారు.

٩٧٤ - وعن عَلِيِّ بن رَبيعَة قال: شَهدْتُ عليَّ بن أَبي طالب رَضيَ اللهُ عنهُ أُتِيَ بِدَابَّةٍ لِيَرْكَبَها، فَلَمَّا وَضَعَ رِجْلَهُ في الرِّكَابِ قال: بِسْمِ اللهِ، فَلَمَّا اسْتَوَى عَلى ظَهْرِهَا قال: الحَمْدُ للهِ الَّذِي سَخَّرَ لَنَا هٰذَا، وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ، وَإِنَّا إِلى رَبِّنَا لَمُنْقَلِبُونَ، ثُمَّ قالَ: الحَمْدُ للهِ، ثَلاثَ مَرَّاتٍ، ثُمَّ قال: اللهُ أَكْبَرُ، ثَلاثَ مَرَّاتٍ، ثُمَّ قالَ: سُبْحَانَكَ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي إِنَّهُ لا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ، ثُمَّ ضَحِكَ، فَقِيلَ: يَا أَمِيرَ المُؤْمِنِينَ! مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ؟ قال: رَأَيْتُ النبيَّ ﷺ فَعَلَ كَمَا فَعَلْتُ، ثُمَّ ضَحِكَ، فقلتُ:

974. హజ్రత్ అలీ బిన్ రబీఆ (రజి) కథనం : ఒకసారి నేను హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) దగ్గరికి వెళ్ళాను. స్వారీ చేయటంకోసం ఆయనకు ఒక జంతువాహనం సమర్పించబడింది. ఆయన 'బిస్మిల్లాహ్' అంటూ వాహనం రికాబుపై కాలుపెట్టారు. తర్వాత వాహనం వీపు మీద ఎక్కి కూర్చున్నప్పుడు ఈ విధంగా ప్రార్థించారు:

అల్‌హమ్దులిల్లాహిల్లజీ సఖ్ఖరలనా హాజా వమాకున్నా లహూ ముఖ్రినీన్ వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖులిబూన్.

- ఆ తర్వాత ఆయన మూడుసార్లు 'అల్‌హమ్దులిల్లాహ్', ఇంకో మూడుసార్లు 'అల్లాహు అక్బర్' పఠించారు. తర్వాత ఈ విధంగా ప్రార్థించారు:

"సుబ్‌హానక ఇన్నీ జలమ్తు నఫ్సీ ఫగ్‌ఫిర్‌లీ, ఇన్నహూ లా యగ్‌ఫిరు జ్జునూబ ఇల్లా అంత."
(ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. వాస్తవానికి నేనే నా ఆత్మకు అన్యాయం చేసుకున్నాను. కనుక నన్ను క్షమించు. నిజానికి **నీవు** తప్ప పాపాలను క్షమించే వాడెవడూ లేడు).

يا رسولَ اللهِ مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ؟ قالَ: «إِنَّ رَبَّكَ سُبْحَانَهُ يَعْجَبُ مِنْ عَبْدِهِ إِذَا قَالَ: اغْفِرْ لِي ذُنُوبِي، يَعْلَمُ أَنَّهُ لا يَغْفِرُ الـذُّنُـوبَ غَيْـرِي». رواه أبـو داود، والترمذي وقال: حديثٌ حسنٌ، وفي بعض النُّسَخ: حسنٌ صحيحٌ. وهذا لفظ أبي داود.

అందుకాయన ''ఇప్పుడు నేను చేసినట్లుగా దైవప్రవక్త (సల్లం) చేస్తుండటం నేను చూశాను'' అని అన్నారు. ఆ తర్వాత కాసేపటికి ఆయన మళ్ళీ నవ్వారు. ''విశ్వాసుల నాయకా! తమరు ఇప్పుడు ఎందుకు నవ్వినట్టు?'' అని ఎవరో అడగ్గా, అప్పుడాయన ఇలా చెప్పారు: దేవుని దాసుడు దైవాన్ని ప్రార్థిస్తూ, ''దేవా! నా పాపాలను క్షమించు'' అని అన్నప్పుడు మీ ప్రభువు చాలా సంతోషిస్తాడు. నేను తప్ప క్షమించే వాడెవడూ లేడని ఈ నా దాసుడు తెలుసుకున్నాడు అని అంటాడు.

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయాలు)

171వ అధ్యాయం

١٧١ - بَابُ تَكْبِيرِ الْمُسَافِرِ إِذَا صَعِدَ الثَّنَايَا وَشِبْهَهَا وَتَسْبِيحِهِ إِذَا هَبَطَ الأَوْدِيَةَ وَنَحْوَهَا، وَالنَّهْيِ عَنِ الْمُبَالَغَةِ بِرَفْعِ الصَّوْتِ بِالتَّكْبِيرِ وَنَحْوِهِ

ప్రయాణంలో మెరక ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు 'అల్లాహు అక్బర్' అని అనాలి, పల్లపు ప్రాంతాలలో దిగుతున్నప్పుడు 'సుబ్‌హానల్లాహ్' అని అనాలి, 'అల్లాహు అక్బర్ సుబ్‌హానల్లాహ్' అని మరీ బిగ్గరగా అనకూడదు

٩٧٥ - عن جابرٍ رَضيَ اللهُ عنه قال: كُنَّا إِذَا صَعِدْنَا كَبَّرْنَا، وَإِذَا نَزَلْنَا سَبَّحْنَا. رواه البخاري.

975. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : మేము ప్రయాణంలో ఎత్తయిన ప్రదేశాలకు వెళ్తున్నప్పుడు 'అల్లాహు అక్బర్' అంటూ వెళ్ళేవాళ్ళం. దిగువ ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు 'సుబ్‌హానల్లాహ్' అని చెబుతూ వెళ్ళేవాళ్ళం. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

٩٧٦ - وعن ابنِ عُمَرَ رَضيَ اللهُ عنهما قال: كانَ النَّبِيُّ ﷺ وَجُيُوشُهُ إِذَا عَلَوُا الثَّنَايَا كَبَّرُوا، وَإِذَا هَبَطُوا سَبَّحُوا. رواه أبو داود بإسناد صحيح.

976. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మరియు ఆయన సైన్యం గుట్టలమీదకు ఎక్కినప్పుడు 'అల్లాహు అక్బర్' అంటూ ఎక్కేవాళ్ళు. అక్కణ్ణుంచి దిగినప్పుడు 'సుబ్‌హానల్లాహ్' అని పలుకుతూ దిగేవాళ్ళు. (అబూ దావూద్. దీని ఆధారాలు దృఢంగా ఉన్నాయి).

ముఖ్యాంశాలు

ఎత్తయిన ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మనిషిలో తాను చాలాపైకి ఎదిగిపోయాననే భావన కలగవచ్చు. అలాంటి భావన రాకుండా ఉండేందుకు ఎత్తయిన ప్రదేశాలకు వెళ్ళినప్పుడు "అల్లాహు అక్బర్" అంటూ దేవుని గొప్పదనాన్ని చాటుతూ వెళ్ళాలి. అల్లాహు అక్బర్ అంటే అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, మిగతా సృష్టిరాశి అంతా ఆయన ఆధీనంలో ఉంది అని భావం.

అలాగే మెరకప్రాంతాల నుంచి కిందికి వచ్చినప్పుడు "సుబ్‌హానల్లాహ్" అంటూ దేవుని పవిత్రతను కొనియాడుతూ రావాలి. దిగటం అనేది క్షీణతను, పతనాన్ని సూచిస్తుంది. సుబ్‌హానల్లాహ్ అనగా అల్లాహ్ అటువంటి లోపాలన్నిటికీ అతీతుడని భావం.

٩٧٧ ـ وعنهُ قال: كانَ النَّبيُّ ﷺ إذا قَفَلَ مِنَ الحَجِّ أَوِ العُمْرَةِ كُلَّمَا أَوْفَى عَلى ثَنِيَّةٍ أَوْ فَدْفَدٍ كَبَّرَ ثَلاثاً، ثُمَّ قال: «لا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ. آيِبُونَ تَائِبُونَ عَابِدُوْنَ سَاجِدُونَ لِرَبِّنَا حَامِدُونَ. صَدَقَ اللهُ وَعْدَهُ، وَنَصَرَ عَبْدَهُ، وَهَزَمَ الأَحْزَابَ وَحْدَهُ» متفقٌ عليه.

977. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) హజ్ లేక ఉమ్రా నుండి తిరిగొచ్చినప్పుడు ఏదయినా గుట్టమీదికిగాని లేదా మరేదయినా ఎత్తయిన ప్రదేశానికి గాని ఎక్కవలసి వచ్చినప్పుడు మూడుసార్లు 'అల్లాహు అక్బర్' అని చెప్పి ఈ విధంగా ప్రార్థించేవారు:

"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్. ఆయిబూన తాయిబూన ఆబిదూన సాజిదూన లిరబ్బినా హామిదూన. సదఖల్లాహు వాదహూ, వ నసర అబ్దహూ, వ హజమల్ అహ్‌జాబ వహ్‌దహూ."

(అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాము లెవరూ లేరు. విశ్వ సామ్రాజ్యాధికారం ఆయన చేతుల్లోనే ఉంది. సర్వస్తోత్రములు ఆయనకే శోభిస్తాయి. ఆయన

وفي رواية لمسلم: إذا قَفَلَ مِنَ الجيُوشِ أَوِ السَّرَايَا

أَو الحَجِّ أَو العُمْرَةِ. قَوْلُهُ: «أَوْفَى» أَي: ارْتَفَعَ، وقولهُ: «فَدْفَدٍ» هو بفتح الفاءَين بينهما دالٌ مهملةٌ ساكِنَةٌ، وَآخِرُهُ دال أخرى، وهو: الغَليظُ المُرْتَفِعُ مِنَ الأَرْض.

ప్రతి వస్తువుపైనా అధికారం కలిగి వున్నాడు. మేము ప్రయాణం నుండి తిరిగొస్తున్నవాళ్ళం. పాపాలపై పశ్చాత్తాప పడేవాళ్ళం. ఆరాధనలు చేసేవాళ్ళం. దైవానికి సాష్టాంగప్రణామాలు చేసే వాళ్ళం. మా ప్రభువుని స్తుతించేవాళ్ళం. దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. తన దాసునికి సహాయం చేశాడు. తనొక్కడే సైన్యాలన్నిటినీ ఓడించాడు).

(బుఖారీ - ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "పెద్ద సైన్యాలతో, చిన్న సైన్యాలతో యుద్ధం చేసి తిరిగొచ్చినప్పుడు లేక హజ్, ఉమ్రాల నుంచి తిరిగొచ్చినప్పుడు ఆయన (ఈ దుఆ చేసేవారు)" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

٩٧٨ ـ وعن أَبي هُرَيرَةَ رَضيَ اللهُ عنهُ أَنَّ رَجُلاً قال: يَا رسولَ اللهِ إِني أُرِيدُ أَن أُسَافِرَ فَأَوْصِنِي، قالَ: «عَلَيْكَ بِتَقْوَى اللهِ، وَالتَّكْبِيرِ عَلى كُلِّ شَرَفٍ» فَلَمَّا وَلَّى الرَّجُلُ قال: «اللَّهُمَّ! اطْوِ لَهُ البُعْدَ، وَهَوِّنْ عَلَيهِ السَّفَرَ» رواه الترمِذِي وقال: حديث حسن.

978. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి, "దైవప్రవక్తా! నేను ప్రయాణానికి బయలుదేరాలను కుంటున్నాను. నాకు ఏమయినా ఉపదేశించండి" అని విన్నవించుకున్నాడు. "అనునిత్యం అల్లాహ్‌కు భయపడుతూ ఉండు. ఎత్తైన ప్రదేశాలకు వెళ్తున్నప్పుడల్లా 'అల్లాహు అక్బర్' అని అంటూ ఉండు" అని దైవప్రవక్త (సల్లం) ఆ వ్యక్తికి ఉపదేశించారు. అతను వెను

తిరిగి వెళ్ళిపోగానే, "దేవా! ఈ వ్యక్తి వెళ్ళవలసిన దూరాన్ని కుదించు. ఇతని ప్రయాణాన్ని సులభతరం చెయ్యి" అని ప్రార్థించారు. *(తిర్మిజీ - హసన్)*

ముఖ్యాంశాలు

ప్రయాణికులు ప్రయాణానికి బయలుదేరేముందు తమకు తెలిసిన ధర్మకోవిదుల, ధర్మపరాయణులైన పెద్ద మనుషుల ఆశీర్వాదాలు పొంది బయలుదేరాలి. అలాంటి పెద్ద మనుషులు కూడా తమను సంప్రదించే వారిని చిత్తశుద్ధితో ఆశీర్వదించి పంపాలి. అంతేకాదు, ప్రయాణంలో అల్లాహ్ పట్ల, ఆయన ఆదేశాల పట్ల అజాగ్రత్తకు లోనుగాకుండా ఉండమని వారికి హితవు చెప్పి మరీ పంపించాలి.

٩٧٩ ـ وعن أَبي موسى الأشعَرِيِّ رَضيَ اللهُ عنهُ قال: كنَّا مَعَ النبيِّ ﷺ في سَفَرٍ، فَكُنَّا إذَا أَشْرَفْنَا عَلى وَادٍ هَلَّلْنَا وَكَبَّرْنَا وَارْتَفَعَتْ أَصْوَاتُنَا، فقالَ النبيُّ ﷺ: «يَا أَيُّهَا النَّاسُ! ارْبَعُوا عَلى أَنْفُسِكُمْ فَإِنَّكُمْ لا تَدْعُونَ أَصَمَّ وَلا غَائِباً، إِنَّهُ مَعَكُمْ، إِنَّهُ سَمِيعٌ قَرِيبٌ» متفقٌ عليه.

«ارْبَعُوا» بفتحِ الباءِ الموحدةِ، أَي: ارْفُقوا بِأَنْفُسِكم.

979. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం : మేము ఒక ప్రయాణంలో దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాం. అప్పుడు మేము ఏదయినా గుట్టమీదికి ఎక్కినప్పుడల్లా, "లా ఇలాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్" అని బిగ్గరగా అంటుండేవాళ్ళం. దైవప్రవక్త (సల్లం) అది విని, "ప్రజలారా! మీ పట్ల మీరు మృదువుగా వ్యవహరించండి (మరీ అంత బిగ్గరగా కేకలు పెట్టకండి). ఎందుకంటే మీరు చెవిటివాడినో లేక దూరంగా ఉన్నవాడినో పిలవడంలేదు. మీరు పిలిచేవాడు మీతోపాటే ఉన్నాడు. ఆయన అందరి పిలుపులూ వింటాడు, పిలిచేవాడికి అతి చేరువలో ఉంటాడు" అని బోధపరచారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని ఘనతను, ఆయన పవిత్రతను కొనియాడినప్పుడు మరీ బిగ్గరగా అరవకూడదని దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు ఉపదేశించారు. గొంతు చించుకుంటూ కేకలు పెట్టి ప్రార్థిస్తే దేవుడు ప్రసన్నుడవుతాడని ఎక్కడా లేదు. పైగా దేవుణ్ణి విలపిస్తూనూ, గోప్యంగానూ ప్రార్థించాలని దివ్య ఖుర్‌ఆన్‌లో ఆదేశించబడింది. దేవుడు దాసులకు అతి చేరువలో ఉంటాడు. పిలిచేవాని పిలుపును ఆయన వెంటనే వింటాడు. సప్తాకాశాలపై దైవపీఠం మీద ఆసీనుడయి వున్నప్పటికీ ఆయన జ్ఞానం విశ్వమంతటా వ్యాపించి ఉంది.

నేడు కొందరు ఫర్జ్ నమాజ్ పూర్తవగానే 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని గాని లేక 'సలాత్ వ సలాం' అని గాని బిగ్గరగా ప్రార్థించటం మొదలుపెడతారు. దానివల్ల ప్రక్కన నమాజ్ చేసేవారికి ఇబ్బంది కలుగుతున్నా పట్టించుకోరు. అలాగే మరికొందరు గుంపులుగా కూర్చొని, "అల్లాహు హువ" అంటూ బిగ్గరగా మొత్తుకుంటూ ఉంటారు. నిజానికి అలా చేయాలని ధర్మంలో ఎక్కడా లేదు. అలాంటివారికి ఈ హదీసు కనువిప్పు కావాలి.

172వ అధ్యాయం

١٧٢ - بَابُ اسْتِجْبَابِ الدُّعَاءِ فِي السَّفَرِ

ప్రయాణావస్థలో 'దుఆ' చేయటం మంచిది

٩٨٠ - عن أَبي هُرَيْرَةَ رَضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «ثَلاثُ دَعَوَاتٍ مُسْتَجَابَاتٌ لا شَكَّ فِيهِنَّ: دَعْوَةُ المَظْلُومِ، وَدَعْوَةُ المُسَافِرِ، وَدَعْوَةُ الوَالِدِ عَلى وَلَدِهِ» رواه أبو داود، والترمذي وقال: حديث حسن. وليس في رواية أَبي داود: «على ولدِهِ».

980. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ముగ్గురి ప్రార్థనలు అంగీకరించబడతాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. (1) బాధితుని ఆర్తనాదం. (2) ప్రయాణీకుని ప్రార్థన. (3) తండ్రి తన సంతానానికిచ్చే శాపం. (అబూ దావూద్, తిర్మిజీ - తిర్మిజీ దీన్ని 'హసన్'కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు).

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయం)

ముఖ్యాంశాలు

బాధితుడు తన మీద దౌర్జన్యం చేసినవారిని శపిస్తాడు. ఆ సమయంలో తనకు సహాయం చేసినవారిని దేవుడు చల్లగా చూడాలని దీవిస్తాడు. ప్రయాణీకుడు ప్రయాణావస్థలో ఉన్నప్పుడు తనమీద ఎవరయినా దౌర్జన్యం చేస్తే వారిని శపిస్తాడు. ఆ సమయంలో తనను ఆదుకున్నవారికి మంచి జరగాలని ప్రార్థిస్తాడు. అలాగే సంతానం తమ తల్లి దండ్రులపట్ల ఉత్తమంగా వ్యవహరిస్తూ, వారికి సేవలు చేస్తూ ఉంటే వారు సంతానాన్ని దీవిస్తారు. అలాగాకుండా సంతానం తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు పిల్లల్ని శపించనూవచ్చు. శాపం కూడా వాస్తవానికి ఒక ప్రార్థనే. పైన పేర్కొనబడిన ఈ మూడు రకాల వ్యక్తులు ప్రార్థిస్తే, దేవుడు వారి ప్రార్థనల్ని తప్పకుండా అంగీకరిస్తాడు. కనుక ఎల్లప్పుడూ బాధితుల, ప్రయాణీకుల, తల్లిదండ్రుల దీవెనల్ని మాత్రమే అందుకోవటానికి ప్రయత్నించాలిగాని వారి శాపానికి గురికాకూడదు.

173వ అధ్యాయం

١٧٣ ـ بَابُ مَا يَدْعُو بِهِ إِذَا خَافَ نَاساً أَوْ غَيْرَهُمْ

ప్రయాణంలో ఎవరయినా తమకు కీడు తలపెడతారేమోనన్న భయముంటే ఈ దుఆ చేసుకోవాలి

٩٨١ ـ عن أَبي موسى الأشعَرِيِّ رَضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ كَانَ إِذَا خَافَ قَوْماً قال: «اللَّهُمَّ إِنَّا نَجْعَلُكَ في نُحُورِهِمْ، وَنَعُوذُ بِكَ مِنْ شُرُورِهِمْ» رواه أبو داود، والنسائي بإسنادٍ صحيح.

981. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఎవరయినా తమకు కీడు తలపెడతారేమోనన్న భయముంటే ఈ దుఆ చేసేవారు: "అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుక ఫీ నుహూరిహిమ్ వ నవూజు బిక మిన్ షురూరిహిమ్." (దేవా! మేము నిన్ను వారి ముందుంచుతున్నాం. వారి కీడు నుండి నీ శరణు వేడుతున్నాం).

(అబూ దావూద్, నసాయి - దీని ఆధారాలు దృఢమైనవి)

(సుననె అబూ దావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'నుహూర్' అనేది నహ్‌రుకు బహువచనం. గొంతు దగ్గర కోయబడే చోటుని నహ్‌ర్ అంటారు. "మేము నీ సహాయాన్ని రక్షక కవచంగా భావిస్తున్నాం. ఈ అవిశ్వాసుల కుట్రల్ని నీవే మావైపు నుంచి వారిమీదకు తిప్పికొట్టాలి" అని పై ప్రార్థనకు భావం. ప్రయాణంలో శత్రువు బెడద ఎక్కువగా ఉంటుంది కనుక అలాంటి సమయంలో ఈ ప్రార్థనకు ప్రత్యేక ప్రాముఖ్యముంది.

174వ అధ్యాయం

١٧٤ ـ بَابُ مَا يَقُولُ إِذَا نَزَلَ مَنْزِلاً

ప్రయాణంలో దిగినచోట ఈ వాక్యాలు పఠించాలి

٩٨٢ ـ عن خَوْلَةَ بنتِ حَكِيمٍ رَضِيَ اللهُ عنها قالتْ: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَنْ نَزَلَ مَنْزِلاً ثُمَّ قَالَ: أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ، لَمْ يَضُرَّهُ شَيْءٌ حَتَّى يَرْتَحِلَ مِنْ مَنْزِلِهِ ذلكَ» رواه مسلم.

982. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఖౌలా బిన్తె హకీమ్ (రజి.అన్హా) తెలియ జేశారు : (ప్రయాణంలో) ఎక్కడయినా దిగినప్పుడు ఈ వాక్యాలు పఠించేవారికి తిరిగి ఆ ప్రదేశం నుండి బయలుదేరే వరకు ఎలాంటి కీడూ జరగదు -

"అవూజు బికలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్"

నేను దేవుని సంపూర్ణ వచనాల ఆధారంగా యావత్తు సృష్టి కీడు నుండి ఆయన శరణు వేడుతున్నాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'వచనాలు' అంటే దేవునికి చెందిన ఆదిమధ్యాంతరహిత గుణవిశేషాలు అని అర్థం. 'సంపూర్ణ' వచనాలంటే ఎలాంటి లోపానికి గాని, దోషానికిగాని ఆస్కారం లేని దేవుని పవిత్ర నామాలు, గుణవిశేషాలని భావం. ప్రయాణంలో ఎక్కడయినా దిగేముందు ఈ వాక్యాలు చదువుకునే మనిషి దైవకృపతో అన్నిరకాల కీడుల నుంచి రక్షణపొందుతాడు.

٩٨٣ ـ وعنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنهمَا قال: كانَ رسولُ اللهِ ﷺ إذا سَافَرَ فَأَقبَلَ اللَّيْلُ قال: «يَا أَرْضُ! رَبِّي وَرَبُّكِ اللهُ، أَعُوذُ بِاللهِ مِنْ شَرِّكِ وَشَرِّ مَا فِيكِ،

983. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ప్రయాణంలో రాత్రి అయితే దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు : "ఓ భూమీ! నీకూ నాకూ ప్రభువు అల్లాహ్యే. నేను అల్లాహ్ శరణు వేడు

وَشَرِّ مَا خُلِقَ فِيكِ، وَشَرِّ مَا يَدِبُّ عَلَيْكِ، أَعُوذُ بِاللهِ مِنْ شَرِّ أَسَدٍ وَأَسْوَدَ، وَمِنَ الحَيَّةِ وَالعَقْرَبِ، وَمِنْ سَاكِنِ البَلَدِ، وَمِنْ وَالِدٍ وَمَا وَلَدَ» رواه أبو داود. «وَالأَسْوَدُ»: الشَّخص، قال الخَطَّابِي: «وسَاكِن البَلَدِ»: هُمُ الجِنُّ الَّذِينَ هُمْ سُكَّانُ الأَرْضِ. قال: وَالبَلد مِنَ الأَرْضِ مَا كَانَ مَأْوَى الحَيوانِ، وَإِنْ لَمْ يَكُنْ فِيهِ بِنَاءٌ وَمَنَازِلُ. قال: وَيَحتَمِلُ أَنَّ المُرَادَ بِـ«الوَالِدِ»: إِبْلِيسُ، وَ «مَا وَلَدَ»: الشَّيَاطِينُ.

తున్నాను. నీ కీడు నుంచి, నీలో వున్న వాటి కీడు నుంచి, నీలో పుట్టించబడిన వాటి కీడు నుంచి, నీ ఉపరితలంపై నడిచేవాటి నుంచి, ఇంకా పులుల నుంచి, పెద్ద సర్పాలనుంచి, చిన్న పాముల నుంచి, భూలోకవాసుల నుంచి, తండ్రి నుంచి, అతని సంతానం నుంచి కూడా నేను అల్లాహ్ శరణువేడు తున్నాను." *(అబూ దావూద్)*

ఇమామ్ ఖత్తాబీ ఇలా అంటున్నారు : పై హదీసులో భూలోకవాసులంటే భూమిలో విహరించే జిన్నాతులు అని అర్థం. బహుశా తండ్రి అంటే ఇబ్లీసు అనీ, సంతానమంటే షైతానులు అని భావం కావచ్చు.

(సునన్ అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఎంతో సమగ్రమైన, భావగర్భితమైన ప్రార్థనా వచనాలు ఇవి. భూమిలో ఉన్నవి అంటే హానికరమైన జంతువులు, నేలమీద పాకే విషపూరిత జంతువులు అని అర్థం. నీలో పుట్టించబడినవి అంటే చెట్టు మొదలగు వాటికి ఢీ కొనటం కావచ్చు. ప్రయాణంలో రాత్రిపూట ఇలాంటి ప్రమాదాలు జరగటానికి చాలా ఎక్కువ అవకాశాలుంటాయి. అంచేత ప్రయాణంలో ముఖ్యంగా రాత్రిపూట ఈ దుఆ చేసుకోవాలి.

175వ అధ్యాయం

١٧٥ - بَابُ اسْتِحْبَابِ تَعْجِيلِ الْمُسَافِرِ الرُّجُوعَ إِلَى أَهْلِهِ إِذَا قَضَى حَاجَتَهُ

బాటసారి పని ముగిసిన వెంటనే ఇంటి ముఖం పట్టాలి

٩٨٤ - عن أَبي هُرَيرَةَ رَضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ قال: «السَّفَرُ قِطْعَةٌ مِنَ العَذَابِ؛ يَمْنَعُ أَحَدَكُمْ طَعَامَهُ، وَشَرَابَهُ وَنَوْمَهُ، فإذا قَضَى أَحَدُكُمْ نَهْمَتَهُ مِنْ سَفَرِهِ، فَلْيُعَجِّلْ إلى أَهْلِهِ». متفقٌ عليه. «نَهْمَتَه»: مَقْصُودَهُ.

984. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ప్రయాణం కూడా ఒక విధమైన శిక్షలాంటిదే. అది మనిషి నిద్రాహారాలకు అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల ప్రయాణీకుడు తన పని ముగిసిన వెంటనే ఇంటి ముఖం పట్టాలి. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఉమ్రా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రయాణంలో ఉన్నప్పుడు మనిషి తన భార్యాపిల్లలకు, ఆత్మీయులకు దూరంగా ఉంటాడు. దాంతోపాటు ప్రయాణంలో ఎన్నో ఇబ్బందుల్ని, విపరీతమైన అలసటను ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే ప్రయాణం కూడా ఒక విధమైన శిక్షలాంటిదేనని చెప్పబడింది. కనుక ప్రయాణీకుడు తన పని ముగిసిన వెంటనే ఇంటి దారి పట్టాలి.

176వ అధ్యాయం

١٧٦ - بَابُ اسْتِحْبَابِ الْقُدُومِ عَلَى أَهْلِهِ نَهَاراً وَكَرَاهَتِهِ فِي اللَّيْلِ لِغَيْرِ حَاجَةٍ

ప్రయాణం నుండి పగటిపూట ఇంటికి తిరిగి రావటం అభిలషణీయం. రాత్రివేళ తిరిగి రావటం అవాంఛనీయం

٩٨٥ - عن جابرٍ رَضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ قال: «إذَا أَطَالَ أَحَدُكُمُ الغَيْبَةَ فَلا يَطْرُقَنَّ أَهْلَهُ لَيْلاً». وفي روايةٍ أنَّ رسولَ اللهِ نَهَى أَنْ يَطْرُقَ الرَّجُلُ أَهْلَهُ لَيْلاً. متفقٌ عليه.

985. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : సుదీర్ఘ కాలంపాటు దూరంగా ఉండి ఇంటికి తిరిగివెళ్ళేవారు రాత్రిపూట వెళ్ళకూడదు.
వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) (ప్రయాణం నుండి) రాత్రివేళ తిరిగి రావద్దని వారించారు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉమ్రా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

٩٨٦ - وعن أَنسٍ رَضيَ اللهُ عنهُ قَالَ: كَانَ رسولُ اللهِ ﷺ لا يَطْرُقُ أَهْلَهُ لَيْلاً، وَكَانَ يَأْتِيهِمْ غُدْوَةً أَوْ عَشِيَّةً. متفقٌ عليه. «الطُّرُوقُ»: المَجِيءُ في اللَّيْلِ.

986. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణం నుండి తిరిగొస్తే, (అకస్మాత్తుగా) రాత్రివేళ ఇంటికి వెళ్ళేవారు కాదు. ఉదయం గాని, సాయంత్రం గాని వెళ్ళేవారు.
(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉమ్రా ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రయాణం నుంచి రాత్రివేళ ఇంటికి తిరిగి రాకూడదంటే ఇంట్లో వారికి తాము వస్తున్నామని ముందుగా తెలియజేయకుండా అకస్మాత్తుగా ఇంటికి రాకూడదని భావం. ఒకవేళ తమ రాక గురించి ఇంటివారికి ముందుగానే తెలియజేసి రాత్రివేళ ఇంటికి చేరుకుంటే అందులో అభ్యంతరకరమైన విషయమేమీ లేదు. సమాచార రంగం అభివృద్ధి చెందిన ప్రస్తుత కాలంలో ఈ ప్రవచనాన్ని ఆచరించటం మరింత సులభం అయిపోయింది.

177వ అధ్యాయం

١٧٧ - بَابُ مَا يَقُولُهُ إِذَا رَجَعَ وَإِذَا رَأَى بَلْدَتَهُ

ప్రయాణం నుంచి తిరిగొచ్చి తమ నగరాన్ని చూడగానే ఏమని ప్రార్థించాలి?

فِيهِ حديثُ ابْنِ عُمَرَ السَّابِقُ في باب تكبيرِ المُسافِرِ إذا صَعِدَ الثَّنَايَا.

ఇంతకు ముందు "ప్రయాణంలో మెరక ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు 'అల్లాహు అక్బర్' అంటూ వెళ్ళాలి" అనే అధ్యాయంలో వచ్చిన ఇబ్నె ఉమర్ (రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. *(967వ హదీసు)*

٩٨٧ - وعن أَنسٍ رَضيَ اللهُ عنهُ قال: أَقْبَلْنَا مَعَ النَّبِيِّ ﷺ، حَتَّى إذا كُنَّا بِظَهْرِ المَدِينَةِ قال: «آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ» فَلَمْ يَزَلْ يَقُولُ ذٰلِكَ حَتَّى قَدِمْنَا المَدِينَةَ. رواه مسلم.

987. హజ్రత్ అనస్ (రజి) కథనం : మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒకసారి ప్రయాణానికి వెళ్ళి తిరిగొచ్చాం. మేమంతా మదీనా నగర సమీపానికి చేరుకోగానే దైవప్రవక్త (సల్లం) "ఆయిబూన, తాయిబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన (మేము ప్రయాణం నుంచి తిరిగొస్తున్నవాళ్ళం, పాపాలమీద పశ్చాత్తాపపడేవాళ్ళం, ఆరాధించేవాళ్ళం, మా ప్రభువును స్తుతించేవాళ్లం)" అని పఠించటం మొదలు పెట్టారు. మదీనా చేరుకునే వరకూ ఆయన అవే పలుకులు పలుకుతూ ఉన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏదయినా ప్రయాణానికి వెళ్ళి తిరిగొచ్చినప్పుడు తమ నగర సరిహద్దులకు చేరుకోగానే పైన పేర్కొనబడిన వాక్యాలు పఠిస్తూ నగరంలోకి ప్రవేశించాలి.

178వ అధ్యాయం

١٧٨ - بَابُ اسْتِحْبَابِ اِبْتِدَاءِ الْقَادِمِ بِالْمَسْجِدِ الَّذِي فِي جِوَارِهِ وَصَلاَتِهِ فِيهِ رَكْعَتَيْنِ

ప్రయాణం నుంచి తిరిగొచ్చేవారు, ముందుగా తమ ఇంటికి దగ్గర్లో ఉన్న మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసుకోవటం అభిలషణీయం

٩٨٨ - عن كعب بن مالك رَضِيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ كانَ إذا قَدِمَ مِنْ سَفَرٍ بَدَأَ بالمَسْجِدِ فَرَكَعَ فِيهِ رَكْعَتَيْنِ. متفقٌ عليه.

988. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణం నుండి తిరిగొచ్చినప్పుడు ముందుగా మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసేవారు. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రయాణం నుండి క్షేమంగా, సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చినందుకు కృతజ్ఞతగా దైవసన్నిధికి వెళ్ళి స్వచ్ఛందంగా రెండు రకాతుల నమాజ్ చేయటం అభిలషణీయం. ప్రయాణం నుండి క్షేమంగా తిరిగి వచ్చినప్పుడు మనిషి సహజంగానే సంతోషిస్తాడు. సంతోష సమయాల్లో, ఆనంద ఘడియల్లో దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవటం, ఆయన ఘనతను, గొప్పదనాన్ని చాటడం విశ్వాసుల లక్షణం కదా!

179వ అధ్యాయం

١٧٩ ـ بَابُ تَحْرِيمِ سَفَرِ الْمَرْأَةِ وَحْدَهَا

స్త్రీలు ఒంటరిగా ప్రయాణించటం నిషిద్ధం

٩٨٩ ـ عن أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عنهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يَحِلُّ لامْرَأَةٍ تُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ تُسَافِرُ مَسِيرَةَ يَوْمٍ وَلَيْلَةٍ إِلَّا مَعَ ذِي مَحْرَمٍ عَلَيْهَا» متفقٌ عليه.

989. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : అల్లాహ్‌నూ, అంతిమదినాన్ని విశ్వసించే ఏ స్త్రీ కూడా ఒక పగలు ఒక రాత్రి వరకు జరిగే ప్రయాణం మహ్రమ్ పురుషులు వెంట లేకుండా చేయరాదు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1. ఈ హదీసులో ఒక పగలు, ఒక రాత్రి వరకు జరిగే ప్రయాణమని ఉంది. వేరొక హదీసులో రెండు పగళ్లు, రెండు రాత్రుల వరకు జరిగే ప్రయాణమని చెప్పబడింది. ఇంకొక ఉల్లేఖనంలో మూడు పగళ్లు, మూడు రాత్రుల ప్రస్తావన ఉంది. అందుకే పండితులు, ఇక్కడ ఎన్ని రోజులనే విషయం ముఖ్యం కాదు. వ్యవహారంలో 'ప్రయాణం' అనబడేంత దూరం స్త్రీలు ఒంటరిగా ప్రయాణించరాదని అంటున్నారు.
2. కొంతమంది విద్వాంసులు ఈ ఆదేశం వాజిబ్ (తప్పనిసరి) కాని ప్రయాణాలకు సంబంధించినదని అభిప్రాయపడుతున్నారు. వీరి అభిప్రాయం ప్రకారం స్త్రీ తను విధిగా చేయవలసిన ప్రయాణానికి ఒంటరిగానయినా బయలుదేరవచ్చు. ఉదాహరణకు స్త్రీకు స్తోమత ఉండి, తను హజ్ చేయటం విధి అయిపోతే, తనకు మహ్రమ్ బంధువులెవరూ లేనిపక్షంలో లేక వారు తన వెంట రాలేకపోయినపక్షంలో ఆమె విశ్వసనీయులైన ఇతర మహిళలతోపాటు హజ్ యాత్రకు వెళ్ళవచ్చు. దీనికి భిన్నంగా మరికొంతమంది పండితులు ఎలాంటి ప్రయాణానికయినా స్త్రీ ఒంటరిగా వెళ్ళటం నిషిద్ధమని అంటున్నారు.

   హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మాలై) 'ఫత్‌హుల్ బారీ' గ్రంథంలో ఈ రెండు అభిప్రాయాల గురించి కూలంకషంగా చర్చించారు. అయితే ఆయన ఈ రెండు అభిప్రాయాల్లో దేనినీ సమర్థించలేదు. నాకున్న పరిమిత జ్ఞానం ప్రకారం తొలి అభిప్రాయాన్ని ఆచరించటానికి షరీఅత్‌లో అనుమతి ఉందని నా అభిప్రాయం.

(వివరాల కోసం చూడండి, ఫత్‌హుల్ బారీ గ్రంథంలోని హజ్ ప్రకరణంలో 'స్త్రీల హజ్ యాత్ర' అధ్యాయం, ఫిక్‌హుస్సున్నహ్ గ్రంథం)

3. భర్త మరియు స్త్రీని వివాహం చేసుకోవటం ఎన్నటికీ ధర్మసమ్మతం కాని ఆమె పురుష బంధువులు 'మహ్రమ్‌లు' అనబడతారు. ఉదా : తండ్రి, కొడుకు, సోదరుడు, సోదర కుమారుడు, సోదరి కుమారుడు, అలాగే పాల సంబంధీకులైన తండ్రి, కొడుకు, సోదరుడు, సోదరకుమారుడు, సోదరి కుమారుడు. ఇంకా తన కూతురితో రతి సంబంధమేర్పరచుకున్న అల్లుడు. వీరు తప్ప ఇతరుల వెంట స్త్రీ ఒంటరిగా ప్రయాణించరాదు.

٩٩٠ - وعن ابن عباس رَضِيَ اللهُ عنهما أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يقولُ: «لَا يَخْلُوَنَّ رَجُلٌ بِامْرَأَةٍ إِلَّا وَمَعَهَا ذُو مَحْرَمٍ، وَلَا تُسَافِرُ المَرْأَةُ إِلَّا مَعَ ذِي مَحْرَمٍ» فقالَ لَهُ رَجُلٌ: يا رسولَ اللهِ! إِنَّ امْرَأَتِي خَرَجَتْ حَاجَّةً، وَإِنِّي اكْتُتِبْتُ في غَزْوَةِ كَذَا وَكَذَا؟ قال: «انْطَلِقْ فَحُجَّ مَعَ امْرَأَتِكَ» متفقٌ عليه.

990. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు : ఏ పురుషుడూ పర స్త్రీతో ఏకాంతంలో గడపకూడదు - వారి వెంట మహ్రమ్ పురుషుడు ఉన్నప్పుడు తప్ప. అలాగే ఏ స్త్రీ కూడా తన వెంట మహ్రమ్ వ్యక్తి తోడు లేకుండా ఒంటరిగా ప్రయాణించ కూడదు.

ఒక వ్యక్తి అది విని, "దైవప్రవక్తా! ఫలానా యుద్ధంలో పాల్గొనేవారిలో నా పేరు నమోదు చేయబడింది. నా భార్యేమో హజ్ యాత్రకు వెళ్తోంది మరి?" అని సందేహపడ్డాడు. దానికాయన, "అయితే నువ్వు కూడా ఆమె వెంట వెళ్ళి హజ్ యాత్ర చెయ్యి" అని చెప్పారు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక స్త్రీ తనకు తోడుగా భర్తగాని ఇతర మహ్రమ్ పురుషుడు గాని లేనప్పుడు పర పురుషునితో ఏకాంతంలో గడపటం చాలా ప్రమాదకరం. మానవుల మీద వల విసరటానికి సైతాన్ అలాంటి సందర్భాలను సువర్ణావకాశాలుగా భావిస్తాడు. ఏకాంతంలో ఉన్న స్త్రీ పురుషుల్లో

ఏ ఒక్కరయినా షైతాన్ వేసే వలలో చిక్కుకోవచ్చు. అలాంటి ఘోరమేదీ జరగకపోయినా కనీసం జనం వారిని అనుమానించనయినా అనుమానిస్తారు. గోరంతని కొండంతగా చేసి ప్రచారం చేస్తారు. దానివల్ల వారు సమాజంలో తలెత్తుకు తిరగలేని పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే ఇస్లామీయ షరీఅత్ అలాంటి సామాజిక నేరాలకు ఆదిలోనే అడ్డుకట్టవేయాలని నిశ్చయించి పరాయి స్త్రీ పురుషులు ఏకాంతంలో గడపరాదని తీవ్రంగా వారించింది.

మహ్రమ్ పురుషుడు వెంట లేకుండా స్త్రీ ఎక్కడికీ ప్రయాణం చేయరాదని వాదించేవారు పై హదీసునే నిదర్శనంగా చూపెడుతున్నారు. మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో స్త్రీ ఒంటరిగానయినా ప్రయాణం చేయగలదని నమ్మేవాళ్ళు పై హదీసును స్త్రీ ఒంటరిగా ప్రయాణించటం ఉత్తమం కాదన్న భావంలో తీసుకుంటున్నారు. ఏది ఎలా ఉన్నా ఇంతకు ముందు ముఖ్యాంశాల్లో చెప్పబడినట్లు స్త్రీ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో విశ్వసనీయమైన మహిళా ప్రయాణ బృందాలతోపాటు హజ్ యాత్రకు వెళ్ళవచ్చు. అయితే ఆ ప్రయాణంలో తను ఎలాంటి ఉపద్రవానికీ లోనుకానని పరిపూర్ణ ఆత్మవిశ్వాసంతో ఉండాలి. అలాంటప్పుడు ఆమె మహ్రమ్ తోడు లేకుండానయినా తప్పనిసరి ప్రయాణాలు చేయవచ్చు. షాఫయీ అనుయాయుల దృక్పథం కూడా ఇదే!

దైవ కృపవల్ల రియాజుస్సాలిహీన్ గ్రంథం మొదటి సంపుటి అనువాదం, ముఖ్యాంశాల వివరణలు పూర్తయ్యాయి. రెండవ సంపుటి మహత్యాల ప్రకరణం - దివ్య ఖుర్ఆన్ పారాయణ మహత్యానికి సంబంధించిన అధ్యాయంతో మొదలవుతుంది.

హదీసు కిరణాలు (రియాజుస్సాలెహీన్) - 2

[తెలుగు]

رياض الصالحين - 2

[اللغة التلغو]

రబువ జాలియాత్

الجاليات بالربوة

ఇమాం నవవీ

إمام نووي

అనువాదం : - ఎస్. ఎమ్. రసూల్ షర్ఫీ

ترجمة: - س.م.رسول رفي

పునర్విమర్శ : ముహమ్మద్ కరీముల్లాహ్


مراجعة: محمد كريم الله

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com


بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు
అపార కృపాశీలుడు అయిన
అల్లాహ్ పేరుతో...

హదీసు కిరణాలు

(రియాజుస్సాలిహీన్)

(రెండవ సంపుటం)

సంకలనం

ఇమామ్ అబూ జకరియా యహ్యా బిన్ షరఫ్ నవవీ (రహ్మాలై)

ఉర్దూ అనువాదం, వ్యాఖ్యానం

హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్

తెలుగు అనువాదం

హాఫిజ్ ఎస్.ఎమ్. రసూల్ షర్ఫీ

ప్రకాశకులు

ట్రూత్ పబ్లికేషన్స్

హైదరాబాద్ - 59, ఎ.పి. ఇండియా

Hadeesu Kiranaalu (Part -2)

Riyaz-us-Saaliheen (Telugu)

Compiled by:

Imam Abu Zakaria Yahya Bin Sharaf Navavi (RAH)

Urdu Translation by:

Hafiz Salahuddin Yousuf

Telugu Translation by:

Hafiz S.M. Rasool Sharfi

Edited by:

Mohd. Azeez-ur- Rahman

First Edition	:	**August 2007**
Copies	:	**2000**
Price	:	**Rs. 300/-**
Typeset at	:	**Al Baseer Graphics** Hyderabad. Ph:9441055065
Printed at	:	**Sai Krishna Graphics** Hyderabad. Ph:9441184732
Binding at	:	**M. Narsimulu & Sons,** Hyderabad. Ph: 24751839
Published by	:	**Truth Publications** Near Ujalesha Masjid, Sayeedabad, Hyderabad - 59. Ph: 24551559, 24557976, 24528950

కృతజ్ఞతాంజలి!

'రియాజుస్సాలిహీన్' అనేది ఓ విశ్వ విఖ్యాత హదీసు సంకలనం గ్రంథం. క్రీ. శ. 7వ శతాబ్దంలో ప్రఖ్యాత ఇస్లాం తత్వవేత్త, విద్వాంసులు అబూ జకరియా యహ్‌యా బిన్ షరఫ్ నవవీ (రహ్మాలై) గారి చేత సంకలనం చేయబడిన ఈ హదీసు గ్రంథం నేటికి కూడా ముస్లిం సమాజంలో గొప్ప ఆదరణకు నోచుకుంటోంది. ఈ గ్రంథ ప్రామాణికత మీద, దీని ప్రాముఖ్యత మీద యావత్తు ముస్లిం సమాజం ఏకాభిప్రాయాన్ని కలిగి ఉందని చెప్పటంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ గ్రంథం ఇంత గొప్పగా జనాదరణ పొందటానికి కారణం ఇమామ్ నవవీ (రహ్మాలై) గారు ఇందులో ముత్యాలు, రతనాల వంటి హదీసులను పొందుపరిచారు.

ఇంత గొప్ప గ్రంథాన్ని " హదీసు కిరణాలు" అనే పేరుతో తెలుగులో ప్రచురించే సౌభాగ్యం మాకు కలగటం నిజంగా దైవానుగ్రహం. అందుకు మేము ఆయనకు ఎంతగా కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే. ఈ పుస్తకంలోని సుగుణాలన్నీ అల్లాహ్ తరపు నుంచి వచ్చినవి. లోపాలు మా స్వయంకృతాలు.

అల్లాహ్ ఈ సత్కార్యంలో పాలుపంచుకున్న వారందరికీ ఇహపరాల్లోనూ గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక! (ఆమీన్)

- ముహమ్మద్ సైఫుద్దీన్

ప్రెసిడెంట్, ట్రూత్ పబ్లికేషన్స్.

ఆశీర్వచనాలు

భాష అన్నది అభిప్రాయాల వెల్లడికి సాధనం. ఆ సాధనాన్ని వినియోగించుకుని ఏ విషయాన్నయినా వెల్లడించవచ్చు, దేన్నయినా ప్రచారం చేయవచ్చు, ఏ దుష్ప్రచారమయినా చేయవచ్చు. ప్రకృతి ప్రసాదించిన సాధనాలను మానవ శ్రేయానికీ, మానవ సౌఖ్యానికీ, మానవ సాఫల్యానికీ వినియోగించిన వ్యక్తి ఎవరయినా సరే మానవుల్లో ఉత్తమ శ్రేణికి చెందిన వాడవడంలో ఎటువంటి సందేహమూ లేదు. మిత్రులు, సత్యపథ సహచరులు ఎస్. ఎమ్. రసూల్‌గారు అటువంటి ఉత్తమ లక్షణాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి అనడం అతిశయోక్తి కాదు.

ఎస్. ఎమ్. రసూల్ పిన్న వయసులోనే ధర్మమార్గాన తాఁనడవటమే కాక, ధర్మపథ చిహ్నాలను తోటి మానవ సోదరులకు సయితం పరిచయం చేయాలన్న తపన గలవారు. ఈ భావన, తపన, ఆవేదన ఎంతయినా శ్లాఘనీయం. దైవం వీటిలో మరింత వృద్ధిని అనుగ్రహించుగాక! లోగడ రసూల్ ధార్మిక పుస్తకాలు కొన్నింటిని తెలుగులో అందజేసినా తొలిసారిగా ఈయన 'హదీసు' వచనాలను ఆంధ్రీకరించేందుకు పూనుకుని చాలా మటుకు సఫలీకృతులయ్యారనే నేను చెప్పగలను. దైవం ఈయన కలంలో ఇతోధిక శక్తిని ప్రసాదించుగాక!

'రియాజుస్సాలిహీన్' అనే హదీసు సంకలన గ్రంథాన్ని 'హదీసు కిరణాలు' అనే పేరుతో తెలుగు ప్రజలకు అందజేస్తున్నారు ఎస్. ఎమ్. రసూల్. అన్ని విధాలా ప్రోత్సాహానికీ, ప్రోద్బలానికి అర్హులు. అల్లాహ్ ఈయనకు, శక్తితోపాటు సద్బుద్ధినీ సదా తోడుగా కొనసాగనివ్వాలని ప్రార్థిస్తున్నాము.

హైదరాబాద్
23-11-2005

- ఎస్.ఎమ్. మలిక్
గౌరవ సంపాదకులు, 'గీటురాయి'

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

గ్రంథ పరిచయం

ఇన్నల్ హమ్‌ద లిల్లాహ్. నహ్‌మదుహూ వ నస్తయీనుహూ వ నస్తగ్‌ఫిరుహూ వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి ఆమాలినా మైంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహ్. వమైంయ్యుజ్‌లిల్ ఫలా హాదియ లహ్. వ అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీకలహూ వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహ్. సల్లల్లాహు అలైహి వ సల్లం. అమ్మాబాద్ :

ఇస్లాం ధర్మం సంపూర్ణ జీవన విధానం. యావత్ ప్రపంచ మానవాళి మార్గ దర్శకత్వం కోసం పరమప్రభువైన అల్లాహ్ తరపు నుంచి అవతరించిన నిజధర్మం. ఈ ధర్మాన్ని అర్థం చేసుకోవటంలో, దాని బోధనల గురించి తెలుసుకోవటంలో రెండు వస్తువులు ప్రధాన భూమికను పోషిస్తాయి. ఒకటి : దివ్య ఖుర్‌ఆన్. రెండు : దైవప్రవక్త (సల్లం) గారి సున్నత్ అనగా హదీసులు. ఈ రెండింటి మూలం ఒక్కటే. అదే దైవవాణి (వహీ).

> "అతను (అంటే ముహమ్మద్ - సల్లం) తన మనోవాంఛలను అనుసరించి చెప్పటం లేదు. ఇది ఒక వహీ, అతనిపై అవతరింపజేయబడుతుంది."
> *(నజ్మ్ సూరా : 3, 4 సూక్తులు).*

వహీ అనేది అల్లాహ్ తరపు నుంచి ప్రవక్తలపై అవతరిస్తుంది. ప్రపంచంలో మానవాళి మార్గదర్శకత్వం కోసం పంపబడినవారు దైవప్రవక్తలు. వీరి సంఖ్య ఖచ్చితంగా ఎంతో అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. అయితే ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్త పుట్టాడన్నది ఎవరూ తిరస్కరించలేని నిజం.

> "మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము : అల్లాహ్‌ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి." *(నహ్ల్ సూరా : 36)*

ఆ ప్రవక్తల పరంపరలో అందరికంటే చివర్లో ప్రభవించినవారే ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం. ఆయన ప్రపంచమంతటి కోసం కారుణ్యమూర్తిగా, అంతిమ దైవప్రవక్తగా పంపబడ్డారు.

"ముహమ్మద్! ఇలా ప్రకటించు : మానవులారా! నేను మీ అందరి వైపునకు వచ్చిన అల్లాహ్ సందేశహరుణ్ణి." *(ఆరాఫ్ సూరా : 157వ సూక్తి)*

ఆయన తర్వాత ఇక ప్రళయం వరకూ మరే ప్రవక్తా రాడు. కనుక ఆయన ధర్మాన్ని పరిపూర్ణం చేయటం జరిగింది.

"ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేశాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. మీ కొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను." *(మాయిదా సూరా : 3వ సూక్తి)*

ఈ ధర్మంలో ఎలాంటి హెచ్చుతగ్గులు జరగకుండా ఉండటానికి దీనిని కాపాడే బాధ్యత కూడా అల్లాహ్ స్వయంగా తీసుకున్నాడు.

"ఈ జ్ఞాపికను మేము అవతరింపజేశాము. స్వయంగా మేమే దానిని రక్షిస్తాము." *(హిజ్ర్ సూరా : 9వ సూక్తి)*

దీనిద్వారా బోధపడేదేమిటంటే ఇస్లాం ఒక పరిపూర్ణమైన, సురక్షితమైన జీవన సంవిధానం. అది దైవవాణి (వహీయె ఇలాహి) ఆధారంగా రూపొందింది. దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు దైవవాణే. అలాగే దైవప్రవక్త (సల్లం) ఖుర్‌ఆన్‌కు చెప్పిన వివరణలు, ప్రజలకు అనుసరించమని చెప్పిన బోధనలు కూడా వహీ ఆధారంగా చెప్పినవే.

ఇస్లాం ధర్మం ప్రపంచవాసులందరిది. కనుక దీని బోధనల్లో ఒక విధమైన సమతౌల్యం, సమగ్రత కనిపిస్తుంది. బహుశా అందుకేనేమో ప్రపంచంలో నిశితబుద్ధితో ఆలోచించేవాడెవడైనా ఈ ధర్మాన్ని సులభంగా అర్థం చేసుకొని ఆచరించగలడు. ఇది విశ్వ ప్రభువు నిర్ణయించిన ధర్మం కనుక ఇందులో భౌగోళిక, వంశప్రాతిపదికలపై మానవులను విభజించటం జరగలేదు. పైగా ఈ ధర్మంలో విశ్వాసానికి, సిద్ధాంతానికి, నీతి నడవడికలకు అత్యంత ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వబడింది.

"మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుని నుండి, ఒకే స్త్రీ నుండి సృజించాము. తరువాత మీరు ఒకరినొకరు పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞానం కలవాడు, సకల విషయాలూ తెలిసినవాడును." *(హుజురాత్ : 13)*

ఈ పవిత్ర ధర్మాన్ని ఆచరించటానికి దైవప్రవక్త (సల్లం) ను ఆదర్శమూర్తిగా పరిగణించటం జరిగింది. ఆయనగారి ఉత్తమ ఆదర్శాన్ని ఎల్లప్పుడూ దృష్టిలో పెట్టుకొని మసలుకోవటం, ఆయనగారి నైతికతా నడవడికల అద్దంలో చూసుకొని తమల్ని తాము సంస్కరించుకోవటం ముస్లింలకు విధి అయింది.

"వాస్తవంగానే అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉంది; అంతిమ దినంపై ఆశలు పెట్టుకొని అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే ప్రతి వ్యక్తికి." *(అహ్‌జాబ్ సూరా : 21)*

దైవప్రవక్త (సల్లం) గారి రేయింబవళ్ల దినచర్యలు, వ్యక్తిగతమైన సామూహికమైన జీవితానికి సంబంధించిన ప్రతి విషయం భద్రపరచబడి ఉంది. ప్రపంచంలోని మరే సంస్కర్త లేక నాయకుని లేక నేత యొక్క జీవితమూ ఈ విధంగా భద్రపరచబడిలేదు. ఎవరూ తిరస్కరించలేని సత్యమిది. దీనికిగల ముఖ్యకారణమేమిటంటే దైవప్రవక్త (సల్లం)ను అనుసరించనిదే ఎవరూ ఇస్లాం పరిధుల్లో ఉండలేరు. ఒక వ్యక్తి ముస్లిం అవటానికి అతను దైవప్రవక్త అడుగుజాడల్లో నడవటం చాలా అవసరం.

"విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు విధేయత చూపండి, ప్రవక్తకు విధేయత చూపండి. మీ పనులను వృధా చేసుకోకండి." *(ముహమ్మద్ : 33)*

"ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు : మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించే వాడు, అనన్యంగా కరుణించేవాడూను." *(అలి ఇమ్రాన్ : 31)*

అనుసరణ కోసం విద్యాజ్ఞానాలు చాలా అవసరం. ఫలానా విషయంలో దైవప్రవక్త ఆదేశం ఏమిటీ? ఆయన ఆచరణ ఏమిటి? అన్నది తెలుసుకున్నప్పుడే ఆయన్ని అనుసరించటానికి వీలవుతుంది. అంటే దైవప్రవక్త (సల్లం)ను అనుసరించటానికి హదీసు విద్య, ముస్లిం అవటానికి, పరలోకంలో ముక్తి పొందటానికి దైవప్రవక్త అనుసరణ చాలా ముఖ్యమన్నమాట. కాని మరోవైపు ప్రపంచంలోని ఏ గొప్ప సంస్కర్తకూ ఆ స్థానం లేదు. అతని జీవితంలోని ఒక కోణం గౌరవప్రదంగా ఉంటే మిగతా కోణాలన్నీ చీకటిగా ఉంటాయి. ఒకరి జీవిత చరిత్రలోని కొంతభాగం గుర్తుంటే మిగతా భాగమంతా అనామకంగా ఉంటుంది. ఒకరి జీవితంలోని బయటి జీవితం విజయవంతంగా కనపడినా గృహస్తు జీవితం మాత్రం విఫలమై ఉంటుంది. కనుక అటువంటి నాయకులు ఏ కారణాల చేతనయితే ఖ్యాతి గడించారో కేవలం ఆ కారణాల వైపు మాత్రమే ప్రజలు

తమ దృష్టిని కేంద్రీకరించారు. వాటిని మాత్రమే గుర్తుపెట్టుకున్నారు. మిగతా జీవితం మొత్తాన్ని వదలిపెట్టేశారు. కాని దైవప్రవక్త (సల్లం) జీవితం అన్ని విధాలుగా విజయ వంతమైనది. అత్యున్నత ఆదర్శప్రాయమైనది. కనుక ఆయన జీవితంలోని ప్రతి కోణం సురక్షితంగా ఉంది. అదీగాక ధర్మాన్ని అర్థం చేసుకోవటంలో, దాన్ని ఆచరించటంలో కూడా ఆయన సున్నతు (జీవన విధానం) ప్రధాన భూమికను పోషిస్తుంది. అందుచేత ఆయన జీవితాన్ని భద్రపరచటానికి అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి. ఆయన జీవితంలో జరిగిన చిన్న పెద్ద సంఘటలన్నింటిని, ఆయన ఆజ్ఞల్ని, అనుజ్ఞల్ని మొదలగు వాటినన్నింటిని ఆయన సహచరులు గుర్తుపెట్టుకున్నారు. తమ జీవితాలను కూడా వాటికి అనుగుణంగా తీర్చిదిద్దుకున్నారు. అంతేగాకుండా వాటిలో ఎలాంటి హెచ్చుతగ్గులు చేయకుండా వాటిని యథాతథంగా తర్వాతి తరాల వారికి అందజేశారు. పైగా దైవప్రవక్త (సల్లం)ను అనుసరించాలన్న వారి విపరీతమైన కోరికే వారిని హదీసులను గుర్తుపెట్టుకునేందుకు దోహదం చేసింది. అందుకే ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మలై) ఇలా అన్నారు : హదీసులను గుర్తుపెట్టుకోవటానికి అత్యంత మంచి పద్ధతి వాటిని అనుసరించటం. ఆచరణ ఎంత ఎక్కువగా ఉంటే విషయాలు కూడా అన్ని ఎక్కువగా గుర్తుంటాయి. విషయపరిజ్ఞానం కూడా అంత పరిపక్వత నొందుతుంది.

దైవప్రవక్త సహచరులు కొందరు తమ అవసరాన్నిబట్టి దైవప్రవక్త (సల్లం) గారి బోధనల్ని రాసి భద్రపరచుకునేవారు. ఆ కాలంలో అరబ్బు దేశంలో వ్రాతపని అరుదుగా ఉండేది. వారు ఎక్కువగా తమ జ్ఞాపక శక్తినే నమ్ముకునేవారు. అరబ్బు చరిత్ర గురించి తెలిసిన వాడెవడైనా వారి ఈ అలవాటుని ధృవీకరిస్తాడు. అదీగాక దైవప్రవక్త (సల్లం) నుంచి హదీసులను నకలు చేసిన ఆయన సహచరుల సంఖ్య కూడా పరిమితంగా లేదు. దైవప్రవక్త (సల్లం) గారి వార్ధక్యంలోనైతే వారి సంఖ్య వేలకు దాటిపోయింది. వారిలో ఎవరైనా ఏ విషయాల్లోనైనా తప్పు చేస్తే అతన్ని సరిదిద్దటానికి ఎంతోమంది సహచరులు ఉండేవారు. ముఖ్యమైన వ్యవహారాల గురించి చర్చలు జరిపి సరైన నిర్ణయాలు తీసుకోవటం కోసం సమావేశాలు కూడా జరుగుతుండేవి. ముఖ్యంగా హజ్రత్ ఉమర్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలోనయితే ఇలాంటి ఎన్నో సమావేశాలు జరిగాయి. ఎప్పుడైనా ఏ ముఖ్య వ్యవహారంలోనైనా సీనియర్ సహాబీల అవసరం ఏర్పడవచ్చు కనుక హజ్రత్ ఉమర్ (రజి) తాను ఖిలాఫత్ బాధ్యతలు చేపట్టిన ప్రారంభకాలంలో సీనియర్ సహాబీ లెవరూ ప్రభుత్వ అనుమతి లేకుండా, అత్యవసర పరిస్థితుల్లోనే తప్ప ఖిలాఫత్ ముఖ్య పట్టణాన్ని వదలి బయటికి వెళ్ళరాదని ఉత్తర్వులు జారీ చేశారు. తర్వాత ఆ సీనియర్ సహాబీల పర్యవేక్షణలో తాబయీన్లతో కూడిన ఒక పెద్ద, అత్యంత ప్రతిభావ్యుత్పత్తులు గల ఒక శిష్యగణం తయారయింది. వారంతా చాలా క్రమబద్ధతతో హదీసుల సేకరణ,

సంకలన కార్యాల కోసం బాగా కృషిచేశారు. ఆ కాలంలో ముఖ్యమైన హదీసు గ్రంథాలెన్నో సంకలనం చేయబడ్డాయి. ఉదా : సహీఫయె హుమామ్ ఇబ్నె మంబహ్ (హి.శ. 132). దీనిని ప్రముఖ దైవప్రవక్త సహచరులు హజ్రత్ అబూ హురైరా (రజి) గారి శిష్యులు సంకలనం చేశారు. అలాగే సహీఫయె సయీద్ బిన్ అరూబ (హి.శ. 156), సహీఫయె రబీ బిన్ సబీహ్ (హి.శ. 160). తర్వాత ముఅత్తా ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (హి.శ. 179), వీటి తర్వాత సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం, అబూ దావూద్ మొదలగు ఎన్నో హదీసు గ్రంథాలు క్రోడీకరించబడ్డాయి. ఇక్కడ మచ్చుకు ప్రారంభకాలంలో సంకలనం చేయబడిన కొన్ని గ్రంథాల పేర్లు మాత్రమే పేర్కొనబడ్డాయి. హదీసు విద్యకు పునాదులుగా భావించబడే ఈ మూలగ్రంథాల్లో ఆ గ్రంథకర్తల నుంచి దైవప్రవక్త (సల్లం) వరకు ఆయా హదీసులను అందజేసిన వారందరి పేర్లూ నమోదు చేయబడి ఉన్నాయి. ఆ ఆధారాల ప్రాతిపదిక మీదే హదీసు యొక్క ప్రామాణికత, అప్రామాణికతల గురించి చర్చించటానికి వీలయింది. తర్వాత ఆ మూల గ్రంథాల నుంచే కొన్ని ఉపశీర్షికలతో ఇతర అనేక గ్రంథాలు సంకలనం చేయబడ్డాయి. వాటి గ్రంథకర్తలు వాటిలో తమ అభిరుచికి, అవసరాలకు అనుగుణంగా హదీసులను పొందు పరిచారు. బులూగుల్ మరామ్, రియాజుస్సాలిహీన్, మిష్కాత్ మొదలగు గ్రంథాలన్నీ ఆ కోవకు చెందినవే. ఈ గ్రంథాల్లో ప్రతి హదీసు చివర్లో, దాని ఆధారాలు, శాస్త్రపరంగా దాని ప్రామాణికతలు కూడా పేర్కొనబడ్డాయి. ఇటువంటి గ్రంథాల మూలంగా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ జ్ఞానం ంచటానికి వీలయింది. ధర్మ విషయాలు అర్థం చేసుకోవటం సులభమయింది. ఈ గ్రంథాలను సంకలనం చేసినవారు హదీసు విద్యలో ఆరితేరినవారు. వేలాది హదీసుల్లో నుంచి వారు వీటిని సేకరించారు. కనుక ఒక సామాన్య వ్యక్తి తనకు అవసరమైన విషయాలు హదీసు భాండాగారాల్లో వెతుక్కునే బదులు ఈ సంకలన గ్రంథాల ద్వారా గ్రహించటం అత్యంత సులభమై పోయింది. వీటిలో కొన్ని గ్రంథాలకు విపరీతమైన ఖ్యాతి లభించింది. అలాంటిదే ఈ రియాజుస్సాలిహీన్ గ్రంథం. దీని ద్వారా దైవంతో అనుబంధం, పరలోక చింతనా మార్గాలు సుగమం అయ్యాయి. సామాన్యులు, ప్రముఖులు, పండితులు, విద్యార్థులందరి నుంచి ఈ గ్రంథానికి గొప్ప ఆదరణ లభించింది.

రియాజుస్సాలిహీన్ : ఎవడైనా దైవప్రవక్త (సల్లం) గారి విధానానికి అనుగుణంగా జీవితం గడపదలచుకుంటే ఆయనగారి దైనందిన కార్యక్రమాల గురించి తెలుసుకోవటం కోసం "రియాజుస్సాలిహీన్" ఎలాంటి హదీసుల సంకలనమంటే దానిద్వారా మనిషి చాలా వరకు తన అవసరాన్ని తీర్చుకోగలడు. హదీసు విజ్ఞాన జగత్తులో హి.శ. 7వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ధర్మపండితులు, హదీసువేత్త ఇమామ్ అబూ జకరియ్యా

యహ్‌యా బిన్ షరఫ్ నవవీ (హి.శ. 631 - 676) ఈ గ్రంథాన్ని సంకలనం చేశారు. ఆ కాలంలోని సుప్రసిద్ధ పండితులు, గొప్ప గొప్ప హదీసువేత్తలు సైతం ఆయన జ్ఞానాన్ని, పరిశోధనను, ఆయనగారి ధర్మపరాయణతను వేనోళ్లా పొగిడారు. ఆయన ఖ్యాతి సిరియా నుంచి మొదలై మొత్తం ఇస్లామీయ జగత్తులో వ్యాపించింది. ఆయన గ్రంథాలకు అన్నిచోట్లా గొప్ప ఆదరణ లభించింది. హదీసు జ్ఞానఖనుల్లో పరివ్యాప్తమై ఉన్న వేలాది హదీసుల నుంచి ఆయన ఈ సంకలనాన్ని తయారుచేశారు. ఇందులో మొత్తం 1894 హదీసులు ఉన్నాయి. అవి విశ్వాసాలు, చిత్తశుద్ధి మొదలుకొని దైవప్రవక్త (సల్లం) గారి విధానానికి అనుగుణంగా జీవితం గడపటం వరకు అన్ని విషయాల్లోనూ మనిషికి మార్గదర్శకత్వం వహిస్తాయి. దేవుని హక్కులు, దాసుల హక్కులు, ఆచరణల మహత్త్యం, చెడుల పట్ల ఏవగింపు, ఆత్మ నిగ్రహం, ధార్మిక - ప్రాపంచిక కర్తవ్యాల మధ్య సమతౌల్యం మొదలగు విషయాలకు సంబంధించిన హదీసులు వివిధ శీర్షికల క్రింద పొందుపరచ బడ్డాయి. ఇమామ్ నవవీగారు తాను రాసిన ఈ గ్రంథంలో ప్రతి అధ్యాయం క్రింద సదరు శీర్షికకు సంబంధించిన దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు కొన్ని ప్రస్తావించారు. తర్వాత దానికే సంబంధించిన మరికొన్ని హదీసులు పేర్కొన్నారు. వీటిలో ఎక్కువ హదీసులు సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోనివే. మిగతావి ఇతర హదీసు గ్రంథాల్లోనివి. ఆ హదీసులతో పాటు వాటి ఆధారాలు కూడా ఇవ్వబడ్డాయి. మక్తబా దారుస్సలామ్, రియాద్, సవూదీ అరేబియా వారు హదీసును చదవగానే దాని సారాంశం పూర్తిగా బోధపడాలనీ, ప్రజలకు, విద్యార్థులకు హదీసుల్ని అర్థం చేసుకోవటంలో ఇబ్బందులేమీ కలగకుండా ఉండాలని ఈ పుస్తకం మీద మరింత కృషిచేసి ఇందులో ఆచూకీ గ్రంథాల పేర్లు, ముఖ్యాంశాలు, వివరణలు జోడించారు. ఈ పనిలో సుప్రసిద్ధ ధర్మపండితులు హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ (లాహోర్)గారు ఎంతగానో శ్రమించారు. ఆయనగారు దివ్య ఖుర్‌ఆన్ గ్రంథానికి కూడా "అహ్‌సనుల్ కలామ్" అన్న పేరుతో వ్యాఖ్యానం రాసి వున్నారు. అది ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఖుర్‌ఆన్ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ప్రచురిత మయ్యింది.

తెలుగులో ఈ గ్రంథాన్ని వెలువరించదలచినప్పుడు వివరణలు, సారాంశాలు ప్రామాణికమైనవిగా, సర్వజనామోద యోగ్యంగా ఉండాలని అందులో ఎలాంటి లుకలుకలు, ప్రమాణబద్ధంకాని విషయాలు ఉండకూడదని ఆ దారుస్సలామ్ ద్వారా ప్రచురితమైన మూలగ్రంథప్రతిని దృష్టిలో పెట్టుకోవటం జరిగింది.

ఇంత ముఖ్యమైన గ్రంథాన్ని తెలుగులో తర్జుమా చేయించి ప్రచురిస్తున్నందుకు మాకు కేవలం ఆనందమే కాదు రెట్టింపు ఆనందం కలుగుతోంది. ఎందుకంటే మా విద్యాలయం "జామిఅతుల్ ఖుర్‌ఆన్" నుంచే పట్టభద్రుడైన ఒక విద్యార్థి ఈ గ్రంథాన్ని

తెలుగులోకి అనువదించాడు. నిజానికి జామియా నుంచి పట్టభద్రులయ్యే విద్యార్థులు షరీఅత్ జ్ఞానంతోపాటు ఆధునిక విద్య అనగా ధార్మిక విద్యతోపాటు ప్రాపంచిక విద్యల్లోనూ ప్రవేశం కలవారై ఉండాలనీ, ప్రాంతీయ భాషల్లో ధర్మసేవ చేయటానికి అర్హత కలవారై ఉండాలన్న ఉద్దేశ్యంతోనే జామిఅతుల్ ఖుర్ఆన్ విద్యాలయం స్థాపించబడింది. ఉర్దూలో ధర్మసేవ చేస్తున్న ఉలమాలకు కొదువ లేదు. కాని షరీఅత్ విద్య మీద పట్టును కలిగి ఉండి దాంతోపాటు ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం గల పండితులు మాత్రం చాలా తక్కువ మంది ఉన్నారు. అల్లాహ్ కృషివల్ల ఈ సంస్థ నుంచి ఇంతకు ముందు ఇతర పుస్తకాలు కూడా తెలుగు భాషలో వెలువరించబడి తెలుగు జనావళి మన్ననలు అందుకున్నాయి. ఈ విద్యాలయ సంస్థాపకులు హాఫిజ్ వ ఖారీ ముహమ్మద్ తఖీయుద్దీన్ (అలైహిర్రహ్మా) గారు ఈ విద్యాలయ నిర్మాణం కోసం, దీని అభివృద్ధికోసం శాయశక్తులా కృషి చేశారు. అహర్నిశలూ శ్రమించారు. బహుశా ఇది ఆయన మరియు ఆయన సహాయకుల చిత్తశుద్ధి ఫలితమేనేమో.... అచిర కాలంలోనే ఈ జామియాకు ఎన్ని విజయాలు లభించాయంటే.... అందుకు అల్లాహ్‌కు ఎంత కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే. దాని స్థాపకులు ఇప్పుడు మన మధ్య లేరు కాని దీని పుణ్యంలో మనతోపాటు ఆయనకు కూడా భాగస్వామ్యం ఉంటుందని ఆశిద్దాం. ఎందుకంటే దీనికి అంకురార్పణం చేసింది ఆయనే. ఆ అంకురమే నేడు మహావృక్షంలా తయారైంది. దాని ఫలాలతో, చల్లని నీడలతో జనం ప్రయోజనం పొందుతున్నారు.

ఒక భాషలో ఉన్న పుస్తకాన్ని మరొక భాషలోకి అనువదించటం ఎంత కష్టంతో కూడుకున్న పని. ఈ విషయం విద్యావంతులకు తెలియని విషయం కాదు. ముఖ్యంగా అది ఏదైనా ప్రత్యేక శాస్త్రానికి సంబంధించినదయితే....?! హదీసు విషయం అంతకంటే ఎక్కువ సున్నితమైనది. సాహిత్య పుస్తకాల్లో లాగా కాకుండా ఇందులో ప్రతి పదానికీ ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఇది ధర్మానికి, షరీఅత్‌కు సంబంధించిన వ్యవహారం. దీనికోసం చాలా సూక్ష్మదృష్టి, నిజాయితి అవసరం. అప్పుడే అందులోని ఏ విషయం కూడా తన వాస్తవపరిధి నుంచి వైదొలగకుండా ఉంటుంది. దీనికోసం షరీఅత్ విద్య మీద పట్టుని కలిగి ఉండటంతోపాటు భాషా నైపుణ్యం కూడా ఉన్న అనువాదకులు అవసరమవుతారు. ఈ సందర్భంగా మా ప్రియమైన విద్యార్థి మౌల్వీ రసూల్..... ఎంతైనా అభినందనీయుడు. ఈ అబ్బాయి ఈ మహోన్నత కార్యాన్ని ఎంతో కష్టపడి, నిజాయితితో పూర్తిచేశాడు. ప్రముఖ తెలుగు పండితులు, గౌరవనీయ సోదరులగు అజీజుర్రహ్మాన్ గారి పునఃపరిశీలనతో ఈ అనువాదానికి మరింత బలం చేకూరింది. ఆయన ఇంతకు ముందు ఎన్నో పుస్తకాలు, అనేక గ్రంథాలు తెలుగుభాషలోకి విజయవంతంగా అనువాదం

చేసివున్నారు, ఆయనగారు ఈ గ్రంథ ముసాయిదా ఆద్యంతం చదివారు. అవసరమైన చోట్ల సవరణలు చేశారు, తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. జామియా కమిటీ అధ్యక్షులు జనాబ్ సైపుద్దీన్ గారికి ఈ సందర్భంగా మనం ముఖ్యంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆయనగారు ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు పనుల్ని పర్యవేక్షిస్తూ ఉన్నారు. లేకపోతే ఈ పని ఇంత సులభంగా ముగింపుకి చేరుకోగలిగేది కాదు. చివరగా ఈ గ్రంథాన్ని అత్యంత అందంగా, ఆకర్షణీయంగా ప్రచురించటానికి కృషిచేసిన ప్రియ తములు మౌల్వీ రజియుద్దీన్ మస్‌వూద్‌గారి ప్రయత్నాలు బహుధా ప్రశంసనీయం. ఆయనగారు ఈ గ్రంథం యొక్క అంతరంగిక సౌందర్యంతోపాటు బాహ్య సొగసుకు, ప్రామాణికతకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. నిజం చెప్పాలంటే ధార్మిక పుస్తకాల ప్రచురణలో సాధారణంగా ఇలాంటి విషయాలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు.

విశ్వప్రభువైన అల్లాహ్ అందరి కృషిని ఆమోదించుగాక! ఈ బృహత్తర కార్యంలో ఏ విధంగానైనా సహాయ సహకారాలనందించిన వారందరికి గొప్ప ప్రతిఫలం ప్రసాదించుగాక! వారికోసం దీనిని సదఖయె జారియా (శాశ్వత పుణ్యకార్యం)గా మలచుగాక! మనందరికి దైవగ్రంథాన్ని, దైవప్రవక్త (సల్లం) సున్నతును అర్థం చేసుకొని ఆచరించే, ఇతరులకు ఆ సందేశాన్ని అందజేసే సౌభాగ్యాన్ని ప్రసాదించుగాక! ఈ సంకలనం ద్వారా వీలైనంత ఎక్కువమందికి ప్రయోజనం పొందే అదృష్టాన్ని కలిగించుగాక!

వ సల్లల్లాహు వ సల్లమ వ బారక అలా నబియ్యినా ముహమ్మదిన్వ్
ఆలిహీ వ అస్‌హాబిహీ అజ్‌మయీన్. సుబ్‌హానకల్లాహుమ్మ వ బిహమ్‌దిక
అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లా అంత అస్తగ్‌ఫిరుక వ అతూబు ఇలైక్.

11, రజబ్ హి.శ. 1426
క్రీ.శ. 2005 ఆగస్టు, 17.

ముహమ్మద్ అబ్దుల్ హాది ఉమరీ మదనీ
మజ్లిసుల్ ఖజాయిల్ ఇస్లామీ అధ్యక్షులు,
బ్రిటన్

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) గారి సంక్షిప్త జీవిత విశేషాలు

- తోషిఫ్ సలాహుద్దీన్ యూసుఫ్

జననం - జీవిత లక్ష్యం

ఇమామ్ నవవీ గారి పూర్తి పేరు అబూ జకరియ్యా ముహ్యుద్దీన్ యహ్యా బిన్ షరఫ్ నవవీ, బిన్ మరీ బిన్ హసన్ బిన్ హుసైన్ బిన్ ముహమ్మద్ బిన్ జుమ్ఆ బిన్ హిజామ్. నవవీ అనగా నవాకు చెందినవాడు అని అర్థం. నవా అనేది డెమాస్కస్‌కు సమీపంలో హూరాన్ నగరంలోని ఒక బస్తీ పేరు. ఆయన ముత్తాత హిజామ్ ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు.

ఇమామ్ నవవీ ఈ నవా బస్తీలోనే హి. శ. 631వ యేట జన్మించారు. ఈయన తండ్రి పుణ్యాత్ముడు, సత్పురుషుడు. తన ప్రియ కుమారునిలో తెలివితేటలను, ప్రతిభా వ్యుత్పత్తులను గమనించిన ఆయన ఇమామ్ నవవీకి ఉత్తమ శిక్షణను అందించారు. షైఖ్ యాసీన్ బిన్ యూసుఫ్ మురాకషి ఇలా అంటున్నారు : నేను ఇమామ్ నవవీని నవా ఊరిలో చూశాను. అప్పుడు ఆయనకు పదేళ్లు ఉండి ఉంటాయి. తోటి పిల్లలు ఆయన్ని తమవెంట ఆడమని ఒత్తిడి చేస్తుంటే ఆయన వారి నుంచి తప్పించుకొని పారిపోతున్నారు. పిల్లల ఒత్తిడి మరీ పెరిగిపోవటంతో ఏడ్వటం మొదలుపెట్టారు. ఆ సమయంలో కూడా దివ్య ఖుర్‌ఆన్ సూక్తులు పఠిస్తూ ఉన్నారాయన. ఆయన తెలివి తేటలు చూసి నాకు ఆయన మీద ప్రేమ పుట్టింది. నేను ఆయన గురువుగారి దగ్గరికి వెళ్ళి, "ఈ అబ్బాయి తన కాలంలో ఓ మహా పండితుడు, గొప్ప దైవారాధకుడు, ఐహిక అనాసక్తపరుడు అవుతాడని, ప్రజలకు ఇతని మూలంగా ప్రయోజనం కలుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని ఆయనతో చెప్పాను. అందుకాయన "నువ్వు జ్యోతిషుడివా?" అని అడిగారు. "జ్యోతిషుణ్ణి అయితే కాను గాని నా నోటిద్వారా ఈ పలుకులు అల్లాహ్ చెప్పించాడు" అన్నాను నేను.

ఆ ఉపాధ్యాయుడు ఆ విషయం ఇమామ్ నవవీ నాన్నతో చెప్పాడు. ఆ మాట వినగానే ఆయన నాన్న తన కుమారుణ్ణి ధర్మసేవ కోసం అంకితం చేద్దామని నిశ్చయించు కున్నారు. కొంతకాలంలోనే నవవీగారు ఖుర్‌ఆన్ చూసి చదవటం పూర్తి చేసుకున్నారు. అప్పుడు ఆయనకు యవ్వన దశకూడా దగ్గరపడింది. ఆనాడు నవా బస్తీలో ధర్మవిద్యలో నైపుణ్యాన్ని బోధించే పాఠశాలలు లేవు. అందుకని ఇమామ్ నవవీ నాన్న ఆయన్ని డెమాస్కస్ తీసుకొని వెళ్ళారు. ఆ కాలంలో డెమాస్కస్ నగరం నిపుణులకు నిలయం.

పండితులకు ఆయువు పట్టు. ఎక్కడెక్కడినుంచో విద్యార్థులు అక్కడికి చేరుకునేవారు. వివిధ విద్యలు నేర్పించే పాఠశాలలు అక్కడ మూడువందలకు పైచిలుకు ఉండేవి. ఇమామ్ గారు అక్కడ రవాహియా అనే ఓ పాఠశాలలో విద్యాభ్యాసం మొదలుపెట్టారు. ఇది ఉమవీ యూనివర్సిటీ సంబంధిత పాఠశాల. దీనిని స్థాపించినవాడు ఒక వ్యాపారి. అతని పేరు జకియుద్దీన్ అబుల్ ఖాసిమ్ అలియాస్ ఇబ్నె రవాహా. అతని మారుపేరుతోనే ఆ పాఠశాలను 'మద్‌రసయె రవాహియా' అని పిలిచేవారు. ఆనాటి గొప్ప గొప్ప పండితులు ఆ పాఠశాలలో విద్యను బోధించేవారు. ఇమామ్ నవవీ (రహ్మాలై) స్వయంగా ఇలా చెప్పారు : "నేను ఇక్కడ రెండేళ్లు గడిపాను. ఆ కాలంలో నేను ఎన్నడూ విశ్రాంతి కోసం నేలమీద మేను వాల్చలేదు. అలాగే అన్నం కూడా 'బతికితే చాలు' అన్నట్లుగా పుచ్చుకునేవాణ్ణి."

అక్కడ చదివిన పుస్తకాలన్నిటినీ ఆయన ఆ కాలంలోనే పరిశోధించి వాటికి పాద వ్యాఖ్యానాలు రాస్తూపోయారు. ఆయన శ్రమను, యోగ్యతను, విద్యపట్ల గల మక్కువను, అంకితభావాన్ని గమనించిన ఆయన గురువులు సైతం మక్కున వేలేసుకున్నారు. ఆయన్ని అమితంగా ప్రేమించటం మొదలుపెట్టారు.

అధ్యాపకులు - గురువులు

డెమాస్కస్‌లో ఉన్నప్పుడు ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇరవైకి పైచిలుకు పండితుల దగ్గర విద్యాభ్యాసం చేశారు. ఈ గురువులందరూ మహా పండితులు. వివిధ విద్యల్లో ఆరితేరినవారు. ఒకరు ఫికహ్ శాస్త్రంలో నిపుణుడైతే మరొకరు హదీసు శాస్త్ర పారంగతుడు. ఒకరు 'ఉసూల్' విద్యలో ప్రముఖుడైతే ఇంకొకరు అరబీ విద్యల్లో దిట్ట.

విద్య పట్ల ఆసక్తి, అంకితభావం

ఇమామ్ నవవీ గారికి విద్యపట్ల గల శ్రద్ధాసక్తుల్ని ఆయనకు దానిమీద గల అంకితభావాన్ని చూసి అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజూ ఆయన పన్నెండు పాఠాలు చదివేవారు. పాఠం చదివినప్పుడే దాని వివరణ, పాదవ్యాఖ్యానం రాసేపని కూడా చేసేవారు. రాత్రిపూట చాలా తక్కువగా నిద్రపోయేవారు. నిద్ర ముంచుకువస్తే పుస్తకాల మీదే కాసేపు కునుకుతీసేవారు. తర్వాత మేల్కొని మళ్లీ విద్యా కార్యకలాపాల్లో నిమగ్నులయ్యేవారు. ఇమామ్ జహబీ (రహ్మాలై) ఆయన గురించి ఇలా చెబుతున్నారు : రేయింబవళ్లు విద్యాపనుల్లో నిమగ్నమై ఉండే ఆయన గారి ఈ పద్ధతి ప్రజల్లో ఒక సామెతగా చెప్పుకోబడేది. ఆయన తన సమయమంతా విద్యార్జనకోసమే అంకితం చేసుకున్నారు. కాసేపు తరగతిలో కూర్చొని విద్యాభ్యాసం చేస్తారు. కాసేపు దాన్ని కంఠస్తం చేస్తూ ఉంటారు. మరికాసేపు పాఠంలోని కఠిన సందర్భాలను అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తారు.

ఇంకాసేపు ఇతర పుస్తకాలు చదువుతూ, చదివిన విషయాలు రాసుకుంటూ ఉంటారు. ఆఖరికి దారిలో నడిచినప్పుడు కూడా పాఠం గుర్తుచేసుకునేవారు లేదా ఏదయినా పుస్తకం చదువుతూ ఉండేవారు. అల్లాహ్ ఆయనకు జ్ఞాపకశక్తితో పాటు అవగాహనా సామర్థ్యం కూడా మెండుగా ప్రసాదించాడు. ఇది దేవుని మహదనుగ్రహం. అల్లాహ్ ప్రసాదించిన వరాలను సద్వినియోగం చేసుకునేవారి వృద్ధీవికాసాల విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అలాగే ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) కూడా దేవుడు తనకు అనుగ్రహించిన వరాలను బాగా సద్వినియోగం చేసుకొని గొప్ప ఉన్నతిని సాధించారు.

నిరాడంబరత - ఉత్తమ నడవడిక

విద్యలో ఎంత ఉన్నతిని సాధించినా ఆయన స్వభావంలో మాత్రం ఎంతో అణకువ కనిపించేది. ఆయన ఎల్లప్పుడూ చాలా నిరాడంబరమైన దుస్తులు ధరించేవారు. ఆహారం కూడా సామాన్య ఆహారం. పూటగడవటానికన్నట్లు కాస్తంత పుచ్చుకునేవారు. రుచికరమైన ఆహారం తినటం, ఆడంబరంతో కూడిన వస్త్రాలు ధరించటం నిషిద్ధం కాదుగాని విద్యార్థుల విద్యా నిమగ్నతకు మాత్రం అవి ఎంతైనా విరుద్ధమే. అందుకే చాలామంది పండితులు, శాస్త్రవేత్తలు తమ జీవితాల్లో వీటికి అంతగా ప్రాముఖ్యతనివ్వరు. వీరి దృష్టిలో అసలు ప్రాముఖ్యత బోధన అధ్యయనాలు, ధర్మ సందేశ ప్రచార కార్యాలకు, పుస్తక పఠనానికి, రచనా వ్యాసంగానికి ఇతర విద్యావిషయిక కార్యాలకు మాత్రమే ఉంటుంది. వీటిలోనే వారికి ఆనందం, తృప్తి లభిస్తాయి. ఏమైనప్పటికీ ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) దైవభీతి, ధర్మపరాయణత, ఐహిక అనాసక్తతలపరంగానూ చాలా గొప్పస్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఉద్దేశ్యాలు చాలా గొప్పవి. కాని కోరికలు మాత్రం చాలా చిన్నవి. షేఖ్ ముహ్యుద్దీన్ గారు ఇమామ్ గారి గురించి ఇలా చెబుతున్నారు :

"ఆయనలో మూడు గొప్ప స్థానాలుండేవి. వాటిలో ప్రతిఒక్కటీ ఎలాంటి స్థానమంటే ఎవరిలోనయినా అదొక్కటి ఉంటే అతన్ని సందర్శించుకోవటానికి ప్రజలు ప్రపంచం నలువైపుల నుంచి తండోపతండాలుగా వస్తారు. మొదటి స్థానం : విద్య మరియు దానికి సంబంధించిన బాధ్యతల నిర్వహణ. రెండవ స్థానం : ప్రపంచం పట్ల సంపూర్ణ నిరాసక్తత. మూడవ స్థానం : మంచి చేయమని ఆజ్ఞాపిస్తూ చెడు చేస్తున్నవారిని ఆపటం. ఇమామ్ నవవీలో ఈ మూడు సుగుణాలూ ఉండేవి. ఆయన ఓ మహా పండితుడు, ఓ నిరుపమాన ఐహిక అనాసక్తిపరుడు. అలాగే నిర్భయుడైన ఓ ధర్మసందేశ ప్రచారకుడు కూడా."

మరణం, విద్యా సేవ

తన 19 యేండ్ల ప్రాయంలో ఇమామ్ డెమాస్కస్‌కు వచ్చారు. అక్కడ ఎందరో అధ్యాపకుల దగ్గర విద్యాభ్యాసం చేశారు. ఆ తర్వాత ఎన్నో విద్యాలయాల్లో బోధనా సేవలందించారు. రచనా వ్యాసంగంలో, గ్రంథసంకలనాల్లో చెప్పుకోదగిన కార్యాలు నిర్వర్తించారు. వాటిలో సహీహ్ ముస్లిం వివరణ, తహ్‌జీబుల్ అస్మా వల్లుగాత్, కితాబుల్ అజ్‌కార్, రియాజుస్సాలిహీన్ లాంటి ప్రధాన గ్రంథాలు కూడా ఉన్నాయి. వాటిద్వారా లక్షలాది జనం ప్రయోజనం పొందుతున్నారు. వాటి ద్వారా విశ్వప్రభువు ఆమోదించే సన్మార్గం ఏదో తెలుసుకుంటున్నారు. డెమాస్కస్‌లో 28 యేళ్లు గడిపిన తర్వాత ఇమామ్ గారు తన జన్మస్థలానికి చేరుకున్నారు. ఆ సంవత్సరమే హి.శ. 676లో కొంతకాలం అనారోగ్యంపాలై చివరికి కన్నుమూశారు. కాని విజ్ఞానపరమైన తన సేవల ద్వారా మాత్రం ఆయన విద్యాలోకంలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. అల్లాహ్ ఆయన్ని క్షమించి ఆయనమీద దయజూపుగాక!

విషయ సూచిక

మహత్యాల ప్రకరణం

180వ అధ్యాయం	: దివ్యఖుర్‌ఆన్ పారాయణ మహత్యం	1
181వ అధ్యాయం	: ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసుకున్న తర్వాత దాన్ని మరచి పోకుండా గుర్తుంచుకోవాలి	9
182వ అధ్యాయం	: ఖుర్‌ఆన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేయటం, చదివించుకొని మరీ వినటం...	11
183వ అధ్యాయం	: కొన్ని ముఖ్యమైన సూరాల, సూక్తుల పఠనం	15
184వ అధ్యాయం	: అందరూ ఒక చోట చేరి ఖుర్‌ఆన్ పారాయణం చేయటం...	29
185వ అధ్యాయం	: వుజూ ఘనత	30
186వ అధ్యాయం	: అజాన్ ఘనత	39
187వ అధ్యాయం	: నమాజుల ఘనత	45
188వ అధ్యాయం	: ఫజ్ర్, అస్ర్ నమాజుల ఘనత	49
189వ అధ్యాయం	: మస్జిద్‌లకు కాలి నడకన వెళ్ళటం	54
190వ అధ్యాయం	: నమాజ్‌కై నిరీక్షించటం	60
191వ అధ్యాయం	: సామూహిక నమాజ్ ఘనత	62
192వ అధ్యాయం	: ఫజ్ర్ మరియు ఇషా సామూహిక నమాజుల్లో పాల్గొనటం	69
193వ అధ్యాయం	: ఫర్జ్ నమాజుల పరిరక్షణ విషయమై ఆజ్ఞలు, వాటిని త్యజించటంపై కఠినమైన వారింపులు	71
194వ అధ్యాయం	: మొదటి పంక్తి ఘనత, ముందుగా తొలి పంక్తుల్ని భర్తీ చేయాలి, పంక్తులు తిన్నగా మధ్యలో ఖాలీ స్థలం లేకుండా ఉండాలి.	78
195వ అధ్యాయం	: ఫర్జ్ నమాజులతోపాటు సున్నతె ముఅక్కదా ఘనత	90
196వ అధ్యాయం	: ఉదయపు నమాజులో రెండు రకాతుల సున్నత్ విషయమై తాకీదు	93
197వ అధ్యాయం	: ఫజ్ర్ వేళ సున్నత్ నమాజును సంక్షిప్తంగా చేయాలి, ఆ నమాజులో పఠించవలసిన సూరాలు...	96

198వ అధ్యాయం : ఫజ్ర్‌వేళ సున్నత్ తర్వాత కాసేపు కుడివైపు తిరిగి పడుకోవటం.. తహజ్జుద్ నమాజు... 101
199వ అధ్యాయం : జుహ్రు సంబంధించిన సున్నత్‌లు 104
200వ అధ్యాయం : అస్రు సంబంధించిన సున్నత్‌లు 107
201వ అధ్యాయం : మగ్రిబ్‌కు ముందు, దాని తర్వాత చేయబడే సున్నత్‌లు 109
202వ అధ్యాయం : ఇషాకు ముందు, ఆ తర్వాత చేయబడే సున్నత్‌లు 112
203వ అధ్యాయం : జుమా నమాజ్‌వేళ చేయబడే సున్నత్‌లు 113
204వ అధ్యాయం : నఫిల్ నమాజులను ఇంట్లో చేయటం, ఫర్జ్ తర్వాత నఫిల్ కోసం స్థలం మార్చటం... 115
205వ అధ్యాయం : విత్ర్ నమాజు చేయమని ప్రోత్సాహం, అది సున్నతె ముఅక్కదా... 118
206వ అధ్యాయం : చాష్త్ నమాజు- దాని రకాతుల సంఖ్య 122
207వ అధ్యాయం : చాష్త్ నమాజుకు సమయం 126
208వ అధ్యాయం : తహియ్యతుల్ మస్జిద్ నమాజు.. 127
209వ అధ్యాయం : వుజూ తర్వాత రెండు రకాతుల నమాజు 129
210వ అధ్యాయం : జుమా నాటి ఘనత, జుమా నమాజు... 131
211వ అధ్యాయం : వరాలు ప్రాప్తించినప్పుడు, ఆపదలు తొలగిపోయినప్పుడు కృతజ్ఞతా పూర్వకంగా దైవసన్నిధిలో మోకరిల్లటం 141
212వ అధ్యాయం : రాత్రిపూట చేసే నమాజు ఘనత 143
213వ అధ్యాయం : రమజాన్‌లో ఖియామ్ (తరావీహ్ నమాజు) 161
214వ అధ్యాయం : లైలతుల్ ఖద్ర్‌లో చేయబడే నమాజు... 165
215వ అధ్యాయం : మిస్వాక్ ఘనత, మానవ సహజమైన ఆచరణలు 170
216వ అధ్యాయం : జకాత్ విధింపు - దాని ఘనత... 176
217వ అధ్యాయం : రమజాన్ ఉపవాసాల విధింపు, వాటి ఘనత... 192
218వ అధ్యాయం : రమజాన్ మాసంలో ముఖ్యంగా చివరి దశకంలో దానధర్మాలు, సత్కార్యాలు అత్యధికంగా చేయాలి 199
219వ అధ్యాయం : సగం షాబాన్ మాసం తర్వాత రమజాన్‌కు ముందు ఉపవాసం పాటించకూడదు... 201
220వ అధ్యాయం : నెలవంకను చూసినప్పుడు పఠించవలసిన దుఆ 204

221వ అధ్యాయం : సహ్రీ భోజనంలో ఆలస్యం చేయటం.... 205
222వ అధ్యాయం : ఇఫ్తార్‌లో త్వరపడటం, ఇఫ్తార్ కోసం ఆహార పదార్థాలు, ఇఫ్తార్ తర్వాతి దుఆ 208
223వ అధ్యాయం : ఉపవాసి తన నాలుకను, ఇతర అవయవాలను అధర్మమైన పనుల నుండి కాపాడుకోవాలి 213
224వ అధ్యాయం : ఉపవాసానికి సంబంధించి కొన్ని ఆదేశాలు 215
225వ అధ్యాయం : ముహర్రమ్, షాబాన్ మరియు గౌరవప్రదమైన మాసాల్లో ఉపవాసం పాటించటం 218
226వ అధ్యాయం : జిల్‌హజ్జా మాసపు తొలి దశకంలో ఉపవాసం... 223
227వ అధ్యాయం : అరఫా రోజు మరియు ముహర్రమ్ మాసపు తొమ్మిదో పదో తేదీల్లో ఉపవాసం 225
228వ అధ్యాయం : షవ్వాల్ మాసపు ఆరు రోజుల ఉపవాసం 228
229వ అధ్యాయం : సోమ గురువారాల్లో ఉపవాసముండటం 229
230వ అధ్యాయం : ప్రతి నెలా ముఢ్రోజులు ఉపవాసం పాటించటం 231
231వ అధ్యాయం : ఇఫ్తార్ చేయించేవారి ఘనత, అతిథి ఆతిథ్యకర్తను దీవించే పద్ధతి 234

ఏతెకాఫ్ ప్రకరణం

232వ అధ్యాయం : ఏతెకాఫ్ ప్రాశస్త్యం 236

హజ్ ప్రకరణం

233వ అధ్యాయం : హజ్ విధింపు ఘనత 237

జిహాద్ ప్రకరణం

234వ అధ్యాయం : జిహాద్ ఘనత 248
235వ అధ్యాయం : పరలోకపు పుణ్యం రీత్యా అమరగతులుగా భావింపబడేవారి భౌతిక గాయాలకు గుస్ల్ చేయించి నమాజు చేయటం... అవిశ్వాసులతో యుద్ధం చేస్తూ అమరులైన వారి భౌతిక గాయాలకు గుస్ల్ అవసరం లేదు... 307
236వ అధ్యాయం : బానిస విమోచన విశిష్ఠత 312
237వ అధ్యాయం : బానిసల పట్ల సద్వ్యవహారం 315
238వ అధ్యాయం : యజమాని హక్కుల్ని నెరవేర్చే బానిస 319

239వ అధ్యాయం : ఉపద్రవ కాలంలో దైవారాధన చేయటం 322
240వ అధ్యాయం : పరస్పర వ్యవహారాల్లో మృదువుగా వ్యవహరించాలి.. 323

విజ్ఞాన ప్రకరణం

241వ అధ్యాయం : విజ్ఞానం ఘనత 332

దైవస్తోత్రం, దైవకృతజ్ఞతల ప్రకరణం

242వ అధ్యాయం : స్తోత్రం, కృతజ్ఞతల వైశిష్ట్యం 347
243వ అధ్యాయం : దైవప్రవక్త (సల్లం) కోసం దరూద్ పఠించటం... 351

దైవధ్యాన ప్రకరణం

244వ అధ్యాయం : దైవస్మరణం విశిష్ఠత 363
245వ అధ్యాయం : నించొని, కూర్చొని..... ఏ స్థితిలోనయినా దైవస్మరణ చేయవచ్చు... 394
246వ అధ్యాయం : నిద్రపోయేటప్పుడు, మేల్కొన్న తర్వాత దుఆ 397
247వ అధ్యాయం : దైవస్మరణ సమావేశాలు ఎంతో పుణ్యప్రదమైనవి... 398
248వ అధ్యాయం : ఉదయం, సాయంత్రం దైవస్మరణ 407
249వ అధ్యాయం : నిద్రపోయేటప్పుడు చేసే ప్రార్థనలు 414

ప్రార్థనల ప్రకరణం

250వ అధ్యాయం : ప్రార్థన విశిష్ఠత 420
251వ అధ్యాయం : పరోక్ష ప్రార్థన విశిష్ఠత 442
252వ అధ్యాయం : ప్రార్థనకు సంబంధించి కొన్ని ముఖ్య విషయాలు 444
253వ అధ్యాయం : వలీల మహిమలు, వారి గొప్పదనం 450

వారింపబడిన విషయాల ప్రకరణం

254వ అధ్యాయం : పరోక్ష నింద నిషిద్ధం, నాలుకను అదుపులో ఉంచుకోవాలి 474
255వ అధ్యాయం : పరోక్ష నింద వినటం కూడా నిషిద్ధం... 489
256వ అధ్యాయం : పరోక్ష నింద కొన్ని పరిస్థితుల్లో సమ్మతమే 494
257వ అధ్యాయం : చాడీలు చెప్పటం నిషిద్ధం 505
258వ అధ్యాయం : ప్రజల సంభాషణలు, వారి మాటలు అనవసరంగా అధికారులకు చేరవేయరాదు 508
259వ అధ్యాయం : రెండు నాల్కల ధోరణి 510

260వ అధ్యాయం	: అబద్ధం చెప్పటం నిషిద్ధం	513
261వ అధ్యాయం	: అబద్ధంలో ధర్మసమ్మతమైన రకాలు	528
262వ అధ్యాయం	: మనిషి తాము చెప్పేదాన్ని ఒకరి నుంచి విని వివరించే దాన్ని పరిశోధించుకొని చెప్పాలి	532
263వ అధ్యాయం	: అబద్ధపు సాక్ష్యం తీవ్రంగా నిషేధించబడింది	535
264వ అధ్యాయం	: నిర్ణీత వ్యక్తిని లేక జంతువుని శపించటం నిషిద్ధం	537
265వ అధ్యాయం	: నిర్ణీత వ్యక్తి పేరు తీసుకోకుండా అవిధేయతకు పాల్పడే వారందర్నీ శపించవచ్చు	544
266వ అధ్యాయం	: అన్యాయంగా ముస్లింని దూషించటం నిషిద్ధం	546
267వ అధ్యాయం	: చనిపోయిన వారిని దూషించటం నిషిద్ధం	550
268వ అధ్యాయం	: ఇతరులను బాధపెట్టరాదు	551
269వ అధ్యాయం	: పరస్పరం పగతో, సంబంధాలు త్రెంచుకొని ఉండరాదు	553
270వ అధ్యాయం	: అసూయ పడరాదు	555
271వ అధ్యాయం	: ఇతరుల తప్పులెన్నటం, ఇతరులకు ఇష్టం లేకపోయినా వారి మాటల్ని వినటానికి ప్రయత్నించటం	556
272వ అధ్యాయం	: అనవసరంగా తోటి ముస్లింల గురించి దురనుమానాలు పెట్టుకోరాదు	560
273వ అధ్యాయం	: ముస్లింలను చులకనగా చూడరాదు	561
274వ అధ్యాయం	: ముస్లింకు బాధ కలిగిందని సంబరపడిపోవటం తగదు	564
275వ అధ్యాయం	: వంశం గురించి దెప్పిపొడవటం నిషిద్ధం	565
276వ అధ్యాయం	: నకిలీల తయారీ, మోసం చేయటం నిషిద్ధం	566
277వ అధ్యాయం	: వాగ్దాన ద్రోహం నిషిద్ధం	569
278వ అధ్యాయం	: కానుకలు వగైరా ఇచ్చి, తర్వాత దెప్పిపొడవటం	573
279వ అధ్యాయం	: గర్వప్రదర్శన, దౌర్జన్యం చేయరాదు	575
280వ అధ్యాయం	: ముస్లింలు మూడు రోజులకు మించి మాట్లాడుకోకుండా ఉండటం నిషిద్ధం	578
281వ అధ్యాయం	: మూడో వ్యక్తి అనుమతి లేకుండా ఇద్దరు వ్యక్తులు రహస్య విషయాలు మాట్లాడుకోరాదు...	584
282వ అధ్యాయం	: బానిసను, పశువును, భార్యను, పిల్లల్ని అనవసరంగా శిక్షించరాదు	587

283వ అధ్యాయం : ఏ జీవాన్నీ అగ్నితో కాల్చి శిక్షించరాదు 595
284వ అధ్యాయం : హక్కుదారునికి హక్కు చెల్లించకుండా వాయిదాలు వేయటం తగదు 598
285వ అధ్యాయం : ఇచ్చిన కానుకల్ని తిరిగి తీసుకోరాదు... 600
286వ అధ్యాయం : అనాథుల సొమ్ము నిషిద్ధం 603
287వ అధ్యాయం : వడ్డీ కఠినంగా నిషేధించబడింది 605
288వ అధ్యాయం : ఇతరులకు చూపించటం కోసం సత్కార్యాలు చేయటం నిషిద్ధం 609
289వ అధ్యాయం : ప్రదర్శనాబుద్ధి (రియా) క్రిందికి రాని విషయాలు 616
290వ అధ్యాయం : పరస్త్రీ వైపు, అందమైన బాలుని వైపు చూడటం నిషిద్ధం 617
291వ అధ్యాయం : ఏకాంతంలో పరస్త్రీ వెంట ఉండటం నిషిద్ధం 623
292వ అధ్యాయం : పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషులను అనుకరించరాదు 626
293వ అధ్యాయం : షైతాన్‌ను, అవిశ్వాసుల్ని అనుకరించరాదు 630
294వ అధ్యాయం : శిరోజాలకు నల్లరంగు వేసుకోరాదు 632
295వ అధ్యాయం : 'ఖజా' చేయరాదు. ఖజా అంటే... 633
296వ అధ్యాయం : సవరాలు పెట్టుకోవటం, పచ్చబొట్లు పొడిపించు కోవటం నిషిద్ధం 636
297వ అధ్యాయం : తెల్లవెంట్రుకల్ని పీకేయరాదు, ప్రాజ్ఞుడైన యువకుడు గడ్డం మీద వచ్చే తొలి వెంట్రుకల్ని పీకేయరాదు 642
298వ అధ్యాయం : కుడిచేత్తో మలమూత్ర విసర్జన చేసుకోరాదు 644
299వ అధ్యాయం : ఒంటి చెప్పుతో నడవటం అవాంఛనీయం 645
300వ అధ్యాయం : నిప్పుని ఆర్పకుండా వదిలేయరాదు 647
301వ అధ్యాయం : 'తకల్లుఫ్' చేయరాదు, తకల్లుఫ్ అంటే... 649
302వ అధ్యాయం : మృతుని మీద రోదించటం... మొదలగునవి నిషిద్ధం 651
303వ అధ్యాయం : సోదె చెప్పేవారి వద్దకు... మొదలగువారి వద్దకు పోరాదు 658
304వ అధ్యాయం : వేటినీ దుశ్శకునంగా భావించరాదు 664
305వ అధ్యాయం : ప్రాణుల బొమ్మలు గీయరాదు... 667
306వ అధ్యాయం : వేట కోసం, పశువుల పాలాల రక్షణ కోసం తప్ప కుక్కల్ని పెంచరాదు 674
307వ అధ్యాయం : జంతువుల మెడలకు గంటలు కట్టటం, ప్రయాణంలో కుక్కల్ని, గంటల్ని తోడుంచుకోవటం అవాంఛనీయం 676

308వ అధ్యాయం : 'జల్లాలా' పశువు మీద స్వారీ చేయటం అవాంఛనీయం 678
309వ అధ్యాయం : మస్జిద్‌లో ఉమ్మివేయరాదు.... 679
310వ అధ్యాయం : మస్జిద్‌లో బిగ్గరగా అరవటం, పోయిన వస్తువుల గురించి ప్రకటనలు వగైరా చేయటం తగదు 682
311వ అధ్యాయం : ఉల్లి, వెల్లుల్లి మొదలగునవి తిని మస్జిద్‌కు వెళ్ళరాదు 686
312వ అధ్యాయం : జుమా ఖుత్బా జరుగుతున్నప్పుడు మోకాళ్ళు పొట్టకు ఆన్చి కూర్చోవటం అవాంఛనీయం. 689
313వ అధ్యాయం : ఖుర్బానీ చేసేవారు తమ ఖుర్బానీ సమర్పించే వరకు వెంట్రుకల్ని, గోళ్ళను కత్తిరించుకోరాదు. 690
314వ అధ్యాయం : సృష్టిరాశుల మీద ప్రమాణం చేయరాదు... 691
315వ అధ్యాయం : అబద్ధపు ఒట్టేయటం కఠినంగా వారించబడింది. 695
316వ అధ్యాయం : ఒక విషయం గురించి ప్రమాణం చేసిన తర్వాత అంతకంటే మెరుగైన విషయం ముందుకు వచ్చినప్పుడు. 698
317వ అధ్యాయం : పొరపాటు ప్రమాణం గురించి.... 701
318వ అధ్యాయం : లావాదేవీల్లో ప్రమాణం చేయటం అవాంఛనీయం 704
319వ అధ్యాయం : అల్లాహ్‌ను స్వర్గంగాకుండా వేరితర వస్తువులు అడగటం అవాంఛనీయం 705
320వ అధ్యాయం : రాజులు మొదలగు వారిని చక్రవర్తులు అని అనరాదు, ఎందుకంటే.. 708
321వ అధ్యాయం : పాపాత్ముణ్ణి, ధర్మంలో కొత్త పోకడలకు పాల్పడేవాణ్ణి గౌరవ పదాలతో సంబోధించరాదు 709
322వ అధ్యాయం : జ్వరాన్ని తూలనాడటం తగదు 710
323వ అధ్యాయం : గాలిని తిట్టరాదు, గాలి వీచేటప్పుడు దుఆ చేయటం గురించి... 711
324వ అధ్యాయం : కోడిపుంజుని తిట్టటం అవాంఛనీయం 713
325వ అధ్యాయం : ఫలానా నక్షత్రం మూలంగానే మీకు వర్షం కురిసింది అని చెప్పరాదు 714
326వ అధ్యాయం : ముస్లింని 'ఓయీ దైవతిరస్కారీ!' అని పిలవటం నిషిద్ధం 716
327వ అధ్యాయం : అశ్లీలపు మాటలు మాట్లాడరాదు, దుర్భాషలాడరాదు 717

328వ అధ్యాయం : అసహజంగా మాట్లాడటం, అర్థంకాని పదాలు ప్రయోగించటం, వత్తులు, పొల్లులను గురించి చాదస్తంగా వ్యవహరించటం తగదు 718
329వ అధ్యాయం : నా మనసు మలినమయి పోయిందని చెప్పరాదు 720
330వ అధ్యాయం : ద్రాక్షపండ్లను 'కర్మ్' అని అనరాదు 721
331వ అధ్యాయం : అనవసరంగా స్త్రీ సుగుణాలను ఇతర పురుషుని ముందు వివరించరాదు 722
332వ అధ్యాయం : "ఓ అల్లాహ్! నీకు ఇష్టముంటే నన్ను క్షమించు" అని అనరాదు 723
333వ అధ్యాయం : దేవుడు తలచింది, ఫలానా అతను తలచింది అని అనటం అవాంఛనీయం 725
334వ అధ్యాయం : ఇషా నమాజ్ తర్వాత మాట్లాడుకోవటం అవాంఛనీయం 726
335వ అధ్యాయం : భార్య భర్త పిలుపును నిరాకరించటం నిషిద్ధం 729
336వ అధ్యాయం : భర్త ఇంట్లో ఉన్నప్పుడు స్త్రీ అతని అనుమతి లేకుండా ఉపవాసాలు పాటించటం 730
337వ అధ్యాయం : రుకూలో లేక సజ్దాలో ముఖ్తదీ ఇమామ్ కంటే ముందు తలపైకెత్తటం నిషిద్ధం 731
338వ అధ్యాయం : నమాజ్ చేసేటప్పుడు జబ్బల మీద చేతులు పెట్టటం అవాంఛనీయం 732
339వ అధ్యాయం : బాగా ఆకలిగా ఉండి అన్నం వడ్డించి ఉన్నప్పుడు.. నమాజ్ చేయటం అవాంఛనీయం 733
340వ అధ్యాయం : నమాజ్‌లో దృష్టిపైకెత్తి ఆకాశంవైపు చూడరాదు 734
341వ అధ్యాయం : అకారణంగా నమాజ్‌లో దిక్కులు చూడరాదు 735
342వ అధ్యాయం : సమాధులకు అభిముఖంగా నమాజ్ చేయరాదు 737
343వ అధ్యాయం : నమాజ్ చేస్తున్న వ్యక్తి ముందు నుంచి వెళ్ళరాదు 738
344వ అధ్యాయం : ముఅజ్జిన్ ఇఖామత్ మొదలుపెట్టిన తర్వాత ముఖ్తదీలు నఫిల్ నమాజులు చేయటం అవాంఛనీయం 739
345వ అధ్యాయం : జుమా నాటి పగలుని ఉపవాసం కోసం, రాత్రిని నమాజుల కోసం ప్రత్యేకించుకోరాదు 740

346వ అధ్యాయం	: విసాల్ ఉపవాసం పాటించటం నిషిద్ధం	742
347వ అధ్యాయం	: సమాధి మీద కూర్చోవటం నిషిద్ధం	744
348వ అధ్యాయం	: సమాధుల మీద గుమ్మటాలు కట్టటం నిషిద్ధం	745
349వ అధ్యాయం	: బానిస తన యజమాని దగ్గరి నుంచి పారిపోవటం చాలా తీవ్రమైన విషయం	746
350వ అధ్యాయం	: దేవుడు నిర్ణయించిన శిక్షల విషయంలో సిఫారసు చేయరాదు	747
351వ అధ్యాయం	: ప్రజలు నడిచేదారుల్లో, నీడ ఉండేచోట.... మలమూత్ర విసర్జన చేయరాదు	750
352వ అధ్యాయం	: నిలిచి ఉన్న నీటిలో మూత్ర విసర్జన చేయరాదు	752
353వ అధ్యాయం	: తండ్రి తన పిల్లలకు కానుకలు ఇవ్వటంలో ఒకరి మీద మరొకరికి ప్రాధాన్యత నివ్వటం అయిష్టకరం	753
354వ అధ్యాయం	: మృతుని గురించి మూడు రోజులకు మించి సంతాపం ప్రకటించరాదు	756
355వ అధ్యాయం	: పల్లెటూరి వాని కోసం పట్నవాసి బేరం చేయటం, తన సోదరుడు వివాహ సందేశం పంపిన చోట తను వివాహ సందేశం పంపటం తగదు	758
356వ అధ్యాయం	: షరీఅత్ అనుమతించని పనుల మీద ధనం ఖర్చు పెట్టరాదు	764
357వ అధ్యాయం	: ముస్లిం వైపు ఆయుధం చూపటం నిషిద్ధం, నగ్నఖడ్గం చేబూనటం తగదు	766
358వ అధ్యాయం	: అజాన్ తర్వాత మస్జిద్ నుండి బయటికి వెళ్ళి పోవటం అవాంఛనీయం	768
359వ అధ్యాయం	: సుగంధ ద్రవ్య కానుకను నిరాకరించటం అవాంఛనీయం	769
360వ అధ్యాయం	: గర్వాహంకారాలకు లోనవుతాడేమోనన్న భయముంటే ఎవర్నీ వారి సమక్షంలో పొగడరాదు	770
361వ అధ్యాయం	: అంటువ్యాధి ప్రబలివున్న నగరం నుంచి పారిపోవటం, బయటివారు లోనికి ప్రవేశించటం అవాంఛనీయం	774
362వ అధ్యాయం	: చేతబడి చేయటం, నేర్చుకోవటం, కఠినంగా నిషేధించబడింది	779
363వ అధ్యాయం	: ఖుర్ఆన్‌ను దైవవిరోధుల ప్రాంతాలకు తీసుకు వెళ్ళరాదు	781

364వ అధ్యాయం : వెండి బంగారు పాత్రలను ఉపయోగించరాదు 782
365వ అధ్యాయం : పురుషులు కాషాయరంగు దుస్తులు ధరించటం నిషిద్ధం 785
366వ అధ్యాయం : రోజల్లా మౌనవ్రతం పాటించటం నిషిద్ధం 786
367వ అధ్యాయం : తన రక్తసంబంధాన్ని, తన బానిసత్వ సంబంధాన్ని వక్రీకరించుకోవటం నిషిద్ధం 788
368వ అధ్యాయం : దేవుడు, ఆయన ప్రవక్త (స) వారించిన విషయాల జోలికి పోరాదని హెచ్చరిక 793
369వ అధ్యాయం : నిషిద్ధ విషయాలకు పాల్పడినవాడు పాప నిష్కృతి కోసం ఏం చేయాలి? 795

పలు విషయాల ప్రకరణం

370వ అధ్యాయం : ప్రళయ చిహ్నాలు 798

ఇస్తిగ్ఫార్ ప్రకరణం

371వ అధ్యాయం : మన్నింపు వేడుకోలు 884
372వ అధ్యాయం : అల్లాహ్ విశ్వాసుల కొరకు స్వర్గంలో తయారు చేసి ఉంచినవాటి గురించి 895

بسم الله الرحمن الرحيم

مقدمة المؤلف

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

గ్రంథకర్త (ఇమామ్ నవవీ - రహ్మ.లై) తొలిపలుకులు

الْحَمْدُ لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ، الْعَزِيزِ الْغَفَّارِ ، مُكَوِّرِ اللَّيْلِ عَلَى النَّهَارِ ، تَذْكِرَةً لأُولِي الْقُلُوبِ وَالأَبْصَارِ ، وَتَبْصِرَةً لِذَوِي الأَلْبَابِ وَالاعْتِبَارِ ، الَّذِي أَيْقَظَ مِنْ خَلْقِهِ مَنِ اصْطَفَاهُ فَزَهَّدَهُمْ فِي هٰذِهِ الدَّارِ ، وَشَغَلَهُمْ بِمُرَاقَبَتِهِ وَإِدَامَةِ الأَفْكَارِ ، وَمُلازَمَةِ الاتِّعَاظِ والادِّكَارِ ، وَوَفَّقَهُمْ لِلدَّأْبِ فِي طَاعَتِهِ ، وَالتَّأَهُّبِ لِدَارِ الْقَرَارِ ، وَالْحَذَرِ مِمَّا يُسْخِطُهُ وَيوجِبُ دَارَ الْبَوَارِ ، وَالْمُحَافَظَةِ عَلَى ذٰلِكَ مَعَ تَغَايُرِ الأَحْوَالِ وَالأَطْوَارِ .

పొగడ్తలన్నీ సర్వ శక్తిమంతుడు, ఒక్కడైన అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. ఆయన సర్వాధికుడు, అమితంగా మన్నించేవాడు, రాత్రిని పగటిలోనికి, పగలును రాత్రిలోకి ప్రవేశింపజేసేవాడు (దీనివల్ల వేసవిలో రాత్రులు చిన్నవిగానూ, పగళ్లు దీర్ఘమైనవిగానూ మరియు శీతాకాలంలో రాత్రులు దీర్ఘమైనవిగానూ, పగళ్లు చిన్నవిగానూ అయిపోతుంటాయి లేదా ఆయన రాత్రిని పగటిపైకి కమ్మివేసేవాడు, అంటే పగటి కాలం పూర్తవగానే రాత్రి వచ్చేస్తుంది. అలాగే, రాత్రి నిష్క్రమించగానే పగలు మొదలవుతుంది) రేయింబవళ్ళ ఈ రాక పోకలు అల్లాహ్ పనితనమే. మనోనేత్రం కలవారికి, విజ్ఞతాదృష్టి కలవారికి ఇందులో హితబోధ వుంది. బుద్ధిజీవులు, ఆలోచనా పరుల కొరకు ఇందులో గుణపాఠం ఉంది. సృష్టిలో తన ధర్మం కోసం ఎన్నుకున్న వారికి ఆయన (ఇహలోక వాస్తవికతను గురించి) కనువిప్పు కలిగించాడు. ఈ ప్రపంచంలో వారికి దైవభీతి,

أَحْمَدُهُ أَبْلَغَ حَمْدٍ وَأَزْكَاهُ ، وَأَشْمَلَه وَأَنْمَاه .

وَأَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ الْبَرُّ الْكَرِيمُ ، الرَّؤُوفُ الرَّحِيمُ ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُهُ ، وَحَبِيبُهُ وَخَلِيلُهُ ، الْهَادِي إِلَى صِرَاطٍ مُسْتَقِيمٍ ، وَالدَّاعِي إِلَى دِينٍ قَوِيمٍ . صَلَوَاتُ اللهِ وَسَلَامُهُ عَلَيْهِ ، وَعَلَى سَائِرِ النَّبِيِّينَ ، وَآلِ كُلٍّ ، وَسَائِرِ الصَّالِحِينَ .

ధర్మపరా యణతలు అనుగ్రహించాడు. ఇటువంటి వారు నిత్యం ఆయన ధ్యానంలో, ఆయన చింతనలో నిమగ్నులై వుంటారు. విశ్వంలో వ్యాపించివున్న దేవుని నిదర్శనాల నుండి గుణపాఠాన్ని గ్రహిస్తూ, అనునిత్యం తమ ప్రభువును స్మరిస్తూ ఉంటారు. ఆయనే వారికి ఆజ్ఞల్ని పాలించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. పరలోక శాశ్వత నిలయం కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకునేందుకు, తమ ప్రభువు తమ పట్ల అప్రసన్నుడయ్యే చేష్టల నుంచీ, తమని నరకానికి గొనిపోయే పాపకార్యాల నుండి బయటపడే భాగ్యాన్ని ప్రసాదిస్తాడు. వారిపై ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిపడినా, కాలం ఏ మలుపు తిరిగినా, పరిస్థితుల స్వరూపంలో ఎలాంటి మార్పులు పొడసూపినా సరే వారు (దైవానికి విధేయత చూపే, చెడులకు దూరంగా ఉండే) తమ నడవడికపై స్థిరంగా ఉంటారు.

أَما بعدُ : فقد قال الله تعالى : ﴿ وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝ مَا أُرِيدُ مِنْهُم مِّن رِّزْقٍ وَمَا أُرِيدُ أَن يُطْعِمُونِ ﴾ [الذاريات : ٥٦، ٥٧] وَهٰذَا تَصْرِيحٌ بِأَنَّهُمْ خُلِقُوا لِلعِبَادَةِ ، فَحَقَّ عَلَيْهِمُ الاعْتِنَاءُ بِمَا خُلِقُوا لَهُ وَالإِعْرَاضُ عَنْ حُظُوظِ الدُّنْيَا بِالزَّهَادَةِ ، فَإِنَّهَا دَارُ نَفَادٍ لا مَحَلُّ إِخْلادٍ ، وَمَرْكَبُ عُبُورٍ لا مَنْزِلُ حُبُورٍ ، ومَشْرَعُ انْفِصَامٍ لا مَوْطِنُ دَوَامٍ . فَلِهٰذَا كَانَ الأَيْقَاظُ مِنْ أَهْلِهَا هُمُ الْعُبَّادَ ، وَأَعْقَلُ النَّاسِ فِيهَا هُمُ الزُّهَّادَ .

నేను అల్లాహ్‌ను స్తుతిస్తున్నాను. అత్యున్నత మైన, అతి పవిత్రమైన ఆయన కీర్తినీ, సర్వాంగవర్తీయ, సుప్రయోజనకర ఘనతను కొనియాడుతున్నాను. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని, ఆయన సద్వర్తనుడనీ, అత్యంత ఉదాత్తుడనీ, క్షమా శీలి అనీ, కనికరించేవాడనీ నేను సాక్ష్య మిస్తున్నాను. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆయన దాసుడని, సందేశహరుడని, ఆయనకు ప్రియుడు మరియు సఖుడని, సన్మార్గం వైపుకు దర్శకత్వం వహించేవారని, పటిష్ఠమైన ధర్మం వైపునకు ఆహ్వానించేవారని కూడా

నేను సాక్ష్యం పలుకుతున్నాను. ఆయనపై మరియు ప్రవక్తలందరిపై, వారి అనుచరులపై, సకల సద్వర్తనులపై దైవ కారుణ్యం మరియు శాంతి వర్షించుగాక!

దైవప్రశస్తి, ప్రవక్త ప్రశంసల అనంతరం : అల్లాహ్ సెలవిచ్చాడు : "నేను జిన్నాతులను, మానవులను కేవలం వారు నన్ను ఆరాధించాలని మాత్రమే పుట్టించాను. నేను వారినుండి ఎలాంటి ఉపాధినీ ఆశించను; వారు నాకు అన్నం పెట్టాలని కోరను; దీనిద్వారా వెల్లడయ్యేదేమంటే మానవులు, జిన్నాతులు దైవదాస్యం కోసం మాత్రమే పుట్టించబడ్డారు. కాబట్టి వారు తప్పనిసరిగా తమ పుట్టుక పరమార్థం వైపు దృష్టి సారించాలి. లౌకిక అనాసక్తత, దైవ భక్తి భావాలను అలవరచుకోవాలి. ప్రాపంచిక భోగలాలసకు దూరంగా ఉండాలి. ఎందు కంటే ఇహలోకం ఏదో ఒకనాడు నశించి పోయేదే. ఇది శాశ్వత నిలయం కాదు. ఇదొక తాత్కాలిక వాహనమేగాని సుఖ సంతోషాల నికేతనం కాదు. ఇది అంతమయ్యే తటాకమే గాని శాశ్వత నివాసం కాదు. కాబట్టి ప్రపంచ వాసుల్లో ఎక్కువగా దాస్యం చేసేవారే అందరికన్నా విజ్ఞులు. ప్రాపంచిక సుఖ భోగాల కోసం పరుగులు తీయకుండా ఉండేవారే అందరిలోకెల్లా బుద్ధిజీవులు. అల్లాహ్ సెలవిస్తున్నాడు : "ఈ ప్రాపంచిక జీవితాన్ని ఇలా పోల్చవచ్చు. మేము ఆకాశం నుండి నీటిని కురిపించగా మనుషులూ పశువులూ అందరూ తినే భూ ఉత్పత్తులు బాగా దట్టంగా తయారయ్యాయి. ఆపై భూమి మంచి స్థితిలో

قال الله تعالى :

﴿ إِنَّمَا مَثَلُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ ٱلْأَرْضِ مِمَّا يَأْكُلُ ٱلنَّاسُ وَٱلْأَنْعَٰمُ حَتَّىٰٓ إِذَآ أَخَذَتِ ٱلْأَرْضُ زُخْرُفَهَا وَٱزَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَآ أَنَّهُمْ قَٰدِرُونَ عَلَيْهَآ أَتَىٰهَآ أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنَٰهَا حَصِيدًا كَأَن لَّمْ تَغْنَ بِٱلْأَمْسِ كَذَٰلِكَ نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴾ [يونس : ٢٤] والآيات في هذا المعنى كثيرةٌ . ولقد أحسنَ القائلُ :

إِنَّ للهِ عِبَـــادًا فُطَـنَـا
طَلَّقُوا الدُّنْيَا وَخَافُوا الْفِتَنَا

نَظَرُوا فِيْهَا فَلَمَّا عَلِمُوا
أَنَّهَا لَيْسَتْ لِحَيٍّ وَطَنَا

جَعَلُوْهَا لُجَّةً وَاتَّخَذُوا
صَالِحَ الأَعْمَالِ فِيْهَا سفُنَا

فإذا كان حالُها ما وصفْتُهُ ، وحالُنا وما خُلِقْنا لَهُ مَا قَدَّمْتُهُ ؛ فَحَقٌّ على الْمُكَلَّفِ أَنْ يَذْهَب بنَفْسِهِ مَذْهَب الأَخْيَارِ ، ويَسْلُكَ مَسْلَكَ أُولِي النُّهَى وَالأَبصارِ ، وَيَتَأَهَّبَ لِمَا أَشَرْتُ إِلَيْهِ ، وَيَهْتَمَّ بِمَا نَبَّهْتُ عَلَيْهِ . وَأَصْوَبُ طريقٍ له فِي ذٰلِكَ ، وَأَرْشَدُ مَا يَسْلُكُهُ مِنَ

ఉన్నప్పుడు పొలాలు బాగా పండి శోభిల్లుతూ ఉన్నప్పుడు వాటి యజమానులు "ఇక మేము వీటివల్ల లాభం పొందగలము" అని అనుకుంటున్న సమయంలో, అకస్మాత్తుగా రాత్రి వేళనో, పగటి పూటనో మా ఆజ్ఞ వచ్చేసింది. అప్పుడు మేము అసలు అక్కడ నిన్న ఏమీ లేనట్లు దానిని సర్వనాశనం చేశాము. ఇలా మేము మా సూచనలను స్పష్టంగా వివరిస్తాము." (యూనుస్ - 24). దివ్య ఖుర్ఆన్‌లో ఈ భావాన్నిచ్చే వాక్యాలు అనేకం ఉన్నాయి. ఒకానొక కవి చాలా బాగా చమత్కరించాడు:

" బుద్ధిమంతులైన అల్లాహ్ దాసులు ఇహలోకానికి విడాకులిచ్చేశారు. ప్రాపంచిక పరీక్షలంటే వారు భయంతో కంపించేవారు."

"వారు ప్రపంచాన్ని బాగా పరికించారు. ఈ ప్రపంచం బతికున్న ఏ మనిషికీ గమ్యం కాజాలదు అన్న వాస్తవాన్ని గ్రహించిన పిదప .....

వారు ప్రపంచాన్ని (నౌక లేనిదే దాటటానికి వీలులేని) ఓ లోతైన సముద్రంగా ఖరారు చేశారు. దానికోసం తమ సత్కర్మలనే నౌకలుగా చేసుకున్నారు."

పైన నేను పేర్కొన్నట్లు, ఇహలోక వాస్తవికత ఇదే అయినప్పుడు, ఇంతకు ముందు నేను అన్నట్లు మన పరిస్థితి, మనందరి పుట్టుక పరమార్థం ఇదే అయినప్పుడు బాధ్యతగల ప్రతి వ్యక్తీ తప్పనిసరిగా సద్వర్తనుల నడవడికనే ఎంచుకోవాలి. బుద్ధిజీవుల, బుధజనుల బాటలోనే

الْمَسَالِكِ : التَّأَدُّبُ بِمَا صَحَّ عَنْ نَبِيِّنَا سَيِّدِ الأَوَّلِينَ وَالآخِرِينَ ، وَأَكْرَمِ السَّابِقِينَ وَاللاَّحِقِينَ . صَلَوَاتُ اللهِ وَسَلاَمُهُ عَلَيْهِ وَعَلَى سَائِرِ النَّبِيِّينَ . وَقَدْ قَالَ اللهُ تَعَالَى : ﴿وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَى﴾ [المائدة : ٢] وَقَدْ صَحَّ عَنْ رسول الله ﷺ أَنَّهُ قَالَ : « واللهُ فِي عَوْنِ الْعَبْدِ مَا كَانَ الْعَبْدُ فِي عَوْنِ أَخِيهِ » وَأَنَّهُ قَالَ : « مَنْ دَلَّ عَلَى خَيْرٍ فَلَهُ مِثْلُ أَجْرِ فَاعِلِهِ » وَأَنَّهُ قَالَ : « مَنْ دَعَا إِلَى هُدًى كَانَ لَهُ مِنَ الأَجْرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئاً » وَأَنَّهُ قَالَ لِعَلِيٍّ رَضِيَ الله عَنْهُ : « فَوَاللهِ لأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلاً وَاحِداً خَيْرٌ لَكَ مِنْ حُمْرِ النَّعَمِ » .

నడవాలి. నేను సూచించిన దానికోసం సన్నాహాలు చేసుకోవాలి. నేను అప్రమత్తం చేసిన వాటి గురించి ఆలోచిస్తూ ఉండాలి. దీనికోసం అన్నింటికన్నా సవ్యమైనది, గమ్యం వైపుకు అత్యుత్తమ రీతిలో ముందుకు నడిపే రహదారి - మన ప్రవక్త (సఅసం) ద్వారా పటిష్ఠమైన ఆధారాలతో రుజువైన హదీసులను ఎంచుకోవడం. ఆయన ముందు, వెనకటి తరాల వారం దరికీ నాయకులు. గతించినవారు, భవిష్యత్తులో రాబోయే వారందరిలోకెల్లా అత్యంత గౌరవనీయులు, ఆదరణీయులు. ఆయనపై, ఇంకా ఇతర ప్రవక్తలందరిపై అల్లాహ్ కరుణాకటాక్షాలు కురియుగాక! అల్లాహ్ ఆదేశించాడు : "మంచికి, దైవభక్తికి సంబంధించిన విషయాలలో మీరు పరస్పరం సహకరించుకోండి." (అల్ మాయిద - 2). దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ద్వారా దృఢమైన ఆధారంతో రుజువైన విషయం: ఆయన ఇలా బోధించారు - "ఒక దాసుడు తన సోదరునికి తోడ్పడుతున్నంత కాలం అల్లాహ్ అతనికి తోడ్పడుతూనే ఉంటాడు (245వ హదీసు). ఆయన ఇంకా ఇలా అన్నారు :

ఎవడైతే ఒక మంచిపని వైపుకు జనులను ఆహ్వానించాడో అతనికి ఆ విషయాన్ని అవలంబించిన వారందరికీ లభించే పుణ్య ఫలం లభిస్తుంది. అయితే దానివల్ల వారి పుణ్యంలోనూ ఎటువంటి కోత విధించటం జరగదు. (174వ హదీసు, 20వ అధ్యాయం). ఇంకా ఆయన హజ్రత్ అలీ (రజి)ని ఉద్దేశించి ఇలా ఉపదేశించారు :

فَرَأَيْتُ أَنْ أَجْمَعَ مُخْتَصَراً مِنَ الأَحَادِيثِ الصَّحِيحَةِ، مُشْتَمِلاً عَلَى مَا يَكُونُ طَرِيقاً لِصَاحِبِهِ إِلَى الآخِرَةِ ، ومُحَصِّلاً لآدَابِهِ الْبَاطِنَةِ وَالظَّاهِرَةِ ، جَامِعاً لِلتَّرْغِيبِ والتَّرْهِيبِ وَسَائِرِ أَنْوَاعِ آدَابِ السَّالِكِينَ : مِنْ أَحَادِيثِ الزُّهْدِ ، وريَاضَاتِ النُّفُوسِ ، وَتَهْذِيبِ الأَخْلاَقِ ، وطَهَارَاتِ الْقُلوبِ وَعِلاجِهَا ، وَصِيَانَةِ الْجَوَارِحِ وَإِزَالَةِ اعْوِجَاجِهَا ، وَغَيْرِ ذلِكَ مِنْ مَقَاصِدِ الْعَارِفِينَ .

"అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను. నీ మూలంగా అల్లాహ్ ఏ ఒక్క వ్యక్తికైనా సన్మార్గాన్ని ప్రసాదిస్తే, అది నీ పాలిట ఎరుపు ఒంటెల కన్నా ఎంతో మేలైనది." (175వ హదీసు, 20వ అధ్యాయం)

ఈ హదీసులను దృష్టిలో పెట్టుకొనే నేను క్లుప్తంగా ప్రామాణిక హదీసులను క్రోడీకరించాలనుకున్నాను. అందులో పాఠకునికి పరలోకంలో సామగ్రిగా ఉపయోగపడే హదీసులు ఉండాలని, తద్వారా అతనికి అంతర్బాహ్య సంస్కారాలు అలవడాలనీ, ఇంకా అవి సదాచరణవైపు ప్రోత్సాహకరంగా, దురాచరణ పట్ల హెచ్చరికగా ఉండాలని ఆశించాను. ఈ హదీసుల ద్వారా ప్రాపంచిక వ్యామోహం తగ్గటంతో పాటు ఆత్మ తృప్తికి సామగ్రి సమకూరాలన్నది నా ఆశయం. ఈ హదీసులు నడవడికను తీర్చిదిద్దడంతో పాటు అంతరంగాలను కూడా శుద్ధి చేయాలనీ, మానసిక రుగ్మతలకు చికిత్స కావాలనీ కోరుకుంటున్నాను. మానవ అవయవాల సంరక్షణతో పాటు వాటి వక్రతలను కూడా సరిచేయగలగాలనీ, ఇవేగాకుండా దేవుణ్ణి కనుగొన్న వారి ఉద్దేశాలన్నీ కూడా ఈ హదీసుల ద్వారా నెరవేరాలని నేను కాంక్షిస్తున్నాను.

ఇందులో నేను కేవలం ప్రముఖ ప్రామాణికమైన గ్రంథాలకు సంబంధించిన దృఢమైన, స్పష్టమైన హదీసులను మాత్రమే ప్రస్తావించాలని, ప్రియ గ్రంథమైన ఖుర్ఆన్‌లోని గౌరవప్రదమైన వాక్యాలతో అధ్యాయములను ఆరంభించాలని,

وَأَلْتَزِمُ فِيهِ أَنْ لا أَذْكُرَ إِلَّا حَدِيثاً صَحِيحاً مِنَ الْوَاضِحَاتِ ، مُضَافاً إِلَى الْكُتُبِ الصَّحِيحَةِ الْمَشْهُورَاتِ ، وَأُصَدِّرَ الأَبْوَابَ مِنَ الْقُرْآنِ الْعَزِيزِ بِآيَاتٍ كَرِيمَاتٍ ، وَأُوَشِّحَ مَا يَحْتَاجُ إِلَى ضَبْطٍ أَوْ شَرْحِ مَعْنًى خَفِيٍّ بِنَفَائِسَ مِنَ التَّنْبِيهَاتِ . وَإِذَا قُلْتُ فِي آخِرِ حَدِيثٍ : مُتَّفَقٌ عَلَيْهِ ، فَمَعْنَاهُ : رواه البخاري ومسلم .

ఏదైనా పదానికి సరైన ఉచ్చారణ కావాలన్నా లేక దాని నిగూఢ భావాన్ని విపులీకరించవలసి వచ్చినా అక్కడ విలువైన సూచనలతో విషయాన్ని అలంకరించాలని నేను నిర్ణయించుకున్నాను. ఇంకా ఏ హదీసు చివరలోనైనా నేను "ముత్తఫఖున్ అలైహ్" అనంటే ఆ హదీసు బుఖారీ మరియు ముస్లింలు ఉభయులూ ఉల్లేఖించారని అర్థం చేసుకోవాలి.

وَأَرْجُو إِنْ تَمَّ هذَا الْكِتَابُ أَنْ يَكُونَ سَائِقاً لِلْمُعْتَنِي بِهِ إِلَى الْخَيْرَاتِ ، حَاجِزاً لَهُ عَنْ أَنْوَاعِ الْقَبَائِحِ وَالْمُهْلِكَاتِ . وَأَنَا سَائِلٌ أَخاً انْتَفَعَ بِشَيْءٍ مِنْهُ أَنْ يَدْعُوَ لِي ، وَلِوَالِدَيَّ ، وَمَشَايِخِي ، وَسَائِرِ أَحْبَابِنَا ، والْمُسْلِمِينَ أَجْمَعِينَ ، وَعَلَى اللهِ الْكَرِيمِ اعْتِمَادِي ، وَإِلَيْهِ تَفْوِيضِي وَاسْتِنَادِي ، وَحَسْبِيَ اللهُ وَنِعْمَ الْوَكِيلُ ، وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلَّا بِاللهِ الْعَزِيزِ الْحَكِيمِ .

ఈ గ్రంథమే గనక పూర్తయితే - శ్రద్ధగా అధ్యయనం చేసేవారికి అది సత్కార్యాల వైపు నడిపించగలదని, అనేక చెడులు, వినాశకర పాపాల నుంచి రక్షించగలదని ఆశిస్తున్నాను. ఈ గ్రంథం సహాయంతో ఏ కొంతైనా లబ్ధి పొందిన సోదరుణ్ణి - నా కోసం, నా తల్లిదండ్రుల కోసం, నా గురువుల కోసం, మిత్రులు, మరియు ముస్లిము లందరి కోసం దుఆ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. మహోన్నతుడైన అల్లాహ్ పైనే నాకు నమ్మకముంది. నా సమస్త కార్యాలు, ఆయనకే అప్పజెబుతున్నాను, ఆయనపైనే నాకు విశ్వాసం. నాకు అల్లాహ్ చాలు. ఆయనే అత్యుత్తమ కార్య సాధకుడు, పాపాల బారి నుండి రక్షించ బడాలన్నా, మంచి పనులు చేయాలన్నా ఆయన తోడ్పాటు లేకుండా సాధ్యం కాదు. ఆయన సర్వాధికుడు, వివేకవంతుడూను.

హదీసు కిరణాలు

(రెండవ భాగం)

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

٨ ـ كِتَابُ الْفَضَائِلِ

మహత్యాల ప్రకరణం

180వ అధ్యాయం

١٨٠ ـ بَابُ فَضْلِ قِرَاءَةِ الْقُرْآنِ

దివ్యఖుర్‌ఆన్ పారాయణ మహత్యం

٩٩١ ـ عن أَبي أُمَامَةَ رضي الله عنه قَالَ: سَمِعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «اقْرَؤُوا القُرْآنَ فَإِنَّهُ يَأْتِي يَوْمَ القِيَامَةِ شَفِيعاً لأَصْحَابِهِ» رواه مسلم.

991. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఉమామా (రజి) తెలియజేశారు: ఖుర్‌ఆన్‌ను అత్యధికంగా పారాయణం చేయండి. ప్రళయ దినాన అది, తనను పారాయణం చేసినవారి కొరకు సిఫారసుదారుగా వస్తుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నిత్యం దివ్యఖుర్‌ఆన్ పారాయణం చేస్తుండేవారు ఎంతో అదృష్టవంతులు. ప్రళయ దినాన దేవుని సన్నిధిలో దివ్యఖుర్‌ఆన్ స్వయంగా వారి కొరకు సిఫారసు చేస్తుంది. ఆ రోజు దేవుడు ఖుర్‌ఆన్‌కు మాట్లాడే శక్తిని ప్రసాదిస్తాడు. దాంతో అది తనను పఠించినవారిని, తనను పారాయణం చేసినవారిని మన్నించమని దైవాన్ని కోరుతుంది. దైవం కూడా దాని సిఫారసును అంగీకరిస్తాడు. అయితే ఒట్టి పారాయణంతోనే తమకు ఆ భాగ్యం లభిస్తుందని భావించకూడదు. దివ్యఖుర్‌ఆన్ పారాయణంతోపాటు నిజజీవితంలో కూడా దాని ఆదేశాలను ఆచరించాలి. దాని ఆజ్ఞలకు అనుగుణంగా మన జీవితాల్ని మలచుకోవాలి. దాని ఆదేశాల్ని లెక్కచేయకుండా, దాని ఆజ్ఞల పట్ల అశ్రద్ధ వహిస్తూ కేవలం మధురాతి మధురంగా దాన్ని పారాయణం చేసినంత మాత్రాన దేవుడు పులకించిపోడని తెలుసుకోవాలి!

٩٩٢ ـ وعن النَّوَّاسِ بنِ سَمعَانَ رضيَ اللهُ عنهُ قالَ: سَمِعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «يُؤتَى يَوْمَ القِيَامَةِ بِالقُرْآنِ وَأَهْلِهِ الَّذينَ كَانُوا يَعْمَلُونَ بِهِ في الدُّنْيَا تَقدُمهُ سورَةُ البَقَرَةِ وَآلِ عِمْرَانَ، تُحَاجَّانِ عَنْ صَاحِبِهِمَا» رواهُ مسلم.

992. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ (రజి) తెలియ జేశారు: ప్రళయ దినాన ఖుర్ఆన్‌ను మరియు ప్రపంచంలో దాన్ని ఆచరించినవారిని (దైవసన్నిధిలో) హాజరుపర చటం జరుగుతుంది. అప్పుడు బఖరా, ఆలిఇమ్రాన్ సూరాలు అందరికన్నా ముందుండి తమను పఠించినవారికి అనుకూలంగా వాదిస్తాయి. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లిం, ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మొత్తం ఖుర్ఆన్, అందులోనూ ముఖ్యంగా బఖరా మరియు ఆలి ఇమ్రాన్ సూరాలు-తమను పఠించి, ఆచరించినవారి కొరకు దైవసన్నిధిలో సిఫారసు చేస్తాయి. తమ ప్రభువుని బ్రతిమాలి అయినా వారికి మన్నింపు లభించేలా చేస్తాయి.

٩٩٣ ـ وعن عثمانَ بنِ عفانَ رضيَ اللهُ عنهُ قال: قالَ رسولُ اللهِ ﷺ: «خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ القرْآنَ وَعَلَّمَهُ» رواه البخاري.

993. హాజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఖుర్ఆన్‌ను నేర్చుకొని ఇతరులకు నేర్పించినవారే అందరిలోకెల్లా ఉత్తములు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం)

٩٩٤ ـ وعن عائشةَ رضيَ الله عنهَا قالتْ: قالَ رسولُ اللهِ ﷺ: «الَّذي يقرَأُ القُرْآنَ وَهُوَ ماهرٌ بِهِ مع السَّفَرَةِ الكِرامِ البَرَرَةِ، وَالذي يَقرَأُ القُرْآنَ وَيَتَتَعْتَعُ فِيهِ

994. హాజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్ఆన్ పండితుడయి ఉండి, దాన్ని పఠించే వ్యక్తి (ప్రళయ దినాన) గౌరవనీయులు, పుణ్యాత్ములయిన దైవదూతల వెంట

وَهُوَ عليهِ شَاقٌّ له أَجْرانِ» متفقٌ عليه.

ఉంటాడు. ఖుర్‌ఆన్‌ను పఠించడంలో తడబడుతూ, శ్రమకోర్చి పారాయణం చేసేవాడు రెట్టింపు పుణ్యాన్ని పొందుతాడు. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

ఇమామ్ బుఖారీ (రహ్మాహ్) ఈ హదీసుకు పెట్టిన శీర్షిక ద్వారానూ, ఇంకా ఇతర హదీసుల ద్వారానూ బోధపడేదేమంటే, ఇక్కడ పండితుడంటే ఖుర్‌ఆన్‌ను చక్కని ఉచ్చారణతో, శాస్త్రోక్తంగా మధురాతి మధురంగా పఠించేవాడని అర్థం. ఆ విధంగా ఖుర్‌ఆన్‌ను మధురంగా పఠించేవారికి ప్రళయదినాన గొప్పగొప్ప దైవదూతలకు లభించే సత్కారం లభిస్తుందన్నమాట. ఇకపోతే హదీసులో ప్రస్తావనకు వచ్చిన రెండో వ్యక్తి ఎవరంటే, అతను ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసుకోలేకపోయినప్పటికీ, ఖుర్‌ఆన్ పదాలను సరిగ్గా ఉచ్చరించ లేకపోయినప్పటికీ, ఖుర్‌ఆన్ పట్ల తనకున్న ప్రగాఢమైన ప్రేమాభిమానాల మూలంగా-ఎంత కష్టంగా ఉన్నప్పటికీ దాన్ని చదవటానికి ప్రయత్నిస్తాడు. అలాంటి వ్యక్తికి రెట్టింపు పుణ్యం లభిస్తుంది. చదివినందుకు ఒక రెట్టు పుణ్యం లభిస్తే, ఆ కష్టాన్ని ఓర్చుకున్నందుకు మరో రెట్టు పుణ్యం లభిస్తుంది.

٩٩٥ - وعن أَبي موسى الأَشْعَرِيِّ رضيَ الله عنهُ قالَ: قالَ رسولُ الله ﷺ: «مَثَلُ المُؤمنِ الَّذي يَقْرَأُ القرآنَ مثلُ الأُتْرجَّةِ، رِيحهَا طَيِّبٌ وَطَعمُها طَيِّبٌ، وَمثلُ المؤمنِ الَّذِي لا يَقرَأُ القُرْآنَ كمثَلِ التَّمرَةِ، لا رِيحَ لهَا وَطعْمُهَا حُلْوٌ، وَمَثَلُ المُنَافِقِ الذي يَقْرَأُ القرآنَ كمَثَلِ الرَّيحانَةِ،

995. హాజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్‌ఆన్ పారాయణం చేసే విశ్వాసి నారింజ పండులాంటివాడు. నారింజ పండులో సువాసన కూడా ఉంటుంది. ఇంకా దాని రుచి కూడా బాగుంటుంది. ఖుర్‌ఆన్ పారాయణం చేయని విశ్వాసి ఖర్జూరపండు లాంటివాడు. అందులో సువాసన లేకపోయినా, దాని రుచి మాత్రం తియ్యగా ఉంటుంది. ఖుర్‌ఆన్ పారాయణం చేసే కపట

رِيحُها طَيِّبٌ وَطَعْمُهَا مُرٌّ، وَمَثَلُ الْمُنَافِقِ الَّذِي لا يَقْرَأُ القرْآنَ كَمَثَلِ الحَنْظَلَةِ، لَيْسَ لَهَا رِيحٌ وَطَعْمُهَا مُرٌّ» متفقٌ عليه.

విశ్వాసి (గులాబి, యాస్మీన్‌లాంటి) సుగంధ మొక్కలాంటివాడు. పైకి దాని వాసన బాగున్నా రుచి మాత్రం చేదుగా ఉంటుంది. ఇక ఖుర్‌ఆన్ పారాయణం చేయని కపట విశ్వాసి ఉమ్మెత్తకాయ లాంటివాడు. అందులో ఎలాగూ సువాసన ఉండదు. అదీగాక దాని రుచి చేదుగా ఉంటుంది.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అన్నపానీయాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నాలుగు రకాల **వ్యక్తుల** గురించి చెప్పబడింది. వారిలో ఇద్దరు విశ్వాసులైతే మరో ఇద్దరు కపట విశ్వాసులు. **ఖుర్‌ఆన్**ను మధురాతి మధురంగా పారాయణం చేయటంతోపాటు దాని ప్రకారం ఆచరించే **విశ్వాసి**, మంచి రుచి, సువాసనలు గల నారింజ పండులాంటి వాడని పేర్కొనటం జరిగింది. **ఎందుకంటే** అతను తన మంచి పనుల చేత ఇటు దేవుని దృష్టిలో ప్రియమైన దాసునిగా రాణించటంతోపాటు అటు ప్రజల్లో కూడా గొప్ప ఆదరణీయుడుగా పేరొందుతాడు. **ఇహపరాల్లోనూ** సాఫల్యాన్ని సంపాదిస్తాడు. కాగా; **ఖుర్‌ఆన్**ను మధురాతి మధురంగా పారాయణం చేయలేకపోయినప్పటికీ నిజ జీవితంలో **ఖుర్‌ఆన్** ఆజ్ఞల్ని ఆచరించే విశ్వాసికి బహుశా ఇహలోకంలో అంతగా ఆదరణ లభించక **పోవచ్చు**. కాని పరలోకంలో (దైవసన్నిధిలో) మాత్రం అతనికి గొప్ప ఆదరణ లభిస్తుంది. **ఖర్జూర** పండులో సువాసన లేకపోయినా రుచిమాత్రం ఎంతో తియ్యగా ఉంటుంది కదా! **ఖుర్‌ఆన్** చదవటం రాని విశ్వాసి పరిస్థితి కూడా అంతే!

వీరికి భిన్నంగా ఖుర్‌ఆన్ పారాయణం చేసే కపట విశ్వాసి, సువాసనలు గుభాళించే చేదుమొక్క లాంటివాడని చెప్పబడింది. ఇలాంటివాడు తన మధుర కంఠంతో ఖుర్‌ఆన్ పారాయణం చేసి లోకుల మెప్పు పొందినా, పరలోకంలో మాత్రం అతను శాశ్వత వినాశానికి గురికావలిసిందే! **దానిక్కారణం** అతను ఎంత మధురంగా పారాయణం చేసినప్పటికీ ఖుర్‌ఆన్ ఆదేశాలు అతనికి ఏమాత్రం మింగుడుపడవు. అంచేత ప్రదర్శనా బుద్ధితో అతను చేసే ఈ పారాయణానికి ఇహలోకంలో ఆదరణ లభిస్తుందేమోగాని పరలోకంలో మాత్రం అతనికి పరాభవం తప్పదు. ఇకపోతే హదీసులో పేర్కొనబడిన చివరి వ్యక్తి ఖుర్‌ఆన్ చదవటం

రాని కపట విశ్వాసి. ఇలాంటి వారికి ఇహపరాల్లోనూ అవమానమే మిగులుతుంది. అందుకే ఇలాంటి వారిని ఉమ్మెత్తకాయలతో పోల్చటం జరిగింది. ఉమ్మెత్తకాయ రుచి చేదుగా ఉంటుంది. పైగా దాని కంపు ముక్కుపుటాలను అదరగొడుతుంది.

٩٩٦ ـ وعن عُمرَ بنِ الخطَّابِ رضي اللهُ عنهُ أنَّ النَّبيَّ ﷺ قال: «إنَّ اللهَ يَرفَعُ بِهذَا الكِتَابِ أقوَاماً وَيَضَعُ بِهِ آخَرين» رواه مسلم.

996. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నిశ్చయంగా దేవుడు ఈ గ్రంథం ఆధారంగా కొన్ని జాతుల్ని ఉచ్చస్థితికి లేపుతాడు. మరికొన్ని జాతుల్ని దీని మూలంగానే అధోగతి పాలుచేస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఖుర్ఆన్ ఆదేశాలను పాటిస్తే జాతులు, సమాజాలు ఉచ్చస్థితికి చేరుకుంటాయనీ, ఒకవేళ వాటిని పాటించకుండా వదిలేస్తే అవి అధోగతి పాలవుతాయని పై హదీసు ఉద్ఘాటిస్తోంది. ఇది ముమ్మాటికీ నిజం. మనం మహాప్రవక్త (సల్లం) కాలంనాటి నుంచి ఈ నాటి వరకు తరతరాల చరిత్రను తరచి చూస్తే బోధపడే సత్యం ఇదే! ఖుర్ఆన్‌ను తమ జీవన సంవిధానంగా చేసుకొని, తమ జీవితాలను ఖుర్ఆన్ చట్రంలో బిగించుకున్నవారు ఎన్నో ప్రగతి శిఖరాలను అధిరోహించారు. దీనికి భిన్నంగా ఖుర్ఆన్‌ను విడనాడిన వారు ఇహలోకంలో అధోగతి పాలయ్యారు. ఇక పరలోకంలోనూ వారికి మిగిలేది పరాభవమే.

٩٩٧ ـ وعن ابنِ عمرَ رضيَ الله عنهمَا عنِ النَّبيِّ ﷺ قال: «لا حَسَدَ إلَّا في اثنَتَين: رَجُلٌ آتَاهُ الله القُرآنَ، فهوَ يقومُ بِهِ آنَاءَ اللَّيلِ وَآنَاءَ النَّهارِ، وَرَجُلٌ آتاهُ اللهُ مَالًا، فهُوَ يُنفِقهُ آنَاءَ اللَّيلِ وَآناءَ النهارِ» متفقٌ عليه. والآناءُ: الساعاتُ.

997. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇద్దరు వ్యక్తుల పట్ల తప్ప, మరెవ్వరి పట్లా అసూయ చెందకూడదు. ఒకడు: దేవుడు ఖుర్ఆన్ జ్ఞానాన్ని ప్రసాదించగా, రేయింబవళ్ళు దాన్ని ఆచరించే వ్యక్తి. రెండోవాడు: దేవుడు సిరిసంపదలు అనుగ్రహించగా వాటిని రేయింబవళ్ళు (దైవమార్గంలో) ఖర్చుపెట్టే వ్యక్తి.

(బుఖారీ-ముస్లిం)

٩٩٨ ـ وعن البَرَاءِ بن عَازِبٍ رضيَ اللهُ عَنهمَا قال: كَانَ رَجلٌ يَقرَأُ سورَةَ الكهْفِ، وَعِنْدَه فَرَسٌ مَربوطٌ بشَطَنَيْن، فَتَغَشَّته سَحَابَةٌ فَجَعَلَت تَدنُو، وَجَعَلَ فرَسُه يَنْفِر مِنها، فَلَمَّا أَصبَحَ أَتَى النَّبيَّ ﷺ فَذَكَرَ ذلكَ لَهُ، فقالَ: «تِلكَ السَّكِينَةُ تَنَزَّلَتْ لِلقُرآنِ» متفقٌ عليه. «الشَّطَنُ» بفتحِ الشينِ المعجمةِ والطاءِ المهملة: الحبلُ.

998. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: ఒక వ్యక్తి (ఖుర్ఆన్‌లోని) కహఫ్ సూరా పారాయణం చేస్తుంటే అతనున్నచోట (ఆకాశంలో) ఒక మేఘం ఆవరించి అతని వైపునకు రాసాగింది. ఆ సమయంలో అతనికి సమీపంలోనే ఒక గుర్రం రెండు త్రాళ్ళతో కట్టివేయబడి ఉంది. ఆ మేఘాన్ని చూసి అది బెదరసాగింది. తెల్లవారిన తర్వాత ఆ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి ఈ సంఘటన గురించి ప్రస్తావించాడు. అది విని ఆయన(స), "ఖుర్ఆన్ మూలంగా అవతరించిన 'స్థిమితం' అది" అని చెప్పారు. *(బుఖారీ, ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా కహఫ్ సూరా మహత్యం వెల్లడౌతోంది. మనిషి గనక భక్తిశ్రద్ధలతో, మనసుని దైవం పైనే లగ్నం చేసుకొని ఖుర్ఆన్ పారాయణం చేస్తే తప్పకుండా స్థిమితం ఆవరిస్తుంది. హృదయాలు నెమ్మదిస్తాయి. ఆ స్థిమితమే భౌతికతను సంతరించుకొని మేఘం లేక పొగ మంచు రూపంలో కన్పించిందని ఈ హదీసులో చెప్పబడింది. ఖుర్ఆన్ పారాయణం జరిగినప్పుడు దేవుని తరపు నుండి కారుణ్య దూతలు కూడా దిగివస్తారని ఇతర హదీసుల ద్వారా బోధపడుతోంది.

٩٩٩ ـ وعن ابن مسعودٍ رضيَ الله عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ قَرَأَ حَرْفاً مِنْ كِتَابِ اللهِ فَلَهُ حَسَنَةٌ، والحَسَنَةُ بعَشرِ أَمْثَالِهَا لا أَقول: أَلَم حَرفٌ، وَلكِن: أَلِفٌ حَرْفٌ، وَلامٌ حَرْفٌ، وَميمٌ حَرْفٌ»

999. హజ్రత్ ఇబ్నె మస్'వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా దైవగ్రంథంలోని ఒక అక్షరాన్ని చదివితే అతనికి ఒక పుణ్యం లభిస్తుంది. ఆ

رواه الترمذي وقال: حديث حسن صحيح.

ఒక్క పుణ్యం పదిపుణ్యాలకు సమానంగా ఉంటుంది. నా అభిప్రాయం ప్రకారం 'అలిఫ్ లామ్ మీమ్' అనేది ఒకే అక్షరం కాదు. పైగా 'అలిఫ్' ఒక అక్షరం, 'లామ్' ఒక అక్షరం, 'మీమ్' ఒక అక్షరం.

(తిర్మిజీ దీనిని వెలికితీసి 'హసన్', 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఖుర్ఆన్ పుణ్య అధ్యాయాలు)

١٠٠٠ ـ وعن ابن عباس رضيَ اللهُ عَنهمَا قال: قالَ رسولُ اللهِ ﷺ: «إنَّ الَّذي لَيسَ في جَوْفِهِ شَيْءٌ مِنَ القُرآنَ كالبَيتِ الخَرِبِ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

1000. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏమాత్రం ఖుర్ఆన్ పరిజ్ఞానం లేని హృదయం పాడుబడిన ఇంటితో సమానం.

(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్', 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని ఖుర్ఆన్ పుణ్య అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

నిర్మానుష్యమైన, పాడుబడిన ఇండ్లలో శుభశ్రేయాలు అవతరించవు. అలాగే ఖుర్ఆన్ జ్ఞానంలేని హృదయాల్లో కూడా ఆధ్యాత్మిక తాజాదనం, శ్రేయోశుభాలనేవి ఉండవు. అంచేత ముస్లిం అయిన ప్రతి వ్యక్తీ ఎంతో కొంత ఖుర్ఆన్‌ను తప్పకుండా కంఠస్తం చేసుకొని ఉండాలి.

١٠٠١ ـ وعن عبدِ اللهِ بنِ عَمْرو بنِ العاصِ رضيَ اللهُ عَنهمَا عن النبيِّ ﷺ قال: «يُقَالُ لِصَاحِبِ الْقُرْآنِ: اقْرَأْ وَارْتَقِ وَرَتِّلْ كمَا كُنْتَ تُرَتِّلُ في الدُّنْيَا، فَإنَّ

1001. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఖుర్ఆన్‌ను కంఠపాఠం చేసుకున్న వ్యక్తితో (ప్రళయ దినాన) ఇలా

مَنْزِلَتَكَ عِنْدَ آخِرِ آيَةٍ تَقْرَؤُهَا» رواه أبو داود والترمذي وقال: حسن صحيح.

అనబడుతుంది: నువ్వు ప్రపంచంలో నెమ్మదిగా ఖుర్‌ఆన్ పఠించినట్లు, ఇప్పుడు కూడా అలాగే పఠిస్తూ పైకెళ్ళు. అలా పఠిస్తూ వెళ్తూ, ఎక్కడ పఠనం ఆపుతావో ఆ చివరి వాక్యం దగ్గరే నీ అంతస్తు ఉంటుంది."

(అబూదావూద్, తిర్మిజీలు దీనిని వెలికి తీశారు. ఇంకా తిర్మిజీ దీనిని 'హసన్', 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని ఖుర్‌ఆన్ పుణ్య అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఖుర్‌ఆన్‌ను కంఠపాఠం చేసుకున్నవారిని, నిత్యం దైవగ్రంథాన్ని అధ్యయనం చేస్తుండే వారిని స్వర్గంలో ఘనంగా సత్కరించటం జరుగుతుంది. ఆ సమయంలో ఎవరికి ఎంత ఎక్కువగా ఖుర్‌ఆన్ జ్ఞాపకం ఉంటుందో వారు అంతే ఎత్తయిన భవనాల్లో ఉంటారు. అందుకే స్వర్గంలో తమ అంతస్తులు పెరిగేందుకు అనువుగా ప్రతి ఒక్కరూ వీలైనంత ఎక్కువగా ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసుకోవాలి.

181వ అధ్యాయం

١٨١ - بَابُ الأَمْرِ بِتَعَهُّدِ الْقُرْآنِ وَالتَّحْذِيرِ مِنْ تَعْرِيضِهِ لِلنِّسْيَانِ

ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసుకున్న తర్వాత, దాన్ని మరచిపోకుండా గుర్తుంచుకోవాలి

١٠٠٢ - عَنْ أَبِي مُوسَى رَضِيَ اللهُ عنهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «تَعَاهَدُوا هذا الْقُرْآنَ فَوَالَّذي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ! لَهُوَ أَشَدُّ تَفَلُّتاً مِنَ الإِبِلِ في عُقُلِهَا» متفقٌ عليه.

1002. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్‌ఆన్‌ని పరిరక్షిస్తూ ఉండండి (నిరంతరం దాన్ని పఠిస్తూ జ్ఞాపకం ఉంచుకోండి). ముహమ్మద్ ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ దేవుని సాక్షి! ఖుర్‌ఆన్, త్రాడు తెంచుకొని పారిపోయే (పాగరుబోతు) ఒంటెకన్నా వేగంగా విడిపించుకొని పారిపోతుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఖుర్‌ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణం)

١٠٠٣ - وعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عنهمَا أَنَّ رسولَ اللهِ ﷺ قال: «إِنَّمَا مَثَلُ صَاحِبِ الْقُرْآنِ كَمَثَلِ الإِبِلِ الْمُعَقَّلَةِ، إِنْ عَاهَدَ عَلَيْهَا أَمْسَكَهَا، وَإِنْ أَطْلَقَهَا ذَهَبَتْ» متفقٌ عليه.

1003. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచించారు: ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసుకోవటం ఒంటెను త్రాడుతో కట్టేయటం లాంటిది. దాన్ని అలాగే (కట్టేసి) కాపలా కాస్తూ ఉంటే అది ఎక్కడికి వెళ్ళకుండా ఒకచోట ఆగి

ఉంటుంది. ఒకవేళ వదిలేస్తే అది
ఎక్కడికైనా పారిపోతుంది.

(బుఖారీ- ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు హదీసులో చెప్పబడిన విషయమే ఇందులోనూ వివరించబడింది. మొత్తం ఖుర్ఆన్‌ను కంఠస్తం చేసుకున్న వారయినా లేక ఏ కొంత భాగాన్ని కంఠస్తం చేసుకున్న వారయినా తరచూ దాన్ని పఠిస్తూ, జ్ఞాపకం చేసుకుంటూ ఉండాలి. లేకపోతే ఖుర్ఆన్ వాక్యాలను చాలా తొందరగా మరచిపోవటానికి ఆస్కారముంది. ఖుర్ఆన్ పారాయణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే, తాడు త్రెంచుకున్న ఒంటె వేగంగా పారిపోయినట్లు, మనిషి చాలా తొందరగా ఖుర్ఆన్ వాక్యాలు మరచిపోతాడని పై రెండు హదీసుల్లో చమత్కరించబడింది.

182వ అధ్యాయం

١٨٢ ـ بَابُ اسْتِحْبَابِ تَحْسِينِ الصَّوْتِ بِالْقُرْآنِ وَطَلَبِ الْقِرَاءَةِ مِنْ حَسَنِ الصَّوْتِ وَالاِسْتِمَاعِ لَهَا

ఖుర్‌ఆన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేయటం అభిలషణీయం, మధురంగా పారాయణం చేసే వారిచేత ఖుర్‌ఆన్ చదివించుకొని మరీ వినటం, దాన్ని శ్రద్ధగా ఆలకించటం....

١٠٠٤ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رضيَ اللهُ عنه قال: سمِعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَا أَذِنَ اللهُ لِشَيْءٍ مَا أَذِنَ لِنَبِيٍّ حَسَنِ الصَّوْتِ يَتَغَنَّى بِالْقُرْآنِ يَجْهَرُ بِهِ» متفقٌ عليه. مَعْنى «أَذِنَ اللهُ» أَيِ: اسْتَمَعَ، وَهُوَ إِشَارَةٌ إِلى الرِّضَا وَالْقَبُولِ.

1004. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: సుమధుర స్వరంతో గొంతెత్తి ఖుర్‌ఆన్ పారాయణం చేసే దైవప్రవక్త కంఠ స్వరాన్ని శ్రద్ధగా ఆలకించినట్లుగా దేవుడు మరే స్వరాన్నీ ఆలకించడు. *(బుఖారీ-ముస్లిం)*

'అజినల్లాహు' అంటే చెవులొగ్గి వినడం అని అర్థం. ఇక్కడ దాని భావం సుమధుర స్వరంతో ఖుర్‌ఆన్ పారాయణం చేసేవాని పట్ల దేవుడు ప్రసన్నుడయి అతని ఆచరణను అంగీకరిస్తాడని.

(సహీహ్ బుఖారీలోని ఖుర్‌ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٠٠٥ ـ وعن أَبي موسى الأَشْعَرِيِّ رضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ لهُ: «لَقَدْ

1005. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)

أُوتِيتَ مِزْمَاراً مِنْ مَزَامِيرِ آلِ دَاوُدَ» متفقٌ عليه. وفي رواية لمسلم: أنَّ رسولَ اللهِ ﷺ قالَ لَهُ: «لَوْ رَأَيْتَنِي وَأَنَا أَسْتَمِعُ لِقِرَاءَتِكَ الْبَارِحَةَ».

తనతో ఇలా అన్నారు: నీకు హజ్రత్ దావూద్ (అలైహి) గారి స్వర మాధుర్యంలో ఒక భాగం ప్రసాదించబడింది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనతో ఇలా కూడా అన్నారు: నిన్న రాత్రి నువ్వు ఖుర్ఆన్ పారాయణం చేస్తుండగా నేను విన్నాను. అప్పుడు నువ్వు, నన్ను చూసి నట్లయితే (చాలా సంతోషించేవాడివి).

(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మధురమైన కంఠం, ఇంపైన స్వరం నిజంగానే ఎంతో అమూల్యమైన దైవానుగ్రహాలు. దైవం తాను కోరినవారికి వాటిని ప్రసాదిస్తాడు. అలాంటి మహదనుగ్రహాలకు నోచుకున్న వారు చాలా అదృష్టవంతులు. ఆ అనుగ్రహానికి కృతజ్ఞతగా వారు ప్రజల ముందు ఖుర్ఆన్ పారాయణం చేసి వారిని ధర్మం వైపునకు పిలవటానికి ప్రయత్నించాలి. అంతేగాని ధనం కూడబెట్టుకునే ఉద్దేశ్యంతో, అశ్లీల ప్రచారానికి పూనుకొని అలాంటి మహత్తరమైన అనుగ్రహాన్ని దుర్వినియోగం చేసుకోకూడదు.

١٠٠٦ ـ وعن الْبَرَاءِ بنِ عَازِبٍ رضيَ اللهُ عنهمَا قالَ: سَمِعْتُ النبيَّ ﷺ قَرَأَ في الْعِشَاءِ بِالتِّينِ والزَّيْتُونِ، فَمَا سَمِعْتُ أَحَداً أَحْسَنَ صَوْتاً مِنْهُ. متفقٌ عليه.

1006. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజ్‌లో **'వత్తీన్ వజ్జైతూన్...."** సూరా పఠిస్తుండగా విన్నాను. ఆయనంతటి మధురస్వరంతో ఖుర్ఆన్ పారాయణం చేసినవారిని నేనెన్నడూ చూడలేదు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)కు మొత్తం ఖుర్ఆన్ కంఠస్తం కావటంతోపాటు, ఆయన దాన్ని మధురాతి మధురంగా పారాయణం కూడా చేసేవారనడానికి ఈ హదీసు ఒక మచ్చుతునక. దేవుడు ఆయనకు ఎంతో ఇంపైన స్వరాన్ని అనుగ్రహించాడు. దాన్ని ఆయన ధర్మసందేశ ప్రచారం కోసం, ప్రజలకు ఖుర్ఆన్ సందేశం అందజేయటం కోసం వినియోగించేవారు.

١٠٠٧ ـ وعنْ أبي لُبَابَةَ بَشِيرِ بنِ عبدِ المُنْذِرِ رضيَ اللهُ عنهُ، أنَّ النبيَّ ﷺ قال: «مَنْ لَمْ يَتَغَنَّ بِالْقُرْآنِ فَلَيْسَ مِنَّا» رواه أبو داود بإسناد جيد. ومَعنى «يَتَغَنَّى»: يُحَسِّنُ صَوْتَهُ بِالْقُرْآنِ.

1007. హజ్రత్ అబూ లుబాబా బషీర్ బిన్ అబ్దుల్ ముంజిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్ఆన్‌ను ఇంపుగా పారాయణం చేయనివాడు మాలోని వాడుకాడు (అతను మా పద్ధతిని అనుసరించట్లేదు). (అబూదావూద్ దీన్ని ఉత్తమ ఆధారాలతో వెలికి తీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

١٠٠٨ ـ وعنِ ابنِ مسعودٍ رضيَ اللهُ عنهُ قالَ: قالَ لي النَّبيُّ ﷺ: «اقْرَأْ عَلَيَّ الْقُرْآنَ»، فَقُلْتُ: يا رَسُولَ اللهِ! أَقْرَأُ عَلَيْكَ وَعَلَيْكَ أُنْزِلَ؟! قال: «إِنِّي أُحِبُّ أَنْ أَسْمَعَهُ مِنْ غَيْرِي» فَقَرَأْتُ عَلَيْهِ سُورَةَ النِّسَاءِ حَتَّى جِئْتُ إِلَى هذه الآية: ﴿ فَكَيْفَ إِذَا جِئْنَا مِن كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ وَجِئْنَا بِكَ عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴾ قال: «حَسْبُكَ الآنَ» فَالْتَفَتُّ إِلَيْهِ، فَإِذا عَيْنَاهُ تَذْرِفَانِ. متفقٌ عليه.

1008. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో మాట్లాడుతూ, "(ఇబ్నె మస్‌వూద్!) నాకు ఖుర్ఆన్ చదివి వినిపించు" అని కోరారు. దానికి నేను, "దైవప్రవక్తా! ఖుర్ఆన్ అవతరించింది మీపైనే కదా! అలాంటప్పుడు మీకు నేను ఖుర్ఆన్ చదివి వినిపించటమేంటి?" అని ఆశ్చర్యపోతూ అడిగాను. "(ఎందుకో!) నాకు ఇతరుల ద్వారా ఖుర్ఆన్ పారాయణం వినాలనిపిస్తోంది" అని అన్నారాయన. అప్పుడు నేను, 'నిసా' సూరా పారాయణం చేయటం

మొదలెట్టాను. అలా నేను పారాయణం చేస్తూ, "మేము ప్రతి అనుచర సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి, నిన్ను (అంటే ముహమ్మద్ ప్రవక్తను) వారందరికీ సాక్షిగా నిలబెట్టినప్పుడు వీరి పరిస్థితి ఏమవుతుంది?" అనే సూక్తి దగ్గరికి చేరుకోగానే "ఇక చాలు ఆపెయ్యి" అన్నారాయన. నేను తలపైకెత్తి చూస్తే ఆయన కళ్ళ వెంబడి కన్నీటి ధారలు ప్రవహిస్తున్నాయి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

183వ అధ్యాయం

١٨٣ - بَابٌ فِي الْحَثِّ عَلَى سُوَرٍ وَآيَاتٍ مَخْصُوصَةٍ

కొన్ని ముఖ్యమైన సూరాలు, ఆయతులు పఠించమని ప్రోత్సహించటం గురించి...

١٠٠٩ - عن أبي سعيدٍ رافع بنِ المُعَلَّى رَضيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لي رسولُ اللهِ ﷺ: «أَلا أُعَلِّمُكَ أَعْظَمَ سُورَةٍ فِي الْقُرْآنِ قَبْلَ أَنْ تَخْرُجَ مِنَ المَسْجِدِ؟» فَأَخَذَ بِيَدِي، فَلَمَّا أَرَدْنَا أَنْ نَخْرُجَ قُلْتُ: يا رَسُولَ اللهِ! إِنَّكَ قُلْتَ: لَأُعَلِّمَنَّكَ أَعْظَمَ سُورَةٍ فِي الْقُرْآنِ؟ قال: «الحَمْدُ للهِ رَبِّ العَالمِين هِيَ السَّبْعُ المَثَاني وَالْقُرْآنُ الْعَظِيمُ الَّذي أُوتِيتُهُ» رواه البخاري.

1009. హజ్రత్ అబూ సయీద్ రాఫె బిన్ ముఅల్లా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాకు హితోపదేశం చేస్తూ, "నువ్వు మస్జిద్ నుండి బయటికి పోకముందే నేను నీకు ఖుర్ఆన్‌లోని అత్యంత గొప్ప సూరా నేర్పించనా?" అని చెప్పి నా చెయ్యి పట్టుకున్నారు. తర్వాత కాసేపటికి మేము మస్జిద్ నుండి బయలుదేరి వెళ్ళబోతున్నప్పుడు "దైవప్రవక్తా! ఇందాక మీరు నాకు ఖుర్ఆన్‌లోని అత్యంత గొప్ప సూరా నేర్పిస్తానన్నారు కదా?" అని అడిగాను. అందుకాయన, "అవును, **అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్** (సూరా). ఇవి మాటిమాటికీ పఠించబడే ఏడు ఆయతులు - నాకు ఇవ్వబడిన మహోన్నతమైన ఖుర్ఆన్" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ఖుర్ఆన్ మహత్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దివ్యఖుర్ఆన్‌లో "ఓ ప్రవక్తా! మేము నీకు 'సబయె మసానీ' - అనగా మాటిమాటికీ పఠించదగిన ఏడు సూక్తులను, ఇంకా మహత్తరమైన ఖుర్ఆన్‌ను ప్రసాదించాము" అనే ఆయతు ఉంది. పైన పేర్కొనబడిన హదీసు ఈ ఆయతుకు వ్యాఖ్యానం లాంటిది. దైవప్రవక్త

(సల్లం) 'సబయె మసానీ' అంటే సూరె ఫాతిహా అని చెప్పారు. ఎందుకంటే సూరె ఫాతిహాలోని ఏడు ఆయతులు ప్రతి నమాజులోని ప్రతి రకాత్‌లో పఠించబడతాయి. ఈ ఆయతులు నమాజ్‌లోని ప్రతి రకాత్‌లోనూ పఠించబడటానికి కారణం లేకపోలేదు. దైవప్రవక్త (సల్లం) నమాజ్‌లో ఫాతిహా సూరా పఠించకపోతే నమాజ్ నెరవేరదని చెప్పారు. అంతేకాదు, ఖుర్‌ఆన్‌లోని ఇతర సూరాల్లో విపులంగా వివరించబడిన విషయాలన్నీ ఈ సూరాలో సంక్షిప్తంగా పొందుపరచబడ్డాయి. ఈ చిన్న సూరాలోనే ఎన్నో విషయాలు బోధించబడ్డాయి. ఏకదైవతా సిద్ధాంతం (తౌహీద్) పేర్కొనబడింది. ఒకే దేవుణ్ణి ఆరాధించమనీ, సహాయం కోసం ఆయన్నే అర్థించమని చెప్పబడింది. ప్రళయ దినం గురించి, ఆ రోజున జరిగే తీర్పుల గురించి చూచాయగా చెప్పబడింది. మానవులు గత సమాజాల చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకోవాలని చెప్పబడింది. అందుకే అబూదావూద్, తిర్మిజీ గ్రంథాల్లోని వేరొక ఉల్లేఖనంలో ఈ సూరాను "ఖుర్‌ఆన్ మాతృక" అని కూడా చెప్పటం జరిగింది.

١٠١٠ ـ وعن أَبي سعيدٍ الخُدْرِيِّ رضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ في قُلْ هُوَ اللهُ أَحَدٌ: «وَالَّذي نَفْسي بِيَدِهِ! إِنَّهَا لَتَعْدِلُ ثُلُثَ الْقُرْآنِ». وفي روايةٍ: أَنَّ رسولَ اللهِ ﷺ قالَ لأَصْحَابِهِ: «أَيَعْجِزُ أَحَدُكُمْ أَنْ يَقْرَأَ بِثُلُثِ الْقُرْآنِ في لَيْلَةٍ» فَشَقَّ ذلكَ عَلَيْهِمْ، وَقَالُوا: أَيُّنَا يُطِيقُ ذلكَ يا رسولَ الله؟ فقالَ: «قُلْ هُوَ اللهُ أَحَدٌ، اللهُ الصَّمَدُ: ثُلُثُ الْقُرْآنِ» رواه البخاري

1010. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) **'ఖుల్‌హువల్లాహు అహద్'** సూరా గురించి వ్యాఖ్యానిస్తూ, "ఎవరి చేతుల్లో నయితే నా ప్రాణముందో ఆ దేవుని సాక్షిగా చెబుతున్నాను. "ఈ సూరా మూడోవంతు ఖుర్‌ఆన్‌కు సమానం" అన్నారు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సహచరుల్ని ఉద్దేశ్యించి, "మీలో ఎవరయినా ఒకే రాత్రిలో మూడోవంతు ఖుర్‌ఆన్ పఠించలేక పోతున్నారా?" అని అడిగారు. "అంత శక్తి మాకెక్కడిది దైవప్రవక్తా!" అని అన్నారు సహచరులు. అప్పుడాయన, **"ఖుల్‌హు వల్లాహు అహద్, అల్లాహుస్సమద్"** అనే సూరా మూడోవంతు ఖుర్‌ఆన్‌కు సమానం" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఖుర్‌ఆన్ మహత్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు:

అంటే సూరె ఇఖ్‌లాస్‌ను ఒకసారి పఠించటం, పుణ్యం రీత్యా మూడోవంతు ఖుర్‌ఆన్ పఠనానికి సమానమన్నమాట. ఈ సూరాలో ఒకే దేవుణ్ణి ఆరాధించాలని చెప్పబడింది. ఆయనకు సహవర్తులుగా వేరొకర్ని నిలబెట్టడాన్ని ఖండించటం జరిగింది. దీనిద్వారా మానవులు కేవలం తనను మాత్రమే ఆరాధించటాన్ని, దేవుడు ఎంతగా ఇష్టపడతాడో అర్థమవుతోంది. అదే విధంగా బహుదైవారాధనను ఆయన ఎంతగా అసహ్యించుకుంటాడో కూడా బోధపడుతోంది. అందుకే బహుదైవారాధనను ఆయన ఎన్నటికీ క్షమార్హంకాని పాపంగా నిర్ణయించాడు.

١٠١١ ـ وعَنْهُ أَنَّ رَجُلاً سَمِعَ رَجُلاً يَقْرَأُ قُلْ هُوَ اللهُ أَحَدٌ يُرَدِّدُهَا فَلَمَّا أَصْبَحَ جَاءَ إِلَىٰ رسولِ اللهِ ﷺ، فَذَكَرَ ذلكَ لَهُ وَكَانَ الرَّجُلُ يَتَقَالُّها فَقَالَ رسولُ اللهِ ﷺ: «وَالَّذي نَفْسِي بِيَدِهِ إِنَّها لَتَعْدِلُ ثُلُثَ الْقُرْآنِ» رواه البخاري.

1011. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి)గారే చేసిన కథనం: ఒకాయన మాటిమాటికీ **ఖుల్‌హువల్లాహు అహద్** సూరా పఠిస్తుండగా ఒకతను విన్నాడు. తెల్లవారిన తర్వాత ఆ వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఆయనకు ఆ మనిషి గురించి చెప్పాడు. (అంతేకాదు) ఆ విధంగా చదవటానికి ఏమంత ప్రాధాన్యత లేనట్లు మాట్లాడాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) అతన్ని ఉద్దేశ్యించి, "ఎవరి చేతుల్లోనయితే నా ప్రాణముందో ఆ దేవుని సాక్షిగా చెబుతున్నాను, నిస్సందేహంగా ఆ సూరా మూడోవంతు ఖుర్‌ఆన్‌కు సమానం" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీ, ఖుర్‌ఆన్ మహత్యాల ప్రకరణం)

١٠١٢ ـ وعن أبي هريرةَ رضيَ اللهُ عنه أَنَّ رسولَ اللهِ ﷺ قال في قُلْ هُوَ اللهُ أَحَدٌ: «إِنَّهَا تَعْدِلُ ثُلُثَ الْقُرْآنِ» رواه مسلم.

1012. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) **"ఖుల్‌హువల్లాహు అహద్"** సూరా గురించి వ్యాఖ్యానిస్తూ, "ఇది మూడోవంతు ఖుర్‌ఆన్‌కు సమానం" అని అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٠١٣ ـ وعنْ أَنسٍ رضي الله عنهُ أَنَّ رَجُلاً قال: يا رسولَ اللهِ! إني أُحِبُّ هذِهِ السُّورَةَ: قُلْ هُوَ اللهُ أَحَدٌ، قالَ: «إنَّ حُبَّها أَدْخَلَكَ الجنَّةَ» رواه الترمذي وقال: حديثٌ حسن. ورواه البخاري في صحيحهِ تعليقاً.

1013. హజ్రత్ అనస్ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! నేను ఈ **ఖుల్‌హువల్లాహు అహద్** సూరాను ప్రేమిస్తున్నాను" అన్నాడు. అది విని దైవప్రవక్త (సల్లం) అతనితో, "దానిపట్ల గల నీ ప్రేమ నిన్ను స్వర్గానికి తీసుకెళ్తుంది" అని చెప్పారు.

(తిర్మిజీ-హసన్, బుఖారీ దీనిని పరంపరతో నిమిత్తం లేకుండా పేర్కొన్నారు.)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సుననె తిర్మిజీలోని 'ఖుర్‌ఆన్ పుణ్యం' అధ్యాయం)

ముఖ్యాంశాలు:

కొంతమంది పండితుల అభిప్రాయం ప్రకారం ఈ సూరాకు ఇంతటి మహత్యం లభించటానికి కారణం ఏమిటంటే- ఖుర్‌ఆన్ యొక్క జ్ఞానసంపదను మూడు భాగాలుగా వర్గీకరించవచ్చు. ఒకటి: తౌహీద్ (ఒకే దేవుణ్ణి ఆరాధించమని బోధించే) ఆజ్ఞలు, రెండు: షరీఅత్ నిబంధనలు, మూడు: నైతిక నియమాలు. ఈ మూడింటిలో మొదటి భాగమైన తౌహీద్, ఈ సూరాలో సమగ్రంగా, సంపూర్ణంగా పేర్కొనబడింది. అందుకే ఈ సూరాకు అంత ప్రాశస్తి లభించింది (నుజ్‌హతుల్ ముత్తఖీన్). దీని మహత్యానికి ఇంకా ఎన్నో కారణాలు చెప్పారు పండితులు. కాని ఇమామ్ ఇబ్నె అబ్దుల్ బర్ర్ మాత్రం అలా కారణాలు వెతుక్కోకుండా ఉండడమే మంచిదని అభిప్రాయపడ్డారు.

١٠١٤ ـ وعن عُقْبَةَ بنِ عَامِرٍ رَضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قال: «أَلَمْ تَرَ آياتٍ أُنْزِلَتْ هذِهِ اللَّيْلَةَ لَمْ يُرَ مِثْلُهُنَّ قَطُّ؟ قُلْ أَعُوذُ بِرَبِّ الفَلَقِ، وَقُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ» رواه مسلم.

1014. హజ్రత్ ఉఖ్‌బా బిన్ ఆమిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ విషయం మీకు తెలుసా? నిన్న రాత్రి కొన్ని ఆయతులు అవతరించాయి. అలాంటి ఆయతులు ఇంతకు ముందెన్నడూ అవతరించలేదు. (అవే) **ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్**

మరియు ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్."
(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అలాంటి ఆయతులు ఇంతకు ముందెన్నడూ అవతరించలేదంటే, ఆసాంతం శరణు వేడుకునే ప్రార్థనా వచనాలతో కూడిన సూరాలు అంతకు ముందెన్నడూ అవతరించలేదని భావం. ఈ ప్రత్యేకత ఈ రెండు సూరాల్లో మాత్రమే కనబడుతుంది. అందుకే వీటిని 'ముఅవ్వజతైన్' (శరణువేడుకునే రెండు ప్రార్థనలు) అంటారు.

١٠١٥ - وعن أَبي سَعيدٍ الخُدْرِيِّ رَضيَ اللهُ عنهُ قال: كانَ رسولُ اللهِ ﷺ يَتَعَوَّذُ مِنَ الجَانِّ وَعَيْنِ الإِنْسَانِ، حَتَّى نَزَلَتِ المُعَوِّذَتَانِ، فَلَمَّا نَزَلَتَا، أَخَذَ بِهِما وَتَرَكَ مَا سِوَاهُمَا.
رواه الترمذي وقال: حديث حسن.

1015. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: (ముఅవ్వజతైన్ సూరాలు అవతరించక మునుపు దైవప్రవక్త (స) తన సొంత మాటల్లోనే) జిన్నాతుల (కీడు)నుండి, మానవుల దిష్టి నుండి శరణు వేడుకునేవారు. కొంతకాలానికి 'ముఅవ్వజతైన్' సూరాలు అవతరించాయి. ఇక అప్పట్నుంచి దైవప్రవక్త (సల్లం) ఇతర వాక్యాలన్నిటినీ వదలి పెట్టి, వాటి ద్వారానే శరణు వేడుకోవటం మొదలు పెట్టారు. (తిర్మిజీ, హసన్)

(సునన్ తిర్మిజీలోని వైద్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనుషుల మాదిరిగానే జిన్నాతుల్లో కూడా మంచివారు, చెడ్డవారు ఉంటారు. వారు మనుషులకు కీడు చేసినా చేస్తారు. దేవుడు వారికి ఆ శక్తినిచ్చాడు. అంతేకాదు, కొన్ని సందర్భాల్లో వారు మనుషుల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తారు. మనుషులకు నష్టం కలిగించటానికి కూడా వారు వెనుకాడరు. అదే విధంగా దిష్టి తగలడమనేది కూడా వాస్తవమే. ఒకరు మరొకర్ని కోపంతో లేక అసూయతో చూసినప్పుడు ఎదుటివ్యక్తి ఆ చూపులోని దుష్ప్రభావానికి లోనవుతాడు. దానివల్ల ఆ వ్యక్తికి హాని కలగవచ్చు. లేదా ఏదయినా ప్రమాదానికి గాని,

ఇబ్బందికిగాని గురికావచ్చు. అందుకే దైవప్రవక్త (సల్లం) తొలుత ఆ రెండింటి నుండి, తన మాటల్లోనే దైవాన్ని శరణు వేడుకునేవారు. కొంతకాలానికి **ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్** సూరాలు అవతరించిన తర్వాత వాటి ద్వారానే శరణు వేడుకోవటం ప్రారంభించారు. ఎందుకంటే ఈ రెండు సూరాలు, మనుషులు శరణు వేడుకోవటానికే అవతరించాయి. ఆ ఉద్దేశ్యంతోనే వీటిని '**ముఅవ్వజతైన్**' అని అనటం జరిగింది.

١٠١٦ ـ وعن أبي هريرةَ رضِيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ قالَ: «مِنَ القُرْآنِ سُورَةٌ ثَلاثُونَ آيَةً شَفَعَتْ لِرَجُلٍ حَتَّى غُفِرَ لَهُ، وَهِيَ تَبَارَكَ الذي بِيَدِهِ المُلْكُ». رواه أبو داود والترمذي وقال: حديث حسن. وفي رواية أبي داود: «تَشْفَعُ».

1016. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్ఆన్‌లో ముప్పై వాక్యాలు గల, ఒక సూరా ఉంది. అది (దైవ సన్నిధిలో) ఒక వ్యక్తి గురించి సిఫారసు చేసి ఆఖరికి అతనికి క్షమాభిక్ష లభించేలా చేసింది. అదే 'తబారకల్లజీ బియదిహిల్ ముల్కు' సూరా. (అబూదావూద్, తిర్మిజీ, హసన్)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం- సునన్ తిర్మిజీలోని 'ఖుర్ఆన్ పుణ్యం' అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ సూరా తనను పఠించేవారి గురించి దైవసన్నిధిలో సిఫారసు చేసి ఎట్టకేలకు వారు మన్నించబడేలా చేస్తుందని సదరు హదీసు భావం. హదీసులోని విషయం భూతక్రియ ద్వారా వివరించబడింది. అంటే భూతకాలంలో జరిగిపోయిన సంఘటన ఎంత నమ్మదగిన విషయమో, ఆ సూరా తనను పఠించినవారి గురించి సిఫారసు చేయటం కూడా అంతే నమ్మదగిన విషయమన్నమాట!

١٠١٧ ـ وعن أبي مسعودٍ البَدْرِيِّ رضيَ اللهُ عنهُ عنِ النبيِّ ﷺ قال: «مَنْ قَرَأَ بِالآيَتَيْنِ مِنْ آخِرِ سُورَةِ البَقَرَةِ في لَيْلَةٍ كَفَتَاهُ» متفقٌ عليه. قيلَ: كَفَتَاهُ المَكْرُوهَ تِلْكَ اللَّيْلَةَ، وَقِيلَ: كَفَتَاهُ مِنْ قِيَامِ اللَّيْلِ.

1017. హజ్రత్ అబూ మస్‌వూద్ బద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఎవరయినా రాత్రిపూట సూరె బఖరాలోని చివరి రెండు ఆయతులు పఠిస్తే వారికి ఆ రాత్రంతా ఆ రెండు ఆయతులే చాలు!" *(బుఖారీ-ముస్లిం)*

"చాలు" అంటే ఆ రాత్రి జరగబోయే అవాంఛనీయ సంఘటనల నుండి రక్షణ పొందటానికి ఆ రెండు ఆయతులు చాలు అని అర్థం" అని కొంత మంది అన్నారు. మరికొంత మంది, "ఆ రాత్రంతా నమాజ్ చేసినంత పుణ్యం లభించటానికి ఆ రెండు ఆయతులు పఠిస్తే చాలు" అని అభిప్రాయ పడ్డారు.

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

బఖరా సూరాలోని ఆఖరి రెండు ఆయతులు పఠిస్తే మనిషి తలబిరుసులయిన షైతానుల ఆగడాల నుండి సురక్షితంగా ఉంటాడని పై హదీసు ఉద్దేశ్యం. గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) పేర్కొన్నట్లు ఈ హదీసుకు భావం- "ఆ రెండు ఆయతులను పఠిస్తే తహజ్జుద్ నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది" అని కూడా కావచ్చు. బఖరా సూరా ఆఖరి రెండు ఆయతులంటే, **"ఆమనర్రసూలు బిమా ఉంజిల ఇలైహి**.....దగ్గర్నుంచి సూరా చివరి వరకన్నమాట!

١٠١٨ ـ وعن أَبي هريرةَ رضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قال: «لَا تَجْعَلُوا بُيُوتَكُمْ مَقَابِرَ إِنَّ الشَّيْطَانَ يَنْفِرُ مِنَ الْبَيْتِ الَّذِي تُقْرَأُ فِيهِ سُورَةُ الْبَقَرَةِ» رواه مسلم.

1018. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు మీ ఇండ్లను శ్మశానాలుగా మార్చుకోకండి. నిస్సందే హంగా సూరె బఖరా పఠించబడే ఇంట్లో నుంచి షైతాన్ పారిపోతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శ్మశానంలో మృతులు సమాధి చేయబడి ఉంటారు. వారికి ఎలాంటి సదాచరణ చేసే సామర్థ్యం ఉండదు. అదే విధంగా మీరు మీ ఇండ్లల్లో నఫిల్ నమాజులు, ఖుర్ఆన్

పారాయణం లాంటి ఆరాధనలు చేయకపోతే మీ ఇళ్ళు కూడా శ్మశానాల మాదిరిగా పాడుబడిపోతాయనీ, మీలో సదాచరణ చేసే సద్బుద్ధి నశిస్తుందని, మీ ఇండ్లల్లో షైతానులు తిష్ఠవేస్తాయని ఈ హదీసు భావం. ఇందులో ముఖ్యంగా సూరె బఖరా పారాయణం ద్వారా ఇండ్ల నుండి షైతానులను తరమవచ్చని చెప్పబడింది.

١٠١٩ ـ وعن أُبَيِّ بنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «يَا أَبَا الْمُنْذِرِ! أَتَدْرِي أَيُّ آيَةٍ مِنْ كِتَابِ اللهِ مَعَكَ أَعْظَمُ؟» قُلْتُ: اللهُ لا إِلهَ إِلَّا هُوَ الحَيُّ الْقَيُّومُ، فَضَرَبَ في صَدْرِي وَقَالَ: «لِيَهْنِكَ الْعِلْمُ أَبَا الْمُنْذِرِ» رواه مسلم.

1019. హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనను "ఓ అబుల్ ముంజిర్! నీ దగ్గరున్న దైవగ్రంథ ఆయతుల్లో అన్నిటికన్నా గొప్పదేదో నీకు తెలుసా?" అని అడిగారు. **'అల్లాహు లా ఇలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్'** అనే ఆయతు (కావచ్చు) ' అని అన్నాను నేను. అప్పుడాయన నా రొమ్ము తట్టి, 'అబుల్ ముంజిర్! నీకు జ్ఞానం వల్ల శుభం కల్గుగాక!' అని అభినందించారు. *(ముస్లిం)*

(అంటే 'ఖుర్ఆన్ జ్ఞానశుభంతోనే నీకు అన్నిటికన్నా గొప్ప ఆయతు ఏదో తెలిసింది' అని చెప్పటమే దైవప్రవక్త ప్రవచన ఉద్దేశ్యం.)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్" **'ఆయతుల్ కుర్సీ'**కు సంబంధించిన వచనం. ఇక్కడ దీనిభావం, మొత్తం ఆయతుల్ కుర్సీ అని అర్థం చేసుకోవాలి. ఈ ఆయతులో మహోన్నతమైన దేవుని గుణగణాలు, మహోజ్వలమైన ఆయన అధికారాలు ప్రస్తావించబడ్డాయి. అందుకే ఈ ఆయతు ఎంతో మహత్యంతో కూడుకున్నది.

"నీకు జ్ఞానం వల్ల శుభం కల్గుగాక!" అంటే నీకు ప్రయోజనకరమైన, గౌరవప్రదమైన, సాఫల్యాన్ని తెచ్చిపెట్టే జ్ఞానం అబ్బాలని భావం. ఇక్కడ జ్ఞానమంటే ఖుర్ఆన్ హదీసుల జ్ఞానం. ఇహపరాల్లో మనిషికి సాఫల్యాన్ని తెచ్చిపెట్టే జ్ఞానం అదే!

١٠٢٠ ـ وعن أبي هريرةَ رضيَ اللهُ عنهُ قال: وَكَّلَني رسولُ اللهِ ﷺ بحِفْظِ زَكَاةِ رَمَضَانَ، فأتاني آتٍ، فَجَعَلَ يَحْثُو مِنَ الطَّعَامِ، فَأَخَذْتُهُ فَقُلْتُ: لَأَرْفَعَنَّكَ إلى رَسُولِ اللهِ ﷺ، قَالَ: إنِّي مُحْتَاجٌ، وَعَلَيَّ عِيَالٌ، وَبي حَاجَةٌ شَديدةٌ، فَخَلَّيْتُ عَنْهُ، فَأَصْبَحْتُ، فَقَالَ رَسُولُ اللهِ صلى الله عَلَيْهِ وآلِهِ وسَلَّمَ: «يَا أَبَا هُرَيرةَ! مَا فَعَلَ أَسِيرُكَ الْبَارِحَةَ؟» قُلْتُ: يَا رَسُولَ اللهِ! شَكَا حَاجَةً وَعِيَالًا، فَرَحِمْتُهُ، فَخَلَّيْتُ سَبِيلَهُ. فَقَالَ: «أَمَا إنَّهُ قَدْ كَذَبَكَ وَسَيَعُودُ» فَعَرَفْتُ أَنَّهُ سَيَعُودُ لِقَوْلِ رَسُولِ اللهِ ﷺ فَرَصَدْتُهُ، فَجَاءَ يَحْثُو مِنَ الطَّعَامِ، فَقُلْتُ: لَأَرْفَعَنَّكَ

1020. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త(సల్లం) నన్ను రమజాన్ మాసపు జకాత్ (అంటే ఫిత్రా) సొమ్ముకు కాపలా ఉంచారు. (ఓరోజు రాత్రి) ఎవరో ఒకతను వచ్చి దోసిళ్ళతో ఆ ధాన్యాన్ని దొంగిలించసాగాడు. వెంటనే నేనతన్ని పట్టుకొని, "(ఎవర్నువ్వు?) పద దైవప్రవక్త (సల్లం) దగ్గరికి" అని గద్దించాను. అందుక తను, (భయపడిపోతూ) "అవసరాల్లో ఉన్నానయ్యా! భార్యా బిడ్డలు గలోణ్ణి, ఇప్పుడు నాకు విపరీతమైన అవసరం వచ్చిపడింది" అన్నాడు. నేనతన్ని (దయతలచి) వదలిపెట్టాను. మరునాడు ఉదయం (నేను దైవప్రవక్త సన్నిధికి వెళ్ళాను). దైవప్రవక్త నన్ను పిలిచి "అబూహురైరా! నిన్న రాత్రి నువ్వు పట్టుకున్న వ్యక్తిని ఏం చేశావ్?" అని అడిగారు. దానికి నేను, "దైవ ప్రవక్తా! అతను తన అవసరం గురించి, తన మీద ఆధారపడి వున్నవారి గురించి మొరపెట్టుకున్నాడు. అందు కని నేనతని మీద దయతలచి అతన్ని వదలి పెట్టాను" అని చెప్పాను. దానికి దైవప్రవక్త (సల్లం), "అతను నీతో అబద్ధం చెప్పాడు. అతను మళ్ళీ వస్తాడు. చూస్తూ ఉండు" అన్నారు. దైవప్రవక్త (సల్లం) చెప్పారు కాబట్టి అతను మళ్ళీ తప్పకుండా వస్తాడని

إِلَىٰ رَسُولِ اللهِ ﷺ، قَالَ: دَعْنِي فَإِنِّي مُحْتَاجٌ، وَعَلَيَّ عِيَالٌ لا أَعُودُ، فَرَحِمْتُهُ فَخَلَّيْتُ سَبِيلَهُ، فَأَصْبَحْتُ فَقَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «يَا أَبَا هُرَيْرَةَ! ما فَعَلَ أَسِيرُكَ الْبَارِحَةَ؟» قُلْتُ: يَا رَسُولَ اللهِ! شَكَا حَاجَةً وَعِيَالًا فَرَحِمْتُهُ، فَخَلَّيْتُ سَبِيلَهُ، فَقَالَ: «إِنَّهُ قَدْ كَذَبَكَ وَسَيَعُودُ» فَرَصَدْتُهُ الثَّالِثَةَ، فَجَاءَ يَحْثُو مِنَ الطَّعَامِ، فَأَخَذْتُهُ، فقلتُ: لَأَرْفَعَنَّكَ إلى رَسُولِ اللهِ ﷺ، وَهذا آخِرُ ثَلاثِ مَرَّاتٍ أَنَّكَ تَزْعُمُ أَنَّكَ لا تَعُودُ، ثُمَّ تَعُودُ! فقال: دَعْنِي فَإِنِّي أُعَلِّمُكَ كَلِمَاتٍ يَنْفَعُكَ اللهُ بِهَا، قلتُ:

నమ్మి అతనికోసం మాటేసి ఉన్నాను. అతను వచ్చి దోసిళ్ళతో ధాన్యాన్ని నింపుకోసాగాడు. (నేను మెల్లిగా వెళ్ళి అతన్ని పట్టుకొని), "ఇప్పుడు మాత్రం నేను నిన్ను తప్పకుండా దైవప్రవక్త దగ్గరికి తీసుకువెళ్తాను" అన్నాను. అందుకతను, "నన్ను వదలిపెట్టండి, అవసరాల్లో ఉన్నాను. భార్యాబిడ్డలు గలోణ్ణి. ఇంకెప్పుడూ రాను. (ఈ ఒక్క సారికి వదలిపెట్టండి)" అని బ్రతిమాలాడు. నాకు అతని మీద జాలేసింది. అందుకని అతన్ని వదలి పెట్టేశాను.

మరునాడు ఉదయం (నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాను.) దైవప్రవక్త (సల్లం) నన్ను పిలిచి, "అబూహురైరా! నిన్న రాత్రి నువ్వు పట్టుకున్న వ్యక్తిని ఏం చేశావ్?" అని అడిగారు. "దైవప్రవక్తా! అతను తన అవసరం గురించి, తనమీద ఆధారపడి వున్నవారి గురించి మొరపెట్టుకున్నాడు. అందుకని నేనతని మీద దయతలచి అతన్ని వదలిపెట్టేశాను" అని చెప్పాను. అది విని దైవప్రవక్త(సల్లం), "అతను నీతో అబద్ధం చెప్పాడు. అతను మళ్ళీ వస్తాడు" అని చెప్పారు. మూడోసారి కూడా నేనతనికోసం మాటేసి కూర్చున్నాను. అతను వచ్చి దోసిళ్లతో ధాన్యం నింపుకోసాగాడు. నేనతన్ని పట్టుకొని "ఇప్పుడు నేను నిన్ను తప్పకుండా

مَا هُنَّ؟ قال: إِذا أَوَيْتَ إلى فِرَاشِكَ فَاقْرَأْ آيَةَ الْكُرسِيِّ فَإِنَّهُ لَنْ يَزَالَ عَلَيْكَ مِنَ اللهِ حَافِظٌ، وَلا يَقْرَبُكَ شَيْطَانٌ حَتَّى تُصْبِحَ، فَخَلَّيْتُ سَبِيلَهُ فَأَصْبَحْتُ، فَقَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «مَا فَعَلَ أَسِيرُكَ الْبَارِحَةَ؟» قُلْتُ: يَا رَسُولَ اللهِ! زَعَمَ أَنَّهُ يُعَلِّمُنِي كَلِمَاتٍ يَنْفَعُنِي اللهُ بِهَا فَخَلَّيْتُ سَبِيلَه. قالَ: «مَا هِيَ؟» قلتُ: قالَ لِي: إِذا أَوَيْتَ إلى فِرَاشِكَ فَاقْرَأْ آيَةَ الْكُرْسِيِّ مِنْ أَوَّلِها حَتَّى تَخْتِمَ

దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకు వెళ్తాను. నువ్వు ఇలా రావటం ఇది మూడోసారి. ప్రతిసారీ నువ్వు ఇంకెప్పుడూ రానని వాగ్దానం చేసి మళ్ళీ వస్తున్నావు'' అని గద్దిన్తా అన్నాను. దానికతను, ''నన్ను వదలి పెట్టండి. నేను మీకు కొన్ని వచనాలు నేర్పిస్తాను. వాటి మూలంగా దేవుడు మీకు ప్రయోజనం చేకూరుస్తాడు'' అని అన్నాడు. నేను, ''ఏమిటా వచనాలు?'' అని అడిగాను. అందుకతను, ''మీరు (నిద్రపోవటానికి) పడక మీదకు వెళ్ళినప్పుడు ఆయతుల్ కుర్సీ పఠించండి. అలా చేస్తే తెల్లవారే వరకు, మీ కొరకు అల్లాహ్ తరపు నుండి ఒక పర్యవేక్షకుడు నియమించబడతాడు. షైతాన్ మీ దరిదాపులకు కూడా రాడు'' అని చెప్పాడు. అప్పుడు కూడా నేనతన్ని వదిలేశాను. తెల్లవారిన తర్వాత దైవప్రవక్త (సల్లం) నాతో మాట్లాడుతూ, ''రాత్రి నువ్వు పట్టుకున్న వాణ్ణి ఏం చేశావ్?'' అని అడిగారు. ''దైవప్రవక్తా! అతను నాకు కొన్ని వచనాలు నేర్పిస్తానని వాగ్దానం చేశాడు. ఆ వచనాల మూలంగా దేవుడు నాకు ప్రయోజనం చేకూరుస్తాడట. అందుకని నేనతన్ని వదలిపెట్టేశాను'' అని చెప్పాను. ''ఏమిటా వచనాలు?'' అడిగారు దైవప్రవక్త (సల్లం). అప్పుడు నేను, ఆ

الآيةَ: ﴿ اللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَيُّ ٱلْقَيُّومُ ﴾ وقالَ لي: لا يَزَالُ عَلَيْكَ مِنَ اللهِ حَافِظٌ، وَلَنْ يَقْرَبَكَ شَيْطَانٌ حَتَّى تُصْبِحَ. فقالَ النبيُّ ﷺ: «أَمَا إِنَّه قَدْ صَدَقَكَ وَهُوَ كَذوبٌ، تَعْلَم مَنْ تُخَاطِبُ مُنْذُ ثَلاثٍ يَا أَبَا هُرَيْرَةَ؟» قلتُ: لا، قال: «ذَاكَ شَيْطَانٌ» رواه البخاري.

వచ్చిన వ్యక్తి నాతో "మీరు (నిద్రపోవటానికి) పడక మీదకు వెళ్ళినప్పుడు మొదటి నుంచి చివరి వరకు ఆయతుల్ కుర్సీ పఠించండి" అని అన్నాడని చెప్పాను. "అలాచేస్తే మీ కొరకు అల్లాహ్ తరఫు నుండి ఒక పర్యవేక్షకుడు నియమించబడతాడు. తెల్లవారే వరకు షైతాన్ మీ దరిదాపులకు కూడా రాడు" అని కూడా అన్నాడని చెప్పాను.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) నాతో, "విను, అతను పెద్ద అబద్ధాలకోరు. అయినప్పటికీ అతను నీతో నిజం చెప్పాడు. అబూహురైరా! మూడు రాత్రుల నుంచి నువ్వు ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?" అన్నారు. నేను 'తెలీద'న్నాను. "అతను షైతాన్" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని వకాలా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఆయతుల్ కుర్సీ యొక్క ఘనత వెల్లడౌతోంది. రాత్రిపూట నిద్రకు ఉపక్రమించే ముందు ఆ వచనాలను పఠించి నిద్రపోవాలని ఇందులో బోధించబడింది.

١٠٢١ ـ وعن أبي الدَّرْدَاءِ رَضيَ الله عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قال: «مَنْ حَفِظَ عَشْرَ آيَاتٍ مِنْ أَوَّلِ سُورَةِ الْكَهْفِ، عُصِمَ منَ الدَّجَّالِ». وفي رواية: «مِنْ آخِرِ سُورَةِ

1021. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కహఫ్ సూరాలోని మొదటి పది వాక్యాలను కంఠస్తం

الكهف» رواهما مسلم.

చేసుకున్నవాడు దజ్జాల్ (ఉపద్రవం) నుండి సురక్షితంగా ఉంటాడు.

వేరొక ఉల్లేఖనంలో 'కహఫ్' సూరాలోని చివరి పది వాక్యాలు అని ఉంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయ సమీప కాలంలో 'దజ్జాల్' అనే ఓ ఉపద్రవాగ్రేసరుడు అవతరిస్తాడు. అతని దగ్గర మహిమల్ని సృష్టించే శక్తి ఉంటుంది. ఆ శక్తి కూడా దేవుడు ఇచ్చినదే అయి ఉంటుంది. ఆ మహిమల్ని చూసి చాలా మంది బలహీన విశ్వాసులు అతని మహత్యాన్ని ఒప్పుకుంటారు. కనుక ఈ ఉపద్రవం చాలా కఠినమైనది. విశ్వాసుల సహనాన్ని పరీక్షించే ఉపద్రవం ఇది! అందుకే ప్రతి దైవప్రవక్త తమ అనుచర సమాజాన్ని ఈ ఉపద్రవం గురించి భయపెట్టారు. మన ప్రవక్త ముహమ్మద్ (సల్లం) కూడా తమ అనుచర సమూజాన్ని ఈ ఉపద్రవం పట్ల అప్రమత్తంగా ఉండమని ఆదేశించారు. దాన్నుండి తమల్ని తాము కాపాడుకోమని, అల్లాహ్ శరణు వేడుకుంటూ ఉండమని తాకీదు చేశారు.

సదరు హదీసులో దజ్జాల్ పన్నే కుటిల పన్నాగాల నుండి సురక్షితంగా ఉండే మార్గాన్ని సూచించటం జరిగింది. కనుక కహఫ్ సూరాలోని మొదటి పది వాక్యాలు, చివరి పది వాక్యాలు కంఠస్తం చేసుకొని ఉదయం, సాయంత్రం వాటిని పారాయణం చేస్తూ ఉంటే దాని వల్ల చాలా ప్రయోజనం ఉంటుంది.

١٠٢٢ ـ وَعَن ابْنِ عَبَّاسٍ رضيَ الله عَنْهُما قَالَ: بَيْنَمَا جِبْرِيْلُ عليه السَّلامُ قاعِدٌ عِندَ النَّبيِّ ﷺ سَمِعَ نَقِيضاً مِنْ فَوْقِهِ، فَرَفَعَ رَأْسَه فَقَالَ: «هذا بَابٌ مِنَ السَّمَاءِ فُتِحَ اليَوْمَ، وَلَمْ يُفْتَحْ قَطُّ إلَّا اليَوْمَ، فَنَزَلَ مِنه

1022. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకరోజు జిబ్రయీల్ దూత దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉండగా పైనుంచి ఒక శబ్దం వినిపించింది. జిబ్రయీల్ (అలైహి) తలపైకెత్తి, "ఆకాశంలోని ఒక ద్వారం తెరువబడింది. దాని శబ్దమే ఇది. నేటికి ముందు ఆ ద్వారం ఎన్నడూ తెరువబడలేదు. ఆ ద్వారం గుండా ఒక దైవదూత దిగాడు" అని అన్నారు.

مَلَكٌ فقالَ: هذا مَلَكٌ نَزَلَ إلى الأرْضِ لمْ ينزِلْ قَطُّ إلَّا اليَوْمَ، فَسَلَّمَ وقال: أَبشِرْ بنورَين أُوتِيتَهمَا، لَمْ يُؤتَهُمَا نَبِيٌّ قَبلَكَ: فَاتِحَةِ الكِتَابِ، وخَوَاتِيمِ سُورَةِ البَقَرةِ، لَن تَقـرَأَ بحَـرْفٍ منهـا إلَّا أُعْطِيتَـه». رواه مسلم. «النَّقِيض»: الصَّوت.

ఆ దైవదూతను చూపిస్తూ, "భూమి మీదకు దిగిన ఈ దైవదూత, నేటికి ముందు ఎన్నడూ దిగలేదు" అని చెప్పారు.

ఆ దైవదూత దైవప్రవక్త (సల్లం)కు సలాం చేసి "మీకు రెండు వెలుగులు ఇవ్వబడ్డాయనే శుభవార్తను అందజేస్తున్నాను. మీకు పూర్వం ఆ వెలుగులు ఎవరికీ ఇవ్వబడలేదు. అవి (ఒకటి) ఫాతిహా సూరా, (రెండోది) బఖరా సూరాలోని చివరి వాక్యాలు. మీరు వీటిలోని ఏ అక్షరాన్ని పఠించినా అది మీకు ఇవ్వబడుతుంది" అని చెప్పాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఫాతిహా సూరా, బఖరా సూరాలోని చివరి వాక్యాల (ఆమనర్రసూలు నుండి చివరి వరకు గల వాక్యాల) ప్రాశస్త్యం వెల్లడౌతోంది. చిత్తశుద్ధితో, దృఢసంకల్పంతో ఆ వాక్యాలను పఠిస్తే దేవుడు వాటిలో పేర్కొన్న అదృష్టాన్ని, సౌభాగ్యాన్ని తప్పకుండా ప్రసాదిస్తాడు.

184వ అధ్యాయం

١٨٤ ـ بَابُ اسْتِحْبَابِ الاِجْتِمَاعِ عَلَى الْقِرَاءَةِ

అందరూ ఒకచోట చేరి ఖుర్‌ఆన్ పారాయణం చేయటం అభిలషణీయం

١٠٢٣ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْه قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «وما اجْتَمَع قَوْمٌ فِي بَيْتٍ مِن بُيوتِ اللهِ يَتْلُونَ كتَابَ اللهِ، ويَتَدَارَسُونَه بَيْنَهُمْ، إِلَّا نَزَلَتْ عَلَيْهِم السَّكِينَةُ، وغَشِيَتْهُمُ الرَّحْمَةُ، وَحَفَّتْهُم المَلائِكَةُ وذَكَرَهُم اللهُ فِيمَنْ عِندَه» رواه مسلم.

1023. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుని గృహాల లోని ఏదయినా ఒక గృహంలో కొంత మంది గుమిగూడి దైవగ్రంథాన్ని పారాయణం చేస్తూ, దాని గురించి పరస్పరం చర్చించుకుంటూ ఉంటే (దేవుని తరపు నుండి) వారి మీద ప్రశాంతత ఆవరిస్తుంది. దైవకారుణ్యం వారిని కమ్ముకుంటుంది. దైవదూతలు వారిని చుట్టుముడుతారు. ఇంకా వారిని గురించి దేవుడు తన ఆస్థానం లోని వారికి పరిచయం చేస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని దైవధ్యాన ప్రకరణం)

185వ అధ్యాయం

١٨٥ ـ بَابُ فَضْلِ الْوُضُوءِ

వుజూ ఘనత

قَالَ الله تعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قُمْتُمْ إِلَى ٱلصَّلَوٰةِ فَٱغْسِلُواْ وُجُوهَكُمْ﴾ إلى قوله تعالى: ﴿مَا يُرِيدُ ٱللَّهُ لِيَجْعَلَ عَلَيْكُم مِّنْ حَرَجٍ وَلَٰكِن يُرِيدُ لِيُطَهِّرَكُمْ وَلِيُتِمَّ نِعْمَتَهُۥ عَلَيْكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ﴾ [المائدة: ٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వసించిన ప్రజలారా! మీరు నమాజ్ కొరకు లేచినప్పుడు మీ ముఖాలను, మోచేతుల సమేతంగా మీ చేతులను ప్రక్షాళనం చేసుకోండి; తలపై చేతులతో రాయండి, కాళ్ళను చీలమండ వరకు కడుక్కోండి. మీరు అపరిశుద్ధులుగా ఉంటే, స్నానం చేసి పరిశుద్ధులు అవ్వండి. మీరు గనక అస్వస్థులయితే లేక ప్రయాణ స్థితిలో ఉంటే లేక మీలో ఎవరయినా కాల కృత్యాలు తీర్చుకొని వస్తే లేక మీరు స్త్రీలను ముట్టుకుంటే, అప్పుడు నీరు లభించని పక్షంలో పరిశుభ్రమైన మట్టితో విధిని నిర్వహించండి; దానిపై చేతులతో కొట్టి మీ ముఖాలపై, చేతులపై రాయండి. మీకు జీవితాన్ని కష్టతరం చేయటం అల్లాహ్ అభిమతం కాదు. కాని ఆయన మిమ్మల్ని పరిశుద్ధం చేయ గోరుతున్నాడు. మీపై తన అనుగ్రహాన్ని పూర్తి చేయగోరు తున్నాడు మీరు కృతజ్ఞులవుతారేమో అని." *(అల్‌మాయిదా-6)*

١٠٢٤ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ الله عَنْه قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: «إِنَّ أُمَّتِي يُدْعَوْنَ يوْمَ القِيامَةِ غُرًّا محجَّلِينَ مِنْ آثَارِ الوضوءِ فَمَنِ اسْتَطاعَ مِنْكُم أَنْ يُطِيلَ غُرَّتَه، فَلْيَفْعَلْ» متفقٌ عليه.

1024. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: ప్రళయ దినాన నా అనుచర సమాజాన్ని పిలవబడినప్పుడు వారి ముఖాలు, కాళ్ళు, చేతులు వుజూ చిహ్నాలతో తెల్లగా, మహోజ్వలంగా ఉంటాయి. మీలో ఎవరికయినా తమ తేజస్సును పెంచుకునే వీలుకలిగితే వారు (వుజూ అవయవాలను నిర్ణీత భాగంకన్నా అధిక పరిమాణంలో కడిగి) తప్పకుండా పెంచుకోవాలి.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'గుర్ర్' అనే పదం వాడబడింది. ఇది 'అగర్రు' అనే పదానికి బహువచనం. అగర్రు అంటే తెలుపు లేక తేజస్సు గలవాడని అర్థం. నుదురు తెలుపుగా ఉండే గుర్రాలు మొదలగు జంతువుల కోసం ఈ పదాన్ని వాడతారు. ప్రళయ దినాన ముహమ్మదీయ అనుచర సమాజంలోని విశ్వాసుల ముఖాలు, కాళ్ళు, చేతులు వుజూ ప్రభావంతో మెరుస్తూ ఉంటాయి. నుదురు మరియు కాళ్ళు తెలుపుగా ఉండే గుర్రం ఎన్ని గుర్రాల మధ్య ఉన్నప్పటికీ తేలికగా గుర్తించబడినట్లు ప్రళయ దినాన హష్ర్ మైదానంలో ముహమ్మదీయ అనుచర సమాజంలోని విశ్వాసులు ఇతర సమాజాల వారి మధ్య ఎంతో విశిష్టంగా కనిపిస్తారు. దానిక్కారణం వారు వుజూ చేసుకునే అవయవాలు తెల్లగా, మహోజ్వలంగా మెరుస్తూ ఉంటాయి.

రెండో విషయం ఏమిటంటే, ఈ హదీసులో వుజూ అవయవాలను నిర్ణీత భాగాల కన్నా అధిక పరిమాణంలో కడగాలని బోధించటం జరిగింది. ఉదా: చేతుల్ని మోచేతుల వరకు కడిగే బదులు భుజాల వరకు కడగాలి. కాళ్ళను చీలమండల వరకు కడిగేబదులు సగం పిక్కల వరకు లేదా మోకాళ్ళ వరకు కడగాలి. సహాబాలు, తాబయీన్లలో కొందరు, ఇంకా అత్యధికమంది షాఫయీ, హనఫీ ఫికహ్‌వేత్తలు ఈ పద్ధతిని అభిలషణీయమైనదిగా తలపోశారు (ఫత్‌హుల్‌బారీ).

١٠٢٥ ـ وعنه قال: سَمِعْتُ خَلِيلِي ﷺ يقولُ: «تَبْلُغُ الحِلْيَةُ مِنَ المؤمِنِ حَيْثُ يَبْلُغُ الوُضوءُ» رواه مسلم.

1025. తన ప్రాణమిత్రులయిన దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే తెలియజేశారు: విశ్వాసి శరీరంలో వుజూ నీళ్ళు ఎక్కడి వరకయితే చేరుకుంటాయో (స్వర్గంలో) అతనికి అక్కడి వరకు ఆభరణాలు తొడిగించటం జరుగుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

١٠٢٦ ـ وعن عثمانَ بنِ عفَّانَ رضيَ الله عنهُ قالَ: قالَ رسولُ الله ﷺ: «مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الوُضوءَ، خرَجَتْ خَطَايَاهُ مِنْ جسَدِهِ حَتى تَخْرُجَ مِنْ تَحْتِ أظفارِهِ» رواه مسلم.

1026. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ఉత్తమ పద్ధతిలో వుజూ చేస్తే అతని శరీరం నుండి పాపాలు తొలగిపోతాయి. చివరికి అతని గోళ్ళ క్రింద నుండి కూడా పాపాలు తొలగిపోతాయి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉత్తమ పద్ధతిలో వుజూ చేయటమంటే సున్నత్ విధానానికి అనుగుణంగా వుజూ చేయటం అని అర్థం. పాపాలు తొలగిపోవటమంటే, పాపాలు క్షమించబడతాయని భావం. ఇక్కడ 'పాపాలు' అంటే చిన్నచిన్న పాపాలని అర్థం. ఎందుకంటే పెద్ద పాపాలు వాటి గురించి పశ్చాత్తాపం చెందనంతవరకు (తౌబా చేసుకోనంతవరకూ) క్షమించబడవు.

١٠٢٧ ـ وعنهُ قال: رَأَيْتُ رَسُولَ الله ﷺ تَوَضَّأَ مثلَ وُضوئي هذا ثمَّ قال: «مَنْ تَوَضَّأَ هكذا، غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنبِهِ، وَكانَتْ صَلاتُهُ وَمَشْيُهُ إلى المَسْجِدِ نَافِلَةً» رواه مسلم.

1027. హజ్రత్ ఉస్మాన్ (రజి) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) నేను వుజూ చేసినట్లుగానే వుజూ చేస్తుండగా నేను (కళ్ళారా) చూశాను. ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: ఎవరయితే ఈ విధంగా వుజూ చేస్తారో వారి వెనకటి

పాపాలన్నీ మన్నించబడతాయి. ఇక ఆ తర్వాత వారు నమాజ్ చేసినందుకు గాను, మస్జిద్‌కు నడచి వెళ్లినందుకు గాను లభించే పుణ్యం అదనం.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

వుజూ చేయటం వల్ల చిన్నచిన్న పాపాలన్నీ మన్నించబడతాయి. అయితే ఆ పాపాలు తోటి మానవుల హక్కులకు సంబంధించినవై ఉండకూడదు. ఎందుకంటే అలాంటి పాపాలు కూడా తౌబా చేయనంత వరకు లేదా హక్కుల్ని నెరవేర్చనంతవరకు క్షమార్హం కావు. మొత్తానికి మస్జిద్‌కు వెళ్ళాలనుకున్నప్పుడు ఇంటి దగ్గరే వుజూ చేసుకొని వెళ్ళటం గొప్ప సత్కార్యం. అలా చేస్తే పూర్వం తమ వల్ల జరిగిన చిన్నచిన్న పాపాలన్నీ క్షమించబడతాయి. ఇక ఆ తర్వాత మస్జిద్‌కు నడచి వెళ్ళినందుకు, అక్కడ నమాజ్ చేసినందుకు అదనంగా పుణ్యం లభిస్తుంది. పరలోకపు అంతస్తులు పెరుగుతాయి.

١٠٢٨ ـ وعن أَبي هريرةَ رَضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ قال: «إذا تَوَضَّأَ العَبْدُ المُسْلِمُ ـ أوِ المُؤْمِنُ ـ فَغَسَلَ وَجهَهُ، خَرَجَ مِنْ وَجهِهِ كلُّ خَطِيئَةٍ نَظَرَ إلَيْها بِعَيْنَيْهِ مَعَ المَاءِ، أَوْ معَ آخِرِ قَطْرِ المَاءِ، فإذا غَسَلَ يَدَيْهِ، خَرَجَ مِنْ يَدَيهِ كُلُّ خَطِيئَةٍ كانَ بَطَشَتْها يَدَاهُ مَعَ المَاءِ، أوْ مَعَ آخِرِ قَطْرِ المَاءِ، فَإذا غَسَلَ رِجلَيْهِ، خَرَجَتْ كُلُّ خَطِيئَةٍ مَشَتْهَا رِجلاه مَعَ الماءِ، أَوْ مَعَ آخِرِ قَطْرِ الماءِ، حَتى يَخرُجَ نَقِيّاً مِنَ الذُّنُوبِ» رواه مسلم.

1028. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ముస్లిం లేక విశ్వాసి అయిన దాసుడు వుజూ చేస్తూ ముఖం కడుక్కున్నప్పుడు, ఆ నీళ్ళతో పాటు లేక ఆ నీటి చివరి బొట్టుతో పాటు తను కళ్ళతో చేసిన పాపాలన్నీ కొట్టుకుపోతాయి. తరువాత చేతులు కడుక్కున్నప్పుడు ఆ నీళ్ళతోపాటు లేక నీటి చివరి బొట్టుతోపాటు తన చేతులు చేసిన పాపాలన్నీ కొట్టుకుపోతాయి. ఇంకా అతను కాళ్ళు కడుక్కున్నప్పుడు నీళ్ళతోపాటు లేక నీటి ఆఖరి బొట్టుతో పాటు తన కాళ్ళతో నడిచి చేసిన పాపాలన్నీ కొట్టుకుపోతాయి. ఆ విధంగా

అతను పాపాల నుండి పూర్తిగా పరిశుద్ధుడైపోతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

١٠٢٩ ـ وعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ أَتَى المقبُرَةَ فَقَالَ: «السَّلامُ عَلَيْكُمْ دَارَ قَوْمٍ مُؤْمِنِينَ، وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لاحِقُونَ وَدِدْتُ أَنَّا قَدْ رَأَيْنَا إِخْوَانَنَا» قالُوا: أَوَ لَسْنَا إِخْوانَكَ يَا رَسُولَ اللهِ؟ قَالَ: «أَنْتُمْ أَصْحَابي، وَإِخْوانُنا: الَّذينَ لَمْ يَأْتُوا بَعْدُ» قَالُوا: كَيْفَ تَعْرِفُ مَنْ لَمْ يَأْتِ بَعْدُ مِنْ أُمَّتِكَ يَا رَسُولَ اللهِ؟ فَقَالَ: «أَرَأَيْتَ لَوْ أَنَّ رَجُلاً لَهُ خَيْلٌ غُرٌّ مُحَجَّلَةٌ بَيْنَ ظَهْرَيْ خَيْلٍ دُهْمٍ بُهْمٍ، أَلا يَعْرِفُ خَيْلَهُ؟» قَالُوا: بَلى يا رَسُولَ اللهِ! قَالَ: «فَإِنَّهُمْ يَأْتُونَ غُرًّا مُحَجَّلِينَ مِنَ الوُضُوءِ، وَأَنَا فَرَطُهُمْ عَلى الحَوْضِ» رواه مسلم.

1029. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) శ్మశానానికి వెళ్ళి, "మోమిన్ ఇంటి వారలారా! మీకు శాంతి కల్గుగాక! దైవం తలిస్తే మేము కూడా మిమ్మల్ని కలుసుకుంటాం. నాకు మా సోదరుల్ని చూడాలని ఉంది" అని అన్నారు.

అదివిని సహచరులు ఆశ్చర్యపోతూ, "దైవప్రవక్తా! మేము తమరి సోదరులం కామా?" అని అడిగారు. అందు కాయన "మీరు నా సహచరులు. సోదరులంటే ఇప్పటి వరకు పుట్టని వారని అర్థం" అని అన్నారు. "దైవప్రవక్తా! మీ అనుచర సమాజంలో ఇంకా పుట్టనివారిని తమరు ఎలా గుర్తుపట్టగలరు?" అని అడిగారు సహచరులు. అందుకు దైవప్రవక్త, "ఒక వ్యక్తి దగ్గర నుదురు, కాళ్ళు తెలుపు రంగులో ఉండే గుర్రాలుండి, అవి ముదురు నలుపురంగు గుర్రాల్లో కలిసిపోతే అతను తన గుర్రాల్ని గుర్తు పట్టలేడా చెప్పండి?" అన్నారు. దానికి సహచరులు, "గుర్తుపట్టగలడు" అని సమాధానమిచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త ఇలా అన్నారు: (నా తదనంతరం

వచ్చే నా అనుచరుల సంగతి కూడా అంతే). ప్రళయ దినాన వారు (హౌజ్ మైదానానికి) వచ్చినప్పుడు వారి ముఖాలు, కాళ్ళు, చేతులు వుజూ ప్రభావం మూలంగా మెరుస్తూ ఉంటాయి. నేను వారందరికంటే ముందు (కౌసర్) సరస్సు దగ్గర ఉంటాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

"ఇన్నమల్ మూమినూన ఇఖ్‌వహ్" అన్న దివ్యఖుర్‌ఆన్ సూక్తి ప్రాతిపదికగా దైవప్రవక్త (సల్లం) తన తదనంతరం పుట్టబోయే వారినందరినీ తన సోదరులుగా పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయన హయాంలో జీవించివున్న అనుచరులకు ఒకింత అధిక ప్రాధాన్యత లభిస్తుంది. ఎందుకంటే వారు దైవప్రవక్త సోదరులే కాదు; ఆయన సహచరులు కూడా.

ప్రళయ దినాన దైవప్రవక్త (సల్లం) కు ప్రసాదించబడే సరస్సు గురించి కూడా ఈ హదీసులో ప్రస్తావించటం జరిగింది. ఆయన తన అనుచర సమాజానికి ఆ సరస్సు నీళ్ళు త్రాపిస్తారు. ఒకసారి ఆ నీళ్ళు త్రాగిన తర్వాత ఇక వారికి దాహమే వేయదు. అయితే ధర్మంలో కొత్తపోకడల్ని లేవనెత్తేవారు మాత్రం ఆ భాగ్యానికి నోచుకోలేరని ఇతర హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి. ఈ హదీసులో 'ఫర్తు' అనే పదం వాడబడింది. ఫర్తు అంటే ముందుగా గమ్యానికి చేరుకొని తన వెనుక వస్తున్న ప్రయాణ బృందానికి అవసరమైన ఏర్పాట్లు చేసే వాడని అర్థం. ముహమ్మదీయ అనుచర సమాజానికి ఫర్తు, స్వయంగా వారి ప్రవక్త కావటం నిజంగా వారి అదృష్టం!

١٠٣٠ ـ وعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «أَلا أَدُلُّكُمْ عَلى ما يَمْحُو اللهُ بِهِ الخَطَايَا، وَيَرْفَعُ بِهِ الدَّرَجَاتِ؟» قَالُوا: بَلى يا رَسُولَ اللهِ! قَالَ: «إِسْبَاغُ الوُضُوءِ عَلى

1030. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన సహచరులనుద్దేశ్యించి, "దైవం (మానవుల) పాపాలను ప్రక్షాళనం చేసి, (వారి) అంతస్తులను పెంచేందుకు దోహదపడే విషయాలు ఏమిటో నేను మీకు చెప్పనా?" అని

المَكَارِهِ، وَكَثْرَةُ الخُطَا إلى المسَاجِدِ، وَانْتِظَارُ الصَّلاةِ بَعْدَ الصَّلاةِ؛ فَذلِكُمُ الرِّبَاطُ فَذلِكُمُ الرِّبَاطُ» رواه مسلم.

అడగ్గా, దానికి ఆయన సహచరులు, "తప్పకుండా చెప్పండి దైవప్రవక్తా" అని విన్నవించుకున్నారు. అప్పుడాయన ఇలా చెప్పారు: "కష్టమనిపించినప్పటికీ బాగా వుజూ చేయటం, మస్జిద్‌ల వైపు ఎక్కువ అడుగులు వేయటం (అంటే దూరం నుంచి రావటం), ఒక నమాజు ముగిసిన పిదప తరువాతి నమాజు కోసం ఎదురు చూడటం. ఇదే రిబాతు! ఇదే రిబాతు!!" *(ముస్లిం)*

(ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'రిబాతు' అంటే సరిహద్దుపై కాపలా కాయటం, శత్రువు లోపలికి జొరబడకుండా రేయింబవళ్లు ఒకేచోట కూర్చొని పర్యవేక్షిస్తూ ఉండటం అని అర్థం. నమాజ్ చేసే వ్యక్తి ఎడతెరిపిలేకుండా తన మనసును దైవధ్యానం, దైవారాధన యందే లగ్నం చేసుకొని షైతాన్ దాన్ని లోబరచుకోకుండా కాపాడుకుంటాడు. కనుక ఒక నమాజ్ తర్వాత రెండో నమాజ్ కోసం నిరీక్షించటం రిబాత్ (సరిహద్దుపై కాపలా కాయటం) లాంటిదని చెప్పబడింది. ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది.

١٠٣١ ـ وعَنْ أبي مَالِكٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «الطُّهُورُ شَطْرُ الإِيمَانِ» رواه مسلم.

1031. హజ్రత్ అబూ మాలిక్ అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పరిశుభ్రత సగం విశ్వాసం (ఈమాన్)కు సమానం. *(ముస్లిం)*

وقد سبقَ بطولِهِ في بابِ الصبرِ.

ఈ హదీసు ఇంతకు ముందు 'సహనం' అధ్యాయంలో సుదీర్ఘంగా వచ్చింది.

وفي الباب حديثُ عمرِو بْنِ عَبَسَةَ رَضِيَ اللهُ عَنْهُ السَّابِقُ في آخِرِ بَابِ الرَّجاءِ

ఇంతకు ముందు 'ఆశాభావం' అధ్యాయం చివర్లో వచ్చిన అమ్ర్ బిన్ అబసా(రజి) హదీసు ఈ అధ్యాయానికి

وَهُوَ حَدِيثٌ عظيمٌ مُشْتَمِلٌ عَلى جُمَلٍ من الخيرات.

కూడా వర్తిస్తుంది. అది చాలా ముఖ్య మైన హదీసు. అందులో ఎన్నో సత్కా ర్యాలను ప్రస్తావించటం జరిగింది.

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'తుహూర్' అంటే పరిశుభ్రత అని భావం. నమాజ్ నెరవేరటానికి పరిశుభ్రత చాలా అవసరం. అశుద్ధావస్థలో నమాజ్ చేయటానికి కనీసం అనుమతి కూడా లేదు. పరిశుభ్రతే సగం విశ్వాసం (ఈమాన్) తో సమానమని చెప్పటం ద్వారా పరిశుభ్రత యొక్క ప్రాధాన్యత వెల్లడౌతోంది.

١٠٣٢ ـ وَعَنْ عُمَرَ بْنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَا مِنْكُمْ مِنْ أَحَدٍ يَتَوَضَّأُ فَيُبْلِغُ ـ أَوْ فَيُسْبِغُ الوُضُوءَ ـ ثُمَّ قَالَ: أَشْهَدُ أَنْ لا إِلهَ إِلَّا اللهُ وَحْدَه لا شَرِيكَ لهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُه؛ إِلَّا فُتِحَتْ لهُ أَبوابُ الجَنَّة الثَّمَانِيَةُ يَدْخُلُ مِنْ أَيِّها شاء» رواه مسلم.

1032. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా బాగా వుజూ చేసి, ఆ తర్వాత **అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీక లహూ, వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ"** (అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు మరెవరూ లేరు. ముహమ్మద్ (సల్లం) అల్లాహ్ దాసుడు మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త అని కూడా నేను సాక్ష్య మిస్తున్నాను) అని పలికితే అతని కోసం ఎనిమిది స్వర్గద్వారాలూ తెరువబడ తాయి. అతను తాను కోరిన ద్వారం గుండా లోనికి వెళ్ళవచ్చు. (ముస్లిం)

وزَادَ الترمذي: «اللَّهُمَّ اجْعَلْني مِنَ التَّوَّابِينَ وَاجْعَلْني مِنَ المُتَطَهِّرِينَ».

తిర్మిజీలో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: **అల్లాహుమ్మజ్ అల్‌నీ మినత్తవ్వాబీన వజ్‌అల్‌నీ మినల్ ముతతహ్హిరీన్** (ఓ అల్లాహ్! నన్ను ఎక్కువగా

పశ్చాత్తాపపడేవానిగా చెయ్యి. ఇంకా
నన్ను ఎక్కువగా పరిశుద్ధతను పాటించే
వానిగా చెయ్యి).

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం- సునన్ తిర్మిజీలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'తవ్వాబ్' అంటే అతి ఎక్కువగా పశ్చాత్తాపపడేవారని, దైవం వైపునకు మరలేవారని అర్థం. అదే విధంగా అతి ఎక్కువగా పరిశుభ్రతను పాటించేవారంటే పాపాలకు, అవిధేయతలకు దూరంగా ఉండి ఆధ్యాత్మిక పరిశుభ్రతను పొందేవారని భావం.

186వ అధ్యాయం

١٨٦ ـ بَابُ فَضْلِ الأَذَانِ
అజాన్ ఘనత

١٠٣٣ ـ عَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَوْ يَعْلَمُ النَّاسُ ما في النِّدَاءِ والصَّفِّ الأَوَّلِ، ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِموا عَلَيْهِ لَاسْتَهَمُوا عَلَيْهِ، وَلَوْ يَعْلَمُونَ ما في التَّهْجِيرِ لَاسْتَبَقُوا إِلَيْهِ، وَلَوْ يَعْلَمُونَ ما في العَتَمَةِ والصُّبْحِ لَأَتَوْهُمَا وَلَوْ حَبْواً» متفقٌ عليه. «الاسْتِهَامُ»: الاقْتِرَاعُ، وَ«التَّهْجِيرُ»: التَّبْكِيرُ إِلى الصَّلَاةِ.

1033. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ చెప్పటానికి, తొలి పంక్తిలో చేరటానికి ఎంతటి ఘనత ఉందో ప్రజలకు గనక తెలిస్తే, ఆ ఘనతను పొందటానికి పరస్పరం లాటరీ వేసుకోవటం తప్ప గత్యంతరం లేదని తెలిస్తే, వారు తప్పకుండా లాటరీ వేసుకుంటారు. అలాగే నమాజ్‌కు వేళకాగానే తొలి సమయంలో (మస్జిదుకు) రావటానికి ఎంతటి ఘనత ఉందో తెలిస్తే, వారు పరుగెత్తుకుంటూ మరీ వస్తారు. అదే విధంగా ఇషా, ఫజ్ర్ (సామూహిక) నమాజులకు ఎంతటి ఘనత ఉందో తెలిస్తే, వాటి కోసం కాళ్ళీడ్చుకుంటూ రావలసి వచ్చినా సరే వారు తప్పకుండా (మస్జిద్‌కు) వస్తారు. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٠٣٤ ـ وَعَنْ مُعَاوِيَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «المُؤَذِّنُونَ أَطْوَلُ النَّاسِ أَعْنَاقاً يَوْمَ القِيامَةِ» رواه مسلم.

1034. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ముఆవియా (రజి) తెలియజేశారు: అజాన్ చెప్పేవారి మెడలు ప్రళయ

దినాన అందరికంటే పొడుగ్గా ఉంటాయి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

ఈ హదీసు ద్వారా అజాన్ యొక్క ప్రాముఖ్యత వెల్లడౌతోంది. దైవారాధన వైపునకు, సాఫల్య మార్గం వైపునకు ఆహ్వానించే కొన్ని పలుకుల సముదాయాన్ని 'అజాన్' అంటారు. అజాన్ చెప్పేవానిని 'ముఅజ్జిన్' అంటారు. అలాంటి ముఅజ్జిన్ యొక్క అజాన్ విని ఎంత మంది అయితే, నమాజ్ కోసం వస్తారో వారందరి నమాజుల పుణ్యం ముఅజ్జిన్‌కు కూడా లభిస్తుంది. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) **'మన్ దల్ల అలా ఖైరిన్ ఫలహూ మిస్‌లు అజ్రి ఫాయిలిహీ'** అన్నారు. అంటే మంచిపని వైపునకు మార్గదర్శకత్వం వహించేవారికి కూడా దాన్ని ఆచరించేవారికి సమానంగా పుణ్యం లభిస్తుందని భావం. అజాన్ చెప్పేవారు హాష్ మైదానంలో మానవులందరిలో విశిష్టమైనవారుగా కనిపిస్తుంటారు.

١٠٣٥ ـ وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ بْنِ أَبِي صَعْصَعَةَ أَنَّ أَبَا سَعِيدٍ الْخُدْرِيَّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ لَهُ: إِنِّي أَرَاكَ تُحِبُّ الْغَنَمَ وَالْبَادِيَةَ فَإِذَا كُنْتَ فِي غَنَمِكَ أَوْ بَادِيَتِكَ فَأَذَّنْتَ لِلصَّلَاةِ، فَارْفَعْ صَوْتَكَ بِالنِّدَاءِ، فَإِنَّهُ «لَا يَسْمَعُ مَدَى صَوْتِ الْمُؤَذِّنِ جِنٌّ، وَلَا إِنْسٌ ، وَلَا شَيْءٌ إِلَّا شَهِدَ لَهُ يَوْمَ الْقِيَامَةِ» قال أبو سعيد: سَمِعْتُهُ مِنْ رَسُولِ اللهِ ﷺ. رواه البخاري.

1035. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తనతో ఇలా అన్నారని అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ సాసఆ చెప్పారు: నీకు మేకలు, పొలాలంటే యిష్టమనుకుంటాను. ఏది ఏమైనా నువ్వు మేకల మధ్యగాని, పొలాల్లోగాని ఉన్నప్పుడు నమాజ్ కోసం అజాన్ చెప్పదలిస్తే బిగ్గరగా చెప్పు. ఎందుకంటే ముఅజ్జిన్ గొంతు ఎక్కడివరకయితే వినిపిస్తుందో దాని పరిధిలోని జిన్నాతులు, మానవులు, ఇంకా ఇతర వస్తువులన్నీ ప్రళయదినాన అతనికి అనుకూలంగా సాక్ష్యం పలుకుతాయి.

తను ఈ విషయం దైవప్రవక్త (సల్లం) ద్వారా విన్నానని హజ్రత్ అబూ సయీద్ (రజి) చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతర వస్తువులన్నీ అంటే జంతువులు, వృక్షాలు మొదలగునవి అని అర్థం. ప్రళయ దినాన దేవుడు వాటికి కూడా మాట్లాడే శక్తిని ప్రసాదిస్తాడు. దాని మూలంగా అవి మానవుల, జిన్నాతుల మాదిరిగా ముఅజ్జిన్‌కు అనుకూలంగా సాక్ష్యం చెబుతాయి. ఈ హదీసు ద్వారా కూడా అజాన్ మరియు ముఅజ్జిన్‌ల ఘనతా విశిష్ఠతలు వెల్లడౌతున్నాయి.

١٠٣٦ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا نُودِيَ بِالصَّلاةِ، أَدْبَرَ الشَّيْطَانُ، لَهُ ضُرَاطٌ حَتَّى لا يَسْمَعَ التَّأْذِينَ، فَإِذا قُضِيَ النِّدَاءُ أَقْبَلَ، حَتَّى إِذَا ثُوِّب للصَّلاةِ أَدْبَرَ، حَتَّى إِذَا قُضِيَ التَّثْوِيبُ أَقْبَلَ، حَتَّى يَخْطِرَ بَيْنَ المَرْءِ وَنفْسِهِ يَقُولُ: اذْكُرْ كَذا، وَاذْكُرْ كَذا - لِمَا لَمْ يَذْكُرْ مِنْ قَبْلُ - حَتَّى يَظَلَّ الرَّجُلُ مَا يَدْرِي كَمْ صَلَّى» متفقٌ عليه.
«التَّثْوِيبُ»: الإِقَامَةُ.

1036. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ చెప్ప బడినప్పుడు షైతాన్ ఆ శబ్దం వినకూడ దని తలచి, వెనక్కి తిరిగి పలాయనం చిత్తగిస్తాడు. ఆ సమయంలో (భయంతో) వాడికి అపానవాయువు కూడా వెలువడుతుంది. అయితే అజాన్ చెప్పటం అయిపోగానే వాడు మళ్ళీ తిరిగొస్తాడు. ఆ తర్వాత ఇఖామత్ చెప్పటం ప్రారంభించగానే తిరిగి వెన్నుచూపి పారిపోతాడు. ఇఖామత్ చెప్పటం అయిపోగానే తిరిగొచ్చి మనిషి మనసులో దురాలోచనలు రేకెత్తిస్తాడు. మనిషికి అంతకు ముందు గుర్తులేని విషయాలను (నమాజ్‌లో ఉండగా) గుర్తు చేస్తూ, "ఇది జ్ఞాపకం తెచ్చుకో, అది జ్ఞాపకం తెచ్చుకో" అంటాడు. (ఆ దురాలోచనల మూలంగా) మనిషికి తాను ఎన్ని రకాతులు చేశానన్న సంగతి కూడా గుర్తుకు రాదు. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٠٣٧ ـ وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ العَاصِ رَضِيَ اللهُ عَنْهُما أنه سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِذَا سَمِعْتُمُ النِّدَاءَ فَقُولُوا مِثْلَ مَا يَقُولُ، ثُمَّ صَلُّوا عَلَيَّ، فَإِنَّهُ مَنْ صَلَّى عَلَيَّ صَلاةً صَلَّى اللهُ عَلَيْهِ بِهَا عَشْراً،

1037. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: మీరు అజాన్ విన్నప్పుడు, ముఅజ్జిన్ ఏ విధంగా పలుకుతాడో ఆ విధంగా మీరు కూడా పలకండి. ఆ తర్వాత నా కొరకు దరూద్ పఠించండి. ఎవరయినా నా కొరకు ఒకసారి దరూద్ పఠిస్తే, దేవుడు వారి మీద పదిసార్లు కారుణ్యవర్షం కురిపిస్తాడు.

ثُمَّ سَلُوا اللهَ لِي الوَسِيلَةَ، فَإِنَّهَا مَنْزِلَةٌ فِي الجَنَّةِ لا تَنْبَغِي إِلَّا لِعَبْدٍ مِنْ عِبَادِ اللهِ وَأَرْجُو أَنْ أَكُونَ أَنَا هُوَ، فَمَنْ سَأَلَ لِيَ الْوَسِيلَةَ حَلَّتْ لَهُ الشَّفَاعَةُ» رواه مسلم.

దరూద్ పఠించిన తర్వాత నాకు 'వసీలా' లభించాలని దైవాన్ని అర్థించండి. నిస్సందేహంగా 'వసీలా' అనేది స్వర్గంలో ఒక ఉన్నత స్థానం. దేవుని దాసుల్లో ఒకే ఒక్కడు మాత్రమే దానికి యోగ్యుడు-ఆ ఒక్కణ్ణి నేనే అవుతానని ఆశిస్తున్నాను. కనుక ఎవరయితే నాకు వసీలా లభించాలని కోరుకుంటారో వారికి తప్పకుండా నా సిఫారసు సమ్మతించబడుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు, ప్రవక్తపై దరూద్ పంపిస్తాడంటే ఆయనపై తన కారుణ్యాన్ని కురిపిస్తాడని అర్థం. అదే దైవదూతలు దరూద్ పంపుతారంటే మన్నింపుకోసం వేడుకుంటారని భావం. మానవులు దరూద్ పంపిస్తారంటే శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారని భావం. నిఘంటువు ప్రకారం వసీలా అంటే సామీప్యం అని అర్థం. లక్ష్యసాధనలో ఉపయోగపడే సాధనాన్ని 'వసీలా' అని చెప్పవచ్చు. కాని ఇక్కడ వసీలా అంటే స్వర్గంలో ఒక మహోన్నత స్థానం. అది దైవప్రవక్త (సల్లం)కు మాత్రమే ప్రసాదించబడుతుంది.

సిఫారసు అంటే ఒకరి తప్పుల్ని, పొరపాట్లను మన్నించమనీ లేదా వారికి మంచి చేయమని మరొకర్ని అర్థించటం. హదీసు పరిభాషలో సిఫారసు అంటే దైవప్రవక్త (సల్లం)కు

లభించనున్న ఒక హక్కు. దాని ఆధారంగా ఆయన దేవుడు తలచిన వారి మన్నింపు కొరకు ప్రార్థిస్తారు.

అజాన్ వినేవారు దానికి జవాబుగా ముఅజ్జిన్ పలికే పలుకుల్నే ఉచ్చరించాలి. అయితే **హయ్య అలస్సలాహ్** మరియు **హయ్యఅలల్ ఫలాహ్**కు జవాబుగా మాత్రం **"లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"** అని పలకాలి. అజాన్ పూర్తయిన తర్వాత దైవప్రవక్త(సల్లం) కొరకు దరూద్ పఠించాలి. ఆయనకు 'వసీలా' స్థానం లభించాలని ప్రార్థించాలి. అలా చేసేవారి కొరకు ప్రళయదినాన దైవప్రవక్త (సల్లం) సిఫారసు అనివార్యమవుతుంది. అయితే వారు ఏకదైవారాధకులుగా తనువు చాలించినవారై ఉండాలి. అధముల ప్రార్థనల మూలంగా ఉత్తములకు ప్రయోజనం కలుగుతుందని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٠٣٨ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذا سَمِعْتُمُ النِّدَاءَ، فَقُولُوا كَمَا يَقُولُ المُؤَذِّنُ» متفقٌ عليه.

1038. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ విన్నప్పుడు ముఅజ్జిన్ పలికే పలుకుల్నే మీరూ పలకండి. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٠٣٩ ـ وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ قَالَ حِينَ يَسْمَعُ النِّدَاءَ: اللَّهُمَّ! رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ، وَالصَّلاةِ القَائِمَةِ، آتِ مُحَمَّداً الوَسِيلَةَ، وَالفَضِيلَةَ وَابْعَثْهُ مَقَاماً مَحْمُوداً الَّذِي وَعَدْتَهُ، حَلَّتْ لَهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ». رواه البخاري.

1039. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ విన్న తర్వాత ఈ విధంగా పఠించేవారి కొరకు నా సిఫారసు అనివార్యమవుతుంది. **(అల్లా హుమ్మ రబ్బహాజిహిద్దా వతిత్తామ్మా.....)** అనువాదం: ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ ఆహ్వానానికి, జరగబోయే నమాజ్‌కు అధిపతీ! ముహమ్మద్ (సల్లం)కు 'వసీలా' మరియు ఘనతను ప్రసాదించు. నీవు ఆయనకు చేసిన వాగ్దానం ప్రకారం ఆయన్ని 'మహ్‌మూద్' స్థానంపై ప్రతిష్ఠింపజెయ్యి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'ఆహ్వానం' అంటే అజాన్ పలుకులని అర్థం. 'పరిపూర్ణమైనది' అంటే ప్రళయం

వరకు ఎలాంటి మార్పులకు, చేర్పులకు ఆస్కారం లేనిదనీ లేక దోషాలకు అతీతమైనదని భావం. అజాన్ అనేది ఇస్లామీయ విశ్వాసాల సమగ్ర రూపం. జరగబోయే నమాజ్ అంటే- ప్రస్తుతం చెప్పబడిన అజాన్ తర్వాత జరగబోయే నమాజ్ కావచ్చు. లేదా ఈ నమాజ్ ప్రళయం వరకు నిలిచి ఉంటుందనే భావమైనా కావచ్చు. ఇందులో వసీలా ప్రార్థన యొక్క ఘనత ప్రస్తావించబడింది. అయితే వసీలా ప్రార్థనను అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ హదీసులో వివరించబడినట్లుగా ప్రార్థించాలి. అంటే ముందుగా అజాన్ పలుకులకు సమాధానం చెప్పాలి. తర్వాత దరూద్ పఠించాలి. ఆ తర్వాత వసీలా ప్రార్థన చేయాలి.

١٠٤٠ ـ وَعَنْ سَعْدِ بْنِ أَبِي وَقَّاصٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ أَنَّهُ قَالَ: «مَنْ قَالَ حِينَ يَسْمَعُ الْمُؤَذِّنَ: أَشْهَدُ أَنْ لا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، وَأَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُهُ، رَضِيتُ بِاللهِ رَبًّا، وَبِمُحَمَّدٍ رَسُولاً، وَبِالإِسْلامِ دِيناً، غُفِرَ لَهُ ذَنْبُهُ». رواه مسلم.

1040. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ విన్న తర్వాత ఈ విధంగా పలికేవారి పాపాలు మన్నించబడతాయి: **(అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ....)** అనువాదం: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఆయన ఒక్కడే. ఆయనకు సహవర్తులు ఎవరూ లేరు. ఇంకా ముహమ్మద్ (సల్లం) ఆయన దాసులనీ, ప్రవక్త అని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్‌ను ప్రభువుగా, ముహమ్మద్‌ను ప్రవక్తగా, ఇస్లాంను ధర్మంగా సంతోషంతో అంగీకరిస్తున్నాను. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٠٤١ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «الدُّعَاءُ لا يُرَدُّ بَيْنَ الأَذَانِ وَالإِقَامَةِ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن.

1041. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ మరియు ఇఖామత్‌ల మధ్య చేయబడే ప్రార్థన త్రోసిపుచ్చబడదు.

(అబూదావూద్, తిర్మిజీ- హసన్)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం-సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయం)

187వ అధ్యాయం

١٨٧ - بَابُ فَضْلِ الصَّلَوَاتِ

నమాజుల ఘనత

قَالَ اللهُ تَعَالى: ﴿إِنَّ ٱلصَّلَوٰةَ تَنْهَىٰ عَنِ ٱلْفَحْشَآءِ وَٱلْمُنكَرِ﴾[العنكبوت: ٤٥].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"నిశ్చయంగా నమాజు అశ్లీల కార్యాల నుండి, చెడు పనుల నుండి నిరోధిస్తుంది."
(అల్ అన్‌కబూత్: 45)

వివరణ

నమాజును తగురీతిలో, దైవప్రవక్త విధానానికి అనుగుణంగా అత్యంత భక్తీశ్రద్ధలతో నెరవేర్చేవారికి మాత్రమే ఆ ప్రయోజనం లభిస్తుంది. అలాగాకుండా కాకి పొడుపులు పొడిచి నట్లు, ఏదో మొక్కుబడిగా చేసే నమాజు అసలు నమాజే కాదు. దాని వల్ల మనిషిలో ఎలాంటి మార్పూ రాదు. అందుకే నమాజ్‌ను పూర్తి భక్తీశ్రద్ధలతో నెరవేర్చాలి.

١٠٤٢ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «أَرَأَيْتُمْ لَوْ أَنَّ نَهْراً بِبَابِ أَحَدِكُم يَغْتَسِلُ مِنه كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ، هَلْ يَبْقى مِنْ دَرَنِهِ شَيْءٌ؟» قَالُوا: لا يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ؛ قَالَ: «فَذٰلِكَ مَثَلُ الصَّلَوَاتِ الخَمْسِ، يَمْحُو اللهُ بِهِنَّ الخَطَايَا» متفقٌ عليه.

1042. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: మీలో ఎవరి ఇంటి ముందైనా ఒక సెలయేరు ఉండి, అందులో అతను ప్రతి రోజూ ఐదుసార్లు స్నానం చేస్తూ ఉంటే అతని ఒంటిపై మురికి, మాలిన్యాలు మిగిలి ఉంటాయా చెప్పండి?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). దానికి సహచరులు, "ఎలాంటి మురికి, మాలిన్యాలు మిగిలి ఉండవండీ?" అని సమాధానమిచ్చారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "ఐదుపూటల నమాజు సంగతి కూడా

అంతే. అల్లాహ్ వాటి మూలంగా పాపాలను మన్నిస్తాడు." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనాస్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఐదుపూటల నమాజ్ ఘనత, వాటిని నెరవేర్చటం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించబడ్డాయి. ప్రతి రోజూ ఐదుపూటల నమాజ్ చేస్తే మనిషి వల్ల జరిగే చిన్నచిన్న పాపాలన్నీ మన్నించబడతాయి. అయితే నియమనిబద్ధంగా, భక్తిశ్రద్ధలతో చేసే నమాజ్ వల్లే ఇలా జరుగుతుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. తమకు నచ్చిన విధంగా, తమకిష్టం వచ్చినట్లు చేసే నమాజు వల్ల ఏ పాపం మన్నించబడదు.

١٠٤٣ ـ وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَثَلُ الصَّلَوَاتِ الخَمْسِ كَمَثَلِ نَهْرٍ جَارٍ غَمْرٍ على بَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ مِنْهُ كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ» رواه مسلم. «الغَمْرُ» بفتح الغين المعجمة: الكثيرُ.

1043. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఐదుపూటలా నమాజ్ చేయటం మీలో ఒకరి ఇంటిముందు నిండుగా ప్రవహిస్తున్న సెలయేటిలో, రోజూ ఐదుపూటల స్నానం చేయటం లాంటిది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٠٤٤ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً أَصَابَ مِن امْرَأَةٍ قُبْلَةً، فَأَتَى النَّبِيَّ ﷺ فَأَخْبَرَهُ فَأَنْزَلَ اللهُ تعالى: ﴿ وَأَقِمِ ٱلصَّلَوٰةَ طَرَفَيِ ٱلنَّهَارِ وَزُلَفًا مِّنَ ٱلَّيْلِ ۚ إِنَّ ٱلْحَسَنَٰتِ يُذْهِبْنَ ٱلسَّيِّـَٔاتِ ﴾ فَقالَ الرَّجُلُ: أَلِيَ هذا؟ قال: «لِجَمِيعِ أُمَّتِي كلِّهِمْ» متفقٌ عليه.

1044. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఒకతను ఓ స్త్రీని ముద్దాడాడు. ఆ తర్వాత అతను (పాపభీతితో) దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి తను చేసిన తప్పుని గురించి చెప్పుకున్నాడు. అప్పుడు "నమాజును స్థాపించు, పగటి యొక్క రెండు సరిహద్దు సమయాలలోనూ, కొంత రాత్రి గడచిన తరువాతనూ. నిస్సందేహంగా సత్కార్యాలు దుష్కార్యాలను దూరం చేస్తాయి" అనే ఆయతు అవతరించింది. ఆ తర్వాత

అతను "ఈ ఆయతులోని ఆదేశం నా కొక్కడికేనా?" అని అడిగాడు. దానికి దైవప్రవక్త (సల్లం) "నా అనుచర సమాజంలోని వారందరికీ" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

పగటి యొక్క రెండు సరిహద్దు సమయాలలో నమాజ్ స్థాపించటమంటే, ఫజ్ర్ మరియు మగ్రిబ్ నమాజులు కావచ్చు. కొంతమంది దానిభావం కేవలం ఇషా నమాజు అనీ, మరికొంతమంది మగ్రిబ్ మరియు ఇషా నమాజులని, "కొంతరాత్రి గడచిన తర్వాత" అంటే తహజ్జుద్ అనీ అభిప్రాయపడ్డారు. బహుశా ఈ ఆయతు మేరాజ్ సంఘటనకు ముందు అవతరించి ఉంటుందని ఇమామ్ ఇబ్నె కసీర్ (రహ్మాలై) తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎందుకంటే మేరాజ్ సంఘటన జరిగినప్పుడే ఐదు నమాజులు విధించబడ్డాయి. అంతకు ముందు రెండు నమాజులే విధిగా ఉండేవి. ఒకటి- సూర్యోదయానికి ముందు, మరొకటి- సూర్యాస్తమయానికి ముందు. ఆ తర్వాత రాత్రి చివరి వేళల్లో తహజ్జుద్ నమాజ్ ఉండేది.

ఏది ఏమైనా ఇక్కడ ఈ ఆయతు ద్వారా, నమాజ్ అనేది చాలా గొప్ప సత్కార్యమన్న విషయం బోధపడుతోంది. నమాజ్ చేస్తే గతంలో జరిగిన పాపాలు సమసిపోతాయి. అయితే దానివల్ల చిన్నచిన్న పాపాలు మాత్రమే క్షమించబడతాయి. పెద్దపాపాలు క్షమించబడటానికి స్వచ్ఛమైన పశ్చాత్తాపం అవసరం.

١٠٤٥ ـ وعن أبي هُريرةَ رضيَ اللهُ عنـهُ أنَّ رسـولَ اللهِ ﷺ قـال: «الصَّلَـواتُ الخَمْسُ، وَالجُمُعَةُ إلى الجُمُعَةِ، كفَّارَةٌ لِمَا بَيْنَهُنَّ، مَا لَمْ تُغْشَ الكَبَائِرُ» رواه مسلم.

1045. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఘోరపాపాలకు పాల్పడకుండా ఉంటే ఐదు పూటల నమాజులు, ఒక జుమా నుండి మరో జుమా వరకు గల కాలం, వాటి మధ్య జరిగే (చిన్నచిన్న) పాపాలకు పరిహారాలు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఐదుపూటల నమాజుల విరామ సమయంలో, ఒక జుమా నుండి మరో జుమాకు గల మధ్యకాలంలో జరిగే పాపాలన్నీ మన్నించబడతాయని పై హదీసు ద్వారా బోధపడుతోంది.

అయితే ఘోరపాపాలకు పాల్పడి ఉండకూడదు. ఎందుకంటే ఘోరపాపాలు మనస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెందనంతవరకు క్షమించబడవు. బహుదైవారాధన, తల్లిదండ్రుల పట్ల అవిధేయత, అబద్ధ ప్రమాణాలు, అబద్ధపు సాక్ష్యాలు, అనాథుల సొమ్ము తినటం, శీలవతుల మీద నిందలు మోపటం మొదలగునవన్నీ ఘోరపాపాలు. ఇవి కేవలం నమాజ్ చేసినంత మాత్రాన క్షమార్హం కావు.

١٠٤٦ ـ وعن عثمانَ بنِ عفانَ رضيَ اللهُ عنهُ قالَ: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَا مِن امْرِىءٍ مُسْلِمٍ تَحْضُرُهُ صَلاةٌ مَكْتُوبَةٌ فَيُحْسِنُ وُضُوءَهَا، وَخُشُوعَهَا، وَرُكوعَها، إِلَّا كانت كَفَّارَةً لِمَا قَبْلَهَا مِنَ الذُّنُوبِ ما لَمْ تُؤْتَ كَبِيرَةٌ، وَذلكَ الدَّهْرَ كُلَّهُ» رواه مسلم.

1046. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) తెలియ జేశారు: ఏ ముస్లిం అయినా ఫర్జ్ నమాజ్ వేళ కాగానే చక్కగా వుజూ చేసి, ఎంతో భక్తితో, ఉత్తమ పద్ధతిలో రుకూ చేస్తే, అది అతని వెనుకటి పాపాలకు పరిహారం అవుతుంది. అయితే అతను ఘోరపాపానికి ఒడిగట్టి ఉండకూడదు. ఈ పరంపర నిత్యం కొనసాగుతూనే ఉంటుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజును - దాని నియమాలను, విధులను పాటిస్తూ నెరవేర్చాలని ఈ హదీసులో బోధించబడింది. అలాంటి నమాజే పాపాలకు పరిహారం కాగలుగుతుంది. లేకపోతే దానివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

188వ అధ్యాయం

١٨٨ ـ بَابُ صَلاَةِ الصُّبْحِ وَالْعَصْرِ

ఫజ్ర్, అస్ర్ నమాజుల ఘనత

١٠٤٧ ـ عن أبي موسى رضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «مَنْ صَلَّى البَـرْدَيْـنِ دَخَـلَ الجَنَّـةَ» متفـقٌ عليـه. «البَرْدَانِ»: الصُّبْحُ وَالعَصْرُ.

1047. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రెండు శీతల నమాజులను చేసేవాడు స్వర్గానికి వెళ్తాడు." (బుఖారీ-ముస్లిం)

రెండు శీతల నమాజులంటే ఫజ్ర్ మరియు అస్ర్.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ వ్యవధుల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముస్లిం అయిన వ్యక్తి ప్రతి నమాజునూ క్రమం తప్పకుండా చేయటం విధి అన్న విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదు. కాని కొన్ని నమాజుల్ని క్రమం తప్పకుండా పాటించాలంటే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ముస్లింలు ఆయా నమాజుల విషయంలో సోమరితనానికి లోనుగాకుండా ఉండేందుకు వాటి ఘనతావిశిష్ఠతల గురించి మరింత విపులంగా వివరించటమైనది. అలాంటి నమాజుల్లో ఒకటి ఫజ్ర్ నమాజ్. ముంచుకొచ్చే నిద్రమత్తును బలవంతంగా అదుపులో పెట్టుకొని, చన్నీటితో వుజూచేసి నమాజ్ చేయటం మనసుకు చాలా కష్టంగా తోస్తుంది. అదే విధంగా అస్ర్ నమాజ్ చేయటం కూడా ఒకింత కష్టంతో కూడుకున్న పనే. ఎందుకంటే సాధారణంగా మనిషి ఆ సమయంలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల్లో తలమునకలై ఉంటాడు. వాటన్నిటినీ విడిచిపెట్టి నమాజ్‌కు బయలుదేరాలంటే మనసుకు కష్టంగా ఉంటుంది. అందుకే హదీసులో ప్రత్యేకంగా ఈ రెండు నమాజుల ఘనతను గురించి వివరించటం జరిగింది.

١٠٤٨ ـ وعن أبي زهيرٍ عُمارَةَ بنِ رُوَيبـةَ رضـيَ اللهُ عنـهُ قـالَ: سَمِعْـتُ

1048. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ జహీర్ ఉమారా బిన్ రువైబా

رسولَ اللهِ ﷺ يقولُ: «لَنْ يَلِجَ النَّارَ أَحَدٌ صَلَّى قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوبِهَا» يَعْنِي الفَجْرَ وَالعَصْرَ. رواه مسلم.

(రజి) తెలియజేశారు: "సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికి ముందు నమాజ్ చేసిన వాడెవడూ నరకానికి వెళ్ళడు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి కేవలం ఆ రెండు నమాజులు పాటిస్తే నరకం నుండి సురక్షితంగా ఉంటాడని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. వాస్తవానికి ఐదుపూటల నమాజులు క్రమం తప్పకుండా పాటించేవాడే నరకం నుండి సురక్షితంగా ఉండగలడు. పై హదీసులో ఫజ్ర్ మరియు అస్ర్ నమాజుల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని అలా అనబడింది. ఈ రెండు నమాజుల్ని క్రమం తప్పకుండా పాటించే వ్యక్తి ఇతర నమాజుల విషయంలో కూడా నిర్లక్ష్యం వహించడని ఆశించవచ్చు. అలాంటి వ్యక్తి ఇతర విధుల్ని, అవసరమైన పనుల్ని కూడా నిర్వర్తిస్తాడు. పరలోకంలో సాఫల్యాన్ని పొందాలంటే ఇహలోకంలో వీలైనంతవరకు విధుల్ని, దైవప్రవక్త ఆచారాలను పాటించటం అవసరం.

١٠٤٩ - وعن جُنْدُبِ بنِ سُفيَانَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ صَلَّى الصُّبْحَ فَهُوَ فِي ذِمَّةِ اللهِ فَانْظُرْ يَا ابْنَ آدَمَ! لا يَطْلُبَنَّكَ اللهُ مِنْ ذِمَّتِهِ بِشَيءٍ» رواه مسلم.

1049. హాజ్రత్ జుందుబ్ బిన్ సుఫ్యాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉదయం పూట (ఫజ్ర్) నమాజ్ చేసే వ్యక్తి దేవుని రక్షణలో ఉంటాడు. కనుక ఓ మనిషీ! తాను ఇచ్చిన రక్షణ గురించి దేవుడు నిన్ను ప్రశ్నించకుండా జాగ్రత్తపడు! (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసుకు భావం ఇది: ఓ మనిషీ! నువ్వు ఫజ్ర్ నమాజ్ విషయంలో ఏమరుపాటుకు లోనుకాకు. దేవుని పట్టుకు భయపడు- లేదా దీని భావం ఇది కూడా కావచ్చు- మనిషీ! నువ్వు దేవుని రక్షణలో ఉన్న నమాజీల జోలికి పోకు. వారిని ఏ విధంగానూ బాధించకు. ఒకవేళ నువ్వు వారిని బాధిస్తే దేవుడు ప్రళయదినాన నిన్ను ఈ విషయమై నిలదీసి అడుగుతాడు.

మొత్తానికి ఈ హదీసులో ఫజ్ర్ నమాజును క్రమం తప్పకుండా నెరవేర్చమని, ఆ అలవాటును కొనసాగించమని, ఆ నమాజును నెరవేర్చేవారిని కష్టపెట్టకుండా ఉండమని తాకీదు చేయబడింది.

١٠٥٠ ـ وعن أَبي هُريرةَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «يَتَعَاقَبُونَ فِيكُمْ مَلائِكَةٌ بِاللَّيْلِ، وَمَلائِكَةٌ بِالنَّهَارِ، وَيَجْتَمِعُونَ فِي صَلاةِ الصُّبْحِ وَصَلاةِ العَصْرِ، ثُمَّ يَعْرُجُ الَّذينَ بَاتُوا فِيكُمْ، فَيَسْأَلُهُمُ اللهُ ـ وَهُوَ أَعْلَمُ بِهِمْ ـ: كَيْفَ تَرَكْتُمْ عِبَادِي؟ فَيَقُولُونَ: تَرَكْنَاهُمْ وَهُمْ يُصَلُّونَ، وَأَتَيْنَاهُمْ وَهُمْ يُصَلُّونَ» متفقٌ عليه.

1050. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవదూతలు రేయింబవళ్ళు వంతులవారీగా మీ దగ్గరికి వస్తూపోతూ ఉంటారు. ఫజ్ర్ మరియు అస్ర్ నమాజుల్లో వారందరూ కలుసుకుంటారు. ఆ తర్వాత రాత్రంతా మీతోపాటు గడిపిన దైవదూతలు తిరిగి ఆకాశం వైపు వెళ్ళినప్పుడు దేవుడు వారిని ఉద్దేశ్యించి అడుగుతాడు- "మీరు వచ్చినప్పుడు నా దాసులు ఏం చేస్తున్నారు" అని. వాస్తవానికి దేవునికి అంతా తెలిసే ఉంటుంది- దానికి దైవదూతలు, "మేము బయలుదేరినప్పుడు వారు నమాజ్ చేస్తున్నారు. అంతకు ముందు మేము వారి దగ్గరికి చేరుకున్నప్పుడు కూడా వారు నమాజ్ స్థితిలోనే ఉన్నారు" అని చెబుతారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ వ్యవధుల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మానవుల కర్మలను వ్రాసిపెట్టే దైవదూతలు ఒకరి వెనుక మరొకరు వస్తూపోతూ ఉంటారు. రాత్రిపూట పనిచేసే దైవదూతలు అస్ర్ నమాజ్ వేళ దిగివస్తారు. అప్పుడు పగటిపూట పనిచేసే దైవదూతలు కూడా ఉంటారు. ఆ సమయంలో ఇరు బృందాలూ

కలుసుకుంటాయి. ఫజ్ర్ నమాజ్ వేళ పగటిపూట దైవదూతలు రాగానే రాత్రంతా పనిచేసిన దూతలు వెళ్ళిపోతారు. ఆ విధంగా దైవదూతలు పరస్పరం కలుసుకున్నప్పుడు మరియు వారిలోని ఒక బృందం ఇహలోకపు సమాచారం తీసుకొని దేవుని దగ్గరికి బయలుదేరుతున్నప్పుడు అదృష్టవంతులైన ముస్లింలు దైవారాధనలో, ఫజ్ర్ లేక అస్ర్ నమాజుల్లో నిమగ్నులై ఉంటారు. లోకంలో జరిగే ప్రతిదీ అల్లాహ్‌కు తెలుసు. అయితే దూతల నోటితో, తన ప్రియదాసుల ఔన్నత్యాన్ని చెప్పించాలన్న ఉద్దేశ్యంతోనే దేవుడు వారిని మానవుల గురించి అడుగుతాడు.

١٠٥١ - وعن جَرِيرِ بنِ عبدِ اللهِ البَجَلِيِّ رضيَ اللهُ عنهُ قال: كنا عِندَ النبيِّ ﷺ، فَنَظَرَ إلى القَمَرِ لَيْلَةَ البَدْرِ فقال: «إنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ كما تَرَوْنَ هذا القَمَرَ، لا تُضَامُونَ في رُؤْيَتِهِ، فَإنِ اسْتَطَعْتُمْ أَنْ لا تُغْلَبُوا عَلى صَلاةٍ قَبْلَ طُلُوعِ الشَّمْسِ، وَقَبْلَ غُرُوبِهَا فَافْعَلُوا» متفقٌ عليه. وفي روايةٍ: «فَنَظَرَ إلى القَمَرِ لَيْلَةَ أَرْبَعَ عَشْرَةَ».

1051. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ బజలీ (రజి) కథనం: ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉన్నాం. అది నిండు పున్నమి రాత్రి. ఆయన చంద్రుని వంక చూసి ఇలా అన్నారు: మీరు ఏ విధంగానయితే ఈ చంద్రుణ్ణి చూస్తున్నారో అదేవిధంగా (పరలోకంలో) మీరు మీ ప్రభువుని చూస్తారు. ఆయన్ని చూడటంలో మీకెలాంటి ఇబ్బందీ ఉండదు. కనుక మీరు సూర్యోదయానికి ముందు చేయవలసిన (ఫజ్ర్) నమాజును, సూర్యాస్తమయానికి ముందు చేయవలసిన (అస్ర్) నమాజును నెరవేర్చటంలో అలసత్వానికి లోనుకాకుండా ఉండగలిగితే తప్పకుండా నెరవేర్చండి.

(బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో "ఆయన పధ్నాలుగో తేదీ రాత్రిన చంద్రుని వంక చూశారు" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ వ్యవధుల ప్రకరణం- సహీహ్ ముస్లింలోని తౌహీద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పధ్నాలుగో తేదీ రాత్రి ఉదయించే పున్నమి చంద్రుణ్ణి 'బద్ర్' అని అంటారు. 'బద్ర్' అసలు 'ముబాదరత్' అనే పదం నుండి వచ్చింది. ముబాదరత్ అంటే త్వరపడటం, వేగిర పడటం అని అర్థం. పున్నమి చంద్రుడు చాలా తొందరగా ఉదయిస్తాడు. అందుకే దానికాపేరు పడింది. పదిహేనో తేదీ నుండి చంద్రోదయం కాస్తంత జాప్యంగా జరుగుతూ ఉంటుంది.

ఈ హదీసు ద్వారా బోధపడే ముఖ్యవిషయం ఏమిటంటే-ఇహలోకంలో ఎవరూ దేవుణ్ణి దర్శించలేకపోయినా పరలోకంలో మాత్రం విశ్వాసులు ఆ భాగ్యానికి నోచుకుంటారు. ఈ హదీసు కూడా ఫజ్ర్ మరియు అస్ర్ నమాజుల్ని క్రమం తప్పకుండా నెరవేర్చాలని తాకీదు చేస్తోంది. ఆ నమాజుల ఘనతను చాటిచెబుతోంది.

١٠٥٢ ـ وعن بُرَيْدَةَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ تَرَكَ صَلاةَ العَصْرِ فَقَدْ حَبِطَ عَمَلُهُ» رواه البخاري.

1052. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే అస్ర్ నమాజును వదలిపెడతారో నిశ్చయంగా వారి సత్కర్మలన్నీ వ్యర్థమయిపోతాయి. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ వ్యవధుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉద్దేశ్యపూర్వకంగా ఏ ఒక్క నమాజును వదలిపెట్టడమైనా ఘోరపాపమే. మరికొందరి అభిప్రాయం ప్రకారం అది కుఫ్ర్ (దైవతిరస్కారం)తో సమానం. కాని ముఖ్యంగా అస్ర్ నమాజును వదలిపెడితే మాత్రం అది ఘోరాతి ఘోర పాపమవుతుంది. దానివల్ల మనిషి చేసుకున్న సత్కర్మలన్నీ నాశనమయిపోతాయి. అంచేత అస్ర్ నమాజును పరిరక్షించుకోవటం చాలా అవసరం.

189వ అధ్యాయం

١٨٩ - بَابُ فَضْلِ الْمَشْيِ إِلَى الْمَسَاجِدِ

మస్జిద్‌లకు కాలి నడకన వెళ్ళటం

١٠٥٣ - عن أبي هريرةَ رضيَ اللهُ عنهُ أنَّ النبيَّ ﷺ قال: «مَنْ غَدَا إِلَى المَسْجِدِ أَوْ رَاحَ، أَعَدَّ اللهُ لَهُ في الجَنَّةِ نُزُلًا كُلَّمَا غَدَا أَوْ رَاحَ» متفقٌ عليه.

1053. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: ఉదయం, సాయంత్రం మస్జిద్‌కు వెళ్ళే వ్యక్తి కోసం, అతను ఉదయం పూట గాని, సాయంత్రం వేళగాని ఎప్పుడు మస్జిద్‌కు వెళ్ళినా దేవుడు స్వర్గంలో అతని ఆతిథ్యానికి ఏర్పాట్లు చేస్తాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٠٥٤ - وعنهُ أنَّ النَّبِيَّ ﷺ قالَ: «مَنْ تَطَهَّرَ في بَيْتِهِ، ثُمَّ مَضَى إلى بَيْتٍ مِنْ بُيُوتِ اللهِ، لِيَقْضِيَ فَرِيضَةً مِنْ فَرَائِضِ اللهِ، كَانَتْ خُطُوَاتُهُ، إِحْدَاهَا تَحُطُّ خَطِيئَةً، وَالأُخْرَى تَرْفَعُ دَرَجَةً» رواه مسلم.

1054. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే తమ ఇంటి దగ్గర చక్కగా పరిశుద్ధతనొంది (వుజూ లేదా గుసుల్ చేసి) దేవుడు విధించిన విధుల్లో ఏదో ఒకదాన్ని నిర్వర్తించే ఉద్దేశ్యంతో, దేవుని గృహాల్లో ఏదయినా ఒక గృహానికి వెళ్తారో, వారు వేసే అడుగుల్లో ఒక అడుగు, వారి వల్ల జరిగిన ఒక పాపాన్ని తుడిచిపెడ్తే, మరొక అడుగు ఒక అంతస్తును పెంచుతూ ఉంటుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మస్జిద్‌కు వెళ్ళి సామూహికంగా నమాజ్ చేయమని పురికొల్పటం జరిగింది. దాని ఘనత కూడా వివరించబడింది. మస్జిద్‌కు కాలినడకన వెళితే అడుగడుగునా పుణ్యం లభిస్తుంది. పరలోకపు అంతస్తులు పెరుగుతాయి.

١٠٥٥ ـ وعن أُبَيٍّ بن كَعْبٍ رضيَ اللهُ عنه قالَ: كانَ رَجُلٌ مِنَ الأَنْصَارِ لا أَعْلَمُ أَحَداً أَبْعَدَ مِنَ المَسْجِدِ مِنْهُ، وَكَانَتْ لا تُخْطِئُهُ صَلاةٌ! فَقِيلَ لَهُ: لَوِ اشْتَرَيْتَ حِمَاراً تَرْكَبُهُ في الظَّلْمَاءِ وَفي الرَّمْضَاءِ، قالَ: مَا يَسُرُّنِي أَنَّ مَنْزِلِي إلى جَنْبِ المَسْجِدِ، إنِّي أُرِيدُ أَنْ يُكْتَبَ لِي مَمْشَايَ إلى المَسْجِدِ، وَرُجُوعِي إذا رَجَعْتُ إلى أَهْلِي. فقالَ رسولُ اللهِ ﷺ: «قَدْ جَمَعَ اللهُ لَكَ ذلكَ كُلَّه» رواه مسلم.

1055. హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం: ఒక వ్యక్తి ఉండేవాడు. నాకు తెలిసినంతవరకు మస్జిద్ నుండి అతని ఇంటికన్నా దూరంగా ఎవరి ఇల్లూ లేదు. అయినా అతను ఒక్క నమాజును కూడా వదలిపెట్టేవాడు కాదు. అతనితో ఎవరో అన్నారు, బహుశా నేనే అన్నానేమో, "ఒక గాడిదను కొనుక్కొని చీకటి పడిన ప్పుడు, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు దానిపై ఎక్కి రావచ్చుగదా!?" అని. దానికతను "నా ఇల్లు మస్జిద్ చెంత నుండటం నాకిష్టం లేదండీ! నేను (దూరం నుండి) మస్జిద్‌కు నడిచి రావటం, తిరిగి మస్జిద్ నుండి ఇంటికి వెళ్ళటం నా కర్మల జాబితాలో లిఖించ బడాలని నేను కోరు కుంటున్నాను" అన్నాడు. (అతని మాటలు విని) దైవప్రవక్త (సల్లం) "నువ్వు కోరుకున్న దంతా అల్లాహ్ (నీ ఖాతాలో) జమ చేశాడు" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇల్లు మస్జిద్‌కు దూరంగా ఉంటే నమాజ్ కోసం వస్తూ పోతూ ఉన్నప్పుడు ఎక్కువ అడుగులు వేయవలసి వస్తుంది. దానివల్ల పుణ్యం కూడా ఎక్కువగా లభిస్తుంది. అదే

విధంగా ఎన్నో పాపాలు కూడా క్షమించబడతాయి. మనిషి సంకల్పం నిష్కల్మషంగా ఉంటే ఎన్నో గొప్పగొప్ప స్థానాలు పొందగలడు మరి!

١٠٥٦ ـ وعن جابرٍ رضيَ اللهُ عنهُ قال: خَلَتِ البِقَاعُ حَوْلَ المَسْجِدِ، فَأَرَادَ بَنُو سَلِمَةَ أَنْ يَنْتَقِلُوا قُرْبَ المَسْجِد، فَبَلَغَ ذلكَ النبيَّ ﷺ فقال لهم: «بَلَغَني أَنَّكُمْ تُـرِيـدُونَ أَن تَنْتَقِلُـوا قُـرْبَ المَسْجِـد؟!» قالوا: نعم يا رسولَ اللهِ! قَدْ أَرَدْنَا ذلكَ، فقالَ: «بَنِي سَلِمَةَ دِيَارَكُمْ تُكْتَبْ آثَارُكُمْ، دِيارَكُمْ تُكْتَبْ آثَارُكُمْ» فقالوا: مَا يَسُرُّنَا أَنَّا كُنَّا تَحَوَّلْـنَا. رواه مسلم، وروى البخاري معناه من رواية أنس.

1056. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: మస్జిదె నబవీ చుట్టు ప్రక్కల్లో కొంత స్థలం ఖాళీ అయింది. అప్పుడు బనూ సలిమా తెగవారు మస్జిద్ సమీప ప్రాంతానికి తరలి వెళదామని నిశ్చయించుకున్నారు. ఈ విషయం దైవప్రవక్త (సల్లం)కు తెలిసింది. ఆయన వారిని, "మీరందరూ మస్జిద్ సమీప ప్రాంతానికి తరలి వెళదామనుకుంటున్నారట.. ఏమిటీ?" అని అడిగారు. దానికి వారు, 'ఔను, దైవప్రవక్తా! మేము నిజంగానే వెళదామనుకుంటున్నాం' అని చెప్పారు.

అప్పుడు ఆయన, "బనూ సలిమా తెగవారలారా! మీరు మీ ఇండ్లల్లోనే ఉండండి. మీ అడుగుల ముద్రలు లిఖించబడతాయి. మీరు మీ ఇండ్లల్లోనే ఉండండి. మీ అడుగుల ముద్రలు లిఖించబడతాయి" అని వారికి ఉపదేశించారు.

దాంతో వారు, "అయితే అక్కడికి తరలి వెళ్ళటం మా కిష్టం లేదు" అని చెప్పారు. *(ముస్లిం)*

ఇమామ్ బుఖారీ కూడా ఈ హదీసుని పోలిన హదీసునొకదాన్ని హజ్రత్ అనస్ (రజి) ఆధారంగా వెలికితీశారు.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా మస్జిద్‌కు దూరంగా నివసించవలసిన ప్రాముఖ్యతను గురించి వివరించటం జరిగింది. అయితే ఈ ఆదేశం నిష్ఠాగరిష్ఠులకు మాత్రమే పరిమితం. మస్జిద్‌కు దూరం నుంచి రావటంలోని ఘనతను ప్రతి ఒక్కరూ గుర్తించగలరని చెప్పలేం. అందుకని దైవారాధన పట్ల, నమాజుల్ని నెరవేర్చటం పట్ల తక్కువ అభిరుచి కనబరచేవారు మస్జిద్‌కు సమీపంలో నివసించటమే ఉత్తమం. దానివల్ల వారు కనీసం ఫర్జ్ నమాజులన్నా సక్రమంగా నెరవేర్చగల్గుతారు. ఎందుకంటే నఫిల్ నమాజుల కన్నా ఫర్జ్ నమాజులు చాలా ముఖ్యమైనవి. వాటిని పాటించటం విధి.

١٠٥٧ ـ وعنْ أَبي موسى رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إنَّ أَعْظَمَ النَّاسِ أَجراً في الصَّلاةِ أَبْعَدُهُمْ إِلَيْها مَمْشًى، فَأَبْعَدُهُمْ. وَالَّذي يَنْتَظِرُ الصَّلاةَ حَتَّى يُصلِّيَها مَعَ الإِمامِ أَعْظَمُ أَجْراً مِنَ الَّذي يُصَلِّي ثُمَّ يَنَامُ» متفقٌ عليه.

1057. హాజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నమాజు కోసం అందరికంటే ఎక్కువ దూరం నడిచి వచ్చే వ్యక్తికి అందరికన్నా ఎక్కువ పుణ్యం లభిస్తుంది. అతని తర్వాత దానికంటే తక్కువ దూరం నడిచి వచ్చే వ్యక్తికి ఎక్కువ పుణ్యం లభిస్తుంది. అదే విధంగా (సామూహిక నమాజ్ కోసం ఎదురు చూడకుండా) తొందరగా నమాజ్ చేసి పడుకునే వ్యక్తి కంటే, ఇమామ్‌తోపాటు సామూహికంగా నమాజ్ చేసేంతవరకు నిరీక్షించే వ్యక్తికి ఎక్కువ పుణ్యం లభిస్తుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٠٥٨ ـ وعن بُرَيدَةَ رضيَ الله عنهُ عنِ النبيِّ ﷺ قَال: «بَشِّروا المَشَّائِينَ في الظُّلَمِ إلى المَسَاجِدِ بِالنُّورِ التامِّ يَوْمَ

1058. హాజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: చీకట్లలో మస్జిదులకు

القِيامَةِ». رواه أبو داود، والترمذي.

నడిచి వెళ్ళేవారికి ప్రళయ దినాన సంపూర్ణ వెలుగు లభిస్తుందనే శుభ వార్తను అందించండి.

(అబూదావూద్, తిర్మిజీ)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం- సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

చీకట్లలో మస్జిదులకు వెళ్ళటమంటే ఫజ్ర్ మరియు ఇషాకు సంబంధించిన సామూహిక నమాజులకు హాజరుకావటం అని భావం. నేటి ఆధునిక యుగంలో నగరవీధులు కాంతిమంతమైన విద్యుద్దీపాలతో ఎంతగా వెలిగిపోయినా, చీకటివల్ల కలిగే భయాందోళనలను ఎవరూ తొలగించలేరని గ్రహించాలి. అందుకే ఫజ్ర్ మరియు ఇషా నమాజులు నేటికీ చీకట్లో చేయబడే నమాజులుగానే పరిగణించబడతాయి. వాటిని నెరవేర్చే అదృష్టవంతులకు ప్రళయదినాన దేవుని తరపు నుండి పరిపూర్ణమైన వెలుగు లభిస్తుందనే శుభవార్త ఇవ్వబడింది.

١٠٥٩ ـ وعن أَبي هُريرةَ رضي الله عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «أَلا أَدُلُّكُمْ عَلى مَا يَمْحُو اللهُ بِهِ الخَطَايَا، وَيَرْفَعُ بِهِ الدَّرَجَاتِ؟» قَالُوا: بَلى يا رسولَ اللهِ! قالَ: «إِسْباغُ الْوُضُوءِ عَلى المَكَارِهِ، وَكَثْرَةُ الخُطَا إِلى المَسَاجِدِ، وَانْتِظَارُ الصَّلاةِ بَعْدَ الصَّلاةِ؛ فَذلِكُمُ الرِّباطُ، فَذلِكُمُ الرِّباطُ» رواه مسلم.

1059. హజ్రత్ అబూహురైరా (రజి)గారు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన సహచరులనుద్దేశ్యించి, "దైవం (మానవుల) పాపాలను ప్రక్షాళనం చేసి, (వారి) అంతస్తులను పెంచేందుకు దోహదపడే విషయాలు ఏమిటో నేను మీకు చెప్పనా?" అని అడిగారు. దానికి ఆయన సహచరులు "తప్పకుండా చెప్పండి దైవప్రవక్తా!" అన్నారు. అప్పుడాయన ఇలా చెప్పారు: కష్టమనిపించినా చక్కగా వుజూ చేయటం, మస్జిద్‌ల వైపు ఎక్కువ అడుగులు వేయటం (అంటే దూరం నుంచి రావటం) ఒక నమాజు ముగిసిన పిదప తర్వాతి నమాజ్ కోసం ఎదురు

చూడటం. ఇదే రిబాతు! ఇదే రిబాతు!!' (ముస్లిం)

(ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'వుజూ ఘనత' అధ్యాయంలో వచ్చింది.

١٠٦٠ - وعن أَبي سعيدٍ الخُدْرِيِّ رضيَ اللهُ عنهُ عنِ النبيِّ ﷺ قال: «إذا رَأَيْتُمُ الرَّجُلَ يَعْتَادُ المَسَاجِدَ فَاشْهَدُوا لَهُ بِالإِيْمَانِ، قالَ اللهُ عَزَّ وَجَلَّ: ﴿إِنَّمَا يَعْمُرُ مَسَاجِدَ اللَّهِ مَنْ ءَامَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ﴾» الآية. رواه الترمذي وقال: حديث حسن.

1060. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు ఒక వ్యక్తిని మస్జిదులకు వస్తూపోతుండగా చూస్తే మీరతని విశ్వాసానికి సంబంధించి సాక్ష్యం పలకండి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ విశ్వసించి, నమాజును స్థాపించే వారు, జకాత్ ఇచ్చేవారు, అల్లాహ్‌కు తప్ప మరెవరికీ భయపడనివారు మాత్రమే అల్లాహ్ మస్జిదులకు సంరక్షకులూ, సేవకులూ కాగలుగుతారు." (తిర్మిజీ, హసన్)

(సుననె తిర్మిజీలోని వ్యాఖ్యానాల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'య-తాదు' అనే పదం వాడబడింది. ఇది 'ఔద్' లేక 'ఆదత్' అనే పదాల నుండి వచ్చింది. 'ఆదత్' అంటే 'తిరిగి వెళ్ళటం' అని అర్థం. మాటిమాటికీ మస్జిద్‌కు వెళ్ళి సామూహికంగా నమాజ్ చేయటమని దాని భావం. ఒక ముస్లిం బాహ్యస్థితిని చూసి అతని గురించి సాక్ష్యం ఇవ్వవచ్చని ఈ హదీసు తెలుపుతోంది. ఇంకా మస్జిదులతో సంఘటితమై ఉండటం, మస్జిదుల్లో దైవారాధన చేయటం, వాటిని సంరక్షించటం, వాటికి సేవచేయటం మొదలగు సత్కార్యాలు కూడా ఇందులో పొందుపరచబడ్డాయి. ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనది.

190వ అధ్యాయం

١٩٠ ـ بَابُ فَضْلِ انْتِظَارِ الصَّلاَةِ

నమాజ్‌కై నిరీక్షించటం

١٠٦١ ـ عنْ أَبي هريرةَ رضيَ اللهُ عنـهُ أَنَّ رسـولَ اللهِ ﷺ قـالَ: «لا يَـزَالُ أَحَدُكُمْ في صَلاةٍ مَا دَامَتِ الصَّلاةُ تَحْبِسُهُ، لا يَمْنَعُهُ أَنْ يَنْقَلِبَ إلى أَهْلِهِ إِلَّا الصَّلاةُ» متفقٌ عليه.

1061. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఒకణ్ణి నమాజ్ ఆపి వుంచినంతవరకు అతను నమాజ్‌లోనే ఉన్నట్లుగా పరిగణించ బడతాడు. అతన్ని ఇంటికి వెళ్ళకుండా, ఒక్క నమాజ్ తప్ప మరే విషయమూ నిరోధించి ఉండకూడదు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నమాజ్ కోసం నిరీక్షించటం వల్ల లభించే పుణ్యం గురించి చెప్ప బడింది. దాసుడు నమాజ్ కోసం నిరీక్షిస్తూ మస్జిద్‌లో కూర్చొని ఉన్నంతసేపు, పుణ్యం రీత్యా, అతను నమాజ్‌లో ఉన్నట్లుగానే పరిగణించబడతాడని చెప్పబడింది.

١٠٦٢ ـ وعنـه أَنَّ رسـولَ اللهِ ﷺ قال: «المَلائِكَةُ تُصَلِّي عَلى أَحَدِكُمْ مَا دَامَ في مُصَلَّاهُ الَّذي صَلَّى فِيهِ، مَا لَمْ يُحْدِثْ، تَقُولُ: اللَّهُمَّ اغْفِرْ لَهُ، اللَّهُمَّ ارْحَمْهُ» رواه البخاري.

1062. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఒకరు తాను నమాజ్ చేసిన స్థలంలోనే కూర్చొని ఉన్నంతసేపూ దైవ దూతలు అతని కోసం "అల్లాహ్! ఇతన్ని మన్నించు, అల్లాహ్! ఇతని మీద దయ జూపు" అని ప్రార్థిస్తూ ఉంటారు.

అతని వుజూ భంగం`కానంతవరకు ఈ పరంపర కొనసాగుతూనే ఉంటుంది.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

١٠٦٣ - وعن أنسٍ رضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ أَخَّرَ لَيْلَةً صَلاةَ الْعِشَاءِ إلى شَطْرِ اللَّيْلِ ثُمَّ أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ بَعْدَ مَا صَلَّى فقال: «صَلَّى النَّاسُ وَرَقَدُوا وَلَمْ تَزَالُوا في صَلاةٍ مُنْذُ انْتَظَرْتُمُوهَا». رواه البخاري.

1063. హజ్రత్ అనస్ (రజి) కథనం: ఓ రోజు రాత్రి దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజు చేయించటంలో అర్ధరాత్రి వరకు ఆలస్యం చేశారు. నమాజ్ ముగిసిన తర్వాత మా వైపునకు తిరిగి ఇలా అన్నారు: ఇతర ప్రజలు నమాజ్ చేసుకొని నిద్రపోయారు. కాని మీరు మాత్రం నమాజ్ కోసం ఎదురు చూస్తున్నప్పటి నుంచి నమాజ్ స్థితిలోనే ఉన్నారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇమామ్ రాకకోసం, సామూహిక నమాజ్ కోసం నిరీక్షించటం కూడా పుణ్యప్రదమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఆ విధంగా నమాజ్ కోసం నిరీక్షించేవారు నమాజ్‌లో ఉన్నట్లుగానే పరిగణించబడతారు.

191వ అధ్యాయం

١٩١ - بَابُ فَضْلِ صَلاَةِ الْجَمَاعَةِ

సామూహిక నమాజ్ ఘనత

١٠٦٤ - عن ابنِ عُمرَ رضيَ اللهُ عنهمَا أنَّ رسولَ اللهِ ﷺ قال: «صَلاةُ الجَمَاعَةِ أَفْضَلُ مِنْ صَلاةِ الْفَذِّ بِسَبْعٍ وَعِشْرِينَ دَرَجَةً». متفقٌ عليه.

1064. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: సామూహికంగా చేసే నమాజ్ ఒంటరిగా చేసే నమాజ్ కంటే ఇరవై ఏడు రెట్లు శ్రేష్ఠమైనది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٠٦٥ - وعن أبي هريرةَ رضيَ اللهُ عنهُ قال: قالَ رسولُ اللهِ ﷺ: «صَلاةُ الرَّجُلِ في جَمَاعَةٍ تُضَعَّفُ على صَلاتِه في بَيْتِهِ وَفي سُوقِهِ خَمْساً وَعِشْرِينَ ضِعْفاً، وَذلكَ أَنَّهُ إِذَا تَوَضَّأَ فَأَحْسَنَ الوُضُوءَ، ثُمَّ خَرَجَ إلى الْمَسْجِدِ، لا يُخْرِجُهُ إِلَّا

1065. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి తన ఇంట్లో లేక వీధిలో చేసే నమాజ్ కన్నా సామూహికంగా చేసే నమాజుకు పాతిక రెట్లు ఎక్కువ పుణ్యం లభిస్తుంది. ఈ విధంగా ఎక్కువ రెట్లు పుణ్యం లభించటానికి కారణమేమిటంటే, మనిషి చక్కగా వుజూ చేసుకొని కేవలం నమాజు చేసే ఉద్దేశ్యంతో వెళ్తుంటే, ఆ సమయంలో అతను వేసే ప్రతి అడుగుకు దేవుడు ఒక్కొక్కటి చొప్పున అతని అంతస్తులను పెంచుతాడు. అంతేకాదు, అతని వల్ల జరిగిన పాపాలను కూడా ఒక్కొక్కటిగా తుడిచిపెట్టేస్తాడు. అతను నమాజ్ చేస్తూ వుజూతో

الصَّلاةُ، لَمْ يَخْطُ خَطْوَةً إِلَّا رُفِعَتْ له بِهَا دَرَجَةٌ، وَحُطَّتْ عَنْهُ بِهَا خَطِيئَةٌ، فَإِذَا صَلَّى لَمْ تَزَلِ المَلائِكَةُ تُصَلِّي عَلَيْهِ مَا دَامَ في مُصَلَّاهُ، مَا لَمْ يُحْدِثْ، تَقُولُ: اللَّهُمَّ صَلِّ عَلَيْهِ، اللَّهُمَّ ارْحَمْهُ. وَلا يَزَالُ في صَلاةٍ مَا انْتَظَرَ الصَّلاةَ» متفقٌ عليه. وهذا لفظ البخاري.

ఉన్నంతవరకూ దైవదూతలు అతని మీద శాంతి కురవాలని ప్రార్థిస్తూ, "అల్లాహ్! ఇతనిపై శాంతి కురిపించు. అల్లాహ్! ఇతణ్ణి కనికరించు" అని అంటూ ఉంటారు. మస్జిద్‌లో ప్రవేశించిన తర్వాత సామూహిక నమాజ్ కోసం అతను ఎంతసేపు నిరీక్షిస్తాడో అంత సేపూ అతను నమాజ్‌లో ఉన్నట్లుగానే పరిగణించబడతాడు. (అంటే అతనికి అంత పుణ్యం లభిస్తుందన్నమాట).

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన రెండు హదీసుల్లోనూ ఒంటరిగా చేసే నమాజ్ కన్నా సామూహికంగా చేసే నమాజ్ ఎంతో శ్రేష్ఠమైనదనే విషయం బోధించబడింది. అయితే ఎన్ని రెట్లు శ్రేష్ఠమైనదనే విషయంలో రెండింటి మధ్య కాస్తంత వైరుధ్యం కనిపిస్తుంది. మొదటి హదీసులో ఇరవై ఏడు రెట్లు శ్రేష్ఠమైనదని పేర్కొనబడితే, రెండవ హదీసులో ఇరవై ఐదు రెట్లు శ్రేష్ఠమైనదని చెప్పబడింది.

పై రెండు హదీసులను సమన్వయపరుస్తూ కొంతమంది పండితులు, మొదట్లో దైవప్రవక్త (సల్లం)కు వహీ ద్వారా ఇరవై ఐదు రెట్ల శ్రేష్ఠత మాత్రమే తెలుపబడిందని, ఆ తర్వాత కాలక్రమంలో దాని శ్రేష్ఠత ఇరవై ఏడు రెట్లకు పెంచబడిందని, అయితే ఆయన తన సహచరులకు వహీ ద్వారా అందిన సమాచారం ప్రకారం బోధించటం చేత ఉల్లేఖకుల ఉల్లేఖనాల్లో ఈ వైవిధ్యం చోటుచేసుకున్నదని అభిప్రాయపడ్డారు. నమాజ్‌ను ఎంత ఎక్కువ భక్తిశ్రద్ధలతో నెరవేరిస్తే అన్ని ఎక్కువ రెట్లు శ్రేష్ఠత లభిస్తుందని మరికొంతమంది పండితులు అభిప్రాయపడ్డారు.

అయితే ఇన్ని రెట్ల శ్రేష్ఠత ఏ విధమైన సామూహిక నమాజ్‌కు లభిస్తుంది? ఇంట్లో, వీధిలో, మైదానంలో ఎక్కడ సామూహికంగా నమాజ్ చేసినా లభిస్తుందా? లేక ఈ ఆజ్ఞ మస్జిదుల్లో చేసే సామూహిక నమాజ్‌కు మాత్రమే పరిమితమా? అనే ప్రశ్నలు ఈ సందర్భంగా జనించటం సహజమే. ఈ విషయమై కొందరు పండితులు మొదటి అభిప్రాయాన్ని ఎన్నుకుంటే మరికొందరు రెండో అభిప్రాయాన్ని సమర్థించారు. ఇమామ్ ఇబ్నె హజర్ (రహ్మహ్) రెండో అభిప్రాయాన్నే సమర్థించారు.

అదీగాక హదీసులోని "ఎక్కువ రెట్లు పుణ్యం లభించటానికి కారణమేమిటంటే" అనే వాక్యాలు కూడా ఈ విషయాన్నే సమర్థిస్తున్నాయి.

١٠٦٦ ـ وعنهُ قالَ: أَتَى النَّبِيَّ ﷺ رَجُلٌ أَعمى، فقال: يا رسولَ اللهِ! لَيْسَ لي قَائِدٌ يَقُودُنِي إلى المَسْجِدِ، فَسَأَلَ رسولَ اللهِ ﷺ أنْ يُرَخِّصَ لَهُ فَيُصَلِّي في بَيْتِهِ؛ فَرَخَّصَ لَهُ، فَلَمَّا وَلَّى دَعَاهُ فقالَ لَهُ: «هَلْ تَسْمَعُ النِّدَاءَ بِالصَّلاةِ؟» قال: نَعَمْ، قال: «فَأَجِبْ» رواه مسلم.

1066. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం: ఒక అంధుడు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నన్ను మస్జిద్‌దాకా తీసుకొని వచ్చేవారె వరూ లేరు" అని విన్నవించుకుంటూ తనకు ఇంట్లో నమాజ్ చేసుకునేందుకు రాయితీ కల్పించమని కోరాడు. దైవ ప్రవక్త (సల్లం) అతనికి ఆ మేరకు రాయితీనిచ్చారు. ఆ తర్వాత అతను తిరిగి వెళ్ళిపోతుండగా అతన్ని మళ్ళీ పిలిచి, 'నీకు నమాజ్ కోసం చేయబడే ప్రకటన (అజాన్) వినపడుతుందా?' అని అడిగారు. అతను 'వినపడుతుం ద'న్నాడు. అప్పుడాయన 'అయితే దానికి హాజరు పలుకు (అంటే మస్జిద్‌కు వచ్చి నమాజ్ చెయ్యి)" అని ఆదేశించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٠٦٧ ـ وعن عبدِ اللهِ ـ وَقِيلَ: عَمْرِو بْنِ قَيْسٍ المَعْرُوفِ بابْنِ أُمِّ مَكْتُومٍ المُؤَذِّنِ رضيَ اللهُ عنهُ أَنَّهُ قال: يا رسولَ اللهِ! إنَّ المَدِينَةَ كَثِيرَةُ الهَوَامِّ وَالسِّبَاعِ. فقالَ رسولُ اللهِ ﷺ: «تَسْمَعُ

1067. హజ్రత్ అబ్దుల్లాహ్ - కొంత మంది అభిప్రాయం ప్రకారం - అమ్ర్ బిన్ ఖైస్ ఉరఫ్ ముఅజ్జిన్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్ (రజి) ఒకసారి దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి, "దైవప్రవక్తా! మదీనాలో పురుగులు (పాములు, తేళ్ళు) క్రూర మృగాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. (కనుక మీరు నాకు ఇంట్లో నమాజ్ చేసుకోవటానికి అనుమతినివ్వండీ)" అని మనవి

حَيَّ عَلَى الصَّلاةِ، حَيَّ عَلى الفَلاحِ، فَحَيَّهلاً». رواه أبو داود بإسناد حسنٍ. ومعنى «حَيَّهلاً»: تعال.

చేసుకున్నారు. దానికి దైవప్రవక్త (సల్లం), "నీకు **హయ్య అలస్సలాహ్** మరియు **హయ్య అలల్ ఫలాహ్** అనే పలుకులు వినిపిస్తాయా? ఒకవేళ విన్పిస్తే మస్జిద్‌కు రా" అని అన్నారు.

(అబూదావూద్- హసన్)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల్లో పేర్కొనబడిన సంఘటన హజ్రత్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్(రజి)కు సంబంధించినదే. అయితే ఈయన అసలు పేరు విషయంలో భిన్నాభిప్రాయా లున్నాయి. కొంతమంది ఈయన పేరు అబ్దుల్లాహ్ అని అంటే, మరికొందరు అమ్ర్ బిన్ ఖైస్ అని అంటున్నారు. రెండోపేరు బహుళ ప్రచారంలో ఉంది. అత్యధిక మంది పండితులు కూడా ఈయన అసలు పేరు అదేనని భావిస్తున్నారు. ఏది ఏమైనా పై హదీసుల్లో ఇబ్నె ఉమ్మె మక్తూమ్‌గారు అంధులైనప్పటికీ దైవప్రవక్త (సల్లం), సామూహిక నమాజ్ విషయమై ఆయనకు ఎలాంటి రాయితీ కల్పించలేదు. దీని ద్వారా ఇస్లాంలో సామూహిక నమాజ్‌కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో బోధపడుతోంది.

١٠٦٨ ـ وعن أَبي هريرةَ رضيَ اللهُ عنهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «وَالَّذي نَفْسي بيَدِهِ، لَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ بِحَطَبٍ فَيُحْتَطَبَ، ثُمَّ آمُرَ بِالصَّلاةِ فَيُؤَذَّنَ لَهَا، ثُمَّ آمُرَ رَجُلاً فَيَؤُمَّ النَّاسَ، ثُمَّ أُخَالِفَ إلى رِجَالٍ فَأُحَرِّقَ عَلَيْهِمْ بيوتَهمْ» متفقٌ عليه.

1068. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరి చేతిలో నయితే నా ప్రాణముందో ఆ ప్రభువు సాక్షి! కట్టెలు సమీకరించమని, నమాజు కోసం అజాన్ ఇవ్వమని ఆజ్ఞాపించి, ప్రజలకు నమాజ్ చేయించటం కోసం (నా స్థానంలో) మరెవరినైనా నిలబెట్టి (సామూహిక నమాజులో పాల్గొనని) వారి దగ్గరకు నేను స్వయంగా వెళ్ళి వారిని వారి ఇండ్ల సమేతంగా తగల బెడదామని నేను ఎన్నోసార్లు అను కున్నాను. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్థానికులు, ఆరోగ్యవంతులయినవారు మస్జిద్‌కు వెళ్ళి సామూహిక నమాజ్‌లో పాల్గొనటం విధి. అలాంటివారు ఒంటరిగా నమాజ్ చేసుకున్న పక్షంలో నమాజ్ నెరవేరినప్పటికీ ఒక విధిని విడిచి పెట్టినందుకు వారు పాపాత్ములుగా పరిగణించబడతారని పండితులు అభిప్రాయపడుతున్నారు. అందుకు ఈ హదీసుని, ఇంతకు ముందు వచ్చిన ఇబ్నె ఉమ్మె మక్తూమ్ హదీసుని నిదర్శనంగా చూపెడుతున్నారు. సామూహిక నమాజు ఫర్జ్ అయినందునే దానిగురించి అంతగా తాకీదు చేయబడింది, సామూహికంగా చేసే నమాజు ఒంటరిగా చేసే నమాజు కన్నా ఇరవై ఏడు రెట్లు శ్రేష్ఠమైనదని చెప్పబడింది. ఈ హదీసు ద్వారా బోధపడే ఇంకొక విషయం ఏమిటంటే, ఇండ్లల్లో దాక్కున్న వారిని అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగానయినా బయటికి తీయవచ్చు. అదే విధంగా నిందితుల్ని, నేరస్తుల్ని ఏమరుపాటులో ఉన్న స్థితిలో హఠాత్తుగా అరెస్టు చేయవచ్చు.

١٠٦٩ ـ وعن ابن مَسْعُودٍ رضيَ اللهُ عنهُ قال: مَنْ سَرَّهُ أَنْ يَلْقَى اللهَ تعالى غداً مُسْلِماً، فَلْيُحَافِظْ عَلى هٰؤُلاءِ الصَّلَواتِ، حَيْثُ يُنَادى بِهِنَّ، فَإِنَّ اللهَ شَرَعَ لِنَبِيِّكُمْ ﷺ سُنَنَ الهُدَى، وَإِنَّهُنَّ مِنْ سُنَنِ الهُدَى، وَلَوْ أَنَّكُمْ صَلَّيْتُمْ في بُيُوتِكُمْ كَمَا يُصَلِّي هٰذَا المُتَخَلِّفُ في بَيْتِهِ لَتَرَكْتُمْ سُنَّةَ نَبِيِّكُمْ، وَلَوْ

1069. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: రేపు (ప్రళయ దినాన) తానొక ముస్లింగా దేవుణ్ణి కలవాలనుకునే వ్యక్తి ఈ నమాజుల కొరకు అజాన్ (ప్రకటన) ఇవ్వబడినప్పుడల్లా వాటిని పరిరక్షించుకోవాలి, (అంటే వాటిని తప్పకుండా నెరవేర్చాలి.) ఎందుకంటే దేవుడు మీ ప్రవక్త కొరకు మార్గదర్శక పద్ధతుల్ని నిర్ణయించాడు. నమాజులు కూడా ఆ మార్గదర్శక పద్ధతుల్లోనివే. ఒకవేళ మీరు కూడా ఈ వెనక ఉండేవాని మాదిరిగా ఇంట్లో నమాజ్ చేసుకుంటే మీరు మీ ప్రవక్త విధానాన్ని వదలి పెట్టినవారవుతారు. మీరు గనక మీ ప్రవక్త విధానాన్ని విడిచి పెట్టినట్లయితే తప్పకుండా భ్రష్ఠత్వానికి లోనవుతారు.

మా కాలంలో నేను గమనించేవాణ్ణి-

تَرَكْتُمْ سُنَّةَ نَبِيِّكُمْ لَضَلَلْتُمْ، وَلَقَدْ رَأَيْتُنَا وما يَتَخَلَّف عَنها إلَّا مُنَافِقٌ مَعْلُومُ النِّفَاقِ، وَلَقَدْ كَانَ الرَّجُلُ يُؤتَى بِهِ، يُهَادَى بَيْنَ الرَّجُلَيْنِ حَتَّى يُقامَ في الصَّفِّ. رواه مسلم. وفي روايةٍ له قال: إنَّ رسولَ اللهِ ﷺ عَلَّمَنَا سُنَنَ الهُدَى، وَإنَّ مِنْ سُنَنِ الهُدَى الصَّلاةَ في المَسْجِدِ الَّذي يُؤَذَّنُ فيه.

పేరెన్నికగన్న కపటులు మాత్రమే (సామూహిక నమాజ్‌లో పాల్గొనకుండా) వెనక ఉండిపోయేవారు. (వ్యాధి మొదలగు కారణాల చేత) నడవలేక పోతున్నవారిని ఇద్దరు మనుషుల సాయంతో తీసుకొని వచ్చి పంక్తిలో నిలబెట్టడం జరిగేది. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) మాకు మార్గ దర్శక పద్ధతులు నేర్పించారు. ఆ మార్గ దర్శక పద్ధతుల్లో అజాన్ ఇవ్వబడే మస్జిద్‌లో నమాజ్ చేయటం కూడా ఒకటి.

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మొదటగా సామూహిక నమాజు గురించి తాకీదు చేయబడింది. తర్వాత దైవప్రవక్త సహచరులకు నమాజ్ పట్ల ఉండిన శ్రద్ధాసక్తులు వివరించబడ్డాయి. సామూహిక నమాజ్ పట్ల నిర్లక్ష్యం వహించటం కపటుల వైఖరి అని చెప్పబడింది. చివరగా దైవప్రవక్త విధానాన్ని అనుసరించమని పురికొల్పటం జరిగింది.

١٠٧٠ ـ وعن أبي الدرداءِ رضيَ اللهُ عنهُ قال: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقول: «ما مِن ثَلاثَةٍ في قَرْيَةٍ ولا بَدْوٍ لا تُقَامُ فِيهِمُ الصَّلاةُ إلَّا قَدِ اسْتَحْوَذَ

1070. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ దర్దా (రజి) తెలియజేశారు: ఏ నగరంలోనయినా లేక అడవి ప్రాంతంలోనైనా ముగ్గురు వ్యక్తులుండి అక్కడ (సామూహిక) నమాజు నెలకొల్ప బడకపోతే ఖచ్చితంగా వారిని షైతాన్ లోబరుచుకుంటాడు. కనుక మీరు

عَلَيْهِمُ الشَّيْطَانُ. فَعَلَيْكُمْ بِالجَمَاعَةِ؛ فَإِنَّمَا يَأْكُلُ الذِّئْبُ مِنَ الغَنَمِ القَاصِيَةَ» رواه أبو داود بإسناد حسن.

సంఘటితులై ఉండండి. తోడేలు మంద నుండి దూరంగా ఉండే మేకనే తినగలుగుతుంది సుమా!

(అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

ఈ హదీసులో కూడా సామూహిక నమాజు ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్పబడింది. సామూహిక నమాజు చేయకపోవటం వల్ల కలిగే నష్టాల గురించి వివరించటం జరిగింది. జమాఅత్‌కు (సంఘానికి) దూరంగా ఉండే వ్యక్తి, మందలో నుంచి బయటికివెళ్ళి తోడేలుకు చిక్కే మేక వంటివాడనీ, అతన్ని కూడా షైతాన్ ఇలాగే తన కుశంకలు, దురనుమానాలతో చాలా సులభంగా వల్లో వేసుకుంటాడని ఇందులో చెప్పబడింది.

192వ అధ్యాయం

١٩٢ ـ بَابُ الْحَثِّ عَلَى حُضُورِ الْجَمَاعَةِ فِي الصُّبْحِ وَالْعِشَاءِ

ఫజ్ర్ మరియు ఇషా సామూహిక నమాజుల్లో పాల్గొనమని పురికొల్పటం గురించి

١٠٧١ ـ عَنْ عثمانَ بن عفانَ رضيَ اللهُ عنهُ قالَ: سَمعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَنْ صَلَّى العِشَاءَ في جَمَاعَةٍ، فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ، وَمَنْ صَلَّى الصُّبْحَ في جَمَاعَةٍ، فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ» رواه مسلم. وفي روايةِ الترمذيِّ: عنْ عثمانَ بنِ عفانَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ شَهِدَ العِشَاءَ في جَمَاعَةٍ كَانَ لَهُ قِيَامُ نِصْفِ لَيْلَةٍ، وَمَنْ صَلَّى العِشَاءَ وَالفَجْرَ في جَمَاعَةٍ، كَانَ لَهُ كَقِيَامِ لَيْلَةٍ» قال التِّرمذيّ: حديثٌ حسنٌ صحيحٌ.

1071. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉస్మాన్ బిన్ అప్ఫాన్ (రజి) తెలియజేశారు: ఎవరయినా ఇషా నమాజును సామూహికంగా నెరవేరిస్తే వారు అర్ధ రాత్రి వరకు దైవారాధనలో గడిపినట్లే. మరెవరయితే ఫజ్ర్ నమాజును సామూహికంగా నెరవేరుస్తారో వారు రాత్రంతా నమాజ్ చేసినట్లే. (ముస్లిం)

తిర్మిజీలోని ఉస్మాన్ బిన్ అప్ఫాన్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇషాకు సంబంధించిన సామూహిక నమాజులో పాల్గొన్నవారికి అర్ధరాత్రి వరకు నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. ఇషా మరియు ఫజ్ర్‌లకు సంబంధించిన సామూహిక నమాజుల్లో పాల్గొనేవారికి ఒక రాత్రంతా నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది.

(ఇమామ్ తిర్మిజీ ఈ హదీసును 'హసన్' 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం- సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయాలు)

١٠٧٢ ـ وعن أَبي هُريرةَ رضيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ قال: «وَلَوْ يَعْلَمُونَ مَا في العَتَمَةِ وَالصُّبْحِ لَأَتَوْهُما وَلَوْ حَبْواً» متفق عليه. وقد سبق بِطُولِهِ.

1072. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం, దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇషా మరియు ఫజ్ర్ నమాజుల్ని (సామూహికంగా) చేయటంలో ఎంత పుణ్యం ఉందో ప్రజలకు తెలిస్తే, వాటి కోసం మోకాళ్ళు ఈడ్చుకుంటూ నడవవలసివచ్చినా సరే వారు తప్పకుండా వస్తారు. *(బుఖారీ-ముస్లిం)*

ఈ హదీసు ఇంతకు ముందే వివరంగా వచ్చింది.

١٠٧٣ ـ وعنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «لَيْسَ صَلاةٌ أَثْقَلَ عَلى المُنَافِقِينَ مِنْ صَلاةِ الفَجْرِ وَالعِشَاءِ وَلَوْ يَعْلَمُونَ مَا فِيهِمَا لَأَتَوْهُما وَلَوْ حَبْواً». متفقٌ عليه.

1073. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కపట విశ్వాసులకు ఫజ్ర్ మరియు ఇషా నమాజులకన్నా బరువైన నమాజ్ మరొకటి లేదు. ఆ రెండింటిని నెరవేర్చటంలో ఎంతపుణ్యం ఉందో వారికి తెలిస్తే, వాటి కోసం మోకాళ్ళు ఈడ్చుకుంటూ నడవవలసి వచ్చినా సరే వారు తప్పకుండా, పోటిపడి మరీ వస్తారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కటప విశ్వాసులు ఇతరులకు చూపించే ఉద్దేశ్యంతో నమాజ్ చేస్తారు. కనుక ఫజ్ర్ మరియు ఇషా నమాజుల్లో తాము పాల్గొన్నా, చీకటి మూలంగా ఎవరూ తమల్ని గుర్తుపట్టరు. ఆ విధంగా వారి అభిప్రాయం ప్రకారం ఆ నమాజుల వల్ల పెద్దగా ఒరిగే ప్రయోజనం ఏమీ ఉండదు. అందుకే ఆ నమాజుల్లో పాల్గొనటం, వారి మనసులకు పెద్ద బరువుగా తోస్తుంది.

193వ అధ్యాయం

١٩٣ ـ بَابُ الأَمْرِ بِالْمُحَافَظَةِ عَلَى الصَّلَوَاتِ الْمَكْتُوبَاتِ وَالنَّهْيِ الأَكِيدِ وَالْوَعِيدِ الشَّدِيدِ فِي تَرْكِهِنَّ

ఫర్జ్ నమాజుల పరిరక్షణ విషయమై ఆజ్ఞలు, వాటిని త్యజించటంపై కఠినమైన వారింపులు, తీవ్రమైన హెచ్చరికల గురించి

قال الله تعالى: ﴿حَٰفِظُوا۟ عَلَى ٱلصَّلَوَٰتِ وَٱلصَّلَوٰةِ ٱلْوُسْطَىٰ﴾ [البقرة: ٢٣٨] وقال تعالى: ﴿فَإِن تَابُوا۟ وَأَقَامُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتَوُا۟ ٱلزَّكَوٰةَ فَخَلُّوا۟ سَبِيلَهُمْ﴾ [التوبة: ٥].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు మీ నమాజులను కాపాడుకోండి- ముఖ్యంగా మధ్య నమాజును." *(అల్ బఖర-238)*

"ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్ ఇస్తే వారిని విడిచిపెట్టండి." *(తౌబా-5)*

వివరణ

'మధ్యనమాజు' అంటే అస్ర్ నమాజు అని అర్థం. 'విడిచిపెట్టండి' అంటే వారి ధన ప్రాణాలకు హాని తలపెట్టకండి అని భావం. ఇస్లామీయ విధుల్ని నిర్వర్తించే వారెవరైనా ముస్లింగానే పరిగణించబడతారు. కనుక వారికి హానితలపెట్టకూడదు. అంటే నమాజ్, జకాత్‌లాంటి ఇస్లామీయ విధుల్ని నియమనిబద్ధంగా పాటించేవారు ముస్లింలుగా పిలువ బడటానికి అర్హులేనన్నమాట!

١٠٧٤ ـ وعن ابنِ مسعودٍ رضيَ اللهُ عنهُ قالَ: سَأَلْتُ رسولَ اللهِ ﷺ: أَيُّ الأَعْمَالِ أَفْضَلُ؟ قالَ: «الصَّلاةُ عَلى وَقْتِهَا» قلتُ: ثُمَّ أَيٌّ؟ قال: «بِرُّ الوَالِدَيْنِ» قلتُ: ثُمَّ أَيٌّ؟ قالَ: «الجِهَادُ في سَبِيلِ اللهِ» متفقٌ عليه.

1074. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను "దైవానికి అత్యంత ప్రీతికరమైన ఆచరణ ఏది?" అనడిగాను. దానికాయన "వేళకు నమాజ్ చేయటం" అని సమాధానమిచ్చారు. "ఆ తర్వాత ఏది?" అనడిగాను. "తల్లిదండ్రుల

పట్ల మంచిగా మెలగటం" అని అన్నారాయన. నేను మళ్ళీ, "ఆ తర్వాత ఏది?" అనడిగాను. అప్పుడాయన "దైవమార్గంలో పోరాడటం" అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

నమాజ్‌ను దాని నిర్ణీత వేళలోనే పాటించాలి. ఆలస్యంగా నమాజ్ చేయటం మంచిది కాదు. నమాజ్ విషయంలో ఆలస్యం చేస్తూపోతే, క్రమంగా మనిషి సోమరి అయిపోతాడు. నమాజ్‌ను నిర్లక్ష్యం చేసే అలవాటు పడిపోతుంది. ఇది మనిషి విశ్వాసానికే గొడ్డలిపెట్టు.

సమయం మించిపోయేదాకా నమాజ్ చేయకుండా ఉండే సోమరులకు మరణ దండన విధించాలని ఇమామ్ షాఫయీ (రహ్మతై) అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా నమాజ్ పట్ల అశ్రద్ధ వహించటం, ఆలస్యంగా వేళ తప్పించి నమాజ్ చేయటం, అనవసరంగా ఏకకాలంలో రెండు ఫర్జ్ నమాజుల్ని చేయటం, సామూహిక నమాజులకు నిత్యం ఆలస్యంగా హాజరుకావటం మొదలగునవన్నీ ఘోరమైన నేరాలు. ఇవన్నీ నమాజ్‌ను నిర్లక్ష్యం చేయటం క్రిందికే వస్తాయి.

١٠٧٥ ـ وعن ابنِ عمرَ رضيَ اللهُ عنهمَا قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «بُنِيَ الإسْلامُ عَلى خَمْسٍ: شَهَادَةِ أَنْ لا إلٰهَ إلَّا اللهُ، وَأَنَّ مُحَمَّداً رسولُ اللهِ، وَإقامِ الصَّلاةِ، وَإيْتَاءِ الزَّكَاةِ، وَحَجِّ البَيْتِ، وَصَوْمِ رَمَضَانَ» متفقٌ عليه.

1075. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇస్లాం ధర్మం ఐదు పునాదులపై ఆధారపడి ఉంది. 1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం పలకటం, 2) నమాజ్ స్థాపించటం, 3) జకాత్ చెల్లించటం, 4) దైవగృహ యాత్ర చేయటం, 5) రమజాన్ నెలలో ఉపవాసాలు పాటించటం. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఇస్లాం ధర్మాన్ని ఐదు పునాదులతో కూడిన ఓ గొప్ప కట్టడంతో పోల్చటం జరిగింది. ఏ విధంగానయితే పునాదులు లేకుండా కట్టడం గట్టిగా నిలబడజాలదో

అదే విధంగా పైన పేర్కొనబడిన ముఖ్యాంశాలు లేకుండా ఇస్లాం ధర్మం మనజాలదు. కనుక ఎవరైనా ఆ ఐదు విధుల్లో ఏ ఒక్క విధిని తిరస్కరించినా వారు, 'కాఫిర్' (ధర్మతిరస్కారులు)గా పరిగణించబడతారు. ఒకవేళ సోమరితనంతోనో, ఏమరుపాటుతోనో వాటిని నిర్లక్ష్యం చేస్తే 'ఫాసిఖ్' (పాపాత్ములు)గా పరిగణించబడతారు.

١٠٧٦ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «أُمِرْتُ أَنْ أُقَاتِلَ النَّاسَ حَتَّى يَشْهَدُوا أنْ لا إلٰهَ إلَّا اللهُ وَأنَّ مُحَمَّداً رسولُ اللهِ، وَيُقِيمُوا الصَّلاةَ، وَيُؤتُوا الزَّكَاةَ، فَإذَا فَعَلُوا ذلكَ، عَصَمُوا مِنِّي دِمَاءَهُمْ وَأَمْوَالَهُمْ إلَّا بِحَقِّ الإسْلامِ، وَحِسَابُهُمْ عَلى اللهِ» متفقٌ عليه.

1076. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (స) దేవుని ప్రవక్త అనీ ప్రజలు సాక్ష్యం ఇవ్వనంతవరకూ, (ఆ తర్వాత) నమాజ్ స్థాపించి, జకాత్ దానం చెల్లించనంతవరకూ వారితో యుద్ధం చేస్తూ ఉండాలని నాకు ఆదేశ మయింది. వారు గనక ఈ విధుల్ని నెరవేరిస్తే, ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా వారి ధన ప్రాణాలకు నా నుండి రక్షణ ఉంటుంది. (ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా అంటే వారు ఎవరినయినా అన్యాయంగా హత్య చేస్తే దానికి ప్రతిగా వారికి కూడా మరణ దండన ఉంటుంది). ఆ తర్వాత వారి (ఆంతరంగిక వ్యవహారాల) లెక్కను దేవుడు చూసుకుంటాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాలు)

ఈ హదీసు ఇంతకుముందు 49వ అధ్యాయంలో కూడా వచ్చింది.

١٠٧٧ ـ وعن معاذٍ رضيَ اللهُ عنهُ قالَ: بعثني رسولُ اللهِ ﷺ إلى اليَمَن

1077. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నన్ను (యమన్

فقال: «إِنَّكَ تَأْتِي قَوْماً مِنْ أَهْلِ الكِتَابِ، فَادْعُهُمْ إِلى شَهَادَةِ أَنْ لا إِلٰهَ إِلَّا الله، وَأَنِّي رسولُ الله، فَإِنْ أَطَاعُوا لِذٰلكَ، فَأَعْلِمْهُمْ أَنَّ اللهَ تعالى افْتَرَضَ عَلَيْهِمْ خَمْسَ صَلَوَاتٍ فِي كُلِّ يَوْمٍ وَلَيْلَةٍ، فَإِنْ هُمْ أَطَاعُوا لِذلكَ، فَأَعْلِمْهُمْ أَنَّ اللهَ تَعَالى افْتَرَضَ عَلَيْهِمْ صَدَقَةً تُؤْخَذُ مِنْ أَغْنِيَائِهِمْ فَتُرَدُّ عَلى فُقَرَائِهِمْ، فَإِنْ هُمْ أَطَاعُوا لِذلكَ، فَإِيَّاكَ وَكَرَائِمَ أَمْوَالِهِمْ وَاتَّقِ دَعْوَةَ المَظْلُومِ، فَإِنَّهُ لَيْسَ بَيْنَهَا وَبَيْنَ اللهِ حِجَابٌ» متفقٌ عليه.

వైపుకు) పంపినప్పుడు, ఇలా హితబోధ చేశారు: (ఓ ముఆజ్!) నువ్వు గ్రంథ వహులైన ప్రజల దగ్గరికి వెళుతున్నావు. (కనుక ముందుగా) నువ్వు వారిని, అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు, ముహమ్మద్ దైవప్రవక్త అని సాక్ష్యం పలకమని ఆహ్వానించు. వారు గనక నీ మాట వింటే అప్పుడు, దేవుడు రేయింబవళ్ళలో వారిపై ఐదుపూటల నమాజులు విధిగా చేశాడని వారికి చెప్పు. దానికీ వారు ఒప్పుకుంటే, దేవుడు వారిపై జకాత్ దానాన్ని విధిగా చేశాడని, అది వారి ధనవంతుల నుండి వసూలు చేయబడి వారిలోని బీదవారికి పంచ బడతుందని తెలియజెయ్యి. దానికి కూడా వారు అంగీకరిస్తే (జకాత్ వసూలు చేసినప్పుడు) నీవు (స్వయంగా) వారి సంపదలోని నాణ్య మైన వస్తువుల్ని తీసుకోకుండా జాగ్రత్త పడు. (అలా చేస్తే వారిని పీడించినట్లవు తుంది కనుక) పీడితుని ఆర్తనాదానికి భయపడు. ఎందుకంటే పీడితుని ఆర్తనాదానికి- దేవునికి మధ్య ఎలాంటి అడ్డుతెర లేదు. (అతని శాపానికి దేవుడు తప్పకుండా ఆమోద ముద్ర వేస్తాడు.) *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٠٧٨ ـ وعن جابرٍ رضيَ اللهُ عنهُ قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «إنَّ بَيْنَ الرَّجُلِ وَبَيْنَ الشِّرْكِ وَالكُفْرِ تَرْكَ الصَّلاةِ» رواه مسلم.

1078. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: మనిషికీ, దైవతిరస్కారానికి మధ్య విచక్షణారేఖ నమాజ్‌ను వదలిపెట్టడమే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజు, దైవంపై విశ్వాసానికి - దైవతిరస్కారానికి మధ్య అడ్డుగోడ లాంటిది. ఇస్లాం ధర్మాన్ని అవలంబించి నమాజ్ ఆచరించే వ్యక్తి తనకూ - దైవ తిరస్కారానికి మధ్య ఒక అడ్డుగోడను నిర్మించుకుంటాడు. దానివల్ల దైవతిరస్కార, బహుదైవత్వ భావాలు అతన్ని ఏమాత్రం అంటుకొనజాలవు. ఎవరయినా ఇస్లాం స్వీకరించినప్పటికీ నమాజ్ చేయకపోతే, అతనికి - దైవతిరస్కారానికి మధ్య ఎలాంటి అడ్డుగోడ ఉండదు. ఒక విధంగా అతనింకా అవిశ్వాసే! నమాజు, మనిషిని అవిశ్వాస భావాల నుండి నిరోధిస్తుంది. నమాజ్ చేయని వ్యక్తి తనకూ - దైవతిరస్కారానికి మధ్యనున్న అడ్డుగోడను కూల్చేసినట్లే! (ఇబ్నె అల్లాన్).

దీని ద్వారా నమాజును వదలిపెట్టడం దేవుణ్ణి తిరస్కరించటంతో సమానమని బోధపడుతోంది. చాలా మంది పండితులు ఈ ఆదేశం తిరస్కార భావంతో నమాజును వదలిపెట్టేవారికి మాత్రమే పరిమితమనీ, సోమరితనంతో, ఏమరుపాటుతో నమాజును వదలి పెట్టేవారికి ఈ ఆదేశం వర్తించదని అభిప్రాయపడుతున్నారు. తిరిగి పశ్చాత్తాపం చెంది నమాజ్ చేయటం ప్రారంభించకపోతే వారికి కూడా మరణదండన విధించాలని మరికొంతమంది పండితులు అంటున్నారు. ఇంకొంతమంది పండితులు తిరిగి నమాజ్ చేయటం మొదలు పెట్టేవరకు వారిని బాగా దేహశుద్ధి చేయాలని చెబుతున్నారు. మొత్తానికి ఈ హదీసు ద్వారా ఇస్లాంలో నమాజుకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో బోధపడుతోంది. నమాజ్ చేయనివారు అసలు ముస్లింలే కారని తెలుస్తోంది.

١٠٧٩ ـ وعن بُرَيْدَةَ رضيَ اللهُ عنهُ عَنِ النبيِّ ﷺ قال: «العَهْدُ الَّذي بَيْنَنَا وَبَيْنَهُمُ الصَّلاةُ، فَمَنْ تَرَكَهَا فَقَدْ كَفَرَ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

1079. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మాకు-వారికి మధ్య గీటురాయి నమాజు. దాన్ని వదలి పెట్టినవాడు దైవాన్ని తిరస్కరించినట్లే. (తిర్మిజీ-హసన్, సహీహ్)

١٠٨٠ ـ وعن شقيقِ بنِ عبدِ اللهِ التّابعيِّ المُتَّفَقِ عَلى جَلالَتِهِ رَحِمَهُ الله قال: كانَ أَصْحَابُ مُحَمَّدٍ ﷺ لا يَرَوْنَ شَيْئاً مِنَ الأَعْمَالِ تَرْكُهُ كُفْرٌ غَيْرَ الصَّلاة. رواه الترمذي في كتابِ الإيمانِ بإسنادٍ صحيح.

1080. హజ్రత్ షఖీఖ్ బిన్ అబ్దుల్లాహ్ తాబయీ (రహ్మతుల్లై) కథనం (ఈయన మంచితనం విషయంలో పండితుల మధ్య ఏకాభిప్రాయం ఉంది): ముహమ్మద్ (సల్లం) సహచరులు ఆచరణల్లో దేనిని విడిచిపెట్టినా 'కుఫ్ర్'గా తలపోసే వారు కాదు, ఒక్క నమాజును తప్ప. (తిర్మిజీ దీనిని విశ్వాస ప్రకరణంలో ప్రామాణికమైన ఆధారాలతో ఉల్లేఖించారు.)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు పేర్కొనబడిన హదీసుల్ని దృష్టిలో పెట్టుకునే దైవప్రవక్త (సల్లం) సహచరులు ఆ విధంగా భావించేవారు. కనుక నమాజును వదలిపెట్టడాన్ని 'కుఫ్ర్'గా ఖరారు చేసే హదీసుల్ని దైవప్రవక్త సహచరులు కేవలం మందలింపులుగా భావించేవారు కాదనీ, నమాజు విషయంలో సోమరితనంతో, ఏమరుపాటుతో వ్యవహరించేవారిని కూడా వారు కాఫిర్లు, మతభ్రష్టులుగానే తలపోసేవారని చెప్పటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం.

١٠٨١ ـ وعن أَبي هُرَيْرَةَ رضيَ اللهُ عنـهُ قـالَ: قـالَ رسـولُ اللهِ ﷺ: «إِنَّ أَوَّلَ ما يُحَاسَبُ بِهِ العَبْدُ يَوْمَ القِيَامَةِ مِنْ عَمَلِهِ صَلاتُهُ، فَإِنْ صَلَحَتْ، فَقَدْ أَفْلَحَ وَأَنْجَحَ، وَإِنْ فَسَدَتْ، فَقَدْ خَابَ وَخَسِرَ، فَإِنِ انْتَقَصَ مِنْ فَرِيضَتِهِ شَيْئًا، قالَ الرَّبُّ عَزَّ وَجَلَّ: انْظُرُوا هَلْ لِعَبْدِي مِنْ تَطَوُّعٍ، فَيُكَمَّلُ مِنها

1081. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నిశ్చయంగా ప్రళయదినాన దానుని ఆచరణల్లో మొట్టమొదటగా విచారణ జరిగేది నమాజ్ గురించే. అది గనక సక్రమంగా ఉంటే అతను కృతకృత్యుడు, కృతార్థుడు అవుతాడు. అది చెడుగా ఉంటే అతను విఫలుడౌతాడు. వినాశానికి గురౌతాడు. ఒకవేళ అతని ఫర్జ్ నమాజుల్లో ఏదయినా వెలితి ఉంటే, అప్పుడు దేవుడు, "నా దానుని కర్మపత్రంలో నఫిల్ నమాజులేవైనా

ما انْتَقَصَ مِنَ الفَرِيضَةِ؟ ثُمَّ يَكونُ سَائِرُ أعمَالِهِ عَلى هذا» رواه الترمذي وقال: حديث حسن.

ఉన్నాయేమో చూడండి. వాటి ద్వారా ఫర్జ్ నమాజుల వెలితిని పూరించవచ్చు" అని అంటాడు. తర్వాత అతని ఆచరణలన్నిటిని అలాగే విచారించటం జరుగుతుంది. (తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'ఆచరణలు' అంటే, దైవారాధనలు లేక దేవుని హక్కులు అని భావం. వాటన్నిటిలో ముందుగా నమాజ్ గురించి లెక్క తీసుకోవటం జరుగుతుంది. ఒకవేళ దాసుల హక్కుల విచారణ మొదలైతే వాటిలో ముందుగా రక్తపాతాల గురించి లెక్క తీసుకోబడుతుంది. మొత్తానికి ఈ హదీసు విధుల్ని నెరవేర్చాలనీ, అది కూడా సక్రమంగా నెరవేర్చాలనీ వాటితో పాటు స్వచ్ఛంద సత్కార్యాలు కూడా చేస్తూ ఉండాలని తాకీదు చేస్తోంది. విధుల్లో ఏమయినా వెలితి ఉంటే దానిని స్వచ్ఛంద సత్కార్యాల ద్వారా పూరించటం జరుగుతుందని చెబుతోంది.

194వ అధ్యాయం

١٩٤ ـ بَابُ فَضْلِ الصَّفِّ الأَوَّلِ وَالأَمْرِ بِإِتْمَامِ الصُّفُوفِ الأُوَلِ، وَتَسْوِيَتِهَا، وَالتَّرَاصِّ فِيهَا

మొదటి పంక్తి ఘనత గురించి, తొలి పంక్తుల్ని భర్తీ చేయాలి, పంక్తుల్ని తిన్నగా ఉంచాలి, మధ్యలో ఖాళీ స్థలం వదలకుండా కలిసి నించోవాలి అనే ఆజ్ఞల గురించి

١٠٨٢ ـ عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ رَضِيَ اللهُ عَنْهُمَا، قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ فَقَالَ: «أَلا تَصُفُّونَ كَمَا تَصُفُّ المَلائِكَةُ عِنْدَ رَبِّهَا؟» فَقُلْنَا: يَا رَسُولَ اللهِ! وَكَيْفَ تَصُفُّ المَلائِكَةُ عِنْدَ رَبِّهَا؟ قال: «يُتِمُّونَ الصُّفُوفَ الأُوَلَ، وَيَتَرَاصُّونَ في الصَّفِّ» رواه مسلم.

1082. హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చి, "దైవదూతలు తమ ప్రభువు దగ్గర ఏ విధంగా బారులు తీరి నిలబడతారో ఆ విధంగా మీరూ నిలబడరా?"అని అన్నారు. అందుకు మేము, "దైవప్రవక్తా! దైవదూతలు తమ ప్రభువు దగ్గర ఎలా బారులు తీరి నిలబడతారు?" అని అడిగాం. దానికాయన, "వారు ముందుగా తొలి పంక్తుల్ని భర్తీ చేస్తారు. పోతపోసిన సీసపు గోడలాగా బాగా కలిసి నించుంటారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

గోడలో పేర్చబడిన ఇటుకలు ఒకదానికొకటి అతుక్కొని ఉంటాయి. వాటి మధ్య ఖాళీ స్థలం ఉండదు. అదే విధంగా నమాజ్ చేసే వ్యక్తులు కూడా బారులు తీరి నిలబడినప్పుడు తమ మధ్య ఎలాంటి ఖాళీ స్థలం వదలకుండా పాదానికి పాదం, భుజానికి భుజం ఆనించి నించోవాలి. పంక్తులు ఒంకరటింకరగా లేకుండా, పోతపోసిన దృఢమైన సీసపు గోడలాగా తిన్నగా నిలబడాలి. అదే విధంగా పంక్తుల్లో నిలబడినప్పుడు ముందుగా తొలి

పంక్తుల్ని పూర్తిచేయాలి. తొలి పంక్తుల్లో ఖాళీ స్థలముంచుకొని వెనక పంక్తుల్లో నించోవటం భావ్యం కాదు.

١٠٨٣ ـ وعن أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الأَوَّلِ، ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِمُوا عَلَيْهِ لَاسْتَهَمُوا» متفقٌ عليه.

1083. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ చెప్పటానికి, తొలి పంక్తిలో చేరటానికి ఎంతటి ఘనత ఉందో ప్రజలకు తెలిస్తే, దానిని పొందటానికి పరస్పరం లాటరీ వేసుకోవటం తప్ప గత్యంతరం లేదని తెలిస్తే, వారు తప్పకుండా లాటరీ వేసుకుంటారు. (బుఖారీ-ముస్లిం)

١٠٨٤ ـ وعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «خَيْرُ صُفُوفِ الرِّجَالِ أَوَّلُهَا، وَشَرُّهَا آخِرُهَا، وَخَيْرُ صُفُوفِ النِّسَاءِ آخِرُهَا، وَشَرُّهَا أَوَّلُهَا» رواه مسلم.

1084. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పురుషుల పంక్తుల్లో అత్యంత శ్రేష్ఠమైనది మొదటి పంక్తి. అత్యంత హీనమైనది చివరి పంక్తి. స్త్రీల పంక్తుల్లో అత్యంత శ్రేష్ఠమైనది చివరి పంక్తి. అత్యంత హీనమైనది మొదటి పంక్తి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరపురుషుల, పర స్త్రీల కలయికను ఇస్లాం ధర్మం తీవ్రంగా గర్హిస్తుంది. అలాంటి స్త్రీ పురుషులు పరస్పరం దూరాన్ని పాటించాలని, పరదా చేయాలని ఆదేశిస్తోంది. పంక్తుల యొక్క ఉత్కృష్టత, నికృష్టతల గురించి వివరిస్తున్న ఈ హదీసు కూడా, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్పబడిందే!

దైవప్రవక్త (సల్లం) కాలంలో మస్జిదె నబవీలో పురుషులతో పాటు స్త్రీలు కూడా సామూహిక నమాజుల్లో పాల్గొనేవారు. పురుషుల పంక్తుల వెనకే స్త్రీలు కూడా బారులు తీరి నమాజు చేసేవారు. ఆ రోజుల్లో స్త్రీల కోసం గ్యాలెరీలుగాని, ప్రత్యేక ఏర్పాట్లుగాని ఉండేవి కావు. ఆ స్థితిలో పురుషుల తొలిపంక్తి స్త్రీలకు చాలా దూరంగా ఉంటుంది. కనుకనే దాన్ని శ్రేష్ఠమైన పంక్తిగా పేర్కొనటం జరిగింది. అదే విధంగా స్త్రీల చివరి పంక్తి కూడా పురుషులకు

దూరంగా ఉంటుంది, కనుక దాన్ని కూడా శ్రేష్ఠమైన పంక్తి అని అనటం జరిగింది. దీనికి భిన్నంగా పురుషుల చివరి పంక్తి మరియు స్త్రీల మొదటి పంక్తికి మధ్య ఆట్టే ఎక్కువ దూరం ఉండదు. కాబట్టి ఆ రెంటినీ నికృష్టమైన పంక్తులుగా పేర్కొనటం జరిగింది. అయితే ఈ ఉత్కృష్ట నికృష్టతలు పుణ్యం రీత్యా నిర్ణయించబడినవేకాని స్వతహాగా ఏ పంక్తీ నికృష్టమైనది కాదు. నమాజు కోసం నిలబడిన పంక్తులన్నీ ఉత్కృష్టమైనవే. కాకపోతే పైన పేర్కొనబడిన కారణం వల్ల పురుషుల తొలిపంక్తిలో, స్త్రీల చివరి పంక్తిలో నించున్నవారికి ఎక్కువ పుణ్యం లభిస్తుంది. దీనికి భిన్నంగా పురుషుల చివరి పంక్తిలో, స్త్రీల మొదటి పంక్తిలో నించున్నవారికి తక్కువ పుణ్యం లభిస్తుంది.

١٠٨٥ ـ وعن أَبي سَعِيدٍ الخُدْرِيِّ رضيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ رَأَى في أَصْحَابِهِ تَأَخُّراً، فَقَالَ لَهُمْ: «تَقَدَّمُوا فَأْتَمُّوا بي. وَلْيَأْتَمَّ بِكُمْ مَنْ بَعْدَكُمْ، لا يَزالُ قَوْمٌ يَتَأَخَّرُونَ حَتَّى يُؤَخِّرَهُمُ اللهُ» رواه مسلم.

1085. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: తన సహచరులు వెనుక (పంక్తుల్లో) ఉండిపోవటం చూసి దైవప్రవక్త (సల్లం) వారిని మందలిస్తూ, "ముందుకు రండి, మీరు నన్ను అనుసరించండి. మీ తర్వాత వచ్చిన వారు మిమ్మల్ని అనుసరిస్తారు. (జాగ్రత్త!) ప్రజలు గనక ఎప్పుడూ వెనకే ఉంటే దేవుడు కూడా వారిని వెనక బాటు తనానికి గురిచేస్తాడు" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ విషయంలో వెనుకంజ వేయటాన్ని, వెనక పంక్తుల్లో నమాజ్ చేయటాన్ని దైవప్రవక్త (సల్లం) అసహ్యించుకునేవారు. తనకు దగ్గరగా, తొలిపంక్తుల్లో నమాజ్ చేయమని సహచరులకు తాకీదు చేసేవారు. ఆ సందర్భంగా ఆయన, ఎల్లప్పుడూ వెనుక ఉండేవారిని దేవుడు కూడా వెనుకబాటుతనానికి గురిచేస్తాడని హెచ్చరించేవారు. ఆయన చేసిన ఆ హెచ్చరిక ఒక్క నమాజ్‌కే కాదు, ఇతర సత్కార్యాలన్నిటికీ వర్తిస్తుంది. జీవితపు ఏ రంగంలో నయినా పైకి ఎదగాలంటే మనిషిలో దూసుకుపోయే తత్వం ఉండాలి. గౌరవ ప్రతిష్ఠలు, విద్యా, ఆచరణ మొదలగు రంగాల్లో బిడియ పడకుండా, వెనుకంజ వేయకుండా సాధన చేసినప్పుడే వ్యక్తిత్వాలు ఇనుమడిస్తాయి. తమకంటూ ఓ శ్రేష్ఠమైన స్థానాన్ని సంపాదించుకోవాలనుకునేవారు దానికి తగ్గట్టు కృషి చేయాలి. ఆ విధంగా కృషిచేస్తే దేవుడు కూడా వారి కొరకు మార్గాలను సుగమం చేస్తాడు.

١٠٨٦ ـ وعن أبي مسعودٍ رضيَ اللهُ عَنْهُ، قال: كانَ رسولُ اللهِ ﷺ يَمْسَحُ مَنَاكِبَنا في الصَّلاةِ، وَيَقُولُ: «اسْتَوُوا وَلا تَخْتَلِفُوا فَتَخْتَلِفَ قُلُوبُكُمْ، لِيَلِنِي مِنْكُمْ أُولُو الأَحْلامِ وَالنُّهَى، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ» رواه مسلم.

1086. హజ్రత్ అబూ మస్‌వూద్ (రజి) కథనం: (మేము నమాజు కోసం నించున్నప్పుడు) దైవప్రవక్త (సల్లం) మా భుజాలను తాకుతూ "తిన్నగా నిల బడండి. మీరు పరస్పరం విభేదిం చుకోకండి. లేకపోతే (విభేదించుకుంటే) మీ హృదయాలు కూడా విభేదించు కుంటాయి. నేను నమాజు చేయిస్తున్న ప్పుడు మీలోని బుద్ధిమంతులు, తెలివిగలవారు నాకు దగ్గరగా నిలబడాలి. వారి వెనుక, వారికన్నా తక్కువ ప్రతిభావంతులు నిలబడాలి. ఆ తర్వాత వారికన్నా తక్కువ ప్రతిభా వంతులు నిలబడాలి" అని ఉపదేశించే వారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

బాహ్య స్థితిగతుల ప్రభావం అంతరంగాలపై పడుతుందనటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. హదీసులోని "విభేదించుకోకండి..." అనే వాక్యం ఈ విషయాన్నే సూచిస్తోంది. నమాజ్ చేసేటప్పుడు పంక్తులు ఒంకరటింకరగా ఉంటే హృదయాల్లో కూడా వక్రత చోటు చేసుకుంటుంది. దానివల్ల ఉపద్రవాలు తలెత్తుతాయి. భేదాభిప్రాయాలు జనిస్తాయి. ముస్లింల ఐకమత్యం చిన్నాభిన్నమైపోతుంది. శత్రువు వారి మీద ఆధిక్యతను సాధిస్తాడు. కనుక ఇమామ్ నమాజ్ మొదలుపెట్టే ముందు పంక్తుల్ని తిన్నగా ఉంచుకోమని ప్రకటించాలి. అప్పటికీ పంక్తులు తిన్నగా అవకపోతే తన చేతుల్తో ప్రజల్ని సరిగ్గా నిలబెట్టాలి. దైవప్రవక్త (సల్లం) స్వయంగా అలా చేసేవారు. ఇమామ్‌కు దగ్గర్లో తెలివి, సమయస్ఫూర్తి గలవారు నించోవాలి. దీనిద్వారా ఇస్లాంలో ప్రతిభావంతులకు, బుద్ధిజీవులకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో బోధపడు తోంది. దైవప్రవక్త (సల్లం) నమాజు సమయంలో కూడా, అలాంటివారు తన చెంతనుండాలని కోరుకునేవారు.

١٠٨٧ ـ وعن أنسٍ رضيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «سَوُّوا صُفُوفَكُمْ؛ فَإِنَّ تَسْوِيَةَ الصَّفِّ مِنْ تَمَامِ

1087. హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ పంక్తుల్ని తిన్నగా

الصَّلاةِ» متفقٌ عليه. وفي رواية البخاري: «فَإِنَّ تَسْوِيَةَ الصُّفُوفِ مِنْ إِقَامَةِ الصَّلاةِ».

ఉంచుకోండి. నిశ్చయంగా పంక్తుల్ని తిన్నగా ఉంచుకోవటం నమాజు పరిపూర్ణతలో అంతర్భాగం. (బుఖారీ-ముస్లిం)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో 'పంక్తుల్ని తిన్నగా ఉంచటం నమాజు స్థాపనలో అంతర్భాగం' అని చెప్ప బడింది.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా నమాజు చేపేటప్పుడు పంక్తుల్ని తిన్నగా ఉంచుకోమని తాకీదు చేయబడింది. పైగా అది నమాజు వ్యవస్థ పరిపూర్ణతలో, నమాజు స్థాపనలో అంతర్భాగమని చెప్పబడింది. కనుక పంక్తులు తిన్నగా లేకుండా నమాజ్ చేస్తే, ఆ నమాజు పూర్తిగా నెరవేరినట్లు కాదు. ఈ విధంగా నమాజ్‌కు సంబంధించి కూడా శిక్షణ ఇవ్వబడుతున్నదంటే దీనిద్వారా మన ధర్మంలో క్రమశిక్షణకు ఎంత ప్రాముఖ్యత ఉందో బోధపడుతోంది.

١٠٨٨ ـ وَعَنْهُ قَالَ: أُقِيمَتِ الصَّلاةُ؛ فَأَقْبَلَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ بِوَجْهِهِ فَقَالَ: «أَقِيمُوا صُفُوفَكُمْ وَتَرَاصُّوا، فَإِنِّي أَرَاكُمْ مِنْ وَرَاءِ ظَهْرِي» رَوَاهُ الْبُخَارِي بِلَفْظِهِ، وَمُسْلِمٌ بِمَعْنَاهُ. وفي رِوَايَةٍ لِلْبُخَارِي: وَكَانَ أَحَدُنَا يُلْزِقُ مَنْكِبَهُ بِمَنْكِبِ صَاحِبِهِ وَقَدَمَهُ بِقَدَمِهِ.

1088. హజ్రత్ అనస్ (రజి)గారే చేసిన కథనం: ఓ రోజు నమాజు కోసం ఇఖామతు చెప్పబడింది. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) మా వైపుకు తిరిగి "పంక్తుల్ని తిన్నగా ఉంచుకోండి. పోత పోసిన సీసపు గోడ మాదిరిగా కలిసి నిలబడండి. నేను వెనుకవైపు నుండి మీ చర్యల్ని గమనిస్తూ ఉంటాను" అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

పై వాక్యాలు బుఖారీలోనివి. ఇలాంటి ఒక ఉల్లేఖనం ముస్లింలో కూడా ఉంది. బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో 'మాలోని ప్రతి ఒక్కరూ తన ప్రక్కనున్నవారి భుజానికి భుజం,

పాదానికి పాదం ఆనించి నించునే వారు" అని ఉంది.

(సహీహ్ బుఖారీ లోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం)గారి మహిమ ఒకటి వివరించబడింది. సామూహిక నమాజులో ఉన్నప్పుడు వెనుక పంక్తుల్లో నమాజ్ చేస్తున్న తన సహచరుల రుకూ, సజ్దాలను కూడా ఆయన గమనించగలిగేవారు. అయితే చాలామంది అనుకుంటున్నట్లు, ఆయన తాను తలచినప్పుడల్లా ఆ విధంగా చూడగలిగేవారు కాదు. సామూహిక నమాజుల్లో, అది కూడా దైవాభీష్టం మేరకే ఆ మహిమ జరిగేది. ఎందుకంటే మహిమలనేవి దేవుడు తలచినప్పుడే ఉనికిలోకి వస్తాయి. దైవప్రవక్తలు ఈ విషయంలో నిమిత్త మాత్రులే. కనుక వారు తాము కోరినప్పుడల్లా మహిమల్ని ప్రదర్శించలేరు. దైవప్రవక్తలకే గనక ఆ శక్తి ఉండివున్నట్లయితే తాము తలచినప్పుడల్లా, ప్రజలు కోరినప్పుడల్లా వారు మహిమల్ని చూపించి ఉండేవారు. కాని దైవప్రవక్తల్లో అంతటి శక్తిమంతులెవరూ లేరు. ఆఖరికి ముహమ్మద్ (సల్లం)కు కూడా ఆ శక్తి ప్రసాదించబడలేదు. ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే- నమాజు కోసం బారులుతీరి నిలబడినప్పుడు ప్రజలు పరస్పరం భుజానికి భుజం, పాదానికి పాదం ఆనించి తిన్నగా నించోవాలి. ఏ విధంగానయితే పోతపోసిన గోడ దృఢంగా తిన్నగా ఉంటుందో, నమాజ్ చేసే వారు కూడా అదేవిధంగా దృఢంగా, తిన్నగా బారులు తీరి నిలబడాలని ప్రబోధించటం జరిగింది.

١٠٨٩ ـ وَعَنِ النُّعْمَانِ بنِ بَشِيرٍ رضيَ اللهُ عنهما، قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ: «لَتُسَوُّنَّ صُفُوفَكُمْ، أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ» مُتَّفَقٌ عَلَيْهِ.

1089. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) తెలియ జేశారు: 'మీరు మీ పంక్తుల్ని తిన్నగా ఉంచుకోవాలి. లేకపోతే అల్లాహ్ మీ ముఖాలను పరస్పరం వ్యతిరేకంగా మార్చివేస్తాడు.' *(బుఖారీ-ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) బాణాలను పంక్తులతో తిన్నగా చేసినట్లు మా పంక్తుల్ని సరిచేసేవారు. ఆ విధంగా తన ప్రవర్తన ద్వారా మేము దీని

وفي روايةٍ لمسلمٍ: أَنَّ رسولَ اللهِ ﷺ كَانَ يُسَوِّي صُفُوفَنَا، حَتَّى كَأَنَّمَا يُسَوِّي بِهَا القِدَاحَ، حَتَّى رَأَى أَنَّا قَدْ عَقَلْنَا عَنْهُ. ثُمَّ خَرَجَ يَوْماً فَقَامَ حَتَّى كَادَ يُكَبِّرُ، فَرَأَى رَجُلاً بَادِياً صَدْرُهُ مِنَ الصَّفِّ، فقالَ: «عِبَادَ اللهِ، لَتُسَوُّنَّ صُفُوفَكُمْ، أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ».

ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామని గ్రహించాకే ఆయన (అల్లాహు అక్బర్ అంటూ నమాజ్ మొదలెట్టేవారు.) ఒకరోజు ఆయన (నమాజ్ చేయించటం కోసం ఇంటి నుండి) బయటికి వచ్చారు. నమాజు కోసం నిలబడి **అల్లాహు అక్బర్** అనబోయేంతలో (వెనుక నించున్న) ఒక వ్యక్తి రొమ్ము భాగం, (పంక్తి నుండి) బయటికి వచ్చి నట్లు ఆయనకు కనిపించింది. వెంటనే ఆయన "దేవుని దాసులారా! (నమాజుకు ఉపక్రమించి నప్పుడు) మీరు మీ పంక్తుల్ని తప్పకుండా తిన్నగా ఉంచుకోవాలి. లేకపోతే అల్లాహ్ మీ ముఖాల్ని పరస్పరం వ్యతిరేకంగా మార్చివేస్తాడు" అని హెచ్చరించారు.

(సహీహ్ బుఖారి, కితాబుల్ అజాన్ - సహీహ్ ముస్లిం, కితాబుస్సలాత్)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది. ఇది, ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. కనుక గ్రంథకర్త దీనిని మళ్ళీ ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించారు. ఈ హదీసులో 'దేవుడు మీ ముఖాలను పరస్పరం వ్యతిరేకంగా మార్చివేస్తాడు' అని చెప్పబడింది. అంటే మీ మధ్య విద్వేషాన్ని, వైషమ్యాన్ని సృష్టిస్తాడని భావం. దానివల్ల మీలో ఐకమత్యం నశించి అనైక్యత, అలజడులు చోటుచేసుకుంటాయి. మీ శక్తిసామర్థ్యాలు సన్నగిల్లుతాయి. మీ మధ్య శాంతి సామనస్యాలు అంతరించిపోయి, అశాంతి అలజడులు చెలరేగుతాయి. ఇస్లాం మరియు ముస్లింల ప్రాబల్యం నశించి శత్రువు ఆధిపత్యం మీ మీద తిష్ఠ వేస్తుంది.

లేక ముఖాలను పరస్పరం వ్యతిరేకంగా మార్చివేయటమంటే శాబ్దిక అర్థమైనా కావచ్చు. అంటే పంక్తుల్ని తిన్నగా ఉంచకపోతే దానికి శిక్షగా దేవుడు మీ ముఖాలను మెడల వైపునకు త్రిప్పుతాడని భావం. ఆ రెండు రకాల శిక్షల నుండి దేవుడు మనందరిని రక్షించుగాక!

١٠٩٠ ـ وَعَنِ الْبَرَاءِ بنِ عازِبٍ رضيَ اللهُ عنهما قالَ: كانَ رسولُ اللهِ ﷺ يَتَخَلَّلُ الصَّفَّ مِنْ نَاحِيَةٍ إلى نَاحِيَةٍ، يَمْسَحُ صُدُورَنَا، وَمَنَاكِبَنَا، ويقولُ: «لا تَخْتَلِفُوا فَتَخْتَلِفَ قُلُوبُكُمْ» وَكَانَ يَقُولُ: «إنَّ اللهَ وَمَلائِكَتَهُ يُصَلُّونَ على الصُّفُوفِ الأُوَلِ». رواه أبو داود بإسنادٍ حَسَنٍ.

1090. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పంక్తుల మధ్య ఆ చివర నుండి ఈ చివర వరకు తిరిగేవారు. మా రొమ్ముల్ని, భుజాల్ని పట్టుకొని (పంక్తుల్ని సరిచేస్తూ) 'ఒంకర టింకరగా నించోకండి. లేదా మీ హృదయాలు కూడా ఒంకరటింకరగా అయిపోతాయి' అనేవారు. ఇంకా ఇలా అనేవారు: 'నిస్సందేహంగా దేవుడు, దైవదూతలు తొలి పంక్తుల్లో ఉండేవారిపై కారుణ్యాన్ని కురిపిస్తారు." (అబూదావూద్-దీని ఆధారాలు హసన్ కోవకు చెందినవి.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా పంక్తుల్ని తిన్నగా ఉంచాలని తాకీదు చేయబడింది. బాహ్యపరమైన విభేదాల వల్ల అంతరంగాల్లో కూడా విభేదాలు చోటు చేసుకుంటాయని చెప్పబడింది. నమాజు చేస్తున్నప్పుడు పంక్తుల్లో ముందుకి లేక వెనక్కి జరిగి నించోవటం ఒక విధంగా బాహ్యపరమైన విభేదం లాంటిది. దాని చెడు ప్రభావం నమాజీల మనసుల మీద కూడా పడుతుంది. ఫలితంగా వారిలో వ్యతిరేక భావాలు జనిస్తాయి.

రెండో విషయం ఏమిటంటే-'సలాత్' అనే పదానికి కారుణ్యం కురిపించటం అనీ, మన్నింపు కోసం వేడుకోవటం అని అర్థం. అంటే దైవదూతలు తొలి పంక్తుల్లోని వారి మన్నింపు కోసం ప్రార్థిస్తారనీ, అల్లాహ్ వారి మీద కారుణ్య వర్షాన్ని కురిపిస్తాడని దాని భావం.

١٠٩١ ـ وعَنِ ابنِ عُمَرَ رضيَ اللهُ عنهما، أنَّ رسولَ اللهِ ﷺ قالَ: «أَقِيمُوا الصُّفُوفَ، وَحَاذُوا بَيْنَ المَنَاكِبِ، وَسُدُّوا

1091. హజ్రత్ ఉబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పంక్తుల్ని తిన్నగా ఉంచండి, భుజాలు పరస్పరం సమానంగా ఉండేలా సరిచేసుకోండి.

الخَلَلَ، وَلِينوا بِأَيْدِي إِخْوَانِكُمْ، وَلا تَذَرُوا فُرُجَاتٍ لِلشَّيْطَانِ، وَمَنْ وَصَلَ صَفًّا وَصَلَهُ اللهُ، وَمَنْ قَطَعَ صَفًّا قَطَعَهُ اللهُ». رواه أبو داود بإسناد صحيح.

పంక్తుల మధ్య ఖాళీని పూరించండి. మీ సోదరుల చేతుల్లో మెత్తగా మారిపోండి. షైతాన్ కోసం (పంక్తుల మధ్య) ఖాళీ స్థలాన్ని వదలి పెట్టకండి. ఎవరయితే పంక్తుల్ని కలుపుతారో వారిని దేవుడు కలుపుతాడు. మరెవరయితే పంక్తుల్ని త్రెంచుతారో దేవుడు కూడా వారిని త్రెంచుతాడు. (అబూ దావూద్- దీని ఆధారాలు దృఢమైనవి)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"మీ సోదరుల చేతులకు మెత్తగా ఉండండి" అంటే పంక్తుల్ని సరిచేయటానికి ప్రయత్నించేవారితో సహకరించండి, వారిని విసుక్కోకుండా, వారిచ్చే ఆజ్ఞల్ని సహృదయంతో అంగీకరించి పంక్తుల్ని తిన్నగా చేసుకోండి అని భావం. ఈ హదీసులో కూడా పంక్తుల్ని తిన్నగా ఉంచుకోమని ఆజ్ఞాపించబడింది. పంక్తుల మధ్య ఖాళీ స్థలం వదలటం షైశాచిక శక్తులకు చోటు కల్పించటంతో సమానమని చెప్పబడింది.

పంక్తుల్ని కలపటమంటే పంక్తుల మధ్య ఖాళీ వదలకుండా, తొలి పంక్తి పూర్తయిన తర్వాత వెనక పంక్తిలో నించోవటం అని అర్థం. అదే విధంగా పంక్తుల్ని త్రెంచటమంటే పంక్తుల మధ్య ఖాళీ స్థలం వదలిపెట్టి నించోవటం, మొదటి పంక్తిలో స్థలం ఉండగా వెనక పంక్తిలో నించోవటం అని అర్థం. హదీసులో వచ్చిన చివరి వాక్యాలను "పంక్తుల్ని కలిపేవారిని దేవుడు కలుపుగాక! పంక్తుల్ని త్రెంచేవారిని దేవుడు త్రెంచుగాక!" అని ప్రార్థనా ధోరణిలో కూడా చెప్పవచ్చు. ఆ విధంగా చెప్పినట్లయితే దైవప్రవక్త (సల్లం), ఆ వాక్యాల ద్వారా పంక్తుల్ని కలిపేవారిని ఆశీర్వదించారనీ, వాటిని త్రెంచేవారిని శపించారని అర్థం చేసుకోవాలి.

١٠٩٢ ـ وَعَنْ أنسٍ رضيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «رُصُّوا صُفُوفَكُمْ، وَقَارِبُوا بَيْنَهَا، وَحَاذُوا بِالأَعْنَاقِ فَوَالَّذِي نَفْسِي بِيَدِهِ إِنِّي لأَرَى الشَّيْطَانَ يَدْخُلُ مِنْ خَلَلِ الصَّفِّ، كَأَنَّهَا الحَذَفُ» حديث

1092. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: పంక్తుల్లో పోతపోసిన గోడమాదిరిగా నించోండి. పంక్తులు పరస్పరం దగ్గరగా ఉండేటట్లు నిలబడండి. మెడలను సమానంగా

صحيح رواه أبو داود بإسنادٍ على شرط مسلم. «الحـذَفُ» بحـاءٍ مهملـةٍ وذالٍ معجمةٍ مفتوحتين ثم فاءٍ، وهي: غَنَمٌ سُودٌ صغارٌ تَكُونُ بِالْيَمَنِ.

ఉంచండి. ఎవరిచేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షి! నిస్సందే హంగా నేను చూస్తున్నాను. షైతాన్ మేకపిల్లలాగా పంక్తుల్లో ఉండే ఖాళీ స్థలం గుండా దూరిపోతున్నాడు. (ఈ హదీసు దృఢమైనది. అబూ దావూద్ దీనిని ముస్లిం గారి ఆధార షరతులకు అనుగుణంగా వెలికితీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పంక్తుల్ని పోతపోసిన గోడలమాదిరిగా, దృఢంగా ఉంచాలనే ఆజ్ఞతోపాటు, వాటిని పరస్పరం దగ్గరగా ఉంచాలని కూడా ఈ హదీసులో బోధించబడింది. కనుక నమాజ్ చేస్తున్నప్పుడు పంక్తుల మధ్య మరీ అంత ఎక్కువ యెడం ఉండకూడదు. మెడలను సమానంగా ఉంచటమంటే వాస్తవానికి భుజాలను సమానంగా ఉంచటమని భావం. దీని గురించి ఇంతకుముందు కూడా వివరించటం జరిగింది. ఇక షైతాన్ పంక్తుల గుండా దూరిపోయే విషయానికొస్తే, బహుశా దైవప్రవక్త (సల్లం) నిజంగానే తన కళ్లారా ఆ దృశ్యాన్ని తిలకించి ఉండవచ్చు. అంటే దేవుడు ఒక మహిమ రూపంలో ఆ దృశ్యాన్ని చూపించి ఉండవచ్చు. లేదా 'వహీ' ద్వారా ఆయనకు ఈ విషయం తెలిసి ఉంటుంది.

١٠٩٣ ـ وعنهُ، أَنَّ رسولَ اللهِ ﷺ قال: «أَتِمُّوا الصَّفَّ المُقَدَّمَ، ثُمَّ الَّذِي يَلِيهِ، فَمَا كَانَ مِنْ نَقْصٍ فَلْيَكُنْ فِي الصَّفِّ المُؤَخَّرِ» رواه أبو داود بإسنادٍ حسن.

1093. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ముందుగా తొలి పంక్తిని భర్తీ చేయండి. తర్వాత దాని వెనక పంక్తిని భర్తీ చేయండి. ఏమైనా వెలితి ఉంటే అది వెనక పంక్తిలోనే ఉండాలి. (అబూదావూద్-ఆధారాలు ప్రామాణికమైనవి)

ముఖ్యాంశాలు

పంక్తుల్ని భర్తీ చేయటం చాలా అవసరం. కనుక తొలిపంక్తులు నిండిన తర్వాతే వెనక పంక్తుల్లో నించోవాలి. ముందు పంక్తులు నిండకముందే వెనకపంక్తుల్లో నించుంటే ముందు పంక్తులు వెలితిగా ఉంటాయి. ఆ విధంగా నించోవటం భావ్యం కాదు. వెలితి ఏమైనా ఉంటే వెనక పంక్తిలో ఉండాలిగాని ముందు పంక్తుల్లో ఉండకూడదు.

١٠٩٤ ـ وعن عائشةَ رضيَ الله عنها قالت: قالَ رسولُ اللهِ ﷺ: «إنَّ اللهَ وَمَلاَئِكَتَهُ يُصَلُّونَ عَلى مَيَامِنِ الصُّفُوفِ» رواه أبو داود بإسنادٍ عَلى شَرْطِ مُسْلِمٍ، وفيه رجلٌ مُخْتَلَفٌ في تَوْثِيقِهِ.

1094. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నిస్సందేహంగా దేవుడు మరియు దైవదూతలు పంక్తుల్లో కుడివైపున ఉండేవారి మీద కారుణ్యాన్ని కురిపిస్తారు. (ఈ హదీసును అబూదావూద్ ముస్లిం ఆధార షరతులను అనుసరించి వెలికి తీశారు. దీని ఆధారాల్లో ఒక ఉల్లేఖకుడు ఉన్నాడు. అతని విశ్వసనీయత విషయమై హదీసువేత్తల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి.)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"ఆ ఉల్లేఖకుడు ఉసామా బిన్ జైద్ లైసీ. ఈయన విషయంలో హదీసు పరిశోధకులు, నిపుణులు ఎట్టకేలకు ఒక నిర్ణయానికి వచ్చారు. దాని ప్రకారం ఒకవేళ ఈయన వివరించిన హదీసు ఇతర ఉల్లేఖకుల హదీసులకు విరుద్ధంగా లేకపోతే, అది ప్రామాణికమైనదే" అని షేఖ్ అల్‌బానీ తెలిపారు. ఈ హదీసు గురించి 'తాలీఖాతె మిష్కాత్'లో అల్‌బానీగారు ఇలా అంటున్నారు: 'దీని ఆధారాలు ప్రామాణికమైనవే. కాని దీని ఉల్లేఖకులలో కొందరు హదీసు మూలాన్ని వివరించటంలో పొరపడ్డారు. వీరు హదీసుని 'పంక్తుల్లో కుడివైపున ఉండేవారి మీద' అని ఉల్లేఖించారు. విశ్వసనీయులైన ఉల్లేఖకులు మరికొందరు దీంతో విభేదిస్తున్నారు. వారు 'పంక్తుల్ని కలిపేవారి మీద' అని ఉల్లేఖించారు. ఇదే సరైనది. ఇమామ్ బైహఖీ కూడా ఈ విషయాన్నే సమర్థించారు (ఇబ్నె అల్లాన్).

١٠٩٥ ـ وعَنِ البَرَاءِ رضيَ اللهُ عَنْهُ قالَ: كُنَّا إذا صَلَّيْنَا خَلْفَ رسولِ اللهِ ﷺ، أحْبَبْنا أنْ نَكُونَ عَنْ يَمِينِهِ؛ يُقْبِلُ عَلَيْنَا بِوَجْهِهِ، فَسَمِعْتُهُ يقول: «رَبِّ قِنِي عَذَابَكَ يَوْمَ تَبْعَثُ ـ أوْ تَجْمَعُ ـ عِبَادَكَ» رواه مسلم.

1095. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెనక నమాజ్ చేసినప్పుడు ఆయన ముఖం మా వైపునకు ఉండాలని మేము ఆయనకు కుడివైపు నించోవటానికి యిష్టపడేవాళ్ళం. (ఒకరోజు) ఆయన ఈ విధంగా ప్రార్థిస్తుండగా

నేను విన్నాను: ప్రభూ! నువ్వు నీ దాసుల్ని తిరిగి బ్రతికించే రోజున, నన్ను నీ శిక్ష నుండి కాపాడు. (లేక ఆయన ఇలా అని ఉంటారు:) "నువ్వు నీ దాసుల్ని లెక్క తీసుకునేందుకు సమీకరించే రోజున, నన్ను నీ శిక్ష నుండి కాపాడు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నమాజ్ చేసేటప్పుడు ఇమామ్‌కు కుడివైపున నించోవటం అభిలషణీయమని చెప్పబడటంతోపాటు, నమాజ్ ముగిసిన తర్వాత ఇమామ్ కాసేపు ముక్తదీల వైపు తిరిగి కూర్చోవటం సంప్రదాయమని కూడా బోధించబడింది. చాలా మస్జిదుల్లో ఈ సంప్రదాయాన్ని ఆచరించకపోవటం శోచనీయం! నమాజ్ ముగిసిన తర్వాత ముక్తదీలు తమతమ చోట్లలో కాసేపు కూర్చొని ఉండాలని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٠٩٦ ـ وعَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «وَسِّطُوا الإِمَامَ، وَسُدُّوا الخَلَلَ» رواه أبو داود.

1096. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఇమామ్‌ను మధ్యలో ఉంచండి. పంక్తుల మధ్య ఖాళీని పూరించండి. (అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లో నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

షేఖ్ అల్‌బానీ ఇలా అంటున్నారు: ఈ హదీసు ఆధారాల్లోని ఇద్దరు ఉల్లేఖకుల గురించి పూర్తి వివరాలు తెలియటం లేదు. అయినప్పటికీ ఈ హదీసులోని 'పంక్తుల మధ్య ఖాళీని పూరించండి" అనే మాట ఇతర సాక్ష్యాధారాల మూలంగా సమర్థనీయమే. ఇంతకు ముందు ఈ అధ్యాయంలోనే గడచిన ఇబ్నె ఉమర్‌గారి హదీసు దానికి సాక్షిగా నిలుస్తోంది. (అల్‌బానీగారి చేత పరిశోధించబడిన రియాజుస్సాలిహీన్ గ్రంథం చూడండి.)

195 వ అధ్యాయం

١٩٥ ـ بَابُ فَضْلِ السنَنِ الرَّاتِبَةِ مَعَ الْفَرَائِضِ وَبَيَانِ أَقَلِّهَا وَأَكْمَلِهَا وَمَا بينَهُما

ఫర్జ్ నమాజులతోపాటు సున్నతె ముఅక్కద ఘనత...

١٠٩٧ ـ عَنْ أُمِّ المُؤمِنِينَ أُمِّ حَبِيبَةَ رَمْلَةَ بِنتِ أَبي سُفيانَ رضيَ اللهُ عنهما قَالَتْ: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقولُ: «مَا مِنْ عَبْدٍ مُسْلِمٍ يُصَلِّي للهِ تَعَالى كُلَّ يَوْمٍ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً تَطَوُّعاً غَيْرَ الفَرِيضَةِ، إلَّا بَنَى اللهُ لَهُ بَيْتاً في الجَنَّةِ! أَوْ: إلَّا بُنِيَ لَهُ بَيْتٌ في الجَنَّةِ» رواه مسلم.

1097. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని విశ్వాసుల మాతృమూర్తి హాజ్రత్ ఉమ్మె హబీబా రమ్లా బిన్తె అబూ సుఫ్యాన్ తెలియజేశారు: ఏ ముస్లిం దానుడయినా అల్లాహ్ కోసం ప్రతిరోజూ ఫర్జ్ నమాజులు కాక (అదనంగా) పన్నెండు రకాతుల నఫిల్ నమాజ్ చేస్తాడో, అల్లాహ్ అతనికోసం స్వర్గంలో ఒక గృహాన్ని నిర్మిస్తాడు (లేక) అతనికోసం స్వర్గంలో ఒక గృహం నిర్మించబడుతుంది (అని అన్నారు). (ముస్లిం)

(సునన్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫర్జ్ (విధిగా చేయవలసిన) నమాజులుగాక అదనంగా, స్వచ్ఛందంగా చేసే నమాజులను 'నవాఫిల్' అంటారు. నవాఫిల్ అనేది నఫిల్‌కు బహువచనం. నఫిల్ నమాజులను పాటించటాన్ని అరబీలో 'తతవ్వు' అని అంటారు. సాధారణంగా ఫర్జ్, వాజిబ్ నమాజులు మినహా, సున్నతె ముఅక్కదా, సున్నతె గైర్ ముఅక్కదా మొదలగు వాటినన్నిటిని నవాఫిల్‌గానే వ్యవహరిస్తారు. మొత్తానికి ఈ హదీసులో నఫిల్ నమాజుల ఘనత వివరించ బడింది. నఫిల్ నమాజులు చేసే అలవాటు స్వర్గానికి గొనిపోతుందని చెప్పబడింది.

١٠٩٨ ـ وعَنِ ابن عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: صَلَّيْتُ مَعَ رَسُولِ اللهِ ﷺ رَكْعَتَيْنِ قَبْلَ الظُّهْرِ، وَرَكْعَتَيْنِ بَعْدَهَا، وَرَكْعَتَيْنِ بَعْدَ الجُمُعَةِ، وَرَكْعَتَيْنِ بَعْدَ المَغْرِبِ، وَرَكْعَتَيْنِ بَعْدَ العِشَاءِ. متفقٌ عليه.

1098. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) వెంట జుహ్ర్ నమాజ్‌కు ముందు రెండు రకాతులు, జుహ్ర్ నమాజ్ తర్వాత రెండు రకాతులు, జుమా తర్వాత రెండు రకాతులు, మగ్రిబ్ తర్వాత రెండు రకాతులు, ఇషా తర్వాత రెండు రకాతుల నమాజ్ చేశాను.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి ఫర్జ్ నమాజుకు ముందు లేక తర్వాత అదనంగా చేసే నఫిల్ నమాజులను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. వాటిలో మొదటి రకం: దైవప్రవక్త (సల్లం) క్రమం తప్పకుండా పాటించిన నమాజులు. వీటిని **'సుననె ముఅక్కదా'** లేక **'సుననె రవాతిబ్'** అని అంటారు. దైవప్రవక్త(సల్లం) ఈ నమాజులను తను స్వయంగా క్రమం తప్పకుండా చేయటం తోపాటు వాటిని నెరవేర్చమని తన అనుచర సమాజానికి కూడా తాకీదు చేశారు. పై హదీసులో ఈ రకమైన సున్నతుల గరిష్ఠ సంఖ్య పది రకాతులు అని చెప్పబడింది. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా వాటి గరిష్ఠ సంఖ్య పన్నెండు లేక పధ్నాలుగు రకాతులని బోధపడుతోంది.

ఇకపోతే దైవప్రవక్త (సల్లం) నిత్యం కాకుండా అప్పుడప్పుడూ చేసిన నమాజులను **'నవాఫిల్'** లేక **'సుననె గైర్ ముఅక్కదా'** అని అంటారు. అయితే దేవునితో ప్రత్యేక సంబంధాన్ని ఏర్పరచుకోవటంలో ఈ నఫిల్ నమాజులు ప్రముఖ పాత్ర వహిస్తాయి. కనుక విశ్వాసులు వీటిని నిర్వర్తించటంలో ప్రత్యేక ఆసక్తి కనబరుస్తారు. షరీఅత్ పరంగా చూస్తే నఫిల్ నమాజుల్ని పాటించటం వల్ల పుణ్యం లభిస్తుంది. ఒకవేళ పాటించకపోతే ఏ పాపం లేదు. మరొక విషయమేమిటంటే 'సున్నతె ముఅక్కదా' నమాజులను ఇంట్లో చేసుకోవటం ఉత్తమం. దైవప్రవక్త (సల్లం) స్వయంగా అలా చేసేవారు. పైగా తన సహచరుల్ని కూడా అలాగే చేయమని ప్రోత్సహించేవారు.

١٠٩٩ ـ وعنْ عبدِ اللهِ بنِ مُغفَّلٍ رَضِيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «بَيْنَ كلِّ

1099. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం)ఈ విధంగా ప్రవచిం

أَذَانَيْنِ صَلاةٌ، بَيْنَ كلِّ أَذَانَيْنِ صَلاةٌ، بَيْنَ كلِّ أَذَانَيْنِ صَلاةٌ» قالَ في الثَّالِثَةِ: «لِمَنْ شاءَ» متفقٌ عليه. المُرَادُ بالأَذَانَيْنِ: الأَذَانُ وَالإِقَامَةُ.

చారు: ప్రతి రెండు అజానుల మధ్య ఒక నమాజు ఉంది. ప్రతి రెండు అజానుల మధ్య ఒక నమాజు ఉంది. ప్రతి రెండు అజానుల మధ్య ఒక నమాజు ఉంది.

మూడోసారి ఆ మాట అన్నప్పుడాయన 'చేయదలచుకున్న వారికి' అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

రెండు అజానులంటే అర్థం అజాన్ మరియు ఇఖామత్.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి అజాన్‌కు మరియు ఇఖామత్‌కు మధ్య ఉండే విరామ సమయంలో రెండు రకాతుల నమాజ్ చేయటం అభిలషణీయం (ముస్తహబ్). ఈ నమాజుని **గైర్ రాతిబా** లేక **గైర్ ముఅక్కదా**గా వ్యవహరిస్తారు. ఐదు ఫర్జ్ నమాజు వేళల్లోనూ (అజాన్ తర్వాత ఇఖామత్‌కు ముందు) ఈ నఫిల్ నమాజు చేయవచ్చు. అయితే ఫజ్ర్ తర్వాత గైర్ ముఅక్కదా, నఫిల్ నమాజులు చేసే విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం)గాని ఆయన సహచరులుగాని ఆ సమయంలో నఫిల్ నమాజులు చేసిన దాఖలాలు లేవు. వాస్తవం దేవునికే తెలుసు.

196వ అధ్యాయం

١٩٦ ـ بَابُ تَأْكِيدِ رَكْعَتَيْ سُنَّةِ الصُّبْحِ

ఉదయపు నమాజులో రెండు రకాతుల సున్నత్ విషయమై తాకీదు

١١٠٠ ـ عن عائشةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كانَ لا يَدَعُ أَرْبَعاً قَبْلَ الظُّهْرِ، وَرَكْعَتَيْنِ قَبْلَ الغَداةِ. رواه البخاري.

1100. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) జుహ్రుకు ముందు నాలుగు రకాతులను, ఉదయానికి (ఫజ్ర్‌కు) ముందు రెండు రకాతులను ఎన్నడూ వదలిపెట్టేవారు కాదు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) జుహర్‌కు ముందు నాలుగు రకాతుల సున్నత్ నమాజును, ఫజ్ర్‌కు ముందు రెండు రకాతుల సున్నత్ నమాజును క్రమం తప్పకుండా పాటించేవారని ఈ హదీసులో చెప్పబడింది. ఇలాంటి నమాజులనే **'సునన్ రవాతిబ్'** లేక **'సునన్ ముఅక్కద'** అని పిలుస్తారు.

١١٠١ ـ وَعَنْهَا قَالَتْ: لَمْ يكنِ النَّبِيُّ ﷺ علَى شَيءٍ مِنَ النَّوَافِلِ أَشَدَّ تَعَاهُداً مِنْهُ عَلى رَكْعَتَيِ الفَجْرِ. مُتَّفَقٌ عليهِ.

1101. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల (సున్నత్) నమాజ్ విషయంలో చాలా జాగ్రత్త వహించేవారు. ఆ విధంగా మరే నఫిల్ నమాజ్ విషయంలోనూ ఆయన అంత జాగ్రత్త కనబరిచేవారు కాదు. *(బుఖరీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٠٢ ـ وَعَنْهَا عَنِ النبيِّ ﷺ قالَ: «رَكْعَتا الفجرِ خَيْرٌ مِنَ الدُّنْيَا وَمَا فِيها» رواه مسلم. وفي روايةٍ: «لَهُمَا أَحَبُّ إِلَيَّ مِنَ الدُّنْيَا جَميعاً».

1102. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల (సున్నత్) నమాజు - ప్రపంచం మరియు అందులో ఉన్న వస్తువులన్నిటికంటే శ్రేష్ఠమైనది. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఆ రెండు రకాతులు నాకు ప్రపంచమంతటి కన్నా ప్రియమైనవి.

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٠٣ ـ وعَنْ أبي عبدِ اللهِ بِلالِ بنِ رَبَاحٍ رضيَ اللهُ عَنْهُ، مُؤَذِّنِ رسولِ اللهِ ﷺ أَنَّهُ أَتَى رَسُولَ اللهِ ﷺ، لِيُؤْذِنَهُ بِصَلاةِ الغَدَاةِ، فَشَغَلَتْ عَائشَةُ بِلالاً بِأَمْرٍ سَأَلَتْهُ عَنْهُ، حَتى أَصْبَحَ جِدًّا، فَقَامَ بِلالٌ فَآذَنَهُ بِـالصَّـلاةِ، وَتَـابَـعَ أَذَانَـهُ، فَلَـمْ يَخْـرُجْ رَسُولُ اللهِ ﷺ، فَلَمَّا خَرَجَ صَلَّى بِالنَّاسِ، فَأَخْبَرَهُ أَنَّ عَائِشَةَ شَغَلَتْهُ بِأَمْرٍ سَأَلَتْهُ عَنْهُ

1103. దైవప్రవక్త (సల్లం) గారి ముఅజ్జిన్ అయిన హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ బిలాల్ బిన్ రబాహ్ (రజి) కథనం ప్రకారం ఓ రోజు తను దైవప్రవక్త (సల్లం)కు ఉదయం నమాజు గురించి తెలియజేద్దామని ఆయన వద్దకు వెళ్ళారు. అప్పుడే హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) బిలాల్ (రజి)ని ఏదో విషయం అడిగారు. ఆయన ఆమె (ప్రశ్నకు జవాబు చెప్పే) పనిలో నిమగ్నులై ఉన్నంతలోనే బాగా తెల్లవారింది. ఇక అప్పుడు బిలాల్ (రజి) తేరుకొని దైవప్రవక్తకు నమాజ్ వేళ అయిందని తెలియజేశారు. ఎన్నోసార్లు తెలియజేశారు. అయినా ఆయన మాత్రం బయటికి రాలేదు.

మరికాసేపటికి బయటికి వచ్చి ప్రజలకు నమాజ్ చేయించారు. అప్పుడు

حَتَّى أَصْبَحَ جِدًّا، وَأَنَّهُ أَبْطَأَ عَلَيْهِ بِالْخُرُوجِ، فَقَالَ - يَعْنِي النَّبِيَّ ﷺ -: «إِنِّي كُنْتُ رَكَعْتُ رَكْعَتَيِ الفَجْرِ» فقالَ: يارسولَ اللهِ! إِنَّكَ أَصْبَحْتَ جِدًّا! قَالَ: «لَوْ أَصْبَحْتُ أَكْثَرَ مِمَّا أَصْبَحْتُ، لَرَكَعْتُهُمَا، وَأَحْسَنْتُهُمَا، وَأَجْمَلْتُهُمَا» رواه أبو داودَ بإسناد حسن.

బిలాల్ (రజి) తనను ఆయిషా (రజి.అన్‌హా) ఒక విషయం అడిగారని, ఆమెకు జవాబు చెప్పే పనిలో నిమగ్నుణ్ణయి ఉండగా బాగా తెల్లారి పోయిందని దైవప్రవక్త (సల్లం)కు సంజాయిషీ చెప్పుకున్నారు. ఆ తర్వాత ఆయన ఆలస్యంగా బయటికి రావటానికి కారణమేమిటో అడిగారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ఆ సమయంలో నేను ఫజ్ర్‌కు సంబంధించిన రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేస్తూ ఉన్నాను" అని చెప్పారు. అందుకు బిలాల్ (రజి) 'ఏమైనప్పటికీ తమరు బాగా తెల్లారిన తర్వాతగాని బయటికి రాలేదు' అని అన్నారు. అప్పుడు ఆయన 'దీనికన్నా ఎక్కువ తెల్లారినప్పటికీ నేను ఆ రెండు రకాతుల సున్నత్ నమాజ్‌ను సక్రమంగా, అత్యుత్తమరీతిలో నెరవేరుస్తాను' అని చెప్పారు. *(అబూదావూద్, ఆధారాలు హసన్ కోవకు చెందినవి)*

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫజ్ర్ వేళ చేయవలసిన రెండు రకాతుల సున్నత్ నమాజు ఘనత ఏమిటో దీని ద్వారా బోధపడుతోంది. అంతేకాదు, వాటిని అత్యుత్తమ రీతిలో, అత్యంత భక్తీశ్రద్ధలతో ఆచరించాలని కూడా తెలుస్తోంది. మొత్తానికి ఇంతవరకు పేర్కొనబడిన హదీసులన్నీ రుజువు చేసేదేమిటంటే ఫజ్ర్ వేళ చేసే రెండు రకాతుల సున్నతుకు ఎంతో విశిష్టత ఉంది. కనుక ఆ నమాజ్ చేయాలి. అలసత్వం, సోమరితనంతో దాన్ని నిర్లక్ష్యం చేయరాదు.

197వ అధ్యాయం

١٩٧ - بَابُ تَخْفِيفِ رَكْعَتَيِ الْفَجْرِ وَبَيَانِ مَا يُقْرَأُ فِيهِمَا، وَبَيَانِ وَقْتِهِمَا

ఫజ్ర్ వేళ సున్నత్ నమాజును తేలికగా, సంక్షిప్తంగా చేయాలి, ఇంకా ఆయా రకాతుల్లో ఏ సూరాలు పఠించాలి, ఏ వేళప్పుడు ఆ నమాజు చేయాలి అనే విషయాల గురించి....

١١٠٤ - عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يُصَلِّي رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ بَيْنَ النِّدَاءِ وَالإِقَامَةِ مِنْ صَلاةِ الصُّبْحِ. متفقٌ عليه. وفي روايةٍ لَهُمَا: يُصَلِّي رَكْعَتَيِ الفَجْرِ، إذا سَمِعَ الأَذَانَ فَيُخَفِّفُهُمَا حَتَّى أَقُولَ: هَلْ قَرَأَ فِيهِمَا بِأُمِّ القُرآنِ! وَفِي روَاية لمسلم: كَانَ يُصَلِّي رَكْعَتَي الفَجْرِ إِذَا سَمِعَ الأَذَانَ ويُخَفِّفُهُمَا. وفي روايةٍ: إِذَا طَلَعَ الفَجْرُ.

1104. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) ఉదయపు నమాజ్‌వేళ అజాన్‌కు- ఇఖామత్‌కు మధ్య సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజ్ చేసేవారు. (బుఖారీ-ముస్లిం)

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసేవారు. అజాన్ వినగానే వాటిని చాలా సంక్షిప్తంగా చేసే వారు. ఆ నమాజు చూస్తుంటే నాకు, అసలు ఆయన ఆ రకాతుల్లో ఫాతిహా సూరా పఠించారా లేదా అనిపించేది.

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: అజాన్ వినగానే ఆయన తేలికగా రెండు రకాతుల నమాజ్ చేసే వారు. ఇంకొక ఉల్లేఖనంలో ఉషోదయం అయినప్పుడు అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"తేలికగా" అంటే ఫజ్రేళ చేసే సున్నత్ నమాజులోని ఖియామ్, ఖిరాత్, రుకూ, సజ్దా మొదలగు విధుల్ని సుదీర్ఘంగా కాకుండా సంక్షిప్తంగా నెరవేర్చేవారన్నమాట. ఎందుకంటే ఆ తర్వాత ప్రజలకు ఫర్జ్ నమాజ్ చేయిస్తారు. అందులో ఎలాగూ సుదీర్ఘ ఖుర్ఆన్ పారాయణం చేయవలసి ఉంటుంది. కనుక ఆయన సున్నత్ నమాజును సంక్షిప్తంగా చేసి ఫర్జ్ నమాజుకు సన్నద్ధులయ్యేవారు. ఫజ్ర్ వేళ అజాన్ ఇవ్వగానే దైవప్రవక్త (సల్లం) సున్నత్ నమాజ్‌కు ఉపక్రమించేవారంటే, ఆ నమాజు పట్ల ఆయనకు ఎంతటి శ్రద్ధాసక్తులు ఉండేవో అర్థమవుతోంది.

١١٠٥ ـ وعَنْ حَفْصَةَ رَضِيَ اللهُ عَنْها أَنَّ رسولَ اللهِ ﷺ، كَانَ إذا أَذَّنَ المُؤَذِّنُ للصُّبْحِ، وَبَدَا الصُّبْحُ، صَلَّى رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ. متفقٌ عليه. وفي روايةٍ لمسلم: كانَ رسولُ اللهِ ﷺ، إذا طَلَعَ الْفَجْرُ لا يُصَلِّي إلَّا رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ.

1105. హజ్రత్ హఫ్సా (రజి.అన్హా) కథనం: ముఅజ్జిన్ ఉదయపు నమాజ్ కోసం అజాన్ ఇస్తాడు, ఉదయం వేళ ప్రారంభమవుతుంది. అప్పుడు దైవప్రవక్త (సల్లం) సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజు చేసేవారు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఉషోదయం అయినప్పుడు తేలికపాటి రెండు రకాతులు తప్ప మరే ఇతర నమాజు చేసేవారు కాదు.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడేదేమిటంటే, ఫజ్ర్ యొక్క సున్నత్ నమాజును ఉషోదయం అయిన తర్వాతే చేయాలి. ఉషోదయానికి ముందు చేయకూడదు. ఇంకా ఆ నమాజును సంక్షిప్తంగా, తేలికగా చేసుకోవాలి. ఆ నమాజును తేలికగా చేసుకుంటే, ఆ తర్వాత ఫజ్ర్ నమాజును నూతనోత్సాహంతో, అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకోవచ్చు.

١١٠٦ ـ وعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: كَانَ رَسولُ اللهِ ﷺ يُصَلِّي مِنَ اللَّيْلِ مَثْنَى مَثْنَى، وَيُوتِرُ بِرَكْعَةٍ مِنْ آخِرِ اللَّيْلِ، وَيُصَلِّي الرَّكْعَتَيْنِ قَبْلَ صَلاةِ الغَدَاةِ، وَكَأَنَّ الأذَانَ بِأُذُنَيْهِ. متفقٌ عليه.

1106. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రాత్రి (తహజ్జుద్) నమాజు రెండేసి రకాతుల చొప్పున చేసేవారు. చివరి జాముస వితర్ నమాజు ఒక రకాత్ చేసేవారు. (ఆ తర్వాత) ఉదయపు నమాజ్‌కు ముందు రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసేవారు. (దాన్ని ఎంత త్వరగా చేసేవారంటే) ఆయన చెవులకు ఇఖామత్ వినపడుతుందేమోననిపించేది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల సున్నత్ నమాజును చాలా త్వరగా చేసేవారు. ఏ విధంగానయితే ఇఖామత్ పలుకులు వినపడుతూ ఉండి, ఫర్జ్ నమాజును తొలివేళలో చేసే అవకాశం చేజారిపోతుందేమోనన్న భయంతో, నఫిల్ నమాజుల్ని వడివడిగా చేస్తారో ఉదయపు రెండు రకాతుల సున్నత్ నమాజును కూడా అదే విధంగా చేసేవారాయన.

ఈ హదీసు ద్వారా బోధపడే విషయాలు ఏవంటే; రాత్రిపూట నఫిల్ నమాజులు రెండేసి రకాతుల చొప్పున చేయాలి. వితర్ నమాజు ఒక రకాత్ అయినా చేయవచ్చు. ఫజ్ర్ వేళ అజాన్ ఇవ్వగానే సున్నత్ నమాజ్ చేసుకోవాలి. అందులోని రకాతుల్ని సంక్షిప్తంగా నెరవేర్చాలి.

١١٠٧ ـ وعَنِ ابنِ عباسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ، كَانَ يَقْرَأُ في رَكْعَتَيِ الْفَجْرِ في الأُولَى مِنْهُمَا: ﴿ قُولُوا ءَامَنَّا بِاللَّهِ وَمَآ أُنزِلَ إِلَيْنَا ﴾ الآية الَّتي في البَقَرَةِ، وفي الآخِرَةِ مِنْهُمَا: ﴿ ءَامَنَّا بِاللَّهِ وَاشْهَدْ بِأَنَّا مُسْلِمُونَ ﴾. وفي روايةٍ:

1107. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల్లోని మొదటి రకాతులో అల్‌బఖరా సూరాకు సంబంధించిన 'ఖూలూ ఆమన్నా బిల్లాహి వమా ఉన్‌జిల ఇలైనా' అనే ఆయతును

في الآخرةِ التي في آلِ عِمرانَ: ﴿تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ﴾ رواهما مسلم.

చివరి వరకు పఠించేవారు. రెండో రకాత్‌లో 'ఆమన్నా బిల్లాహి వష్‌హద్ బిఅన్నా ముస్లిమూన్' (అంటే 'ఫలమ్మా అహస్స ఈసా మిన్‌హుముల్ కుఫ్‌ర ఖాల మన్ అన్‌సారీ ఇలల్లాహ్- ఆలి ఇమ్రాన్-52) ఆయతును చివరి వరకు పఠించేవారు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం రెండో రకాత్‌లో ఆలి ఇమ్రాన్ సూరాలోని 'తఆలౌ ఇలా కలిమతిన్ సవాయిన్ బైననా వ బైనకుమ్' అనే ఆయతును పఠించేవారు. (పై రెండు ఉల్లేఖనాలూ ముస్లింలోనివే)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٠٨ - وَعَنْ أَبِي هُرَيرةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رسولَ اللهِ ﷺ قَرَأَ في رَكْعَتَيِ الْفَجْرِ: ﴿قُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ﴾ و ﴿قُلْ هُوَ اللَّهُ أَحَدٌ﴾ رواه مسلم.

1108. హజ్రత్ అబూహురైరా (రజి) చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ (వేళ చేసే) సున్నత్ (నమాజులోని) రెండు రకాతుల్లో 'ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్' మరియు 'ఖుల్‌హు వల్లాహు అహద్' సూరాలు పఠించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٠٩ - وَعَنِ ابنِ عمرَ رَضِيَ اللهُ عنْهُمَا قالَ: رَمَقْتُ النَّبيَّ ﷺ شَهْراً وكان يَقْرَأُ في الرَّكْعَتَيْنِ قَبْلَ الْفَجْرِ: ﴿قُلْ يَا أَيُّهَا

1109. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను నెలరోజులపాటు పరిశీలనగా చూశాను: ఆయన ఉదయపు నమాజుకు

ٱلْكَٰفِرُونَ ﴾ وَ: ﴿قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ﴾. رَوَاهُ الترمذي وقالَ : حديثٌ حَسَنٌ.

ముందు రెండు రకాతుల్లో 'ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్' మరియు 'ఖుల్ హువల్లాహు అహద్' సూరాలు పఠించే వారు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫజ్ర్ వేళ చేయబడే సున్నత్ నమాజులో ఏ సూరానయినా పఠించవచ్చు. కాని పైన పేర్కొనబడిన ఆయతులను లేక, సూరాలను పఠిస్తే, దైవప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించి నట్లవుతుంది. ప్రతి ముస్లిం దైవప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించటానికి, దానివల్ల లభించే పుణ్యాన్ని పొందటానికి కృషి చేయాలి. ఈ హదీసు ద్వారా నమాజులో ఒకే సూరాని చాలాకాలం పాటు పఠిస్తూ ఉండవచ్చని కూడా బోధపడుతోంది.

198వ అధ్యాయం

١٩٨ - بَابُ اسْتِحْبَابِ الاِضْطِجَاعِ بَعْدَ رَكْعَتَيِ الْفَجْرِ عَلَى جَنْبِهِ الأَيْمَنِ، وَالْحَثِّ عَلَيْهِ سَوَاءٌ كَانَ تَهَجَّدَ بِاللَّيْلِ أَمْ لاَ

ఫజ్ర్‌వేళ రెండు రకాతుల సున్నత్ తర్వాత కాసేపు కుడివైపుకు తిరిగి పడుకోవటం అభిలషణీయం, ఇంకా తహజ్జుద్ నమాజ్ చేసినా చేయకపోయినా ప్రజల్ని దానికోసం పురికొల్పటం గురించి...

١١١٠ - عَنْ عائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ إِذَا صَلَّى رَكْعَتَيِ الْفَجْرِ، اضْطَجَعَ عَلَى شِقِّهِ الأَيْمَنِ. رواه البخاري.

1110. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ వేళ రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసుకున్న తర్వాత కుడి వైపునకు తిరిగి పడుకునేవారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

١١١١ - وَعَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ يُصَلِّي فِيمَا بَيْنَ أَنْ يَفْرُغَ مِنْ صَلاةِ الْعِشَاءِ إِلَى الْفَجْرِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً، يُسَلِّمُ بَيْنَ كُلِّ رَكْعَتَيْنِ، وَيُوتِرُ بِوَاحِدَةٍ، فَإِذَا سَكَتَ الْمُؤَذِّنُ مِنْ صَلاةِ الْفَجْرِ، وَتَبَيَّنَ لَهُ الْفَجْرُ، وَجَاءَهُ الْمُؤَذِّنُ،

1111. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజు ముగించుకున్నప్పటి నుంచి ఫజ్ర్ వరకు మధ్యకాలంలో పదకొండు రకాతులు చేసేవారు. ప్రతి రెండు రకాతుల మధ్య సలాం చేసే వారు. ఒక రకాత్ విత్ర్ నమాజు చేసే వారు.

(ఫజ్ర్ వేళ) ముఅజ్జిన్ అజాన్ చెప్పి ఊరుకుంటాడు. ఉదయం ప్రస్ఫుట

قَامَ فَرَكَعَ رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ، ثُمَّ اضْطَجَعَ عَلى شِقِّهِ الأَيْمَنِ، هكذا حَتَّى يَأْتِيَهُ الْمُؤَذِّنُ للإِقَامَةِ. رَوَاه مُسْلِمٌ. قَوْلُهَا: «يُسَلِّمُ بَيْنَ كُلِّ رَكْعَتَيْنِ» هكذا هو في مسلمٍ ومعناه: بَعْدَ كُلِّ رَكْعَتَيْنِ.

మవుతుంది. ముఅజ్జిన్ (నమాజ్ వేళ అయిందని చెప్పటానికి) ఆయన దగ్గరికి వచ్చినప్పుడు ఆయన సంక్షిప్తంగా రెండు రకాతులు చేసేవారు. ఆ తర్వాత ముఅజ్జిన్ నమాజ్ మొదలు పెట్టటం కోసం వచ్చేవరకు కుడివైపునకు తిరిగి పడుకునేవారు. *(ముస్లిం)*

"ప్రతి రెండు రకాతుల మధ్య సలాం చేసేవారు" - ముస్లింలోని వాక్యాలు ఇలాగే ఉన్నాయి. ఆయన ప్రతి రెండు రకాతులు అయిపోయిన తర్వాత సలాం చేసేవారని దీనిభావం.

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట తహజ్జుద్ నమాజు పదకొండు రకాతులు చేసేవారు. రెండేసి రకాతుల చొప్పున పది రకాతులు చేసేవారు. ఆ తర్వాత ఒక రకాతు విత్ర్ నమాజు చేసేవారు. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా ఎనిమిది రకాతుల తర్వాత మూడు రకాతులు విత్ర్ చేసేవారని తెలుస్తోంది. పై రెండు పద్ధతులూ సరైనవే. ఒక రకాతు విత్ర్ నమాజ్ చేయవచ్చని కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

తహజ్జుద్ మరియు విత్ర్ నమాజుల్ని ఇషా నమాజు ముగిసినప్పటి నుంచి ఉషోదయానికి ముందు వరకు మధ్యలో ఎప్పుడైనా చేయవచ్చు. కాని రాత్రి చివరిజామున చేయటం ఉత్తమం. ఆ విధంగా చేస్తే తహజ్జుద్ అయిపోగానే ఫజ్ర్ నమాజు కూడా సామూహికంగా నెరవేర్చవచ్చు. రమజాన్ మాసంలో చేసే తరావీహ్ నమాజు కూడా తహజ్జుద్ నమాజే. సౌలభ్యం కోసం, సామూహిక నమాజు పుణ్యం కోసం రమజాన్ మాసంలో దాన్ని తొలివేళలోనే, అంటే ఇషా నమాజ్ ముగిసిన వెంటనే చేస్తారు. కనుక తరావీహ్ నమాజ్ కూడా ఎనిమిది రకాతులే. దైవప్రవక్త (సల్లం) రమజాన్‌లోగాని, రమజానేతర మాసాల్లోగాని ఎన్నడూ ఎనిమిది రకాతులు, ఆ తర్వాత మూడు రకాతుల విత్ర్ కంటే ఎక్కువ చేయలేదు. సహీహ్ బుఖారీలోని హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) హదీసు ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. హదీసుల్లో రాత్రిపూట చేసే నమాజును 'ఖియాములైల్'గా అభివర్ణించటం జరిగింది. దాన్నే

ఖుర్‌ఆన్ మరియు హదీసులు తహజ్జుద్‌గా పేర్కొన్నాయి. కాని దానికోసం తరావీహ్ అనే పదం ఏ హదీసులోనూ వాడబడలేదు. రమజాన్‌కు సంబంధించిన ఖియాముల్లైల్‌కు తరావీహ్ అనే పేరు దైవప్రవక్త, ఆయన సహచరుల కాలం తర్వాత మొదలయింది. కనుక తరావీహ్ నమాజును దైవప్రవక్త (సల్లం) ద్వారా రుజువైనన్ని రకాతులు చేయటమే ఉత్తమం. ప్రామాణిక హదీసుల ద్వారా తరావీహ్ నమాజు ఎనిమిది రకాతులేనని తెలుస్తోంది.

١١١٢ ـ وَعَنْ أبي هُريرةَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذا صَلَّى أَحَدُكُمْ رَكْعَتَيِ الفَجْرِ، فَلْيَضْطَجِعْ عَلى يَمِينِهِ». رَوَاه أبو داود، والترمذي بأسانِيدَ صحيحةٍ. قالَ الترمذي: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

1112. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరైనా ఫజ్ర్ వేళ రెండు రకాతుల (సున్నత్) నమాజ్ చేసుకుంటే ఆ తర్వాత కుడి వైపునకు తిరిగి పడుకోవాలి. (అబూ దావూద్ మరియు తిర్మిజీలు ఈ హదీసుని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు. ఇమామ్ తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సుననె అబూదావూద్, సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు వచ్చిన హదీసుల్లో దైవప్రవక్త (సల్లం) గారి ఆచరణ వివరించబడింది. ఈ హదీసులోనేమో ఆయన ఆదేశం పొందుపరచబడింది. మొత్తానికి ఫజ్ర్ యొక్క సున్నత్ నమాజ్ తర్వాత కాసేపు కుడివైపునకు తిరిగి పడుకోవటమనేది దైవప్రవక్త (సల్లం) ఆచరణ మరియు ఆదేశం- రెండింటి ద్వారా రుజువయిందని బోధపడుతోంది. ఇది దైవప్రవక్త సంప్రదాయం అనటంలో ఎలాంటి సందేహం లేదు.

199వ అధ్యాయం

١٩٩ - بَابُ سُنَّةِ الظُّهْرِ

జుహ్‌రుకు సంబంధించిన సున్నత్‌లు

١١١٣ - عَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: صَلَّيْتُ مَعَ رسولِ اللهِ ﷺ رَكْعَتَيْنِ قَبْلَ الظُّهْرِ، وَرَكْعَتَيْنِ بَعْدَهَا.

متفقٌ عليه.

1113. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) వెంట జుహ్‌ర్ (వేళ, ఫర్జ్ నమాజు) కు ముందు రెండు రకాతులు, దాని తర్వాత రెండు రకాతులు నమాజ్ చేశాను.

(బుఖారీ-ముస్లిం)

١١١٤ - وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ كانَ لا يَدَعُ أَرْبَعاً قَبْلَ الظُّهْرِ. رَوَاه البخاريُّ.

1114. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) జుహ్‌రుకు ముందు నాలుగు రకాతులను ఎన్నడూ వదలిపెట్టేవారు కారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొన్ని ఉల్లేఖనాల్లో జుహ్‌రుకు ముందు రెండు రకాతులు దాని తర్వాత రెండు రకాతులు చేయాలని చెప్పబడింది. ఈ హదీసులోనేమో జుహ్‌రుకు ముందు నాలుగు రకాతులున్నాయని వివరించబడింది. ఈ రెండు సంఖ్యలూ సరైనవే. పరిస్థితుల కనుగుణంగా రెండింట్లో ఏ హదీసునయినా ఆచరించవచ్చు.

١١١٥ - وَعَنْهَا قَالَتْ: كانَ النبيُّ ﷺ يُصَلِّي في بَيْتي قَبْلَ الظُّهْرِ أَرْبَعاً، ثُمَّ يَخْرُجُ، فَيُصَلِّي بِالنَّاسِ، ثُمَّ يَدْخُلُ فَيُصَلِّي رَكْعَتَيْنِ، وَكانَ يُصَلِّي بِالنَّاسِ المَغْرِبَ، ثُمَّ يَدْخُلُ فَيُصَلِّي رَكْعَتَيْنِ،

1115. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) జుహ్‌ర్ వేళ ఫర్జ్ నమాజుకు ముందు నా ఇంట్లో నాలుగు రకాతులు చేసేవారు. తర్వాత బయటికి వెళ్ళి ప్రజలకు నమాజ్ చేయించేవారు. ఆ

وَيُصَلِّي بِالنَّاسِ العِشَاءَ، وَيَدْخُلُ بَيْتِي، فَيُصَلِّي رَكْعَتَيْنِ. رواه مسلم.

తర్వాత ఇంటికి వచ్చి రెండు రకాతులు చేసేవారు. అదే విధంగా ప్రజలకు మగ్రిబ్ నమాజు చేయించేవారు. తర్వాత ఇంటికి వచ్చి రెండు రకాతులు చేసేవారు. అలాగే ప్రజలకు ఇషా నమాజు చేయించి, ఇంటికి తిరిగొచ్చిన తర్వాత రెండు రకాతులు చేసేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١١٦ ـ وعن أُمِّ حَبِيبَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ حَافَظَ عَلى أَرْبَعِ رَكَعَاتٍ قَبْلَ الظُّهْرِ، وَأَرْبَعٍ بَعْدَهَا، حَرَّمَهُ اللهُ عَلى النَّارِ». رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

1116. హజ్రత్ ఉమ్మె హబీబా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుహ్రుకు ముందు నాలుగు రకాతుల్ని, దాని తర్వాత నాలుగు రకాతుల్ని క్రమం తప్పకుండా చేసేవారి కొరకు దేవుడు నరకాగ్నిని నిషిద్ధం చేస్తాడు. (అబూ దావూద్, తిర్మిజీలు దీనిని ఉల్లేఖించారు: తిర్మిజీ దీనిని హసన్ మరియు సహీహ్‌గా పేర్కొన్నారు)

(సుననె అబూదావూద్, సుననె తిర్మిజీలలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నరకాగ్నిని నిషిద్ధం చేయటమంటే ఇస్లాం స్థితిలోనే వారికి మరణం సంభవిస్తుందని భావం. కనుక అలాంటివారు అవిశ్వాసుల మాదిరిగా శాశ్వతంగా నరకంలో ఉండాల్సిన అవసరం లేదు. అదే విధంగా కొన్ని హదీసుల్లో నరకాగ్ని వారిని అంటుకొనజాలదు అని వస్తుంది. దాని భావం కూడా అదే. అంటే శాశ్వత నరకం వారిని అంటుకొనజాలదన్నమాట!

ఒకవేళ ముస్లిం వ్యక్తి గనక పాపాత్ముడయి, శిక్షార్హుడయి ఉంటే అతను కూడా కొంతకాలంపాటు నరకంలో శిక్షననుభవించాల్సిందే! ఆ విధంగా ముస్లింల నరక ప్రవేశం సదరు హదీసులాంటి హదీసుల భావాలకు విరుద్ధమూ కాదు. ఎందుకంటే ముస్లింలు అంతిమంగా నరకం నుండి బయటికి తీయబడి స్వర్గానికి పంపబడతారు. ముస్లింలు

నరకంలో ఎల్లకాలం ఉండరు. అయితే ముస్లింలు ఏం చేసినా అసలు వారికి నరక శిక్ష ఉండదని భావించటం కూడా తగదు. దేవుడు గనక వారిని ప్రారంభంలో క్షమించకపోతే, ఆయన తలచినంత కాలం నరకంలో మాడిచావాల్సిందే. ఆ తర్వాతే వారికి స్వర్గభాగ్యం లభిస్తుంది.

١١١٧ ـ وَعَنْ عبدِ اللهِ بنِ السائبِ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ كانَ يُصَلِّي أَرْبَعاً بَعْدَ أَنْ تَزولَ الشَّمْسُ قَبْلَ الظُّهْرِ، وقالَ: «إِنَّهَا سَاعَةٌ تُفْتَحُ فِيهَا أَبوابُ السَّمَاءِ، فَأُحِبُّ أَنْ يَصْعَدَ لِي فِيهَا عَمَلٌ صَالِحٌ» رواه الترمذي وَقَالَ: حديثٌ حسنٌ.

1117. హాజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సాయిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) సూర్యుడు నడినెత్తి నుండి క్రిందికి వాలిన తర్వాత జుహ్ర్ నమాజుకు ముందు నాలుగు రకాతులు చేసే వారు. ఇంకా ఇలా అనేవారు: "ఇది ఎలాంటి సమయమంటే ఇందులో ఆకాశ ద్వారాలు తెరుచుకుంటాయి. కనుక ఈ ఘడియలో నా సదాచరణలు పైకి వెళ్ళటాన్ని నేను యిష్టపడతాను." *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని నమాజ్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

సూర్యుడు నడినెత్తి నుండి వాలగానే జుహ్ర్ నమాజ్ వేళ ప్రారంభమవుతుంది. దీని ద్వారా దైవప్రవక్త (సల్లం) జుహ్ర్‌కు సంబంధించిన నాలుగు రకాతుల సున్నత్ నమాజును తొలివేళలో చేసేవారని అర్థమవుతోంది. అదీగాక దైవప్రవక్త (సల్లం) ఒక్క ఇషా నమాజు మినహా మిగతా నమాజులన్నిటిని తొలివేళలోనే నెరవేర్చేవారు. ఆకాశ ద్వారాలు తెరుచుకుంటాయంటే ఆ సమయంలో మానవుల ఆచరణలు దైవసన్నిధికి గొనిపోబడతాయని భావం.

١١١٨ ـ وَعَنْ عَائشَةَ رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذا لَمْ يُصَلِّ أَرْبَعاً قَبْلَ الظُّهْرِ، صَلَّاهُنَّ بَعْدَهَا. رَوَاهُ الترمذي وَقَالَ: حديثٌ حَسَنٌ.

1118. హాజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) ఎప్పుడైనా జుహ్ర్‌కు ముందు నాలుగు రకాతులు చేయలేకపోతే జుహ్ర్ తర్వాత వాటిని నెరవేర్చేవారు. *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

200వ అధ్యాయం

٢٠٠ ـ بَابُ سُنَّةِ الْعَصْرِ

అస్ర్‌కు సంబంధించిన సున్నత్‌లు

١١١٩ ـ عَنْ عَلِيِّ بنِ أبي طَالِبٍ رضيَ اللهُ عَنْهُ قالَ: كانَ النَّبِيُّ ﷺ يُصَلِّي قَبْلَ العَصْرِ أَرْبَعَ رَكَعَاتٍ، يَفْصِلُ بَيْنَهُنَّ بِالتَّسْلِيمِ عَلى المَلائِكَةِ المُقَرَّبِينَ، وَمَنْ تَبِعَهُمْ مِنَ المُسْلِمِينَ وَالمُؤْمِنِينَ. رواه الترمذي وَقَالَ: حديثٌ حَسَنٌ.

1119. హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) అస్ర్ నమాజుకు ముందు నాలుగు రకాతులు చేసేవారు. సన్నిహితంగా ఉండే దైవదూతలు, వారిని అనుసరించే ముస్లింలు, విశ్వాసులకు సలాం చేసి వాటిని వేరుపరిచేవారు.

(తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాటిని సలాంతో వేరుపరచేవారంటే రెండేసి రకాతుల చొప్పున నాలుగు రకాతులు చేసేవారని భావం. దైవదూతల మాదిరిగా విశ్వాసులు కూడా దేవుని ఏకత్వాన్ని, ఆయన గొప్పదనాన్ని విశ్వసిస్తారు కనుక వారిని దైవదూతల్ని అనుసరించేవారని చెప్పబడింది.

١١٢٠ ـ وَعَن ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قالَ: «رَحِمَ اللهُ امْرَأً صلَّى قَبْلَ العَصْرِ أَرْبعاً». رَوَاهُ أَبو داود، والترمذي وقالَ: حديثٌ حَسَنٌ.

1120. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "అస్ర్‌కు ముందు నాలుగు రకాతులు చేసేవారిని దేవుడు కరుణించుగాక!"అని దీవించారు. *(అబూదావూద్, తిర్మిజీ- హసన్)*

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు హదీసులో వివరించబడిన దైవప్రవక్త ఆచరణకు అనుగుణంగా ఆ నాలుగు రకాతులను రెండేసి రకాతుల చొప్పున చేయవచ్చు. వీలైతే నాలుగు రకాతుల్ని

ఒకే సలాంతో కూడా నెరవేర్చవచ్చు. రెండు పద్ధతులూ సరైనవే. అయినప్పటికీ కొంతమంది తొలిపద్ధతి ప్రకారం చేయటమే ఉత్తమమని భావిస్తున్నారు. అస్రకు ముందు చేసే సున్నత్ నమాజును పండితులు 'గైర్ ముఅక్కదా'గా పేర్కొన్నారు. ఏది ఏమైనా ఆ నమాజు చేసినవారిని దైవప్రవక్త ఆశీర్వదించటం దాని ప్రాముఖ్యతను తెలియజేస్తోంది.

١١٢١ - وعنْ عليِّ بنِ أَبي طالبٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبيَّ ﷺ كانَ يُصلِّي قَبْلَ العَصْرِ رَكْعَتَيْنِ. رَوَاهُ أَبو داود بإسنادٍ صحيحٍ.

1121. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) అస్రకు ముందు రెండు రకాతులు చేసేవారు. *(అబూదావూద్, ఆధారాలు దృఢమైనవి)*

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దీని ద్వారా అస్రకు ముందు సున్నత్ నమాజు రెండు రకాతులు కూడా చేయవచ్చని బోధపడుతోంది. కాని షేఖ్ అల్‌బానీ గారు ఈ హదీసులోని 'రెండు రకాతులు' అనే పదం అరుదైనదనీ (షాజ్ అనీ), ఇది నాలుగు రకాతుల ప్రస్తావన ఉన్న విశ్వసనీయమైన హదీసులతో విభేదిస్తోందని అంటున్నారు. కనుక అస్రకు ముందు సున్నత్ నాలుగు రకాతులు చేయటం ఎందుకైనా మంచిది.

201 వ అధ్యాయం

٢٠١ ـ بَابُ سُنَّةِ الْمَغْرِبِ بَعْدَهَا وَقَبْلَهَا

మగ్రిబ్‌కు ముందు, దాని తర్వాత చేయబడే సున్నత్‌లు

تَقَدَّمَ في هذه الأبواب حديثُ ابنِ عُمَرَ، وَحديثُ عائشةَ، وَهما صَحيحانِ أنَّ النبيَّ ﷺ كانَ يُصلِّي بَعْدَ المغربِ رَكعَتَيْنِ.

క్రితం అధ్యాయాల్లో హజ్రత్ ఇబ్నె ఉమర్ మరియు ఆయిషా (రజి)లు వివరించిన ప్రామాణిక హదీసుల ద్వారా దైవప్రవక్త (సల్లం) మగ్రిబ్ తర్వాత రెండు రకాతులు చేసేవారని తెలుస్తోంది.

١١٢٢ ـ وَعَنْ عَبْدِ اللهِ بنِ مُغَفَّلٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبيِّ ﷺ قالَ: «صَلُّوا قَبْلَ المَغرِبِ» قَالَ في الثَّالثَة: «لِمَنْ شَاءَ» رواه البخاري.

1122. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) "మగ్రిబ్‌కు ముందు నమాజ్ చేయండి" అని (మూడుసార్లు) అన్నారు. మూడోసారి 'చేయదలచిన వారు' అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మగ్రిబ్ అజాన్ తర్వాత ఫర్జ్ నమాజ్‌కు ముందు రెండు రకాతుల సున్నత్ నమాజ్ చేయటం అభిలషణీయం. ఎన్నో ఇతర హదీసులు కూడా ఈ విషయాన్ని సమర్థిస్తున్నాయి. వాస్తవానికి ఈ నమాజు గైర్ ముఅక్కదా అయినప్పటికీ దైవప్రవక్త (సల్లం) దాన్ని నెరవేర్చమని మూడుసార్లు తాకీదు చేయటం ద్వారా దాని ప్రాముఖ్యత వెల్లడౌతోంది. మొత్తానికి ఈ నమాజు చేయటం అభిలషణీయం అన్న విషయంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు. రాబోయే హదీసులు ఈ విషయాన్ని మరింతగా నొక్కి వక్కాణిస్తునాయి.

١١٢٣ ـ وعن أَنسٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: لَقَدْ رَأَيتُ كِبَارَ أَصحابِ رسولِ

1123. హజ్రత్ అనస్ (రజి) కథనం: నేను దైవప్రవక్త సహచరుల్లో గొప్ప గొప్ప వారిని చూశాను. వారు మగ్రిబ్

الله ﷺ يَبْتَدِرُونَ السَّوَارِيَ عندَ المغربِ. رواه البخاري.

వేళ మస్జిద్ స్తంభాల దగ్గరికి వెళ్ళటానికి తొందరపడేవారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త సహచరులు మగ్రిబ్ వేళ ఫర్జ్‌కు ముందు మస్జిద్ నిట్టాడులను 'సుత్రా'గా చేసుకొని రెండు రకాతుల నమాజ్ చేసేవారు. అయితే మస్జిద్‌లో సహచరులందరికీ చాలినన్ని నిట్టాడులు ఉండేవికావు. అందుకని వారు నిట్టాడుల కోసం పరస్పరం పోటీ పడేవారు. ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే, మస్జిద్‌లో నఫిల్ లేక సున్నత్ నమాజులు చేసేటప్పుడు ఎదురుగా ఏదయినా వస్తువు అడ్డం 'సుత్రా' పెట్టుకోవటం అవసరం. సుత్రా లేకుండా సాధారణంగా జనం నడిచే దారిలో నమాజుకు ఉపక్రమించకూడదు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మసలుకోవాలి.

١١٢٤ ـ وَعَنْهُ قَالَ: كُنَّا نُصَلِّي عَلى عَهدِ رسولِ اللهِ ﷺ رَكْعَتَيْنِ بَعْدَ غُروبِ الشَّمسِ قَبلَ المَغرِبِ، فَقيلَ: أَكَانَ رسولُ اللهِ ﷺ صَلَّاهُمَا؟ قالَ: كانَ يَرانَا نُصَلِّيهِمَا فَلَمْ يَأْمُرْنَا وَلَمْ يَنْهَنَا. رَوَاهُ مُسْلِمٌ.

1124. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాలంలో మేము సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ఫర్జ్‌కు ముందు రెండు రకాతులు చేసే వారము.

అనస్ (రజి) ఈ హదీసును వివరిస్తున్న ప్పుడు ఎవరో ఆయన్ని "మరి దైవప్రవక్త (సల్లం) కూడా చేసేవారా?" అని అడగ్గా, 'మేము ఆ రెండు రకాతులు చేస్తుండగా ఆయన మమ్మల్ని చూసే వారు. అయితే ఆయన మమ్మల్ని చేయమని ఆజ్ఞాపించేవారు కాదు. వద్దని వారించేవారు కూడా కాదు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా దైవప్రవక్త సహచరులు మగ్రిబ్ ఫర్జ్‌కు ముందు రెండు రకాతులు,

అది కూడా దైవప్రవక్త సమక్షంలోనే చేసేవారని తెలుస్తోంది. అయితే హజ్రత్ అనస్ (రజి) ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) ఈ విషయంలో తటస్థ వైఖరిని అవలంబించారనీ, దీని గురించి ఆయన ఆజ్ఞాపించేవారు కాదనీ, దాన్ని వారించేవారు కూడా కాదనీ అభిప్రాయపడ్డారు. ఇది ఆయన అభిప్రాయం మాత్రమే. ఎందుకంటే ఇంతకు ముందు వచ్చిన హదీసుల్లో దైవప్రవక్త (సల్లం) మగ్రిబ్‌కు ముందు నమాజు చేయమని మూడుసార్లు తాకీదు చేసి మరీ ఆదేశించారని చెప్పబడింది. బహుశా హజ్రత్ అనస్ (రజి) గారికి ఈ హదీసు గురించి తెలిసి ఉండకపోవచ్చు. అందుకే ఆయన ఆ విధంగా అభిప్రాయపడ్డారు.

١١٢٥ ـ وعنه قَالَ: كُنَّا بِالمَدِينَةِ فَإِذَا أَذَّنَ المُؤَذِّنُ لِصَلاةِ المَغرِبِ، ابْتَدَرُوا السَّوَارِيَ، فَرَكَعُوا رَكْعَتَيْنِ، حَتَّى إِنَّ الرَّجُلَ الغَرِيبَ لَيَدْخُلُ المَسْجِدَ فَيَحْسَبُ أَنَّ الصَّلاةَ قَدْ صُلِّيَتْ مِنْ كَثْرَةِ مَنْ يُصَلِّيهِمَا. رَوَاه مُسْلِمٌ.

1125. హజ్రత్ అనస్(రజి) కథనం: మేము మదీనాలో ఉన్నప్పుడు ముఅజ్జిన్ మగ్రిబ్ నమాజ్ కోసం అజాన్ ఇవ్వగానే ప్రజలు (మస్జిద్) నిట్టాడుల కోసం పోటీపడేవారు. ఆ తర్వాత రెండు రకాతుల నమాజ్ చేసే వారు. వారు ఆ నమాజ్ ఎంత ఎక్కువగా చేసేవారంటే, క్రొత్త వ్యక్తి ఎవరయినా మస్జిద్‌కు వస్తే వారి వాలకం చూసి ఫర్జ్ నమాజ్ అయి పోయిందేమో (ప్రజలు ఆ తర్వాతి సున్నత్ నమాజులు చేసుకుంటున్నారేమో) ననుకుంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

మొత్తానికి పై హదీసుల ద్వారా బోధపడేదేమిటంటే దైవప్రవక్త సహచరులు మస్జిదె నబవీలో మగ్రిబ్ వేళ ఫర్జ్ నమాజ్‌కు ముందు రెండు రకాతుల నఫిల్ నమాజును ఆనవాయితీగా చేసేవారు. అయినప్పటికీ ఆ నమాజు సున్నతె గైర్ ముఅక్కదాగానే పరిగణించబడుతుంది. ఫర్జ్ తర్వాత చేసే రెండు రకాతులు మాత్రం 'సున్నతె ముఅక్కదా'గా పరిగణించబడతాయి.

202 వ అధ్యాయం

٢٠٢ ـ بَابُ سُنَّةِ الْعِشَاءِ بَعْدَهَا وَقَبْلَهَا

ఇషాకు ముందు, ఆ తర్వాత చేయబడే సున్నత్ నమాజుల వివరణ

فيه حديثُ ابنِ عُمَرَ السَّابِقُ: صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ رَكعَتَيْنِ بَعْدَ العِشَاءِ، وَحديثُ عبدِ اللهِ بنِ مُغَفَّلٍ: «بَيْنَ كُلِّ أَذَانَيْنِ صَلاةٌ» مُتَّفَقٌ عَلَيهِ. كما سَبَقَ.

ఇంతకు ముందు ఇబ్నె ఉమర్ (రజి) వివరించిన, 'నేను దైవప్రవక్త (సల్లం) వెంట ఇషా తర్వాత రెండు రకాతులు చేశానన్న హదీసు, అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ (రజి) గారి, "ప్రతి రెండు అజాన్‌ల మధ్య ఒక నమాజు ఉంది" అన్న (బుఖారీ, ముస్లిం) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

ముఖ్యాంశాలు

ఇషా నమాజ్ వేళ దైవప్రవక్త (సల్లం) చేసినది, ఆయన ప్రియ సహచరులు యావత్తు ముహమ్మదీయ సమాజానికి తెలిపినది నాలుగు రకాతుల ఫర్జ్ మరియు ఆ తర్వాత రెండు రకాతుల సున్నత్ మాత్రమే. ఇక్కడ విత్ర్ నమాజ్ గురించి వివరించబడలేదు. దానిక్కారణం దైవప్రవక్త (సల్లం) సాధారణంగా తహజ్జుద్‌తోపాటు విత్ర్ నమాజ్ చేసేవారు. ఆ మూడు రకాతుల విత్ర్ కలుపుకున్నా ఇషా వేళ మొత్తం తొమ్మిది రకాతులే అవుతాయి. కాని తెలిసో తెలియకో ప్రజలు ఇషావేళ పదిహేడు రకాతులు సృష్టించుకున్నారు. అది విని సామాన్య జనం, అసలు నమాజ్ చేయటానికే జంకుతున్నారు. ప్రజలకు గనక దైవప్రవక్త విధానాన్ని అనుసరించి ఇషా నమాజు మొత్తం తొమ్మిది రకాతులేనని చెబితే వారు నమాజ్ గురించి, ముఖ్యంగా ఇషా నమాజ్ గురించి ఎన్నటికీ భయపడరేమో!

203 వ అధ్యాయం

٢٠٣ ـ بَابُ سُنَّةِ الْجُمُعَةِ

జుమా నమాజ్ వేళ చేయబడే సున్నత్‌లు

١١٢٦ ـ فيه حديثُ ابنِ عُمَرَ السَّابِقُ أَنَّهُ صَلَّى مَعَ النَّبِيِّ ﷺ رَكعَتَيْنِ بَعْدَ الجُمُعَةِ. متفقٌ عليه.

1126. ఇంతకు ముందు ఇబ్నె ఉమర్ (రజి) వివరించిన "దైవప్రవక్త (సల్లం) వెంట నేను జుమా తర్వాత రెండు రకాతుల నమాజ్ చేశానన్న" (బుఖారీ-ముస్లిం) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

ముఖ్యాంశాలు

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ అధ్యాయంలో జుమా తర్వాత ఎన్ని రకాతుల నమాజ్ చేయాలనే విషయం గురించి వివరిస్తున్నారు. రాబోవు రెండు హదీసుల్లో దానిగురించి ఇంకా వివరంగా విశదీకరిస్తారు. ఇకపోతే జుమాకు ముందు ఎన్ని రకాతులు చేయాలి? అనే విషయమై హదీసుల ద్వారా బోధపడేదేమిటంటే, జుమా నమాజ్ కోసం మస్జిద్‌కు వచ్చే వ్యక్తి రెండు రకాతులు చేసిన తర్వాతగాని కూర్చోకూడదు. ఆఖరికి ఖుత్బా (ప్రసంగం) సమయంలో వచ్చినాసరే, సంక్షిప్తంగానయినా రెండు రకాతులు చేసుకోవాలని దైవప్రవక్త (సల్లం) ఆదేశించారు. అయితే ప్రసంగానికి ముందు రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజ్ తర్వాత రెండేసి రకాతుల చొప్పున నఫిల్ నమాజు ఎన్ని రకాతులైనా చేసుకోవచ్చు.

١١٢٧ ـ وعَنْ أَبي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «إذا صَلَّى أَحَدُكُمُ الجُمُعَةَ، فَلْيُصَلِّ بَعْدَهَا أَرْبَعاً» رواه مسلم.

1127. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా జుమా తర్వాత నాలుగు రకాతుల నమాజ్ చేసుకోవాలి.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

١١٢٨ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ كانَ لا يُصَلِّي بَعْدَ الجُمُعَةِ حَتَّى يَنْصَرِفَ، فَيُصَلِّي رَكْعَتَيْنِ في بَيْتِهِ، رواه مسلم.

1128. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) జుమా తర్వాత (మస్జిద్‌లో) ఎలాంటి నమాజ్ చేసేవారు కాదు. మస్జిద్ నుండి తిరిగి వెళ్ళిన తర్వాతే ఇంట్లో రెండు రకాతులు చేసేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక హదీసులో జుమా తర్వాత నాలుగు రకాతులు చేయాలనీ, మరో హదీసులో రెండు రకాతులు చేయాలని చెప్పబడింది. దీనిద్వారా రెండు పద్ధతులూ సరైనవేనని బోధపడుతోంది. కొంతమంది పండితులు ఈ రెండు హదీసుల్ని సమన్వయ పరచటానికి ప్రయత్నించారు. జుమా తర్వాత మస్జిద్‌లోనే నమాజ్ చేయదలచుకునేవారు నాలుగు రకాతులు చేయాలనీ, ఇంట్లో చేసేవారు రెండు రకాతులు చేసుకుంటే సరిపోతుందని అభిప్రాయపడ్డారు.

ఇకపోతే నాలుగు రకాతుల నమాజును ఏ విధంగా చేయాలి? ఈ విషయంలో కూడా రెండు అభిప్రాయాలున్నాయి. ఒక విధానం నాలుగు రకాతులు ఒకే సలాంతో చేయాలనీ, మరొక విధానం రెండేసి రకాతుల చొప్పున చేయాలని. రెండు పద్ధతులూ సమ్మతమైనవే. అయితే రెండేసి రకాతుల చొప్పున చేసుకోవటమే ఉత్తమం. ఎందుకంటే ఒక ప్రామాణిక హదీసులో రాత్రి మరియు పగటిపూట నఫిల్ నమాజులు రెండేసి రకాతులు చేయాలని చెప్పబడింది. ఇమామ్ బుఖారీ (రహ్మాలై) కూడా తన గ్రంథంలో "రాత్రి మరియు పగటి పూట (నఫిల్) నమాజులు రెండేసి రకాతులే" అనే శీర్షికతో ఒక అధ్యాయాన్ని ఏర్పరచారు.

204 వ అధ్యాయం

٢٠٤ - بَابُ اسْتِحْبَابِ جَعْلِ النَّوَافِلِ فِي الْبَيْتِ سَوَاءٌ الرَّاتِبَةُ وَغَيْرُهَا، وَالأَمْرِ بِالتَّحَوُّلِ لِلنَّافِلَةِ مِنْ مَوْضِعِ الْفَرِيضَةِ أَوِ الْفَصْلِ بَيْنَهُمَا بِكَلَامٍ

ముఅక్కదాలైనా, గైర్ ముఅక్కదాలైనా నఫిల్ నమాజులను ఇంట్లో చేయడమే అభిలషణీయమైన పద్ధతి, ఫర్జ్ తర్వాత నఫిల్ కోసం స్థలం మార్చాలి, లేదా కనీసం మాటలతోనయినా వాటి మధ్య కాస్త వ్యవధినివ్వాలి

١١٢٩ - عَنْ زيدِ بنِ ثابتٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «صَلُّوا أَيُّهَا النَّاسُ في بُيُوتِكُمْ؛ فَإِنَّ أَفْضَلَ الصَّلاةِ صَلاةُ المَرْءِ في بَيْتِهِ إِلَّا المَكْتُوبَةَ» متفقٌ عليه.

1129. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రజలారా! మీరు మీ ఇండ్లల్లో (కూడా) నమాజ్ చేస్తూ ఉండండి. పురుషుని నమాజుల్లో ఇంట్లో చేసుకునే నమాజే అత్యుత్తమమైనది- ఒక్క ఫర్జ్ నమాజ్ తప్ప!

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫర్జ్ నమాజును మస్జిద్‌లో సామూహికంగా నెరవేర్చవలసి ఉంటుంది. ఇకపోతే మిగిలిన సున్నత్, నఫిల్ నమాజులను ఇంట్లో, మస్జిద్‌లో ఎక్కడైనా చేసుకోవచ్చు. అయితే వాటిని ఇంట్లో చేసుకోవటమే ఉత్తమం. పై హదీసులో సున్నత్, నఫిల్ నమాజులను ఇంట్లో చేసుకోవాలని ఆదేశించబడింది. నఫిల్ నమాజులను ఇంట్లో చేసే వ్యక్తి ప్రదర్శనా బుద్ధితోగాక చిత్తశుద్ధితో చేస్తాడు. అంతేకాదు, దానివల్ల ఇంట్లో శుభం కూడా అవతరిస్తుంది.

١١٣٠ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قالَ: «اجْعَلُوا مِنْ صَلاتِكُمْ في بُيُوتِكُمْ، وَلا تَتَّخِذُوهَا قُبُوراً» متفقٌ عليه.

1130. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ నమాజుల్లో కొన్నింటిని మీ ఇండ్ల కొరకు ప్రత్యేకించుకోండి. వాటిని (అనగా మీ ఇండ్లను) శ్మశానాలుగా చేసుకోకండి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

'కొన్నింటిని' అంటే నఫిల్ మరియు సున్నత్ నమాజులని భావం. ఇంట్లో నమాజ్ చేయకపోతే ఆ ఇల్లు శ్మశానంలా తయారవుతుంది. శ్మశానాల్లో ఆచరణ, ఆరాధనలు జరగవు. అలాగే ఇండ్లల్లో నమాజ్ చేయకపోతే ఆ ఇంటి మనుషుల్లో కూడా ఆచరణ, ఆరాధనా భావాలు సమసిపోతాయని ఈ హదీసు చూచాయగా హెచ్చరిస్తోంది.

١١٣١ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إِذَا قَضَى أَحَدُكُمْ صَلاتَهُ في مَسْجِدِهِ؛ فَلْيَجْعَلْ لِبَيْتِهِ نَصِيباً مِنْ صَلاتِهِ؛ فَإِنَّ اللهَ جَاعِلٌ في بَيْتِهِ مِنْ صَلاتِهِ خَيْراً» رواه مسلم.

1131. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా మస్జిద్‌లో నమాజ్ చేసుకుంటే అందులో కొంతభాగాన్ని తమ ఇంటి కొరకు కూడా ఉంచుకోవాలి. నిస్సం దేహంగా అతని నమాజు మూలంగా దేవుడు అతని ఇంట్లో శుభాన్ని అవతరింపజేస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٣٢ - وَعَنْ عُمَرَ بنِ عَطَاءٍ أَنَّ نَافِعَ بنَ جُبَيْرٍ أَرْسَلَهُ إلى السَّائِبِ ابْنِ أُخْتِ نمرٍ يَسْأَلُهُ عَنْ شَيْءٍ رَآهُ مِنْهُ مُعَاوِيَةُ في الصَّلاةِ فَقَالَ: نَعَمْ صَلَّيْتُ مَعَهُ الجُمُعَةَ في

1132. హజ్రత్ ఉమర్ బిన్ అతా కథనం: నాఫే బిన్ జుబైర్ గారు తన నమాజులో హజ్రత్ ముఆవియా (రజి) గారు చూసి (తనను మందలించి)న విషయం గురించి సాయిబ్ బిన్ ఉఖ్తె నమర్ (రజి)ని అడిగిరమ్మని నన్ను

المَقْصُورَةِ، فَلَمَّا سَلَّمَ الإِمَامُ، قُمْتُ فِي مَقَامِي، فَصَلَّيْتُ، فَلَمَّا دَخَلَ أَرْسَلَ إِلَيَّ فقال: لا تَعُدْ لِمَا فَعَلْتَ: إِذا صَلَّيْتَ الجُمُعَةَ، فَلا تَصِلْهَا بِصَلاةٍ حَتَّى تَتَكَلَّمَ أَوْ تَخْرُجَ؛ فَإِنَّ رسولَ اللهِ ﷺ أَمَرَنَا بِذلكَ، أَنْ لا نُوصِلَ صَلاةً بِصَلاةٍ حَتَّى نَتَكَلَّمَ أَوْ نَخْرُجَ. رواه مسلم.

పంపించారు. ఆ సందర్భంగా ఆయన ఇలా అన్నారు:

"ఔను..నేను ముఆవియాతో పాటు మక్‌సూరాలో నమాజ్ చేశాను. ఇమామ్ సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత నేను ఫర్జ్ చేసిన స్థలంలోనే నిలబడి (సున్నత్) నమాజ్ చేశాను. ఇంటికెళ్ళిన తర్వాత ముఆవియా గారు నన్ను తన వద్దకు పిలిపించి, 'నువ్వు ఈ రోజు చేసినట్లు ఇంకెప్పుడూ చేయకు. జుమా నమాజ్ చేసిన తర్వాత ఎవరితోనయినా మాట్లాడనంత వరకు, అక్కడి నుండి కదలనంత వరకు (అంటే స్థలం మార్చుకోనంత వరకు) ఏ ఇతర నమాజూ చేయకు. ఎందుకంటే మనం ఒక నమాజు చేసిన తర్వాత మాట్లాడనంత వరకు లేదా అక్కడి నుండి వెడలనంతవరకు వేరొక నమాజును దాంతో కలపకూడదని దైవప్రవక్త (సల్లం) ఆజ్ఞాపించారు' అని చెప్పారు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

'మక్‌సూరహ్' అంటే మస్జిద్ మూలలో తయారు చేయబడిన ఓ చిన్న కుటీరం లాంటిది. ఆ రోజుల్లో రాజులు, అధికారులు తమ రక్షణ నిమిత్తం అలాంటి కుటీరాలు నిర్మించుకునేవారు. వాటిలోనుంచే ప్రజలతోపాటు సామూహికంగా నమాజ్ చేసేవారు. హదీసులో పేర్కొనబడిన సంఘటన జుమా నమాజుకు సంబంధించినది కాబట్టి ముఆవియా (రజి)గారు ప్రత్యేకంగా జుమా గురించే ప్రస్తావించారు. వాస్తవానికి ప్రతి ఫర్జ్ నమాజు అనంతరం అదే పద్ధతిని అవలంబించాలి. మాట్లాడటం ద్వారాగాని, స్థలం మార్చిగాని, మస్జిద్ నుండి బయటికి లేక ఇంటికి వెళ్ళటం ద్వారాగాని ఫర్జ్ నఫిల్ నమాజుల మధ్య వ్యవధినివ్వాలి.

205 వ అధ్యాయం

٢٠٥ ـ بَابُ الْحَثِّ عَلَى صَلاَةِ الْوِتْرِ وَبَيَانِ أَنَّهُ سُنَّةٌ مُتَأَكِّدَةٌ وَبَيَانِ وَقْتِهِ

విత్ర్ నమాజ్ చేయమని ప్రోత్సాహం, ఇంకా అది సున్నతె ముఅక్కదా అనే విషయం గురించి, దాని వ్యవధి గురించి

١١٣٣ ـ عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: الوِتْرُ لَيْسَ بِحَتْمٍ كَصَلاَةِ المَكْتُوبَةِ، وَلَكِنْ سَنَّ رسولُ اللهِ ﷺ قالَ: «إِنَّ اللهَ وِتْرٌ يُحِبُّ الوِتْرَ، فَأَوْتِرُوا يَا أَهْلَ القُرْآنِ». رواه أبو داودَ والترمذي وقَالَ: حديثٌ حسنٌ.

1133. హజ్రత్ అలీ (రజి) కథనం: విత్ర్ నమాజు ఫర్జ్ నమాజు మాదిరిగా తప్పని సరిగా పాటించవలసింది కాదు. వాస్తవానికి దైవప్రవక్త (సల్లం) దీనికి శ్రీకారం చుట్టారు. (అంటే ఇది సున్నత్). ఆయన ఈ విధంగా ప్రవచించారు: నిస్సందేహంగా దేవుడు బేసి సంఖ్యలో ఉన్నాడు. బేసిని ప్రేమిస్తాడు. కనుక ఖుర్ఆన్ (గ్రంథంగల) ప్రజలారా! బేసి సంఖ్యలో నమాజ్ చేయండి.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్, సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'విత్ర్' అంటే బేసి అని అర్థం. అల్లాహ్ బేసిసంఖ్యలో ఉన్నాడంటే తన అస్తిత్వం, గుణగణాల రీత్యా దేవుడు ఒక్కడేనని భావం. ఆయన అస్తిత్వంలో ద్వైత్వాన్ని ఊహించటం కూడా సమ్మతం కాదు. అదే విధంగా విత్ర్ నమాజులో ఒకటి లేక మూడు లేక ఐదు లేక ఏడు మొదలగు రకాతులు చేయబడతాయి. కనుక ఆ నమాజుకు విత్ర్ (బేసి) నమాజ్ అని పిలుస్తారు. ఈ నమాజును రెండు, నాలుగు, ఆరు రకాతుల్లో చేయడం ధర్మసమ్మతం కాదు. ఈ హదీసు ద్వారా విత్ర్ నమాజు-ఫర్జ్, వాజిబ్ నమాజుల్లాంటి నమాజ్ కాదనీ, అది కేవలం సున్నతె ముఅక్కదా మాత్రమేనని బోధపడుతోంది. అయినప్పటికీ ఈ నమాజు పట్ల అశ్రద్ధ వహించటం, నిర్లక్ష్యం చేయటం ఎంతమాత్రం సమంజసం కాదు. దైవప్రవక్త సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయటం ఒక విశ్వాసికి ఎంత మాత్రం శోభించదు.

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) తన సహచరుల్ని ఖుర్ఆన్ ప్రజలారా! (అహ్లె ఖుర్ఆన్!) అని సంబోధించారు. అహ్లె ఖుర్ఆన్ అంటే, వారు హదీసుల్ని నమ్మేవారు కారని అర్థం ఎంతమాత్రం కాదు. వారు ఇస్లామీయ షరీఅత్‌ను అనుసరించేవారని భావం. ఖుర్ఆన్ హదీసుల సమాహారమే ఇస్లామీయ షరీఅతు. ఖుర్ఆన్ ఒక్కటే పరిపూర్ణ ఇస్లామీయ షరీఅత్ కాజాలదు. ఆధునిక యుగంలో ఒక వర్గం వారు తమల్ని తాము ఖుర్ఆన్ ప్రజలుగా చెప్పుకుంటున్నారు. వారు హదీసులను తిరస్కరిస్తారు. అలాంటి వారు వాస్తవానికి ఖుర్ఆన్‌ని కూడా తిరస్కరిస్తున్నారని తెలుసుకోవాలి. ఎందుకంటే ఖుర్ఆన్ హదీసుల మధ్య అవినాభావ సంబంధ ముంది. హదీసులేని ఖుర్ఆన్ ఫల రహితం. ఖుర్ఆన్‌లేని హదీసు మూల రహితం.

١١٣٤ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: مِنْ كُلِّ اللَّيْلِ قَدْ أَوْتَرَ رسولُ اللهِ ﷺ، مِنْ أَوَّلِ اللَّيْلِ، وَمِنْ أَوْسَطِهِ، وَمِنْ آخِرِهِ. وَانْتَهَى وِتْرُهُ إلى السَّحَرِ. متفقٌ عليهِ.

1134. హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) రాత్రి తొలి భాగంలో, మధ్య భాగంలో, చివరి భాగంలో ప్రతి భాగంలోనూ నమాజు చేసేవారు. ఆఖరి రోజుల్లో ఆయన చేసే విత్ర్ నమాజు ఉషోదయం వరకు చేరుకునేది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం- పహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో విత్ర్ నమాజ్ యొక్క సమయం గురించి వివరించబడింది. దాని సమయం ఇషా నమాజ్ అయిపోయిన తర్వాత నుంచి ఉషోదయం వరకు ఉంటుంది. ఈ మధ్యలో విత్ర్ నమాజ్ ఎప్పుడైనా చేసుకోవచ్చు.

١١٣٥ ـ وعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «اجْعَلُوا آخِرَ صَلَاتِكُمْ بِاللَّيْلِ وِتْرًا» متفقٌ عليه.

1135. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీరు విత్ర్ నమాజును రాత్రిపూట చివరి నమాజ్‌గా చేసుకోండి. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'విత్ర్ నమాజును రాత్రిపూట చివరి నమాజ్‌గా చేసుకోండి' అన్న దైవప్రవక్త వారి ఈ

ప్రవచనాన్ని దృష్టిలో పెట్టుకొని కొంతమంది పండితులు విత్ర్ నమాజ్ తర్వాత నఫిల్ నమాజ్ చేయటం సమ్మతం కాదని అభిప్రాయపడ్డారు. అయితే ఇమామ్ నవవీ, మరికొందరు విద్వాంసులు మాత్రం పై హదీసులోని ఆదేశం అనివార్యమేమీ కాదుగాని, అలా చేయటం ఉత్తమ పద్ధతి అని వివరించారు. ఎందుకంటే స్వయంగా దైవప్రవక్త (సల్లం) విత్ర్ నమాజ్ అనంతరం రెండు రకాతుల నఫిల్ నమాజు చేశారని ప్రామాణికమైన హదీసుల ద్వారా బోధపడుతోంది. అందుకని పై హదీసు దృష్ట్యా ఎవరైనా విత్ర్ నమాజును తమ ఆఖరి నమాజుగా చేసుకుంటే చాలా మంచిది. ఒకవేళ ఎవరైనా విత్ర్ తర్వాత రెండు రకాతుల నఫిల్ నమాజు చేసుకున్నా అందులో ఎలాంటి తప్పులేదు (మిర్‌ఆతుల్ మఫాతీహ్).

షేఖ్ అల్‌బానీ ఇబ్నె ఖుజైమాగారి ఒక ఉల్లేఖనాన్ని నకలు చేశారు. అందులో దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారని ఉంది- 'మీలో ఎవరైనా విత్ర్ నమాజు తర్వాత రెండు రకాతుల నఫిల్ నమాజు చేసుకుంటే వారు ఖియాములైల్ (తహజ్జుద్) చేసినట్లే'. ఈ హదీసుని నకలు చేసిన తర్వాత అల్‌బానీగారు ఇలా రాశారు: విత్ర్ తర్వాత రెండు రకాతుల నమాజ్ చేసే విషయమై నేను చాలా కాలం నుండి తటస్థవైఖరిని అవలంబిస్తూ వచ్చాను. అయితే ఈ హదీసును చూసినప్పటి నుంచి నేను కూడా దాన్ని ఆచరించటం ప్రారంభించాను. అంతేకాదు, 'విత్ర్ నమాజును రాత్రిపూట మీ చివరి నమాజ్‌గా చేసుకోండి' అన్న ప్రవచనంలోని ఆదేశం అనివార్యమైనది (వాజిబ్) కాదనీ, అది కేవలం ముస్తహబ్ (ఉత్తమ పద్ధతి) మాత్రమేనని కూడా అర్థం చేసుకోగలిగాను (అల్‌బానీగారి రిసాలయె ఖియామె రమజాన్). ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే విత్ర్ నమాజును రాత్రిపూట ఆఖరి సమయంలో చేయటం ఉత్తమం. అయితే ప్రతిరోజూ అలవాటుగా నిద్రలేచి తహజ్జుద్ నమాజ్ చేసేవారికే ఈ ఆదేశం వర్తిస్తుంది. సామాన్య ప్రజలు ఇషా నమాజ్‌తో పాటే విత్ర్ చేసుకోవటం మంచిది. లేకపోతే గాఢ నిద్ర మూలంగా అసలు నమాజ్ తప్పిపోయే ప్రమాదముంది.

١١٣٦ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «أَوْتِرُوا قَبْلَ أَنْ تُصْبِحُوا». رواه مسلم.

1136. హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తెల్లవారక ముందే విత్ర్ నమాజు చేసుకోండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٣٧ ـ وعن عائشةَ رضيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ كانَ يُصَلِّي صَلاتَهُ بِاللَّيْلِ، وَهِيَ مُعْتَرِضَةٌ بَيْنَ يَدَيْهِ، فَإِذا بَقِيَ الوِتْرُ، أَيْقَظَهَا فَأَوْتَرَتْ. رواه مسلم. وفي

1137. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) రాత్రి (తహజ్జుద్) నమాజు చేసుకునేటప్పుడు, తను ఆయన ముందు పడుకొని ఉండేది. ఆఖరికి విత్ర్ నమాజ్ మిగిలి ఉందనగా ఆయన తనని నిద్రలేపేవారు. అప్పుడు తను

وفي رواية له: فَإذا بَقِيَ الوترُ قالَ: «قُومِي فَأَوْتِرِي يَاعَائِشَةُ».

కూడా విత్ర్ నమాజ్ చేసేది. (ముస్లిం) ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం విత్ర్ నమాజ్ మిగిలి ఉందనగా ఆయన తనను ఉద్దేశ్యించి, "ఆయిషా! లే, లేచి విత్ర్ చేసుకో" అని చెప్పేవారు.

(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) నమాజ్ చేస్తున్న వారి ముందు ఎవరైనా పడుకొని ఉన్నా దానివల్ల వారి నమాజ్‌కు ఎలాంటి హాని జరగదు. 2) రాత్రిపూట నఫిల్ మొదలగు నమాజులు చేయటం కోసం ఇంట్లోవారిని నిద్రలేపటం అభిలషణీయం. 3) రాత్రి చివరిభాగంలో నిద్రలేచి కేవలం విత్ర్ నమాజ్ అయినా చేసుకోవచ్చు.

١١٣٨ - وعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «بَادِرُوا الصُّبْحَ بِالوِتْرِ». رَوَاهُ أبو داود والترمذي وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1138. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తెల్లవారక ముందే విత్ర్ నమాజ్ చేయటం కోసం తొందరపడండి. (అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం- సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయం)

١١٣٩ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ، قالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «مَنْ خَافَ أَنْ لا يَقُومَ مِنْ آخِرِ اللَّيْلِ؛ فَلْيُوتِرْ أَوَّلَهُ، وَمَنْ طَمِعَ أَنْ يَقُومَ آخِرَهُ، فَلْيُوتِرْ آخِرَ اللَّيْلِ، فَإِنَّ صَلاةَ آخِرِ اللَّيْلِ مَشْهُودَةٌ، وَذٰلِكَ أَفْضَلُ». رواه مسلم.

1139. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రాత్రి చివరివేళలో నిద్ర లేవలేమని భయమున్నవారు తొలివేళ లోనే విత్ర్ నమాజ్ చేసుకోవాలి. రాత్రి చివరివేళలో నిద్రలేవగలమని నమ్మక మున్న వారు చివరివేళలోనే విత్ర్ చేసుకోవాలి. ఎందుకంటే రాత్రి చివరి వేళ చేసే నమాజ్‌కు దైవదూతలు హాజరవుతారు. కనుక అలా చేయటం ఉత్తమం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

206 వ అధ్యాయం

٢٠٦ - بَابُ فَضْلِ صَلاَةِ الضُّحَى وَبَيَانِ أَقَلِّهَا وَأَكْثَرِهَا وَأَوْسَطِهَا، وَالْحَثُّ عَلَى الْمُحَافَظَةِ عَلَيْهَا

చాష్త్ నమాజ్ ఘనత, దాని రకాతుల కనిష్ట, గరిష్ట, మధ్యమ సంఖ్య, దాన్ని క్రమం తప్పకుండా చేస్తూ ఉండమని ప్రోత్సహించటం గురించి

١١٤٠ - عَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَوْصَانِي خَلِيلِي ﷺ بِصِيَامِ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ، وَرَكْعَتَيِ الضُّحَى، وَأَنْ أُوتِرَ قَبْلَ أَنْ أَرْقُدَ» متفقٌ عليه. والإِيتَارُ قَبْلَ النَّومِ إِنَّمَا يُسْتَحَبُّ لِمَنْ لا يَثِقُ بِالاسْتِيقَاظِ آخِرَ اللَّيْلِ، فَإِنْ وَثِقَ، فَآخِرُ اللَّيْلِ أَفْضَلُ.

1140. హాజ్రత్ అబూహురైరా (రజి) కథనం: నా మిత్రులు (ముహమ్మద్ (సల్లం) నాకు హితోపదేశం చేశారు- ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం పాటించమనీ, చాష్త్ వేళ రెండు రకాతుల నమాజ్ చేయమనీ, నిద్ర పోకముందే విత్ర్ నమాజ్ చేసుకోమనీను. (బుఖారీ, ముస్లిం)

నిద్రపోకముందే విత్ర్ నమాజ్ చేయటమనేది రాత్రి చివరి వేళలో నిద్రలేవగలమని నమ్మకం లేనివారికి మాత్రమే అభిలషణీయమైన పద్ధతి. ఒకవేళ నమ్మకముంటే రాత్రి చివరి వేళలో విత్ర్ చేసుకోవటమే ఉత్తమం.

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'హితోపదేశం చేశార'ంటే అర్థం తాకీదు చేశారని. ఎందుకంటే ఫర్జ్ నమాజుల

తోపాటు నఫిల్ నమాజులను కూడా ఆచరించటం దైవసామీప్యాన్ని పొందటానికి అత్యుత్తమమైన మార్గం.

పైన హదీసులో ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం పాటించాలని ఆదేశించబడింది. దానిప్రకారం నెలలో ఎప్పుడైనా మూడ్రోజులు ఉపవాసం ఉండవచ్చు. అయితే పున్నమి దినాల్లో (అంటే చాంద్రమానంలోని 13,14,15 తారీకుల్లో) ఉపవాస ముండటం ఉత్తమం. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) కూడా ఆయా దినాల్లో ఉపవాసం పాటించేవారని హదీసుల ద్వారా బోధపడుతోంది.

١١٤١ - وعَنْ أبي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قالَ: «يُصْبِحُ على كُلِّ سُلامَى مِنْ أَحَدِكُمْ صَدَقَةٌ: فَكُلُّ تَسْبِيحَةٍ صَدَقَةٌ، وكُلُّ تحميدَةٍ صدقةٌ، وكُلُّ تهليلةٍ صدقةٌ، وكُلُّ تكبيرَةٍ صدقةٌ، وأَمْرٌ بالمَعْرُوفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنِ المُنْكَرِ صَدَقَةٌ، وَيُجْزِىء مِنْ ذلكَ رَكْعَتَانِ يَرْكَعُهُما مِنَ الضُّحَى». رواه مسلم.

1141. హజ్రత్ అబూజర్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలోని ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఉదయం తన ఒక్కొక్క కీలుకు బదులుగా సదఖా (దానం) ఇచ్చుకోవలసి ఉంటుంది. (అయితే) ప్రతిసారి **'సుబ్‌హానల్లాహ్'** అని పలకటం సదఖాగా పరిగణించబడుతుంది. ప్రతిసారి **'అల్‌హమ్దు లిల్లాహ్'** అని అనటం కూడా సదఖాయే. ప్రతిసారి **'లా ఇలాహ ఇల్లల్లాహ్'** అని అనటమూ సదఖాయే. ప్రతిసారి 'అల్లాహు అక్బర్' అని అనటం కూడా సదఖాయే. మంచిని గురించి ఆదేశించటం, చెడు నుండి ఆపటం కూడా సదఖాయే. ఎవరైనా వీటన్నిటికీ బదులుగా చాష్త్ వేళ రెండు రకాతుల నమాజ్ చేసినా సరిపోతుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తెల్లవారుజామున మనిషి నిద్రలేచిన తర్వాత తన కీళ్ళన్నీ సురక్షితంగా ఉన్నందుకుగాను అతను దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. దానికి అతి సులువైన మార్గం ఏమిటంటే అనునిత్యం

దైవాన్ని స్తుతిస్తూ, ఆయన పవిత్రతను, గొప్పదనాన్ని కొనియాడుతూ ఉండాలి. హదీసులో పేర్కొనబడిన వచనాలను పలుకుతూ ఉంటే, అవి ఒక్కొక్కటి ఒక్కొక్క సదఖాగా (దానంగా) పరిగణించబడుతుంది. మానవుని దేహంలో మొత్తం 360 కీళ్ళుంటాయి. కనుక ప్రతి మనిషి అన్నిసార్లు తప్పకుండా దైవాన్ని స్తుతించాలి.

పై హదీసులో మనిషి తన దేహంలోని ప్రతి కీలుకు బదులుగా సదఖా (దానం) చెల్లించ వలసి ఉంటుంది అని చెప్పబడింది. వాస్తవానికి సదఖా అంటే అర్థం దానం అని మాత్రమే కాదు. ఈ పదానికి చాలా విస్తృతమైన అర్థం ఉంది. ప్రతి మంచి పని, ప్రతి పుణ్యకార్యం సదఖాగానే పరిగణించబడుతుంది. ఆ విధంగా చూస్తే సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దులిల్లాహ్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటూ దైవధ్యానంలో నిమగ్నులై ఉండటం కూడా దానంగానే పరిగణించబడుతుంది. ప్రజలకు మంచిని గురించి ఆజ్ఞాపించటం, వారిని చెడుల నుండి వారించటం కూడా సదఖాగానే పరిగణించబడుతుంది. అయితే వీటన్నిటికి బదులుగా చాష్త్ వేళ రెండు రకాతుల నమాజ్ చేసుకుంటే అదికూడా దేహంలోని కీళ్ళన్నిటి తరపున సదఖాగా భావింపబడుతుంది. ప్రధానంగా ఈ విషయాన్ని బోధించటానికే ఈ హదీసును సదరు అధ్యాయం క్రింద పొందుపరచటం జరిగింది. దీనిద్వారా చాష్త్‌వేళ చేయబడే రెండు రకాతుల నఫిల్ నమాజు యొక్క ప్రాముఖ్యత వెల్లడౌతున్నది.

١١٤٢ ـ وعَنْ عَائشَةَ رَضِيَ اللهُ عَنْهَا قالتْ: كانَ رسولُ اللهِ ﷺ يُصَلِّي الضُّحَى أَرْبَعاً، وَيَزِيدُ مَا شَاءَ اللهُ. رواه مسلم.

1142. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) చాష్త్‌వేళ నాలుగు రకాతులు చేసేవారు. దైవం తలిస్తే అంతకన్నా ఎక్కువగా కూడా చేసేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణంగా దైవప్రవక్త (సల్లం) చాష్త్ వేళ నాలుగు రకాతులు చేసేవారు. అయితే అప్పుడప్పుడూ ఎక్కువ రకాతులు కూడా చేసేవారు. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా ఆయన ఎనిమిది రకాతుల వరకు చేసేవారని తెలుస్తోంది. కనుక మనం ఆ సమయంలో, మనకు వీలైన విధంగా రెండు, నాలుగు, ఎనిమిది రకాతుల వరకు చేసుకోవచ్చు.

١١٤٣ ـ وعنْ أُمِّ هَانِىءٍ فَاخِتَةَ بنتِ أَبي طالبٍ رَضِيَ اللهُ عَنْهَا قَالتْ: ذَهَبْتُ إلى رسولِ اللهِ ﷺ عَامَ الفَتْحِ فَوَجَدْتُهُ

1143. హజ్రత్ ఉమ్మె హానీ ఫాఖితా బిన్తె అబూ తాలిబ్ (రజి.అన్‌హా) కథనం: మక్కా విజయం వరించిన సంవత్సరం నేను దైవప్రవక్త (సల్లం)

يَغْتَسِلُ، فَلَمَّا فَرَغَ مِنْ غُسْلِهِ، صَلَّى ثَمَانِيَ رَكَعَاتٍ، وَذٰلِكَ ضُحىً. متفقٌ عليه. وهذا مختصر لفظِ إحدى روايات مسلم.

దగ్గరికి వెళ్ళాను. అప్పుడాయన స్నానం చేస్తున్నారు. స్నానం ముగించుకున్న తర్వాత ఆయన ఎనిమిది రకాతులు చేశారు. అప్పుడది చాష్త్ సమయం. (బుఖారీ-ముస్లిం)

ఈ వాక్యాలు ముస్లింలోని ఓ సంక్షిప్త ఉల్లేఖనం లోనివి.

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఎనిమిది రకాతుల ప్రస్తావన ఉంది. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా ఆయన రెండేసి రకాతుల చొప్పున చేసేవారని తెలుస్తోంది. అయితే చాష్త్ సమయం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు ఉంటుంది? చాష్త్ మరియు ఇష్రాఖ్ రెండూ ఒకటేనా లేక రెండు వేర్వేరు నమాజులా? అనే విషయాల్లో పండితుల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరి అభిప్రాయం ప్రకారం చాష్త్ మరియు ఇష్రాఖ్ నమాజులు రెండూ ఒక్కటే. సూర్యోదయం అయిన వెంటనే ఇది నెరవేర్చబడుతుంది. మరికొంతమంది అభిప్రాయం ప్రకారం అసలిది జుహా నమాజు. దీని సమయం సూర్యోదయం తర్వాత నుంచి మొదలయి, సూర్యుడు నెత్తి నుండి వాలకముందు వరకు ఉంటుంది. ఈ మధ్యకాలంలో తొలివేళలో చేయబడే నమాజును ఇష్రాఖ్ గానూ, చివరివేళలో చేయబడే నమాజును చాష్త్‌గానూ పరిగణిస్తారు.

ఇంకొందరు పండితుల అభిప్రాయం ప్రకారం సూర్యుడు ఒక ఈటెంత పైకి ఎక్కిన తర్వాత చేయబడే రెండు రకాతుల నమాజును 'ఇష్రాఖ్ నమాజ్' అంటారు. ఆ తర్వాత సూర్యకిరణాలు విరజిమ్మి నాలుగోవంతు ఆకాశం వెలుగుతో నిండిపోయినప్పుడు నాలుగు రకాతులు చేయాలి. దీనిని 'చాష్త్ నమాజ్' అంటారు (మిర్‌ఆతుల్ మఫాతీహ్). ఏది ఏమైనా మొత్తానికి ఈ నమాజు చేయటం అభిలషణీయం (ముస్తహబ్) అని అత్యధికమంది విద్వాంసులు అంటున్నారు.

207 వ అధ్యాయం

٢٠٧ - بَابُ تَجُوزُ صَلاَةُ الضُّحَى مِن ارْتِفَاعِ الشَّمْسِ إِلَى زَوَالِهَا وَالأَفْضَلُ أَنْ تُصَلَّى عِنْدَ اشْتِدَادِ الْحَرِّ وَارْتِفَاعِ الضُّحَى

సూర్యుడు ఆకాశంపైకెక్కి నప్పటినుంచి నడినెత్తి నుండి వాలేవరకు మధ్యలో ఎప్పుడైనా చాష్త్ నమాజ్ చేసుకోవచ్చు, అయితే బాగా పొద్దెక్కిన తర్వాత ఎండ కాస్తున్నప్పుడు చేయటం ఉత్తమం

١١٤٤ - عن زيدِ بن أَرْقَمَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّهُ رَأَى قَوْماً يُصَلُّونَ مِنَ الضُّحَى، فقالَ: أَمَا لَقَدْ عَلِمُوا أَنَّ الصَّلاةَ في غَيْرِ هذِهِ السَّاعةِ أَفْضَلُ. إِنَّ رسولَ اللهِ ﷺ قالَ: «صَلاةُ الأَوَّابِينَ حِينَ تَرْمَضُ الفِصَالُ». رواه مسلم. «تَرْمَضُ» بفتح التاء والميم وبالضاد المعجمة، يعني: شدة الحرّ. «وَالفِصَالُ» جَمْعُ فَصِيلٍ وَهُوَ: الصَّغِيرُ مِنَ الإِبِلِ.

1144. హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం ప్రకారం కొంతమంది చాష్త్ నమాజ్ చేస్తుండగా చూసి తను ఇలా అన్నారు: జాగ్రత్త! ఈ నమాజును ఇప్పుడు కాకుండా వేరే సమయంలో చేయటం ఉత్తమం అన్న సంగతి వీరికి బాగా తెలుసు. నిస్సందేహంగా దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: (పాపాల నుండి) మరలేవారి (అవ్వాబీన్‌ల) నమాజు, ఎండతీవ్రతకు గున్న ఒంటెల కాళ్ళు కాలినప్పుడు చేయ బడుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చాష్త్ మరియు ఇష్రాఖ్ రెండూ వేర్వేరు నమాజులని చెప్పేవారు ఈ హదీసునే నిదర్శనంగా చూపిస్తారు. సూర్యుడు ఆకాశాన ఒక ఈటెంత పైకెక్కిన తర్వాత ఇష్రాఖ్ నమాజు చేసుకోవాలనీ, ఆ తర్వాత ఎండ తీవ్రమై పశువుల కాళ్ళు కాలే సమయంలో చాష్త్ నమాజు చేసుకోవాలని వీరు అభిప్రాయపడతారు. మరో విషయం ఏమిటంటే చాలామంది జనం 'సలాతుల్ అవ్వాబీన్' విషయంలో అపార్థానికి లోనై ఉన్నారు. సాధారణంగా ప్రజలు మగ్రిబ్ తర్వాత ఆరు రకాతుల నఫిల్ నమాజు చేయటాన్ని సలాతుల్ అవ్వాబీన్‌గా తలపోస్తారు. ఓ బలహీన (జయీఫ్) హదీసు ఆధారంగా ఈ ఆచరణ ప్రచారంలోకి వచ్చిందన్న విషయం గమనార్హం. మరి చూడబోతే సదరు ప్రామాణిక హదీసులో చాష్త్ నమాజునే అవ్వాబీన్ నమాజ్‌గా పేర్కొనటం జరిగింది. దీనిద్వారా బోధపడేదేమిటంటే సలాతుల్ అవ్వాబీన్ అనే పేరుతో ప్రత్యేక నమాజు ఏమీ లేదు. చాష్త్ నమాజుకు మరో పేరే సలాతుల్ అవ్వాబీన్.

208 వ అధ్యాయం

٢٠٨ - بَابُ الْحَثِّ عَلَى صَلاَةِ تَحِيَّةِ الْمَسْجِدِ بِرَكْعَتَيْنِ وَكَرَاهِيَةِ الْجُلُوسِ قَبْلَ أَنْ يُصَلِّيَ رَكْعَتَيْنِ فِي أَيِّ وَقْتٍ دَخَلَ وَسَوَاءٌ صَلَّى رَكْعَتَيْنِ بِنِيَّةِ التَّحِيَّةِ أَوْ صَلاَةَ فَرِيضَةٍ أَوْ سُنَّةً رَاتِبَةً أَوْ غَيْرَهَا

రెండు రకాతులు 'తహియ్యతుల్ మస్జిద్' నమాజు చేయాలి, ఏ వేళప్పుడు మస్జిద్‌లోకి వెళ్ళినా రెండు రకాతులు చేయకుండా కూర్చోవటం అవాంఛనీయం, ఆ రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ సంకల్పంతో లేక ఫర్జ్ సంకల్పంతో లేక సున్నతె రాతిబా సంకల్పంతో మరే నమాజు సంకల్పంతోనయినా చేయవచ్చు

١١٤٥ - عن أَبي قتادةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذا دَخَلَ أَحَدُكُمُ المَسْجِدَ، فَلا يَجْلِسْ حَتَّى يُصَلِّيَ رَكْعَتَيْنِ» متفقٌ عليه.

1145. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీలో ఎవరయినా మస్జిద్‌లోకి ప్రవేశిస్తే రెండు రకాతుల నమాజ్ చేసేంతవరకు కూర్చోకూడదు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٤٦ - وعن جابرٍ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَتَيْتُ النَّبِيَّ ﷺ وهوَ في المَسْجِدِ، فَقَالَ: «صَلِّ رَكعَتَيْنِ» متفقٌ عليه.

1146. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో ఉండగా నేనాయన దగ్గరికి వెళ్ళాను. అప్పుడాయన నాతో "రెండు రకాతులు

నమాజ్ చెయ్యి" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల్లోనూ 'తహియ్యతుల్ మస్జిద్ నమాజు' రెండు రకాతులు చేయమని ఆదేశించటం జరిగింది. ఇది కనిష్ఠ సంఖ్య. వాస్తవానికి తహియ్యతుల్ మస్జిద్ నమాజులో మనిషి రెండేసి రకాతుల చొప్పున ఎన్ని రకాతులయినా చేసుకోగలడు. అసలు ఏమీ చేయకుండా మస్జిద్‌లోకి వెళ్ళి కూర్చోవటం అయిష్టకరమైన చర్యగా పరిగణించబడుతుంది. మస్జిద్‌లోకి ప్రవేశించే వ్యక్తి ఫర్జ్, సున్నతె ముఅక్కదా మొదలగు ఏ నమాజు చేసినా అతను తహియ్యతుల్ మస్జిద్ నమాజు పాటించినట్లుగానే భావింపబడుతుందని ఇమామ్ నవవీ (రహ్మాలై) అభిప్రాయం. ఆయన ఈ అధ్యాయానికి పెట్టిన శీర్షిక ద్వారా కూడా ఈ విషయం బోధపడుతున్నది.

కొంతమంది పండితులు పై హదీసులోని ఆజ్ఞను అనివార్యమైనదిగా భావిస్తున్నారు. అలాంటివారి దృష్టిలో 'తహియ్యతుల్ మస్జిద్' నమాజును తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. మరికొంతమంది విద్వాంసులు పై ఆజ్ఞ ఉపదేశపూర్వకమైనదేగాని అనివార్యమైనది కాదని తలపోశారు. వీరి అభిప్రాయంలో 'తహియ్యతుల్ మస్జిద్' నమాజ్ పాటించటం అభిలషణీయం (ముస్తహబ్).

209 వ అధ్యాయం

٢٠٩ - بَابُ اسْتِحْبَابِ رَكْعَتَيْنِ بَعْدَ الْوُضُوءِ

వుజూ తర్వాత రెండు రకాతులు చేయటం అభిలషణీయం

١١٤٧ - عن أبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ لِبِلالٍ: «يَابِلالُ! حَدِّثْنِي بِأَرْجَى عَمَلٍ عَمِلْتَهُ في الإِسْلَامِ، فَإِنِّي سَمِعْتُ دَفَّ نَعْلَيْكَ بَيْنَ يَدَيَّ في الجَنَّةِ»، قالَ: مَا عَمِلْتُ عَمَلاً أَرْجَى عِنْدِي مِنْ أَنِّي لَم أَتَطَهَّرْ طُهُوراً في سَاعَةٍ مِنْ لَيْلٍ أَوْ نَهارٍ إِلَّا صَلَّيْتُ بِذلكَ الطُّهُورِ ما كُتِبَ لي أَنْ أُصَلِّيَ. متفقٌ عليه. وهذا لفظُ البخاري. «الدَّفُّ» بالفاءِ: صَوْتُ النَّعْلِ وَحَرَكَتُهُ عَلى الأَرضِ، والله أعلم.

1147. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (సల్లం) బిలాల్‌ను ఉద్దేశ్యించి "బిలాల్! నేను స్వర్గంలో నా ముందర నీ చెప్పుల సవ్వడి విన్నాను. (ఏమిటి విశేషం?) ఇస్లాం స్వీకరించిన తర్వాత నువ్వు చేసిన అత్యంత ఆశావహ ఆచరణ ఏమిటో కాస్త నాక్కూడా చెబుతావా?" అని అడిగారు.

దానికి సమాధానమిస్తూ హజ్రత్ బిలాల్ (రజి), "(దైవప్రవక్తా!) నేను రేయింబవళ్ళలో, ఎప్పుడు వుజూ (లేక గుసుల్) చేసినా ఆ తర్వాత (వెంటనే) నా అదృష్టంలో వ్రాసి ఉన్నన్ని రకాతుల నమాజ్ తప్పకుండా చేస్తాను. ఇంత కన్నా గొప్ప ఆశావహ ఆచరణ ఏదీ నా దృష్టిలో లేదు" అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం, వాక్యాలు మాత్రం బుఖారీలోనివి.)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో **'తుహూర్'** అనే పదం వాడబడింది. తుహూర్ అంటే శుద్ధి అని

అర్థం. వుజూ, గుసుల్, తయమ్ముమ్-ఈ మూడింటి ద్వారా షరీఅత్ ఆశించే శుద్ధి ప్రాప్తిస్తుంది. కనుక ఈ మూడింటిని తుహూర్‌గానే పరిగణించటం జరుగుతుంది. మొత్తానికి హజ్రత్ బిలాల్ రేయింబవళ్ళలో ఎప్పుడు వుజూ లేక గుసుల్ చేసినా ఆ తర్వాత వెంటనే కొన్ని రకాతులు నఫిల్ నమాజు తప్పకుండా చేసేవారు. మరికొన్ని ఉల్లేఖనాల ద్వారా ఆయన రెండు రకాతులు చేసేవారని తెలుస్తున్నది. ఆయన చేసిన పనిని దేవుడు మెచ్చుకొని ఆయనకు ఇంతటి ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. ఆయన గొప్పదనాన్ని దైవప్రవక్త (సల్లం) కూడా తమ కళ్ళారా వీక్షించారు.

దైవప్రవక్త (సల్లం)కు ఈ దర్శనం మేరాజ్ (గగన యాత్ర) సందర్భంలో కలిగి ఉండవచ్చు లేదా తనపై మగత ఆవరించినప్పుడు ఆయన ఈ విషయాన్ని తిలకించి ఉండవచ్చు. ఏది ఏమైనా దీని ద్వారా తహియ్యతుల్ వుజూ (వుజూ తర్వాత చేసే) నమాజు ప్రాముఖ్యత వెల్లడౌతోంది. కొంతమంది పండితులు ఈ హదీసు విస్తృత భావాన్ని దృష్టిలో పెట్టుకొని తహియ్యతుల్ వుజూ, తహియ్యతుల్ మస్జిద్ నమాజులు, 'అవ్ఖాతె మక్రూహా' (నమాజు అయిష్టకరమైన వేళ)ల్లో కూడా చేయవచ్చని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు దైవప్రవక్త(సల్లం) ఫజ్ర్ మరియు అస్ర్ తర్వాత నఫిల్ నమాజులు చేయకూడదని వారించినట్లు తెలుపుతున్న హదీసుల్ని దృష్టిలో పెట్టుకొని మరికొంతమంది పండితులు, ఈ నమాజు 'అవ్ఖాతె మక్రూహా'లో చేయకూడదని తలపోస్తున్నారు. ఆధారాల దృష్ట్యా ఇరువురి అభిప్రాయాలూ సరైనవే. కనుక ఎవరయినా నమాజు అయిష్టకరమయ్యే వేళ మస్జిద్‌లోకి ప్రవేశించి రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ లేక తహియ్యతుల్ వుజూ నమాజు చేసుకుంటే అతన్ని తప్పుపట్టడంలో అర్థం లేదు.

210 వ అధ్యాయం

٢١٠ - بَابُ فَضْلِ يَوْمِ الْجُمُعَةِ
وَوُجُوبِهَا وَالاِغْتِسَالِ لَهَا، وَالطِّيبِ
وَالتَّبْكِيرِ إِلَيْهَا وَالدُّعَاءِ يَوْمَ الْجُمُعَةِ،
وَالصَّلاَةِ عَلَى النَّبِيِّ ﷺ، وَفِيهِ بَيَانُ
سَاعَةِ الإِجَابَةِ وَاسْتِحْبَابِ إِكْثَارِ ذِكْرِ
اللهِ تَعَالَى بَعْدَ الْجُمُعَةِ

జుమా దినపు ఘనత, జుమా నమాజు పాటించటం అనివార్యం, ఆ రోజున తలంటు పోసుకోవటం, పరిమళాలు పూసుకోవటం, జుమా నమాజుకు త్వరగా వెళ్ళటం, ఆ రోజు ప్రార్థనలు చేయటం, దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపటం, జుమా నాడు ఒకానొక ఘడియలో ప్రార్థనలు స్వీకరించబడతాయనీ, అంచేత జుమా తర్వాత అత్యధికంగా దైవధ్యానం చేయాలనే విషయాల గురించి

قَالَ اللهُ تعالى: ﴿فَإِذَا قُضِيَتِ الصَّلَوٰةُ فَانتَشِرُوا فِي الْأَرْضِ وَابْتَغُوا مِن فَضْلِ اللَّهِ وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [الجمعة: ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విశ్వాసులారా! శుక్రవారం నాడు నమాజుకై పిలిచినప్పుడు, అల్లాహ్ సంస్మరణ వైపుకు పరుగెత్తండి; క్రయ విక్రయాలను వదలి పెట్టండి. మీరు గ్రహించగలిగితే ఇదే మీకు అత్యంత శ్రేయస్కరమైనది." *(అల్ జుముఅహ్: 10)*

వివరణ

జుమా నమాజు తర్వాత బ్రతుకు తెరువు కోసం, జీవన అవసరాలు తీర్చుకోవటం కోసం ప్రజలు భూమిలో సంచరించి జీవనోపాధిని, అల్లాహ్ అనుగ్రహాన్ని సంపాదించుకోవటానికి ప్రయత్నిం చాలని పై ఆయతులో ఆదేశించటం జరిగింది. దీనిద్వారా తెలిసేదేమంటే శుక్రవారం నాడు ప్రజలు తమ వ్యాపార కార్యకలాపాలను పూర్తిగా వదలిపెట్టాలని ఇస్లాం ధర్మం ఆదేశించటం లేదు. పైగా జుమా నమాజుకు ముందు, దాని తర్వాత కూడా ప్రజలు ప్రాపంచిక వ్యవహారాల్లో నిమగ్నులై ఉండటానికి అన్నివిధాలా అనుమతిస్తున్నది. అంచేత ముస్లింలు కేవలం నమాజు మరియు ఖుత్బా సమయంలో తాత్కాలికంగా తమ వ్యాపారాన్ని, ఉద్యోగ కార్యకలాపాలను ఆపుకుంటే చాలు. ఆ రోజంతా వాటికి శెలవు పెట్టాల్సిన అవసరం లేదు.

١١٤٨ ـ وعَنْ أبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الجُمُعَةِ: فِيهِ خُلِقَ آدمُ، وَفيه أُدْخِلَ الجَنَّةَ، وَفِيه أُخْرِجَ مِنْهَا» رواه مسلم.

1148. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: సూర్యుడు ఉదయించే దినాల్లో అన్నిటికంటే శ్రేష్ఠ మైనది జుమా రోజు. ఆ రోజున ఆదం పుట్టించబడ్డారు. ఆ రోజునే స్వర్గంలోకి గొనిపోబడ్డారు. తిరిగి అదే రోజున అక్కడి నుండి తొలగించబడ్డారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

١١٤٩ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الوُضُوءَ ثُمَّ أَتَى الجُمُعَةَ، فَاسْتَمَعَ وَأَنْصَتَ، غُفِرَ لهُ ما بَيْنَهُ وَبَيْنَ الجُمُعَةِ وَزِيَادة ثَلاثَةِ أيَّام وَمَنْ مَسَّ الحَصَى، فَقَدْ لَغَا» رواه مسلم.

1149. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే చక్కగా వుజూ చేసి, ఆ తర్వాత జుమా నమాజుకు వచ్చి, శ్రద్ధగా(ఖుత్బా) విని, (ఖుత్బా జరుగుతున్నంతసేపు) నిశ్శబ్దంగా ఉంటాడో, ఆ జుమా నుండి ఇంకో జుమా - ఆ తర్వాత మూడ్రోజుల వరకు అతని వల్ల జరగబోయే పాపాలు మన్నించబడతాయి. మరెవరైతే కంకర్రాళ్ళు ముట్టుకున్నాడో అతను వ్యర్థమైన పని చేశాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

వుజూ చక్కగా చేయటమంటే దైవప్రవక్త విధానాన్ని అనుసరించి చేయటమని అర్థం. వుజూ చేయటంలో దైవప్రవక్త విధానాన్ని ఉల్లంఘించటంగాని, అవసరానికి మించి నీళ్ళు ఉపయోగించటంగాని చేయకూడదు. ప్రతి అవయవాన్ని మూడుసార్లే కడగాలి. అంతకన్నా ఎక్కువసార్లు కడగకూడదు. నీళ్లు దుబారాగా ఖర్చు చేయకూడదు. ఎక్కడా వెంట్రుకవాసి

ఖాళీ స్థలమైనా వదలకుండా వుజూ అవయవాలన్నిటినీ బాగా తోముకొని కడుక్కోవాలి. ఇంట్లో వుజూ చేసుకొని మస్జిద్‌కు వెళ్ళటం ఉత్తమ పద్ధతి. దానివల్ల ఎక్కువ పుణ్యం లభిస్తుందని పై హదీసు ద్వారా బోధపడుతున్నది.

ఒక జుమా నుండి మరో జుమా వరకు, ఆ తర్వాత ఇంకో మూడు రోజులు మొత్తం కలిపి పది రోజులవుతాయి. ఒక సత్కార్యానికి పదిరెట్ల పుణ్యం లభిస్తుంది. అదే విధంగా పూర్తి నిబద్ధతతో ఒక జుమా నమాజు ఆచరిస్తే పదిరోజుల పాపాలు మన్నించబడతాయి. ఇక్కడ పాపాలంటే చిన్నచిన్న పాపాలని అర్థం. ఘోర పాపాలు, పశ్చాత్తాపపడనంతవరకు క్షమించబడవని ఇంతకుముందే తెలుసుకున్నాం.

శుక్రవారం నాడు మస్జిద్‌కు వెళ్ళిన తర్వాత ఖతీబ్ ఇచ్చే ఉపన్యాసాన్ని (ఖుత్బాను) అత్యంత శ్రద్ధాసక్తులతో వినాలి. ఖుత్బా సమయంలో కంకర్రాళ్ళతో ఆడుకోవటం, వ్రేళ్ళతో నేలమీద కెలకటం లాంటి వ్యర్థమైన పనులు చేయకూడదు. వాటివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. పైగా అవి అసభ్యకరమైన పనులు కావటంచేత పాపాలుగా పరిగణించబడతాయి.

١١٥٠ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قالَ: «الصَّلَواتُ الخَمْسُ وَالجُمُعَةُ إلى الجُمُعَةِ، وَرَمَضَانُ إلى رَمَضَانَ، مُكَفِّرَاتٌ ما بَيْنَهُنَّ إذا اجْتُنِبَتِ الكبَائِرُ» رواه مسلم.

1150. హజ్రత్ అబూహురైరా గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఘోర పాపాలకు దూరంగా ఉన్నంత వరకు ఐదుపూటల నమాజులు, ఒక శుక్ర వారం నుండి మరొక శుక్రవారం వరకు, ఒక రమజాన్ నుండి మరొక రమజాన్ వరకు వాటి మధ్య గల పాపాలను తుడిచిపెట్టేస్తాయి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఘోరపాపాలకు దూరంగా మసలుకుంటే హదీసులో పేర్కొనబడిన సదాచరణలు అతని పాపాల మన్నింపుకు దోహదపడతాయి. తుడిచిపెట్టబడేవి చిన్నాచితకా పాపాలే కాని ఘోరపాపాలు కావు. చిత్తశుద్ధితో పశ్చాత్తాపం చెందనంత వరకు ఘోరపాపాలు క్షమార్హం కాజాలవు.

١١٥١ ـ وَعَنْهُ وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمْ، أنَّهما سَمِعَا رسولَ اللهِ ﷺ،

1151. హజ్రత్ అబూహురైరా మరియు ఇబ్నె ఉమర్ (రజి) గార్ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన వేదిక మెట్లపై నిలబడి ఈ విధంగా ప్రవచి

يقولُ عَلى أَعْوَادِ مِنْبَرِهِ: «لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ وَدْعِهِمُ الجُمُعَاتِ، أَوْ لَيَخْتِمَنَّ اللهُ على قُلُوبِهِمْ، ثُمَّ لَيَكُونُنَّ مِنَ الغَافِلِينَ» رواه مسلمٌ.

స్తుండగా తామిద్దరూ విన్నారు: ప్రజలు జుమా నమాజుకు ఎగనామం పెట్టడాన్ని మానుకోవాలి. లేకపోతే దేవుడు వారి హృదయాలకు సీలు వేసే స్తాడు. ఫలితంగా వారు తప్పకుండా నిర్లక్ష్యం వహించేవారిలో చేరిపోతారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

'నిర్లక్ష్యం వహించే వారిలో చేరిపోతార'ంటే పొనుపోను వారు దైవధ్యానం పట్ల, దైవాజ్ఞల పట్ల పూర్తిగా అశ్రద్ధ వహిస్తారని భావం. సాధారణంగా దైవధిక్కారులు, వంచకులు మాత్రమే అలాంటి నిర్లక్ష్యానికి ఒడిగట్టగలరు. పరలోకంలో నరకమే వారి నివాస స్థలం. వరుసగా జుమా నమాజులను ఎగవేస్తూ పోవటం మహాపాతకం. అలాంటి పాపానికి ఒడిగట్టేవారి హృదయాలకు దేవుడు సీలు వేసేస్తాడు. ఫలితంగా వారు ధర్మాధర్మాల విచక్షణా జ్ఞానాన్ని, సన్మార్గాన్ని, పరలోక సాఫల్యభాగ్యాన్ని కోల్పోతారు.

١١٥٢ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسولَ اللهِ ﷺ، قالَ: «إذا جَاءَ أَحَدُكُمُ الجمُعَةَ، فَلْيَغْتَسِلْ» متفقٌ عليه.

1152. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో జుమా నమాజుకు వచ్చేవారు గుసుల్ (తలంటు స్నానం) చేసి రావాలి. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం- సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

١١٥٣ - وعن أَبي سعيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ، قالَ: «غُسْلُ يَوْمِ الجُمُعَةِ وَاجِبٌ عَلى كلِّ مُحْتَلِمٍ» متفقٌ عليه. المُرادُ بالمُحْتَلِمِ:

1153. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుమానాడు గుసుల్ (తలంటు స్నానం) చేయటం ప్రతి వయోజనుడికి తప్పనిసరి (వాజిబ్). *(బుఖారీ-ముస్లిం)*

ఇక్కడ తప్పనిసరి (వాజిబ్) అన్న పదం

البَالِغُ. وَالمُرَادُ بِالوُجُوبِ: وُجُوبُ اختِيَارٍ، كقَوْلِ الرَّجُلِ لِصَاحِبِهِ حَقُّكَ وَاجِبٌ عَلَيَّ. والله أعلم.

"అనివార్యం" అనే అర్థంలో వాడబడ లేదు. 'అలా చేయటం ఉత్తమం' అనే అర్థంలో వాడబడింది. ఉదాహరణకు ఎవరయినా తోటి వ్యక్తితో 'నీ హక్కు చెల్లించటం నా బాధ్యత' అని అంటే (నిజంగా ఆ వ్యక్తి బాధ్యతను తన మీద విధించుకున్నట్లు కాదు. విషయాన్ని నొక్కి చెప్పటమే దాని ఉద్దేశ్యం.)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం- సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు మూలాన్ని ఆధారంగా చేసుకొని, కొంతమంది పండితులు జుమానాడు గుసుల్ చేయటాన్ని తప్పనిసరి (వాజిబ్)గా పేర్కొన్నారు. అదే సమయంలో జుమారోజు తప్పనిసరిగా గుసుల్ చేయవల్సిన అవసరం లేదని భావించిన మరికొంతమంది పండితులు, ఇమామ్ నవవీ (రహ్మహుల్లై) మాదిరిగానే పై హదీసు ఉద్దేశ్యాన్ని విడమరిచి చెప్పారు. ఏది ఏమైనా ఒకవేళ స్త్రీలు గనక ఆ రోజు మస్జిద్‌కు వెళ్ళదలచుకుంటే ఈ ఆదేశం వారికి కూడా వర్తిస్తుంది.

١١٥٤ - وَعَنْ سَمُرَةَ رَضِيَ الله عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ تَوَضَّأَ يَوْمَ الجُمُعَةِ، فبِها وَنِعْمَتْ وَمَنِ اغْتَسَلَ فَالغُسْلُ أَفْضَلُ» رواهُ أبو داود، والترمذي وقالَ: حديثٌ حسنٌ.

1154. హజ్రత్ సమురా (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:ఎవరయినా జుమారోజు, వుజూ (మాత్రమే) చేస్తే అతను సౌలభ్యాన్ని ఉపయోగించుకున్నట్లు. ఇది మంచి పద్ధతి. మరెవరయినా గుసుల్ చేస్తే, గుసుల్ ఇంకా మంచి పద్ధతి. *(అబూదావూద్-తిర్మిజి, హసన్)*

(సుననె అబూదావూద్‌లోని శుచీశుభ్రతల ప్రకరణం- సుననె తిర్మిజీలోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శుక్రవారం నాడు గుసుల్ తప్పనిసరిగా చేయవలసిన అవసరం లేదని భావించేవారు ఈ హదీసును నిదర్శనంగా చూపెడుతున్నారు. ఇందులో జుమా రోజు కేవలం వుజూ

చేసుకునేందుకు అనుమతించబడటంతోపాటు దాన్ని మంచి పద్ధతిగా పేర్కొనటం జరిగింది. అయితే గుసుల్ చేయటం ఉత్తమ పద్ధతి అని చెప్పబడింది. అంటే గుసుల్ చేయకపోయినా ఫర్వాలేదన్నట్లే కదా! ఏది ఏమైనా జుమా రోజు గుసుల్ చేయటం పుణ్యప్రదం, దైవప్రవక్త విధానం అన్న విషయంలో మాత్రం ఎలాంటి భేదాభిప్రాయానికి తావులేదు. గుసుల్ సమయం సూర్యోదయం నుండి జుమా ఖుత్బా (ఉపన్యాసం) మొదలుకాక ముందు వరకు ఉంటుంది.

١١٥٥ ـ وَعَنْ سَلمَانَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يَغْتَسِلُ رَجُلٌ يَوْمَ الجُمُعَةِ، وَيَتَطَهَّرُ ما اسْتَطَاعَ مِنْ طُهْرٍ، وَيَدَّهِنُ مِنْ دُهْنِهِ، أَوْ يَمَسُّ مِن طِيبِ بَيْتِهِ، ثُمَّ يَخْرُجُ فَلا يُفَرِّقُ بَيْنَ اثنَيْنِ، ثُمَّ يُصَلِّي مَا كُتِبَ لَهُ، ثمَّ يُنصِتُ إذا تَكَلَّمَ الإِمَامُ، إلَّا غُفِرَ لهُ ما بَيْنَهُ وَبَيْنَ الجُمُعَةِ الأُخرَى». رواه البخاري.

1155. హజ్రత్ సల్మాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి శుక్రవారం నాడు తలంటు పోసుకొని, వీలైనంతవరకు పరిశుద్ధతను పాటించి, నూనె రాసుకొని లేక తన ఇంట్లోవున్న పరిమళాన్ని పూసుకొని, ఆ తర్వాత (మస్జిద్‌కు) బయలుదేరి వెళ్ళి (అక్కడ) ఏ ఇద్దరి మధ్య నుంచి కూడా తోసుకొని వెళ్ళకుండా (ఎక్కడో ఒక చోట) తన అదృష్టంలో వ్రాసివున్న నమాజు చేసుకొని ఆ తర్వాత ఇమామ్ ఖుత్బా (ఉపన్యాసం) ఇచ్చినప్పుడు నిశ్శబ్దంగా కూర్చుంటే ఆ శుక్రవారం నుండి మరొక శుక్రవారం వరకు అతని వల్ల జరిగే పాపాలు మన్నించబడతాయి.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో శుక్రవారం రోజు పాటించవలసిన నియమాలు వివరించబడ్డాయి. శుక్రవారం నాడు వీలైనంత ఎక్కువగా పరిశుద్ధతను పాటించాలి. నూనె రాసుకోవాలి. ఏవైనా సుగంధ ద్రవ్యాలు, పరిమళాలు ఉంటే అవి కూడా పూసుకోవాలి. దానివల్ల చెమట వాసన మూలంగా ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది. మస్జిద్‌కు ఆలస్యంగా వెళితే వెనుక పంక్తుల్లో ఉన్నవారిని తోసుకుంటూ ముందుకు వెళ్ళవలసి వస్తుంది. అంచేత వీలైనంత త్వరగా మస్జిద్‌కు వెళ్ళటానికి ప్రయత్నించాలి. ఒకవేళ ఏదయినా కారణం చేత ఆలస్యంగా వెళ్ళవలసివస్తే, సభామర్యాదలను పాటిస్తూ ఎక్కడ ఖాళీ చోటు దొరికితే అక్కడ కూర్చోవాలి.

ఇతరుల మీద నుంచి గెంతుకుంటూ ముందు పంక్తుల్లోకి వెళ్ళవలసిన అవసరం లేదు. మస్జిద్‌లో కూర్చునే ముందు కనీసం రెండు రకాతులయినా నమాజ్ చేసుకోవాలి. జుమా ఉపన్యాసం జరుగుతున్నప్పుడు నిశ్శబ్దంగా ఉండాలి. ఇమామ్ చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలి. ఈ నియమాలన్నీ పాటించి జుమా నమాజ్ చేసేవారు పై హదీసులో పేర్కొనబడిన సత్కారానికి అర్హులౌతారు.

١١٥٦ - وَعَنْ أَبي هُريرَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «مَنِ اغْتَسَلَ يَوْمَ الجُمُعَةِ غُسْلَ الجَنَابَةِ، ثمَّ رَاحَ في السَّاعةِ الأُولى، فَكأَنَّما قرَّبَ بَدَنَةً، ومَنْ رَاحَ في السَّاعةِ الثَّانِيَةِ، فَكأَنَّما قَرَّبَ بَقَرَةً، ومَنْ رَاحَ في السَّاعَةِ الثَّالِثَةِ؛ فَكَأَنَّمَا قَرَّبَ كَبْشاً أقرَنَ، وَمَنْ رَاحَ في السَّاعَةِ الرَّابعَةِ، فَكَأَنَّما قَرَّبَ دَجَاجَةً، ومَنْ رَاحَ في السَّاعَةِ الخَامِسَةِ، فَكَأَنَّمَا قَرَّبَ بَيْضَةً، فَإذا خَرَجَ الإمامُ، حَضَرَتِ المَلائكَةُ يَسْتَمِعُونَ الذِّكرَ» متفقٌ عليه. قوله: «غُسلَ الجَنَابَةِ»؛ أَي: غُسلاً كَغُسل الجَنَابَةِ في الصِّفَةِ.

1156. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే శుక్రవారం రోజు లైంగిక అశుద్ధావస్థ నుండి పరిశుద్ధత పొందటానికి చేస్తున్నంత చక్కగా 'గుస్ల్' (స్నానం)చేసి జుమా నమాజ్ చేయటానికి త్వరగా వెళతాడో అతను ఒక ఒంటెను బలి ఇచ్చినట్లుగా పరిగణించబడతాడు. అతని తర్వాత రెండవ వేళలో (ఆ విధంగా స్నానం చేసి) వెళ్ళే వ్యక్తి ఒక ఆవును బలి ఇచ్చినట్లుగా భావింపబడతాడు. ఆ తర్వాత మూడో వేళలో వెళ్ళే వాడికి కొమ్ములు తిరిగిన పొట్టేలును బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఇక నాల్గవ వేళలో వెళ్ళేవాడు ఒక కోడిని బలిచ్చినట్లుగా, ఐదవ వేళలో వెళ్ళేవాడు ఒక గ్రుడ్డును దానం చేసినట్లుగా పరిగణించబడతాడు. ఆ తర్వాత ఇమామ్ (ఖుత్బా ఇవ్వడానికి) బయలుదేరి రాగానే దైవదూతలు (హాజరు వేయటం ఆపి) ఖుత్బా వినటానికి మస్జిద్‌లోకి వచ్చేస్తారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం-సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసులో కూడా జుమా నమాజు కోసం వీలైనంత త్వరగా వెళ్ళాలని పురికొల్పటం జరిగింది. ఎవరు ఎంత త్వరగా మస్జిద్‌కు వెళతారో వారికి అంతే ఎక్కువగా పుణ్యం లభిస్తుందని, ఎంత ఆలస్యంగా వెళతారో అంత తక్కువ పుణ్యం లభిస్తుందని చెప్పబడింది. ఆఖరికి ఇమామ్ ఖుత్బా మొదలుపెట్టిన తర్వాత దైవదూతలు నమాజీల హాజరుపట్టిక మూసివేస్తారు. కనుక ఆ తర్వాత వచ్చేవారికి ఎలాంటి పుణ్యం, ఘనత లభించవని కూడా ఇందులో వివరించటం జరిగింది.

2) జుమా నమాజుకు దైవదూతలు కూడా హాజరవుతారు. దీని ద్వారా జుమా ఉపన్యాసం, నమాజుల ప్రాముఖ్యత బోధపడుతున్నది.

3) లైంగిక అశుద్ధావస్థ నుండి పరిశుద్ధత నొందటానికి ఎంత శ్రద్ధగా, జాగ్రత్తగా స్నానం చేస్తామో శుక్రవారం నాడు కూడా అంత జాగ్రత్తగా స్నానం చేయాలి. అంటే పూర్తిస్థాయి 'గుస్ల్' చేయాలన్నమాట!

١١٥٧ ـ وعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ، ذكرَ يَوْمَ الجُمُعَةِ، فَقَالَ : «فِيها سَاعَةٌ لا يُوَافِقها عَبْدٌ مُسلِمٌ، وَهُوَ قائِمٌ يُصَلِّي يَسأَلُ اللهَ شَيئاً، إلَّا أَعْطَاهُ إيَّاه» وَأَشَارَ بِيَدِهِ يُقَلِّلُهَا، متفقٌ عليه.

1157. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి జుమా గురించి చెబుతూ ఇలా అన్నారు: ఆ రోజులో ఒక ఘడియ ఉంది. ఏ ముస్లిం దాసుడయినా ఆ ఘడియను పొంది, ఆ సమయంలో అతను నిలబడి నమాజు చేస్తూ దేవుణ్ణి ఏదయినా అడిగితే దేవుడు తప్పకుండా ఇస్తాడు.

ఆ సమయం చాలా తక్కువగా ఉంటుందని ఆయన తన చేత్తో సంజ్ఞ చేసి చూపించారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

శుక్రవారం రోజుకి సంబంధించిన మరొక మహత్యాన్ని ఈ హదీసులో పొందుపరచటం జరిగింది. ఆ రోజులో ఒక మహత్తరమైన ఘడియ ఉంది. ఆ ఘడియలో భక్తులు చేసుకునే విన్నపాలను అల్లాహ్ తప్పకుండా మన్నిస్తాడు. ఆ ఘడియ చాలా తక్కువగా ఉంటుంది.

అదీగాక ఆ ఘడియ ఎప్పుడు వస్తుందో కూడా తెలియదు. అందుకని ఆ మహాభాగ్యాన్ని పొందాలంటే ఆ రోజు మొత్తం అత్యధికంగా దేవుణ్ణి ధ్యానిస్తూ, ప్రార్థనలు, విన్నపాల్లో నిమగ్నులై ఉండాల్సిందే.

١١٥٨ - وَعَنْ أَبِي بُرْدَةَ بنِ أَبِي مُوسَى الأَشْعَرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ عَبْدُ اللهِ بنُ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا: أَسَمِعْتَ أَبَاكَ يُحَدِّثُ عَن رَسُولِ اللهِ ﷺ، في شَأنِ سَاعَةِ الجُمُعَةِ؟ قَالَ: قلتُ: نعمْ، سَمِعْتُهُ يَقُولُ: سمِعْتُ رَسُولَ اللهِ ﷺ، يَقُولُ: «هي مَا بَيْنَ أَنْ يَجلِسَ الإِمامُ إلى أَنْ تُقضَى الصَّلاةُ» رواه مسلم.

1158. హజ్రత్ అబూ బుర్దా బిన్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం: ఒకసారి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) నాతో మాట్లాడుతూ "శుక్రవారం నాటి ఘడియ గురించి మీ నాన్న ఏదయినా దైవప్రవక్త హదీసు చెప్పినప్పుడు నువ్వు విన్నావా?" అని అడిగారు. దానికి నేను సమాధానమిస్తూ, "విన్నాను, ఆ ఘడియ ఇమామ్ వేదికపై కూర్చున్న ప్పటి నుంచి నమాజ్ ముగిసేవరకు మధ్య కాలంలో ఉంటుందని దైవ ప్రవక్త (సల్లం) ప్రబోధిస్తుండగా తాను విన్నానని మా నాన్నగారు చెప్పారు" అని అన్నాను. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జుమా ప్రకరణం)

ముఖ్యాంశాలు

శుక్రవారం రోజు ఆ ఘడియ ఎప్పుడొస్తుందనే విషయమై పండితుల మధ్య భిన్నాభి ప్రాయాలున్నాయి. కొంతమంది పండితులు పై హదీసును నిదర్శనంగా చేసుకొని ప్రార్థనలు స్వీకరించబడే ఆ శుభఘడియ శుక్రవారం రోజు ఇమామ్ ఖుత్బా కొరకు వేదికపై కూర్చున్నప్పటి నుంచి నమాజు ముగిసేవరకు మధ్యకాలంలో ఉంటుందనీ, అన్నింటికన్నా బలమైన అభిప్రాయం ఇదేనని అన్నారు. అయితే షేఖ్ అల్‌బానీ తదితర హదీసువేత్తలు అబూ మూసా (రజి) వివరించిన ఈ హదీసుని 'మౌఖూఫ్'గా పేర్కొన్నారు. అంటే ఈ హదీసుని తాను నేరుగా దైవప్రవక్త (సల్లం) నుంచి విన్నారో లేదో ఆయన అనుచరుడు తెలుపలేదని దాని భావం. (వివరాల కోసం షేఖ్ అల్‌బానీ చేత పరిశోధించబడిన 'రియాజుస్సాలిహీన్' గ్రంథం చూడండి). అందుకే మరికొంతమంది పండితులు అబూదావూద్ మరియు నసాయి గ్రంథాల్లోని వేరొక హదీసుని ప్రాతిపదికగా చేసుకొని ఆ శుభఘడియ అస్ర్ మరియు మగ్రిబ్ నమాజుల మధ్యకాలంలో ఉంటుందని తలపోశారు. ఆ హదీసులో శుక్రవారం రోజు ఆ శుభఘడియను అస్ర్ నమాజ్ తర్వాత చివరివేళలో అన్వేషించమని ఆదేశించటం జరిగింది. మొత్తానికి ఆ

ఘడియ నిర్ణయం అస్పష్టంగానే మిగిలిపోయింది కనుక ఆ రోజు సాంతం అత్యధికంగా దైవధ్యానంలో నిమగ్నులై ఉండటానికి ప్రయత్నించటం అన్ని విధాలా శ్రేయస్కరం.

١١٥٩ ـ وَعَنْ أَوسِ بنِ أَوسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ مِنْ أَفضَلِ أَيَّامِكُمْ يَوْمَ الجُمُعَةِ؛ فأَكثِرُوا عَلَيَّ مِنَ الصَّلاةِ فِيهِ؛ فَإِنَّ صَلاتَكُم مَعْرُوضَةٌ عَلَيَّ». رواه أبو داود بإسنادٍ صحيحٍ.

1159. హజ్రత్ ఔస్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ రోజులలో అత్యంత శ్రేష్ఠమైన రోజు శుక్రవారం. కనుక మీరు ఆ రోజు అత్యధికంగా నాపై దరూద్ పంపండి. నిస్సందేహంగా మీరు పంపే దరూద్ నాకు చేరవేయ బడుతుంది. (అబూదావూద్- దీని ఆధారాలు దృఢమైనవి)

(సుననె అబూదావూద్‌లోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) స్థలం, కాలాలకు ఉండే విశిష్ఠత మూలంగా ఆయా సందర్భాల్లో, ఆచరించబడే ఆచరణల విశిష్ఠత కూడా పెరిగిపోతోంది. ఉదాహరణకు పై హదీసులో దైవప్రవక్త (సల్లం) శుక్రవారం విశిష్ఠత దృష్ట్యా ఆ రోజు అత్యధికంగా దరూద్ పఠించమని ఆదేశించారు.

2) ప్రజలు పఠించే దరూద్‌ను దైవప్రవక్త (సల్లం), దగ్గరి నుంచిగాని దూరం నుంచిగాని వినలేరు. దైవదూతలు ఆయనకు దరూద్‌లు చేరవేస్తారు. ప్రజలు పఠించే దరూద్‌ను దైవప్రవక్త (సల్లం), చాలా దగ్గరికొచ్చి వింటారని ఒక హదీసు జనసామాన్యంలో ప్రచారంలో ఉంది. కాని ఆ హదీసు ప్రామాణికమైనది కాదు. ఆయనకు దరూద్ చేరవేయబడుతుంది అంటే అర్థం, ఆయన నేరుగా వినలేరనే కదా!

3) ఇకపోతే దరూద్ వచనాల విషయానికొస్తే, 'దరూదె ఇబ్రాహీమి'లోని వాక్యాలు అత్యంత శ్రేష్ఠమైనవి, ప్రామాణికమైనవీను. అదీగాక దైవప్రవక్త (సల్లం) తన సహచరులకు నేర్పించినది కూడా ఈ దరూద్ వచనాలే.

211 వ అధ్యాయం

٢١١ - بَابُ اسْتِحْبَابِ سُجُودِ الشُّكْرِ عِنْدَ حُصُولِ نِعْمَةٍ ظَاهِرَةٍ أَوِ انْدِفَاعِ بَلِيَّةٍ ظَاهِرَةٍ

భౌతిక వరమేదయినా ప్రాప్తించినప్పుడు లేదా బాహ్యపరమైన ఆపదలేవయినా తొలగిపోయినప్పుడు కృతజ్ఞతాపూర్వకంగా దైవసన్నిధిలో మోకరిల్లటం అభిలషణీయం

١١٦٠ - عَنْ سَعْدِ بنِ أبي وَقَّاصٍ رَضِيَ اللهُ عَنْهُ، قَالَ: خَرَجْنَا مَعَ رَسُولِ اللهِ ﷺ، مِن مَكَّةَ نُرِيدُ المَدِينَةَ، فَلَمَّا كُنَّا قَرِيباً مِن عَزْوَرَاءَ نَزَلَ ثُمَّ رَفَعَ يَدَيْهِ، فَدَعَا اللهَ سَاعَةً، ثُمَّ خَرَّ ساجِداً، فَمَكَثَ طَوِيلاً، ثُمَّ قامَ فَرَفَعَ يَدَيْهِ سَاعَةً، ثُمَّ خَرَّ ساجِداً - فَعَلَهُ ثَلاثاً - وَقَالَ: «إِنِّي

1160. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం: మేమొకసారి దైవప్రవక్త (సల్లం) వెంట మదీనా వెళ్ళాలనే ఉద్దేశ్యంతో మక్కా నుండి బయలు దేరాం. ఆ విధంగా ప్రయాణం చేస్తూ మేము 'అజ్‌వరా' అనే ప్రాంతం దరిదాపులకు చేరుకున్నాక, ఆయన తన వాహనం మీది నుంచి క్రిందికి దిగి చేతులు రెండూ పైకెత్తి కాసేపు దేవుణ్ణి ప్రార్థించారు. తర్వాత సజ్దా చేశారు. చాలా సేపటి వరకు అదే స్థితిలో ఉన్నారు. ఆ తర్వాత లేచి నిలబడి కాసేపు చేతులెత్తి ప్రార్థించారు. ఆ తర్వాత మళ్ళీ (దైవసన్నిధిలో) మోకరిల్లారు. ఆయన మూడుసార్లు ఈ విధంగా చేసిన తర్వాత ఇలా అన్నారు:

"నేను నా ప్రభువుని అర్థించాను. నా అనుచర సమాజం గురించి సిఫారసు చేశాను. దానికి దేవుడు నా అనుచర సమాజంలోని మూడోవంతు ప్రజల (గురించి సిఫారసు చేయటానికి నాకు అనుమతి)నిచ్చాడు. అప్పుడు నేను కృతజ్ఞతా పూర్వకంగా నా ప్రభువు సన్నిధిలో సాష్టాంగపడ్డాను. తర్వాత

سَأَلْتُ رَبِّي، وَشَفَعْتُ لأُمَّتِي، فَأَعْطَانِي ثُلُثَ أُمَّتِي فَخَرَرْتُ ساجِداً لِرَبِّي شُكْراً، ثُمَّ رَفَعْتُ رَأْسِي، فَسَأَلْتُ رَبِّي لأُمَّتِي، فَأَعْطَانِي ثُلُثَ أُمَّتِي، فَخَرَرْتُ سَاجِداً لِرَبِّي شُكْراً، ثُمَّ رَفَعْتُ رَأْسِي، فَسَأَلْتُ رَبِّي لأُمَّتِي، فَأَعْطَانِي الثُّلُثَ الآخِرَ، فَخَرَرْتُ ساجِداً لِرَبِّي» رَواه أَبو داوَد.

తలపైకెత్తి అనుచర సమాజ శ్రేయస్సు కోసం నా ప్రభువుని ప్రార్థించాను. దానికాయన మరో మూడోవంతు ప్రజల (గురించి సిఫారసు చేయటానికి అనుమతి)నిచ్చాడు. అందుకు నేను కృతజ్ఞతా పూర్వకంగా నా ప్రభువు సన్నిధిలో మోకరిల్లాను. ఆ తర్వాత తల పైకెత్తి మళ్ళీ నా అనుచర సమాజ శ్రేయస్సు కోసం నా ప్రభువును ప్రార్థించాను. దానికాయన ఇంకో మూడోవంతు ప్రజల (గురించి సిఫారసు చేయటానికి నాకు అనుమతి) నిచ్చాడు. అప్పుడు నేను కృతజ్ఞతా పూర్వకంగా నా ప్రభువు సన్నిధిలో మోకరిల్లాను. (అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్థూలంగా ఈ హదీసు భావం ఏమిటంటే, ముహమ్మదీయ అనుచర సమాజంలోని వారందరూ అంతిమంగా స్వర్గానికే వెళతారు. ముస్లింలలో ఎవరూ కూడా నరకంలో శాశ్వత శిక్షను అనుభవించరు. కొందరు నరకంలో కొంతకాలం శిక్షననుభవించి స్వర్గానికి వెళ్తే, మరికొందరు దైవప్రవక్త సిఫారసు మూలంగా స్వర్గానికి వెళ్తారు. ఇంకొందరు ప్రత్యేక దైవానుగ్రహం చేత స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఈ విషయం ముమ్మాటికీ సరయినదే. ఇతర ఎన్నో హదీసులు కూడా ఈ విషయాన్ని ధృవపరుస్తున్నాయి. కాని సదరు అధ్యాయం క్రింద పేర్కొనబడిన హదీసు మాత్రం ప్రామాణికమైనది కాదు. షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) ఈ హదీసుని బలహీనమైనదిగా ఖరారు చేశారు. ఇకపోతే కృతజ్ఞతాపూర్వకంగా దైవసన్నిధిలో మోకరిల్లే విషయాన్ని తెలియపరచటం కోసం గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ హదీసును సదరు అధ్యాయం క్రింద పొందుపరచారు. ఈ హదీసు బలహీనమైనదయినప్పటికీనీ ఇతర ఎన్నో ప్రామాణికమైన హదీసులు ఈ హదీసులోని భావాన్ని సమర్థిస్తున్నాయి. కనుక సంతోష సమయాల్లో, ఆపదలు తొలగి పోయినప్పుడు కృతజ్ఞతాభావంతో దైవసన్నిధిలో మోకరిల్లటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ తన పశ్చాత్తాపం ఆమోదించబడిందన్న శుభవార్త విన్నప్పుడు, దైవం పట్ల కృతజ్ఞతా భావంతో మోకరిల్లారని సహీహ్ బుఖారీ గ్రంథంలో ఉంది. ఆ వృత్తాంతం ఈ గ్రంథంలో కూడా ఎంతో విపులంగా వివరించబడింది. (మొదటి భాగంలోని 21వ హదీసు చూడండి).

212 వ అధ్యాయం

٢١٢ - بَابُ فَضْلِ قِيَامِ اللَّيْلِ

రాత్రిపూట చేసే నమాజు ఘనత

قالَ اللهُ تَعالَى: ﴿ وَمِنَ ٱلَّيْلِ فَتَهَجَّدْ بِهِۦ نَافِلَةً لَّكَ عَسَىٰٓ أَن يَبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُودًا ﴾ [الإسراء: ٧٩]. وقالَ تَعالى: ﴿ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ ٱلْمَضَاجِعِ ﴾ [السجدة: ١٦]. وقالَ تَعالى: ﴿ كَانُوا۟ قَلِيلًا مِّنَ ٱلَّيْلِ مَا يَهْجَعُونَ ﴾ [الذاريات: ١٧]

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"రాత్రిపూట తహజ్జుద్ నమాజు చెయ్యి. ఇది నీకు అదనపు నమాజు. నీ ప్రభువు నిన్ను ప్రశంసనీయమైన ఉన్నతస్థానంలో ప్రతిష్ఠింప జేయటం అసంభవం ఏమీ కాదు."
(బనీ ఇస్రాయీల్-79)

"వారి (విశ్వాసుల)వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి." *(అస్ సజ్‌దహ్:16)*

"(విశ్వాసులు ప్రపంచంలో) రాత్రివేళల్లో చాలా తక్కువ నిదురపోయేవారుగా ఉంటారు."
(అజ్ జారియాత్-17)

వివరణ

"ఇది నీకు అదనపు నమాజు" అనే వాక్యంలో రెండు భావాలు స్ఫురిస్తున్నాయి: ఒకటి; ఓ ముహమ్మద్! ఈ నమాజు నీపై ఓ అదనపు విధి. అయితే నీ అనుచర సమాజంలోని ఇతరులెవ్వరిపైనా విధించబడలేదు" అనే భావం. రెండోది; ఈ నమాజు నీ అంతస్తులను, గొప్పదనాన్ని ఇనుమడింపజేస్తుంది అనే భావం. మొత్తానికి దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల రాత్రి ఆరాధనను విశ్వాసుల ప్రధాన లక్షణంగా పేర్కొనటం జరిగింది. దీనిద్వారా 'తహజ్జుద్' (రాత్రిపూట చేసే అదనపు నమాజు) ఘనత వెల్లడౌతోంది.

١١٦١ - وَعَن عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ، يَقُومُ مِنَ اللَّيْلِ حَتى تَتَفَطَّرَ قَدَمَاهُ، فَقُلْتُ لَهُ: لِمَ تَصْنَعُ

1161. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట నిలబడి (సుదీర్ఘంగా) నమాజులు చేసేవారు. దాని మూలంగా ఆయన పాదాలపై వాపు కూడా వచ్చేది. అది చూసి నేను, 'దైవప్రవక్తా! మీకు ఇంత శ్రమ దేనికీ? అల్లాహ్ మీ వల్ల గతంలో

هذا، يَا رَسُولَ اللهِ! وَقَد غُفِرَ لَكَ ما تَقَدَّمَ مِن ذَنبِكَ وَمَا تَأَخَّرَ؟ قَالَ: «أَفَلا أَكُونُ عَبْداً شَكُوراً!». متفقٌ عليه. وعَنِ المغِيرَةِ بنِ شُعبةَ نحوهُ، متفقٌ عليه.

జరిగిన పాపాలను, జరగబోయే పాపాలను కూడా మన్నించేశాడు కదా?' అని అనేదాన్ని. దానికాయన, 'నేను దైవానికి కృతజ్ఞుడైన దాసుణ్ణి కాకూడదా?' అని అనేవారు. (బుఖారీ - ముస్లిం. ఉభయుల గ్రంథాల్లో ఇలాంటిదే ముగీరా బిన్ షోబా (రజి) ఉల్లేఖనం కూడా ఒకటి ఉంది.)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఈ గ్రంథంలో ఇంతకుముందు కూడా వచ్చింది. రాత్రిపూట ఆరాధనలకు సంబంధించి దైవప్రవక్త (సల్లం)గారి ఆదర్శప్రాయమైన విధానాన్ని వివరించే ఉద్దేశ్యంతో ఈ హదీసుని తిరిగి ఇక్కడ కూడా పొందుపరచటం జరిగింది. దీనిద్వారా బోధపడేదేమిటంటే రాత్రిపూట నఫిల్ నమాజులను ప్రశాంతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో చేయాలి. దైవం తరపు నుండి ఎక్కువ వరాలు, అనుగ్రహాలు పొందినవారు వీలైనంత ఎక్కువగా ఆయన్ని ఆరాధించాలి. ఆయన సన్నిధిలో తమ దీనావస్థను వెలిబుచ్చటానికి, తమ అవసరాలను నివేదించుకోవటానికి అత్యంత అనువైన సమయం రాత్రి చివరి ఘడియలు!

١١٦٢ ـ وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، طَرَقَهُ وَفَاطِمَةَ لَيْلاً؛ فَقَالَ: «أَلا تُصَلِّيَانِ؟» متفقٌ عليه. «طَرَقَهُ»: أَتَاهُ لَيْلاً

1162. హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం ఓ రోజు రాత్రి దైవప్రవక్త (సల్లం), తన దగ్గరికి మరియు ఫాతిమా దగ్గరికి వచ్చి 'మీరు (తహజ్జుద్) నమాజ్ చేయటం లేదా?' అని అడిగారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٦٣ ـ وَعَنْ سالم بنِ عبدِ الله بنِ عُمَرَ بنِ الخَطَّاب رَضِيَ اللهُ عَنْهُمْ، عَنْ أَبِيهِ: أَنَّ رسولَ اللهِ ﷺ قَالَ: «نِعْمَ الرَّجلُ

1163. హజ్రత్ సాలిమ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) తన తండ్రి నుండి చేసిన కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "అబ్దుల్లా చాలా మంచివాడు.

عَبْدُ اللهِ لَو كَانَ يُصَلِّي مِنَ اللَّيْلِ» قالَ سالِمٌ: فَكَانَ عَبْدُ اللهِ بعْدَ ذلكَ لا يَنَامُ مِنَ اللَّيْلِ إلَّا قَلِيلاً. متفقٌ عليه.

అతను గనక రాత్రిపూట తహజ్జుద్ నమాజ్ చేస్తూ ఉంటే ఎంత బాగుండు."

దైవప్రవక్త (సల్లం) నోట ఆ మాట విన్న ప్పటి నుంచి అబ్దుల్లాహ్ రాత్రిపూట (నమాజు చేస్తూ,) చాలా తక్కువగా నిద్రపోయేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని దైవప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

١١٦٤ - وَعَن عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «يَا عَبْدَ اللهِ! لا تكن مِثْلَ فُلانٍ: كانَ يَقُومُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ» متفقٌ عليه.

1164. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనను ఉద్దేశ్యించి ఇలా అన్నారు: ఓ అబ్దుల్లాహ్! ఫలానా వ్యక్తి మాదిరిగా అయిపోమాకు. అతను రాత్రిపూట ఆరాధన చేసేవాడు. ఆ తర్వాత ఆరాధన కోసం నిద్రలేవటమే మానుకున్నాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ఉపవాస ప్రకరణం)

١١٦٥ - وعنِ ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: ذُكِرَ عِنْدَ النَّبِيِّ ﷺ رَجُلٌ نَامَ لَيْلَةً حَتى أَصبَحَ! قالَ: «ذاكَ رَجُلٌ بَالَ الشَّيْطَانُ في أُذُنَيْهِ - أو قال: في أُذنِهِ -» متفقٌ عليه.

1165. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం: రాత్రి (నమాజు చేయకుండా) తెల్లవారేదాకా పడుకున్న వ్యక్తి గురించి, దైవప్రవక్త (సల్లం) ముందు ప్రస్తావించగా "అలాంటి వ్యక్తి చెవిలో (లేక) చెవుల్లో షైతాన్ మూత్రం పోస్తాడు" అని అన్నారాయన. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి చెవుల్లో షైతాన్ మూత్రం పోయటం అనేది మన కళ్ళకు కనబడకపోయినా వాస్తవంలో అలా జరగవచ్చు. ఎందుకంటే, షైతాన్ నుండి దేవుని శరణువేడుకోని పక్షంలో వాడు మనిషి కార్యకలాపాల్లో హాజరవుతాడని ఇతర ఎన్నో హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి. అంచేత షైతాన్ మనిషి చెవుల్లో మూత్రం పోయటమనేది సంభవమేనని తెలుస్తోంది. కాని కొంతమంది వాస్తవంలో అలా జరగదనీ, మనిషి నమాజు చేయకుండా నిద్రపోతే షైతాన్ అతని దైవధ్యానంలో ఆటంకాలు ఏర్పరుస్తాడని మాత్రమే దీని భావమని అభిప్రాయ పడుతున్నారు. అలాంటి మనుషుల్ని షైతాన్ చులకనగా చూస్తాడని ఈ హదీసు భావం కావచ్చునని మరికొంతమంది పండితులు ఊహిస్తున్నారు. ఏది ఏమైనా రాత్రిపూట తహజ్జుద్ నమాజు చేయకుండా నిద్రపోవటం మంచిది కాదని ఈ హదీసు ద్వారా బోధపడుతున్నది. దాని మూలంగా షైతాన్‌కు మనిషిని లోబరుచుకునే అవకాశం లభిస్తుంది. ఫలితంగా వాడు మనిషిని దైవధ్యానం నుండి, దైవారాధన నుండి, దైవవిధేయత నుండి ఆపటంలో విజయాన్ని సాధిస్తాడు.

١١٦٦ ـ وعَن أَبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْـهُ، أَنَّ رَسُـولَ اللهِ ﷺ، قـالَ: «يَعْقِـدُ الشَّيْطَانُ عَلى قافِيَةِ رَأْسِ أَحَدِكُم، إذا هُوَ نَامَ، ثَلاثَ عُقَدٍ، يضربُ عَلى كلِّ عُقدَةٍ: عَلَيْكَ لَيْلٌ طَويلٌ فَارقُد، فإنِ اسْتَيقَظَ، فَذَكَرَ اللهَ تَعَالى انحَلَّت عُقْدَةٌ، فإن تَوضَّأَ، انحَلَّت عُقدَةٌ، فَإن صَلَّى، انحَلَّت عُقَدُهُ، فأَصبَحَ نَشيطاً طَيِّبَ النَّفسِ، وَإلَّا أَصبَحَ خَبيثَ النَّفْسِ كَسْلانَ» متفقٌ عليه. قَافِيَةُ الرَّأْسِ: آخِرُهُ.

1166. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవ రయినా పడుకొని ఉన్నప్పుడు షైతాన్ అతని ముచ్చిలిగుంటపై మూడు ముళ్ళు వేస్తాడు. ప్రతి ముడిమీద, "ఇంకా చాలా రాత్రి ఉంది. హాయిగా నిద్రపో" అంటూ మంత్రించి ఊదుతాడు. అలాంటప్పుడు మనిషి గనక నిద్రలేచి దైవాన్ని స్మరిస్తే (ఆ ముడులలో) ఒక ముడి ఊడి పోతుంది. ఆ తర్వాత అతను వుజూ కూడా చేస్తే రెండో ముడి ఊడి పోతుంది. ఆ తర్వాత అతను నమాజూ చేసుకుంటే ముళ్ళన్నీ ఊడిపోతాయి. దాంతో తెల్లవారు జామున నిద్రలేచే టప్పుడు అతను ఎంతో హుషారుగా,

నూతనోత్సాహంతో లేస్తాడు. లేకపోతే నిర్వేద మనసుతో, బద్ధకంగా లేస్తాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణం)

١١٦٧ ـ وَعَن عبدِ اللهِ بنِ سلام رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «أَيُّهَا النَّاسُ أَفْشُوا السَّلامَ، وَأَطْعِمُوا الطَّعَامَ، وَصَلُّوا باللَّيْلِ وَالنَّاسُ نِيامٌ، تَدخُلُوا الجَنَّةَ بِسَلام». رواهُ الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1167. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రజలారా! సలాంను వ్యాపింప జేయండి. (ప్రజలకు) అన్నం తినిపించండి. ప్రజలు రాత్రి నిద్రలో ఉండే సమయంలో నమాజు చేయండి. అలాచేస్తే మీరు ప్రశాంతంగా స్వర్గంలోకి ప్రవేశించగలరు. (తిర్మిజీ, హసన్; సహీహ్)

(సుననె తిర్మిజీలోని ప్రళయ వర్ణనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన సత్కార్యాల్ని ఆచరించేవారు ప్రళయదినాన ప్రశాంతంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారని ఇందులో చెప్పబడింది. ప్రశాంతంగా అంటే నరక శిక్ష అనుభవించకుండా ప్రత్యేక దైవానుగ్రహంతో స్వర్గంలోకి ప్రవేశిస్తారన్నమాట.

١١٦٨ ـ وَعَنْ أبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَفْضَلُ الصِّيَام بَعْدَ رَمَضَانَ شَهْرُ اللهِ المُحَرَّمُ، وَأَفْضَلُ الصَّلاةِ بَعْدَ الفَرِيضَةِ صَلاةُ اللَّيْلِ رواه مُسلِمٌ.

1168. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసం తర్వాత అత్యంత శ్రేష్ఠమైన ఉపవాసం దేవుని మాసమైన ముహర్రమ్ ఉపవాసం. అలాగే ఫర్జ్ నమాజ్ తర్వాత అత్యంత శ్రేష్ఠమైన నమాజు రాత్రిపూట చేయబడే నమాజు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ముహర్రమ్ మాసాన్ని దేవుని మాసంగా పేర్కొనటం జరిగింది. దీని ద్వారా ఆ మాసపు విశిష్ఠత వెల్లడౌతోంది. మొత్తానికి ఇందులో చెప్పదలచుకున్నదేమిటంటే ఏ విధంగానయితే నఫిల్ ఉపవాసాల్లో ముహర్రమ్ మాసపు ఉపవాసాలు శ్రేష్ఠమైనవిగా భావింపబడతాయో అదే విధంగా నఫిల్ నమాజుల్లో రాత్రిపూట చేయబడే నమాజులు అత్యుత్తమమైనవిగా పరిగణించబడతాయి.

١١٦٩ ـ وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ، قَالَ: «صَلاةُ اللَّيْلِ مَثْنَى مَثْنَى، فَإِذا خِفْتَ الصُّبْحَ فَأَوْتِرْ بِوَاحِدَةٍ» متفقٌ عليه.

1169. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: (ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను తహజ్జుద్ నమాజు గురించి అడిగాడు) దానికాయన, "రాత్రిపూట నమాజు, రెండేసి రకాతుల చొప్పున చేయాలి. (ఆ విధంగా చేస్తూ) ఇక ఉషోదయం కావస్తోందని అనుకున్నప్పుడు ఒక రకాత్ చేసి (నమాజులన్నిటినీ) విత్ర్ (బేసి)గా మార్చుకో" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٧٠ ـ وَعَنْهُ قَالَ: كانَ النَّبِيُّ ﷺ، يُصَلِّي مِنَ اللَّيْلِ مَثْنَى مَثْنَى، وَيُوتِرُ بِرَكْعَةٍ متفقٌ عليه.

1170. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట నమాజు రెండేసి రకాతుల చొప్పున చేసేవారు. (చివర్లో) ఒక రకాత్ విత్ర్ చేసేవారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విత్ర్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల్లోనూ రాత్రిపూట నఫిల్ నమాజు రెండేసి రకాతుల చొప్పున చేయాలని, చివర్లో ఒక రకాతు విత్ర్ చేయాలని చెప్పబడింది. దీని ద్వారా విత్ర్ నమాజు ఒక రకాతు కూడా

చేయవచ్చునని బోధపడుతోంది. పైగా ఇదే శ్రేష్ఠమైన పద్ధతి అని తెలుస్తోంది. ఒకవేళ ఎవరయినా విత్ర్ మూడు రకాతులు చేయదలిచినా దాన్ని నెరవేర్చే అత్యుత్తమ పద్ధతి ఏమిటంటే- రెండు రకాతుల చివర్లో సలాం చేసి నమాజ్ ముగించి ఆ తర్వాత సరిక్రొత్తగా ఇంకో రకాత్ చేయాలి. దైవప్రవక్త (సల్లం) స్వయంగా ఇలా చేశారని తెలుస్తోంది.

١١٧١ - وَعَنْ أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يُفطِرُ منَ الشَّهْرِ حَتَّى نَظُنَّ أَنْ لا يَصومَ مِنْهُ، وَيَصُومُ حَتَّى نَظُنَّ أَن لا يُفطِرَ مِنْهُ شَيْئاً؛ وكانَ لا تَشَاءُ أَنْ تَـرَاهُ مِـنَ اللَّيْـلِ مُصَلِّيـاً إلا رَأَيْتَـهُ، وَلَا نَائماً إلا رَأَيْتَهُ. رواهُ البخاريُّ.

1171. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒక్కో నెలలో ఉపవాస వ్రతాన్ని ఎలా వదలిపెట్టే వారంటే దాన్ని చూసి మేము అసలీయన ఈ నెలలో ఉపవాసాలే ఉండరేమో అనుకునే వాళ్ళం. ఒక్కో నెలలో ఆయన ఎలా ఉపవాసాలుండే వారంటే దాన్ని చూసి మేము అసలీయన ఈ నెలలో ఉపవాస వ్రతాన్ని విరమించరేమో అనుకునే వాళ్ళం. మీరాయన్ను రాత్రిపూట నమాజ్ చేస్తుండగా చూడ కూడదని ఎంత తలచుకున్నా ఆ దృశ్యం మీ కంట పడనే పడుతుంది. అదే విధంగా ఆయన్ని రాత్రిపూట పడుకొని ఉన్నప్పుడు చూడకూడదని మీరెంత తలచుకున్నా ఆ దృశ్యం కూడా మీకంట పడనే పడుతుంది.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావమేమిటంటే దైవప్రవక్త (సల్లం) నఫిల్ ఉపవాసాలను గాని, రాత్రిపూట చేయబడే నఫిల్ నమాజులనుగాని ఎల్లప్పుడూ ఒకే సమయంలో చేసేవారు కాదు. ఒక్కో నెలలో ఆయన అసలు ఉపవాసాలే పాటించేవారుకాదు. అది చూసి సహచరులు ఈ నెలలో ఆయన ఉపవాసాలు పాటించరేమో అనుకునేవాళ్ళు. అయితే నెల పూర్తి కావస్తున్నప్పుడు ఆయన తన సహచరుల అంచనాల్ని తారుమారు చేస్తూ తిరిగి ఉపవాస వ్రతాన్ని మొదలు

పెట్టేవారు. ఒక్కొనెలలో ఎడతెగకుండా ఉపవాసాలు పాటిస్తూ, ఒకేసారి వ్రతాన్ని విరమించేవారు. తహజ్జుద్ నమాజ్ విషయంలో కూడా ఆయన అలాగే చేసేవారు. ఆ నమాజును ఆయన కొన్నిసార్లు రాత్రి తొలివేళల్లో చేసేవారు. మరికొన్ని సార్లు అర్ధరాత్రిపూట చేసేవారు. ఇంకొన్ని సందర్భాల్లో రాత్రి చివరి వేళల్లో ఆ నమాజు చేసేవారు. ఆ విధంగా ఆయన రాత్రి అన్ని భాగాల్లోనూ నమాజు చేసేవారు. నిద్ర కూడా పోయేవారు.

١١٧٢ - وَعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ رَسولَ اللهِ ﷺ، كَانَ يُصَلِّي إِحْدَى عَشْرَةَ رَكْعَةً - تَعْني في اللَّيْلِ - يَسْجُدُ السَّجْدَةَ مِنْ ذلكَ قَدْرَ مَا يَقْرَأُ أَحَدُكُمْ خَمْسِينَ آيَةً قَبْلَ أَن يَرْفَعَ رَأْسَهُ، وَيَرْكَعُ رَكْعَتَيْنِ قَبْلَ صَلاةِ الفَجْرِ، ثُمَّ يَضْطَجِعُ عَلى شِقِّهِ الأَيْمَنِ حَتَّى يَأْتِيَهُ المُنَادِي للصَّلاةِ، رواه البخاري.

1172. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) పదకొండు రకాతులు చేసేవారు. (రాత్రిపూట చేసే వారన్నది ఆమె ఉద్దేశ్యం). అందులో ఆయన ఎంత సుదీర్ఘంగా సజ్దా చేసే వారంటే ఆయన తలపైకెత్తక ముందే మీలోని ఒకడు (సులభంగా) యాభై ఆయతులు పఠించగలడు.

ఇంకా ఆయన ఫజ్ర్ నమాజుకు ముందు రెండు రకాతులు చేసేవారు. ఆ తర్వాత, నమాజు గురించి ప్రకటించే మనిషి, తన దగ్గరకు వచ్చేంతవరకు కుడిప్రక్కకు తిరిగి పడుకునేవారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సజ్దా స్థితిలో మనిషి దైవానికి సన్నిహితుడౌతాడు. ఆ స్థితిలో దాసుడు అత్యంత భక్తిప్రపత్తుల్ని, అణకువ భావాన్ని ప్రదర్శిస్తాడు. దేవుడు దాన్ని ఎంతగానో ఇష్టపడతాడు. అంతేకాదు సజ్దా స్థితిలో ప్రార్థనలు స్వీకృతిని పొందటానికి చాలా ఎక్కువ అస్కారముంటుంది. కనుక నమాజులో ముఖ్యంగా తహజ్జుద్ నమాజులో సుదీర్ఘమైన సజ్దాలు చేయటం అత్యంత లాభదాయకం.

١١٧٣ - وَعَنْهَا قَالَتْ: مَا كَانَ رَسُولُ اللهِ ﷺ، يَزِيدُ - في رَمضانَ وَلا في غَيْرِهِ - عَلى إِحْدَى عَشْرَةَ رَكْعَةً: يُصَلِّي

1173. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) రమజాన్‌లోగాని, రమజానేతర మాసం

أَرْبعاً فَلا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ وَطولِهِنَّ! ثُمَّ يُصَلِّي أَرْبَعاً فَلا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ وَطولِهِنَّ! ثُمَّ يُصَلِّي ثَلاثاً. فَقُلْتُ: يا رسُولَ اللهِ! أَتَنَامُ قَبْلَ أَنْ تُوتِرَ!؟ فقال: «يَا عائشَةُ! إِنَّ عَيْنَيَّ تَنامانِ وَلَا يَنامُ قَلبي» متفقٌ عليه.

లోగాని (తహజ్జుద్ నమాజు) పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేసేవారు కాదు. ముందు నాలుగు రకాతులు చేసేవారు. ఈ నాలుగు రకాతులు ఎంత చక్కగా, ఎంత సుదీర్ఘంగా ఉంటాయంటే దాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఆ తర్వాత మరో నాలుగు రకాతులు చేస్తారు. ఇవి కూడా ఎంతో చక్కగా సుదీర్ఘంగా వర్ణనాతీతంగా ఉంటాయి. ఆ తర్వాత మరో మూడు రకాతులు చేస్తారు. నేనోసారి ఆయన్ని "దైవప్రవక్తా! మీరు విత్ర్ చేయటానికి ముందు పడుకుంటారా?" అని అడిగాను. అందుకాయన, "ఆయిషా! నా కళ్ళు నిద్రిస్తాయి. కాని నా హృదయం మాత్రం మేల్కొనే ఉంటుంది" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) నిద్రపోయినప్పుడు కేవలం ఆయన కళ్ళు మాత్రమే నిద్రిస్తాయి. ఆ సమయంలో ఆయన హృదయం మేల్కొనే ఉంటుంది. అందుకే ఆయన నిద్రపోయినప్పటికీ ఆయన వుజూ భంగం కాదని హదీసుల ద్వారా బోధపడుతోంది. ఇది ఆయన ప్రత్యేకతల్లో ఒకటి.

ఈ హదీసు బోధించే మరో విషయమేమిటంటే, నమాజును దాని నియమనిబంధనల్ని అనుసరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో నెరవేర్చాలి. రాత్రి చివరి వేళలో నిద్రలేవగలమనే నమ్మకమున్నవారు ఇషా తర్వాత విత్ర్ నమాజ్ చేయకుండా, తహజ్జుద్ నమాజ్‌తోపాటు దాన్ని నెరవేర్చాలి. నిద్రలేవలేమన్న భయముంటే ఇషా నమాజ్ అయిన వెంటనే కూడా దాన్ని చేసుకోవచ్చు.

١١٧٤ ـ وَعَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ، كانَ يَنامُ أَوَّلَ اللَّيْلِ، وَيَقومُ آخِرَهُ فَيُصلِّيَ. متفقٌ عليه.

1174. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) రాత్రి తొలిభాగంలో నిద్రపోయి ఆఖరిజాముస మేల్కొని నమాజు చేసేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) అత్యధిక సందర్భాల్లో ఇలాగే చేసేవారు. అంటే తహజ్జుద్ నమాజుకు అత్యంత అనువైన, శ్రేష్ఠమైన సమయం రాత్రి చివరిజాము. కనుక ఆయన ఎక్కువగా ఆ సమయంలోనే తహజ్జుద్ నమాజు చేసేవారు. అయితే అర్ధరాత్రిపూట, రాత్రి తొలిభాగంలో కూడా ఆయన తహజ్జుద్ నమాజ్ చేశారని ఇతర హదీసుల ద్వారా బోధపడుతోంది. ఈ విషయం ఇంతకు ముందు కూడా వివరించబడింది.

١١٧٥ ـ وَعَنِ ابنِ مَسْعُودٍ، رَضِيَ اللهُ عَنْهُ! قالَ: صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ لَيْلَةً، فَلَمْ يَزَلْ قائماً حَتَّى هَمَمْتُ بِأَمْرِ سُوءٍ. قِيلَ: مَا هَمَمْتَ؟ قالَ: هَمَمْتُ أَنْ أَجْلِسَ وَأَدَعَهُ. متفقٌ عليه.

1175. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఓ రోజు రాత్రి నేను దైవప్రవక్త (సల్లం) వెంట నమాజ్ చేశాను. నమాజులో ఆయన చాలాసేపు నిల బడ్డారు. దాంతో నేను (విసుగెత్తి పోయి) ఒక చెడు పని చేద్దామనుకున్నాను.

(ఈ హదీసుని వివరిస్తున్నప్పుడు ఒకాయన) 'మీరు ఏం చేయదలచు కున్నారేమిటి?' అని అడిగాడు. అందుకు అబ్దుల్లా బిన్ మస్‌వూద్, 'ఆయన్ని వదలిపెట్టి కూర్చుందా మనిపించింది నాకు' అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) రాత్రిపూట తహజ్జుద్ నమాజు బాగా సుదీర్ఘంగా ఉండాలని, ఖిరాత్,రుకూ, ఖౌమా, సజ్దా మొదలగు విధుల్ని ప్రశాంతంగా నెరవేర్చాలని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. 2) నఫిల్ నమాజును సామూహికంగా కూడా చేయవచ్చు. 3) ఇమామ్ మరీ అంత సుదీర్ఘంగా నమాజ్ చేయిస్తే అతని వెనక నమాజ్ చేసే ముక్తదీలు నమాజ్ వదలి వెళ్ళవచ్చని కొంతమంది పండితులు తలపోస్తున్నారు. కాని హదీసులో హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) ఆ పనిని చెడుపనిగా పేర్కొన్నారు. కనుక ఆ అనుమతి చర్చనీయాంశం అయింది. ఏది ఏమైనా అనేక ఇతర హదీసుల్లో ఇమాములు తమ వెనక నమాజు చేసేవారిని దృష్టిలో పెట్టుకొని నమాజు చేయించాలని తాకీదు చేయటం జరిగింది. ఆ తాకీదును బట్టి చూస్తే, ఆ విధమైన అనుమతి అసమంజసమేమో కాదనిపిస్తోంది.

١١٧٦ - وَعَنْ حُذَيفَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّيْتُ مَعَ النَّبِيِّ ﷺ، ذَاتَ لَيْلَةٍ فَافْتَتَحَ البَقَرَةَ، فقلتُ: يَرْكَعُ عِنْدَ المِائَةِ، ثُمَّ مَضَى، فقلتُ: يُصَلِّي بها في رَكْعَةٍ، فَمَضَى، فَقُلْتُ: يَرْكَعُ بها، ثُمَّ افْتَتَحَ النِّسَاءَ فَقَرَأَهَا، ثُمَّ افْتَتَحَ آلَ عِمْرَانَ، فَقَرأَهَا، يَقْرَأُ مُتَرَسِّلاً. إِذَا مَرَّ بِآيَةٍ فِيها تَسْبِيحٌ، سَبَّحَ، وَإذا مَرَّ بِسُؤَالٍ، سَأَلَ، وَإذا مَرَّ بِتَعَوُّذٍ تَعَوَّذَ، ثُمَّ رَكَعَ، فَجَعَلَ يَقُولُ: سُبْحَانَ رَبِّي العَظِيم، فَكَانَ رُكُوعُهُ نَحْواً مِنْ قِيَامِهِ، ثُمَّ قالَ: «سَمِعَ اللهُ لِمَنْ حَمِدَه، رَبَّنَا لكَ الحَمْدُ»، ثُمَّ قامَ طَوِيلاً

1176. హజ్రత్ హుజైఫా (రజి) కథనం: ఒకరాత్రి నేను దైవప్రవక్త (సల్లం) వెంట నమాజు చేశాను. నమాజులో ఆయన బఖరా సూరా పారాయణం మొదలెట్టారు. నూరు వాక్యాల తర్వాత ఆయన రుకూ చేస్తారని నేను (మనసులో) అనుకున్నాను. కాని (నూరు వాక్యాలు అయిపోయిన తర్వాత కూడా) ఆయన పారాయణాన్ని కొనసాగించారు. రెండు రకాతుల్లో ఈ సూరాను పూర్తిగా చదివి ఆపుతారేమో ననుకున్నాను. కాని ఆ తర్వాత కూడా ఆయన ఇంకా చదువుతూనే పోయారు. నేను (మనసులో), బహుశా ఈ సూరా పూర్తవగానే రుకూ చేస్తారేమో అనుకున్నాను. కాని ఆయన (బఖర సూరా పూర్తవగానే) నిసా సూరా పారాయణం మొదలెట్టారు. అది కూడా పూర్తిగా చదివి ఆలి ఇమ్రాన్ సూరా చదవటం ప్రారంభించారు. అదీ

قَرِيباً مِمَّا رَكَعَ، ثُمَّ سَجَدَ فَقَالَ: «سُبْحَانَ رَبِّيَ الأَعْلَى»، فَكَانَ سُجُودُهُ قَرِيباً مِنْ قِيَامِهِ. رواه مسلم.

పూర్తిగా పఠించారు. నిదానంగా పారాయణం చేస్తూ ఏదయినా వాక్యంలో దేవుని పవిత్రతను గురించిన ప్రస్తావన వస్తే అక్కడ దేవుని పవిత్రతను కొనియాడేవారు. దైవాన్ని అర్థించమనే వాక్యాలు వచ్చినప్పుడు అక్కడ కాస్త ఆగి దైవాన్ని అర్థించేవారు. దేవుని శరణు వేడే ప్రస్తావన వస్తే దైవాన్ని శరణు వేడుకునేవారు. (ఈ విధంగా ఆలి ఇమ్రాన్ సూరా పూర్తయిన తర్వాత) ఆయన రుకూ చేశారు. రుకూలో 'సుబ్‌హాన రబ్బియల్ అజీమ్' అని పలికారు. ఆయన చేసిన రుకూ దాదాపు ఆయన ఖియామ్‌లో నిలబడినంతసేపు పట్టింది. తర్వాత ఆయన 'సమిఅల్లాహు లిమన్ హమిదహ్' అంటూ రుకూ నుంచి పైకి లేచారు. అప్పుడు కూడా దాదాపు రుకూ చేసినంత సేపు నిలబడ్డారు. ఆ తర్వాత సజ్దా చేశారు. సజ్దాలో 'సుబ్‌హాన రబ్బియల్ ఆలా' అని పఠించారు. ఆయన చేసిన సజ్దా కూడా దాదాపు ఆయన (ఖియామ్‌లో) నిలబడినంత సేపు పట్టింది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణికుల నమాజ్ ప్రకరణం)

١١٧٧ - وَعَنْ جَابِرٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سُئِلَ رَسُولُ اللهِ ﷺ: أَيُّ الصَّلاةِ أَفْضَلُ؟ قالَ: «طُولُ القُنُوتِ»

1177. హజ్రత్ జాబిర్ (రజి)కథనం: "నమాజులన్నిటిలో అత్యంత శ్రేష్ఠమైన నమాజు ఏది?" అని దైవప్రవక్త (నల్లం)ను అడగటం జరిగింది.

رواه مسلم. المرادُ بِالقُنوتِ: القِيَامُ.

అందుకాయన 'సుదీర్ఘంగా నిలబడి చేసే నమాజు (అత్యంత శ్రేష్ఠమైనది)' అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఖియామ్, రుకూ, సజ్దా మొదలగు నమాజు విధుల్లో సుదీర్ఘమైన ఖియామ్‌తో కూడిన నమాజు అత్యంత శ్రేష్ఠమైనదని పై హదీసు ద్వారా బోధపడుతున్నది. నమాజ్‌లో ఎంతసేపు నిలబడితే (ఖియామ్ చేస్తే) అంత ఎక్కువగా ఖుర్‌ఆన్ పారాయణం చేయటానికి వీలవుతుంది. అదీగాక ఖుర్‌ఆన్ పారాయణం అత్యంత గొప్ప ఆరాధనగా పరిగణించ బడుతుంది. అంచేత ఎక్కువ మోతాదులో ఖుర్‌ఆన్ పారాయణం చేయటానికి వీలుగా, సుదీర్ఘమైన ఖియామ్‌తో చేసే నమాజ్ అత్యంత శ్రేష్ఠమైనదన్న విషయంలో సందేహం లేదు.

١١٧٨ - وَعَنْ عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العَـــاصِ، رَضِـــيَ اللهُ عَنْهُمَـــا، أَنَّ رَسُولَ اللهِ ﷺ، قالَ: «أَحَبُّ الصَّلاةِ إلى اللهِ صَلاةُ دَاوُدَ، وَأَحَبُّ الصيامِ إلى اللهِ صِيَامُ دَاوُدَ، كانَ يَنَامُ نِصْفَ اللَّيْلِ وَيَقُومُ ثُلُثَهُ وَيَنَامُ سُدُسَهُ وَيَصومُ يَوماً وَيُفْطِرُ يَوماً» متفقٌ عليه.

1178. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవునికి అత్యంత ప్రీతిపాత్రమైన నమాజు దావూద్ (అలైహి) నమాజు. అత్యంత ప్రీతిపాత్రమైన ఉపవాసం దావూద్ (అలైహి) ఉపవాసం. ఆయన అర్ధరాత్రి వరకు నిద్రపోయేవారు. తర్వాత మూడింట ఒక వంతు రాత్రి భాగంలో దేవుణ్ణి ఆరాధించేవారు. ఆ తర్వాత ఆరోవంతు భాగంలో (మళ్ళీ) నిద్రపోయేవారు. ఒకరోజు ఉపవాసముంటే మరోరోజు ఉపవాసం మానుకునేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి తన స్వయం మీద శక్తికి మించిన భారాన్ని మోపుకోవటాన్ని, ఆరాధనలో

అతివాదానికి పాల్పడటాన్ని ఈ హదీసులో వారించటం జరిగింది. అందుకే నిత్యం రాత్రిళ్లు జాగారం చేసి ఆరాధన చేయటాన్ని, ఎల్లకాలం ఉపవాసాలు పాటించటాన్ని ఇస్లాం ధర్మం తీవ్రంగా గర్హిస్తుంది. స్వయంగా దైవప్రవక్త (సల్లం)గారి ఆదర్శజీవితం కూడా మధ్యేమార్గాన్ని అనుసరించమని బోధిస్తోంది. హజ్రత్ దావూద్, ఆరాధనా విధానంలో మధ్యేమార్గాన్ని అనుసరించేవారు. అందుకే ఆయన నమాజులు, ఆయన ఉపవాసాలు దైవానికి అత్యంత ప్రీతిపాత్రమైనవని పేర్కొనటం జరిగింది. ఆరాధనల్లో మధ్యేమార్గాన్ని అనుసరించాలని ఇస్లాం ధర్మం కూడా నొక్కి వక్కాణిస్తోంది.

١١٧٩ ـ وَعَنْ جَابِرٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ، يَقُولُ: «إِنَّ فِي اللَّيْلِ لَسَاعَةً، لا يُوافِقُهَا رَجُلٌ مُسْلِمٌ يَسْأَلُ اللهَ تعالى خيراً من أَمرِ الدُّنيا وَالآخِرَةِ، إِلَّا أَعْطَاهُ إِيَّاهُ، وَذٰلِكَ كُلَّ لَيْلَةٍ» رواه مسلم.

1179. దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: నిశ్చయంగా రాత్రిపూట ఒక ఘడియ వస్తుంది. ముస్లిం వ్యక్తి ఎవరైనా ఆ ఘడియను పొంది, ఆ సమయంలో దేవుణ్ణి, ఇహపరాల వ్యవహారాలకు సంబంధించి ఏదయినా మంచిని కోరుకుంటే దేవుడు తప్పకుండా ప్రసాదిస్తాడు. ఆ ఘడియ ప్రతి రాత్రీ వస్తుంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇంతకు ముందు పుటల్లో చర్చించబడిన జుమానాటి ఘడియ అనిర్ణీతంగా ఉన్నట్లే ఈ ఘడియ కూడా అనిర్ణీతంగానే ఉంది. అయితే రాత్రిపూట ఆరాధనకు అత్యంత శ్రేష్ఠమైన సమయం ఆఖరి వేళలు గనుక బహుశా ఈ ఘడియ కూడా అప్పుడే వస్తుందని మనం అర్ధ నమ్మకంగానయినా చెప్పగలం. రమజాన్ మాసంలోని 'లైలతుల్ ఖద్ర్' (ఘనమైన రేయి) మాదిరిగానే ఈ ఘడియ కూడా అస్పష్టంగా ఉంచబడింది. వాస్తవానికి మనిషి ఆ శుభఘడియల్ని అన్వేషిస్తూ వీలైనంత ఎక్కువగా దైవాన్ని ఆరాధించాలనీ, ఆయన ధ్యానంలో, ప్రార్థనల్లో నిమగ్నుడై ఉండాలన్నదే దాని ఉద్దేశ్యం. "ముస్లిం వ్యక్తి" అనే పదం స్త్రీ పురుషులిరువురికీ వర్తిస్తుంది.

١١٨٠ ـ وَعَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، قَالَ: «إِذا قَامَ أَحَدُكُمْ

1180. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా రాత్రిపూట ఆరాధన నిమిత్తం

مِنَ اللَّيْلِ فَلْيَفْتَتِحِ الصَّلاةَ بِرَكعَتَيْنِ خَفِيفَتَيْنِ» رواهُ مُسْلِمٌ.

నిమిత్తం నిలబడినప్పుడు రెండు సంక్షిప్త రకాతులతో నమాజును మొదలెట్టాలి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٨١ - وَعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ، إِذا قامَ مِنَ اللَّيْلِ افتَتَحَ صَلاتَهُ بِرَكعَتَيْنِ خفيفَتَيْنِ، رواه مسلم.

1181. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట నమాజు కోసం నిలబడినప్పుడు రెండు సంక్షిప్త రకాతులతో (తహజ్జుద్) నమాజు మొదలెట్టేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٨٢ - وَعَنْهَا، رَضِيَ اللهُ عَنْها، قالَتْ: كانَ رَسولُ اللهِ ﷺ، إذا فَاتَتْهُ الصَّلاةُ من اللَّيْلِ مِنْ وَجَعٍ أَوْ غَيْرِهِ، صَلَّى مِنَ النَّهارِ ثِنتَي عَشْرَةَ رَكْعَةً. رواه مسلم.

1182. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఏదయినా నొప్పివల్లగాని లేదా ఇతర కారణం వల్ల గాని రాత్రిపూట నమాజ్ చేయలేకపోతే మరునాడు పగలు ఆయన పన్నెండు రకాతులు చేసేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٨٣ - وَعَن عُمَرَ بنِ الخَطَّابِ، رضيَ اللهُ عَنْهُ، قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ نَامَ عَنْ حِزْبِهِ، أَوْ عَنْ شَيْءٍ مِنْهُ، فَقَرَأَهُ فِيما بَينَ صَلاةِ الفَجْرِ وَصَلاةِ الظُّهْرِ، كُتِبَ لهُ كَأَنَّمَا قَرَأَهُ مِنَ اللَّيْلِ» رواهُ مُسْلِمٌ.

1183. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ వ్యక్తి అయినా తాను రోజూ రాత్రిపూట ఆనవాయితీగా చేసే ఆరాధననుగాని లేదా అందులో కొంతభాగం గాని చేయకుండా నిద్రపోయి (మరునాడు తెల్లవారాక) ఫజ్ర్ నమాజు నుంచి జుహ్ర్ నమాజు వరకూ - ఈ మధ్య

కాలంలో - ఎప్పుడు నెరవేర్చినా అతను దాన్ని రాత్రిపూట నెరవేర్చి నట్లుగానే వ్రాసుకోబడుతుంది.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు సత్కార్యాలను 'నిర్విరామంగా పాటిస్తూ ఉండాలి" అనే అధ్యాయం క్రింద కూడా వచ్చింది (154వ హదీసు చూడండి). దీని ముఖ్యాంశాలు అక్కడ పొందుపరచబడ్డాయి.

١١٨٤ ـ وَعَنْ أَبي هُريرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «رَحِمَ اللهُ رَجُلاً قَامَ مِنَ اللَّيْلِ، فَصَلَّى وَأَيْقَظَ امْرَأَتَهُ، فإنْ أَبَتْ نَضَحَ في وَجْهِهَا المَاءَ، رَحِمَ اللهُ امْرَأَةً قَامَتْ مِنَ اللَّيْلِ فَصَلَّتْ، وَأَيْقَظَتْ زَوْجَهَا فَإن أَبى نَضَحَتْ في وَجْهِهِ الماءَ» رواه أبو داود بإسنادٍ صحيح.

1184. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రాత్రిపూట ఆరాధన నిమిత్తం నిద్రలేచే పురుషుణ్ణి దేవుడు కరుణించుగాక! అతను లేచి నమాజ్ చేస్తాడు. తన భార్యను కూడా (నమాజ్ కోసం) మేల్కొలుపుతాడు. ఒకవేళ ఆమె లేవకపోతే ముఖం మీద నీళ్ళుచల్లి లేపటానికి ప్రయత్నిస్తాడు. అలాగే రాత్రిపూట ఆరాధన నిమిత్తం నిద్రలేచే స్త్రీని దేవుడు కరుణించుగాక! ఆమె లేచి నమాజ్ చేస్తుంది. తన భర్తను కూడా (నమాజ్ కోసం) నిద్ర లేపుతుంది. ఒకవేళ అతను లేవకపోతే ముఖం మీద నీళ్లు చల్లి మరీ లేప టానికి ప్రయత్నిస్తుంది. (అబూదావూద్, దీని ఆధారాలు దృఢమైనవి)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

١١٨٥ ـ وَعَنْهُ وَعَنْ أبي سَعيدٍ، رَضِيَ اللهُ عَنْهُمَا قَالا: قالَ رسولُ اللهِ ﷺ: «إذا أيقظَ الرَّجُلُ أَهْلَهُ مِنَ اللَّيْلِ فَصَلَّيَا ـ أَوْ صَلَّى ـ رَكعَتَيْنِ جَمِيعاً، كُتِبَا في الذَّاكِرِينَ وَالذَّاكِرَاتِ» رواهُ أَبو داود بإسنادٍ صحيحٍ.

1185. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పురుషుడు రాత్రిపూట నిద్రలేచి తన భార్యను కూడా నిద్రలేపి ఆ తర్వాత ఇద్దరూ నమాజ్ చేస్తే (లేక) ఇద్దరూ (వేర్వేరుగా) రెండు రకాతులు కలిపి చేస్తే వారిరువురూ దేవుణ్ణి (అత్యధికంగా) స్మరించేవారిగా వ్రాసుకోబడతారు. (అబూదావూద్, దీని ఆధారాలు దృఢమైనవి)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో "జమీఅన్" అనే పదం వాడబడింది. దాన్ని ఆధారంగా చేసుకొని కొంతమంది "భార్యాభర్తలిరువురూ కలిసి సామూహికంగా నమాజ్ చేస్తే" అని తర్జుమా చేశారు. వాస్తవానికి దానర్థం అది కాదు. ఇద్దరూ ఒకే సమయంలో నఫిల్ నమాజు చేస్తారని మాత్రమే దాని భావం. ఇద్దరూ కలిసి నమాజ్ చేస్తారన్న మాత్రాన సామూహికంగా నమాజ్ చేస్తారన్న భావం కానక్కరలేదు.

١١٨٦ ـ وعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ، قَالَ: «إذا نَعَسَ أَحَدُكُمْ في الصَّلاةِ، فَلْيَرْقُدْ حتى يَذهَبَ عَنْهُ النَّومُ، فَإِنَّ أَحدَكُمْ إذا صَلَّى وَهو نَاعِسٌ، لَعَلَّهُ يَذهَبُ يَسْتَغفِرُ فَيَسُبَّ نَفسَهُ» متفقٌ عليهِ.

1186. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరికయినా నమాజులో కునికిపాటు వస్తే, నిద్ర దూరమైపోయేదాకా పడుకోవటం మంచిది. ఎందుకంటే మీలో ఎవరయినా కునికిపాట్ల మధ్య నమాజ్‌చేస్తే అతను (దైవాన్ని) క్షమాపణలు వేడుకునే బదులు తన్ను తాను తిట్టుకునే ప్రమాదముంది." *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٨٧ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا قَامَ أَحَدُكُمْ، مِنَ اللَّيْلِ فَاسْتَعْجَمَ الْقُرْآنُ على لِسَانِهِ، فَلَمْ يَدْرِ مَا يَقُولُ، فَلْيَضْطَجِعْ» رَوَاهُ مُسْلِمٌ.

1187. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా రాత్రిపూట నమాజు కోసం నిలబడినప్పుడు ఖుర్ఆన్ పారాయణం తన నోటికి కష్టంగా అనిపిస్తే, (నిద్ర మత్తు వల్ల) అసలు తనేం అంటున్నాడో తనకే అర్థం కాకపోతే (ఇంకాసేపు) పడుకోవటం మంచిది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ చేయటానికి ఏకాగ్రత, నమ్రతా అణకువ భావాలు చాలా అవసరం. కనుక అలసట, మందతనం అనేవి లేకుండా మనసు ఉత్సాహంగా ఉన్నప్పుడే మనిషి నమాజ్ చేయాలి. అందుకే పై హదీసులో నిద్రమత్తులో ఉన్నప్పుడు నమాజ్ చేయటాన్ని వారించటం జరిగింది. నమ్రతా అణకువ భావాలు నమాజ్‌కు ఊపిరి వంటివి. నిద్రమత్తులో ఉన్నప్పుడు మనిషి అలాంటి భావాలను వ్యక్తం చేయలేడు. అంచేత అలాంటి స్థితిలో ఉన్నప్పుడు ముందు కాసేపు పడుకొని నిద్రను దూరం చేసుకోవాలి. ఆ తర్వాత ఖుర్ఆన్ పారాయణం, ప్రార్థనలు చేస్తే అందులో మధురానుభూతుల్ని పొందవచ్చు.

213 వ అధ్యాయం

٢١٣ - بَابُ اسْتِحْبَابِ قِيَامِ رَمَضَانَ وَهُوَ التَّرَاوِيحُ

రమజాన్‌లో ఖియామ్ (అంటే తరావీహ్ నమాజు చేయటం) అభిలషణీయం

١١٨٨ - عَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ قَامَ رَمَضَانَ إِيماناً وَاحْتِساباً غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» متفقٌ عليهِ.

1188. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే విశ్వాసంతో, పుణ్యఫలాపేక్షతో రమజాన్ నెలలో నిలబడతాడో (రాత్రి పూట నమాజ్ చేస్తాడో) అతని వెనుకటి పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తరావీహ్ నమాజు ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١١٨٩ - وَعَنْهُ، رَضِيَ اللهُ عَنْهُ، قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يُرَغِّبُ فِي قِيَامِ رَمَضَانَ مِنْ غَيْرِ أَنْ يَأْمُرَهُمْ فِيهِ بِعَزِيمَةٍ؛ فَيَقُولُ: «مَنْ قَامَ رَمَضَانَ إِيمَاناً وَاحْتِسَاباً غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» رَوَاهُ مُسْلِمٌ.

1189. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) రమజాన్ నెలలో (రాత్రిపూట) నమాజు తప్పనిసరిగా చేయవలసిందేనని చెప్పకుండా (తన సహచరుల్ని) దాని విషయంలో పురికొల్పుతూ ఉండేవారు. ఇలా అనేవారు: "ఎవరయితే రమజాన్ నెలలో విశ్వాసంతో, పుణ్యం సంపాదించాలనే ఉద్దేశ్యంతో నమాజ్ చేస్తాడో అతని పూర్వపు పాపాలన్నీ మన్నించబడతాయి." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) పై హదీసుల ద్వారా బోధపడేదేమిటంటే; నిశ్చయంగా రమజాన్ నెలలోని తరావీహ్ నమాజు, పుణ్యం రీత్యా ఎంతో ఘనమైన నమాజు. దాన్ని నెరవేర్చమని హదీసుల్లో పదేపదే తాకీదు చేయబడింది. అయినప్పటికీ అది నఫిల్ నమాజు మాత్రమే, వాజిబ్ కాదు.

2) రమజాన్ నెలలోని ఈ నమాజును స్వయంగా దైవప్రవక్త (సల్లం) కూడా ఆచరించారని తెలుస్తోంది. దాని వివరాల్లోకి వెళితే.... ఒక యేడు రమజాన్‌లో మూడు రాత్రులు ఆయన తన సహచరుల్ని వెంటబెట్టుకొని సామూహికంగా ఈ నమాజు చేశారు. ఆ తర్వాత నాల్గో రోజు రాత్రి కూడా యథాప్రకారం సహచరులు సామూహికంగా నమాజ్ చేయటానికి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చారు. కాని ఆయన దానికి నిరాకరిస్తూ, 'మీ శ్రద్ధాసక్తుల్ని చూసి దేవుడు ఈ నమాజును మీపై విధిగా చేసేస్తాడేమోనని నాకు భయంగా ఉంది' అన్నారు. సహచరులు ఎంత కోరినప్పటికీ ఆయన ఆ రోజు నమాజు చేయించలేదు. అయితే ఈ మూడు రాత్రుల్లో ఆయన ఎన్ని రకాతులు చేయించారు? అని అడిగితే హదీసుల ద్వారా ఆయన ఎనిమిది రకాతులు, ఆ తర్వాత మూడు రకాతులు విత్ర్ చేయించారని తెలుస్తోంది. కనుక రమజాన్ నెలలోని రాత్రిపూట నమాజు సంప్రదాయబద్ధంగా ఎనిమిది రకాతులు మరియు మూడు రకాతుల విత్ర్- మొత్తం కలిపి పదకొండు రకాతులేనన్న విషయాన్ని గ్రహించాలి.

3) హదీసుల్లో ఈ నఫిల్ నమాజును రమజాన్ నమాజుగా పేర్కొనటం జరిగింది. అయితే ఈ తర్వాతి కాలంలో ఇది 'తరావీహ్' నమాజుగా నామాంతరం చెందింది. తరావీహ్ అనేది 'తర్‌వీహా' అనే పదానికి బహువచనం. 'తర్‌వీహా' అంటే విశ్రాంతి, విరామం అని అర్థం. సహాబాలు, తాబయీన్లు దైవప్రవక్త సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజ్ చేసేవారు. ఆ విధంగా నాలుగురకాతుల తర్వాత కాసేపు విశ్రాంతి తీసుకునే వారు. నాలుగు రకాతుల్ని 'తర్‌వీహా' అని పిలిచేవారు. ఆ విధంగా క్రమంగా ఆ నమాజుకు అదే పేరు పడిపోయింది.

4) వాస్తవానికి తరావీహ్ నమాజు కూడా తహజ్జుద్ నమాజే. తహజ్జుద్ నమాజ్ వేళ ఇషా నమాజ్ తర్వాత నుండి మొదలయి ఉషోదయం ముందు వరకు ఉంటుంది. రమజాన్ మాసంలో ప్రజల సౌలభ్యం కోసం, ఆ పవిత్ర నెలలో ప్రతి ఒక్కరూ తహజ్జుద్ పుణ్యాన్ని పొందగలగాలన్న ఉద్దేశ్యంతో దాన్ని ఇషా నమాజ్ తర్వాత తొలివేళలోనే నెరవేర్చటం జరుగుతుంది.

5) తరావీహ్ నమాజును సామూహికంగా నెరవేర్చటం స్వయంగా దైవప్రవక్త (సల్లం) ఆచరణ ద్వారానే రుజువయింది. ఆయన 23వ, 25వ, 27వ రోజు రాత్రుల్లో తరావీహ్ నమాజు

చేయించారు. ఆ తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) తన ఖిలాఫత్ కాలంలో దాన్ని సామూహికంగా నెరవేర్చే పద్ధతిని పునరుద్ధరించారు. అంతేకాదు, ప్రజలకు విత్ర్ సమేతంగా పదకొండు రకాతులు తరావీహ్ నమాజు చేయించటం కోసం హజ్రత్ కాబ్ మరియు హజ్రత్ తమీమ్ దారీ (రజి)లను ఇమాములుగా నియమించారు (ముఅత్తా). ఆ కాలం నుంచి ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతూనే వస్తోంది.

6) కొంతమంది తరావీహ్ నమాజును సామూహికంగా నెరవేర్చటాన్ని ధర్మంలో ఓ కొత్త పోకడ (బిద్అత్)గా తలపోస్తున్నారు. ఈ ఆచారం హజ్రత్ ఉమర్ (రజి) కాలం నుంచి ప్రారంభమయింది, అంతకు ముందు దైవప్రవక్త జీవిత కాలంలో ఇది అమల్లో లేదన్నది వారి వాదన. కాని వారి ఈ వాదన సరయినది కాదు. ఎందుకంటే స్వయంగా దైవప్రవక్త (సల్లం) ఈ నమాజును సామూహికంగా చేయించినట్లు దాఖలాలున్నాయి. మరి అలాంటప్పుడు ఇది బిద్అత్ ఎలా అవుతుంది? దైవప్రవక్త (సల్లం) చేత ప్రతిపాదించబడిన ఓ గొప్ప పుణ్యకార్యం మధ్యలో కొంతకాలం సహేతుకమైన కారణాల వల్ల ఆచరణలో లేకపోయినంత మాత్రాన అది క్రొత్తపోకడగా పరిగణించబడుతుందా? అదీగాక దైవప్రవక్త (సల్లం), అది విధిగా నిర్ణయించబడు తుందేమోనన్న భయంకొద్ది దాన్ని కొనసాగించలేకపోయారు. అంటే ఆయన దాన్ని కొనసాగించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారనే కదా దానర్థం! అయితే ఆయన అనంతరం వహీ (దైవవాణి అవతరణ) నిలిచిపోయింది. ఇక తరావీహ్ నమాజు ఫర్జ్‌గా నిర్ణయించబడే అవకాశమే లేదు. కనుక హజ్రత్ ఉమర్ (రజి) తిరిగి దానికి సామూహికత రూపమిచ్చి దైవప్రవక్త (సల్లం) ఉద్దేశ్యాన్ని నెరవేర్చారు. ఆయన ఆచరణను కొనసాగించారు. అయినప్పటికీ, నేడు ఎవరయినా రాత్రి చివరి వేళలో వ్యక్తిగతంగా ఆ నమాజు చేయదలిస్తే అతను నిస్సంకోచంగా చేసుకోవచ్చు. కాని సామాన్య ప్రజానీకానికి మాత్రం అది సాధ్యం కాని పని. రాత్రి చివరివేళలో స్వయంప్రేరణతో నిద్రలేచి వ్యక్తిగతంగా ఆ నమాజును చేయాలంటే సామాన్య ప్రజలకు సాధ్యంకాదు. ఈ కారణాల దృష్ట్యా హజ్రత్ ఉమర్ (రజి) నిర్ణయం ముమ్మాటికీ సరయినది, సమంజసమైనది. అలా చేయకపోతే సమాజంలోని అతికొద్దిమంది తప్ప మిగతా వారంతా తహజ్జుద్ పుణ్యాన్ని కోల్పోతారు. అది సమాజానికి పెద్ద దురదృష్టం కాదూ?!

7) తరావీహ్ నమాజు ఇరవై రకాతులు చేయాలన్న ఆదేశం ఏ ప్రామాణిక హదీసులోనూ లేదు. హజ్రత్ ఉమర్ (రజి) ఇరవై రకాతులు చేయించారన్న మాట కూడా ఏమంత ప్రామాణికమైనది కాదు. ఒక బలహీనమైన హదీసుని ఆధారంగా చేసుకొని ఈ అభిప్రాయాన్ని బలపర్చటం జరుగుతోంది. వాస్తవం ఏమిటంటే ఆ హదీసు ఉల్లేఖకుల పరంపరలో ఒక చోట లింకు తెగివుంది. అంచేత ఆ హదీసును ఇరవై రకాతుల ఆదేశానికి ఆధారంగా చూపెట్టడం ఏవిధంగానూ సరికాదు. అయితే మరి కొన్ని

ఉల్లేఖనాల ద్వారా హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో ప్రజలు 20,36,40 ఇలా వివిధ సంఖ్యల్లో తరావీహ్ నమాజు చేసేవారని మాత్రం తెలుస్తోంది. దీన్ని ఆధారంగా చేసుకొని తరావీహ్ నమాజును ఎనిమిది రకాతుల తర్వాత నఫీల్ సంకల్పంతో ఎన్ని రకాతులయినా చేసుకోవచ్చని మాత్రం చెప్పగలం. మొత్తానికి అర్థమయ్యేదేమిటంటే దైవప్రవక్త విధానం ప్రకారం తరావీహ్ నమాజు ఎనిమిది రకాతులే. దానికంటే ఎక్కువ లేక తక్కువ రకాతులు దైవప్రవక్త విధానం క్రిందికి రావు. మరిన్ని వివరాల కోసం మౌలానా నజీర్ అహ్మద్ రహ్మానీ గారి 'అన్‌వారుల్ మసాబీహ్' గ్రంథం చూడండి.

8) తరావీహ్ నమాజులో సుదీర్ఘమైన ఖియాం, అంటే చాలాసేపు నిలబడి ఉండటం సంప్రదాయం (మస్నూన్). అదే విధంగా దివ్యఖుర్‌ఆన్ మెల్లగా నిబద్ధతతో ఆగిఆగి పఠించటం కూడా చాలా అవసరం. చాలా మంది ఖారీలు (పారాయణకులు) ఖుర్‌ఆన్‌ను తుఫాను వేగంతో పారాయణం చేస్తారు. వారు చదివేదాంట్లో ఒక్క ముక్క కూడా అర్థం కాదు. ఆ విధంగా ఖుర్‌ఆన్ చదివితే పుణ్యానికి బదులు పాపాన్ని కొనితెచ్చుకున్నట్లు అవుతుంది. ఈ మధ్య ఓ క్రొత్త పోకడ మొదలయ్యింది. కొద్ది రోజుల్లోనే పూర్తి ఖుర్‌ఆన్ పారాయణాన్ని ముగించేసు కుంటున్నారు. దానికోసం తరావీహ్ నమాజుల్లో ప్రతిరోజూ 8-10 పారాలు అత్యంత వేగంగా పఠించి వినిపించటం జరుగుతోంది. లక్షలాది మంది జనం ఆ నమాజులకు హాజరవుతున్నారు. వారిలో అత్యధికమంది వ్యాపారులే అయివుంటారు. వారు ఈ విధంగా కొన్నిరోజులపాటు ఖుర్‌ఆన్ విని తాము ఖుర్‌ఆన్ పారాయణం మొత్తం విన్నామని ఊరట చెందుతారు. ఇక మిగతా రమజాన్ మొత్తం నిశ్చింతగా వ్యాపారం చేసుకోవచ్చనీ, పండగ సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవచ్చనీ తలపోస్తుంటారు. ఖుర్‌ఆన్ పఠిస్తున్నవాడు సరిగ్గా పఠిస్తున్నాడా? అసలు ఆ విధంగా వాయువేగంతో ఖుర్‌ఆన్ పఠనం చేయటం ధర్మసమ్మతమేనా? అన్న విషయాలను వారు అస్సలు పట్టించుకోరు. ఈ రోగం నేడు అన్ని ప్రాంతాల్లోనూ వ్యాపిస్తోంది. నిజానికి ఇదొక అనాచారం. ముస్లింలందరూ కలిసికట్టుగా దీన్ని ఖండించాలి. రమజాన్ నెలలో, ఇతర మాసాల్లో ఎల్లప్పుడూ కూడా దివ్యఖుర్‌ఆన్‌ను దైవప్రవక్త (సఅసం) సూచించిన పద్ధతిలోనే పఠించాలి.

214 వ అధ్యాయం

٢١٤ - بَابُ فَضْلِ قِيَامِ لَيْلَةِ الْقَدْرِ وَبَيَانِ أَرْجَى لَيَالِيهَا

లైలతుల్ ఖద్ర్‌లో చేయబడే నమాజు ప్రాశస్త్యం, ఆ రాత్రుల్లో ఏ రాత్రి అత్యంత ఆశావహమైనదనే విషయం గురించి...

قالَ اللهُ تَعالى: ﴿إِنَّآ أَنزَلْنَٰهُ فِى لَيْلَةِ ٱلْقَدْرِ﴾ [القدر: ١] إلى آخِرِ السورة. وقال تعالى: ﴿إِنَّآ أَنزَلْنَٰهُ فِى لَيْلَةٍ مُّبَٰرَكَةٍ..﴾ الآيات [الدخان: ٣]

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మేము దీన్ని ఘనతగల మహారాత్రిన అవతరింపజేశాం. ఘనతగల ఆ రాత్రి ఏమిటో నీకేం తెలుసు? ఆ మహారాత్రి వేయి నెలల కన్నా ఎంతో శ్రేష్ఠమైనది. ఆ రాత్రి పరిశుద్ధాత్మ, దైవ దూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి వ్యవహారానికి సంబంధించిన ఆజ్ఞలు తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి అంతా తెల్లవారే వరకు పూర్తిగా శాంతిశ్రేయాలే అవతరిస్తూ ఉంటాయి. '

(అల్‌ఖద్ర్: 1-5)

"హా.మీమ్. స్పష్టమైన ఈ గ్రంథం సాక్షిగా! మేము దీనిని ఎంతో మేలైన, అత్యంత శుభవంతమైన రాత్రిన అవతరింపజేశాము." *(అద్‌దుఖాన్:1-3)*

వివరణ

ఘనమైన రాత్రి అన్నా, శుభవంతమైన రాత్రి అన్నా రెండూ ఒక్కటే. లైలతుల్ ఖద్ర్ అని దాని భావం. ఇది రమజాన్ మాసంలో చివరి దశకంలోని బేసి రాత్రుల్లో ఏదో ఒకటి అయి వుంటుంది. ఆ ఘనమైన రేయిలోనే ఖుర్‌ఆన్ అవతరణ ప్రారంభమయింది లేదా సురక్షిత ఫలకం (లౌహె మహ్‌ఫూజ్) నుండి మొదటి ఆకాశంపైనున్న 'బైతుల్‌ఇజ్జత్' పైకి దించబడి ఉంటుంది. ఆ తర్వాత అక్కణ్ణుంచి అవసరాన్నిబట్టి, దైవాభీష్టానికి అనుగుణంగా కొంచెం కొంచెం అవతరిస్తూ ఉండింది. ఖుర్‌ఆన్ అవతరించిన కారణంగానే ఆ రాత్రికి అంతటి ఘనతావిశిష్టతలు లభించాయి.

١١٩٠ - وَعَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ قَامَ لَيْلَةَ

1190. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే

القَدْرِ إيماناً وَاحْتِسَاباً، غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ». مُتفقٌ عليه.

విశ్వాసంతో, పుణ్యం లభించాలన్న ఉద్దేశ్యంతో ఘనమైన రేయిలో నమాజుచేస్తూ నిలబడ్డారో (అంటే దైవారాధన చేశారో) వారి వెనుకటి పాపాలన్నీ మన్నించబడతాయి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తరావీహ్ నమాజు ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో **'ఖామ లైలతన్'** అన్న పదం వాడబడింది. ఖామ అనేది **'ఖియామ్'** అనే పదం నుండి వచ్చింది. రాత్రిపూట శక్తి మేరకు జాగారం చేసి దైవారాధనలో గడపటం, నఫిల్ నమాజులు చేయటం, గతంలో తమవల్ల జరిగిన పాపాలపై పశ్చాత్తాపభావంతో కుమిలిపోవటం, మన్నింపు ప్రార్థనలు చేసుకోవటం, ముఖ్యంగా ఇషా మరియు ఫజ్ర్ నమాజులను సామూహికంగా నెరవేర్చటం ఇవన్నీ **ఖియాములైల్** క్రిందికే వస్తాయి.

١١٩١ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رِجَالًا مِنْ أَصْحَابِ النَّبِيِّ ﷺ، أُرُوا لَيْلَةَ القَدْرِ فِي المَنَامِ فِي السَّبْعِ الأَوَاخِرِ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَرَى رُؤْيَاكُمْ قَدْ تَوَاطَأَتْ فِي السَّبْعِ الأَوَاخِرِ، فَمَنْ كَانَ مُتَحَرِّيهَا، فَلْيَتَحَرَّهَا فِي السَّبْعِ الأَوَاخِرِ» مُتفقٌ عليه.

1191. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త సహచరుల్లో కొందరికి కలలో, ఘనమైన రేయి చివరి ఏడు రాత్రుల్లో(ఉన్నట్లు) చూపించబడింది. (ఈ విషయం తెలుసుకొని) దైవప్రవక్త (సల్లం) తన సహచరుల్ని ఉద్దేశ్యించి, "చివరి ఏడు రాత్రుల విషయంలో మీ అందరికీ ఒకే రకమైన కల వచ్చినట్లుంది. కనుక మీలో ఘనమైన రేయిని అన్వేషించదలచుకున్నవారు చివరి ఏడు రాత్రుల్లో దాన్ని అన్వేషించాలి"అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్య ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'తవాతఅ' అనే పదం వాడబడింది. తవాతఅ అనే పదానికి త్రొక్కటం, తన మిత్రుడు కాలు పెట్టిన చోట తను కాలుపెట్టడం అనే అర్థాలున్నాయి. ఇక్కడ ఇది 'ఒకదానినొకటి పోలి ఉన్నాయి' అనే అర్థంలో ఉపయోగించబడింది. సహచరులందరూ ఒకే రకమైన కల చూశారన్నది దాని భావం. వారందరికీ ఘనమైన రేయి, మాసపు చివరి ఏడు రాత్రుల్లో ఉన్నట్లు కనిపించింది. అందుకే దైవప్రవక్త (సల్లం) తన సహచరుల కలలను బట్టి ఆ ఘనమైన రేయిని ఆ మాసపు చివరి ఏడురాత్రుల్లోనే అన్వేషించమని ఆదేశించారు. ప్రజలు వీలైనంత ఎక్కువగా రాత్రుల్లో దైవారాధన చేస్తారన్న ఉద్దేశ్యంతోనే ఆ రాత్రిని అస్పష్టంగా ఉంచటం జరిగింది.

١١٩٢ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ يُجَاوِرُ فِي العَشْرِ الأَوَاخِرِ مِنَ رَمَضَانَ، وَيَقُولُ: «تَحَرَّوْا لَيْلَةَ القَدْرِ فِي العَشْرِ الأَوَاخِرِ مِنْ رَمَضَانَ» مُتفقٌ عليهِ.

1192. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసపు చివరి దశకంలో ఏతెకాఫ్ కోసం కూర్చునేవారు. (దీని గురించి చెబుతూ) ఆయన, "ఘనమైన రేయిని మీరు రమజాన్ మాసపు చివరి దశకంలో అన్వేషించండి" అని ఉప దేశించేవారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్య ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١١٩٣ ـ وَعَنْهَا، رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ، قَالَ: «تَحَرَّوْا لَيْلَةَ القَدْرِ فِي الوِتْرِ مِنَ العَشْرِ الأَوَاخِرِ مِنْ رَمَضَانَ» رواهُ البخاريُّ.

1193. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ఉపదేశించారు: ఘనమైన రేయిని మీరు రమజాన్ మాసపు చివరి దశకంలోని బేసి రాత్రుల్లో అన్వేషించండి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

రమజాన్ మాసపు చివరి దశకంలోని ఐదు బేసి తేదీలైన 21,23,25,27,29వ రాత్రుల్లో ఏదో ఒకటి ఘనమైన రేయి కావచ్చని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ప్రజలు రాత్రిళ్ళు వీలైనంత ఎక్కువగా దైవారాధనలో గడపాలన్న ఉద్దేశ్యంతో ఆ తేదీని అస్పష్టంగానే ఉంచటం

జరిగింది. ఒకవేళ అది గనక నిర్ణయించబడినట్లయితే ప్రజలు ఆ ఒక్కరోజు ఆరాధనతోనే సరిపెట్టుకునేవారు. అయినప్పటికీ కొంతమంది పండితులు ఆ రాత్రి నిర్దీతంగా 27వ తేదీ రాత్రి కావచ్చునని అభిప్రాయపడుతున్నారు. కాని ఈ అభిప్రాయం సరయినది కాదు. ఆ విధంగా ప్రత్యేకంగా ఒక రాత్రిని నిర్ణయించడాన్ని హదీసులు సమర్థించటం లేదు.

١١٩٤ ـ وَعَنْهَا، رَضِيَ اللهُ عَنْهَا، قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ إِذا دَخَلَ العَشْرُ الأَوَاخِرُ مِنْ رَمَضَانَ، أَحْيا اللَّيْلَ، وَأَيْقَظَ أَهْلَهُ، وَجَدَّ وَشَدَّ المِئزرَ. مُتفقٌ عليهِ.

1194. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం: రమజాన్ మాసపు చివరి దశకం రాగానే దైవప్రవక్త (సల్లం) రాత్రిళ్లు జాగారం చేసేవారు. తమ ఇంటివారిని కూడా మేల్కొలిపేవారు. నడుం బిగించి బాగా, ముమ్మరంగా ఆరాధన చేసేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్య ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఏతెకాఫ్ ప్రకరణం)

١١٩٥ ـ وَعَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يَجتَهِدُ في رَمضانَ مَا لا يَجْتَهِدُ في غَيْرِهِ، وفي العَشْرِ الأَوَاخِرِ منْه، مَا لا يَجتَهِدُ في غَيْرِهِ. رواهُ مُسلمٌ.

1195. ఆవిడగారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) దైవారాధనల్లో రమజాన్ మాసంలో శ్రమించినంతగా మరే ఇతర మాసంలోనూ శ్రమించేవారు కారు. అలాగే రమజాన్ మాసపు చివరి దశకంలో శ్రమించినంతగా ఇతర దినాల్లో శ్రమించేవారు కారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఏతెకాఫ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతర మాసాలన్నిటికన్నా రమజాన్ మాసంలో, అందులోనూ రమజాన్ మాసంలోని తొలి రెండు దశకాల కన్నా చివరి దశకంలో వీలైనంత ఎక్కువ దైవారాధనలో, దైవాజ్ఞాపాలనలో నిమగ్నులై ఉండాలి. ఘనమైన రేయిని పొందటానికి చివరి దశకపు రాత్రుల్లో జాగారం చేసి ప్రార్థనల్లో, ఆరాధనల్లో గడపాలి. తమ ఇంటివారిని కూడా మేల్కొలిపి దైవారాధన చేయమని ప్రబోధించాలి. చివరి దశకంలో ఏతెకాఫ్ పాటిస్తే ఇంకా మంచిది. ఇంతకు ముందు హదీసులో 'దైవప్రవక్త (సల్లం) ఆరాధన కోసం నడుం బిగించేవారు' అని చెప్పబడింది. కొంతమంది

పండితులు దానికి ఆయన సమధికోత్సాహంతో ఆరాధనలు చేసేవారని వ్యాఖ్యానించారు. మరికొంతమంది ఆయా రోజుల్లో భార్యలతో సంభోగ సంబంధాలకు దూరంగా ఉండేవారని వివరించారు.

١١٩٦ ـ وَعَنْهَا قَالَتْ: قُلْتُ: يا رَسُولَ اللهِ! أَرَأَيْتَ إِنْ عَلِمْتُ أَيُّ لَيْلَةٍ لَيْلَةُ القَدْرِ مَا أَقُولُ فيها؟ قَالَ: «قُولي: اللَّهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ العَفْوَ فاعْفُ عَنِّي» رواهُ التِّرْمذيُّ وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1196. ఆవిడగారే చేసిన ఇంకొక కథనం: నేనాయన్ని "దైవప్రవక్తా! నేనొక వేళ ఘనమైన రేయి ఏదో కనుగొంటే ఆ రాత్రి నేను ఏమని ప్రార్థించాలో కాస్త చెబుతారా?" అని అడిగాను. అందుకాయన ఈ విధంగా ప్రార్థించ మని ఉపదేశించారు: **"అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వ ఫాఫు అన్నీ** (అల్లాహ్! నీవు అమితంగా మన్నించేవాడవు. మన్నింపును ఇష్టపడ తావు. కనుక నన్ను మన్నించు)."

(తిర్మిజీ- హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని ప్రార్థనలు, దైవధ్యాన ప్రకరణం)

ముఖ్యాంశాలు

లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రేయి)కి సంబంధించి స్పష్టమైన చిహ్నాలేవీ హదీసుల్లో పేర్కొనబడలేదు. అయితే పూర్వీకుల్లోని కొంతమంది పండితులు తమ అనుభవాలను పురస్కరించుకొని ఇలా వివరించారు: ఆ రోజు రాత్రి అత్యధిక సంఖ్యలో దైవదూతలు భువిపైకి దిగిరావటం మూలంగా ఆ రాత్రి ఓ ప్రత్యేకమైన ప్రశాంత వాతావరణం నెలకొంటుంది. హృదయాలు నెమ్మదిస్తాయి. ఆ రాత్రి మరీ అంత చల్లగా గాకుండా, మరీ ఉక్కపోయ కుండా మధ్యస్తంగా ఉంటుంది. మరుసటి దినం ఎండలో తీవ్రత ఉండదు. ఏది ఏమైనా ఆ రాత్రిని పొందినవారు దేవుని క్షమాగుణాన్ని ఆధారంగా చేసుకొని ప్రార్థిస్తే, ఆయన తప్పకుండా క్షమిస్తాడు.

215వ అధ్యాయం

٢١٥ - بَابُ فَضْلِ السِّوَاكِ وَخِصَالِ الْفِطْرَةِ

మిస్వాక్ ఘనత, మానవ సహజమైన ఆచరణల గురించి

١١٩٧ - عَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَوْلا أَنْ أَشُقَّ عَلى أُمَّتي - أَوْ عَلى النَّاس - لأَمَرْتُهُم بِالسِّواكِ مَعَ كلِّ صَلاةٍ» مُتفقٌ عليهِ.

1197. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా అనుచర సమాజం (లేక) ప్రజలు ఇబ్బందికి లోనవుతారనే భయం గనక నాకు లేకపోయినట్లయితే నేను వారిని ప్రతి నమాజు సమయంలోనూ మిస్వాక్ చేయాలని ఆదేశించి ఉండేవాణ్ణి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి నమాజు వేళ మిస్వాక్ చేసుకోవటాన్ని దైవప్రవక్త (సల్లం) ఎంతగానో యిష్టపడేవారు. అయినప్పటికీ ఆయన తన అనుచర సమాజం ఇబ్బందిలో పడిపోతుందేమోనన్న భయంతో దాన్ని అనివార్యం (వాజిబ్)గా ఖరారు చేయలేదు. దీనిద్వారా తెలిసేదేమంటే మిస్వాక్ చేయటం (పల్లు తోముకోవటం) ఎంతో అభిలషణీయమైన కార్యం. అంచేత ప్రతి ముస్లిం ఎక్కువగా మిస్వాక్ చేయటాన్ని అలవరచుకోవాలి. వీలైతే ప్రతి నమాజుకు ముందు తప్పకుండా మిస్వాక్ చేయాలి.

١١٩٨ - وَعَنْ حُذيفَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ، إذا قَامَ مِنَ النَّوم يَشُوصُ فَاهُ بالسِّوَاكِ. متفقٌ عليه. «الشَّوْصُ»: الدَّلكُ.

1198. హజ్రత్ హుజైఫా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నిద్ర నుండి మేల్కొన్నప్పుడు పనుదోముపుల్లతో నోటిని బాగా తోమి శుభ్రం చేసుకునే వారు. (బుఖారీ-ముస్లిం)

١١٩٩ ـ وَعَنْ عَائشةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كنَّا نُعِدُّ لِرَسُولِ اللهِ ﷺ، سِوَاكَهُ وَطَهُورَهُ، فَيَبْعَثُه اللهُ ما شَاءَ أن يَبعَثَهُ مِنَ اللَّيْلِ، فَيتسَوَّكُ، وَيَتَوَضَّأُ وَيُصَلِّي. رَوَاهُ مُسلمٌ.

1199. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) కోసం పనుదోము పుల్ల, వుజూ నీళ్ళు సిద్ధపరచి ఉంచేవాళ్ళం. దేవుడు ఆయన్ని నిద్ర లేపదలచినప్పుడు ఆయన నిద్రలేచి పల్లుతోముకొని, వుజూ చేసి నమాజ్ ఆచరించేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

١٢٠٠ ـ وعَنْ أنسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أكْثَرْتُ عليكُم في السِّوَاكِ» رَواهُ البُخاريُّ.

1200. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నేను మీకు మిస్వాక్ చేయమని (పల్లుతోము కోమని) చాలా తాకీదు చేశాను. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జుమా ప్రకరణం)

١٢٠١ ـ وَعَنْ شُرَيحِ بنِ هانِيءٍ قالَ: قُلْتُ لِعَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا: بأيِّ شيءٍ كانَ يَبْدَأُ النَّبِيُّ ﷺ إذا دَخَلَ بَيْتَهُ؟ قَالَتْ: بِالسِّوَاكِ، رَوَاهُ مُسْلِمٌ.

1201. హజ్రత్ షురైహ్ బిన్ హానీ (రజి) కథనం: నేను హజ్రత్ ఆయిషా (రజిఅన్‌హా) ను అడిగాను, "దైవప్రవక్త (సల్లం) ఇంటికి వస్తే ముందుగా ఏ పని చేస్తారు?" అని. అందుకామె "పల్లు తోముకుంటారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

١٢٠٢ ـ وَعَنْ أَبِي مُوسَى الأَشْعَرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلتُ

1202. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళినప్పుడు చూశాను. ఆ సమయంలో ఆయన పనుదోముపుల్ల

عَلى النَّبيِّ ﷺ، وَطَرفُ السِّوَاكِ على لِسانِهِ. مُتَّفَقٌ عليه، وهذا لَفْظُ مُسلِمٍ.

కొన, ఆయన నాలుక మీద ఉంది. (బుఖారీ-ముస్లిం, వాక్యాలు ముస్లిం లోనివి)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

١٢٠٣ - وَعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْها، أَنَّ النَّبيَّ ﷺ قَالَ: «السِّوَاكُ مَطهَرَةٌ للفَمِ مَرْضاةٌ للرَّبِّ» رَوَاهُ النَّسائيُّ، وابنُ خُزيمَةَ في صَحيحِهِ بأسانيدَ صحيحةٍ.

1203. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మిస్వాక్ ద్వారా నోరు శుభ్రమవుతుంది. దైవప్రసన్నత లభిస్తుంది. (నసాయి, ఇబ్నె ఖుజైమా దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు)

(సునన్ నసాయిలోని శుచీశుభ్రతల ప్రకరణం - సహీహ్ ఇబ్నె ఖుజైమా, సహీహ్ బుఖారీలోని - ఉపవాస ప్రకరణం)

١٢٠٤ - وَعَنْ أبي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبيِّ ﷺ قَالَ: «الفِطرَةُ خَمْسٌ - أَوْ: خَمْسٌ مِنَ الفِطرَةِ -: الخِتان، وَالاسْتِحْدَادُ، وتَقلِيمُ الأَظفَارِ، وَنَتف الإِبط، وَقَصُّ الشَّارِبِ» مُتفقٌ عليهِ. الاسْتِحدَادُ: حَلْقُ الْعَانَةِ، وَهُوَ حَلقُ الشعْرِ الذي حَوْلَ الفرْجِ.

1204. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (మానవ) సహజమైన విషయాలు ఐదున్నాయి లేక ఐదు విషయాలు (మానవ) సహజమైనవి. 1) ఖత్నా (వడుగు) చేయించుకోవడం, 2) నాభి క్రింద వెంట్రుకలు తీసివేయటం, 3) గోళ్లు కత్తిరించుకోవటం 4) చంకలోని వెంట్రుకలు తొలగించుకోవటం, 5) మీసాలు కత్తిరించుకోవటం.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు మూలంలో **'ఫిత్‌రత్'** అనే పదం ఉపయోగించబడింది. నిఘంటువులో 'ఫిత్‌రత్' అనే పదానికి నవీన, కల్పన, అంతకు ముందు లేని వస్తువును వినూత్నంగా పుట్టించటం అనే అర్థాలున్నాయి. అయితే ఇక్కడ ఈ పదం మనిషికి పుట్టుకతో అబ్బే అలవాటును, స్వభావాన్ని సూచిస్తోంది. కొంతమంది పండితులు దీని గురించి వ్యాఖ్యానిస్తూ, "దైవప్రవక్తలందరూ ఆదరించిన, పురాతన షరీఅత్‌లన్నిటిలోనూ ఉమ్మడిగా ఉన్న విధానాన్ని ఫిత్‌రత్ అంటార"ని చెప్పారు. ఫిత్‌రత్ విధానం అనేది మానవునికి సహజంగానే అబ్బుతుంది. అంచేత పైన పేర్కొన బడిన ఐదు విషయాలను మనిషి తన సహజమైన అలవాట్ల మాదిరిగా ఆచరించాలన్నదే ఈ హదీసు ముఖ్యోద్దేశం.

١٢٠٥ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «عَشْرٌ مِنَ الفِطرَةِ: قَصُّ الشَّارِبِ، وَإِعْفَاءُ اللِّحْيَةِ، وَالسِّوَاكُ، وَاسْتِنْشَاقُ المَاءِ، وَقَصُّ الأَظْفَارِ، وغَسْلُ البَرَاجِمِ، وَنَتفُ الإبطِ، وَحَلقُ العَانَةِ، وانتِقَاصُ المَاءِ» قَال الرَّاوِي: وَنَسِيتُ العَاشِرَةَ إِلَّا أن تَكونَ المَضمَضَةَ؛ قَالَ وَكِيعٌ ـ وَهُوَ أَحَدُ رواتِهِ ـ: انتِقَاصُ المَاءِ؛ يَعْنِي: الاسْتِنْجَاءَ. رَوَاهُ مُسلِمٌ. «البَرَاجِمُ» بالباءِ الموحدةِ والجيمِ، وهِي: عُقَدُ الأَصَابِعِ، وَ«إِعْفَاءُ اللِّحْيَةِ» مَعْنَاهُ: لا يَقُصُّ مِنْهَا شَيئاً.

1205. హజ్రత్ ఆయిషా (రజిఅన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పది విషయాలు మానవ సహజమైనవి. 1) మీసాలు కత్తిరించటం, 2) గడ్డం పెంచటం, 3) పల్లు తోముకోవటం 4) ముక్కుని నీటితో శుభ్రం చేసుకోవటం 5) గోళ్లు కత్తిరించుకోవటం 6) వ్రేళ్ళ మధ్య భాగాన్ని కడుక్కోవటం 7) చంక లోని వెంట్రుకల్ని తొలగించటం, 8) నాభి క్రింద వెంట్రుకల్ని తీసి వేయటం, 9) మూత్రశుద్ధి చేసుకోవటం - ఆ తర్వాత ఉల్లేఖకుడు ఇలా అంటున్నాడు- 'పదో విషయం నేను మర్చి పోయాను. బహుశా అది పుక్కిలించటం కావచ్చని నా అభిప్రాయం'.

ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన హజ్రత్ వకీ (రహ్మాలై) దీనిని వివరిస్తూ, **'ఇన్‌తిఖాసుల్-మాయి'** అంటే మూత్ర శుద్ధి అని చెప్పారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసులో పది మానవ సహజమైన కార్యాలు పేర్కొనబడ్డాయి. అయితే పదవ విషయమేదో ఇతమిత్థంగా తెలియలేదు. కొంతమంది విద్వాంసులు పదవ విషయం ఖత్నా (వడుగు) చేయించుకోవటం అని అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా ఈ హదీసు ద్వారా ఆ పది విషయాల ప్రాముఖ్యత వెల్లడౌతోంది. వాటిని మానవులు తప్పకుండా నెరవేర్చాలని ఇందులో తాకీదు చేయబడింది. వాటిలో మొదటిది, మీసాలు కత్తిరించుకోవటం. మీసాల్ని పెదవులపైకి పెరగనీయకుండా కత్తిరించుకోవటం సంప్రదాయం. పెద్దపెద్ద మీసాలుంచుకోవటం ఇస్లాంలో అవాంఛనీయంగా పరిగణించ బడుతుంది.

2) ఇక గడ్డం విషయానికొస్తే, మనిషి తప్పనిసరిగా గడ్డం ఉంచాలన్నది అత్యధికమంది పండితుల అభిప్రాయం. ఎంత పెంచాలన్న విషయంలో నిర్దిష్ట హద్దంటూ ఏమీ లేదు. కొంతమంది పండితులు హజ్రత్ ఉమర్ (రజి) సంఘటనను నిదర్శనంగా తీసుకొని కనీసం ఓ పిడికెడంత గడ్డాన్ని పెంచాలనీ, అంతకంటే ఎక్కువ పరిమాణంలో ఉండే వెంట్రుకల్ని కత్తిరించుకోవచ్చని తలపోస్తున్నారు. అలాగే ఇంకో బలహీనమైన హదీసు ఉంది. దాన్ని ఆధారంగా చేసుకొని గడ్డాన్ని క్రింది నుంచి, ప్రక్కల నుంచి కత్తిరించుకొని సరిచేసుకోవచ్చని అంటున్నారు. కాని ప్రామాణికమైన హదీసుల దృష్ట్యా ఈ విధానం సరియైనది కాదు. బుఖారీ-ముస్లింలోని హదీసుల ప్రకారం దైవప్రవక్త (సల్లం) దీనికోసం ఐదు పదాలు ఉపయోగించారు. **ఈఫూ, ఔఫూ, అర్ఖూ, ఉర్జూ, వఫ్ఫిరూ.** ఈ ఐదు పదాలు గడ్డాన్ని దాని స్థితికి వదిలేయాలనే అర్థాన్ని సూచిస్తున్నాయి. కనుక గత్యంతరం లేని సందర్భాల్లో తప్ప మిగతా పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ గడ్డాన్ని పూర్తిగా పెంచాలి.

3) శుచీశుభ్రతల దృష్ట్యా గోళ్లను కత్తిరించుకోవటం కూడా చాలా అవసరం. లేకపోతే గోళ్ల సందుల్లో పేరుకుపోయి ఉండే మట్టి మనం తినే ఆహారం ద్వారా కడుపులోకి పోయే ప్రమాదముంది. ఈ రోజుల్లో స్త్రీలు ఫ్యాషన్ పేరిట పెద్దపెద్ద గోళ్లు పెంచుతున్నారు. ఈ విషయంలో పురుషులు కూడా, తాము మాత్రం తక్కువ తిన్నామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అయితే వాస్తవానికది సహజత్వానికి విరుద్ధమైన చేష్ట. అత్యంత హేయమైన పాశవిక చర్య. ఈ విషయాన్ని అందరూ గ్రహించాలి.

4) చంకల్లో, నాభి క్రింద ఉండే వెంట్రుకల్ని తరచూ తొలగిస్తూ ఉండాలి. ఈ విషయంలో ఆలస్యం చేయటం మంచిది కాదు. ఒక హదీసు ప్రకారం నలభై రోజులకన్నా ఎక్కువ ఆలస్యం చేయటం అత్యంత అయిష్టకరంగా పరిగణించబడుతుంది.

5) పరిశుద్ధతను పొందటానికి మూత్రశుద్ధి చేసుకోవటం చాలా అవసరం. అదీగాక పరిశుద్ధత

లేనిదే నమాజ్‌లాంటి ఆరాధనలు ఆమోదించబడవు. మూత్రశుద్ధి మట్టి పెళ్లలతో కూడా చేసుకోవచ్చు. అయితే దానికోసం 3, 5, 7- ఈ విధంగా బేసి సంఖ్యలో మట్టి పెళ్లలు ఉపయోగించి ఆ తర్వాత నీళ్ళతో శుభ్రం చేసుకుంటే చాలా మంచిది. అలా కాకుండా కేవలం నీళ్లతో శుభ్రం చేసుకున్నా సరిపోతుంది.

6) ఖత్నా (వడుగు) చేయించటం కూడా ఓ ప్రాచీన సంప్రదాయం. అత్యధిక మంది విద్వాంసుల దృష్టిలో ఖత్నా (వడుగు) చేయించటం తప్పనిసరి. కొంతమంది పండితులు పిల్లవాడు పుట్టిన ఏడోరోజున ఖత్నా చేయించటం ఉత్తమమని అభిప్రాయపడుతున్నారు. అయితే ఏడోరోజున వీలుకాకపోతే ఆ తర్వాత కూడా చేయించవచ్చు.

١٢٠٦ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ، قَالَ: «أَحْفُوا الشَّوارِبَ وأَعْفوا اللِّحَى» مُتفقٌ عليهِ.

1206. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీసాలు కత్తిరించండి. గడ్డం పెంచండి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వస్త్రధారణ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

216 వ అధ్యాయం

٢١٦ - بَابُ تَأْكِيدِ وُجُوبِ الزَّكَاةِ وَبَيَانِ فَضْلِهَا وَمَا يَتَعَلَّقُ بِهَا

జకాత్ విధింపు విషయమై తాకీదు, జకాత్ ఘనత ఇంకా దానికి సంబంధించిన ఇతర విషయాలు

قَالَ اللهُ تَعَالى: ﴿وَأَقِيمُوا الصَّلَوٰةَ وَءَاتُوا الزَّكَوٰةَ﴾ [البقرة: ٤٣]. وقَالَ تَعَالى: ﴿وَمَآ أُمِرُوٓا إِلَّا لِيَعْبُدُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَآءَ وَيُقِيمُوا الصَّلَوٰةَ وَيُؤْتُوا الزَّكَوٰةَ وَذَٰلِكَ دِينُ الْقَيِّمَةِ﴾ [البينة: ٥]. وقَالَ تَعَالى: ﴿خُذْ مِنْ أَمْوَٰلِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ وَتُزَكِّيهِم بِهَا﴾ [التوبة: ١٠٣].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

నమాజును స్థాపించండి. జకాత్ ఇవ్వండి.
(అల్‌బఖర: 43)

అల్లాహ్‌కు దాస్యం చేయాలనీ, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలనీ, నమాజును స్థాపించాలనీ జకాత్ ఇస్తూ ఉండాలని మాత్రమే వారికి ఆదేశించటం జరిగింది. ఇదే తిన్నని ధర్మం.
(అల్ బయ్యినహ్: 5)

(ప్రవక్తా!) వారి సంపద నుండి దానం స్వీకరించి తద్వారా వారిని పరిశుద్ధ పరచు. వారిని తీర్చిదిద్దు. *(తౌబా : 103)*

ముఖ్యాంశాలు

జకాత్‌కు- నమాజ్‌కు మధ్య అవినాభావ సంబంధముంది. అందుకే దివ్యఖుర్ఆన్‌లో చాలా చోట్ల ఈ రెండు విషయాలనూ కలిపి ప్రస్తావించటం జరిగింది. రెండో విషయం ఏమిటంటే జకాత్ మనిషి సంపదను, అతని నీతి నడవడికల్ని పునీతం చేస్తుంది.

١٢٠٧ - وَعَنِ ابنِ عُمَرَ، رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ، ﷺ قَالَ: «بُنِيَ الإِسلامُ عَلى خَمْسٍ: شَهَادَةِ أَنْ لا إِلهَ إِلَّا اللهُ، وَأَنَّ مُحَمَّداً عَبْدُهُ وَرَسُولُهُ، وَإِقَامِ

1207. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇస్లాం ధర్మం ఐదు విషయాలపై ఆధారపడి ఉంది. 1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు

الصَّلَاةِ، وَإِيتَاءِ الزَّكَاةِ، وَحَجِّ الْبَيْتِ، وَصَوْمِ رَمَضَانَ» متفقٌ عليه.

లేడనీ, ముహమ్మద్ (సల్లం) దేవుని దాసుడు మరియు ఆయన సందేశ హరులన్న విషయాన్ని ధృవీకరించటం, 2) నమాజ్‌ను స్థాపించటం, 3) జకాత్ (విధిదానం) చెల్లించటం, 4) (స్తోమత ఉంటే) దైవగృహ (కాబా) యాత్ర చేయటం, 5)రమజాన్ ఉపవాసాలు పాటించటం. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'ఫర్జ్ నమాజుల్ని క్రమం తప్పకుండా పాటించాలి' అన్న అధ్యాయంలో కూడా వచ్చింది. ఇస్లామీయ ప్రధాన విధుల్లో జకాత్ కూడా ఒకటన్న విషయాన్ని బోధపరచటానికి ఈ హదీసును తిరిగి ఇక్కడ కూడా ప్రస్తావించటం జరిగింది. ఎవరి దగ్గరయినా తమ అవసరాలకు మించి యాభై రెండున్నర తులాల వెండిగాని లేదా దానికి సమానమైన డబ్బుగాని ఉండి దాని మీద ఒక సంవత్సర కాలం గడిస్తే అందులో నుంచి బీదలకు జకాత్ చెల్లించటం విధి. అదే విధంగా ఎవరిదగ్గరయినా ఏడున్నర తులాల బంగారం గాని లేదా దానికి సమానమైన నగదుగాని ఉంటే వారు కూడా జకాత్ చెల్లించాలి. మొత్తం సంపదలో రెండున్నర శాతం జకాత్ చెల్లించవలసి ఉంటుంది.

١٢٠٨ ـ وَعَنْ طَلْحَةَ بنِ عُبَيْدِ اللهِ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى رَسُولِ اللهِ ﷺ، مِنْ أَهْلِ نَجْدٍ ثَائِرُ الرَّأْسِ

1208. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి)కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి నజ్ద్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వచ్చాడు. అతని తల వెంట్రుకలు చిందరవందరగా ఉన్నాయి. ముందుగా మాకు అతని మాటలు అర్థంకాలేదు. అతని మాటల తాలూకు శబ్దం మాత్రం మాకు వినపడసాగింది. దగ్గరికొచ్చిన తర్వాత అర్థమయింది అతను దైవప్రవక్త (సల్లం)ను ఇస్లాం ధర్మం గురించి అడుగుతున్నాడని.

نَسْمَعُ دَوِيَّ صَوْتِهِ، وَلَا نَفْقَهُ مَا يَقُوْل، حَتى دَنَا مِنْ رَسُولِ اللهِ ﷺ، فإذا هُوَ يَسْأَلُ عَنِ الإِسْلام، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «خَمْسُ صَلَوَاتٍ في الْيَوم وَاللَّيْلَةِ» قالَ: هَلْ عَلَيَّ غَيْرُهُنَّ؟ قَالَ: «لا، إِلَّا أَنْ تَطَّوَّعَ» فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «وَصِيَامُ شَهرِ رَمَضَانَ» قَالَ: هَلْ عَلَيَّ غيره؟ قَالَ: «لَا، إِلَّا أَنْ تَطَّوَّع». قَالَ: وَذَكَرَ لَهُ رَسُولُ اللهِ ﷺ الزَّكَاةَ فَقَالَ: هَلْ عَلَيَّ غَيْرُهَا؟ قَالَ: «لا ، إِلَّا أَنْ تَطَّوَّعَ» فَأَدْبَرَ الرَّجلُ وَهُوَ يَقُولُ: وَاللهِ لاأَزِيدُ عَلَى هٰذا وَلَاأَنْقُصُ مِنْهُ؛ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَفْلَحَ إِنْ صَدَقَ» مُتفقٌ عليهِ.

దైవప్రవక్త (సల్లం) అతని ప్రశ్నకు, సమాధానమిస్తూ, "(ఇస్లాం ప్రకారం) రేయింబవళ్లలో ఐదు నమాజులు చేయాలి" అని అన్నారు. "అవిగాక ఇతర నమాజులేవయినా నేను చేయవలసి ఉంటుందా?" అని అడిగాడా వ్యక్తి. "(విధిగా చేయనవసరం) లేదు. ఒకవేళ నువ్వు స్వచ్ఛందంగా చేయదలచుకుంటే (ఎన్ని నమాజులయినా చేసుకోవచ్చు). పోతే రమజాన్ మాసంలో (విధిగా) ఉపవాసం పాటించవలసి ఉంటుంది" అని అన్నారు దైవప్రవక్త (సల్లం). "రమజాన్ ఉపవాసాలు గాక ఇతర ఉపవాసాలేవయినా నేను పాటించ వలసి ఉంటుందా?" అని ఆ వ్యక్తి మళ్ళీ అడిగాడు. "(విధిగా అయితే పాటించవనసరం) లేదు. ఒకవేళ స్వచ్ఛందంగా పాటించదలచుకుంటే అది నీ యిష్టం" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

అదే విధంగా ఆయన ఆ వ్యక్తికి జకాత్ గురించి కూడా వివరించారు. అప్పుడు కూడా అతను "అదనంగా మరేమయినా చెల్లించవలసి ఉంటుందా?" అని అడిగాడు. దానికీ సమాధానమిస్తూ ఆయన "(విధిగానయితే చెల్లించనవసరం) లేదు. ఒకవేళ స్వచ్ఛందంగా ఏదయినా దానం చేస్తే అది వేరే విషయం" అని విశదీకరించారు.

ఆ తర్వాత ఆ వ్యక్తి, "దైవసాక్షి! ఇక ఇందులో నేను ఏ విషయాన్నీ చేర్చను. ఇందులో దేన్నీ తగ్గించను కూడా" అనుకుంటూ తిరిగి వెళ్ళిపోసాగాడు. అతని మాటలు విని దైవప్రవక్త (సల్లం), "ఇతను గనక నిజంగా తన మాటల్ని ఆచరణలో పెడితే తప్పకుండా సాఫల్యం పొందుతాడు" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాలు)

١٢٠٩ - وَعَنِ ابنِ عَبَّاسٍ، رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ بَعَثَ مُعَاذًا رَضِيَ اللهُ عَنْهُ، إلى اليَمَنِ فَقَالَ: « ادْعُهُمْ إلى شَهَادَةِ أَنْ لا إلهَ إلَّا اللهُ وَأَنِّي رَسُولُ الله، فإنْ هُمْ أَطَاعُوا لِذلكَ فَأَعلِمْهُم أَنَّ اللهَ تَعَالَى افتَرَضَ عَليهِمْ خَمسَ صَلواتٍ في كُلِّ يَوْم وَلَيلَةٍ، فَإن هُمْ أَطاعُوا لِذلكَ فَأَعْلِمْهُمْ أَنَّ اللهَ افتَرَضَ عَليهِم صَدَقَةً تُؤخَذُ مِنْ أَغْنِيَائِهِمْ، وَتُرَدُّ عَلى فُقَرائِهِم» مُتَّفَقٌ عليهِ.

1209. హాజత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ముఆజ్ (రజి)ని యమన్ వైపుకు పంపిస్తూ ఆయనకు ఈ విధంగా హితోపదేశం చేశారు: (ఓ ముఆజ్!) (ముందుగా) నువ్వు వారిని అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు, నేను (ముహమ్మద్ -నల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం పలికేందుకు ఆహ్వానించు. వారు గనక నీ మాట వింటే, అప్పుడు దేవుడు రేయింబవళ్లలో వారిపై ఐదుపూటల నమాజులు విధిగా చేశాడని వారికి చెప్పు. దానికీ వారు ఒప్పుకుంటే దేవుడు వారిపై జకాత్ దానాన్ని విధిగా చేశాడనీ, అది వారి ధనవంతుల నుండి వసూలు చేయబడి వారిలోని బీదవారికి పంచ బడుతుందని తెలియజెయ్యి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు "ఫర్జ్ నమాజులను తప్పకుండా పాటించాలి" అన్న అధ్యాయం క్రింద వచ్చింది. ఇక్కడ జకాత్ ప్రాముఖ్యతను వివరించటానికి తిరిగి దీనిని ఈ అధ్యాయం క్రింద కూడా పొందుపరచటం జరిగింది. ఈ హదీసు ద్వారా బోధపడేదేమంటే, జకాత్ ఒక ప్రదేశంలోని ధనవంతుల నుండి వసూలు చేయబడి తిరిగి అదే ప్రదేశంలోని నిరుపేదలు, అభాగ్యుల మధ్య పంపిణీ చేయబడుతుంది. ఒకవేళ ఆ ప్రదేశంలోని నిరుపేదల మధ్య పంపిణీ జరిగిన తర్వాత కూడా ధనం మిగిలిపోతే దాన్ని ఇతర ప్రదేశాల్లోని నిరుపేదల కొరకు పంపవచ్చు. మరొక విషయం ఏమిటంటే, జకాత్ సొమ్మును కేవలం ముస్లిం పేద ప్రజల కోసమే ఖర్చుపెట్టాలి. ఈ సొమ్ముతో ఇతర మతాల ప్రజల అవసరాలను తీర్చటం భావ్యం కాదు. ఎందుకంటే ఈ పద్ధు ముస్లిం సమాజ ప్రగతీ వికాసాల కోసం ఉద్దేశించబడినది. ఇది వారి హక్కు. కనుక ఒకరి హక్కును కాలరాసి మరొకర్ని ఉద్ధరించటానికి ప్రయత్నించటం ఏవిధంగానూ ధర్మసమ్మతం కాదు. అయితే జకాత్ కాక ఇతర దానధర్మాల సొమ్మును ముస్లింతో పాటు ముస్లిమేతరుల శ్రేయస్సు కోసం కూడా ఖర్చుపెట్టవచ్చు. దీన్ని అనుభవించటానికి ముస్లిమేతరులు కూడా అర్హులుగానే పరిగణించబడతారు.

١٢١٠ ـ وَعَنِ ابنِ عُمَرَ، رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أُمِرْتُ أَنْ أُقَاتِلَ النَّاسَ حتى يَشْهَدُوا أَنْ لا إِلهَ إِلَّا اللهُ وَأَنَّ مُحَمَّداً رَسُولُ اللهِ، وَيُقِيمُوا الصَّلاةَ، وَيُؤْتُوا الزَّكَاةَ، فَإِذا فَعَلوا ذلكَ، عَصَمُوا مِنِّي دِمَاءَهمْ وأَمْوَالَهُم إِلَّا بحَقِّ الإِسْلامِ، وَحِسَابُهُمْ عَلى اللهِ» مُتفقٌ عَلَيهِ.

1210. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (సల్లం) దేవుని ప్రవక్త అనీ ప్రజలు సాక్ష్యం ఇవ్వనంతవరకూ, (ఆ తర్వాత) నమాజ్ స్థాపించి, జకాత్ దానం చెల్లించనంతవరకూ వారితో యుద్ధం చేస్తూ ఉండాలని నాకు ఆదేశ మయింది. వారు గనక ఈ విధుల్ని నెరవేరిస్తే ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా వారు తమ ధన ప్రాణాలను నా నుండి కాపాడు కుంటారు. (ఇస్లామీయ చట్టాలకు అనుగుణంగా అంటే, వారు ఎవరి నయినా అన్యాయంగా హత్య చేస్తే

దానికి ప్రతిగా వారికి కూడా మరణ దండన ఉంటుంది మొదలగునవి). ఆ తర్వాత వారి (ఆంతరంగిక వ్యవహారాల) లెక్కను దేవుడు చూసుకుంటాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం- సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٢١١ - وَعَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَمَّا تُوُفِيَ رَسُولُ اللهِ ﷺ، وَكَانَ أَبُو بَكْرٍ، رَضِيَ اللهُ عَنْهُ، وَكَفَرَ مَنْ كَفَرَ مِنَ العَرَبِ ، فَقَالَ عُمَرُ رَضِيَ اللهُ عَنْهُ: كَيفَ تُقَاتِلُ النَّاسَ وَقَدْ قَالَ رَسُول اللهِ ﷺ: «أُمِرتُ أَنْ أُقاتِلَ النَّاسَ حَتَّى يَقُولُوا لا إلهَ إلَّا اللهُ، فَمَنْ قالهَا، فَقَدْ

1211. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మరణానంతరం హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖలీఫా అయ్యారు. ఆయన పరిపాలనా కాలంలో కొన్ని అరబ్బు తెగలు (జకాత్ ఇవ్వటానికి నిరాకరించి) ధర్మ తిరస్కారానికి పాల్పడ్డాయి. (ఆ సమయంలో అబూబక్ర్ (రజి) ఆ అరబ్బు తెగలతో యుద్ధం చేయటానికి పూనుకున్నారు). ఆ సందర్భంగా హజ్రత్ ఉమర్ (రజి) ఆయన ముందు దైవప్రవక్త హదీసును ఉటంకిస్తూ ఇలా అన్నారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడనీ, ప్రజలు ధృవీకరించనంతవరకు వారితో యుద్ధం చేయమని నాకు ఆదేశమయింది. కనుక ఎవరయితే ఆ విధంగా ధృవీకరిస్తారో వారు తమ ధనప్రాణాలను నా నుండి కాపాడుకుంటారు. కాకపోతే (వారు ఏదయినా శిక్షార్హమైన తప్పుచేస్తే) ధర్మహక్కు ప్రకారం (శిక్ష అనుభవించ వలసి ఉంటుంది). వారి (అంత రంగిక) వ్యవహారాన్ని దేవుడు చూసు

عَصَمَ مِنِّي مَالَهُ وَنَفْسَهُ إِلَّا بِحَقِّهِ، وَحِسَابُهُ عَلَى اللهِ»؟! فَقَالَ أَبُو بَكْرٍ: واللهِ! لَأُقَاتِلَنَّ مَنْ فَرَّقَ بَيْنَ الصَّلاةِ والزَّكَاةِ، فإنَّ الزَّكَاةَ حَقُّ المَالِ. واللهِ! لَو مَنَعُوني عِقَالًا كَانُوا يُؤَدُّونَهُ إلى رَسُولِ اللهِ ﷺ لَقَاتَلْتُهُمْ عَلى مَنْعِهِ. قَالَ عُمَرُ، رَضِيَ اللهُ عَنْهُ: فَوَاللهِ! مَا هُوَ إِلَّا أَنْ رَأَيْتُ اللهَ قَدْ شَرَحَ صَدْرَ أَبِي بَكْرٍ للقِتَالِ، فَعَرَفْتُ أَنَّهُ الحَقُّ، مُتفقٌ عليهِ.

కుంటాడు - అని దైవప్రవక్త (సల్లం) ప్రకటించారు కదా! అలాంటప్పుడు మీరు ఆ తెగలతో యుద్ధం చేయటం భావ్యమేనా?"

దానికి హజ్రత్ అబూబక్ర్(రజి) ఇలా అన్నారు: దైవసాక్షిగా చెబుతున్నాను. "నమాజ్-జకాత్‌ల మధ్య భేదం చూపే వారెవరితోనయినా నేను యుద్ధం చేస్తాను. ఎందుకంటే జకాత్ వాస్తవానికి సంపదలో నుండి తీయవలసిన (పేదల) హక్కు. దైవసాక్షి! ఒకవేళ వారు గనక దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇస్తూ వచ్చిన ఒక ఒంటె త్రాడునయినా సరే, ఇవ్వటానికి నిరాకరిస్తే నేను వారితో తప్పకుండా పోరాడతాను."

ఆ తర్వాత హజ్రత్ ఉమర్(రజి) ఈ సంఘటన గురించి మాట్లాడుతూ, "దైవసాక్షి! తన మార్గంలో పోరాడటం కోసం దేవుడు అబూబక్ర్ (రజి) హృదయ కవాటాలను తెరిచాడని నేను గ్రహించాను. అప్పుడు అబూబక్ర్(రజి) అభిప్రాయమే సరైనదని నాకర్థ మయింది" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాంలో ఏ ఒక్క విధిని తిరస్కరించినా మొత్తం ధర్మాన్నే తిరస్కరించినట్లుగా పరిగణించ బడుతుంది. అందుకే హజ్రత్ అబూబక్ర్ (రజి) జకాత్ విధిని తిరస్కరించిన వారితో యుద్ధం చేయటానికి పూనుకున్నారు. మొదట్లో ఆయన నిర్ణయం పట్ల కొంతమంది సహచరులు

అభ్యంతరం వెలిబుచ్చారు. అయితే ఆఖరికి ఆయన అభిప్రాయమే సరయినదనీ, ఇస్లామీయ ఆదేశాలకు అనుగుణమైనదనీ అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

١٢١٢ ـ وَعَنْ أَبِي أَيوبَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَجُلاً قَالَ لِلنَّبِيِّ ﷺ: أَخْبِرْنِي بِعَمَلٍ يُدْخِلُنِي الجَنَّةَ، قَالَ: «تَعْبُدُ اللهَ لا تُشْرِكُ بِهِ شَيْئاً، وَتُقِيمُ الصَّلاةَ، وَتُؤْتِي الزَّكَاةَ، وَتَصِلُ الرَّحِمَ» مُتَّفَقٌ عليهِ.

1212. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) (దగ్గరికి వచ్చి) "నన్ను స్వర్గానికి గొని పోయే సత్కార్యం గురించి తెలియ జేయండి" అని కోరాడు. అందు కాయన అతనికి, 'ఒకే దేవుణ్ణి ఆరాధించు, ఆయనకు సరిసమాను లుగా మరెవరినీ నిలబెట్టకు. నమాజును స్థాపించు. జకాత్ (విధి దానం) చెల్లించు. బంధువులతో సత్సం బంధాలు పెట్టుకో" అని ఉపదేశిం చారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٢١٣ ـ وَعَنْ أَبِي هُرَيرةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ أَعْرَابِياً أَتَى النَّبِيَّ ﷺ فَقَالَ: يَا رَسُولَ اللهِ! دُلَّنِي عَلى عَمَلٍ إذا عَمِلْتُهُ، دَخَلْتُ الجَنَّةَ. قَالَ: «تَعْبُدُ اللهَ لا تُشْرِكُ بِهِ شَيْئاً، وَتُقِيمُ الصَّلاةَ، وَتُؤتِي الزَّكاةَ المَفْرُوضَةَ، وَتَصُومُ رَمَضَانَ» قَالَ: وَالَّذِي

1213. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఒక పల్లెవాసి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చి, "దైవప్రవక్తా! నన్ను స్వర్గానికి గొనిపోగల సత్కర్మ ఏమిటో తెలియజేయండి" అని అడిగాడు. అందుకాయన "ఒక్క దేవుణ్ణి మాత్రమే ఆరాధించు. ఆయనకు సహవర్తులుగా మరెవరినీ నిలబెట్టకు. నమాజును స్థాపించు. విధి (దానమైన) జకాత్‌ను చెల్లించు. రమజాన్ నెలలో ఉప వాసాలు పాటించు" అని ఉపదేశిం చారు. అంతా విన్న తర్వాత ఆ పల్లెవాసి, "ఎవరిచేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబు

نَفْسي بِيَدِه، لا أَزِيدُ عَلى هذا. فَلَمَّا وَلَّى، قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ سَرَّهُ أَنْ يَنْظُرَ إلى رَجُلٍ مِنْ أَهْلِ الجَنَّةِ فَلْيَنْظُرْ إلى هذا» مُتفقٌ عليهِ.

తున్నాను. నేనిందులో (అదనంగా) ఏ విషయాన్నీ చేర్చను" అంటూ వెనక్కి తిరిగి వెళ్ళిపోసాగాడు. అప్పుడు దైవ ప్రవక్త (సల్లం) (అతని వంక చూపిస్తూ), "మీలో స్వర్గవాసిని చూడగోరేవారు ఈ వ్యక్తిని చూడవచ్చు" అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) హదీసులో పేర్కొనబడిన పల్లెవాసి క్రొత్తగా ఇస్లాం స్వీకరించి, ఇస్లాం గురించి సమాచారం తెలుసుకుందామనే ఉద్దేశ్యంతో దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చాడు. అందుకే, అతనికి ఎక్కువ కష్టం కలిగించకూడదనే ఉద్దేశంతో దైవప్రవక్త (సల్లం) అతనికి అవసరమైన విషయాల మటుకే తెలియజేశారు.

2) ఎంత ఎక్కువగా ఆచరణ చేస్తే అంత ఎక్కువగా పుణ్యం లభిస్తుందని భావించకూడదు. దైవాజ్ఞల్ని, దైవప్రవక్త ఆదేశాలను అతిక్రమించి ప్రవర్తిస్తే పుణ్యానికి బదులు పాపాన్ని కొనితెచ్చుకున్నట్లు అవుతుంది. ధర్మాదేశాలకు శిరసావహించి వాటిని యథాతథంగా అమలుజరపటమే అసలు ఇస్లాం అంటే. అలాంటి విధేయతా భావాన్ని ప్రదర్శించి నందుకు గాను దైవప్రవక్త (సల్లం) ఆ పల్లెవాసిని స్వర్గవాసిగా పేర్కొన్నారు.

3) **'అషరయె ముబష్షరహ్'** (ఇహలోకంలోనే స్వర్గశుభవార్తను పొందిన పది మంది సహచరులు) గాక దైవప్రవక్త (సల్లం) నోటి ద్వారా ప్రపంచంలో అలాంటి శుభవార్తను పొందిన సహచరులు చాలా మంది ఉన్నారు. దైవప్రవక్త (సల్లం) మనుమళ్ళయిన హసన్ మరియు హుసైన్ (రజి)లు స్వర్గయువతకు నాయకులౌతారని హదీసుల్లో చెప్పబడింది. అలాగే దైవప్రవక్త (సల్లం) సతీమణులు కూడా ఇహలోకంలోనే స్వర్గశుభవార్తను పొందారు. హదీసులో పేర్కొనబడిన పల్లెవాసి కూడా అలాంటి అదృష్ట వంతుల కోవకు చెందినవాడే.

١٢١٤ - وَعَنْ جَرِيرِ بنِ عبدِ اللهِ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَايَعتُ النَّبِيَّ ﷺ، عَلى إقَامِ الصَّلاةِ، وَإيتَاءِ الزَّكاةِ، والنُّصْحِ لِكُلِّ مُسْلِمٍ. مُتَّفَقٌ عَلَيهِ.

1214. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) (చేతిలో చెయ్యేసి) నమాజును స్థాపిస్తా ననీ, జకాత్ చెల్లిస్తాననీ, ముస్లింలందరి

శ్రేయాన్ని కోరుకుంటానని ప్రమాణం చేశాను. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'శ్రేయోభిలాష ' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో జకాత్ ప్రస్తావన ఉంది. కనుక దీనిని ఈ అధ్యాయంలో కూడా పొందుపరచటం జరిగింది. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) తాను ఇస్లాం స్వీకరించినప్పుడు పైన పేర్కొనబడిన విధుల్ని తప్పకుండా పాటిస్తానని దైవప్రవక్త (సల్లం) చేతిలో చెయ్యేసి ప్రమాణం చేశారు. దీనిద్వారా ఇస్లాంలో ఆ విధులు ఎంతటి ప్రముఖమైనవో అర్థమవుతుంది. నమాజ్, జకాత్ వ్యవస్థలేని ఇస్లాం ధర్మాన్ని మనం ఊహించలేము.

ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) పలు సందర్భాల్లో తన సహచరులచేత ప్రమాణం చేయించుకునేవారు. ఉదాహరణకు పై హదీసులో ఆయన జరీర్ బిన్ అబ్దుల్లాహ్ ఇస్లాం స్వీకరించినప్పుడు ఆయన చేత ప్రమాణం చేయించారు. అదే విధంగా ఆయన యుద్ధ సమయం ఆసన్నమైనప్పుడు, జిహాద్ గురించి కూడా ప్రమాణం చేయించుకునేవారు. ఇక మూడోది ఖిలాఫత్ ప్రమాణం. దైవప్రవక్త (సల్లం) తదనంతరం విశ్వాసులకు నాయకత్వం వహించే ఖలీఫాలు ప్రజల చేత ప్రమాణం తీసుకునేవారు. దైవప్రవక్త, ఆయన సహచరుల ద్వారా రుజువయినవి ఈ మూడు రకాల ప్రమాణాలే. ఇకపోతే ప్రస్తుత కాలంలో సూఫీల, పీర్ల సంఘాల్లో చెలామణిలో ఉన్న ప్రమాణ పరంపరలన్నీ ఆ తర్వాతి కాలంలో వెలుగులోకి వచ్చినవే. ధర్మంలో వీటికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు.

١٢١٥ - وَعَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ صَاحِبِ ذَهَبٍ، ولا فِضَّةٍ، لا يُؤَدِّي مِنْهَا حَقَّهَا إِلَّا إِذا كَانَ يَوْمُ القِيَامَةِ صُفِّحَتْ لَهُ

1215. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: వెండి బంగారాలకు యజమాని అయినవాడు వాటి (జకాత్) హక్కును చెల్లించకపోతే ప్రళయదినాన (ఆ వెండి బంగారాల తోనే) అతని శిక్ష కోసం అగ్ని పలకలు తయారు చేయబడతాయి. తర్వాత వాటిని నరకాగ్నిలో బాగా కాల్చి వాటితో వారి ప్రక్కల మీద, ఫాలభాగాల మీద, వీపుల మీద వాతలు వేయబడతాయి. ఆ పలకలు చల్లబడిపోగానే

صَفائِحُ مِنْ نَارٍ، فَأُحْمِيَ عَلَيْها في نارِ جَهَنَّمَ، فَيُكْوَى بِهَا جَنْبُهُ، وَجَبِينُهُ، وَظَهْرُهُ، كُلَّمَا بَرَدَتْ أُعِيدَتْ لَهُ في يَوْمٍ كَانَ مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ، حَتَّى يُقْضَى بَيْنَ العِبَادِ فَيُرَى سَبِيلُهُ، إمَّا إلى الجَنَّةِ، وَإِمَّا إلى النَّارِ» قِيلَ: يا رَسُولَ اللهِ! فَالإِبِلُ؟ قَالَ: «وَلا صاحِبِ إِبِلٍ لا يُؤَدِّي مِنْهَا حَقَّهَا، وَمِنْ حَقِّهَا حَلَبُهَا

వాటిని మళ్ళీ అగ్నిలో కాల్చి (తిరిగి వాతలు పెట్టడం జరుగుతుంది.) మానవుల లెక్కతేల్చబడే ఆ రోజున ఈ పరంపర ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. ఆ ఒక్క రోజు (ప్రపంచంలోని) యాభై వేల సంవత్సరాలకు సమానంగా ఉంటుంది. ఆఖరికి మానవుల లెక్క తేల్చటం జరుగుతుంది. అప్పుడు వారు తమ మార్గం స్వర్గం వైపునో లేక నరకం వైపునో చూసుకుంటారు.

"దైవప్రవక్తా! మరి ఒంటెల విషయంలో ఏం జరుగుతుంది?" అని సహచరులు అడగ్గా, అందుకాయన ఈ విధంగా వివరించారు: ఒంటెల యజమాని, వాటికి సంబంధించిన హక్కును నెరవేర్చకపోతే ప్రళయ దినాన అతణ్ణి ఓ సమతల మైదానంలో ఆ ఒంటెల కాళ్ళ దగ్గర వెల్లకిలా లేక బోర్లా పడేయటం జరుగుతుంది. అసలు ఆ ఒంటెలకు సంబంధించిన హక్కు ఏమిటంటే వాటికి నీళ్లు త్రాపేరోజున వాటి పాలను పితికి (పేదలకు ఇవ్వాలి. ఈ హక్కును నెరవేర్చకపోయినా ఒంటెల యజమానులకు శిక్షపడుతుంది). ఆ ఒంటెలన్నీ, అవి ప్రపంచంలో ఉన్నప్పుడు వాటిలో అత్యంత లావుగా ఉండిన ఒంటె మాదిరిగా అయిపోతాయి. ఆ ఒంటెల మందలో ఒక గున్న ఒంటె కూడా తప్పిపోయి

يَوْمَ وِرْدِها، إِلَّا إذا كانَ يَوْمُ القِيامَةِ بُطِحَ لَهَا بِقاعٍ قَرْقَرٍ أَوْفَرَ ما كَانَتْ، لا يَفْقِدُ مِنْهَا فَصِيلاً وَاحِداً، تَطَؤُهُ بِأَخْفَافِهَا، وَتَعَضُّهُ بِأَفْوَاهِها، كُلَّمَا مَرَّ عَلَيْهِ أُولاها، رُدَّ عَلَيْهِ أُخْرَاها، في يَوْمٍ كانَ مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ، حَتَّى يُقضَى بَيْنَ العِبَاد، فَيُرَى سَبِيلُهُ، إِمَّا إِلى الجَنَّةِ وإِمَّا إِلى النَّارِ». قِيلَ: يَا رَسُولَ اللهِ! فَالْبَقَرُ وَالغَنَمُ؟ قَالَ: «وَلا صَاحِبِ بَقَرٍ وَلا غَنَمٍ لا يُؤَدِّي مِنْها حَقَّهَا، إِلَّا إذا كانَ يَوْمُ القِيَامَةِ، بُطِحَ لَهَا بِقَاعٍ قَرْقَرٍ، لا يَفْقِدُ مِنْهَا شَيْئاً، لَيْسَ فيها عَقْصَاءُ، وَلا جَلْحَاءُ، وَلا عَضبَاءُ، تَنْطَحُهُ بِقُرُونِهَا، وَتَطَؤُهُ بِأَظْلاَفِها، كُلَّمَا مَرَّ عَلَيْهِ أُولاها، رُدَّ عَلَيْهِ أُخْرَاها، في يَوْمٍ كان مِقْدَارُهُ خَمْسِينَ أَلْفَ سَنَةٍ حَتَّى يُقضَى بَيْنَ العِبَادِ، فَيَرَى سَبِيلَهُ

ఉండదు సుమా! అవన్నీ అతణ్ణి తమ గిట్టెలతో త్రొక్కుతాయి. నోళ్లతో కొరికి పెడతాయి. తొక్కిన ప్రతి ఒంటె తిరి గొచ్చి మళ్ళీ వరుసలో నించుంటుంది. మానవుల లెక్క తేల్చబడే ఆ రోజున ఈ పరంపర ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. ఆ ఒక్క రోజే యాభై వేల సంవత్సరాలకు సమానంగా ఉంటుంది. ఆఖరికి మానవుల మధ్య పరిష్కారం జరిగిన తర్వాత అతను తన మార్గం స్వర్గం వైపో లేక నరకం వైపో చూసుకుంటాడు.

ఆ తర్వాత "దైవప్రవక్తా! మరి ఆవుల, మేకల విషయంలో ఏం జరుగుతుంది?" అని ప్రశ్నించబడగా, దానికి సమాధానమిస్తూ ఆయన ఈ విధంగా వివరించారు: ఆవుల మేకల యజమాని వాటి (జకాత్) హక్కును నెరవేర్చకపోతే ప్రళయ దినాన అతణ్ణి వాటి మూలంగా ఓ సమతల మైదానంలో వెల్లకిలా లేక బోర్లా పడేయటం జరుగుతుంది. ఆ రోజు అతని పశువుల మందలో ఒక్కటి కూడా తప్పిపోయి ఉండదు. అదే విధంగా వాటిలో కొమ్ములు ఒంకర పోయిన లేక కొమ్ములు లేని లేక విరిగిన కొమ్ములు గల ఆవులుగాని మేకలుగాని అసలు ఉండవు. (అలాంటి పశువుల దెబ్బ అంత తీవ్రంగా ఉండదు). ఆ తర్వాత

إمَّا إلى الجَنَّةِ وإمَّا إلى النَّارِ». قِيلَ: يَارَسولَ اللهِ! فَالخَيْلُ؟ قَالَ: «الخَيْلُ ثَلَاثَةٌ هِيَ لِرَجُلٍ وِزرٌ، وَهِيَ لِرجُلٍ سِترٌ، وَهِيَ لِرجُلٍ أَجْرٌ، فَأَمَّا التي هِيَ لهُ وِزرٌ فَرَجُلٌ رَبَطَهَا رِيَاءً وَفَخراً وَنِواءً عَلى أَهْلِ الإِسْلام، فَهِيَ لَهُ وِزرٌ، وَأَمَّا الَّتِي هِيَ لَهُ سِترٌ، فَرَجُلٌ رَبَطَهَا في سَبِيلِ اللهِ، ثُمَّ لَمْ يَنْسَ حَقَّ اللهِ في ظُهُورِها، وَلا رِقابِها؛ فَهِيَ لَهُ سِترٌ، وَأَمَّا الَّتِي هِيَ لَهُ أَجْرٌ، فَرَجُلٌ رَبَطَهَا في سَبِيلِ اللهِ لأَهْلِ الإِسلام في مَرْجٍ، أَو رَوضَةٍ، فَمَا أَكَلَت مِن ذلكَ المَرجِ أَوِ الرَّوضَةِ مِن شَيءٍ إِلَّا كُتِبَ لَهُ عَدَدَ مَا أَكَلَت حَسَنَاتٌ، وَكُتِبَ لَهُ عَدَدَ أَروَاثِهَا وَأَبوالِهَا حَسَنَاتٌ، وَلَا تَقْطَعُ طِوَلَهَا فَاسْتَنَّت شَرَفاً أَو شَرَفَيْنِ

ఆ పశువులన్నీ కలిసి అతణ్ణి కొమ్ములతో పొడుస్తాయి. గిట్టెలతో తొక్కిపడేస్తాయి. ప్రతి ఆవు లేక మేక ఒకసారి తొక్కిన తర్వాత మళ్ళీ వరుసలో కొచ్చి నిలబడుతుంది. మానవుల లెక్క తేల్చబడే ఆ రోజున ఈ పరంపర ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. ఆ ఒక్కరోజు యాభైవేల సంవత్సరాలకు సమానంగా ఉంటుంది. ఆఖరికి మానవుల మధ్య తీర్పు జరిగిన తర్వాత అతను తన మార్గం స్వర్గం వైపో లేక నరకం వైపో చూసుకుంటాడు.

"దైవప్రవక్తా! మరి గుర్రాలు కలిగి వున్నవారి పర్యవసానం ఎలా ఉంటుంది?" అని అడగ్గా, అందు కాయన, ఇలా అన్నారు: "గుర్రాలు మూడు రకాలుగా ఉంటాయి. కొన్ని గుర్రాలు తమ యజమానుల పాలిట (పాప) భారంగా పరిణమిస్తాయి. మరి కొన్ని గుర్రాలు తమ యజమానులను (అంటే వారి దారిద్ర్యాన్ని) కప్పిపుచ్చుతాయి. ఇంకొన్ని గుర్రాలు పుణ్యఫలాలను తెచ్చిపెడతాయి. ఎవరయినా ప్రదర్శనాబుద్ధితో, తమ కీర్తి ఇనుమడించాలన్న ఉద్దేశ్యంతో, ఇంకా ఇస్లాం ధర్మానికి వ్యతిరేకంగా పోరాడే ఉద్దేశ్యంతో గుర్రాన్ని కట్టి ఉంచితే వారి పాలిట ఆ గుర్రం పాపానికి కారణభూతమవుతుంది. మరెవరయితే (తమ

إِلَّا كتب اللهُ لَهُ عَدَدَ آثَارِهَا، وَأَرْوَاثِهَا حَسَنَاتٍ، وَلا مَرَّ بها صَاحِبُهَا عَلى نَهْرٍ، فَشَرِبَتْ مِنْهُ، وَلا يُرِيدُ أَن يَسْقِيَهَا إِلَّا كَتَبَ اللهُ لَهُ عَدَدَ مَا شَرِبَتْ حَسَنَاتٍ». قِيلَ: يارسولَ اللهِ! فالحُمُرُ؟ قالَ: «مَا أُنْزِلَ عَلَيَّ فِي الحُمُرِ شَيْءٌ إِلَّا هذِهِ الآيَةُ الفَاذَّةُ الجَامِعَةُ: ﴿فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ ۝٧ وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ ۝٨﴾ [الزلزلة:٧، ٨]. مُتَّفَقٌ عَلَيهِ. وهذا لفظُ مُسْلِمٍ.

లేమిని మరుగుపరచటం కోసం) దైవ మార్గంలో ఉపయోగపడటం కోసం గుర్రాన్ని కట్టివుంచి దాని స్వారీ విషయంలో దేవుని హక్కును మరిచి పోకుండా ఉంటారో (అంటే అవస రాల్లో ఉన్న వారికి తమ వాహనాన్ని ఉచితంగా ఇస్తారో) వారి పాలిట ఆ గుర్రం లోపాలను కప్పిపుచ్చేదయి ఉంటుంది. ఇంకా ఎవరయినా దైవ మార్గంలో పోరాడే ఉద్దేశ్యంతో ముస్లిముల కోసం దాన్ని ఏదయినా పచ్చిక బైలులోగాని లేదా తోటలోగాని కట్టి వుంచితే, ఆ గుర్రం ఆ పచ్చికబైలు లేక తోటలో మేసిన గడ్డి, ఆకులు, అలములకు సమానంగా పుణ్యాలు అతని కర్మల జాబితాలో నమోదుచేయ బడతాయి. దాని లద్ది, దాని మూత్రా నికి సమానమైన పుణ్యాలు కూడా అతని కర్మల జాబితాలో వ్రాయబడ తాయి. ఆఖరికి ఆ గుర్రం త్రాడు తెంచుకొని ఒకటి రెండు గుట్టలు దూకి వస్తే, ఆ సమయంలో అది ఎంత దూరం నడిచిందో, ఎంత లద్ది, మూత్రాన్ని విసర్జించిందో అన్ని పుణ్యాలు కూడా అతని కర్మల జాబితాలో నమోదుచేయబడతాయి. అంతేకాదు, యజమాని తన గుర్రాన్ని తీసుకొని, ఏదయినా నదిఒడ్డు దగ్గరి నుంచి వెళ్ళినప్పుడు, తనకు నీళ్లు

త్రాపించే ఉద్దేశ్యం లేకపోయినా గుర్రం దానంతట అదే అక్కడికి వెళ్ళి నీళ్లు త్రాగితే, అప్పుడు కూడా అది ఎన్ని గుక్కెళ్లు నీళ్లు త్రాగుతుందో అన్ని పుణ్యాలు అతని కర్మల జాబితాలో వ్రాయబడతాయి.

(అంతా విన్న తర్వాత సహచరులు చివర్లో), "దైవప్రవక్తా! మరి గాడిదల గురించి ఏమిటి?" అని అడిగారు. అందుకాయన ఇలా అన్నారు: "ప్రత్యేక మైన, ఎంతో సమగ్రమైన ఈ ఆయతు తప్ప గాడిదల విషయంలో నాపై ఎలాంటి ఆయతూ అవతరించ లేదు."

"ఎవడైనా రవ్వంత సత్కార్యం చేసి ఉన్నాసరే దాన్ని అతను చూసు కుంటాడు. అలాగే ఎవడైనా రవ్వంత దుష్కార్యం చేసివున్నాసరే దాన్నీ అతను చూసుకుంటాడు."

(అల్ జిల్‌జాల్: 7-8)

(బుఖారీ-ముస్లిం-వాక్యాలు ముస్లిం లోనివి)

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఒంటెలకు సంబంధించిన హక్కుని గురించి వివరిస్తూ, వాటికి నీళ్లు త్రాపించే రోజున వాటి పాలను ఏ నిరుపేదకయినా దానంగా ఇవ్వాలని చెప్పబడింది. వాస్తవానికి ఒంటెల సంపద ఉన్నవారు తీయవలసిన జకాత్ హక్కు అదికాదు. ఒంటెలు కలిగివున్నవారు వాటిలో ఎన్ని ఒంటెలు జకాత్‌గా తీసి నిరుపేదలకు ఇవ్వాలనే లెక్క వేరుగానే ఉంది. కనుక ఈ హదీసులో పేర్కొనబడిన, 'పాలదానం' ప్రాముఖ్యతను, దాని వాస్తవికతను నిర్ణయించవలసి వచ్చింది. దాన్ని వివరించటానికి హదీసువేత్తలు ఈ హదీసుకు వివిధ రకాలుగా భాష్యం చెప్పారు.

జకాత్ ఆజ్ఞలు అవతరించకమునుపు ఒంటెలకు సంబంధించిన జకాత్ హక్కు ఈ విధంగా నెరవేర్చబడేదనీ, ఆ విషయాన్నే ఇక్కడ ప్రస్తావించడం జరిగిందనీ కొంతమంది పండితులు అభిప్రాయపడ్డారు. మరికొందరి అభిప్రాయం ప్రకారం ఇది జకాత్‌కాక అదనంగా నెరవేర్చవలసిన మరో హక్కు. మనిషి సంపదలో పేదలకు జకాత్‌తోపాటు ఇతర హక్కులు కూడా ఉంటాయనీ, వాటిని నెరవేర్చకపోతే దేవుడు శిక్షిస్తాడన్నది వారి అభిమతం. ఇంకొంతమంది పండితులు దీనికి ఈ విధంగా భాష్యం చెప్పారు: "బాగా ఆకలిగొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారెవరయినా తారసిల్లితే వారికి తమ దగ్గరున్న ఒంటెల పాలు పితికి ఇవ్వటం విధి. పోతే సామాన్య పరిస్థితుల్లో మాత్రం ఇలా పాలు దానం చేయటం నైతికంగా మంచి పద్ధతి అనిపించుకుంటుంది."

పైన పేర్కొనబడిన వివరణలన్నింటిలో మూడోవివరణ కాస్త సమంజసమైనదిగా తోస్తోంది (మిర్‌ఆత్ 3వ సంపుటి).

హదీసులో పలుచోట్ల "ఆ రోజున అతను తన మార్గం స్వర్గానికి గొనిపోయేదో లేక నరకానికి గొనిపోయేదో చూసుకుంటాడు" అని చెప్పబడింది. ఇది మానవులందరూ సమీకరించబడే రోజున, హష్ర్ మైదానంలో జరిగే సంఘటన అని ఈ వాక్యాన్ని చూస్తేనే స్పష్టంగా బోధపడుతోంది. దీనిభావం ఏమిటంటే జకాత్ చెల్లించటంలో నిర్లక్ష్యం వహించేవారికి స్వర్గం లేక నరకంలో ప్రవేశించకముందే పైన హదీసులో వివరించబడినట్లు శిక్ష పడుతుంది. ఆ తర్వాత దేవుడు ఏ విశ్వాసులకయితే ఈ శిక్ష చాలనుకుంటాడో వారిని స్వర్గానికి పంపిస్తాడు. లేకపోతే వారు మరికొంతకాలం నరకంలో శిక్ష అనుభవించవలసి ఉంటుంది. ఆ తర్వాత విశ్వాసులు ఎట్టకేలకు స్వర్గానికి చేరుకుంటారు. కాని అవిశ్వాసులు మాత్రం శాశ్వతంగా నరకాగ్ని కీలల మధ్య కాలుతూనే ఉంటారు.

మొత్తానికి ఈ హదీసులో తమ సొమ్ములో నుండి నిరుపేదల జకాత్ హక్కుని చెల్లించని ధనవంతులకు పరలోకంలో శిక్ష విధించబడుతుందనీ, వారు ఏ ధనం విషయంలో పిసినారితనం వహించారో ఆ ధనంతోనే వారిని శిక్షించటం జరుగుతుందని చెప్పబడింది. దైవం మనల్ని అలాంటి శిక్షల నుండి రక్షించుగాక!

217 వ అధ్యాయం

٢١٧ - بَابُ وُجُوبِ صَوْمِ رَمَضَانَ وَبَيَانِ فَضْلِ الصِّيَامِ وَمَا يَتَعَلَّقُ بِهِ

రమజాన్ ఉపవాసాల విధింపు, వాటి ఘనత, ఇంకా వాటికి సంబంధించిన ఇతర విషయాలు

قَالَ اللهُ تَعَالَى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ كُتِبَ عَلَيۡكُمُ ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ ﴾ إلى قَولِهِ تَعَالَى: ﴿ شَهۡرُ رَمَضَانَ ٱلَّذِيٓ أُنزِلَ فِيهِ ٱلۡقُرۡءَانُ هُدٗى لِّلنَّاسِ وَبَيِّنَٰتٖ مِّنَ ٱلۡهُدَىٰ وَٱلۡفُرۡقَانِۚ فَمَن شَهِدَ مِنكُمُ ٱلشَّهۡرَ فَلۡيَصُمۡهُۖ وَمَن كَانَ مَرِيضًا أَوۡ عَلَىٰ سَفَرٖ فَعِدَّةٞ مِّنۡ أَيَّامٍ أُخَرَۗ ﴾ الآية [البقرة: ١٨٣]. وأما الأحاديثُ فقد تقدمت في الباب الذي قبلَهُ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది: ఏ విధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించేవారికి కూడా విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది.....

పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గ దర్శకం. రుజుమార్గం చూపే, సత్యా సత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాను నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి. కాని వ్యాధిగ్రస్తులైనవారు, లేదా ప్రయాణంలో ఉన్నవారు ఆ ఉపవాస దినాలను వేరే దినాలలో పూర్తిచేయాలి."

(అల్‌బఖర: 183-185)

ముఖ్యాంశాలు

ఒక పనిని తొలిసారిగా చేయటానికి సహజంగా ఎవరయినా వెనుకంజ వేస్తారు. దాని కష్టనష్టాలను బేరీజు వేసుకుంటారు. కాని అదే పనిని తనకంటే ముందు ఎంతోమంది చేసి ఉన్నారని తెలిస్తే, దాన్ని నిర్వర్తించటానికి ఎవరయినా ముందుకు వస్తారు. అదే విధంగా పైన పేర్కొనబడిన ఆయతులో ముహమ్మదీయ అనుచర సమాజం ఉపవాస వ్రతాన్ని పాటించటంలో ఇబ్బందిని ఊహించుకోకూడదన్న ఉద్దేశ్యంతో, వారిమీద దానిని విధించేటప్పుడు వారికి పూర్వం గతించిన జాతుల, సమాజాల ఉదాహరణను ఉటంకించటం జరిగింది. గత సమాజాల్లో కూడా ఈ ఉపవాస వ్రతం ఉండేదని చెప్పబడింది. అయితే వారు కూడా మనలాగే రమజాన్ మాసంలో

ముప్పై లేక ఇరవై తొమ్మిది రోజులు ఉపవాసం పాటించేవారని దీని అర్థం ఎంతమాత్రం కాదు. ఈ ఉపమానం కేవలం ఉపవాస వ్రతానికి సంబంధించినది మాత్రమే. ఇకపోతే ఉపవాసాల దినాలు, వాటి సంఖ్య మొదలగు విషయాల్లో వారి మధ్య వ్యత్యాసాలుండవచ్చు.

'దివ్యఖుర్‌ఆన్ రమజాన్ మాసంలో అవతరించింది' అనే ఆయతుకు రెండు భావాలు ఉండవచ్చు. ఒకటి; బహుశా ఈ ఖుర్‌ఆన్ అవతరణ రమజాన్ మాసంలో ప్రారంభమైందని కావచ్చు. రెండు; మొత్తం ఖుర్‌ఆన్ ఒకేసారి 'లౌహె మహ్‌ఫూజ్' (సురక్షిత ఫలకం) నుండి మొదటి ఆకాశానికి దించబడి, అక్కణ్ణుంచి సందర్భానుసారం కొద్దికొద్దిగా అవతరించిందని కూడా కావచ్చు.

١٢١٦ - وَعَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «قَالَ اللهُ عَزَّ وَجَلَّ: كُلُّ عَمَلِ ابنِ آدَمَ لَهُ إِلَّا الصِّيَامَ، فَإِنَّهُ لي وَأَنَا أَجْزِي بِهِ. وَالصِّيَامُ جُنَّةٌ؛ فَإِذا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ فَلا يَرْفُثْ وَلا يَصْخَبْ، فَإِنْ سَابَّهُ أَحَدٌ أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ: إِنِّي صَائِمٌ. وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَخُلُوفُ فَمِ الصَّائِمِ أَطْيَبُ عِنْدَ اللهِ مِنْ رِيحِ المِسْكِ. لِلصَّائِمِ فَرْحَتَانِ يَفْرَحُهُمَا: إِذَا أَفْطَرَ فَرِحَ بِفِطْرِهِ،

1216. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా అంటున్నాడని దైవప్రవక్త (సల్లం) ప్రవచించారు: మనిషి, సత్కార్యాలన్నీ తన కోసమే చేసుకుంటాడు. కాని ఉపవాసం సంగతి అలాకాదు. అది ప్రత్యేకంగా నా కోసం పాటించబడుతుంది. కనుక దానికి ప్రతిఫలం కూడా స్వయంగా నేనే ఇస్తాను.

ఉపవాసం డాలు వంటిది. కనుక మీలో ఎవరయినా ఉపవాసం పాటిస్తే ఆ రోజునవారు వ్యర్థమైన మాటలు మాట్లాడరాదు. నోరు పారేసుకోరాదు. ఒకవేళ తమ మీద ఎవరయినా దుర్భాషకు దిగితే లేక కయ్యానికి కాలుదువ్వితే వారితో, "నేను ఉపవాసమున్నానండీ!" అని (మర్యాదగా) చెప్పేయాలి.

ఎవరి చేతిలో ముహమ్మద్ ప్రాణముందో ఆయన సాక్షి! ఉపవాసి నోటి నుండి వెలువడే వాసన దేవుని దృష్టిలో కస్తూరి సువాసన కన్నా ఎంతో మేలైనది

وَإِذا لَقِيَ رَبَّهُ فَرِحَ بِصَوْمِهِ» متفقٌ عليه. وهذا لفظ روايةِ الْبُخاري. وفي روايةٍ له: «يَتْرُكُ طعَامَهُ، وَشَرَابَهُ، وَشَهْوَتَهُ، مِنْ أَجْلِي، الصِّيَامُ لي وَأَنَا أَجْزِي به، وَالحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا». وفي روايةٍ لمسلم: «كُلُّ عَمَلِ ابنِ آدَمَ يُضَاعَفُ: الحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا إلى سَبْعِمائة ضعْفٍ. قال الله تعالى: إلَّا الصَّوْمَ فَإِنَّهُ لي وَأَنَا أَجْزي بِهِ: يَدَعُ شَهْوَتَهُ وَطَعَامَهُ مِنْ أَجْلِي. لِلصَّائِمِ فَرْحَتَانِ: فَرْحةٌ عِنْدَ فِطْرِهِ، وَفَرْحَةٌ عِنْدَ لِقَاءِ رَبِّهِ. ولَخُلُوفُ فيهِ أَطْيَبُ عِنْدَ اللهِ مِنْ ريحِ المِسْكِ».

(పవిత్రమైనది). ఉపవాసి రెండు సంద ర్భాల్లో అమితానందాన్ని అనుభవిస్తాడు. ఒకటి; ఇఫ్తార్ సమయంలో. ఉపవాసం విరమించగానే సంతోషిస్తాడు. రెండు; ప్రభువును కలుసుకున్నప్పుడు తన ఉపవాస ప్రతిఫలాన్ని చూసి సంతో షిస్తాడు. (బుఖారీ-ముస్లిం)

పైన పేర్కొనబడిన వాక్యాలు బుఖారీవి. బుఖారీలోని వేరొక ఉల్లేఖ నంలో ఇలా ఉంది : ఉపవాసి నా కోసం అన్నపానీయాలను, లైంగిక కోర్కెలను త్యజిస్తున్నాడు. ఉపవాసం ప్రత్యేకంగా నా కోసం పాటించబడు తుంది. కనుక నేను దానికి ప్రతిఫలం (ఎంతయినా) ప్రసాదిస్తాను. అయితే (ఇతర) సత్కార్యాలకు పదిరెట్లు పుణ్యం మాత్రమే లభిస్తుంది.

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ప్రతి మనిషికి అతను చేసే సత్కార్యానికిగాను, పది నుండి ఏడొందల రెట్ల పుణ్యం ప్రసాదించ బడుతుంది. దేవుడు ఇలా అంటు న్నాడు: కాని ఉపవాసం వీటన్నిం టికీ భిన్నమైనది. ఉపవాసం ప్రత్యే కంగా నా కోసం పాటించబడుతుంది. అందువల్ల నేను స్వయంగా దానికి ప్రతిఫలం ప్రసాదిస్తాను. ఉప వాసికి రెండు సందర్భాల్లో అమితా నందం లభిస్తుంది. ఒకటి; ఉపవాసాన్ని

విరమించేటప్పుడు. రెండోది; తన ప్రభువును కలుసుకున్నప్పుడు. నిశ్చయంగా అతని నోటి నుండి వెలువడే వాసన దేవుని దృష్టిలో కస్తూరి వాసన కన్నా మేలైనది.

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఉపవాసం ఘనత, దాని ఉద్దేశ్యం బోధింపబడింది. ఉపవాసం అంటే కేవలం అన్నపానీయాలకు, లైంగిక వాంఛలకు దూరంగా ఉండటం ఒక్కటే కాదు, ఉపవాసం పాటించేవారు అన్ని రకాల చెడు పనులకు, వ్యర్థచేష్టలకు దూరంగా ఉండాలి. దాంతోపాటు మంచి పనులు చేయటం కూడా చాలా అవసరం. అప్పుడే ఉపవాస వ్రతానికి సార్థకత చేకూరుతుంది.

١٢١٧ ـ وعنهُ أنَّ رسولَ اللهِ ﷺ قَالَ: «مَنْ أَنْفَقَ زَوْجَيْنِ في سَبِيلِ اللهِ نُودِيَ مِنْ أَبْوابِ الجَنَّةِ: يَا عَبْدَ اللهِ! هذا خَيْرٌ، فَمَنْ كَانَ مِنْ أَهْلِ الصَّلاةِ دُعِيَ مِنْ بَابِ الصَّلاةِ، وَمَنْ كانَ مِنْ أَهْلِ الجِهَادِ دُعِيَ مِنْ بَابِ الجِهَادِ، وَمَنْ كَانَ مِنْ أَهْلِ الصِّيَامِ دُعِيَ مِنْ بَابِ الرَّيَّان، وَمَنْ كَانَ مِنْ أَهْلِ الصَّدَقَةِ دُعِيَ مِنْ بَابِ الصَّدَقَةِ» قال أبو بكرٍ، رَضِيَ اللهُ عَنْهُ: بأَبي أَنتَ وَأُمي

1217. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవమార్గంలో రెండేసి వస్తువుల్ని దానం చేసిన వారికి (మరణానంతరం) స్వర్గ ద్వారాల వైపు నుండి ఆహ్వానం వస్తుంది. "ఓ దైవదాసుడా! (ఇటు వచ్చేయి.) ఈ ద్వారం బాగుంది" అని అనటం జరుగుతుంది. నమాజ్ చేసే వ్యక్తిని నమాజు ద్వారం నుండి ఆహ్వానించటం జరుగుతుంది. ధర్మయోధుణ్ణి ధర్మపోరాటపు ద్వారం నుండి పిలవటం జరుగుతుంది. ఉపవాసిని రయ్యాన్ ద్వారం నుండి పిలవటం జరుగుతుంది. దానధర్మాలు చేసిన వాడిని దానద్వారం నుండి పిలవటం జరుగుతుంది.

يا رسولَ اللهِ! ما عَلى مَنْ دُعِيَ مِنْ تِلكَ الأَبْوابِ مِنْ ضَرُورَةٍ، فهلْ يُدعَى أَحَدٌ مِنْ تِلكَ الأَبْوابِ كلِّهَا؟ قال: «نَعَم وَأَرْجُو أَنْ تَكونَ مِنهم» متفقٌ عليه.

ఈ మాటలు విని హజ్రత్ అబూబకర్ (రజి) "దైవప్రవక్తా! నా తల్లిదండ్రుల్ని మీకు అర్పింతు! (అసలు కావలసింది స్వర్గ ప్రవేశం కనుక) ఏ ద్వారం నుండి పిలవబడినా నష్టం లేదు. కాని (నాకు తెలియక అడుగుతున్నాను) అన్ని ద్వారాల నుండి పిలవబడేవారు ఎవరైనా ఉంటారా?" అని అడిగారు. దానికాయన "ఆఁ, ఉంటారు. బహుశా మీరు అలాంటివారి కోవకు చెందినవారేనని నా నమ్మకం" అని చెప్పారు. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

١٢١٨ - وعنْ سهلِ بنِ سعدٍ رَضِيَ اللهُ عنهُ عنِ النَّبيِّ ﷺ قالَ: «إنَّ في الجَنَّةِ بَاباً يُقَالُ لَهُ: الرَّيَّانُ، يَدْخُلُ مِنْهُ الصَّائمُونَ يَوْمَ القيامَةِ، لا يدخُلُ مِنهُ أَحَدٌ غَيرُهم، يقالُ: أَينَ الصَّائمُونَ؟ فيَقومونَ لا يدخُلُ مِنهُ أَحَدٌ غيرُهم، فَإذا دَخَلوا أُغلِقَ فَلَم يَدْخُلْ مِنْهُ أَحَدٌ» متفقٌ عليه.

1218. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గంలో ఒక ద్వారం ఉంది. దాన్ని 'రయ్యాన్' అని పిలుస్తారు. ప్రళయదినాన దానిగుండా ఉపవాసులు స్వర్గప్రవేశం చేస్తారు. వారు తప్ప ఇతరులెవరూ దానిగుండా ప్రవేశించలేరు. ఆ రోజున "ఉపవాసులేరీ?" అని ఆరాతీయటం జరుగుతుంది. ఆ మాట వినగానే ఉపవాసులందరూ (స్వర్గప్రవేశానికి) బయలుదేరుతారు. వారు లోనికి ప్రవేశించగానే, ఇతరులెవరూ లోనికి రాకుండా, ఆ ద్వారం మూయబడుతుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ ఉపవాసులంటే రమజాన్ ఉపవాసాలతోపాటు ఇతర నఫిల్ ఉపవాసాలను కూడా అత్యధికంగా పాటించేవారని భావం. కేవలం రమజాన్ ఉపవాసాలనయితే ముస్లింలందరూ విధిగా పాటిస్తారు. (రమజాన్‌లోని) ఫర్జ్ ఉపవాసాలతోపాటు నఫిల్ ఉపవాసాలను కూడా పాటిస్తే మరింత మంచిది. అలాగని ఫర్జ్ ఉపవాసాలను నిర్లక్ష్యం చేసి నఫిల్ ఉపవాసాలకు ప్రాముఖ్యత ఇవ్వటం కూడా సమంజసం కాదు.

١٢١٩ ـ وَعنْ أبي سَعيدٍ الخُدْريِّ، رضيَ اللهُ عَنْهُ قَالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ عَبْدٍ يصُومُ يَوماً في سَبِيلِ اللهِ إلَّا بَاعَدَ اللهُ بِذلكَ اليَوم وَجهَهُ عَن النَّارِ سَبعِينَ خَريفاً» متفقٌ عليه.

1219. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే దైవమార్గంలో ఒకరోజు ఉపవాస ముంటారో వారి ముఖాలను దేవుడు ఆ ఒక్కరోజు మూలంగా నరకం నుండి డెబ్భై యేండ్ల (ప్రయాణం) మేరకు దూరంగా ఉంచుతాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

"దైవమార్గంలో" అంటే దైవమార్గంలో పోరాడుతూ ఉపవాసం పాటించటం కావచ్చు లేదా దైవప్రసన్నత కోసం ఉపవాసం పాటించటమని భావం కావచ్చు. ఏమయినప్పటికీ ఈ హదీసు ద్వారా ఉపవాస ఘనత వెల్లడౌతోంది.

١٢٢٠ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ، رضيَ اللهُ عَنْهُ عَنِ النَّبيِّ ﷺ قالَ: «مَنْ صَامَ رَمَضانَ إيمَاناً واحْتِساباً، غُفِرَ لهُ ما تَقَدَّمَ مِنْ ذَنْبِهِ» متفقٌ عليه.

1220. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా రమజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యఫలాపేక్షతో ఉపవాసం పాటిస్తే, గతంలో వారివల్ల జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٢١ ـ وعنهُ، رضيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ، قالَ: «إذا جَاءَ رَمَضَانُ فُتِّحتْ أَبْوَابُ الجنَّةِ، وَغُلِّقَت أَبْوَابُ النَّارِ، وصُفِّدَتِ الشَّيَاطِينُ» متفقٌ عليه.

1221. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసం రాగానే స్వర్గ ద్వారాలు తెరువబడతాయి. నరక ద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٢٢ ـ وعنهُ أنَّ رسولَ اللهِ ﷺ قالَ: «صُومُوا لِرُؤْيَتِهِ، وَأَفْطِرُوا لِرؤْيَتِهِ، فإن غُبِيَ عَليكم، فَأَكْمِلُوا عِدَّةَ شَعْبَانَ ثَلاثِينَ» متفقٌ عليه وهذا لفظ البخاري. وفي رواية مسلم: «فَإن غُمَّ عَليكم فَصُوموا ثَلاثِينَ يَوْماً».

1222. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ నెలవంకను చూసి ఉపవాస దీక్ష ప్రారంభించండి. తిరిగి (షవ్వాల్) నెలవంక చూసిన తర్వాత ఉపవాసాన్ని విరమించండి. ఒకవేళ ఆకాశం మేఘావృతమై ఉండి (నెలవంక కనిపించకపోతే) షాబాన్ మాసపు ముప్పై దినాలు నిండ నివ్వండి.
(బుఖారీ - ముస్లిం - వాక్యాలు బుఖారీలోనివి)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "ఒకవేళ ఆకాశం మేఘావృతమై ఉండి (చంద్రుడు కనిపించకపోతే) ముప్పై రోజుల ఉపవాసాలు పూర్తిచేయండి" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

218 వ అధ్యాయం

٢١٨ - بَابُ الْجُودِ وَفِعْلِ الْمَعْرُوفِ وَالإِكْثَارِ مِنَ الْخَيْرِ فِي شَهْرِ رَمَضَانَ، وَالزِّيَادَةِ مِنْ ذٰلِكَ فِي الْعَشْرِ الأَوَاخِرِ مِنْهُ

రమజాన్ మాసంలో దానధర్మాలు, సత్కార్యాలు అత్యధికంగా చేయాలి, చివరి దశకంలోనయితే ఇంకా ఎక్కువగా పుణ్యకార్యాలు చేయాలి

١٢٢٣ - وَعَنِ ابنِ عباسٍ، رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: كانَ رَسُولُ اللهِ ﷺ، أَجوَدَ النَّاسِ، وَكَانَ أَجْوَدُ مَا يَكُونُ في رَمضانَ حِينَ يَلْقَاهُ جبرِيلُ، وَكَانَ جبرِيلُ يَلقَاهُ في كُلِّ لَيلَةٍ مِنْ رَمَضَانَ فَيُدَارِسُهُ القرْآنَ، فَلَرسُولُ اللهِ ﷺ، حِينَ يلقَاهُ جبرِيلُ أَجْوَدُ بِالخَيرِ مِنَ الرِّيحِ المُرْسَلَةِ. متفقٌ عليه.

1223. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రజలందరి కన్నా ఎక్కువ దానశీలురు. రమజాన్ మాసంలో జిబ్రయీల్ దూత తనను కలుసుకున్నప్పుడయితే ఆయన ఇంకా ఎక్కువగా దానాలు చేసేవారు. రమజాన్ మాసంలో ప్రతిరోజూ రాత్రి జిబ్రయీల్ దూత ఆయన్ని కలుస్తుండే వారు. అప్పుడు వారిద్దరూ కలిసి ఖుర్ఆన్ పారాయణం చేసేవారు. నిజం చెప్పాలంటే జిబ్రయీల్ తనను కలిసినప్పుడు ఆయన ప్రభంజనం కన్నా వేగంగా దానధర్మాలు చేసేవారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దైవవాణి అవతరణ ప్రారంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రమజాన్ మాసంలో రెండు పనులు వీలైనంత ఎక్కువగా చేస్తూ ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. ఒకటి; దానధర్మాలు. రెండు; ఖుర్ఆన్ పారాయణం. రమజాన్ మాసం శుభాల

సరోవరం. ఇదొక వరాల వసంతం. ఈ నెలలో చేయబడే ఒక సత్కార్యానికి దేవుడు అనేక రెట్లు పుణ్యఫలం ప్రసాదిస్తాడు. కనుక ఈ నెలలో ప్రజలందరూ వీలైనంత ఎక్కువగా దైవారాధనలో గడపాలి. అయితే ఆ విధంగా దైవారాధన చేయటంలో పేదవారికి ఆర్థికపరమైన సమస్యలుండవచ్చు. అందుకే ఈ మాసంలో వీలైనంత ఎక్కువగా దానధర్మాలు చేయాలని ప్రబోధించటం జరిగింది. ధనవంతులు దాన ధర్మాలు చేసి నిరుపేదల ఆర్థిక ఇబ్బందుల్ని తొలగిస్తే వారు కూడా నిశ్చింతగా దైవారాధన చేసుకోగల్గుతారు.

ఇకపోతే రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పారాయణం కూడా అత్యంత పుణ్యప్రదమైన సత్కార్యం. రమజాన్ మాసానికి, ఖుర్ఆన్‌కు మధ్య అవినాభావ సంబంధముంది. కనుక ఆ సంబంధాన్ని పురస్కరించుకుని రమజాన్ మాసంలో వీలైనంత ఎక్కువగా ఖుర్ఆన్ పారాయణం చేయటం అభిలషణీయం.

١٢٢٤ ـ وَعَنْ عائشةَ رضيَ اللهُ عنها قالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ، إذا دَخَلَ العَشْرُ أَحيَا اللَّيْلَ، وَأَيقَظَ أَهْلَهُ، وَشَدَّ المِئْزَرَ. متفقٌ عليهِ.

1224. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: (రమజాన్ మాసంలోని) చివరి దశకం రాగానే దైవప్రవక్త (సల్లం) రాత్రిళ్లు జాగారం చేసేవారు. తమ ఇంటివారిని కూడా మేల్కొలిపేవారు. (ఆ రాత్రుల్లో ఆరాధన కోసం) నడుం బిగించేవారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్య ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఏతెకాఫ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాస్తవానికి సత్కార్యాల కోసం, దైవారాధన కోసం రమజాన్ నెల మొత్తం వసంత కాలమే. అయితే ముఖ్యంగా చివరి దశకంలో మాత్రం ఈ వసంతం మరింతగా విర బూస్తుంది. కనుక మనం కూడా, దైవప్రవక్త (సల్లం) విధానాన్ని అనుసరిస్తూ, ముఖ్యంగా ఆ చివరి దశకంలోని రాత్రుల్లో వీలైనంత ఎక్కువగా శ్రమించి దైవారాధన చేయాలి. దైవప్రసన్నతను బడయటానికి, లైలతుల్ ఖద్ర్ ప్రాశస్త్యాన్ని పొందటానికి కృషి చేయాలి. వీలైతే ఆ దినాల్లో ఏతెకాఫ్ పాటించాలి. దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసంలోని చివరి దశకంలో ఆరాధన కోసం అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునే ఉద్దేశ్యంతో ఏతెకాఫ్ వ్రతాన్ని పాటించేవారు.

219 వ అధ్యాయం

٢١٩ ـ بَابُ النَّهْيِ عَنْ تَقَدُّمِ رَمَضَانَ بِصَوْمٍ بَعْدَ نِصْفِ شَعْبَانَ إِلاَّ لِمَنْ وَصَلَهُ بِمَا قَبْلَهُ، أَوْ وَافَقَ عَادَةً بِأَنْ كَانَ عَادَتُهُ صَوْمَ الاِثْنَيْنِ وَالْخَمِيسِ فَوَافَقَهُ

సగం షాబాన్ మాసం తర్వాత రమజాన్‌కు ముందు ఉపవాసం పాటించకూడదు, ఒకవేళ ముందు నుంచి పాటిస్తూ వస్తే లేక తన ఆనవాయితీ ప్రకారం సోమ, గురువారాల్లో ఉపవాసం పాటించవలసి వస్తే అది వేరే విషయం

١٢٢٥ ـ عن أبي هُريرةَ رضيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «لَا يَتَقَدَّمَنَّ أَحَدُكُمْ رَمَضَانَ بِصَوْمِ يَوْمٍ أَوْ يَوْمَيْنِ، إِلَّا أَنْ يَكُونَ رَجُلٌ كَانَ يَصُومُ صَوْمَهُ، فَلْيَصُمْ ذٰلِكَ اليَوْمَ» متَّفقٌ عليه.

1225. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా రమజాన్ మాసానికి ఒకటి రెండు రోజుల ముందుగా ఉపవాసం పాటించరాదు. ఒకవేళ ఎవరయినా ఆ రోజుల్లో ఆనవాయితీగా ఉపవాసం పాటిస్తూ ఉంటే, వారు పాటించవచ్చు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది ప్రజలు నిర్ణీత తేదీల్లో లేక నిర్ణీత వారాల్లో ఆనవాయితీగా ఉపవాసం పాటిస్తూ ఉంటారు. కొందరు సోమ గురువారాల ఉపవాసాన్ని ఆనవాయితీగా పెట్టుకుంటారు. మరికొందరు ఒక రోజు వదిలిపెట్టి మరో రోజు ఉపవాసం పాటించటాన్ని ఆనవాయితీగా

పెట్టుకుంటారు. ఇలాంటి వారు రమజాన్ మాసానికి ఒకటి రెండు రోజులు ముందుగానయినా ఉపవాసం పాటించవచ్చు. ఎందుకంటే ఇక్కడ కావాలని రమజాన్‌కు ముందు ఉపవాసం ఉండటం లేదు, ఆనవాయితీ ఆ విధంగా వచ్చింది కనుక, ఆ రోజుల్లో ఉపవాసం పాటించవలసిన అవసరం ఏర్పడింది.

١٢٢٦ ـ وعن ابن عباس رضيَ اللهُ عنهما قال: قالَ رسولُ اللهِ ﷺ: «لا تَصُومُوا قَبْلَ رَمَضَانَ، صُومُوا لِرُؤْيَتِهِ، وَأَفْطِرُوا لِرُؤْيَتِهِ، فَإِنْ حَالَتْ دُونَهُ غَيَايَةٌ فَأَكْمِلُوا ثَلاثِينَ يَوماً» رواه الترمذي وقال: حديث حسنٌ صحيحٌ. «الغَيَايَة» بالغين المعجمة وبالياءِ المثناةِ من تحتُ المكررةِ، وهِيَ: السَّحَابَةُ.

1226. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: రమజాన్ మాసానికి ముందు ఉపవాసం పాటించకండి. నెలవంకను చూసి ఉపవాసవ్రతం మొదలెట్టండి. ఆ తర్వాత నెలవంకను చూసిన తర్వాతే ఉపవాసవ్రతాన్ని విరమించండి. ఒకవేళ దానిమీద మేఘాలు ఆవరించి ఉంటే (తత్కారణంగా అది కనిపించకపోతే) ముప్పై రోజులు పూర్తి చేసుకోండి.

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

'రమజాన్ మాసానికి ముందు' అంటే షాబాన్ మాసం పదిహేనవ తేదీ తర్వాత నఫిల్ ఉపవాసాలు పాటించకూడదు. దానివల్ల మనిషి నీరసించిపోతాడు. ఫలితంగా, అతి త్వరలోనే ప్రారంభం కానున్న ఫర్జ్ ఉపవాసాలను అతను ఉత్సాహంగా పాటించలేడు. కనుక రమజాన్ మాసపు ఉపవాసాల ప్రాధాన్యత దృష్ట్యా షాబాన్ నెలలో నఫిల్ ఉపవాసాలు పాటించకుండా, శక్తిని ఆదా చేసుకోవాలి.

రమజాన్ ఉపవాసాలను చాంద్రమానం ప్రకారం పాటించాలి. చాంద్రమానంలో నెల 29 రోజులదీ కావచ్చు లేక 30 రోజులది కూడా కావచ్చు. కనుక షాబాన్ మాసపు 29వ తేదీ సాయంత్రం నెలవంక కనిపిస్తే ఆ మరునాటి నుంచి రమజాన్ ఉపవాసాలు పాటించాలి. ఒకవేళ ఆకాశం మేఘావృతమై ఉన్న కారణంగా చంద్రుడు కనిపించకపోతే ఆ మాసంలో 30వ రోజును కూడా లెక్కించుకోవాలి. అదే విధంగా రమజాన్ మాసంలోని 29వ తేదీ సాయంత్రం నెలవంక కనిపించకపోతే ముప్పై ఉపవాసాలు పూర్తి చేసుకొని ఆ మర్నాడు పండగ చేసుకోవాలి.

١٢٢٧ ـ وعنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذا بَقِيَ نِصْفٌ مِنْ شَعْبَانَ فَلا تَصُومُوا» رواه الترمذي وقال: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

1227. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఇంకా సగం షాబాన్ మాసం మిగిలి ఉందనగా మీరు ఉపవాసం పాటించటం మానుకోండి. (తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)

١٢٢٨ ـ وَعَنْ أَبي اليَقظانِ عمَّارِ بنِ يَاسِرٍ رضيَ اللهُ عَنْهما قالَ: مَنْ صَامَ اليَوْمَ الَّذِي يُشَكُّ فِيهِ فَقَدْ عَصَى أَبَا القَاسِمِ ﷺ. رواه أبو داود، والترمذي وقالَ: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

1228. హజ్రత్ అబుల్ యఖ్‌జాన్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ఇలా అంటున్నారు: అనుమానంతో కూడిన రోజున ఉపవాసం పాటించినవాడు అబుల్ ఖాశిం (ముహమ్మద్ -సల్లం)కు అవిధేయత చూపినట్లే. (అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)

ముఖ్యాంశాలు

అనుమానంతో కూడిన రోజంటే షాబాన్ మాసపు 30వ తేదీ. ఆకాశం మేఘావృతమై ఉన్న కారణంగా షాబాన్ మాసపు 29వ తేదీన చంద్రుడు కనిపించనప్పటికీ కేవలం ఊహతో, మబ్బుల వెనక చంద్రుడు ఉండి ఉంటాడన్న అనుమానంతో మరునాడు రమజాన్ మాసపు ఒకటోతేదీ అని భావించి ఆ రోజున ఉపవాసం పాటించకూడదు. చంద్రుడు కనిపించాడా లేదా అన్న సందేహం ఏర్పడినప్పుడు ఆ నెలలో ముప్పై రోజులు పూర్తి చేసుకోవాలి. సందేహాస్పద దినాల్లో ఉపవాసం పాటించనవసరం లేదు.

220 వ అధ్యాయం

٢٢٠ ـ بَابُ مَا يُقَالُ عِنْدَ رُؤْيَةِ الْهِلاَلِ

నెలవంకను చూసినప్పుడు పఠించవలసిన దుఆ

١٢٢٩ ـ عَنْ طَلْحَةَ بنِ عُبَيْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إذا رَأَى الهِلالَ قَالَ: «اللَّهُمَّ أَهِلَّهُ عَلَيْنَا بِالأَمنِ وَالإِيمَانِ، وَالسَّلامَةِ وَالإِسْلامِ، رَبِّي وَرَبُّكَ اللهُ، هِلالُ رُشْدٍ وَخَيْرٍ» رواه الترمذي: وقالَ حديثٌ حَسَنٌ.

1229. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) నెలవంకను చూసినప్పుడు ఈ విధంగా ప్రార్థించేవారు:

"అల్లాహుమ్మ అహిల్లహూ అలైనా బిల్ అమ్ని వల్ ఈమాని వస్సలామతి వల్ ఇస్లామి రబ్బీ వ రబ్బు కల్లాహు, హిలాలు రుష్‌దిన్ వ ఖైరిన్."

(అనువాదం: ఓ అల్లాహ్! ఈ చంద్రోదయాన్ని మా కొరకు సురక్షితమైనదిగా, విశ్వాసంతో కూడుకున్నదిగా ప్రశాంతమైనదిగా, ఇస్లాంతో కూడుకున్నదిగా చేయి. ఓ చంద్రమా! నా ప్రభువూ నీ ప్రభువు కూడా అల్లాహ్‌యే (ఓ అల్లాహ్!) ఈ నెలవంకను మార్గదర్శినిగా, మేలైనదిగా చేయి).

221వ అధ్యాయం

٢٢١ ـ باب فَضْلِ السُّحورِ وتأخيرِهِ ما لم يُخْشَ طُلُوعُ الفَجْرِ

సహ్రీ భుజించటం, ఉషోదయం కానంతవరకు అందులో ఆలస్యం చేయటం పుణ్యప్రదం

١٢٣٠ ـ عَنْ أنسٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «تَسَحَّرُوا؛ فَإِنَّ في السُّحُورِ بَرَكَةً» متفقٌ عليه.

1230. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సహ్రీ భోజనంలో శుభం ఉంది. అంచేత మీరు (తప్పకుండా) సహ్రీ భుజించండి.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉపవాస దినాల్లో ఉషోదయానికి ముందు నిద్రలేచి సహ్రీ భుజించటం అభిలషణీయం. సాధారణంగా ఆ వేళప్పుడు మనిషికి అసలు అన్నం తినబుద్ధి కాదు. అయినప్పటికీ ఓపిగ్గా కొంచెం ఆహారమయినా తీసుకోవటం మంచిది. సహ్రీ భోజనంలో శుభం ఉంటుందనీ, అందువల్ల ఉపవాసం పాటించదలచుకున్నవారు సహ్రీ భుజించాలని దైవప్రవక్త (సల్లం) పదేపదే తాకీదు చేసేవారు. సహ్రీ భుజించకపోతే ఉపవాసి చాలా తొందరగా నీరసించిపోతాడు. దానివల్ల అతను పూర్తి ఏకాగ్రతతో దైవారాధనలో లీనం కాలేడు. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింప జేసుకోవటం కాదు. దేవుడు ఎల్లప్పుడూ తన దాసుల సౌలభ్యాన్ని మాత్రమే కోరుకుంటాడు. దాసుల్ని ఇబ్బందులకు లోను చేయటం దేవుని అభిమతం ఎంతమాత్రం కాదు. కొంతమంది సహ్రీ వేళ నిద్రలేవటం కష్టంగా ఉంటుందని రాత్రిపూట పడుకునే ముందు పీకల దాకా మెక్కి నిద్రపోతారు. అలా చేయటం వల్ల సహ్రీ శుభాన్ని కోల్పోవటం తప్ప ఇతర ప్రయోజనం ఏమీ ఉండదు. పైగా మరునాడు మధ్యాహ్నాని కల్లా వారు మళ్ళీ ఆకలితో అన్నం కోసం విలవిల్లాడిపోతారు. అంచేత సహజమైన, శుభకరమైన పద్ధతిలో దైవప్రవక్త ఆదేశానికి అనుగుణంగా ఉషోదయానికి కాసేపు ముందు నిద్రలేచి కొంచెమయినా సహ్రీ భుజిస్తే సాయంత్రం వరకు నిక్షేపంగా ఆరాధనలో కాలం గడపవచ్చు.

١٢٣١ - وعن زيد بن ثابت رَضِيَ اللهُ عَنْهُ قَالَ: تَسَحَّرْنَا مَعَ رسولِ اللهِ ﷺ ثُمَّ قُمْنَا إلى الصَّلاةِ. قِيلَ: كَمْ كَانَ بَيْنَهُمَا؟ قالَ: قَدْرُ خَمْسِينَ آيَةً. متفقٌ عليه.

1231. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) కథనం: ఓ రోజు మేము దైవప్రవక్త (సల్లం) వెంట సహ్రీ భుజించి ఆ తర్వాత నమాజ్ కోసం బయలుదేరాం. "మీ సహ్రీ ముగింపుకూ- నమాజ్‌కు మధ్య ఎంత వ్యవధి ఉండిందని" ఎవరో అడగ్గా, అందుకాయన సమాధానమిస్తూ, "యాభై ఆయతులు పఠించగల వ్యవధి ఉండింది" అని చెప్పారు. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సహ్రీ భుజించటంలో ఆలస్యం చేయాలి. ఎప్పుడో అర్ధరాత్రి పూట నిద్రలేచి గబాగబా నాలుగు ముద్దలు తిని పడుకోవటం మంచి పద్ధతి కాదు. ఉషోదయం వరకు ఆలస్యం చేయాలి. అయితే ఉషోదయానికి ముందే సహ్రీ ముగించుకోవాలి సుమా! సహ్రీ ముగింపుకూ, ఉషోదయానికి మధ్య యాభై ఆయతులు పఠించగలిగేంత వ్యవధి ఉండేటట్లు చూసుకోవటం మంచిది.

١٢٣٢ - وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كانَ لِرسولِ اللهِ ﷺ مُؤَذِّنَانِ: بِلالٌ، وَابْنُ أُمِّ مَكْتُوم. فَقَالَ رَسولُ اللهِ ﷺ: «إنَّ بِلالًا يُؤَذِّنُ بِلَيْلٍ؛ فَكُلُوا وَاشْرَبُوا حَتَّى يُؤَذِّنَ ابْنُ أُمِّ مَكْتُوم» قَالَ: وَلَمْ يَكُنْ بَيْنَهُمَا إلَّا أَنْ يَنْزِلَ هذا وَيَرْقَى هذا، متفقٌ عليه.

1232. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) దగ్గర ఇద్దరు ముఅజ్జిన్‌లు (అజాన్ ఇచ్చేవారు) ఉండేవారు. ఒకరు బిలాల్. రెండోవారు, ఇబ్నె ఉమ్మె మక్తూమ్. ఒకసారి దైవప్రవక్త (సల్లం) (సహ్రీ భోజనం గురించి చెబుతూ) "బిలాల్ రాత్రివేళ ఉండగానే అజాన్ ఇస్తారు. కనుక మీరు (తొందర పడకుండా) ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అజాన్ ఇచ్చేవరకు నిస్సంకోచంగా తినండి, త్రాగండి" అని ఉపదేశించారు.

ఇబ్నె ఉమర్(రజి) ఉవాచ: వారిద్దరి అజాన్‌ల మధ్య ఏమంత ఎక్కువ వ్యవధి ఉండేది కాదు. బిలాల్ అజాన్ ఇచ్చి క్రిందికి దిగగానే ఈయన (అంటే ఇబ్నె ఉమ్మె మక్తూమ్) అజాన్ ఇవ్వటానికి పైకెక్కేవారు.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు ద్వారా బోధపడేదేమిటంటే, దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇద్దరు ముఅజ్జిన్‌లు ఉండేవారు. ఉదయం వేళ ఆ ఇద్దరూ రెండుసార్లు అజాన్ ఇచ్చేవారు. మొదటి అజాన్ అవగానే సహ్రీ భుజిస్తున్న ప్రజలు సహ్రీ సమయం అయిపోవస్తుందని, కనుక త్వరగా సహ్రీ ముగించి నమాజ్ సన్నాహాలు మొదలెట్టాలని అర్థం చేసుకునేవారు. ఇకపోతే రెండో అజాన్ అన్నపానీయాలు ఆపేసి నమాజ్‌కు బయలుదేరండి అనే ప్రకటన అన్నమాట. ఈ పరంపర ఒక్క రమజాన్ మాసంలోనేగాక సంవత్సరం మొత్తం ఇలాగే జరిగేదని హదీసు వాక్యాలు తెలుపుతున్నాయి. ఈ విధానం సౌదీ అరేబియాలోని కాబా, మస్జిదె నబవీలలో నేటికీ అమల్లో ఉంది. మనం కూడా ఈ విధానాన్ని పాటించాలి.

ఇకపోతే రెండు అజాన్‌ల మధ్య ఎంత సమయం ఉండేదన్న విషయమై పండితులు ఏమన్నారంటే, హజ్రత్ బిలాల్ (రజి) ఉషోదయానికి పూర్వం రాత్రి ఉండగానే అజాన్ ఇచ్చి కాసేపు ప్రార్థనల్లో నిమగ్నులై ఉండి ఉషోదయం కోసం ఎదురు చూస్తూ ఉండేవారు. ఉషోదయం అవబోతుందని అనిపించగానే ఆయన క్రిందికి దిగి అంధులయిన హజ్రత్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్‌కు ఆ విషయం తెలియపరచేవారు. అప్పుడు ఇబ్నె ఉమ్మె మక్తూమ్ వుజూ చేసుకొని పైకెక్కి ఉషోదయం మొదలుకాగానే అజాన్ ఇచ్చేవారు. (ఇబ్నె అల్లాన్)

١٢٣٣ ـ وَعَنْ عَمْرِو بنِ العاص رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رسولَ اللهِ ﷺ قالَ: «فَصْلُ ما بَيْنَ صِيَامِنَا وَصِيَامِ أَهْلِ الكِتَابِ أَكْلَةُ السَّحَرِ» رواه مسلم.

1233. హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మన ఉపవాసానికి, గ్రంథవహుల ఉపవాసానికి మధ్య భేదం సహ్రీ భుజించటం.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సహ్రీ భుజించటమనేది ముహమ్మదీయ అనుచర సమాజానికి దేవుడు ప్రసాదించిన ఒక ప్రత్యేకత. కనుక వారు అల్లాహ్ తమకు ఇచ్చిన ప్రత్యేకతను కాపాడుకోవాలి.

222వ అధ్యాయం

٢٢٢ ـ بَابُ فَضْلِ تَعْجِيلِ الْفِطْرِ وَمَا يُفْطَرُ عَلَيْهِ وَمَا يَقُولُهُ بَعْدَ الإِفْطَارِ

ఇఫ్తార్ (ఉపవాస విరమణ)లో త్వరపడటం వల్ల లభించే పుణ్యం, ఇఫ్తార్ కోసం ఉపయోగించ వలసిన ఆహార పదార్థం, ఇఫ్తార్ తర్వాత పఠించవలసిన దుఆ

١٢٣٤ ـ عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لا يَزالُ النَّاسُ بِخَيْرٍ مَا عَجَّلوا الفِطْرَ» متفقٌ عليه.

1234. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాస విరమణ విషయం (ఇఫ్తార్)లో త్వరపడినంతకాలం ప్రజలు శ్రేయోమార్గంపై ఉంటారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇఫ్తార్ విషయంలో త్వరపడటమంటే సూర్యాస్తమయానికి ముందే ఉపవాసాన్ని విరమించుకోవటమని అర్థం ఎంతమాత్రం కాదు. సూర్యాస్తమయం అయిన తర్వాత ఇక ఉపవాసాన్ని విరమించుకోవటంలో అనవసరంగా ఆలస్యం చేయకూడదని భావం. ఆ విధంగా తొందరపడేవారు ఇహపరాల్లోనూ శ్రేయోసాఫల్యాలను పొందుతారు. ఉపవాసమంటే ఆకలి దాహాలతో శరీరాన్ని బాధపెట్టడం, కృశింపజేసుకోవటం కాదు. సాధారణంగా అతివాదులైన సూఫీలు ధర్మావలంబనలో ఇలాంటి అతివాద చేష్టలకు పాల్పడుతుంటారు. వాస్తవానికి ఇలాంటి అతివాద చేష్టల వల్ల శుభం ఒనగూడదు. శుభం అనేది క్రమశిక్షణ వల్ల, దేవుడు నిర్ణయించిన హద్దులకు లోబడి జీవితం గడపటం వల్లనే లభిస్తుంది. కనుక ముస్లింలు ఇఫ్తార్ విషయంలో త్వరపడినప్పుడే ఇహపరాల సాఫల్యాన్ని తమ స్వంతం చేసుకోగల్గుతారు.

١٢٣٥ ـ وَعَنْ أَبِي عَطِيَّةَ قَالَ: دَخَلْتُ أَنَا ومسْرُوقٌ على عائشَةَ رَضِيَ اللهُ عَنْهَا، فَقَالَ لَهَا

1235. హజ్రత్ అబూ అతియ్యా (రజి) కథనం: ఓ రోజు నేను, మస్‌రూఖ్ (రజి)- ఇద్దరం కలిసి హజ్రత్ ఆయిషా

مَسْرُوقٌ: رَجُلانِ مِنْ أَصْحَابِ مُحَمَّدٍ ﷺ، كِلاهُمَا لا يَأْلُو عَنِ الخَيْرِ: أَحَدُهُمَا يُعَجِّلُ المَغْرِبَ وَالإِفْطَارَ، وَالآخَرُ يُؤَخِّرُ المَغْرِبَ وَالإِفْطَارَ؟ فَقَالَتْ: مَنْ يُعَجِّلُ المَغْرِبَ وَالإِفْطَارَ؟ قالَ: عَبْدُ اللهِ - يعني ابنَ مَسْعودٍ - فَقَالَتْ: هكَذَا كَانَ رَسُولُ اللهِ ﷺ يَصْنَعُ. رواه مسلم. قوله: «لا يَأْلُو» أَيْ لا يُقَصِّرُ في الخَيْرِ.

(రజి.అన్హా) దగ్గరికి వెళ్ళాం. అప్పుడు మస్రూఖ్ (రజి) ఆయిషా (రజి. అన్హా)తో మాట్లాడుతూ, "దైవప్రవక్త (సల్లం) సహచరుల్లో ఇద్దరు వ్యక్తులున్నారు. వారిద్దరూ మంచి పనుల్లో ఏమాత్రం అశ్రద్ధ వహించరు. వారిలో ఒకడు మగ్రిబ్ నమాజు మరియు ఇఫ్తార్ విషయంలో త్వరపడతాడు. వేరొకడు మగ్రిబ్ మరియు ఇఫ్తార్ ఆలస్యంగా చేస్తాడు. (మరి వీరిద్దరిలో ఎవరి విధానం దైవప్రవక్త విధానానికి అనుగుణంగా ఉంది?)" అని అడిగారు. దానికి ఆమె, "మగ్రిబ్ మరియు ఇఫ్తార్ విషయంలో తొందర పడే వ్యక్తి ఎవరు?" అని ప్రశ్నించారు. "అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ " అని మస్రూఖ్ (రజి) తెలుపగా, దానికామె "(ఆయన విధానమే సరయినది) దైవప్రవక్త (సల్లం) అలాగే చేసేవారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٣٦ - وَعَنْ أَبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «قالَ اللهُ عَزَّ وَجَلَّ: أَحَبُّ عِبَادِي إِلَيَّ أَعْجَلُهُمْ فِطْراً» رواه الترمذي وقالَ: حَديثٌ حَسَنٌ.

1236. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా సెల విచ్చాడని దైవప్రవక్త (సల్లం) తెలియ జేశారు: నా దాసుల్లో త్వరగా ఇఫ్తార్ చేసేవారు నాకు అత్యంత ప్రియతములు. (తిర్మిజీ- హసన్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)

١٢٣٧ ـ وَعَنْ عُمَرَ بن الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «إذا أَقْبَلَ اللَّيْلُ مِنْ ههُنَا وَأَدْبَرَ النَّهَارُ مِنْ ههُنَا، وَغَرَبَتِ الشَّمْسُ، فَقَدْ أَفْطَرَ الصَّائِمُ» متفقٌ عليه.

1237. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఇటు (తూరుపు దిక్కు) నుంచి రేజీకటి కమ్ముకోవటం ప్రారంభించి, పగటి వెలుగు, అటు పశ్చిమ దిక్కుకు) వెడలి పోయి సూర్యుడు అస్తమిస్తే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకున్నట్లే; (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సూర్యుడు పశ్చిమ దిక్కున అస్తమించగానే ఉపవాస సమయం ముగిసిపోతుంది. కనుక సూర్యాస్తమయం తర్వాత ఉపవాసి ఏమీ తినకపోయినా త్రాగకపోయినా అతని ఉపవాసం మాత్రం ముగిసిపోయినట్లుగానే పరిగణించబడుతుంది. ఈ హదీసు ఉపవాస వ్యవధిని నిర్ణయిస్తోంది. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాస సమయం ఉంటుంది. అంతకన్నా ఎక్కువ సమయం ఉపవాసం పాటించటం వృధా ప్రయాస మాత్రమే. దానివల్ల దేవుడు ప్రసన్నుడు కాడు, అప్రసన్నుడౌతాడు.

١٢٣٨ ـ وَعَنْ أَبي إبراهيمَ عبدِ اللهِ بنِ أَبي أَوْفى رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: سِرْنَا مَعَ رسولِ اللهِ ﷺ وَهُوَ صَائِمٌ، فَلَمَّا غَرَبَتِ الشَّمْسُ، قالَ لِبَعْضِ القَوْمِ: «يَا فُلانُ! انْزِلْ فَاجْدَحْ لَنا»، فَقَالَ: يَا رَسُولَ اللهِ! لَوْ أَمْسَيْتَ؟ قالَ: «انْزِلْ

1238. హజ్రత్ అబూ ఇబ్రాహీమ్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం: మేమొకసారి దైవప్రవక్త (సల్లం) వెంట ప్రయాణంలో ఉన్నాం. ఆ రోజు ఆయన ఉపవాసంలో ఉన్నారు. సాయంత్రం సూర్యాస్త మయం కాగానే ఆయన తోటి ప్రయాణీకుల్లోని ఒకతన్ని సంబోధిస్తూ, "దిగు, దిగి నా కోసం సత్తుపిండి కరగ బెట్టు" అన్నారు. ఆ మాట విని అతను, "ఇంకాసేపు ఆగితే బాగుంటుంది"

فَاجْدَحْ لَنَا» قال: إِنَّ عَلَيْكَ نَهَاراً، قال: «انْزِلْ فَاجْدَحْ لَنَا» قَالَ: فَنَزَلَ فَجَدَحَ لَهُمْ فَشَرِبَ رَسُولُ اللهِ ﷺ ، ثُمَّ قالَ: «إِذا رَأَيْتُمُ اللَّيْلَ قَدْ أَقْبَلَ مِنْ هٰهُنَا، فَقَدْ أَفْطَرَ الصَّائِمُ» وَأَشَارَ بِيَدِهِ قِبَلَ المَشْرِقِ. متفقٌ عليهِ. قوله: «اجْدَحْ» بجيم ثُمَّ دالٍ ثُمَّ حَاءٍ مهملتين؛ أي: اخْلِطِ السَّوِيقَ بِالمَاءِ.

అన్నాడు, "దిగు, దిగి నా కోసం సత్తు పిండి కరగబెట్టు" అని దైవప్రవక్త (సల్లం) మళ్ళీ ఆదేశించారు. కాని అతను "సూర్యరశ్మి ఇంకా మిగిలి ఉంది, కాసేపు ఆగండి" అన్నాడు మళ్ళీ. కాని దైవప్రవక్త (సల్లం) (మాత్రం అతని మాటలేవీ పట్టించుకోకుండా), "దిగు, దిగి నా కోసం సత్తుపిండి కరగ బెట్టు" అని అన్నారు.

హదీసు ఉల్లేఖకులయిన అబ్దుల్లాహ్ (రజి) ఇలా అంటున్నారు: అప్పుడు ఆ వ్యక్తి వాహనం దిగి దైవప్రవక్త (సల్లం)కు సత్తు కరగబెట్టి ఇచ్చాడు. ఆయన దాన్ని సేవించి తన చేతిని తూర్పు వైపు సూచిస్తూ మీరు ఇటు నుంచి రేజీకటి కమ్ముకున్నట్లు చూడ గానే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకున్నాడని భావించండి" అని ఉపదేశించారు.

(బుఖారీ- ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٣٩ ـ وَعَنْ سَلْمَانَ بنِ عَامِرٍ الضَّبِّيِّ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «إِذا أَفْطَرَ أَحَدُكُمْ، فَلْيُفْطِرْ عَلى تَمْرٍ، فَإِنْ لَمْ يَجِدْ، فَلْيُفْطِرْ عَلى مَاءٍ فَإِنَّهُ طَهُورٌ». رَوَاهُ أَبو دَاوُدَ، والترمذي وقالَ: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

1239. హాజత్ సల్మాన్ బిన్ ఆమిర్ జబ్బీ సహాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా ఉపవాసం విరమించదలచుకున్న ప్పుడు (ఇఫ్తార్ చేయదలచుకున్న

ప్పుడు) ఖర్జూరపండుతో ఉపవాసం విరమించాలి. అది లభించకపోతే నీళ్ళతో విరమించాలి. ఎందుకంటే నీరు చాలా పరిశుద్ధమైన పదార్థం.

(అబూదావూద్, తిర్మిజీ- హసన్, సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)

١٢٤٠ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ يُفْطِرُ قَبْلَ أَنْ يُصَلِّيَ عَلى رُطَبَاتٍ، فَإِنْ لَمْ تَكُنْ رُطَبَاتٌ فَتُمَيْرَاتٌ؛ فَإِنْ لَمْ تَكُنْ تُمَيْرَاتٌ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ. رَوَاهُ أَبو داودَ، والترمذي وقال: حديثٌ حَسَنٌ.

1240. హజ్రత్ అనస్(రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజుకు ముందు కొన్ని ఖర్జూర పండ్లతో ఉపవాసం విరమించేవారు. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించకపోతే ఎండు ఖర్జూరాలతో నయినా విరమించేవారు. అవీ లభించని పక్షంలో కొన్ని గుటకల నీళ్ళతో ఉపవాసాన్ని విరమించేవారు.

(అబూదావూద్, తిర్మిజీ- తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు)

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)

223వ అధ్యాయం

٢٢٣ - بَابُ أَمْرِ الصَّائِمِ بِحِفْظِ لِسَانِهِ وَجَوَارِحِهِ عَنِ الْمُخَالَفَاتِ وَالْمُشَاتَمَةِ وَنَحْوِهَا

ఉపవాసి తన నాలుకను, ఇతర అవయవాలను అధర్మమైన పనుల నుండి, తిట్లు శాపనార్థాల వంటి చెడు చేష్టల నుండి కాపాడుకోవాలి

١٢٤١ - عنْ أبي هُريرةَ رَضِيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذا كَانَ يَـوْمُ صَـوْمِ أَحَـدِكُـمْ، فَـلا يَـرْفُـثْ وَلَا يَصْخَبْ، فَإِنْ سَابَّهُ أَحَدٌ، أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ: إِنِّي صَائِمٌ» متفقٌ عليه.

1241. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరయినా ఉపవాసం పాటిస్తే, ఆ రోజున వారు వ్యర్థమైన మాటలు మాట్లాడరాదు. గలాటా చేయరాదు. ఒకవేళ ఎవరయినా తమల్ని దూషిస్తే లేక కయ్యానికి కాలుదువ్వితే వారితో- 'నేను ఉపవాసమున్నానండీ' అని (మర్యాదగా) చెప్పేయాలి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 217వ అధ్యాయంలో కూడా వచ్చింది. అందులోని అంశం ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. కనుక దానిని ఇక్కడ కూడా ప్రస్తావించటం జరిగింది. ఇందులో బోధింపబడిన విషయమేమిటంటే ఒక ఉపవాసి తన ఉపవాస స్థితిలో ఆహారపానీయాలకు, సంభోగ సంబంధాలకు దూరంగా ఉన్నట్లే తన నాలుకను, ఇతర శరీరావయవాలను కూడా అధర్మ కార్యకలాపాల నుండి కాపాడుకోవాలి. ఒకవేళ ఎవరయినా ఉడికించటానికి,

కవ్వించటానికి ప్రయత్నించినా అనవసరంగా దాని రొంపిలో దిగబడకుండా తెలివిగా తప్పించు కోవాలి. ఎల్లప్పుడూ దైవధ్యానంలో, ఖుర్ఆన్ పారాయణంలో నిమగ్నులై ఉండాలి.

١٢٤٢ ـ وعنهُ قالَ: قالَ النَّبِيُّ ﷺ: «مَنْ لَمْ يَدَعْ قَوْلَ الزُّورِ وَالعَمَلَ بِهِ فَلَيْسَ للهِ حَاجَةٌ في أَنْ يَدَعَ طَعَامَهُ وَشَرَابَهُ» رواه البخاري.

1242. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా (ఉపవాసం ఉండి కూడా) అబద్ధాలు చెప్పటం, వాటిని అమలు చేయటం వదలుకోకపోతే ఆ వ్యక్తి అన్నపానీయాల్ని వదలిపెట్టడం పట్ల దేవునికి ఎలాంటి ఆసక్తి ఉండదు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉపవాస వ్రతాన్ని పాటించేవారు దాని ఆశయాలను కూడా నెరవేర్చాలని ఈ హదీసు నొక్కి వక్కాణిస్తోంది. ఉపవాసి ఒకవైపు దైవప్రసన్నత కోసం కృషి చేస్తూ, మరో వైపు దైవాగ్రహానికి దారితీసే అధర్మ కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలి. లేనిపక్షంలో అలాంటి ఉపవాసులకు ఎలాంటి పుణ్యం లభించదు. పైగా ఉపవాసస్థితిలో ఉండి కూడా ధర్మవిరుద్ధ మయిన చేష్టలకు పాల్పడినందుకు పాపాన్ని కొనితెచ్చుకోవలసి ఉంటుంది. (వారి నిరాహార దీక్ష పట్ల దేవునికి ఎలాంటి ఆసక్తి లేదు) అంటే వారు ఉపవాసాన్ని మానేసి తినటం త్రాగటం మొదలుపెట్టాలని అర్థం ఎంతమాత్రం కాదు. ఇదొక హెచ్చరిక. వారు తమలో దైవభీతిని పెంపొందించుకొని చెడులకు దూరంగా ఉండాలన్నదే దాని ఉద్దేశ్యం.

224వ అధ్యాయం

٢٢٤ - بَابٌ فِي مَسَائِلَ مِنَ الصَّوْمِ

ఉపవాసానికి సంబంధించి కొన్ని ఆదేశాలు

١٢٤٣ - عَنْ أَبِي هريرةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النبيِّ ﷺ قالَ: «إذا نَسِيَ أَحَدُكُمْ، فَأَكَلَ، أَوْ شَرِبَ، فَلْيُتِمَّ صَوْمَهُ؛ فَإِنَّمَا أَطْعَمَهُ اللهُ وَسَقَاهُ» متفقٌ عليه.

1243. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవ రయినా ఉపవాస స్థితిలో మరిచిపోయి ఏదన్నా తిన్నా లేక త్రాగినా (వారి ఉప వాసం భంగం కాదు. ఆ తర్వాత మరేమీ తినకుండా) వారు తమ ఉప వాసాన్ని పూర్తిచేసుకోవాలి. ఎందుకంటే వాస్తవానికి వారికి దేవుడు తినిపిం చాడు, త్రాపించాడు.(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉపవాస స్థితిలో మరిచిపోయి ఏదయినా తిన్నా త్రాగినా దానివల్ల ఉపవాసానికి ఎలాంటి భంగం కలగదు. గుర్తొచ్చిన వెంటనే ఆ పనిని వదలిపెట్టి ఉపవాసాన్ని కొనసాగించాలి. ఆ ఉపవాసాన్ని మళ్ళీ పాటించనవసరం లేదు. అదే విధంగా దానికి ఎలాంటి పరిహారాన్ని కూడా చెల్లించుకోవాల్సిన అవసరం లేదు.

١٢٤٤ - وعن لَقِيطِ بنِ صَبِرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يا رسولَ اللهِ! أَخْبِرْنِي عَنِ الْوُضُوءِ؟ قالَ: «أَسْبِغِ

1244. హజ్రత్ లఖీత్ బిన్ సబిరా (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) ను అడిగాను, "దైవప్రవక్తా! నాకు వుజూ గురించి తెలియజేయండి" అని. అందుకాయన నాకు ఈ విధంగా ఉపదేశించారు: సంపూర్ణరీతిలో వుజూ

الْوُضُوءَ، وَخَلِّلْ بَيْنَ الأَصَابِعِ، وَبَالِغْ فِي الاسْتِنْشَاقِ، إِلَّا أَنْ تَكُونَ صَائِمًا» رواه أبو داود، والترمذي وقال: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

చేసుకో, వ్రేళ్ళ మధ్య భాగాన్ని కూడా తడుపుకో. (సువాసనను గట్టిగా పీల్చి నట్టు) ముక్కులోనికి బాగా నీళ్ళు ఎక్కించి శుభ్రం చేసుకో. అయితే ఉపవాస స్థితిలో మాత్రం అలా చేయ నవసరం లేదు.

(అబూదావూద్, తిర్మిజీ - హసన్)

(సునన్ అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం - సునన్ తిర్మిజీలోని ఉపవాసానికి సంబంధించిన అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

సాధారణ పరిస్థితుల్లో బాగా వుజూ చేయాలనుకున్నప్పుడు ముక్కులోనికి నీళ్ళు ఎక్కించి ముక్కును పూర్తిగా శుభ్రం చేసుకోవటం, నోటిలోనికి నీళ్లు తీసుకుని పుక్కిలిస్తూ 'గరారా' కూడా చేయటం అవసరం. అయితే ఉపవాసంలో ఉన్నప్పుడు ఆ విధంగా చేయకపోవటమే మంచిది. లేనిపక్షంలో ముక్కు లేక గొంతు ద్వారా నీళ్లు లోనికి వెళ్లిపోయి ఉపవాసం భంగం అయ్యే ప్రమాదముంది.

١٢٤٥ ـ وعنْ عائشةَ رَضيَ اللهُ عَنْها قالَتْ: كانَ رَسُولُ اللهِ ﷺ يُدْرِكُهُ الفَجْرُ وَهُوَ جُنُبٌ مِنْ أَهْلِهِ، ثُمَّ يَغْتَسِلُ وَيَصُومُ. متفقٌ عليه.

1245. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: ఒక్కోసారి దైవప్రవక్త (సల్లం) ఉషోదయం వేళ (నిద్ర లేచేటప్పుడు ఆ రాత్రి) తమ భార్యతో కలిసి ఉండటం చేత లైంగిక అశుద్ధావస్థలో ఉండేవారు. ఆ తర్వాత (ఉషోదయం వేళ) స్నానం చేసి ఉపవాసం ఉండే వారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٤٦ ـ وعنْ عائشةَ وَأُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتَا: كانَ رسولُ اللهِ ﷺ

1246. హజ్రత్ ఆయిషా (రజి) మరియు ఉమ్మె సలమా (రజి. అన్‌హా)లు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒక్కోసారి తెల్లవారు

يُصْبِحُ جُنُباً مِنْ غَيْرِ حُلْمٍ، ثُمَّ يَصُومُ. متفقٌ عليهِ.

(నిద్ర) లేచేటప్పుడు లైంగిక అశుద్ధ వస్థలో ఉండేవారు. అయితే అది స్వప్నావస్థలో జరిగిన వీర్యస్ఖలనం కాదు. ఆ తర్వాత ఆయన అదే స్థితిలో ఉపవాసం ప్రారంభించేవారు.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల భావం ఒక్కటే. దైవప్రవక్త (సల్లం) కొన్నికొన్నిసార్లు నిద్రలేచేటప్పుడు లైంగిక అశుద్ధావస్థలో ఉండేవారు. అయినప్పటికీ ఆయన అదే స్థితిలో సహ్రీ భుజించి ఉపవాసం మొదలుపెట్టేవారు. ఆ తర్వాత తలంటు పోసుకొని నమాజ్ చేసేవారు. నమాజ్ చేయటానికి పరిశుభ్రత అవసరంగాని, ఉపవాసం ప్రారంభించటానికి పరిశుద్ధావస్థ అవసరం లేదు. అంచేత లైంగిక అశుద్ధస్థితిలో ఉపవాసం ప్రారంభించినా దానివల్ల ఉపవాసానికి ఎలాంటి భంగం కలగదు.

మరో విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం)కు కలిగే అశుద్ధావస్థ భార్యతో సంభోగించినందువల్ల కలిగేదే గాని స్వప్నావస్థలో వీర్యస్ఖలనం వల్ల కలిగేది కాదు. ఎందుకంటే ప్రముఖుల అభిప్రాయం ప్రకారం స్వప్నావస్థలో వీర్యస్ఖలనం అనేది పైశాచిక దుష్ట ప్రేరేపణల వల్ల జరుగుతుంది. దైవప్రవక్తలు అలాంటివాటి నుండి సురక్షితంగా ఉంటారు.

225వ అధ్యాయం

٢٢٥ - بَابُ بَيَانِ فَضْلِ صَوْمِ الْمُحَرَّمِ وَشَعْبَانَ وَالأَشْهُرِ الْحُرُمِ

ముహర్రమ్, షాబాన్ మరియు గౌరవప్రదమైన మాసాల్లో పాటించే ఉపవాసాల ఘనత

١٢٤٧ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَفْضَلُ الصِّيَامِ بَعْدَ رَمَضَانَ: شَهْرُ اللهِ الْمُحَرَّمُ، وَأَفْضَلُ الصَّلاةِ بَعْدَ الفَرِيضَةِ: صَلاةُ اللَّيْلِ» رواه مسلمٌ.

1247. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ తర్వాత దేవుని మాసమయిన ముహర్రమ్ నెలలో పాటించబడే ఉపవాసాలు అత్యంత శ్రేష్ఠమైనవి. అదే విధంగా ఫర్జ్ (విధి) నమాజుల తర్వాత పాటించబడే (నఫిల్) నమాజుల్లో తహజ్జుద్ నమాజు అత్యంత శ్రేష్ఠమైనది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముహర్రమ్ మాసపు ఘనతను వెల్లడించటానికి దాన్ని "దేవుని మాసం" అని అనటం జరిగింది. ఉదాహరణకు మనం దైవగృహం, దేవుని ఒంటె అని చెబుతుంటాం. అలా చెప్పినంత మాత్రాన అవి దేవుడు వాడుకునే వస్తువులు కానక్కర్లేదు. వాటి విశిష్ఠతను వివరించటమే దాని ఉద్దేశ్యం. నాలుగు గౌరవప్రదమైన మాసాల్లో ముహర్రమ్ కూడా ఒకటి. ఇస్లామీయ క్యాలెండరు ఈ మాసంతోనే ప్రారంభమవుతుంది. మిగతా మూడు మాసాలు జుల్ఖాదా, జుల్హిజ్జా, రజబ్. వీటిలో ముహర్రమ్ మాసపు ప్రత్యేకత ఏమిటంటే ఈ నెలలో పాటించబడే ఉపవాసాలు ఒక్క రమజాన్ నెలను మినహాయించి చూస్తే మిగతా నెలలన్నిటి ఉపవాసాల కన్నా ఎంతో శ్రేష్ఠమైనవి.

١٢٤٨ - وعَنْ عائشةَ رَضِيَ اللهُ عَنْهَا

1248. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) షాబాన్

قَالتْ: لَمْ يَكنِ النَّبيُّ ﷺ يَصُوم مِنْ شَهرٍ أَكْثَرَ مِنْ شَعْبَانَ، فَإِنَّهُ كَانَ يَصُوم شَعْبَانَ كلَّه. وفي روايةٍ: كَانَ يَصُومُ شَعبانَ إِلَّا قَلِيلاً. متفقٌ عليهِ.

నెలలో (నఫిల్) ఉపవాసాలు పాటించి నంతగా మరే ఇతర నెలలోనూ పాటించేవారు కాదు. నిశ్చయంగా ఆయన షాబాన్ నెలసాంతం ఉపవాసం పాటించేవారు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం షాబాన్ నెలలోని కొన్ని రోజులు మినహాయించి మిగతా రోజులన్నీ ఆయన ఉపవాసం పాటించేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) షాబాన్ మాసంలో అత్యధికంగా ఉపవాసాలు పాటించటానికి గల కారణాన్ని వేరొక హదీసు ఈ విధంగా వివరించింది: దాసుల కర్మలు షాబాన్ మాసంలో దైవసన్నిధిలో ప్రవేశపెట్టబడతాయి. అందుకని దైవప్రవక్త (సల్లం) తాను ఉపవాసంలో ఉన్న స్థితిలోనే తన కర్మలు దైవసన్నిధిలో ప్రవేశపెట్టబడాలన్న ఉద్దేశ్యంతో ఆ మాసంలో వీలైనంత ఎక్కువగా ఉపవాసాలు పాటించేవారు (నసాయి).

అయితే సామాన్య ముస్లింలు మాత్రం షాబాన్ మాసపు పదిహేనవ తేదీ వరకు ఉపవాసాలు పాటించి,ఆ తర్వాత నఫిల్ ఉపవాసాలు పాటించటం మానుకోవాలి. లేకపోతే ఒళ్ళు నీరసించి, శక్తిసామర్థ్యాలు క్షీణించి రమజాన్ మాసంలో విధిగా పాటించవలసిన ఉపవాసాల మీద దాని ప్రభావం పడవచ్చు. అది వాంఛనీయం కాదు. ఇకపోతే దైవప్రవక్త (సల్లం) సంగతి వేరు. ఆయనకు దేవుని తరపు నుండి ఎంతో ఆధ్యాత్మిక శక్తి లభిస్తూ ఉండేది. అందువల్ల ఆయన ఎన్ని ఉపవాసాలు పాటించినా నీరసించిపోయేవారు కాదు. బహుశా అందుకేనేమో తాను స్వయంగా 'సౌమె విసాల్' (నిరంతర ఉపవాసాలు) పాటించినప్పటికీ ఆయన తన అనుచర సమాజాన్ని మాత్రం ఆ విధంగా నిరంతరంగా ఉపవాసాలు పాటించకుండా వారించారు.

١٢٤٩ ـ وعن مجيبَةَ البَاهِلِيَّةِ عَنْ أَبِيهَا أَوْ عَمِّهَا، أَنَّهُ أَتَى رَسُولَ اللهِ ﷺ، ثُمَّ انْطَلَقَ فَأَتَاهُ بَعْدَ سَنَةٍ، وَقَدْ تَغَيَّرَتْ حَالُهُ

1249. హజ్రత్ ముజీబా బాహిలియా తన తండ్రి లేక పెదనాన్న నుండి చేసిన కథనం ప్రకారం ఆయన ఒకసారి దైవప్రవక్త (సల్లం) ను సందర్శించుకొని

وَهَيْئَتُهُ، فَقَالَ: يا رَسُولَ اللهِ! أَمَا تَعْرِفُنِي؟ قَالَ: «وَمَنْ أَنْتَ؟» قالَ: أَنَا البَاهِلِيُّ الَّذِي جِئْتُكَ عامَ الأَوَّلِ. قَالَ: «فَمَا غَيَّرَكَ، وَقَدْ كُنْتَ حَسَنَ الهَيْئَةِ؟» قالَ: مَا أَكَلْتُ طَعَاماً مُنْذُ فَارَقْتُكَ إِلَّا بِلَيْلٍ. فَقَالَ رَسولُ اللهِ ﷺ: «عَذَّبْتَ نَفْسَكَ!» ثُمَّ قَالَ: «صُمْ شَهْرَ

తిరిగి వెళ్ళిపోయారు. ఆ తర్వాత ఒక సంవత్సరానికి తిరిగొచ్చారు. అప్పటికి ఆయన చాలా మారిపోయి ఉన్నారు. ఆయన వాలకంలో చాలా మార్పు లొచ్చాయి. (దైవప్రవక్త - సల్లం- తన వంక ఆశ్చర్యంగా చూస్తుంటే) "ఏమిటి దైవప్రవక్తా! నేనెవర్నో గుర్తురావటం లేదా?" అన్నారు. "అదే, ఎవర్నువ్వు?" అని అడిగారు దైవప్రవక్త(సల్లం). "నేను దైవప్రవక్తా! బాహిలీని..... క్రితం సంవత్సరం మీ దగ్గరికి వచ్చాను చూడండి....." అన్నారాయన. ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) ఆశ్చర్య పోతూ,"(నువ్వా!) ఏమిటి మనిషి అలా మారిపోయావ్. ఇంతకు ముందు చాలా బావుండే వాడివే!" అన్నారు. అందుకాయన "(మరేంలేదు దైవ ప్రవక్తా!) నిరుడు మిమ్మల్ని కలుసుకొని వెళ్ళినప్పటి నుంచి (పగలల్లా ఉప వాసం పాటించి) కేవలం రాత్రి భోజనం మాత్రమే చేస్తున్నాను" అని చెప్పారు. అది విని దైవప్రవక్త (సల్లం) ఆయన్ని మందలిస్తూ, "ఆత్మ శిక్షకు పాల్ప డ్డావా? (ఇక నుంచి) సహన మాసం (రమజాన్)లో ఉపవాసాలు పాటించి ఆ తర్వాత ప్రతి నెలా ఒక రోజు మాత్రమే ఉపవాసం ఉండు" అని హితోపదేశం చేశారు. "నా దగ్గర చాలా బలముంది. కనుక ఉపవాసాల

الصَّبْرِ، وَيَوْماً مِنْ كُلِّ شَهْرٍ» قالَ: زِدْنِي؛ فَإِنَّ بِي قُوَّةً، قالَ: «صُمْ يَوْمَيْنِ» قالَ: زِدْنِي، قالَ: «صُمْ ثَلاثَةَ أَيام» قالَ: زِدْنِي، قالَ: «صُمْ مِنَ الحُرُمِ وَاتْرُكْ، صُمْ مِنَ الحُرُمِ وَاتْرُكْ، صُمْ مِنَ الحُرُمِ وَاتْرُكْ» وقالَ بِأَصَابِعِهِ الثَّلاثِ فَضَمَّهَا، ثُمَّ أَرْسَلَهَا. رواه أبو داود. و «شهرُ الصَّبرِ» رَمَضَانُ.

సంఖ్యను మరికాస్త పెంచండి" అని కోరారాయన. "అయితే రెండు రోజులు ఉపవాసం ఉండు" అని అన్నారు దైవప్రవక్త (సల్లం). ఆయన మళ్ళీ, "ఇంకాస్త పెంచండి"అని కోరారు. "మూడ్రో జులు ఉపవాసం ఉండు చాలు" అని అన్నారు దైవప్రవక్త (సల్లం).

ఆయన మళ్ళీ "నా కోసం ఇంకా పెంచండి" అని కోరారు. అప్పుడు దైవ ప్రవక్త (సల్లం) "(అవసరం లేదు) గౌరవ ప్రదమైన మాసాల్లో (మూడ్రోజులు) ఉపవాసం పాటించి ఆ తర్వాత వదలి పెట్టు. గౌరవప్రదమైన (నిషిద్ధ) మాసాల్లో ఉపవాసం పాటించి ఆ తర్వాత వదలిపెట్టు. గౌరవప్రదమైన (నిషిద్ధ) మాసాల్లో మూడ్రోజులు ఉపవాసం పాటించి ఆ తర్వాత వదలి పెట్టు" అని (మూడుసార్లు) బోధించారు.

ఆ సమయంలో ఆయన తన మూడు వ్రేళ్ళను కలుపుతూ, వదిలేస్తూ సైగ చేసి చూపించారు. *(అబూదావూద్)*

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం)

షేఖ్ అల్‌బానీగారు "అత్తాలీఖుర్రగీబు అలత్తర్‌గీబి వత్తర్‌హీబ్" అనే గ్రంథంలో ఈ హదీసు ఆధారాలను బలహీనమైనవిగా ఖరారు చేశారు.

ముఖ్యాంశాలు

ముజీబా బాహిలియా తండ్రి పేరు అబ్దుల్లాహ్ బిన్ హారిస్ బాహిలీ. ఒకవేళ ఈ హదీసుని వివరించినది ఆమె పెదనాన్న అయితే ఆయన పేరు తెలియదు. దానిక్కారణం ఆయన గారి అసలు పేరు ఖ్యాతిగాంచలేదు. ఏమయినప్పటికీ ఆయన ఒక సంవత్సరం మొత్తం పగలల్లా ఉపవాసం ఉండి కేవలం రాత్రి భోజనం మాత్రమే చేసేవారు. దానివల్ల ఆయన ఆరోగ్యం చాలా దెబ్బతిన్నది. అది చూసి దైవప్రవక్త (సల్లం) ఆయన్ని మందలించి ఎల్లప్పుడూ ఉపవాసం పాటించవద్దని వారించారు. దానికి బదులు ప్రతి నెలా ముఖ్యంగా నిషిద్ధ (అంటే గౌరవ ప్రదమైన) మాసాల్లో మూడ్రోజులు ఉపవాసముండి ఆ తర్వాత వదిలేయమని తాకీదు చేశారు. ఒక సత్కార్యానికి పదిరెట్ల పుణ్యం లభిస్తుంది. కనుక మూడ్రోజులు ఉపవాసముంటే ముప్పై రోజులు ఉపవాసం పాటించినట్లే. ఆ విధంగా ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసముంటే నిత్యం ఉపవాసం పాటించినట్లే అవుతుంది కదా!

ఒకవేళ ఎవరయినా మరీ ఎక్కువ ఓపిక ఉన్నవారయితే వారు దావూదీ ఉపవాస వ్రతాన్ని అనుసరించాలి. అంటే ఒకరోజు ఉపవాసం పాటిస్తే, మరోరోజు ఉపవాసం వదిలేయాలి. దావూద్ (అలైహిస్సలామ్) ఇలాగే చేసేవారు. మరో విషయం ఏమిటంటే మనిషి ఉపవాసానికి అలవాటు పడిపోకూడదు. అలవాటు పడిపోతే ఉపవాసంలో ఆకలి, బాధ అనిపించదు. కనుక ఒకరోజు విడిచిపెట్టి మరో రోజు ఉపవాసం పాటించాలి. దానివల్ల సరిక్రొత్తగా ఉపవాసం ప్రారంభించినప్పుడల్లా ఆకలి బాధలు కల్గుతాయి. అవి పుణ్యఫలాలకు కారణభూతమవుతాయి.

226వ అధ్యాయం

٢٢٦ - بَابُ فَضْلِ الصَّوْمِ وَغَيْرِهِ فِي الْعَشْرِ الأَوَّلِ مِنْ ذِي الْحِجَّةِ

జిల్‌హిజ్జా మాసపు తొలి దశకంలో ఉపవాసం మరియు ఇతర సత్కార్యాల ఘనత

١٢٥٠ - عنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ أَيامٍ العَمَلُ الصَّالحُ فِيهَا أَحَبُّ إِلَى اللهِ مِنْ هذِهِ الأَيَّامِ» يعني: أَيامَ العشرِ، قالوا: يا رسولَ اللهِ! وَلا الجهادُ في سبيلِ اللهِ؟ قالَ: «وَلا الجهادُ في سبيلِ اللهِ، إِلَّا رَجُلٌ خَرَجَ بِنَفْسِهِ، وَمَالِهِ، فَلَم يَرجِعْ مِنْ ذلكَ بِشَيءٍ» رواه البخاريُّ.

1250. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం, దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసపు తొలి పదిరోజుల్లో చేయబడిన సత్కార్యాల కన్నా ఇతర దినాల్లో చేసిన సత్కార్యాలేవీ దేవుని దృష్టిలో అత్యంత ప్రియమైనవి కావు.

అది విని సహచరులు సందేహ పడుతూ, "దైవప్రవక్తా! అల్లాహ్ మార్గంలో చేయబడే పోరాటం కూడా (దాని కన్నా ప్రియమైనది) కాదా?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ, "అల్లాహ్ మార్గంలో చేయబడిన పోరాటం కూడా (ప్రియమైనది) కాదు. ఒకవేళ ఎవరయినా ధన ప్రాణాలు సమేతంగా బయలుదేరి వాటిలో ఏదీ తిరిగిరాకపోతే (అంటే దైవమార్గంలో వీరమరణం పొందితే మాత్రం నిశ్చయంగా అతను శ్రేష్ఠుడే)" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని పండుగల ప్రకరణం)

ముఖ్యాంశాలు

జిల్‌హిజ్జా మాసపు మొదటి పదిరోజుల్లో హజ్ యాత్రికులు ప్రత్యేక ఆరాధనా కార్య కలాపాలు నిర్వర్తిస్తారు. కాని హజ్ చేయలేకపోతున్నవారు ఆ పుణ్యానికి నోచుకోలేరు. అందుకని అలాంటివారు తమ స్వంత ప్రదేశాల్లోనే ఉండి నఫిల్ ఉపవాసాలు ఇతర ఆరాధనా కార్యకలాపాలు చేసుకొని వీలైనంత ఎక్కువగా పుణ్యాన్ని సంపాదించుకోగలగాలన్న ఉద్దేశ్యంతో జిల్‌హిజ్జా మాసపు తొలి పది రోజుల్లో చేయబడే సత్కార్యాలు దేవునికి అత్యంత ప్రియమైనవని ప్రకటించడం జరిగింది. ఇస్లాంలో 'జిహాద్'కు చాలా ప్రాముఖ్యత ఉందన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతున్నది.

227వ అధ్యాయం

٢٢٧ - بَابُ فَضْلِ صَوْمِ يَوْمِ عَرَفَةَ وَعَاشُورَاءَ وَتَاسُوعَاءَ

అరఫా రోజు మరియు ముహర్రమ్ మాసపు తొమ్మిదో, పదో తేదీల్లో పాటించబడే ఉపవాసాల ఘనత

١٢٥١ - عنْ أبي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: سُئِلَ رسولُ اللهِ ﷺ عَنْ صَوْمِ يَوْمِ عَرَفَةَ؛ قالَ: «يُكَفِّرُ السَّنَةَ المَاضِيَةَ وَالبَاقِيَةَ» رواه مسلِمٌ.

1251. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను అరఫా నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందుకాయన సమాధానమిస్తూ, "అది క్రితం యేడు మరియు వచ్చేయేటి పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది" అని వివరించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

జుల్‌హిజ్జా మాసపు తొమ్మిదో తేదీని 'అరఫా రోజు' అని పిలుస్తారు. ఆ రోజు హజ్ యాత్రికులందరూ అరఫాత్ మైదానంలో ఆగుతారు, కనుక ఆ రోజును 'అరఫాత్ రోజు'గా వ్యవహరిస్తారు. ఆ విధంగా అరఫాత్ మైదానంలో ఆగటమనేది హజ్ విధులన్నిటిలోనూ అత్యంత ప్రధానమైనది. దాన్ని నిర్వర్తించకపోతే హజే నెరవేరదు. హజ్ యాత్రికులు ఆ రోజున ప్రార్థనలు, సంకీర్తనల్లో నిమగ్నులై ఉంటారు. ఆనాడు వారికి అదే గొప్ప ఆరాధనగా పరిగణించబడుతుంది. కనుక వారు ఆ రోజు ఉపవాసం పాటించటం అభిలషణీయం కాదు. కాని హజ్ యాత్రలో పాల్గొనని వారికి మాత్రం ఆ రోజు ఉపవాసం పాటిస్తే గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. ఆ ఒక్క ఉపవాసం రెండేళ్ల పాపాలను తుడిచిపెట్టేస్తుంది.

١٢٥٢ - وعَنِ ابنِ عباسٍ رضيَ اللهُ عَنهما، أَنَّ رسولَ اللهِ ﷺ صَامَ يَوْمَ عَاشورَاءَ، وَأَمَرَ بِصِيَامِهِ. متفقٌ عليهِ.

1252. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఆషూరా రోజు (అంటే ముహర్రమ్ నెల

పదో తేదీన) స్వయంగా ఉపవాసం ఉన్నారు. ఆ రోజు ఉపవాసం పాటించమని (తన సహచరుల్ని) ఆదేశించారు కూడా. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం -సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముహర్రమ్ పదో తేదీని 'ఆషూరా' అని పిలుస్తారు. ఇతర హదీసుల ద్వారా తెలిసేదేమంటే, దైవప్రవక్త (సల్లం) మక్కా నుండి మదీనాకు వలసవచ్చినప్పుడు మదీనాలోని యూదులు ముహర్రమ్ మాసపు పదో తేదీన ఉపవాసం పాటించటాన్ని ఆయన గమనించారు. వారిని ఉద్దేశ్యించి, "మీరు ఈ రోజు ఉపవాసం ఎందుకు పాటిస్తారు?" అని అడిగారు. దానికి యూదులు, "దేవుడు ఈ రోజు మూసా ప్రవక్తకు ఫిరౌన్ ఆగడాల నుండి విముక్తినొసగాడు. ఆ సంతోషఘడియల్ని పురస్కరించుకుని మేము ఈ రోజు ఉపవాసం పాటిస్తాం" అని చెప్పారు. అది విని దైవప్రవక్త (సల్లం) "మూసా ప్రవక్త సంతోషంలో పాలుపంచుకోవటానికి మీకంటే మేము ఎక్కువ హక్కుదారులం" అంటూ ఆయన కూడా ఆ రోజు ఉపవాసం పాటించారు. అంతేకాదు, వచ్చే ఏడాది గనక బ్రతికుంటే యూదులకు వ్యతిరేకంగా తాను పదో తేదీతోపాటు తొమ్మిదో తేదీన కూడా ఉపవాసం పాటిస్తానని ప్రకటించారు. వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆయన తన సహచరులకు 'మీరు ఆషూరా రోజుతోపాటు తొమ్మిదో తేదీ లేక పదకొండో తేదీన కూడా ఉపవాసం పాటించండి. ఆ విధంగా రెండు రోజులు ఉపవాసం పాటించి యూదుల పట్ల వ్యతిరేకతను ప్రదర్శించండి' అని బోధించారు. కనుక ముహర్రమ్ మాసపు 9, 10, 11 తేదీల్లో ఉపవాసం పాటించటం మస్నూన్ (సంప్రదాయం). కాని శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు ముస్లింలు ఈ సంప్రదాయాన్నయితే ఆచరించరు; పైగా దాని స్థానంలో అనేక దురాచారాలను నిర్వహిస్తారు. లేదంటే షియాలు జరిపే ప్రత్యేక సంతాప ఊరేగింపుల్లో పాల్గొంటారు. నిజం చెప్పాలంటే అలాంటి ఊరేగింపుల్లో పాల్గొనటం మహాపాపం.

١٢٥٣ ـ وعنْ أَبي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ سُئِلَ عَنْ صِيَامِ يَوْمِ عَاشُورَاءَ، فَقَالَ: «يُكَفِّرُ السَّنَةَ المَاضِيَةَ». رواهُ مُسْلِمٌ.

1253. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను ఆషూరా నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందుకాయన సమాధాన మిస్తూ, "అది గత సంవత్సరపు పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٥٤ ـ وعَنِ ابنِ عَبَّاس رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُول اللهِ ﷺ: «لَئِنْ بَقِيتُ إلى قابِلٍ لأَصُومَنَّ التَّاسِعَ» رواهُ مُسْلِمٌ.

1254. హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకవేళ నేను వచ్చే సంవత్సరం వరకు బ్రతికుంటే ముహర్రమ్ మాసపు (పదో తేదీతో పాటు) తొమ్మిదో తేదీన కూడా ఉపవాసం పాటిస్తాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది ఈ హదీసును "నేను కేవలం తొమ్మిదో తేదీన మాత్రమే ఉపవాసం పాటిస్తాను" అనే అర్థంలో వివరించారు. కాని ఈ వివరణ సరయినది కాదు. ఇతర హదీసులు ఈ వివరణను త్రోసిపుచ్చుతున్నాయి. దైవప్రవక్త (సల్లం) యూదుల పట్ల వ్యతిరేకతను ప్రదర్శించాలనే ఉద్దేశ్యంతో ముహర్రమ్ మాసపు పదో తేదీతోపాటు తొమ్మిదో తేదీన కూడా ఉపవాసం పాటిస్తానని నిశ్చయించుకున్నారు. అంతేకాదు, తన సహచరుల్ని కూడా అలా చేయమని ఆదేశించారు. ముస్నదె అహ్మద్ గ్రంథంలో దీని ప్రస్తావన ఉంది. ఈ విషయాన్ని మేము ఇంతకు ముందు ముఖ్యాంశాల్లో కూడా వివరించాం. అందుకే హదీసు మూలాన్ని కూడా ఆ భావానికి అనుగుణంగా అనువదించాం.

228వ అధ్యాయం

٢٢٨ - بَابُ اسْتِحْبَابِ صَوْمِ سِتَّةِ أَيَّامٍ مِنْ شَوَّالٍ

షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసం పాటించటం అభిలషణీయం

١٢٥٥ - عَنْ أَبِي أيوبَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ قَالَ: «مَنْ صَامَ رَمَضَانَ، ثُمَّ أَتْبَعَهُ سِتًّا مِنْ شَوَّالٍ، كانَ كصِيَامِ الدَّهْرِ» رواهُ مُسْلِمٌ.

1255. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా రమజాన్ నెలసాంతం ఉపవాసాలు పాటించి ఆ తర్వాత షవ్వాల్ మాసపు ఆరు రోజులు ఉపవాసం పాటిస్తే వారు కాలమంతా ఉపవాసం పాటించినట్లే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

"ఒక సత్కార్యానికి పదింతల పుణ్యం లభిస్తుంది" అన్న దివ్యఖుర్ఆన్ సూక్తి ఆధారంగా ఒక రమజాన్ నెల ఉపవాసం పాటిస్తే పది నెలలు ఉపవాసం పాటించినట్లుగా పరిగణించ బడుతుంది. ఆ తర్వాత షవ్వాల్ మాసంలో పాటించబడే ఆర్రోజుల ఉపవాసం రెండు నెలల ఉపవాసంగా భానింపబడుతుంది. అవన్నీ కలిసి మొత్తం పన్నెండు నెలలు అంటే ఒక సంవత్సరమన్నమాట. ఆ విధంగా ఎవరయినా ప్రతి యేడు రమజాన్‌తోపాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు నఫిల్ ఉపవాసాలు పాటిస్తూ ఉంటే వారు జీవితమంతా ఉపవాసం పాటించినట్లుగా భావించటం జరుగుతుంది. కనుక షవ్వాల్ మాసపు ఆరు రోజుల ఉపవాసాలు నఫిల్ అయినప్పటికీ వాటికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఆ ఉపవాసాలను నిరంతరాయంగా నయినా పాటించవచ్చు లేదా అప్పుడప్పుడయినా పాటించవచ్చు. అయితే ఆరు ఉపవాసాలనూ షవ్వాల్ నెలలోనే పాటించాలన్నది నియమం. ఇకపోతే వ్యాధి, ప్రయాణం తదితర కారణాలచేత రమజాన్ మాసపు ఉపవాసాలన్నీ పాటించలేక పోయినవారు ముందుగా వాటిని పూర్తి (ఖజా) చేసుకొని ఆ తర్వాతే షవ్వాల్ మాసపు నఫిల్ ఉపవాసాలు పాటించాలి.

229వ అధ్యాయం

٢٢٩ - بَابُ اسْتِحْبَابِ صَوْمِ الاِثْنَيْنِ وَالْخَمِيسِ

సోమ, గురువారాల్లో ఉపవాసం ఉండటం పుణ్యప్రదం

١٢٥٦ - عن أَبي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ سُئِلَ عَنْ صَوْمِ يَوْمِ الاثْنَيْنِ فَقَالَ: «ذلكَ يَوْمٌ وُلِدْتُ فِيهِ، وَيَوْمٌ بُعِثْتُ، أَوْ أُنْزِلَ عَلَيَّ فيهِ» رواه مسلمٌ.

1256. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను సోమ వారం నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందు కాయన సమాధానమిస్తూ, "అది నా పుట్టిన రోజు, నేను దైవప్రవక్తగా నియమించ బడిన రోజు (లేక) నాపై వహీ అవతరణ ప్రారంభమైన రోజు" అని వివరించారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సోమవారం తన పుట్టిన రోజు, తను దైవప్రవక్తగా నియమించబడిన రోజు అయినందున ఆ సంతోషదినాన తాను ఉపవాసం పాటిస్తానన్నదే దైవప్రవక్త (సల్లం) ప్రవచన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా చెప్పుకోవలసిన ముఖ్య విషయమేమిటంటే దైవప్రవక్త (సల్లం) తన జీవితంలో ఎన్నడునూ "పుట్టిన రోజు పండుగ" (Birth day) జరుపుకోలేదు. కాకపోతే ప్రతి సోమవారం ఉపవాసముండేవారు, అంతే! కాని నేడు ఒక వర్గం వారు ఏడాదికోసారి ఎంతో ఆర్భాటంగా దైవప్రవక్త వారి పుట్టినరోజు పండుగ జరుపుతున్నారు. అలాంటి వారికి ఈ హదీసు కనువిప్పు కావాలి. ఆ రోజున దైవప్రవక్త (సల్లం) కు అత్యంత ప్రియమైన ఆచరణ ఉపవాసం పాటించటం. ఆయన స్వయంగా ఆ రోజున ఉపవాసం పాటించేవారు. అలాగాకుండా "మీలాదున్నబీ" పేరుతో ఊరేగింపులు నిర్వహించటం, దీపాలు వెలిగించటం, మసీదుల్ని, వీధులను అలంకరించటం కోసం లక్షలు, కోట్లు ఖర్చుపెట్టడం - ఇవన్నీ సహవాస దోషం వల్ల ముస్లింలకు అబ్బిన దురాచారాలు మాత్రమే. వీటికి ఇస్లాం ధర్మంతో ఎలాంటి సంబంధం లేదు. ఇస్లామీయ విధుల్ని, ధర్మసూత్రాలను తుంగలో తొక్కి కేవలం ఆర్భాటంతో 'మీలాదున్నబీ' పండుగ జరుపుకుంటే దైవప్రవక్త (సల్లం) పట్ల కపట ప్రేమను ప్రదర్శించినట్లే అవుతుంది.

١٢٥٧ ـ وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عنه عَنْ رسولِ اللهِ ﷺ قالَ: «تُعْرَضُ الأعْمَالُ يَوْمَ الاثْنَيْنِ وَالخَمِيسِ، فَأُحِبُّ أَنْ يُعْرَضَ عَمَلِي وَأَنَا صَائِمٌ» رَوَاهُ التِّرْمِذِيُّ وقالَ: حديثٌ حَسَنٌ، ورواهُ مُسلمٌ بغيرِ ذِكرِ الصَّوْمِ.

1257. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: సోమ మరియు గురువారాల్లో (దేవుని సన్నిధిలో దాసుల) ఆచరణలు ప్రవేశపెట్టబడతాయి. అందుకని నేను ఉపవాసిగా ఉన్న స్థితిలో నా ఆచరణ ప్రవేశపెట్టబడటాన్ని నేనిష్టపడతాను. *(తిర్మిజీ)*

తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు. ఇమామ్ ముస్లిం కూడా ఈ హదీసుని వెలికి తీశారు. అయితే అందులో ఉపవాస ప్రస్తావన లేదు.

(సునన్ తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు - సునన్ ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

/ సహీహ్ ముస్లింకు చెందిన హదీసు మున్ముందు అధ్యాయాల్లో రాబోతోంది. 1570వ హదీసు చూడండి.

١٢٥٨ ـ وَعَنْ عَائشةَ رَضِيَ اللهُ عَنْها قَالَتْ: كانَ رسولُ اللهِ ﷺ يَتَحَرَّى صَوْمَ الاثْنَيْنِ وَالخَمِيسِ. رواه الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ.

1258. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సోమ గురువారాల్లో ఎంతో శ్రద్ధాసక్తులతో ఉపవాసం పాటించేవారు. *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)

230వ అధ్యాయం

٢٣٠ ـ بَابُ اسْتِحْبَابِ صَوْمِ ثَلَاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ

ప్రతి నెలా మూడ్రోజులు ఉపవాసం పాటించటం అభిలషణీయం

والأفضلُ صومُهَا في الأيام البيض، وَهِيَ: الثَّالِثَ عَشَرَ، والرَّابِعَ عَشَرَ، والخامِسَ عَشَرَ. وقِيلَ: الثَّانِيَ عشرَ، وَالثَّالِثَ عَشَرَ، وَالرَّابِعَ عَشَرَ، وَالصحيحُ المَشْهُورُ هُوَ الأَوَّلُ.

ప్రతి నెలా మూడు పున్నమి దినాల్లో ఉపవాసం ఉండటం శ్రేష్ఠమైన పద్ధతి. పున్నమి దినాలంటే చాంద్రమానం ప్రకారం నెలలోని 13,14, 15 తారీకులు. మరికొందరి అభిప్రాయం ప్రకారం 12,13,14 తారీకులు. అయితే తొలి మాటే సరయినది, ప్రసిద్ధి చెందినదీను.

(ఈ పలుకులు మాత్రం ఇమామ్ నవవీ -రహ్మతై- గారివి. -అనువాదకుడు)

١٢٥٩ ـ وعن أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَوْصاني خليلي ﷺ بِثَلاثٍ: صيَامِ ثَلاثَةِ أَيَّامٍ مِن كلِّ شَهرٍ، وَرَكْعَتَيِ الضُّحَى، وَأَنْ أُوتِرَ قَبْلَ أَنْ أَنَامَ. مُتفقٌ عليهِ.

1259. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: నా మిత్రులు (అంటే దైవప్రవక్త -సల్లం) నాకు మూడు విషయాల గురించి హితోపదేశం చేసి వెళ్ళారు. 1) ప్రతి నెలా మూడురోజులు ఉపవాసం పాటించటం, 2) చాష్త్ వేళ రెండు రకాతుల నమాజు చేయటం, 3) రాత్రి నేను నిద్రపోయే ముందే విత్ర్ నమాజు చేసుకోవటం. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٢٦٠ ـ وعَنْ أَبي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَوْصَانِي حَبِيبِي ﷺ بِثَلاثٍ لَنْ

1260. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం: నా ప్రియుడు (దైవప్రవక్త -సల్లం) నాకు మూడు విషయాల గురించి హితోపదేశం చేసి వెళ్ళారు. నేను వాటిని ఎన్నటికీ నిర్లక్ష్యం చేయను. అవి: 1) ప్రతి నెలా మూడు

أَدَعَهُنَّ مَا عِشْتُ: بِصِيَامِ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ، وَصَلاةِ الضُّحَى، وَبِأَن لا أَنَامَ حَتَّى أُوتِرَ. رواهُ مُسْلِمٌ.

రోజులు ఉపవాసం పాటించటం, 2) చాష్త్ వేళ నమాజ్ చేయటం, 3) నిద్ర పోకముందే విత్ర్ నమాజు చేసు కోవటం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٢٦١ - وَعَنْ عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العاصِ رَضِيَ اللهُ عنهُما قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «صَوْمُ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ صَوْمُ الدَّهْرِ كُلِّه» مُتَّفَقٌ عليهِ.

1261. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం ఉండటం సంవత్సరమంతా (లేక ఎల్లకాలం) ఉపవాసం ఉండటంతో సమానం. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٦٢ - وعنْ مُعَاذَةَ العَدَوِيَّةِ أَنَّها سَأَلَتْ عائشةَ رَضِيَ اللهُ عَنْها: أكانَ رَسُولُ اللهِ ﷺ يصومُ مِنْ كُلِّ شَهْرٍ ثلاثةَ أَيَّامٍ قَالَتْ: نَعَمْ. فَقُلْتُ: مِنْ أَيِّ الشَّهْرِ كَانَ يَصُومُ؟ قَالَتْ: لَمْ يَكُنْ يُبَالي مِنْ أَيِّ الشَّهْرِ يَصُومُ. رواهُ مسلمٌ.

1262. హజ్రత్ ముఆజా అదవియ్యా, "దైవప్రవక్త (సల్లం) ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం ఉండేవారా?" అని హజ్రత్ ఆయిషా (రజి.అన్హా)ని అడిగారు. అందుకామె 'అవున'న్నారు. తర్వాత అదవియ్యా మళ్ళీ, "అయితే ఆయన నెలలోని ఏ రోజుల్లో ఉపవాసం ఉండేవారు?" అని అడిగారు. అందుకు ఆయిషా (రజి.అన్హా) "నెలలోని ఏ రోజులన్న విషయాన్ని పట్టించుకోకుండా ఆయన ఉపవాసం ఉండేవారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా బోధపడేదేమిటంటే నెలలోని ఏ తేదీల్లోనయినా ఉపవాసం పాటించవచ్చు. ప్రత్యేకంగా ఫలానా తేదీల్లోనే నెలవారి నఫిల్ ఉపవాసాలు పాటించాలన్న నియమమేమీ లేదు. కాకపోతే 13,14,15 తేదీల్లో ఉపవాసం పాటించటం శ్రేష్ఠమైన పద్ధతి.

దానిక్కారణం దైవప్రవక్త (సల్లం) ఆ తేదీల్లో ఉపవాసం పాటించమని ఆదేశించారు. చాలా సందర్భాల్లో స్వయంగా ఆయన కూడా ఆ తేదీల్లో ఉపవాసం పాటించటాన్ని ఇష్టపడేవారు. రాబోయే హదీసులు ఈ విషయాన్ని వివరిస్తున్నాయి.

١٢٦٣ ـ وعَنْ أَبي ذَرٍّ رَضِيَ اللهُ عنهُ قَالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذَا صُمْتَ مِنَ الشَّهْرِ ثَلاثاً، فَصُمْ ثَلاثَ عَشْرَةَ، وَأَرْبَعَ عَشْرَةَ، وَخَمْسَ عَشْرَةَ» رواهُ الترمِذيُّ وقالَ: حديثٌ حسنٌ.

1263. హజ్రత్ అబూజర్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నువ్వు నెలలో మూడు రోజులు ఉపవాసం ఉండదలచుకుంటే, 13, 14, 15వ తేదీల్లో ఉపవాసముండు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)

١٢٦٤ ـ وعنْ قتادَةَ بنِ مِلحَانَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كانَ رَسولُ اللهِ ﷺ يَأْمُرُنَا بِصِيَامِ أَيَّامِ البِيضِ: ثَلاثَ عَشْرَةَ، وَأَرْبَعَ عَشْرَةَ، وَخَمْسَ عَشْرَةَ. رواهُ أَبُو داودَ.

1264. హజ్రత్ ఖతాదా బిన్ మిల్హాన్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని పున్నమి దినాల్లో అంటే 13, 14,15 తేదీల్లో ఉపవాసం పాటించమని ఆజ్ఞాపించేవారు. (అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం)

١٢٦٥ ـ وعنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: كانَ رسولُ اللهِ ﷺ لا يُفْطِرُ أَيَّامَ البِيضِ في حَضَرٍ وَلا سَفَرٍ. رواهُ النسَائي بإسنادٍ حَسَنٍ.

1265. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్వస్థలంలో వున్నా, ప్రయాణంలో వున్నా సరే; పున్నమి దినాల ఉపవాసాన్ని మాత్రం విడిచిపెట్టేవారు కారు.

(నసాయి-హసన్)

(సుననె నసాయిలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

చాంద్రమాన నెలల్లోని 13,14,15వ తారీకులను పున్నమి దినాలని అంటారు. ఆయా రాత్రుల్లో చంద్రుని పరిమాణం క్రమంగా తగ్గుతూపోతుంది. మొత్తానికి ఆ రోజుల్లో ఉపవాసం పాటించటం శ్రేష్ఠమైన పద్ధతి. ఒకవేళ ఇతర దినాల్లో పాటించినా తప్పులేదు.

231వ అధ్యాయం

٢٣١ ـ بَابُ فَضْلِ مَنْ فَطَّرَ صَائِماً،
وَفَضْلِ الصَّائِمِ الَّذِي يُؤْكَلُ عِنْدَهُ،
وَدُعَاءِ الآكِلِ لِلْمَأْكُولِ عِنْدَهُ

ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేయించేవారి ఘనత, అతిథి ఆతిథ్యకర్తను దీవించే పద్ధతి

١٢٦٦ ـ عنْ زَيدِ بنِ خَالدٍ الجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قالَ: «مَنْ فَطَّرَ صَائماً، كَانَ لَهُ مِثْلُ أَجْرِهِ، غَيْرَ أَنَّهُ لا يَنْقُصُ مِنْ أَجْرِ الصَّائمِ شيءٌ». رواهُ الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1266. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ఒక ఉపవాసి ఉపవాసాన్ని విరమింపజేస్తే (అంటే ఇఫ్తార్ చేయిస్తే) ఉపవాసికి లభించినంత పుణ్యం అతనికీ లభిస్తుంది. అలా అని ఆ ఉపవాసి పుణ్యంలోనూ ఎలాంటి కోత విధించబడదు.

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٦٧ ـ وعَنْ أُمِّ عُمَارَةَ الأَنصارِيَّةِ رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النبيَّ ﷺ دَخَلَ عَلَيْهَا، فَقَدَّمَتْ إِلَيْهِ طَعَاماً، فَقَالَ: «كُلِي» فَقَالَتْ: إِنِّي صَائِمَةٌ، فقالَ رسولُ اللهِ ﷺ: «إِنَّ الصَّائمَ تُصَلِّي عَلَيْهِ المَلائِكَةُ إِذَا أُكِلَ عِنْدَهُ حَتَّى يَفْرُغُوا» وَرُبَّمَا قالَ: «حَتَّى

1267. హజ్రత్ ఉమ్మె ఉమారహ్ అల్ అన్సారియా (రజి.అన్హా) కథనం ప్రకారం ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఆమె ఇంటికి వెళ్ళారు. అప్పుడామె దైవప్రవక్త (సల్లం)కు అన్నం వడ్డించారు. ఆమెను ఉద్దేశ్యించి ఆయన "నువ్వు కూడా తిను" అన్నారు. అందుకామె తాను ఉపవాసమున్నానని చెప్పారు. ఆ సందర్భంగా ఆయన ఇలా అన్నారు: ఉపవాసి దగ్గర భోజనం చేస్తే

يَشْبَعُوا» رواهُ الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ.

భోజనం ముగిసేవరకు దైవదూతలు ఆ ఉపవాసి కొరకు దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు.

కొన్ని సందర్భాల్లో ఆయన "కడుపు నిండేవరకు అతని కోసం దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు" అని చెప్పేవారు.

(తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)

١٢٦٨ ـ وعَنْ أَنس رَضِيَ اللهُ عنهُ، أَنَّ النبيَّ ﷺ جَاءَ إلى سَعْدِ بْنِ عُبادَةَ رَضِيَ اللهُ عَنْهُ، فَجَاءَ بِخُبْزٍ وَزَيْتٍ، فَأَكَلَ، ثُمَّ قَالَ النبيُّ ﷺ: «أَفْطَرَ عِنْدَكُمُ الصَّائمونَ، وَأَكَلَ طَعَامَكُمُ الأَبرَارُ وَصَلَّتْ عَلَيْكُمُ المَلائِكَةُ». رواهُ أَبو داود بإسنادٍ صحيحٍ.

1268. హజ్రత్ అనస్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) సాద్ బిన్ ఉబాదా (రజి) ఇంటికి వెళ్ళారు. అప్పుడాయన దైవప్రవక్త (సల్లం)కు రొట్టె మరియు జైతూన్ నూనె సమర్పించుకున్నారు. దైవప్రవక్త (సల్లం) వాటిని ఆరగించి ఆ తర్వాత (సాద్ బిన్ ఉబాదాను) ఈ విధంగా దీవించారు: **అఫ్తర ఇందకుముస్సాయిమూన....** (అనువాదం: ఉపవాసకులు మీ ఇంట్లో ఇఫ్తార్ చేశారు. సజ్జనులు మీ అన్నం తిన్నారు. దైవదూతలు మీ మన్నింపుకోసం ప్రార్థించారు.)

(అబూదావూద్-హసన్)

(సుననె అబూదావూద్‌లోని భోజనాల ప్రకరణం)

٩ ـ كتاب الإعتكاف
ఏతెకాఫ్ ప్రకరణం

232వ అధ్యాయం

٢٣٢ - باب فضل الاعتكاف
ఏతెకాఫ్ ప్రాశస్త్యం

١٢٦٩ ـ عن ابن عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: كانَ رسولُ اللهِ ﷺ يَعْتكِفُ العَشْرَ الأَوَاخِرَ مِنْ رَمَضَانَ. مُتفقٌ عليهِ.

1269. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రమజాన్ మాసంలోని చివరి దశకంలో ఏతెకాఫ్ పాటించేవారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లింలోని ఏతెకాఫ్ ప్రకరణం)

١٢٧٠ ـ وعنْ عائشةَ رَضِيَ اللهُ عَنْها، أَنَّ النَّبِيَّ ﷺ كانَ يَعْتكِفُ العَشْرَ الأَوَاخِرَ مِنْ رَمَضَانَ، حَتَّى تَوَفَّاهُ اللهُ تعالى، ثُمَّ اعْتكَفَ أَزْوَاجُهُ مِنْ بَعْدِهِ. متفقٌ عليهِ.

1270. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) జీవితాంతం రమజాన్ మాసంలోని చివరి దశకంలో ఏతెకాఫ్ పాటించారు. ఆయన తర్వాత ఆయన సతీమణులు (కూడా) ఏతెకాఫ్ పాటించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ - సహీహ్ ముస్లింలోని ఏతెకాఫ్ ప్రకరణం)

١٢٧١ ـ وعَنْ أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: كانَ النبيُّ ﷺ يَعْتكِفُ في كُلِّ رَمَضَانَ عَشَرَةَ أَيَّام، فَلَمَّا كَانَ العَامُ الَّذِي قُبِضَ فِيهِ اعْتكَفَ عِشْرِينَ يَوْماً. رواه البخاريُّ.

1271. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రతి రమజాన్ నెలలో పదిరోజులు ఏతెకాఫ్ పాటించే వారు. తను చనిపోయిన సంవత్సరమైతే ఆయన ఇరవై రోజులు ఏతెకాఫ్ పాటించారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని ఏతెకాఫ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

రమజాన్ మాసంలోని చివరి దశకంలో ఏతెకాఫ్ పాటించటం దైవప్రవక్త సంప్రదాయం. స్త్రీలు కూడా ఏతెకాఫ్‌లో కూర్చోవచ్చు. అయితే ఏతెకాఫ్ ఇంట్లో కాదు, మస్జిద్‌లోనే పాటించాలి. అందుకని ఒకవేళ మస్జిద్‌లో స్త్రీల కొరకు పురుషుల నుండి వేరుగా ప్రత్యేకంగా, పూర్తి కట్టుబాట్లతో ఏతెకాఫ్ పాటించటానికి అవకాశముంటే అలాంటి చోట్ల స్త్రీలు ఏతెకాఫ్ పాటించవచ్చు. లేకపోతే వారు ఏతెకాఫ్ పాటించకపోవటమే మంచిది.

١٠ ـ كِتَابُ الْحَجِّ

233వ అధ్యాయం హజ్ ప్రకరణం

بَابُ وُجُوبِ الْحَجِّ وَفَضْلِهِ

హజ్ విధింపు, ఘనత

قَالَ اللهُ تَعَالَى: ﴿وَلِلَّهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا وَمَن كَفَرَ فَإِنَّ اللَّهَ غَنِيٌّ عَنِ الْعَالَمِينَ﴾[آل عمران: ٩٧] .

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ప్రజలపై అల్లాహ్‌కు ఉన్న హక్కు ఏమిటంటే, ఈ గృహానికి వెళ్ళే శక్తిగలవారు దాని హజ్‌ను విధిగా చేయాలి. ఈ ఆజ్ఞను పాలించటానికి తిరస్కరించేవాడు అల్లాహ్‌కు ప్రపంచ ప్రజల అవసరం ఎంతమాత్రం లేదు అని స్పష్టంగా తెలుసుకోవాలి." *(ఆలి ఇమ్రాన్: 97)*

వివరణ

దైవగృహమైన కాబా దగ్గరికి వెళ్ళిరావటానికి అయ్యే ఖర్చులు, తాము ప్రయాణంలో ఉన్న కాలంలో తమ ఇంటివారి అవసరాలకు అయ్యే ఖర్చులకు సరిపడా ధనాన్ని కల్గివున్నవారు జీవితంలో ఒక్కసారయినా విధిగా హజ్‌యాత్ర చేయాలి. స్తోమత కలిగివున్నప్పటికీ హజ్ చేయకపోవటాన్ని దివ్యఖుర్‌ఆన్ 'కుఫ్ర్' (ధర్మతిరస్కారం)గా పేర్కొన్నది. దీనిద్వారా స్తోమత కలిగివుండి కూడా హజ్ చేయకుండా ఉండటం ఎంతటి ఘోరమైన పాపమో అర్థమవుతోంది. హదీసుల్లో కూడా ఈ విషయాన్ని తీవ్రంగా గర్హించటం జరిగింది.

١٢٧٢ ـ وَعَنِ ابنِ عُمَرَ، رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ، ﷺ، قَالَ: «بُنِيَ الإِسْلَامُ عَلَى خَمْسٍ: شَهَادَةِ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللهِ، وَإِقَامِ الصَّلَاةِ وَإِيتَاءِ الزَّكَاةِ، وَحَجِّ الْبَيْتِ، وَصَوْمِ رَمَضَانَ» متفق عليه

1272. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇస్లాం ధర్మం ఐదు విషయాలపై ఆధారపడి ఉంది. 1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని సాక్ష్యం పలకటం, 2) నమాజును స్థాపించటం, 3) జకాత్ చెల్లించటం, 4) హజ్ చేయటం, 5) రమజాన్ నెలలో ఉపవాసం పాటించటం.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం-సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు నమాజు, జకాత్, ఉపవాస ప్రకరణాల్లో కూడా వచ్చింది. ఇక్కడ దీనిని ఇస్లామీయ ప్రధాన విధుల్లో నాల్గవది అయిన హజ్ విధింపును తెలియపరిచే ఉద్దేశ్యంతో పొందుపరచటం జరిగింది. అయితే ఇంతకు ముందు చెప్పబడినట్లు ఈ హజ్ అనేది స్తోమత కలిగినవారిపై మాత్రమే విధిగా చేయబడింది.

١٢٧٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ، قَالَ: خَطَبَنَا رَسُوْلُ اللهِ ﷺ فَقَالَ: «يَا أَيُّهَا النَّاسُ قَدْ فَرَضَ اللهُ عَلَيْكُمُ الْحَجَّ فَحُجُّوْا» فَقَالَ رَجُلٌ: أَكُلَّ عَامٍ يَارَسُوْلَ اللهِ؟ فَسَكَتَ، حَتَّى قَالَهَا ثَلَاثًا. فَقَالَ رَسُوْلُ اللهِ ﷺ: «لَوْ قُلْتُ: نَعَمْ لَوَجَبَتْ، وَلَمَا اسْتَطَعْتُمْ» ثُمَّ قَالَ: «ذَرُونِي مَا تَرَكْتُكُمْ، فَإِنَّمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ بِكَثْرَةِ سُؤَالِهِمْ، وَاخْتِلَافِهِمْ عَلَى أَنْبِيَائِهِمْ، فَإِذَا أَمَرْتُكُمْ بِشَيْءٍ فَأْتُوْا مِنْهُ مَا اسْتَطَعْتُمْ، وَإِذَا نَهَيْتُكُمْ عَنْ شَيْءٍ فَدَعُوْهُ» رواهُ مسلمٌ.

1273. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మాకు ఉపన్యాసం ఇస్తూ, "ప్రజలారా! దేవుడు మీపై హజ్‌యాత్రను విధిగా చేశాడు. కనుక మీరు హజ్ చేయండి" అన్నారు. అంతలో ఒక వ్యక్తి 'ప్రతి సంవత్సరం చేయాలా దైవప్రవక్తా?' అని అడిగారు. అందుకు దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు. ఆ వ్యక్తి అదే ప్రశ్న మూడుసార్లు అడిగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) "నేను గనక 'ఔను' అనంటే దాన్ని మీరు తప్పని సరిగా పాటించవలసి వస్తుంది. కాని మీలో ఆ శక్తి లేదు" అని అన్నారు.

ఆయన ఇంకా ఇలా బోధించారు: ఏ విషయాలనయితే నేను మీకు చెప్పకుండా వదిలేస్తున్నానో వాటిని గురించి మీరు నన్ను అడక్కండి. నిశ్చయంగా మీకు పూర్వం గతించిన జాతులు ఈ విధంగా అనవసర ప్రశ్నలు వేయటం మూలంగా, తమ ప్రవక్తలతో విభేదించటం మూలంగానే నాశనమయిపోయాయి. కనుక నేను మీకు దేని

గురించయినా ఆదేశించినప్పుడు మీరు మీ శక్తిమేరకు దాన్ని ఆచరించండి. ఒకవేళ ఏదయినా చేయకూడదని వారిస్తే (వెంటనే) దానిని వదిలేయండి. (అందులోనే మీకు శ్రేయం ఉంది). (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

١٢٧٤ ـ وَعَنْهُ قَالَ: سُئِلَ النَّبِيُّ ﷺ أَيُّ العَمَلِ أَفْضَلُ؟ قال: «إِيمَانٌ بِاللهِ وَرَسُولِهِ» قِيلَ: ثُمَّ مَاذَا؟ قَالَ: «الجِهَادُ في سَبِيلِ اللهِ» قِيلَ: ثُمَّ مَاذَا؟ قَالَ: «حَجٌّ مَبْرُورٌ» متفقٌ عليهِ. «المَبْرُورُ» هُوَ الَّذي لا يَرْتَكِبُ صَاحِبُهُ فِيهِ مَعْصِيَةً.

1274. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం)ను "ఆచరణలన్నిటిలోకెల్లా శ్రేష్ఠమైనది ఏది?" అని విచారించటం జరిగింది. అందుకాయన సమాధానమిస్తూ "దేవుణ్ణి, దైవప్రవక్తను విశ్వసించటం" అని అన్నారు. "ఆ తర్వాత ఏది?" అని అడిగితే "దైవమార్గంలో పోరాడటం" అని చెప్పారు. "ఆ తర్వాత ఏది?" అని అడిగితే, 'హజ్జె మబ్రూర్' అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

(బుఖారీ-ముస్లిం)

హజ్ యాత్రికుడు తన యాత్రా కాలంలో ఎలాంటి అవిధేయతకు ఒడిగట్టకుండా జాగ్రత్తపడితే అలాంటి హజ్‌ను 'హజ్జె మబ్రూర్' అని అంటారు.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

హజ్ యాత్ర అత్యంత శ్రేష్ఠమైన ఆచరణల్లో ఒకటని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అయితే ఆ హజ్‌ను చిత్తశుద్ధితో, ఎలాంటి అవిధేయతా కార్యాలకు ఒడిగట్టకుండా నెరవేర్చి

ఉండాలి. కొంతమంది 'హజ్జె మబ్రూర్' అనే పదాన్ని 'స్వీకృతి పొందిన హజ్' అని తర్జుమా చేశారు. అయితే మనిషి చేసే హజ్ దైవసన్నిధిలో స్వీకృతికి నోచుకున్నదా లేదా అన్న విషయం మనకు ఎలా తెలియాలి? అనే ప్రశ్న ఈ సందర్భంగా తలెత్తటం సహజమే. దానికి, అలాంటి మనిషి మునుపటి కన్నా ఎక్కువ దైవారాధకుడుగా మారిపోతాడనీ, అతని నడవడికలో చాలా మార్పు వస్తుందనీ, అతని సత్ప్రవర్తనే ఈ విషయాన్ని సూచిస్తుందనీ వారు సమాధానమిచ్చారు.

١٢٧٥ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ حَجَّ، فَلَمْ يَرْفُثْ، وَلَمْ يَفْسُقْ، رَجَعَ كَيَوْمِ وَلَدَتْهُ أُمُّهُ» متفقٌ عليهِ.

1275. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) గారే తెలియ జేశారు: ఎవడయితే ఎలాంటి అపసవ్య మైన చేష్టలకు, వ్యర్థవిషయాలకు పాల్పడకుండా, దైవ అవిధేయతకు ఒడిగట్టకుండా జాగ్రత్తపడుతూ హజ్ చేస్తాడో అతను ఆ రోజే తల్లి గర్భం నుంచి పుట్టినవానిలా (పరమ పవిత్రుడై) తిరిగి వస్తాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'రఫస్' అనే పదం వచ్చింది. అసలు నిఘంటువులో 'రఫస్' అన్న పదానికి అశ్లీలపు మాటలు మాట్లాడటం, పోకిరి పలుకులు పలకటం, భార్య ముందు లైంగిక వాంఛల్ని వెలిబుచ్చటం అనే అర్థాలున్నాయి. హజ్ యాత్రా కాలంలో భార్యతో సంభోగించటం నిషిద్ధం. కనుక హజ్‌యాత్రకు సంబంధించి దీక్షబూనిన తర్వాత దాని గురించి మాట్లాడటం, భార్యాభర్తలు పరస్పరం లైంగిక వాంఛల్ని వెలిబుచ్చుకోవటం కూడా అధర్మకార్యాలుగా పరిగణించబడతాయి. దైవ అవిధేయతకు పాల్పడటమంటే ప్రజలతో జగడాలు పెట్టుకోవటం, కొట్లాటకు దిగటం అని భావం. హజ్ దినాల్లో ముఖ్యంగా వీటికి కూడా దూరంగా ఉండాలి. పై నియమ నిబంధనలన్నిటినీ నిక్కచ్చిగా పాటించి హజ్ నెరవేరిస్తే, పాపాలన్నీ మన్నించబడతాయి. అయితే ఒక విషయం గమనార్హం. ఇక్కడ మన్నించబడేవి కేవలం చిన్నచిన్న పాపాలే. ఘోరపాపాలు మన్నించబడటానికి 'పశ్చాత్తాపం' అవసరం.

١٢٧٦ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «العُمْرَةُ إِلى العُمْرَةِ كَفَّارَةٌ لمَا بَيْنَهُمَا، والحَجُّ المَبْرُورُ لَيْسَ لَهُ جَزَاءٌ إِلَّا الجَنَّةَ» متفقٌ عليهِ.

1276. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక ఉమ్రా తర్వాత మరొక ఉమ్రా చేయటం వాటి మధ్య జరిగిన పాపాలన్నిటికీ పరిహారం అవుతుంది. మబ్రూర్ (ఆమోద ముద్రపడిన) హజ్‌కు ప్రతిఫలం స్వర్గం తప్ప మరేమీ లేదు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉమ్రా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావం కూడా పై హదీసు లాంటిదే. ఉమ్రా చేయటం మూలంగా కేవలం చిన్నచిన్న పాపాలు మాత్రమే మన్నించబడతాయి. ఉమ్రా చేసే పద్ధతి ఏమిటంటే ముందుగా దానికోసం దీక్షబూని కాబా గృహం చుట్టూ ప్రదక్షిణాలు చేయాలి. ఆ తర్వాత సఫా, మర్వా కొండల మధ్య సయీ చేసి (అంటే పరుగెత్తి) శిరోముండనం చేయించుకోవాలి లేదా వెంట్రుకలు కత్తిరించుకోవాలి.

ఇకపోతే ఉమ్రా కూడా హజ్ మాదిరిగా విధిగా చేయవలసిందేనా కాదా? అన్న విషయంలో పండితుల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు ఉమ్రా చేయటం విధి (ఫర్జ్) అని అంటే మరికొందరు సున్నతె ముఅక్కదా అని అంటున్నారు. ఇంకొందరయితే దాన్ని నఫిల్‌గా భావిస్తున్నారు. ఇమామ్ బుఖారీ (రహ్మతుల్లై) అభిప్రాయం మాత్రం మొదటి విషయం వైపుకే మొగ్గుచూపుతున్నది. కొంతమంది దైవప్రవక్త సహచరుల మాటలు కూడా దీనిని సమర్థిస్తున్నాయి. అలాకాని పరిస్థితుల్లో ఉమ్రా చేయటం విధి కాదన్న అభిప్రాయమే సరయినది.

١٢٧٧ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قُلْتُ يَا رَسُولَ اللهِ! نَرَى الجِهَادَ أَفْضَلَ العَمَلِ، أَفَلا نُجَاهِدُ؟ فَقَالَ: «لَكِنْ أَفْضَلُ الجِهَادِ حَجٌّ مَبْرُورٌ» رواهُ البخاريُّ.

1277. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మేము దైవమార్గంలో పోరాడటాన్ని శ్రేష్ఠమైన ఆచరణగా భావిస్తాం. అందుకని మాకూ దైవమార్గంలో పోరాడాలని ఉంది" అని అన్నాను. అందుకాయన,

"ఉండవచ్చు, కాని (మీ కొరకు) శ్రేష్ఠమైన పోరాటం 'హజ్జె మబ్రూర్' చేయటానికి ప్రయత్నించటం" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణ పరిస్థితుల్లో స్త్రీల కొరకు హజ్‌యాత్ర చేయటమే శ్రేష్ఠమైన జిహాదు. ఎందుకంటే ఇస్లాంలో రాజకీయాలు, రాజ్య నిర్వహణ, ఆర్థిక వాణిజ్య సంబంధాలు, యుద్ధం సంధి మొదలగు బయటి వ్యవహారాలన్నిటికీ పురుషులే బాధ్యులు. స్త్రీలకు ఈ బాధ్యతలేవీ వర్తించవు. అయితే కొన్ని ముఖ్య యుద్ధ సందర్భాల్లో క్షతగాత్ర సైనికులకు కట్టుకట్టడం కోసం, అన్నపానీయాలు అందించటం కోసం ఒకవేళ అవసరమయితే స్త్రీలను కూడా (పరదా నియమ నిబంధనలకు కట్టుబడి) యుద్ధభూమికి తీసుకెళ్ళవచ్చు. అంతేగాని మహిళలకు ప్రత్యేకంగా సైనిక శిక్షణనిచ్చి పురుషుల మాదిరిగా వారిని కూడా శత్రువులతో పోరాడే నిమిత్తం యుద్ధ భూమికి పంపటం అన్యాయం. ఇలా చేస్తున్నవారు పాశ్చాత్య దేశాలను గ్రుడ్డిగా అనుకరిస్తున్నారని గ్రహించాలి. ఇస్లామీయ బోధనల్లో దీనికి ఎలాంటి స్థానం లేదు. పైన పేర్కొనబడిన దైవప్రవక్త ప్రవచనం కూడా ఈ విషయాన్ని సమర్థిస్తోంది.

١٢٧٨ ـ وَعَنْهَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَا مِنْ يَوْمٍ أَكْثَرَ مِنْ أَنْ يُعْتِقَ اللهُ فِيهِ عَبْداً مِنَ النَّارِ مِنْ يَوْمِ عَرَفَةَ» رواهُ مسلمٌ.

1278. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు తన దాసులకు అరఫా రోజు (అంటే జుల్‌హిజ్జా మాసపు తొమ్మిదో తేదీన) నరకాగ్ని నుండి విముక్తిని ప్రసాదించి నంతగా మరే రోజులోనూ ప్రసాదించడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జుల్‌హిజ్జా మాసపు తొమ్మిదో తేదీన (అరఫా రోజున) దేవుడు చాలా ఎక్కువ సంఖ్యలో మానవులకు నరకాగ్ని నుండి విముక్తినొసగుతాడు. వాస్తవం ఏమిటంటే హజ్‌యాత్ర చేసే

ఎన్నో లక్షలమంది హాజీలు కాబా గృహాన్ని సందర్శించినప్పుడు దైవసన్నిధిలో చిత్తశుద్ధితో నిష్కల్మష హృదయంతో పశ్చాత్తాపం చెంది ఆయన ప్రసన్నతను చూరగొంటారు. ఫలితంగా హజ్ యాత్రికులందరూ అరఫాత్ మైదానంలో సమావేశమై ఉన్నప్పుడు తన ప్రత్యేక కారుణ్యంతో వారినందరినీ మన్నించి నరకం నుండి వారిని విముక్తుల్ని చేస్తాడు. దేవుడు మనల్ని కూడా అలాంటి అదృష్టవంతుల్లో చేర్చుగాక! (ఆమీన్)

١٢٧٩ - وعن ابن عباس رَضِيَ اللهُ عنهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «عُمْرَةٌ في رَمَضَانَ تَعدِلُ حَجَّةً - أَوْ حَجَّةً مَعِي». متفقٌ عليهِ.

1279. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) 'రమజాన్ మాసంలో చేసే ఉమ్రా, హజ్‌యాత్రకు లేదా నాతోపాటు చేయబడిన హజ్‌కు సమానం' అని ప్రవచించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉమ్రా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్‌కు సమానమంటే దానివల్ల హజ్ బాధ్యత తీరిపోతుందనీ, ఇక హజ్ చేయవలసిన అవసరం ఉండదని అర్థం ఎంతమాత్రం కాదు. ఆ నెలలో ఉమ్రా చేస్తే, జుల్ హిజ్జా మాసంలో హజ్ చేసినంత పుణ్యం లభిస్తుందని మాత్రమే దాని భావం. రమజాన్ నెలలో ఉమ్రా చేస్తే ఏకకాలంలో రెండు ఆరాధనలు చేసినట్లవుతుంది. బహుశా అందుకే దానికంత పుణ్యం లభించి ఉండవచ్చు.

١٢٨٠ - وَعَنْهُ أَنَّ امرَأَةً قَالَتْ: يا رَسُولَ اللهِ! إنَّ فَريضَةَ اللهِ عَلى عِبَادِهِ في الحَجِّ أَدرَكَتْ أَبي شَيْخاً كَبِيراً، لا يَثْبُتُ عَلى الرَّاحِلَةِ، أَفَأَحُجُّ عَنْهُ؟ قالَ: «نَعَمْ». متفقٌ عليهِ.

1280. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారే చేసిన కథనం: ఒక స్త్రీ (దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి) "దైవప్రవక్తా! దేవుడు తన దాసులపై విధిగా చేసిన హజ్ మా నాన్నగారికి అనివార్యమయినప్పటికీ ఆయన ముసలివారయిపోయారు. వాహనం మీద సరిగా కూర్చోలేని పరిస్థితిలో ఉన్నారాయన. **మరి ఆయన తరపున నేను హజ్ చేయవచ్చునా?**" అని అడిగింది. అందు

కాయన "చేయవచ్చ"ని సమాధాన మిచ్చారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన మహిళ తండ్రి ముసలితనంలో హజ్ చేయగలిగే ఆర్థిక స్తోమతగలవారయ్యాడు. కాని విపరీతమైన వృద్ధాప్యం మూలంగా అతనిలో ప్రయాణం చేయగలిగే శక్తిలేకపోయింది. కనుక దైవప్రవక్త (సల్లం) అతని కూతురికి అతని తరపున హజ్ చేసేందుకు అనుమతినిచ్చారు. అయితే ఈ విధంగా ఇతరుల తరపున హజ్ యాత్ర చేసే ప్రత్యామ్నాయ వ్యక్తులు ముందుగా స్వయంగా తమ హజ్ బాధ్యతను నెరవేర్చి ఉండాలని ఇతర హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి. ఈ సందర్భంగా గమనించదగిన మరొక విషయం ఏమిటంటే, ఆర్థిక స్తోమత కలిగివుండిన తల్లిదండ్రులు హజ్ చేయకుండా చనిపోతే వారి తరపున వారి వారసులు హజ్ చేయడం చాలా అవసరం. లేకపోతే ఆ తల్లిదండ్రుల మీద ఆ బాధ్యతారుణం అలాగే ఉండిపోతుంది. ప్రళయదినాన దాన్ని గురించి వారిని నిలదీయటం జరుగుతుంది. పేదవారిపై హజ్ ఫర్జ్ కాదు గనుక ఒకవేళ వారు అదే స్థితిలో చనిపోతే వారి తరపున హజ్ చేయవలసిన అవసరం ఉండదు. ఎవరయినా పుణ్యఫలాపేక్షతో చేస్తే అది వేరే విషయం. దానికిగాను వారికి నఫిల్ హజ్ చేసిన పుణ్యం తప్పకుండా లభిస్తుంది.

١٢٨١ ـ وعن لَقِيطِ بنِ عامِرٍ رَضِيَ اللهُ عنهُ، أَنَّهُ أَتى النَّبيَّ ﷺ، فَقَالَ: إِنَّ أَبي شَيخٌ كَبيرٌ لا يَسْتَطِيعُ الحَجَّ، وَلا العُمْرَةَ، وَلا الظَّعَنَ؟ قالَ: «حُجَّ عَنْ أَبِيكَ وَاعْتَمِرْ». رواهُ أَبو داودَ، والترمذيُّ وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1281. హజ్రత్ లఖీత్ బిన్ ఆమిర్(రజి) కథనం ప్రకారం తను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "(దైవప్రవక్తా!) మా నాన్న చాలా మునలివారు. ఆయన హజ్, ఉమ్రా చేయలేరు. ఆయనలో ప్రయాణం చేసే శక్తి కూడా లేదు" అని విన్నవించుకున్నారు. అందుకాయన "మరయితే నీ నాన్న తరపున నువ్వే హజ్, ఉమ్రా (బాధ్యతలు) నిర్వర్తించు" అని ఆదేశించారు. (అబూదావూద్, తిర్మిజీ-హసన్ సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని హజ్ విధుల ప్రకరణం - సుననె తిర్మిజీలోని హజ్ అధ్యాయాలు)

١٢٨٢ ـ وعَنِ السائبِ بنِ يزيدَ رَضِيَ اللهُ عنهُ قالَ: حُجَّ بي مَعَ رسولِ اللهِ ﷺ، في حَجةِ الوَدَاعِ، وَأَنَا ابنُ سَبعِ سِنِينَ. رواه البخاريُّ.

1282. హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ (రజి) కథనం: (నా బాల్యంలో) వీడ్కోలు హజ్ యాత్ర సందర్భంగా దైవప్రవక్త (సల్లం) వెంట (మా ఇంటి వారు) నన్ను కూడా హజ్ చేయించారు. అప్పటికి నా వయసు ఏడేండ్లు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చిన్నపిల్లలు కూడా హజ్‌యాత్ర చేయవచ్చు. వారిని హజ్ చేయించే పెద్దలకు దానిపుణ్యం లభిస్తుంది. ఆ విధంగా బాల్యంలో హజ్ చేసిన పిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత ఆర్థిక స్తోమత కలిగిన వారయితే వారు తిరిగి హజ్ చేయవలసి ఉంటుంది. బాల్యంలో హజ్ చేసినంత మాత్రాన ఆ బాధ్యత నెరవేరినట్లు కాదు.

١٢٨٣ ـ وَعَنِ ابنِ عبَّاس رَضِيَ اللهُ عَنْهُمَا، أنَّ النَّبِيَّ ﷺ لَقِيَ رَكْباً بِالرَّوْحَاءِ، فَقَالَ: «مَنِ القَومُ؟» قَالُوا: المسلِمُونَ. قَالُوا: مَنْ أَنْتَ؟ قَالَ: «رَسُولُ اللهِ» فَرَفَعَتِ امْرَأَةٌ صَبِيّاً فَقَالَتْ: أَلِهٰذا حَجٌّ؟ قَالَ: «نَعَمْ وَلَكِ أَجْرٌ» رواهُ مُسلمٌ.

1283. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) రౌహా ప్రాంతంలో ఒక ప్రయాణీకుల బృందాన్ని కలిశారు. ఆయన వారిని ఉద్దేశ్యించి, "ఎవరు మీరు?" అని అడిగారు. దానికి వారు సమాధాన మిస్తూ, "మేము ముస్లింలం. మీరె వరూ?" అని అడిగారు. "నేను దైవ ప్రవక్తను" అని బదులిచ్చారాయన. అంతలో ఒక మహిళ ఒక అబ్బాయిని ఎత్తిచూపుతూ, 'ఇతను హజ్ చేయ వచ్చా?' అని అడిగింది. అందు కాయన, "చేయవచ్చు. దాని పుణ్యం నీకు లభిస్తుంది" అని చెప్పారు.

(ముస్లిం)

(సహీహ్ బుఖారి, హజ్ ప్రకరణం)

١٢٨٤ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ حَجَّ عَلى رَحْلٍ، وَكانتْ زامِلَتَهُ. رواهُ البخاريُّ.

1284. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒక అంబారీ మీద (కూర్చొని) హజ్ చేశారు. (ఆ సందర్భంగా) ఆయన ప్రయాణ సామగ్రి కూడా దాని మీదే ఉండేది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో 'జామిలహ్' అనే పదం వచ్చింది. ప్రయాణసామగ్రి మోపబడిన ఒంటె, కంచర గాడిద తదితర వాహన జంతువుల్ని జామిలహ్ అంటారు. అంతిమ హజ్ యాత్ర సందర్భంగా దైవప్రవక్త (సల్లం) తాను స్వారీ చేస్తున్న ఒంటె మీదే ప్రయాణ సామగ్రిని ఉంచుకున్నారు. ఆ విధంగా ఆయన వాహనం జామిలహ్ (ప్రయాణ సామగ్రిని మోసే జంతువు) అయిందన్న మాట.

١٢٨٥ ـ وَعَنِ ابنِ عبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَتْ عُكاظُ وَمِجَنَّةُ، وَذو المَجَازِ أَسْوَاقاً في الجَاهِلِيَّةِ، فَتَأَثَّمُوا أَنْ يَتَّجِرُوا في المَواسِمِ، فَنَزَلَتْ: ﴿لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَبْتَغُوا فَضْلًا مِّن رَّبِّكُمْ﴾ [البقرة: ١٩٨] في مَوَاسِمِ الحَجِّ. رواهُ البخاريُّ.

1285. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఉకాజ్, మిజన్నహ్, జుల్ మజాజ్ అనేవి అంధయుగపు నంతలు. (తిరునాళ్లు, జాతరల నమయంలో ఇక్కడ కొనుగోళ్ళు, అమ్మకాలు జరిగేవి.) అయితే (ఇస్లాం వచ్చిన తర్వాత) దైవప్రవక్త సహచరులు హజ్ మాసాలలో వ్యాపారం చేయటాన్ని పాపంగా తలపోసేవారు. అప్పుడు ఈ ఆయతు అవతరించింది. "(హజ్ దినాలలో) మీరు దేవుని అనుగ్రహాన్ని (అంటే ఉపాధిని) అన్వేషించదలచుకుంటే నిరభ్యంతరంగా అన్వేషించవచ్చు. అందులో ఎలాంటి తప్పు లేదు." (అల్‌బఖర:198)

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్‌యాత్రా కాలం రెండు నుంచి మూడు నెలల వరకు ఉంటుంది. ఈ పవిత్ర దినాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించటం ధర్మసమ్మతమా కాదా అనే సందేహం కొద్దీ, వ్యాపారం చేస్తే అంధయుగపు చర్యలకు పాల్పడినట్లు అవుతుందేమోనన్న భయంతో దైవప్రవక్త సహచరులు ఆ కాలంలో వ్యాపారం చేయటాన్ని పాపకార్యంగా తలపోశారు. అప్పుడు విశ్వప్రభువు వారి అపోహల్ని, అపార్థాల్ని దూరం చేస్తూ పైన పేర్కొనబడిన దివ్యఖుర్‌ఆన్ ఆయతును అవతరింపజేశాడు. హజ్‌యాత్రా కాలంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించటం అధర్మమేమీ కాదనీ, దానివల్ల హజ్, ఉమ్రాలకు ఎలాంటి విఘాతం కలగదని ఆ వాక్యం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం అనుమతి మాత్రమే. హజ్ యాత్రా దినాల్లో తప్పకుండా వ్యాపారం చేయాల్సిందేనని ఈ ఆయతు బోధించదు. కనుక ఆయా దినాల్లో వీలైనంత ఎక్కువగా దైవారాధన చేసి పరలోక పుణ్యాన్ని ఆర్జించుకోవాలనుకునేవారు వ్యాపార వ్యవహారాలన్నిటినీ త్యజించి పూర్తి ఏకాగ్రతతో దైవారాధనలో లీనమయిపోవాలి.

١١ - كتاب الجهاد
11. జిహాద్ ప్రకరణం

234వ అధ్యాయం

٢٣٤ - باب فضل الجهاد

జిహాద్ ఘనత

قال الله تعالى: ﴿ وَقَٰتِلُوا۟ ٱلْمُشْرِكِينَ كَآفَّةً كَمَا يُقَٰتِلُونَكُمْ كَآفَّةً ۚ وَٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ مَعَ ٱلْمُتَّقِينَ ﴾ [التوبة: ٣٦] وقال تعالى: ﴿ كُتِبَ عَلَيْكُمُ ٱلْقِتَالُ وَهُوَ كُرْهٌ لَّكُمْ ۖ وَعَسَىٰٓ أَن تَكْرَهُوا۟ شَيْـًٔا وَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَعَسَىٰٓ أَن تُحِبُّوا۟ شَيْـًٔا وَهُوَ شَرٌّ لَّكُمْ ۗ وَٱللَّهُ يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴾ [البقرة: ٢١٦] وقال تعالى: ﴿ ٱنفِرُوا۟ خِفَافًا وَثِقَالًا وَجَٰهِدُوا۟ بِأَمْوَٰلِكُمْ وَأَنفُسِكُمْ فِى سَبِيلِ ٱللَّهِ ۚ ﴾ [التوبة: ٤١] وقال تعالى: ﴿ ۞ إِنَّ ٱللَّهَ ٱشْتَرَىٰ مِنَ ٱلْمُؤْمِنِينَ أَنفُسَهُمْ وَأَمْوَٰلَهُم بِأَنَّ لَهُمُ ٱلْجَنَّةَ ۚ يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱللَّهِ فَيَقْتُلُونَ وَيُقْتَلُونَ ۖ وَعْدًا عَلَيْهِ حَقًّا فِى ٱلتَّوْرَىٰةِ وَٱلْإِنجِيلِ وَٱلْقُرْءَانِ ۚ وَمَنْ أَوْفَىٰ بِعَهْدِهِۦ مِنَ ٱللَّهِ ۚ فَٱسْتَبْشِرُوا۟ بِبَيْعِكُمُ ٱلَّذِى بَايَعْتُم بِهِۦ ۚ وَذَٰلِكَ هُوَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴾ [التوبة: ١١١] وقال الله تعالى: ﴿ لَّا يَسْتَوِى ٱلْقَٰعِدُونَ مِنَ ٱلْمُؤْمِنِينَ

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"బహుదైవారాధకులు కలసికట్టుగా మీతో ఎలా పోరాడుతున్నారో అలాగే మీరు కూడా సమైక్యమయి సంఘటితంగా వారిని ఎదుర్కోండి. అల్లాహ్ భయభక్తులు కలవారితోనే ఉంటాడని తెలుసుకోవాలి." *(తౌబా: 36)*

"మీరు విధిగా యుద్ధం చేయాలని ఆజ్ఞ అయింది. కాని అది మీకు రుచించటం లేదు. ఒక విషయం మీకు నచ్చకపోవచ్చు. కాని అందులోనే మీ శ్రేయస్సు ఉండవచ్చు. అలాగే ఒక విషయం మీకు నచ్చవచ్చు. కాని అందులోనే మీకు హాని ఉండవచ్చు. (మంచీ చెడులు) దేవునికే బాగా తెలుసు. మీకు తెలియదు." *(అల్ బఖర: 216)*

"బయలుదేరండి తేలికగానైనా, భారంగానైనా సరే; దైవమార్గంలో ధనప్రాణాలొడ్డి పోరాడండి. మీరు విషయం గ్రహిస్తే అందులోనే మీ శ్రేయస్సు ఉంది." *(అత్ తౌబా: 41)*

"దేవుడు విశ్వాసుల నుండి ధనప్రాణాలను కొనుగోలు చేశాడు. వాటికి బదులుగా వారికోసం స్వర్గం సిద్ధపరచి ఉంచాడు. వారు దైవమార్గంలో పోరాడుతూ హతమవుతారు. లేక హతమార్చబడతారు. (వారికి స్వర్గప్రాప్తి కలుగుతుందని) తౌరాత్‌లో, ఇన్జీల్‌లో, ఖుర్‌ఆన్‌లో వాగ్దానం

غَيْرُ أُولِي الضَّرَرِ وَالْمُجَاهِدُونَ فِي سَبِيلِ اللَّهِ بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ ۚ فَضَّلَ اللَّهُ الْمُجَاهِدِينَ بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ عَلَى الْقَاعِدِينَ دَرَجَةً ۚ وَكُلًّا وَعَدَ اللَّهُ الْحُسْنَىٰ ۚ وَفَضَّلَ اللَّهُ الْمُجَاهِدِينَ عَلَى الْقَاعِدِينَ أَجْرًا عَظِيمًا ﴿٩٥﴾ دَرَجَاتٍ مِّنْهُ وَمَغْفِرَةً وَرَحْمَةً ۚ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴾ [النساء: ٩٥، ٩٦] وقال تعالى: ﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا هَلْ أَدُلُّكُمْ عَلَىٰ تِجَارَةٍ تُنجِيكُم مِّنْ عَذَابٍ أَلِيمٍ ﴿١٠﴾ تُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ وَتُجَاهِدُونَ فِي سَبِيلِ اللَّهِ بِأَمْوَالِكُمْ وَأَنفُسِكُمْ ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿١١﴾ يَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَيُدْخِلْكُمْ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ وَمَسَاكِنَ طَيِّبَةً فِي جَنَّاتِ عَدْنٍ ۚ ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١٢﴾ وَأُخْرَىٰ تُحِبُّونَهَا ۖ نَصْرٌ مِّنَ اللَّهِ وَفَتْحٌ قَرِيبٌ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ﴾ [الصف: ١٠ ـ ١٣] والآياتُ في الباب كثيرةٌ مَشْهُورَةٌ.

ఉంది. దాన్ని నెరవేర్చే బాధ్యత దేవునిపై ఉంది. వాగ్దానం నెరవేర్చటంలో దేవుడ్ని మించిన వారెవరుంటారు? కనుక దేవునితో మీరు చేసుకున్న ఈ వ్యాపార ఒప్పందం పట్ల ఆనందోత్సవాలు జరుపుకోండి. ఇదే ఘనవిజయం, గొప్ప సాఫల్యం." *(అత్ తౌబా: 111)*

"విశ్వాసుల్లో ఎలాంటి బలమైన కారణం లేకుండా ఇంట్లో ఉండిపోయేవారు, దైవ మార్గంలో ధనప్రాణాలు త్యజించి పోరాడేవారు - ఉభయులూ సమానులు కాలేరు. ఇంట్లో ఉండిపోయేవారికన్నా ధనప్రాణాలతో పోరాడే వారికి దేవుడు గొప్ప హోదా, ఔన్నత్యాలు ప్రసాదిస్తాడు. శ్రేయోశుభాలకు సంబంధించిన దైవవాగ్దానం మటుకు అందరికీ వర్తిస్తుంది. కాని ప్రతిఫలం రీత్యా ఇంట్లో ఉండిపోయేవారి కన్నా దైవమార్గంలో పోరాడేవారికి దేవుడు ఎక్కువ ఔన్నత్యభాగ్యం ప్రసాదిస్తాడు. (అంటే) దేవుని దగ్గర అంతస్థులలో, మన్నింపులో, (దైవ) కారుణ్యంలో ఔన్నత్యం లభిస్తుందన్నమాట. దేవుడు గొప్ప క్షమాశీలి, అమిత దయామయుడు." *(అన్‌నిసా: 95-96)*

"విశ్వాసులారా! మిమ్మల్ని దుర్భరమైన (నరక) యాతనల నుండి కాపాడగలిగే వ్యాపార పద్ధతిని గురించి మీకు తెలుపమంటారా? మీరు మనస్ఫూర్తిగా దేవుడ్ని, ఆయన ప్రవక్తను విశ్వసించి ధనప్రాణాలొడ్డి దైవమార్గంలో పోరాడండి. మీరు విషయం గ్రహించగలిగితే అందులోనే మీ శ్రేయస్సు ఉంది. (ఈ ఆదేశాన్ని గనక పాటిస్తే) దేవుడు మీ తప్పుల్ని క్షమించి మిమ్మల్ని సెలయేరులు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. ఆ శాశ్వత స్వర్గవనాలలో మీకు అద్భుతమైన నివాస గృహాలను ప్రసాదిస్తాడు. ఇదే గొప్ప విజయం.

అదీగాక మీరు కోరుతున్న ఇతర వస్తువులు కూడా ఆయన మీకు అనుగ్రహిస్తాడు. అదే దేవుని సహాయం. త్వరలోనే లభించనున్న విజయం. ప్రవక్తా! విశ్వాసులకు ఈ శుభవార్త అందజెయ్యి." *(అస్‌సఫ్: 10-13)*

ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధ సూక్తులు ఇంకా చాలా ఉన్నాయి.

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన ఆయతులన్నీ జిహాద్‌కు సంబంధించినవి. వీటి ద్వారా విశ్వాసుల్ని జిహాద్ కోసం పురికొల్పటం జరిగింది. జిహాద్ వల్ల ఇహలోకంలో, పరలోకంలోనూ ఎలాంటి ప్రయోజనాలు కల్గుతాయో కూడా వివరించటం జరిగింది. అంచేత ఎప్పుడయినా, ఎక్కడయినా దైవవిరోధులతో యుద్ధం చేయవలసిన పరిస్థితులు ఆసన్నమయితే ముస్లింలు వెనుకంజ వేయరాదు. ఇస్లాం ఔన్నత్యం, ముస్లింల గౌరవప్రతిష్ఠలు జిహాద్‌లోనే ఉమిడి ఉన్నాయన్న సంగతిని వారు గ్రహించాలి. ముస్లింలు ధర్మయుద్ధ పతాకాన్ని ఎగురవేసినన్నాళ్ళూ ప్రపంచంలో నలువైపులా వారి కీర్తిప్రతిష్ఠలు ఇనుమడించాయి. వారి సంస్కృతీ నాగరికతలు ప్రపంచమంతటా చెలామణి అయ్యాయి. కాని ఎప్పుడయితే ముస్లింలు అత్యంత ప్రధానమైన జిహాద్ విధిని విస్మరించారో అప్పట్నుంచే వారికి అవమానాలు మొదలయ్యాయి. నిరుపమాన ముస్లిం సంస్కృతిని ప్రపంచ ప్రజలు ఎంతో చులకనభావంతో చూడటం మొదలుపెట్టారు.

నేడు ప్రపంచంలో ముస్లింలు ధక్కామొక్కీలు తింటూ బ్రతుకుతున్నారు. ఒకప్పుడు ప్రపంచాన్ని ఏలిన తమ సంస్కృతిని తాము స్వయంగా నిర్లక్ష్యం చేసుకుంటున్నారు. దాన్ని అదనుగా చేసుకొని వైరిజాతులు ముస్లిం సంస్కృతిని సమూలంగా తుడిచి పెట్టాలని చూస్తున్నాయి. నేడు యావత్తు ముస్లిం సమాజం అవమానాలు, పరాభవాల వెల్లువలో కొట్టుకు పోతోంది. అయినప్పటికీ ముస్లింలు అందులో నుండి బయటపడటానికిగాని, తమ పూర్వపు వైభవాన్ని తిరిగి సంపాదించుకోవటానికిగాని ఎలాంటి ప్రయత్నాలూ చేయటం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. దానికోసం ఎంతో శ్రమపడాల్సి వస్తుంది. వ్యయప్రయాస లకు ఓర్చుకోవలసి వస్తుంది. ఎండనకా, వాననకా ఎల్లప్పుడూ ధర్మంకోసం పాటుపడవలసి వస్తుంది. అవసరమైతే తమ ధనప్రాణాలను సయితం ధర్మోన్నతి కోసం ధారపోయవలసి ఉంటుంది. కాని సౌలభ్యాలకు అలవాటుపడి, విలాసాల వలలో చిక్కుకున్న నేటి ముస్లిం సమాజం ఈ పనులు చేయటానికి సిద్ధంగా లేదు. అలాగే ముస్లిం దేశాల ప్రభుత్వాలు కూడా ఎలాంటి పౌరుషం లేకుండా వెధవాయి పాత్రను పోషిస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే స్వయంగా ముస్లిం దేశాలే ఇస్లాం పట్ల శత్రుత్వాన్ని పెంచుకుంటున్నాయి. అందుకే దైవవిరోధుల ఆగడాలకు అడ్డూ ఆపూ లేకుండా పోతోంది. వారు ముస్లింల జీవితాలను దుర్భరం చేస్తున్నారు. వాళ్ళ నోళ్ళను నొక్కిపెడుతున్నారు. ఇంత జరుగుతున్నా కూడా నేడు ముస్లిం సమాజం నిమ్మకు

నీరెత్తినట్లు చూస్తూ ఊరుకుంటున్నదేకాని కనీసం ఆత్మరక్షణ కోసం కూడా ఎలాంటి ప్రయత్నాలు చేయటం లేదు. ఒకవైపు జియోనిస్టు లాబీలు, క్రైస్తవ శక్తులు తమ కుయుక్తులతో, కుటిల పన్నాగాలతో ఇస్లాం పునాదుల్ని పెకిలించటానికి ప్రయత్నిస్తుంటే మరో వైపు ముస్లిం దేశాల అధినేతలు భోగమేరా జీవితమంటూ జల్సాలు చేసుకుంటున్నారు. అంతేకాదు, యూదక్రైస్తవ శక్తులకు దాసోహమంటూ తమ దేశాల్లో మిగిలివున్న ఇస్లామీయ చిహ్నాలను కూడా రూపుమాపటానికి ప్రయత్నిస్తున్నారు.

ఇలాంటి ఉపద్రవభరితమైన పరిస్థితుల్లో మొత్తం ప్రపంచంలో వ్రేళ్ళపై లెక్కించగల కొన్ని సంస్థలు, సంఘాలు మాత్రమే ఇస్లాం ధర్మ ఔన్నత్యం కోసం విడివిడిగా ప్రయత్నాలు జరుపుతున్నాయి. కాని అంతర్జాతీయ దైవవిరోధులందరూ జట్టుకట్టి తమ శక్తియుక్తులన్నిటినీ కూడగట్టుకొని రంగంలోకి దిగినప్పుడు వారిని ఎదుర్కోవటానికి ఈ కొన్ని సంస్థలు ఏం చేయగలవు? అయితే "దేవుడు తలచుకుంటే ఈ కొన్నిసంస్థలే ధర్మవిరోధ శక్తుల పీచమణచ గలవు. ఆయన చిన్నచిన్న అబాబీల్ పక్షులతో ఏనుగుల సైన్యాలను సయితం మట్టికరిపించ గలడు. ముస్లింలు తమ కండబలంతో కొండల్ని కూడా పిండిచేయగలరు" అని మీరనవచ్చు. కాని అవన్నీ దేవుని మహిమలు. దేవుడు తాను తలచినప్పుడే వాటిని ఉనికిలోకి తెస్తాడు. ఆ మహిమల కోసం-నిర్లిప్తంగా- ఎదురు చూస్తూ, గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవట మయితే, సమంజసం కాదుకదా! ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోయే బదులు ముస్లింలు తమంతట తాము వ్యక్తిగతంగా, సామూహికంగా ధర్మోన్నతి కోసం పాటుపడాలి.

وأَمَّا الأَحاديثُ في فضلِ الجهادِ فأكثرُ من أَنْ تُحصَرَ، فمِنْ ذٰلكَ:

జిహాద్ గొప్పదనానికి సంబందించిన హదీసులు కూడా లెక్కలేనన్నివి ఉన్నాయి. వాటిలో కొన్నిటిని క్రింద పేర్కొనటం జరుగుతోంది.

١٢٨٦ ـ عَنْ أبي هُريرَةَ رَضِيَ اللهُ عَنْـهُ قـالَ: سُئِـلَ رسـولُ الله ﷺ: أَيُّ الأعمـالِ أَفْضَـلُ؟ قَـالَ: «إيمـانٌ بـالله ورَسولِهِ» قِيلَ: ثمّ مَاذَا؟ قَالَ: «الجِهَادُ في سبيلِ اللهِ» قِيلَ: ثمَّ ماذا؟ قالَ: «حَجٌّ مَبرُورٌ» متفقٌ عليهِ.

1286. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)ను అత్యంత శ్రేష్ఠమైన ఆచరణ ఏదని అడగటం జరిగింది. అందుకాయన దేవుణ్ణి, దైవప్రవక్తను విశ్వసించటం అని చెప్పారు. ఆ తర్వాత ఏది అని అడిగితే, 'దైవమార్గంలో జిహాద్ చేయటం' అని చెప్పారు. ఆ తర్వాత ఏదని అడిగితే, అప్పుడాయన, 'హజ్జె మబ్రూర్ (స్వీకృతికి నోచుకున్న హజ్‌యాత్ర)' అని సమాధానమిచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసు ఇంతకుముందు మూడో అధ్యాయంలో కూడా వచ్చింది. ఈ సందర్భంగా మనం గమనించవలసిన విషయమేమిటంటే వివిధ హదీసుల్లో వివిధ రకాల కర్మల్ని, ఆచరణల్ని శ్రేష్ఠమైనవిగా పేర్కొనటం జరిగింది. ఒక హదీసులో దేవుణ్ణి, దైవప్రవక్తను విశ్వసించటం శ్రేష్ఠమైన ఆచరణగా పేర్కొనబడితే మరో హదీసులో బీదసాదలకు అన్నం పెట్టడం శ్రేష్ఠమైన ఆచరణగా పరిగణించబడింది. ఇంకో హదీసులో తోటి ముస్లింలను బాధించకుండా ఉండటం అత్యంత శ్రేష్ఠమైన ఆచరణగా చెప్పబడింది. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ఒకే ప్రశ్నకు వేర్వేరు సమాధానాలివ్వటానికి అనేక కారణాలున్నాయి. ఆయన పరిస్థితి, సందర్భాన్నిబట్టి ఆదేశాలిచ్చేవారు. ఒక్కోసారి ఎదుటి వ్యక్తి మనస్తత్వాన్ని, నైతిక స్థితిని దృష్టిలో పెట్టుకొని కూడా ఆయన సమాధానాలిచ్చేవారు.

2) నిఘంటువు పరంగా 'హజ్' అంటే ఎక్కడికయినా వెళ్ళటానికి నిశ్చయించుకోవటం అని అర్థం. షరీఅత్‌లో హజ్‌యాత్రా విధులను నిర్వర్తించే ఉద్దేశ్యంతో దైవగృహమైన కాబా దగ్గరకు వెళ్ళటానికి నిశ్చయించుకోవటాన్ని 'హజ్' అంటారు. 'మబ్రూర్' అనే పదం బిర్ర్ అనే మూలపదం నుండి వచ్చింది. బిర్ర్ అంటే విధేయత చూపటం అని అర్థం. ఎలాంటి అవిధేయతకు, పాపకార్యానికీ పాల్పకుండా చిత్తశుద్ధితో చేయబడిన హజ్‌యాత్ర అని ఇక్కడ దానిభావం.

١٢٨٧ ـ وَعَنِ ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يَا رسُولَ اللهِ! أيُّ العَمَلِ أَحَبُّ إلى اللهِ تَعَالَى؟ قَالَ: «الصَّلاةُ عَلى وَقْتِهَا» قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قالَ: «برُّ الوَالدَيْنِ» قُلْتُ: ثُمَّ أيٌّ؟ قَالَ: «الجهَادُ في سَبِيلِ اللهِ» متفقٌ عليهِ.

1287. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఓసారి నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను- "దేవునికి అత్యంత ప్రియమైన ఆచరణ ఏది?" అని. అందుకాయన 'వేళకు నమాజ్ చేయటం' అని చెప్పారు. నేను "ఆ తర్వాత ఏది?" అని అడిగాను 'తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించటం' అని చెప్పారు. నేను మళ్ళీ, 'ఆ తర్వాత ఏది?' అని అడిగాను. అందుకాయన 'దైవమార్గంలో జిహాద్ చేయటం' అని సమాధానమిచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు గురించి ఇమామ్ ఖుర్తుబీ (రహ్మాలై) ఇలా వ్యాఖ్యానిస్తున్నారు: నమాజ్ ఏమంత కష్టమైన పనికాదు. పైగా నమాజ్ చేస్తే చాలా పుణ్యం లభిస్తుంది. ఈ విషయం తెలిసి కూడా ఎవరయినా ఏ కారణమూ లేకుండా వేళకు నమాజ్ చేయకుండా ఎగవేస్తే, అలాంటి మనిషి ఇతర మంచిపనులయినా చేస్తాడని మనం ఆశించలేము. అదే విధంగా తల్లిదండ్రులకు తన మీద అందరికంటే ఎక్కువ హక్కు ఉంటుందని తెలిసికూడా వారిపట్ల మంచిగా మెలగనివాడు ఇతరులపట్ల మంచిగా మెలుగుతాడన్న నమ్మకం ఏముంటుంది? అలాగే ధర్మవిరోధులు ఇస్లాం పట్ల శత్రుత్వానికి పూనుకున్నప్పుడు వారితో యుద్ధం చేయటానికి వెనుకంజ వేసినవాడు సమాజంలో జరిగే పాపకార్యాలకు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతాడన్న నమ్మకం ఏమిటి? (ఇబ్నె అల్లాన్).

١٢٨٨ ـ وَعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عنهُ قَالَ: قُلْتُ يا رَسُولَ اللهِ! أَيُّ العَمَلِ أَفضَلُ؟ قَالَ: «الإِيمَانُ بِاللهِ، وَالجِهَادُ في سَبِيلِهِ» مُتفقٌ عليهِ.

1288. హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను, '(కర్మల్లో) ఏ కర్మ గొప్పది?' అని అడిగాను. అందుకాయన సమాధానమిస్తూ, 'అల్లాహ్‌ను విశ్వసించటం, ఆయన మార్గంలో జిహాద్ చేయటం' అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని బానిస విమోచన ప్రకరణం- సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٢٨٩ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عنهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَغَدْوَةٌ في سَبِيلِ اللهِ، أَوْ رَوْحَةٌ، خَيْرٌ مِن الدُّنْيَا وَمَا فِيها» متفقٌ عليهِ.

1289. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక ఉదయం పూట గాని లేదా ఓ సాయంత్రం వేళగాని దైవమార్గంలో నడిస్తే (అందుకు లభించే పుణ్యం) మొత్తం ప్రపంచం, ఇంకా అందులో ఉన్న వాటన్నిటికంటే ఎంతో శ్రేష్ఠమైనది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'గద్వతున్' మరియు 'రౌహతున్' అనే పదాలు ఉపయోగించ బడ్డాయి. ఉదయం పూటగాని, సాయంత్రం పూటగాని నడవటం అని ఆ పదాలకు అర్థం. ఇక్కడ అవి దైవమార్గంలో పోరాటం చేసే ఉద్దేశ్యంతో నడవటం అనే అర్థంలో వాడబడ్డాయి. ఈ ప్రపంచం, ఇందులో ఉన్న సకల ఐశ్వర్యాలు, సిరిసంపదలన్నీ కూడా ఏదో ఒకనాడు నశించి పోయేవే. కాని దైవమార్గంలో చేయబడిన ఆ సత్కర్మ మాత్రం ఎన్నటికీ నశించిపోకుండా ఉంటుంది. అందుకే ఆ కర్మ యావత్ప్రపంచం, ప్రపంచంలో ఉన్న వస్తువులన్నింటి కంటే శ్రేష్ఠమైనదని చెప్పటం జరిగింది.

١٢٩٠ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَتَى رَجُلٌ رَسُولَ اللهِ ﷺ، فَقَالَ: أَيُّ النَّاسِ أَفْضَلُ؟ قَالَ: «مُؤْمِنٌ يُجَاهِدُ بِنَفْسِهِ وَمَالِهِ في سَبِيلِ اللهِ» قال: ثُمَّ مَنْ؟ قَالَ: «مُؤْمِنٌ في شِعْبٍ مِنَ الشِّعَابِ يَعْبُدُ اللهَ، وَيَدَعُ النَّاسَ مِنْ شَرِّهِ» متفقٌ عليهِ.

1290. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఆయన్ని, 'ప్రజలందరిలోకెల్లా ఉత్తముడెవడు?' అని అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ, 'దైవమార్గంలో తన ధనప్రాణాలతో సహా పోరాడే విశ్వాసి' అని చెప్పారు. ఆ వ్యక్తి మళ్ళీ, 'ఆ తర్వాత ఉత్తముడు ఎవడు?' అని అడిగాడు. అందుకాయన, 'ఏదయినా పర్వత కనుమల్లోకెళ్ళి దేవుణ్ణి ఆరాధించుకుంటూ ప్రజలకు తనవల్ల కీడు కలగకుండా జాగ్రత్తపడే వ్యక్తి' అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'బాబుల్ అజ్‌లా'లో కూడా వచ్చింది. దీని ద్వారా బోధపడేదేమిటంటే జనవాసాల్లో కల్లోల భరితమైన వాతావరణం నెలకొని ఉండి, ధర్మాన్ని ఆచరించటమే కష్టమైపోయినప్పుడు ప్రజలు తమ ధర్మాన్ని, విశ్వాసాలను కాపాడుకోవటం కోసం, ధర్మాదేశాలను నెరవేర్చటం కోసం జనవాసాలకు దూరంగా కొండల్లో, అడవుల్లోకెళ్ళి నివసించటం మంచిది. కల్లోల పరిస్థితుల్లో అది కూడా గొప్ప కర్మగానే పరిగణించబడుతుంది.

١٢٩١ ـ وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «رِباطُ يَوْمٍ في سَبيلِ اللهِ خَيْرٌ مِنَ الدُّنْيا وَمَا عَلَيْهَا، وَمَوْضِعُ سَوْطِ أَحَدِكُمْ مِنَ الجَنَّةِ خَيْرٌ مِنَ الدُّنْيَا وَمَا عَلَيْهَا، والرَّوْحَةُ يَرُوحُها العَبْدُ في سَبيلِ اللهِ تَعالى، أَوِ الغَدْوَةُ، خَيْرٌ مِنَ الدُّنْيَا وَمَا عَلَيْهَا» متفقٌ عليه.

1291. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుని మార్గంలో (ఇస్లామీయ రాజ్య) సరిహద్దు మీద ఒకరోజు కాపలా కాయటం (వల్ల లభించే పుణ్యం) మొత్తం ప్రపంచం, ప్రపంచంలో ఉన్న వస్తువులన్నిటికంటే ఎంతో శ్రేష్ఠమైనది. మీలో ఎవరి కయినా స్వర్గంలో ఒక కొరడా (పొడవంత) స్థలం లభించటం (కూడా చాలా గొప్ప విషయమే. ఎందుకంటే అది) మొత్తం ప్రపంచం, ప్రపంచంలో ఉన్న వస్తువులన్నిటికంటే ఎంతో శ్రేష్ఠమైనది. అదే విధంగా ఒక ఉదయమో లేక ఒక సాయంత్రమో దాసుడు దైవమార్గంలో (జిహాద్ నిమిత్తం) నడవటం కూడా మొత్తం ప్రపంచం ఇంకా అందులో ఉన్న వస్తువులన్నిటికంటే ఎంతో శ్రేష్ఠమైనది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)

١٢٩٢ ـ وَعَنْ سَلْمَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «رِباطُ يَوْمٍ وَلَيْلَةٍ خَيْرٌ مِنْ صِيَامِ شَهْرٍ وَقِيَامِهِ، وَإِنْ مَاتَ فِيهِ جَرَى عَلَيْهِ عَمَلُهُ الَّذي كانَ يَعْمَلُ، وَأُجْرِيَ عَلَيْهِ رِزْقُهُ، وَأَمِنَ الفَتَّانَ» رواهُ مُسلمٌ.

1292. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సల్మాన్ (రజి) తెలియజేశారు: సరిహద్దు మీద ఒక పగలు ఒక రేయి కాపలా కాయటం, ఒక నెలపాటు ఉపవాసాలు పాటించటం మరియు రాత్రిళ్ళు జాగారం చేసి నమాజులు

చేయడం కన్నా గొప్ప పని. ఒకవేళ ఆ విధంగా కాపలా కాసేవాడు గనక ఆ సమయంలో మరణిస్తే, అంతవరకూ అతను చేస్తూ ఉండిన సత్కార్యం, ఆపై కూడా కొనసాగుతూనే ఉంటుంది. (అంటే అతనికి దాని పుణ్యం చేరుతూ ఉంటుంది). అతనికి తన (స్వర్గ) ఉపాధి కూడా లభించటం మొదలవుతుంది. (అంతేకాదు) అతను పరీక్షకు గురిచేసేవారి నుండి కూడా సురక్షితంగా ఉంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏ ధర్మ యోధుడయినా ఇస్లామీయ రాజ్యసరిహద్దు మీద కాపలా కాస్తూ మరణిస్తే, అతను సహజ మరణానికి గురైనా లేక శత్రువుల చేత చంపబడినా సరే; తన జీవితంలో చేసుకున్న సత్కర్మల మూలంగా ప్రళయం వరకూ అతని కర్మల జాబితాలో పుణ్యాలు వ్రాయబడుతూనే ఉంటాయి. అంతేకాదు ఇతర అమరవీరుల (షహీదుల)కు మాదిరిగా ఇతనికి కూడా స్వర్గం నుండి ఆహారం లభిస్తూ ఉంటుంది.

ఇకపోతే పరీక్షకు గురిచేసేవారంటే సమాధిలో మృతుణ్ణి ప్రశ్నలడిగే దైవదూతలన్నమాట. నిజానికి దైవదూతలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పటం కూడా ఓ పెద్ద పరీక్షే. మరణించిన ప్రతి మనిషీ ఆ పరీక్షకు గురికావలసి ఉంటుంది. అయితే విశ్వాసులు మాత్రం ఆ దశను చాలా సులభంగా దాటుకొని వెళ్లిపోతారు. దైవకృపతో వారు ఆ దైవదూతలకు సరైన సమాధానం చెప్పగలుగుతారు.

١٢٩٣ ـ وعَنْ فَضَالَةَ بنِ عُبَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ، أنَّ رَسُولَ الله ﷺ قَالَ: «كُلُّ مَيِّتٍ يُخْتَمُ عَلى عَمَلِهِ إلَّا المُرَابِطَ في سَبِيلِ اللهِ؛ فَإنَّهُ يَنْمِي لهُ عَمَلُهُ إلى يَوْمِ القِيَامَةِ، وَيُؤَمَّنُ من فِتْنَةِ القَبْرِ» رواهُ أبو

1293. హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: మరణించిన ప్రతి మనిషి ఆచరణల పరంపర అతని మరణంతోనే ముగిసిపోతుంది. కాని దైవమార్గంలో సరిహద్దు మీద

داودَ، والترمذيُّ وقالَ: حديثٌ حَسَنٌ صحيحٌ.

కాపలా కాసే యోధుని ఆచరణలు మాత్రం ప్రళయం వరకూ కొనసాగుతాయి (అప్పటివరకూ అతనికి వాటి పుణ్యం లభిస్తునే ఉంటుంది). ఇంకా అతను సమాధి పరీక్షల నుండి కూడా సురక్షితంగా ఉంటాడు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని జిహాద్ ఘనత అధ్యాయాలు)

١٢٩٤ ـ وَعَنْ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «رِباطُ يَوْمٍ في سَبِيلِ اللهِ خَيْرٌ مِنْ أَلْفِ يَوْمٍ فِيما سِوَاهُ مِنَ المَنَازِلِ» رواهُ الترمذيُّ وقالَ: حديثٌ حَسَنٌ صَحيحٌ.

1294. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉస్మాన్ (రజి) తెలియజేశారు: దైవ మార్గంలో సరిహద్దు మీద ఒకరోజు కాపలా కాయటం ఇతరచోట్ల వెయ్యి రోజులు కాపలా కాయటం కంటే చాలా గొప్ప పని.

(తిర్మిజీ-హసన్-సహీహ్)

(సునన్ తిర్మిజీలోని జిహాద్ ఘనత అధ్యాయం)

١٢٩٥ ـ وَعَنْ أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «تَضَمَّنَ اللهُ لِمَنْ خَرَجَ في سَبِيلِه، : لا يُخْرِجُهُ إلَّا جِهَادٌ في سَبِيلي، وَإيمانٌ بي وَتَصْدِيقٌ بِرُسُلي؛ فهوَ ضامنٌ عليَّ أن أُدخِلَهُ

1295. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తన మార్గంలో (యుద్ధం చేసే ఉద్దేశ్యంతో) బయలుదేరే వ్యక్తి బాధ్యతను (స్వయంగా) దేవుడే తీసుకుంటున్నాడు. ఆయన ఇలా అంటున్నాడు: "ఈ దాసుడు నా మార్గంలో జిహాద్ చేయాలన్న ఉద్దేశ్యంతో నా మీద విశ్వాసంతో,

الجَنَّةَ، أَوْ أُرْجِعَهُ إِلى مَنْزِلِهِ الَّذي خَرَجَ مِنْهُ بما نَالَ مِنْ أَجْرٍ، أَوْ غَنِيمَةٍ. وَالَّذي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ ما مِنْ كَلْمٍ يُكْلَمُ في سَبيلِ اللهِ إِلَّا جاءَ يَوْمَ القِيَامَةِ كَهَيْئَتِهِ يَوْمَ كُلِمَ: لَوْنُهُ لَوْنُ دَمٍ، وَرِيحُهُ رِيحُ مِسْكٍ. وَالَّذي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَوْلَا أَنْ أَشُقَّ عَلى المُسْلِمِينَ مَا قَعَدْتُ خِلافَ سَرِيَّةٍ تَغْزُو في سَبيلِ اللهِ أَبَداً، وَلكِنْ لا أَجِدُ سَعَةً فَأَحْمِلَهُمْ وَلا يَجِدُونَ سَعَةً، وَيَشُقُّ عَلَيْهِمْ أَنْ يَتَخَلَّفوا عَنِّي. وَالَّذي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ، لَوَدِدْتُ أَن أَغْزوَ في سَبيلِ اللهِ، فَأُقْتَلَ، ثُمَّ أَغْزُوَ، فَأُقتلَ، ثُمَّ أَغْزُوَ فَأُقتلَ» رواهُ مُسلمٌ وروى البخاريُّ بَعْضَهُ. «الكَلْمُ»: الجرْحُ.

ఇంకా నా ప్రవక్తల్ని ధృవీకరించి నందువల్లనే (యుద్ధం కోసం) బయలుదేరాడు. కనుక ఇతని పూచీ నాది. ఇతణ్ణి నేను స్వర్గానికయినా పంపిస్తాను, లేదా అతను సంపాదించు కున్న పుణ్యంతోపాటు లేక విజయ ప్రాప్తితోపాటు అతణ్ణి అతని ఇంటికి చేరుస్తాను."

ఎవరి గుప్పెట్లోనయితే ఈ ముహ మ్మద్ ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను: దైవమార్గంలో క్షత గాత్రుడైన వ్యక్తి ప్రళయదినాన (దేవుని సన్నిధికి) వచ్చినప్పుడు అతనికి ఆ రోజే గాయాలైనట్లు (శరీరం నుండి నెత్తు రోడుతూ ఉంటుంది). దాని రంగు రక్తపు రంగులాగానే ఉంటుంది. కాని వాసన మాత్రం కస్తూరి సువాసనలా పరిమళాలు వెదజల్లుతూ ఉంటుంది.

ఎవరి గుప్పెట్లోనయితే ఈ ముహ మ్మద్ ప్రాణముందో ఆయన సాక్షిగా నేనీమాట చెబుతున్నాను: ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కొంటారనే భయమే గనక నాకు లేకుంటే నేను దైవమార్గంలో యుద్ధం కోసం బయలు దేరే ఏ సైనిక దళాన్నీ విడిచిపెట్టి వెనుక ఉండిపోయేవాణ్ణికాను. అన్నిటిలో పాల్గొనేవాణ్ణి. కాని ప్రజలందరికీ వాహ నాలు సమకూర్చే స్తోమత నాకు లేదు.

ఆఖరికి వారికి కూడా ఆ స్తోమత లేదు. అదీగాక యుద్ధంలో నేను ముందుండి తాము వెనుక ఉండిపోవటాన్ని కూడా వారు భరించలేరు.

ఎవరి గుప్పెట్లోనయితే ఈ ముహమ్మద్ ప్రాణముందో ఆయన్ని సాక్షిగా ఉంచి నేనీ మాట చెబుతున్నాను: నేను జిహాద్ చేస్తూ చంపబడాలనీ తిరిగి బ్రతికి జిహాద్ చేస్తూ చంపబడాలనీ మళ్ళీ బ్రతికి మళ్ళీ జిహాద్ చేస్తూ చంపబడాలని ఎంతో కుతూహలంగా ఉంది నాకు.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇహలోకంలో శత్రువులతో పోరాడుతూ క్షతగాత్రులైన ధర్మయోధులు ప్రళయ దినాన తిరిగి అదే స్థితిలో లేపబడతారు. వారికి ఆ రోజే గాయాలయినట్లు వారి శరీరం నెత్తురోడుతూ ఉంటుంది. అందులోనుంచి కస్తూరి పరిమళాలు గుభాళిస్తూ ఉంటాయి. దాంతో హష్ర్ మైదానంలో ఉండేవారందరి ముందు వారి ఘనతా విశిష్ఠతలు ఇనుమడిస్తాయి.

١٢٩٦ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «ما مِنْ مَكلومٍ يُكْلَمُ في سَبيلِ اللهِ إِلَّا جَاءَ يَوْمَ القِيَامَةِ، وَكَلْمُهُ يَدْمَى: اللَّوْنُ لونُ دَمٍ، وَالرِّيحُ رِيحُ مِسْكٍ» متفقٌ عليهِ.

1296. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవమార్గంలో క్షతగాత్రుడైన వ్యక్తి ప్రళయదినాన వచ్చినప్పుడు అతని గాయాల నుండి నెత్తురోడుతూ ఉంటుంది. దాని రంగు రక్తపు రంగులోనే ఉంటుంది. అయితే దాని వాసన మాత్రం కస్తూరి వాసన లాగుంటుంది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జబాయెహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٢٩٧ ـ وَعَنْ مُعَاذٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِي ﷺ قَالَ: «مَنْ قاتَلَ في سَبيلِ اللهِ مِن رَجلٍ مُسلِمٍ فُواقَ نَاقةٍ وَجَبَتْ له الجَنَّةُ، وَمَنْ جُرِحَ جُرْحاً في سَبيلِ اللهِ أَوْ نُكِبَ نكبَةً؛ فَإِنَّهَا تجيءُ يَوْمَ القِيَامَةِ كَأَغزَرِ ما كَانَتْ: لَوْنُها الزَّعْفَرَانُ، وَرِيحُهَا كالمِسْكِ». رواهُ أبو داودَ، والترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ صحيحٌ.

1297. హజ్రత్ ముఆజ్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే దైవ మార్గంలో ఒంటె పాలు రెండోసారి పితకటానికి పట్టేంతసేపు యుద్ధం చేస్తారో వారికి తప్పకుండా స్వర్గం లభిస్తుంది. దైవమార్గంలో పోరాడే వ్యక్తికి ఏదయినా గాయమయితే లేదా గీసుకుపోతే ప్రళయ దినాన ఆ గాయం లేక గీత చాలా పెద్దదయిపోతుంది. దాని రంగు కాషాయపురంగులో ఉంటుంది. దాని వాసన కస్తూరి వాసనలా ఉంటుంది. *(అబూదావూద్, తిర్మిజీ-హసన్)*

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'ఫువాఖ్' అనే పదం వచ్చింది. ఒకసారి ఒంటె పాలుపితికిన తర్వాత నుంచి రెండోసారి పాలు పితకటానికి మధ్య కాలాన్ని ఫువాఖ్ అని అంటారు. సాధారణంగా ఆ వ్యవధి చాలా తక్కువగా ఉంటుంది. అందుకే దైవమార్గంలో కొంతసేపు యుద్ధం చేయటం కూడా చాలా గొప్పకార్యమని తెలియజేయటానికి ఆ వ్యవధిని ఇక్కడ పేర్కొనటం జరిగింది. ఆ కాసేపు జిహాద్ చేసినా స్వర్గం లభిస్తుందని చెప్పబడింది. అయితే దానికి ధర్మయోధునిలో చిత్తశుద్ధి ఉండాలి. అంతేకాకుండా అతను ఘోరపాపాలకు పాల్పడనివాడయి, తోటి మానవుల హక్కుల్ని కొల్లగొట్టనివాడయి ఉండాలి. అప్పుడే అతనికి ఈ హదీసు సార్థకత వహిస్తుంది.

١٢٩٨ ـ وَعَنْ أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: مَرَّ رَجُلٌ مِنْ أَصْحَابِ رَسُولِ اللهِ ﷺ، بِشِعْبٍ فيهِ عُيَيْنَةٌ مِن مَاءٍ عَذبَةٍ؛ فَأَعْجَبَتْهُ، فَقَالَ: لو اعتزَلتُ النَّاسَ فَأَقَمْتُ

1298. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త సహచరుల్లో ఒకాయన ఒక కనుమ గుండా వెళుతూ అక్కడవున్న ఓ చిన్న మంచినీళ్ళ కొలను చూసి ముగ్ధుడై, "ఆహా! నేను జన వాసానికి దూరంగా ఇక్కడ నివాసం ఏర్పరచుకుంటే ఎంత బాగుంటుంది!

في هذا الشِّعْبِ، ولَنْ أَفعَلَ حَتى أَسْتاذِنَ رَسُولَ اللهِ ﷺ، فذكرَ ذلكَ لِرسُولِ اللهِ ﷺ: فَقَالَ: «لا تفعلْ، فإنَّ مُقامَ أَحَدِكُمْ في سَبيلِ اللهِ أَفضَلُ مِنْ صَلاتِهِ في بَيتِهِ سَبْعِينَ عَاماً، أَلا تُحِبُّونَ أَنْ يَغْفِرَ اللهُ لكُمْ وَيُدْخِلَكُمُ الجَنَّةَ؟ اغزُوا في سبيلِ اللهِ، مَنْ قَاتَلَ في سَبيلِ اللهِ فُوَاقَ نَاقَةٍ وَجَبَتْ له الجَنَّةُ» رواهُ الترمذيُّ وَقَالَ: حديثٌ حَسَنٌ. «والفُوَاقُ»: مَا بَيْنَ الحَلْبَتَيْنِ.

ఏమయినప్పటికీ దైవప్రవక్త (సల్లం) అనుమతి లేకుండా నేను ఆ పని చేయకూడదు" అని అనుకున్నారు.

ఎట్టకేలకు దైవప్రవక్త (సల్లం) ముందు ఆ విషయం ప్రస్తావించబడింది. అప్పుడాయన దాన్నుండి వారిస్తూ, "అలా చేయకు, ఎందుకంటే దైవ మార్గంలో (జిహాద్ చేస్తూ) ఉండటం ఇంట్లో డెబ్భై సంవత్సరాలపాటు నమాజ్ చేయటం కంటే ఎంతో శ్రేష్ఠ మైన పని. దేవుడు నిన్ను మన్నించి స్వర్గానికి పంపాలని నీవు కోరుకోవటం లేదా? (అందువల్ల) దైవమార్గంలో యుద్ధం చేస్తూ బ్రతుకు. ఎవరయితే దైవమార్గంలో ఒంటె పాలు రెండోసారి పితకటానికి పట్టేంతసేపు యుద్ధం చేస్తారో వారికి తప్పకుండా స్వర్గం లభిస్తుంది" అని ఉపదేశించారు.

(తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని జిహాద్ ఘనత ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసు దైవమార్గంలో యుద్ధం చేయటం యేళ్ళ తరబడి నఫిల్ నమాజులు చేయటం కన్నా ఎంతో గొప్ప పుణ్యకార్యమని చెబుతోంది. నిజమే! నమాజ్ చేయటం వల్ల దాని ప్రయోజనం నమాజ్ చేసే వ్యక్తికే పరిమితమయి ఉంటుంది. కాని జిహాద్ వల్ల ధర్మోన్నత్యం ఇనుమడిస్తుంది. శత్రువుల్ని ఇస్లామీయ రాజ్యసరిహద్దుల నుండి పారద్రోలటం జరుగుతుంది. దానివల్ల దేశప్రజలందరూ ప్రయోజనం పొందగలుగుతారు.

2) దైవప్రవక్త సహచరులు తమ నాయకుడయిన ప్రవక్త అనుమతి లేకుండా ఏ పనీ చేసేవారు కాదు.

١٢٩٩ ـ وَعَنْهُ قَالَ: قِيلَ: يا رَسُولَ اللهِ! ما يَعْدِلُ الجِهَادَ في سَبيلِ اللهِ؟ قَالَ: «لا تَسْتَطِيعُونَهُ» فَأَعادُوا عليهِ مَرَّتَيْنِ أو ثَلاثاً كُلُّ ذلكَ يقول: «لا تَستَطِيعُونَه!» ثُمَّ قالَ: «مَثَل المُجَاهِدِ في سَبيلِ اللهِ كَمَثَلِ الصَّائمِ القَائمِ القَانِتِ بآياتِ اللهِ لا يَفْتُرُ مِنْ صَلاةٍ، ولا صِيامٍ، حَتى يَرجِعَ المجَاهِدُ في سَبيلِ اللهِ» متفقٌ عليه. وهذا لفظ مسلم. وفي روايةِ البخاريِّ، أنَّ رَجلاً قَالَ: يا رَسُولَ اللهِ! دُلَّني عَلى عَمَلٍ يَعْدِلُ الجِهَادَ؟ قالَ: «لا أجدهُ» ثمَّ قال: «هَلْ تَستَطِيعُ إذا خَرَجَ المُجَاهِدُ أن تَدخُلَ مَسجدَكَ فَتَقُومَ وَلا تَفتُرَ، وَتَصُومَ ولا تُفطِرَ؟» فَقَالَ: ومَنْ يستطِيعُ ذٰلكَ؟!

1299. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం)ను "దైవమార్గంలో యుద్ధం చేయటానికి సమానమైన ఆచరణ ఏదయినా ఉందా?" అని అడగటం జరిగింది. దానికాయన "(ఉంది) కాని దాన్ని మీరు ఆచరించలేరు" అని అన్నారు. సహచరులు రెండు మూడు సార్లు అడిగారు, "అసలు అలాంటి ఆచరణ ఉందా?" అని. ప్రతిసారీ ఆయన "దాన్ని మీరు ఆచరించలేరు" అనే సమాధానం ఇస్తూపోయారు. చివరగా ఆయన ఇలా అన్నారు:

దైవమార్గంలో పోరాడే యోధుని ఉపమానం అలుపెరగకుండా ఉపవాసాలు పాటించే ఉపవాసి, రాత్రిళ్లు జాగారం చేసి నిర్విరామంగా నమాజులు చేస్తూ, దేవుని సూక్తుల్ని పాటించేవాడి లాంటిది. దైవమార్గంలో యుద్ధం చేయటానికి వెళ్ళిన యోధుడు ఇంటికి తిరిగొచ్చేవరకు అతను ఆ వ్రతాన్ని కొనసాగిస్తూనే ఉంటాడు. *(బుఖారీ-ముస్లిం, వాక్యాలు ముస్లింవి.)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)ను "దైవప్రవక్తా! దైవమార్గంలో యుద్ధానికి (జిహాద్‌కు) సమానమైన ఆచరణ గురించి తెలుపగలరా?" అని

అడిగాడు. అందుకాయన, "నాకయితే అలాంటి ఆచరణ ఏదీ తోచటం లేదు" అని అన్నారు. తర్వాత ఆయనే, "ధర్మ యోధుడు యుద్ధం కోసం బయలు దేరగానే నువ్వు మస్జిద్‌లోకి ప్రవేశించి (అతను ఇంటికి తిరిగొచ్చేంతవరకూ) నిర్విరామంగా నమాజులు చేస్తూ, నిరం తరాయంగా ఉపవాసాలు పాటిస్తూ ఉండగలవా?" అని అడిగారు. దానికా వ్యక్తి "అంత శక్తి ఎవరికుంటుంది?" అని అన్నాడు.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక యోధుడు తాను ధర్మయుద్ధంలో పోరాడుతూ ఉన్నంతకాలం పగలు ఉపవాసాలు పాటిస్తూ, రాత్రిళ్లు జాగారం చేసి దైవారాధనలో గడుపుతూ ఉన్నట్లుగా పరిగణించబడతాడు. ఒక ధర్మయోధునికి సమానంగా పుణ్యాన్ని సంపాదించాలంటే ఆ విధంగా రేయింబవళ్లు పరిశ్రమించి దైవారాధన చేయవలసి ఉంటుంది మరి! కాని అది అంత సులభమైన పని కాదు. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే విధుల నిర్వహణ తర్వాత, అత్యవసర సందర్భాల్లో, దైవమార్గంలో యుద్ధం చేయటమనేది అత్యంత గొప్ప ఆచరణ. ఒక ధర్మయోధుడు యుద్ధమైదానంలో సంపాదించగలిగేంత పుణ్యం దైవారాధకుడు కూడా సంపాదించలేడు.

١٣٠٠ ـ وَعَنْـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قَالَ: «مِنْ خَيرِ مَعَاشِ النَّاسِ لَهُم رجُلٌ مُمسِكٌ بِعنَانِ فَرَسِهِ في سَبِيلِ اللهِ، يَطِيرُ عَلى مَتنِهِ كُلَّمَا سَمِعَ هَيعَةً، أَوْ فَزعَةً طَارَ عَلى مَتنِهِ، يَبتَغِي القتلَ أو المَوتَ مَظَانَّهُ،

1300. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ప్రజలం దరిలోకెల్లా అత్యుత్తమ జీవితం ఎవరిదంటే అతను దైవమార్గంలో తన గుర్రపు కళ్ళెం చేతబట్టుకొని దానిపై స్వారీ చేసి మెరుపువేగంతో (అటూ ఇటూ) వెళుతుంటాడు. ఎక్కడినుంచ

أَوْ رَجُلٌ فِي غُنَيْمَةٍ أَوْ شَعَفَةِ مِن هذا الشَّعَفِ أَوْ بَطنِ وادٍ من هذِهِ الأَوديَةِ يُقِيمُ الصَّلاةَ، وَيُؤْتِي الزَّكَاةَ، وَيَعْبُدُ رَبَّهُ حَتَّى يَأْتِيَهُ اليَقِينُ لَيْسَ مِنَ النَّاسِ إِلَّا فِي خَيْرٍ» رواهُ مسلمٌ.

యినా ప్రేలుళ్లు, ఆందోళన కలిగించే శబ్దాలేవయినా వినపడితే మెరుపులా అక్కడికి చేరుకుంటాడు. ఆ విధంగా అతను తాను హతమయ్యే, మరణాన్ని పొందగలిగే స్థలాల్ని వెతుక్కుంటూ ఉంటాడు.

లేక (అత్యుత్తమ జీవితం ఎవరిదంటే) అతను ఏదయినా పర్వత శిఖరంపైకి గాని లేదా ఏదయినా లోయకుగాని కొన్ని మేకల్ని తోలుకొని వెళ్ళి స్థిరపడి పోతాడు. అక్కడే నమాజును స్థాపిస్తాడు. (బీదలకు) జకాత్ ధనం చెల్లిస్తాడు. తన ప్రభువును ఆరాధించు కుంటూ ఉంటాడు. మరణం వరకూ అతను తన జీవితాన్ని అలాగే కొనసాగి స్తాడు. ఆఖరికి మరణ సమయంలో అతను ప్రజలతో మంచి సంబంధా లను కలిగి ఉంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు "ఉపద్రవకాలంలో ఏకాంతాన్ని ఆశ్రయించటం" అనే అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో ధర్మయోధుని గొప్పదనం గురించి చెప్పబడింది. అంతేకాకుండా ఉపద్రవకాలంలో జనవాసాల నుండి వేరుగా ఏకాంత జీవితాన్ని ఆశ్రయించే వ్యక్తి విశిష్ఠతను కూడా వివరించటం జరిగింది. లోకమంతా కల్లోలం వ్యాపించి ధర్మాన్ని ఆచరించటమే దుర్లభమయిపోయినప్పుడు ఏదో ఒక కనుమలోనో, పర్వత శిఖరంపైనో నివాసమేర్పరచుకోవటం లేదా కొన్ని మేకల్ని, గొర్రెల్ని తోలుకొని ఏదో ఒక అడవిలోకి వెళ్ళి ఇస్లామీయ విధుల్ని నిర్వర్తిస్తూ, దైవారాధన చేస్తూ జీవితం గడిపితే కనీసం తమ ధర్మాన్నయినా రక్షించుకున్నవారవుతారు. అదీగాకుండా తమ వల్ల తోటి మానవులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉంటుంది.

١٣٠١ ـ وَعَنْـهُ، أَنَّ رسـولَ اللهِ ﷺ قالَ: «إنَّ في الجَنَّةِ مائَةَ دَرَجَةٍ أَعَدَّهَا اللهُ لِلمُجَاهِدِينَ في سَبيلِ اللهِ ما بَيْنَ الدَّرَجَتَيْنِ كَمَا بَيْنَ السَّمَاءِ وَالأَرْضِ» رواهُ البخاريُّ.

1301. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గంలో వంద అంతస్తులున్నాయి. దేవుడు వాటిని దైవమార్గంలో యుద్ధం చేసేవారి కోసం తయారుచేసి ఉంచాడు. వాటిలోని ఒక్కో అంతస్తు భూమీ ఆకాశమంత విశాలంగా ఉంటుంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీ-జిహాద్ ప్రకరణం)

١٣٠٢ ـ وعَن أَبي سَعيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسُولَ اللهِ ﷺ قَال: «مَنْ رَضِيَ بِاللهِ رَبًّا، وَبالإِسْلامِ دِيناً، وَبِمُحَمَّـدٍ رَسُـولًا، وَجَبَـتْ لَـهُ الجَنَّـةُ» فَعَجِبَ لهَا أبو سَعيدٍ، فَقَالَ أَعِدْها عَلَيَّ يا رَسولَ اللهِ! فَأَعَادَهَا عَلَيْهِ، ثُمَّ قَالَ: «وَأُخْرَى يَرْفَعُ اللهُ بِها العَبْدَ مائَةَ دَرَجَةٍ في الجَنَّةِ، ما بَيْنَ كُلِّ دَرَجَتَيْنِ كمَا بَيْنَ السَّماءِ وَالأَرْضِ» قالَ: وما هِيَ يا رسولَ اللهِ؟

1302. హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) (మాకు హితోపదేశం చేస్తూ) "ఎవరయితే అల్లాహ్‌ను తమ ప్రభువుగా, ఇస్లాంను తమ ధర్మంగా, ముహమ్మద్‌ను తమ ప్రవక్తగా అంగీకరిస్తారో వారికి తప్పకుండా స్వర్గం లభిస్తుంది" అని అన్నారు.

ఆ మాట నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తింది. "దైవప్రవక్తా! ఆ మాట ఇంకోసారి చెప్పండి" అని నేను విన్నవించుకున్నాను. ఆయన అదే మాట మళ్ళీ ప్రస్తావించిన తర్వాత ఇలా అన్నారు: "ఇంకో నత్కార్యం ఉంది. దాన్ని ఆచరించే వారికొరకు దేవుడు స్వర్గంలో వంద అంతస్తుల్ని పెంచుతాడు. వాటిలో ఒక్కో అంతస్తు భూమీ ఆకాశమంత ఉంటుంది."

قال: «الجِهادُ في سَبِيلِ اللهِ، الجِهادُ في سَبِيلِ اللهِ» رواهُ مُسلمٌ.

అది విని నేను "దైవప్రవక్తా! ఆ సత్కార్యం ఏది?" అని అడిగాను. అందుకాయన, "దైవమార్గంలో యుద్ధం చేయటం, దైవమార్గంలో యుద్ధం చేయటం" అని (రెండుసార్లు) అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లిం, పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో మానవులు చేసే సత్కార్యాలకు అనుగుణంగానే స్వర్గంలో వారికి కేటాయించబడే స్థానాలు, తరగతులు నిర్ణయించబడతాయి. స్వర్గంలో అంతులేనన్ని అంతస్తులుంటాయి. వాటిలో వంద అంతస్తులు దైవమార్గంలో పోరాడే యోధునికి లభిస్తాయని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٣٠٣ ـ وَعَنْ أَبي بَكْرِ بنِ أَبي مُوسى الأَشْعَرِيِّ قَالَ: سَمِعْتُ أبي رضِي اللهُ عَنْه، وَهُو بحَضْرَةِ العَدُوِّ، يقول: قَالَ رَسُول اللهِ ﷺ: «إنَّ أَبْوَابَ الجَنَّةِ تَحْتَ ظِلالِ السُّيُوفِ» فَقَامَ رَجُلٌ رَثُّ الهَيْئَةِ فَقَالَ: يَا أَبَا مُوسَى! أَأَنْتَ سمِعْتَ رسولَ اللهِ ﷺ يقولُ هذا؟ قالَ: نَعَمْ؟ فَرَجَعَ إلى أَصْحَابِهِ؛ فَقَالَ: «أَقْرَأُ عَلَيْكُمُ السَّلامَ» ثُمَّ كَسَرَ جَفْنَ سَيْفِهِ فَأَلْقَاه، ثُمَّ مَشَى بسَيْفِهِ إلى العَدُوِّ فَضَرَبَ بِهِ حَتَّى قُتِلَ» رواه مسلمٌ.

1303. అబూబక్ర్ బిన్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం మా నాన్నగారు శత్రువు సమీపంలో నిలబడి, "స్వర్గ ద్వారాలు ఖడ్గఛాయల క్రింద ఉంటాయని దైవప్రవక్త (సల్లం) ప్రవచించారు" అని చెప్పారు. ఆయన్నుంచి నేను ఈ మాట (నా చెవులారా) విన్నాను. ఆ మాట వినగానే ఒక వ్యక్తి లేచాడు. అతని బాహ్యస్థితి ఏమీ బాగాలేదు. అతను మా నాన్నను ఉద్దేశ్యించి, "అబూ మూసా! దైవప్రవక్త (సల్లం) ఈ మాట చెబుతుండగా నువ్వు విన్నావా?" అని అడిగాడు. నాన్న గారు, "ఔను విన్నాన'న్నారు. అంతే ఆ వ్యక్తి అక్కణ్ణుంచి తన సహచరుల దగ్గరకు వెళ్ళి వారికి (వీడ్కోలు)

సలాం చెప్పి ఖడ్గ ఒరను త్రుంచి పడే శాడు. తర్వాత ఖడ్గం తీసుకొని శత్రువు వైపు పరుగెత్తి దాంతో అతని మీద దాడి చేశాడు. అతనితో పోరాడుతూ అమరగతి నొందాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా జిహాద్ గొప్పదనంతోపాటు పూర్వపు తరాల ముస్లింలకు జిహాద్ పట్ల, దైవవాక్కుల పట్ల ఎంతటి దృఢ నమ్మకం ఉండేదో బోధపడుతోంది. ఆ నమ్మకమే వారిని ఇహలోక సుఖసౌఖ్యాలకు బదులు పరలోక సాఫల్యానికి పెద్దపీట వేసేందుకు పురికొల్పింది.

١٣٠٤ ـ وَعَنْ أَبِي عَبْسٍ عبدِ الرَّحمٰنِ بنِ جَبْرٍ رَضِيَ اللهُ عنهُ قالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «ما اغْبَرَّتْ قَدَمَا عَبْدٍ في سَبِيلِ اللهِ فَتَمَسَّه النَّارُ» رواهُ البخاريُّ.

1304. హజ్రత్ అబూ అబ్స్ అబ్దు ర్రహ్మాన్ బిన్ జబ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవమార్గంలో దుమ్ము కొట్టుకున్న దాసుని కాళ్ళకు నరకాగ్ని అంటుకోవడం అసంభవం. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కాళ్ళకు దుమ్ముకొట్టుకోవటమంటే జిహాద్‌లో పాల్గొనటమని భావం. ధర్మయుద్ధంలో పాల్గొన్న వ్యక్తి నరకాగ్నికి ఆహుతి అవటమనేది జరగదు. ఎందుకంటే జిహాద్ మనిషివల్ల జరిగిన పాపాల మన్నింపుకు దోహదపడుతుంది. ధర్మయోధుడు గతంలోగాని, ఆ తర్వాతగాని ఘోరపాపాలకు పాల్పడకుండా ఉన్నట్లయితే ఇక అతను నూటికి నూరుపాళ్లు స్వర్గప్రవేశానికి అర్హత పొందినట్లే.

١٣٠٥ ـ وَعَنْ أَبِي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يَلِجُ النَّارَ رَجُلٌ بَكَى مِنْ خَشْيَةِ اللهِ حَتَّى يَعُودَ

1305. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పితికిన పాలు తిరిగి పొదుగులోకి పోతాయేమో గాని

اللَّبَنُ في الضَّرْعِ، وَلا يَجْتَمِعُ عَلى عَبْدٍ غُبَارٌ في سَبِيلِ اللهِ وَدُخَانُ جَهَنَّمَ» رواه الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

దైవభీతితో కంటతడిపెట్టిన మనిషి మాత్రం నరకానికి పోడు. అదే విధంగా ఒకదానుడు దైవమార్గంలో లేపిన దుమ్ము, (అతన్ని) నరకంలో వేయటం వల్ల వచ్చే పొగ- రెండూ ఒకచోట చేరలేవు. (తిర్మిజీ-హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని జిహాద్ ఔన్నత్య అధ్యాయం)

١٣٠٦ ـ وَعَنِ ابنِ عبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «عَيْنَانِ لا تَمَسُّهُما النَّارُ: عَيْنٌ بَكَتْ مِنْ خَشْيَةِ اللهِ، وَعَيْنٌ بَاتَت تَحْرُسُ في سَبِيلِ اللهِ» رَواه الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ.

1306. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు: రెండు రకాల కళ్లు అగ్ని సెగలకు గురికావు. ఒకటి: దైవభీతితో కన్నీరు కార్చిన కళ్లు. రెండు: కాపలా కాస్తూ జాగారం చేసిన కళ్ళు. (తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని జిహాద్ ఔన్నత్య అధ్యాయం)

١٣٠٧ ـ وعن زَيدِ بنِ خَالدٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَن جَهَّزَ غَازِياً في سَبِيلِ اللهِ فَقَدْ غَزَا، وَمَنْ خَلَفَ غَازِياً في أَهْلِهِ بِخَيْرٍ فَقَدْ غَزَا» متفقٌ عليهِ.

1307. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవమార్గంలో యుద్ధం చేసేవారిని యుద్ధానికి సమాయత్తపరచినవారు కూడా యుద్ధం చేసినట్లే. అలాగే దైవ మార్గంలో పోరాడే యోధుడి ఇంట్లో అతనికి ప్రతినిధిగా ఉత్తమరీతిలో ఉండేవారు కూడా దైవమార్గంలో పోరాడినట్లుగానే పరిగణించబడతారు. (తిర్మిజీ-హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని జిహాద్ గొప్పదనం అధ్యాయం)

ముఖ్యాంశాలు

ముస్లింలు పరస్పరం సానుభూతి సహకారభావాలతో కలిసిమెలిసి పనిచేయాలనీ, ఒకరి అవసరాల్లో మరొకరు తోడ్పడుతూ ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. సమాజంలో అలాంటి సహాయసహకారాలు అవసరమయ్యే చోట్లలో అత్యంత ప్రధానమైన చోట్లు రెండు ఇక్కడ ప్రస్తావించబడ్డాయి. ఒకటి: దైవమార్గంలో యుద్ధం చేసేవారిని యుద్ధానికి సమాయత్తపరచటం. అది ఏ రూపంలోనయినా కానివ్వండి. వారికి యుద్ధసామగ్రిని సమకూర్చటం ద్వారానయినా లేక తమ ధనప్రాణాలతో వారికి మద్దతు పలికయినా ఆఖరికి వారిని యుద్ధానికి పురికొల్పటం ద్వారానయినా సరే; ఏదో విధంగా వారిని యుద్ధానికి సమాయత్తపరచాలి. అలా చేస్తే తమకు కూడా యోధులకు లభించినంత పుణ్యం లభిస్తుంది.

ఇకపోతే సమాజ సహాయసహకారాలు అవశ్యమైన రెండవ ప్రధాన చోటు దైవమార్గంలో పోరాడే యోధుల ఇండ్లు. యుద్ధానికి వెళ్ళే యోధులు తమ ఇండ్లు, కుటుంబాల విషయంలో నిశ్చింతగా ఉన్నప్పుడే యుద్ధంలో వారు పూర్తి ఏకాగ్రతతో, దృఢచిత్తులై దైవమార్గంలో ప్రాణాలొడ్డి పోరాడగలుగుతారు. అలా జరగాలంటే సమాజంలోని ఇతర ముస్లింలు యోధుల కుటుంబాలను ఆదుకోవాలి. వారి ఇండ్లను కనిపెట్టుకొని ఉండాలి. వారి అవసరాలను తీర్చాలి. ఆ విధంగా సహాయసహకారాలు అందించేవారు ఇహలోకంలో ఇస్లామీయ రాజ్యంలో సుఖమయమైన, శాంతియుతమైన జీవితాన్ని ఎటూ పొందుతారు. దాంతోపాటు పరలోకంలో వారికి ఆ ధర్మయోధులకు లభించినంత పుణ్యం కూడా లభిస్తుంది.

١٣٠٨ - وَعَنْ أَبِي أُمَامَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَفْضَلُ الصَّدَقَاتِ ظِلُّ فُسْطَاطٍ فِي سَبِيلِ اللهِ وَمَنِيحَةُ خادِمٍ في سَبِيلِ اللهِ، أَو طَرُوقَةُ فَحْلٍ في سبيلِ اللهِ» رواه الترمذي وقالَ: حديثٌ حَسَنٌ صَحيحٌ.

1308. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:

"దానాలలోకెల్లా గొప్ప దానం దైవ మార్గంలో (ధర్మయోధులు సేద దీరేం దుకు అనువైన) నీడగల గుడారును నిలపటం లేదా దైవమార్గంలో (ధర్మ యోధుడు తన సేవకై నియుక్తం చేసు కోగల) సేవకుణ్ణి కానుకగా ఇవ్వటం లేదా (ధర్మయోధుడు లబ్ధి పొందగలిగే) పడుచు (ఆడ) ఒంటెను దైవ మార్గంలో సమర్పించుకోవటం"

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని జిహాద్ గొప్పదనం అధ్యాయాలు)

١٣٠٩ ـ وَعَن أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ فَتًى مِن أَسْلَمَ قَالَ: يا رسولَ اللهِ! إنِّي أُرِيدُ الغَزْوَ وَلَيْسَ مَعِي ما أَتَجَهَّزُ بِهِ، قَالَ: «ائْتِ فُلاناً، فإنَّه كانَ قَدْ تَجَهَّزَ فَمَرِضَ» فَأَتاه فَقَالَ: إنَّ رَسُولَ اللهِ ﷺ يُقْرِئُكَ السَّلامَ ويقولُ: أَعْطِنِي الذي تجَهَّزتَ بِهِ. قَالَ: يا فُلانَةُ! أَعْطِيهِ الذي كُنْتُ تَجَهَّزْتُ بِهِ، وَلا تَحْبِسِي عَنْهُ شَيْئاً، فَوَاللهِ! لا تَحْبِسِي مِنْهُ شَيْئاً فَيُبَارَكَ لَكِ فِيهِ. رَواه مسلمٌ.

1309. హజ్రత్ అనస్ (రజి) కథనం: అస్లం తెగకు చెందిన ఒక యువకుడు (దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చి) "దైవ ప్రవక్తా! నేను ధర్మయుద్ధంలో పాల్గొనా లనుకుంటున్నాను. కాని యుద్ధానికి తయారై వెళ్ళటానికి నా దగ్గర సామాను ఏమీ లేదు" అని విన్నవించుకున్నాడు. దానికాయన "ఫలానా వ్యక్తి దగ్గరికి వెళ్ళు. అతను యుద్ధ సన్నాహాలు చేసుకొని (అకస్మాత్తుగా) జబ్బుపడ్డాడు. (నువ్వెళ్ళి అతని దగ్గరి నుంచి యుద్ధ సామగ్రి తీసుకోవచ్చు)" అని చెప్పారు. ఆ యువకుడు దైవప్రవక్త (సల్లం) చెప్పిన వ్యక్తి దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్త (సల్లం) మీకు సలాం చెప్పారు. మీరు యుద్ధం కోసం సమకూర్చుకున్న సామగ్రిని నాకివ్వమంటున్నారు" అని అన్నాడు. అది విని ఆ వ్యక్తి (తన భార్యను పిలుస్తూ), "ఏమే! నేను యుద్ధం కోసం సమకూర్చుకున్న సామాను తెచ్చి ఇతనికివ్వు. అందులో ఏమీ మిగిల్చి ఉంచమాకు. దైవం సాక్షి! నువ్వు ఏమీ (దాచి) పెట్టుకో కుండా అంతా ఇచ్చేస్తే అందులో నీకు శుభం కలుగుతుంది" అని అన్నాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఏదయినా కారణంచేత ధర్మయుద్ధంలో పాల్గొనలేకపోతే కనీసం యుద్ధంలో పాల్గొనే ఇతర యోధులకయినా యుద్ధసామగ్రిని సమకూర్చిపెట్టాలి. దానివల్ల తనకు కూడా

యుద్ధంలో పాల్గొన్నంత పుణ్యం లభిస్తుంది. అంతేకాకుండా, ఇహపరాల్లోనూ అనేక శుభాలు కల్గుతాయి. ఈ హదీసుని ఆధారంగా చేసుకొని పండితులు మనిషి ఒక పుణ్యకార్యం కోసం ధనాన్ని ఖర్చుపెట్టాలని సంకల్పించుకున్న తర్వాత ఏదయినా కారణం చేత దాన్ని పూర్తిచేయలేకపోతే ఆ ధనాన్ని ఇతర పుణ్యకార్యాల కోసం ఖర్చుపెట్టవచ్చని అంటున్నారు. (నవవీ-ముస్లిం వ్యాఖ్యానం).

١٣١٠ - وَعَن أَبي سَعِيدِ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ بَعَثَ إِلى بَني لَحْيَانَ، فَقَالَ: «لِيَنْبَعِثْ مِنْ كُلِّ رَجُلَيْنِ أَحَدُهُما، وَالأَجْرُ بَيْنَهُمَا» رَواهُ مسلمٌ. وفي روايةٍ لهُ: «لِيَخْرُجْ مِنْ كُلِّ رَجُلَيْنِ رَجُلٌ» ثُمَّ قالَ لِلقاعِدِ: «أَيُّكُمْ خَلَفَ الخارِجَ في أَهْلِهِ وَمَالِهِ بِخَيْرٍ كانَ لهُ مِثْلُ نِصْفِ أَجرِ الخارِجِ».

1310. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) బనూ లిహ్‌యాన్ తెగ (వారు ధర్మవిరోధానికి ఒడిగట్టిన కాలంలో వారి) వైపునకు ఒక సైనిక దళాన్ని పంపినప్పుడు ప్రజల్లో ఈ విధంగా ప్రకటించారు: ప్రతి ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు యుద్ధానికి వెళ్ళాలి. (రెండో వ్యక్తి అతని ఇంటి బాగోగుల్ని పట్టించుకుంటే) జిహాద్ పుణ్యం వారిద్దరి మధ్య పంచబడుతుంది. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది. దైవప్రవక్త (సల్లం) "ప్రతి ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు యుద్ధానికి వెళ్ళాలి" అని ఆదేశించారు. ఆ తర్వాత ఇండ్లల్లో ఉండిపోయే వారిని ఉద్దేశ్యించి, "మీలో ఎవరయినా జిహాద్‌కు వెళ్లి వున్నవారి ఇండ్ల విషయంలో, వారి సంపద విషయంలో ఉత్తమ రీతిలో ప్రాతినిధ్య బాధ్యతలు వహిస్తే వారికి జిహాద్‌కు వెళ్ళిన వారి పుణ్యంలో సగం పుణ్యం లభిస్తుంది" అని చెప్పారు.

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

సహీహ్ ముస్లింలోని కొన్ని హదీసుల్లో ధర్మయోధునికి యుద్ధసామగ్రిని సమకూర్చిన

వ్యక్తికి, అతని ఇంటివారి బాగోగుల్ని పట్టించుకున్న వ్యక్తికి కూడా జిహాద్ వల్ల యోధునికి లభించినంత పుణ్యం లభిస్తుందని చెప్పబడింది. ఈ పుస్తకంలో ఇంతకుముందు వచ్చిన హదీసుల్లో కూడా ఈ విషయం ప్రస్తావించబడింది. మరి ఈ హదీసులోనేమో ధర్మయోధుని ప్రతినిధికి అతని పుణ్యంలో సగం పుణ్యం మాత్రమే లభిస్తుందని చెప్పబడింది. పైకి ఈ రెండురకాల హదీసుల మధ్య వైరుధ్యం ఉన్నట్లు కనబడుతోంది. బహుశా ఆ కారణంగానేమో కొంతమంది పండితులు ఈ హదీసులోని 'సగం' అనే పదం దైవప్రవక్త చెప్పింది కాదనీ, ఈ హదీసుని వివరించిన ఉల్లేఖకుల్లో ఎవరో ఒకరు ఆ పదాన్ని కల్పించి చెప్పి ఉంటారని తలపోశారు.

కాని ప్రముఖ హదీసు విద్వాంసులు హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మతుల్లె)గారు వారి తలంపును ఖండిస్తూ, ఒక హదీసు సాక్ష్యాధారాలన్నీ విశ్వసనీయమైనవని తేలిపోయిన తర్వాత అందులోని కొన్ని పదాలు ఉల్లేఖకుల కల్పనలని ఆరోపించటం భావ్యం కాదని చెప్పారు. పై రెండు హదీసుల మధ్యవున్న భావసారూప్యతను ఆయన ఈ విధంగా అన్వయించారు: యోధునికి, మరియు అతనికి సహాయం చేసేవానికి లభించే మొత్తం పుణ్యాన్ని గనక రెండు భాగాలుగా విభజించి వారిద్దరికీ పంచితే వారిలో ప్రతి ఒక్కరికీ తోటి వానికి సమానంగా పుణ్యం లభిస్తుంది. అంతేకాకుండా ఇద్దరికీ పరిపూర్ణ పుణ్యం లభించినట్లవుతుంది. ఈ కోణం నుంచి చూస్తే పై రెండు హదీసుల మధ్య ఎలాంటి వైరుధ్యం కనిపించదు (ఫత్‌హుల్ బారీ).

సాధారణ పరిస్థితుల్లో జిహాద్‌లో పాల్గొనటం వైయక్తిక విధి (ఫర్జెఐన్) ఏమీ కాదు. సదరు హదీసు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రతి ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు జిహాద్‌లో పాల్గొన్నా సరిపోతుంది. అయితే సమాజంలోని వారందరూ ఏదో ఒక విధంగా ధర్మయుద్ధంలో పాల్గొనటానికి ప్రయత్నించాలి. ధనవంతులు తమధనం ఖర్చుపెట్టి యోధులకు ఆయుధాలను, యుద్ధసామగ్రిని సమకూర్చాలి. అదే విధంగా కొందరు యోధుల ఇండ్లను, వారి కుటుంబాలను కనిపెట్టుకొని ఉండాలి. యుద్ధభూమిలో అమరగతినొందే యోధుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వాలి. వారి సమస్యలు తీరటానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలి. ఈ విధంగా సమాజంలోని అన్ని రంగాలవారు ఏదో ఒక రకంగా జిహాద్‌లో పాల్గొనటానికి ప్రయత్నించాలి.

١٣١١ ـ وَعَنِ البَرَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَتَى النَّبِيَّ ﷺ، رَجلٌ مُقَنَّعٌ بِالحَدِيدِ، فَقَال: يا رَسُولَ اللهِ! أُقَاتِلُ أَوْ أُسْلِمُ؟ قَالَ: «أَسْلِمْ، ثُمَّ قَاتِلْ» فَأَسْلَمَ، ثُمَّ قَاتَلَ فَقُتِلَ. فَقَالَ رسولُ اللهِ ﷺ: «عمِلَ قَلِيلاً وَأُجِرَ كَثِيراً». متفقٌ عليهِ، وهذا لفظُ البخاريّ.

1311. హజ్రత్ బరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) దగ్గరికి ఒక వ్యక్తి వచ్చాడు. అతని ఒళ్ళంతా ఇనుప ఆయుధాలు నిండి ఉన్నాయి. అతనొచ్చి "దైవప్రవక్తా! ముందుగా నేను ధర్మయుద్ధంలో పాల్గొనాలా లేక ఇస్లాం స్వీకరించాలా?" అని అడిగాడు. అందుకాయన, "నువ్వు ముందు

ఇస్లాం స్వీకరించు. ఆ తర్వాతే యుద్ధం చెయ్యి'' అని అన్నారు. దాని ప్రకారం అతను ముందుగా ఇస్లాం స్వీకరించి యుద్ధంలో పోరాడుతూ చివరికి అమర గతినొందాడు.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) (అతన్ని మెచ్చుకుంటూ), ''ఇతను తక్కువ ఆచరణ చేసి చాలా ఎక్కువ పుణ్యాన్ని పొందాడు'' అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం. వాక్యాలు బుఖారీవి)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొన్ని సందర్భాల్లో చిన్న సత్కార్యానికే దేవుని కృపతో లెక్కలేనంత పుణ్యం లభిస్తుంది. అందుకు మనం ఈ హదీసును నిదర్శనంగా తీసుకోవచ్చు. అయితే మనసులో విశ్వాసం (ఈమాన్) ఉన్నప్పుడు మాత్రమే సత్కార్యానికి పుణ్యం లభిస్తుంది సుమా! విశ్వాసం లేకపోతే దేవుని దృష్టిలో ఏ ఆచరణా ఆమోదయోగ్యం కాదు.

١٣١٢ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «مَا أَحَدٌ يَدْخُلُ الجَنَّةَ يُحِبُّ أَنْ يَرْجِعَ إِلى الدُّنْيَا وَلَه ما عَلى الأَرْضِ مِنْ شَيْءٍ إِلَّا الشَّهيد، يَتَمَنَّى أَنْ يَرْجِعَ إِلى الدُّنْيَا، فَيُقْتَلَ عَشْرَ مَرَّاتٍ؛ لِما يَرَى مِنَ الكرَامَةِ». وفي روايةٍ: «لِمَا يَرَى مِنْ فَضْلِ الشَّهادَةِ» مُتفقٌ عليهِ.

1312. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గంలో ప్రవేశించే వారెవరూ తమకు భూమి మీద ఉన్న వస్తువులన్నీ ఇస్తామన్నా కూడా తిరిగి ప్రపంచంలోకి వెళ్ళటానికి ఇష్టపడరు. ఒక్క షహీద్ (అమరగతుడు) తప్ప. ఎందుకంటే అతను అమరగతి వల్ల లభించే గౌరవోన్నతుల్ని చూసి ఉంటాడు. అందుకే అతను మళ్ళీ ప్రపంచంలోకి వెళ్ళి పదిసార్లు అమర గతి నొందాలని కోరుకుంటాడు.

వేరొక ఉల్లేఖనంలో 'అమరగతి గొప్ప

దనాన్ని చూసి ఉంటాడు గనుక' అని ఉంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٣١٣ ـ وَعَنْ عَبدِ اللهِ بنِ عَمرِو بنِ العاصِ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «يَغْفِرُ اللهُ للشَّهِيدِ كُلَّ ذَنْبٍ إِلَّا الدَّيْنَ» رواه مسلمٌ. وفي روايةٍ له: «القَتْلُ في سَبِيلِ اللهِ يُكَفِّرُ كُلَّ شَيْءٍ إِلَّا الدَّيْنَ».

1313. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు అమరగతుని పాపాలన్నింటినీ క్షమిస్తాడు. కాని (అతను ప్రజలకు) అప్పు ఉంటే మాత్రం దాన్ని క్షమించడు. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవమార్గంలో అమరగతి నొందటం పాపాలన్నింటికీ పరిహార మవుతుంది. కాని అప్పుకి మాత్రం అది పరిహారం కాజాలదు.

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తోటి మానవుల హక్కుల్ని అపహరించిన వ్యక్తి దైవమార్గంలో పోరాడుతూ అమరగతి నొందినా కూడా అతని నుంచి ఆ పాపం తొలగిపోదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అదే విధంగా చిత్తశుద్ధితో పశ్చాత్తాపం చెందనంతవరకూ ఇతర ఘోరపాపాలు కూడా క్షమార్హం కావు.

١٣١٤ ـ وَعَنْ أَبي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَامَ فيهمْ فَذَكَرَ أَنَّ الجهادَ في سَبيلِ اللهِ، وَالإِيمانَ بِاللهِ، أَفْضَلُ الأَعْمَالِ، فَقَامَ رَجُلٌ، فَقَالَ: يا رَسُولَ اللهِ! أَرَأَيْتَ إِنْ قُتِلْتُ في سَبِيلِ اللهِ أَتُكَفِّرُ عَنِّي خَطَايَايَ؟ فَقَالَ لَهُ

1314. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ప్రజల ముందు నిలబడి ప్రసంగిస్తూ, "దైవమార్గంలో యుద్ధం చేయటం, అల్లాహ్‌ను విశ్వసించటం అత్యంత శ్రేష్ఠమైన ఆచరణలు" అని అన్నారు. (మధ్యలో) ఒక వ్యక్తి లేచి సందేహపడుతూ, "దైవప్రవక్తా! అంటే ఒకవేళ నేను దైవమార్గంలో హత్య చేయబడితే

رَسُولُ اللهِ ﷺ: «نَعَمْ إِنْ قُتِلْتَ فِي سَبِيلِ اللهِ وَأَنْتَ صَابِرٌ مُحْتَسِبٌ، مُقْبِلٌ غَيْرُ مُدْبِرٍ» ثُمَّ قَالَ رَسُولُ اللهِ ﷺ: «كَيْفَ قُلْتَ؟» قَالَ: أَرَأَيْتَ إِنْ قُتِلْتُ فِي سَبِيلِ اللهِ أَتُكَفِّرُ عَنِّي خَطَايَايَ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «نَعَمْ وَأَنْتَ صَابِرٌ مُحْتَسِبٌ، مُقْبِلٌ غَيْرُ مُدْبِرٍ، إِلَّا الدَّيْنَ، فَإِنَّ جِبْرِيلَ عليهِ السَّلامُ قَالَ لِي ذلكَ» رواهُ مسلمٌ.

నా పాపాలన్నీ సమసిపోతాయంటారా?" అని అడిగాడు. అందుకాయన, "అవును, నువ్వు గనక పుణ్యాన్ని ఆశించి స్థిరచిత్తంతో (యుద్ధ భూమిలో) వెన్ను చూపకుండా ముందుకుపోయి పోరాడితే తప్ప కుండా నీ పాపాలన్నీ సమసిపోతాయి" అని అన్నారు. ఆ తర్వాత (ఏదో సందేహమొచ్చి) "నువ్వు అడిగిందే మిటీ?" అని అన్నారు. ఆ వ్యక్తి తన ప్రశ్నను మళ్ళీ ప్రస్తావిస్తూ, "ఒకవేళ నేను దైవమార్గంలో హత్యచేయబడితే నా పాపాలన్నీ సమసిపోతాయా?" అని అడిగాడు.

అప్పుడాయన, "ఆఁ, తప్పకుండా. నువ్వు గనక పుణ్యాన్ని ఆశించి స్థిర చిత్తంతో శత్రువుకు వెన్ను చూప కుండా ముందుకుపోయి పోరాడితే నీ పాపాలన్నీ సమసిపోతాయి. కాని (నువ్వు ప్రజల దగ్గర చేసిన) అప్పు మాత్రం సమసిపోదు. జిబ్రయీల్ నాకు ఈ విషయం తెలియజేశారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) దైవమార్గంలో పోరాడుతూ అమరగతినొందటం వల్ల ఎంత పుణ్యం లభిస్తుందో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. దాని మూలంగా జీవితంలో తమ వల్ల జరిగిన పాపాలన్నీ మన్నించబడతాయని తెలుస్తోంది. అయితే అదే సమయంలో దానికి నాలుగు నియమాలు కూడా ఉన్నాయి. ఆ నియమాలన్నీ హదీసులో వివరించబడ్డాయి. ఆ నియమాలను పాటించకపోతే దైవమార్గంలో ప్రాణాలు అర్పించినా దానికి ఎలాంటి విలువ ఉండదు.

2) మనిషి ఎంత గొప్ప సత్కార్యం చేసినా అతను ప్రపంచంలో తోటి మానవుల హక్కుల్ని కొల్లగొట్టి ఉంటే ఆ పాపం క్షమార్హం కాదు. ఆ హక్కుల్ని తిరిగి చెల్లించనంతవరకు లేదా హక్కుదారులు అతనికి క్షమాభిక్ష పెట్టనంతవరకు అతను పాపాత్ముడిగానే పరిగణించబడతాడు. దానికిగాను పరలోకంలో అతను శిక్షననుభవించవలసి ఉంటుంది. ఉదాహరణకు తోటి వారి దగ్గర అప్పు తీసుకొని ఆ అప్పు చెల్లించకుండా ఉండటం కూడా దాసుల హక్కుల్ని కాజేయటం క్రిందికే వస్తుంది. అలాంటి పాపాత్ములు ఎవరైనా దైవమార్గంలో అమరగతినొందినా దేవుడు వారి త్యాగాన్ని ఆమోదించడు. అయితే కొంతమంది పండితులు ఈ హదీసుకు భాష్యం చెబుతూ, స్తోమత ఉన్నప్పటికీ అప్పు చెల్లించని పిసినారి పుంగవులకు మాత్రమే ఈ హెచ్చరిక వర్తిస్తుందనీ, అలాగాకుండా స్తోమత లేని కారణంగా అప్పు చెల్లించడంలో జాప్యం జరిగి, అదే కాలంలో మృత్యువాతన పడ్డవారిని దేవుడు తన కరుణాకటాక్షాలతో క్షమించే అవకాశాలున్నాయనీ, ఆయన తలచుకుంటే దానికోసం అతని ప్రత్యర్థిని కూడా సంతుష్టపరచగలడనీ అంటున్నారు. కొన్ని హదీసులు కూడా ఈ విషయాన్ని సమర్థిస్తున్నాయి.

١٣١٥ ـ وعَنْ جابرٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَجُلٌ: أينَ أنَا يا رَسُولَ اللهِ! إنْ قُتِلتُ؟ قالَ: «في الجَنَّةِ» فَألْقَى تَمَرَاتٍ كُنَّ في يَدِهِ، ثُمَّ قَاتَلَ حَتَّى قُتِلَ، رَواهُ مسلم.

1315. హజ్రత్ జాబిర్(రజి) కథనం: ఒక వ్యక్తి (సావకాశంగా కూర్చొని ఖర్జూర పండ్లు తింటూ) "దైవప్రవక్తా! ఒకవేళ నేను (దైవమార్గంలో) హత్య చేయ బడితే ఎక్కడుంటాను?" అని అడిగాడు. "స్వర్గంలో ఉంటావ్" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). ఆ మాట వినగానే ఆ వ్యక్తి తన చేతిలో ఉన్న ఖర్జూర పండ్లు విసిరిపడేశాడు. తర్వాత (వెంటనే యుద్ధ మైదానానికి) వెళ్ళి శత్రువులతో పోరాడుతూ చివరికి ప్రాణాలు విడిచాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٣١٦ ـ وعَنْ أنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: انْطَلَقَ رَسُولُ اللهِ ﷺ وَأصْحَابُهُ حَتَّى سَبَقُوا المشرِكِينَ إلى بَدرٍ، وَجَاءَ المُشرِكُونَ، فقالَ رسُولُ اللهِ ﷺ:

1316. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మరియు ఆయన సహచరులు బయలుదేరి బహుదైవారాధకుల కన్నా ముందే బద్ర్ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ తర్వాత బహు దైవారాధకులు కూడా అక్కడికొచ్చారు.

«لا يَقْدُمَنَّ أَحَدٌ مِنْكُمْ إلى شَيْءٍ حَتَّى أَكُونَ أَنَا دُونَهُ» فَدَنَا المُشْرِكُونَ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «قُومُوا إلى جَنَّةٍ عَرْضُهَا السَّمَوَاتُ وَالأَرْضُ» قال: يَقولُ عُمَيْرُ بنُ الحُمَامِ الأنْصَارِيُّ رضيَ اللهُ عَنْهُ: يا رسولَ اللهِ! جَنَّةٌ عَرْضُهَا السَّمواتُ والأَرضُ؟ قالَ: «نَعَم» قالَ: بَخٍ بَخٍ! فقالَ رَسُولُ اللهِ ﷺ: «ما يَحمِلُكَ على قَوْلِكَ بَخٍ بَخٍ؟» قالَ: لا وَاللهِ! يا رَسُولَ اللهِ! إلَّا رَجَاءَ أَنْ أَكُونَ مِنْ أَهْلِها، قال: «فَإِنَّكَ مِنْ أَهْلِهَا» فَأَخْرَجَ تَمَرَاتٍ مِنْ قَرَنِهِ، فَجَعَلَ يَأْكُلُ مِنْهُنَّ، ثُمَّ قَالَ: لَئِنْ أَنَا حَيِيتُ حتى آكُلَ تَمَرَاتي هذِهِ إنَّهَا لَحَيَاةٌ طَوِيلَةٌ! فَرَمَى بِمَا كانَ مَعَهُ مِنَ التَّمْرِ، ثم قَاتَلَهُمْ حتَّى قُتِلَ. رواهُ مسلمٌ. «القَرَنَ» بفتح القاف والراء: هو جَعْبَةُ النُّشَّابِ.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) (తన సహచరులకు హితోపదేశం చేస్తూ), "నేను స్వయంగా దేని గురించయినా ఆదేశించనంతవరకు లేదా నేను స్వయంగా దాన్ని ఆచరించనంతవరకు మీలో ఎవరూ తొందరపడి ఏమీ చేయకండి" అని అన్నారు. కాసేపటికి బహుదైవారాధకులు (ముస్లింల మీద దాడి చేయటానికి) ముందుకు వచ్చారు. అప్పుడు ఆయన తన సహచరుల్ని (ప్రతిఘటన కోసం ప్రేరేపిస్తూ) "భూమ్యాకాశాల అంత విశాలమైన స్వర్గం కోసం లేచి నుంచోండి" అని ఆదేశించారు.

అప్పుడు (ఆయన సహచరుల్లో ఒకరైన), ఉమర్ బిన్ హుమామ్ అన్సారీ ఆశ్చర్యపోతూ, "దైవప్రవక్తా! (ఈ యుద్ధంలో పాల్గొంటే) భూమ్యాకాశాల అంత విశాలమైన స్వర్గం లభిస్తుందా?" అని అడిగారు. "అవును" అని బదులిచ్చారు దైవప్రవక్త (సల్లం). ఆ మాట విని ఆయన "ఓహో, ఓహో" అని అనసాగారు. అందుకు దైవప్రవక్త (సల్లం), "ఓహో, ఓహో అని అంటున్నా రెందుకు?" అని ప్రశ్నించారు. దానికాయన, "దైవప్రవక్తా! నాకు స్వర్గవాసి అవ్వాలని ఆశగా ఉంది. అంతే తప్ప అందులో మరే దురుద్దేశమూ

లేదు" అని చెప్పారు. "అయితే నువ్వు కూడా స్వర్గవాసుల్లో చేరుతావు" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

దైవప్రవక్త (సల్లం) నోట ఆ శుభవార్త వినగానే ఆయన (పులకించిపోయి) అంబులపొదిలో నుంచి కొన్ని ఖర్జూర పండ్లు బయటికి తీసుకొని తింటూ కూర్చున్నారు. అంతలోనే మళ్ళీ మనసులో 'నేను ఈ ఖర్జూర పండ్లు తినేవరకూ బ్రతికున్నా అప్పటికి చాలా ఆలస్యమైపోతుందేమో' అనుకొని తన దగ్గరున్న ఖర్జూర పండ్లన్నీ క్రిందపడేసి శత్రువులతో పోరాడుతూ చివరికి అమరగతినొందారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా మనకు స్థూలంగా మూడు విషయాలు బోధపడుతున్నాయి.

ఒకటి: యుద్ధంలో సైనికులు తమ నాయకుని ఆదేశాలను, సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలి. ఏ విషయంలోనయినా సరే తమ సేనాపతి సంకేతం కోసం వేచి ఉండాలి. అతని అనుమతి, అనుజ్ఞ లేకుండా తమంతట తాముగా శత్రువుల మీద విరుచుకుపడకూడదు.

రెండు: సైనికుల్లో యుద్ధపిపాసను రగుల్గోల్పటానికి వారి ముందు స్వర్గసుఖాల గురించి బోధించాలి. స్వర్గాన్ని పొందాలన్న ఆతురతతో ముస్లింలు రెట్టింపు ఉత్సాహంతో, నూతనోత్తేజంతో యుద్ధం చేస్తారు.

మూడు: దైవప్రవక్త సహచరుల్లో నిత్యం పరలోకభావన పొంగిపొరలుతూ ఉండేది. దాని మూలంగానే వారు ప్రాపంచిక సుఖసౌఖ్యాలకు అంతగా ప్రాముఖ్యత నివ్వలేదు. ఆ ఐహిక అనాసక్తతా భావమే, ఆ పరలోక చింతనే వారిని ఇహపర లోకాల్లో విజేతలుగా నిలబెట్టింది.

١٣١٧ ـ وعنه قال: جَاءَ نَاسٌ إِلى النَّبِيِّ ﷺ أَنِ ابْعَث مَعَنَا رِجَالًا يُعَلِّمُونَا القُرآنَ وَالسُّنَّةَ، فَبَعَثَ إِلَيهِم سَبعِينَ رَجُلًا مِنَ الأَنصَارِ يُقَالُ لَهُمُ: القُرَّاءُ، فِيهِم خَالي حَـرَامٌ، يَقـرَؤُونَ القُـرآنَ، وَيَتَـدَارَسُـونَ

1317. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన కథనం: కొంతమంది దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి, "(దైవప్రవక్తా!) మాకు ఖుర్ఆన్ మరియు ఇస్లాం విధానం నేర్పించటానికి మాతోపాటు (మీ శిష్యుల్ని) ఎవరినైనా పంపించండి" అని కోరారు. దైవప్రవక్త (సల్లం) వారి కోరికను మన్నించి అన్సార్ తెగకు చెందిన డెబ్భైమందిని వారి వెంట పంపించారు. వారిని ఖారీలు (ఖుర్ఆన్ పారాయణకులు) అని పిలిచేవారు. వారిలో మా మామయ్య హరామ్ కూడా ఉన్నారు. వీరందరూ రాత్రిపూట ఖుర్ఆన్ పారాయణం చేసేవారు. ఖుర్ఆన్ ఇతరులకు నేర్పించటం, స్వయంగా నేర్చుకోవటం మొదలగు పనుల్లో నిమగ్నులై ఉండేవారు. పగటి పూటేమో మస్జిద్‌కోసం నీళ్లు మోసుకు రావటం, కట్టెలు ఏరుకొచ్చి అమ్ముకోవటం, వచ్చిన డబ్బుతో సుప్ఫావారి కోసం, ఇతర పేదప్రజల కోసం అహార పదార్థాలు కొనితీసుకు రావటం లాంటి పనులు చేస్తుండేవారు.

దైవప్రవక్త (సల్లం) అలాంటివాళ్ళను (డెబ్భైమందిని) వారివెంట పంపారు. కాని మార్గమధ్యంలో వారు దైవప్రవక్త సహచరుల్ని చంపటానికి కుట్రపన్నారు. గమ్యానికి చేరుకోక ముందే వారిని హతమార్చారు. శత్రువుల చేతుల్లో

بِاللَّيْلِ يَتَعَلَّمُونَ، وكانُوا بِالنَّهَارِ يَجِيئُونَ بِالمَاءِ، فَيَضَعُونَه في المَسجِدِ، وَيَحْتَطِبُونَ فَيَبِيعُونَه، ويَشْتَرُونَ بِهِ الطَّعَامَ لأَهلِ الصُّفَّةِ، وللفُقَرَاءِ، فَبَعَثَهم النَّبيُّ ﷺ، فَعَرَضُوا لهم فَقَتَلُوهُمْ قبلَ أَنْ يَبلُغُوا المَكَانَ، فَقَالُوا: اللَّهُمَّ! بَلِّغ عَنَّا نَبيَّنَا أَنَّا قَد لَقِينَاكَ فَرَضِينَا عَنْكَ وَرَضِيتَ عَنَّا، وَأَتى رجُلٌ حَرَاماً خَالَ أَنَسٍ مِنْ خَلفِهِ، فَطَعَنَهُ بِرُمْحٍ حتى أَنْفَذَهُ، فَقَالَ حَرَامٌ: فُزتُ وَرَبِّ الكَعْبَةِ، فقالَ رسولُ الله ﷺ: «إِنَّ إِخْوَانكم قَد قُتِلُوا وإِنَّهم قَالُوا: اللَّهُمَّ! بَلِّغ عَنَّا نَبيَّنَا أَنَّا قَد لَقِينَاكَ فَرضِينَا عَنْكَ وَرَضِيتَ عَنَّا». متفقٌ عليه، وهذا لفظ مسلم.

హతమార్చబడుతున్నప్పుడు దైవప్రవక్త సహచరులు ఈ విధంగా ప్రార్థించారు: "ఓ అల్లాహ్! మేము నిన్ను కలుసు కున్నామని, మేము నీ పట్ల సంతుష్ట లయ్యామని, నీవు కూడా మా పట్ల ప్రసన్నుడవయ్యావని మా ప్రవక్తకు తెలియజెయ్యి."

(ఆ శత్రువుల్లో) ఒకడు వెనుక నుంచి వచ్చి అనస్ గారి మామయ్య హరామ్‌ను ఈటెతో పొడిచాడు. అది శరీరాన్ని చీల్చుకుంటూ అవతలి వైపుకు వచ్చేసింది. ఆయన (ఆ స్థితిలోనే) "కాబా ప్రభువు సాక్షి! నేను విజయం సాధించాను" అని అన్నారు.

అటు (మదీనాలో దైవప్రవక్త -సల్లం) తన సహచరులకు ఈ విషయం తెలియజేస్తూ, "మీ సోదరులు వధించబడ్డారు. ఆ సమయంలో వారు, 'ఓ అల్లాహ్! మేము నిన్ను కలుసు కున్నామనీ, మేము నీ పట్ల సంతుష్ట లయ్యామనీ, నీవు కూడా మా పట్ల ప్రసన్నుడవయ్యావనీ మా ప్రవక్తకు తెలియజెయ్యి' అని ప్రార్థించారు" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం, వాక్యాలు మాత్రం ముస్లింవి)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది దైవవిరోధులు ఒక పథకం ప్రకారం సాగించిన కుట్ర ఇది. తమకు విద్య నేర్పించేందుకు గురువులు కావాలని దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఆయన సహచరుల్లో

డెబ్భైమంది ఖుర్ఆన్ స్మర్తల్ని (హాఫిజ్‌లను) తమ వెంట తీసుకెళ్ళారు. ఆ తర్వాత మార్గమధ్యంలోనే వారిని మోసగించి అతి కిరాతకంగా నరికి చంపేశారు. తమకు ఆ దైవవిరోధుల చేతుల్లో చావు ఖాయమని తెలుసుకోగానే దైవప్రవక్త సహచరులు ఈ విషయం దైవప్రవక్త (సల్లం)కు తెలియపరచమని దైవాన్ని వేడుకున్నారు. దేవుడు వారి మొరను ఆలకించి వహీ ద్వారా దైవప్రవక్త (సల్లం)కు ఈ విషయం తెలియపరచగా ఆయన మదీనాలో ఉన్న సహచరులకు దీని గురించి చెప్పారు. ఈ హదీసు ద్వారా బోధపడే ఒక ముఖ్య విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం)కు అగోచర జ్ఞానం లేదు. ఒకవేళ ఆయనకు అగోచర జ్ఞానం ఉండి వుంటే అసలాయన తన సహచరుల్ని దైవవిరోధుల వెంట పంపి ఉండేవారే కాదు.

2) మస్జిదె నబవీ ప్రాంగణంలో ఉన్న అరుగు మీద ఖుర్ఆన్ విద్య నేర్చుకునేవారు నివసించేవారు. వారిని 'సుఫ్ఫా మనుషులు' (అస్‌హాబె సుఫ్ఫా) అని పిలిచేవారు. అసలు సుఫ్ఫా అంటే అరుగు అని అర్థం. డెబ్భై ఎనభై మంది సహచరులు ఎల్లప్పుడూ ఆ అరుగుమీదనే నివసిస్తూ, దైవప్రవక్త (సల్లం) దగ్గర ధర్మజ్ఞానాన్ని నేర్చుకుంటూ ఉండేవారు. వారి బ్రతుకు తెరువుకు ఒక నిర్ణీత మార్గమంటూ ఏమి ఉండేదికాదు. కేవలం దైవం మీద నమ్మకంతోనే బ్రతికేవారు. ఎప్పుడయినా ఏవయినా ఆహార పదార్థాలు కానుకగాగాని లేక దానం రూపంలోగాని వస్తే వాటిని అందరూ పంచుకొని తినేవారు. వాళ్ళలోనే కొంతమంది అడవికెళ్ళి కట్టెలు తెచ్చి అమ్మటం చేస్తుండేవారు. ఆ వచ్చిన డబ్బుతో తోటి సహచరుల కోసం భోజన ఏర్పాట్లు చేసుకునేవారు.

3) ఈ హదీసు ద్వారా బోధపడే మూడో ముఖ్యమైన విషయం ఏమిటంటే ధర్మప్రచార కార్యం ఎంతో కష్టమైన పని. ఆ పని చేసేవారిని లోకం నానా మాటలు అంటుంది. కొన్ని సందర్భాల్లో వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడవచ్చు. అయినప్పటికీ ధర్మపండితులు దైవప్రవక్తలు వదలివెళ్ళిన కర్తవ్యంగా భావించి కష్టాలను భరించి వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఆ పనిని ముందుకు నడిపించాలి.

١٣١٨ ـ وَعَنْهُ قَالَ: غَابَ عَمِّي أَنَسُ بنُ النَّضْرِ رَضِيَ اللهُ عَنْهُ عن قِتَالِ بَدرٍ، فقال: يا رسولَ اللهِ! غِبتُ عن أَوَّلِ قِتَالٍ قَاتَلتَ المُشرِكِينَ، لَئِنِ اللهُ أَشْهَدَنِي قِتَالَ المُشرِكِينَ لَيُرِيَنَّ اللهُ ما أَصنَعُ. فَلَمَّا

1318. హజ్రత్ అనస్ (రజి) కథనం: మా బాబాయి అనస్ బిన్ నజర్ (రజి) బద్ర్ యుద్ధంలో పాల్గొనలేదు (అందు కాయన ఎంతగానో చింతించారు). ఒకసారి ఆయన దైవప్రవక్త (సల్లం) తో ఇలా అన్నారు: "దైవప్రవక్తా! మీరు బహు దైవారాధకులతో చేసిన తొలి యుద్ధంలో నేను గైర్హాజరు అయ్యాను. ఒకవేళ దేవుడు భవిష్యత్తులో నాకు

كانَ يَومُ أُحُدٍ انكَشَفَ المُسْلِمُونَ، فقالَ: اللَّهُمَّ! إنِّي أَعتَذِرُ إلَيْكَ مِمَّا صَنَعَ هٰؤُلاءِ - يَعْني أَصْحَابَهُ - وَأَبْرَأُ إليكَ مِمَّا صَنَعَ هٰـؤُلاءِ - يعني المُشـركيـنَ - ثُـمَّ تَقَـدَّمَ فَاستَقبَلَهُ سَعدُ بنُ مُعَاذٍ فقال: يَا سَعدَ بنَ مُعَاذٍ! الجَنَّةَ وَرَبِّ النَّضرِ، إنِّي أَجِدُ رِيحَهَا مِنْ دُونِ أُحُدٍ! قالَ سعدٌ: فَمَا اسْتَطَعْتُ يارسُولَ اللهِ! ماصَنَعَ! قَالَ أَنَسٌ: فَوَجدْنَا بِهِ بِضْعاً وَثَمَانِينَ ضَربَةً بالسَّيْفِ، أَوْ طَعنَةً بِرُمْحٍ أَوْ رَمِيَةً بِسَهمٍ، وَوَجَدْنَاهُ قد قُتِلَ وَمَثَّلَ بِهِ المُشركونَ، فَمَا عَرَفَهُ أَحَدٌ إلَّا أُختُهُ بِبَنَانِهِ. قال أَنَسٌ: كُنَّا نُرَى - أَوْ نَظُـنُّ - أَنَّ هـذِهِ الآيـة نَـزَلَـتْ فِيـهِ وَفـي أَشْبَاهِهِ: ﴿مِّنَ ٱلْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُواْ مَا عَٰهَدُواْ ٱللَّهَ عَلَيْهِۖ فَمِنْهُم مَّن قَضَىٰ نَحْبَهُۥ﴾ إلى آخرها [الأحزاب: ٢٣] متفقٌ عليه، وقد سَبَقَ في بابِ المُجَاهَدَةِ.

బహుదైవారాధకులతో యుద్ధం చేసే అవకాశం కల్పించినట్లయితే అప్పుడు నేనేం చేస్తానో అల్లాహ్ చూస్తాడు."

(కొంతకాలానికి ఉహుద్ యుద్ధం వచ్చింది.) ఉహుద్ యుద్ధం నాడు ముస్లింలు చెల్లాచెదరైపోయారు. అప్పుడు మా బాబాయి, "ఓ అల్లాహ్! వీరు (అంటే నా మిత్రులు) చేసిన దానికి నేను క్షమాపణలు కోరుకుంటున్నాను. అలాగే ఇంకా ఈ బహుదైవారాధకులు చేసిన దానితో కూడా నాకెలాంటి సంబంధం లేదు" అంటూ ముందుకు వెళ్ళారు. అక్కడ ఆయనకు సాద్ బిన్ ముఆజ్ (రజి) ఎదురయ్యారు. సాద్‌ను ఉద్దేశించి ఆయన "సాద్ బిన్ ముఆజ్! నజర్ ప్రభువు తోడు! ఉహుద్ కొండల కన్నా చాలా దగ్గర్లో నుంచే నాకు స్వర్గ సువాసన వస్తోంది" అంటూ (శత్రువుల పంక్తుల్లోకి చొచ్చుకుపోయి వీరోచితంగా పోరాడుతూ అమరగతి నొందారు). అప్పుడు హాజత్ సాద్ (రజి) "దైవప్రవక్తా! ఆయన చేసినది నావల్ల కాలేకపోయింది" అంటూ విచారం వ్యక్తం చేశారు.

హాజత్ అనస్ (రజి) ఇలా అంటున్నారు: మేము ఆయన శరీరంపై ఎనభైకు మించి కత్తిపోటులు, బాకు పొడుపులు మరియు బాణాల గాయాలు చూశాము. మేము చూసి

నప్పటికి ఆయన హత్య చేయబడి ఉన్నారు. బహుదైవారాధకులు ఆయన్ని చిత్రవధ చేశారు. అంచేత ఎవరూ ఆయన్ని గుర్తుపట్టలేక పోయారు. చివరికి ఆయనగారి చెల్లెలు ఆయన్ని వ్రేళ్ళ చిగుళ్ళ ఆధారంగా గుర్తుపట్టగలిగింది. బహుశా ఈ (క్రింది) సూక్తి ఈయన మరియు ఈయన లాంటివారి గురించే అవతరించి ఉంటుందని మేమనుకునేవాళ్ళం- "విశ్వాసులలో కొందరు అల్లాహ్‌కు చేసిన వాగ్దానాన్ని నిజంచేసి చూపిన వారు ఉన్నారు..." (పూర్తి ఆయతు) (అహ్‌జాబ్: 23)

(బుఖారీ-ముస్లిం. ఈ హదీసు ఇంతకు ముందు పోరాటపటిమ అధ్యాయంలో కూడా వచ్చింది.)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో అనస్‌గారి బాబాయి యుద్ధభూమిలో నిలబడి తాను అత్యంత ధైర్యసాహసాలతో వీరోచితంగా శత్రువులతో పోరాడతానని ప్రకటించారు. అంతేగాని ఉబుసుపోని శపథాలు చేయలేదు. దీనిద్వారా బోధపడే విషయం ఏమిటంటే మనిషికి ఏదయినా సత్కార్యం చేయాలన్న ఆలోచన ఉంటే, 'నేను అది చేయగలను ఇది చేయగలను' అని చెప్పుకోవటం కంటే సమయం వచ్చినప్పుడు తన నిశ్చయానికి అనుగుణంగా తన పూర్తి శక్తిసామర్థ్యాలు ఒడ్డి ఆ పని పూర్తి చేయాలి. అలా చేస్తే స్వయంగా దేవుడే ఆ పనికి నలుగురిలో గుర్తింపు లభించేలా చేస్తాడు. అలాగాకుండా ప్రారంభంలోనే పేరు ప్రఖ్యాతుల కోసం ఏదయినా మంచిపని చేస్తే చిత్తశుద్ధి లోపించే కారణంగా ఆ పనంతా బూడిదలో పోసిన పన్నీరయిపోతుంది.

١٣١٩ - وعَنْ سَمُرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «رَأَيْتُ اللَّيْلَةَ

1319. హజ్రత్ సమురా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాకు రాత్రి (కలలో)

رَجُلَيْنِ أَتَيانِي، فَصَعِدَا بِي الشَّجَرَةَ، فَأَدْخَلاني دَاراً هِيَ أَحْسَنُ وَأَفْضَل، لَمْ أَرَ قَطُّ أَحْسَنَ مِنها، قالا: أَمَّا هذِهِ الدَّار فَدَارُ الشُّهَدَاءِ» رواه البخاري وهو بعضٌ من حديثٍ طويلٍ فيه أنواع العلم سيأتي في بابِ تحريمِ الكذِبِ إنْ شاءَ الله تعَالَى.

ఇద్దరు వ్యక్తులు నా దగ్గరకు వచ్చినట్లు కనిపించింది. వారు నన్ను ఓ చెట్టు మీదకు ఎక్కించుకొని తీసుకెళ్ళారు. అక్కణ్ణుంచి నన్ను వైభవోపేతమైన అత్యంత సుందరమైన ఓ భవనంలోకి తీసుకెళ్ళారు. దానికంటే అందమైన భవనం నేనెన్నడూ చూడలేదు. అక్కడికి తీసుకెళ్ళిన తర్వాత ఆ ఇద్దరు వ్యక్తులు నాతో "ఈ ఇల్లు అమరగతులది(అనగా షహీదులది)" అని చెప్పారు. *(బుఖారీ)*

ఇది ఓ సుదీర్ఘ హదీసులోని భాగం. ఈ హదీసులో ఎన్నో రకాల విద్యలను గురించి ప్రస్తావించటం జరిగింది. దైవం తలిస్తే ఈ హదీసు మళ్ళీ, 'అబద్ధం చెప్పటం నిషిద్ధం' అన్న అధ్యాయంలో మళ్ళీ రాబోతోంది.

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)కు స్వప్నావస్థలో అమరగతులకు స్వర్గంలో లభించనున్న భోగభాగ్యాలను చూపెట్టటం జరిగిందని ఈ హదీసు మనకు తెలియజెబుతోంది. ఈ సందర్భంగా మనం దైవప్రవక్తలకు వచ్చే కలలు నిజంగా జరిగి తీరుతాయన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. పోతే దైవప్రవక్త (సల్లం)కు కలలో కనిపించిన ఇద్దరు వ్యక్తులు, జిబ్రయీల్ మరియు మీకాయీల్ దూతలు. దేవుడు తలచినప్పుడు దైవదూతలు మానవరూపంలో రాగలరని చెప్పటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం.

١٣٢٠ ـ وعنْ أنسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ أُمَّ الرُّبَيِّعِ بِنْتَ البَرَاءِ وَهِيَ أُمُّ حارِثَةَ بنِ سُرَاقَةَ، أَتَتِ النَّبِيَّ ﷺ فَقَالَتْ:

1320. హజ్రత్ అనస్ (రజి) కథనం: హారిసా బిన్ సురాఖా తల్లిగారైన ఉమ్మె రుబ్బీ బిన్తె బరా (రజి.అన్హా) దైవప్రవక్త సన్నిధికి వెళ్ళి, బద్ర్ యుద్ధంలో అమరగతినొందిన హారిసా గురించి

يَا رَسُولَ اللهِ! أَلا تُحَدِّثُنِي عَنْ حارِثَةَ - وَكَانَ قُتِلَ يَوْمَ بَدْرٍ - فَإِنْ كانَ في الجَنَّةِ صَبَرْتُ، وَإِنْ كانَ غَيْرَ ذلكَ اجْتَهَدْتُ عَلَيْهِ في البُكَاءِ، فقال: «يا أُمَّ حارِثَةَ! إِنَّهَا جِنانٌ في الجَنَّةِ، وَإِنَّ ابْنَكِ أَصابَ الفِرْدَوْسَ الأَعْلَى». رواه البخاري.

అడుగుతూ "దైవప్రవక్తా! నాకు హారిసా గురించి తెలియజేయరా? ఒకవేళ అతను స్వర్గంలో ఉంటే నేను సహనం వహిస్తాను. అలా కాని పక్షంలో నేను అతనికోసం తనివితీరా ఏడుస్తాను" అని మొరపెట్టుకుంది. అందుకాయన ఆమెను ఓదార్చుతూ, 'ఉమ్మె హారిసా! స్వర్గంలో ఎన్నో అంతస్తులున్నాయి. వాటిలో నీ కొడుకు అత్యంత ఉన్నత స్థానంలో ఉన్నాడు" అని చెప్పారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గంలోని అత్యున్నత స్థానాన్ని 'ఫిర్‌దౌస్' అని అంటారు. తన మార్గంలో ప్రాణాలర్పించిన యోధుల పట్ల ప్రసన్నుడై దేవుడు వారిని స్వర్గంలోని అత్యున్నత స్థానమైన 'ఫిర్‌దౌస్'లో ఉంచుతాడు. మీరు దేవుణ్ణి స్వర్గం ప్రసాదించమని కోరినప్పుడు ఫిర్‌దౌస్ స్వర్గాన్ని ప్రసాదించమని అడగండి అని హదీసుల్లో బోధించటం జరిగింది.

١٣٢١ - وعَنْ جابِرِ بنِ عبدِ اللهِ رضيَ اللهُ عَنْهُمَا قالَ: جِيءَ بِأَبِي إلى النَّبِيِّ ﷺ قَدْ مُثِّلَ بِهِ، فَوُضِعَ بَيْنَ يَدَيْهِ، فَذَهَبْتُ أَكْشِفُ عَنْ وَجْهِهِ فَنَهاني قَوْمٌ فقالَ النبيُّ ﷺ: «مَا زَالَتِ المَلائِكَةُ تُظِلُّهُ بِأَجْنِحَتِها» متفقٌ عليه.

1321. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం: (ఉహుద్ యుద్ధంలో) మా నాన్నగారు చిత్రవధకు గురయ్యారు. ఆయన (భౌతిక) కాయాన్ని తీసుకొచ్చి దైవప్రవక్త (సల్లం) ముందుంచటం జరిగింది. నేను ఆయన ముఖం మీది వస్త్రాన్ని తొలగించి చూద్దామని ప్రయత్నించినప్పుడు కొంత మంది నన్ను వారించారు. ఆ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) నాతో "దైవదూతలు తమ రెక్కలతో మీ నాన్నకు నీడ

కల్పిస్తూ ఉన్నారు" అని చెప్పారు.
(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషిని హత్యచేయటమే కాకుండా అతని ముక్కు, చెవులు మొదలగు అవయవాలు కోసి, కళ్లు పీకి శరీరాకృతుల్ని మార్చివేయటాన్ని 'ముస్లా' (చిత్రవధ) అని అంటారు. ఎంతోమంది దైవప్రవక్త సహచరులు యుద్ధాల్లో అవిశ్వాసులు, బహుదైవారాధకుల చేతుల్లో ఈ విధమైన చిత్రవధకు గురయ్యారు. కాని ఇస్లాం ధర్మం మాత్రం శత్రువులనైనా చిత్రవధ చేయరాదని ముస్లింలకు తాకీదు చేసింది.

١٣٢٢ ـ وعَنْ سهلِ بنِ حُنَيْفٍ رَضِيَ اللهُ عَنْـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قـال: «مَـنْ سَـأَلَ اللهَ تَعَالَى الشَّهَادَةَ بِصِدْقٍ بَلَّغَهُ اللهُ مَنَازِلَ الشُّهَدَاءِ وَإِن مَاتَ عَلى فِرَاشِهِ» رواه مسلم.

1322. హజ్రత్ సహ్ల్ బిన్ హునైఫ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే మనస్ఫూర్తిగా తనకు అమరగతినొందే భాగ్యాన్ని ప్రసాదించమని దేవుణ్ణి వేడుకుంటారో- అలాంటివారు తమ పడకల మీద మరణించినా సరే దేవుడు వారిని అమరగతుల (షహీదుల) స్థాయికి చేరుస్తాడు.
(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٣٢٣ ـ وعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قـالَ: قـالَ رَسُـولُ اللهِ ﷺ: «مَـنْ طَلَـبَ الشَّهَادَةَ صَادِقاً أُعطِيَهَا وَلو لم تُصِبْهُ» رواه مسلم.

1323. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనస్ఫూర్తిగా అమరగతిని ఆశించేవారికి తప్పకుండా ఆ స్థానం ప్రసాదించబడుతుంది. (నిజ జీవితంలో) వారు అమరగతులు కాకపోయినా సరే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో చిత్తశుద్ధి ప్రాముఖ్యత, దాని వల్ల కలిగే ప్రయోజనం వివరించబడ్డాయి. మనిషి ఎల్లప్పుడూ మంచి సంకల్పంతో, ఇంకా చెప్పాలంటే సత్కార్యాలు చేయాలన్న ఆశతో ఉండాలి. అలాంటప్పుడు సత్కార్యాలు చేసే అవకాశం లభించకపోయినా లేక చేయలేకపోయినా దేవుడు అతని మంచి సంకల్పానికి తప్పకుండా ప్రతిఫలం ప్రసాదిస్తాడు. అదే విధంగా ప్రతి ముస్లిం దైవమార్గంలో ప్రాణాలర్పించే ఆశతో జీవితం గడిపితే అలాంటి అవకాశం లభించక పోయినా దేవుడు అతన్ని అమరగతుల స్థాయికి చేరుస్తాడని మనం ఆశించవచ్చు.

١٣٢٤ ـ وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَا يَجِدُ الشَّهِيدُ مِنْ مَسِّ القَتْلِ إِلَّا كَما يَجِدُ أَحَدُكُمْ مِنْ مَسِّ القَرصَةِ» رواه الترمذي وقال: حديثٌ حَسنٌ صحيحٌ.

1324. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అమరగతుడు హత్య చేయబడినప్పుడు అతనికి చీమ కుట్టినంత నొప్పి మాత్రమే కలుగు తుంది. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని జిహాద్ విశిష్టత అధ్యాయం)

١٣٢٥ ـ وعن عبْدِ اللهِ بنِ أَبِي أَوْفَى رضيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ في بَعضِ أَيَّامِهِ الَّتي لَقِيَ فِيهَا العَدُوَّ انْتَظَرَ حتى مَالَتِ الشَّمْسُ، ثُمَّ قامَ في النَّاسِ فقال: «أَيُّهَا النَّاسُ! لا تَتَمَنَّوا لِقَاءَ العَدُوِّ، وَسَلُوا اللهَ العَافِيَةَ، فإذا لقِيتُمُوهُم فَاصْبِرُوا، وَاعلَمُوا أَنَّ الجَنَّةَ تَحتَ ظِلالِ السُّيوفِ» ثم قال: «اللَّهُمَّ! مُنزِلَ الكتَابِ وَمُجْرِيَ السَّحَابِ، وَهَازِمَ الأَحْزَابِ اهْزِمهُم وَانصُرنَا عَلَيهِم» متفقٌ عليه.

1325. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం: శత్రువులతో తలపడాల్సి వచ్చిన రోజుల్లో దైవప్రవక్త (సల్లం) (యుద్ధం విషయంలో తొందర పడకుండా) కాసేపు వేచి ఉన్నారు. సూర్యుడు నడినెత్తి నుండి క్రిందికి వాలిన తర్వాత జనం మధ్య నిలబడి ఆయన ఈ విధంగా ప్రసంగించారు: ప్రజలారా! మీరు ఎన్నడూ శత్రువుతో పోరాడాల్సిన పరిస్థితి ఎదురుకావాలని కోరుకోకండి. నిత్యం శాంతిని కోరు కుంటూ అల్లాహ్‌ను ప్రార్థించండి. అయితే శత్రువులతో యుద్ధం చేయ వలసిన పరిస్థితి గనక ఎదురైతే మాత్రం

సహనస్థయిర్యాలతో పోరాడండి. స్వర్గం ఖడ్గచ్ఛాయల క్రింద ఉందన్న సంగతిని తెలుసుకోండి.

తర్వాత ఆయన ఇలా ప్రార్థించారు: ఓ అల్లాహ్! దివ్య గ్రంథాన్ని అవతరింప జేసినవాడా! మేఘాలను నడిపించే వాడా! శత్రుసేనల్ని ఓడించినవాడా! ఈ శత్రుసేనల్ని కూడా ఓటమికి గురిచేసి వీరికి వ్యతిరేకంగా మాకు సహాయ పడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శత్రువులతో యుద్ధం చేయవలసి వచ్చినప్పుడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తి నుండి వాలిన తర్వాత యుద్ధం మొదలెట్టటం మంచిది. దైవప్రవక్త (సల్లం) ఇలాగే చేసేవారు. ఈ హదీసుకు సంబంధించిన మరిన్ని ముఖ్యాంశాల కోసం మొదటి సంపుటిలోని 53వ హదీసు క్రింది ముఖ్యాంశాలు చూడండి.

١٣٢٦ ـ وعن سَهْلِ بن سعدٍ رَضيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «ثِنْتَانِ لا تُرَدَّانِ، أَوْ قَلَّمَا تُرَدَّانِ: الدُّعَاءُ عِنْدَ النِّدَاءِ وَعِنْدَ البَأْسِ حِينَ يُلْحِمُ بَعْضُهُم بَعضاً». رواه أبو داود بإسناد صحيح.

1326. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "రెండు ప్రార్థనలు త్రోసిపుచ్చబడవు (లేక) అవి త్రోసిపుచ్చబడటం అనేది చాలా అరుదు" అని అన్నారు. వాటిలో ఒకటి: అజాన్ సమయంలో చేయబడే ప్రార్థన. రెండవది: ఇరుపక్షాలు తలపడి యుద్ధం చేసుకున్నప్పుడు చేయబడే ప్రార్థన. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

١٣٢٧ ـ وعَنْ أنس رَضِيَ اللهُ عَنْهُ قالَ: كانَ رَسُولُ اللهِ ﷺ إذا غَزَا قال: «اللَّهُمَّ! أنتَ عَضُدِي وَنَصِيرِي، بِكَ أَحُوْلُ، وَبِكَ أَصُوْلُ، وَبِكَ أُقاتِلُ» رواهُ أبو داودَ، والترمذيُّ وقالَ: حَدِيث حَسَنٌ.

1327. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) యుద్ధం చేసినప్పుడు ఈ విధంగా ప్రార్థించేవారు: "ఓ అల్లాహ్! నీవే నా శక్తివి, సహాయకుడివి. నీ సహాయంతోనే నేను అటూ ఇటూ తిరుగుతూ (ఆత్మరక్షణ చేసుకోగల్గుతున్నాను.) నీ సాయంతోనే శత్రువు మీద దాడిచేసి అతనితో పోరాడగల్గుతున్నాను." (అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయం)

ముఖ్యాంశాలు

శత్రువుతో యుద్ధం చేయటానికి సైనిక బలగాలను, భౌతిక సాధన సంపత్తిని సమకూర్చుకోవటంతోనే సరిపోదు. యుద్ధంలో, విజయం, సహాయం కోసం దేవుణ్ణి కూడా ప్రార్థిస్తూ ఉండాలి. యుద్ధ సమయంలో కూడా దేవుణ్ణి స్మరిస్తూ, ఆయన్ని సహాయం కోసం వేడుకుంటూ ఉండే విశ్వాసులకు ఆయన తరపు నుండి గొప్ప సహాయం లభిస్తుంది.

١٣٢٨ ـ وعَنْ أبي مُوسَى رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ كانَ إذا خَافَ قَوماً قالَ: «اللَّهُمَّ! إنَّا نَجعَلُكَ في نُحُورِهِم، ونَعُوذُ بِكَ مِنْ شُرورِهِم» رواه أبو داودَ بإسنادٍ صحيحٍ.

1328. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) శత్రుజనం నుండి బెడద ఉందని తలిస్తే ఈ విధంగా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! మేము నిన్ను వారి ముందుంచుతున్నాం. వారి దౌష్ట్యాల నుండి నీ శరణు వేడుకుంటున్నాం.

(అబూదావూద్. దీని ఆధారాలు దృఢమైనవి)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం)

١٣٢٩ ـ وعَن ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ قالَ: «الخَيْلُ مَعْقُودٌ في نَوَاصِيْها الخَيرُ إلى يَوْمِ القِيَامَةِ» متفقٌ عليه.

1329. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: గుర్రాల నుదుట ప్రళయం వరకూ శ్రేయో శుభాలు ఉంచబడ్డాయి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

జిహాద్ కోసం ఉపయోగించబడే గుర్రాల్లోనే ఈ శ్రేయోశుభాలు ఉంటాయన్న విషయం గమనార్హం. అసలు శ్రేయోశుభాలంటే జిహాద్‌లో పాల్గొనటం వల్ల లభించే పుణ్యఫలం అని అర్థం. అయితే యుద్ధంలో విజయం సాధించినప్పుడు లభించే యుద్ధసొత్తు కూడా ఒక విధంగా శ్రేయస్కరమైనదే. కనుక దైవమార్గంలో యుద్ధం కోసం గుర్రాలను పెంచటం వల్ల పుణ్యఫలంతో పాటు యుద్ధంలో గెలిచినప్పుడు విజయప్రాప్తి కూడా లభిస్తుందన్నది ఈ హదీసు సారాంశం. పూర్వకాలపు యుద్ధాల్లో గుర్రాల పాత్ర ఎటువంటిదో, శత్రువులతో పోరాడటానికి గుర్రాలు ఎంతగా అవసరమయ్యేవో వేరుగా చెప్పనక్కర్లేదు. నేడు కాలం మారింది. యుద్ధ తంత్రాల్లో పెనుమార్పులు వచ్చాయి. శత్రువుల లక్ష్యాలను ఛేదించటం కోసం అత్యంత అధునాతనమైన యుద్ధసామగ్రిని ఉపయోగించటం జరుగుతోంది. అయినప్పటికీ నేటి యుద్ధాల్లో కూడా గుర్రాల పాత్రను, ప్రాముఖ్యతను మనం తీసిపారేయలేం. అలాంటప్పుడు ప్రళయం వరకూ గుర్రాల నుదుట శ్రేయోశుభాలు రాసిపున్నాయనటంలో సందేహమేముంది?

١٣٣٠ ـ وعَنْ عُرْوَةَ البَارِقِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «الخَيْلُ مَعْقُودٌ في نَوَاصِيْهَا الخَيرُ إلى يَوْمِ القِيَامَةِ: الأَجرُ، وَالمَغنَمُ» متفقٌ عليه.

1330. హజ్రత్ ఉర్వా బారిఖీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: గుర్రాల నుదుట ప్రళయం వరకూ శ్రేయో శుభాలు ఉంచబడ్డాయి. శ్రేయోశుభా లంటే పుణ్యఫలం మరియు యుద్ధ ప్రాప్తి. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٣٣١ ـ وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَنِ احتَبَسَ

1331. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవం మీద

فَرَساً في سَبيلِ اللهِ، إيمَاناً بِاللهِ، وَتَصديقاً بَوَعْدِهِ، فإنَّ شِبَعَهُ، وَرِيَّهُ وَرَوْثَهُ، وَبَوْلَهُ في مِيزَانِهِ يَوْمَ القِيَامَةِ» رواه البخاريُّ.

విశ్వాసంతో ఆయన వాగ్దానం నిజమైన దని భావిస్తూ, ఆయన మార్గంలో (యుద్ధం చేయటం కోసం) గుర్రాన్ని పెంచితే దానికి పెట్టబడే మేత, నీళ్లు ఇంకా అది విసర్జించే మలమూత్రాలు అన్నీ ప్రళయదినాన (మనిషి కర్మలతో పాటు) త్రాసులో తూయబడతాయి. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

١٣٣٢ ـ وعَنْ أَبي مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: جَاءَ رَجُلٌ إلى النَّبيِّ ﷺ بِنَاقَةٍ مَخْطُومَةٍ فقالَ: هذِهِ في سَبيلِ اللهِ، فقالَ رسُولُ اللهِ ﷺ: «لَكَ بِها يَومَ القِيَامَةِ سَبعُمِائَةِ ناقَةٍ كُلُّهَا مَخطُومَةٌ» رواهُ مسلم.

1332. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి కళ్లెం బిగించిన ఒక ఒంటెను తీసుకొచ్చి, "దైవప్రవక్తా! దీనిని దైవ మార్గంలో అర్పిస్తున్నాను" అని అన్నాడు. అది విని ఆయన "అందుకు గాను నీకు పరలోకంలో ఏడొందల ఒంటెలు లభిస్తాయి. వాటన్నింటికీ కళ్లాలు బిగించబడి ఉంటాయి" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

١٣٣٣ ـ وعن أبي حَمَّادٍ ـ ويُقال: أبو سُعادٍ، ويُقالُ: أبو أَسَدٍ، ويقال: أبو

1333. హజ్రత్ అబూ హమ్మాద్ ఉఖ్‌బా బిన్ ఆమిర్ జుహనీ (రజి) కథనం (కొంతమంది ఈయన మారుపేరు అబూ సుఆద్ లేక అబూ అసద్ లేక అబూ ఆమిర్ లేక అబూ అమ్ర్ లేక అబుల్ అస్వద్ లేక అబూ అబన్ అయిఉంటుందని అభిప్రాయ పడ్డారు.) దైవప్రవక్త (సల్లం) వేదికపై

عامِرٍ، ويقالُ: أبو عَمْرٍو، ويقالُ: أَبُو الأَسْوَدِ، ويقالُ: أبو عَبْسٍ - عُقْبَةَ بن عامِرٍ الجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ وَهُوَ عَلى المِنْبَرِ يقولُ: «وَأَعِدُّوا لهُم ما استَطَعْتُم من قُوَّةٍ، أَلا إنَّ القُوَّةَ الرَّمْيُ، أَلا إنَّ القُوَّةَ الرَّمْيُ، أَلا إنَّ القُوَّةَ الرَّمْيُ» رواه مسلم.

నించొని ఈ సూక్తి పఠిస్తుండగా తాను విన్నానని ఆయన తెలియజేశారు: "మీరు దైవ విరోధుల్ని ఎదుర్కోవటానికి మీ శక్తి మేరకు అత్యధిక బలాన్ని సమ కూర్చుకోండి."

ఆ తర్వాత ఆయన తన సహచరుల్ని ఉద్దేశ్యించి, "వినండి! బలమంటే విలువిద్య, బలమంటే విలువిద్య, బలమంటే విలువిద్య" అని (మూడు సార్లు) అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన దివ్యఖుర్ఆన్ ఆయతులో శత్రువులను ఎదిరించటానికి వీలైనంత ఎక్కువగా శక్తిసామర్థ్యాలను సమకూర్చుకోమని అల్లాహ్ ముస్లింలను ఆజ్ఞాపిస్తున్నాడు. అనాటి యుద్ధ విధానం, సమకాలీన పరిస్థితుల దృష్ట్యా దైవప్రవక్త (సల్లం) 'బలం' అంటే 'విలువిద్యే'నని వివరించారు. పైగా ఒకటికి మూడు సార్లు ఆ విషయాన్ని నొక్కిచెప్పి దాని ప్రాముఖ్యతను వెల్లడించారు. ఆ కాలపు యుద్ధ విధానాల్లో విలువిద్యకు అత్యంత కీలకమైన స్థానం ఉండేది. కాని నేడు యుద్ధ విధానం పూర్తిగా మారిపోయింది. బాణాల స్థానే ఈ రోజు ట్యాంకులు, క్షిపణులు, ఆటంబాంబులు మొదలగు వినూత్న యుద్ధ పరికరాలెన్నో ఆవిష్కరించబడ్డాయి. అదే విధంగా వైమానిక దళం, నౌకాదళాలు కూడా నేటి యుద్ధ విధానంలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. కనుక ఈ యుగంలో దివ్యఖుర్ఆన్‌లోని "మీ శక్తి మేరకు అత్యధిక బలాన్ని సమకూర్చుకోండి" అన్న ఆయతుకు పైన పేర్కొనబడిన అత్యాధునిక యుద్ధ పరికరాలను సమకూర్చుకోవటం, వినూత్న యుద్ధ విధానాలను అవలంబించి దైవ విరోధులను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండటం అనే భావమే వస్తుంది. ఇస్లామీయ రాజ్యం ఈ విభాగంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా దివ్యఖుర్ఆన్ ఆయతును తు.చ. తప్పకుండా పాటించటానికి కృషి చేయాలి.

١٣٣٤ - وَعَنْهُ قَالَ: سمِعْتُ رَسُولَ اللهِ ﷺ، يقولُ: «سَتُفْتَحُ عَلَيْكُم أَرَضُونَ، وَيَكفِيكمُ اللهُ، فَلا يَعْجِزْ أَحَدُكُمْ أَن يَلْهُوَ بِأَسْهُمِهِ» رواه مسلم.

1334. ఉఖబా బిన్ ఆమిర్ జుహనీ (రజి)గారే చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా నేను విన్నాను: త్వరలోనే ఎన్నో

భూభాగాల (రాజ్యాల) విజయ ద్వారాలు మీకోసం తెరువబడ నున్నాయి. అప్పుడు (శత్రువులతో పోరాడటానికి) మీకు దేవుని తరపు నుండి చాలినంత బలం లభిస్తుంది. అయితే మీరు మీ (తీరిక సమ యంలో) బాణాలతో అభ్యాసం చేయ టంలో మాత్రం ఏ లోటూ రానీయ కూడదు సుమా! (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రాబోవు కాలంలో ముస్లింలు ఎన్నో ప్రాంతాల మీద విజయకేతనం ఎగురవేస్తారనీ, ఆ కాలంలో దేవుడు వారికి పూర్తి మద్దతునిస్తాడనీ, ఫలితంగా శత్రువులు ముస్లింలకు ఏమాత్రం నష్టం కలిగించలేరని ఈ హదీసు చెబుతోంది. అయితే దానితోపాటు భౌతిక సాధన సంపత్తిని సమకూర్చుకునే విషయంలోనూ ఎలాంటి ఏమరుపాటుకు లోనుకారాదనీ, అదే విధంగా యుద్ధంలో శత్రువులతో తలపడే విధానాన్ని అభ్యసించటంలోనూ ఎలాంటి లోటూ రానీయ కూడదని ఈ హదీసు హెచ్చరిస్తోంది. ఆ విధంగా చూస్తే నేటి కాలంలో ధర్మయోధులు అధునాతన యుద్ధ పరికరాలను ఉపయోగించటం కోసం శిక్షణ పొందటం చాలా అవసరం.

١٣٣٥ ـ وعَنْهُ أَنَّهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ عُلِّمَ الرَّمْيَ، ثُمَّ تَرَكَهُ، فَلَيْسَ مِنَّا، أَوْ فَقَدْ عَصَى» رواه مسلم.

1335. ఉఖబా బిన్ ఆమిర్ (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) (తన సహచరులకు యుద్ధ తంత్రాల గురించి బోధిస్తూ) "విలు విద్య నేర్చుకొని ఆపై దాన్ని నిర్లక్ష్యం చేసిన వారితో మాకు సంబంధం లేదు (లేక) వాడు మాకు అవిధేయత చూపినట్లే" అని హెచ్చరించారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆనాడు విలువిద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉండేది. దాన్ని దృష్టిలో పెట్టుకొని దైవప్రవక్త

(సల్లం) ఈ మాట అన్నారు. ప్రతి ఒక్కరూ అలాంటి యుద్ధ విద్యల్ని నేర్చుకోవాలని ఈ హదీసు పురికొల్పుతుంది. అలాగే దాన్ని నేర్చుకున్న తర్వాత అభ్యాసం చేయకుండా దాన్ని నిర్లక్ష్యం చేసేవారికి ఇందులో హెచ్చరిక కూడా ఉంది. నేడు విలువిద్య స్థానాన్ని ఇతర యుద్ధ విధానాలు ఆక్రమించాయి. వాటి విషయంలో కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుంది. కనుక దైవధర్మ ఔన్నత్యం కోసం, ముస్లింల రక్షణకోసం ఒకసారి ఒక విద్య నేర్చుకొని ఆ తర్వాత దాన్ని ఉద్దేశ్య పూర్వకంగా మర్చిపోవటం చాలా పెద్ద పాపం. దానివల్ల ఒక ముఖ్య ఇస్లామీయ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లవుతుంది.

١٣٣٦ ـ وعنهُ، رضيَ اللهُ عَنْهُ قالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ، يقولُ: «إنَّ اللهَ يُدخِلُ بِالسَّهمِ الوَاحِدِ ثَلاثَةَ نَفَرٍ الجَنَّةَ: صَانِعَهُ يحتَسِبُ في صَنْعَتِهِ الخَيرَ، وَالرَّامِيَ بِهِ، وَمُنْبِلَهُ. وارمُوا واركَبُوا، وَأَنْ تَرمُوا أَحَبُّ إليَّ مِنْ أَنْ تَركَبُوا. وَمَنْ تَرَكَ الرَّميَ بَعْدَ ما عُلِّمَهُ رَغبَةً عنه، فَإنَّها نِعمَةٌ تَرَكَهَا» أَوْ قال: «كَفَرَهَا». رواهُ أبو داودَ.

1336. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ ఉఖబా బిన్ ఆమిర్ (రజి) గారే తెలియ జేశారు: దేవుడు ఒక బాణం మూలంగా ముగ్గుర్ని స్వర్గానికి పంపుతాడు. (1) పుణ్యఫలాపేక్షతో బాణం తయారు చేసినవాడిని. (2) ఆ బాణాన్ని (దైవ విరోధుల మీదకు) వదిలేవాడిని. (3) అంబులపొది నుంచి దాన్ని తీసి అతనికి అందించేవాడిని.

మీరు విలువిద్యను, స్వారీ చేయటాన్ని నేర్చుకోండి. మీరు స్వారీ చేయటం కన్నా విలువిద్య నేర్చుకోవటమే నాకు అత్యంత ఇష్టం. విలువిద్య నేర్చుకున్న తర్వాత అయిష్టం కొద్ది దాన్ని వదిలేసిన వ్యక్తి తనకు అందివచ్చిన వరాన్ని వదలుకున్నట్లే (లేక) దానిపట్ల కృత ఘ్నతకు పాల్పడినట్లే. *(అబూదావూద్)*

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవవిరోధుల్ని మార్కొనటానికి సంసిద్ధత ఇంకా దాని ప్రాముఖ్యత గురించి ఈ హదీసులో వివరించటం జరిగింది. దానికోసం విలువిద్యను ఉదాహరణగా పేర్కొనటం జరిగింది. ఈ

రోజుల్లో విలువిద్య స్థానే అత్యాధునికమైన యుద్ధపరికరాలు వచ్చాయి. కనుక వాటిని తయారు చేసేవారికి, వాటి ద్వారా శత్రువుల్ని మార్కొనేవారికి, యుద్ధంలో ధర్మయోధులకు సహాయపడే వారందరికి తగినంత పుణ్యం లభిస్తుంది.

١٣٣٧ ـ وعَن سَلَمَةَ بنِ الأكوَعِ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: مَرَّ النَّبيُّ ﷺ، على نَفَرٍ يَنْتَضِلُونَ، فَقَالَ: «ارْمُوا بَنِي إسْماعيلَ فَإنَّ أَبَاكم كانَ رامِياً» رواه البخاري.

1337. హజ్రత్ సలమా బిన్ అక్వా (రజి) కథనం: కొంతమంది ఒకచోట విలువిద్య పందెం వేసుకొని బాణాలు వదులుతుండగా దైవప్రవక్త (సల్లం) అటుగా వెళ్తూ, "ఇస్మాయీల్ సంతతి వారలారా! (వింటిని ఎక్కుపెట్టి) బాణాలు వదలండి. నిస్సందేహంగా మీ తాత ఇస్మాయీల్ (గొప్ప) విలుకాడు" అంటూ వారిని ఉత్తేజ పరచారు.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆ కాలంలో అరబ్బుల్ని ఇస్మాయీల్ సంతతివారని కూడా పిలిచేవారు. ఇబ్రాహీమ్ కుమారుడైన ఇస్మాయీల్ ద్వారా వ్యాపించిన సంతానమే అరబ్బులంతా కూడాను. అందుకే వారిని ఇస్మాయీల్ సంతతివారని పేరు పడింది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(సల్లం) కూడా ఆయన వంశం వారే. ఆ విధంగా చూస్తే ఇబ్రాహీమ్ (అలైహి) మన ప్రవక్త (సల్లం)కు కూడా 'తాత' అవుతారన్నమాట!

١٣٣٨ ـ وَعَنْ عَمْرِو بنِ عَبَسَةَ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ رَمَى بِسَهمٍ في سَبيلِ اللهِ فَهُوَ لَهُ عِدْلُ مُحَرَّرَةٍ». رواهُ أبو داودَ، والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

1338. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని అమ్ర్ బిన్ అబసా (రజి) తెలియజేశారు: దైవ మార్గంలో ఒక బాణం వదిలిన వ్యక్తికి, ఒక బానిసకు స్వేచ్ఛ ప్రసాదించి నంత పుణ్యం లభిస్తుంది.

(అబూదావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని బానిస విమోచన ప్రకరణం - సుననె తిర్మిజీలోని జిహాద్ మహిమోన్నతుల ప్రకరణం)

١٣٣٩ ـ وعَنْ أَبي يحيى خُرَيْم بنِ فَاتِكٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ أَنْفَقَ نَفَقَةً في سَبِيلِ اللهِ كُتِبَ لَهُ سَبْعُمِائَةِ ضِعْفٍ» رواهُ الترمذي وقالَ: حديثٌ حَسَنٌ.

1339. హజ్రత్ అబూ యహ్‌యా ఖురైమ్ బిన్ ఫాతిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా దైవ మార్గంలో ఏమైనా ఖర్చుపెడితే అతని కొరకు (అతని కర్మల జాబితాలో) ఏడొందల రెట్ల పుణ్యం వ్రాయబడు తుంది. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని జిహాద్ మహిమోన్నతుల ప్రకరణం)

١٣٤٠ ـ وعَنْ أبي سَعيدٍ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَا مِنْ عَبْدٍ يَصُومُ يَوْماً في سَبِيلِ اللهِ إِلَّا بَاعَدَ اللهُ بِذلكَ اليَوْمِ وَجْهَهُ عَنِ النَّارِ سَبْعِينَ خَرِيفاً» متفقٌ عليهِ.

1340. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా దైవమార్గంలో ఒకరోజు ఉపవాసముంటే దానికి బదులుగా దేవుడు అతన్ని నరకాగ్ని నుండి డెబ్భై సంవత్సరాల (ప్రయాణమంత) దూరం ఉంచుతాడు. (బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు ఉపవాస అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో ఇంకా దీనికి ముందు ప్రస్తావించబడిన హదీసుల్లో కూడా దైవమార్గంలో ఖర్చుచేయటం, ఇతర ఎలాంటి కష్టాన్నయినా సహించటం వల్ల లభించే పుణ్యం గురించి వివరించటం జరిగింది. మొత్తానికి జిహాద్ మార్గంలో చేసిన ఏ పనీ వృధాగా పోదనీ, ప్రతి పనికి పూర్తి ప్రతిఫలం లభిస్తుందన్న విషయాన్ని తెలియజెప్పటమే ఈ హదీసుల ఉద్దేశ్యం.

١٣٤١ ـ وعَنْ أبي أُمَامَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ، قالَ: «مَنْ صَامَ يَوْماً في سَبِيلِ اللهِ جَعَلَ اللهُ بَيْنَهُ وَبَيْنَ النَّارِ خَنْدَقاً كَمَا بَيْنَ السَّماءِ والأَرْضِ» رواهُ الترمذي وقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1341. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా "దైవమార్గంలో ఒక రోజు ఉపవాస ముంటే అతనికీ - నరకాగ్నికి మధ్య దేవుడు భూమ్యాకాశమంత (వెడ

ల్పయిన) కందకం (అడ్డం) ఉండేలా చేస్తాడు. (తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని జిహాద్ మహిమోన్నతుల ప్రకరణం)

١٣٤٢ ـ وعَنْ أبي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ ماتَ وَلَمْ يَغْزُ، وَلَمْ يُحَدِّثْ نَفْسَهُ بِغَزْوٍ، ماتَ عَلى شُعْبَةٍ مِنَ النِّفَاقِ» رواهُ مسلمٌ.

1342 హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జిహాద్ చేయకుండా, కనీసం జిహాద్ చేయాలన్న ఆలోచన కూడా లేకుండా మరణించిన వ్యక్తి ఓ కపట లక్షణంతో మరణించిన వాడవుతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

జిహాద్‌లో పాల్గొనే అవకాశం లభించకపోవటం వేరే విషయం. కాని ఒకవేళ ధర్మ విరోధులతో పోరాడాల్సి వచ్చినప్పుడు దైవమార్గంలో పోరాడాలన్న తలంపు కూడా లేకపోవటం కపటుల లక్షణం. దైవప్రవక్త (సల్లం) కాలంలో కపట విశ్వాసులు ప్రాణభయంతో ఎల్లప్పుడూ జిహాద్‌కు దూరంగా ఉండేవారు. ఇమామ్ ఖుర్తుబీ (రహ్మాలై) ఈ హదీసు వెలుగులో ఒక సూత్రాన్ని ప్రతిపాదించారు. అదేమిటంటే మనిషికి ఏదయినా సత్కార్యం చేసే వీలు లేకపోయినప్పుడు కనీసం వీలు చిక్కినప్పుడయినా దాన్ని తప్పకుండా నెరవేరుస్తానన్న కృత నిశ్చయంతో ఉండాలి. ఆ కృత నిశ్చయానికి గాను అతనికి ఆ పని చేసినంత పుణ్యం లభిస్తుంది. దీనికి భిన్నంగా సత్కార్యాలు చేయకపోవటం, కనీసం సత్కార్యాలు చేయాలన్న ఉద్దేశ్యం కూడా లేకపోవటం కపటుల లక్షణం. ముఖ్యంగా జిహాద్ గురించి మనసులో ఏమాత్రం ఆసక్తి లేకపోతే అలాంటి మనిషి కపట విశ్వాసిగా పరిగణించబడతాడు.

١٣٤٣ ـ وعَنْ جابرٍ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: كُنَّا مَعَ النَّبِيِّ ﷺ في غَزَاةٍ فقالَ: «إنَّ بِالمَدِينَةِ لَرِجَالاً ما سِرتُمْ مَسِيراً وَلا قَطَعْتُمْ

1343. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: ఒకానొక ధర్మయుద్ధంలో మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాం. అప్పుడాయన మాతో ఇలా అన్నారు: మదీనా నగరంలో కొంతమంది ఉన్నారు (వారు మన వెంట యుద్ధానికి రాలేదు కాని) మీరు ఎంత దూరమయితే ప్రయాణించారో, ఎన్ని

وَادياً إلَّا كانُوا مَعَكُمْ، حَبَسَهُمُ المَرَضُ». وفي روايةٍ: «حَبَسَهُمُ العُذْرُ». وفي روايةٍ: «إلَّا شَرَكُوكُمْ في الأَجْرِ» رواهُ البخاري من روايةِ أنَسٍ، ورَواهُ مُسلمٌ من روايةِ جابرٍ واللفظ له.

లోయల గుండానయితే నడిచి వెళ్ళారో (దానికి లభించే పుణ్యంలో) వారు కూడా మీతోపాటు (భాగస్వాములుగా) ఉన్నారు. వ్యాధి మూలంగా వారు (మన వెంట యుద్ధానికి) రాలేక పోయారు.

వేరొక ఉల్లేఖనంలో "అనివార్య కారణాలు వారిని ఆపి ఉంచాయి" అని ఉంది.

ఇంకొక ఉల్లేఖనంలో "వారు పుణ్యంలో మీతో పాలుపంచుకున్నారు" అని ఉంది.

ఇమామ్ బుఖారీ ఈ హదీసును అనస్ (రజి) ఆధారంగా సేకరించారు. ఇమామ్ ముస్లిం దీనిని జాబిర్ (రజి) ఆధారంగా సేకరించారు. హదీసు వాక్యాలు ముస్లింవి.

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు చిత్తశుద్ధి (ఇఖ్లాస్) అధ్యాయంలో కూడా వచ్చింది. దీనిద్వారా తెలిసేదేమంటే జిహాద్‌లో పాల్గొనలేకపోయినవారు దానికి సంబంధించి సంకల్ప శుద్ధితో ఉంటే చాలు, తమ ధనప్రాణాలతో దైవమార్గంలో పోరాడిన వారవుతారు. తమ చిత్తశుద్ధి మూలంగా వారు దైవం దృష్టిలో ధర్మయోధుల పుణ్యంలో భాగస్వాములౌతారు.

١٣٤٤ ـ وعنْ أبي مُوسى، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ أَعْرَابِيًّا أَتَى النَّبِيَّ ﷺ، فَقَالَ: يا رسولَ اللهِ! الرَّجُلُ يُقَاتِلُ لِلْمَغْنَمِ، وَالرَّجُلُ يُقَاتِلُ لِيُذْكَرَ، وَالرَّجُلُ يُقَاتِلُ لِيُرَى مَكانُهُ؟ وفي روايةٍ: يُقَاتِلُ

1344. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం ఒక పల్లెవాసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఇలా అడిగాడు: "దైవప్రవక్తా! ఒక వ్యక్తి యుద్ధంలో లభించే ధనరాశుల కోసం యుద్ధం చేస్తాడు. మరో వ్యక్తి పేరు ప్రఖ్యాతుల

شَجَاعَةً، وَيُقَاتِلُ حَمِيَّةً. وفي روايةٍ: وَيُقَاتِلُ غَضَباً، فَمَنْ في سَبيلِ اللهِ؟ فَقَالَ رسولُ اللهِ ﷺ: «مَنْ قَاتَلَ لِتَكُونَ كَلِمَةُ اللهِ هِيَ العُلْيَا، فَهُوَ في سَبِيلِ اللهِ» متفقٌ عليهِ.

కోసం యుద్ధం చేస్తాడు. ఇంకో వ్యక్తి తన గొప్పదనం చాటుకోవటానికి యుద్ధం చేస్తాడు. (వేరొక ఉల్లేఖనం ప్రకారం) ఒకతను తన ధైర్యసాహసాలు ప్రదర్శించటం కోసం యుద్ధం చేస్తున్నాడు. మరొకతను జాత్యహంకారంతో యుద్ధం చేస్తున్నాడు. (ఇంకొక ఉల్లేఖనం ప్రకారం) ఒకతను (తన సొంత విషయమై) కోపోద్రేకాలతో యుద్ధం చేస్తున్నాడు. వీరందరిలో దైవమార్గంలో పోరాడుతున్నదెవరు?" దానికి సమాధానమిస్తూ దైవప్రవక్త (సల్లం) "ఎవరయితే దైవ వచన ఔన్నత్యం కోసం పోరాడుతున్నారో వాస్తవానికి వారే దైవమార్గంలో పోరాడుతున్నవారు" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రాపంచిక ఉద్దేశ్యాల కోసం యుద్ధం చేసేవారు ధర్మయోధులు కారనీ, దైవధర్మ ఔన్నత్యం కోసం, దైవప్రసన్నతను బడయటం కోసం యుద్ధం చేసేవారే నిజమైన ధర్మయోధులని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٣٤٥ - وعنْ عبدِ اللهِ بنِ عَمرِو بنِ العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رسُولُ اللهِ ﷺ: «مَا مِنْ غَازِيَةٍ، أَوْ سَرِيَّةٍ تَغْزُو، فَتَغْنَمُ وَتَسْلَمُ، إِلَّا كانُوا قَدْ تَعَجَّلُوا ثُلُثَي أُجورِهِم، وَمَا مِنْ غَازِيَةٍ أَوْ سَرِيَّةٍ تُخْفِقُ وَتُصَابُ إِلَّا تَـمَّ أُجُورُهُمْ». رواهُ مسلمٌ.

1345. అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏదయినా సైనిక సమూహంగాని లేక సైనిక పటాలంగాని జిహాద్ చేసి (దైవమార్గంలో పోరాడి) విజయప్రాప్తితో సహా నిక్షేపంగా తిరిగొస్తే అలాంటి

యోధులు ప్రపంచంలోనే మూడింట రెండొంతుల పుణ్యాన్ని పొందినట్లే. అదే ఏదయినా సైనిక సమూహంగాని లేక సైనిక పటాలంగాని దైవమార్గంలో యుద్ధంచేసి యుద్ధప్రాప్తిని పొంద కుండా అమరగతి నొందితే లేక క్షతగాత్రులైతే అలాంటి వారికి పూర్తి పుణ్యం లభిస్తుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవమార్గంలో యుద్ధం చేయటానికి వెళ్ళి విజయ ప్రాప్తితో సహా నిక్షేపంగా ఇండ్లకు తిరిగొచ్చే ధర్మయోధులకు, విజయప్రాప్తిని పొందకుండా యుద్ధంలో అమరగతినొందే లేదా క్షతగాత్రులయ్యే యోధులకన్నా తక్కువ పుణ్యం లభిస్తుంది. బహుశా అందుకేనేమో దైవప్రవక్త సహచరులు కొంతమంది "మాలో కొంతమంది ఇహలోకంలో తమ సత్కర్మలకు ఎలాంటి ప్రతిఫలం పొందకుండానే దేవుని సన్నిధికి వెళ్ళిపోయారు. మరికొందరి కాయలు పండినవి. ఇప్పుడు వారు వాటిని ఏరుకుంటున్నారు" అని తరచూ అంటుండేవారు.

١٣٤٦ ـ وعنْ أَبي أُمَامَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَجُلاً قالَ: يا رسولَ الله! ائْذَنْ لي في السِّيَاحَةِ فَقالَ النَّبيُّ ﷺ: «إِنَّ سِيَاحَةَ أُمَّتي الجِهادُ في سَبيلِ اللهِ، عَزَّ وجلَّ» رواهُ أَبو داود بإسنادٍ جيِّدٍ.

1346. హాజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నేను (ప్రాపంచిక సుఖసంతోషాలన్నిటినీ వదలి) దూరంగా ఎక్కడి కయినా వెళ్ళి పోవాలనుకుంటున్నాను. అందుకు గాను నాకు అనుమతిని ప్రసాదించండి" అని అడిగాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి అనుమతి నివ్వటానికి నిరాకరిస్తూ, "నా అనుచర సమాజంలోని వారు ఆ విధంగా (ప్రాపంచిక సుఖాలకు) దూరంగా వెళ్ళదలచు

కుంటే దైవమార్గంలో యుద్ధానికి వెళ్ళాలి" అని అన్నారు. (అబూదావూద్ దీనిని మంచి ఆధారాలతో సేకరించారు.)

(అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'సియాహత్' అనే పదం ఉపయోగించబడింది. సియాహత్ అంటే భూమ్మీద తిరగటం, పర్యటించటం, ఎక్కడికయినా ప్రయాణించటం అని అర్థం. ఈ హదీసులో పృచ్ఛకుడు దైవప్రవక్త (సల్లం)ను తనకు సియాహత్ చేసేందుకు అనుమతినివ్వమని కోరాడు. అయితే అతని ఉద్దేశ్యం భూమ్మీద పర్యటించటం కాదు. ప్రాపంచిక సుఖాలకు, సాంఘిక జీవనానికి, జనవాసాలకు దూరంగా ఏ కొండల్లోనో, అడవుల్లోనో బ్రతుకుదామన్నదే అతని ఉద్దేశ్యం. ఆ ఉద్దేశ్యంతోనే అతను దైవప్రవక్త (సల్లం)ను దానికోసం అనుమతి ఇవ్వమని అడిగాడు. కాని దైవప్రవక్త (సల్లం) ఆ విషయంలో అనుమతినివ్వటానికి నిరాకరించారు. మనిషి ప్రాపంచిక సుఖాలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకుంటే జిహాద్‌లో పాల్గొనాలని చెప్పారు. జిహాద్‌లో అనుక్షణం అతన్ని చావు వెంటాడుతూ ఉంటుంది. ఆ సమయంలో అతను ప్రాపంచిక సుఖాలన్నీ మరచిపోతాడు. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే ఇక్కడ సియాహత్ అంటే జిహాద్‌లో పాల్గొనటమని అర్థం. అందుకే ఇమామ్ అబూదావూద్‌గారు ఈ హదీసుని జిహాద్ ప్రకరణంలో పొందుపరచారు. ఈ హదీసు ఆధారాల్లోని ఖాసిమ్ అనే ఉల్లేఖకుని విశ్వసనీయతపై చాలామంది హదీసువేత్తలు విభిన్న అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

١٣٤٧ ـ وعَنْ عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العاصِ رَضيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبيِّ ﷺ قَالَ: «قَفْلَةٌ كَغَزْوَةٍ». رواهُ أبو داود بإسنادٍ جيدٍ. «القَفْلَةُ»: الرُّجُوعُ، والمراد: الرُّجُوعُ مِنَ الغزوِ بَعْدَ فَرَاغِهِ؛ ومعناه: أنه يُثابُ في رُجُوعِهِ بعدَ فَرَاغِهِ مِنَ الغَزْوِ.

1347. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జిహాద్ నుంచి తిరిగి రావటం కూడా జిహాద్ చేయటంతో సమానమే. (అబూదావూద్ దీనిని మంచి ఆధారాలతో సేకరించారు.)

జిహాద్ ముగిసిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్ళినప్పుడు కూడా యోధునికి పుణ్యం లభిస్తుందని ఈ హదీసు భావం.

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

యోధుడు జిహాద్ నుండి తిరిగొచ్చిన తర్వాత కూడా ఎన్నో రకాల విధులు నిర్వర్తిస్తూ ఉంటాడు. భార్యాపిల్లల హక్కుల్ని నెరవేరుస్తాడు. వీటన్నిటితోపాటు తిరిగి జిహాద్‌లో పాల్గొనే అవకాశం కోసం ఎదురు చూస్తూ, దానికోసం సర్వసన్నద్ధుడై ఉంటాడు. ఆ విధంగా యోధుడు ఇంట్లో ఉన్నప్పటికీ సంకల్పం రీత్యా అతను యుద్ధమైదానంలోనే ఉంటాడు. కనుక అతను జిహాద్ నుండి ఇంటికి తిరిగొచ్చినప్పుడు కూడా అతనికి జిహాద్ చేసినంత పుణ్యం లభిస్తుంది.

١٣٤٨ - وعَنِ السَّائِبِ بنِ يزيدَ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: لمَّا قدِمَ النَّبيُّ ﷺ، مِنْ غَزوَةِ تَبوكَ تَلَقَّاهُ النَّاسُ، فتَلَقَّيْتُهُ مع الصِّبيانِ على ثَنيَّةِ الوَدَاعِ. رواه أبو داودَ بإسنادٍ صَحيحٍ بهذا اللفظ، وَرَوَاهُ البخاريُّ قالَ: ذَهَبْنَا نَتَلَقَّى رسولَ اللهِ ﷺ، مَعَ الصِّبْيَانِ إلى ثَنِيَّةِ الوَدَاعِ.

1348. హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తబూక్ యుద్ధం నుండి తిరిగొచ్చినప్పుడు ప్రజలు ఆయన్ని కలుసుకోవటానికి వెళ్ళారు. అప్పుడు నేను కూడా పిల్లలతోపాటు వెళ్ళి దైవప్రవక్త (సల్లం)ను సనీయతుల్ వదా ప్రాంతంలో కలుసుకున్నాను.

అబూదావూద్ ఈ హదీసును ఇవే వాక్యాలతో దృఢమైన ఆధారాలతో సేకరించారు. ఇమామ్ బుఖారీ దీనిని ఈ విధంగా నకలు చేశారు: "మేము దైవప్రవక్త (సల్లం)ను కలుసుకోవటానికి పిల్లలతోపాటు సనీయతుల్ వదా ప్రాంతానికి బయలుదేరాం" అని సాయిబ్ (రజి)గారు వివరించారు

(సహీహ్ బుఖారీలోని 'ఖైసర్, కిస్రా చక్రవర్తులకు దైవప్రవక్త తరఫు నుండి తొలి లేఖ" ప్రకరణం- సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

యుద్ధం నుండి లేక సుదూర ప్రయాణాల నుంచి తిరిగొచ్చే యోధుల్ని, నాయకుల్ని కలుసుకోవటానికి వెళ్ళటం, వారిని స్వాగతించటం ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. అయితే ఈ స్వాగతంలో ఎలాంటి ఆడంబరంగాని, దుబారా ఖర్చుగాని

ఉండకూడదు. ఈ రోజుల్లో పెద్దవాళ్ళను ఎవరినయినా స్వాగతించాలంటే దానిగురించి ముందుగా ప్రజల్లో బాగా ప్రచారం చేస్తారు. నగరాలను రకరకాలుగా అలంకరించి, దీపాలతో తీర్చిదిద్దుతారు. వారు వచ్చే సమయంలో బాణాసంచా కాల్చటం, గాల్లో ఫైరింగ్ చేయటం లాంటివి ఎన్నో దుబారా ఖర్చుతో కూడిన పనులు చేస్తుంటారు. అలాంటి స్వాగత వేడుకల పేరుతో ప్రజాధనాన్ని నిర్దాక్షిణ్యంగా నీళ్ళలా ఖర్చుపెడతారు. షరీఅత్ ఇలాంటి దుబారా ఖర్చుతో కూడుకున్న వేడుకల్ని అనుమతించదు. దేశ ప్రయోజనాల దృష్ట్యా కూడా ఇలాంటి వేడుకలు ప్రయోజనకరమైనవి కావు. అలాంటప్పుడు ప్రజాధనాన్ని అనవసరమైన చోట్ల వృధా ఖర్చుపెట్టటం కన్నా దేశానికి, ప్రజలకు ఉపయోగకరమైన చోట్ల ఖర్చు పెట్టాలి.

١٣٤٩ ـ وَعَنْ أبي أُمَامَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ لم يَغْزُ، أَوْ يُجَهِّزْ غَازِياً، أَوْ يَخْلُفْ غَازِياً في أَهْلِهِ بِخَيْرٍ، أَصَابَهُ اللهُ بِقَارِعَةٍ قَبْلَ يَوْمِ القِيَامَةِ». رواهُ أبو داودَ بإسنادٍ صحيحٍ.

1349. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవమార్గంలో యుద్ధం చేయకుండా లేదా యుద్ధం చేసేవారికి యుద్ధసామగ్రి నందించి వారిని సమాయత్తపరచకుండా లేదా కనీసం యోధుడు యుద్ధానికి వెళ్ళిన తర్వాత అతని ఇంటివారి బాగోగుల్ని పట్టించుకోకుండా ఉండేవారిని దేవుడు ప్రళయానికి ముందు ఏదో ఒక పెద్ద ఆపదకు గురిచేస్తాడు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో సేకరించారు.)

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జిహాద్‌లో పాల్గొనకపోవటం, ధర్మయోధులకు యుద్ధసామగ్రి సరఫరా చేసి వారికి సహాయమందించకపోవటం లేదా కనీసం వారి కుటుంబ వ్యవహారాలను కూడా పట్టించుకోకపోవటం ఎంత పెద్ద నేరాలంటే అలాంటి నేరస్తుల్ని దేవుడు ప్రపంచంలోనే శిక్షిస్తాడు. కనుక ముహమ్మదీయ అనుచర సమాజం ఈ గురుతర బాధ్యతను గుర్తెరగాలి. జిహాద్ విధి పట్ల, దాని అవసరాల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగరూకులై ఉండాలి. లేకపోతే

పరలోకంలో భయంకరమైన నరకశిక్ష ఎలాగూ ఉంది. దాంతోపాటు ప్రపంచంలో కూడా విపరీత మైన కష్టాలకు గురికావలసి వస్తుంది.

١٣٥٠ ـ وعَنْ أنسٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «جَاهِدُوا المُشْرِكِينَ بِأَمْوَالِكُمْ وَأَنْفُسِكم وَأَلْسِنَتِكُم» رواهُ أبو داود بإسنادٍ صحيحٍ.

1350. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు మీ ధనప్రాణాలను ధారబోసి, ఇంకా మీ మాటల సాయంతో బహుదైవారాధకులతో జిహాద్ చేయండి. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో సేకరించారు.)

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో జిహాద్ మూడు రకాలుగా చేయవచ్చని చెప్పబడింది. ధన సాయంతో, ప్రాణసాయంతో, మాటల సాయంతో - ప్రాణాలు ధారబోసి జిహాద్ చేయవలసి వస్తే అప్పుడు ప్రాణాలకు తెగించి పోరాడాలి. దైవమార్గంలో ధనం అవసరమైతే అప్పుడు తమ ధనాన్ని దైవమార్గంలో ఖర్చుపెట్టాలి. ఇదీ జిహాదే అవుతుంది. ఆఖరికి ఉపద్రవభరిత కాలంలో సత్యాన్ని చాటిచెప్పటం కూడా జిహాద్‌గానే పరిగణించబడుతుంది. దైవమార్గంలో ఎప్పుడు ఏ అవసరం ఏర్పడుతుందో దానికోసం తమ సర్వశక్తులూ ఒడ్డి పోరాడటమే జిహాద్.

١٣٥١ ـ وعَنْ أبي عَمْرٍو ـ ويقالُ: أبو حَكِيمٍ ـ النُّعْمَانِ بنِ مُقَرِّنٍ رَضِيَ اللهُ عَنْهُ قالَ: شَهِدْتُ رَسُولَ اللهِ ﷺ، إذا لَمْ يُقَاتِلْ مِنْ أَوَّلِ النَّهارِ أَخَّرَ القِتالَ حَتَّى تَزُولَ الشَّمْسُ وَتَهُبَّ الرِّيَاحُ، ويَنزِلَ النَّصْرُ. رواه أبو داود، والترمذي، وقالَ: حديثٌ حَسَنٌ صحيحٌ.

1351. హజ్రత్ అబూ అమ్ర్ కొంత మంది అభిప్రాయం ప్రకారం అబూ హకీమ్ నూమాన్ బిన్ ముఖర్రిన్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) వెంట (అనేక యుద్ధాల్లో) పాల్గొన్నాను. (యుద్ధాల్లో ఆయన ఆనవాయితీ ఏమిటంటే) పగలు తొలి వేళప్పుడు యుద్ధం మొదలుపెట్టలేకపోతే ఆ తర్వాత ఆయన యుద్ధాన్ని వాయిదా వేసేవారు. సూర్యుడు నెత్తి నుండి క్రిందికి వాలి, గాలులు వీస్తూ, (దైవ)

సహాయం అవతరించే వరకు ఆయన అలాగే వేచి ఉండేవారు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని యుద్ధాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో యుద్ధం ఆరంభించటానికి రెండు వేళలు సూచించబడ్డాయి. యుద్ధం మొదలుపెట్టాలనుకుంటే ప్రొద్దున్నే మొదలుపెట్టాలి. లేదా సూర్యుడు నెత్తి నుండి వాలి కాస్త చల్లబడిన తర్వాత మొదలెట్టాలి. సాధారణంగా ప్రొద్దున పూట విశ్వాసులు హుషారుగానూ అవిశ్వాసులు నిద్రమత్తులోనూ ఉంటారు. అంచేత ఆ సమయం విశ్వాసులకు అనుకూలంగా ఉంటుంది. పోతే సూర్యుడు నెత్తి నుండి వాలిన తర్వాత ఎండ తీవ్రత అంత ఎక్కువగా ఉండదు. ఆ సమయంలో బయట తిరగటం, పనిచేయటం సులభంగా ఉంటుంది. అదీగాక ఆ సమయంలో దైవసహాయం కూడా అవతరిస్తుంటుంది. అంచేత ఆ రెండు వేళలు యుద్ధం చేయటానికి అత్యంత అనుకూలమైనవి.

١٣٥٢ ـ وعنْ أبي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عنهُ قالَ: قالَ رَسولُ اللهِ ﷺ: «لَا تَتَمَنَّوْا لِقَاءَ العَدُوِّ، وَاسْأَلوا اللهَ العَافِيَةَ، فإذا لَقِيتُمُوهُم، فَاصبِرُوا» متفقٌ عليه.

1352. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : శత్రువుతో పోరాడాల్సిన పరిస్థితి ఆసన్నమవ్వాలని కోరుకోకండి. నిత్యం క్షేమాన్ని కోరుకుంటూ ఉండండి. ఒకవేళ శత్రువులు ఎదురుపడితే మాత్రం స్థయిర్యాన్ని ప్రదర్శించండి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

١٣٥٣ ـ وعَنْهُ وعَنْ جابِرٍ، رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النبيَّ ﷺ، قالَ: «الحَرْبُ خَدْعَةٌ» متفقٌ عليهِ.

1353. హజ్రత్ అబూహురైరా మరియు జాబిర్ (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: యుద్ధం ఒక ఎత్తుగడ (యుద్ధమంటే మోసం, ఎత్తుగడలే).(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జిహాద్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'ఖద్‌అతున్' అనే పదం ఉపయోగించబడింది. 'ఖద్‌అతున్' అంటే మన లక్ష్యాల విషయంలో శత్రువుని సందిగ్ధతకు లోనుచేసి అతణ్ణి ఏమార్చేందుకు వేసే ఎత్తుగడ అని అర్థం. ఇస్లాంలో ఇలా చేయటం సమ్మతమే. కొన్నిసార్లు యుద్ధంలో ఎత్తుగడలు వేయనిదే శత్రువుని ఓడించటం కష్టమైపోతుంది. అదీగాక ఇస్లాం సర్వత్రా వ్యాపించి లోకంలో శాంతిసుఖాలు వెల్లివిరియాలంటే దైవవిరోధుల్ని ఒడించటం కూడా అవసరమే. వీటన్నిటి దృష్ట్యా యుద్ధంలో మోసాలు, ఎత్తుగడలు సమ్మతించబడ్డాయి. అయితే శత్రువులతో కుదిరిన ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఎత్తుగడలు వేయటం, రక్షణ ఇచ్చిన తర్వాత మోసపుచ్చి హతమార్చటం లాంటి చేష్టలు మాత్రం నిషిద్ధం. ఇస్లాం ధర్మం వాటిని ఎన్నటికీ సమ్మతించదు.

235వ అధ్యాయం

٢٣٥ - بَابُ بيَانِ جَمَاعَةٍ مِنَ الشُّهَدَاءِ فِي ثَوَابِ الآخِرَةِ وَيُغَسَّلُونَ وَيُصَلَّى عَلَيْهِمْ بِخِلاَفِ الْقَتِيلِ فِي حَرْبِ الْكُفَّارِ

పరలోకంలో లభించే పుణ్యం రీత్యా అమరగతులుగా పేర్కొనబడేవారి భౌతిక కాయాలకు, గుస్ల్ (స్నానం) చేయించి వారి జనాజా నమాజు కూడా చేయటం జరుగుతుంది. వీరికి భిన్నంగా అవిశ్వాసులతో యుద్ధం చేస్తూ అమరగతి నొందినవారి భౌతిక కాయాలకు స్నానం చేయించనవసరం లేదు. జనాజా నమాజు కూడా చేయనవసరం లేదు.

١٣٥٤ - عنْ أبي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «الشُّهَدَاءُ خَمسَةٌ: المطْعُونُ والمَبْطُونُ، وَالغَرِيقُ، وَصاحِبُ الهَدْمِ، وَالشَّهِيدُ في سَبيلِ اللهِ» متفقٌ عليهِ.

1354. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (పరలోకంలో పొందే పుణ్యం రీత్యా) అమరగతులు (షహీదులు)గా భావింపబడేవారు ఐదుగురు. 1) ప్లేగు వ్యాధితో చని పోయినవాడు. 2) ఉదరవ్యాధితో చనిపోయిన వాడు. 3) (నీటిలో) మునిగి చనిపోయేవాడు. 4) బరువు క్రింద నలిగి చనిపోయినవాడు. 5) దైవమార్గంలో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయినవాడు. *(బుఖారీ-ముస్లిం)*

ముఖ్యాంశాలు

అమరగతుణ్ణి అరబీ భాషలో 'షహీద్' అని అంటారు. షహీద్ అనే పదానికి ధాతువు 'షహాదత్' (సాక్ష్యం) అయినా కావచ్చు లేదా 'షుహూద్' (హాజరవటం) అయినా కావచ్చు.

సాక్ష్యం అనే అర్థంలో తీసుకుంటే దైవమార్గంలో అమరగతినొందేవానికి స్వర్గం లభిస్తుందని స్వయంగా దేవుడు మరియు దైవప్రవక్తలే సాక్ష్యం చెప్పారు. కనుక అతన్ని 'షహీద్' అని అనటం జరిగింది. ఒకవేళ 'హాజరుకావటం' అనే అర్థంలో తీసుకుంటే దైవమార్గంలో అమరగతినొందేవాని వద్దకు కారుణ్యదూతలు హాజరవుతారనీ లేదా తనే స్వయంగా యుద్ధభూమికి హాజరై దైవసన్నిధిలో ప్రాణార్పణం చేస్తాడు కనుక అతణ్ణి 'షహీద్' అని పిలవటం జరుగుతుందని అర్థం చేసుకోవాలి.

ప్లేగువ్యాధితో చనిపోయినవారు, ఉదరవ్యాధితో చనిపోయినవారు, నీళ్లలో మునిగి చనిపోయినవారు, బరువు క్రింద పడి నలిగి చనిపోయినవారు- ఈ నాలుగు రకాలవారు వాస్తవానికి అమరగతులు (షహీదులు) కాకపోయినా దేవుడు ప్రత్యేక కరుణాకటాక్షాలతో వారిని అమరగతుల స్థాయికి చేర్చి వారికి కూడా అంతటి పుణ్యాన్ని ప్రసాదిస్తాడు. ఇతర హదీసుల ద్వారా అమరగతుల జాబితాలోకి వచ్చేవారు మరికొందరున్నారని తెలుస్తున్నది. వివిధ హదీసుల్లో ఈ అమరగతుల రకాల సంఖ్య వేర్వేరుగా ఉండటం వల్ల పైకి ఈ హదీసులు పరస్పర విరుద్ధంగా ఉన్నట్లు కన్పిస్తాయి. వాస్తవానికి వాటి మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు. ముందుగా దైవప్రవక్త (సల్లం) కు వహీ ద్వారా ఐదు రకాల అమరగతుల గురించి తెలుప బడింది. వాటిని ఆయన తన సహచరులకు బోధించారు. ఆ తర్వాత దేవుడు ఆ జాబితాలో మరికొందరిని చేర్చాడు. దైవప్రవక్త (సల్లం) వాటిని కూడా తన సహచరులకు వివరించారు. ఈ అమరగతుల్లో దైవమార్గంలో పోరాడుతూ వధింపబడినవాడు సిసలైన అమరగతుడు (షహీద్) కనుక అతనికి ఇతరుల మీద స్పష్టమైన ఆధిక్యత ఉంటుంది.

١٣٥٥ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «ما تَعُدُّونَ الشُّهَدَاءَ فِيكُم؟» قالُوا: يا رَسُولَ اللهِ! مَنْ قُتِلَ في سَبِيلِ اللهِ، فَهُوَ شهيدٌ. قال: «إنَّ شُهَدَاءَ أُمَّتِي إذاً لَقَلِيلٌ!» قالُوا: فَمَنْ يا رَسُولَ اللهِ؟ قالَ: «مَنْ قُتِلَ في سَبيلِ اللهِ فَهُوَ شَهيدٌ، وَمَنْ مَاتَ في سَبيلِ اللهِ فَهُوَ شَهيدٌ، وَمَنْ مَاتَ في الطَّاعُونِ فَهُوَ شَهيدٌ، وَمَنْ مَاتَ في البَطْنِ فَهُوَ شَهيدٌ، وَالغَرِيقُ شَهيدٌ» رواهُ مُسْلمٌ.

1355. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) తన సహచరుల్ని ఉద్దేశించి, "మీరు మీలో ఎవరెవరిని అమరగతులుగా పరిగణిస్తున్నారు" అని అడిగారు. "దైవప్రవక్తా! (మా అభిప్రాయంలో) దైవమార్గంలో పోరాడుతూ వధింపబడినవాడే అమరగతుడు" అని బదులిచ్చారు సహచరులు. అది విని దైవప్రవక్త (సల్లం) "ఆ విధంగా చూస్తే నా అనుచర సమాజంలో అమరగతులు చాలా తక్కువ మంది ఉంటారు" అని అన్నారు. అందుకు సహచరులు,

"దైవప్రవక్తా! మరయితే అమరగతులు ఎవర్ని అంటారు?" అని అడిగారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా వివరించారు:

"దైవమార్గంలో పోరాడుతూ వధింప బడినవారు అమరగతులు. దైవ మార్గంలో సహజమరణం పొందిన వారూ అమరగతులే. ప్లేగువ్యాధితో చనిపోయినవారు కూడా అమరగతులే. అలాగే ఉదరవ్యాధితో చనిపోయిన వారు, నీళ్ళలో మునిగి ప్రాణాలు కోల్పోయినవారూ అమరగతులే."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పథవుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవమార్గంలో సహజ మరణం పొందినవారంటే యుద్ధభూమిలో కత్తిపోట్లకో లేక ఖడ్గపు వేట్లకో లేక తుపాకీ గుండ్ల దెబ్బకో చనిపోకుండా వేరితర కారణాలతో చనిపోవటం అని అర్థం. ఉదా: జిహాద్‌కు వెళ్తూ మార్గమధ్యంలో గుర్రం లేక వేరితర వాహనంపై నుంచి క్రిందపడి ప్రాణాలు కోల్పోవటం లేక గుండెపోటు మొదలగు వ్యాధుల వల్ల మరణించటం.

١٣٥٦ ـ وعنْ عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ قُتِلَ دُونَ مالِهِ، فَهُوَ شَهِيدٌ» متفقٌ عليهِ.

1356. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తన ధనాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఇతరుల చేత వధించబడిన వాడు అమరగతునిగా పరిగణించ బడతాడు. (బుఖారీ- ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దౌర్జన్యాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٣٥٧ - وعَنْ أبي الأَغْوَرِ سَعِيدِ بنِ زَيْدِ بنِ عمرِو بنِ نُفَيْلٍ، أَحَدِ العَشَرَةِ المَشْهُودِ لَهُمْ بالجَنَّةِ، رَضِيَ اللهُ عَنْهُمْ، قالَ: سَمِعْتُ رسُولَ اللهِ ﷺ، يقولُ: «مَنْ قُتِلَ دُونَ مالِهِ فَهُوَ شَهيدٌ، وَمَنْ قُتِلَ دُونَ دَمِهِ فَهُوَ شَهيدٌ، وَمَنْ قُتِلَ دُونَ دِينِهِ فَهُوَ شَهيدٌ، وَمَنْ قُتِلَ دُونَ أَهْلِهِ فَهُوَ شَهيدٌ». رواهُ أبو داودَ، والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

1357. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబుల్ ఆవర్ సయీద్ బిన్ జైద్ బిన్ అమ్ర్ బిన్ నుఫైల్ తెలియజేశారు: తమకు స్వర్గం లభిస్తుందని ఇహ లోకంలోనే శుభవార్త పొందిన పది మందిలో ఈయన కూడా ఒకరు:

"తన ధనాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఇతరులచేత వధింపబడిన వాడు అమరగతుడౌతాడు. ఆత్మరక్షణ కోసం పోరాడుతూ వధింప బడినవాడూ అమరగతు డౌతాడు. తన ధర్మాన్ని కాపాడుకునే ప్రయత్నంలో వధింప బడినవాడు కూడా అమర గతుడౌతాడు. తన ఇంటివారిని రక్షించే ప్రయత్నంలో వధింపబడినవాడూ అమర గతునిగా పరిగణించబడ తాడు." *(అబూ దావూద్, తిర్మిజీ-హసన్; సహీహ్)*

(సుననె అబూదావూద్‌లోని సున్నహ్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని రక్తపరిహారాల అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇహలోకంలోనే స్వర్గసుఖాల శుభవార్తను పొందిన పదిమంది దైవప్రవక్త సహచరుల పేర్లు ఇవి: 1) అబూబక్ర్ సిద్దీఖ్ 2) ఉమర్ బిన్ ఖత్తాబ్ 3) ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ 4) అలీ బిన్ అబూతాలిబ్ 5) తల్హా బిన్ ఉబైదుల్లాహ్ 6) జుబైర్ బిన్ అవ్వామ్ 7) అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ 8) సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ 9) అబూ ఉబైదా బిన్ జర్రాహ్ 10) ఈ హదీసు ఉల్లేఖకులైన సయీద్ బిన్ జైద్ (రజి). దైవప్రవక్త (సల్లం) మరికొంత మందికి కూడా స్వర్గశుభవార్తను తెలియజేశారు. అయితే ఈ పదిమందినే 'అషరయె ముబష్షరహ్' (స్వర్గశుభవార్త పొందిన పదిమంది)గా ఎందుకు చెబుతారంటే వీరందరికీ ఒకే సందర్భంలో ఒకే హదీసులోనే దైవప్రవక్త (సల్లం) స్వర్గశుభవార్త వినిపించారు (సుననె తిర్మిజీ).

١٣٥٨ ـ وعنْ أبي هُريرةَ، رَضِيَ اللهُ عَنْهُ، قالَ: جَاءَ رَجُلٌ إلى رسولِ اللهِ ﷺ، فَقَالَ: يا رسولَ اللهِ أَرَأَيْتَ إنْ جَاءَ رَجُلٌ يُرِيدُ أَخْذَ مَالي؟ قالَ: «فَلا تُعْطِهِ مَالَكَ» قال: أَرَأَيْتَ إنْ قَاتَلَني؟ قال: «قَاتِلْهُ» قالَ: أَرَأَيْتَ إنْ قَتَلَني؟ قالَ: «فَأَنْتَ شَهِيدٌ» قالَ: أَرَأَيْتَ إنْ قَتَلْتُهُ؟ قال: «هُوَ في النَّارِ» رواهُ مسلمٌ.

1358. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి "దైవప్రవక్తా! ఎవరయినా బలవంతంగా నా సొమ్ము తీసుకోవ టానికి వస్తే ఏం చెయ్యాలి?" అని అడి గాడు. "నీ సొమ్ము అతనికి ఇవ్వ మాకు" అని బదులిచ్చారు దైవప్రవక్త (సల్లం). "ఒకవేళ అతను నాతో తలపడితేనో?" అని అడిగాడా వ్యక్తి. "నువ్వు కూడా అతనితో తలపడు" చెప్పారాయన. "ఆ పోరులో అతను నన్ను హతమారుస్తే?" అడిగాడా వ్యక్తి. "నువ్వు అమర గతునిగా పరిగణించ బడతావు" చెప్పారాయన. "ఒకవేళ నేనే అతన్ని హత మారిస్తే?" మళ్ళీ అడిగాడా వ్యక్తి. అందుకాయన సమాధానమిస్తూ "(నీకేం ఫర్వాలేదు) అతనే నరకానికి వెళ్తాడు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆత్మరక్షణ కోసం, తమ ధనాన్ని రక్షించుకోవటం కోసం దోపిడీ దొంగలతో పోరాడి తప్పని పరిస్థితుల్లో వారిని హతమార్చితే అందులో తప్పులేదని ఈ హదీసు ద్వారా బోధపడు తోంది. ఆ విధంగా ఆత్మరక్షణ కోసం ఇతరుల్ని చంపినవారు నేరస్థులుగా కూడా పరిగణించ బడరు. వారికి ఎలాంటి పాపం ఉండబోదు. పైగా హతులే నరకానికి వెళ్తారు. ఒకవేళ ఆత్మరక్షణ పోరాటంలో తనే మృత్యువాత పడితే అతను అమరగతుని (షహీద్)గా పరిగణించబడతాడు. అయితే ఇలాంటివారు సిసలైన అమరగతులు కారు. దేవుడు పరలోకంలో వీరికి ప్రత్యేక అనుగ్రహంతో అమరగతుల స్థాయిని ప్రసాదిస్తాడు. అంతే! కనుక సాధారణ మృతులకు చేసినట్లుగానే వీరికి కూడా శవస్నానం చేయించి జనాజా నమాజు చేయాల్సిందే. వీరికి భిన్నంగా యుద్ధభూమిలో అవిశ్వాసులతో పోరాడుతూ వధింపబడిన అమరవీరులకు మాత్రం శవస్నానంగాని, జనాజా నమాజ్‌గాని చేయాల్సిన అవసరంలేదు.

236వ అధ్యాయం

٢٣٦ ـ بَابُ فَضْلِ الْعِتْقِ

బానిస విమోచన విశిష్టత

قال اللهُ تَعَالى: ﴿فَلَا اقْتَحَمَ الْعَقَبَةَ ۝١١ وَمَا أَدْرَىٰكَ مَا الْعَقَبَةُ ۝١٢ فَكُّ رَقَبَةٍ﴾ [البلد: ١١ ـ ١٣].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు: కాని అతడు కష్టతరమైన కనుమ దాటిపోవటానికి ఇష్టపడలేదు. కష్టతరమైన ఆ కనుమ అంటే ఏమిటో మీకు తెలుసా? మెడల్ని విడిపించటం. *(అల్ బలద్: 11-13)*

ముఖ్యాంశాలు

పై సూక్తిలో మెడల్ని విడిపించటమంటే బానిసలకు విముక్తి నొసగటం, వారిని బానిసత్వపు సంకెళ్ళ నుంచి విడిపించటం అని అర్థం. దీన్ని కష్టతరమైన కనుమ దాటిపోవటమని ఎందుకు చెప్పబడిందంటే, ఇది ఎంతో కష్టంతో కూడుకున్న పని. దేవునిపై సంపూర్ణ విశ్వాసం, ఆయన పట్ల అమితమైన భక్తీప్రపత్తులు గలవారే బానిసల్ని విడిపించటం కోసం డబ్బు ఖర్చుపెట్టగల్గుతారు.

పూర్వకాలంలో బానిస వ్యవస్థ అమల్లో ఉండేది. ఇస్లాం ఈ అన్యాయపూరిత వ్యవస్థను నేరుగా రూపుమాపకపోయినా దీని సమూల నిర్మూలన కోసం పరోక్షంగా ఎన్నో వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టింది. ఇస్లాం దీన్ని నేరుగా నిర్మూలించక పోవటానికి కారణాలు కూడా లేకపోలేదు. ఆనాడు ఇది ఓ ఆర్థిక అవసరంగా పరిగణించబడేది. అదీగాక ఆ కాలంలో యుద్ధఖైదీల మార్పిడి, పట్టుబడ్డ ఖైదీల కోసం చాలినన్ని జైళ్ళు ఉండేవి కావు. అందుకే ఆ ఖైదీలను యోధులకు పంచిపెట్టటం జరిగేది. వారు ఆ యోధుల దగ్గర బానిసలుగా ఉండేవారు. అదే సమయంలో ఇస్లాం ధర్మం యజమానులకు బానిసల పట్ల ఎలా మెలగాలో కూడా బోధించింది. వారిపట్ల అమానుషంగా ప్రవర్తించటం, వారి మీద తలకుమించిన భారం మోపటం, వారిని అవమానించటం లాంటి పాశవిక చర్యల్ని తీవ్రంగా ఖండించింది. వారిపట్ల ఉత్తమంగా మెలగాలని తాకీదు చేసింది. దానికితోడు ఎన్నో మార్గాల ద్వారా బానిసలకు స్వేచ్ఛ లభించేలా చేసి అసలు బానిస వ్యవస్థనే పూర్తిగా నిరుత్సాహపరిచింది.

١٣٥٩ ـ وعَنْ أَبي هُريرةَ، رَضِيَ اللهُ عنهُ قَالَ: قَالَ لي رَسولُ اللهِ ﷺ: «مَنْ أَعْتَقَ رَقَبَةً مُسْلِمَةً أَعْتَقَ اللهُ بِكُلِّ عُضْوٍ مِنْهُ عُضْواً مِنْهُ مِنَ النَّارِ حتى فَرْجَهُ بِفَرْجِهِ» متفقٌ عليهِ.

1359. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారు: ఎవరయినా ఒక బానిస ముస్లింను బానిసత్వ బంధనాల నుండి విడిపిస్తే

అల్లాహ్ అతని ప్రతి అవయవానికి బదులుగా ఇతని అవయవాలను నరకం నుండి కాపాడుతాడు. ఆఖరికి అతని మర్మాంగానికి బదులుగా ఇతని మర్మాంగాన్ని నరకం నుండి రక్షిస్తాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని పరిహారాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బానిస విమోచన ప్రకరణం)

ముఖ్యాంశాలు

బానిసల విమోచనం కోసం ఇస్లాం ధర్మం తీసుకున్న చర్యలకు ఈ హదీసు ఒక మచ్చుతునక మాత్రమే. దైవప్రవక్త (సల్లం) కాలంలో ఇలాంటి బోధనలు ముస్లింలపై ఎంతగా ప్రభావం చూపాయంటే ఆయన సహచరులు బానిసల్ని విడిపించటంలో తమవంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తించారు. అబూబక్ర్ (రజి) ఎంతోమంది బానిసల్ని వారి యజమానులకు ధనం చెల్లించి మరీ విడిపించారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ముప్పై వేల మంది బానిసల్ని విడిపించారు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) వెయ్యి కంటే ఎక్కువ మంది బానిసలకు స్వేచ్ఛ నిచ్చారు. కొంతమంది సహచరులైతే ఒక్కరోజులోనే ఎనిమిదివేల మంది బానిసలకు విముక్తిని కల్పించేవారని తెలుస్తోంది. (ఇబ్నె అల్లాన్, నుజ్‌హతుల్ ముత్తఖీన్)

١٣٦٠ ـ وَعَنْ أَبِي ذَرٍّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ! أَيُّ الأَعْمَالِ أَفْضَلُ؟ قَالَ: «الإِيمَانُ بِاللهِ، وَالجِهَادُ فِي سَبِيلِ اللهِ» قَالَ: قُلْتُ: أَيُّ الرِّقَابِ أَفْضَلُ قَالَ: «أَنْفَسُهَا عِنْدَ أَهْلِهَا، وَأَكْثَرُهَا ثَمَناً» مُتَّفَقٌ عليهِ.

1360. హజ్రత్ అబూ జర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను: "కర్మల్లో శ్రేష్ఠమైనది ఏదీ?" అని. అందుకాయన, "అల్లాహ్‌ను విశ్వసించటం, దైవమార్గంలో పోరాడటం" అని చెప్పారు. నేను మళ్ళీ, "ఎలాంటి మెడలను (బానిసల్ని) విడిపించటం ఉత్తమం" అని అడిగాను. అందుకాయన "తమ యజమానుల దృష్టిలో అత్యంత శ్రేష్ఠులు, ఖరీదైన వారిని" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని బానిస విమోచన ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

యజమాని దృష్టిలో ఉత్తముడు, ఉత్కృష్టుడైన బానిసకు ఎక్కువ ఖరీదు ఉండటం సహజమే. అందుకని అలాంటి బానిసల్ని కొని వారికి స్వేచ్ఛ నొసగటం ఒకింత కష్టమైన పనే. దానికారణంగానే ఇతర బానిసల కన్నా అలాంటి ఉత్తములైన బానిసల్ని కొని విడిపిస్తే దానివల్ల ఎక్కువ పుణ్యం లభిస్తుంది. దీనిద్వారా మనం ఎంత ఎక్కువ ఖరీదైన వస్తువు ఖర్చుపెడితే అంత ఎక్కువ పుణ్యం లభిస్తుందని సూత్రప్రాయంగా చెప్పవచ్చు. దీనిగురించి దివ్యఖుర్‌ఆన్ ఇలా అంటోంది:

"మీరు అత్యంత ప్రీతికరమైన వస్తువుల్ని (దైవమార్గంలో) ఖర్చుపెట్టనంతవరకు మీరు పుణ్యస్థాయిని పొందలేరు." (ఆలి ఇమ్రాన్: 92)

ప్రస్తుత కాలంలో బానిస వ్యవస్థ పూర్తిగా అంతమయి పోయింది. దీని నిర్మూలనలో ఇస్లాం ధర్మం పోషించిన పాత్ర ఎనలేనిది. బానిసలే కాకుండా సమాజంలో రుణభారం క్రింద నలిగిపోతున్నవారు, శ్రేయోభావంతో ఇతరుల బాధ్యతల్ని తమనెత్తిమీద వేసుకున్నవారు, ఖైదీలు ఇలా చాలామంది ఉంటారు. వీరికి కూడా ఆర్థిక సహాయం చేయటం, వారి బాధ్యతల భారాన్ని దించటానికి సహాయపడటం కూడా ఎంతో గొప్ప పుణ్యకార్యంగా పరిగణించ బడుతుంది.

237వ అధ్యాయం

٢٣٧ - بَابُ فَضْلِ الإِحْسَانِ إِلَى المَمْلُوكِ

బానిసల పట్ల సద్వ్యవహారం

قالَ الله تَعَالى: ﴿ ۞ وَٱعْبُدُوا۟ ٱللَّهَ وَلَا تُشْرِكُوا۟ بِهِۦ شَيْـًٔا ۖ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَٰنًا وَبِذِى ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ وَٱلْمَسَٰكِينِ وَٱلْجَارِ ذِى ٱلْقُرْبَىٰ وَٱلْجَارِ ٱلْجُنُبِ وَٱلصَّاحِبِ بِٱلْجَنۢبِ وَٱبْنِ ٱلسَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَٰنُكُمْ ﴾ [النساء: ٣٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"అల్లాహ్‌కు దాస్యం చెయ్యండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములు చేయవద్దు. తల్లిదండ్రుల యెడల సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథులూ నిరుపేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులయిన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న దాసదాసీజనం పట్ల ఉదార బుద్ధితో వ్యవహరించండి." *(నిసా: 36)*

١٣٦١ - وَعَنِ المَعْرُورِ بنِ سُوَيْدٍ قَالَ: رَأَيْتُ أَبَا ذَرٍّ، رَضِيَ اللهُ عَنْهُ، وعليهِ حُلَّةٌ، وَعَلى غُلامِهِ مِثْلُهَا، فَسَأَلْتُهُ عَنْ ذلكَ، فَذَكَرَ أَنَّهُ سَابَّ رَجُلاً عَلى عَهْدِ رَسُولِ اللهِ ﷺ، فَعَيَّرَهُ بِأُمِّهِ، فَقَالَ النَّبِيُّ ﷺ: «إِنَّكَ امْرُؤٌ فِيكَ جَاهِلِيَّةٌ هُمْ

1361. హాజ్రత్ మారూర్ బిన్ సువైద్ (రజి) ఇలా తెలియజేశారు: నేనొకసారి అబూ జర్ (రజి)గార్ని చూశాను. ఆ సమయంలో ఆయన, ఆయన బానిస ఇద్దరూ ఒకేరకమైన దుస్తులు ధరించి ఉన్నారు. నేను (మీ బానిసకు కూడా అలాంటి బట్టలే ఎందుకు తొడిగించారని) అడిగాను. అందుకాయన సమాధానమిస్తూ ఈ విధంగా వివరించారు.

"దైవప్రవక్త (సల్లం) కాలంలో నేనో (బానిస) వ్యక్తిని తిట్టాను. అతని తల్లిని గురించి ప్రస్తావించి ఎత్తిపొడిచాను. (ఎలాగో ఈ విషయం దైవప్రవక్త

إِخْوَانُكُمْ، وَخَوَلُكُمْ جَعَلَهُمُ اللهُ تَحْتَ أَيْدِيكُمْ، فَمَنْ كَانَ أَخُوهُ تحتَ يَدِهِ؛ فَلْيُطْعِمْهُ مِمَّا يَأْكُلُ، وَلْيُلْبِسْهُ مِمَّا يَلْبَسُ، وَلا تُكَلِّفُوهُمْ مَا يَغْلِبُهُم، فَإِنْ كَلَّفْتُمُوهُم فأعينوهم». متفقٌ عليهِ.

(సల్లం)కు తెలిసింది) అప్పుడాయన (నన్ను మందలిస్తూ) ఇలా అన్నారు:

"అబూ జర్! నీలో ఇంకా ఆ అజ్ఞానం పోలేదయ్యా. (అసలు మీరు బానిసల్ని గురించి ఏమనుకుంటున్నారు?) వారు మీ సోదరుల్లాంటి వారు. దేవుడు వారిని మీ అధీనంలో ఉంచాడు. వారు మీకు సేవ చేస్తున్నారు. కనుక తమ అధీనంలో ఉండే సోదరులకు తాము తినేటటు వంటి తిండే పెట్టాలి. తాము తొడిగేటటువంటి బట్టలే వారికీ తొడిగించాలి. మీరు మోయలేని భారాన్ని వారిపై మోపకండి. ఒకవేళ (అవసరం వల్ల) మోపినా మీరు కూడా వారికి సహాయపడండి."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బానిస విమోచన ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రమాణాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమ అధీనంలో ఉండే బానిసల పట్ల ఉత్తమంగా వ్యవహరించాలని ఈ హదీసు తాకీదు చేస్తోంది. అయితే ఆ ఉత్తమ వ్యవహారం ఎలా ఉండాలి? దానికి ప్రమాణం ఏమిటి? ఈ విషయం కూడా ఇందులో వివరించబడింది. తాము తినే మంచి ఆహారమే తమ బానిసలకూ తినిపించాలి. తాము తొడిగే దుస్తుల్లాంటి దుస్తులే వారికి కూడా ఇవ్వాలి. వారిని తమ పర్యవేక్షణలో ఉన్న సోదరులుగా భావించాలి. మొత్తానికి వారి జీవిత ప్రమాణం కూడా తమ జీవిత ప్రమాణానికి తగ్గట్టుగా ఉండేందుకు సహాయపడాలి. బానిసలు ఇస్లాం స్వీకరించిన వారయితే ధర్మం రీత్యా వారు తమ సోదరులవుతారు. లేదా కనీసం మానవత రీత్యానన్న వారిని తమ సోదరులుగానే భావించాలి. వారూ మనుషులేననీ, తమకులాగే వారికి కూడా అవసరాలుంటాయనే విషయాన్ని మర్చిపోరాదు. అగత్యపరుల పట్ల ఎల్లప్పుడూ సానుభూతిని ప్రదర్శించాలని ఇస్లాం ధర్మం నొక్కివక్కాణిస్తోంది. దీన్ని ఆధారంగా చేసుకొని మన ఇండ్లల్లో

పనిచేసే నౌకర్లు లేదా మన దగ్గర పనిచేసే కూలీల, ఉద్యోగుల పట్ల కూడా ఉత్తమంగా వ్యవహరించటం, వారి పట్ల సానుభూతిని ప్రదర్శించటం అవసరమని చెప్పవచ్చు. అలాంటి వారి నుండి కూడా వారి శక్తికి మించిన పని తీసుకోకూడదు. వారిని తమ స్వప్రయోజనాల కోసం వాడుకోవటానికి ప్రయత్నించరాదు. వారు బానిసలు కాకపోవచ్చు. కాని వారు మరొకరికి తలొగ్గి పనిచేస్తున్నారంటే దానికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. అలాంటివారిపట్ల కరకుగా, అసభ్యకరంగా ప్రవర్తించటం ఎంత మాత్రం సమంజసం కాదు.

ఈ ఉపదేశాల ద్వారా బోధపడేదేమిటంటే ఇస్లాం ధర్మం సర్వమానవ సమానత్వాన్ని కోరుతోంది. మానవుల మధ్య వర్ణ, వర్గ, ఉచ్చనీచ, నిమ్నోన్నతా భావాలను రూపుమాపి వారి మధ్య సామాజిక న్యాయ సంస్థాపనకు, సమానత్వ సౌధ నిర్మాణానికి అది ఏనాడో పునాదిరాళ్ళు వేసింది. ఈనాడు మానవుల మధ్య సంబంధాలు మెరుగుపడటంలో ఇస్లాం పోషించిన పాత్ర అద్వితీయమైనది. వర్గ వైషమ్యాలను రూపుమాపటం కోసం ఇస్లాం ధర్మం శాంతియుతమైన, మౌనవిప్లవాన్ని అనుసరించింది. అది కార్మికుల్ని కూడగట్టి, దళితుల పార్టీలు స్థాపించి పెట్టుబడిదారీ వర్గం మీద, సంపన్నుల మీద విజృంభించి అమాయకుల రక్తపాతాన్ని సృష్టించమని చెప్పదు. ఇలాంటి హింసాత్మక విధానాల వల్ల సమాజంలోని వివిధ వర్గాల మధ్య విద్వేషం, వైషమ్యాలు పెచ్చరిల్లుతాయి. రాజ్యంలో శాంతిభద్రతలు క్షీణించి ప్రజలు అశాంతి అలజడుల వాతావరణంలో జీవితం గడపాల్సివస్తుంది. దీనికి భిన్నంగా ఇస్లాం ధర్మం బానిసలు - యజమానుల మధ్య , కూలీలు - క్ాంట్రాక్టర్ల మధ్య సోదర, సమానత్వ భావాలను పెంపొందింపజేసింది. సమాజంలోని వర్గాలవారందరూ నిమ్నోన్నతాభావాల్ని విడనాడి పరస్పరం ప్రేమాభిమానాలతో, ఆప్యాయతానురాగాలతో జీవితం గడపాలని నొక్కి వక్కాణించింది. అదీగాక ఇస్లాంలో ఒక వ్యక్తి శీలనిర్మాణం కులం ప్రాతిపదిక మీదనో లేక ఆస్తి అంతస్తుల ప్రాతిపదిక మీదనో జరగదు. మీలో ఎవరయితే ఎక్కువగా దైవానికి భయపడతారో వారే అందరికన్నా శ్రేష్ఠులు అని ప్రకటిస్తోంది దివ్యఖుర్ఆన్. అలాంటి దైవభక్తిపరులు ధనికులయినా కావచ్చు నిరుపేదలయినా కావచ్చు.

١٣٦٢ - وَعَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إذا أَتى أَحَدَكم خَادِمُهُ بِطَعَامِهِ، فَإِنْ لم يُجلِسْهُ مَعَهُ، فَلْيُنَاوِلْهُ لُقمَةً أَوْ لُقمَتَيْنِ أَوْ أُكلَةً أَوْ أُكلَتَيْنِ؛ فَإِنَّهُ وَلِيَ عِلاجَهُ» رواه البخاري.
«الأُكلَةُ» بضم الهمزة: هِيَ اللُّقمَةُ.

1362. హాజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరి దగ్గరికయినా అతని సేవకుడు అన్నం (వండి) తెస్తే (అతన్ని కూడా తమ వెంట కూర్చోబెట్టుకొని తినిపించాలి) ఒకవేళ తమవెంట కూర్చోబెట్టుకోవ టానికి వీలుకాకపోతే అతనికి ఒకటి

రెండు ముద్దలయినా పెట్టాలి. అతను (వంటవార్పు) బాధ భరించి నందుకు గాను అలా చేయటం (ధర్మం).

(బుఖారీ)

ముఖ్యాంశాలు

కేవలం అన్నం విషయంలోనే కాదు, ఇతర తినుబండారాలు, నిత్యావసర వస్తువుల విషయంలోనూ ఇలాగే ఉదారబుద్ధితో వ్యవహరించాలి. ఇంట్లో పనిచేసే నౌకర్లు, పనివాళ్ళతో కలిసి భోంచేస్తే చాలా మంచిది. ఒకవేళ పరిస్థితి దానికి అనుకూలంగా లేకపోతే తమ ఆహారంలోనుంచే వారికి కూడా కొంత పెట్టాలి లేదా వారికోసం మరేదయినా ఏర్పాటు చేయాలి.

238వ అధ్యాయం

٢٣٨ - بَابُ فَضْلِ الْمَمْلُوكِ الَّذِي يُؤَدِّي

దేవుని హక్కుతోపాటు తన యజమాని హక్కుల్ని కూడా పాటించే బానిస

١٣٦٣ - عَنِ ابنِ عُمَرَ، رَضِيَ اللهُ عَنْهُما، أَنَّ رسُولَ اللهِ ﷺ قالَ: «إِنَّ العَبْدَ إذا نَصَحَ لِسَيِّدِهِ، وَأَحْسَنَ عِبَادَةَ اللهِ، فَلَهُ أَجْرُهُ مَرَّتَيْنِ» مُتَّفَقٌ عليهِ.

1363. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: బానిస గనక ఒకవైపు తన యజమాని బాగోగుల్ని పట్టించుకుంటూ మరోవైపు దైవాన్ని అత్యుత్తమ రీతిలో ఆరాధిస్తే అతనికి రెట్టింపు పుణ్యఫలం లభిస్తుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని బానిస విమోచన ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రమాణాల ప్రకరణం)

١٣٦٤ - وَعَنْ أبي هُريرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لِلْعَبْدِ المَمْلُوكِ المُصْلِحِ أَجْرَانِ» وَالَّذي نَفسُ أبي هُرَيرَةَ بِيَدِهِ لَوْلَا الجِهَادُ في سَبيلِ اللهِ، وَالحَجُّ، وَبِرُّ أُمِّي، لأَحْبَبْتُ أَنْ أَمُوتَ وَأَنَا مَمْلوكٌ. مُتَّفَقٌ عليهِ.

1364. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకవైపు యజమాని శ్రేయాన్ని కోరుకుంటూ మరోవైపు దైవాన్ని ఆరాధించే బానిసకు రెట్టింపు పుణ్యం లభిస్తుంది.

ఆ తర్వాత అబూహురైరా (రజి) ఇలా అన్నారు: ఎవరి చేతుల్లోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెప్తున్నాను. దైవమార్గంలో జిహాద్ చేసే, హజ్‌యాత్ర చేసే, ఇంకా నా తల్లిని పోషించుకొనే బాధ్యతలే గనక నా

మీద లేకపోతే నేను కూడా ఒక బానిసగా మరణించటానికి ఇష్టపడే వాణ్ణి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని బానిస విమోచన ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రమాణాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

నాగరిక జీవనానికి అలవాటుపడ్డ ఆధునికులు బానిసత్వ జీవితాన్ని ఊహించుకోవటానికయినా ఇష్టపడరు. అలాంటి బానిస వ్యవస్థను ఇస్లాం ధర్మం ఎలా తల్లక్రిందులు చేసిందో చూడండి. ఒక స్వేచ్ఛాజీవి తనకు తానుగా బానిస జీవితాన్ని అనుభవించటానికి ఉవ్విళ్ళూరుతున్నాడంటే అప్పటికి ఇస్లాం దాని రూపురేఖల్ని ఎంతగా మార్చివేసిందో ఊహించటం కష్టం కాదు. ఒకప్పుడు బానిసత్వ వ్యవస్థలో తన యజమానుల చేత దారుణమైన శిక్షలు అనుభవించి మక్కాపురవీధుల్లో మలమలమాడే ఇనుకమీద నగ్నంగా ఈడ్వబడి చిత్రహింసలు సహించిన నీగ్రో జాతివారైన బిలాల్ (రజి)ని అనతికాలంలోనే అదే పవిత్ర మక్కానగరంలో ప్రతిష్ఠాలయమైన కాబా గృహ పైకప్పు మీద నించొని నమాజు గురించి ప్రకటించే హోదాను కల్పించి జాత్యహంకారంతో విర్రవీగుతున్న మక్కా సర్దారులను సైతం ముక్కున వేలేసుకునేలా చేసింది ఇస్లాం. అలాంటి ఇస్లాం ధర్మం బానిసత్వ వ్యవస్థని కాపాడుకుంటూ వస్తోందని విమర్శించటం తగునండీ?!

١٣٦٥ - وَعَنْ أَبِي مُوسَى الأَشْعَرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «المَمْلُوكُ الَّذي يُحْسِنُ عِبَادَةَ رَبِّهِ، وَيُؤَدِّي إلى سَيِّدِهِ الذي عليهِ مِنَ الحَقِّ، وَالنَّصيحَةَ، وَالطَّاعَةِ، لهُ أَجْرَانِ» رواهُ البخاريُّ.

1365. హజ్రత్ అబూమూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక బానిస తన ప్రభువును (అంటే దేవుణ్ణి) అత్యుత్తమంగా ఆరాధిస్తూ (మరోవైపు) తనమీద తన యజమానికున్న హక్కుని నెరవేరుస్తూ, అతని బాగుని కోరుతూ అతనికి విధేయత చూపినట్లయితే- అలాంటి బానిసకు రెట్టింపు పుణ్యం లభిస్తుంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని బానిస విమోచన ప్రకరణం)

١٣٦٦ - وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «ثلاثةٌ لهُمْ أَجْرَانِ: رَجُلٌ

1366. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

مِنْ أَهْلِ الكِتَابِ آمَنَ بِنَبِيِّهِ، وَآمَنَ بِمُحَمَّدٍ، وَالعَبْدُ المَمْلُوكُ إِذا أَدَّى حَقَّ اللهِ، وَحَقَّ مَوَالِيهِ، وَرَجُلٌ كانَتْ لَهُ أَمَةٌ فَأَدَّبَها فَأَحْسَنَ تَأْدِيبَهَا، وَعَلَّمَها فَأَحْسَنَ تَعْلِيمَهَا، ثُمَّ أَعْتَقَهَا فَتَزَوَّجَهَا، فَلَهُ أَجْرَانِ» مُتَّفَقٌ عليهِ.

ప్రవచించారు: ముగ్గురికి రెట్టింపు పుణ్యం లభిస్తుంది. ఒకరు: తమ ప్రవక్తను విశ్వసించటంతోపాటు ముహమ్మద్ (సల్లం)ను కూడా విశ్వసించిన గ్రంథవహులకు చెందిన వ్యక్తి. రెండవ వ్యక్తి; దేవుని హక్కుతో పాటు తన యజమాని హక్కుని కూడా నిర్వర్తించే పరాధీనుడైన బానిస. మూడో వ్యక్తి: తన దగ్గరున్న ఒక బానిసరాలికి ఉత్తమ సంస్కారాన్ని, శిక్షణ, మంచి విద్యా బుద్ధులు నేర్పి, ఆ తర్వాత ఆమెకు స్వేచ్ఛనొసగి ఆమెను వివాహం చేసుకున్నవాడు. ఇలాంటివారికి రెండింతల పుణ్యం లభిస్తుంది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) గ్రంథవహులంటే యూదులు, క్రైస్తవులని భావం. వారు గనక ఇస్లాం స్వీకరిస్తే వారికి రెండింతల పుణ్యం లభిస్తుందని ఈ హదీసులో చెప్పబడింది. 2) అదే విధంగా శ్రేయోభిలాషి అయిన బానిస కూడా రెట్టింపు పుణ్యానికి అర్హుడౌతాడు. ఎందుకంటే అతను తన యజమానికి విధేయత చూపుతాడు. అందులో ఎదురయ్యే ఇబ్బందుల్ని ఓర్చుకుంటాడు. మరోవైపు దేవుని ఆరాధనా హక్కుని కూడా ఉత్తమరీతిలో నెరవేరుస్తాడు. అయితే ఇక్కడ మనం తెలుసుకోవాల్సిన విషయం ఒకటుంది. బానిస ప్రతి విషయంలోనూ తన యజమానికి విధేయత చూపనవసరం లేదు. యజమాని గనక దైవాభీష్టానికి వ్యతిరేకమైన ఆజ్ఞలు ఇస్తే అలాంటి సందర్భాల్లో తమ యజమానులకు ఎదురుతిరగటాన్ని బానిసలు తమ విధిగా భావించాలని ఇస్లాం ధర్మం ప్రబోధించింది. 3) పోతే రెట్టింపు పుణ్యం పొందగలిగే మూడో వ్యక్తి- తన దగ్గర ఒకే ఒక బానిసరాలుండి ఆమెకు ఉన్నత విద్యాబుద్ధులు గరిపి తర్వాత ఆమెకు బానిసత్వం నుండి స్వేచ్ఛనొసగి తనే ఆమెను పెళ్ళాడినవాడు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఒక బానిసరాలికి స్వేచ్ఛనొసగిన తర్వాత ఆమెను వివాహమాడాలంటే ముందుగా ఆమెకు మహర్ ధనం ఇవ్వవలసి ఉంటుంది. అంతేకాదు, ఒక స్వేచ్ఛాపరురాలైన భార్యకు ఎలాంటి హక్కులుంటాయో ఆమెకు కూడా అలాంటి హక్కులు ఉంటాయి. ఆమె మాజీ యజమాని, ప్రస్తుతం భర్తయినవాడు ఆ హక్కులన్నిటినీ నెరవేర్చవలసి ఉంటుంది.

239వ అధ్యాయం

٢٣٩ - بَابُ فَضْلِ العِبَادَةِ فِي الْهَرْجِ وَهُوَ الإِخْتِلاَطُ وَالْفِتَنُ وَنَحْوُهَا

ఉపద్రవ కాలంలో దైవారాధన చేయటం

١٣٦٧ - عَنْ مَعقِلِ بنِ يَسَارٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «العِبَادَةُ في الهَرْجِ كهِجْرَةٍ إليَّ». رواهُ مُسْلِمٌ.

1367. హజ్రత్ మాఖిల్ బిన్ యసార్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కల్లోలాలు, ఉపద్రవాల కాలంలో దైవారాధన చేయటం నా దగ్గరకు వలస రావటంతో సమానం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపద్రవాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మక్కా అవిశ్వాసుల ఆగడాలు, వేధింపులు తారాస్థాయికి చేరుకున్నప్పుడు మహాప్రవక్త (సల్లం) మక్కా నుండి మదీనాకు వెళ్ళవలసి వచ్చింది. దాన్నే 'హిజ్రత్' అన్నారు. దైవప్రవక్త మదీనాకు వలస వెళ్ళిన తర్వాత ఇతర ముస్లింలు కూడా వీలైతే తప్పకుండా ఆయన వద్దకు, అంటే మదీనాకు వలస వెళ్ళాలన్న ఆదేశం అవతరించింది. ఆ కాలంలో మదీనాకు వలస వెళ్ళటమంటే సామాన్య విషయం కాదు. అవిశ్వాసుల కళ్ళుగప్పి, ప్రాణాలకు తెగించి వారితో పోరాడి వెళ్ళవలసి వచ్చేది. ఒక సుప్రసిద్ధ సహచరుడయితే తాను సంపాయించిన లక్షల ఆస్తిని అవిశ్వాసులకు పరిహారంగా ఇచ్చి మదీనాకు ప్రస్థానం చేశారు. దీనిద్వారా ఆ రోజుల్లో మదీనా ప్రస్థానం ఎంత పుణ్యప్రదమైన విషయంగా భావించబడేదో అర్థమవుతుంది.

పై హదీసులో సర్వత్రా కల్లోలాలు వ్యాపించి ధర్మాన్ని ఆచరించటమే కష్టమైపోయే ఉపద్రవభరిత యుగంలో ఆరాధన చేయటం తన వద్దకు వలస రావటంతో సమానమని, దానికీ హిజ్రత్ చేసినంత పుణ్యం లభిస్తుందని దైవప్రవక్త (స) ప్రకటించారు. దైవారాధన అంటే కేవలం నమాజులు, వ్రతాలు పాటించటమే కాదు. దేవునికి విధేయత చూపటం, దైవాజ్ఞల్ని పాటించటం, మంచిని గురించి ప్రజలకు బోధించటం, చెడుల నుండి వారిని వారించటం- ఇవన్ని ఆరాధన క్రిందికే వస్తాయి. కల్లోల భరితమైన సమయంలో ఈ విధమైన దైవారాధన చేయటం కత్తిమీద సాము వంటిదే. అయినప్పటికీ పరిస్థితుల్ని మనో నిబ్బరంతో, ఆత్మ విశ్వాసంతో ఎదుర్కుంటూ సాధన చేసినవారికి, ఆరాధన నెరవేర్చినవారికి తప్పకుండా హిజ్రత్ చేసినంత పుణ్యం లభిస్తుంది.

240వ అధ్యాయం

٢٤٠ ـ بَابُ فَضْلِ السَّمَاحَةِ فِي الْبَيْعِ وَالشِّرَاءِ وَالأَخْذِ وَالْعَطَاءِ وَحُسْنِ الْقَضَاءِ وَالتَّقَاضِي وَإِرْجَاحِ الْمِكْيَالِ وَالْمِيزَانِ، وَالنَّهْيِ عَنِ التَّطْفِيفِ، وَفَضْلِ إِنْظَارِ الْمُوسِرِ الْمُعْسِرِ، وَالْوَضْعِ عَنْهُ

కొనుగోలు అమ్మకాల్లో ఇచ్చిపుచ్చుకోవటాల్లో మృదువుగా వ్యవహరించాలి, ఇతరుల హక్కుల్ని తీర్చినప్పుడు లేదా వారి నుండి ఏదయినా ఆశించినప్పుడు ఉత్తమంగా ప్రవర్తించాలి. తూచి లేదా కొలిచి ఇచ్చేటప్పుడు కాస్తంత మొగ్గుతోనే ఇవ్వాలి, తక్కువగా తూచి లేదా కొలిచి ఇవ్వకూడదు. తాము సంపన్నుల మయినప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తి అప్పు విషయంలో సడలింపుల వైఖరిని అవలంబించాలి, వీలైతే అప్పుని మాఫీ చేయాలి

قَالَ اللهُ تَعَالَى: ﴿وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿١٩٧﴾﴾ [البقرة: ٢١٥] وقَالَ تَعَالَى ﴿وَيَٰقَوْمِ أَوْفُوا الْمِكْيَالَ وَالْمِيزَانَ بِالْقِسْطِ وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ﴾ [هود: ٨٥] وقَالَ تَعَالَى: ﴿وَيْلٌ لِّلْمُطَفِّفِينَ ﴿١﴾ الَّذِينَ إِذَا اكْتَالُوا عَلَى النَّاسِ يَسْتَوْفُونَ ﴿٢﴾ وَإِذَا كَالُوهُمْ أَو وَّزَنُوهُمْ يُخْسِرُونَ ﴿٣﴾ أَلَا يَظُنُّ أُولَٰئِكَ أَنَّهُم مَّبْعُوثُونَ ﴿٤﴾ لِيَوْمٍ عَظِيمٍ ﴿٥﴾ يَوْمَ يَقُومُ النَّاسُ لِرَبِّ الْعَالَمِينَ﴾ [المطففين: ١ ـ ٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు ఏ మేలు చేసినా దాన్ని అల్లాహ్ తెలుసుకుంటాడు." *(బఖర: 215)*

"నా జాతి ప్రజలారా! కచ్చితంగా న్యాయంగా, పూర్తిగా కొలవండి, తూయండి. ప్రజలకు వారి వస్తువులను తక్కువచేసి ఇవ్వకండి." *(హూద్: 85)*

"తూనికలలో, కొలతలలో తగ్గించి ఇచ్చేవారికి వినాశం ఉన్నది. వారు ప్రజల నుండి తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకుంటారు. వారికి కొలిచిగాని తూచిగాని ఇచ్చేటప్పుడు మాత్రం తగ్గించి ఇస్తారు. ఒక మహాదినం నాడు వారు బ్రతికించి తీసుకురాబడనున్నారని వారికి తెలియదా? ఆ రోజున ప్రజలందరూ సకల లోకాల ప్రభువు సమక్షంలో నిలబడతారు." *(ముతఫ్ఫిఫీన్: 1-6)*

١٣٦٨ ـ وَعَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَجُلاً أَتى النَّبيَّ ﷺ يَتَقَاضَاهُ فَأَغْلَظَ لَهُ، فَهَمَّ بِهِ أَصْحَابُهُ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «دَعُوهُ فَإِنَّ لِصَاحِبِ الحَقِّ مَقَالًا» ثُمَّ قَالَ: «أَعْطُوهُ سِنًّا مِثْلَ سِنِّهِ» قالوا: يا رسولَ اللهِ! لا نَجِدُ إِلَّا أَمْثَلَ مِنْ سِنِّهِ، قال: «أَعْطُوهُ فَإِنَّ خَيْرَكُمْ أَحْسَنُكُمْ قَضَاءً». مُتَّفَقٌ عَلَيهِ.

1368. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఆయన్ని (తన దగ్గర తీసుకున్న అప్పు) తిరిగిచ్చే యమని అడిగాడు. అడగటం కూడా చాలా కరకుగా అడిగాడు. అది చూసి ఆయన సహచరులు (ఉండబట్టలేక) అతన్ని చితకబాద బోయారు. కాని ఆయన వారిని వారిస్తూ, "అతడ్ని అడగనివ్వండి. తనకు సొమ్ము రావలసిన వాడికి అడిగే హక్కుంది" అని అన్నారు.

తర్వాత తన సహచరుల్ని "ఇతనికి, ఇతను మాకిచ్చిన వయసు పశువు ఇచ్చేయండి" అని ఆదేశించారు. దానికి సహచరులు, "అలాంటిది మన దగ్గర లేదు దైవప్రవక్తా! అంతకంటే పెద్దదయితే ఉంది" అని అన్నారు. "సరే, అదే ఇవ్వండతనికి. ఉత్తమంగా అప్పు తీర్చేవారే మీలో ఉత్తములన్న సంగతిని గుర్తుపెట్టుకోండి" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వకాలా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) దైవప్రవక్త (సల్లం)కు అప్పిచ్చిన వ్యక్తి జైద్ బిన్ షోబా కినానీ (రజి) అని కొంత మంది అంటారు. ఆయన స్వయానా దైవప్రవక్త సహచరులు. కాని అసలు విషయం ఏమిటంటే అప్పటికింకా ఆయన ఇస్లాం స్వీకరించలేదు. అందుకే దైవప్రవక్త గౌరవమర్యాదల్ని లెక్కచేయక అప్పు విషయంలో ఆయన పట్ల కరకుగా వ్యవహరించారు. ఆ సందర్భంగా ఆయన సహచరులు

జైద్ మీద చేయి చేసుకోబోతే ఆయన వారిని వారించారు. "రుణదాత రుణగ్రహీతను తన అప్పు తిరిగిచ్చేయమని అడిగినప్పుడు మంచితనంగా అడగాలి. ఇదే ఉత్తమ పద్ధతి. ఒకవేళ అతను దబాయించి అడిగినా అందులో ఆక్షేపించాల్సిన విషయం ఏమీ లేదు. ఎందుకంటే రుణదాతకు అప్పు గురించి అడిగే హక్కుంది కనుక" అని దైవప్రవక్త సహచరులకు బోధించారు. అయితే తనకు హక్కుంది కదా అని రుణదాత షరీఅత్ ఆదేశాలను తుంగలో తొక్కి రుణగ్రహీత మీద వీరంగం కూడా చేయకూడదు.

2) రుణగ్రహీత అప్పుతీర్చేటప్పుడు తన ఇష్టంతో తీసుకున్న అప్పు కంటే ఎక్కువ ఇవ్వదలచుకుంటే అందులో తప్పులేదు. పైగా తీసుకున్న అప్పును వీలైనంత ఉత్తమరీతిలో తీర్చటం మంచిపద్ధతి కూడా. అలాగాకుండా ఒకవేళ రుణదాత అప్పుకన్నా ఎక్కువ ఇవ్వమని ఒత్తిడి తెస్తే ఆ అదనపు సొమ్ము 'వడ్డీ'గా భావింపబడుతుంది. వడ్డీ ఇవ్వటం, తీసుకోవటం రెండూ అధర్మ కార్యాలే.

١٣٦٩ ـ وَعَنْ جَابِرٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «رَحِمَ اللهُ رَجُلاً سَمْحاً إذا بَاعَ، وَإذا اشْتَرَى، وَإذا اقْتَضَى» رواهُ البخاريُّ.

1369. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొనుగోలు చేసేటప్పుడు, అమ్మేటప్పుడు, అప్పు తిరిగిచ్చేయమని అడిగినప్పుడు మృదువుగా వ్యవహరించే వ్యక్తిని దేవుడు కరుణించుగాక! (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొనుగోలు చేసినప్పుడు మృదువుగా వ్యవహరించటమంటే అమ్మేవారికి నష్టమొచ్చే విధంగా బేరమాడకూడదని భావం. అదే విధంగా అమ్మేవారు కూడా కొనుగోలుదారుల మీద తలకుమించిన భారం వేసి, ధరలు ఎక్కువగా చెప్పి వారిని ఇబ్బంది పెట్టకూడదు. ఏదయినా వస్తువు వారు వాపసు చేయదలిస్తే తీసుకోవాలి. పై హదీసుని మనం మరో విధంగా కూడా అర్థం చేసుకోవచ్చు. అదేమిటంటే- వస్తువుని కొనేటప్పుడు అమ్మకం దారునికి దాని ఖరీదు పూర్తిగా ఇచ్చేయాలి. అమ్మేటప్పుడు కొనుగొలుదారులకు వారి వస్తువులు ఎలాంటి తగ్గింపు చేయకుండా ఇవ్వాలి.

పోతే మూడో విషయం- ఇతరుల నుండి తమకు ఏదయినా రావలసి ఉంటే దాన్ని అడగటంలో కాఠిన్యతను ప్రదర్శించేబదులు మృదువుగా అడగాలి. ఎదుటి వ్యక్తి పరువు మర్యాదలకు విఘాతం కలిగేలా వ్యవహరించకూడదు. ఆ వ్యక్తి పేదవాడయితే అతనికి తగినంత గడువునివ్వాలి. అసలు రుణమే మాఫీ చేస్తే అది ఇంకా మంచిది. (బఖర: 280)

١٣٧٠ ـ وَعَنْ أَبِي قَتَادَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ سَرَّهُ أَنْ يُنَجِّيَهُ اللهُ مِنْ كُرَبِ يَوْمِ القِيَامَةِ، فَلْيُنَفِّسْ عَنْ مُعْسِرٍ أَوْ يَضَعْ عَنْهُ». رواهُ مسلمٌ.

1370. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఖతాదా (రజి) తెలియ జేశారు: ప్రళయ దినాన కలిగే తీవ్రమైన వ్యాకులత నుండి దేవుడు తనను కాపాడాలని కోరుకునే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవానికి (అప్పు తీర్చే విషయంలో) తగినంత వ్యవధి నివ్వాలి లేదా అసలు మొత్తం రుణాన్నే మాఫీ చేసేయాలి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

١٣٧١ ـ وَعَنْ أَبِي هُرَيرَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ، قَالَ: «كَانَ رَجُلٌ يُدَايِنُ النَّاسَ، وَكَانَ يَقُولُ لِفَتَاهُ: إِذا أَتَيْتَ مُعسِراً فتجاوزْ عَنْهُ، لَعَلَّ اللهَ أَنْ يَتَجَاوَزَ عَنَّا، فَلَقِيَ اللهَ فَتَجَاوَزَ عَنْهُ» مُتَّفَقٌ عَلَيهِ.

1371. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచించారు: ఒక వ్యక్తి ప్రజలకు రుణాలిచ్చేవాడు. అతను తన నౌకరుకి, "నువ్వు అప్పు వసూలు చేసుకోవటానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తి దగ్గరికి వెళ్ళినప్పుడు వీలైనంతవరకు అతన్ని ఉపేక్షించు. అలాచేస్తే బహుశా దేవుడు కూడా మనల్ని (మన పాపాల విషయంలో) ఉపేక్షించవచ్చు" అని చెప్పేవాడు. ఆ వ్యక్తి దేవుణ్ణి కలుసుకున్నప్పుడు (అంటే మరణించినప్పుడు) దేవుడు నిజంగానే (అతని పాపాలను) ఉపేక్షించాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ 'ఉపేక్షించు' అన్న మాటలోనే, అప్పు తీర్చమని ఉత్తమరీతిలో అడగటం, మరింత గడువు ఇవ్వటం, అప్పుని పూర్తిగా మాఫీ చేసేయటం అనే అర్థాలు కూడా ఇమిడి ఉన్నాయి. ఈ మూడు గుణాలూ విశ్వాసుల్లో పెంపొందాలని ఇస్లామీయ షరీఅత్ కోరుతోంది. అంతేకాదు, అలాంటి సుగుణ సంపన్నుల్ని వేన్నోళ్లా పొగుడుతోంది. ఈ సంఘటన పూర్వకాలంలో ఎవరిదై ఉంటుందోగాని, వారి ఆదర్శాన్ని మాత్రం దైవప్రవక్త మెచ్చుకున్నారు. కేవలం మెచ్చుకోవటమే కాదు ఆ ఆదర్శాన్ని తన అనుచరులు కూడా ఆచరణలో పెట్టాలని ప్రబోధించారు. కనుక నిరుపేదల పట్ల సడలింపుల వైఖరిని అవలంబించేవారిని దేవుడు కూడా మెచ్చుకుంటాడన్న విషయంలో ఏమాత్రం సందేహం లేదు.

١٣٧٢ ـ وَعَنْ أَبِي مَسْعُودٍ البَدْرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «حُوسِبَ رَجُلٌ مِمَّنْ كَانَ قَبْلَكُمْ، فَلَمْ يُوجَدْ لَهُ مِنَ الخَيْرِ شَيْءٌ، إِلَّا أَنَّهُ كَانَ يُخَالِطُ النَّاسَ، وَكَانَ مُوسِراً، وَكَانَ يَأْمُرُ غِلْمَانَهُ أَنْ يَتَجَاوَزُوا عَنِ المُعْسِرِ. قَالَ اللهُ عَزَّ وَجَلَّ: نَحْنُ أَحَقُّ بِذَلِكَ مِنْهُ، تَجَاوَزُوا عَنْهُ» رواهُ مسلمٌ.

1372. హజ్రత్ అబూ మస్‌వూద్ బద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీకు పూర్వం (జాతుల్లోని) ఒక వ్యక్తి (మరణించాడు. తర్వాత అతని) కర్మల లెక్క తీసుకోవటం జరిగింది. అతని (కర్మల చిట్టాలో) సత్కర్మ ఒక్కటీ కనిపించలేదు. అయితే అతను (జీవితంలో) ఒక మంచి పనిమాత్రం చేశాడు. అదేమిటంటే- అతను ప్రజలతో లావాదేవీల వ్యవహారం జరిపే వాడు. ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న అతను, (లావాదేవీల విషయాల్లో) నిరుపేదల పట్ల ఉపేక్షాభావంతో వ్యవహరించండి' అని తన క్రింద పనిచేసే బానిసలకు తాకీదు చేసేవాడు. (అందుకని అతని మరణానంతరం కర్మల విచారణ జరిపినప్పుడు, దేవుడు "మేము ఇతని కంటే ఎక్కువ

ఉపేక్షాభావంతో వ్యవహరించగలం. మీరు కూడా ఇతణ్ణి (అంటే ఇతని పాపాలను) ఉపేక్షించండి" అని (తన దూతలను) ఆదేశించాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాస్తవానికి ప్రళయం సంభవించేంతవరకు ఎవరి కర్మల విచారణా తెమలదు. మరి దైవప్రవక్త (సల్లం) ఈ సంఘటన వివరించారంటే భవిష్యత్తులో ప్రళయం తర్వాత, పరలోకంలో జరగబోయేదాని గురించి దేవుని వాణి ద్వారా తెలుసుకొని ఆయన తన సహచరులకు చెప్పినదేకాని ఆ వ్యక్తి విచారణ నిజంగా జరగలేదు. అయితే పరలోకంలో ఆ వ్యక్తి పట్ల అలాంటి వ్యవహారమే జరగబోతుందన్న విషయం మాత్రం వాస్తవం. మొత్తానికి ఈ హదీసు ద్వారా బోధపడేదేమిటంటే ఇతరుల పట్ల మన్నింపుల, సడలింపుల వైఖరిని అవలంబిస్తే దేవుడు కూడా వారిపట్ల అలాగే వ్యవహరిస్తాడు.

١٣٧٣ ـ وَعَنْ حُذَيْفَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: «أُتِيَ اللهُ تَعَالى، بِعَبْدٍ مِنْ عِبَادِهِ آتَاهُ اللهُ مَالًا، فَقَالَ لَهُ: مَاذَا عَمِلْتَ فِي الدُّنْيَا؟ قَالَ: ـ وَلَا يَكْتُمُونَ اللهَ حَدِيثًا ـ قَالَ: يَا رَبِّ! آتَيْتَنِي مَالَكَ، فَكُنْتُ أُبَايِعُ النَّاسَ، وَكَانَ مِنْ خُلُقِي الجَوَازُ، فَكُنْتُ أَتَيَسَّرُ عَلى المُوسِرِ، وَأُنْظِرُ المُعْسِرَ. فَقَالَ تَعَالى: أَنَا أَحَقُّ بِذا

1373. హుజ్రత్ హుజైఫా (రజి)కథనం: దేవుని దాసుల్లోని ఒకతన్ని దైవ సన్నిధిలో హాజరుపరచటం జరిగింది. (ప్రపంచ జీవితంలో) దేవుడు అతనికి సిరిసంపదలు ఒసగాడు. "నువ్వు ప్రపంచంలో ఏం చేశావు" అని దేవుడు అతన్ని అడిగాడు. మానవులు దేవుని ముందు ఏ విషయాన్నీ దాచలేరు. కనుక అతను "ప్రభూ! నువ్వు నాకు నీ సంపదనిచ్చావు. నేను ప్రజలతో లావాదేవీల వ్యవహారాలు నడిపేవాణ్ణి. (ప్రజలు నా దగ్గర తీసుకున్న అప్పుల్ని) ఉపేక్షించటం నాకలవాటు. నేను స్తోమత గలవారికి సౌలభ్యాన్ని కలుగజేసేవాణ్ణి. (వారు నాసిరకం

مِنْكَ تَجَاوَزُوا عَنْ عَبْدِي» فَقَالَ عُقْبَةُ بنُ عَامِرٍ، وَأَبو مَسْعُودٍ الأنصاريُّ، رَضِيَ اللهُ عَنْهُمَا: هكذَا سَمِعنَاهُ مِنْ فِي رَسولِ اللهِ ﷺ. رواهُ مسلمٌ.

వస్తువులు ఇచ్చినా తీసుకునేవాణ్ణి) నిరుపేదలకయితే (కావలసినంత) గడువు ఇచ్చేవాణ్ణి" అని చెప్పాడు. అందుకు దేవుడు, "నేను నీకంటే ఎక్కువగా ఉపేక్షించేవాణ్ణి" అని చెప్పి "ఈ నా దాసుని (పాపాలను) ఉపేక్షించండి" అని తన దూతల్ని ఆదేశించాడు.

ఉఖ్బా బిన్ ఆమిర్ మరియు అబూ మస్‌వూద్ (రజి)లు "మేము కూడా దైవ ప్రవక్త నోట ఈ మాట ఇలాగే విన్నాం" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

١٣٧٤ - وَعَنْ أَبي هُريرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ أَنْظَرَ مُعْسِراً، أَوْ وَضَعَ لَهُ، أَظَلَّهُ اللهُ يَوْمَ القِيَامَةِ تَحْتَ ظِلِّ عَرْشِهِ يَوْمَ لا ظِلَّ إِلَّا ظِلُّهُ». رواهُ الترمذيُّ وقَالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1374. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి తగినంత వ్యవధి నిచ్చేవారిని లేక అసలు రుణాన్ని మాఫీ చేసేసేవారిని ప్రళయదినాన దేవుడు తన సింహాసనం నీడలో చోటిస్తాడు. ఆ రోజు ఆయన నీడ తప్ప మరే నీడా ఉండదు సుమా!

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని లావాదేవీల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ప్రళయానంతరం ఆది నుండి అంతం వరకు మానవులందరూ హష్ర్ మైదానంలో సమీకరించబడి ఉన్నప్పుడు సూర్యుడు వారికి అతి దగ్గరగా వస్తాడు. దాని వేడికి మానవులు

చెమటలో మునిగిపోయి ఉంటారు. తీవ్రమైన అందోళనతో ఉక్కిరిబిక్కిరి అయిపోతుంటారు. ఆ సమయంలో దైవ సింహాసనం నీడ దొరికినవారు మహా అదృష్టవంతులు. అలాంటి అదృష్టవంతుల్లో నిరుపేదలకు ఋణాలిచ్చి వారిపట్ల మృదువుగా వ్యవహరించేవారు కూడా ఉంటారు. వారు నిరుపేదలకు ఋణాలిచ్చి వారికి తగినంత గడువు ఇస్తారు లేదా ఆ రుణాన్ని మాఫీ చేస్తారు. ఈ హదీసు చూచాయగా ధనవంతుల్ని దానధర్మాల వైపుకు ప్రేరేపిస్తోంది.

ఈ రోజుల్లో ప్రజలు ధనవంతులకయితే ఋణాలిస్తారు గాని నిరుపేదలకు ఎవరూ రుణాలివ్వరు. పేదవారికి అప్పులిస్తే తమ సొమ్ము తిరిగి రాదేమోనని భయపడతారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారి అప్పుల్ని మాఫీ చేసే నైతిక విధిని మనం పూర్తిగా విస్మరించాం. ఇవ్వగలిగే స్తోమత ఉండికూడా అవసరాల్లో ఉన్న నిరుపేదలకు అప్పు ఇవ్వకుండా ఉండటం ఎంతో అవాంఛనీయమైన విషయం. దీనికి భిన్నంగా అలాంటి వారికి రుణాలిచ్చి వారికి తగినంత వ్యవధినివ్వటం, అప్పులో ఎంతో కొంత వీలైతే పూర్తిగా మాఫీ చేయటం ఎంతో మంచి పద్ధతి. అందుకుగాను పరలోకంలో గొప్ప ప్రతిఫలం లభిస్తుంది.

١٣٧٥ ـ وَعَنْ جابرٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، اشْتَرى مِنْهُ بَعِيراً فَوَزَنَ لَهُ، فَأَرْجَحَ. مُتفقٌ عليهِ.

1375. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన దగ్గర ఒక ఒంటె కొన్నారు. అందుకాయన తనకు ఆ ఒంటె ఖరీదు బాగా మొగ్గి నట్లు తూచి ఇచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లావాదేవీల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త హయాంలో, ఆ తర్వాత చాలా కాలం వరకు దిర్హమ్, దీనార్ల ద్వారానే లావాదేవీలు జరిగేవి. దీనారు బంగారు నాణెంగానూ, దిర్హమ్ వెండి నాణెంగానూ ఉండేది. ఆ కాలంలో ఒంటె దీనారు, దిర్హమ్‌లలోనే వెలకట్టబడేది. అందుకే దైవప్రవక్త-స- ఒంటె వెలను తూచి ఇచ్చారు. నిర్ణీత బరువుకన్నా కాస్త అధికంగానే ఇచ్చారు.

١٣٧٦ ـ وَعَنْ أَبي صَفْوَانَ سُوَيْدِ بنِ قَيْسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَلَبْتُ أَنَا وَمَخْرَمَةُ الْعَبْدِيُّ بَزًّا مِنْ هَجَرَ، فَجَاءَنَا

1376. హజ్రత్ అబూ సఫ్‌వాన్ సువైద్ బిన్ ఖైస్ (రజి) కథనం: నేను మరియు మఖ్రమా అబ్ది ఇద్దరం 'హజన్' అనే ప్రాంతం నుంచి కొంత గుడ్డ (అమ్మటం

النَّبِيُّ ﷺ، فَسَاوَمَنَا بِسَرَاوِيلَ، وَعِنْدِي وَزَّانٌ يَزِنُ بِالأَجْرِ، فَقَالَ النَّبِيُّ ﷺ، لِلْوَزَّانِ: «زِنْ وَأَرْجِحْ» رواهُ أَبو داودَ، والترمذيُّ وقَالَ: حديثٌ حسنٌ صحيحٌ.

కోసం) తెచ్చాం. అప్పుడు దైవప్రవక్త (సల్లం) మా దగ్గరకొచ్చి ఒక షరాయి కోసం బేరమాడారు. నా దగ్గర ఒక తూకందారు ఉండేవాడు. అతను ఇవ్వవలసిన వస్తువులు తూకంవేసి ఇచ్చేవాడు. దైవప్రవక్త (సల్లం) అతన్ని ఉద్దేశించి, "తూయి, బాగా మొగ్గినట్టు తూయి" అని అన్నారు. *(అబూదావూద్, తిర్మిజీ- హసన్, సహీహ్)*

(సుననె అబూదావూద్‌లోని లావాదేవీల ప్రకరణం - సుననె తిర్మిజీలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొనుగోలుదారుడు వస్తువుధరకన్నా ఎక్కువ ఇవ్వటానికి ప్రయత్నించాలి. అలాగే అమ్మకందారుడు కొనుగోలుదారుకి ఇవ్వవలసిన వస్తువులకన్నా కొంచెం అధికంగానే ఇవ్వాలి. ఇది ఉత్తమ పద్ధతి. దీనివల్ల సమాజంలో శాంతి, సుహృద్భావ వాతావరణం నెలకొంటుంది. దీనికి భిన్నంగా ఒండొకరి హక్కులకు గండి కొట్టటానికి ప్రయత్నిస్తే పరస్పర విద్వేష వైషమ్యాలు పెరిగి అశాంతి అల్లకల్లోలమైన వాతావరణం ఏర్పడుతుంది. అది సమాజ మనుగడకే గొడ్డలిపెట్టు అవుతుంది.

١٢ - كِتَابُ الْعِلْم

12. విజ్ఞాన ప్రకరణం

241వ అధ్యాయం

٢٤١- باب فضل العلم

విజ్ఞానం ఘనత

قَالَ اللهُ تَعَالَى: ﴿وَقُل رَّبِّ زِدْنِي عِلْمًا﴾ [طه: ١١٤] وقَالَ تَعَالَى: ﴿هَلْ يَسْتَوِي ٱلَّذِينَ يَعْلَمُونَ وَٱلَّذِينَ لَا يَعْلَمُونَ﴾ [الزمر: ٩] وَقَالَ تَعَالَى: ﴿يَرْفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ مِنكُمْ وَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْعِلْمَ دَرَجَٰتٍ﴾ [المجادلة: ١١] وَقَالَ تَعَالَى: ﴿إِنَّمَا يَخْشَى ٱللَّهَ مِنْ عِبَادِهِ ٱلْعُلَمَٰٓؤُا۟﴾ [فاطر: ٢٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

ప్రవక్తా! ఇలా అనండి: "ప్రభూ! నాకు మరింత జ్ఞానమొసగు." *(తాహా: 114)*

తెలిసినవారూ, తెలియనివారూ ఇరువురూ సమానులు కాగలరా? *(జుమర్: 9)*

మీలో విశ్వసించినవారికి, జ్ఞానం ప్రసాదించ బడిన వారికి అల్లాహ్ ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు. *(ముజాదలహ్: 11)*

అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే ఆయనకు భయపడతారు. *(ఫాతిర్: 28)*

ముఖ్యాంశాలు

1) విజ్ఞానం ఎంతో గొప్పది. పరాత్పరుడైన దేవుడే దానికి మూలం. అందరికీ జ్ఞానాన్ని ప్రసాదించేవాడు ఆయనే. కనుక జ్ఞానప్రాప్తికోసం ఆయన్నే ప్రార్థించాలి. అగోచరాల జ్ఞానం ఆయనకు తప్ప మరెవరికీ లేదు. అందుకే దైవప్రవక్తలు సైతం జ్ఞానం ప్రసాదించమని ఆయన్నే వేడుకుంటారు.

2) జ్ఞానులూ- అజ్ఞానులూ, పండితులూ- పామరులు ఎన్నటికీ సమానులు కాలేరు.

3) విశ్వాసులకు, జ్ఞానవంతులకు ఇహపరాల్లోనూ గొప్ప హోదా, అంతస్తులు లభిస్తాయి.

4) కేవలం పుస్తకాలు ఔపోసన పట్టినంతమాత్రాన మనుషులు పండితులు కారు. దైవభీతిపరులే సిసలైన పండితులు. విద్యకొద్దీ వినయమన్నట్టుగా జ్ఞానం పెరిగినకొలది మనిషిలో భక్తీవిశ్వాసాలు పెంపొందాలి.

١٣٧٧ ـ وَعَنْ مُعَاوِيَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ يُرِدِ اللهُ بِهِ خَيْراً يُفَقِّهْهُ في الدِّينِ». مُتَّفَقٌ عَلَيهِ.

1377. హజ్రత్ ముఆవియా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ఎవరి కయినా మేలు చేయదలచుకుంటే వారికి ధర్మావగాహనా శక్తిని ప్రసాదిస్తాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణం - సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

١٣٧٨ ـ وَعَـــن ابـــنِ مَسْعُـــودٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا حَسَدَ إلَّا في اثْنَتَيْنِ: رَجُلٌ آتَاهُ اللهُ مَالاً فَسَلَّطَهُ عَلَى هَلَكَتِهِ فِي الحَقِّ. ورَجُلٌ آتَاهُ اللهُ الحِكْمَةَ فَهُوَ يَقْضِي بِهَا، وَيُعَلِّمُهَا» مُتَّفَقٌ عَلَيهِ. والمرادُ بالحَسَدِ الْغِبْطَةُ، وَهُوَ أَنْ يَتَمَنَّى مِثْلَهُ.

1378. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఇద్దరి మీద తప్ప మరెవరి మీద కూడా ఈర్ష్య పడటం ధర్మసమ్మతం కాదు. దేవుడు ధనం ప్రసాదించి, దాన్ని ధర్మమార్గంలో ఖర్చుపెట్టే సద్బుద్ధిని అనుగ్రహించిన వ్యక్తి మీద; దేవుడు వివేచనా జ్ఞానాన్ని ప్రసాదిస్తే దానిమూలంగా (ప్రజల వ్యవహారాల్లో) సరైన నిర్ణయాలు తీసుకుంటూ, ఆ వివేచనాజ్ఞానాన్ని ఇతరులకు కూడా బోధించే వ్యక్తి మీద. (బుఖారీ- ముస్లిం)

ఇక్కడ 'ఈర్ష్య' అంటే అసూయ కాదు. ఈర్ష్య అంటే ఇతరుల దగ్గర ఉన్న వస్తువులు తమకు కూడా ప్రాప్తించాలని కోరుకోవటం. (ఇతరుల వస్తువులు నాశనమై అవి తమకు లభించాలని కోరుకోవటం అసూయ అవుతుంది.)

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇమామ్ నవవీ (రహ్మాలై) చెప్పినట్లు పై హదీసులో ఈర్ష్య అంటే నిజంగా ఈర్ష్య అని కాదు. ఇక్కడ అది 'గిబ్‌తా' అనే అర్థంలో ఉపయోగించబడింది. అరబీ భాషలో గిబ్‌తా అంటే ఇతరులు మంచి స్థితిలో ఉండటం చూసి తమకు కూడా అలాంటి స్థితి కల్పించమని దైవాన్ని కోరుకోవటం. ఈ విధంగా కోరుకోవటంలో తప్పులేదు. కనుక ఇతరుల ఆస్తుల మీద ఈర్ష్య (గిబ్‌తా) చెందటం ధర్మసమ్మతంగానే పరిగణించబడుతుంది. అలాగాకుండా ఇతరుల ఆస్తులు నాశనమయిపోయి అవి తమకు లభించాలని కోరుకోవటం, ఇతరులు సుఖపడుతుంటే చూసి ఉడికిపోవటం అసూయ అనిపించుకుంటుంది. అసూయ చెందటం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మసమ్మతం కాదు.

2) ఇక్కడ వివేచనా జ్ఞానం అంటే ఖుర్‌ఆన్ హదీసుల జ్ఞానం అని అర్థం. ఈ జ్ఞానం ద్వారానే ప్రజల వ్యవహారాల్లో సరైన తీర్పులు ఇవ్వగలం.

١٣٧٩ ـ وَعَنْ أَبِي مُوسَى، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَثَلُ مَا بَعَثَنِي اللهُ بِهِ مِنَ الهُدَى والعِلْمِ كَمَثَلِ غَيْثٍ أَصَابَ أَرْضاً؛ فَكَانَتْ مِنْهَا طَائِفَةٌ طَيِّبَةٌ قَبِلَتِ المَاءَ فَأَنْبَتَتِ الكَلأَ، وَالعُشْبَ الكَثِيرَ، وَكَانَ مِنْهَا أَجَادِبُ أَمسَكتِ المَاءَ، فَنَفَعَ اللهُ بِهَا النَّاسَ؛ فَشَرِبُوا مِنْهَا وَسَقَوْا وَزَرَعُوا، وَأَصَابَ طَائِفَةً مِنْهَا أُخْرَى إِنَّمَا هِيَ قِيعَانٌ، لَا تُمسِكُ مَاءً، وَلا تُنْبِتُ كَلأً، فَذلِكَ مَثَلُ مَنْ فَقُهَ في دِينِ اللهِ، وَنَفَعَهُ مَا بَعَثَنِي اللهُ بِهِ، فَعَلِمَ وَعَلَّمَ، وَمَثَلُ مَنْ لَمْ يَرْفَعْ بِذلِكَ رَأْساً، وَلَمْ يَقْبَلْ هُدَى اللهِ الَّذِي أُرْسِلْتُ بِهِ» مُتفقٌ عليهِ.

1379. హజ్రత్ అబూ మూసా (రజి) గారు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ నాకిచ్చి పంపిన మార్గదర్శకత్వం మరియు జ్ఞానాలు నేలపై కురిసే వర్షం లాంటివి. ఆ నేలలోని కొంతభాగం సారవంతమైనది. అది (వర్షపు) నీటిని పీల్చుకొని పచ్చిక, చెట్లు చేమలను మొలకెత్తించింది. ఆ నెలలోని మరికొంతభాగం గట్టినేల. అది (నీటిని పీల్చుకోలేకపోయినా) నిల్వచేసి మాత్రం ఉంచుతుంది. ఆ నీటితో అల్లాహ్ ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతాడు. వారు ఆ నీటిని తాము స్వయంగా త్రాగటమేకాకుండా (తమ పశువులకు కూడా) త్రాపిస్తారు. ఇంకా పంటపొలాల కోసం కూడా వినియోగిస్తారు. మరోవైపు ఆ వర్షమే మెట్ట పల్లాలు లేని చదునైన నేలపై కూడా

కురిసింది. కాని ఆ నేల వర్షపు నీటిని నిలిపి ఉంచటంగాని, పచ్చికను మొలకెత్తించటంగాని చేయజాలదు. ఈ (తొలిరెండు) ఉదాహరణలు దైవ ధర్మాన్ని అర్థం చేసుకున్న వ్యక్తికి వర్తిస్తాయి. దేవుడు నాకిచ్చి పంపిన జ్ఞానం, సన్మార్గాలతో అతనికి ప్రయోజనం చేకూర్చాడు. అతను (స్వయంగా ధర్మ) జ్ఞానాన్ని ఆర్జించి (ఇతరుల క్కూడా) దాన్ని బోధించాడు. ఇక (మూడవ) ఉదాహరణ దేవుడు నాకిచ్చి పంపిన (ధర్మం)వైపు తలెత్తి అయినా చూడకుండా, దేవుడు నాకిచ్చి పంపిన సన్మార్గాన్ని తృణీకరించిన వాడికి వర్తిస్తుంది. (బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు "సున్నత్ పరిరక్షణ" అనే అధ్యాయంలో కూడా వచ్చింది. విద్య యొక్క ఘనతావిశిష్ఠతలను వివరించటానికి దీనిని ఈ అధ్యాయం క్రింద కూడా పొందు పరచటం జరిగింది. విద్యావిషయికంగా మనుషుల్లో మూడురకాల వారుంటారని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. మొదటిరకం వారు ఖుర్ఆన్ హదీసుల జ్ఞానాన్ని ఆర్జిస్తారు. దానికను గుణంగా ఆచరిస్తారు. ఆ జ్ఞానాన్ని ఇతరులకు బోధిస్తారు. అంతేకాదు, ఆ జ్ఞానపు లోతుల్లోకి వెళ్ళి పరిశీలించి, పరిశోధించి ఖుర్ఆన్, హదీసులకు అనుగుణమైన ధర్మసూత్రాలను రూపొందిస్తారు. ఆ విధంగా ధర్మాన్ని సర్వవ్యాప్తం చేస్తారు. వీరు అందరికంటే ఉత్తములుగా పరిగణించ బడతారు.

రెండవ రకం వారు ఖుర్ఆన్ హదీసుల జ్ఞానాన్ని ఆర్జిస్తారు. తమ జ్ఞానం ద్వారా ఇతరులకు కూడా ప్రయోజనం చేకూరుస్తారు. అయితే విషయ లోతుల్లోకి వెళ్ళి ధర్మసూత్రాలను క్రోడీకరించేటంతటి వాళ్ళు కారువీరు. అందుకే వీరు మొదటిరకం వారి కన్నా తక్కువ శ్రేణివారుగా పరిగణించబడతారు. ఏమయినప్పటికీ ఈ రెండు వర్గాలవారు మాత్రం- హదీసులో చెప్పబడినట్లు- దేవుని దృష్టిలో ప్రయోజకులే.

ఇకపోతే మూడోరకం వారు ఎవరంటే- వారు ఖుర్ఆన్ హదీసుల జ్ఞానం పట్ల వైముఖ్య

ధోరణిని అవలంబిస్తారు. తాము స్వయంగా వాటిని నేర్చుకోరు. అందువల్ల ఇతరులకు కూడా ప్రయోజనం కలిగించలేరు. వీరు అందరికన్నా అధమశ్రేణికి చెందినవారు.

١٣٨٠ ـ وَعَنْ سَهْلِ بنِ سَعْدٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، قَالَ لِعَلِيٍّ، رَضِيَ اللهُ عَنْهُ: «فَواللهِ لأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلاً وَاحِداً خَيْرٌ لَكَ مِن حُمْرِ النَّعَمِ» مُتَّفَقٌ عليهِ.

1380. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) అలీ (రజి)కి హితోపదేశం చేస్తూ ఇలా అన్నారు: దైవసాక్షి! దేవుడు నీ మూలంగా ఏ ఒక్క వ్యక్తికి సన్మార్గాన్ని చూపించినా అది నీ పాలిట ఎరుపు ఒంటెల కన్నా ఎంతో విలువైనది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని యుద్ధాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరులు మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆ రోజుల్లో అరబ్బు దేశంలో ఎరుపు రంగు ఒంటెల్ని అత్యంత విలువైన సంపదగా భావించటం జరిగేది. అరబ్బుల దృష్టిలో వాటికంటే విలువైన సంపద మరొకటి ఉండేది కాదు. అందుకని వారు ఏదైనా విలువైన, శ్రేష్ఠమైన వస్తువుని గురించి చెప్పేటప్పుడు "అది ఎరుపు రంగు ఒంటెలకన్నా విలువైనది" అని చెప్పేవారు. మొత్తానికి ఈ హదీసులో ప్రజల్ని దైవం వైపునకు, దైవధర్మం వైపునకు పిలవటం ఎంత గొప్ప సత్కార్యమో, అందుకు ఎంతటి విలువైన, శ్రేష్ఠమైన ప్రతిఫలం లభిస్తుందో వివరించబడింది. అయితే మనిషి తనకు సన్మార్గం తెలిసినప్పుడే ఇతరులకు అది చూపగలుగుతాడు. కనుక ముందుగా అతను స్వయంగా ఖుర్ఆన్ హదీసుల జ్ఞానాన్ని నేర్చుకోవటం అవసరం. లేకపోతే సరైన విధంగా ప్రజలకు ధర్మబోధ చేయటం సాధ్యం కాదు.

١٣٨١ ـ وَعَنْ عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «بَلِّغُوا عَنِّي وَلَوْ آيَةً، وَحَدِّثُوا عَنْ بَنِي إِسْرَائِيلَ وَلا حَرَجَ، وَمَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّداً فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ» رواه البخاريُّ.

1381. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీరు నా తరపు నుండి (దైవాజ్ఞల్ని) ప్రజలకు చేరవేయండి. అది ఒక్క సూక్తి అయినాసరే; ఇంకా బనీ ఇస్రాయీల్ వారి నుండి సేకరించిన విషయాలు కూడా మీరు ప్రచారం

చేయవచ్చు. అందులో తప్పులేదు. అయితే ఎవరయినా ఉద్దేశ్యపూర్వకంగా నా తరపు నుండి అబద్ధాలు చెబితే అతను తన నివాసాన్ని నరకంలో ఏర్పరచుకుంటాడు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అహాదీసుల్ అంబియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఖుర్ఆన్ హదీసుల జ్ఞానాన్ని ఆర్జించి దాన్ని ప్రజల మధ్య ప్రచారం చేయమని ఈ హదీసు ప్రబోధిస్తోంది. కనుక మన దగ్గర ధర్మజ్ఞానం తక్కువున్నా, ఎక్కువున్నా దాన్ని ఇతరులకు కూడా బోధించాలి. మనకు తెలిసినంతవరకు ప్రజలకు దైవాజ్ఞల్ని గురించి బోధించాలి. "ధర్మబోధన, ప్రచార కార్యం పండితులే చేయగలరు. మాలాంటి సామాన్యులు ఆ పని చేయలేరు" అని ఎన్నడూ అనుకోరాదు. ప్రతి వ్యక్తీ తనకు తెలిసిన విషయాలు ప్రచారం చేయాలి. ఈ విషయమై రేపు ప్రళయ దినాన దేవునికి జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. కనుక తమకు ఒక్క దైవాజ్ఞ గురించి తెలిసినా దాన్ని ఇతరులకు బోధించటం తమ బాధ్యతగా గుర్తించాలి.

2) బనీ ఇస్రాయీల్ వారి నుండి సేకరించిన విషయాలంటే దైవప్రవక్త (సల్లం) వారి గురించి చెప్పిన కథలు, సంఘటనలని భావం. అవన్నీ ప్రామాణిక హదీసుల్లో పొందుపరచబడి ఉన్నాయి. అంతేగాని, బనీ ఇస్రాయీల్‌వారు చెప్పే అసత్య, అర్ధసత్య విషయాలన్నిటినీ గుడ్డిగా ప్రచారం చేసేయటం కాదు. చాలా మంది అలాగే భావిస్తున్నారు. కాని ఆ భావన సరైనది కాదు.

3) దైవప్రవక్త మీద అబద్ధాలు ఆపాదించేవారి గురించి తీవ్రమైన హెచ్చరికలొచ్చాయి. కనుక దైవప్రవక్త హదీసుల్ని వివరించేముందు వాటిని అన్ని విధాలా పరిశీలించి, పరిశోధించి, వడబోసి అది దైవప్రవక్త హదీసేనని ప్రామాణికంగా నిర్ధారించుకున్న తర్వాతే దాన్ని ఇతరులకు బోధించాలి. ఒక హదీసు ఆధారాలు సరైనవి కావనీ, దానిని ఉటంకించిన వ్యక్తుల్లో కొందరు నిందితులు, అబద్ధాలకోరులున్నారని తెలిసికూడా అలాంటి హదీసును ప్రచారం చేయటం చాలా పెద్ద నేరం. అలాంటి బలహీన హదీసుల్లో కూడా వివిధ కోవలకు చెందిన హదీసులుంటాయి. హదీసుల్ని ఉటంకించిన వ్యక్తుల జీవిత చరిత్రల్ని కాచివడబోసి, హదీసు నియమ నిబంధనల జ్ఞానాన్ని ఔపోశనం పట్టిన వారికి మాత్రమే ఆ హదీసుల బలహీనతలు తెలుస్తాయి. అలాంటి పండితులు చాలా తక్కువ మంది ఉంటారు. కనుక సామాన్య ఉలమాలు (పండితులు) ఒక హదీసులో కొంచెం బలహీనత ఉన్నా దాన్ని ప్రచారం చేయకుండా ఉండటంలోనే శ్రేయం ఉంది. చాలా మంది విద్వాంసులు స్వల్ప బలహీనతల్ని కల్గివున్న హదీసుల్ని

ఆచరించవచ్చుననే అంటారు. కానీ సామాన్య ప్రజలు ఆ బలహీనతల్ని గుర్తించలేరు. కనుక సామాన్యులు అసలు 'జయీఫ్' (బలహీన) హదీసుల జోలికి పోకుండా ఉండటమే మంచిది.

ప్రస్తుత కాలంలో షేఖ్ నాసిరుద్దీన్ అల్‌బానీ (రహ్మతై) గారు ఈ రంగంలో ఎనలేని సేవలు చేశారు. ఆయన నాలుగు సునన్ (అబూదావూద్, తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా) గ్రంథాల్లో వున్న బలహీనమైన హదీసులన్నిటినీ వేరు చేసి పూర్తిగా ప్రామాణికమైన హదీసుల్ని ప్రత్యేక గ్రంథాలుగా క్రోడీకరించారు. దాంతో సామాన్య పండితులకు కూడా బలహీనమైన హదీసుల్ని గుర్తించటం సులభమై పోయింది. ఈ బృహత్తర పరిశోధనా కార్యంలో ఆయన వల్ల కూడా తప్పులు దొర్లి ఉండవచ్చు. ఏదేని సహీహ్ హదీసుని జయీఫ్‌గా, జయీఫ్ హదీసుని సహీహ్‌గా పేర్కొని ఉండవచ్చు. కాని అలాంటివి చాలా చాలా అరుదు. ఇక్కడ మేము చెప్ప దలచుకున్నదేమిటంటే, షేఖ్ అల్‌బానిలాగా హదీసుల లోపాలను గుర్తించగలిగేవాడు, హదీసుల మీద 'గట్టి నిఘా' ఉంచేవాడు మాత్రమే ఈ పని చేయగలడు. ప్రజల్లో బహుళ ప్రచారంలో ఉన్న నాలుగు సునన్ గ్రంథాల్లోని బలహీనమైన హదీసుల్ని వేరుపరచి ప్రామాణికమైన హదీసులన్నిటినీ క్రోడీకరించి సామాన్య ప్రజానీకానికి ఆయన మహోపకారం చేశారు. సామాన్య పండితులు ఆయన గ్రంథాలమూలంగా వీలైనంత ఎక్కువగా ప్రయోజనం పొందగలరు. అలాగాకుండా అల్‌బానీగారి అభిప్రాయం అంతిమ నిర్ణయం కానవసరం లేదంటూ ఆయనచేసిన సేవల్ని ఉపేక్షించటం భావ్యం కాదు. నిస్సందేహంగా ఆయన కూడా మానవ మాత్రులే. ఆయన అభిప్రాయాలు కొన్ని తప్పు కావచ్చు. ఆయన నిర్ణయాలు అంతిమ నిర్ణయాలు కాకపోవచ్చు. అలా అని చెప్పి ఆయన శ్రమను నిరుపయోగకరంగా లెక్కగట్టటం మాత్రం సమంజసం కాదు. ఇలాంటి పనికిమాలిన అనుమానాలతోటే చాలామంది "బుఖారీ -ముస్లిం హదీసులు అన్నిటికంటే ప్రామాణికమైనవి" అనే విషయాన్ని కూడా త్రోసిపుచ్చారు. మరి వీరి అభిప్రాయం కూడా సరైనదేనని భావించాలా? కాదు, ముమ్మాటికీ కాదు. అలాంటప్పుడు "అల్‌బానీ గారి పరిశోధనలు మాకవసరం లేదు" అని అనటం అర్థం లేనిమాట. హదీసు వేత్తలు హదీసుల్ని క్రోడీకరించి ముస్లిం సమాజానికి మహోపకారం చేశారు. అలాగే వారు ప్రతిపాదించిన సూత్రాలకు, నిబంధనలకు అనుగుణంగా వారి గ్రంథాలను కూడా పరిశీలించటం, పరిశోధించటం వాటిలో ఉన్న సహీహ్, జయీఫ్ హదీసుల్ని వేరుపరచటం కూడా హదీసువేత్తల కార్యంలో అంతర్భాగమే. ప్రస్తుత కాలంలో దేవుడు ఆ మహాభాగ్యాన్ని షేఖ్ నాసిరుద్దీన్ అల్‌బానీ గారికి ప్రసాదించాడు.

అది వేరే విషయం. అసలు హదీసులో చెప్పబడిందేమిటంటే- ఒక విషయం దైవప్రవక్త చెప్పారా లేదా అన్న మీమాంస ఏర్పడినప్పుడు అసలు ఆ విషయాన్ని ప్రజలకు బోధించకుండా ఉండటమే మంచిది. అలాగే జయీఫ్ హదీసుల్ని కూడా ప్రచారం చేయకూడదు. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే ఈ విషయంలో ఇంతటి తీవ్రమైన హెచ్చరికలు వచ్చినప్పటికీ చాలా మంది ఉలమాలు హదీసుల ప్రచారం విషయంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు. తమ మాటల్లో చేవ తీసుకురావటానికని, శ్రోతల్ని రంజింప చేయటానికని వారు బలహీన హదీసుల్ని కాదు, కల్పితమైన హదీసులు కూడా వినిపిస్తుంటారు. దేవుడు అలాంటి ఉలమాలకు సద్బుద్ధిని ప్రసాదించుగాక! మరోవైపు కొంతమంది పండితులున్నారు.

వారు తమ ఫికహ్ శాస్త్రాలను బలపరచు కోవటం కోసం ప్రామాణికమైన హదీసుల్ని ఏదో ఒకరకంగా నిరుపయోగకరమైనవిగా చేసి తమ శాస్త్రాలకు అనుగుణంగా ఉన్న బలహీనమైన హదీసుల్ని బలపరచటానికి, వారి ప్రామాణికతను రుజువుచేయటానికి ప్రయత్నిస్తుంటారు.

١٣٨٢ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ، قَالَ: «وَمَنْ سَلَكَ طَرِيقاً يَلْتَمِسُ فِيهِ عِلْماً، سَهَّلَ اللهُ لَهُ بِهِ طَرِيقاً إِلى الجَنَّةِ» رواهُ مسلمٌ.

1382. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (ధర్మ) జ్ఞానాన్ని ఆర్జించటం కోసం ఎవరయినా ఒక దారిన పడితే దేవుడు ఆ దారి గుండా అతని కోసం స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. (ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు "ముస్లింల అవసరాలను తీర్చటం" అనే అధ్యాయంలో ఇంకా వివరంగా వచ్చింది. ఇక్కడ జ్ఞానార్జన ప్రాముఖ్యతను వివరించటానికి అందులో కొంతభాగాన్ని పొందుపరచటం జరిగింది. జ్ఞానమంటే ఖుర్ఆన్ హదీసుల ద్వారా బోధపడే సరైన జ్ఞానం అని భావం.

١٣٨٣ ـ وَعَنْهُ، أَيضاً، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ، قال: «مَنْ دَعَا إِلى هُدًى كَانَ لَهُ مِنَ الأَجْرِ مِثْلُ أُجُورِ مَنْ تَبِعَهُ لا يَنْقُصُ ذٰلِكَ مِنْ أُجُورِهِمْ شَيْئاً» رواهُ مسلمٌ.

1383. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సన్మార్గం వైపుకు పిలిచిన వ్యక్తికి అతని పిలుపునందుకొని (సన్మార్గాన్ని) ఆచరించిన వారందరికీ లభించినంత పుణ్యం లభిస్తుంది. దానివల్ల వారి పుణ్యం లోనూ ఎలాంటి తగ్గింపు జరగదు. (ముస్లిం)

١٣٨٤ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا مَاتَ ابْنُ آدَمَ انْقَطَعَ

1384. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన ఇంకొక కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఆదం పుత్రుడు (మనిషి)

عَمَلُهُ إِلَّا مِنْ ثَلاثٍ: صَدَقَةٍ جَارِيَةٍ، أَوْ عِلْمٍ يُنْتَفَعُ بِهِ، أَوْ وَلَدٍ صَالِحٍ يَدْعُو لَهُ» رواهُ مسلمٌ.

చనిపోగానే అతని కర్మల పరంపర అంతటితో ఆగిపోతుంది. అయితే మూడు కర్మల పుణ్యం మాత్రం అతనికి (ఆ తర్వాత కూడా) లభిస్తూనే ఉంటుంది. ఆ మూడు ఇవి: (1) శాశ్వతంగా ఉండిపోయే దానం (సదఖయె జారియా), (2) తన తదనంతరం ప్రజలకు ఉపయోగపడే విద్య (3) తన శ్రేయస్సు కోసం ప్రార్థించే సదాచార సంపన్నులయిన సంతానం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని వసియ్యత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కర్మల పరంపర ఆగిపోతుందంటే దానికి లభించే పుణ్యపరంపర ఆగిపోతుందని అర్థం. అయితే మూడు రకాల కర్మల వల్ల మాత్రం మనిషికి తను చనిపోయిన తర్వాత కూడా పుణ్యం లభిస్తూనే ఉంటుంది. వాటిలో మొదటిది శాశ్వతంగా ఉండిపోయే దానం. ఉదా: మస్జిదులు, ధార్మిక పాఠశాలలు, వైద్యశాలలు, ధర్మసత్రాలు మొదలగునవి. వీటిని తమ సొంత ఖర్చుతో నిర్మించేవారికి వారి మరణానంతరం కూడా పుణ్యఫలం లభిస్తూనే ఉంటుంది. రెండోది, ప్రయోజనకరమైన విద్య. అంటే ఇతరులకు చదువు చెప్పటం, పుస్తకాల రాసి విద్యను వ్యాపింపజేయటం మొదలగు పనులన్నమాట. ప్రజలు ఆ పుస్తకాల ద్వారా, వారి జ్ఞానం ద్వారా ప్రయోజనం పొందుతున్నంతకాలం వారికి పుణ్యం లభిస్తూనే ఉంటుంది. పోతే మూడోది మరియు చివరి కర్మ, సదాచార సంపన్నులయిన సంతానం ప్రార్థనలు. సదాచార సంపన్నులయిన సంతానం తమ పెద్దల కోసం ప్రార్థన (దుఆ) చేస్తే దాంతో వారికి పుణ్యంతోపాటు పరలోకంలో ఎంతో ప్రయోజనం కూడా కలుగుతుంది. కనుక పిల్లలకు మంచి విద్యాశిక్షణలు గరపటం చాలా అవసరం.

١٣٨٥ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ، يَقُولُ: «الدُّنْيَا مَلْعُونَةٌ،

1385. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియ జేశారు: ప్రపంచం పాపిష్టిది, ప్రపంచంలో ఉన్నదంతా పాపిష్టిదే. దైవ

مَلْعُونٌ مَا فِيهَا، إِلَّا ذِكْرَ اللهِ تَعَالَى، وَمَا وَالَاهُ، وَعَالِماً، أَوْ مُتَعَلِّماً» رواهُ الترمذيُّ وَقَالَ: حديثٌ حسنٌ. قولهُ «وَمَا وَالَاهُ» أي: طَاعَةُ اللهِ.

ధ్యానం, దానికి సంబంధించినవి, ఇంకా ధర్మజ్ఞాని, జ్ఞానార్థి తప్ప! (తిర్మిజీ-హసన్)

మూలంలోని పదం 'వమా వాలాహు' అంటే దైవవిధేయత (దేవునికి విధేయత చూపుతూ ఆయన సామీప్యం కోసం చేసే పనులని భావం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'ఐహిక అనాసక్తత' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. ఇక్కడ ప్రపంచం, ప్రపంచంలోని వస్తువులు పాపిష్టివి అంటే నిజంగా అవి పాపిష్టివి అని కాదు. మనిషిని దేవుని నుండి ఏమార్చే వస్తువులని దాని అసలు భావం. ఆ విధంగా చూస్తే మనిషిని దైవారాధనలో లీనమవకుండా పరధ్యానంలో ఉంచే వస్తువులన్నీ కూడా పాపిష్టివిగానే పరిగణించబడతాయి. ఈ హదీసుని ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఔచిత్యమేమిటంటే, ప్రపంచంలో ఏ వస్తువు దేవుని ధ్యానం నుండి ఏమారుస్తుందో, ఏ విషయం దేవుని అప్రసన్నతకు కారణమవుతుందో తెలుసుకోవాలంటే ముందు జ్ఞానం అవసరం. జ్ఞానాన్ని బోధించేవారు, జ్ఞానాన్ని ఆర్జించేవారు మాత్రమే ఆ విషవలయంలో చిక్కుకోకుండా సురక్షితంగా ఉండగలుగుతారు. ఈ హదీసు జ్ఞానసముపార్జనా ప్రాముఖ్యతను వివరిస్తుంది. కనుక దీనిని ఇక్కడ పొందుపరచటం జరిగింది.

١٣٨٦ ـ وَعَنْ أنسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ خَرَجَ فِي طَلَبِ العِلمِ، فَهو فِي سَبِيلِ اللهِ حتى يَرجِعَ» رواهُ التِّرْمِذيُّ وَقَالَ: حديثٌ حَسَنٌ.

1386. హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జ్ఞానార్జనా ధ్యేయంతో బయలుదేరిన వ్యక్తి తిరిగొచ్చేవరకు దైవమార్గంలో ఉన్నట్లుగానే పరిగణించ బడతాడు. (తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని విద్యా అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇందులో విద్యార్జన కోసం ప్రయాణం చేయటం దైవమార్గంలో జిహాద్ చేయటంతో సమానమని చెప్పబడింది. కాని ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనదని షేఖ్ అల్బానీ గారంటున్నారు. ఆయన దీనిని 'తఖ్రీజ్ ఫిక్‌హుస్సీరత్' అనే గ్రంథంలో పేర్కొన్నారు. (అల్బానీ గారిచేత పరిశోధిత రియాజుస్సాలిహీన్ గ్రంథం చూడండి)

١٣٨٧ ـ وَعَنْ أَبي سَعيدٍ الخدْرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «لَنْ يَشْبَعَ مُؤْمِنٌ مِنْ خَيْرٍ حَتَّى يَكُونَ مُنْتَهَاهُ الجَنَّةَ» رواهُ الترمذيُّ وَقَالَ: حديثٌ حَسَنٌ.

1387. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి తన అంతిమ స్థానమైన స్వర్గం లోకి ప్రవేశించేవరకు మంచి పనులు చేయటంలో అతని ఆత్రం చల్లారదు. *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని విద్యాప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వాసి మంచిపనులు చేయటంలో ఎల్లప్పుడూ ఎంతో ఆతురతని కనబరుస్తాడు. వాటిని చేయటంలో ఎన్నటికీ విసుగు చెందడు. మరణం వరకూ అదే స్థితిలో ఉండి మరణానంతరం స్వర్గంలోకి ప్రవేశిస్తాడు. ఈ హదీసును విద్యకు సంబంధించిన అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటి? అని మీకు సందేహం రావచ్చు. మంచి పనులన్నిటిలోకెల్లా అత్యుత్తమమైనది ధర్మజ్ఞానాన్ని ఆర్జించటం. ఈ ధర్మజ్ఞానం సహాయంతోనే కదా మనిషి మంచీచెడుల మధ్య భేదాన్ని గుర్తించగలిగేది. అందుకే ఈ హదీసుని ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించారు.

١٣٨٨ ـ وَعَنْ أبي أُمَامَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «فَضْلُ الْعَالِمِ عَلى الْعَابِدِ كَفَضْلي عَلى أَدْنَاكُمْ» ثُمَّ قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ وَمَلائِكَتَهُ وَأَهْلَ السَّمٰوَاتِ وَالأَرْضِ حَتَّى النَّمْلَةَ في جُحْرِهَا وَحَتَّى الحُوتَ لَيُصَلُّونَ عَلى مُعَلِّمِي النَّاسِ الخَيْرَ» رواهُ الترمذي وَقَالَ: حَديثٌ حَسَنٌ.

1388. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో అందరి కన్నా అల్పునిమీద నాకెంత విశిష్ఠత ఉందో- ఒక జ్ఞానికి మరో ఆరాధకుడి మీద అంత విశిష్ఠత ఉంటుంది.

ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: ప్రజలకు మంచిని బోధించే వారి మీద దేవుడు కారుణ్యాన్ని కురిపిస్తాడు. ఇంకా దైవదూతలు, భూమ్యాకాశాల్లో ఉన్నవారు, ఆఖరికి చీమలు

తాముండే రంధ్రంలో నుండి, చేపలు (నీళ్ళలో నుండి) వారి మీద దైవ కారుణ్యం వర్షించాలని ప్రార్థిస్తూ ఉంటారు. *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని విద్య అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఇక్కడ జ్ఞాని అంటే దేవుని విధుల్ని, ప్రవక్త సున్నత్ (సంప్రదాయా)లను నిర్వర్తిస్తూ మరోవైపు ధర్మజ్ఞానాన్ని ఆర్జించి ప్రజలకు మంచిపనుల గురించి బోధించేవాడని అర్థం. 'ఆరాధకుడు' అంటే తన సమయంలోని అధికభాగాన్ని దైవారాధన కోసం వెచ్చించేవాడని అర్థం. ఇతను ఎన్ని సున్నత్, నఫిల్ నమాజులు చేసినా దాని ప్రయోజనం తనవరకే పరిమితమై ఉంటుంది. దీనికి భిన్నంగా జ్ఞానులు చేసే ధర్మబోధ వల్ల ఇతరులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. అందుకే ఒక జ్ఞానికి సామాన్య ఆరాధకుడి కంటే ఎక్కువ విశిష్టత ఉంటుందని హదీసులో చెప్పబడింది.

హదీసు మూలంలో 'యుసల్లూన' అనే పదం వచ్చింది. సలాత్ అనేది దానికి మూలపదం. దేవుడు జ్ఞానులమీద సలాత్ పంపిస్తాడంటే వారిమీద కారుణ్యవర్షం కురిపిస్తాడని అర్థం. అదే దైవదూతలు జ్ఞానుల మీద సలాత్ పంపిస్తారంటే వారి మన్నింపు కోసం ప్రార్థిస్తారని భావం. ఇతర సృష్టిరాశులు సలాత్ పంపించటమంటే వారి శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారని భావం. మొత్తానికి ధర్మజ్ఞానాన్ని ప్రజలకు బోధించే గురువుల మీద దేవుడు తన కారుణ్య వర్షాన్ని కురిపిస్తాడు. దైవదూతలు వారి మన్నింపు కోసం ప్రార్థిస్తారు. సృష్టిలోని మిగతా జీవరాశులన్నీ కూడా వారి శ్రేయస్సు కోసం దేవుణ్ణి ప్రార్థిస్తాయన్నమాట!

١٣٨٩ ـ وَعَنْ أَبِي الدَّرْدَاءِ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ سَلَكَ طَرِيقاً يَبْتَغِي فِيهِ عِلْماً سَهَّلَ اللهُ لَهُ طَرِيقاً إِلى الجَنَّةِ، وَإِنَّ المَلائِكَةَ

1389. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ దర్దా (రజి) తెలియ జేశారు: (ధర్మ) జ్ఞానాన్ని వెతుక్కుంటూ బయలుదేరే వారి కోసం దేవుడు వారు నడిచే మార్గం గుండా స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. విద్యార్థి చేసే పనుల పట్ల ప్రసన్నులై దైవదూతలు అతని గౌరవార్థం తమ రెక్కలు ముడుచు

لَتَضَعُ أَجْنِحَتَهَا لِطَالِبِ العِلْمِ رِضًا بِمَا يَصْنَعُ، وَإِنَّ العَالِمَ لَيَسْتَغْفِرُ لَهُ مَنْ فِي السَّمٰوَاتِ وَمَنْ فِي الأَرْضِ حَتَّى الحِيتَانُ فِي المَاءِ، وَفَضْلُ العَالِمِ عَلَى العَابِدِ كَفَضْلِ القَمَرِ عَلَى سَائِرِ الكَوَاكِبِ، وَإِنَّ العُلَمَاءَ وَرَثَةُ الأَنْبِيَاءِ، وَإِنَّ الأَنْبِيَاءَ لَمْ يُوَرِّثُوا دِينَاراً وَلا دِرْهَماً وَإِنَّمَا وَرَّثُوا العِلْمَ. فَمَنْ أَخَذَهُ أَخَذَ بِحَظٍّ وَافِرٍ» رَوَاهُ أَبو داودَ والتِّرمذيُّ.

కుంటారు. భూమ్యాకాశాలలో ఉన్న వారు, ఆఖరికి నీళ్ళలో ఉండే చేపలు కూడా జ్ఞానుల మన్నింపు కోసం ప్రార్థిస్తూ ఉంటాయి. చంద్రునికి ఇతర నక్షత్రాల మీద ఎంత విశిష్ఠత ఉందో జ్ఞానులకు ఆరాధకుల మీద అంత విశిష్ఠత ఉంది. జ్ఞానులు దైవప్రవక్తల వారసులు. దైవప్రవక్తలు తమ వారసుల కోసం దిర్హంలు, దీనార్లు (మొదలగు ధనసంపదలు) వదలి వెళ్ళరు. వారు కేవలం జ్ఞానం మాత్రమే వదలి వెళ్తారు. కనుక ఎవరయితే ఆ జ్ఞానాన్ని నేర్చుకుంటారో వారు ఓ గొప్ప భాగ్యాన్ని పొందినట్లే.

(అబూదావూద్, తిర్మిజీ)

(సునన్ అబూదావూద్‌లోని విద్యాప్రకరణం - సునన్ తిర్మిజీలోని విద్య అధ్యాయం)

١٣٩٠ - وَعَنِ ابْنِ مَسْعُودٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «نَضَّرَ اللهُ امْرَءاً سَمِعَ مِنَّا شَيْئاً، فَبَلَّغَهُ كَمَا سَمِعَهُ، فَرُبَّ مُبَلَّغٍ أَوْعَى مِنْ سَامِعٍ». رواهُ الترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ صحيحٌ.

1390. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) తెలియ జేశారు: "మా నుండి ఏదయినా విషయం విని దాన్ని యథాతథంగా ఇతరులకు చేరవేసిన వ్యక్తిని దేవుడు చల్లగా చూడుగాక! మా సందేశం చేరుకున్న వ్యక్తుల్లో కొందరు మా నుండి విషయాన్ని విన్నవారికంటే ఎక్కువ గుర్తుంచుకునేవారయి ఉండ వచ్చు." *(తిర్మిజీ-హసన్, సహీహ్)*

(సునన్ తిర్మిజీలోని విద్య అధ్యాయం)

ముఖ్యాంశాలు:

ఈ హదీసు విద్యార్జన, ధర్మప్రచార కార్యాల ప్రాముఖ్యతను వెల్లడిస్తోంది.

١٣٩١ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ سُئِلَ عَنْ عِلْمٍ فَكَتَمَهُ، أُلْجِمَ يَوْمَ القِيَامَةِ بِلِجَامٍ مِنْ نَارٍ» رَوَاهُ أَبو داود والترمذيُّ وَقَالَ: حديثٌ حَسَنٌ.

1391. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా తనను ధర్మసందేహం గురించి అడిగితే (తనకు తెలిసికూడా) ఆ విషయాన్ని చెప్పకుండా దాచిపెట్టిన వ్యక్తి (నోటి)కి ప్రళయదినాన నిప్పుకళ్ళెం బిగిస్తారు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్‌లోని విద్యా ప్రకరణం - సుననె తిర్మిజీలోని విద్య అధ్యాయం)

١٣٩٢ ـ وعنه قال: قال رسولُ اللهِ ﷺ: «مَنْ تَعَلَّمَ عِلْماً مِمَّا يُبْتَغَى بِهِ وَجْهُ اللهِ عَزَّ وَجَلَّ لا يَتَعَلَّمُهُ إِلَّا لِيُصِيبَ بِهِ عَرَضاً مِنَ الدُّنْيَا لَمْ يَجِدْ عَرْفَ الجَنَّةِ يَوْمَ القِيَامَةِ» يَعْني: ريحَهَا. رواهُ أَبو داود بإسنادٍ صَحيحٍ.

1392. హజ్రత్ అబూహురైరా (రజి)గారి మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రసన్నత కోసం నేర్చుకునే విద్యని ఎవడైనా కేవలం ప్రాపంచిక ప్రయోజనాల కోసం నేర్చుకుంటే - అలాంటి వ్యక్తి ప్రళయదినాన స్వర్గసువాసన కూడా పొందలేడు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు)

(సుననె అబూదావూద్‌లోని విద్యాప్రకరణం)

ముఖ్యాంశాలు

ధర్మజ్ఞానాన్ని కేవలం దైవప్రసన్నత కోసం ఆర్జించాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. ఒకవేళ ప్రాపంచిక ప్రయోజనాల కోసం ధర్మజ్ఞానాన్ని ఆర్జిస్తే అది మహానేరంగా పరిగణించ బడుతుంది. అలాంటివారు పరలోకంలో స్వర్గ సువాసన కూడా పొందలేరు. అయితే ఆశించకుండానే ఏమైనా ప్రతిఫలం దొరికితే అది వేరే విషయం. దాన్ని పుచ్చుకోవడంలో ఎలాంటి పాపం లేదు.

١٣٩٣ ـ وَعَنْ عبدِ اللهِ بنِ عَمْرِو بن العاص رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رسولَ اللهِ ﷺ يقُولُ: «إنَّ اللهَ لا يَقْبِضُ العِلْمَ انْتِزَاعاً يَنْتَزِعُهُ مِنَ النَّاسِ، وَلكِنْ يَقْبِضُ العِلْمَ بِقَبْضِ العُلَمَاءِ حَتَّى إذا لَمْ يُبْقِ عالماً، اتَّخَذَ النَّاسُ رُؤُوساً جُهَّالًا، فَسُئِلُوا فَأَفْتَوْا بِغَيْرِ عِلْمٍ، فَضَلُّوا وَأَضَلُّوا»

1393. దైవప్రవక్త (సల్లం) ఇలా ఉద్బోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: దేవుడు జ్ఞానాన్ని ప్రజల హృదయాల నుండి లాక్కొని పైకిలేపుకోడు. అలాగాకుండా ఆయన ముందుగా జ్ఞానుల మరణం ద్వారా జ్ఞానాన్ని పైకి లేపుకుంటాడు. ఆ విధంగా ఒక్క జ్ఞానిని కూడా మిగలకుండా చేస్తాడు. ఆ తర్వాత ప్రజలు చదువులేని వారిని తమ గురువులుగా (నాయకులుగా) చేసుకుంటారు. వారిని ఏదయినా అడిగితే వారు తమ అజ్ఞానంతోనే తీర్పులు ఇస్తారు. ఫలితంగా తామూ భ్రష్టులవుతారు. ఇతరుల్ని కూడా భ్రష్ట పట్టిస్తారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని విద్యా ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ప్రళయానికి ముందు పొడసూపే అనవాళ్ళలో ఇది ఒకటి. ఆ కాలంలో పండితుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. నిజమైన ధర్మజ్ఞానం కలవాళ్ళు లేకుండా పోతారు. అలాంటి పరిస్థితుల్లో అజ్ఞానులే తమంతట తాముగా నాయకులు, ఇమాములై కూర్చుంటారు. వారికి ఖుర్‌ఆన్ హదీసుల జ్ఞానం లేశమైనా ఉండదు. అయినప్పటికీ వారు ముఫ్తీలుగా, ముజ్తహిద్‌లుగా చెలామణి అవుతారు. తమ తీర్పుల ద్వారా, స్వయం కల్పిత తీర్మానాల ద్వారా తామూ మార్గభ్రష్టులవుతారు. ఇతరుల్ని కూడా భ్రష్టత్వానికి గురిచేస్తారు. అందుకని భావితరాల కోసం వీలైనంత ఎక్కువమంది ధర్మజ్ఞానుల్ని తయారు చేయాలనీ, అదే సమయంలో అజ్ఞానుల్ని ధర్మనాయకులుగా నియమించకుండా జాగ్రత్తపడాలని ఈ హదీసు తాకీదు చేస్తోంది.

١٣ ـ كِتَابُ حَمْدِ اللهِ تَعَالَى وَشُكْرِهِ

దైవస్తోత్రం- దైవం పట్ల కృతజ్ఞతల ప్రకరణం

242వ అధ్యాయం

٢٤٢- بـاب فضـل الحمـد والشكر

స్తోత్రం - కృతజ్ఞతల వైశిష్ట్యం

قال الله تعالى: ﴿فَاذْكُرُونِي أَذْكُرْكُمْ وَاشْكُرُوا لِي وَلَا تَكْفُرُونِ﴾[البقرة: ١٥٢] قال الله تعالى: ﴿لَئِن شَكَرْتُمْ لَأَزِيدَنَّكُمْ﴾ [إبراهيم: ٧] وَقَالَ تَعَالَى: ﴿وَقُلِ الْحَمْدُ لِلَّهِ﴾ [الإسراء: ١١١] وقَالَ تَعَالَى: ﴿وَآخِرُ دَعْوَاهُمْ أَنِ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ﴾ [يونس: ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు నన్ను జ్ఞాపకం పెట్టుకోండి. నేను మిమ్మల్ని జ్ఞాపకం పెట్టుకుంటాను. నాకు కృతజ్ఞతలు తెలువండి. చేసిన మేలును మరువకండి." *(అల్ బఖర: 152)*

"మీరు గనక కృతజ్ఞులయితే నేను మిమ్మల్ని ఇంకా ఎక్కువగా అనుగ్రహిస్తాను." *(ఇబ్రాహీమ్-7)*

"చెప్పండి, స్తోత్రం దేవునికే చెల్లుతుంది." *(బనీ ఇస్రాయీల్: 111)*

"విశ్వాసుల ప్రతి మాటకు ముగింపు ఇలా ఉంటుంది: స్తోత్రమంతా సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే." *(యూనుస్: 10)*

ముఖ్యాంశాలు

దేవుణ్ణి జ్ఞాపకం పెట్టుకోవటమంటే ఆయనకు విధేయత చూపటం, సంతోష సమయాల్లో, విచార ఘడియల్లో, సర్వకాల సర్వావస్థల్లోనూ ఆయన్నే ఆరాధించటం, ఆయన ముందు తప్ప ఇతరుల ముందు చెయ్యి చాపకుండా ఉండటం. అలా చేసేవారిని దేవుడు కూడా జ్ఞాపకముంచుకుంటాడు. అంటే వారు మంచి స్థితిలో ఉంటే వారి స్థితిని మరింత సుఖ మయం చేస్తాడు. తన కరుణాకటాక్షాలతో వారిని చల్లగా ఉంచుతాడు. ఒకవేళ వారు కష్టాల్లో

ఉంటే ఆ కష్టాల నుండి వారిని గట్టెక్కిస్తాడు. తమకు లభిస్తున్నవన్నీ దేవుడు ప్రసాదించినవేనని మనసారా అంగీకరించటాన్ని కృతజ్ఞత అంటారు. ఈ కృతజ్ఞత రెండు విధాలుగా ఉండవచ్చు. నోటితో దేవుణ్ణి స్తుతిస్తే అది నోటి పరమైన కృతజ్ఞత అవుతుంది. దైవాజ్ఞల్ని అమలు పరుస్తే అది ఆచరణాత్మకమైన కృతజ్ఞత అవుతుంది. పై రెండు విధాలుగానూ దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. లేకపోతే అది దైవం పట్ల కృతఘ్నత అవుతుంది. కృతఘ్నత చాలా పెద్ద పాపం.

١٣٩٤ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ أُتِيَ لَيْلَةَ أُسْرِيَ بِهِ بِقَدَحَيْنِ مِنْ خَمْرٍ وَلَبَنٍ، فَنَظَرَ إِلَيْهِمَا فَأَخَذَ اللَّبَنَ، فَقَالَ جبريلُ ﷺ: «الحَمْدُ للهِ الَّذِي هَدَاكَ لِلفِطْرَةِ لَوْ أَخَذْتَ الخَمْرَ غَوَتْ أُمَّتُكَ» رواهُ مسلم.

1394. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)కు మేరాజ్ యానం చేయించబడినరోజు ఆయన ముందు రెండు పాత్రలు ఉంచ బడ్డాయి. వాటిలో ఒకటి మద్యంది-రెండోది పాలది. దైవప్రవక్త (సల్లం) వాటివైపు (పరీక్షగా) చూసి పాలపాత్ర ఎత్తుకున్నారు. అప్పుడు జిబ్రయీల్ (అలైహి) "మిమ్మల్ని సహజత్వం వైపు ప్రేరేపించిన దేవుడే స్తోత్రానికి అర్హుడు. మీరు మద్యం పాత్ర ఎత్తుకున్న ట్లయితే మీ అనుచర సమాజం భ్రష్టత్వానికి గురయ్యేది" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇస్లాం సహజమైన ధర్మం. సహజత్వాన్ని ప్రేమించే, నిష్కల్మషత్వంతో ఆలోచించే వారెవరూ ఈ ధర్మాన్ని తృణీకరించలేరు. 2) దేవుడు తమకు మంచి పనులు చేసే సద్బుద్ధినీ, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తే అందుకుగాను దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. 3) మద్యపానం ఎన్నో చెడులకు దారితీస్తుంది. అందుకే దాన్ని 'ఉమ్ముల్ ఖబాయిస్' (చెడుల తల్లి) అని అంటారు. 4) సంఘటనల్ని మంచి శకునాలుగా భావించటంలో తప్పులేదు.

١٣٩٥ - وعَنْهُ عَنْ رسولِ اللهِ ﷺ قالَ: «كُلُّ أَمْرٍ ذِي بَالٍ لا يُبْدَأُ فِيهِ بـ:

1395. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: దైవాన్ని

الحَمْدُ للهِ فَهُوَ أَقْطَعُ» حديثٌ حَسَنٌ، رواهُ أَبو داود وغيرُهُ.

స్తుతించకుండా ప్రారంభించబడిన ప్రతి ముఖ్యమైన పనీ అసంపూర్ణంగానే మిగిలి పోతుంది.

ఈ హదీసు హసన్ కోవకు చెందినది. దీనిని అబూదావూద్ తదితరులు వెలికి తీశారు.

(సునన్ అబూదావూద్‌లోని నంస్కార ప్రకరణం - సునన్ ఇబ్నెమాజాలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేరొక ఉల్లేఖనంలో 'బిస్మిల్లాహ్'తో ప్రారంభించబడని ముఖ్యమైన పని అశుభంగా మిగిలిపోతుందని చెప్పబడింది. షేఖ్ అల్‌బానీ గారు ఈ రెండు హదీసులనూ అస్పష్టమైనవిగా, ఆధారాల రీత్యా బలహీనమైనవిగా ఖరారు చేశారు. అయితే ముర్సల్‌గా (అంటే తాబయీన్లు నేరుగా దైవప్రవక్త నుంచి చేసిన కథనం ప్రకారం) ఆ విధంగా దైవస్తోత్రం చేయటం సరైనదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఏమయినప్పటికీ ప్రతి పనికీ ముందు దైవనామాన్ని ప్రస్తావించుకోవటం లేదా దైవాన్ని ప్రస్తుతించుకోవటం అభిలషణీయమన్న విషయంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.

١٣٩٦ ـ وَعَنْ أَبي مُوسى الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذا مَاتَ وَلَدُ العَبْدِ قَالَ اللهُ تَعَالى لِمَلائِكَتِهِ: قَبَضْتُمْ وَلَدَ عَبْدِي؟ فَيَقُولُونَ: نَعَمْ، فَيَقُولُ: قَبَضْتُمْ ثَمَرَةَ فُؤَادِهِ؟ فَيَقُولُونَ: نَعَمْ، فَيَقُولُ: فَمَاذَا قَالَ عَبْدِي؟ فَيَقُولُونَ: حَمِدَكَ وَاسْتَرْجَعَ، فَيَقُولُ اللهُ

1396. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుని సంతానం మరణించినప్పుడు దేవుడు తన దూతల్ని, "మీరు నా దాసుని బిడ్డ ప్రాణాలు తీశారా?" అని అడుగుతాడు. దూతలు 'అవున'ంటారు. దేవుడు మళ్ళీ "అతని హృదయ ఫలాన్ని కోశారా?" అని అడుగుతాడు. దైవ దూతలు 'ఔన'ంటారు. "మరి దానికి నా దాసుడు ఏమన్నాడు?" అని అడుగుతాడు దేవుడు. దానికి దూతలు

تَعَالى: ابْنُوا لِعَبْدِي بَيْتاً في الجَنَّةِ، وَسَمُّوهُ بَيْتَ الحَمْدِ» رواهُ الترمذي وقالَ: حديثٌ حسنٌ.

సమాధానమిస్తూ, "అతను నిన్ను స్తుతించాడు. ఆ తర్వాత 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్' (మేము అల్లాహ్ వారము. మేమంతా ఆయన వైపుకు మరలిపోవలసిన వారము) అని అన్నాడు" అని చెబుతారు. అప్పుడు దేవుడు, "అయితే నా దాసుని కోసం స్వర్గంలో ఒక ఇల్లు నిర్మించండి. దానికి 'బైతుల్ హమ్ద్' (స్తోత్ర గృహం) అని పేరుపెట్టండి" అని దూతల్ని ఆజ్ఞాపిస్తాడు. (తిర్మిజీ- హసన్)

(సునన్ తిర్మిజీలోని జనాయిజ్ ప్రకరణం)

١٣٩٧ ـ وعنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ لَيَرْضَى عَنِ العَبْدِ يَأْكُلُ الأَكْلَةَ فَيَحْمَدُهُ عَلَيْهَا، وَيَشْرَبُ الشَّرْبَةَ، فَيَحْمَدُهُ عَلَيْهَا» رواهُ مسلم.

1397. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏదయినా తిన్నప్పుడు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకునే వాడు, ఏదయినా పానీయం తాగినప్పుడు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకునే దాసుని పట్ల దేవుడు ప్రసన్నుడౌతాడు. (ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'సత్కార్య మార్గాలు అనేకం' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. మనం తీసుకునే అన్నపానీయాలు అవి ఎక్కువైనా, తక్కువైనా వాటిని సేవించినందుకు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది.

١٤ ـ كِتَابُ الصَّلٰوةِ عَلٰى رَسُوْلِ اللهِ ﷺ

14. దైవప్రవక్త (సల్లం) కోసం దరూద్ పఠన ప్రకరణం

243వ అధ్యాయం

٢٤٣ - باب فضل الصلاة على رسول الله ﷺ

దైవప్రవక్త (సల్లం) కోసం దరూద్ పఠించటం - దాని విశిష్టత

قالَ اللهُ تَعالى: ﴿إِنَّ اللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا﴾ [الأحزاب: ٥٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"అల్లాహ్, ఆయన దూతలు దైవప్రవక్తపై 'దరూద్'ను పంపుతారు. విశ్వాసులారా! మీరు కూడా ఆయనకై దరూద్, సలామ్‌లు పంపండి."

(అల్ అహ్‌జాబ్: 56)

ముఖ్యాంశాలు

'దరూద్'ను అరబీలో 'సలాత్' అంటారు. దేవుడు దరూద్ పంపటమంటే కారుణ్య వర్షం కురిపించటమనీ, దూతలు దరూద్ పంపటమంటే మన్నింపు కోసం ప్రార్థించటమనీ, విశ్వాసులు దరూద్ పంపటమంటే శ్రేయస్సు కోసం దుఆ చేయటమనీ ఇంతకుముందే చెప్పుకున్నాం. పైన పేర్కొనబడిన ఆయతులో దేవుడు ముస్లింలను దైవప్రవక్తకై దరూద్, సలామ్‌లు రెండూ పంపమని ఆదేశిస్తున్నాడు. దీని వివరాలు ముమ్మందు 1406వ హదీసులో రాబోతున్నాయి.

١٣٩٨ ـ وعنْ عَبْدِ اللهِ بنِ عَمرِو بنِ العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ سَمِعَ رَسُولَ الله ﷺ يقُولُ: «مَنْ صَلَّى عَلَيَّ صَلاةً، صَلَّى اللهُ عَلَيْهِ بِهَا عَشْراً» مسلم

1398. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నారు: నా కోసం, ఒకసారి దరూద్ పఠించిన వ్యక్తి మీద దేవుడు పది కారుణ్యాలు కురిపిస్తాడు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దరూద్ పఠించటమంటే "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్....." అనే దుఆను చివరి వరకూ పఠించటమని అర్థం. ఈ దుఆలో దైవప్రవక్త (సల్లం) మీద దేవుని కారుణ్య వర్షం కురవాలనీ, ఆయన అంతస్తులు పెరగాలనీ ప్రార్థించటం జరుగుతుంది. ఇలా ప్రార్థిస్తే ఎంతో పుణ్యం లభిస్తుంది. పై హదీసు కూడా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తోంది.

١٣٩٩ ـ وعَنِ ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «أَوْلَى النَّاسِ بِي يَوْمَ القِيَامَةِ أَكْثَرُهُمْ عَلَيَّ صَلاةً» رواه الترمذي وقالَ: حديثٌ حسنٌ.

1399. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాకోసం అందరికంటే ఎక్కువగా దరూద్ పఠించినవాడు ప్రళయదినాన నాకు అత్యంత చేరువలో ఉంటాడు.

(తిర్మిజీ-హసన్)

(తిర్మిజీలోని సలాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

అందరికన్నా చేరువలో ఉంటాడంటే దైవప్రవక్త (సల్లం) సిఫారసుకు అందరికన్నా ఎక్కువ హక్కుదారుడౌతాడని భావం. ఈ హదీసు కూడా దైవప్రవక్త (సల్లం) మీద అతి ఎక్కువగా దరూద్ పఠిస్తూ ఉండాలని ప్రబోధిస్తోంది.

١٤٠٠ ـ وعن أَوسِ بنِ أَوسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ مِنْ أَفْضَلِ أَيَّامِكُمْ يَوْمَ الجُمُعَةِ، فَأَكْثِرُوا عَلَيَّ مِنَ الصَّلاةِ فِيهِ، فَإِنَّ صَلاتَكُمْ مَعْرُوضَةٌ عَلَيَّ» فقالوا: يا رَسُولَ اللهِ! وَكَيْفَ تُعْرَضُ صَلاتُنَا عَلَيْكَ وَقَدْ أَرَمْتَ؟! ـ قَالَ: يَقولُ: بَلِيتَ ـ قالَ: «إِنَّ اللهَ حَرَّمَ عَلَى الأَرْضِ أَجْسَادَ الأَنْبِيَاءِ». رواهُ أبو داود بإسنادٍ صَحيح.

1400. హజ్రత్ ఔస్ బిన్ ఔస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) (తన సహచరులకు ప్రబోధిస్తూ), "మీరోజుల్లో జుమా రోజు (శుక్రవారం) అత్యంత శ్రేష్ఠమైనది. కనుక ఆ రోజు నా కోసం ఎక్కువగా దరూద్ పఠించండి. మీరు పఠించే దరూద్ నాకు చేరవేయబడుతుంది" అని అన్నారు. అది విని సహచరులు, "దైవప్రవక్తా! మేము పఠించే దరూద్ మీకు ఎలా చేరవేయబడుతుంది. అప్పటికి మీరు మట్టిలో

కలిసిపోయి ఉంటారు కదా?" అని అడిగారు. అందుకాయన, "దేవుడు, దైవప్రవక్తల శరీరాలను మట్టి కోసం నిషేధించాడు" అని చెప్పారు. *(అబూదావూద్ ఈ హదీసును దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)*

(అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మట్టికోసం నిషేధించటమంటే మట్టి వాటిని తినకుండా చేయటమని అర్థం. అంటే మట్టి దైవప్రవక్తల శరీరాలను తినకుండా ఉంచుతుందని భావం. అందువల్ల ప్రవక్తల భౌతిక కాయాలు మట్టిలో కృశించిపోకుండా ఉంటాయి. మనం దైవప్రవక్త (సల్లం)కోసం పఠించే దరూద్, దైవదూతల ద్వారా ఆయనకు చేరవేయబడుతుంది. ఇతర హదీసుల ద్వారా కూడా ఈ విషయం బోధపడుతోంది.

ఇంకో విషయం ఏమిటంటే ఆ సమయంలో ఆయన ఆత్మను శరీరంలోకి ప్రవేశింప జేయటం జరుగుతుంది. దాంతో ఆయన, తనకు సలాం చేసిన వారికి ప్రతిసలాం కూడా చేయగల్గుతారు. (హదీసువేత్తల దృష్టిలో ఆత్మను శరీరంలోకి తిరిగి ప్రవేశింపజేయటమనే హదీసు 'హసన్' కోవకు చెందినది. అంటే ఆమోద యోగ్యమైనదేనన్నమాట) ఈ హదీసు మొదట్లోని కొంతభాగం 'జుమానాటి విశిష్ఠత' అనే అధ్యాయంలో ప్రస్తావనకు వచ్చింది.

١٤٠١ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «رَغِمَ أَنْفُ رَجُلٍ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ» رواه الترمذي وقالَ: حديثٌ حسنٌ.

1401. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: తన ముందు నా పేరు ప్రస్తావించబడినప్పటికీ నా కోసం దరూద్ పఠించని వ్యక్తి ముక్కుకి మన్ను తగులుగాక! *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ముక్కుకి మన్ను తగలటమంటే, అవమానం, పరాభవం పాలుగావటమని అర్థం. దైవప్రవక్త శుభనామం విన్నప్పుడు దరూద్ పఠించే బదులు బొటనవేళ్ళకు ముద్దుపెట్టుకొని

కళ్ళకద్దుకునేవారు ఈ హదీసు నుండి గుణపాఠం నేర్చుకోవాలి. దైవప్రవక్త శుభనామం విన్నప్పుడు దరూద్ పఠించమనే ఆదేశం ఉందిగాని బొటనవేళ్ళకు ముద్దుపెట్టుకోమని ఎక్కడా లేదు. పోతే దైవప్రవక్త పేరు విన్నప్పుడు దరూద్ పఠించటం తప్పనిసరా లేక కేవలం అభిలషణీయమా? అన్న విషయంలో స్వల్పమైన భేదాభిప్రాయం ఉంది. కొంతమంది పండితులు తప్పనిసరి (వాజిబ్) అని అంటే మరికొందరు అభిలషణీయం (ముస్తహబ్) అని అంటున్నారు.

١٤٠٢ ـ وعَنهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: «لا تَجْعَلُوا قَبْرِي عِيداً، وَصَلُّوا عَلَيَّ، فَإِنَّ صَلاتَكُمْ تَبْلُغُنِي حَيْثُ كُنْتُمْ» رواهُ أَبو داود بإسنادٍ صحيح.

1402. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు నా సమాధిని తిరునాళ్ళగా చేసుకోకండి. నా కోసం దరూద్ పఠించండి. మీరెక్కడున్నా మీరు పఠించే దరూద్ నాకు చేరుతుంది. *(అబూదావూద్ ఈ హదీసుని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)*

(సుననె అబూదావూద్‌లోని మనాసిక్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"నా సమాధిని తిరునాళ్ళగా చేసుకోకండి" అంటే తిరునాళ్ళలోలాగా నా సమాధి దగ్గర గుమిగూడి ఉత్సవాలు జరపకండి అని భావం. దురదృష్టవశాత్తు ధర్మంలో కొత్తపోకడలు లేవనెత్తే ఒకవర్గం ఈ విధంగా సమాధుల దగ్గర ఉత్సవాలు, వేడుకలు జరపటాన్ని చాలా మంచిపనిగా భావిస్తోంది. కాని దైవప్రవక్త (సల్లం) అంతటివారే తన సమాధి దగ్గర ఉత్సవాలు, వేడుకలు జరుపరాదని వారిస్తున్నారు. మరి అలాంటప్పుడు సామాన్య వలీల, పుణ్యాత్ముల సమాధుల దగ్గర తిరునాళ్ళలు, జాతరలు, ఉత్సవాలు, వేడుకలు నిర్వహించటం ధర్మసమ్మతం ఎట్లా అవుతుంది? కొంతమంది ఈ హదీసు భావాన్ని వక్రీకరించి చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు. "నా సమాధిని తిరునాళ్ళగా చేసుకోకండి" అంటే "తిరునాళ్ళకులాగా ఏడాదికోసారి రాకండి. అడపాదడపా, తరచూ వస్తూ ఉండండి"అని అర్థం తీస్తున్నారు. ఎంత తేడా! వాస్తవానికి దాని అర్థం అది కాదు. ఆ తర్వాతి వాక్యాలు పరిశీలిస్తే అసలు భావం ఏమిటో సులభంగా బోధపడుతుంది. తర్వాత దైవప్రవక్త ఏమంటున్నారో చూడండి- మీరెక్కడున్నా మీ దరూద్ నాకు చేరుకుంటుంది- అంటే మీరు పనిగట్టుకొని నా దగ్గరికి రానవసరం లేదనే కదా అర్థం. దైవప్రవక్త (సల్లం) సమాధి దగ్గరకు అసలు వెళ్ళనేకూడదు అని మా అభిప్రాయం ఎంతమాత్రం కాదు. ప్రవక్త సమాధిని సందర్శించాలన్న అభిలాష ప్రతి ముస్లింకూ ఉంటుంది. అలా

సందర్శించటం ముస్తహబ్ (అభిలషణీయమన్న) విషయంలోనూ ఎలాంటి సందేహం లేదు. అయితే దైవప్రవక్త సమాధి సందర్శనం కోసం, లేదా అక్కడకెళ్ళి దరూద్ పఠించటం కోసం పనిగట్టుకొని వెళ్ళాల్సిన అవసరం లేదు. దానికి బదులు మస్జిదె నబవీని దర్శించుకునే ఉద్దేశ్యంతో మదీనా నగరానికి బయలుదేరి అలాగే ప్రవక్త సమాధిని కూడా చూసి వద్దాం అని అనుకోవాలి.

١٤٠٣ ـ وعنهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَا مِنْ أَحَدٍ يُسَلِّمُ عَلَيَّ إِلَّا رَدَّ اللهُ عَلَيَّ رُوحِي حَتَّى أَرُدَّ عَلَيْهِ السَّلامَ» رواهُ أبو داود بإسنادٍ صحيحٍ.

1403. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరైనా నాకు సలాం చేస్తే (ఆ సమయంలో) దేవుడు తప్పకుండా నా ఆత్మను నా వద్దకు త్రిప్పిపంపిస్తాడు. దాంతో నేనతనికి ప్రతిసలాం చేయ గలుగుతాను. *(అబూదావూద్ ఈ హదీసుని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు)*

(సుననె అబూదావూద్‌లోని మనాసిక్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దీనిద్వారా దైవప్రవక్త (సల్లం) సమాధిలో బ్రతికే ఉన్నారనీ, తనకు సలాం చేసేవారికి ఆయన ప్రతిసలాం చేస్తూ ఉంటారని బోధపడుతోంది. అయితే ఆ జీవితం సమాధి జీవితం కనుక దాని వాస్తవాలు మనకు తెలియవు. దైవప్రవక్తలు సమాధుల్లో బ్రతికే ఉంటారన్న విషయం నిజమే అయినప్పటికీ- వారి జీవితం కూడా మన ప్రపంచ జీవితం లాగే ఉంటుందనీ పైగా అది ఇంకా పరిపూర్ణంగా ఉంటుందని వాదించటం సమంజసం కాదు. ఈ వాదన నిరాధారమైనది. పైగా ఖుర్‌ఆన్ హదీసుల వివరాలకు విరుద్ధమైనది. ఒకవేళ దైవప్రవక్త (సల్లం) ప్రపంచంలోలాగా బ్రతికే ఉంటే ఆత్మను త్రిప్పిపంపాల్సిన అవసరం ఏముంటుంది? ఆత్మ అవసరం లేకుండానే ప్రతిసలాం చేయగలిగేవారు కదా! అయితే ఈ సందర్భంగా మనకో సందేహం రావచ్చు. ప్రపంచంలో కోట్లాది ముస్లింలున్నారు. వాళ్ళలో ఎవరో ఒకరు అనుక్షణం దరూద్ పఠిస్తూనే ఉంటారు. అలా అయితే మాటిమాటికీ ఆత్మను త్రిప్పిపంపించటం ఎలా సాధ్యమవుతుంది? దీనికి సమాధానం ఒక్కటే. ఈ అనుమానం దేవునిమీద అవిశ్వాసానికి తార్కాణం. దేవుడు తన ఆత్మను త్రిప్పి పంపిస్తాడని స్వయంగా దైవప్రవక్త (సల్లం) చెప్పిన తర్వాత మన పని దాని వాస్తవికతను విశ్వసించటం వరకే. అది ఎలా జరుగుతుంది? దానిస్థితి

ఎలా ఉంటుంది? అనే విషయాలు మనకు అనవసరం. దేవుడు అన్నీ చేయగల సమర్థుడన్న విషయాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. మనం విశ్వసించే అగోచర విషయాల్లో దీన్ని కూడా ఒకటిగా భావించాలి. వాటి వాస్తవిక పరిస్థితి గురించి దేవునికి తప్ప మరెవరికీ తెలియదు. మొత్తానికి ఈ హదీసులో వీలైనంత ఎక్కువగా దైవప్రవక్త (సల్లం) కోసం దరూద్‌లు పఠిస్తూ, ఆయనకు సలాములు చేస్తూ ఉండాలని ప్రబోధించబడింది. అలా చేస్తే దైవప్రవక్త (సల్లం) కూడా ప్రతిసలాం చేస్తారు. ఆయనచేత ప్రతిసలాం చేయించుకోవటం నిజంగా మహాభాగ్యం.

١٤٠٤ ـ وعن عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «اَلْبَخِيلُ مَنْ ذُكِرْتُ عِنْدَهُ، فَلَمْ يُصَلِّ عَلَيَّ». رواهُ الترمذي وقَالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1404. హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తన ముందు నా ప్రస్తావన వచ్చినప్పటికీ నాపై దరూద్ పఠించనివాడు పిసినిగొట్టు.

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అసలు పిసినారితనమంటే ఏమిటీ? ఒకరికి చెందవలసిన హక్కు ఇవ్వకపోవటం. అదే పిసినారితనం. దైవప్రవక్త (సల్లం) ముస్లింల ఇహపరాల సాఫల్యం కోసం, వారి సౌభాగ్యం కోసం ఎంతగానో కృషిచేశారు. అలాంటి మహనీయునికి ఏమీ ఇవ్వలేకపోయినప్పటికీ కనీసం ఆయన శుభనామం విన్నప్పుడు ఆయన కోసం దరూద్ పఠించటమయినా చేయాలి. ముఖ్యంగా తీరికవేళల్లో, ఎలాంటి ఒత్తిడులూ లేనప్పుడు దరూద్ పఠిస్తూ ఉండాలి. అదేమీ ఖర్చుతో కూడుకున్న పనికూడా కాదు. అయినప్పటికీ ఏ ముస్లిం అయినా ప్రవక్త శుభనామం వినికూడా ఆయన కోసం దరూద్ పఠించటం లేదంటే అతన్ని పరమ పీనాసిగా భావించాలి. చెప్పొచ్చేదేమిటంటే దైవప్రవక్త (సల్లం) శుభనామం విన్నప్పుడు దరూద్ పఠించాలి. లేదా కనీసం 'సల్లల్లాహు అలైహి వ సల్లం' అని అయినా అనాలి. ఈ సంక్షిప్త వాక్యంలో దరూద్, సలాంలు రెండూ ఉన్నాయి.

١٤٠٥ ـ وَعَنْ فَضَالَةَ بنِ عُبَيْدٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعَ رَسُولُ اللهِ ﷺ رَجُلاً يَدْعُو في صَلاتِهِ لَمْ يُمَجِّدِ اللهَ تَعَالى،

1405. హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి) కథనం: ఒక వ్యక్తి నమాజు చేసి దుఆ చేయటానికి ఉపక్రమించాడు. అయితే (దానికి ముందు) అతను దైవస్తోత్రం చేయలేదు. దైవప్రవక్త (సల్లం) కోసం దరూద్ కూడా

وَلَمْ يُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ، فقال رسولُ اللهِ ﷺ: «عَجِلَ هذا» ثُمَّ دَعَاهُ فقالَ لَهُ - أَوْ لِغَيْرِهِ -: «إِذا صَلَّى أَحَدُكُمْ فَلْيَبْدَأْ بِتَحْمِيدِ رَبِّهِ سُبْحَانَهُ، وَالثَّنَاءِ عَلَيْهِ، ثُمَّ يُصَلِّي عَلَى النَّبِيِّ ﷺ، ثُمَّ يَدْعُو بَعْدُ بِمَا شَاءَ». رواهُ أَبو داودَ والترمذي وقال: حديثٌ حسن صحيحٌ.

పఠించలేదు. అది చూసి దైవప్రవక్త (సల్లం) 'ఇతను తొందరపడ్డాడు' అని అన్నారు. ఆ తర్వాత అతన్ని దగ్గరికి పిలిచి అతన్నో లేక మరో వ్యక్తినో ఉద్దేశ్యించి, "మీలో ఎవరయినా నమాజ్ చేసి (ఆ తర్వాత దుఆ చేయాలనుకుంటే) ముందు దైవస్తోత్రంతో ప్రారంభించాలి. తర్వాత దైవప్రవక్తపై దరూద్ పఠించాలి. ఆ తర్వాత తమకిష్ట మొచ్చింది ప్రార్థించుకోవాలి" అని ఉపదేశించారు.

(అబూదావూద్, తిర్మిజీ-సహీహ్)

(సునన్ అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దుఆ అంటే నమాజ్ తర్వాత చేసే దుఆ అయినా లేక సలాంకు ముందు తషహ్హుద్, దరూద్‌ల తర్వాత చేసే దుఆలోనయినా సరే (మొదటి అభిప్రాయమే సముచితంగా కనిపిస్తోంది) ముందుగా దైవాన్ని స్తుతించి, దరూద్ పఠించి ఆ తర్వాతే ప్రార్థన (దుఆ) చేయాలి.

١٤٠٦ - وعَنْ أَبي محمدٍ كَعْبِ بنِ عُجْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَرَجَ عَلَيْنَا النَّبِيُّ ﷺ فَقُلْنَا: يَا رَسولَ اللهِ! قَدْ عَلِمْنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكَ، فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟

1406. హజ్రత్ అబూ ముహమ్మద్ కాబ్ బిన్ ఉజ్రా (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చారు. అప్పుడు మేమాయన్ని "దైవప్రవక్తా! మీపై సలాం పంపే విధానమయితే తెలుసు. కాని మీపై దరూద్ ఎలా పంపాలి?" అని అడిగాం. అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు:

"అల్లాహుమ్మ! సల్లి అలా ముహమ్మద్

قَالَ: «قُولُوا اللَّهُمَّ! صَلِّ عَلَى مُحَمَّدٍ، وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ. اللَّهُمَّ! بَارِكْ عَلَى مُحَمَّدٍ، وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ» متفقٌ عليهِ.

వ అలా ఆలి ముహమ్మద్ కమాసల్లైత అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మద్ వ అలా ఆలి ముహమ్మద్ కమా బారక్‌త అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్." (అల్లాహ్! ఇబ్రాహీమ్ పరివారాన్ని కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. నిస్సందేహంగా నీవు స్వయంగా స్తుతి పాత్రుడవు. ఎంతో ఘనత కలవాడవు. నీవు ఇబ్రాహీమ్ పరివారంపై శుభాలు కురిపించినట్లు గానే ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు స్వయంగా స్తుతి పాత్రుడవు, ఎంతో ఘనత కలవాడవు.)

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) సహచరులు తమకు సలాం పంపే విధానం తెలుసని చెప్పారు. అత్తహియ్యాత్‌లో "అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు" అన్న పలుకులే అవి. దైవప్రవక్త (సల్లం) ఆదేశం మేరకు సహచరులు నమాజుల్లో ఈ విధంగా పఠిస్తూ ఉండేవారు. కొంతకాలం తర్వాత "దైవప్రవక్తకై దరూద్, సలామ్‌లు పంపండి" అనే ఖుర్‌ఆన్ సూక్తి అవతరించింది. అప్పుడు సహచరులు తమకు సలాం ఎలా పఠించాలో తెలుసు కాని, దరూద్ ఎలా పఠించాలి? అని సందేహంలో పడిపోయారు. ఈ విషయమే దైవప్రవక్త (సల్లం) ముందు ప్రస్తావించారు. అప్పుడాయన ఈ హదీసు ద్వారా ఆ విషయాన్ని స్పష్టీకరించారు. ఆ విధంగా ఖుర్‌ఆన్ ఆదేశం మేరకు నమాజులో దరూద్; సలామ్‌లు రెండూ సంపూర్ణమయ్యాయి. అంటే ఒక ముస్లిం ప్రతి నమాజులో దరూద్, సలామ్‌లు రెండూ పఠిస్తాడన్నమాట!

ధర్మంలో కొత్త పుంతలు తొక్కే ప్రభృతులు కొందరు దరూద్, సలామ్‌ల కోసం 'అస్సలాతు

వస్సలాము అలైక యా రసూలల్లాహ్' అనే కొత్త మాటను కల్పించుకున్నారు. వారిని అలా ఎందుకు చదువుతారని అడిగితే 'దరూదే ఇబ్రాహీమ్'లో కేవలం దరూద్ మాత్రమే ఉంది. మేము కల్పించుకున్న వాక్యంలోనయితే దరూద్, సలామ్‌లు రెండూ ఉన్నాయి. చూడండి!' అని అంటారు. పైగా వారు ఆ వాక్యపఠనం కోసం ప్రత్యేక సమయాన్ని కూడా నిర్ణయించుకున్నారు. అజాన్‌కు ముందు ఈ వాక్యం పఠించాలని చెబుతారు. అసలు విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) ప్రవచించిన పలుకులు, వచనాలు వీరికి సంతృప్తికరంగా లేవు. వీరికి ఆయన విధానం పట్ల అభిమానం కూడా లేదు. అందుకే తమ తరపు నుండి ధర్మంలో కొత్తకొత్త విషయాలను సృష్టించుకుంటున్నారు. కాని వాస్తవానికి ఇహపరాల సాఫల్యం, శ్రేయోశుభాలు దైవప్రవక్త విధానాన్ని అనుసరించటంలోనే ఉన్నాయి.

١٤٠٧ ـ وعَنْ أبي مَسْعُودٍ البَدْرِيِّ، رَضِيَ اللهُ عَنْهُ، قَالَ: أَتَانا رَسُولُ اللهِ ﷺ وَنَحْنُ في مَجْلِسِ سعدِ بنِ عُبَادَةَ رَضِيَ اللهُ عَنْهُ، فقالَ لَهُ بَشِيْرُ بنُ سَعْدٍ: أَمَرَنَا اللهُ أَنْ نُصَلِّيَ عَلَيْكَ يَا رسولَ الله ﷺ، فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ فَسَكَتَ رَسُولُ اللهِ ﷺ، حَتَّى تَمَنَّيْنَا أَنَّه لَمْ يَسْأَلْهُ ثُمَّ قَالَ رسولُ اللهِ ﷺ: «قولُوا: اللَّهمَّ صَلِّ عَلى مُحَمَّدٍ، وَعَلى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ

1407. హాజ్రత్ అబూమస్‌వూద్ బద్రీ (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చారు. ఆ సమయంలో మేము సాద్ బిన్ ఉబాదా (రజి) సమావేశంలో కూర్చొని ఉన్నాం. అప్పుడు బషీర్ బిన్ సాద్ (రజి) ఆయన్ని ఉద్దేశ్యించి 'దైవప్రవక్తా! దేవుడు మమ్మల్ని మీపై దరూద్ పంపమని ఆదేశిస్తున్నాడు. అయితే మేము ఏమని మీపై దరూద్ పంపాలి?' అని అడిగారు.

ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు. ఆయన మౌనం చూసి మాకు ఈ మనిషి ఆయన్ని ఈ విషయం అడిగి ఉండకపోతే బాగుండుననిపించింది. కాసేపు మౌనం తర్వాత దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా పఠించమని బోధించారు: "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్, వ అలా ఆలి ముహమ్మద్ కమా సల్లైత

عَلى إبْرَاهِيمَ، وَبَارِكْ عَلى مُحَمَّدٍ، وَعَلى آلِ مُحَمَّدٍ، كَمَا بَارَكْتَ عَلى إبْرَاهِيمَ، إنَّكَ حَمِيدٌ مَجِيدٌ؛ وَالسَّلامُ كَمَا قَدْ عَلِمتم، رواهُ مسلمٌ.

అలా ఇబ్రాహీమ, వ బారిక్ అలా ముహమ్మద్ వ అలా ఆలి ముహ మ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రా హీమ ఇన్నక హమీదుమ్ మ్మజీద్." (అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్‌ను కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. నీవు ఇబ్రాహీమ్‌పై శుభాలు కురిపించి నట్లు గానే ముహమ్మద్‌పై ఆయన పరివారంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు స్వయంగా స్తుతిపాత్రుడవు, ఎంతో ఘనత కలవాడవు.)

ఆ తర్వాత ఆయన, 'పోతే, సలామ్ పద్ధతి మీకు తెలిసిందే' అని అన్నారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)పై సలాం పంపే పద్ధతి సహచరులు అంతకుముందు నుంచి పఠిస్తూ వస్తుందేనని ఈ హదీసులో కూడా వివరించారు. ఆ పద్ధతి స్వయంగా ఆయన నేర్పినదే. అత్తహియ్యాత్‌లోని "అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు" అన్న పలుకులే అవి. పరివారం (ఆల్) అంటే దైవప్రవక్త సతీమణులు, బనూ హాషిమ్, బనూ అబ్దుల్ ముత్తలిబ్ తెగవారిలో ఆయన్ని విశ్వసించిన బంధువులు అని భావం. అయితే మరికొంతమంది పండితులు దైవప్రవక్త విధానాన్ని అనుసరించేవారందరూ ఆయన పరివారం క్రిందికే వస్తారని తలపోస్తున్నారు.

ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే తమకు ఏదయినా విషయం తెలియకపోతే పండితుల్ని అడిగి తెలుసుకోవాలి. అంతేగాని స్వయంగానే ధర్మంలో వినూత్న పోకడలు సృష్టించరాదు. ఇంకోవిషయం - పండితులంటే మిడిమిడి జ్ఞానంతో ఇతరుల అభిప్రాయాలను వల్లిస్తూ తమస్వంతంగా ఆలోచించి తీర్పులిచ్చే వారు కాదు. ఖుర్‌ఆన్ హదీసుల వెలుగులో తీర్పులిచ్చేవారే పండితులు. కనుక వారినే సంప్రదించాలి.

١٤٠٨ ـ وَعَنْ أَبِي حُمَيْدٍ السَّاعِدِيِّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالُوا يَا رَسولَ الله! كَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ قَالَ: «قولُوا: اللَّهُمَّ! صَلِّ عَلى مُحَمَّدٍ، وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا صَلَّيْتَ على إِبْرَاهِيمَ، وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا بَارَكْتَ عَلى إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ» متفقٌ عليهِ.

1408. హజ్రత్ అబూ హుమైద్ అస్సాయిదీ (రజి) కథనం ప్రకారం (తామొకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ) "దైవప్రవక్తా! మేము మీపై దరూద్ ఎలా పఠించాలి?" అని అడిగారు. అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు: "అల్లాహుమ్మ! సల్లి అలా ముహమ్మద్ వ అలా అజ్ వాజిహీ వజుర్రియ్యతిహీ కమాసల్లైత అలా ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మద్ వ అలా అజ్వాజిహీ, వ జుర్రియ్యతిహీ కమా బారక్త అలా ఇబ్రాహీమ ఇన్నక హమీదుంమ్ మ్మజీద్." (అల్లాహ్! ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్‌ను కరుణించావో అదే విధంగా ముహమ్మద్‌ను, ఆయన సతీ మణులను, ఆయన సంతానాన్ని కూడా కరుణించు. అలాగే ఏ విధంగా నయితే నీవు ఇబ్రాహీమ్‌పై శుభాలు కురిపించావో అదే విధంగా ముహ మ్మద్‌పై, ఆయన సతీమణులపై, ఆయన సంతానంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు గౌరవనీయుడవు. స్వయంగానే స్తుతి పాత్రుడవు.) (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అహాదీసుల్ అంబియా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'అజ్‌వాజ్' అనే పదం వచ్చింది. అజ్‌వాజ్ అనేది 'జౌజ్'కు బహువచనం. జౌజ్ అంటే అసలు జత అని అర్థం. స్త్రీ పురుషునికి జత అవుతుంది. పురుషుడు స్త్రీకి జత అవుతాడు. అందుకే అరబీలో ఈ పదం స్త్రీ పురుషులిద్దరి కోసం వాడబడుతుంది. మొత్తానికి ఇక్కడ అజ్‌వాజ్ అంటే దైవప్రవక్త సతీమణులని భావం. వీరు మొత్తం పదకొండుమంది. వారిలో ఇద్దరు భార్యలు ఆయన బ్రతికుండగానే చనిపోయారు. ఇక మిగతా తొమ్మిది మంది భార్యలూ దైవప్రవక్త (సల్లం) చనిపోయిన తరువాత కూడా బ్రతికే ఉన్నారు. ఇస్లాం ధర్మం ప్రకారం ఒక పురుషుడు ఏకకాలంలో నలుగురి కంటే ఎక్కువమంది స్త్రీలను వివాహమాడటం ధర్మసమ్మతం కాదు. అయితే ఈ విషయంలో దైవప్రవక్త (సల్లం)కు మినహాయింపు ఉంది. అదేమిటంటే దేవుడు ఆయనకు ఏకకాలంలో పదకొండుమంది స్త్రీలను వివాహ మాడేందుకు అనుమతినిచ్చాడు. ఆ అనుమతిలో కూడా ఎన్నో విజ్ఞతా వివేచనాలు ఇమిడి ఉన్నాయి. అలాంటి ఎన్నో కారణాలను ఇస్లామీయ విద్వాంసులు వివరించారు. (ఫత్‌హుల్ బారీ, నికాహ్ ప్రకరణం చూడండి)

దైవప్రవక్త సతీమణులు ఆయన పరివారం (ఆల్) క్రిందికి రారని కొంతమంది వాదిస్తారు. వారి వాదనను కూడా ఈ హదీసు ఖండిస్తోంది. ఈ హదీసే కాదు, ఖుర్‌ఆన్ ద్వారా కూడా భార్యలు తమ భర్తల పరివారం క్రిందికే వస్తారని తెలుస్తోంది. ఇకపోతే దైవప్రవక్త కొడుకులు, కూతుళ్ళు, వాళ్ళ సంతానం అందరూ కూడా ఆయన పరివారం క్రిందికే వస్తారు. అయితే ఆయన మరణానంతరం ఆయన సంతానంలో హజ్రత్ ఫాతిమా మరియు ఆమె సంతానం తప్ప మరెవరూ మిగిలి ఉండలేదు.

١٥ ـ كِتَابُ الأَذْكَارِ

15. దైవ ధ్యాన ప్రకరణం

244వ అధ్యాయం

٢٤٤ ـ بَابُ فَضْلِ الذِّكْرِ وَالْحَثِّ عَلَيْهِ

దైవస్మరణం విశిష్టత - ప్రోత్సాహం

قَالَ اللهُ تَعَالَى: ﴿وَلَذِكْرُ اللَّهِ أَكْبَرُ﴾ [العنكبوت: ٤٥] وقالَ تَعَالَى: ﴿فَاذْكُرُونِي أَذْكُرْكُمْ﴾ [البقرة: ١٥٢] وقالَ تَعَالَى: ﴿وَاذْكُر رَّبَّكَ فِي نَفْسِكَ تَضَرُّعًا وَخِيفَةً وَدُونَ الْجَهْرِ مِنَ الْقَوْلِ بِالْغُدُوِّ وَالْآصَالِ وَلَا تَكُن مِّنَ الْغَافِلِينَ﴾ [الأعراف: ٢٠٥] وقالَ تَعَالَى: ﴿وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [الجمعة: ١٠]، وقال تَعَالَى: ﴿إِنَّ الْمُسْلِمِينَ وَالْمُسْلِمَاتِ﴾ إلى قوله تعالى: ﴿وَالذَّاكِرِينَ اللَّهَ كَثِيرًا وَالذَّاكِرَاتِ أَعَدَّ اللَّهُ لَهُم مَّغْفِرَةً وَأَجْرًا عَظِيمًا﴾ [الأحزاب: ٣٥]. وقالَ تَعَالَى: ﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا اللَّهَ ذِكْرًا كَثِيرًا ۝٤١ وَسَبِّحُوهُ بُكْرَةً وَأَصِيلًا﴾ [الأحزاب: ٤١، ٤٢] والآيات في الباب كثيرة معلومة.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"అల్లాహ్ సంస్మరణ అన్నిటికంటే గొప్పది."
(అన్‌కబూత్: 45)

"మీరు నన్ను జ్ఞాపకం చేసుకోండి. నేను మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటాను."
(బఖర: 152)

"నీ ప్రభువును ఉదయమూ సాయంత్రమూ స్మరించు, లోలోపల వినయంతోనూ భయపడుతూనూ, మెల్లగా నోటితో కూడా. నిర్లక్ష్యం చేసే వారిలో నీవు చేరకు." *(అరాఫ్: 205)*

"అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తూ ఉండండి, బహుశా మీకు సాఫల్య భాగ్యం కలుగవచ్చు."
(జుముఅహ్: 10)

"నిశ్చయంగా ముస్లిములూ, విశ్వాసులూ..... అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించేవారూ అయిన స్త్రీపురుషుల నిమిత్తం అల్లాహ్ క్షమాభిక్షను, గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు."
(అహ్‌జాబ్: 35)

"విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించండి. ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండండి."
(అహ్‌జాబ్: 41-42)

ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధ సూక్తులు ఇంకా చాలా ఉన్నాయి.

ముఖ్యాంశాలు

పై సూక్తుల్లో దేవుణ్ణి స్మరిస్తూ ఉండాలని ఆదేశించబడింది. ఈ సంస్మరణ వివిధ రకాలుగా ఉండవచ్చు. దేవుడు మనిషికి విధించిన ఆచరణల్ని పాటించటం, ఆయన సామీప్యానికి చేర్చే పనుల్ని నిర్వహించటం కూడా ఒక విధంగా దైవనామస్మరణే. అలాగే దేవుణ్ణి స్తుతించటం, ఆయన పవిత్రతను కొనియాడటం నోటిపరమైన స్మరణ అయితే విశ్వవ్యవస్థలోని వైచిత్రాల మీద, నిదర్శనాల మీద యోచన చేసి దేవుని అస్తిత్వాన్ని గుర్తించటం, ఆయన పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంపొందించుకోవటం మనసుకు సంబంధించిన స్మరణ అవుతుంది. అలాగే ఇంకో రకమైన జిక్ర్ (స్మరణ) కూడా ఉంటుంది. అది అవయవాల ద్వారా వ్యక్తమవుతుంది. ఉదా: మనిషి ఎల్లప్పుడూ దైవిధేయతకు కట్టుబడి ఉండటం, నమాజ్ ఉపవాసాలు పాటించటం, హజ్ చేయటం, జకాత్ సదఖా దానాలు చేయటం మొదలగునవి. మొత్తానికి దైవసంస్మరణ అంటే మనిషి తన నోటిద్వారా, మనస్సు ద్వారా, అవయవాల ద్వారా దేవుణ్ణి ప్రస్తుతిస్తూ ఆయన పట్ల తనకున్న విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ ఉండటం. అలా చేసేవారి మీద దేవుడు తన కారుణ్య వర్షాన్ని కురిపిస్తాడు. వారు గనక కష్టాల్లో ఉంటే ఆ కష్టాల నుండి వారిని గట్టెక్కిస్తాడు. వారి పాపాలను ఉపేక్షిస్తాడు.

١٤٠٩ ـ وعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «كَلِمَتَانِ خَفِيفَتَانِ عَلَى اللِّسَانِ ثَقِيلَتَانِ فِي الميزَانِ، حَبِيبَتَانِ إِلَى الرَّحْمٰنِ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ، سُبْحَانَ اللهِ العَظِيمِ» متفقٌ عليهِ.

1409. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రెండు వచనాలున్నాయి. అవి పలకటానికి చాలా తేలికగా ఉంటాయి. కాని త్రాసులో మాత్రం చాలా బరువుని తూస్తాయి. ఇంకా అవి కరుణామయునికి చాలా ప్రియమైనవి. అవే 'సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్' (దేవుడు తన స్తోత్రాలతోపాటు పరమ పవిత్రుడు. మహోన్నతుడైన అల్లాహ్ పరమ పవిత్రుడు.) (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కర్మలకు బరువు ఉంటుందని చెప్పటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ప్రళయ దినాన మానవుని కర్మలు త్రాసులో తూయబడతాయి. బహుశా ఆ రోజు దేవుడు కర్మలకు ఒక ఆకారం ప్రసాదించవచ్చు లేదా కొంతమంది చెప్పినట్టు కర్మలు వ్రాయబడివున్న పత్రాలనే తూయటం జరుగుతుంది. ఒక నిరాకార వస్తువుకి దేవుడు ఆకారాన్ని ప్రసాదించటం అసాధ్యమేమీ కాదు. ఏమయినప్పటికీ ఈ హదీసులో పేర్కొనబడిన రెండు వచనాలు పఠించటానికి తేలికగా ఉన్నా ప్రళయదినాన అవి ఎంతో బరువుని తూస్తాయి. కనుక ప్రతి ముస్లిం వీటిని అత్యధికంగా పఠిస్తూ ఉండాలి.

١٤١٠ ـ وعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قال: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لأَنْ أَقُولَ: سُبْحَانَ اللهِ، وَالحَمْدُ للهِ، وَلا إِلَـهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ؛ أَحَبُّ إِلَيَّ مِمَّا طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ» رواه مسلم.

1410. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "సుబ్‌హానల్లాహి వల్‌హమ్దులిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్" అని పలకటం నాకు సూర్యుడు ఉదయించే (ప్రపంచం లోని) వస్తువులన్నిటికంటే ప్రియ మైనది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన వాక్యాల్లో దేవుని స్తోత్రం, ఆయన పవిత్రత, ఔన్నత్యాలు కీర్తించ బడ్డాయి. కనుక ఈ వాక్యాలు ప్రపంచంలోని సిరిసంపదలన్నిటి కంటే ఎంతో గొప్పవి. అదీగాక ఈ వాక్యాలు 'బాఖియాతుస్సాలిహాత్' (శాశ్వతంగా మిగిలిఉండే సత్కర్మల) క్రిందికి వస్తాయి. వాటిని పఠించేవారికి ఎంతో పుణ్యం లభిస్తుంది. దీనికి భిన్నంగా ప్రపంచంలోని సిరిసంపదలన్నీ ఏదో ఒక నాడు నశించిపోయేవే. కనుక మనిషి ఎల్లప్పుడూ మిగిలి ఉండేవాటినే ప్రేమించాలి. నశించిపోయేవాటి కోసం ప్రాకులాడరాదు.

١٤١١ ـ وعنـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قَـالَ: «مَـنْ قَـالَ لا إِلَـهَ إِلَّا اللهُ وَحْـدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، وَهُوَ

1411. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: రోజుకి వందసార్లు 'లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక

عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ، في يَوْمٍ مِائَةَ مَرَّةٍ كَانَتْ لَهُ عَدْلَ عَشْرِ رِقَابٍ وَكُتِبَتْ لَهُ مائَةُ حَسَنَةٍ، وَمُحِيَتْ عَنْهُ مِائَةُ سَيِّئَةٍ، وَكَانَتْ لَهُ حِرْزاً مِنَ الشَّيْطَانِ يَوْمَهُ ذٰلِكَ حَتَّى يُمسِيَ، وَلم يَأتِ أَحَدٌ بِأَفضَلَ مِمَّا جَاءَ بِهِ إِلَّا رَجُلٌ عَمِلَ أَكْثَرَ مِنْهُ» وقال: «من قالَ سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ، في يَوْمٍ مائَةَ مَرَّةٍ، حُطَّتْ خَطَايَاهُ، وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ البَحْرِ» متفقٌ عليه.

లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్' (అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు ఎవ్వడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు సహవర్తులు ఎవరూలేరు. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే. స్తోత్రం ఆయనకే శోభిస్తుంది. ఆయన ప్రతి వస్తువుపై అధికారం కలవాడు) అని పలికేవారికి పదిమంది బానిసల్ని విడిపించినంత పుణ్యం లభిస్తుంది. అతని కోసం (అతని కర్మల ఖాతాలో) వంద పుణ్యాలు లిఖించబడతాయి. వంద పాపాలు తుడిచిపెట్టబడతాయి. ఆ రోజు సాయంత్రం వరకు ఈ పలుకులు అతన్ని షైతానుల నుండి రక్షిస్తాయి. ప్రళయ దినాన (దేవుని సన్నిధికి) వచ్చేవారిలో అతనికన్నా గొప్ప విశిష్ఠత మరెవరికీ ఉండదు. అయితే అతని కన్నా ఎక్కువగా ఆ వాక్యాలు పఠించినవారు ఇంకా విశిష్ఠతను కలిగి ఉండవచ్చు.

వేరొక హదీసులో ఆయన (సల్లం) ఇలా అన్నారు: రోజుకి వందసార్లు 'సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ' అని పఠించేవారి పాపాలు సముద్రపు నురుగుకు సమానంగా ఉన్నాసరే అవన్నీ సమసిపోతాయి. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ పాపాలంటే చిన్నచిన్న పాపాలని భావం. ఘోరపాపాలు తౌబా (పశ్చాత్తాపం)తోనే క్షమించబడతాయి. ఈ విషయం ఇంతకు ముందు కూడా చాలాసార్లు వివరించబడింది.

١٤١٢ ـ وعَنْ أَبي أَيوبَ الأَنصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «مَنْ قَالَ لا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ المُلْكُ، وَلَهُ الحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ، عَشْرَ مَرَّاتٍ: كَانَ كَمَنْ أَعْتَقَ أَرْبَعَةَ أَنْفُسٍ مِنْ وَلَدِ إِسْمَاعِيلَ» متفقٌ عليهِ.

1412. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవడయితే పదిసార్లు 'లా ఇలాహ ఇల్లల్లాహ్ వహ్‌దహూ లా షరీకలహూ, లహుల్ ముల్కు, వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్' అని అంటాడో అతను ఇస్మాయీల్ (అలైహి) సంతతికి చెందిన నలుగురు బానిసల్ని విడిపించిన వాడుగా పరిగణించబడతాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్మాయీల్ సంతతి అనేది ఇక్కడ ఉపమానం కోసం ఉపయోగించబడింది. అంటే ఎంతో విలువైన బానిసల్ని అని భావం.

١٤١٣ ـ وعنْ أَبي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «أَلا أُخْبِرُكَ بِأَحَبِّ الكَلامِ إِلى اللهِ؟ إِنَّ أَحَبَّ الكَلامِ إِلى اللهِ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ» رواه مسلم.

1413. హజ్రత్ అబూజర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాతో (మాట్లాడుతూ) ఇలా అన్నారు: 'దేవునికి అత్యంత ప్రియమైన పలుకు ఏదో నీకు తెల్పనా?' దేవునికి అత్యంత ప్రియమైన పలుకు 'సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ.'

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤١٤ ـ وعَنْ أَبي مالِكٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «الطُّهُورُ شَطْرُ الإِيْمَانِ، وَالحَمْدُ للهِ تَمْلأُ المِيزَانَ، وَسُبْحَانَ اللهِ، وَالحَمْدُ للهِ تَمْلآنِ ـ أَوْ تَمْلأُ ـ مَا بَيْنَ السَّمٰوَاتِ وَالأَرْضِ» رواهُ مسلم.

1414. హజ్రత్ అబూ మాలిక్ అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "పరిశుభ్రత సగం విశ్వాసం (ఈమాన్). అల్ హమ్దులిల్లాహ్ (అనే పలుకు) త్రాసుని నింపేస్తుంది. సుబ్హానల్లాహ్, అల్హమ్దులిల్లాహ్ అనే పలుకులు త్రాసుని నింపేస్తాయి లేక భూమి ఆకాశాల మధ్య ఉన్న స్థలాన్ని నింపే స్తాయి." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది పండితుల అభిప్రాయం ప్రకారం ఈ హదీసులో విశ్వాసం అంటే నమాజు అని భావం. దివ్యఖుర్ఆన్‌లో కూడా ఒకచోట నమాజుని విశ్వాసం అని చెప్పటం జరిగింది. ఉదా: 'దేవుడు మీ విశ్వాసాలను వ్యర్థం చేయడు' (బఖర:143). నమాజ్‌ను విశ్వాసమనుకుంటే పరిశుభ్రతను లేక వుజూను మనం సగం విశ్వాసంగా తలచవచ్చు. నమాజ్ నెరవేరాలంటే వుజూ అవసరం. వుజూ లేనిదే నమాజ్ నెరవేరదు. మరికొంతమంది పండితులు ఇక్కడ (ఈమాన్) విశ్వాసమంటే సాధారణంగా మనం చెప్పుకునే షరీఅత్‌పరమైన ఈమాన్ అని అంటున్నారు. అంటే దేవుణ్ణి, దైవప్రవక్తను మనస్ఫూర్తిగా నమ్మటం. విశ్వాసాన్ని సాధారణ అర్థంలో తీసుకుంటే 'పరిశుభ్రత సగం విశ్వాసం' అన్న వాక్యానికి అర్థమేంటి? అనే ప్రశ్న తలెత్తవచ్చు. దానికి సమా ధానం ఏమిటంటే పరిశుభ్రత విశ్వాసానికి గల ముఖ్య ఆధారాల్లో చాలా ముఖ్యమైన ఆధారమన్న మాట. ఉదాహరణకు దైవప్రవక్త (సల్లం) 'హజ్ అంటే అరఫాయే' అని అన్నారు. దానిభావం అరఫాత్ మైదానంలో ఆగటం హజ్ ముఖ్య విధుల్లో అతిముఖ్య విధి అని. మొత్తానికి ఈ హదీసు పరిశుభ్రత ఆవశ్యకతను, దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది.

రెండో విషయం- హదీసులో పేర్కొనబడిన ధ్యాన వచనాలకు ఎంతో విశిష్ఠత ఉంది. ఈ వచనాలకే గనక ఒక ఆకారాన్ని కల్పిస్తే అవి దేవుని త్రాసునీ, భూమ్యాకాశాల మధ్య స్థలాన్ని కూడా నింపేస్తాయి. ఇవి దేవుని అసామాన్య దాతృత్వానికి, విస్తారమైన కారుణ్యానికి ప్రబల నిదర్శనాలు.

١٤١٥ ـ وعَنْ سَعْدِ بنِ أَبي وَقَّاصٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ أَعْرَابِيٌّ إِلى رَسُولِ اللهِ ﷺ فَقَالَ: عَلِّمْنِي كَلاماً أَقُولُهُ.

1415. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం: ఒక పల్లెవాసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "నేను తరచూ

قالَ: «قُلْ: لا إلٰهَ إلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، اللهُ أَكْبَرُ كَبِيراً، وَالحَمْدُ للهِ كَثِيراً، وَسُبْحَانَ اللهِ رَبِّ العَالَمِينَ، وَلا حَوْلَ وَلا قُوَّةَ إلَّا بِاللهِ العَزِيزِ الحَكِيمِ» قَالَ: فَهٰؤُلاءِ لِرَبِّي، فَمَا لِي؟ قَالَ: «قُلِ: اللَّهُمَّ! اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَاهْدِنِي، وَارْزُقْنِي» رواهُ مسلم.

పలుకుతూ ఉండటానికి అనువైన పలుకులు నేర్పించండి నాకు" అని అన్నాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) అతనికి ఈ విధంగా పలకమని ఉపదేశించారు-

"అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు సరిసమానులు ఎవరూ లేరు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, మహోన్నతుడు. అత్యధిక స్తోత్రం ఆయనకే శోభిస్తుంది. అల్లాహ్ పరిశుద్ధుడు. ఆయన సర్వలోకాల ప్రభువు. పాపాల నుండి కాపాడుకునే భాగ్యం, సత్కార్యాలు చేసే సామర్థ్యం దేవుని నుండే లభిస్తుంది. ఆయన సర్వాధికుడు, వివేచనాపరుడు."

ఇది విని ఆ పల్లెవాసి "ఇవన్నీ నా ప్రభువుకి సంబంధించినవి కదా! మరి నా కోసం ఏంటి?" అని అడిగాడు. అందుకాయన అతనికి ఈ విధంగా పలుకుతూ ఉండమని ఉపదేశించారు:

"అల్లాహ్! నన్ను క్షమించు. నన్ను కరుణించు, నాకు సన్మార్గం చూపు. నీ అనుగ్రహాన్ని ప్రసాదించు."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤١٦ ـ وعَنْ ثَوبَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إِذَا انْصَرَفَ مِنْ صَلاتِهِ اسْتَغْفَرَ ثَلاثاً، وقال: «اللَّهُمَّ! أَنْتَ السَّلامُ وَمِنْكَ السَّلامُ، تَبَارَكْتَ يَا ذا الجَلالِ وَالإِكْرَام» قِيلَ لِلأَوْزَاعِيِّ، وَهُوَ أَحَدُ رُواة الحديث: كَيْفَ الاسْتِغْفَارُ؟ قال: تقول: أَسْتَغْفِرُ اللهَ، أَسْتَغْفِرُ اللهَ. رواهُ مسلمٌ.

1416. హజ్రత్ సౌబాన్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజ్ ముగించుకున్న తర్వాత మూడుసార్లు క్షమాపణలు వేడుకునేవారు. ఆ తర్వాత ఈ దుఆ చేసేవారు: "అల్లాహుమ్మ అన్‌తస్సలాము వ మిన్‌క స్సలాము. తబారక్త యా జల్‌జలాలి వల్‌ఇక్రామ్"

ఈ హదీసుని ఉల్లేఖించినవారిలో ఒకరైన ఇమామ్ అవ్‌జాయీ గారిని ఎవరో అడిగారు: "దైవప్రవక్త క్షమాపణలు ఎలా వేడుకునేవారు?" అని. అందుకు అవ్‌జాయీగారు సమాధానమిస్తూ, "అస్తగ్‌ఫిరుల్లాహ్, అస్తగ్‌ఫిరుల్లాహ్" అని పలికేవారని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٤١٧ ـ وعَنِ المُغِيرَةِ بنِ شُعْبَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ، كَانَ إِذَا فَرَغَ مِنَ الصَّلاةِ وَسَلَّمَ قال: «لا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ. اللَّهُمَّ! لا مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلا مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلا يَنْفَعُ ذَا الجَدِّ مِنْكَ الجَدُّ» متفقٌ عليهِ.

1417. హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజ్ ముగించిన తర్వాత ఇలా అనేవారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవరూ లేరు. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే. స్తోత్రం ఆయనకే శోభిస్తుంది. ఆయన ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. అల్లాహ్! నీవిచ్చే దాన్ని అడ్డుకునే వాడెవడూ లేడు. నీవు అడ్డుకున్న దాన్ని ఇచ్చే వాడెవడూ లేడు.

ఇంకా హోదాదారుణ్ణి నీ పట్టు నుండి కాపాడటానికి అతని హోదా ఎందుకూ పనికిరాదు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

١٤١٨ - وعَنْ عبدِ اللهِ بن الزُّبَيْرِ رَضِيَ اللهُ تَعَالَى عنهُمَا أَنَّهُ كَانَ يَقُولُ دُبُرَ كُلِّ صَلاةٍ، حِينَ يُسَلِّمُ: «لا إلٰهَ إلَّا اللهُ وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ. لا حَوْلَ وَلا قُوَّةَ إلَّا بِاللهِ، لا إلٰهَ إلَّا اللهُ، وَلا نَعْبُدُ إلَّا إيَّاهُ، لَهُ النِّعْمَةُ، وَلَهُ الفَضْلُ وَلَهُ الثَّنَاءُ الحَسَنُ. لا إلٰهَ إلَّا اللهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ وَلَوْ كَرِهَ الكَافِرُونَ». قَالَ ابنُ الزُّبَيْرِ: وَكَانَ رَسُولُ اللهِ ﷺ يُهَلِّلُ بِهِنَّ دُبُرَ كُلِّ صَلاةٍ مَكْتُوبَةٍ. رواه مسلم.

1418. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) ప్రతి నమాజు చివర్లో సలాం చేసిన తర్వాత ఇలా పలికేవారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగ స్వాములు ఎవరూ లేరు. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే. స్తోత్రం ఆయనకే చెల్లుతుంది. ఆయనకు ప్రతి వస్తువుపై అధికారం ఉంది. పాపాల నుండి కాపాడుకోవాలన్నా, మంచి పనులు చేయాలన్నా దైవసాయంతోనే సాధ్యమవుతుంది. అలాంటి అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. మేము ఆయన్నే ఆరాధిస్తాం. అనుగ్రహాలూ, వరాలన్నీ ఆయన ప్రసాదించినవే. మంచి స్తోత్రం ఆయనకే శోభిస్తుంది. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. అవిశ్వాసులకు ఎంత అయిష్టకరంగా ఉన్నా సరే మేము మా విధేయతను ఆయన కోసమే ప్రత్యేకించుకున్నాం.

ఇబ్నె జుబైర్ ఇలా అంటున్నారు: దైవప్రవక్త (సల్లం) ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత ఈ వచనాలతో దేవుని

ఏకత్వాన్ని, ఆయన ఔన్నత్యాన్ని చాటేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలో ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ తర్వాత వెంటనే పైన హదీసులో పేర్కొన్న విధంగా దైవాన్ని స్తుతించటం ప్రవక్త సంప్రదాయం. దీనికి భిన్నంగా నమాజ్ అయిన వెంటనే కేవలం కలిమయె తయ్యిబా పఠించటం లేదా సామూహికంగా సలాత్, సలామ్‌లు పఠించటం ధర్మంలో ఓ కొత్త పోకడ మాత్రమే. ఇలా చేసేవారికి ఎలాంటి పుణ్యం లభించదు. ముస్లిం అయినవ్యక్తి దైవప్రవక్త విధానాన్ని అనుసరించాలి. ఇతరత్రా విధానాలు పాటించటం అతనికి శోభాయమానం కాదు.

١٤١٩ - وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ فُقَرَاءَ المُهَاجِرِينَ أَتَوا رَسُولَ اللهِ ﷺ فَقَالُوا: ذَهَبَ أَهْلُ الدُّثُورِ بِالدَّرَجَاتِ العُلَى، وَالنَّعِيمِ المُقِيمِ: يُصَلُّونَ كَمَا نُصَلِّي، وَيَصُومُونَ كَمَا نَصُومُ، وَلَهُمْ فَضْلٌ مِنْ أَمْوَالٍ: يَحُجُّونَ، وَيَعْتَمِرُونَ، وَيُجَاهِدُونَ، وَيَتَصَدَّقُونَ. فَقالَ: «أَلا أُعَلِّمُكُمْ شَيْئاً تُدْرِكُونَ بِهِ مَنْ سَبَقَكُمْ، وَتَسْبِقُونَ بِهِ مَنْ بَعْدَكُمْ، وَلا يَكُونُ أَحَدٌ أَفْضَلَ مِنْكُمْ إِلَّا مَنْ صَنَعَ مِثْلَ مَا صَنَعْتُمْ؟» قالوا: بَلَى يا رسولَ اللهِ!

1419. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ముహాజిర్ వర్గానికి చెందిన నిరుపేదలు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి ఇలా విన్నవించుకున్నారు: "దైవప్రవక్తా! ఉన్నత స్థానాలు, శాశ్వత వరాలు ధనవంతులకే లభిస్తాయి. మరి చూడబోతే వాళ్ళు కూడా మాలాగే నమాజులు చేస్తారు. మాలాగే ఉపవాసాలు పాటిస్తారు. అయితే సిరి సంపదల విషయంలో వారు మాకన్నా గొప్పవారు. అందుకే హజ్, ఉమ్రా యాత్రలు చేయగలుగుతున్నారు. జిహాద్‌లో పాల్గొంటున్నారు. దాన ధర్మాలు చేస్తున్నారు. (ఆ పనులు మేము చేయలేం.)"

వారి మాటలు విని దైవప్రవక్త (సల్లం) "నేను మీకో విషయం తెల్పనా? దాన్ని గనక పాటిస్తే మీరు, మిమ్మల్ని మించి పోయిన వారిని చేరుకుంటారు. మీ

قَالَ: «تُسَبِّحُونَ، وَتَحْمَدُونَ، وَتُكَبِّرُونَ، خَلْفَ كُلِّ صَلاةٍ ثَلاثاً وَثَلاثِينَ» قَالَ أَبُو صَالِحٍ الرَّاوِي عَنْ أَبِي هُرَيْرَةَ، لَمَّا سُئِلَ عَنْ كَيْفِيَّةِ ذِكْرِهِنَّ، قال: يقولُ: سُبْحَانَ اللهِ، وَالحَمْدُ للهِ، وَاللهُ أَكْبَرُ، حَتَّى يَكُونَ مِنْهُنَّ كُلِّهِنَّ ثَلاثاً وَثَلاثِينَ. متفقٌ عليه. وزادَ مُسْلِمٌ في روايتِهِ: فَرَجَعَ فُقَرَاءُ المُهَاجِرِينَ إلى رَسُولِ اللهِ ﷺ، فَقَالُوا: سَمِعَ إِخْوَانُنَا أَهْلُ الأَمْوَالِ بِمَا فَعَلْنَا، فَفَعَلُوا مِثْلَهُ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «ذٰلِكَ فَضْلُ اللهِ يُؤْتِيهِ مَنْ يَشَاءُ». «الدُّثُورُ»: جَمْعُ دَثْر، بفتح الدّالِ وإسكانِ الثاءِ المثلّثةِ، وهو المَالُ الكثيرُ.

తర్వాతివారికంటే ముందుకెళ్ళి పోతారు. అప్పుడు మిమ్మల్ని అనుసరించేవారు తప్ప మీకంటే గొప్పవారెవరూ ఉండరు" అని అన్నారు. "తప్పకుండా తెలియజేయండి దైవప్రవక్తా!" అని అన్నారు సహచరులు. దానికి దైవప్రవక్త (సల్లం) "మీరు ప్రతి నమాజ్ తర్వాత ముప్పైమూడు సార్లు దేవుని పవిత్రతను కొనియాడండి, ఆయన్ని స్తుతించండి. ఆయన గొప్పదనాన్ని చాటండి" అని అన్నారు.

ఈ హదీసుని అబూహురైరా నుండి ఉల్లేఖించిన అబూసాలిహ్ ఇలా అంటున్నారు: వాటిని ఎలా పఠించాలని అడగ్గా అందుకాయన "సుబ్‌హా నల్లాహ్, అల్‌హమ్దులిల్లాహ్, అల్లాహు అక్బర్ అని అనాలి. ఈ విధంగా ప్రతి వచనం ముప్పైమూడుసార్లు అయ్యే వరకు పఠించాలి" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

ఇమామ్ ముస్లిం తను వెలికితీసిన ఒక హదీసులో ఈ విషయం అదనంగా ప్రస్తావించారు: (కొంతకాలం తర్వాత) ముహాజిర్ నిరుపేదలు మళ్ళీ దైవ ప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "మేము ఆచరిస్తున్న పద్ధతి గురించి ధనిక సోదరులు కూడా విన్నారు. దాంతో వారు కూడా దీన్ని ఆచరించటం

మొదలుపెట్టారు" అని విన్నవించుకున్నారు. ఆ మాట విని ఆయన 'అది దైవానుగ్రహం. దేవుడు తానుకోరిన వారికి దాన్ని ప్రసాదిస్తాడు' అని చెప్పారు.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రార్థనా స్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు కూడా "సత్కార్యాల మార్గాలు అనేకం" అనే అధ్యాయంలో వచ్చింది. ఇందులో అబూసాలిహ్ వివరించిన తీరును బట్టి మూడు వచనాలనూ కలిపి చదవాలని తెలుస్తోంది. అయితే ఇతర పండితులు మాత్రం వాటిని వేర్వేరుగా పఠించటమే సమంజసమని అన్నారు. ఎలా చదివినా వాటి ఉద్దేశ్యం నెరవేరుతుంది. అలాగే పై వచనాల్లో ప్రతిదాన్నీ 33 సార్లు పఠించాలా లేక మూడు కలిపి ముప్పైమూడుసార్లు పఠించాలా? పై హదీసు ద్వారా మాత్రం ఈ విషయం స్పష్టంగా బోధపడటం లేదు. మున్ముందు రాబోయే హదీసుల ద్వారా ప్రతి వచనాన్నీ 33సార్లు పఠించాలని తెలుస్తోంది. ఆ విధంగా మొత్తం 99సార్లు అవుతాయి. ఈ క్రింది హదీసు కాస్తంత వివరంగా ఉంది. గమనించండి.

١٤٢٠ ـ وعَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «مَنْ سَبَّحَ اللهَ في دُبُرِ كُلِّ صلاةٍ ثلاثاً وَثَلاثِينَ، وَحَمِدَ اللهَ ثَلاثاً وَثَلاثِينَ، وَكَبَّرَ اللهَ ثَلاثاً وَثَلاثِينَ، وقالَ تَمَامَ المِائَةِ: لا إلـهَ إلَّا اللهُ وَحْـدَهُ لَا شَـرِيـكَ لَـهُ، لَهُ المُلْكُ وَلَهُ الحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ، غُفِرَت خَطَايَاهُ وَإن كَانَتْ مِثلَ زَبَدِ البَحْرِ» رواه مسلم.

1420. అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే ప్రతి నమాజ్ తర్వాత 33సార్లు 'సుబ్‌హానల్లాహ్' అనీ, 33సార్లు అల్‌హమ్దులిల్లాహ్ అనీ, 33 సార్లు అల్లాహు అక్బర్ అని అంటారో ఆ తర్వాత వంద సంఖ్యను పూర్తి చేస్తూ 'లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్" అని అంటారో వారి

తప్పులన్నీ మన్నించబడతాయి. అవి సముద్రపు నురుగుకు సమానంగా ఉన్నాసరే. (ముస్లిం)

(సహీహ్‌లోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٢١ ـ وعنْ كَعْبِ بنِ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «مُعَقِّبَاتٌ لا يَخِيبُ قَائِلُهُنَّ ـ أَوْ فَاعِلُهُنَّ ـ دُبُرَ كُلِّ صَلاةٍ مَكْتُوبَةٍ: ثَلاثاً وَثَلاثِينَ تَسْبِيحَةً، وَثَلاثاً وَثَلاثِينَ تَحْمِيدَةً، وَأَرْبَعاً وَثَلاثِينَ تَكْبِيرَةً» رواه مسلم.

1421. హజ్రత్ కాబ్ బిన్ ఉజ్రా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నమాజ్ తర్వాత పఠించబడే కొన్ని వచనాలు ఎలాంటి వంటే వాటిని పఠించేవాడు లేక వాటిని పాటించేవాడు ఎన్నటికీ నిష్ఫలుడు కాడు. అవేమిటంటే ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత 33సార్లు సుబ్‌హానల్లాహ్ అనీ, 33సార్లు అల్‌హమ్దులిల్లాహ్ అనీ, 34 సార్లు అల్లాహు అక్బర్ అని పలకటం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రార్థనాస్థలాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'ముఅఖ్ఖిబాత్' అనే పదం వచ్చింది. అంటే ప్రతి నమాజ్ తర్వాత పఠించబడే, దేవుని స్తోత్రానికీ, ఆయన పవిత్రతకూ సంబంధించిన పలుకులని భావం. ఈ హదీసులో 'అల్లాహు అక్బర్' అనే వచనాన్ని 34 సార్లు పఠించాలని చెప్పబడింది.

١٤٢٢ ـ وعنْ سعدِ بنِ أبي وقاصٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ كَانَ يَتَعَوَّذُ دُبُرَ الصَّلَوَاتِ بِهؤُلاءِ الكَلِمَاتِ: «اللَّهُمَّ! إِنِّي أَعُوذُ بِكَ مِنَ الجُبْنِ وَالْبُخْلِ، وَأَعُوذُ بِكَ مِنْ أَنْ أُرَدَّ إِلى أَرْذَلِ العُمُرِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الدُّنْيَا، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ القَبْرِ» رواه البخاري.

1422. హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజుల తర్వాత ఈ వచనాలతో (దేవుణ్ణి) శరణు వేడేవారు. "దేవా! నేను పిరికితనం, పిసినారితనం నుంచి నీ శరణు వేడుతున్నాను. నికృష్టమైన వృద్ధాప్యానికి చేరుకోవటం నుండి నీ శరణు కోరుతున్నాను. ప్రాపంచిక

ఉపద్రవాల నుండి నీ శరణు వేడు తున్నాను. సమాధి యాతనల నుండి నీ శరణు వేడుతున్నాను." (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో పలు విషయాల నుండి శరణు వేడటం జరిగింది. కొంతమంది పండితులు ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దు లిల్లాహ్, అల్లాహు అక్బర్ అనే వచనాలతోపాటు పైన పేర్కొనబడిన శరణువేడుకోలు కూడా చేసుకోవాలని అభిప్రాయ పడ్డారు. దీనికి భిన్నంగా మరికొంతమంది పండితులు తస్బీహ్ వచనాలు నమాజ్ ముగిసిన తర్వాత పఠించాలనీ, పై శరణు వేడుకోలును నమాజు చివర్లో సలాంకు ముందు చదవాలని అభిప్రాయ పడ్డారు. దైవప్రవక్త (సల్లం) ఇలాగే చేసేవారు. (నుజ్‌హతుల్ ముత్తఖీన్)

١٤٢٣ ـ وعنْ معاذٍ رضيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ أَخَذَ بِيَدِهِ وقالَ: «يَا مُعَاذُ! واللهِ إِنِّي لَأُحِبُّكَ» فقالَ: «أُوصِيكَ يَا مُعَاذُ لا تَدَعَنَّ في دُبُرِ كُلِّ صَلاةٍ تَقُولُ: اللَّهُمَّ! أَعِنِّي عَلى ذِكْرِكَ، وَشُكْرِكَ، وَحُسْنِ عِبَادَتِكَ» رواهُ أبو داود بإسنادٍ صحيحٍ.

1423. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన చేయి పట్టుకొని, "ముఆజ్! దేవుడు సాక్షి! నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని అన్నారు. తర్వాత ఆయనే ఇలా అన్నారు: "ముఆజ్! నేను నీకో విషయం బోధిస్తున్నాను. ప్రతి నమాజ్ తర్వాత 'అల్లాహ్! నిన్ను స్మరించ టంలో, నీకు కృతజ్ఞతలు తెలుపుకో వటంలో, నిన్ను అత్యుత్తమ రీతిలో ఆరాధించటంలో నీవు నాకు సహాయ పడు' అని ప్రార్థించే అలవాటుని మానుకోకు."(అబూదావూద్ ఈ హదీసుని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు)

(సుననె అబూదావూద్‌లోని విత్ర్ ప్రకరణం)

١٤٢٤ ـ عَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إذا تَشَهَّدَ

1424. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)

أَحَدُكُمْ فَلْيَسْتَعِذْ بِاللهِ من أَرْبَعٍ؛ يقولُ: اللَّهُمَّ! إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ، وَمِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ شَرِّ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ». رواه مسلم.

ఇలా ప్రబోధించారు: మీలో ఎవరైనా తషహ్హుద్ పఠించిన తర్వాత నాలుగు విషయాల నుండి శరణు వేడుకోవాలి. ఇలా అనాలి: దేవా! నరకశిక్ష నుండి, సమాధి యాతన నుండి, జీవన్మరణాల పరీక్షల నుండి, మసీహుద్దజ్జాల్ ఉప ద్రవం నుండి నీ శరణు వేడుతున్నాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి జీవితంలో అతన్ని శారీరకంగాగానీ, ధార్మికంగాగానీ నష్టపరిచే కష్టాలన్నీ ప్రాపంచిక ఉపద్రవాలే. అలాగే మరణ సమయంలో కలిగే బాధల్ని జీవన్మరణాల పరీక్షలుగా భావించాలి. మసీహ్ అంటే ఒంటికన్ను కలవాడని ఇక్కడ భావం. ప్రళయానికి ముందు ఒక దజ్జాల్ (ఉపద్రవాగ్రేసరుడు) అవతరిస్తాడు. అతనికి ఒకే కన్ను ఉంటుంది. అందుకని అతన్ని 'మసీహ్' అని అంటారు. అతను తాను దేవుణ్ణని చెప్పుకుంటాడు. ప్రజల్ని పరీక్షించటం కోసం దేవుడు ఇతనిచేత కొన్ని అద్భుతాలను కూడా చేయిస్తాడు. దాంతో చాలా మంది అతని ఉపద్రవాల్లో చిక్కుకుంటారు. అయితే సజ్జనులు మాత్రం దేవుని సహాయంతో అతన్ని గుర్తించి అతని వలలో చిక్కుకోకుండా బయటపడతారు. ఏమయినప్పటికీ అదో మహా ఉపద్రవం. దాన్నుండి శరణువేడుకోవటం అన్ని విధాలా ఉత్తమం.

١٤٢٥ - وعنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ إذا قَامَ إلى الصَّلاةِ يكونُ مِنْ آخِرِ ما يقولُ بينَ التَّشَهُّدِ وَالتَّسْلِيمِ: «اللَّهُمَّ! اغفِرْ لي مَا قَدَّمتُ وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ، وما أَسْرَفْتُ، وما أَنتَ أَعْلَمُ بِهِ مِنِّي، أَنْتَ الْمُقَدِّمُ، وَأَنْتَ الْمُؤَخِّرُ، لا إِلهَ إِلَّا أَنْتَ» رواه مسلم.

1425. హజ్రత్ అలీ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజ్ కోసం సిద్ధ మయిన తర్వాత తషహ్హుద్ మరియు సలాం మధ్యన చివర్లో ఈ వచనాలు పఠించేవారు. "దేవా! నా పూర్వపు పాపాలను, జరగబోయే పాపాలను క్షమించు. రహస్యంగా, బహిరంగంగా చేసిన పాపాలను క్షమించు. ఇంకా నా మితిమీరిన తనాన్ని కూడా క్షమించు. మరి కొన్ని పాపాలుండవచ్చు. వాటి

గురించి నాకంటే నీకే బాగా తెలుసు. నీవు వాటిని కూడా క్షమించు. ముందుకు నడిపించేవాడివి, వెనక్కి నెట్టేవాడివి నీవే. నీవు తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٤٢٦ ـ وعَنْ عائشَةَ رَضِيَ الله عَنْهَا قَالَتْ: كَانَ النَّبيُّ ﷺ يُكْثِرُ أَنْ يقولَ في رُكُوعِهِ وَسُجُودِهِ: «سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ، اللَّهُمَّ اغْفِرْ لي» متفقٌ عليه.

1426. హజ్రత్ ఆయిషా (రజి అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) తన రుకూల్లో, సజ్దాల్లో "అల్లాహ్! నీవు పరమపవిత్రుడవు. మా ప్రభూ! పొగడ్త లన్నీ నీకే శోభిస్తాయి. అల్లాహ్! నన్ను క్షమించు" అని అత్యధికంగా అనే వారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٤٢٧ ـ وعَنْها أَنَّ رَسُولَ الله ﷺ كَانَ يَقُولُ في رُكُوعِهِ وَسُجودِهِ: «سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ المَلائِكَةِ وَالرُّوحِ» رواه مسلم.

1427. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారే చేసిన మరొక కథనం: దైవప్రవక్త (సల్లం) రుకూ సజ్దాల్లో ఇలా అనేవారు: (నా రుకూలు మరియు నా సజ్దాలు) ఎంతో పరిశుద్ధుడు, అత్యంత పునీతుడు, దైవదూతల మరియు జిబ్రయీల్ల ప్రభువుకే అంకితం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٤٢٨ ـ وَعَنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُما أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «فَأَمَّا الرُّكوعُ فَعَظِّموا فيهِ الرَّبَّ، وَأَمَّا السُّجُودُ فَاجْتَهِدُوا في الدُّعَاءِ، فَقَمِنٌ أَنْ يُسْتَجَابَ لَكُم» رواه مسلم.

1428. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: రుకూ విషయం-రుకూలో మీరు ప్రభువు ఔన్నత్యాన్ని కీర్తించండి. పోతే సజ్దాలో- ఆ స్థితిలో

మీరు బాగా శ్రమపడి (దేవుణ్ణి) ప్రార్థించండి. అలా చేస్తే మీ ప్రార్థనలు ఆమోదించబడటానికి ఎక్కువ అవకాశముంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)

١٤٢٩ ـ وعن أبي هريرةَ رضيَ اللهُ عَنْـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قَـالَ: «أَقـرَبُ مَا يَكونُ العَبْدُ مِن رَبِّـهِ وَهُوَ سَاجِدٌ؛ فَأَكثِرُوا الدُّعَاءَ» رواهُ مسلم.

1429. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుడు తన ప్రభువుకి అత్యంత సన్నిహితంగా ఉండే స్థితి సజ్దా స్థితి. కనుక మీరు ఆ స్థితిలో అతి ఎక్కువగా ప్రార్థనలు చేయండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సజ్దా స్థితిలో ప్రార్థన (దుఆ) అంగీకరించబడటానికి ఎక్కువ అవకాశాలున్నట్లు పై హదీసుల ద్వారా బోధపడుతోంది. నఫిల్ నమాజుల్లో దీన్ని అమలు చేస్తూ ఉండాలి.

١٤٣٠ ـ وعنـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ كَانَ يَقُولُ في سُجُودِهِ: «اللَّهُمَّ اغفِرْ لي ذَنْبي كُلَّهُ: دِقَّهُ وَجِلَّهُ، وأَوَّله وَآخِرَهُ، وَعَلانِيَتَه وَسِرَّهُ» رواهُ مسلم.

1430. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం: దైవప్రవక్త (సల్లం) సజ్దా స్థితిలో ఈ విధంగా ప్రార్థించేవారు: "దేవా! నా పాపాలన్నిటినీ- చిన్నవీ, పెద్దవీ, ముందటివీ, వెనుకటివీ, రహస్యమైనవీ, బహిర్గతమైనవీ- అన్నిటినీ క్షమించు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు అంతిమ ప్రవక్తగారి ముందటి వెనుకటి పాపాలన్నిటినీ క్షమించేశాడు. అయినప్పటికీ ఆయన దేవుని ఔన్నత్యం, ఆయన మహోజ్వలత్వం దృష్ట్యా తన వల్ల జరిగే చిన్నచిన్న పొరపాట్లకు కూడా దేవుణ్ణి క్షమాపణలు వేడుకునేవారు. చూడండి! ఆయన అంత

పునీతులయి ఉండి కూడా దేవుని శిక్ష గురించి భయపడి పోయేవారు. కాని మనం పీకలదాకా పాపాల్లో కూరుకుపోయి ఉండి కూడా దేవుని శిక్ష గురించి ఏమాత్రం భయపడటం లేదు. ఎంత ఘోరం!

١٤٣١ ـ وعَنْ عَائِشَةَ رضِيَ اللهُ عَنْهَا قَالَتْ: افتَقَدْتُ النَّبِيَّ ﷺ ذَاتَ لَيْلَةٍ، فَتَحَسَّسْتُ، فَإِذَا هُوَ رَاكِعٌ ـ أَوْ سَاجِدٌ ـ يَقولُ: «سُبْحَانَكَ وَبِحَمْدِكَ، لا إِلهَ إِلَّا أَنْتَ» وفي روايةٍ: فَوَقَعَتْ يَدِي عَلى بَطْنِ قَدَمَيهِ، وَهُوَ في المَسْجِدِ، وَهما مَنْصُوبَتَانِ، وَهُوَ يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ، وبِمُعَافاتِكَ مِنْ عُقوبَتِكَ، وَأَعُوذُ بِكَ مِنْكَ، لا أُحْصِي ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثنَيْتَ على نَفْسِكَ» رواه مسلم.

1431. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: ఒక రోజు రాత్రి దైవప్రవక్త (సల్లం) (పక్కమీద) కనిపించలేదు. నేనాయన్ని వెతుక్కుంటూ బయలు దేరాను. చూస్తే ఒకచోట ఆయన (నమాజు చేస్తూ) రుకూలో (లేక) సజ్దాలో "అల్లాహ్! నీవు నీ స్తోత్ర సమేతంగా పరిశుద్ధుడివి. నీవు తప్ప వేరొక ఆరాధ్యుడులేడు" అని అంటున్నారు.

వేరొక హదీసులో ఇలా ఉంది: (చీకట్లో నేనాయన్ని వెతుకుతున్నప్పుడు) నా చేతికి ఆయన అరికాళ్ళు తగిలాయి. అప్పుడాయన సజ్దాలో ఉన్నారు. ఆయన పాదాలు (నేలకు) నిటారుగా ఆనించి ఉన్నాయి. అప్పుడాయన ఇలా ప్రార్థిస్తున్నారు: దేవా! నేను నీ అప్రసన్నత నుండి నీ ప్రసన్నత శరణు వేడుకుంటున్నాను. నీ శిక్ష నుండి నీ మన్నింపుని శరణు కోరుతున్నాను. నీ ఆగ్రహం నుండి నిన్నే శరణు వేడుతున్నాను. నేను నీ స్తోత్రాన్ని లెక్కించటానికి అనర్హుణ్ణి. నిన్ను నీవు ఎలా స్తుతించుకున్నావో అలాగే వర్ధిల్లుతున్నావు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

١٤٣٢ ـ وعنْ سعدِ بنِ أبي وقاصٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا عِنْدَ رَسُولِ اللهِ ﷺ فَقالَ: «أيعجزُ أَحَدُكمْ أَنْ يَكْسِبَ في كلِّ يَوْمٍ أَلفَ حَسَنَةٍ!» فَسَأَلَهُ سَائِلٌ مِنْ جُلَسَائِهِ: كَيْفَ يَكْسِبُ أَلفَ حَسَنَةٍ؟ قَالَ: «يُسَبِّحُ مائَةَ تَسْبِيحَةٍ، فَيُكْتَبُ لَهُ أَلْفُ حَسَنَةٍ، أَوْ يُحَطُّ عَنْهُ أَلفُ خَطِيئَةٍ» رواه مسلم. قالَ الحُمَيدِيُّ: كذا هُوَ في كِتَابِ مسلِمٍ: «أَوْ يُحَطُّ» قَالَ البَرْقَانِيُّ: ورواه شُعْبَةُ، وأبو عَوَانَة، وَيَحيى القَطَّانُ، عَنْ مُوسى الذي رواه مسلم مِنْ جِهَتِهِ فقالُوا: «وَيحطُّ» بِغَيْرِ أَلِفٍ.

1432. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉండగా ఆయన మమ్మల్ని "మీలో ఒకరు రోజుకి వేయి పుణ్యాలు సంపాదించలేడా?" అని అడిగారు. ఆ మాటకు అక్కడ కూర్చున్న వారిలో ఒకడు, "రోజుకి వెయ్యి పుణ్యాలు ఎవడైనా ఎలా ఆర్జిస్తాడు?" అన్నాడు. అందుకు దైవప్రవక్త (సల్లం), "అతను వందసార్లు దేవుని పవిత్రతను కొనియాడాలి (అంటే సుబ్‌హానల్లాహ్ అని పలకాలి) అలా చేస్తే (అతని కర్మల ఖాతాలో) వెయ్యి పుణ్యాలు లిఖించబడతాయి లేదా వెయ్యి తప్పులు మన్నించబడతాయి" అని చెప్పారు. *(ముస్లిం)*

ఇమామ్ హుమైదీ ఇలా అంటున్నారు: ముస్లింగారి మూలంలో ఇలాగే "అవ్ యుహత్తు" అని ఉంది. అయితే ఇమామ్ బర్‌ఖానీ ఇలా అంటున్నారు: ఈ హదీసుని ముస్లిం మూసా అనే ఆయన్నుంచి ఉల్లేఖించారు. కాని అదే సమయంలో ఈ హదీసుని మూసా నుండి షూబా, అబూ అవానా, యహ్‌యా ఖత్తాన్ ప్రభృతులు కూడా ఉల్లేఖించారు. అయితే వారి ఉల్లేఖనంలో 'వ యుహత్తు' అని ఉంది.

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

వందసార్లు సుబ్‌హానల్లాహ్ అని పలికితే వెయ్యి పుణ్యాలు లభిస్తాయంటే అది ఒక సత్కార్యానికి పదిరెట్ల పుణ్యం లభిస్తుందన్న సూత్రం ఆధారంగా జరుగుతుంది. ఈ హదీసు మూలంలో స్వల్ప భేదాభిప్రాయముంది. కొంతమంది ఉల్లేఖకులు 'వయుహత్తు' అని ఉల్లేఖిస్తే మరికొందరు 'అవ్‌యుహత్తు' అని ఉల్లేఖించారు. 'వయుహత్తు' అంటే వెయ్యి పుణ్యాలు లిఖించబడతాయి మరియు వెయ్యి తప్పులు మన్నించబడతాయి అని భావం. అదే 'అవ్‌యుహత్తు' అని అంటే 'వెయ్యి పుణ్యాలు లిఖించబడతాయి లేదా వెయ్యి పాపాలు మన్నించబడతాయి' అనే అర్థం వస్తుంది.

١٤٣٣ ـ وعَنْ أَبي ذَرٍّ رضيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «يُصْبِحُ عَلى كُلِّ سُلامَى مِنْ أَحَدِكُمْ صَدَقَةٌ: فَكُلُّ تَسْبِيحَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَحْمِيدَةٍ صَدَقَةٌ، وكُلُّ تَهْلِيلَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَكْبِيرَةٍ صَدَقَةٌ، وَأَمْرٌ بِالمَعْرُوفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنِ المُنكَرِ صَدَقَةٌ. وَيُجْزِىءُ مِنْ ذٰلِكَ رَكْعَتَانِ يَرْكَعُهُمَا مِنَ الضُّحَى» رواه مسلم.

1433. హజ్రత్ అబూ జర్ర్ (రజి)గారు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలోని ప్రతి ఒక్కరిపై (శరీరంలోని ప్రతి కీలుపై) ఉదయంపూట ఒక సదఖా చేయటం తప్పనిసరి. అలాంటప్పుడు ప్రతి తస్బీహ్ (సుబ్‌హానల్లాహ్ అనటం కూడా) ఒక సత్కార్యమే. ప్రతి తహ్‌మీద్ (అల్‌హమ్దులిల్లాహ్ అనడమూ) ఒక సత్కార్యమే. ప్రతి తహ్‌లీల్ (లా ఇలాహ ఇల్లల్లాహ్ అనడం కూడా) ఒక సత్కార్యమే. ప్రతి తక్బీర్ (అల్లాహు అక్బర్ అనడమూ) ఒక సత్కార్యమే. మంచిని గురించి ఆజ్ఞాపించటం సత్కార్యం. అలాగే చెడు నుండి వారించడమూ సత్కార్యమే. అయితే సూర్యోదయం అయిన తర్వాత మనిషి చేసే రెండు రకాతుల (చాష్త్) నమాజు వీటన్నిటికీ ప్రత్యామ్నాయం కాగలదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'సత్కార్యమార్గాలు అనేకం' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో సూర్యోదయం తర్వాత చాష్త్ వేళ చేయబడే రెండు రకాతుల నమాజు యొక్క విశిష్టత వివరించబడింది. ఆ నమాజు చేస్తే శరీరంలో 360 కీళ్లు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవటంతో సమానంగా భావింపబడుతుంది. అదే విధంగా దైవాన్ని స్తుతించటం, దేవుని పవిత్రతను కొనియాడటం, లా ఇలాహ ఇల్లల్లాహ్ అని అనటం, మంచిని గురించి ఆదేశించి చెడులను నిర్మూలించటం కూడా శరీరావయవాల తరపున దానధర్మాలుగా పరిగణించబడతాయి.

١٤٣٤ ـ وَعَنْ أُمِّ المُؤْمِنِينَ جُوَيْرِيَةَ بنتِ الحَارِثِ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ خَرَجَ مِنْ عِنْدِهَا بُكْرَةً حِينَ صَلَّى الصُّبْحَ وَهِيَ في مَسْجِدِهَا، ثُمَّ رَجَعَ بَعْدَ أَنْ أَضْحى وَهِيَ جَالِسَةٌ فقالَ: «مَا زِلْتِ عَلى الحَال الَّتي فَارَقْتُكِ عَلَيْهَا؟» قَالَتْ: نَعَمْ، فَقَالَ النَّبِيُّ ﷺ: «لَقَدْ قُلْتُ بَعْدَكِ أَرْبَعَ

1434. విశ్వాసుల మాతృమూర్తి జువైరియా బిన్తె హారిస్ (రజి.అన్హా) కథనం ప్రకారం ఒకరోజు పొద్దున్నే దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ నమాజ్ చేసుకొన్న తర్వాత బయటికి వెళ్ళినప్పుడు ఆమె తాను నమాజ్ చేసినచోటే కూర్చొని (దైవధ్యానంలో) నిమగ్నులై ఉన్నారు. బాగా పొద్దెక్కిన తర్వాత ఆయన తిరిగొచ్చారు. అప్పటికీ ఆమె అక్కడే కూర్చొని ఉండటం చూసి, "నేను బయటికి వెళ్ళినప్పటి నుంచి నువ్వు ఇక్కడే కూర్చొని ఉన్నావా?" అని అడిగారు. అందుకు ఆమె 'అవును' అని సమాధానమిచ్చారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: నేను నీ దగ్గరి నుండి వెళ్ళిన తర్వాత నాలుగు వచనాలు - ఒక్కొక్కటి మూడుసార్లు చొప్పున పఠించాను. వాటిని గనక, నువ్వు ఈ రోజు పొద్దున్నుంచి పలుకుతూ కూర్చున్న పలుకులతో సరితూచితే అవే ఎక్కువ బరువుని తూస్తాయి. ఆ వచనాలు ఇవి:

كَلِمَاتِ ثَلَاثَ مَرَّاتٍ، لَوْ وُزِنَتْ بِمَا قُلْتِ مُنْذُ الْيَوْمِ لَوَزَنَتْهُنَّ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ عَدَدَ خَلْقِهِ، وَرِضَاءَ نَفْسِهِ، وَزِنَةَ عَرْشِهِ، وَمِدَادَ كَلِمَاتِهِ» رواه مسلم. وفي روايةٍ لَهُ: «سُبْحَانَ اللهِ عَدَدَ خَلْقِهِ، سُبْحَانَ اللهِ رِضَاءَ نَفْسِهِ، سُبْحَانَ اللهِ زِنَةَ عَرْشِهِ، سُبْحَانَ اللهِ مِدَادَ كَلِمَاتِهِ». وفي روايةِ الترمذي: «أَلَا أُعَلِّمُكِ كَلِمَاتٍ تَقُولِينَهَا؟ سُبْحَانَ اللهِ عَدَدَ خَلْقِهِ، سُبْحَانَ اللهِ عَدَدَ خَلْقِهِ، سُبْحَانَ اللهِ

'సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ అదద ఖల్‌ఖిహీ వ రిజాఅ నఫ్‌సిహీ వ జినత అర్‌షిహీ వ మిదాద కలిమాతిహీ' (దేవుని సృష్టితాల సంఖ్యకు సమానంగా, దైవాభీష్టానికి అనుగుణంగా, దేవుని సింహాసనం బరువుకు సమానంగా, దేవుని వచనా లను లిఖించటానికి ఎంత సిరా అయితే పడుతుందో లేదా ఆయన వచనాలు ఎంత ఎక్కువగా ఉన్నాయో అంత ఎక్కువగా మేము ఆయన పవిత్రతను కొనియాడుతున్నాం. ఆయన్ని స్తుతిస్తున్నాం.) (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: (దేవుని సృష్టితాల సంఖ్యకు సమానంగా, దైవాభీష్టానికి తగినంతగా, దేవుని సింహాసనం బరువుకు సమానంగా, దేవుని వచనాలు ఎంత ఎక్కువగా ఉన్నాయో లేదా వాటిని లిఖించటానికి ఎంత సిరా పడుతుందో అంతగా నేను దేవుని పవిత్రతను కొనియాడుతున్నాను.

తిర్మిజీలోని ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "నేను నీకు పలకటానికి అనుకూలమైన పలుకులు నేర్పనా? (ఇలా అంటూ ఉండు:) దేవుని సృష్టితాలకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని

عَدَدَ خَلْقِهِ، سُبْحَانَ اللهِ رِضَى نَفْسِهِ، سُبْحَانَ اللهِ رِضَى نَفْسِهِ، سُبْحَانَ اللهِ رِضَى نَفْسِهِ، سُبْحَانَ اللهِ زِنَةَ عَرْشِهِ، سُبْحَانَ اللهِ زِنَةَ عَرْشِهِ، سُبْحَانَ اللهِ زِنَةَ عَرْشِهِ، سُبْحَانَ اللهِ مِدَادَ كَلِمَاتِهِ، سُبْحَانَ اللهِ مِدَادَ كَلِمَاتِهِ، سُبْحَانَ اللهِ مِدَادَ كَلِمَاتِهِ».

సృష్టితాలకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని సృష్టితాల సంఖ్యకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దైవాభీష్టానికి అనుగుణంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దైవాభీష్టానికి అనుగుణంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దైవాభీష్టానికి అనుగుణంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని సింహాసనం బరువుకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని సింహాసనం బరువుకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని వచనాలను లిఖించటానికి ఎంత సిరా పడుతుందో అంతగా నేను ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని వచనాలను లిఖించటానికి ఎంత సిరా పడుతుందో అంతగా నేను ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. దేవుని వచనాలను లిఖించటానికి ఎంత సిరా పడుతుందో అంతగా నేను ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను."

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం - సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

١٤٣٥ ـ وعَنْ أَبي مُوسَى الأشعَرِيِّ رَضِيَ اللهُ عنهُ عنِ النَّبيِّ ﷺ قَالَ: «مَثَلُ الَّذي يَذكُرُ رَبَّهُ وَالَّذي لَا يَذكُرُهُ، مَثَلُ الحَيِّ وَالمَيِّتِ» رواهُ البخاري. ورواه مسلم فقالَ: «مَثَلُ البَيْتِ الَّذي يُذْكَرُ اللهُ فِيهِ، والبَيْتِ الَّذي لَا يُذْكَرُ اللهُ فِيهِ، مَثَلُ الحَيِّ وَالمَيِّتِ».

1435. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుణ్ణి స్మరించేవాడు బ్రతికున్నవ్యక్తి లాంటి వాడు. దేవుణ్ణి స్మరించనివాడు చనిపోయిన వ్యక్తిలాంటివాడు.

(బుఖారీ)

ముస్లిం ఈ హదీసుని ఈ విధంగా ఉల్లేఖించారు: దేవుణ్ణి స్మరించే ఇల్లు జీవించివున్న దానితో సమానం. దేవుణ్ణి స్మరించని ఇల్లు చచ్చిపోయిన దానితో సమానం.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుణ్ణి స్మరించకపోవటం మృత్యువుతో సమానం. మరణించిన వ్యక్తి ఏ పనీ చేయలేడు. అలాగే దైవస్మరణను వదలిపెట్టిన వ్యక్తి దేవుణ్ణి సంతోషపెట్టే, తనకు ప్రయోజనకరమైన పని ఏదీ చేయలేడు.

١٤٣٦ ـ وعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «يَقُولُ اللهُ تَعَالَى: أَنا عِنْدَ ظَنِّ عَبدي بي، وَأَنا مَعَهُ إذا ذَكَرَني، فَإنْ ذَكَرَني في نَفْسِهِ، ذَكَرْتُهُ في نَفْسي، وَإنْ ذَكَرَني فِي مَلَإٍ، ذَكَرْتُهُ في مَلَإٍ خَيْرٍ مِنْهُمْ» متفقٌ عليهِ.

1436. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా అంటాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు: నేను నా దాసుని ఆలోచన దగ్గర ఉంటాను. అతను నన్ను గుర్తుచేసుకున్నప్పుడు నేనతని వెంటే ఉంటాను. అతను నన్ను తన మనసులో గుర్తు చేసుకుంటే నేనతన్ని నా మనసులో గుర్తుచేసుకుంటాను. అతను గనక ఏదయినా సమావేశంలో నన్ను

గుర్తుచేసుకుంటే నేను కూడా అతన్ని వారికంటే శ్రేష్ఠమైన సమావేశంలో గుర్తు చేసుకుంటాను. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తౌహీద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి తన ప్రభువు విషయంలో సదభిప్రాయం (సదనుమానం) కలిగి ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది. సదభిప్రాయంటే దేవుడు దాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడనీ, వారి పాపాలను మన్నిస్తాడనీ, కష్టాల్లో వున్న వారిని తమ కష్టాల నుండి గట్టెక్కిస్తాడన్న దృఢనమ్మకాన్ని కలిగివుండటం, అలాంటి నమ్మకంతోపాటు దేవుణ్ణి ప్రసన్నం చేసుకునేందుకు అనువైన మంచిపనులు కూడా చేస్తూ, ఆయన వారించిన విషయాల జోలికి పోకుండా ఉండటం. ఉదాహరణకు ఒక రైతు పొలం దున్ని విత్తనాలు నాటుతాడు. నీరు సరఫరా చేసి దాన్ని కనిపెట్టుకొని ఉంటాడు. ఆ తర్వాతే ఫలసాయాన్ని ఆశిస్తాడు. అలాగే ఒక వ్యక్తి పండితుడు కావాలన్నా డాక్టర్ లేక ఇంజనీరు కావాలన్నా ముందు తనకు ఇష్టమున్న రంగానికి సంబంధించిన పుస్తకాలను చదివి, వాటిలో ఉన్న జ్ఞానాన్ని ఆర్జించవలసి ఉంటుంది. ఆ తర్వాతే అతను డాక్టరు లేక ఇంజనీరు అవగలడని ఆశించగలుగుతాం. దేవుని పట్ల సదనుమానం కలిగి ఉండే విషయం కూడా అంతే. మనిషి దృఢంగా దేవుణ్ణి నమ్మి, సదాచరణకు ఉపక్రమించ నంతవరకు దేవునిపట్ల సదభిప్రాయాన్ని కలిగి ఉంటాడనటంలో అర్థం లేదు. ఒక బానిస తన యజమానికి సేవ చేయకుండా పారిపోయి, అతనికి తీరని నష్టం కలుగజేసి తీరా తన యజమాని ఎంతో దయామయుడనీ, తనను ఏమీ అనడని సదభిప్రాయంతో ఉంటే ఆ బానిసను ఎవరైనా ఏమంటారు? అవివేకి అంటారు. దేవుడు అమిత దయామయుడు, అత్యంత కరుణామయుడు అన్నదాంట్లో ఏమాత్రం సందేహం లేదు. అయితే అది ఎవరి విషయంలో? తన దాసుల విషయంలో మాత్రమే. షైతాన్ దాసుల విషయంలో మాత్రం కాదు. షైతాన్ మరియు అతని దాసుల్ని నరకంలో నింపుతాను అంటున్నాడు దేవుడు. (సూరె సాద్ : 85వ సూక్తి)

١٤٣٧ ـ وعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «سَبَقَ الْمُفَرِّدُونَ» قالوا: وَمَا الْمُفَرِّدُونَ يَا رَسُولَ اللهِ؟ قَالَ: «الذَّاكِرُونَ اللهَ كَثِيراً والذَّاكِرَاتُ» رواه

1437. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి, 'ముఫ్రిదూన్‌లు మించిపోయారు' అని అన్నారు. ఆ మాట విని సహచరులు, 'ముఫ్రిదూన్‌లు అంటే ఎవరు దైవప్రవక్తా?'

مسلم. روي: «المُفَرِّدُونَ» بتشديد الراءِ وتخفيفها، وَالمَشْهُورُ الَّذي قَالَهُ الجمْهُورُ: التَّشْديدُ.

అని అడిగారు. అందుకు ఆయన సమాధానమిస్తూ, "దేవుణ్ణి అత్యధికంగా స్మరించే స్త్రీ పురుషులు' అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ముఖ్యంగా రెండు విషయాలు బోధించబడ్డాయి. ఒకటి; దేవుణ్ణి అత్యధికంగా స్మరించటం అత్యంత విశిష్ఠమైన పుణ్యకార్యం. దేవుణ్ణి అత్యధికంగా స్మరించేవారు ప్రళయదినాన పుణ్యం రీత్యా అందరికంటే ముందుంటారు. రెండోది; దేవుణ్ణి స్మరించేవారు, దైవానికి విధేయత చూపేవారు- వారు స్త్రీలయినా, పురుషులయినా ఇద్దరికీ సమానమైన పుణ్యం లభిస్తుంది. దైవస్మరణకు, దైవవిధేయతకు లభించే పుణ్యంలో లింగపరమైన ఎలాంటి వివక్షత చూపబడదు.

١٤٣٨ ـ وعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقولُ: «أَفْضَلُ الذِّكْرِ: لا إلهَ إلَّا الله». رواه الترمذي وقَالَ: حديثٌ حسنٌ.

1438. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: అన్నిటి కంటే శ్రేష్ఠమైన దైవస్మరణ 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని పలకటం.

(తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన వచనం ఏకేశ్వరోపాసనా సిద్ధాంతానికి పునాది లాంటిది. అందుకే దీన్ని అత్యంత శ్రేష్ఠమైన దైవస్మరణగా పేర్కొనటం జరిగింది. పోతే కొంతమంది పండితులు ఈ ఒక్క వచనాన్ని మాత్రమే శ్రేష్ఠమైన దైవస్మరణగా పేర్కొంటే అందులో 'ముహమ్మద్ రసూలుల్లాహ్' అనే వచనం కూడా ఉందనీ 'లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మద్ రసూలుల్లాహ్' అనే మొత్తం వచనం 'శ్రేష్ఠమైన దైవస్మరణ' అవుతుందని అభిప్రాయపడ్డారు.

١٤٣٩ ـ وعَنْ عبدِ اللهِ بنِ بُسْرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً قَالَ: يَا رَسُولَ اللهِ! إِنَّ شَرَائِعَ الإِسْلَامِ قَدْ كَثُرَتْ عَلَيَّ، فَأَخبِرْني بِشَيءٍ أَتَشَبَّثُ بِهِ قَالَ: «لَا يَزَالُ

1439. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) కథనం: (దైవప్రవక్త సన్నిధిలో) ఒక వ్యక్తి, "దైవప్రవక్తా! ఇస్లాం ఆదేశాలు నాకు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. కనుక నేను స్థిరంగా

لِسَانُكَ رَطْباً مِنْ ذِكْرِ الله». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

ఆచరించదగిన ఆచరణ ఒకటి నాకు తెలపండి"అని కోరాడు. అందుకాయన 'నీ నోరు ఎల్లప్పుడూ దైవస్మరణలో లీనమై ఉండేలా చూసుకో' అని ఉపదేశించారు. *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'షరాయివు' అనే పదం వచ్చింది. అది షరీఅతున్ అనే పదానికి బహు వచనం. దేవుడు నిర్ణయించిన ఆదేశాలు అని దాని భావం. దైవాదేశాల్లో కొన్ని విధులు (ఫర్జ్‌లు), మరికొన్ని ముస్తహబ్‌లు, ఇంకొన్ని నఫిళ్లు (స్వచ్ఛంద సత్కార్యాలు) ఉన్నాయి. విధుల్ని ఎట్టి పరిస్థితుల్లోనయినా నిర్వర్తించాల్సిందే. అందులో ఎలాంటి మినహాయింపూ ఉండదు. అలాగే దేవుని ప్రసన్నతను బడయటానికి, దైవసామీప్యాన్ని చూరగొనటానికి ముస్తహబ్‌లు, నఫిళ్లు కూడా పాటిస్తూ ఉండటం మంచిది. కాని సామాన్యప్రజలకు వీటిని గురించి చెబితే వారు 'ఇన్ని ఆదేశాలు పాటించాలా?'అని బెదిరిపోవచ్చు. సాధారణంగా వారు ఫర్జ్ మరియు సున్నత్‌లతో సరిపుచ్చుకోవాలనుకుంటారు. ఈ హదీసులో పేర్కొనబడిన వ్యక్తి ఆ బాపతే. అందుకే దైవప్రవక్త (సల్లం) అతనికి నిత్యం నోటిని దైవస్మరణలో లీనం చేసుకోమనీ, అంటే నిత్యం దైవాన్ని స్మరిస్తూ ఉండమని బోధించారు. నఫిల్ ఆరాధనల్ని చూసి బెదిరిపోనవసరం లేదు. నిత్యం దైవస్మరణలో నిమగ్నమై ఉంటే సరిపోతుంది అని చెప్పటమే ఆయన ఉద్దేశ్యం.

١٤٤٠ ـ وعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ قَالَ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ غُرِسَتْ لَهُ نَخْلَةٌ في الجَنَّةِ». رواه الترمذي وقالَ: حديثٌ حسنٌ.

1440. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే 'సుబ్‌హా నల్లాహి వబిహమ్దిహీ' అని అంటారో వారి కోసం స్వర్గంలో ఒక ఖర్జూరపు చెట్టు నాటడం జరుగుతుంది.

(తిర్మిజీ - హసన్)

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని స్వర్గం ఎంత విశాలమైనదంటే దాన్ని మనం మాటల్లో వర్ణించలేం. కనుక దేవుణ్ణి స్తుతించటం, ఆయన పవిత్రతను కొనియాడటం మూలంగా స్వర్గంలో చెట్టు నాటబడటం

అసాధ్యమేమీ కాదు. కనుక నిజంగా అలా జరుగుతుందని చెప్పటంలో ఎలాంటి సంశయం అక్కర్లేదు. అయితే కొంతమంది పండితులు ఇక్కడ దీని భావం పుణ్యప్రాప్తి అనీ, అది కూడా చాలా ఎక్కువ పుణ్యం లభిస్తుందని చెబుతారు.

١٤٤١ ـ وعن ابنِ مَسْعُودٍ رضيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَقِيتُ إِبْرَاهِيمَ ﷺ لَيْلَةَ أُسْرِيَ بي فقالَ: يَا مُحَمَّدُ! أَقرِىء أُمَّتَكَ مِنِّي السَّلَامَ، وَأَخبِرْهُم أَنَّ الجَنَّةَ طَيِّبَةُ التُّرْبَةِ، عَذْبَةُ الماءِ؛ وَأَنَّهَا قِيعانٌ وَأَنَّ غِرَاسَها: سُبْحَانَ اللهِ، والحَمْـدُللهِ، ولا إلـهَ إلَّا اللهُ، وَاللهُ أَكْبَـرُ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1441. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: నాకు మేరాజ్ యాత్ర చేయించబడిన రాత్రి నేను ఇబ్రాహీమ్ (అలైహి)ని కలిశాను. అప్పుడాయన నాతో ఇలా అన్నారు: ముహమ్మద్ (సల్లం)! మీ అనుచర సమాజానికి నా తరపున సలాం చెప్పండి. ఇంకా వారికి ఇలా తెలపండి: స్వర్గం లోని మట్టి శుద్ధమైనది. అక్కడి నీళ్ళు తీయగా ఉంటాయి. అదో చదును మైదానం. "సుబ్‌హానల్లాహి వల్‌హమ్దు లిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహ్" అని అంటే అక్కడ ఒక చెట్టుని నాటు కున్నట్లే. *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుణ్ణి స్తుతించటం, ఆయన పవిత్రతను కొనియాడటం మూలంగా చదును మైదానంగా ఉండే స్వర్గం చెట్లతో, మొక్కలతో సస్యశ్యామలమైపోతుంది. ఎవరు ఎంత ఎక్కువగా దైవాన్ని స్మరిస్తారో వారికి లభించే స్వర్గం అంతే ఎక్కువగా చెట్లతో నిండుగా సస్యశ్యామలంగా ఉంటుంది.

١٤٤٢ ـ وعَنْ أَبي الدَّرْدَاءِ رَضيَ اللهُ عَنْهُ قَالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «أَلَا أُنَبِّئُكُم بِخَيْرِ أَعْمَالِكُم، وَأَزْكَاهَا عِنْدَ مَلِيكِكم، وَأَرْفعِها في دَرَجَاتِكمِ، وَخَيْرٍ لَكُمْ مِنْ

1442. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఒకసారి (తన సహచరులకు ప్రబోధిస్తూ ఇలా అన్నారు:) "మీ ఆచరణల్లో ఒకదాని గురించి నేను మీకు తెలుపనా? అది మీ ఆచరణలన్నిటి

إنْفَاقِ الذَّهَبِ وَالفضَّةِ وَخَيْرٍ لَكُمْ مِنْ أنْ تَلْقَوْا عَدُوَّكم، فَتَضْرِبُوا أَعْنَاقَهُم، وَيَضْرِبوا أَعْنَاقَكُم؟» قَالُوا: بَلَى، قَالَ: «ذِكْرُ اللهِ تَعَالى». رواهُ التِّرمذيُّ، قَالَ الحاكمُ أبو عبدِ اللهِ: إسناده صحيح.

కంటే శ్రేష్ఠమైనది. మీ యజమాని దృష్టిలో అత్యంత పవిత్రమైనది. అన్నింటికంటే ఎక్కువగా మీ అంతస్తుల్ని పెంచుతుంది. మీరు (దైవం కోసం) వెండి బంగారాలు ఖర్చుపెట్టటం కన్నా శ్రేష్ఠమైనది. మీరు శత్రువులతో తలపడి మీరు వారి మెడలు నరకటం వారు మీ మెడలు నరకటం కన్నా ఎంతో గొప్పది."

అందుకు సహచరులు 'తప్పకుండా తెలియజేయండి' అన్నారు. దాని కాయన 'ఆ ఆచరణ దేవుణ్ణి స్మరించటం' అని అన్నారు. (తిర్మిజీ - హాకిమ్. అబూ అబ్దుల్లాహ్ దీని ఆధారాలు దృఢమైనవని అన్నారు)

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కూడా దైవస్మరణ విశిష్ఠతను వెల్లడిస్తోంది. ఏ మంచిపనికయినా ఆధారం దైవస్మరణే. సత్కార్యాలను చిత్తశుద్ధితో, ఆపేక్షతో చేసినప్పుడే అవి ఆమోదించబడతాయి. దైవాన్ని స్మరించకుండా, దైవాభీష్టాన్ని లెక్కలోకి తీసుకోకుండా చేసే ఎంత పెద్ద పుణ్యకార్యమైనా వ్యర్థమయిపోతుంది. అందుకే ఈ హదీసులో దైవస్మరణను అన్నిటికంటే గొప్ప ఆచరణగా పేర్కొనటం జరిగింది.

١٤٤٣ ـ وعن سَعْدِ بنِ أَبي وقّاصٍ رضِيَ اللهُ عَنْهُ أَنَّهُ دَخَلَ مَعَ رسولِ اللهِ ﷺ عَلى امْرَأَةٍ وَبَيْنَ يَدَيْهَا نَوًى ـ أَوْ حَصىً ـ تُسَبِّحُ بِهِ فَقالَ: «أُخبِرُكِ بِمَا أَيْسَرُ عَلَيْكِ مِنْ هٰذا ـ أَوْ أَفضَلُ» فَقالَ: «سُبْحَانَ اللهِ

1443. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం ప్రకారం ఒకసారి ఆయన దైవప్రవక్త (సల్లం)తోపాటు ఓ మహిళ ఇంటికి వెళ్ళారు. ఆ సమయంలో ఆమె ముందు టెంకాయలు (లేక) కంకర్రాళ్ళు పడివున్నాయి. వాటితో

عَدَدَ مَا خَلَقَ فِي السَّماءِ، وسُبْحَانَ اللهِ عَدَدَ مَا خَلَقَ فِي الأَرْضِ، وسُبْحَانَ اللهِ عَدَدَ مَا بَيْنَ ذٰلِكَ، وسُبْحَانَ اللهِ عَدَدَ مَا هُوَ خَالِقٌ. واللهُ أَكْبَرُ مِثْلَ ذٰلِكَ، وَالحَمْدُ لله مِثْلَ ذلك، وَلَا إِلٰهَ إِلَّا اللهُ مِثْلَ ذٰلِكَ، وَلَاحَوْلَ وَلَاقُوَّةَ إِلَّا باللهِ مِثْلَ ذٰلِكَ». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

ఆమె లెక్కపెట్టుకుంటూ "సుబ్‌హా నల్లాహ్..... సుబ్‌హానల్లాహ్" అని అంటోంది. అది చూసి దైవప్రవక్త (సల్లం) ఆమెతో, దీనికంటే సులువైన (లేక) దీనికంటే శ్రేష్ఠమైన వచనాలు తెల్పనా? (నువ్వు ఈ విధంగా పఠించు:) "దేవుడు ఆకాశాల్లో సృష్టించిన వస్తువులకు సమానంగా నేను దేవుని పవిత్రతను కొనియాడుతున్నాను. ఆయన భూమిలో సృష్టించిన వస్తువులకు సమానంగా నేను దేవుని పవిత్రతను కొనియాడుతున్నాను. ఇంకా భూమ్యాకాశాల మధ్యనున్న దేవుని సృష్టితాలకు సమానంగా నేను ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను. ఆయన పుట్టించబోయే వస్తువులకు సమానంగా ఆయన పవిత్రతను కొనియాడుతున్నాను." అలాగే అల్లాహు అక్బర్, అల్‌హమ్దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్, లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ అనే వచనాలను కూడా (పఠించాలి). *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) 'అజ్జయిఫా' అనే గ్రంథంలో ఈ హదీసుని బలహీనమైనదిగా పేర్కొన్నారు. ఇమామ్ తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందినదని పేర్కొనగా ఇమామ్ ఇబ్నె హిబ్బాన్ 'సహీహ్'గా పరిగణించారు. అయితే ఇక్కడ షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) ఇచ్చిన వివరాలు కాస్త గమనార్హమైనవి. ఆయన అభిప్రాయం ప్రకారం ఈ మొత్తం హదీసు జయీఫ్‌కాదు.

ఇందులోని 'టెంకాయలు, కంకర్రాళ్ళు' అనే పదాలు తీసేస్తే అప్పుడది 'సహీహ్' హదీసే అవుతుంది అని అంటారాయన. ఈ హదీసుని ఇమామ్ ముస్లిం తన 'సహీహ్' గ్రంథంలో జువైరియా (రజి.అన్హా) ఆధారంగా వెలికితీశారు. (మరిన్ని వివరాలకు షేఖ్ అల్బానీగారిచే పరిశోధిత రియాజుస్సాలిహీన్ గ్రంథం చూడండి)

١٤٤٤ ـ وعَنْ أبي مُوسى رضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لي رَسُولُ اللهِ ﷺ: «أَلا أَدُلُّكَ عَلى كَنْزٍ مِنْ كُنُوزِ الجَنَّةِ؟» فقلتُ: بَلى يا رسولَ اللهِ! قَالَ: «لا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بالله» متفقٌ عليه.

1444. హజ్రత్ అబూమూసా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాతో "నేను నీకు స్వర్గనిధుల్లోని ఒక నిధి గురించి తెలుపనా?" అని అన్నారు. నేను "తప్పకుండా తెలపండి దైవప్రవక్తా!" అని అన్నాను. అందుకాయన 'లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్' (అనే పలుకే ఆ నిధి) అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్' అనే వచనాన్ని స్వర్గనిధిగా పేర్కొనటం జరిగింది. అంటే అది స్వర్గంలోని అత్యంత అమూల్యమైన సంపద అన్నమాట. ఈ వచనాన్ని పఠించేటప్పుడు మనిషి తన నిస్సహాయతను వెలిబుచ్చుతాడు, సకల శక్తి సామర్థ్యాలు దేవుని నుండే వస్తాయని ప్రకటిస్తాడు. ఈ విషయాన్ని దేవుడు అమితంగా ఇష్టపడతాడు. అందుకే ఆ వచనపఠనానికి అంతటి ప్రాముఖ్యత ఉంది. పోతే ఆ వచనం భావం ఏమిటంటే- మనిషి తనకు తానుగా ఏదీ చేయలేడు. ఏదైనా మంచిపని చేయాలన్నా లేక ఎదయినా చెడు పని నుండి కాపాడుకోవాలన్నా కేవలం దేవుని సంకల్పం, ఆయన కల్పించే అవకాశాలతోటే సాధించగలుగుతాడు.

245వ అధ్యాయం

٢٤٥ ـ بَابُ ذِكْرِ اللهِ تَعَالَى قَائِماً وَقَاعِداً وَمُضْطَجِعاً وَمُحْدِثاً وَجُنُباً وَحَائِضاً، إِلاَّ الْقُرْآنَ فَلاَ يَحِلُّ لِجُنُبٍ وَلاَ حَائِضٍ

నించొని, కూర్చొని, పడుకొని, వుజూలేని స్థితిలోనయినా, లైంగిక అశుద్ధావస్థలోనయినా, బహిష్టు స్థితిలోనయినా దైవస్మరణ చేయవచ్చు. అయితే లైంగిక అశుద్ధులు, బహిష్టు స్త్రీలు ఖుర్‌ఆన్ పఠించకూడదు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّ فِي خَلْقِ السَّمَوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ لَآيَاتٍ لِأُولِي الْأَلْبَابِ ۝١٩٠ الَّذِينَ يَذْكُرُونَ اللَّهَ قِيَامًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِهِمْ﴾ [آل عمران: ١٩٠، ١٩١].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: భూమి ఆకాశాల సృష్టిలో, రేయింబవళ్ళు ఒకదాని తర్వాత ఒకటి రావడంలో, నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా అన్నివేళలా అల్లాహ్‌ను స్మరించే వారున్నూ, భూమి ఆకాశాల నిర్మాణం గురించి చింతన చేసేవారున్నూ అయిన వివేకవంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి.

(ఆలి ఇమ్రాన్: 190-191)

ముఖ్యాంశాలు

మనిషికి మూడే మూడు స్థితులుంటాయి. అతను నించొని ఉంటాడు. (నడుస్తున్నప్పుడు కూడా మనిషి నించొనే ఉంటాడు) లేదా కూర్చొని ఉంటాడు. అదీ లేదంటే పడుకొని ఉంటాడు. దేవుణ్ణి తెలుసుకున్న జ్ఞానోదయులు ఈ మూడు స్థితుల్లోనూ అంటే సర్వకాల, సర్వావస్థల్లోనూ ఆయన్ని స్మరిస్తూ ఉంటారు.

١٤٤٥ ـ وعَنْ عائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ يَذْكُرُ اللهَ تَعَالَى عَلَى كُلِّ أَحيَانِهِ. رواه مسلم.

1445. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) అన్ని వేళలా దైవాన్ని స్మరిస్తూ ఉండేవారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని హియజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

లైంగిక అశుద్ధావస్థలో, బహిష్టు స్థితిలో ఖుర్‌ఆన్ పఠించటం ధర్మసమ్మతమేనని

చెప్పేవారు ఈ హదీసుని నిదర్శనంగా చూపుతారు. వీరిలో ఇమామ్ బుఖారీ లాంటివారు కూడా ఉన్నారు. దైవప్రవక్త (సల్లం) కొన్ని సందర్భాల్లో శుద్ధావస్థలో ఉంటారు. మరికొన్ని సందర్భాల్లో అశుద్ధావస్థలో (అది వుజూలేని స్థితి అయినా లేక లైంగిక అశుద్ధావస్థలోనయినా) ఉంటారు. ప్రవక్త (సల్లం) ఎల్లప్పుడూ దేవుణ్ణి స్మరించేవారంటే పై రెండు స్థితులూ అందులోకి వచ్చేస్తాయి. ఇంకో విషయం ఏమిటంటే దైవస్మరణ (జిక్రుల్లాహ్) అన్నప్పుడు 'ఖుర్ఆన్ పఠనం' కూడా అందులోకి వచ్చేస్తుంది. అందుకే షేఖ్ అల్బానీగారు ఇమామ్ నవవీ (రహ్మాలై)గారి ఈ అధ్యాయపు శీర్షికను (అంటే అందులోని 'లైంగిక అశుద్ధులు, బహిష్టు స్త్రీలు ఖుర్ఆన్ పఠించకూడదు' అనే విషయాన్ని) విమర్శించారు. ఈ విధమైన మినహాయింపుకు హదీసుల్లో ప్రామాణికమైన ఆధారాలేవీ లేవనీ, ఈ మినహాయింపు సదరు అధ్యాయంలోని ఆయిషా (రజిఅన్హా) హదీసుకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు (అల్బానీ గారిచే పరిశోధిత రియాజుస్సాలిహీన్ గ్రంథం చూడండి). ఈ అభిప్రాయాన్ని కలిగివున్న వారి దృష్టిలో లైంగిక లేక బహిష్టు అశుద్ధావస్థలో ఖుర్ఆన్ పఠించకూడదనే హదీసులు ఆధారాల రీత్యా బలహీనమైనవి లేదా వ్యాఖ్యానించ దగ్గవి. కనుక అలాంటి హదీసుల ద్వారా ఆ విషయం బోధపడదు.

ఇతర పండితులు అలాంటి హదీసులు ఆధారాల రీత్యా బలహీనమైనప్పటికీ తమ ఆచరణకు వాటిని ఆధారాలుగానే భావిస్తున్నారు. అదీగాక ఆ హదీసులు వారి దృష్టిలో మరీ బలహీనమైనవి కూడా కావు. ఇంకొందరు పండితులయితే వాటిని హసన్ కోవకు చెందిన హదీసులుగా భావిస్తున్నారు. ఏమైనప్పటికీ ఆధారాల రీత్యా మొదటి అభిప్రాయమే దృఢంగా ఉంది. అయితే ఖుర్ఆన్ గ్రంథ గౌరవోన్నతుల దృష్ట్యా రెండవ అభిప్రాయం కూడా సరైనదేనని చెప్పాల్సి వస్తుంది. వీటి మధ్య సమరసమైన మార్గం కూడా ఉంది. అదేమిటంటే అనివార్య పరిస్థితుల్లో మొదటి అభిప్రాయానికి అనుగుణంగా నడచుకోవాలి. అంటే గత్యంతరం లేకపోతేనే తప్ప అశుద్ధావస్థలో ఖుర్ఆన్ పఠించకూడదు. పోతే సాధారణ పరిస్థితుల్లో రెండవ అభిప్రాయానికి అనుగుణంగా పరిశుద్ధంగా ఉన్నప్పుడే ఖుర్ఆన్ పఠించాలి. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

١٤٤٦ ـ وعن ابن عبَّاس رضيَ اللهُ عَنْهما عن النَّبيِّ ﷺ قالَ: «لو أَنَّ أَحَدَكُمْ إذا أَتَى أَهْلَهُ قَالَ: بِسْمِ الله، اللَّهُمَّ! جَنِّبْنَا الشَّيطَانَ، وَجَنِّبِ الشَّيطانَ ما رزَقْتَنَا فَقُضِيَ بَينَهُمَا وَلَدٌ لَم يَضُرَّهُ» متفقٌ عليه.

1446. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరైనా తన భార్య దగ్గరికి (సంభోగం నిమిత్తం) వెళ్ళినప్పుడు "అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. అల్లాహ్! మమ్మల్ని షైతాన్ నుంచి రక్షించు. (ఈ సంభోగం మూలంగా) నీవు మాకు ప్రసాదించే సంతానాన్ని కూడా షైతాన్ నుంచి

రక్షించు" అని వేడుకుంటే, వారికి
కలగబోయే సంతానానికి షైతాన్
ఎలాంటి నష్టం చేయజాలడు.
(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టిప్రారంభ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

భార్యతో సంభోగించినప్పుడు పైన పేర్కొనబడిన విధంగా ప్రార్థించుకోవాలి. అలా చేస్తే తామూ మరియు తమకు పుట్టబోయే సంతానం షైతాన్ కుయుక్తుల నుండి సురక్షితంగా ఉంటారు.

246వ అధ్యాయం

٢٤٦ ـ بَابُ مَا يَقُولُهُ عِنْدَ نَوْمِهِ وَاسْتِيقَاظِهِ

నిద్రపోయేటప్పుడు, నిద్ర మేల్కొన్నప్పుడు పఠించే దుఆ

١٤٤٧ ـ عن حُذَيْفَةَ، وأَبي ذَرٍّ رضيَ اللهُ عَنْهُمَا قالا: كانَ رسولُ اللهِ ﷺ إذا أَوَى إلى فِرَاشِهِ قال: «باسمِكَ اللَّهُمَّ أَحْيَا وَأَمُوتُ» وَإذا اسْتَيْقَظَ قالَ: «الحَمْدُ للهِ الذي أَحْيَانَا بعدَ مَاأَمَاتَنَا وَإِلَيْهِ النُّشورُ» رواه البخاري.

1447. హుజ్రత్ హుజైఫా మరియు అబూజర్ (రజి)ల కథనం: దైవప్రవక్త (సల్లం) (నిద్రపోవటానికి) పడకమీద వాలినప్పుడు ఇలా వేడుకునేవారు: "అల్లాహ్! నీ పేరుతోనే మరణిస్తున్నాను. తిరిగి నీ పేరుతోనే బ్రతుకుతాను."

నిద్ర మేల్కొన్న తర్వాత ఇలా ప్రార్థించేవారు: "మమ్మల్ని మరణింప జేసిన తర్వాత తిరిగి బ్రతికించిన దేవునికే స్తోత్రం శోభిస్తుంది. మనమంతా ఆయన వైపుకే వెళ్ళవలసి ఉంది."

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉదయం సాయంత్రం ఇలాంటి ప్రార్థనలు చేసుకుంటూ ఉంటే దేవుణ్ణి జ్ఞాపకం పెట్టుకోవటానికి చాలా అనుకూలంగా ఉంటుంది.

247వ అధ్యాయం

٢٤٧ - بَابُ فَضْلِ حِلَقِ الذِّكْرِ وَالنَّدْبِ إِلَى مُلاَزَمَتِهَا وَالنَّهْيِ عَنْ مُفَارَقَتِهَا لِغَيْرِ عُذْرٍ

దైవస్మరణ సమావేశాలు ఎంతో పుణ్యప్రదమైనవి. అలాంటి సమావేశాలకు హాజరవుతూ ఉండటం అభిలషణీయం, అకారణంగా వాటిని వదలిపెట్టడం అవాంఛనీయం

قالَ الله تَعَالى: ﴿وَاصْبِرْ نَفْسَكَ مَعَ الَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِالْغَدَوٰةِ وَالْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُۥ وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ﴾ [الكهف: ٢٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "తమ ప్రభువు ప్రసన్నతను అర్థిస్తూ ఉదయం, సాయంత్రం ఆయనను వేడుకుంటూ ఉండే వారి సాహచర్యం పట్ల నీ హృదయాన్ని సంతృప్తి పరచుకో. వారి నుండి నీ దృష్టిని ఏమాత్రం మరల్చకు." *(కహఫ్:28)*

ముఖ్యాంశాలు

ప్రభువు ప్రసన్నతను ఆశించేవారిని నిర్లక్ష్యం చేసి ప్రభువు ధ్యానం విషయంలో ఏమరుపాటుకు లోనయినవారి వైపు దృష్టి మళ్ళించకు, వారు ఎంత స్థితిపరులైనా సరే; అని పై దైవసూక్తికి భావం.

١٤٤٨ - وعنْ أَبي هُرَيْرَةَ رضيَ الله عَنْهُ قالَ: قَالَ رَسُولُ الله ﷺ: «إِنَّ لِلهِ تَعَالى مَلائِكَةً يَطُوفُونَ في الطُّرُق يَلْتَمِسُونَ أَهْلَ الذِّكْرِ، فَإِذا وَجَدُوا قَوْماً يَذكُرُونَ اللهَ عَزَّ وَجَلَّ، تَنَادَوْا: هَلُمُّوا إِلَى حَاجَتِكُمْ فَيَحُفُّونَهم بِأَجْنِحَتِهِم إِلى السَّمَاءِ الدُّنْيَا، فَيَسْأَلُهم رَبُّهُم - وَهُوَ أَعْلَمُ -: ما يقولُ عِبَادِي؟ قال: يقولون: يُسَبِّحُونَكَ وَيُكَبِّرونَكَ، وَيحْمَدُونَكَ، وَيُمَجِّدُونَكَ،

1448. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొంతమంది దైవదూతలు దైవస్మరణ చేసేవారిని వెతుక్కుంటూ దారుల్లో తిరుగుతూ ఉంటారు. ఎక్కడయినా ఎవరయినా దేవుణ్ణి స్మరిస్తూ వారికి కనిపిస్తే వారు తోటి దూతల్ని పిలుస్తూ, "ఇలా రండి. మీరు వెతుకుతున్న వారు ఇక్కడున్నారు" అని అంటారు. అంతేకాదు, మొదటి ఆకాశం వరకు వారిని తమ

فيقولُ: هل رَأَوْني؟ فيقولون: لا وَاللهِ! ما رَأَوْكَ فَيَقُولُ: كيفَ لو رَأَوْني؟! قالَ: يَقُولُونَ لو رَأَوْكَ كانُوا أَشَدَّ لكَ عِبَادَةً، وَأَشَدَّ لكَ تَمْجِيداً، وَأَكْثَرَ لكَ تَسْبِيحاً. فَيَقُولُ: فماذا يَسأَلُونَ؟ قالَ: يَقُولونَ: يسأَلُونَكَ الجَنَّةَ. قالَ: يقولُ: وَهل رَأَوْهَا؟ قَالَ: يَقُولُونَ: لا وَاللهِ يَا ربِّ مَا رَأَوْهَا. قالَ: يَقُولُ: فَكَيْفَ لو

రెక్కలతో కప్పివేస్తారు. (ఆ తర్వాత వారు అక్కణ్ణుంచి దేవుని వద్దకు వెళ్ళినప్పుడు) దేవుడు వారిని 'నా దాసులు ఏమంటున్నారు?' అని అడుగుతాడు. వాస్తవానికి వారేమంటున్నారో దేవునికి బాగా తెలుసు. దానికి సమాధానంగా దైవదూతలు, 'వారు నీ పవిత్రతను కొనియాడుతున్నారు. నీ గొప్పదనాన్ని చాటుతున్నారు. నిన్ను స్తుతిస్తున్నారు. నీ ఔన్నత్యాన్ని పొగుడుతున్నారు" అని చెబుతారు. "వారు నన్ను చూశారా?" అని అడుగుతాడు దేవుడు. దానికి దూతలు, "దైవం సాక్షి! వారు నిన్ను చూడలేదు" అని చెబుతారు. ఒకవేళ వారు నన్ను చూస్తే అప్పుడెలా ఉంటుంది వారి పరిస్థితి? అని అడుగుతాడు దేవుడు. 'వారు గనక నిన్ను చూస్తే మరింత ఎక్కువగా నిన్ను ఆరాధిస్తారు. నీ ఔన్నత్యాన్ని పొగుడుతారు. నీ పరిశుద్ధతను కొనియాడుతారు' అంటారు దూతలు. దేవుడు (మళ్ళీ) 'వారికి ఏం కావాలట?' అని అడుగుతాడు. 'నువ్వు వారికి స్వర్గం ప్రసాదించాలట' అని చెబుతారు దూతలు. 'వారు స్వర్గాన్ని చూశారా?' అని అడిగితే 'దైవం సాక్షి! వారు చూడలేదు' అని చెబుతారు దూతలు. అప్పుడు దేవుడు మళ్ళీ అడుగుతాడు, 'వారు గనక స్వర్గాన్ని చూస్తే అప్పుడెలా

رَأَوْهَا؟! قالَ: يَقُولُونَ لو أَنَّهم رَأَوْهَا كَانُوا أَشَدَّ عَلَيْهَا حِرْصاً، وَأَشَدَّ لهَا طَلَباً، وَأَعْظَم فِيها رَغْبَةً. قَالَ: فَمِمَّ يَتَعَوَّذُونَ؟ قالَ: يَتَعَوَّذُونَ مِنَ النَّارِ؛ قالَ: فَيَقُولُ: وَهَلْ رَأَوْهَا؟ قالَ: يقولونَ: لا وَاللهِ! مَا رَأَوْهَا. فَيَقُولُ: كَيْفَ لو رَأَوْهَا! قالَ: يَقُولُون: لو رأَوْهَا كانوا أَشَدَّ منها فِرَاراً، وَأَشَدَّ لها مَخَافَةً. قَالَ فيقُولُ: فَأُشْهِدُكم أَنِّي قَد غَفَرْتُ لهم، قَالَ: يقُولُ مَلَكٌ مِنَ المَلائِكَةِ: فِيهم فُلانٌ لَيْسَ مِنهم، إِنَّمَا جَاءَ لِحَاجَةٍ، قالَ: هُمُ الجُلَسَاءُ لا يَشْقَى بِهِم

ఉంటుంది. వారి పరిస్థితి?' అని. "(దేవా!) ఒకవేళ వీరు గనక స్వర్గాన్ని చూస్తే, దాన్ని పొందాలనే ఆశ, కోరిక శ్రద్ధాసక్తులు వీరిలో మరింత పెరిగి పోతాయి' అని చెబుతారు దూతలు. "సరే, వారు దేని నుంచి శరణు వేడు కుంటున్నారు?" అని అడుగుతాడు. "వారు నరకాగ్ని నుండి శరణు వేడు కుంటున్నారు" అని చెబుతారు దూతలు. 'అసలు వారు ఆ నరకాన్ని చూశారా?' అని అడుగుతాడు దేవుడు మళ్ళీ. 'లేదు, దైవం సాక్షి! వారు దాన్ని చూడలేదు' అని చెబుతారు దూతలు. 'ఒకవేళ చూస్తే అప్పుడెలా ఉంటుంది?' అని అడిగితే, దూతలు 'వారు గనక దాన్ని చూస్తే దాని నుండి ఇంకా పారిపోతారు. దానికి ఇంకా భయపడతారు' అని చెబుతారు. అప్పుడు దేవుడు, 'నేను వారిని క్షమి స్తున్నాను. ఇందుకు మిమ్మల్ని సాక్షు లుగా నిలబెడుతున్నాను' అంటాడు. దానికి దూతల్లో ఒకడు సందేహ పడుతూ, "(దేవా!) వారిలో ఒకతను ఏదో పనిమీద వచ్చి (కూర్చున్నాడు). నిజానికి అతను (ముందు నుంచి) వారితో పాటు లేడు" అని చెబుతాడు. ఆ మాట విని దేవుడు ఇలా ప్రకటి స్తాడు: దేవుణ్ణి స్మరిస్తూ కూర్చున్నవారు ఎలాంటివారంటే వారివెంట కూర్చునే

جَلْيسُهم» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ عَنْ أَبي هُريرةَ رَضيَ اللهُ عَنْهُ، عَنِ النبيِّ ﷺ قالَ: «إنَّ لِلهِ مَلائِكَةً سَيَّارَةً فُضُلاً يَتَتَبَّعُونَ مَجَالِسَ الذِّكرِ، فَإذا وجَدُوا مَجلِساً فِيهِ ذِكْرٌ، قَعَدُوا مَعَهُم، وَحَفَّ بَعْضُهُمْ بَعْضاً بِأَجْنِحَتِهِم حَتَّى يَمْلَؤُوا ما بَيْنَهُمْ وبَيْنَ السَّمَاءِ الدُّنْيَا، فَإذا تَفَرَّقُوا عَرَجُوا وَصَعِدوا إلى السَّمَاءِ، فَيَسْأَلُهُمُ اللهُ عَزَّ وَجَلَّ - وَهُوَ أَعْلَمُ -: مِنْ أَيْنَ جِئْتُمْ؟ فَيَقُولُونَ: جِئْنَا مِنْ عِنْدِ عِبَادٍ لَكَ في

వారు కూడా (ఆ శుభాలను) పొంద కుండా ఉండరు. (బుఖారీ-ముస్లిం)

ముస్లిం గ్రంథంలో హజ్రత్ అబూ హురైరా (రజి) గారిచే ఉల్లేఖించబడిన వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రక్షణ కోసం నియమించబడిన దైవ దూతలు కాకుండా మరికొందరు దూతలు ఉన్నారు. వారు దైవస్మరణ సదస్సుల కోసం తిరుగుతూ ఉంటారు. ఎక్కడయినా (జనులు) దైవస్మరణలో నిమగ్నమై ఉన్న సమావేశం కనిపిస్తే వీరు కూడా వారితోపాటు కూర్చుంటారు. ఒకరి రెక్కల్ని మరొకరితో కలుపుకొని (మొత్తం సమావేశాన్ని) చుట్టూర కప్పుకుంటారు. ఆ విధంగా మొదటి ఆకాశం వరకు మధ్యలోవున్న స్థలం వారితోనే నిండిపోతుంది. ప్రజలు అక్కణ్ణుంచి శెలవు తీసుకున్న తర్వాత దూతలు ఆకాశం వైపు ఎక్కిపోతారు. అప్పుడు దేవుడు వారిని అడుగుతాడు: 'మీరు ఎక్కణ్ణుంచి వస్తున్నారు?' అని. వాస్తవానికి వారు ఎక్కణ్ణుంచి వస్తున్నారో ఆయనకు బాగా తెలుసు. ఆ ప్రశ్నకు దూతలు 'మేము భువిలో వున్న నీ దాసుల దగ్గర్నుండి వస్తున్నాం. వారు నీ పవిత్రతను కొనియాడుతున్నారు. నీ గొప్పదనాన్ని చాటుతున్నారు. నీ ఏకత్వాన్ని కీర్తిస్తున్నారు.

الأرض: يُسبِّحُونَكَ، وَيُكَبِّرُونَكَ، وَيُهَلِّلُونَكَ، وَيَحْمَدُونَكَ، وَيَسْأَلُونَكَ. قالَ: وَمَاذا يَسْأَلُوني؟ قَالُوا: يَسْأَلُونَكَ جَنَّتَكَ. قالَ: وَهَلْ رَأَوْا جَنَّتي؟ قالوا: لا، أَيْ رَبِّ! قالَ: فَكَيْفَ لَوْ رَأَوْا جَنَّتي؟! قالُوا: وَيَسْتَجِيرُونَكَ. قال: وَمِمَّ يَسْتَجِيرُوني؟ قالوا: منْ نَارِكَ يَا رَبِّ!

నిన్ను స్తుతిస్తున్నారు. నిన్ను అర్థిస్తున్నారు' అని చెబుతారు. 'వారు నన్ను ఏం అర్థిస్తున్నారు?' అని అడుగుతాడు దేవుడు. 'వారు నిన్ను నీ దగ్గరున్న స్వర్గం ఇవ్వమని అడుగు తున్నారు' అని చెబుతారు దూతలు. 'వారు నా స్వర్గం చూశారా?' అని దేవుడు ప్రశ్నిస్తాడు. 'లేదు, ప్రభూ! వారు చూడలేదు' అని దూతలు జవాబు చెబుతారు. 'ఒక వేళ వారు దాన్ని చూస్తే ఏమనుకుంటారు?' అని అడుగుతాడు దేవుడు.

(తర్వాత) దూతలు, 'వారు నీ శరణు వేడుతున్నారు' అని చెబుతారు. దానికి దేవుడు 'దేన్నుండి నా శరణు వేడుతున్నారు' అని అడుగుతాడు. దానికి దూతలు సమాధానమిస్తూ, 'నీ అగ్ని నుండి' అని చెబుతారు. 'వారు నా అగ్నిని చూశారా?' అని అడుగు తాడు దేవుడు. 'లేదు, చూడలేదు' అని జవాబు చెబుతారు దూతలు. దేవుడు మళ్ళీ, 'ఒకవేళ వారు నా అగ్నిని చూస్తే ఏమనుకుంటారు?' అని అడుగు తాడు.

(తర్వాత) దూతలు, 'వారు నీ మన్నింపుని కోరుతున్నారు' అని అంటారు. అప్పుడు దేవుడు ఇలా ప్రకటిస్తాడు: "నేను వారిని మన్నించాను. వారు అడిగినది ఇచ్చేశాను. వారు దేన్నుండి

قالَ: وَهَلْ رَأَوْا نَارِي؟ قالوا: لا ، قال: فَكَيْفَ لَوْ رَأَوْا نَارِي؟! قالُوا: وَيَسْتَغْفِرُونَكَ، فَيقولُ: قَدْ غَفَرْتُ لَهُمْ، وَأَعْطَيْتُهُمْ ما سَأَلُوا، وَأَجَرْتُهُمْ مِمَّا اسْتَجَارُوا. قَال: فَيَقُولونَ: ربِّ فيهِمْ فُلانٌ عَبْدٌ خَطَّاءٌ إِنَّمَا مَرَّ، فَجَلَسَ مَعَهُمْ، فيقولُ: ولهُ غَفَرْتُ، هُمُ القَوْمُ لا يَشْقَى بِهِمْ جَلِيسُهُمْ».

శరణు కోరుకుంటున్నారో ఆ శరణు ఇచ్చేశాను.''

అది విని దూతలు, 'ప్రభూ! వారిలో ఒక పాపాత్ముడు కూడా ఉన్నాడు. నిజానికి అతను అట్నుంచి వెళ్తూవెళ్తూ అక్కడ కూర్చున్నవాడే గాని (అతను ముందు నుంచి వారివెంట లేడు) అని చెబుతారు. దానికి దేవుడు, 'నేను అతన్ని కూడా క్షమించాను. అక్కడ కూర్చున్నవారు ఎలాంటి వారంటే వారి వెంట కూర్చున్నవారు కూడా (ఆ శుభాలు) పొందకుండా ఉండరు' అని అంటాడు.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవస్మరణ జరిగే సదస్సులు, సమావేశాలు ఎంతో పుణ్యప్రదమైనవని ఈ హదీసులో చెప్పబడింది. అయితే అసలు ఆ సదస్సులు, సమావేశాల రూపురేఖలు ఎలా ఉంటాయి? అనే ప్రశ్న ఈ సందర్భంగా తలెత్తవచ్చు. అవి హదీసుల్లో వివరించబడని, ప్రజలు తమంత తాము ఓ ప్రత్యేక పంథాలో జరుపుకునే సమావేశాలు మాత్రం కావని చెప్పటంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఉదాహరణకు కొందరు 'అల్లాహు హువ' అనో, లేక 'హువ హఖ్ఖున్' అనో పఠిస్తూ కూర్చుంటారు. హదీసుల్లో ఇలా చేయాలని ఎక్కడా లేదు. మరికొందరు దీపాలు ఆర్పేసి పూనకం వచ్చినవారిలాగా ఏదో ఒక వచనం పఠిస్తూ ఊగిపోతూ ఉంటారు. దైవప్రవక్త (సల్లం) జీవితంలోగాని ఆ తర్వాత ఆయన సహచరుల విధానంలోగాని వీటికి ఎలాంటి ఆధారాలూ కన్పించవు. నిజమైన దైవస్మరణ సమావేశాలు ఏవంటే- వాటిలో స్వయం కల్పిత విధానాలుండవు. ఎవరో కొందరు తయారు చేసుకున్న వచనాలు పఠించబడవు. పైగా 'సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్' అనే వాక్యాలను సాధారణ రీతిలో పఠించాలి. ఉదా: నమాజ్ తర్వాత వెంటనే సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దులిల్లాహ్, అల్లాహు అక్బర్ అని పఠించటం, జుమానాడు మస్జిద్‌లో ఉన్నవారు దేవుణ్ణి స్మరిస్తూ ఖుర్‌ఆన్ పారాయణం చేస్తూ ఉండాలి. లేదా ధర్మ బోధనల్లో, ధార్మిక చర్చల్లో నిమగ్నులై ఉండాలి.

١٤٤٩ ـ وعنهُ وعَنْ أَبي سعيدٍ رَضِيَ اللهُ عَنْهُما قالا: قَالَ رَسُولُ الله ﷺ: «لا يَقْعُدُ قَوْمٌ يَذْكُرُونَ اللهَ إِلَّا حَفَّتْهُمُ المَلائِكَةُ، وَغَشِيَتْهُمُ الرَّحْمَةُ وَنَزَلَتْ عَلَيْهِمُ السَّكِينَةُ؛ وَذَكَرَهُمُ اللهُ فِيمنْ عِنْدَهُ» رواه مسلم.

1449. హజ్రత్ అబూసయీద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరైనా దేవుణ్ణి స్మరిస్తూ కూర్చుంటే దైవదూతలు వారిని చుట్టుముడుతారు. వారిమీద కారుణ్యం కమ్ముకుంటుంది. శాంతి (అనగా విశేషమైన దైవసహాయం) అవతరిస్తుంది. దేవుడు తన దగ్గరున్న వారి సమక్షంలో వీరిని జ్ఞాపకం చేసుకుంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٥٠ ـ وعن أَبي واقِدٍ الحارِثِ بْنِ عَوْفٍ رَضيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ بَيْنَما هُوَ جَالِسٌ في المَسْجِدِ، وَالنَّاسُ مَعَهُ، إِذ أَقْبَلَ ثَلاثَةُ نَفَرٍ، فَأَقْبَلَ اثْنَانِ إِلى رَسولِ الله ﷺ وَذَهَبَ وَاحِدٌ، فَوَقَفَا على رسولِ الله ﷺ. فَأَمَّا أَحَدُهُما فرأى فُرجَةً في الحَلْقَةِ، فَجَلَسَ فيها وأَمَّا الآخَرُ، فَجَلَسَ خَلْفَهُم، وَأَمَّا الثالثُ فَأدبَرَ ذاهِباً. فَلَمَّا فَرَغَ رسُول الله ﷺ قال: «أَلَا أُخبِرُكم عَن النَّفَرِ الثَّلاثَةِ: أَمَّا أَحَدُهم، فَأَوى إِلى الله، فَآوَاهُ اللهُ، وأَمَّا الآخرُ فَاسْتَحْيَا فاسْتحيا اللهُ مِنْهُ، وأَمَّا الآخرُ، فَأَعْرَضَ، فَأَعْرَضَ اللهُ عَنْهُ» متفقٌ عليه.

1450. హజ్రత్ అబూ వాఖిద్ హారిస్ బిన్ ఔఫ్ (రజి) కథనం: ఒక రోజు దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో ఆయన దగ్గర జనం కూడా ఉన్నారు. అంతలో ముగ్గురు వ్యక్తులు అక్కడికి వచ్చారు. వారిలో ఇద్దరు దైవప్రవక్త (సల్లం) వైపు వచ్చారు. మిగిలిన ఒకడు తిరిగి వెళ్ళిపోయాడు. ఆ ఇద్దరు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి నించున్నారు. వారిలో ఒకడికి ఆ సమావేశంలో ఖాళీ కనిపిస్తే అక్కడ కూర్చున్నాడు. రెండో వ్యక్తి అందరి కన్నా వెనుక కూర్చున్నాడు. మూడో వ్యక్తి తిరిగి వెళ్ళిపోయాడు. సమావేశం ముగిసిన తర్వాత దైవప్రవక్త (సల్లం) తన సహచరుల్ని ఉద్దేశ్యించి, "ఈ ముగ్గురి గురించి చెప్పమంటారా? వీరిలో ఒకడు దేవుని శరణుకోసం

వెతికాడు. దేవుడు అతనికి శరణు ఇచ్చాడు. రెండోవాడు బిడియపడ్డాడు, దానికి దేవుడు కూడా బిడియంగానే వ్యవహరించాడు. మూడోవాడు వైముఖ్య ధోరణికి పాల్పడ్డాడు. దాంతో దేవుడు కూడా విముఖత వహించాడు" అని వివరించారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవధ్యాన సమావేశాల్లో పాల్గొనటం వల్ల కలిగే శుభం ఈ హదీసుల్లో చెప్పబడింది. జనులను ఇబ్బంది పెట్టకుండా సర్దుబాటు చేసు కోవటంలోని శుభం కూడా వివరించబడింది. అకారణంగా ఇలాంటి ధార్మిక సమావేశాల పట్ల విముఖత చూపేవారి చర్య ఖండించబడింది.

١٤٥١ - وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضيَ اللهُ عَنْهُ قالَ: خرَجَ مُعاوِيَة رضيَ اللهُ عنهُ عَلَى حَلْقَةٍ في المَسْجِدِ، فقال: ما أَجْلَسَكُمْ؟ قالُوا: جَلَسْنَا نَذْكُرُ الله. قَالَ آللهِ ما أَجْلَسَكُم إِلَّا ذَاكَ؟ قالوا: ما أَجْلَسَنَا إِلَّا ذَاكَ، قال: أَمَا إِنِّي لم أَسْتَحْلِفْكُمْ تُهْمَةً لَكُم، وما كانَ أَحَدٌ بمَنْزِلَتِي مِنْ رسُولِ

1451. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: (ఒకరోజు) ముఆవియా (రజి) మస్జిద్‌కు వెళ్ళారు. అక్కడ కొంత మంది సమావేశమై ఉండటం చూసి, "ఏంటి విశేషం, ఇలా సమావేశమయ్యారు?" అని అడిగారు. "దైవస్మరణ కోసం సమావేశమయ్యాం" అని చెప్పారు వాళ్ళు. "దైవంసాక్షిగా చెప్పండి. మీరు సమావేశమయింది అందు కోసమేనా?" అని అడిగారా యన. అందుకు వారు "(ఔను). దాని కోసమే మేము సమావేశమయింది" అని చెప్పారు. అప్పుడు ముఆవియా ఇలా అన్నారు: నేను మీ చేత ఒట్టు వేయించానంటే, అది మీరు అబద్ధం చెబుతున్నారన్న అనుమానంతో కాదు. దైవప్రవక్త (సల్లం)కు

الله ﷺ أقلَّ عَنْهُ حَدِيثاً مِنِّي: إنَّ رَسُولَ الله ﷺ خَرَجَ عَلى حَلْقَةٍ مِن أصحابِه: فقال: «ما أجْلَسَكُمْ؟» قالوا: جَلَسْنا نَذكُرُ الله، وَنَحْمَدُهُ عَلَى ما هَدَانَا لِلإسْلام؛ وَمَنَّ بِهِ عَلَينا. قالَ: «آلله ما أجْلَسَكُمْ إلَّا ذٰاكَ» قالوا: والله! ما أجْلَسَنَا إلّا ذٰاك. قالَ: «أمَا إنِّي لَمْ أسْتَحْلِفْكُمْ تُهْمَةً لَكُمْ، ولكنَّهُ أتَانِي جِبرِيلُ فَأخْبَرَني أنَّ الله يُبَاهِي بِكُمُ المَلائِكَةَ». رواه مسلم.

నాకంటే ఎక్కువ సన్నిహితంగా ఉండి, నాకన్నా తక్కువ హదీసులు వివరించిన వారు ఎవరూ లేరు. (వినండి) ఒకసారి దైవప్రవక్త (సల్లం కూడా) తన సహచరులు కొంతమంది ఇలాగే సమావేశమై ఉంటే వారిదగ్గరకు వచ్చి, "ఏంటి విశేషం, ఇలా సమావేశమయ్యారు?" అని అడిగారు. దానికి సహచరులు, "దేవుణ్ణి స్మరించటానికి, ఆయన మాకు ఇస్లాం మార్గం చూపి మాకు మహోపకారం చేసినందుకు మేమా యన్ని స్తుతిస్తున్నాం" అని సమాధాన మిచ్చారు. దైవప్రవక్త (సల్లం) "దైవం సాక్షిగా చెప్పండి. అందు కోసమేనా మీరు సమావేశమయింది?" అని మళ్ళీ అడిగారు. దానికివారు "దైవం సాక్షి! అందుకోసమే సమావేశ మయ్యాం" అని చెప్పారు.

అప్పుడాయన ఇలా అన్నారు: నేను మీ చేత ఒట్టు వేయించుకున్నానంటే, మీరు అబద్ధం చెబుతున్నారన్న అనుమానంతో కాదు, జిబ్రయీల్ వచ్చి నాతో చెప్పారు. దేవుడు మీ గురించి తన దూతలముందు గొప్పగా చెప్పు కుంటున్నాడట. (అందుకే అసలు మీరు ఏం చేస్తున్నారో తెలుసుకుందా మని అడిగాను.) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

248వ అధ్యాయం

٢٤٨ - بَابُ الذِّكْرِ عِنْدَ الصَّبَاحِ وَالْمَسَاءِ

ఉదయం, సాయంత్రం దైవస్మరణ

قالَ اللهُ تَعالى: ﴿ وَٱذْكُر رَّبَّكَ فِى نَفْسِكَ تَضَرُّعًا وَخِيفَةً وَدُونَ ٱلْجَهْرِ مِنَ ٱلْقَوْلِ بِٱلْغُدُوِّ وَٱلْآصَالِ وَلَا تَكُن مِّنَ ٱلْغَٰفِلِينَ ﴾ [الأعراف: ٢٠٥] قال أَهْلُ اللُّغَةِ: «الآصَالُ»: جَمْعُ أَصِيلٍ، وَهُوَ مَا بَيْنَ الْعَصْرِ وَالْمَغْرِبِ. وَقال تَعالى: ﴿ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوعِ ٱلشَّمْسِ وَقَبْلَ غُرُوبِهَا ﴾ [طه: ١٣٠] وقال تعالى: ﴿ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ بِٱلْعَشِىِّ وَٱلْإِبْكَٰرِ ﴾ [غافر: ٥٥] قال أَهلُ اللُّغَةِ: «الْعَشِيُّ»: مَا بَيْنَ زَوَالِ الشَّمسِ وغُرُوبِهَا. وقال تعالى: ﴿ فِى بُيُوتٍ أَذِنَ ٱللَّهُ أَن تُرْفَعَ وَيُذْكَرَ فِيهَا ٱسْمُهُۥ يُسَبِّحُ لَهُۥ فِيهَا بِٱلْغُدُوِّ وَٱلْآصَالِ ۝ رِجَالٌ لَّا تُلْهِيهِمْ تِجَٰرَةٌ وَلَا بَيْعٌ عَن ذِكْرِ ٱللَّهِ ﴾ الآية [النور: ٣٦، ٣٧]. وقال تعالى: ﴿ إِنَّا سَخَّرْنَا ٱلْجِبَالَ مَعَهُۥ يُسَبِّحْنَ بِٱلْعَشِىِّ وَٱلْإِشْرَاقِ ﴾ [ص: ١٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ప్రవక్తా! నీ ప్రభువును ఉదయమూ, సాయంత్రమూ స్మరించు, లోలోపల వినయంతోనూ భయపడుతూనూ, మెల్లగా నోటితో కూడా. నిర్లక్ష్యం చేసే వారిలో నీవు చేరకు." *(ఆరాఫ్: 205)*

భాషావేత్తల అభిప్రాయం ప్రకారం 'ఆసాల్' అనేది అసీల్‌కు బహువచనం. అస్ర్ మరియు మగ్రిబ్ (నమాజుల) మధ్యకాలం అని దాని భావం.

మరోచోట దేవుడు ఇలా అంటున్నాడు:

"నీ ప్రభువు స్తోత్రంతోపాటు, ఆయన పవిత్రతను కొనియాడు, సూర్యుడు ఉదయించే ముందు, అస్తమించే ముందు." *(తాహా: 130)*

"ఉదయం, సాయంత్రం నీ ప్రభువుని స్తుతిస్తూ ఉండు. ఆయన పరిశుద్ధతను కొనియాడు." *(అల్ మూమిన్:55)*

భాషావేత్తల అభిప్రాయం ప్రకారం 'అషియ్యి' అంటే సూర్యుడు నెత్తి నుంచి వాలినప్పటి నుండి సూర్యాస్తమయం వరకు మధ్యకాలం అని అర్థం.

ఇంకొక చోట దేవుడు ఇలా సెలవిచ్చాడు:

(దేవుని వెలుగు వైపునకు పోయేమార్గం పొందినవారు) ఏ గృహాలను మహోన్నతం చేయటానికీ, ఏ గృహాలలో తన నామాన్ని స్మరించటానికీ అల్లాహ్ అనుమతించాడో ఆ

గృహాలలో ఉంటారు. వ్యాపారంగానీ, క్రయ విక్రయాలు గానీ, అల్లాహ్ సంస్మరణ విషయంలో ఎవరినైతే అశ్రద్ధ వహించేలా చేయవో అలాంటివారు ఉదయం, సాయంత్రం ఆయన స్తోత్రం చేస్తారు. *(నూర్: 36)*

"మేము పర్వతాలను అతనికి (దావూద్‌కు) లొంగిపోయేలా చేశాము. ఉదయం, సాయంత్రం అవి అతనితో పాటు కీర్తన చేసేవి."
(సాద్: 18)

ముఖ్యాంశాలు

పై సూక్తులన్నీ ఉదయం, సాయంత్రం దేవుణ్ణి స్తుతిస్తూ ఉండాలని ప్రోత్సహిస్తున్నాయి.

١٤٥٢ ـ وعنْ أبي هريرةَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَنْ قالَ حِينَ يُصْبِحُ وحِينَ يُمسِي: سُبْحَانَ اللهِ وَبِحَمدِهِ مِائَةَ مَرَّةٍ، لَم يَأْتِ أَحَدٌ يَوْمَ القِيَامَةِ بِأفضَلَ مِمَّا جَاءَ بِه، إلَّا أَحَدٌ قال مِثلَ مَا قالَ أَوْ زَادَ» رواهُ مسلم.

1452. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే ఉదయం మరియు సాయంత్రం వందసార్లు 'సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ' అని పఠిస్తారో, ప్రళయదినాన (దేవుని సన్నిధికి) వచ్చేవారిలో వారి కంటే గొప్పవారు మరెవరూ ఉండరు. వారిలాగా లేక అంతకంటే ఎక్కువ సార్లు పఠించినవారు తప్ప. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٥٣ ـ وعنهُ قالَ: جاءَ رجُلٌ إلى النَّبيِّ ﷺ فَقالَ: يارسُولَ اللهِ! مَالَقِيتُ مِنْ عَقْرَبٍ لَدَغَتني البَارِحَةَ! قال: «أمَا لَو قُلتَ

1453. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "దైవప్రవక్తా! నిన్న రాత్రి నాకు తేలు కుట్టటంతో ఎంత నొప్పయిందను కున్నారూ?" అన్నాడు. ఆ మాట విని ఆయన, 'నువ్వు సాయంత్రంపూట

حِينَ أَمْسَيتَ: أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ لم تَضُرَّكَ». رواه مسلم.

'అవూజు బికలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్' అని పఠించి వుంటే నీకు తేలు కుట్టేది కాదు' అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కలిమాత్ అంటే దైవవాక్కు, దేవుని నిర్ణయాలు అని అర్థం. తామ్మాత్ అంటే ఎలాంటి లోపాలూ, దోషాలూ లేనివని భావం. స్థూలంగా హదీసులో పేర్కొనబడిన వచనానికి 'సృష్టిరాశుల కీడు నుండి నేను తిరుగులేని దేవుని నిర్ణయాల శరణు వేడుతున్నాను' అని భావం. బాధ కలిగించే జంతువుల నుండి, మానవుల నుండి రక్షణ పొందటానికి ఇది ఎంతో శ్రేష్ఠమైన ప్రార్థన.

١٤٥٤ ـ وعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ، أَنَّهُ كان يقولُ إِذَا أَصْبَحَ: «اللَّهُمَّ بِكَ أَصْبَحْنَا، وَبِكَ أَمْسَيْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوتُ، وَإِلَيْكَ النُّشُورُ» وإِذَا أَمْسَى قال: «اللَّهُمَّ بِكَ أَمْسَيْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوتُ، وَإِلَيْكَ النُّشُورُ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن.

1454. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తెల్లవార్లు (నిద్ర లేచినప్పుడు) "దేవా! నీ కృపతోనే మేము తెల్లవార్చాము. నీ కృపతోనే సాయంత్రం వరకూ ఉంటాం. నీ శక్తి వల్లనే మేము బ్రతికివున్నాం. నీ శక్తితోనే మరణిస్తాం. తిరిగి లేపబడిన తర్వాత మేమంతా నీ వద్దకే మరలి రావలసి ఉంది" అని ప్రార్థించేవారు. సాయంత్ర మయినప్పుడు ఈ విధంగా ప్రార్థించే వారు: "ఓ అల్లాహ్! నీ కృపతోనే మేము సాయంత్రం వరకూ ఉన్నాం. నీ శక్తితోనే జీవించి ఉన్నాం. తిరిగి నీ శక్తితోనే మరణిస్తాం. తిరిగి లేపబడిన తరువాత మేమంతా నీ వద్దకే మరలి రావలసి ఉన్నది." (అబూదావూద్, తిర్మిజీ, హసన్)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

١٤٥٥ ـ وعنه أنَّ أبا بكرٍ الصِّدِّيقَ، رضيَ اللهُ عنهُ قال: يارَسُولَ اللهِ! مُرْنِي بِكَلِمَاتٍ أَقُولُهُنَّ إِذَا أَصْبَحْتُ وإِذَا أَمْسَيتُ، قال: «قُلِ: اللَّهُمَّ فَاطِرَ السَّمٰواتِ وَالأرضِ عَالِمَ الغَيْبِ وَالشَّهَادَةِ، رَبَّ كُلِّ شَيءٍ وَمَلِيكَهُ. أشهَدُ أن لَا إلهَ إلَّا أنتَ، أعُوذُ بِكَ منْ شَرِّ نَفسي وَشَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ» قال: «قُلْها إذا أصْبَحْتَ، وَإذا أَمْسَيْتَ، وإذا أخذْتَ مَضْجعَكَ» رواه أبو داود والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

1455. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం ఒకసారి అబూబక్ర్ (రజి) (దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ), "దైవప్రవక్తా! నేను ఉదయం, సాయంత్రం చేసుకోవటానికి నాకో ప్రార్థన ఉపదేశించండి" అని అడిగారు. అందుకాయన, "ఈ విధంగా ప్రార్థించండి. ఉదయం, సాయంత్రం, ఇంకా నిద్రపోవటానికి పడక మీదకు చేరుకున్నప్పుడు కూడా మీరు ఈ ప్రార్థన చేయవచ్చు" అని అన్నారు.

"ఓ అల్లాహ్! భూమ్యాకాశాల నిర్మాతా! గోచరాగోచరాల జ్ఞానీ! సర్వసృష్టికి యజమాని అయిన ప్రభువా! నీవు తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నేను నా మనసులో జనించే కీడు నుండి, షైతాన్ కీడు నుండి, అతను ప్రేరేపించే షిర్క్ నుండి నీ శరణు వేడుకుంటున్నాను."
(అబూదావూద్, తిర్మిజీ, హనన్, సహీహ్)

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

١٤٥٦ ـ وعَنِ ابْنِ مَسْعُودٍ رضي اللهُ عنهُ قالَ: كانَ نَبيُّ اللهِ ﷺ إذَا أمْسَى قال: «أَمْسَيْنَا وأمْسَى المُلْكُ للهِ، والحَمْدُ للهِ، لَا إلهَ إلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ» قالَ

1456. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) సాయంత్రం పూట ఈ విధంగా ప్రార్థించేవారు: మేము సాయంత్రం వరకూ (బ్రతికి) ఉన్నాం. ఇప్పుడు కూడా సామ్రాజ్యాధి

الراوي: أُرَاهُ قال فيهنَّ: «لهُ المُلكُ وَلَه الحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيءٍ قَدِيرٌ، رَبِّ أَسْأَلُكَ خَيْرَ مَا في هذِهِ اللَّيلةِ، وَخَيْرَ مَا بَعْدَهَا، وأَعُوذُ بِكَ منْ شَرِّ مَا في هذِهِ اللَّيْلَةِ وَشَرِّ ما بَعْدَهَا، رَبِّ أَعُوذُ بِكَ منَ الكَسَلِ، وسُوءِ الكِبَرِ، ربِّ أعوذُ بِكَ منْ عَذَابٍ في النَّار، وَعَذَابٍ في القَبرِ» وَإِذَا أَصْبحَ قال ذلكَ أيضاً: «أَصْبَحْنَا وَأَصْبَحَ المُلْك للهِ» رواه مسلم.

కారం దేవునిదే. స్తోత్రాలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు సహవర్తులు ఎవరూ లేరు.

(హదీసు ఉల్లేఖకులు ఇలా అంటున్నారు:) తర్వాతి వచనాలను కూడా పై వచనాలతో కలిపి చదవమని దైవప్రవక్త (సల్లం) ఆజ్ఞాపించినట్టు గుర్తు. "సామ్రాజ్యాధికారం ఆయనదే. స్తోత్రం ఆయనకే చెల్లుతుంది. ఆయన అన్నిటిపై అధికారం కలవాడు. ప్రభూ! నేను నిన్ను ఈ రాత్రిలో వున్న మేలును, దీని తర్వాత వచ్చే మేలును అర్థిస్తున్నాను. ఇందులోని కీడు నుండి, దీని తర్వాత వచ్చేదాని కీడు నుండి నీ శరణు వేడుతున్నాను. ప్రభూ! సోమరితనం నుండి, వృద్ధాప్య బాధల నుండి నీ శరణు వేడుతున్నాను. ఇంకా నరకాగ్నిలో ఉండే శిక్ష నుండి, సమాధిలో ఉండే శిక్ష నుండి నీ శరణు వేడుతున్నాను."

సాయంత్రం పూట కూడా ఆయన ఇలాగే ప్రార్థించేవారు. (అయితే ఉదయపు ప్రార్థనలో 'అమ్‌సైనా' అనే చోట) 'అస్‌బహ్‌నా వ అస్‌బహల్ ముల్కు లిల్లాహ్' (మేము తెల్లవార్చాం. ఇప్పటికీ సామ్రాజ్యాధికారం అల్లాహ్‌దే) అని పఠించేవారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ వచనాలను ఉదయం, సాయంత్రం, పడుకునేటప్పుడు, తిరిగి నిద్రలేచేటప్పుడు పఠిస్తూ ఉండటం అభిలషణీయం. దానివల్ల అల్లాహ్ మాత్రమే ప్రభువు, ఆరాధ్య దేవుడన్న సంగతి నిత్యం గుర్తుంటుంది. అంతేగాకుండా దేవుని నుండి శ్రేయోశుభాలనూ, ఇహపరాల్లో తమకు నష్టం కలిగించే వాటి నుండి ఆయన శరణునూ వేడుకున్నట్లవుతుంది. ఒక మనిషికి నిత్యం వాటి అవసరం ఉంటుంది.

١٤٥٧ ـ وعنْ عبدِ اللهِ بنِ خُبَيْبٍ ـ بضَمِّ الْخَاءِ الْمُعْجَمَةِ ـ رضيَ اللهُ عَنْهُ قالَ: قالَ لي رَسُولُ اللهِ ﷺ: «اقْرَأْ: قُلْ هُوَ اللهُ أَحَدٌ، والْمُعَوِّذَتَيْن حِينَ تُمْسِي وَحِينَ تُصْبِحُ، ثَلَاثَ مَرَّاتٍ تَكْفِيكَ مِنْ كلِّ شَيْءٍ» رواهُ أبو داود والترمذي وقال: حديثٌ حسن صحيح.

1457. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖుబైబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు "ఉదయం, సాయంత్రం మూడేసిసార్లు 'ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్' సూరాలు పఠించు. ప్రతి వస్తువు కీడు నుండి కాపాడుకోవటానికి వాటిని పఠిస్తే చాలు" అని ఉపదేశించారు. *(అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)*

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ మూడు సూరాలనూ పూర్తిగా పఠించాలని భావం. ప్రతి సూరాను మూడేసి సార్లు పఠించాలి. వీటిని పఠిస్తే ఇతర దుఆలు పఠించకపోయినా ఫర్వాలేదు. వీటి పఠనం మూలంగా దేవుడు మానవుల్ని బాధాకరమైన జంతువుల బారి నుండి రక్షిస్తాడు. దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట పడకమీద వాలిన తర్వాత ఈ సూరాలు పఠించుకొని చేతుల మీద ఊది, ఆ చేతులతో వీలైనంత వరకు మొత్తం శరీరాన్ని స్పృశించుకునేవారని ఇతర హదీసుల ద్వారా బోధపడుతోంది.

١٤٥٨ ـ وعنْ عُثْمَانَ بْنِ عَفانَ رضيَ اللهُ عنهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ عَبْدٍ يَقُولُ في صَبَاحِ كلِّ يَوْمٍ وَمَسَاءِ كلِّ لَيْلَةٍ: بِسْمِ اللهِ الَّذي لَا يَضُرُّ مَعَ اسْمِهِ

1458. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రతి రోజూ ఉదయంపూట, ప్రతి రాత్రికి ముందు సాయంత్రం పూట మూడు

شَيءٌ في الأرضِ وَلا في السماءِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ، ثَلاثَ مَرَّاتٍ، إلَّا لَمْ يَضُرَّهُ شَيءٌ» رواه أبو داود والتِّرمذي وقال: حديث حسن صحيح.

సార్లు 'బిస్మిల్లాహిల్లజీ లా యజుర్రు మఅ ఇస్మిహీ షైవున్ ఫిల్ అర్జి వలా ఫిస్సమాయి వహువస్సమీవుల్ అలీమ్' అని పఠించేవారికి ఏ వస్తువూ నష్టం కలిగించజాలదు. (అబూదావూద్, తిర్మిజీ- హసన్, సహీహ్)

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన ప్రార్థనా వచనాలకు భావం ఇది: 'నేను ప్రతి వస్తువు కీడు నుండి దైవనామ శరణు వేడుతున్నాను. ఆయనకు ప్రతి వస్తువు గురించీ తెలుసు. ప్రతి ఒక్కరి విన్నపాలను ఆలకించేవాడూ ఆయనే. తాను స్వయంగా నష్టం కలిగించదలిస్తే తప్ప ఆయన రక్షణలో ఉన్నవారికి ఎవరూ నష్టం కలిగించలేరు. కనుక అన్నిరకాల కీడుల నుండి - అవి మనుషులు, జంతువుల నుండి కలిగేవయినా లేక జిన్నులు షైతానుల నుండి కలిగేవయినా- వాటన్నిటి నుండి ఆ మహిమాన్వితుని పేరు తీసుకునే శరణు వేడటం జరుగుతుంది.

ఈ అధ్యాయంలో ప్రస్తావించబడిన ప్రార్థనల్ని ప్రతి ముస్లిం ఉదయం సాయంత్రం ఆనవాయితీగా పఠిస్తూ ఉండాలి. మనుషులు తమకు తాముగా కల్పించుకునే ప్రార్థనలు, దైవస్మరణరీతుల కన్నా ఇవి ఎంతో మెరుగయినవి, శుభవంతమైనవి, మోక్షదాయకమైనవి.

249వ అధ్యాయం

٢٤٩ ـ بَابُ مَا يَقُولُهُ عِنْدَ النَّوْمِ

నిద్రపోయేటప్పుడు చేసే ప్రార్థనలు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّ فِي خَلْقِ السَّمَوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ لَآيَاتٍ لِأُولِي الْأَلْبَابِ ۝ الَّذِينَ يَذْكُرُونَ اللَّهَ قِيَامًا وَقُعُودًا وَعَلَى جُنُوبِهِمْ وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمَوَاتِ وَالْأَرْضِ﴾ [آل عمران: ١٩٠، ١٩١].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

భూమి ఆకాశాల సృష్టిలో, రేయింబవళ్ళు ఒకదాని తర్వాత ఒకటి రావడంలో, నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా అన్నివేళలా అల్లాహ్‌ను స్మరించేవారున్నూ, భూమి ఆకాశాల నిర్మాణం గురించి చింతన చేసేవారున్నూ అయిన వివేకవంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి. *(ఆలి ఇమ్రాన్: 190-191)*

١٤٥٩ ـ وعَنْ حُذيفةَ وأبي ذرٍّ رضي اللهُ عَنهما أنَّ رسُولَ اللهِ ﷺ كانَ إذَا أوَى إلى فِرَاشِهِ قالَ: «باسْمِكَ اللَّهُمَّ أحْيَا وَأمُوتُ» رواه البخاري.

1459. హుజైఫా మరియు అబూ జర్ (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) పడకపై (నిద్రపోవటానికి) మేను వాల్చినప్పుడు, "దేవా! నీ పేరుతోనే నేను బతుకు తున్నాను, మరణిస్తున్నాను" అని అనేవారు. *(బుఖారీ)*

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'నిద్రపోయేటప్పుడు ఏమనాలి?' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. ప్రతి మనిషి రాత్రిపూట నిద్రపోయి ఉదయాన్నే నిద్రలేస్తుంటాడు. నిజానికి నిద్రపోవటం ఒకరకంగా మరణం లాంటిది. మేల్కొనటం జీవితం లాంటిది. జీవితం, మరణం- ఈ రెండూ దేవుని అధీనంలోనే ఉన్నాయి. ఈ హదీసులో ఆ భావాన్నే బలపరచటం జరిగింది. మనిషి ప్రతి రాత్రీ ఈ దుఆను నెమరువేసుకుంటూ ఉంటే అతనికి తన జీవితం దేవుడు ప్రసాదించినదనీ, ఆయన ఇష్టాయిష్టాల మీదే తను జీవిస్తున్నాడనీ, ఆయన ఎప్పుడు తలచుకుంటే అప్పుడు తన జీవిత దీపం ఆరిపోతుందనీ, కనుక దేవుడు అరువిచ్చిన జీవితాన్ని ఆయన అభీష్టానికి అనుగుణంగా గడపాలనీ, ఆయన పట్ల అవిధేయతకు పాల్పడకూడదనే విషయాలు ఎల్లప్పుడూ గుర్తుంటాయి.

١٤٦٠ ـ وعَنْ عليٍّ رضيَ اللهُ عَنْهُ أنَّ رَسُولَ اللهِ ﷺ قالَ لـه وَلِفَاطِمةَ، رَضِيَ اللهُ عنهما: «إذَا أوَيْتُمَا إلَى فِراشِكُمَا ـ أوْ: إذَا أخَذْتُمَا مَضَاجِعَكُما ـ فَكَبِّرَا ثَلاثاً وَثَلاثِينَ، وَسَبِّحَا ثَلاثاً وَثَلاثِين، وَاحْمَدا ثَلاثاً وثَلاثِين» وفي روايةٍ: التَّسْبِيحُ أربعاً وَثَلاثِين. وفي رِوايةٍ: التكبيرُ أربَعاً وَثَلاثِينَ. متفقٌ عليه.

1460. హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనకూ మరియు ఫాతిమా (రజిఅన్‌హా) కు ఇలా ఉపదేశించారు: మీరు మీ పడకలపై మేను వాల్చినప్పుడు '33 సార్లు అల్లాహుఅక్బర్' అనీ, '33సార్లు సుబ్‌హానల్లాహ్' అనీ, '33సార్లు అల్ హమ్దులిల్లాహ్' అనీ అనాలి.
మరొక ఉల్లేఖనంలో సుబ్‌హానల్లాహ్ 34 సార్లు చెప్పాలి అని ఉంది. ఇంకొక ఉల్లేఖనంలో 'అల్లాహు అక్బర్ ముప్పై నాలుగు సార్లు చెప్పాలి' అని ఉంది.
(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నఫఖాత్, దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన వచనాలు మూడింటినీ కలిపి వందసార్లు పఠించాలని విభిన్న హదీసుల సారాంశం బోధపరుస్తోంది. ఒక్కొక్క వచనాన్ని ముప్పైమూడు సార్లు పఠించి చివరగా మూడవ వచనాన్ని ముప్పై నాలుగుసార్లు పఠించాలి. మూడింటికీ సంబంధించి ముప్పైనాలుగు సార్లు పఠించాలనే ఆదేశముంది కనుక సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దు లిల్లాహ్, అల్లాహు అక్బర్ వీటిలో దేన్నయినా ముప్పై నాలుగుసార్లు పఠించవచ్చు. గ్రంథకర్త ఇమామ్ నవవీ రెండు ఉల్లేఖనాల్ని ఇక్కడ పొందుపరచారు. పోతే నసాయి గ్రంథంలో అల్‌హమ్దులిల్లాహ్ ముప్పై నాలుగుసార్లు పఠించాలని ఉంది. ఈ విధంగా 34 సార్లు అనేమాట మూడింటికీ వర్తిస్తుంది. వాటిలో దేన్నయినా ముప్పైనాలుగు సార్లు పఠించవచ్చు. ఈ తస్బీహ్ వచనాలను ఈ సంఖ్య ప్రకారమే ప్రతి ఫర్జ్ నమాజు తర్వాత కూడా పఠించాలని హదీసుల్లో ఆదేశించబడింది.

١٤٦١ ـ وعن أبي هُريرةَ، رَضِي الله عنهُ قالَ: قالَ رسولُ الله ﷺ: «إذا أوَى أحَدُكُم إلَى فِرَاشِهِ، فَلْيَنْفُض فِرَاشَهُ بِداخِلَةِ إزَارِهِ فإنَّهُ لَا يَدْرِي مَا خَلَفَهُ عَلَيْهِ،

1461. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు లేనప్పుడు మీ పడకల మీద ఏమొచ్చి చేరిందో

ثُمَّ يَقُولُ: بِاسْمِكَ رَبِّي وَضَعْتُ جَنْبِي، وَبِكَ أَرْفَعُهُ؛ إِنْ أَمْسَكْتَ نَفْسِي فَارْحَمْهَا، وَإِنْ أَرْسَلْتَهَا، فَاحْفَظْهَا بِمَا تَحْفَظُ بِهِ عِبَادَكَ الصَّالِحِينَ» متفقٌ عليه.

మీకు తెలియదు. కనుక మీలో ఎవరయినా (నిద్రపోవటానికి) పడక మీద మేను వాల్చినప్పుడు ముందుగా తన లుంగీ లోపలి భాగంతో సహా పడకను దులుపుకోవాలి. ఆ తర్వాత ఈ విధంగా ప్రార్థించాలి:
"ప్రభూ! నేను నీ పేరుతోనే (పడక మీద) మేను వాల్చాను. తిరిగి నీ పేరుతోనే దాన్ని లేపుతాను. (ఈ నిద్రలో గనక) నీవు నా ఆత్మను ఆపుకుంటే దాన్ని కరుణించు. ఒకవేళ విడిచిపెట్టి నట్లయితే నీవు దాన్ని నీ పుణ్యదాసుల్ని ఎలా కాపాడుతావో అలా కాపాడు."
(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఒక ముఖ్య విషయం బోధించబడింది, అదేమిటంటే, మనం లేనప్పుడు హానికరమైన పురుగులేవయినా మన పడకల మీద దుప్పట్లలో దాక్కొని ఉండవచ్చు. కనుక దుప్పట్లను దులుపుకోకుండా పడుకోవటం వల్ల హానికరమైన పురుగులు మనల్ని కుట్టే ప్రమాదముంటుంది. కనుక మనం నిద్రపోదలచుకున్నప్పుడు ముందుగా మంచాన్ని, దుప్పట్లను ఒకటికి రెండుసార్లు దులుపుకోవాలి. తర్వాత పైన పేర్కొనబడిన దుఆ కూడా పఠించాలి. దాంతో మనిషి దేవుని రక్షణ పరిధిలోకి వచ్చేస్తాడు.

١٤٦٢ ـ وعَن عائشةَ، رضيَ اللهُ عَنها، أَنَّ رسولَ اللهِ ﷺ، كان إذا أَخَذَ مَضْجَعَهُ نَفَثَ في يَدَيْهِ، وَقَرَأَ بِالْمُعَوِّذاتِ وَمَسَحَ بِهِمَا جَسَدَهُ. متفقٌ عليه. وفي

1462. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) (నిద్ర పోవటానికి) పడకమీదకు వెళ్ళినప్పుడు అరచేతుల్లో ఊదుకునేవారు. ముఅవ్వజాత్‌లు పఠించి అరచేతులతో శరీరాన్ని స్పృశించుకునేవారు. *(బుఖారీ-ముస్లిం)*

బుఖారీ-ముస్లింలలోని వేరొక ఉల్లేఖ

رواية لَهما: أَنَّ النَّبِيَّ ﷺ، كَانَ إِذَا أَوَى إِلى فِرَاشِهِ كُلَّ لَيْلَةٍ جَمَعَ كَفَّيْهِ، ثُمَّ نَفَثَ فيهما فَقَرَأَ فِيهِمَا: قُلْ هُوَ اللهُ أَحَدٌ، وقُلْ أَعُوذُ بِرَبِّ الفَلَقِ، وَقُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ، ثُمَّ مَسَحَ بِهِما ما اسْتطاعَ مِن جَسَدِهِ، يَبْدَأُ بِهِمَا عَلَى رَأْسِهِ وَوَجهِهِ، وَمَا أقبلَ مِنْ جَسَدِهِ، يَفْعَلُ ذلكَ ثَلاثَ مَرَّاتٍ. متفقٌ عَلَيهِ. قالَ أَهلُ اللُّغَةِ: «النَّفْثُ»: نَفْخٌ لَطِيفٌ بِلاَ رِيْقٍ.

నంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ప్రతిరోజూ రాత్రి (నిద్రపోవటానికి) పడకమీదకు చేరుకున్నప్పుడు అర చేతులు కలిపి అందులో ఊదే వారు. తర్వాత అరచేతుల్లోనే ఖుల్ హువల్లాహు అహద్ సూరా, ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్ సూరా, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్ సూరాలు పఠించి వాటితో వీలైనంతవరకు శరీరాన్ని స్పృశించుకునేవారు. ముందు తల, ముఖం, శరీర ఉదరభాగం నుండి స్పృశించటం మొదలుపెట్టేవారు. ఈ విధంగా మూడుసార్లు చేసేవారు.

(బుఖారీ-ముస్లిం)

భాషావేత్తల అభిప్రాయం ప్రకారం 'నఫ్‌సున్' అంటే ఉమ్మిరాకుండా మెల్లిగా ఊదటం అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన మూడు సూరాలను 'ముఅవ్వజాత్' అని పిలుస్తారు. వీటి ద్వారా దేవుని శరణువేడుకోవటం జరుగుతుంది. పోతే ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్ మరియు ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్ రెండు సూరాలను కలిపి ముఅవ్వజతైన్ అని అంటారు. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే నిద్రపోయేటప్పుడు ఈ మూడు సూరాలనూ పఠించి నిద్రపోవాలి. అలా చేస్తే ఒకవైపు దైవప్రవక్త సంప్రదాయాన్ని ఆచరించినట్లవుతుంది. మరోవైపు దేవుని శరణు కూడా లభిస్తుంది.

١٤٦٣ - وَعَنِ البَرَاءِ بنِ عَازِبٍ، رَضِيَ اللهُ عَنْهمَا قَالَ: قالَ لي رَسولُ اللهِ ﷺ: «إِذا أَتيتَ مَضْجَعَكَ فَتَوَضَّأْ

1463. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఇలా ఉపదేశించారు: (నిద్రపోవటానికి) పడకమీదికి వెళ్ళాలనుకున్నప్పుడు

وضُوءَكَ لِلصَّلاةِ، ثُمَّ اضطَجِعْ عَلى شِقِّكَ الأيمَنِ، وَقُلِ: اللَّهُمَّ أسْلَمْتُ نَفسِي إلَيكَ، وَفَوَّضتُ أمْرِي إلَيْكَ، وَألجَأْتُ ظَهرِي إلَيْكَ، رَغبَةً ورهْبَةً إلَيكَ، لا مَلجَأ ولا مَنجى مِنْكَ إلَّا إلَيْكَ، آمنتُ بِكِتَابِكَ الذِي أنزلْتَ، وَبِنَبِيِّكَ الذِي أرسَلْتَ، فإنْ مِتَّ مِتَّ على الفِطرةِ، واجْعَلْهُنَّ آخِرَ ما تَقُولُ» مُتَّفَقٌ عليهِ.

నమాజుకు మాదిరిగా వుజూ చేసుకో. తర్వాత (పడకమీద) కుడి ప్రక్కకు తిరిగి పడుకొని ఈ విధంగా వేడుకో: "ఓ అల్లాహ్! నేను నా స్వయాన్ని నీకు సమర్పించుకున్నాను. నా ముఖాన్ని నీ వైపుకు తిప్పుకున్నాను. నా వ్యవహారాన్ని నీకు అప్పగించాను. నీ కారుణ్యాన్ని కోరుకుంటూ, నీ ఆగ్రహానికి భయపడుతూ నా వీపును నీ వైపుకు ఆనించాను. నీవు ఆశ్రయమిస్తే తప్ప మరెక్కడా ఆశ్రయం లేదు. నీవు రక్షణ కల్పిస్తే తప్ప రక్షణ పొందటానికి మరో చోటు లేదు. నీవు అవతరింపజేసిన గ్రంథాన్ని నేను విశ్వసించాను. నీవు పంపిన ప్రవక్తను నమ్మాను."

నీవు ఈ వచనాలు పఠించి నిద్రపోయినప్పుడు రాత్రికి రాత్రే నీకు మరణం సంభవించినట్లయితే నీవు సహజత్వం (ఇస్లాం ధర్మం)పై మరణించినట్లుగా పరిగణించబడతావు. (ఇంకో విషయం గుర్తుంచుకో) 'ఈ వచనాలు నీ ఆఖరి వచనాలు కావాలి (ఆ తర్వాత ప్రాపంచికమైన మాటలేవీ మాట్లాడకూడదు).'

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు (మొదటి సంపుటిలోని) 'నమ్మకం, దేవుని మీద భారం మోపటం' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. నిద్రపోయేటప్పుడు వుజూ చేసుకొని పడుకోవాలనీ, పైన పేర్కొనబడిన దుఆ పఠించిన తర్వాత ఇతర ప్రాపంచికమైన మాటలేవీ మాట్లాడరాదని ఈ హదీసు మనకు బోధిస్తోంది.

١٤٦٤ ـ وَعَنْ أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إذا أَوَى إلى فِرَاشِهِ قَالَ: «الحَمْدُ للهِ الَّذي أَطْعَمَنَا وسَقَانَا؛ وكفَانَا وآوانَا، فَكَمْ مِمَّنْ لاكافيَ لَهُ وَلامُؤْوِيَ» رواهُ مسلمٌ.

1464. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) పడక మీదకెళ్ళి నప్పుడు ఇలా అనేవారు: అల్లాహ్ మాకు తినిపించాడు, త్రాపించాడు, తమకు తోడు-నీడ లేనివారు (ఈ ప్రపంచంలో) చాలామంది ఉన్నారు. మాకు మాత్రం దేవుడే తోడునీడగా నిలిచాడు. అందుకు మేమాయన్ని స్తుతిస్తున్నాం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٦٥ ـ وَعَنْ حُذَيْفَةَ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ، كَانَ إذا أَرَادَ أَنْ يَرْقُدَ، وَضَعَ يَدَهُ اليُمنَى تَحتَ خَدِّهِ، ثمَّ يَقُولُ: «اللَّهمَّ قِني عَذَابَكَ يَوْمَ تَبْعَثُ عِبَادَكَ» رَوَاهُ التِّرمِذيُّ وقالَ: حَديثٌ حَسَنٌ. وَرَوَاهُ أبو داودَ مِنْ روَايَةِ حَفْصَةَ، رَضِيَ اللهُ عَنْها؛ وَفِيهِ أَنَّهُ كَانَ يَقُولهُ ثَلاثَ مَرَّاتٍ.

1465. హజ్రత్ హుజైఫా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నిద్ర పోదలచుకున్నప్పుడు కుడిచేతిని (కుడి) చెంప క్రింద పెట్టుకొని ఇలా వేడుకునేవారు: "ఓ అల్లాహ్! నీవు నీ దాసుల్ని తిరిగి (బతికించి) లేపేరోజున నన్ను నీ శిక్ష నుండి కాపాడు." తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్‌గా పేర్కొన్నారు.

అబూదావూద్ ఈ హదీసుని హఫ్సా (రజి.అన్‌హా) ఆధారంగా వెలికి తీశారు. అందులో 'దైవప్రవక్త (సల్లం), పై విధంగా వేడుకునేవారు' అని ఉంది.

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు - సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి దైవశిక్ష పట్ల నిర్భయుడై పోకూడదనీ, నిత్యం దాన్నుండి శరణుకోరుతూ ఉండాలనీ, పైగా దేవుని ప్రసన్నత కోసం మంచిపనులు చేస్తూ ఉండాలనీ, అప్పుడే ప్రళయం నాడు దైవశిక్ష నుండి సురక్షితంగా ఉండటానికి వీలవుతుందని ఈ హదీసు పరోక్షంగా హెచ్చరిస్తోంది.

١٦ - كِتَابُ الدَّعَوَاتِ

16. ప్రార్థనల ప్రకరణం

250వ అధ్యాయం

٢٥٠ - باب فضل الدعاء

ప్రార్థన విశిష్టత

قَالَ اللهُ تَعَالَى: ﴿وَقَالَ رَبُّكُمُ ٱدْعُونِيٓ أَسْتَجِبْ لَكُمْ﴾ [غافر: ٦٠]. وَقَالَ تَعَالَى: ﴿ٱدْعُوا رَبَّكُمْ تَضَرُّعًا وَخُفْيَةً إِنَّهُۥ لَا يُحِبُّ ٱلْمُعْتَدِينَ﴾ [الأعراف: ٥٥]. وَقَالَ تَعَالَى: ﴿وَإِذَا سَأَلَكَ عِبَادِى عَنِّى فَإِنِّى قَرِيبٌ أُجِيبُ دَعْوَةَ ٱلدَّاعِ إِذَا دَعَانِ﴾ الآية [البقرة: ١٨٦]. وَقَالَ تَعَالَى: ﴿أَمَّن يُجِيبُ ٱلْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ ٱلسُّوٓءَ﴾ الآية [النمل: ٦٢].

దివ్యఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది:

"నీ ప్రభువు ఇలా అంటున్నాడు: నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను." *(మోమిన్: 60)*

"మీ ప్రభువును వేడుకోండి, విలపిస్తూనూ, గోప్యంగానూ, నిశ్చయంగా ఆయన మితిమీరి మెలిగేవారిని ప్రేమించడు." *(ఆరాఫ్: 55)*

"నా దాసులు నన్ను గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపుని వింటాను, సమాధానం పలుకుతాను అనీ, (ఓ ప్రవక్తా!) నీవు వారికి తెలుపు." *(బఖర: 186)*

"కలత చెందినవాడు మొరపెట్టు కున్నప్పుడు అతని మొరను ఆలకించి అతని బాధను తొలగించేవాడు ఎవడు?" *(నమ్ల్: 62)*

ముఖ్యాంశాలు

ప్రార్థన (దుఆ) కూడా ఒక రకమైన ఆరాధనే. పైగా ఆరాధనకు ప్రాణం, సారం ప్రార్థనే. కనుక ఆ ప్రార్థన కూడా అల్లాహ్‌కే అంకితం కావాలి. అంటే అల్లాహ్‌ను మాత్రమే ప్రార్థించాలి.

పైన పేర్కొనబడిన ఖుర్ఆన్ సూక్తుల్లో ఈ విషయమే నొక్కి వక్కాణించబడింది. ప్రార్థనల్ని అంగీకరించేవాడు దేవుడు ఒక్కడేననీ, మనం ఆయన్ని మాత్రమే ప్రార్థించాలనీ, వేరితరుల్ని ప్రార్థిస్తే వారిని ఆరాధించినట్లవుతుందనీ, అది షిర్క్ (బహు దైవారాధన)కు దారితీస్తుందని పైసూక్తులు ప్రబోధిస్తున్నాయి. మరో విషయం ఏమిటంటే బాధితుల మొరలను ఆలకించలేని, వారి మాటలను సయితం వినలేని విగ్రహాలు, చనిపోయిన పుణ్యాత్ములు వారికి ఏం సహాయం చేస్తారు? అందుకని ఆరాధనలో అంతర్భాగమైన 'దుఆ' (ప్రార్థన) ను కూడా అల్లాహ్‌కే అంకితం చేసుకోవాలి.

١٤٦٦ - وَعَنِ النُّعْمانِ بْنِ بَشيرٍ، رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبيِّ ﷺ، قَالَ: «الدُّعَاءُ هوَ العِبَادَةُ». رَوَاهُ أَبو دَاودَ، والترمذيُّ، وَقَالَ: حديثٌ حَسَنٌ صَحيحٌ.

1466. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: 'దుఆ (ప్రార్థన) కూడా ఆరాధనే.' (అబూదావూద్, తిర్మిజీ- తిర్మిజీ దీనిని హసన్, సహీహ్ కోవకు చెందినదిగా పేర్కొన్నారు.)

(సుననె అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

అసలు 'ప్రార్థన' అంటే ఏమిటి? తమ బలహీనతను, నిస్సహాయతను వ్యక్తపరచటమే కదా! అరాధన అన్నా కూడా అదే భావం వస్తుంది. దేవుని శక్తిసామర్థ్యాల ముందు తమ బలహీనతను, నిస్సహాయతను వెలిబుచ్చటం తమల్ని తాము అల్పులుగా, అధములుగా భావించుకోవటం ఆరాధనకు ప్రాణం. అందుకే ప్రార్థన కూడా ఆరాధనేనని చెప్పబడింది. ఆరాధన దేవుని హక్కు. ఆయన్ని తప్ప ఇతరుల్ని ఆరాధించకూడదు. అలాగే ప్రార్థన కూడా దేవుని హక్కే. కనుక ఆయన్ని తప్ప ఇతరుల్ని ప్రార్థించరాదు.

١٤٦٧ - وَعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يَسْتَحِبُّ الجَوامِعَ مِنَ الدُّعَاءِ، وَيَدَعُ مَا سِوَى ذلكَ. رَوَاهُ أبو دَاودَ بِإِسْنادٍ جَيِّدٍ.

1467. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సమగ్రమైన ప్రార్థనల్ని యిష్టపడేవారు. అవి మినహా ఇతర ప్రార్థనల్ని వదలి పెట్టేవారు. (అబూదావూద్ ఈ హదీసుని మంచి ఆధారాలతో వెలికితీశారు)

(సుననె అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సమగ్రమైన ప్రార్థనలంటే పదాలు తక్కువగా ఉండి, చాలా ఎక్కువ భావాన్ని కలిగివున్న ప్రార్థనలు (దుఆలు) అని అర్థం. సమగ్రమైన పదాలతో ప్రార్థన చేయటానికి ఉత్తమ పద్ధతి ఏమిటంటే స్వయంకల్పిత ప్రార్థనలు చేయకుండా మస్నూన్ ప్రార్థనలు చేయాలి. ఎందుకంటే అవి చాలా భావగర్భితంగా ఉంటాయి. అదీగాక అవి దైవప్రవక్త (సల్లం)గారి నోటి నుండి జాలువారినవి కనుక వాటిలో అసాధారణమైన ప్రభావశక్తి, శ్రేయోశుభాలు ఇమిడి ఉంటాయి.

١٤٦٨ - وَعَنْ أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ أَكْثَرُ دُعَاءِ النَّبِيِّ ﷺ: «اللَّهُمَّ آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً، وَفِي الآخِرَةِ حَسَنَةً؛ وَقِنَا عَذَابَ النَّارِ» مُتَّفَقٌ عَلَيهِ. زاد مُسلِمٌ في رِوَايَتِهِ قَالَ: وكَانَ أَنَسٌ إذا أَرَادَ أَنْ يَدعُوَ بِدعْوَةٍ دَعَا بِهَا، فإذَا أَرَادَ أَن يَدعوَ بِدُعَاءٍ دَعَا بِهَا فِيهِ.

1468. హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఎక్కువగా ఈ విధంగా ప్రార్థిస్తూ ఉండేవారు: "ఓ అల్లాహ్! ఇహలోకంలో మాకు మంచిని ప్రసాదించు, పరలోకంలో కూడా మంచిని ప్రసాదించు. ఇంకా మమ్మల్ని నరకాగ్ని నుండి రక్షించు." *(బుఖారీ-ముస్లిం)*

ముస్లిం ఉల్లేఖనంలో అదనంగా ఇలా ఉంది: హజ్రత్ అనస్ (రజి) ఎప్పుడైనా దుఆ చేస్తే పై వచనాలతోనే దుఆ చేసేవారు. ఏదయినా (ప్రత్యేకమైన) దుఆ చేస్తే, అందులో కూడా ఈ వాక్యాలను కలుపుకునేవారు.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'మంచిని ప్రసాదించు' అంటే మంచిపనులు చేసే భాగ్యాన్ని ప్రసాదించు అని భావం. విశ్వాసులు ప్రపంచంలో కేవలం ప్రాపంచిక సిరిసంపదల్ని మాత్రమే కాకుండా మంచిపనులు చేసుకునే సౌభాగ్యం ప్రాప్తించాలని కూడా దేవుణ్ణి ప్రార్థించాలి. తమకు ఏది ఒసగబడినా అది తమకు శుభకరం కావాలని కోరుకోవాలి. పోతే పరలోకంలో మంచిని ప్రసాదించటమంటే ప్రపంచంలో చేసిన పుణ్యకార్యాలకు మంచి ప్రతిఫలంగా స్వర్గాన్ని ప్రసాదించమని భావం. ఎంతో సమగ్రమైన ప్రార్థన ఇది. హజ్ ఉమ్రా యాత్రల్లో కాబా గృహ ప్రదక్షిణాలు చేసినప్పుడు

రుక్నెయమానీ, హజ్రె అస్వద్‌ల మధ్య ఈ ప్రార్థన చేయటం మస్నూన్ (దైవప్రవక్త విధానం). కొందరు ఆ సమయంలో ఈ ప్రార్థన చేయకుండా ఏవో స్వయంకల్పిత వచనాలు పఠిస్తూ ఉంటారు. ఈ పద్ధతి సరైనది కాదు. దైవప్రవక్త (సల్లం) వాటి మధ్య 'రబ్బనా ఆతినా ఫిద్దున్‌యా హసనతన్...' అని మాత్రమే పఠించేవారని హదీసుల ద్వారా బోధపడుతోంది. కనుక దాన్ని వదలిపెట్టి స్వయం కల్పిత ప్రార్థనా వచనాలు వల్లించటం సరైన పద్ధతి కాదు. అయితే తమ అవసరాలు తీర్చమని తమకు వచ్చిన భాషలోనే దేవుణ్ణి వేడుకోవచ్చు. ముఖ్యంగా 'ముల్తజిమ్'ని అంటిపెట్టుకొని విలపించి మరీ ప్రార్థనలు చేయాలి.

١٤٦٩ ـ وَعَنِ ابنِ مَسْعُودٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، كَانَ يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الهُدَى، وَالتُّقَى، وَالعَفَافَ، والغِنَى» رَواهُ مُسْلِمٌ.

1469. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా వేడుకునేవారు: దేవా! నేను నిన్ను సన్మార్గాన్ని, భయభక్తుల్ని, సౌశీల్యాన్ని, నిరపేక్షాభావాన్ని ప్రసాదించమని అర్థిస్తున్నాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'సన్మార్గం' అంటే మంచివైపునకు దర్శకత్వం అని అర్థం. మనిషికి ఎల్లప్పుడూ దీని అవసరముంటుంది. సన్మార్గమనే మాటలో మంచిని బలపరచటం, దానిపై స్థిరంగా నిలబడటం అనే అర్థాలు కూడా ఇమిడి ఉన్నాయి. దేవుని ఆజ్ఞల్ని పాటిస్తూ ఆయన వారించిన విషయాలకు దూరంగా ఉండటం 'తఖ్‌వా' (భయభక్తులు) క్రిందికి వస్తాయి. మనిషికి భయభక్తులు ఎంత అవసరమో వివరించనవసరం లేదు. సౌశీల్యతలో రెండు భావాలు ఇమిడి ఉన్నాయి. పాపాలకు దూరంగా ఉండటం, ప్రజల ముందు ముష్టెత్తకుండా గౌరవంగా బతకటం. ఈ రెండూ సౌశీల్యత క్రిందికే వస్తాయి. ఇకపోతే నిరపేక్షాభావమంటే ప్రజల నుండి ఏమీ ఆశించకుండా ఒక్క దేవుని మీదే అన్ని ఆశలూ పెట్టుకొని ఉండటం. ఈ ప్రార్థనలో కూడా ఎంతో సమగ్రత ఉంది.

١٤٧٠ ـ وَعَنْ طارِقِ بنِ أَشْيَمَ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: كانَ الرَّجُلُ إِذا أَسْلَمَ عَلَّمَهُ النَّبِيُّ ﷺ الصَّلاةَ، ثُمَّ أَمَرَهُ أَنْ يَدعُوَ بِهٰؤُلاءِ الكَلِمَاتِ: «اللَّهُمَّ اغفِرْ لِي،

1470. హజ్రత్ తారిఖ్ బిన్ అష్‌యమ్ (రజి) కథనం: ఏ మనిషి అయినా ఇస్లాం స్వీకరిస్తే దైవప్రవక్త (సల్లం) (ముందుగా) అతనికి నమాజ్ నేర్పించేవారు. ఆ తర్వాత ఈ వచనాలతో (దైవాన్ని) ప్రార్థించమని ఆదేశించేవారు. "ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నన్ను

وَارْحَمْنِي، وَاهْدِنِي، وَعَافِنِي، وَارْزُقْنِي» رواهُ مسلمٌ. وفي روايَةٍ لَهُ عَنْ طارِقٍ أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ، وَأَتاهُ رَجُلٌ، فَقَالَ: يا رَسُولَ اللهِ! كَيْفَ أَقُولُ حِينَ أَسْأَلُ رَبِّي؟ قَالَ: «قُلِ: اللَّهُمَّ اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَعَافِنِي، وَارْزُقْنِي، فَإِنَّ هٰؤُلاءِ تَجْمَعُ لَكَ دُنْيَاكَ وَآخِرَتَكَ».

కరుణించు, నాకు సన్మార్గం చూపు, నన్ను క్షేమంగా ఉంచు, నాకు ఉపాధి నొసగు." (ముస్లిం)

ముస్లింలోనే వేరొక ఉల్లేఖనం ప్రకారం తారిఖ్ (రజి) తాను దైవప్రవక్త (సల్లం) నుండి విన్న విషయాన్ని ఇలా వివరించారు: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నేను నా ప్రభువును అర్థించినప్పుడు ఏమని పలకాలి?" అని అడిగాడు. అందుకాయన ఇలా అన్నారు: "ఈ విధంగా ప్రార్థించు, ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నా మీద దయజూపు, నన్ను క్షేమంగా ఉంచు. నాకు ఉపాధినొసగు."

ఈ ప్రార్థనా వచనాలు నీ ఇహలోక జీవితానికి, పరలోక జీవితానికి రెండింటికీ వర్తిస్తాయి. (వీటిలో రెండురకాల ఉద్దేశాలూ ఇమిడి వున్నాయని భావం.)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٧١ ـ وَعَنْ عَبْدِ اللهِ بنِ عمرو بن العاصِ، رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «اللَّهُمَّ مُصَرِّفَ القُلُوبِ صَرِّفْ قُلُوبَنَا عَلى طَاعَتِكَ» رَوَاهُ مُسْلِمٌ.

1471. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించారు: దేవా! హృదయాలను మరలించే స్వామీ! మా హృదయాలను నీ విధేయత వైపు మరల్చు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఖదర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇది చాలా ముఖ్యమైన ప్రార్థన. ఇందులో మంచితనం కోసం, ధర్మంపై నిలకడతనం

కోసం ప్రార్థించటం జరుగుతుంది. మనిషి హృదయం ఎల్లప్పుడూ సమస్యల వలయంలో, సంఘటనల సుడిగుండంలో చిక్కుకొని ఉంటుంది. అందులోని అలల తాకిడికి అది ఎప్పుడు ఏ వైపుకు మళ్ళుతుందో తెలియదు. దేవుని కృప, ఆయన సహాయం తోడు లేకపోతే మనిషి హృదయం ఏ సందర్భంలోనయినా వక్రతకు గురై భష్టత్వకూపంలో పడిపోవచ్చు. అందుకే హృదయాలు వక్రతకు లోనవకుండా కాపాడమనీ, వాటిని కేవలం తనవైపునకు మాత్రమే మళ్లించి ఉంచమనీ ఈ హదీసులో దేవుణ్ణి ప్రార్థించటం జరిగింది.

١٤٧٢ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «تَعَوَّذُوا بِاللهِ مِنْ جَهْدِ الْبَلاءِ، وَدَرَكِ الشَّقَاءِ، وَسُوءِ الْقَضَاءِ، وَشَمَاتَةِ الأَعْدَاءِ» مُتَّفَقٌ عَلَيهِ. وفي رِوَايَةٍ: قالَ سُفْيَانُ: أَشُكُّ أَنِّي زِدْتُ وَاحِدَةً مِنها.

1472. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: పరిశ్రమ వల్ల కలిగే కష్టం నుండి, దౌర్భాగ్యం సోకటం నుండి, చెడు నిర్ణయాల నుంచి, శత్రువుల నవ్వులాటల నుంచి మీరు దేవుని శరణు వేడుకోండి.

(బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనం ప్రకారం (ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన) సుఫ్యాన్ తాను వీటిలో ఏదో ఒక విషయం తన తరపు నుండి అదనంగా చెప్పానేమోనని అనుమానంగా ఉందని చెప్పారు.

(సహీహ్ బుఖారీలోని ఖదర్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నాలుగు విషయాల బారి నుండి శరణు వేడుకోవటం జరిగింది. మొదటగా 'జహ్దుల్ బలా' నుండి శరణుకోరటం జరిగింది. మనిషి ఓర్చుకోలేని, తొలగించుకోనూలేని అత్యంత బాధాకరమైన కష్టాన్ని 'జహ్దుల్ బలా' అని అంటారు. కొందరు సిరిసంపదలు తక్కువగా ఉండటాన్ని, తమ మీద ఆధారపడి బతికేవారు చాలా ఎక్కువమంది ఉండటాన్ని జహ్దుల్ బలా అన్నారు. కాని హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మతుల్లై) దీని గురించి వ్యాఖ్యానిస్తూ, 'జహ్దుల్ బలా'లో అది ఒక రకమే కాని, పూర్తిగా అదే 'జహ్దుల్ బలా' కాదని అన్నారు. రెండోది, దౌర్భాగ్యం అంటుకోవటం నుండి శరణుకోరటం. ఇది సౌభాగ్యానికి వ్యతిరేకమైనది. మూడోది, చెడు నిర్ణయాల నుండి. దేవుని నిర్ణయాల్లో ఏ నిర్ణయమూ చెడ్డది

కాదు. కాకపోతే వాటిలో కొన్నిటివల్ల మనుషులకు నష్టం కలగవచ్చు. మరికొన్నిటివల్ల లాభమూ కలగవచ్చు. ఆ విధంగా మానవుల దృష్టితో చూస్తే దేవుని నిర్ణయాల్లో మంచీచెడులు రెండూ ఉంటాయి. కనుక దేవుని నిర్ణయాల్లో తమకు నష్టం కలిగించే వాటి నుండి శరణువేడుకుంటూ ఉండాలి. చివరగా 'షమాతత్' నుండి శరణు వేడుకోమని ఆదేశమయింది. శత్రువు సంతోషించటాన్ని 'షమాతత్' అంటారు. సాధారణంగా మనుషులు కష్టాల్లో చిక్కుకున్నప్పుడు వారి శత్రువులు వారిని చూసి నవ్వుతారు. సంతోషం ప్రదర్శిస్తారు. అలాంటి కష్టాల నుండి కూడా దేవుని శరణువేడుకుంటూ ఉండాలని దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు.

ఈ హదీసులో ఉల్లేఖకుడు సుఫ్యాన్ సొంతమాట ఒకటి ఉంది. అది హదీసులో భాగం కాదు. అయితే ముసలితనంలో ఆయన ఆ మాట ఏదో మర్చిపోయారు. అయితే ఇతర ఉల్లేఖనాల ద్వారా ఆ అదనపు మాట 'శత్రువుల నవ్వులాట' అని తెలిసిపోయింది. (ఇబ్నెఅల్లాన్)

హదీసు ఉల్లేఖకుల నిజాయితీకి ఈ సంఘటన ఓ మచ్చుతునక. హదీసులో తమ తరపు నుండి అదనంగా ఓ ప్రార్థన వచనాన్ని చేర్చినా ఆ విషయాన్ని కూడా వారు ఎలంటి దాపరికాలూ లేకుండా వివరించారు. కొంతమంది 'శత్రువుల నవ్వులాట' అనేది విశ్వసనీయమైన ఉల్లేఖకుడు అదనంగా చెప్పింది కనుక అది ఆమోదయోగ్యమని అన్నారు. కాని నిజానికి వారు పొరబడ్డారు. ఒక హదీసు ఉల్లేఖకుల్లో విశ్వసనీయమైన వ్యక్తి ఒకడు ఇతరులెవరూ చెప్పని మాట హదీసులో అంతర్భాగంగా చెప్పాడనుకోండి. అది ఆమోదయోగ్యమే. కాని ఈ హదీసులోని సమస్య వేరు. ఇందులో ఉల్లేఖకుడు స్వయంగా చెబుతున్నారు ఆ అదనపు మాట తాను కల్పించినదని. కనుక అదనపు మాట హదీసుగా చెల్లదు. దీన్ని 'ఇద్రాజ్' అని అంటారు. అదనపు మాటను 'ముద్రజ్' అంటారు.

١٤٧٣ ـ وَعَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يَقُولُ: «اللَّهُمَّ أَصْلِحْ لِي دِينِي الَّذِي هُوَ عِصْمَةُ أَمْرِي، وَأَصْلِحْ لِي دُنْيَايَ التِي فِيهَا مَعَاشِي، وَأَصْلِحْ لِي آخِرَتِي الَّتِي فِيهَا مَعَادِي، وَاجْعَلِ الحَيَاةَ زِيادَةً لِي فِي كُلِّ خَيْرٍ، وَاجْعَلِ المَوْتَ رَاحَةً لِي مِنْ كُلِّ شَرٍّ» رَوَاهُ مسلِمٌ.

1473. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థిస్తూ ఉండేవారు: ఓ అల్లాహ్! నా జీవన వ్యవహారాల్ని పరిరక్షించేది ధర్మమే కనుక నా ధర్మాన్ని చక్కదిద్దు. నేను జీవితం గడపవలసింది ప్రపంచంలోనే కనుక నా ప్రాపంచిక జీవితాన్ని సంస్కరించు. మరణానంతరం నా శాశ్వత స్థానం పరలోకమే కనుక నా పరలోక జీవితాన్ని చక్కదిద్దు. నా జీవితంలో అన్ని రకాల మేళ్ళు పెరిగిపోయేలా చెయ్యి.

అన్నిరకాల చెడుల నుండి (రక్షణ పొందటానికి వీలుగా) మరణాన్ని నా కొరకు సుఖవంతం చెయ్యి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థన కూడా చాలా సమగ్రంగా, భావగర్భితంగా ఉంది. ఇందులో ధర్మం, ప్రపంచం, పరలోకం ఈ మూడింటిలోనూ తమ జీవితాన్ని చక్కదిద్దమని ప్రార్థించటం జరిగింది.

١٤٧٤ ـ وَعَنْ عليٍّ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لي رَسولُ اللهِ ﷺ: «قُلِ: اللَّهُمَّ اهْدِنِي، وَسَدِّدْنِي». وَفي رِوَايَةٍ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْهُدَى، وَالسَّدَادَ» رَوَاهُ مسلمٌ.

1474. హజ్రత్ అలీ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా ప్రార్థిస్తూ ఉండమని ఉపదేశించారు: "ఓ అల్లాహ్! నాకు సన్మార్గం చూపు. నన్ను తిన్నగా (సవ్యంగా) ఉంచు."

వేరొక ఉల్లేఖనంలో "దేవా! నేను నీ నుండి సన్మార్గం, నిలకడతనం, మధ్యే మార్గం కోరుకుంటున్నాను" అని ఉంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసు మూలంలో 'సిదాద్' అనే పదం వచ్చింది. సిదాద్ అంటే సవ్యమైనది అని అర్థం. ప్రతి ఆచరణా సవ్యమైన రీతిలో, దైవప్రవక్త విధానానికి అనుగుణంగా నెరవేర్చే సద్బుద్ధిని ప్రసాదించమని ఇక్కడ దానిభావం. కొందరు హదీసు భాష్యకారులు ఈ పదానికి నిలకడతనం, మధ్యేమార్గం అనే అర్థాలు ఉన్నాయని చెప్పారు. భావం రీత్యా రెండు అర్థాలూ సరైనవే.

١٤٧٥ ـ وَعَنْ أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْعَجْزِ وَالكَسَلِ وَالجُبْنِ وَالهَرَمِ، وَالْبُخْلِ، وَأَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ المَحْيَا

1475. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా వేడుకునేవారు: "ఓ అల్లాహ్! (మంచి పనులు) చేయలేకపోవటం నుంచి, శక్తి ఉండి కూడా సోమరితనానికి లోన వటం నుంచి, పిరికితనం, పిసినారి

وَالمَمَاتِ». وَفي رِوَايَةٍ: «وَضَلَعِ الدَّيْنِ وَغَلَبَةِ الرِّجَالِ» رَوَاهُ مُسْلِمٌ.

తనం నుంచి, నికృష్టమైన వృద్ధాప్యం నుంచి నీ శరణు కోరుతున్నాను. ఇంకా సమాధి శిక్ష నుండి, జీవన్మరణాల ఉపద్రవం నుంచి నీ శరణు కోరుతున్నాను.

వేరొక ఉల్లేఖనంలో 'రుణభారం, ఇతరులు నాపై దౌర్జన్యం చేయటం నుంచి (నీ శరణు కోరుతున్నాను)' అని ఉంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٧٦ ـ وَعَن أَبي بَكْرٍ الصِّدِّيقِ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّه قَالَ لِرَسولِ اللهِ ﷺ: عَلِّمْني دُعَاءً أَدعُو بِهِ في صَلاتي، قَالَ: «قُلِ: اللَّهمَّ! إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْماً كَثِيراً، وَلا يَغْفِرُ الذُّنوبَ إِلَّا أَنْتَ، فَاغْفِرْ لي مَغْفِرَةً مِن عِنْدِكَ، وَارحَمْني، إِنَّكَ أَنْتَ الْغَفورُ الرَّحِيم» متَّفَقٌ عليهِ. وَفي رِوَايَةٍ: «وَفي بَيْتي» وَرُوِيَ: «ظُلْماً كَثِيراً» وَرُوِيَ «كَبِيراً» بِالثاءِ المثلثة وبِالباءِ الموحدة، فَيَنْبَغِي أن يُجْمَعَ بَيْنَهُمَا، فَيُقَالُ: كَثِيراً كَبِيراً.

1476. హజ్రత్ అబూ బక్ర్ సిద్దీఖ్ (రజి) కథనం ప్రకారం తానొకసారి దైవప్రవక్త (సల్లం)ను అడిగారు, "నమాజులో చేసుకోవటానికి నాకొక ప్రార్థన నేర్పించండి" అని. అందుకాయన ఈ విధంగా ప్రార్థించమని ఉపదేశించారు.

"అల్లాహ్! నేను నా ఆత్మకు చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప పాపాలను క్షమించేవారు మరెవరూ లేరు. నీవు నీ ప్రత్యేక అనుగ్రహంతో నన్ను క్షమించు. నా మీద దయజూపు, నిశ్చయంగా నీవు క్షమించేవాడవు, కరుణామయుడవు."

(బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో "ఈ ప్రార్థన నేను ఇంట్లో చేసుకుంటాను" అని ఉంది. అందులోనే 'జుల్మన్ కసీరన్'కు బదులు జుల్మన్ కబీరన్ అని ఉంది.

(అందుకని ఇమామ్ నవవీ (రహ్మాలై) ఏమంటున్నారంటే) ఆ రెండింటినీ కలుపుకొని "**జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరన్ కబీరన్**" అని పఠించటం ఉత్తమం.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థనా వచనాలను నమాజులో దరూదె షరీఫ్ తర్వాత సలాం చేయకముందు పఠించాలి. ఇతర వేళల్లో కూడా దీన్ని పఠించవచ్చు.

١٤٧٧ - وَعَنْ أَبِي مُوسَى، رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ، أَنَّه كَانَ يَدعُو بِهٰذا الدُّعَاءِ: «اللَّهُمَّ اغْفِر لي خَطِيْئَتي وَجَهْلي، وَإِسْرَافي في أمْري، وَمَا أنْتَ أعلَمُ بِهِ مِنِّي، اللَّهُمَّ اغفِر لي جِدِّي وَهزْلي، وَخَطَئي وَعَمْدِي، وَكُلُّ ذٰلِكَ عِنْدِي، اللَّهُمَّ اغْفِرْ لي مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ، وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي، أَنْتَ المُقَدِّم، وَأَنْتَ المُؤَخِّرُ، وَأَنْتَ عَلى كلِّ شَيْءٍ قَدِيرٌ» متَّفَقٌ عليهِ.

1477. హజ్రత్ అబూమూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ (క్రింది) ప్రార్థనా వచనాలతో దేవుణ్ణి ప్రార్థించేవారు: "ఓ అల్లాహ్! నా తప్పునీ, నా మూర్ఖత్వాన్ని, నా వ్యవహారంలో నేను మితిమీరిపోవటాన్ని, నా కంటే నీకు బాగా తెలిసిన నా తప్పుల్నీ క్షమించు. ఓ అల్లాహ్! నేను ఉద్దేశ్య పూర్వకంగా చేసినా, ఉబుసుపోక చేసినా, తెలిసి చేసినా తెలియకచేసినా- అవన్నీ నేను చేసిన తప్పులే. వాటన్నిటినీ క్షమించు. దేవా! నేను ఇంతకు ముందు చేసిన పాపాలను, చేయబోయే పాపాలను, రహస్యంగా చేసిన పాపాలను, బహిరంగంగా చేసిన పాపాలను, ఇంకా నాకంటే నీకే ఎక్కువ తెలిసిన పాపాలను కూడా క్షమించు. ముందుకు నడిపించేవాడవు, వెనక్కి

నెట్టేవాడవు నీవే. నీవు ప్రతి వస్తువుపై అధికారం కలిగివున్నావు."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) ద్వారా జరిగిన, జరగపోయే పాపాలన్నిటినీ దేవుడు మన్నించాడు. అయినప్పటికీ ఆయన దేవుణ్ణి ఎంతగా క్షమాపణలు వేడుకునేవారో చూడండి. ఇందులో మనకు గొప్ప గుణపాఠం ఉంది. మనం మన వల్ల జరిగే పాపాలపై పశ్చాత్తాపం చెంది, వాటికి క్షమాపణలు వేడుకునే విషయంలో ఏ మాత్రం ఏమరుపాటుకు లోనుకాకూడదు. ఈ ప్రార్థనా వచనాలను అత్యంత అణకువభావంతో (అన్ని రకాల పాపాలను క్షమించమని) పలకటం జరిగింది.

١٤٧٨ ـ وَعَنْ عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ، كَانَ يَقُولُ فِي دُعَائِهِ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا عَمِلْتُ وَمِنْ شَرِّ مَا لَمْ أَعْمَلْ» رَوَاهُ مُسْلِمٌ.

1478. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన ప్రార్థనలో ఇలా అనేవారు: "ఓ అల్లాహ్! నేను ఇంతకు ముందు చేసిన పనుల కీడు నుండి, ఇంతవరకు చేయని పనుల కీడు నుండి నీ శరణు కోరుతున్నాను." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థనలో ఓ పెద్ద భావ సముద్రమే ఇమిడి ఉంది. మనిషి కొన్ని సందర్భాల్లో మంచిపనులు చేస్తాడు. కాని వాటిలో ప్రదర్శనాబుద్ధిగాని, అహంకారంగాని ఉంటే అది ఇతర మంచిపనులను కూడా నాశనం చేసేస్తుంది. అందుకని అలాంటివాటి నుంచి శరణు వేడుకుంటూ ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది.

١٤٧٩ ـ وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ مِنْ دُعَاءِ رَسُولِ اللهِ ﷺ:

1479. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రార్థనల్లో ఇది కూడా ఒకటి: "ఓ అల్లాహ్! నీవు అనుగ్రహించిన వరాలు తరిగిపోవటం

«اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ زَوَالِ نِعْمَتِكَ، وَتَحَوُّلِ عَافِيَتِكَ، وَفُجَاءَةِ نِقْمَتِكَ؛ وَجَمِيعِ سَخَطِكَ» رَوَاهُ مُسْلِمٌ.

నుండి, నీవు ప్రసాదించిన క్షేమం మారిపోవటం నుంచి, హఠాత్తుగా నీవు నిలదీసి నిగ్గుతేల్చటం నుంచి, ఇంకా ఏ విధంగానయినా నీకు ఆగ్రహం రావటం నుండి నేను నీ శరణు వేడుతున్నాను." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని రిఖాఖ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థన కూడా అత్యంత సమగ్రంగా ఉంది. దేవుడు ప్రతి మనిషికీ ఎన్నో వరాలు అనుగ్రహించాడు. ఆ వరాలు తొలగిపోయినప్పుడే అతనికి వాటి విలువ తెలుస్తుంది. కళ్ళు, చెవులు, ఆరోగ్యం, సిరిసంపదలు ఇలా ఎన్నో అమూల్యమైన వరాలు దేవుడు ప్రసాదించాడు. ఆయన ప్రసాదించిన వరాలేవీ కోల్పోకూడదని ఈ ప్రార్థనలో కోరుకోవటం జరిగింది. ఆ తర్వాత క్షేమం మారిపోవటం నుండి శరణు కోరటం జరిగింది. అసలు క్షేమం అంటే వ్యాధులకు, కష్టాలకు, దుఃఖవిచారాలకు లోనవకుండా ఉండటం. అలాగాకుండా మనిషి నిరంతరం వ్యాధులకు, కష్టాలకు గురవుతుంటే దాన్నే 'క్షేమం మారిపోవటం' అంటారు. అలాంటి బాధాకరమైన విషయాలన్నిటి నుండి శరణు కోరుకుంటూ ఉండాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది.

١٤٨٠ - وَعَنْ زَيْدِ بنِ أَرْقَمَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ، يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ العَجْزِ وَالكَسَلِ، وَالبُخْلِ وَالهَرَمِ، وَعَذَابِ الْقَبْرِ، اللَّهُمَّ آتِ نَفْسِي تَقْوَاهَا، وَزَكِّهَا أَنْتَ خَيْرُ مَنْ زَكَّاهَا، أَنْتَ وَلِيُّهَا وَمَوْلاهَا، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عِلمٍ لا يَنْفَعُ، وَمِنْ قَلْبٍ لَا يَخْشَعُ، وَمِنْ نَفْسٍ لا تَشْبَعُ، وَمِنْ دَعْوَةٍ لا يُسْتَجَابُ لَهَا» رَوَاهُ مُسْلِمٌ.

1480. హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! దీనావస్థ నుంచి, సోమరితనం నుంచి, పిసినారితనం నుంచి, నికృష్టమైన వృద్ధాప్యం నుంచి, సమాధి యాతన నుంచి నేను నీ శరణు వేడుతున్నాను. దేవా! నా మనసుకు భయభక్తులు అనుగ్రహించు. దాన్ని పరిశుద్ధపరచు. నీవు మనసుని అందరికంటే బాగా శుద్ధి చేస్తావు. దాని కార్యసాధకుడివి, దాని సంరక్షకుడివి నీవే. దేవా! నిష్ప్రయోజన కరమైన విద్య నుండి నీ శరణు వేడు

తున్నాను. భయపడని హృదయం నుండి, తృప్తి చెందని మనసు నుండి, ఆమోదించబడని ప్రార్థన నుండి నీ శరణు వేడుతున్నాను. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

١٤٨١ ـ وَعَنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ، كَانَ يَقُولُ: «اللَّهُمَّ لَكَ أَسْلَمْتُ، وَبِكَ آمَنْتُ، وَعَلَيْكَ تَوَكَّلْتُ، وَإِلَيْكَ أَنَبْتُ، وَبِكَ خَاصَمْتُ، وَإِلَيْكَ حَاكَمْتُ. فاغْفِرْ لِي مَا قَدَّمْتُ، وَما أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ وَمَا أَعلَنْتُ، أَنْتَ المُقَدِّمُ، وَأَنْتَ المُؤَخِّرُ، لا إِلٰهَ إِلَّا أَنْتَ». زَادَ بَعْضُ الرُّوَاةِ: «وَلا حَولَ وَلا قُوَّةَ إِلَّا بِاللهِ» متَّفَقٌ عليهِ.

1481. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ధైవప్రవక్త (సల్లం) ఇలా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! నేను నా స్వయాన్ని నీకు సమర్పించు కున్నాను. నిన్ను విశ్వసించాను. నిన్నే నమ్ముకున్నాను. నీ వైపుకే మరలాను. నీ (సహాయం) తోనే నేను (నీ శత్రువు లతో) పోరాడాను. తీర్పు కోసం నేను నీ సన్నిధికే వచ్చాను. (దేవా!) నేను ఇంతకు ముందు చేసిన పాపాలనూ, తర్వాత చేసిన పాపాలనూ మన్నించు. రహస్యంగా చేసిన పాపాలనూ, బహిరంగంగా చేసిన పాపాలను కూడా మన్నించు. ముందుకు నడిపించే వాడవు, వెనక్కి నెట్టేవాడవు నీవే. నీవు తప్ప మరొక ఆరాధ్యదేవుడు ఎవరూ లేరు.

కొందరు ఉల్లేఖకులు ఈ వాక్యం అదనంగా ఉల్లేఖించారు: "మంచి పనులు చేసే శక్తి, చెడుల నుండి కాపాడుకునే సామర్థ్యం అల్లాహ్ తరపు నుండే లభిస్తుంది." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పూర్తిగా అల్లాహ్ వైపుకు మరలిపోయి ప్రతి వ్యవహారంలోనూ ఆయన ప్రసన్నతను, ఆయన ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని ప్రవర్తిస్తూ ఉండాలనీ, ఒకరితో స్నేహం పెంచుకోవాలన్నా లేదా శత్రుత్వం పెట్టుకోవాలన్నా దానికి దైవాభీష్టమే ప్రాతిపదిక కావాలని ఇందులో ప్రకటించబడింది. అల్లాహ్ ప్రతి ఒక్క ముస్లింకు హదీసులో పేర్కొనబడిన ప్రార్థన చేసే, అందులోని ప్రకటనను అనుసరించి ఆచరణ చేసే సద్బుద్ధిని ప్రసాదించు గాక!

١٤٨٢ ـ وَعَن عَائِشَةَ، رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ النَّبِيَّ ﷺ، كَانَ يَدعو بهؤُلاءِ الكَلِمَاتِ: «اللَّهمَّ إِنِّي أَعوذُ بِكَ مِن فِتْنَةِ النَّارِ، وعَذَابِ النَّارِ، وَمِن شَرِّ الغِنى وَالفَقْرِ». رَوَاهُ أبو داودَ، والترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ صحيحٌ، وهذا لفظُ أَبي داودَ.

1482. హజ్రత్ ఆయిషా (రజి అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) ఈ ప్రార్థనా వచనాలతో దేవుణ్ణి ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! అగ్ని మూలంగా ఏర్పడే ఉపద్రవం నుండి, అగ్ని యాతన కీడు నుండి, కలిమి లేముల కీడు నుండి నేను నీ శరణు వేడుతున్నాను. (అబూ దావూద్, తిర్మిజీ. తిర్మిజీ దీనిని హసన్ మరియు సహీహ్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు. వాక్యాలు అబూదావూద్‌వి)

(సునన్ అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

కలిమి వల్ల కలిగే కీడు ఏమిటంటే మనిషిలో సిరిసంపదల పట్ల విపరీతమైన వ్యామోహం పెరిగిపోతుంది. వాటిని సంపాయించే ధ్యాసలో అతను ధర్మాధర్మాలను కూడా లెక్కచేయడు. అంతేకాదు, ఆ సిరిసంపదల మూలంగా అతనిలో గర్వం, అహంకారం, ఖారూనీ తత్వాలు కూడా పెరగవచ్చు. ఇవన్నీ మనిషి పరలోక జీవితానికి గొడ్డలిపెట్టు వంటివి. పోతే లేమివల్ల కలిగే కీడు ఏమిటంటే పేదరికం వల్ల కొన్ని సందర్భాల్లో మనిషి దేవుని కరుణాకటాక్షాల పట్ల నిరాశకు లోనవుతాడు. లేదా దైవప్రసన్నతను, విధివ్రాతను తూలనాడుతాడు, నీతి నిజాయితీలను ఉల్లంఘిస్తాడు.

١٤٨٣ ـ وَعَن زيادِ بْنِ عِلاَقَةَ عن عَمِّه، وهو قُطبَةُ بنُ مالِكٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ

1483. హజ్రత్ జియాద్ బిన్ ఇలాఖా తన బాబాయి ఖుత్బా బిన్ మాలిక్ (రజి) నుండి చేసిన కథనం ప్రకారం

النَّبيُّ ﷺ، يَقولُ: «اللَّهمَّ! إنِّي أَعُوذُ بِكَ مِن مُنكَرَاتِ الأخلاقِ، وَالأعْمَالِ، وَالأهْوَاءِ» رَوَاهُ الترمذيُّ وَقَالَ: حَديثٌ حَسَنٌ.

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించే వారు: ఓ అల్లాహ్! నేను చెడు నడత నుండి, చెడు కర్మల నుండి, చెడు వాంఛల నుంచి నీ శరణు వేడుతున్నాను. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని దావాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థనలో చెడు నడత నుంచి, చెడు కర్మల నుంచి శరణు కోరుతూ పరోక్షంగా మంచినడత కోసం, సదాచరణ కోసం ప్రార్థించటం జరిగింది.

١٤٨٤ ـ وَعَن شَكَلِ بنِ حُمَيْدٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يا رَسولَ اللهِ! عَلِّمْني دُعَاءً. قَالَ: «قُلِ: اللَّهُمَّ إنِّي أَعُوذُ بِكَ مِنْ شَرِّ سَمعِي، وَمِن شَرِّ بَصَري، وَمِن شَرِّ لِسَاني، وَمِن شَرِّ قَلبي، وَمِن شَرِّ مَنِيِّي» رَوَاهُ أَبو داودَ، والترمذيُّ وقالَ: حديثٌ حَسَنٌ.

1484. హజ్రత్ షకల్ బిన్ హుమైద్ (రజి) కథనం: ఒకసారి నేను దైవప్రవక్త (సల్లం) ను అడిగాను, "దైవప్రవక్తా! నాకో ప్రార్థన నేర్పించండి" అని. అందు కాయన ఈ విధంగా ప్రార్థించమని ఉపదేశించారు: "ఓ అల్లాహ్! నేను నా చెవుల కీడు నుండి, నా కళ్ళ కీడు నుండి, నా నాలుక కీడు నుండి, నా హృదయం కీడు నుండి, నా మర్మావయవం కీడు నుండి నీ శరణు వేడుతున్నాను." (అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

అబద్ధపు మాటలు, అపనిందలు, చాడీలు, సంగీతం లాంటి నిషిద్ధ విషయాలు వినటం, లేక ధర్మవిషయాలు వినకపోవటం చెవుల కీడు. లోకుల లోపాల వైపు కన్నెత్తి చూడటం, పరస్త్రీల మీద దృష్టి కేంద్రీకరించటం లేదా విశ్వంలో వ్యాపించివున్న దైవమహిమల్ని కానకుండా ఉండటం దృష్టికీడు. మనసులో దేవుని ప్రేమకు కాకుండా ఇతరుల ప్రేమకు చోటివ్వటం హృదయ కీడు. లైంగిక కోర్కెలు తీర్చుకున్న తర్వాత మర్మాంగం నుండి స్థలించే చిక్కటి

జిగట పదార్థాన్ని 'మనీ' అంటారు. ఇక్కడ ఆ పదం 'మర్మాంగం' అనే అర్థంలో వాడబడింది. మర్మాంగాన్ని అక్రమంగా ఉపయోగిస్తే అది మర్మాంగ కీడు అవుతుంది. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే చెవులు, కళ్లు, నాలుక, హృదయం, మర్మాంగం మొదలగు అవయవాలను అక్రమంగా ఉపయోగిస్తే, దేవుని దృష్టిలో అది నేరంగా పరిగణించబడుతుంది. అలాంటి నేరస్థులు దేవుని సన్నిధిలో నిలదీయబడతారు. అందుకని వాటిని దైవాభీష్టానికి అనుకూలమైన పనుల్లో ఉపయోగించి వాటిని పరిరక్షించాలి.

١٤٨٥ ـ وَعَن أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، كَانَ يَقُولُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْبَرَصِ، وَالْجُنُونِ، وَالْجُذَامِ، وَسَيِّئِ الأَسْقَامِ» رَوَاهُ أَبو داودَ بإسنادٍ صحيحٍ.

1485. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! తెల్లమచ్చల రోగం నుండి, పిచ్చితనం నుండి, కుష్ఠు వ్యాధి నుండి, ఇతర హీనమైన రోగాల నుండి నేను నీ శరణు వేడుతున్నాను. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)

ముఖ్యాంశాలు

హదీసులో పేర్కొనబడిన మూడు వ్యాధులు చాలా భయంకరమైనవి. అవేగాకుండా పక్షవాతం, మూతి వంకరపోవటం, మధుమేహం, క్యాన్సర్, అంధత్వం మొదలగు హీనమైన రోగాల నుండి కూడా ఇందులో శరణు వేడటం జరిగింది. దేవుడు మనల్ని ఇలాంటి వ్యాధుల నుండి రక్షించుగాక!

١٤٨٦ ـ وَعَن أَبي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسولُ اللهِ ﷺ، يَقولُ: «اللَّهُمَّ! إِنِّي أَعُوذُ بِكَ مِنَ الجُوعِ، فإِنَّهُ بِئْسَ الضَّجِيعُ، وَأَعُوذُ بِكَ من الخِيَانَةِ، فإِنَّها بِئْسَتِ البِطانَةُ». رَواهُ أبو داودَ بإسنادٍ صحيحٍ.

1486. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! నేను ఆకలి బాధ నుండి నీ శరణు కోరుతున్నాను. అది చాలా చెడ్డ సావాసి. ఓ అల్లాహ్! ఇంకా నేను నమ్మకద్రోహం నుండి నీ శరణు వేడుతున్నాను. ఎందుకంటే అదో ఘోరమైన మానసిక దౌర్బల్యం. (అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం)

١٤٨٧ ـ وَعَن عليٍّ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ مُكَاتَباً جاءَهُ، فَقَالَ: إني عجزتُ عَن كِتَابَتي. فَأَعِنِّي. قَالَ: ألا أُعَلِّمُكَ كَلِماتٍ عَلَّمَنِيهِنَّ رَسُولُ اللهِ ﷺ، لَو كانَ عَلَيْكَ مِثْلُ جَبَلٍ دَيْناً أَدَّاهُ اللهُ عَنْكَ؟ قُلِ: «اللَّهمَّ اكْفِني بِحَلالِكَ عَن حَرَامِكَ، وَأَغْنِني بِفَضلِكَ عَمَّن سِوَاكَ». رواهُ الترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ.

1487. హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం లిఖితపూర్వకంగా విడుదల ఒప్పందం (ముకాతబత్) చేసుకున్న బానిస వ్యక్తి ఒకడు తన దగ్గరకు వచ్చి ఒప్పందం ప్రకారం తాను యజమానికి డబ్బు చెల్లించలేకపోతున్నాననీ (అందుకని తనకు సహాయం చేయమని) కోరాడు. అందుకు అలీ (రజి) అతనితో, "(అప్పుల బాధ తొలగిపోవటానికి) దైవప్రవక్త నాకు నేర్పిన ప్రార్థనా వచనాలను నీకు కూడా నేర్పమంటావా? నీ మీద కొండంత అప్పు ఉన్నాసరే దేవుడు నీ తరపు నుండి దాన్ని తీర్చేస్తాడు. నువ్వు ఈ విధంగా ప్రార్థించు" అని అన్నారు:

"ఓ అల్లాహ్! నేను అక్రమార్జనకు పాల్పడకుండా ఉండేందుకు నీవు ప్రసాదించే పరిశుద్ధ సంపాదనతోనే నా అవసరాలన్నీ తీర్చు. నీ కరుణా కటాక్షాలతో నన్ను నీ విషయంలో తప్ప ఇతర అన్ని విషయాల్లోనూ నిరపేక్షా పరునిగా ఉండేలా చెయ్యి."

(తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

బానిస తాను ఇంత డబ్బు కట్టి స్వేచ్ఛాపరుణ్ణి అయిపోతానని తన యజమానితో ఒప్పందం చేసుకుంటాడు. దీన్ని 'ముకాతబత్ ఒప్పందం' అంటారు. ఈ విధమైన బానిసను ముకాతబ్ బానిస అని పిలుస్తారు. నిర్ణీత మొత్తం యజమానికి చెల్లించగానే ఆ బానిస స్వేచ్ఛ పొందుతాడు. తిర్మిజీ గ్రంథంలో దైవప్రవక్త (సల్లం) ప్రస్తావించిన కొండ పేరు కూడా ఉంది.

దానిపేరు 'సుబైర్'. చెప్పాచ్చేదేమిటంటే రుణాన్ని చెల్లించటం కోసం, ప్రజల నుండి నిరపేక్షతతో ఉండటం కోసం ఈ ప్రార్థన చేసుకుంటూ ఉండటం ఉత్తమం.

١٤٨٨ - وَعَنْ عِمْرَانَ بن الحُصَيْن، رَضِيَ اللهُ عَنْهُما، أَنَّ النَّبِيَّ ﷺ، عَلَّم أَبَاهُ حُصَيْناً كَلِمَتَيْنِ يَدْعُو بِهِما: «اللَّهُمَّ أَلْهِمْنِي رُشْدِي، وَأَعِذْنِي من شَرِّ نفسي». رَوَاهُ الترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ.

1488. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఆయన తండ్రిగారైన హుసైన్‌కు రెండు ప్రార్థనా వచనాలు నేర్పించారు. వాటితో ఆయన ప్రార్థిస్తూ ఉండేవారు. ఆ రెండు వచనాలు ఇవి: ఓ అల్లాహ్! నా మనసులో సద్బుద్ధిని పుట్టించు. నాకు నా మనసు కీడు నుండి శరణు ఇవ్వు. *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

సద్బుద్ధి పుట్టించటమంటే మంచిపనులు చేసే సద్బుద్ధిని ప్రసాదించటం, ప్రతి సందర్భంలోనూ సరైన మార్గాన్ని సూచించటమని అర్థం. మనసు కీడు నుండి రక్షించటమంటే ఇహపరాల వినాశనానికి దారితీసే మనోవాంఛల నుండి కాపాడటమని భావం.

١٤٨٩ - وَعَن أبي الفَضلِ العبَّاسِ بن عَبْدِ المُطَّلِبِ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يَارَسُوْلَ اللهِ! عَلِّمْنِي شَيْئاً أَسْأَلُهُ اللهَ تَعَالى، قَال: «سَلُوا اللهَ العَافِيَةَ» فَمَكَثْتُ أَيَّاماً، ثُمَّ جِئْتُ فَقُلْتُ: يا رَسولَ اللهِ! عَلِّمْنِي شَيْئاً أَسْأَلُهُ اللهَ تَعالى، قَالَ لي: «يَا عَبَّاسُ! يَا عَمَّ رَسولِ اللهِ! سَلُوا اللهَ العَافِيَةَ في الدُّنْيَا وَالآخِرَةِ». رَواهُ الترمذيُّ وقَالَ: حديثٌ حَسَنٌ صَحيحٌ.

1489. అబుల్ ఫజ్ల్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను: "దేవుణ్ణి ప్రార్థించటానికి ఏమైనా (ప్రార్థనా వచనాలు) నేర్పించండి!" అని. అందుకాయన "దేవుణ్ణి క్షేమం ప్రసాదించమని అడగండి" అని ఉపదేశించారు. కొన్ని రోజుల తర్వాత నేను మళ్ళీ ఆయన దగ్గరికెళ్ళి "దైవ ప్రవక్తా! దేవుణ్ణి ప్రార్థించటానికి నాకు ఏమైనా నేర్పించండి" అని అడిగాను. అందుకాయన "దైవప్రవక్త బాబాయి అయిన ఓ అబ్బాస్! దేవుణ్ణి ఇహ

పరాల్లో క్షేమాన్ని ప్రసాదించమని అడగండి" అని ఉపదేశించారు.

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఆఫియత్ (క్షేమం)కు సంబంధించిన ప్రార్థనలో ఇహపరాల్లో ప్రశాంతంగా ఉండాలన్న కోరిక కూడా ఇమిడి ఉంది. ఈ విధంగా ఈ ప్రార్థన కూడా చాలా సమగ్రమైనది.

١٤٩٠ ـ وَعَنْ شَهْرِ بْنِ حَوشَبٍ قَالَ: قُلْتُ لأُمِّ سَلَمَةَ، رَضِيَ اللهُ عَنْهَا: يَا أُمَّ المؤمِنِينَ! مَا كَانَ أَكْثَرُ دُعَاءِ رَسُولِ اللهِ ﷺ، إذا كَانَ عِنْدَكِ؟ قَالَتْ: كانَ أَكْثَرُ دُعَائِهِ: «يَا مُقَلِّبَ القُلوبِ ثَبِّتْ قَلْبي عَلى دِينِكَ» رَوَاهُ الترمذيُّ، وقَالَ حَدِيثٌ حَسَنٌ.

1490. హజ్రత్ షహర్ బిన్ హౌషబ్ కథనం: నేను ఉమ్మె సలమా (రజి అన్హా) ను అడిగాను: "ఓ విశ్వాసుల మాతృమూర్తీ! దైవప్రవక్త (సల్లం) మీ దగ్గర ఉన్నప్పుడు ఎక్కువగా ఏమని ప్రార్థించేవారు?" అని. అందుకామె దైవప్రవక్త (సల్లం) ఎక్కువగా ఈ ప్రార్థన చేసేవారని చెప్పారు:

"హృదయాలను మరల్చేవాడా! నా హృదయాన్ని నీ ధర్మంపై స్థిరంగా ఉంచు." (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

గొప్ప పట్టుదల ఉన్నవారే ధర్మంపై స్థిరంగా నిలబడ గల్గుతారు. అది కూడా దైవసహాయం తోడుంటేనే సాధ్యమవుతుంది. జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదురౌతుంటాయి. అలాంటి సందర్భాల్లో మనిషి ఏ నిమిషం లోనయినా ధర్మం విషయంలో అలసత్వానికి, ఏమరుపాటుకు, భ్రష్టత్వానికి లోనుకావచ్చు. అలాంటి వారికోసం ఈ దుఆ చేయటం చాలా అవసరం. చాలా ఎక్కువగా ఈ ప్రార్థన చేయాలి. ఒకసారి కాదు, వీలైనంతవరకు ఎల్లప్పుడూ దీన్ని పఠిస్తూనే ఉండాలి.

١٤٩١ ـ وَعَنْ أَبِي الدَّرْدَاءِ، رَضِيَ اللهُ عَنْهُ قال: قَالَ رَسُولُ اللهِ ﷺ: «كَانَ مِن دُعاءِ دَاوُدَ ﷺ: اللَّهُمَّ إِنِّي

1491. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దావూద్ ప్రవక్త ప్రార్థనల్లో ఇది కూడా ఒకటి:

أَسْأَلُكَ حُبَّكَ، وَحُبَّ مَن يُحِبُّكَ، وَالعَمَلَ الذي يُبَلِّغُني حُبَّكَ، اللَّهُمَّ اجْعَل حُبَّكَ أَحَبَّ إِلَيَّ مِن نَفْسي، وَأَهْلي، وَمِنَ الماءِ البارِدِ» رَوَاهُ التـرمـذيُّ وَقَـالَ: حـديـثٌ حَسَنٌ.

"ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ ప్రేమను, నిన్ను ప్రేమించేవారి ప్రేమను, నన్ను నీ ప్రేమదాకా చేర్చే కర్మను ప్రసాదించమని అడుగు తున్నాను. ఓ అల్లాహ్! నీ ప్రేమను నా కొరకు నా ప్రాణం కన్నా, నా ఆలు బిడ్డల కన్నా, చల్లని నీటికన్నా ప్రియ మైనదిగా చెయ్యి." (తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ ప్రార్థనలో దేవుని ప్రేమతోపాటు దేవుని ప్రియదాసుల ప్రేమను, సత్కార్యాల ప్రేమను కూడా అర్థించటం జరిగింది. ఎందుకంటే మనిషికి వీటి మూలంగా కూడా దైవప్రేమ, ఆయన సాన్నిహిత్యం లభిస్తాయి.

١٤٩٢ ـ وَعَنْ أَنَسٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَلِظُّوا بِيَاذا الجَلالِ وَالإِكْرَامِ». رواه الترمذى وَرَوَاهُ النَّسَائِيُّ مِن رِوَايَةِ رَبِيْعَةَ بْنِ عَامِرٍ الصَّحَابِيِّ، قَالَ الْحاكِمُ: حَدِيثٌ صحيحُ الإِسْنَادِ. «أَلِظُّوا» بكسر اللَّام وتشديد الظاءِ المعجمةِ مَعْنَاهُ: الْزَمُوا هٰذِهِ الدَّعْوَةَ وَأَكْثِرُوْا مِنْهَا.

1492. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: 'యా జల్ జలాలి వల్ ఇక్రామ్' అనే మాటను విరివిగా ఉపయోగించండి. (తిర్మిజీ, నసాయీ దీనిని రబీఆ బిన్ ఆమిర్ సహాబీ ఆధారంగా వెలికితీశారు. ఇమామ్ హాకిమ్ ఈ హదీసు ఆధారాలను దృఢ మైనవిగా పేర్కొన్నారు.)

'అలిజ్జూ' అంటే "(యా జల్ జలాలి వల్ ఇక్రామ్ అన్న) పిలుపును (మీ ప్రార్థనల్లో) తప్పకుండా పఠించండి. దీన్ని చాలా ఎక్కువగా ఉపయోగిం చండి" అని అర్థం.

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

తమ ప్రార్థనల్లో దేవుణ్ణి మాటిమాటికీ 'యాజల్ జలాలి వల్ ఇక్రామ్' అని సంబోధిస్తూ ఉండాలని ఈ హదీసు భావం. ఎందుకంటే ఇందులో దైవస్తోత్రం, ఆయన పరిపూర్ణ గుణవిశేషాలు కీర్తించబడ్డాయి.

١٤٩٣ ـ وَعَن أبي أُمَامَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَعَا رَسُولُ اللهِ ﷺ، بِدُعَاءٍ كَثِيرٍ، لَم نَحْفَظْ مِنْهُ شَيْئاً؛ قُلْنا يا رَسُولَ اللهِ! دَعوتَ بِدُعاءٍ كَثِيرٍ لم نَحْفَظ مِنْهُ شَيْئاً: فَقَالَ: «ألا أَدُلُّكُم عَلى ما يَجْمَعُ ذٰلِكَ كُلَّهُ؟ تَقُولُ: اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِن خَيرِ ما سَأَلَكَ مِنْهُ نَبِيُّكَ مُحَمَّدٌ ﷺ؛ وأَعُوذُ بِكَ مِن شَرِّ ما اسْتَعَاذَ مِنْهُ نَبِيُّكَ مُحَمَّدٌ ﷺ، وَأَنْتَ المُسْتَعَانُ، وَعَلَيْكَ البَلاغُ؛ وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلَّا بِاللهِ» رواهُ الترمذيُّ وَقَالَ: حَديثٌ حَسنٌ.

1493. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఎన్నో ప్రార్థనలు చేశారు. మేము వాటిలో ఒక్కటి కూడా గుర్తుంచుకోలేదు. ఓసారి మేము (ఆయన దగ్గరికెళ్ళి) "దైవ ప్రవక్తా! మీరు ఎన్నో ప్రార్థనలు చేశారు. కాని మేము వాటిలో ఒక్కటి కూడా గుర్తుంచుకోలేకపోయాం" అని విన్నవించుకున్నాం. అది విని ఆయన "వాటన్నిటినీ సమీకరించుకున్న ప్రార్థన మీకు తెలుపనా? మీరు ఇలా అనండి" అని ఉపదేశించారు:

"ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ ప్రవక్త ముహమ్మద్ (సల్లం)అర్థించిన మేళ్ళను అర్థిస్తున్నాను. నీ ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వేటి కీడు నుండి నీ శరణు వేడుకున్నారో వాటి కీడు నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. సహాయం కోసం అర్థించబడేది నీవే. బాధితుని దగ్గరికి చేరేవాడివి నీవే. మంచి పనులు చేసే శక్తి, చెడుల నుండి కాపాడుకోవటానికి కావలసిన సామర్థ్యం అల్లాహ్ నుండే లభిస్తుంది."

(తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఎక్కువ ప్రార్థనా వచనాలను కంఠస్తం చేసుకోలేనివారు ఈ ప్రార్థనను కంఠస్తం చేసుకోవాలి. అలాంటివారికి ఈ ప్రార్థన చాలా సమగ్రమైనది.

١٤٩٤ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ مِن دُعَاءِ رَسُولِ اللهِ ﷺ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مُوجِبَاتِ رَحْمَتِكَ، وَعَزائِمَ مَغفِرَتِكَ، وَالسَّلامَةَ مِن كُلِّ إِثمٍ، وَالغَنِيمَةَ مِن كُلِّ بِرٍ، وَالفَوزَ بِالجَنَّةِ، وَالنَّجَاةَ مِنَ النَّارِ». رواهُ الحاكِم أبو عبد اللهِ، وقالَ: حديثٌ صحيحٌ على شرط مسلمٍ.

1494. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రార్థనల్లో ఇది కూడా ఒకటి: "ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ ప్రేమను, నా కొరకు అనివార్యం చేసే విషయాలను, మాకు నీ క్షమాభిక్ష దొరికేలా చేసే ఆచరణల్ని, అన్నిరకాల పాపాల నుండి సురక్షితంగా ఉండటాన్ని, ప్రతి సత్కార్యంలో భాగాన్ని, స్వర్గాన్ని సాధించటంలో విజయాన్ని, నరకాగ్ని నుండి విముక్తిని కోరుకుంటున్నాను." (ఈ హదీసును ఇమామ్ హాకిమ్ అబూ అబ్దుల్లాహ్ ఉల్లేఖించారు. ఆయన దీన్ని ముస్లిం షరతులకు అనుగుణంగా ప్రామాణిక మైనదని పేర్కొన్నారు.)

(హాకిమ్ గారి ముస్తద్రక్ గ్రంథం మొదటి సంపుటి-525)

ముఖ్యాంశాలు

షేఖ్ అల్‌బానీ ఈ హదీసుని బలహీనమైనదిగా పేర్కొన్నారు. వివరాల కోసం అల్‌బానీ గారిచేత పరిశోధించబడిన రియాజుస్సాలిహీన్ గ్రంథం, జయీఫ్ జామే సగీర్ గ్రంథాలు చూడండి. అయితే కేవలం ఒక ప్రార్థనగా దీని ద్వారా దేవుణ్ణి వేడుకోవచ్చు. ఎందుకంటే ఇందులో దేవుని కరుణను, క్షమాభిక్షను ప్రసాదించిపెట్టే ఆచరణల్ని అవలంబించే సద్బుద్ధి కోసం, స్వర్గసాధనలో విజయం కోసం , నరకం నుండి రక్షణ కోసం ప్రార్థించటం జరిగింది. దేవుడు ఆమోదించుగాక!

251వ అధ్యాయం

٢٥١ ـ بَابُ فَضْلِ الدُّعَاءِ بِظَهْرِ الْغَيْبِ

పరోక్ష ప్రార్థన విశిష్టత

قالَ اللهُ تعالى: ﴿وَٱلَّذِينَ جَآءُو مِنۢ بَعۡدِهِمۡ يَقُولُونَ رَبَّنَا ٱغۡفِرۡ لَنَا وَلِإِخۡوَٰنِنَا ٱلَّذِينَ سَبَقُونَا بِٱلۡإِيمَٰنِ﴾ [الحشر: ١٠]. وقَالَ تَعالى: ﴿وَٱسۡتَغۡفِرۡ لِذَنۢبِكَ وَلِلۡمُؤۡمِنِينَ وَٱلۡمُؤۡمِنَٰتِۚ﴾ [محمد: ١٩]. وقالَ تَعالى إخبَاراً عَنۡ إبۡرَاهِيمَ ﷺ: ﴿رَبَّنَا ٱغۡفِرۡ لِي وَلِوَٰلِدَيَّ وَلِلۡمُؤۡمِنِينَ يَوۡمَ يَقُومُ ٱلۡحِسَابُ﴾ [إبراهيم: ٤١].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

వారి తర్వాత వచ్చినవారు ఇలా అంటారు: "ఓ ప్రభూ! మమ్మల్నీ, మాకు పూర్వం విశ్వసించిన మా సోదరులందరినీ క్షమించు." *(హష్ర్:10)*

"నీ పొరపాట్లకు, విశ్వాసులైన స్త్రీపురుషుల పొరపాట్లకు క్షమాభిక్ష వేడుకో." *(ముహమ్మద్: 19)*

దేవుడు (దివ్య ఖుర్‌ఆన్‌లో) ఇబ్రాహీమ్ ప్రవక్త ఈ విధంగా ప్రార్థించారని అంటున్నాడు:

"మా ప్రభూ! నన్నూ, నా తల్లిదండ్రులనూ, విశ్వసించే వారందరినీ లెక్క భారు అయ్యే రోజున క్షమించు." *(ఇబ్రాహీమ్: 41)*

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన సూక్తులన్నిటిలోనూ ఇతరుల కోసం వారి గైర్హాజరులో ప్రార్థించటం జరిగింది. దీని ద్వారా ఈ రకమైన పరోక్ష ప్రార్థనకు ఎంతటి విశిష్టత ఉందో అర్థమవుతుంది.

١٤٩٥ ـ وَعَن أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَا مِن عَبْدٍ مُسْلِمٍ يَدعُو لأَخِيهِ بِظَهْرِ الغَيْبِ إلا قَالَ المَلَكُ وَلَكَ بِمِثْلٍ» رواه مسلم.

1495. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ దర్దా (రజి) తెలియజేశారు: ఏ ముస్లిం దాసుడైనా తన సోదరుని పరోక్షంలో అతని కోసం ప్రార్థిస్తే దైవ దూత (ఒకడు) 'నీక్కూడా అలాగే జరుగుగాక!' అని దీవిస్తూ ఉంటాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక ముస్లిం తోటి ముస్లిం కోసం అతని పరోక్షంలో ప్రార్థించటం వల్ల స్వయంగా తనకు కూడా ప్రయోజనం కలుగుతుంది. అతను ఇతరుల కోసం ప్రార్థించగానే దైవదూతలు అతని గురించి దేవునికి సిఫారసు చేస్తారు. తను ఇతరుల కోసం కోరుకుంటున్నది తనకు కూడా ప్రాప్తం కావాలని దీవిస్తారు.

١٤٩٦ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ كانَ يَقُولُ: «دَعْوَةُ المَرءِ المُسْلِمِ لأَخِيهِ بِظَهْرِ الغَيْبِ مُسْتَجَابَةٌ، عِنْدَ رَأْسِهِ مَلَكٌ مُوَكَّلٌ كُلَّمَا دَعَا لأَخِيهِ بِخَيْرٍ قَالَ المَلَكُ المُوَكَّلُ بِهِ: آمِينَ، وَلَكَ بِمِثْلٍ» رواه مسلم.

1496. అబూ దర్దా (రజి)గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ముస్లిం వ్యక్తి తన సోదరుని గైర్హాజరులో అతనికోసం ప్రార్థిస్తే ఆ ప్రార్థన అంగీకరించబడుతుంది. అతని తల దగ్గర ఒక దూత నియమించబడి ఉన్నాడు. ఆ వ్యక్తి తన సోదరుని శ్రేయస్సు కోసం ప్రార్థించినప్పుడల్లా ఆ నియమిత దూత "ఆమీన్, నీక్కూడా అలాగే జరుగుతుంది" అని దీవిస్తుంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

252వ అధ్యాయం

٢٥٢ ـ بَابٌ فِي مَسَائِلَ مِنَ الدُّعَاءِ

పార్థనకు సంబంధించి కొన్ని ముఖ్య విషయాలు

١٤٩٧ ـ عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُول اللهِ ﷺ: «مَن صُنِعَ إِلَيْهِ مَعْرُوفٌ، فَقَالَ لِفَاعِلِهِ: جَزَاكَ اللهُ خَيْراً، فَقَد أَبلَغَ فِي الثَّنَاءِ». رواه الترمذي وقَالَ: حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ.

1497. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: తమపట్ల సద్వ్యవహారం చేసిన వారి కోసం 'జజాకల్లాహు ఖైరా' (దేవుడు నీకు మంచి ప్రతిఫలం ఇవ్వుగాక!) అని ప్రార్థిస్తే, వారిని బాగా పొగిడినట్లే.

(తిర్మిజీ, హసన్, సహీహ్)

(సునన్ తిర్మిజీలోని బిర్, సిలా అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఉపకారానికి బదులుగా ఉపకారం చేయలేకపోతే కనీసం, 'జజాకల్లాహు ఖైరా' అని అయినా అనాలి. దీని భావం ఏమిటంటే, 'నువ్వు నాకు చేసిన ఉపకారానికి నేను ప్రతిఫలం ఇవ్వలేను. దేవుడే నీకు మంచి ప్రతిఫలం ఇవ్వాలి' అని. దేవుడు ఎవరికయినా మంచి ప్రతిఫలం ఇస్తే ఇక వారికి కావాల్సింది ఏముంది? అందుకే దైవప్రవక్త (సల్లం) అన్నారు- ఈ వేడుకోలు వచనాలు పలికితే చాలు తమకు ఉపకారం చేసిన వారిని చాలా గొప్పగా పొగిడినట్లవుతుంది అని.

١٤٩٨ ـ وَعَن جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَدعُوا عَلى أَنفُسِكُم؛ وَلا تَدْعُوا عَلى أَولادِكُم، وَلا تَدْعُوا عَلى أَمْوَالِكُم، لا تُوَافِقُوا مِنَ اللهِ سَاعَةً يُسأَلُ فِيهَا عَطَاءً، فَيَسْتَجِيبَ لَكُم» رواه مسلم.

1498. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మిమ్మల్ని మీరు శపించుకోకండి. మీ పిల్లల్ని శపించకండి. మీ సిరిసంపదలకు శాపనార్థాలు పెట్టకండి. ఎందుకంటే అర్థింపులు అంగీకరించబడటానికి దేవుడు నిర్ణయించిన వేళలో మీరు అలా ప్రార్థించటం

తటస్థిస్తే (దానివల్ల మీకు నష్టం కలగవచ్చు) (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్, రఖాయిఖ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు ప్రతి ఒక్కరి వేడుకోలును ఆలకించి దాన్ని ఆమోదిస్తూ ఉంటాడు. ఈ పరంపర నిత్యం కొనసాగుతూనే ఉంటుంది. అయితే కొన్నికొన్ని వేళల్ని ఆయన ప్రత్యేకించి పెట్టాడు. ఆయావేళల్లో ఆయన దాసుల ప్రార్థనల్ని చాలా ఎక్కువగా ఆమోదిస్తాడు. అందుకని మనిషి ఏ సమయంలోనయినా తననుగాని, తన పిల్లల్నిగాని తన వృత్తినిగాని శపించుకోకూడదు. ఎందుకంటే ప్రార్థనలు అంగీకరించబడే వేళలో ఆ విధంగా శపించుకోవటం జరిగితే ఆ తర్వాత బాధపడాల్సి వస్తుంది.

١٤٩٩ ـ وعَن أبي هُريرةَ رضيَ اللهُ عنـهُ أنَّ رَسـولَ اللهِ ﷺ قَـالَ: «أَقْـرَبُ مَـا يَكُـونُ العَبْدُ مِن رَبِّـهِ وَهُـوَ سَـاجِدٌ، فَأَكْثِرُوا الدُّعَاءَ» رواه مسلم.

1499. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి సాష్టాంగ ప్రణామ (సజ్దా) స్థితిలో తన ప్రభువుకు అత్యంత ఎక్కువగా దగ్గర వుతాడు. కనుక (ఆ స్థితిలో) ఎక్కువగా ప్రార్థనలు చేయండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నఫిల్ నమాజుల్లోని సజ్దాల్లో లేక నమాజ్ బయట ఇతర సజ్దాల్లో ఈ విధంగా ప్రార్థనలు చేయాలని పండితులు అభిప్రాయపడ్డారు.

١٥٠٠ ـ وَعَنْـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قَالَ: «يُسْتَجَابُ لأَحَدِكُم مَا لَم يَعْجَل: يَقُولُ: قَد دَعَوتُ رَبِّي، فَلَم يُسْتَجَبْ لي»

1500. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరూ 'నేను నా ప్రభువుని ప్రార్థించాను. కాని నా ప్రార్థన అంగీకరించబడలేదు' అంటూ ప్రార్థన స్వీకరణ విషయంలో తొందరపడని

متفق عليه. وَفي روايَةٍ لمُسْلِمٍ: «لا يَزَالُ يُسْتَجَابُ لِلعَبْدِ مَا لَم يَدْعُ بِإِثْمٍ، أَوْ قَطِيعَةِ رَحِمٍ، مَا لَمْ يَسْتَعْجِلْ» قِيلَ: يَارَسُولَ اللهِ! مَا الاسْتِعْجَالُ؟ قَالَ: «يَقُولُ: قَدْ دَعَوْتُ، وَقَدْ دَعَوْتُ، فَلَم أَرَ يَسْتَجِيبُ لي، فَيَسْتَحْسِرُ عِنْدَ ذلكَ، وَيَدَعُ الدُّعَاءَ».

పక్షంలోనే వారి ప్రార్థన అంగీకరించ బడుతుంది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "దాసుడు పాపకార్యం కోసం లేక బంధువిచ్ఛిత్తి కోసం ప్రార్థించనంత వరకూ అతని ప్రార్థన అంగీకరించ బడుతుంది. అయితే అతను ఆ విషయంలో తొందర పడకూడదు."

ఆ మాట విని ఎవరో అడిగారు: "దైవ ప్రవక్తా! తొందరపడటమంటే ఏమిటి?" అని. అందుకాయన ఇలా చెప్పారు: 'దాసుడు నేను ప్రార్థన చేశాను. (ఎన్నోసార్లు) ప్రార్థన చేశాను. కాని నా ప్రార్థన ఏదీ అంగీకరించబడినట్లు కనిపించ లేదు' అంటాడు. ఆ తర్వాత అతను విసిగివేసారి ప్రార్థన చేయటమే మానేస్తాడు. (తొందరపడటమంటే అదే!)."

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి ఎల్లప్పుడూ దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉండాలి. "నేను చాలా కాలం నుంచి ప్రార్థిస్తున్నాను. కాని ఫలితం ఏమీ కనిపించటం లేదు" అని అనుకోకూడదు. దేవుని కారుణ్యం పట్ల ఎన్నటికీ నిరాశ చెందకూడదు. ఒకవేళ ప్రార్థన స్వీకరణలో కొంత జాప్యం జరిగితే అది తమ మంచికే జరిగిందనుకోవాలి. దాని వాస్తవాలు తమకు తెలియకపోయినా దేవునికి తెలిసివుంటాయి. అందుకని ప్రార్థన అంగీకరించబడినా లేకపోయినా తాము మాత్రం ప్రార్థనను వదలిపెట్టకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనయినా అందులో మనిషికి ప్రయోజనమే ఉంటుంది.

١٥٠١ ـ وَعَنْ أَبِي أُمَامَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قِيلَ لِرَسُولِ اللهِ ﷺ: أَيُّ الدُّعَاءِ أَسْمَعُ؟ قَالَ: «جَوْفَ اللَّيْلِ الآخِرِ، وَدُبُرَ الصَّلَوَاتِ المَكْتُوبَاتِ» رواه الترمذي وقالَ: حديثٌ حسنٌ.

1501. హజ్రత్ అబూ ఉమామా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను "ఏ ప్రార్థన అతి ఎక్కువగా అంగీకరించ బడుతుంది?" అని అడగటం జరిగింది. అందుకాయన సమాధాన మిస్తూ, "రాత్రి చివరిజాములో, ఫర్జ్ నమాజుల తర్వాత (చేయబడే) ప్రార్థన (ఎక్కువగా అంగీకరించబడుతుంది)" అని చెప్పారు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని దావాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

"జౌఫుల్లైలిల్ ఆఖరి" అంటే రాత్రి చివరి జాము అని అర్థం. జౌఫ్ అనే పదాన్ని గనక మధ్య అనే అర్థంలో తీసుకుంటే అప్పుడు దాని అర్థం 'రాత్రి చివరి అర్ధభాగం మధ్యలో' అని వస్తుంది. ఈ రెండు వేళలూ ఒకే సమయాన్ని సూచిస్తాయి. దాన్నే ఇతర హదీసుల్లో రాత్రిలో చివరి మూడోవంతు భాగంగా పేర్కొనటం జరిగింది. ఆ సమయంలో దేవుడు మొదటి ఆకాశం పైకి వస్తాడు.

ప్రార్థనలు అంగీకరించబడే రెండో సమయం ఫర్జ్ నమాజుల తర్వాతి సమయం. కొంత మంది పండితులు అది నమాజులోని చివరి తషహ్హుద్‌లో దరూద్ తర్వాత సలామ్‌కు ముందు ఉండే సమయం అని అభిప్రాయపడ్డారు. అత్యధిక మంది పండితులు మాత్రం అది సలామ్ చేసి నమాజ్ ముగించిన తర్వాతి సమయం అని అభిప్రాయపడ్డారు. హదీసుని పరిశీలిస్తే ఈ భావమే సరైనదని తెలుస్తోంది. ఆ సమయంలో ప్రతి ఒక్కరూ తమతమ అవసరాలు తీరాలని ప్రార్థన చేసుకోవాలి. అయితే ఈ హదీసుని ఆధారంగా చేసుకొని ఈ రోజుల్లో చాలా చోట్ల జరుగుతున్నట్లు ఫర్జ్ నమాజుల అనంతరం సామూహిక ప్రార్థన చేయటం అభిలషణీయ మని వాదించటం సమంజసం కాదు. ఎందుకంటే ఏ ప్రామాణిక హదీసులోనూ దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చేసినట్లు దాఖలాలు లేవు. అందుకని ఫర్జ్ నమాజుల తర్వాత ఈ విధంగా సామూహిక ప్రార్థనా కార్యాన్ని నిర్వహిస్తూ ఉండటం సమ్మతం కాదు.

١٥٠٢ ـ وَعَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَا عَلَى الأَرْضِ مُسْلِمٌ يَدْعُو اللهَ تَعَالَى

1502. హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: భూమి మీద ఉండే ఏ ముస్లిం అయినా దేవుణ్ణి ఏదైనా ఇవ్వమని

بِدَعْوَةٍ إِلَّا آتَاهُ اللهُ إِيَّاهَا، أَوْ صَرَفَ عَنْهُ مِنَ السُّوءِ مِثْلَهَا مَا لَم يَدْعُ بِإِثْمٍ، أَوْ قَطِيعَةِ رَحِمٍ» فَقَالَ رَجُلٌ مِنَ القَوْمِ: إِذاً نُكْثِرُ قَالَ: «اللهُ أَكْثَرُ». رواه الترمذي وقَالَ: حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ.

ورَوَاهُ الحَاكِم مِنْ رِوَايَةِ أَبِي سَعِيدٍ، وَزَادَ فِيهِ: «أَوْ يَدَّخِرَ لَهُ مِنَ الأَجْرِ مِثْلَهَا».

ప్రార్థిస్తే దేవుడు అతనికి తప్పకుండా ఇస్తాడు. లేదా దానికి సమానమైన చెడును (బాధను) దేన్నయినా అతని నుండి దూరం చేస్తాడు. అయితే అతను పాపకార్యం కోసమో, బంధు విచ్ఛిత్తి కోసమో ప్రార్థించేవాడయి ఉండ కూడదు.

ఆ మాట విని అక్కడున్నవారిలో ఒకడు, "అలాగయితే ఇక నుంచి మేము చాలా ఎక్కువగా ప్రార్థిస్తూ ఉంటాం" అని అన్నాడు. అందు కాయన "దేవుడు కూడా చాలా ఎక్కువగా ప్రసాదిస్తాడు. చాలా ఎక్కువగా (ప్రార్థనలు) అంగీకరిస్తాడు" అని బదులిచ్చారు. *(తిర్మిజీ-హసన్, సహీహ్)*

ఇమామ్ హాకిమ్ ఈ హదీసుని అబూ సయీద్ (రజి) ఆధారంగా వెలికి తీశారు. అందులో ఈ వాక్యం అదనంగా ఉంది: "లేదా అతని కోసం (పరలోకంలో) దానికి సమానమైన పుణ్యం నిధిగా ఉంచబడుతుంది."

(సునన్ తిర్మిజీలోని దావాత్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

1) ఏ విధంగా చూసినా ప్రార్థన వల్ల లాభమేగాని నష్టం లేదు. ముస్లిం వ్యక్తి అడిగిన వస్తువుని దేవుడు అతనికి తప్పకుండా ఇస్తాడు. ఒకవేళ దైవాభీష్టం ప్రకారం ఆ ప్రార్థన అంగీకరించబడకూడదని ఉన్నట్లయితే దానికి బదులుగా భవిష్యత్తులో రాబోయే ఒక ఆపద తొలగిపోతుంది. లేదా దేవుడు పరలోకంలో దానికి సమానంగా పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు.

2) మనిషి దేవుణ్ణి ప్రార్థించే విషయంలో మొహమాట పడకూడదు. బాగా ప్రార్థించాలి. మాటిమాటికీ ప్రార్థిస్తూ ఉండాలి. ఎందుకంటే దేవుణ్ణి ఎంత ప్రార్థించినా ఆయన ఖజానాలో ఏ లోటూ రాదు.

١٥٠٣ ـ وعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُما أَنَّ رَسُولَ اللهِ ﷺ كَانَ يَقُولُ عِنْدَ الكَرْبِ: «لا إِلٰهَ إِلَّا اللهُ العَظِيمُ الحَلِيمُ، لا إِلٰهَ إِلَّا اللهُ رَبُّ العَرْشِ العَظِيمُ، لا إِلٰهَ إِلَّا اللهُ رَبُّ السَّمٰوَاتِ، وَرَبُّ الأَرْضِ، ورَبُّ العَرْشِ الكريمِ» متفقٌ عليهِ.

1503. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఆపద సమయంలో ఈ విధంగా ప్రార్థించేవారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయన మహోన్నతుడు, గొప్ప ఉదాత్తుడు, అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన మహోన్నత సింహాసనానికి ప్రభువు. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఆకాశాలకు ప్రభువు. భూమికీ ప్రభువు. ఇంకా గొప్ప సింహాసనానికి కూడా ప్రభువు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కష్టాలు, ఆపదల సమయాల్లో దేవుణ్ణి స్మరించటం, ఆయన ఏకత్వాన్ని , ఔన్నత్యాన్ని గుర్తుచేసుకోవటం, భౌతిక సాధన సంపత్తిని సమకూర్చుకున్న తర్వాత కేవలం ఆ ఒకే ఒక్కని మీద మొక్కవోని విశ్వాసాన్ని, పట్టుసడలని నమ్మకాన్ని ప్రదర్శించటం మూలంగా మనిషికి ఎంతో ధైర్యం వస్తుంది. అందుకని దైవప్రవక్త (సల్లం) కూడా అలాంటి పరిస్థితుల్లో దేవుని వైపుకు మరలేవారు. ఎందుకంటే సర్వాధికారాలూ ఆ ఒక్క దేవుని చేతుల్లోనే ఉన్నాయి. ఆయన తప్ప ఇతరుల దగ్గర ఏ అధికారమూ లేదు.

253వ అధ్యాయం

٢٥٣ ـ بَابُ كَرَامَاتِ الأَوْلِيَاءِ وَفَضْلِهِمْ

వలీల (దేవుని ప్రియదాసుల) మహిమలు, వారి గొప్పదనం

قَالَ اللهُ تَعَالَى: ﴿أَلَآ إِنَّ أَوْلِيَآءَ ٱللَّهِ لَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٦٢﴾ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَكَانُوا۟ يَتَّقُونَ ﴿٦٣﴾ لَهُمُ ٱلْبُشْرَىٰ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْـَٔاخِرَةِ ۚ لَا تَبْدِيلَ لِكَلِمَٰتِ ٱللَّهِ ۚ ذَٰلِكَ هُوَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ﴾ [يونس: ٦٢ـ ٦٤].

وقَالَ تَعَالَى: ﴿وَهُزِّىٓ إِلَيْكِ بِجِذْعِ ٱلنَّخْلَةِ تُسَٰقِطْ عَلَيْكِ رُطَبًا جَنِيًّا ﴿٢٥﴾ فَكُلِى وَٱشْرَبِى﴾ [مريم: ٢٥، ٢٦] وقال تعالى: ﴿كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا ٱلْمِحْرَابَ وَجَدَ عِندَهَا رِزْقًا ۖ قَالَ يَٰمَرْيَمُ أَنَّىٰ لَكِ هَٰذَا ۖ قَالَتْ هُوَ مِنْ عِندِ ٱللَّهِ ۖ إِنَّ ٱللَّهَ يَرْزُقُ مَن يَشَآءُ بِغَيْرِ حِسَابٍ﴾ [آل عمران: ٣٧]. وقَالَ تَعَالَى: ﴿وَإِذِ ٱعْتَزَلْتُمُوهُمْ وَمَا يَعْبُدُونَ إِلَّا ٱللَّهَ فَأْوُۥٓا۟ إِلَى ٱلْكَهْفِ يَنشُرْ لَكُمْ رَبُّكُم مِّن رَّحْمَتِهِۦ وَيُهَيِّئْ لَكُم مِّنْ أَمْرِكُم مِّرْفَقًا ﴿١٦﴾ وَتَرَى ٱلشَّمْسَ إِذَا طَلَعَت تَّزَٰوَرُ عَن كَهْفِهِمْ ذَاتَ ٱلْيَمِينِ وَإِذَا غَرَبَت تَّقْرِضُهُمْ ذَاتَ ٱلشِّمَالِ﴾ [الكهف: ١٦، ١٧].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"వినుము, అల్లాహ్‌కు స్నేహితులైన వారికీ, ఆయనను విశ్వసించి భయభక్తుల వైఖరిని అవలంబించినవారికీ ఏ విధమైన భయంగానీ, విషాదంగానీ కలిగే అవకాశం లేదు. ఇహపర జీవితాలు రెండింటిలో కూడా వారికి శుభవార్తలే శుభవార్తలు. అల్లాహ్ మాటలు మారవు. ఇదే ఘన విజయం." *(యూనుస్: 62-64)*

"(ఓ మర్‌యమ్!) నీవు ఈ చెట్టు మొదలు కొంచెం ఊపు. నీపై స్వచ్ఛమైన తాజా ఖర్జూరపు పండ్లు రాల్తాయి. నీవు తిను, త్రాగు."
(మర్‌యమ్: 25-26)

"జకరియ్యా మర్‌యమ్ గదికి పోయినప్పుడల్లా ఆమె వద్ద ఆయన ఏవో కొన్ని భోజన పదార్థములను చూసేవాడు. ఆమెను ఇలా అడిగేవాడు: "మర్యమ్! ఇవి నీ వద్దకు ఎక్కడి నుండి వచ్చాయి?" ఆమె ఇలా జవాబు చెప్పేది: "అల్లాహ్ నుండి వచ్చాయి. అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంత ఉపాధిని ప్రసాదిస్తాడు." *(ఆలి ఇమ్రాన్: 37)*

"మీరు వారితోనూ, అల్లాహ్‌ను కాదని వారు ఆరాధించే దేవుళ్ళతోనూ సంబంధాలను త్రెంచుకున్నారు. కనుక ఇక పదండి, ఫలానా గుహలో ప్రవేశించి ఆశ్రయం పొందండి. మీ ప్రభువు మీపై తన కారుణ్యఛాయను విస్తరింపజేస్తాడు. మీ కార్యసిద్ధికై సకల సామగ్రిని సమకూరుస్తాడు.

వారిని నీవు గుహలో చూసినప్పుడు, సూర్యుడు ఉదయించేటప్పుడు వారి గుహను తాకకుండా కుడి ప్రక్కగా పైకి పోయినట్లునూ, అస్తమించేటప్పుడు వారికి దూరంగా ఎడమ ప్రక్కగా దిగిపోయినట్లునూ నీకు గోచరిస్తుంది."

(కహఫ్:16,17)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన మొదటి సూక్తిలో దేవుని ప్రియదాసుల సుగుణాలు పొందుపరచ బడ్డాయి. విశ్వాసం, భయభక్తులు గలవారు దేవుని ప్రియదాసులవుతారు. వీరు దైవసన్నిధికి హాజరయినప్పుడు వీరిలో దుఃఖం, భయాందోళనల తాలూకు ఆనవాళ్ళు మచ్చుకైనా కానరావు. ఎందుకంటే ఆ సమయంలో వారి వెంట విశ్వాసం, భయభక్తుల సామగ్రి ఉంటుంది. అదే ప్రళయదినాన మానవుల విముక్తికి దోహదపడుతుంది. రెండో సూక్తిలో దేవుని ప్రియదాసుల వల్ల ఉనికిలోకి వచ్చిన కొన్ని మహిమలు పేర్కొనబడ్డాయి. ఈ రకమైన మహిమల్ని 'కరామాత్' అని అంటారు. అసలు కరామత్ అంటే ప్రకృతి సూత్రాలకు విరుద్ధంగా జరిగేది అని అర్థం. కొన్ని సందర్భాల్లో కొన్ని విషయాలు సాధారణమైన కారణాలు లేకుండానే జరుగుతాయి. ఉదాహరణకు అగ్నికి కాల్చే గుణముంది. అలాంటిది అది కాల్చకుండా ఉండటం. అలాగే ఎండిన చెట్లకూ, కాలం కాని కాలంలో పండ్లు రావు. అయినా ఆ సందర్భాల్లో పండ్లు రావటం- ఇవన్నీ ప్రకృతి సూత్రాలకు విరుద్ధంగా జరిగేవన్నమాట. వలీల, పుణ్యాత్ముల మూలంగా ఇలాంటివి ఉనికిలోకి వస్తే వాటిని 'కరామాత్' అని అంటారు. ఇవి మానవుని అధీనంలోని విషయాలు కావు. దేవుని ప్రియదాసులు ఎప్పుడంటే అప్పుడు వీటిని చేసి చూపించలేరు. వాస్తవానికి ఈ అధికారమంతా దేవుని చేతుల్లోనే ఉంది. ఆయన తాను తలచినప్పుడు తన దాసుల్లో ఎవరిచేత నయినా వీటిని ఉనికిలోనికి రప్పిస్తాడు.

దైవప్రవక్తల అద్భుతాలు (మోజిజాత్‌ల) లాగే ఈ కరామత్‌లు కూడా నిజంగా జరుగుతాయి. అయితే చాలా మంది అనుకుంటున్నట్లు ఒక వ్యక్తి వలీ లేక దైవప్రియుడు అని చెప్పటానికి అది ప్రామాణికత మాత్రం కాదు. దైవం పట్ల భయభక్తులతో పరిపూర్ణ విశ్వాసం కలిగివున్న వాడెవడయినా వలీ కావచ్చు. అందుకు అతను మహిమల్ని సృష్టించాల్సిన అవసరం లేదు. కరామత్ అనేది ఒక వేరే విశిష్టత. దేవుడు తలచుకుంటే ఒక వలీకి ఆ విశిష్టతను కూడా ప్రసాదించ గలడనుకోండి. కాని మహిమల్ని సృష్టించినవాడే వలీ అవుతాడన్న నియమం ఏమీ లేదు. ఇప్పుడు ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు చూడండి.

١٥٠٤ - وَعَنْ أَبِي مُحَمَّدٍ عَبْدِ الرَّحْمٰنِ بْنِ أَبِي بَكْرٍ الصِّدِّيقِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ أَصْحَابَ الصُّفَّةِ كَانُوا أُنَاساً

1504. హజ్రత్ అబూ ముహమ్మద్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కథనం: అరుగువాసులు (అస్‌హాబె సుప్ఫా) చాలా పేదవారు.

فُقَرَاءَ وأَنَّ النَّبِيَّ ﷺ قَالَ مَرَّةً: «مَنْ كَانَ عِنْدَهُ طَعَامُ اثْنَيْنِ، فَلْيَذْهَبْ بِثَالِثٍ، وَمَنْ كَانَ عِنْدَهُ طَعَامُ أَرْبَعَةٍ، فَلْيَذْهَبْ بِخَامِسٍ بِسَادِسٍ» أَوْ كَمَا قَالَ، وأَنَّ أَبَا بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُ جَاءَ بِثَلاثَةٍ، وَانْطَلَقَ النَّبِيُّ ﷺ بِعَشَرَةٍ، وَأَنَّ أَبَا بَكْرٍ تَعَشَّى عِنْدَ النَّبِيِّ ﷺ، ثُمَّ لَبِثَ حَتَّى صَلَّى العِشَاءَ ثُمَّ رَجَعَ، فَجَاءَ بَعْدَ مَا مَضَى مِنَ اللَّيْلِ مَا شَاءَ اللهُ. قَالَتْ لَهُ امْرَأَتُهُ: مَا حَبَسَكَ عَنْ أَضْيَافِكَ؟ قَالَ: أَوَ مَا عَشَّيْتِهِمْ؟ قَالَتْ: أَبَوْا حَتَّى تَجِيءَ وَقَدْ عَرَضُوا عَلَيْهِم قَالَ: فَذَهَبْتُ أَنَا، فَاخْتَبَأْتُ، فَقَالَ: يَا غُنْثَرُ! فَجَدَّعَ وَسَبَّ، وَقَالَ: كُلُوا لَا هَنِيئاً، وَاللهِ! لَا أَطْعَمُهُ أَبَداً، قَالَ: وَايْمُ اللهِ! مَا كُنَّا نَأْخُذُ مِنْ لُقْمَةٍ إِلَّا رَبَا مِنْ أَسْفَلِهَا أَكْثَرُ مِنْهَا حَتَّى شَبِعُوا، وَصَارَتْ أَكْثَرَ مِمَّا كَانَتْ قَبْلَ ذٰلِكَ،

ఒకసారి దైవప్రవక్త (సల్లం) "ఎవరి దగ్గరయినా ఇద్దరికి సరిపోయే అన్నం ఉంటే వారు మూడో వ్యక్తిగా (అరుగు వాసుల్లో) ఎవరినయినా తీసుకెళ్ళాలి. ఎవరి దగ్గరయినా నలుగురి అన్నం ఉంటే వారు ఐదో, ఆరో వ్యక్తిగా ఎవరినయినా తీసుకెళ్ళాలి" అని ప్రకటించారు. దైవప్రవక్త (సల్లం) ఇలాంటి మాటే అన్నట్టు గుర్తుంది. ఆ ప్రకటన తర్వాత అబూబకర్ (రజి) ముగ్గురిని ఇంటికి పిలుచుకొని వెళ్ళారు. దైవప్రవక్త (సల్లం) పదిమందిని పిలుచుకొని వెళ్ళారు.

(ఆ రోజు) అబూబక్ర్ (రజి) రాత్రి భోజనం దైవప్రవక్త (సల్లం) ఇంట్లో తిన్నారు. భోజనానంతరం కాసేపు అక్కడే ఉండి ఇషా నమాజు చేసుకొని ఇంటికి బయలుదేరారు. ఆయన ఇంటికి చేరుకునేటప్పటికి కొంత రాత్రి దేవుడు తలచినంత గడచిపోయింది. ఆయన రాగానే ఆయన భార్య ఆయన్ని "అతిథుల్ని ఇంట్లో వదలిపెట్టి ఎక్కడికెళ్ళారూ?" అని అడిగింది. అందుకాయన "నువ్వు వారికి భోజనం పెట్టలేదా ఏమిటి?" అని ఎదురు ప్రశ్నించారు. అందుకామె సంగతిని వివరిస్తూ, "(అది కాదండీ) మీరు వచ్చేదాకా వారు అన్నం తినమని కూర్చున్నారు. ఇంటివారు వారికి

فَنَظَرَ إِلَيْهَا أَبُو بَكْرٍ فَقَالَ لامْرَأَتِهِ: يَا أُخْتَ بَنِي فِرَاسٍ! مَا هٰذا؟قَالَتْ: لا وقُرَّةِ عَيني لَهِيَ الآنَ أَكثَرُ مِنْهَا قَبْلَ ذٰلِكَ بِثَلاثِ مَرَّاتٍ! فَأَكَلَ مِنْهَا أَبُو بَكْرٍ وَقَالَ: إِنَّمَا كَانَ ذٰلِكَ مِنَ الشَّيطَانِ، يَعني يَمِينَهُ. ثُمَّ أَكَلَ مِنْهَا لُقْمَةً، ثُمَّ حَمَلَهَا إِلَى النَّبِيِّ ﷺ فَأَصْبَحَت عِنْدَهُ. وَكَانَ بَيْنَنَا وَبَيْنَ قَوْمٍ عَهْدٌ، فَمَضَى الأَجَلُ، فَتَفَرَّقْنَا اثني عَشَرَ رَجُلاً، مَعَ كُلِّ رَجُلٍ أُنَاسٌ، اللهُ أَعْلَمُ كَمْ مَعَ كُلِّ رَجُلٍ، فَأَكَلُوا مِنْهَا أَجْمَعُونَ. وفي رِوَايَةٍ: فَحَلَفَ أَبُو بَكْرٍ لَا يَطْعَمُه، فَحَلَفَت المَرأَةُ لَا تَطْعَمُه، فَحَلَفَ الضَّيفُ-أَو الأَضْيافُ-أَنْ

ఎప్పుడో అన్నం వడించారు" అని చెప్పింది. (కొన్ని ఉల్లేఖనాల్లో ఇంటి వారికి బదులు 'మేము వడ్డించాం' అని ఉంది.) (ఆయన గారు నా మీద విరుచుకు పడతారేమోనని భయంతో) నేను తొందరగా వెళ్ళి దాక్కున్నాను. అప్పుడాయన నన్ను "ఒరేయ్! మూర్ఖుడా! ఎక్కడున్నావ్‌రా?" అని కేకలు పెట్టి పిలిచి తిట్టారు. శాప నార్థాలు పెట్టారు. ఆ తర్వాత (అతిథులతో) "మీరు తినండి. ఇది మీకు ఆహ్లాదకరం కాకూడదుగాక!" (ఈ మాట ఆయన ఇంటివారు బతిమాలినప్పటికీ అతిథులు అన్నం తిననందుకు కోపంలో అని ఉంటారు. కొంత మంది ఆయన ఈ మాట తన ఇంటి వారినే అన్నట్టు అభిప్రాయపడ్డారు.) "దైవం తోడు! నేను ఇది తినలేను" అని అన్నారు.

హదీసు ఉల్లేఖకులు అబ్దుర్రహ్మాన్ ఇలా అంటున్నారు: "దైవం సాక్షి! (ఆ రోజు మేము అన్నం తినేటప్పుడు) పై నుంచి ముద్ద లేపుతుంటే క్రింద నుంచి ఎన్నో రెట్లు అన్నం అందులో చేరుతూ పోయింది. అతిథులందరూ కడుపు నిండా తిన్నారు. ఆ తర్వాత చూస్తే అన్నం పూర్వంకన్నా చాలా ఎక్కువ మోతాదులో ఉంది. అబూబక్ర్ (రజి) అన్నమున్న పాత్ర వైపు చూసి భార్యను,

لَا يَطْعَمَه، أَوْ يَطعَمُوه حَتَّى يَطعَمَه، فَقَالَ أَبُو بَكْرٍ: هذِهِ مِنَ الشَّيْطَانِ! فَدَعَا بِالطَّعَامِ، فَأَكَلَ وَأَكَلُوا، فَجَعَلُوا لَا يَرْفَعُونَ لُقْمَةً إِلَّا رَبَتْ مِنْ أَسْفَلِهَا أَكْثَرُ مِنْهَا، فَقَالَ: يَا أُخْتَ بَنِي فِرَاسٍ! مَا هٰذَا؟ فَقَالَتْ: وَقُرَّةِ عَيْنِي إِنَّهَا الآنَ لأَكْثَرُ مِنْهَا قَبْلَ أَنْ نَأْكُلَ، فَأَكَلُوا، وَبَعَثَ بِهَا إِلى النَّبِيِّ ﷺ فَذَكَرَ أَنَّه أَكَلَ مِنْهَا. وفي روَايةٍ: إِنَّ أَبَا بَكْرٍ قَالَ لِعَبْدِ الرَّحْمٰنِ: دُونَكَ أَضْيَافَكَ، فَإِنِّي مُنْطَلِقٌ إِلى النَّبِيِّ ﷺ، فَافْرُغْ مِنْ قِرَاهُم قَبْلَ أَنْ أَجِيءَ، فَانْطَلَقَ عَبْدُ الرَّحْمٰنِ، فَأَتَاهم بِمَا عِنْدَه، فَقَالَ: اطْعَمُوا؛ فَقَالُوا: أَيْنَ رَبُّ مَنزِلِنَا؟ قَالَ: اطْعَمُوا.

"బనీ ఫిరాస్ సోదరీ! ఏమిటీ ఈ వింత?" అని అడిగారు. అందుకామె "నా కంటి చలువ సాక్షి! (ఇది దైవేతరుల మీద ఒట్టు వేయటం నిషిద్ధం చేయబడక ముందు జరిగిన సంఘటన) ఈ అన్నం పూర్వం కన్నా మూడు రెట్లు పెరిగిపోయింది" అన్నారు. అప్పుడు అబూబక్ర్ (రజి) ఆ అన్నంలో కొంత తిని, తాను అంతకుముందు షైతాన్ (దుష్టప్రేరేపణ) వల్ల ఒట్టు వేశానని చెప్పారు. ఆ తర్వాత అందులో నుంచి ఒక ముద్ద తిని మిగిలింది దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకొని వెళ్ళారు. ఆ అన్నం ఉదయం వరకూ ఆయన దగ్గరే ఉండింది.

(ఆ కాలంలో) మాకు ఇతరులు కొందరితో ఒప్పందం కుదిరి ఉంది. అప్పటికి దాని గడువు ముగిసి పోయింది. మేం పన్నెండు మందిమి (కాపలా పని మీద) వివిధ చోట్లకు వెళ్ళి ఉన్నాం. మాలో ప్రతి ఒక్కని వెంట కొందరు అనుచరులు ఉన్నారు. ఒక్కొక్కని వెంట ఎంతమంది ఉన్నారో దేవునికే బాగా తెలుసు. (దైవప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకువెళ్ళిన) ఆ అన్నాన్ని వాళ్ళందరూ తిన్నారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: అబూబక్ర్ (రజి) తాను అన్నం తిననని ఒట్టేసుకున్నారు. ఆయన భార్య కూడా

قَالُوا: مَا نَحْنُ بِآكِلِينَ حَتَّى يَجِيءَ رَبُّ مَنْزِلِنَا، قَالَ: اقْبَلُوا عَنَّا قِرَاكُم، فَإِنَّه إِنْ جَاءَ وَلَمْ تَطْعَمُوا، لَنَلْقَيَنَّ مِنْه فَأَبَوْا، فَعَرَفْتُ أَنَّه يَجِدُ عَلَيَّ، فَلَمَّا جَاءَ تَنَحَّيْتُ عَنْهُ، فَقَالَ: مَا صَنَعْتُم؟ فَأَخبروه، فَقَالَ: يَا عَبْد

అన్నం తినని ఒట్టేసుకుంది. అతిథి లేక అతిథులు కూడా అబూబక్ర్ (రజి) తిననంతవరకు తామూ తినమని ఒట్టేసుకున్నారు. (ఆ తర్వాత) అబూబక్ర్ తాను షైతాన్ మూలంగా ఒట్టేసుకున్నానని చెప్పి అన్నం తెప్పించుకొని తిన్నారు. ఆయన అతిథులు కూడా తిన్నారు. పై నుంచి ముద్ద లేపుతుంటే ఆ అన్నం క్రింద నుంచి ఎన్నో రెట్లు పెరిగిపోతూ ఉండింది. అప్పుడాయన తన భార్యను ఉద్దేశ్యించి, "ఓ బనీ ఫిరాస్ సోదరీ! ఏమిటీ వింత?" అని అడిగారు. అందుకు ఆమె (కూడా ఆశ్చర్యపోతూ) "నా కంటిచలువ సాక్షి! ఈ అన్నం మేము తినకముందు ఎంతుందో ఇప్పుడు దాని కంటే చాలా ఎక్కువగా ఉంది" అన్నారు. అప్పుడు వాళ్ళింటి వారంతా ఆ అన్నం తిన్నారు. ఆ తర్వాత దాన్ని దైవప్రవక్త (సల్లం) దగ్గరికి పంపించారు. ఉల్లేఖకుడు చెప్పినట్లు దైవప్రవక్త (సల్లం) కూడా ఆ అన్నం తిన్నారు.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: అబూబక్ర్ (రజి) (తన కుమారుడయిన) అబ్దుర్రహ్మాన్‌కు 'నువ్వు మన అతిథుల్ని కనిపెట్టుకొని ఉండు. నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్తున్నాను. నేను తిరిగొచ్చేటప్పటికి అతిథి సత్కారాలన్నీ పూర్తయిపోయి ఉండాలి" అని

الرَّحمٰنِ! فَسَكتُّ، ثُمَّ قَالَ: يَا عبْدَ الرَّحمٰنِ! فَسَكَتُّ، فَقَالَ: يَا غُنْثَرُ أَقْسَمْتُ عَلَيْكَ إِنْ كُنْتَ تَسمَعُ صَوتِي لمَا جِئْتَ! فَخَرَجتُ، فَقُلْتُ: سَلْ أَضْيَافَكَ، فَقَالُوا: صَدَقَ، أَتَانَا بِهِ. فَقَالَ: إِنَّمَا انْتَظَرتُمونِي وَاللهِ! لَا أَطعَمُه اللَّيْلَةَ، فَقَالَ الآخَرونَ: وَاللهِ! لَا نَطْعَمُهُ حَتَّى تَطعَمَهُ، فَقَالَ: وَيْلَكُم مَا لَكُم

ఆదేశించి వెళ్ళిపోయారు. అబ్దుర్రహ్మాన్ (లోపలికి) వెళ్ళి (తమ దగ్గరవున్న ఆహార పదార్థాలు) తీసుకొనివచ్చి అతిథుల ముందు ఉంచి "తినండి" అని అన్నారు. అందుకు అతిథులు "మన ఇంటాయన ఏరి? ఎక్కడున్నారు?" అని అడిగారు. అందుకు అబ్దుర్రహ్మాన్ మాట్లాడుతూ, "(ఆయన్ని వదిలేయండి) మీరు మా తరపు నుండి ఆతిథ్యం స్వీకరించండి. ఎందుకంటే, ఒకవేళ మీరు అన్నం తినక ముందే ఆయన (అబూబక్ర్) ఇంటికి వచ్చేసినట్లయితే మాకు తిట్లు పడతాయి (కనుక దయచేసి మీరు మొదలుపెట్టండి)" అని బతిమాలారు. కాని వారు మాత్రం తినడానికి అంగీకరించలేదు.

(ఆ తర్వాత అబ్దుర్రహ్మాన్ ఇలా చెబుతున్నారు:) అప్పుడు నేను ఆయన ఎలాగైనా నన్ను కోపగించుకుంటారని అనుకున్నాను. అందుకని ఆయన ఇంటికి రాగానే నేను (భయపడి) ఓ మూలకెళ్ళి దాక్కున్నాను. ఆయన వచ్చీ రాగానే, "ఏం చేస్తున్నారు? భోజనం అయిందా?" అని అడిగారు. వారు ఆయనకు విషయం చెప్పేశారు. ఆయన (కోపంతో) "ఒరేయ్ అబ్దుర్రహ్మాన్!" అని కేకవేశారు. నేను నిశ్శబ్దంగా ఉండిపోయాను. ఆయన

لَا تَقْبَلُونَ عَنَّا قِرَاكُم؟ هَاتِ طَعَامَكَ، فَجَاءَ بِهِ، فَوَضَعَ يَدَه، فَقَالَ: بِسْمِ اللهِ. الأولى مِنَ الشَّيطَانِ، فَأَكَلَ وَأَكَلُوا. متفقٌ عليه.

قوله: «غُنْثَر» بغينٍ معجمةٍ مضمومةٍ، ثُم نونٍ ساكنةٍ، ثم ثاءٍ مثلثةٍ وهو: الغَبِيُّ الجَاهلُ، وقوله: «فجدَّعَ» أي: شَتَمَه، وَالجَدع: القَطع. قوله: «يَجِدُ علي» هو بكسر الجيمِ أيْ: يَغْضَبُ.

మళ్ళీ "ఒరేయ్ అబ్దుర్రహ్మాన్!" అని కేకవేశారు. అప్పటికీ నేను జవాబు ఇవ్వ లేదు. (మూడోసారి) ఆయన "ఒరేయ్ చవట! వినిపించట్లేదట్రా, త్వరగా బయటికి రా. లేకపోతే ఒట్టే" అని అన్నారు. నేను బయటికి వచ్చి "(నాన్నా! మేము మాత్రం ఏ లోటూ చేయలేదు) కావాలంటే అతిథుల్ని అడిగి చూడండి" అని అన్నాను. అంతలో అతిథులు కల్పించుకొని, "అబ్దుర్రహ్మాన్ చెబుతుంది నిజమే. ఇతను మా దగ్గరికి అన్నం తీసుకు వచ్చాడు" అని చెప్పారు. "అంటే మీరు నా కోసం ఎదురు చూస్తున్నా రన్నమాట. దైవం సాక్షి! ఈ రోజు రాత్రి నేను అన్నం తినను" అని అన్నారు అబూబక్ర్ (రజి). ఆ మాటకు ఇత రులు కూడా "దైవం సాక్షి! మీరు తిన నంతవరకూ మేము కూడా తినము" అని ఒట్టేసుకున్నారు. అందుకు అబూ బక్ర్ (రజి), "ఏంటండి, మా ఆతిథ్యం స్వీకరించమంటే అలా చేస్తారేమిటి? సరే, నా కోసం కూడా అన్నం తీసుకురా (నాయనా)" అని ఆదేశించారు. అబ్దు ర్రహ్మాన్ అన్నం తీసుకురాగానే ఆయన అందులో చేయి ఉంచి "ఇందాక (నేను కోపంలో ఒట్టేసుకున్న స్థితి) షైతాన్ మూలంగా వచ్చింది" అని చెప్పి అన్నం తిన్నారు. ఆయనతోపాటు

ఇతరులు కూడా ఆ అన్నం తిన్నారు.
(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజు వ్యవధుల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రియాజుస్సాలిహీన్ గ్రంథ ప్రతుల్లో, "ఫతఫర్రఖ్‌నా ఇస్‌నై అషర రజులన్" అని ఉంది. కాని సహీహ్ ముస్లిం గ్రంథంలో 'ఫఫర్రఖ్‌నా' అని ఉంది. దీని అర్థం మేము పన్నెండుమందిని వేర్వేరు కూటములుగా విభజించాము అని. సహీహ్ బుఖారీ గ్రంథంలో, "ఫఅర్రఫ్‌నా" అని ఉంది. పర్యవేక్షకుణ్ణి నియమించటం అని దీని అర్థం. ముస్లిం గ్రంథ వ్యాఖ్యానంలో ఇమామ్ నవవీ (రహ్మతై) గారు ఈ రెండు పదాలూ సరైనవేనని పేర్కొన్నారు. సైన్యాధ్యక్షుడు, కమాండరు కాక సైన్యపర్యవేక్షణ కోసం, మంచిచెడ్డలు తెలుసుకోవటం కోసం నియమితుడైన ప్రత్యేక అధికారిని 'అరీఫ్' అంటారు. మొత్తానికి దీని భావం ఏమిటంటే ఆ కాలంలో పన్నెండు మందిని అరీఫ్‌లుగా నియమించటం జరిగింది. వారిలో ప్రతి ఒక్కరి వెంట వారి సహాయార్థం కొంతమంది అనుచరులు కూడా ఉండేవారు.

1) హదీసులో వివరించబడిన విధంగా ధార్మిక పాఠశాలల్లో ధార్మిక విద్య నభ్యసించే విద్యార్థుల్ని ప్రజలు తమ ఇండ్లకు పిలుచుకొనివెళ్ళి వారికి అన్నం తినిపించటం చేయవచ్చు. ఇంతకు ముందు కొన్నికొన్ని ప్రాంతాల్లో కొందరు ఈ విధానాన్ని పాటించేవారు. బహుశా ఇప్పటికీ ఎక్కడైనా ఈ విధానం అమల్లో ఉండవచ్చు.

2) పిల్లలకు సంస్కారం నేర్పే ఉద్దేశ్యంతో తండ్రి వారిని మందలించవచ్చు. వారిని తిట్టడం, శాపనార్థాలు పెట్టడంలోనూ తప్పులేదు.

3) ధర్మసమ్మతమైన ఆహార పదార్థాలకు సంబంధించి వాటిని తినమని ఒట్టేసుకోవడంలో తప్పులేదు.

4) ఒకవేళ అంతకంటే మంచి పద్ధతి ఉందనుకుంటే ఒట్టుని భంగం చేసుకొని ఆ పద్ధతిని అవలంబించాలి. అయితే అలాంటి సందర్భంలో ఆ ఒట్టుకి పరిహారం చెల్లించవలసి ఉంటుంది.

5) ఇందులో 'కరామత్' నిజమని నిరూపించబడింది. కొద్దిపాటి అన్నంలోనే దేవుడు ఎంత శుభాన్ని అనుగ్రహించాడంటే అబూబక్ర్ ఇంటివారు, ఆయన అతిథులు, దైవప్రవక్త (సల్లం), పన్నెండు మంది అరీఫ్‌లు తమ అనుచరుల సమేతంగా అందరూ ఆ అన్నం తిన్నారు. (ఫత్‌హుల్ బారీ, కితాబుల్ మనాఖిబ్)

١٥٠٥ ـ وَعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قال: قال رَسُولُ اللهِ ﷺ: «لَقَدْ كَانَ فِيمَا قَبْلَكُم مِنَ الأُمَمِ نَاسٌ مُحَدَّثُونَ فَإن يَكُ في أُمَّتي أَحَدٌ، فَإِنَّهُ عُمَرُ» رواه البخاري. ورواه مسلم من رواية عائشةَ، وفي روايَتِهما: قال ابنُ وَهْبٍ: «مُحَدَّثُونَ» أي: مُلْهَمُونَ.

1505. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీకు పూర్వపు సమాజాల్లో మగతలో దేవుని విషయాలు తెలుసుకునేవారు కొందరుండేవారు. ఒకవేళ నా అనుచర సమాజంలో అలాంటివారు ఎవరైనా ఉంటే ఆయన ఉమర్(రజి). (బుఖారీ)

ముస్లిం ఈ హదీసును ఆయిషా (రజి. అన్హా) ఆధారంగా వెలికితీశారు. ఆ రెండు హదీసుల్లోనూ ఇబ్నె వహబ్, ముహద్దసూన్ అంటే ముల్హమూన్ అని అర్థమని పేర్కొన్నారని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుని తరపు నుండి మనసులో విషయాలు నాటబడేవారిని "ముల్హమూన్" అని అంటారు. ఉదాహరణకు ఒకవేళ శత్రువుల బెడద ఉందనుకుంటే మూసాను నదిలో వదిలేయమని మూసా తల్లికి దేవుని తరపు నుండి మనసులో ఒక ఆలోచన వచ్చింది. అలాగే మర్యమ్ (అలైహా)కు కూడా మనసులో దేవుని తరపు నుండి విషయాలు నాటబడుతూ ఉండేవి. ఇవన్నీ కూడా కరామత్‌కు సంబంధించిన వివిధ రూపాలే. పోతే ఈ హదీసు ముఖ్యంగా ఉమర్ (రజి) ఔన్నత్యాన్ని వివరిస్తోంది.

١٥٠٦ ـ وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ، رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: شَكَا أَهْلُ الكُوفةِ سَعْداً، يَعْني: ابْنَ أَبِي وَقَّاصٍ، رَضِيَ اللهُ عَنْهُ، إلى عُمَرَ بْنِ الخَطَّاب، رضِيَ اللهُ عَنْهُ، فَعَزَلَه وَاسْتَعْمَلَ عَلَيْهِمْ عَمَّاراً، فَشَكَوْا حَتَّى ذَكَرُوا

1506. హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం: కూఫావాళ్ళు సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ గురించి ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)కు ఫిర్యాదు చేశారు. దాంతో ఉమర్ (రజి) సాద్‌ను (గవర్నరు) పదవి నుంచి తొలగించి అమ్మార్ (రజి)ని వారికి గవర్నరుగా నియమించారు. కూఫావాళ్ళు సాద్

أَنَّهُ لَا يُحْسِنُ يُصَلِّي، فَأَرْسَلَ إِلَيْهِ، فَقَالَ: يَا أَبَا إِسْحٰقَ! إِنَّ هٰؤُلَاءِ يَزْعُمُوْنَ أَنَّكَ لَا تُحْسِنُ تُصَلِّي، فَقَالَ: أَمَّا أَنَا وَاللهِ! فَإِنِّي كُنْتُ أُصَلِّي بِهِمْ صَلَاةَ رَسُولِ اللهِ ﷺ، لَا أَخْرِمُ عَنْهَا أُصَلِّي صَلَاةَ الْعِشَاءِ فَأَرْكُدُ فِي الْأُوْلَيَيْنِ وَأُخِفُّ فِي الْأُخْرَيَيْنِ، قَالَ: ذٰلِكَ الظَّنُّ بِكَ يَا أَبَا إِسْحَاقَ! وَأَرْسَلَ مَعَهُ رَجُلًا- أَوْ رِجَالًا-

(రజి) గురించి ఎంతగా ఫిర్యాదు చేశారంటే కనీసం ఆయన నమాజు కూడా సరిగా చేయించరని చెప్పారు. అప్పుడు ఉమర్ (రజి) ఆయన్ని పిలిపించి "అబూ ఇస్‌హాఖ్! (ఇది సాద్ మారుపేరు.) వీళ్ళు నువ్వు నమాజ్ సరిగ్గా చేయించటం లేదని అంటున్నారేమిటి?" అని అడిగారు. అందుకు సాద్ ఇలా బదులు చెప్పారు: "నేనా.... దైవం సాక్షి! నేను మాత్రం వీరికి దైవ ప్రవక్త (సల్లం) చేయించిన విధంగా నమాజ్ చేయించేవాణ్ణి. అందులో నేను ఎలాంటి లోపం రానిచ్చేవాణ్ణి కాదు. నేను మగ్రిబ్, ఇషా నమాజులు చేయిస్తాను. మొదటి రకాతుల్లో చాలా సేపు నిలబడతాను. ఆ తర్వాతి రకాతుల్లో తక్కువసేపు నిలబడతాను." ఆయన సమాధానం విని ఉమర్(రజి), "అబూ ఇస్‌హాఖ్! మీ గురించి నేననుకున్నదీ అదే!" అని అన్నారు.

ఆ తర్వాత ఉమర్ (రజి) సాద్ (రజి)పై వచ్చిన ఆరోపణల గురించి విచారించటానికి ఆయనవెంట ఒక వ్యక్తిని (లేక) కొంతమందిని కూఫా పంపించారు. వారు కూఫాలోని అన్ని మస్జిదులు తిరిగి ఆయన గురించి ప్రజలను విచారించారు. అందరూ ఆయన మంచి తనాన్ని కొనియాడారు. అయితే వారు

إلى الكُوفَةِ يَسْأَلُ عَنْهُ أَهْلَ الكُوفَةِ، فَلَمْ يَدَعْ مَسْجِداً إِلَّا سَأَلَ عَنْهُ، وَيُثْنُونَ مَعْرُوفاً، حَتَّى دَخَلَ مَسْجِداً لِبَنِي عَبْسٍ، فَقَامَ رَجُلٌ مِنْهُمْ، يُقَالُ لَهُ أُسَامَةُ بْنُ قَتَادَةَ، يُكَنَّى أَبَا سَعْدَةَ، فَقَالَ: أَمَا إِذْ نَشَدْتَنَا فَإِنَّ سَعْداً كَانَ لَا يَسِيرُ بِالسَّرِيَّةِ وَلَا يَقْسِمُ بِالسَّوِيَّةِ، وَلَا يَعْدِلُ فِي القَضِيَّةِ، قَالَ سَعْدٌ: أَمَا وَاللهِ! لأَدْعُوَنَّ بِثَلَاثٍ: اللَّهُمَّ إِنْ كَانَ عَبْدُكَ هذا كَاذِباً، قَامَ رِيَاءً، وَسُمْعَةً، فَأَطِلْ عُمُرَهُ، وَأَطِلْ فَقْرَهُ، وَعَرِّضْهُ لِلفِتَنِ. وَكَانَ بَعْدَ ذٰلِكَ إِذا سُئِلَ يَقُولُ: شَيْخٌ كَبِيرٌ مَفْتُونٌ، أَصَابَتْنِي دَعْوَةُ سَعْدٍ. قَالَ عَبْدُ المَلِكِ بْنُ عُمَيْرٍ الرَّاوِي عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ: فَأَنَا رَأَيْتُهُ بَعْدُ قَدْ سَقَطَ حَاجِبَاهُ عَلى عَيْنَيْهِ مِنَ الكِبَرِ، وَإِنَّهُ لَيَتَعَرَّضُ لِلجَوَارِي فِي الطُّرُقِ فَيَغْمِزُهُنَّ. متفقٌ عليهِ.

బనూ అబస్‌కు చెందిన మస్జిద్‌కు వెళ్ళి విచారించినప్పుడు అక్కడి నమాజీల్లో ఉసామా బిన్ ఖతాదా అనబడే వాడొకడు (అతని మారుపేరు అబూ సాద) లేచి, "మీరు అడిగారు కనుక చెబుతున్నాను. సాద్ సైనిక దళాలతో కలిసి యుద్ధానికి పోరు. (యుద్ధ సొత్తును) సమానంగా పంచరు. వ్యవహారాలు విచారించినప్పుడు న్యాయంగా తీర్పివ్వరు" అని అన్నాడు.

అది విని సాద్(రజి) "అలాగయితే నేను కూడా ఇతనికి మూడు శాపాలు పెడ్తాను (ఇతను సత్యవంతుడయితే ఆ శాపాలకు గురికాకుండా ఉంటాడు)" అని చెప్పి, "ఓ అల్లాహ్! ఈ నీ దాసుడు అబద్ధం చెబుతున్నట్లయితే, పేరు ప్రతిష్ఠల కోసం, ప్రజల ముందు తన గొప్పదనాన్ని చాటుకోవటం కోసం నా మీద నిందలు మోపటానికి నిలబడినట్లయితే ఇతనికి దీర్ఘాయుషును ప్రసాదించు. దీర్ఘకాల దారిద్ర్యానికి లోనుచేయి, ఇంకా ఇతన్ని పరీక్షలకు గురిచెయ్యి" అని ప్రార్థించారు. (చివరికి ఆయన శపించినట్లుగానే జరిగింది). ఆ తర్వాత ఎవరైనా అతన్ని అతని పరిస్థితి గురించి అడిగితే, "నేను చాలా ముసలోణ్ణయిపోయాను, పరీక్షలకు గురై ఉన్నాను. నాకు సాద్ శాపం తగిలింది" అని అనేవాడు.

జాబిర్ బిన్ సమురా (రజి) నుండి ఈ హదీసును ఉల్లేఖించిన అబ్దుల్ మలిక్ బిన్ ఉమైర్ ఇలా అంటున్నారు: ఆ తర్వాతి రోజుల్లో నేనతన్ని చూశాను. వృద్ధాప్యం వల్ల అతని కనురెప్పలు వ్రేలాడిపోయి కళ్ళమీద పడ్డాయి. అతను దారులవెంట వచ్చేపోయే అమ్మాయిలను అల్లరిపెడ్తూ వారికి సైగలు చేసేవాడు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మొదటి విషయం, ఈ హదీసులో సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ ఘనత వివరించబడింది. ఆయన చేసే ప్రార్థనలు అంగీకరించబడేవి. రెండోది, ఎవరి గురించయినా విచారణ జరపదలచినప్పుడు సజ్జనుల్ని, సంస్కరణా భావం కలవారిని అడగాలి. ఉదాహరణకు ఈ హదీసులో కూఫాలోని మస్జిదులకు వెళ్ళి నమాజీలను విచారించటం జరిగింది. మూడోది, సముచితమని భావించినప్పుడు ప్రభుత్వాధికారులను మార్చటంలో తప్పులేదు. ఉదాహరణకు ఈ హదీసులో సాద్ (రజి)ని పదవి నుంచి తొలగించటం జరిగింది. నిజానికి ఆయన మీద వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధమైనవి. అయినప్పటికీ ఉమర్ (రజి) పరిస్థితుల స్వరూపం దృష్ట్యా ఆయన్ని పదవీచ్యుతుణ్ణి చేసి కూఫావారికి మరో కొత్త గవర్నరును నియమించటమే సముచిత మని భావించారు. నాల్గోది, ఇందులో 'కరామత్' అనేది సత్యమని నిరూపించబడింది. ఎలాగంటే సాద్ (రజి) గారు పెట్టిన మూడు శాపాలూ ఆమోదించబడ్డాయి.

١٥٠٧ - وَعَنْ عُرْوَةَ بنِ الزُّبَيْرِ أَنَّ سَعِيدَ بْنَ زَيْدِ بْنِ عَمْرِو بْنِ نُفَيْلٍ، رَضِيَ اللهُ عَنْهُ خَاصَمَتْهُ أَرْوَى بِنْتُ أَوْسٍ إِلى مَرْوَانَ بنِ الحَكَمِ. وَادَّعَتْ أَنَّهُ أَخَذَ شَيْئاً مِنْ أَرْضِهَا، فَقَالَ سَعِيدٌ: أَنَا كُنْتُ آخُذُ مِنْ

1507. హజ్రత్ ఉర్వా బిన్ జుబైర్(రజి) కథనం: సయీద్ బిన్ జైద్ బిన్ అమ్ర్ బిన్ నుఫైల్ (రజి)తో అర్వా బిన్తె ఔస్ (అనే స్త్రీ) వాదులాడి ఆ వివాదాన్ని మర్వాన్ బిన్ హకమ్ (మదీనా గవర్నరు) దృష్టికి తీసుకెళ్ళింది. సయీద్ తన భూమిలోని కొంతభాగాన్ని ఆక్రమించారని ఫిర్యాదు చేసింది.

أَرْضِهَا شَيْئاً بَعْدَ الَّذِي سَمِعْتُ مِنْ رَسُولِ اللهِ ﷺ؟! قَالَ: مَاذَا سَمِعْتَ مِنْ رَسُولِ اللهِ ﷺ؟ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ أَخَذَ شِبْراً مِنَ الأَرْضِ ظُلْماً، طُوِّقَهُ إِلى سَبْعِ أَرَضِينَ» فَقَالَ لَهُ مَرْوَانُ: لَا أَسْأَلُكَ بَيِّنَةً بَعْدَ هذا، فَقَالَ سَعِيدٌ: اللَّهُمَّ! إِنْ كَانَتْ كَاذِبَةً، فَأَعْمِ بَصَرَهَا، وَاقْتُلْهَا فِي أَرْضِهَا، قَالَ: فَمَا مَاتَتْ حَتَّى ذَهَبَ بَصَرُهَا، وَبَيْنَمَا هِيَ تَمْشِي فِي أَرْضِهَا إِذْ وَقَعَتْ فِي حُفْرَةٍ فَمَاتَتْ. متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ عَنْ مُحَمَّدِ بْنِ زَيْدِ بْنِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ بِمَعْنَاهُ وَأَنَّهُ رَآهَا عَمْيَاءَ تَلْتَمِسُ الجُدُرَ تَقُولُ: أَصَابَتْنِي دَعْوَةُ سَعِيدٍ، وَأَنَّهَا مَرَّتْ عَلى بِئْرٍ فِي الدَّارِ الَّتِي خَاصَمَتْهُ فِيهَا، فَوَقَعَتْ فِيهَا، فَكَانَتْ قَبْرَهَا.

దానికి సయీద్ (నిర్ఘాంతపోయి) "దైవ ప్రవక్త (సల్లం) నోట (హెచ్చరిక) విన్న నేను ఈవిడ భూమిని ఆక్రమించ గలనా?" అని అన్నారు. అప్పుడు మర్వాన్ (రజి) అడిగారు: "దైవప్రవక్త (సల్లం) నోట మీరు ఏం (హెచ్చరిక) విన్నారు?" అని. అందుకాయన దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబు తుండగా తాను విన్నానని చెప్పారు: "ఎవరయితే అక్రమంగా జానెడు భూమిని ఆక్రమించుకుంటాడో, ప్రళయదినాన ఏడు భూముల హారాన్ని వారి మెడలో (గుదిబండగా) వేయటం జరుగుతుంది."

అది విని మర్వాన్ "ఇక మిమ్మల్ని నేను ఏ ఆధారం అడగను" అని అన్నారు. అప్పుడు సయీద్ (రజి) ఆమెను ఈ విధంగా శపించారు: "ఓ అల్లాహ్! ఈ స్త్రీ గనక అబద్ధం చెబుతున్నట్లయితే నీవు ఈమె చూపుని పోగొట్టు. ఈమెను ఈవిడ భూమిలోనే చావుకి గురిచేయి."

ఉర్వా (రజి) ఇలా అంటున్నారు: ఆ స్త్రీ మరణానికి ముందు ఆమె చూపు పోయింది. ఒకసారి ఆమె తన స్థలంలో నడుస్తుండగా ఒక గోతిలో పడి చచ్చి పోయింది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలో ఇదే అర్థాన్నిచ్చే వేరొక హదీసు ఉంది. అది ముహమ్మద్ బిన్

జైద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ నుండి ఉల్లేఖించబడింది. అందులో ఇలా ఉంది: ఒకసారి ఆ స్త్రీ అంధురాలై గోడలు వెతుక్కుంటూ నడుస్తుండగా ముహమ్మద్ బిన్ జైద్ చూశారు. అప్పుడామె తనకు సయీద్ శాపం తగిలిందని చెప్పుకుంటూ పోసాగింది. ఒకసారి ఆమె ఒకప్పుడు తాను గొడవపడ్డ స్థలంలోనే బావి దగ్గర్నుండి వెళ్తూ అందులో పడి మరణించింది. ఆ భూభాగమే ఆమెకు సమాధి అయింది.

(సహీహ్ బుఖారీలోని సృష్టిఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ముసాఖాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సయీద్ బిన్ జుబైర్ (రజి) చాలా గొప్ప సహాబీ. ఇహలోకంలోనే స్వర్గశుభవార్త విన్న పదిమంది దైవప్రవక్త సహచరుల్లో ఈయన కూడా ఒకరు. మర్వాన్ బిన్ హకమ్ హసన్, హుసైన్‌లలాగా చిన్న సహచరుల కోవకు చెందినవారు. ఈయన ముఆవియా (రజి) ఖిలాఫత్ కాలంలో మదీనా నగరానికి గవర్నరుగా ఉండేవారు. హదీసులో వివరించబడిన సంఘటన ఆ కాలంలో జరిగినదే. యజీద్ కుమారుడు ముఆవియా బిన్ యజీద్ తర్వాత ఈయన కొన్ని నెలలపాటు ముస్లింల ఖలీఫాగా కూడా ఉన్నారు. ఈ హదీసులో సయీద్ బిన్ జైద్ ఘనత వివరించబడింది. ఆయన చేసే ప్రార్థనలు అంగీకరించబడేవి. ఇది ఆయన 'కరామత్'కు నిదర్శనం.

2) బాధితుని శాపం కొన్ని సందర్భాల్లో వెంటనే ఆమోదించబడుతుంది. అందుకని పుణ్యపురుషుల శాపాలకు గురికాకుండా ఉండాలంటే వారిని బాధించకుండా జాగ్రత్తపడాలి.

١٥٠٨ ـ وَعَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: لَمَّا حَضَرَتْ أُحُدٌ دَعَانِي أَبِي مِنَ اللَّيْلِ فَقَالَ: مَا أُرَانِي إِلَّا مَقْتُولًا فِي أَوَّلِ مَنْ يُقْتَلُ مِنْ أَصْحَابِ النَّبِيِّ ﷺ، وَإِنِّي لَا أَتْرُكُ بَعْدِي أَعَزَّ عَلَيَّ

1508. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం: ఉహుద్ యుద్ధం సంభవించినప్పుడు మా నాన్న (అబ్దుల్లాహ్) రాత్రివేళ నన్ను పిలిచి "(బాబూ) రేపు యుద్ధంలో మొట్టమొదట హతులయ్యే దైవప్రవక్త సహచరుల్లో నేను

مِنْكَ غَيْرَ نَفْسِ رَسُولِ اللهِ ﷺ، وَإِنَّ عَلَيَّ دَيْناً فَاقْضِ، وَاسْتَوْصِ بِأَخَوَاتِكَ خَيْراً فَأَصْبَحْنَا، فَكَانَ أَوَّلَ قَتِيلٍ؛ وَدَفَنْتُ مَعَهُ آخَرَ فِي قَبْرِهِ، ثُمَّ لَمْ تَطِبْ نَفْسِي أَنْ أَتْرُكَهُ مَعَ آخَرَ. فَاسْتَخْرَجْتُهُ بَعْدَ سِتَّةِ أَشْهُرٍ، فَإِذَا هُوَ كَيَوْمَ وَضَعْتُهُ غَيْرَ أُذُنِهِ، فَجَعَلْتُهُ فِي قَبْرٍ عَلَى حِدَةٍ. رواه البخاري.

కూడా ఉంటానని నాకనిపిస్తోంది. ఇప్పుడు నేను వదలి వెళుతున్నవారిలో దైవప్రవక్త (సల్లం) తర్వాత నాకు నీకంటే ప్రియమైనవారు మరెవరూ లేరు. నాకు కొంత అప్పు ఉంది. నువ్వు దాన్ని మర్చిపోకుండా తీర్చు. నీ అక్కా చెల్లెళ్ళపట్ల మేలైన రీతిలో మెలగు" అని చెప్పారు.

తెల్లవారిన తర్వాత చూస్తే అందరికన్నా ముందు మా నాన్నే హతులై ఉన్నారు. నేనాయనతోపాటు వేరొకతన్ని కూడా ఉంచి ఖననం చేశాను. అయితే మా నాన్నను వేరొకతనితో పాటు సమాధిలో అలాగే ఉంచేయటం నా మనసుకు నచ్చలేదు. అందుకని ఆరునెలల తర్వాత నేనాయన్ని (సమాధి నుండి) బయటికి తీశాను. అప్పుడు ఆయన చెవులు తప్ప మిగిలిన శరీరం మొత్తం మొదటిరోజు మేము ఎలా ఉంచామో అలాగే ఉంది. నేను ఆయన్ని (ఆయన భౌతికకాయాన్ని) వేరొక సమాధిలో ఉంచి ఖననం చేశాను. (బుఖారి)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మొదటిది, ఇందులో సహాబీలకు దైవప్రవక్త (సల్లం) పట్ల ఉండిన అపారప్రేమాభిమానాలు, ఆంతరంగిక అనుబంధం వివరించబడ్డాయి. ఆ అనుబంధం వారి దృష్టిలో ప్రపంచంలోని అన్ని వస్తువులకంటే, ఆఖరికి తమ ధనప్రాణాలు, తమ సంతానం కంటే కూడా చాలా గొప్పది. రెండోది, వారు నిత్యం షహాదత్ (వీరమరణం) కోసం ఉవ్విళ్ళూరుతూ ఉండేవారు. మూడోది, తాను అమరగతి నొందబోతున్నానన్న సంగతి జాబిర్ (రజి)కు ముందుగానే

అర్థమయిపోయింది. నాల్గోది, ఆరు నెలల తర్వాత కూడా ఆయన భౌతిక కాయంలో ఎలాంటి మార్పూ రాలేదు. ఇది ఆయన కరామతు. ఐదోది, ఈ హదీసు ద్వారా అవసరమైనప్పుడు సమాధిలో నుండి శవాన్ని బయటికి తీయటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. అయితే శవాన్ని సమాధి చేసి ఎక్కువకాలం జరగకుండా ఉండి, శవం అప్పటిదాకా సురక్షితంగా ఉంటుందన్న నమ్మకం ఉన్నప్పుడే సమాధిని త్రవ్వాలి.

١٥٠٩ ـ وَعَن أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلَيْنِ مِنْ أَصْحَابِ النَّبِيِّ ﷺ خَرَجَا مِنْ عِنْدِ النَّبِيِّ ﷺ في لَيْلَةٍ مُظْلِمَةٍ وَمَعَهُمَا مِثْلُ المِصْبَاحَيْنِ بَيْنَ أَيدِيهِمَا، فَلَمَّا افتَرَقَا، صَارَ مَعَ كلِّ وَاحِدٍ منهما وَاحِدٌ حَتى أَتَى أَهْلَهُ. رواه البخاري مِنْ طرُقٍ؛ وَفي بَعْضِها أَنَّ الرَّجُلَيْنِ أُسَيْدُ بنُ حُضيرٍ؛ وَعَبَّادُ بنُ بِشرٍ رَضِيَ اللهُ عَنْهُمَا.

1509. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త సహచరుల్లో ఇద్దరు బాగా చీకటిగా వున్న ఒక రాత్రి దైవప్రవక్త (సల్లం) దగ్గరి నుంచి (తమ ఇండ్లకు) బయలుదేరారు. వారు బయలుదేరినప్పుడు వారి ముందు దీపంలాంటి ఒక వస్తువు కూడా బయలుదేరింది. అది వారివెంట నడుస్తూ ఉంది. ఆ తర్వాత (తమ దారులు వేరవగానే) వారిద్దరూ విడిపోయారు. అప్పుడు వారిద్దరి వెంట చేరో దీపం బయలుదేరింది. (వాటి వెలుతురులోనే) వారిద్దరూ ఇంటికి చేరుకున్నారు.

బుఖారీ ఈ హదీసును ఎన్నో ఆధారాల ద్వారా సేకరించారు. వాటిలో కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఆ ఇద్దరు మనుషులు 'ఉసైద్ బిన్ హుజైర్' మరియు 'అబ్బాద్ బిన్ బిష్ర్' అని తెలుస్తోంది.

(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దీపం లాంటి వస్తువంటే ఏమిటి? వారి చేతికర్రలు దీపం లాగా వెలుగుతూ ఉన్నాయనీ, దాని వెలుతురులో వారు దారిలోని ఎత్తుపల్లాలు చూసుకొని నడిచేవారని కొంతమంది అంటున్నారు. మరికొంతమంది అది ప్రవక్తృత్వపు జ్యోతి అని చెబుతున్నారు. ఏమైనప్పటికీ అది ఆ ఇద్దరు సహచరుల కరామత్. దైవప్రవక్త (సల్లం) గారి మహిమ (మోజిజా).

١٥١٠ - وَعَنْ أَبِي هُرَيْرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَعَثَ رَسُولُ اللهِ ﷺ عشرَة رَهْطٍ عَيْناً سَرِيَّة، وَأَمَّرَ عَلَيْهِم عَاصِمَ بنَ ثابِتٍ الأنصَارِيَّ، رَضِيَ اللهُ عَنْهُ، فَانْطَلَقُوا حَتَّى إذا كَانُوا بِالهَدْأَةِ، بَيْنَ عُسْفَانَ وَمَكَّةَ؛ ذُكِرُوا لِحَيٍّ مِنْ هُذَيلٍ يُقالُ لَهُمْ: بَنُو

1510. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (నల్లం) పది మందితోకూడిన ఒక సైనిక పటాలాన్ని గూఢచర్యం చేయటం కోసం పంపించారు. ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారీ (రజి)ని వారికి నాయకునిగా నియమించారు. వారు బయలుదేరి ఉస్ఫాన్, మక్కాల మధ్యనున్న 'హద్‌ఆ' ప్రాంతానికి చేరుకువేసరికి బనూ లిహ్‌యాన్ అనబడే హుజైల్‌కు చెందిన ఒక తెగవారికి ఈ సైనికపటాలం గురించి సమాచారం అందింది. వెంటనే వారు దాదాపు వందమంది విలుకాండ్రతో ఆ సైనిక పటాలాన్ని ఎదుర్కోవటానికి బయలుదేరారు. వారి అడుగుల గుర్తుల వెంట నడుస్తూ వారి సమీపానికి చేరుకున్నారు. ఆసిమ్ మరియు ఆయన అనుచరులు వారి రాకను పసిగట్టి ఒకచోట దాక్కున్నారు. (ఈ విషయం తెలుసుకున్న) బనూ లిహ్‌యాన్ అనుచరులు వారిని చుట్టుముట్టి "క్రిందికి దిగి వచ్చి మాకు లొంగిపోండి. మేము మీతో ఒప్పందం చేసుకుంటాం. మీలో ఎవరినీ హతమార్చమని మీకు మాటిస్తున్నాం" అని అన్నారు. అందుకు ఆసిమ్ (రజి) "ప్రజలారా! నేను మాత్రం అవిశ్వాసుల ప్రమాణాన్ని నమ్మి లొంగిపోను. ఓ అల్లాహ్! నీవు మా గురించి నీ ప్రవక్తకు తెలియపరచు" అని అన్నారు. ఆయన

لِحْيَانَ، فَنَفَرُوا لهم بِقَرِيبٍ مِنْ مِائَةِ رَجُلٍ رَامٍ، فَاقْتَصُّوا آثَارَهُمْ، فَلَمَّا أَحَسَّ بِهِمْ عَاصِمٌ وَأَصْحَابُهُ، لَجَؤُوا إِلى مَوْضِعٍ، فَأَحَاطَ بِهِمُ القَوْمُ، فَقَالُوا انْزِلوا، فَأَعْطَوا بِأَيْدِيكُم وَلَكُمُ العَهْدُ وَالمِيثَاقُ أَنْ لَا نَقْتُلَ مِنكم أَحَداً فَقَالَ عَاصِمُ بنُ ثَابِتٍ: أَيُّهَا القَومُ! أَمَّا أَنَا، فَلَا أَنْزِلُ عَلى ذِمَّةِ كَافِرٍ، اللَّهُمَّ أَخْبِرْ عَنَّا نَبِيَّكَ ﷺ، فَرَمَوْهُمْ بِالنَّبْلِ فَقَتَلُوا عَاصِماً، وَنَزَلَ إِلَيْهِمْ ثَلَاثَةُ نَفَرٍ عَلَى العَهدِ والمِيثَاقِ، مِنْهُمْ خُبَيْبٌ، وَزَيْدُ بْنُ الدَّثِنَةِ وَرَجُلٌ آخَرُ. فَلَمَّا اسْتَمْكَنُوا مِنْهُمْ أَطْلَقُوا أَوْتَارَ قِسِيِّهِمْ، فَرَبَطُوهُمْ بِها. قَالَ الرَّجُلُ الثَّالِثُ: هذا أَوَّلُ الغَدْرِ واللهِ! لَا أَصْحَبُكُمْ إِنَّ لي بهؤُلاءِ أُسْوَةً، يُرِيدُ القَتْلى، فَجَرُّوهُ وعَالجوهُ، فَأَبى أَنْ يَصْحَبَهُمْ، فَقَتَلُوهُ، وَانْطَلَقُوا بِخُبَيْبٍ،

ఆ మాట అనగానే శత్రువులు ఆయన మీద బాణాల వర్షం కురిపించి ఆయన్ని హతమార్చారు.

ముగ్గురు మాత్రం వారి మాట మీద వారి ప్రమాణాన్ని నమ్మి లొంగి పోయారు. వారిలో ఒకరు ఖుబైబ్. రెండో ఆయన జైద్ బిన్ దసినా. వీరితో పాటు మూడో వ్యక్తి ఇంకొకరు ఉన్నారు. శత్రువులు వారిని పట్టుకొని వారి వింటి నారులను విప్పదీసి వాటితోనే వారిని కట్టేశారు. మూడో వ్యక్తి అది చూసి, "ఇది మీరు చేస్తున్న మొదటి వాగ్దాన భంగం. దైవం సాక్షి! నేను మీవెంట రాను. ఈ మరణించిన వారే నాకు ఆదర్శప్రాయులుగా కనిపిస్తున్నారు" అని అన్నాడు. శత్రువులు ఆయన్ని లాగి ఈడ్చుకెళ్ళటానికి ప్రయత్నించారు. కాని ఆయన మాత్రం వారివెంట వెళ్ళటానికి నిరాకరించారు. దాంతో శత్రువులు ఆయన్ని కూడా హతమార్చారు. మిగిలిన ఖుబైబ్ మరియు జైద్ బిన్ దసినాను తమ వెంట తీసుకొని వెళ్ళారు. ఆ తర్వాత బద్ర్ యుద్ధానంతరం వారిద్దరినీ మక్కాలో అమ్మేశారు. ఖుబైబ్‌ను హారిస్ బిన్ ఆమిర్ బిన్ నౌఫల్ బిన్ అబ్దె మనాఫ్ కుమారులు కొనుక్కున్నారు. ఆయన బద్ర్ యుద్ధం నాడు హారిస్‌ను హతమార్చి ఉన్నారు. ఖుబైబ్ కొంతకాలంపాటు వారి దగ్గర

وَزَيْدِ بنِ الدَّثِنَةِ، حَتى بَاعُوهُما بمكةَ بَعْدَ وَقْعةِ بَدْرٍ؛ فَابتَاع بَنُو الحَارِثِ بنِ عامرِ بنِ نوفلِ بنِ عبدِ مَنافٍ خُبَيْباً وَكانَ خُبَيْبٌ هُوَ قَتَلَ الحارثَ يَوْمَ بَدْرٍ، فَلَبِثَ خُبَيْبٌ عِنْدَهُم أَسِيراً حَتى أَجْمَعُوا عَلى قَتْلِهِ، فَاسْتَعَارَ مِنْ بَعْضِ بَنَاتِ الحارثِ مُوسَى يَسْتحِدُّ بِهَا فَأَعَارَتْهُ، فَدَرَجَ بُنيٌّ لَهَا وَهِيَ غَافِلَةٌ حَتى أَتَاهُ، فَوَجَدَتْهُ مُجْلِسَهُ عَلى فَخذِهِ وَالمُوسَى بيَدِهِ، فَفَزِعَتْ فَزْعةً عَرَفَهَا خُبَيْبٌ، فَقَالَ: أَتَخْشَيْنَ أَنْ أَقْتُلَهُ مَا كُنْتُ لأَفْعَلَ ذٰلِكَ! قَالَتْ: وَاللهِ! مَا رَأَيْتُ أَسِيراً خَيْراً مِنْ خُبَيبٍ، فَواللهِ! لَقَدْ وَجَدْتُهُ يَوْماً يَأْكُلُ قِطْفاً مِنْ عِنَبٍ في يَدِهِ وإِنَّهُ لَمُوثَقٌ بِالحَدِيدِ وَمَا بِمَكَّةَ مِنْ ثَمَرَةٍ، وَكَانَتْ تَقُولُ:

ఖైదీగా ఉన్నారు. ఆ తర్వాత వారు ఆయన్ని హతమార్చాలని నిర్ణయించుకున్నారు.

(వారి దగ్గర ఖైదీగా ఉన్నప్పుడు) ఒకరోజు ఆయన హారిస్ కుమార్తెల్లో ఒకామెను నాభి క్రింది వెంట్రుకలు గొరుక్కోవటం కోసం మంగలికత్తి ఇవ్వమని అడిగారు. ఆమె అది ఇచ్చింది. అంతలో ఆమె పిల్లవాడొకడు ఖుబైబ్ దగ్గరికి వెళ్ళాడు. అది ఆమె చూసుకో లేదు. ఖుబైబ్ ఆ పిల్లవాడ్ని తనతొడ మీద కూర్చోబెట్టుకున్నారు. ఆయన చేతిలో కత్తి ఉంది. ఆ దృశ్యం చూడగానే ఆ స్త్రీ ఆందోళన పడసాగింది. ఆమె ఆందోళనను గమనించి ఖుబైబ్, "ఏమిటీ? నేను ఈ అబ్బాయిని చంపుతానని భయపడుతున్నావా? నేను అలాంటివాణ్ణి కాదు సుమా!" అన్నారు.

ఆ అమ్మాయి ఇలా అంది: "దైవం సాక్షి! ఖుబైబ్ కన్నా మంచి ఖైదీని నేనెన్నడూ చూడలేదు. దైవం సాక్షి! ఒకరోజు ఆయన, చేతిలో ద్రాక్ష పండ్ల గెల పట్టుకొని తినడం చూశాను. ఆ సమయంలో ఆయన సంకెళ్ళతో బంధించబడి ఉన్నారు. ఆ రోజుల్లో అసలు మక్కాలో పండ్లేలేవు. అందుకే ఆమె తరచూ ఇలా అంటూ ఉండేది: అది ఖుబైబ్‌కు దేవుడిచ్చిన ఆహారమని నా అభిప్రాయం.

إِنَّهُ لَرِزْقٌ رَزَقَهُ اللهُ خُبَيباً، فَلَمَّا خَرَجُوا بِهِ مِنَ الحَرَمِ لِيَقْتُلُوهُ في الحِلِّ، قَالَ لَهُم خُبَيبٌ: دَعُونِي أُصَلِّي رَكْعَتَيْنِ، فَتَرَكُوهُ، فَرَكَعَ رَكْعَتَيْنِ، فَقَالَ: واللهِ! لَوْلا أَنْ تَحْسَبُوا أَنَّ مَا بِي جَزَعٌ لَزِدْتُ، اللَّهُمَّ أَحْصِهِمْ عَدَداً، واقْتُلْهُمْ بِدَداً، ولا تُبْقِ مِنْهُم أَحَداً، وقال:

فَلَسْتُ أُبَالِي حِيْنَ أُقْتَلُ مُسْلِمًا
عَلَى أَيِّ جَنْبٍ كَانَ للهِ مَصْرَعِيْ

وَذَلِكَ فِي ذَاتِ الإِلٰهِ وَإِنْ يَشَأْ
يُبَارِكْ عَلَى أَوْصَالِ شِلْوٍ مُمَزَّعِ

శత్రువులు ఆయన్ని హరమ్ పరిధుల నుండి బయటికి తెచ్చి హిల్ల్ (సమ్మత) ప్రదేశంలో హతమార్చేందుకు తీసుకెళ్ళినప్పుడు (మార్గమధ్యంలో) ఆయన "నన్ను కాస్త వదలండి. నేను రెండు రకాతుల నమాజ్ చేసుకుంటాను" అని అడిగారు. వారు ఆయన్ని వదలి పెట్టారు. ఆయన రెండు రకాతుల నమాజు చేసుకొని వారిని ఉద్దేశ్యించి, "దైవంసాక్షి! చావుభయంతో నేను నమాజు చేస్తున్నానని మీరు తల పోయరనుకుంటే నేను ఇంకా ఎక్కువ నమాజ్ చేసేవాణ్ణి" అన్నారు. ఆ తర్వాత దేవుణ్ణి ఇలా ప్రార్థించారు: ఓ అల్లాహ్! వీరు ఎంత మంది ఉన్నారో లెక్క పెట్టుకో. వీళ్ళను ముక్కలు ముక్కలుగా చేసి చంపు. వీరిలో ఎవరినీ మిగిల్చి ఉంచకు. (ఆ తర్వాత ఒక కవిత చదివారు. దాని భావం ఇది:) "నేను ముస్లిం అయిన స్థితిలో చంప బడుతున్నప్పుడు దైవం కోసం ఏ వైపు నుండి మరణం సంభవించినా నాకు భయం లేదు. నాకు ఈ మరణం దేవుని మార్గంలో వస్తోంది. ఆయన తలచుకుంటే తెగిపోయిన నా శరీర అవయవాలలో శుభం ప్రసాదిస్తాడు."

బంధించి హతమార్చబడే ప్రతి ఒక్క ముస్లిం కోసం ఆయన నమాజు చేసే ఆచారానికి శ్రీకారం చుట్టారు. ఆయన అమరగతి నొందిననాడే దైవప్రవక్త

وَكَانَ خُبَيْبٌ هُوَ سَنَّ لِكُلِّ مُسْلِمٍ قُتِلَ صَبْراً الصَّلاَةَ، وَأَخْبَرَ - يعني النَّبِيَّ ﷺ - أَصْحَابَهُ يَوْمَ أُصِيبُوا خَبَرَهُمْ، وَبَعَثَ نَاسٌ مِنْ قُرَيْشٍ إلى عاصِمِ بْنِ ثَابِتٍ حِينَ حُدِّثُوا أَنَّهُ قُتِلَ أَنْ يُؤْتَوا بِشَيْءٍ مِنْهُ يُعْرَفُ، وكَانَ قَتَلَ رَجُلاً مِنْ عُظَمَائِهِمْ، فَبَعَثَ اللهُ لِعَاصِمٍ مِثْلَ الظُّلَّةِ مِنَ الدَّبْرِ، فَحَمَتْهُ مِنْ رُسُلِهِمْ، فَلَمْ يَقْدِرُوا أَنْ يَقْطَعُوا مِنْهُ شَيْئاً، رواه البخاري. قولُهُ: الهَدْأَةُ: مَوْضِعٌ، وَالظُّلَّةُ: السَّحَابُ. وَالدَّبْرُ: النَّحْلُ. وَقَوْلُهُ: «اقْتُلْهُمْ بِدَداً» بِكَسرِ الباءِ وفتحِها، فمن كسر، قال: هو جمع بِدَّةٍ بكسرِ الباءِ، وهي النصيب، ومعناه: اقْتُلْهُمْ حِصَصاً مُنْقَسِمَةً لِكلِّ وَاحِدٍ مِنْهُمْ نَصِيبٌ، وَمَنْ فَتَحَ، قَالَ: مَعْنَاهُ: مُتَفَرِّقِينَ

(సల్లం) తన సహచరులకు ఈ వార్త తెలిపారు. ఇక ఆసిమ్ హతమార్చబడ్డారని చెప్పగానే ఆయన ఖురైషు సర్దారుల్లో ఒకాయన్ని చంపి ఉన్నందున ఆయన్ని గుర్తు పట్టేందుకు వీలుగా ఆయన శరీరంలోని ఏదైనా ఒక భాగాన్ని తీసుకురమ్మని ఖురైషులు కొంతమందిని పంపించారు. అటు ఆసిమ్ శవాన్ని రక్షించటం కోసం దేవుడు భిడ్డు (లేక తేనెటీగల) దండును పంపాడు. అవి మబ్బుల రూపంలో వచ్చి ఆయన్ని ఖురైషు మనుషుల నుంచి కాపాడాయి. వాటి మూలంగా ఆయన శరీరంలోని ఏ భాగాన్ని వారు కోయలేకపోయారు. (బుఖారీ)

హద్‌ఆ అనేది ఒక ప్రాంతం పేరు. జుల్లహ్ అంటే మబ్బు. దబ్‌రున్ అంటే తేనెటీగ. బిదదా అనేపదం బదదా అని కూడా పఠించబడింది. బదదా అని చదివేవారు దీన్ని బిద్దతున్ అనే పదానికి బహువచనంగా భావిస్తారు. అప్పుడు దీనికి భాగాలు అని అర్థం వస్తుంది. అంటే, "దేవా! వీరిని ఖండఖండాలుగా చేసి చంపు. ప్రతి ఒక్కరూ ముక్కలు కావాలి" అని ఆ వాక్యానికి భావం. అయితే బిదాదన్ అని చదివేవారి ప్రకారం దాని భావం, "వారిని ఒకరి తర్వాత మరొకర్ని వేర్వేరుచేసి చంపు"

في القَتْلِ وَاحداً بَعْدَ وَاحِدٍ مِنَ التَّبْدِيدِ. وفي الباب أحاديثُ كَثِيرَةٌ صَحِيحَةٌ سَبقتْ في مَوَاضِعِها مِنْ هٰذَا الكِتَابِ، مِنها حديثُ الغُلَامِ الذي كَانَ يَأْتي الرَّاهبَ والسَّاحِرَ، وَمِنْهَا حديثُ جُرَيْجٍ، وحديثُ أَصْحَابِ الغارِ الذينَ أَطْبَقَتْ عَلَيْهِمُ الصَّخْرَةُ، وحديثُ الرَّجُلِ الذي سَمِعَ صَوتاً في السَّحَابِ يقولُ: اسْقِ حَدِيقَةَ فُلانٍ، وَغَيْرُ ذٰلِكَ والدَّلَائِلُ في البابِ كثيرَةٌ مَشْهُورَةٌ، وباللهِ التَّوفِيقُ.

అని. అలాంటప్పుడు దానికి తబ్‌దీద్ మూల పదం అవుతుంది.

(కరామత్ నిజమని రుజువు చేసే) ఈ అధ్యాయానికి సంబంధించిన ప్రామాణిక హదీసులెన్నో ఈ గ్రంథంలో ఇంతకు ముందు అనేకచోట్ల , అనేక అధ్యాయాల్లో వచ్చాయి. వాటిలో క్రైస్తవ మత గురువు దగ్గరికి, ఇంద్రజాలికుడి దగ్గరికీ వెళ్తుండే బాలుని కథ (సహనం అధ్యాయం), జురైజ్ కథ (చిత్తశుద్ధి అధ్యాయం), బండరాయి మూలంగా గుహ ద్వారం మూసుకుపోయిన వారి కథ (చిత్తశుద్ధి అధ్యాయం), మబ్బుల్లో నుంచి ఫలానా వాని తోట మీద వర్షం కురిపించు అనే మాటలు విన్న వాని కథ, ఇవేగాక ఇలాంటి ఇతర కథలు, సంఘటనలన్నీ కూడా అలాంటివే. ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధ ఆధారాలు ఎన్నో ఉన్నాయి. అవకాశం కల్పించేవాడు దేవుడే.

(సహీహ్ బుఖారీలోని మగాజీ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'రహ్‌తున్' అంటే ఒక సమూహం అని అర్థం. కొందరి అభిప్రాయం ప్రకారం హదీసులో పేర్కొనబడిన సమూహంలో ఆరుగురు ఉన్నారు. వారిపేర్లు ఆసిమ్ బిన్ సాబిత్, మర్‌సద్ బిన్ అబూ మర్‌సద్; ఖుబైబ్ బిన్ అదీ, జైద్ బిన్ దసినా, అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, ఖాలిద్ బిన్ బుకైర్. మరికొంతమంది ఆ సమూహంలో పదిమంది ఉన్నారని అభిప్రాయపడ్డారు. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

ఈ సంఘటనలో వారివల్ల అనేక కరామత్‌లు జరిగాయి. మొదటిది, వారు ప్రార్థించినట్టుగానే వారు వీరమరణం పొందిన రోజే దేవుడు వహీ ద్వారా తన ప్రవక్తకు ఆ విషయం తెలియజేశాడు. రెండోది, ఖుబైబ్ (రజి) జైల్లో ఉన్నప్పుడు దేవుడు ఆయనకు ఆ కాలంలో లభించని పండ్లు ప్రసాదించాడు. మూడోది, ఆసిమ్‌ను రక్షించటం కోసం దేవుడు తేనెటీగల

లేక భిడ్డాల దండును పంపాడు. నాల్గోది, వారు తమను హతమార్చిన దుర్మార్గుల్ని శపించారు. దాంతో ఆ దుర్మార్గులు వారు శపించినట్లుగానే దుష్పరిణామాలకు గురయ్యారు.

ఈ హదీసు ద్వారా బోధపడే మరికొన్ని అంశాలు ఇవి: 1) శత్రువు గనక కఠినంగా ప్రవర్తిస్తున్నట్లయితే అతను రక్షణ ఇస్తానని మాటిచ్చినా దాన్ని ససేమిరా ఒప్పుకోకూడదు. దానివల్ల తమ ప్రాణాలు పోయినాసరే; అయితే ఒకవేళ అతను మృదువుగా ప్రవర్తిస్తాడన్న ఆశ ఉంటే మాత్రం అతన్ని రక్షణ కోరి ప్రాణాలను కాపాడుకోవటం అవసరం. 2) బహుదైవారాధకులు పెట్టిన శిక్షలకు దైవప్రవక్త సహచరులు ప్రదర్శించిన సహనస్థయిర్యాలు ఈ హదీసులో వివరించ బడ్డాయి. 3) అత్యంత కఠిన కాలంలో కూడా వారు తమ మంచితనాన్ని నిరూపించుకున్నారు. తనకు ప్రాణ శత్రువైన వాని కుమారుడు చేతికి చిక్కినా కూడా అతన్ని ఏమీ అనలేదు. పైగా అతని మీద వాత్సల్యం కురిపించారు. 4) శత్రువుల చేతుల్లో వీరమరణం పొందే ముందు వారి నుంచి అనుమతి తీసుకొని రెండు రకాతులు నమాజ్ చేసుకోవాలి. ఎందుకంటే ఖుబైబ్ (రజి) ఆ విధంగా చేయగా దైవప్రవక్త (సల్లం) ఆయన్ని ఏమీ అనలేదు. పైగా ఆ విధానాన్ని ఇతర ముస్లింల కోసం కూడా నిర్ణయించారు. 5) బహుదైవారాధకుల్ని, దుర్మార్గులైన శత్రువుల్ని శపించవచ్చు. 6) దైవప్రవక్త (సల్లం) కాలంలోని బహుదైవారాధకులు కూడా నిషిద్ధ మాసాలను, నిషిద్ధ ప్రాంతాన్ని (హరమ్‌ను) గౌరవించేవారు. (ఫత్‌హుల్ బారీ)

١٥١١ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُما قَالَ: مَا سَمِعْتُ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ يَقُولُ لِشَيءٍ قَطُّ: إِنِّي لأَظُنُّهُ كَذَا إِلَّا كَانَ كَمَا يَظُنُّ. رَوَاهُ الْبُخَارِيُّ.

1511. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: ఉమర్(రజి) ఏదయినా విషయం గురించి "నా అభిప్రాయం ఇది" అని చెబితే ఆ విషయం ఆయన అన్నట్లుగానే జరిగేది. నేను ఆయన నోట ఈ విధంగా ఎన్నిసార్లు విన్నానో అన్నిసార్లూ అలాగే జరిగింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని మనాఖిబుల్ అన్సార్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇందులో ఉమర్(రజి)గారి మహిమోన్నతులు వివరించబడ్డాయి. దేవుడు ఆయనకు గొప్ప తెలివితేటల్ని, అసామాన్య మేధాసంపత్తిని ప్రసాదించాడు. అందుకే దైవప్రవక్త (సల్లం) తరచూ అంటుండేవారు, "నా అనుచర సమాజంలో దివ్య విషయాలు తెలుసుకునేవాడు ఎవడైనా ఉన్నాడంటే ఆయన ఉమరే" అని.

١٧ ـ كِتَابُ الأُمُوْرِ الْمَنْهِيِّ عَنْهَا

18. వారింపబడిన విషయాల ప్రకరణం

254వ అధ్యాయం

٢٥٤ ـ بَابُ تَحْرِيمِ الْغِيبَةِ وَالأَمْرِ بِحِفْظِ اللِّسَانِ

పరోక్ష నింద నిషిద్ధం, నాలుకను అదుపులో ఉంచుకోవాలనే ఆజ్ఞ గురించి

قالَ اللهُ تَعالى: ﴿وَلَا يَغْتَب بَّعْضُكُم بَعْضًا أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ تَوَّابٌ رَّحِيمٌ﴾ [الحجرات: ١٢]. وقالَ تعالى: ﴿وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ إِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ أُولَٰئِكَ كَانَ عَنْهُ مَسْئُولًا﴾ [الإسراء: ٣٦]. وقالَ تعالى: ﴿مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ﴿١٨﴾﴾ [ق: ١٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"మీలో ఎవరూ ఎవరినీ పరోక్షంగా నిందించ రాదు. మీలో ఎవరైనా మీ మృతసోదరుని మాంసం తినటానికి ఇష్టపడతారా? చూడండి, మీరే స్వయంగా దీనిని అసహ్యించుకుంటారు. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ అత్యధికంగా పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, కరుణించే వాడూను." *(హుజురాత్: 12)*

"మీకు తెలియని విషయం వెంటపడకండి. నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలోనూ విచారణ జరుగు తుంది." *(ఇస్రా: 36)*

"అతని నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పర్యవేక్షకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్: 18)*

إِعْلَمْ أَنَّهُ يَنْبَغِي لِكُلِّ مُكَلَّفٍ أَنْ يَحْفَظَ لِسَانَهُ عَنْ جَمِيعِ الكَلَامِ إِلَّا كَلَاماً ظَهَرَتْ فِيهِ المَصْلَحَةُ، وَمَتَى اسْتَوَى الكَلَامُ وَتَرْكُهُ في المَصْلَحَةِ، فالسُّنَّةُ الإِمْسَاكُ عَنْهُ، لأَنَّهُ قَدْ يَنْجَرُّ الكَلَامُ المُبَاحُ إِلى حَرَامٍ أَوْ مَكْرُوهٍ؛ وَذٰلِكَ كَثِيرٌ في العَادَةِ، وَالسَّلَامَةُ لَا يَعْدِلُهَا شَيْءٌ.

ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు: ఆచరణ చేయుటం విధి అయిన ప్రతివాడూ మాట్లాడటం అవసరం అని తేటతెల్లమయిన

విషయంలో తప్ప మిగతా విషయాలన్నిటిలోనూ నోటిని కాపాడుకోవాలి. ఒకవేళ మాట్లాడటం, మౌనం వహించటం రెండూ సమానమైనప్పుడు మౌనంగా ఉండటమే సున్నత్. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో ధర్మ సమ్మతమైన మాటలు కూడా నిషిద్ధ లేక నివారిత విషయాలకు దారి తీస్తాయి. సాధారణంగా ఇలా ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. అందుకని వాటినుండి సురక్షితంగా ఉండటానికి సమానమైన మార్గంలేదు.

١٥١٢ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ، فَلْيَقُلْ خَيْراً، أَوْ لِيَصْمُتْ» متفقٌ عليه. وهٰذَا الحَدِيثُ صَرِيحٌ فِي أَنَّهُ يَنْبَغِي أَنْ لَا يَتَكَلَّمَ إِلَّا إِذا كَانَ الكَلامُ خَيْراً، وَهُوَ الَّذي ظَهَرَتْ مَصْلَحَتُهُ، وَمَتى شَكَّ في ظُهُورِ المَصْلَحَةِ؛ فَلَا يَتَكَلَّمُ.

1512. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "దేవుణ్ణి, అంతిమ దినాన్ని విశ్వసించే వ్యక్తి పలికితే మంచిమాట పలకాలి లేదా మౌనంగా ఉండాలి."

(బుఖారీ-ముస్లిం)

మంచితనంతో కూడుకున్న మాటలు మాట్లాడటం మాత్రమే సమంజసం అన్న విషయాన్ని ఈ హదీసు వివరిస్తోంది. మంచితనం తేటతెల్ల మయిన మాటలంటే అవే. ఒకవేళ ఆ మాటలు మంచివో కావో అన్న సందేహం ఏర్పడితే అలాంటప్పుడు అసలు మాట్లాడకుండా ఉండటమే మంచిది.

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లుఖ్తా ప్రకరణం)

١٥١٣ ـ وعَنْ أَبِي مُوسَى رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ! أَيُّ المُسْلِمِينَ أَفْضَلُ؟ قَالَ: «مَنْ سَلِمَ المُسْلِمُونَ مِنْ لِسَانِهِ وَيَدِهِ» متفقٌ عليه.

1513. హజ్రత్ అబూ మూసా (రజి) గారి కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను "ముస్లింలలో శ్రేష్ఠులు ఎవరు?" అని అడిగాను. అందుకాయన సమాధాన

మిస్తూ, "తమ నాలుక వల్ల, తమ చేతుల వల్ల ఇతర ముస్లింలకు హాని కలగకుండా ఉంటే అలాంటివారే శ్రేష్ఠులు" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని తఫాజులుల్ ఇస్లాం ప్రకరణం)

١٥١٤ ـ وعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ يضْمَنْ لي مَا بَيْنَ لَحْيَيْهِ وَمَا بَيْنَ رِجْلَيْهِ أَضْمَنْ لَهُ الجَنَّةَ» متفقٌ عليه.

1514. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే తమ రెండు దవడల మధ్యనున్న దాని గురించి, రెండు కాళ్ళ మధ్యనున్న దాని గురించి నాకు పూచీ వహిస్తారో నేను వారికోసం స్వర్గం గురించి పూచీ వహిస్తాను. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం - ముస్లింలో ఈ హదీసు కనిపించలేదు.)

ముఖ్యాంశాలు

రెండు దవడల మధ్య నుండేది నాలుక, రెండు కాళ్ళ మధ్య ఉండేది మర్మాంగం. ఈ రెండింటినీ కాపాడుకునేవారికి ఈ హదీసులో స్వర్గశుభవార్త వినిపించబడింది. కాపాడుకోవట మంటే వాటిని కేవలం ధర్మసమ్మతమైన చోట్ల మాత్రమే ఉపయోగించాలి. అధర్మ విషయాల నుంచి వాటిని రక్షించుకోవాలి.

١٥١٥ ـ وَعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يَقُولُ: «إِنَّ الْعَبْدَ لَيَتَكَلَّمُ بِالكَلِمَةِ مَا يَتَبَيَّنُ فِيهَا يَزِلُّ بِهَا إِلى النَّارِ أَبْعَدَ مِمَّا بَيْنَ المَشْرِقِ وَالمَغْرِبِ» متفقٌ عليهِ. ومعنى: «يَتَبَيَّنُ» يَتَفَكَّرُ أَنَّهَا خَيْرٌ أَمْ لَا.

1515. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: దాసుడు అనాలోచితంగా ఒక మాట అంటాడు. అది మంచా లేక చెడా అనేది ఆలోచించడు. కాని దాని మూలంగానే అతను తూర్పు పడమ

రల మధ్య దూరం కన్నా ఎక్కువ దూరం నరకం వైపు పడిపోతాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మాటల్లో సమతౌల్యాన్ని పాటించకపోవటం వల్ల కలిగే నష్టాలను ఈ హదీసులో వివరించటం జరిగింది. అందుకని మాట్లాడే ప్రతి మాటకు ముందు ఆచితూచి మాట్లాడటం చాలా అవసరం.

١٥١٦ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ الْعَبْدَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مِنْ رِضْوَانِ اللهِ تَعَالَى مَا يُلْقِي لَهَا بَالًا يَرْفَعُهُ اللهُ بِهَا دَرَجَاتٍ، وَإِنَّ الْعَبْدَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مِنْ سَخَطِ اللهِ تَعَالَى لَا يُلْقِي لَهَا بَالًا يَهْوِي بِهَا فِي جَهَنَّمَ» رواه البخاري.

1516. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుడు పరధ్యానంలో ఉండి దేవునికి నచ్చే మాట మాట్లాడేస్తాడు. దాని మూలంగా దేవుడు అతని అంతస్తులెన్నో పెంచుతాడు. అలాగే దాసుడు పరధ్యానంలో ఉండి దేవునికి కోపం తెప్పించే మాట మాట్లాడేస్తాడు. దాని మూలంగా అతను నరకంలోకి పడిపోతాడు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం)

١٥١٧ ـ وَعَنْ أَبِي عَبْدِ الرَّحْمٰنِ بِلَالِ بْنِ الحَارِثِ المُزَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ الرَّجُلَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مِنْ رِضْوَانِ اللهِ تَعَالَى مَا كَانَ يَظُنُّ أَنْ

1517. హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ బిలాల్ బిన్ హారిస్ ముజనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి దేవుణ్ణి సంతోషపెట్టే మాట అంటాడు. ఆ మాట ఎంతవరకు వెళ్తుందో అతను ఊహించనయినా ఊహించడు. దాని మూలంగా దేవుడు అతని కోసం

تَبْلُغَ مَا بَلَغَتْ يَكْتُبُ اللهُ لَهُ بِهَا رِضْوَانَهُ إِلَى يَوْمِ يَلْقَاهُ، وَإِنَّ الرَّجُلَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مِنْ سَخَطِ اللهِ مَا كَانَ يَظُنُّ أَنْ تَبْلُغَ مَا بَلَغَتْ يَكْتُبُ اللهُ لَهُ بِهَا سَخَطَهُ إِلَى يَوْمِ يَلْقَاهُ». رَوَاهُ مالكٌ في «المُوَطَّأ» والترمذي وقال: حديثٌ حسنٌ صحيحٌ.

ప్రళయ దినం వరకూ తన ప్రసన్నతను రాసిపెడ్తాడు. (మరికొన్ని సందర్భాల్లో) మనిషి దేవునికి కోపం తెప్పించే మాట అనేస్తాడు. ఆ మాట ఎంతవరకు వెళ్తుందో అతను ఊహించనయినా ఊహించడు. దానిమూలంగా దేవుడు అతను తనను కలుసుకునే దినం వరకూ అతని పట్ల తన అప్రసన్నతను రాసిపెడ్తాడు. (మాలిక్ దీనిని ముఅత్తాలో పేర్కొన్నారు. తిర్మిజీ దీనిని హసన్, సహీహ్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(ముఅత్తా ఇమామ్ మాలిక్‌లోని జామే ప్రకరణం - సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

సాధారణంగా మన అనుభవంలోకి వస్తుండే ఒక వాస్తవాన్ని ఈ హదీసులో వివరించటం జరిగింది. ఒక్కోసారి మనిషి మంచి మాట అంటాడు. ఆ మాట విని ఎవరైనా సంతోషపడవచ్చు లేక ఎవరిలోనయినా పరివర్తన రావచ్చు లేక ఎవరైనా అక్రమాలకు, అవిధేయతకు పాల్పడబోయి ఆగిపోవచ్చు. అలాంటి మంచి మాటకు దేవుని సన్నిధిలో గొప్ప పుణ్యఫలం లభిస్తుంది. అలాగే మరికొన్ని సందర్భాల్లో మనిషి చెడు మాట మాట్లాడతాడు. ఆ మాట ఎంత వినాశాన్ని సృష్టిస్తుందో తను ఊహించి ఉండడు. కాని ఆ మాట ఎవరి మనసునయినా నొప్పించవచ్చు. లేక దానిమూలంగా భ్రష్టత్వం, అక్రమాలు, అవిధేయతలు లాంటి పాపాలు జరగవచ్చు. కనుక అలాంటి మాట మాట్లాడిన వ్యక్తి మీద దేవుడు కోప్పడతాడు. చెప్పొచ్చేదేమిటంటే, నోటిని కాపాడుకోవటం, దానిని సద్వినియోగం చేసుకోవటం చాలా అవసరం. లేకపోతే అది మనిషిని వినాశకూపంలోకి నెట్టివేస్తుంది.

١٥١٨ ـ وَعَنْ سُفْيَانَ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ! حَدِّثْنِي بِأَمْرٍ أَعْتَصِمُ بِهِ قَالَ: «قُلْ رَبِّيَ اللهُ، ثُمَّ اسْتَقِمْ» قُلْتُ: يَا رَسُولَ اللهِ! مَا أَخْوَفُ

1518. హజ్రత్ సుఫ్యాన్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను: "దైవప్రవక్తా! నాకేదయినా విషయం నేర్పించండి. నేను దాని మీద గట్టిగా నిలబడతాను" అని. అందుకాయన "నా ప్రభువు

مَا تَخَافُ عَلَيَّ؟ فَأَخَذَ بِلِسَانِ نَفْسِهِ، ثُمَّ قَالَ: «هذا» رواه الترمذي وَقالَ: حديثٌ حسنٌ صحيحٌ.

అల్లాహ్ అని చెప్పి దాని మీద స్థిరంగా ఉండు" అని ఉపదేశించారు. నేను మళ్ళీ అడిగాను, "దైవప్రవక్తా! నా గురించి మీరు ఏ విషయంలో భయ పడుతున్నారు" అని. అందుకాయన తన నాలుక పట్టుకొని, "దీని విష యంలో" అని అన్నారు.

(తిర్మిజీ-హసన్, సహీహ్)

(సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ ప్రకరణం)

షేఖ్ అల్‌బానీ గారు ఈ హదీసుని బలహీనమైనదిగా పేర్కొన్నారు. వివరాలకు 'అజ్జయిఫా' గ్రంథం 908, 920వ పుటలు, రెండవ సంపుటిలోని 221, 309వ పుటలు చూడండి.

ముఖ్యాంశాలు

దేవుణ్ణి, ఆయన పోషకత్వాన్ని విశ్వసించటం సత్కర్మలన్నిటికీ పునాది లాంటిది. ఆ విశ్వాసం లేకపోతే దేవుని దృష్టిలో కర్మలకు ఎలాంటి విలువ ఉండదు. ఆ విశ్వాసం మీద స్థిరంగా నిలబడటమంటే సదా ఆయన ప్రసన్నతను, అప్రసన్నతను దృష్టిలో పెట్టుకొని మసలుకోవాలి. ఆయన ప్రసన్నత కోసం ఆయన ఆజ్ఞల్ని పాటించాలి. ఆయన అప్రసన్నుడు కాకుండా ఉండాలంటే ఆయన వారించిన విషయాల జోలికిపోకుండా ఉండాలి. నోటి అజాగ్రత్త వల్ల మనిషి దైవాగ్రహానికి పాత్రుడౌతాడు. అందుకే నోటిని కాపాడుకోమని తాకీదు చేయబడింది.

١٥١٩ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تُكْثِرُوا الكَلَامَ بِغَيْرِ ذِكْرِ اللهِ، فَإِنَّ كَثْرَةَ الكَلَامِ بِغَيْرِ ذِكْرِ اللهِ تَعَالَى قَسْوَةٌ لِلْقَلْبِ! وَإِنَّ أَبْعَدَ النَّاسِ مِنَ اللهِ القَلْبُ القَاسِي» رواه الترمذي.

1519. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: దైవస్మరణ లేకుండా ఇతర మాటలు ఎక్కువగా మాట్లాడకండి. ఎందుకంటే దైవస్మరణ లేకుండా ఇతర మాటలు ఎక్కువగా మాట్లాడితే హృదయాలు మొద్దుబారి పోతాయి. దేవునికి ప్రజలందరిలోకెల్లా దూరంగా ఉండేవాడు హృదయం మొద్దుబారిపోయినవాడు. *(తిర్మిజీ)*

(సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

హృదయాలు మొద్దుబారి పోవటమంటే పరిస్థితుల నుండి, సంఘటనల నుండి గుణపాఠం నేర్చుకోకపోవటం, హితబోధకు ప్రభావితం కాలేకపోవటం అని అర్థం. దైవస్మరణను వదలిపెట్టి పిచ్చాపాటి కబుర్లలో పడిపోతే మానవుల హృదయాలు మొద్దుబారిపోతాయి. అది ఘోర దౌర్భాగ్యానికి ఆనవాలు. అందుకని మనిషి వీలైనంత ఎక్కువగా దైవాన్ని స్మరిస్తూ ఉండాలి.

١٥٢٠ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ وَقَاهُ اللهُ شَرَّ مَا بَيْنَ لَحْيَيْهِ وَشَرَّ مَا بَيْنَ رِجْلَيْهِ دَخَلَ الجَنَّةَ» رَوَاه التِّرمذي وقال: حَدِيثٌ حَسَنٌ.

1520. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ఏ మనిషినయినా అతని రెండు దవడల మధ్య నుండే (నాలుక) కీడు నుండి, రెండు కాళ్ళమధ్య నుండే (మర్మాంగం) కీడు నుండి కాపాడు కున్నాడంటే అతను స్వర్గానికి వెళ్తాడు. *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ అధ్యాయం)

١٥٢١ ـ وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسولَ اللهِ! مَا النَّجَاةُ؟ قَالَ: «أَمْسِكْ عَلَيْكَ لِسَانَكَ، وَلْيَسَعْكَ بَيْتُكَ، وَابْكِ عَلى خَطِيئَتِكَ» رواه الترمذي وقَالَ: حديثٌ حسنٌ.

1521. హజ్రత్ ఉఖ్‌బా బిన్ ఆమిర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను, "దైవప్రవక్తా! ముక్తికి మార్గం ఏది?" అని. అందు కాయన "నీ నాలుకను అదుపులో పెట్టుకో. నీ ఇల్లు నిన్ను తనలో ఇమిడ్చుకోవాలి (అంటే నీ తీరిక సమయం నీ ఇంట్లో గడవాలి.) నీ పొరపాట్లను తలచుకొని రోదించు" అని ఉపదేశించారు. *(తిర్మిజీ-హసన్)*

(సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

ప్రజలతో అతి ఎక్కువగా కలిసి తిరగటం, వారితో ముచ్చట్లాడుకుంటూ కూర్చోవటం లాంటి పనుల వల్ల మనిషి యొక్క ధర్మానికి ఎన్నో ప్రమాదాలు పొంచి ఉంటాయి. అందుకని

పనికిమాలిన సావాసాల్లో కాలయాపన చేసేకంటే తమ ఇంట్లోనే దైవవిధేయతను పాటిస్తూ, తీరిక సమయాన్ని దేవుని స్మరణలో, ఆయన ధ్యానంలో గడుపుతూ వీలైతే ఖుర్‌ఆన్ పారాయణం చేస్తూ ఉండటం ఎంతో ఉత్తమం. అదే విధంగా ఒంటరిగా ఉన్నప్పుడు తమ తప్పుల్ని, పొరపాట్లను తలచుకొని ఏడ్వటాన్ని కూడా దేవుడు ఇష్టపడతాడు. ఈ హదీసులో నోటిని కాపాడుకోవటంతోపాటు ఆ రెండు విషయాలను గురించి కూడా తాకీదు చేయటం జరిగింది.

١٥٢٢ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إذا أَصْبَحَ ابْنُ آدَمَ، فَإِنَّ الأَعْضَاءَ كُلَّهَا تُكَفِّرُ اللِّسَانَ، تَقُوْلُ: اتَّقِ اللهَ فِينَا، فَإِنَّمَا نَحْنُ بِكَ: فَإِنِ اسْتَقَمْتَ اسْتَقَمنا وَإِنِ اعْوَجَجْتَ اعْوَجَجْنَا» رواه الترمذي. معنى «تُكَفِّرُ اللِّسَانَ»: أَيْ تَذِلُّ وَتَخْضَعُ لَهُ.

1522. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: తెల్లవారు జామున మనిషి శరీరంలోని అవయవాలన్నీ నాలుకను అత్యంత దీనంగా బతిమాలుతాయి. "నువ్వు మా విషయంలో అల్లాహ్‌కు భయపడి మసలుకో. ఎందుకంటే మా వ్యవహారం నీతో ముడిపడి ఉంది. నువ్వు సవ్యంగా ఉంటే మేము కూడా సవ్యంగా ఉండగల్గుతాం. నువ్వు వక్రతకు లోనైతే మేము కూడా వక్రతకు లోనైపోతాము." *(తిర్మిజీ)*

'తుకప్పిరుల్లిసాన' అంటే అత్యంత అణకువతో, దీనంగా నాలుకను బతిమాలటం.

(సుననె తిర్మిజీలోని జుహ్‌ద్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

నోటిని ఆచితూచి ఉపయోగించటం ఎంత అవసరమో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. నోటితో ఏమాత్రం అసమంజసంగా మాట్లాడినా మొత్తం శరీరం దాని శిక్షను అనుభవించాల్సి వస్తుంది. గొడవలు, పోట్లాటలు జరిగినప్పుడు శరీరం దెబ్బలు భరిస్తుంది. కొన్నికొన్ని సందర్భాల్లోనయితే శరీరం శాశ్వతంగా కన్నుమూయవలసి వస్తుంది. వక్రతకు లోనవటమంటే అదే. నాలుక వక్రతకు లోనయితే దాని ప్రభావం మొత్తం శరీరం మీద పడుతుంది. అదే విధంగా నాలుక సవ్యంగా ఉండటమంటే పరీక్షలకు, ఉపద్రవాలకు గురికాకుండా ఉండటం అని అర్థం.

వేరొక హదీసులో మానవ శరీర సవ్యత, అపసవ్యతలకు కారణభూతం హృదయమని చెప్పటం జరిగింది. మరి ఈ హదీసు ద్వారానేమో ఆ కారణభూతం నాలుక అని తెలుస్తోంది.

ఈ రెండు హదీసుల మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు. ఎందుకంటే నాలుక హృదయానికి ప్రతినిధిగా, పరిచయకర్తగా వ్యవహరిస్తుంది. నాలుక, హృదయం - ఈ రెండూ కలిసే మనిషి రూపొందుతాడు. ఈ రెంటి సమ్మేళనమే మానవత్వం. ఒక అరబ్బు తత్వవేత్త ఈ విషయాన్ని చాలా చక్కగా వివరించాడు: 'లిసానుల్ ఫతా నిస్ఫున్ వ నిస్ఫున్ ఫుఆదుహూ' మనిషిలోని సగం నాలుకయితే మిగతా సగం అతని హృదయం!

١٥٢٣ ـ وَعَنْ مُعَاذٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ! أَخْبِرْنِي بِعَمَلٍ يُدْخِلُنِي الجَنَّةَ، وَيُبَاعِدُنِي مِنَ النَّارِ؟ قَالَ: «لَقَدْ سَأَلْتَ عَنْ عَظِيمٍ، وَإِنَّهُ لَيَسِيرٌ عَلى مَنْ يَسَّرَهُ اللهُ تَعَالى عَلَيْهِ: تَعْبُدُ اللهَ لَا تُشْرِكُ بِهِ شَيْئاً، وَتُقِيمُ الصَّلَاةَ، وَتُؤْتِي الزَّكَاةَ، وَتَصُومُ رَمَضَانَ، وَتَحُجُّ الْبَيْتَ» ثُمَّ قَالَ: «أَلَا أَدُلُّكَ عَلى أَبْوَابِ الخَيْرِ؟ الصَّوْمُ جُنَّةٌ، والصَّدَقَةُ تُطْفِىءُ الخَطِيئَةَ كَمَا يُطْفِىءُ المَاءُ النَّارَ، وَصَلَاةُ الرَّجُلِ مِنْ جَوْفِ اللَّيْلِ» ثُمَّ تَلَا: ﴿ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ ٱلْمَضَاجِعِ ﴾ حَتَّى بَلَغَ ﴿ يَعْمَلُونَ ﴾ [السجدة: ١٦ـ١٧]. ثُمَّ قَالَ: «أَلَا

1523. హజ్రత్ ముఆజ్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను. "దైవప్రవక్తా! నన్ను నరకం నుండి దూరం చేసి స్వర్గానికి తీసుకువెళ్ళే కర్మను గురించి నాకు బోధించండి" అని. అందుకాయన ఇలా ఉపదేశించారు: నీవు చాలా పెద్ద విషయమే అడిగావు. అయితే అల్లాహ్ ఎవరికొరకు అయితే దాన్ని సులభంగా చేస్తాడో (అంటే దానిని ఆచరించే శక్తినీ, సద్బుద్ధిని ప్రసాదిస్తాడో) అతనికి అది ఎంతో సులభం. నువ్వు అల్లాహ్‌ను ఆరాధించు. ఆయనకు భాగస్వాములుగా ఎవరినీ నిలబెట్టకు. నమాజును స్థాపించు. జకాత్ చెల్లించు. రమజాన్ (మాసపు) ఉపవాసాలు పాటించు. (స్తోమత ఉంటే) దైవగృహ యాత్ర (హజ్)చేయి.

తర్వాత ఆయనే ఇలా అన్నారు: "నేను నీకు మేలు యొక్క ద్వారాల గురించి తెలుపనా? ఉపవాసం డాలు వంటిది. నీళ్లు మంటను ఆర్పేసినట్లు సదఖా (అనగా దానం) పాపాన్ని ఆర్పేస్తుంది (అంటే దాని ప్రభావాన్ని తొలగిస్తుంది). మనిషి రాత్రి చివరి భాగం (మధ్యలో)

أُخبِرُكَ بِرَأسِ الأمرِ، وَعَمُودِهِ، وَذِرْوَةِ سَنَامِهِ» قُلْتُ: بَلى يَا رَسُولَ اللهِ! قَالَ: «رَأسُ الأَمرِ الإِسْلَامُ، وَعَمُودُهُ الصَّلَاةُ، وَذِرْوَةُ سَنَامِهِ الجِهَادُ» ثُمَّ قَالَ: «أَلا أُخبِرُكَ بِمِلاكِ ذلِكَ كُلِّهِ؟» قُلْتُ: بَلى يَا رَسُولَ اللهِ! فَأَخَذَ بِلِسَانِهِ فَقَالَ: «كُفَّ عَلَيْكَ هٰذَا» قُلْتُ: يَا رَسُولَ اللهِ! وَإِنَّا لَمُؤَاخَذُونَ بِمَا نَتَكَلَّمُ بِهِ؟ فَقَالَ: ثَكِلَتْكَ أُمُّكَ! وَهَلْ يَكُبُّ النَّاسَ فِي النَّارِ عَلى وُجُوهِهِمْ إِلَّا حَصَائِدُ أَلْسِنَتِهِمْ؟» رواه الترمذي وقال: حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ، وقد سبق شرحه.

నమాజు చేయటం." తర్వాత ఆయన ఈ వాక్యం: "వారి వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి..... యామలూన్" వరకు (సజ్దా: 16-17) పఠించారు. తర్వాత ఆయన నన్ను "ధర్మం యొక్క తల, దాని స్తంభం, దాని మూపురం ఎత్తు గురించి తెలుపనా?" అని అడిగారు. "తప్పకుండా తెలుపండి దైవప్రవక్తా!" అన్నాను నేను. అప్పుడాయన "ధర్మం యొక్క తల-ఇస్లాం. దాని స్తంభం నమాజు. దాని మూపురపు ఎత్తు జిహాదు" అని చెప్పారు. తర్వాత ఆయన "ఇవన్నీ దేని మీద ఆధారపడి ఉన్నాయో ఆ వస్తువు గురించి నీకు తెలుపనా?" అని అడిగారు. "తప్పకుండా తెలుపండి, దైవప్రవక్తా!" అన్నాను నేను. అప్పుడాయన తన నాలుక పట్టుకొని "దీన్ని అదుపులో పెట్టుకో" అన్నారు. అందుకు నేను "దైవప్రవక్తా! మనం నోటితో మాట్లాడే దాని గురించి కూడా నిలదీయబడతామా?" అని అడిగాను. అందుకాయన "నీవు నీ తల్లికి దుర్లభం అగుగాక! (ఇదొక అరబీ జాతీయం. ఇది తిట్టుకాదు) నరకవాసులను కోతకోసిన వారి నాలుకల పాలాలే నరకంలో వారిని బోర్లాపడవేస్తాయి" అన్నారు. (తిర్మిజీ- ఇది హసన్, సహీహ్ కోవకు చెందిన హదీసుగా ఇమామ్

తిర్మిజీ పేర్కొన్నారు. దీని వివరణ ఇంతకు ముందు గడిచింది.)

(సుననె తిర్మిజీలోని విశ్వాసాల అధ్యాయాలు)

ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ హదీసు ఇంతకు ముందు అధ్యాయాల్లో వచ్చినట్లు సూచించారు. కాని ఆ విషయం సరైనది కాదు. ఈ హదీసు ఇంతకు ముందు ఎక్కడా రాలేదు.

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఇస్లాం ధర్మ ప్రాథమిక అంశాలతోపాటు నోటివల్ల కలిగే ప్రమాదాలను కూడా సూచించటం జరిగింది. నోటిని కాపాడుకోకపోతే కర్మలన్నీ వృధా అయిపోయే అవకాశముంది. దానిమూలంగా మనిషి స్వర్గానికి పోయే బదులు నరకాగ్నికి ఆహుతి అయిపోతాడు. దేవుడు మనల్నందరినీ రక్షించుగాక!

١٥٢٤- وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «أَتَدْرُونَ مَا الْغِيبَةُ؟» قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قَالَ: «ذِكْرُكَ أَخَاكَ بِمَا يَكْرَهُ» قِيلَ: أَفَرَأَيْتَ إِنْ كَانَ فِي أَخِي مَا أَقُولُ؟ قَالَ: «إِنْ كَانَ فِيهِ مَا تَقُولُ، فَقَدِ اغْتَبْتَهُ، وَإِنْ لَمْ يَكُنْ فِيهِ مَا تَقُولُ فَقَدْ بَهَتَّهُ» رواه مسلم.

1524. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) (ఒకసారి తన సహచరుల్ని) "మీకు పరోక్ష నింద అంటే ఏమిటో తెలుసా?" అని అడిగారు. అందుకు సహచరులు "దేవునికి, దైవప్రవక్తకే బాగా తెలుసు" అని విన్నవించుకున్నారు. అప్పుడు దైవప్రపక్త (సల్లం) ఆ విషయాన్ని వివరిస్తూ, "మీ సోదరుని గురించి అతను వింటే అసహ్యించుకునే విధంగా మాట్లాడుకోవటం" అని చెప్పారు. అది విని ఒకతను సందేహ పడుతూ "నేను చెప్పే బలహీనతలు అతనిలో నిజంగా ఉంటేనో" అని అడిగాడు. దానికి సమాధానమిస్తూ, దైవప్రవక్త (సల్లం) "ఒకవేళ నువ్వు చెప్పేవి అతనిలో ఉంటే నువ్వతన్ని పరోక్షంగా నిందించినవాడివవుతావు.

ఒకవేళ నువ్వు చెప్పే విషయాలు అతనిలో లేకపోతే నువ్వతని మీద అభాండాలు వేస్తున్నావన్నమాట"అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో పరోక్షనింద, అభాండం- రెండిటి భావాన్ని, వాటి మధ్య ఉన్న భేదాన్ని, వాటి చెడుగులను వివరించటం జరిగింది. నిశ్చయంగా ఇవి కూడా నోటి ద్వారా కలిగే ఆపదలే. దేవుడు మనల్నందరినీ వాటి నుంచి రక్షించుగాక!

١٥٢٥ ـ وَعَنْ أَبِي بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ فِي خُطْبَتِهِ يَوْمَ النَّحْرِ بِمِنًى فِي حَجَّةِ الْوَدَاعِ: «إِنَّ دِمَاءَكُمْ، وَأَمْوَالَكُمْ، وَأَعْرَاضَكُمْ، حَرَامٌ عَلَيْكُمْ كَحُرْمَةِ يَوْمِكُمْ هٰذَا، فِي شَهْرِكُمْ هٰذَا، فِي بَلَدِكُمْ هٰذَا، أَلَا هَلْ بَلَّغْتُ» متفقٌ عليهِ.

1525. హజ్రత్ అబూ బక్రా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) అంతిమ హజ్‌యాత్ర సందర్భంగా మినా (ప్రాంతం)లో ఖుర్బానీ దినపు ఉపన్యాసంలో ఇలా ప్రబోధించారు: "(ప్రజలారా!)ఈ నెలలో, ఈ నగరంలో, ఈ రోజు ఎంత గౌరవప్రదమైనదో అదే విధంగా మీ ధనమాన ప్రాణాలు పరస్పరం మీ కొరకు అంతే గౌరవప్రదమైనవి. వినండి! నేను దేవుని ఆదేశాలను మీకు అందజేశాను కదా!"

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విద్యాప్రకరణం - సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏ విధంగానయితే జుల్‌హిజ్జా మాసపు పదో తేదీ (అంటే అజ్‌హా పండుగ రోజు), జుల్‌హిజ్జా మాసం, మక్కా నగరం గౌరవప్రదమైనవో అదే విధంగా ఒక ముస్లిం కొరకు సాటి ముస్లిం ధనమానప్రాణాలు గౌరవప్రదమైనవి. అంటే ఏ ముస్లిమూ తోటి ముస్లింను అన్యాయంగా హత్య చేయకూడదు. అతని ధనాన్ని దోచుకోకూడదు. అతన్ని అవమానపరచకూడదు. పరోక్ష నింద కూడా ఒకవిధంగా దౌర్జన్యం క్రిందికే వస్తుంది. ఎందుకంటే దానిమూలంగా ఒక ముస్లిం పరువుప్రతిష్ఠలకు భంగం వాటిల్లుతుంది.

١٥٢٦ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قُلْتُ لِلنَّبِيِّ ﷺ: حَسْبُكَ مِنْ صَفِيَّةَ كَذَا وَكَذَا. قَالَ بَعْضُ الرُّوَاةِ: تَعْنِي قَصِيرَةً، فَقَالَ: «لَقَدْ قُلْتِ كَلِمَةً لو مُزِجَتْ بِمَاءِ البَحْرِ لَمَزَجَتْهُ!» قَالَتْ: وَحَكَيْتُ لَهُ إِنْسَاناً فَقَالَ: «مَا أُحِبُّ أَنِّي حَكَيْتُ إِنْسَاناً وَإِنَّ لِي كَذَا وَكَذَا» رَوَاهُ أَبو داود، والترمذي وَقَالَ: حديثٌ حسنٌ صحيحٌ.

1526. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: (ఒకరోజు) నేను దైవప్రవక్త (సల్లం) ముందు (ఆయనగారి మరో భార్య సఫియ్యా మీది కోపంతో) 'సఫియ్యా 'ఇలా' ఉన్నా మీకు ఆవిడే నచ్చుతుందిలేండి' అన్నాను. (సఫియ్యా పొట్టిగా ఉంటుందని చెప్పటం ఆమె ఉద్దేశ్యమని కొంత మంది ఉల్లేఖకులు పేర్కొన్నారు)

ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) (ఆమెను మందలిస్తూ) ("ఆయిషా!) నువ్వు ఎంత (దిగజారిన) మాట మాట్లాడావంటే ఆ మాటను గనక సముద్రంలో కలిపేస్తే అది సముద్రపు నీటి రుచినే మార్చేస్తుంది" అన్నారు.

ఆయిషా (రజి.అన్‌హా) ఇలా అంటున్నారు: (మరో సందర్భంగా) నేను దైవప్రవక్త (సల్లం) ముందు ఒక వ్యక్తిని వెక్కిరించాను. అప్పుడాయన నాతో ఇలా అన్నారు: ఏ మనిషినయినా వెక్కిరిస్తే నాకు ఇంత ధనం ఇస్తామన్నా సరే ఇతరుల్ని వెక్కిరించటాన్ని నేను ఇష్టపడను. (అబూదావూద్, తిర్మిజీ-హసన్ సహీహ్)

'మజజత్‌హు' అంటే తన దుర్వాసన, చెడుల మూలంగా నీటి రుచి, వాసన మారిపోయే విధంగా అందులో కలిసి పోవటం అని అర్థం. పరోక్ష నిందను

ومعنى: «مَزَجْتَهُ» خَالطتهُ مُخَالَطَةً يَتَغَيَّرُ بِهَا طَعْمُهُ، أَوْ رِيحُهُ لِشِدَّةِ نَتْنِهَا وَقُبْحِهَا، وَهٰذا مِنْ أَبْلَغِ الزَّوَاجِرِ عَنِ الغِيبَةِ، قَالَ اللهُ تَعَالَى: ﴿وَمَا يَنطِقُ عَنِ الْهَوَىٰ ۝ إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ﴾

వారించే విషయమై ఇది అత్యంత ప్రభావవంతమైన అలంకారము. అల్లాహ్ సెలవిచ్చాడు: "(మా ప్రవక్త) తన మనోవాంఛలను అనుసరించి చెప్పటం లేదు. అతనేం చెప్పినా అది అతనిపై అవతరింపజేయబడిన వహీ అయి ఉంటుంది."

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని సిఫతుల్ ఖియామహ్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

అరబీలో "ముహాకాత్" అనే పదం వాడతారు. ఇతరుల పరోక్షంలో చాలా ఎక్కువగా వారి లోపాలను ఎంచటం, వారి శారీరక లోపాలను ఎత్తిచూపటానికి ఈ పదం వాడతారు. ఉదా: అతను కుంటివాడనీ, ఇతను గూనివాడని వెక్కిరించి మరీ చెప్పటం. ఇలాంటి వెక్కిరింతలు కూడా పరోక్ష నింద క్రిందికే వస్తాయి. అందుకే హఫ్సా (రజి.అన్హా) పొట్టిగా ఉంటారని ఆయిషా (రజి.అన్హా) అన్నప్పుడు దైవప్రవక్త ఆమెను మందలిస్తూ ఆమె మాటను సముద్రాన్ని కలుషితం చేసే చెడు పదార్థంతో పోల్చి చెప్పారు. ఇంత గొప్ప పోలిక చెప్పటం సామాన్య విషయం కాదు. అందుకే గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మహుల్లై) 'వమా యన్‌తిఖు...." అనే సూక్తిని ప్రస్తావించి ఈ పోలిక కూడా దైవప్రవక్త (సల్లం) కు దివ్యావిష్కృతి (వహీ) ద్వారా బోధపడిందేనని సూచించారు.

మొత్తానికి ఈ హదీసు ద్వారా చెప్పదలచుకున్న దేమిటంటే, ఇతరుల గురించి వారికి బాధకలిగే విధంగా మాట్లాడటం, లేక వారి శారీరక లోపాలను వెక్కిరిస్తూ వారిని అవమాన పరచటం మొదలగునవన్నీ ఘోరపాపాలు. ప్రతి ముస్లిం వాటికి దూరంగా ఉండాలి.

١٥٢٧ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَمَّا عُرِجَ بِي مَرَرْتُ بِقَوْمٍ لَهُمْ أَظْفَارٌ مِنْ نُحَاسٍ يَخْمِشُونَ وُجُوهَهُمْ وَصُدُورَهُمْ، فَقُلْتُ:

1527. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచించారు: నాకు మేరాజ్ (యాత్ర) చేయించబడినప్పుడు నేను కొంత మంది సమీపం నుంచి వెళ్ళటం తటస్థించింది. వారికి ఇత్తడి గోళ్ళున్నాయి. వాటితో వారు తమ ముఖాలను,

مَنْ هٰؤُلاءِ يَا جِبْرِيلُ؟ قَالَ: هَؤُلاءِ الَّذِينَ يَـأْكُلُـونَ لحُـومَ النَّـاسِ، وَيَقَعُـونَ فـي أَعْراضِهِمْ!» رواهُ أبو داود.

రొమ్ములను గీక్కుంటున్నారు. అది చూసి నేను (ఆశ్చర్యంతో) "జిబ్రయీల్! ఎవరు వీరు?" అని అడిగాను. అందుకు జిబ్రయీల్ సమాధానమిస్తూ, "వీరా, వీరు (ప్రపంచంలో) ప్రజల మాంసం తినేవారు (అంటే వారిని పరోక్షంగా నిందించేవారు) వారి మాన మర్యాదలను కాలరాసేవారు" అని చెప్పారు. (అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో పరోక్ష నిందను చూచాయగా ప్రజల మాంసం తినటమని చెప్పటం జరిగింది. మానమర్యాదల్ని కాలరాయటమంటే ప్రజల ముందు ఇతరుల చెడులు ప్రస్తావించి వారి పరువుప్రతిష్ఠలకు భంగం కలుగజేయటం. ఇలాంటి తప్పుడు పనులన్నీ నిషేధించబడ్డాయి. పై హదీసులో పరోక్ష నిందకు నిర్ణయించబడిన శిక్షను చూస్తే ఆ తప్పు ఎంతటి ఘోరమైనదో బోధపడుతుంది.

١٥٢٨ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ: دَمُهُ وعِرْضُه وَمَالُهُ» رواهُ مسلم.

1528. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి ముస్లింకు తోటి ముస్లిం ధనమాన ప్రాణాలు నిషిద్ధమైనవి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాంలో ధనమాన ప్రాణాల పరిరక్షణ గురించి నొక్కి చెప్పబడిందని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కనుక తోటి ముస్లిం మానమర్యాదలతో ఆడుకోవటం, అతని ధనాన్ని దోచుకోవటం లేక అతన్ని అన్యాయంగా హతమార్చటం ఏ ముస్లింకూ ధర్మసమ్మతం కాదు. ఈ హదీసును పరోక్ష నిందకు సంబంధించిన అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని అంతర్యం ఏమిటంటే పరోక్ష నింద వల్ల కూడా మనిషి మానమర్యాదలకు భంగం వాటిల్లుతుంది. అలా చేయటం నిషిద్ధం. అందుకే ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటం జరిగింది.

255వ అధ్యాయం

٢٥٥ ـ بَابُ تَحْرِيمِ سَمَاعِ الْغِيبَةِ وَأَمْرِ مَنْ سَمِعَ غِيبَةً محَرَّمَةً بِرَدِّهَا، وَالإِنْكَارِ عَلَى قَائِلِهَا فَإِنْ عَجَزَ، أَوْ لَمْ يقْبَلْ مِنهُ، فَارَقَ ذٰلِكَ الْمَجْلِسَ إِنْ أَمْكَنَهُ

పరోక్ష నింద వినటం నిషిద్ధం, నిషిద్ధమైన పరోక్ష నింద వింటే వెంటనే దాన్ని ఖండించాలి, నిందించేవాణ్ణి వారించాలి, తాను ఆ పని చేయలేకపోయినప్పుడు లేక తన మాటను ఎవరూ వినకపోయినప్పుడు వీలైతే ఆ సమావేశం నుండి వేరయిపోవాలి

قالَ اللهُ تَعالى: ﴿ وَإِذَا سَمِعُوا اللَّغْوَ أَعْرَضُوا عَنْهُ ﴾ [القصص: ٥٥]. وقالَ تَعالى: ﴿ وَالَّذِينَ هُمْ عَنِ اللَّغْوِ مُعْرِضُونَ ﴾ [المؤمنون: ٣]. وقال تعالى: ﴿ إِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ أُولَٰئِكَ كَانَ عَنْهُ مَسْئُولًا ﴾ [الإسراء: ٣٦] وقالَ تَعالى: ﴿ وَإِذَا رَأَيْتَ الَّذِينَ يَخُوضُونَ فِي آيَاتِنَا فَأَعْرِضْ عَنْهُمْ حَتَّىٰ يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ ۚ وَإِمَّا يُنسِيَنَّكَ الشَّيْطَانُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرَىٰ مَعَ الْقَوْمِ الظَّالِمِينَ ﴾ [الأنعام: ٦٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"వారు ఎప్పుడైనా అసహ్యకరమైన మాటను వింటే అక్కణ్ణుంచి దూరంగా జరిగిపోతారు."

(ఖసస్: 55)

"విశ్వాసులు వ్యర్థ విషయాల జోలికిపోరు."

(మూమినూన్: 3)

"నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలోనూ విచారణ జరుగుతుంది."

(ఇస్రా: 36)

"ప్రవక్తా! ప్రజలు గనక మా ఆయతులలో తప్పులెన్నటాన్ని నీవు గమనిస్తే వారి మధ్య నుండి తొలగిపో, వారు ఈ ప్రస్తావనను వదలి పెట్టి మరో విషయాన్ని గురించి మాట్లాడటం మొదలుపెట్టేవరకు. ఒకవేళ నిన్ను షైతాను ఎప్పుడైనా ఏమరుపాటుకు గురిచేస్తే నీవు ఈ పొరపాటును గ్రహించిన తర్వాత మళ్ళీ అటు వంటి దుర్మార్గుల వద్ద కూర్చోవద్దు."

(అన్‌ఆమ్: 68)

ముఖ్యాంశాలు

అబద్ధం, మోసం, లజ్జా రాహిత్యం, వ్యర్థ విషయాలవంటి వాటికి దూరంగా ఉండటం విశ్వాసుల లక్షణమనీ, వాటికి దూరంగా ఉండమని విశ్వాసుల్ని ఆదేశించటం జరిగిందని పైన పేర్కొనబడిన సూక్తులు తెలుపుతున్నాయి. దీనిద్వారా పరోక్ష నిందను వినటం కూడా నిషిద్ధమేనని తెలుస్తోంది. ఎందుకంటే అది కూడా వ్యర్థ విషయాల క్రిందికే వస్తుంది. అదే విధంగా దేవుని, దైవప్రవక్త ఆదేశాలను అపహాస్యం చేసే- ఆ అపహాస్యం నోటిద్వారా కానివ్వండి లేక చేతల ద్వారా కానివ్వండి- అలాంటి సమావేశాలను బహిష్కరించటం కూడా చాలా అవసరం. దైవాదేశాలను అపహాస్యం చేయటమంటే వాటికి విరుద్ధమైన పనులు చేయటమని అర్థం. అది కూడా ఒక విధంగా దైవాదేశాలను అపహాస్యం చేయటం క్రిందికే వస్తుంది. ఉదా: ఈ రోజుల్లో జరిగే నిశ్చితార్థం, పెళ్ళిపేరంటాలు, సున్తీ, పుట్టినరోజు వేడుకలన్నీ ఆ కోవకు చెందినవే. వాటిలో లజ్జారాహిత్యం, పరదా పాటించకపోవటం, ఛాయాచిత్రాలు తీయటం, డాన్సులు, పాటలు, స్త్రీ పురుషులు విచ్చలవిడిగా కలుస్తూ ఉండటం, అందమైన అమ్మాయిలు అతిథుల్ని స్వాగతించటం, వారిమీద పూలుజల్లటం లాంటి చెడు పనులు ఎన్నో జరుగుతూ ఉంటాయి. దురదృష్టవశాత్తు ముస్లింల రాజీధోరణి మూలంగా ఆ రుగ్మతలు మరింతగా పెరిగిపోతున్నాయి. మనిషి ఇలాంటి వేడుకల్లో జరిగే చెడు పనుల్ని ఆపలేకపోతే వాటికి హాజరు కావటం కూడా పెద్ద పాపం కనుక కనీసం వాటిని బహిష్కరించనయినా బహిష్కరించాలి.

١٥٢٩ ـ وَعنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ رَدَّ عَنْ عِرْضِ أَخِيهِ، رَدَّ اللهُ عَنْ وَجْهِهِ النَّارَ يَوْمَ القِيَامَةِ» رواه الترمذي وقَالَ: حديثٌ حسنٌ.

1529. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరైనా తమ సోదరుని మానమర్యాదల మీద జరిగే దాడుల్ని ఖండిస్తే ప్రళయదినాన దేవుడు వారి మొహాలను అగ్ని నుండి రక్షిస్తాడు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని బిర్, సిలా అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఏదైనా సమావేశంలో ఒకతని లోపాలు ఎత్తిచూపి అతన్ని పరాభవించే ప్రయత్నం జరుగుతున్నప్పుడు వెంటనే ఆ మాటల్ని ఖండించాలి. ఆ మనిషి మీద మోపుతున్న నిందలు నిజమైనవి కావనీ, అతను మంచివాడని వారికి తెలియజెప్పాలి. మానమర్యాదల మీద జరిగే దాడుల్ని ఖండించటమంటే అదే.

١٥٣٠ ـ وَعَنْ عِتْبَانَ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ في حَدِيثِهِ الطَّوِيلِ المَشْهُورِ الَّذي تَقَدَّمَ في بَابِ الرَّجاءِ قَالَ: قَامَ النَّبِيُّ ﷺ يُصَلِّي فَقَالَ: «أَيْنَ مَالِكُ بْنُ الدُّخْشُمِ؟» فَقَالَ رَجُلٌ: ذٰلِكَ مُنَافِقٌ لَا يُحِبُّ اللهَ وَلَا رَسُولَهُ، فَقَالَ النَّبِيُّ ﷺ: «لَا تَقُلْ ذٰلِكَ أَلَا تَرَاهُ قَدْ قَالَ: لَا إِلٰهَ إِلَّا اللهُ يُرِيدُ بِذٰلِكَ وَجْهَ اللهِ! وَإِنَّ اللهَ قَدْ حَرَّمَ عَلَى النَّارِ مَنْ قَالَ: لا إِلٰهَ إِلَّا اللهُ يَبْتَغِي بِذٰلِكَ وَجْهَ اللهِ» متفقٌ عليهِ.

و«عِتبانُ» بكسر العين على المشهور، وحُكِيَ ضمُّها، وبعدها تاءٌ مثناةٌ مِنْ فوق، ثمَّ باءٌ موحدةٌ. و«الدُّخْشُم» بضم الدال، وإسكان الخاءِ وضمِّ الشين المعجمتين.

1530. ఇత్‌బాన్ బిన్ మాలిక్ (రజి), ఇంతకు ముందు 'రజా' అధ్యాయంలో పేర్కొనబడిన తన సుప్రసిద్ధ, సుదీర్ఘ హదీసులో చేసిన కథనం ప్రకారం (ఒకసారి) దైవప్రవక్త (సల్లం) నమాజు చేయించటానికి నిలబడి "మాలిక్ బిన్ దుఖ్‌షుమ్ ఏడి?" అని అడిగారు. దానికి అక్కడున్నవారిలో ఒకతను "అతను కపటి, దేవునిపట్ల, దైవప్రవక్త పట్ల అతనికి అభిమానం లేదు" అన్నాడు.

ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) అతన్ని (మందలిస్తూ) "అంత మాటనకు. అతను దైవప్రసన్నత కోసం 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని అనటం నీవు చూడలేదా? (ఒక విషయం గుర్తుంచుకో!) ఎవరయితే దైవప్రసన్నత కోసం లా ఇలాహ ఇల్లల్లాహ్ అని అంటారో దేవుడు వారిపై నరకాగ్నిని నిషిద్ధం చేసేస్తాడు" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

'ఇత్‌బాన్' అన్న పేరు సుప్రసిద్ధం. అయితే ఉత్‌బాన్ అని కూడా ఒక ఉల్లేఖనం ఉంది.

(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వివరాల కోసం 'రజా' అధ్యాయంలో 417వ హదీసు చూడండి. విశ్వాసిపై నరకం

నిషిద్ధం చేయబడిందంటే విశ్వాసి శాశ్వతంగా నరకంలో ఉండడని భావం. ఎందుకంటే విశ్వాసి గనక ఘోరపాపానికి పాల్పడి దేవుడు అతనికి క్షమాభిక్ష పెట్టని పక్షంలో ఆయన తలచినంతకాలం విశ్వాసి కూడా నరకంలో శిక్ష అనుభవించాల్సిందే. ఆ తర్వాత అతన్ని స్వర్గానికి పంపటం జరుగుతుంది. ముస్లింను పరోక్షంగా నిందించటం నిషిద్ధమన్న సంగతి ఈ హదీసు ద్వారా కూడా బోధపడుతోంది.

١٥٣١ ـ وَعَنْ كَعْبِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ في حَدِيثِهِ الطَّوِيلِ في قِصَّةِ تَوْبَتِهِ وقد سَبَقَ في باب التَّوْبَة. قَالَ: قَالَ النَّبِيُّ ﷺ وَهُوَ جَالِسٌ في القَوْمِ بِتَبُوكَ: «مَا فَعَلَ كَعْبُ بنُ مَالِكٍ؟» فَقَالَ رَجُلٌ مِنْ بَنِي سَلِمَةَ: يَا رَسُولَ اللهِ! حَبَسَهُ بُرْدَاهُ، والنَّظَرُ في عِطْفَيْهِ. فَقَالَ لَهُ مُعاذُ بْنُ جَبَلٍ رَضِيَ اللهُ عَنْهُ: بِئْسَ مَا قُلْتَ، واللهِ يَارَسُولَ اللهِ! مَا عَلِمْنَا عَلَيْهِ إِلَّا خَيْراً، فَسَكَتَ رَسُولُ اللهِ ﷺ. متفقٌ عليهِ. «عِطْفَاهُ»: جانِبَاهُ، وهو إشارةٌ إلى إعجابِهِ بنفسِهِ.

1531. ఇంతకుముందు పశ్చాత్తాపానికి సంబంధించిన అధ్యాయంలో కాబ్ బిన్ మాలిక్ (రజి) గారు తన పశ్చాత్తాప సంఘటనకు సంబంధించిన సుదీర్ఘ హదీసులో చేసిన కథనం: దైవప్రవక్త (సల్లం) తబూక్ ప్రాంతంలో ప్రజల మధ్య కూర్చొని ఉన్నప్పుడు 'కాబ్ బిన్ మాలిక్ రాలేదా?' అని అడిగారు.

దానికి బనూ సలిమాకు చెందిన ఒకతను బదులిస్తూ, "దైవప్రవక్తా! అతన్ని అతని రెండు దుప్పట్లు, వాటి కొనల్ని చూసుకొని మురిసిపోవడాలు (యుద్ధానికి) రాకుండా చేశాయి" అని అన్నాడు. అది విని ముఆజ్ బిన్ జబల్ (అతని మాటల్ని ఖండిస్తూ) "అబద్ధం, దైవం సాక్షి! దైవప్రవక్తా! మాకు ఆయనలో మంచితనమే తెలుసు" అని చెప్పారు. ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు.

(బుఖారీ-ముస్లిం)

'ఇత్ఫాహు' అంటే రెండు కొనలు అని అర్థం. ఇది ఆయన ఆత్మస్తుతికి సూచన.

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు పశ్చాత్తాపం అధ్యాయంలో పూర్తి వివరాలతో వచ్చింది. దీనిని మళ్ళీ ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని ఔచిత్యం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) ముందు ఒక వ్యక్తి కాబ్ బిన్ మాలిక్ (రజి) గురించి తన దురనుమానాన్ని వెలిబుచ్చుతూ, "అతన్ని అతని మంచి వస్త్రధారణ, గర్వాహంకారాలు యుద్ధానికి రాకుండా చేశాయి" అని అన్నప్పుడు ముఆజ్ (రజి) వెంటనే దాన్ని ఖండించారు. ఒకరిగురించి ఇలాంటి దురనుమానాలు పెట్టుకోవటం మంచిది కాదని చెప్పారు. ఈ సంభాషణ అంతా వింటున్న దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు. ముఆజ్ (రజి) ఖండన సరైనదేనని చెప్పటానికి ఆయన మౌనమే ప్రబల నిదర్శనం. దీనిద్వారా బోధపడిందేమిటంటే ఏదైనా సమావేశంలో ఈ విధంగా ఎవరి గురించయినా చాడీలు చెప్పుకుంటుంటే, వారి మానమర్యాదల మీద దాడి చేయబోతుంటే వారి మాటల్ని ఖండించి ఆయా సోదరుల మానమర్యాదలను కాపాడటం అక్కడున్న ప్రతి ఒక్కరి బాధ్యత.

256వ అధ్యాయం

٢٥٦ - بَابُ بَيَانِ مَا يُبَاحُ مِنَ الْغِيبَةِ

పరోక్ష నింద కొన్ని పరిస్థితుల్లో సమ్మతమే

اِعْلَمْ أَنَّ الغِيبَةَ تُبَاحُ لِغَرَضٍ صَحِيحٍ شَرْعِيٍّ لَا يُمْكِنُ الْوُصُولُ إِلَيْهِ إِلَّا بِهَا، وَهُوَ سِتَّةُ أَسْبَابٍ:

గత్యంతరం లేనప్పుడు సరైన, షరీఅత్ పరమైన ఉద్దేశ్యం కోసం ఒకరి పరోక్షంలో వారి చెడుని ఎత్తి చూపటంలో తప్పు లేదని తెలుసుకోండి. ఆరు కారణాల మూలంగా ఆ విధంగా చేయవచ్చు.

الأَوَّلُ: التَّظَلُّمُ، فَيَجوزُ لِلْمَظْلُومِ أَنْ يَتَظَلَّمَ إِلى السُّلْطَانِ وَالقَاضِي وَغَيْرِهِمَا مِمَّنْ لَهُ وِلَايَةٌ، أَوْ قُدْرَةٌ عَلى إِنْصَافِهِ مِنْ ظَالِمِهِ، فَيَقُولُ: ظَلَمَنِي فُلانٌ بِكَذا.

1) దౌర్జన్యం జరగటం. అలాంటప్పుడు దౌర్జన్యానికి గురైనవాడు రాజు దగ్గరికి కాని, న్యాయమూర్తి దగ్గరికిగాని లేక అధికారం ఉన్నవారి దగ్గరికి లేక దౌర్జన్యం చేసినవాణ్ణి శిక్షించి తనకు న్యాయం చేయగల శక్తివున్నవాడి దగ్గరికిగాని వెళ్ళి, 'ఫలానా అతను నా మీద ఈ విధంగా దౌర్జన్యం చేశాడు' అని ఫిర్యాదు చేయవచ్చు.

الثَّاني: الاسْتِعَانَةُ عَلى تَغْيِيرِ المُنْكَرِ، وَرَدُّ العاصي إِلى الصَّوَابِ، فيقول لِمَنْ يَرْجُو قُدْرَتَهُ على إِزالةِ المُنْكَرِ: فُلانٌ يَعْمَلُ كَذَا، فازْجُرْهُ عنهُ ونحو ذٰلِكَ، وَيكُونُ مَقْصُودُهُ التَّوَصُّلَ إِلَى إِزَالَةِ المُنْكَرِ، فَإِنْ لَمْ يَقْصِدْ ذٰلِكَ كانَ حَرَاماً.

2) షరీఅత్‌కు విరుద్ధంగా జరిగే పనుల్ని నిరోధించటం కోసం, చెడు పనులు చేస్తున్న వారిని సరైన దారిలో పెట్టడం కోసం సహాయం అర్థించటం. దాని కోసం షరీఅత్‌కు విరుద్ధమైన చర్యల్ని అరికట్టే శక్తి ఉందని తనకు నమ్మక మున్న వ్యక్తిని సంప్రతించి అతనితో, "ఫలానా అతను ఈ తప్పు చేస్తున్నాడు. మీరతన్ని మందలించండి" అనిగాని

الثَّالثُ: الاسْتِفْتَاءُ، فَيَقُولُ لِلْمُفْتِي: ظَلَمَنِي أَبِي، أَوْ أَخِي، أَوْ زَوْجِي، أَوْ فُلانٌ بِكَذا، فَهَلْ لَهُ ذٰلِكَ؟

وما طَريقي في الخلاص مِنْهُ، وَتَحْصيلِ حَقِّي، وَدَفْعِ الظُّلْمِ؟ ونحو ذٰلِكَ، فَهٰذَا جَائِزٌ لِلْحَاجَةِ، ولٰكِنَّ الأَحْوَطَ والأَفْضَلَ أَنْ يَقُولَ: مَا تَقُولُ في رَجُلٍ أَوْ شَخْصٍ، أَوْ زَوْجٍ، كَانَ مِنْ أَمْرِهِ كَذَا؟ فإِنَّهُ يَحصُلُ بِهِ الغَرَضُ مِنْ غَيْرِ تَعْيِينٍ وَمَعَ ذٰلِكَ، فالتَّعْيينُ جَائِزٌ كَمَا سَنَذْكُرُهُ في حَديثِ هِنْدٍ

లేక ఇలాంటి మాటే ఏదయినా చెప్పవచ్చు. అయితే దాని ఉద్దేశ్యం కేవలం ఆ చెడుని నిరోధించడం మాత్రమే అయి ఉండాలి. ఆ ఉద్దేశ్యం లేకపోతే ఆ విధంగా ఇతరుల ముందు ఒకరి చెడుని ప్రస్తావించటం నిషిద్ధం (హరామ్) అయిపోతుంది.

3) ఫత్వా అడగటం. ఒక వ్యక్తిని తన అన్నో లేక తండ్రో లేక భర్తో ఇబ్బంది పెడ్తున్నారనుకోండి. అప్పుడామె ముఫ్తీ దగ్గరికి వెళ్ళి వారికి తన మీద జులుం చేసే హక్కు ఉందా? వారి జులుం నుంచి తన్ను తాను కాపాడుకోవాలంటే, తన హక్కుల్ని పొందాలంటే, ఆ జులుంని ఎదుర్కోవాలంటే ఏం చేయాలి? అనిగానీ, లేక ఇలాంటిదే మరేదయినా మాటగాని అనవచ్చు. అవసర పరిస్థితుల్లో ఇలా అడగటంలో తప్పులేదు. కాని దీనికంటే సురక్షితమైన, ఉత్తమమైన మార్గం ఏమిటంటే అదే విషయాన్ని ఈ విధంగా అడగాలి: "ఒక మనిషి లేక వ్యక్తి లేక భర్త ఈ విధంగా ప్రవర్తిస్తున్నాడు. అతని గురించి మీరేమంటారు?" ఈ విధంగా పేరు తీసుకోకుండా, ప్రత్యేకంగా ఎవరినీ నిర్ణయించకుండా చెప్పినా తమ ఉద్దేశ్యం నెరవేరుతుంది. అయినప్పటికీ సంబంధిత వ్యక్తిని నిర్ణయిస్తూ (అతని పేరు తీసుకొని) అయినా చెప్పవచ్చు. ఈ విషయాన్ని

إنْ شَاءَ اللهُ تَعَالى. الرَّابِعُ: تَحْذِيرُ المُسْلِمِينَ مِنَ الشَّرِّ وَنَصِيحَتُهُمْ، وذلِكَ مِنْ وُجُوهٍ: منها جَرْحُ المَجْرُوحِينَ مِنَ الرُّوَاةِ والشُّهُودِ، وَذٰلِكَ جَائِزٌ بِإجْمَاعِ المُسْلِمِينَ، بَلْ واجِبٌ لِلْحَاجَةِ. ومِنْهَا المُشَاوَرَةُ فِي مُصَاهَرَةِ إنْسَانٍ، أَوْ مُشَارَكَتِهِ، أَوْ إيدَاعِهِ، أَوْ مُعَامَلَتِهِ، أَوْ غَيْرِ ذٰلِكَ، أَوْ مُجَاوَرَتِهِ، وَيَجِبُ عَلى المُشَاوَرِ أَنْ لَا يُخْفِيَ حَالَهُ، بَلْ يَذْكُرُ المساوِىء

సమర్థిస్తూ మేము (మున్ముందు) హింద్‌గారి హదీసును పేర్కొంటాం.

4) ముస్లింలను చెడుల గురించి హెచ్చరించటం, వారి బాగును కోరటం. దీనికి అనేక మార్గాలున్నాయి. ఉదా: హదీసు ఆధార పరంపరలోని అవిశ్వసనీయ ఉల్లేఖకుల (సంఘటన వాస్తవాలను తెలుసుకోవటం కోసం) సాక్షుల లోపాలను ఎత్తిచూపటం (మొదలగునవి) ముస్లింల ఏకాభిప్రాయం కోసం ఇలా చేయటం ధర్మసమ్మతమే. పైగా అవసర పరిస్థితిలో ఇలా చేయటం తప్పనిసరి అవుతుంది. ఇంకొక రకం (శ్రేయోభిలాష) ఏమిటంటే ఒకరితో పెళ్ళి వ్యవహారం చేసే విషయమై లేక వ్యాపారంలో భాగస్వామ్యం వహించే విషయమై లేక అతనివద్ద అప్పగింత ఉంచే విషయమై లేక అతని పొరుగున ఉండే విషయమై లేక మరేదయినా విష యమై పరస్పరం సలహాసంప్రతింపులు చేసుకోవటం. అలాంటప్పుడు ఎవరైనా తమల్ని సలహా అడిగితే ఎలాంటి దాపరికాలూ లేకుండా వారి శ్రేయాన్ని కాంక్షిస్తూ సంబంధిత వ్యక్తిలో ఉన్న లోపాలన్నీ వివరించాలి. (దాని వల్ల కలిగే ప్రయో జనం ఏమిటంటే, మనుషులు చెడ్డ వారితో సంబంధాలు పెట్టుకోకుండా, ద్రోహుల దగ్గర తమ అప్పగింతలు ఉంచకుండా, వ్యాపారంలో వారికి భాగస్వాములు

الَّتي فيه بِنِيَّة النَّصيحَةِ. ومنها إذا رأى مُتَفَقِّهاً يَتَرَدَّدُ إلى مُبْتَدِع، أَوْ فاسِقٍ يأْخُذُ عنهُ العِلْمَ، وخَافَ أَنْ يَتَضَرَّرَ المُتَفَقِّهُ بذلكَ، فَعَلَيْهِ نَصيحَتُهُ بِبَيانِ حَالِهِ، بِشَرْطِ أَنْ يَقْصِدَ النَّصيحَةَ، وهذا مِمَّا يُغْلَطُ فيهِ. وقدْ يَحْمِلُ المُتَكَلِّمَ بِذلِكَ الحَسَدُ، ويُلَبِّسُ الشَّيْطَانُ عليهِ ذلِكَ، وَيُخَيِّلُ إِلَيْهِ أَنَّهُ

కాకుండా, వారి పొరుగున ఉండ కుండా జాగ్రత్తపడతారు.)

అదే విధంగా ఒక విద్యార్థి షరీఅత్ జ్ఞానం ఆర్జించటం కోసం ధర్మంలో కొత్తపోకడలు సృష్టించేవాడి (బిద్అతీ) దగ్గరికో లేక ఏ పాపాత్ముని దగ్గరికో వెళ్తున్నాడనుకోండి. అతని మూలంగా ఆ విద్యార్థికి నష్టం కలిగే ప్రమాద ముంటే అది చూసేవారు ఆ విద్యార్థికి అతని గురించి తెలియజెప్పి అతని శ్రేయస్సుని కాంక్షించాలి. దాని ఉద్దేశం కేవలం శ్రేయోభిలాష మాత్రమే అయి ఉండాలి. ఈ వ్యవహారం ఎలాంటి దంటే సాధారణంగా ఇందులో పొరపాటు జరుగుతూ ఉంటుంది. కొన్నికొన్ని సార్లు మనిషి ఇతరుల మీద అసూయ కొద్దీ వారి చెడులు వివరిస్తాడు. షైతాన్ ఆ వ్యవహారాన్ని తారుమారు చేసి అతని మెదడులో తాను పరులబాగు కోసమే ఈ పని చేస్తున్నానన్న తలంపును పుట్టిస్తాడు. (వాస్తవానికి అది శ్రేయోభిలాష కాదు. అసూయతో చెబుతున్న మాటలు). అందుకని మనిషి ఈ విషయంలో జాగరూకతతో మసలుకోవాలి.

అలాగే ఒక అధికారి ఉన్నాడనుకోండి. అతను తన అసమర్థత వల్లనో లేక తన దుర్మడత వల్లనో లేక అశ్రద్ధ వల్లనో లేక మరేదయినా కారణం వల్లనో తన అధికార బాధ్యతల్ని సరిగా నిర్వర్తిం

نصيحةٌ فَلْيُتَفَطَّنْ لذلكَ. ومنها أن يكونَ لَهُ وِلَايَةٌ لَا يقومُ بِهَا عَلى وَجْهها: إِمَّا بِأَنْ لَا يكونَ صالحاً لها، وإِمَّا بِأَنْ يكونَ فاسِقاً، أَوْ مُغَفَّلاً، ونحوَ ذلكَ فَيَجِبُ ذِكْرُ ذلكَ لِمَنْ لَهُ عليهِ وِلايَةٌ عامَّةٌ لِيُزِيلَهُ، وَيُوَلِّيَ مَنْ يَصْلُحُ، أَوْ يَعْلَمَ ذلكَ منه لِيُعَامِلَهُ بِمُقْتضَى حالِهِ، ولا يَغْتَرَّ بِهِ، وَأَنْ يَسْعَى في أَنْ يَحُثَّهُ عَلى الاسْتِقَامَة أَوْ يَسْتَبْدِلَ بِهِ. **الخَامسُ**: أَنْ يَكُونَ مُجَاهِراً بِفِسْقِهِ أَوْ بِدْعَتِهِ كالمُجَاهِرِ بِشُرْبِ الخمرِ، ومُصَادَرَةِ النَّاس، وأَخْذِ المَكْسِ؛ وجِبَايَةِ الأَمْوَالِ ظُلْماً، وتَوَلِّي الأُمُورِ الباطِلَةِ، فيجوزُ ذِكْرُهُ بِمَا يُجَاهِرُ بِهِ؛ وَيحْرُمُ ذِكْرُهُ

చటం లేదనుకోండి. అలాంటప్పుడు అతనిమీద విచక్షణాధికారం ఉన్న పై అధికారికి దాని గురించి ఫిర్యాదు చేయటం అవసరం. అలా చేయటం వల్ల పై అధికారి ఆ (అసమర్థ) అధికారిని తొలగించి అతని స్థానంలో సమర్థుడైన అధికారిని నియమిస్తాడు. లేదా అతన్ని తొలగించకపోయినా అతని గురించిన వాస్తవాలు కొన్ని తన దృష్టికి వచ్చినట్లవుతుంది. దాంతో అతను ఆ వ్యక్తితో వ్యవహారం చేయ వలసివచ్చినప్పుడు అతని పరిస్థితిని బట్టి వ్యవహరిస్తాడు. అతని చేతిలో మోసపోకుండా జాగ్రత్తపడతాడు. లేదా తాను అతన్ని సరైన మార్గాన్ని అవలం బించమని పురికొల్పాలి. దానివల్ల కూడా లాభం లేదనుకుంటే అతన్ని తొలగించేయాలి.

5) ఎవడైనా బహిరంగంగా పాప కార్యాలకు, ధర్మంలో కొత్తపోకడలకు పాల్పడుతున్నాడనుకోండి. ఉదా: బహిరంగంగా మద్యం సేవించటం, ప్రజల సొమ్ము కొల్లగొట్టడం, మామూళ్లు వసూలు చేయటం, అన్యాయంగా పన్నులు వసూలుచేయటం, ధర్మవిరుద్ధమైన పనులకు సహాయ సహకారాలు అందించటం (మొదలగునవి). ఈ విధంగా ఎవరు బహిరంగంగా చెడు పనులు చేసినా వాటిని (రూపుమాపాలన్న ఉద్దేశ్యంతో) ప్రజల

بغَيْرِه مِنَ العُيوبِ، إلَّا أَنْ يكونَ لجَوازِهِ سَبَبٌ آخَرُ مِمَّا ذَكَرْنَاهُ. السَّادِسُ: التَّعْرِيفُ، فإذَا كَانَ الإنْسَانُ مَعْروفاً بَلَقَبٍ؛ كالأَعْمَشِ والأعْرَجِ والأَصَمِّ، والأَعْمَى، والأَحْوَلِ، وَغَيْرِهِمْ جَازَ تَعْرِيفُهُمْ بذلِكَ؛ وَيحْرُم إطْلاَقُه على جِهَةِ النَّقْصِ؛ ولو أَمكنَ تَعريفُهُ بغَيْرِ ذلِكَ كَانَ أولى.

فهذه سِتَّةُ أَسبابٍ ذكَرَهَا العلماءُ وأكثرُها مُجْمَعٌ عليهِ؛ ودَلَائلُها مِنَ الأحاديثِ الصَّحِيحَةِ مشهورةٌ. فمن ذلك:

ముందు వివరించటం ధర్మసమ్మతమే. అవి తప్ప అతని ఇతర (ఆంతరంగిక) లోపాలను బయటపెట్టడం నిషిద్ధం. అయితే ఇంతకు ముందు మేము వివరించిన కారణాల్లో ఏదైనా కారణం చేత అలాచేయటం ధర్మసమ్మత మయితే అప్పుడు బయటపెట్టవచ్చు.

6) ప్రసిద్ధి చెందిన పేరుతో ఎవరయినా వ్యక్తులు కుంటివాడు, చెవిటివాడు, గుడ్డివాడు, మెల్లకన్నువాడు లాంటి మారు పేర్లతో ప్రసిద్ధి చెందారనుకోండి. అలాంటివారిని ఆ సుప్రసిద్ధ పేరుతో లేక మారుపేరుతో పిలవటం ధర్మ సమ్మతమే. కాని వారిని పరాభవించే లేక అవమానపరిచే ఉద్దేశ్యంతో అలాంటి పదాలు ఉపయోగించటం మాత్రం నిషిద్ధం. ఒకవేళ పైన పేర్కొన బడిన సుప్రసిద్ధ మారుపేర్లకు బదులు మరేదయనా పరిచయ నామముంటే దాన్ని ఉపయోగించటం ఉత్తమం.

ఈ ఆరు కారణాలూ పండితులు వివరించినవి (వీటి మూలంగా పరుల లోపాలను ఎత్తిచూపటం ధర్మసమ్మత మవుతుంది). వీటిలో చాలా వాటి మీద పండితులందరూ ఏకాభి ప్రాయంతో ఉన్నారు. వీటి ఆధారాలు ప్రామాణికమైన హదీసుల్లో సుప్రసిద్ధ మైనవి. వాటిలో కొన్ని హదీసులు ఈ క్రిందపేర్కొనబడ్డాయి.

١٥٣٢ ـ عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَجُلاً اسْتَأْذَنَ عَلى النَّبِيِّ ﷺ فَقَالَ: «ائذَنُوا لَهُ، بِئسَ أَخُو العَشِيرَةِ؟» متفقٌ عليهِ. احْتَجَّ بِهِ البخاري في جَوازِ غِيبَةِ أهلِ الفسادِ وأهلِ الرِّيَبِ.

1532. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి రావటానికి అనుమతి కోరాడు. అందుకాయన, "అతన్ని అనుమతించండి. అతను తన వంశంలో చెడ్డ మనిషి" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

ఇమామ్ బుఖారీ ఈ హదీసు ద్వారా (ప్రజల జాగ్రత్త కోసం) కల్లోలం సృష్టించే వారిని, సందేహాస్పద వ్యక్తుల్ని పరోక్షంగా నిందించటం ధర్మసమ్మతమేనని వాదించారు.

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇమామ్ బుఖారీ వాదనలోని ఆంతర్యం ఏమిటో అర్థం అవుతూనే ఉంది. అలాచేస్తే ప్రజలు అలాంటివారి బాహ్యరూపాన్ని చూసి మోసపోకుండా ఉంటారు. ఒక వ్యక్తి నడవడిక మంచిది కాదనుకోండి. అతని దుర్నడత గురించి ప్రజలకు తెలియజెప్పకపోతే ఎంతోమంది అతని మాయాజాలంలో చిక్కుకునే ప్రమాదముంటుంది. దానివల్ల వారి ఇహలోక జీవితం, ధర్మం రెండింటికీ నష్టం కలగవచ్చు. అలాంటి వ్యక్తి తాలూకు చెడుల్ని ప్రజల ముందు బయటపెట్టడం ధర్మసమ్మతమే.

١٥٣٣ ـ وَعَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا أَظُنُّ فُلاناً وفُلاناً يَعرِفَانِ مِنْ دِيننا شَيئاً» رواه البخاريُّ. قالَ اللَّيثُ بْنُ سَعْدٍ أَحدُ رُواةِ هٰذَا الحَدِيثِ: هٰذَانِ الرَّجُلاَنِ كَانَا مِنَ المُنَافِقِينَ.

1533. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ఫలానా మరియు ఫలానా వ్యక్తులిద్దరికీ మన ధర్మం గురించి అసలు ఏమీ తెలియదని నా అభిప్రాయం. (బుఖారీ)

ఆ ఇద్దరు వ్యక్తులు కపటులని ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన లైస్ బిన్ సాద్ తెలిపారు.

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కపట విశ్వాసులు కూడా కల్లోలాన్ని సృష్టించేవారి, సందేహాస్పద వ్యక్తుల్లాంటి నడవడికనే కలిగి ఉంటారు. కనుక వారి నిజస్వరూపం గురించి ప్రజలకు తెలియజేయటం ధర్మసమ్మతం మాత్రమే కాదు, అవసరం కూడా. అప్పుడే ప్రజలు వారితో జాగ్రత్తగా ఉంటూ తమ ఇహలోక జీవితాన్ని, ధర్మాన్ని పాడుచేసుకోకుండా ఉంటారు.

١٥٣٤ - وَعَنْ فَاطِمَةَ بِنْتِ قَيْسٍ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أَتَيْتُ النَّبِيَّ ﷺ، فقلتُ: إنَّ أبا الجَهْمِ وَمُعَاوِيَةَ خَطباني؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَمَّا مُعَاوِيَةُ، فَصُعْلُوكٌ لا مَالَ لَهُ، وأَمَّا أَبُو الجَهْمِ، فَلَا يَضَعُ العَصَا عَنْ عَاتِقِهِ» متفقٌ عليه. وفي روايةٍ لمسلمٍ: «وأَمَّا أَبُو الجَهْمِ فَضَرَّابٌ لِلنِّسَاءِ» وَهُوَ تفسير لرواية: «لَا يَضَعُ العَصَا عَنْ عَاتِقِهِ» وقيل: معناه: كثيرُ الأَسفارِ.

1534. ఫాతిమా బిన్తె ఖైస్ (రజి.అన్హా) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "(దైవప్రవక్తా!) అబూ జహమ్, ముఆవియా ఇద్దరూ నాకు వివాహ సందేశం పంపారు. (నేను ఏం చేయను?)" అని అడిగాను. అందు కాయన, "ముఆవియా కటిక దరిద్రుడు. అతని దగ్గర ధనం లేదు. పోతే అబూజహ్మ్, అతను భుజంపైకి ఎత్తిన కర్ర కిందికి దించనే దించడు." అని అభిప్రాయపడ్డారు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని ఉల్లేఖనంలో "కాని అబూ జహ్మ్ స్త్రీలను చితకబాదుతూ ఉంటాడు" అని ఉంది. ఇది పైన పేర్కొన్న ఉల్లేఖనంలోని "అబూ జహ్మ్ భుజంపైకి ఎత్తిన కర్ర కిందికి దించడు" అనే వాక్యానికి తాత్పర్యం. అయితే కొంతమంది పండితుల అభిప్రాయం ప్రకారం దాని భావం "అతి ఎక్కువగా ప్రయాణాలు చేసేవారు" అని.

(సహీహ్ ముస్లింలోని తలాఖ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దీని ద్వారా తెలిసేదేమంటే వివాహ బంధం ద్వారా పరస్పరం కలుసుకోబోయే ఇద్దరు వ్యక్తులకు - ఒకరి మంచి చెడ్డల్ని గురించి ఇంకొకళ్ళకు చెప్పటం, వారిలోనున్న లోపాలను వివరించటం ధర్మసమ్మతమే. అయితే దాని ఉద్దేశ్యం కేవలం శ్రేయోభిలాష మాత్రమే అయి ఉండాలి. అలాంటప్పుడు అది నిషిద్ధమైన పరోక్షనింద క్రిందికి రాదు.

١٥٣٥ ـ وعن زَيْدِ بن أَرْقَمَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَرَجْنَا مَعَ رسولِ اللهِ ﷺ في سَفَرٍ أَصَابَ النَّاسَ فِيهِ شِدَّةٌ، فَقَالَ عبدُ اللهِ بنُ أُبَيٍّ: لَا تُنْفِقُوا على مَنْ عِنْدَ رَسُولِ اللهِ حَتَّى يَنْفَضُّوا وقال: لَئِنْ رَجَعْنَا إلى المَدِينَةِ لَيُخْرِجَنَّ الأَعَزُّ مِنْها الأَذَلَّ، فَأَتَيْتُ رسولَ اللهِ ﷺ، فَأَخْبَرْتُهُ بِذٰلِكَ، فَأَرسلَ إلى عبدِ اللهِ بنِ أُبَيٍّ، فَاجْتَهَدَ يَمِينَهُ: مَا فَعَلَ، فقالوا: كَذَبَ زيدٌ رسولَ اللهِ ﷺ، فَوَقَعَ في نَفْسِي مِمَّا قالوه شِدَّةٌ حتى أَنْزَلَ اللهُ تَعَالَى تَصْدِيقِي: ﴿إِذَا جَآءَكَ ٱلْمُنَٰفِقُونَ﴾ ثُمَّ دَعَاهُم النَّبِيُّ ﷺ، لِيَسْتَغْفِرَ لهم فَلَوَّوْا رُؤُوسَهُمْ. متفقٌ عليه.

1535. జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం: ఒకానొక ప్రయాణంలో మేము దైవ ప్రవక్త (సల్లం) వెంట వెళ్ళాం. ఆ ప్రయాణంలో ప్రజలకు పెద్ద ఇబ్బంది ఎదురయింది. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై (తన అనుచరులను) ఇలా (ప్రేరేపించటం) మొదలుపెట్టాడు: "దైవప్రవక్త సహచరుల కోసం మీరు ధనం ఖర్చుపెట్టకండి. అప్పుడు వాళ్ళం తటవాళ్ళే ఆయన్ని విడిచి వెళ్లి పోతారు." ఆ తర్వాత ఇలా అన్నాడు: "ఒకవేళ మనం తిరిగి మదీనా చేరు కుంటే మనలో అందరికన్నా గౌరవనీయుడు అందరికన్నా హీనుణ్ణి వెళ్ళగొడ్తాడు."

నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఈ విషయం ఆయనకు తెలియ జేశాను. ఆయన అబ్దుల్లాహ్ బిన్ ఉబైను పిలిచి విచారించారు. అందుకు అతను తాను అసలు ఆ మాట అనలేదని ఒట్టు మీద ఒట్టేసి చెప్పాడు. దాంతో ప్రజలు "జైద్ దైవప్రవక్త (సల్లం)తో అబద్ధం చెప్పాడని" నన్ను తలా ఓ మాట అన్నారు. ప్రజలు ఆ

మాట అనటంతో నా మనసుకు చాలా బాధ కలిగింది. చివరికి నేను చెప్పిన మాటను ధృవపరుస్తూ దేవుడే "ఇజా జాఅకల్ మునాఫిఖూన్' అనే సూరాను అవతరింపజేశాడు. (అందులో కపటి అబ్దుల్లాహ్ అన్న మాటలు వివరించ బడ్డాయి) ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) వారి (అనగా ఆ కపటుల) మన్నింపు కోసం ప్రార్థించే నిమిత్తం వారిని పిలి చారు. కాని వారు (మన్నింపు ప్రార్థన కోసం) రాకుండా తలలు తిప్పు కున్నారు.

(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సిఫాతుల్ మునాఫిఖీన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అబ్దుల్లాహ్ బిన్ ఉబై మదీనా నగరంలో కపటులకు సర్దారుగా ఉండేవాడు. హదీసులో పేర్కొనబడినట్లు బనుల్ ముస్తలిఖ్ యుద్ధం కోసం చేసిన ప్రయాణంలో అతను దైవప్రవక్త సహచరుల గురించి, స్వయానా దైవప్రవక్త (సల్లం) గురించి చాలా అనుచితంగా మాట్లాడాడు. వారు అలా మాట్లాడుకుంటుండగా జైద్ బిన్ అర్ఖమ్ (రజి) విని దైవప్రవక్త (సల్లం)కు ఆ విషయం తెలియజేశారు. దీనిద్వారా తెలిసేదేమంటే కపటుల పన్నాగాలను, కుటిల యత్నాలను బట్టబయలు చేయటం పరోక్ష నింద క్రిందికి రాదు. పైగా ఇస్లాం మరియు ముస్లింల ప్రయోజనాల దృష్ట్యా వాటి గురించి ప్రజలకు తెలియజేయటం చాలా అవసరం కూడా.

١٥٣٦ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَتْ هِنْدُ امْرَأَةُ أَبِي سُفْيَانَ لِلنَّبِيِّ ﷺ: إِنَّ أَبَا سُفْيَانَ رَجُلٌ شَحِيحٌ وَلَيْسَ يُعْطِينِي مَا يَكْفِينِي وولَدِي إِلَّا مَا أَخَذْتُ مِنه، وَهُوَ لَا يَعْلَمُ؟ قال: «خُذِي مَا يَكْفِيكِ وَوَلَدَكِ بِالمَعْرُوفِ» متفقٌ عليه.

1536. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: అబూ సుఫ్యాన్ గారి భార్య అయిన హింద్ దైవప్రవక్త (సల్లం) ముందు ఇలా విన్నవించుకుంది: "అబూ సుఫ్యాన్ చాలా పిసినారి మనిషి. ఆయనకు తెలియకుండా నేను ఆయన ధనంలోనుంచి తీసుకో

వటమే తప్ప ఆయన నాకూ, నా పిల్లల ఖర్చులకు సరిపోయేంత డబ్బు కూడా ఇవ్వరు.'' దానికి బదులిస్తూ దైవప్రవక్త (సల్లం) ''నువ్వు చట్టప్రకారం నీకూ, నీ పిల్లలకు సరిపోయేటంత ధనం తీసేసుకో'' అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నఫఖాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అఖ్‌జియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

హింద్, ఈవిడ ముఆవియా (రజి)గారి తల్లిగారు. మక్కా విజయం సందర్భంగా ఈమె తన భర్త అబూ సుఫ్యాన్‌తో పాటు ఇస్లాం స్వీకరించారు. ఈ హదీసు ద్వారా బోధపడే ఒక ముఖ్యవిషయం ఏమిటంటే షరీఅత్ ఆజ్ఞ గురించి తెలుసుకునే ఉద్దేశ్యంతో భార్యాభర్తలు ఒకరి లోపాలను గురించి మరొకరు ముఫ్తీ ముందు వివరించవచ్చు. రెండోది, భర్త గనక చట్టప్రకారం ఇంటి ఖర్చులకు ఇవ్వవలసిన మొత్తం భార్యకు ఇవ్వకపోతే అతని ధనంలో నుంచి అతనికి తెలియకుండా చట్టప్రకారం ఇంటి ఖర్చులకు సరిపడ ధనం తీసుకునే అనుమతి ఆమెకు ఉంది. అయితే ఆమె ఇంటి ముఖ్యావసరాలు తీర్చుకోవటం కోసం ధనం తీసుకోవాలి గాని దుబారాగా ఖర్చుపెట్టి భర్తను దివాళా కోరుగా మార్చేయాలన్న ఉద్దేశ్యంతో తీసుకోరాదు.

257వ అధ్యాయం

٢٥٧ ـ بَابُ تَحْرِيمِ النَّمِيمَةِ وَهِيَ نَقْلُ الْكَلَامِ بَيْنَ النَّاسِ عَلَى جِهَةِ الإِفْسَادِ

చాడీలు చెప్పటం నిషిద్ధం, చాడీ అంటే సంబంధాలను చెడగొట్టే ఉద్దేశ్యంతో ఒకరి మాటలు ఇంకొకరికి చెప్పటం

قَالَ اللهُ تَعَالى ﴿هَمَّازٍ مَّشَّآءٍ بِنَمِيمٍ﴾ [القلم: ١١]. وقَالَ تَعَالى: ﴿مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ﴾ [ق: ١٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఇతరుల్ని ఎత్తిపొడుస్తూ, చాడీలు చెబుతూ తిరుగుతుండేవాడికి ఏ మాత్రం లొంగకు." *(అల్ ఖలమ్: 11)*

"మనిషి నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్: 18)*

١٥٣٧ ـ وَعَن حُذَيْفَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسُولُ اللهِ ﷺ: «لَا يَدْخُلُ الجَنَّةَ نَمَّامٌ» متفقٌ عليه.

1537. హజ్రత్ హుజైఫా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "చాడీలు చెప్పేవాడు స్వర్గంలోకి వెళ్ళలేడు."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

చాడీ అనే పదానికి అర్థమేమిటో ఇమామ్ నవవీ (రహ్మాలై) శిర్విక‌లోనే వివరించారు. చాడీలు చెప్పటం ముమ్మాటికీ నిషిద్ధం. ఈ విషయం తెలిసి కూడా ఎవడైనా దాన్ని ధర్మసమ్మతంగా భావించి చాడీలు చెబుతూ ప్రజల మధ్య సంబంధాలను చెడగొట్టటానికి పాల్పడితే అలాంటివారు ఎన్నటికీ స్వర్గానికి వెళ్ళలేరు. ఒకవేళ తాము దాన్ని హరామ్‌గా భావిస్తున్నప్పటికీ మానవ సహజమైన దౌర్బల్యం మూలంగా తమ వల్ల అలాంటి తప్పు జరిగి పోతుంటే అది వేరే విషయం. అలాంటివారు దేవుడు తమల్ని మొదట్లో క్షమించకపోతే ఆ పాపానికి నరకంలో కొంతకాలం శిక్ష అనుభవించి ఆ తర్వాత స్వర్గానికి వెళ్తారు. సూత్రప్రాయంగా

ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. దేవుని క్షమాభిక్ష లభిస్తేనే తప్ప ఇలాంటి పాపాత్ములు మొదటి దశలోనే స్వర్గానికి వెళ్ళలేరు.

١٥٣٨ ـ وَعَنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ: مَرَّ بِقَبْرَيْنِ فقال: «إِنَّهُما يُعَذَّبانِ وما يُعَذَّبانِ في كَبِيرٍ! بَلى إِنَّهُ كَبِيرٌ: أَمَّا أَحَدُهمَا، فَكَانَ يَمشِي بِالنَّمِيمَةِ، وَأَمَّا الآخَرُ فَكَانَ لَا يَسْتَتِرُ مِنْ بَولِهِ». متفقٌ عليه، وهذا لفظ إحدى روايات البخاري. قالَ العُلَمَاءُ: مَعْنَى: «وَمَا يُعَذَّبَانِ في كَبِيرٍ» أَيْ: كَبِيرٍ في زَعْمِهِما وقيلَ: كَبِيرٌ تَرْكُهُ عَلَيهِما.

1538. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రెండు సమాధుల దగ్గర్నుంచి వెళ్తూ ఇలా అన్నారు: "ఈ రెండు సమాధుల్లో ఉన్నవారికి శిక్షపడుతోంది. వీరికి ఈ శిక్ష ఏదో పెద్ద విషయం మూలంగా పడుతుంది కాదు! (ఆ తర్వాత ఆయనే అన్నారు) ఎందుకు కాదు, అది పెద్ద విషయమే. వీరిలో ఒకడు చాడీలు చెప్పు తిరుగుతుండేవాడు. మరొకతను మూత్రం పోసినప్పుడు ఒంటిమీద దాని తాలూకు తుంపరలు పడకుండా జాగ్రత్తపడేవాడు కాదు."

(బుఖారీ-ముస్లిం)

"వీరికి ఈ శిక్ష ఏదో పెద్ద విషయం మూలంగా పడటం లేదు" అనే వాక్యాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ పండితులు "దీని అర్థం వారి దృష్టిలో ఆ విషయం పెద్దది కాదు. కాని షరీఅత్ దృష్టిలో అది చాలా పెద్ద విషయం" అని అన్నారు. మరికొంతమంది దాని భావం "ఆ అలవాటును వదిలేయటం వారికి కష్టమైన పని కాదు (వారు తలచుకుంటే ఆ పని మానగలిగే వారు)" అని చెప్పారు.

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీ శుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) 'లా యస్తతిరు మిన్ బౌలిహీ' అనే వాక్యానికి ఇంకొక అర్థం కూడా ఉంది. అదేమిటంటే ఆ వ్యక్తి మూత్రం పోసేటప్పుడు ప్రజలెవరికీ కనపడని చోటుకెళ్ళి మూత్ర విసర్జన చేయడు. నిస్సిగ్గుగా అందరూ చూస్తుండగానే మూత్ర విసర్జన చేయటానికి కూర్చుంటాడు. ఈ లజ్జారాహిత్యం కూడా పాపమే. మొత్తానికి ఈ హదీసు ద్వారా బోధపడేదేమంటే చాడీలు చెప్పటం, మూత్రపు తుంపరల విషయంలో అజాగ్రత్త వహించటం లేక మూత్రవిసర్జన సమయంలో పరదా పాటించకపోవటం- ఇవన్నీ ఘోరమైన పాపాలు, ఇలాంటి పాపాలకు పాల్పడేవారు పట్టుబడతారు.

2) కొంతమంది సమాధి యాతనను నమ్మరు. ఈ హదీసు ద్వారా సమాధి యాతన నిజమని రుజువు అవుతోంది.

١٥٣٩ ـ وَعَن ابنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْـهُ أَنَّ النَّبِـيَّ ﷺ قَـالَ: «أَلا أُنَبِّئُكُـمْ مَا العَضْهُ؟ هِيَ النَّمِيمَةُ، القَالَةُ بَيْنَ النَّاسِ» رواه مسلم.

«العَضْـهُ»: بفَتْـح العيـنِ المُهْمَلَـةِ، وإسْكَانِ الضَّادِ المُعْجَمَةِ، وبالهاءِ على وزنِ الـوجـهِ، ورُوِي: «العِضَـةُ» بِكَسْـرِ العَيْنِ وفَتْحِ الضَّادِ المُعْجَمَةِ عَلى وَزْنِ العِدَةِ، وهِيَ: الكَذِبُ والبُهْتَانُ، وعَلى الرِّوايةِ الأولى: العَضْهُ مصدرٌ، يقال: عَضَهَهُ عَضْهاً؛ أي: رماهُ بالعَضْهِ.

1539. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: 'అజ్‌హు' అంటే ఏమిటో నేను మీకు తెలుపనా? అజ్‌హు అంటే చాడీలు చెప్పటం, ప్రజల్లో ఒకరి గురించి మరొకరికి చెప్పటం. *(ముస్లిం)*

అజ్‌హు-వజ్‌హు అన్న విధంగా పలకాలి. అయితే ధీన్ని 'ఇజతు' అని పలకాలని వేరొక కథనం కూడా ఉంది. దీనికి అబద్ధం, అపనింద అనే అర్థాలున్నాయి.

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చాడీలు చెప్పటం, అబద్ధం పలకటం, అపనిందలు మోపటం మొదలగునవన్నీ ఘోరమైన పాపాలని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఎందుకంటే వీటి మూలంగా సమాజంలో కల్లోలం వ్యాపిస్తుంది. ప్రజాసంబంధాలు చెడిపోతాయి. మనుషుల మధ్య అంతరాల అగాధాలు పెరిగిపోతాయి. ఒక ముస్లిం వ్యక్తి నడవడిక ఇలాంటి లోపాలు లేకుండా పవిత్రంగా ఉండాలి.

258వ అధ్యాయం

٢٥٨ - بَابُ النَّهْيِ عَنْ نَقْلِ الْحَدِيثِ وَكَلَامِ النَّاسِ إِلَى وُلَاةِ الْأُمُورِ إِذَا لَمْ تَدْعُ حَاجَةٌ كَخَوْفِ مَفْسَدَةٍ وَنَحْوِهَا

ప్రజల సంభాషణలు, వారి మాటలు అనవసరంగా అధికారులకు చేరవేయరాదు. ఒకవేళ కల్లోలం వ్యాపించే లేక నష్టం జరిగే సూచనలుంటే అప్పుడు ధర్మసమ్మతమే

قَالَ الله تعَالى: ﴿ وَلَا تَعَاوَنُوا۟ عَلَى ٱلْإِثْمِ وَٱلْعُدْوَٰنِ ﴾ [المائدة: ٢]. وفي الباب الأحاديثُ السابقةُ في البابِ قبلَهُ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "పాపకార్యాలలో, అత్యాచారాలలో ఎవరితోనూ సహకరించకండి." (మాఇద: 2)

ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చిన హదీసులు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తాయి. (అదనంగా మరో హదీసును పరిశీలించండి)

١٥٤٠ - وعن ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يُبَلِّغْنِي أَحَدٌ من أَصْحَابِي عَنْ أَحَدٍ شَيْئاً، فَإِنِّي أُحِبُّ أَنْ أَخْرُجَ إِلَيْكُم وأَنَا سَلِيمُ الصَّدْرِ» رواهُ أبو داودَ والترمذيّ.

1540. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నా సహచరుల్లో ఎవరూ కూడా ఎవరి గురించీ నాతో ఏ మాటా చెప్పరాదు. ఎందుకంటే నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు (మీలో ప్రతి ఒక్కరి విషయంలో) నా హృదయం స్వచ్ఛంగా ఉండాలని నేను కోరుకుంటాను. *(అబూదావూద్-తిర్మిజీ)*

(సునన్ అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సునన్ తిర్మిజీలోని మనాఖిబ్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

'మాట' అంటే దైవప్రవక్త (సల్లం)కు నచ్చని మాట లేక సంబంధిత దానుని వ్యక్తిత్వానికి నష్టం కలిగించే మాట అని భావం. ఇందులో తోటివారి వ్యక్తిగత విషయాలను మరుగున ఉంచాలని తాకీదు చేయబడింది. ప్రజల మాటలు అనవసరంగా అధికారులకు చేరవేయటాన్ని వారించటం జరిగింది. ఇమామ్ నవవీ (రహ్మతై) పెట్టిన శీర్షిక ద్వారా కూడా ఈ విషయాలు బోధపడుతున్నాయి.

259వ అధ్యాయం

٢٥٩ ـ بَابُ ذَمِّ ذِي الْوَجْهَيْنِ

రెండు నాల్కల ధోరణికి పాల్పడే వ్యక్తి చెడులు

قَالَ اللهُ تَعَالى: ﴿ يَسْتَخْفُونَ مِنَ النَّاسِ وَلَا يَسْتَخْفُونَ مِنَ اللَّهِ وَهُوَ مَعَهُمْ إِذْ يُبَيِّتُونَ مَا لَا يَرْضَىٰ مِنَ الْقَوْلِ وَكَانَ اللَّهُ بِمَا يَعْمَلُونَ مُحِيطًا﴾ [النساء: ١٠٨]

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"వారు తమ దుష్కర్మలను మానవులకు తెలియ కుండా దాచగలరు. కాని అల్లాహ్‌కు తెలియ కుండా దాచలేరు. రాత్రులందు వారు ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా రహస్య సమాలో చనలు జరిపే సమయంలో కూడా ఆయన వారితో ఉంటాడు. వారి సకల చర్యలను అల్లాహ్ పరివేష్టించి ఉన్నాడు." *(నిసా: 108)*

١٥٤١ ـ وعن أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «تَجِدُونَ النَّاسَ مَعادِنَ: خِيارُهُمْ في الجاهِلِيَّةِ خِيارُهُمْ في الإِسْلامِ إذا فَقُهُوا، وَتَجِدُونَ خِيارَ النَّاسِ في هذا الشَّأْنِ أَشَدَّهُم لَهُ كَرَاهِيَةً، وَتَجِدُونَ شَرَّ النَّاسِ ذَا الْوَجْهَيْنِ، الَّذي يَأْتي هؤُلاءِ بِوَجْهٍ، وَهؤُلاءِ بِوَجْهٍ» متفقٌ عليه.

1541. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రజలు మీకు ఖనిజ నిక్షేపాల్లా కనిపిస్తారు. అజ్ఞాన కాలంలో మంచివారుగా ఉన్నవారు (ధర్మాన్ని) అర్థం చేసుకుంటే ఇస్లాం స్వీకరించిన తర్వాత కూడా వారు మంచి వారుగా ఉంటారు. ఈ అధికార వ్యవహారాన్ని అందరికన్నా ఎక్కువగా అసహ్యించుకునేవారే (దాన్ని నిర్వహించటంలో) అత్యంత సమర్థవంతులు అయి ఉండటం మీరు గమనిస్తారు. అలాగే ప్రజల్లో రెండు ముఖాలవారు అత్యంత నీచులయినట్లు మీరు గమనిస్తారు. వారు కొందరి దగ్గరికి ఒక

ముఖంతో, మరికొందరి దగ్గరికి ఇంకో
ముఖంతో వెళ్తారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అవాయిలు కితాబిల్ మనాఖిబ్ - సహీహ్ ముస్లింలోని ప్రవక్త సహచరుల మహిమోన్నతుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఖనిజ నిక్షేపాల్లా ఉంటారంటే వారికి తమకంటూ ఓ ప్రత్యేక వంశమూలం ఉంటుం దని భావం. దాన్ని గర్వకారణంగా తలపోస్తారు. ఆ విధంగా పరువు ప్రతిష్ఠలు, ప్రాపంచిక హోదా అంతస్తులు కలిగివున్న వంశాలవారు ఇస్లాం స్వీకరిస్తే వారు ఆ తర్వాత కూడా తమ ప్రత్యేక గౌరవోన్నత్యాలతోనే జీవిస్తారు. ఎందుకంటే ఇస్లాం స్వయంగా ఎంతో గౌరవప్రదమైన, ప్రతిష్ఠాత్మకమైన జీవన ధర్మం. అందువల్ల ఇస్లాం స్వీకరించటం మూలంగా వారి హోదా అంతస్తుల్లో ఎలాంటి లోటూరాదు. అయితే దానికోసం వారు ధర్మం పట్ల సరైన అవగాహన కలిగివుండి, ధర్మాచరణను తమ ముఖ్య చిహ్నంగా చేసుకోవాలి.

2) పదవీ హోదాలను కాంక్షించనివారు, పైగా వాటి బాధ్యతలను తలచుకొని భయంతో వణికిపోయేవారి చేతులకు గనక అధికారం లభిస్తే వారు ప్రజలకు ఎంతో మేలు చేస్తారు. ఎందుకంటే ఇలాంటి వారు ఆ పదవీ బాధ్యతల్ని పూర్తి నిజాయితీగా నెరవేరుస్తారు. వారు తమ స్వార్థం గురించి ఆలోచించకుండా దేశం, జాతి ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తారు. దేవుడు నిర్ణయించిన హద్దుల్ని అతిక్రమించకుండా తాము స్వయంగా వాటిని నెలకొల్పేందుకు కృషి సలుపుతారు.

3) ప్రజల్లో కొందరు ఒక వర్గం వారి దగ్గరికెళ్ళి తాము వారి శ్రేయోభిలాషులమేననీ, వారి మిత్రులమేనని, వారి ప్రత్యర్థి వర్గానికి తామూ శత్రువులమని చెబుతారు. కాని ఆ తర్వాత ప్రత్యర్థి వర్గం దగ్గరికి వెళ్ళినప్పుడు వారితో కూడా అలాంటి మాటలే మాట్లాడతారు. ఇలాంటి వారినే హదీసులో రెండు ముఖాలవారు అని చెప్పటం జరిగింది. వీరు పరమ నీచులు. వీరికి భిన్నంగా ప్రతి వర్గం వారి దగ్గరికి వెళ్ళి శాయశక్తులా వారిని సంస్కరించటానికి ప్రయత్నించేవారు ఉత్తములు.

١٥٤٢ - وعنْ محمدِ بنِ زَيْدٍ أَنَّ نَاساً قَالُوا لِجَدِّهِ عبدِ اللهِ بنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا: إِنَّا نَدْخُلُ على سَلاطِينِنا فنقولُ

1542. హజ్రత్ ముహమ్మద్ బిన్ జైద్ (రజి) కథనం ప్రకారం కొంతమంది ఆయన తాతగారిని అడిగారు, "మేము అధికారుల దగ్గరికి వెళ్ళినప్పుడు మేము బయట మాట్లాడుకునే మాటలకు వ్యతిరేకమైన మాటలు

لَهُمْ بِخِلافِ ما نَتَكَلَّمُ إِذَا خَرَجْنَا مِنْ عِنْدِهِمْ قَالَ: كُنَّا نَعُدُّ هذا نِفاقاً عَلى عَهْدِ رسولِ اللهِ ﷺ. رواه البخاري.

వారితో మాట్లాడతాము. ఇది ధర్మ సమ్మతమేనా?" అని. దానికాయన సమాధానమిస్తూ "దైవప్రవక్త (సల్లం) కాలంలో మేము దీన్ని కాపట్యంగా పరిగణించేవాళ్ళం" అని చెప్పారు.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అహ్కామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అధికారుల ముందు ఉన్నప్పుడు వారిని పొగడటం వారి గైర్హాజరులో వారిని తిట్టుకోవటం, వారికి శాపనార్థాలు పెట్టటం కపటపనిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే మనసులో ఉన్నది నోటి ద్వారా వెలువడటం లేదు. నోటిద్వారా వెలువడుతున్నది మనసులో లేదు. ఒక నిజమైన ముస్లిం లక్షణమేమిటంటే, తన రాజు గనక మంచివాడు, భక్తిపరుడు, న్యాయశీలుడయితే అవసరమయితే ముఖస్తుతికి పాల్పడకుండా అతని ముందే అతన్ని పొగుడుతాడు. అంతేకాదు, అతని గైర్హాజరులో కూడా అతన్ని మంచి మాటలతో గుర్తుచేసుకుంటాడు. ఒకవేళ అతను చెడ్డవాడయితే అతని ముఖం మీదే ఆ విషయం చెప్పి దైవ అవిధేయతకు పాల్పడటం వల్ల కలిగే దుష్పరిణామం గురించి హెచ్చరిస్తాడు. అతని పరోక్షంలో కూడా అలాగే ప్రవర్తిస్తాడు. శ్రేయోభిలాషుల పద్ధతి ఇదే. దీని గురించే ముస్లింలకు తాకీదు చేయబడింది. దీనికి భిన్నంగా మొదటి ప్రవర్తన గోముఖ వ్యాఘ్రాల ప్రవర్తన. దాన్ని ఇంతకుముందు హదీసులో తీవ్రంగా గర్హించటం జరిగింది.

260వ అధ్యాయం

٢٦٠ ـ بَابُ تَحْرِيمِ الْكَذِبِ

అబద్ధం చెప్పటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى: ﴿ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌ ﴾ [الإسراء: ٣٦]. وقالَ تَعَالى: ﴿ مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ﴾ [ق: ١٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"నీకు తెలియని విషయాల వెంటపడకు." *(ఇస్రా:36)*

"మనిషి నోటి నుండి వెడలే ప్రతిమాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్:18)*

١٥٤٣ ـ وعن ابن مسعودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ الصِّدْقَ يَهْدِي إِلَى الْبِرِّ وَإِنَّ الْبِرَّ يَهْدِي إِلى الجَنَّةِ، وَإِنَّ الرَّجُلَ لَيَصْدُقُ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ صِدِّيقاً، وَإِنَّ الْكَذِبَ يَهْدِي إِلى الفُجُورِ، وَإِنَّ الفُجُورَ يَهْدِي إِلَى النَّارِ، وَإِن الرَّجلَ لَيَكْذِبُ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ كَذَّاباً» متفقٌ عليه.

1543. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నిజాయితి సత్కార్యం వైపుకు తీసుకెళ్తుంది. సత్కార్యం స్వర్గానికి గొనిపోతుంది. మనిషి నిజం చెబుతూ చెబుతూ చివరికి దేవుని దగ్గర నిజాయితీ పరుడుగా నమోదు చేయబడతాడు. అబద్ధం అవిధేయత వైపుకు తీసు కెళ్తుంది. అవిధేయత నరకానికి గొని పోతుంది. మనిషి అబద్ధం చెబుతూ చెబుతూ చివరికి దేవుని దగ్గర 'అబద్ధాలకోరు'గా రాసుకోబడతాడు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) మనిషి ఏ ప్రవర్తనను అలవర్చుకుంటే అదే అతని ప్రత్యేక లక్షణంగా గుర్తింపు

పొందుతుంది. దాంతోనే అతను ప్రసిద్ధి చెందుతాడు. అందుకే మనిషి ఎల్లప్పుడూ మంచిమాటలు, మంచి ప్రవర్తనను మాత్రమే అలవర్చుకోవాలి. దానివల్ల ప్రజలు ఎలాగూ తనను వేన్నోళ్లా పొగుడుతారు. అంతేకాకుండా దేవుని దగ్గర కూడా తనకు మంచి స్థానం లభిస్తుంది.

2) నిజం విముక్తికి, అబద్ధం వినాశానికి దారితీస్తుంది.

١٥٤٤ ـ وعَنْ عبدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ قال: «أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ، كَانَ مُنَافِقاً خَالِصاً، وَمَنْ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنْهُنَّ، كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنْ نِفاقٍ حَتَّى يَدَعَهَا: إذا اؤْتُمِنَ خَانَ، وَإذا حَدَّثَ كَذَبَ، وَإِذَا عاهَدَ غَدَرَ، وَإِذَا خَاصَمَ فَجَرَ» متفقٌ عليه. وقد سبق بيانه مع حديثِ أبي هُرَيْرَةَ بنحوهِ في «باب الوفاءِ بالعهد».

1544. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాలుగు లక్షణాలున్న వ్యక్తి ఒట్టి కపటిగా పరిగణించబడతాడు. ఒకవేళ వాటిలో ఏ ఒక్క లక్షణం అతనిలో ఉన్నా దాన్ని వదలిపెట్టనంతవరకూ అతనిలో ఒక కపట లక్షణం ఉన్నట్లుగా భావింపబడుతుంది. (ఆ నాలుగు లక్షణాలు ఇవి:) 1) అతనికి ఏదైనా అప్పగిస్తే అందులో అతను ద్రోహానికి పాల్పడతాడు. 2) మాట్లాడితే అబద్ధం చెబుతాడు. 3) వాగ్దానం చేసి ఆ తర్వాత మోసం చేస్తాడు. 4) ఎవరితోనైనా పోట్లాడితే, నోరు పారేసుకుంటాడు. (బుఖారీ-ముస్లిం)

ఇంతకు ముందు 'వాగ్దాన పాలన' అనే అధ్యాయంలో ఇలాంటిదే అయిన అబూహురైరా హదీసుతోపాటు దీనిని వివరించటం జరిగింది.

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

మరిన్ని వివరాల కోసం వాగ్దానపాలన అనే అధ్యాయం క్రింద ప్రస్తావించబడిన 689, 690 హదీసులు చూడండి. ఈ రోజుల్లో విశ్వాసపరమైన కపటులెవరూ లేరు గాని నేటి

ముస్లింలలో కటప ప్రవర్తన సాధారణమైపోయింది. కనుక ముస్లింలలోని అత్యధిక మందిలో ఈ కపట అలవాట్లు ఉన్నాయని చెప్పవచ్చు. దేవుడు మనల్నందరినీ వాటి నుంచి రక్షించుగాక!

١٥٤٥ - وعن ابن عباس رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ تَحَلَّمَ بِحُلْمٍ لَمْ يَرَهُ، كُلِّفَ أَنْ يَعْقِدَ بَيْنَ شَعِيرَتَيْنِ وَلَنْ يَفْعَلَ، وَمَنِ اسْتَمَعَ إِلى حَدِيثِ قَوْمٍ وَهُمْ لَهُ كارِهُونَ، صُبَّ في أُذُنَيْهِ الآنُكُ يَوْمَ القِيَامَةِ، وَمَنْ صَوَّر صُورَةً عُذِّبَ، وَكُلِّفَ أَنْ يَنْفُخَ فيها الرُّوحَ وَلَيْسَ بِنَافِخٍ» رواه البخاري. «تَحَلَّم» أَي: قَالَ إِنَّهُ حَلَمَ في نَوْمِهِ وَرَأى كَذَا وَكَذَا؛ وهو كاذبٌ. و«الآنك» بالمدِّ وضمِّ النونِ وتخفيفِ الكاف: وهو الرَّصَاصُ المذابُ.

1545. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే తాను చూడని కల గురించి చూశానని అబద్ధం చెప్పాడో అతన్ని (ప్రళయ దినాన) రెండు బార్లీ గింజల మధ్య ముడివేయమని ఆజ్ఞాపించటం జరుగుతుంది. కాని అతను ఎన్నటికీ ఆ పని చేయలేడు. ఎవడయితే ఇతరుల ఇష్టం లేకుండా వారి మాటల్ని శ్రద్ధగా వినటానికి ప్రయత్నిస్తాడో ప్రళయదినాన అతని చెవిలో కరిగించిన సీసం పోయబడుతుంది. ఎవడయితే (ప్రాణుల) చిత్రాలను నిర్మిస్తాడో అతణ్ణి శిక్షించి వాటిలో ప్రాణం పోయమని ఒత్తిడి చేయటం జరుగుతుంది. కాని అతను వాటిలో ప్రాణం పోయలేడు. *(బుఖారీ)*

'తహల్లమ' అంటే తాను కలలో ఈ విధంగా చూశానని అబద్ధం చెప్పటం. 'ఆనుకు' అంటే కరిగించబడిన సీసము.

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) చెడ్డ కలని 'హుల్మ్' అని అంటారు. ఇక్కడ ఈ పదం కేవలం 'కల' అనే అర్థంలో వాడబడింది. కల గురించి లేనిపోని విషయాలు కల్పించి చెప్పటం చాలా గర్హనీయమైన విషయం. పేరు ప్రఖ్యాతుల కోసం ప్రాకులాడేవారిలో, తమ పరిశుద్ధతను ప్రచారం

చేసుకోవాలనుకునే వారిలో ఈ రోగం చాలా ఎక్కువగా ఉంటుంది. కొన్ని సంవత్సరాల క్రితం మనదేశంలో ఒక పెద్ద వ్యక్త తాను ప్రజానాయకునిగా చెలామణి అవ్వాలన్న దురుద్దేశ్యంతో తనకు ఎవేవో చిత్రవిచిత్రమైన, గొప్పవారికి వచ్చే కలలు వస్తున్నాయని ప్రజల్లో ప్రచారం చేశాడు. కాని నిజానికి అవన్నీ అతను కల్పించుకున్న మాటలే. అందుకే చాలా తక్కువ కాలంలోనే అతని బండారం బయటపడింది. ఎవరూ కూడా అతన్ని నమ్మలేదు.

2) ప్రజల రహస్యాలను తెలుసుకోవటానికి ప్రయత్నించటాన్ని, వారి తప్పుల్ని దేవులాడటాన్ని ఈ హదీసులో వారించటం జరిగింది.

3) చిత్రాలు రూపొందించటం చాలా గర్హనీయమైన విషయం. చేత్తో చేసే చిత్రాలయినా, లేక కెమేరాతో తీసిన చిత్రాలయినా ఏవయినా ఒకటే. ఈ రెండిట్లో ఏ మాత్రం తేడా లేదు. అవన్నీ చిత్రనిర్మాణం క్రిందికే వస్తాయి. ఆఖరికి చలన చిత్రాలు తీసేవారికి కూడా ఇదే శిక్షపడుతుంది. విచిత్రమేమిటంటే చాలామంది చలన చిత్రాలను అసలు చిత్రాలుగానే భావించరు.

١٥٤٦ ـ وعن ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «أَفْرَى الفِرَى أَنْ يُرِيَ الرَّجُلُ عَيْنَيْهِ مَا لَمْ تَرَيَا» . رواهُ البخاري. ومعناه: يقولُ: رأيتُ، فيما لم يَرَهُ.

1546. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అన్నింటికంటే పెద్ద అబద్ధమేమిటంటే మనిషి తన కళ్ళకు, అవి చూడని వాటిని చూపించటం. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా అబద్ధం చెప్పటాన్ని గర్హించటం జరిగింది. కల గురించయినా లేక మేల్కొని ఉన్నప్పుడు జరిగే సంఘటనల గురించయినా తాము చూడని విషయాన్ని చూశామని చెప్పటం మహా అబద్ధం.

١٥٤٧ ـ وعن سَمُرَةَ بنِ جُنْدُبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ مِمَّا يُكْثِرُ أَنْ يَقُولَ لأَصْحَابِهِ: «هَلْ رَأَى أَحَدٌ

1547. హజ్రత్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తరచూ అడుగుతుండే విషయాల్లో ఒకటేమిటంటే ఆయన తన సహచరుల్ని "మీలో ఎవరయినా ఏదయినా కల చూశారా?" అని అడుగుతారు.

مِنْكُمْ مِنْ رُؤْيَا؟» فَيَقُصُّ عَلَيْهِ مَنْ شَاءَ اللهُ أَنْ يَقُصَّ، وَإِنَّهُ قَالَ لنا ذاتَ غَدَاةٍ: «إِنَّهُ أَتَانِيَ اللَّيْلَةَ آتِيَانِ، وَإِنَّهُمَا قَالَا لِي: انْطَلِقْ، وَإِنِّي انْطَلَقْتُ مَعَهُمَا، وَإِنَّا أَتَيْنَا عَلَى رَجُلٍ مُضْطَجِعٍ، وإذا آخَرُ قَائِمٌ عَلَيْهِ بِصَخْرَةٍ، وَإِذَا هُوَ يَهْوِي بِالصَّخْرَةِ لِرَأْسِهِ، فَيَثْلَغُ رَأْسَهُ، فَيَتَدَهْدَهُ الحَجَرُ هَا هُنَا،

అప్పుడు ఎవరయినా (తాము కలలో చూసింది) దేవుడు తలచినట్లు వివరిస్తారు.

ఒకరోజు ఉదయం స్వయంగా దైవ ప్రవక్త ఈ విధంగా వివరించారు: రాత్రి (కలలో) నా దగ్గరికి వచ్చేవారు (దూతలు) ఇద్దరు వచ్చి "పదండి" అన్నారు. నేను వారివెంట నడిచాను. అలా నడుస్తూ మేము ఒకతని సమీపం నుంచి వెళ్ళాం. అతను పడుకొని ఉన్నాడు. అతని దగ్గరే ఇంకో వ్యక్తి ఒక పెద్ద బండరాయి తీసుకొని అతన్ని కొట్టటానికి నించున్నాడు. అతను ఆ రాయితో పడుకున్న వ్యక్తి తల నుజ్జునుజ్జయ్యేలా కొడ్తున్నాడు. ఒక దెబ్బ కొట్టగానే ఆ రాయి దొర్లు కుంటూ కాస్తంత దూరంలో పోయి పడుతోంది. అతను ఆ రాయివెంటే నడిచివెళ్ళి దాన్ని మళ్ళీ పట్టుకొస్తు న్నాడు. అతను తిరిగొచ్చేలోగా ఇతని తల తిరిగి యథారూపంలోకి వచ్చే స్తోంది. అతను తిరిగొచ్చి ఇందాక చేసిన పనే మళ్ళీ చేస్తున్నాడు.

(దైవప్రవక్త (సల్లం) ఇలా అంటు న్నారు:) నేను ఆ ఇద్దరు వ్యక్తుల్ని అడిగాను, "సుబ్‌హానల్లాహ్! ఏమిటి దంతా?" అని. దానికి వారు (సమా ధానం చెప్పకుండా) "పదండి పదండి"

فَيَتْبَعُ الحَجَرَ فَيَأْخُذُهُ، فَلاَ يَرجعُ إِلَيْهِ حَتَّى يَصِحَّ رَأْسُه كَمَا كَانَ، ثُمَّ يَعُودُ عَلَيْهِ، فَيَفْعَلُ بِهِ مِثْلَ مَا فَعَلَ المَرَّةَ الأُولَى» قال: «قلتُ لهما: سُبْحَانَ اللهِ! مَا هٰذَانِ؟ قالا لي: انْطَلِقِ انْطَلِقْ، فانْطَلَقْنَا ، فَأَتَيْنَا عَلَى رَجُلٍ مُسْتَلْقٍ لِقَفَاه وَإِذا آخَرُ قائمٌ عَلَيْهِ بِكَلُّوبٍ مِنْ حَدِيدٍ، وإذا هُوَ يَأْتي أَحَدَ شِقَّيْ وَجْهِهِ فَيُشَرْشِرُ شِدْقَهُ إلى قَفَاهُ، وَمَنْخِرَهُ إلى قَفَاهُ، وَعَيْنَهُ إلى قَفَاهُ، ثُمَّ يَتَحَوَّلُ إلى الجَانِبِ الآخَر فَيَفْعَلُ بِهِ مِثْلَ ما فَعَلَ بالجانب الأول فَمَا يَفْرُغُ من ذٰلِكَ الجَانِبِ حَتَّى يَصِحَّ ذلكَ الجانِبُ كما كَانَ، ثُمَّ يَعُودُ عليْهِ، فَيَفْعَلُ مِثْلَ مَا فَعَلَ في المَرَّةِ الأُولى» قال: «قلتُ: سُبْحَانَ اللهِ!

అన్నారు. మేమక్కణ్ణుంచి బయలు దేరాం. దారిలో మాకు ఒకతను కనిపించాడు. అతను వెల్లకిలా పడుకొని ఉన్నాడు. అతని దగ్గరే ఇంకొకతను ఇనుముతో చేయబడిన జంబూర్ చేత బుచ్చుకొని అతనిమీద నించున్నాడు. పడుకొని వున్నవాని ముఖానికి ఒక వైపుకి వెళ్ళి అతని దవడని మెడ వెనుక భాగం వరకూ చీరేస్తున్నాడు. అలాగే అతని ముక్కు రంధ్రాన్ని, కంటిని కూడా మెడ వెనుక భాగం వరకూ చీరేస్తున్నాడు. ఆ తర్వాత మరో ప్రక్కకెళ్ళి తొలి ప్రక్క చేసిందే అటు ప్రక్క కూడా చేస్తున్నాడు. రెండోపక్క అతను ఆ పని ముగించేలోగానే మొదటి పక్క యధాతథంగా మారిపోతుంది. ఆ తర్వాత అతను తొలిపక్కకు వచ్చి మళ్ళీ అదే పని చేస్తున్నాడు.

నేనది చూసి, "సుబ్‌హానల్లాహ్! ఎవరు వీరిద్దరు?" అని అడిగాను. దానికి వారు (సమాధానం చెప్పకుండా) "పదండి, పదండి" అన్నారు. మేమింకా ముందుకు వెళ్ళాం. అక్కడ మాకు రొట్టెల పొయ్యి లాంటి ఓ పెద్ద గొయ్యి కనిపించింది. (ఉల్లేఖకులు ఇలా అంటున్నారు:) దైవప్రవక్త (సల్లం) ఇలా చెప్పినట్లు గుర్తు: ఆ గొయ్యిలో నుంచి పెద్దగా అరుపులు కేకలు వినిపించాయి. మేము ఆ గొయ్యిలోకి

مَا هذانِ؟ قال: قالا لي: انْطَلِقِ انْطَلِقْ، فَانْطَلَقْنَا، فَأَتَيْنَا عَلَى مِثْلِ التَّنُّورِ» فَأَحْسِبُ أَنَّه قال: «فإذا فيه لَغَطٌ، وَأَصْوَاتٌ، فاطَّلَعْنَا فِيهِ فَإِذَا فِيهِ رِجالٌ وَنِساءٌ عُرَاةٌ، وإذا هُمْ يَأْتِيهِمْ لَهَبٌ مِنْ أَسْفَلَ مِنْهُمْ، فإذا أَتَاهُمْ ذلِكَ اللَّهَبُ ضَوْضَوْا. قلتُ: ما هؤلاء؟ قالا لي: انْطَلِقِ انْطَلِقْ، فَانْطَلَقْنَا فَأَتَيْنَا عَلَى نَهرٍ» حَسِبْتُ أَنَّهُ كَانَ يَقُولُ: «أَحْمَرُ مِثْلُ الدَّمِ، وَإِذا في النَّهْرِ رَجُلٌ سَابِحٌ يَسْبَحُ، وَإِذا عَلَى شَطِّ النَّهْرِ رَجُلٌ قَدْ جَمَعَ عِنْدَهُ حِجارةً كَثِيرَةً، وإذا ذلكَ السَّابِحُ يَسْبَحُ ما يَسْبَحُ، ثُمَّ يَأْتي ذلكَ الذي قَدْ جَمَعَ عِنْدَهُ الحِجَارَةَ، فَيَفْغَرُ لَهُ فَاهُ، فَيُلْقِمُهُ حَجَراً، فَيَنْطَلِقُ فَيَسْبَحُ، ثُمَّ يَرْجِعُ إِلَيهِ، كُلَّمَا رَجَعَ إِلَيْهِ، فَغَرَ لَهُ فَاهُ، فَأَلْقَمَهُ

తొంగిచూశాము. అందులో నగ్నంగా ఉన్న స్త్రీలు, పురుషులు కనిపించారు. దాని అడుగు నుంచి ఒక అగ్నిజ్వాల పైకి లేస్తుంది. అది వారిని తాకగానే వారు ఒక్కసారిగా అరిచి గోలచేస్తున్నారు. నేను వారిని అడిగాను, "ఎవరు వీళ్లు?" అని. కాని వారు (అందుకు సమాధానం చెప్పకుండా) 'పదండి, పదండి' అన్నారు. మేము ఇంకా ముందుకు పోయాం. ఆ విధంగా పోతూపోతూ ఒక కాలువ దగ్గరికి చేరుకున్నాం. (ఉల్లేఖకుడు ఇలా అన్నాడు:) దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెప్పినట్టు గుర్తు: ఆ కాలువ (లోని నీరు) రక్తంలా ఎర్రగా ఉంది. అందులో ఒకతను ఈదుతున్నాడు. ఆ కాలువ గట్టు దగ్గరే మరొకతను ఎన్నో రాళ్లు పోగేసుకొని కూర్చుని ఉన్నాడు. ఆ ఈతగాడు ఈదినంతసేపు ఈది ఆ తర్వాత రాళ్లు పోగేసుకొని కూర్చున్న వ్యక్తి దగ్గరికి వెళ్ళి అతనిముందు నోరు తెరుస్తున్నాడు. ఆ వ్యక్తి ఇతని నోట్లోకి రాతిముద్ద విసరేస్తున్నాడు. అతను వెనక్కివెళ్ళి కాసేపు కాలువలో ఈది మళ్ళీ తిరిగొస్తున్నాడు. అతను తిరిగొచ్చినప్పుడల్లా ఆ వ్యక్తి ముందుకెళ్ళి నోరు తెరుస్తున్నాడు. ఆ వ్యక్తి అతని నోట్లోకి రాతిముద్ద విసిరేస్తున్నాడు. నేను వారిని 'ఎవరు వీరిద్దరూ?' అని అడిగాను.

حَجَراً. قلت لهما: ما هذان؟ قالا لي: انْطَلِقِ انْطَلِقْ، فَانْطَلَقْنَا، فَأَتَيْنَا عَلى رَجُلٍ كَرِيهِ المَرْآةِ، أَوْ كَأكرَهِ ما أَنتَ رَاءٍ رجلاً مَرْأًى، فَإذا هو عِندَه نَارٌ يَحُشُّها وَيَسْعَى حَوْلَهَا. قلتُ لهما: ما هذا؟ قالا لي: انْطَلِقِ انْطَلِقْ، فَانْطَلَقْنَا فَأَتَيْنا على رَوْضةٍ مُعْتَمَّةٍ فِيهَا مِنْ كلِّ نَوْرِ الرَّبيعِ، وإذا بَيْنَ ظَهْرَيِ الرَّوْضَةِ رَجُلٌ طويلٌ لا أَكادُ أَرى رَأْسَهُ طُولاً في السَّماءِ، وإذا حَوْلَ الرَّجُلِ مِنْ أكثرِ ولدانٍ رَأَيْتُهُم قطُّ، قُلتُ: ما هذا؟ وما هؤلاء؟ قالا لي: انْطَلِقْ انْطَلِقْ، فَانْطَلَقْنَا، فَأَتَيْنَا إلى دَوْحَةٍ عَظِيمَةٍ لم أَرَ دَوْحَةً قطُّ أعظَمَ مِنها، ولا أَحْسَنَ! قالا لي: ارْقَ فيها، فَارتَقَينَا فيها إلى مدينةٍ مَبْنِيَّةٍ بِلَبِنٍ ذَهَبٍ ولَبِن فضَّةٍ، فأَتَينَا بابَ المَدينَةِ فَاسْتَفْتَحْنَا، فَفُتِحَ لَنَا، فَدَخَلناهَا، فَتَلَقَّانَا رجالٌ شَطْرٌ مِن خَلْقِهِمْ كأَحْسَنِ ما أَنت

కాని వారు నాకు (జవాబు చెప్పకుండా) 'పదండి, పదండి' అన్నారు. మేమక్కణ్ణుంచి బయలుదేరి నడుస్తూ నడుస్తూ మరొకతని దగ్గర్నుంచి వెళ్ళాం. అతను చాలా వికృతంగా ఉన్నాడు. (లేక ఆయన) అతను మీరు ఇప్పటివరకు చూసినవారందరి కన్నా కురూపి (అని అన్నారు). అతని దగ్గర అగ్ని ఉంది. దాన్ని అతను రాజేసి దాని చుట్టూ పరుగెత్తుతున్నాడు. అది చూసి నేను 'ఎవరితను?' అని అడిగాను. కాని వారు (నా ప్రశ్నకు జవాబు ఇవ్వకుండా) "పదండి, పదండి" అన్నారు.

మేము అక్కణ్ణుంచి ఇంకా ముందుకు వెళ్ళాం. ఆ విధంగా వెళ్తూవెళ్తూ ఒక తోట దగ్గరికి చేరుకున్నాం. ఆ తోటలో ఎన్నో చెట్లున్నాయి. (అది వసంత కాలమైనట్లు) ఆ చెట్లకు అన్ని రకాల పూలు పూసివున్నాయి. ఆ తోట మధ్యలో ఒక పొడవాటి మనిషి ఉన్నాడు. అతని తల ఆకాశమంత ఎత్తులో ఉన్నట్లుంది. అందుకని నేను దాన్ని చూడలేకపోయాను. అతని చుట్టూ ఎంతోమంది పిల్లలున్నారు. అలాంటి పిల్లల్ని నేనెన్నడూ చూడలేదు. నేను "ఎవరితను? ఈ పిల్లలెవరు?" అని అడిగాను. వారు మళ్ళీ, "పదండి, పదండి" అన్నారు. మేమక్కణ్ణుంచి బయలుదేరి ఒక పెద్ద చెట్టు దగ్గరికి

راءِ! وشَطرٌ مِنهم كأقبَح ما أنتَ راءٍ! قالا لهمُ: اذهَبوا فقَعُوا في ذٰلِكَ النَّهرِ، وإذا هُوَ نَهرٌ مُعترِضٌ يَجري كأنَّ ماءَهُ المَحضُ في البَياضِ، فَذَهَبُوا فوقَعُوا فيه. ثُمَّ رَجعُوا إلينَا قد ذَهَبَ ذلك السُّوءُ عَنهمْ، فَصَارُوا في أَحسَنِ صُورَةٍ. قال: قالا لي: هذه جَنَّةُ عَدْنٍ، وهذاك مَنزلُكَ، فَسَمَا بَصَرِي صُعُداً، فإذا قَصرٌ مِثلُ الرَّبَابَةِ البَيضَاءِ. قالا لي: هذاك مَنزلكَ؟ قلتُ لهما: بَارَكَ الله فيكُما، فَذَراني فأدخُلَه. قالا: أما الآن فلا، وَأَنتَ داخلُهُ. قلتُ لَهُمَا: فَإِنِّي رَأَيتُ مُنْذُ اللَّيلةِ عَجَباً؟ فما هذا الذي رأَيتُ؟ قالا لي: أَمَا إنَّا سَنُخبِرُك: أَمَّا الرجُلُ الأَوَّلُ الذي أَتيتَ عَلَيه يُثلَغُ رَأْسُهُ بالحَجَرِ، فَإِنَّهُ

చేరుకున్నాం. దానికంటే పెద్దచెట్టు, దానికంటే మంచి చెట్టు నేనెన్నడూ చూడలేదు. వాళ్ళిద్దరూ నన్ను ఆ చెట్టు ఎక్కమని చెప్పారు. మేము దానిపైకి ఎక్కగానే అక్కడ మాకు బంగారం వెండి ఇటుకలతో నిర్మించబడిన ఒక పట్టణం కనిపించింది. మేము ఆ నగరద్వారం దగ్గరికి వెళ్ళి ద్వారం తెరువమని అడిగాం. (కాసేపటికి) ద్వారం తెరుచుకోబడింది. మేము లోపలికి వెళ్ళాం. అక్కడ మాకు ఎంతోమంది మనుషులు కనిపించారు. వారి అర్ధ శరీరం మొరింతవరకు చూసినవారందరికంటే అందంగా ఉంది. మిగతా అర్ధ శరీరం మొరింత వరకు చూసినవారందరి కంటే వికృతంగా ఉంది. నా వెంటవున్న వాళ్ళిరువురు వారిని "పోండి, పోయి ఆ కాలువలో దూకండి" అని ఆదేశించారు. అక్కడ ఒక కాలువ అడ్డంగా ప్రవహిస్తూ ఉంది. ఆ కాలువలోని నీళ్లు పాలవంటి తెలుపురంగులో ఉన్నాయి. వారు వెళ్ళి ఆ కాలువలో దూకారు. తర్వాత మా దగ్గరికి తిరిగొచ్చేసరికి అందవికారంగా ఉన్న వారి అర్ధ శరీరాలు మాయమై వారందరూ గొప్ప అందగాళ్ళుగా మారిపోయారు. వాళ్ళిద్దరు నాకు ఇలా చెప్పారు: ఇది శాశ్వత స్వర్గం. అదిగో

الرَّجُلُ يأخُذُ القُرآنَ فَيَرْفُضُه، وينامُ عن الصَّلاةِ المكتُوبَةِ. وأَمَّا الرَّجُلُ الذي أَتَيتَ عَلَيْهِ يُشَرْشَرُ شِدْقُهُ إلى قَفَاهُ، ومَنْخِرُه إلى قَفاهُ، وَعَيْنُه إلى قفاهُ، فإنه الرَّجُلُ يَغْدُو مِنْ بَيْتِه فَيَكذِبُ الكَذْبَةَ تَبْلُغُ الآفاقَ. وأَمَّا الرِّجَالُ والنِّساءُ العُرَاةُ الذين هُمْ في مِثْلِ بناءِ التَّنُّورِ، فإنَّهم الزُّنَاة والزَّواني. وأَما الرجُلُ الَّذي أَتَيْتَ عَلَيْهِ يَسْبَحُ في النَّهْرِ، وَيُلْقَمُ الحِجَارَةَ، فَإِنَّهُ آكِلُ الرِّبَا، وَأَمَّا الرَّجُلُ الكريهُ المرآةِ الذي عندَ النَّارِ يَحُشُّها ويسْعَى حَوْلَهَا، فَإِنَّهُ مَالِكٌ خازِنُ جَهَنَّمَ، وأما الرَّجُلُ الطَّويلُ الَّذي في الرَّوْضَةِ، فإنه إبراهِيمُ، وأَما الولدانُ الذينَ حَوْلَه، فكلُّ مَوْلودٍ مَاتَ على الفِطْرَةِ» وفي رواية البَرْقَانِيِّ: «وُلِدَ عَلى الفِطرَةِ» فقال بعض المسلمينَ: يَا رسولَ اللهِ! وأَولادُ المشركينَ؟ فقال رسولُ اللهِ ﷺ: «وأَولادُ المشركينَ، وأَما القَوْمُ الذينَ كَانُوا شَطْرٌ مِنهم حَسَنٌ، وشَطْرٌ منهمْ قَبيحٌ، فإنهمْ قَوْمٌ خَلَطُوا عَمَلاً صَالِحاً وآخَرَ سَيئاً، تَجَاوَزَ

(ఆ కనిపిస్తున్నదే) మీ స్థానం. నేను (వారు చూపిస్తున్న వైపు) పైకి చూశాను. అక్కడ తెల్లని మబ్బులాంటి ఒక భవనం కనిపించింది. నావెంట ఉన్న వాళ్ళిద్దరూ "ఇదే మీ స్థానం" అని అన్నారు. నేను వారితో "దేవుడు మీకు శుభం చేయుగాక! నన్ను వదలండి. నేను లోపలికి వెళ్తాను" అని అన్నాను. అందుకు వారు "ఇప్పుడు కాదు, కాని ఎప్పటికైనా మీరే అందులోకి ప్రవేశిస్తారు. (ఇతరులెవరికీ ఆ అర్హతలేదు)" అని చెప్పారు. అప్పుడు నేను వారిని "రాత్రి నేను చాలా విచిత్రమైన విషయాలు చూశాను. నేను చూసినవన్నీ ఏమిటి?" అని అడిగాను. అప్పుడు వారు "చెప్తాం చెప్తాం. మొట్టమొదట మీరు ఒకతని సమీపం నుంచి వచ్చారు. అతని తల రాయితో మోదబడుతుంది. అతను ఖుర్ఆన్‌ను తీసుకొని కూడా ఆ తర్వాత దాన్ని వదలిపెట్టినవాడు (అంటే ఖుర్ఆన్‌ను కంఠస్థం చేసుకొని మర్చిపోవటం లేక ఖుర్ఆన్ జ్ఞానాన్ని నేర్చుకొని దాన్ని ఆచరించకపోవటం) ఇంకా అతను ఫర్జ్ నమాజుల్ని ఎగ్గొట్టి నిద్రపోయేవాడు. ఆ తర్వాత మీరు మరొకతని సమీపం నుంచి వచ్చారు. అతని దవడను, ముక్కు రంధ్రాన్ని, కంటిని మెడవెనుక భాగం వరకూ చీరేయబడుతూ ఉంది.

الله عَنْهُم» رواه البخاري. وفي رواية له: «رَأَيْتُ اللَّيْلَةَ رَجُلَين أَتَيَاني فاخرَجاني إِلَى أَرْضٍ مُقدَّسةٍ» ثُمَّ ذكره وَقال: «فانطلَقنَا إِلى نَقبٍ مثل التَّنُّورِ، أَعْلاهُ ضَيِّقٌ وأَسْفَلُهُ وَاسِعٌ، يَتَوَقَّدُ تحتَهُ نَاراً، فإذا ارْتَفَعَت ارْتَفَعُوا حَتَّى كادُوا أَنْ يَخْرُجوا، وإذا خَمَدَتْ فيها، رَجَعوا فيها، وفيها رجالٌ ونساءٌ عراةٌ»، وفيها: «حتى أَتَينَا على نَهرٍ من دَمٍ - ولم يشُكَّ - فيه رجُلٌ قائمٌ على وسَط النَّهرْ، وعلى شَطِّ النَّهر رَجُلٌ، وبيْنَ يَدَيهِ حِجارةٌ، فأقبَلَ الرَّجُلُ الذي في النَّهْرِ، فإذا

ఇతను ఎవరంటే-ఇతను ఉదయం తన ఇంటి నుంచి బయలుదేరి అబద్ధాలు చెబుతూ (తిరుగుతూ) ఉంటాడు. అతను చెప్పే అబద్ధాలు (లోకం) నలుదిక్కులా వ్యాపిస్తాయి.

పోతే పొయ్యిలాంటి గొయ్యిలో నగ్నంగా ఉన్న స్త్రీ పురుషులు (ప్రపంచంలో) వ్యభిచారం చేసినవారు. ఆ తర్వాత మీరు ఇంకొకతన్ని చూశారు. అతను కాలువలో ఈదుతూ ఉంటే అతని నోట్లో రాతిముద్ద విసిరేయ బడుతూ ఉంది. అతను వడ్డీలు తినేవాడు. తర్వాత అగ్నిని రగిలించి దానిచుట్టూ పరుగెత్తుతూ ఉన్న కురూపి ఎవరంటే, అతను నరక ద్వారపాలకుడైన మాలిక్. ఆ తర్వాత తోటలో కనిపించిన పొడవాటి మనిషి ఇబ్రాహీమ్ (అలైహి). ఆయన చుట్టూ ఉన్న పిల్లలు సహజత్వం (అంటే నిజ ధర్మం)పై మరణించిన వారు. బర్ఖానీలోని ఒక ఉల్లేఖనంలో 'ఆ పిల్లలు సహజత్వంపై పుట్టిన వారు' అని ఉంది.

ఈ మాట అన్నప్పుడు ముస్లింలలో ఒకతను (సందేహపడుతూ) "దైవ ప్రవక్తా! (వారిలో) బహుదైవారాధకుల పిల్లలు కూడా ఉన్నారా?" అని అడిగాడు. అందుకాయన "అవును, బహుదైవారాధకుల పిల్లలు కూడా" అని అన్నారు.

أَرَادَ أَنْ يَخْرُجَ، رَمَى الرَّجُلُ بِحَجَرٍ في فيه، فَرَدَّهُ حَيْثُ كَانَ، فَجَعَلَ كُلَّمَا جَاءَ لِيَخْرُجَ جَعَلَ يَرْمِي في فيه بِحَجَرٍ فَيَرْجِعُ كَمَا كَانَ». وَفِيهَا: «فَصَعِدَا بِيَ الشَّجَرَةَ، فَأَدْخَلاني دَاراً لَمْ أَرَ قَطُّ أَحْسَنَ مِنْهَا، فيهَا رِجَالٌ شُيُوخٌ وَشَبَابٌ». وَفِيهَا: «الَّذي رَأَيْتَهُ يُشَقُّ شِدْقُهُ فَكَذَّابٌ، يُحدِّثُ بِالْكَذْبَةِ فَتُحْمَلُ عَنْهُ حَتَّى تَبْلُغَ الآفَاقَ، فَيُصْنَعُ بِهِ مَا رَأَيْتَ إلى يَوْمِ القِيَامَةِ» وَفيهَا: «الَّذي رَأَيْتَهُ يُشْدَخُ رَأْسُهُ فَرَجُلٌ عَلَّمَهُ اللهُ الْقُرْآنَ فنامَ عَنْهُ بِاللَّيْلِ، وَلَمْ يَعْمَلْ فيه بِالنَّهَارِ، فَيُفْعَلُ بِهِ إلى يَوْمِ القِيَامَةِ، وَالدَّارُ الأُولى الَّتي دَخَلْتَ دَارُ عَامَّةِ المُؤْمنينَ، وَأَمَّا هذه الدَّارُ فَدَارُ الشُّهَدَاءِ، وَأَنا جِبْريلُ، وَهذا مِيكَائيلُ، فَارْفَعْ رَأْسَكَ، فَرَفَعتُ رَأسي، فإذا فَوْقي مِثْلُ

ఆ తర్వాత అర్ధశరీరం అందంగానూ, మిగతా అర్ధశరీరం అంద వికారంగానూ ఉన్న వారెవరంటే, వారు రెండురకాల ఆచరణ చేసినవారు. అంటే వారు చేసిన కొన్ని కర్మలు మంచివి, మరికొన్ని చెడ్డవి. అయితే దేవుడు వారిని మన్నించేశాడు. (బుఖారీ)

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నేను రాత్రి (కలలో) చూశాను. నా దగ్గరికి ఇద్దరు మనుషులు వచ్చి నన్ను పవిత్రభూమి వైపు తీసుకొని వెళ్ళారు. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) (పైన చెప్పిన) సంఘటన అంతా వివరించారు. (అందులో ఇలా ఉంది) మేము నడుస్తూ నడుస్తూ ఒక గొయ్యి దగ్గరికి చేరుకున్నాం. అది రొట్టెల పొయ్యిలాగుంది. దాని పైభాగం ఇరుకుగానూ అడుగుభాగం విశాలంగానూ ఉంది. దాని అడుగుభాగంలో అగ్ని మండుతూ ఉంది. ఆ మంటలు పైకి లేవగానే (ఆ గొయ్యిలో ఉన్నవారు కూడా) పైకి వస్తున్నారు. కొద్దిట్లో బయటికి వచ్చేస్తారన్నంతలోనే మంటలు ఆరిపోయి మళ్ళీ క్రిందికి వెళ్ళిపోతున్నారు. ఆ గొయ్యిలో నగ్నంగా ఉన్న పురుషులు, స్త్రీలు ఉన్నారు.

ఈ ఉల్లేఖనంలో ఇలా కూడా ఉంది: మేము ఒక రక్తపు కాలువ దగ్గరికి చేరుకున్నాం. (మొదటి ఉల్లేఖనంలో లాగా) ఇందులో ఉల్లేఖకుడు

السَّحاب، قالا: ذاكَ مَنزِلُكَ، قلتُ: دَعاني أَدْخُلْ مَنزِلي، قالا: إِنَّهُ بَقِي لَكَ عُمُرٌ لَمْ تَستكمِلْهُ، فَلَو اسْتَكْمَلْتَهُ، أَتَيتَ مَنزِلَكَ» رواه البخاري. قوله: «يَثْلَغ رَأْسَهُ» هو بالثاءِ المثلثة والغينِ المعجمة، أي: يَشْدَخُهُ وَيَشُقُّهُ. قوله: «يَتَدَهْدَه» أي: يتدحرجُ. و«الكَلُّوبُ» بفتح الكاف، وضم اللام المشدّدة، وهو معروف. قوله: «فَيُشَرْشِرُ» أي: يُقَطِّعُ. قوله: «ضَوْضَوْا» وهو بضادين معجمتين، أي: صاحوا. قوله: «فَيَفْغَرُ» هو بالفاءِ والغينِ المعجمةِ، أي: يفتحُ. قوله: «المرآةِ» هو بفتح الميم، أي المنْظَرِ. قوله: «يَحُشُّها» هو بفتح الياءِ وضم الحاءِ المهملة والشين المعجمة، أَيْ: يوقِدُها. قوله: «رَوْضَةٍ

సందేహం వెలిబుచ్చలేదు. దాని ప్రకారం ఒకతను కాలువ మధ్యలో నించొని ఉన్నాడు. కాలువ ఒడ్డున మరొకతను ఉన్నాడు. అతని ముందు రాళ్ళున్నాయి. కాలువలో ఉన్న వ్యక్తి ముందుకొచ్చి బయటికి వెళ్ళాలని ప్రయత్నించినప్పుడు ఒడ్డున ఉన్న మనిషి అతని నోట్లో రాయి విసిరి అతన్ని మళ్ళీ వెనక్కి తరుముతున్నాడు. (ఒడ్డు మీద కూర్చున్నవాడు మాటి మాటికీ అదే పని చేస్తున్నాడు.) కాలువలో ఉన్న మనిషి బయటికి రావాలని ప్రయత్నించినప్పుడల్లా అతని నోట్లో రాయికొట్టి అతన్ని వెనక్కి తరుముతున్నాడు.

ఆ ఉల్లేఖనంలో ఈ విషయం కూడా ఉంది: ఆ ఇద్దరు వ్యక్తులు నన్ను తీసుకొని ఒక చెట్టెక్కారు. అక్కడ వారు నన్ను ఒక ఇంట్లోకి తీసుకెళ్ళారు. దానికంటే అందమైన ఇల్లు నేనెన్నడూ చూడలేదు. ఆ ఇంట్లో కొందరు మగవారు ఉన్నారు. వారిలో ముసలి వారు, యువకులు ఇరువురూ ఉన్నారు. ఆ ఉల్లేఖనంలో ఈ విషయం కూడా ఉంది: దవడలు చీరేయబడుతూ ఉండగా నేను చూసిన వ్యక్తి పెద్ద అబద్ధాలరాయుడు. అతని నోటి నుంచి అబద్ధాలే వచ్చేవి. అతని నోటి నుంచి వినబడిన ఆ అబద్ధాలు (లోకం) నలువైపులా వ్యాపిం

مُعْتَمَّةٍ» هو بضم الميم وإسكانِ العين وفتح التاءِ وَتَشْديدِ الميم، أي: وافيةِ النَّبَات طَويلَتِهِ. قَولُهُ: «دَوْحَةً» وَهِيَ بفتح الدال، وإسكان الواو وبالحاءِ المهملة: وَهِيَ الشَّجَرَةُ الْكَبيرةُ. قولُهُ: «المَخْضُ» هو بفتح الميم وإسكانِ الحاءِ المهملة وبالضَّاد المعجمة: وهُوَ اللَّبَنُ. قولُهُ: «فَسَمَا بَصَري» أي: ارْتَفَعَ. و«صُعُداً»: بضم الصاد والعين، أَيْ مُرْتَفِعاً. «وَالرَّبَابَةُ». بفتح الراءِ وبالباءِ الموحدة مُكررةً، وهِيَ السَّحَابَة.

చేవి. కనుక ప్రళయం వరకూ ఇతని పట్ల ఇదే వ్యవహారం జరుగుతూ ఉంటుంది.

అందులో ఈ విషయం కూడా ఉంది: తల మోదబడుతూ మీకు కనిపించిన వ్యక్తి ఎవరంటే దేవుడు అతనికి ఖుర్‌ఆన్ జ్ఞానాన్ని ప్రసాదిస్తే అతను దాన్ని వదలిపెట్టి రాత్రిపూట నిద్రపోయే వాడు. పగలు కూడా దాన్ని ఆచరించే వాడు కాదు. ఇతనిపట్ల కూడా ప్రళయం వరకూ ఇదే వ్యవ హారం కొనసాగుతూ ఉంటుంది. తొలిసారి మీరు లోపలికి వెళ్ళిన ఇల్లు సాధారణ విశ్వాసులది. కాని ఇది అమరగతుల ఇల్లు. నేను జిబ్రయీల్‌ని. ఈయన మీకాయీల్. మీరు కాస్త తల పైకెత్తండి."

నేను తలపైకెత్తి చూశాను నాపైన మబ్బులాంటిది ఏదో కనిపించింది. దాన్ని చూపిస్తూ వారు "ఇది మీ స్థానం" అని అన్నారు. అప్పుడు నేను "నన్ను నా స్థానంలోకి వెళ్ళనివ్వండి" అన్నాను. అందుకువారు "మీ ఆయుష్షు ఇంకా కొంత మిగిలుంది. అది ఇంకా పూర్తికాలేదు. దాన్ని పూర్తి చేసిన తర్వాత మీరు మీ స్థానంలోకి వెళ్తారు" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తాబీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇందులో దైవప్రవక్త (సల్లం)కు స్వప్నావస్థలో, వివిధ పాపాలకు విధించబడే శిక్షలు చూపించబడ్డాయనే విషయం వివరించబడింది. ఉదా: ఖుర్ఆన్‌ను కంఠస్తం చేసి మర్చిపోవటం, దాన్ని ఆచరించకపోవటం. అదే విధంగా ఖుర్ఆన్ జ్ఞానం నేర్చుకొని అనాచరణకు, దురాచరణకు పాల్పడుతూ ఉండటం, సోమరితనంతో ఫర్జ్ నమాజుల్ని ఎగ్గొట్టటం, అబద్ధం చెప్పటం, వ్యభిచారం చేయటం, వడ్డీలు తినటం మొదలగు పాపాలకు ఘోరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించటం జరిగింది. వాటి కొన్ని నమూనాలు పై హదీసులో వివరించబడ్డాయి. అంతేకాదు, ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) స్థానాన్నీ, ఆ తర్వాత అమరవీరుల స్థానాలను కూడా స్పష్టం చేయటం జరిగింది. ఇందులో బోధించబడిన ఇంకో విషయం ఏమిటంటే దేవుడు తన దానుల్ని శిక్షించటం కోసం నరకాన్నీ, అనుగ్రహించటం కోసం స్వర్గాన్నీ తయారుచేసి ఉంచాడు. వాటిలో అనేక శిక్షల్ని, అనుగ్రహాలను తన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లం)కు దర్శనం చేయించాడు.

261వ అధ్యాయం

٢٦١ ـ بَابُ بَيَانِ مَا يَجُوزُ مِنَ الْكَذِبِ

అబద్ధంలోని ధర్మసమ్మతమైన రకాలు

اِعْلَمْ أَنَّ الْكَذِبَ، وَإِنْ كَانَ أَصْلُهُ مُحَرَّماً، فَيَجُوزُ في بَعْضِ الأَحْوَالِ بشُرُوطٍ قد أَوْضَحْتُهَا في كِتَاب: «الأَذْكَارِ»، وَمُخْتَصَرُ ذلك: أَنَّ الكلامَ وسيلةٌ إلى المقاصِدِ، فَكُلُّ مَقْصُودٍ مَحْمُودٍ يُمْكِنُ تَحْصيلُهُ بِغَيْرِ الْكَذِبِ يَحْرُمُ الْكَذِبُ فيه، وَإِنْ لَمْ يُمكِنْ تَحْصِيلُهُ إِلَّا بالكَذِبِ، جاز الْكَذِبُ. ثُمَّ إِنْ كَانَ تَحْصِيلُ ذلك المقْصُودِ مُبَاحاً كَانَ الْكَذِبُ مُباحاً، وَإِنْ

ఒక విషయం తెలుసుకోండి. వాస్తవానికి అబద్ధం పలకటం నిషిద్ధమే. కాని కొన్ని సందర్భాల్లో కొన్ని షరతులకు లోబడి అబద్ధం చెప్పవచ్చు. వాటిని నేను ఇంతకు ముందు కితాబుల్ అజ్‌కార్ (ధ్యాన ప్రకరణం)లో వివరించాను. వాటి సారాంశం ఇది: ఉద్దేశ్యాలు నెరవేరటానికి సంభాషణ ఒక సాధనం. కనుక ఒక అభిలషణీయమైన ఉద్దేశ్యం నెరవేరటానికి అబద్ధం చెప్పవలసిన అవసరం లేనప్పుడు అబద్ధం చెప్పటం నిషిద్ధం. ఒకవేళ అబద్ధం చెప్పనిదే ఆ మంచి ఉద్దేశ్యం నెరవేరటం సాధ్యంకాకపోతే అప్పుడు అబద్ధం చెప్పవచ్చు. ఇంకో విషయమేమిటంటే ఆ ఉద్దేశ్యాన్ని సాధించటం ధర్మసమ్మతమైతే (దానికోసం) అబద్ధం చెప్పటం కూడా ధర్మసమ్మతమవుతుంది. ఒకవేళ ఉద్దేశ్యాన్ని సాధించటం తప్పనిసరి అయినప్పుడు అబద్ధం చెప్పటం కూడా తప్పనిసరి అవుతుంది. (ఉదాహరణకు) ఒక దుర్మార్గుడు ఒక ముస్లింని చంపటానికో లేక అతని

كَانَ وَاجِباً، كان الكذبُ واجباً. فإذا اختَفَى مُسْلِمٌ مِن ظالِمٍ يريدُ قَتْلَه، أَوْ أَخْذَ ماله، وَأَخْفَى مَالَه، وَسُئِل إنسانٌ عنه، وَجَبَ الْكَذِبُ بإخفائه، وكَذَا لو كانَ عِنْدَهُ وَدِيعَةٌ، وَأَرَادَ ظَالِمٌ أَخْذَهَا، وَجَبَ الْكَذِبُ بإخفائها. والأَحْوطُ في هذا كُلِّه أَنْ يُوَرِّيَ، ومعْنَى التَّوْرِيَةِ: أَنْ يَقْصِدَ بِعِبَارَتِهِ مَقْصُوداً صَحِيحاً لَيْسَ هُوَ كَاذِباً بالنِّسْبَةِ إِلَيْهِ، وإِنْ كَانَ كَاذِباً في ظَاهِرِ اللَّفْظِ، وَبالنِّسْبَةِ إلى ما يَفْهَمُهُ المخَاطَبُ، وَلَوْ تَرَكَ التَّوْرِيَةَ وأَطْلَقَ عِبَارَةَ الكَذِبِ، فَلَيْسَ بِحَرَامٍ في هذا الحَالِ. وَاسْتَدَلَّ الْعُلَمَاءُ لِجَوَازِ الكَذِبِ في هذا الحَالِ بِحَدِيثِ: (أُمِّ كُلْثُوْمٍ الآتِي)

దగ్గరున్న ధనం తీసుకోవటానికో ప్రయత్నిస్తున్నాడనుకోండి. (అతనికి భయపడి) ఆ ముస్లిం దాక్కున్నాడు. డబ్బును కూడా దాచాడు. అలాంట ప్పుడు ఎవరినైనా ఆ ముస్లిం లేక అతని ధనం జాడ తెలుపమని అడిగితే ఆ విషయాన్ని రహస్యంగా ఉంచటం కోసం ఆ వ్యక్తి అబద్ధం చెప్పటం అవసరం (వాజిబ్). అలాగే ఒకవేళ అతని దగ్గర ఏదయినా అప్పగింత (అమానతు) ఉందనుకోండి. ఏ దుర్మార్గుడయినా దాన్ని తీసుకోవాలనుకుంటున్నాడు. అలాంటప్పుడు ఆ అప్పగింత గురించి అతనికి తెలియకుండా ఉండటం కోసం తప్పనిసరిగా అబద్ధం చెప్పాలి. అయితే ఇలాంటి వ్యవహారాలన్నిటిలోనూ 'తౌరియా' చేయటం నిందారహిత పద్ధతి. తౌరియా అంటే ద్వంద్వార్థాలు పలికే మాటలు మాట్లాడాలి. ఆ మాటలకు పై భావం ఒకటుంటే లోపల మరొక భావముంటుంది. తౌరియా చేసే వ్యక్తి తాను చెప్పేమాటల్లో, ఎదుటి వ్యక్తి అర్థం చేసుకునే దాన్నిబట్టి అబద్ధం చెబుతున్నట్లుగా అనిపిస్తాడు కాని వాస్తవానికి ఆ మాటల ద్వారా తన ఉద్దేశ్యం, తాను తలచుకున్నదాన్ని బట్టిచూస్తే అది అబద్ధం అయి ఉండదు. ఒకవేళ ఎవరయినా

తౌరియా చేయకుండా పచ్చి అబద్ధం చెప్పినా పై సందర్భాల్లో అలా చేయటం నిషిద్ధం కాదు. ఇలాంటి సందర్భాల్లో అబద్ధం చెప్పవచ్చుననే విషయానికి పండితులు ఉమ్మె కుల్సూమ్ హదీసును నిదర్శనంగా భావిస్తున్నారు. ఆ హదీసు ముందు రాబోతోంది.

١٥٤٨ ـ عن أُمِّ كُلْثوم رَضِيَ اللهُ عَنْهَا أنَّها سمِعَتْ رسولَ اللهِ ﷺ يَقُولُ: «لَيْسَ الكَذَّابُ الَّذي يُصلِحُ بَيْنَ النَّاسِ، فَيَنْمي خَيْراً أَو يقولُ خَيْراً» متفقٌ عليه.
زاد مسلم في رواية: قَالَتْ أُمُّ كُلْثُوم: وَلَمْ أَسْمَعْهُ يُرَخِّصُ في شَيءٍ مِمَّا يَقُولُ النَّاسُ إلَّا في ثلاثٍ؛ تَعْني: الحَرْبَ، وَالإِصْلاَحَ بَيْنَ النَّاسِ، وَحَدِيثَ الرَّجُلِ امْرَأَتَهُ، وحَدِيثَ المَرْأَةِ زَوْجَهَا.

1548. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి.అన్హా) తెలియ జేశారు: ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పరచే ఉద్దేశ్యంతో ఇతరులకు మంచిమాటలు చేరవేసేవాడు, మంచి మాటలు పలికేవాడు అబద్ధాలకోరు కాడు. (బుఖారీ-ముస్లిం)

ఒక ఉల్లేఖనంలో ముస్లిం అదనంగా ఇలా వివరించారు: హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) మూడు సందర్భాల్లో తప్ప మరే సందర్భం లోనూ ప్రజలకు సంభాషణలో (అబద్ధం చెప్పటానికి) అనుమతినిచ్చి నట్లు తాను వినలేదు. ఆ మూడు సందర్భాలు అంటే: "యుద్ధం, ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పరచటం, భర్త భార్యతో మాట్లాడటం లేక భార్య భర్తతో మాట్లాడటం" అని ఆమె అభిప్రాయం.

ముఖ్యాంశాలు

అనుమతినివ్వటమంటే అబద్ధం చెప్పేందుకు అనుమతినివ్వటమని అర్థం. 'యన్‌మీ ఖైరన్' అంటే మంచిచాడీలు చెప్పటం. ఒకరి మంచి మాటలు మరొకరికి చేరవేయటం. ఇద్దరు విరోధుల్ని కలపటం కోసం, వారి మధ్యనున్న విద్వేషాన్ని, వైషమ్యాన్ని దూరం చేయటం కోసం తమ తరపునుంచి కొన్ని మంచి అబద్ధాలు కల్పించుకొని వారికి చెప్పటం మూలంగా వారి మధ్యనున్న విద్వేషాలు, వైషమ్యాలు మంచులా కరిగిపోయి వారి అంతరాల అగాధాలు పూడుకొని విడదీయరాని ఆత్మీయబంధంగా మారిపోయిందనుకోండి. ఆ పని చేసినవారు దేవుని దృష్టిలో అబద్ధాలకోరులుగా, చాడీలు చెప్పేవారిగా పరిగణించబడరు. అదే విధంగా యుద్ధసమయంలో కూడా అవసరం ఏర్పడినప్పుడు, జరగని సంఘటన గురించి జరిగిందని అబద్ధం చెప్పవచ్చు. లేకపోతే ముస్లింలకు ఘోరనష్టం జరుగుతుంది. మూడో సందర్భం భార్యాభర్తల సంభాషణకు సంబంధించినది. వైవాహిక సంబంధాన్ని కొనసాగించటం కోసం లేక దాని సుఖమయం కోసం కొన్నికొన్ని సందర్భాల్లో భార్య భర్తతో, భర్త భార్యతో కొన్ని విషయాలు దాచవలసి వస్తుంది. సామాజిక జీవనంలో ఇలాంటి ఎన్నో మలుపులు ఎదురౌతుంటాయి. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో చూచాయగా అబద్ధం చెప్పటం ధర్మసమ్మతమే. కాని దీన్ని ఆసరాగా చేసుకొని భార్యాభర్తలు, పొద్దస్తమానం అబద్ధం చెప్పుకోవచ్చని దీనిభావం ఎంతమాత్రం కాదు. అబద్ధం ముమ్మాటికీ అబద్ధమే. అది ఘోరపాతకం. అందుకని సామాజిక జీవనం కూడా నిజం మీదనే ఆధారపడి ఉండాలి. వారిరువురి నీతినడవడికలు పరస్పరం అద్దంలా పరిశుభ్రంగా, పరిశుద్ధంగా ఉండాలి. అందులోనే సామాజిక జీవన సౌఖ్యం, ఆనందం ఇమిడి ఉంది. కొన్నికొన్ని సందర్భాల్లో ఈ విధానం వికటించి నిజాన్ని దాచటం, అబద్ధం చెప్పటం మూలంగా మనుషుల మధ్య అంతరాల అగాధాలు మరింత పెరిగిపోయే ప్రమాదముంటుంది. కనుక అవసరమైన పరిస్థితుల్లోనే అబద్ధం సత్ఫలితాలను ఇవ్వగలదు.

ఇస్లాం ధర్మం సమాజంలో ఎదురయ్యే ఇబ్బందుల్ని ముందుగానే పసిగట్టి వారికి ఈ అనుమతిని ప్రసాదించింది. ఇస్లాంధర్మ సహజత్వానికి ఇది ప్రబల తార్కాణం కనుక ఈ సౌకర్యాన్ని అనుమతి మేరకు ఉపయోగించుకోవటంలోనే మేలు ఉంది. అవసరంగా ఉపయోగిస్తే దానివల్ల నష్టమే జరుగుతుంది. ఇహలోక నష్టం, పరలోక నష్టం కూడా.

262వ అధ్యాయం

٢٦٢ - بَابُ الْحث عَلَى التَّثَبُّتِ فِيمَا يَقُولُهُ وَيَحْكِيهِ

మనిషి తాను చెప్పేదాన్ని, ఒకరి నుంచి విని వివరించే దాన్ని పరిశోధించుకొని చెప్పమని తాకీదు చేయటం

قَالَ اللهُ تَعَالى: ﴿ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌ ﴾ [الإسراء: ٣٦]. وقالَ تَعَالى: ﴿ مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ﴾ [ق: ١٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "నీకు తెలియని విషయాల వెంటపడకు." *(ఇస్రా: 36)*

"మనిషి నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్: 18)*

١٥٤٩ - وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النبيَّ ﷺ قَالَ: «كفى بالمَرءِ كَذِباً أَنْ يُحَدِّثَ بِكُلِّ مَا سَمِعَ» رواه مسلم.

1549. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విన్న ప్రతి మాటనూ (నిజానిజాలు తెలుసుకోకుండా) వివరించటం చాలు, ఒక మనిషి అబద్ధాలకోరు అని చెప్పటానికి! *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని పీఠిక)

ముఖ్యాంశాలు

విన్న ప్రతి మాటనూ నిజానిజాలు తెలుసుకోకుండా ఇతరులకు చెప్పేయటం లేక దాన్ని నిజమని తలపోయటం తగదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఎందుకంటే ఒకవేళ ఆ మాట గనక అబద్ధమయితే దాన్ని తన నోటి ద్వారా చెప్పినందుకు తాను కూడా అబద్ధాలకోరుగా పరిగణించబడే అవకాశముంది. అందుకని ముందుగా నిజానిజాలు విచారించుకొని మాట్లాడాలి.

١٥٥٠ - وعَنْ سَمُرَةَ رَضِيَ اللهُ عَنْهُ قال: قالَ رسولُ اللهِ ﷺ: «من حَدَّثَ عنِّي

1550. హజ్రత్ సమురా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

بحديثٍ يَرَى أَنَّهُ كَذِبٌ فهوَ أَحَدُ الكاذِبَيْن» رواه مسلم.

ప్రవచించారు: తాను అబద్ధం చెబుతున్నానని తెలిసి కూడా ఎవరయినా ఒక విషయం గురించి అది నేను అన్నమాట అని చెబితే అతనూ ఓ అబద్ధాలకోరుగానే పరిగణించబడతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పీఠిక)

ముఖ్యాంశాలు

కొన్ని ఉల్లేఖనాల్లో 'కాజిబైన్' అనే పదం ఉంది. దాని ప్రకారం హదీసు భావం 'ఇద్దరు అబద్ధాలకోరుల్లో ఇతనూ ఒకడుగా పరిగణించబడతాడు' అని అవుతుంది. ఇద్దరు అబద్ధాలకోరులంటే ఒకడు, దైవప్రవక్త (సల్లం) గురించి అబద్ధాలు కల్పించేవాడు, రెండోవాడు వాటిని ఇతరుల వరకూ చేరవేసేవాడు. అబద్ధపు హదీసుల్ని ఏమాత్రం తటపటాయించకుండా వివరించే పండితుల్ని, బోధకుల్ని ఇందులో తీవ్రంగా హెచ్చరించటం జరిగింది.

١٥٥١ ـ وعَنْ أسماء رضي الله عَنْهَا أَنَّ امْرَأَةً قالَتْ: يَا رَسُولَ اللهِ! إِنَّ لي ضَرَّةً فهل عَلَيَّ جُنَاحٌ إِنْ تَشَبَّعْتُ مِن زوجي غَيْرَ الذي يُعطِيني؟ فقال النَّبِيُّ ﷺ: «المُتَشَبِّعُ

1551. హజ్రత్ అస్మా (రజి.అన్హా) కథనం: ఒక స్త్రీ (దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చి) "దైవప్రవక్తా! నాకు ఒక సవతి ఉంది. నా భర్త నాకు ఏమీ ఇవ్వకపోయినా ఆయన నాకు చాలా ఇస్తున్నాడని నేనామెతో చెబితే అది తప్పవుతుందా?" అని అడిగింది. అందుకు దైవప్రవక్త (సల్లం) సమాధానమిస్తూ, "ఒక వస్తువు తనకు ఇవ్వకపోయినా ఇచ్చినట్టు బూటకాన్ని ప్రదర్శించేవాడు, ఒక జత అబద్ధపు బట్టలు తొడుక్కున్నవాడితో సమానం" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

'ముతషబ్బి' అంటే తనకు తృప్తిగా లేకపోయినా పైకి తృప్తిని వ్యక్తపరిచేవాడు. ఇక్కడ దీని భావం ఏమిటంటే

بِمَا لَمْ يُعْطَ كَلَابِسِ ثَوْبَي زُورٍ» متفقٌ عليه. المُتَشَبِّعُ هُوَ الذي يُظْهِرُ الشِّبَعَ وَلَيْسَ بِشَبْعَانَ، ومعناه هُنا: أَنَّهُ يُظهِرُ أنه حَصَلَ له فَضِيلَةٌ وَلَيْسَتْ حَاصِلةً. و«لابِسُ ثَوْبَيْ زورٍ» أَي: ذِي زُورٍ، وهو الذي يُزَوِّرُ على النَّاس بِأَن يَتَزَيَّى بِزيِّ أَهْلِ الزُّهْدِ أَو العِلم أَو الثروَة؛ لِيَغْتَرَّ بِهِ النَّاسُ وَلَيْسَ هُوَ بِتِلْكَ الصِّفةِ. وَقِيلَ غَيْرُ ذلك والله أَعلم.

తనకు (విద్యావిషయాల్లో లేక సిరిసంపదల రీత్యా) ప్రత్యేక స్థానముందనే ధోరణిని ప్రదర్శించటం. వాస్తవానికి అతనికి ఆ స్థానం ఉండదు. 'సౌబై జూరిన్'కు వాస్తవిక రూపం 'సౌబై జూ జూరిన్.' అంటే ప్రజల్ని తన వలలో వేసుకునే ఉద్దేశ్యంతో వారి ముందు తనలో లేని రూపాన్ని ప్రదర్శించేవాడు. అతను ప్రజల్ని మోసం చేసేందుకు ఐహిక అనాసక్తపరుల, విద్యావంతుల, ధనవంతుల వేషం వేస్తాడు. వాస్తవానికి అతనిలో ఆ మంచిగుణాలు ఉండవు. కొందరు దీనికి మరికొన్ని అర్థాలు కూడా చెప్పారు. వాస్తవం అల్లాహ్‌కు తెలుసు.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ, అలంకరణల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది తమకు అసలు ప్రపంచం పట్ల ఆసక్తే లేనట్టు గొప్ప ఆరాధనాపరులుగా చెలామణి అయ్యేందుకు ప్రయత్నిస్తుంటారు. మరికొందరు గొప్ప పండితుల వేషం వేసుకొని ప్రజలచేత తమ పాండిత్యాన్ని ఒప్పింపజూస్తుంటారు. ఇంకొందరు ప్రజలు తమల్ని చూసి ధనవంతులనుకోవాలని ఎల్లప్పుడూ మంచి ఖరీదైన దుస్తులు ధరిస్తుంటారు. ఒకవేళ మోసం కోసం ఇలా చేస్తున్నట్లయితే అది ఘోరమైన పాపంగా పరిగణించబడుతుంది. మనిషి తన వాస్తవిక పరిస్థితి ఏమిటో దాన్నే పైకి వ్యక్తపరచాలి. అంతకుమించి తన్నుతాను గొప్పవానిగా ప్రదర్శించటానికి పూనుకోరాదు.

అదే విధంగా సవతులు కూడా ఒకర్నొకరు మోసపుచ్చుకునే ఉద్దేశ్యంతో తమ గురించి లేనిపోని విషయాలు చెప్పుకోరాదు. కేవలం సవతుల మనసుల్ని మండించటానికి, వారిలో అసూయ జ్వాలల్ని రగిలించటానికి భర్తకు తమ మీద ప్రత్యేక చనువు, ప్రేమానురాగాలున్నట్లు, ఆయన తమ మీద కానుకల వర్షం కురిపిస్తున్నట్లు చెప్పుకోరాదు. ముఖ్యంగా అలా జరగనప్పుడు. ఒకవేళ అలా జరుగుతున్నా, అది భర్త చేస్తున్న తప్పు కనుక దాన్ని కప్పి ఉంచటానికి ప్రయత్నించాలిగాని ఆ విషయం సవతులతో చెప్పి వారి హృదయాలను గాయపర్చరాదు.

263వ అధ్యాయం

٢٦٣ - بَابُ بَيَانِ غِلَظِ تَحْرِيمِ شَهَادَةِ الزُّورِ

అబద్ధపు సాక్ష్యం తీవ్రంగా నిషేధించబడింది

قَالَ اللهُ تَعَالى: ﴿ وَٱجْتَنِبُوا۟ قَوْلَ ٱلزُّورِ ﴿٣٠﴾ ﴾ [الحج: ٣٠]. وقالَ تَعالى: ﴿ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌ ﴾ [الإسراء: ٣٦] وقَالَ تَعالى: ﴿ مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ﴾ [ق: ١٨]. وقَالَ تَعالى: ﴿ إِنَّ رَبَّكَ لَبِٱلْمِرْصَادِ ﴾ [الفجر: ١٤]. وقَالَ تَعالى: ﴿ وَٱلَّذِينَ لَا يَشْهَدُونَ ٱلزُّورَ ﴾ [الفرقان: ٧٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు అబద్ధపు మాటలు పలక్కండి." *(అల్‌హజ్: 30)*

"మీకు తెలియని విషయం వెంట పడకండి." (బనీ ఇస్రాయీల్:36)

"మనిషి నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్: 18)*

"నీ ప్రభువు మాటేసి ఉన్నాడు." *(ఫజ్ర్:14)*

"(విశ్వాసులు) అబద్ధపు సాక్ష్యాలు ఇవ్వరు." *(ఫుర్ఖాన్:72)*

١٥٥٢ - وعنْ أبي بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسُولُ اللهِ ﷺ: «أَلَا أُنَبِّئُكُم بِأَكْبَرِ الكَبَائِرِ؟» قُلْنَا: بَلى يَا رَسُولَ اللهِ! قَالَ: «الإِشْرَاكُ بِاللهِ، وعُقُوقُ الوَالِدَيْنِ». وكَانَ مُتَّكِئاً فَجَلَسَ فقال: «أَلا وقَوْلُ الزُّورِ!» فما زَالَ يُكَرِّرُهَا حتى قلنا: لَيْتَهُ سَكَتَ. متفقٌ عليه.

1552. హజ్రత్ అబూ బక్రా (రజి) ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ఘోరాతి ఘోరపాపాలేవో నేను మీకు తెల్పనా?" అని అడిగారు. అందుకు సహచరులు, "తప్పకుండా తెలుపండి దైవప్రవక్తా!" అని విన్నవించుకున్నారు. అప్పుడాయన "(ఘోరాతి ఘోరపాపాలు) అల్లాహ్‌కు సహవర్తుల్ని నిలబెట్టటం, తల్లిదండ్రులకు అవిధేయత చూపటం" అని చెప్పారు. ఆ తర్వాత ఆనుకొని కూర్చున్న వారల్లా సర్దుకొని కూర్చుంటూ "ఆ అబద్ధపు మాట,

అబద్ధపు సాక్ష్యం కూడా....'' అని అన్నారు. ఆ మాట ఆయన అదేపనిగా అనసాగారు. అప్పుడు మాకు ఇక ఈయనగారు ఈ మాట చాలిస్తే బాగుండుననిపించింది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని షహాదాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అబద్ధపు సాక్ష్యం చెప్పటం ఎంత పెద్ద పాపమో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కాని దురదృష్టవశాత్తు సోకాల్డ్ ముస్లింలు ఇతర ఘోరపాపాల్లాగా ఈ ఘోరపాపానికి కూడా పాల్పడటం సర్వసాధారణమయి పోయింది. దేవుడు మనల్ని రక్షించుగాక!

264వ అధ్యాయం

٢٦٤ ـ بَابُ تَحْرِيمِ لَعْنِ إِنْسَانٍ بِعَيْنِهِ أَوْ دَابَّةٍ

నిర్ణీత వ్యక్తిని లేక జంతువుని శపించటం నిషిద్ధం

١٥٥٣ ـ عنْ أَبي زَيْدٍ ثَابِتِ بنِ الضَّحَّاكِ الأنصاريِّ رَضِيَ اللهُ عَنْهُ، وهو مـن أَهْـلِ بَيْعَـةِ الـرِّضـوانِ قـال: قَـالَ رسُولُ اللهِ ﷺ: «مَن حَلَفَ عَلى يَمينٍ بملَّةٍ غَيْرِ الإِسْلَامِ كَاذِباً مُتَعَمِّداً، فَهُوَ كَمَا قَالَ، وَمَنْ قَـتَلَ نَفْسَهُ بِشَيءٍ، عُذِّبَ بِهِ يَوْمَ القِيَـامَـةِ، وَلَيْـسَ عَلى رَجُـلٍ نَـذْرٌ فِيمـا لَا يَمْلِكُهُ، وَلَعْنُ المُؤْمِنِ كَقَتْلِهِ» متفقٌ عليه.

1553. హజ్రత్ అబూజైద్ సాబిత్ బిన్ జహ్హాక్ అన్సారీ (రజి)- ఈయన బైతె రిజ్వాన్‌లో పాల్గొన్నవారిలో ఒకరు- చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ఉద్దేశ్యపూర్వకంగా ఇస్లాం గాక వేరొక ధర్మంపై అబద్ధపు ప్రమాణం చేస్తే అతను అలాగే అయి పోతాడు. ఎవరయినా ఒక వస్తువుతో ఆత్మహత్య చేసుకుంటే ప్రళయదినాన వారిని అదే వస్తువుతో శిక్షించటం జరుగుతుంది. మనిషి తన శక్తికి మించిన మొక్కుబడులు చెల్లించ నవసరం లేదు. విశ్వాసిని శపించటం అతన్ని హత్యచేయటంతో సమానం.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేరితర ధర్మంపై ప్రమాణం చేయటాన్ని మనం ఈ విధంగా ఉదాహరించవచ్చు. ఒకతను ఒకవేళ తాను ఫలానా పనిచేస్తే యూదుడిగానో లేక క్రైస్తవుడిగానో మారిపోతాను అని అనుకున్నాడనుకోండి. మనసులో కూడా అతనికి, యూద మతమో లేక క్రైస్తవ మతమో స్వీకరించాలన్న దృఢనిశ్చయం ఉంది. అలాంటప్పుడు అతను వెంటనే అవిశ్వాసి (యూదుడో లేక క్రైస్తవుడో) అయిపోతాడు. ఎందుకంటే అవిశ్వాసాన్ని అంగీకరించాలన్న దృఢనిశ్చయం ఉండటం కూడా అవిశ్వాసం క్రిందికే వస్తుంది.

ఒకవేళ అతను ఆ విధంగా ప్రమాణం చేసినా మనసులో మాత్రం అతను ఆ ఇతర ధర్మాన్ని తృణీకరిస్తున్నాడు, ఇస్లాంను వదలిపెట్టి వేరితర ధర్మాన్ని స్వీకరించకూడదని అతను గట్టిగా నిశ్చయించుకున్నాడనుకోండి, అప్పుడైనా ఆ విధంగా ప్రమాణం చేయటం అవాంఛనీయం, అవిధేయత కాకుండా ఉండదు. కనుక అందుకు తప్పనిసరిగా క్షమాపణలు వేడుకోవాలి. ఒక విశ్వాసిని శపించటం అతన్ని హత్య చేయటంతో సమానమని హదీసులోని చివరి వాక్యం ద్వారా బోధపడుతోంది. కనుక ఏ విశ్వాసినీ శపించటం ధర్మసమ్మతం కాదు.

١٥٥٤ ـ وعنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ، قَالَ: «لَا يَنْبَغِي لِصِدِّيقٍ أَنْ يَكُونَ لَعَّاناً» رواه مسلم.

1554. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: సత్యం చెప్పేవాడు శాపనార్థాలు పెట్టేవాడు కారాదు. అది ఏ సత్యవంతుడికీ శోభించదు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శపించటం, ఎత్తిపొడవటం, తిట్టడం, తూలనాడటం పరిపక్వ విశ్వాసానికి, పరిపూర్ణ నిజాయితీకి విరుద్ధమైన విషయం.

١٥٥٥ ـ وعنْ أَبي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا يَكُونُ اللَّعَّانُونَ شُفَعَاءَ، وَلَا شُهَدَاءَ يَوْمَ القِيَامَة» رواه مسلم.

1555. హజ్రత్ అబూ దర్దా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (చీటికి మాటికీ) శాపనార్థాలు పెట్టేవారు ప్రళయదినాన సిఫారసుదారులు, సాక్షులు కాలేరు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చీటికి మాటికి శాపనార్థాలు పెట్టే అలవాటు మనిషిని పాపాత్మునిగా మార్చివేస్తుంది. దేవుని సన్నిధిలో అలాంటివారికి ఎలాంటి విలువా ఉండదు.

١٥٥٦ ـ وعنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ:

1556. హజ్రత్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుని

«لَا تَـلاعَنُـوا بلَعْنَـةِ الله، وَلَا بِغَضَبِـهِ، وَلَا بِـالنَّـارِ» رواه أبـو داودَ، والتـرمـذيّ وقالا: حديثٌ حَسَنٌ صَحيحٌ.

శాపం తగలాలని, ఆయన ఆగ్రహం విరుచుకుపడాలని, అగ్నితో శిక్షించ బడాలని ఎవరినీ శాపనార్థాలు పెట్టకండి. (అబూదావూద్, తిర్మిజీ, హసన్, సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని బిర్ర్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

'నీవు దైవశాపానికి గురవుగాక! నీ మీద దైవాగ్రహం విరుచుకుపడుగాక! నీవు అగ్నిలో కాలుగాక!' అనే మాటలతో ఎవరికీ శాపనార్థాలు పెట్టరాదని పై హదీసు భావం.

١٥٥٧ ـ وعن ابن مسعودٍ رَضِيَ اللهُ عَنْـهُ قَـالَ: قَـالَ رَسُـولُ اللهِ ﷺ: «لَيْـسَ المـؤْمِـنُ بِـالطَّعَّـانِ، وَلَا اللَّعَّـانِ، وَلَا الفَاحِشِ، وَلَا البَذِيِّ» رواه الترمذي وقَالَ: حديثٌ حسنٌ.

1557. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి అయిన వాడు ఎత్తిపొడిచేవాడు, శాపనార్థాలు పెట్టేవాడు, బూతు మాటలు మాట్లాడే వాడు, దురుసుగా మాట్లాడేవాడు కాలేడు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని బిర్ర్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఒక పరిపూర్ణ విశ్వాసి సుగుణాలు వివరించబడ్డాయి. ఎత్తిపొడిచే వాడంటే కులగోత్రాల, హోదా అంతస్తుల ఉచ్ఛనీచాలను ప్రస్తావించి లేక చాడీలు చెప్పి లేక కరకుమాటలతో తూలనాడి ఇతరుల్ని కించపరిచేవాడని అర్థం. కొంతమందికి నోరు తెరిస్తే తిట్లే వస్తాయి, వారు ఎల్లప్పుడూ ఎవరికో ఒకరికి శాపనార్థాలు పెడుతూనే ఉంటారు. ఇలాంటి వారిని అరబీలో 'ల- ఆన్' అని అంటారు. 'ఫాహిష్' అంటే మాటల ద్వారా, చేతల ద్వారా అశ్లీలానికి ఒడిగట్టేవాడు. 'బజీ' అంటే నోటి దురుసుతనం కలవాడు. మూర్ఖుణ్ణి, వ్యర్థ ప్రేలాపనలు చేసేవారిని కూడా బజీ అనే అంటారు.

١٥٥٨ ـ وعنْ أَبي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عنهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ العَبْدَ إِذا

1558. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుడు

لَعَنَ شَيْئاً، صَعِدَتِ اللَّعْنَةُ إِلَى السَّمَاءِ، فَتُغْلَقُ أَبْوَابُ السَّمَاءِ دُونَها، ثُمَّ تَهبطُ إلى الأَرْضِ، فَتُغلَقُ أَبوابُها دُونَهَا، ثُمَّ تَأْخُذُ يَمِيناً وَشِمَالاً، فَإذا لَمْ تَجِدْ مَسَاغاً رَجَعَتْ إلى الذي لُعِنَ، فَإنْ كَانَ أَهْلاً لِذٰلِكَ، وَإلَّا رَجَعَتْ إِلَى قائِلِها» رواه أبو داود.

ఎవరినయినా శపించినప్పుడు ఆ శాపం ఆకాశానికి ఎక్కుతుంది. కాని దాన్ని రానీయకుండా ఆకాశ ద్వారాలు మూయబడతాయి. దాంతో అది తిరిగి భూమి మీదకు దిగివస్తుంది. కాని భూమి ద్వారాలు కూడా అది రాకుండా మూయబడతాయి. తర్వాత కుడి ఎమడల వైపు వెళ్ళటానికి ప్రయత్నిస్తుంది. చివరికి ఎటూవెళ్ళలేక శపించబడినవాని దగ్గరికి వెళుతుంది. అతను గనక ఆ శాపానికి అర్హుడైతే (అది అతనికి తగులుతుంది) లేదా తిరిగి శపించినవాని దగ్గరికే అది వెళ్లిపోతుంది. (అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఊరకే ఇతరుల్ని శపించరాదని బోధపడుతోంది. అంటే ఇతరులకు దైవకారుణ్యం లభించరాదనీ, వారు దైవాగ్రహానికి, దైవశిక్షకు గురికావాలని దుర్విన్నపాలు చేయటమన్నమాట! ఆ విధంగా శపించటం మూలంగా ఒక్కోసారి శపించిన మనిషే ఆ శాపానికి గురికావచ్చు. అంచేత వీలైనంతవరకు ఇతరులకు శాపనార్థాలు పెట్టకుండా ఉండటమే మంచిది.

١٥٥٩ ـ وعنْ عِمْرَانَ بْنِ الحُصَيْنِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: بَيْنَمَا رَسُولُ اللهِ ﷺ في بَعْضِ أَسْفَارِهِ، وَامرَأَةٌ مِنَ الأنصَارِ عَلى نَاقَةٍ، فَضَجِرَتْ، فَلَعَنَتْهَا، فَسَمِعَ ذٰلِكَ رَسُولُ اللهِ ﷺ فَقَالَ: «خُذُوا مَا عَلَيها

1559. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) గారి ఒకానొక ప్రయాణంలో జరిగిన సంఘటన ఇది. ఒక అన్సారీ మహిళ ఒంటె మీద ప్రయాణిస్తూ (ఒంటెతో) విసుగెత్తిపోయి దానికి శాపనార్థాలు పెట్టింది. దైవప్రవక్త (సల్లం) అది విని, "దాని

وَدَعُوها؛ فَإِنَّها مَلْعُونَةٌ» قَالَ عِمرَانُ: فَكَأَنِّي أَرَاهَا الآنَ تَمْشِي فِي النَّاسِ مَا يَعرِضُ لَهَا أَحَدٌ. رواه مسلم.

మీదున్న సామాను క్రిందికి దించి దాన్ని వదిలేయండి. ఎందుకంటే అది శాపానికి గురయింది" అని అన్నారు.

ఇమ్రాన్ (రజి) ఇలా అంటున్నారు: (అప్పట్నుంచి) ఆ ఒంటె జనాల మధ్య నుంచి వెళుతున్నా దాన్ని ఎవరూ ఏమీ అనేవారుకాదు. ఆ దృశ్యం ఇప్పటికీ నా కళ్లముందు మెదులుతూ ఉంది. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

విసుగు పుట్టిందని మనుషులకు కాదు గదా, జంతువులకు శాపనార్థాలు పెట్టడం కూడా ధర్మసమ్మతం కాదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٥٦٠ ـ وعن أبي بَرْزَةَ نَضلَةَ بْنِ عُبَيْدٍ الأسلَمِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَينَما جَارِيَةٌ عَلى نَاقَةٍ عَلَيها بَعضُ مَتَاعِ القَوْمِ، إِذْ بَصُرَتْ بِالنَّبِيِّ ﷺ، وَتَضَايَقَ بِهِمُ الجَبَلُ، فقالتْ: حَلْ، اللَّهُمَّ العَنْهَا. فقالَ النَّبِيُّ ﷺ: «لا تُصَاحِبْنَا نَاقَةٌ عَلَيها لَعْنَةٌ» رواه مسلم.

1560. హజ్రత్ అబూ బర్జా నజ్లా బిన్ ఉబైద్ అస్లమీ (రజి) కథనం: ఒకసారి ఒకమ్మాయి ఒంటె మీద ప్రయాణిస్తూ ఉంది. దానిమీద ప్రజలసామాను కూడా కొంత ఉంది. అంతలో ఆమెకు ఒక్కసారిగా దైవప్రవక్త (సల్లం) కంట పడ్డారు. అదే సమయంలో పర్వత (కనుమ) కూడా ఇరుకయిపోయింది. అప్పుడామె ఒంటెను (ఉరికిస్తూ), "హల్..... దేవుడా! ఈ ఒంటె నాశనం కాను!" అని అన్నది. అది విని దైవ ప్రవక్త (సల్లం) 'ఆ ఒంటె మా వెంట ఉండకూడదు. అది శాపానికి గుర యింది' అని అన్నారు. *(ముస్లిం)*

'హల్' అనేది ఒంటె (త్వరత్వరగా

قوله: «حَلْ»: بفتح الحاءِ المُهْمَلَةِ، وَإسكانِ اللاَّم، وَهِيَ كَلِمَةٌ لِزَجْرِ الإبل. واعْلَمْ أَنَّ هذا الحديثَ قَدْ يُسْتَشْكَل مَعْنَاهُ، وَلَا إشْكَالَ فيه، بَلِ المُرَادُ النَّهيُ أَنْ تُصَاحِبَهُمْ تِلكَ النَّاقَةُ، وَلَيْسَ فيه نَهيٌ عَن بَيْعِهَا وَذَبْحِهَا وَرُكُوبِها في غَيْرِ صُحْبَةِ النَّبِيِّ ﷺ، بَلْ كُلُّ ذَلِكَ وَمَا سِوَاهُ مِنَ التَّصَرُّفَاتِ جَائِزٌ لا مَنْعَ مِنْهُ، إلَّا مِنْ مُصَاحَبَتِهِ ﷺ بِهَا، لأَنَّ هذِهِ التَّصَرُّفاتِ كُلَّهَا كَانَتْ جَائِزَةً فَمُنِعَ بَعْضٌ مِنْهَا، فَبَقِيَ البَاقِي عَلى مَا كَانَ. واللهُ أَعْلَمُ.

నడవటం కోసం) దాన్ని గద్దిస్తూ అనేమాట.

ఇక్కడ ఒక విషయం గమనార్హం. సాధారణంగా ఈ హదీసు భావం విషయంలో సందిగ్ధానికి లోనవటం జరుగుతుంది. వాస్తవానికి ఇందులో సందిగ్ధ విషయమేమీ లేదు. ఆ ఒంటె తమ వెంట ఉండరాదని మాత్రమే వారించటం జరిగింది. అంతేగాని దాన్ని అమ్మటం, జిబహ్ చేయటం, దాని మీద ప్రయాణించటం (మొదలగు పనులు) మాత్రం వారించబడలేదు. పైగా ఈ పనులు, ఇవిగాక ఇతర వ్యవహారాలన్నీ ధర్మసమ్మతమే. వీటిలో ఏదీ వారించబడలేదు. కేవలం ఆ ఒంటె దైవప్రవక్త (సల్లం) వెంట ఉండ కూడదని మాత్రమే చెప్పబడింది. ఎందుకంటే (మొదట) ఒంటెకు సంబంధించిన వ్యవహారాలన్నీ ధర్మ సమ్మతమైనవిగా ఉండేవి. వాటిలో కొన్ని వారించబడ్డాయి. పోతే మిగిలిన వ్యవహారాలన్ని యథాతథంగా ధర్మ సమ్మతంగానే ఉంటాయి. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు కొందరిని సందిగ్ధానికి లోనుచేసింది. అజ్ఞానకాలంలో ప్రజలు విగ్రహాలపేరిట కొన్ని జంతువుల్ని వదలివేసేవారు. వాటిని 'సాయిబాలు' అని పిలిచేవారు.

అలాంటి జంతువుల్ని ప్రయాణానికిగాని సరుకు రవాణాకుగాని ఉపయోగించేవారుకారు. అలాగే ఈ హదీసులో పేర్కొనబడిన ఒంటెను కూడా సాయిబాలాగే వదిలేయటం జరిగిందనీ, దాని మీద ఎవరూ ప్రయాణంగానీ, సరుకు రవాణాగాని చేసేవారు కారని వారు భావిస్తున్నారు. వాస్తవానికి ఈ హదీసులో సందిగ్ధ విషయమేమీ లేదు. కేవలం అది శాపానికి లోనైన కారణంగా ప్రయాణంలో దైవప్రవక్త (సల్లం) వెంట ఉండరాదని మాత్రమే చెప్పబడింది. ఆ ఒక్కటి తప్ప ఆ ఒంటెను ఇతర అన్ని విధాలుగానూ ఉపయోగించటం జరిగేది.

దీనిద్వారా ఇంకో విషయం కూడా బోధపడుతోంది. అదేమిటంటే ధర్మంలో కొత్తపోకడలు లేవనెత్తేవారు, పాపాలకు ఒడిగట్టేవారు శపించదగినవారు. కనుక వారితో సావాసం చేయటం, వారి వెంట కూర్చోవటం చేయరాదు. శాపగ్రస్తమైన జంతువు వెంట ఉండటం ధర్మసమ్మతం కానప్పుడు శాపగ్రస్త పనులు చేసేవారితో సావాసం చేయటం ధర్మసమ్మతం ఎలా అవుతుంది?!

265వ అధ్యాయం

٢٦٥ - بَابُ جَوَازِ لَعْنِ بَعْضِ أَصْحَابِ الْمَعَاصِي غَيْرِ الْمُعَيَّنِينَ

నిర్ణీత వ్యక్తి పేరు తీసుకోకుండా అవిధేయతకు పాల్పడేవారినందర్నీ శపించవచ్చు

قَالَ اللهُ تَعَالَى: ﴿أَلَا لَعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ﴾ [هود: ١٨]. وقَالَ تَعَالَى: ﴿فَأَذَّنَ مُؤَذِّنٌ بَيْنَهُمْ أَن لَّعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ﴾ [الأعراف: ٤٤].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "వినుడు! దుర్మార్గులపై దేవుని శాపం పడుతుంది." *(హూద్:18)*

అప్పుడు ప్రకటించేవాడొకడు వారి మధ్య ఇలా ప్రకటిస్తాడు: "ప్రజలను అల్లాహ్ మార్గం నుంచి నిరోధించేవారూ, దానిని వక్రీకరించగోరేవారూ, పరలోకాన్ని తిరస్కరించేవారూ అయిన దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక!" *(ఆరాఫ్:44)*

وَثَبَتَ فِي الصَّحِيحِ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَعَنَ اللهُ الوَاصِلَةَ وَالمُسْتَوْصِلَةَ» وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ آكِلَ الرِّبَا» وَأَنَّهُ لَعَنَ المُصَوِّرِينَ؛ وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ مَنْ غَيَّرَ مَنَارَ الأَرْضِ» أَيْ: حُدُودَهَا؛ وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ السَّارِقَ يَسرِقُ البَيْضَةَ» وَأَنَّهُ قال: «لَعَنَ اللهُ مَنْ لَعَنَ وَالِدَيْهِ» وَ«لَعَنَ اللهُ مَنْ ذَبَحَ لِغَيْرِ اللهِ»

దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని సహీహ్ హదీసుల్లో ఉంది: "సవరం పెట్టే స్త్రీని, పెట్టించుకునే స్త్రీని దేవుడు శపించుగాక!" "వడ్డీ తినే వాణ్ణి దేవుడు శపించుగాక!" దైవప్రవక్త (సల్లం) చిత్రాలను రూపొందించేవారిని కూడా శపించారు. ఇంకా ఆయన ఇలా అనేవారు: "భూమి సరిహద్దుల్ని మార్చివేసేవాణ్ణి దేవుడు శపించుగాక!" 'గ్రుడ్డును దొంగిలించే దొంగని దేవుడు శపించుగాక!' 'తన తల్లిదండ్రులకు శాపనార్థాలు పెట్టేవాణ్ణి దేవుడు శపించుగాక!' 'దైవేతరుల కోసం జంతువుల్ని జిబహ్ చేసేవాణ్ణి దేవుడు శపించుగాక!' ' ఈ మదీనా నగరంలో బిద్‌అత్‌ను సృష్టించే లేక బిద్‌అత్‌లను సృష్టించేవారికి శరణు నిచ్చేవాడి మీద దేవుని, దైవదూతల, ఇంకా ప్రజలందరి శాపం పడుగాక!' "అల్లాహ్! రీల్,

وأَنَّهُ قَالَ: «مَنْ أَحْدَثَ فِيهَا حَدَثاً، أو آوَى مُحْدِثاً، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ والملائِكَةِ وَالنَّاس أَجْمَعِينَ» وَأَنَّهُ قَالَ: «اللَّهُمَّ الْعَنْ رِعْلاً، وَذَكْوَانَ وَعُصَيَّةَ؛ عَصَوُا اللهَ وَرَسُولَهُ» وَهٰذِهِ ثَلاثُ قَبَائِلَ مِنَ العَرَبِ وأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ اليَهُودَ اتَّخَذُوا قُبُورَ أَنْبِيَائِهِم مَسَاجِدَ». وَأَنَّهُ لَعَنَ المُتَشَبِّهِينَ مِنَ الرِّجَالِ بِالنِّسَاءِ، والمُتَشَبِّهَاتِ مِنَ النِّسَاءِ بِالرِّجَالِ». وَجَمِيعُ هٰذِهِ الألفَاظِ في الصحِيح، بَعْضُهَا في صحِيحَي البخاري ومسلم، وَبَعْضُها في أَحَدِهِمَا، وَإِنَّمَا قَصَدْتُ الاختِصَارَ بِالإِشارَةِ إِليهَا، وَسَأَذْكرُ مُعظَمَهَا في أَبوابها مِنْ هذا الكِتَابِ، إن شاءَ الله تعالى.

జక్‌వాన్, ఉసయ్యా తెగలను శపించు. వీరు దేవునికీ, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపారు." ఇవి మూడూ అరబ్బు తెగలు. దైవ ప్రవక్త (సల్లం) ఇంకా ఇలా అన్నారు: "దేవుడు యూదుల్ని శపించుగాక! వారు తమ ప్రవక్తల సమాధుల్ని ఆరాధనాలయాలుగా మార్చుకున్నారు." ఇంకా దైవప్రవక్త (సల్లం) స్త్రీలను అనుకరించే పురుషుల్ని, పురుషుల్ని అనుకరించే స్త్రీలను కూడా శపించారు.

(పైన పేర్కొనబడిన) ఈ వాక్యాలన్నీ సహీహ్ హదీసుల్లోనివే. వాటిలో కొన్ని సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం రెండిట్లోనూ ఉన్నాయి. మరి కొన్ని ఆ రెండిట్లో ఏదో ఒకదానిలో ఉంటాయి. వాటిని సూచించటంలో నేను సంక్షిప్త పద్ధతిని అవలంబించాను. అయితే వాటిలోని చాలా హదీసుల్ని నేను ఈ గ్రంథంలోని విభిన్న అధ్యాయాల్లో ప్రస్తావిస్తాను. ఇన్షా అల్లాహ్!

ముఖ్యాంశాలు

ఇమామ్ నవవీ (రహ్మాహ్) పేర్కొన్న హదీసులు మరియు ఖుర్‌ఆన్ సూక్తుల ద్వారా బోధపడేదేమిటంటే, దుర్మార్గులపై, అబద్ధాలకోరులపై, బంధువిచ్ఛిత్తికి పాల్పడే మొదలగు వారిపై దేవుని శాపం పడాలని శపించవచ్చుగాని ఎవరో ఒకరి పేరు పెట్టి మరీ శాపనార్థాలు పెట్టడం ధర్మసమ్మతం కాదు. అతను పైకి దుర్మార్గుడిగా, అబద్ధాలకోరుగా, బంధువిచ్ఛిన్నకారిగా కనిపించినా సరే. ఎందుకంటే ఆ శపించబడేవాడు ఒకవేళ తన వల్ల జరిగిన పాపానికి పశ్చాత్తాపం చెంది క్షమాభిక్ష వేడుకుంటే అతను దేవుని దృష్టిలో పాపాత్ముడిగా పరిగణించబడడు. అలాంటప్పుడు అతన్ని శపించటం కూడా సమంజసం కాదు. అందుకని పాపాత్ముడైన ఏ ముస్లింనూ- అతను ఎంత పెద్ద పాపాత్ముడయినా, అలాగే అతను బ్రతికి ఉన్నా లేక మరణించినా సరే- శపించటం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే మరణానికి ముందు అతను స్వచ్ఛమైన తౌబా చేసుకొని ఉంటే దేవుడు అతన్ని క్షమించి ఉండవచ్చు కదా. అందుకని ప్రత్యేకంగా ఒకరి పేరు తీసుకొని శాపనార్థాలు పెట్టకుండా అబద్ధాలకోరుల మీద, దుర్మార్గుల మీద, ఫలానా వారి మీద దేవుని శాపం పడుగాక అని మాత్రమే అనాలి.

266వ అధ్యాయం

٢٦٦ - بَابُ تَحْرِيمِ سَبِّ الْمُسْلِمِ بِغَيْرِ حَقٍّ

అన్యాయంగా ముస్లింని దూషించటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالَى: ﴿وَالَّذِينَ يُؤْذُونَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا مُبِينًا﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు, ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే."

(అల్ అహ్‌జాబ్: 58)

١٥٦١ - وعَنِ ابنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «سِبَابُ الْمُسْلِمِ فُسُوقٌ، وَقِتَالُهُ كُفْرٌ» متفقٌ عليه.

1561. హాజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ముస్లింని దూషించటం పాపం (దైవాజ్ఞను ఉల్లంఘించటం). అతన్ని హత్య చేయటం ధర్మతిరస్కారం (కుఫ్ర్).

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక విశ్వాసిని హత్య చేయటం పాపం రీత్యా, విశ్వాసి గౌరవోన్నతుల రీత్యా ధర్మాన్ని ధిక్కరించటంతో సమానం. అందుకే ఈ హదీసులో విశ్వాసి హత్యను కుఫ్ర్ (ధర్మతిరస్కారం)గా పేర్కొనటం జరిగింది. దీనిద్వారా ఆ పాపం ఎంత ఘోరమైనదో బోధపడుతోంది. కొంతమంది హదీసులోని పదం 'ఖితాల్'కు గొడవ పెట్టుకోవటం, పోట్లాట చేయటం అనే అర్థాలు తీసుకున్నారు. ఏమైనప్పటికీ ఈ హదీసులో ముస్లింని దూషించటం, లేక అతన్ని హత్యచేయటం లేక అతనితో పోట్లాడటం- మొదలగునవన్నీ వారించబడ్డాయి.

١٥٦٢ - وعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يقولُ: «لَا يَرْمِي

1562. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ జర్ర్ (రజి) తెలియజేశారు:

رَجُلٌ رَجُلاً بِالفِسْقِ أَوِ الكُفْرِ، إِلَّا ارتَدَّت عَلَيْهِ، إِنْ لَمْ يَكُن صَاحِبُهُ كذلِكَ» رواهُ البخاريُّ.

ఎవరూ ఎవరినీ పాపాత్ముడనీ లేక ధర్మ తిరస్కారి (కాఫిర్) అని నిందించరాదు. ఎందుకంటే ఎదుటి వ్యక్తి అలాంటి వాడు కాని పక్షంలో ఆ నింద తన వైపుకే తిరిగి వస్తుంది. *(బుఖారీ)*

(సహీహ్ ముస్లింలోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావమేమిటంటే ఎవడైనా ఒక ముస్లింని ఉద్దేశ్యించి అతను పాపాత్ముడనో లేక ధర్మ తిరస్కారి అనో అన్నాడనుకోండి. ఆ ముస్లిం అలాంటి వాడు కానిపక్షంలో దేవుని దృష్టిలో తనే పాపాత్ముడిగా లేక ధర్మతిరస్కారిగా పరిగణించబడతాడు. అందుకని ఇలాంటి నిందారోపణల జోలికిపోరాదు.

١٥٦٣ ـ وعنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «المُتَسَابَّانِ مَا قَالا فَعَلَى البَادِئِ مِنْهُمَا حتَّى يَعْتَدِيَ المَظْلُومُ» رواه مسلم.

1563. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పరస్పరం తిట్టుకునే ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ఏమేమి అనుకుంటారో దాని పాప మంతా మొదటగా తిట్లు మొదలు పెట్టినవాని మీదే పడుతుంది- పీడితుడు హద్దుమీరి ప్రవర్తించనంత వరకు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక ముస్లిం మరో ముస్లింని తిట్టి అనరాని మాటలన్నాడనుకోండి. దానికి సమాధానంగా రెండో వ్యక్తి కూడా అతన్ని తిట్టి అతనన్నట్టుగానే అన్నాడు. అంతకు మించి ఏమీ అనలేదు. అలాంటప్పుడు ఆ తిట్లపాపమంతా మొదటగా తిట్లు మొదలుపెట్టిన వానిమీదనే పడుతుంది. అయితే పీడితుడు (రెండో వ్యక్తి) గనక ప్రతీకారం చేయటంలో మితిమీరి ప్రవర్తిస్తే మాత్రం దాని ప్రకారం అతను కూడా పాపాత్ముడిగా పరిగణించబడతాడు. దీనిద్వారా బోధపడేదేమిటంటే బాధపెట్టినవారికి ప్రతీకారం చేయటం ధర్మసమ్మతమే కాని సాధారణంగా మనిషి ప్రతీకారం చేయటంలో హద్దుమీరిపోయి తానే దౌర్జన్యపరుడిగా మారతాడు. అందుకని ఉత్తమమైన పద్ధతి ఏమిటంటే మనిషి ప్రతీకారం చేసేబదులు వీలైనంతవరకు సహనం వహించి మన్నింపుల ధోరణిని అనుసరించాలి.

١٥٦٤ ـ وعنهُ قَالَ: أُتِيَ النَّبيُّ ﷺ برجُلٍ قَدْ شَرِبَ قَالَ: «اضربُوهُ» قَالَ أَبو هُرَيْرَةَ: فَمِنَّا الضَّاربُ بيدِهِ، والضَّاربُ بنَعْلِه، والضَّاربُ بثوبِهِ. فَلَمَّا انصَرَفَ، قَالَ بعضُ القَوم: أَخزاكَ اللهُ، قَالَ: «لَا تَقُولُوا هذا، لا تعِينُوا عليْهِ الشَّيطَانَ» رواهُ البخاريُّ.

1564. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవ ప్రవక్త (సల్లం) సన్నిధిలో ఒక తాగు బోతుని ప్రవేశపెట్టడం జరిగింది. ఆయన అతన్ని కొట్టమని ఆజ్ఞాపిం చారు.

(అబూహురైరా (రజి) ఇలా అంటు న్నారు: దైవప్రవక్త ఆజ్ఞాపించగానే) మాలో కొందరు చేతులతో, కొందరు చెప్పులతో, కొందరు బట్టలతో అతన్ని చితకబాదారు. ఆ వ్యక్తి (దెబ్బలు తిని) తిరిగి వెళ్తుంటే ఎవరో, 'దేవుడు నిన్ను అవమానం పాలు చేయుగాక!' అని అతనికి శాపనార్థం పెట్టాడు. అది విని దైవప్రవక్త (సల్లం) "అలా అనకండి, ఇతనికి వ్యతిరేకంగా షైతాన్‌కు సహాయం చేయకండి" అని అన్నారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హుదూద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) పాపాత్మునికి శాపనార్థాలు పెడితే షైతాన్‌కు సహాయం చేసినట్లవుతుంది. ఎలాగంటే ముస్లింలను దేవుని దృష్టిలో అవమానితులుగా చేయటమే షైతాన్ అసలు ఉద్దేశ్యం. అలాంటప్పుడు ఒక ముస్లిం మరో ముస్లింను శాపనార్థాలు పెట్టడమో లేక అతను పరాభవించ బడాలనో శాపనార్థాలు పెట్టాడనుకోండి. అది షైతాన్ చేపట్టిన కార్యానికి సహాయం అందజేయ టమే అవుతుంది. అందుకని పాపాత్ములకు శాపనార్థాలు పెట్టకూడదు. వారికి సద్బుద్ధి రావాలని కోరుకోవాలి.

2) ఈ హదీసు ద్వారా తాగుబోతును చితకబాదటం జరిగిందని తెలుస్తోంది. ఇది తాగుడుకు శిక్ష నిర్ణయించబడక ముందు జరిగిన సంఘటన. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) తాగుబోతుకు నలభై కొరడా దెబ్బల శిక్ష విధించారు. కనుక ఉత్తమ విధానం ఏమిటంటే

తాగుడుకు విధించబడే శిక్షను ఒక మందలింపు చర్యగా కాకుండా ఒక దైవశిక్షగా భావించాలి. అది నలభై కొరడా దెబ్బలు. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కూడా తన హయాంలో తాగుబోతులకు ఈ శిక్షనే విధించేవారు. అయితే రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్ (రజి) గారి హయాంలో ప్రజల్లో తాగుడు వ్యసనం పెరిగిపోవటం మూలంగా ఆయన దైవప్రవక్త సహచరుల్ని సంప్రదించి నలభైకు బదులు ఎనభై కొరడా దెబ్బల శిక్ష విధించారు. పరిశోధకులయిన పండితులు దీని గురించి వ్యాఖ్యానిస్తూ అసలు శిక్ష నలభై కొరడా దెబ్బలేగాని మందలింపు దృష్టితో అందులో హెచ్చుతగ్గులు చేసే అధికారం సదరు ప్రజానాయకునికి, న్యాయమూర్తికి ఉంటుందని అన్నారు. హజ్రత్ ఉమర్ (రజి) తాగుడు శిక్షలో చేసిన మార్పు కూడా మందలింపు దృష్టితో చేసిన చర్యే. అంతేగాని దేవుడు నిర్ణయించిన హద్దులో హెచ్చుతగ్గులు చేసేహక్కు, అధికారం ఎవరికీ లేదు.

١٥٦٥ ـ وعَنْـهُ قَـالَ: سَمِعْـتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ قَذَفَ مَمْلُوكَهُ بِالزِّنى يُقامُ عَلَيْه الحَدُّ يَوْمَ القِيَامَةِ، إِلَّا أَنْ يَكُونَ كما قالَ» متفقٌ عليهِ.

1565. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) గారే తెలియ జేశారు: తన అధీనంలో ఉన్నవారిపై (దాసదాసీలపై) వ్యభిచార నింద మోపే వాడికి ప్రళయదినాన శిక్ష విధించబడు తుంది. అతని ఆరోపణలో నిజం ఉంటే మాత్రం శిక్షపడదు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని హుదూద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో యజమానులు తమ అధీనంలో ఉండేవారి మీద విపరీతమైన దౌర్జన్యాలు చేస్తారు. ప్రపంచంలో వారిని అడిగేవాడు, వారి దౌర్జన్యాలకు బలౌతున్న వారికి సహాయం చేసేవాడెవడూ ఉండడు. కాని ప్రళయదినాన దేవుడు నిష్పక్షపాతంగా న్యాయం చేస్తాడు. దుర్మార్గులైన యజమానుల అకృత్యాలకు బలవుతూ ఉండిన పీడిత వర్గానికి కూడా ఆ రోజున న్యాయం చేకూరుతుంది. అలాగే ప్రపంచంలో శిక్ష నుంచి తప్పించుకుంటున్న యజమానులు కూడా ఆ రోజు శిక్షననుభవిస్తారు. హదీసులో తమ అధీనంలో నున్నవారిపై వ్యభిచార నిందమోపేవారికి ప్రళయదినాన శిక్ష విధించబడుతుందని చెప్పటంలోని ఆంతర్యం అదే. అధికార గర్వంతో బానిసల మీద, తమ కింద పనిచేసేవారిమీద దుర్మార్గానికి ఒడిగట్టేవారిని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

267వ అధ్యాయం

٢٦٧ - بَابُ تَحْرِيمِ سَبِّ الأَمْوَاتِ بِغَيْرِ حَقٍّ وَمَصْلَحَةٍ شَرْعِيَّةٍ

చనిపోయినవారిని అన్యాయంగా, షరీఅత్ పరమైన అవసరమేదీ లేకుండా దూషించటం నిషిద్ధం

وَهُوَ التَّحْذِيرُ مِنَ الاقْتِداءِ بِهِ في بِدْعَتِهِ، وَفِسْقِهِ، وَنَحْوِ ذٰلِكَ؛ وَفِيهِ الآيَةُ وَالأَحَادِيثُ السَّابِقَةُ في البابِ قبلَهُ.

షరీఅత్‌పరమైన అవసరమంటే బిద్‌అతీల బిద్‌అత్‌ను, పాపాత్ముని పాపాన్ని, మొదలగు వారి చెడు విషయాలను అనుసరించకుండా ఇతర ప్రజలను కాపాడటం. ఈ విషయానికి మునుపటి అధ్యాయంలోని ఖుర్‌ఆన్ సూక్తులు, హదీసులు కూడా వర్తిస్తాయి.

ముఖ్యాంశాలు

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) చెప్పదలచుకున్నదేమిటంటే- మరణించిన వ్యక్తి గనక బిద్‌అత్‌లు సృష్టించినవాడు, దైవ అవిధేయతకు పాల్పడినవాడయితే అతని చేష్టల దుష్ప్రభావం నుంచి కాపాడటానికి ప్రజలకు అతని గురించి తెలియజెప్పాలి. ఇది మృతుని గురించి చెడుగా చెప్పుకోవటం, దూషించటం క్రిందికి రాదు. పైగా అతని వాస్తవిక రూపాన్ని బయటపెట్టటంలో షరీఅత్‌పరమైన మేలు ఇమిడి ఉంది కనుక ఇలా చేయటంలో తప్పులేదు.

١٥٦٦ - وعن عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَاتَسُبُّوا الأَمْوَاتَ؛ فَإِنَّهُمْ قَد أَفضَوا إلى ما قَدَّمُوا» رواه البخاري.

1566. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మరణించినవారు తాము చేసుకున్న కర్మలకు చేరుకున్నారు. అందుకని వారిని దూషించకండి. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు భావం ఏమిటంటే చనిపోయినవారు తాము చేసుకున్న కర్మలను బట్టి శిక్షకో లేక బహుమానానికో అర్హులైపోతారు. అలాంటి వారి గురించి మనం చెడుగా చెప్పుకోవాల్సిన అవసరం ఉండదు. కనుక చనిపోయిన వారిని ఎవరినీ తిట్టకూడదు. ముఖ్యంగా ఒకరి పేరు తీసుకొని తిట్టడం ఇంకా దిగజారిన విషయం. ఒకవేళ పైన పేర్కొనబడిన అధ్యాయపు శీర్షికలో, దాని ముఖ్యాంశాల్లో చెప్పబడినట్లు షరీఅత్‌పరంగా అలాంటి అవసరం ఏదైనా ఏర్పడితే అప్పుడు చెప్పవచ్చు.

268వ అధ్యాయం

٢٦٨ ـ بَابُ النَّهْيِ عَنِ الإِيذَاءِ

ఇతరులను బాధ పెట్టరాదు

قَالَ اللهُ تَعَالى: ﴿ وَٱلَّذِينَ يُؤْذُونَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ بِغَيْرِ مَا ٱكْتَسَبُوا۟ فَقَدِ ٱحْتَمَلُوا۟ بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు, ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే."

(అహ్‌జాబ్:58)

١٥٦٧ ـ وعنْ عبدِ اللهِ بنِ عَمرِو بنِ العَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «المُسْلِمُ مَنْ سَلِمَ المُسْلِمُونَ مِنْ لِسَانِهِ وَيَدِهِ، وَالمُهَاجِرُ مَنْ هَجَرَ مَا نَهَى اللهُ عَنْهُ» متفقٌ عليه.

1567. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్(రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవడి నోటి మూలంగా, చేతుల మూలంగా ఇతర ముస్లింలు బాధపడకుండా ఉంటారో అతనే (నిజమైన) ముస్లిం. అలాగే దేవుడు వదలిపెట్ట మన్న వాటిని వదలిపెట్టేవాడే ముహాజిర్ (దైవమార్గంలో వలసపోయే వాడు. ముహాజిర్ అంటే వదలిపెట్టే వాడని నిఘంటువు అర్థం.)

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఈమాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైకి చెప్పుకోవటానికి షహాదత్ కలిమా (సాక్ష్యవచనం) పలికి ఒకే దేవుణ్ణి, ముహమ్మద్ దైవప్రవక్త అన్న విషయాన్ని అంగీకరించిన వారందరూ ముస్లింలే. అయితే వాస్తవానికి ముస్లిం అంటే అతని నీతినడవడికలు తన వాక్కర్మల ద్వారా ఇతరులకు బాధకలిగించనంత గొప్పవిగా ఉండాలి. అదే విధంగా సాధారణంగా దైవం కోసం తన స్వదేశాన్ని, ఆత్మీయుల్ని, బంధు

మిత్రుల్ని వదలిపెట్టి ధర్మాన్ని సులభంగా ఆచరించటానికి అనువున్న ప్రదేశానికి తరలి వెళ్ళేవాణ్ణి 'ముహాజిర్' అని అంటారు. కాని వాస్తవానికి దైవాజ్ఞమేరకు పాపకార్యాలను వదలిపెట్టేవాడు కూడా ముహాజిర్‌గానే పరిగణించబడతాడు. ఎందుకంటే హిజ్రత్‌కు అసలు అర్థం 'వదలిపెట్టటమని'. అది స్వదేశాన్ని వదలిపెట్టటమయినా కావచ్చు, లేక పాపకార్యాలను వదలిపెట్టటమయినా కావచ్చు.

١٥٦٨ ـ وعنه قال: قال رَسُولُ اللهِ ﷺ: «مَنْ أَحَبَّ أَنْ يُزَحْزَحَ عَنِ النَّارِ، وَيُدْخَلَ الجَنَّةَ، فَلْتَأْتِهِ مَنِيَّتُهُ وَهُوَ يُؤْمِنُ بِاللهِ وَاليَوْمِ الآخِرِ، وَلْيَأْتِ إِلَى النَّاسِ الذي يُحِبُّ أَنْ يُؤْتى إِلَيْهِ» رواه مسلم. وَهُوَ بَعْضُ حَدِيثٍ طويلٍ سَبَقَ في بَابِ طَاعَةِ وُلَاةِ الأُمُورِ.

1568. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎవరయితే నరకాగ్ని నుండి రక్షించబడి స్వర్గానికి పంపబడాలను కుంటున్నాడో అతనికి తాను దేవుణ్ణి, అంతిమ దినాన్ని విశ్వసిస్తూ ఉన్న తరుణంలో మరణం సంభవించాలి. ఇంకా అతను తన పట్ల ఉత్తమ వ్యవహారం జరగాలని కోరుకుంటున్నట్లుగానే ప్రజల పట్ల కూడా ఉత్తమంగా వ్యవహరిస్తూ ఉండాలి. *(ముస్లిం)*

ఇది ఇంతకుముందు 'అధికారుల పట్ల విధేయత' అనే అధ్యాయం క్రింద వచ్చిన సుదీర్ఘ హదీసులోని ఒక భాగం.

(సహీహ్ ముస్లింలోని ఇమారత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 6వ అధ్యాయంలోని 668వ హదీసు క్రింద ప్రస్తావనకు వచ్చింది. ఇందులో విశ్వాసం మీద నిలకడతనాన్ని, సదాచరణ విషయంలో శాశ్వతత్వాన్ని అలవర్చుకోవాలని తాకీదు చేయబడింది. మనిషికి మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలీదు. అందుకని మనిషికి విశ్వాసస్థితిలో మరణం సంభవించాలంటే దానికోసం అతను ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వాసం కోరే విషయాలనూ, సదాచరణనూ నిర్లక్ష్యం చేయరాదు. దివ్యఖుర్‌ఆన్‌లో ఒకచోట, "మీరు ముస్లింలుగా ఉన్న స్థితిలోనే మరణించాలి" అని ఉంది (ఆలి ఇమ్రాన్:102). ఈ హదీసు సరిగ్గా ఆ భావానికే అద్దం పడుతోంది.

2) ఒక ముస్లిం, ప్రజలు తన పట్ల ఉత్తమంగా వ్యవహరించాలని కోరుకునేటట్లుగానే తాను కూడా ప్రతి ఒక్కరి పట్ల మంచిగా మెలగాలి.

269వ అధ్యాయం

٢٦٩ - بَابُ النَّهْيِ عَنِ التَّبَاغُضِ وَالتَّقَاطُعِ وَالتَّدَابُرِ

పరస్పరం పగతో, సంబంధాలు త్రెంచుకొని ఎడమొహం పెడమొహంతో ఉండరాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّمَا ٱلْمُؤْمِنُونَ إِخْوَةٌ﴾ [الحجرات: ١٠]. وقالَ تعالى: ﴿أَذِلَّةٍ عَلَى ٱلْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى ٱلْكَٰفِرِينَ﴾ [المائدة: ٥٤]. وقالَ تعالى: ﴿مُّحَمَّدٌ رَّسُولُ ٱللَّهِ وَٱلَّذِينَ مَعَهُۥٓ أَشِدَّآءُ عَلَى ٱلْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ﴾ [الفتح: ٢٩].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు."
(అల్‌హుజురాత్:10)

"వారు విశ్వాసుల పట్ల మృదువుగానూ, అవిశ్వాసుల పట్ల కఠినంగానూ ప్రవర్తిస్తారు."
(మాయిదా:54)

"ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. ఆయన వెంట ఉన్నవారు, అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ, పరస్పరం కరుణామయులుగానూ ఉంటారు."
(అల్‌ఫత్‌హ్:29)

١٥٦٩ - وعنْ أَنسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «لَا تَبَاغَضُوا، وَلَا تَحَاسَدُوا، وَلَا تَدَابَرُوا، وَلَا تَقَاطَعُوا، وَكُونُوا عِبَادَ اللهِ إخواناً، وَلَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاه فَوقَ ثَلاثٍ» متفقٌ عليه.

1569. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: పరస్పరం పగ బట్టకండి. అసూయ చెందకండి. ఎడ మొహం పెడమొహంతో ఉండకండి. సంబంధాలు త్రెంచుకోకండి. దైవ దాసులారా! పరస్పరం అన్నదమ్ములుగా ఉండండి. ఒక ముస్లిం తోటి (ముస్లిం) సోదరునితో మూడ్రోజులకు మించి మాట్లాడకుండా ఉండరాదు.
(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరస్పరం పగబట్టకండి అంటే హృదయాల్లో ప్రతీకార, విరోధ భావాలను పెంచే మాటలకు, పనులకు దూరంగా ఉండండి అని అర్థం. అసూయ చెందకండి అంటే ఒక ముస్లింకు ఏదయినా వరంగాని లేక హోదా అంతస్తులుగాని లభిస్తే అవి క్షీణించిపోవాలని కోరుకోకండి అని అర్థం. ఎడమొహం పెడమొహంతో ఉండకండి అంటే పరస్పరం ఎదురుపడినప్పుడు కనీసం సలాం అయినా చేసుకోకుండా మొహం తిప్పుకొని వెళ్లిపోకండి అని అర్థం. వీటివల్ల మనుషుల్లో అంతరాల అగాధాలు పెరిగిపోతాయి. సామాజిక జీవితం చిన్నాభిన్నమైపోతుంది. కనుక మనుషులు మూడ్రోజులకు మించి తెగతెంపులు చేసుకొని మాట్లాడకుండా ఉండటం ధర్మసమ్మతం కాదు.

١٥٧٠ ـ وعنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قالَ: «تُفْتَحُ أَبْوَابُ الجَنَّةِ يَوْمَ الاثنَيْنِ وَيَوْمَ الخَمِيسِ، فَيُغْفَرُ لِكُلِّ عَبدٍ لَا يُشْرِكُ بِاللهِ شَيئاً، إِلَّا رَجُلاً كَانَتْ بَيْنَهُ وَبَيْنَ أَخِيهِ شَحْنَاءُ فيقالُ: أَنظِرُوا هٰذَيْنِ حَتَّى يَصطَلِحَا! أَنظِرُوا هٰذَيْنِ حَتَّى يَصطَلِحَا!» رواه مسلم. وفي روايةٍ له: «تُعْرَضُ الأَعْمَالُ في كُلِّ يَومِ خَمِيسٍ وَاثنَيْنِ» وَذَكَرَ نحْوَهُ.

1570. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సోమ, గురు వారాల్లో స్వర్గద్వారాలు తెరువబడ తాయి. ఆ రోజు అల్లాహ్‌తోపాటు సహవర్తుల్ని నిలబెట్టని ప్రతి ఒక్కరి పాపాలూ మన్నించబడతాయి. కాని తనకూ తన తోటి (ముస్లిం) సోదరునికి మధ్య శత్రుత్వమున్నవాని పాపాలు మాత్రం మన్నించబడవు. వారి గురించి "వీరిద్దరూ తమ సంబంధాలు మెరుగు పరచుకునేదాకా గడువు ఇవ్వండి! వీరిద్దరూ తమ సంబంధాలు మెరుగు పరచుకునేదాకా గడువు ఇవ్వండి" అని అనటం జరుగుతుంది. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "ప్రతి సోమ గురువారాల్లో కర్మలు ప్రవేశపెట్ట బడతాయి" అని ఉంది. ఆ తర్వాతి హదీసు అంతా యథాతథంగానే ఉంది.

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరస్పరం శత్రుత్వం, విద్వేష వైషమ్యాలు కలిగి ఉండటం స్వర్గ అనర్హతకు కారణభూత మవుతుందని ఈ హదీసు హెచ్చరిస్తోంది.

270వ అధ్యాయం

٢٧٠ - بَابُ تَحْرِيْمِ الْحَسَدِ وَهُوَ تَمَنِّيْ زَوَالِ النِّعْمَةِ عَنْ صَاحِبِهَا: سَوَاءٌ كَانَتْ نِعْمَةَ دِيْنٍ أَوْ دُنْيَا

అసూయ చెందటం నిషిద్ధం, అసూయ అంటే ఇతరుల అనుగ్రహాలు తొలగిపోవాలని కోరుకోవటం- ఆ అనుగ్రహం ధార్మికమైనదైనా లేక ప్రాపంచికమైనదైనా సరే

قَالَ اللهُ تعالى: ﴿ أَمْ يَحْسُدُونَ ٱلنَّاسَ عَلَىٰ مَآ ءَاتَىٰهُمُ ٱللَّهُ مِن فَضْلِهِۦ ﴾ [النساء: ٥٤].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా అంటున్నాడు: "ఇతరులను చూసి వారు అసూయ పడటానికి కారణం అల్లాహ్ వారికి తన అనుగ్రహాన్ని ప్రసాదించాడనా?" (నిసా:54)

وَفِيهِ حَدِيثُ أَنَسٍ السَّابِقُ فِي البَاب قَبْلَهُ.

గత అధ్యాయంలో ప్రస్తావించబడిన అనస్(రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. (మరొక హదీసును కూడా పరిశీలించండి)

١٥٧١ - وعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالحَسَدَ؛ فَإِنَّ الحَسَدَ يَأْكُلُ الحَسَنَاتِ كَمَا تَأْكُلُ النَّارُ الحَطَبَ، أَوْ قَالَ: العُشْبَ» رواه أبو داود.

1571. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: అసూయకు దూరంగా ఉండండి. అగ్ని కట్టెల్ని కాల్చి నట్లు అది సత్కర్మల్ని తినేస్తుంది. లేక ఆయన 'ఎండుగడ్డిని కాల్చేసినట్టు' అని అనుంటారు. (అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇతరుల బాగును చూసి అసూయ చెందటం మహాపాతకం. అగ్ని కట్టెల్ని, ఎండు గడ్డిని కాల్చేసినట్టు అది చాలా వేగంగా సత్కార్యాలను భస్మీపటలం చేసేస్తుంది.

271వ అధ్యాయం

٢٧١ - بَابُ النَّهْيِ عَنِ التَّجَسُّسِ وَالتَّسَمُّعِ لِكَلَامِ مَنْ يَكْرَهُ اسْتِمَاعَهُ

ఇతరుల తప్పు లెన్నటం, ఇతరులకు ఇష్టం లేకపోయినా వారి మాటల్ని వినటానికి ప్రయత్నించటం చేయరాదు

قَالَ اللهُ تَعَالى: ﴿وَلَا تَجَسَّسُوا﴾ [الحجرات: ١٢] وقَالَ تَعَالى: ﴿وَالَّذِينَ يُؤْذُونَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا مُبِينًا﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు ఇతరుల రహస్యాలను దేవులాడకండి." *(హుజురాత్:12)*

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే." *(అహ్‌జాబ్:58)*

١٥٧٢ - وعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالظَّنَّ، فَإِنَّ الظَّنَّ أَكْذَبُ الحَدِيثِ، وَلَا تَحَسَّسُوا، وَلَا تَجَسَّسُوا وَلَا تَنَافَسُوا، وَلَا تَحَاسَدُوا، وَلَا تَبَاغَضُوا، وَلَا تَدَابَرُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً كَمَا أَمَرَكُم. المُسْلِمُ أَخُو المُسْلِمِ، لَا يَظْلِمُهُ،

1572. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీరు దురనుమానాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే విషయాల్లో అత్యంత అబద్ధమైన విషయం దురనుమానం. ఇతరుల తప్పుల్ని ఎన్నకండి. కూపీలు తీయకండి. ఇతరుల హక్కుల్ని కబళించే ప్రయత్నంలో ఒండొకరిని మించి పోవటానికి ప్రయత్నించకండి. పరస్పరం అసూయ చెందకండి. ద్వేషించుకోకండి. ఎడమొహం పెడ మొహంతో ఉండకండి. దైవదాసు

وَلَا يَخْذُلُهُ وَلَا يَحْقِرُهُ، التَّقْوَى هٰهُنَا، التَّقْوَى هٰهُنَا» وَيُشِيرُ إلى صَدْرِه «بِحَسْبِ امْرِئٍ مِنَ الشَّرِّ أَنْ يَحْقِرَ أَخَاهُ الْمُسْلِمَ، كُلُّ الْمُسْلِمِ عَلى الْمُسْلِمِ حَرَامٌ: دَمُهُ، وَعِرْضُهُ، وَمَالُهُ، إِنَّ اللهَ لَا يَنْظُرُ إلى أَجْسَادِكُم، وَلَا إِلَى صُوَرِكُمْ، وَلٰكِنْ يَنْظُرُ إلى قُلُوبِكُم وأَعْمَالِكُمْ». وفي روايةٍ: «لَا تَحَاسَدُوا، وَلَا تَبَاغَضُوا، وَلَا تَجَسَّسُوا، وَلَا تَحَسَّسُوا وَلَا تَنَاجَشُوا وكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً». وفي روايةٍ: «لا تَقَاطَعُوا، وَلَاتَدَابَرُوا، وَلَا تَبَاغَضُوا وَلَا تَحَاسَدُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً». وفي روايةٍ: «لَاتَهَاجَرُوا وَلَا يَبِعْ بَعْضُكُم عَلى بَيعِ بَعْضٍ». رواه مسلم بكلِّ هذه الروايات، وروى البخاريُّ أكثَرَها.

లారా! దేవుడు ఆదేశించినట్టు మీరు పరస్పరం అన్నదమ్ముల్లా ఉండండి. ముస్లిం ముస్లింకు సోదరుడు. తను అతనిమీద దౌర్జన్యం చేయరాదు. అతన్ని నిస్సహాయునిగా వదలిపెట్టరాదు. అతన్ని అల్పునిగా భావించరాదు. తఖ్వా (దైవభీతి) అనేది ఇక్కడుంటుంది. తఖ్వా అనేది ఇక్కడుంటుంది. ఈ మాట ఆయన తన ఛాతీ వైపు సైగ చేస్తూ చెప్పారు.

ఒక మనిషి తన తోటి ముస్లిం సోదరుణ్ణి చులకనగా చూడటం చాలు అతను చెడ్డవాడని చెప్పటానికి. ఒక ముస్లిం కొరకు తోటి ముస్లిం ధనమాన ప్రాణాలు నిషిద్ధం. దేవుడు మీ శరీరాలను, మీ ముఖాలను చూడడు. ఆయన కేవలం మీ హృదయాల్ని, మీ ఆచరణల్ని మాత్రమే చూస్తాడు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "ఒకరి మీద ఒకరు అసూయ చెందకండి. పగ పెంచుకోకండి. కూపీలు తీయకండి. ఇతరుల తప్పుల్ని దేవులాడకండి. ఇతరుల్ని మోసగించే ఉద్దేశ్యంతో బేరం మీద బేరం చెప్పకండి. దైవదాసులారా! పరస్పరం అన్నదమ్ముల్లా బతకండి.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: పరస్పరం పలకరింపులు మానుకోకండి.

ఒకరు బేరమాడుతున్నప్పుడు అతనికి వ్యతిరేకంగా బేరమాడకండి. ఈ ఉల్లేఖనాలన్నీ ఇమామ్ ముస్లిం వివరించినవి. వీటిలో ఎన్నో ఉల్లేఖనాల్ని ఇమామ్ బుఖారీ కూడా పేర్కొన్నారు.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో చేయబడిన బోధనల మొదటి ఉద్దేశ్యం, ముస్లింల మానమర్యాదలను రక్షించటం. అనవసరంగా దురనుమానాలకు లోనవటం, తప్పులెన్నటం ఒక ముస్లిం మానమర్యాదలకు విరుద్ధం. అందుకని వాటి నుంచి వారించటం జరిగింది. పోతే రెండో ఉద్దేశ్యం; ఇస్లామీయ సౌభ్రాతృత్వాన్ని రక్షించటం. అందుకే ముస్లిం మీద దౌర్జన్యం చేయటాన్ని, అతన్ని నిస్సహాయునిగా వదలిపెట్టటాన్ని, చులకనగా చూడటాన్ని, అతని మీద గర్వాన్ని ప్రదర్శించటాన్ని వారించటం జరిగింది. ఒక ముస్లిం ధనమాన ప్రాణాలను ఇతరముస్లిం కొరకు నిషేధించటం జరిగింది. ఇతరుల్ని మోసపుచ్చే ఉద్దేశ్యంతో వస్తువుల ధరల్ని ఎక్కువ పలికించటం వల్ల, ఒకరి బేరానికి వ్యతిరేకంగా బేరమాడటం వల్ల ప్రజల్లో పరస్పర విద్వేషవైషమ్యాలు రగులుకుంటాయి. అందుకని వాటి నుండి కూడా వారించటం జరిగింది.

١٥٧٣ - وَعَنْ مُعَاوِيَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّكَ إِنِ اتَّبَعْتَ عَوْرَاتِ الْمُسْلِمِينَ أَفْسَدْتَهُمْ، أَوْ كِدْتَ أَنْ تُفْسِدَهُم» حديثٌ صحيحٌ. رواه أبو داودَ بإسنادٍ صحيحٍ.

1573. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ముఆవియా (రజి) తెలియజేశారు: నువ్వు గనక ముస్లింల లోపాలను ఎన్నటానికి ప్రయత్నిస్తే నువ్వే వారిని పాడుచేస్తావు. లేదా త్వరలోనే నువ్వు వారిని పాడు చేస్తావు. (ఇది సహీహ్ కోవకు చెందిన హదీసు. అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి ఇతరుల లోపాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తే అది చూసి ఇతరులు

కూడా అదేపని మొదలెడతారు. దానివల్ల సమాజంలో ఎంతటి కల్లోలం వ్యాపిస్తుందో వివరించ నక్కర్లేదు. అందుకే షరీఅత్ ఇతరుల తప్పుల వెంట పడవద్దని చెబుతోంది.

١٥٧٤ ـ وعَنِ ابْنِ مسعودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ أُتِيَ بِرَجُلٍ فَقِيلَ لَهُ: هٰذَا فُلانٌ تَقْطُرُ لِحْيَتُهُ خَمراً، فَقَالَ: إِنَّا قَدْ نُهِينَا عَنِ التَّجَسُّسِ، وَلٰكِنْ إِن يَظْهَرْ لَنَا شَيْءٌ، نَأْخُذْ بِهِ. حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ. رواه أَبو داودَ بِإِسنادٍ عَلى شَرْطِ البخاريِّ ومسلمٍ.

1574. హజ్రత్ అబూ మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం ఆయన దగ్గరికి ఒక మనిషిని తీసుకురావటం జరిగింది. అతని గడ్డం నుంచి మద్యం చుక్కలు పడుతున్నాయని కూడా ఆయనతో చెప్పటం జరిగింది. అప్పుడాయన ఇలా అన్నారు: ఇతరుల తప్పుల వెంట పడకుండా మమ్మల్ని వారించటం జరిగింది. ఒకవేళ ఏదయినా తప్పు మన ముందుకు వస్తే అప్పుడు మనం దానిమూలంగా వారిని పట్టుకోవచ్చు.

ఈ హదీసు హసన్ సహీహ్ కోవలకు చెందినది. దీనిని అబూదావూద్ బుఖారీ ముస్లింల నియమాలకు అనుగుణంగా ఉన్న ఒక 'సనదు' ఆధారంగా వెలికితీశారు.

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసులో ఇస్లాం ఆదేశిస్తున్న ఒక పనిని దైవప్రవక్త సహచరులు ఆచరించిన తీరు వివరించబడింది. ఆయన సహచరులు ఇస్లామీయ విధి నిషేధాలను తు.చ. తప్పకుండా పాటించేవారు.

2) నిందితుల్ని కేవలం అనుమానం మీద శిక్షించటం, మందలించటం చేయకూడదు. శిక్ష విధించటం కోసం సరైన ఆధారాలు కావాలి.

272వ అధ్యాయం

٢٧٢ - بَابُ النَّهْيِ عَنْ سُوءِ الظَّنِّ بِالْمُسْلِمِينَ مِنْ غَيْرِ ضَرُورَةٍ

అనవసరంగా ముస్లింల గురించి దురనుమానాలు పెట్టుకోరాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱجْتَنِبُواْ كَثِيرًا مِّنَ ٱلظَّنِّ إِنَّ بَعْضَ ٱلظَّنِّ إِثْمٌ﴾ [الحجرات: ١٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విశ్వాసులారా! అతిగా అనుమానించటం మానివేయండి. కొన్ని అనుమానాలు పాపాలు అవుతాయి." *(హుజురాత్:12)*

١٥٧٥- وعنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالظَّنَّ؛ فَإِنَّ الظَّنَّ أَكْذَبُ الحَدِيثِ» متفقٌ عليه.

1575. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మాటల్లోకెల్లా అత్యంత అబద్ధమైన మాట దురనుమానం. కనుక దురనుమానాలకు దూరంగా ఉండండి.

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసు గత అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో కూడా దురనుమానాల గురించి హెచ్చరించటం జరిగింది. ముఖ్యంగా సజ్జనుల, సంస్కారవంతుల విషయంలో దురనుమానాలు పెట్టుకోరాదని తాకీదు చేయబడింది. ఎందుకంటే దురనుమానమనేది ఒక దారుణమైన అబద్ధం లాంటిది. షరీఅత్‌పరమైన ఆదేశాలు, శిక్షలు నమ్మకం మీదనే ఆధారపడతాయి, కేవలం ఊహలు, అనుమానాల మీద కాదు.

2) ఒక ముస్లింకు సంబంధించి స్పష్టమైన ఆధారమేదీ లేనప్పుడు సాధారణ పరిస్థితుల్లో అతని గురించి సదభిప్రాయంతోనే ఉండాలి.

273వ అధ్యాయం

٢٧٣ - بَابُ تَحْرِيمِ احْتِقَارِ الْمُسْلِمِينَ

ముస్లింలను చులకనగా చూడటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا يَسْخَرْ قَوْمٌ مِّن قَوْمٍ عَسَىٰٓ أَن يَكُونُوا۟ خَيْرًا مِّنْهُمْ وَلَا نِسَآءٌ مِّن نِّسَآءٍ عَسَىٰٓ أَن يَكُنَّ خَيْرًا مِّنْهُنَّ ۖ وَلَا تَلْمِزُوٓا۟ أَنفُسَكُمْ وَلَا تَنَابَزُوا۟ بِٱلْأَلْقَٰبِ ۖ بِئْسَ ٱلِٱسْمُ ٱلْفُسُوقُ بَعْدَ ٱلْإِيمَٰنِ ۚ وَمَن لَّمْ يَتُبْ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ﴾ [الحجرات: ١١]. وقالَ تَعالى: ﴿وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةٍ﴾ [الهمزة: ١].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వాసులారా! పురుషులు ఇతర పురుషులను ఎగతాళి చేయకూడదు. వీరికంటే వారే శ్రేష్ఠులై ఉండవచ్చు. అలాగే స్త్రీలు ఇతర స్త్రీలను ఎగతాళి చేయకూడదు. వీరికంటే వారే శ్రేష్ఠ రాండ్రయి ఉండవచ్చు. ఒకరినొకరు ఎత్తి పొడుచుకోకండి. ఒకరినొకరు చెడ్డ పేర్లతో పిలుచుకోకండి. విశ్వసించిన తర్వాత చెడ్డ తనంలో పేరు సంపాదించటం చాలా నీచమైన విషయం. ఈ వైఖరిని మానుకోనివారే దుర్మార్గులు." *(హుజురాత్: 11)*

"ప్రజలను దెప్పిపొడవటంలో, పరోక్షంగా వారి లోపాలను ఎంచటంలో ఆసక్తి కనబరిచేవాడు సర్వనాశనమయి పోతాడు."

(అల్ హుమజహ్:1)

١٥٧٦ - وعنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «بِحَسْبِ امْرِئٍ مِنَ الشَّرِّ أَنْ يَحقِرَ أَخَاهُ الْمُسْلِمَ». رواه مسلم، وقد سبق قريباً بطوله.

1576. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తోటి ముస్లిం సోదరుణ్ణి చులకనగా చూడటం చాలు అతను చెడ్డవాడు అని చెప్పటానికి. (ముస్లిం- ఈ హదీసు సవివరంగా ఇంతకు కొద్దిముందే గడిచింది.)

١٥٧٧ - وعَن ابْنِ مسعُودٍ رَضِيَ اللهُ عَنْهُ عنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا يَدْخُلُ الجَنَّةَ

1577. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం

مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ كِبْرٍ، فَقَالَ رَجُلٌ: إِنَّ الرَّجُلَ يُحِبُّ أَنْ يَكُونَ ثَوْبُهُ حَسَناً، وَنَعْلُهُ حَسَنَةً، فقال: «إِنَّ اللهَ جَمِيلٌ يُحِبُّ الجَمَالَ، الكِبْرُ بَطَرُ الحَقِّ، وَغَمْطُ النَّاسِ» رواه مسلم. وَمَعْنَى «بطر الحَقِّ»: دَفْعُه، وَ«غَمْطُهُم»: احْتِقَارُهُمْ، وَقَدْ سَبَقَ بَيَانُهُ بِأَوْضَحَ مِنْ هٰذَا فِي بابِ الكِبرِ.

దైవప్రవక్త (సల్లం) (తన సహచరులకు హితోపదేశం చేస్తూ) "మనిషి మనసులో లేశమాత్రం గర్వమున్నా అతను స్వర్గంలోకి ప్రవేశించలేడు" అని అన్నారు. అది విని ఒక వ్యక్తి (సందేహపడుతూ) "మనిషి తన బట్టలూ, చెప్పులు నీటుగా ఉండాలని కోరుకుంటాడు (మరి ఇది కూడా గర్వమేనా దైవప్రవక్తా!)" అని అడిగాడు. అందుకాయన బదులిస్తూ, "దేవుడు సుందర స్వరూపుడు. సౌందర్యాన్ని ఇష్టపడతాడు. (గర్వం అంటే అది కాదు). వాస్తవానికి గర్వమంటే సత్యాన్ని త్రోసిపుచ్చటం, ప్రజల్ని నీచులుగా భావించటం" అని చెప్పారు. (ముస్లిం)

బత్‌రుల్ హఖ్ అంటే సత్యాన్ని తృణీకరించటం, "గమ్‌తుహుమ్" అంటే ప్రజల్ని చులకనగా చూడటం అని అర్థం. ఈ హదీసు గురించి ఇంతకు ముందు 'గర్వం' అనే అధ్యాయంలో మరింత వివరంగా చర్చించటం జరిగింది.

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'గర్వాహంకారాలను ప్రదర్శించటం నిషిద్ధం' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. (మొదటి భాగంలోని 612వ హదీసు చూడండి) గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) 'బత్‌రుల్ హఖ్' అనేమాటకు 'దఫ్‌వుల్ హఖ్' అని తర్జుమా చేశారు. దాని అర్థం సత్యాన్ని దాటవేయటం, మాటకు ఎదురుచెప్పటం. దీనికి కూడా సత్యానికి దూరంగా ఉండటం, దాన్ని తృణీకరించటం అనే భావమే వస్తుంది. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే కేవలం

మంచి దుస్తులు ధరించినంత మాత్రాన అది గర్వం అయిపోదు. చాలామంది దాన్నే గర్వంగా భావిస్తున్నారు. నిజానికి గర్వమంటే ఏమిటో పై హదీసులో సూచించటం జరిగింది.

١٥٧٨ ـ وعن جُنْدُبِ بْنِ عَبدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «قَالَ رَجُلٌ: وَاللهِ! لَا يَغْفِرُ اللهُ لِفُلَانٍ، فَقَالَ اللهُ عَزَّ وَجَلَّ: مَنْ ذَا الَّذِي يَتَأَلَّى عَلَيَّ أَنْ لَا أَغفِرَ لِفُلَانٍ! إِنِّي قَدْ غَفَرْتُ لَهُ، وَأَحْبَطْتُ عَمَلَكَ» رواه مسلم.

1578. హాజ్రత్ జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఒకవ్యక్తి "అల్లాహ్ సాక్షి! అల్లాహ్ ఫలానా వ్యక్తిని క్షమించడు" అని అంటే, దానికి దేవుడు "నేను ఫలానా వ్యక్తిని క్షమించనని ప్రమాణం చేయటానికి నువ్వెవరివి? నేను అతన్ని క్షమించి నీ కర్మల్ని నాశనం చేస్తాను జాగ్రత్త!" అని అంటాడు.

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొంతమంది తమ ఆరాధనను, ధర్మపరాయణతను తలచుకొని మిడిసిపాటుకు లోనై ఇతరుల విషయంలో దురనుమానాలకు లోనవుతుంటారు. ఫలానా వారిని దేవుడు ఎన్నటికీ క్షమించడని ఎంతో నమ్మకంగా చెబుతారు. ఈ ధోరణి దేవుని ఔన్నత్యం పట్ల అగౌరవాన్ని, మితిమీరిన స్వీయ సదభిప్రాయాన్ని సూచిస్తుంది. దీనిని దేవుడు ఇష్టపడడు. ఆయన తలచుకుంటే ఆ ఆరాధకుని, దైవభీతిపరుని కర్మలన్నింటినీ వ్యర్థం చేసేసి అతన్ని నరకంలో పడేయగలడు. అతనికి భిన్నంగా అతను ఎవరిగురించి అయితే దేవుడు క్షమించడని ఒట్టేశాడో అతన్ని మన్నించి స్వర్గానికి పంపగలడు. కనుక మనిషి తన ఆరాధనను చూసుకొని మిడిసిపాటుకులోనై ఇతరుల్ని అల్పులుగా భావించరాదు.

274వ అధ్యాయం

٢٧٤ - بَابُ النَّهْيِ عَنْ إِظْهَارِ الشَّمَاتَةِ بِالْمُسْلِمِ

ముస్లింకు బాధ కలిగిందని సంబరపడిపోవటం తగదు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ﴾ [الحجرات: ١٠]. وقَالَ تَعَالَى: ﴿إِنَّ الَّذِينَ يُحِبُّونَ أَن تَشِيعَ الْفَاحِشَةُ فِي الَّذِينَ آمَنُوا لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِي الدُّنْيَا وَالْآخِرَةِ﴾ [النور: ١٩].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు." *(హుజురాత్:10)*

"విశ్వాసుల్లో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యధాభరిత మైన శిక్షకు అర్హులు." *(నూర్: 19)*

١٥٧٩ - وعَنْ وَاثِلَةَ بْنِ الأَسْقَعِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تُظْهِرِ الشَّمَاتَةَ لأَخِيكَ، فَيَرْحَمَهُ اللهُ وَيَبْتَلِيَكَ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1579. హాజ్రత్ వాసిలా బిన్ అస్ఖా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నీ సోదరునికి బాధ కలిగిందని సంబరపడిపోకు. దేవుడు అతని మీద దయజూపి నిన్ను పరీక్షకు గురిచేయగలడు. *(తిర్మిజీ-హసన్)*

(సునన్ తిర్మిజీలోని సిఫతుల్ ఖియామా అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

నిజమైన విశ్వాసి తోటి విశ్వాసి బాధల్లో ఉంటే అతని బాధను తన బాధగా భావిస్తాడు. అతను సంతోషంగా ఉన్నప్పుడు అతని సంతోషంలో పాలుపంచుకుంటాడు. అంతేగాని ఇతరులు బాధల్లో ఉండటం చూసి తను సంతోషంతో కేరింతలు కొట్టడు. అది విశ్వాసి నైతికతకే విరుద్ధం. ఈ వైఖరిని దేవుడు చాలా అసహ్యించుకుంటాడు. అంతేకాదు ఆయన తలచుకుంటే ఆ ఆనందరాయుణ్ణి ఇహలోకంలోనే ఏదో ఒక కష్టానికి గురిచేసి తగిన శాస్తి చేయగలడు.

وفي الباب حديثُ أبي هريرةَ السابقُ في باب التَّجَسُّسِ: «كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ» الحديثَ.

ఇమామ్ నవవీ (రహ్మతుల్లై) ఇలా అంటున్నారు: ఇంతకుముందు 'గూఢచర్యం' అధ్యాయంలో వచ్చిన "ప్రతి ముస్లిం ఇతర ముస్లిం పాలిట నిషేధితుడు (గౌరవనీయుడు)" అన్న అబూహురైరా హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.

275వ అధ్యాయం

٢٧٥ - بَابُ تَحْرِيمِ الطَّعْنِ فِي الأَنْسَابِ الثَّابِتَةِ فِي ظَاهِرِ الشَّرْعِ

షరీఅత్ పరంగా రుజువైన వంశం గురించి దెప్పిపొడవటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالَى: ﴿ وَٱلَّذِينَ يُؤْذُونَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ بِغَيْرِ مَا ٱكْتَسَبُوا۟ فَقَدِ ٱحْتَمَلُوا۟ بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే." *(అహ్‌జాబ్: 58)*

١٥٨٠ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «اثْنَتَانِ فِي النَّاسِ هُمَا بِهِمْ كُفْرٌ: الطَّعْنُ فِي النَّسَبِ، وَالنِّيَاحَةُ عَلَى الْمَيِّتِ» رواه مسلم.

1580. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రజల్లో ఉండే రెండు విషయాలు అవిశ్వాసానికి (కుఫ్ర్‌కు) దారితీస్తాయి. 1) వంశం గురించి దెప్పిపొడవటం 2) చని పోయిన వారి మీద ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై రెండూ ఎంత పెద్ద పాపాలంటే మనిషి గనక ఉద్దేశ్యపూర్వకంగా వాటిని ధర్మ సమ్మతంగా భావించి చేస్తే అతను అవిశ్వాసి (కాఫిర్) అయిపోతాడు. ఒకవేళ మానవ సహజమైన దౌర్బల్యం మూలంగా ఆ తప్పులు జరిగిపోయినా అది ఘోరాతిఘోరంగానే పరిగణించ బడుతుంది. వంశం గురించి దెప్పిపొడవటమంటే ఒకర్ని పరాభవించే, అవమానించే ఉద్దేశ్యంతో అతన్ని పట్టుకొని "మీ నాన్న ఆ పని చేస్తాడు, మీ అమ్మ ఇలాంటిది లేక నువ్వు సాలెవాడివి, కమ్మరివి, రజకుడివి, చెప్పులు కుట్టేవాడివి" అని దెప్పిపొడవటం, వృత్తిపరంగా ఏదయినా వంశాన్ని లేక వ్యక్తిని చులకనగా భావించటం కూడా వంశం గురించి దెప్పిపొడవటం క్రిందికే వస్తుంది.

276వ అధ్యాయం

٢٧٦ - بَابُ النَّهْيِ عَنِ الْغِشِّ وَالْخِدَاعِ

నకిలీల తయారీ, మోసం చేయటం నిషిద్ధం

قالَ اللهُ تَعَالى: ﴿ وَٱلَّذِينَ يُؤْذُونَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ بِغَيْرِ مَا ٱكْتَسَبُوا۟ فَقَدِ ٱحْتَمَلُوا۟ بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు, ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే."

(అల్ అహ్‌జాబ్: 58)

١٥٨١ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ حَمَلَ عَلَيْنَا السِّلَاحَ فَلَيْسَ مِنَّا، وَمَنْ غَشَّنَا فَلَيْسَ مِنَّا» رواه مسلم. وفي رِوَايَةٍ لَهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ مَرَّ عَلَى صُبْرَةِ طَعَامٍ، فَأَدْخَلَ يَدَهُ فِيهَا، فَنَالَتْ أَصَابِعُهُ بَلَلًا، فَقَالَ: «مَا هٰذَا يَا صَاحِبَ الطَّعَامِ؟» قَالَ: أَصَابَتْهُ السَّمَاءُ يَا رَسُولَ اللهِ! قَالَ: «أَفَلَا جَعَلْتَه فَوْقَ الطَّعَامِ حَتَّى يَرَاهُ النَّاسُ! مَنْ غَشَّنَا فَلَيْسَ مِنَّا».

1581. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మా మీదకు ఆయుధం లేపేవాడు మా (ముస్లిం లలోని) వాడుకాదు. మమ్మల్ని మోసం చేసేవాడు మా(లోని) వాడుకాడు. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) (ఒకసారి) ఓ ధాన్యపు కుప్ప దగ్గర్నుంచి వెళ్తూ అందులో చెయ్యి ఉంచి చూశారు. వేళ్లకు తడిగా అనిపించింది. అప్పుడాయన "ఓ ధాన్యం మనిషీ! ఏమిటిది?" అని అడిగారు. అందుకతను, "వర్షానికి తడిసిపోయినై దైవప్రవక్తా!" అన్నాడు. అది విని ఆయన "మరయితే దాన్ని ప్రజలకు కనపడేలా పైన ఎందుకుంచలేదూ? (వినుం)

మమ్మల్ని మోసం చేసేవాడు మాలోని వాడుకాడు" అని హెచ్చరించారు.

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఆయుధాలు లేపటమంటే ముస్లిం సంఘానికి ఎదురు తిరగటం, వారి మీద తిరుగుబాటు చేయటం లేదా నిష్కారణంగా ముస్లిం మీద ఖడ్గం, తుపాకీ (రివాల్వర్) మొదలగు ఆయుధాలు సంధించి అతన్ని హత్యచేయటం అని అర్థం. దురదృష్టం కొద్దీ ఈ రోజుల్లో ఈ తరహా ఉగ్రవాదంతో సమాజం అట్టుడికిపోతోంది.

2) నకిలీలు తయారుచేయటం, మోసగించటం లాంటివి అనేక రకాలుగా జరుగుతాయి. వాటిలో ఒకటి ఆంతరంగికమైనది. ఉదా: అసత్యానికి సత్యం ముసుగు తొడిగించటం. రెండోది, భౌతికమైనది, బాహ్యపరమైనది. ఉదా: సరుకులో ఏదైనా లోపముంటే దాన్ని బహిర్గతం చేయకుండా అమ్మేయటం. తూకం ఎక్కువ రావాలన్న ఉద్దేశ్యంతో మంచి సరుకులో నాశిరకపు లేదా ఇతర వస్తువులేవయినా కలిపేయటం. ఇలాంటి ఉదాహరణలు మనం ఎన్నో పేర్కొనవచ్చు.

3) మా వాడు కాడు అంటే మా ముస్లింల విధానంపై లేడు. అతను అనుసరిస్తున్న ఈ వైఖరి విశ్వసనీయమైనది కాదు, విశ్వాసఘాతుకంతో కూడుకున్నది అని అర్థం. కనుక ప్రతి ముస్లిం అన్నిరకాల మోసపూరిత విధానాలకు దూరంగా ఉండాలన్నది ఈ హదీసు ఉద్దేశ్యం.

١٥٨٢ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ، قَالَ: «لَا تَنَاجَشُوا» متفقٌ عليه.

1582. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: కొనుగోలు చేయాలన్న ఉద్దేశ్యం లేక పోయినా (వస్తువు ధరపెంచే నెపంతో) ఎక్కువ ధరకు బేరమాడకండి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు కూడా వచ్చింది. ఒక మనిషి ఒక వస్తువును కొనుగోలు చేసే ఉద్దేశ్యం లేకపోయినా దాన్ని ఎక్కువ ధరకు బేరమాడతాడు. దానివల్ల అసలు కొనుగోలుదారుడు మోసపోతాడు. దాని వాస్తవ ధరకన్నా చాలా ఎక్కువ ధరకు దాన్ని కొనుగోలు చేయవలసి వస్తుంది. ఇదీ ఒక రకంగా మోసమే కనుక ముస్లింలు ఇందుకు దూరంగా ఉండాలి.

١٥٨٣ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ

1583. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)

عَنْهُمَا، أَنَّ النَّبِيَّ ﷺ نَهَى عَنِ النَّجْشِ. متفقٌ عليه.

'నజష్'ను (మోసపుచ్చే ఉద్దేశ్యంతో ధర ఎక్కువ పలికించటాన్ని) వారించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

١٥٨٤ ـ وَعَنْهُ قَالَ: ذَكَرَ رَجُلٌ لِرَسُولِ اللهِ ﷺ أَنَّهُ يُخْدَعُ فِي الْبُيُوعِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ بَايَعْتَ، فَقُلْ لَا خِلَابَةَ» متفقٌ عليه. «الخِلَابَةُ» بخاءٍ معجمةٍ مكسورة، وباءٍ موحدة: وهي الخَدِيعَةُ.

1584. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి)గారే చేసిన కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ తాను క్రయ విక్రయాల్లో ఎల్లప్పుడూ మోసపోతుంటానని చెప్పాడు. అందుకు దైవప్రవక్త (సల్లం) అతనికి "(ఇకముందు) నువ్వు లావాదేవీలు జరిపితే 'మోసం ఉండ కూడదు' అని చెప్పెయ్యి" అని ఉపదేశించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులోని 'మోసం ఉండకూడదు' అనే వాక్యం వినియోగదారుని ఎంపిక హక్కుని సూచిస్తోంది. అంటే సరుకులో ఏదయినా మోసం ఉందని తెలిస్తే కొనుగోలు దారునికి ఆ సరుకును వాపసు చేసే హక్కుంటుంది. అమ్మకం దారులు కూడా కొనుగోలుదారులకు చెందిన ఆ హక్కును గౌరవించాలి.

١٥٨٥ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ خَبَّبَ زَوْجَةَ امْرِئٍ، أَوْ مَمْلُوكَهُ، فَلَيْسَ مِنَّا» رواه أبو داود. «خبب» بخاءٍ معجمة، ثُمَّ باءٍ موحدة مكررة: أَيْ: أَفْسَدَه وَخَدَعَهُ.

1585. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకరి భార్యను లేక బానిసను మోసగించేవాడు మాలోని వాడు కాడు. (అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒకరి భార్యను లేక బానిసను తన భర్తకు లేదా యజమానికి వ్యతిరేకంగా పురికొల్పటం, వారి మధ్య అపార్థాలు సృష్టించి వారికి ఒండొకరి మీద ద్వేషం కలిగేలా చేయటం చాలా పెద్దపాపం. విశ్వాసి అనేవాడు ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పరచాలిగాని ఉన్న సంబంధాల్ని చెడగొట్టరాదు.

277వ అధ్యాయం

٢٧٧ - بَابُ تَحْرِيمِ الْغَدْرِ

వాగ్దాన ద్రోహం నిషిద్ధం

قالَ اللهُ تَعالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَوۡفُواْ بِٱلۡعُقُودِ﴾ [المائدة: ١]. وَقَالَ تَعالى: ﴿وَأَوۡفُواْ بِٱلۡعَهۡدِۖ إِنَّ ٱلۡعَهۡدَ كَانَ مَسۡـُٔولٗا﴾ [الإسراء: ٣٤].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వాసులారా! కట్టుబాట్లను పూర్తిగా పాటించండి." *(మాయిదా: 1)*

"చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. నిస్సందేహంగా వాగ్దానం విషయంలో మీరు సమాధానం చెప్పవలసి ఉంటుంది." *(ఇస్రా:34)*

ముఖ్యాంశాలు

వాగ్దానాలు రెండు రకాలు. ఒకరకం వాగ్దానం మానవులు పరస్పరం చేసుకునేది. రెండవది, మానవులు తాము అల్లాహ్ ఏకత్వాన్ని ఆయన ప్రభుత్వాన్ని అంగీకరించి, ఆయన ఆజ్ఞల్ని, ఆదేశాల్ని పాటిస్తామని ఆయనతో చేసిన వాగ్దానం. ఈ రెండు రకాల వాగ్దానాలను బాధ్యతతో నెరవేర్చటం చాలా అవసరం. లేదంటే రేపు ప్రళయ దినాన దాని గురించి నిలదీయటం జరుగుతుంది.

١٥٨٦ - وعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ العَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «أَرْبَعٌ مَنْ كُنَّ فيه، كَانَ مُنَافِقاً خَالِصاً، وَمَنْ كَانَتْ فيه خَصْلَةٌ مِنْهُنَّ، كَانَ فِيهِ خَصْلَةٌ منَ النِّفاقِ حَتَّى يَدَعَهَا: إِذَا اؤْتُمِنَ خَانَ، وَإِذا حَدَّثَ كَذَبَ، وَإِذا عَاهَدَ غَدَرَ، وَإِذا خَاصَمَ فَجَرَ» متفقٌ عليه.

1586. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాలుగు లక్షణాలున్న వ్యక్తి పచ్చి కపటిగా పరిగణించ బడతాడు. ఒకవేళ వాటిలో ఏ ఒక్క లక్షణం అతనిలో ఉన్నా దాన్ని వదలిపెట్టనంత వరకూ అతనిలో ఒక కపట లక్షణం ఉన్నట్లుగా భావింపబడుతుంది. (ఆ నాలుగు లక్షణాలు ఇవి:) 1) అతనికి ఏదైనా అప్పగిస్తే అందులో అతను ద్రోహానికి పాల్పడతాడు. 2) మాట్లాడితే

అబద్ధం చెబుతాడు. 3) వాగ్దానం చేసి ఆ తర్వాత మోసం చేస్తాడు. 4) ఎవరితో నయినా పోట్లాడితే నోరు పారేసు కుంటాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 1544వ హదీసు క్రింద కూడా వచ్చింది. ఇందులో కపట విశ్వాసుల లక్షణాలు వివరించబడ్డాయి. నిజమైన విశ్వాసులు తమలో ఈ లక్షణాలు లేకుండా పవిత్రంగా ఉండాలి. మంచి నడవడికకు విశ్వాసంతో అవినాభావ సంబంధముంటుంది. విశ్వాసమున్నచోట ఉత్తమ నడవడిక కూడా తొణికిసలాడుతూ ఉంటుంది. అలాగే విశ్వాసం లేనిచోట నడవడిక కూడా కానరాదు.

١٥٨٧ - وَعَنِ ابْنِ مَسْعُودٍ، وَابْنِ عُمَرَ، وأَنَسٍ رَضِيَ اللهُ عَنْهُمْ قَالُوا: قَالَ النَّبِيُّ ﷺ: «لِكُلِّ غادِرٍ لِوَاءٌ يومَ القِيَامَةِ، يُقَالُ: هذِهِ غَدْرَةُ فُلانٍ» متفقٌ عليه.

1587. హజ్రత్ ఇబ్నెమస్‌వూద్, ఇబ్నె ఉమర్, అనస్ (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన వాగ్దాన ద్రోహం చేసిన వారిలో ప్రతి ఒక్కరికీ ఒక జెండా ఉంటుంది. "ఇతను ఫలానా వ్యక్తికి వాగ్దాన ద్రోహం చేసినందుకు ఇది గుర్తు" అని ప్రకటించటం జరుగుతుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

గదర్ అంటే వాగ్దాన భంగం చేయటం, వాగ్దానాన్ని లెక్కచేయకపోవటం అని అర్థం. ప్రళయదినాన ఇలాంటి వాగ్దాన ద్రోహులందరికి అందరిముందు జెండాలు ఇవ్వబడతాయి. అది వారి వాగ్దాన ద్రోహానికి ఒక చిహ్నంగా ఉంటుంది.

١٥٨٨ - وَعَنْ أَبي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «لِكُلِّ

1588. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:

غَادِرٍ لِوَاءٌ عِنْدَ اسْتِهِ يَوْمَ القِيَامَةِ يُرْفَعُ لَهُ بِقَدْرِ غَدْرِهِ، أَلَا وَلَا غَادِرَ أَعْظَمُ غَدْراً مِنْ أَمِيرِ عَامَّةٍ» رواه مسلم.

ప్రళయదినాన ప్రతి వాగ్దాన ద్రోహి పిరుదుల దగ్గర ఒక జెండా ఉంటుంది. అతని ద్రోహ తీవ్రతను బట్టి అది పైకెత్తబడి ఉంటుంది. వినండి! జన సామాన్య నాయకునికి చేసిన వాగ్దానంలో ద్రోహానికి ఒడిగట్టినవాడి కన్నా పెద్ద వాగ్దానద్రోహి మరొకడు లేడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జనసామాన్యానికి నాయకుడంటే సమకాలీన ప్రభుత్వాధిపతి (ఖలీఫా, రాజు, పాలకుడు) లేక అతని ప్రతినిధి అని అర్థం. అతని వాగ్దానాన్ని భంగపరచటమంటే అతనికి విధేయత చూపుతామని చేసిన వాగ్దానాన్ని, ప్రమాణాన్ని భంగపరచి అతనికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం. ఇస్లాం ధర్మం ప్రభుత్వాధికారుల్ని విమర్శించమనీ, ఖుర్ఆన్ హదీసుల వెలుగులో వారిని సంస్కరించమని తాకీదు అయితే చేస్తుంది. దానికోసం అది 'మంచిని ఆజ్ఞాపించు చెడుని నివారించు' అనే ప్రతిపాదన కూడా చేస్తుంది. కాని వారి పాప వైఖరిని, దౌర్జన్యాన్ని ఆసరాగా చేసుకొని వారికి చేసిన విధేయతా వాగ్దానాన్ని భంగపరిచి వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటానికి మాత్రం ఇస్లాం ధర్మం అనుమతించదు. ఎందుకంటే దానిమూలంగా దేశంలో అరాచకం, అశాంతి అలజడులు చెలరేగుతాయి. ఫలితంగా పరిస్థితులు చక్కబడక పోగా మరింత విషమిస్తాయి. ఖలీఫాలకు, సుల్తానులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుల చరిత్రను పరిశీలించినా మనకు దీని ప్రయోజన ప్రాముఖ్యతలు బోధపడతాయి. చరిత్రలో ఇప్పటివరకు ఎన్ని తిరుగుబాట్లు జరిగాయో అన్నిట్లోనూ ముస్లిం సమాజానికి లేక ఇస్లాం ధర్మానికి విపరీతమైన నష్టమే తప్ప ఏ ప్రయోజనమూ కలగలేదు.

నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు మొదలగువాటిని ప్రజాస్వామ్యంలో భాగంగా, పైగా ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణంగా భావిస్తారు. కాని నిజానికి ఆ విధానం ప్రజాస్వామ్య వ్యవస్థకు కూడా ప్రయోజనదాయకం కాదు. దానివల్ల పరిపాలకుల వైఖరి మారుతుందన్న ఆశ లేదు, దేశానికి, జాతికి కూడా దాని మూలంగా ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాని విధ్వంసం మూలంగా ప్రజల ఆస్తులకు, జాతి సంపదకు నష్టం కలుగుతుంది. కొన్నికొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా జరుగుతుంది. కనుక ఈ రాజకీయ నిరసన ప్రదర్శనలు కూడా షరీఅత్ దృష్టిలో కాస్త చర్చించదగినవే. పరిపాలకులకు వ్యతిరేకంగా

ఈ విధమైన చర్యలకు పాల్పడటాన్ని ఈ హదీసులో తీవ్రంగా గర్హించటం జరిగింది. కనుక అధికారంలో ఉన్న పాలకుల సంస్కరణ కోసం 'మంచిని ఆజ్ఞాపించి, చెడుని నివారించు' అన్న విధిని నిర్వర్తించటం కోసం మనం వేరొక సముచితమైన మార్గాన్ని అవలంబించాలి. అందులో విమర్శ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సరైన శ్రేయోభిలాషతో, జాతి, దేశ ప్రయోజనాల దృష్టితో జరగాలి. అంతేగాని ఈ ధర్నాలు, రాజకీయ సమ్మెలు, రాస్తారోకోలు షరీఅత్ దృష్టిలోనూ తప్పే. వీటిమూలంగా నష్టమే తప్ప లాభం ఉండదని అనుభవాలు హెచ్చరిస్తున్నాయి.

2) అరబ్బుల్లో వాగ్దాన ద్రోహానికి పాల్పడేవారిని అపఖ్యాతికి, అవమానానికి గురిచేసేందుకు బజార్లలో వారిపేరు మీద జెండాలు నాటే రివాజు ఉండేది. ప్రజలు ఆ పాపాన్ని, దానికి పడే శిక్షను అర్థం చేసుకోవటానికి దేవుడు కూడా వారి రివాజు ప్రకారమే వారికి పరలోకంలో విధించబడనున్న శిక్ష గురించి వివరించాడు.

١٥٨٩ ـ وعنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عن النَّبيِّ ﷺ قَالَ: «قَالَ اللهُ تَعَالى: ثَلاَثَةٌ أَنَا خَصْمُهُمْ يَوْمَ القِيَامَةِ: رَجُلٌ أَعْطَى بي ثُمَّ غَدَر، وَرَجُلٌ بَاعَ حُرًّا فَأَكَلَ ثَمَنَهُ، وَرَجُلٌ اسْتَأْجَرَ أَجِيراً، فَاسْتَوفى مِنْهُ، وَلَمْ يُعْطِهِ أَجْرَهُ» رواه البخاري.

1589. దేవుడు ఈ విధంగా అన్నాడంటూ దైవప్రవక్త (సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: ఒకడు నా పేరు మీద వాగ్దానం చేసి మోసం చేసినవాడు. మరొకడు, స్వేచ్ఛాపరుణ్ణి అమ్మి ఆ డబ్బు తిన్నవాడు. ఇంకొకడు, ఒక మనిషిని కూలికి పెట్టుకొని అతనితో బాగా పని చేయించుకుని కూలి ఇవ్వకుండా ఎగవేసినవాడు. ఈ ముగ్గురితో ప్రళయదినాన నేను స్వయంగా గొడవ పడతాను. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని లావాదేవీల ప్రకరణం)

278వ అధ్యాయం

٢٧٨ - بَابُ النَّهْيِ عَنِ الْمَنِّ بِالْعَطِيَّةِ وَنَحْوِهَا

కానుకలు వగైరా ఇచ్చి తర్వాత దెప్పి పొడవరాదు

قَالَ اللهُ تَعَالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُبْطِلُوا۟ صَدَقَٰتِكُم بِٱلْمَنِّ وَٱلْأَذَىٰ ﴾ [البقرة: ٢٦٤]. وقَالَ تَعَالى: ﴿ ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمْ فِى سَبِيلِ ٱللَّهِ ثُمَّ لَا يُتْبِعُونَ مَآ أَنفَقُوا۟ مَنًّا وَلَآ أَذًى ﴾ [البقرة: ٢٦٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వసించిన ఓ ప్రజలారా! మీరు దెప్పిపొడిచి, గ్రహీత మనసును గాయపరచి మీ దాన ధర్మాలను వృధా చేసుకోకండి." *(బఖర: 264)*

"అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని వ్యయం చేసి, ఆ తర్వాత తమ దాతృత్వాన్ని మాటిమాటికీ చాటుతూ, గ్రహీతల మనస్సును గాయపరచని వారి..." *(బఖర: 262)*

١٥٩٠ - وعن أبي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ عن النَّبِيِّ ﷺ قَالَ: «ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ القِيَامَةِ، وَلَا يَنْظُرُ إِلَيْهِمْ، وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ» قَالَ: فَقَرَأَهَا رَسُولُ اللهِ ﷺ ثَلَاثَ مَرَّاتٍ. قَالَ أَبُو ذَرٍّ: خابُوا وَخَسِرُوا مَنْ هُمْ يا رَسولَ اللهِ؟ قال: «المُسْبِلُ، وَالمَنَّانُ، وَالمُنْفِقُ سِلْعَتَهُ بالحَلِفِ الكَاذِبِ» رواه مسلم. وفي روايةٍ له: «المسْبِل إزارَهُ» يَعْني: المسْبِلَ إزَارَهُ وَثَوْبَهُ أَسْفَلَ مِنَ الكَعْبَيْنِ للخُيَلاءِ.

1590. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రళయదినాన దేవుడు ముగ్గురు వ్యక్తుల్ని పలకరించడు. వారిని (కారుణ్య దృష్టితో) చూడడు. ఆఖరికి వారిని పరిశుద్ధుల్ని కూడా చేయడు. పైగా వారి కోసం బాధాకరమైన శిక్ష కాచుకొని ఉంటుంది.

దైవప్రవక్త (సల్లం) ఈ మాటలే మూడు సార్లు అన్నారు. అది విని అబూజర్ (రజి) "అలాంటివారు ఓటమిని చవి చూస్తారు. నాశనమయిపోతారు. దైవప్రవక్తా! అసలు ఎవరు వారు?" అని అడిగారు. అందుకాయన బదులిస్తూ, "అంగవస్త్రాన్ని గిలకల

కన్నా క్రిందికి వ్రేలాడదీసేవాడు, ఉప కారం చేసి దెప్పిపొడిచేవాడు, అబద్ధపు ఒట్లతో తన సరుకును అమ్ముకునే వాడు" అని చెప్పారు. *(ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "తన లుంగీని క్రిందికి వ్రేలాడదీసేవాడు" అని ఉంది. అంటే తన షరాయి, పైజామా లాంటి బట్టల్ని గర్వం కొద్ది క్రిందికి వ్రేలాడదీసేవాడు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) దీనిద్వారా తెలిసేదేమంటే షరాయి, పైజామా, ప్యాంటు, లుంగీ తదితర బట్టల్ని కాలి గిలకల కన్నా క్రిందికి వ్రేలాడదీయటం నిషిద్ధం. ఈ ఆదేశం కేవలం పురుషులకు మాత్రమే పరిమితం. ఇందుకు విరుద్ధంగా స్త్రీలు కాలి గిలకలు, పైగా పాదాల వరకూ వస్త్రాన్ని కప్పి ఉంచటం అవసరం. 2) అబద్ధపు ఒట్టు వేయటం ముమ్మాటికీ నిషిద్ధమే. కాని కొనుగోలుదారుణ్ణి మోసగించి తన సరుకు అమ్ముకునే దురుద్దేశ్యంతో అబద్ధపు ఒట్టు వేయటం ఇంకా పెద్ద నేరం. ఎందుకంటే ఇందులో రెండు నేరాలు కలిసి ఉన్నాయి. ఒకటి అబద్ధపు ఒట్టు. రెండోది మోసం.

279వ అధ్యాయం

٢٧٩ ـ بَابُ النَّهْيِ عَنِ الإِفْتِخَارِ وَالْبَغْيِ

గర్వ ప్రదర్శన, దౌర్జన్యం చేయరాదు

قَالَ اللهُ تَعَالى: ﴿فَلَا تُزَكُّوٓاْ أَنفُسَكُمْ هُوَ أَعْلَمُ بِمَنِ ٱتَّقَىٰ﴾ [النجم: ٢٣]. وقَالَ تَعَالى: ﴿إِنَّمَا ٱلسَّبِيلُ عَلَى ٱلَّذِينَ يَظْلِمُونَ ٱلنَّاسَ وَيَبْغُونَ فِي ٱلْأَرْضِ بِغَيْرِ ٱلْحَقِّ أُوْلَٰٓئِكَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ﴾ [الشورى: ٤٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మీరు మీ పవిత్రతను గురించి గొప్పలు చెప్పుకోకండి." *(నజ్మ్:23)*

"అసలు నిందార్హులు ఇతరులకు అన్యాయం చేసేవారే. భూమిపై అన్యాయంగా దౌర్జన్యాలు చేసేవారే. వారి కోసం వ్యధాభరితమైన శిక్ష కాచుకొని ఉంటుంది." *(షూరా:42)*

١٥٩١ ـ وعَنْ عِياضِ بْنِ حِمَارٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ تَعَالى أَوْحَى إِلَيَّ أَنْ تَوَاضَعُوا حَتَّى لَا يَبْغِيَ أَحَدٌ عَلَى أَحَدٍ، وَلَا يَفْخَرَ أَحَدٌ عَلَى أَحَدٍ» رواه مسلم.

قَالَ: أَهلُ اللُّغَةِ: البَغْي: التَّعَدي وَالاسْتِطَالَةُ.

1591. హాజత్ ఇయాజ్ బిన్ హిమార్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీరు అణకువతో ఉండాలని దేవుడు నాకు వహీ ద్వారా ఆదేశించాడు. ఆ విధంగా చివరకు మీలో ఎవరూ ఎవరి మీదా దౌర్జన్యం చేయరాదు. ఒకరి మీద బడాయి చెప్పుకోరాదు. *(ముస్లిం)*

'బగ్‌యున్' అంటే దౌర్జన్యం, చేయి చేసుకోవటం అని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. (అది ఈ హదీసులో వారించబడింది)

(సహీహ్ ముస్లింలోని జన్నత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు ఎవరికయినా సిరిసంపదలు, ఆస్తీఅంతస్తులు, అందచందాలు లేక విద్యావిశిష్ఠతలు ప్రసాదించాడంటే అది వారి మీద దైవానుగ్రహం, దైవోపకారం. అందుకు

వారు దైవాజ్ఞకు అనుగుణంగా అణకువ భావాన్ని, వినమ్రతా వైఖరిని అవలంబించి దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆయన ప్రసాదించిన ఆ వరాలతో ఇతరులకు ప్రయోజనం చేకూర్చాలి. అంతేగాని గర్వాన్ని ప్రదర్శించి దేవునిపట్ల కృతఘ్నతకు, ప్రజలమీద దౌర్జన్యానికి పాల్పడకూడదు.

١٥٩٢ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْـهُ أَنَّ رَسُـولَ اللهِ ﷺ قَـالَ: «إذا قَـالَ الرَّجُلُ: هَلَكَ النَّاسُ، فَهُوَ أَهْلَكُهُمْ» رواه مُسلم. الـرِّوَايَـةُ المَشْهُـورَةُ: «أَهْلَكُهُـمْ» بَرَفع الكَافِ، ورُوِيَ بِنَصْبِهَا. وَهٰذَا النَّهْيُ لِمَنْ قَالَ ذلكَ عُجْباً بِنَفْسِهِ، وَتَصَاغُراً لِلنَّاسِ، وَارْتِفاعاً عَلَيْهِمْ، فَهٰذَا هُوَ الحَرَامُ وَأَمَّا مَنْ قَالَهُ لمَا يَرى في النَّاسِ مِنْ نَقْصٍ في أَمْرِ دِينِهم، وَقَالَهُ تَحَزُّناً عَلَيْهِمْ، وَعَلى الدِّينِ، فَلا بَأْسَ بِهِ هٰكَذا فَسَّرَهُ العُلَمَاءُ وَفصَّلوه، وَمِمَّنْ قَالَهُ مِنَ الأئمَّةِ الأَعْلَام: مالـكُ بـنُ أَنـسٍ وَالخَطَّـابِيُّ وَالحُمَيْـدِيُّ وآخـرون، وقـد أَوْضَحْتُـهُ فـي كِتَـابِ «الأَذْكَارِ».

1592. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ మనిషి అయినా 'ప్రజలు నాశనమయ్యారు' అని అంటే అతను వారిలో అందరి కన్నా ఎక్కువగా నాశనమయిన వాడన్నమాట. (ముస్లిం)

ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు: "అహ్లకుహుమ్" అనేది సుప్రసిద్ధ ఉల్లేఖనం. అయితే ఈ పదం 'అహ్లకహుమ్' అని కూడా ఉల్లేఖించబడింది. (మొదటి అభిప్రాయమే సరైనది, సముచితమైనది). తనను తాను మంచివానిగా భావించుకుంటూ మిగతావారిని అల్పులుగా తలపోసి, వారికంటే తాను గొప్పవాణ్ణని భావించే వాడు 'ప్రజలు నాశనమయిపోయారు' అని అనకూడదు. అలా అనటం నిషిద్ధం. కాని ఒక మనిషి ప్రజల్లో ధార్మిక చింతన క్షీణించిందని తనకు అనిపించినప్పుడు వారి గురించి చింతిస్తూ ధార్మిక పౌరుషంతో ఆ మాటలు అంటే మాత్రం అందులో తప్పులేదు. పండితులు ఈ హదీసును ఇలాగే వ్యాఖ్యానించారు. ఈ విధంగా

వ్యాఖ్యానించినవారిలో ఇమామ్ మాలిక్ బిన్ అనస్, ఇమామ్ ఖత్తాబీ, ఇమామ్ హుమైదీ మరియు ఇంకా ఇతర సుప్రసిద్ధ పండితులున్నారు. దీని గురించి నేను 'కితాబుల్ అజ్‌కార్'లో వివరించి ఉన్నాను.

(సహీహ్ ముస్లింలోని బిర్, సిలా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా తమల్ని తాము మంచివారుగా, ఇతరుల్ని చెడ్డవారుగా భావించటాన్ని గర్హించటం జరిగింది.

280వ అధ్యాయం

٢٨٠ - بَابُ تَحْرِيمِ الْهِجْرَانِ بَيْنَ الْمُسْلِمِينَ فَوْقَ ثَلَاثَةِ أَيَّامٍ إِلاَّ لِبِدْعَةٍ فِي الْمَهْجُورِ، أَوْ تَظَاهَرَ بِفِسْقٍ، أَوْ نَحْوِ ذٰلِكَ

ముస్లింలు పరస్పరం మూడురోజులకు మించి మాట్లాడుకోకుండా ఉండటం నిషిద్ధం. అయితే ధర్మంలో కొత్తపోకడలు సృష్టించేవారితో లేక బహిరంగంగా పాపాలు చేసేవారితో తెగత్రెంపులు చేసుకోవచ్చు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ﴾ [الحجرات: ١٠].

وقَالَ تَعَالَى: ﴿وَلَا تَعَاوَنُوا عَلَى الْإِثْمِ وَالْعُدْوَانِ﴾ [المائدة: ٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు, కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను సంస్కరించండి." *(హుజురాత్:10)*

"పాపకార్యాలలో, అత్యాచారాలలో ఎవరితోనూ సహకరించకండి." (మాయిద: 2)

ముఖ్యాంశాలు

1) గొడవ పడటం, సంబంధాలు త్రెంచుకొని ఉండటం సౌభ్రాతృత్వ విధానానికి విరుద్ధం. అందుకే పరస్పరం గొడవపడ్డ ముస్లింల మధ్య సంధి కుదుర్చమని ముస్లింలను ఆదేశించటం జరిగింది. అప్పుడే విశ్వాసుల సౌభ్రాతృత్వం భాసిల్లుతుంది.

2) షరీఅత్ పరమైన కారణమేదీ లేకుండా మాట్లాడుకోకుండా ఎడమొహం, పెడ మొహంతో ఉండటం పాపం, అన్యాయం. కనుక దాన్ని ప్రోత్సహించటం కూడా పాపమే. ఇస్లాం దాన్ని కూడా నివారించింది. పైగా ఇలాంటి సందర్భాల్లో వారి మధ్య సంధి కుదర్చటం తప్పనిసరి అని అంటుంది.

١٥٩٣ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَقَاطَعُوا، ولا تَدَابَرُوا، وَلَا تَبَاغَضُوا،

1593. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు పరస్పరం సంబంధాలు త్రెంచుకోకండి. ఎడమొహం, పెడమొహంతో ఉండకండి. పరస్పరం

وَلَا تَحَاسَدُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً. وَلا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوقَ ثَلاثٍ» متفقٌ عليه.

ద్వేషించుకోకండి. అసూయ చెంద కండి. దైవదాసులారా! పరస్పరం అన్న దమ్ములుగా ఉండండి. ఒక ముస్లిం తోటి (ముస్లిం) సోదరునితో మూడు రోజులకు మించి మాట్లాడకుండా ఉండరాదు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'హిజ్రాన్' అంటే సంబంధాలు త్రెంచుకొని పరస్పరం మాట్లాడుకోకుండా ఉండటం. పై హదీసులో పేర్కొనబడిన పనులన్నీ సౌభ్రాతృత్వానికి విరుద్ధమైనవి కనుక వాటిని వారించటం జరిగింది. దీనికి భిన్నంగా ఇస్లామీయ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పమని ముస్లింలకు ఆదేశించబడింది.

١٥٩٤ ـ وَعَنْ أَبِي أَيُّوبَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثِ لَيَالٍ: يَلْتَقِيَانِ، فَيُعرِضُ هذا وَيُعرِضُ هٰذَا، وَخَيْرُهُما الَّذِي يَبْدَأُ بالسَّلامِ» متفقٌ عليه.

1594. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఒక ముస్లిం తోటి (ముస్లిం) సోదరునితో మూడు రాత్రు లకు మించి సంబంధాలు త్రెంచుకొని ఉండటం, పరస్పరం ఎదురుపడి నప్పుడు ఎడమొహం పెడమొహంతో ఉండటం ధర్మసమ్మతం కాదు. వారి ద్దరిలో ముందుగా సలాం చేసేవాడే ఉత్తముడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం ఒక సహజ ధర్మం. అందుకే సహజ విషయాల్లో, వ్యవహారాల్లో అందులో అనుకూలం మేరకు సౌకర్యం ఉంచబడింది. ఇద్దరు ముస్లింల మధ్య ఏ కారణంగానయినా గొడవ జరిగితే సహజంగానే వారి మనసుల్లో తమ ప్రత్యర్థి పట్ల సంకుచితత్వం, అక్కసు మాలిన్యం చేరుకుంటుంది. దాని మూలంగా వారు పరస్పరం కలుసుకొని మాట్లాడుకోలేరు.

ఇస్లామీయ షరీఅతు ఈ సహజమైన సంకుచితత్వాన్ని అంగీకరించి మూడురోజుల వరకు ప్రత్యర్థులు మాట్లాడుకోకుండా ఉండటానికి అనుమతినిచ్చింది. అయితే ఎక్కువ రోజుల వరకు సంబంధాలు త్రెంచుకొని ఉంటే అది తీవ్ర విద్వేషానికి, శత్రుత్వానికి దారితీస్తుంది. దానిమూలంగా సమాజంలో మరింత అల్లకల్లోలం వ్యాపిస్తుంది. బంధువుల మధ్య అంతరాల అగాధాలు పెరిగిపోతాయి. స్నేహ సంబంధాలు పాడయిపోతాయి.

2) ముందుగా సలాం చేయటంలోని ప్రాముఖ్యతను వివరించి సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి ఒక సులభమైన మార్గాన్ని సూచించడం జరిగింది. ఎందుకంటే సలాం చేయటం మూలంగా ప్రేమ పెరుగుతుంది. సంభాషణ మొదలవుతుంది.

١٥٩٥ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «تُعْرَضُ الأَعْمَالُ في كُلِّ اثنَيْنِ وَخَمِيسٍ، فَيَغفِرُ اللهُ لِكُلِّ امْرِىءٍ لَا يُشْرِكُ بِاللهِ شَيْئاً، إِلَّا امْرءاً كَانَت بَيْنَهُ وَبَيْنَ أَخِيهِ شَحْنَاءُ، فَيُقَولُ: اتْرُكُوا هٰذَينِ حَتَّى يَصْطلِحَا» رواه مسلم.

1595. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి సోమ, గురువారాల్లో కర్మలు ప్రవేశపెట్ట బడతాయి. ఆ రోజు అల్లాహ్‌కు ఎవరినీ సహవర్తులుగా నిలబెట్టని ప్రతి ఒక్కణ్ణీ అల్లాహ్ క్షమిస్తాడు. కాని తనకూ తన తోటి (ముస్లిం) సోదరునికి మధ్య శత్రుత్వమున్న వాణ్ణి మాత్రం క్షమించడు. అతడి గురించి ఇలా అనటం జరుగుతుంది: 'వీరిద్దరూ సంధి కుదుర్చుకునే దాకా గడువు ఇవ్వండి.'

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్, సిలా ప్రకరణం)

ముఖ్యాంశాలు

షరీఅత్ పరమైన కారణంలేని పరస్పర శత్రుత్వం దేవుని క్షమాభిక్ష లభించకుండా చేస్తుంది.

١٥٩٦ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ الشَّيْطَانَ قَدْ أَيِسَ أَنْ يَعْبُدَهُ المُصَلُّونَ في

1596. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: అరబ్బు ద్వీపంలోని నమాజీలు ఇక తనను

جَزِيرَةِ العَرَبِ، وَلكِنْ في التَّحْرِيشِ بَيْنَهم» رواه مسلم. «التَّحْرِيشُ»: الإفسَادُ وَتغيِيرُ قُلُوبِهم وَتَقَاطُعُهُم.

ఆరాధించరని షైతాన్ నిరాశ చెందాడు. అయితే వారిమధ్య గొడవలు సృష్టించటంలో మాత్రం అతను (విజయం సాధిస్తాడు సుమా!) (ముస్లిం)

'తహ్రీష్' అంటే గొడవలు సృష్టించటం, మనసుల్ని మార్చటం, సంబంధాలను త్రెంచటం.

(సహీహ్ ముస్లింలోని సిఫతుల్ ఖియామతి వల్ జన్నతి వన్నార్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ముహమ్మద్ (సల్లం) నిజంగా దైవప్రవక్త (సల్లం) అని చెప్పటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ముస్లింలు పరస్పరం గొడవ పడి సంబంధాలు త్రెంచుకుంటారనీ, ఇదంతా షైతాన్ యొక్క కుచేష్టల మూలంగా, వాడి దుష్టప్రేరేపణల మూలంగానే జరుగుతుందని ఆయనెప్పుడో చెప్పారు. ఆ భవిష్యవాణి నిజమని రుజువయింది.

2) పై హదీసులో నమాజీలంటే ముస్లింలని భావం.

١٥٩٧ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهجُرَ أَخَاهُ فَوْقَ ثَلاثٍ، فَمَنْ هَجَرَ فَوْقَ ثَلاثٍ، فَمَاتَ دَخَلَ النَّارَ». رَوَاهُ أَبو دَاود بِإِسْنَادٍ عَلى شَرْط البُخَارِيِّ ومُسلم.

1597. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ ముస్లిం కూడా తోటి (ముస్లిం) సోదరుని మీద కోపంతో మూడు రోజులకు మించి అతనితో మాట్లాడకుండా ఉండరాదు. మూడురోజులకు మించి మాట్లాడ కుండా ఉన్న స్థితిలో చనిపోతే అతను నరకానికి వెళ్తాడు. (అబూదావూద్ దీనిని బుఖారీ షరతులను అనుసరించి ఉన్న 'సనదు' ఆధారంగా వెలికి తీశారు)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తాను చేసిన పాపానికి శిక్షగా అతను నరకానికి వెళ్తాడు. ఆ శిక్షననుభవించిన తర్వాత

అతన్ని నరకం నుండి బయటికి తీసి స్వర్గానికి పంపటం జరుగుతుంది. ఎందుకంటే శాశ్వతంగా నరకంలో ఉండేది కేవలం దైవతిరస్కారులు మాత్రమే. కనుక ముస్లిం అయినవాడు ఏం చేసినా అతను శిక్షగా కూడా నరకానికి వెళ్ళడని భావించటం తప్పు.

١٥٩٨ - وَعَنْ أَبِي خِرَاشٍ حَدْرَدِ بْنِ أَبِي حَدْرَدٍ الأَسْلَمِي، وَيُقَالُ السُّلَمِي الصَّحابي رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يَقُولُ: «مَنْ هَجَرَ أَخَاهُ سَنَةً فَهُوَ كَسَفْكِ دَمِهِ». رواه أبو داود بإسناد صحيح.

1598. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హాజ్రత్ అబూ ఖిరాష్ హద్‌రద్ బిన్ అబూ హద్‌రద్ అస్లమీ- కొందరి అభిప్రాయం ప్రకారం సులమీ సహాబీ (రజి) ఇలా తెలియజేశారు: తన సోదరునితో ఒక సంవత్సరం పాటు తెగత్రెంపులు చేసుకొని ఉంటే తను అతన్ని ఖూనీ చేసినట్లే లెక్క. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సంబంధాల తెగత్రెంపుల మూలంగా ఎదుటి ముస్లిం తీవ్రమైన మనోవ్యధకు గురవుతాడు. ఆ విధంగా ఒక ముస్లింని తీవ్రమనోవ్యధకు గురిచేయటం కూడా ఖూనీ చేయటంతో సమానమని ఈ హదీసులో చెప్పబడింది.

١٥٩٩ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِمُؤْمِنٍ أَنْ يَهْجُرَ مُؤْمِناً فَوْقَ ثَلَاثٍ، فَإِنْ مَرَّتْ بِهِ ثَلَاثٌ، فَلْيَلْقَهُ، فَلْيُسَلِّمْ عَلَيْهِ، فَإِنْ رَدَّ عَلَيْهِ السَّلَامَ فَقَدِ اشْتَرَكَا فِي

1599. హాజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక విశ్వాసి తోటి విశ్వాసితో మూడురోజులకు మించి సంబంధం లేకుండా ఉండ రాదు. ఒకవేళ అదే స్థితిలో మూడు రోజులు గడిచిపోతే ఆ తర్వాత అతన్ని కలుసుకొని అతనికి సలాం చేయాలి. అతను గనక ఆ సలాంకు ప్రతి సలాం చేస్తే ఇద్దరికీ పుణ్యం లభిస్తుంది.

الأَجْرِ، وَإِنْ لَمْ يَرُدَّ عَلَيْهِ، فَقَدْ بَاءَ بِالإِثْمِ، وَخَرَجَ الْمُسَلِّمُ مِنَ الهِجْرَةِ» رواه أبو داودَ بإسناد حسن. قال أبو داود: إذا كَانَتِ الهِجْرَةُ للهِ تَعَالى، فَلَيْسَ مِنْ هٰذَا في شَيْءٍ.

ఒకవేళ అతను (తన క్రోధాన్ని అలాగే కొనసాగిస్తూ) ప్రతి సలాం చేయకపోతే అతను పాపాత్ముడౌతాడు. సలాం చేసినవాడు మాత్రం తెగత్రెంపుల పాపం నుండి బతికిపోతాడు. అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీసిన తర్వాత, 'దేవుని కోసం సంబంధాలను తెగత్రెంపులు చేసుకుంటే మాత్రం అందులో తప్పులేదు' అని అన్నారు.

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) సంబంధాల తెగత్రెంపులనేవి కేవలం అల్లాహ్ కోసం మాత్రమే జరగాలి. ఉదాహరణకు ఒకతను ధర్మంలో కొత్తపోకడలు (బిద్‌అత్‌లు) సృష్టిస్తున్నాడు లేక బహిరంగంగా పాపాలకు పాల్పడుతున్నాడు. ఎంతచెప్పినా తన బిద్‌అత్‌లను, పాపవైఖరిని విడనాడటం లేదనుకోండి అలాంటి వ్యక్తితో కేవలం అల్లాహ్ కోసం మాట్లాడకుండా ఉండటం, అతనితో తెగత్రెంపులు చేసుకోవటం ధర్మసమ్మతమే. పైగా అభిలషణీయం కూడాను. ఎందుకంటే దానిద్వారా అతను గుణపాఠం నేర్చుకొని తన తప్పుల్ని సరిదిద్దుకోవచ్చు. అంతేగాని ప్రాపంచికపు పొరపొచ్చాల మూలంగా మూడు రోజులకు మించి సంబంధం లేకుండా ఉండటం ధర్మసమ్మతం కాదు.

2) మూడు రోజుల తర్వాత ముందుగా ప్రత్యర్థికి సలాం చెప్పినవాడు ఉత్తముడు. ఒకవేళ ఆ రెండో వ్యక్తి సలాంకు జవాబు చెప్పకుండా హృదయంలో ఉన్న శత్రుత్వాన్ని ఇంకా పెంచుకున్నాడనుకోండి, అప్పుడతను పాపాత్ముడౌతాడు. సలాం చేసిన వ్యక్తి మాత్రం ఆ పాపం నుండి బతికిపోతాడు.

281 వ అధ్యాయం

٢٨١ - بَابُ النَّهْيِ عَنْ تَنَاجِي اثْنَيْنِ دُونَ الثَّالِثِ بِغَيْرِ إِذْنِهِ إِلاَّ لِحَاجَةٍ، وَهُوَ أَنْ يَتَحَدَّثَا سِرًّا بِحَيْثُ لاَ يَسْمَعُهُمَا، وَفِي مَعْنَاهُ مَا إِذَا تَحَدَّثَ اثْنَانِ بِلِسَانٍ لاَ يَفْهَمُهُ

మూడో వ్యక్తి అనుమతి లేకుండా ఇద్దరు వ్యక్తులు రహస్య విషయాలు మాట్లాడుకోరాదు. అయితే అవసర పరిస్థితుల్లో మాత్రం ఈ విధంగా మూడోవ్యక్తికి వినపడకుండా రహస్యాలు చెప్పుకోవచ్చు. ఇద్దరు వ్యక్తులు మూడోవ్యక్తికి అర్థంకాని భాషలో మాట్లాడుకోవటం కూడా ఈ భావంలోకి వస్తుంది

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّمَا النَّجْوَىٰ مِنَ الشَّيْطَانِ﴾ [المجادلة: ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "రహస్యమంతనాలు జరపటం షైతాన్ చేష్ట." *(ముజాదలహ్ : 10)*

ముఖ్యాంశాలు

కొంతమంది కలిసి ఉన్నప్పుడుగాని ప్రయాణంలో ఉన్నప్పుడుగాని ఇతరులందరినీ వదలిపెట్టి కేవలం ఇద్దరే ఇద్దరు ఒక ప్రక్కకు వెళ్ళి గుసగుసలాడుకోవటం, రహస్యాలు చెప్పుకోవటాన్ని అరబీలో 'నజ్‌వా' అని అంటారు. ఇలా చేయరాదు. దీనివల్ల ఇతరుల మనసుకు బాధ కలగవచ్చు. వారిలో దురనుమానాలు రేకెత్తవచ్చు.

١٦٠٠ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا كَانُوا ثَلاَثَةً، فَلاَ يَتَنَاجَى اثْنَانِ دُونَ الثَّالِثِ» متفقٌ عليه.

1600. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ముగ్గురు ఒకచోట ఉన్నప్పుడు మూడోవ్యక్తిని వదలిపెట్టి మిగతా ఇద్దరూ రహస్యాలు మాట్లాడుకోరాదు. *(బుఖారీ-ముస్లిం)*

ఈ హదీసుని అబూదావూద్ కూడా పేర్కొన్నారు. అందులో అబూ సాలిహ్ (ఉల్లేఖకుడు) అదనంగా ఇలా అన్న

ورواه أبو داود وَزَادَ: قَالَ أَبُو صَالِحٍ: قُلْتُ لابْنِ عُمَرَ: فأَرْبَعَةً؟ قَالَ: لَا يَضُرُّكَ. ورواه مالكٌ في «المُوَطَّا»: عَنْ عَبْدِ اللهِ بْنِ دِينَارٍ قَالَ: كُنْتُ أَنَا وَابْنُ عُمَرَ عِنْدَ دَارِ خَالِدِ بْنِ عُقْبَةَ الَّتِي في السُّوقِ، فَجَاءَ رُجُلٌ يُرِيدُ أَنْ يُنَاجِيَهُ، وَلَيْسَ مَعَ ابْنِ عُمَرَ أَحَدٌ غَيْرِي، فَدَعَا ابْنُ عُمَرَ رَجُلاً آخَرَ حَتَّى كُنَّا أَرْبَعَةً، فَقَالَ لِي وَلِلرَّجُلِ الثَّالِثِ الَّذِي دَعَا: اسْتَأْخِرَا شَيْئاً، فَإِنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «لَا يَتَنَاجَى اثْنَانِ دُونَ وَاحِدٍ».

ట్లుంది: నేను ఇబ్నె ఉమర్ (రజి)గారిని "మరి నలుగురు ఉంటేనో?" అని అడిగాను. అందుకాయన "అలా గయితే ఫర్వాలేదు" అని అన్నారు.

మాలిక్ దీనిని అబ్దుల్లాహ్ బిన్ దీనార్ నుండి గ్రహించి తన గ్రంథం 'ముఅత్తా'లో పేర్కొన్నారు. అందులో అబ్దుల్లాహ్ బిన్ దీనార్ ఇలా అంటున్నారు: ఇబ్నె ఉమర్, నేను ఇద్దరం ఖాలిద్ బిన్ ఉఖ్బా ఇంటి దగ్గర ఉన్నాం. ఆయనిల్లు బజార్లో ఉంది. అంతలో ఒకతను వచ్చాడు. అతను ఇబ్నె ఉమర్‌తో ఏదో రహస్య విషయం మాట్లాడాలనుకుంటున్నాడు. ఇబ్నె ఉమర్ వెంట నేను తప్ప మరెవరూ లేరు. అప్పుడు ఇబ్నె ఉమర్ ఇంకో వ్యక్తిని పిలిచారు. అతనితో కలిపి మేం నలుగురం అయ్యాం. ఆ తర్వాత ఆయన నన్నూ, ఆ పిలవబడిన వ్యక్తినీ కాస్త వెనక్కి వెళ్ళమని చెప్పూ, "(ఏమీ అనుకోకండి) ఒకణ్ణి ఒంటరిగా వదిలేసి మిగతా ఇద్దరు రహస్యాలు మాట్లాడుకోరాదని దైవప్రవక్త (సల్లం) చెబుతుండగా నేను విన్నాను. (అందుకే ఇలా చేయవలసి వచ్చింది)" అని అన్నారు.

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కొన్ని సభా మర్యాదలు వివరించబడ్డాయి. ఇబ్నె ఉమర్ (రజి) తనతో

ఒంటరిగా మాట్లాడదలచుకున్న వ్యక్తి మాటలు వినటం కోసం తమ దగ్గరకు నాల్గో వ్యక్తిని పిలిచారు. ఆ తర్వాత తమ రహస్య విషయం ఆ మిగతా ఇద్దరికి వినపడకుండా ఉండటం కోసం వారిని కాస్త వెనక్కి వెళ్ళమన్నారు. దీనిద్వారా తెలిసేదేమంటే ఒకరికంటే ఎక్కువమంది సమక్షంలో ఇద్దరు వ్యక్తులు వేరుగా రహస్య విషయాలు మాట్లాడుకోవచ్చు. అయితే నలుగురు ఒకచోట ఉన్నప్పుడు ఒకడ్ని ఒంటరిగా వదిలేసి మిగతా ముగ్గురు రహస్యాలు మాట్లాడుకోవటం కూడా తగదు. ఇంకో విషయమేమిటంటే ధర్మ సమ్మతమైన విషయాలే రహస్యంగా మాట్లాడుకోవచ్చుగాని అధర్మ విషయాలు మాట్లాడుకోరాదు. ఆ సమయంలో మూడో వ్యక్తి ఉన్నా లేకపోయినా సరే. దివ్యఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: "ఓ విశ్వాసులారా! మీరు గనక పరస్పరం రహస్య విషయాలు మాట్లాడుకుంటే, పాపమూ, దౌర్జన్యమూ దైవప్రవక్త (సల్లం) పట్ల అవిధేయతలకూ సంబంధించిన విషయాలు కాకుండా సత్యానికీ, దైవభీతికీ సంబంధించిన విషయాలు మాట్లాడుకోండి." (అల్ ముజాదలహ్)

١٦٠١ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا كُنْتُم ثَلَاثَةً، فَلَا يَتَنَاجَى اثْنَانِ دُونَ الآخَرِ حَتَّى تَخْتَلِطُوا بِالنَّاسِ؛ مِنْ أَجْلِ أَنَّ ذٰلِكَ يُحْزِنُهُ» متفقٌ عليه.

1601. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు ముగ్గురున్నప్పుడు మూడోవాడ్ని వదలిపెట్టి మిగతా ఇద్దరు రహస్య విషయాలు మాట్లాడుకోకండి. ఈ వైఖరివల్ల ఆ మూడో వ్యక్తికి బాధ కలగవచ్చు. అయితే మీరు మరికొందరితో కలిసిపోతే అప్పుడు ఫర్వాలేదు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆ విధంగా రహస్య మంతనాలు జరుపుకోరాదని చెప్పటానికి కారణమేమిటో ఈ హదీసులో వివరించబడింది. ఆ వైఖరి వల్ల మూడోవ్యక్తికి బాధ కలుగుతుంది. ఒక విశ్వాసిని బాధపెట్టటం చాలా పెద్దపాపం. ఆ విధంగా చూస్తే ఇలాంటి రహస్య మంతనాలు దాదాపు నిషిద్ధ విషయాల క్రిందికి వస్తాయి. ఒకవేళ ఆ ముగ్గురు గనక మరికొందరితో కలిసిపోతే అప్పుడు ఆ ఇద్దరు తమకు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుకోవచ్చు.

282 వ అధ్యాయం

٢٨٢ - بَابُ النَّهْيِ عَنْ تَعْذِيبِ الْعَبْدِ وَالدَّابَّةِ وَالْمَرْأَةِ وَالْوَلَدِ لِغَيْرِ سَبَبٍ شَرْعِيٍّ أَوْ زَائِدٍ عَلَى قَدْرِ الأَدَبِ

షరీఅత్ పరమైన కారణం లేకుండా లేక సంస్కారం నేర్పటానికి మించి బానిసను, పశువును, భార్యను, పిల్లల్ని శిక్షించరాదు

قالَ اللهُ تَعالى: ﴿وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَبِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَالْجَارِ ذِي الْقُرْبَىٰ وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنبِ وَابْنِ السَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَانُكُمْ إِنَّ اللَّهَ لَا يُحِبُّ مَن كَانَ مُخْتَالًا فَخُورًا﴾ [النساء: ٣٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"తల్లిదండ్రుల యెడల సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథలూ, నిరుపేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులయిన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ ఆధీనంలో ఉన్న దాసదాసీజనం పట్ల ఉదార బుద్ధితో వ్యవహరించండి. గర్వాతిశయంతో కన్నుమిన్ను కాననివారు, తమ గొప్పదనం గురించి విర్రవీగేవారు అంటే అల్లాహ్ ఇష్ట పడడు అని గట్టిగా నమ్మండి." *(నిసా : 36)*

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన వారందరిపట్ల ఉత్తమంగా వ్యవహరించాలని ఈ ఆయతులో ఆదేశించటం జరిగింది. అంటే వారి పట్ల ఉత్తమ వ్యవహారానికి విరుద్ధమైన ధోరణి కనబరచరాదన్నమాట. ఒకవేళ తమ ఆధీనంలోవున్న వారిని శిక్షించవలసి వస్తే లేక సంస్కారం నేర్పటం కోసం వారిని కొట్టవలసి వస్తే అవసరానికి మించి కొట్టకూడదు. ఎందుకంటే అది కూడా ఉత్తమ వ్యవహారానికి విరుద్ధమే.

١٦٠٢ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «عُذِّبَتِ امْرَأَةٌ فِي هِرَّةٍ سَجَنَتْهَا حَتَّى مَاتَتْ، فَدَخَلَتْ فِيهَا النَّارَ، لَا هِيَ أَطْعَمَتْهَا

1602. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక స్త్రీ ఓ పిల్లి మూలంగా శిక్షకు గురైంది. ఆమె ఆ పిల్లిని చనిపోయేవరకూ కట్టిపడేసింది.

وَسَقَتْهَا، إِذْ حَبَسَتْهَا، وَلَا هِيَ تَرَكَتْهَا تَأْكُلُ مِنْ خَشَاشِ الأَرْضِ» متفقٌ عليه. «خَشَاشُ الأَرْضِ» بفتحِ الخاءِ المعجمةِ، وبالشينِ المعجمةِ المكررة: وهي هَوَامُّهَا وَحَشَرَاتُهَا.

దానిమూలంగానే ఆమె నరకానికి వెళ్ళింది. ఆమె ఆ పిల్లిని కట్టిపడేసి దానికి అన్నపానీయాలు పెట్టలేదు. నేలమీది క్రిమికీటకాలు తినేందుకు కూడా దాన్ని స్వేచ్ఛగా వదిలేయలేదు. *(బుఖారీ-ముస్లిం)*

'ఖషాషుల్ అర్ద్' అంటే హాని కలిగించే పురుగులు, కీటకాలు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం చివర్లో - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) జంతువుల పట్ల కూడా మృదువుగా, ఉత్తమంగా వ్యవహరించటం అవసరమనీ, వాటి పట్ల కఠినంగా వ్యవహరించటం నిషిద్ధమని ఈ హదీసు నొక్కి చెబుతోంది.

2) పశుపక్ష్యాదుల్ని పంజరాల్లో, బోనుల్లో బంధించి ఉంచటం ధర్మసమ్మతమేగాని వాటి ఆహారపానీయాలను, ఇతర అవసరాలను తప్పకుండా పట్టించుకోవాలి.

١٦٠٣ ـ وَعَنْهُ أَنَّهُ مَرَّ بِفِتْيَانٍ مِنْ قُرَيْشٍ قَدْ نَصَبُوا طَيْراً وَهُمْ يَرْمُونَهُ، وَقَدْ جَعَلُوا لِصَاحِبِ الطَّيْرِ كُلَّ خَاطِئَةٍ مِنْ نَبْلِهِمْ، فَلَمَّا رَأَوُا ابْنَ عُمَرَ تَفَرَّقُوا، فَقَالَ ابْنُ عُمَرَ: مَنْ فَعَلَ هذا؟ لَعَنَ اللهُ مَنْ فَعَلَ هٰذَا، إِنَّ رَسُولَ اللهِ ﷺ لَعَنَ مَنِ اتَّخَذَ شَيْئاً

1603. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి)గారే చేసిన వేరొక కథనం ప్రకారం ఒకసారి అయన తాను వెళ్ళేదారిలో కొంత మంది ఖురైష్ యువకులు ఒక పక్షిని గురిపెట్టి దానిపైకి బాణాలు వదులుతున్నారు. గురితప్పిన బాణాల్ని తను తీసుకోవచ్చని వారు ఆ పక్షి యజమానితో ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇబ్నె ఉమర్ (రజి)ని చూడగానే వారు (దాన్ని అక్కడే వదలిపెట్టి) అటూఇటూ పరుగెత్తారు. అప్పుడు ఇబ్నె ఉమర్ ఆ పక్షిని చూసి "ఎవరు ఈ పని చేసింది?" అని అడిగారు. ఆ తర్వాత ఇలా

فِيهِ الرُّوحُ غَرَضاً. متفقٌ عليه. «الْغَرَضُ»: بفتح الغين المعجمة، والراءِ وَهُوَ الهَدَفُ، وَالشَّيْءُ الَّذي يُرْمَى إِلَيْهِ.

అన్నారు: "ఇలా చేసినవాణ్ణి దేవుడు శపించుగాక! జీవమున్న వాటిని గురి పెట్టేవాణ్ణి దైవప్రవక్త (సల్లం) శపించారు". (బుఖారీ-ముస్లిం)

'గర్జ్' అంటే "బాణం వదలిపెట్టటానికి చేసుకునే గురి" అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జబాయెహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జంతువేట ప్రకరణం)

ముఖ్యాంశాలు

గురి నేర్చుకోవటం కోసం జీవాలను కట్టివేసి వాటిమీద బాణాలు ప్రయోగించటం మహాపాపం. అలా చేసేవారు శాపానికి గురౌతారు.

١٦٠٤ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ تُصْبَرَ الْبَهَائِمُ. متفقٌ عليه. ومَعْنَاه: تُحْبَسَ للْقَتْلِ.

1604. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) జంతువుల్ని కట్టి వేయటాన్ని వారించారు. (బుఖారీ-ముస్లిం)

అంటే చంపటానికి కట్టివేయటమని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జబాయెహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జంతువేట ప్రకరణం)

ముఖ్యాంశాలు

కట్టి లేక బంధించి చంపటమంటే జంతువుని ఒకచోట కదలకుండా కట్టివేసి అది చనిపోయేవరకూ దానిమీద బాణాలు, తూటాలు గురిపెట్టి వదలటమని భావం. ఇలా చేయటం మహాపాపం. జంతువుని చంపే సరైన పద్ధతి ఏమిటంటే దాన్ని అదుపులోకి తీసుకొని ఓ పదునైన కత్తితో తొందరగా దాని గొంతు కోసేయాలి. దానివల్ల దానికి ఎక్కువ బాధ కలగకుండా ఉంటుంది.

١٦٠٥ - وَعَنْ أَبِي عَلِيٍّ سُوَيْدِ بْنِ مُقَرِّنٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَقَدْ رَأَيْتُنِي سَابِعَ سَبْعَةِ مِنْ بَنِي مُقَرِّنٍ مَا لَنَا خَادِمٌ إِلَّا وَاحِدَةٌ

1605. హజ్రత్ అబూ అలీ సువైద్ బిన్ ముఖర్రిన్ (రజి) కథనం: నాకు బాగా గుర్తుంది. నేను ముఖర్రిన్ గారి ఏడుగురు కుమారుల్లో ఏడోవాణ్ణి. మాకు ఒక బానిసరాలు తప్ప ఇతర

لَطَمَهَا أَصْغَرُنَا فَأَمَرَنَا رَسُولُ اللهِ ﷺ أَنْ نُعْتِقَهَا. رواه مسلم. وفي رِوَايَةٍ: «سَابِعَ إِخْوَةٍ لِي».

సేవకులు ఎవరూ ఉండేవారు కాదు. ఒకసారి మాలో అందరికన్నా చిన్న తమ్ముడు ఆమెను కొట్టాడు. అది తెలిసి దైవప్రవక్త (సల్లం) ఆమెను విడుదల చేయమని మమ్మల్ని ఆజ్ఞాపించారు. (ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో "నేను మా అన్న దమ్ముల్లో ఏడో వాణ్ణి" అని ఉంది.

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమ ఆధీనంలో ఉండే బానిసల్ని, నౌకర్లను నిష్కారణంగా కొట్టడం, వారి మీద దౌర్జన్యం చేయటం పెద్దనేరం. ఒకవేళ ఆ నేరానికి పాల్పడినట్లయితే దానికి పరిహారంగా వారిని విడుదల అయినా చేయాలి లేదా మరే విధంగానయినా వారిని తమ పట్ల ప్రసన్నుల్ని చేసుకోవాలి. లేకపోతే ఆ విధంగా దౌర్జన్యం చేసేవాడు దేవుని దృష్టిలో నేరస్థుడిగా పరిగణించబడతాడు. పోతే హదీసులో పేర్కొనబడిన ఆ ఏడుగురు అన్నదమ్ములూ దైవప్రవక్త సహచరులు. మదీనాకు వలసవచ్చినవారు (ముహాజిర్లు).

١٦٠٦ - وَعَنْ أَبِي مَسْعُودٍ البَدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنْتُ أَضْرِبُ غُلاماً لِي بِالسَّوْطِ، فَسَمِعْتُ صَوْتاً مِنْ خَلْفِي: «اعْلَمْ أَبَا مَسْعُودٍ» فَلَمْ أَفْهَمِ الصَّوْتَ مِنَ الْغَضَبِ، فَلَمَّا دَنَا مِنِّي إِذا هُوَ رَسُولُ اللهِ ﷺ فَإِذَا هُوَ يَقُولُ: «اعلَمْ أَبَا مَسْعُودٍ أَنَّ اللهَ أَقْدَرُ عَلَيْكَ مِنْكَ عَلى هَذَا الْغُلامِ» فَقُلْتُ: لا أَضْرِبُ مَملُوكاً بَعْدَهُ أَبَداً. وفي روايةٍ: فَسَقَطَ السَّوْطُ مِنْ يَدِي

1606. హజ్రత్ అబూ మస్ఊద్ బద్రీ (రజి) కథనం: నేను నా బానినను కొరడాతో కొడుతున్నప్పుడు వెనుక నుంచి, "విను! అబూ మస్ఊద్!" అన్న గొంతు వినిపించింది. కాని నేను ఆవేశంలో ఆ గొంతుని అర్థం చేసుకోలేక పోయాను. ఆ వ్యక్తి దగ్గరికి వచ్చిన తరువాత తెలిసింది- ఆయన దైవప్రవక్త (సల్లం) అని. ఆయన నన్ను (మందలిస్తూ), "అబూ మస్ఊద్! నీకు ఈ బానిస మీదున్న అధికారం కన్నా దేవునికి నీమీదున్న అధికారం గొప్పది జాగ్రత్త!" అని అంటున్నారు. తక్షణమే

مِنْ هَيْئَتِهِ. وَفي رِوَايَةٍ: فَقُلْتُ: يَا رَسُول اللهِ! هُوَ حُرٌّ لِوَجْهِ اللهِ تعالى، فَقَالَ: «أَمَا لَوْ لَمْ تَفْعَلْ، لَلَفَحَتْكَ النَّارُ، أَوْ لَمَسَّتْكَ النَّارُ» رواه مسلم بهذِهِ الرِّوَايَاتِ.

నేను "ఇక నుంచి నేను ఏ బానిసనూ కొట్టను" అని ప్రతిజ్ఞ చేసుకున్నాను.

వేరొక ఉల్లేఖనంలో "దైవప్రవక్తను చూడగానే భయంతో నాచేతిలోని కొరడా జారి క్రిందపడింది" అని ఉంది.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: వెంటనే నేను "దైవప్రవక్తా! అల్లాహ్ ప్రసన్నత కోసం నేనీ బానిసకు స్వేచ్ఛనిస్తున్నాను" అని అన్నాను. అది విని ఆయన "నువ్వాకవేళ అతనికి స్వేచ్ఛ ఇవ్వకపోతే నరకాగ్ని నిన్ను తప్పకుండా చుట్టుకుంటుంది (లేక) అంటుకుంటుంది" అని హెచ్చరించారు. ఈ ఉల్లేఖనాలన్నీ ముస్లిం పేర్కొన్నవి.

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) తమ ఆధీనంలో ఉండే బానిసల్ని, నౌకర్లను నిష్కారణంగా దండించటం లేక తప్పుకు మించి శిక్షించటం చేయరాదని ఈ హదీసులో హెచ్చరించటం జరిగింది.

2) దైవం తరపు నుంచి దైవప్రవక్త (సల్లం)కు ప్రసాదించబడిన గాంభీర్యం గురించి కూడా ఈ హదీసులో కాస్త వివరించటం జరిగింది.

١٦٠٧ - وَعَن ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ ضَرَبَ غُلاماً له حَدًّا لَمْ يَأْتِهِ، أَو لَطَمَهُ، فَإِنَّ كَفَّارَتَهُ أن يُعْتِقَهُ» رواه مسلم.

1607. హజ్రత్ ఉబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరైనా తన బానిసను అతను చేయని నేరానికి శిక్షిస్తే లేక చెంపదెబ్బ కొడితే అతనికి స్వేచ్ఛ ఇచ్చేయటమే దానికి పరిహారం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఖాజీ అయాజ్ ఇలా అంటున్నారు: అలాంటప్పుడు బానిసను విడుదల చేయటం వాజిబ్ (తప్పనిసరి) కాదనీ, కేవలం అభిలషణీయం మాత్రమేనన్న విషయంపై పండితుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. అయితే ఆ విధంగా విడుదల చేయటం వల్ల లభించే పుణ్యం సాధారణ విడుదలకు లభించే పుణ్యానికి సమానం కాదుగాని అది యజమాని దౌర్జన్యానికి మాత్రం తప్పకుండా పరిహారం అవుతుంది.

١٦٠٨ ـ وعَنْ هِشَامِ بْنِ حَكِيمِ بْنِ حِزَامٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ مَرَّ بِالشَّامِ عَلَى أُنَاسٍ مِنَ الأَنبَاطِ، وَقَدْ أُقِيمُوا فِي الشَّمْسِ، وَصُبَّ على رُؤُوسِهِمُ الزَّيْتُ! فَقَالَ: مَا هٰذَا؟ قِيلَ: يُعَذَّبُونَ في الخَرَاجِ، وَفي رِوَايَةٍ: حُبِسُوا في الجِزيَةِ. فَقَالَ هِشَامٌ: أَشْهَدُ لَسَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ اللهَ يُعَذِّبُ الَّذِينَ يُعَذِّبُونَ النَّاسَ فِي الدُّنْيَا» فَدَخَلَ عَلى الأَمِيرِ، فَحَدَّثَهُ، فَأَمَرَ بِهِم فَخُلُّوا. رواه مسلم. «الأَنبَاطُ» الفَلَّاحُونَ مِنَ العَجَمِ.

1608. హజ్రత్ హిషామ్ బిన్ హకీమ్ బిన్ హిజామ్ (రజి) కథనం ప్రకారం ఒకసారి ఆయన సిరియా గుండా వెళుతుంటే ఒకచోట ఆయనకు కొందరు అరబ్బేతర రైతులు కనిపించారు. వారిని ఎండలో నిలబెట్టి వారి తలల మీద జైతూన్ నూనె పోయడం జరిగింది. అదిచూసి ఆయన "ఇక్కడ ఏం జరుగుతుంది?" అని అడిగారు. "వీరిని పన్ను చెల్లించ నందుకు శిక్షించటం జరుగుతోంది." వేరొక ఉల్లేఖనం ప్రకారం, "జిజ్‌యా చెల్లించనందుకు వీరిని బంధించటం జరిగింది" అని ఎవరో ఆయనకు చెప్పారు. అది విని ఆయన, "ప్రపంచంలో మనుషుల్ని శిక్షించే వారిని దేవుడు శిక్షిస్తాడని దైవప్రవక్త (సల్లం) చెబుతుండగా నేను విన్నాను. దీనికి నేను సాక్ష్యం చెబుతాను" అని అన్నారు. తర్వాత ఆయన వారి గవర్నరు దగ్గరికి వెళ్ళి అతనికి ఈ హదీసు తెలియజేశారు. ఫలితంగా గవర్నరు ఆదేశం మేరకు వారిని వదిలేయటం జరిగింది. (ముస్లిం)

'అన్‌బాత్' అంటే అరబ్బేతర రైతులు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇస్లామీయ రాజ్యపరిధుల్లో ఉండే ముస్లిమేతరుల ఆధీన భూముల నుండి వచ్చే ఆదాయంలో నుండి వసూలు చేసే పన్నును 'ఖిరాజ్' అని అంటారు. ముస్లింల భూముల ఆదాయం నుండి వసూలు చేసే పన్నును 'ఉష్ర్' అని అంటారు.

అదే విధంగా ఇస్లామీయ రాజ్యంలో ఉండే జిమ్మీల (శరణార్థుల) ధన మానప్రాణాలను రక్షించినందుకుగాను వారినుండి వసూలు చేసే వార్షిక రుసుమును 'జిజ్‌యా' అని అంటారు. ముస్లింలు ప్రతి సంవత్సరం ఇస్లామీయ రాజ్యానికి జకాత్ చెల్లిస్తారు. అలాగే ముస్లిమేతరులు జిజ్‌యా చెల్లిస్తారు.

2) ఇక్కడ 'శిక్ష' అంటే దేవుడు నరకంలో నరకవాసులకు విధించే ఒక ప్రత్యేక రకమైన శిక్ష అన్నమాట. ప్రపంచంలో ఎవరైనా అలాంటి శిక్ష విధించటాన్ని దేవుడు ఇష్టపడడు. ఆ శిక్ష విధించేవారిని ప్రళయదినాన తాను ఆ శిక్షకు గురిచేస్తాడు. మండుటెండలో నిలబెట్టి తలమీద జైతూన్ నూనె పోయటం కూడా ఒక రకంగా నరకయాతనే. కనుకనే హిషామ్ (రజి) గవర్నరుకు దైవప్రవక్త హదీసు వినిపించి ఆ శిక్షను ఆపు చేయించారు.

3) మంచిని ఆదేశించి చెడుని నిర్మూలించే బాధ్యతను నిర్వర్తించటం ప్రతి ముస్లిం విధి.

4) దౌర్జన్యకారుల్ని వారు చేస్తున్న దౌర్జన్యాల గురించి హెచ్చరించాలి. దానివల్ల వారు దౌర్జన్యకాండను మానుకోవచ్చు.

١٦٠٩ ـ وَعَن ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: رَأَى رَسُولُ اللهِ ﷺ حِمَاراً مَوْسُومَ الوجْهِ، فَأَنْكَرَ ذٰلِكَ. فَقَالَ: وَاللهِ! لا أَسِمُهُ إلا أَقْصَى شَيءٍ مِنَ الوجْهِ، وَأَمَرَ بِحِمَارِهِ: فَكُوِيَ في جَاعِرَتَيْهِ، فَهُوَ أَوَّلُ مَنْ كَوَى الجَاعِرَتَيْنِ. رواه مسلم. «الجَاعِرَتَانِ» نَاحِيَتَا الوَرِكَيْنِ حَوْلَ الدُّبُر.

1609. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఒక గాడిద మొహం మీద (గుర్తుకోసం) వాతపెట్టబడి ఉండటం చూసి దైవప్రవక్త (సల్లం) ఆ విధంగా మొహం మీద వాతపెట్టటాన్ని చాలా అసహ్యించుకున్నారు.

ఆ తర్వాత ఇబ్నె అబ్బాస్ (రజి) (ఒక గాడిదను చూపిస్తూ), "దైవసాక్షి! నేను దీనికి వాతపెడతాను కాని దీని మొహానికి అత్యంత దూరంలో పెడతాను" అని అన్నారు. అప్పుడు ఆయన ఆదేశం

మేరకు ఆ గాడిద పిరుదుల కొనభాగం మీద వాతపెట్టటం జరిగింది. ఆ విధంగా (పశువులకు) పిరుదుల కొన భాగం మీద వాత పెట్టించిన మొదటి వ్యక్తి ఆయనే. (ముస్లిం)
'జాయిరతాన్' అంటే పిరుదుల అంచులు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

గుర్తుగా లేక తేడా కన్పించటం కోసం పశువులకు వాతలు పెట్టాల్సి వచ్చినప్పుడు మొహాన్ని వదలిపెట్టి మరెక్కడయినా వాతలు పెట్టాలి.

١٦١٠ ـ وَعَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ مَرَّ عَلَيْهِ حِمَارٌ قد وُسِمَ في وَجْهِهِ، فَقَالَ: «لَعَنَ اللهُ الَّذي وَسَمَهُ» رواه مسلم. وفي رواية لمسلم أَيْضاً: نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الضَّرْبِ في الوجهِ، وَعَنِ الوسْمِ في الوجهِ.

1610. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారే చేసిన వేరొక కథనం: దైవప్రవక్త (సల్లం)కు దారిలో మొహం మీద వాత పెట్టబడివున్న ఒక గాడిద కనిపించింది. దాన్నిచూసి ఆయన "దీనికి వాతపెట్టిన వాణ్ణి దేవుడు శపించుగాక!" అని అన్నారు. (ముస్లిం)
ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలోనే "దైవప్రవక్త (సల్లం) మొహం మీద కొట్టటాన్ని, వాత పెట్టటాన్ని వారించారు" అని ఉంది.

(సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శరీరంలో ముఖం అత్యంత సున్నితమైన భాగం. కనుక మనిషి లేక పశువు ముఖంపైనయినా సరే; కొట్టటం, వాతపెట్టటం లేక ముఖసౌకుమార్యం సహించలేని మరే పని అయినా చేయటం తగదు. అందుకే సంస్కారం నిమిత్తం భార్యని, పిల్లల్ని, నౌకర్లను కొట్టటానికి అనుమతినిచ్చినప్పటికీ మొహం మీద కొట్టకుండా జాగ్రత్తపడాలని తాకీదు చేయటం జరిగింది.

283 వ అధ్యాయం

٢٨٣ ـ بَابُ تَحْرِيمِ التَّعْذِيبِ بِالنَّارِ فِي كُلِّ حيَوَانٍ حَتَّى النَّمْلَةِ وَنَحْوِهَا

ఏ జీవాన్నయినా చివరికి చీమలాంటి వాటినయినా అగ్నిలో కాల్చి శిక్షించరాదు

١٦١١ ـ عَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَعَثَنَا رَسُولُ اللهِ ﷺ في بَعْثٍ فَقَالَ: «إِنْ وَجَدْتُم فُلاناً وَفُلاناً» لِرَجُلَيْنِ مِنْ قُرَيْش سَمَّاهُمَا «فَأَحْرِقُوهُمَا بِالنَّارِ» ثُمَّ قَالَ رَسُولُ اللهِ حِينَ أَرَدْنَا الخُرُوجَ: «إِنِّي كُنْتُ أَمَرْتُكُمْ أَنْ تُحرِقُوا فُلاناً وَفُلاناً، وَإِنَّ النَّارَ لَا يُعَذِّبُ بِهَا إلا اللهُ، فَإِنْ وَجَدْتُمُوهُمَا فَاقْتُلُوهُمَا» رواه البخاري.

1611. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని ఓ సైనిక చర్య నిమిత్తం పంపుతూ, "మీకు గనక ఫలానా వారు (ఖురైష్‌కు చెందిన ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పారు) కనబడితే వారిని అగ్నితో కాల్చేయండి" అని ఆదేశించారు. అయితే ఆ తర్వాత మేము బయలుదేరినప్పుడు ఆయన మళ్ళీ, "నేను మిమ్మల్ని ఫలానా ఫలానా వ్యక్తులు కనబడితే అగ్నితో కాల్చమని ఆదేశించాను. కాని కేవలం అల్లాహ్ మాత్రమే అగ్నితో శిక్షించగలడు. కనుక వారు గనక కనబడితే మీరు వారిని చంపండి చాలు" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అగ్నిలో కాల్చే శిక్ష ఎవరికీ విధించరాదు. ఆఖరికి తమ శత్రువులకయినా సరే. దైవప్రవక్త (సల్లం) తన రెండవ ఆదేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

١٦١٢ ـ وَعَن ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا مَعَ رَسُولِ اللهِ ﷺ في سَفَرٍ،

1612. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం: ఒకానొక ప్రయాణంలో మేము

فانطَلَقَ لحاجَتِهِ، فَرَأَينَا حُمَّرَةً مَعَهَا فَرْخَانِ، فَأَخَذْنَا فَرْخَيْهَا، فَجَاءَتِ الحُمَّرَةُ فَجَعَلَتْ تَعرِشُ فَجَاءَ النَّبِيُّ ﷺ فَقَالَ: «مَنْ فَجَعَ هذِهِ بِوَلَدِهَا! رُدُّوا وَلَدَهَا إِلَيْهَا» وَرَأَى قَرْيَةَ نَمْلٍ قَدْ حَرَّقْنَاهَا، فَقَالَ: «مَنْ حَرَّقَ هذِهِ؟» قُلْنَا: نَحْنُ. قَالَ: «إِنَّه لَا يَنْبَغِي أَنْ يُعَذِّبَ بالنَّارِ إِلَّا رَبُّ النَّارِ». رواه أبو داود بإسناد صحيح. قوله: «قَرْيَةُ نَمْلٍ» مَعْنَاهُ: مَوْضِعُ النَّمْلِ مَعَ النَّمْلِ.

దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నప్పుడు జరిగిన సంఘటన. దైవప్రవక్త (సల్లం) కాలకృత్యాలు తీర్చుకోవటానికి వెళ్ళి ఉన్నారు. ఆ సమయంలో మాకు (పిచ్చుకలాంటి) ఒక ఎరుపురంగు పక్షి కనిపించింది. దానివెంట రెండు కూనలున్నాయి. మేము ఆ కూనల్ని పట్టుకున్నాం. అప్పుడు ఆ పక్షి వెంట పడి మా చుట్టూ తారట్లాడ సాగింది. అంతలో దైవప్రవక్త (సల్లం) వచ్చారు. ఆయన ఆ దృశ్యం చూసి, "ఈ పక్షిని దాని పిల్లల మూలంగా బాధపెట్టిం దెవరు? దాని పిల్లల్ని దానికి తిరిగిచ్చే యండి" అని అన్నారు.

ఆ తర్వాత ఆయన మేము కాల్చివేసిన ఒక చీమలపుట్టను చూసి "ఈ పుట్టను ఎవరు కాల్చారు?" అని అడిగారు. 'మేమే'నని చెప్పాం. అందుకాయన (మమ్మల్ని మందలిస్తూ)"అగ్నితో శిక్షిం చటం అగ్నిప్రభువుకే శోభిస్తుంది" అని అన్నారు. (అబూదావూద్ దీనిని దృఢ మైన ఆధారాలతో వెలికితీశారు)

"ఖర్‌యతు నమ్‌లిన్" అంటే చీమలు ఉన్న పుట్ట (చీమలు లేని పుట్టకాదు).

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1)పక్షికూనల్ని పట్టుకొని పక్షుల్ని హింసించటం, చీమ మొదలగు పురుగుల పుట్టలను

పురుగులతో సహాకాల్చి చంపటం వారించబడింది. అయితే ఖాళీ పుట్టల్ని మాత్రం కాల్చవచ్చు. అందులో తప్పులేదు.

2) ఒకడు ఇంకొకడ్ని అగ్నితో కాల్చి చంపితే దానికి ప్రతిగా అతనికి కూడా అగ్ని శిక్ష విధించటం ధర్మసమ్మతం కాదుగాని హతుని వారసులు గనక హంతకుణ్ణి కూడా అలాగే చంపాలని డిమాండ్ చేస్తే మాత్రం హత్యాశిక్ష క్రింద అలా చేయవచ్చు. లేకపోతే ఖడ్గంతో అతని తల నరికి అయినా ప్రతీకారం చేయవచ్చు.

284 వ అధ్యాయం

٢٨٤ - بَابُ تَحْرِيمِ مَطْلِ الْغَنِيِّ بِحَقٍّ طَلَبَهُ صَاحِبُهُ

హక్కుదారుడు స్థితిమంతుణ్ణి తన హక్కు ఇవ్వమని అడిగినప్పుడు అతను హక్కుదారునికి హక్కు ఇవ్వకుండా వాయిదాలు వేయటం ధర్మసమ్మతం కాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَن تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَىٰ أَهْلِهَا﴾ [النساء: ٥٨].

وقَالَ تَعَالَى: ﴿فَإِنْ أَمِنَ بَعْضُكُم بَعْضًا فَلْيُؤَدِّ الَّذِي اؤْتُمِنَ أَمَانَتَهُ﴾ [البقرة: ٢٨٣].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ముస్లిములారా! అమానతులను యోగ్యులైన వారికి అప్పగించండి అని అల్లాహ్ మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు." *(నిసా: 58)*

"మీలో ఎవరైనా మరొకర్ని నమ్మి అతనితో ఒక వ్యవహారం చేసినట్లయితే, ఆ వ్యక్తి తన వద్ద ఉన్న అమానతును తిరిగి ఇవ్వాలి." *(బఖర: 283)*

ముఖ్యాంశాలు

అమానతులంటే హక్కులు. అవి దేవుని హక్కులయినా కావచ్చు, దాసుల హక్కులయినా కావచ్చు. మొత్తానికి దీని భావం ఏమిటంటే, మీరు హక్కులన్నిటినీ- దేవుని హక్కుల్ని, దాసుల హక్కుల్ని- నెరవేర్చండి. ఎవరి హక్కునూ కాజేయకండి. ఒకరి హక్కుని కాజేయటం నీతినిజాయితీలకు విరుద్ధం. అలాగే ఎవరైనా తమ దగ్గర ఏమీ తాకట్టు పెట్టుకోకుండా ఎవరినీ సాక్షిగా ఉంచకుండా ఎదుటి వ్యక్తి మీద నమ్మకం కొద్దీ అతనితో బాకీ వ్యవహారం చేస్తే ఆ వ్యక్తి ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ అతని అమానతును చెల్లించాలని రెండో సూక్తికి భావం. హక్కుదారునికి అతని హక్కు చెల్లించకుండా అనవసరంగా వాయిదాలు వేస్తూ పోవటం నిజాయితీకి విరుద్ధం కనుక అలా చేయటం నిషిద్ధం అనే విషయాన్ని ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ సూక్తుల ఆధారంగానే ప్రతిపాదించారు.

١٦١٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَطْلُ الْغَنِيِّ

1613. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్తోమత

ظُلْمٌ، وَإذا أُتبِعَ أَحَدُكُم عَلى مَلِيءٍ فَلْيَتْبَعْ» متفقٌ عليه. مَعْنَى «أُتبِعَ» أُحِيلَ.

కలవాడు (అప్పు తీర్చటంలో) ఆలస్యం చేయటం అన్యాయం. మీలో ఎవరినైనా స్తోమత కలిగిన వ్యక్తికి అప్పజెపితే అతను ఆ వ్యక్తి వెంట పడి (తన రుణాన్ని వసూలు చేసుకోవాలి). (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని హవాలా ప్రకరణం మొదలు - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఆలస్యం చేయటమంటే అప్పు తీర్చే స్తోమత ఉండికూడా రుణదాతకు అతని బాకీ తీర్చకుండా అనవసరంగా వాయిదాలు వేస్తూపోవటం. ఇలా చేయటం మహాపాపం.

2) గొడవను సద్దుమణచటం కోసం లేక మరేకారణం చేతనయినా రుణదాతను మరే ధనవంతునికయినా అప్పగించి అతన్నుండి తన బాకీ వసూలు చేసుకోమని చెబితే రుణదాత ఆ ప్రతిపాదనను ఒప్పుకోవాలి. మొత్తానికి ఈ హదీసులో వ్యవహారాలు ఉత్తమంగా ఉండాలని ప్రబోధించటం జరిగింది.

285 వ అధ్యాయం

٢٨٥ ـ بَابُ كَرَاهَةِ عَوْدِ الإِنْسَانِ فِي هِبَةٍ لَمْ يُسَلِّمْهَا إِلَى الْمَوْهُوبِ لَهُ وَفِي هِبَةٍ وَهَبَهَا لِوَلَدِهِ وَسَلَّمَهَا أَوْ لَمْ يُسَلِّمْهَا، وَكَرَاهَةِ شِرَائِهِ شَيْئاً تَصَدَّقَ بِهِ مِنَ الَّذِي تَصَدَّقَ عَلَيْهِ، أَوْ أَخْرَجَهُ عَنْ زَكَاةٍ، أَوْ كَفَّارَةٍ وَنَحْوِهَا، وَلاَ بَأْسَ بِشِرَائِهِ مِنْ شَخْصٍ آخَرَ قَدِ انْتَقَلَ إِلَيْهِ

అప్పగించని కానుకను తిరిగి తీసుకోవటం, తమ సంతానానికి ఇచ్చిన కానుకను అది వారికి అప్పగించినా అప్పగించకపోయినా వాటిని తిరిగి తీసుకోవటం అవాంఛనీయం. తాను సదఖాగాగాని లేక జకాత్ లేక పరిహారం (కఫ్ఫారా)గా గాని ఇతరులకు ఇచ్చివేసిన వస్తువుల్ని తిరిగి వారినుండే కొనుక్కోవటం అవాంఛనీయం. ఒకవేళ ఆ వస్తువు వేరెవరి దగ్గరికయినా వెళ్ళిపోయిన తర్వాత దాన్ని వారి దగ్గరినుంచి కొనుక్కుంటే మాత్రం తప్పులేదు

١٦١٤ ـ عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «الَّذِي يَعُودُ فِي هِبَتِهِ كَالكَلْبِ يَرجِعُ فِي قَيْئِهِ» وَفِي رِوَايَةٍ:

1614. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తాను వేరొకరికి ఇచ్చిన కానుకను తిరిగి వాపసు తీసుకునేవాడు వాంతి చేసుకొని తిరిగి ఆ వాంతినే నాకే కుక్కతో సమానం. *(బుఖారీ-ముస్లిం)*

«مَثَلُ الَّذِي يَرْجِعُ فِي صَدَقَتِه، كَمَثَلِ الكَلْبِ يَقِيءُ، ثُمَّ يَعُودُ فِي قَيْئِهِ فَيَأْكُلُهُ» متفقٌ عليه.
وفي رواية: «العَائِدُ في هِبَتِهِ كالعَائِدِ في قَيْئِهِ».

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: వేరొకరికి ఇచ్చేసిన తర్వాత సదఖాను వాపసు తీసుకునేవాడి ఉపమానం ఎలా ఉంటుందంటే వాంతి చేసుకొని మళ్ళీ ఆ వాంతి దగ్గరికే వెళ్ళి దాన్ని నాకే కుక్కలాగుంటుంది.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఇతరులకు కానుక ఇచ్చి తిరిగి వాపసు తీసుకునేవాడు వాంతి చేసుకొని తిరిగి ఆ వాంతిలోకే మరలే వానితో సమానం.

(సహీహ్ బుఖారీలోని హిబా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కానుకను వాపసు తీసుకునేవాణ్ణి కుక్కతో, అలాంటి కానుకను వాంతితో పోల్చటం జరిగింది. ఈ రెండూ మనుషులు విపరీతంగా అసహ్యించుకునేవే. అయితే ఈ పోలిక పరులకు ఇచ్చిన కానుకలకు మాత్రమే పరిమితమని పండితులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ మనిషి తన సంతానానికో, మనవళ్ళకో లేక మునిమనవళ్ళకో ఏదయినా వస్తువు కానుకగా ఇచ్చి దాన్ని తిరిగి వాపసు తీసుకుంటే అది అంతటి తీవ్రమైన విషయం కాదనీ, అతను అలా తీసుకోవచ్చని పండితులు అంటున్నారు.

١٦١٥ ـ وَعَنْ عُمَرَ بْنِ الخَطَّاب رَضِيَ اللهُ عَنْهُ قَالَ: حَمَلْتُ عَلَى فَرَسٍ في سَبِيلِ اللهِ، فَأَضَاعَهُ الَّذي كَانَ عِنْدَهُ، فَأَرَدتُ أَنْ أَشْتَرِيَهُ، وَظَنَنْتُ أَنَّهُ يَبِيعُهُ

1615. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం: దైవమార్గంలో పోరాటం నిమిత్తం నేను ఒక గుర్రం విరాళంగా ఇచ్చాను. ఆ గుర్రాన్ని తన దగ్గర ఉంచుకున్న వ్యక్తి దాన్ని పాడుచేశాడు. (అంటే అతను సరిగా దాని బాగోగులు పట్టించుకోలేదు). అందుకని నేనే ఆ గుర్రాన్ని అతని దగ్గర్నుంచి కొందామని నిర్ణయించుకున్నాను. నాకయితే అతను దాన్ని తక్కువ ధరకే అమ్ము

بِرُخْصٍ، فَسَأَلْتُ النَّبِيَّ ﷺ فَقَالَ: «لَا تَشْتَرِهِ وَلَا تَعُدْ فِي صَدَقَتِكَ وَإِن أَعْطَاكَهُ بِدِرْهَمٍ، فَإِنَّ الْعَائِدَ فِي صَدَقَتِهِ كَالْعَائِدِ فِي قَيْئِهِ» متفقٌ عليه. قوله: «حَمَلْتُ عَلى فَرَسٍ فِي سَبِيلِ اللهِ» مَعْنَاهُ: تَصَدَّقْتُ بِهِ عَلى بَعْضِ المُجَاهِدِينَ.

తాడని భావించాను. తర్వాత (దీని గురించి) దైవప్రవక్త (సల్లం) ను అడిగాను. అందుకాయన, "దాన్ని కొనవద్దు. అతను దాన్ని నీకు ఒక దిర్హమ్‌కు బదులుగా ఇచ్చినాసరే, నీ సదఖాను వాపసు తీసుకోమాకు. ఎందుకంటే సదఖా చేసి తిరిగి తీసుకునే వాడు వాంతి చేసుకొని ఆ తర్వాత దాన్ని నాకే వాడితో సమానం." అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

'హమల్‌తు' అంటే నేను దాన్ని ఒక యోధునికి సదఖా చేశాను అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని హిబాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దానంగా ఇచ్చినవాటిని డబ్బులిచ్చి అయినా కొనరాదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

286 వ అధ్యాయం

٢٨٦ ـ بَابُ تَأْكِيدِ تَحْرِيمِ مَالِ الْيَتِيمِ

అనాథుల సొమ్ము నిషిద్ధమన్న దాని గురించి తాకీదు

قَالَ اللهُ تَعَالى: ﴿إِنَّ الَّذِينَ يَأْكُلُونَ أَمْوَالَ الْيَتَامَى ظُلْمًا إِنَّمَا يَأْكُلُونَ فِي بُطُونِهِمْ نَارًا وَسَيَصْلَوْنَ سَعِيرًا﴾ [النساء: ١٠]. وقَالَ تَعَالى: ﴿وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ أَحْسَنُ﴾ [الأنعام: ١٥٢]. وقَالَ تَعَالى: ﴿وَيَسْأَلُونَكَ عَنِ الْيَتَامَى قُلْ إِصْلَاحٌ لَهُمْ خَيْرٌ وَإِنْ تُخَالِطُوهُمْ فَإِخْوَانُكُمْ وَاللهُ يَعْلَمُ الْمُفْسِدَ مِنَ الْمُصْلِحِ﴾ [البقرة: ٢٢٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"అనాథుల ఆస్తిని అన్యాయంగా తినేవారు వాస్తవానికి తమ పొట్టలను అగ్నితో నింపుకుంటారు. వారు తప్పకుండా మండే నరకాగ్నిలో త్రోయబడతారు." *(నిసా: 10)*

"అనాథుల ఆస్తి దరిదాపులకు పోకండి, ఉత్తమమైన రీతిలో తప్ప." *(అన్‌ఆమ్: 152)*

అనాథులతో వ్యవహరించే తీరుని గురించి వారు నిన్ను అడుగుతారు. నీవు వారికి ఇలా బోధించు: "ఏ విధంగా వ్యవహరిస్తే వారికి ఎక్కువ మేలు కలుగుతుందో, ఆ విధంగా వ్యవహరించటం ఉత్తమం. ఒకవేళ మీరూ వారూ కలిసి ఉంటూ, ఉభయుల ఖర్చులను ఉమ్మడిగా భరిస్తే, అందులో అభ్యంతరం లేదు. ఎటొచ్చీ వారు మీకు సోదరతుల్యులే కదా! కీడు చేసేవారెవరో మేలు చేసేవారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు." *(బఖర: 220)*

١٦١٦ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «اجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ!» قَالُوا: يَارَسُولَ اللهِ! وَمَا هُنَّ؟ قَالَ: «الشِّرْكُ بِاللهِ، وَالسِّحْرُ، وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ، وَأَكْلُ الرِّبَا، وَأَكْلُ مَالِ الْيَتِيمِ، وَالتَّوَلِّي يَوْمَ

1616. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ప్రాణాంతకమైన ఏడు విషయాలకు దూరంగా ఉండండి" అని బోధించారు. దానికి సహచరులు "దైవప్రవక్తా! ఏమిటవి?" అని అడిగారు. అందుకాయన ఇలా వివరించారు:

الزَّحْفِ، وقذفُ المُحْصَنَاتِ المُؤمِناتِ الغَافِلاتِ» متفقٌ عليه. «المُوبِقاتُ» المُهلِكاتُ.

"అల్లాహ్‌కు సహవర్తుల్ని నిలబెట్టడం, చేతబడి చేయటం, దేవుడు నిషిద్ధం చేసిన ప్రాణిని అన్యాయంగా చంపటం, వడ్డీ తినటం, అనాథుని సొమ్ము తినేయటం, దైవతిరస్కారులతో యుద్ధం జరిగినప్పుడు వెన్ను చూపి పారిపోవటం, అమాయకులూ, సౌశీల్యవతులూ అయిన విశ్వాస స్త్రీల మీద అభాండాలు వేయటం."

(బుఖారీ-ముస్లిం)

'మూబిఖాత్' అంటే ప్రాణాంతకమైనవి అని భావం.

(సహీహ్ బుఖారీలోని వసాయా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైవన్నీ ఘోరమైన పాపాలు. వాటిలో షిర్క్ అన్నిటికంటే పెద్ద పాపం. ఎందుకంటే షిర్క్ ఎన్నటికీ క్షమార్హం కాని నేరం. ముష్రిక్కు (షిర్క్‌కు పాల్పడిన వాడు) ఎల్లకాలం నరకంలోనే పడివుంటాడు. ఆ ఒక్కదాన్ని తప్ప మిగతా పాపాలను దేవుడు తలచుకుంటే మన్నించగలడు. ఒకవేళ దేవుడు మన్నించని పక్షంలో ఆ పాపాలకు గాను నరకంలో శిక్షననుభవించవలసి ఉంటుంది. ఆ తర్వాత అతను గనక విశ్వాసి అయినట్లయితే అతన్ని నరకం నుండి విడిపించి స్వర్గానికి పంపటం జరుగుతుంది.

287 వ అధ్యాయం

٢٨٧ - بَابُ تَغْلِيظِ تَحْرِيمِ الرِّبَا

వడ్డీ కఠినంగా నిషేధించబడింది

قَالَ اللهُ تَعَالى: ﴿ٱلَّذِينَ يَأْكُلُونَ ٱلرِّبَوٰا۟ لَا يَقُومُونَ إِلَّا كَمَا يَقُومُ ٱلَّذِى يَتَخَبَّطُهُ ٱلشَّيْطَٰنُ مِنَ ٱلْمَسِّ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوٓا۟ إِنَّمَا ٱلْبَيْعُ مِثْلُ ٱلرِّبَوٰا۟ ۗ وَأَحَلَّ ٱللَّهُ ٱلْبَيْعَ وَحَرَّمَ ٱلرِّبَوٰا۟ ۚ فَمَن جَآءَهُۥ مَوْعِظَةٌ مِّن رَّبِّهِۦ فَٱنتَهَىٰ فَلَهُۥ مَا سَلَفَ وَأَمْرُهُۥٓ إِلَى ٱللَّهِ ۖ وَمَنْ عَادَ فَأُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٧٥﴾ يَمْحَقُ ٱللَّهُ ٱلرِّبَوٰا۟ وَيُرْبِى ٱلصَّدَقَٰتِ﴾ إلى قَوْلِهِ تَعَالى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَذَرُوا۟ مَا بَقِىَ مِنَ ٱلرِّبَوٰٓا۟﴾ [البقرة: ٢٧٥ـ٢٧٨].

وَأَمَّا الأَحَادِيثُ فَكَثِيرَةٌ في الصَّحِيحِ مَشْهُورَةٌ، ، مِنْها حَدِيثُ أَبي هُرَيْرَةَ السَّابِقُ في الْبَابِ قَبْلَهُ.

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"వడ్డీ తినేవారి స్థితి షైతాను పట్టటం వల్ల ఉన్మాది అయిన వ్యక్తి స్థితి లాంటిది. ఈ స్థితికి వారు గురికావటానికి కారణం వారు "వ్యాపారం కూడా వడ్డీ లాంటిదేగా" అని అనటమే. వీరికి అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మసమ్మతం (హలాల్) చేశాడు. వడ్డీని నిషిద్ధం (హరామ్) చేశాడు. కనుక తన ప్రభువు చేసిన ఈ హితబోధ అందే వ్యక్తి మున్ముందు వడ్డీ తినటం త్యజిస్తే, అతను పూర్వం తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారం చివరకు అల్లాహ్ వద్దకే పోతుంది. ఈ ఆదేశం తర్వాత మళ్ళీ ఈ దుశ్చేష్టకు పాల్పడే వాడు నిశ్చయంగా నరకవాసి. అక్కడ అతడు శాశ్వతంగా ఉంటాడు. అల్లాహ్ వడ్డీని నశింప జేస్తాడు. దాన ధర్మాలను పెంచి అధికం చేస్తాడు. కృతఘ్నుడూ, దుష్టుడూ అయిన వ్యక్తిని అల్లాహ్ ప్రేమించడు. కాని విశ్వసించి మంచి పనులు చేసేవారికి, నమాజును స్థాపించే వారికి, జకాత్‌ను ఇచ్చేవారికి వారి ప్రభువువద్ద తగిన ప్రతిఫలం లభిస్తుంది. వారికి భయంకాని, శోకంకాని కలిగే అవకాశం లేదు."

"విశ్వసించిన ప్రజలారా! మీరు నిజంగా విశ్వాసులే అయితే, అల్లాహ్‌కు భయపడండి. ఇంకా మీకు ప్రజల నుండి రావలసిన వడ్డీని విడిచి పెట్టండి." *(అల్ బఖర: 275-278)*

పోతే దీనికి సంబంధించిన సుప్రసిద్ధమైన

హదీసులు 'సహీహ్'లో ఎన్నోఉన్నాయి. వాటిలో ఇంతకు ముందు అధ్యాయంలో వచ్చిన అబూహురైరా (రజి) హదీసు కూడా ఉంది.

١٦١٧ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: «لَعَنَ رَسُولُ اللهِ ﷺ آكِلَ الرِّبَا وَمُوكِلَهُ» رواه مسلم. زاد الترمذي وغيره: «وَشَاهِدَيْهِ، وَكَاتِبَهُ».

1617. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం వడ్డీ తినేవారిని, తినిపించేవారిని దైవప్రవక్త (సల్లం) శపించారు (ముస్లిం).

తిర్మిజీ తదితరులు అదనంగా "వడ్డీ వ్యవహారానికి సాక్షులుగా ఉండే వారిద్దరినీ, ఆ వ్యవహారం రాసే వాణ్ణి కూడా శపించారు" అని పేర్కొన్నారు.

(సహీహ్ ముస్లింలోని ముసాఖాత్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని లావాదేవీల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

వడ్డీ తినేవారు, తినిపించేవారంటే వడ్డీలకు డబ్బు ఇచ్చిపుచ్చుకునేవారని భావం. ఈ హదీసు వడ్డీ వ్యవహారాన్ని కఠినంగా నిషేధిస్తోంది. ఇచ్చిపుచ్చుకునేవారిని మాత్రమే కాకుండా ఆ వ్యవహారానికి సాక్షులుగా ఉండేవారిని, దాన్ని రాసేవారిని కూడా అందులో శపించటం జరిగింది. మరి చూడబోతే సాక్షులకు, రాతగాళ్ళకు ఆ వ్యవహారంలో ఎలాంటి భాగస్వామ్యం ఉండదు. కాని ఒకింత సహాయం అందజేసినందుకు వారిని కూడా శాపగ్రస్తులుగా పేర్కొనటం జరిగింది. కనుక వడ్డీ వ్యవహారానికి ఏ మాత్రం సహాయసహకారాలు అందజేసినా అది కూడా దైవాగ్రహానికి, దేవుని శాపానికి కారణభూత మవుతుంది. అయితే వడ్డీని ఇంత కఠినంగా నిషేధించటానికి కారణం ఏమిటి? అంటే ఇస్లాం ధర్మం సానుభూతి, సౌభ్రాతృత్వం, త్యాగం, పరోపకార భావాల మీద ఆధారపడి ఉండే సమాజాన్ని నెలకొల్పగోరుతుంది. ఎవరికైనా ధనం అవసరమయితే సమాజంలోని ధనవంతులు దైవమార్గంలో, దేవుని ప్రసన్నత కోసం ఉచితంగా వారి ధనావసరాన్ని పూర్తి చేయాలి లేదా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా వారికి ధనం అప్పుగా ఇవ్వాలి. ఇస్లాం స్థాపించగోరుతున్న సమాజం ఇలాంటి ఉన్నతమైన విలువల్ని కలిగి ఉంటుంది. కాని వడ్డీ వ్యవస్థ దీనికి భిన్నంగా స్వార్థం, దురాక్రమణ, దౌర్జన్యం మీద ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థలోని ధనవంతులెవరూ దైవప్రసన్నత కోసం ధన సహాయం చేయరు. వారు ఎప్పుడూ తమ స్వార్థం గురించే ఆలోచిస్తూ ఉంటారు. పేదవాని శరీరం నుండి చివరి

రక్తపు బొట్టును పిండుకున్నప్పటికీ వారి ధనాశ తీరదు. అందుకని ఇస్లాం ధర్మం అన్నిరకాల వడ్డీ వ్యవహారాలనూ నిషేధించింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం తీసుకున్న రుణం మీద లేక వ్యాపార ఉద్దేశ్యాల కోసం తీసుకున్న రుణం మీద దేనిమీదనయినా సరే; అది వడ్డీ పుచ్చుకోవటాన్ని సహించదుగాక సహించదు.

"ఆనాడు అరబ్బుల్లో వర్తక వ్యాపారాల కోసం అప్పు ఇచ్చి పుచ్చుకునే పద్ధతి ఉండేది కాదు. కేవలం కుటుంబ అవసరాల కోసమే ప్రజలు అప్పు తీసుకునేవారు. కనుక ఇస్లాం నిషేధించింది కుటుంబ అవసరాల నిమిత్తం రుణం ఇచ్చి దాని మీద తీసుకునే వడ్డీనేగాని వ్యాపార లావాదేవీల నిమిత్తం ఇచ్చేరుణం మీద తీసుకునే వడ్డీని కాదు, అసలు ఆ కాలంలో వ్యాపార లావాదేవీల నిమిత్తం వడ్డీలకు రుణమిచ్చే ఆచారమే లేదు" అని కొంతమంది అంటారు. కనుకనే వారు వ్యాపార సంబంధ రుణం మీద వడ్డీ తీసుకోవచ్చని చెబుతారు. దాన్ని 'వర్తక వడ్డీ' గా పేర్కొంటారు. వాళ్ళ అభిప్రాయంలో ఈ రకమైన వడ్డీ నిషిద్ధం కాదు, ఎందుకంటే ఇలాంటి రుణాలతో రుణగ్రహీతలు బాగా లాభాలు గడిస్తారు. అలాంటప్పుడు ఆ లాభంలో నుంచి సంవత్సరానికి ఒక నిర్ణీత భాగం రుణదాతకు ఇస్తే అది అధర్మం ఎలా అవుతుంది? నిజానికి అది ధనం అప్పుగా ఇచ్చినందుకు రుణదాతకు లభించవలసిన హక్కు అన్నది వారి వాదన- కాని ఈ వాదన సరైనది కాదు. దానికి అనేక కారణాలున్నాయి. ఒకటేమిటంటే అరబ్బుల్లో వ్యాపార నిమిత్తం రుణం ఇచ్చిపుచ్చుకునే ఆచారం ఉండేది కాదన్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే అరబ్బులు వర్తకవ్యాపారాల కోసం కూడా రుణాలు తీసుకునేవారని చరిత్రలో అనేక దాఖలాలున్నాయి. మరో విషయం ఏమిటంటే వ్యాపారంలో పెట్టిన పెట్టుబడికి తప్పకుండా లాభమే వస్తుందని నమ్మకంగా చెప్పలేము. సాధారణంగా మనం చూస్తూ ఉంటాం. వ్యాపారంలో కొన్నికొన్ని సార్లు లక్షల, కోట్ల రూపాయల నష్టం వస్తుంది. కాని బ్యాంకులు, షావుకార్లు అవేవీ పట్టించుకోరు. ఎట్టి పరిస్థితుల్లోనయినా వారు ప్రతి సంవత్సరం నిర్ణీత మొత్తంలో తమ పెట్టుబడికి 'వడ్డీ'ని వసూలు చేసుకుంటారు. మరి ఇది దౌర్జన్యం కాదా? స్వార్థప్రియత్వం కాదా? పరుల సొమ్మును అన్యాయంగా దోచుకు తినటం కాదా?! సరే ఒకవేళ వ్యాపారంలో నష్టం లేకుండా లాభమే వచ్చిందనుకోండి. అప్పుడు కూడా ఈ వడ్డీ రుణాల మూలంగా బాధలు తప్పవు. వీటివల్ల వస్తువుల ధరలు పెరిగిపోతాయి. వ్యాపారులు తాము చెల్లించిన వడ్డీ మొత్తాన్ని ఉత్పత్తి వ్యయం క్రింద లెక్కగట్టి వస్తువుల ధరలు నిర్ణయిస్తారు. అప్పుడు ప్రజలు ఆ వస్తువుల్ని మనుపటి కంటే ఎక్కువ ధరలకు కొనవలసి వస్తుంది. అందుకని ఇస్లాం ధర్మం అన్నిరకాల వడ్డీ లావాదేవీలను నిషేధించి దౌర్జన్యం, దురాక్రమణ, ధరల పెరుగుదలకు కారణమయ్యే ఒకపెద్ద ద్వారాన్ని మూసివేసింది.

కాని శోచనీయమైన విషయం ఏమిటంటే పాశ్చాత్య దేశాల అంధానుకరణ మూలంగా నేడు ముస్లింలలో కూడా ఆర్థిక వ్యవస్థ మొత్తం వడ్డీ మీదనే ఆధారపడి ఉంది. దాన్నుండి

బయటపడటానికి పాశ్చాత్య కీలుబొమ్మలైన ముస్లిం దేశాధినేతల తరపు నుండి ఎలాంటి ప్రయత్నాలూ జరగటం లేదు. అదే విధంగా ముస్లిం ప్రజానీకంలో కూడా ఈ వడ్డీ మహమ్మారి నుండి బయటపడాలన్న ఆసక్తి ఏమీ కనిపించటం లేదు. పైగా వారిలో చాలామంది బ్యాంకులు ఇచ్చే వడ్డీని తీసుకుని నిర్మొహమాటంగా తింటున్నారు. తామూ వడ్డీ ఖాతాదార్లుగా మారిపోతున్నారు.

వడ్డీ కోసం దివ్యఖుర్ఆన్ 'రిబా' అనే పదాన్ని ఉపయోగించింది. నిఘంటువులో దీనికి 'పెరుగుదల' అనే అర్థం వుంది. షరీఅత్ పరంగా ఒక లావాదేవీకి సంబంధించిన రెండు సజాతీయ వస్తువుల మధ్య వినిమయం జరిగేటప్పుడు ఏదో ఒకదానిలో ఉండే పెరుగుదలను లేక బాకీ తీర్చినప్పుడు అసలు వస్తువులో లేక నగదులో ఉండే పెరుగుదలను 'రిబా' అని అంటారు. ఇది రెండు రకాలుగా ఉంటుంది.

1) రిబల్‌ఫజ్ల్- అంటే రెండు సజాతీయ వస్తువుల వినిమయ సమయంలోనే ఒక దాని ప్రతిఫలం ఎక్కువగా తీసుకోవటం.

2) రిబన్నసీఆ- రెండు సజాతీయ వస్తువుల వినిమయం (బాకీ వ్యవహారంగా) జరిగిన నిర్ణీత కాలం తర్వాత ఏదో ఒకదాని ప్రతిఫలం ఎక్కువగా తీసుకోవటం.

288 వ అధ్యాయం

٢٨٨ - بَابُ تَحْرِيمِ الرِّيَاءِ

ఇతరులకు చూపించటం కోసం సత్కార్యాలు చేయటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى: ﴿وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعْبُدُواْ اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَآءَ﴾ [البينة: ٥]. وقَالَ تَعَالى: ﴿لَا تُبْطِلُواْ صَدَقَٰتِكُم بِالْمَنِّ وَالْأَذَىٰ كَالَّذِي يُنفِقُ مَالَهُۥ رِئَآءَ النَّاسِ﴾ [البقرة: ٢٦٤]. وقَالَ تَعَالى: ﴿يُرَآءُونَ النَّاسَ وَلَا يَذْكُرُونَ اللَّهَ إِلَّا قَلِيلًا﴾ [النساء: ١٤٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"తాము అల్లాహ్‌కు మాత్రమే దాస్యం చేయాలని, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించు కోవాలని వారికి ఆదేశించటం జరిగింది." *(బయ్యినహ్ : 5)*

"కేవలం పరుల మెప్పును పొందటానికే తన ధనం ఖర్చుచేసేవాని మాదిరిగా, అల్లాహ్‌నూ అంతిమ దినాన్నీ విశ్వసించని వాని మాదిరిగా మీరు దెప్పిపొడిచి గ్రహీత మనసును గాయ పరచి మీ దానధర్మాలను వృధా చేసుకోకండి." *(అల్ బఖర: 264)*

"వారు (అంటే కపటులు) నమాజ్ కోసం లేస్తే, బద్ధకంగా, కేవలం ప్రజలకు చూపేందుకే లేస్తారు. అల్లాహ్‌ను చాలా తక్కువగా స్మరిస్తారు." *(నిసా: 142)*

١٦١٨ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «قَالَ اللهُ تَعَالى: أَنَا أَغْنَى الشُّرَكَاءِ عَنِ الشِّرْكِ، مَنْ عَمِلَ عَمَلًا أَشْرَكَ فِيهِ مَعِي غَيْرِي، تَرَكْتُهُ وَشِرْكَهُ» رواه مسلم.

1618. దేవుడు ఇలా అన్నాడని దైవ ప్రవక్త (సల్లం) చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: "(ప్రజలు నాకు కట్ట బెడుతున్న) భాగస్వాము లందరికంటే ఎక్కువగా నేను షిర్క్‌కు అతీతుణ్ణి. కనుక ఎవరైనా ఒక (మంచి) పని చేసి అందులో మరెవరినైనా నాకు భాగ

స్వామిగా నిలబెడితే నేను అతన్ని అతని షిర్క్‌తోపాటు వదిలేస్తాను." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మంచిపనులు కేవలం దైవప్రసన్నత కోసమే ఆచరించబడతాయి. ఒకవేళ ఎవరైనా ప్రాపంచిక ప్రయోజనాల కోసం లేక ప్రజల దృష్టిలో తాము గొప్ప దైవభక్తి పరులమని అనిపించుకోవటం కోసం, పరుల మెప్పు పొందటం కోసం మంచిపనులు చేస్తే వాటి ఉద్దేశ్యాలలో దైవప్రసన్నతతోపాటు పరుల ప్రసన్నతకు కూడా భాగస్వామ్యం కల్పించినట్లవుతుంది. కనుక ఇదీ ఒకరకంగా స్వల్పమైన బహుదైవారాధనే. దేవుడు అలాంటి వారిని వారి షిర్క్‌తోపాటు వదిలేస్తాడంటే వారి సత్కర్మల్ని నిర్వీర్యం చేసి వారి పుణ్యాన్ని వృధా చేస్తాడని భావం. మొత్తానికి ఈ హదీసులో పరుల మెప్పుకోసం చేయబడే మంచి పనుల్ని షిర్క్ (బహుదైవారాధన)గా పేర్కొని అది ఎంతటి నీచమైన, ఛండాలమైన కార్యమో వివరించటం జరిగింది. అయితే ఇది షిర్కె అస్‌గర్ అంటే స్వల్పమైన బహుదైవారాధన మాత్రమే. ఈ పాపానికి పాల్పడే వ్యక్తికొరకు స్వర్గం నిషిద్ధం కాదు. అతను శిక్షననుభవించిన తర్వాత తిరిగి స్వర్గానికి వెళ్తాడు. ఇతనికి భిన్నంగా షిర్కె అక్బర్ (నిజమైన బహుదైవారాధన)కు పాల్పడిన వ్యక్తి మాత్రం చిరకాలం నరకంలోనే ఉంటాడు. స్వర్గం అతని కొరకు శాశ్వతంగా నిషేధించబడుతుంది.

١٦١٩ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ أَوَّلَ النَّاسِ يُقْضَى يَوْمَ الْقِيَامَةِ عَلَيْهِ رَجُلٌ اسْتُشْهِدَ، فَأُتِيَ بِهِ، فَعَرَّفَهُ نِعَمَهُ، فَعَرَفَهَا، قَالَ: فَمَا عَمِلْتَ فِيهَا؟ قَالَ: قَاتَلْتُ فِيكَ حَتَّى اسْتُشْهِدْتُ، قَالَ كَذَبْتَ، وَلٰكِنَّكَ قَاتَلْتَ لِأَنْ يُقَالَ: جَرِيءٌ! فَقَدْ قِيلَ، ثُمَّ أُمِرَ بِهِ، فَسُحِبَ عَلَى وَجْهِهِ حَتَّى أُلْقِيَ فِي النَّارِ. وَرَجُلٌ تَعَلَّمَ الْعِلْمَ وَعَلَّمَهُ، وَقَرَأَ الْقُرْآنَ،

1619. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) గారే తెలియజేశారు: ప్రళయ దినాన అందరికంటే ముందు విచారించబడే మనిషి అమరవీరుడయి ఉంటాడు. అతన్ని (దైవసన్నిధిలో) హాజరుపరచటం జరుగుతుంది. దేవుడు అతనికి తన వరాలను గుర్తుచేస్తాడు. ఆ వ్యక్తి దేవుని వరాలను గుర్తుచేసుకుంటాడు. అప్పుడు దేవుడు అతన్ని, "నువ్వు ఆ వరాలతో ఏం చేశావ్?" అని అడుగుతాడు. అందుకతను, "నేను నీ మార్గంలో పోరాడుతూ చివరికి ప్రాణాలు

فَأُتِيَ بِهِ، فَعَرَّفَهُ نِعَمَهُ فَعَرَفَهَا، قَالَ: فَمَا عَمِلْتَ فِيهَا؟ قَالَ: تَعَلَّمْتُ الْعِلْمَ وَعَلَّمْتُهُ، وَقَرَأْتُ فِيكَ الْقُرْآنَ، قَالَ: كَذَبْتَ، وَلٰكِنَّكَ تَعَلَّمْتَ لِيُقَالَ: عَالِمٌ! وَقَرَأْتَ الْقُرْآنَ لِيُقَالَ: هو قَارِئٌ! فَقَدْ قِيلَ، ثُمَّ أُمِرَ بِهِ، فَسُحِبَ عَلى وَجْهِهِ حَتَّى أُلْقِيَ في النَّارِ. وَرَجُلٌ وسَّعَ اللهُ عَلَيْهِ، وأعطاه مِن أَصْنَافِ المَالِ، فَأُتِيَ بِهِ فَعَرَّفَهُ نِعَمَهُ، فَعَرَفَهَا. قَالَ: فَمَا عَمِلْتَ فِيهَا؟ قَالَ: ما تَرَكْتُ مِنْ سَبِيلٍ تُحِبُّ أَنْ يُنْفَقَ فِيهَا إِلَّا أَنْفَقْتُ فِيهَا لَكَ. قَالَ: كَذَبْتَ، ولكِنَّكَ

సయితం అర్పించాను"అని అంటాడు. "(లేదు) నువ్వు అబద్ధం చెబుతున్నావు. నిజానికి నువ్వు ప్రజల చేత 'వీరుడు' అని అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతోనే యుద్ధం చేశావు. (నువ్వు కోరుకున్నట్లు గానే ప్రపంచంలో) ప్రజలు నిన్ను వీరుడు అని పిలిచారు" అని అంటాడు దేవుడు. ఆ తర్వాత (దేవుని) ఆజ్ఞమేరకు అతన్ని బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయటం జరుగుతుంది.

ఆ తర్వాత రెండో వ్యక్తిని హాజరు పరచటం జరుగుతుంది. అతను (ప్రపంచంలో) (ధర్మ) జ్ఞానం నేర్చుకొని ఇతరులకు కూడా బోధించి ఉంటాడు. ఖుర్ఆన్ చదివి ఉంటాడు. దేవుడు అతనికి తన వరాలను గుర్తు చేస్తాడు. అతను వాటిని గుర్తుచేసుకుంటాడు. అప్పుడు దేవుడు, "మరి ఆ వరాలతో నువ్వు ఏం చేశావు?" అని అడుగుతాడు. దానికతను "నేను (ధర్మ) విద్య నేర్చుకున్నాను. ఇతరులకు కూడా నేర్పించాను. నీ ప్రసన్నత కోసం ఖుర్ఆన్ పఠించాను" అని చెబుతాడు. "నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజలు నిన్ను 'పండితుడు' అని పిలవాలని నువ్వు విద్య నేర్చుకున్నావు. ప్రజలు నిన్ను 'ఖుర్ఆన్ పారాయణకుడు' (ఖారీ) అని పిలవాలని ఖుర్ఆన్ పఠించావు. నువ్వు కోరుకున్నట్లుగానే

فَعَلْتَ لِيُقَالَ: هو جَوَادٌ! فَقَدْ قيلَ، ثُمَّ أُمِرَ بِهِ فَسُحِبَ عَلى وَجْهِهِ ثُمَّ أُلْقِيَ في النَّار». رواه مسلمٌ. «جَرِيءٌ» بفتح الجيم وكسر الرَّاءِ وَبِالمَدِّ، أَيْ: شُجَاعٌ حَاذِقٌ.

(ప్రపంచంలో) నిన్ను పిలవటం జరిగింది. ఆ తర్వాత అతని గురించి ఆజ్ఞ వెలువడగానే అతన్ని బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయటం జరుగుతుంది.

ఆ తర్వాత మూడో వ్యక్తిని హాజరు పరచటం జరుగుతుంది. దేవుడు అతనికి కలిమిని, అన్నిరకాల సిరిసంపదల్ని ప్రసాదించి ఉంటాడు. దేవుడు అతనికి తన వరాలను గుర్తు చేస్తాడు. అతను వాటిని గుర్తుచేసుకుంటాడు. అప్పుడు దేవుడు, "మరి ఆ వరాలతో నువ్వు ఏం చేశావు?" అని అడుగుతాడు. దానికతను "నువ్వు ఇష్టపడే ఏ చోటునీ నేను ఖర్చుపెట్టకుండా వదలిపెట్టలేదు" అని అంటాడు. "నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజలు నిన్ను 'గొప్ప దానశీలి' అని అనాలని నువ్వు అలా చేశావు. ప్రపంచంలో నువ్వు కోరుకున్నట్లుగానే జరిగింది" అని అంటాడు దేవుడు. ఆ తర్వాత అతని గురించి ఆజ్ఞ వెలువడగానే అతన్ని బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయటం జరుగుతుంది. *(ముస్లిం)*

'జరీ' అంటే గొప్పవీరుడు, చురుకైన వాడు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని ఇమారహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా బోధపడే మొదటి విషయం, ప్రళయదినాన అందరికంటే ముందు ప్రజల మెప్పు కోసం సత్కర్మలు చేసినవారిని విచారించటం జరుగుతుంది. రెండో విషయం చిత్తశుద్ధి లేకపోతే ఎంత గొప్ప సత్కార్యమయినా అంగీకరించబడదు. పోతే ప్రదర్శనాబుద్ధితో చేసే మంచి పనులకు పుణ్యానికి బదులు శిక్ష విధించబడుతుంది. అలాంటి పాపాత్ములు స్వర్గానికి కాదు, నరకానికి వెళ్తారు.

١٦٢٠ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ نَاساً قَالُوا لَهُ: إِنَّا نَدْخُلُ عَلى سَلاطِينِنَا فَنَقُولُ لَهُمْ بِخِلافِ مَا نَتَكَلَّمُ إِذا خَرَجْنَا مِنْ عِنْدِهِمْ؟ قالَ ابْنُ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا: كُنَّا نَعُدُّ هذا نِفَاقاً عَلى عَهْدِ رَسُولِ اللهِ ﷺ. رواه البخاري.

1620. హాజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం కొంతమంది తనతో మాట్లాడుతూ, "మేము అధికారుల దగ్గరికి వెళ్ళినప్పుడు బయటికి వచ్చిన తర్వాత మాట్లాడుకునే మాటలకు వ్యతిరేకమైన మాటలు వారితో మాట్లాడుతాము (ఇలా చేయవచ్చా?)" అని అడిగాము. అందుకు ఆయన సమాధానమిస్తూ, "దైవప్రవక్త (సల్లం) కాలంలో మేము దీన్ని కాపట్యంగా భావించేవాళ్ళం" అని చెప్పారు.

(బుఖారీ)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'రెండు నాలుకల ధోరణి' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. కాని అక్కడ ఈ హదీసు ఇబ్నె ఉమర్(రజి)గారి మనవడు ముహమ్మద్ బిన్ జైద్ బిన్ ఉమర్ నుండి ఉల్లేఖించబడింది. దాని ప్రకారం ఆయనగారి తాత ఇబ్నె ఉమర్ (రజి)ముందు కొందరు ఈ సందేహం వెలిబుచ్చగా దానికాయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ఈ ఉల్లేఖనమే సరైనది. సహీహ్ బుఖారీలో కూడా ఈ హదీసు కొన్ని పదాల తేడాతో దాదాపు ఇలాగే ఉంది. ఏమైనప్పటికీ ఈ హదీసు ద్వారా అధికారుల్ని అతిగా పొగిడేయటం, ముఖస్తుతి చేయటం, వారి మెప్పు కోసం ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పటం కపట గుణాలనీ, మహానేరాలని మనకు బోధపడుతోంది. ఇలాంటి కపట చేష్టల వల్ల అధికారులకు ప్రజల గురించి సరైన సమాచారం తెలిసిరాదు. ఒకవేళ వారు నిజంగా పరిపాలకులకు, ప్రజలకు శ్రేయోభిలాషులయితే అధికారుల ముందు నిజమైన మాటలు మాట్లాడాలి. దాంతో పాలకులకు ప్రజల నిజస్థితి తెలుస్తుంది. వారు వంచనకు గురికాకుండా ఉంటారు.

١٦٢١ ـ وعن جُنْدُبِ بْنِ عَبْدِ اللهِ بْنِ سُفْيَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ سَمَّعَ سَمَّعَ اللهُ بِهِ، وَمَنْ رَاءَى رَاءَى اللهُ بِهِ» متفق عليه. وَرَوَاهُ مُسْلِمٌ أَيضاً مِنْ رِوَايَةِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا. «سَمَّعَ» بتَشْديد الميم، وَمَعْنَاهُ: أَظْهَرَ عَمَلَهُ للنَّاسِ رِيَاءً «سَمَّعَ اللهُ بِهِ» أَيْ: فَضَحَهُ يَوْمَ الْقِيَامَةِ، وَمَعْنى: «مَنْ رَاءَى» أَيْ: مَنْ أَظْهَرَ للنَّاسِ الْعَمَلَ الصَّالِحَ لِيَعْظُمَ عِنْدَهُمْ «رَاءَى اللهُ بِهِ» أَيْ: أَظْهَرَ سَرِيرَتَهُ عَلى رُؤُوسِ الخَلائِقِ.

1621. హజ్రత్ జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ సుఫ్యాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రదర్శనా బుద్ధితో సదాచరణ చేసేవారిని దేవుడు ప్రళయదినాన పరాభవం పాల్జేస్తాడు. అలాగే ఎవరైనా ప్రజల దృష్టిలో గొప్ప వాడు అని అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతో మంచి పనులు చేస్తే దేవుడు వారి రహస్య లోపాలను బహిర్గతం చేస్తాడు. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలో ఈ హదీసు ఇబ్నె అబ్బాస్ ఆధారంగా వెలికితీయబడింది.

'సమ్మఅ' అంటే ప్రదర్శనా బుద్ధితో ప్రజల ముందుకు వచ్చి సదాచరణ చేయటం. "సమ్మఅల్లాహు బిహీ" అంటే దేవుడు అతన్ని పరాభవం పాలుచేస్తాడని భావం. 'మన్ రఆ'అంటే ప్రజల్లో గొప్పవాడనిపించుకోవటం కోసం వారి ముందు మంచిపనులు చేయటం అని అర్థం. 'రఅల్లాహు బిహీ' అంటే అతని రహస్య లోపాలను ప్రజలముందు బహిర్గతం చేస్తాడని భావం.

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్ద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రదర్శనాబుద్ధి ప్రళయదినాన అవమానానికి, పరాభవానికి కారణభూతమవుతుంది.

١٦٢٢ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ تَعَلَّمَ عِلْماً مِمَّا يُبْتَغَى بِهِ وَجْهُ اللهِ عَزَّ وَجَلَّ لَا يَتَعَلَّمُهُ إِلَّا لِيُصِيبَ بِهِ عَرَضاً مِنَ الدُّنْيَا، لَمْ يَجِدْ عَرْفَ الجَنَّةِ يَوْمَ الْقِيَامَةِ» يَعْني: رِيحَها. رواه أَبو داود بإسنادٍ صحيح. والأَحاديثُ في الباب كثيرةٌ مشهورةٌ.

1622. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రసన్నత కోసం ఆర్జించబడే విద్యను కేవలం ప్రాపంచిక సిరిసంపదల్ని సంపాదించు కోవటం కోసం నేర్చుకునేవాడు ప్రళయ దినాన స్వర్గ సువాసనకు కూడా నోచుకోడు. (అబూదావూద్, దీని ఆధారాలు దృఢమైనవి)

ఈ అధ్యాయంలో సుప్రసిద్ధమైన హదీసులు ఇంకా ఎన్నో ఉన్నాయి.

(సుననె అబూదావూద్‌లోని విద్యాప్రకరణం)

ముఖ్యాంశాలు

ధర్మజ్ఞానాన్ని ఆర్జించటం చాలా గొప్ప పుణ్యకార్యం. కాని అది దైవప్రసన్నతా దృక్పథంతో ఆర్జించబడాలి. ఒకవేళ ఎవరైనా ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఈ విద్యను నేర్చుకుంటే అది ఎంత పెద్ద పాపమంటే అలాంటి వారు స్వర్గ సువాసనకు కూడా నోచుకోరు. అంటే ప్రారంభంలో వారికి ఆ భాగ్యం ఉండదు. నరకంలో శిక్షననుభవించిన తర్వాత దేవుడు దయ తలచినప్పుడు వారు స్వర్గానికి వెళ్తారు.

289 వ అధ్యాయం

٢٨٩ - بَابُ مَا يَتَوَهَّمُ أَنَّهُ رِيَاءٌ وَلَيْسَ بِرِيَاءٍ

కొన్ని విషయాలు ప్రదర్శనాబుద్ధితో చేస్తున్నట్లుంటాయి. వాస్తవానికి అవి ప్రదర్శనాబుద్ధి క్రిందికి రావు

١٦٢٣ - عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قِيلَ لِرَسُولِ اللهِ ﷺ: أَرَأَيْتَ الرَّجُلَ يَعْمَلُ الْعَمَلَ مِنَ الْخَيْرِ، وَيَحْمَدُهُ النَّاسُ عَلَيْهِ؟ قَالَ: «تِلْكَ عَاجِلُ بُشْرَى الْمُؤْمِنِ» رواه مسلم.

1623. హజ్రత్ అబూజర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను అడగటం జరిగింది, "మనిషి ఒక మంచి వని చేస్తుంటే తోటి మనుషులు అతన్ని పొగుడుతున్నారు. దాని గురించి మీ అభిప్రాయమేంటి? (అది కూడా ప్రదర్శనా బుద్ధి క్రిందికే వస్తుందా?)" అని. అందుకాయన, "(లేదు), అది విశ్వాసికి లభించే ముందస్తు శుభవార్త" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మనిషి మనసులో ప్రదర్శనాబుద్ధి లేకపోయినా తాను చేస్తున్న మంచి పనుల్ని చూసి జనం పొగిడితే దానివల్ల ఎలాంటి ప్రమాదం లేదు. పైగా దాన్ని పరలోక జీవితంలో తనకు జరగబోయే సత్కారానికి ఇహలోకంలో ముందస్తుగా లభిస్తున్న శుభవార్తగా, జనుల నోట వెలువడుతున్న దైవిక సూచనగా భావించాలి. ప్రజల ప్రశంసలు, పొగడ్తల వల్ల చిత్తశుద్ధికి ఎలాంటి నష్టం ఉండదు. పైగా ఆ ఆచరణ దేవుని సన్నిధిలో సమ్మతించి ఆమోదించబడిందన టానికి జనుల పొగడ్తలే సాక్ష్యం మరియు నిదర్శమూను.

290 వ అధ్యాయం

٢٩٠ - بابُ تَحْرِيمِ النَّظَرِ إِلَى الْمَرْأَةِ الأَجْنَبِيَّةِ وَالأَمْرَدِ الْحَسَنِ لِغَيْرِ حَاجَةٍ شَرْعِيَّةٍ

షరీఅత్ పరమైన అవసరమేదీ లేకుండా పర స్త్రీ వైపు, వెంట్రుకలు లేకుండా అందంగా ఉన్న బాలుని వైపు చూడటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى: ﴿قُل لِّلْمُؤْمِنِينَ يَغُضُّوا مِنْ أَبْصَـٰرِهِمْ﴾ [النور: ٣٠]. وقَالَ تَعَالى: ﴿إِنَّ ٱلسَّمْعَ وَٱلْبَصَرَ وَٱلْفُؤَادَ كُلُّ أُوْلَـٰٓئِكَ كَانَ عَنْهُ مَسْـُٔولًا﴾ [الإسراء: ٣٦] وقَالَ تَعَالى: ﴿يَعْلَمُ خَآئِنَةَ ٱلْأَعْيُنِ وَمَا تُخْفِى ٱلصُّدُورُ﴾ [غافر: ١٩]. وقَالَ تَعَالى: ﴿إِنَّ رَبَّكَ لَبِٱلْمِرْصَادِ﴾ [الفجر: ١٤].

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ప్రవక్తా! విశ్వసించిన పురుషులకు తమ చూపులను కాపాడుకోండి అని చెప్పు." *(నూర్:30)*

"నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలోనూ విచారణ జరుగుతుంది." *(ఇస్రా: 36)*

"అల్లాహ్, చూపుల చౌర్యాన్ని సయితం ఎరుగును. హృదయాలు దాచి ఉంచిన రహస్యాన్ని సయితం ఆయన ఎరుగును." *(అల్ మోమిన్: 19)*

"యదార్థమేమిటంటే మీ ప్రభువు మాటువేసి ఉన్నాడు." *(ఫజ్ర్:14)*

١٦٢٤ - وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «كُتِبَ عَلى ابْنِ آدَمَ نَصِيبُهُ مِنَ الزِّنَا مُدْرِكٌ ذلِكَ لَا مَحَالَةَ: الْعَيْنَانِ زِنَاهُمَا النَّظَرُ، والأُذُنَانِ زِنَاهُمَا

1624. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఆదం పుత్రుని నొసటి మీద ఎంతోకొంత వ్యభిచారం రాసి ఉంటుంది. అతను ఎలాగైనా దాన్ని పొంది తీరుతాడు. కళ్ళ వ్యభిచారం (పరస్త్రీని) చూడటం, చెవుల వ్యభిచారం (అశ్లీల మాటలు) వినటం, నాలుక వ్యభిచారం (అశ్లీల) మాటలు మాట్లాడటం, చేతి వ్యభిచారం (అధర్మ

الاسْتِمَاعُ، وَاللِّسَانُ زِنَاهُ الْكَلَامُ، وَالْيَدُ زِنَاهَا الْبَطْشُ، وَالرِّجْلُ زِنَاهَا الْخُطَا، وَالْقَلْبُ يَهْوَى وَيَتَمَنَّى، وَيُصَدِّقُ ذلكَ الْفَرْجُ أَوْ يُكَذِّبُهُ». متفقٌ عليه. وهذا لَفْظُ مسلمٍ، وروايةُ الْبُخَارِيِّ مُخْتَصَرَةٌ.

వస్తువుని) పట్టుకోవటం, కాళ్ళ వ్యభిచారం (చెడు పనికోసం) నడవటం. మనసు వాంఛిస్తుంది, కోరుకుంటుంది. మర్మాంగం దాని మాట వింటుంది లేదా తిరస్కరిస్తుంది. (బుఖారీ-ముస్లిం)

పై వాక్యాలు ముస్లింవి. బుఖారీలోని ఉల్లేఖనం సంక్షిప్తంగా ఉంది.

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఖదర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చూడటం, వినటం, పట్టుకోవటం, నడచివెళ్ళటం, వాస్తవానికి వ్యభిచార పనులు కావుగాని ఇవి వ్యభిచారానికి కారణభూతమయ్యే ప్రమాదం ఉండటం మూలంగా మనిషి వీటికి కూడా దూరంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో అన్యాపదేశంగా వీటిని కూడా వ్యభిచార పనులుగా పేర్కొనటం జరిగింది. మనిషి గనక వీటి విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే అతని మర్మాంగం మనోవాంఛలకు దాసోహమంటుంది. ఫలితంగా ఎప్పుడో ఒకప్పుడు అతను వ్యభిచార కూపంలో పడిపోవచ్చు. అదే మనిషి వీటి విషయంలో జాగ్రత్తగా ఉన్నాడనుకోండి. మర్మాంగం మనోవాంఛలకు లోనయ్యే ప్రసక్తే ఉండదు. ఫలితంగా అతను వ్యభిచారానికి దూరంగా ఉంటాడు. ఈ రోజుల్లో అదే జరుగుతోంది. అపరిచితులైన ఇద్దరు స్త్రీ పురుషులు ముందు ఒకర్నొకరు తీక్షణంగా చూసుకుంటారు. ఆ తర్వాత చిర్నవ్వులు, దరిమిలా కవ్వింపులు, సంభాషణలు, ఆపైన చెట్టాపట్టాలు - కనుక ఈ కారణాలన్నిటికీ దూరంగా ఉండటం చాలా అవసరం.

١٦٢٥ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالجُلُوسَ فِي الطُّرُقَاتِ!» قَالُوا: يَا رَسُولَ اللهِ! مَا لَنَا مِنْ مَجَالِسِنَا بُدٌّ:

1625. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "మీరు (జనం నడిచే) దారుల్లో కూర్చోకుండా జాగ్రత్త పడండి" అని ఆదేశించారు. అప్పుడు సహచరులు, "దైవప్రవక్తా! దారుల్లో కూర్చోవటం తప్ప మాకు వేరే దిక్కు లేదు. మేము అక్కడ కూర్చొని (చాలా ముఖ్యమైన మాటలు) మాట్లాడు

نَتَحَدَّثُ فِيهَا. فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «فَإِذَا أَبَيْتُمْ إِلَّا المَجْلِسَ، فَأَعْطُوا الطَّرِيقَ حَقَّهُ» قَالُوا: وَمَا حَقُّ الطَّرِيقِ يَا رَسُولَ اللهِ؟ قَالَ: «غَضُّ البَصَرِ، وكَفُّ الأَذَى، ورَدُّ السَّلامِ، والأَمْرُ بِالمَعْرُوفِ والنَّهيُ عَنِ المُنْكَرِ» متفقٌ عليه.

కుంటామ" అని విన్నవించుకోగా, "సరే, దారుల్లో కూర్చోవటం తప్పదను కుంటే మరి మీరు దారి హక్కు నెరవేర్చండి" అని అన్నారు దైవప్రవక్త (సల్లం). అది విని సహచరులు మళ్ళీ "ఈ దారి హక్కు ఏమిటి దైవప్రవక్తా!?" అని ప్రశ్నించగా, "చూపులు క్రిందికి వాల్చి ఉంచటం, బాధాకరమైన వస్తువులను దారి నుంచి తొలగించటం, సలాంకు జవాబు పలకటం, మంచిని గురించి ప్రబోధించి, చెడు నుంచి ఆపటం (ఇదే దారి హక్కు)" అని ఆయన బదులిచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అత్యాచారాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణ రోడ్లు, కాలిబాటలు సంఘంలోని ప్రజల ఉమ్మడి ఆస్తులుగా పరిగణించ బడతాయి. కనుక వాటిమీద సభలు, సమావేశాలు నిర్వహించటం సరికాదు. దానివల్ల అటుగా వెళ్ళేవారికి ఇబ్బంది కలుగుతుంది. ముఖ్యంగా పరపురుషుల ముందునుంచి వెళ్ళటానికి ఇష్టపడని పరదాధారులైన స్త్రీలు చాలా మనస్తాపానికి గురౌతారు. కనుక రోడ్లమీద మీటింగులు, సమావేశాలు నిర్వహించటం తగదు. ఒకవేళ ఇళ్ళు ఇరుకుగా ఉండటం మూలంగానో లేక మరే కారణం వల్లనో బయట కూర్చోవటం తప్పదనుకుంటే- అలాంటప్పుడు రోడ్డు మీద పాపాలకు పాల్పడకుండా జాగ్రత్తపడాలి. ఉదాహరణకు దారిన వచ్చేపోయే స్త్రీల వైపు చూడకూడదు. అలాగే తమ వల్ల ఇతరులకు మేలుజరిగేలా చూసుకోవాలి. అంటే ధర్మబోధనలు చేసిగాని, ధర్మప్రచారం చేసిగాని ప్రజల నీతినడవడికలను తీర్చిదిద్దాలి. వారి శ్రేయస్సు కోసం పాటుపడాలి. ఈ రోజుల్లో ప్రజలు వివాహాది వేడుకల సందర్భంగా దారులు మూసేసి ఎంతో మందికి ఇబ్బంది కలిగిస్తుంటారు. ఇది షరీఅత్‌పరంగా, నైతికంగా కూడా ఎంతో చెడ్డ విషయం. తమ సొంత పని కోసం వేలాది మంది మనసు నొప్పించటాన్ని ఏ షరీఅత్, ఏ నైతిక విధానం అనుమతిస్తుంది? అదీగాకుండా ఈ వేడుకలు దైవ అవిధేయతా కార్యాలతో, దుబారా ఖర్చుతో, ఇతర పైశాచిక చేష్టలతో నిండి ఉంటాయి. దేవుడు ముస్లింలకు సన్మార్గాన్ని, సద్బుద్ధిని ప్రసాదించుగాక!

١٦٢٦ ـ وَعَنْ أَبِي طَلْحَةَ زَيْدِ بْنِ سَهْلٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا قُعُوداً بالأَفنِيَةِ نَتَحَدَّثُ فيها فَجَاءَ رَسُولُ اللهِ ﷺ فَقَامَ علينَا فَقَالَ: «مَا لَكُمْ وَلِمَجَالِسِ الصُّعُدَاتِ؟ اجْتَنِبُوا مَجَالِسَ الصُّعُدَاتِ» فَقُلْنَا: إِنَّمَا قَعَدْنَا لِغَيْرِ ما بَأْس: قَعَدْنَا نَتَذَاكَرُ، وَنَتَحَدَّثُ. قَالَ: «إِمَّا لا فَأَدُّوا حَقَّهَا: غَضُّ البَصَرِ، وَرَدُّ السَّلام، وحُسْنُ الكَلام» رواه مسلم. «الصُّعُداتُ» بضَمِّ الصَّادِ والعَيْن، أي: الطُّرقَاتُ.

1626. హజ్రత్ అబూ తల్హా జైద్ బిన్ సహ్ల్ (రజి) కథనం: మేము ఆరు బయట కూర్చొని మాట్లాడుకుంటుండగా దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చి నిలబడ్డారు. తర్వాత "ఏమిటీ దారుల్లో కచేరీలు పెట్టారు? దారుల్లో ఈ విధంగా కచేరీలు పెట్టకుండా జాగ్రత్తపడండి సుమా!" అని ఉపదేశించారు. అందుకు సహచరులు, "మేమిక్కడ షరీఅత్‌పరంగా తప్పుకాని పని మీద కూర్చున్నాం. మేమిక్కడ కూర్చొని పునశ్చరణలు, సంభాషణలు జరుపుకుంటాం" అని విన్నవించుకున్నారు. దానికాయన, "సరే, అలా కూర్చోవటం తప్ప మీకు వేరే మార్గం లేదనుకుంటే దాని హక్కుని నెరవేర్చండి. చూపులు క్రిందికి వాల్చి ఉంచటం, సలాంకు జవాబు పలకటం, మంచి మాటలు మాట్లాడుకోవటం (ఇదే దారి హక్కు)" అని బోధించారు. *(ముస్లిం)*
'సువుదాత్' అంటే దారులు అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

١٦٢٧ ـ وَعَنْ جَرِيرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَأَلْتُ رَسُولَ اللهِ ﷺ عَنْ نَظَرِ الفَجْأَةِ فَقَالَ: «اصْرِفْ بَصَرَكَ» رواه مسلم.

1627. హజ్రత్ జరీర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అకస్మాత్తుగా దృష్టి పడటం గురించి అడిగాను. అందుకాయన, "(వెంటనే) దృష్టి మరల్చుకో" అని చెప్పారు. *(ముస్లిం)*

(సునన్ అబూదావూద్‌లోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరస్త్రీ మీద యాదృచ్ఛికంగా దృష్టి పడిపోతే వెంటనే దృష్టి మరల్చుకోవాలి. తదేకంగా చూస్తూ ఉండిపోకూడదు. ఎందుకంటే దానివల్ల మనసులో కోరిక పుడితే అది పాపంగా, కంటి వ్యభిచారంగా పరిగణించబడుతుంది. అదే విధంగా మొహం మీద వెంట్రుకలు లేకుండా అందంగా కనపడే అబ్బాయిల వంక చూడటం కూడా స్త్రీల వైపు చూడటం లాంటిదేనని మరికొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

١٦٢٨ ـ وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كُنْتُ عِنْدَ رَسُولِ اللهِ ﷺ وَعِنْدَهُ مَيْمُونَةُ، فَأَقْبَلَ ابْنُ أُمِّ مَكْتُومٍ، وذلِكَ بَعْدَ أَنْ أُمِرْنَا بِالحِجَابِ فَقَالَ النَّبِيُّ ﷺ: «احْتَجِبَا مِنْهُ» فَقُلْنَا: يَا رَسُولَ اللهِ! أَلَيْسَ هُوَ أَعْمَى: لَا يُبْصِرُنَا، وَلَا يَعْرِفُنَا؟ فَقَالَ النَّبِيُّ ﷺ: «أَفَعَمْيَاوَانِ أَنْتُمَا أَلَسْتُمَا تُبْصِرَانِهِ!؟» رواه أبو داود والترمذي وقَالَ: حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ.

1628. హఫ్సత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) దగ్గర ఉన్నాను. ఆ సమయంలో ఆయన దగ్గర మైమూన (రజి. అన్‌హా) కూడా ఉన్నారు. అంతలో ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అటుగా వచ్చారు. దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని 'పరదాలోకి వెళ్ళి పోండని' ఆదేశించారు. మేము సందేహపడుతూ, "దైవ ప్రవక్తా! ఆయన అంధులు కారా? ఆయన మమ్మల్ని చూడలేరు. గుర్తు పట్టనూ లేరు కదా!?" అని అడిగాం. అందు కాయన, "మీరు కూడా అంధులేనా? మీకు ఆయన కనపడటం లేదా?" అని అన్నారు. *(అబూదావూద్, తిర్మిజీ-హసన్, సహీహ్)*

(సుననె అబూదావూద్‌లోని వస్త్రధారణ ప్రకరణం - సుననె తిర్మిజీలోని అదబ్ అధ్యాయం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఆధారాల్లో ఉమ్మె సలమా (రజి.అన్‌హా) గారిచేత స్వేచ్ఛ నొసగబడిన బానిస నిబ్‌హాన్- గురించి పూర్తి వివరాలు తెలియటం లేదు (అని ప్రముఖ హదీసువేత్త అల్‌బానీగారు పేర్కొన్నారు). కనుక ఈ ఉల్లేఖనం ప్రామాణికమైనది కాదు. దీనికి విరుద్ధంగా దైవప్రవక్త (సల్లం) ఫాతిమా బిన్తె ఖైస్‌ను అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్ ఇంట్లో 'ఇద్దత్

గడపమని ఆదేశించారనీ, అక్కడయితే నీవు బట్టలు విడువటానికి కూడా ఇబ్బంది ఉండదని ఆయన చెప్పినట్లు ప్రామాణిక హదీసుల్లో ఉంది. కనుక అంధులతో పరదా చేయవలసిన అవసరం లేదు.

١٦٢٩ - وَعَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَنْظُرُ الرَّجُلُ إِلَى عَوْرَةِ الرَّجُلِ. وَلَا المَرْأَةُ إِلَى عَوْرَةِ المَرْأَةِ، وَلَا يُفْضِي الرَّجُلُ إِلَى الرَّجُلِ فِي ثَوْبٍ وَاحِدٍ، وَلَا تُفْضِي المَرْأَةُ إِلَى المَرْأَةِ فِي الثَّوْبِ الوَاحِدِ» رواه مسلم.

1629. హజ్రత్ అబూ సయీద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పురుషుడు ఇతర పురుషుని మర్మావయవాలను చూడరాదు. స్త్రీ ఇతర స్త్రీ మర్మావయవాలను చూడరాదు. పురుషుడు మరొక పురుషుని ప్రక్కన నగ్నంగా ఒకే దుప్పట్లో పడుకోరాదు. స్త్రీ ఇతర స్త్రీ ప్రక్కన నగ్నంగా ఒకే దుప్పట్లో పడుకోరాదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని హాయజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇస్లాం ధర్మం లజ్జావిహీనతను ఎంత కఠినంగా అరికట్టగోరుతుందో ఈ హదీసు ద్వారా విదితమవుతోంది. ఇస్లాం ఒక పురుషుడు మరో పురుషుని ప్రక్కన నగ్నంగా పడుకోవటాన్నే సహించనప్పుడు స్త్రీ పురుషుల్ని విచ్చలవిడిగా కలుసుకోనిచ్చే పాశ్చాత్య పోకడల్ని సహిస్తుందా? శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు అదే నీతిమాలిన సంస్కృతిని టెలివిజన్ మొదలగు పరికరాల ద్వారా ముస్లిం దేశాల్లో కూడా ప్రచారం చేయటం జరుగుతోంది. పాశ్చాత్య తత్వం ఆవహించిన నేతలు కూడా ఆ నీతిమాలిన్యానికి, లజ్జారాహిత్యానికి 'సంస్కృతి' అనే ముద్దుపేరు పెట్టి ఆరాధిస్తున్నారు. దేవుడు ముస్లిం దేశాలను అలాంటి భ్రష్ట నేతల చెర నుండి విముక్తినొసగుగాక!

291 వ అధ్యాయం

٢٩١ ـ بَابُ تَحْرِيمِ الْخَلْوَةِ بِالأَجْنَبِيَّةِ

ఏకాంతంలో పర స్త్రీ వెంట ఉండటం నిషిద్ధం

قال اللهُ تعالى: ﴿وَإِذَا سَأَلْتُمُوهُنَّ مَتَاعًا فَسْئَلُوهُنَّ مِن وَرَآءِ حِجَابٍ﴾ [الأحزاب: ٥٣].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు ప్రవక్త భార్యలను ఏదైనా అడగవలసి ఉంటే తెరచాటున ఉండి అడగండి."

(అహ్‌జాబ్:53)

١٦٣٠ ـ وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالدُّخُولَ عَلَى النِّسَاءِ!» فَقَالَ رَجُلٌ مِنَ الأَنْصَارِ: أَفَرَأَيْتَ الْحَمْوَ؟ قَالَ: «الْحَمْوُ الْمَوْتُ!» متفقٌ عليه. «الْحَمْوُ» قَرِيبُ الزَّوْجِ كَأَخِيهِ، وابْنِ أَخِيهِ، وَابْنِ عَمِّهِ.

1630. హజ్రత్ ఉఖ్‌బా బిన్ ఆమిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) "పర స్త్రీలు ఉండే ఇళ్ళల్లోకి ప్రవేశించకండి" అని ఉపదేశించారు. అది విని అన్సార్ వర్గానికి చెందిన ఒక వ్యక్తి, "దైవప్రవక్తా! మరి మరిది సంగతి ఏమిటి?" అని అడిగాడు. దాని కాయన,"మరిది చావు లాంటివాడు" అని బదులిచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

'అల్ హమ్‌వు' అంటే భర్తకు దగ్గరి బంధువు. అతని సోదరుడు, అతని సోదర కుమారుడు, బాబాయి కుమారుడు మొదలగువారు.

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో పరదాకు సంబంధించి ఒక ముఖ్యమైన విషయం వివరించబడింది. దానిని ముస్లింలలో అత్యధిక మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. దగ్గరి బంధువులవటం చేత వారు ఇండ్లకు చాలా ఎక్కువగా వస్తూ పోతూ ఉంటారు. ఇంటి ఆడవాళ్ళతో ఏకాంతంలో ఉండే

అవకాశాలు ఎన్నో వస్తుంటాయి. కనుక ఇతరుల కన్నా ఇలాంటి దగ్గరి బంధువుల మూలంగా ఉపద్రవాలకు గురయ్యే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే దగ్గరి బంధువుని మృత్యువుతో పోల్చటం జరిగింది. అంటే ధర్మపరంగా వారు మృత్యువుకు కారణభూతులవుతారన్నమాట! లేదా ఇస్లామీయ రాజ్యంలో వ్యభిచారానికి మరణశిక్ష ఉంటుంది కనుక ఆ స్త్రీ పురుషులు గనక పాపానికి పాల్పడితే దాని ఫలితం మరణమే అవుతుందని దాని భావం కావచ్చు. అదీకాకపోతే తన భార్యకు వేరొకరితో అక్రమ సంబంధమున్నట్లు భర్తకు అనుమానం వస్తే అతను పౌరుషం కొద్దీ ఆమెను హత్య చేయవచ్చు లేదా ఆమెకు విడాకులు ఇవ్వవచ్చు. విడాకుల వల్ల కూడా స్త్రీ జీవితం జీవచ్ఛవమై పోతుంది. లేదా మృత్యువుకు ఎలా భయపడతారో పరస్త్రీతో ఏకాంతంలో గడపటానికి కూడా అలాగే భయపడండి అని భావం కావచ్చు. ఏది ఏమయినప్పటికీ భర్త సోదరులతోనే పరదా చేయటం అవశ్యమైనప్పుడు భర్త స్నేహితులతో పరదా చేయటం ఇంకెంత అవశ్యమో వేరే చెప్పనక్కర్లేదు. నేడు ఈ విషయంలో కూడా నిర్లక్ష్యం చాలా ఎక్కువయిపోయింది. దానివల్ల ఎన్నో దుష్పరిణామాలు ఎదురౌతున్నాయి. వాటిని తరచూ వార్తాపత్రికల్లో చదువుతూనే ఉంటాం. అయినప్పటికీ ప్రజలు వీటి వెనకున్న కారణాలను గ్రహించరు. లజ్జారాహిత్యం ఓ మహమ్మారిలా వ్యాపిస్తూ పోతుండటం చాలా విచారకరం.

١٦٣١ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَخْلُوَنَّ أَحَدُكُمْ بِامْرَأَةٍ إِلَّا مَعَ ذِي مَحْرَمٍ» متفقٌ عليه.

1631. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా పరస్త్రీ వెంట ఏకాంతంలో ఉండరాదు- ఆమె వెంట ఆమె మహ్రమ్ పురుషుడు ఉంటే తప్ప.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

١٦٣٢ ـ وَعَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «حُرْمَةُ نِسَاءِ الْمُجَاهِدِينَ عَلَى الْقَاعِدِينَ كَحُرْمَةِ أُمَّهَاتِهِمْ، مَا مِنْ رَجُلٍ مِنَ الْقَاعِدِينَ يَخْلُفُ رَجُلًا مِنَ الْمُجَاهِدِينَ فِي أَهْلِهِ، فَيَخُونُهُ فِيهِمْ إِلَّا وُقِفَ لَهُ يَوْمَ الْقِيَامَةِ، فَيَأْخُذُ مِنْ حَسَنَاتِهِ مَا شَاءَ

1632. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: యుద్ధానికి వెళ్ళినవారి స్త్రీల మానమర్యాదలు యుద్ధానికి వెళ్ళనివారి కొరకు తమ తల్లుల మాన మర్యాదల మాదిరిగా పవిత్రమైనవి. ఎవడైనా యుద్ధానికి వెళ్ళని వాడు యుద్ధానికి వెళ్ళినవాడి ఇంటికి పర్య వేక్షకునిగా ఉండి ద్రోహానికి పాల్పడితే

حَتَّى يَرْضَى» ثُمَّ الْتَفَتَ إِلَيْنَا رَسُولُ اللهِ ﷺ، فَقَالَ: «مَا ظَنُّكُمْ؟». رواهُ مسلم.

ప్రళయదినాన అతన్ని ఆ యోధుని ముందు నిలబెట్టడం జరుగుతుంది. అతను ఆ ద్రోహి చేసిన సత్కర్మల్లో తాను కోరుకున్నన్ని సత్కర్మలు తీసుకుంటాడు. ఆ విధంగా తీసుకొని చివరికి ప్రసన్నుడౌతాడు.

తర్వాత దైవప్రవక్త (సల్లం) మా వైపుతిరిగి, "మీరే మంటారు?" అని అడిగారు. (అంటే సహజంగానే మనిషి ఆశాపరుడై ఉండి దైవం నుంచి అనుమతి లభించిన తర్వాత అతను తనకు ద్రోహం చేసినవాడి దగ్గర ఒక్క సత్కర్మ అయినా వదులుతాడా?)

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఇమారహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ధర్మయోధులు యుద్ధానికి వెళ్ళిపోయిన తర్వాత వారి ఇంటిని పర్యవేక్షించటం వారి కుటుంబ సభ్యుల బాగోగుల్ని పట్టించుకోవటం చాలా గొప్ప కార్యం. అయితే ఆ పనిలో ద్రోహానికి గనక పాల్పడితే దాని పాపం కూడా చాలా తీవ్రంగా ఉంటుంది. ఎందుకంటే దాని మూలంగా ఇస్లాం ధర్మం ఎంతో ప్రాముఖ్యతనిచ్చే పరస్పర సహాయక వ్యవస్థకు విఘాతం వాటిల్లుతుంది.

292 వ అధ్యాయం

٢٩٢ - بَابُ تَحْرِيمِ تَشَبُّهِ الرِّجَالِ بِالنِّسَاءِ وَالنِّسَاءِ بِالرِّجَالِ فِي لِبَاسٍ وَحَرَكَةٍ وَغَيْرِ ذٰلِكَ

వస్త్రధారణలో, హావభావాల ప్రదర్శనలో పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషుల్ని అనుకరించటం నిషిద్ధం

١٦٣٣ - عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الْمُخَنَّثِينَ مِنَ الرِّجَالِ، وَالْمُتَرَجِّلاتِ مِنَ النِّسَاءِ. وفي رواية: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الْمُتَشَبِّهِينَ مِنَ الرِّجَالِ بِالنِّسَاءِ، وَالْمُتَشَبِّهَاتِ مِنَ النِّسَاءِ بِالرِّجَالِ. رواهُ البُخاري.

1633. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్త్రీల వేష ధారణను అవలంబించే పురుషులను, పురుషుల వేషధారణను అవలంబించే స్త్రీలను శపించారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: స్త్రీలను అనుకరించే పురుషుల్ని, పురుషుల్ని అనుకరించే స్త్రీలను దైవ ప్రవక్త (సల్లం) శపించారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్త్రీల వేషధారణను, వారి అలవాట్లను, అభిరుచుల్ని అనుకరించే పురుషులను 'ముఖన్నస్' అంటారు. అలాగే పురుషుల వేషధారణను, అలవాట్లను అనుకరించే స్త్రీలను 'ముతరజ్జిల్'గా వ్యవహరిస్తారు. దేవుడు ప్రకృతిపరంగా స్త్రీ పురుషులిరువురిలోనూ వేర్వేరు స్వభావాలను సృష్టించాడు. అలాంటప్పుడు స్త్రీ పురుషులు ఒండొకరి స్వభావాల్ని అనుకరించే ప్రయత్నం చేయరాదు. అలా చేయటం దైవాగ్రహానికి కారణం అవుతుంది. నేడు పాశ్చాత్య సంస్కృతి దుష్ప్రభావానికి లోనైన స్త్రీలు కొందరు దేవుడు తమలో పొందుపరచిన స్వభావానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. దేవుడు కేవలం పురుషులకు మాత్రమే ప్రత్యేకించిన పనుల్ని కూడా చేయటానికి ప్రయత్నిస్తున్నారు. దేవుడు వారి మీద ఎటువంటి బరువు బాధ్యతలు ఉంచనప్పటికీ వారు స్వయంగా తమ మీద తలకు మించిన భారం మోపుకుంటున్నారు. ఈ విధంగా ఆధునికత

మోజులోపడిన స్త్రీలు పాశ్చాత్య సంస్కృతిని గుడ్డిగా అనుకరిస్తూ తమ ఆత్మలకు తామే అన్యాయం చేసుకుంటున్నారు.

١٦٣٤ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الرَّجُلَ يَلْبَسُ لِبْسَةَ المَرْأَةِ، وَالمَرْأَةَ تَلْبَسُ لِبْسَةَ الرَّجُلِ. رواهُ أبو داودَ بإسناد صحيح.

1634. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్త్రీల దుస్తుల్లాంటి దుస్తుల్ని ధరించే పురుషుల్ని, పురుషుల దుస్తుల్లాంటి దుస్తుల్ని ధరించే స్త్రీలను శపించారు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సుననె అబూదావూద్‌లోని లిబాస్ ప్రకరణం)

١٦٣٥ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا: قَوْمٌ مَعَهُمْ سِيَاطٌ كَأَذْنَابِ الْبَقَرِ يَضْرِبُونَ بِهَا النَّاسَ، وَنِسَاءٌ كَاسِيَاتٌ عَارِيَاتٌ مُمِيلَاتٌ مَائِلَاتٌ، رُؤُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ المَائِلَةِ لَا يَدْخُلْنَ الجَنَّةَ، وَلَا يَجِدْنَ رِيحَهَا، وإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَكَذَا» رواهُ مسلم. معنى «كاسيات» أَيْ: مِنْ نِعْمَةِ اللهِ «عَارِيَاتٌ» مِنْ شُكْرِهَا. وَقِيلَ: مَعناهُ: تَسْتُرُ بَعْضَ بَدَنِهَا، وَتَكْشِفُ بَعْضَهُ إِظْهَاراً لجَمَالِها

1635. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నరకవాసుల్లో రెండు రకాల వారుంటారు. వారిని నేను కూడా చూడలేదు. (అంటే వీరు రాబోవు కాలంలో పుడతారు). వారిలో ఒక రకం వారి దగ్గర ఆవుతోకల్లాంటి కొరడాలు ఉంటాయి. వారు వాటితో జనాన్ని కొడతారు. రెండవ రకం వారు స్త్రీలు. వీరు దుస్తులు ధరించినప్పటికీ నగ్నంగానే ఉంటారు. ప్రజల్ని ఆకర్షిస్తారు. ప్రజలచేత ఆకర్షించబడతారు. వారి తలలు బుఖ్తీ ఒంటెల యొక్క ఒంగిన మూపురాల మాదిరిగా ఉంటాయి. ఇలాంటి స్త్రీలు స్వర్గానికి వెళ్ళలేరు. అంతేకాదు, స్వర్గసువాసన అల్లంత

وَنَحْوِهِ، وَقِيلَ: تَلْبَسُ ثَوْباً رَقِيقاً يَصِفُ لَوْنَ بَدَنِهَا، وَمَعْنَى «مَائِلَاتٌ» قِيلَ: عَنْ طَاعَةِ اللهِ تعالى وَمَا يَلْزَمُهُنَّ حِفْظُهُ، «مُمِيلَاتٌ»: أَيْ: يُعَلِّمْنَ غَيْرَهُنَّ فِعْلَهُنَّ المَذْمُومَ، وَقِيلَ: مَائِلَاتٌ يَمْشِينَ مُتَبَخْتِرَاتٍ، مُمِيلَاتٍ لِأَكْتَافِهِنَّ، وَقِيلَ: مَائِلَاتٌ يَمْتَشِطْنَ المِشْطَةَ المَيْلَاءَ: وَهِيَ مِشْطَةُ البَغَايَا. و«مُمِيلَاتٌ»: يُمَشِّطْنَ

దూరం నుంచే గుభాళిస్తూ ఉంటుంది. అయినప్పటికీ వారికి దాని సువాసన కూడా రాదు. (ముస్లిం)

'కాసియాత్' అంటే దేవుడు అనుగ్రహించిన దుస్తులు ధరించి ఉంటారు. 'ఆరియాత్' అంటే ఆ అనుగ్రహానికి కృతజ్ఞతలు తెలుపుకోనివారు. కొంత మంది దృష్టిలో 'ఆరియాత్' అంటే తమ అందచందాలను ఇతరు లకు చూపెట్టే ఉద్దేశ్యంతో తమ శరీరంలోని కొంతభాగాన్ని దుస్తులతో కప్పి మిగతా భాగాన్ని నగ్నంగా ఉంచు కునేవారు. ఆరియాత్ అంటే తమ శరీరపు తళుకు బెళుకులు కానవచ్చే విధంగా పల్చటి దుస్తులు ధరించిన వారని మరి కొందరు అభిప్రాయపడ్డారు. 'మాయిలాత్' అంటే దైవవిధే యత పట్ల, తాము నెరవేర్చవలసిన విధుల పట్ల వైముఖ్యం చూపేవారనీ, 'ముమీలాత్' అంటే తాము చేసే చెడు పనులు ఇతరులకు కూడా నేర్పే స్త్రీలని కొందరు అభిప్రాయపడగా, మరి కొందరు మాయిలాత్ అంటే వయ్యా రాలు పోతూ నడిచేవారనీ, ముమీలాత్ అంటే భుజాలు ఎగరేసుకుంటూ నడిచే వారని అభిప్రాయపడ్డారు. ఇంకొందరు మాయిలాత్ అంటే తమ శిరోజాలను బాగా అలంకరించుకొని ఆకర్షణీ యంగా తయారయ్యేవారని (వ్యభిచారి

غَيْرَهُنَّ تِلْكَ الْمِشْطَةَ. «رُؤُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ» أَيْ: يُكَبِّرْنَهَا وَيُعَظِّمْنَهَا بِلَفِّ عِمَامَةٍ أَوْ عِصَابَةٍ أَوْ نَحْوِهِ.

ణులు ఈ విధంగా తయారవుతారు), ముమీలాత్ అంటే ఇతరుల శిరోజాలను కూడా ఆ విధంగా అలంకరించే వారు అని అభిప్రాయపడ్డారు. వారి తలలు బుఖ్తీ ఒంటెల మూపురాల మాదిరిగా ఉంటాయ్తుంటే వారు తమ శిరోజాలను వోణీతోగాని లేక మరేదైనా బట్టతో గాని చుట్టుకోవటం మూలంగా వారి తలలు ఎత్తుగా ఉంటాయన్న మాట.

(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రజలపై దౌర్జన్యం చేసేవారిని ఈ హదీసులో తీవ్రంగా హెచ్చరించటం జరిగింది. నేరం చేసినందుకు శిక్షగా కొరడా దెబ్బలు కొట్టడం దౌర్జన్యం క్రిందికి రాదు. అన్యాయంగా ప్రజల్ని కొట్టడం మాత్రమే దౌర్జన్యం క్రిందికి వస్తుంది. ఇది మహాపాపం. నిస్సిగ్గుగా, పరదా నిబంధనల్ని ఏ మాత్రం లెక్క చేయకుండా తమ అంద చందాలను, సౌందర్యాలంకరణలను జనుల ముందు ప్రదర్శిస్తూ తిరిగే స్త్రీలను కూడా ఈ హదీసు హెచ్చరిస్తోంది. చెడుపనులకు పాల్పడే స్త్రీలు మాత్రమే సాధారణంగా ఇటువంటి చేష్టలకు ఒడిగడుతుంటారు. ఈ విధంగా సౌందర్యాన్ని ప్రదర్శించి స్త్రీలు పురుషులను ఆకర్షించి ఉభయులూ చెడులో ఇరుక్కుపోవటానికి కారణమవుతుంటారు. తమ శిరోజాలను వివిధ రకాలుగా అలంకరించుకుంటారు. స్త్రీ తన శిరోజాలను అలంకరించుకోవటం, అందంగా ముస్తాబుకావటం తప్పు అని ఇస్లాం అనడం లేదు. అటువంటి అందచందాలను పర పురుషుల ముందు ప్రదర్శించటమే తప్పు అని అంటుంది ఇస్లాం. ఎందుకంటే సృష్టికర్త అయిన అల్లాహ్ స్త్రీ పురుషుల మధ్య ఒక ఆకర్షణను పొందు పరిచాడు. అయితే ఆ ఆకర్షణను ధర్మసమ్మతమైన రీతిలోనే వినియోగించాలని నియమం పెట్టాడు. ఇది దేవుడు మనిషికి పెట్టిన పరీక్ష. కనుక సృష్టికర్త నిర్ణయించిన హద్దులను మానవులు ఏ మాత్రం అతిక్రమించినా ఆ ఆకర్షణ ఒక్కసారిగా భగ్గుమని క్రమక్రమంగా అది వికృతరూపం దాల్చడానికి కూడా అవకాశం ఉంది. స్త్రీ అందచందాలు, ఆమె సౌందర్యపు తళుకు బెళుకులు అతి ఎక్కువగా ఈ ఉపద్రవానికి కారణమవుతాయన్న సత్యాన్ని ఎవరూ విస్మరించలేరు. అందువల్ల స్త్రీలు ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని ఇస్లాం ప్రభోధిస్తోంది.

293 వ అధ్యాయం

٢٩٣ - بَابُ النَّهْيِ عَنِ التَّشَبُّهِ بِالشَّيْطَانِ وَالْكُفَّارِ

షైతాన్‌ను, అవిశ్వాసుల్ని అనుకరించరాదు

١٦٣٦ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَأْكُلُوا بِالشِّمَالِ، فَإِنَّ الشَّيْطَانَ يَأْكُلُ وَيَشْرَبُ بِشِمَالِهِ» رواهُ مسلم.

1636. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎడమ చేత్తో తినకండి. షైతాను ఎడమచేత్తో తింటాడు, త్రాగుతాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అష్‌రిబా ప్రకరణం)

١٦٣٧ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَأْكُلَنَّ أَحَدُكُمْ بِشِمَالِهِ، وَلَا يَشْرَبَنَّ بِهَا. فَإِنَّ الشَّيْطَانَ يَأْكُلُ بِشِمَالِهِ وَيَشْرَبُ بِهَا» رواه مسلم

1637. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: షైతాన్ ఎడమ చేత్తో తింటాడు. దాంతోనే త్రాగుతాడు. కనుక మీలో ఎవరూ కూడా ఎడమ చేత్తో తినరాదు. దాంతో త్రాగనూరాదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అష్‌రిబా ప్రకరణం)

١٦٣٨ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ الْيَهُودَ، وَالنَّصَارَى لَا يَصْبِغُونَ، فَخَالِفُوهُمْ» متفقٌ عَلَيه.

1638. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: యూదులు, నస్రానీలు రంగు వేసుకోరు. మీరు వారికి వ్యతిరేకంగా చేయండి. (బుఖారీ-ముస్లిం)

అంటే, గడ్డం మరియు తలలోని తెల్ల వెంట్రుకలకు పసుపు లేక ఎరుపు

المُرَادُ: خِضَابُ شَعْرِ اللِّحْيَةِ وَالرَّأْسِ الأَبْيَضِ بِصُفْرَةٍ أَوْ حُمْرَةٍ، وَأَمَّا السَّوَادُ، فَمَنْهِيٌّ عَنْهُ كَمَا سَنَذْكُرُ فِي البَابِ بَعْدَهُ، إِنْ شَاءَ اللهُ تَعَالَى.

రంగు పూసుకోవటమని దీని భావం. అయితే వాటికి నలుపురంగు మాత్రం వేయరాదు.

దైవం తలిస్తే - ఈ విషయాన్ని మేము రాబోవు అధ్యాయంలో వివరిస్తాం.

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పండితులు ఈ హదీసులోని ఆదేశాన్ని ముస్తహబ్ (అభిలషణీయం)గా నిర్ధారించారు. కనుక గడ్డం లేక తలలోని తెల్లవెంట్రుకలకు రంగు వేసుకోవటం అవశ్యమేమీ కాదు గాని వేసుకుంటే మంచిది. ఏమయినప్పటికీ యూదుల, నస్రానీల వేషధారణను మాత్రం అనుసరించరాదు. అంచేత వెంట్రుకలకు రంగు వేసుకోకుంటే యూదుల్ని, నస్రానీలను అనుకరించినట్లవుతున్న పక్షంలో తప్పనిసరిగా వెంట్రుకలకు రంగు వేసుకోవాలి.

294 వ అధ్యాయం

٢٩٤ - بَابُ نَهْيِ الرَّجُلِ وَالْمَرْأَةِ عَنْ خِضَابِ شَعْرِهِمَا بِسَوَادٍ

స్త్రీలయినా, పురుషులయినా తమ శిరోజాలకు నల్లరంగు వేసుకోరాదు

١٦٣٩ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أُتِيَ بِأَبِي قُحَافَةَ وَالِدِ أَبِي بَكْرٍ الصِّدِّيقِ رَضِيَ اللهُ عَنْهُمَا يَوْمَ فَتْحِ مَكَّةَ وَرَأْسُهُ وَلِحْيَتُهُ كَالثَّغَامَةِ بَيَاضاً، فَقَالَ رَسُولُ اللهِ: «غَيِّرُوا هٰذَا وَاجْتَنِبُوا السَّوَادَ» رواه مسلم.

1639. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: మక్కా విజయంనాడు అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) తండ్రిగారైన అబూ ఖుహాఫాను (దైవప్రవక్త-సల్లం-దగ్గరికి) తీసుకు వచ్చినప్పుడు ఆయనగారి తల, గడ్డం 'సుగామా' మాదిరిగా తెల్లగా ఉన్నాయి. అది చూసి దైవప్రవక్త (సల్లం) "వీటిని మార్చుకోండి, అయితే నలుపు జోలికి మాత్రం వెళ్ళకండి" అని ఉపదేశించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'అబూ ఖుహాఫా' అనేది అబూబక్ర్ (రజి) తండ్రిగారి మారుపేరు. ఈయన అసలు పేరు ఉస్మాన్ బిన్ ఆమిర్. ఈయన మక్కా విజయంనాడు ఇస్లాం స్వీకరించారు. 'సుగామా' అనేది కొండ ప్రాంతాల్లో మొలకెత్తే ఒక మొక్క పేరు. అది చాలా తెల్లగా ఉంటుంది. అబూ ఖుహాఫా గారి తల వెంట్రుకలు కూడా బాగా తెల్లగా ఉండటం చూసి దైవప్రవక్త (సల్లం) వాటికి రంగు పూసుకోమని పురమాయించారు. అయితే నల్లరంగు మాత్రం పూసుకోరాదని తాకీదు చేశారు. దీనిద్వారా తెలిసేదేమంటే గత్యంతరం లేదనుకుంటే తప్ప తలకుగాని లేక గడ్డానికిగాని నల్లరంగు పూసుకోరాదు.

295 వ అధ్యాయం

٢٩٥ - بَابُ النَّهْيِ عَنِ الْقَزَعِ وَهُوَ حَلْقُ بَعْضِ الرَّأْسِ دُونَ بَعْضٍ، وَإِبَاحَةِ حَلْقِهِ كُلِّهِ لِلرَّجُلِ دُونَ الْمَرْأَةِ

'ఖజా' చేయరాదు, ఖజా అంటే కొన్ని శిరోజాలను గొరిగించుకొని మిగతా వాటిని వదిలేయటం. పురుషుడు తల గొరిగించుకోవచ్చుగాని స్త్రీ మాత్రం గొరిగించుకోరాదు

١٦٤٠ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الْقَزَعِ. متفقٌ عليه.

1640. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఖజా (అనగా కొన్ని తల వెంట్రుకలు వదిలేసి మిగతా వాటిని గొరిగించు కోవటం) చేయటాన్ని వారించారు.

(బుఖారీ-ముస్లిం)

(బుఖారీలోని లిబాస్ ప్రకరణం - ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

١٦٤١ - وَعَنْهُ قَالَ: رَأَى رَسُولُ اللهِ ﷺ صَبِيًّا قَدْ حُلِقَ بَعْضُ شَعْرِ رَأْسِهِ وَتُرِكَ بَعْضُهُ، فَنَهَاهُمْ عَنْ ذٰلِكَ وَقَالَ: «احْلِقُوهُ كُلَّهُ، أَوِ اتْرُكُوهُ كُلَّهُ». رواه أَبُو داود بإسنادٍ صحيحٍ عَلى شَرْطِ البُخَارِي وَمُسْلِم.

1641. ఇబ్నె ఉమర్ (రజి) గారే చేసిన మరొక కథనం: దైవప్రవక్త (సల్లం) ఒక బాలుణ్ణి చూశారు. అతని తల వెంట్రుకల్లో కొన్నింటిని గొరిగించి మిగతా వాటిని గొరిగించకుండా వదిలే యటం జరిగింది. అది చూసి ఆయన అలా చేయవద్దని తాకీదు చేశారు. "గొరిగిస్తే పూర్తిగా గొరిగించండి. లేదంటే మొత్తం వదలిపెట్టండి" అని ఆయన పురమాయించారు. (అబూ దావూద్ ఈ హదీసును దృఢమైన ఆధా రాలతో, బుఖారీ-ముస్లిం షరతుల ననుసరించి వెలికితీశారు.)

(సుననె అబూదావూద్‌లోని తరజ్జుల్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

యూదులు, క్రైస్తవులలోని కొందరు బైరాగులు, సన్యాసులు, కొందరు ఆకతాయి దుర్మార్గులు కూడా ఈ విధంగా వెంట్రుకలు గొరిగించుకునేవారనీ, వారికి భిన్నంగా ఉండటం కోసమే దైవప్రవక్త (సల్లం) దీనిని వారించారనే మాట ప్రచారంలో ఉంది. కనుక ఆ విధంగా సగం తల గొరిగించుకోవటం ధర్మసమ్మతం కాదు. ఒకవేళ ఏదయినా వ్యాధి లేక మరే ఇతర కారణం చేతనయినా అలా చేస్తే అందులో తప్పులేదు. మొత్తానికి అర్థమయ్యేదేమిటంటే గొరిగించుకుంటే పూర్తి తల గొరిగించుకోవాలి లేదా పూర్తి తలను మామూలుగానే ఉంచుకోవాలి.

١٦٤٢ ـ وَعَنْ عَبْدِاللهِ بْنِ جَعْفَرٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ أَمْهَلَ آلَ جَعْفَرٍ رَضِيَ اللهُ عَنْهُ ثَلَاثاً، ثُمَّ أَتَاهُمْ فَقَالَ: «لَا تَبْكُوا عَلَى أَخِي بَعْدَ الْيَوْمِ». ثُمَّ قَالَ: «ادْعُوا لِي بَنِي أَخِي» فَجِيءَ بِنَا كَأَنَّا أَفْرُخٌ فَقَالَ: «ادْعُوا لِيَ الحَلَّاقَ» فَأَمَرَهُ، فَحَلَقَ رُؤُوسَنَا. رواهُ أبو داود بإسنادٍ صحيحٍ عَلى شَرْطِ البُخَارِيِّ ومُسْلِمٍ.

1642. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ (రజి) కథనం: (మా నాన్న జాఫర్ (రజి) మరణించినప్పుడు) ఆయనింటివారు ఏడుస్తుంటే దైవప్రవక్త (సల్లం) మూడ్రోజుల వరకు వారిని ఏమీ అనకుండా వదిలేశారు. ఆ తర్వాత వారి దగ్గరకు వచ్చి, "ఈ రోజు తర్వాత నా తమ్ముడి మీద ఎవరూ ఏడ్వకూడదు" అని అన్నారు. తర్వాత "నా తమ్ముని కుమారుల్ని నా దగ్గరకు తీసుకురండి" అని ఆదేశించారు. మమ్మల్ని ఆయన దగ్గరికి తీసుకువెళ్ళటం జరిగింది. అప్పుడు మేము పసిపిల్లలం. ఆయన మంగలిని పిలవమని పురమాయించారు. ఆయన ఆదేశం మేరకు అతను మా తలలు గొరిగాడు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో బుఖారీ, ముస్లింల షరతులననుసరించి వెలికి తీశారు).

(సుననె అబూదావూద్‌లోని తరజ్జుల్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జాఫర్(రజి) దైవప్రవక్త (సల్లం) గారి బాబాయి కుమారుడు. ఈయన మౌతా యుద్ధంలో అమరగతులయ్యారు. ధర్మయుద్ధంలో అమరగతినొందటం ఎంతో గొప్ప పుణ్యకార్యం. దాని

వల్ల ఆ అమర వీరునికి దైవ సన్నిధిలో ఎంతో ఉన్నతమైన గౌరవ సత్కారాలు లభిస్తాయి. అయితే ఒక వ్యక్తి మరణం వల్ల అతని ఇంటివారికి బాధ కలగటం కూడా సహజమే. అందుకే దైవప్రవక్త(స) మరణించిన వ్యక్తి యొక్క ఇంటివారికి మూడు రోజులపాటు సంతాపం పాటించేందుకు అనుమతినిచ్చారు. ఇక్కడ మూడు రోజులవరకు సంతాపం అనుమతించబడిందంటే, ఆ మూడు రోజులపాటు ఏకబిగిన ఏడుస్తూ కూర్చోవటం, పెడబొబ్బలు పెట్టటం, గుండెలు బాదుకోవటం, బట్టలు చింపుకోవటం చేయవచ్చని భావంకాదు. ఇలా చేయటం ముమ్మాటికీ నిషిద్ధం. అసలు దీని భావం ఏమిటంటే మరణించిన వ్యక్తి తాలూకు బంధుమిత్రులకు మృతుని గురించి మాట్లాడినప్పుడు సహజంగానే కళ్లవెంబడి అశ్రుధారలు ప్రవహిస్తాయి. ఎంత బలవంతంగా ఆపుకున్నప్పటికీ లోపలి నుంచి దు:ఖం తన్నుకు వస్తుంది. ఇది చాలా సహజమైన విషయం. ఇలాంటి దు:ఖం మూడు రోజుల తర్వాత వ్యక్తమయినా షరీఅత్ దాన్ని తప్పుపట్టదు. దాన్ని నిషిద్ధ విషయం(హరామ్)గా పరిగణించదు. వాస్తవానికి మనిషి భావోద్రేకాలను అదుపులో పెట్టటానికే ఈ విధమైన షరతుపెట్టబడింది. చివరగా పేర్కొనదగిన ముఖ్య విషయం ఏమిటంటే తలగొరిగించుకోవటం, ముఖ్యంగా చిన్నపిల్లల తలలు గొరిగించటం ధర్మసమ్మతమేనన్న విషయాన్ని విశదీకరించటానికి ఈ హదీసును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటం జరిగింది.

١٦٤٣ - وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ تَحْلِقَ المَرْأَةُ رَأْسَهَا. رواهُ النَّسَائي.

1643. హజ్రత్ అలీ (రజి) కథనం: స్త్రీ తన తల గొరిగించుకోవటాన్ని దైవ ప్రవక్త (సల్లం) వారించారు. (నసాయి)

(సునన్ నసాయిలోని జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు తిర్మిజీ గ్రంథంలో కూడా ఉంది. షైఖ్ అల్‌బానీ (రహ్మాహ్) గారు దీనిని బలహీనమైన (జయీఫ్) హదీసుగా పేర్కొన్నారు. వివరాల కోసం అల్ అహాదీసుజ్జయీఫా గ్రంథం రెండవ సంపుటి 124వ పుట చూడండి. ఏమయినప్పటికీ పురుష పోలికలకు దూరంగా ఉండటం కోసం స్త్రీ తన తల గొరిగించుకోరాదనే చెప్పాలి. అయితే ఏదయినా చికిత్స నిమిత్తం లేక మరేదయినా అత్యవసర పనికోసం స్త్రీ తల గొరిగించుకోవలసివస్తే దానికి అనుమతి ఉంది.

296 వ అధ్యాయం

٢٩٦ ـ بَابُ تَحْرِيمِ وَصْلِ الشَّعْرِ وَالْوَشْمِ وَالْوَشْرِ وَهُوَ تَحْدِيدُ الأَسْنَانِ

సవరాలు పెట్టుకోవటం, పచ్చబొట్లు పొడిపించు కోవటం, పళ్ళు సన్నగా చేసుకోవటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى: ﴿إِن يَدْعُونَ مِن دُونِهِۦٓ إِلَّآ إِنَٰثًا وَإِن يَدْعُونَ إِلَّا شَيْطَٰنًا مَّرِيدًا ﴿١١٧﴾ لَّعَنَهُ ٱللَّهُ وَقَالَ لَأَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيبًا مَّفْرُوضًا ﴿١١٨﴾ وَلَأُضِلَّنَّهُمْ وَلَأُمَنِّيَنَّهُمْ وَلَءَامُرَنَّهُمْ فَلَيُبَتِّكُنَّ ءَاذَانَ ٱلْأَنْعَٰمِ وَلَءَامُرَنَّهُمْ فَلَيُغَيِّرُنَّ خَلْقَ ٱللَّهِ﴾ الآية [النساء: ١١٧ـ ١١٩].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

వారు అల్లాహ్‌ను వదలి స్త్రీ దేవతలను ఆరాధ్యులుగా చేసుకుంటారు. అల్లాహ్ శాపానికి గురియైన తిరుగుబాటుదారు షైతాన్‌ను తమ ఆరాధ్యుడుగా చేసుకుంటారు. (వారు విధేయత చూపే ఆ షైతాను) అల్లాహ్‌తో ఇలా అన్నాడు: "నేను నీ దాసుల నుండి ఒక నిర్ణీతమైన భాగాన్ని నిశ్చయంగా తీసుకుంటాను. నేను వారిని మార్గం తప్పిస్తాను. వారిలో లేనిపోని ఆశలు కల్పిస్తాను, నేను వారిని ఆజ్ఞాపిస్తాను. వారు నా ఆజ్ఞానుసారం జంతువుల చెవులు చీలుస్తారు. నేను వారిని ఆదేశిస్తాను, వారు నా ఆదేశం ప్రకారం అల్లాహ్ సృష్టిలో మార్పులు చేస్తారు." *(అన్‌నిసా: 117-119)*

వివరణ

మక్కానగర బహుదైవారాధకులు పూజించిన విగ్రహాలకు స్త్రీల పేర్లుండేవి. అంటే వారు స్త్రీ దేవీదేవతలను పూజించేవారన్నమాట. వారు దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా భావించి వారిని పూజిస్తుండేవారు. వారు పూజించిన ఉజ్జా, అసాఫ్, నాయిలా మొదలగునవి కూడా స్త్రీ దేవతల పేర్లే.

పై ఆయతుల్లో విగ్రహారాధనను షైతాన్ ఆరాధనగా పేర్కొనటం జరిగింది. వీటన్నిటికీ ప్రధాన కారణం షైతాన్ ప్రేరణే గనక ఆ విధంగా చెప్పబడింది. తర్వాతి వాక్యాల్లో షైతాన్ దుష్ప్రేరేపణల మూలంగా ప్రజలు ఇంకా ఎన్నెన్నో చెడుపోకడలకు పాల్పడతారో వివరించటం జరిగింది.

١٦٤٤ ـ وَعَنْ أَسْمَاءَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ امْرَأَةً سَأَلَتِ النَّبِيَّ ﷺ فَقَالَتْ: يَا رَسُولَ اللهِ! إِنَّ ابْنَتِي أَصَابَتْهَا الْحَصْبَةُ، فَتَمَرَّقَ شَعْرُها، وَإِنِّي زَوَّجْتُهَا، أَفَأَصِلُ فِيهِ؟ فَقَالَ: «لَعَنَ اللهُ الْوَاصِلَةَ وَالمَوْصُولَةَ» متفقٌ عليه. وفي روايةٍ: «الْوَاصِلَةَ، وَالمُسْتَوْصِلَةَ». قَوْلُهَا: «فَتَمَرَّقَ» هو بالرَّاءِ، ومَعناه: انْتَثَرَ وَسَقَطَ. وَالْوَاصِلَةُ: الَّتي تَصِلُ شَعْرَها، أو شَعْرَ غيرها بشَعْرٍ آخَرَ. «وَالمَوْصُولَةُ»: الَّتي يُوصَلُ شَعْرُهَا. «وَالمُسْتَوْصِلَةُ»: الَّتي تَسْأَلُ مَنْ يَفْعَلُ ذلكَ لَهَا. وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا نَحْوُهُ، متفقٌ عليه.

1644. హజ్రత్ అస్మా (రజి.అన్‌హా) కథనం: ఒక స్త్రీ దైవప్రవక్త (సల్లం) ను అడిగింది, "దైవప్రవక్తా! నా కూతురికి చర్మవ్యాధి సోకింది. దాని మూలంగా ఆమె (తల) వెంట్రుకలు రాలి పోయాయి. నేనామెకు పెళ్ళి చేశాను. మరి ఇప్పుడు నేను ఆమెకు సవరం పెట్టవచ్చా?" అని. అది విని ఆయన "సవరం పెట్టుకునేవారిని, ఆ సవరా నికి ఎవరి వెంట్రుకలు వాడుతారో ఆ స్త్రీని దేవుడు శపించాడు" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో "సవరం పెట్టు కునే వారిని, పెట్టించుకోవటానికి తాపత్రయపడే వారిని (దేవుడు శపించాడు)" అని ఉంది.

'తమర్రఖ' అంటే రాలిపోయాయి అని అర్థం. వాసిలహ్ అంటే తన వెంట్రు కలతో లేక ఇతరుల వెంట్రుకలతో సవరం చేసి మరో స్త్రీ తలకు పెట్టేది అని అర్థం. మౌసూలా అంటే సవరానికి ఉపయోగించబడిన శిరోజాల స్త్రీ. ముస్తౌసిలా అంటే సవరం పెట్టించు కోవటానికి తాపత్రయపడే స్త్రీ అని భావం. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) నుండి కూడా ఇలాంటి హదీసు ఒకటి నకలు చేయబడింది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ముగ్గురు స్త్రీల గురించి చెప్పబడింది. సవరం పెట్టుకునే స్త్రీ , సవరం పెట్టుకోవాలని తాపత్రయపడే స్త్రీ, సవరం కోసం తన వెంట్రుకలు ఇచ్చే స్త్రీ. వీరు ముగ్గురూ దేవుని చేత శపించబడ్డారు. ఈ రోజుల్లో ఇలాంటి సవరాలు విగ్గుల రూపంలో వస్తున్నాయి. బ్యూటీ పార్లర్ల ద్వారా విగ్గులు ధరించటం, తదితర నీతిబాహ్యమైన పనులకు బాగా ప్రోత్సాహం లభిస్తోంది.

١٦٤٥ - وَعَنْ حُمَيْدِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ أَنَّهُ سَمِعَ مُعَاوِيَةَ رَضِيَ اللهُ عَنْهُ عَامَ حَجَّ عَلى المِنْبَرِ وَتَنَاوَلَ قُصَّةً مِنْ شَعْرٍ كَانَتْ في يَدِ حَرَسِيٍّ فَقَالَ: يَا أَهْلَ المَدِينَةِ! أَيْنَ عُلَمَاؤُكُمْ؟! سَمِعْتُ النَّبِيَّ ﷺ يَنْهَى عَنْ مِثْلِ هٰذِهِ. وَيَقُولُ: «إِنَّمَا هَلَكَتْ بَنُو إِسْرَائِيلَ حِينَ اتَّخَذَ هٰذِهِ نِسَاؤُهُمْ» متفقٌ عليه.

1645. హజ్రత్ హుమైద్ బిన్ అబ్దు ర్రహ్మాన్ కథనం ప్రకారం తాను హజ్ చేసిన సంవత్సరం ముఆవియా (రజి) వేదికపై ఇలా చెబుతుండగా తను విన్నారు. ఆ సమయంలో ముఆవియా (రజి) కాపలాదారుని చేతిలో నుంచి వెంట్రుకల గుచ్చం తీసుకుని ఇలా అన్నారు: "ఓ మదీనా వాసులారా! (మిమ్మల్ని చెడుల నుంచి వారించే) మీ పండితులు ఏరి? దైవప్రవక్త (సల్లం) ఇలాంటి పనులు చేయవద్దని వారిస్తుండగా నేను విన్నాను. ఆయన ఇలా అనేవారు: "ఇస్రాయీల్ జాతి స్త్రీలు ఇలాంటి పనులు మొదలు పెట్టినప్పుడే ఆ జాతి నశించింది." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ ముఆవియా (రజి) గారు తన పరిపాలనా కాలంలో స్త్రీలు పాల్పడుతున్న చెడు పోకడలను ఎత్తిచూపారు. ఆ చెడు పోకడలేవో ఇంతకుముందు హదీసుల్లో వివరించ బడ్డాయి. దీనిద్వారా బోధపడే విషయం ఏమిటంటే సమాజంలో చెడు వ్యాపిస్తున్నప్పుడు ఆ సమాజానికి అధికారులుగా వ్యవహరిస్తున్న వారు ఆ చెడుపోకడలను ఖండించాలి. జన

సామాన్యాన్ని వాటికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలి. అంతేకాదు, పండితులు, మేధావుల దృష్టిని అటువైపు మళ్ళింపజేసి ఆ చెడు పోకడలకు వ్యతిరేకంగా వారు గళం విప్పేలా చేయాలి. ఈ హదీసు ద్వారా బోధపడుతున్న రెండో విషయం ఏమిటంటే ప్రజల్లో చెడులు వ్యాపిస్తున్నప్పుడు వాటికి వ్యతిరేకంగా గళం విప్పకపోవటం దైవాగ్రహానికి, దైవశిక్షకు కారణభూతం కాగలదు. ఇక చివరగా మూడో విషయం ఏమిటంటే, ఈ హదీసు నేటి ముస్లింలను తీవ్రంగా హెచ్చరిస్తోంది. నేడు చాలామంది ముస్లిం స్త్రీలు పరదా నియమాలను బేఖాతరు చేస్తూ, బజారు స్త్రీల మాదిరిగా విపరీతంగా అలంకరణలు చేసుకొని, ఇండ్లనుంచి బయటికి వచ్చి నిర్లజ్జగా తమ అందచందాలను ప్రదర్శిస్తున్నారు. ఈ రుగ్మతలు నేడు చాలా ఎక్కువయిపోయాయి. ఇలా చేయటం సవరాలు పెట్టటం, పెట్టించుకోవటం కంటే మహాపాపం. ముస్లింలు ఈ సిగ్గుమాలిన పనులను చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తినట్లు నోరు మెదపకుండా ఉంటున్నారు. ఉలమాలు సయితం తమ ఉపన్యాసాలలో ఈ విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వటంలేదు. మన ఈ వైఖరి దైవశిక్షను ఆహ్వానిస్తున్నట్టుంది?! తస్మాత్ జాగ్రత్త!

١٦٤٦ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ لَعَنَ الْوَاصِلَةَ وَالْمُسْتَوْصِلَةَ، وَالْوَاشِمَةَ وَالْمُسْتَوْشِمَةَ. متفقٌ عليهِ.

1646. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: సవరాలు పెట్టుకునేవారిని, పెట్టించుకోవటానికి తాపత్రయపడే వారిని, పచ్చబొట్లు పొడిపించుకునే వారిని, పొడిపించుకోవటానికి తాపత్రయ పడేవారిని దైవప్రవక్త (సల్లం) శపించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాషిమా అంటే పచ్చబొట్టు పొడిచే స్త్రీ అని అర్థం. సూది లేక అలాంటిదే మరేదయినా వస్తువును శరీరంపై గుచ్చి రక్తం తీస్తారు. తర్వాత ఆ గాయంపై సుర్మా లేక నీలం రంగు పూస్తారు. దానివల్ల ఆ భాగం నల్లగానో లేక పచ్చగానో మారిపోతుంది. దీనినే 'వష్మ్' (పచ్చ పొడిపించుకోవటం) అంటారు. దైవప్రవక్త (స) కాలంలో అరబ్బు స్త్రీలు తమ అందచందాలను, సౌందర్యాన్ని పెంచుకునే నిమిత్తం ఇలాంటి పద్ధతులే అనుసరించేవారు. శిరోజాలు బాగా పొడవుగా కనిపించాలని ఇతరుల వెంట్రుకలతో తయారయిన సవరాలను తమ జడలలో దూర్చుకునేవారు. ఈ పోకడలన్నీ అల్లాహ్ సృష్టిలో మార్పు చేయటం క్రిందికి వస్తాయి. కాబట్టి ఇలాంటి పనులు చేసేవారు చేయించేవారు, అందరూ దైవాగ్రహానికి గురవుతారు.

ఈ రోజుల్లో కూడా చాలా మంది స్త్రీలు ఇటువంటివే కొన్ని ఫ్యాషన్‌లను అనుసరి స్తున్నారు. కనురెప్పల నుంచి వెంట్రుకలను పీకేసి, ఆ సందుల్లో రంగులు నింపటం తదితర

తదితర సౌందర్య సాధనాలెన్నింటినో ఉపయోగిస్తున్నారు. రానురాను ఫ్యాషన్‌లు మితిమీరి పోతున్నాయి. జనుల అభిరుచులు కూడా వెర్రితలలు వేస్తున్నాయి. కేవలం ఫ్యాషన్‌ల కోసమే వేలకు వేలు డబ్బు దుబారాగా ఖర్చు చేస్తున్నారు. ఇటువంటి అసహజ పోకడలన్నీ దైవాగ్రహానికి కారణభూతమవుతాయనటంలో సందేహం లేదు.

ముస్లిం స్త్రీలు ఇటువంటి అసహజ పోకడలన్నింటికీ దూరంగా ఉండాలి. ఈ ఫ్యాషన్ పోకడలు మన పరలోక జీవితాన్ని ఎలాగూ నాశనం చేస్తాయి. దానితోపాటు ఇహలోకంలో కూడా ఇవి మన ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీస్తాయి. వీటివల్ల మన సామాజిక జీవితంలో అపసవ్యతలు చోటుచేసుకుంటాయి.

అలాగే గోళ్ళకు రంగుపూసుకునే ఫ్యాషన్ కూడా మన నాట అమల్లో ఉంది. గోళ్ళకు రంగుపూసుకోవటం వల్ల వుజూ నెరవేరదని చాలామంది పండితులు భావిస్తున్నారు. మరి ఈ ఫ్యాషన్ ఎంత నష్టదాయకమో ఆలోచించండి! ఈ ఫ్యాషన్ పోకడలన్నింటినీ మనం అవిశ్వాసుల్ని, పాశ్చాత్యులను గుడ్డిగా అనుసరిస్తూ చేస్తున్నవి. నిజానికి షరీఅత్ అనుమతించిన హద్దులో జీవితం గడపటంలోనే అందం ఉంది, ఆనందమూ ఉంది!

١٦٤٧ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَعَنَ اللهُ الْوَاشِمَاتِ وَالْمُسْتَوْشِمَاتِ وَالْمُتَنَمِّصَاتِ، وَالْمُتَفَلِّجَاتِ لِلْحُسْنِ، الْمُغَيِّرَاتِ خَلْقَ اللهِ! فَقَالَتْ لَهُ امْرَأَةٌ فِي ذٰلِكَ، فَقَالَ: وَمَا لِي لَا أَلْعَنُ مَنْ لَعَنَ رَسُولُ اللهِ ﷺ

1647. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి), "పచ్చబొట్లు పొడిపించుకునేవారిని పొడిపించుకోవటానికి తాపత్రయ పడేవారిని, కనురెప్పల వెంట్రుకలు తీయించుకునే స్త్రీలను, అందం కోసం దేవుడు సృష్టించిన స్థితిని మార్చు కుంటూ పళ్ళ మధ్య సందుచేసుకునే స్త్రీలను దేవుడు శపించాడు" అని అన్నారు.

అది విని ఒకామె ఈ విషయమై ఆయనతో వాదించింది. అందు కాయన, "దైవప్రవక్త (సల్లం) శపించిన వారిని నేను మాత్రం ఎందుకు శపిం చను? ఇలా చేయమని దైవగ్రంథం లోనే ఉంది కదా! దైవప్రవక్త ఆదేశించిన వాటిని తీసుకోండి. ఆయన వారించిన

وَهُوَ فِي كِتَابِ اللهِ؟! قَالَ اللهُ تَعَالى: ﴿وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟﴾ [الحشر: ٧] متفقٌ عليه. «المُتَفَلِّجَةُ»: هِيَ الَّتِي تَبْرُدُ مِنْ أَسْنَانِهَا لِيَتَبَاعَدَ بَعْضُهَا مِنْ بَعْضٍ قَلِيلاً، وَتُحَسِّنُهَا وَهُوَ الْوَشْرُ، وَالنَّامِصَةُ: هِيَ الَّتِي تَأْخُذُ مِنْ شَعْرِ حَاجِبِ غَيْرِهَا، وَتُرَقِّقُهُ لِيَصِيرَ حَسَناً، وَالْمُتَنَمِّصَةُ: الَّتِي تَأْمُرُ مَنْ يَفْعَلُ بِهَا ذٰلِكَ.

వాటి జోలికిపోకండి అని దేవుడే అంటున్నాడు" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

"ముతఫల్లిజహ్" అంటే పళ్ళు ఒకదాని కొకటి దూరంగా ఉండటం కోసం, అందంగా తయారవటం కోసం దంతాలకు ట్రీట్‌మెంట్ చేయించటం. వష్ర్ అంటే ఇదే (అందం కోసం పళ్ళను సన్నగా చేసుకోవటం). నామిసహ్ అంటే అందంగా తయారు చేయటం కోసం ఇతర స్త్రీల కనురెప్పల్ని పట్టుకొని వాటిని సన్నగా చేసే స్త్రీ. 'ముత నమ్మిసహ్' అంటే ఇతరులచేత ఆ పని చేయించుకునే స్త్రీ.

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సౌందర్యాన్ని పెంచుకునే ఉద్దేశ్యంతో దేవుడు సృష్టించిన శరీరాకృతుల్ని మార్చుకోవటం, వాటిలో హెచ్చుతగ్గులు చేసుకోవటం నిషిద్ధమని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఉదాహరణకు పచ్చబొట్లు పొడిపించుకోవటం, పళ్ళను సన్నగా చేసుకోవటం, పళ్ళ మధ్య సందు చేసుకోవటం, కనురెప్పల వెంట్రుకలు పీకేయటం మొదలగు పనులన్నీ ఈ కోవలోకే వస్తాయి. పోతే గోరింటాకు మూలంగా శరీరాకృతిలో ఎలాంటి మార్పు జరగదు. కనుక స్త్రీ గోరింటాకు పెట్టుకోవచ్చు. అయితే ఆ ఆలంకరణ పర పురుషుల ముందు బహిర్గతం కారాదు.

297 వ అధ్యాయం

٢٩٧ - بَابُ النَّهْيِ عَنْ نَتْفِ الشَّيْبِ مِنَ اللِّحْيَةِ وَالرَّأْسِ وَغَيْرِهِمَا، وَعَنْ نَتْفِ الأَمْرَدِ شَعْرَ لِحْيَتِهِ عِنْدَ أَوَّلِ طُلُوعِهِ

గడ్డం, తల మొదలగు శరీరభాగాలలోని తెల్ల వెంట్రుకల్ని పీకేయరాదు. ప్రాజ్ఞుడైన యువకుడు గడ్డం మొద వచ్చే తొలి వెంట్రుకల్ని పీకేయరాదు

١٦٤٨ - عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ، عَنْ أَبِيهِ، عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا تَنْتِفُوا الشَّيْبَ؛ فَإِنَّهُ نُورُ الْمُسْلِمِ يَوْمَ الْقِيَامَةِ» حديث حسن، رَوَاهُ أَبُو دَاوُدَ، وَالتِّرْمِذِيُّ، وَالنَّسَائِيُّ بِأَسَانِيدَ حَسَنَةٍ. قَالَ التِّرْمِذِيُّ: هُوَ حَدِيثٌ حَسَنٌ.

1648. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: తెల్లవెంట్రుకల్ని పీకివేయకండి. ఎందుకంటే ప్రళయదినాన అవి ముస్లింకు వెలుగునిస్తాయి.

(ఇది హసన్ కోవకు చెందిన హదీసు. అబూ దావూద్, తిర్మిజీ, నసాయీలు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికి తీశారు. తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు).

(సునన్ అబూదావూద్‌లోని తరజ్జుల్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని అదబ్ అధ్యాయం - సునన్ నసాయీలోని జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణంగా తెల్లవెంట్రుకలు వృద్ధాప్యానికి ఆనవాలు వంటివి. కనుక వాటిని పీకివేయరాదు. వాటివల్ల హదీసులో పేర్కొనబడిన పరలోక ప్రయోజనంతోపాటు ప్రపంచంలో కూడా

ఎన్నో ప్రయోజనాలున్నాయి. తెల్లవెంట్రుకలు ముస్లిం వ్యక్తి గౌరవాన్ని, అతని హుందాతనాన్ని ఇనుమడింపజేస్తాయి.

١٦٤٩ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ أَمْرُنَا فَهُوَ رَدٌّ» رواهُ مسلم.

1649. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా మా ఆజ్ఞతో సంబంధంలేని పని చేస్తే ఆ పని త్రోసిపుచ్చదగినది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అఖ్జియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

మా ఆజ్ఞతో సంబంధం లేని పని అంటే షరీఅత్‌లో ఎలాంటి నిదర్శనం, ఆధారం లేని పని అని భావం. ధర్మంలో తలెత్తే కొత్తపోకడలు, షరీఅత్ విరుద్ధమైన పనులు త్రోసిపుచ్చదగినవని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఒక ముస్లిం పని ధర్మాన్ని అనుసరించటమేగాని ధర్మంలో కొత్తపుంతలు తొక్కటం కాదు.

298 వ అధ్యాయం

٢٩٨ - بَابُ كَرَاهِيَةِ الاِسْتِنْجَاءِ بِالْيَمِينِ وَمَسِّ الْفَرْجِ بِالْيَمِينِ مِنْ غَيْرِ عُذْرٍ

కుడిచేత్తో మలమూత్ర శుద్ధి చేసుకోరాదు, అకారణంగా కుడిచేత్తో మర్మాంగాన్ని ముట్టుకోరాదు

١٦٥٠ - عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِذَا بَالَ أَحَدُكُمْ، فَلَا يَأْخُذَنَّ ذَكَرَهُ بِيَمِينِهِ، وَلَا يَسْتَنْجِ بِيَمِينِهِ، وَلَا يَتَنَفَّسْ فِي الإِنَاءِ». متفقٌ عليه. وفي الْبَابِ أَحَادِيثُ كَثِيرَةٌ صَحِيحَةٌ.

1650. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవ రయినా మూత్రం పోసేటప్పుడు తన మర్మాంగాన్ని కుడిచేత్తో పట్టుకోరాదు. కుడిచేత్తో మూత్రశుద్ధి కూడా చేసుకో రాదు. (ఇంకా పానీయం తాగేటప్పుడు) నీళ్ళపాత్రలో శ్వాస వదల రాదు.

(బుఖారీ-ముస్లిం)

ఈ అధ్యాయంలో ప్రామాణికమైన హదీసులు చాలా ఉన్నాయి.

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శుచీశుభ్రతల ప్రకరణం)

ముఖ్యాంశాలు

తినటం త్రాగటం ఇంకా ఇతర మంచిపనుల కోసం కుడిచేతిని వాడమని ఆదేశించినట్లే కుడిచేతి గౌరవౌన్నత్యాల దృష్ట్యా మలమూత్ర శుద్ధి మొదలగు పనులకోసం ఎడమచేతిని వాడమని ఆదేశించటం జరిగింది. కాని కొందరు ముస్లింలు ఆంగ్లేయుల్ని అనుకరిస్తూ అన్నపానీయాల కోసం కూడా ఎడమ చేతినే ఉపయోగిస్తున్నారు. వారిలోని సహజత్వం వక్రీకరించిందని, దైవాజ్ఞల పట్ల వారి నిర్లక్ష్యం మితిమీరిపోతుందని చెప్పటానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

299వ అధ్యాయం

٢٩٩ ـ بَابُ كَرَاهَةِ الْمَشْيِ فِي نَعْلٍ وَاحِدَةٍ، أَوْ خفٍّ وَاحِدٍ لِغَيْرِ عُذْرٍ، وَكَرَاهَةِ لُبْسِ النَّعْلِ وَالْخُفِّ قَائِماً لِغَيْرِ عُذرٍ

కారణమేదీ లేకుండా ఒకే బూటు లేక ఒకే మేజోడు తొడుక్కొని నడవటం, బూట్లు మరియు మేజోళ్లు నించొని తొడుక్కోవటం అవాంఛనీయం

١٦٥١ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَمْشِ أَحَدُكُمْ فِي نَعْلٍ وَاحِدَةٍ، لِيَنْعَلْهُمَا جَمِيعاً، أَوْ لِيَخْلَعْهُمَا جَمِيعاً». وفي روايةٍ «أَوْ لِيُحْفِهِمَا جَمِيعاً» متفقٌ عَلَيْهِ.

1651. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా ఒకే బూటుతో నడవరాదు. తొడుక్కుంటే రెండూ తొడుక్కోవాలి. వదిలితే రెండూ వదలాలి. *(బుఖారీ-ముస్లిం)*

వేరొక ఉల్లేఖనంలో "రెండు కాళ్లూ బూట్లు లేకుండా ఉంచాలి" అని ఉంది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒంటి కాలి చెప్పుతో నడవటం ఏ విధంగానూ సంస్కారం అనిపించుకోదు. ఆ విధంగా నడిచేవారిని చూసి జనం నవ్వుతారు. అదీగాక ఆ విధంగా నడవటమనేది మనిషి స్థాయికి, అతని హుందాతనానికి విరుద్ధమైన విషయం. ఇంకో విషయం ఏమిటంటే ఈ విధంగా నడవటం ఇబ్బందికరంగా కూడా ఉంటుంది. మనిషి ఒంటికాలికి చెప్పు తొడుక్కొని సరిగ్గా నడవలేడు. అందుకే తొడుక్కుంటే రెండు చెప్పులూ తొడుక్కొని నడవాలి. లేదా రెండు చెప్పులూ విడిచి నడవాలి. పోతే కాళ్ళకు చెప్పులు లేకుండా నడిచే విషయంలో షరీఅత్ పరమైన ఆంక్షలు ఏమీ లేకపోయినప్పటికీ సమాజం దృష్టిలో మాత్రం అది అవాంఛనీయం.

١٦٥٢ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِذَا انْقَطَعَ شِسْعُ نَعْلِ أَحَدِكُمْ، فَلاَ يَمْشِ فِي الأُخْرَى حَتَّى يُصْلِحَهَا» رواهُ مسلم.

1652. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) గారే తెలియజేశారు: మీలో ఎవరి చెప్పు కొస అయినా తెగిపోతే వారు దాన్ని బాగు చేయించుకోనంతవరకూ రెండో చెప్పు తొడుక్కొని నడవరాదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

١٦٥٣ ـ وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهَى أَنْ يَنْتَعِلَ الرَّجُلُ قَائِماً. رَوَاهُ أَبُو دَاوُدَ بِإِسْنَادٍ حَسَنٍ.

1653. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) బూట్లు నించొని తొడుక్కోవటాన్ని వారించారు. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారంతో వెలికితీశారు.)

(సుననె అబూదావూద్‌లోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

బూట్లు కూర్చొని తొడుక్కోవాలని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కొంతమంది పండితులు పై హదీసులోని వారింపును 'తన్‌జీహ్'గా పేర్కొన్నారు. అంటే నించొని తొడుక్కోవటం ఏమంత తీవ్రమైన విషయం కాదుగాని కూర్చొని తొడుక్కోవటం మంచిదని దాని భావం. ఈ అధ్యాయంలో బూట్లు తొడుక్కునే సంస్కారాన్ని వివరించి ఇస్లామీయ ప్రబోధనలు జీవితపు అన్ని రంగాలనూ తమలో ఇమిడ్చుకొని ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేయటం జరిగింది.

300 వ అధ్యాయం

٣٠٠- بَابُ النَّهْيِ عَنْ تَرْكِ النَّارِ فِي الْبَيْتِ عِنْدَ النَّوْمِ وَنَحْوِهِ سَوَاءٌ كَانَتْ فِي سِرَاجٍ أَوْ غَيْرِهِ

నిద్రపోయే సమయంలో , ఇలాంటివే ఇతర సందర్భాల్లో ఇంట్లో ఉండే నిప్పుని - అది దీపమయినా లేక మరేదయినా- ఆర్పకుండా వదిలేయరాదు

١٦٥٤ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا تَتْرُكُوا النَّارَ فِي بُيُوتِكُمْ حِينَ تَنَامُونَ» متفقٌ عليه.

1654. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు నిద్రపోయే టప్పుడు మీ ఇండ్లలో మండుతున్న నిప్పుని ఆర్పకుండా వదిలేయకండి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అష్‌రిబా ప్రకరణం)

١٦٥٥ - وَعَنْ أَبِي مُوسَى الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: احْتَرَقَ بَيْتٌ بِالمَدِينَةِ عَلَى أَهْلِهِ مِنَ اللَّيْلِ، فَلَمَّا حُدِّثَ رَسُولُ اللهِ ﷺ بِشَأْنِهِمْ قَالَ: «إِنَّ هٰذِهِ النَّارَ عَدُوٌّ لَكُمْ، فَإِذَا نِمْتُمْ فَأَطْفِئُوهَا» مُتَّفَقٌ عَلَيْهِ.

1655. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ (రజి) కథనం : ఒకసారి మదీనాలో ఒక ఇల్లు, ఆ ఇంటి సభ్యుల సమేతంగా కాలిపోయింది. జనం దాని గురించి దైవప్రవక్త (సల్లం)కు చెప్పారు. అది విని ఆయన "ఈ అగ్ని మీ శత్రువు. కనుక మీరు నిద్రపోయేటప్పుడు దాన్ని ఆర్పి నిద్రపోండి" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అష్‌రిబా ప్రకరణం)

١٦٥٦ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «غَطُّوا الإِنَاءَ، وَأَوْكِئُوا السِّقَاءَ، وَأَغْلِقُوا الْبَابَ، وَأَطْفِئُوا السِّرَاجَ، فَإِنَّ الشَّيْطَانَ لَا يَحُلُّ سِقَاءً، وَلَا يَفْتَحُ بَاباً، وَلَا يَكْشِفُ إِنَاءً. فَإِنْ لَمْ يَجِدْ أَحَدُكُمْ إِلَّا أَنْ يَعْرُضَ عَلى إِنَائِهِ عُوداً، وَيَذْكُرَ اسْمَ اللهِ، فَلْيَفْعَلْ، فَإِنَّ الفُوَيْسِقَةَ تُضْرِمُ عَلى أَهْلِ البَيْتِ بَيْتَهُمْ» رواهُ مسلم.

«الفُوَيْسِقَةُ»: الفَأْرَةُ، وَ «تُضْرِمُ»: تُحْرِقُ.

1656. హాజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: పాత్రల్ని మూసి ఉంచండి. కూజల మూతలు బిగించండి. తలుపులు మూసి ఉంచండి. దీపాలు ఆర్పేయండి. ఎందుకంటే సైతాను బిగించబడి ఉన్న కూజల్ని, మూయబడివున్న తలుపుల్ని, పాత్రల్ని తెరువలేడు. మీలో ఎవరికయినా మూయటానికి ఏమీ లభించకపోతే దానికి అడ్డంగా దేవుని పేరు తీసుకొని ఒక చెక్కముక్క అయినా ఉంచండి. ఎందుకంటే (కొన్ని సందర్భాల్లో) చిట్టెలుక కూడా ఇంటిని, ఇంటి వారి సమేతంగా కాల్చేయగలదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అష్‌రిబా ప్రకరణం)

ముఖ్యాంశాలు

రాత్రిపూట పడుకోబోయే ముందు దీపాలు, స్టవ్‌లు, హీటర్లు మొదలగు నిప్పుని రాజేసే వస్తువులన్నిటినీ ఆర్పి మరీ నిద్రపోవాలి. ఇటువంటి వస్తువులను గనక ఆర్పివేయకుండా నిద్రపోయినట్లయితే ప్రమాదాలు జరగటానికి చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. అలాగే కుండలు, కూజాలు, గిన్నెలు మొదలగు పాత్రల్లో క్రిమి కీటకాలు దూరకుండా, మరేదయినా హానికర వస్తువు పడిపోకుండా వాటిపై ఎల్లప్పుడూ మూతలు వేసి ఉంచాలి. వస్తువులను ఎక్కడైనా పెట్టేటప్పుడు గాని, వాటిని ఉపయోగించేటప్పుడు గాని అల్లాహ్ పేరు స్మరించి మరీ పని చేయటం అన్ని విధాలా శ్రేయస్కరం.

301 వ అధ్యాయం

٣٠١ - بَابُ النَّهْيِ عَنِ التَّكَلُّفِ وَهُوَ فِعْلُ وَقَوْلُ مَا لا مَصْلَحَةَ فِيهِ بِمَشَقَّةٍ

'తకల్లుఫ్' చేయరాదు. తకల్లుఫ్ అంటే మాటల్లో, చేతల్లో అనవసరంగా ఇబ్బంది పడిపోవటం అని భావం

قَالَ اللهُ تَعَالى: ﴿ قُلْ مَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَآ أَنَا۠ مِنَ ٱلْمُتَكَلِّفِينَ ﴾ [ص: ٨٦].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను ఈ ధర్మ ప్రచారానికి మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరను, నేను లేనిపోని వాటిని కల్పించేవాణ్ణి కాను." *(సాద్:86)*

١٦٥٧ - وَعَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نُهِينَا عَنِ التَّكَلُّف. رَوَاهُ الْبُخَارِي.

1657. హజ్రత్ ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పడిపోవటాన్ని వారించారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని ఏతిసామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేషభాషల్లో లేనిపోని డాబుని, బింకాన్ని ప్రదర్శించటం, అతిథి మర్యాదల కోసం అవసరానికి మించి డబ్బు ఖర్చుపెట్టటం, రకరకాల వంటకాలు తయారు చేయించటం మొదలగు పనులన్నీ కూడా తకల్లుఫ్ (అనవసరంగా ఇబ్బంది పడిపోవటం) క్రిందికే వస్తాయి. కనుక లేనిపోని ఆర్భాటం ప్రదర్శించటం, అనవసరంగా ఇబ్బందిపడిపోవటం తీవ్రంగా గర్హించదగినది. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు మన ముస్లింలు తకల్లుఫే తమ ఆనవాలు అయినట్లు విందుభోజనాల్లో దుబారాగా డబ్బు ఖర్చుపెడ్తున్నారు. దైవం అటువంటివారికి సద్బుద్ధిని ప్రసాదించుగాక!

١٦٥٨ - وَعَنْ مَسْرُوقٍ قَالَ: دَخَلْنَا عَلَى عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: يَا أَيُّهَا النَّاسُ مَنْ عَلِمَ شَيْئاً فَلْيَقُلْ

1658. హజ్రత్ మస్రూఖ్ (తాబయీ) కథనం: మేము అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (రజి) దగ్గరికి వెళ్ళినప్పుడు

بِهِ، وَمَنْ لَمْ يَعْلَمْ، فَلْيَقُلْ: اللهُ أَعْلَمُ، فَإِنَّ مِنَ الْعِلْمِ أَنْ تَقُولَ لِمَا لَا تَعْلَمُ: اللهُ أَعْلَمُ. قَالَ اللهُ تَعَالى لِنَبِيِّهِ ﷺ: ﴿ قُلْ مَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَآ أَنَا۠ مِنَ الْمُتَكَلِّفِينَ﴾ رواهُ البخاري.

ఆయన మాకు ఇలా ఉపదేశించారు: ప్రజలారా! ఎవరికయినా ఏదయినా విషయం తెలిస్తే వారు దాన్ని వివరించాలి. తెలియకపోతే 'అల్లాహు అలము' (వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు) అని అనాలి. ఎందుకంటే తెలియని విషయం గురించి 'అల్లాహు అలము' అని అనటమే విజ్ఞత. దేవుడు తన ప్రవక్తకు ఇలా పురమాయించాడు: "ప్రవక్తా! వారితో ఇలా అను, నేను ఈ ధర్మ ప్రచారానికి మీనుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరను, నేను అనవసరంగా ఇబ్బందిపడిపోయేవాణ్ణి కూడా కాను." *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తఫ్‌సీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తమకు తెలియని విషయం గురించి ఊహలు అంచనాలతో మాట్లాడటం కూడా ఒక విధంగా అనవసరంగా ఇబ్బంది పడిపోవటమే కదా! అందుకని అవసరం లేని పక్షంలో అలాంటి ఊహాజనితమైన మాటలకు దూరంగా ఉండటం మంచిది. అలాగే పండితులు కూడా తమకు తెలియని విషయాల గురించి ప్రశ్నలు అడగటం జరిగినప్పుడు డొంక తిరుగుడు మాటలు చెప్పకుండా స్పష్టంగా తమకు తెలియదనే చెప్పాలి. తమకు తెలియదని చెప్పటం కూడా విజ్ఞతకు నిదర్శనమే. కనుక తమకు తెలియనిదే, తాము పరిశోధించనిదే దేని గురించీ ఫత్వాలు జారీ చేయకూడదు. స్వంత అభిప్రాయాలు వెలిబుచ్చకూడదు.

302 వ అధ్యాయం

٣٠٢ - بَابُ تَحْرِيمِ النِّيَاحَةِ عَلَى الْمَيِّتِ، وَلَطْمِ الْخَدِّ، وَشَقِّ الْجَيْبِ وَنَتْفِ الشَّعْرِ، وَحَلْقِهِ، وَالدُّعَاءِ بِالْوَيْلِ وَالثُّبُورِ

మృతుని మీద రోదించటం, తల బాదుకోవటం, బట్టలు చించుకోవటం, జుత్తు పీక్కోవటం, తల గొరిగించుకోవటం, నాశనమైపోవాలని, ధ్వంసమైపోవాలని శాపనార్థాలు పెట్టటం నిషిద్ధం

١٦٥٩ - عَنْ عُمَرَ بْنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «المَيِّتُ يُعَذَّبُ في قَبْرِهِ بِمَا نِيحَ عَلَيْهِ». وَفي روايَةٍ: «مَا نِيحَ عَلَيْهِ» متفقٌ عَلَيْهِ.

1659. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుని మీద ఏడ్చి పెడబొబ్బలు పెట్టినందుకు సమాధిలో అతన్ని శిక్షించటం జరుగుతుంది.

వేరొక ఉల్లేఖనంలో, "ఏడ్చి పెడబొబ్బలు పెట్టినంత వరకూ (అతన్ని శిక్షించటం జరుగుతుంది)" అని ఉంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'నౌహ' అన్న పదం ఉంది. మృతుని దగ్గర కూర్చుని అతని సుగుణాలను పేర్కొంటూ అతని మరణం వల్ల తమకు కలగబోయే కష్టనష్టాలను ఏకరువు పెడ్తూ పెద్దగా అరుస్తూ రోదించటాన్ని తలబాదుకోవటాన్ని 'నౌహ' అంటారు. ఇలా చేయటం నిషిద్ధం. మృతుడే

స్వయంగా తను చనిపోక ముందు అలా చేయమని తన అప్పులకు ఆదేశించి ఉన్న పక్షంలో లేక తను జీవించి ఉన్నప్పుడు తను కూడా ఇతరుల మరణంపై ఆ రకంగా ఏడ్చి పెడబొబ్బలు పెట్టివున్న కారణంగా తన మరణంపై ఇతరులు సయితం తన విధానాన్ని అనుసరిస్తూ ఆ విధంగా ఏడ్చిపెడబొబ్బలు పెడ్తున్న పక్షంలో సమాధిలో అతనికి శిక్ష విధించబడుతుంది. అలా కాని పక్షంలో తన మరణంపై ఎవరు ఎంత ఏడ్చినా, ఎంతగా పెడబొబ్బలు పెట్టినా దానివల్ల సమాధి జీవితంలో తనకు కలిగే నష్టమేమీ లేదు. ఎందుకంటే ఒకరి పాపభారం మరొకరెవ్వరూ మోయకూడదన్నది ఖుర్‌ఆన్ సూత్రం. (బనీ ఇస్రాయీల్-15)

١٦٦٠ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَيْسَ مِنَّا مَنْ ضَرَبَ الخُدُودَ، وَشَقَّ الجُيُوبَ، وَدَعَا بِدَعْوَى الجَاهِلِيَّةِ» متفقٌ عليه.

1660. హజ్రత్ ఇబ్నె మస్‌ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: చెంపలు బాదుకున్నవాడు, బట్టలు చింపుకున్నవాడు, అజ్ఞానపు అరుపులు అరిచినవాడు మనవాడుకాడు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

١٦٦١ ـ وَعَنْ أَبِي بُرْدَةَ قَالَ: وَجِعَ أَبُو مُوسَى، فَغُشِيَ عَلَيْهِ، وَرَأْسُهُ فِي حِجْرِ امْرَأَةٍ مِنْ أَهْلِهِ، فَأَقْبَلَتْ تَصِيحُ بِرَنَّةٍ فَلَمْ يَسْتَطِعْ أَنْ يَرُدَّ عَلَيْهَا شَيْئاً؛ فَلَمَّا أَفَاقَ، قَالَ: أَنَا بَرِيءٌ مِمَّنْ بَرِيءَ مِنْهُ رَسُولُ اللهِ ﷺ: إِنَّ رَسُولَ اللهِ ﷺ بَرِيءٌ مِنَ الصَّالِقَةِ، وَالحَالِقَةِ، وَالشَّاقَّةِ! متفقٌ عليه. «الصَّالِقَةُ»: الَّتِي تَرْفَعُ صَوْتَهَا بِالنِّيَاحَةِ والنَّدْبِ «والحَالِقَة»: الَّتِي تَحْلِقُ رَأْسَهَا عِنْدَ المُصِيبَةِ. «والشَّاقَّةُ»: الَّتِي تَشُقُّ ثَوْبَهَا.

1661. హజ్రత్ అబూ బుర్‌దా కథనం: (మా నాన్న) అబూ మూసా తీవ్రంగా వ్యాధికి గురయి స్పృహ తప్పిపోయారు. అప్పుడు ఆయన తల ఆయన భార్యల్లో ఒకామె ఒడిలో ఉంది. ఆమె పెద్దగా అరుస్తూ రోదించసాగింది. (స్పృహ లేకపోవటం మూలంగా) ఆయన ఆమెను వారించలేకపోయారు. తీరా స్పృహ వచ్చిన తరువాత ఆయన "దైవప్రవక్త (సల్లం) పరిత్యజించిన వాటిని నేనూ పరిత్యజిస్తున్నాను. బిగ్గరగా అరుస్తూ రోదించే, తల గొరిగించుకునే, ఉర ఉడుపుని

చింపుకునే స్త్రీలను ఆయన ఏవగిం చుకున్నారు" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

١٦٦٢ - وَعَنِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ نِيحَ عَلَيْهِ، فَإِنَّهُ يُعَذَّبُ بِمَا نِيحَ عَلَيْهِ يَوْمَ الْقِيَامَةِ» متفقٌ عليه.

1662. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) తెలియ జేశారు: ఏ మృతుని మీదయితే ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం జరుగుతుందో ఆ మృతుడు దానిమూలంగా శిక్షకు గురౌతాడు. (బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

తన మరణానంతరం తన మీద ఆ విధంగా ఏడ్వమని పురమాయించినవారికి, లేదా తన కుటుంబీకులకు ఆ విధంగా శిక్షణ నిచ్చినవారికే ఆ శిక్ష విధించబడుతుంది.

١٦٦٣ - وَعَنْ أُمِّ عَطِيَّةَ نُسَيْبَةَ - بِضَمِّ النُّونِ وَفَتْحِهَا - رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أَخَذَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ عِنْدَ الْبَيْعَةِ أَنْ لَا نَنُوحَ. متَّفَقٌ عليه.

1663. హజ్రత్ ఉమ్మె అతియ్యా నుసైబా (రజి.అన్హా) కథనం: దైవ ప్రవక్త (సల్లం) మా నుంచి బైత్ తీసు కున్నప్పుడు మేము ఏడ్చిపెడబొబ్బలు పెట్టబోమని ఆయన మా చేత ప్రమాణం చేయించుకున్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

క్రొత్తగా ఇస్లాం స్వీకరించే వారి చేత దైవప్రవక్త (సల్లం) బైత్ (ప్రమాణం) తీసుకునేవారు. ఆ సందర్భంలో దైవప్రవక్త (సల్లం) మృతుల మీద రోదించకూడదని స్త్రీల చేత ప్రమాణం చేయించుకునేవారంటే అది ఎంత ఘోరమైన పాపమో అర్థమవుతోంది. సాధారణంగా స్త్రీలే

ఎక్కువగా ఈ వైపరీత్యానికి పాల్పడుతుంటారు. కనుక ఈ హదీసులో ప్రత్యేకించి స్త్రీల గురించే చెప్పటం జరిగింది. వాస్తవానికి స్త్రీలయినా పురుషులయినా అందరికీ ఇది నిషిద్ధమే.

١٦٦٤ ـ وَعَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: أُغْمِيَ عَلَى عَبْدِ اللهِ بْنِ رَوَاحَةَ رَضِيَ اللهُ عَنْهُ. فَجَعَلَتْ أُخْتُهُ تَبْكِي، وَتَقُولُ: وَاجَبَلاَهُ، وَاكَذَا، وَاكَذَا: تُعَدِّدُ عَلَيْهِ. فَقَالَ حِينَ أَفَاقَ: مَا قُلْتِ شَيْئاً إِلَّا قِيلَ لِي: أَنْتَ كَذٰلِكَ؟! رَوَاهُ البُخَارِي.

1664. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం: అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి) స్పృహ తప్పి పడిపోయినప్పుడు ఆయన సోదరి ఏడుస్తూ "అయ్యో! నా పర్వతమా, అయ్యో నా ఇదీ, అదీ" అంటూ ఆయన సుగుణాలు ఏకరువు పెట్టింది. తనకు స్పృహ వచ్చిన తరువాత ఆయన 'నువ్వన్న ప్రతి మాటకూ నన్ను నువ్వు నిజంగా అలాంటి వాడివేనా?' అని అడగటం జరిగింది అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని మగాజీ ప్రకరణం)

١٦٦٥ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: اشْتَكَى سَعْدُ بْنُ عُبَادَةَ رَضِيَ اللهُ عَنْهُ شَكْوَى، فَأَتَاهُ رَسُولُ اللهِ ﷺ يَعُودُهُ مَعَ عَبْدِ الرَّحْمٰنِ بْنِ عَوْفٍ، وَسَعْدِ بْنِ أَبِي وَقَّاصٍ، وَعَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُمْ، فَلَمَّا دَخَلَ عَلَيْهِ، وَجَدَه فِي غَشْيَةٍ فَقَالَ: «أَقَضَى؟» قَالُوا: لَا يَا رَسُولَ اللهِ! فَبَكَى رَسُولُ اللهِ ﷺ. فَلَمَّا رَأَى الْقَوْمُ بُكَاءَ

1665. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: సాద్ బిన్ ఉబాదా (రజి) వ్యాధిగ్రస్తులయినప్పుడు ఆయన్ని పరామర్శించటానికి దైవప్రవక్త (సల్లం) అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సాద్ బిన్ అబూ వఖ్ఖాస్, అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి)లతో పాటు వెళ్ళారు. ఆయన వెళ్ళినప్పటికి సాద్ స్పృహలో లేరు. అది చూసి దైవప్రవక్త అక్కడున్న జనాన్ని "ఈయన చనిపోయారా?" అని అడిగారు. "లేదు, దైవప్రవక్తా!" అని చెప్పారు జనం. దైవప్రవక్త (సల్లం) అప్రయత్నంగానే విలపించారు. ఆయన్ని చూసి జనం కూడా విలపించారు. అప్పుడాయన అక్కడున్న వారిని

النَّبِيِّ ﷺ بِكَوْا، قَالَ: «أَلَا تَسْمَعُونَ؟ إِنَّ اللهَ لَا يُعَذِّبُ بِدَمْعِ الْعَيْنِ، وَلَا بِحُزْنِ الْقَلْبِ، وَلٰكِنْ يُعَذِّبُ بِهٰذَا» وَأَشَارَ إِلَى لِسَانِهِ «أَوْ يَرْحَمُ» متَّفقٌ عليه.

ఉద్దేశ్యించి, "వింటున్నారా? కంట తడిపెట్టటం మూలంగా, మనసులో బాధపడటం మూలంగా దేవుడు శిక్షించడు.

(నాలుక వైపు చూపిస్తూ) కాని దీని మూలంగా శిక్షిస్తాడు (లేదా కరుణిస్తాడు)" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

1) దుఃఖం కలిగినప్పుడు కంటతడిపెట్టటం, మనసులో బాధపడటం తప్పుకాదు. ఎందుకంటే ఇవి మానవ సహజమైన విషయాలు. ఇలాంటి కష్ట సమయాల్లో నోటితో పెడబొబ్బలు పెట్టటం మాత్రం పాపం. కాని ఒకవేళ అదే నోటితో 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్' అని పలికితే, విధిరాత తనకు ఆమోదయోగ్యమైనట్లు మాట్లాడితే దానికి పుణ్యం కూడా లభిస్తుంది.

2) వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటం అభిలషణీయం. అది ఒక ముస్లింకు మరో ముస్లిం మీద ఉండే హక్కు.

3) సందర్భాన్ని బట్టి ఇస్లామీయ ఆదేశాలు బోధిస్తూ ఉండటం అవసరం.

١٦٦٦ - وَعَنْ أَبِي مَالِكٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «النَّائِحَةُ إِذَا لَمْ تَتُبْ قَبْلَ مَوْتِهَا تُقَامُ يَوْمَ الْقِيَامَةِ وَعَلَيْهَا سِرْبَالٌ مِنْ قَطِرَانٍ، وَدِرْعٌ مِنْ جَرَبٍ» رواهُ مسلم.

1666. హజ్రత్ అబూమాలిక్ అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పెడబొబ్బలు పెడ్తూ రోదించిన స్త్రీ మరణించే ముందు తౌబా చేసుకోక పోతే ప్రళయదినాన ఆమెను లేపటం జరిగినప్పుడు ఆమె (ఒంటి) మీద తారుచొక్కా, ముళ్ళకవచం ఉంటాయి.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పెడబొబ్బలు పెడ్తూ రోదించటం ఘోరమైన పాపమని ఈ హదీసు ద్వారా బోధపడు తోంది. దానికి పాల్పడినవారు తౌబా చేయకుండా చనిపోతే దేవుడు క్షమాభిక్ష పెట్టని పక్షంలో పరలోకంలో వారికి ఒక ప్రత్యేకమైన శిక్ష ఉంటుంది.

١٦٦٧ - وَعَنْ أَسِيْدِ بْنِ أَبِي أَسِيْدٍ التَّابِعِيِّ عَنِ امْرَأَةٍ مِنَ المُبَايِعَاتِ قَالَتْ: كَانَ فِيمَا أَخَذَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ، فِي المَعْرُوفِ الَّذِي أَخَذَ عَلَيْنَا أَنْ لَا نَعْصِيَهُ فِيهِ: أَنْ لَا نَخْمِشَ وَجْهاً، وَلَا نَدْعُوَ وَيْلاً، وَلَا نَشُقَّ جَيْباً، وَأَنْ لَا نَنْشُرَ شَعْراً. رَوَاهُ أَبو دَاوُد بِإِسْنَادٍ حَسَنٍ.

1667. హజ్రత్ అసీద్ బిన్ అబూ అసీద్ తాబయీ దైవప్రవక్త (సల్లం)తో బైత్ చేసిన స్త్రీలలో ఒకామె నుండి చేసిన కథనం: ఏ మంచి పనులనయితే చేయాలని దైవప్రవక్త (సల్లం) మా చేత ప్రమాణం చేయించుకున్నారో వాటిలో, మేము అల్లాహ్ పట్ల అవిధేయతకు పాల్పడము అన్న మాట కూడా ఒకటి. అంటే మేము మొహం గిచ్చుకోము, నాశనం కావాలని శాప నార్థాలు పెట్టుకోము. ఉరఉడుపుని చింపుకోము, జుత్తు చిందరవందరగా చేసుకోము అనే ప్రమాణం. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికి తీశారు).

(సునన్ అబూదావూద్‌లోని జనాయెజ్ ప్రకరణం)

١٦٦٨ - وَعَنْ أَبِي مُوسَى رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَا مِنْ مَيِّتٍ يَمُوتُ، فَيَقُومُ بَاكِيهِمْ، فَيَقُولُ: وَاجَبَلَاهُ، وَاسَيِّدَاهُ، أَوْ نَحْوَ ذَلِكَ إِلَّا وُكِّلَ بِهِ مَلَكَانِ يَلْهَزَانِهِ: أَهَكَذَا كُنْتَ؟!» رَوَاهُ التِّرْمِذِي وقَالَ: حَدِيثٌ حَسَنٌ.

1668. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి మరణించినప్పుడు అతని మీద ఏడ్చేవారు నించొని, "ఓరి నా కొండ, ఓ నాయకా" అనిగాని లేక అలాంటి మాటలేవయినా గాని పలికితే అతని శవం దగ్గర ఇద్దరు దైవదూతల్ని

«اللَّهْزُ» الدَّفْعُ بِجُمْعِ الْيَدِ في الصَّدْرِ.

నియమించటం జరుగుతుంది. వారు అతన్ని గుద్దుతూ "నువ్వు అలాంటి వాడివేనా?" అని అడుగుతుంటారు.

(తిర్మిజీ, హసన్)

'లహ్‌జ్' అంటే రొమ్ముమీద గుద్దటం.

(సుననె తిర్మిజీలోని జనాయెజ్ ప్రకరణం)

١٦٦٩ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «اثْنَتَانِ في النَّاسِ هُمَا بِهِمْ كُفْرٌ: الطَّعْنُ في النَّسَبِ، وَالنِّيَاحَةُ عَلى الْمَيِّتِ» رواهُ مسلم.

1669. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రజల్లో రెండు పనులున్నాయి. అవి వారి పాలిట కుఫ్ర్ (దైవతిరస్కారం) వంటివి. వంశాన్ని దెప్పిపొడవటం, చనిపోయిన వారి మీద పెడబొబ్బలు పెడ్తూ ఏడ్వటం.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 1580వ హదీసు క్రింద కూడా వచ్చింది. ఇందులో పేర్కొనబడిన రెండు పనులు అజ్ఞానపు పనులు. ఇస్లాం వాటిని రూపుమాపింది. మళ్ళీ ఎవరైనా ఆ పనులకు పాల్పడితే అతను ధర్మతిరస్కారానికి పాల్పడుతున్నట్లే. దైవం మనల్ని రక్షించుగాక!

303 వ అధ్యాయం

بَابُ النَّهْيِ عَنْ إِتْيَانِ الْكُهَّانِ وَالْمُنَجِّمِينَ وَالْعَرَّافِ، وَأَصْحَابِ الرَّمْلِ، وَالطَّوَارِقِ بِالْحَصَى بِالشَّعِيرِ وَنَحْوِ ذٰلِكَ

సోదె చెప్పేవారి వద్దకు, జ్యోతిష్కుల వద్దకు.... పక్షుల్ని ఎగురవేసి శకునాలు చూసే వారి వద్దకు పోవటం పట్ల వారింపు

١٦٧٠ - عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: سَأَلَ رَسُولَ اللهِ ﷺ أُنَاسٌ عَنِ الْكُهَّانِ، فَقَالَ: «لَيْسُوا بِشَيْءٍ» فَقَالُوا: يَارَسُولَ اللهِ! إِنَّهُمْ يُحَدِّثُونَا أَحْيَاناً بِشَيْءٍ، فَيَكُونُ حَقًّا؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «تِلْكَ الْكَلِمَةُ مِنَ الْحَقِّ يَخْطَفُهَا الْجِنِّيُّ. فَيَقُرُّهَا فِي أُذُنِ وَلِيِّهِ، فَيَخْلِطُونَ مَعَهَا مِائَةَ كَذْبَةٍ» مُتَّفَقٌ عَلَيْهِ.

1670. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: కొంతమంది దైవప్రవక్త (సల్లం)ను జోతిష్యుల దగ్గరికి వెళ్ళటం గురించి అడిగారు. అందు కాయన అదంతా భ్రమ అని చెప్పారు. వారు మళ్ళీ "కాని దైవప్రవక్తా! వారు చెప్పేది ఒక్కోసారి నిజంగా జరుగు తుంది?" అని సందేహపడ్డారు. అప్పు డాయన ఇలా వివరించారు: ఆ నిజమైన మాటను జిన్నులు (దైవ దూతల దగ్గర్నుంచి) ఎత్తుకెళ్ళిపోయి తమ స్నేహితుని చెవిలో వేస్తాయి. అతను దానికి వంద అబద్ధాలు కలిపి చెబుతాడు. (బుఖారీ-ముస్లిం)

وفي رِوَايَةٍ لِلبُخَارِيِّ عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّها سَمِعَتْ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ المَلائِكَةَ تَنْزِلُ فِي العَنَانِ - وهو السَّحَابُ - فَتَذْكُرُ الأَمْرَ قُضِيَ فِي السَّمَاءِ، فَيَسْتَرِقُ الشَّيْطَانُ السَّمْعَ، فَيَسْمَعُهُ، فَيُوحِيهِ إِلَى الْكُهَّانِ، فَيَكْذِبُونَ مَعَهَا مِائَةَ كَذْبَةٍ مِنْ عِنْدِ أَنْفُسِهِمْ». قولُهُ: «فَيَقُرُّهَا» هو بفتح الياءِ، وضم القاف والراءِ، أي: يُلْقِيهَا. «وَالْعَنَانُ» بفتح العين.

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో దైవ ప్రవక్త(సల్లం) ఈ విధంగా చెబు తుండగా తాను విన్నట్లు ఆయిషా (రజి.అన్‌హా) తెలియజేశారు: దైవ దూతలు(దైవాజ్ఞల్ని తీసుకొని) మేఘాల మీదికి దిగి ఆకాశంలో జరిగిన

నిర్ణయాల గురించి చెప్పుకుంటారు. షైతాన్ దొంగచాటుగా ఆ మాటలు విని జ్యోతిష్యులకు చేరవేస్తాడు. వారు వాటికి వంద అబద్ధాలు కల్పించి చెబుతారు.

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జ్యోతిష్కులు తమ వద్ద భవిష్యత్తుకు సంబంధించిన జ్ఞానం ఉందని నమ్మబలుకుతుంటారు. అరబీలో ఇలాంటి వారిని 'కాహిన్' 'మునజ్జిమ్', 'అర్రాఫ్' అనే పేర్లతో పిలుస్తారు. వీరందరూ ఒకే కోవకు చెందినవాళ్లు. కాహిన్ అనేవాడు జిన్నుల నుంచి ఏదయినా విషయం తెలుసుకొని దాన్ని ప్రజల్లో ప్రచారం చేస్తాడు. అది నిజం కూడా కావచ్చు, అబద్ధం కూడా కావచ్చు. షైతాన్ లేక జిన్ను ఆ మాటను ఆకాశాల్లోకి వెళ్ళి విని వస్తాడన్న మాట. అయితే దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రభవనం తర్వాత జిన్నులకు, షైతానులకు ఆకాశంలోకి వెళ్ళి మాటలు వినేందుకు అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుత పరిస్థితుల స్వరూప స్వభావాలను బట్టి ఊహలు, అంచనాల ఆధారంగా కూడా ఇటువంటి వారిలో కొంత మంది భవిష్యత్తు గురించి నిర్ణయాలు చేయటానికి సాహసిస్తుంటారు. వారి నిర్ణయాలు నిజం కావచ్చు లేదా అబద్ధాలుగా కూడా తేలవచ్చు. వర్తమాన పరిస్థితులను అధ్యయనం చేసి భవిష్యత్తు గురించి నిర్ణయాలు చేయటం తప్పు అని మేమనటంలేదు. పైగా వర్తమానాన్ని బాగా అధ్యయనం చేసి భవిష్యత్తు వైపు అచితూచి అడుగేయటం ప్రగతీ వికాసాలకు చిహ్నం. దీనికి భిన్నంగా తమ మాటలకు జ్యోతిష్యమనే పేరుపెట్టి తమకు భవిష్యత్తుకు సంబంధించిన విషయాలు తెలుసని డప్పు వాయించుకుంటూ తిరగటం మాత్రం ముమ్మాటికీ తప్పే! తన అనుయాయులు ఇటువంటి కల్లబొల్లి విషయాల వెంటపడి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవటాన్ని ఇస్లాం ధర్మం ఎంత మాత్రం సహించదు.

١٦٧١ - وَعَنْ صَفِيَّةَ بِنْتِ عُبَيْدٍ، عَنْ بَعْضِ أَزْوَاجِ النَّبِيِّ ﷺ وَرَضِيَ اللهُ عَنْهَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ أَتَى عَرَّافاً فَسَأَلَهُ عَنْ شَيْءٍ، فَصَدَّقَهُ، لَمْ تُقْبَلْ لَهُ صَلاةٌ

1671. హజ్రత్ సఫియ్యా బిన్తె ఉబైద్ ఒకానొక దైవప్రవక్త (సల్లం) సతీమణి నుంచి చేసిన కథనం ప్రకారం ఆయన (స) ఈ విధంగా ప్రవచించారు: ఒక వ్యక్తి జోతిష్యుని దగ్గరికి వెళ్ళి అతన్ని ఏదయినా అడిగి అతను చెప్పేదాన్ని

أَرْبَعِينَ يَوْماً» رَواهُ مُسْلِم.

నిజమని భావిస్తే నలభై రోజుల వరకు అతని నమాజ్ ఆమోదించబడదు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

భవిష్యత్తులో జరగబోయే సంఘటనల గురించి తెలుసుకోవటానికి, జాతకం చెప్పించుకోవటానికి జోతిష్యుల దగ్గరికి వెళ్ళటం, వారుచెప్పే మాటలు నిజమని నమ్మటం ఎంత పెద్ద పాపమో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. దానివల్ల నలభై రోజుల నమాజులు వృధా అయిపోతాయని హెచ్చరించటం జరిగింది. కొందరు దొంగతనాలు జరిగినప్పుడు దొంగను కనుక్కోవటం, వివాహాదివేడుకల ముహూర్తాల నిర్ణయం కోసం, వ్యాపారలావాదేవీల అనుకూల ప్రతికూల పరిస్థితులు తెలుసుకోవటం కోసం జోతిష్యుల దగ్గరికి వెళ్తారు. అలా వెళ్ళటం హరామ్ (నిషిద్ధం). అగోచర విషయాల జ్ఞానం దేవునికి తప్ప మరెవరికీ లేదన్న విషయం ప్రజలు తెలుసుకోవాలి.

١٦٧٢ ـ وعنْ قَبِيصَةَ بنِ المُخَارِقِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «العِيَافَةُ، وَالطِّيَرَةُ، والطَّرْقُ، مِنَ الجِبْتِ». رَوَاهُ أَبو دَاود بِإِسنَادٍ حَسَن، وَقَالَ: الطَّرْقُ، هُوَ الزَّجْرُ، أَيْ: زَجْرُ الطَّيْرِ، وَهُوَ أَنْ يَتَيَمَّنَ أَوْ يَتَشَاءَمَ بِطَيَرَانِهِ، فَإِنْ طَارَ إِلَى جِهَةِ الْيَمِينِ، تَيَمَّنَ، وَإِنْ طَارَ إِلى جِهَةِ الْيَسَارِ تَشَاءَمَ. قَالَ أَبو داود: وَ«العِيَافَةُ»: الخَطُّ. قَالَ الجَوْهَرِيُّ في «الصِّحَاح»: الجِبْتُ كَلِمَةٌ تَقَعُ عَلى الصَّنَم وَالْكَاهِنِ وَالسَّاحِرِ وَنَحْوِ ذلكَ.

1672. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఖబీసా బిన్ ముఖారిఖ్ (రజి) తెలియజేశారు: ఇయాఫా, తియరా, తురుఖ్ (ఈ మూడూ) షైతాన్ పనులు.

అబూదావూద్ ఈ హదీసును ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీసి ఇలా అన్నారు: తురుఖ్ అంటే పక్షిని ఎగిరించి అది కుడివైపు ఎగురుతుందో లేక ఎడమవైపు ఎగురుతుందోనని గమనించటం. కుడివైపు ఎగిరితే దాన్ని మంచి శకునంగా, ఎడమవైపు ఎగిరితే దుశ్శకునంగా భావించటం. ఇయాఫా అంటే గీతలు గీయటం. ఇమామ్ జౌహరీ గారు సిహాహ్ (అనే నిఘంటు

గ్రంథం)లో జిబ్‌తున్ అనే పదం విగ్రహం, జోతిష్యుడు, ఇంద్రజాలికుడు ఇంకా ఇలాంటి ఇతర మనుషుల కొరకు కూడా ఉపయోగించబడు తుందని పేర్కొన్నారు.

(సునన్ అబూదావూద్‌లోని తిబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇయాఫా అంటే గీతలు గీయటమని పైన చెప్పటం జరిగింది. దీని పద్ధతి ఎలాగుంటుందంటే జోతిష్యుడు ఎవరైనా తన దగ్గరికి వచ్చి ఏదయినా అడిగితే అతను మెత్తటి నేల మీద లెక్కపెట్టకుండా తొందరతొందరగా గీతలు గీస్తూ పోతాడు. ఆ తర్వాత రెండు రెండు గీతల చొప్పున చెరిపేస్తాడు. ఆఖరికి రెండు గీతలు మిగిలితే పని పూర్తవుతుందని ఒక గీత మిగిలితే పనిపూర్తి కాదని చెబుతాడు. కొందరు దీనికి ఇంకా ఎన్నో రూపాలు చెబుతారు. ఏది ఏమయినప్పటికీ ఇది కూడా అజ్ఞానపు జోతిష్యంలో ఒకరకం. ఇతర జోతిష్య రకాలతోపాటు దీన్ని కూడా వారించటం జరిగింది. మనిషికి కలిగే లాభనష్టాల్లో, కష్టసుఖాల్లో జోతిష్య ప్రభావం ఏమాత్రం ఉండదు. ఇవన్నీ కొన్ని ఊహలు, అంచనాలు మాత్రమే. వాటిని పరిగణనలోకి తీసుకోవటం మూర్ఖత్వం. కాని శోచనీయమైన విషయం ఏమిటంటే ముస్లింలలో విద్యాగంధం లేని అవివేకులు చాలా మంది ఈ రోజుల్లో కూడా ఇలాంటి పైశాచిక పోకడలకు పాల్పడు తున్నారు.

١٦٧٣ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنِ اقْتَبَسَ عِلْماً مِنَ النُّجومِ، اقْتَبَسَ شُعْبَةً مِنَ السِّحْرِ زَادَ مَا زَادَ» رَوَاهُ أَبو دَاود بإسناد صحيح.

1673. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నక్షత్ర విద్య నేర్చుకున్నవాడు చేతబడి విద్య నేర్చుకున్నట్లే. ఆ విధంగా అతను ఎంత నక్షత్ర విద్య నేర్చుకుంటే అంత చేతబడి విద్య నేర్చుకున్నట్లవుతుంది. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు)

(సునన్ అబూదావూద్‌లోని తిబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో నక్షత్ర విద్యను చేతబడి విద్యలో భాగంగా పేర్కొనటం జరిగింది. ఇస్లాం

ప్రకారం చేతబడి విద్య నేర్చుకోవటం కుఫ్ర్ (దైవతిరస్కారపు) సరిహద్దులకు గొనిపోతుంది. దీనిద్వారా ఇస్లాం దృష్టిలో నక్షత్ర విద్య ఎంత ప్రమాదకరమైనదో, దానిని నేర్చుకోవటం ఎంత పెద్ద పాపమో అర్థమవుతోంది. నక్షత్ర లేక జోతిష్య శాస్త్ర ఆధారంగా గ్రహగమనాలను అనుసరించి భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను గురించి చెప్పటం జరుగుతుంది. కాని ఖగోళశాస్త్ర ఆధారంగా సూర్యోదయం, సూర్యాస్తమయం, చంద్రోదయం మొదలగు విషయాల వేళలను నిర్ణయించటం జరుగుతుంది. కనుక జోతిష్య శాస్త్రం వేరు ఖగోళశాస్త్రం వేరు. ఖగోళశాస్త్రం అనుభవాల మీద, వాస్తవాల మీద ఆధారపడి ఉంటుంది. కనుక ఈ విద్య నేర్చుకోవటం ధర్మసమ్మతమే.

١٦٧٤ ـ وَعَنْ مُعَاوِيَةَ بْنِ الحَكَمِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ! إِنِّي حَدِيثُ عَهْدٍ بِجاهِلِيَّةٍ، وَقَدْ جَاءَ اللهُ تَعَالى بِالإِسْلامِ، وَإِنَّ مِنَّا رِجَالًا يَأْتُونَ الْكُهَّانَ؟ قَالَ: «فَلا تَأْتِهِمْ» قُلْتُ: وَمِنَّا رِجَالٌ يَتَطَيَّرُونَ؟ قالَ: «ذَلِكَ شَيْءٌ يَجِدُونَه في صُدُورِهِمْ، فَلا يصُدُّهُمْ» قُلْتُ: وَمِنَّا رِجَالٌ يَخُطُّونَ؟ قَالَ: «كَانَ نَبِيٌّ مِنَ الأَنْبِيَاءِ يَخُطُّ، فَمَنْ وَافَقَ خَطَّهُ، فَذَاكَ» رواه مسلم.

1674. హజ్రత్ ముఆవియా బిన్ హకమ్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను అడిగాను, "దైవప్రవక్తా! నేను నిన్నమొన్నటివరకూ అజ్ఞాన జీవితమే గడిపాను. ఇప్పుడే దేవుడు మా దగ్గరికి ఇస్లాం ధర్మం తీసుకు వచ్చాడు. (అజ్ఞాన కాలంలో) మాలో కొంతమంది జ్యోతిషుల్ని సంప్రదించే వారు. (అలా సంప్రతించటం ధర్మ సమ్మతమేనా)?" అని. అందుకాయన "నువ్వు జ్యోతిషుల దగ్గరికి వెళ్లకు" అని ఉపదేశించారు. "మరి మాలో కొందరు దుశ్శకునాలు కూడా చూస్తారు?" (సందేహపడుతూ) అడిగాను నేను. అందుకాయన "అవన్నీ మనసుకు నచ్చజెప్పుకునే మాటలే. నిజానికి అవేవీ ప్రజల పనుల్ని పాడు చేయవు" అని చెప్పారు. నేను మళ్లీ "మాలో కొందరు గీతలు కూడా గీస్తారు?" అని అడిగాను. దానికాయన "ప్రవక్తల్లో ఒకాయన గీతలు గీసేవారు. ఆయనలా గీతలు గీటయం సమంసజమే" అని చెప్పారు. (ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు హితబోధలో మధ్యేమార్గం అన్న అధ్యాయంలో కూడా వచ్చింది. ఇందులో పేర్కొనబడిన గీతలు గీసే పద్ధతి ఇంతకు ముందు వచ్చిన గీతలు గీసే పద్ధతి లాంటిది కాదు. ఇది ఒకానొక దైవ ప్రవక్తకు దేవుడు ప్రసాదించిన ఒక ప్రత్యేకమైన విద్య. దేవుడు అవతరింపజేసే వహీ ప్రకారం ఆయన గీతలు గీచి వాస్తవాలు తెలియజేసేవారు. అలా తెలియజేయటం సరైనదే, కాని ఇప్పుడు ఎవరి దగ్గరా దానికి సంబంధించిన జ్ఞానం లేదు. కనుక ఇప్పుడు దాన్ని ప్రయోగించటానికి కూడా వీలు లేకుండా పోయింది. ఆ విద్యకు సంబంధించిన విధివిధానాలు తెలియనిదే ఎవరూ దాన్ని ప్రయోగించలేరు. ఆ జ్ఞానం ఆ ప్రవక్తతోనే అంతరించి పోయింది. పోతే అసలు ఆ ప్రవక్త ఎవరు? అన్న విషయంలోనే భేదాభి ప్రాయముంది. కొందరు దానియాల్ ప్రవక్త అంటే, మరికొందరు ఇద్రీస్ ప్రవక్త అని అభిప్రాయపడుతున్నారు.

١٦٧٥ - وَعَنْ أَبِي مَسْعُودٍ الْبَدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهَى عَنْ ثَمَنِ الْكَلْبِ، وَمَهْرِ الْبَغِيِّ، وَحُلْوَانِ الْكَاهِنِ. متفقٌ عليه.

1675. హజ్రత్ అబూ మస్ఊద్ బద్రీ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కుక్క ధర నుంచి, వ్యభిచారం చేసే స్త్రీ సంపాదన నుంచి, జ్యోతిషుని మాధుర్యం నుంచి వారించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

ముఖ్యాంశాలు

కుక్క ధర నుంచి వారించబడిందంటే కుక్కను అమ్మటం, కొనటం నిషేధించబడిందని భావం. కుక్క నిలువెల్లా అశుద్ధ జంతువు కనుక అత్యధిక మంది పండితుల అభిప్రాయం ప్రకారం ఏ రకమైన కుక్కనయినా అమ్మటం కొనటం, దాని ద్వారా వచ్చే ధరను తీసుకోవటం నిషిద్ధం. వేటకుక్కలు, కాపాలాకాసే కుక్కలు మొదలగు అన్ని కుక్కల లావాదేవీలనూ వారు నిషిద్ధంగానే భావిస్తారు. కొందరు పండితులు మాత్రం ధర్మసమ్మతమైన కుక్కలు ఉదా: వేట కుక్కలు, కాపలా కాయటానికి ఉపయోగించే కుక్కలు, మొదలగువాటి లావాదేవీలు, వాటి ద్వారా వచ్చే సంపాదన ధర్మసమ్మతమేనని భావిస్తున్నారు. ఆధారాల దృష్ట్యా అత్యధికమంది పండితుల అభిప్రాయమే సరైనది. హదీసులో అసలు కుక్క ధరే ధర్మసమ్మతం కాదని చెప్పటం జరిగింది.

వ్యభిచారిణి పడుపువృత్తి ద్వారా సంపాదించే ధనమంతా అధర్మ సంపాదనగానే పరిగణించబడుతుంది. ఇది హరామ్ అనే విషయంలో పండితులందరూ ఏకీభవిస్తున్నారు. అలాగే మూర్ఖజనానికి జాతకం, జ్యోతిషం చెప్పి డబ్బు దండుకునే జ్యోతిషుల సంపాదన కూడా అధర్మ సంపాదనగానే పరిగణించబడుతుంది. వారి సంపాదన అధర్మం అయినప్పుడు ప్రజలు వారి సేవలకు డబ్బు ఇవ్వటం కూడా అధర్మమే అవుతుంది.

304 వ అధ్యాయం

٣٠٤ ـ بَابُ النَّهْيِ عَنِ التَّطَيُّرِ

వేటినీ దుశ్శకునంగా భావించరాదు

فيه الأَحاديثُ السَّابِقَةُ في الباب قَبْلَه.

ఇంతకుముందు అధ్యాయంలో వచ్చిన హదీసులు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తాయి. (మరిన్ని హదీసులు క్రింద పేర్కొనటం జరుగుతోంది.)

١٦٧٦ ـ وعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا عَدْوَى وَلَا طِيَرَةَ وَيُعْجِبُنِي الْفَأْلُ» قَالُوا: وَمَا الْفَأْلُ؟ قَالَ: «كَلِمَةٌ طَيِّبَةٌ» متفقٌ عليه.

1676. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "అంటు, దుశ్శకునం అనేవి ఒట్టిమాటలే. అయితే శకునం అంటే నాకిష్టం."

అది విని అనుచరులు, "శకునం ఏమిటి?" అని అడిగారు. అందు కాయన, "మంచి మాట (వినటం, మంచి జరుగుతుందని ఆశించటం)" అని చెప్పారు.

(సహీహ్ బుఖారీలోని తిబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'అంటు' అంటే అంటు వ్యాధులన్న మాట. పై హదీసును మొట్టమొదటగా చదివేవారు తప్పకుండా కొంత ఆశ్చర్యానికి లోనవుతారు. ఎందుకంటే పై హదీసు అంటువ్యాధులనేవి అసలు ఉండవని అంటోంది. కాని మనం చూస్తున్నాం. ఈ రోజు కూడా ఎన్నో అంటువ్యాధులు మన చుట్టూ సమాజంలో ప్రబలి ఉన్నాయి. మరి ఈ హదీసు వాస్తవ విరుద్ధం కాదా! అని మనకు అనిపించవచ్చు. నిజానికి ఈ హదీసు భావం అది కాదు. ఎందుకంటే కొన్ని వ్యాధులు ఒకరి ద్వారా మరొకరికి సోకే అవకాశాలు ఉంటాయని తెలిపే సంఘటనలు, దృష్టాంతాలు హదీసుల్లో కూడా ఎన్నో ఉన్నాయి. (ఉదాహరణకు ఈ గ్రంథంలోనే 361వ అధ్యాయం క్రింది హదీసులు చూడండి).

ఈ హదీసు యొక్క అసలు ఉద్దేశం మనిషి విశ్వాసాన్ని, అతని నమ్మకాన్ని

క్రమబద్ధీకరించటం, మనిషికి దేవునిపై ఉండవలసిన అచంచల విశ్వాసం పట్టుసడలి అతని నమ్మకమంతా భౌతిక కారణాల మీద కేంద్రీకృతం కాకుండా చేయటం. ఒక వ్యక్తి ద్వారా మరో వ్యక్తికి అంటువ్యాధి సోకినప్పుడు దానికి పూర్తిగా మొదటి వ్యక్తే కారణమని అనుకోవటం సమంజసం కాదు. అలాగాకుండా ఏ విధంగా మొదటి వ్యక్తి దైవం తలచిన కారణంగా వ్యాధికి లోనయ్యాడో రెండో వ్యక్తి కూడా అలాగే దైవచిత్తం మూలంగానే వ్యాధికి గురయ్యాడని భావించటమే సరైనది. కావాలంటే చూడండి. ఒక్కోసారి అంటువ్యాధి రోగి చుట్టుప్రక్కల వాళ్ళెవరికీ సోకకుండా ఎక్కడో దూరాన ఉన్న వారికి సోకుతుంది. మరి ఈ విధంగా జరగటానికి బాహ్యపరమైన కారణాలు మీరు ఎన్నయినా చెప్పుకోండి. అంతిమంగా ఆ కారణాలను సృష్టించినవాడు మాత్రం అల్లాహ్‌యే కదా! ఆ విశ్వాసం జారిపోకూడదన్నదే పై హదీసు ఉద్దేశం.

١٦٧٧ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا عَدْوَى وَلا طِيَرَةَ، وَإِنْ كَانَ الشُّؤْمُ فِي شَيْءٍ، فَفِي الدَّارِ، وَالمَرْأَةِ، وَالفَرَسِ» متفقٌ عليه.

1677. హజ్రత్ ఇబ్నె ఉమర్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అంటు, దుశ్శకునాలనేవి ఏమీ లేవు. అపశకున మనేది ఒకవేళ ఉంటే ఇంట్లో, స్త్రీలో, గుర్రంలో ఉండాలి. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తిబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాస్తవానికి ఏ వస్తువూ అపశకునం కాదుగాని, తమలోని కొన్ని లక్షణాల మూలంగా కొన్ని వస్తువులు కొందరిపాలిట అపశకునంగా పరిణమించవచ్చు. ఉదా: ఇల్లు ఇరుకుగా ఉండటం, ఇరుగుపొరుగువారు మంచివారు కాకపోవటం మొదలగునవి. ఇలాంటి ఇంట్లో మనిషి ప్రశాంతంగా బ్రతకలేడు. ఒకవేళ భార్య గొడ్రాలో లేక దుర్భాషలాడేదో, నీతిచెడిందో అయినప్పుడు అలాంటి స్త్రీ భర్తపాలిట అపశకునంగా తయారవుతుంది. ఆమె వల్ల భర్తకు మనశ్శాంతికి బదులు బాధలు, కష్టాలు వస్తాయి. అలాగే గుర్రాన్ని దైవమార్గంలో జిహాద్ కోసం ఉపయోగించనప్పుడు లేక అది సరిగా పరుగెత్తలేకపోయినప్పుడు ఆ గుర్రం తన యజమానిపాలిట అపశకునంగా తయారవుతుంది.

١٦٧٨ - وَعَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ لا يَتَطَيَّرُ. رَوَاهُ أَبُو داود بإسنادٍ صَحِيحٍ.

1678. హజ్రత్ బురైదా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) దుశ్శకునాలు చూసే వారు కాదు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)

(సుననె అబూదావూద్‌లోని తిబ్ ప్రకరణం)

١٦٧٩ ـ وَعَنْ عُرْوَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: ذُكِرَتِ الطِّيَرَةُ عِنْدَ رَسُولِ اللهِ ﷺ فَقَالَ: «أَحْسَنُهَا الْفَأْلُ، وَلا تَرُدُّ مُسْلِماً فَإِذا رَأَى أَحَدُكُمْ مَا يَكْرَهُ، فَلْيَقُلِ: اللَّهُمَّ! لا يَأْتِي بالحَسَنَاتِ إِلَّا أَنْتَ، وَلَا يَدْفَعُ السَّيِّئَاتِ إِلَّا أَنْتَ، وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلَّا بِكَ» حَدِيثٌ صَحِيحٌ رَوَاهُ أَبو دَاوُد بِإِسنادٍ صَحِيحٍ.

1679. హజ్రత్ ఉర్వా బిన్ ఆమిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) దగ్గర శకునం గురించిన ప్రస్తావన వచ్చింది. అప్పుడాయన ఇలా అన్నారు: శకునాలన్నిటిలో మంచి శకునం ఉత్తమమైనది. అపశకునం చూసి ముస్లిం తన పని మానేయరాదు. మీలో ఎవరికయినా తమకు నచ్చని విషయం ఎదురైతే ఈ విధంగా ప్రార్థించి (పని కొనసాగించాలి) "అల్లాహ్! మేలు చేసేవాడివి నీవే. కీడును తొలగించేవాడివి కూడా నీవే. చెడుల నుండి కాపాడుకోవాలన్నా మంచిపనులు చేయాలన్నా నీ శక్తితోనే సాధ్యమవుతుంది."

(ఈ హదీసు 'సహీహ్' కోవకు చెందినది. అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని తిబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) 'తియరహ్' అనే పదానికి అసలు అర్థం మంచి లేక చెడు శకునాలు చూడటం. కాని ముస్లిం అయిన వ్యక్తి అన్నిటినీ మంచి శకునాలుగానే భావిస్తాడు. అతను ఏదయినా పని చేయాలని నిర్ణయించుకున్నప్పుడు అపశకునాలను పట్టించుకోడు. వాటి మూలంగా తన పనులు పాడుచేసుకోడు. పైగా మంచిజరిగినా చెడు జరిగినా దైవం తలచుకుంటేనే జరుగుతుందని నమ్ముతాడు. తనకు శుభం కలగాలని దైవాన్ని వేడుకుంటాడు.

2) సాధారణంగా ప్రజలు అపశకునంగా భావించే విషయాలు ఎదురయినప్పుడు లేక మనసులో దురాలోచనలు కలిగినప్పుడు పైన పేర్కొనబడిన దుఆ పఠించి పని కొనసాగించటం అభిలషణీయం.

305 వ అధ్యాయం

٣٠٥ - بَابُ تَحْرِيمِ تَصْوِيرِ الْحَيَوَانِ فِي بِسَاطٍ أَوْ حَجَرٍ أَوْ ثَوْبٍ أَوْ دِرْهَمٍ، أَوْ مِخَدَّةٍ، أَوْ دِينَارٍ، أَوْ وِسَادَةٍ وَغَيْرِ ذٰلِكَ، وَتَحْرِيمِ اتِّخَاذِ الصُّورَةِ فِي حَائِطٍ وَسِتْرٍ وَعِمَامَةٍ وَثَوْبٍ ونَحْوِهَا، وَالأَمْرِ بِإِتْلاَفِ الصُّوَرِ

పడకలు, రాళ్ళు, దుస్తులు, దిర్హమ్ దీనార్లు (నాణేలు) దిండ్లు మొదలగు వాటి మీద ప్రాణుల బొమ్మలు గీయరాదు. అదే విధంగా గోడలు, పైకప్పులు, పరదాలు, తలపాగాలు, బట్టలు మొదలగు వాటి మీద బొమ్మలు గీయటం నిషిద్ధం. అలాంటి బొమ్మల్ని చెరిపేయాలి

١٦٨٠ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ الَّذِينَ يَصْنَعُونَ هٰذِهِ الصُّوَرَ يُعَذَّبُونَ يَوْمَ الْقِيَامَةِ، يُقَالُ لَهُمْ: أَحْيُوا مَا خَلَقْتُمْ» متفقٌ عليه.

1680. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ బొమ్మలు తయారు చేసేవారు ప్రళయదినాన శిక్షించబడతారు. మీరు సృష్టించిన వాటిలో ప్రాణం పోయండి అంటూ వారిని గద్దించటం జరుగుతుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చిత్రాలు గీయటం చాలా పెద్ద పాపమనీ, దానికి పరలోకంలో శిక్ష పడుతుందని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. కాని ప్రభుత్వం నిర్బంధం చేసిన ఫోటోలు ఉదా: గుర్తింపు కార్డులు,

పాస్‌పోర్టుల కోసం ఫోటోలు తీయటంలో తప్పులేదు. ఇది అనివార్య విషయం. ఇందులో మనిషి ఇష్టాయిష్టాల ప్రమేయం ఉండదు. కనుక ఇలాంటి అవసరాల కోసం ఫోటోలు తీయటం తీయించుకోవటం ధర్మసమ్మతమే. అయితే ఆ హద్దును దాటి ప్రవర్తించకూడదు.

١٦٨١ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَدِمَ رَسُولُ اللهِ ﷺ مِنْ سَفَرٍ وَقَدْ سَتَرْتُ سَهْوَةً لي بِقِرَامٍ فِيهِ تَمَاثِيلُ فَلَمَّا رَآهُ رَسُولُ اللهِ ﷺ، تَلَوَّنَ وَجْهُهُ! وَقَالَ: «يَا عَائِشَةُ! أَشَدُّ النَّاس عَذَاباً عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ الَّذِينَ يُضَاهُونَ بِخَلْقِ اللهِ!» قَالَتْ: فَقَطَعْنَاهُ، فَجَعَلْنَا مِنْهُ وِسَادَةً أَوْ وِسَادَتَيْنِ. متفقٌ عليه. «القِرَامُ» بكسرِ القَافِ، هُوَ: السِّتْرُ. «وَالسَّهْوَةُ» بِفَتْحِ السِّينِ المُهْمَلَةِ وَهِيَ: الصُّفَّةُ تَكُونُ بَيْنَ يَدَيِ الْبَيْتِ، وَقِيلَ: هِيَ الطَّاقُ النَّافِذُ في الحَائِطِ.

1681. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ప్రయాణం నుంచి తిరిగొచ్చినప్పుడు నేను మా ఇంటి గుమ్మానికి ఒక తెర వ్రేలాడదీసి ఉంచాను. దాని మీద బొమ్మలు వేయబడి ఉన్నాయి. వాటిని చూడగానే దైవప్రవక్త (సల్లం) ముఖం రంగుమారిపోయింది. తర్వాత ఆయన నాతో, "ఆయిషా! దేవుని సృష్టిని పోలిన వాటిని సృష్టించేవారికి ప్రళయదినాన అందరికన్నా తీవ్రమైన శిక్ష విధించబడుతుంది" అని చెప్పారు.

ఆయిషా (రజి.అన్‌హా) ఇలా అంటున్నారు: అప్పుడు మేము ఆ తెరను చించి ఒకటి లేక రెండు దిండ్లు తయారు చేసుకున్నాం.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని లిబాస్ ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు 'షరీఅత్ ఆదేశాల పట్ల అపచారం జరిగితే ఆగ్రహం వ్యక్తం చేయాలి' అన్న అధ్యాయంలో కూడా వచ్చింది. బొమ్మలు గీయటం, వాటిని ఇంట్లో గోడలకు, గుమ్మాలకు వ్రేలాడదీయటం మహాపాపమని ఈ హదీసు ద్వారా కూడా బోధపడుతోంది. అయితే వాటిని చించి గౌరవపూర్వకం కాని వస్తువులుగా ఉపయోగించటం, నలుపబడే విధంగా ఉంచటం ధర్మసమ్మతమే. ఈ హదీసులో ఆయిషా (రజి.అన్‌హా) బొమ్మలున్న గుడ్డతో దిండ్లు తయారు చేసుకోవటాన్ని అందుకు నిదర్శనంగా తీసుకోవచ్చు.

١٦٨٢ - وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «كُلُّ مُصَوِّرٍ فِي النَّارِ يُجْعَلُ لَهُ بِكُلِّ صُورَةٍ صَوَّرَهَا نَفْسٌ فَيُعَذِّبُهُ فِي جَهَنَّمَ» قَالَ ابْنُ عَبَّاسٍ: فَإِنْ كُنْتَ لا بُدَّ فَاعِلاً، فَاصْنَعِ الشَّجَرَ وَمَا لا رُوحَ فِيهِ. متفقٌ عليه.

1682. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేశారు: "ప్రతి చిత్రకారుడు నరకవాసియే. అతను గీసిన ప్రతి బొమ్మకు బదులు ఒక మనిషిని పుట్టించటం జరుగుతుంది. అతను నరకంలో ఆ చిత్ర కారుణ్ణి శిక్షిస్తాడు."

ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అంటున్నారు: "బొమ్మలు గీయటం తప్పదనుకుంటే నీవు చెట్లు, ప్రాణంలేని బొమ్మలు గీయి."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లావాదేవీల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చిత్రకారుడికి అతను గీసిన బొమ్మలను బట్టి శిక్ష విధించటం జరుగుతుంది. అతను ఎన్ని చిత్రాలు గీస్తే అంత ఎక్కువగా అతనికి శిక్షపడుతుంది. వివాహాది వేడుకలు, సభలు సమావేశాలు జరిగినప్పుడు వీడియోలు తీసేవారికి ఇందులో తీవ్రమయిన హెచ్చరిక ఉంది. వారు ఒకే సమయంలో వందల వేల, కొన్ని సందర్భాల్లో లక్షలాది మంది ఫోటోలు తీస్తారు. వారు ఈ వృత్తి నిషిద్ధమైనదని తెలిసి కూడా నిర్లక్ష్యంతో దీనికి పాల్పడుతుంటే వారిని తీవ్రంగా హెచ్చరించటం జరుగుతోంది. పరలోకంలో వారికి చాలా కఠినమైన శిక్ష ఉంటుంది. ఒకవేళ ఇస్లాం ఈ వృత్తిని అధర్మంగా పేర్కొన్నప్పటికీ వారు దీనిని ధర్మసమ్మతమైనదిగా భావిస్తున్నట్ల యితే వారు ధర్మతిరస్కారులుగా పరిగణించబడతారు. అలాంటప్పుడు నరకమే వారి శాశ్వత నివాస స్థలం అవుతుంది. ఈ హెచ్చరిక చేత్తో బొమ్మలు గీసేవారు, శిల్పాలు చెక్కేవారికి మాత్రమే పరిమితమని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. చిత్రం - అది చేత్తో గీసినదయినా, కెమెరా, వీడియోలతో తీసినదయినా అది చిత్రమే అవుతుంది. దాన్ని తయారు చేసినవాడు నరకాగ్నికి ఆహుతి అవుతాడు. అయితే చెట్లు, కాలువలు, కొండలు లాంటి ప్రాణం లేని ప్రకృతి దృశ్యాలను గీసుకోవటంలో తప్పులేదు.

١٦٨٣ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ صَوَّرَ صُورَةً في الدُّنْيَا، كُلِّفَ أَنْ يَنْفُخَ فِيهَا الرُّوحَ يَوْمَ الْقِيَامَةِ وَلَيْسَ بِنَافِخٍ» متفقٌ عليه.

1683. దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) గారు తెలియ జేశారు: ప్రపంచంలో చిత్రం గీసినవాణ్ణి ప్రళయదినాన అందులో ప్రాణం పోయమని వత్తిడి చేయటం జరుగు తుంది. కాని అతను అందులో ప్రాణం పోయలేడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని 'లా తద్ఖులుల్ మలాయికతు బైతన్' అధ్యాయం)

١٦٨٤ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ أَشَدَّ النَّاسِ عَذَاباً يَوْمَ الْقِيَامَةِ الْمُصَوِّرُونَ» متفقٌ عليه.

1684. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) తెలియజేశారు: ప్రళయదినాన అందరికంటే కఠినమైన శిక్ష అనుభవించేవారు చిత్రకారులయి ఉంటారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని లిబాస్ ప్రకరణం)

١٦٨٥ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «قَالَ اللهُ تَعَالى: وَمَنْ أَظْلَمُ مِمَّنْ ذَهَبَ يَخْلُقُ كَخَلْقِي! فَلْيَخْلُقُوا ذَرَّةً أَوْ لِيَخْلُقُوا حَبَّةً، أَوْ لِيَخْلُقُوا شَعِيرَةً» متفقٌ عليه.

1685. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: నేను సృష్టించినట్లు సృష్టించటానికి ప్రయత్నించేవారికంటే దుర్మార్గులు మరెవరుంటారు? వారికి (దమ్ముంటే), వారు ఒక అణువుని (లేక చీమను) సృష్టించాలి లేక ఒక(ధాన్యపు) గింజను సృష్టించాలి లేక ఒక బార్లీ (గింజ)ను సృష్టించాలి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని లిబాస్ ప్రకరణం)

١٦٨٦ ـ وَعَنْ أَبي طَلْحَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا تَدْخُلُ المَلَائِكَةُ بَيْتاً فِيهِ كَلْبٌ وَلا صُورَةٌ» متفقٌ عليه.

1686. హజ్రత్ అబూ తల్హా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఏ ఇంట్లో నయితే కుక్క లేక చిత్రాలుంటాయో ఆ ఇంట్లోకి దైవదూతలు ప్రవేశించరు." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇక్కడ దైవదూతలు అంటే కారుణ్యదూతలు అని భావం. వారి రాకవల్ల ఇళ్ళల్లో శుభశ్రేయాలు కల్గుతాయి. ఇకపోతే పర్యవేక్షకులు, అంగరక్షకులైన దూతలు, వారు ఎల్లప్పుడూ మానవుణ్ణి వెన్నంటే ఉంటారు. మనిషిని వదలిపెట్టి ఎక్కడికీ వెళ్ళరు.

١٦٨٧ ـ وعنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: وَعَدَ رَسُولَ اللهِ ﷺ جِبْرِيلُ أَنْ يَـأْتِيَـهُ، فَـرَاثَ عَلَيْـهِ حَتَّى اشْتَـدَّ عَلى رَسُولِ اللهِ ﷺ، فَخَرَجَ فَلَقِيَهُ جِبْرِيلُ فَشَكَا إِلَيْهِ، فَقَالَ: «إِنَّا لا نَدْخُلُ بَيْتاً فِيهِ كَلْبٌ وَلا صُـورَةٌ». رواه البخـاري. «رَاثَ»: أَبْطَأَ، وهو بالثاءِ المثلثةِ.

1687. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: (ఒకసారి) జిబ్రయీల్ దూత దైవప్రవక్త (సల్లం)కు వస్తానని వాగ్దానం చేసి ఆలస్యం చేశారు. దైవప్రవక్త (సల్లం) ఆయన కోసం (ఎదురు చూస్తూ) చాలా ఇబ్బంది పడ్డారు. ఆఖరికి తనే బయటికి వచ్చారు. అప్పుడాయనకు జిబ్రయీల్ కలిశారు. ఆలస్యం ఎందుకయిందని అడిగితే "కుక్కలు, చిత్రాలు ఉండే ఇండ్లల్లోకి మేము రాము" అని చెప్పారు జిబ్రయీల్ (అలైహి).

(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం)

١٦٨٨ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: وَاعَدَ رَسُولَ اللهِ ﷺ جِبْرِيلُ عَلَيْهِ السَّلامُ في سَاعَةٍ أَنْ يَأْتِيَهُ، فَجَاءَتْ تِلْكَ السَّاعَةُ وَلم يَأْتِهِ! قَالَتْ: وَكَانَ بِيَدِهِ عَصاً،

1688. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: జిబ్రయీల్ దూత దైవప్రవక్త (సల్లం)కు ఫలానా సమయంలో వస్తానని వాగ్దానం చేశారు. ఆ సమయం వచ్చినా ఆయన రాలేదు.

فَطَرَحَهَا مِنْ يَدِهِ وَهُوَ يَقُولُ: «مَا يُخْلِفُ اللهُ وَعْدَهُ وَلا رُسُلُهُ» ثُمَّ الْتَفَتَ، فَإِذا جِرْوُ كَلْبٍ تحتَ سَرِيرِهِ. فَقَالَ: «مَتَى دَخَلَ هذا الْكَلْبُ؟» فَقُلْتُ: وَاللهِ! مَا دَرَيْتُ بِهِ، فَأَمَرَ بِهِ فَأُخْرِجَ، فَجَاءَهُ جبْرِيلُ عَلَيْهِ السَّلامُ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «وَعَدْتَنِي، فَجَلَسْتُ لَكَ وَلَمْ تَأْتِنِي» فَقَالَ مَنَعَنِي الْكَلْبُ الذي كَانَ في بَيْتِكَ، إِنَّا لا نَدْخُلُ بَيْتاً فِيهِ كَلْبٌ وَلا صُورَةٌ». رواه مسلم.

ఆయిషా (రజి.అన్‌హా) ఇలా అంటున్నారు: అప్పుడు దైవప్రవక్త (సల్లం) చేతిలో ఒక కర్ర ఉంది. ఆయన ఆ కర్రను విసరిపారేస్తూ, 'అల్లాహ్‌గాని ఆయన దూతలుగాని తమ వాగ్దానాన్ని భంగం చేయరు' అని అన్నారు. తర్వాత ఇంట్లో కలియజూస్తే తన మంచం క్రింద ఒక కుక్కపిల్ల కనిపించింది. ఆయన (ఆశ్చర్యంతో), "ఇదెప్పుడు లోపలికి జొరబడింది?" అని అడిగారు. "దైవసాక్షి! దీని గురించి నాకు తెలియదు" అని అన్నాను నేను. తర్వాత ఆయన ఆజ్ఞమేరకు ఆ కుక్క పిల్లను బయటికి గెంటేయటం జరిగింది. ఆ తర్వాత వెంటనే జిబ్రయీల్ (అలైహి) వచ్చేశారు. "మీరు వస్తానని నాకు వాగ్దానం చేశారు. నేను మీ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను. మీరు రాలేదు" అన్నారు దైవప్రవక్త (సల్లం). అందుకు జిబ్రయీల్ సమాధానమిస్తూ, "మీ ఇంట్లో ఉన్న కుక్క నన్ను రాకుండా చేసింది. కుక్కలు లేక చిత్రాలు ఉండే ఇళ్ళల్లోకి మేము రాము" అని చెప్పారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా ఇంతకుముందు వచ్చిన హదీసులోని సంఘటన వివరంగా తెలుస్తోంది. దైవప్రవక్త (సల్లం) ఇంట్లోకి ఒక కుక్క పిల్ల వచ్చి కూర్చుంది. అది ఇంటివాళ్ళెవరూ

చూడలేదు. దానివల్ల జిబ్రయీల్ దూత దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళలేకపోయారు. ఈ రోజుల్లో ఎంతోమంది ముస్లింలు పాశ్చాత్యుల్ని గుడ్డిగా అనుకరిస్తూ ఎంతో ఆసక్తితో ఇళ్ళల్లో కుక్కల్ని పెంచుతున్నారు. అలాగే చాలా ఇళ్ళల్లో చిత్రాలు కూడా ఉంటున్నాయి. కొందరు అలంకరణ కోసం షోకేసుల్లో వివిధ జంతువుల బొమ్మలు పెట్టుకుంటున్నారు. మరికొందరు తాము తమ భార్యాబిడ్డలతో తీయించుకున్న ఫోటోలను, మరికొందరు తమ తాతముత్తాతల ఫోటోలను, ఇంకొందరు "శుభప్రాప్తి" పేరిట మహాత్ముల, పుణ్యాత్ముల నగ్నచిత్రాలను గోడలకు తగిలించుకుంటున్నారు. నిజానికి చిత్రాలు గోడలకు తగిలించుకుంటే శుభం కాదు వచ్చేది, దరిద్రం పట్టుకుంటుంది.

١٦٨٩ ـ وَعَنْ أَبِي الهَيَّاجِ حَيَّانَ بْنِ حُصَيْنٍ قَالَ: قَالَ لِي عَلِيُّ بْنُ أَبِي طَالِبٍ رَضِيَ اللهُ عَنْهُ: أَلا أَبْعَثُكَ عَلى مَا بَعَثَنِي عَلَيْهِ رَسُولُ اللهِ ﷺ؟ أَنْ لا تَدَعَ صُورَةً إِلَّا طَمَسْتَهَا، وَلا قَبْراً مُشْرِفاً إِلَّا سَوَّيْتَهُ. رَوَاهُ مُسْلِمٌ.

1689. హాజ్రత్ అబుల్ హయ్యాజ్ హయ్యాన్ బిన్ హుసైన్ (రజి) కథనం: అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) నన్ను ఇలా పురమాయించారు: దైవప్రవక్త (సల్లం) నన్ను ఏ పని కోసం పంపించారో ఆ పనికోసం నేను నిన్ను పంపించవద్దా? (నువ్వెళ్ళి) ఒక్క చిత్రాన్నీ వదలిపెట్టకుండా అన్నిటినీ చెరిపివెయ్యి. ఎత్తుగా ఉన్న సమాధులన్నిటినీ సమానం చేసెయ్యి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చిత్రాలు, జానెడుకన్నా ఎత్తుగా ఉండే సమాధులు చెడు విషయాల క్రిందికి వస్తాయి. వాటిని నిరోధించటం, రూపుమాపటం ముస్లిం ప్రభుత్వాధినేతల బాధ్యత. అందుకే ఇస్లామీయ రాజ్యంలో చిత్రలేఖనానికి, సమాధుల్ని పటిష్టంగా నిర్మించటానికి, వాటిని ఒక జానెడుకంటే ఎత్తుగా నిర్మించటానికి అనుమతి ఉండదు.

సమానం చేయటమంటే నేలమట్టం చేయటమని కాదు అర్థం. షరీఅత్ ఆదేశం ప్రకారం ఒక జానెడు ఎత్తుకి సమానం చేయటమని దాని భావం.

306 వ అధ్యాయం

٣٠٦ - بَابُ تَحْرِيمِ اتِّخَاذِ الْكَلْبِ إِلاَّ لِصَيْدٍ أَوْ مَاشِيَةٍ أَوْ زَرْعٍ

వేటకోసం, పశువుల, పాలాల రక్షణ కోసం తప్ప ఇతర పనులకోసం కుక్కల్ని పెంచటం నిషిద్ధం

١٦٩٠ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنِ اقْتَنَى كَلْباً إِلا كَلْبَ صَيْدٍ أَوْ مَاشِيَةٍ فَإِنَّهُ يَنْقُصُ مِنْ أَجْرِهِ كُلَّ يَوْمٍ قِيرَاطَانِ» متفقٌ عليه. وفي رِوَايَةٍ: «قِيرَاطٌ».

1690. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) తెలియజేశారు: ఎవరయితే వేట లేక పశువుల రక్షణ కోసం తప్ప (ఇతర ఉద్దేశ్యంతో) కుక్కని పెంచుతారో వారి పుణ్యం ప్రతి రోజూ రెండు ఖీరాతులు తగ్గుతూ ఉంటుంది. (బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో 'ఒక ఖీరాతు తగ్గుతుంది' అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని జబాయెహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

١٦٩١ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ أَمْسَكَ كَلْباً، فَإِنَّهُ يَنْقُصُ كُلَّ يَوْمٍ مِنْ عَمَلِهِ قِيرَاطٌ إِلَّا كَلْبَ حَرْثٍ أَوْ مَاشِيَةٍ» متفقٌ عليه. وفي رواية لمسلم: «مَنِ اقْتَنَى كَلْباً لَيْسَ بِكَلْبِ صَيْدٍ، وَلامَاشِيَةٍ، وَلا أَرْضٍ، فَإِنَّهُ يَنْقُصُ مِنْ أَجْرِهِ قِيرَاطَانِ كُلَّ يَوْمٍ».

1691. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే కుక్కను (పెంచే ఉద్దేశ్యంతో) కట్టేశారో వారి ఆచరణ (పుణ్యం) ప్రతిరోజూ ఒక ఖీరాతు తగ్గుతూ ఉంటుంది. అయితే పాలాల, పశువుల రక్షణ కోసం కట్టేస్తే ఆ నష్టం ఉండదు. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "ఎవరయినా వేట కోసం, పశువుల,

భూముల రక్షణ కోసం తప్ప (ఇతర ఉద్దేశ్యంతో) కుక్కను పెంచుతారో వారి పుణ్యం ప్రతిరోజూ రెండు ఖీరాతులు తగ్గుతూ ఉంటుంది" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని ముజారఆ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ముజారఆ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేటకోసం, పశువుల, పొలాల, భూముల, ఇండ్ల కాపలా కోసం కుక్కలను పెంచుకోవచ్చు. అంతకుమించి ఇతర ఉద్దేశ్యాలతో కుక్కలను పెంచుకోవటానికి అనుమతిలేదు. ఎవరైనా వేరితర ఉద్దేశంతో కుక్కలను పెంచినట్లయితే వారి పుణ్యంలో నుంచి ప్రతి రోజూ ఒకటి లేక రెండు ఖీరాతుల (యూనిట్ల) పుణ్యం తగ్గుతూ ఉంటుంది.

హదీసులో 'ఒకటి లేక రెండు' అన్న సందేహాస్పద ఫదం ఎందుకు ప్రయోగించబడింది? అనే ప్రశ్న ఈ సందర్భంగా జనించటం సహజమే. దీని గురించి పండితులు ఏమని వివరించారంటే దైవప్రవక్త (సఅసం) మొదటగా ఒక ఖీరాతు తగ్గుతుందని చెప్పారు. ఆ తర్వాత దాన్ని పెంచి రెండు ఖీరాతులు తగ్గుతుందని వివరించారు. ఈ హెచ్చుతగ్గులు గ్రామం, పట్టణాన్ని బట్టి వర్తిస్తాయని మరికొంతమంది పండితులు అన్నారు. పట్టణవాసుల పుణ్యం రెండు ఖీరాతులు తగ్గుతుందనీ, పల్లెవాసుల పుణ్యం ఒక ఖీరాతు మాత్రమే తగ్గుతుందని, పట్నవాసులకన్నా పల్లెవాసులకు కుక్కలను పెంచుకోవాల్సిన అవసరం ఎక్కువగా ఉండటమే ఈ హెచ్చుతగ్గులకు కారణమని చెప్పారు. అంటే ఎవరి ఇండ్లల్లోనయితే అటువంటి కుక్కల మూలంగా అపరిశుభ్రత ఎక్కువగా ఉంటుందో అటువంటి వారి పుణ్యం రెండు ఖీరాతులూనూ, అపరిశుభ్రత తక్కువగా ఉండేవారి పుణ్యం ఒక ఖీరాతునూ తగ్గుతూ ఉంటుందన్న మాట.

అసలు ఇంతకీ 'ఖీరాతు' అంటే ఎంత? దీని గురించి కూడా పలు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. హదీసుల్లో జనాజా నమాజు పుణ్యం గురించి చెప్పినప్పుడు కూడా ఈ పదం వాడబడింది. అక్కడ ఖీరాతు అంటే ఉహుద్ పర్వతమంత అని చెప్పబడింది. మరి ఈ ఖీరాతు పరిమాణం - పై హదీసులో పేర్కొనబడిన ఖీరాతు పరిమాణం రెండూ సమానమేనా? దీనికి కొంతమంది పండితులు 'అవును, ఆ రెండు పదాలూ ఒకే పరిమాణాన్ని సూచిస్తున్నాయి' అని సమాధానమిచ్చారు. కాగా మరి కొంతమంది పండితులు ఏమన్నారంటే - జనాజా నమాజు సందర్భంగా వచ్చిన ఖీరాతు ప్రస్తావన దైవానుగ్రహానికి సంబంధించినది. దానికి భిన్నంగా ఇక్కడ ఈ పదం శిక్షను, పర్యవసానాన్ని సూచించే సందర్భంలో ప్రయోగించబడింది. దైవానుగ్రహం ఇతర వస్తువులన్నింటి కంటే గొప్పది. కనుక రెండు చోట్లా ఒకే అర్థం తీసుకోవటం సమంజసం కాదు' అని చెప్పారు.

307 వ అధ్యాయం

٣٠٧ - بَابُ كَرَاهِيَةِ تَعْلِيقِ الْجَرَسِ فِي الْبَعِيرِ وَغَيْرِهِ مِنَ الدَّوَابِّ وَكَرَاهِيَةِ اسْتِصْحَابِ الْكَلْبِ وَالْجَرَسِ فِي السَّفَرِ

ఒంటె తదితర జంతువుల మెడలకు గంటలు కట్టటం, ప్రయాణంలో కుక్కల్ని, గంటల్ని తోడు ఉంచుకోవటం అవాంఛనీయం

١٦٩٢ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَصْحَبُ المَلائِكَةُ رُفْقَةً فيهَا كَلْبٌ أَوْ جَرَسٌ» رواه مسلم.

1692. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కుక్కలు లేక గంటలతో ఉన్న ప్రయాణ బృందాల వెంట దైవదూతలు ఉండరు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు:

వేట కుక్కలకు, ఇంకా పాలాల పశువుల రక్షణ కోసం ఉపయోగించే కుక్కలకు ఈ ఆజ్ఞ వర్తించదు. వీటిని తప్ప ఇతర కుక్కల్ని ప్రయాణంలో వెంట ఉంచుకోరాదు. పై హదీసులో కుక్కలంటే ఆ కుక్కలనే భావం. దైవదూతలంటే కారుణ్యం కురిపించే దూతలని భావం. పోతే మనిషి రక్షణ నిమిత్తం నియమించబడిన దైవదూతలు ఎల్లప్పుడూ అతని వెంటే ఉంటారు.

١٦٩٣ - وَعَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «الجَرَسُ مَزَامِيرُ الشَّيْطَانِ» رَوَاهُ مُسْلِمٌ.

1693. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: గంటలు (గజ్జెలు మొదలగునవన్నీ) షైతాన్ బాజాబజంత్రీలు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'మజామీర్' అనేది 'మిజ్‌మార్'కు బహువచనం. సంగీత వాద్యానికి ఉపయోగించే వస్తువుని 'మిజ్‌మార్' అని అంటారు. డోలు, సన్నాయి, గిటారు, ధమరుకం, మ్యూజిక్ ఇతర సంగీత వాయిద్యాలన్నీ మిజ్‌మార్ క్రిందికి వస్తాయి. ఇవన్నీ షైతాన్ వాద్యాలు. వీటి ద్వారా షైతాన్ మనుషుల్ని భ్రష్టుపట్టిస్తుంటాడు. ఈ రోజుల్లో ఈ షైతాన్ వాద్యాలు ఎంతగా మితిమీరి పోయాయంటే దానికి ఒక హద్దంటూ లేకపోయింది. అంతేకాదు, మనుషుల సహజత్వం కూడా ఎంతగా కలుషితమై పోయిందంటే వారు సంగీతాన్ని మనసులకు ఆహారంగా తలపోస్తు న్నారు. అవును, షైతాన్‌కు దాసోహమన్న పైశాచిక ఆత్మలకు సంగీతమే ఆహారం అవుతుంది. ఎందుకంటే పెంటలో బతికేవాడికి ఆ పెంట ఎంత కమ్మగా మారిపోతుందంటే అది లేకుండా అతను బతకనయినా బతకలేడు.

308 వ అధ్యాయం

٣٠٨ ـ بَابُ كَرَاهَةِ رُكُوبِ الْجَلاَّلَةِ وَهِيَ الْبَعِيرُ أَوِ النَّاقَةُ الَّتِي تَأْكُلُ الْعَذِرَةَ، فَإِنْ أَكَلَتْ عَلَفاً طَاهِراً فَطَابَ لَحْمُهَا، زَالَتِ الْكَرَاهَةُ

'జల్లాలా' పశువు మీద స్వారీ చేయటం అవాంఛనీయం. అశుద్ధం తినే ఆడ లేక మగ ఒంటెను 'జల్లాలా' అని అంటారు. ఒకవేళ అది (పాతబుద్ధి మానేసి) పరిశుద్ధమైన గడ్డి తినటం మొదలెడితే, దాని మాంసం పరిశుద్ధమయిపోతే అప్పుడు అది అవాంఛనీయం కాదు

١٦٩٤ ـ عَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الجَلاَّلَةِ فِي الإِبِلِ أَنْ يُرْكَبَ عَلَيْهَا. رَوَاهُ أَبو دَاوُدَ بِإِسنَادٍ صَحِيحٍ.

1694. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: అశుద్ధం తినే ఒంటెల మీద స్వారీ చేయటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు: (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)

(సునన్ అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సాధారణంగా మాలిన్యం తింటూ ఉండే జంతువుల్ని 'జల్లాలా' అని అంటారు. ఈ జంతువులు మానవుల మలమూత్రాలు కూడా తింటాయి. ఈ మాలిన్యం వాటి మాంసంలో కలిసిపోయి వాటి నుండి దుర్వాసన వస్తూ ఉంటుంది. ఇలాంటి జంతువుల మీద స్వారీ చేయటమే అవాంఛనీయమైనప్పుడు వాటి మాంసం ఇంకా అసహ్యకరమైనదయి ఉంటుంది. చాలా వరకు మాలిన్యమే తిని బతికే జంతువుల్ని మాత్రమే 'జల్లాలా' అని అంటారన్న విషయం గమనార్హం. సాధారణంగా జంతువులు కాస్తోకూస్తో మాలిన్యం తింటూనే ఉంటాయి. కాని వాటి నిత్యాహారం అది కాదు. కనుక మాలిన్యం వాటి ఒంట్లో అవతరించే ప్రసక్తి లేదు. వీటిని తినకూడదని, వీటి మీద స్వారీ చేయకూడదని చెప్పట్లేదు. మొత్తానికి ఇస్లాం ధర్మం శుచీశుభ్రతల గురించి ఎంతగా నొక్కివక్కాణిస్తుందో, అశుద్ధం, మాలిన్యం నుంచి కాపాడుకోమని ఎంతగా తాకీదు చేస్తుందో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

309 వ అధ్యాయం

٣٠٩ ـ بَابُ النَّهْيِ عَنِ الْبُصَاقِ فِي الْمَسْجِدِ وَالأَمْرِ بِإِزَالَتِهِ مِنْهُ إِذَا وُجِدَ فِيهِ، وَالأَمْرِ بِتَنْزِيهِ الْمَسْجِدِ عَنِ الأَقْذَارِ

మస్జిద్‌లో ఉమ్మి వేయరాదు. ఎక్కడైనా ఉమ్మిపడి ఉంటే దాన్ని తొలగించాలి. మాలిన్యాల నుంచి మస్జిద్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

١٦٩٥ ـ عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «الْبُصَاقُ فِي الْمَسْجِدِ خَطِيئَةٌ، وَكَفَّارَتُهَا دَفْنُهَا». متفقٌ عليه.

والمُرَادُ بِدَفْنِهَا إذا كَانَ المَسْجِدُ تُرَاباً أَوْ رَمْلاً وَنَحْوَهُ، فَيُوَارِيهَا تَحْتَ تُرَابِهِ. قالَ أَبُو المحاسِنِ الرُّويَانِي مِنْ أَصْحَابِنَا فِي كِتَابِهِ «البحر» وقِيلَ: المُرَادُ بِدَفْنِهَا إِخْرَاجُهَا مِنَ المَسْجِدِ، أَمَّا إذا كَانَ المَسْجِدُ مُبَلَّطاً أَوْ مجَصَّصاً، فَدَلْكُهَا عَلَيْهِ بِمِدَاسِهِ أَوْ بِغَيْرِهِ كَمَا يَفْعَلُهُ كثيرٌ مِنَ الجهَّالِ، فَلَيْسَ ذلكَ بِدَفْنٍ، بَلْ زِيَادَةٌ فِي الخَطِيئَةِ وَتَكْثِيرٌ للقَذَرِ فِي المَسْجِدِ، وَعَلَى مَنْ فَعَلَ ذلكَ أَنْ يَمْسَحَهُ بَعْدَ ذٰلكَ بِثَوْبِهِ أَوْ بِيَدِهِ أَوْ غَيْرِهِ أَوْ يَغْسِلَهُ.

1695. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మస్జిద్‌లో ఉమ్మి వేయటం పాపం. దాని పరిహారం దానిని మట్టితో పూడ్చేయటం.

(బుఖారీ-ముస్లిం)

పూడ్చేయటమంటే మస్జిద్ పచ్చిగా ఉన్న పక్షంలో, అంటే అక్కడ మట్టి లేక ఇసుక మొదలగునవి ఉన్నప్పుడు ఆ ఉమ్మి మీద మట్టిపోసి కనపడనీయకుండా చేయాలి. మా వాళ్ళలో (అంటే షాఫయీలలో) అబుల్ ముహాసిన్ రూయానీ తన గ్రంథం 'అల్ బహ్ర్'లో ఈ విషయం పేర్కొన్నారు. పూడ్చేయట మంటే దాన్ని మస్జిద్ నుండి బయటికి తీసి పారేయటమని మరికొందరు అభిప్రాయపడ్డారు. కాని మస్జిద్ రాళ్ళతో గాని లేక సున్నంతోగాని నిర్మించబడి నదైతే చాలా మంది మూర్ఖులు చేసి నట్టు ఉమ్మిని చెప్పు మొదలగు వాటితో

రుద్దేయటం పూడ్చేయటం క్రిందికి రాదు. పైగా ఇది మరింత పాపం, మస్జిద్‌లో మాలిన్యాన్ని పెంచటం క్రిందికి వస్తుంది. ఆ విధంగా చెప్పుతో రుద్దేవారు దాని తర్వాత తప్పకుండా దాన్ని గుడ్డతోగాని, చేత్తోగాని లేక మరే వస్తువుతో నయినాగాని తుడిచేయాలి (లేదా ఆ స్థలాన్ని కడిగేయాలి).

(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٦٩٦ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُولَ اللهِ ﷺ رَأَى فِي جِدَارِ الْقِبْلَةِ مُخَاطاً، أَوْ بُزَاقاً، أَوْ نُخَامَةً، فَحَكَّهُ. متفقٌ عليه.

1696. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) మస్జిద్ ఖిబ్లా వైపు గోడ మీద చీముడు లేక ఉమ్మి లేక కళ్ళము ఉండటం చూసి దాన్ని గీకి శుభ్రం చేశారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆ మాలిన్యం ఏదో ఉల్లేఖకునికి ఇతమిత్థంగా తెలియలేదు. ఏమయినప్పటికీ అది గోడమీద పడి ఎండి పోయింది. దైవప్రవక్త (సల్లం) దాన్ని చూసి తనే స్వయంగా దాన్ని శుభ్రం చేశారు. ఆ విధంగా తన అనుచర సమాజానికి శుచిశుభ్రతల గురించి క్రియాత్మకంగా నొక్కి చెప్పారు.

١٦٩٧ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ هٰذِهِ الْمَسَاجِدَ لَا تَصْلُحُ لِشَيْءٍ مِنْ هٰذَا الْبَوْلِ وَلَا الْقَذَرِ، إِنَّمَا هِيَ لِذِكْرِ اللهِ تَعَالَى، وَقِرَاءَةِ الْقُرْآنِ» أَوْ كَمَا قَالَ رَسُولُ اللهِ ﷺ. رواه مسلم.

1697. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "మస్జిదుల్లో ఈ విధంగా మల మూత్ర విసర్జన చేయటం, మాలిన్యం పోయటం తగదు. ఇవి దైవ స్మరణ కోసం, ఖుర్‌ఆన్ పారాయణం కోసం ఉద్దేశించబడినవి."

లేక దైవప్రవక్త (సల్లం) ఇలాంటి మాటే
ఏదో అని ఉంటారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని తహారత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఓ పల్లెటూరి బైతు మస్జిదె నబవీలో మూత్రం పోసినప్పుడు దైవప్రవక్త (సల్లం) అతనితో అన్నమాటలివి. ఆ సమయంలో ఆయన ఎంతో ఓర్పుతో, నేర్పుతో అతనికి అలా చేయకూడదని బోధించారు. మస్జిదులు నిర్మించబడేది దైవస్మరణ, ప్రార్థనలు, ఖుర్ఆన్ పారాయణం మొదలగు ఆరాధనల కోసమేగాని ప్రాపంచిక పనులకోసం కాదని వివరించారు.

2) ఈ హదీసు చివర్లో, "లేక దైవప్రవక్త (సల్లం) ఇలాంటి మాటే ఏదో అని ఉంటారు" అని ఉంది. కొన్ని సందర్భాల్లో ఉల్లేఖకులు హదీసులు చెప్పినప్పుడు దైవప్రవక్త (సల్లం) మాటల్ని యథాతథంగా చెప్పలేకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో ఉల్లేఖకులు జాగ్రత్తకోసం ఇలాంటి వాక్యాలు ఉపయోగిస్తారు. దైవప్రవక్త (సల్లం) మీద అబద్ధం ఆపాదించటం మహాపాపం. కనుక ఆ విధంగా పలికి ఉల్లేఖకులు ఈ మహాపాపం నుంచి తమల్ని తాము కాపాడుకుంటారు.

310 వ అధ్యాయం

٣١٠ ـ بَابُ كَرَاهِيَةِ الْخُصُومَةِ فِي الْمَسْجِدِ وَرَفْعِ الصَّوْتِ فِيهِ وَنَشْدِ الضَّالَّةِ وَالْبَيْعِ وَالشِّرَاءِ وَالإِجَارَةِ وَنَحْوِهَا مِنَ الْمُعَامَلاَتِ

మస్జిద్‌లో పోట్లాడటం, బిగ్గరగా అరవటం, పోయిన వస్తువుల గురించి ప్రకటనలు చేయటం, కొనుగోలు, అమ్మకాలు, బాడుగలు, కూలీల వ్యవహారాలు చేయటం తగదు

١٦٩٨ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ سَمِعَ رَجُلاً يَنْشُدُ ضَالَّةً فِي الْمَسْجِدِ فَلْيَقُلْ: لاَ رَدَّهَا اللهُ عَلَيْكَ؛ فَإِنَّ الْمَسَاجِدَ لَمْ تُبْنَ لِهَذَا» رَوَاهُ مُسْلِم.

1698. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: ఒక వ్యక్తి మస్జిద్‌లో పోయిన వస్తువుల్ని గురించి ప్రకటన చేస్తుండగా విన్న వారు, "దేవుడు నీకు ఆ వస్తువు తిరిగి ఇవ్వ కుండుగాక!" అని అనాలి. ఎందు కంటే మస్జిద్‌లు ఆ పని కోసం నిర్మించబడ లేదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٦٩٩ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا رَأَيْتُمْ مَنْ يَبِيعُ أَوْ يَبْتَاعُ فِي الْمَسْجِدِ، فَقُولُوا: لاَ أَرْبَحَ اللهُ تِجَارَتَكَ؛ وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ ضَالَّةً فَقُولُوا: لاَ رَدَّهَا اللهُ عَلَيْكَ». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1699. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మస్జిద్‌లో అమ్ముతూ లేక కొంటూ ఉండగా ఎవరినయినా చూస్తే మీరు, "దేవుడు నీ వ్యాపారంలో వృద్ధిని ప్రసాదించకుండుగాక!" అని అనండి. అలాగే పోయిన వస్తువుల్ని గురించి

ప్రకటిస్తున్న వ్యక్తిని చూస్తే, "దేవుడు నీకు ఆ వస్తువు తిరిగి ఇవ్వకుండు గాక!" అని అనండి. (తిర్మిజీ దీనిని వెలికితీసి 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని వాణిజ్య అధ్యాయం)

١٧٠٠ ـ وَعَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً نَشَدَ في المَسْجِدِ، فَقَالَ: مَنْ دَعَا إلى الجَمَلِ الأَحْمَرِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «لا وَجَدْتَ؛ إنَّما بُنِيَتِ المَسَاجِدُ لِمَا بُنِيَتْ لَهُ» رواه مسلم.

1700. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి మస్జిద్‌లో ప్రకటన చేస్తూ, "నాకు నా ఎర్ర ఒంటె జాడ తెలపగల వారెవరయినా ఉన్నారా?" అని అన్నాడు. ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) "అది నీకు దొరకకుండుగాక! నిశ్చయంగా మస్జిద్‌లు దేని కోసం నిర్మించబడ్డాయో దానికోసమే నిర్మించ బడ్డాయి" అని అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٧٠١ ـ وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ، عَنْ أَبِيهِ، عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهَى عَنِ الشِّرَاءِ وَالْبَيْعِ في المسْجِدِ، وَأَنْ تُنْشَدَ فيهِ ضَالَّةٌ، أَوْ يُنْشَدَ فيهِ شِعْرٌ. رَوَاهُ أَبُو دَاودَ، والتِّرمذي وقال: حَديثٌ حَسَنٌ.

1701. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాత నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో కొనుగోలు, అమ్మ కాలు జరుపటాన్ని, అక్కడ పోయిన వస్తువుల గురించి ప్రకటించటాన్ని, కవితలు చదువటాన్ని వారించారు. *(అబూదావూద్, తిర్మిజీ-హసన్ హదీసు)*

(సుననె అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని సలాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

1) మస్జిదుల్లో ఏ విధమైన గోల జరగకుండా పైన పేర్కొనబడిన పనులు చేసినప్పుడు పై హదీసుల్లోని వారింపు కేవలం అవాంఛనీయ దృష్టితో చేసిన వారింపు క్రిందికి వస్తుంది.

ఒకవేళ వాటి మూలంగా మస్జిదుల్లో గోల జరిగితే మాత్రం ఆ వారింపు నిషిద్ధం కోవలోకి వస్తుంది.

2) మస్జిదుల్లో ప్రేమ కవితలు లేక అలాంటివేవయినా అనుచిత గేయాలు చదవటం నిషిద్ధం. పోతే దేవుని ఏకత్వాన్ని ప్రబోధించే, దైవప్రవక్త (స) పట్ల విధేయతను ప్రోత్సహించే సంస్కారవంతమైన కవితలు చదవటంలో మాత్రం ఎలాంటి తప్పులేదు.

3) ముస్లింల సామూహిక సమస్యలు, విషయాల గురించి మస్జిదుల్లో చర్చించుకోవచ్చు. ఎందుకంటే ఈ చర్చలు ముస్లిం సమాజ సామూహిక ప్రయోజనం, సాఫల్యం కోసం ఉద్దేశించబడినవేగాని, ఏ ఒక్కరి స్వార్థంతోనో ముడిపడినవి కావు.

4) మస్జిదుల్లో ఖవ్వాలీ పోగ్రాములు పెట్టటం నిషిద్ధం (కొంతమంది అవివేకులు ఖవ్వాలీ పోగ్రాములను పుణ్యప్రదమైన కార్యాలుగా భావిస్తున్నారు. ఇది చాలా పెద్దపాపం).

ఎందుకంటే ఇందులో డోలు, సన్నాయి వంటి ఎన్నో సంగీత సాధనాలను ఉపయోగించటం జరుగుతుంది. రెండో విషయం ఏమిటంటే ఖవ్వాలీల్లో అతిశయోక్తి ఉంటుంది. ఇంకో విషయం ఏమిటంటే ఖావ్వాలీలు మనిషి యొక్క ఆచరణాసక్తిని నిద్రపుచ్చి అతణ్ణి ఆచరణకు దూరం చేస్తాయి. ఖవ్వాలీ పోగ్రాముల్లో ఇంకా ఇటువంటి నష్టాలెన్నో ఉన్నాయి.

١٧٠٢ - وَعَنِ السَّائِبِ بْنِ يَزِيدَ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنْتُ في المَسْجِدِ فَحَصَبَنِي رَجُلٌ، فَنَظَرْتُ فَإِذا عُمَرُ بْنُ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: اذْهَبْ فَأْتِنِي بِهٰذَيْنِ، فَجِئْتُهُ بِهِمَا، فَقَالَ: مِنْ أَيْنَ أَنْتُمَا؟ فَقَالا: مِنْ أَهْلِ الطَّائِفِ، فَقَالَ: لَوْ كُنْتُمَا مِنْ أَهْلِ الْبَلَدِ، لَأَوْجَعْتُكُمَا، تَرْفَعَانِ أَصْوَاتَكُمَا في مَسْجِدِ رَسُولِ اللهِ ﷺ! رَوَاهُ البُخَارِي.

1702. హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ సహాబీ (రజి) కథనం: నేను మస్జిద్‌లో ఉండగా ఎవరో నన్ను చిన్న రాయితో కొట్టారు. చూస్తే ఆ రాయి కొట్టింది ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి). ఆయన నన్ను 'వెళ్ళి ఆ ఇద్దరిని నా దగ్గరికి పట్టుకొని రా' అని ఆదేశించారు. నేను వాళ్ళిద్దరిని ఆయన వద్దకు తీసుకు వెళ్ళాను. ఆయన వారిని "మీరు ఎక్కడి వారు?" అని అడిగారు. "తాయెఫ్ వాసులం" అని చెప్పారు వారు. అది విని ఆయన, "మీరు గనక ఈ నగరం వాళ్ళైనట్లయితే నేను మిమ్మల్ని తప్పకుండా శిక్షించి

ఉండే వాణ్ణి. మీరు దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడతారా?"అని గద్దించారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడటం మస్జిద్ గౌరవానికి విరుద్ధం. ఈ నేరానికి పాల్పడే వారికి శిక్షకూడా విధించవచ్చు. ఉమర్ (రజి) విధానం ద్వారా మనకు ఈ విషయం బోధపడుతోంది.

2) శక్తి ఉంటే పాపం చేస్తున్నవారిని తప్పకుండా ఆపాలి.

311 వ అధ్యాయం

٣١١ ـ بَابُ نَهْيِ مَنْ أَكَلَ ثُوماً أَوْ بَصَلاً أَوْ كُرَّاثاً أَوْ غَيْرَهُ مِمَّا لَهُ رَائِحَةٌ كَرِيهَةٌ عَنْ دُخُولِ الْمَسْجِدِ قَبْلَ زَوَالِ رَائِحَتِهِ إِلاَّ لِضَرُورَةٍ

ఉల్లి, వెల్లుల్లి లేక మరేదయినా దుర్వాసన వచ్చే వస్తువు తింటే - దుర్వాసన పోయేవరకు మస్జిద్‌లోకి ప్రవేశించకూడదు, అత్యవసర పరిస్థితిలో ప్రవేశించవచ్చు

١٧٠٣ ـ عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ أَكَلَ مِنْ هٰذِهِ الشَّجَرَةِ ـ يَعْنِي الثُّومَ ـ فَلا يَقْرَبَنَّ مَسْجِدَنَا» متفقٌ عليه. وفي روايةٍ لمسلم: «مَسَاجِدَنَا».

1703. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ చెట్టుఫలం - అంటే వెల్లుల్లి తిన్నవాడు మా మస్జిదు దరిదాపులకు కూడా రారాదు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "మా మస్జిదుల దరిదాపులకు కూడా రారాదు" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٧٠٤ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ أَكَلَ مِنْ هٰذِهِ الشَّجَرَةِ، فَلا يَقْرَبَنَّا، وَلا يُصَلِّيَنَّ مَعَنَا» متفقٌ عليه.

1704. హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం- దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఈ చెట్టు ఫలం తిన్న వాడు మా దరిదాపులకు కూడా రారాదు. మా వెంట నమాజ్ చేయ రాదు." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٧٠٥ ـ وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ أَكَلَ ثُوماً أَوْ بَصَلاً، فَلْيَعْتَزِلْنَا، أَوْ فَلْيَعْتَزِلْ مَسْجِدَنَا» متفقٌ عليه. وفي رواية لمُسْلِم: «مَنْ أَكَلَ الْبَصَلَ، وَالثُّومَ، وَالْكُرَّاث، فَلا يَقْرَبَنَّ مَسْجِدَنَا، فَإِنَّ المَلائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ بَنُو آدَمَ».

1705. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం), "ఉల్లిగాని, వెల్లుల్లిగాని తిన్నవాడు మాకు దూరంగా ఉండాలి (లేక) మా మస్జిదులకు దూరంగా ఉండాలి" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఉల్లి, వెల్లుల్లి తిన్నవారు మా మస్జిద్ దరిదాపులకు కూడా రారాదు. ఎందుకంటే మనుషులు వేటి మూలంగా ఇబ్బంది పడతారో దైవ దూతలు కూడా వాటి మూలంగా ఇబ్బంది పడతారు.

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉల్లి, వెల్లుల్లి లాంటి దుర్వాసన కలిగిన వస్తువులు పచ్చిగా ఉన్నవాటిని నమాజ్‌కు ముందు మస్జిద్‌కు వెళ్ళేటప్పుడు తినరాదు. దానివల్ల తోటి నమాజీలకు, దైవదూతలకు ఇబ్బంది కలుగుతుంది. అయితే ఉల్లి, వెల్లుల్లి అసలు తిననేకూడదని దీని భావం ఎంతమాత్రం కాదు. దాదాపు ప్రతి కూరలోనూ వీటి అవసరం ఉంటుంది. ఉడికిన తర్వాత వాటి దుర్వాసన దూరమవుతుంది. అప్పుడు వాటిని తినవచ్చు.

١٧٠٦ ـ وَعَنْ عُمَرَ بْنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ خَطَبَ يَوْمَ الجُمُعَةِ فَقَالَ فِي خُطْبَتِهِ: ثُمَّ إِنَّكُمْ أَيُّهَا النَّاسُ تَأْكُلُونَ شَجَرَتَيْنِ مَا أُرَاهُمَا إِلَّا خَبِيثَتَيْنِ: الْبَصَلَ، وَالثُّومَ. لَقَدْ رَأَيْتُ رَسُولَ اللهِ ﷺ إِذا وَجَدَ

1706. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) శుక్రవారం నాడు ఖుత్బా ఇస్తూ ఇలా చెప్పారు: "తర్వాత ప్రజలారా! మీరు రెండు చెట్లు (అంటే వాటి ఫలాలు) తింటున్నారు. (పచ్చిగా ఉన్నప్పుడు) వాటిని తిన కూడదని నా అభిప్రాయం. అవి ఉల్లి, వెల్లుల్లి. నేను దైవప్రవక్త (సల్లం)ను చూశాను. ఆయన ఎవరి

رِيحَهُمَا مِنَ الرَّجُلِ فِي الْمَسْجِدِ أَمَرَ بِهِ، فَأُخْرِجَ إِلَى الْبَقِيعِ، فَمَنْ أَكَلَهُمَا، فَلْيُمِتْهُمَا طَبْخاً. رواه مسلم.

దగ్గరి నుంచి అయినా వాటి వాసన వస్తే వారిని బయటికి పంపేయాలని ఆజ్ఞాపించే వారు. ఆయన ఆజ్ఞమేరకు వారిని బఖీ శ్మశానవాటిక వరకు గెంటే యటం జరిగేది. కనుక చెబుతున్నాను, వాటిని తినాలనుకునే వారు వాటిని వండి వాటి వాసనని పోగొట్టి తినండి."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పచ్చిగా ఉన్న ఉల్లి, వెల్లుల్లి వంటివి తిని మస్జిద్‌కు వెళ్ళకూడదు. ఒకవేళ వాటిని వండిన తర్వాత తిని మస్జిద్‌కు వెళితే మాత్రం అందులో ఎలాంటి అభ్యంతరం ఉండదు. అదే విధంగా మస్జిద్‌కు వెళ్ళటానికి ఇంకా చాలా సమయం ఉంది అనుకున్నప్పుడు కూడా పచ్చిగా ఉన్న ఉల్లి, వెల్లుల్లిపాయలు తినవచ్చు. మొత్తానికి తెలిసేదేమిటంటే ఆరాధన కోసంగాని లేక అటువంటి మరేవయినా సామూహిక కార్యాల కోసంగాని వెళ్ళే ముందు పచ్చిగా ఉన్న ఉల్లి వెల్లుల్లి, అలాగే ధూమపానం వంటి పదార్థాలు సుతరామూ తీసుకోరాదు. ఎందుకంటే వాటి దుర్వాసన మూలంగా అక్కడ ఉండే జనానికి ఇబ్బంది కలుగుతుంది.

మస్జిదులను ఎటువంటి మాలిన్యం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. దీన్నిబట్టి మస్జిదులోపలగాని లేక దానికి అతి సమీపంలోగాని దుర్వాసన లోనికి వచ్చే విధంగా మరుగుదొడ్లు నిర్మించటం ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మసమ్మతం కాదని చెప్పవచ్చు. ఒకవేళ ఎక్కడైనా ఈ విధంగా మరుగుదొడ్లు నిర్మించబడి ఉంటే వాటిని అక్కణ్ణుంచి దూరం చేయాలి. బలమైన కారణాలేవీ లేకుండా అటువంటి మరుగుదొడ్లను వాడుతున్న పక్షంలో మస్జిదు ధర్మకర్తలు, బాధ్యులయిన వ్యక్తులందరూ అల్లాహ్ దృష్టిలో నేరస్తులుగా పరిగణించ బడతారు.

312 వ అధ్యాయం

٣١٢ ـ بَابُ كَرَاهِيَةِ الاِحْتِبَاءِ يَوْمَ الْجُمُعَةِ وَالإِمَامُ يَخْطُبُ لأَنَّهُ يَجْلِبُ النَّوْمَ، فَيَفُوتُ اسْتِمَاعَ الْخُطْبَةِ وَيُخَافُ انْتِقَاضُ الْوُضُوءِ

జుమానాడు ఖుత్బా జరుగుతున్నప్పుడు మోకాళ్లు పొట్టకు ఆన్చి కూర్చోవటం అవాంఛనీయం. దానివల్ల నిద్ర వస్తుంది. ఖుత్బా వినలేకపోవటమే గాక వుజూ కూడా భంగమయ్యే ఆస్కారముంది

١٧٠٧ ـ عَنْ مُعَاذِ بْنِ أَنَسٍ الْجُهَنِيِّ، رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ، نَهَى عَنِ الحِبْوَةِ يَوْمَ الجُمُعَةِ وَالإِمَامُ يَخْطُبُ. رواه أَبو داود، والترمذي وَقَالا: حَدِيثٌ حَسَنٌ.

1707. హజ్రత్ ముఆజ్ బిన్ అనస్ జుహనీ (రజి) కథనం: జుమా నాడు ఇమామ్ ఖుత్బా (ప్రసంగం) ఇస్తున్న ప్పుడు మోకాళ్ళు పొట్టకు ఆన్చి కూర్చో వటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. (అబూదావూద్, తిర్మిజీలు దీనిని వెలికితీసి ఇరువురూ దీనిని హసన్‌గా పేర్కొన్నారు).

(సునన్ అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం, సునన్ తిర్మిజీలోని సలాత్ అధ్యాయం)

313 వ అధ్యాయం

٣١٣ - بَابُ نَهْيِ مَنْ دَخَلَ عَلَيْهِ عَشْرُ ذِي الْحِجَّةِ وَأَرَادَ أَنْ يُضَحِّيَ عَنْ أَخْذِ شَيْءٍ مِنْ شَعْرِهِ أَوْ أَظْفَارِهِ حَتَّى يُضَحِّيَ

ఖుర్బానీ చేయదలచుకునేవారు జుల్‌హిజ్జా మాసపు నెలవంక చూసినప్పటి నుంచి ఖుర్బానీ చేసే వరకు తమ వెంట్రుకల్ని, గోళ్ళను కత్తిరించుకోరాదు

١٧٠٨ - عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ كَانَ لَهُ ذِبْحٌ يَذْبَحُهُ، فَإِذا أُهِلَّ هِلالُ ذِي الحِجَّة، فَلا يَأْخُذَنَّ مِنْ شَعْرِه وَلا مِنْ أَظْفَارِه شَيْئاً حَتى يُضَحِّيَ» رَوَاهُ مُسْلِم.

1708. హఫ్సత్ ఉమ్మె సలమా (రజి. అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఖుర్బానీ కొరకు పశువు ఉండి ఖుర్బానీ చేయదలచుకునేవారు జుల్‌హిజ్జా మాసపు నెలవంక కనిపించినప్పటి నుంచి ఖుర్బానీ ఇచ్చేవరకు తమ వెంట్రుకల్ని, గోళ్ళను కొంచెమైనా కత్తిరించుకోరాదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అజాహీ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఖుర్బానీ చేయదలచుకునేవారు జుల్‌హిజ్జా నెలవంక చూసినప్పటినుంచి శిరోజాలు, చంకలోని, బొడ్డుక్రింద వెంట్రుకలు, గోళ్ళు కత్తిరించుకోకుండా ఉంటే వారి ఖుర్బానీ సున్నత్ ప్రకారం నెరవేరుతుంది. జుల్‌హిజ్జా 10వ తేదీన ఖుర్బానీ చేసిన తర్వాత క్షవరం చేయించుకోవాలి. అదే విధంగా ఖుర్బానీ చేయనివారు జుల్‌హిజ్జా 10వ తేదీన క్షవరం చేయించుకొని గోళ్లు కత్తిరించుకుంటే వారికి కూడా ఖుర్బానీ చేసినంత పుణ్యం లభిస్తుందని కొన్ని ఉల్లేఖనాల ద్వారా బోధపడుతోంది.

314 వ అధ్యాయం

٣١٤ ـ بَابُ النَّهْيِ عَنِ الْحَلِفِ بِمَخْلُوقٍ كَالنَّبِيِّ وَالْكَعْبَةِ وَالْمَلاَئِكَةِ وَالسَّمَاءِ وَالآبَاءِ وَالْحَيَاةِ وَالرُّوحِ وَالرَّأْسِ، وَحَيَاةِ السُّلْطَانِ وَنِعْمَةِ السُّلْطَانِ، وَتُرْبَةِ فُلاَنٍ وَالأَمَانَةِ وَهِيَ مِنْ أَشَدِّهَا نَهْياً

సృష్టిరాశుల మీద ప్రమాణం చేయరాదు. అంటే ప్రవక్త, కాబా, దైవదూతలు, ఆకాశం, తాత ముత్తాతలు, జీవితం, ఆత్మ, తల, రాజు జీవితం, అతని అనుగ్రహం, ఫలానా వారి సమాధి మీద, వారి నిజాయితీ మీద ప్రమాణం చేయటమన్న మాట. అయితే ఒకరి నిజాయితీ మీద ప్రమాణం చేయటం మరింత తీవ్రమైన విషయం.

١٧٠٩ ـ عَنِ ابْنِ عُمَرَ، رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ اللهَ تَعَالى يَنْهَاكُمْ أَنْ تَحْلِفُوا بِآبَائِكُمْ، فَمَنْ كَانَ حَالِفاً، فَلْيَحْلِفْ بِاللهِ، أَوْ لِيَصْمُتْ» متفقٌ عليه. وفي رواية في الصحيح: «فَمَنْ كَانَ حَالِفاً، فَلا يَحْلِفْ إِلَّا بِاللهِ، أَوْ لِيَسْكُتْ».

1709 హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీరు మీ తాతముత్తాతల మీద ప్రమాణం చేయటాన్ని దేవుడు వారించాడు. కనుక మీలో ఎవరైనా ప్రమాణం చేయదలచుకుంటే అల్లాహ్ మీద ప్రమాణం చేయాలి. లేదా ఊరుకోవాలి. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ-సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణాలు)

١٧١٠ ـ وَعَنْ عَبْدِ الرَّحْمٰنِ بنِ سَمُرَةَ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ:

1710. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సముర (రజి) కథనం ప్రకారం దైవ

«لا تَحْلِفُوا بالطَّوَاغِي، وَلا بِآبَائِكُمْ». رواه مسلم. «الطَّوَاغِي»: جَمْعُ طَاغِيَةٍ، وَهِيَ الأَصْنَامُ، وَمِنْهُ الحَدِيثُ: «هذِهِ طَاغِيَةُ دَوْسٍ» أَيْ: صَنَمُهُم وَمَعْبُودُهُم. وَرُوِيَ في غَيْرِ مُسْلِمٍ: «بِالطَّواغِيتِ» جَمْعُ طَاغُوتٍ، وَهُوَ الشَّيْطَانُ وَالصَّنَمُ.

ప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు విగ్రహాల మీద, మీ తాత ముత్తాతల మీద ప్రమాణం చేయకండి. (ముస్లిం)

'తవాగీ' అనేది 'తాగియహ్'కు బహు వచనం. విగ్రహం అని దాని అర్థం. ఉదాహరణకు ఒక హదీసులో, "ఇది దౌస్ తెగ వారి తాగియహ్" అని ఉంది. అంటే వారి ఆరాధ్య దేవుడు, విగ్రహం అని భావం. సహీహ్ ముస్లిం తప్ప ఇతర గ్రంథాల్లో 'తవాగీత్' అని ఉల్లేఖించ బడింది. ఇది 'తాగూత్'కు బహు వచనం. 'షైతాన్, విగ్రహాలు' అని దాని భావం.

(సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١١ ـ وَعَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ حَلَفَ بِالأَمَانَةِ، فَلَيْسَ مِنَّا». حَدِيثٌ صَحِيحٌ، رَوَاهُ أَبُو داودَ بِإِسْنَادٍ صَحِيحٍ.

1711. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నిజాయితీ మీద ప్రమాణం చేసినవాడు మా ముస్లింల పద్ధతిని అనుసరించట్లేదు. *(అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు)*

(సునన్ అబూదావూద్‌లోని ఐమాన్, నుజూర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అల్లాహ్ పేరు, ఆయన గుణగణాలు తప్ప ఇతర ఏ విషయం మీదా ప్రమాణం చేయకూడదు. నిజాయితీ అనేది దేవుని ఆదేశాల్లో ఒక ఆదేశం లేక ఆయన నిర్ణయించిన నమాజ్, జకాత్, ఉపవాసం, హజ్ లాంటి ఒక విధి. కనుక "నేను నిజాయితీ మీద ప్రమాణం చేస్తున్నాను" అని అనకూడదు. అలా అంటే దేవుని విధుల్ని ఆయన గుణగణాలతో పోల్చినట్లవుతుంది. అది సరైన పద్ధతి కాదు. (జైనుల్ మాబూద్)

١٧١٢ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ حَلَفَ، فَقَالَ: إِنِّي بَرِيءٌ مِنَ الإِسْلَامِ، فَإِنْ كَانَ كَاذِباً، فَهُوَ كَمَا قَالَ، وَإِنْ كَانَ صَادِقاً، فَلَنْ يَرْجِعَ إِلَى الإِسْلَامِ سَالِماً». رواه أبو داود.

1712. హజ్రత్ బురైదా (రజి)గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా తాను ఇస్లాంతో విసిగి పోయానని ప్రమాణం చేసినట్లయితే అతను చెబుతున్నది అబద్ధం అయిన పక్షంలో అతడు తాను చెప్పినట్లే అవుతాడు. ఒకవేళ తాను చెబుతున్నది నిజమయితే అప్పటికీ అతను ఇస్లాం వైపునకు క్షేమంగా తిరిగిరాలేడు.

(అబూదావూద్)

(సునన్ అబూదావూద్‌లోని ఐమాన్, నుజూర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి "నేను గనక ఫలానా పని చేసినట్లయితే ఇక నేను కాఫిర్ (ధర్మ తిరస్కారి)ని అయినట్లే లెక్క" అని అన్నాడనుకోండి. ఒకవేళ ఆ విధంగా అన్నప్పుడు అతను మనసులో తను ఆ పనికి ఒడిగడితే నిజంగా ధర్మతిరస్కార మార్గాన్ని ఎంచుకుంటానని అనుకున్న పక్షంలో వెంటనే అతను కాఫిర్ అయిపోతాడు. మరొకవేళ అతని ఉద్దేశం ధర్మంపై నిలకడగా ఉండటం, ఎట్టి పరిస్థితుల్లోనయినా ధర్మాన్ని త్యజించకుండా ఉండటం అయినట్లయితే అప్పుడు కూడా దానికోసం అతను ఎంచుకున్న మార్గం తప్పుగానే పరిగణించబడుతుంది. అందుకని అతను వెంటనే దైవం వైపు మరలి తన మన్నింపుకోసం, క్షమాభిక్ష కోసం వేడుకోవాలి. మరోమారు కలిమయె షహాదత్‌ను (విశ్వాస ధృవీకరణ వచనాన్ని) పఠించి తన విశ్వాసాన్ని పునరుద్ధరించుకుంటే ఇంకా మంచిది.

١٧١٣ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ سَمِعَ رَجُلاً يَقُولُ: لَا وَالْكَعْبَةِ، قَالَ ابْنُ عُمَرَ: لَا تَحْلِفْ بِغَيْرِ اللهِ، فَإِنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ حَلَفَ بِغَيْرِ اللهِ، فَقَدْ كَفَرَ أَوْ أَشْرَكَ» رواه الترمذي وقَالَ: حَدِيثٌ

1713. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి 'కాబా గృహం సాక్షి!' అని ప్రమాణం చేస్తుండగా ఆయన విని అతనికి, "దైవేతరుల మీద ప్రమాణం చేయకు. దైవేతరుల మీద ప్రమాణం చేసేవాడు దైవ తిరస్కారానికి లేక బహుదైవారాధనకు

حَسَنٌ. وَفَسَّرَ بَعْضُ الْعُلَمَاءِ قَوْلَهُ: «كَفَرَ أَوْ أَشْرَكَ» عَلَى التَّغْلِيظِ، كَمَا رُوِيَ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «الرِّيَاءُ شِرْكٌ».

పాల్పడినట్లేనని దైవప్రవక్త (సల్లం) ప్రబోధిస్తుండగా నేను విన్నాను" అని ఉపదేశించారు.

తిర్మిజీ ఈ హదీసుని వెలికితీసి హసన్‌గా పేర్కొన్నారు. 'దైవ తిరస్కారానికి లేక బహుదైవారాధనకు పాల్పడినట్లే' అన్న మాటను విశ్లేషిస్తూ కొందరు పండితులు ఈ మాట "ప్రదర్శనాబుద్ధి షిర్కు లాంటిది" అన్న దైవప్రవక్త హదీసు లాగా తీవ్రమైన హెచ్చరిక నిమిత్తం చెప్పబడిందని అభిప్రాయపడ్డారు.

(సునన్ తిర్మిజీలోని ఐమాన్ మరియు నుజూర్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) చెప్పినట్లు "ప్రదర్శనాబుద్ధి షిర్క్ లాంటిది" అన్న వాక్యం హదీసుల్లో ఎక్కడా లేదు. కాని దైవప్రవక్త (సల్లం) ప్రదర్శనా బుద్ధిని అసహ్యించుకున్న మాటలద్వారా చూస్తే ప్రదర్శనాబుద్ధి కూడా ఒక విధంగా బహుదైవారాధన క్రిందికే వస్తుందని బోధపడుతోంది. ఉదాహరణకు దైవప్రవక్త (సల్లం) "ఇతరులకు చూపించటం కోసం ఉపవాసం ఉన్నవాడు షిర్కుకు పాల్పడ్డాడు. ఇతరులకు చూపించటం కోసం నమాజ్ చేసినవాడు షిర్కుకు పాల్పడ్డాడు" అని బోధించారు.

మొత్తానికి పై హదీసులో చెప్పబడిందేమిటంటే దైవేతరుల మీద ప్రమాణం చేయటం చాలా ఘోరమైన విషయం. ఇమామ్ నవవీ (రహ్మాలై) లాంటి కొందరు ఈ విషయం తీవ్రమైన హెచ్చరిక మాత్రమేనని చెప్పినప్పటికీ- ఒకవేళ ప్రమాణం చేసేవాని మనసులో ఆ దైవేతర వస్తువుమీద గౌరవాభిమానముంటే, ఆ గౌరవాభిమానాల మూలంగానే అతను దాని మీద ప్రమాణం చేస్తున్నట్లయితే చాలా మంది పండితుల దృష్టిలో అతను తప్పకుండా దైవతిరస్కారి లేక బహుదైవారాధకుడిగా పరిగణించబడతాడు. కనుక దైవేతరుల మీద ప్రమాణం చేయరాదు. శోచనీయమైన విషయం ఏమిటంటే అజ్ఞానులైన ముస్లింలు చాలా మంది ఇలాంటి ప్రమాణాలు చేస్తుంటారు. నీ మీద ఒట్టు, నీ తల మీద ఒట్టు, అమ్మతోడు, నాన్నతోడు అని అంటుంటారు. ఇలా అనటం నిషిద్ధమని అందరూ తెలుసుకోవాలి.

315 వ అధ్యాయం

٣١٥ ـ بَابُ تَغْلِيظِ الْيَمِينِ الْكَاذِبَةِ عَمْداً

ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు ఒట్టేయటం కఠినంగా వారించబడింది

١٧١٤ ـ عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ حَلَفَ عَلَى مَالِ امْرِىءٍ مُسْلِمٍ بِغَيْرِ حَقِّهِ لَقِيَ اللهَ وَهُوَ عَلَيْهِ غَضْبَانُ» قَالَ: ثُمَّ قَرَأَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ مِصْدَاقَهُ مِنْ كِتَابِ اللهِ عَزَّ وَجَلَّ: ﴿إِنَّ الَّذِينَ يَشْتَرُونَ بِعَهْدِ اللَّهِ وَأَيْمَانِهِمْ ثَمَنًا قَلِيلًا﴾ [آل عمران: ٧٧] إلى آخِرِ الآيَةِ مُتَّفَقٌ عَلَيْهِ.

1714. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అన్యాయంగా ఒకముస్లిం ధనాన్ని కాజేసే ఉద్దేశ్యంతో ప్రమాణం చేసేవాడు దేవుణ్ణి కలుసు కున్నప్పుడు ఆయన అతని మీద ఆగ్రహంతో ఉంటాడు.

తర్వాత దైవప్రవక్త (సల్లం) సర్వోన్న తుడైన అల్లాహ్ గ్రంథంలో నుంచి ఈ భావాన్ని బలపరచే సూక్తిని పఠించి విని పించారు: "ఎవరు అల్లాహ్‌కు చేసిన వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను స్వల్ప మైన వెలకు విక్రయిస్తారో...." (ఆలి ఇమ్రాన్:77) (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ముసాఖాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١٥ ـ وَعَنْ أَبِي أُمَامَةَ إِيَاسِ بْنِ ثَعْلَبَةَ الحَارِثِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنِ اقْتَطَعَ حَقَّ امْرِىءٍ مُسْلِمٍ بِيَمِينِهِ، فَقَدْ أَوْجَبَ اللهُ لَهُ النَّارَ.

1715. హజ్రత్ అబూ ఉమామా ఇయాస్ బిన్ సాలబా హారిసీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "(అబద్ధపు) ప్రమాణం ద్వారా ఒక ముస్లిం హక్కుని కాజేసేవాడికి దేవుడు నరకాన్ని

وَحَرَّمَ عَلَيْهِ الْجَنَّةَ» فَقَالَ لَهُ رَجُلٌ: وإِنْ كَانَ شَيْئاً يَسِيراً يَا رَسُولَ اللهِ؟ قَالَ: «وَإِنْ كَانَ قَضِيباً مِنْ أَرَاكٍ» رَواهُ مُسْلِمٌ.

తప్పనిసరి చేసేస్తాడు. అతని కొరకు స్వర్గాన్ని నిషేధిస్తాడు."

అది విని ఒకతను, "అది మామూలు వస్తువయినా (ఆ శిక్ష పడుతుందా) దైవప్రవక్తా?" అని అడిగాడు. అందుకాయన, "అది 'పీలూ' చెట్టు కొమ్మయినా సరే" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١٦ ـ وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «الْكَبَائِرُ: الإِشْرَاكُ بِاللهِ، وَعُقُوقُ الْوَالِدَيْنِ، وَقَتْلُ النَّفْسِ، وَالْيَمِينُ الْغَمُوسُ» رواه البخاري. وفي رِوَايَةٍ: أَنَّ أَعْرَابِياً جَاءَ إِلى النَّبِيِّ ﷺ فَقَالَ: يَا رَسُولَ اللهِ! مَا الْكَبَائِرُ؟ قَالَ: «الإِشْرَاكُ بِاللهِ»

1716. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఘోరమైన పాపాలు ఇవి: అల్లాహ్‌కు ఇతరుల్ని సహవర్తులుగా నిలబెట్టడం, తల్లిదండ్రుల పట్ల అవిధేయతకు పాల్పడటం, (అన్యాయంగా) ప్రాణిని చంపటం, అబద్ధపు ప్రమాణం చేయటం." *(బుఖారీ)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! ఘోరపాపాలు ఏవి?" అని అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ, "అల్లాహ్‌కు ఇతరుల్ని సహవర్తులుగా నిలబెట్టడం" అని చెప్పారు. అతను "ఆ తర్వాత ఏది?" అని అడిగాడు. "అబద్ధపు ప్రమాణం" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

قالَ: ثُمَّ ماذا؟ قَالَ: «الْيَمِينُ الْغَمُوسُ» قُلْتُ: وَمَا الْيَمِينُ الْغَمُوسُ؟ قَالَ: «الَّذي يَقْتَطِعُ مَالَ امْرِىءٍ مُسْلِمٍ! يَعْنِي بِيَمِينٍ هُوَ فِيها كَاذِبٌ.

(ఉల్లేఖకుడు ఇలా అంటున్నారు): "అబద్ధపు ప్రమాణం అంటే ఏమిటి?" అని నేను అడిగాను. అందుకాయన "ఒక ముస్లిం ధనాన్ని కాజేసేది" అని చెప్పారు. అబద్ధపు ప్రమాణం చేసి (ధనం కాజేయటం) అని ఆయన భావం.

(సహీహ్ బుఖారీలోని ఐమాన్ మరియు నుజూర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'గుమూస్' అంటే ముంచటం అని అర్థం. అబద్ధపు ప్రమాణం మనిషిని పాపంలో ముంచుతుంది. అందుకని దాన్ని "యమీనె గుమూస్" అని అంటారు. ఈ పాపానికి పరిహారం చెల్లించవలసిన అవసరం ఉందా లేదా? అన్న విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొందరు పండితులు పరిహారం చెల్లించవలసిందేనంటే మరికొందరు అవసరం లేదంటున్నారు. యమీనె గుమూస్ అనేది పరుల సొమ్మును కాజేయటం కోసం చెప్పబడే ఒక అబద్ధం. కనుక దానికి పాల్పడేవారు తౌబా చేసుకొని దైవాన్ని క్షమాభిక్ష కోరి హక్కుదారునికి హక్కు చెల్లిస్తే సరిపోతుందని రెండో వర్గం అభిమతం. ఈ అభిమతమే సరైనది. ఎందుకంటే కేవలం పరిహారం చెల్లించినంత మాత్రాన ఆ పాపం తొలగిపోదు. తాము చేసిన దౌర్జన్యపు పాపాన్ని కూడా తొలగించుకోవటం అవసరం.

316 వ అధ్యాయం

٣١٦ - بَابُ نَدْبِ مَنْ حَلَفَ عَلَى يَمِينٍ، فَرَأَى غَيْرَهَا خيْراً مِنهَا أَنْ يَفْعَلَ ذٰلِكَ الْمَحْلُوفَ عَلَيْهِ، ثُمَّ يُكَفِّرَ عنْ يَمِينِهِ

ఒక విషయం గురించి ప్రమాణం చేసిన తర్వాత అంతకంటే మెరుగైన విషయం ముందుకు వచ్చినప్పుడు ప్రమాణ పరిహారం చెల్లించి మెరుగైన విషయాన్ని అవలంబించాలి

١٧١٧ - عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ سَمُرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «وَإِذا حَلَفْتَ عَلَى يَمِينٍ، فَرَأَيْتَ غَيْرَهَا خَيْراً مِنْهَا، فَائْتِ الَّذي هُوَ خَيْرٌ، وَكَفِّرْ عَنْ يَمِينِكَ» متفقٌ عليه.

1717. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సమురా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా ఉపదేశించారు: "నువ్వు ఒక పని గురించి ప్రమాణం చేసిన తర్వాత ఆ ప్రమాణం పూర్తి చేయకుండా ఉండటమే ఉత్తమమని భావించి నట్లయితే నీకు ఉత్తమంగా తోచిన పనే చెయ్యి. ప్రమాణ భంగానికి పరిహారం చెల్లించు."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١٨ - وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنْ حَلَفَ عَلَى يَمِينٍ، فَرَأَى غَيْرَها خَيْراً مِنْهَا، فَلْيُكَفِّرْ عَنْ يَمِينِهِ، وَلْيَفْعَلِ الَّذِي هُوَ خَيْرٌ» رواهُ مسلم.

1718. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకతను ఒక పని గురించి ప్రమాణం చేసిన తర్వాత మరొక పని అంతకంటే మెరుగైనదని భావిస్తే, అతను ప్రమాణభంగానికి పరిహారం చెల్లించి మెరుగైన పనే చేయాలి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

١٧١٩ ـ وَعَنْ أَبِي مُوسى رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنِّي وَاللهِ! إِنْ شَاءَ اللهُ لَا أَحْلِفُ عَلَى يَمِينٍ، ثُمَّ أَرَى خَيْراً مِنْهَا إِلَّا كَفَّرْتُ عَنْ يَمِينِي، وَأَتَيْتُ الَّذِي هُوَ خَيْرٌ» متفقٌ عليه.

1719. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవం సాక్షి! దైవం తలిస్తే నేను ఒక విషయం గురించి ప్రమాణం చేసిన తర్వాత అంతకంటే ఉత్తమమైన విషయం మరొకటి ఉందని తెలుసుకుంటే నేను తప్పకుండా ప్రమాణభంగానికి పరిహారం చెల్లించి ఆ ఉత్తమమైన విషయమే అవలంబిస్తాను. (బుఖారీ-ముస్లిం)

١٧٢٠ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَأَنْ يَلِجَّ أَحَدُكُمْ فِي يَمِينِهِ فِي أَهْلِهِ آثَمُ لَهُ عِنْدَ اللهِ تَعَالَى مِنْ أَنْ يُعْطِيَ كَفَّارَتَهُ الَّتِي فَرَضَ اللهُ عَلَيْهِ» متفقٌ عليه. قولُهُ: «يَلِجَّ» بِفَتْحِ اللَّامِ، وَتَشْدِيدِ الجيمِ: أَيْ يَتَمَادَى فِيهَا، وَلَا يُكَفِّرُ، وقولُهُ: «آثَمُ» هو بالثاءِ المثلثة، أَيْ: أَكْثَرُ إِثْماً.

1720. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరైనా తమ ఇంటివారి వ్యవహారంలో (వారి బాగోగుల్ని పట్టించుకోనని) చేసిన ప్రమాణం పట్ల మొండివైఖరి అవలంబించటం దేవుని దృష్టిలో ఆ ప్రమాణాన్ని భంగపరచి దేవుడు నిర్ణయించిన పాప పరిహారం చెల్లించటం కంటే ఘోరమైన పాపం. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ఐమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఒక వ్యక్తి తన ఇంటివారి బాగోగుల్ని పట్టించుకోనని ప్రమాణం చేశాడనుకుందాం. నిజానికి వారి బాగోగుల్ని పట్టించుకోవటంలోనే అతని శ్రేయం ఉంది. అలాంటప్పుడు అతను ప్రమాణం భంగం చేయకుండా మంకు పట్టు పట్టటం ఎక్కువ పాపం అవుతుంది. దానికంటే తక్కువ పాపం ఏమిటంటే- ప్రమాణం భంగం చేసి దానికి పరిహారం చెల్లించి ఆ తర్వాత యథాప్రకారం ఇంటివారి బాగోగులు పట్టించుకోవటం మొదలుపెట్టాలి. పైన పేర్కొనబడిన హదీసులన్నిటి సారాంశం ఏమిటంటే ప్రమాణం చేసిన తర్వాత తాము ఏ

పని చేయము అని ప్రమాణం చేసుకున్నారో ఆ పని చేయటంలో శ్రేయం ఉందని స్పష్ట మైనప్పుడు ప్రమాణం భంగంచేసి ఆ పని మొదలెట్టాలి. ఏ విషయం గురించి ప్రమాణం చేయబడుతుందో దాన్ని బట్టి ప్రమాణభంగం వివిధ రకాలుగా ఉంటుంది. ఉదా: ఒక వ్యక్తి తాను నమాజ్ చేయనని, ఉపవాసం పాటించనని ప్రమాణం చేసుకున్నాడనుకోండి. అలాంటి ప్రమాణాన్ని భంగపరచటం వాజిబ్ (తప్పనిసరి) అవుతుంది. ఏదైనా అభిలషణీయమైన పని చేయనని ప్రమాణం చేసుకుంటే అలాంటి ప్రమాణాన్ని భంగపరచటం అభిలషణీయమవు తుంది. అదే విధంగా ఏదైనా ధర్మసమ్మతమైన పని చేయనని ప్రమాణం చేసుకుంటే అలాంటి ప్రమాణాన్ని భంగం చేయటం కూడా ధర్మసమ్మతమవుతుంది.

2) ప్రమాణ భంగానికి పాల్పడిన పక్షంలో పరిహారం చెల్లించటం విధి. పరిహారం ఏమిటంటే పది మందికి మధ్యరకపు అన్నం తినిపించటం లేక వారికి దుస్తులు తొడిగించటం, లేక ఒక బానిసను విడుదల చేయించటం. దీని స్తోమత లేనివారు మూడురోజులు ఉపవాసం పాటించాలి. ముందు పరిహారం చెల్లించాలా లేక ప్రమాణం చేసిన పని చేయాలా? అన్న విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయముంది. అత్యధిక మంది పండితులు మొదటి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. హదీసు వాక్యాలు కూడా ఈ విషయాన్నే సమర్థిస్తున్నాయి.

3) చేయనని ప్రమాణం చేసుకున్న పని చేయటమే మేలని స్పష్టమయిన తర్వాత కూడా మొండితనంతో ప్రమాణం భంగం చేయకుండా ఉండటం దేవుని దృష్టిలో పెద్దపాపం.

4) ఇలాంటి సందర్భాల్లో మొండితనంతో వ్యవహరించకుండా ఉత్తమమైన పని ఎన్నుకోవటం దైవప్రవక్త (సల్లం) విధానం.

317 వ అధ్యాయం

٣١٧ ـ بَابُ الْعَفْوِ عَنْ لَغْوِ الْيَمِينِ وَأَنَّهُ لاَ كَفَّارَةَ فِيهِ، وَهُوَ مَا يَجْرِي عَلَى اللِّسَانِ بِغَيْرِ قَصْدِ الْيَمِينِ كَقَوْلِهِ عَلَى الْعَادَةِ: لاَ وَاللهِ! وَبَلَى وَاللهِ! وَنَحْوِ ذٰلِكَ

ప్రమాణం చేసే ఉద్దేశ్యం లేకుండా అలవాటు ప్రకారం నోటి నుండి 'దైవసాక్షి!' లాంటి పదాలు వెలువడటం 'పొరపాటు ప్రమాణం' క్రిందికి వస్తుంది. ఇది క్షమార్హమైనది. దీనికి పరిహారం చెల్లించవలసిన అవసరం లేదు

قَالَ اللهُ تَعَالَى: ﴿لَا يُؤَاخِذُكُمُ اللَّهُ بِاللَّغْوِ فِي أَيْمَانِكُمْ وَلَٰكِن يُؤَاخِذُكُم بِمَا عَقَّدتُّمُ الْأَيْمَانَ فَكَفَّارَتُهُ إِطْعَامُ عَشَرَةِ مَسَاكِينَ مِنْ أَوْسَطِ مَا تُطْعِمُونَ أَهْلِيكُمْ أَوْ كِسْوَتُهُمْ أَوْ تَحْرِيرُ رَقَبَةٍ فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ ثَلَاثَةِ أَيَّامٍ ذَٰلِكَ كَفَّارَةُ أَيْمَانِكُمْ إِذَا حَلَفْتُمْ وَاحْفَظُوا أَيْمَانَكُمْ﴾ [المائدة: ٨٩].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు చేసే అర్థంలేని ప్రమాణాలను గురించి అల్లాహ్ మమ్మల్ని పట్టుకోడు. కానీ మీరు బుద్ధిపూర్వకంగా చేసే ప్రమాణాలను గురించి ఆయన మిమ్మల్ని తప్పకుండా ప్రశ్నిస్తాడు. (అటువంటి ప్రమాణభంగానికి) పరిహారం ఏమిటంటే మీరు మీ ఆలుబిడ్డలకు తిని పించే మామూలు భోజనం పదిమంది పేద లకు పెట్టటం లేదా వారికి కట్టుబట్టలు ఇవ్వటం లేదా ఒక బానిసను స్వతంత్రునిగా చెయ్యటం. ఈ స్తోమత లేనివారు మూడు రోజులపాటు ఉపవాసం ఉండాలి. మీరు ప్రమాణం చేసి భంగపరిస్తే మీ ప్రమాణా లకు పరిహారం ఇది. మీరు మీ ప్రమాణా లను కాపాడుకోండి." *(అల్‌మాయిద: 89)*

ముఖ్యాంశాలు

ఒక విషయం ఆ విధంగా జరగకపోయినప్పటికీ దాని గురించి తనకు తెలిసినది

చెబుతూ దాని మీద ప్రమాణం చేయటం లేదా ప్రమాణం చేసే ఉద్దేశ్యం లేకపోయినా అలవాటు ప్రకారం నోటి నుండి దైవంసాక్షి! అనే పదాలు వెలువడటాన్ని పొరపాటు వల్ల జరిగే ప్రమాణాలుగా భావించవచ్చు. ఈ ప్రమాణాలు అబద్ధాలుగా తేలినా వాటికి పరిహారం చెల్లించవలసిన అవసరం లేదు. పరలోకంలో కూడా వీటి గురించి ప్రశ్నించటం జరగదు. ప్రమాణాలను కాపాడుకోవటమంటే ప్రతి చిన్న విషయానికీ ప్రమాణం చేయకుండా ఉండటం, చేసిన ప్రమాణాలను పూర్తి చేయటం అని భావం.

١٧٢١ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أُنزِلَتْ هٰذِهِ الآيَةُ: ﴿لَا يُؤَاخِذُكُمُ اللَّهُ بِاللَّغْوِ فِيٓ أَيْمَٰنِكُمْ﴾ فِي قَوْلِ الرَّجُلِ: لا وَاللهِ! وَبَلى واللهِ! رواه البخاري.

1721. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: "మీరు చేసే అర్థంలేని ప్రమాణాల విషయంలో అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు" అనే దివ్యఖుర్ఆన్ సూక్తి (ప్రమాణ ఉద్దేశ్యం లేకుండా మాటి మాటికీ) "దైవంసాక్షి! ఎందుకు కాదు దైవం సాక్షి" అని అంటూ ఉండేవాని విషయంలో అవతరించింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇంతకు ముందు అధ్యాయంలో, ఈ అధ్యాయంలో వచ్చిన సూక్తుల్ని గమనిస్తే మనకు మూడు రకాల ప్రమాణాలున్నట్లు తెలుస్తుంది. ఒకటి అబద్ధపు ప్రమాణం; దీని గురించి ఇంతకుముందు తెలుసుకున్నాం. రెండోది పొరపాటు వల్ల చేసే ప్రమాణం; దీనికి పాపంగాని, పరిహారంగాని లేదు. ఇకపోతే మూడోది యమీనె మున్అఖిదహ్. అంటే భవిష్యత్తులో ఏదో ఒక పని చేస్తాననో లేక చెయ్యను అనో మనస్ఫూర్తిగా ప్రమాణం చేయటం. ఈ ప్రమాణాన్ని భంగపరిస్తే పైన దివ్యఖుర్ఆన్ సూక్తిలో పేర్కొనబడినట్లు పరిహారం చెల్లించవలసి ఉంటుంది.

2) ప్రమాణ భంగానికి చెల్లించవలసిన పరిహారంలో పదిమంది నిరుపేదలకు మధ్యరకపు అన్నం తినిపించాలని ప్రస్తావించబడింది. కాని ఆ అన్నం పరిమాణం ఎంత ఉండాలి? అన్న విషయంలో మాత్రం ప్రామాణిక హదీసులు ఏవీ లేవు. కొందరు పండితులు ఉదయం మరియు రాత్రి భోజనమంత అని పేర్కొన్నారు. మరికొందరు- రమజాన్ నెలలో ఉపవాసం ఉండి భార్యతో సంభోగించేవాడు చెల్లించవలసిన పరిహారం ప్రస్తావన ఉన్న హదీసుని నిదర్శనంగా చేసుకొని ప్రమాణ భంగానికి కూడా ఒక్కో నిరుపేదకు ఒక 'ముద్'

ఆహారం ఇవ్వాలని నిర్ణయించారు. ఎందుకంటే ఆ హదీసులో దైవప్రవక్త (సల్లం) అరవైమంది నిరుపేదలకు పంచిపెట్టటం కోసం సదరు వ్యక్తికి పదిహేను 'సా'ల ఖర్జూరాలు ఇచ్చారు. ఒక 'సా' నాలుగు 'ముద్'లకు సమానమైన కొలమానం. ఈ విధంగా పదిమంది నిరుపేదలకు కూరతో నిమిత్తం లేకుండా పది ముద్‌ల (దాదాపు 6 1/4 కి.గ్రా.ల) ఆహారం ఇవ్వవలసి ఉంటుంది (ఇబ్నెకసీర్). అంటే ఆరు కిలోల పిండిగాని, బియ్యంగాని, ఖర్జూరపండ్లుగాని ఇవ్వాలి. ఒకవేళ చెలామణి ప్రకారం పదిమంది నిరుపేదలకు ఒకపూట మధ్యరకపు అన్నం తినిపించినా మా దృష్టిలో అది సరిపోతుంది. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

318 వ అధ్యాయం

٣١٨ - بَابُ كَرَاهَةِ الْحَلِفِ فِي الْبَيْعِ وَإِنْ كَانَ صَادِقاً

చెప్పేది నిజమయినప్పటికీ లావాదేవీల్లో ప్రమాణం చేయటం అవాంఛనీయం

١٧٢٢ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «الحَلِفُ مَنْفَقَةٌ لِلسِّلْعَةِ، مَمْحَقَةٌ لِلْكَسْبِ» متفقٌ عليه.

1722. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: "ప్రమాణం వల్ల సరుకు బాగా అమ్ముడు పోవచ్చు. కాని దానివల్ల శుభం అంతరిస్తుంది."

(బుఖారీ-ముస్లిం)

١٧٢٣ - وَعَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِيَّاكُمْ وَكَثْرَةَ الحَلِفِ فِي الْبَيْعِ، فَإِنَّهُ يُنَفِّقُ ثُمَّ يَمْحَقُ» رواه مسلم.

1723. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఖతాదా (రజి) తెలియజేశారు: వర్తకం చేసేటప్పుడు ఎక్కువగా ప్రమాణాలు చేయకుండా జాగ్రత్త పడండి. ఎందుకంటే దానివల్ల సరుకయితే ఎక్కువగా అమ్ముడు పోతుంది కాని ఈ పోకడ శుభాన్ని అంతరింపజేస్తుంది.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లావాదేవీల ప్రకరణం)

319 వ అధ్యాయం

٣١٩ - بَابُ كَرَاهَةِ أَنْ يَسْأَلَ الإِنْسَانُ بِوَجْهِ اللهِ عَزَّ وَجَلَّ غَيْرَ الْجَنَّةِ، وَكَرَاهَةِ منعِ مَنْ سَأَلَ باللهِ تَعَالَى وَتَشَفَّعَ بِهِ

అల్లాహ్‌ను స్వర్గంగాకుండా వేరితర వస్తువులు ప్రసాదించమని అర్థించటం అవాంఛనీయం, అలాగే ఎవరైనా అల్లాహ్ పేరు తీసుకొని యాచిస్తే లేక అల్లాహ్ పేరు తీసుకొని మరీ ఎవరి గురించి అయినా సిఫారసు చేస్తే వారికి ఇవ్వకుండా ఉండటం, వారి సిఫారసును ఆమోదించకపోవటం కూడా అవాంఛనీయమే.

١٧٢٤ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا يُسْأَلُ بِوَجْهِ اللهِ إِلَّا الجَنَّةُ» رواه أبو داود.

1724. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ పేరుని ఆధారంగా చేసుకొని స్వర్గాన్ని తప్ప మరే ఇతర వస్తువునీ యాచించటం తగదు. (అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

గమనిక: ఈ హదీసుని ఆధారంగా చేసుకొని పై శీర్షిక సారాంశాన్ని నిరూపించటానికి ప్రయత్నించటం ఎన్నో విధాలుగా సమంజసం కాదని షేఖ్ అల్‌బానీ (రహ్మతుల్లై)గారు అభిప్రాయపడ్డారు.

1) ఆధారాల రీత్యా ఈ హదీసు బలహీనమైనది. 2) ఒకవేళ దీని ప్రామాణికతను ఒప్పుకున్నప్పటికీ దీని ఆధారంగా 'అల్లాహ్‌ను స్వర్గం తప్ప మరే వస్తువునూ అర్థించరాదు' అన్న విషయాన్ని నిరూపించటం మాత్రం సరికాదు. మహా అంటే దీని ద్వారా మనం అల్లాహ్‌ను శాశ్వతమైన స్వర్గాన్ని వదలిపెట్టి తాత్కాలికమైన ప్రాపంచిక ప్రయోజనాలను కోరుకోవటం సమంజసం కాదని మాత్రం చెప్పగలం. అంతేగాని, దీనికంటే సూక్ష్మమైన భావం ఏదీ ఇందులో లేదు. ఒక వ్యక్తి నేరుగా స్వర్గాన్ని కోరకుండా స్వర్గానికి గొనిపోయే సన్మార్గాన్ని,

రుజువర్తనను ప్రసాదించమని అల్లాహ్‌ను వేడుకున్నాడనుకోండి, దాన్ని మనం నిషిద్ధకార్యంగా తలపోయలేము కదా! 3) ఇంకో విషయం ఏమిటంటే గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై)గారు శిర్షికలో అలా చేయటం అవాంఛనీయం అని అన్నారు గాని నిషిద్ధం అని మాత్రం అనలేదు. ఇమామ్ నవవీగారు షాఫయీలను అనుసరిస్తారు. షాఫయీలు అవాంఛనీయం (కరాహత్) అన్న పదాన్ని 'నిషిద్ధం' (హరామ్, మమ్‌నూ) అన్న అర్థంలోగాకుండా కేవలం అయిష్టకరం అన్న అర్థంలో మాత్రమే తీసుకుంటారన్న విషయం కూడా ఈ సందర్భంగా గమనార్హం. (అల్‌బానీ గారి తాలీఖాతుల్ మిష్కాత్, మొదటి సంపుటి 605వ పేజి). మొత్తానికి బోధపడే దేమిటంటే అల్లాహ్‌ను ప్రాపంచిక ప్రయోజనాలు ప్రసాదించమని ప్రార్థించటం అయిష్టకరం. అయితే అసలు ప్రాపంచిక వస్తువుల కోసం ప్రార్థించరాదని మాత్రం ఎక్కడా లేదు.

١٧٢٥ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنِ اسْتَعَاذَ بِاللهِ، فَأَعِيذُوهُ، وَمَنْ سَأَلَ بِاللهِ، فَأَعْطُوهُ، وَمَنْ دَعَاكُمْ، فَأَجِيبُوهُ، وَمَنْ صَنَعَ إِلَيْكُمْ مَعْرُوفاً فَكَافِئُوهُ، فَإِنْ لَمْ تَجِدُوا مَا تُكَافِئُونَهُ، فَادْعُوا لَهُ حَتَّى تَرَوْا أَنَّكُمْ قَدْ كَافَأْتُمُوهُ» حَدِيثٌ صَحِيح رواه أَبُو داودَ، والنسائي بأسانيدِ الصحيحين.

1725. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుని పేరు తీసుకొని ఎవరైనా మిమ్మల్ని శరణు వేడితే వారికి శరణు ఇవ్వండి. దేవుని పేరు మీద ఏదైనా అడిగితే వారికి ఇచ్చేయండి. ఎవరైనా మిమ్మల్ని ఆహ్వానిస్తే ఆ ఆహ్వానాన్ని అంగీకరించండి. మీకు ఎవరైనా ఉపకారం చేస్తే మీరు దానికి ప్రత్యుపకారం చేయండి. ప్రత్యుపకారం చేసే స్తోమత గనక మీలో లేకపోతే వారి శ్రేయస్సు కోసం ప్రార్థించండి. మీకు వారి రుణం తీర్చుకున్నామని నమ్మకం కలిగేంత వరకూ (ఆ విధంగా ప్రార్థిస్తూ ఉండండి.)

ఈ హదీసు సహీహ్ కోవకు చెందినది. అబూదావూద్ మరియు నసాయీలు దీనిని బుఖారీ-ముస్లింల ఆధారాలతో వెలికితీశారు.

(సునన్ అబూదావూద్‌లోని జకాత్ ప్రకరణం చివర్లో - సునన్ నసాయీలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) దేవుని పేరు తీసుకొని అర్థించటంలో తప్పులేదు. 2) ఆ విధంగా దేవుని పేరు తీసుకొని అర్థించేవారిని ఒట్టి చేతులతో త్రిప్పిపంపకూడదు. దైవనామం గౌరవార్థం వారి అవసరాన్ని తీర్చాలి. అయితే ముష్టెత్తే వృత్తికి పాల్పడుతున్న వారికి ఇవ్వకుండా ఉండటం మంచిది. దానివల్ల ఇస్లామీయ రాజ్యంలో భిక్షాటనను నిరుత్సాహపరచినట్లవుతుంది. 3) ఉపకారానికి బదులుగా ఉపకారం చేయాలి. ఒకవేళ స్తోమత లేకపోతే ఉపకారి శ్రేయస్సు కోసం అత్యంత ఎక్కువగా ప్రార్థించాలి. ప్రార్థించటం కూడా రుణం తీర్చుకోవటానికి ఒక రూపం. 4) ఆహ్వానించబడిన చోట ధర్మవిరుద్ధకార్యాలు జరగకుంటే అలాంటి ఆహ్వానాన్ని తప్పకుండా స్వీకరించాలి.

320 వ అధ్యాయం

٣٢٠ - بَابُ تَحْرِيمِ قَوْلِهِ شَاهِنْشَاه لِلسُّلْطَانِ وَغَيْرِهِ لأَنَّ معناهُ ملِكُ الملُوكِ ولا يوصف بذلك غيرُ اللهِ سُبْحَانَهُ وَتَعَالَى

రాజులు మొదలగువారిని చక్రవర్తులు అని అనరాదు. చక్రవర్తి అంటే రాజాధిరాజు అని అర్థం. దేవుణ్ణి తప్ప ఇతరుల్ని ఆ పేరుపెట్టి పిలవటం సమంజసం కాదు

١٧٢٦ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ أَخْنَعَ اسْمٍ عِنْدَ اللهِ عَزَّ وَجَلَّ رَجُلٌ تَسَمَّى مَلِكَ الأَمْلاكِ» متفقٌ عليه. قال سُفْيَانُ بنُ عُيَيْنَةَ «مَلِكُ الأَمْلاكِ» مِثْلُ شَاهِنْشَاه.

1726. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "తన పేరు రాజాధిరాజు అని పెట్టుకున్నవాడి పేరు దేవుని దృష్టిలో అత్యంత నీచమైన పేరు." (బుఖారీ-ముస్లిం)

హజ్రత్ సుఫ్యాన్ బిన్ ఉయైనా ఇలా అంటున్నారు: మలికుల్ అమ్లాక్ మరియు షహింషాహ్ అనేవి రెండూ ఒకలాంటి పేర్లే.

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఆదాబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుడు వినయవిధేయతల్ని, అణకువ భావాన్ని అత్యంత ఎక్కువగా ప్రేమిస్తాడు. దీనికి భిన్నంగా గర్వాహంకారాలను, పొగరుమోతుతనాన్ని విపరీతంగా అసహ్యించుకుంటాడు. చక్రవర్తి, రాజాధిరాజు అని పిలిపించుకోవటంలో అహంకారం తొంగిచూస్తుంది. అదీగాక ఈ లక్షణం కేవలం అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తుంది. కనుక ఇతరుల్ని ఆ పేర్లుపెట్టి పిలవటం ఏమాత్రం శోభించదు.

321 వ అధ్యాయం

٣٢١ ـ بَابُ النَّهْيِ عَنْ مُخَاطَبَةِ الْفَاسِقِ وَالْمُبْتَدِعِ وَنَحْوِهِمَا بِسَيِّدِي وَنَحْوِهِ

పాపాత్ముణ్ణి, ధర్మంలో కొత్త పోకడలకు పాల్పడేవాణ్ణి, సర్దారు మొదలగు గౌరవపదాలతో సంబోధించరాదు

١٧٢٧ ـ عن بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَقُولُوا لِلْمُنَافِقِ سَيِّدٌ، فَإِنَّهُ إِنْ يَكُ سَيِّداً، فَقَدْ أَسْخَطْتُمْ رَبَّكُمْ عَزَّ وَجَلَّ» رواه أبو داود بإسنادٍ صحيح.

1727. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: కపటిని సర్దారు అని సంబోధించకండి. ఎందుకంటే అతను సర్దారు అయితే మీరు మీ ప్రభువుని మీ పట్ల అప్రసన్నుడ్ని చేసుకున్న వారవుతారు. *(అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)*

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

322 వ అధ్యాయం

٣٢٢ ـ بَابُ كَرَاهَةِ سَبِّ الْحُمَّى

జ్వరాన్ని తూలనాడటం తగదు

١٧٢٨ ـ عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ دَخَلَ عَلَى أُمِّ السَّائِبِ، أَوْ أُمِّ الْمُسَيَّبِ فَقَالَ: «مَا لَكِ يَا أُمَّ السَّائِبِ ـ أَوْ يَا أُمَّ الْمُسَيَّبِ ـ تُزَفْزِفِينَ؟» قَالَتْ: الْحُمَّى لا بَارَكَ اللهُ فِيهَا! فَقَالَ: «لا تَسُبِّي الْحُمَّى، فَإِنَّهَا تُذْهِبُ خَطَايَا بَنِي آدَمَ، كَمَا يُذْهِبُ الْكِيرُ خَبَثَ الْحَدِيدِ» رواه مسلم. «تُزَفْزِفِينَ» أَيْ: تَتَحَرَّكِينَ حَرَكَةً سَرِيعَةً، وَمَعْنَاهُ: تَرْتَعِدُ، وَهُوَ بضمِّ التاءِ وبالزاي المكررةِ، والفاءِ المكررةِ، ورُوِي أيضاً بالراءِ المكررةِ والقافين.

1728. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఉమ్మె సాయిబ్ లేక ఉమ్మె ముసయ్యబ్ ఇంటికి వెళ్ళి, "ఉమ్మె సాయిబ్! (లేక ఉమ్మె ముసయ్యబ్!) ఏమయింది నీకు? వణుకు తున్నావేమిటి?" అని అడిగారు. అందుకామె, "జ్వరం ఉందండి. దేవుడు ఇందులో వృద్ధిని ప్రసాదించ కుండా ఉండుగాక!" అని సమాధాన మిచ్చింది. ఆమె సమాధానం విని ఆయన "జ్వరాన్ని తిట్టకు. ఎందుకంటే ఇది మనిషి వల్ల జరిగే (చిన్నపాటి) పాపాలను, బట్టీ ఇనుము తుప్పును దూరం చేసినట్లు దూరం చేస్తుంది" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని బిర్, సిలా ప్రకరణం)

323 వ అధ్యాయం

٣٢٣ ـ بَابُ النَّهْيِ عَنْ سَبِّ الرِّيحِ، وبيَانِ مَا يُقَالُ عِنْدَ هُبُوبِهَا

గాలిని తిట్టరాదు, గాలి వీచేటప్పుడు దుఆ చేయటం

١٧٢٩ ـ عَنْ أَبِي الْمُنْذِرِ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَسُبُّوا الرِّيحَ، فَإِذَا رَأَيْتُمْ مَا تَكْرَهُونَ، فَقُولُوا: اللَّهُمَّ إِنَّا نَسْأَلُكَ مِنْ خَيْرِ هٰذِهِ الرِّيحِ وَخَيْرِ مَا فِيهَا وَخَيْرِ مَا أُمِرَتْ بِهِ، وَنَعُوذُ بِكَ مِنْ شَرِّ هٰذِهِ الرِّيحِ وَشَرِّ مَا فِيهَا وَشَرِّ مَا أُمِرَتْ بِهِ» رواه الترمذي وقَالَ: حَدِيثٌ حسنٌ صحيح.

1729. హజ్రత్ అబుల్ ముంజిర్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: గాలిని తిట్టకండి. మీకు భరించశక్యం కానిది (తుఫాను) గనక కనిపిస్తే ఈ విధంగా ప్రార్థించండి: "ఓ అల్లాహ్! మేము నీ నుండి ఈ పెనుగాలుల ప్రయోజనాన్ని, వీటిలో ఉన్న ప్రయోజనాన్ని, ఏ ఉద్దేశ్యంతో ఈ గాలుల్ని పంపటం జరిగిందో దాని ప్రయోజనాన్ని కోరుకుంటున్నాము. ఈ పెనుగాలుల వల్ల నష్టం జరగటం నుండి, వీటిలో ఉన్న కీడు నుండి, ఏ ఉద్దేశ్యంతో ఈ గాలుల్ని పంపటం జరిగిందో దాని కీడు నుండి నీ శరణు వేడుతున్నాము."

(తిర్మిజీ-హసన్ సహీహ్)

(సునన్ తిర్మిజీలోని ఫితన్ అధ్యాయాలు)

١٧٣٠ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ:

1730. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: గాలి దేవుని కారుణ్యం. అది కారుణ్యం తీసుకొని వస్తుంది. (అప్పుడప్పుడూ) శిక్ష

«الرِّيحُ مِنْ رَوْحِ اللهِ، تَأْتِي بِالرَّحْمَةِ، وَتَأْتِي بِالْعَذَابِ، فَإِذَا رَأَيْتُمُوهَا فَلا تَسُبُّوهَا، وَسَلُوا اللهَ خَيْرَهَا، واسْتَعِيذُوا باللهِ مِنْ شَرِّهَا» رواه أبو داودَ بإسنادٍ حسنٍ. قوله ﷺ: «مِنْ رَوْحِ اللهِ» هو بفتح الراءِ، أَيْ: رَحْمَتِهِ بِعِبَادِهِ.

తెస్తుంది. మీరు దాన్ని చూసినప్పుడు దాన్ని తిట్టకండి. దానిలోని మంచిని ప్రసాదించమని దేవుణ్ణి కోరండి. దాని కీడు నుండి శరణు వేడండి. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికి తీశారు.)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

١٧٣١ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ إِذا عَصَفَتِ الرِّيحُ قَالَ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَهَا، وَخَيْرَ مَا فِيهَا، وَخَيْرَ مَا أُرْسِلَتْ بِهِ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا، وَشَرِّ مَا فِيهَا، وَشَرِّ مَا أُرْسِلَتْ بِهِ» رواه مسلم.

1731. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: పెనుగాలులు వీచినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు: ఓ అల్లాహ్! నేను నీ నుండి వీటి ప్రయోజనాన్ని, వీటిలో ఉన్న ప్రయోజనాన్ని, ఏ ఉద్దేశ్యంతో వీటిని పంపటం జరిగిందో దాని ప్రయోజనాన్ని కోరుకుంటున్నాను. ఈ పెనుగాలుల వల్ల నష్టం జరగటం నుండి, వీటిలో ఉన్న కీడు నుండి, ఏ ఉద్దేశ్యంతో వీటిని పంపటం జరిగిందో దాని కీడు నుండి నీ శరణు వేడుతున్నాను. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సలాతుల్ ఇస్తిస్ఖా ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇతర దైవానుగ్రహాల మాదిరిగా గాలి కూడా ఒక దైవానుగ్రహమే. మానవుని ఆరోగ్యానికి, ఉపాధి వనరులకు అది చాలా అవసరం. అయితే దేవుడే గనక తలచుకుంటే ఆయన ఆ గాలిలో సాంద్రతను, వేగాన్ని పెంచి దాన్నే వినాశకారిగా కూడా మార్చగలడు. కనుక దైవసన్నిధిలో దానిలోని మంచిని కోరుకొని దాని చెడుల నుండి శరణు వేడుకోవాలి.

2) విశ్వాసి అయినవాడు తోటి మనుషుల్నే తిట్టడు. అలాంటప్పుడు నోరులేని జంతువుల్ని, ప్రకృతి వనరుల్ని తిట్టటం అతనికి అసలే శోభించదు.

324 వ అధ్యాయం

٣٢٤ - بَابُ كَرَاهَةِ سَبِّ الدِّيكِ

కోడి పుంజుని తిట్టటం అవాంఛనీయం

١٧٣٢ - عَنْ زَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَسُبُّوا الدِّيكَ، فَإِنَّهُ يُوقِظُ لِلصَّلَاةِ» رواه أبو داودَ بإسنادٍ صحيح.

1732. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "కోడి పుంజుని తిట్టకండి. అది నమాజ్‌కు మేల్కొలుపు తుంది". *(అబూదావూద్ దీనిని దృఢ మైన ఆధారాలతో వెలికితీశారు)*

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ రోజుల్లో లౌడ్ స్పీకర్ల ద్వారా అజాన్ (నమాజ్ ప్రకటన) చెబుతున్నారు. అందుకని కోడికూత ప్రయోజనం మనకు బోధపడటం లేదు. ఈ లౌడ్‌స్పీకర్లు కనుగొనక ముందు ముఅజ్జిన్‌లు చేసే అజాన్ ప్రకటనలు మస్జిద్ చుట్టుప్రక్కల ఇండ్లకు మాత్రమే వినిపించేవి. అలాంటప్పుడు మస్జిద్‌కు దూరంగా ఉండే ప్రజల్ని ఈ కోడికూతలే తహజ్జుద్ కోసం, ఫజ్ర్ నమాజ్ కోసం మేల్కొలిపేవి. ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే సత్కార్యంలో ఏ విధంగా పాలుపంచుకున్నవారయినా సరే- అందరినీ గౌరవించాలి. తాము కూడా ప్రజల సత్కార్యాల్లో పాలుపంచుకొని దేవుని దగ్గర మంచి ప్రతిఫలం పొందటానికి కృషి చేయాలి.

325 వ అధ్యాయం

٣٢٥ - بَابُ النَّهْيِ عَنْ قَوْلِ الإِنْسَانِ: مُطِرْنَا بِنَوْءِ كَذَا

ఫలానా నక్షత్రం మూలంగా మాకు వర్షం కురిసింది అని చెప్పరాదు

١٧٣٣ - عَنْ زَيْدِ بْنِ خَالِدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّى بِنَا رَسُولُ اللهِ ﷺ صَلاةَ الصُّبْحِ بِالْحُدَيْبِيَةِ فِي إِثْرِ سَمَاءٍ كَانَتْ مِنَ اللَّيْلِ، فَلَمَّا انْصَرَفَ أَقْبَلَ عَلَى النَّاسِ، فَقَالَ: «هَلْ تَدْرُونَ مَاذا قَالَ رَبُّكُمْ؟» قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قَالَ: «قَالَ: أَصْبَحَ مِنْ عِبَادِي مُؤْمِنٌ بي، وَكَافِرٌ، فَأَمَّا مَنْ قَالَ مُطِرْنَا بِفَضْلِ اللهِ وَرَحْمَتِهِ، فَذلِكَ مُؤْمِنٌ بي كَافِرٌ بِالْكَوْكَبِ، وَأَمَّا مَنْ قَالَ: مُطِرْنَا بِنَوْءِ كَذا وَكذا، فَذلِكَ كَافِرٌ بي مُؤْمِنٌ بِالْكَوْكَبِ» متفقٌ عليه. وَالسَّماءُ هُنَا: المَطَرُ.

1733. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మాకు హుదైబియా ప్రాంతంలో ఫజ్ర్ నమాజ్ చేయించారు. వర్షం కురిసిన రాత్రి తర్వాత జరిగిన సంఘటన ఇది. నమాజ్ ముగిసిన తర్వాత ఆయన ప్రజలవైపు తిరిగి, "మీ ప్రభువు, ఏమన్నాడో తెలుసా?" అని అడిగారు. దేవుడికి, దైవప్రవక్తకే బాగా తెలుసు అని చెప్పారు వారు. అప్పుడాయన దేవుడు ఇలా అన్నాడని వారికి చెప్పారు: తెల్లవారేటప్పటికి నా దాసుల్లో కొందరు నన్ను విశ్వసించారు, మరికొందరు తిరస్కరించారు. దైవానుగ్రహం వల్ల, ఆయన కారుణ్యం వల్ల మాకు వర్షం కురిసింది అని చెప్పినవారు నన్ను విశ్వసించారు, నక్షత్రాల (శక్తి)ను తిరస్కరించారు. దీనికి భిన్నంగా ఫలానా ఫలానా నక్షత్రం మూలంగా వర్షం కురిసిందని చెప్పినవారు నన్ను తిరస్కరించారు, నక్షత్రాలను విశ్వసించారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వంలో జరిగే పనులు, సంఘటనలన్నిటికీ మూల కారకుడు దేవుడు ఒక్కడే. బాహ్యపరంగా వాటికి ఏవైనా కారణాలుండవచ్చు. కాని అంతిమంగా ఈ పనులన్నిటికీ కారకుడిగా దేవుణ్ణే భావించాలి. ఈ నమ్మకంతో కొన్ని కొన్ని సందర్భాల్లో పనులు ఫలానా కారణాల వల్ల జరిగాయని చెప్పటంలోనూ తప్పులేదు. కాని బహుదైవారాధకులు భావించినట్లు కారణాలనే కర్తలుగా భావించరాదు.

326 వ అధ్యాయం

٣٢٦ - بَابُ تَحْرِيمِ قَوْلِهِ لِمُسْلِمٍ: يَا كَافِرُ

ఒక ముస్లింని 'ఓయీ దైవతిరస్కారీ!' అని పిలవటం నిషిద్ధం

١٧٣٤ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا قَالَ الرَّجُلُ لأَخِيهِ: يَا كَافِرُ! فَقَدْ بَاءَ بِهَا أَحَدُهُمَا، فَإِنْ كَانَ كَمَا قَالَ وَإِلَّا رَجَعَتْ عَلَيْهِ» مُتَّفق عليه.

1734. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి తన (ముస్లిం) సోదరుణ్ణి, "ఓయీ దైవ తిరస్కారీ!" అని అంటే రెండు విష యాల్లో ఏదో ఒకటి అవుతుంది. ఆ వ్యక్తి నిజంగానే కాఫిర్ అయితేసరే; లేదా ఆ మాట తన వైపునకే తిరిగి వస్తుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

١٧٣٥ - وَعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ دَعَا رَجُلاً بِالْكُفْرِ، أَوْ قَالَ: عَدُوَّ اللهِ، وَلَيْسَ كَذلِكَ إِلَّا حَارَ عَلَيْهِ» متفقٌ عليه. «حَارَ»: رَجَعَ.

1735. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ జర్ర్ (రజి) తెలియ జేశారు: ఒక మనిషిని కాఫిర్ (దైవ తిరస్కారి) అనిగాని లేక 'అదువ్వు ల్లాహి' (దైవవిరోధి) అనిగాని పిలిస్తే, అతను అలాంటివాడు కాని పక్షంలో ఆ మాట పిలిచినవాడి వైపునకే తిరిగి వస్తుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అనవసరంగా ఒక ముస్లింని దైవతిరస్కారి అనో లేక దైవవిరోధి అనో పిలవరాదని ఈ హదీసులో బోధించటం జరిగింది. అయితే తన్ను తాను ముస్లింగా చెప్పుకునే వాడెవడైనా ధర్మం లోని ప్రాథమిక విషయాల్లో దేన్నయినా తిరస్కరించినప్పుడు ఇతర ముస్లింలను అతని మార్గభ్రష్టత్వం నుండి కాపాడటం కోసం అతన్ని ప్రజలముందు ధర్మతిరస్కారి (కాఫిర్)గా పేర్కొనటం అవసరం. ఇది గర్హనీయం కాదు. పైగా ఇస్లామీయ విశ్వాసాల పరిరక్షణ కోసం ఇలా చేయటం చాలా అవసరం.

327 వ అధ్యాయం

٣٢٧ - بَابُ النَّهْيِ عَنِ الْفُحْشِ وَبَذَاءِ اللِّسَانِ

అశ్లీలపు మాటలు పలుకరాదు, దుర్భాషలాడరాదు

١٧٣٦ - عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَيْسَ الْمُؤْمِنُ بِالطَّعَّانِ، وَلا اللَّعَّانِ، وَلا الْفَاحِشِ، وَلا الْبَذِيِّ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1736. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి దెప్పి పొడిచేవాడు, శాపనార్థాలు పెట్టేవాడు, అశ్లీలపు మాటలు మాట్లాడేవాడు, దుర్భాషలాడేవాడు కాడు.

(తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని బిర్, సిలా అధ్యాయాలు)

١٧٣٧ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا كَانَ الْفُحْشُ فِي شَيْءٍ إِلَّا شَانَهُ، وَمَا كَانَ الْحَيَاءُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ» رواه الترمذي وقال: حديثٌ حسن.

1737. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ వస్తువులోనయినా అశ్లీలం ఉంటే అది దాన్ని లోప భూయిష్టంగా మారుస్తుంది. ఏ వస్తువు లోనయినా వ్రీడ ఉంటే అది ఆ వస్తువును అందంగా మలుస్తుంది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సునన్ తిర్మిజీలోని బిర్, సిలా అధ్యాయాలు)

328 వ అధ్యాయం

٣٢٨ ـ بَابُ كَرَاهَةِ التَّقْعِيرِ فِي الْكَلَامِ بِالتَّشَدُّقِ، وَتَكَلُّفِ الْفَصَاحَةِ، وَاسْتِعْمَالِ وَحْشِيِّ اللُّغَةِ وَدَقَائِقِ الْإِعْرَابِ فِي مُخَاطَبَةِ الْعَوَامِّ وَنَحْوِهِمْ

అసహజంగా మాట్లాడటం.... ఒకరిని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు వారికి అర్థంకాని పదాలు ప్రయోగించటం, ఒత్తులు, పొల్లులను గురించి చాదస్తంగా వ్యవహరించటం తగదు

١٧٣٨ ـ عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «هَلَكَ الْمُتَنَطِّعُونَ» قَالَهَا ثَلاثاً. رَوَاهُ مُسْلِم. «الْمُتَنَطِّعُونَ»: الْمُبَالِغُونَ فِي الْأُمُورِ.

1738. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అతిశయోక్తులతో మరీ ఇబ్బందిపడుతూ మాట్లాడేవారు నాశనమవుతారు. దైవప్రవక్త (సల్లం) ఈ మాట మూడుసార్లు అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విద్యాప్రకరణం)

ముఖ్యాంశాలు

"ముతనత్తిఊన్" అంటే వెంట్రుక తోలు వలిచేవారు, అనవసరమైన వాదనలు చేసుకునేవారు, మేధకందని విషయాల్లో జోక్యం చేసుకునేవారు, అతిశయోక్తులు మాట్లాడేవారు, ఒయ్యారాలు పోతూ మాట్లాడేవారు, తమ సంభాషణా చాతుర్యాన్ని ప్రదర్శించేవారు అని అర్థం. ఈ హదీసు మనల్ని మాటల్లో చేతల్లో అతిశయానికి పాల్పడరాదనీ, వ్యవహారాలన్నిటిలోనూ సాదాసీదాగా ఉండాలని ప్రబోధిస్తోంది.

١٧٣٩ ـ وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ اللهَ يُبْغِضُ الْبَلِيغَ مِنَ الرِّجَالِ الَّذِي يَتَخَلَّلُ بِلِسَانِهِ كَمَا تَتَخَلَّلُ الْبَقَرَةُ».

1739. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఆవు నెమరు వేసినట్టు తమ

رَوَاهُ أبو داودَ، والترمذي وقال: حديثٌ حسن.

నాలుకను మాటిమాటికీ తిప్పుతూ తమ వాక్చాతుర్యాన్ని ప్రదర్శించే వారిని అల్లాహ్ చాలా అసహ్యించుకుంటాడు.
(అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని అదబ్ అధ్యాయాలు)

١٧٤٠ ـ وَعَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ مِنْ أَحَبِّكُمْ إِلَيَّ، وَأَقْرَبِكُمْ مِنِّي مَجْلِساً يَوْمَ الْقِيَامَةِ، أَحَاسِنَكُمْ أَخْلاقاً، وَإِنَّ أَبْغَضَكُمْ إِلَيَّ، وَأَبْعَدَكُمْ مِنِّي يَوْمَ الْقِيَامَةِ، الثَّرْثَارُونَ، وَالْمُتَشَدِّقُونَ، وَالْمُتَفَيْهِقُونَ» رواه الترمذي وقال: حديثٌ حسن، وقد سبق شرحُهُ في باب حُسْنِ الخُلقِ.

1740. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో నీతినడవడికల్లో అందరికంటే మంచివారు ప్రళయ దినాన నాకు అత్యంత ప్రియతములుగా, నాకు అత్యంత సమీపంలో కూర్చొని ఉంటారు. దీనికి భిన్నంగా వదరుబోతులు, పగలబడి మాట్లాడే వారు, లొడలొడా మాట్లాడే వారు ప్రళయదినాన నాకు అత్యంత అయిష్టులుగా, నాకు అందరికంటే దూరంలో ఉంటారు.

తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు. ఇంతకుముందు ఉత్తమ నడవడిక అనే అధ్యాయంలో దీని వివరణ వచ్చింది.

(సుననె తిర్మిజీలోని బిర్, సిలా అధ్యాయాలు)

329 వ అధ్యాయం

٣٢٩ ـ بَابُ كَرَاهَةِ قَوْلِهِ: خَبُثَتْ نَفْسِي

నా మనసు మలినమయి పోయిందని చెప్పరాదు

١٧٤١ ـ عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا يَقُولَنَّ أَحَدُكُمْ خَبُثَتْ نَفْسِي، وَلَكِنْ لِيَقُلْ: لَقِسَتْ نَفْسِي» متفقٌ عليه. قَالَ الْعُلَمَاءُ: مَعْنَى خَبُثَتْ غَثَتْ، وَهُوَ مَعْنَى «لَقِسَتْ» وَلَكِنْ كَرِهَ لَفْظَ الْخُبْثِ.

1741. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా నా మనసు మలినమయిందని చెప్పరాదు. దానికి బదులు నా మనసు బాగా లేదని చెప్పాలి.

(బుఖారీ-ముస్లిం).

పండితుల అభిప్రాయం ప్రకారం 'ఖబుసత్' అంటే చెడిపోయిందని అర్థం. 'లఖిసత్' అన్నా కూడా అదే అర్థం వస్తుంది. కాని ఖబుసత్ అనే పదం వాడటం దైవప్రవక్త (సల్లం)కు ఇష్టంలేదు.

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు మాట్లాడే పద్ధతిని నేర్పిస్తున్నదనీ, మంచి పదం ఉన్నప్పుడు చెడు పదం వాడకూడదనే విషయాన్ని ప్రబోధిస్తోందనీ ఇమామ్ ఖత్తాబీ (రహ్మతుల్లై) అభిప్రాయపడ్డారు (ఇబ్నె అల్లాన్).

330 వ అధ్యాయం

٣٣٠ ـ بَابُ كَرَاهَةِ تَسْمِيَةِ الْعِنَبِ كَرْماً

ద్రాక్ష పండ్లను 'కర్మ్' అని అనరాదు

١٧٤٢ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَاتُسَمُّوا الْعِنَبَ الْكَرْمَ، فإنَّ الْكَرْمَ الْمُسْلِمُ» متفقٌ عليه. وهذا لفظ مسلم. وفي رِوَايَةٍ: «فَإِنَّمَا الْكَرْمُ قَلْبُ الْمُؤْمِنِ». وفي رواية للبخاري ومسلم: «يَقُولُونَ الْكَرْمُ، إِنَّمَا الْكَرْمُ قَلْبُ الْمُؤْمِنِ».

1742. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ద్రాక్షపండ్లను 'కర్మ్' అని అనకండి, ఎందుకంటే కర్మ్ కేవలం ముస్లిం మాత్రమే అవగలడు. (బుఖారీ-ముస్లిం వాక్యాలు ముస్లింవి.)

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నిశ్చయంగా విశ్వాసి మనసు మాత్రమే కర్మ్ అవగలదు. బుఖారీ ముస్లింలోని ఇంకొక ఉల్లేఖనంలో ప్రజలు (ద్రాక్ష పండ్లను) కర్మ్ అని అంటుంటారు. కాని నిజానికి విశ్వాసి హృదయం మాత్రమే కర్మ్ (దయార్ద్రత గలది) అవగలదు.

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పదప్రయోగ ప్రకరణం)

١٧٤٣ ـ وَعَنْ وَائِلِ بْنِ حُجْرٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لا تَقُولُوا: الْكَرْمُ، وَلَكِنْ قُولُوا: الْعِنَبُ، وَالْحَبَلَةُ» رواه مسلم. «الحَبَلَةُ» بفتح الحاءِ والباء، ويقال أيضاً بإسكان الباء.

1743. హజ్రత్ వాయిల్ బిన్ హుజ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (ద్రాక్షను) కర్మ్ అని అనకండి. ఇనబ్, హబ్‌లా అని అనండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని పదప్రయోగ ప్రకరణం)

331 వ అధ్యాయం

٣٣١ - بَابُ النَّهْيِ عَنْ وَصْفِ مَحَاسِنِ الْمَرْأَةِ لِرَجُلٍ لا يَحْتَاجُ إِلَى ذٰلِكَ لِغَرَضٍ شَرْعِيٍّ كَنِكَاحِهَا وَنَحْوِهِ

వివాహం తదితర షరీఅత్ పరమైన అవసరం ఉంటే తప్ప స్త్రీ సుగుణాలను ఇతర పురుషుని ముందు వివరించరాదు

١٧٤٤ - عَن ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تُبَاشِرِ الْمَرْأَةُ الْمَرْأَةَ فَتَصِفَهَا لِزَوْجِهَا كَأَنَّهُ يَنْظُرُ إِلَيْهَا» متفقٌ عليه.

1744. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: ఏ స్త్రీ కూడా మరో స్త్రీతో శారీరక కలయిక చేయరాదు. ఎందుకంటే ఆ విధంగా కలయిక చేసిన స్త్రీ ఆమె అందచందాలను గురించి తన భర్తకు కళ్ళకు కట్టినట్లు చెప్పగలదు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అరబీలో 'ముబాషరత్' అన్న పదం ఉపయోగించబడింది. ముబాషరత్ అంటే రెండు శరీరాల కలయిక. ఇతరుల శరీరం చూడటాన్ని కూడా కొన్ని సందర్భాల్లో చూచాయగా ముబాషరత్ అని చెప్పటం జరుగుతుంది. పై హదీసులో ముబాషరత్ అనే పదానికి రెండు అర్థాలూ ఉన్నాయి. అంటే ఇతరుల శరీరాన్ని చూడటం, శారీరక కలయిక జరపటం. ఉద్దేశపూర్వకంగా గనక చేస్తే ఈ రెండూ పాపాలుగా పరిగణించబడతాయి. ఎందుకంటే ఈ పనుల మూలంగా స్త్రీకి తోటి స్త్రీ యొక్క లోవిషయాలు తెలిసివస్తాయి. ఆమె ప్రయత్నంగానో అప్రయత్నంగానో ఆ విషయాలు తన భర్తకు చెప్పవచ్చు. దానివల్ల అతను ఏదయినా పాపానికి లోనుగావచ్చు. ఫలితంగా తన సంసారంలో తనే నిప్పులు పోసుకున్నట్లవుతుంది. ఈ ప్రమాదాలన్నిటి నుంచి సురక్షితంగా ఉండటానికి, ముందు జాగ్రత్త కోసం ఈ పనులను వారించటం జరిగింది.

332 వ అధ్యాయం

٣٣٢ ـ بَابُ كَرَاهَةِ قَوْلِ الإِنْسَانِ في الدُّعاءِ: اللَّهُمَّ اغْفِرْ لِي إِنْ شِئْتَ، بَلِ يَجْزِمُ بِالطَّلَبِ

మనిషి 'ఓ అల్లాహ్! నీకు ఇష్టముంటే నన్ను క్షమించు' అని అనటం అవాంఛనీయం. అలాకాకుండా పూర్తి నమ్మకంతో దైవాన్ని ప్రార్థించాలి

١٧٤٥ ـ عَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لا يَقُولَنَّ أَحَدُكُمُ: اللَّهُمَّ اغْفِرْ لي إِنْ شِئْتَ اللَّهُمَّ ارْحَمْني إِنْ شِئْتَ، لِيَعْزِمِ المَسْأَلَةَ، فَإِنَّهُ لا مُكْرِهَ لَهُ». متفق عليه. وفي رِوَايَةٍ لِمُسْلِمٍ: «وَلكنْ لِيَعْزِمْ، وَلْيُعْظِمِ الرَّغْبَةَ، فَإِنَّ اللهَ تَعَالى لا يَتَعَاظَمُهُ شَيْءٌ أَعْطَاهُ».

1745. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీలో ఎవరూ కూడా "ఓ అల్లాహ్! నీకు ఇష్టముంటే నన్ను క్షమించు, నీవు తలచుకుంటే నన్ను కరుణించు" అని అనరాదు. అలా కాకుండా నమ్మకంగా ప్రార్థించాలి. ఎందుకంటే ఆయన్ని బలవంత పెట్టే వాడెవడూ లేడు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నమ్మకంగా ప్రార్థించాలి. బాగా ఆసక్తిని కనబరచాలి. ఎందుకంటే దేవుడు తాను అడిగేవారికి ఇచ్చే వస్తువు ఇవ్వటం ఆయన దృష్టిలో పెద్ద విషయం ఏమీ కాదు.

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవుణ్ణి ప్రార్థించేటప్పుడు నిరాశతో, అపనమ్మకంతో ప్రార్థించకూడదు. దేవుడు తలచుకుంటేనే ఇవ్వాలనీ కోరుకోకూడదు. అలాగాకుండా తమకు ఎంతో అవసరమున్నట్లు, ప్రాధేయపడుతున్నట్లు ప్రార్థించాలి. 'ఇవ్వటం ఆయనకు పెద్ద విషయం కాదు' అంటే మనిషి కోరే అవసరాలు - అవి ధార్మికపరమైనవైనా లేక ప్రాపంచికమైనవైనా వాటిని తీర్చటం దేవునికి కష్టం కాదు అని భావం.

١٧٤٦ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا دَعَا أَحَدُكُمْ، فَلْيَعْزِمِ الْمَسْأَلَةَ، وَلا يَقُولَنَّ: اللَّهُمَّ إِنْ شِئْتَ، فَأَعْطِنِي، فَإِنَّهُ لا مُسْتَكْرِهَ لَهُ» متفقٌ عليه.

1746. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరైనా ప్రార్థించేటప్పుడు దృఢచిత్తంతో ప్రార్థించాలి. "అల్లాహ్! నువ్వు తలచుకుంటే ఇవ్వు" అని అనకూడదు. ఎందుకంటే ఆయన్ని ఎవరూ బలవంతం చేయలేరు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని దావాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మానవుడికి జీవితంలో అడుగడుగునా దేవుని అవసరం ఉంటుంది. కనుక మనిషి ఎట్టి పరిస్థితుల్లోనూ తాను దైవం పట్ల నిరపేక్షాపరుడైనట్లు, దైవం తన అవసరాలు తీర్చినా, తీర్చకపోయినా, తనకు కలిగే నష్టం ఏమీ లేదన్నట్లు వ్యవహరించరాదు.

333 వ అధ్యాయం

٣٣٣ - بَابُ كَرَاهَةِ قَوْلِ: مَا شَاءَ اللهُ وَشَاءَ فُلَانٌ

దేవుడు తలచింది, ఫలానా అతను తలచింది అని అనటం అవాంఛనీయం

١٧٤٧ - عَنْ حُذَيْفَةَ بْنِ الْيَمَانِ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لا تَقُولوا: ما شاءَ اللهُ وشَاءَ فلانٌ، ولكِنْ قُولُوا: ما شَاءَ اللهُ، ثُمَّ شَاءَ فُلانٌ» رواه أبو داود بإسنادٍ صحيح.

1747. హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దేవుడు తలిస్తే, ఫలానా అతను తలిస్తే అని అనకండి. అలాగాకుండా దేవుడు తలిస్తే, ఆ తర్వాత ఫలానా అతను తలిస్తే అని అనండి. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మొదటి పద్ధతిని ఎందుకు వారించటం జరిగిందంటే అందులో దైవాభీష్టాన్ని, మానవాభీష్టాన్ని సమానంగా చేసి మాట్లాడటం జరుగుతోంది. ధర్మం రీత్యా ఆ విధంగా మాట్లాడటం తప్పు. దీనికి భిన్నంగా రెండో పద్ధతిలో ముందుగా దైవాభీష్టాన్ని పేర్కొని, ఆ తర్వాత ఆయన ఇష్టానికి లోబడే మానవుని ఇష్టం ఉందని చెప్పటం జరుగుతోంది. కనుక ఈ పద్ధతి సరైనదని పేర్కొనటం జరిగింది. అలాగే ఎవరైనా ఇతరులతో 'మాకు దేవుడూ, మీరూ తప్ప వేరే దిక్కులేదు' అని అన్నారనుకోండి. ఈ వాక్యంలో అల్లాహ్‌కు మనుషులకు ఒకే స్థానం ఇచ్చి మాట్లాడినట్లయింది. కనుక ఈ విధంగా మాట్లాడటం అధర్మంగా పరిగణించ బడుతుంది. దానికి బదులు "మాకు అల్లాహ్, ఆ తర్వాత మీరూ తప్ప వేరే దిక్కు లేదు" అని అనటంలో తప్పులేదు. ఎందుకంటే మొదటి వాక్యం నుంచి వస్తున్న షిర్క్ వాసన రెండో వాక్యం నుంచి రావటం లేదు.

334 వ అధ్యాయం

٣٣٤ ـ بَابُ كَرَاهَةِ الْحَدِيثِ بَعْدَ الْعِشَاءِ الآخِرَةِ

ఇషా నమాజ్ తర్వాత మాట్లాడుకోవటం అవాంఛనీయం

والمرادُ بِهِ الحديثُ الذي يكونُ مُبَاحاً في غيْرِ هذا الوقت، وفِعلُه وتَركُهُ سواءٌ، فَأَمَّا الْحَدِيثُ الْمُحَرَّمُ أو المكْرُوهُ في غَيْرِ هٰذا الوَقْتِ، فَهُوَ في هذا الوَقْتِ أَشَدُّ تَحْرِيماً وَكَرَاهَةً. وَأَمَّا الحَديثُ في الخَيْرِ كَمُذَاكَرَةِ الْعِلْمِ وحِكَايَاتِ الصَّالِحِينَ، وَمَكارِمِ الأَخْلاقِ، والحَدِيثُ مَعَ الضَّيْفِ، وَمَعَ طالِبِ حَاجَةٍ، وَنَحْوِ ذلكَ، فَلا كَرَاهَةَ فِيهِ، بل هُوَ مُسْتَحَبٌّ، وَكذا الحَدِيثُ لِعُذْرٍ وعارِضٍ لا كرَاهَةَ فِيهِ، وقَدْ تَظَاهَرَت الأَحَاديثُ الصَّحيحَةُ على كُلِّ مَا ذَكَرْتُهُ.

ఇతర వేళల్లో మాట్లాడటానికి అనుమతి ఉన్నవాటిని చేసినా చేయకపోయినా ఫర్వాలేని మాటలు మాట్లాడరాదని దీని భావం. పోతే ఇతర వేళల్లో నిషిద్ధమైన లేక అవాంఛనీయమైన మాటలు ఈ వేళలో (అంటే ఇషా తర్వాత) మాట్లాడటం మరింత నిషిద్ధం, మరింత అవాంఛనీయం అవుతుంది. కాని మంచి మాటలు, ఉదా: విద్యా విషయాలు చర్చించుకోవటం, పుణ్య పురుషుల గాథలు చెప్పుకోవటం, ఉత్తమ నడవడికను ప్రస్తావించటం, అతిథితో లేక అవసరంలో ఉన్న మరో వ్యక్తితో నయినా మాట్లాడటం అవాంఛనీయం కాదు. పైగా ఇది అభిలషణీయం (ముస్తహబ్). అదే విధంగా ఏదైనా అవసరం లేక కారణం చేత మాట్లాడటం కూడా అవాంఛనీయం కాదు. నేను పేర్కొన్న విషయాలన్నిటికీ సహీహ్ హదీసుల్లో ఆధారాలున్నాయి. (ఇప్పుడు ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసుల్ని గమనించండి.)

١٧٤٨ ـ عَنْ أَبي بَرْزَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ كَانَ يَكرَهُ النَّوْمَ قَبْلَ

1748. హజ్రత్ అబూ బర్జా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజుకు ముందు పడుకోవటాన్ని,

العِشَاءِ وَالحَدِيثَ بعْدَها. متفقٌ عليه.

ఇషా తర్వాత కబుర్లు చెప్పుకోవటాన్ని అసహ్యించుకునేవారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని మవాఖీతుస్సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఇషా నమాజుకు ముందు నిద్రపోరాదని చెప్పటంలోని మర్మం ఏమిటంటే దానివల్ల మనిషి నిద్రమైకం చేత ఇషా నమాజుకు ఎగనామం పెట్టే ప్రమాదముంది. అందుకే ఇషా నమాజుకు ముందు నిద్రపోరాదని బోధించబడింది. అదే విధంగా ఇషా తర్వాత కబుర్లు చెప్పుకోవటాన్ని ఎందుకు వారించటం జరిగిందంటే కబుర్లలో మునిగి రాత్రి ఆలస్యంగా నిద్రపోతే తహజ్జుద్, ఫజ్ర్ నమాజులకు మెలకువ రాదు. ఆ విధంగా అనవసరంగా పాపం మూటగట్టుకున్నట్లవుతుంది. అందుకని ఇషా తర్వాత త్వరగా నిద్రపోవాలని ఆదేశించబడింది. ఇషా నమాజ్ తర్వాత త్వరగా నిద్రపోవటం చాలా మంచి పద్ధతి. కేవలం మాట్లాడుకోవటమే కాదు ధార్మికంగా ప్రయోజనం లేని పనులేవయినా సరే ఇషా తర్వాత ఇక వాటికి ఫుల్‌స్టాప్ పెట్టేసి త్వరగా నిద్రపోవాలి. ఇషా తర్వాత గేమ్‌లు ఆడుకోవటం, పేకాట మొదలగు వాటిలో నిమగ్నమవటం ధర్మం రీత్యా నష్టదాయకమైన పనులు. ఈ రోజుల్లో టీవీ, రేడియోలు ప్రజల కాలాన్ని ఎలా హరించివేస్తున్నాయో, సమయ పాలనకు ఏ విధంగా అంతరాయం కలిగిస్తున్నాయో తెలియనివారు లేరు. ఇటువంటి వృధాపనుల వల్ల పరలోక జీవితం ఎలాగూ నష్టపోతుంది. దాంతోపాటు ప్రాపంచిక జీవితానికి కూడా తీరని నష్టం కలుగుతుంది. కనుక ప్రజలు ఇటువంటి వృధాపనులను మానుకోవటానికి ఈ రోజే కంకణం కట్టుకోవాలి.

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇషా తర్వాత విద్యావిషయక చర్చలు జరుపుకోవటానికి షరీఅత్‌లో అనుమతి ఉందని అంటున్నారు. అది కూడా ఎంతసేపటి వరకు అంటే దానివల్ల ఫజ్ర్ నమాజు మిస్ కాకూడదు. నిద్రపోయి మళ్ళీ ఫజ్ర్ నమాజుకు మేల్కొనగలమనే నమ్మకం ఉన్నప్పుడు మాత్రమే చర్చలు జరపాలి. లేకపోతే నిద్రపోవటం మంచిది.

١٧٤٩ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ صلَّى العِشَاءَ في آخِرِ حَيَاتِهِ، فَلَمَّا سَلَّمَ، قَالَ: «أَرَأَيْتَكُمْ لَيْلَتَكُمْ هٰذِهِ؟ فَإِنَّ عَلى رَأْسِ مِائَةِ سَنَةٍ لا يَبْقَى مِمَّنْ هُوَ عَلى ظَهْرِ الأَرْضِ اليَوْمَ أَحَدٌ» متفقٌ عليه.

1749. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తన జీవితపు చివరి కాలంలో (ఓ రోజు) ఇషా నమాజ్ చేయించారు. సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత ఆయన (సహచరుల్ని ఉద్దేశ్యించి) "ఈ రాత్రి ఏదో తెలుసా మీకు? ఈ రోజు భూమ్మీద బ్రతికున్నవారెవరూ ఈ శతాబ్దం

ముగిసిన తర్వాత మిగిలుండరు'' అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఇల్మ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫజాయిలుస్సహాబా ప్రకరణం)

ముఖ్యాంశాలు

తాను ఇషా నమాజ్ చేయించిన ఆ రాత్రి నుంచి వందేళ్ళ తరువాత అప్పుడు బ్రతికున్నవారెవరూ మిగిలుండరని ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) భవిష్యవాణి చెప్పారు. నిజంగా ఆయన చెప్పినట్లుగానే జరిగింది. ఆయన సహచరులందరూ హి.శ. వందేళ్ళలోపే చనిపోయారు. అందరికంటే చివర్లో చనిపోయిన దైవప్రవక్త సహచరుడు అబుత్తుఫైల్ ఆమిర్ బిన్ వాయిలా (రజి). ఈయన హి.శ. 110వ సంవత్సరంలో మరణించారు. అంటే ఖచ్చితంగా దైవప్రవక్త (సల్లం) చెప్పిన వందేళ్ళకు అన్నమాట! ఈ హదీసు ద్వారా ఇషా నమాజ్ తర్వాత అవసరమైన మాటలు మాట్లాడుకోవచ్చని, విద్యావిషయాలు చర్చించుకోవచ్చని తెలుస్తోంది.

١٧٥٠ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُمُ انْتَظَرُوا النَّبِيَّ ﷺ، فَجَاءَهُمْ قريباً من شَطْرِ اللَّيْلِ فَصَلَّى بِهِم يعْني العِشَاءَ، قَالَ: ثُمَّ خَطَبَنَا فَقَالَ: «أَلا إِنَّ النَّاسَ قَدْ صَلَّوا، ثُمَّ رَقَدُوا، وَإِنَّكُمْ لَنْ تَزالُوا في صلاةٍ مَا انْتَظَرْتُمُ الصَّلاةَ» رواه البخاري.

1750. హజ్రత్ అనస్ (రజి) కథనం: (ఒకరోజు) దైవప్రవక్త సహచరులు ఆయన కోసం ఎదురు చూడసాగారు. దాదాపు అర్ధరాత్రి సమయంలో ఆయన వారిదగ్గరికి వచ్చి వారికి నమాజ్ అంటే ఇషా నమాజ్ చేయించారు. (అనస్ (రజి) ఇలా అంటున్నారు:) ఆ తర్వాత ఆయన మాకు ఉపన్యాసం ఇస్తూ, ''వినండి! కొంతమంది నమాజ్ చేసుకొని పడుకున్నారు. కాని మీరు మాత్రం నిరీక్షిస్తూ ఉన్నంతసేపూ నమాజులోనే ఉన్నారు'' అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని మవాఖీతుస్సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇషా నమాజును అర్ధరాత్రి వరకు ఆలస్యంగా చేయవచ్చు. 2) ఇషా నమాజు సామూహికంగా చేయటం కోసం మేల్కొని ఉండవచ్చు. 3) నమాజ్ కోసం నిరీక్షిస్తూ ఉన్నంతసేపూ నమాజులోనే ఉన్నట్లు భావించటం జరుగుతుంది. దానికనుగుణంగా పుణ్యం కూడా లభిస్తుంది.

335 వ అధ్యాయం

٣٣٥ - بَابُ تَحْرِيمِ امْتِنَاعِ الْمَرْأَةِ مِنْ فِرَاشِ زَوْجِهَا إِذَا دَعَاهَا وَلَمْ يَكُنْ لَهَا عُذْرٌ شَرْعِيٌّ

భర్త తనను పడక మీదకు పిలిచినప్పుడు షరీఅత్ పరమైన కారణమేదీ లేకపోయినప్పటికీ పడకమీదకు వెళ్ళటానికి భార్య నిరాకరించటం నిషిద్ధం

١٧٥١ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا دَعَا الرَّجُلُ امْرَأَتَهُ إِلَى فِرَاشِهِ فَأَبَتْ، فَبَاتَ غَضْبَانَ عَلَيْهَا، لَعَنَتْهَا الْمَلَائِكَةُ حَتَّى تُصْبِحَ» متفقٌ عليه. وفي رواية: حَتَّى «تَرْجِعَ».

1751. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి తన భార్యను పడకమీదకు పిలవగా ఆమె నిరాకరించినందుకు అతను ఆమె మీద అలిగిన స్థితిలో రాత్రిగడిపితే తెల్లవారే వరకూ దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు. (బుఖారీ-ముస్లిం) వేరొక ఉల్లేఖనంలో "ఆమె తిరిగి (భర్త దగ్గరకు) వెళ్ళనంతవరకూ (దైవ దూతలు శపిస్తూ ఉంటారు)" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని బదవుల్ ఖల్ఖ్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పడక మీదకు పిలవటమంటే రాత్రిపూట తోడుగా పడుకోవటం కోసమో లేక సంభోగం కోసమో పిలవటమని భావం. పగలయినా, రాత్రయినా భర్త తన లైంగిక కోర్కెలు తీర్చుకోవటం కోసం పడకమీదకు పిలిస్తే భార్య నిరాకరించరాదు. షరీఅత్ పరమైన కారణ మేదయినా ఉంటే అది వేరే విషయం. ఉదా: రమజాన్ మాసంలో ఉపవాసం ఉన్నప్పుడు, వ్యాధికి లోనై ఉన్నప్పుడు, లేక రుతుస్రావానికి లోనై ఉన్నప్పుడు ఆమె నిజంగా భర్త ముచ్చట తీర్చలేదు. ఈ విధమైన షరీఅత్ పరమైన కారణమేదీ లేకుండా భర్త కోరికను నిరాకరిస్తే మాత్రం ఆమె దైవదూతల శాపానికి అర్హురాలవుతుంది. పురుషుని దృష్టి పరస్త్రీల మీద పడకూడదన్న ఉద్దేశ్యంతోనే భార్యకు ఇంతగా తాకీదు చేయటం జరిగింది. స్త్రీ గనక భర్త కోర్కెను తీర్చకపోతే అతను పెడదారులు తొక్కే ప్రమాదముంది.

336 వ అధ్యాయం

٣٣٦ - بَابُ تَحْرِيمِ صَوْمِ الْمَرْأَةِ تَطَوُّعاً وَزَوْجُهَا حَاضِرٌ إِلاَّ بِإِذْنِهِ

భర్త ఇంట్లో ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా స్త్రీ నఫిల్ ఉపవాసాలు పాటించటం నిషిద్ధం

١٧٥٢ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِلْمَرْأَةِ أَنْ تَصُومَ وَزَوْجُهَا شَاهِدٌ إِلَّا بِإِذْنِهِ، وَلَا تَأْذَنَ فِي بَيْتِهِ إِلَّا بِإِذْنِهِ» متفقٌ عليه:

1752. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: భర్త సమక్షంలో అతని అనుమతి లేకుండా స్త్రీ (నఫిల్) ఉపవాసాలు పాటించరాదు. అలాగే అతని అనుమతి లేకుండా అతని ఇంట్లోకి ఇతరుల్ని అనుమతించరాదు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో ఉపవాసాలంటే నఫిల్ ఉపవాసాలని భావం. అలాగే నఫిల్ నమాజులు, ఖుర్ఆన్ పారాయణం మొదలగునవన్నీ కూడా ఈ హదీసు భావ పరిధి క్రిందికి వస్తాయి. వీటిని భర్త సమక్షంలో అతని అనుమతి లేనిదే పాటించరాదు. భర్తకు ఇష్టంలేని తన బంధువులను సయితం స్త్రీ ఇంట్లోకి అనుమతించరాదు.

337 వ అధ్యాయం

٣٣٧ - بَابُ تَحْرِيمِ رَفْعِ الْمَأْمُومِ رَأْسَهُ مِنَ الرُّكُوعِ أَوِ السُّجُودِ قَبْلَ الإِمَامِ

రుకూలో లేక సజ్దాలో ముఖ్తదీ ఇమామ్ కంటే ముందు తల పైకెత్తటం నిషిద్ధం

١٧٥٣ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «أَمَا يَخْشَى أَحَدُكُمْ إِذَا رَفَعَ رَأْسَهُ قَبْلَ الإِمَامِ أَنْ يَجْعَلَ اللهُ رَأْسَهُ رَأْسَ حِمَارٍ! أَوْ يَجْعَلَ اللهُ صُورَتَهُ صُورَةَ حِمَارٍ» متفقٌ عليه.

1753. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఇమామ్ కంటే ముందు తల పైకెత్తే వాడికి దేవుడు తన తలను గాడిద తలగా మారుస్తాడని లేక తన రూపాన్ని గాడిద రూపంగా మారుస్తాడని భయం వేయదా? (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

338 వ అధ్యాయం

٣٣٨ - بَابُ كَرَاهَةِ وَضْعِ الْيَدِ عَلَى الْخَاصِرَةِ فِي الصَّلَاةِ

నమాజ్ చేసేటప్పుడు జబ్బల మీద చేతులు పెట్టటం అవాంఛనీయం

١٧٥٤ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نُهِيَ عَنِ الخَصْرِ فِي الصَّلَاةِ. متفقٌ عليه.

1754. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) నమాజులో జబ్బలమీద చేతులు పెట్టుకోవటాన్ని వారించారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అమల్ ఫిస్సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

జబ్బలమీద చేతులు పెట్టుకోవటం అహంకారానికి నిదర్శనం. అందుకని నమాజులో జబ్బలమీద చేతులు పెట్టుకోరాదని వారించటం జరిగింది. నమాజులో వీలైనంత ఎక్కువగా అణకువ భావాన్ని ప్రదర్శించాలి. ఒకవేళ ప్రక్కల్లో నొప్పిగా ఉంటే అలాంటప్పుడు జబ్బలమీద చేతులు పెట్టుకోవటంలో తప్పులేదు.

339 వ అధ్యాయం

٣٣٩ - بَابُ كَرَاهَةِ الصَّلاَةِ بِحَضْرَةِ الطَّعَامِ وَنَفْسُهُ تَتُوقُ إِلَيْهِ أَوْ مَعَ مُدَافَعَةِ الأَخْبَثَيْنِ، وَهُمَا الْبَوْلُ وَالْغَائِطُ

బాగా ఆకలిగా ఉండి అన్నం వడ్డించి ఉన్నప్పుడు, మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు నమాజ్ చేయటం అవాంఛనీయం

١٧٥٥ - عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «لَا صَلاَةَ بِحَضْرَةِ طَعَامٍ، وَلا هُوَ يُدَافِعُهُ الأَخْبَثَانِ» رواه مسلم.

1755. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఆయిషా (రజి) తెలియజేశారు: అన్నం వడ్డించి ఉన్నప్పుడు, మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు నమాజు లేదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ లేదంటే ఆ స్థితిలో మనిషి నమాజ్ చేయకూడదని భావం. అయితే ఈ ఆదేశం అన్నం వడ్డించబడి ఉండి బాగా ఆకలితో ఉన్న వారికే వర్తిస్తుంది. ఆ స్థితిలో అన్నం తినకుండా నమాజ్ చేయమంటే వారు పూర్తి ఏకాగ్రతతో ప్రశాంతంగా నమాజ్ చేయలేరు. అదే విధంగా మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు ముందు ఆ అవసరం తీర్చుకొని ఆ తర్వాత నమాజు చేయాలి.

340 వ అధ్యాయం

٣٤٠ ـ بَابُ النَّهْيِ عَنْ رَفْعِ الْبَصَرِ إِلَى السَّمَاءِ فِي الصَّلاَةِ

నమాజ్‌లో దృష్టిపైకెత్తి ఆకాశంవైపు చూడరాదు

١٧٥٦ ـ عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا بَالُ أَقْوَامٍ يَرْفَعُونَ أَبْصَارَهُمْ إِلى السَّمَاءِ في صَلاتِهِمْ!» فَاشْتَدَّ قَوْلُهُ في ذلكَ حَتَّى قَالَ: «لَيَنْتَهُنَّ عَنْ ذلكَ أَوْ لَتُخْطَفَنَّ أَبْصَارُهُمْ!» رواه البخاري.

1756. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఏమయింది వీరికి? వీరు నమాజులో దృష్టిపైకెత్తి, ఆకాశం వైపు చూస్తున్నారు." ఈ మాట ఆయన చాలా కఠినంగా అన్నారు. చివరికి ఆయన, "ప్రజలు ఇలా చేయటం మానుకోవాలి లేదంటే వారి కళ్ళు చెదిరి పోతాయి" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ చేసేటప్పుడు ఆకాశం వైపు చూడటం ఏకాగ్రతకు, వినమ్రతకు విరుద్ధం. కనుక దానిని కఠినంగా వారించటం జరిగింది. నమాజు తప్ప ఇతర వేళల్లో ఉదా: దుఆ చేసేటప్పుడు, యోచన చేసేటప్పుడు ఆకాశం వైపు చూడటంలో తప్పు లేదు. పైగా కొందరు పండితుల అభిప్రాయం ప్రకారం ఇది అభిలషణీయం కూడా.

341 వ అధ్యాయం

٣٤١ ـ بَابُ كَرَاهَةِ الإلْتِفَاتِ فِي الصَّلاَةِ لِغَيْرِ عُذْرٍ

అకారణంగా నమాజ్‌లో దిక్కులు చూడటం అవాంఛనీయం

١٧٥٧ ـ عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: سَأَلْتُ رَسُولَ اللهِ ﷺ عَنِ الالْتِفَاتِ فِي الصَّلاَةِ فَقَالَ: «هُوَ اخْتِلاسٌ يَخْتَلِسُهُ الشَّيْطَانُ مِنْ صَلاَةِ الْعَبْدِ» رَوَاهُ الْبُخَارِي.

1757. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) ను నమాజులో దిక్కులు చూడటం గురించి అడిగాను. దానికాయన సమాధానమిస్తూ, "అదొక దాడి. ఆ విధంగా దాడి చేసి షైతాన్ దాసుని నమాజులోని కొంతభాగాన్ని ఎత్తుకెళ్ళి పోతాడు" అని చెప్పారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దాడి చేయటం, ఎత్తుకెళ్ళటం అంటే మనిషి అప్రమత్తంగా లేనప్పుడు అతని వద్ద నుంచి ఏదయినా వస్తువు లాక్కెళ్ళటం అని అర్థం. మనిషి నమాజ్ సమయంలో ఏకాగ్రత లేకుండా దిక్కులు చూస్తున్నట్లయితే అతను నమాజ్‌లో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు భావం. షైతాన్ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అతని నమాజును ప్రభావరహితంగా మార్చివేయటానికి ప్రయత్నిస్తాడు.

١٧٥٨ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ لِي رَسُولُ اللهِ ﷺ: «إِيَّاكَ وَالالْتِفَاتَ فِي الصَّلاَةِ؛ فَإِنَّ الالْتِفَاتَ فِي

1758. హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఈ విధంగా ఉపదేశించారు: నమాజులో దిక్కులు చూడకుండా జాగ్రత్తపడు. ఎందుకంటే నమాజులో దిక్కులు చూడటం వినాశకరం. ఒకవేళ తప్పదనుకుంటే నఫిల్

الصَّلاةِ هَلَكَةٌ، فَإِنْ كَانَ لا بُدَّ، فَفِي التَّطَوُّعِ لا فِي الْفَرِيضَةِ». رواه التِّرمذي وقال: حديثٌ حسنٌ صَحِيحٌ.

నమాజుల్లో చూడు. ఫర్జ్ నమాజుల్లో మాత్రం వద్దు. (తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్, సహీహ్‌గా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని సలాత్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసుకు సంబంధించి తిర్మిజీగారి బూలాఖ్ ప్రతిలో కేవలం 'హదీసున్ హసనున్' అని మాత్రమే ఉందనీ, దాని పాదవ్యాఖ్యానంలో 'హసనున్ గరీబున్' అని ఉందని షేఖ్ అల్‌బానీ అభిప్రాయపడ్డారు. ఈ హదీసు ఆధారాల్లో బలహీనత ఉంది. అదీగాక దీని పరంపరలో ఒకచోట లింకు తెగింది. ఇది 'జయీఫ్' హదీసు. కనుక తిర్మిజీగారి రెండో మాటే సరైనదని ఆయన అన్నారు. (అల్‌బానీ పరిశోధిత రియాజుస్సాలిహీన్ గ్రంథం)

ఈ హదీసు ఆధారపరంగా ప్రామాణికం కానందున నఫిల్ నమాజుల్లో దిక్కులు చూసే అనుమతి కూడా ఉండదు. మరీ అవసరమనుకుంటే కేవలం ముఖం మాత్రం తిప్పి చూడవచ్చు. రొమ్ము మాత్రం ఖిబ్లాకు అభిముఖంగానే ఉండాలి. రొమ్ము గనుక తిరిగితే నమాజ్ భంగం అయిపోతుంది.

342 వ అధ్యాయం

సమాధులకు అభిముఖంగా నమాజ్ చేయరాదు

١٧٥٩ - عَنْ أَبِي مَرْثَدٍ كَنَّازِ بْنِ الحُصَيْنِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «لا تُصَلُّوا إِلَى القُبُورِ وَلا تَجْلِسُوا عَلَيْهَا» رواه مسلم.

1759. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ మర్సద్ కన్నాజ్ బిన్ హుసైన్ (రజి) తెలియజేశారు: సమాధులకు అభిముఖంగా నమాజ్ చేయకండి. వాటి మీద కూర్చోకండి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) సమాధుల ముందు నిలబడి నమాజ్ చేయటాన్ని ఎందుకు వారించబడిందంటే దానివల్ల బహుదైవారాధకుల్ని అనుకరించినట్లవుతుంది. అదీగాక దైవేతరుల్ని ఆరాధించినట్లవుతుంది. ఇది మనిషిని బహుదైవారాధన వైపుకు లాక్కెళుతుంది.

2) మానవుడు గౌరవప్రదమైన ప్రాణి. దేవుడు సాటి మానవుణ్ణి గౌరవించమని ఆదేశించాడు. సమాధి మీద కూర్చుంటే ఆ సమాధిలో ఉన్న వ్యక్తిని అగౌరవపరచినట్లవుతుంది. అందుకని పై రెండు పనులకు దూరంగా ఉండాలి.

343 వ అధ్యాయం

٣٤٣ - بَابُ تَحْرِيمِ الْمُرُورِ بَيْنَ يَدَيِ الْمُصَلِّي

నమాజ్ చేస్తున్న వ్యక్తి ముందు నుంచి వెళ్ళటం నిషిద్ధం

١٧٦٠ - عَنْ أَبِي الجُهَيْم عَبْدِ اللهِ بْنِ الحَارِثِ بْنِ الصِّمَّةِ الأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَوْ يَعْلَمُ المَارُّ بَيْنَ يَدَيِ المُصَلِّي مَاذا عَلَيْهِ لَكَانَ أَنْ يَقِفَ أَرْبَعِينَ خَيْراً لَهُ مِن أنْ يَمُرَّ بَيْنَ يَدَيْهِ» قَالَ الرَّاوِي: لَا أَدْرِي قَالَ أَرْبَعِينَ يَوْماً، أَوْ أَرْبَعِينَ شَهْراً، أَوْ أَرْبَعِينَ سَنَة، متفقٌ عليه.

1760. హజ్రత్ అబుల్ జుహైమ్ అబ్దుల్లాహ్ బిన్ హారిస్ బిన్ సిమ్మా అన్సారీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నమాజీ ముందు నుండి వెళ్ళేవాడికి అది ఎంత ఘోరమైన పాపమో తెలిస్తే అతను ముందు నుంచి వెళ్ళటం కన్నా - నలభై వరకు - నిలబడి ఉండటం మేలని అనుకుంటాడు.

ఉల్లేఖకుడు ఇలా అంటున్నాడు: ఆయన నలభై రోజులు అన్నారో, నలభై నెలలు అన్నారో, నలభై యేళ్లు అన్నారో నాకు గుర్తు లేదు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని సలాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

నమాజ్ చేసేవాని ముందు నుంచి వెళ్ళటం చాలా పెద్ద పాపమని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కనుక నమాజ్ చేసేవారు కూడా తమ ముందు సుత్రాగాని, స్తంభం లాంటిదిగాని లేకుండా జనం నడిచే దారిలో నమాజ్ చేయకూడదు. దానివల్ల జనానికి ఇబ్బంది కలుగుతుంది. లేదా విషయం తెలియని వారెవరైనా వారి ముందు నుంచి వెళ్లిపోతూ ఉండవచ్చు. సుత్రా లేనప్పుడు నమాజీకు ఎంత ముందు నుంచి వెళ్ళవచ్చు అన్న ప్రశ్నకు మూడు మీటర్లు లేక మూడు పంక్తుల యెడం వదలి వెళ్ళవచ్చని అంచనావేయటం జరిగింది. అయితే జాగ్రత్త కోసం నాలుగైదు పంక్తుల ముందు నుంచి వెళ్ళటం మంచిది.

344 వ అధ్యాయం

٣٤٤ ـ بَابُ كَرَاهَةِ شُرُوعِ الْمَأْمُومِ فِي نَافِلَةٍ بَعْدَ شُرُوعِ الْمُؤَذِّنِ فِي إِقَامَةِ الصَّلاَةِ سَوَاءٌ كَانَتِ النَّافِلَةُ سُنَّةَ تِلْكَ الصَّلاَةِ أَوْ غَيْرَهَا

ముఅజ్జిన్ ఇఖామత్ మొదలుపెట్టిన తర్వాత ముఖ్తదీలు నఫిల్ నమాజులు చేయటం అవాంఛనీయం. అది అప్పటి సున్నత్ నమాజ్ అయినా లేక మరే నఫిల్ నమాజ్ అయినాసరే

١٧٦١ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِذا أُقِيمَتِ الصَّلاةُ، فَلا صَلاةَ إِلَّا المَكْتُوبَةَ» رواه مسلم.

1761. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నమాజ్ కోసం ఇఖామత్ చెప్పబడిన తర్వాత ఫర్జ్ నమాజ్ తప్ప మరే నమాజూ లేదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని సలాతుల్ ముసాఫిరీన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఫర్జ్ నమాజ్ కోసం ఇఖామత్ చెప్పిన తర్వాత ఇతర సున్నత్, నఫిల్ నమాజులు చేయరాదు. ఒకవేళ ఎవరయినా ఆ సమయంలో నమాజ్ చేస్తున్నట్లయితే దాన్ని వదలి పెట్టి ఫర్జ్ నమాజులో చేరిపోవాలి. సామూహిక ఫర్జ్ నమాజు మొదలైన తర్వాత సున్నత్, నఫిల్ నమాజులు చేస్తూ ఉండటం ఈ హదీసుకు విరుద్ధం. సాధారణంగా హనఫీ మస్జిదుల్లో ఫజ్ర్ నమాజు సందర్భంగా సున్నత్ నమాజులు చేస్తూ ఉంటారు. హనఫీలు మొదటి రకాత్ కోల్పోయే ప్రమాదం లేకపోతే ఫర్జ్ నమాజ్ మొదలయిన తర్వాత కూడా సున్నత్ నమాజులు చేసుకోవచ్చని చెప్పి ఇందులో సౌకర్యం కల్పించుకున్నారు. మొదటగా ఈ అభిప్రాయమే హదీసుకు విరుద్ధం.

345 వ అధ్యాయం

٣٤٥ ـ بَابُ كَرَاهَةِ تَخْصِيصِ يَوْمِ الْجُمُعَةِ بِصِيَامٍ أَوْ لَيْلَتِهِ بِصَلاَةٍ مِنْ بَيْنِ اللَّيَالِي

జుమా నాటి పగలుని ఉపవాసాల కోసం, రాత్రిని నమాజుల కోసం ప్రత్యేకించుకోవటం అవాంఛనీయం

١٧٦٢ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا تَخُصُّوا لَيْلَةَ الجُمُعَةِ بِقِيَامٍ مِنْ بَيْنِ اللَّيَالِي، وَلا تَخُصُّوا يَوْمَ الجُمُعَةِ بِصِيَامٍ مِنْ بَيْنِ الأَيَّامِ إِلَّا أَنْ يَكُونَ فِي صَوْمٍ يَصُومُهُ أَحَدُكُمْ» رواه مسلم.

1762. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు ఇతర రాత్రులకు భిన్నంగా జుమానాటి రాత్రిని (నఫిల్) నమాజుల కోసం ప్రత్యేకించుకోకండి. అలాగే ఇతర పగళ్ళకు భిన్నంగా జుమానాటి పగలును ఉపవాసం కోసం ప్రత్యేకించుకోకండి. ఒకవేళ మీలో ఎవరికయినా తన ఆనవాయితీ ప్రకారం ఆ రోజు ఉపవాసం ఉండవలసి వస్తే అది వేరే విషయం. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని సియామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి తన ఆనవాయితీ ప్రకారం రోజు విడిచిపెట్టి రోజు ఉపవాసముంటున్నప్పుడు మధ్యలో జుమా రోజు వస్తే లేక ఆషూరా లేక అరఫా దినాలు జుమా రోజు వస్తే లేక పున్నమి దినాల్లో జుమారోజు వస్తే లేక మొక్కుబడి ఉపవాసాలు పాటిస్తున్నప్పుడు మధ్యలో ఏదయినా రోజు జుమా రోజయితే- ఆ రోజు ఉపవాసం పాటించటంలో ఎలాంటి తప్పులేదు. అయితే ప్రత్యేకంగా జుమా రోజునే ఉపవాసం పాటిస్తూ ఉండటం మాత్రం అవాంఛనీయం.

١٧٦٣ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ «لا يَصُومَنَّ أَحَدُكُمْ يَوْمَ الجُمُعَةِ إِلَّا يَوْماً قَبْلَهُ أَوْ بَعْدَهُ» متفقٌ عليه.

1763. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) గారే తెలియజేశారు: మీలో ఎవరూ కూడా ప్రత్యేకించి శుక్రవారం రోజు ఉపవాసం పాటించరాదు. ఒకరోజు అటోఇటో

కలుపుకొని పాటించాలి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సౌమ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సియామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో శుక్రవారం రోజు ఉపవాసం ఉండే పద్ధతి వివరించబడింది. శుక్రవారంతోపాటు గురు శనివారాల్లో ఏదో ఒకరోజుని కలుపుకొని రెండు రోజులు ఉపవాసం పాటించాలని చెప్పబడింది.

١٧٦٤ ـ وَعَنْ مُحَمَّدِ بْنِ عَبَّادٍ قَالَ: سَأَلْتُ جَابِراً رَضِيَ اللهُ عَنْهُ: أَنَهَى النَّبِيُّ ﷺ عَنْ صَوْمِ الجُمُعَةِ؟ قَالَ: نَعَمْ. متفقٌ عليه.

1764. హజ్రత్ ముహమ్మద్ బిన్ అబ్బాద్ కథనం: నేను జాబిర్ గారిని "దైవప్రవక్త (సల్లం) శుక్రవారం రోజు ఉపవాసం ఉండవద్దని వారించారా?" అని అడిగాను. అందుకాయన 'అవును ' అని సమాధానమిచ్చారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సౌమ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సియామ్ ప్రకరణం)

١٧٦٥ ـ وَعَنْ أُمِّ المُؤْمِنِينَ جُوَيْرِيَةَ بِنْتِ الحَارِثِ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ دَخَلَ عَلَيْهَا يَوْمَ الجُمُعَةِ وَهِيَ صَائِمَةٌ، فَقَالَ: «أَصُمْتِ أَمْسِ؟» قَالَتْ: لا، قَالَ: «تُرِيدِينَ أَنْ تَصُومِي غَداً؟» قَالَتْ: لا، قَالَ: «فَأَفْطِرِي» رَوَاهُ البُخاري.

1765. విశ్వాసుల మాతృమూర్తి జువైరియా బిన్తె హారిస్ (రజి.అన్హా) కథనం ప్రకారం తను ఒక శుక్రవారం ఉపవాసం ఉన్నప్పుడు దైవప్రవక్త (సల్లం) ఆమె వద్దకు వచ్చారు. అప్పుడాయన ఆమెను, "నిన్న నువ్వు ఉపవాసం ఉన్నావా?" అని అడిగారు. ఆమె లేదని చెప్పారు. ఆయన మళ్ళీ "మరి రేపయినా ఉపవాసం ఉండాలనుకుంటున్నావా?" అని అడిగారు. ఆమె లేదని చెప్పారు. అప్పుడాయన, "మరయితే ఉపవాసం విరమించుకో" అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని సౌమ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కేవలం శుక్రవారం రోజు ఉపవాసం పాటించటం కన్నా పాటించకుండా ఉండటమే మేలని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

346 వ అధ్యాయం

٣٤٦ ـ بَابُ تَحْرِيمِ الْوِصَالِ فِي الصَّوْمِ وَهُوَ أَن يَصُومَ يَوْمَيْنِ أَوْ أَكْثَرَ، وَلاَ يَأْكُلَ وَلاَ يَشْرَبَ بَيْنَهُمَا

విసాల్ ఉపవాసం పాటించటం నిషిద్ధం. విసాల్ ఉపవాసమంటే రెండు లేక అంతకంటే ఎక్కువ రోజులు నిర్విరామంగా ఏమీ తినకుండా త్రాగకుండా ఉపవాసం ఉండటం

١٧٦٦ ـ عَنْ أَبِي هُرَيْرَةَ وَعَائِشَةَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ نَهَى عَنِ الْوِصَالِ. متفقٌ عليه.

1766. హజ్రత్ అబూహురైరా మరియు ఆయిషా (రజి.అన్హా)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) విసాల్ ఉపవాసం పాటించవద్దని వారించారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సౌమ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సియామ్ ప్రకరణం)

١٧٦٧ ـ وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الْوِصَالِ. قَالُوا: إِنَّكَ تُوَاصِلُ؟ قَالَ: «إِنِّي لَسْتُ مِثْلَكُمْ، إِنِّي أُطْعَمُ وَأُسْقَى» متفقٌ عليه، وهذا لَفْظُ الْبُخَارِي.

1767. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) విసాల్ ఉపవాసాలు పాటించవద్దని వారించారు. అప్పుడు సహచరులు "మరి తమరు విసాల్ ఉపవాసాలు పాటిస్తారు కదా!" అని సందేహపడ్డారు. అందుకాయన, "నేను మీలాంటివాణ్ణి కాను. నాకు (దైవం తరపు నుండి) తినిపించటం త్రాపించటం జరుగుతుంది" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సౌమ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సియామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) కొన్ని ధార్మిక విషయాల్లో దైవప్రవక్త (సఅసం)కు కొన్ని ప్రత్యేక ఆదేశాలు ఇవ్వబడ్డాయి. వాటిని ఆయన తప్పనిసరిగా పాటించవలసి ఉండేది. అయితే ఆయన అనుచర సమాజం (ఉమ్మత్) కోసం మాత్రం అవి తప్పనిసరి (వాజిబ్) కావు. వీటిని 'ఆయనగారి ప్రత్యేకతలు'గా కూడా పేర్కొనటం జరుగుతుంది. దైవప్రవక్త (స)కు మాత్రమే పరిమితమైన ఇటువంటి ప్రత్యేకతలను ఇతరులు అనుసరించటానికి షరీఅత్‌లో అనుమతి లేదు. పైగా అలా చేయటం పాపంగా పరిగణించబడుతుంది. విసాల్ ఉపవాసాలు కూడా అటువంటి ప్రత్యేకతల్లోనివే. అసలు ఏమీ తినకుండా త్రాగకుండా నిరంతరంగా ప్రతిరోజూ ఉపవాసం పాటిస్తూ పోవటాన్ని విసాల్ అంటారు. అల్లాహ్ దైవప్రవక్త (సల్లం)కు ఓర్పు సహనాలకు సంబంధించి ప్రత్యేక శక్తిసామర్థ్యాలను ప్రసాదించాడు. వాటి మూలంగా ఆయన విసాల్ ఉపవాసాలు పాటించటానికి అనుమతి కలిగివుండేవారు. దీనికి భిన్నంగా సామాన్య మానవుల్లో వేరెవ్వరికీ అటువంటి శక్తిలేదు. కనుక ఇతరులు ఆ విధంగా నిరంతరాయ ఉపవాసాలు పాటించటానికి షరీఅత్ అనుమతించదు.

2) "నేను మీలాంటి వాణ్ణి కాను" అంటే అర్థం నాకు ఇవ్వబడిన ప్రత్యేకశక్తి మీకు ఇవ్వబడలేదు అని. అంతేగాని 'అసలు నేను మీలాంటి మానవుణ్ణే కాదు' అన్న అర్థం ఎంతమాత్రం కాదు. ఆ అర్థమే గనక తీసుకుంటే, ఆ భావం ఖుర్‌ఆన్‌లోని 'ఇన్నమా అన బషరుమ్ మిస్‌లుకుమ్' (నేనూ మీలాంటి మానవుణ్ణే) అన్న వాక్యానికి విరుద్ధం అవుతుంది.

347 వ అధ్యాయం

٣٤٧ ـ بَابُ تَحْرِيمِ الْجُلُوسِ عَلَى قَبْرٍ

సమాధి మీద కూర్చోరాదు

١٧٦٨ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَأَنْ يَجْلِسَ أَحَدُكُمْ عَلَى جَمْرَةٍ، فَتُحْرِقَ ثِيَابَهُ، فَتَخْلُصَ إِلَى جِلْدِهِ خَيْرٌ لَهُ مِنْ أَنْ يَجْلِسَ عَلَى قَبْرٍ» رواه مسلم.

1768. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "మీలో ఎవరైనా నిప్పు మీద కూర్చుంటే దాని వల్ల అతని బట్టలు కాలిపోతాయి, ఆ నిప్పు ప్రభావం అతని చర్మం వరకు పోతుంది. కాని సమాధి మీద కూర్చోవటంతో పోల్చుకుంటే అదెంతో నయం." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

348 వ అధ్యాయం

٣٤٨ - بَابُ النَّهْيِ عَنْ تَجْصِيصِ الْقُبُورِ وَالْبِنَاءِ عَلَيْهَا

సమాధుల్ని పక్కాగా కట్టి వాటిమీద (గుమ్మటాల మాదిరిగా) కట్టడాలు నిర్మించటం తగదు

١٧٦٩ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُجَصَّصَ الْقَبْرُ، وَأَنْ يُقْعَدَ عَلَيْهِ، وَأَنْ يُبْنَى عَلَيْهِ.
رواه مسلم.

1769. హాజ్రత్ జాబిర్ (రజి) కథనం: సమాధిని పక్కాగా కట్టించటాన్ని, దాని మీద కూర్చోవటాన్ని, దాని మీద కట్టడం నిర్మించటాన్ని దైవప్రవక్త (స) వారించారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

సమాధిని పక్కాగా నిర్మించటం ఒక వృధా ప్రయాస మాత్రమే. దానివల్ల మరణించిన వారికి ఎలాంటి ప్రయోజనం దక్కదు. అదీగాక సమాధిని ఆ విధంగా గౌరవించటం, ఆరాధించడం మనిషిని షిర్క్ వైపుకు గొనిపోతుంది. సమాధుల మీద గుంబద్‌లు, గోపురాలు నిర్మించటం కూడా అలాంటిదే. పోతే సమాధుల మీద కూర్చోవటం వాటిలో ఉండే మనుషుల గౌరవానికి విరుద్ధం. కనుక పై మూడు పనులు చేయరాదని ఈ హదీసులో బోధించటం జరిగింది.

349 వ అధ్యాయం

٣٤٩ ـ بَابُ تَغْلِيظِ تَحْرِيمِ إِبَاقِ الْعَبْدِ مِنْ سَيِّدِهِ

బానిస తన యజమాని దగ్గరి నుంచి పారిపోవటం చాలా తీవ్రమైన విషయం

١٧٧٠ ـ عَنْ جَرِيرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَيُّمَا عَبْدٍ أَبَقَ، فَقَدْ بَرِئَتْ مِنْهُ الذِّمَّةُ». رواه مسلم.

1770. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తన యజమాని దగ్గరినుంచి పారిపోయిన బానిస, ఇస్లాం ప్రమాణ పరిధి నుండి వైదొలగినట్లే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

١٧٧١ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ: «إِذَا أَبَقَ الْعَبْدُ، لَمْ تُقْبَلْ لَهُ صَلَاةٌ» رواه مسلم. وفي رِوَايَةٍ: «فَقَدْ كَفَرَ».

1771. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పారిపోయిన బానిస నమాజు ఆమోదించబడదు.

వేరొక ఉల్లేఖనంలో "అతను అవిశ్వాసానికి (కుఫ్ర్‌కు) పాల్పడినట్లే" అని ఉంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

350 వ అధ్యాయం

٣٥٠ - بَابُ تَحْرِيمِ الشَّفَاعَةِ فِي الْحُدُودِ

దేవుడు నిర్ణయించిన శిక్షల విషయంలో సిఫారసు చేయటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالى : ﴿ ٱلزَّانِيَةُ وَٱلزَّانِي فَٱجْلِدُوا۟ كُلَّ وَٰحِدٍ مِّنْهُمَا مِاْئَةَ جَلْدَةٍ ۖ وَلَا تَأْخُذْكُم بِهِمَا رَأْفَةٌ فِى دِينِ ٱللَّهِ إِن كُنتُمْ تُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ ﴾ [النور : ٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"వ్యభిచారిణి, వ్యభిచారి - ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికీ నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి. మీరు అల్లాహ్‌పై, అంతిమ దినంపై విశ్వాసం ఉన్నవారే అయితే, వారి మీద కనికరం చూపే తలంపు అల్లాహ్ ప్రసాదించిన ధర్మ (నిర్వహణ) విషయంలో మిమ్మల్ని అడ్డుకోరాదు."
(అన్‌నూర్:2)

ముఖ్యాంశాలు

1) పై ఆయతులో పేర్కొనబడిన శిక్ష అవివాహిత స్త్రీ పురుషులకు ఉద్దేశింపబడినది. ఎందుకంటే వివాహిత స్త్రీ పురుషులు వ్యభిచారం చేస్తే దానికి శిక్ష వేరుగా ఉంది. వారికి 'రజ్మ్' (శిలా) శిక్ష విధించబడుతుంది. వివాహిత వ్యభిచారులకు, అవివాహిత వ్యభిచారులకు విధించబడే శిక్షల్లో వ్యత్యాసం ఉందన్న విషయంపై దైవప్రవక్త సహచరులు, ముస్లిం సమాజ పండితులు, ధర్మవేత్తలందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది.

2) శిక్షల్ని అమలు జరిపేటప్పుడు ఎటువంటి కనికరాన్ని ప్రదర్శించకూడదు. నేరం రుజువైన తర్వాత నేరగాళ్ళకు అల్లాహ్ విధించిన శిక్షను అమలు జరపటంలో కనికరం చూపటం విశ్వాస విరుద్ధమైన చర్యగా భావించబడుతుంది. నేరగాళ్ళపై కనికరం చూపటమే విశ్వాస విరుద్ధమైన చర్య అయినప్పుడు అసలు ఇస్లామీయ శిక్షల్నే పాశవిక శిక్షలుగా ఖరారు చేసేవారి హృదయాల్లో అల్లాహ్ పట్ల, ఆయన ధర్మం పట్ల విశ్వాసం (ఈమాన్) లేశ మయినా ఉంటుందా?! మొత్తానికి తెలిసేదేమిటంటే ఈమాన్ (విశ్వాసం) అనేది ధర్మంపై నిలకడను ప్రదర్శించాలని, ఇస్లామీయ విధుల నిర్వహణలో చాలా ఖచ్చితంగా ఉండాలని ప్రబోధిస్తోంది.

١٧٧٢ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ قُرَيْشاً أَهَمَّهُمْ شَأْنُ المَرْأَةِ المَخْزُومِيَّةِ الَّتِي سَرَقَتْ فَقَالُوا: مَنْ يُكَلِّمُ فِيهَا رَسُولَ اللهِ ﷺ؟ فَقَالُوا: وَمَنْ يَجْتَرِىءُ عَلَيْهِ إِلَّا أُسَامَةُ بْنُ زَيْدٍ، حِبُّ رَسُولِ اللهِ ﷺ، فَكَلَّمَهُ أُسَامَةُ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَتَشْفَعُ فِي حَدٍّ مِنْ حُدُودِ اللهِ تَعَالى؟» ثُمَّ قَامَ فَاخْتَطَبَ، ثُمَّ قَالَ: «إِنَّمَا أَهْلَكَ الَّذِينَ قَبْلَكُمْ أَنَّهُمْ كَانُوا إِذَا سَرَقَ فِيهِمُ الشَّرِيفُ تَرَكُوهُ، وَإِذا سَرَقَ فِيهِمُ الضَّعِيفُ، أَقَامُوا عَلَيْهِ الحَدَّ، وَايْمُ اللهِ لَوْ أَنَّ فَاطِمَةَ بِنْتَ مُحَمَّدٍ سَرَقَتْ

1772. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: ఓసారి మఖ్‌జూమ్ కుటుంబానికి చెందిన ఒక స్త్రీ దొంగతనం చేసింది. (ఆమెకు హస్తఖండన శిక్ష విధించబడుతుంది అనటంతో) ఖురైషులు ఆందోళన చెందారు.

అప్పుడు వారు పరస్పరం సంప్రతించుకొని, "ఈ విషయం గురించి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడగలవారెవరు?" అని అన్నారు. వారిలో కొందరు "ఉసామా బిన్ జైద్ తప్ప మరెవరూ ఈ విషయం గురించి దైవప్రవక్త(సల్లం)తో మాట్లాడలేరు, ఆయన దైవప్రవక్తకు ప్రియతములు" అని చెప్పారు. (చివరికి వారంతా ఉసామాను దైవప్రవక్త దగ్గర సిఫారసు చేయటం కోసం ఒప్పించారు.) అలాగే ఉసామా వెళ్ళి దైవప్రవక్త (సల్లం)తో ఈ విషయం గురించి మాట్లాడారు. అందుకు దైవప్రవక్త (సల్లం) ఉసామాను మందలిస్తూ, "ఏమిటీ నువ్వు దేవుడు నిర్ణయించిన శిక్షలలో ఒకదాని గురించి సిఫారసు చేయటానికి వచ్చావా?" అని అన్నారు.

ఆ తర్వాత లేచి ప్రజల ముందు ఉపన్యసిస్తూ, "మీకు పూర్వం గతించిన జాతులను ఈ విషయమే నాశనం చేసింది. వారు తమలో పలుకుబడిగల వ్యక్తి ఎవరైనా దొంగతనం చేస్తే అతడ్ని శిక్షించకుండా వదలిపెట్టేవారు. అదే బలహీనుడెవడైనా దొంగతనం

لَقَطَعْتُ يَدَهَا». متفقٌ عليه. وفي رِوَايَة: فَتَلَوَّنَ وَجْهُ رسولِ اللهِ ﷺ فَقَالَ: «أَتَشْفَعُ فِي حَدٍّ مِنْ حُدودِ اللهِ!؟» قَالَ أُسَامَةُ: اسْتَغْفِرْ لِي يَا رَسُولَ اللهِ! قَالَ: ثُمَّ أَمَرَ المَرْأَةَ، فَقُطِعَتْ يَدُهَا.

చేస్తే అతడ్ని శిక్షించేవారు. దైవంసాక్షి! ముహమ్మద్ కూతురు ఫాతిమా అయినా సరే దొంగతనం చేస్తే నేనామె చేతిని కూడా నరికితీరుతాను" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనం ప్రకారం (ఉసామా (రజి) దాని గురించి మాట్లాడగానే) ఆయన మొహం రంగు మారిపోయింది. "నువ్వు దేవుని శిక్షలలో ఒకదాని గురించి సిఫారసు చేస్తున్నావా?" అని ఆయన మందలించారు. దానికి ఉసామా (రజి) "దైవప్రవక్తా! నా క్షమాపణ కోసం ప్రార్థించండి" అని కోరారు. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) ఆజ్ఞ మేరకు ఆ స్త్రీ చేతిని నరికి వేయటం జరిగింది.

(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శిక్షల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇస్లామీయ చట్టం విధించే శిక్షలు విశ్వప్రభువైన అల్లాహ్ చేత నిర్ణయించబడినవి. కనుక ఒకరి సిఫారసు మీద వాటిని మాఫీ చేయటానికి, లేదా కనీసం వాటిలో హెచ్చుతగ్గులు చేయటానికి కూడా మానవుల్లో ఎవరికీ అధికారం లేదు. ఆఖరికి ఇస్లామీయ రాజ్యపాలకుడైన ఖలీఫాకు సైతం ఈ విషయంలో ఎటువంటి సిఫారసు అధికారం లేదు. 2) అలాగే శిక్షల అమలు విషయంలో పేద ధనిక, ఉచ్ఛ నీచ, కులీన-కులహీన, స్త్రీ పురుష అన్న భేదభావం మచ్చుకైనా ఉండరాదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే. నేరం చేసినవాడు ఎంత గొప్పవాడైనా సరే శిక్షను అమలు జరిపే విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు, క్షమాభిక్షలు ఉండవు. 3) గత సమాజాల సంఘటనలను తెలుసుకొని గుణపాఠం నేర్చుకోవాలి. వారి వినాశానికి కారణమైన విషయాలకు దూరంగా ఉండాలి. 4) ఈ హదీసు ద్వారా హజ్రత్ ఉసామా (రజి)గారి ఔన్నత్యం, దైవప్రవక్త (స)తో ఆయనకు గల సాన్నిహిత్యం బోధపడుతున్నాయి. అయితే అటువంటి ఔన్నత్యం, దైవప్రవక్త ఆస్థానంలో చనువు కూడా శిక్ష విషయంలో ఆయన చేసిన సిఫారసు అమోదించబడేలా చేయలేక పోయాయన్న విషయం గమనార్హం.

351 వ అధ్యాయం

٣٥١ - بَابُ النَّهْيِ عَنِ التَّغَوُّطِ فِي طَرِيقِ النَّاسِ وَظِلِّهِمْ وَمَوَارِدِ الْمَاءِ وَنَحْوِهَا

ప్రజలు నడిచే దారుల్లో, నీడ ఉండే చోట, నీళ్ళు తీసుకుపోయే చోట్లలో, ఇతర ప్రాంతాలలో మలమూత్ర విసర్జన చేయరాదు

قالَ اللهُ تَعَالى: ﴿ وَٱلَّذِينَ يُؤْذُونَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ بِغَيْرِ مَا ٱكْتَسَبُوا۟ فَقَدِ ٱحْتَمَلُوا۟ بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు, ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని, తమ తలపై మోపుకున్నట్లే."

(అహ్‌జాబ్:58)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన చోట్ల మలమూత్ర విసర్జన చేస్తే ఎవరికైనా బాధకలుగుతుంది. విశ్వాసులకు బాధ కలిగించటం మహాపాపం. అందుకని దానికి దూరంగా ఉండటం మంచిది. వేసవికాలంలో నీడకు ఎంత ప్రాముఖ్యముంటుందో, చలికాలంలో ఎండకు కూడా అంత ప్రాముఖ్యం ఉంటుంది. కనుక కాలాన్ని బట్టి కూడా ఈ చోట్లను దుర్వినియోగపరచటం పాపానికి కారణభూతమవుతుంది.

١٧٧٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «اتَّقُوا اللَّاعِنَيْنِ»

1773. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) శాపానికి కారణమయ్యే రెండు విషయాలకు దూరంగా ఉండమని ప్రబోధించారు. అది విని సహచరులు, 'శాపానికి కారణమయ్యే ఆ రెండు విషయాలు

قَالُوا وَمَا اللَّاعِنَانِ ؟ قَالَ: «الَّذِي يَتَخَلَّى فِي طَرِيقِ النَّاسِ أَوْ فِي ظِلِّهِمْ» رواه مسلم.

ఏవి?' అని అడిగారు. అందుకాయన, 'ప్రజలు నడిచేదారిలో లేక వారు (కూర్చునే) నీడ చోట్లలో మలమూత్ర విసర్జన చేయటం' అని చెప్పారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని తహారత్ ప్రకరణం)

352 వ అధ్యాయం

٣٥٢ - بَابُ النَّهْيِ عَنِ الْبَوْلِ وَنَحْوِهِ فِي الْمَاءِ الرَّاكِدِ

నిలిచి ఉన్న నీటిలో మూత్ర విసర్జన మొదలగు పనులు చేయరాదు

١٧٧٤ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهَى أَنْ يُبَالَ فِي الْمَاءِ الرَّاكِدِ. رواه مسلم.

1774. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నిలిచి ఉన్న నీటిలో మూత్రం పోయటాన్ని వారించారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని తహారత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

చెరువులు, కుంటలు, బావులు మొదలగువాటి నీరు నిలకడగా ఉంటుంది. నదులు, కాలువల మాదిరిగా ఈ నీటిలో ప్రవాహం ఉండదు. కనుక నిలకడగా ఉన్న నీటిలో మల మూత్ర విసర్జన చేయటం వల్ల ఆ నీరు కలుషితమయిపోవటమే గాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో విపరీతమైన దుర్గంధం కూడా వ్యాపిస్తుంది. దానివల్ల పరిసర ప్రాంతాల ప్రజలు నానా ఇబ్బందులు పడతారు. ఇస్లాం ధర్మం ఇటువంటి చిన్నచిన్న విషయాలను సయితం ఇంత స్పష్టంగా, ఇంత గట్టిగా తాకీదు చేసి పేర్కొంటున్నదంటే దాని వెనుకగల ఉద్దేశాన్ని గ్రహించటం పెద్ద కష్టమేమీ కాదు. సామాజిక జీవనంలో వ్యక్తి చేసే ఓ చిన్న తప్పు కూడా ఆ సమాజంలో జీవిస్తున్న వారందరికీ ఎన్నో తిప్పలు తెచ్చి పెట్టవచ్చు. అందుకని సహజీవన ధర్మాల పరిరక్షణ కోసం ఇస్లాం ధర్మం అడుగడుగునా ఇటువంటి నీతి సూత్రాలెన్నింటినో ప్రబోధిస్తూ ఉంటుంది. ఇస్లాం ధర్మ సమగ్రతకు ఇది ఓ మచ్చుతునక మాత్రమే!

353 వ అధ్యాయం

٣٥٣ - بَابُ كَرَاهَةِ تَفْضِيلِ الْوَالِدِ بَعْضَ أَوْلاَدِهِ عَلَى بَعْضٍ فِي الْهِبَةِ

తండ్రి తన పిల్లలకు కానుకలు ఇవ్వటంలో ఒకరి మీద మరొకరికి ప్రాధాన్యత నివ్వటం అయిష్టకరం

١٧٧٥ - عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ أَبَاهُ أَتَى بِهِ رَسُولَ اللهِ ﷺ فَقَالَ: إِنِّي نَحَلْتُ ابْنِي هذا غُلاماً كَانَ لِي، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَكُلَّ وَلَدِكَ نَحَلْتَهُ مِثْلَ هذا؟» فَقَالَ: لا، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «فَارْجِعْهُ». وفي رِوَايَةٍ: فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَفَعَلْتَ هٰذا بِوَلَدِكَ كُلِّهِمْ؟» قَالَ: لا، قَالَ: «اتَّقُوا اللهَ وَاعْدِلُوا فِي أَوْلاَدِكُمْ» فَرَجَعَ أَبِي، فَرَدَّ تِلْكَ الصَّدَقَةَ. وفي رِوَايَةٍ: فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «يَا بَشِيرُ! أَلَكَ وَلَدٌ سِوَى هذا» قَالَ: نَعَمْ، قَالَ: «أَكُلَّهُمْ وَهَبْتَ لَهُ مِثْلَ هٰذا؟» قَالَ: لا، قَالَ: «فَلا تُشْهِدْنِي إِذاً فَإِنِّي لا أَشْهَدُ عَلى جَوْرٍ». وَفي رِوَايَةٍ «لا تُشْهِدْنِي عَلى جَوْرٍ». وفي روايةٍ:

1775. హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ (రజి) కథనం: మా నాన్నగారు నన్ను దైవ ప్రవక్త (సల్లం) దగ్గరికి తీసుకెళ్ళి, "నేను నా ఈ కుమారునికి నా బానిస నొకణ్ణి కానుకగా ఇస్తున్నాను" అని అన్నారు. అది విని దైవప్రవక్త (సల్లం), "నీవు నీ పిల్లలందరికీ ఇలాంటి కానుక ఇచ్చావా?" అని అడిగారు. "లేదు" అని అన్నారు మా నాన్న. అప్పుడు దైవప్రవక్త (సల్లం), "మరయితే నీవు ఈ కానుకను కూడా వాపసు తీసుకో" అని చెప్పారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవ ప్రవక్త (సల్లం) (మా నాన్నని) "నీవు నీ పిల్లలందరిపట్ల ఇలాగే వ్యవహరించావా?" అని అడిగారు. 'లేదు' అని చెప్పారు మా నాన్న. అందుకు దైవ ప్రవక్త (సల్లం) "దేవునికి భయపడండి. మీ పిల్లలందరి పట్ల సమానంగా ప్రవర్తించండి" అని ఆదేశించారు. ఆ తర్వాత మా నాన్నగారు తిరిగొచ్చి

«أَشْهِدْ عَلى هذا غَيْرِي» ثُمَّ قَالَ: «أَيَسُرُّكَ أَنْ يَكُونُوا إِلَيْكَ فِي الْبِرِّ سَوَاءً؟» قَالَ: بَلى، قَالَ: «فَلا إِذاً» متفقٌ عليه.

నాకిచ్చిన కానుకను తిరిగి తీసుకున్నారు.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) (మా నాన్నని), "ఇంకా నీకెవరైనా పిల్లలు ఉన్నారా?" అని అడిగారు. 'అవును' అని చెప్పారు మా నాన్న. "వాళ్ళందరికీ నువ్వు ఇలాంటి కానుకలు ఇచ్చావా?" అని అడిగారు. 'లేదు' అని చెప్పారు మా నాన్న. అది విని దైవప్రవక్త (సల్లం), "మరయితే ఇందుకు నన్ను సాక్షిగా ఉంచకు. ఎందుకంటే నేను అన్యాయానికి సాక్షిగా ఉండను" అని అన్నారు.

మరొక ఉల్లేఖనంలో "నువ్వు నన్ను అన్యాయానికి సాక్షిగా నిలబెట్టకు" అని ఉంది.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నువ్వు నన్ను గాకుండా ఇంకెవరినైనా ఇందుకు సాక్షిగా పెట్టుకో. తర్వాత అడిగారు, "నీ పిల్లలందరూ నీ పట్ల మంచిగా ప్రవర్తించాలని నువ్వు కోరుకోవటం లేదా?" అని. అందుకు మా నాన్న, "ఎందుకు కోరుకోను?" అన్నారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) "మరయితే ఈ పని చేయకు" అని ఉపదేశించారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని హిబా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని హిబాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా మనకు కొన్ని విషయాలు బోధపడుతున్నాయి.

1) ఏదైనా పనికి సంబంధించి సరైన జ్ఞానం లేకపోతే పండితులను, ధర్మవేత్తలను, నిపుణులను సంప్రతించాలి. 2) తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో వారి మధ్య న్యాయాన్ని, సమానత్వాన్ని పాటించాలి. ఒకరికి ఇంకొకరి మీద ప్రాధాన్యతను ఇవ్వరాదు. 3) ఈ హదీసు ఆధారంగా ఇస్లామీయ పండితులు ఏమంటారంటే ఏ వ్యక్తి అయినా తన జీవితంలో తన ఆస్తిపాస్తులను పిల్లలకు పంచిపెట్టదలిస్తే అతను కొడుకులు, కూతుళ్ళ మధ్య భేదభావం పాటించకుండా తను ఇవ్వదలచుకున్న ఆస్తిని అందరికీ సరిసమానంగా పంచాలి.

354 వ అధ్యాయం

٣٥٤ ـ بَابُ تَحرِيمِ إِحْدَادِ الْمَرْأَةِ عَلَى مَيِّتٍ فَوْقَ ثَلاَثَةِ أَيَّامٍ إِلاَّ عَلَى زَوْجِهَا أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشَرَةَ أَيَّامٍ

మృతుని గురించి మూడు రోజులకు మించి సంతాపం ప్రకటించరాదు. అయితే స్త్రీ తన భర్త మరణం మీద సంతాపం ప్రకటించవలసిన గడువు నాలుగు నెలల పదిరోజులు

١٧٧٦ ـ عَنْ زَيْنَبَ بِنْتِ أَبِي سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتْ: دَخَلْتُ عَلى أُمِّ حَبِيبَةَ رَضِيَ اللهِ عَنْهَا زَوْجِ النَّبِيِّ ﷺ حِينَ تُوُفِّيَ أَبُوها أَبُو سُفْيَانَ بْنُ حَرْبٍ رَضِيَ اللهُ عَنْهُ، فَدَعَتْ بِطِيبٍ فِيهِ صُفْرَةُ خَلُوقٍ أَوْ غَيْرِهِ، فَدَهَنَتْ مِنْهُ جَارِيَةً، ثُمَّ مَسَّتْ بِعَارِضَيْها. ثُمَّ قَالَتْ: وَاللهِ! مَا لِي بِالطِّيبِ مِنْ حَاجَةٍ، غَيْرَ أَنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ عَلى المِنْبَرِ: «لَا يَحِلُّ لامْرَأَةٍ تُؤْمِنُ باللهِ وَالْيَوْمِ الآخِرِ أَنْ تُحِدَّ عَلى مَيِّتٍ فَوْقَ ثَلاثِ لَيَالٍ، إِلَّا عَلى زَوْجٍ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْراً» قَالَتْ زَيْنَبُ: ثُمَّ دَخَلْتُ عَلى

1776. హజ్రత్ జైనబ్ బిన్తె అబూ సలమా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సతీమణి హజ్రత్ ఉమ్మె హబీబా (రజి. అన్హా)గారి తండ్రి అబూ సుఫ్యాన్ (రజి) చనిపోయినప్పుడు నేనామె దగ్గరికి వెళ్ళాను. అప్పుడామె ఒక సుగంధ ద్రవ్యం తెప్పించారు. అందులో పసుపు రంగు ఖలూకో లేక మరేదో సువాసన కలిపి ఉంది. ఆమె అందులో నుంచి కొంత సువాసన తీసి ఒక బానిసరాలికి పూశారు. ఆ తర్వాత ఆ చేతిని తన చెంపలకు రాసుకుంటూ,"దైవం సాక్షి! నాకు సువాసన అవసరం లేదు. అసలు విషయం ఏమిటంటే దైవాన్ని, పర లోకాన్ని విశ్వసించే ఏ స్త్రీ కూడా తన భర్త మరణం పట్ల తప్ప మరెవరి మృతి పట్ల కూడా మూడు రోజులకు మించి శోకాన్ని పాటించటం ధర్మ సమ్మతం కాదనీ, భర్త చనిపోతే మాత్రం నాలుగు

زَيْنَبَ بِنْتِ جَحْشٍ رَضِيَ اللهُ عَنْهَا حِينَ تُوُفِّيَ أَخُوهَا، فَدَعَتْ بِطِيبٍ فَمَسَّتْ مِنْهُ، ثُمَّ قَالَتْ: أَمَا وَاللهِ! مَا لِي بِالطِّيبِ مِنْ حَاجَةٍ، غَيْرَ أَنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ عَلَى المِنْبَرِ: «لا يَحِلُّ لامْرَأَةٍ تُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ أَنْ تُحِدَّ عَلَى مَيِّتٍ فَوْقَ ثَلاثٍ إِلَّا عَلَى زَوْجٍ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْراً». متفقٌ عليه.

నెలల పదిరోజులు (శోకం పాటిస్తూ) తప్పకుండా ఇద్దత్ (గడువు) పూర్తి చేయాలని దైవప్రవక్త (సల్లం) వేదిక మీద నించొని ఆదేశించారు. (అందుకే నేను సువాసన పూసుకున్నాను)" అని చెప్పారు.

ఆ తర్వాత నేను జైనబ్ బిన్తె జహష్ (రజి.అన్హా) సోదరుడు చనిపోయినప్పుడు ఆమె ఇంటికి కూడా వెళ్ళాను. ఆమె కూడా అలాగే సుగంధద్రవ్యం తెప్పించి, కాస్త ఒంటికి పూసుకొని "దైవం సాక్షి! నాకు సువాసన పూసుకోవాల్సిన అవసరం లేదు సుమా! దైవప్రవక్త (సల్లం) వేదిక మీద నించొని, "దైవాన్ని, పరలోకాన్ని విశ్వసిస్తున్న ఏ స్త్రీ కూడా తన భర్త తప్ప ఇతరులు చనిపోతే మూడు రోజులకు మించి శోకం పాటించటం ధర్మసమ్మతం కాదని, భర్త చనిపోతే మాత్రం తప్పకుండా నాలుగు నెలల పదిరోజులు ఇద్దత్ (గడువు) కాలం గడపవలసి ఉంటుంద"ని చెబుతుంటే విన్నాను అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని తలాఖ్ ప్రకరణం)

355 వ అధ్యాయం

٣٥٥ - بَابُ تَحْرِيمِ بَيْعِ الْحَاضِرِ لِلْبَادِي وَتَلَقِّي الرُّكْبَانِ وَالْبَيْعِ عَلَى بَيْعِ أَخِيهِ وَالْخِطْبَةِ عَلَى خِطْبَتِهِ إِلاَّ أَنْ يَأْذَنَ أَوْ يَرُدَّ

పల్లెటూరివాని కోసం పట్నవాసి బేరం చేయటం, వర్తక బృందాలను కలుసుకోవటం, తన సోదరుడు బేరమాడిన చోట బేరమాడటం, తన సోదరుడు వివాహ సందేశం పంపినచోట- అతను అనుమతినిస్తే లేక అతను తన నిర్ణయాన్ని మానుకుంటే తప్ప- తాను వివాహ సందేశం పంపటం తగదు

١٧٧٧ - عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يَبِيعَ حَاضِرٌ لِبَادٍ وَإِنْ كَانَ أَخَاهُ لأَبِيهِ وَأُمِّهِ. متفقٌ عليه.

1777. హజ్రత్ అనస్ (రజి) కథనం: పట్నవాసి పల్లెటూరి వానికోసం బేరం చేయటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. అతడు తన సొంత సోదరుడైనా సరే. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని బుయూ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'హాజిర్', 'బాదీ' అనే రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. హాజిర్ అంటే పట్నవాసి అనీ, బాదీ అంటే పల్లెవాసి అనీ భావం. పై హదీసులో పట్నవాసి-పల్లెవాసుల మధ్య వర్తక వ్యవహారాన్ని వారించటం జరిగింది. ఎందుకంటే సాధారణంగా పట్నవాసులైన దళారులు పల్లెలైతులకు ఎదురేగి 'మీ సామ్మ్ మొత్తం మాకు అమ్మేయండి, మేము దాన్ని రిటైల్‌గా అమ్ముకుంటాం' అని చెప్పి అతి తక్కువ ధరకు వారి నుంచి సరుకు కొనేసి పట్నంలో ఎక్కువ ధరకు దాన్ని అమ్మి బాగా లాభాలు గడిస్తుంటారు. మార్కెట్టు సమాచారం తెలియని పల్లెవాసులు అమాయకంగా దళారుల చేతుల్లో మోసపోతుంటారు. దళారుల

ఈ దోపిడీని అరికట్టటమే పై హదీసు ఉద్దేశం. కొంతమంది పండితులు ఏమంటారంటే- పల్లెవాసుల వెంట ఎంతో విలువైన నిత్యావసర వస్తువులు ఉండి వారికి మార్కెట్టు ధరలు తెలిసి ఉండని పక్షంలో దళారులు వారి అజ్ఞానాన్ని సొమ్ము చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నట్లయితే అది ముమ్మాటికీ నిషిద్ధమే. అలాగాకుండా పల్లెవాసుల బాగుకోరి వారిని దోపిడీ నుంచి కాపాడేందుకుగాను వారి వస్తువులను న్యాయమైన ధరలకు కొంటున్నట్లయితే అటువంటి వర్తకంపై షరీఅత్ రీత్యా కూడా ఎటువంటి అభ్యంతరాలు ఉండవు.

١٧٧٨ ـ وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَتَلَقَّوُا السِّلَعَ حَتَّى يُهْبَطَ بِهَا إِلَى الأَسْوَاقِ» متفقٌ عليه.

1778. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: సరుకు మార్కెట్టులో దించబడనంతవరకు మీరు దానిని కలవకండి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

"మీరు దానిని కలవకండి" అంటే సరుకు తెచ్చేవారిని కలవకండి అని అర్థం. ఈ హదీసు భావం కూడా పై హదీసు భావం లాంటిదే. గ్రామాల నుంచి పట్టణాలకు సరుకులు తీసుకువచ్చే రైతులను దళారుల దోపిడీ విధానాల నుంచి కాపాడటమే ఈ హదీసుల ప్రధాన ఉద్దేశం. సాధారణంగా పల్లెవాసులకు మార్కెట్టు ధరలు సరిగ్గా తెలిసి వుండవు. కనుక వారు నేరుగా మార్కెట్టుకు వచ్చి మార్కెట్టు ధరలను తెలుసుకోనంతవరకూ అసలు దళారులు వారిని కలవనేకూడదని చెప్పటం జరిగింది. "పట్నవాసి పల్లెవాసి సరుకును అమ్మరాదు (లేక పల్లెవాసి కోసం బేరం చేయరాదు)" అన్న హదీసు గురించి వ్యాఖ్యానిస్తూ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) "అంటే పట్నవాసి పల్లెవాసికి దళారీగా వ్యవహరించ రాదు" అని చెప్పారు. ఎందుకంటే దళారులు ఆ వస్తువుల అసలు ధరలకు తమ కమీషన్‌ను కూడా జోడించి అతి ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయించటానికి ప్రయత్నిస్తారు. ఈ విధానాల వల్ల వస్తువుల ధరలు మండిపోతాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి. కనుక ఈ హదీసుల్లో పై రెండు రకాల దోపిడి విధానాలను అరికట్టడం జరిగింది. 1) మార్కెట్టు ధరలు తెలియని రైతుల దగ్గర్నుంచి సరుకును అతి తక్కువ ధరకు కొని అమాయక రైతులకు ద్రోహం చేయరాదు. 2) ఇబ్బడి ముబ్బడి కమీషన్‌ల కోసం వస్తువుల ధరలను పెంచరాదు. ఈ రెండు ఉద్దేశాలు లేకుండా ఎవరైనా తన పల్లెటూరి మిత్రుని సరుకును న్యాయమైన ధరకు అమ్మితే అందులో తప్పు లేదు. అలాగే పట్నవాసులు ఒకరింకొకరి వస్తువుల క్రయవిక్రయాల్లో సహాయపడినందుకు న్యాయమైన రీతిలో కమీషన్ తీసుకుంటే అందులో కూడా ఎటువంటి దోషం లేదు.

١٧٧٩ - وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَتَلَقَّوُا الرُّكْبَانَ، وَلا يَبِعْ حَاضِرٌ لِبَادٍ» فَقَالَ لَهُ طَاووسٌ: «مَا لا يَبِعْ حَاضِرٌ لِبَادٍ»؟ قال: لا يَكُونُ لَهُ سَمْسَاراً. متفقٌ عليه.

1779. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు వర్తక బృందాలను కలవటానికి వెళ్ళకండి. అలాగే ఏ పట్నవాసి కూడా పల్లెవాని తరపున బేరం చేయకూడదు.

(ఇబ్నె అబ్బాస్ (రజి) శిష్యులైన) తావుస్ ఆయన్ని, "పట్నవాసి పల్లెవాని తరపున బేరం చేయకూడదంటే ఏమిటి?" అని అడిగారు. అందుకాయన, "అంటే అతనికి దళారీగా వ్యవహరించ కూడదు" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావం కూడా పై హదీసు భావమే. అంటే సాధారణంగా పల్లెవాసులకు మార్కెట్టు ధరలు తెలిసి ఉండవు. దీనిని సొమ్ము చేసుకొని కొందరు వారికి దళారీగా ఉంటామని చెప్పి బాగా డబ్బు గుంజుతారు. ఒకవేళ పల్లెవాసికి నష్టం కలిగించే ఉద్దేశ్యం లేకుండా అతనికి దళారీగా వ్యవహరిస్తే అందులో తప్పులేదు. ఈ రోజుల్లో దళారీ, కమీషన్ వ్యవహారాల్లో అనేక రకాలున్నాయి. వాటిలో కొన్ని ధర్మసమ్మతమైనవి. మరికొన్ని అధర్మమైనవి.

١٧٨٠ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يَبِيعَ حَاضِرٌ لِبَادٍ، وَلا تَنَاجَشُوا وَلا يَبِيعُ الرَّجُلُ عَلى بَيْعِ أَخِيهِ، وَلا يَخْطُبُ عَلى خِطْبَةِ أَخِيهِ، وَلا تَسْأَلِ الْمَرْأَةُ

1780. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ క్రింది పనులు చేయకూడదని చెప్పారు: పట్టణ వ్యక్తి గ్రామీణుని సరుకును తాను అమ్మించటం. కొనే ఉద్దేశ్యం లేకుండా (ఇతరుల్ని మోసగించటం కోసం) వస్తువు ధరను (పాటపాడి) పెంచేయటం. తన సోదరుడు బేరం చేస్తున్నప్పుడు అదే వస్తువు కోసం

طَلاقَ أُخْتِهَا لِتَكْفَأَ مَا فِي إِنَائِهَا. وفِي رِوَايَةٍ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ التَّلَقِّي وَأَنْ يَبْتَاعَ المُهَاجِرُ لِلأَعْرَابِيِّ، وَأَنْ تَشْتَرِطَ المَرْأَةُ طَلاقَ أُخْتِهَا، وَأَنْ يَسْتَامَ الرَّجُلُ عَلى سَوْمِ أَخِيهِ، وَنَهَى عَنِ النَّجْشِ وَالتَّصْرِيَةِ. متفقٌ عليه.

పోటాపోటీగా బేరం చేయటం. తన సోదరుడు వివాహ సందేశం పంపిన చోట అతనికి పోటీగా వివాహ సందేశం పంపటం. స్త్రీ తాను పెళ్ళి చేసుకోదలచిన పురుషునికి అతను తన మొదటి భార్యకు విడాకులివ్వాలని షరతు పెట్టటం.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఈ క్రింది పనులు చేయకూడదని చెప్పారు: వ్యాపార సరుకులు తెచ్చే బృందాలకు ఎదురేగి కలుసుకోవటం, పట్టణవాసి గ్రామీణుని కోసం సరుకు కొనటం. స్త్రీ (తాను పెళ్ళి చేసుకోవటం కోసం) తన (ముస్లిం) సోదరికి విడాకులు ఇవ్వమని షరతు విధించటం. మనిషి తన సోదరుడు బేరం చేస్తున్నప్పుడు అదే వస్తువు కోసం పోటాపోటీగా బేరం చేయటం. (మోసం చేసే ఉద్దేశ్యంతో) వస్తువు ధరను (పాటపాడి) పెంచటం, పశువును దాని పొదుగులో ఎన్నో పూటల పాలు ఆపి ఉంచి అమ్మటం.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని బుయా ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'లితక్‌ఫఅ మాఫీ ఇనాయిహ్' అని ఉంది. ఇదో అరబీ జాతీయం. 'ఆమె పాత్రలో ఉన్నదాన్ని క్రిందపారబోయాలన్న ఉద్దేశంతో' అని దీని అసలు అర్థం. ఇక్కడ ఈ వాక్యానికి 'ఒక స్త్రీ తన తోటి స్త్రీకి అతని భర్తచేత విడాకులు ఇప్పించి, తను ఆ పురుషుణ్ణి వివాహమాడటం" లేక ఆ స్త్రీ తన సవతి అయిన పక్షంలో "భర్త దృష్టిని, అతని

షుణ్ణి వివాహమాడటం" లేక ఆ స్త్రీ తన సవతి అయిన పక్షంలో "భర్త దృష్టిని, అతని సద్వ్యవహారాన్ని తనకు మాత్రమే పరిమితం చేసుకోవటం" మొదలగు అర్థాలు వస్తాయి. ఈ చెడు పోకడలకు పాల్పడరాదని దైవప్రవక్త (సల్లం) గట్టిగా తాకీదు చేశారు.

పశువుల పొదుగుల్లో పాలు ఆపి ఉంచి, ఆ పశువులు ఎక్కువ పాలిచ్చేవిగా నమ్మజూపి వాటిని విక్రయించటం కూడా నిషిద్ధంగానే పరిగణించబడుతుంది. సాధారణంగా ఇలా జరుగుతూ ఉంటుంది. ఇలా చేయటం ద్రోహం. వ్యాపారంలో అబద్ధం చెప్పటం, ద్రోహానికి పాల్పడటం నిషిద్ధం. దైవప్రవక్త (సఅసం) వ్యాపారంలోగాని, జీవితంలోని మరే రంగంలో నయినా గాని ఇటువంటి మోసపూరిత విధానాలను విపరీతంగా అసహ్యించుకునే వారు.

١٧٨١ - وَعَن ابْن عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لا يَبِعْ بَعْضُكُمْ عَلى بَيْعِ بَعْضٍ، وَلا يَخْطُبْ عَلى خِطْبَةِ أَخِيهِ إِلَّا أَنْ يَأْذَنَ لَهُ» متفقٌ عليه وهٰذا لَفْظُ مسلم.

1781. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: ఒకరు బేరం చేస్తున్నప్పుడు అదే వస్తువు కోసం మరొకరు పోటాపోటీగా బేరం చేయ కూడదు. తన సోదరుడు వివాహ సందేశం పంపినచోట అతను అనుమతినిస్తేనే తప్ప వివాహ సందేశం పంపరాదు. (బుఖారీ-ముస్లిం, వాక్యాలు ముస్లింవి)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి ఒక ఇంట్లో ఏ స్త్రీతోనయినా వివాహ సంబంధం కుదుర్చుకొని ఉండగా, మరొకరెవరూ ఆ స్త్రీకు లేక ఆమె ఇంటివారికి వివాహ సందేశం పంపరాదు. అలా పంపటం నిషిద్ధం. ఎవరైనా తెలిసి కూడా ఆ విధంగా సందేశం పంపించినట్లయితే అది పాపంగా పరిగణించబడుతుంది. ఒకవేళ మొదటి వ్యక్తి తన ఉద్దేశాన్ని విరమించుకున్నట్లయితే అప్పుడు ఆ స్త్రీకి వివాహ సందేశం పంపటంలో తప్పులేదు. అలాగే ఈ ఆజ్ఞ స్త్రీలకు కూడా వర్తిస్తుంది. అంటే ఎవరైనా పురుషునికి సంబంధించి ఒక స్త్రీ ఇంటివారు వివాహ సందేశం పంపి ఉన్నచోటుకి ఇతర ఏ స్త్రీ లేక ఆమె తాలూకు బంధువులు వివాహ సందేశం పంపరాదు.

١٧٨٢ - وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ:

1782. హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి విశ్వాసికి సోదరుడు. కనుక తన

«الْمُؤْمِنُ أَخُو الْمُؤْمِنِ، فَلَا يَحِلُّ لِمُؤْمِنٍ أَنْ يَبْتَاعَ عَلَى بَيْعِ أَخِيهِ وَلَا يَخْطُبَ عَلَى خِطْبَةِ أَخِيهِ حَتَّى يَذَرَ» رواهُ مسلم.

సోదరుడు బేరం చేస్తున్నప్పుడు అదే వస్తువు కోసం తాను పోటాపోటీగా బేరం చేయరాదు. అలాగే అతను వివాహ సందేశం పంపినచోట- అతను తన నిర్ణయాన్ని వదులుకోనంతవరకూ తను వివాహసందేశం పంపరాదు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)

356 వ అధ్యాయం

٣٥٦ - بَابُ النَّهْيِ عَنْ إِضَاعَةِ الْمَالِ فِي غَيْرِ وُجُوهِهِ الَّتِي أَذِنَ الشَّرْعُ فِيهَا

షరీఅత్ అనుమతించే పనుల మీద తప్ప ఇతర పనుల మీద ధనం ఖర్చుపెట్టరాదు

١٧٨٣ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ تَعَالَى يَرْضَى لَكُمْ ثَلَاثاً، وَيَكْرَه لَكُمْ ثَلَاثاً: فَيَرْضَى لَكُمْ أَنْ تَعْبُدوه، وَلَا تُشْرِكُوا بِهِ شَيْئاً، وَأَنْ تَعْتَصِموا بِحَبْلِ اللهِ جَمِيعاً وَلَا تَفَرَّقُوا، وَيَكْرَهُ لَكُمْ: قِيلَ وَقَالَ، وَكَثْرَةَ السُّؤَالِ، وَإِضَاعَةَ المَالِ» رواه مسلم، وتقدَّم شرحه.

1783. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈవిధంగా ప్రవచించారు: మీరు చేసే మూడు పనులవల్ల దేవునికి సంతోషం కలుగుతుంది. మూడు పనుల వల్ల అసహ్యం కలుగుతుంది. అల్లాహ్‌కు సంతోషం కలిగించే మీ పనులు; 1) మీరు ఆయనకు సహవర్తులుగా ఎవరినీ నిలబెట్టకుండా ఆయన్నే ఆరాధించటం. 2) మీరందరూ కలిసి దేవుని త్రాడును గట్టిగా పట్టుకోవటం. 3) పరస్పరం విడిపోకుండా ఉండటం. ఇకపోతే అల్లాహ్‌కు అసహ్యం కలిగించే మీ పనులు: 1) ఎలాంటి ప్రయోజనం లేని చర్చలు జరపటం. 2) అతిగా ప్రశ్నించటం. 3) ధనం వృధా చేయటం (ముస్లిం). దీని వివరణ ఇంతకు ముందు వచ్చింది.

١٧٨٤ - وَعَنْ وَرَّادٍ كَاتِبِ المُغِيرَةِ بْنِ شُعْبَةَ قَالَ: أَمْلَى عَلَيَّ المُغِيرَةُ فِي كِتَابٍ إِلَى مُعَاوِيَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقُول فِي دُبُرِ كُلِّ صَلَاةٍ

1784. హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) లేఖకులైన వర్రాద్ కథనం: ముగీరా (రజి)గారు నా చేత ముఆవియా (రజి)కు రాయించిన లేఖలో ఈ

مَكْتُوبَةٍ: «لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، اللَّهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ» وَكَتَبَ إِلَيْهِ أَنَّه كَانَ يَنْهَى عَنْ قِيلَ وَقَالَ، وَإِضَاعَةِ الْمَالِ، وَكَثْرَةِ السُّؤَالِ، وَكَانَ يَنْهَى عَنْ عُقُوقِ الأُمَّهَاتِ، وَوَأْدِ الْبَنَاتِ، وَمَنْعٍ وَهَاتِ. متفقٌ عَلَيْهِ وسبقَ شرحه.

విధంగా రాశారు. దైవప్రవక్త (సల్లం) ప్రతి ఫర్జ్ నమాజు తర్వాత ఈ విధంగా పఠించేవారు: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడులేడు. ఆయనకు సహ వర్తులు ఎవరూ లేరు. విశ్వసామ్రాజ్యం ఆయనదే. స్తోత్రం ఆయనకే శోభి స్తుంది. ఆయన ప్రతి వస్తువు మీద అధికారం కలవాడు. ఓ అల్లాహ్! నీవు ప్రసాదించేదాన్ని అడ్డుకునేవాడెవడూ లేడు. నీవు అడ్డుకున్నదాన్ని ప్రస్తా దించేవాడెవడూ లేడు. ఏ గొప్పవాడి గొప్పదనమూ నీకు వ్యతిరేకంగా అతనికి ప్రయోజన దాయకం కాజాలదు.

ఇదిగాక ఆయన ఈ మాట కూడా రాశారు: దైవ ప్రవక్త (సల్లం) అనవసర మైన వాదోప వాదాలను, ధనం వృధా చేయటాన్ని, ఇంకా తల్లుల పట్ల అవిధేయత కనబరచటాన్ని, ఆడ పిల్లల్ని సజీవదహనం చేయటాన్ని, హక్కుదారునికి హక్కు చెల్లించక పోవ టాన్ని, వెంటపడి అడగటాన్ని వారిం చారు. (బుఖారీ-ముస్లిం, దీని వివరణ ఇంతకుముందు వచ్చింది.)

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అఖ్‌జియా ప్రకరణం)

357 వ అధ్యాయం

٣٥٧ - بَابُ النَّهْيِ عَنِ الإِشَارَةِ إِلَى مُسْلِمٍ بِسِلاَحٍ وَنَحْوِهِ سَوَاءٌ كَانَ جَادّاً أَوْ مَازِحاً، وَالنَّهْيِ عَنْ تَعَاطِي السَّيْفِ مَسْلُولاً

ఉద్దేశ్యపూర్వకంగానైనా, పరాచికానికయినా ఒక ముస్లింకు ఆయుధం చూపించటం నిషిద్ధం. అదే విధంగా నగ్న ఖడ్గం చేబూనటం తగదు

١٧٨٥ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «لَا يُشِرْ أَحَدُكُمْ إِلَى أَخِيهِ بِالسِّلَاحِ، فَإِنَّهُ لَا يَدْرِي لَعَلَّ الشَّيْطَانَ يَنْزِعُ فِي يَدِهِ، فَيَقَعَ فِي حُفْرَةٍ مِنَ النَّارِ» متَّفقٌ عليهِ. وفي رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: قَالَ أَبُو الْقَاسِمِ ﷺ: «مَنْ أَشَارَ إِلَى أَخِيهِ بِحَدِيدَةٍ، فَإِنَّ الْمَلَائِكَةَ تَلْعَنُهُ حَتَّى يَنْزِعَ، وَإِنْ كَانَ أَخَاهُ لأَبِيهِ وَأُمِّهِ». قَوْلُهُ ﷺ: «يَنْزِعَ» ضُبِطَ بِالْعَيْنِ الْمُهْمَلَةِ مَعَ كَسْرِ الزَّايِ، وبِالْغَيْنِ الْمُعْجَمَةِ مع فتحِها ومعناهما مُتَقَارِبٌ، وَمَعْنَاهُ بِالْمهْمَلَةِ يَرْمِي، وبِالْمُعجَمَةِ أَيْضاً يَرْمِي وَيُفْسِدُ، وَأَصْلُ النَّزْغِ: الطَّعْنُ وَالْفَسَادُ.

1785. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరూ కూడా తన సోదరునివైపు ఆయుధంతో సైగ చేయరాదు. ఎందుకంటే బహుశా షైతాన్ దాన్ని ప్రయోగింపజేస్తే అతను అగ్నిగుండంలో పడిపోయే ప్రమాదముంది. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనం ప్రకారం అబుల్ ఖాసిమ్ (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే తమ సోదరుని వైపు పదునైన వస్తువుతో సైగ చేసి చూపించారో, దైవదూతలు వారిని శపిస్తూ ఉంటారు.

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

అరబీలో 'సిలాహ్' అని ఉంది. యుద్ధాల్లో శత్రువును వధించటానికి, ఆత్మరక్షణ కోసం ఉపయోగించేవాటిని సిలాహ్‌గా వ్యవహరిస్తారు. ఉదా: కత్తులు, కటార్లు, తుపాకులు, పిస్తోళ్లు, ఫిరంగులు మొదలగునవి. హదీసులో 'హదీదహ్' అనే మరో పదం ప్రయోగించ బడింది. అంటే 'పదునైనది' అని అర్థం. మొత్తానికి ఈ హదీసు భావం ఏమిటంటే ఇటువంటి ఆయుధాలను నిర్లక్ష్యంగా ఉపయోగించటం, ముస్లింలనుగాని లేక వేరితరుల్ని గాని అకారణంగా వాటితో బెదిరించటం నిషిద్ధం. ఆఖరికి పరాచికానికయినా వాటిని ఇతరుల మీదకు గురిపెట్టరాదు. దానివల్ల ఎప్పుడూ ప్రమాదం పొంచి ఉంటుంది. పొరబాటున అయినా ఆ ఆయుధాలకు పనిబడితే దానివల్ల ఎంతో నష్టం జరుగుతుంది. ప్రజలు ఇటువంటి విషయాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

١٧٨٦ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُتَعَاطَى السَّيْفُ مَسْلُولًا. رَوَاهُ أَبُو دَاوَد، والترمذي وقال: حديثٌ حَسَنٌ.

1786. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: నగ్న ఖడ్గాన్ని పట్టుకొని ఉండటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్)

(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఫితన్ అధ్యాయాలు)

358 వ అధ్యాయం

٣٥٨ ـ بَابُ كَرَاهَةِ الْخُرُوجِ مِنَ الْمَسْجِدِ بَعْدَ الأَذَانِ إِلاَّ بِعُذْرٍ حَتَّى يُصَلِّيَ الْمَكْتُوبَةَ

అజాన్ తర్వాత కారణమేది లేకుండా ఫర్జ్ నమాజ్ చేయకుండా మస్జిద్ నుండి బయటికి వెళ్ళిపోవటం అవాంఛనీయం

١٧٨٧ ـ عَنْ أَبِي الشَّعْثَاءِ قَالَ: كُنَّا قُعُوداً مَعَ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ في المَسْجِدِ، فَأَذَّنَ المؤَذِّنُ، فَقَامَ رَجُلٌ مِنَ المَسْجِدِ يَمْشِي، فَأَتْبَعَهُ أَبُو هُرَيْرَةَ بَصَرَهُ حَتَّى خَرَجَ مِنَ المَسْجِدِ، فَقَالَ أَبُو هُرَيْرَةَ: أَمَّا هٰذَا فَقَدْ عَصَى أَبَا الْقَاسِمِ، ﷺ. رواهُ مسلم.

1787. హజ్రత్ అబుష్షాసా కథనం: మేము అబూహురైరా (రజి) వెంట మస్జిద్‌లో కూర్చొని ఉన్నాం. ముఅజ్జిన్ అజాన్ ఇచ్చాడు. ఆ తర్వాత ఒక వ్యక్తి మస్జిద్‌లో నుండి లేచి బయటికి నడవ సాగాడు. అబూహురైరా అతన్నే చూస్తూ ఉన్నారు. అతను బయటికి వెళ్ళి పోగానే ఆయన "ఇతను అబుల్ ఖాసిమ్ (సల్లం)కు అవిధేయత చూపాడు" అని అన్నారు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

359 వ అధ్యాయం

٣٥٩ ـ بَابُ كَرَاهَةِ رَدِّ الرَّيحَانِ لِغَيْرِ عُذْرٍ

అకారణంగా సుగంధ ద్రవ్య కానుకను నిరాకరించటం అవాంఛనీయం

١٧٨٨ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ عُرِضَ عَلَيْهِ رَيْحَانٌ، فَلاَ يَرُدَّهُ، فَإِنَّهُ خَفِيفُ المَحْمِلِ، طَيِّبُ الرِّيحِ» رواهُ مسلم.

1788. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తమకు ఎవరయినా రైహాన్ (ఒక రకమైన సుగంధ ద్రవ్యం) కానుకగా ఇస్తే దాన్ని నిరాకరించకూడదు. అదో బరువు లేని పవిత్రమైన సువాసన గల వస్తువు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని అల్‌ఫాజ్ ప్రకరణం)

١٧٨٩ ـ وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ لا يَرُدُّ الطِّيبَ. رواهُ البُخاري.

1789. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) సుగంధ ద్రవ్య కానుకను నిరాకరించేవారు కారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హిబా ప్రకరణం)

360 వ అధ్యాయం

٣٦٠ - بَابُ كَرَاهَةِ الْمَدْحِ فِي الْوَجْهِ لِمَنْ خِيفَ عَلَيْهِ مَفْسَدَةٌ مِنْ إِعْجَابٍ وَنَحْوِهِ، وَجَوَازِهِ لِمَنْ أُمِنَ ذٰلِكَ فِي حَقِّهِ

గర్వాహంకారాలకు లోనవుతాడేమోనన్న భయముంటే అతన్ని అతని సమక్షంలో పొగడరాదు, ఒకవేళ అలాంటి భయంలేని పక్షంలో అతని సమక్షంలో పొగిడినా తప్పులేదు

١٧٩٠ - عَنْ أَبِي مُوسَى الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعَ النَّبِيُّ ﷺ رَجُلاً يُثْنِي عَلَى رَجُلٍ وَيُطْرِيهِ فِي المِدْحَةِ، فَقَالَ: «أَهْلَكْتُمْ، أَوْ قَطَعْتُمْ ظَهْرَ الرَّجُلِ» متفقٌ عليهِ. «وَالإِطْرَاءُ»: المُبَالَغَةُ فِي المَدْحِ.

1790. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం: ఒక వ్యక్తి మరొక వ్యక్తిని మితిమీరి పొగడసాగాడు. దైవప్రవక్త (సల్లం) అది విని, "నువ్వు అతన్ని నాశనం చేశావు (లేక) నువ్వు అతని నడుం విరగ్గొట్టావు" అని మందలించారు. (బుఖారీ-ముస్లిం)

'ఇత్రా' అంటే పొగడ్తలో అతిశయిల్లటం అన్నమాట.

(సహీహ్ బుఖారీలోని షహాదత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్ద్ ప్రకరణం)

١٧٩١ - وَعَنْ أَبِي بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً ذُكِرَ عِنْدَ النَّبِي ﷺ، فَأَثْنَى عَلَيْهِ رَجُلٌ خَيْراً، فَقَالَ النَّبِيُّ ﷺ: «وَيْحَكَ، قَطَعْتَ عُنُقَ صَاحِبِكَ» يَقُولُهُ

1791. హజ్రత్ అబూ బక్రా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) సమక్షంలో ఒక వ్యక్తి ప్రస్తావన వచ్చింది. అప్పుడు ఒకతను ఆ వ్యక్తిని పొగిడాడు. అది విని దైవప్రవక్త (సల్లం) "అయ్యో నీ

مِرَاراً «إِنْ كَانَ أَحَدُكُمْ مَادِحاً لَا مَحَالَةَ، فَلْيَقُلْ: أَحْسِبُ كَذَا وكَذَا إِنْ كَانَ يَرى أَنَّهُ كَذٰلِكَ وَحَسِيبُهُ اللهُ، وَلَا يُزَكَّى عَلَى اللهِ أَحَدٌ» متفقٌ عليه.

పాడుగాను! నీవు పొగడ్తలతో నీ మిత్రుని మెడ నరికేశావు" అన్నారు. ఆయన (సల్లం) ఈ మాట అనేకసార్లు అన్నారు. తర్వాత ఇలా ఉపదేశించారు: (చూడండి!) మీలో ఎవరికయినా మీ సోదరుణ్ణి పొగడటం అవసరం అనిపిస్తే ఈ విధంగా అనాలి: "నేనతన్ని గురించి ఆ విధంగా, ఈ విధంగా అనుకుంటున్నాను. తనూ ఒకవేళ అలాగే అనుకుంటూ ఉన్నట్లయితే, అతని లెక్క తీసుకునే వాడైతే అల్లాహ్‌యే. అల్లాహ్ ముందు ఎవరూ తమను పవిత్రులుగా ప్రకటించుకోరాదు."

(సహీహ్ బుఖారీలోని షహాదత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

١٧٩٢ ـ وَعَنْ هَمَّامِ بْنِ الْحَارِثِ، عَنِ المِقْدَادِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً جَعَلَ يَمْدَحُ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ، فَعَمَدَ المِقْدَادُ، فَجَثَا عَلَى رُكْبَتَيْهِ، فَجَعَلَ يَحْثُو في وَجْهِهِ الْحَصبَاءَ، فَقَالَ لَهُ عُثْمَانُ: مَا شَأْنُكَ؟ فَقَالَ: إِنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا رَأَيْتُمُ المَدَّاحِينَ، فَاحْثُوا في وُجُوهِهِمُ التُّرَابَ» رَوَاهُ مسلم.

1792. హజ్రత్ హమ్మామ్ బిన్ హారిస్ మిఖ్‌దాద్ (రజి) నుండి చేసిన కథనం: ఒకతను ఉస్మాన్ (రజి) ముందు ముఖస్తుతి చేయసాగాడు. అది చూసి మిఖ్‌దాద్ (రజి) ఉద్దేశ్యపూర్వకంగా మోకాళ్ళ మీద కూర్చొని ముఖస్తుతి చేస్తున్నవాడి నోట్లో కంకర రాళ్ళు వేయసాగారు. అది చూసి ఉస్మాన్ (రజి) (ఆశ్చర్యపోయి) "ఏమిటీ మీరు చేస్తుంది?" అని అడిగారు. అందుకాయన సమాధానమిస్తూ, "మీరు ముఖస్తుతి చేసే వారిని చూస్తే వారి

మొహం మీద మన్నుపోయండి అని దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు" అని చెప్పారు (ముస్లిం).

(సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

فَهٰذِهِ الأَحَادِيثُ فِي النَّهْيِ، وَجَاءَ فِي الإِبَاحَةِ أَحَادِيثُ كَثِيرَةٌ صَحِيحَةٌ. قَالَ الْعُلَمَاءُ: وَطَرِيقُ الجَمْعِ بَيْنَ الأَحَادِيثِ أَنْ يُقَالَ: إِنْ كَانَ المَمْدُوحُ عِنْدَهُ كَمَالُ إِيمَانٍ وَيَقِينٍ، وَرِيَاضَةُ نَفْسٍ، وَمَعْرِفَةٌ تَامَّةٌ بِحَيْثُ لا يَفْتَتِنُ، وَلا يَغْتَرُّ

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు: పై హదీసులన్నీ కూడా ముఖస్తుతి చేయకూడదని తాకీదు చేస్తున్నాయి. అయితే ముఖస్తుతి చేయవచ్చని చెప్పే ప్రామాణికమైన హదీసులు కూడా ఎన్నో ఉన్నాయి.

పండితుల అభిప్రాయం ప్రకారం ఈ రెండు రకాల హదీసులు సమరసం చెందే విధానం ఎలాగుంటుందటే- ముఖస్తుతి చేయబడే వ్యక్తి పరిపూర్ణ విశ్వాసం, నమ్మకం కలిగి ఉండి, హృదయ సాధన చేయగలవాడై, పరిపూర్ణ అవలోకనం కలిగి ఉండటం మూలంగా ముఖస్తుతి వల్ల పరీక్షకు లోనయ్యే లేక అతని మనసు మోసానికి గురయ్యే ప్రమాదం లేకుంటే- అసలు అతని మనసు సంతోషించేది కాకపోయినట్లయితే - అలాంటప్పుడు ముఖస్తుతి చేయటం హరామ్ (నిషిద్ధం) కాదు, మక్రూహ్ (అవాంఛనీయం) కూడా కాదు. ఒకవేళ పైన పేర్కొనబడిన వాటిల్లో ఏదయినా ఒకటి జరుగుతుందన్న భయముంటే అలాంట

بِذٰلِكَ، وَلَا تَلْعَبُ بِهِ نَفْسُهُ، فَلَيْسَ بِحَرَامٍ وَلَا مَكْرُوهٍ، وَإِنْ خِيفَ عَلَيْهِ شَيءٌ مِنْ هٰذِهِ الأُمُورِ، كُرِهَ مَدْحُهُ فِي وَجْهِهِ كَرَاهَةً شَدِيدَةً، وَعَلَى هٰذَا التَّفْصِيلِ تُنَزَّلُ الأَحَادِيثُ المُخْتَلِفَةُ فِي ذٰلِكَ. وَمِمَّا جَاءَ فِي الإِبَاحَةِ قَوْلُهُ ﷺ لأَبِي بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُ: «أَرْجُو أَنْ تَكُونَ مِنْهُمْ» أَيْ: مِنَ الَّذِينَ يُدْعَوْنَ مِنْ جَمِيعِ أَبْوَابِ الْجَنَّةِ لِدُخُولِهَا، وفي الحَدِيثِ الآخَرِ: «لَسْتَ مِنْهُمْ»، أَيْ: لَسْتَ مِنَ الَّذِينَ يُسْبِلُونَ أُزُرَهُمْ خُيَلَاءَ. وَقَالَ ﷺ لِعُمَرَ رَضِيَ اللهُ عَنْهُ: «مَا رَآكَ الشَّيْطَانُ سَالِكاً فَجّاً إِلَّا سَلَكَ فَجًّا غَيْرَ فَجِّكَ» وَالأَحَادِيثُ فِي الإِبَاحَةِ كَثِيرَةٌ، وَقَدْ ذَكَرْتُ جُمْلَةً مِنْ أَطْرَافِهَا فِي كِتَابِ: «الأَذْكَارِ».

ప్పుడు ముఖస్తుతి చేయక పోవడం మంచిది. వీటి గురించి వచ్చిన హదీసులపై ఈ వివరాల కనుగుణంగానే భాష్యం చెప్పటం జరిగింది. ముఖస్తుతి చేయవచ్చని చెప్పే హదీసుల్లో ఒకటి ఏమిటంటే అందులో దైవప్రవక్త (సల్లం) అబూబక్ర్ (రజి)తో, "మీరు కూడా వారిలోనివారేనని నా అభిప్రాయం" అని అన్నారు. అంటే స్వర్గంలోకి ప్రవేశించేటప్పుడు స్వర్గపు అన్ని ద్వారాల నుండి మీరు స్వాగతించబడతారని నేను భావిస్తున్నాను (అన్నది దైవప్రవక్త గారి ప్రవచన ఉద్దేశం).

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) అబూబక్ర్ (రజి)తో, "మీరు అలాంటి వారు కారు" అని అన్నారు. అంటే అహంకారంతో తమ లుంగీని గిలకల క్రిందికి వ్రేలాడదీసేవారి లాంటి వారు కారని దాని అర్థం. (మరొక సందర్భంలో) దైవప్రవక్త (సల్లం) ఉమర్ (రజి)తో "మీరు ఒక దారిలో నడుస్తుండగా షైతాన్ చూస్తే వాడు ఆ దారిని వదలిపెట్టి మరోదారిన వెళ్ళిపోతాడు" అని అన్నారు.

ముఖస్తుతి చేయవచ్చని చెప్పే హదీసులు చాలా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని నేను "కితాబుల్ అజ్కార్" లో పేర్కొన్నాను.

361వ అధ్యాయం

٣٦١ - بَابُ كَرَاهَةِ الْخُرُوجِ مِنْ بَلَدٍ وَقَعَ فِيهَا الْوَبَاءُ فِرَاراً مِنْهُ وَكَرَاهَةِ الْقُدُومِ عَلَيْهِ

ఒక నగరంలో అంటువ్యాధి ప్రబలినప్పుడు అక్కణ్ణుంచి పారిపోవటం, బయటివారు ఆ నగరంలోకి ప్రవేశించటం అవాంఛనీయం

قَالَ تَعَالَى: ﴿ أَيْنَمَا تَكُونُوا يُدْرِككُّمُ الْمَوْتُ وَلَوْ كُنتُمْ فِي بُرُوجٍ مُّشَيَّدَةٍ ﴾ [النساء: ٧٨]. وقالَ تعالى: ﴿ وَلَا تُلْقُوا بِأَيْدِيكُمْ إِلَى التَّهْلُكَةِ ﴾ [البقرة: ١٩٥].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మీరు ఎక్కడున్నా సరే మృత్యువు మీకు వచ్చి తీరుతుంది. ఎంతటి దృఢమైన భవనాలలో ఉన్నాసరే." (నిసా: 78)

"చేతులారా మిమ్మల్ని మీరు వినాశం పాలు చేసుకోకండి." (బఖర: 195)

ముఖ్యాంశాలు

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఈ అధ్యాయం క్రింద రెండు ఖుర్‌ఆన్ ఆయతులను పేర్కొన్నారు. మొదటి ఆయతు ద్వారా ఆయన అంటువ్యాధి ప్రబలిన నగరం వదలి పారిపోవటం నిషిద్ధం అన్న విషయాన్ని నిరూపించదలిచారు. మనిషి పారిపోయి ఎక్కడికి వెళ్తాడు? తన అదృష్టంలో మృత్యువు రాసిపెట్టి ఉన్నట్లయితే అతను ఎక్కడ ఉన్నా మృత్యువు తప్పకుండా వచ్చి అతన్ని కబళిస్తుంది. పైగా అలా పారిపోవటం మూలంగా ఆ అంటువ్యాధికి కారణమయ్యే క్రిములు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదముంటుంది. అందుకే దైవప్రవక్త (స) అంటువ్యాధి ప్రబలిన ప్రాంతాలను వదలి వెళ్ళరాదని తాకీదు చేశారు.

ఇకపోతే గ్రంథకర్త రెండవ ఆయతును ఈ అధ్యాయం క్రింద ప్రస్తావించటంలోని మర్మం ఏమిటంటే ఏదయినా నగరంలో అంటువ్యాధి ప్రబలి ఉన్నప్పుడు బయటివారు అటువంటి నగరాల్లోకి ప్రవేశించి చేజేతులా తమ వినాశాన్ని కొనితెచ్చుకోరాదు. ఇమామ్ నవవీ (రహ్మాలై) రెండవ ఆయతు ద్వారా ఈ విషయమే నిరూపించ దలిచారు.

١٧٩٣ ـ وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ خَرَجَ إِلَى الشَّامِ حَتَّى إِذَا كَانَ بِسَرْغَ لَقِيَهُ أُمَرَاءُ الأَجْنَادِ ـ أَبُو عُبَيْدَةَ بْنُ الجَرَّاحِ وَأَصْحَابُهُ ـ فَأَخْبَرُوهُ أَنَّ الْوَبَاءَ قَدْ وَقَعَ بِالشَّامِ، قَالَ ابْنُ عَبَّاسٍ: فَقَالَ لِي عُمَرُ: ادْعُ لِي الْمُهَاجِرِينَ الأَوَّلِينَ، فَدَعَوْتُهُمْ، فَاسْتَشَارَهُمْ، وَأَخْبَرَهُمْ أَنَّ الْوَبَاءَ قَدْ وَقَعَ بِالشَّامِ، فَاخْتَلَفُوا، فَقَالَ بَعْضُهُمْ: خَرَجْتَ

1793. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: హజ్రత్ ఉమర్ (రజి) సిరియాకు బయలుదేరి వెళ్ళారు. ఆయన సర్గ్ ప్రాంతంలో ఉన్నప్పుడు సిరియా నగరాల అధిపతులు - అంటే అబూ ఉబైదా బిన్ జర్రాహ్, తన సహ చరులతో వచ్చి ఆయన్ని కలుసుకొని, "సిరియాలో అంటువ్యాధి ప్రబలి ఉంద"ని ఆయనకు తెలియజేశారు. అప్పుడు ఉమర్(రజి) తన వద్దకు, తొలి ముహాజిర్లను పిలుచుకురమ్మని నన్ను పురమాయించారు. నేనెళ్ళి వారిని పిలుచుకువచ్చాను. ఆయన వారికి సిరియాలో అంటువ్యాధి వ్యాపించి ఉందన్న విషయం తెలియజేసి వారి సలహా కోరారు.

వారు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు మాట్లాడుతూ, "మీరు ఒక పని మీద బయలుదేరి వచ్చారు. ఆ పని పూర్తి కాకుండా తిరిగి వెళ్ళటం బాగుండదని మా అభి ప్రాయం" అని అన్నారు. మరికొందరు "మీ వెంట మిగతా జనం దైవప్రవక్త సహచరులు తక్కువమంది ఉన్నారు. కనుక వారిని కూడా అంటువ్యాధి వ్యాపించిన ప్రాంతానికి తీసుకెళ్ళటం సరికాదు" అని అన్నారు. వారి అభిప్రా యాలు విన్న తర్వాత ఆయన వారితో, "ఇక మీరు వెళ్ళండి" అన్నారు.

لأمر، وَلَا نرى أن ترجع عنه. وقال بعضهم: معك بقية الناس وأصحاب رسول الله ﷺ، وَلَا نرى أن تقدمهم على هذا الوباء. فقال: ارتفعوا عني، ثم قال: ادع لي الأنصار، فدعوتهم، فاستشارهم، فسلكوا سبيل المهاجرين، واختلفوا كاختلافهم، فقال: ارتفعوا عني، ثم قال: ادع لي من كان هاهنا من مشيخة قريش من مهاجرة الفتح، فدعوتهم، فلم يختلف عليه

ఆ తర్వాత అన్సారులను పిలవమని పురమాయించారు. నేను వారిని పిలుచుకొచ్చాను. ఆయన వారిని సలహా ఇవ్వమని అడిగారు. వారు కూడా ముహాజిర్ల విధానాన్నే అనుసరించారు. (అంటే వారిలాగే భేదాభిప్రాయం వ్యక్తం చేశారు.) వారి అభిప్రాయాలు విన్న తర్వాత ఆయన వారితో, "ఇక మీరు వెళ్ళండి" అన్నారు. ఆ తర్వాత ఆయన మక్కా విజయం సందర్భంగా (మదీనాకు) వలసవెళ్ళిన ఖురైషు పెద్దల్లో ఇక్కడున్నవారిని పిలవండి అన్నారు. నేను వారిని పిలుచుకొచ్చాను. వారిలో ఏ ఇద్దరూ భిన్నాభిప్రాయాలు వ్యక్తపరచలేదు. "ప్రజలను అంటువ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతానికి తీసుకువెళ్ళటం మంచిది కాదు. అందుకని వారిని తీసుకొని తిరిగివెళ్ళిపోవటం మంచిదని మా అభిప్రాయం" అన్నారు వారంతా. అంతా విన్న తర్వాత ఉమర్ (రజి) ప్రజల ముందు "నేను రేపు ఉదయం (మదీనాకు) తిరిగి వెళ్తున్నాను. కనుక మీరు కూడా రేపుదయం బయలుదేరటానికి సిద్ధంగా ఉండండి" అని ప్రకటన చేయించారు.

అప్పుడు ఉబైదా బిన్ జర్రాహ్ (రజి) "దేవుడు రాసిపెట్టిన అదృష్టం నుంచి పారిపోతున్నారా!" అని అడిగారు.

مِنْهُمْ رَجُلاَنِ، فَقَالُوا: نَرَى أَنْ تَرْجِعَ بِالنَّاسِ، وَلاَ تُقْدِمَهُمْ عَلَى هٰذَا الْوَبَاءِ، فَنَادَى عُمَرُ رَضِيَ اللهُ عَنْهُ في النَّاس: إِنِّي مُصْبِحٌ عَلَى ظَهْرٍ. فَأَصْبِحُوا عَلَيْهِ، فَقَالَ أَبُو عُبَيْدَةَ بْنُ الجَرَّاحِ رَضِيَ اللهُ عَنْهُ: أَفِرَاراً مِنْ قَدَرِ اللهِ؟ فَقَالَ عُمَرُ رَضِيَ اللهُ عَنْهُ: لَوْ غَيْرُكَ قَالَهَا يَا أَبَا عُبَيْدَةَ! ـ وَكَانَ عُمَرُ يَكْرَهُ خِلاَفَهُ ـ نَعَمْ نَفِرُّ مِنْ قَدَرِ اللهِ إِلى قَدَرِ اللهِ، أَرَأَيْتَ لَوْ كَانَ لَكَ إِبِلٌ، فَهَبَطَتْ وَادِياً لَهُ عُدْوَتَانِ، إِحْدَاهُمَا خَصْبَةٌ، وَالأُخْرَى جَدْبَةٌ، أَلَيْسَ إِنْ رَعَيْتَ الخَصْبَةَ رَعَيْتَهَا بِقَدَرِ اللهِ، وَإِنْ رَعَيْتَ الجَدْبَةَ رَعَيْتَهَا بِقَدَرِ اللهِ، قَالَ: فَجَاءَ عَبْدُ الرَّحْمَنِ بْنُ عَوْفٍ رَضِيَ اللهُ عَنْهُ، وَكَانَ مُتَغَيِّباً في بَعْضِ حَاجَتِهِ، فَقَالَ: إِنَّ عِنْدِي مِنْ هٰذَا عِلْماً، سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِذَا سَمِعْتُمْ بِهِ بِأَرْضٍ، فَلاَ تَقْدَمُوا عَلَيْهِ، وَإِذا وَقَعَ بِأَرْضٍ وَأَنْتُمْ بِهَا، فَلاَ تَخْرُجُوا فِرَاراً مِنْهُ» فَحَمِدَ اللهَ تَعَالَى عُمَرُ رَضِيَ اللهُ عَنْهُ وَانْصَرَفَ. متفقٌ عليهِ. وَالْعُدْوَةُ: جَانِبُ الْوَادِي.

ఆ మాటకు ఉమర్ (రజి) ఇలా బదులు చెప్పారు: ఈ మాట మరొకరి నోట వెలువడి ఉంటే బాగుండు (ఎందు కంటే ఆయనతో విభేదించటం ఉమర్ (రజి)కు ఇష్టంలేదు) అవు నండి, మేము దేవుని అదృష్టం నుండి దేవుని అదృష్టం వైపుకే పారిపోతున్నాం. మీ దగ్గర కొన్ని ఒంటెలు ఉండి, మీరు వాటిని, ఒక వైపు పచ్చటి చెట్లు చేమలు, మరోవైపు బంజరు నేల ఉన్న లోయకు తోలుకెళ్ళా రనుకోండి. అప్పుడు మీరు మీ ఒంటెల్ని (బీడును వదలి) పచ్చిక ఉన్న ప్రదేశంలో మేపినా లేక (పచ్చికను వదలి) బీడులో మేపినా అది దేవుని నిర్ణీత అదృష్టం ప్రకారం మేపినట్లు కాదా?"

అంతలో అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అక్కడికి చేరుకున్నారు. ఆయన ఏదో పని మీద వెళ్ళి తిరిగొచ్చారు. విషయం తెలుసుకొని ఆయన "నా దగ్గర ఈ సమస్యకు సంబంధించిన జ్ఞానం ఉంది. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక ప్రాంతంలో అంటు వ్యాధి ప్రబలి ఉందని మీరు వింటే అక్కడికి వెళ్ళకండి. ఒకవేళ మీరున్న ప్రాంతంలోనే అంటువ్యాధి ప్రబలితే దాన్నుంచి తప్పించుకోవాలన్న ఉద్దేశ్యంతో అక్కడి నుండి (వేరేచోటికి) వెళ్ళకండి" అని చెప్పారు.

ఈ హదీసు విని ఉమర్ (రజి) దైవానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అక్కణ్ణుంచి (మదీనాకు) తిరుగు ప్రయాణమయ్యారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తిబ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మూలంలో 'అజ్‌నాద్' అనే పదం వచ్చింది, ఇక్కడ అజ్‌నాద్ అంటే సిరియా దేశపు ఐదు నగరాలు: పలస్తీనా, జోర్డాన్, డెమాస్కస్, హిమ్స్, ఖిన్‌సిరీన్ (ఇవ్వె అల్లాన్). పై హదీసులో హజ్రత్ ఉమర్ (రజి) మరియు ఆయన సహచరుల అభిప్రాయం దైవప్రవక్త (స)గారి ప్రవచనానికి అనుగుణంగా ఉంది. అందుకే హజ్రత్ ఉమర్ (రజి)గారు తన అభిప్రాయం దైవప్రవక్త హదీసుకు అనుగుణంగా ఉన్నట్లు రుజువైనందున ఆయన అల్లాహ్‌కు కృతజ్ఞతలర్పించారు. అంతకు ముందు అన్సార్ మరియు ముహాజిర్ సహాబీల్లోని ఒక వర్గం వెలిబుచ్చిన అభిప్రాయం కూడా షరీఅత్ యొక్క ఏదేని మూలం మీద ఆధారపడి ఉన్నప్పటికీ పరిస్థితుల స్వరూపం దృష్ట్యా ఆ నిర్ణయం సరికాదని తేలింది. వీరు దేవుని మీద మొక్కవోని విశ్వాసం, త్యాగభావం, నిస్వార్థం మొదలగు షరీఅతు మూలాలను దృష్టిలో పెట్టుకొని, ఒకసారి ఓ ధర్మకార్యం తలపెట్టిన తర్వాత నగరంలో అంటువ్యాధి ప్రబలి ఉందన్న భయంతో దైవకార్యాన్ని విరమించుకోరాదని అభిప్రాయపడ్డారు. దీనికి భిన్నంగా మరొక వర్గం ముందుజాగ్రత్త, చేజేతులా వినాశాన్ని కొనితెచ్చుకోకుండా ఉండటం లాంటి షరీఅతు ప్రబోధనల్ని దృష్టిలో పెట్టుకొని అంటువ్యాధి ప్రబలి ఉన్న నగరంలోకి ప్రవేశించకుండా ఉండటమే మేలని అనుకుంది. చివరికి ఉమర్ (రజి) మరియు ఆయన సహచరుల అభిప్రాయానికి దైవప్రవక్త (స) హదీసు కూడా బలం చేకూర్చింది.

١٧٩٤ ـ وَعَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِذَا سَمِعْتُمُ الطَّاعُونَ بِأَرْضٍ، فَلَا تَدْخُلُوهَا، وَإِذَا وَقَعَ بِأَرْضٍ، وَأَنْتُمْ فِيهَا، فَلَا تَخْرُجُوا مِنْهَا» متفقٌ عليه.

1794. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: "ఏదయినా ప్రాంతంలో ప్లేగు వ్యాధి ఉందని తెలిస్తే మీరు అక్కడికి వెళ్ళకండి. మీరు ఏదయినా ప్రాంతంలో ఉన్నప్పుడు అక్కడ ప్లేగు వ్యాధి వ్యాపిస్తుంటే మీరు అక్కడి నుంచి (వేరేచోటుకి) వెళ్ళకండి." *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని తిబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలామ్ ప్రకరణం)

362వ అధ్యాయం

٣٦٢ - بَابُ التَّغْلِيظِ فِي تَحْرِيمِ السِّحْرِ

చేతబడి చేయటం, నేర్చుకోవటం కఠినంగా నిషేధించబడింది

قَالَ اللهُ تَعَالَى: ﴿وَمَا كَفَرَ سُلَيْمَٰنُ وَلَٰكِنَّ ٱلشَّيَٰطِينَ كَفَرُوا۟ يُعَلِّمُونَ ٱلنَّاسَ ٱلسِّحْرَ﴾ الآية [البقرة: ١٠٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"వాస్తవంగా సులైమాను ఎన్నడూ అవిశ్వాసానికి ఒడిగట్టలేదు. అసలు అవిశ్వాసానికి పాల్పడింది ప్రజలకు చేతబడిని బోధించే షైతానులే." (బఖర:102)

١٧٩٥ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «اجْتَنِبُوا السَّبْعَ المُوبِقَاتِ» قَالُوا: يَا رَسُولَ اللهِ! وَمَا هُنَّ؟ قَالَ: «الشِّرْكُ بِاللهِ، وَالسِّحْرُ، وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ، وَأَكْلُ الرِّبَا، وَأَكْلُ مَالِ الْيَتِيمِ، وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ، وَقَذْفُ المُحْصَنَاتِ المُؤْمِنَاتِ الْغَافِلَاتِ» متفقٌ عليه.

1795. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ప్రాణాంతకమైన ఏడు విషయాలకు దూరంగా ఉండండి" అని బోధించారు. దానికి సహచరులు, "దైవ ప్రవక్తా! ఏమిటవి?" అని అడిగారు. అందుకాయన ఇలా వివరించారు: "దైవత్వంలో అల్లాహ్‌కు ఇతరుల భాగస్వామ్యం అంటగట్టటం, చేతబడి చేయటం, దేవుడు నిషిద్ధం చేసిన ప్రాణిని అన్యాయంగా చంపటం, వడ్డీ తినటం, అనాథుని సొమ్ము తినేయటం, దైవవిరోధులతో యుద్ధం జరిగినప్పుడు వెన్నుచూపి పారిపోవటం,

అమాయకులు, సౌశీల్యవతులు
అయిన విశ్వాస స్త్రీల మీద అభాం
డాలు వేయటం."

(బుఖారీ-ముస్లిం)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు "తహ్రీము అమ్‌వాలిల్ యతీమి" అన్న అధ్యాయంలో కూడా వచ్చింది. పైన పేర్కొనబడిన పనులన్నీ నిషిద్ధమైన పనులు. వాటిలోనే చేతబడి నేర్చుకోవటం, నేర్పించటం కూడా ఉన్నాయి. వాటిని రుజువు చేయటానికే గ్రంథకర్త ఈ హదీసును ఇక్కడ ప్రస్తావించారు.

363వ అధ్యాయం

٣٦٣ - بَابُ النَّهْيِ عَنِ الْمُسَافَرَةِ بِالْمُصْحَفِ إِلَى بِلاَدِ الْكُفَّارِ إِذَا خِيفَ وُقُوعُهُ بِأَيْدِي الْعَدُوِّ

ఖుర్‌ఆన్ దైవతిరస్కారుల చేతుల్లోకి వెళ్ళిపోయే ప్రమాదముంటే వారి ప్రాంతాలకు ప్రయాణం చేసినప్పుడు దాన్ని వెంట తీసుకొని వెళ్ళరాదు

١٧٩٦ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُسَافَرَ بِالْقُرْآنِ إِلَى أَرْضِ الْعَدُوِّ. متفقٌ عليه.

1796. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం ఖుర్‌ఆన్ వెంట పెట్టుకొని శత్రు ప్రాంతాలకు ప్రయాణం చేయటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఇమారత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

శత్రువులు ఖుర్‌ఆన్ పట్ల అనుచితంగా, అమర్యాదకరంగా ప్రవర్తిస్తారన్న భయంతో ఇలా చెప్పటం జరిగింది. ఒకవేళ అటువంటి ప్రమాదాలేవీ లేనప్పుడు ఖుర్‌ఆన్‌ను వెంట తీసుకెళ్ళటంలో తప్పులేదు. ప్రస్తుత కాలంలో అవిశ్వాసుల దేశాల్లో సైతం లక్షలాది ముస్లింలు నివసిస్తున్నారు. అటువంటి ప్రదేశాలకు కేవలం ఖుర్‌ఆన్ మాత్రమే కాదు ఇస్లామీయ సాహిత్యం మొత్తం తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉంటుంది.

364వ అధ్యాయం

٣٦٤ - بَابُ تَحْرِيمِ اسْتِعْمَالِ إِنَاءِ الذَّهَبِ وَإِنَاءِ الْفِضَّةِ فِي الأَكْلِ وَالشُّرْبِ وَالطَّهَارَةِ وَسَائِرِ وُجُوهِ الإِسْتِعْمَالِ

తినటం, త్రాగటం, శుభ్రం చేసుకోవటం లాంటి ఇతర ఉపయోగాల నిమిత్తం వెండి, బంగారు పాత్రలను ఉపయోగించరాదు

١٧٩٧ - عَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «الَّذِي يَشْرَبُ فِي آنِيَةِ الْفِضَّةِ إِنَّمَا يُجَرْجِرُ فِي بَطْنِهِ نَارَ جَهَنَّمَ» متفقٌ عَلَيْهِ. وفي رِوَايَةٍ لِمُسْلِمٍ: «إِنَّ الَّذِي يَأْكُلُ أَوْ يَشْرَبُ فِي آنِيَةِ الْفِضَّةِ وَالذَّهَبِ».

1797. హజ్రత్ ఉమ్మె సలమా (రజి. అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: వెండి పాత్రలో త్రాగేవాడు తన కడుపులో నరకాగ్నిని నింపుకుంటున్నట్లే. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "బంగారం, వెండి పాత్రల్లో తినేవాడు, త్రాగేవాడు (నరకాగ్నితో కడుపు నింపుకున్నట్లే)" అని ఉంది.

(సహీహ్ బుఖారీలోని అష్రిబా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనత్ ప్రకరణం)

١٧٩٨ - وعنْ حُذَيْفَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: إِنَّ النَّبِيَّ ﷺ نَهَانَا عَنِ الحَرِيرِ، وَالدِّيبَاجِ، وَالشُّرْبِ فِي آنِيَةِ الذَّهَبِ

1798. హజ్రత్ హుజైఫా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని పల్చటి, ముతక పట్టువస్త్రాలు ఉపయోగించవద్దని, బంగారం, వెండి పాత్రల్లో త్రాగవద్దని గట్టిగా తాకీదు చేశారు. ఆయన

وَالْفِضَّةِ، وقال: «هُنَّ لهُمْ في الدُّنْيَا وَهِيَ لَكُمْ في الآخِرَةِ» مُتَّفَقٌ عَلَيْهِ. وفي روايةٍ في الصَّحِيحَيْنِ عَنْ حُذَيْفَةَ رَضِيَ اللهُ عَنْهُ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يقولُ: «لا تَلْبَسُوا الحَرِيرَ وَلا الدِّيبَاجَ، وَلَا تَشْرَبُوا في آنِيَةِ الذَّهَبِ وَالْفِضَّةِ وَلا تَأْكُلُوا في صِحَافِهَا».

ఇలా అన్నారు: ప్రపంచంలో ఇవి అవిశ్వాసులకు ఉద్దేశించబడినవి. పరలోకంలో అవి మనకు ప్రత్యేకించ బడతాయి. (బుఖారీ-ముస్లిం)

బుఖారీ, ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో హుజైఫా (రజి) ఈ విధంగా వివరిస్తున్నారు: దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా నేను విన్నాను: ముతక, పల్చటి పట్టువస్త్రాలు ధరించకండి. బంగారం, వెండి గ్లాసుల్లో త్రాగకండి, వాటి కంచాల్లో తినకండి.

(సహీహ్ బుఖారీలోని అష్‌రిబా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

١٧٩٩ ـ وَعَنْ أَنَسِ بنِ سِيْرِينَ قالَ: كنْتُ مَعَ أَنَسِ بنِ مالِكٍ رَضِيَ اللهُ عَنْهُ عِنْدَ نَفَرٍ مِنَ المَجُوسِ، فَجِيءَ بِفَالُوذَجٍ على إِنَاءٍ مِنْ فِضَّةٍ، فَلَمْ يَأْكُلْهُ، فَقِيلَ لَهُ حَوِّلْهُ، فَحَوَّلَهُ عَلى إِنَاءٍ مِنْ خَلَنْجٍ، وَجِيءَ بِهِ فَأَكَلَهُ. رواه البيهقي بإسْنادٍ حَسَنٍ. «الخَلَنْجُ»: الجَفْنَةُ.

1799. హజ్రత్ అనస్ బిన్ సీరీన్ కథనం: నేను అనస్ (రజి)తోపాటు కొందరు అగ్నిపూజారుల దగ్గర కూర్చొని ఉన్నాను. అప్పుడు ఒక వెండి పళ్ళెంలో ఫాలూదా (లేక ఒక రకమైన మిఠాయి) ఆయనకు సమర్పించబడింది. ఆయన అది తినలేదు. వారు ఆయన్ని దాన్ని వేరే పళ్ళెంలో వేసుకోమని చెప్పారు. ఆయన దాన్ని చెక్క పళ్ళెంలోకి మార్పించారు. ఆ తర్వాత అది ఆయనకు సమర్పించబడింది. అప్పుడు ఆయన దాన్ని తిన్నారు.

(బైహఖీ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు).

(సునన్ కుబ్రాలోని తహారత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) పై హదీసుల ద్వారా తెలిసిందేమిటంటే బంగారు వెండి పాత్రల్లో తినటం, త్రాగటం లేక వాటిని మరే విధంగానయినా ఉపయోగించటం నిషిద్ధం. ఎందుకంటే వాటిని ఉపయోగించటం గర్వానికి చిహ్నం. కనుక అలంకరణ, ముస్తాబు కోసం వాటిని ఉపయోగించటం కూడా సరికాదు. అయితే స్త్రీలు మాత్రం వీటితో తయారు చేయబడిన ఆభరణాలు ధరించవచ్చు. హదీసుల్లో ఈ మేరకు అనుమతి ఉంది. అయితే కొద్దిమంది పండితులు ఈ హదీసుల ఆధారాల్లో బలహీనత ఉందని చెప్పి స్త్రీలు సయితం బంగారు ఆభరణాలు ధరించటానికి అనుమతి లేదని అభిప్రాయపడ్డారు. షేఖ్ అల్‌బానీ గారు 'ఆదాబుజ్జఫాఫ్' గ్రంథంలో ఈ అంశాన్ని సవివరంగా చర్చించారు. ఏమయినప్పటికీ ఇతర పండితులు వీరి ఈ అభిప్రాయంతో ఏకీభవించటం లేదు.

2) పురుషులు పట్టు వస్త్రాలు ధరించటానికి ఎంతమాత్రం అనుమతి లేదు. అలాగే స్త్రీల కోసం ప్రత్యేకంగా తయారు చేయబడే లేక కేవలం స్త్రీలు మాత్రమే ఉపయోగించే పట్టుని పోలిన వస్త్రాలు కూడా పురుషుల కొరకు నిషిద్ధమే. పురుషుల కొరకు పట్టువస్త్రాలు నిషేధించబడటానికి కారణం ఏమిటంటే పట్టువస్త్రాల్లోని సున్నితత్వం, నాజూకుతనం పురుష స్వభావానికి విరుద్ధం. అందువల్లనే పురుషుల కొరకు పట్టువస్త్రాలను నిషేధించటం జరిగింది. మొత్తానికి దీనిద్వారా ఇస్లాం యొక్క స్వభావం వెల్లడౌతోంది. తినటం, త్రాగటం, అలంకరణ, వస్త్రధారణ మొదలగు విషయాల్లో ఇస్లాం ధర్మం నిరాడంబరతను, సాత్వికతను ఇష్టపడుతుంది. దీనికి భిన్నంగా ఆడంబరాన్ని, గర్వాహంకారాలను అది తీవ్రంగా అసహ్యించుకుంటుంది.

365వ అధ్యాయం

٣٦٥ - بَابُ تَحْرِيمِ لُبْسِ الرَّجُلِ ثَوْباً مُزَعْفراً

పురుషులు కాషాయ రంగు దుస్తులు ధరించటం నిషిద్ధం

١٨٠٠ - عَنْ أنسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى النَّبِيُّ ﷺ أَنْ يَتَزَعْفَرَ الرَّجُلُ. متفقٌ عليه.

1800. హజ్రత్ అనస్ (రజి) కథనం: పురుషుడు కాషాయ రంగు దుస్తులు ధరించటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణాలు)

١٨٠١ - وعَنْ عَبدِ اللهِ بن عَمْرِو بن العاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: رَأَى النَّبِيُّ ﷺ عَلَيَّ ثَوْبَيْنِ مُعَصْفَرَيْنِ فقَالَ: «أُمُّكَ أَمَرَتْكَ بهذا؟» قلتُ: أَغْسِلُهُمَا؟ قال: «بَلْ أَحْرِقْهُمَا». وفي روايةٍ، فقالَ: «إِنَّ هذا مِنْ ثِيَابِ الكُفَّارِ فَلا تَلْبَسْهَا» رواه مسلم.

1801. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం: నేను రెండు పసుపు పచ్చదుస్తులు ధరించి ఉండగా దైవప్రవక్త (సల్లం) నన్ను చూసి, "ఈ దుస్తులు తొడుక్కోమని మీ అమ్మ చెప్పిందా?" అని అన్నారు. (దైవ ప్రవక్త(స) అయిష్టతను గ్రహించి) నేను, "వీటిని (రంగుపోయేలా) ఉతుక్కో మంటారా? (దైవప్రవక్తా!)" అని అడి గాను. అందుకాయన "కాదు, వాటిని కాల్చేయి" అన్నారు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆయన "ఇవి అవిశ్వాసుల దుస్తులు, వీటిని నువ్వు ధరించకు" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఉన్‌పుర్ రంగు పసుపుపచ్చగా కాషాయ రంగును పోలి ఉంటుంది. సాధారణంగా స్త్రీలే ఈ రంగు దుస్తులు ధరిస్తారు. అదీగాక అవిశ్వాసుల్లో కొందరు తమ మత చిహ్నంగా ఈ రంగు దుస్తులు ధరిస్తారు. పై రెండు వర్గాలను అనుసరించకుండా ఉండటానికి ఈ హదీసులో అలాంటి రంగు దుస్తులు ధరించకూడదని చెప్పటం జరిగింది.

366వ అధ్యాయం

٣٦٦ - بَابُ النَّهْيِ عَنْ صَمْتِ يَوْمٍ إِلَى اللَّيْلِ

రోజల్లా మౌనవ్రతం పాటించటం నిషిద్ధం

١٨٠٢ - عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: حَفِظْتُ عَنْ رَسُولِ اللهِ ﷺ: «لا يُتْمَ بَعْدَ احْتِلامٍ، وَلا صُمَاتَ يَوْمٍ إِلَى اللَّيْلِ» رواه أبو داود بإسنادٍ حسن.

1802. హజ్రత్ అలీ (రజి) కథనం: "వయోజనులైన తర్వాత అనాధతనం ఉండదు. పగలు నుంచి రాత్రిదాకా మౌనవ్రతం పాటించే ఆచారానికి (షరీఅత్‌లో) ఎలాంటి విలువ లేదు" అనే విషయాలు నేను దైవప్రవక్త (సల్లం) నుంచి విని గుర్తుపెట్టుకున్నాను.

(అబూదావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు)

قالَ الخَطَّابِيُّ في تفسيرِ هذا الحديثِ: كَانَ مِنْ نُسُكِ الجَاهِلِيَّةِ الصُّمَاتُ، فَنُهُوا في الإِسْلَامِ عَنْ ذٰلِكَ، وَأُمِرُوا بِالذِّكْرِ وَالحَدِيثِ بِالخَيْرِ.

ఇమామ్ ఖత్తాబీ ఈ హదీసు గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు: అజ్ఞాన కాలం నాటి ఆరాధనల్లో మౌనవ్రతం కూడా ఉండేది. ఇస్లాం దీనిని నిషేధించి, "(మౌనంగా ఉండే బదులు) దేవుణ్ణి కీర్తించండి, మంచి మాటలు మాట్లాడండి" అని ఆదేశించింది.

(సుననె అబూదావూద్‌లోని వసాయా ప్రకరణం)

١٨٠٣ - وَعَنْ قيسِ بنِ أبي حَازِمٍ قالَ: دَخَلَ أَبُو بكرٍ الصِّدِّيقُ رَضِيَ اللهُ عَنْهُ عَلى امْرَأَةٍ مِنْ أَحْمَسَ يُقالُ لَهَا: زَيْنَبُ، فَرَآهَا لا تَتَكَلَّمُ. فقالَ: مَا لَهَا لا تَتَكَلَّمُ؟

1803. హజ్రత్ ఖైస్ బిన్ అబూ హాజిమ్ (రజి) కథనం: అబూ బక్ర్ (రజి) జైనబ్ అనబడే ఒకానొక అహ్మస్ తెగ స్త్రీ దగ్గరికి వెళ్ళారు. చూస్తే ఆమె ఎవరితోనూ మాట్లాడటం లేదు. అది

فقالُوا: حَجَّت مُصْمِتَةً، فقالَ لَهَا: تَكَلَّمِي فَإِنَّ هذا لا يَحِلُّ، هذا منْ عَمَلِ الجَاهِلِيَّةِ! فَتَكَلَّمَتْ. رواه البخاري.

గమనించి ఆయన "ఈవిడ మాట్లాడదు ఎందుకని?" అని జనాన్ని అడిగితే, "తను (ఎవరితోనూ) మాట్లాడనని మొక్కుకుంది" అని చెప్పారు జనం. అది విని ఆయన ఆ మహిళను ఉద్దేశించి "మాట్లాడు. మౌన వ్రతం ధర్మసమ్మతం కాదు. ఇది అజ్ఞాన కాలపు ఆచారం" అని చెప్పారు. అప్పట్నుంచి ఆమె (మౌనవ్రతాలు మాని) మాట్లాడటం మొదలెట్టింది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని మనాఖిబుల్ అన్సార్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) అనాథలు బాల్యంలో మాత్రమే అనాథలుగా పరిగణించబడతారు. వయోజనులైన తర్వాత ఎవరినీ అనాథలుగా భావించటం జరగదు. ఇహ్తెలామ్ (నిద్రలో వీర్య స్థలనం జరగటం) వయోజన దశగా నిర్ణయించబడింది. అయితే దీనికి నిర్ణీత వయస్సు అనేది ఏదీ లేదు. వివిధ దేశాలకు చెందిన పిల్లలు విభిన్న వయసుల్లో ఇహ్తెలామ్ దశకు చేరుకుంటారు. అక్కడి వాతావరణ పరిస్థితులు దానికి కారణమవుతుంటాయి.

2) అజ్ఞానకాలంలో మౌనవ్రతాన్ని కూడా ఒక ఆరాధనగా, దైవసామీప్యానికి చేరుకునే ఒక మార్గంగా భావించేవారు. ఇటువంటి ఇబ్బందులతో కూడుకున్న ఆరాధనా పద్ధతులకు ఇస్లాంలో అనుమతి లేదు. అందుకని ఆరాధనా ఉద్దేశంతో మౌనంగా ఉండటాన్ని వారించటం జరిగింది. మౌనంగా ఉండటం కన్నా అల్లాహ్‌ను ధ్యానిస్తూ, ఆయన పవిత్రతను, గొప్పదనాన్ని కీర్తిస్తూ ఉండటం ఎంతో మేలని ఇస్లాం నొక్కివక్కాణిస్తోంది. అయితే అశ్లీలం మాట్లాడటం, అబద్ధాలు చెప్పటం, చాడీలు చెప్పుకోవటం కంటే మౌనంగా ఉండటమే శ్రేయస్కరమని మాత్రం చెబుతుంది.

367వ అధ్యాయం

٣٦٧ - بَابُ تَحْرِيمِ انْتِسَابِ الإِنْسَانِ إِلَى غَيْرِ أَبِيهِ وَتَوَلِّيهِ غَيْرَ مَوَالِيهِ

తన రక్త సంబంధాన్ని, తన బానిసత్వ సంబంధాన్ని వక్రీకరించుకోవటం నిషిద్ధం

١٨٠٤ - عَنْ سَعْدِ بنِ أَبي وَقَّاصٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنِ ادَّعَى إِلَى غَيْرِ أَبِيهِ وَهُوَ يَعْلَمُ أَنَّهُ غَيْرُ أَبِيهِ، فالجَنَّةُ عَلَيْهِ حَرَامٌ» متفقٌ عَلَيْهِ.

1804. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక వ్యక్తి తన తండ్రి కాని వాణ్ణి - అతను తన తండ్రి కాడని తెలిసి ఉన్నప్పటికీ- తన కన్నతండ్రిగా సూచించుకుంటే అతనికి స్వర్గం నిషిద్ధం అవుతుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫరాయిజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

١٨٠٥ - وعن أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لا تَرْغَبُوا عَنْ آبَائِكُمْ، فَمَنْ رَغِبَ عَنْ أَبِيهِ، فَهُوَ كُفْرٌ» متفقٌ عليه.

1805. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కన్న తండ్రిని తండ్రిగా అంగీకరించకపోవటం కుఫ్ర్ (సత్యతిరస్కారం) అవుతుంది. కనుక మీరు మీ తాతముత్తాతలకు విముఖులయిపోకండి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫరాయిజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల భావం ఒక్కటే. ఉద్దేశ్యపూర్వకంగా తన తండ్రి గురించి చెప్పకుండా వేరొకర్ని తన కన్నవారుగా చెప్పుకోవటం. ఇలా చేయటం అక్రమం అని తెలిసి కూడా ఎవడైనా ఈ దైవాజ్ఞను అబద్ధంగా కొట్టిపారేస్తే అతను కాఫిర్ (దైవతిరస్కారి) అవుతాడు. మరెవడైనా అలా చేయటం హరామ్ అని భావిస్తూనే ప్రాపంచికపరమైన లాభాల కోసమో, ఇతరుల సిరిసంపదల మీద ఆశతోనో అలా చెబుతున్నట్లయితే అప్పుడు కూడా అది ఘోరపాపం (గునాహె కబీరా) గానే భావించబడుతుంది. దీనికి ఒడిగట్టినవాడు తన పాపానికి నరకంలో శిక్ష అనుభవించిన తర్వాతగాని స్వర్గభాగ్యాలకు నోచుకోడు. రక్తసంబంధాల పరిరక్షణ నిమిత్తం ఇటువంటి అక్రమ పద్ధతులను ఘోరమైన పాపాలుగా పేర్కొనటం జరిగింది. రక్త సంబంధ హక్కులకు ఇస్లాంలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఆ సంబంధాలను గనక పరిరక్షించకపోతే హక్కుల అపహరణ మొదలవుతుంది.

١٨٠٦ ـ وَعَنْ يزيدَ بنِ شريكِ بنِ طارِقٍ قالَ: رَأَيْتُ عَلِيّاً رَضِيَ اللهُ عَنْهُ عَلى المِنْبَرِ يَخْطُبُ، فَسَمِعْتُهُ يَقُولُ: لا وَاللهِ! مَا عِنْدَنَا مِنْ كِتَابٍ نَقْرَؤُهُ إِلَّا كِتَابَ اللهِ، وَمَا فِي هذِهِ الصَّحِيفَةِ، فَنَشَرَهَا فَإِذا فِيهَا أَسْنَانُ الإِبِلِ، وَأَشْيَاءُ مِنَ الجِرَاحَاتِ، وَفِيهَا: قالَ رَسولُ اللهِ ﷺ: «المَدِينَةُ حَرَمٌ مَا بَيْنَ عَيْرٍ إِلَى ثَوْرٍ، فَمَنْ أَحْدَثَ فِيهَا حَدَثاً، أَوْ آوَى مُحْدِثاً، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ وَالمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ، لا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ القِيَامَةِ صَرْفاً وَلا عَدْلاً، ذِمَّةُ المُسْلِمِينَ وَاحِدَةٌ، يَسْعَى بِهَا أَدْنَاهُمْ، فَمَنْ أَخْفَرَ مُسْلِماً، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ

1806. హజ్రత్ యజీద్ బిన్ షరీక్ బిన్ తారిఖ్ (రజి) కథనం: హజ్రత్ అలీ (రజి) వేదికమీద నించొని ఉపన్యాసం ఇస్తూ ఇలా అంటుండగా నేను చూశాను: దైవం సాక్షి! ఈ గ్రంథం మరియు ఈ ప్రతిలో ఉన్న ఆదేశాలు తప్ప మా దగ్గర మరే పఠన గ్రంథమూ లేదు. ఆ మాట చెప్పి ఆయన ఆ ప్రతిని తెరిచి చూపించారు. అందులో (రక్తపరిహారానికి చెల్లించవలసిన) ఒంటెల వయస్సులు, గాయాలకు (చెల్లించవలసిన నష్టపరిహార) ఆదేశాలు కొన్ని రాయబడి ఉన్నాయి. అందులోనే దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారని ఉంది: మదీనా నగరం ఐర్ నుంచి సౌర్ వరకు పవిత్ర (నిషిద్ధ) ప్రాంతం. ఇక్కడ ఎవరైనా బిద్అత్‌లు సృష్టిస్తే లేక బిద్అత్‌లు

وَالمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ لَا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ الْقِيَامَةِ صَرْفاً وَلا عَدْلاً، وَمَنِ ادَّعَى إِلَى غَيْرِ أَبِيهِ، أَوِ انْتَمَى إِلَى غَيْرِ مَوَالِيهِ، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ وَالمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ، لا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ الْقِيَامَةِ صَرْفاً وَلا عَدْلاً». متفقٌ عليه. «ذِمَّةُ الْمُسْلِمِينَ» أَيْ: عَهْدُهُمْ وَأَمَانَتُهُمْ. وَ«أَخْفَرَهُ»: نَقَضَ عَهْدَهُ. وَ«الصَّرْفُ»: التَّوْبَةُ، وَقِيلَ الحِيلَةُ. وَ«الْعَدْلُ»: الْفِدَاءُ.

సృష్టించేవాడికి ఆశ్రయం కల్పిస్తే అతనిమీద దేవుని శాపం, దైవదూతల మరియు ప్రజలందరి శాపం పడుతుంది. ప్రళయదినాన దేవుడు అతని ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ అంగీకరించడు. ముస్లిం లందరి ప్రమాణం ఒక్కటే. వారిలోని అత్యంత అల్పుడు సైతం దానికోసం కృషిచేయగలడు. ఎవరైనా ఒక ముస్లిం ప్రమాణాన్ని భగ్నం చేస్తే అతని మీద దేవుని, దైవదూతల మరియు ప్రజ లందరి శాపం పడుతుంది. ప్రళయ దినాన దేవుడు ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ అంగీక రించడు. ఎవరైనా తన కన్న తండ్రిని కాదని వేరొకణ్ణి తన తండ్రిగా తలచు కుంటే లేక తన యజమానిని కాదని వేరొకర్ని తన యజమానిగా సూచించు కుంటే అతని మీద దేవుని, దైవ దూతల మరియు ప్రజలందరి శాపం పడుతుంది. ప్రళయదినాన దేవుడు అతని ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ ఆమోదించడు.

(బుఖారీ-ముస్లిం)

"జిమ్మతుల్ ముస్లిమీన్" అంటే ముస్లింల ప్రమాణం, ముస్లింలు ఎవరికైనా రక్షణ కల్పించటం అని అర్థం. అఖ్ ఫరహూ అంటే, "అతను

ఆ ప్రమా ణాన్ని భగ్నం చేస్తే" అని అర్థం. 'సర్‌ఫున్' అంటే పశ్చాత్తాపం, 'అద్‌లున్' అంటే పరిహారం అని భావం.

(సహీహ్ బుఖారీలోని ఫరాయెజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని ఇత్ఖ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసు మూలంలో 'ఐర్' మరియు 'సౌర్' అనే రెండు పదాలు ఉపయోగించ బడ్డాయి. ఇవి మదీనా నగరంలోని రెండు కొండల పేర్లు. ఈ రెండు కొండల మధ్యగల ప్రాంతం 'హరమ్' (నిషిద్ధ) ప్రాంతంగా ఖరారు చేయబడింది. కనుక మక్కా హరమ్ ప్రాంతంలో మాదిరిగానే ఇక్కడ కూడా జంతువులను వేటాడటం, చెట్లు నరకటం ధర్మసమ్మతం కాదు. అలాగే అవిశ్వాసులు, ముష్రిక్కులు ఈ ప్రాంతంలో అడుగుపెట్టటానికి కూడా అనుమతి ఉండదు.

హదీసు మూలంలో 'సర్‌ఫున్', 'అద్‌లున్' అనే మరో రెండు పదాలు వాడబడ్డాయి. పండితులు ఈ పదాలకు ఎన్నో అర్థాలు చెప్పారు. వాటిలో అన్నిటికంటే బాగా ప్రచారం పొందిన అర్థాలనే మేము తర్జుమాలో తీసుకున్నాం. అవి: సర్‌ఫున్, అంటే విధిగా నిర్ణయించబడిన ఆరాధనలు. అద్‌లున్ అంటే నఫిల్ ఆరాధనలు. ఆ తర్వాత బాగా ప్రచారంలో ఉన్న అర్థాలు గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మతై) హదీసు చివర్లో పేర్కొన్నవి. 'సర్‌ఫున్' అంటే పశ్చాత్తాపం, 'అద్‌లున్' అంటే పరిహారం. ప్రళయదినాన అలాంటి పాపాత్ముల పశ్చాత్తాపమూ ఆమోదించ బడదు. వారి నుండి ఎలాంటి పరిహారమూ స్వీకరించబడదన్న మాట!

దీని ద్వారా పై హదీసులో పేర్కొనబడిన మూడు కార్యాలూ ఎంతటి ఘోరమైన పాపాలో బోధపడుతోంది. దైవప్రవక్త (స) హజ్రత్ అలీగారికి ఏవో కొన్ని ప్రత్యేక ఆదేశాలిచ్చారనీ, ఆ ఆదేశాలు ఆయనకు తప్ప మరెవ్వరికీ ఇవ్వలేదని నేడు కొంతమంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం సత్యం లేదన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా మనకు బోధపడుతోంది. సూఫీ, షియా వర్గాల్లో మనకు ఇటువంటి వాదనలు వినపడ్తుంటాయి. ఇవన్నీ ప్రజలు కల్పించుకున్న మాటలే గాని వీటిలో రవ్వంత కూడా సత్యం లేదు. దైవప్రవక్త బోధనలు సార్వజనీనమై ఉంటాయి. తన ఆదేశాలను, బోధనలను కొందరికి మాత్రమే పరిమితం చేయటం దైవప్రవక్త ఔన్నత్యానికే విరుద్ధం.

١٨٠٧ ـ وَعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رسولَ اللهِ ﷺ يَقُولُ: «لَيْسَ مِنْ

1807. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నట్లు హజ్రత్ అబూ జర్ర్ (రజి) వివరించారు: ఉద్దేశ్యపూర్వకంగా తన తండ్రిని కాదని

رَجُلٍ ادَّعَى لِغَيْرِ أَبِيهِ وَهُوَ يَعْلَمُهُ إِلَّا كَفَرَ، وَمَنِ ادَّعَى مَا لَيْسَ لَهُ، فَلَيْسَ مِنَّا، وَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ، وَمَنْ دَعَا رَجُلاً بِالْكُفْرِ، أَوْ قَالَ: عَدُوَّ اللهِ، وَلَيْسَ كَذٰلِكَ إِلَّا حَارَ عَلَيْهِ» مُتَّفَقٌ عَلَيْهِ وَهٰذا لَفْظُ روايةِ مُسْلِمٍ.

వేరొకర్ని తన తండ్రిగా సూచించు కున్నవాడు కుఫ్రుకు (సత్య తిరస్కారానికి) ఒడిగట్టినట్లే. తనది కాని వస్తువుని తనదని దావా వేసేవాడు మాలోని వాడుకాడు. అతను నరకంలో తన నివాసం ఏర్పాటు చేసుకోవాలి. ఎవరైనా మరో వ్యక్తిని దైవతిరస్కారి (కాఫిర్) అనో లేక 'ఓ దైవవిరోధి!' అనో పిలిస్తే ఎదుటి వ్యక్తి అలాంటివాడు కాని పక్షంలో ఆ నింద అతని మీదే పడుతుంది. (బుఖారీ-ముస్లిం)

ఈ వ్యాక్యాలు ముస్లింలోనివి.

(సహీహ్ బుఖారీలోని మనాఖిబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

368వ అధ్యాయం

٣٦٨ - بَابُ التَّحْذِيرِ مِنِ ارْتِكَابِ مَا نَهَى اللهُ عَزَّ وَجَلَّ وَرَسُولُهُ ﷺ عَنْهُ

దేవుడు, దైవ ప్రవక్త (సల్లం) వారించిన విషయాల జోలికి పోరాదని హెచ్చరిక

قالَ اللهُ تَعَالى: ﴿فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾﴾ [النور: ٦٣]. وقال تَعالى: ﴿وَيُحَذِّرُكُمُ اللَّهُ نَفْسَهُ﴾ [آل عمران: ٣٠]. وقالَ تَعالى: ﴿إِنَّ بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ ﴿١٢﴾﴾ [البروج: ١٢]. وقالَ تَعالى: ﴿وَكَذَٰلِكَ أَخْذُ رَبِّكَ إِذَا أَخَذَ الْقُرَىٰ وَهِيَ ظَالِمَةٌ إِنَّ أَخْذَهُ أَلِيمٌ شَدِيدٌ ﴿١٠٢﴾﴾ [هود: ١٠٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"దైవప్రవక్త (సల్లం) ఆజ్ఞను ఉల్లంఘించే వారు తాము ఏదైనా ఉపద్రవంలో చిక్కుకు పోతామేమో అనీ, తమపై బాధాకరమైన శిక్ష ఏదైనా అవతరిస్తుందేమో అని భయపడాలి." *(నూర్: 63)*

"అల్లాహ్ తనకు భయపడండి అని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాడు." *(ఆలి ఇమ్రాన్:30)*

"నిశ్చయంగా నీ ప్రభువు పట్టు బహా గట్టిది." *(బురూజ్: 12)*

"నీ ప్రభువు ఒక దుర్మార్గపు నగరాన్ని శిక్షించదలిస్తే ఆయన శిక్ష ఇలాగే ఉంటుంది. నిజంగానే ఆయన శిక్ష బహుకఠినమైనది, బహు బాధాకరమైనది." *(హూద్: 102)*

١٨٠٨ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِنَّ اللهَ تَعَالى يَغَارُ، وَغَيْرَةُ اللهِ أَنْ يَأْتِيَ الْمَرْءُ مَا حَرَّمَ اللهُ عَلَيْهِ» متفقٌ عليه.

1808. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవునికి (కూడా) రోషం వస్తుంది. మనిషి దేవుడు నిషేధించిన కార్యాలకు

పాల్పడినప్పుడు ఆయనకు రోషం
వస్తుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని తౌబా ప్రకరణం)

ముఖ్యాంశాలు

దేవునికి రోషం రావటమంటే ఆగ్రహం రావటం అని భావం. చెడులు, అశ్లీల పనులు మొదలగు వాటిని దేవుడు నిషేధించాడు. దాసులు వాటికి పాల్పడితే ఆయనకు ఆగ్రహం వస్తుంది.

369వ అధ్యాయం

٣٦٩ ـ بَابُ مَا يَقُولُهُ وَيَفْعَلُهُ مَنِ ارْتَكَبَ مَنْهِيّاً عَنْهُ

నిషిద్ధ విషయాలకు పాల్పడినవాడు పాప నిష్కృతి కోసం ఏం చేయాలి? ఏం పలించాలి

قَالَ اللهُ تَعَالَى: ﴿ وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ الشَّيْطَانِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللَّهِ ﴾ [فصلت: ٣٦]. وَقَالَ تَعَالَى: ﴿ إِنَّ الَّذِينَ اتَّقَوْا إِذَا مَسَّهُمْ طَائِفٌ مِّنَ الشَّيْطَانِ تَذَكَّرُوا فَإِذَا هُم مُّبْصِرُونَ ﴾ [الأعراف: ٢٠١]. وقَالَ تَعَالَى: ﴿ وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنفُسَهُمْ ذَكَرُوا اللَّهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ وَمَن يَغْفِرُ الذُّنُوبَ إِلَّا اللَّهُ وَلَمْ يُصِرُّوا عَلَى مَا فَعَلُوا وَهُمْ يَعْلَمُونَ ﴿١٣٥﴾ أُولَٰئِكَ جَزَاؤُهُم مَّغْفِرَةٌ مِّن رَّبِّهِمْ وَجَنَّاتٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ۚ وَنِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴾ [آل عمران: ١٣٥، ١٣٦]. وقَالَ تَعَالَى: ﴿ وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَ الْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴾ [النور: ٣١].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ఒకవేళ నీకు షైతాన్ నుండి ఏదయినా దుష్ ప్రేరణ కలిగితే అప్పుడు అల్లాహ్ శరణు వేడుకో. ఆయన అన్నీ వినే వాడూ, అన్నీ ఎరిగినవాడూను."

(హామీమ్ అస్సజ్‌దా లేక ఫుస్సిలత్: 36)

"వాస్తవానికి భయభక్తులు కలవారి స్థితి ఇలా ఉంటుంది. ఎప్పుడైనా షైతాను ప్రభావం వల్ల వారికి ఏదైనా చెడు ఆలోచన తట్టిన ప్పటికీ, వారు తక్షణం అప్రమత్తులవుతారు. తరువాత వారు అవలంబించవలసిన సరైన మార్గం ఏమిటో వారికి స్పష్టంగా కనిపి స్తుంది." *(అరాఫ్: 201)*

"సజ్జనుల స్థితి ఎలా ఉంటుందంటే, ఎప్పు డైనా ఏదయినా అశ్లీల కార్యం వారివల్ల జరిగిపోతే లేదా ఏదైనా పాపం చేసి, వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న ట్లయితే, వెంటనే వారికి అల్లాహ్ జ్ఞాపకం వస్తాడు. అప్పుడు వారు ఆయనను తమ తప్పులు క్షమించు అని వేడుకుంటారు- ఎందుకంటే అల్లాహ్ తప్ప పాపాలను క్షమిం చగలిగేవాడు ఎవడున్నాడని- వారు తాము

చేసిన తప్పులను గురించి మొండివాదం చెయ్యరు. అలాంటి వారికి తమ ప్రభువు వద్ద లభించే ప్రతిఫలం ఏమిటంటే, ఆయన వారిని క్షమిస్తాడు. క్రింద సెలయేళ్లు ప్రవహించే ఉద్యానవనాలలోకి వారిని ప్రవేశింపజేస్తాడు. వారు అక్కడ శాశ్వతంగా ఉంటారు. మంచిపనులు చేసే వారికి ఎంత చక్కని ప్రతిఫలం!" *(ఆలి ఇమ్రాన్: 135,136)*

"విశ్వసించిన ప్రజలారా! మీరంతా కలిసి అల్లాహ్ వైపునకు మరలి క్షమాభిక్షను వేడుకోండి. మీకు సాఫల్యం కలగవచ్చు."
(నూర్: 31)

ముఖ్యాంశాలు

మనిషన్న తర్వాత అతని వల్ల తప్పులు జరగకుండా ఉండవు. అది మానవ సహజం. అయితే తప్పు చేసిన తర్వాత మొండివాదనలు చేయడం, చేసిన తప్పుని ఉద్దేశ్యపూర్వకంగా మళ్ళీమళ్ళీ చేయటం మాత్రం సమంజసం కాదు. దేవుని మీద విశ్వాసం కలిగివున్న మనుషులు తమవల్ల తప్పు జరిగిపోతే వెంటనే అందుకు పశ్చాత్తాపం చెంది దైవసన్నిధిలో క్షమాభిక్ష వేడుకుంటారు.

١٨٠٩ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْه عَنِ النَّبِيِّ ﷺ قالَ: «مَنْ حَلَفَ فَقَالَ في حَلِفِهِ: بِاللَّاتِ وَالْعُزَّى، فَلْيَقُلْ: لا إِلٰهَ إِلَّا الله، وَمَنْ قَالَ لِصَاحِبِهِ: تَعَالَ أُقَامِرْكَ فَلْيَتَصَدَّقْ». متفقٌ عليه.

1809. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: 'లాత్, ఉజ్జా (దేవుళ్ళ) మీద ఒట్టు' అని ప్రమాణం చేసినవాడు వెంటనే 'లా ఇలాహ ఇల్లల్లాహ్' పఠించాలి. అలాగే తన మిత్రునితో, "జూదం ఆడుకుందాం... రా" అన్నవాడు దానధర్మాలు చేయాలి.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

లాత్, ఉజ్జాలనేవి అరబ్బుల దేవతా విగ్రహాలు. వీటి మీదగాని మరే ఇతర విగ్రహం మీదగాని లేక దైవేతరుల్లో ఎవరిమీదనయినా గాని ప్రమాణం చేస్తే అది షిర్క్ (బహుదైవారాధన) అవుతుంది. ఒకవేళ ఎవరైనా ఆ విధంగా దేవేతరుల మీద ప్రమాణం చేస్తే వారు వెంటనే 'లా ఇలాహ ఇల్లల్లాహ్' కలిమా పఠించి సరిక్రొత్తగా విశ్వాసం స్వీకరించాలి. మరో విషయం ఏమిటంటే సత్కార్యాల వల్ల పాపకార్యాలు తొలగిపోతాయి. కనుక మనిషి తెలిసో తెలియకో పాపం చేస్తే దాని నిష్కృతి కోసం అతను దైవసన్నిధిలో పశ్చాత్తాప హృదయంతో క్షమాపణలు వేడుకొని స్తోమత మేరకు దానధర్మాలు చేయాలి.

١٨ ـ كِتَابُ الْمَنْثُوْرَاتِ وَالْمِلَحِ

18 పలు విషయాలకు సంబంధించిన హదీసులు

370వ అధ్యాయం

ప్రళయ చిహ్నాల ప్రకరణం

١٨١٠ ـ عَنِ النَّوَّاسِ بنِ سَمْعَانَ رَضِيَ اللهُ عَنْه قالَ: ذَكَرَ رَسُولُ اللهِ ﷺ الدَّجَّالَ ذَاتَ غَدَاةٍ، فَخَفَّضَ فِيهِ، وَرَفَّعَ حَتَّى ظَنَنَّاه في طَائفَةِ النَّخْلِ. فَلَمَّا رُحْنَا

1810. హజ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ (రజి) కథనం: ఒక రోజు ఉదయం దైవప్రవక్త (సల్లం) దజ్జాల్ ఉపద్రవం ఎంత నీచంగా, ఎంత ప్రమాదకరంగా ఉంటుందో వివరించారు. అది విని మేము ఆ దజ్జాల్ అనేవాడు ఇక్కడే ఈ ఖర్జూర పొదల్లోనే ఉన్నాడేమో అనుకున్నాం.

ఆ తర్వాత మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళినప్పుడు ఆయన మాలో ఉన్న ఆందోళనను గమనించి, "ఏమయింది మీకు?" అని అడిగారు. అందుకు మేము సమాధానమిస్తూ, "దైవప్రవక్తా! మీరు ప్రొద్దున దజ్జాల్ ఉపద్రవం ఎంత నీచంగా, మరెంత ప్రమాదకరంగా ఉంటుందో వివరించారు. అది విన్న తర్వాత మాకు ఆ దజ్జాల్ అనేవాడు ఇక్కడే, ఈ ఖర్జూర పొదల్లోనే ఉన్నాడేమోననిపించింది" అని అన్నాం. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా చెప్పారు:

إِلَيْهِ، عَرَفَ ذلكَ فِينَا، فقالَ: «مَا شَأْنُكُمْ؟» قُلْنَا: يَارَسُولَ اللهِ! ذَكَرْتَ الدَّجَّالَ الْغَدَاةَ، فَخَفَّضْتَ فِيهِ وَرَفَّعْتَ، حَتَّى ظَنَنَّاه في طَائِفَةِ النَّخْلِ فقالَ: «غَيْرُ الدَّجَّالِ أَخْوَفُنِي عَلَيْكُمْ؛ إِنْ يَخْرُجْ وَأَنَا فِيكُمْ، فَأَنَا حَجِيجُه دونكُم؛ وَإِنْ يَخْرُجْ وَلَسْتُ فِيكُمْ، فَامْرُؤٌ حَجِيجُ نَفْسِهِ، وَاللهُ خَلِيفَتِي عَلى كُلِّ مُسْلِم. إِنَّه شَابٌّ قَطَطٌ عَيْنُهُ طَافِيَةٌ، كأَنِّي أُشَبِّهُه بعَبْدِ الْعُزَّى بنِ قَطَنٍ، فَمَنْ أَدْرَكَهُ مِنْكُمْ، فَلْيَقْرَأْ عَلَيْهِ فوَاتِحَ سُورَةِ الْكَهْفِ؛ إِنَّه خَارِجٌ خَلَّةً بَيْنَ الشَّامِ وَالْعِرَاقِ، فَعَاثَ يَمِيناً وَعَاثَ شِمَالاً، يَاعِبَادَ اللهِ!

"మీ విషయంలో దజ్జాల్ కన్నా ఇతర విషయాల గురించి నాకు ఎక్కువ భయం వేస్తోంది. దజ్జాల్ గనక నా సమక్షంలో బయటికి వస్తే మీ అవసరం లేకుండా నేనొక్కణ్ణే అతన్ని ప్రతిఘటించగలను. ఒకవేళ అతను నా మరణానంతరం బయటికి వస్తే అప్పుడు ప్రతి ఒక్కడూ తన్నుతాను కాపాడుకోవాలి. అప్పుడు ప్రతి ముస్లిం కొరకు దేవుడు నా స్థానంలో ఉంటాడు (అంటే ఆయనే వారిని పర్యవేక్షిస్తాడు). ఆ దజ్జాల్ యువకుడై ఉంటాడు. అతనికి ఉంగరాల జుట్టు ఉంటుంది. అతని ఒక కన్ను (ద్రాక్ష పండులాగా) పైకి ఉబికి ఉంటుంది. నేనతన్ని అబ్దుల్ ఉజ్జా బిన్ ఖతన్‌తో పోలుస్తున్నాను. మీలో ఎవరికైనా అతను ఎదురుపడితే మీరు అతని మీద కహఫ్ సూరా ప్రారంభ సూక్తులు పఠించండి. అతను సిరియా-ఇరాక్‌ల మధ్యనున్న మార్గంలో ప్రత్యక్షమవు తాడు. కుడివైపు, ఎడమవైపు కల్లోలం రేకెత్తిస్తాడు. ఓ దైవదాసులారా! (ఆ సమయంలో) మీరు (ధర్మం మీద) స్థిరంగా నిలబడండి."

"అతను ఎంతకాలం ఈ భూమ్మీద ఉంటాడు?" అని మేము అడిగాం. అందుకాయన, "నలభై రోజులుంటాడు. వాటిలో ఒక రోజు ఒక

فَاثْبُتُوا» قُلْنَا: يارسولَ اللهِ! وَمَا لُبْثُه في الأرضِ؟ قالَ: «أَرْبَعُونَ يَوْماً: يَوْمٌ كَسَنَةٍ، وَيَوْمٌ كَشَهْرٍ، وَيَوْمٌ كَجُمُعَةٍ، وَسَائِرُ أَيَّامِهِ كَأَيَّامِكُمْ» قُلْنَا: يَا رَسُولَ اللهِ! فَذلكَ الْيَوْمُ الَّذِي كَسَنَةٍ أَتَكْفِينَا فِيهِ صَلاةُ يَوْمٍ؟ قال: «لا، اُقْدُرُوا لَهُ قَدْرَهُ» قُلْنَا: يَا رَسُولَ اللهِ! وَمَا إِسْرَاعُهُ في الأَرْضِ؟ قالَ: «كَالْغَيْثِ اسْتَدْبَرَتْهُ الرِّيحُ، فَيَأْتي عَلى الْقَوْمِ، فَيَدْعُوهُم، فَيُؤْمِنُونَ بِهِ، وَيَسْتَجِيبُونَ لَهُ فَيَأْمُرُ السَّمَاءَ فَتُمْطِرُ، وَالأَرْضَ فَتُنْبِتُ، فَتَرُوحُ عَلَيْهِمْ سَارِحَتُهُمْ أَطْوَلَ مَا كَانَتْ ذُرًى، وَأَسْبَغَهُ ضُرُوعاً، وَأَمَدَّهُ خَوَاصِرَ، ثُمَّ يَأْتي الْقَوْمَ فَيَدْعُوهُمْ، فَيَرُدُّونَ عَلَيْهِ قَوْلَهُ، فَيَنْصَرِفُ عَنْهُمْ، فَيُصْبِحُونَ مُمْحِلِينَ لَيْسَ بِأَيْدِيهِمْ شَيْءٌ مِنْ أَمْوَالِهِمْ، وَيَمُرُّ بِالْخَرِبَةِ فَيَقُولُ لَهَا: أَخْرِجِي كُنُوزَكِ، فَتَتْبَعُهُ كُنُوزُهَا كَيَعَاسِيبِ النَّحْلِ، ثُمَّ يَدْعُو رَجُلاً مُمْتَلِئاً شَبَاباً فَيَضْرِبُهُ بِالسَّيْفِ، فَيَقْطَعُهُ جِزْلَتَيْنِ رَمْيَةَ الْغَرَضِ، ثُمَّ يَدْعُوهُ، فَيُقْبِلُ، وَيَتَهَلَّلُ وَجْهُهُ يَضْحَكُ، فَبَيْنَمَا هُوَ كَذلكَ إِذْ بَعَثَ اللهُ تَعَالى الْمَسِيحَ ابْنَ مَرْيَمَ ﷺ، فَيَنْزِلُ عِنْدَ الْمَنَارَةِ الْبَيْضَاءِ شَرْقِيَّ دِمَشْقَ بَيْنَ مَهْرُودَتَيْنِ،

సంవత్సరమంత ఉంటుంది. మరో రోజు ఒక నెలంత ఉంటుంది. ఇంకో రోజు వారమంత ఉంటుంది. మిగతా రోజులు మాత్రం మన వారాల్లాగానే ఉంటాయి'' అని చెప్పారు. మళ్ళీ మేము, ''దైవప్రవక్తా! ఒకరోజే ఒక సంవత్సరమంత ఉంటుంది కదా! మరి ఆ రోజు మేము ఒక దినపు (ఐదు) నమాజులు చేసుకుంటే సరి పోతుందా?'' అని అడిగాం. అందు కాయన 'లేదు. మీరు అంచనా ద్వారా (సంవత్సరం పొడుగునా) నమాజులు చేయాలి' అని చెప్పారు. ''దైవప్రవక్తా! భూమి మీద ఆ ఉపద్రవ వేగం ఎలా ఉంటుంది?'' అని మేము మళ్ళీ అడిగాం. అందుకాయన, ''గాలి వానలా ఉంటుంది. అతను (దజ్జాల్) ప్రజల దగ్గరికెళ్ళి (తనను అనుసరించ మని) పిలుపునిస్తాడు. ప్రజలు అతన్ని విశ్వసించి అతను చేయమన్న పనులు చేస్తారు. తర్వాత అతను ఆకాశాన్ని ఆదేశిస్తే అది వర్షం కురిపిస్తుంది. భూమిని ఆదేశిస్తే అది చెట్లు మొలిపిస్తుంది. ప్రజల దగ్గరుండే మేతమేసే జంతువులు (ఆ పచ్చిక మేసి) సాయంత్రం ఇండ్లకు తిరిగి వచ్చేటప్పటికి వాటి మూపురాలు మునుపటి కంటే ఎత్తుగా ఉంటాయి. వాటి పొదుగులు బాగా నిండుగా ఉంటాయి. మరింత విశాల

وَاضِعاً كَفَّيْهِ عَلى أَجْنِحَةِ مَلَكَينِ، إِذا طَأْطَأَ رَأْسَهُ قَطَرَ وَإِذا رَفَعَهُ تَحَدَّرَ مِنْهُ جُمَانٌ كَاللُّؤْلُؤِ، فَلا يَحِلُّ لِكَافِرٍ يَجِدُ رِيحَ نَفَسِهِ إِلَّا مَاتَ، وَنَفَسُهُ يَنْتَهِي إِلَى حَيْثُ يَنْتَهِي طَرْفُهُ، فَيَطْلُبُهُ حَتَّى يُدْرِكَهُ بِبَابِ لُدٍّ فَيَقْتُلُهُ، ثُمَّ يَأْتِي عِيسَى ﷺ قَوْماً قَدْ عَصَمَهُمُ اللهُ مِنْهُ، فيمسحُ

మవుతాయి. తర్వాత అతను మరొకళ్ళ దగ్గరికి వెళ్లి తనను విశ్వసించమని వారిని పిలుస్తాడు. కాని వారు అతన్ని విశ్వసించటానికి నిరాకరిస్తారు. అతను తిరిగి వెళ్లిపోగానే వారికి కరువుకాటకాలొస్తాయి. వారి సంపద మొత్తం అయిపోతుంది. అతను ఏదయినా పాడుబడిన చోటు గుండా వెళ్తూ, "నీలో ఉన్న నిధుల్ని బయటికి తీయి" అంటే, తెనెటీగలు తమ రాణి ఈగ వెంట బడినట్లు భూగర్భ నిధులన్నీ అతని వెంటపడతాయి. తర్వాత అతను నిండు యవ్వనంలో ఉన్న మనిషిని పిలిచి అతనిమీద కత్తితో దాడిచేసి విలుకాడి గురిలాగా అతన్ని రెండు ముక్కలుగా నరికేస్తాడు. తర్వాత అతన్ని పిలవగానే అతను కాంతిలీనుతున్న ముఖంతో నవ్వుతూ తిరిగొస్తాడు.

(దజ్జాల్ ఇలాంటి మాయపనులు చేస్తున్నప్పుడే) దేవుడు మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను భూమి మీదకు పంపిస్తాడు. ఆయన ఆకాశం నుండి డెమాస్కస్ తూరుపు దిక్కున తెల్లటి మినారు మీద దిగుతారు. పసుపు రంగు బట్టలు ధరించి ఇద్దరు దైవ దూతల రెక్కల మీద (అంటే భుజాల మీద) అరచేతులు ఉంచి దిగుతారు. ఆయన తల వంచగానే నీటి బిందువులు రాలిపడతాయి. తల పైకెత్తి

عَنْ وُجوهِهِمْ، وَيُحَدِّثُهُم بِدَرَجاتِهِمْ في الجنَّةِ، فَبَيْنَما هُوَ كَذلِكَ إذْ أَوْحَى اللهُ تَعَالى إلى عِيسَى ﷺ إنِّي قَدْ أَخْرَجْتُ عِباداً لي لا يَدان لأَحَدٍ بِقِتَالِهِمْ، فَحَرِّزْ عِبَادِي إِلَى الطُّورِ. وَيَبْعَثُ اللهُ يَأْجُوجَ وَمَأْجُوجَ وَهُمْ مِنْ كُلِّ حَدَبٍ يَنْسِلُونَ، فَيَمُرُّ أَوَائِلُهُمْ عَلى بُحَيْرَةِ طَبَرِيَّةَ فَيَشْرَبُونَ مَا فيهَا، وَيَمُرُّ آخِرُهُمْ فيقولُون: لَقَدْ كَانَ بِهٰذِهِ مَرَّةً ماءٌ، وَيُحْصَرُ نَبِيُّ اللهِ عِيسَى ﷺ، وَأَصْحَابُهُ، حَتَّى يَكُونَ رَأْسُ الثَّوْرِ لأَحَدِهِمْ خَيْراً مِنْ مائَةِ دِينَارٍ لأَحَدِكُمُ الْيَوْمَ، فَيَرْغَبُ نَبِيُّ اللهِ عيسَى ﷺ وَأَصْحَابُهُ، رَضِيَ اللهُ عَنْهُمْ، إلى اللهِ تَعَالى، فَيُرْسِلُ اللهُ تَعَالى عَلَيْهِمُ النَّغَفَ في رِقَابِهِمْ، فَيُصْبِحُونَ فَرْسَى كَمَوْتِ نَفْسٍ وَاحِدَةٍ ثُمَّ يَهْبِطُ نَبِيُّ اللهِ عِيسَى ﷺ، وَأَصْحَابُهُ رَضِيَ اللهُ عَنْهُمْ، إلى الأَرْضِ، فَلَا يَجِدُونَ في الأَرْضِ مَوْضِعَ شِبْرٍ إِلَّا مَلأَهُ زَهَمُهُم وَنَتْنُهُمْ، فَيَرْغَبُ نَبِيُّ اللهِ عِيسَى ﷺ، وَأَصْحَابُهُ رَضِيَ اللهُ عَنْهُمْ إلى اللهِ تَعَالَى، فَيُرْسِلُ اللهُ تَعَالَى طَيْراً كَأَعْنَاقِ الْبُخْتِ، فَتَحْمِلُهُمْ، فَتَطْرَحُهُمْ حَيْثُ شَاءَ اللهُ، ثُمَّ يُرْسِلُ اللهُ عَزَّ وَجَلَّ مَطَراً لَا يُكِنُّ مِنْهُ بَيْتُ

నప్పుడు కూడా ముత్యాల్లాంటి వెండి బిందువులు రాలిపడతాయి. ఆయన శ్వాస సెగ తగిలిన ప్రతి కాఫిర్ చని పోతాడు. ఆయన శ్వాస తన చూపు మేరకు చేరుకుంటుంది. ఆయన దజ్జాల్ కోసం వెతుకుతారు. చివరికి లుద్ ద్వారం వద్ద అతన్ని పట్టుకొని చంపేస్తారు. ఆ తర్వాత ఈసా (అలైహి) దేవుడు దజ్జాల్ ఉపద్రవం నుంచి సురక్షితంగా ఉంచిన వారి దగ్గరికి వెళ్తారు. వారి ముఖాలను తన చేత్తో స్పృశిస్తారు. స్వర్గంలో వారికి లభించ బోయే అంతస్తుల గురించి శుభవార్త నందజేస్తారు. ఆ కాలంలోనే దేవుడు "నేను పుట్టించిన కొందరు దాసులతో పోరాడే శక్తి ఎవరికీ లేదు, కనుక నువ్వు నా ఈ దాసులను తూర్ కొండపైకి తీసుకెళ్ళి వారిని రక్షించు" అని వహీ ద్వారా ఆదేశిస్తాడు. అప్పుడు దేవుడు యాజూజ్ మాజూజ్‌లను పంపిస్తాడు. వారు ప్రతి ఎత్తయిన ప్రదేశం నుంచి క్రిందికి వేగంగా పరుగెత్తుకుంటూ వస్తారు. వారి మొదటి గుంపు తబ్‌రియా నది గుండా పోతుంది. పోతూపోతూ చుక్క మిగల్చకుండా అక్కడి నీళ్ళన్నీ నాకి వెళ్ళిపోతుంది. ఆ దారిగుండా చివరి గుంపు పోతూ ఇక్కడ ఇంతకు ముందెన్నడయినా నీళ్లు ఉండేవా? అంటుంది.

مَدَرٍ وَلَا وَبَرٍ، فَيَغْسِلُ الأَرْضَ حَتَّى يَتْرُكَهَا كَالزَّلَقَةِ، ثُمَّ يُقَالُ لِلأَرْضِ: أَنْبِتِي ثَمَرَتَكِ، وَرُدِّي بَرَكَتَكِ، فَيَوْمَئِذٍ تَأْكُلُ الْعِصَابَةُ مِنَ الرُّمَّانَةِ، وَيَسْتَظِلُّونَ بِقِحْفِهَا، وَيُبَارَكُ فِي الرِّسْلِ حَتَّى إِنَّ اللِّقْحَةَ مِنَ الإِبِلِ لَتَكْفِي الْفِئَامَ مِنَ النَّاسِ، وَاللِّقْحَةَ مِنَ الْبَقَرِ لَتَكْفِي الْقَبِيلَةَ مِنَ النَّاسِ، وَاللِّقْحَةَ مِنَ الْغَنَمِ لَتَكْفِي الْفَخِذَ مِنَ النَّاسِ، فَبَيْنَمَا هُمْ كَذَلِكَ إِذْ بَعَثَ اللهُ تَعَالَى رِيحاً طَيِّبَةً، فَتَأْخُذُهُمْ تَحْتَ آبَاطِهِمْ، فَتَقْبِضُ رُوحَ كُلِّ مُؤْمِنٍ وَكُلِّ مُسْلِمٍ؛ وَيَبْقَى شِرَارُ النَّاسِ يَتَهَارَجُونَ فِيهَا تَهَارُجَ الْحُمُرِ فَعَلَيْهِمْ تَقُومُ السَّاعَةُ» رواهُ مسلم. قَوله: «خَلَّةَ بَيْنَ الشَّام وَالْعِرَاقِ»: أي: طَرِيقاً بَيْنَهُمَا. وَقَوْلُهُ: «عاثَ» بالْعين المهملة والثاء المثلثة، وَالْعَيْثُ: أَشَدُّ الْفَسَادِ. وَ«الذُّرَى»: بِضَمِّ الذَّالِ الْمُعْجَمَةِ وَهُوَ أَعالي الأَسْنِمَةِ. وَهُوَ جَمْعُ ذِرْوَةٍ بِضَمِّ الذَّالِ وَكَسْرِهَا وَ«الْيَعَاسِيبُ»: ذُكُورُ النَّحْلِ. وَ«جِزْلَتَيْن» أَي: قِطْعتين، وَ«الْغَرَضُ»: الْهَدَفُ الَّذِي يُرْمَى إِلَيْهِ بِالنَّشَّابِ، أَيْ: يَرْمِيهِ رَمْيَةً كَرَمْيِ النَّشَّابِ إِلَى الْهَدَفِ وَ«الْمَهْرُودَةُ» بِالدَّالِ الْمُهْمَلَةِ والْمُعْجَمَةِ، وَهِيَ: الثَّوْبُ الْمَصْبُوغُ.

(ఈ కాలంలో) దైవప్రవక్త ఈసా మరియు ఆయన సహచరులు ముట్టడించబడి ఉంటారు. వారి పరిస్థితి ఎంత దయనీయంగా తయారవుతుందంటే ఒక ఎద్దు తల, వారికి నేటి మన వంద దీనార్లకంటే విలువైనదిగా అనిపిస్తుంది. దైవప్రవక్త ఈసా (అలైహి) మరియు ఆయన సహచరులు (దేవుడు వారి పట్ల ప్రసన్నుడు అవుగాక) దేవుని వైపు మరలగానే దేవుడు యాజూజ్ మాజూజ్‌ల మెడల్లో ఒక పురుగు పుట్టిస్తాడు. దాంతో వారు హఠాత్తుగా ఒకే ప్రాణంలాగా మరణిస్తారు. ఆ తర్వాత దైవప్రవక్త ఈసా మరియు ఆయన సహచరులు నేలమీదికి దిగి వస్తారు. నేల మొత్తం ఒక జానెడు స్థలం కూడా ఖాళీ లేకుండా వారి (శవాల) మాలిన్యంతో దుర్గంధ భరితంగా ఉంటుంది. అప్పుడు దైవప్రవక్త ఈసా (అలైహి) మరియు ఆయన సహచరులు మళ్ళీ (ప్రార్థన కోసం) మరలుతారు. దేవుడు (వారి ప్రార్థన విని) బుఖ్తీ ఒంటె మెడల వంటి పెద్ద పెద్ద పక్షుల్ని పంపిస్తాడు. ఆ పక్షులు వారి శవాలను ఎత్తుకెళ్ళి అల్లాహ్ కోరిన చోట పారేస్తాయి. ఆ తర్వాత దేవుడు వర్షం కురిపిస్తాడు. ఆ వర్షం ప్రతి ఇల్లు, ప్రతి గుడారం మీద కురిసి నేల మొత్తాన్ని నున్నటి రాయిలాగా లేక

قَوْلُهُ: «لَا يَدَانِ» أَيْ: لَا طَاقَةَ. وَ«النَّغَفُ»: دُودٌ. وَ«فَرْسَى»: جَمْعُ فَرِيسٍ، وَهُوَ الْقَتِيلُ وَ«الزَّلَقَةُ»: بفتح الزَّاي واللَّام وبالْقَافِ، وَرُوِيَ «الزُّلْفَةُ» بضمِّ الزَّاي وإسْكَانِ اللَّام وبالْفَاءِ، وهي المِرْآةُ. وَ«الْعِصَابَةُ»: الجَمَاعَةُ.. وَ«الرِّسْلُ» بكسر الراء: اللَّبَنُ. وَ«اللُّقْحَةُ»: اللَّبُون، وَ«الْفِئَامُ» بكسر الفاء وبعدها همزة ممدُودَةٌ: الجَمَاعَةُ. وَ«الْفَخِذُ» مِنَ النَّاسِ: دُونَ الْقَبِيلَةِ.

అద్దంలాగా శుభ్రం చేసేస్తుంది. తర్వాత భూమిని "నీ పండ్లను మొలకెత్తించు. నీ శుభాలను వ్యాపింపజేయి" అని పురమాయించటం జరుగుతుంది. అప్పుడు ఒక దానిమ్మ పండుని అనేక మంది తిని దాని తోలుతో నీడపట్టుకో గల్గుతారు. పాలలో ఎంత శుభం అవత రిస్తుందంటే పాలిచ్చే ఒక ఒంటె ఒక సంఘానికి సరిపోతుంది. ఒక ఆవు ఒక తెగకు సరిపోతుంది. ఒక మేక ఒక కుటుంబానికి సరిపోతుంది. అదే సమయంలో దేవుడు ఒక పవిత్రమైన గాలిని పంపిస్తాడు. అది ఆ ముస్లిం లను వారి చంకల క్రిందుగా తాకు తుంది. ఆ గాలే ప్రతి విశ్వాసి మరియు ప్రతి ముస్లిం ప్రాణం తీస్తుంది. (ఆ తర్వాత) కేవలం చెడ్డవారు మాత్రమే మిగిలిపోతారు. వారు భూమ్మీద గాడిదల్లాగా జనం అందరి ముందు స్త్రీలతో సంభోగిస్తుంటారు. వీరి మీదే ప్రళయం విరుచుకుపడుతుంది.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١١ ـ وَعَنْ رِبَعِيِّ بْنِ حِرَاشٍ قَالَ: انْطَلَقْتُ مَعَ أَبِي مَسْعُودٍ الأَنْصَارِيِّ إِلَى حُذَيْفَةَ بْنِ الْيَمَانِ رَضِيَ اللهُ عَنْهُمْ فَقَالَ لَهُ أَبُو مسعودٍ، حَدِّثْنِي مَا سَمِعْتَ مِنْ رَسُولِ الله ﷺ، في الدَّجَّالِ قَالَ: «إِنَّ الدَّجَّالَ

1811. హజ్రత్ రిబయీ బిన్ హిరాష్ కథనం: నేను అబూ మస్‌వూద్ అన్సారీ (రజి) వెంట హుజైఫా బిన్ యమాన్ (రజి) దగ్గరికి వెళ్ళాను. అప్పుడు అబూ మస్‌వూద్ (రజి) ఆయన్ని, "మీరు దజ్జాల్ గురించి దైవప్రవక్త (సల్లం)

يَخْرُجُ، وَإِنَّ مَعَهُ ماءً وَنَاراً؛ فَأَمَّا الَّذِي يَرَاهُ النَّاسُ مَاءً فَنَارٌ تُحْرِقُ، وَأَمَّا الَّذِي يَرَاهُ النَّاسُ نَاراً، فَمَاءٌ بَارِدٌ عَذْبٌ، فَمَنْ أَدْرَكَهُ مِنْكُمْ، فَلْيَقَعْ فِي الَّذِي يَرَاهُ نَاراً، فَإِنَّهُ ماءٌ عَذْبٌ طَيِّبٌ» فَقَالَ أَبُو مَسْعُودٍ: وَأَنَا قَدْ سَمِعْتُهُ. مُتَّفَقٌ عَلَيْهِ.

నోట ఏం విన్నారో చెప్పండి" అని అడిగారు. అందుకాయన ఇలా చెప్పారు: నిశ్చయంగా దజ్జాల్ బయటికి వస్తాడు. అతని వెంట నీరు మరియు అగ్ని ఉంటాయి. ప్రజలు నీరు అని అనుకున్నది కాల్చేది అవుతుంది. వారు అగ్ని అని అనుకున్నది తియ్యటి చల్లని నీరు అవుతుంది. కనుక మీలో ఎవరికయినా దజ్జాల్ ఎదురైతే అతను తాను అగ్ని అనుకున్న దాంట్లో పడిపోవాలి. అది తియ్యటి మంచి నీరు అవుతుంది.

అది విని అబూ మస్ఊద్ (రజి), "దైవప్రవక్త (సల్లం) నోట నేను కూడా ఈ మాట విన్నాను" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١٢ ـ وَعَنْ عَبْدِ اللهِ بنِ عَمْرو بنِ العاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «يَخْرُجُ الدَّجَّالُ في أُمَّتِي فَيَمْكُثُ أَرْبَعِينَ، لا أَدري أَرْبَعِينَ يَوْماً، أَوْ أَرْبَعِينَ شَهْراً، أَوْ أَرْبَعِينَ عَاماً، فَيَبْعَثُ اللهُ تَعَالى عِيسَى ابْنَ مَرْيَمَ ﷺ، فَيَطْلُبُهُ فَيُهْلِكُهُ، ثُمَّ يَمْكُثُ النَّاسُ سَبْعَ سِنِينَ لَيْسَ بَيْنَ اثْنَيْنِ عَدَاوَةٌ، ثُمَّ يُرْسِلُ اللهُ، عَزَّ وَجَلَّ، رِيحاً

1812. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా అనుచర సమాజంలో దజ్జాల్ పుడ్తాడు. అతను నలభై వరకు ఉంటాడు. అవి నలభై రోజులో లేక నెలలో లేక సంవత్సరాలో తెలియదు. తర్వాత దేవుడు మర్యమ్ కుమారుడైన ఈసాను పంపుతాడు. ఆయన అతన్ని వెతికిపట్టుకొని చంపుతారు. ఆ తర్వాత ప్రజలు ఏడేండ్ల దాకా తమ మధ్య

بَارِدَةً مِنْ قِبَلِ الشَّامِ، فَلا يَبْقَى عَلَى وَجْهِ الأَرْضِ أَحَدٌ فِي قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ خَيْرٍ أَوْ إِيمَانٍ إِلَّا قَبَضَتْهُ، حَتَّى لَوْ أَنَّ أَحَدَكُمْ دَخَلَ فِي كَبِدِ جَبَلٍ، لَدَخَلَتْهُ عَلَيْهِ حَتَّى تَقْبِضَهُ، فَيَبْقَى

ఎలాంటి విరోధం లేకుండా బతుకు తారు. తర్వాత దేవుడు సిరియా వైపు నుంచి చల్లటిగాలిని పంపుతాడు. ఈ భూమ్మీద తమ హృదయంలో రవ్వంత మేలు లేక విశ్వాసం ఉన్న వారందరినీ ఆ గాలి చంపుతుంది. చివరికి ఎవరైనా కొండ గుహలో దాక్కున్నా, ఆ గాలి అక్కడికి కూడా వెళ్ళి అతని ప్రాణం తీస్తుంది. ఆ తర్వాత (ప్రపంచంలో) అత్యంత చెడ్డవారు మాత్రమే మిగిలుంటారు. వారి అరాచకత్వం పక్షుల చురుకు దనంలాగా, వారు సృష్టించే రక్తపాతం క్రూరమృగాల మాదిరిగా ఉంటుంది. వారు సత్కార్యాన్ని సత్కార్యంగా భావించరు. చెడుని చెడుగా భావించరు. సైతాన్ వారిదగ్గరికి మానవ రూపంలో వచ్చి, "మీరు నా మాట వినరా?" అని అంటాడు. అందుకు వారు "ఏమిటి నీ మాట?" అని అడుగుతారు. వాడు వారికి విగ్రహాలను ఆరాధించమని ఆదేశిస్తాడు. (దాన్ని వారు పాటిస్తారు) అయినప్పటికీ వారికి వారి ఆహారంలో సమృద్ధి లభిస్తుంది. వారి జీవితం సుఖసౌఖ్యాలతో గడుస్తుంది. తర్వాత శంఖం పూరించబడుతుంది. దాని శబ్దం విన్న ప్రతి ఒక్కడూ తన మెడను దానివైపుకు వంచి పైకిలేపుతాడు.

شِرَارُ النَّاسِ في خِفَّةِ الطَّيْرِ، وَأَحْلَامِ السِّبَاعِ لا يَعْرِفُونَ مَعْرُوفاً، وَلا يُنْكِرُونَ مُنْكَراً، فَيَتَمَثَّلُ لَهُمُ الشَّيْطَانُ، فَيَقُولُ: أَلا تَسْتَجِيبُونَ؟ فَيَقُولُونَ: فَمَا تَأْمُرُنَا؟ فَيَأْمُرُهُمْ بِعِبَادَةِ الأَوْثَانِ، وَهُمْ في ذلك دَارٌ رِزْقُهُمْ، حَسَنٌ عَيْشُهُمْ، ثُمَّ يُنْفَخُ في الصُّوْرِ، فَلا يَسْمَعُهُ أَحَدٌ إِلَّا أَصْغَى لِيتاً وَرَفَعَ لِيتاً، وَأَوَّلُ مَنْ يَسْمَعُهُ رَجُلٌ يَلُوطُ حَوْضَ إِبِلِهِ فَيُصْعَقُ وَيُصْعَقُ النَّاسُ، ثُمَّ يُنْفَخُ فِيهِ أُخْرَى فَإِذَا هُمْ قِيامٌ يَنْظُرُونَ، ثُمَّ يُقَالُ: يَا أَيُّهَا النَّاسُ! هَلُمَّ إِلَى رَبِّكُمْ، وَقِفُوهُمْ إِنَّهُمْ مَسْؤُولُونَ، ثُمَّ يُقَالُ: أَخْرِجُوا بَعْثَ النَّارِ فَيُقَالُ: مِنْ كَمْ؟ فَيُقَالُ: مِنْ كُلِّ أَلْفٍ تِسْعَمِائَةٍ وَتِسْعَةً وَتِسْعِينَ؛ فذلكَ يَوْمَ يَجْعَلُ الْوِلْدَانَ شِيباً، وَذلكَ يَوْمَ يُكْشَفُ عَنْ سَاقٍ» رواه مسلم. «اللِّيتُ» صَفْحَةُ العُنُقِ، وَمَعْنَاهُ: يَضَعُ صَفْحَةَ عُنُقِهِ وَيَرْفَعُ صَفْحَتَهُ الأُخْرَى.

అందరికంటే ముందు దాని శబ్దం వినేవాడు తన ఒంటెల హౌజుకు మరమ్మత్తు చేస్తూ ఉంటాడు. అతను ఆ శబ్దం వినగానే స్పృహతప్పి పడిపోతాడు. అతని చుట్టు ప్రక్కల ఉన్నవారు కూడా స్పృహ తప్పి పడిపోతారు. ఆ తర్వాత దేవుడు వర్షాన్ని పంపిస్తాడు (లేక) కురిపిస్తాడు (అని చెప్పారు). ఆ వర్షం మంచులా ఉంటుంది. (అంటే చిమ్ముతున్న నీళ్ళలా ఉంటుందన్నమాట.) దాంతో మనుషుల శరీరాలు (మొక్కల్లాగా) మొలకెత్తుతాయి. తర్వాత మళ్ళీ శంఖం పూరించబడుతుంది. వారు లేచి నిలబడి చూస్తుంటారు. తర్వాత వారితో, "ప్రజలారా! మీ ప్రభువు వైపుకు పదండి" అని చెప్పటం జరుగుతుంది. "వారిని ఆపండి. వారిని నిలదీయాలి" (అని దైవదూతల్ని ఆజ్ఞాపించటం జరుగుతుంది). తర్వాత "వారిలోనుంచి నరకవాసుల్ని బయటికి తీయండి" అనటం జరుగుతుంది. "వారు ఎంతమంది ఉన్నారు?" అని అడిగితే "ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది వందల తొంభై తొమ్మిది మంది" అని చెప్పటం జరుగుతుంది. అది పిల్లల్ని సయితం ముసలివారుగా చేసేరోజు. పిక్కలు తెరువబడేది ఆ రోజే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'పిక్కలు తెరువబడటం' అంటే ఏమిటి? కొంతమంది దీని గురించి వ్యాఖ్యానిస్తూ 'పిక్కలు తెరువబడటం' అంటే ప్రళయదినాన అత్యంత భయంకరమైన, భీతావహ పరిస్థితులు అసన్నమవటం అని చెప్పారు. అయితే ఒక ప్రామాణికమైన హదీసులో దీని వివరణ ఇలా వచ్చింది: ప్రళయదినాన విశ్వప్రభువైన అల్లాహ్ తన కాలి పిక్కను (తన ఔన్నత్యానికి తగిన విధంగా) బయటికి తీసి చూపిస్తాడు. దాన్ని చూడగానే విశ్వాసులైన పురుషులు, స్త్రీలందరూ కూడా ఆయన ముందు మోకరిల్లుతారు. అయితే ప్రపంచంలో ప్రజల మెప్పుకోసమో లేక పేరు ప్రతిష్ఠల కోసమో సజ్దాలు చేసేవారు మాత్రం సజ్దా చేయకుండా ఆగిపోతారు. వారు కూడా దైవం ముందు మోకరిల్లాలనే అనుకుంటారు. కాని వారి వెన్నుపూసలు కదలవు. వారి వీపు పలకలాగా మారిపోతుంది. దాని మూలంగా వారికి దైవం ముందు మోకరిల్లే వీలు లేకుండా పోతుంది. (సహీహ్ బుఖారీ, నూన్ సూరా వ్యాఖ్యానం.)

అసలు దేవుని పిక్క ఎలా ఉంటుంది? దాన్ని ఆయన ఎలా చూపిస్తాడు? అనే విషయాలను మనం అర్థం చేసుకోలేము. వాటిని వివరించలేము కూడా. అందుకని దేవుని కండ్లు, చెవులు, చేతులు మొదలగు వాటిని ఏ విధమైన వక్రభాష్యాలు చెప్పకుండా, ఎలాంటి పోలికలు కల్పించకుండా మనం ఏ విధంగా విశ్వసిస్తామో అదే విధంగా దీనిని కూడా విశ్వసించాలి. సలఫ్ మరియు హదీసు వేత్తల దృక్పథం కూడా ఇదే! (అహ్సనుల్ బయాన్ వ్యాఖ్యాన గ్రంథం నుంచి).

١٨١٣ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَيْسَ مِنْ بَلَدٍ إِلَّا سَيَطَؤُهُ الدَّجَّالُ، إِلَّا مَكَّةَ وَالمَدِينَةَ؛ وَلَيْسَ نَقْبٌ مِنْ أَنْقَابِهَا إِلَّا عَلَيْهِ المَلَائِكَةُ صَافِّينَ تَحْرُسُهُمَا، فَيَنْزِلُ بِالسَّبَخَةِ، فَتَرْجُفُ المَدِينَةُ ثَلَاثَ رَجَفَاتٍ، يُخْرِجُ اللهُ مِنْهَا كُلَّ كَافِرٍ وَمُنَافِقٍ» رواه مسلم.

1813. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దజ్జాల్ మక్కా మదీనాలు మినహా ఇతర నగరాలన్ని టినీ త్రొక్కుతాడు. అంటే వాటిలోకి ప్రవేశిస్తాడు. మక్కా మదీనాలకు వెళ్ళే కొండ దారులన్నిటి మీద దేవుడు తన దూతల్ని నియమిస్తాడు. వారు ఒకరి రెక్క మరొకరు పట్టుకొని వాటికి రక్షణ కల్పిస్తూ ఉంటారు. దజ్జాల్ (మదీనాకు దగ్గర్లో ఉన్న) ఉప్పు నేల మీద దిగగానే మదీనా నగరం మూడుసార్లు కంపిస్తుంది. దేవుడు మదీనాలో ఉండే

కాఫిర్లు, మునాఫిక్‌లందరినీ బయటికి తీస్తాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١٤ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «يَتْبَعُ الدَّجَّالَ مِنْ يَهُودِ أَصْبَهَانَ سَبْعُونَ أَلْفاً عَلَيْهِم الطَّيَالِسَةُ» رَوَاهُ مسلم.

1814. హజ్రత్ అనస్ (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అస్‌ఫహాన్‌కు చెందిన డెబ్భైవేల యూదులు దజ్జాల్ వెంటపడతారు. (అంటే అతన్ని అనుసరిస్తారు). వారి ఒంటిమీద పచ్చని దుప్పట్లు ఉంటాయి. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١٥ ـ وعَنْ أُمِّ شَرِيكٍ رَضِيَ اللهُ عَنْهَا أَنَّها سَمِعَتِ النَّبِيَّ ﷺ يَقُولُ: «لَيَفِرَنَّ النَّاسُ مِنَ الدَّجَّالِ فِي الجِبَالِ» رَوَاهُ مُسْلِمٌ.

1815. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఉమ్మె షరీక్ (రజి.అన్‌హా) తెలియ జేశారు: ప్రజలు దజ్జాల్‌కు భయపడి పారిపోయి కొండల్లో దాక్కుంటారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١٦ ـ وَعَن عِمْرَانَ بنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صلى اللهُ عَلَيْهِ وآلِهِ وَسَلَّمَ يَقُولُ: «مَا بَيْنَ خَلْقِ آدَمَ إِلَى قِيَامِ السَّاعَةِ أَمْرٌ أَكْبَرُ مِنَ الدَّجَّالِ» رواه مسلم.

1816. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) తెలియ జేశారు: ఆదం పుట్టినప్పటి నుంచి ప్రళయం సంభవించేవరకు దజ్జాల్ కంటే భయంకరమైన విషయం మరొకటి లేదు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

١٨١٧ ـ وَعَنْ أَبي سَعِيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «يَخْرُجُ الدَّجَّالُ فَيَتَوَجَّهُ قِبَلَهُ رَجُلٌ مِنَ الْمُؤْمِنِينَ فَيَتَلَقَّاهُ المَسَالِحُ: مَسَالِحُ الدَّجَّالِ، فَيَقُولُونَ له: إِلَى أَيْنَ تَعْمِدُ؟ فَيَقُول: أَعْمِدُ إِلَى هذا الَّذي خَرَجَ، فيقولُونَ له: أَوَ مَا تُؤْمِنُ بِرَبِّنَا؟ فيقول: ما بِرَبِّنَا خَفَاءٌ! فيقولُونَ: اقْتُلُوه، فيقُولُ بَعْضُهُمْ لبَعْضٍ: أَلَيْسَ قَدْ نَهَاكُم رَبُّكُمْ أَنْ تَقْتُلُوا أَحَداً دونَه، فَيَنْطَلِقُونَ بِهِ إِلى الدَّجَّالِ، فَإِذا رآه المُؤْمِنُ قَالَ: يَا أَيُّهَا النَّاسُ! إِنَّ هذا الدَّجَّالُ الَّذي ذَكَرَ رَسُولُ اللهِ ﷺ، فَيَأْمُرُ الدَّجَّالُ بِهِ فَيُشَبَّحُ؛ فَيَقولُ: خُذُوهُ وَشُجُّوهُ، فَيُوسَعُ ظَهْرُهُ وَبَطْنُهُ ضَرْباً، فيقولُ: أَوَمَا تُؤْمِنُ بي؟ فَيَقُولُ: أَنْتَ المَسِيحُ الْكَذَّابُ! فَيُؤْمَرُ بِهِ، فَيُؤْشَرُ بالمِنْشَارِ مِنْ مَفْرِقِهِ حَتَّى يُفْرَقَ بَيْنَ رِجْلَيْهِ، ثُمَّ يَمْشي الدَّجَّالُ بَيْنَ الْقِطْعَتَيْنِ، ثُمَّ يقولُ لَهُ: قُمْ، فَيَسْتَوي قَائماً. ثُمَّ يقولُ لهُ: أَتُؤْمِنُ بي؟

1817. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దజ్జాల్ వెడలినప్పుడు విశ్వాసుల్లో ఒకతను అతని దగ్గరికి వెళ్తాడు. అక్కడ అతనికి ఆయుధాలు ధరించివున్న దజ్జాల్ భటులు తారసపడతారు. "ఎక్కడికి?" అని అడుగుతారు వారు. "(కొత్తగా) వచ్చిన అతని దగ్గరికి" అని చెబుతాడు ఆ విశ్వాసి. అందుకు వారు "నీవు మా ప్రభువుని నమ్మువా?" అని అడుగుతారు. దానికతను "వేరొకర్ని ప్రభువుగా నమ్మటానికి నమ్మక పోవటానికి మన ప్రభువు విషయంలో దాపరికాలు ఉంటే కదా!" అని సమాధానం చెబుతాడు. ఆ సమాధానం విని వారు (ఆగ్రహంతో) "అతన్ని చంపండి" అంటారు. తర్వాత తమలో తాము మాట్లాడుకుంటూ, "నా అనుమతి లేకుండా ఎవరినీ చంపవద్దని మన ప్రభువు మనల్ని ఆదేశించలేదా?" అని అనుకొని ఆ విశ్వాసిని దజ్జాల్ దగ్గరికి తీసుకు వెళ్తారు. విశ్వాసి దజ్జాల్‌ని చూడగానే, "ప్రజలారా! దైవప్రవక్త (సల్లం) చెప్పింది ఈ దజ్జాల్ గురించే" అని (ఎలుగెత్తి) చెబుతాడు. దజ్జాల్ అతన్ని బోర్లా పడేయమని ఆదేశిస్తాడు. తర్వాత అతన్ని పట్టుకొని తలను, మొహాన్ని బాదమని చెబుతాడు. అతని

فيقولُ: مَا ازْدَدْتُ فِيكَ إِلَّا بَصِيرَةً. ثُمَّ يَقُولُ: يَا أَيُّهَا النَّاسُ! إِنَّهُ لا يَفْعَلُ بَعْدِي بِأَحَدٍ مِنَ النَّاسِ، فَيَأْخُذُهُ الدَّجَّالُ لِيَذْبَحَهُ، فَيَجْعَلُ اللهُ مَا بَيْنَ رَقَبَتِهِ إِلى تَرْقُوَتِهِ نُحَاساً، فَلا يَسْتَطِيعُ إِلَيْهِ سَبِيلاً، فَيَأْخُذُ بِيَدَيْهِ وَرِجْلَيْهِ فَيَقْذِفُ بِهِ، فَيَحْسِبُ النَّاسُ أَنَّما قَذَفَهُ إِلى النَّارِ، وَإِنَّمَا أُلْقِيَ فِي الجَنَّةِ» فقالَ رَسُولُ اللهِ ﷺ: «هذا أَعْظَمُ النَّاسِ شَهَادَةً عِنْدَ رَبِّ الْعَالَمِينَ» رواه مسلم. وروى البخاريُّ بَعْضَهُ بِمَعْنَاهُ. «المَسَالِحُ»: هُمُ الخُفَرَاءُ وَالطَّلائِعُ.

ఆజ్ఞమేరకు ఆ విశ్వాసిని పొట్ట, వీపు సాగిపోయేలా చితకబాదటం జరుగుతుంది.

తర్వాత దజ్జాల్ "నువ్వు నన్ను నమ్ముతావా?" అని అడుగుతాడు. అందుకతను (నిరాకరిస్తూ), "నువ్వు మసీహ్‌వి, అబద్ధాగ్రేసరుడివి" అని అంటాడు. ఆ తర్వాత అతని తలను రంపంతో కోసి రెండు కాళ్ళూ వేరయ్యేలా అతన్ని రెండు ముక్కలుగా నరికేయమని ఆజ్ఞాపించటం జరుగుతుంది. దజ్జాల్ ఆ రెండు ముక్కల మధ్య తిరుగుతాడు. తర్వాత వాటిని ఉద్దేశ్యించి, "లే, లేచి నిలబడు" అని అంటాడు. వెంటనే ఆ విశ్వాసి లేచి నిలబడతాడు. దజ్జాల్ మళ్ళీ అతన్ని "నన్ను నమ్ముతావా? లేదా?" అని అడుగుతాడు. అందుకతను (నిరాకరిస్తూ) "నీ గురించి నా నమ్మకం ఇప్పుడు మరింత బలపడింది. ప్రజలారా! వీడు నా తర్వాత ఎవరి పట్లనూ ఈ విధంగా ప్రవర్తించలేడు" అని అంటాడు. అప్పుడు దజ్జాల్ అతన్ని పట్టుకొని కోసేయాలనుకుంటాడు. కాని దేవుడు అతని మెడ - రక్తనాళం మధ్య భాగాన్ని ఇత్తడిగా మారుస్తాడు. తర్వాత దజ్జాల్‌కు అతన్ని చంపటానికి మార్గమేదీ కనిపించదు. దాంతో దజ్జాల్ అతని కాళ్ళూ చేతులు పట్టుకొని

విసిరేస్తాడు. చూసిన జనం వాడు అతన్ని అగ్నిలో విసిరేశాడని అనుకుంటారు. కాని వాస్తవానికి (పరిణామ పరంగా) అతన్ని స్వర్గంలో విసరి వేయటం జరిగి ఉంటుంది.

ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ఆ వ్యక్తి దేవుని దృష్టిలో అందరి కంటే గొప్ప వీరమరణం పొందినవాడుగా పరిగణించబడతాడు. (ముస్లిం, బుఖారీ (రహ్మాలై) ఈ అర్థాన్నిచ్చే ఉల్లేఖనాలు కొన్ని వివరించారు)

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయానికి ముందు దజ్జాల్ ఉపద్రవ కాలంలో ఒక విశ్వాసి దజ్జాల్‌ను ఎదిరిస్తాడు. ధైర్యసాహసాలతో వాణ్ణి ఎదుర్కొంటాడు. దజ్జాల్ అతన్ని మెడ నరికి చంపాలనుకున్న ప్పుడు అతని మెడలోని ఒక భాగాన్ని అల్లాహ్ ఇత్తడిదిగా మారుస్తాడు. దాని మూలంగా దజ్జాల్ అతన్ని చంపలేకపోతాడు.

చివర్లో దజ్జాల్ చూపించే అగ్నిని స్వర్గంగా పేర్కొనటం జరిగింది. పరిణామం రీత్యా అలా చెప్పబడి ఉంటుంది. అంటే ఆ అగ్ని పరీక్షకు అంతిమ ప్రతిఫలం స్వర్గం అవుతుంది. లేక స్వర్గం అంటే ఇక్కడ మనశ్శాంతి, మనోనిబ్బరం కావచ్చు. విశ్వాసికి తన విశ్వాస పరిపక్వత మూలంగా అగ్నిలో సైతం మనశ్శాంతి లభిస్తుంది. లేక ఇక్కడ స్వర్గం అంటే ఇబ్రాహీమ్ ప్రవక్త విషయంలో జరిగినట్లు దజ్జాల్ చూపే అగ్ని ఆ విశ్వాసి కొరకు నిజంగానే ఓ వందనవనంలా మారిపోవచ్చు.

١٨١٨ ـ وَعَنِ الْمُغِيرَةِ بنِ شُعْبَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: مَا سَأَلَ أَحَدٌ رَسُولَ اللهِ ﷺ عَنِ الدَّجَّالِ أَكْثَرَ مِمَّا سَأَلْتُهُ؛ وَإِنَّهُ قَالَ لِي: «مَا يَضُرُّكَ؟» قلتُ: إِنَّهُمْ

1818. హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) కథనం: దజ్జాల్ గురించి దైవ ప్రవక్త (సల్లం)ను నేను అడిగినన్ని ప్రశ్నలు మరెవరూ అడిగి ఉండరు. ఆయన (నాకు ధైర్యం చెబుతూ), "వాడు నిన్నేమీ చేయలేడులే" అన్నారు. అందుకు నేను, "ప్రజలు

يَقُولُونَ: إِنَّ مَعَهُ جَبَلَ خُبْزٍ وَنَهْرَ مَاءٍ! قَالَ: «هُوَ أَهْوَنُ عَلَى اللهِ مِنْ ذٰلِكَ» متفقٌ عليه.

చెబుతుంటే విన్నాను. వాడి దగ్గర పర్వతమంత ఎత్తు రొట్టెలూను, ఒక నీటి సెలయేరు ఉంటుందట" అని అన్నాను. అందుకాయన "విశ్వాసుల్ని కాపాడుకోవటం అల్లాహ్‌కు అంతకంటే చాలా తేలిక" అని చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోనూ ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసుకు భావం ఏమిటంటే ప్రజల్ని మార్గభ్రష్టులు చేయటానికి దజ్జాల్ దగ్గర కావలసిన వనరులయితే అన్నీ ఉంటాయి. కాని విశ్వసించినవారిని వాడి బారి నుండి కాపాడటం అల్లాహ్‌కు కష్టం కాదు.

١٨١٩ - وعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «مَا مِنْ نَبِيٍّ إِلَّا وَقَدْ أَنْذَرَ أُمَّتَهُ الأَعْوَرَ الْكَذَّابَ، أَلَا إِنَّهُ أَعْوَرُ، وَإِنَّ رَبَّكُمْ عَزَّ وَجلَّ لَيْسَ بِأَعْوَرَ، مَكْتُوبٌ بَيْنَ عَيْنَيْهِ كَ فَ رَ» متفقٌ عليه.

1819. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి దైవప్రవక్త తన అనుచర సమాజాన్ని ఒంటికన్నువాడు అబద్ధాల రాయుడు గురించి హెచ్చరించారు. జాగ్రత్త! ఆ దజ్జాల్ ఒంటికన్ను వాడై ఉంటాడు. మీ ప్రభువు ఒంటి కన్నువాడు కాదు. ఇంకో విషయం ఏమిటంటే దజ్జాల్ కళ్ళ మధ్య క-ఫ-ర (ఇతను అల్లాహ్‌ను తిరస్కరించాడు) అని రాసి ఉంటుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోనూ ఫితన్ ప్రకరణమే)

١٨٢٠ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «أَلَا أُحَدِّثُكُمْ

1820. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: దజ్జాల్ గురించి

حَدِيثاً عنِ الدَّجَّالِ مَا حَدَّثَ بِهِ نَبِيٌّ قَوْمَهُ! إِنَّهُ أَعْوَرُ، وَإِنَّهُ يَجِيءُ مَعَهُ بِمِثَالِ الجَنَّةِ والنَّار، فالَّتِي يَقُولُ إِنَّهَا الجَنَّةُ هِيَ النَّارُ» متفقٌ عليه.

ఏ దైవప్రవక్తా తమ అనుచర సమాజాలకు చెప్పని ఒక విషయం నేను మీకు చెప్పనా? వాడు ఒంటికన్నువాడు. తన వెంట వాడు స్వర్గం నరకం లాంటి రెండు వస్తువులు తీసుకొని వస్తాడు. వాడు దేన్నయితే స్వర్గం అంటాడో అది నరకం అయి ఉంటుంది. (బుఖారీ-ముస్లిం).

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

వాడు చూపించే తళుకు బెళుకులకు ప్రభావితుడై వాడికి తొత్తుగా మారినవాడు నరకాగ్నిలో పడవేయబడటానికి అర్హుడౌతాడని పై హదీసు భావం.

١٨٢١ ـ وَعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ ذَكَرَ الدَّجَّالَ بَيْنَ ظَهْرَانِي النَّاسِ فَقَالَ: «إِنَّ اللهَ لَيْسَ بِأَعْوَرَ، أَلا إِنَّ المَسِيحَ الدَّجَّالَ أَعْوَرُ الْعَيْنِ الْيُمْنَى، كَأَنَّ عَيْنَهُ عِنَبَةٌ طافِيَةٌ» متفقٌ عليه.

1821. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రజల ముందు దజ్జాల్ గురించి వివరిస్తూ ఇలా అన్నారు: అల్లాహ్ ఒంటికన్ను వాడు కాదు. కాని జాగ్రత్త! మసీహ్ దజ్జాల్ ఒంటికన్నువాడు. వాడికి ఒక్క కుడికన్ను మాత్రమే ఉంటుంది. అది కూడా ఉబ్బిన నేరేడు పండులా ఉంటుంది. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దజ్జాల్ మరియు వాడి ఉపద్రవాల గురించి ఏవయితే హదీసులు వివరించబడ్డాయో అవి ప్రామాణికత పరంగా, సాక్ష్యాధారాల పరంగా ఎంతో ఉన్నతమైనవి. అనగా సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం గ్రంథాలకు చెందినవన్న మాట. ఆ గ్రంథాల ప్రామాణికత మీద, వాటి నిర్ద్వంద్వత మీద పండితుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. కనుక వాటి గురించి సందేహానికి

లోనవటం ఏ విధంగానూ సరికాదు. అదే విధంగా ఈసా అలైహిస్సలాం ఆకాశం నుండి దిగి వస్తారన్న విషయం కూడా హదీసుల ద్వారా రుజువవుతోంది. దాన్ని తిరస్కరించటానికి వీలులేదు. ప్రళయానికి సమీపంలో ఈ గొప్ప చిహ్నాలు తప్పకుండా ఉనికిలోకి వస్తాయి. వాటిని విశ్వసించటం విధి.

దజ్జాల్ యూదుడై ఉంటాడు. ఉపద్రవాలు రేపటంలో చెయ్యి తిరిగినవాడవడం చేత వాడికి దజ్జాల్ (ఉపద్రవాగ్రేసరుడు) అనే పేరు పడిపోతుంది. విశ్వాసుల్ని పరీక్షించటం కోసం అల్లాహ్ స్వయంగా వాడికి కొన్ని సృష్టినైజానికి విరుద్ధమైన శక్తులు ప్రసాదిస్తాడు. దాంతో వాడు తాను ఆరాధ్య దేవుణ్ణని ప్రకటించుకుంటాడు. యూదుల్లోని ఒక పెద్ద వర్గం వాణ్ణి అనుసరిస్తుంది. హదీసుల్లో వాడిని మసీహుద్దజ్జాల్ అని కూడా చెప్పబడింది. అయితే ఈసా ప్రవక్తకు కూడా మసీహ్ అనే పేరు ఉంది. వీరిద్దరిలో తేడా ఏమిటంటే ఈసా ప్రవక్త మసీహుల్ హుదా (సన్మార్గ మసీహ్) కాగా, వీడు మసీహుజ్జలాలహ్ (దుర్మార్గ మసీహ్). అసలు మసీహ్ అంటే ఏమిటి? వాడికి ఆ పేరు ఎందుకుంది? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాడి ఒక కన్ను తుడిచి వేయబడటం మూలంగా వాడిని మసీహ్ అంటారని కొందరు అంటారు. మరికొందరు వాడు మక్కా మదీనాలు తప్ప ప్రపంచం మొత్తం తిరుగుతాడు కాబట్టి వాణ్ణి మసీహ్ అంటారని చెబుతారు. ఈసా ప్రవక్త పేరు కూడా మసీహ్. తల్లి గర్భం నుంచి బయట పడినప్పుడు ఈసా ప్రవక్త శరీరానికి నూనె పూసివుంది, అందుకని అయన్ని మసీహ్ అంటారని చెప్పగా, ఆయన ఏ రోగి మీద చేయి తిప్పినా ఆ రోగి రోగం నయమయిపోయేది. కనుక ఆయన్ని మసీహ్ అని పిలవటం జరిగిందని ఇంకొందరు అభిప్రాయపడ్డారు. ఇలాంటి అభిప్రాయాలు అనేకం వ్యక్తమయ్యాయి. (ఫత్‌హుల్ బారీ, కితాబుస్సలాత్ బాబుద్దఅయి ఖబ్‌లస్సలామి)

١٨٢٢ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا تَقُومُ السَّاعَةُ حَتَّى يُقَاتِلَ الْمُسْلِمُونَ الْيَهُودَ حَتَّى يَخْتَبِيءَ الْيَهُودِيُّ مِنْ وَرَاءِ الْحَجَرِ وَالشَّجَرِ، فَيَقُولُ الْحَجَرُ، وَالشَّجَرُ

1822. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: యూదులతో ముస్లింల యుద్ధం జరగనంతవరకూ ప్రళయం రాదు. చివరికి (ఆ యుద్ధంలో) యూదులు రాళ్ళు లేక చెట్ల వెనుక కూడా దాక్కుంటారు. అప్పుడు ఆ రాళ్ళు మరియు చెట్లు, "ఓ ముస్లిం! నా వెనక ఒక యూదుడు దాక్కున్నాడు. రా.....వచ్చి ఇతన్ని

يَامُسْلِمُ! هٰذا يَهودِيٌّ خَلْفِي تَعَالَ فَاقْتُلْهُ، إِلَّا الْغَرْقَدَ فَإِنَّهُ مِنْ شَجَرِ الْيَهُودِ» متفقٌ عليه.

చంపెయ్యి" అని చెబుతాయి. కాని గర్ఖద్ చెట్టు మాత్రం చెప్పదు. ఎందుకంటే అది యూదుల చెట్టు.

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

గర్ఖద్ అనేది ఒక రకమైన ముళ్ళచెట్టు. బైతుల్ ముఖద్దస్ ప్రాంతంలో ఇది విరివిగా కనిపిస్తుంది. అల్లాహ్ తాను కోరిన వస్తువులో మాట్లాడే శక్తిని పుట్టించగలడు. ముస్లింలకు ఈ భూమ్మీద ఆధిపత్యం ఇవ్వాలని తలచినప్పుడు ఆయన చెట్లూపుట్టలు, రాళ్ళు రప్పలను కూడా ముస్లింల సానుభూతిపరులుగా మార్చివేస్తాడు. అవి యూదులకు వ్యతిరేకంగా ముస్లింల తరపున మాట్లాడి వారికి సహాయం చేస్తాయి. అయితే ముస్లింలకు విజయం తెచ్చిపెట్టనున్న ఆ యుద్ధం ఎప్పుడు జరుగుతుందన్న విషయం గురించి ఏమీ చెప్పలేము. ఇవి అగోచర వార్తలు. వీటిని విశ్వసించటం అవసరం. ప్రస్తుత కాలంలో అలాంటి సూచనలేవీ లేవు. ముస్లింలు జనాభా పరంగా ఎక్కువమంది ఉన్నప్పటికీ మరొకరి ఆధిపత్యం క్రింద బతుకుతున్నారు. యూదులు అల్ప సంఖ్యలో ఉన్నప్పటికినీ విజయహస్తులై ఉన్నారు. కాని ఈ పరిస్థితి తాత్కాలికమైనది. యూదుల సంరక్షకులు అమెరికా మొదలగువారు ఏర్పరిచినది. వారు ఇస్లాం పట్ల శత్రుత్వంలో యూదులకు వెన్నుదన్నుగా, సహాయకారులుగా ఉంటున్నారు. సదరు ప్రామాణిక హదీసు ప్రకారం ప్రళయానికి పూర్వం ఈ పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. ముస్లింలు యూదుల మీద, వారి పాశ్చాత్య సంరక్షకుల మీద కూడా విజయం సాధించి తీరుతారు. 'ఇన్నల్లాహ అలాకుల్లి షైయిన్ ఖదీర్' (అల్లాహ్ ప్రతి వస్తువు మీద అధికారం కలవాడు).

١٨٢٣ ـ وعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «والَّذِي نَفْسِي بِيَدِهِ لَا تَذْهَبُ الدُّنْيَا حَتَّى يَمُرَّ الرَّجُلُ بِالْقَبْرِ، فَيَتَمَرَّغُ عَلَيْهِ، ويقولُ: يَا لَيْتَنِي مَكَانَ صَاحِبِ هَذا الْقَبْرِ، وَلَيْسَ بِهِ الدِّينُ، مَا بِهِ إِلَّا الْبَلَاءُ». متفقٌ عليه.

1823. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరి చేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షి! మనిషి సమాధి దగ్గరి నుంచి వెళ్ళినప్పుడు, "అయ్యో! ఈ గోరీలో ఉన్నవాడి స్థానంలో నేనుంటే ఎంత బాగుండేది" అని విలవిల్లాడి పోనంత వరకూ ఈ ప్రపంచం అంతమవదు. అతను తన ధర్మం

కోసం కాదు, ప్రాపంచిక పరీక్షలకు భయపడి అలా అంటాడు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఫితన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో అల్లకల్లోలం, కష్టాలు కడగండ్లు ఎంతగా పెరిగిపోతాయంటే వాటిని భరించలేక మనిషి చావటానికి సిద్ధపడతాడు. జీవితం కంటే మరణానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తాడు. సర్వత్రా వ్యాపించే ఈ కల్లోలం కూడా ప్రళయానికి ముందు సంభవిస్తుంది. తర్వాత ప్రపంచంలో కల్లోలం రేకెత్తించేవారు మాత్రమే మిగిలిపోతారు. ఇంతకు ముందు కొన్ని హదీసుల్లో చెప్పబడినట్లు అలాంటి నీచుల మీదే ప్రళయం విరుచుకుపడుతుంది.

١٨٢٤ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَقُومُ السَّاعَةُ حَتَّى يَحْسِرَ الْفُرَاتُ عَنْ جَبَلٍ مِنْ ذَهَبٍ يُقْتَتَلُ عَلَيْهِ، فَيُقْتَلُ مِنْ كُلِّ مِائَةٍ تِسْعَةٌ وتِسْعُونَ، فَيَقُولُ كُلُّ رَجُلٍ مِنْهُمْ: لَعَلِّي أَنْ أَكُونَ أَنَا أَنْجُو». وفي روايةٍ: «يُوشِكُ أَنْ يَحْسِرَ الْفُرَاتُ عَنْ كَنْزٍ مِنْ ذَهَبٍ، فَمَنْ حَضَرَهُ فَلا يَأْخُذْ مِنْهُ شَيْئاً» متفقٌ عليه.

1824. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఫురాత్ నది ఎండిపోయి అందులో నుంచి బంగారపు పర్వతం బయటపడ నంతవరకు ప్రళయం సంభవించదు. ఆ పర్వతం కోసం యుద్ధాలు జరుగు తాయి. ప్రతి వందమందిలో తొంభై తొమ్మిది మంది చంపబడతారు. వారి లోని ప్రతి ఒక్కడూ బహుశా తాను బతికిపోగల్గుతానేమో అనుకుంటాడు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఫురాత్ నది ఎండిపోయి, అందులో నుంచి బంగారు నిధులు బయటపడే కాలం దగ్గర్లోనే ఉంది. అప్పుడు బతికి వున్నవారు అందులోనుంచి ఏమీ తీసుకోరాదు సుమా!"

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని 'ఫితన్' ప్రకరణాలు)

ముఖ్యాంశాలు

'యహ్‌సిరు' అంటే బయటపెట్టటం అని అర్థం. అనగా నీళ్లు ఎండిపోయినప్పుడు అల్లాహ్ బయటపెట్టాలని తలచుకున్న బంగారు నిధులు ఒక్కసారిగా బయల్పడతాయి. ప్రళయానికి ముందు ఇది కూడా తప్పకుండా జరుగుతుంది. ఈ సంఘటన సంభవించినప్పుడు ప్రాపంచిక దురాశలకు లోనుకాకుండా, బయటపడిన నిధుల్లో నుంచి ఏమీ తీసుకోకుండా ఉండేవారు మాత్రమే దైవశిక్షలకు గురికాకుండా సురక్షితంగా ఉంటారు.

١٨٢٥ ـ وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «يَتْرُكُونَ الْمَدِينَةَ عَلَى خَيْرِ مَا كَانَتْ، لَا يَغْشَاهَا إِلَّا الْعَوَافِي ـ يُرِيدُ: عَوَافِيَ السِّبَاعِ وَالطَّيْرِ ـ وَآخِرُ مَنْ يُحْشَرُ رَاعِيَانِ مِنْ مُزَيْنَةَ يُرِيدَانِ الْمَدِينَةَ يَنْعِقَانِ بِغَنَمِهِمَا فَيَجِدَانِهَا وُحُوشاً، حَتَّى إِذَا بَلَغَا ثَنِيَّةَ الْوَدَاعِ خَرَّا عَلَى وُجُوهِهِمَا» متفقٌ عليه.

1825. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) గారే తెలియజేశారు: మదీనా నగరం మునుపటి కన్నా మంచి స్థితిలో ఉన్నప్పటికీ ప్రజలు దాన్ని వదలిపెట్టి (వేరేచోటికి) వెళ్ళిపోతారు. (అప్పుడు) అడవి మృగాలు, పక్షులు తప్ప ఎవరూ అటు (అనగా మదీనా) వైపు వెళ్ళరు. ఆఖరికి ముజైనా తెగకు చెందిన ఇద్దరు పశువులకాపరుల మీద ప్రళయం సంభవిస్తుంది. వారిద్దరు తమ మేకల మందలను తోలుకుంటూ మదీనాకు వెళ్తుంటారు. అక్కడికెళ్ళి చూస్తే వారికి మదీనా నగరం అడవి జంతువుల నివాస స్థలంగా మారిపోయి ఉన్నట్లు కనిపిస్తుంది. చివరికి వారు 'సనియ్యతుల్ వదా' చేరుకోగానే బోర్లాగా క్రింద పడిపోతారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని మదీనా ప్రాశస్త్య ప్రకరణం - సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఖిలాఫత్ వ్యవస్థ మదీనా నుంచి సిరియా మరియు ఇరాక్ దేశాలకు బదిలీ అయినప్పుడే

పైహదీసులో పేర్కొనబడిన భవిష్యద్వాణి నెరవేరిందని కొంతమంది అభిప్రాయపడ్డారు. ఎందుకంటే, ఆ కాలంలో మదీనా నగరం భౌతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో మంచి స్థితిలో ఉండేది. ఆ రోజుల్లో మదీనా నగరం పండితుల నిలయంగా, సిరిసంపదల నికేతనంగా అలరారింది. అయినప్పటికీ ఖిలాఫత్ మదీనా నుంచి సిరియా, ఇరాక్‌లకు బదిలీ కావటం హదీసులోని భవిష్యద్వాణినే సూచిస్తుందని వారంటారు. అయితే హదీసులో పేర్కొనబడిన పరిస్థితులు ఇంకా నెలకొనలేదు, కనుక ఆ భవిష్యద్వాణి ఇంకా నెరవేరలేదనీ, ప్రళయానికి దగ్గర్లో నెరవేరుతుందని మరికొంతమంది అభిప్రాయపడ్డారు. రెండో మాటే సరైనదనిపిస్తోంది.

١٨٢٦ ـ وعَنْ أَبي سَعيدٍ الخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قالَ: «يَكُونُ خَلِيفَةٌ مِنْ خُلَفَائِكُمْ في آخِرِ الزَّمَانِ يَحْثُو المَالَ وَلا يَعُدُّهُ» رواه مسلم.

1826. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఆఖరి కాలంలో మీ ఖలీఫాల్లో ఒకడు తన దోసిలి నిండా ప్రజలకు సొమ్ము ఇస్తాడు. దాన్ని లెక్క కూడా పెట్టడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక ఖలీఫా కాలంలో సిరిసంపదలు విరివిగా ఉంటాయని ఈ హదీసులో కూడా భవిష్యత్తు గురించి వక్కాణించటం జరిగింది. ఇది కూడా ప్రళయానికి ముందు జరుగుతుంది.

١٨٢٧ ـ وعَنْ أَبي مُوسَى الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قال: «لَيَأْتِيَنَّ عَلى النَّاسِ زَمَانٌ يَطُوفُ الرَّجُلُ فِيهِ بِالصَّدَقَةِ مِنَ الذَّهَبِ، فَلا يَجِدُ أَحَداً يَأْخُذُهَا مِنْهُ، وَيُرَى الرَّجُلُ الْوَاحِدُ يَتْبَعُهُ أَرْبَعُونَ امْرَأَةً يَلُذْنَ بِهِ مِنْ قِلَّةِ الرِّجالِ وَكَثْرَةِ النِّسَاءِ» رواه مسلم.

1827. హజ్రత్ అబూమూసా అష్‌అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రజలకు ఒక కాలం ఇలాంటిది కూడా వస్తుంది. అప్పుడు మనిషి బంగారం దానం చేసేందుకు (భిక్షగాళ్ళను) గాలిస్తాడు. కాని అతని దానం పుచ్చుకునేవాడు ఒక్కడు కూడా దొరకడు. అంతేకాదు, ఇలా కూడా జరుగుతుంది- ఒక్కో పురుషుని పర్యవేక్షణలో

నలభై నలభై మంది స్త్రీలు ఉంటారు. పురుషులు తక్కువగా, స్త్రీలు ఎక్కువగా ఉండటం మూలంగా అలా జరుగుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా ప్రాపంచిక సుఖసంతోషాలు, సిరిసంపదల విస్తృతితోపాటు స్త్రీల అధిక జనాభా గురించి కూడా జోస్యం చెప్పబడింది. స్త్రీల సంఖ్య పెరగటానికి కారణం యుద్ధాలు కావచ్చు. యుద్ధాల మూలంగా చాలామంది పురుషులు మృత్యువాతన పడతారు. లేక సహజంగానే పురుష జననాల రేటుకన్నా స్త్రీ జననాల రేటు అధికంగా ఉండి దానిమూలంగా స్త్రీల జనాభా పెరగవచ్చు.

١٨٢٨ ـ وعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَن النَّبِيِّ ﷺ قالَ: «اشْتَرَى رَجُلٌ مِنْ رَجُلٍ عَقَاراً، فَوَجَدَ الَّذِي اشْتَرَى الْعَقَارَ في عَقَارِهِ جَرَّةً فيهَا ذَهَبٌ، فقالَ لَهُ الَّذِي اشْتَرَى الْعَقَارَ: خُذْ ذَهَبَكَ، إِنَّمَا اشْتَرَيْتُ مِنْكَ الأَرْضَ، وَلَمْ أَشْتَرِ الذَّهَبَ، وقالَ

1828. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒకతను మరొకతని దగ్గర స్థలం కొన్నాడు. స్థలం కొన్న అతనికి ఆ స్థలంలో ఒక కుండ దొరికింది. అందులో బంగారం ఉంది. అతను స్థలం అమ్మిన అతనితో, "నీ బంగారం నీవు తీసుకో, నేను కొన్నది కేవలం స్థలం మాత్రమే, బంగారం కాదు" అన్నాడు. అందుకు స్థలం యజమాని "నేను నీకు ఈ స్థలంతో సహా అందులోవున్న వస్తువులన్నీ అమ్మేశాను. (ఇక నాకు దాంతో ఎలాంటి సంబంధంలేదు. కనుక ఆ బంగారం నువ్వే ఉంచుకో" అన్నాడు స్థలం యజమాని.) తర్వాత వారిద్దరూ తీర్పు కోసం ఒకాయన దగ్గరికి వెళ్ళారు. ఆ మధ్యవర్తి వారిద్దరిని "మీకు పిల్లలు

الَّذي لَهُ الأرْضُ: إنَّمَا بِعْتُكَ الأرْضَ وَمَا فِيهَا، فَتَحَاكَمَا إلى رَجُلٍ، فقالَ الَّذي تَحَاكَما إلَيْهِ: أَلَكُمَا وَلَدٌ، قالَ أَحَدُهُمَا: لي غُلامٌ، وقالَ الآخرُ: لي جَارِيَةٌ، قالَ: أَنْكِحَا الْغُلامَ الجَارِيَةَ وَأَنْفِقُوا عَلى أَنْفُسِهِمَا مِنْهُ وَتَصَدَّقَا» متفقٌ عليه.

ఉన్నారా?" అని అడిగాడు. వారిలో ఒకడు, "నాకు ఓ కొడుకు ఉన్నాడు" అని అన్నాడు. రెండొవతను తనకో కూతురు ఉందని చెప్పాడు. ఇద్దరి సమాధానాలు విన్న తర్వాత ఆ మూడోవ్యక్తి, "మీరు వారిద్దరికీ వివాహం చేసి ఈ బంగారం వారిద్దరి అవసరాలకు ఖర్చుపెట్టండి. (మిగిలింది) దానం చేయండి" అని తీర్పు చెప్పాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అఖ్జియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒకరి యాజమాన్యం క్రింద ఉండే ఆస్తిని 'అఖార్' అని అంటారు. అది ఇల్లు, తోట, ఖాళీస్థలం ఏదయినా కావచ్చు. ఈ సంఘటన గత సమాజాల్లో ఎవరిదో అయి ఉంటుంది. ఇందులో వారి ఐహిక అనాసక్తత, భక్తీ పరాయణతలు, సందేహాస్పద చెడులకు కూడా దూరంగా ఉండే స్వభావానికి సంబంధించి ఆదర్శనీయమైన ఉపమానం పేర్కొనబడింది. ఇకపోతే షరీఅత్ ద్వారా బోధపడేదేమిటంటే స్థలానికి సంబంధించిన లావాదేవీలు ఆ స్థలంలో ఉండే నిధులకు వర్తించవు. దాని వ్యవహారం వేరుగా ఉంటుంది. స్థలం మాజీ యజమాని గనక ఆ నిధి నాదే. నేను దాన్ని తీసుకోవటం మర్చిపోయాను అంటే ఆ నిధి అతనిదే అవుతుంది. స్థలం కొన్న మనిషికి దానిమీద హక్కు ఉండదు. స్థలం మాజీ యజమాని గనక నిధి సంగతి తనకు తెలియదని ప్రకటిస్తే అప్పుడు అది 'రికాజ్' క్రిందికి వస్తుంది. అందులోని ఐదోవంతు 'బైతుల్ మాల్'కు, మిగతాది స్థలం ప్రస్తుత యజమానికి చెందుతుంది. రికాజ్ అంటే భూమిలోపలి నుంచి బయల్పడిన నిధులు లేక వస్తువులు అని భావం.

١٨٢٩ - وعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «كَانَتِ امْرَأَتَانِ مَعَهُمَا ابْنَاهُمَا، جَاءَ الذِّئْبُ فَذَهَبَ بِابْنِ إِحْدَاهُمَا، فَقَالَتْ لِصَاحِبَتِهَا: إِنَّمَا ذَهَبَ

1829. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా వివరిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి)గారే తెలియజేశారు: ఇద్దరు స్త్రీలు ఉండేవారు. వారిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

بِابْنِكِ، وقالت الأُخْرَى: إِنَّمَا ذَهَبَ بِابْنِكِ، فَتَحَاكَمَا إِلَى دَاوُدَ ﷺ، فَقَضَى بِهِ لِلْكُبْرَى، فَخَرَجَتَا عَلى سُلَيْمَانَ بنِ داودَ ﷺ، فَأَخْبَرَتَاهُ. فقالَ: ائْتُوني بِالسِّكِّينِ أَشُقُّهُ بَيْنَكُما. فَقَالَتِ الصُّغْرَى: لا تَفْعَلْ، رَحِمَكَ اللهُ، هُوَ ابْنُهَا. فَقَضَى بِهِ لِلصُّغْرَى» متفقٌ عليه.

ఒకసారి వారిద్దరి పిల్లలు వారివెంట ఉన్న సమయంలో తోడేలు వచ్చి వారిలో ఒకరి పిల్లవాణ్ణి ఎత్తుకు పోయింది. అప్పుడు వారిలో ఒకామె మరో ఆమెతో, "తోడేలు ఎత్తుకెళ్ళింది నీ కొడుకునే" అని అన్నది. "కాదు, అతను నీ పిల్లవాడు" అని అన్నది రెండో ఆమె. తీర్పు కోసం వాళ్ళిద్దరు దావూద్ ప్రవక్త దగ్గరికి వెళ్ళారు. ఆయన పెద్దామెకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. వారిద్దరు బయటికి వచ్చి తిరిగి దావూదు కుమారుడైన సులైమాన్ దగ్గరికి వెళ్ళి ఆయనకు తమ వాద ప్రతివాదాలు వినిపించారు. అంతా విన్న తర్వాత ఆయన ఒక కత్తి తీసుకురమ్మని ఆజ్ఞాపించారు. నేను ఈ పిల్లవాడిని రెండు ముక్కలు చేసి ఇద్దరికీ చెరో సగం ఇస్తాను అన్నారు. ఆ మాట వినగానే చిన్నామె, "వద్దండీ, అంతపని చేయకండి. దేవుడు మిమ్మల్ని చల్లగా ఉంచాలి (పిల్లవాణ్ణి ఆమెకే ఇచ్చేయండి.) ఇతను ఆవిడ బిడ్డే" అని అన్నది. అది విన్న తర్వాత ఆయన చిన్నామెకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని ఫరాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అఖ్‌జియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) తన అవగాహనా శక్తిని, మేధస్సును, తీర్పరితనాన్ని

ఉపయోగించి యుక్తితో వ్యవహారం లోతులకు చేరుకున్నారు. అది దేవుడు ఆయనకిచ్చిన ఒక వరం. అయితే ఆయన ఈ యుక్తిని సత్యశోధన కోసం ఉపయోగించారే కాని, నిజాన్ని కలగాపులగం చేయటం కోసం ఉపయోగించలేదు. ఇలాంటి యుక్తులు పన్నటం షరీఅత్‌లో ధర్మ సమ్మతమేనన్న విషయంలో భేదాభిప్రాయానికి తావులేదు. కాని ఇందుకు భిన్నంగా షరీఅత్‌ను ఉల్లంఘించే ఉద్దేశ్యంతో పన్నే కుయుక్తులు ధర్మసమ్మతం కావు. పైగా అలాచేయటం మహాపాపం. అది యూదుల విధానం. అల్లాహ్ మనల్ని వాటి నుంచి రక్షించుగాక!

١٨٣٠ ـ وعَنْ مِرْدَاسٍ الأَسْلَمِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «يَذْهَبُ الصَّالِحُونَ الأَوَّلُ فَالأَوَّلُ، وَتَبْقَى حُثَالَةٌ كَحُثَالَةِ الشَّعِيرِ أَو التَّمْرِ، لا يُبَالِيهِمُ اللهُ بَالَةً» رواه البخاري.

1830. హజ్రత్ మిర్‌దాస్ అస్లమీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మంచి మనుషులు ఒక్కొక్కరి చొప్పున వెళ్ళిపోతారు. చివరికి బార్లి లేక ఖర్జూర చెత్తలాంటి మనుషులు మాత్రమే మిగిలిపోతారు. అల్లాహ్ దృష్టిలో వారికి ఎలాంటి విలువా ఉండదు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని మగాజీ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రళయానికి పూర్వం మంచి మనుషులందరూ లేపుకోబడతారనీ, ఎందుకూ పనికిరాని వారు మాత్రమే మిగిలిపోతారని, అలాంటివారి మీదనే ప్రళయం సంభవిస్తుందని ఈ హదీసులో జోస్యం చెప్పబడింది.

١٨٣١ ـ وعَنْ رِفَاعَةَ بنِ رَافِعٍ الزُّرَقِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ جِبْرِيلُ إِلَى النَّبِيِّ ﷺ قَالَ: «مَا تَعُدُّونَ أَهْلَ بَدْرٍ فِيكُمْ؟ قَالَ: «مِنْ أَفْضَلِ المُسْلِمِينَ» أَوْ كَلِمَةً نَحْوَهَا. قَالَ: «وَكَذٰلِكَ مَنْ شَهِدَ بَدْراً مِنَ المَلَائِكَةِ» رواه البخاري.

1831. హజ్రత్ రిఫాఆ బిన్ రాఫే జురఖీ (రజి) కథనం: జిబ్రయీల్ దూత దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "బద్ర్ యోధులను మీరు ఏమనుకుంటున్నారు?" అని అడిగారు. "వారు ముస్లింలలో అందరికంటే శ్రేష్ఠులు" అని బదులిచ్చారు దైవప్రవక్త (సల్లం). (లేక అలాంటి మాటే ఏదో అని ఉంటారు.) అందుకు జిబ్రయీల్

దూత, 'అలాగే బద్ర్ యుద్ధంలో పాల్గొన్న దూతలు ఇతర దూతలకంటే శ్రేష్ఠులు' అని చెప్పారు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని కితాబు ఫజాయిలి అస్‌హాబిన్నబియ్యి)

ముఖ్యాంశాలు

బద్ర్ యుద్ధం హి.శ. రెండవ యేట జరిగింది. ఇది అవిశ్వాసులకు - ముస్లింలకు మధ్య జరిగిన మొట్టమొదటి యుద్ధం. అంతేకాదు, ఈ యుద్ధంలో సంఖ్యాపరంగానూ, ఆయుధపరంగానూ ముస్లింలు అవిశ్వాసులకంటే చాలా తక్కువ స్థితిలో ఉన్నారు. అల్లాహ్ విశ్వాసులకు సహాయం చేశాడు. వారి సహాయం కోసం దైవదూతలను అవతరింపజేశాడు. ముస్లింలతోపాటు వారు కూడా యుద్ధంలో పాల్గొన్నారు - కనుక ఈ యుద్ధానికి ఇస్లామీయ చరిత్రలో చాలా ప్రాముఖ్యత ఉంది.

١٨٣٢ - وعَنِ ابنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «إذا أَنْزَلَ اللهُ تَعالى بِقَوْمٍ عَذاباً أَصَابَ الْعَذَابُ مَنْ كَانَ فيهِمْ، ثُمَّ بُعِثُوا عَلى أَعْمَالِهِمْ» متفقٌ عليه.

1832. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అల్లాహ్ ఏదయినా జాతి మీద శిక్షను అవతరింపజేస్తే ఆ శిక్ష ఆ జాతి వారందరి మీద పడుతుంది. తర్వాత (ప్రళయదినాన) వారందరూ తమ తమ ఆచరణలకు అనుగుణంగా బ్రతికించబడతారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని కితాబుల్ ఫితన్ - సహీహ్ ముస్లింలోని కితాబుల్ జన్నహ్)

ముఖ్యాంశాలు

ఏ జాతిలోనయినా చెడులు విపరీతంగా పెరిగిపోయి మంచివారు అతికొద్దిమంది మాత్రమే ఉన్నప్పుడు ఇలాంటి సార్వత్రిక శిక్షలు అవతరిస్తాయి. అప్పుడు మంచివారు- చెడ్డవారు అన్న తేడా లేకుండా అందరూ ఆ శిక్షకు గురౌతారు. తర్వాత ప్రళయదినాన మంచివారు తమ విశ్వాసం, దైవభీతి చలువతో పరలోక శిక్ష నుంచి బతికి బయటపడతారు. ఇకపోతే ఇతరులకు మాత్రం అక్కడి ఘోరశిక్ష కాచుకొని ఉంటుంది. అల్లాహ్ మనల్ని రక్షించుగాక!

١٨٣٣ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كانَ جِذْعٌ يَقُومُ إِلَيْهِ النَّبِيُّ ﷺ، يَعْني فِي الخُطْبَةِ. فَلَما وُضِعَ المِنْبَرُ، سَمِعْنَا

1833. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: ఒక ఖర్జూర చెట్టు కొమ్మ ఉండేది. దైవప్రవక్త (సల్లం) ఖుత్బా ఇచ్చేటప్పుడు

لِلْجِذْعِ مِثْلَ صَوْتِ الْعِشَارِ حَتَّى نَزَلَ النَّبِيُّ ﷺ، فَوَضَعَ يَدَهُ عَلَيْهِ فَسَكَنَ. وفي روايةٍ: فَلَمَّا كَانَ يَوْمُ الجمُعَةِ قَعَدَ النَّبِيُّ ﷺ على المِنْبَرِ، فَصَاحَتِ النَّخْلَةُ الَّتِي كَانَ يَخْطُبُ عِنْدَهَا حَتَّى كَادَتْ أَنْ تَنْشَقَّ. وفي روايةٍ فَصَاحَتْ صِيَاحَ الصَّبِيِّ، فَنَزَلَ النَّبِيُّ ﷺ، حَتَّى أَخَذَهَا فَضَمَّهَا إِلَيْهِ، فَجَعَلَتْ تَئِنُّ أَنِينَ الصَّبِيِّ الَّذِي يُسَكَّتُ حَتَّى اسْتَقَرَّتْ، قالَ: «بَكَتْ عَلى مَا كَانَتْ تَسمَعُ مِنَ الذِّكْرِ» رَواه البخارِيُّ.

దాని ఆధారంగా నిలబడి ప్రసంగించే వారు. తర్వాత ఆయన కొరకు ఒక (కొయ్య) వేదిక సిద్ధపరచబడింది. అప్పుడు ఆ చెట్టు కొమ్మ పదినెలల నూడి ఒంటె ఏడ్చినట్టు ఏడ్వటం మేము విన్నాము. ఆఖరికి దైవప్రవక్త (సల్లం) వేదిక మీద నుంచి క్రిందికి దిగి దానిమీద తన శుభహస్తం ఉంచి నప్పటికిగాని అది ఏడ్పు మానలేదు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: జుమా రోజు వచ్చింది. ఆ రోజు దైవ ప్రవక్త (సల్లం) ఖుత్బా ఇవ్వటానికి వేదికపైకి ఎక్కారు. అప్పుడు ఆయన అంతకు ముందు పట్టుకొని నిలబడి ఖుత్బా ఇస్తూ వచ్చిన ఖర్జూర చెట్టు కొమ్మ ఇంకాస్తయితే పగిలిపోతుం దేమో అన్నంత బిగ్గరగా రోదించ సాగింది.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఆ చెట్టు మొదలు చిన్నపిల్లవాడిలాగా అరచి గీ పెడ్తూ ఏడుస్తుంటే దైవప్రవక్త (సల్లం) వేదిక నుంచి క్రిందికి దిగి దాన్ని పట్టుకొని కౌగిలించుకున్నారు. అప్పుడు అది చిన్నపిల్లవాడిని ఏడ్పు మాన మంటే ఎలా వెక్కిళ్లు పెడతాడో అలా వెక్కిళ్లు పెట్టసాగింది. కాసేపటికి ఏడ్పు మానేసింది. అప్పుడు దైవప్రవక్త (సల్లం) (అక్కడున్న వారితో) ''ఇంతకు ముందు ఇది నా హితబోధ వినేది.

(ఇప్పుడు ఆ అవకాశం వెళ్ళిపోయి నందుకు) ఏడుస్తోంది" అని చెప్పారు.
(బుఖారీ)

(సహీహ్ బుఖరీ కితాబుల్ మనాఖిబ్)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా బోధపడే విషయం ఏమిటంటే, ప్రతి వస్తువులోనూ దేవుడు ఓ ప్రత్యేక గ్రహణశక్తిని పొందుపరచాడు. దాని స్వరూప స్వభావాలు మనకు తెలియవు. చెట్టు మొదలు హితబోధ వినడం కోసం వెక్కివెక్కి ఏడ్వటం దైవప్రవక్త (సల్లం) మహిమ.

١٨٣٤ - وعَنْ أَبِي ثَعْلَبَةَ الخُشَنِيِّ جُرْثُومِ بنِ نَاشِرٍ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قالَ: «إِنَّ اللهَ تَعَالى فَرَضَ فَرائِضَ فَلا تُضَيِّعُوهَا، وَحَدَّ حُدُوداً فَلا تَعْتَدُوهَا، وَحَرَّمَ أَشْيَاءَ فَلا تَنْتَهِكُوهَا، وَسَكَتَ عَنْ أَشْيَاءَ رَحْمَةً لَكُمْ غَيْرَ نِسْيَانٍ فَلا تَبْحَثُوا عَنها» حديثٌ حسنٌ، رواه الدَّارَقُطْنِي وغَيْرُهُ.

1834. హజ్రత్ అబూ సాలబా ఖుషనీ జుర్‌సూమ్ బిన్ నాషిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ కొన్నిటిని విధులుగా చేశాడు. వాటిని వృధా చేయకండి. మరికొన్ని హద్దులు నిర్ణయించాడు. వాటిని ఉల్లంఘించకండి. ఇంకొన్నిటిని నిషిద్ధం చేశాడు. మీరు వాటికి పాల్పడకండి. మీ మీద దయతలచి ఆయన కొన్ని విషయాలు వివరించలేదు. ఆయన వాటిని మర్చిపోయాడనుకొని మీరు వాటిని త్రవ్వి తీయటానికి ప్రయత్నించకండి. (ఈ హదీసు హసన్. దారె ఖుత్నీ మొదలగువారు దీనిని వెలికితీశారు.)

(సుననె దారెఖుత్నీ, ఆఖిరు కితాబిస్సైది)

ముఖ్యాంశాలు

షేఖ్ అల్‌బానీ ఈ హదీసు పరంపరలో అంతరాయం ఉందని చెప్పారు. దీని గురించి ఆయన "గాయతుల్ మరామ్ ఫీ తఖ్‌రీజి అహాదీసిల్ హలాలి వల్ హరామ్" అనే పుస్తకంలో వివరంగా రాశారు. అయితే మరి కొంతమంది పండితులు ఇతర సాక్షి హదీసుల ఆధారంగా

దీనిని హసన్‌గా పేర్కొన్నారు. ఉదాహరణకు స్వయంగా గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై)గారే ఈ హదీసుని హసన్‌గా ఖరారు చేశారు. సాక్షి హదీసుల కోసం హాకిమ్ గారి ముస్తద్రక్ గ్రంథం నాల్గవ సంపుటి 115వ పుట, మజ్‌మవుజ్జవాయిద్ గ్రంథం 7వ సంపుటి 75వ పుట, తిర్మిజీలో లిబాస్ ప్రకరణంలోని మాజాఅ ఫీ లుబ్‌సిల్ ఫరా అధ్యాయం 1726వ హదీసు. ఇబ్నెమాజాలో అత్‌యిమా ప్రకరణంలోని అక్‌లుల్ జుబ్‌ని వ స్సమన్ అధ్యాయం 3367వ హదీసు, బైహఖీగారి సుననె కుబ్రాలో జహాయా ప్రకరణంలోని మాజాఅ ఫిజ్జబ్‌యి వస్సాలబ్ మరియు మాలమ్ యుజ్‌కరు తహ్‌రీముహూ వలాకాన ఫీ మానా మాజుకిర తహ్‌రీముహూ మిమ్మా యూకలు అవ్ యుష్‌రబు అధ్యాయాల్లో 9వ సంపుటి 537వ పుట. 10వ సంపుటి 21వ పుట. కొత్త ప్రచురణ.

ఇమామ్ సుమ్‌ఆనీ ఇలా అంటున్నారు: ఈ హదీసుకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఎందుచేతనంటే- ఇందులో అవసరమైన విషయాల గురించి వివరించబడింది. ఎవరైతే వాటికి అనుగుణంగా జీవితం గడుపుతారో వారు తప్పకుండా కృతకృత్యులౌతారు. ఎందుకంటే విధులను ఆచరించటం, నిషేధాలకు దూరంగా ఉండటం దేవుడు నిర్ణయించిన హద్దుల్ని గౌరవించటం, అల్లాహ్ వివరించని విషయాలను త్రవ్వకుండా ఉండటంలో ధర్మానికి సంబంధించిన ముఖ్య విషయాలన్నీ వచ్చేస్తాయి.

١٨٣٥ ـ وعَنْ عَبْدِ اللهِ بنِ أَبي أَوْفى رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: غَزَوْنَا مَعَ رَسُولِ اللهِ ﷺ سَبْعَ غَزَوَاتٍ نَأْكُلُ الجَرَادَ. وفي روايةٍ: نَأْكُلُ مَعَهُ الجَرَادَ. متفقٌ عليه.

1835. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఏడు యుద్ధాలు చేశాం. ఆ యుద్ధాల్లో మేము మిడతలు తినేవాళ్ళం. వేరొక ఉల్లేఖనంలో, "మేము దైవప్రవక్త (సల్లం) వెంట మిడతలు తినేవాళ్ళం" అని ఉంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని జబాయెహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సైద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

మిడతలు ఎలాంటి ప్రాణులంటే అల్లాహ్ గనక తలచుకుంటే అవి ఒక్కసారిగా లక్షల సంఖ్యలో తుఫానులా వచ్చి పంట చేలను తిని నాశనం చేసేయగలవు. మిడతల్ని తినవచ్చు. వీటిని జిబహ్ చేయవలసిన అవసరం లేదు. చేప మరియు మిడత ఈ రెండిటిని చనిపోయిననూ తినవచ్చు.

١٨٣٦ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «لا يُلْدَغُ المُؤْمِنُ مِنْ جُحْرٍ وَاحِدٍ مَرَّتَيْنِ» متفقٌ عليه.

1836. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి ఒకే

రంధ్రం గుండా రెండుసార్లు కాటు వేయించుకోడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

విశ్వాసి తనకు ఒక చోట నష్టం కలిగితే అక్కడ మాటిమాటికీ మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని పై హదీసు భావం.

١٨٣٧ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ القِيَامَةِ وَلَا يَنْظُرُ إِلَيْهِمْ وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ: رَجُلٌ عَلَى فَضْلِ مَاءٍ بِالْفَلَاةِ يَمْنَعُهُ مِنَ ابْنِ السَّبِيلِ، وَرَجُلٌ بَايَعَ رَجُلًا سِلْعَةً بَعْدَ الْعَصْرِ، فَحَلَفَ بِاللهِ لَأَخَذَهَا بِكَذَا وَكَذَا، فَصَدَّقَهُ وَهُوَ عَلَى غَيْرِ ذٰلِكَ، وَرَجُلٌ بَايَعَ إِمَاماً لَا يُبَايِعُهُ إِلَّا لِدُنْيَا، فَإِنْ أَعْطَاهُ مِنْهَا وَفَى، وَإِنْ لَمْ يُعْطِهِ مِنْهَا لَمْ يَفِ» متَّفقٌ عليه.

1837. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ముగ్గురున్నారు, ప్రళయదినాన అల్లాహ్ వారి వంక చూడడు. వారిని పరిశుద్ధపరచడు. పైగా వారి కొరకు బాధాకరమైన శిక్ష ఉంటుంది. ఒకడు, ఎక్కడో అడవుల్లో, తన అవసరానికి మించివున్న నీళ్ళను ఆక్రమించుకొని బాటసారులకు కూడా ఆ నీరు ఉపయోగించకుండా అడ్డుకునేవాడు. రెండోవాడు, అస్ర్ (నమాజ్) తర్వాత తన సామాను ఎవరికైనా అమ్ముతూ తనే ఆ సామాను ఇంతకు కొన్నానని ప్రమాణం చేసి మరీ చెప్పేవాడు. ఎదుటి వ్యక్తి అతను చెప్పేది నిజమే ననుకొని ఆ సామాను కొంటాడు. నిజానికి అతని వ్యవహారం అందుకు భిన్నంగా ఉంటుంది (అంటే అతను అబద్ధపు ప్రమాణం చేస్తాడు). మూడోవాడు, కేవలం ప్రాపంచిక సంపదల కోసం తనకాలపు ఖలీఫా చేతి మీద

బైత్ (ప్రమాణం) చేసి ఖలీఫా ప్రాపంచిక సంపదలేమయినా ఇస్తే ప్రమాణాన్ని నెరవేరుస్తూ, ఇవ్వకపోతే ప్రమాణం నెరవేర్చకుండా ఉండేవాడు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని షహాదత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన మూడు పనులూ ఘోరపాపాలే. ఎందుకంటే వాటిలో మొదటి దాంట్లో ప్రజలమీద దౌర్జన్యం జరుగుతోంది. రెండవ దాంట్లో దేవుని పేరుమీద మోసం జరుగుతోంది. హరామ్ తిండికి పాల్పడినట్లవుతోంది. మూడవ దాంట్లో ఖలీఫాకు విధేయత చూపి దానికి ప్రతిఫలంగా అన్యాయంగా ప్రాపంచిక సంపదలు అనుభవించటం జరుగుతోంది. ఈ మూడు పనులూ అల్లాహ్‌కు చాలా అసహ్యకరమైనవి.

١٨٣٨ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «بَيْنَ النَّفْخَتَيْنِ أَرْبَعُونَ» قَالُوا: يَا أَبَا هُرَيْرَةَ! أَرْبَعُونَ يَوْماً؟ قَالَ: أَبَيْتُ، قَالُوا: أَرْبَعُونَ سَنَةً؟ قَالَ: أَبَيْتُ. قَالُوا: أَرْبَعُونَ شَهْراً، قَالَ أَبَيْتُ «وَيَبْلَى كُلُّ شَيْءٍ مِنَ الإِنْسَانِ إِلَّا عَجْبَ الذَّنَبِ، فِيهِ يُرَكَّبُ الْخَلْقُ، ثُمَّ يُنْزِلُ اللهُ مِنَ السَّمَاءِ مَاءً، فَيَنْبُتُونَ كَمَا يَنْبُتُ الْبَقْلُ» متَّفَقٌ عَلَيْهِ.

1838. రెండు శంఖాల మధ్య నలభై అంత వ్యవధి ఉంటుందని దైవప్రవక్త (సల్లం) చెప్పినట్టు హజ్రత్ అబూ హురైరా (రజి) ప్రజలకు తెలియ జేశారు. అది విని జనం, "అబూ హురైరా! నలభై రోజులా?" అని అడిగారు. "నాకు తెలియదు" అని బదులిచ్చారాయన. జనం మళ్ళీ, "నలభై సంవత్సరాలా?" అని అడిగారు. ఆయన "నాకు తెలియదు" అని చెప్పారు. "లేక నలభై నెలలా?" అని మళ్ళీ అడిగారు జనం. (మూడో సారి కూడా) ఆయన "నాకు తెలియదు" అనే సమాధాన మిచ్చారు. తర్వాత ఇలా చెప్పారు: మనిషి శరీరంలోని ప్రతి వస్తువు మట్టిలో కలిసిపోతుంది. ఒక్క వెన్నెముక తప్ప. ఆ

ఎముకతోనే మనిషిని సమీకరించి తిరిగి బ్రతికిం చటం జరుగుతుంది. తర్వాత అల్లాహ్ ఆకాశం నుంచి వర్షం కురిపిస్తాడు. దాంతో మనుషులు (భూమి నుంచి) కూరగాయలు మొలకెత్తినట్టు మొలకెత్తుతారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తఫ్సీర్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ప్రళయం సంభవించినప్పుడు ఇస్రాఫీల్ దూత శంఖం పూరిస్తారు. ఆ శబ్దానికి మానవులంతా స్పృహను కోల్పోతారు. ఇది మొదటి శంఖం. తర్వాత మళ్ళీ శంఖం పూరించబడుతుంది. అప్పుడు మానవులంతా బతికి సమాధుల నుంచి లేచి వస్తారు. ఇది రెండో శంఖం. వీటిని నఫ్ఖతుస్సయిఖ్ మరియు నఫ్ఖతుల్ బఅస్ అని అంటారు. ఈ రెండు శంఖాల మధ్య ఎన్ని రోజుల లేక ఎన్ని నెలల లేక ఎన్ని సంవత్సరాల వ్యవధి ఉంటుంది? అన్న విషయం గురించి ఈ హదీసు ఉల్లేఖకులు హజ్రత్ అబూహురైరా (రజి) గారిని అడగ్గా, ఆయన తనకు ఆ విషయం తెలీదని చెప్పారు. అయితే మరికొన్ని ఉల్లేఖనాల్లో మాత్రం వాటి మధ్య నలభై ఏళ్ల వ్యవధి ఉంటుందని స్పష్టంగా చెప్పబడింది.

2) దైవప్రవక్తలు తప్ప మిగతా మానవులందరి శరీరాలనూ మట్టి తినేస్తుంది. కాని ఒక వెన్నుముక మాత్రం మిగిలి ఉంటుంది. అయితే దాని మిగిలుండే స్వరూపం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఏమయినప్పటికీ ఆ ఎముకతో మానవశరీరం మళ్ళీ ఉనికిలోకి తీసుకురాబడుతుంది.

3) ప్రళయ దినాన ఆకాశం నుంచి వర్షం కురిసినప్పుడు మొక్కల్లాగా మానవ శరీరాలు కూడా మొలకెత్తుతాయి.

١٨٣٩ ـ وَعَنْهُ قَالَ: بَيْنَمَا النَّبِيُّ ﷺ فِي مَجْلِسٍ يُحَدِّثُ الْقَوْمَ، جَاءَهُ أَعْرَابِيٌّ فَقَالَ: مَتَى السَّاعَةُ؟ فَمَضَى رَسُولُ اللهِ ﷺ، يُحَدِّثُ، فَقَالَ بَعْضُ

1839. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) ఒకానొక సమావేశంలో కూర్చొని ప్రజలతో మాట్లాడుతుండగా పల్లెటూరి వ్యక్తి ఒకడు వచ్చి "ప్రళయం ఎప్పుడు వస్తుంది?" అని అడిగాడు. దైవప్రవక్త (సల్లం) (అతని

الْقَوْمِ: سَمِعَ مَا قَالَ، فَكَرِهَ مَا قَالَ، وقَالَ بَعْضُهُمْ: بَلْ لَمْ يَسْمَعْ، حَتَّى إِذَا قَضَى حَدِيثَهُ قَالَ: «أَيْنَ السَّائِلُ عَنِ السَّاعَةِ؟» قَالَ: هَا أَنَا يَا رَسُولَ اللهِ! قَالَ: «إِذَا ضُيِّعَتِ الأَمَانَةُ، فَانْتَظِرِ السَّاعَةَ» قَالَ: كَيْفَ إِضَاعَتُهَا؟ قَالَ: «إِذَا وُسِّدَ الأَمْرُ إِلى غَيْرِ أَهْلِهِ فَانْتَظِرِ السَّاعَةَ» رَواهُ البُخاري.

మాటలు పట్టించుకోకుండా) మాట్లాడుతూ పోతున్నారు. అది చూసి జనంలో కొంతమంది దైవప్రవక్త (సల్లం) ఆ పల్లెటూరి వ్యక్తి అన్నమాట విని ఉంటారు. కాని మధ్యలో అలా అడగటాన్ని అసహ్యించుకొని ఉంటారు (అందుకే సమాధానం ఇవ్వలేదు) అన్నారు. మరికొంతమంది దైవప్రవక్త (సల్లం) అసలు అతని మాట వినలే లేదని అభిప్రాయపడ్డారు.

ప్రజలతో మాట్లాడటం అయిపోయిన తర్వాత దైవప్రవక్త (సల్లం) "ప్రళయం గురించి అడిగిన అతనేడి?" అన్నారు. "ఇదిగో నేనే దైవప్రవక్తా!" అని (ముందుకు వచ్చాడతను.) "అమానతులు (అప్పగింతలు) వృధా చేయబడుతున్న వేళ ప్రళయం కోసం నిరీక్షించు" అని చెప్పారు. "అమానతులు ఎలా వృధా చేయబడతాయి?" అని అడిగాడతను. అప్పుడు దైవప్రవక్త (సల్లం) (ఇంకా వివరంగా చెబుతూ), "ధార్మిక, ప్రాపంచిక వ్యవహారం అర్హత లేనివారికి అప్పగించబడినప్పుడు ప్రళయం కోసం నిరీక్షించు" అని అన్నారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీ: కితాబుల్ ఇల్మ్)

ముఖ్యాంశాలు

ప్రళయ సమీపంలో సంభవించే ఒక ముఖ్యమైన సూచన ఈ హదీసులో వివరించ బడింది. అదేమిటంటే ధర్మానికి, ప్రాపంచిక జీవనానికి సంబంధించిన అధికారిక వ్యవహారాలు

సత్పురుషులు, అర్హతగలవారికి బదులు అవినీతిపరులు, అయోగ్యుల చేతుల్లోకి వెళ్ళిపోతాయి. ప్రపంచ ఆధిపత్యం కూడా పాపాలు, నేరాలు చేయటంలో ఆరితేరినవారి కీర్తికిరీటంగా మారుతుంది. విద్యలేనివారు, ధనాశాపరులు, దైవం పట్ల భయభక్తులు లేనివారు ధర్మాసనాల మీద కూర్చొని న్యాయ సంబంధ తీర్పులు ఇవ్వటం మొదలుపెడతారు.

١٨٤٠ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «يُصَلُّونَ لَكُمْ، فَإِنْ أَصَابُوا فَلَكُمْ، وَإِنْ أَخْطَؤُوا فَلَكُمْ وَعَلَيْهِمْ» رواهُ البخاريُّ.

1840. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ అధికారులు మీకు నమాజ్ చేయిస్తారు. వారు సరిగ్గా నమాజ్ చేయిస్తే మీకూ పుణ్యం ప్రాప్తిస్తుంది. ఒకవేళ తప్పుగా చేయిస్తే మీకు మాత్రం పుణ్యం ప్రాప్తిస్తుంది. పాపం వారినెత్తి మీద పడుతుంది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీ అజాన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా అనర్హులైన పాలకులకు సంబంధించి ముస్లిం జనసామాన్యానికి ఒక హితవు చెప్పటం జరిగింది. అదేమిటంటే నమాజులో వారు తప్పు చేసినా, అనగా సమయానికి నమాజ్ చేయించకపోయినా, సున్నత్ పట్ల వైముఖ్య ధోరణి ప్రదర్శించినా మీరు మాత్రం వేరు కుంపటి పెట్టుకోరాదు. అనగా వారి నుంచి వేరుపడి మస్జిద్ నిర్మించుకోరాదు. పైగా వారివెంటే ఉంటూ వారి సారథ్యంలోనే నమాజ్ చేస్తూ ఉండాలి. వారు గనక సున్నత్‌కు అనుగుణంగా నమాజ్ చేయిస్తే వారికి, మీకు - ఇరువురికీ పుణ్యం ప్రాప్తిస్తుంది. లేనిపక్షంలో మీకు ఎలాగూ పుణ్యం లభిస్తుంది. తప్పు చేసింది వారు కనుక ఆ పాపం వారి మీదే పడుతుంది.

١٨٤١ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ: ﴿كُنْتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ﴾ قَالَ: خَيْرُ النَّاسِ لِلنَّاسِ يَأْتُونَ بِهِمْ فِي السَّلَاسِلِ فِي أَعْنَاقِهِمْ حَتَّى يَدْخُلُوا فِي الإِسْلَامِ.

1841. "కుంతుమ్ ఖైర ఉమ్మతిన్ ఉఖ్‌రిజత్ లిన్నాసి" అన్న దైవసూక్తిని వ్యాఖ్యానిస్తూ హజ్రత్ అబూహురైరా (రజి) గారు ఇలా అన్నారు: ప్రజల్లో ప్రజల కొరకు అందరికంటే శ్రేష్ఠులు ఎవరంటే - వారు ప్రజల్ని వారి మెడల్లో

సంకెళ్లువేసి తీసుకువస్తారు. దాంతో వారు ఇస్లాంలోకి ప్రవేశిస్తారు. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీ: తఫ్సీర్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై సూక్తికి హజ్రత్ అబూహురైరా (రజి) చెప్పిన భావం ఇది: దీని ప్రకారం పైసూక్తిలో ధర్మవిరోధులతో పోరాడే ముజాహిద్‌లు ముస్లిం సమాజంలో అందరికంటే శ్రేష్ఠులు. అవిశ్వాసుల్లో ఎవరైతే తమ చేతికి ఖైదీలుగా చిక్కుతారో వారు ముస్లింలుగా మారిపోతారు. ఈ విధంగా వారు అవిశ్వాసులకు సన్మార్గం లభించటంలో దోహదకారులు అవుతారన్నమాట. దాని మూలంగా వారు పుణ్యంలో ఇతరులకంటే ప్రత్యేకులుగా గుర్తించబడతారు. అయితే మరో అర్థంలో ఈ సూక్తి సార్వత్రికమైనది. అది అన్ని కాలాల ముస్లింలకూ వర్తిస్తుంది. అయితే వారు మంచిని ప్రబోధించు చెడుని నిరోధించు అన్న విధిని పాటించేవారై ఉండాలి.

١٨٤٢ - وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «عَجِبَ اللهُ عَزَّ وَجَلَّ مِنْ قَوْمٍ يَدْخُلُونَ الْجَنَّةَ فِي السَّلَاسِلِ» رواهُما الْبُخاري. معناهُ: يُؤْسَرُونَ وَيُقَيَّدُونَ، ثُمَّ يُسْلِمُونَ، فَيَدْخُلُونَ الْجَنَّةَ.

1842. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన ఇంకొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: సంకెళ్ళలో బంధించబడి స్వర్గంలో ప్రవేశించేవారిని చూసి అల్లాహ్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తాడు. *(బుఖారీ)*

వారిని ఖైదీలుగా సంకెళ్ళలో బంధించటం జరుగుతుంది. తర్వాత వారు ఇస్లాం స్వీకరించి స్వర్గానికి చేరుకుంటారని దీని భావం.

(సహీహ్ బుఖారీలోని కితాబుల్ జిహాద్)

ముఖ్యాంశాలు

ఈ హదీసు భావం కూడా ఇంతకుముందు హదీసులో అబూహురైరా (రజి) వ్యాఖ్యానం క్రింద వివరించబడిన భావమే. దీనిద్వారా బోధపడేది ఏమిటంటే అవిశ్వాసుల్ని ఖైదీలుగా పట్టుకున్న తర్వాత వారికి ఇస్లామీయ బోధనలు, వాటి ప్రాముఖ్యతా ప్రయోజనాల గురించి వివరించాలి, దాంతో వారు ఇస్లాం స్వీకరించి స్వర్గప్రవేశానికి అర్హులు అవుతారు. అప్పుడు ఈ ఇనుప సంకెళ్ళే వారిపాలిట స్వర్ణ కంఠాభరణాలు అవుతాయి.

١٨٤٣ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «أَحَبُّ الْبِلَادِ إِلَى اللهِ مَسَاجِدُهَا، وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللهِ أَسْوَاقُهَا» رَوَاهُ مُسلم.

1843. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్థలాలన్నిటిలో అల్లాహ్‌కు అతి ప్రియమైన స్థలాలు ప్రార్థనాస్థలాలు. అలాగే ప్రదేశాలన్నిటిలో అత్యంత అయిష్టకరమైన ప్రదేశాలు బజారులు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రార్థనా స్థలాలు అన్నిటికంటే గొప్పవి అవటానికి కారణం ఏమిటో తెలుస్తూనే ఉంది. అక్కడ అల్లాహ్‌ను ఆరాధించటం జరుగుతుంది. ప్రజలు ఆయన్ని కీర్తిస్తుంటారు. దివ్యఖుర్‌ఆన్ పారాయణం చేస్తుంటారు. దీనికి భిన్నంగా అంగళ్లు దైవస్మరణను మరిపిస్తాయి. అంతేకాదు, అక్కడ దగా మోసాలు, అబద్ధం లాంటి చెడులు వ్యాపించి ఉంటాయి. కనుక అలాంటి ప్రదేశాలు అత్యంత అయిష్టకరమైనవి.

١٨٤٤ ـ وَعَنْ سَلْمَانَ الْفَارِسِيِّ رَضِيَ اللهُ عَنْهُ مِنْ قَوْلِهِ قَالَ: لَا تَكُونَنَّ إِنِ اسْتَطَعْتَ أَوَّلَ مَنْ يَدْخُلُ السُّوقَ، وَلَا آخِرَ مَنْ يَخْرُجُ مِنْهَا، فَإِنَّهَا مَعْرَكَةُ الشَّيْطَانِ، وَبِهَا يَنْصِبُ رَايَتَهُ. رواهُ مسلم هكذا. وَرَوَاهُ الْبَرْقَانِيُّ فِي صحيحه عَنْ سَلْمَانَ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَكُنْ أَوَّلَ مَنْ يَدْخُلُ السُّوقَ، وَلَا آخِرَ مَنْ يَخْرُجُ مِنْهَا. فِيهَا بَاضَ الشَّيْطَانُ وَفَرَّخَ».

1844. హజ్రత్ సల్మాన్ ఫార్సీ (రజి)గారి స్వీయ (మౌఖూఫ్) హితోక్తి (ఆయన ఇలా అన్నారు): వీలైతే నువ్వు అందరి కంటే ముందు అంగడికి వెళ్ళకుండా, అందరికంటే చివర్లో అక్కణ్ణుంచి బయటపడకుండా ఉండు. ఎందుకంటే అది షైతాన్ స్థావరం. షైతాన్ తన జెండా అక్కడే స్థాపిస్తాడు. (ముస్లిం)

ఇమామ్ బర్‌ఖానీ తన సహీహ్ గ్రంథంలో హజ్రత్ సల్మాన్ ఫార్సీ (రజి) ఆధారంగా (ఆయన స్వీయ హితోక్తిగా కాకుండా ప్రవక్త హితోక్తిగా) పొందు

పరచారు. అందులో దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారని ఉంది: నువ్వు అంగడికి అందరికంటే ముందు వెళ్ళేవాడివి, అందరికంటే చివర్లో అక్కణ్ణుంచి బయటికి వచ్చేవాడివి కాకూడదు. ఎందుకంటే షైతాన్ గుడ్లు పెట్టేది, పిల్లల్ని పొదిగేది ఇలాంటి ప్రదేశాల్లోనే.

(సహీహ్ ముస్లింలోని కితాబు ఫజాయిలిస్సహాబా)

ముఖ్యాంశాలు

దీని ద్వారా బోధపడేదేమిటంటే బజారుల్లో అత్యధికంగా తిరగటం చాలా ప్రమాదకరమైన విషయం. అక్కడ పైశాచిక ప్రభావాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కనుక మనిషి బజారుల్లో ఎంత ఎక్కువగా తిరుగుతాడో పైశాచిక దుష్టప్రభావాలకు అంతే ఎక్కువగా లోనవుతాడు.

١٨٤٥ - وَعَنْ عَاصِمٍ الأَحْوَلِ عَنْ عَبْدِ اللهِ بْنِ سَرْجِسَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ لِرَسُولِ اللهِ ﷺ: يَا رَسُولَ اللهِ! غَفَرَ اللهُ لَكَ، قَالَ: «وَلَكَ» قَالَ عَاصِمٌ: فَقُلْتُ لَهُ: أَسْتَغْفَرَ لَكَ رَسُولُ اللهِ ﷺ؟ قَالَ: نَعَمْ وَلَكَ، ثُمَّ تَلَا هٰذِهِ الآيَةَ: ﴿وَٱسْتَغْفِرْ لِذَنۢبِكَ وَلِلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ﴾ [محمد: ١٩]، رَوَاهُ مُسلم.

1845. హజ్రత్ ఆసిమ్ అహ్వల్ కథనం ప్రకారం అబ్దుల్లాహ్ బిన్ సర్‌జిస్ (రజి) తనకు ఈ విధంగా తెలియజేశారు: నేను దైవప్రవక్త (సల్లం)తో, "దైవప్రవక్తా! అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలి" అని అన్నాను. అందుకాయన, "నిన్ను కూడా" అని అన్నారు.

ఆసిమ్ ఇలా తెలియజేస్తున్నారు: ఆ మాట విని నేను అబ్దుల్లాహ్ బిన్ సర్‌జిస్‌ను "దైవప్రవక్త (సల్లం) మీ క్షమాభిక్ష కోసం ప్రార్థన చేశారా?" అని అడిగాను. అందుకాయన, "అవును (ఆయన నిన్ను కూడా క్షమించుగాక (అని వేడుకున్నారు) తర్వాత ఆయన

"మీరు మీ కోసం, విశ్వాసులైన స్త్రీ పురుషు లందరి క్షమాభిక్ష కోసం వేడు కోండి" అన్న ఖుర్ఆన్ సూక్తి (ముహ మ్మద్ సూరా 19వ సూక్తి) పఠించి విని పించారు" అని చెప్పారు.

(ముస్లిం)

(సహీహ్ ముస్లిం కితాబుల్ ఫజాయెల్)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) అల్లాహ్‌చే క్షమించబడినవారు. అయినప్పటికీ ఆయన గౌరవౌన్నత్యా లను పెంచే ఉద్దేశ్యంతో ఆయన మన్నింపుకోసం ప్రార్థన చేయవచ్చు. ఇది కూడా ఆయన్ని గౌరవించటంలో అంతర్భాగమే.

١٨٤٦ ـ وَعَنْ أَبِي مَسْعُودٍ الأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «إِنَّ مِمَّا أَدْرَكَ النَّاسُ مِنْ كَلَامِ النُّبُوَّةِ الأُولَى: إِذَا لَمْ تَسْتَحِ فَاصْنَعْ مَا شِئْتَ» رواهُ البُخَارِيُّ.

1846. హజ్రత్ అబూ మస్‌వూద్ అన్సారీ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిం చారు: గత ప్రవక్తల నుంచి ప్రజలు నేర్చుకున్న పాఠాల్లో, "నువ్వు సిగ్గు విడిచినప్పుడు ఇష్టం వచ్చింది చేసుకో" అన్నమాట కూడా ఉంది. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

'ఇష్టం వచ్చింది చేసుకో' అంటే నిజంగానే సిగ్గు విడిచినవాడు ఏమైనా చేసుకోవచ్చు అని దీని అర్థం ఎంతమాత్రం కాదు. వాస్తవానికి ఈ హదీసు అన్యాపదేశంగా ఒక నిజాన్ని తెలుపుతోంది. అదేమిటంటే, ఎప్పుడయితే మనిషిలో సిగ్గు, లజ్జ అనే భావం అంతరించిపోతుందో అప్పుడు అతను ఏ పని చేయటానికయినా వెనుకాడడు, అత్యంత నీచమైన పనులకు కూడా ఒడిగడతాడు. అందుకే పాశ్చాత్యులు ఇస్లామీయ సమాజపు అందం, ప్రాణం అయినటువంటి వ్రీడా భావాన్ని ముస్లిం యువత హృదయాల్లో నుంచి తుడిచిపెట్టేసి, ప్రతి నీతిబాహ్యమైన చేష్టనూ వారు సంతోషంగా స్వీకరించేలా చేయటానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టం కొద్దీ పాశ్చాత్యులు ఈ నీచమైన కుట్రలో సఫలమవుతున్నారు. ముస్లిం పరిసరాలు కూడా పాశ్చాత్య సమాజాల్లాగా లజ్జా విహీనంగా తయారవుతున్నాయి.

١٨٤٧ - وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «أَوَّلُ مَا يُقْضَى بَيْنَ النَّاسِ يَوْمَ القِيَامَةِ فِي الدِّمَاءِ» متفقٌ عَلَيْهِ.

1847. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన అన్నిటికంటే ముందు ప్రజల మధ్య హత్యానేరాల సమస్యలు పరిష్కరించ బడతాయి. (బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని దియాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఖసామా ప్రకరణం)

ముఖ్యాంశాలు

వేరొక హదీసులో ప్రళయదినాన అన్నిటికంటే ముందు నమాజు గురించి లెక్క తీసుకోవటం జరుగుతుందని చెప్పబడింది. ఈ రెండు హదీసుల మధ్య ఎలాంటి వైరుధ్యమూ లేదు. ఎందుకంటే దేవుని హక్కుల్లో అన్నిటికంటే ముందు నమాజు గురించి, మానవుల పరస్పర హక్కుల్లో అన్నిటికంటే ముందు హత్యల గురించి లెక్క తీసుకోవటం జరుగుతుంది. దీనిద్వారా మనిషి ప్రాణానికి ఎంత గౌరవం ఉందో బోధపడుతోంది.

١٨٤٨ - وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «خُلِقَتِ المَلَائِكَةُ مِنْ نُورٍ، وَخُلِقَ الجَانُّ مِنْ مَارِجٍ مِنْ نَارٍ، وَخُلِقَ آدَمُ مِمَّا وُصِفَ لَكُمْ» رواهُ مسلم.

1848. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దూతలు కాంతితో పుట్టించబడ్డారు. జిన్నాతులు అగ్ని సెగతో పుట్టించబడ్డారు. ఆదం మీకు వివరించబడిన దానితో పుట్టించబడ్డారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవదూతలు దేవుని కాంతితో పుట్టించబడిన సృష్టిరాశులు. వారి శరీరాలు ఎంత సూక్ష్మంగా ఉంటాయంటే అవి ఏ ఆకారాన్నయినా ధరించగలవు. జిన్నాతులు కూడా మానవుల కంటికి కనిపించని దేవుని ఓ సృష్టి. వాటికి కూడా అల్లాహ్ మానవుల్లో లేని కొన్ని అద్భుత శక్తులు ప్రసాదించాడు. షైతాన్ కూడా ఆ జిన్నాతుల కోవకు చెందినవాడే. మనిషి పుట్టుక మట్టితో జరిగింది. అనగా మానవులందరి తండ్రి అయిన ఆదం రూపాన్ని అల్లాహ్ మట్టితో రూపొందించాడు. తర్వాత అందులో తన తరపు నుంచి ఆత్మను ఊదాడు.

١٨٤٩ ـ وَعَنْهَا رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ خُلُقُ نَبِيِّ اللهِ ﷺ الْقُرْآنَ. رواهُ مُسْلِم في جُمْلَةِ حَدِيثٍ طَوِيلٍ.

1849. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చెప్పిన మరొక మాట: దైవప్రవక్త (సల్లం)గారి నీతినడవడికలు స్వయానా దివ్యఖుర్‌ఆనే. (ముస్లిం ఒక సుదీర్ఘ హదీసు క్రింద ఈ విషయం వివరించారు.)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

అంటే దైవప్రవక్త (సల్లం) గారి జీవితం, ఆయన దైనందిన వ్యవహారాలన్నీ దివ్యఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణంగా ఉండేవి. ఆయన అస్తిత్వం ఖుర్‌ఆన్ బోధనలకు నిలువెత్తు నిదర్శనంగా ఉండేది. ఆయన దివ్యఖుర్‌ఆన్ సమ్మతించిన విషయాలకు కట్టుబడి ఉండేవారు. ఖుర్‌ఆన్ నిషేధించిన విషయాలకు దూరంగా ఉండేవారు. దివ్యఖుర్‌ఆన్ బోధించే నియమ నిబంధనలను పూర్తిగా దృష్టిలో పెట్టుకొని ఆయన మసలుకునేవారు.

١٨٥٠ ـ وَعَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ أَحَبَّ لِقَاءَ اللهِ أَحَبَّ اللهُ لِقَاءَهُ، وَمَنْ كَرِهَ لِقَاءَ اللهِ كَرِهَ اللهُ لِقَاءَهُ» فَقُلْتُ: يَا رَسُولَ اللهِ! أَكَرَاهِيَةُ المَوْتِ؟ فَكُلُّنَا نَكْرَهُ المَوْتَ! قَالَ: «لَيْسَ كَذٰلِكَ، وَلٰكِنَّ المُؤْمِنَ إِذَا بُشِّرَ بِرَحْمَةِ اللهِ وَرِضْوَانِهِ

1850. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎవరయితే అల్లాహ్‌ను కలుసు కోవాలని కోరుకుంటాడో అల్లాహ్ అతన్ని కలుసు కోవాలని కోరుకుంటాడు. ఎవడైతే అల్లాహ్‌ను కలుసుకోవటాన్ని ఇష్ట పడడో అల్లాహ్ అతన్ని కలుసుకోవటాన్ని ఇష్టపడడు.

(హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) చెబుతున్నారు): ఆ మాట విని నేను, "దైవప్రవక్తా! ఇష్టపడకపోవటమంటే మరణాన్ని ఇష్టపడకపోవటమా? అలాగయితే మాలో అందరూ మరణాన్ని అసహ్యించుకునేవాళ్ళే" అని అన్నాను. అందుకాయన ఇలా

وَجَنَّتِهِ أَحَبَّ لِقَاءَ اللهِ، فَأَحَبَّ اللهُ لِقَاءَهُ. وَإِنَّ الْكَافِرَ إِذَا بُشِّرَ بِعَذَابِ اللهِ وَسَخَطِهِ، كَرِهَ لِقَاءَ اللهِ، وَكَرِهَ اللهُ لِقَاءَهُ» رواه مسلم.

చెప్పారు: "దానర్థం అదికాదు. (మరణ సమయంలో) విశ్వాసికి దేవుని కారుణ్యం, ఆయన ప్రసన్నత మరియు స్వర్గ శుభవార్తలు అందజేసినప్పుడు అతను అల్లాహ్‌ను కలుసుకోవటానికి ఉవ్విళ్ళూరతాడు. అల్లాహ్ కూడా అతన్ని కలుసుకోవటానికి ఇష్టపడ్తాడు. దీనికి భిన్నంగా అవిశ్వాసికి (మరణ సమయంలో) దైవశిక్ష, దైవ అప్రసన్న తల 'శుభవార్తలు' అంద జేసినప్పుడు అతను అల్లాహ్‌ను కలుసుకోవటానికి అయిష్టపడతాడు. అల్లాహ్ కూడా అతన్ని కలుసు కోవటాన్ని అసహ్యించు కుంటాడు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

మరణ సమయంలో విశ్వాసికి స్వర్గశుభవార్త ఇవ్వబడుతుంది. అవిశ్వాసికి దైవశిక్ష పడుతుందని హెచ్చరికలు అందుతాయి. ఆ సమయంలో విశ్వాసికి అల్లాహ్‌ను కలవాలని విపరీతమైన కోరిక కలుగుతుంది. అవిశ్వాసికి మరణం తర్వాత శాశ్వత వినాశనం కనిపిస్తుంది. కనుక అతని హృదయంలో పశ్చాత్తాపం మొదలవుతుంది. తనకు అసలు మరణమే రాకుండా ఉంటే బాగుండేదని అతను వాపోతాడు.

١٨٥١ - وَعَنْ أُمِّ الْمُؤْمِنِينَ صَفِيَّةَ بِنْتِ حُيَيٍّ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ مُعْتَكِفاً، فَأَتَيْتُهُ أَزُورُهُ لَيْلاً، فَحَدَّثْتُهُ ثُمَّ قُمْتُ لِأَنْقَلِبَ، فَقَامَ مَعِي

1851. విశ్వాసుల మాతృమూర్తి సఫియా బిన్తె హుయ్యి (రజి.అన్‌హా) కథనం: (ఒకసారి) దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో ఏతెకాఫ్ పాటిస్తున్నప్పుడు నేను ఒకరోజు రాత్రి ఆయన్ని కలవ టానికి వెళ్ళాను. కాసేపు ఆయనతో మాట్లాడిన తర్వాత వెళ్ళిపోదామని లేచి నించున్నాను. నన్ను ఇంటిదాకా

لِيَقْلِبَنِي، فَمَرَّ رَجُلاَنِ مِنَ الأَنْصَارِ رَضِيَ اللهُ عَنْهُمَا، فَلَمَّا رَأَيَا النَّبِيَّ ﷺ أَسْرَعَا. فَقَالَ ﷺ: «عَلَى رِسْلِكُمَا إِنَّهَا صَفِيَّةُ بِنْتُ حُيَيٍّ» فَقَالاَ: سُبْحَانَ اللهِ يَا رَسُولَ اللهِ! فَقَالَ: «إِنَّ الشَّيْطَانَ يَجْرِي مِنِ ابْنِ آدَمَ مَجْرَى الدَّمِ. وَإِنِّي خَشِيتُ أَنْ يَقْذِفَ فِي قُلُوبِكُمَا شَرًّا ـ أَوْ قَالَ: شَيْئاً ـ» متفقٌ عليه.

వదలిపెట్టి రావటానికి ఆయన కూడా లేచారు. అంతలో ఇద్దరు అన్సార్ వ్యక్తులు అటుగా వచ్చారు. వారు దైవ ప్రవక్త (సల్లం)ను చూసి త్వరత్వరగా వెళ్ళిపోసాగారు. దైవప్రవక్త (సల్లం) వారితో,"కాస్త ఆగండి, ఈమె (నా భార్య) సఫియా బిన్తె హుయ్యి" అని చెప్పారు. దానికి వారిద్దరూ (ఆశ్చర్య పోతూ) "సుబ్‌హానల్లాహ్! దైవప్రవక్తా! (మేము మిమ్మల్ని అనుమానించ గలమా?)" అని అన్నారు. అందుకు దైవప్రవక్త(సల్లం) "మనిషి శరీరంలో రక్తం ఎలా ప్రవహిస్తూ ఉంటుందో షైతాన్ అలా తిరుగుతుంటాడు. వాడు మీ మనస్సుల్లో లేనిపోని అనుమాన మేదైనా కలిగిస్తాడేమోనని భయ పడ్డాను" అన్నారు. లేక "అలాంటి అనుమానాలు కలిగించకూడదని అలా అన్నాను" అని అనివుంటారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఏతెకాఫ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) వ్యక్తిత్వం గురించి కొంచెమైనా దురనుమానం కలిగివుండటం విశ్వాసానికే ముప్పు. కనుక దైవప్రవక్త (సల్లం) ముందుజాగ్రత్తగా ఆ ఇద్దరు సహచరుల్ని ఆపి, వారిలో షైతాన్ ఎలాంటి దురనుమానాలూ రేకెత్తించకుండా తన వెంటనున్నది తనభార్య సఫియా (రజి)యేనని చెప్పారు. దీని ద్వారా బోధపడేదేమిటంటే ఎక్కడైనా అనవసరంగా దురనుమానాలు రేకెత్తే ప్రమాదముంటే వెంటనే అక్కడి పరిస్థితులను గురించి ప్రజలకు వివరించాలి. ముఖ్యంగా పండితులు (ఉలమాలు) ఇలాంటి దురనుమానాలకు తావిచ్చే ప్రదేశా లకు, పరిస్థితులకు దూరంగా ఉండాలి. లేకపోతే ప్రజల్లో వారి గురించి దురనుమానాలు

చెలరేగవచ్చు. అలాగే ప్రజలు కూడా అనవసరంగా ఎవరి గురించీ దురనుమానాలు పెట్టుకోరాదు. ఎందుకంటే ఇలాంటి దురనుమానాలను హదీసులో అతిపెద్ద అబద్ధంగా పేర్కొనటం జరిగింది.

١٨٥٢ - وَعَنْ أَبِي الفَضْلِ العَبَّاسِ بْنِ عَبْدِالمُطَّلِبِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: شَهِدْتُ مَعَ رَسُولِ اللهِ ﷺ يَوْمَ حُنَيْنٍ فَلَزِمْتُ أَنَا وَأَبُو سُفْيَانَ بْنُ الحارِثِ بْنِ عَبْدِالمُطَّلِبِ رَسُولَ اللهِ ﷺ، فَلَمْ نُفَارِقْهُ وَرَسُولُ اللهِ ﷺ عَلَى بَغْلَةٍ لَهُ بَيْضَاءَ، فَلَمَّا الْتَقَى المُسْلِمُونَ وَالمُشْرِكُونَ وَلَّى المُسْلِمُونَ مُدْبِرِينَ، فَطَفِقَ رَسُولُ اللهِ ﷺ، يَرْكُضُ بَغْلَتَهُ قِبَلَ الْكُفَّارِ، وَأَنَا آخِذٌ بِلِجَامِ بَغْلَةِ رَسُولِ اللهِ ﷺ، أَكُفُّهَا إِرَادَةَ أَنْ لَا تُسْرِعَ، وَأَبُو سُفْيَانَ آخِذٌ بِرِكَابِ رَسُولِ اللهِ ﷺ، فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَيْ عَبَّاسُ نَادِ أَصْحَابَ السَّمُرَةِ» قَالَ العَبَّاسُ، وَكَانَ رَجُلًا صَيِّتًا: فَقُلْتُ بِأَعْلَى صَوْتِي: أَيْنَ

1852. హజ్రత్ అబుల్ ఫజ్ల్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) కథనం: హునైన్ యుద్ధం జరిగిన రోజున నేను దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాను. అబూసుఫ్యాన్ బిన్ హారిస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ మరియు నేను ఇద్దరం దైవప్రవక్త (సల్లం) వెంటే ఉన్నాం. ఆయన్ని విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్ళ లేదు. దైవప్రవక్త (సల్లం) తన తెల్లటి కంచరగాడిదపై ఎక్కి కూర్చున్నారు. ముస్లింలు మరియు బహు దైవారాధ కులు పరస్పరం తలపడినప్పుడు (మొదట) ముస్లింలు వెన్నుచూపి వెళ్ళారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) స్వయంగా అవిశ్వాసుల వైపు వెళ్ళటా నికి తన కంచరగాడిదను కాలితో ఇదిలించసాగారు. నేను దైవప్రవక్త (సల్లం) ఎక్కివున్న గాడిద కళ్ళెం పట్టు కొని అది వేగంగా వెళ్ళకుండా ఆప టానికి ప్రయత్నిస్తున్నాను. అబూ సుఫ్యాన్ దైవప్రవక్త రికాబు పట్టుకొని ఉన్నారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) నన్ను పిలిచి, "అబ్బాస్! చెట్టు క్రింద రిజ్వాన్ ప్రమాణంలో పాల్గొన్న వారిని కేక వేయండి" అన్నారు.

أَصْحَابُ السَّمُرَةِ، فَوَاللهِ! لَكَأَنَّ عَطْفَتَهُمْ حِينَ سَمِعُوا صَوْتِي عَطْفَةُ الْبَقَرِ عَلَى أَوْلَادِهَا، فَقَالُوا: يَا لَبَّيْكَ يَا لَبَّيْكَ، فَاقْتَتَلُوا هُمْ وَالْكُفَّارُ، وَالدَّعْوَةُ فِي الأَنْصَارِ يَقُولُونَ: يَا مَعْشَرَ الأَنْصَارِ! يَا مَعْشَرَ الأَنْصَارِ! ثُمَّ قُصِرَتِ الدَّعْوَةُ عَلَى بَنِي الْحَارِثِ بْنِ الْخَزْرَجِ، فَنَظَرَ رَسُولُ اللهِ ﷺ وَهُوَ عَلَى بَغْلَتِهِ

అబ్బాస్ (రజి) గొంతు పెద్దగా ఉంటుంది. ఆయన ఇలా చెబుతున్నారు: నేను నా బిగ్గర కంఠంతో, "చెట్టు క్రింద (ప్రమాణం చేసిన)వారు ఎక్కడున్నారు?" అని అరిచాను. అల్లాహ్ సాక్షి! వారు నా గొంతు వినగానే ఆవు తన దూడల అరుపు విని వాటివైపు చూసినట్టు అత్యంత వేగంగా నావైపు దృష్టి సారించి, "ఇక్కడున్నాం, సెలవీయండి" అని అన్నారు. తర్వాత వారికి-అవిశ్వాసులకు మధ్య ఘోరంగా యుద్ధం జరిగింది. అప్పుడు అన్సార్లలో, "ఓ అన్సారుల్లారా! ఓ అన్సారుల్లారా!" అనే నినాదాలు (మిన్నుముట్టాయి.) తర్వాత ఆ అరుపులు కేవలం బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్ వరకే పరిమిత మయ్యాయి.

అప్పటి వరకూ కంచెర గాడిదపైనే కూర్చొని వున్న ఆయన (స), కదన రంగంవైపు తదేకంగా తిలకించారు. ఆయన (స)కు ఆ సమయంలో తదేకంగా తిలకించటం తప్ప వేరొక ధ్యాస లేదన్నట్టు ఉంది. 'యుద్ధం తీవ్రరూపం దాల్చే తరుణం ఇదే' అని ఆయన (స) అన్నారు. తరువాత దైవ ప్రవక్త (స) కొన్ని కంకరరాళ్లను పట్టుకుని అవిశ్వాసుల ముఖాలపై విసిరేస్తూ, "ముహమ్మద్ (స) ప్రభువు సాక్షిగా! వారు (అంటే అవిశ్వాసులు) ఓడిపోయారు" అని అన్నారు. ఆ

كَالْمُتَطَاوِلِ عَلَيْهَا إِلَى قِتَالِهِمْ فَقَالَ: «هٰذَا حِينَ حَمِيَ الْوَطِيسُ» ثُمَّ أَخَذَ رَسُولُ اللهِ ﷺ حَصَيَاتٍ، فَرَمَى بِهِنَّ وُجُوهَ الْكُفَّارِ، ثُمَّ قَالَ: «انْهَزَمُوا وَرَبِّ مُحَمَّدٍ»، فَذَهَبْتُ أَنْظُرُ فَإِذَا الْقِتَالُ عَلَى هَيْئَتِهِ فِيمَا أَرَى، فَوَاللهِ! مَا هُوَ إِلَّا أَنْ رَمَاهُمْ بِحَصَيَاتِهِ، فَمَا زِلْتُ أَرَى حَدَّهُمْ كَلِيلاً، وَأَمْرَهُمْ مُدْبِراً. رواه مسلم.

«الْوَطِيسُ» التَّنُّورُ. وَمَعْنَاهُ: اشْتَدَّتِ الْحَرْبُ. وَقَوْلُهُ: «حَدَّهُمْ» هُوَ بِالْحَاءِ الْمُهْمَلَةِ، أَيْ: بَأْسَهُمْ.

దృశ్యాన్ని నేను కూడా శ్రద్ధగా చూడ సాగాను. యుద్ధం బాగా ఊపందు కుంది. దైవసాక్షి! ఆయన (స) కంకర రాళ్లను రువ్విన క్షణం నుంచీ వారి శక్తి క్షీణించసాగింది. వారు వెన్ను చూపి పారిపోయేదాకా వచ్చారు. (ముస్లిం)

'వతీసు' అంటే పొయ్యి అని అసలు అర్థం. 'హమియల్ వతీసు' అంటే యుద్ధం తీవ్ర రూపం దాల్చింది అని భావం. 'హద్దహుమ్' అంటే వారి శక్తి, యుద్ధ సామర్థ్యాలు.

(సహీహ్ ముస్లింలోని మగాజీ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఇందులో దైవప్రవక్త (సల్లం) గారి నిరుపమాన ధైర్య సాహసాలు నిరూపించబడ్డాయి. ఆయన సహచరుల్లో చాలామంది శత్రువులతో పోరాడలేక చిన్నాభిన్నమై పోయినప్పుడు ఆయన స్వయంగా ఒంటరిగా శత్రుసైన్యాల వైపు ముందుకు సాగారు. ఆ సమయంలో ఆయనలో కించిత్తు భయాందోళనలైనా కనిపించలేదు. చివరికి దైవప్రవక్త (సల్లం) గారి గుండె ధైర్యమే ఆయన సహచరుల్ని యుద్ధరంగంలోకి తిరిగొచ్చేలా చేసింది.

2) అనుచరులు కూడా యుద్ధరంగం వదిలి చాలా దూరం వెళ్ళలేదు. ఊహించని రీతిలో ముస్లింల మీద అవిశ్వాసులు హఠాత్తుగా బాణాల వర్షం కురిపించటంతో తాత్కాలికంగా వారు చిన్నాభిన్నమైపోయారు. పిదప అబ్బాస్ (రజి) పిలుపు విని వెంటనే తిరిగొచ్చేశారు. ఒకవేళ వారు యుద్ధమైదానాన్ని వదలి దూరంగా పారిపోయి ఉంటే అబ్బాస్ (రజి) గారి ఒక్క పిలుపుకే హాజరుపలక గలిగేవారే కాదు.

3) ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం)గారి ఒక మహిమ కూడా నిరూపించబడింది. ఆయన కొన్ని కంకర్రాళ్లు అవిశ్వాసుల మీద విసరటమే వారి ఓటమికి కారణమయింది.

4) ఈ హదీసులో ముస్లింలకు బోధించ బడిందేమిటంటే- యుద్ధరంగంలో విశ్వాస పరిపక్వత, దైవసహాయాలే అసలు శక్తి. ఇవి తప్ప మిగతా వనరుల విస్తృతి, సంఖ్యాబలం అన్నీ కూడా ద్వితీయ శ్రేణిలోకి వస్తాయి. కనుక వీటినే నమ్ముకొని కూర్చోరాదు. లేకపోతే అత్యధిక సంఖ్యాబలం ఉన్నప్పటికీ ఓటమిని చవిచూడవలసి వస్తుంది. హునైన్ యుద్ధం ప్రారంభంలో అలాగే జరిగింది. కనుక అసలు నమ్మకం అల్లాహ్ మీద, ఆయన చేసే ప్రత్యేక సహాయం మీద ఉండాలి.

١٨٥٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَيُّهَا النَّاسُ إِنَّ اللهَ لَا يَقْبَلُ إِلَّا طَيِّباً، وَإِنَّ اللهَ أَمَرَ الْمُؤْمِنِينَ بِمَا أَمَرَ بِهِ الْمُرْسَلِينَ، فَقَالَ تَعَالَى: ﴿يَٰٓأَيُّهَا ٱلرُّسُلُ كُلُوا۟ مِنَ ٱلطَّيِّبَٰتِ وَٱعْمَلُوا۟ صَٰلِحًا﴾ وَقَالَ تَعَالَى: ﴿يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُلُوا۟ مِن طَيِّبَٰتِ مَا رَزَقْنَٰكُمْ﴾ ثُمَّ ذَكَرَ الرَّجُلَ يُطِيلُ السَّفَرَ أَشْعَثَ أَغْبَرَ يَمُدُّ يَدَيْهِ إِلَى السَّمَاءِ: يَا رَبِّ يَا رَبِّ، وَمَطْعَمُهُ حَرَامٌ، وَمَشْرَبُهُ حَرَامٌ، وَمَلْبَسُهُ حَرَامٌ، وَغُذِيَ بِالْحَرَامِ، فَأَنَّى يُسْتَجَابُ لِذٰلِكَ!؟» رواه مسلم.

1853. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)ఇలా ప్రబోధించారు: ప్రజలారా! అల్లాహ్ పవిత్రుడు. ఆయన పవిత్ర వస్తువులను మాత్రమే స్వీకరిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రవక్తలకు ఏదయితే ఆదేశించాడో విశ్వాసులకు కూడా అదే ఆదేశించాడు. ఆయన ఇలా సెలవిచ్చాడు: "ప్రవక్తలారా! పవిత్రమైన (అంటే ధర్మసమ్మతమైన) వస్తువులు తినండి. సదాచరణ చేయండి." మరోచోట ఆయన ఇలా సెలవిచ్చాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! మేము మీకు ప్రసాదించిన పవిత్రమైన వస్తువుల్లో నుంచి తినండి."

తర్వాత దైవప్రవక్త (సల్లం) మనిషి గురించి చెబుతూ ఇలా అన్నారు: అతను ఎంతో దూరం నుంచి ప్రయాణం చేసి వస్తాడు. అతని దేహం మాసిపోయి ఉంటుంది. దుమ్ముధూళి పేరుకుపోయి ఉంటుంది. అతను ఆకాశం వైపు చేతులెత్తి, "ఓ ప్రభూ! ఓ ప్రభూ!" అని ప్రార్థిస్తాడు. మరి చూడబోతే అతని తిండి అధర్మమైనదై ఉంటుంది. అతను త్రాగేది అధర్మమైనదై ఉంటుంది. అతను తొడుక్కున్న బట్టలు అధర్మమైనవై ఉంటాయి. అతను హరామ్ తిండి తిని

బ్రతుకుతున్నప్పుడు అతని ప్రార్థన ఎలా స్వీకరించబడుతుంది?"

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రార్థన స్వీకరించబడటానికి ధర్మసమ్మతమైన ఉపాధి చాలా అవసరం. అదే విధంగా ధర్మసమ్మతమైన మార్గాల గుండా ఆర్జించిన ధనం నుంచి చేసిన దానధర్మాలను మాత్రమే అల్లాహ్ స్వీకరిస్తాడు. అంతేకాదు, ప్రతి మంచిపని చేసేముందు ధర్మసమ్మతమైన ఉపాధిని దృష్టిలో పెట్టుకోవటం అవసరం. లేకపోతే ఆ సదాచరణ కూడా వృధా అయిపోతుంది.

١٨٥٤ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ الْقِيَامَةِ، وَلَا يُزَكِّيهِمْ، وَلَا يَنْظُرُ إِلَيْهِمْ، وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ: شَيْخٌ زَانٍ، وَمَلِكٌ كَذَّابٌ، وَعَائِلٌ مُسْتَكْبِرٌ» رواهُ مسلم.

«الْعَائِلُ»: الْفَقِيرُ.

1854. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ముగ్గురు వ్యక్తులున్నారు. ప్రళయ దినాన అల్లాహ్ వారిని పలకరించడు. వారిని (పాపాల నుంచి) పరిశుద్ధం చేయడు. ఆఖరికి వారివైపు (కారుణ్య దృష్టితో) కూడా చూడడు. పైగా వారికోసం అత్యంత బాధాకరమైన శిక్ష కాచుకొని ఉంటుంది. ఆ ముగ్గురిలో ఒకడు: ముసలి వ్యభిచారి; రెండో వాడు: అబద్ధాలు చెప్పే రాజు; మూడో వాడు: గర్విష్టి అయిన నిరుపేద.

(ముస్లిం)

'ఆయిలున్' అంటే నిరుపేద అని అర్థం.

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఒక పాపం నుంచి సులభంగా బయటపడే అవకాశాలు ఉన్నప్పటికీ ఎవడైనా ఆ పాపం నుంచి బయట పడలేకపోతున్నాడంటే అతను ఘోరాతిఘోర పాపాత్ముడై ఉండాలి!

١٨٥٥ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «سَيْحَانُ وَجَيْحَانُ وَالْفُرَاتُ وَالنِّيلُ كُلٌّ مِنْ أَنْهَارِ الْجَنَّةِ» رواه مسلم.

1855. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సైహాన్, జైహాన్, ఫురాత్, నైలు ఇవన్నీ స్వర్గ కాలువల్లోనివే. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గ ప్రకరణం)

ముఖ్యాంశాలు

కొందరి దృష్టిలో పై హదీసుకు భావం ఏమిటంటే-స్వర్గంలోని కాలువల మాదిరిగా ఈ నాలుగు నదులు కూడా ఎంతో శుభవంతమైనవి. అవి సస్యశ్యామలమైన పరిసరాలను అంది స్తున్నాయి. వాటి పరిసరాల్లోనే ఇస్లాం ధర్మం వ్యాపించింది. మరి కొందరి దృష్టిలో అది పోలిక కాదు. పై హదీసులో వాస్తవమే వివరించబడింది. అయితే ఆ వాస్తవమంతా మనకు బోధపడక పోవచ్చు. సైహాన్, జైహాన్ నదులు కురాసాన్ ప్రాంతంలో ఉన్నాయి. ఫురాత్ నది సిరియాకు-అరబ్బు ద్వీపానికి మధ్య సరిహద్దుగా ఉన్నది. ఇకపోతే నైలునది ఈజిప్ట్ దేశంలో ఉన్నది.

١٨٥٦ ـ وَعَنْهُ قَالَ: أَخَذَ رَسُولُ اللهِ ﷺ بِيَدِي فَقَالَ: «خَلَقَ اللهُ التُّرْبَةَ يَوْمَ السَّبْتِ وَخَلَقَ فِيهَا الْجِبَالَ يَوْمَ الأَحَدِ، وَخَلَقَ الشَّجَرَ يَوْمَ الاثْنَيْنِ، وَخَلَقَ المَكْرُوهَ يَوْمَ الثَّلاَثَاءِ، وَخَلَقَ النُّورَ يَوْمَ الأَرْبِعَاءِ، وَبَثَّ فِيهَا الدَّوَابَّ يَوْمَ الخَمِيسِ، وَخَلَقَ آدَمَ ﷺ بعْدَ الْعَصْرِ مِنْ يَوْمِ الجُمُعَةِ فِي آخِرِ الْخَلْقِ فِي آخِرِ سَاعَةٍ مِنَ النَّهَارِ فِيمَا بَيْنَ الْعَصْرِ إِلَى اللَّيْلِ» رواهُ مسلم.

1856. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన వేరొక కథనం: దైవప్రవక్త (సల్లం) నా చెయ్యి పట్టుకొని ఇలా చెప్పారు: అల్లాహ్ భూమిని శనివారం రోజు పుట్టించాడు. అందులో పర్వతాలు ఆదివారం నాడు పుట్టించాడు. వృక్షాలు సోమవారం నాడు పుట్టించాడు. అయిష్టకరమైన వస్తువులు మంగళ వారం రోజు పుట్టించాడు. కాంతిని బుధవారం రోజు పుట్టించాడు. అందులో జంతువులను గురువారం రోజు పుట్టించాడు. ఈ వస్తువులన్నీ పుట్టించిన తర్వాత చివర్లో శుక్రవారం రోజు అస్ర్ తర్వాత ఆదం (అలైహిస్స లామ్)ను పుట్టించాడు. అది అస్ర్‌కు-

రాత్రికి మధ్య పగటి చివరి ఘడియ.

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రళయ వర్ణన, స్వర్గనరకాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

రోజు అంటే ఏమిటి? అది ఎంత సుదీర్ఘంగా ఉంటుంది? ఈ విషయాల యొక్క వాస్తవికత కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. మన ప్రపంచపు రోజులోనయితే 24 గంటలు, (ఒక పగలు ఒక రేయి) ఉంటాయి. ఆకాశలోకపు రోజు ఎంతైనా దీనికి భిన్నంగానే ఉంటుంది.

١٨٥٧ ـ وَعَنْ أَبِي سُلَيْمَانَ خَالِدِ بْنِ الْوَلِيدِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَقَدِ انْقَطَعَتْ فِي يَدِي يَوْمَ مُؤْتَةَ تِسْعَةُ أَسْيَافٍ، فَمَا بَقِيَ فِي يَدِي إِلَّا صَفِيحَةٌ يَمَانِيَةٌ رواهُ البُخاري.

1857. హజ్రత్ అబూ సులైమాన్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) కథనం: మౌతా యుద్ధం నాడు నా చేతిలో తొమ్మిది ఖడ్గాలు విరిగిపోయాయి. కేవలం ఓ చిన్న యమనీ ఖడ్గం మాత్రమే నా చేతిలో మిగిలింది.

(బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని మగాజీ ప్రకరణం)

ముఖ్యాంశాలు

'మౌతా' అనేది సిరియా సమీపంలోని ఓ ప్రాంతం పేరు. ఇక్కడ జరిగిన యుద్ధాన్ని మౌతా యుద్ధంగా పేర్కొంటారు. ఈ హదీసులో దైవప్రవక్త సహచరులైన హజ్రత్ ఖాలిద్(రజి)గారి ధైర్యసాహసాల ప్రస్తావన ఉంది. దీనిద్వారా ఆయన గొప్పదనం కూడా నిరూపితమవుతోంది.

١٨٥٨ ـ وَعَنْ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِذَا حَكَمَ الْحَاكِمُ، فَاجْتَهَدَ، ثُمَّ أَصَابَ، فَلَهُ أَجْرَانِ، وإِنْ حَكَمَ وَاجْتَهَدَ، فَأَخْطَأَ فَلَهُ أَجْرٌ». متفقٌ عَلَيْهِ.

1858. దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: పరిపాలకుడు బాగా కష్టపడి తీర్పు చేయగా అతని తీర్పు న్యాయంతో కూడుకొని ఉంటే అతనికి రెండింతల పుణ్యం లభిస్తుంది. ఒకవేళ అతను బాగా కష్టపడి తీర్పుచేయగా అతని

తీర్పులో పొరపాటు జరిగినప్పటికీ అతనికి ఒకింత పుణ్యం లభిస్తుంది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఏతెసామ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని అఖ్‌జియా ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఏదేని వ్యవహారానికి సంబంధించి స్పష్టమైన షరీఅత్ ఆజ్ఞలు లేనప్పుడు వాటిని పోలిన ఇతర ఆజ్ఞల్ని దృష్టిలో పెట్టుకొని ఆ వ్యవహారపు ధర్మాధర్మాలను బేరీజు వేయటాన్ని 'ఇజ్తిహాద్' అంటారు. ఖుర్‌ఆన్ హదీసుల గురించి సరైన జ్ఞానం, అవగాహన కలవాడు మాత్రమే ఇజ్తిహాద్ బాధ్యతను సరిగ్గా నిర్వర్తించగలడని ఆ నిర్వచనమే చెబుతోంది. దీని ద్వారా బోధపడుతున్న మరొక విషయం ఏమిటంటే ముస్లింల పరిపాలకుడు, న్యాయమూర్తి, అధికారి అవసరమైనప్పుడు ఇజ్తిహాద్ చేయగలగటానికి ఖుర్‌ఆన్ హదీసుల పండితుడై ఉంటే మంచిది. ఆ ఇజ్తిహాద్‌లో అతను చిత్తశుద్ధితో గనక నిర్ణయాలు తీసుకుంటే ఆ నిర్ణయం తప్పైనా, ఒప్పైనా అతనికి మాత్రం పుణ్యం లభిస్తుంది. సరైన నిర్ణయం తీసుకున్న పక్షంలో రెండింతల పుణ్యం లభిస్తుంది.

١٨٥٩ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «الْحُمَّى مِنْ فَيْحِ جَهَنَّمَ فَأَبْرِدُوهَا بِالمَاءِ» متفقٌ عليه.

1859. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "జ్వరం నరక తాపం తీవ్రత వల్ల వస్తుంది. కనుక దాన్ని నీళ్ళతో చల్లబరచండి."

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో సూచించిన చికిత్సా విధానం సరైనది. చాలా రకాల జ్వరాలకు డాక్టర్లు ఇదే చికిత్సను సూచిస్తారు. రోగి శరీరాన్ని నీళ్ళతో బాగా కడగమని లేక శరీరాన్ని తడిగుడ్డతో తుడవమని చెబుతారు.

١٨٦٠ ـ وَعَنْهَا رَضِيَ اللهُ عَنْهَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ مَاتَ وَعَلَيْهِ صَوْمٌ،

1860. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు:

صَامَ عَنْهُ وَلِيُّهُ» متفقٌ عليه. وَالمُخْتَارُ جَوَازُ الصَّوْمِ عَمَّنْ مَاتَ وَعَلَيْهِ صَوْمٌ لِهٰذَا الْحَدِيثِ، وَالْمُرَادُ بِالْوَلِيِّ: الْقَرِيبُ وَارِثًا كَانَ أَوْ غَيْرَ وَارِثٍ.

చనిపోయిన వ్యక్తి (మొక్కుబడి చేసుకున్న) ఉపవాసాలు పాటించవలసి ఉంటే అతని తరపున అతని సమీప బంధువు ఆ ఉపవాసాలు పాటించాలి. *(బుఖారీ-ముస్లిం)*

ఈ హదీసు దృష్ట్యా చనిపోయిన వ్యక్తి ఉపవాసాలు పాటించవలసి ఉంటే అతని తరపున ఇతరులు పాటించ వచ్చన్నది ఆమోదయోగ్యమైన విషయం. వలీ అంటే ఇక్కడ సమీప బంధువు అని అర్థం. అతను వారసుడైనా, కాకపోయినా;

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఉపవాసాలంటే మొక్కుబడి ఉపవాసాలు మాత్రమేనని, రమజాన్ ఉపవాసాలు కావని షేఖ్ అల్‌బాని (రహ్మాలై) చెప్పారు. అంటే అల్‌బానీగారు ఆయిషా (రజి. అన్హా) గారి హదీసులోని సార్వత్రిక ఆదేశాన్ని ఇబ్నె అబ్బాస్ గారి వేరొక హదీసుతో ప్రత్యేకిస్తున్నారన్న మాట! ఇబ్నె అబ్బాస్ (రజి)గారి హదీసులో మొక్కుబడి ఉపవాసాలు అని స్పష్టంగా ఉంది.

ఇలా చేయటానికి కారణమేమిటంటే శారీరక ఆరాధనల్లో ప్రాతినిధ్యం ధర్మసమ్మతం కాదు. బతికివున్నప్పుడు ఒకరి శారీరక ఆరాధనలు మరొకరు చేయటం ధర్మసమ్మతం కానట్లే మరణం తర్వాత కూడా అలా చేయటం ధర్మసమ్మతం కాదు. అయితే దేనిగురించయితే షరీఅత్‌లో స్పష్టమైన ఆదేశాలుంటాయో అంతవరకు మాత్రం అనుమతి ఉంటుంది. ఆ ఆదేశాలను కూడా షరీఅత్‌లో వివరించబడినంత వరకు మాత్రమే పరిమితంగా ఉంచాలి. ఉదా: ఉపవాసం అనేది శారీరక ఆరాధన. కనుక ఒకరి ఉపవాసాలు మరొకరు పాటించటానికి వీల్లేదు. అయితే మొక్కుబడికి సంబంధించిన ఉపవాసాల గురించి మాత్రం షరీఅత్‌లో స్పష్టమైన ఆదేశం ఉంది. మరణించిన వ్యక్తి మొక్కుబడి ఉపవాసాలు పాటించవలసి ఉంటే అతని తరపున అతని సమీప బంధువు పాటించవచ్చని చెప్పబడింది. అది తప్ప మరే శారీరక ఆరాధనకూ ఆ అనుమతి లేదు.

١٨٦١ - وَعَنْ عَوْفِ بْنِ مَالِكِ بْنِ الطُّفَيْلِ أَنَّ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا حُدِّثَتْ أَنَّ عَبْدَ اللهِ بْنَ الزُّبَيْرِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ فِي بَيْعٍ أَوْ عَطَاءٍ أَعْطَتْهُ عَائِشَةُ رَضِيَ اللهُ تَعَالَى عَنْهَا: وَاللهِ! لَتَنْتَهِيَنَّ عَائِشَةُ، أَوْ لأَحْجُرَنَّ عَلَيْهَا؛ قَالَتْ: أَهُوَ قَالَ هٰذَا؟ قَالُوا: نَعَمْ، قَالَتْ: هُوَ للهِ عَلَيَّ نَذْرٌ أَنْ لَا أُكَلِّمَ ابْنَ الزُّبَيْرِ أَبَداً، فَاسْتَشْفَعَ ابْنُ الزُّبَيْرِ إِلَيْهَا حِينَ طَالَتِ الْهِجْرَةُ. فَقَالَتْ: لَا وَاللهِ! لَا أُشَفِّعُ فِيهِ

1861. హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ బిన్ తుఫైల్ (రజి) కథనం: హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారు చేసే ఏదో వ్యాపారం గురించో లేక ఆవిడ ఇచ్చే ఏదో కానుక గురించో అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి)గారు "(నా పిన్నమ్మ) ఆయిషా ఈ విధంగా (చేతికొచ్చినట్టు) ఖర్చుచేయకుండా ఆగిపోవాలి. లేదా నేనైనా ఆమెపై ఆంక్ష విధిస్తాను" అని అన్నారు. ఈ మాట ఆయిషా (రజి. అన్హా) వరకూ చేరింది. అది విని ఆవిడ, "అబ్దుల్లాహ్ నిజంగా ఆ మాట అన్నాడా?" అని అడిగారు. "ఔనండీ" అన్నారు (చుట్టుప్రక్కల)జనం. అప్పుడామె, "నేను అల్లాహ్ పేర మొక్కుబడి చేసుకుంటున్నారు. ఇక ఎన్నడూ నేను అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో మాట్లాడను" అని ఒట్టేసుకున్నారు. ఈ సంబంధ వియోగం సుదీర్ఘమవటంతో ఇబ్నె జుబైర్ (రజి) ఆయిషా (రజి.అన్హా) దగ్గర సిఫారసు చేయించారు. అందుకామె, "అల్లాహ్ సాక్షి! ఇబ్నె జుబైర్ గురించి నేనెన్నటికీ ఎవరి సిఫారసూ అమోదించను. అతనితో మాట్లాడి నా మొక్కుబడిని భంగంచేసే పాపానికి ఒడిగట్టలేను" అని అన్నారు.

ఈ వ్యవహారం ఇంకా సుదీర్ఘమయి పోతుండటం చూసి ఇబ్నె జుబైర్ (రజి) ఒకరోజు హజ్రత్ మిస్వర్ బిన్ మఖ్రమ

أَبَداً، وَلَا أَتَحَنَّثُ إِلَى نَذْرِي فَلَمَّا طَالَ ذٰلِكَ عَلَى ابْنِ الزُّبَيْرِ كَلَّمَ الْمِسْوَرَ بْنَ مَخْرَمَةَ، وَعَبْدَ الرَّحْمٰنِ بْنَ الْأَسْوَدِ بْنِ عَبْدِ يَغُوثَ وَقَالَ لَهُمَا: أَنْشُدُكُمَا اللهَ لَمَّا أَدْخَلْتُمَانِي عَلَى عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا، فَإِنَّهَا لَا يَحِلُّ لَهَا أَنْ تَنْذِرَ قَطِيعَتِي، فَأَقْبَلَ بِهِ الْمِسْوَرُ، وَعَبْدُ الرَّحْمٰنِ حَتَّى اسْتَأْذَنَا عَلَى عَائِشَةَ، فَقَالَا: السَّلَامُ عَلَيْكِ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، أَنَدْخُلُ؟ قَالَتْ عَائِشَةُ: ادْخُلُوا. قَالُوا: كُلُّنَا؟ قَالَتْ: نَعَمِ ادْخُلُوا كُلُّكُمْ، وَلَا تَعْلَمُ أَنَّ مَعَهُمَا ابْنَ الزُّبَيْرِ، فَلَمَّا دَخَلُوا، دَخَلَ ابْنُ الزُّبَيْرِ

మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ అస్వద్ బిన్ అబ్దె యగూస్‌తో మాట్లాడారు. వారితో ఇలా అన్నారు: "నేను మీ ఇద్దరికి దేవుని ప్రమాణం ఇచ్చి మరీ చెబుతున్నాను. మీరిద్దరూ నన్ను (మా చిన్నమ్మ) ఆయిషా దగ్గరికి తీసుకెళ్ళండి. ఆమె నాతో సంబంధాలు తెగ త్రెంపులు చేసుకోవటం నాకు ధర్మ సమ్మతం కాదు" అన్నారు. మిస్వర్ మరియు అబ్దుర్రహ్మాన్ ఇద్దరూ ఇబ్నె జుబైర్‌ను తీసుకొని ఆయిషా (రజి. అన్‌హా) ఇంటికి వెళ్ళి లోనికి వచ్చేందుకు అనుమతి కోరుతూ, "అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ, మేము లోనికి రావచ్చా?" అని అడిగారు. "వచ్చేయండి" అన్నారు ఆయిషా (రజి. అన్‌హా) అనుమతి ఇస్తూ. "మేమందరం రావచ్చా?" అని అడిగారు వారు. "ఆఁ అందరూ రావచ్చు" అన్నారు ఆయిషా (రజి.అన్‌హా). వారిద్దరితో పాటు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ కూడా ఉన్నారని ఆమెకు తెలియదు. వారు ముగ్గురూ లోనికి వెళ్ళారు. అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ పరదాలోకి వెళ్ళి, తన (పిన్నమ్మ) ఆయిషాను చుట్టేసుకొని (తనతో మాట్లాడమని) ఆమెకు దేవుని మీద ప్రమాణాలు చేసి మరీ చెబుతూ

الْحِجَابَ، فَاعْتَنَقَ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا، وَطَفِقَ يُنَاشِدُهَا وَيَبْكِي، وَطَفِقَ الْمِسْوَرُ، وَعَبْدُ الرَّحْمٰنِ يُنَاشِدَانِهَا إِلَّا كَلَّمَتْهُ وَقَبِلَتْ مِنْهُ، وَيَقُولَانِ: إِنَّ النَّبِيَّ ﷺ نَهَى عَمَّا قَدْ عَلِمْتِ مِنَ الْهِجْرَةِ، وَلَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثِ لَيَالٍ، فَلَمَّا أَكْثَرُوا عَلَى عَائِشَةَ مِنَ التَّذْكِرَةِ وَالتَّحْرِيجِ، طَفِقَتْ تُذَكِّرُهُمَا وَتَبْكِي، وَتَقُولُ: إِنِّي نَذَرْتُ وَالنَّذْرُ شَدِيدٌ، فَلَمْ يَزَالَا بِهَا حَتَّى كَلَّمَتِ ابْنَ الزُّبَيْرِ، وَأَعْتَقَتْ فِي نَذْرِهَا ذٰلِكَ أَرْبَعِينَ رَقَبَةً، وَكَانَتْ تَذْكُرُ نَذْرَهَا بَعْدَ ذٰلِكَ فَتَبْكِي حَتَّى تَبُلَّ دُمُوعُهَا خِمَارَهَا.

رواه البُخاري.

ఏడ్వసాగారు. (పరదా బయట) మిస్వర్ మరియు అబ్దుర్రహ్మాన్‌లు కూడా, ఇబ్నె జుబైర్‌తో మాట్లాడమని, ఆయన సంజాయిషీని ఆమోదించమని ఆమెకు దేవునిమీద ప్రమాణం చేసి మరీ చెప్పసాగారు. ఆమెతో ఇలా అన్నారు: దైవప్రవక్త (సల్లం) ఇటువంటి సంబంధ తెగత్రెంపుల్ని వారించారు. అది మీకూ తెలుసు. ఒక ముస్లిం తోటి ముస్లిం సోదరునితో మూడురాత్రుల కంటే ఎక్కువకాలం మాట్లాడకుండా సంబంధాలు తెగత్రెంపులు చేసుకొని ఉండటం ధర్మసమ్మతం కాదు.

వారు ఆ విధంగా ఆయిషా (రజి. అన్‌హా) ముందు హితోపదేశం, సంబంధ తెగత్రెంపులు పాపం అనే మాటలు పెంచినప్పుడు ఆమె కూడా హితోపదేశం మొదలుపెట్టారు, ఏడ్వ సాగారు: "ఇబ్నె జుబైర్‌తో మాట్లాడనని నేను మొక్కుబడి చేసుకున్నాను. మొక్కుబడి వ్యవహారం చాలా కఠినంగా ఉంటుంది" అని అన్నారు. కాని వారిద్దరు ఆమెను అదేపనిగా బతిమాలసాగారు. చివరికి ఆమె ఇబ్నె జుబైర్ (రజి)తో మాట్లాడారు. తన మొక్కుబడి భంగం చేసినందుకు ఆమె నలభై (బానిస) మెడలు విడిపించారు. ఆ తర్వాత ఆమె ఎప్పుడు తన మొక్కు

బడిని గుర్తు చేసుకున్నా విపరీతంగా ఏడ్చేవారు. కన్నీళ్లతో ఆమె వోణీ తడిసి పోయేది. *(బుఖారీ)*

(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారి అక్క కొడుకు. ఆయిషా (రజి.అన్హా) ఆయనతో మాట్లాడనని ఒట్టేసుకున్నారు. తను చేస్తున్న ధర్మసమ్మతమైన పనుల్ని ఇబ్నె జుబైర్ ఆపుతానని హెచ్చరించటంతో ఆయనతో మాట్లాడకుండా ఉండటం తనకు ధర్మసమ్మతమే అవుతుందని భావించారామె. కాని ఆ తర్వాత ఇబ్నె జుబైర్ (రజి) తన తప్పు తెలుసుకొని తన పిన్నిని ఒప్పించటానికి ఇద్దరు సిఫారసుకర్తల్ని వెంటబెట్టుకొని ఆవిడ ఇంటికి వెళ్ళారు. చివరికి ఆయిషా (రజి.అన్హా) తన ఒట్టుని భంగపరచి, ఇబ్నె జుబైర్‌తో మాట్లాడటమే సమంజసమని భావించారు- (రజియల్లాహు అన్హుమ్).

2) ప్రమాణ భంగానికి చెల్లించే కఫ్ఫారాయే మొక్కుబడి భంగానికి కూడా చెల్లించాలి. అంటే ఒక బానిసను విముక్తి చేయటం లేక పదిమంది నిరుపేదలకు అన్నం పెట్టటం లేక వారికి బట్టలు ఏర్పాటు చేయటం. అంత శక్తి, స్తోమత లేనప్పుడు మూడురోజులు ఉపవాసం పాటించినా సరిపోతుంది. కాని ఆయిషా (రజి.అన్హా) మాత్రం ఒకటికి నలభైమంది బానిసల్ని విడుదల చేయించారు. (దైవం ఆమె పట్ల ప్రసన్నుడగుగాక)

١٨٦٢ ـ وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ خَرَجَ إِلَى قَتْلَى أُحُدٍ، فَصَلَّى عَلَيْهِمْ بَعْدَ ثَمَانِ سِنِينَ كَالْمُوَدِّعِ لِلأَحْيَاءِ وَالأَمْوَاتِ، ثُمَّ طَلَعَ إِلَى الْمِنْبَرِ، فَقَالَ: «إِنِّي بَيْنَ أَيْدِيكُمْ فَرَطٌ وَأَنَا شَهِيدٌ عَلَيْكُمْ، وَإِنَّ مَوْعِدَكُمُ الْحَوْضُ، وَإِنِّي لأَنْظُرُ إِلَيْهِ مِنْ مَقَامِي هٰذَا، أَلا وَإِنِّي لَسْتُ أَخْشَى عَلَيْكُمْ أَنْ تُشْرِكُوا، وَلٰكِنْ أَخْشَى عَلَيْكُمُ الدُّنْيَا أَنْ تَنَافَسُوها» قَالَ: فَكَانَتْ آخِرَ نَظْرَةٍ نَظَرْتُهَا إِلَى

1862. హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఉహుద్ యుద్ధంలో అమరవీరులైన వారి (సమాధుల) దగ్గరికి వెళ్ళారు. ఎనిమిది యేండ్ల తరువాత వారికోసం దుఆ చేశారు. చనిపోయినవారికి, బ్రతికున్నవారికి అందరికీ వీడ్కోలు చెబుతున్న విధంగా ఆయన ఈ దుఆ చేశారు. తర్వాత వేదికపైకెక్కి ఇలా ప్రబోధించారు: "నేను మీకు ముందుగా వెళ్తున్నవాణ్ణి. నేను మీకు సాక్షిగా ఉంటాను. మీకు వాగ్దానం

رَسُولِ اللهِ ﷺ. متفقٌ عليه. وفي رِوَايَةٍ: «وَلٰكِنِّي أَخْشَى عَلَيْكُمُ الدُّنْيَا أَنْ تَنَافَسُوا فِيهَا، وَتَقْتَتِلُوا فَتَهْلِكُوا كَمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ» قَالَ عُقْبَةُ: فَكَانَ آخِرَ مَا رَأَيْتُ رسُولَ اللهِ ﷺ عَلَى المِنْبَرِ. وَفي رِوَايَةٍ قَالَ: «إِنِّي فَرَطٌ لَكُمْ وَأَنَا شَهِيدٌ عَلَيْكُمْ وَإِنِّي وَاللهِ! لَأَنْظُرُ إِلَى حَوْضِي الآنَ، وَإِنِّي أُعْطِيتُ مَفَاتِيحَ خَزَائِنِ الأَرْضِ، أَوْ مَفَاتِيحَ الأَرْضِ، وَإِنِّي وَاللهِ! مَا أَخَافُ عَلَيْكُمْ أَنْ تُشْرِكُوا بَعْدِي، وَلٰكِن أَخَافُ عَلَيْكُمْ أَنْ تَنَافَسُوا فِيهَا». وَالمُرَادُ بِالصَّلَاةِ عَلَى قَتْلَى أُحُدٍ: الدُّعَاءُ لَهُمْ، لَا الصَّلَاةُ المعْرُوفَةُ.

చేయబడిన చోటు కౌసర్ సరస్సు. నేనిక్కడ నిలబడి కూడా దాన్ని చూడ గలుగుతున్నాను. నేను వెళ్ళిన తర్వాత మీరు మళ్ళీ బహు దైవారాధకులు అయిపోతారేమోనన్న భయం ఇప్పుడు నాకు ఏమాత్రం లేదు సుమా! అయితే మీరు ప్రాపంచిక వ్యామోహంలో చిక్కుకుపోతారని మాత్రం నాకు భయముంది."

హదీసు ఉల్లేఖకులు ఇలా అంటున్నారు: నేను దైవప్రవక్త (సల్లం)ను చివరిసారిగా అక్కడే చూశాను (అంటే ఆ తర్వాత ఆయన త్వరలోనే ఇహ లోకం వీడి వెళ్ళిపోయారు).

(బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని ఉంది: నేను మీ గురించి ప్రపంచం విషయంలో భయ పడుతున్నాను. మీరు దాని వ్యామో హంలో చిక్కుకుంటారేమోనని. (దాని మూలంగా) మీరు పరస్పరం యుద్ధాలు చేసుకొని మీకు పూర్వం నాశనమయిపోయిన వారిలాగే నాశన మయిపోతారు.

ఉఖ్బా (రజి) ఇలా అంటున్నారు: ఇది నేను దైవప్రవక్త (సల్లం)ను చూసిన చివరి సందర్భం. అప్పుడాయన వేదిక మీద (నించొని) ఉన్నారు.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: నేను మీ ముందు నడిచేవాణ్ణి. నేను మీకు సాక్షిగా ఉంటాను. దైవం సాక్షి! నేనిప్పుడు కూడా నా సరస్సును చూస్తున్నాను. భూలోకపు నిధులు (లేక) భూలోకపు తాళం చెవులు నాకు ఇవ్వబడ్డాయి. మీరు నా తదనంతరం మళ్ళీ బహుదైవారాధన చేయటం మొదలెడతారేమోనని నేను భయపడటం లేదు. అయితే మీరు ప్రాపంచిక వ్యామోహంలో దారుణంగా చిక్కుకుపోతారని మాత్రం భయపడుతున్నాను.

'ఉహుద్ అమరవీరుల కోసం సలాత్' అంటే వారికోసం దుఆ చేయటం అని అర్థం. అంతేకాని సామాన్యంగా చేసే (జనాజా) నమాజు అని అర్థం కాదు.

(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఫజాయెల్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాహ్) 'సలాత్' అనే పదానికి 'ప్రార్థన' అనే అర్థం తీసుకున్నారు. ఇది సరైనది కాదు. ఇతర ఉల్లేఖనాల్లో 'సలాతున్ అలల్ మయ్యితి" అని స్పష్టంగా ఉంది. వాటి ద్వారా దైవప్రవక్త (సల్లం) చేసింది కేవలం ప్రార్థన కాదు, నమాజ్ చేశారని స్పష్టంగా బోధపడుతోంది.

2) చనిపోయిన, అమరగతులయిన వారి మన్నింపు కోసం, వారి స్థానాలు ఉన్నతం కావటం కోసం ఎల్లప్పుడూ దుఆ చేస్తూ ఉండాలి. అయితే ఆ చనిపోయినవారు విశ్వాసస్థితిలో చనిపోయినవారై ఉండాలి.

3) దైవప్రవక్త (సల్లం)కు ప్రపంచంలోనే మగత స్థితిలో పరలోకానికి సంబంధించిన వాస్తవాలెన్నో తెలుస్తూ ఉండేవి.

4) ఇందులో కౌసర్ సరస్సు ఉనికి కూడా నిరూపించబడింది.

5) దైవప్రవక్త (సల్లం) తన అనుచర సమాజానికి సారధి లాంటివారు. ఫర్త్ అంటే ఒక జట్టుకు, బృందానికి ముందు నడిచేవాడు. దైవప్రవక్త (సల్లం) పరలోక సమూహానికి సారధి అన్నమాట.

6) ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) తన అనుచరులను సంబోధిస్తూ, " మీరు బహుదైవారాధన మొదలెడతారేమోనని నేను భయపడటం లేదు" అని అన్నారు. ఈ మాట ఆయన తొలి కాలానికి చెందిన మనుషులను దృష్టిలో పెట్టుకొని చెప్పారు. లేకపోతే ఇతర హదీసుల్లో చివరికాలంలో ప్రజలు మళ్ళీ విగ్రహాలను పూజించటం మొదలుపెడతారని చెప్పబడింది. కనుక ఈ హదీసును ఆధారంగా చేసుకొని ముహమ్మదీయ అనుచర సమాజం వారు ఎన్నటికీ షిర్కు చేయరనీ నిర్ణయించటం సరైనది కాదు. లేదా సమాజం మొత్తం షిర్క్ ప్రవాహంలో కొట్టుకుపోదని దీని భావం కావచ్చు.

7) భూలోక నిధుల తాళం చెవులంటే అవిశ్వాసుల రాజ్యాల మీద విజయం సాధించిన తర్వాత ముస్లింలకు లభించిన విజయసొత్తుకు సంబంధించిన శుభవార్తలు. తర్వాతి కాలంలో అలాగే జరిగింది.

١٨٦٣ ـ وَعَنْ أَبِي زَيْدٍ عَمْرِو بْنِ أَخْطَبَ الأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّى بِنَا رَسُولُ اللهِ ﷺ الْفَجْرَ، وَصَعِدَ الْمِنْبَرَ، فَخَطَبَنَا حَتَّى حَضَرَتِ الظُّهْرُ، فَنَزَلَ فَصَلَّى، ثُمَّ صَعِدَ الْمِنْبَرَ حَتَّى حَضَرَتِ الْعَصْرُ، ثُمَّ نَزَلَ فَصَلَّى، ثُمَّ صَعِدَ الْمِنْبَرَ حَتَّى غَرَبَتِ الشَّمْسُ، فَأَخْبَرَنَا مَا كَانَ وَمَا هُوَ كَائِنٌ، فَأَعْلَمُنَا أَحْفَظُنَا. رَوَاهُ مُسْلِمٌ.

1863. హజ్రత్ అబూ జైద్ అమ్ర్ బిన్ అఖ్తబ్ అన్సారీ (రజి) కథనం: (ఒకరోజు) దైవప్రవక్త (సల్లం) మాకు ఫజ్ర్ నమాజు చేయించారు. తర్వాత వేదికపైకెక్కి మా ముందు ప్రసంగించటం మొదలుపెట్టారు. జుహ్ర్ నమాజు వేళ అయ్యేవరకూ ఆయన ప్రసంగం నడుస్తూనే ఉంది. అప్పుడాయన వేదిక దిగి (జుహ్ర్) నమాజు చేయించారు. తర్వాత మళ్ళీ వేదిక నలంకరించి అస్ర్ వేళ అయ్యేవరకూ ప్రసంగించారు. అప్పుడాయన క్రిందికి దిగి (అస్ర్) నమాజు చేయించి మళ్ళీ వేదికపైకెక్కారు. తర్వాత సూర్యుడు అస్తమించేదాకా (ఉపన్యసించారు). ఆ సందర్భంగా ఆయన మాకు గతంలో జరిగిన, భవిష్యత్తులో జరగబోయే సంఘటనల గురించి వివరించారు.

ఆయన మాటలు అతి ఎక్కువగా తెలిసినవాడే మాలో అందరికంటే బాగా తెలిసినవాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఫితన్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

భవిష్యత్తులో జరగబోయే సంఘటనలంటే ప్రళయానికి ముందు జరగబోయే ముఖ్య సంఘటనలన్నమాట. వీటినే "అలామాతె ఖియామత్" (ప్రళయ చిహ్నాలు) అంటారు.

١٨٦٤ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ الله عَنْهَا قَالَتْ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ نَذَرَ أَنْ يُطِيعَ اللهَ فَلْيُطِعْهُ، وَمَنْ نَذَرَ أَنْ يَعْصِيَ اللهَ، فَلَا يَعْصِهِ» رَوَاهُ البُخاري.

1864. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవడయితే తాను అల్లాహ్‌కు విధేయత చూపుతానని మొక్కుబడి చేసుకుంటాడో అతను (ఆ మొక్కుబడిని నెరవేర్చాలి) అల్లాహ్‌కు విధేయత చూపాలి. మరెవడైతే తాను అల్లాహ్ పట్ల అవిధేయతకు పాల్పడతానని మొక్కుబడి చేసుకుంటాడో అతను అల్లాహ్ పట్ల అవిధేయతకు పాల్పడరాదు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని విశ్వాసాల ప్రకరణం)

١٨٦٥ ـ وَعَنْ أُمِّ شَرِيكٍ رَضِيَ الله عَنْهَا أَنَّ رَسُولَ اللهِ ﷺ أَمَرَهَا بِقَتْلِ الأَوْزَاغِ، وَقَالَ: «كَانَ يَنْفُخُ عَلَى إِبْرَاهِيمَ» متفقٌ عليه.

1865. దైవప్రవక్త (సల్లం) తనను బల్లులను చంపమని ఆదేశించారనీ, ఇవి హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్) విసరివేయబడిన మంటలను ఉదాయని ఆయన తనకు చెప్పారని హజ్రత్ ఉమ్మె షరీక్ (రజి.అన్హా) తెలియజేశారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

١٨٦٦ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ قَتَلَ وَزَغَةً فِي أَوَّلِ ضَرْبَةٍ، فَلَهُ كَذَا وَكَذَا حَسَنَةً، وَمَنْ قَتَلَهَا فِي الضَّرْبَةِ الثَّانِيَةِ، فَلَهُ كَذَا وَكَذَا حَسَنَةً دُونَ الأُولَى، وَإِنْ قَتَلَهَا فِي الضَّرْبَةِ الثَّالِثَةِ، فَلَهُ كَذَا وَكَذَا حَسَنَةً». وفي رِوَايَةٍ: «مَن قَتَلَ وَزَغاً فِي أَوَّلِ ضَرْبَةٍ، كُتِبَ لَهُ مائةُ حَسَنَةٍ، وَفِي الثَّانِيَةِ دُونَ ذٰلِكَ، وَفِي الثَّالِثَةِ دُونَ ذٰلِكَ». رواهُ مسلم. قَالَ أَهْلُ اللُّغَةِ: الْوَزَغُ: الْعِظَامُ مِنْ سَامٍّ أَبْرَصَ.

1866. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: ఎవడైతే బల్లిని ఒకే ఒక దెబ్బతో చంపేస్తాడో అతనికి ఇన్ని పుణ్యాలు లభిస్తాయనీ, మరెవడయితే దాన్ని రెండు దెబ్బల్లో చంపుతాడో అతనికి మొదటి వ్యక్తి కన్నా తక్కువగా ఇన్ని పుణ్యాలు లభిస్తాయనీ, మరెవడయితే దాన్ని మూడవ దెబ్బతో చంపేస్తాడో అతనికి ఇన్ని పుణ్యాలు లభిస్తాయని దైవప్రవక్త (సల్లం) చెప్పారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: బల్లిని ఒకే ఒక దెబ్బలో చంపేసిన వ్యక్తి (కర్మల జాబితాలో) వంద పుణ్యాలు రాయబడతాయి. రెండు దెబ్బల్లో చంపేవాడి జాబితాలో వాటికంటే తక్కువ పుణ్యాలు, మూడు దెబ్బల్లో చంపేవారికి అంతకంటే తక్కువ పుణ్యాలు రాయబడతాయి. (ముస్లిం)

భాషావేత్తలు 'వజ్‌వున్' అనేది హానికర జంతువుల్లో ఒక పెద్ద జంతువని చెప్పారు. (సామ్ అబ్‌రస్ కూడా ఒక రకమైన హానికర జంతువే)

(సహీహ్ ముస్లింలోని సలాం ప్రకరణం)

١٨٦٧ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «قَالَ رَجُلٌ لَأَتَصَدَّقَنَّ بِصَدَقَةٍ، فَخَرَجَ بِصَدَقَتِهِ، فَوَضَعَهَا فِي يَدِ سَارِقٍ، فَأَصْبَحُوا

1867. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలిపారు: ఒకతను తానీరోజు రాత్రి దానం చేస్తానని నిశ్చయించుకొని ఇంటినుంచి బయలుదేరాడు. అయితే

يَتَحَدَّثُونَ: تُصُدِّقَ عَلَى سَارِقٍ! فَقَالَ: اللَّهُمَّ! لَكَ الْحَمْدُ لَأَتَصَدَّقَنَّ بِصَدَقَةٍ، فَخَرَجَ بِصَدَقَتِهِ، فَوَضَعَهَا فِي يَدِ زَانِيَةٍ، فَأَصْبَحُوا يَتَحَدَّثُونَ: تُصُدِّقَ اللَّيْلَةَ عَلَى زَانِيَةٍ! فَقَالَ: اللَّهُمَّ! لَكَ الْحَمْدُ عَلَى زَانِيَةٍ؟! لَأَتَصَدَّقَنَّ بِصَدَقَةٍ فَخَرَجَ بِصَدَقَتِهِ، فَوَضَعَهَا فِي يَدِ غَنِيٍّ، فَأَصْبَحُوا يَتَحَدَّثُونَ تُصُدِّقَ عَلَى غَنِيٍّ! فَقَالَ: اللَّهُمَّ! لَكَ الْحَمْدُ عَلَى سَارِقٍ، وَعَلَى زَانِيَةٍ، وَعَلَى غَنِيٍّ! فَأُتِيَ فَقِيلَ لَهُ: أَمَّا صَدَقَتُكَ عَلَى سَارِقٍ، فَلَعَلَّهُ أَنْ يَسْتَعِفَّ عَنْ سَرِقَتِهِ، وَأَمَّا الزَّانِيَةُ فَلَعَلَّهَا تَسْتَعِفُّ عَنْ زِنَاهَا، وَأَمَّا الْغَنِيُّ فَلَعَلَّهُ أَنْ يَعْتَبِرَ، فَيُنْفِقَ مِمَّا آتَاهُ اللهُ» رَوَاهُ الْبُخَارِيُّ بِلَفْظِهِ، وَمُسْلِمٌ بِمَعْنَاهُ.

అతను (తెలియక) ఆ సొమ్ము ఒక దొంగకు ఇచ్చాడు. మరునాడు ఉదయం జనం రాత్రి ఒక వ్యక్తి ఒక దొంగకు దానం చేశాడని చెప్పుకోసాగారు. ఆ విషయం తెలుసుకొని అతను, "అల్లాహ్! నీకు కృతజ్ఞతలు" అన్నాడు. తర్వాత అతను తాను ఈ రోజు (రాత్రి) మళ్ళీ దానం చేస్తానని నిశ్చయించుకొని ఇంటి నుంచి బయలుదేరాడు. కాని (ఆ రోజు రాత్రి కూడా) అతను ఆ దానం ఒక వ్యభిచారిణి చేతికిచ్చాడు. మరునాడు ఉదయం జనంలో మళ్ళీ - రాత్రి ఒకతను వ్యభిచారిణికి దానం చేశాడని గుసగుసలు మొదలయ్యాయి. అది తెలుసుకొని ఆ వ్యక్తి, "అల్లాహ్! నీకు కృతజ్ఞతలు. నా దానం వ్యభిచారిణి చేతికి చిక్కింది. నేను ఈ రోజు రాత్రి మళ్ళీ దానం చేస్తాను" అని అనుకొని ఇంటినుంచి బయలుదేరాడు. అయితే (ఆ రోజు కూడా) అతను ఆ దానం ఒక ధనికుడి చేతిలో పెట్టాడు.

మర్నాడు ఉదయం జనం గతరాత్రి ఒక ధనికుడికి దానం ఇవ్వబడిందని మళ్ళీ గుసగుసలాడుకున్నారు. ఆ విషయం తెలుసుకొని అతను "అల్లాహ్ నీకు కృతజ్ఞతలు. (ఏమిటీ ఇలా జరిగింది!) నేను ఒకసారి దొంగకు, మరొకసారి వ్యభిచారిణికి దానం చేశాను. ఇప్పు

డేమో నా దానం ఒక ధనికుని చేతికం దింది" అని అనుకొని (నిద్ర పోయాడు). ఆ రాత్రి అతనికి కలలో ఒక వ్యక్తి కనిపించి ఇలా చెప్పాడు:

"(నీ దానం వృధా కాలేదు), నువ్వు దొంగకు చేసిన దానం వల్ల ఆ దొంగ దొంగతనం చేయటం మానేయవచ్చు. వ్యభిచారిణికి చేసిన దానంవల్ల ఆమె తౌబా చేసుకొని (మంచి మనిషిగా) మారవచ్చు. అలాగే ధనికుడికి లభించిన దానంవల్ల, ఆ ధనికుడు కూడా బుద్ధితెచ్చుకొని దేవుడు తనకు ప్రసాదించిన ధనంలో కొంతభాగం దైవ మార్గంలో ఖర్చుపెట్టవచ్చు."

బుఖారీలో ఈఉల్లేఖనం పై వాక్యాలతో ఉల్లేఖించబడింది. ముస్లింలో ఇలాంటి అర్థమే కలిగిన ఒక ఉల్లేఖనం ఉంది.

(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

దానధర్మాలు చేసేవాడి ఉద్దేశ్యం, సంకల్పం బాగుంటే పొరపాటు వల్ల ఆ దానాలు అనర్హులకు లభించినప్పటికీ దైవసమక్షంలో అవి స్వీకృతికి నోచుకుంటాయి. దైవం తలిస్తే ఆ దానాలతోనే ఆ అనర్హుల్లో మంచిని పుట్టించగలడు. ఈ సంఘటన పూర్వపు సమాజాల్లో ఎవరిదైనా అయి ఉంటుంది.

١٨٦٨ ـ وَعَنْهُ قَالَ: كُنَّا مَعَ رَسُولِ اللهِ ﷺ فِي دَعْوَةٍ، فَرُفِعَ إِلَيْهِ الذِّرَاعُ، وَكَانَتْ تُعْجِبُهُ، فَنَهَسَ مِنْهَا نَهْسَةً وَقَالَ: «أَنَا سَيِّدُ النَّاسِ يَوْمَ الْقِيَامَةِ، هَلْ

1868. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం: ఒక విందు భోజనంలో మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఉన్నాం. ఒక (మేక) ముందరి కాళ్ళ మాంసం ఆయనకు సమర్పించ

تَـذْرُونَ مِـمَّ ذَاكَ؟ يَجْمَـعُ اللهُ الأَوَّلِـينَ وَالآخِرِينَ فِي صَعِيدٍ وَاحِدٍ، فَيُبْصِرُهُمُ النَّاظِرُ، وَيُسْمِعُهُمُ الدَّاعِي، وَتَدْنُو مِنْهُمُ الشَّمْسُ، فَيَبْلُغُ النَّاسَ مِنَ الْغَمِّ وَالْكَرْبِ مَـا لَا يُطِيقُـونَ وَلَا يَحْتَمِلُـونَ، فَيَقُـولُ النَّاسُ: أَلَا تَرَوْنَ إِلَى مَا أَنْتُمْ فِيهِ إِلَى مَا بَلَغَكُمْ، أَلَا تَنْظُرُونَ مَنْ يَشْفَعُ لَكُمْ إِلَى رَبِّـكُمْ؟ فَيَقُولُ بَعْضُ النَّاسِ لِبَعْضٍ: أَبُوكُمْ آدَمُ، وَيَأْتُونَهُ فَيَقُولُونَ: يَاآدَمُ! أَنْتَ أَبُو الْبَشَرِ، خَلَقَكَ اللهُ بِيَدِهِ، وَنَفَخَ فِيكَ مِنْ

బడింది. ఆయనకు ముందరికాళ్ళ మాంసం అంటే ఎంతో ఇష్టం. అందులో నుంచి ఆయన తన పళ్ళతో కొద్దిగా కొరుక్కొని ఇలా చెప్పటం ప్రారంభించారు:

ప్రళయదినాన నేను మానవులందరికీ నాయకునిగా ఉంటాను. అలా ఎందుకు జరుగుతుందో మీకు తెలుసా? భూత భవిష్యత్ వర్తమాన కాలాల మానవులందర్నీ అల్లాహ్ ఒకే మైదానంలో సమీకరిస్తాడు. అక్కడ చూసేవాడు అందరినీ చూడగల్గుతాడు. పిలిచేవాని పిలుపుని అందరూ వినగల్గుతారు. సూర్యుడు వారికి అతి సమీపానికి వస్తాడు. దానివల్ల మానవుల పరిస్థితి అత్యంత దుర్భరంగా, తీవ్రమైన ఆందోళనకరంగా తయారవుతుంది.

ఆ స్థితిలో వారు పరస్పరం మాట్లాడుకుంటూ, 'మనం ఎలాంటి ఆపదలో చిక్కుకున్నామో గమనించారా? మనల్ని గురించి మన ప్రభువు దగ్గర సిఫారసు చేసే వారెవరైనా దొరుకుతారేమో వెతుకుదాం పదండి' అంటారు. ఆ తర్వాత వారు పరస్పరం సంప్రదించుకొని ఆదం ప్రవక్తను అందుకు అర్హులుగా భావించి ఆయన దగ్గరికి వెళ్ళాలని నిశ్చయించుకుంటారు.

رُوحِهِ، وَأَمَرَ الْمَلَائِكَةَ، فَسَجَدُوا لَكَ وَأَسْكَنَكَ الْجَنَّةَ، أَلَا تَشْفَعُ لَنَا إِلَى رَبِّكَ؟ أَلَا تَرَى مَا نَحْنُ فِيهِ، وَمَا بَلَغَنَا؟ فَقَالَ: إِنَّ رَبِّي غَضِبَ غَضَباً لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ، وَلَا يَغْضَبُ بَعْدَهُ مِثْلَهُ، وَإِنَّهُ نَهَانِي عَنِ الشَّجَرَةِ، فَعَصَيْتُ، نَفْسِي نَفْسِي نَفْسِي، اذْهَبُوا إِلَى غَيْرِي، اذْهَبُوا إِلَى نُوحٍ. فَيَأْتُونَ نُوحاً فَيَقُولُونَ: يا نُوحُ! أَنْتَ أَوَّلُ الرُّسُلِ إِلَى أَهْلِ الأَرْضِ، وَقَدْ سَمَّاكَ اللهُ عَبْداً شَكُوراً، أَلَا تَرَى إِلَى مَا نَحْنُ فِيهِ، أَلَا تَرَى إِلَى مَا بَلَغَنَا، أَلَا تَشْفَعُ لَنَا إِلَى رَبِّكَ؟ فَيَقُولُ: إِنَّ رَبِّي غَضِبَ الْيَوْمَ غَضَباً لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ،

అందరూ ఆదం ప్రవక్త దగ్గరికి వెళ్ళి, "ఆదం! మీరు మానవులందరికీ తండ్రి. అల్లాహ్ మిమ్మల్ని తన స్వహస్తాలతో తయారుచేసి, మీ దేహంలో తన ఆత్మను ఊదాడు. అంతేగాక తన దూతలందర్నీ మీ ముందు మోకరిల్లమని ఆదేశించాడు. వారందరూ మీకు సజ్దా చేశారు. ఆయన మిమ్మల్ని స్వర్గంలో వసింప జేశాడు. అలాంటి మీరు మా గురించి మన ప్రభువుకు సిఫారసు చేయరా? మా పరిస్థితి చూడండి, మేమెలాంటి ఆపదలో చిక్కుకున్నామో" అని అంటారు.

దానికి ఆదం అలైహిస్సలామ్, "నిజం చెబుతున్నాను. ఈ రోజు నా ప్రభువు ఇది వరకు ఎన్నడూ లేనంత కోపంలో ఉన్నాడు. ఇకముందు కూడా ఇంత కోపంగా ఉండడు. ఆయన నన్ను ఒక ప్రత్యేక చెట్టు దగ్గరికి వెళ్ళకూడదని ఆజ్ఞాపించాడు. కాని నా వల్ల ఆజ్ఞో ల్లంఘన జరిగిపోయింది. నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన పడుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. హజ్రత్ నూహ్ దగ్గరకు వెళ్ళండి" అని అంటారు.

అప్పుడు మానవులంతా హజ్రత్ నూహ్ దగ్గరకు వెళ్ళి, "నూహ్! ప్రపంచ

، وَلَنْ يَغْضَبَ بَعْدَهُ مِثْلَهُ، وَإِنَّهُ قَدْ كَانَتْ لِي دَعْوَةٌ دَعَوْتُ بِهَا عَلَى قَوْمِي، نَفْسِي نَفْسِي نَفْسِي، اذْهَبُوا إِلَى غَيْرِي، اذْهَبُوا إِلَى إِبْرَاهِيمَ. فَيَأْتُونَ إِبْرَاهِيمَ فَيَقُولُونَ: يَا إِبْرَاهِيمُ! أَنتَ نَبِيُّ اللهِ وَخَلِيلُهُ مِنْ أَهْلِ الأَرْضِ، اشْفَعْ لَنَا إِلَى رَبِّكَ، أَلَا تَرَى إِلَى مَا نَحْنُ فِيهِ؟ فَيَقُولُ لَهُمْ: إِنَّ رَبِّي قَدْ غَضِبَ الْيَوْمَ غَضَباً لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ، وَلَنْ يَغْضَبَ بَعْدَهُ مِثْلَهُ، وَإِنِّي كُنْتُ كَذَبْتُ ثَلَاثَ كَذِبَاتٍ، نَفْسِي نَفْسِي نَفْسِي، اذْهَبُوا إِلَى غَيْرِي، اذْهَبُوا إِلَى مُوسَى فَيَأْتُونَ مُوسَى. فَيَقُولُونَ: يَامُوسَى! أَنْتَ رَسُولُ اللهِ، فَضَّلَكَ اللهُ بِرِسَالَتِهِ وَبِكَلَامِهِ عَلَى النَّاسِ، اشْفَعْ لَنَا إِلَى رَبِّكَ، أَلَاتَرَى إِلَى مَا نَحْنُ فِيهِ؟ فَيَقُولُ: إِنَّ رَبِّي قَدْ غَضِبَ الْيَوْمَ غَضَباً لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ، وَلَنْ يَغْضَبَ بَعْدَهُ مِثْلَهُ، وَإِنِّي قَدْ قَتَلْتُ نَفْساً لَمْ أُومَرْ بِقَتْلِهَا، نَفْسِي

మానవుల దగ్గరికి పంపబడిన మొట్ట మొదటి దైవసందేశహరులు మీరు. దేవుడు మీకు కృతజ్ఞుడైన దాసుడని బిరుదు ఇచ్చాడు. మేమెలా ఆపదలో పడిపోయామో చూస్తున్నారు కదా మీరు? అందువల్ల మీరు (దయచేసి) దేవుని సన్నిధిలో మా గురించి కాస్త సిఫారసు చేయరూ?" అని అడుగు తారు.

దానికి హజ్రత్ నూహ్, "ఈ రోజు నా ప్రభువు ఇది వరకెన్నడూ లేనంత కోపంలో ఉన్నాడు. ఇకముందు కూడా ఇంత కోపంగా ఉండడు. నాకు ఒక దుఆ చేసుకునే హక్కు ఉండగా నేను దాన్ని నా జాతి ప్రజల్ని శపించటానికి ఉపయోగించాను. దానిమూలంగా నేను ఇప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని తల్లడిల్లుతున్నాను. అందుకని మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. ఇబ్రాహీమ్ ప్రవక్త దగ్గరకు వెళ్ళండి" అని సలహా ఇస్తారు.

జనం ఇబ్రాహీమ్ (అలైహి) దగ్గరకు వెళ్తారు. ఆయనతో, "ఇబ్రాహీమ్! మీరు దేవుని ప్రవక్త. ప్రపంచ మానవు లందరిలో (ప్రత్యేకంగా) ఎన్నుకో బడ్డవారు. అల్లాహ్‌కు స్నేహితులు. కనుక మీరు దయచేసి మా గురించి అల్లాహ్‌కు సిఫారసు చేయండి. మా

نَفْسِي نَفْسِي، اذْهَبُوا إِلَى غَيْرِي، اذْهَبُوا إِلَى عِيسَىٰ. فَيَأْتُونَ عِيسَى، فَيَقُولُونَ: يَا عِيسَى أَنْتَ رَسُولُ اللهِ وَكَلِمَتُهُ أَلْقَاهَا إِلَى مَرْيَمَ وَرُوحٌ مِنْهُ، وَكَلَّمْتَ النَّاسَ فِي الْمَهْدِ، اشْفَعْ لَنَا إِلَى رَبِّكَ، أَلَا تَرَى إِلَى مَا نَحْنُ فِيهِ؟ فَيَقُولُ عِيسَى: إِنَّ رَبِّي قَدْ غَضِبَ الْيَوْمَ غَضَباً لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ، وَلَنْ يَغْضَبَ بَعْدَهُ

పరిస్థితి చూడండి. మేమెలా ఆపదలో చిక్కుకొని ఉన్నామో?" అని అంటారు.

అందుకు ఇబ్రాహీమ్ ప్రవక్త "ఈ రోజు నా ప్రభువు క్రితం ఎన్నడూ లేనంత కోపంగా ఉన్నాడు. ఇకముందు కూడా ఇంత కోపంగా ఉండడు. నేను మూడు సందర్భాలలో అబద్ధమాడాను. (అవి ధర్మావసరం నిమిత్తం చెప్పిన అబద్ధాలే గాని) వాటి మూలంగా నన్ను నిలదీయటం జరుగుతుందేమోనని నేను భయపడుతున్నాను. ఏమైనా నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళన పడుతున్నాను. అందుచేత మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. మూసా దగ్గరకు వెళ్ళండి" అని అంటారు.

అప్పుడు జనం మూసా ప్రవక్త దగ్గరికి వెళ్తారు. ఆయనతో, "మూసా! మీరు అల్లాహ్ సందేశహరులు. అల్లాహ్ మీతో ప్రత్యక్షంగా సంభాషించి, మిమ్మల్ని ప్రత్యేక ప్రవక్తగా నియమించాడు. పైగా మీకు మానవుల్లోకెల్లా అత్యధిక గౌరవోన్నతులను ప్రసాదించాడు. అందువల్ల మీరు (దయచేసి) మా గురించి అల్లాహ్ దగ్గర సిఫారసు చేయండి. మా పరిస్థితి చూడండి. మేమెలా ఆపదలో పడి సతమతమవుతున్నామో!" అని అంటారు.

مِثْلَهُ، وَلَمْ يَذْكُرْ ذَنْباً، نَفْسِي نَفْسِي نَفْسِي، اذْهَبُوا إِلَى غَيْرِي، اذْهَبُوا إِلَى مُحَمَّدٍ ﷺ».

وفي رواية: «فَيَأْتُونِي فَيَقُولُون: يَا مُحَمَّدُ! أَنْتَ رَسُولُ اللهِ، وَخَاتَمُ الأَنْبِيَاءِ، وَقَدْ غَفَرَ اللهُ لَكَ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِكَ وَمَا تَأَخَّرَ، اشْفَعْ لَنَا إِلَى رَبِّكَ، أَلَا تَرى إِلَى مَا نَحْنُ فِيهِ؟

అందుకు మూసా ఇలా సమాధాన మిస్తారు: "ఈ రోజు నా ప్రభువు ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడై ఉన్నాడు, ఇకముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడైపోడు. అల్లాహ్ తరపు నుంచి నాకెలాంటి ఆజ్ఞ లేకపోయినా నావల్ల ఒక ప్రాణిహత్య జరిగింది. దాని కారణంగా నేను ఇప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళన పడుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. ఈసా ప్రవక్త దగ్గరకు వెళ్ళండి.

జనం ఈసా అలైహిస్సలామ్ దగ్గరికి వెళ్తారు. ఆయనతో, "ఈసా! మీరు దైవప్రవక్త. దైవవచనం కూడా. దేవుడు దాన్ని మర్యమ్ వైపు వదిలాడు. మీరు దేవుని ఆత్మ కూడా. మీరు శైశవదశ లోనే జనంతో మాట్లాడారు. కనుక మీరు మా గురించి కాస్త దేవునికి సిఫారసు చేయండి. చూస్తున్నారు కదా మా పరిస్థితి, మేమెలా ఆపదలో పడి సతమతమవుతున్నామో?" అని అంటారు.

దానికి ఈసా అలైహిస్సలామ్, "ఈ రోజు నా ప్రభువు ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడై ఉన్నాడు. ఇకముందు కూడా ఇంత ఉగ్రుడైపోడు అని అంటారు. (హజ్రత్ ఈసా తానేదయినా

فَأَنْطَلِقُ، فآتي تَحْتَ الْعَرْشِ، فَأَقَعُ سَاجِداً لِرَبِّي، ثُمَّ يَفْتَحُ اللهُ عَلَيَّ مِنْ مَحَامِدِهِ، وَحُسْنِ الثَّنَاءِ عليْهِ شَيْئاً لَمْ يَفْتَحْهُ عَلَى أَحَدٍ قَبْلِي ثُمَّ يُقَالُ: يَا مُحَمَّدُ ارفع رَأْسَكَ، سَلْ تُعْطَهْ، وَاشْفَعْ تُشَفَّعْ، فَأَرْفَعُ رَأْسِي، فَأَقُولُ: أُمَّتِي يَا رَبِّ! أُمَّتِي يَارَبِّ! فَيُقَالُ: يَا مُحَمَّدُ!

తప్పు చేసినట్లు ఇక్కడ ఎలాంటి ప్రస్తావన చేయరు.) ఇప్పుడు నా పరిస్థితి ఏమవుతుందోనని నేను భయ పడిపోతున్నాను. మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. ముహమ్మద్ (సల్లం) దగ్గరికి వెళ్ళండి" అని చెబుతారు.

మరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అప్పుడు జనం నా దగ్గరికి వస్తారు. నాతో ఇలా అంటారు: "ముహమ్మద్ (సల్లం)! మీరు అల్లాహ్ సందేశ హరులు. అంతిమ దైవప్రవక్త. అల్లాహ్ మీ వెనుకటి, ముందటి- తప్పులన్నీ క్షమించేశాడు. కనుక (దయచేసి) మీరు మా గురించి అల్లాహ్‌కు సిఫారసు చేయండి. చూస్తున్నారు కదా మా పరిస్థితి, మేమెలా ఆపదలో చిక్కు కొని సతమతమవుతున్నామో?"

అప్పుడు నేను దైవసింహాసనం దగ్గరకు చేరుకుంటాను. అక్కడ నా ప్రభువు ముందు సాష్టాంగపడతాను. దేవుడు తన స్తోత్రం కోసం కొన్ని విశేష వచ నాలు నా మనసులో నాటుతాడు. ఇలాంటి విశేష వచనాలు అదివర కెన్నడూ ఎవరికీ నేర్పి ఉండడు. ఆ తర్వాత అల్లాహ్ నన్ను సంబోధిస్తూ, "ముహ మ్మద్! తలపైకెత్తండి. మీరు అడగ దలచుకున్నదేమిటో అడగండి.

أَدْخِلْ مِنْ أُمَّتِكَ مَنْ لَا حِسَابَ عَلَيْهِمْ مِنَ الْبَابِ الأَيْمَنِ مِنْ أَبْوَابِ الْجَنَّةِ وَهُمْ شُرَكَاءُ النَّاسِ فِيمَا سِوَى ذٰلِكَ مِنَ الأَبْوَابِ» ثُمَّ قَالَ: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ إِنَّ ما بَيْنَ المصراعَيْنِ مِنْ مَصَارِيعِ الْجَنَّةِ كَمَا بَيْنَ مَكَّةَ وَهَجَرَ، أَوْ كَمَا بَيْنَ مَكَّةَ وَبُصْرَى» متفقٌ عليه.

మీ కోరిక తీరుస్తాను. ఏదైనా సిఫారసు చెయ్యాలనుకుంటే చెయ్యండి, నేను మీ సిఫారసును ఆమోదిస్తాను" అని అంటాడు.

అప్పుడు నేను తలపైకెత్తి, "ప్రభూ! నా అనుచర సమాజం మీద దయజూపు. ప్రభూ! నా అనుచర సమాజం మీద దయజూపు. ప్రభూ! నా అనుచర సమాజం మీద దయజూపు" అని అంటాను. దానికి అల్లాహ్, "ముహమ్మద్! వెళ్ళండి. వెళ్ళి మీ అనుచర సమాజంలోని న్యాయ విచారణ పరిధి నుంచి మినహాయించ బడిన వారినం దరినీ కుడివైపు ద్వారం గుండా స్వర్గంలోనికి తీసుకెళ్ళండి. వారు ఇతర ద్వారాల గుండా కూడా వెళ్ళవచ్చు" అని అంటాడు.

ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "నా ప్రాణం ఎవరి ఆధీనంలో ఉందో ఆ మహోన్నత శక్తి సాక్షి! మక్కా హజర్‌ల మధ్య లేక మక్కా-బస్రాల మధ్య ఎంత దూరం ఉంటుందో స్వర్గంలోని ఒక ద్వారం వెడల్పు అంత దూరం ఉంటుంది."

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) 'హజర్' అనేది బహ్రైన్‌లోని ఒక పట్టణం పేరు. బస్రా, డెమాస్కస్‌లో దక్షిణ దిశలో ఉన్న ఒక బస్తీ. మొత్తానికి చెప్పొచ్చేదేమిటంటే స్వర్గానికి ఉండే ద్వారం - ఒక చివర నుంచి మరొక చివరి వరకు వేలాది మైళ్ళ దూరమంత విశాలంగా ఉంటుంది. ఈ హదీసులో దైవప్రవక్త(సల్లం) గారి ఘనతా విశిష్ఠతలు వివరించబడ్డాయి. ప్రళయ దినాన గొప్పగొప్ప ప్రవక్తలకు కూడా దైవసమక్షంలో సిఫారసు చేయటానికి ధైర్యం చాలదు. అలాంటి పరిస్థితుల్లో ముహమ్మద్ (సల్లం) దైవాజ్ఞ మేరకు సిఫారసు చేస్తారు. మొదటగా మానవులను హష్ర్ మైదానపు కష్టాల నుంచి కాపాడటానికి కర్మల విచారణ ప్రారంభించమని సిఫారసు చేస్తారు. ఉల్లేఖనంలోని ఈ భాగం సదరు హదీసులో పేర్కొనబడలేదు. ఇతర హదీసుల్లో దీని ప్రస్తావన ఉంది. రెండో సిఫారసు తన అనుచర సమాజం కోసం చేస్తారు. ఈ సిఫారసు వివిధ దశల్లో సాగుతుంది. సదరు హదీసులో మొదటి దశ గురించి చెప్పబడింది. ఈ దశలో ఆయన సిఫారసు మేరకు అల్లాహ్ విచారణ ఉండనివారిని స్వర్గంలోకి తీసుకువెళ్ళటానికి అనుమతిని ప్రసాదిస్తాడు. ఆ తర్వాత పాపాత్ములైన విశ్వాసులు నరకంలో తమ పాపాలకు తగిన శిక్ష అనుభవించటం పూర్తయినప్పుడు ఆయనగారి రెండవ దశ సిఫారసు జరుగుతుంది. ఆయన సిఫారసుతో వారిని నరకం నుంచి తీసి స్వర్గంలోకి ప్రవేశింపజేయటం జరుగుతుంది.

2) ఇందులో దైవప్రవక్తలు తమ వల్ల జరిగిన కొన్ని పొరపాట్లను ప్రస్తావించి దైవ సమక్షంలో సిఫారసు చేయటానికి వెనుకాడతారని చెప్పబడింది. వారు ఆ విధంగా వెనుకాడ టానికి కారణమేమిటంటే- దైవప్రవక్తలు విశ్వాసం, దైవభీతి పరంగా అత్యున్నత స్థానంలో ఉంటారు. ఆ స్థాయిలో వారికి చిన్నచిన్న పొరపాట్లే పెద్దపెద్ద తప్పులుగా గోచరిస్తాయి. నిజానికి ఆ పనుల్లో పాపపు ఛాయలు కూడా ఉండవు. తెల్లని బట్ట మీద ఓ చిన్న మరక కూడా కొట్టొచ్చినట్లు కానవస్తూ ఉంటుంది. దైవప్రవక్తల పరిస్థితి కూడా అలాంటిదే. వారు తాము చేసిన చిన్న చిన్న పొరపాట్లను తలచుకొని దైవసమక్షంలో సిఫారసు చేయటానికి తమల్ని తాము అనర్హులుగా భావిస్తారు.

3) ముఖ్యంగా ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ మూడు సందర్భాల్లో అసత్యం పలికారని చెప్పబడింది. నిజానికి అవి అసత్యాలు కావు. మహా అయితే వాటిని వాస్తవ విరుద్ధ పలుకులని చెప్పవచ్చు. పైకి అవి అబద్ధాలుగా కనబడతాయి. కాని నిజానికి వాటిలో ఎలాంటి అబద్ధమూ ఉండదు. ఆయన చెప్పిన అబద్ధాలలో ఒకటి తాను అనారోగ్యంతో ఉన్నానని చెప్పటం. రెండోది: విగ్రహాల గురించి- "అవే ఈ పని చేశాయి, కావాలంటే వాటినే అడగండి" అని అనటం. మూడోది: భార్యను చెల్లిగా పరిచయం చేయటం. మొదటి మాటను ఏ విధంగానూ అబద్ధంగా లెక్క గట్టలేము. ఎందుకంటే ఆయన తాను అనారోగ్యంతో ఉన్నానని చెప్పారంటే నిజంగానే ఆయన ఆ సమయంలో అనారోగ్యంతో ఉండవచ్చు లేక జాతరకు రమ్మని తన జాతిప్రజలు ఇచ్చిన ఆహ్వానం తన మనసును బాధపెట్టి ఉండవచ్చు. రెండోది: పెద్ద విగ్రహం చిన్న విగ్రహాలను ధ్వంసం చేసిందని చెప్పటంలో ఆయన ఉద్దేశ్యం, వారిముందు విగ్రహాల అశక్తత, నిస్సహాయతను వ్యక్తం చేయటం, ఇంకా వారికి దేవుడు ఒక్కడేనన్న సత్యం బోధించటమేగాని

కావాలని అబద్ధం చెప్పటం కాదు. అలాగే గత్యంతరం లేని పరిస్థితుల్లో భార్యను చెల్లిగా చెప్పుకోవటం కూడా అబద్ధం కాదు. ఎందుకంటే ప్రతి ముస్లిం పురుషుడు తోటి ముస్లిం పురుషునికి సోదరుని లాంటివాడు. ముస్లిం స్త్రీ తోటి ముస్లిం పురుషునికి సోదరితో సమానం. పైకి ఈ సంఘటనలు వాస్తవ విరుద్ధంగా కనిపిస్తున్నాయి. కనుక వీటిని అబద్ధాలు అని చెప్పటం జరిగింది. నిజానికి వాస్తవ దృష్టితో చూస్తే అవి అబద్ధాలేకావు. 'తౌరియా'లో ఒక రూపం. అవసర పరిస్థితుల్లో తౌరియా చేయటం ధర్మసమ్మతమే. (మరిన్ని వివరాలకు చూడండి 'అహ్‌సనుల్ బయాన్" వ్యాఖ్యానం, అంబియా సూరా, 63వ సూక్తికి పాదసూచిక).

١٨٦٩ - وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: جَاءَ إِبْرَاهِيمُ ﷺ بِأُمِّ إِسْمَاعِيلَ وَبِابْنِهَا إِسْمَاعِيلَ وَهِيَ تُرْضِعُهُ حَتَّى وَضَعَهَا عِنْدَ الْبَيْتِ عِنْدَ دَوْحَةٍ فَوْقَ زَمْزَمَ فِي أَعْلَى الْمَسْجِدِ وَلَيْسَ بِمَكَّةَ يَوْمَئِذٍ أَحَدٌ وَلَيْسَ بِهَا مَاءٌ، فَوَضَعَهُمَا هُنَاكَ، وَوَضَعَ عِنْدَهُمَا جِرَاباً فِيهِ تَمْرٌ، وَسِقَاءً فِيهِ مَاءٌ، ثُمَّ قَفَّى إِبْرَاهِيمُ مُنْطَلِقاً، فَتَبِعَتْهُ أُمُّ إِسْمَاعِيلَ فَقَالَتْ: يَاإِبْرَاهِيمُ! أَيْنَ تَذْهَبُ وَتَتْرُكُنَا بِهٰذَا الْوَادِي الَّذِي لَيْسَ فِيهِ أَنِيسٌ وَلَا شَيْءٌ؟ فَقَالَتْ لَهُ ذٰلِكَ مِرَاراً، وَجَعَلَ لَا يَلْتَفِتُ إِلَيْهَا، قَالَتْ لَهُ: آللهُ أَمَرَكَ بِهٰذَا؟ قَالَ: نَعَمْ. قَالَتْ: إِذاً لَايُضَيِّعُنَا، ثُمَّ رَجَعَتْ فَانْطَلَقَ إِبْرَاهِيمُ ﷺ، حَتَّى إِذَا كَانَ عِنْدَ الثَّنِيَّةِ حَيْثُ لَا يَرَوْنَهُ، اسْتَقْبَلَ بِوَجْهِهِ الْبَيْتَ، ثُمَّ دَعَا بِهؤُلاءِ الدَّعَوَاتِ، فَرَفَعَ يَدَيْهِ فَقَالَ: ﴿رَبَّنَآ إِنِّيٓ أَسْكَنتُ مِن ذُرِّيَّتِي بِوَادٍ غَيْرِ ذِي زَرْعٍ﴾ حَتَّى بَلَغَ ﴿يَشْكُرُونَ﴾ وَجَعَلَتْ أُمُّ

1869. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ ఇస్మాయీల్ తల్లిని, ఆమె కుమారుడు ఇస్మాయీల్‌ను ఇద్దరిని తీసుకొచ్చి దైవగృహం సమీపాన మస్జిదె హరామ్ ఎగువ భాగంలో జమ్‌జమ్ (బావి) దగ్గర ఉన్న ఒక చెట్టు దగ్గర దింపారు. అప్పుడు ఇస్మాయీల్ ఇంకా పాలుతాగే పసిపిల్లవాడు. ఆ కాలంలో మక్కాలో మనుషులెవరూ నివసించేవారుకారు. అక్కడ నీళ్లు కూడా దొరికేవి కావు. ఆయన తల్లీకొడుకులిద్దరినీ అక్కడ వదలిపెట్టారు. వారిదగ్గర ఒక ఖర్జూర పండ్ల సంచి, ఒక నీళ్ల తిత్తి ఉంచి ఆయన తిరుగు ప్రయాణమవు తుండగా ఇస్మాయీల్ తల్లి ఆయన వెనకాలే వెళ్ళి, "ఇబ్రాహీమ్! ఈ లోయలో మమ్మల్ని అడిగి చూసేవాడె వ్వడూ లేడు. కనీసం అవసరానికి కావలసిన వస్తువులు కూడా లేవు. ఇలాంటి చోట మమ్మల్ని (ఒంటరిగా) వదలిపెట్టి మీరు ఎక్కడికి వెళ్తు న్నారు?" అని అడిగారు. ఈ ప్రశ్న ఆమె

إِسْمَاعِيلَ تُرْضِعُ إِسْمَاعِيلَ، وَتَشْرَبُ مِنْ ذٰلِكَ المَاءِ ، حَتَّى إِذَا نَفِدَ مَا فِي السِّقَاءِ، عَطِشَتْ، وَعَطِشَ ابْنُهَا، وَجَعَلَتْ تَنْظُرُ إِلَيْهِ يَتَلَوَّى ـ أَوْ قَالَ: يَتَلَبَّطُ ـ فَانْطَلَقَتْ كَرَاهِيَةَ أَنْ تَنْظُرَ إِلَيْهِ، فَوَجَدَتِ الصَّفَا أَقْرَبَ جَبَلٍ فِي الأَرْضِ يَلِيهَا، فَقَامَتْ عَلَيْهِ، ثُمَّ اسْتَقْبَلَتِ الْوَادِيَ تَنْظُرُ هَلْ تَرَى أَحَداً؟ فَلَمْ تَرَ أَحَدًا فَهَبَطَتْ مِنَ الصَّفَا حَتَّى إِذَا بَلَغَتِ الْوَادِيَ، رَفَعَتْ طَرَفَ دِرْعِهَا، ثُمَّ سَعَتْ سَعْيَ الإِنْسَانِ المَجْهُودِ حَتَّى جَاوَزَتِ الْوَادِيَ، ثُمَّ أَتَتِ المَرْوَةَ، فَقَامَتْ عَلَيْهَا، فَنَظَرَتْ هَلْ تَرَى أَحَداً؟ فَلَمْ تَرَ أَحَداً، فَفَعَلَتْ ذٰلِكَ سَبْعَ

ఆయన్ని అనేకసార్లు అడిగారు. కాని ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ ఆమె వంక చూడనయినా చూడలేదు. చివరికి హాజిరా స్వయంగా, "దేవుడు మిమ్మల్ని ఇలా చేయమని ఆదేశించాడా?" అని అడిగారు. ఆ మాటకు ఆయన 'అవును' అని (ముక్తసరిగా) సమాధాన మిచ్చారు. అందుకామె "అలాగయితే, ఆయన మమ్మల్ని నష్టపరచడు" అని చెప్పి తిరిగి తన స్థానానికి వెళ్ళి పోయారు.

ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ తిరుగు ప్రయాణమయ్యారు. సనియ్యా అనే చోటికి చేరుకున్న తర్వాత ఆయన తల్లీ బిడ్డలకు కనిపించకుండా పోయారు. అక్కడ ఆయన దైవగృహం వైపు తిరిగి రెండు చేతులూ పైకెత్తి ఇలా ప్రార్థించటం ప్రారంభించారు: "ప్రభూ! తృణ కాష్ట జలరహితమైన లోయలో నా సంతానంలో కొందరిని తెచ్చి నీ పవిత్ర గృహం వద్ద నివసింపజేశాను..... బహుశా వారు కృతజ్ఞులవుతారేమో." (వరకు). *(ఇబ్రాహీమ్ సూరా: 37)*

(అటు) ఇస్మాయీల్ తల్లి ఇస్మాయీల్‌కు పాలు త్రాపిస్తూ, నీళ్ళతిత్తిలో ఉన్న నీళ్లు త్రాపిస్తూ (ఆ ఎడారిలోనే ఒంటరిగా) ఉంటోంది. చివరికి నీళ్ళతిత్తిలోని నీరు కూడా అయిపోయింది. దాంతో ఆమె ఎలాగో దాహానికి తట్టు

مَرَّاتٍ. قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: قَالَ النَّبِيُّ ﷺ: «فَذٰلِكَ سَعْيُ النَّاسِ بَيْنَهُمَا» فَلَمَّا أَشْرَفَتْ عَلَى المَرْوَةِ سَمِعَتْ صَوْتاً، فَقَالَتْ: صَهْ - تُرِيدُ نَفْسَهَا - ثُمَّ تَسَمَّعَتْ، فَسَمِعَتْ أَيْضاً فَقَالَتْ: قَدْ أَسْمَعْتَ إِنْ كَانَ عِنْدَكَ غَوَاثٌ، فَإِذَا هِيَ بِالمَلَكِ عِنْدَ مَوْضِعِ زَمْزَمَ، فَبَحَثَ بِعَقِبِهِ - أَوْ قَالَ بِجَنَاحِهِ - حَتَّى ظَهَرَ المَاءُ، فَجَعَلَتْ تُحَوِّضُهُ وَتَقُولُ بِيَدِهَا هٰكَذَا، وَجَعَلَتْ تَغْرِفُ المَاءَ فِي سِقَائِهَا وَهُوَ يَفُورُ بَعْدَ مَا تَغْرِفُ، وفي رواية بِقَدَرِ مَا تَغْرِفُ. قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: قَالَ النَّبِيُّ ﷺ: «رَحِمَ اللهُ أُمَّ إِسْمَاعِيلَ لَوْ تَرَكَتْ زَمْزَمَ - أَوْ قَالَ: لَوْ لَمْ تَغْرِفْ مِنَ

కొని ఉండగల్గుతోంది. కాని పిల్లవాడు కూడా దప్పికతో విలవిల్లాడిపోసాగాడు. నేల మీద అటూఇటూ పొర్లసాగాడు. మాతృహృదయం పిల్లవాడి బాధను చూసి తట్టుకోలేకపోయింది. ఆమె నీళ్లు వెతకటం ప్రారంభించారు. ఆ సమయంలో సఫా కొండ తనకు అతి సమీపంలో ఉన్నట్లు కనిపించింది. ఆమె ఆ కొండపైకెక్కి నిలబడ్డారు. లోయ వైపు తిరిగి ఎక్కడైనా మనుషులు కానవస్తారేమోనని కలియ జూశారు. కాని ఎవరూ కనిపించక పోవటంతో సఫా కొండ నుంచి క్రిందికి దిగారు. నేలమీదికి దిగివచ్చిన తర్వాత చొక్కా కొన పైకెత్తి బాధకు గురైన మనిషి పరుగెత్తినట్లు పరుగెత్తారు. లోయను దాటి తిరిగి మర్వా కొండ పైకెక్కి నిలబడ్డారు. ఎవరైనా మనుషులు కనిపిస్తారేమోనని చుట్టూ కలియ జూశారు కాని ఎవరూ కాన రాలేదు.

ఆ కారణంగానే ప్రజలు (హాజిరాను అనుకరిస్తూ హజ్, ఉమ్రా సమయాల్లో) 'సయీ' చేస్తారు.

చివర్లో మర్వా కొండపైకి ఎక్కినప్పుడు ఆమెకు ఒక శబ్దం వినిపించింది. "ఏమిటి ఆ శబ్దం, మెదలకుండా ఉండు" అని అనుకున్నారు ఆమె మనసులో. (ఆ ప్రదేశంలో మనిషి

الْمَاءِ، لَكَانَتْ زَمْزَمُ عَيْناً مَعِيناً» قَالَ: فَشَرِبَتْ، وَأَرْضَعَتْ وَلَدَهَا، فَقَالَ لَهَا الْمَلَكُ: لَا تَخَافُوا الضَّيْعَةَ فَإِنَّ هٰهُنَا بَيْتاً لِلّٰهِ يَبْنِيهِ هٰذَا الْغُلَامُ وَأَبُوهُ، وَإِنَّ اللهَ لَا يُضَيِّعُ أَهْلَهُ، وَكَانَ الْبَيْتُ مُرْتَفِعاً مِنَ الأَرْضِ كَالرَّابِيَةِ تَأْتِيهِ السُّيُولُ، فَتَأْخُذُ عَنْ يَمِينِهِ وَعَنْ شِمَالِهِ، فَكَانَتْ كَذٰلِكَ حَتَّى مَرَّتْ بِهِمْ رُفْقَةٌ مِنْ جُرْهُمٍ، أَوْ أَهْلُ بَيْتٍ مِنْ جُرْهُمٍ مُقْبِلِينَ مِنْ طَرِيقِ كَدَاءَ، فَنَزَلُوا فِي أَسْفَلِ مَكَّةَ، فَرَأَوْا طَائِراً عَائِفاً فَقَالُوا: إِنَّ هٰذَا الطَّائِرَ لَيَدُورُ عَلَى مَاءٍ لَعَهْدُنَا بِهٰذَا الْوَادِي وَمَا فِيهِ مَاءٌ، فَأَرْسَلُوا جَرِيًّا أَوْ جَرِيَّيْنِ، فَإِذَا هُمْ بِالْمَاءِ. فَرَجَعُوا، فَأَخْبَرُوهُمْ، فَأَقْبَلُوا وَأُمُّ إِسْمَاعِيلَ عِنْدَ الْمَاءِ، فَقَالُوا: أَتَأْذَنِينَ لَنَا أَنْ نَنْزِلَ عِنْدَكِ؟ قَالَتْ: نَعَمْ، وَلٰكِنْ لَا حَقَّ لَكُمْ فِي الْمَاءِ، قَالُوا: نَعَمْ. قَالَ ابْنُ عَبَّاسٍ: قَالَ

మాట్లాడుతున్నట్లు శబ్దం వినపడటాన్ని ఆమె నమ్మలేకపోయారు). చెవులు రిక్కించి వింటే మళ్ళీ అవే మాటలు వినిపించాయి. అప్పుడామె, "నీ మాటలు నాకు వినిపించాయి. నీ దగ్గర మాకు పనికివచ్చే సామగ్రి ఏమైనా ఉంటే వెంటనే సహాయం కోసం ఇక్కడికి చేరుకో" అన్నారు. తర్వాత చూస్తే (నేడు)జమ్‌జమ్ (బావి) ఉన్నచోట ఒక దైవదూత కనిపించాడు. అతను తన కాలితో (లేక) తన రెక్కతో నీటి ఊట చిమ్మేదాకా నేలను త్రవ్వాడు. హాజిరా ఆ నీటికోసం హౌజ్ నిర్మించసాగారు. దోసలితో నీరు తీసుకొని తన దగ్గరున్న నీళ్ళతిత్తిలో పోసుకోసాగారు. ఆమె దోసిలితో ఎంత నీరైతే తీసుకుంటారో అంతే నీరు భూమిలో నుంచి ఉబికివచ్చేది. ఒక ఉల్లేఖనం ప్రకారం దోసిలి అంత నీరు భూమిలో నుంచి ఉబికివచ్చేది.

హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అల్లాహ్ ఇస్మాయీల్ తల్లిమీద దయచూపుగాక! ఆమె గనక జమ్‌జమ్ నీటిని అలాగే వదిలేసి ఉన్నట్లయితే (లేక) దోసిలితో నీళ్ళను సమీకరించి ఉండకపోతే జమ్‌జమ్ ఊటబావి భూలోకమంతటికీ నీరు అందించగలిగి ఉండేది.

النَّبِيُّ ﷺ: «فَأَلفَى ذلكَ أُمَّ إِسمَاعِيلَ، وَهِيَ تُحِبُّ الأُنسَ، فَنَزَلُوا، فَأَرْسَلوا إِلى أَهْلِيهِمْ فَنَزَلُوا مَعَهُم، حَتَّى إِذا كَانُوا بِهَا أَهْلَ أَبيَاتٍ، وَشَبَّ الغُلامُ وَتَعَلَّمَ العَرَبِيَّةَ مِنْهُمْ وَأَنفَسَهُم وَأَعجبَهُمْ حِينَ شَبَّ، فَلَمَّا أَدْرَكَ، زَوَّجُوهُ امرَأَةً منهُمْ، وَمَاتَتْ أُمُّ إِسْمَاعِيلَ، فَجَاءَ إِبرَاهِيمُ بَعْدَ ما تَزَوَّجَ إِسْمَاعِيلُ يُطالِعُ تَرِكَتَهُ فَلَمْ يَجِدْ إِسْمَاعِيلَ، فَسَأَلَ امْرَأَتَهُ عَنْهُ فَقَالَتْ: خَرَجَ يَبْتَغِي لَنَا ـ وفي رِوَايةٍ: يَصِيدُ لَنَا ـ ثُمَّ سَأَلَهَا عَنْ عَيْشِهِمْ وَهَيْئَتِهِمْ فَقَالَتْ: نَحْنُ بِشَرٍّ، نَحْنُ في ضِيقٍ وَشِدَّةٍ، وَشَكَتْ إِلَيْهِ، قَالَ: فَإِذا جَاءَ زَوْجُكِ، اقْرَئِي عَلَيْهِ السَّلامَ، وَقُولِي لَهُ يُغَيِّرْ عَتَبَةَ بَابِهِ، فَلَمَّا جَاءَ إِسمَاعِيلُ كَأَنَّهُ آنَسَ شَيْئاً فَقَالَ: هَلْ جَاءَكُمْ

ఉల్లేఖకులు తెలియజేస్తున్నారు: హాజిరా స్వయంగా ఆ నీరు త్రాగారు. తన పిల్లవాడికి కూడా త్రాగించారు. దైవదూత హాజిరాకు ధైర్యం చెబుతూ, "మీరు ప్రాణభయం పెట్టుకోకండి. ఎందుకంటే ఇక్కడ దైవగృహ స్థలం ఉంది. ఆ స్థలంలో ఈ పిల్లవాడు మరియు ఇతని తండ్రి ఇద్దరూ కలిసి దైవగృహాన్ని నిర్మిస్తారు. తన గృహానికి పర్యవేక్షకులుగా ఉండేవారిని అల్లాహ్ ఎన్నటికీ నాశనం చేయడు" అని అన్నాడు. ఆ కాలంలో దైవగృహం (చోటు) మట్టి దిబ్బలాగా ఎత్తుగా ఉండేది. అక్కడికి వరదలు వచ్చినా (ఆ ఎత్తయిన ప్రదేశాన్ని నష్టపరచ కుండా) కుడి ఎడమల నుంచి వెళ్ళి పోయేవి. చాలా కాలం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. చివరికి జుర్‌హుమ్ బృందం లేక జుర్‌హుమ్ తెగకు చెందిన ఒక వంశం వారు 'కదా' మార్గం గుండా వెళ్తూ మక్కా దిగువ ప్రాంతంలో మజిలీ చేయటానికి దిగారు. అక్కడ ఆకాశంలో ఒక పక్షి వారికి చుట్టూ తిరుగాడుతున్నట్లు కనిపించింది. దాన్ని చూసి వారు "బహుశా ఆ పక్షి నీళ్ళకోసమే తిరుగాడు తుంటుంది. మనం ఎంతో కాలం నుంచి ఈ లోయ గుండా వెళ్ళి వస్తున్నాం. కాని ఇక్కడ నీళ్లు ఉన్నట్లు మనకు తెలి యదే" అని అనుకొని

مِنْ أَحَدٍ؟ قَالَتْ: نَعَمْ، جَاءَنَا شَيْخٌ كَذَا وكَذَا، فَسَأَلَنَا عَنْكَ، فَأَخْبَرْتُهُ، فَسَأَلَنِي كَيْفَ عَيْشُنَا، فَأَخْبَرْتُهُ أَنَّا فِي جَهْدٍ وَشِدَّةٍ. قَالَ: فَهَلْ أَوْصَاكِ بِشَيْءٍ؟ قَالَتْ: نَعَمْ أَمَرَنِي أَنْ أَقْرَأَ عَلَيْكَ السَّلامَ وَيَقُولُ: غَيِّرْ عَتَبَةَ بَابِكَ. قَالَ: ذَاكَ أَبِي وَقَدْ أَمَرَنِي أَنْ أُفَارِقَكَ، الْحَقِي بِأَهْلِكِ. فَطَلَّقَهَا وَتَزَوَّجَ مِنْهُمْ أُخْرَى، فَلَبِثَ عَنْهُمْ إِبْرَاهِيمُ ما شاءَ اللهُ ثُمَّ أَتَاهُمْ بَعْدُ، فَلَمْ يَجِدْهُ، فَدَخَلَ عَلَى امْرَأَتِهِ، فَسَأَلَ عَنْهُ. قَالَتْ: خَرَجَ يَبْتَغِي لَنَا. قَالَ: كَيْفَ أَنْتُمْ؟ وَسَأَلَهَا عَنْ عَيْشِهِمْ وَهَيْئَتِهِم فقالَت: نَحْنُ بِخَيْرٍ وَسَعَةٍ وَأَثْنَتْ عَلَى اللهِ تَعَالَى، فَقَالَ: مَا طَعَامُكُمْ؟ قَالَت: اللَّحْمُ. قَالَ: فَمَا شَرَابُكُمْ؟ قَالَتِ: المَاءُ. قَالَ: اللَّهُمَّ! بَارِكْ لَهُمْ فِي اللَّحْمِ وَالمَاءِ، قَالَ النَّبِيُّ ﷺ: «وَلَمْ

ఆచూకీ తెలుసుకొని రమ్మని ఒకరినో లేక ఇద్దరినో పంపారు. వారు అక్కడికి వెళ్ళి నీళ్లు తాగారు. తిరిగొచ్చి తెగ వారికి వార్తనందజేశారు. వారంతా అక్కడికి వెళ్ళారు. అప్పుడు ఇస్మాయీల్ తల్లి నీళ్ళ దగ్గరే కూర్చొని ఉన్నారు. వారు ఆమెను, "మేము మీ దగ్గర మజిలీ చేయటానికి అనుమతించగలరా?" అని అడిగారు. అందుకామె, "సరేగాని నీళ్ళ యాజమాన్యంలో మీకు హక్కు ఉండబోదు" అన్నారు. అందుకు వారు "సరే" అన్నారు.

హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా చెప్పారు: ఈ విషయం ఇస్మాయీల్ తల్లి ఇష్టప్రకారమే జరిగింది. స్వయంగా ఆమె ఆప్యాయతానురాగాలను ఇష్టపడేవారు. వారు అక్కడ దిగారు. తమ ఇంటివారికి కబురు చేశారు. దాంతో వారు కూడా వచ్చి అక్కడే స్థిరపడ్డారు. ఆ విధంగా ఆ ప్రాంతంలో స్థిరపడిన ఇండ్లు అనేకమయ్యాయి. ఇటు ఇస్మాయీల్ (అలైహిస్సలామ్) కూడా యువకులయ్యారు. వారితో పాటు ఉంటూ అరబీ భాష కూడా నేర్చుకున్నారు. పెద్దయిన తర్వాత ఆయన వారిలో అందరికంటే ఎక్కువ నీటుగా, మనసైనవాడుగా ఉండేవారు. అప్పుడు వారు తమ తెగకు

يَكُنْ لَهُمْ يَوْمَئِذٍ حَبٌّ وَلَوْ كَانَ لَهُمْ دَعَا لَهُمْ فِيهِ» قَالَ: فَهُمَا لَا يَخْلُو عَلَيْهِمَا أَحَدٌ بِغَيْرِ مَكَّةَ إِلَّا لَمْ يُوافِقَاهُ. وفي روايةٍ فَجَاءَ فَقَالَ: أَيْنَ إِسْمَاعِيلُ؟ فَقَالَتِ امْرَأَتُهُ: ذَهَبَ يَصِيدُ، فَقَالَتِ امْرَأَتُهُ: أَلا تَنْزِلُ، فَتَطْعَمَ وَتَشْرَبَ؟ قَالَ: وَمَا طَعَامُكُمْ وَمَا شَرَابُكُمْ؟ قَالَتْ: طَعَامُنَا اللَّحْمُ، وَشَرَابُنَا المَاءُ. قَالَ: اللَّهُمَّ! بَارِكْ لَهُمْ فِي طَعَامِهِمْ وَشَرَابِهِمْ - قَالَ: فَقَالَ أَبُو القَاسِمِ ﷺ: «بَرَكَةُ دَعْوَةِ إِبْرَاهِيمَ ﷺ» قَالَ: فَإِذَا جَاءَ زَوْجُكِ، فَاقْرَئِي عَلَيْهِ السَّلَامَ وَمُرِيهِ يُثَبِّتْ عَتَبَةَ بَابِهِ، فَلَمَّا جَاءَ إِسْمَاعِيلُ، قَالَ: هَلْ أَتَاكُمْ مِنْ أَحَدٍ؟ قَالَتْ: نَعَمْ، أَتَانَا شَيْخٌ حَسَنُ الهَيْئَةِ، وَأَثْنَتْ عَلَيْهِ، فَسَأَلَنِي عَنْكَ فَأَخْبَرْتُهُ، فَسَأَلَنِي كَيْفَ عَيْشُنَا، فَأَخْبَرْتُهُ أَنَّا بِخَيْرٍ. قَالَ:

చెందిన ఒక స్త్రీని ఆయనకిచ్చి వివాహం చేశారు. ఇస్మాయీల్ తల్లి చని పోయింది. ఇస్మాయీల్ వివాహం తర్వాత ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్) తను విడిచిపెట్టిన వారిని (భార్యా బిడ్డల్ని) చూడటానికి వచ్చారు. ఆయన ఇస్మాయీల్‌ను కలవలేక పోయారు. ఇస్మాయీల్ ఎక్కడికి వెళ్ళాడని అతని భార్యను అడిగారు. ఆయన మా కోసం ఆహారం తీసుకురావటానికి, (ఒక ఉల్లేఖనం ప్రకారం) మా కోసం వేటకు వెళ్ళారని ఆమె చెప్పింది. తర్వాత ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ ఆమెను తమ సంసార జీవితం, బాగోగుల గురించి అడిగారు. అందుకామె, "మేము చాలా హీనస్థితిలో ఉన్నాం. చాలా ఇబ్బందుల్లో జీవితం గడుపుతున్నాం" అంటూ ఇస్మాయీల్ గురించి ఫిర్యాదు చేసింది. దానికి ఇబ్రాహీమ్ (సరే, అయితే) మీ ఆయన వచ్చిన తర్వాత ఆయనకు నా సలాం చెప్పు. మీ ఇంటి తలుపుల గుమ్మం మార్చమని కూడా చెప్పమ్మా' అని చెప్పి వెళ్ళిపోయారు.

ఇస్మాయీల్ ఇంటికి చేరుకున్నారు. తన ఇంటికి ఎవరో వచ్చి వెళ్ళినట్లు అనిపించింది ఆయనకు. మనింటికి ఎవరైనా వచ్చి వెళ్ళారా? అని భార్యను అడిగారు. అందుకామె, ఇలా చెప్పుకుంటూ పోయింది: "అవునండీ! ఒక

فَأَوْصَاكِ بِشَيْءٍ؟ قَالَتْ: نَعَمْ، يَقْرَأُ عَلَيْكَ السَّلَامَ، وَيَأْمُرُكَ أَنْ تُثَبِّتَ عَتَبَةَ بَابِكَ قَالَ: ذَاكَ أَبِي، وَأَنْتِ الْعَتَبَةُ أَمَرَنِي أَنْ أُمْسِكَكِ، ثُمَّ لَبِثَ عَنْهُمْ مَا شَاءَ اللهُ، ثُمَّ جَاءَ بَعْدَ ذٰلِكَ وَإِسْمَاعِيلُ يَبْرِي نَبْلًا لَهُ تَحْتَ دَوْحَةٍ قَرِيباً مِنْ زَمْزَمَ؛ فَلَمَّا رَآهُ، قَامَ إِلَيْهِ، فَصَنَعَ كَمَا يَصْنَعُ الْوَالِدُ بِالْوَلَدِ، وَالْوَلَدُ بِالْوَالِدِ قَالَ: يَا إِسْمَاعِيلُ! إِنَّ اللهَ أَمَرَنِي بِأَمْرٍ، قَالَ: فَاصْنَعْ مَا أَمَرَكَ رَبُّكَ. قَالَ: وَتُعِينُنِي؟ قَالَ: وَأُعِينُكَ، قَالَ: فَإِنَّ اللهَ أَمَرَنِي أَنْ أَبْنِيَ بَيْتاً هٰهُنَا، وَأَشَارَ إِلَى أَكَمَةٍ مُرْتَفِعَةٍ عَلَى مَا حَوْلَهَا. فَعِنْدَ ذٰلِكَ رَفَعَ الْقَوَاعِدَ مِنَ الْبَيْتِ، فَجَعَلَ إِسْمَاعِيلُ يَأْتِي بِالْحِجَارَةِ، وَإِبْرَاهِيمُ يَبْنِي حَتَّى إِذَا ارْتَفَعَ الْبِنَاءُ، جَاءَ بِهٰذَا

పెద్దాయన వచ్చాడు. ఆయన ఫలానా విధంగా ఉంటారు. ఆయ నొచ్చి మిమ్మల్ని గురించి అడిగితే (మీరు బయటికి వెళ్ళారని) చెప్పాను. తర్వాత ఆయన మన సంసారం ఎలా నడుస్తుం దని అడిగారు. దానికి నేను మనం చాలా హీనస్థితిలో ఉన్నామనీ, ఇబ్బం దులతో జీవితం గడుపుతున్నా మని చెప్పాను."

"మరి దానికి ఆయన ఏమని చెప్పి వెళ్ళారు?" అని అడిగారు ఇస్మాయీల్. "అవునండీ ఆయన మీకు సలాం చెప్పమని ఆదేశించారు. అంతేకాదు, మీకొక సందేశం ఇచ్చి వెళ్ళారు. మీ ఇంటి గుమ్మం మార్చాలట" అని చెప్పిందామె. అప్పుడు ఇస్మాయీల్ ఇలా తెలిపారు: "ఆ పెద్దాయన మా నాన్నగారే. ఆయన నన్ను నీ నుంచి వేరుపడమని ఆదేశించి వెళ్ళారు. ఇక నువ్వు మీ ఇంటికి వెళ్ళిపోవచ్చు." ఇస్మాయీల్ ఆమెకు విడాకులిచ్చేసి ఆ తెగకే చెందిన వేరొక స్త్రీని వివాహ మాడారు.

దేవుడు తలచినంతకాలం తర్వాత ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ మళ్ళీ వారి దగ్గరకు వచ్చారు. అప్పుడు కూడా ఇస్మాయీల్ ఇంట్లో లేరు. ఆయన భార్య దగ్గరకు వెళ్ళి ఆయన గురించి అడిగారు. ఆయన మా కోసం ఆహారం

الحَجَرِ فَوَضَعَهُ لَهُ فَقَامَ عَلَيْهِ، وَهُوَ يَبْنِي وَإِسْمَاعِيلُ يُنَاوِلُهُ الحِجَارَةَ وَهُما يَقُولانِ: رَبَّنَا تَقَبَّلْ مِنَّا إِنَّكَ أَنْتَ السَّمِيعُ الْعَلِيمُ. وفي روايةٍ: إِنَّ إِبْرَاهِيمَ خَرَجَ بِإِسْمَاعِيلَ وأُمِّ إسماعيلَ، مَعَهُمْ شَنَّةٌ فِيهَا مَاءٌ، فَجَعَلَتْ أُمُّ إِسْمَاعِيلَ تَشْرَبُ مِنَ الشَّنَّةِ، فَيَدِرُّ لَبَنُهَا عَلى صَبِيِّهَا حَتَّى قَدِمَ مَكَّةَ، فَوَضَعَهَا تَحْتَ دَوْحَةٍ، ثُمَّ رَجَعَ إِبْرَاهِيمُ إِلَى أَهْلِهِ، فاتَّبَعَتْهُ أُمُّ إِسْمَاعِيلَ حَتَّى لَمَّا بَلَغُوا كَدَاءَ، نَادَتْهُ مِنْ وَرَائِهِ: يَا إِبْرَاهِيمُ! إِلى مَنْ تَتْرُكُنَا؟ قَالَ: إِلى اللهِ، قَالَتْ: رَضِيتُ بِاللهِ، فَرَجَعَتْ، وَجَعَلَتْ تَشْرَبُ مِنَ الشَّنَّةِ، وَيَدِرُّ لَبَنُهَا عَلى صَبِيِّهَا حَتَّى لَمَّا فَنِيَ الماءُ قَالَتْ: لَوْ ذَهَبْتُ، فَنَظَرْتُ لَعَلِّي أُحِسُّ أَحَداً، قَالَ: فَذَهَبَتْ

తీసుకురావటానికి బయటికి వెళ్ళి ఉన్నారు అని చెప్పిందామె. ఇబ్రాహీమ్ ఆమెను "మీరు ఎలా ఉన్నారు?" అంటూ వారి సంసారం గురించి, వారి బాగోగుల గురించి అడిగారు. అందుకామె, "అల్లాహ్ దయవల్ల మేము బాగానే ఉన్నామండీ. ప్రభువు చలువతో మేము సుఖంగానే ఉన్నాం" అని చెప్పింది"మీరు ఏం తింటారు?" అని అడిగారు ఇబ్రాహీమ్. "మాంసం తింటాం" అని చెప్పిందామె. "ఏం తాగుతారు?" అని అడిగితే, 'నీళ్లు' అని చెప్పింది. "ఓ అల్లాహ్! వీళ్ళ కొరకు మాంసంలో, నీళ్ళలో వృద్ధిని ప్రసాదించు" అని ఇబ్రాహీమ్ ప్రార్థించారు.

దైవప్రవక్త (సల్లం) తెలియజేస్తున్నారు: ఆ కాలంలో వారి దగ్గర ధాన్యాలేవీ ఉండేవి కావు. ఒకవేళ ఉండి ఉంటే ఇబ్రాహీమ్ వాటిలో కూడా (శుభం ప్రాప్తించాలని) ప్రార్థించి ఉండేవారు. ఇబ్నె అబ్బాస్ (రజి) ఉవాచ: ఒక్క మక్కా నగరం తప్ప ఇతర ఏ ప్రాంతంలోనైనా ఎవడైనా కేవలం ఆ రెండు వస్తువులతోనే గడపదలిస్తే అవి అతనికి పడవు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఇబ్రాహీమ్ (రెండోసారి) వచ్చి, "ఇస్మాయీల్ ఏడి?" అని అడిగారు. ఇస్మాయీల్ భార్య, "ఆయన వేటకు

فَصَعِدَتِ الصَّفَا، فَنَظَرَتْ وَنَظَرَتْ هَلْ تُحِسُّ أَحَداً، فَلَمْ تُحِسَّ أَحَداً، فَلَمَّا بَلَغَتِ الْوَادِي، سَعَتْ، وَأَتَتِ الْمَرْوَةَ، وَفَعَلَتْ ذلكَ أَشْوَاطاً، ثُمَّ قَالَتْ: لَوْ ذَهَبْتُ فَنَظَرْتُ ما فَعَلَ الصَّبِيُّ، فَذَهَبَتْ وَنَظَرَتْ، فَإِذا هُوَ عَلَى حَالِهِ كَأَنَّهُ يَنْشَغُ لِلمَوْتِ، فَلَمْ تُقِرَّهَا نَفْسُهَا. فَقَالَتْ: لَوْ ذَهَبْتُ، فَنَظَرْتُ لَعَلِّي أُحِسُّ أَحَداً، فَذَهَبَتْ فَصَعِدَتِ الصَّفَا، فَنَظَرَتْ وَنَظَرَتْ، فَلَمْ تُحِسَّ أَحَداً حَتَّى أَتَمَّتْ سَبْعاً، ثُمَّ قَالَتْ: لَوْ ذَهَبْتُ، فَنَظَرْتُ مَا فَعَلَ، فَإِذَا هِيَ بِصَوْتٍ، فَقَالَتْ: أَغِثْ إِنْ كان عِنْدَكَ خَيْرٌ، فَإِذَا جِبْرِيلُ ﷺ فَقَالَ بِعَقِبِهِ هٰكَذَا، وَغَمَزَ بِعَقِبِهِ عَلَى الأَرْضِ، فَانْبَثَقَ المَاءُ فَدَهِشَتْ أُمُّ إِسْمَاعِيلَ، فَجَعَلَتْ تَحْفِنُ - وذَكَرَ الحَدِيثَ بِطُولِهِ. رواه

వెళ్ళారు. మీరు అలాగే నిలబడ్డారేం? కూర్చొండి. ఏమైనా తిని వెళ్దురుగాని" అని అన్నది. ఇబ్రాహీమ్ ఆమెను "మీరు ఏం తింటున్నారు? ఏం తాగుతున్నారు?" అని అడిగారు. "మాకిక్కడ తినడానికి మాంసం, త్రాగడానికి నీళ్లు దొరుకుతాయండీ" అని చెప్పిందామె. అప్పుడాయన "ఓ అల్లాహ్! వీళ్ళ అన్న పానీయాల్లో శుభాన్ని ప్రసాదించు" అని ప్రార్థించారు.

ఉల్లేఖకులు ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం అబుల్ ఖాసిమ్ (సల్లం) ఇలా తెలియజేశారు: (మక్కాలో ఈ రెండు వస్తువులు విస్తృతంగా లభించటానికి కారణం) ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ దీవెనలే. ఇబ్రాహీమ్ ఆమెకు, "మీ ఆయనొస్తే ఆయనకు నా సలాం తెలియజేయి. ఆయనింటి ఈ గుమ్మాన్ని అలాగే ఉంచమని చెప్పు" అని హితోపదేశం చేసి వెళ్ళారు. ఇస్మాయీల్ వచ్చి, "మనింటికి ఎవరైనా వచ్చారా?" అని అడిగారు. అందుకామె ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్‌ను పొగుడుతూ ఇలా చెప్పింది: అవునండి, రూపవంతుడైన ఒక పెద్దాయన వచ్చారు. ఆయన నన్ను మీ గురించి అడిగితే (మీరు వేటకు వెళ్ళారని) చెప్పాను. ఆయన మన జీవితం ఎలా నడుస్తుందని అడిగారు. అందుకు నేను మనం చాలా మంచి

البخاري بهذه الروايات كلها. «الدَّوْحَةُ»: الشَّجَرَةُ الْكَبِيرَةُ، قولهُ: «فَفَى» أَيْ: وَلَّى وَ«الجَرِيُّ»: الرسول. وَ«ألفى» معناه: وَجَدَ. قَوْلُهُ: «يَنْشغُ» أَيْ: يَشْهقُ.

స్థితిలో ఉన్నామని చెప్పాను. "మరి ఆయన (చివర్లో) ఏమైనా ఉపదేశం చేసి వెళ్ళారా?" అని అడిగారు ఇస్మాయీల్. దానికి ఆయన భార్య, "అవునండీ! ఆయన మీకు సలాం చెప్పారు. అంతేకాదు మీ ఇంటి గుమ్మం మార్చవద్దని కూడా చెప్పి వెళ్ళారు" అని చెప్పింది. అప్పుడు ఇస్మాయీల్ ఇలా తెలియజేశారు: "ఆయన మా నాన్నగారు. గుమ్మం అంటే నువ్వు. నిన్ను నా దగ్గరే ఉంచుకోవాలని ఆయన నాకు హితోపదేశం చేసి వెళ్ళారు."

తర్వాత అల్లాహ్ తలచినంత కాలానికి ఇబ్రాహీమ్ మళ్ళీ (మక్కాకు) వచ్చారు. అప్పుడు ఇస్మాయీల్ జమ్‌జమ్ సమీపంలో ఒక చెట్టు క్రింద బాణం సరిచేసుకుంటున్నారు. ఇస్మాయీల్ ఆయన్ని చూడగానే లేచినిలబడ్డారు. ఆయన ముందుకు వెళ్ళారు. తర్వాత, ఒక తండ్రి తన సంతానం పట్ల చూపే వాత్సల్యం, సంతానం తండ్రి పట్ల కనబరచే గౌరవం- అక్కడ అవే జరిగాయి. తర్వాత ఇబ్రాహీమ్ తన కుమారునితో, "ఇస్మాయీల్! అల్లాహ్ నన్ను ఒక పని చేయమని ఆదేశించాడు" అని అన్నారు. దానికి ఇస్మాయీల్, "మీ ప్రభువు మీకు ఆదేశించిన పనిని మీరు తప్పకుండా చేయండి" అని అన్నారు. "నువ్వు నాకు సహాయం

చేస్తావా?" అని ఇబ్రాహీమ్ అడిగారు. "నేను మీకు తప్పకుండా సహాయం చేస్తాను" అన్నారు ఇస్మాయీల్. అప్పుడు ఇబ్రాహీమ్ ఎత్తుగా ఉన్న ఒక ప్రదేశాన్ని చూపిస్తూ, "అల్లాహ్ నన్ను ఇక్కడ ఒక ఇల్లు నిర్మించమని ఆదేశించాడు" అన్నారు. అప్పుడే ఆ ప్రత్యేక గృహం యొక్క గోడల నిర్మాణం మొదలయ్యింది. ఇస్మాయీల్ రాళ్ళు ఎత్తుకొని తీసుకువచ్చే వారు. ఇబ్రాహీమ్ వాటితో గోడలు నిర్మించేవారు. గోడలు ఇంకా ఎత్తుగా నిర్మించవలసి వచ్చినప్పుడు (మఖామె ఇబ్రాహీమ్) రాయి తీసుకువచ్చి పెట్టారు. ఇబ్రాహీమ్ దాని మీద నించొని గోడలు నిర్మించసాగారు. ఇస్మాయీల్ ఆయనకు రాళ్లు అందజేసేవారు. ఆ సమయంలో వారిద్దరి నోళ్ళలోనూ ఇదే ప్రార్థన నానుతూ ఉంది: "ఓ మా ప్రభూ! మా ఈ కృషిని ఆమోదించు. నిశ్చయంగా నీవు అన్నీ వినేవాడవు. సర్వం తెలిసినవాడవు."

వేరొక ఉల్లేఖనంలో (ఈ సంఘటన లోని మొదటి భాగం) ఈ విధంగా ఉంది: ఇబ్రాహీమ్ ఇస్మాయీల్‌ను, ఆయన తల్లిని వెంట తీసుకొని బయలుదేరారు. వారి దగ్గర ఒక నీళ్ళ తిత్తి ఉంది. ఇస్మాయీల్ తల్లి ఆ నీళ్లు త్రాగగానే ఆమె పాలిండ్లలో బాగా పాలు నిండేవి. ఆ విధంగా వారు

మక్కా చేరుకున్నారు. ఇబ్రాహీమ్ వారిని ఒక పెద్ద చెట్టు క్రింద కూర్చోబెట్టి ఇంటికి తిరిగి వెళ్ళసాగారు. ఇస్మాయీల్ తల్లి కూడా ఆయన వెంట నడిచిరాసాగింది. 'కదా' ప్రాంతానికి చేరుకున్న తర్వాత హాజిరా ఆయన్ని పిలిచి, "ఇబ్రాహీమ్! మమ్మల్ని ఎవరికి అప్పగించి వెళ్తున్నారు మీరు?" అని అడిగారు. "అల్లాహ్‌కు"- ముక్తసరిగా సమాధానమిచ్చారు ఇబ్రాహీమ్. ఆ మాట వినగానే ఇస్మాయీల్ తల్లి, "మీరు నన్ను అల్లాహ్‌కు అప్పగించటం నాకిష్టమే" అని చెప్పి తిరిగి వెళ్ళిపోయింది. నీళ్లతిత్తిలోని నీళ్లు త్రాగుతూ గడపసాగింది. దాంతో పిల్లవాడి కోసం ఆమె పాలిండ్లలో పాలు తయారయ్యేవి. చివరికి ఆ నీరంతా అయిపోయింది. అప్పుడామె (మనసులో) "(అటు ఇటూ) వెళ్ళి ఎవరైనా మనుషులు కనిపిస్తారేమో చూస్తాను" అని అనుకుంది. అలా అనుకొని ఆమె సఫా కొండపైకెక్కి బాగా పరికించి చూసింది. కాని ఎవరూ కనిపించలేదు. (తర్వాత క్రిందికి దిగి) మళ్ళీ పరుగెత్తుకుంటూ వెళ్ళి మర్వా కొండపైకెక్కింది. ఈ విధంగా (రెండు కొండల మధ్య) అనేకసార్లు తిరిగింది. తర్వాత (మనసులో) "వెళ్ళి పిల్లవాడు ఎలా ఉన్నాడో చూసి వస్తాను" అని అనుకొని పిల్లవాడి దగ్గరికి వెళ్ళి చూస్తే

పిల్లవాడు అలాగే జీవితపు చివరి శ్వాసలు తీసుకుంటున్నాడు. అది చూసి ఆమె మనసు మరింత కకావికలమైంది. ఇంకోసారి వెళ్ళి చూస్తే ఎవరైనా కనిపిస్తారేమో అని అనుకుంది. తిరిగివెళ్ళి సఫా కొండపైకెక్కి బాగా కలియ జూసింది. కాని ఎవరూ కానరాలేదు. ఆ విధంగా పూర్తిగా ఏడుసార్లు (సఫా - మర్వా కొండల మధ్య) తిరిగింది. తర్వాత పిల్లవాడు ఎలా ఉన్నాడో చూసి వద్దామని వెళ్ళింది. అక్కడికి వెళ్ళగానే ఆమెకు ఎవో మాటలు వినిపించాయి. అందుకామె, "నీలో మంచితనం ఉంటే మాకు సహాయపడు" అని అన్నారు. అంతలోనే అక్కడ జిబ్రయీల్ అలైహిస్సలామ్ ప్రత్యక్ష మయ్యారు. ఆయన తన కాలు నేలమీద కొట్టారు. దాంతో నేల నుంచి నీటి ఊట చిమ్మింది. అది చూసి ఇస్మాయీల్ తల్లి ఆశ్చర్యపోయింది. దోసిళ్లతో నీళ్లు సమీకరించుకొని నీళ్లతిత్తిలో పోసుకోసాగింది. (తర్వాత ఉల్లేఖకుడు హదీసు మొత్తం వివరంగా చెప్పారు. ఈ ఉల్లేఖనాలన్నీ కూడా ఇమామ్ బుఖారీ వివరించారు.)

'దౌహ' అంటే పెద్ద చెట్టు అని అర్థం. 'ఖఫియ' అంటే వెనక్కి తిరిగి వెళ్ళటం. 'జరీ' అంటే రాయబారి. 'అల్‌ఫా' అంటే పొందటం. 'యన్‌షగు' అంటే శ్వాస

కొట్టుమిట్టాడటం. జీవితపు అంతిమ దశలో జరిగినట్టు, (అయితే కొందరు దీనిని సొమ్మసిల్లిపోవటమని కూడా అనువదించారు.)

(సహీహ్ బుఖారీలోని దైవప్రవక్తల ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) ఈ హదీసులో సఫా-మర్వా కొండల మధ్య పరుగెత్తటానికి గల చారిత్రక నేపథ్యం వివరించబడింది. అల్లాహ్ హాజిరా గారి జ్ఞాపకార్థం హజ్, ఉమ్రాల్లో ఈ 'సయీ' (పరుగెత్తటా)న్ని ప్రధానాంశంగా నిర్ణయించాడు. ఆ విషయమే ఈ హదీసులో వివరించబడింది. ఆమె కేవలం దైవప్రసన్నత కోసం తన భర్త ఆజ్ఞ మేరకు తన పసిపిల్లవాడితోపాటు తృణకాష్ట జలరహితమైన ప్రదేశంలో ఉండటానికి సిద్ధమయింది. దానికి అల్లాహ్ ఆమెకు గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించాడు. ఆమె కోసం జమ్‌జమ్ ఊటను ఉబికించాడు. ఆ సమయంలో ఆ నీరే ఆమెకు జీవజలంగా పనికొచ్చింది. ఆ నీటి ద్వారా నేటికీ విశ్వజనావళి ప్రయోజనం పొందుతున్నది. అంతేకాదు, సఫా-మర్వాల మధ్య ప్రాణభయంతో పరుగెత్తిన ఆమె పరుగును అల్లాహ్ హజ్, ఉమ్రా యాత్రల్లో ఒక ప్రధానాంశంగా నిర్ణయించాడు. ప్రళయం వరకూ ఈ పరంపర కొనసాగుతూనే ఉంటుంది.

2) కాబా గృహం ఇబ్రాహీమ్, ఇస్మాయీల్‌ల చేత నిర్మించబడింది.

3) సర్వకాల సర్వావస్థల్లో అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఉండటం చాలా మంచి విషయం. దీనికి విరుద్ధమైన ఆచరణ అత్యంత గర్హనీయం.

١٨٧٠ ـ وَعَنْ سَعِيدِ بْنِ زَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «الْكَمْأَةُ مِنَ الْمَنِّ، وَمَاؤُهَا شِفَاءٌ لِلْعَيْنِ» متفقٌ عليه.

1870. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి) తెలిపారు: పుట్టగొడుగులు మన్ను కోవకు చెందినవి. దాని రసం కళ్ళకు చికిత్సగా ఉపయోగపడుతుంది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని వైద్య ప్రకరణం - సహీహ్ ముస్లింలోని పానీయాల ప్రకరణం)

١٩ ـ كِتَابُ الإِسْتِغْفَارِ

19. ఇస్తిగ్‌ఫార్ ప్రకరణం

371 వ అధ్యాయం

٣٧١ ـ بَابُ الإِسْتِغْفَارِ

మన్నింపు వేడుకోలు

قَالَ اللهُ تَعَالَى: ﴿ وَٱسْتَغْفِرْ لِذَنۢبِكَ وَلِلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ ﴾ [محمد: ١٩]. وَقَالَ تَعَالَى: ﴿ وَٱسْتَغْفِرِ ٱللَّهَ إِنَّ ٱللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا ﴾ [النساء: ١٠٦]. وَقَالَ تَعَالَى: ﴿ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَٱسْتَغْفِرْهُ إِنَّهُۥ كَانَ تَوَّابًۢا ﴾ [النصر: ٣]. وَقَالَ تَعَالَى: ﴿ لِلَّذِينَ ٱتَّقَوْا۟ عِندَ رَبِّهِمْ جَنَّٰتٌ تَجْرِى ﴾ إِلَى قَوْلِهِ عَزَّ وجلَّ: ﴿ وَٱلْمُسْتَغْفِرِينَ بِٱلْأَسْحَارِ ﴾ [آل عمران: ١٥ـ١٧]. وقال تَعَالى: ﴿ وَمَن يَعْمَلْ سُوٓءًا أَوْ يَظْلِمْ نَفْسَهُۥ ثُمَّ يَسْتَغْفِرِ ٱللَّهَ يَجِدِ ٱللَّهَ غَفُورًا رَّحِيمًا ﴾ [النساء: ١١٠]. وقالَ تَعَالَى: ﴿ وَمَا كَانَ ٱللَّهُ لِيُعَذِّبَهُمْ وَأَنتَ

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"ప్రవక్తా! నీ పొరపాట్లకు 'క్షమాభిక్ష పెట్టుము' అని వేడుకో, విశ్వాసులైన స్త్రీ పురుషుల పొరపాట్లకు కూడా." *(ముహమ్మద్:19)*

"క్షమాభిక్ష కొరకు అల్లాహ్‌ను ప్రార్థించు. ఆయన ఎక్కువగా క్షమించేవాడు, అధికంగా కరుణించేవాడూను." *(నిసా:106)*

"(ప్రవక్తా!) నీవు నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పవిత్ర నామాన్ని స్మరించు. ఇంకా ఆయన మన్నింపు వేడుకో. నిస్సందేహంగా ఆయన పశ్చాత్తాపాన్ని ఎంతగానో అంగీకరించేవాడు." *(నస్ర్ : 3)*

"భయభక్తులు కలవారికొరకు వారి ప్రభువు వద్ద ఉద్యానవనాలు ఉన్నాయి.... క్షమించు అని వారు రాత్రి చివరి గడియలలో అల్లాహ్‌ను వేడుకుంటారు. (వరకు)"
(ఆలి ఇమ్రాన్: 15-17)

"చెడ్డపని చేసినవాడు లేదా తన ఆత్మకు అన్యాయం చేసుకున్నవాడు తరువాత క్షమాభిక్ష పెట్టు అని అల్లాహ్‌ను ప్రార్థిస్తే అతడు అల్లాహ్‌ను క్షమించేవాడుగా కరుణామయుడుగా తెలుసుకుంటాడు." *(నిసా : 110)*

فِيهِمْ وَمَا كَانَ اللَّهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُونَ﴾ [الأنفال: ٣٣]. وقال تعالى: ﴿ وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنفُسَهُمْ ذَكَرُوا اللَّهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ وَمَن يَغْفِرُ الذُّنُوبَ إِلَّا اللَّهُ وَلَمْ يُصِرُّوا عَلَى مَا فَعَلُوا وَهُمْ يَعْلَمُونَ﴾ [آل عمران: ١٣٥] والآيات في الباب كثيرة مَعْلُومة.

"నీవు వారిమధ్య ఉన్నప్పుడు, అల్లాహ్ వారిపై ఆపదను అవతరింపజేయడు. ప్రజలు క్షమాభిక్ష కొరకు ప్రార్థిస్తూ ఉంటే, వారిని శిక్షించటం అనేది అల్లాహ్ సంప్రదాయం కాదు." *(అన్‌ఫాల్: 33)*

".....ఎప్పుడైనా ఏదైనా అశ్లీలకార్యం వారివల్ల జరిగిపోతే లేదా ఏదైనా పాపం చేసి, వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నట్లయితే, వెంటనే వారికి అల్లాహ్ జ్ఞాపకం వస్తాడు. అప్పుడు వారు ఆయనను 'మా తప్పులు క్షమించు' అని వేడుకుంటారు- ఎందుకంటే అల్లాహ్ తప్ప పాపాలను క్షమించగలిగే వాడెవడున్నాడని? వారు తాము చేసిన తప్పులను గురించి బుద్ధిపూర్వకంగా మొండివాదం చెయ్యరు."
(ఆలి ఇమ్రాన్:135)

ఈ అధ్యాయానికి సంబంధించిన సుప్రసిద్ధ హదీసులు చాలా ఉన్నాయి.

١٨٧١ ـ وَعَنِ الأَغَرِّ الْمُزَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّهُ لَيُغَانُ عَلى قَلْبي، وَإِنِّي لأَسْتَغْفِرُ اللهَ في الْيَوْمِ مِائَةَ مَرَّةٍ» رَوَاهُ مُسْلِم.

1871. హజ్రత్ అగర్ర్ ముజనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (కొన్నికొన్ని సార్లు) నా హృదయం మీద కూడా ఒక తెర లాంటిది కమ్ముకుంటూ ఉంటుంది. అయితే నేను రోజుకి వందసార్లు అల్లాహ్‌ను క్షమాభిక్ష కోసం వేడుకుంటూ ఉంటాను. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని జిక్ర్, దుఆల ప్రకరణం)

ముఖ్యాంశాలు

'గైన్' మరియు 'గైమ్' రెండూ ఒకే అర్థం కలిగిన పదాలు. మేఘాలు కమ్ముకోవటమని వాటికి అర్థం. పై హదీసుకు భావం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) అనునిత్యం అల్లాహ్ ధ్యానంలో

నిమగ్నులై ఉండేవారు. కాని అప్పుడప్పుడూ పనుల ఒత్తిడి వల్ల లేక మానవ సహజమైన బలహీనతల కారణంగా ఆయన మనసుమీద కూడా ఏమరుపాటు తెర కమ్ముకునేది. ఈ స్థితి చాలా కొద్ది సమయం, కొన్ని క్షణాలు మాత్రమే ఉన్నప్పటికీ దైవప్రవక్త(సల్లం) ఎంతో గొప్పస్థానంలో ఉన్నందున ఆ చిన్నపాటి అజాగ్రత్తే తనకు పెద్ద పొరపాటుగా అనిపించేది. అందువల్ల ఆయన దైవాన్ని క్షమాపణలు వేడుకునేవారు. ఈ హదీసులో ఆయనకు పెద్ద గుణపాఠం ఉంది. మనం లెక్కలేనన్ని తప్పులు, పాపాలు చేస్తుంటాం. అయినా కూడా మనం ఎన్నడూ అల్లాహ్ వైపు మరలి క్షమాభిక్ష కోసం ఆయన్ని వేడుకోము. మరోవైపు మన ప్రవక్త (సల్లం) క్షమించబడినవారు, అత్యంత పునీతులు. అయినా కూడా ఆయన ఎన్నోసార్లు దైవ సన్నిధిలో క్షమాభిక్ష కోసం వేడుకునేవారు. (సల్లల్లాహు అలైహి వసల్లం!)

١٨٧٢ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «واللهِ! إِنِّي لأَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْهِ فِي الْيَوْمِ أَكْثَرَ مِنْ سَبْعِينَ مَرَّةً» رَوَاهُ البخاري.

1872. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: దైవం సాక్షి! నేను రోజుకు డెబ్భై కంటే ఎక్కువసార్లు అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటాను. ఆయన సన్నిధిలో పశ్చాత్తాప పడతాను. (బుఖారీ)

(సహీహ్ బుఖారీ: కితాబుద్దావాత్)

١٨٧٣ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَوْ لَمْ تُذْنِبُوا، لَذَهَبَ اللهُ تَعَالى بِكُمْ، وَلَجَاءَ بِقَوْمٍ يُذْنِبُونَ فَيَسْتَغْفِرُونَ اللهَ تَعَالَى فَيَغْفِرُ لَهُمْ» رواه مسلم.

1873. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎవరి చేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను: మీరు పాపాలు చేయకపోతే అల్లాహ్ మిమ్మల్ని తుదముట్టించి మరో సృష్టిని ఉనికిలోకి తీసుకువచ్చి ఉండేవాడు. వారు పాపాలు చేసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకునేవారై ఉంటారు. అల్లాహ్ వారిని క్షమిస్తాడు. (ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని తౌబా ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసుకు భావం అల్లాహ్ పాపప్రవృత్తిని ఇష్టపడతాడని కాదు, పైగా ఇందులో మన్నింపు ప్రార్థనల యొక్క ప్రాముఖ్యత బోధించబడింది. మనిషి అన్నాక అతని వల్ల తప్పులు ఎలాగూ జరుగుతాయి. తప్పుచేయని మానవుడు ఈ లోకంలో ఎవడూలేడు. కాని తప్పు చేసిన తర్వాత ఆ తప్పుని సమర్థించుకోకుండా పశ్చాత్తాపభావంతో అల్లాహ్‌ను క్షమాభిక్షకై వేడుకునేవారిని, ఆయన సన్నిధిలో విలపించేవారిని అల్లాహ్ అమితంగా ఇష్టపడతాడు.

١٨٧٤ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كُنَّا نَعُدُّ لِرَسُولِ اللهِ ﷺ في المَجْلِسِ الْوَاحِدِ مائَةَ مَرَّةٍ: «رَبِّ اغْفِرْ لي، وَتُبْ عَلَيَّ إِنَّكَ أنتَ التَّوَّابُ الرَّحِيمُ» رواه أبو داود، والترمذي وقال: حديث صحيح.

1874. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒకే ఒక సదనంలో వందసార్లు దైవాన్ని (ఈ విధంగా) క్షమాభిక్ష వేడుకోవటాన్ని మేము లెక్కపెట్టేవాళ్ళము: "అల్లాహ్! నన్ను క్షమించు. నన్ను మన్నించు. నిశ్చయంగా నీవు అమితంగా మన్నించే వాడవు. అత్యంత దయామయుడవు." (అబూదావూద్, తిర్మిజీ, ఇమామ్ తిర్మిజీ ఈ హదీసును 'సహీహ్'గా పేర్కొన్నారు.)

(సునన్ అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం - సునన్ తిర్మిజీలోని దుఆల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

దుఆ చేసేటప్పుడు ప్రార్థించే విషయానికి అనుగుణంగా దేవుని గుణగణాలను ప్రస్తుతించటం మంచిదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

١٨٧٥ - وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ لَزِمَ الاسْتِغْفَارَ، جَعَلَ اللهُ لَهُ مِنْ كُلِّ ضِيقٍ مَخْرَجاً، وَمِنْ كُلِّ هَمٍّ فَرَجاً، وَرَزَقَهُ مِنْ حَيْثُ لا يَحْتَسِبُ» رَوَاهُ أبو داود.

1875. హజ్రత్ ఇబ్నె అబ్బాస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఎవడైతే క్షమాభిక్ష వేడుకోవటాన్ని నిత్యకృత్యంగా చేసుకుంటాడో అల్లాహ్ అతన్ని అన్ని రకాల ఇరకాటాల నుంచి బయటపడే మార్గాలను సృష్టిస్తాడు. అన్ని రకాల దుఃఖాల

నుంచి విముక్తిని ప్రసాదిస్తాడు. అతను ఊహించని చోటు నుంచి అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు.

(అబూదావూద్)

(సుననె అబూదావూద్‌లోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆధారాల రీత్యా పై హదీసు బలహీనమైనది. వివరాల కోసం చూడండి: అల్ అహాదీ సుజ్జయీఫా, రెండో సంపుటి: 142వ పుట. 705వ హదీసు.

١٨٧٦ ـ وَعَنِ ابْنِ مَسْعودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ قَالَ: أَسْتَغْفِرُ اللهَ الَّذِي لَا إِلٰهَ إِلَّا هُوَ الحَيَّ الْقَيُّومَ وَأَتُوبُ إِلَيْهِ، غُفِرَتْ ذُنُوبُهُ وَإِنْ كَانَ قَدْ فَرَّ مِنَ الزَّحْفِ» رواه أبو داود والترمذي والحَاكِمُ، وَقَالَ: حَدِيثٌ صحيحٌ عَلَى شَرْطِ البُخَارِيِّ وَمُسْلِمٍ.

1876. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఇలా ప్రబోధించారు: "నేను అల్లాహ్‌ను క్షమాభిక్ష పెట్టమని ప్రార్థిస్తున్నాను. ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేనేలేడు. ఆయన సజీవుడు, పర్యవేక్షకుడు. నేను ఆయన వైపే మరలుతున్నాను" అని ఎవడైతే అంటాడో అతని పాపాలన్నీ క్షమించబడతాయి. అతను జిహాద్ నుండి వెన్ను తిప్పి పారిపోయిన పాపానికి పాల్పడివున్నా సరే. (అబూదావూద్, తిర్మిజీ, హాకిమ్‌లు ఈ హదీసును వెలికితీశారు. ఈ హదీసు బుఖారీ-ముస్లింల నియమాలననుసరించి హాకిమ్ పేర్కొన్నారు.)

(సుననె అబూదావూద్‌లోని నమాజ్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని నమాజ్ అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

బుఖారీ-ముస్లింల నియమాలననుసరించి దృఢమైనదంటే ఆ హదీసును బుఖారీ-ముస్లింలలోని ఉల్లేఖకులు ఉటంకించి ఉండాలి. అంతేకాదు ఒక హదీసును ఉల్లేఖించినప్పుడు

బుఖారీ-ముస్లిం గ్రంథకర్తలు ఏ నియమాల నైతే దృష్టిలో పెట్టుకుంటారో ఆ హదీసు కూడా ఆ నియమాలకు అనుగుణంగా ఉల్లేఖించబడి ఉండాలి.

١٨٧٧ - وَعَن شَدَّادِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «سَيِّدُ الاسْتِغْفَارِ أَنْ يَقُولَ الْعَبْدُ: اللَّهُمَّ أَنْتَ رَبِّي، لَا إِلَهَ إِلَّا أَنْتَ خَلَقْتَنِي وَأَنَا عَبْدُكَ، وَأَنَا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ أَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ، أَبوءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ، وَأَبُوءُ بِذَنْبِي؛ فَاغْفِرْ لِي، فَإِنَّهُ لا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ. مَنْ قَالَها مِنَ النَّهَارِ مُوقِناً بِهَا، فَمَاتَ مِنْ يَوْمِهِ قَبْلَ أَنْ يُمْسِيَ، فهو مِنْ أَهْلِ الجَنَّةِ، وَمَنْ قَالَهَا مِنَ اللَّيْلِ وَهُوَ مُوقِنٌ بها فَمَاتَ قَبْلَ أَنْ يُصْبِحَ، فَهُوَ مِنْ أَهْلِ الجَنَّةِ» رواه البخاري.

«أَبُوءُ» بباءٍ مَضْمومَةٍ ثُمَّ واوٍ وهمزَةٍ ممدودةٍ، وَمَعْنَاهُ: أُقِرُّ وَأَعْتَرِفُ.

1877. హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఇలా వేడుకోవటం సయ్యిదుల్ ఇస్తిగ్ఫార్: "ఓ అల్లాహ్! నీవు నా ప్రభువువి. నీవు తప్ప ఆరాధ్య దేవుడు మరొకడు లేడు. నీవు నన్ను పుట్టించావు. నేను నీ దాసుణ్ణి. నీతో చేసిన ప్రమాణాన్ని, వాగ్దానాన్ని నా శక్తి మేరకు నెరవేర్చటానికి కృషి చేస్తున్నాను. నేను చేసుకున్న చెడు పనుల కీడు నుండి నీ శరణు కోరుతున్నాను. నీవు నాకు చేసిన ఉపకారాలను ఒప్పుకుంటున్నాను. నా పాపాలను అంగీకరిస్తున్నాను. నన్ను క్షమించు. నీవు తప్ప క్షమించేవాడు ఎవడూ లేడు."

ఎవడైనా పగటిపూట మనస్ఫూర్తిగా దీనిని పఠించి సాయంత్రానికల్లా అతను చనిపోతే అతను స్వర్గానికి వెళ్తాడు. మరెవడైనా రాత్రిపూట మనస్ఫూర్తిగా దీనిని పఠించి ఉదయం కాకముందే మరణిస్తే అతను స్వర్గానికి వెళ్తాడు. (బుఖారీ)

(సహీహ్ బుఖారీలోని హియజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో మన్నింపు వేడుకునే ముందు పాటించవలసిన కొన్ని నియమాలు వివరించబడ్డాయి. ఉదా: అల్లాహ్ అస్తిత్వం మీద, ఆయన గుణగణాల మీద పూర్తి విశ్వాసం,

నమ్మకం ఉండాలి. అల్లాహ్ చేసిన మేళ్ళను గుర్తుకు తెచ్చుకోవాలి. తాము చేసిన పాపాలను ఒప్పుకోవాలి. దైవసన్నిధిలో వినమ్రత, అణకువ భావాలను ప్రదర్శించాలి. పైన పేర్కొనబడిన దుఆలో ఈ విషయాలన్నీ ఉన్నాయి కాబట్టి దాన్ని 'సయ్యిదుల్ ఇస్తిగ్ఫార్ (మన్నింపు ప్రార్థనల నాయకుడు)' అన్నారు.

١٨٧٨ ـ وَعَنْ ثَوْبَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إِذَا انْصَرَفَ مِنْ صَلَاتِهِ، اسْتَغْفَرَ اللهَ ثَلَاثاً وَقَالَ: «اللَّهُمَّ أَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ؛ تَبَارَكْتَ يا ذَا الجَلَالِ والإِكْرَامِ» قِيلَ لِلأَوْزَاعِيِّ ـ وهُوَ أَحَدُ رُوَاتِهِ ـ: كَيْفَ الاسْتِغْفَارُ؟ قَالَ: يَقُولُ: أَسْتَغْفِرُ اللهَ، أَسْتَغْفِرُ اللهَ. رواه مسلم.

1878. హజ్రత్ సౌబాన్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) (సలాం తిప్పి) నమాజ్ ముగించగానే మూడుసార్లు క్షమాపణకై అల్లాహ్‌ను వేడుకునేవారు. తర్వాత ఈ విధంగా ప్రార్థించేవారు: "ఓ అల్లాహ్! నీవు శాంతమూర్తివి. శాంతి నీ తరపు నుంచే లభిస్తుంది. ఔన్నత్యం, గొప్పదనాలు కలవాడా! నీవు గొప్ప శుభాలు కలవాడివి."

ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన అవ్‌జాయీ గారిని "దైవప్రవక్త (సల్లం) మన్నింపు ప్రార్థన ఎలా చేసేవారు?" అని అడగటం జరిగింది. అందు కాయన ఇలా చెప్పారు: దైవప్రవక్త (సల్లం) అస్తగ్‌ఫిరుల్లాహ్, అస్తగ్ ఫిరుల్లాహ్, అస్తగ్‌ఫిరుల్లాహ్ అని ప్రార్థించే వారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

١٨٧٩ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ يُكْثِرُ أَنْ يَقُولَ قَبْلَ مَوْتِهِ: «سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ أَسْتَغْفِرُ اللهَ، وَأَتُوبُ إِلَيْهِ» متفقٌ عليه.

1879. హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) తన మరణానికి ముందు ఈ పలుకులు అత్యధికంగా పలుకుతూ ఉండేవారు: "ఓ అల్లాహ్! నేను నీ పవిత్రతను కొనియాడుతున్నాను. నీ స్తోత్రంతో పాటు,

నేను నీ క్షమాపణలకై వేడుకుంటు న్నాను. నీ సన్నిధిలో పశ్చాత్తాప పడు తున్నాను." (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వ్యాఖ్యానాల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని నమాజు ప్రకరణం)

ముఖ్యాంశాలు

నిజం చెప్పాలంటే అనునిత్యం క్షమాపణల కోసం దైవాన్ని వేడుకుంటూ ఉండాలి. అయితే జీవితపు చివరి దశలో దీని ప్రాముఖ్యత మరింత పెరిగిపోతుంది. దీన్ని ఆచరిస్తే దైవప్రవక్త (సల్లం) గారి సున్నత్‌ను కూడా ఆచరించినట్లవుతుంది.

١٨٨٠ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «قَالَ اللهُ تَعَالَى: يَا ابْنَ آدَمَ! إِنَّكَ مَا دَعَوْتَنِي وَرَجَوْتَنِي غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ مِنْكَ وَلَا أُبَالِي، يَا ابْنَ آدَمَ! لَوْ بَلَغَتْ ذُنُوبُكَ عَنَانَ السَّماءِ، ثُمَّ اسْتَغْفَرْتَنِي، غَفَرْتُ لَكَ وَلا أُبَالِي، يَا ابْنَ آدَمَ! إِنَّكَ لَوْ أَتَيْتَنِي بِقُرَابِ الأَرْضِ خَطَايَا، ثُمَّ لَقِيتَنِي لا تُشْرِكُ بِي شَيْئاً، لأَتَيْتُكَ بِقُرابِها مَغْفِرَةً» رواه الترمذي وَقَالَ: حَدِيثٌ حَسَنٌ. «عَنَانَ السَّمَاءِ» بِفَتْحِ العَيْنِ: قِيل: هُوَ السَّحَابُ، وَقِيلَ: هُوَ مَا عَنَّ لَكَ مِنْها، أَيْ: ظَهَرَ، وَ«قُرَابُ الأَرْضِ» بِضَمِّ القَافِ، وَرُوِيَ بِكَسْرِهَا، والضَّمُّ أَشْهَرُ، وهُوَ مَا يُقَارِبُ مَلأَها.

1880. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అనస్ (రజి) తెలిపారు: అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: ఓ ఆదం పుత్రుడా! నీవు నన్ను ప్రార్థిస్తూ ఉన్నంతకాలం, నా మీద ఆశతో ఉన్నంతకాలం నీవు ఎట్టి పరిస్థితుల్లో ఉన్నా నాకు ఫర్వా లేదు. నేను నిన్ను క్షమిస్తూ ఉంటాను. ఓ ఆదం పుత్రుడా! నీ పాపాలు ఆకాశాన్ని అంటుకుంటున్నా ఫర్వాలేదు. నువ్వు క్షమాభిక్షకై నన్ను వేడుకుంటే నేను నిన్ను క్షమిస్తాను. ఓ ఆదం పుత్రుడా! నువ్వు నాతోపాటు మరెవరినీ సాటిగా నిలబెట్టని స్థితిలో భూమి నిండా పాపాలు తీసుకొని నా దగ్గరికి వస్తే నేను కూడా భూమి నిండా క్షమాపణలు తీసుకొని వచ్చి నిన్ను కలుస్తాను. (తిర్మిజీ-హసన్)

(సునన్ తిర్మిజీలోని దుఆల అధ్యాయాలు)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో పాపాత్ములకు శుభవార్త ఉంది. కాని ఎలాంటి పాపాత్ములు? పాపం చేసి దాన్ని సమర్థించుకోని వారికి! నిజమైన మనస్సుతో పశ్చాత్తాపపడి అల్లాహ్‌ను క్షమించమని వేడుకునే వారికి!! పాపాలు ఎన్ని వున్నా నిరాశ చెందాల్సిన అవసరం లేదు. అల్లాహ్ కారుణ్యం ఎంతో విశాలమైనది. అయితే పాపం క్షమించబడటానికి ఒక నియమం ఉంది. ఆ పాపాన్ని అదే పనిగా చేస్తుండరాదు. దాన్ని సమర్థించుకోరాదు. ఒకవైపు మాటిమాటికి ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తూనే మరోవైపు తౌబా చేసుకుంటూ, పశ్చాత్తాపపడుతూ ఉండటంలో అర్థం లేదు. మనిషి తను చేస్తున్న పాపం వదలిపెట్టకుండా, మాటిమాటికీ దానికి పాల్పడుతూ దాని గురించి అల్లాహ్‌ను, "అల్లాహ్! నన్ను క్షమించు...." అని వేడుకోవటం ఆశ్చర్యకరమైన విషయం. పైగా దీన్ని పరిహాసమని చెప్పుకోవాలి. కనుక ఈ అధ్యాయంలో పేర్కొనబడుతున్న హదీసులను చూసి కేవలం నోటితో 'అస్తగ్‌ఫిరుల్లాహ్' చదువుకుంటే పాపాలన్నీ క్షమించబడతాయని తలపోయటం ఒట్టి అమాయకత్వం. ఎందుకంటే, "అస్తగ్‌ఫిరుల్లాహ్' అని నోటితో పఠించటం 'తౌబా' కాదు. అదొక విన్నపం, ప్రార్థన మాత్రమే. దాన్ని అల్లాహ్ తన శాసనానికి అనుగుణంగా అంగీకరించనూ వచ్చు. తిరస్కరించనూ వచ్చు. అసలు తౌబా అంటే మనిషి తను చేస్తున్న పాపాన్ని త్యజించాలి. తర్వాత దైవసన్నిధిలో దానిగురించి పశ్చాత్తాపపడాలి. భవిష్యత్తులో ఇంకెప్పుడూ ఆ పాపం చేయనని మనసులో గట్టిగా నిశ్చయించుకోవాలి. ఇలాంటి నిజమైన తౌబాను అల్లాహ్ తప్పకుండా అంగీకరిస్తాడు.

١٨٨١ - وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «يا مَعْشَرَ النِّسَاءِ! تَصَدَّقْنَ وَأَكْثِرْنَ مِنَ الاسْتِغْفَارِ؛ فَإِنِّي رَأَيْتُكُنَّ أَكْثَرَ أَهْلِ النَّارِ» قَالَتِ امْرَأَةٌ مِنْهُنَّ: مَا لَنَا أَكْثَرَ أَهْلِ النَّارِ؟ قَالَ: «تُكْثِرْنَ اللَّعْنَ، وَتَكْفُرْنَ العَشِيرَ مَا رَأَيْتُ مِنْ نَاقِصَاتِ عَقْلٍ وَدِينٍ أَغْلَبَ لِذِي لُبٍّ مِنْكُنَّ» قَالَتْ: مَا نُقْصَانُ

1881. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఓ మహిళల్లారా! మీరు దానధర్మాలు చేయండి. ఎక్కువగా మన్నింపు ప్రార్థనలు చేసుకుంటూ ఉండండి. ఎందుకంటే నరకవాసుల్లో మీరే ఎక్కువగా ఉండటం నేను చూశాను.

దానికి ఒక స్త్రీ సందేహపడుతూ, "నరకవాసుల్లో ఎక్కువగా మేమే ఎందుకుంటాం?" అని అడిగింది. అందుకు దైవప్రవక్త (సల్లం), "మీరు అతి ఎక్కువగా శాపనార్థాలు పెడుతూ

الْعَقْلِ والدِّينِ؟ قَالَ: «شَهَادَةُ امْرَأَتَيْنِ بِشَهَادَةِ رَجُلٍ، وَتَمْكُثُ الأَيَّامَ لا تُصَلِّي» رواه مسلم.

ఉంటారు. మీ భర్తల పట్ల కృతఘ్నతా వైఖరికి పాల్పడుతుంటారు. మేధ పరంగా, ధర్మపరంగా లోపం గలవారై నప్పటికీ తెలివిగలవారి మీద మీ స్త్రీల కంటే ఎక్కువగా ఆధిపత్యం సాధించే వారిని నేనెవర్నీ చూడలేదు'' అని అన్నారు. ''మేధపరంగా, ధర్మపరంగా ఏమిటి మాలో ఉన్నలోపం'' అని (మళ్ళీ) అడిగిందా మహిళ. అందుకు దైవప్రవక్త (సల్లం) ఇలా బదులిచ్చారు: మేధపరమైన లోపం ఏమిటంటే ఇద్దరు స్త్రీల సాక్ష్యం, ఒక పురుషుని సాక్ష్యానికి సమానం (ఇది మేధపరమైన లోపానికి తార్కాణం). తర్వాత (బహిష్టు, పురిటి రక్త స్రావం జరిగే) కాలంలో స్త్రీ నమాజు చేయలేదు. (అలాగే రమజాన్‌లో ఉపవాసం ఉండలేదు. ఇది ఆమె ధర్మ పరమైన వెలితికి తార్కాణం).

(ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని హియజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో స్త్రీ జాతిలోని ఒక సహజలోపాన్ని, మేధాపరమైన న్యూనతను గురించి వివరించటం జరిగింది. అంటే స్త్రీ పురుషుని కంటే తక్కువ మేధాశక్తిని కలిగివుంటుందన్న మాట. ఈ న్యూనత దృష్ట్యానే షరీఅతు స్త్రీ సాక్ష్యాన్ని పురుషుని సాక్ష్యంలో సగభాగంగా నిర్ధారించింది. అలాగే శారీరకంగా కూడా స్త్రీ పురుషుని కంటే బలహీనమైనది, సున్నితమైనది. ఆమెలోని సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకొని ఇస్లామీయ షరీఅతు ఆమె మీద ధన సంపాదనా బాధ్యతలు లేకుండా చేసింది. ఎందుకంటే దానికోసం ఇంటి నుంచి బయటికివెళ్ళి కృషి చేయ వలసి ఉంటుంది. అది ఆమె శారీరక సున్నితత్వానికి, ఇతర షరీఅత్ లక్ష్యాలకు విరుద్ధం.

ఇస్లామీయ ప్రబోధనల గురించి బొత్తిగా తెలియని నేటి ఆధునిక విద్యావంతులైన మహిళలు ఈ రెండు వాస్తవాలనూ అంగీకరించటానికి సిద్ధంగా లేరు. నిజానికి ఆ రెండు వాస్తవాలను ఎవరూ త్రోసిపుచ్చలేరు. స్త్రీ పురుషుల సమానత్వానికి పట్టుగొమ్మగా భావించబడుతున్న పాశ్చాత్య దేశాల్లో వంద సంవత్సరాల పోరాటం తర్వాత కూడా ఇప్పటికీ స్త్రీ, పురుషుల యొక్క స్థాయికి చేరుకోలేకపోయింది. నేడు కూడా అక్కడ అతిముఖ్యమైన పదవుల మీద పురుషులే తిష్టవేసి ఉన్నారు. వారి ముఖ్య జాతీయ, అంతర్జాతీయ విధానాలన్నీ పురుషుల ద్వారానే రూపొందించ బడతాయి. ముఖ్య వ్యవహారాలన్నిటిలో పురుషులకు మాత్రమే ప్రమేయం ఉంటుంది. దీని ద్వారా తెలిసేదేమిటంటే స్త్రీలు అంగీకరించినా అంగీకరించకపోయినా వారు మేధాపరంగా, శారీరకంగా పురుషులకు సమానం కాలేరన్న మాట మాత్రం నిజం.

372వ అధ్యాయం

٣٧٢ ـ بَابُ مَا أَعَدَّ اللهُ تَعَالَى لِلْمُؤْمِنِينَ فِي الْجَنَّةِ

అల్లాహ్ విశ్వాసుల కొరకు స్వర్గంలో తయారుచేసి ఉంచినవాటి గురించి....

قَالَ اللهُ تَعَالَى: ﴿إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَعُيُونٍ ۝ ادْخُلُوهَا بِسَلَامٍ آمِنِينَ ۝ وَنَزَعْنَا مَا فِي صُدُورِهِم مِّنْ غِلٍّ إِخْوَانًا عَلَىٰ سُرُرٍ مُّتَقَابِلِينَ ۝ لَا يَمَسُّهُمْ فِيهَا نَصَبٌ وَمَا هُم مِّنْهَا بِمُخْرَجِينَ﴾ [الحجر: ٤٥ ـ ٤٨].

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

భయభక్తులు కలవారు తోటలలో చెలమల మధ్య ఉంటారు. వారితో ఇలా అనబడుతుంది: "ప్రవేశించండి వాటిలోకి, శాంతితోనూ, నిర్భయంగానూ." వారి హృదయాలలో ఇంకా మిగిలివున్న మాలిన్యాన్ని, కాపట్యాన్నీ మేము తొలగిస్తాము. వారు పరస్పరం సోదరులై ఎదురెదురుగా పీఠాలపై కూర్చుంటారు. అక్కడ వారు ఎట్టి శ్రమకూ గురికారు. అక్కడి నుంచి వారు బహిష్కరింపనూ బడరు." *(హిజ్ర్: 45-48)*

وَقَالَ تَعَالَى: ﴿يَا عِبَادِ لَا خَوْفٌ عَلَيْكُمُ الْيَوْمَ وَلَا أَنتُمْ تَحْزَنُونَ ۝ الَّذِينَ آمَنُوا بِآيَاتِنَا وَكَانُوا مُسْلِمِينَ ۝ ادْخُلُوا الْجَنَّةَ أَنتُمْ وَأَزْوَاجُكُمْ تُحْبَرُونَ ۝ يُطَافُ عَلَيْهِم بِصِحَافٍ مِّن ذَهَبٍ وَأَكْوَابٍ وَفِيهَا مَا تَشْتَهِيهِ الْأَنفُسُ وَتَلَذُّ الْأَعْيُنُ وَأَنتُمْ فِيهَا خَالِدُونَ ۝ وَتِلْكَ الْجَنَّةُ الَّتِي أُورِثْتُمُوهَا بِمَا كُنتُمْ تَعْمَلُونَ ۝ لَكُمْ فِيهَا فَاكِهَةٌ كَثِيرَةٌ مِّنْهَا تَأْكُلُونَ﴾ [الزخرف: ٦٨ ـ ٧٣].

"నా దాసులారా! ఈనాడు మీకు ఏ భయమూ లేదు, మీకు ఏ దుఃఖమూ కలుగదు. మీరూ, మీ భార్యలూ స్వర్గంలో ప్రవేశించండి, మిమ్మల్ని ఆనందింపజేయటం జరుగుతుంది." వారి మధ్య బంగారు పళ్ళాలూ, గిన్నెలూ త్రిప్పబడతాయి. మనస్సు ఇష్టపడే, కళ్ళకు ఇంపుగా ఉండే ప్రతి వస్తువూ అక్కడ ఉంటుంది. వారితో ఇలా అనబడుతుంది: "ఇక మీరు ఇక్కడ శాశ్వతంగా ఉంటారు. మీరు ప్రపంచంలో చేసిన కర్మల కారణంగా మీరు ఈ స్వర్గానికి వారసులయ్యారు. మీకు ఇక్కడ పండ్లూ

وَقَالَ تَعَالَى: ﴿إِنَّ ٱلْمُتَّقِينَ فِي مَقَامٍ أَمِينٍ ﴿٥١﴾ فِي جَنَّٰتٍ وَعُيُونٍ ﴿٥٢﴾ يَلْبَسُونَ مِن سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَقَٰبِلِينَ ﴿٥٣﴾ كَذَٰلِكَ وَزَوَّجْنَٰهُم بِحُورٍ عِينٍ ﴿٥٤﴾ يَدْعُونَ فِيهَا بِكُلِّ فَٰكِهَةٍ ءَامِنِينَ ﴿٥٥﴾ لَا يَذُوقُونَ فِيهَا ٱلْمَوْتَ إِلَّا ٱلْمَوْتَةَ ٱلْأُولَىٰ ۖ وَوَقَىٰهُمْ عَذَابَ ٱلْجَحِيمِ ﴿٥٦﴾ فَضْلًا مِّن رَّبِّكَ ۚ ذَٰلِكَ هُوَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ﴾ [الدخان: ٥١-٥٧].

ఫలాలూ పుష్కలంగా లభిస్తాయి. వాటిని మీరు తింటారు." *(జుఖ్‌రుఫ్: 68-73)*

"దైవభీతి గలవారు శాంతిభద్రతలు గల ప్రదేశంలో ఉంటారు: ఉద్యాన వనాలలో సెలయేళ్లలో, సన్నని పట్టువస్త్రాలూ, జరీ పట్టు వస్త్రాలూ ధరించి, ఒకరికొకరు ఎదురుగా కూర్చుండి ఉంటారు. ఇలా ఉంటుంది వారి దర్పం. పసిమిరంగు మేనులూ, అందమైన విశాలమైన కళ్ళూ గల స్త్రీలను వారికి ఇచ్చి వివాహం చేస్తాము. అక్కడ వారు రుచికరమైన అన్నిరకాల పదార్థాలనూ నిస్సంకోచంగా అడుగుతారు. అక్కడవారు మరణాన్ని ఎన్నటికీ రుచి చూడరు. ప్రపంచంలో వచ్చిన మరణమే మరణం. అల్లాహ్ తన కృపతో వారిని నరకశిక్ష నుండి కాపాడుతాడు. ఇదే గొప్ప సాఫల్యం." *(దుఖాన్: 51-57)*

وَقَالَ تَعَالَى: ﴿إِنَّ ٱلْأَبْرَارَ لَفِي نَعِيمٍ ﴿٢٢﴾ عَلَى ٱلْأَرَآئِكِ يَنظُرُونَ ﴿٢٣﴾ تَعْرِفُ فِي وُجُوهِهِمْ نَضْرَةَ ٱلنَّعِيمِ ﴿٢٤﴾ يُسْقَوْنَ مِن رَّحِيقٍ مَّخْتُومٍ ﴿٢٥﴾ خِتَٰمُهُۥ مِسْكٌ ۚ وَفِي ذَٰلِكَ فَلْيَتَنَافَسِ ٱلْمُتَنَٰفِسُونَ ﴿٢٦﴾ وَمِزَاجُهُۥ مِن تَسْنِيمٍ ﴿٢٧﴾ عَيْنًا يَشْرَبُ بِهَا ٱلْمُقَرَّبُونَ﴾ [المطففين: ٢٢- ٢٨]. والآياتُ فِي البَابِ كَثِيرَةٌ مَعْلُومَةٌ.

"నిస్సందేహంగా సజ్జనులు సుఖ సంతోషాలలో తేలియాడుతూ ఉంటారు. ఉన్నత పీఠాలపై కూర్చుండి (స్వర్గదృశ్యాలను) తిలకిస్తూ ఉంటారు. వారి ముఖాలలో నీకు సుఖసంతోషాల కళాకాంతులు కనిపిస్తాయి. ముద్రవేయ బడిన, సుమధుర మధువు వారికి ఇవ్వబడు తుంది. దానిపై కస్తూరి ముద్ర వేయబడి ఉంటుంది. ఇతరుల్ని మించిపోవాలని కోరుకునేవారు దీన్ని పొందే విషయంలో మించిపోవటానికి కృషి చేయాలి. ఆ మధువులో తస్నీమ్ కలిసి ఉంటుంది. ఇదొక సెలయేరు, దీని జలముతోపాటు దైవసాన్నిధ్యం పొందిన వారు మధువు సేవిస్తారు."

(ముతఫ్ఫిఫీన్ : 22-28)

ఈ అధ్యాయంలో సుప్రసిద్ధమైన ఇలాంటి సూక్తులు ఇంకా ఎన్నో ఉన్నాయి.

١٨٨٢ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «يَأْكُلُ أَهْلُ الجَنَّةِ فِيهَا، وَيَشْرَبُونَ، وَلا يَتَغَوَّطُونَ، وَلا يَمْتَخِطُونَ، وَلا يَبُولُونَ؛ وَلَكِنْ طَعَامُهُمْ ذَلِكَ جُشَاءٌ كَرَشْحِ المِسْكِ، يُلْهَمُونَ التَّسبِيحَ وَالتَّكْبِيرَ، كَمَا يُلْهَمُونَ النَّفَسَ». رواه مسلم.

1882. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గ వాసులు స్వర్గంలో తింటారు, త్రాగుతారు, కాని వారికి కాలకృతాలు తీర్చుకోవాల్సిన అవసరం ఉండదు. వారి ముక్కులో మలినాలు ఉండవు. వారికి మూత్ర విసర్జన చేసే అవసరం ఉండదు. వారు తిన్న తర్వాత వారికి ఒక త్రేన్పు వస్తుంది (ఆ త్రేన్పుతో తిన్నది మొత్తం అరిగి పోతుంది). కస్తూరి చెమటలాగా (అంటే త్రేన్పు కూడా సుగంధభరితంగా ఉంటుంది లేక వారి చెమట కస్తూరి వాసనలాగా సుగంధ భరితంగా ఉంటుంది). మనిషి దేహంలో శ్వాస ప్రక్రియ సృజించ బడినట్లు వారిలో తస్బీహ్, తక్బీర్ (ధ్యానం) సృజించబడుతుంది. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో భోజనం చేసిన తర్వాత ఒళ్లు బద్ధకమైపోతుంది. దానిమూలంగా పుల్లటి త్రేన్పులు వస్తాయి. కాని స్వర్గంలో అలా కాదు. అక్కడ ఆహారం తీసుకున్న తర్వాత వచ్చే త్రేన్పులు కస్తూరి సువాసన లాగా ఆహ్లాదభరితంగా ఉంటాయి. ఒక్క త్రేన్పుతోనే తిన్నదంతా అరిగిపోతుంది. మలమూత్ర విసర్జన అవసరం కూడా ఉండదు. అదే విధంగా శరీరంలో శ్వాస ఆడినట్లు వారి నోళ్ల నుంచి దైవస్తోత్రం వెలువడుతూ ఉంటుంది. శ్వాస తీసుకొని వదులుతూ ఉండే పనిలో మనిషికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. అసలు శ్వాస పీల్చుకోవాలని ప్రత్యేకంగా సంకల్పించుకోవాల్సిన అవసరం కూడా ఉండదు. స్వర్గవాసుల నోటి నుంచి దైవస్తోత్రం అంత సహజంగా వెలువడుతుంది. స్వర్గవాసులు తీసుకునే ఆహారం ఎంతో తేలికగా ఉంటుంది. దానిమూలంగా అసహ్యకరమైన మలమూత్ర విసర్జనలు ఉండవు. ఆ ఆహారం జీర్ణమయిన తర్వాత సుగంధభరితమైన త్రేన్పులు వస్తాయి. శరీరం నుంచి కస్తూరి లాంటి చెమట వస్తుంది.

١٨٨٣ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «قَالَ اللهُ تَعَالَى: أَعْدَدْتُ لِعِبَادِيَ الصَّالِحِينَ مَا لَا عَيْنٌ رَأَتْ، وَلَا أُذُنٌ سَمِعَتْ وَلَا خَطَرَ عَلَى قَلْبِ بَشَرٍ، وَاقْرَؤُوا إِنْ شِئْتُمْ: ﴿ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴾ [السجدة: ١٧]» متفقٌ عَلَيْهِ.

1883. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ ఇలా అంటున్నాడు: నేను సజ్జనులైన నా దాసుల కొరకు ఎలాంటి వస్తువును తయారుచేసి ఉంచానంటే, దాన్ని చూసిన కళ్ళు లేవు. దాని గురించి విన్న చెవులులేవు. కనీసం దాన్ని ఊహించిన మానవ హృదయం కూడా లేదు. కావాలంటే దివ్యఖుర్ఆన్‌లోని ఈ సూక్తి చదవండి: "వారి కర్మలకు ప్రతి ఫలంగా కళ్ళకు చలువ కలిగించే ఎటు వంటి సామగ్రి వారి కొరకు దాచిపెట్ట బడిందో ఆ సామగ్రిని గురించి ఏ ప్రాణికీ తెలియదు." (సజ్దహ్:17)

(బుఖారీ, ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని స్వర్గసుఖాల ప్రకరణం)

١٨٨٤ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَوَّلُ زُمْرَةٍ يَدْخُلُونَ الْجَنَّةَ عَلَى صُورَةِ الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ، ثُمَّ الَّذِينَ يَلُونَهُمْ عَلَى أَشَدِّ كَوْكَبٍ دُرِّيٍّ فِي السَّمَاءِ إِضَاءَةً: لَا يَبُولُونَ، وَلَا يَتَغَوَّطُونَ، وَلَا يَتْفُلُونَ، وَلَا يَمْتَخِطُونَ، أَمْشَاطُهُمُ الذَّهَبُ، وَرَشْحُهُمُ الْمِسْكُ، وَمَجَامِرُهُمُ الأُلُوَّةُ ـ عُودُ الطِّيبِ ـ أَزْوَاجُهُمُ الْحُورُ الْعِينُ،

1884. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గం లోకి ప్రవేశించే మొట్టమొదటి సమూహంలోని ప్రజల ముఖాలు పున్నమి రాత్రి చంద్రునిలా ప్రకాశిస్తూ ఉంటాయి. వారి తర్వాత స్వర్గంలో ప్రవేశించేవారి ముఖాలు ఆకాశంలోని అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రాల మాదిరిగా ప్రకాశిస్తూ ఉంటాయి. స్వర్గ వాసులు మలమూత్ర విసర్జన చేయరు. వారు ఉమ్మరు, ముక్కు

عَلَى خَلْقِ رَجُلٍ وَاحِدٍ عَلَى صُورَةِ أَبِيهِمْ آدَمَ سِتُّونَ ذِرَاعاً فِي السَّمَاءِ» متفقٌ عليه. وَفِي رِوَايَةٍ لِلْبُخَارِيِّ وَمُسْلِمٍ: «آنِيَتُهُمْ فِيهَا الذَّهَبُ، وَرَشْحُهُم المِسْكُ، وَلِكُلِّ وَاحِدٍ مِنْهُمْ زَوْجَتَانِ يُرَى مُخُّ سُوقِهِما مِنْ وَرَاءِ اللَّحْمِ مِنَ الْحُسْنِ، لَا اخْتِلَافَ بَيْنَهُمْ، وَلَا تَبَاغُضَ: قُلُوبُهُمْ قَلْبُ وَاحِدٍ، يُسَبِّحُونَ اللهَ بُكْرَةً وَعَشِيًّا». قَوْلُهُ: «عَلَى خَلْقِ رَجُلٍ وَاحِدٍ» رواهُ بَعْضُهُمْ بِفَتْحِ الخَاءِ وَإِسْكَانِ اللَّامِ، وَبَعْضُهُمْ بِضَمِّهِما، وَكِلَاهُمَا صَحِيحٌ.

కూడా చీదరు. వారి దువ్వెనలు బంగారంతో చేసినవై ఉంటాయి. వారి చెమట కస్తూరిలాగా సువాసనలు వెద జల్లుతూ ఉంటుంది. వారి ఉంగరాల్లో సుగంధ భరితమైన సాంబ్రాణి జ్వలిస్తూ ఉంటుంది. వారి భార్యలు విశాలమైన కన్నులు గల స్వర్గకన్యలై ఉంటారు. స్వర్గవాసులందరి రూపాలు వారి పితా మహుడైన ఆదం రూపంలా ఒకే విధంగా ఉంటాయి. వారు (ఆదం అలైహి లాగా) అరవై బారలు ఎత్తు ఉంటారు. (బుఖారీ-ముస్లిం)

బుఖారీ - ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: స్వర్గంలో వారు ఉపయోగించే పాత్రలు బంగారంతో తయారైనవై ఉంటాయి. వారి చెమట కస్తూరి (లాగా సువాసనలు) కలిగి వుంటుంది. వారిలో ప్రతి ఒక్కరికి ఇద్దరు భార్యలు ఉంటారు. (వారు ఎంత అందంగా ఉంటారంటే) విపరీత మైన అందం మూలంగా వారి పిక్కల మాంసంలో నుంచి లోపలి గుజ్జు కూడా కనపడుతూ ఉంటుంది. వారి మధ్య విభేదాలు గాని, క్రోధ విద్వేషాలు గాని ఉండవు. వారందరి మనసులూ ఒకే మనిషి మనసులా ఉంటాయి. ఉదయం సాయంత్రం వారు అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటారు.

"అలా ఖల్ఖి రజులిన్ వాహిదిన్" దీన్ని అలా ఖులుఖి రజులిన్ వాహిదిన్ అని

కూడా చదువవచ్చు. అంటే వారందరి నడవడిక ఒకే విధంగా ఉంటుంది అని భావం. వాక్యానికి పై రెండు భావాలూ సరైనవే.

(బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం)

ముఖ్యాంశాలు

1) స్వర్గవాసులందరూ రూపంలో ఒకేలాగుంటారు. ఒకడు పొట్టిగా మరొకడు పొడగరిగా, ఒకరు అందంగా ఉంటే మరొకడు వికారంగా ఈ విధంగా ఉండరు. హదీసులో వచ్చిన 'ఖులుఖ్' అన్న పదాన్ని వ్యాఖ్యానిస్తూ కొందరు పండితులు స్వర్గవాసులందరూ మంచి నడవడిక కలవారై ఉంటారనీ, నైతికంగా ఎంతో ఉన్నతస్థానంలో ఉంటారనీ, వారిలో అవినీతిపరుడు ఒక్కడు కూడా ఉండడని చెప్పారు.

2) ప్రతి స్వర్గవాసికి ఇద్దరు భార్యలుంటారు. అయితే ఆ ఇద్దరు భార్యలు స్వర్గకన్యలై ఉంటారా లేక ప్రపంచంలోని స్త్రీలై ఉంటారా? అన్నది ప్రశ్న. అన్నింటికంటే నిజమైన మాట ఏమిటంటే ఒక్క అమరవీరునికి తప్ప మిగతా స్వర్గవాసులందరికి స్వర్గకన్యలతో సహా కేవలం ఇద్దరు భార్యలు మాత్రమే ఉంటారు. ఎందుకంటే ప్రతి స్వర్గవాసికి 72 మంది స్వర్గకర్యలు లభిస్తారన్న హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనది. అయితే తిర్మిజీలోని ఒక ప్రామాణికమైన హదీసులో అమరవీరునికి మాత్రం 72 మంది స్వర్గకన్యలు లభిస్తారని చెప్పబడింది. (తిర్మిజీ గ్రంథం, జిహాద్ మహిమోన్నతుల అధ్యాయం). అయితే ఖుర్ఆన్‌లో "స్వర్గంలో వారికి వారు కోరినవన్నీ ఉంటాయి" అని చెప్పబడింది. కనుక ఇతర స్వర్గవాసులకు ఇద్దరు కంటే ఎక్కువమంది భార్యలు లభించటం కూడా అసంభవం ఏమీ కాదు.

3) 'హూర్' అనేది 'హౌరా' అన్న పదానికి బహువచనం. తెల్లనిది, ఎర్రనిది అని దాని అర్థం. ఈ పదం 'హైరాన్' అనే పదం నుంచి వచ్చిందని చెబుతారు. స్వర్గకన్యల అందాన్ని చూసిన చూపులు సంభ్రమాశ్చర్యంలో పడిపోతాయి. అందుకని వారిని 'హూర్' అని పిలుస్తారు. 'ఈన్' అనేది 'ఐనా' అన్న పదానికి బహువచనం. లేడికన్నుల్లాగా విశాలమైన నయనాలు కలదని భావం. ఒక హదీసులో స్వర్గకన్యల సౌందర్యం గురించి ఇలా వర్ణించబడింది: వారిలో ఏ స్త్రీ అయినా ప్రపంచంలోకి తొంగిచూస్తే భూమ్యాకాశాల మధ్యనున్న ప్రదేశమంతా వెలిగిపోతుంది. సుగంధపరిమాళాలు గుభాళిస్తాయి. ఆమె తల మీద కప్పుకునే వోణీ ప్రపంచంలోని సిరిసంపదలన్నింటి కంటే ఖరీదైనదై ఉంటుంది. (సహీహ్ బుఖారీ, జిహాద్ ప్రకరణం)

١٨٨٥ - وَعَنِ الْمُغِيرَةِ بْنِ شُعْبَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: «سَأَلَ مُوسَى ﷺ رَبَّهُ: مَا أَدْنَى أَهْلِ الْجَنَّةِ مَنْزِلَةً؟ قَالَ: هُوَ رَجُلٌ يَجِيءُ بَعْدَ مَا أُدْخِلَ

1885. హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మూసా (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ప్రభువును "స్వర్గవాసుల్లో అందరికంటే

أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ، فَيُقَالُ لَهُ: ادْخُلِ الْجَنَّةَ. فَيَقُولُ: أَيْ رَبِّ! كَيْفَ وَقَدْ نَزَلَ النَّاسُ مَنَازِلَهُمْ، وَأَخَذُوا أَخَذَاتِهِمْ؟ فَيُقَالُ لَهُ: أَتَرْضَى أَنْ يَكُونَ لَكَ مِثْلُ مُلْكِ مَلِكٍ مِنْ مُلُوكِ الدُّنْيَا؟ فَيَقُولُ: رَضِيتُ رَبِّ، فَيَقُولُ: لَكَ ذٰلِكَ وَمِثْلُهُ وَمِثْلُهُ وَمِثْلُهُ، فَيَقُولُ فِي الخامسة: رضيتُ ربِّ فَيَقُولُ: هٰذَا لَكَ وَعَشَرَةُ أَمْثَالِهِ، وَلَكَ مَا اشْتَهَتْ نَفْسُكَ، وَلَذَّتْ عَيْنُكَ. فَيَقُولُ: رَضِيتُ رَبِّ، قَالَ: رَبِّ فَأَعْلَاهُمْ مَنْزِلَةً؟ قَالَ: أُولٰئِكَ الَّذِينَ أَرَدْتُ؛ غَرَسْتُ كَرَامَتَهُمْ بِيَدِي، وَخَتَمْتُ عَلَيْهَا، فَلَمْ تَرَ عَيْنٌ، وَلَمْ تَسْمَعْ أُذُنٌ، وَلَمْ يَخْطُرْ عَلَى قَلْبِ بَشَرٍ» رواهُ مُسْلم.

తక్కువ స్థాయివాడు ఎలా ఉంటాడు?" అని అడిగారు. అందుకు అల్లాహ్ ఇలా బదులిచ్చాడు: "ఈ వ్యక్తి స్వర్గ వాసులందరూ స్వర్గంలోకి వెళ్ళిన తర్వాత వస్తాడు. అతనితో, "స్వర్గంలోకి వెళ్ళు" అని చెప్పటం జరుగుతుంది. అందుకతను, "ప్రభూ! ఇప్పుడు వెళ్ళి ఏం లాభం? ఇప్పటికే ప్రజలు తమ స్థానాల్లో నివాసముంటూ ఉంటారు. తమ భాగాలను ఆక్రమించుకొని ఉంటారు" అని అంటాడు. అప్పుడతన్ని "నీకు ప్రపంచ రాజుల్లోని ఒక రాజు యొక్క రాజ్యమంత రాజ్యం ఇక్కడ ఇవ్వబడితే అది నీకు ఇష్టమే కదా!" అని అడగటం జరుగుతుంది. అందుకతను, "ఇష్టమే ప్రభూ!" అని అంటాడు. దానికి అల్లాహ్ ఇలా అంటాడు: "నీకు ఆ రాజ్యం ఉంటుంది. ఇంకా అంత, ఇంకా అంత, ఇంకా అంత, ఇంకా అంత...." ఐదోసారి అతను, "ప్రభూ! నాకిష్టమే" అని అంటాడు. అల్లాహ్ అతనితో, "ఇదంతా నీ కోసమే. ఇంకా ఇలాంటి పదిరెట్లు అనుకో (ఇంతేకాదు) నీ మనసు కోరుకున్నది, నీకు ఆహ్లాదకరంగా కనిపించేవన్నీ (నీకోసం) ఉంటాయి" అని చెబుతాడు. అందుకతను, "ప్రభూ! నేను ప్రసన్నుణ్ణయ్యాను" అని అంటాడు.

ఇది విన్న తర్వాత మూసా ప్రవక్త, "స్వర్గవాసుల్లో అందరికంటే గొప్పస్థానంలో

ఉండే మనిషి ఎలా ఉంటాడు?" అని అడిగారు. అందుకు అల్లాహ్ "వీరే నా ఉద్దేశితులు. వీరి గౌరవవృక్షాన్ని నేను నా చేతులతో నాటాను. ఆ తర్వాత (వారు తప్ప మరెవరూ దాన్ని చూడ కూడదని) దాన్ని సీలు చేసేశాను. దాన్ని ఏ కళ్లూ చూడలేదు. ఏ చెవులూ దాని గురించి వినలేదు. ఏ మనిషి హృదయం లోనూ దాని ఊహ కూడా రాలేదు" అని చెప్పాడు. *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)

١٨٨٦ ـ وَعَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنِّي لأَعْلَمُ آخِرَ أَهْلِ النَّارِ خُرُوجاً مِنْهَا، وَآخِرَ أَهْلِ الْجَنَّةِ دُخُولاً الْجَنَّةَ، رَجُلٌ يَخْرُجُ مِنَ النَّارِ حَبْواً؛ فَيَقُولُ اللهُ عَزَّ وَجَلَّ لَهُ: اذْهَبْ فَادْخُلِ الْجَنَّةَ، فَيَأْتِيهَا، فَيُخَيَّلُ إِلَيْهِ أَنَّهَا مَلأَى، فَيَرْجِعُ، فَيَقُولُ: يَا رَبِّ! وَجَدْتُهَا ملأَى، فَيَقُولُ اللهُ عَزَّ وَجَلَّ لَهُ: اذْهَبْ فَادْخُلِ الْجَنَّةَ، فَيَأْتِيهَا، فَيُخَيَّلُ إِلَيْهِ أَنَّهَا مَلأَى، فَيَرْجِعُ. فَيَقُولُ: يَا رَبِّ! وَجَدْتُهَا مَلأَى، فَيَقُولُ اللهُ عَزَّ وَجَلَّ لَهُ: اذْهَبْ فَادْخُلِ الْجَنَّةَ. فَإِنَّ لَكَ مِثْلَ الدُّنْيَا وَعَشَرَةَ أَمْثَالِهَا، أَوْ: إِنَّ لَكَ مِثْلَ عَشَرَةِ أَمْثَالِ الدُّنْيَا، فَيَقُولُ: أَتَسْخَرُ بِي، أَوْ تَضْحَكُ بِي وَأَنْتَ المَلِكُ» قَالَ: فَلَقَدْ رَأَيْتُ رَسُولَ اللهِ ﷺ ضَحِكَ حَتَّى بَدَتْ نَوَاجِذُهُ فَكَانَ يَقُولُ: «ذٰلِكَ أَدْنَى أَهْلِ الْجَنَّةِ مَنْزِلَةً» مُتَّفَقٌ عَلَيْهِ.

1886. హజ్రత్ ఇబ్నె మస్'వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: నరకవాసుల్లో అందరికంటే చివర్లో నరకం నుంచి బయటపడే , స్వర్గంలోకి అందరికంటే చివర్లో ప్రవేశించేవాని గురించి నాకు బాగా తెలుసు. ఇతను పిరుదుల ఆధారంగా ఈడ్చుకుంటూ నరకం నుంచి బయటికి వస్తాడు. దేవుడు అతనితో, "వెళ్ళు, స్వర్గంలోకి వెళ్ళు" అని అంటాడు. అతను స్వర్గంలోకి వెళ్ళి చూస్తే అక్కడంతా నిండి ఉన్నట్లు అని పిస్తుంది అతనికి. దాంతో అతను వెనక్కి తిరిగొచ్చి, "ప్రభూ! అది పూర్తిగా నిండిపోయి ఉంది" అని అంటాడు. దానికి దేవుడు మళ్ళీ, "వెళ్ళు, స్వర్గంలోకి ప్రవేశించు" అని అంటాడు. అతను మళ్ళీ స్వర్గంలోకి వెళ్తాడు.

చూస్తే స్వర్గం పూర్తిగా నిండిపోయి (జనంతో) కిక్కిరిసి పోతున్నట్లు కనిపిస్తుంది. అతను వెనక్కి తిరిగొచ్చి స్వర్గం జనంతో నిండిపోయిందని చెబుతాడు. అప్పుడు అల్లాహ్ అతనితో, "వెళ్ళు, స్వర్గంలోకి ప్రవేశించు, నేను నీకు అక్కడ ప్రపంచమంత చోటు ఇచ్చాను. ప్రపంచమంతేమిటి, దానికి పదిరెట్లు ఎక్కువ విశాలమైన చోటే ఇచ్చాను" అని అంటాడు.

అందుకా వ్యక్తి, "ప్రభూ! తమరు (సర్వ లోకాల) చక్రవర్తి అయి ఉండి నాతో పరిహాసమాడుతున్నారా?" అని అంటాడు. (ఆ విషయం నమ్మశక్యం కానట్టుగా).

హదీసు ఉల్లేఖకులు ఇలా తెలియ జేస్తున్నారు: దైవప్రవక్త (సల్లం) ఈ విషయం చెబుతూ ఫక్కున నవ్వారు. అప్పుడు ఆయన దవడలు కూడా కనిపించాయి. తర్వాత, "ఆ వ్యక్తి స్వర్గ వాసుల్లో అందరికంటే తక్కువ అంతస్తు కలవాడని" చెప్పారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) సాధారణంగా చిరునవ్వులు చిందిస్తూ ఉండేవారు. కాని ఒక అధమ స్థాయి స్వర్గవాసికి దైవం తరపు నుంచి అపారమైన అనుగ్రహాలు లభించినప్పుడు అతను పడే ఆశ్చర్యాన్ని తలచుకొని ఆయన ఫక్కున నవ్వేశారు. స్వర్గవాసుల్లో అత్యంత అధమస్థాయి స్వర్గ వాసికే పదింతల ప్రపంచమంత చోటు లభించినప్పుడు అత్యున్నత స్థాయి స్వర్గవాసికి ఇంకెంత విశాలమైన చోటు, ఇంకెన్ని అద్భుతమైన అనుగ్రహాలు ప్రసాదించబడతాయో ఆలోచించండి.

١٨٨٧ ـ وَعَنْ أَبِي مُوسَى رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِنَّ لِلْمُؤْمِنِ فِي الْجَنَّةِ لَخَيْمَةً مِنْ لُؤْلُؤَةٍ وَاحِدَةٍ مُجَوَّفَةٍ طُولُهَا فِي السَّمَاءِ سِتُّونَ مِيلاً. لِلْمُؤْمِنِ فِيهَا أَهْلُونَ، يَطُوفُ عَلَيْهِمُ الْمُؤْمِنُ فَلاَ يَرَى بَعْضُهُمْ بَعْضاً». مُتَّفَقٌ عَلَيْهِ.
«الميلُ»: سِتَّةُ آلافِ ذِرَاع.

1887. హజ్రత్ అబూమూసా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గంలో విశ్వాసి కొరకు ఒక ముత్యకుటీరం ఉంటుంది. (ఆ కుటీరం మొత్తం ఒకే ఒక ముత్యంతో నిర్మించబడి ఉంటుంది). అది అరవైమైళ్ళు ఎత్తు ఉంటుంది. అందులో విశ్వాసి భార్యలు అనేక మంది ఉంటారు. విశ్వాసి వారివైపు తిరిగినప్పుడు వారిలో ఒకరు మరొకర్ని చూడలేరు. (బుఖారీ-ముస్లిం)

"మైలు' అంటే అరవై వేల గజాలు అని అర్థం.

(సహీహ్ బుఖారీలోని సృష్టిఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణం)

١٨٨٨ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الْخُدرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ فِي الْجَنَّةِ لَشَجَرَةً يَسِيرُ الرَّاكِبُ الْجَوَادَ الْمُضَمَّرَ السَّرِيعَ مِائَةَ سَنَةٍ مَا يَقْطَعُهَا» مُتَّفَقٌ عَلَيهِ.
وَرَوَيَاهُ فِي «الصَّحِيحَيْنِ» أَيضاً مِنْ رِوَايَةِ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: «يَسِيرُ الرَّاكِبُ فِي ظِلِّهَا مَائَةَ سَنَةٍ مَا يَقْطَعُهَا».

1888. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గంలో ఒక వృక్షం ఉంది. దానిమీద బాగా తర్ఫీదునివ్వబడిన, అత్యంత వేగంగా పరిగెత్తే గుర్రం మీద రౌతు వందేళ్లు ప్రయాణించినా ఆ వృక్షానికి అంతం ఉండదు. (బుఖారీ-ముస్లిం)

బుఖారీ-ముస్లింలోనే అబూహురైరా గారి వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించినట్లు ఉంది: ఆ వృక్షం నీడలో ఒక రైతు వందేళ్ళు ప్రయాణించినా ఆ నీడ చివరి దాకా చేరుకోలేడు.

(సహీహ్ బుఖారీలోని రిఖాఖ్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

హదీసులో "ముజమ్మర్" అనే పదం వచ్చింది. గుర్రాన్ని ముందు బాగా మేపి లావుగా చేస్తారు. ఆ తర్వాత దాని ఆహారాన్ని కొద్దికొద్దిగా తగ్గిస్తూ దాని బరువును తగ్గిస్తారు. ఇలాంటి గుర్రాన్నే 'ముజమ్మర్ గుర్రం" అని పిలుస్తారు. ఇది ఇతర గుర్రాలకంటే బలంగా ఉంటుంది. అత్యంత వేగంగా పరుగెత్తుతుంది. వృక్షపు నీడ అంటే బహుశా దాని కొమ్మలు కావచ్చు. ఎందు కంటే చెట్టునీడ పడటానికి స్వర్గంలో సూర్యరశ్మి ఉండదు.

١٨٨٩ ـ وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ أَهْلَ الْجَنَّةِ لَيَتَرَاءَوْنَ أَهْلَ الْغُرَفِ مِنْ فَوْقِهِمْ كَما تَتَرَاءَوْنَ الْكَوْكَبَ الدُّرِّيَّ الْغَابِرَ فِي الأُفُقِ مِنَ المَشْرِقِ أَوِ المَغْرِبِ لِتَفَاضُلِ مَا بَيْنَهُمْ» قَالُوا: يَا رَسُولَ اللهِ! تِلْكَ مَنَازِلُ الأَنْبِيَاءِ لَا يَبْلُغُهَا غَيْرُهُمْ؟ قَالَ: «بَلَى وَالَّذِي نَفْسِي بِيَدِهِ رِجَالٌ آمَنُوا بِاللهِ وَصَدَّقُوا المُرْسَلِينَ». مُتَّفَقٌ عَلَيهِ.

1889. హజ్రత్ అబూసయీద్ (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం), "స్వర్గవాసులు తమ కంటే ఉన్నతస్థానంలో ఉండేవారిని, ఏ విధంగానైతే మీరు తూర్పు, పశ్చిమ దిగ్మండలాల్లో మెరిసే నక్షత్రాలను చూస్తారో, ఆ విధంగా చూస్తారు. వారి పరస్పర విశిష్ఠతల ఆధారంగా ఇలా జరుగుతుంది" అని చెప్పారు. ఆ మాట విని సహచరులు, "దైవప్రవక్తా! ఆ ఉన్నత స్థానాలు దైవప్రవక్తలవి అయి ఉంటాయా? అక్కడకు వారు తప్ప మరెవరూ చేరుకోలేరా?" అని అడిగారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ఎందుకు చేరుకోలేరు! ఎవరిచేతిలో నైతే నా ప్రాణం ఉందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. ఆ స్థానాలు అల్లాహ్‌ను విశ్వసించి, దైవప్రవక్తలను బలపరచిన వారివే అయివుంటాయి" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గవాసుల్లోని విశ్వాసం, దైవభీతి, ధర్మపరాయణతల ఆధారంగా వారి స్థానాల్లో కూడా హెచ్చుతగ్గులుంటాయి. చాలామంది విశ్వాసులు తమ విశ్వాసం, దైవభక్తి ఆధారంగా దైవప్రవక్తల స్థానానికి కూడా చేరుకుంటారు.

١٨٩٠ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَقَابُ قَوْسٍ فِي الْجَنَّةِ خَيْرٌ مِمَّا تَطْلُعُ عَلَيْهِ الشَّمْسُ أَوْ تَغْرُبُ» متَّفقٌ عَلَيْهِ.

1890. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: స్వర్గంలో ఒక విల్లు పెట్టుకునేటంతటి చోటు సూర్యుడు ఉదయించే లేక అస్తమించే ప్రపంచం మొత్తానికంటే శ్రేష్ఠమైనది. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని వ్యాఖ్యానాల ప్రకరణం)

١٨٩١ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ فِي الْجَنَّةِ سُوقاً يَأْتُونَهَا كُلَّ جُمُعَةٍ. فَتَهُبُّ رِيحُ الشَّمَالِ، فَتَحْثُو فِي وُجُوهِهِمْ وَثِيَابِهِمْ، فَيَزْدَادُونَ حُسْناً وَجَمَالاً، فَيَرْجِعُونَ إِلَى أَهْلِيهِمْ، وَقَدِ ازْدَادُوا حُسْناً وَجَمَالاً، فَيَقُولُ لَهُمْ أَهْلُوهُمْ: وَاللهِ! لَقَدِ ازْدَدتُمْ حُسْناً وَجَمَالاً فَيَقُولُونَ: وَأَنْتُمْ وَاللهِ! لَقَدِ ازْدَدْتُمْ بَعْدَنَا حُسْناً وَجَمَالاً» رَوَاهُ مُسْلِمٌ.

1891. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గంలో ఒక అంగడి ఉంటుంది. ప్రతివారం జుమారోజున ప్రజలు అక్కడికి వస్తారు. ఆ సమయంలో ఉత్తరం దిక్కునుంచి ఒక పవనం వీస్తుంది. అది వారి ముఖాల్లో, దుస్తుల్లో సువాసనలు వ్యాపింప జేస్తుంది. దాంతో వారి అందచందాలు మరింత పెరిగిపోతాయి. ద్విగుణీకృత మైన అందచందాలతో వారు తమ ఇంటివారి దగ్గరికి వెళ్ళినప్పుడు వారితో వారి ఇంటి వారు, "దైవం సాక్షి! మీరు మునుపటి కన్నా అందంగా తయా

రయ్యారు'' అని అంటారు. దానికి వారు కూడా ఇంటివారితో, "దైవం సాక్షి! మేము బయటికి వెళ్ళిన తర్వాత మీ అందం కూడా ద్విగుణీకృతమయింది'' అని అంటారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్య ప్రకరణం)

ముఖ్యాంశాలు

స్వర్గంలోనూ అంగడి, మార్కెట్లు ఉంటాయి. అక్కడ వస్తువులు ఎలాంటి ఖరీదు లేకుండా లభిస్తాయి. ప్రజలు ప్రతివారం అక్కడికి వచ్చి తమకు కావలసిన వస్తువులు పట్టుకెళతారు. అక్కడ సూర్యరశ్మి ఉండదు. పగలు రేయి అన్నమాట కూడా ఉండదు. ప్రపంచంలో ఎండలో బయటికి వెళ్తే ముఖం వాడిపోతుంది. దేహం అందవిహీనమవుతుంది. కాని స్వర్గంలో మాత్రం స్త్రీ పురుషులెవరైనా బయటికి వెళ్ళి వస్తే వారి సౌందర్యం మరింత ప్రకాశితమవుతుంది. దాని మూలంగా వారి మధ్య ఆకర్షణ, ప్రేమానురాగాలు మరింత పెరిగిపోతాయి. వారిమీద ఎన్నటికీ వృద్ధాప్య ఛాయలు కూడా పడవు.

١٨٩٢ ـ وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ أَهْلَ الْجَنَّةِ لَيَتَرَاءَوْنَ الْغُرَفَ فِي الْجَنَّةِ كَمَا تَتَرَاءَوْنَ الْكَوْكَبَ فِي السَّمَاءِ» متفقٌ عَلَيْهِ.

1892. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గవాసులు తమకంటే ఉన్నత అంతస్తులను, ఏ విధంగానైతే మీరు తూర్పు, పశ్చిమ దిగ్మండలాల్లో మెరిసే నక్షత్రాలను చూస్తారో ఆ విధంగా చూస్తారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీ: కితాబుర్రిఖాఖ్; సహీహ్ ముస్లిం: కితాబుల్ జన్నహ్)

ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకు ముందు కూడా వచ్చింది. 1889వ హదీసు చూడండి. అందులో ఉన్నత అంతస్తుల్లో ఉండే వారిని చూస్తూ ఉంటారన్న మాట ఉంది. ఇందులోనేమో ఉన్నత అంతస్తులను చూస్తూ ఉంటారన్న ప్రస్తావన ఉంది. ఈ రెండు హదీసుల్లోనూ ఎలాంటి వైరుధ్యం లేదు. అంతస్తుల్లో ఉన్నవారిని చూస్తే అంతస్తులను చూసినట్లే కదా!

١٨٩٣ ـ وَعَنْهُ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: شَهِدْتُ مِنَ النَّبِيِّ ﷺ مَجْلِساً وَصَفَ فِيهِ الْجَنَّةَ حَتَّى انْتَهَى، ثُمَّ قَالَ فِي آخِرِ حَدِيثِهِ: «فِيهَا مَا لَا عَيْنٌ رَأَتْ، وَلَا أُذُنٌ سَمِعَتْ، وَلَا خَطَرَ عَلَى قَلْبِ بَشَرٍ» ثُمَّ قَرَأَ ﴿ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ ٱلْمَضَاجِعِ ﴾ إِلَى قَوْلِهِ تَعَالَى: ﴿ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّآ أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ ﴾. رواه البخاري.

1893. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) గారే చేసిన మరొక కథనం: నేను దైవ ప్రవక్త (సల్లం) గారి ఒక సమావేశానికి హాజరయ్యాను. అందులో ఆయన స్వర్గం గురించి వివరించారు. చివర్లో మాట ముగిస్తూ ఆయన, "అందులో ఎలాంటి అనుగ్రహాలు ఉన్నాయంటే వాటిని ఏ కళ్లూ చూడలేదు. వాటి గురించి ఏ చెవులూ వినలేదు. ఏ మనిషి హృదయమూ వాటిగురించి ఊహించనయినా ఊహించలేదు" అన్నారు. తర్వాత దివ్యఖుర్ఆన్‌లోని "వారి వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి" అన్న సూక్తిని "వారి కర్మలకు ప్రతిఫలంగా, కళ్ళకు చలువ కలిగించే ఎటువంటి సామగ్రి వారికొరకు దాచిపెట్టబడిందో ఏ ప్రాణికీ తెలియదు" వరకు పఠించారు. *(బుఖారీ)*

(జామివుల్ ఉసూల్)

జామివుల్ ఉసూల్ గ్రంథంలోని పాద వ్యాఖ్యానంలో ఇలావుంది: ఈ ఉల్లేఖనం సహ్ల్ బిన్ సాద్ ఆధారంగా బుఖారీలో మాకు దొరకలేదు. షేఖ్ అబ్దుల్ గనీ నాబిలిసీ దీన్ని 'జఖా యిరుల్ మవారీస్' గ్రంథంలో పేర్కొన్నారు. కేవలం ముస్లిం గ్రంథం ఆచూకీ తెలిపారు. నిజంగానే ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణం ప్రారంభంలో ఈ హదీసు ఉంది.

ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం) స్వర్గం గురించి బోధించిన విషయాలు దివ్యఖుర్ఆన్‌లో కూడా సూచనప్రాయంగా వివరించబడ్డాయి. అందుకే హదీసులు దివ్యఖుర్ఆన్‌కు వ్యాఖ్యానం లాంటివనీ, అవి లేకుండా ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవటానికి వీలుకాదని చెబుతారు.

١٨٩٤ ـ وَعَنْ أَبِي سَعِيدٍ وَأَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا

1894. హజ్రత్ అబూ సయీద్ మరియు అబూహురైరా (రజి)ల కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం)

دَخَلَ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ يُنَادِي مُنَادٍ: إِنَّ لَكُمْ أَنْ تَحْيَوْا، فَلاَ تَمُوتُوا أَبَداً، وَإِنَّ لَكُمْ أَنْ تَصِحُّوا، فَلاَ تَسْقَمُوا أَبَداً، وَإِنَّ لَكُمْ أَنْ تَبْبُوا فَلاَ تَهْرَمُوا أَبَداً، وَإِنَّ لَكُمْ أَنْ تَنْعَمُوا، فَلاَ تَبْأَسُوا أَبَداً» رواهُ مُسْلِم.

ఇలా ప్రబోధించారు: స్వర్గవాసులు స్వర్గంలోకి ప్రవేశించిన తర్వాత ఒక ప్రకటన కర్త ఇలా ప్రకటిస్తాడు: "మీకిక జీవితమే జీవితం. మృత్యువు ఇక ఎన్నటికీ మీ దరి చేరదు. ఇక నుంచి మీకు ఆరోగ్యమే ఆరోగ్యం, ఇక ముందెన్నడూ మీరు అనారోగ్యం పాలవరు. ఇక మీరు ఎన్నటికైనా యువకులుగానే ఉంటారు. ఎన్నటికీ ముసలివారుకారు. ఎన్నడూ సుఖంగానే ఉంటారు. ఎన్నటికీ దుఃఖానికి లోనుకారు." (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని స్వర్గభాగ్యాల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రపంచంలో మనిషి జీవిస్తున్నాడు. కాని అతని ఈ జీవితం ఎప్పుడు, ఏ క్షణాన అంతమయి పోతుందో తెలియదు. ప్రపంచంలో అందరికంటే ఎక్కువ ఆరోగ్యవంతుడు కూడా తనకు ఇక ఏ రోగం అంటుకోదని మీసం మెలేయలేడు. అలాగే యవ్వనం ఎప్పుడూ ఉండేది కాదు. చూస్తూ చూస్తూనే యువకుడు ముసలివాడైపోతాడు. అదే విధంగా సుఖ సంతోషాలను, ఆనందైశ్వర్యాలను మనం నిలిపి ఉంచుకోలేము. ఏ నిమిషాన సుఖసంతోషాలు ఎగిరిపోయి, బాధల 'సునామీ' తరుముకు వస్తుందో తెలియని అనిశ్చిత, అశాశ్వత, క్షణభంగుర బుద్బుధప్రాయం- ఈ లోకం! కాని దీనికి భిన్నంగా స్వర్గం సకల సుఖాలకు నిలయం. అనంత ఆనందానికి ఆయువు పట్టు. అక్కడ జీవితమేగాని మరణం ఉండదు. ఆరోగ్యమేగాని అనారోగ్యపు ఛాయలు కూడా ఉండవు. కరగని యవ్వనం, తరగని సంతోషం. ఇదే శాశ్వత స్వర్గభాగ్యం! దేవుడు తన ప్రియదాసులకు ప్రసాదించే గొప్పవరం!! అల్లాహ్ మనందరికి కూడా ఆ మహాభాగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుందాం.

١٨٩٥ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ أَدْنَى مَقْعَدِ أَحَدِكُمْ مِنَ الْجَنَّةِ أَنْ يَقُولَ لَهُ: تَمَنَّ، فَيَتَمَنَّى وَيَتَمَنَّى، فَيَقُولُ لَهُ: هَلْ تَمَنَّيْتَ؟

1895. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో అత్యంత అధమ స్థాయి స్వర్గవాసి పరిస్థితి ఎలా ఉంటుందంటే - అల్లాహ్ అతన్ని ఏమైనా కోరుకోమని అంటాడు. అతను

فَيَقُولُ: نَعَمْ، فَيَقُولُ لَهُ: فَإِنَّ لَكَ مَا تَمَنَّيْتَ وَمِثْلَهُ مَعَهُ، رَوَاهُ مُسْلِمٌ.

కోరుకుంటాడు, ఇంకా కోరుకుంటాడు. అప్పుడు అల్లాహ్ అతన్ని, "కోరుకోవటం అయిపోయిందా?" అని అడుగుతాడు. అతను "అయిపోయింద"ంటాడు. అప్పుడు అల్లాహ్, "నీకు నీవు కోరుకున్నదీ లభిస్తుంది. ఇంకా అంత కూడా లభిస్తుంది" అని అంటాడు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)

١٨٩٦ ـ وَعَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُولُ لأَهْلِ الْجَنَّةِ: يَا أَهْلَ الْجَنَّةِ! فَيَقُولُونَ: لَبَّيْكَ رَبَّنَا وَسَعْدَيْكَ، وَالْخَيْرُ فِي يَدَيْكَ، فَيَقُولُ: هَلْ رَضِيتُمْ؟ فَيَقُولُونَ: وَمَا لَنَا لَا نَرْضَى يَا رَبَّنَا! وَقَدْ أَعْطَيْتَنَا مَا لَمْ تُعْطِ أَحَداً مِنْ خَلْقِكَ! فَيَقُولُ أَلَا أُعْطِيكُمْ أَفْضَلَ مِنْ ذٰلِكَ؟ فَيَقُولُونَ: وَأَيُّ شَيْءٍ أَفْضَلُ مِنْ ذٰلِكَ؟ فَيَقُولُ: أُحِلُّ عَلَيْكُمْ رِضْوَانِي، فَلَا أَسْخَطُ عَلَيْكُمْ بَعْدَهُ أَبَداً». مُتَّفَقٌ عَلَيْهِ.

1896. హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: అల్లాహ్ స్వర్గవాసులను పిలుస్తాడు. స్వర్గవాసులు, "సెలవీయండి ప్రభూ! మీరు మంచి కోసమే మమ్మల్ని పిలుస్తారు. సకల మేళ్ళు మీ చేతుల్లోనే ఉన్నాయి" అని అంటారు. "మీరు సంతోషంగానే ఉన్నారు కదా!" అని అడుగుతాడు దేవుడు. దానికి స్వర్గవాసులు "ప్రభూ! నీవు మాకు సృష్టిలో మరెవరికీ ఇవ్వనన్ని అనుగ్రహాలు ఇచ్చావు. అలాంటప్పుడు సంతోషంగా ఎందుకుండము" అని అంటారు. దానికి అల్లాహ్, "నేను మీకు దానికంటే శ్రేష్ఠమైన వస్తువు ఇవ్వనా?" అని అడుగుతాడు. అందుకు వారు, "దానికంటే శ్రేష్ఠమైన వస్తువా!" అని ఆశ్చర్యపోతారు. అప్పుడు అల్లాహ్, "నేను మీమీద నా ప్రసన్నతను అవతరింప

జేస్తున్నాను. ఇక ముందు నేను మీ పట్ల ఎన్నటికీ అప్రసన్నుణ్ణి కాను" అని అంటాడు. *(బుఖారీ-ముస్లిం)*

ముఖ్యాంశాలు

అల్లాహ్ తన ప్రసన్నతను అవతరింపజేస్తున్నానని చెప్పటం స్వర్గ అనుగ్రహాలన్నింటికంటే గొప్పదన్నమాట.

١٨٩٧ - وَعَنْ جَرِيرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا عِنْدَ رَسُولِ اللهِ ﷺ فَنَظَرَ إِلَى الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ، وَقَالَ: «إِنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ عِيَاناً كَمَا تَرَوْنَ هٰذَا الْقَمَرَ، لَا تُضَامُونَ فِي رُؤْيَتِهِ» مُتَّفَقٌ عَلَيْهِ.

1897. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) దగ్గర ఉన్నప్పుడు ఆయన పున్నమి రాత్రి చంద్రుని వైపు చూస్తూ, "ఇప్పుడు మీరు ఈ చంద్రుణ్ణి ఎలా చూస్తున్నారో (రేపు స్వర్గంలో) మీ ప్రభువుని కూడా ఇలాగే స్పష్టంగా చూడగల్గుతారు. ఆయన్ని చూడటంలో మీకు ఎలాంటి ఇబ్బందీ కలుగదు" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*

(సహీహ్ బుఖారీలోని నమాజు వ్యవధుల ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మస్జిదుల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఆకాశంలోని చంద్రుణ్ణి చూడటానికి గుమిగూడాల్సిన అవసరం ఉండదు. ఎట్టి ఇబ్బందులూ ఉండవు. సరిగ్గా అలాగే స్వర్గంలో స్వర్గవాసులందరూ ఒకేసారి తమ ప్రభువును దర్శించగల్గుతారు. ఆయన్ని దర్శిస్తున్నప్పుడు స్వర్గవాసుల మధ్య తోపులాటలు, తొక్కిసలాటలు జరుగవు. ఆకాశంలో చంద్రుణ్ణి చూసేటంత ప్రశాంతంగా అల్లాహ్‌ను చూస్తారు. అసలు ఈ దైవదర్శనం ఎలా ఉంటుంది? ఈ విషయాన్ని పోలికలతో, ఉపమానాలతో వివరించటానికి ఆస్కారం లేదు. ఎందుకంటే దేవుణ్ణి గురించి దివ్యఖుర్‌ఆన్ "లైస కమిస్‌లిహీ షైవున్" అంటే, ఆయన్ని పోలిన వస్తువేదీ లేదంటోంది. ఏమయినప్పటికీ ఈ దర్శనం ప్రాపంచికమైన కళ్ళతో మాత్రం జరగదు. ఎందుకంటే ఈ కళ్లు నశ్వరమైనవి. వీటిలో దైవాన్ని చూసేటంతటి శక్తి ఉండదు. అందుకే విద్వాంసులు - మేరాజ్‌లో దైవప్రవక్త (సల్లం) కూడా అల్లాహ్‌ను చూడలేదని వాదిస్తారు. దైవప్రవక్త సతీమణి హజ్రత్ ఆయిషాగారి ఒక ఉల్లేఖనం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. అయితే స్వర్గవాసులకు స్వర్గంలో లభించే కళ్ళు అనశ్వరమైనవై ఉంటాయి,

వాటిలో అల్లాహ్‌ను చూడగలిగే శక్తి ఉంటుంది. కనుక వారు అక్కడ ప్రభువును దర్శించు కుంటారు.

١٨٩٨ - وَعَنْ صُهَيْبٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا دَخَلَ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ يَقُولُ اللهُ تَبَارَكَ وَتَعَالَى: تُرِيدُونَ شَيْئاً أَزِيدُكُمْ؟ فَيَقُولُونَ: أَلَمْ تُبَيِّضْ وُجُوهَنَا. أَلَمْ تُدْخِلْنَا الْجَنَّةَ وَتُنَجِّنَا مِنَ النَّارِ؟ فَيَكْشِفُ الْحِجَابَ، فَمَا أُعْطُوا شَيْئاً أَحَبَّ إِلَيْهِمْ مِنَ النَّظَرِ إِلَى رَبِّهِمْ» رواهُ مُسْلِمٌ.

1898. హజ్రత్ సుహైబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఇలా ప్రబోధించారు: స్వర్గవాసులు స్వర్గంలోకి ప్రవేశించిన తర్వాత అల్లాహ్ వారిని, "నేను మీకు ఇంకా ఏమైనా ఇవ్వాలని కోరుకుంటున్నారా మీరు?" అని అడుగుతాడు. అందుకు వారు "నీవు మా ముఖాలను (సౌందర్యంతో) ప్రకాశింపజేయలేదా? మమ్మల్ని స్వర్గం లోకి తీసుకురాలేదా? నరకం నుంచి రక్షించలేదా? (ఇంకా ఏం కావాలి మాకు?)" అని అంటారు. వెంటనే అల్లాహ్ తెరను తొలగిస్తాడు (వారంతా ఆయన్ని దర్శించు కుంటారు). ఇక వారికి ఇవ్వబడిన వాటిలో దైవదర్శనం కంటే ప్రియమైనది ఏదీ ఉండదు.

(ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం)

ముఖ్యాంశాలు

పరలోకంలో దైవదర్శనం జరుగుతుందన్న విషయాన్ని ఈ హదీసు కూడా సమర్థిస్తోంది. అయితే ఈ దర్శనభాగ్యం కేవలం స్వర్గంలోని విశ్వాసులకు మాత్రమే కలుగుతుంది. ఇది స్వర్గ అనుగ్రహాలన్నిటిలోకెల్లా అతిపెద్ద అనుగ్రహం. ఈ విషయం దివ్యఖుర్‌ఆన్ ద్వారా కూడా నిరూపితమవుతోంది. "ఆ రోజున కొందరి ముఖాలు కళకళలాడుతూ ఉంటాయి, తమ ప్రభువు వైపు చూస్తూ ఉంటాయి" (ఖియామా: 22,23 సూక్తులు). కనుక స్వర్గంలో విశ్వాసులు మాత్రమే దేవుణ్ణి దర్శిస్తారన్న విషయమై అహ్లెసున్నత్ వారందరి మధ్య ఏకాభిప్రాయమున్నది. దీనిగురించి ఎలాంటి భేదాభిప్రాయం లేదు. అయితే ఖవారిజ్, మూతజిలా, జహ్మియా, ముర్జియా

లాంటి భ్రష్టవర్గాలవారు మాత్రం దీన్ని అంగీకరించరు. తమ భ్రష్టత మూలంగా వీరు పరలోకంలో స్వర్గానికీ వెళ్ళలేరు. దేవుణ్ణీ చూడలేరు. "ఎంతమాత్రం కాదు, నిశ్చయంగా ఆ రోజున వారు తమ ప్రభువు దర్శనం లభించకుండా పోతారు." (ముతఫ్ఫిఫీన్:15). అహ్లెసున్నత్ వర్గం వారు మాత్రం తమ నమ్మకం ప్రకారం స్వర్గంలోకి ప్రవేశించి తమ ప్రభువు దర్శనా భాగ్యానికి అర్హులవుతారు.

ఇమామ్ నవవీ (రహ్మాలై) పై హదీసుతో తన గ్రంథం రియాజుస్సాలిహీన్‌ని పూర్తిచేసి జీవితపు మేలైన సమాప్తాన్ని ఆశించారు. కనుక గ్రంథకర్త లాగే దీని అనువాదకుడు, వ్యాఖ్యాత, దీని ప్రచురణకర్తలు, ఇంకా ఈ సత్కార్యంలో తోడ్పడిన వారంతా మేలైన సమాప్తంతో స్వర్గంలోకి ప్రవేశించాలనీ వారందరికి దైవ దర్శన భాగ్యం లభించాలని ఆశిద్దాం.

قال الله تعالى: ﴿إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ يَهْدِيهِمْ رَبُّهُم بِإِيمَٰنِهِمْ ۖ تَجْرِى مِن تَحْتِهِمُ ٱلْأَنْهَٰرُ فِى جَنَّٰتِ ٱلنَّعِيمِ ۝ دَعْوَىٰهُمْ فِيهَا سُبْحَٰنَكَ ٱللَّهُمَّ وَتَحِيَّتُهُمْ فِيهَا سَلَٰمٌ ۚ وَءَاخِرُ دَعْوَىٰهُمْ أَنِ ٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ﴾ [يونس: ٩، ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వసించి మంచి పనులు చేస్తూ ఉండిన వారిని వారి ప్రభువు వారి విశ్వాసం కారణంగా సరియైన మార్గంలో నడుపుతాడు. భోగభాగ్యాలతో నిండివున్న స్వర్గవనాలలో వారి క్రింద కాలువలు ప్రవహిస్తాయి. అక్కడ వారు 'అల్లాహ్! నీవు పవిత్రుడవు' అని స్తుతిస్తారు, పరస్పరం శాంతికలుగుగాక అని దీవించుకుంటూ ఉంటారు. వారి ప్రతి మాటకు ముగింపు ఇలా ఉంటుంది: స్తోత్రమంతా సకలలోకాల ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే." *(యూనుస్: 9,10)*

వివరణ

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) అన్నింటికంటే చివర్లో, తాను ఇంతకుముందు పేర్కొన్న హదీసును పోలిన దైవసూక్తిని పొందుపరచారు. ఆ సూక్తిలో సదాచరణ చేసే విశ్వాసులకు స్వర్గశుభవార్త ఇవ్వబడింది. మొత్తానికి ఈ సూక్తి ద్వారా కూడా ఆయన ఉత్తమ సమాప్తాన్ని సూచిస్తున్నారు. దానికొరకు ప్రార్థన చేస్తున్నారు. అల్లాహ్ మనందరి విషయంలోనూ ఈ ప్రార్థనను స్వీకరించుగాక! మనకు మేలైన సమాప్తాన్ని కలిగించుగాక!

الْحَمْدُ لِلّٰهِ الَّذِي هَدَانَا لِهٰذَا وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَا أَنْ هَدَانَا اللّٰهُ اللّٰهُمَّ صَلِّ عَلَى سَيِّدِنَا مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ، وَبَارِكْ عَلَى مُحَمَّدٍ، وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ.

సకల స్తోత్రాలూ మాకు ఈ పని చేసే అవకాశాన్ని కల్పించిన అల్లాహ్‌కే చెందుతాయి. ఆయన మాకు ఈ అవకాశం కల్పించి ఉండకపోతే మేము ఈ పని చేయగలిగే వాళ్ళమే కాదు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్‌పై, ఆయన పరివారంపై ఏ విధంగా నైతే నీ కారుణ్యాన్ని కురిపించావో అదే విధంగా ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా కారుణ్యాన్ని కురిపించు. నీవు ఇబ్రాహీమ్‌పై, ఆయన పరివారంపై ఏ విధంగానైతే శుభాలు కురిపించావో అదే విధంగా ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలు కురిపించు. నిశ్చయంగా నీవు స్తుతింపదగినవాడవు. మహా ఘనత కలవాడవు. దీని గ్రంథకర్త (ఇమామ్ నవవీ-రహ్మతుల్లాహి అలైహి- అల్లాహ్ ఆయన్ని క్షమించుగాక) ఇలా అన్నారు: నా ఈ గ్రంథ రచన హి.శ. 670, రమజాన్ మాసం 14వ తేదీ సోమవారం నాడు డెమాస్కస్‌లో పూర్తయింది.

قَالَ مُؤَلِّفُهُ يحيى النَّوَوِيُّ غَفَرَ اللّٰهُ لَهُ: «فَرَغْتُ مِنْهُ يَوْمَ الاثْنَيْنِ رَابِعَ عَشَرَ رَمَضَانَ سَنَةَ سَبْعِينَ وَسِتِّمِائَةٍ بِدِمَشْقَ»

★★★

తెలుగు అనువాదాన్ని పరిశీలించే పని క్రీ.శ. 1-10- 2006 (హిజ్రీ 1427 రమజాన్ 8వ తేదీ)న పూర్తయింది. ఇమామ్ నవవీ (రహ్మతుల్లాహి అలైహి) గారిచే విరచితమైన ఈ అపురూప కృతిని ప్రపంచంలోని పలుభాషలు మాట్లాడే ప్రజా బాహుళ్యంలోకి తీసుకుపోతున్న తీరును చూస్తుంటే అల్లాహ్ దీనికి ప్రసాదించిన 'స్వీకృతి' ఎంత గొప్పదో విదితమవుతోంది.

తెలుగు భాషలో దీన్ని ప్రచురించాలన్న **'ట్రూత్ పబ్లికేషన్స్'** వారి ఆలోచన స్వాగతించదగినది. ఈ బృహత్ప్రథకానికి కార్యరూపం ఇవ్వటంలో కొండంత అండగా నిలిచిన మౌలానా అబ్దుల్ హాదీ మదనీ (బ్రిటన్), జనాబ్ ముహమ్మద్ సైపుద్దీన్ (ట్రూత్ పబ్లికేషన్స్ ఛైర్మన్) గార్ల కృషికి కారుణ్య ప్రభువు ఆమోదముద్ర వేయుగాక!

1-10-2006
(హిజ్రీ 1427 రమజాన్ 8)

- అజీజుర్రహ్మాన్